UNIVERSAL
LIBRARY
OU_204465
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 S94A Acc No. T. 2650

Author :

Title :

SREEMATH

ANDHRA VALMIKI RAMAYANAMU

ANDHRA VALMIKI
VASUDASUDU

VOL. I.

BALAKANDAM.

A LITERAL METRICAL TRANSLATION OF
VALMIKI'S SANSKRIT RAMAYANAM

BY

VAVILICOLANU SUBBA ROW,

Telugu Pandit, Presidency College, Madras, (*Now Retired*)
and the Author of
Srec Kumarabhyudayamu, Sree Kausalya Parinayamu
Bhagavad Gita (Dwipada), Sree Krishna Leelamritam,
Krishnavatara Thathwamu, Subhadra Vijaya Natakam
&c, &c, &c

WITH AUTHOR'S OWN COMMENTARY
CALLED
MANDARAM

IMPROVED FIFTH EDITION

PRINTED BY
Mr K KODANDA RAMAIAH, AT
ANDHRA GRANDHALAYA PRESS, BEZWADA

1932.

[All Rights Reserved

సీతాకల్యాణము

శ్రీ రా మ చం ద్ర.

శ్రీమ దాంధ్ర వాల్మీకిరామాయణ శ్రీకార్ణవ

మం చ ర స్సు - వి ష యు వి వ ర ణ ము :

			పుట
౨	శ్రీమ దాంజనేయ పటలము	...	౨
3	శ్రీరామ రహస్యమంత్రము	...	3
౪	ఇష్టదేవతాస్తుతి	...	౫
	వ్యాఖ్యానకృత్యాది		,,
	వ్యాఖ్యాన రచనహేతువు	.	౯
	బాలకాండము నకు వివరణము	...	౧౧
	శ్రీరామమంత్ర వివరణము		౧౫
	నమస్కారము నిర్వచనము		౧౪
	నమస్కారము సకు స్థూలార్థము	...	౧౯
౫	శ్రీసీతాదేవిస్తుతి	...	౨౯
	శ్రీశబ్దనిర్వచనము	.	౨
౬	బ్రహ్మస్తుతి	...	౨౬
౭	సరస్వతీదేవిస్తుతి	...	౨౮
౮	శివస్తుతి		3౦
	రామపదముచే గపాపింపబడు మూర్తి యెవరు?		3౧
౯	పార్వతీ పరమేశ్వర స్తుతి	...	3౨
౧౦	రామదాస ఆంజనేయస్తుతి	...	3౪
	శ్రీరామపాదసేవాసక్తుడైన సాధకునికృత్య మిందుం జెప్పంబడెను	...	3౫
౧౧	సంస్కృతకవీంద్రస్తుతి	...	3౭
	రామాయణపరనఫల మిందు వివరింపబడినది	..	3౯
౧౨	ఆంధ్రకవీశ్వర వినతి		౪౫
	ముక్తివిరోధులగు కృష్ణాదివృత్తులు పరిత్యజ్యపూర్వక ముగ వడలవలయుననుట		౪౬
౧౩	మిత్రప్రశంస		౫౧
౧౪	స్వవిషయము		౫౬

౧౫ కవికృతపూర్వగ్రంథ సంగ్రహపట్టిక .. ౬౪

౧౬ వితర్కాదికము ౬౬

అంత్యకాలస్మరణము కదా ఫలవంత, మిప్పుడే ధ్యా
నించి యేమి ప్రయోజన మని శంక-సమాధానము ౬౮

అంతర్యాగము బాహ్యయాగము గ్రాహ్యములే యగుట ౭౦

శ్రీరామాయణ ముద్దేమోద్దేశకావ్యము .. ౯౮

ఉత్సాహకారణ భగవద్దత్తాభయవాగ్దానము . ౧౦౪

౧౭ అవతారిక ... ౧౦౫

—* ౧వ సర్గము *—

౧౮ వాల్మీకునకు నారదుఁడు రామాయణ ముపదేశించుట ... ౧౧౯

తపశ్శబ్ద విచారణ . ౧౨౧

నారద పూర్వచరిత్రము . ౧౩౪

వాల్మీకిచరిత్రము ... ౧౩౫

వాల్మీకి నారదు సంప్రశ్నించిన దెవరినిఁగూర్చి? యని
ప్రశ్న - మోక్షదాతయగు భగవంతునిఁగూర్చి యని
సిద్ధాంతము ౧౫౦

ఘంటాకర్ణచరిత్రము ౧౫౧

నరునిగుఱించి వినుమని నారదు వాక్యముగదా,
పరమపురుషుఁడని చెప్పెఁగ, వెట్లు పొసంగునని
ప్రశ్నము ౧౫౭

ఉత్తరము ౧౫౩

వాల్మీకిప్రశ్న భగవంతునిఁగూర్చి యైన సాకారుఁడా
నిరాకారుఁడా యగు మున్నగు ప్రశ్నము లడుగక
గుణములగుఱించి యడుగఁగేలా యని ప్రశ్న ౧౫౩

తత్త్వవిచారముకంటె గుణవిచారమే శ్రేయస్కరమగట
వివక్షితము ౧౫౪

గుణవిచారమునందు వసిష్ఠాదులుండ శ్రీరామమూర్తినే
చెప్పవలసిన కారణమేమి యన ప్రశ్న- యుత్తరము ౧౫౬

శ్రీరామచంద్రమూర్తి పరతత్త్వమగు శ్రీవిష్ణుమూర్తి
యే యని నారదుఁడు నిరూపించుట ... ౧౫

నారదుఁడుపదేశించినది మనుష్యునిఁగుఱించికాదు మో
క్షవిషయమై భగవంతుని విషయమగట వివక్షితము ... ౧౬

మాయావివరణము ... ౧౭

రామచంద్రమూర్తి విష్ణ్వవతారమైయుండ నాయనకు శోకమోహములుకలుగునాయని యాక్షేపము	...	౨౨౫
ప్రత్యుత్తరము	...	౨౨౫
సంచితము - ప్రారబ్ధము - ఆగామి వివరణము		౨౬౬
భక్తులగు గృహస్థులకంటె సన్న్యాసాశ్రమస్వీకారము చేసిపరాయుష్టము లనుట వివరింపఁబడినది		౨౬౮

—* ౨వ సర్గము *—

౧౯ వాల్మీకిమహర్షి తమసాతీరంబున విహరించుట వక్ష్మ నైలక్షణ్యము		౨౭౨
౨౦ బోయ క్రౌంచపక్షిని వధించుట వాల్మీకిమహర్షి చూచుట-		౨౭౮
౨౧ వాల్మీకిమహర్షి బోయను శపించుట - ఫలశ్రుతి	...	౨౭౮
భగవద్విషయ విచారసమయంబునఁ గాలభంగభయములేదు		౨౭౮
శేషసంయుక్తాఖ్యాతపూర్వాఖ్యాతపదముల గురుత్వలఘుత్వ విచారణ		౨౮౩
మానిషాద శ్లోకవిషయమును కతక టీకా వ్యాఖ్యానముల యభిప్రాయమును దాని యథార్థభావ వివరణము		౨౮౫
స్నానక్రమము		౩౦౧
బ్రహ్మ వాల్మీకిని జూడవచ్చుట.		౩౦౨
బ్రహ్మవాల్మీకిని రామాయణముఁ జెప్ప నియమించుట		౩౦౬
వాల్మీకి జాతిబ్రాహ్మణుఁడనుట చెప్పఁబడినది		౩౦౭
వాల్మీకి వ్రాసినవిషయములు సత్యములు విశ్వాసపాత్రము లనుట		౩౧౦
కవిత్వమన నెట్టిది.	. .	౩౧౫
కావ్యలక్షణము		౩౧౬
ఉత్తరకాండము ఖిల మను విషయము	...	౩౨౦
కవిరాజవిరాజితలక్షణము	..	౩౨౧

—* ౩వ సర్గము *—

వాల్మీకి యోగదృష్టిచే రామచరిత సంశయుఁ గనుట	...	,,
విషయనైలక్షణ్యము	.	౩౨౩
రామభద్రార్థవిచారము	...	౩౩౪

—* ౪వ సర్గము *—

ప్రబంధనైలక్షణ్యకథనము	...	౩౩౫
కావ్యలక్షణవివరణము	...	౩౪౨

సీతారామ తారతమ్యము	...	౩౪-౨
కావ్యవిషయిక బీజాది వివరణము	...	౩౪౪
గ్రంథగుణకథనము.	...	,,
కుశలవులు రామాయణమును నయోధ్యాపురంబున గానముచేయుట	.	౩౪౯
వీణెలవివరము		౩౫౩
యోగవాసిష్ఠాది రామాయణములనుగుఱించి		౩౫౪
రామాయణముగానముసేయు కుశలవుల శ్రీరాముఁడు పిలిపించుట	...	౩౫౫
అఖండయతి		౩౫౮
రామాయణరచనానంతరము జరిగిన కుశలవగానము పూర్వభాగమునం దెట్టువ్రాయఁబడెనగుటనుగుఱించి		౩౬౮
వాల్మీకి బ్రహ్మ సాక్షాత్కరించెననుట ఆక్షేపము అస్తుతి కాదా అను ఆక్షేపము - సమాధానము		౩౬౯
నాల్గవసర్గము తరువాతఁ జెప్పఁబడిన వన్నెట్లు తెచ్చిన ముగ్గురు సర్గములు తరువాతఁ జేర్పఁబడిన వని యేల చెప్పరాదని ఆక్షేపము - సమాధానము	.	౩౬౯
విష్ణుపరత్వ నిర్ణయము	...	౩౭౧
౨ ఉపాయవివేచనము	.	౩౭౬
౩ శరణాగతికి ముఖ్యఫలము	..	౩౭౮
౪ పురుషకారము	...	౩౮-౨
౫ అధికారి స్వరూపము	.	,,
౬ భగవత్పారతంత్ర్యము	..	,,
౭ భాగవతపారతంత్ర్యము	...	,,
౮ అర్థపంచకజ్ఞానము	..	౩౮౩
౯ అకించనత్వము	...	,,
౧౦ ఆచార్యవరణము	...	,,
౧౧ ఔత్కర్ష్యత	...	,,
౧౨ నడవడి	...	౩౮౪
౧౩ వాసస్థానము	...	,,
౧౪ ఈరామాయణము ద్వయార్థవివరణరూపము	...	,,
౧౫ గాయత్రి	...	౩౯౫

౧౬ దుర్విచారపరిహారము ... ౩౮౫

౧౭ సంసారజిహాస ... ,,

౧౮ చతుష్షష్టికళలు ... ,,

—* శివ సర్గము *—

శ్రీరామాయణ కథారంభము ... ౩౮౬

అయోధ్యాపుర వర్ణనము .. ౩౯౩

—* ఐవ సర్గము *—

దశరథమహారాజ గుణవర్ణనము ... ౩౯౯

అయోధ్యాపుర జనవర్ణనము .. ౪౦౩

నాస్తికుడు లేనియెడల జాబాలి నాస్తికవాది మెల్లు చేసెనని ప్రశ్నము - ఉత్తరము } . ౪౦౭

పాదాంతసంధివిషయము ... ౪౦౯

అతిథినిరూపణము .. ౪౧౩

బాహ్లికాదిదేశనిరూపణము ... ౪౧౫

భద్రాదిగజవివరణము ... ౪౧౭

మంత్రుల లక్షణమునగుటించి ... ౪౨౪

—* ూవ సర్గము *—

దశరథుడు తన పుత్రహీనతకు విషాదపడుట ... ౪౨౬

అపుత్రకవిచారము ... ౪౨౯

దశరథుడశ్వమేధయాగముఁ జేయ దొంబుట ... ౪౩౪

—* ౯వ సర్గము *—

దశరథునకు సుమంత్రుడు సనత్కుమారవచనంబులఁ దెల్పుట } .. ౪౪౦

—* ౧౦వ సర్గము *—

సుమంత్రుడు దశరథునకు ఋశ్యశృంగు చరిత్ర దెల్పుట } ... ౪౪౬

దీర్ఘబ్రహ్మచర్యము - వాసప్రస్థము - సన్న్యాసము నిషిద్ధము లగుట } ... ౪౫౪

వేశ్యాస్పర్శాదులనలనఁ దపోహాని కలిగియుండ ఋశ్యశృంగుడు పొలిమేర నడుగుపెట్టినంత మాత్రమున వర్షించెననుట యెట్లు యుక్తము? } ... ౪౫౬

ప్రత్యుత్తరము ... ౪౫౭
బ్రహ్మహత్యకుఁ బ్రాయశ్చిత్తమపరిత్యాజ్యమనుట ... ౪౫౭

—* ౧౧ వ సర్గము *—

చంపానగరము .. ౪౬౧
వసిష్ఠాదులు తపమకుఁ బెలిసిన దశరథునకు సంతానప్రాప్తి విషయమై యిన్ని దినా లేలదాఁచిరి? ఇప్పుడైనను దాముచెప్పక సుమంత్రునిచేఁ జెప్పింపనేల? ... ౪౬౪
దానికి పరిహారము ౪౬౫
దశరథుఁడు ఋశ్యశృంగునిఁ దోడితేఁ బయనించుట .. ,,
దశరథుఁడు ఋశ్యశృంగునితో నయోధ్యఁ బ్రవేశించుట ... ౪౬౯

—* ౧౨ వ సర్గము *—

దశరథుఁ డశ్వమేధయాగము సేయఁ బ్రయత్నించుట ... ౪౭౦

—* ౧౩ వ సర్గము *—

వసిష్ఠుఁడు యజ్ఞసంభారముల సిద్ధముచేయించుట ... ౪౭౪
వసిష్ఠుఁడు రాజులను బిల్వ సుమంత్రుని నియమించుట ... ౪౭౩
యజ్ఞంబుచూడ నానాదేశపురాజులయోధ్యకు వచ్చుట ... ౪౭౭

—* ౧౪ వ సర్గము *—

అశ్వమేధయాగప్రారంభము .. ౪౭౯
శ్రీమణశ్శృంగము బుద్ధుఁడు పుట్టకముందుండియున్నదగుట .. ౪౮౨
యూపస్తంభపరీక్ష ౪౮౭

—* ౧౫ వ సర్గము *—

దశరథుఁడు పుత్రకామేష్టిచేయుట ... ౪౯౦
దేవతలు రావణుఁడుపెట్టు సంకటములు బ్రహ్మతో విన్నవించుట ... ౪౯౧
శ్రీవిష్ణుమూర్తి దేవతలకుఁ బ్రత్యక్షమగుట ... ౪౯౪
విష్ణుశబ్ద నిర్వచనము ... ౪౯౬
విష్ణువుతో దేవతలు తమ సంకటములు విన్నవించుట. ౪౯౯
విష్ణుమూర్తి దేవతల కభయ మిచ్చుట ... ౫౦౩
కౌసల్యాదశరథుల పూర్వజన్మవృత్తాంతము ... ౫౦౬
సపరివారుఁడై సపరికరముగ విష్ణువవతరించె ననుట ... ౫౦౯

—* ౧౬ వ సర్గము *—

దేవతలు విష్ణువును మానవావతార మెత్తఁ బ్రార్థించుట ... ౫౧౧

శ్రీరామాది జననములకు శేషస్సు కారణము కాదనియు వారి దేహము లపాకృతము లగుట	...	౫3౬
దశరథుఁడు తన భార్యలకుఁ బాయసముఁ బంచి యిచ్చుట	...	౫3౮
పాయసభాగవివరణము	...	౫౪3

—* ౧౭వ సర్గము *—

బ్రహ్మ దేవతలకు వానరుల సృజింప నియమించుట	...	౫౪౪
వానరోత్పత్తి వివరణము	...	౫౪౮
శివుఁడు రావణుఁడు పక్షపాతి యనుట	...	౫౫౧
వానరసృష్టిసందర్భమున పరస్పరవిరుద్ధములగు సూర్చిన యాక్షేపసమాధానములు	...	౫౫౯

—* ౧౮వ సర్గము *—

శ్రీకౌశల్యాదేవి గర్భము ధరించుట		౫౬3
శ్రీభగవదవతారఘట్టము		౫౬౬
అఖండము, అపరిచ్ఛేద్యము నగు భగవన్మూర్తి నాలుగు ఖండములుగ నెట్లయ్యెను - సమాధానము	...	౫౭౫
శ్రీరాముని శైశవవర్ణనము		౫౭౯
రాజకుమారగుణవర్ణనము		౫౮౫
విశ్వామిత్రుఁడు దశరథుని జూడనచ్చుట		౫౯3
దశరథుఁడు విశ్వామిత్రునిరాకకుఁ గారణమడుగుట		౫౯౭

—* ౧౯వ సర్గము *—

విశ్వామిత్రుఁడు దశరథునకుఁ దనరాకకుఁ గారణముఁ జెప్పుట		౬౦౦
విశ్వామిత్రుఁడు శ్రీరామునిఁ దనతోఁ బంపుమని దశరథు నడుగుట		౬౦౭
'ఏనెఱుంగుదు రాజేంద్ర' పద్యవ్యాఖ్యానము		౬౦౫

—* ౨౦వ సర్గము *—

శ్రీరామునిఁ బంపఁజాలక దశరథుఁడు పరితపించుట	...	౬౧౧
రామవయోవిచారము	...	౬౧3
దశరథుఁడు విశ్వామిత్రుని యజ్ఞవిఘ్నకరులగు రాక్షసులనృత్తాంత మడుగుట		౬౨౪
దశరథుఁడు శ్రీరాములను బంప నిరాకరించుట	..	౬౨౫

—* ౨౧ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు దశరథునిఁ బ్రేఁగోపించుట	...	౬౨౯
వసిష్ఠుఁడు దశరథునకు శ్రీరామునిఁ బంపుమని బోధించుట	...	౬౩౨

—* ౨౨ వ సర్గము *—

దశరథుఁడు రామలక్ష్మణుల విశ్వామిత్రునెంట నంపుట	...	౬౩౬
పూవుఁబోఁడి శబ్దసాధుత్వవిచారము	...	౬౩౯
విశ్వామిత్రశబ్దార్థము	...	౬౪౧
విశ్వామిత్రుఁడు రామునకు బలాతిబల లనువిద్యల నిచ్చుట	...	,,
యోజనశబ్దార్థము	...	౬౪౩
బలాతిబలమంత్రము	...	,,

—* ౨౩ వ సర్గము. *—

అరుణోదయమైన పిదప నిదురింపరాదనియు నట్లు నిదురించినఁజేయవలసిన ప్రాయశ్చిత్త వివరణము	...	౬౪౨
కౌసల్యాసుప్రజా యనుటకు గారణములు	...	౬౪౯
నిద్రలేవఁగనే చేయవలసినవిధి	...	౬౫౧
విశ్వామిత్రుఁడు రామునకు నంగదేశవృత్తాంతముఁ దెల్పుట		౬౫౩

—* ౨౪ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు రామునకు సరయూవృత్తాంతముఁ దెలుపుట	...	౬౫౬
గాయత్రివివరణము	...	,,
విశ్వామిత్రుఁడు రామునకు మలద కరూశముల వృత్తాంతము చెప్పుట		౬౬౦
ఇంద్రునకు బ్రహ్మహత్య యెట్లువచ్చెను?	...	౬౬౧
విశ్వామిత్రుఁడు రామునకుఁ దాటకావృత్తాంతముఁదెలుపుట	...	౬౬౩

—* ౨౫ వ సర్గము *—

తాటక నగస్త్యుఁడు శపించుట	...	౬౬౪
తాటకను జంప విశ్వామిత్రుఁడు రామునికి బోధించుట	...	౬౬౭
శ్రీరామచంద్రమూర్తి తాటకను జంపుట దోషము గాదనుట	...	౬౭౧

—* ౨౭ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు శ్రీరామునకు దివ్యాస్త్రంబు లొసంగుట ... ౬౭౮
అస్త్రమంత్రములు ... ,,
బ్రహ్మాస్త్రము - దండచక్రము - కాలచక్రము - విష్ణు చక్రము - బ్రహ్మశిరము ... ౬౭౧
నారాయణాస్త్రము - పాశుపతాస్త్రము ... ౬౮౧

—* ౨౮ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు శ్రీరామున కుపసంహారాస్త్రము లొసంగుట ౬౮౩
శ్రీరామున కుపసంహారాస్త్రదేవతలు ప్రత్యక్షమగు ౬౮౩

—* ౨౯ వ సర్గము —

శ్రీరామునకు విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమవృత్తాంతము దెలుపుట ౬౮౭
కశ్యప శబ్దార్థము ... ౬౮౮
యాగ మనఁగా నేమి? ... ౬౮౯
తనయందనన్యభక్తిగల బలి నెట్లు విష్ణువు చెఱుపఁడల పెట్టె ననుటకు సమాధానము ౬౯౧
పరిణామవాదము - వివర్తవాదము వీని విచారము ... ౬౯౭

—* ౩౦ వ సర్గము —

శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రయాగసంరక్షణం బొనర్చుట ౭౦౦
శ్రీరాముఁడు మారీచునిఁ బాఱఁదోలి సుబాహువును వధించుట ౭౦౩

—* ౩౧ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను మిథిలానగరమునకుఁ దోడ్కొనిపోవుట ౭౦౫

—* ౩౨ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు తనవంశకథ శ్రీరామునకుఁ జెప్పుట ... ౭౧౨
కుశనాభ పుత్రికల వృత్తాంతము ... ౭౧౫
ముఖ - హస్త - మనోవక్షులగు బ్రాహ్మణుల కీలియుంమ శాపశక్తి లేదనుట ౭౧౯

—* 33 వ సర్గము *—

కుశనాభసుతలు తమ్ముఁ బవమానుఁ డనమానించుటఁ దండ్రికిఁ దెల్పుట ... ౭౨౧

బ్రహ్మదత్తు చరిత్రము ... ౭౨౫

తపోవిశేషమున నగ్న్యస్త్రాదులనే బూర్వులు సంతానము గని రనుట ... ౭౨౬

—* 5౪ వ సర్గము *— ౭౨౮

ఎంతటి మహాత్ములయినను భగవత్సేవ యథాశక్తి చేయుట కర్తవ్య మని ... ౭౩౦

రాత్రి నర్ణనము ... ౭౩౧

—* 3౫ వ సర్గము *—

శ్రీరాములు గంగానదీవృత్తాంతము విశ్వామిత్రున్ని డుగుట ... ౭౩౬

—* 3౬ వ సర్గము *—

గంగ త్రిపథగ యైనవృత్తాంతము శ్రీరామునకు విశ్వామిత్రుఁడు దెల్పుట ... ౭౩౯

పార్వతీదేవి దేవతల శపించుట ... ౭౪౫

—* 3౭ వ సర్గము *—

కుమారస్వామి జనచరిత్రము ... ౭౪౬

శ్రీకుమారస్వామి జనన ము ... ౭౫౧

—* 3౮ వ సర్గము *—

సగరచక్రవర్తి వృత్తాంతప్రారంభము ... ౭౫3

సగరుఁడు జ్యేష్ఠపుత్రుఁడగు నసమంజుని నెగ్గువడి లెనని ధర్మసందేహము ... ౭౫౭

సిద్ధాంతము ... ౭౫౮

రాజునకు ముఖ్యధర్మ మేది? ప్రజాపాలన మనుట ... ౭౫౯

A Page from Indo-Egyptian History (By B Das, M. L A) ... "

Aryan Conquest of Egypt ... ౭౬౦

Indo-Egyptian Relations . ౭౬౧
Aryan Civilisation older than Egyptian ... ౭౬౨

— ౩౯ వ సర్గము —

సగరుఁ డశ్వమేధముసేయ నింద్రుఁడు యజ్ఞాశ్వ మపహరించుట } ౭౬౩
ఆర్యావర్తసుధ్యదేశ వివరణము ... ,,
సగరకుమారు లశ్వము నిమిత్తమై భూమిని ప్రవ్వుట ౭౬౫
దేవతలు బ్రహ్మతో సగరకుమారులవలని రాయిడి విన్న వించుట } ౭౬౭

— ౪౦ వ సర్గము —

బ్రహ్మకల్ప వివరణము ... ౭౬౯
సగరకుమారులు కపిలుని కోపాగ్నిచే భస్మీభూతు లగుట ౭౭౧

— ౪౧ వ సర్గము —

అంశుమంతుఁడు యజ్ఞాశ్వమును వెదకఁబోవుట ... ౭౭౪
పితృవ్యులకై సగరు నంశుమంతుని గరుసుం డూరార్చుట ... ౭౭౬
చండాలాదులచే దుష్కృతము నంది పాపులకు గింగోడికముచే దుష్కృతములు, కర్మములు చేయవలెఁ } ... ౭౭౮

— ౪౨ వ సర్గము —

భగీరథుఁడు గంగ _ తెంబుచేయుట .. ౭౮౧

— ౪౩ వ సర్గము —

గంగ రుద్రజటాజూటంబునఁ గిరుగుఁబడుట ౭౮౪
గంగ పవిత్రత్వమునకు కారణము . ౭౮౬

— ౪౪ వ సర్గము —

భాగీరథి ఆకాశగంగయే. ఆకాశమునుండియే భూమికి వచ్చెను. అట్లుండ సుర లాకాశమందే మునుఁగక భూస్పర్శయైనపిమ్మట నేల యట్లుచేసిరని సందేహము — సమాధానము ... ౭౯౦
జహ్నుఁడు గంగాజలముల నెల్ల ద్రావుట ... ,,
జహ్నువంశ వివరణము ... ౭౯౧
భగీరథునకు బ్రహ్మ ప్రత్యక్షమగుట ... ౭౯౩

గంగను గుఱించి యోగవిషయము	...	౭౯౩
గంగకు దక్షిన నదులవలె రజస్స్వలాదోషము లేదనియు నెప్పుడైన సను నందు స్నానము చేయవచ్చుననియు		౭౯౪
గంగా మాహాత్మ్యకథనము		౭౯౬

—* రఁగి వ సర్గము *—

శ్రీరాములు విశ్వామిత్రుని విశాలానగరవృత్తాంత మడుగుట		౭౯౮
శివుఁడు హాలాహలము స్రింగుట	...	౮౦౦
క్షీరసముద్రమున ధన్వంతరి లోనగువా రుదయించుట	.	౮౦౧
ఔర్వునకునై న దుర్వాస శాపవృత్తాంతము - సముద్ర మథనమును గుఱించిన యోగరహస్యవివరణము	...	౮౦౪

—* ర౬ వ సర్గము *—

దితి యింద్రునిఁ జంపుకొడుకునకై వ్రత మనుష్ఠించుట		౮౦౫
దితి నిద్రావిషయకచర్చ	...	౮౦౮

—* ర౭ వ సర్గము *—

సప్తమరుత్తుల యుత్పత్తి	.	౮౧౦
సప్తవాయువివరణము	...	౮౧౧
శ్రీరాములకు విశ్వామిత్రుఁడు విశాలాదేశవృత్తాంతముఁ దెల్పుట		౮౧౩
సుకేశనాశకథనము	.	౮౧౪

—* ర౮ వ సర్గము *—

సుమతి విశ్వామిత్రుల సంభాషణము	..	౮౧౪
గౌతమాశ్రమ వృత్తాంతప్రారంభము	. .	౮౧౭
గౌతమశబ్దార్థము	...	,,
గౌతముఁడహల్యను, నింద్రుని శపించుట	. .	౮౧౯
అహల్య శిలగా నయ్యె ననుట వాల్మీకిమతముగా దని	..	౮౩౦
జారత్వదోషమునకుఁ బ్రాయశ్చిత్తము	...	౮౩౧

—* ౪౯ వ సర్గము *—

గౌతముని తపస్సు చెఱుచుట యెట్లు దేవకార్యమగు నని ప్రశ్నము	..	౪-౨౫
అహల్యాశాపమోక్షణము	...	౪-౨౭
ఇంద్రుఁడహల్యాజారుఁ డను విషయమున Maxmuller's History of Sanskrit Literature 530 P	.	౪-౨౮

—* ౫౦ వ సర్గము *—

శ్రీరామాదులు మిథిలకుఁ బోవుట	..	౪-౩౯

—* ౫౧ వ సర్గము *—

రేణుకావృత్తాంతము	..	౪౩౨
శ్రీరాములకు శతానందుఁడు విశ్వామిత్ర పూర్వ వృత్తాంతముఁ దెల్పుట	..	౪౩౪
పట్టణశబ్ద సాధుత్వవిచారము	.	౪౩౫

—* ౫౨ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు వసిష్ఠు నాశ్రమంబునకుఁ బోవుట		౪౩౬
వసిష్ఠుఁడు విశ్వామిత్రునకు విందుసేయుట	...	౪౩౮

—* ౫౩ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు తనకుఁ గామధేనువు నిమ్మని వసిష్ఠు నడుగుట		౪౪౦

—* ౫౪ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు కామధేనువును బలాత్కరించి పట్టుకొని పోవుట		౪౪౩
కామధేను కల్పిత సైన్యముచే విశ్వామిత్ర సేన నాశన మగుట	. .	౪౪౫

—* ౫౫ వ సర్గము *—

వసిష్ఠ విశ్వామిత్రుల యుద్ధము	...	౪౪౯

—* ౫౬ వ సర్గము *—

వసిష్ఠవిజయము గాయత్రీవిజయమే	...	౪౫౪

వసిష్ఠ విశ్వామిత్రులయుద్ధము ఆత్మఅనాత్మల యుద్ధ మనుట ... ౪౫౪

—* ౫౭ వ సర్గము *—

త్రిశంకూపాఖ్యానము ౪౫౭

—* ౫౮ వ సర్గము *—

త్రిశంకుఁ డను పేరువచ్చుటకు కారణము ౪౬౧
దైవపౌరుషములవిచారము ౪౬౩

—* ౫౯ వ సర్గము *—

బ్రాహ్మణున కయాచ్యయజన మంగీకార్య మనుట ... ౪౬౬

—* ౬౦ వ సర్గము *—

విశ్వామిత్రుఁడు త్రిశంకుని స్వర్గమున కనుచుట ... ౪౬౯

—* ౬౧ వ సర్గము *—

శునశ్శేపోపాఖ్యానము ... ౪౭౪
మగబిడ్డల నమ్మరాదను న్యాయమొఱిగిన ఋచీకుఁడు శునశ్శేపు నెట్టలనమ్మెనని దానికి సమాధానము ... ౪౭౬

—* ౬౨ వ సర్గము *—

శునశ్శేపుఁడు విశ్వామిత్రుని శరణు జొచ్చుట .. ౪౭౭
శరణాగతరక్షణవ్రతే విశేష వివరణము .. ౪౭౮
తల్లిదండ్రుల ధిక్కరించుట మహాదోషము అనుట ... ౪౮౦

—* ౬౩ వ సర్గము *— ౪౮౩

విశ్వామిత్రుఁడు మేనకను మోహించుట .. ౪౮౩
పండితులు స్త్రీలవిషయమునఁ బ్రమాదపడరా దనుట ... ౪౮౪
కండుని చరిత్రము ... ౪౮౬
'లోపడు' శబ్దవిచారము ... ౪౮౭
విశ్వామిత్రుఁడు మహర్షి యగుట ... ౪౮౯

—* ౬౪ వ సర్గము *—

రంభ విశ్వామిత్రుని తపఃభఙ్గ మొనరించబోవుట ... ౪౯౧
విశ్వామిత్రుఁడు రంభను శిలగా శపించుట ... ౪౯౩

జితేంద్రియుఁడగుట - యోగమార్గముకంటె భక్తి మార్గమే శ్రేష్ఠమనుట	...	౮౯3
తపస్సిద్ధికి జితేంద్రియత్వ మావశ్యకమగుట	.	౮౯౪
—* ౬౫ వ సర్గము *—		
విశ్వామిత్రుఁడు ఘోరతపంబు సేయుట	...	౮౯౪
బ్రహ్మ విశ్వామిత్రునకు బ్రహ్మర్షిత్వ మిచ్చుట	...	౮౯౭
శిష్యుఁడు గురుపరంపర గురుమాహాత్మ్యము తెలిసి కొనవలయు ననుట	...	౮౯౯
బ్రహ్మనిందన కపచారముచేసిన సర్వకార్యములు విఘ్నములగును, కఠినప్రాయశ్చిత్తముచే గాని యాదోషము పోదనుట	...	,,
—* ౬౬ వ సర్గము *—		
విశ్వామిత్రుఁడు జనకునితో రామలక్ష్మణులకు శివుని వింటిం జూపు మనుట	. .	౯౦౧
—* ౬౭ వ సర్గము *—		
జనకుఁడు రామలక్ష్మణులకు శివువింటిని చూపుట		౯౦౫
శ్రీరాముఁడు హరువిల్లు విరుచుట		,,
జనకుఁడు దశరథునొద్దకు దూతలఁ బంపుట		౯౦౭
—* ౬౯ వ సర్గము *—		
జనకుండు దశరథుతోఁ గుశల ప్రశ్న సేయుట	...	౯౦౪
—* ౭౦ వ సర్గము *—		
వసిష్ఠుఁడు జనకునితో సూర్యవంశక్రమంబుఁ దెలుపుట	...	౯౦౭
—* ౭౧ వ సర్గము *—		
జనకుఁడు వసిష్ఠునకు నిజవంశక్రమముఁ జెప్పుట	...	౯౨౪
—* ౭౨ వ సర్గము *—		
గోదానవివరణము	...	౯౨౬
—* ౭3 వ సర్గము *—		
యుద్ధాజిత్తు దశరథుఁ జూడవచ్చుట	...	౯3౨

సీతాకల్యాణఘట్టము ... ౯౩౫

శ్రీసీతావివాహవిషయ చర్చ ... ౯౪౭

—* ౭౪ వ సర్గము *—

దశరథునకు మార్గంబున నవశకునము లగుట ... ౯౫౨

పరశురాముఁడు శ్రీరాములఁ జూడవచ్చుట ... ౯౬౦

—* ౭౫ వ సర్గము *—

దశరథుఁడు పరశురాముని శమింపఁ బ్రార్థించుట ... ౯౬౨

శైవవైష్ణవ ధనస్సుల వృత్తాంతము ... ౯౬౩

—* ౭౬ వ సర్గము *—

శ్రీరాముఁడు పరశురాముని ధిక్కరించి నిస్తేజుం జేయుట ... ౯౭౩

పరశురాముఁడు తనపుణ్యలోకంబుపై సంక్రమింపఁ బ్రార్థించుట ... ౯౭౭

—* ౭౭ వ సర్గము *—

పరశురాముఁడు పోయినవార్తఁ దెలిపి శ్రీరాముఁడు తండ్రినిఁ బ్రయాణము సేయఁ గోరుట ... ౯౮౦

దశరథుఁడు లయోధ్యాపురిఁ బ్రవేశించుట ... ౯౮౧

శ్రీసీతారాములు స్వపురంబున సుఖంబు లనుభవించుట ... ౯౮౩

బాలకాండము ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాల, బెజవాడ.

శ్రీ రామచంద్రాయ నమః.
శ్రీమతే రామానుజాయ నమః.
శ్రీ హయగ్రీవపరిసన్న.
శ్రీ శారదాయై నమః.

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణక్షీరార్ణవ మందరము.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం।
ప్రసన్నవదనం ధ్యాయే, త్సర్వవిఘ్నోపశాంతయే॥
యస్య ద్విరదవక్త్రాద్యాః, పారిషద్యాః పరశ్శతమ్,
విఘ్నం నిఘ్నంతి సతతం, విష్వక్సేనం త మాశ్రయే.
కూజంతం రామరామేతి, మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం, వందే వాల్మీకికోకిలమ్.
వాల్మీకే ర్ముఖసింహస్య, కవితావనచారిణః,
శృణ్వన్ రామకథానాదం, కో న యాతి పరాం గతిమ్.
యః పిబన్ సతతం రామ, చరితామృతసాగరమ్,
అతృప్త స్తం మునిం వందే, ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం, మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలా, రత్నం వందే ఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం, జనకీశోకనాశనమ్,
కపిశ మక్షహంతారం, వందే లంకాభయంకరమ్.

శ్లో॥ మనోజవం మారుతతుల్యవేగం, జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం, శ్రీరామదూతం శిరసా నమామి.
ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం, య శ్శోకవహ్నిం జనకాత్మజాయాః,
ఆదాయ తే నైవ దదాహ లంకాం, నమామి తం ప్రాంజలి రాంజనేయం.
ఆంజనేయ మతిపాటలాననం, కాంచనాద్రికమనీయవిగ్రహమ్.
పారిజాతతరుమూలవాసినం, భావయామి పవమాననందనమ్,
యత్ర యత్ర రఘునాథకీర్తనమ్, తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్,
భాష్పవారిపరిపూర్ణలోచనం, మారుతిం నమత రాక్షసాంతకమ్.

వేదవేద్యే పరే పుంసి, జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసా దాసీత్సాక్షా ద్రామాయణాత్మనా.

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం,
సీతాపతిం రఘుకులాన్వయరత్నదీపం,
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం,
రామం నిశాచరవినాశకరం నమామి.
నైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే,
మధ్యే పుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం,
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్॥
రామాయ రామభద్రాయ, రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ, సీతాయాః పతయే నమః॥
నమస్తే పరమకల్యాణ, నమస్తే విశ్వమంగళ,
నమస్తే వాసుదేవాయ, రఘూణాం పతయే నమః॥

శ్రీమదాంజనేయపటలము.

శ్లో॥ శ్రీరాఘవాంఘ్రిసరసీరుహభృంగరాజం,
సీతామనఃప్రియవచోనిచయామృతమోదమ్,
కారుణ్యపూర్ణహృదయం ముదితాంతరంగం,
భక్తాళిరక్షణగుణం హనుమంత మీడే.
యోఽహస్కరస్య సవిధే వివిధార్థసేతీ,
మామ్నాయకోటి మతిశాతమనోవిలాసాత్,
శిష్యాగ్నైవ గతవాఁ శ్రితబోధనార్థం,
తం బ్రహ్మచారిణ మహం హనుమంత మీడే.

శ్లో॥ యో రామకార్యకరణే సకలప్రచారః, తద్రామకీర్తనపటిష్ఠవచోభిరామః,
తత్తత్త్వజల్పనపర స్తదతిప్రపన్నః, తం భక్తబోధనఘనం హనుమంత మీడే.

శ్లో॥ ప్రాణావశిష్టరఘునాథసహోదరస్య,
ప్రాణప్రయోజనపితామహ మాషధేభ్యః,
బ్రహ్మేంద్రరుద్రపరమాద్భుతకార్యచర్యం,
భక్తౌఘబోధనఘనం హనుమంత మీడే.

శ్లో॥ య స్తత్త్వవేత్తా రఘునందనస్య, య స్తత్త్వబోద్ధా రఘునందనస్య,
య స్తత్త్వయోక్తా రఘునందనస్య, తం దేవదేవం హనుమంత మీడే.

శ్లో॥ యో భూద్రసాయనమహాగమపారదృశ్వా,
యో భూదనంతగుణగానకళాప్రపూర్ణః,

యో భూ సఖండఫలతారకనత్వవేదీ,
తం దేవదేవ మసఘం హనుమంత మీడే.

శ్లో॥ నవవ్యాకరణాన్యాన, స్వధ్యాయో జితేంద్రియం,
లంకాలంకారిలుంటాకో, హనుమాన్ పాతు మాం సదా.

శ్లో॥ శ్రీరామాయణమూలమంత్ర మఖిలం యో వేత్తి బోద్ధుం జపన్,
శ్రీరామాయణధర్మతంత్ర మఖిలం యో వేత్తి వక్తుం పరన్,
శ్రీరామాయణగృహ్యసూత్ర మఖిలం యో వేత్తి కస్తుంవసన్,
తం దేవం హనుమంత మంచితధియం ధ్యాయామి శుద్ధాత్మనే.

శ్లో॥ రక్షశ్శిఖరిపాకారం, సౌమ్యరూపం శాంతమానసం,
రామానుగ్రహముద్రాకం, భజేహం బ్రహ్మచారిణం.

శ్లో॥ స్వామిన్ తవ కృపైకాస్తు, కృపైకాస్తు మయి ప్రభో,
మయీతి కాంక్షయా నిత్యం, భగవన్ త్వాం నమామి భజే.

శ్లో॥ న యాచే సంపత్తిం లక్ష్మీం, న యాచే స్వాధ్యాయం బలమ్,
యాచే తవ దియాం శ్రీమన్, చిత్తశుద్ధిప్రసాదనిమ్.

శ్లో॥ జ్ఞానాజ్ఞానకృతాన్ దోషాన్, సంహర్తుం శక్తిరస్తి తే,
భవ్యమార్గగతిం దాతుం, భగవన్ శక్తిరస్తి తే.

శ్లో॥ ఆంజనేయపటలం మహాత్మభి, ర్భావితం బహుఫలప్రదాయకమ్,
రామచంద్రకరుణారసాశ్రయం, యం పఠేత్ స భవతి స్వయం సుధీః.

శ్రీ రామరక్షామంత్రము.

శ్లో॥ శిరో మే రాఘవః పాతు, ఫాలం దశరథాత్మజః
కౌసల్యేయో దృశౌ పాతు, విశ్వామిత్రప్రియశ్శ్రుతే. ౧
ఘ్రాణం పాతు మఖత్రాతా, ముఖం సౌమిత్రివత్సలః,
జిహ్వాం విద్యానిధిః పాతు, కంఠం భరతవందితః. ౨
స్కంధౌ దివ్యాయుధః పాతు, భుజౌ భగ్నేశకార్ముకః
కరౌ సీతాపతిః పాతు, హృదయం జామదగ్న్యజిత్. ౩
మధ్యం పాతు ఖరధ్వంసీ, నాభిం జాంబవదాశ్రయః,
సుగ్రీవేశః కటిం పాతు, సక్థినీ హనుమత్ప్రభుః. ౪
జానునీ సేతుకృత్పాతు, జంఘే దశముఖాంతకః,
పాదౌ విభీషణశ్రీదః, పాతు రామోఖిలం వపుః. ౫

ఈమంత్రములకు వ్యాఖ్యానముగ ఎసంత్రరామాయణ మనుపేర లక్ష్మణార్యులను మహానుభావుడు ఋగ్వేదములోనుండి 1918 ఋక్కులను గ్రహించి యవి

రామాయణకల్పవృక్షమున కంకురము లని విశదీకరించెను. కృత్యాదియం దాయన చేసినస్తోత్రమువలన నీమంత్రతత్త్వతత్త్వము తెలియఁగలదు.

శ్లో॥ రామాయణద్రుమం నౌమి, రామరౌహీనవాంకురమ్,
గాయత్రీబీజ మామ్నాయమూలం మోక్షమహాఫలమ్.

దీనిని వివరించు భాగ్యము వ్యాఖ్యాతకుఁగలదేని గాయత్రికి వేదమునకు రామాయణమునకుఁగల సంబంధము సౌష్ఠవోద్వేదమును రామాయణరూపమున వాల్మీకి వచించె నను నగస్త్యసంహితోక్తికిఁ గారణము స్పష్టపడును.



శ్రీ:.

శ్రీ సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీ హయగ్రీవపరబ్రహ్మణే నమః.

శ్రీ శారదాయై నమః.

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణము.

బాలకాండము.

ఇష్టదేవతాస్తుతిః.

శ్లో॥ జ్ఞానానందమయం దేవం, నిర్మలస్ఫటికాకృతిమ్
ఆధారం సర్వవిద్యానాం, హయగ్రీవ ముపాస్మహే.

మహిజాధిపుండు, జడిఁచేఁ జేవనివిధాత, నిర్ఝరీ
యోమరిభూరుహాంబు, సముఁదారివిదారణశీలి, భక్తవా
రామృతదాత, సంభృతశి, రాసకరాంబుజుఁ, డొంటిమిట్ట శ్రీ
రాముఁ డమాయనర్తనుఁడు, రక్తిగ్రహించుత మన్నమస్కృతుల్.౧

మందరము

కం॥ నారదవాల్మీకిమలజ, భారతులకు మ్రొక్కి రామభద్రకథాసా
రంబును మథియించెద, శ్రీరామకృపామృతంబుఁ, జేకొన విబుధుల్.

కం॥ మునుపటి వ్యాఖ్యాతలకున్, వనజభవునిసతికి మౌని, వాల్మీకునకున్
జనకజకున్ రామునకున్, హనుమంతుని కెరఁగి భక్తి, వ్యాఖ్యానింతున్.

సీ॥ ఇరువదిరెండవ॥యేఁట మా పినతండ్రి, రామాయణం బను॥గ్రహముచేసె
నావెంటనే వచ్చి ॥ నావీటికిని దాను, కంపసముద్రని॥కాయి వృద్ధు
చేట్లూరి శ్రీనార॥సింహసద్గురుఁడు శ్రీ, వైష్ణవమణి సాధు॥నర్హనండు
నిష్కామచిత్తుండు ॥ నిర్మలచరితుండు, నాకుజాతునకును ॥ నారిదుండు
పోలె శ్రీరామమంత్రంబుఁ॥బూనిపలికె, మఱియు నాద్యాదిలక్ష్మిస॥మంత్రయంత్ర
తంత్రముగ నుపదేశించె ॥ దయచెలంగ, నట్టిగురుల కొనర్తు సా॥ష్టాంగనతులు.

గీ॥ బాలకుఁడరిక్తహస్తుఁడఁ ॥ బదియు మీఁద, నైదురూప్యంబులను నేను॥నాదుతల్లి
తోడ దేహము పోషించు॥వాఁడ నగుట, సాహ్యమొకలవమేనియుఁ॥జలుపలేదు
ఎట్టిశిష్యుఁడ ఛీ, ఛి, నా॥దేమి బ్రీదుకు, సాధువర్తనుఁ డగునట్టి ॥ సద్గురునకు
నర్హమగు కార్య మాపుణ్యుఁ ॥ డాచరించె, ఋుద్రచారిత్రుఁ డైన శి॥ష్యునకుఁ దగిన
గతిని నడపించె ననుఁ రామా॥కాంతుఁ డకట, జనకులకుఁ బరిచర్యా॥చార్యసేవ
సలుపసట్టి మహాఘుంబు ॥ దలఁగిపోవ, జానకీరామసేవను ॥ జలుపువాఁడ
వారె జననియు జనకుండు ॥ వారె గురులు.

క౦॥ గురువులకు గురుఁడు తానై, పరమగురుండైన రామ॥భద్రగురుఁ శ్రీ
ధరణీతనయాయుక్తునిఁ, గరములు జోడించి వ్రాలి ॥ కావింతు నతుల్.

సీ॥ అఱువదిపైఁ దొమ్మి ॥ దరుగఁగ నేడులు, సాహసించితిని న॥సాధ్యకృతికి
నెట్లగునో యని ॥ యేలసందేహింప, సర్వమునకు రామ॥చంద్రవిభుఁడె
కలఁ డారమేశసం॥కల్పంబె కొనసాగు, నఱువదిగడియ ల॥హర్నిశమ్ము
జానకీశ్వరపద॥సారసంబుల నిల్ప, స్వాంతంబు లభియించె ॥ సాధనంబు
చెలియ లున్నది సీతమ్మ ॥ సేవసేయ, సుజనవినతుండు యామ॥ర్తిసుబ్బ సుకవి
మందరధురంధరక్రియ ॥ మాధవునకు,వైన తేయునివిధమున॥బాసటయ్యె.

క౦॥ నాకును సధర్ములగు నా, లోకులకుఁ ముదముఁగూర్ప ॥ లోలాత్ముఁడనై
యీ కార్యంబును బూనితి, చేకొనఁడీ బుధులు కినుక॥సేయక కరుణఁ.

క౦॥ శ్రుతికి విరుద్ధముఁ బలికెడి, స్మృతులు ప్రమాణములుగాని॥రీతిని వల్మీ
కతనయకృతికి విరుద్ధపుఁ, గృతులు ప్రమాణములుగా గ్రహి॥ంపఁగ నేరఁ.

క౦॥ కనుఁగొని పంచాంగంబులఁ, జనుసే సవరింపఁ జుక్క॥చాలును దివి, నా
ధునికకృతుల్ గని యాదిమ, ఘనకృతి కర్థంబుఁ బలుకఁ ॥ గార్యంబగునే?

క౦॥ కుప్పించి యెగసి క్రోతులు, తెప్పున సంద్రంబు దాఁటుఁ ॥ దెగిమందరి మే
ల్తిప్పలఁ బడి మథియించుటఁ, దప్పక తద్గాధ మెఱిఁగె ॥ దైవము కరుణఁ.

క౦॥ మునుపటి వ్యాఖ్యానంబులు, గనఁగొని తత్త్వజ్ఞజనుల ॥ కరుణం గని భూ
తనయాపతి ప్రేరించిన, యనువున వచియింతు నతఁడె ॥ యాచార్యుఁడుగఁ.

గీ॥ పూర్వకృతులను బరియించి ♦ బుద్ధితెలిసి, స్వప్రతిష్ఠకు లేదని ♦ వదరునట్టి
వానికంటెఁ గృతఘ్నుండు♦వానికంటె, మాయలాఁడును గలుగునే హ్మాతలమున?

కం॥ అమృతత్వ మఖిలషించిన, సుమనస్సులు దీనిఁ గనుఁడు ♦ శుద్ధమతిఁ దుఃఖములఁ మునుఁగంగోరిన, విమనస్కులు పొండు దవ్వు ♦ వీన కిద్దానిఁ.

గీ॥ తప్పు లెన్నఁగనైనను ♦ దెప్పనైన, దీనికీర్తినిఁ జెఱుపంగఁ ♦ బూనియైనఁ
జదివి లేదని కల్లాడు ♦ జనుననైన, నండలి ఘటంతు నిదె యసూ♦యా శ్మకునకు.

కం॥ భాషాజ్ఞానముకొఱయగు, దోషారత్నములు పూరు♦పోశ్వరములు సం
తోషింప విశదఫణితి న, శేషము నెఱిఁగింతు భక్తి♦స్థిరపడెడుక్రియఁ.

గీ॥ నాకుజాతునికృతిఁ బ్రొద్దు♦పోకచదువు, తేఁగాండ్రకు ఫలమేమి♦గూరఁగలదు?
భక్తియుక్తిని ముక్తికై♦పరనమొనరఁ, జేసెఁజి ప్రపన్నులకు నిది ♦ సిద్ధసుధయ.

కం॥ శ్రుతి పాంచరాత్ర మీకృతి, స్వతఃప్రమాణమ్ము లనుచు ♦ శాస్త్రము లనుటఁ
మతి శ్రద్ధఁబూని చదువుఁడు, మతిభక్తిగొలంది ఫలము ♦ మానవులారా!

కం॥ కావున భక్తిప్రపత్తుల, తావలమై యుంట దీనిఁ ♦ సంస్తుతిసేసే
నే వివరించెదఁ దచ్ఛ్ర, ద్ధావంతుల యుభయలోక♦సౌఖ్యముపొంచెఁ.

గీ॥ భక్తియుతులారా! నాయాడు♦సూక్తి వినుఁడు, ఖలులలనీనిదూషింపఁగలతనలదు
కాళ్లగీఱుము పశువంబుఁ ♦ గొందిగొంజ, కానుచుఁ గోడిపోచిన ♦ ఘనతఁజెందునె?

గీ॥ అజ్ఞు లశ్రద్ధానులు ♦ నైనవారు, సంశయాత్ములు చెడుట ని♦స్సంశయంబ
కానఁ బూర్వులు మూఢులఁ♦గర్వముడిగి, వ్రాజ్ఞమార్గము చదువుఁడీ♦రామచరిత.

కం॥ మందరనగంబు మోయుచు, బృందారకులకును నమృతఁ ♦ మిడు దేవుం డీ
మందరభారము మోయుచు, నందిచ్చును నమృతమ్ము బు♦ధావళికెల్లఁ.

కం॥ కలశాబ్ధి మందరముచేఁ, జిలుకుం డమృతమ్ము మీకుఁ ♦ జేకుఱు నని తా
సెలవిచ్చి సిద్ధిఁగూర్చిన, జలజాక్షుఁడు దీని నెక్లు ♦ సాహ్యం బగుతఁ.

కం॥ మను కృతిఁ బలికించిన భూ, తనయాపతి నేఁడు లేఁడె ♦ తత్తఱ మేలా
యని దీనికిఁ దత్ప్రేరణ, మునఁబూనితిఁగాని గర్వ♦ముసఁ గాదు సుఁడీ.

శా॥ శ్రీరామాయణమంత్రశాస్త్రమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్
శ్రీరామాయణధర్మతంత్రమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్
శ్రీరామాయణగృహ్యసూత్రమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్
శ్రీరామాయణముక్తిశాస్త్రమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్.

శా॥ శ్రీరామాయణకావ్యరత్నమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్
శ్రీరామాయణసత్పురాణమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్
శ్రీరామాయణయోగశాస్త్రమునకున్ ♦ శ్రేష్ఠంబు లే దేదియున్
శ్రీరామాయణమే నిధానముసుఁడీ ♦ శ్రేయోర్థులౌ వారికిఁ.

గీ॥ ధర్మమర్థంబు కామంబు ♦ శర్మదంబు,నైన మోక్షంబు ననుపురుషార్థములను
ఇందుఁ జెప్పఁగఁబడినదే ♦ యెందుఁ గలదు,ఇందులేనిది వెదకిన ♦ నెందులేదు.

గీ॥ కావ్యతతులందు శ్రీరాము♦కథయ మేలు, ముక్తమార్గంబులంనుఁ♦భక్తిమేలు
భక్తిమార్గంబునన రామ♦భద్రుకథకు, వ్యాఖ్యరచియింతు సత్యవే♦దాంతసరణి.

గీ॥ రాముచరితంబు లక్ష్యంబు ♦ రాముఁ గుజు, గీత లక్షణసూత్రంబు ♦ ధాత్రి నాచ
రణముహపునఁ జూపించె♦రాముఁడెన్గి,యరిగె బోధించెఁగృష్ణుఁడై♦యర్జునునకు.

గీ॥ చెప్పె నేధర్మచరితఁ బ్రా♦చేతసుండు, సంగ్రహాస్తుగఁ గావ్యల♦క్షణము చెడక
దానినే వివరించె వ్యా♦ఖ్యానముగను, భారతామ్నాయ మనుసరి♦వ్యాసమౌని.

కం॥ ఏవంవిధమహిమము నీ,తావిభుచరితంబు దాని♦తత్త్వముఁ దెలియం
గా విభుఁడెవ్వఁ డభవుఁడో, యీ వాల్మీకి భవుఁడో భవుఁడో♦మాయమయోత్కృ.

కం॥ పెద్దలుచూపిన త్రోవన, నద్దియ యావిష్కరింతు ♦ నాంధ్రముసందున్
దిద్దుఁడు తప్పులుగలిగిన, బుద్ది యొకరిసొమ్ముగామి ♦ బుధు లెఱుఁగరొకో.

కం॥ ఎవ్వఁడు శక్తుఁడు ధరపై, నవ్వాల్మీకజునికృతికి ♦ వ్యాఖ్యరచింపఁ
అవ్వాల్మీకియె శివుఁడో, యన్వనజభవుండొ యొండె ♦ నాతనిసతియో.

కం॥ రామాయణార్థ మెఱిఁగిన, యీ మానవుఁ డిలను గలుగఁ ♦ డార్యులలోనన్
రామాయణార్థ మెఱుఁగని, యీ మానవుఁ డిలను గలుగఁ ♦ డార్యులలోనన్.

గీ॥ అమరభాషనుగలవు వ్యా♦ఖ్యానవితతు, లల్ప వాల్మీకికృతము రా♦మాయణమున
కాంధ్రమున దానినెనయు రా♦మాయణము, కాంధ్రముం వ్యాఖ్యయుంటయ♦శ్లాంబ

కం॥ కావున మిత్రులుఁ గాస,ల్యానరతనయుండు వెలిని ♦ నంతస్సీమన్ [కాదె.
వారిరి పెత్తరేపఁగ వీఁ, డీవిధముగఁ బూనుకొనియె ♦ నీకృతిఁ బలుకన్.

కం॥ అవనిజపతి గలఁ డనియెఁ, పొవరొక్కటిదక్క గండ♦పొవరేన్ జదువుం
బొవరేనియు ధనముంగల, పొనరేనియు లేదు కృతిని ♦ బూనుటయందున్.

కం॥ వేడుకకై రాముఁడు తా, నాడుకొనందలఁచి యంటఁ♦జుట్టియు నెలమిన్
ద్రాడును విసరున వైచిన, నాడెడి నీ బొంగరం బ♦హా యన జనముల్.

కం॥ సూత్రంబును గేలంగొని, సూత్రధరుఁడు లాగుచుండఁ ♦ జూపఱు లలరన్
గాత్రంబును గదలింప న, పాత్రప్రదోల్బొమ్మ కేల ♦ పరువుం బొగరున్.

కం॥ చదరంగపుఁబీఠంబున, నొదవినక్రీడనక మనఁగ ♦ నుంచినచోటన్
గదలకయుండుటె నాపని, చదురడునఁగ నాకుఁ గలదె ♦ స్వాతంత్ర్యంబున్.

కం॥ పలికించువాఁడు నేర్పిన, పలుకులెకద ప్రోదిచిలుక♦పలుకు మురుంపున్,
బలికించువాఁడు రాముఁడు, పలికెడి నీరాముచిలుక ♦ ప్రాజ్ఞులు మెచ్చన్.

కం॥ తెలియనిదానిం దెలుపఁగఁ, దెలివిడి యొసరింపఁ గొంత♦ తెలిసినదానిన్
బలికింప సాధుసూక్తులఁ, గలఁడుగదా రామవిభుఁడు ♦ కలఁడ యీకేలా?

శా॥ తానై రమ్మని పిల్చి సన్నిటకు మోఁకం బారఁగైంకర్యముం
బూనంజేసి తదర్థమై లిచుగుచో ♦ భూమిన్ వసుల్ భిక్షకై
తానే తోడయి మున్నుగాఁ జనుచునన్ ♦ ధన్యాత్ముఁగావింపఁగా,
నానాఁ డుండిన నాసకవిభుఁడు లేఁడా నేఁడు నాపాలిటన్.

మ॥ శతవారంబులుమీఁదఁ నెన్నిదియునౌ ♦ సాహిత్ పరింపించుచున్
గృతిస్వీయంబు నిరంకరాయముగ సంఁప్రీతుఁ జగన్నాథ్యమా
గతి సామ్రాజ్యమహాభిషేకమున దాఁ ♦ గైకొన్న శ్రీరామకీ
ర్తీతిజాకాంతులు నేఁడు లేఁ కృపిసన్ ♦ శ్రీమింగముంజేయఁగన్.

శా॥ తేజం బెల్లొకొ మూర్తిసంగముగుచున్ ♦ సంభవించెంతయున్
నేఁ జంతింపఁగ సంయమించి యహహా ♦ తేజస్సుర్బు నా
పైఁ జిత్రంబుగఁ బొల్పుసెచ్చెఁ బడకంఁసం దానిముధ్వంబునన్
దేజస్వీకృతుఁడు బొలుఁడొక్కఁడ ఁడొదవెన్ ♦ దివ్యాద్భుతశ్రీలతో
నాజస్రంబుఁ దరింఁజేయు సతఁడే ♦ నాపాల నేఁ డుండఁడే?

చం॥ పరులు ఘటించినా రనుచు ♦ బాలిశబుద్ధి నసూయఁజేసి యే
నరుఁడు తమోంధుఁడౌచు జగ♦సంబొనరించు స్వశక్తి నెంచఁ కే
కరిణి మహాకృతిం జలుపఁ♦గా నిజ మాతఁడు లోకనిందుఁడౌ
కరటము రాజహంసకథ♦గాఁదె నిరస్మని మెట్టివారికిన్.

మ॥ పులినిం గన్గొని యట్ల కాఁడలఁచి జం♦బూకంబు మై వాతలన్
కలయం గాల్చుకొనంగఁ జూచు నకవ్యా♦ఘ్రంబౌ తీపెత్తి దాఁ
బొలియుంగా, కిటులే బుధానకృతికై ♦ పూ ర్వ నిజుండు దాఁ
బొలియున్ శాశ్వతదుర్యశఃకలితుఁడై ♦ భూమీజనుల్ నవ్వఁగన్.

వ॥ అనినను.

కం॥ తెలియును బాంధీలేమియుఁ, దెలియును గృష్ణకవులేమి ♦ దీనఁడననుచున్
దెలిసియు రఘుపతిమహిమను, బలికెదఁ గర్తవ్యమగుట ♦ స్వాధ్యాయంబున్.

వ్యాఖ్యానారంభము.

"ప్రయోజన మనుద్దిశ్య, న మందోపి ప్రవర్తతే" ఒక ప్రయోజనము గోరక యేబుద్ధిమాంద్యముగలవాఁడును నొకకార్యమునఁ బ్రవర్తింపఁ డనఁ గవి యను వాఁడు ప్రవర్తించునా? అట్లనఁ గాన్యారచనవలనఁ బ్రయోజన మేమన? "కావ్యం యశసే, ర్థకృతే, వ్యవహారవిదే, శివేతరక్షతయే, సద్యఃపరనిర్వృతయే, కాంతాసమ్మిత తయోపదేశయుజే" యని కావ్యప్రకాశకారుఁడు వచించెను. కీర్తి కొఱకో ధనమునిమిత్తమో వ్యవహారజ్ఞాన మొఱుంగుటకో యశుభపరిహార మునకో పరలోకసుఖమునకో కావ్యము రచింపవలెను. కవిచే గద్యాత్మకము

గానో పద్యాత్మకముగానో గద్యపద్యాత్మకముగానో (చంపువు) రచింపఁబడినది కావ్యము. ఇది లోకులకుఁ బ్రియురాలు ప్రియునకువలెఁ దియ్యనిమాటలచే హిత ముపదేశించునదియై యుండవలయునుగాని, వేదవాక్కులవలె రాజాజ్ఞవలె శాసించునదిగా నుండరాదు. పురాణములవలె మిత్రవాక్యమువలెఁ బథ్యమై నను నప్రియమై యుండరాదు.

ఇట్టి కావ్యములలో జన్మముచేతను, గుణాతిశయముచేతను నాఁటికి నేఁటికి నగ్ర స్థాన మలంకరించునది సంస్కృతమున వాల్మీకి రచించిన శ్రీమద్రామాయణము. ఓయీ! "కావ్యాలాపాంశ్చ వర్జయే" త్తని శ్రుతి నిషేధించుకార్యమునకు బ్రహ్మర్షి వాల్మీకి యెట్లు మార్గదర్శకుఁడయ్యె ననరాదు. కావ్యాలాపము కూడ దను నిషేధ వాక్యము ముద్రారాక్షసాద్యసత్కావ్యవిషయమేకాని లోకహితముకొఱకై యేనే నొకమహాపురుషుని నాయకునిఁగాఁ గొని యుత్తమపురుషార్థముల నుపదేశించుకావ్యములవిషయము గాదు.

శ్రీమద్రామాయణమున నాయిక సాక్షాచ్ఛ్రీదేవి సీత. నాయకుఁడో సాక్షాన్మహావిష్ణువు శ్రీరామచంద్రమూర్తి. వీరిరువురు త్రేతాయుగమున దుష్ట శిక్షకు, శిష్టరక్షకు, ధర్మసంస్థాపనమునకై యవతరించి స్వానుష్ఠానరూపమున నిహపరసాధకంబులగు "స్వధర్మంబుల" స్త్రీధర్మము సీతయుఁ బురుషధర్మము శ్రీరామచంద్రమూర్తియు లోకుల కుపదేశించినవారు. వారిచరిత్రమును వాల్మీకి రచింపకుండినేని తరువాతికాలమువా రావిషయ మెఱుంగక యంధులై దురాచారవర్తనులై యుందురుకదా.

అట్టిమహోపకారము లోకమునకుఁ గావించిన వాల్మీకిమహర్షిని నెవ రెన్ని విధములఁ బొగడినను బర్యాప్తము కాదు.

బ్రహ్మర్షివాల్మీకికృతరామాయణము సంస్కృతభాషయం దుండుటఁజేసి యది నేఁటికి నాఁటికిఁ దొంబదితొమ్మిదిమందికి దురవగాహమై యున్నది. మహా కవులు కొందఱాంధ్రమున స్థూలభావమునఁ గథాంశమాత్రము గ్రహించి గ్రంథములు రచించిరి. ముఖ్యముగా గ్రహింపవలసిన సూక్ష్మవిషయములను వారు విశదీకరింపరైరి. ఈయాంధ్రగ్రంథకర్త శ్రీరామభక్తకోటిలోఁ జేరి దాసో హంభావము గలవాఁడై పరమభక్తియో ప్రపత్తియో మోక్షోపాయ మని యెంచినప్రపన్నుఁ డగుటఁ ద్రికరణశుద్ధిగాఁ దనయిష్టదేవతాగ్రంథమును గైం కర్యరూపమునఁ దద్దేవతాంకితముగా రచించునెపమునఁ దన్నామస్మరణము మననము సర్వదా లభింపఁజేసికొనునుద్దేశముతో ననన్యుఁడై యీకృతి రచించె నని ౬౭ వ పద్యమువలనఁ దెలియనయ్యెడిని. ఈ గ్రంథకర్త దీర్ఘరోగియు దుర్బలుఁడు నశక్తుఁడు నగుట జీవచ్ఛవముంబోలి యందు శ్వాప్రవృత్తిచే జీవించు

చుండినను శ్రీరామానుగ్రహంబునను భక్తకోటులయాశీర్వచనబలమునను పూర్వజన్మసుకృతపరిపాకంబునను నెట్లెట్లో దీనిని రచింపఁగలిగెను.

దీనిని బ్రకటించిన క్రొత్తలో నొకనాఁడు చెన్నపురమున నున్నత న్యాయస్థానసమీపమున బాటవెంటఁ బోవు నీయనను బ్ర.శ్రీ రా.శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారు చూచి 'యోయీ' మూలమునకు సరిగా రామాయణమును వ్రాసితివి. మూలమునకువలె నీకృతికి వ్యాఖ్యాన ముండిననే యాంగ్రలోకమున కెక్కువయుపయోగపడును. ఆమూలాగ్రము శోధించిననీవే దానికి సమర్థుఁడవు. దానికై యత్నింపు' మని హితముపదేశించిరి. ఆవలనొకనాఁడు బ్ర.శ్రీ. వావిలాల శివానంధానులవారు వాల్మీకియుటజమునకు బ్రహ్మదేవునివలె శ్రీరామజయమందిరమునకు వచ్చి యీవిషయమునే బోధించిరి. ఇది యిప్పటికి నిరువదిరెండుసంవత్సరములనాఁటినృత్తాంతము. వారు మఱచియుందురుగాని గ్రంథకర్తమాత్రము దాని మఱవనఁడయ్యె. గ్రంథకర్తహృదయకేదారమున నాటిన విత్తిన మీనాఁటికి శ్రీరామచంద్రులకృపాకటాక్షంబున ఫలవంతమయ్యె.

ఈ గ్రంథకర్తప్రపితామహుఁడైన వావిలికొలను రత్నాజీపంతులను వారు రత్నాజీయమను పేర రామాయణమునకు వ్యాఖ్య రచించిరని వినికిడి కలదుగాని యది యీ గ్రంథకర్తకు లభింపదయ్యె. దొరకినవాని సాయమున యథాశక్తి యథామతి రచింప సంకల్పించి సర్వభారము శ్రీసీతారామచంద్రులపై వైచి తాను నిమిత్తమయి కృతికి దొరఁకొని సాంగముగ నెఱవేఱ శిష్టసమంగళాశాసనములర్థించుచున్నాఁడు. 'మత్కర్మకృత్ భవ,మత్పరమో భవ' యని యుపదేశించిన భగవంతుఁడే యిట్టి యానుకూల్యమును నేఁ డీవిధమున నీగ్రంథకర్తకు సంఘటింపఁజేసెను.

బాలకాండము.—శ్రీరామచంద్రమూర్తి బాలుఁడుగా నుండునప్పటిచర్య తెలుపునది కావున దీనికి బాలకాండ మనిపేరు. కాండ మనఁగా జలము. శ్రీరామాయణము మహోర్ణవముగఁ జెప్పటచే నందలిజలము కాండ మనఁబడెను. శ్రీరామాయణమందలి యేఁబదికాండములందును నేఁడువ్యాహృతులయర్థమిమిడింపఁబడినది. బాలకాండమందు 'ఓం భూః' అనువ్యాహృత్యర్థము కలదు. అది గ్రంథపరనమునఁ దెలియఁగలదు.

శ్లో॥ శ్రీవిష్ణోః ప్రథమే కాండే, జగజ్జననహేతుతా
ద్వితీయే స్థితిహేతుత్వం, తృతీయే మోక్షదాయితా
చతుర్థే గుణసంపత్తిః, పంచమే సర్వహంతృతా
షష్ఠే వేదాంతవేద్యత్వం, సప్తమే సృష్టిహేతుతా
ఏవం విష్ణుః పరం తత్త్వం, రామాఖ్యేతి సునిశ్చితమ్.

అన్నట్లు బాలకాండమున శ్రీరామచంద్రమూర్తియగు విష్ణువే జగజ్జననకారణమనియు, రెండవకాండమందు ప్రపంచస్థితికాయనే హేతువనియు, మూఁడనకాండమందు శ్రీరామచంద్రమూర్తి మోక్షదాత యనియు, నాలవకాండమం దాయన గుణసంపత్తియు, నైదవదానియందు సర్వసంహారకర్త యనియు, నాఱవకాండమందు నాయన వేదాంతవేద్యుఁడనియు, నేడవకాండమం దాయన బ్రహ్మకుహేతువనియు నీవిధముగ శ్రీరామచంద్రమూర్తిగ నవతరించిన విష్ణువే ఎతత్స్వమని సునిశ్చిమని యర్థము.

జననముమొద లిరువదియైదేండ్లవఱకు రాముఁడు జరపినచర్య యీకాండమునఁ దెలుపఁబడినది. పండ్రెండవయేఁట వివాహమైనది మొదలు పట్టాభిషేకయత్నము జరుగువఱ కే విశేషకార్యము జరిగియుండలేదు.

ఇష్టదేవతానమస్కారముతో గ్రంథప్రారంభము.

శ్రీ. . ధవుండు = సంపదనొసంగు భూపుత్రికయైన సీతాదేవికి భర్తయైనవాఁడు. జడ విధాత = ప్రాణములేనివానికిని ప్రాణముగలవానికిని జీవము ఘటించువాఁడు - అనఁగా జీవభూతమైయుండువాఁడు - చేతనాచేతనములైన యన్నిభూతములకు ధారణపోషణములు చేయువాఁడని యర్థము. అచేతనమువలెనుండిన యహల్యను మనుష్యులలోఁ గలియఁజేసెను.

'మత్తే॥ నిన్నఁ బాసి ధరాతనూజయు నేఁ నొక్క ముహూర్తమే,ని న్నిలం గఁవాసమే తమనీట్టిబాసి చేఁపలట్లని చెప్పిన లక్ష్మణవాక్యములను నయోధ్యాపురజనులవాక్యంబులను నిట సనుసంధించుచున్నది.

సద్గరీ. భూసుహంబు = సాధువులందు శ్రేష్ఠులయినవారికిఁ గల్పవృక్షమయినవాఁడు.

సమదా శీలి = మనముతోఁగూడినశత్రువుల జీల్చుస్వభావముగలవాఁడు.

భక్తవారామృతదాత = భక్తులసమూహమునకు మోక్షమిచ్చుదానగుణముగలవాఁడు.

సంభృతశరాసకరాంబుజుఁడు = భరించిన కోదండముగల కరకమలముగలవాఁడు.

అమాయవర్తనుడు = వంచనలేని నడవడిగలవాఁడు. 'రామో ద్విర్నాభిభాషతే' = రాముఁడు రెండుమాటలవాఁడు కాఁడు. ఒంటిమిట్ట శ్రీరాముఁడు = ఒంటిమిట్ట యని నామాంతరముగల యేకశిలానగరమందు వెలసియుండు శ్రీరామచంద్రమూర్తి, మన్నమస్కృతుల్ = నా నమస్కారములను, రక్తి = ప్రేమతో, గ్రహించుతక్ = అంగీకరించునుగాక.

'మనాక్కావ్యార్థసూచన' మ్మను లక్షణమునబట్టి యిందుఁ గొంచెముగ శ్రీ రామాయణకథ సూచింపఁబడినది. శ్రీ మహిజాధవుం డనుటచే సీతాకల్యాణకథయును, జడచేతనజీవవిధాత యనుటచే నహల్యాశాపమోక్షణము, నయోధ్యానగరవాసులలోనగువారిక్షేమయు, సర్గరీమోమరభూరుహం బనుటచే ఋషీశ్వరుల కథయప్రదానము, సమదాదివిదారణశీలి యనుటచే ఖరవిరాధకబంధరావణకుంభకర్ణాదివధయు, భక్తిసారామృతదాత యనుటచే జటాయుశబరియమోధ్యాపౌరులకు మోక్షమిచ్చుటయు నగు రామాయణమండలి యేడు కాండలకథలు సూచితములయ్యెఁ. ఇది లోకాభిరామాయణము.

నిత్యవిభూతియండలి లక్ష్మీనాథసంబంధమునకు నొకయర్థముగలదు. శ్రీరాముఁడు = రామో రామశ్చ, రామశ్చ' యన్నట్లు రాములు మువ్వురు గలరు. పరశురాముఁడు = ఈయన గండ్రగొడ్డలిశరీరమందుఁ గలిగియుండువాఁడు - (క్రీడించువాఁడు) బలరాముఁడు = బలముచేఁ గ్రీడించువాఁడు - కావున నీ రెండవతారము లంశావతారములేకాని పూర్ణావతారములు గావు. శ్రీరామావతారమే పూర్ణావతారము. ఆయన శ్రీయందు రమించునాఁడు లక్ష్మీపతిత్వము భగవంతుఁడగు నారాయణునందుఁ దప్ప నితరు లెవరియందు నుండఁజాలదు. కావునశ్రీయఃపతియైన నారాయణుఁడే సీతాపతియైన శ్రీరామచంద్రమూర్తి "రాఘవత్వే భవే త్సీతా రుక్మిణీ కృష్ణజన్మని, అన్యేషు చ సతాంసేషు విష్ణో రేషా నపాయినీ" అని విష్ణుపురాణమునఁ జెప్పినట్లు సీతాదేవి సాక్షాల్లక్ష్మియేకదా! శ్రీలక్ష్మియే సీత విష్ణుండవే నీ వని బ్రహ్మాదులు స్తుతించిరికదా (యుద్ధ-౧౨౦౨ప). ఈకారణముచేత శ్రీమహాజాయని సీతకు లక్ష్మీశబ్దము చెప్పఁబడెను. లక్ష్మీదేవియైన సీత యని యర్థము గ్రహింపనలెను

జడచేతనజీవవిధాత యనుచో "మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ." భ. గీ. ౭-౭. ఈసమస్తమయిన చేతనాచేతన వస్తుసమూహము దారమునందు రత్నములసమూహమువలె నాయందుఁ గూర్పఁబడినది. రత్నములు హారముగానునికికి దారమెట్లు లాధారమో యట్లె ప్రాణముగల ప్రాణములేని సమస్తభూతములయునికికి నేనే యాధారమని యర్థము. ఈయర్థమునే "విష్ణోస్స్వరూపాత్పరతోదితే ద్వే రూపే ప్రధానం పురుషశ్చవిప్ర! ప్రకృతి ర్యామయాఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ పురుషశ్చా ప్యుభావేతౌ లీయతే పరమాత్మని॥ పరమాత్మాచ సర్వేషా మాధారం పరమేశ్వరః! విష్ణునామా సవేదేషు వేదాంతేషు చ గీయతే॥ స్మృతి. విష్ణుస్వరూపమునుండి ప్రధాన (ప్రకృతి) మని పురుషుఁడని రెండుకలిగెను. ప్రకృతి వ్యక్తావ్యక్తస్వరూపముగలది. అదియును బురుషుఁడును బరమాత్మయందు లయించును. పరమాత్మయగు పరమేశ్వరుఁడే సమస్తమున కాధారము. ఆపరమేశ్వరుఁడే విష్ణు వని వేదములందు వేదాంతములందు

స్తోత్రముచేయఁబడుచున్నాఁడు. ‘యస్యపృథివీ శరీరమ్’ ఎవనికి భూమి శరీరమో, ‘యస్యాత్మా శరీరమ్’ ఎవని కాత్మ శరీరమో ‘ఏష సర్వభూతాంతరాత్మా’ ఈ యనయే సమస్తభూతములకు నంతరాత్మ, ఇత్యాద్యనేకశ్రుతివాక్యములు భగవంతుఁడు నారాయణుఁడే జడమైనప్రకృతికి చేతనులైన జీవులకు ధారణ పోషణములకు నాధార మని ఘోషించుచున్నవి.

సద్గరీమోమరభూరుహంబు = ఈ విషయంబున శ్రీ భాగవతమండలి యీ పద్యంబుల ననుసంధించునది.

చ॥ చలమున బుద్ధిమంతులగు, సాధులు నా హృదయంబు లీల దొం
గిలికొనిపోవుచుండుదు రఁకిల్బిషభక్తులతాచయంబులఁ
నిలువఁగఁబట్టి కట్టుదురు, నేరుపుతో మడకుంభినైవడిఁ
వలలకుఁ జిక్కి భక్తజనవత్సలతం జనుచుందుఁ దాపసా!

క॥ సాధులహృదయము నాయది, సాధులహృదయంబు నేను, జగములెల్లఁ
సాధుల నేన యెఱుంగుదు, సాధు లెఱుంగుదురు నాదుచరితము విప్రా!

సమదారివిదారణశీలి = శిష్టరక్షణమువలె దుష్టశిక్షణము భగవంతుని కార్యమేకదా. దైత్యారిలోనైనవి యీయనకు బిరుదువాచకములేకదా.

భక్తవారామృతదాత = మోక్షసాధనము భక్తి యో, ప్రపత్తి యో; మోక్షమిచ్చువాడు శ్రీమన్నారాయణుఁ డొక్కఁడే. శ్రీకౌమపరత్వమునం దిది సిద్ధాంతముచేయఁబడెను. శ్రీమన్నారాయణుఁడే శ్రీరామచంద్రమూర్తి.

అమాయవర్తనుఁడు = సంభవామ్యాత్మమాయయా యన్నట్లు లవతారమందు మాయ గ్రహించును గాని నిత్యవిభూతియందు మాయారహితుఁడై యుండును. ఒంటిమిట్ట శ్రీరాముఁ డమాయవర్తనుఁ డనుటచే నొంటిమిట్ట యందలి యర్చావతారమూర్తికి నిత్యవిభూతియందలి పరమూర్తికి నభేద మని భావము. పరమూర్తి దుర్లభుఁడు. ఈ మూర్తి భక్తులకు సులభుఁడు. భేద మింతియ.

శ్రీరాముఁడు = (1) శ్రీమంతుఁడైన రామచంద్రమూర్తి (2) లక్ష్మీదేవి యందు రమించువాఁడు.

తాత్పర్యము.

శ్రీ సీతాదేవివల్లభుండును, జేతనాచేతనముల కాధారము పోషణకర్తయు నగువాఁడును, సాధువులపాలిటికిఁ గల్పవృక్షమైనవాఁడును, మదించిన శత్రువుల సంహరించుస్వభావముగలవాఁడును, భక్తసమూహమునకు మోక్షమునిచ్చువాఁడును, హస్తకమలమందుఁ గోదండము ధరించువాఁడును, ఏకశిలానగరమును

నామాంతరముగల యొంటిమిట్టయందు విజయంచేసియుండువాఁడును, వంచన
ములేని నడవడిగలవాఁడును, నిత్యవిభూతియందును నవతారదశయందును శ్రీ
రామచంద్రమూర్తియైనవాఁడును నగు శ్రీరామచంద్రపరబ్రహ్మము నా నమ
స్కారములను ప్రేమతో నంగీకరించునుగాక.

విశేషవిషయములు.

ఈపద్యము మొదటిమూఁడు పాదములందలి మొదటియక్షరములు శ్రీం. ఓం.
రాం. అని యగును. నాలవపాదంబగు ‘రామాఁడమాయవర్తనఁడురక్తి గ్ర
హించుత మన్నమస్కృతుల్’అనుచో, కాదినవ, టాదినవ, పాదిపంచ - యాద్య
ష్టక మ్మనసాంఖ్యసంజ్ఞలవలన రా=౨ అగును - కావునఁ దొలియక్షరమైన
‘రా’ తరువాత రెండక్షరములు చదివి ‘మాయ’యను రెండక్షరములు గ్రహింప
వలయును. ఇప్పటికి రామాయ యని యేర్పడెను - ఆవల మాయ యనఁగా ౧౫
కావున ‘రా’ తరువాత ౧౫ అక్షరములు విడిచి రెండక్షరములు గ్రహించిన
‘నమః’ యనునది యేర్పడును, ఇప్పుడు ‘రామాయనమః’ అని నాలవపాదంబున
నేర్పడియె. మొదటిమూఁడుపాదంబులయందలి మూఁడక్షరములు చేర్చి చది
విన ‘శ్రీం. ఓం. రాం. రామాయ నమ’ యని బీజాక్షరయుక్తమైన రామషడ
క్షర మంత్రమేర్పడును.

ఈమంత్రమునే యీగ్రంథకర్త తన ౨౨ వయేఁట కంపసముద్రవాస్త
వ్యులైన శ్రీమాన్ చేట్లూరి నరసింహాచార్యదేశికులవలన నుపదేశము
నొంది నాఁటినుండి సబీజముగ జపించుచుండువాఁడు. కావున దానినే కృత్యాది
యందు మొదటిపద్యమునఁ బొందుపఱిచెను. శ్రీరామమంత్రోపదేశము లేక
శ్రీమద్రామాయణము పారాయణము చేయరాదని పూర్వుల నియమము.
సంస్కృతరామాయణపరనాధికారము మంత్రాధికారములేనివా రీపద్యార్థము
మంత్రార్థము నెఱింగి యీ గ్రంథమును బారాయణము చేయుచున్నారు. ఇది
యాంధ్రగ్రంథముకదా పారాయణమున కుపయోగించునా యని సందేహింపఁ
బనిలేదు. ఈవిషయంబున నప్పకవీయమండలి యీ పద్యంబులు స్మరింపఁ
దగినవి.

క॥ ఆయాదేశమువారికి, నాయాదేశంబుభాష ♦ నమరినకావ్యం
బాయతపురుషార్థంబులఁ, బాయక సమకూర్చు దేవ♦భాషయపోలెఁ.
క॥ సురభాషార్థము తెలియని, తరుణులకును శూద్రులకును ♦ దమతమసీమం
బరఁగినమాటలఁ జెప్పిన, వరికావ్యము పరనమున క♦నర్ఘక మయ్యెఁ.

దాక్షిణాత్యులు వేదాంతార్థములఁ దమభాషయందు వ్రాసికొని దానికి
‘ద్రావిడామ్నాయ మని పేరుపెట్టి పఠించుచు సంస్కృతముకంటె మిన్నగ గౌర

వించుచున్నారుగదా. ఆంధ్రులకు మాతృభాష యాంధ్రము. మాతామహి భాష సంస్కృతము. సంస్కృతము తొలసివలెఁ బూజ్యమేకాని, శిరమునఁ బూలను ధరింతురుగాని తులసిని ధరింపరుగదా. వెండ్రుకలందుఁ దులసి ధరించు బ్రాహ్మణుఁడు శూద్రుఁ డని ప్రమాణముకలదుకదా!

మంత్రముగా గ్రహించునపుడు ప్రణవము తొలుతఁ దరువాత శ్రీ బీజము గదా యుండవలయును. తాఁబు మాఁబుచేయనేల యని కొందఱు సందేహింప వచ్చును. వాస్తవమే. రహస్యమంత్రము లుపదేశకాలమున సక్రమముగాఁ జెప్పినను వ్రాయునప్పు డట్లు చెప్పుట మాంత్రికాచారము కాదు. గరుడమంత్ర మందు పక్షియనుటకు క్షిప యని చెప్పఁబడినది. ఈ పదమే వాడుకయందును నిందార్థమున నుపయోగింపఁబడుచున్నది. అహిర్బుధ్న్యసంహితయందుఁ గొన్ని మంత్రములు తలక్రిందుగాఁ జెప్పఁబడినవి.

వేదమంత్రములకు ఓంకారమువలె నాంధ్రకృతులయందు శ్రీకారమే ప్రధానముగా గ్రహించుట యాంధ్రికవిసంప్రదాయమై యున్నది.

శ్రీమద్రామాయణము 'సీతాయాశ్చరితం మహత్' సీతాదేవిమహాచరిత్ర యనియే వాల్మీకి చెప్పెను. అంతియగాక యూరక రామాయణమనక శ్రీమద్రామాయణమనియేకదా యాయన పేరుపెట్టెను. 'అప్రమేయంహి తత్తేజో యస్య సా జనకాత్మజా' - జనకరాజుకూఁతు రెవ్వనిదో వానితేజ మపరిమితముకదా! రాముఁడు శ్రీరాముఁడగుటకు మహిజాధవుఁడవుటయే కారణమని భావము. శ్రీరామచంద్రమూర్తియు 'నాకునఁ శుభప్రద సుమహాన భావకిథ' యని యంగీకరించియున్నవాఁడు. తండ్రికంటెఁ డల్లి పదింత లెక్కువ పూజ్యురాలు. సీతాదేవి యనుగ్రహము లభించిన రామానుగ్రహము తప్పక త్వరిగా లభించును. ఈకారణములచే శ్రీశబ్దము తొలుతఁ బ్రయోగింపఁబడియె. మంత్రోచ్చారణమందుఁ బ్రణవము మొదటనే రావలయును. ఆఱక్షరముల రామమంత్రమందుఁ బ్రణవము లెక్కకురాదు. ఏలన, 'రా'మ్మనునదియే ప్రణవార్థమును బోధించును. (శ్రీరామనామమాహాత్మ్యమును జూడుఁడు). ఈకారణముచేతనే ప్రణవోచ్చారణమున కధికారులు కానివారును శ్రీరామమంత్రమున కధికారులగుచున్నారు.

మంత్రమం దొకన్యాయమునఁ బ్రణవమును జేరుచున్నది. నారాయణ మంత్రమునం దక్షరము లెన్ని యని విమర్శింపఁబూని పూర్వులు-నారాయణ = ం + అ + ం + ఆ = ఎ కావున నారాయణమంత్రమున నక్షరము లెనిమిది యనియేసిద్ధాంతముచేసిరి. ఆన్యాయ మనుసరించిన రామ = అ + ఆ = ఆ అగుచున్నది. రామమంత్రము వాస్తవమున నేడక్షరముల మంత్రమనియే గ్రహించు

టొప్పునుగాని యగ్నిబీజము తదర్థమునే బోధించుటచేఁ బ్రణవమును మంత్ర మున విడుతురు.

'సర్వేషాం తాంత్రికంతువా' యని యుండుటచేఁ బ్రణవములేకయే యన్ని వర్ణములవా రుచ్చరింపవచ్చును. దానివలన ఫలలోపము లేదు, మంత్రలోపము లేదు. ఎట్లన, అష్టాక్షరమంత్రవిషయమున వైష్ణవ గ్రంథములు ప్రణవలోపము గలిగినను లోపములేదని,

"తత్రోత్తరాయణస్యాది, ర్బిందుమాఁ విష్ణు రంతతః
బీజ మష్టాక్షరస్య స్యా, త్తే నాష్టాక్షరతా భవేత్
పుండరీకోపి ధర్మాత్మా, నారాయణపరాయణః
నమో నారాయణాయేతి, మంత్ర మష్టాక్షరం జపఁ.

నారాయణపరాయణుఁడైన పుండరీకుఁ డను ధర్మాత్ముఁడు 'నమో నారా యణాయ' యను నష్టాక్షరమంత్రము జపించి ముక్తుఁ డయ్యెను.

శ్లో॥ ఆసీనావా శయానావా, తిష్ఠంతో యత్రకుత్రవా
నమో నారాయణాయేతి, మంత్రైకశరణావయమ్.

కూర్చుండినను బండుకొనినను నెచ్చట నెచ్చట నిలుచుండినను 'నమో నారాయణాయ' యను మంత్రమే మాకు శరణ మని యుండుటచేఁ బ్రణవలోప మునఁ దత్పర్యాయబీజ ముండుటచే మంత్రమునకు ఫలమునకు వైధుర్యము లేదు.

'ఓం రామాయ' యనునప్పుడు ప్రణవము రామాయ యనుటకు విశేషణముగ గ్రహింపవలయును. ఈ విషయము అరణ్యకాండమున 'అగ్రవర్తియై శ్రీరామ చంద్రమూర్తియరుగుచుండె' నను పద్యవ్యాఖ్యయందు విమర్శింపఁబడును.

శ్రీరామషడక్షరమంత్రము కేవలమోక్షసాధకులుమాత్రమే జపింపవలయు ననియు నైహికకాంక్షగలవా రాపదలందును నుచ్చరింపరా దనియు నాంజ నేయులు చెప్పినట్లు రామరహస్యోపనిషత్తునందుఁ గలదు.

శ్లో॥ ఐహికేషుచ కార్యేషు, మహాపత్సుచ సర్వదా
నైవ యోజ్యో రామమంత్రః, కేవలం మోక్షసాధకః.

తక్కినవారందఱు రామాష్టాక్షరి జపించుట శ్రేయస్కరముకావున శ్రీరామ భక్తులు శ్రీరామాయ నమ యనికాని రాంరామాయనమ యనికాని రామా యనమ యనికాని రామ యనికాని జపింపవచ్చును. శ్రద్ధాభక్తులలోఁది ఫల మందఱకు సమానము. 'రామ' యను రెండక్షరములందే సర్వశక్తులు కలవు. అందుకు వాల్మీకియే సాక్షి.

శ్లో॥ మహాలక్ష్మ్యర్థక శ్చ స్యాత్, ధనార్థ శేష ఉచ్యతే,
(ఈ) తుష్య త్యర్థో ఽపరో నాదో, బిందుః దుఃఖహరార్థక:.
లక్ష్మీదేవ్యా బీజ మేత, త్తేన దేవీం ప్రపూజయేత్.

శ్రీం యను మంత్రసుందరి శకారమునకు లక్ష్మియనియర్థము. శేషమగ్ని బీజము కావున 'శ్రియ మిచ్ఛే ద్ధుతాశనా' త్తను ప్రమాణమువలన నది సంపత్కరము. 'ఈ' యకారమునకుఁ దుష్టి యని యర్థము. నాదమున కీశ్వరుఁ డని యర్థము, బిందువు దుఃఖహరము. 'శ్రీం రామాయ నమ' యని ఉపాసమవా రీయర్థమును మనస్సునందిలిపి యీశ్వరియు క్తమై దుఃఖముల హరించి తుష్టిని సంపత్తును గలిగించునది యని శ్రీదేవిని ధ్యానింపవలెను. 'శ్రీరాము' యన్నప్పుడిట్టి శ్రీదేవితోఁగూడిన రామచంద్రమూర్తియని ధ్యానింపవలెను.

శ్రీశబ్దార్థము రెండవపర్యంబున వివరింపఁబడినది. అందది విశదీకరింపఁబడును.

శ్రీమద్రామాయణమంతయుఁ బ్రణవార్థమునే తెలుపుచున్నది. రామచంద్రమూర్తి సాక్షా ద్విష్ణువని వాల్మీకియే చెప్పెను. లక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సుగ్రీవవిభీషణాదులందఱుఁ దాము దాసులమనియే చెప్పుకొనిరి. ఈవిధముగా దాసత్వము తమస్వరూపమని యెఱిఁగినవారందఱు భాగుపడిరి. అది యెఱుఁగని రావణాదిరాక్షసులహంకారమునే జెడిరి. సీతాదేవిపురుషకారముచేఁ గాకాసురుఁడు క్షేమపడెను. ఆమెపురుషకార మంగీకరింపని రావణుఁడు సమూలము చెడెను.

నమశ్శబ్దనిర్వచనము.

నమశ్శబ్దము సఖండముగను నఖండముగను స్వర్థము చేయవలయును. నమశ్శబ్దమఖండమైనప్పుడు నమస్కారమని యర్థము, సఖండమైనప్పుడు న + మమ = నాకొఱకుఁగాదు అనఁగా 'నమస్కారము నాకొఱకుఁగాదు. ఏ జీవుని కొఱకుఁగాదు.' అని యర్థము గ్రహింపవలెను. నాకే కానప్పుడు నా కుపకరణములైన ప్రకృతిపదార్థముల కెట్లు వచ్చును? కావున రామచంద్రమూర్తికి మాత్రమే యని యర్థము దృఢపడుచున్నది.

యాఃకాశ్చన కృతయో మమ భగవతి నమమ తాసు మమతా నాస్తి- భగవత ఏన తాఃఅసుమోహం భగవతి అహమపి నమమ భగవత ఏవాహ మస్మి ఇత్యేవ మమతాం యోజయ త్యతో నమమ.

నే నేకార్యములు చేయుచున్నానో యవి నాకొఱకై కావు. వానియందు నాకు మమత్వములేదు. అవన్నియు భగవంతునికొఱకే. నాకొఱ కనునది లేదు. నాకై నేను లేనివాఁడను. నేనుగూడ నాకొఱకుఁగాను. భగవంతునికొఱకై యున్నాను.

ఈవిధముగా మమశ్శబ్దమును యోజించుటచే 'నమమ' యేదియు నాకొఱకుఁ గాదని యేర్పడుచున్నది. 'నేను, నాది' యను పదంబులు విషములు. 'నీవు, నీది, నాదికాదు' అనునవి యమృతములు. నను యని మీఁదఁజెప్పినయర్థము భావించి చెప్పిన యో నహంకారమమకారములు రెండు నాశమగుచున్నవి. ఋణభారము సర్వము భగవంతునియందే పడుచున్నది. శరీరమట కదియే మార్గము.

శ్రీమద్రామాయణమునకు శ్రీసీతాదేవి ప్రాణమని విజ్ఞులు నెలవిచ్చిరి. అట్టులే శ్రీమద్రామాయణము దీనికి శరణాగతి యనిరి. అట్టి శరణాగతికి నమశ్శబ్దము ప్రాణము. నమశ్శబ్దము లేక శరణాగతి లేదు.

భక్తుల ప్రపన్నులచేలి సుదర్శనాయుధము నమస్సు భగవంతుఁడు సుదర్శనముచే సర్వలోకముల జయించును. భక్తులు ప్రపన్నులు నమస్సుచే భగవంతుని జయించి వశపఱుచుకొందురు. కావున నమశ్శబ్దార్థజ్ఞానము వారి కనివార్యము. ఈనమశ్శబ్దార్థము పార్వతీపతి నారదునకు విధముగ నుపదేశించెనని యహిర్బుధ్న్య సంహితయందుఁ జెప్పఁబడెను. గ్రంథవిస్తరభీతి మూలశ్లోకము లను వదింపఁ బడవయ్యె. వలసినవారు శ్రీ వ యధ్యాయంబునఁ గననగు.

నమశ్శబ్దమునకు స్థూలార్థము.

తమకంటె నుత్కృష్టుఁడగు వానిని నుద్దేశించి తనకుఁ దానే వినయముతో దేహమున వంచుటకు నమస్కారమని చేసి లోకమునఁ జేతనవర్గము శ్రేష్ఠములు, అచేతనము లని రెండువిధములే కానఁబడ్డచున్నవి. వీనికి భేదము లేదు. కాలము చేతన, గుణము చేతనమున ఎక్కడ నాపాదనము కానఁబడ్డచున్నదో యక్కడ ముఖ్యవృత్తిచే (లక్షణచేఁగాదు) శ్రేష్ఠత్వ మవలంబించి యుండుచున్నది. ఈ కారణముచే నందఱకంటె శ్రేష్ఠుఁడు పరముఁడగు భగవంతుఁడే. చేతనవర్గ (జీవ కోటి) మంతయు నా యనకంటె నికృష్ట మని శాస్త్రములు చెప్పుచున్నారు. శ్రేష్ఠుఁడైన పరమును శేషి యనియు, నశ్రేష్ఠుఁడైన జీవుని శేషుఁడనియు వారికిరువురకు శేషిశేషత్వ, స్వామిభృత్యసంబంధము జెప్పఁబడును. నమస్కరించువాఁడు శేషుఁడు నవుఁడు. నమస్కరింపఁబడువాఁడు శేషి యగుచుఁడు (యశేష్టవినియోగార్హం శేష శబ్దేన కథ్యతే- యన్నట్లు భగవంతుఁడు నియుక్తప్రకారము వినియోగించు కొనుటకు నర్హుఁడు శేషుఁడు నవునిచే నియుక్తప్రకారము వినియోగపఱుచుకొనువాఁడు శేషి). ఈనంతశేషత్వస్వభావము లోక ప్రయోజనముకోరి కలిగినవి కావు. కల్పించుకొనినవి కావు. నీచోచ్చములు స్వభావసిద్ధములు. భగవంతుఁడుపాధిరహితుఁడు. నేనుపాధిసహితుఁడను. కావున నాకంటె భగవంతుఁడు సర్వదా శ్రేష్ఠుఁడు. అనుజ్ఞాసముతో జేతనుఁడు చేయునమస్కారమునకు నమన మని పేరు. అంతియ కాదు. లది భక్తవత్సలుఁడైన భగవంతుని, నీచులైనను భక్తులగువారివిష

యమున నణఁకువతో వంగునట్లు (లోఁబడునట్లు) ప్రేరించును. ఈ కారణముచేతను దానికి నమస్సని పేరు. మనస్సుచే భగవంతు నుద్దేశించి వాక్కుచే నమ యనుచు దేహము వినయమున వంచిన నది త్రికరణశుద్ధిగాఁ జేయఁబడిన పూర్ణనమస్కార మగును. ఈమూఁటిలో నేది లోపించినను గొఱఁతయే. ఇది కరణపూర్తి యనఁ బడును. అంగపూర్తి యాఱువిధములు—ఆత్మనిక్షేపము - మహావిశ్వాసము - కార్పణ్యము - ఆనుకూల్యసంకల్పము-ప్రాతికూల్యవర్జనము-గోప్తృత్వవరణ మని. వీనివిషయము ప్రపత్తివ్యాసమందు విభీషణశరణాగతిసమయంబునఁ జెప్పఁబడును.

ఇట్లుచేసిన నది సాంగోపాంగనమస్కారము. ఇది స్థూలార్థము - ఇఁక సూక్ష్మార్థము చెప్పెదను.

ఈవస్తువులు నావి నావారివి యను మమత్వమునకు మూల్యమని పేరు. అనాదిగానుండువాసనకు వశీకృతమైన మిథ్యాజ్ఞాననిబంధనముచే 'నిది నాది, యిది నావారిది' యని తాను స్వతంత్రుఁడ ననియుండు నజ్ఞానము 'నమే' నాదికాదు అను సమ్యగ్జ్ఞానముచేఁ దొలఁగిపోవును. అట్లు తొలఁగించుటకాపున నిది నమ యనఁబడును. 'నాహం మమ' నేను నాకుఁగాదు. అనఁగా నాయునికి నానిమిత్తమై కాదు. నేను స్వతంత్రుఁడను గాను. ఈదేహాదికములు నాకుఁగావు. ఇవన్నియుఁ బరమాత్మవశములు. ఇవన్నియు నాయనవియే. ఈబుద్ధిచే నావి యని మమకార మును దొలఁగించును. అనాదివాసనలచేఁ బుట్టినానావిధవికల్పములు గలిగి 'నేను స్వతంత్రుఁడను' అని దృఢముగ నూపిత్తమైయున్నచిత్తమును భ్రాంతి హరిఁచును, సర్వము విష్ణ్వాత్మకము. అయనయే నాకు నంతయన్న నము సమస్సుచేఁ గలుగును. ఇది సూక్ష్మార్థము.

నమశ్శబ్దమునందు నకారమునకు మార్గ మని యర్థము. మకారముచేఁ బ్రధానము నిరూపితము. విసర్గము పరమేశ్వరునిఁ దెలుపును. కావున నెవఁడు పరమేశ్వరుఁడు నగువాఁడు శక్తిమంతుఁడు. పురుషోత్తముఁడు. ఆ భగవంతుని ప్రాప్తికిది నమస్సు ప్రధానోపాయము. ఇది పరమార్థము. ఈ విధముగ నమశ్శబ్దమునకు మూఁడర్థములు.

కైవల్యముగాని సాయుజ్యముగాని కోరక నా నమస్కారములు గ్రహించును గాక యనుటచే నీ గ్రంథకర్త కేవలప్రపన్నుఁడని యేర్పడుచున్నది. 'సత్యం శపే వారణశైలనాథ, వైకుంఠవాసేపి న మేభిలాషః' ప్రమాణముచేసి చెప్పుచున్నాను. నీ వైకుంఠమందు నాకుఁ గోరికలేదు అని కదా ప్రపన్నులుచెప్పుదురు.

'నద్గరీయోమరభూరుహంబు సమదారివిదారణశీలి' యనుటచేఁ బ్రణవమందలి అకారార్థము అవతారప్రయోజనమైన, సాధుపరిత్రాణము, దుష్టవినాశము చెప్పఁబడెను.

ఊరక శ్రీరాముఁడనక ఒంటిమిట్ట శ్రీరాముఁడనటచే నానాఁటి విభవావతారమైన శ్రీరామచంద్రమూర్తికి నవ్యావతారమై యొంటిమిట్టయందు వెలసియుండు శ్రీరామచంద్రమూర్తికి నభేదమెఱుంగునది. కాలభేదమునుబట్టి యవస్థాభేదము. అయిదు విధములైన యవతారము లేకవిధము గావుగదా. "ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశోవాపి తన్ముఖం" ఆశీర్వాదముగాని నమస్కారముగాని వస్తునిర్దేశముగాని కృతిముఖంబున నుండవలయును. అను నియమము ప్రకార మీ తొలిపద్యంబున నమస్కారము చెప్పఁబడియె.

పద్య ముత్పలమాల - భరనభభరవ గణములు. ౧౦ వ యక్షరము యతి స్థానము.

ఫలము - ధనహేమమణివస్త్రపశుతనూజపరిజనాశ్వాదిసంప్రాప్తి భగణమునకు. —అప్పకవి.

అని యుండుటచే భగణము తొలుతనుండుట శుభప్రదము.

గీ॥ వేదములకెల్ల నోంకార ♦ మాదియైన, కరణిఁ గృతులకునెల్ల శ్రీ♦కార మాది
గానఁ గవివరులెల్లను ♦ దానిదక్క, నితరవర్ణంబు లిడరు సత్కృతులమొదల.
—అప్పకవి.

నీలోత్పలశ్యాముఁడగు శ్రీరామచంద్రమూర్తికి కాటుకకంటి సీతాదేవి నిజకటాక్షవీక్షామాలిక లర్పించి యలంకరించిన ట్లుత్పలమాల సమర్పణపూర్వకముగ భగవంతుఁ డర్చింపఁబడెను.

చం॥ జగముల నాశ్రయించి, శ్రిత♦సంతతి కాశ్రయభూతమైన, తో
క్తిఁ గరుణ విన్చు, నాథునకుఁ ♦ దెల్పుచుఁ, గృత్తసమస్తదోషమై,
యగణితశక్తియుక్తినిఁబ♦రాశ్రయమై, పతి భక్తిఁ గొల్చు శ్రీ
భగవతి మాత సీత నిర♦పాయసుఖాత్ములఁ జేయు భక్తుల. ౭

అర్థము.

ఇది కృతినాయికయైన సీతాదేవిస్తుతి.

జగములన్ = అనేకకోటిబ్రహ్మాండములను. ఆశ్రయించి శ్రితసంతతికిన్ = తన్నాశ్రయించినవారిసమూహమునకు. ఆశ్రయభూతమై = అండయై. నతోక్తి = నమస్కరించుదీనులమాటలను. కరుణన్ = దయచే. విన్చు = వినుచు. నాథునకున్ = తనభర్తకు. తెలుపుచు. కృత్తసమస్తదోషమై = ఛేదింపఁబడిన సకలవిధములయిన దోషములుగలదై. అగణితశక్తియుక్తిని = ఇంతమాత్రమని లెక్కింపరానిశక్తితోఁ గూడినదై. పరాశ్రయమై = భగవంతు నాశ్రయముగాఁ గొన్నదై. పతిభక్తి = పతియందుభక్తి. సలుపు = చేయు; శ్రీ = శ్రీ యను

పేరుగలది, భగవతి = కల్యాణగుణములు గలది. మాత = తల్లి. సీత = సీతా దేవి. భక్తులన్ = తన్ను ననురాగముతో సేవించువారిని. నిరపాయసుఖాత్ములన్ = శాశ్వతమైన సుఖముతోఁగూడిన జీవులనుగా లేక స్వభావముగల వారినిగా. చేయున్ = చేయుఁగాక' (యని ప్రార్థనము).

తాత్పర్యము.

సమస్తప్రపంచములను నాశ్రయించి తన్నాశ్రయించినవారి కండగైు, తన్నుఁ గూర్చి సమస్మరించువారిదీనాలాపముల దయతో వినుచు, వారిని రక్షింపుమని భర్తకుఁ దెలుపుచు, అట్టిరక్షణమునకు యోగ్యులగునట్లు వారిదోషముల నెల్ల ఖండించి పవిత్రులఁ జేయుచు, నింతయని పరిమాణము చెప్పరాని శక్తిమహిమ గలదై భగవంతు నాశ్రయించి యాయనను బ్రతిక్షణమేఁ లేక యత్యంతప్రేమతో సేవచేయునట్టియు, శ్రీ యను సార్థకమైన నామధేయమును, మెత్తని మనస్సు, భర్తకు పరతంత్రురాలుగా నుండుట, దయ, క్షమ లోనైనకల్యాణ గుణములు గలదై ప్రపంచమునకెల్లఁ దల్లియైన సీతాదేవి భక్తులకు శాశ్వతసుఖమును బ్రసాదించుఁగాక.

'శ్రీ రితి ప్రథమం నామ లక్ష్మ్యా' యన్నట్లు అకారము నారాయణునకు మొదటిపేరైనట్లు శ్రీయనునది లక్ష్మీదేవికి మొదటిపేరు.

శ్రీయతే = భగవంతుని నాశ్రయించి యుండునది, శ్రయతే = భక్తులచే నాశ్రయింపఁబడునది, శృణోతి = దీనాలాపములను వినునది, శ్రావయతి = నీనులు రక్షింపు మని భక్తులకు వినిపించునది, శృణాతి = శృణాతి నిఖిలాఘదోషాన్ అన్నట్లు భగవత్ప్రాప్తికి విరోధులగు నాశ్రితపాపములను నశింపఁ జేయునది, శ్రీణాతి = ఆశ్రితులకు నైంకర్యగుణపరిపాకముఁ గలిగించునది, శ్రీశబ్దమున కీయర్థములు గ్రహించునది.

శ్రీశబ్దనిర్వచనము.

శ్రీ యను శబ్దము శ్రీయతే- శ్రయతే - శృణోతి - శ్రావయతి - శృణాతి- శ్రీణాతి యని యీయెనువిధములుగ భగవచ్ఛాస్త్రములందు నిర్వచనము చేయఁ బడినది.

(1) శ్రీ - తమతమ యుజ్జీవనముఁ గోరునట్టి యీ చేతనులచే నాశ్రయింపఁ బడినదై వీరి నుజ్జీవింపఁజేయుటకుఁగాను సర్వేశ్వరు నాశ్రయించియుండునది. తనయాజ్ఞమీఱి వర్తించు జీవులవిషయమున భగవంతుఁడు తండ్రికావున నాక్రోశపరి కోపించి 'తా నహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపామ్యజస్రమశుభా నాసురీష్వేవ యోనిషు' క్రూరులైన నరాధములను

శాశ్వతముగ నసురదౌనులందుఁ ద్రోయుదును. 'నక్షమామి వసుంధరే'భూదేవీ, నేను క్షమింపను అని పలుకునపుడు లక్ష్మీదేవి తల్లిగావునఁ 'దల్లీ! తండ్రి నాపిక్ష యమునఁ గోపించెను. నీవు నన్నుఁ జేపట్టి రక్షింపు'మని తన్ను నాశ్రయించిన జీవుల విషయమునఁ దాను సర్వేశ్వరుఁ డగు తనభర్తను జూచి "కరుణాసాగరా! సర్వేశ్వరా! యిది యేమి యిట్లు చేయఁబూనితిరి? పిచ్చుకమీఁదనా బ్రహ్మాస్త్రము' నీవు కోపించిన వీరిగతి యేమి? వీరికి వేఱు రక్షక లెవ్వరు గలరు? ఇట్టి వారియందుఁ గాకుండిన నీదయాగుణ మెవరియందుఁ జూపఁగలవు? అపరాధులనెల్ల గండింపఁ బూనినచో లోకమున నపరాధముచేయని వా రెవ్వరు? నీరక్షాకంకణ మెవ్వరి విషయమున సార్థకము?" అని బోధించి శాంతపఱచి తనస్వాభావిక మగు వాత్సల్యముచే నీచేతనుల నజ్జీవింపఁజేయుచుది. ఆయనదండనేచ్ఛను నివర్తింపఁ జేయును. అట్లుచేయుటకే పురుషకార మని పేరు. ఒకనికి నొకకార్యము కావ లసియుండఁగా నాకార్యము ఫలింపఁజేసికొనుటకుఁగాను వానికిఁ బ్రియులైనవారి వేఱొకని నాశ్రయించితిమేని యట్లాశ్రయింపఁబడినవస్తువునకుఁ బురుషకార మని పేరు. విభీషణుఁడు రామానుగ్రహముకై సీత వానిలఁగదా నాశ్ర యించెను. రాక్షసస్త్రీలు తన్నాశ్రయించుటఁగదా హనుమంతుఁడు వారిని జంపకుండ సీతాదేవి కాచెను. ఇచ్చట నొక యాక్షేపము రావచ్చును. ఈమె యనుగ్రహమునిమిత్తమై వేఱొకని, వాని యనుగ్రహమునిమిత్తమై వేఱొకని నాశ్రయింపఁబూనిన నసవర్ణాదోషము రాదా? ఆ భయములేదు. 'దేవ్యా కారుణ్యరూపయా'యన్నట్లు మూర్తీభవించినభగవత్కరుణారసమే లక్ష్మీ దేవి. కావున నామె వాత్సల్యము సౌలభ్యము స్వభావముగఁ గలతల్లి. భగ వతి గావున భగవంతునియందు వాల్లభ్యముగలది - అమెమాట నిరాకరింపఁడు. ఇది వస్తుస్వభావము గావున లక్ష్మీదేవి యనుగ్రహమునిమిత్తమై వేఱొకని నాశ్ర యింపవలసిన పని లేదు బిడ్డఁ డల్లి పాలిచ్చుటకుఁ బురుషకారము కావలయు నా? వనవాసప్రయాణసమయమున లక్ష్మణుఁడు సీతానుగ్రహము సంపాదించు కొనికదా రామచంద్రమూర్తి నాశ్రయించెను. ఈ విధముగ జీవులచే నాశ్ర యింపఁబడునది - భగవంతు నాశ్రయించుఁ దియని యర్థ మేర్పడెను. శృణోతి = వినుచున్నది. శ్రావయతి = వినిపించుచున్నది యని యర్థము గ్రహించినపుడు 'తల్లీ! నే నపరాధిని - నన్ను క్షమించి భగవంతుని పాదములందుఁ జేర్పు' మని భక్తులు ప్రార్థింపఁగా వారి యార్తనాదము విని వారిస్థితి సర్వేశ్వరునకుఁ దెలిపి వారికష్టములఁ బోఁగొట్టునది యని గ్రహింపవలయును. 'శృణు చావహి తం కాంత యత్తే వక్ష్యామ్యహం హితం, ప్రాణైరపి త్వయా నిత్యం సంరక్ష్యశ్శరణా గత'యని స్త్రీకపోతపక్షి మగపక్షికి బోధించెను. అనఁగా 'నాథా! నేఁ నీకు హిత ము చెప్పుచున్నాను వినుము. ప్రాణమిచ్చియైనను సర్వదా శరణాగతుని రక్షింప

వలయును.' ఈ ప్రకారము భగవంతునకు బోధించును. 'సర్వజ్ఞునకు మతియొకరు చెప్పవలయినా? ఇది యాయనకు నేర్పవలయునా?' యనరాదు. సీతాదేవి నేను నీకు స్మరణమునకుఁ దెచ్చుచున్నానుగాని నేర్పరాలే దనికదా రామచంద్ర మూర్తికిఁ జెప్పెను.

"శృణాతి నిఖలాన్ దోషాన్" దోషములనెల్ల హరించును. భగవంతుఁడు లక్ష్మీవిశిష్టుఁడయియే లోకముల సృష్టించును, రక్షించును, హరించును. ఇంతకు దయయే కారణము. "లక్ష్మ్యాసహ హృషీకేశో దేవ్యా కారుణ్యరూపయా, రక్షక స్సర్వసిద్ధాంతే వేదాంతేపిచ గీయతే" భగవంతుఁడు కరుణాస్వరూప యగు లక్ష్మీదేవినిగూడియే రక్షకుఁడగు చున్నాఁడని సర్వసిద్ధాంతములు వేదాంత ములు చెప్పుచున్నవి యని యర్థము. దయాహీనుఁడెవరిని రక్షించును. కావున శ్రీ యనఁగాఁ దన్నాశ్రయించినవారి శ్రేయస్సునకు విరోధులగు పాపకర్మముల నెల్ల నశింపఁజేయునది యని యర్థము.

'శ్రీణాతిచ గుణైర్జగత్' అను నర్థమున నాశ్రితులకుఁ గైంకర్యపర్యంతము గుణపరిపాకము గలిగించునది యని యర్థము. దీనికిఁ గారణము కరుణయె. ఈ విధముగ జగముల నాశ్రయించియుండును. ఈ కారణములచే భగవంతు నే స్వరూపమున నాశ్రయించిరను భక్తులగువారు లక్ష్మీవిశిష్టునిఁగా ననఁగా సీతా రామచంద్రమూర్తులను, రుక్మిణీ కృష్ణులను, రాధాకృష్ణులను, లక్ష్మీనారాయణు లను నాశ్రయింపవలెను. బాలకృష్ణునిమాత్ర మొంటరివానిఁగానే భావింప వచ్చును.

శ్లో॥ యువత్యాదా తుల్యే ప్యపరవశతా శత్రుశమన
స్థిరత్వాదీక్ కృత్వా భగవతిగుణాక్ పుంస్త్వసులభాక్
త్వయి స్త్రీ వైక్యేకాంతాక్ మృదిమపతి పారార్థ్యకరుణా
క్షమాదీ న్వా భోక్తుం భవతి యువయో రాత్మని భిదా.

అమ్మా! యీవనము లోనగు గుణములయందు మీ రిరువురు (లక్ష్మీనారా యణులు) సమానులైనను స్వాతంత్ర్యము (పరులకు వశపడకుండుట), శత్రు సంహారము, స్థైర్యము (తాను పూనినకార్యమునుండి చలింపకుండుట), యీ మొదలగు గుణములు పురుషుఁడైన నీ భర్తకు సులభములు. స్త్రీ వైన నీకో మృదులహృదయము, పాతివ్రత్యము (పతినిసేవించుటయే వ్రతముగాఁగలది పతివ్రత - దానిభావము పాతివ్రత్యము), కరుణ (ఇతరులదుఃఖము సహింప లేకుండుట), క్షమ (ఇతరులయపరాధముల నోర్చుట) యను నీమొదలయిన కల్యాణగుణములు స్వభావములు. కావున మీయిద్దఱను సేవించుటయందు మీస్వరూపస్వభావవిగ్రహములం దీభేదము మనస్సునకు వచ్చుచున్నది.

శ్రీరామచంద్రమూర్తి పురుషుఁడు గావునఁ జానఁ పూనినకార్యములఁ గాని శిక్షగాని యితరులకు వశపడక స్వతంత్రించి తానే చేయును. సీతాదేవియో శిక్షించుట యనునది యెట్టిదో యుఁ మెఁ యెఱుఁగదు. 'సకృచ్ఛ్రాన్నపరాధ్యతి' అపరాధముచేయనివాఁడే లేఁడుగావున శత్రువులఁ జేసి రక్షింపు మనియేకదా యుఁమెఁ చెప్పెను. అట్టిరక్షాకార్యమే తనకుఁ గేవలంకృత్యముగా నుంచుకొన్నది కావున శ్రీసీతాదేవి యపరాధులగు ఎదులకు నెవ్వఁడి కష్టపడియైన వారిని రక్షింప సయభయములతో యున్నదిచుమ. ఇంపుగాఁ దనపతినిరాసఁటఁ బోఁపించి సమయమెఱిఁగి సయవినయములఁ భక్తిఁ బలిసి వారిని రంఁజేయును. నీనికిఁ బోయి రాయూరకుండుమ. వార్ష్ణఁగోపిఁ ఎపు 'నఁ ఁపఁ ఁయుఁగాఁ వారుహితులగుచుండ నేనుగూడ నేల వాఁని జెఱుఁయయ్యి ఁపఁయ' ఁని యూరకుండుమ. రావణాసురునివిషయసందు సీత యట్లు లేకుఁ వర్తించెను. ఁన్న సకలశాస్త్రార్థములుపెట్టిన రాక్షసస్త్రీలదోషముల కుమించి రక్షించెఁగదా బుషులక్కిఁపఁగోరి రాక్షసవధకుఁగాఁ యత్నించిన శ్రీరామునకు నిష్ప్రయోజనమని తగఁదని బోధించెఁగదా. తన్ను రావణాసురుఁ డెత్తుకొని పోవుచుండ 'ఁఁ లయూ! రామచంద్రమూర్తికి నాస్థితిఁ దెలుపు' మని కోరెనేకాని, 'వీనితో యుద్ధముచేసి నన్ను విడిపించు' మని కోరలేదుగదా! ఈమె యెదుట లేనప్పుడుగదా రామచంద్రమూర్తి రాక్షసుల నెల్ల వధించెను. పతిసేవకన్న సతికి వేఱుగతి స్వర్గములేదు. ఏకదా చిన్నవయస్సునఁనే శ్రీరామచంద్రమూర్తి వెంట నడవికిఁ బోయెను. సవలనఁ దనభర్త కపకీర్తిరాఁగూడదనికదా యంగముపఱుకు శ్రీరామచంద్రమూర్తి నెడఁబాసి వాల్మీకాశ్రమమున సన్న్యాసినివలె నుండనోప్పెను భక్తులకింతకంటెను సేవింపఁ దగువారెవ్వరు లభింతురు? ఈకారణముచేతనే సీతాసమేతుఁడగు శ్రీరామచంద్రమూర్తిని సేవించిన శుభముగల దని వ్రాలు వచ్చుఁ బాట.

'రామో విగ్రహవాఁ ధర్మ్మ' అకారముగొనిన ధర్మమే శ్రీరాముఁడన్నట్లు శ్రీరామచంద్రమూర్తి కేవలధర్మస్వరూపుఁడు సీతయో 'దేవ్యా కారుణ్యరూపయా' కరుణాస్వరూపయగు దేవి యన్నట్లు కేవల మూకారము గొన్న కరుణ. ధర్ముములేని కరుణ, కరుణలేని ధర్ముము విపరీతఫలమిచ్చును. కావున రెంటిని విడఁదీయరాదు. ఇరువురకు భేదములేదు. భగవతి- భగవచ్ఛబ్ద స్త్రీలింగరూపము భగవతి యనిమాత్ర మర్థముకాదు. భగవంతుసందుఁగలగుణసంపత్తి యీమెయందును గలదని భావము. ఈవిషయమున నీక్రిందిశ్లోకముల యర్థము గ్రహించునది.

శ్లో॥ యథా మధు జగద్వ్యాప్తం, స్వరూపేణ స్వభావతః
తథా వ్యాప్తమిదం విశ్వం, నియంత్రీచ తథేశ్వరీ.

స్వరూపస్వభావములచే నే నెట్లు జగత్తునందంతయు వ్యాపించియున్నానో యట్లులే యీమెచే నీ విశ్వమంతయు వ్యాపింపఁబడియున్నది. నియమించు నీశ్వరి యీమెయే.

శ్లో॥ దేవతిర్యఙ్మనుష్యేషు, పున్నామా భగవాఁ హరిః
స్త్రీనామ్నా శ్రీశ్చ విజ్ఞేయా, నానయో ర్విద్యతే పరమ్.

మైత్రేయా! దేవతలయందుఁ బశుపక్ష్యాదులందు మనుష్యులందుఁ బురుషుల నామములు గలవన్నియు భగవంతుఁడైన హరియే. స్త్రీనామములు గలవి లక్ష్మియే. వీరిరువురకంటెఁ బరమైనది వేఱులేదు.

శ్లో॥ సర్వకామప్రదాం రమ్యాం, సంసారార్ణవతారిణీమ్
శ్రీప్రసాదినీం లక్ష్మీం, శరణ్యా మనుచింతయేత్.

సమస్తములైన కోరికలనిచ్చునదియు, రమ్యయైనదియు, సంసారసాగరమునుండి భక్తులఁ దరింపఁజేయునదియు, శీఘ్రముగ ననుగ్రహించునదియు, సర్వలోకశరణ్యయు నగు లక్ష్మీదేవిని సర్వపాపపరిహారార్థము తక్షణ ప్రాయశ్చిత్తముల వడలి శరణు చొరవలయును.

శ్లో॥ ప్రాయశ్చిత్తప్రసంగేతు, సర్వపాపసముద్భవే
మా మేకాం దేవదేవస్య, మహిషీం శరణం వ్రజేత్.

ఈమె మాత. తల్లియగుటచే శీఘ్రముగ సమస్మారమాత్రమున ననుగ్రహించును.

ప్రణవమందలి యుకారార్థ మీ పద్యంబున విశదీకరింపఁబడెను.

చంపకమాలకు న-జ-భ-జ-జ-జ-ర గణంబులు పదునొకండవస్థానంబున యతి.

సీతాదేవి - యోజనగంధి, చంపకామోద, చంపకవర్ణ. కావున నామెకుఁ జంపకమాల సమర్పింపఁబడియె.

'సర్వమ్ పరవశం దుఃఖ' మన్నట్లు పరసాహాయ్య మపేక్షించునదియు శ్రమసాధ్యము దుఃఖకారణము నగు ధనసాహాయ్యకైంకర్యమున నియమింపక యుక్లేశసాధ్యమగు పుష్పమాలికాసమర్పణకైంకర్యమున నియోగింపు మని కవియాశయమైనట్లు లుత్పలచంపకమాలల సర్పించుటచే నేర్పడుచున్నది.

నతోక్తి - ఇది ద్వితీయార్థంబునఁ బ్రథమగా గ్రహింపవలెను. ద్వితీయగానే నతోక్తిఁ "గరుణ"యని చెప్పవచ్చునుగాని యీగ్రంథమం దెందును గవి సచిందుక నిర్బిందుకములకు లఘ్వలఘుశేషములకు శస, రల లకు ప్రాసముఁ గలిపినవాఁడు కాఁడు.

కం. సత్యము వాక్యము, లోకము! సత్యము, తనప్రాయసంబు, సత్యము, ప్రోయాల్
సత్యయగువాణియవు విధిఁ! బ్రత్యహమును గొలుతుఁ గృతికిఁ, బ్రహ్మయువిడన్. 3

అర్థము.

ఇది బ్రహ్మస్తుతి. వాక్యము సత్యము = చెప్పినమాట తప్పదు. లోకము సత్యము=ఉండులోకమునకు సత్య మనిపేరు. సత్యలోకమందుఁగదా బ్రహ్మయుండుట. తనవ్రాయసంబు సత్యము = తాను వ్రాసినవ్రాత వ్యర్థము పోనిది. 'హరిణాపి హరేణాపి, బ్రహ్మణాపి సురైరపి,లలాటలిఖితా రేఖా,పరిమార్ష్టుం నశక్యతే' 'నొసట వ్రాసిన వ్రాతకన్నఁ గలదా నూతెండ్లు చింతించిన' అని కలదుగదా. ప్రోయాల్ = భార్య. సత్యయగు వాణి = సత్యస్వరూపయగు సరస్వతి. 'సత్యా వాణీ సరస్వతీ' యని కలదుగదా. అవువిధి = ఇట్టివాఁడైన బ్రహ్మదేవుని. కృతికి = ఈగ్రంథమునకు. బ్రహ్మయువు = బ్రహ్మయొక్క యాయుస్సును. ఇడి = ఇచ్చుటకుఁగాను. ప్రత్యహము = ప్రతిదినమును. కొలుతు = సేవింతును. ప్రోలు + ఆలు=ప్రోయాలు. ఇచ్చట ప్రోలనఁగా గృహమనియర్థము.

తాత్పర్యము.

ఎవనివాక్యము సత్యమో, యెవఁడుండులోకము సత్యమో, యెవనివ్రాత సత్యమో, యెవనిభార్య సత్య యగు సరస్వతియో యట్టిబ్రహ్మదేవుఁ డికృతికిఁ దనపరిపూర్ణాయువు నొసంగుటకై ప్రతిదినము ప్రార్థించెదను.

'బ్రహ్మదేవా; వాల్మీకికి,

కం॥ ఎందాఁకఁ గులధరావళుఁ
లెందాఁక నదీనదంబు ♦ శిల వెలయునో తా
నందాఁక రామకథ జగ
మందు స్థిరమగుచు వెలయు♦నయ్య మునీంద్రా'

కం॥ నీరామాయణకావ్యము
ధారణి నెందాఁక నిలుచుఁ ♦ దత్పర్యంతం
బారయ యశఁబుఁ గని మని
మారమ్యజగంబుఁ బొందు♦మా యామిఁదట.

అని నీ విచ్చినవర మీయాంధ్రవాల్మీకిరామాయణవిషయమందును సత్యము కానిచ్చి నీసత్యత్వము రక్షించుకొమ్మని ప్రార్థనము. శ్రీరామకథాశ్రవణపరమనానాదులచే లోకమును దరింపఁజేయఁగోరికదా బ్రహ్మదేవుఁడు వాల్మీకిచే శ్రీరామాయణమును బలికించెను. దేశమున సంస్కృతభాషాజ్ఞానము క్షీణించుటచే నాయనసంకల్ప మిప్పుడు సార్థకము గానున్నది. ఆయన సంకల్పమును సార్థకపరచునది యీయాంధ్రవాల్మీకిరామాయణ మొక్కటియే. కావునసంస్కృతరామాయణమునఁగల యనుగ్రహబుద్ధి దీనియం దుంప బ్రహ్మ ప్రార్థింపఁబడెను.

బ్రహ్మదేవుఁడు "శ్రీరామావతారంబు జగత్పావనంబును నస్మత్ప్రసాద కారణంబును" ననికదా వచియించె- భాగవ. ౨-౧౮౪. కావున రామదాసుఁడు రామభక్తుని రామకార్యమునకై ప్రార్థించుట సమంజసమేకదా.

ఛందస్సు.—ఇది కందపద్యము - దీని మొదటిపాదంబున మూఁడుగణములు. రెండవపాదంబున నైదుగణంబులు. ఈపద్యమున భ-జ-స-నల-గగ తప్ప మఱి యేగణము రాఁగూడదు. ఇవి కవియిష్టముకొలఁది ప్రయోగింపవచ్చును. క్రమ నియమము లేదుగాని జగణము వేసిని నుండరాదు. కడపట గురువే యుండవలయును. ఏడవగణము ప్రథమాక్షరము యతిస్థానము ఆఱింట సల-జలుండవలెను.

ఈపద్యమునందలి వాక్యముల నిట్లు త్రిప్పిచదువవచ్చును.వాక్యముసత్యము- లోకము సత్యము - వ్యాయసము సత్యము - వాణి సత్యము భగవంతుఁడు 'బహుస్యాం ప్రజాయేయేతి- నామరూపంవ్యాకరవాణి' యని సంకల్పించి నామరూపంబులఁ బరిణామము నొందును. కావున బ్రహ్మము సత్యమేని శబ్ద బ్రహ్మము సత్యమే. పరబ్రహ్మము సత్యమే. మన్న సత్యమైన గుండ మూఁకుడు సత్యములేకదా! వాణి సత్యము, లోకము సత్య మనినవి యీ యర్థమునే సూచించును.

ఉ. నారసనాలతాగ్రమున నవ్యగతిన్ నటియించి సద్యశ:
పూరము నించి తీజగతిఁ బూర్వమునందమదంబ! వాణి! సం
సారము నుత్తరింప రఘుచంద్రమసత్కృతికై తొడంగితిఁ
సారసనేత్ర! యేకరణి సారెడయం గృతి నుద్ధరించెదో? ౪

అర్థము.

ఇది సరస్వతీస్తుతి. నారసనాలతాగ్రమునఁ = తీఁగవంటి నానాలుకకొన యందు. నవీనగతిఁ = నవీనమై శ్లాఘ్యమైన రీతిని. నటియించి = నాట్యమాడి. ఈజగతిఁ = ఈయంధ్రదేశమందు. సద్యశఃపూరము = మంచికీర్తి ప్రవాహము. పూర్వమునందఁ = ఇంతకుముందే నించితి = నిండఁజేసితివి. (ఇప్పుడు) సంసారము నుత్తరింపఁ = సంసారమును దాఁటుటకు- చేఁదుచుటకు. రఘుచంద్రము = శ్రీ రామచంద్రుని. సత్కృతికై = మంచికావ్యమును జేయుటకై. తొడంగితిఁ = ప్రయ త్నించితిని. సారసనేత్ర = కమలములవంటి కన్నులుగల. మదంబ = నా తల్లీ! వాణి = సరస్వతీదేవి! ఏకరణి - యేవిధముగా. నీకృతి నుద్ధరించెదో- ఆ భారము నీదేయనఁట.

విశాలమై చలింపని దృఢమైనరంగమునందు నాట్యమాడుట సులభముగాని చలించుచు నడుగుపెట్టిన క్రుంగిపోవు తీఁగమీఁద నాట్యమాడుట దుష్కరము. కావున నీనవ్యకృతి నవీనము శ్లాఘ్యము నని భావము. దీనివలన గ్రంథ

కర్తయం దేపాండిత్యపటుత్వము లేదనియు, సరస్వతి తననేర్పుతోలఁది స్ఖలనము లేకుండఁ దానే నటించి కీర్తిమాత్రము తనభక్తుఁడైన యతనికి లభింప నను గ్రహించెననియు వ్యంగ్యము. నటియించుటయందు పదవిన్యాసచమత్కారము చూపునట్లు గ్రంథమునందును పదవిన్యాసచమత్కారము గలదుకదా!

పూర్వమునఁదు = శ్రీకుమారాభ్యుదయ శ్రీకౌసల్యాపరిణయ రంగనాయక శతక ద్విపనభగవద్గీతాచనయందు.

మదంబ = నాతల్లి. తల్లికి నసమర్థుఁడయినకుమారునియందు వాత్సల్య మెక్కువ. అట్లు లగుటచే నసమర్థుఁడయినను వాఁడు గీర్తింపఁడు కావలయును. ఈమెకుమారుఁడు వ్యర్థుఁ డనుచేరు రాఁగూడదు అట్లు వచ్చెనేని యీయవమానము తనకే యని యెంచి యీమెకుమారుని నిమిత్తకర్తగాఁ జేసి కీర్తిమాత్రము వానికే వచ్చునట్లు చేయును.

అట్లే యీగ్రంథకర్త నిమిత్తమాత్రమనియుఁ గలికిసి సరస్వతియే యనియు నాశయము బ్రహ్మపనఘను సరస్వతీదేవి వాక్కు నెలిఁకిదా శ్రీమద్రామాయణమును వాల్మీకిచేఁ బలికించెను. తనతీవ్రరోగబాధి దుర్బలత్వము అల్పపాండిత్యము సహాయహీనత లోఁగునవి యాలోచించి యీకృతి భగవత్సంకల్పముచే నెఱవేఱెనుగాని స్వశక్తిచేఁ గానిని కివ్యాశయము.

సంసారము నుత్తరింప = ఎవరు గచనచేఁ గ్రంథకర్తయు, జనుపుటచే భారకులు నని గ్రాహ్యము. ఈయర్థమువచ్చుటకయియే 'నేను' అను కర్తృపదము లోపింపఁబడెను. ఉత్తరించుట యనఁటకు దాఁటఁట - ఖండించుట యను రెండర్థములు గలవు. సంసారము సముద్రముగా నెంచిన దాఁటుటయనియు, 'ఊర్ధ్వమూలమధశ్శాఖమ్, అశ్వత్థం ప్రాహురవ్యయమ్', 'అసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా' అన్నట్లు సంసారమును రావిచెట్టుగా నుఁగించుఁ గొడలఁ ఛేదించుట యనియు గ్రహింపవలెను. సత్కృతికిఁ = "కావ్యాలాపాంశ్చ వర్జయేత్" కావ్యాలాపములు కూడదను నిషేధము కామపరకావ్యములవిషయమేకాని భగవద్విషయమై మోక్షకారణమైన శ్రీమద్రామాయణవిషయము కాదని తెలుఁపుటకై సత్కృతి యని చెప్పఁబడెను. కడంగితిఁ = ప్రయత్నించుట నాపంతు, దానిని సాంతముగ నెఱవేర్చుభారము నీవంతని యర్థము. సాసనేత్ర = హర్షముచే విచ్చిన కనులతోఁ బరిపూర్ణకటాక్షములతో వీక్షింపు మని భావము.

తాత్పర్యము.

నాతల్లీ! వికసించిన కమలములవంటి కన్నులుగల సరస్వతీదేవీ! నీవే! యింతకుఁబూర్వమే నాచే శ్రీకుమారాభ్యుదయము, శ్రీకౌసల్యాపరిణయాది కావ్యములఁ బలికించి నాయశస్సాంధ్రలోకమున వ్యాపింపఁ జేసితివి. అవియును

భగవద్విషయగ్రంథములేమైనను నాదృష్టి యశస్సుమీఁద నుండుటచే నాఫలమే కలిగించి నాకోర్కె నెఱవేర్చితివి. ఇప్పుడు నా కట్టి ఫలకాంక్ష లేదుకావున సంసారవిషవృక్షమును ఛేదింప శ్రీరామచంద్రమూర్తిచరిత్రము రచింపఁబూనితిని. పరిపూర్ణదయగలదానవై యీసద్గ్రంథము నెట్లు లుద్ధరింపవలెనో యది నీవే యాలోచించి కార్యసాఫల్యముఁ గూర్పుము. ఆనాఁడు రామాయణము నకు నెట్లు వాస్తవకర్త్రివైతివో యిప్పుడు నట్లే కమ్ము.

నారసనాలతాగ్రమున ననుచో నేకదేశిసమాసము. ఏకదేశి సమాసములు సంస్కృతమందును గలవు.

ఆ- ఈ- ఏ- తన- నా - నీ శబ్దములతో నేకదేశిసమాసము లాంధ్రంబునఁ బెక్కులు గలవు. తనయశోవిశదముక్తాసౌధపాళికి-(వసు), నీకంఠార్పితకాలపాశము (భాస్కర), ఇత్యాదులు పెక్కులుగలవు.

కం॥ రామా! మారామని వే
నామములకు సరియ రామనామం బది పో
రాములకు విరామ మిడి ని
రామయసుఖ మిడెడు సనెడు హరుఁ డోముఁ గృతిన్. ౫౫

అర్థము.

ఇది శ్రీరామచంద్రమూర్తిభక్తుడైన శివుస్తుతి.

రామా= సుందరీ. మారామని = లక్ష్మీయందు రమించు శ్రీవిష్ణువుయొక్క. వేనామములకు = వేయుపేర్లకు. రామయను పేరు. సరియ=సమానమే. అది = ఆనామమే. పోరాములకు = మరణజననములకు. విరామము = నిలుపుదలను. ఇడి = కలిగించి. నిరామయసుఖమున్ = నడుమ నడుమ బాధలేని శాశ్వతము నిత్యమునైన సుఖమును. అనఁగా మోక్షమును. ఇడెడున్ = ఇచ్చును. అనెడి=పలుకునట్టి. హరుఁడు = శివుఁడు. కృతిన్ = ఈగ్రంథమును. ఓమున్ = రక్షించుఁగాక.

రామా = 'సుందరీ రమణీ రామా' యని నిఘంటువు. అందగత్తెకుఁ బేరు. రామా మొదలు ఇడెడువఱకుఁ గలది శివుఁడు పార్వతి నుద్దేశించి పలికిన వాక్యము. సామాన్యసంభాషణమందును రామనామ మేవిధముగనైన నెన్ని మార్లుచ్చరించిన నంతశ్రేయమను తలంపుతో నాపేరు పలుమాఱు వచ్చునట్లు శివుఁడు పార్వతిని సంబోధించుచున్నాఁడు.

'రమణీ! విష్ణుసహస్రనామములకు సరియయినది రామ యను నామము. ఇదియొ జననమరణము లనెడి సంకటములను వారించి శాశ్వతనిత్యానందమును

గలిగించును.' అని పార్వతికి నుపదేశించిన శంకరుఁ డీ కృతిని రక్షించునుగాక. రామనామము జపముచేయువాఁడు రామాయణమును రక్షించుట విహిత కృత్యమేకదా.

ఈ సందర్భమునఁ బద్మపురాణమునందలి యీశ్లోకముల ననుసంధించుసది.

'శ్రీరామ రామ రామేతి, రమే రామే మనోరమే, సహస్రనామత స్తుల్యం, రామనామవరాననే' ఓపార్వతీ! శ్రీరామరామరామయని రామచంద్రమూర్తి యందే నేను రమించుచుందును. ఆవిష్ణుసహస్రనామములకు రామనామము సమానము. అనియుపదేశించెను. కటపయాది సంఖ్యప్రకారము రామ=౩ × ౫=౧౦ కావున రామ రామరామ ౧౦ × ౧౦ × ౧౦=౧౦౦౦ రామ యను రెండక్షరముల మంత్రము పండ్రెండులక్షలమార్లు జపించినను సర్వాభీష్టఫలసిద్ధి యగును.

"శుద్ధస్ఫటిక సంకాశం, కేవలం మోక్షకాంక్షయా
చింతయేత్ పరమాత్మానం, భానులక్షం జపేన్నరం
ద్వ్యక్షరో మంత్రరాజోయం, సర్వాభీష్టప్రదం తతం.

—రామరహస్యోపనిషత్తు.

ఈరామపదముచే నుపాసింపఁబడు మూర్తి యెవరు? కొందఱు చెప్పునట్లు రూపనామక్రియలులేని శుద్ధచైతన్యమా? అవతారమూర్తియై యవని నవతరించి యయోధ్యయం దుండి రావణాదిరాక్షసుల వధించినట్లు శ్రీమద్రామాయణమునఁ జెప్పఁబడిన మూర్తియా? ఈవిషయమును రామతాపన్యుపనిషత్తిట్లు చెప్పుచున్నది.

శ్లో॥ చిన్మయే స్మిన్ మహావిష్ణో, జగతే దాశరథే హరా
రఘోః కులే ఖిలం రాతి, రాజతే యో మహిస్థితః
స రామ ఇతి లోకేషు, విద్వద్భిః ప్రకటీకృతః
రాక్షసా యేన మరణం, యాంతి స్వోద్రేకతోధవా
రామనామ భువి ఖ్యాత, మభిరామేణవా ఘనః
రాక్షసా న్మర్త్య రూపేణ, రాహు ర్మనసీజం యథా
ప్రభాహీనాం స్తథా కృత్వా, రాజ్యహ్రాణాం మహీభృతాం
ధర్మమార్గం చరిత్రేణ, జ్ఞానమార్గంచ నామతః
తథాధ్యానేన వైరాగ్య, మైశ్వర్యం స్వస్య పూజనాత్
తథారాత్యస్య రామాఖ్యా, భూమి స్యా దథ తత్త్వతః
రమంతే యోగినో నంతే, నిత్యానందే చిదాత్మని
ఇతి రామపదే నాసౌ, పరబ్రహ్మాభిధీయతే.

అర్థము:– జ్ఞానమయుఁడై హరియై మహావిష్ణువై యెవఁడు రఘువంశంబున దశరథునకుఁబుట్టి సర్వభూతలమై రాజిల్లుచు మహియందుండెనో యతఁడు రాముఁడని జ్ఞానులు ప్రకటించిరి. ఎవనిచే రాక్షసులు మరణమునొందిరో యతఁడు రామచంద్రమూర్తియని అభిరాముఁడని చెప్పఁబడును. రాహుచు మనసిజము (చంద్రుని) వలె నెవఁడు రాక్షసులను మనుష్యరూపమున తేజోహీనులఁ జేసెనో వాఁడు రామచంద్రమూర్తి. రాజార్హులైన మహీపతులవంశముల నెవఁడు భూమిపై స్థాపించెనో యతఁడు రామచంద్రమూర్తి. తననడవడిచే ధర్మమార్గమున, పేరుచే జ్ఞానమార్గమున, ధ్యానముచే వైరాగ్యమును తన్నఁ బూజించువారికి నైశ్వర్యమును నెవఁడిచ్చునో వాఁడు యథార్థముగ రామచంద్రమూర్తి. అనంతుఁడు నిత్యానందుఁడు (సత్యానందుఁడు- పారాంతరము. పద్మపురాణము- పుట 3వెర) జ్ఞానస్వరూపుఁడునైన యెనినియందు యోగులు రమించుచున్నారో అట్టి యీరాముఁడే పరబ్రహ్మ మని చెప్పఁబడుచున్నాఁడు. జ్ఞానమయశరీరుఁడును రెండవవాఁడు తనయంతటివాఁడు లేనివాఁడును అపరిచ్ఛిన్నుఁడును ఒకవిధమైన శరీరములేక యాకాశాది నానావిధశరీరముల ధరించువాఁడును సగుబ్రహ్మము రూపము కల్పించుకొనుట యుపాసకులనిమిత్తమేకాని స్వప్రయోజనమునకై కాదు. బ్రహ్మమునకు రూపము నుపాసకులు కల్పించుచున్నారనుట సరిగాదు. భక్తపరాధీనుఁడగు భగవంతుఁడు భక్తులరుచికొలఁది రూపమును తానే ధరించి వారికిఁ బ్రత్యక్షమగుచుండును.

ఈ యుపనిషద్వాక్యమువలన 'యస్యాత్మా శరీరం' మన్నట్లు ఆత్మకు నంతర్యామియై యుండు పరమాత్మయే దశరథకుమారుఁడని కౌసల్యానందనుఁడని సీతాపతి యని ఖరదూషణరావణాదిరాక్షసహంత యని యయోధ్యాపతి యని పేరొందిన శ్రీరామచంద్రమూర్తి అని యేర్పడెను.

పోరాములకు = సంకటములకు. ఇదియు పోవచ్చునను క్రియనుండి కలిగిన వ్యతిరేకభావార్థకరూపము. శ. ర. "నీ వీయలభ్యరత్నంబు దాపవలయు, ప్రాణంబుపై వచ్చునంతటి పోరామియందును నెవ్వరి కెఱింగింపకుండునది." —హరి. పూ. 3. ఆ. పోరాములు = మరణజనసములు.

ఉ॥ శ్రీసు సురార్థమై విషము ♦ నిర్గుట డాయుట స్థాన్వపర్ణతే
సామజి దోనదీందు లవి ♦ చక్కఁ దొలంపఁగరామి రామనా
మామృతభుక్తిఁ జేవఁగొని ♦ యంది మహేశ్వరసర్వమంగళా
త్వామితభూతి, మీఁతెడు శివావసమకల్పలతల్ కృతిశ్రమల్. ఉ

అర్థము.

ఇది పార్వతీపరమేశ్వరులస్తుతి.

సురార్థమై = దేవతల రక్షించుకొఱకు. ప్రేమ = అనురాగముచే. విషముమ్రింగుట = పాలసముద్రమునందుఁ బుట్టి లోకములఁ గాల్చుచున్న హాలాహల విషయమును మ్రింగుటచేత శివుఁడును. డాయుట = ఆయనను దానిని సమీపించుటచేఁ బార్వతియు స్థాణుత్వ = స్థాణుత్వమును (1) 'స్థాణవే రుద్ర ఉమాపతి' యని శివునకుఁ బేరు కావున శివుఁడు స్థాణువగుటయు (2) చెట్ల బోడివలె నగుటయు అపర్ణత = అపర్ణ యనఁగాఁ బార్వతి. ఆకులు లేక పోవుట. అనఁగా శివుఁడు హాలాహలము మ్రింగుటచే స్థాణువు = ఎండిపోయిన చెట్టుబోడివలెన, పార్వతి ఆ విషమును సమీపించిన కారణమున చావాగ్ని సెగకు కమ్మి ఆకులు రాలిపోయిన చెట్టునలె నగుటను. సామత్ = సగము తుయించి. శివుఁ డర్ధనారీశ్వరుఁడు. సగము దేహము శివుఁ ఁ, సగము దేహము పార్వతి గావున ని ట్లు శుష్కించుటకుఁ గారణము విషము త్రాగుటచే నని హేతూత్ప్రేక్ష. ద్యోసదీందులు = ఆకాశగంగయుఁ జంద్రుఁడు. అవి = పార్వతీ పరమేశ్వరుల కృశత్వమును. చక్కిన = ఫూర్ణముగా. తొలంపఁగరామి = తొలఁగింప రాకుండుటచే - అనఁగా విషతాపమును హాలాహల శీతోపచారమునిమిత్తము వారి తలమీఁద నాకాశగంగను, చంద్రుని నుంచినను బాధ మానినది కాదు. కావున నిరువురిశిరములందు గంగను చంద్రుని నుంచినట్లు చెప్పినను జెప్పవచ్చును. శివుఁడు గిరిగాధిరుఁడు - చంద్రశేఖరుఁడు. పార్వతిని 'చంద్ర కలావతంసే' యనికదా కాళిదాసు స్తుతించెను. రామనామామృతభుక్తిన్ = రామనామ మను నమృతమును భుజించుటచే. బాహ్యశీతోపచారము నిష్ప్ర యోజన మవుటచే. చేవఁగొని = బలముగలిగి - లోపలి కీ మందిచ్చుటచే విష బాధ హరించుటయేగాక దేహమునకు బలము వచ్చెనని భావము.

మహేశ్వరసర్వమంగళాత్వామితభూతిత్వ = మహేశ్వరత్వమును సర్వమంగళాత్వము నెనెడి మితిమించిన సంపదచే (భూతిక బూడిది యనియు నర్థము కలదు. శివుఁడు విభూతిధరుఁడేకదా). అనఁగా నిచికెన్నచే బలకొని శివుఁడు మహేశ్వరుఁడయ్యెను, పార్వతి సర్వమంగళయయ్యె ననిభావము. అంది = పొంది - కలవారై. మీఱెడు = అతిశయించు, శివాసముకల్పలతల్ = శివుఁడు శివ యను పేరుగల యసమానకల్పవృక్షము - తీగెలు. కృతిస్రములు = ఈగ్రంథ మును రక్షించునవి యగునుగాక.

తాత్పర్యము.

దేవతలనిమిత్తమై, లోకమునిమిత్తమై ప్రేమచే వారిని రక్షింపఁగోరి శివుఁడు సముద్రమథనకాలమున హాలాహలమును మ్రింగి యాతాపముచే మొద్దువాఱి

పోయెను. ఆయనప్రక్కనున్న పార్వతి యీసెగకు నాకులురాలిన చెట్టువలె నయ్యెను. అయ్యో! మననిమిత్తమయి వీరిట్లు సగమయిరే యని దేవతలు శీతోపచారములు చేయుచు వారిశిరములందు గంగను చంద్రుని నుంచిరి. కాని యవి ప్రయోజనపడవయ్యెను. అప్పుడు వైద్యశిరోమణి యగు ధన్వంతరి మనిమొదలగు వారిచే నమృతమును ద్రావఁ జేసిరి. ఆయమృతబలమునలనఁ దాపము హరించి బలము గొని శివుఁడు మహేశ్వరుఁడయ్యెను. పార్వతి సర్వమంగళ యయ్యెను. ఇట్లు రామనామమునే బొగుపడినవారు గావున పార్వతీపరమేశ్వరులీ రామాయణమును రక్షించుచుందురుగాక యని తాత్పర్యము.

మహేశ్వరుఁడు = గొప్ప యైశ్వర్యముతోఁ గూడినవాఁడు. సర్వమంగళ = సమస్తమైన శుభములు గలది. అపర్ణ=శివునిఁగూర్చి తపస్సు చేసినపుడు పార్వతి యాకులునైన నాహారముగఁ గొన్నది కాదు. కావున నపర్ణయని పేరుపొందెను. స్థాణువు = ప్రలయమందు నుండువాఁడుగనుక స్థాణువు - ప్రలయము గావించు వాఁడాయనయేకదా. శివ + అసమ, శివా + అసము = శివాసమ - ఏకశేష వృత్తి. శివాచ + శివశ్చ = శివౌ యని గ్రహింపఁబడియెను. శివులు అసమాన కల్పవృక్షములు. కల్పవృక్షమందు సమానములైనవి చింతామణి కామధేను మందార హరిచందనాదులు కలవు. అదియునుగాక కల్పాదులందు దాని గుణము కలదేకాని రక్షాగుణము లేదు. ఈ కల్పసృష్టిములో దేవతలను లోకములను రక్షింపఁగోరికదా విషమును మ్రింగెను. ప్రేమ = లోకమునఁ గావఁ గోరువిషమును మ్రింగువారు కలరు. విషస్య విషమౌషధి మన్నట్లు విషమును బొరపాటున మ్రింగి యది హరింప వేఱొకవిషమున మ్రింగువారు కలరు. కాని లోకరక్షణార్థమై పరులకై తాము విషము మ్రింగువా రెందుఁ గలరు? తన ప్రాణములయం దుండు ప్రేమకన్న లోకులయందుఁ బ్రేమ యతిశయించుటచేఁ గదా శివుఁడట్లు చేసెను? పార్వతి దాని నంగీకరించెను. అట్లు గాకున్న నేయిల్లాలు తనమగఁడు విషము మ్రింగుదు ననిన నంగీకరించును? కల్పసృష్టిము స్థావరము - శివకల్పసృష్టిము చేతనము. రక్షాశక్తి గలది. కావున నీకల్పసృష్టిములకు స్వర్గిమండలి కల్పసృష్టిములు సమానములు కావు.

ఉ॥ శ్రీరఘురామపాదసరసీరుహయుగ్మము నాత్మ నిల్పి, కూ
పారము దాటి, విఘ్నములఁ బాఱఁగఁ దోలుచు, లంకఁ జొచ్చి, సీ
తారమణీమణిం గని, ముదంబుర గూర్చి, రఘూత్తమాంఘ్రిసే
వారతి మీఱు పావని శివంకరుఁడై వెలయించు మచ్ఛృతిన్. 2

అర్థము.

ఇది రామదాసుఁడగునాంజనేయ స్తుతి. శ్రీ రఘురామపాదసరసీరుహయుగ్మము = శ్రీమంతుఁడై రఘువంశమునఁ బుట్టిన రామచంద్రమూర్తి

యొక్క పాదకమలములజంటను. ఆత్మ నిలిపి = మనస్సునం దుంచుకొని. ఆబల ముచే. కూపారమున్ = సముద్రమును . దాటి = తరించి . రామనామమును మనస్సున దృఢముగా నిల్పఁగా దానిమహిమవలనఁగలిగిన బలముచే హను మంతుఁడు సముద్రమును దాఁటెను, లంకలోఁ జేయవలసిన కార్యములు చేయఁ గలిగెను గాని, తన కేవలదేహబలముచేఁ గా దని భావము ఇది యూంజ నేయుఁడే 'శ్లో॥ నూనం రామప్రభావేన వై దేహ్యాస్సుకృతేనచ, యన్మాం దహన కర్మాయం నాదహ ద్ధవ్యవాహనః॥' రామప్రభావముచేతను సీతాదేవిపాతి వ్రత్యమహిమచే ను వారిదాసుఁడనైన న న్నగ్నిహోత్రుఁడు దహింపఁ జాలఁడయ్యె 'శ్లో॥ సీతాయాశ్చానృశంస్యేన తేజసా రాఘవస్యచ, పితుశ్చ మమ సఖ్యేన నమాం గ్నిర్దహతి పావకః' సీతాదేవికృపచేతను - రాముని తేజస్సుచేతను- నాతండ్రికి స్నేహితుఁ డగుటచేతను అగ్నిహోత్రుఁడు నన్నుఁ గాల్పఁడు- అని యంగీకరించెఁగదా. విఘ్నములఁ బాఱఁగఁ దోలుచున్ = విఘ్నములు దూరముగఁ బరువెత్తుచున్న ట్లు ఆటుమీదు మైనాకుఁడు - సురస - సింహిక - లంక వీరు గావించినవిఘ్నముల నూహించునది. లంకన్ = లంకయందు. చొచ్చి = ప్రవేశించి. సీతారమణీముఖిన్ = స్త్రీలయందు శ్రేష్ఠురాలయిన సీతాదేవిని. కని = చూచి. ముదంబుగఁగూర్చి = ఆమెకు సంతోషముఁ గలి గించి. మరల వచ్చి. రఘూత్తమాంఘ్రిసేవాపరి = శ్రీరాములచరణముల యందలిప్రీతిచేత, మిగు = అతిశయించు. పావని = పవనునికుమారుఁ డగు నాంజనేయుఁడు. శివంకరుఁడై = శుభము కలిగించువాఁడై. ఈకృతిన్ = ఈగ్రంథమును. వెలయించున్ = ప్రసిద్ధికెక్కఁ జేయుఁగాక.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తిచరణారవిందద్వంద్వము హృదయంబున నిలిపి, విఘ్నముల నివారించుచు సముద్రమును దాఁటిపోయి, లంకలోఁ బ్రవేశించి, సీతను వెదకి చూచి, యామెకు ధైర్యము చెప్పి, సంతోషపఱచి, మరలవచ్చి, శ్రీరామచంద్రులపాదసేవ జేయుచుండు పావనచరిత్రుఁడైన హనుమంతుఁ డీ ప్రబంధమును ప్రసిద్ధి కెక్కఁజేయుఁగాక.

శ్రీరామచరణారవిందముల సదా ధ్యానించుచు, సంసారసాగరము దాఁట యత్నించి, నడుమ నడుమ బంధులవలనను, స్త్రీలవలనను, శత్రువులవలనను గలిగెడి విఘ్నములనెల్ల నివారించుచు, లోచూపుగలవాఁడై యాత్మాన్వేష ణము గావించి యాత్మసాక్షాత్కారము గలవాఁడై యాత్మసంతుష్టి గలవాఁడై దేహాభిమానమును దిగ్ధముచేసి (లంకాదహనము) మరల శ్రీరామపాదసేవ యందే యాసక్తి గలిగిన పవిత్రచరిత్రుఁడైన సాధకుని కృత్య మీపద్యమునఁ

జెప్పఁబడెను. ఈయర్థమున హమమంతుఁ డనఁగా పవిత్రమైన మనస్సు గల వాఁ డని గ్రహింపనలెను. ఆత్మావలోకనమై దేహాభిమానము వదలించుకొనిన పిమ్మట భగవద్ధ్యానము చెప్పుటచే భక్తుఁ డాత్మావలోకనముతోనే తనయభ్యా సము నిలుపరానినియుఁ దరువాతకూడ భగవత్సేవచేసి భగవదనుగ్రహము సంపాదింపనలయు ననియు గ్రహింపనలెను. ఆత్మావలోకనమువలనఁ గలుగు వైవల్యముకంటెనుఁడ భక్తుఁడు స్వర్గాదిసుఖంబులనలెఁదుచ్ఛముగానేచూచును. సీతను రామునిచేఁ గూర్చునఱకు సంతుష్టిపడని హనుమంతనివలె భక్తుఁ డాత్మను భగవంతునియొద్ద జేర్చునఱకు (దీనికే సాయుజ్య మని పేరు) భగవత్సేవ యనుకృషి (కిరచరిణాదులతోడఁ జేయుకార్యములేకున్న మానసిక ముగానైన) చేయక మానఁడు. "శ్లో॥ య స్త్వాత్మరతిరేవ స్యా, దాత్మతృప్తశ్చ మానవ, ఆత్మన్యేవచ సంతుష్ట, స్తస్య కార్యం నవిద్యతే." భ.గీ. 3-౧౭.

అను వాక్యముచొప్పున నాత్మనిష్ఠుఁడు చేయవలసినకార్యము లేదని యేర్పడు చుండఁగా మరల భక్తిచేయు మనెనిదేల యని ప్రశ్నింపరాదు ఏలనఁ జేయ వలసినకార్యమే లేదని యాత్మనిష్ఠుఁడు శ్వాసముఁ బీల్చఁడా? ఆహారముఁ గైకొ నఁడా? మలమూత్రములు విడువఁడా? తెప్పలు వ్రాల్పఁడా? మాయఁడా? ఆత్మధ్యానము కార్యముకాదా? కావున నాత్మనిష్ఠునకుఁ జేయవలసిన కామ్యకర్మ ములు నైమిత్తికకర్మములు యోగసాధనములు ప్రాణాయామాదులు లేవని య ర్థమే కాని భగవద్భక్తి నిషిద్ధ మనియర్థము కాదు. ఈశ్వరునందుఁ బరమప్రీతికి భక్తి యనిపేరు. అదిలేని సమస్తసాధనములు వ్యర్థములు. శ్లో॥ యోగినామపి సర్వేషాం, మద్గతేనాంతరాత్మనా, శ్రద్ధావాఁ భజతే యో మాం, స మే యుక్త తమోమతః. భ.గీ.౬-౪౭. అర్జునా! యోగులందఱిలో నంతరాత్మ నాయందు నిలిపి శ్రద్ధగలవాఁడై యెవఁడు భక్తిచేయునో వాఁడు యోగసిద్ధి పొందినవార లలో శ్రేష్ఠుఁ డని నాయభిప్రాయము, అని శ్రీకృష్ణభగవానులే సెలవిచ్చిరి కదా. లోకమున శుకమహర్షిని మించిన జ్ఞానిగాని యోగిగాని విరాగిగాని లేఁడుకదా? ఇట్టివాఁడు భక్తిరసపూరితమైన భాగవతమే మేల యధ్యయనము చేసెను, పరీక్షిత్తున కుపదేశించెను, అని ప్రశ్నరాఁగా నెట్టిజ్ఞానులకైనను నెట్టియోగులకైనను భక్తియే సేవ్య మని చెప్పఁబడెను.

"ఇట్లు భాగవతంబు నిర్మించి మోక్షార్థి యైనశుకునిచేఁ జదివించె నని చెప్పిన విని శౌనకుండు నిర్వాణతత్పరుండును సర్వోపేక్షకుండును నైన శుక యోగి యేమిటికి భాగవతం బభ్యసించె ననవుడు సూతుం డిట్లనియె.

క౦॥ ధీరులు నిరపేక్షులు నా, త్మారాములు నైన మునులు, హరిభజనము ని
ష్కారణమ సేయుచుందురు, నారాయణుఁ డట్టివాఁడు, నవ్యచరిత్రా. భాగ.౧-౧౩౭.

కం॥ హరిగుణనర్ణనరతుఁడై । హరితత్పరుఁడైన బాదరాయణి శుభత
త్పరతం బరించెద్రిజగద్వరమంగళమైన భాగవతనిగమంబుల్. భాగ.౧-౧౩౮.

ఈకాలమున శ్రీరామకృష్ణపరమహంసగారిని మించినవారు లేరుకదా. అట్టివారు సమాధ్యంతము యోగము సాధించియు బాలరాముని తోడ (విగ్రహముతోడ) నాడుకొనుచుండినట్లు లాయనచరిత్రము చెప్పుచున్నది. కావున నిశ్శ్రేయసకాలములైనవారి కేవర్తికైనను భాగవతాచార్యుఁడు సూపించిన మార్గమే యనుష్ఠేయము.

పావని = పవనునికుమారుఁడు. పవనఁడు అనఁగా (1) పవిత్రముచేయువాఁడు, (2) శోధించువాఁడు. ఇట్టివానిపుత్రుఁడు అట్టివాఁడుగాక యెట్టివాఁడగును? లంక = లం + క = లం అనునది పృథివీతత్త్వమును దెలుపు బీజాక్షరము. పృథివీతత్త్వ మెక్కువగాఁ గలిగినది దేహము. కావున లంక యనఁగా దేహము. "లశ్చ భూమా భయే చాహ్లాదనేపిచ" యని నిఘంటువు. ఈప్రబంధము వినరింపఁబోవు దీపద్యమునందలివిషయమే కావున నిట్టియధ్యాసకులై భక్తులు తమవలెఁ దిక్కినవారును దరించుటకై యీగ్రంథమును లోకమునఁ బ్రసిద్ధి చేయుదురుగాక.

ఉ॥ శ్రీమహిళాయనంబును, బ్రకృష్టసుకాండము, స్వాదుసద్రసో
ద్దామగభీరతాధ్వనివిధాలసితంబు, మనోహరంబు నౌ
రామకథాసుధాంబునిధిఁ ద్రచ్చి, బుధుల్ విమలాత్మతోఁ జ్జ్వలుల్
గా, మహిఁ జేయు నాదికవికంజజు బ్రాంజలినై భజించెదన్. ౮

సంస్కృత కవీంద్రనుతి.

అర్థము.

శ్రీమహిళాయనంబును = (౧)శ్రీ = లక్ష్మీదేవియనెడు. మహిలా = స్త్రీకి. అయనంబును = వాసస్థానమును "అయనం నిలయేమార్గే" నానా.ర. ఇది పాలసముద్రముపర్యాయమైన యర్థము. (౨) శ్రీ = లక్ష్మీస్వరూపిణియగు. మహిలా = మహి + లా = "లఖండనే త్రిష్వాదానే స్త్రీ" నానా.ర. భూమిచేఁ బుత్రికగా గ్రహింపఁబడినదికావున మహిల యనఁగా సీతాదేవి ఆమెయొక్క, అయనము = చరిత్రము - రామాయణపరమైనయర్థము. ప్రకృష్టసుకాండము= (౧) మిక్కిలి శ్రేష్ఠమైనరసము (పాలు) గలది, (౨) మిక్కిలి శ్రేష్ఠములైన కాండము లను విభాగము గలది. అనఁగా నొక్కొక్కకాండము పరించిన నొక్కొక్క శ్రేయస్సు గల దని భావము. స్వాదు లసితంబు = (౧) స్వాదు = పాలు కావునఁ దియ్యఁదనమునొక్కయు సద్రస = కావుననే మంచిరుచియొక్కయు, ఉద్దామగభీరతా = మిగుల లోతుయొక్కయు, ధ్వని = అలలచప్పుడు

యొక్కయు, విధా = అధిక్యముచే, లసితంబు = ప్రకాశించునది. (౨) స్వాదు = మధురమైనది. ఎన్నిమార్లు చదివినను మరల మరలఁ జదువ నాశ గలిగించునది- రామాయణము "యః పిబేత్ సతతం రామచరితామృతసాగరమ్, అతృప్తః" యని రామకథామృతసముద్రమును సర్వదా త్రాగుచుండినను దృప్తికలుగ లేదనికదా చెప్పఁబడెను. అగస్త్యుఁడు ద్రావినది యుప్పునీళ్లసముద్రము. కావున నొకసారి ద్రావఁగానే రోఁతపుట్ట మరల నాయన యాఁపని కీయకొనఁ డయ్యె వాల్మీకియో రామకథాక్షీరసాగరము పానముచేసెను. ఒకసారి కమ్మని పాలుత్రావినవాఁడు మరల నాకిఁ బాలు వలదనునా? సద్రస = (౧) మంచి నీళ్లసముద్రమునుండినది, (౨) "రసోవైసః" యన్నట్లు రస మనఁగా నానందము. రామాయణము మిగుల నానందమొసఁగఁజేయునది. సద్రస = శృంగారహాస్యాదిన వరసములతోఁ గూడినది. ఉద్దాము గభీరతా = (౧) మిగులలోఁతైనది, (౨) రామాయణము మిగులలోఁతెంచి నర్థముగలది. ధ్వని = (౧) పాలసముద్ర మలలచప్పుడుగలది, (౨) రామాయణము విశేషవ్యంగ్యార్థములు గలది. విధా = అతిశయముచే లసితంబు = ప్రకాశించునది మనోహరంబు = మనస్సు నాకర్షించునది. రామకథాసుధాంబునిధి = శ్రీరామచరిత్ర మనెడి పాలసము ద్రమును. ద్రచ్చి = బధించి. బుధుల్ = (౧) దేవతలు, (౨) నెమ్ముగలవారు. విమల = నిర్మలమైన, అమృతోజ్జ్వలుల్ = (౧) అమృతపానముచే దేజోవంతులైన వారు, దేవతలు లంకనణఁచు దుర్వాసోముసిపాపముచే శ్రీకులై తేజోహీనులై యుండిరి, (౨) మోక్షసుఖముచేఁ బ్రకాశించువారు. శ్రద్ధాభక్తులతో రామాయణమును బఠించువారు. కాక = అమృతమ్ము - మహిక = భూమి యందు పాలసముద్రములోఁబుట్టిన యమృతమును ద్రావినవారు దేవతలు స్వర్గమం దుందువారు. అంతకుమించిన యమృతత్వము భూలోకమున మనుష్యులకుఁ గలిగింపఁ బరోపకారబుద్ధి శ్రమించినవాఁడు వాల్మీకి. ఆదికవి = కవుల యందు మొదటివాఁడు. వాల్మీకికిముందు కావ్యముర చించినకవి లేఁడు. వేదములందు శ్లోకములున్నను నవి నియమనిర్మాణములై చాలుమూలలేనివై యున్నవి. శ్లోకముల నియమబద్ధముచేసినవాఁడు వాల్మీకియే. కావ్యసు నాయనకు నాదికవి యని బిరుదము. "బుధేప్రబుద్ధోసి, వాగాత్మని బ్రహ్మణి తద్బ్రూహి రామచరితమ్। అత్యాహితజ్యోతి రాప్తంతే ప్రాతిభం చక్షుః। ఆర్యాకవి రసి" అని బ్రహ్మ వాక్యము - ఉత్తరరామచరిత్ర. కంజజుఁ = బ్రహ్మను. కమలమందుఁబుట్టిన వానిని. ప్రాంజలినై = రెండుచేతులు జోడించినవాఁడనై. భజించెదఁ = సేవించెదను. వాల్మీకిని బ్రహ్మ యనుట నిష్కారణస్తుతి గాదు. ఇరువురకు సామ్యము గలదు. (౧) ప్రపంచసృష్టియందుఁ బ్రథమకర్త బ్రహ్మ. కావ్యసృష్టియందుఁ బ్రథమకర్త వాల్మీకి. (౨) ఈసృష్టియందు "మ. జగదుత్పాదనబుద్ధి బ్రహ్మకు

మదిఁ, సంధింపఁగా నెంచియే, భగవంతుండు సరస్వతిం బనుప నప్పద్మాస్య తా
నవ్విభుఁ, మగనింగా వరియించి తద్భువనసా, మ్రాజ్యస్థితిఁ సృష్టిపా, రిఁగుఁ జేసెఁ
మను" అని శ్రీభాగవతమునఁగలదు. అట్టులే కావ్యసృష్టికై బ్రహ్మచే బనుపఁ
బడి సరస్వతి వాల్మీకిజిహ్వాయందు నిలిచి రామాయణము రచింపఁజేసెను. (3)
సృష్టికిఁ బూర్వము తొలుత భగవంతునిచే 'తప తప' యని యుపదేశింపఁబడి
తపస్సుచేసి యావల బ్రహ్మలోకముల సృజించెను. వాల్మీకియుఁ దపస్వియై తపో
బలంబున రామాయణము రచించిచిట్లముందు చెప్పఁబడును. (౪) బ్రహ్మసృష్టి
జీవకోటి యుపకారార్థము. వాల్మీకికృతియు లోకోద్ధారణనిమిత్తము. (౫)
బ్రహ్మదేవుఁడు వేదముల నాధారముచేసికొని 'ధాతా యథా పూర్వ మకల్ప
యత్' స్తనసన్లు నామనామి సృష్టి లిచెను వాల్మీకియు 'వేదైశ్చ సమ్మితమ్'
'వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా' యన్నట్లు వేదమునే
రామాయణరూపముగ నవబృంహణముగ నుదిరచెను. (౬) బ్రహ్మ కమలము
నుండి వెలువడెను. వాల్మీక పుట్టలోనుండి వెలువడెను.

ఈగ్రంథమున ఫలశ్రుతి యుత్తరకాండమున నిట్లు చెప్పఁబడెను.

కం॥ మానని శ్రద్ధను శ్రీసీతానాయకుచరిత వినఁ, ధన్యుఁడు ఘోరా
ఘనీకంబులఁ బాయుచుఁ, దా నెలకొను విష్ణుపదమునఁదుదన్.

ఆ॥ వె॥ అదికావ్య మిద్ధి, యార్షంబు పూర్వంబు, వల్మీకోద్భవార్థ, భాషితంబు
నియతి భక్తిచేత, నిరతంబు వినువాఁడు, పూతుఁగావఁ గిల్బిషం, బాపుఁగావఁ దుమి.

కం॥ నిరతము రాముచరితము, నెరుఁగుచు వినువాఁడు, భక్తినిశమునన్
బరిపూతుఁడై, బహుపుణ్యలోకములు జీవించి మోక్షి, యగుచు వెలయున్.

ఈరామాయణమును వినుటచే నరుఁడు మువాఁడు విన్నవారుమాత్రమే కాదు.

కం॥ జనకుండు జనకజనకుఁడు, జనకునితాతాయును గని, జనకుఁడుఁ దుదకున్
జ్జనకుఁడును విష్ణులోకంబున నిలుతురు రాముకథను, బొరిఁబొరి విన్నన్.

ఈరామాయణమును విన్నవారికే యిట్టిఫలము గలుగఁగాఁ జదివినవారి
కెట్టిఫలముగలదో.

శ్లో॥ ఇదం పవిత్రం పాపఘ్నం, పుణ్యం వేదైశ్చ సమ్మితమ్,
యః పఠే ద్రామచరితం, సర్వపాపైః ప్రముచ్యతే.
ఏత దాఖ్యాన మాయుష్యం, పఠన్ రామాయణం నరః,
సపుత్రపౌత్ర సగణ, ప్రేత్య స్వర్గే మహీయతే. బాల. ౧. ౯౫-౯౯.

పవిత్రులను జేయునట్టిదియు, పాపముల ధ్వంసముచేయునట్టిదియు, పుణ్య
ఫల మిచ్చునదియు వేదములతో సమానమైనదియు నగు నీరామాయణము
నెవఁడు చదువునో వాఁడు అగామిసంచితములైన పాపములచేమాత్రమే కాక

ప్రమాదమువలనఁ గలిగిన యుత్తరాఘంబుచేతను బూర్ణముగా విడువఁబడును. ఆయుస్సును వృద్ధిచేయు నీరామాయణము నెవఁడు చదువునో వాఁ డీలోకము నందుఁ బుత్రపౌత్రసేవకులతో సుఖించి మరణింప వారితోడ మోక్షమును బొందును. ఈరామాయణమును వినెడివాఁడు తనవంశమువారినిమాత్రమే తరింపఁజేయును. చదివినవాఁడు తనయందు భక్తివిశ్వాసములుగల పరిజనమును గూడ ముక్తులఁ జేయును. ఇట్టిగ్రంథమును రచించిన వాల్మీకిమహర్షి వంద నీయుఁ డగుట కేమి సందియము' అట్లు నమస్కరింపనివారు కృతఘ్నులు. పూర్ణ శ్రద్ధాభక్తులుగలవారికిఁ బూర్ణఫలము కలదు. అల్పశ్రద్ధాభక్తులుగలవారికి నల్ప ఫలమే. శ్రద్ధాభక్తులులేనివారికి శ్రమమువూత్రము ఫలము. శ్రద్ధానుసారము ఫలము.

విమలామృతము = పాలసముద్రమునఁ బుట్టిన యమృతముఁ ద్రావిన దేవతలకుఁ బ్రలయమందు మరణము కలదు. అవల మరల జన్మము కలదు. అది యునుగాక యది యాయువును బెంచునేకాని పాపహరము కాదు. ఈరామా యణము పాపమును హరించి పునర్జన్మము లేకుండ ముక్తిసుఖమును గలిగించును.

ధ్వని యనఁగా మాటలవలనఁ దోచునర్థమేకాక విశేషార్థమునకు సంజ్ఞ. కావ్యమునకు ధ్వనియే ప్రాణము. పాలసముద్రములో మంచినీళ్లున్నవ్లు చెప్ప వచ్చునా యని సందేహింపఁబనిలేదు. పాలవలె తెల్లని రుచిగల నీళ్లు కలదే పాలసముద్రము. 'క్షీరోదమథనం కృత్వా రసం ప్రాపాస్యామ తత్ర వై' పాల సముద్రమును మథించి యమృతమును బొందుద మని దేవతలు తలంచిరి. అని బాల. ౪౫-౧౭. 'అప్సు నిర్మథనాదేవ, రసస్తస్మా ద్వరస్త్రియః' నీళ్లను జిలు కఁగా రసము పుట్టెను. అందుండి యుత్తమస్త్రీలు జన్మించిరి. అప్సు లనఁగా నీళ్లు. దానినుండి పుట్టిరి కావున నాస్త్రీ లప్సరస లనఁబడిరి.

తాత్పర్యము.

లక్ష్మీదేవికి స్థానమై, మంచినీరుగలదై, తియ్యనిరసము తెలియరానిలోతు విశేషధ్వని గలదై, మనోహరమైన పాలసముద్రమును మథించిన దేవత లెట్ల మృతము ననుభవించిరో యట్టులే సీతాదేవిచరితఁబుచ బాలకాండము అయో ధ్యాకాండము లోనగు నేడుకాండములు గలదియు, మనోహరమైన నవరస వర్ణనము, అర్థగాంభీర్యము, నానావిధధ్వన్యర్థములు గలదియు, ఒకసారి చదివిన మఱియొకసారి చదువుదమా యని మనస్సున కింపై యుండునదియు నగు నీరామాయణమును జదివినవారికి నిహమందు సుఖము, పరమందు మోక్షము కలుగును.

కం॥ పంచజనరక్షణార్థము, పంచమవేదంబుఁ దెలియఁ ♦ బల్కిన లీలా
పంచజన పంచముఖు న, భ్యంచితమతిఁ గొలుతు నార్యఁ ♦ బూరాశర్యున్. ౯

అర్థము.

పంచజనరక్షణార్థము = మనుష్యులధర్మవర్తనులై - దురాచారముల పాలై చెడక సద్ధర్మ సదాచారపరులను జేసి కాపాడునిమిత్తమై. పంచమవేదంబున్ = శ్రీమహాభారతమును. తెలియన్ = వేదముచదువుట కధికారములేని స్త్రీలకు-శూద్రులకు బ్రహ్మక్షత్రియవైశ్యాభాసులకు సులభముగ బోధపడునట్లు "స్త్రీ శూద్రద్విజబంధూనాం త్రయీ న శ్రుతిగోచరా" భాగ-౧స్కం. "దీనవత్సలుండయిన వ్యాసుండు స్త్రీశూద్రులకుం ద్రైవర్ణికాధములకు వేదంబులు వినసర్వాంబులుగావు కావున మూఢులకెల్ల మేలగునని భారతాఖ్యానంబునేసి" ఆంధ్ర-భాగ-౧స్కం- ౮౭౪. లీలాపంచజనపంచముఖున్ = విలాసార్థముగా జనించిన నారాయణుని. ఆర్యున్ = గొప్పవానిని. పారాశర్యున్ = పరాశరునికుమారుండైనవ్యాసమహర్షిని, అభ్యంచితమతిన్=భక్తిచే నొప్పుమనస్సుచే. కొలుతున్=సేవింతును.

తాత్పర్యము.

జ్ఞానహీనమనుష్యుల నిహపరంబుల రక్షింపఁగోరి వేదము విన నధికారములేని స్త్రీలు-శూద్రులు-నధమబ్రాహ్మణక్షత్రియవైశ్యులు ధర్మాధర్మము లెఱింగి బాగుపడుటకై శ్రీమహాభారతమును రచించిన వ్యాసమహర్షిని సేవించెదను.

పంచజనులు = అయిదు భూతములవలనఁ బుట్టినవారు. పంచజనపంచముఖుఁడు. నరసింహావతార మెత్తిన విష్ణువు. పారాశర్యున్ = పరాశరమహర్షికి ఉపరిచరవసువునకుఁ బుట్టినసత్యవతియను క్షత్రియస్త్రీయందు జన్మించినవాఁడు. సత్యవతి బెస్తవానిచేఁ బెంపఁబడినదేకాని జాతిచేత బెస్తది కాదు.

పంచముఖము = వెడల్పయిన ముఖముగలది. కావున సింహమునకు పంచాస్య మని పంచముఖ మని పేరు. నాలుగువేదములలోని ముఖ్యాంశములు గలవుకావున భారతమునకు నైదవవేద మని పేరు.

సీ॥ ఏసత్కవీంద్రువాఙ్చాసముజ్జృంభణ, వింతతాలము నేర్పు ♦ వేధసతికి
నేవాక్పతిపటిష్ఠవాదూకత తార్కి,కగజకోటికి సింహగర్జనంబు
ఏమహామహుమతి♦రామానుజాచార్య,మతమహీసితహోత్రి♦మహితదంష్ట్ర
యేవైష్ణవాగ్రణి♦భావమార్గము ముక్తి, భూమినీసౌధసో♦పానపంక్తి
తే॥ యట్టికవితార్కికోగ్రపం♦చాస్యమూర్తి, సాధునుతకీర్తి వైష్ణవ♦చక్రవర్తి
ధీసురాచార్యు వేదాంత♦దేశికార్యు,వేంకటాచార్యుఁ గొలుతు వే♦వేలగతుల.౧౦

అర్థము.

ఏసత్కవీంద్రు. .జృంభణ = ఏసుకవిశ్రేష్ఠుని వాక్కుయొక్క విశేషవికాసము. వేధసతికిన్ = సరస్వతికి. వింతతాలము = క్రొత్తతాలము. నేర్పున్ = నేర్పునో.

ఇచ్చట నొక్కయైతిహ్యము కలదు. 'కంచుఢక్కా' బిరుదముగాఁగల డిండిమభట్ట కవి వేదాంతదేశికులతోడ వాదమునకై వచ్చి 'యీఢక్కా నీవు వాయింపుము. అప్రకారమునేను కవిత్వముచెప్పెదను. నేను వాయించెదను,నీవు కవిత్వము చెప్పు' మని పన్నిదము చఱచెను. సర్వతంత్ర స్వతంత్రుఁడైన వేదాంతదేశికులు తా నా ఢక్కాతీసికొని వివిధతాలములు శాస్త్రప్రకారము వాయించెను. ఆఢాటకి సరిగా డిండిమభట్టు చెప్పలేక తికమకలాడి 'నేను వాయించెదను, నీవు కవిత్వము చెప్పు' మనెను. అట్టులే కానిమ్మని ఢక్కాయతనిచేతికిచ్చెను. అతఁడెట్టులైన కవితార్కిక సింహుని నోడింపవలె నని శాస్త్రమార్గము తప్పించి చేతికి వచ్చినట్లు తాఱుమాఱుగ వాయింపసాగెను. దానికిఁ దగినటులే వేదాంతదేశికులు రామాయణ కథ గద్యముగాఁ జెప్పెను. దానికే రఘువీరగద్య మని పేరు. ఈప్రకారముగ నాశుధారగ పాదుకాసహస్ర మని రాములపాదుకల్పై వేయి శ్లోకములఁ జెప్పెను. ఇట్టి వనేకములు గలవు. ఇవి యాయన కవితాపాండిత్యసామర్థ్య మును దెలుపును. ఏవాక్పతి = ఏచతుర్ముఖునియొక్క. పటిష్ఠ = మిక్కిలి సామర్థ్య ముతోఁగూడిన. వావదూకత = యుక్తియుక్తముగ మాటలాడుట యందలి చాతుర్యము. తార్కికగజకోటికి = తార్కికు లనెడి యేనుఁగులసమూహమునకు. సింహగర్జనంబు = సింహముయొక్క కంఠధ్వని. అనఁగా సింహగర్జనము విన్న యేనుఁగులగుంపు లెట్లు బెదరి పాఱునో యట్లు తర్కవాదము నీయన ప్రారంభింపఁగనే విపక్షతార్కికులు లేచి పాఱిపోదు రని భావము. ఈ కవిత్వతర్కశాస్త్రములందలి పాండిత్యాతిశయముచేతనే యీయనకు కవితార్కికసింహుఁ డని బిరుదు గలిగెను. ఏమహామహుమతి = గొప్ప మహిమగలయెవ్వనిబుద్ధి. రామానుజాచార్యమత = విశిష్టాద్వైతమతము నుద్ధరించి శారీరమీమాంసకు భాష్యము వ్రాసి భాష్యకారు లని పేరొందిన శ్రీరామానుజాచార్యులవారి మనస్సనెడి. మహీ = భూమికి, సితపోత్రి = శ్వేతవరాహమూర్తియొక్క, మహితదంష్ట్రి = గొప్పకోఱ. రామానుజాచార్యులవారు స్థాపించిన విశిష్టాద్వైతమును భూమిని శ్వేతవరాహమూర్తి కొమ్మున నెత్తి సముద్రమున మునఁగకుండ రక్షించినట్లు లీయన రక్షించె నని భావము.

ఈయనవ్రాసినగ్రంథములే లేకుండిన విశిష్టాద్వైతము నామావశిష్టమై యుండును.

ఏవైష్ణవాగ్రణి = వైష్ణవులందు గొప్పవాఁడైన యెవని. భావమార్గము = అభిప్రాయమార్గము. ముక్తి పంక్తి = ముక్తి కాంతయొక్క మేడమీఁదికిఁ బోవుటకు మెట్లవరుసయో అనఁగా ముక్తికాంక్షించువారి కయన చూపిన దే మార్గము.

అట్టి = అటువంటిమహిమగల. కవితార్కికోగ్రపంచాస్యమూర్తి = కవితార్కికసింహబిరుదముగలవానిని. సాధునుతకీర్తి = సాధువులచే స్తోత్రము చేయఁబడినకీర్తిగలవానిని. వైష్ణవచక్రవర్తి = వైష్ణవులకెల్ల శ్రేష్ఠుఁడైనవానిని ధీసురాచార్యున్ = బుద్ధియందు బృహస్పతిని. వేదాంతదేశికార్యున్ = వేదాంతదేశికులను ప్రఖ్యాతిఁ గాంచినవానిని. వేంకటాచార్యులన్ = వేంకటాచార్యులనుపేరుగలవానిని. వేవేలగతులన్ = అనేకవిధముల. కొలుతున్ = సేవింతును.

ఈవేదాంతదేశికులు విద్యారణ్యస్వాములవారిసమకాలికుఁడు, సతీర్థ్యుఁడు. అయినను ఆయన భోగమార్గమును యీయన త్యాగమార్గమును నవలంబించిన వారు. ఈయన కేవలవిరక్తుఁడై భిక్షాచర్యచే జీవించెను.

జృంభణశబ్దము చరిత్రాదులలోఁ జేరుటచే మువర్ణలోపము.

వేధశ్శబ్దము తిఙ్సమమున వేధశ్శబ్దమగును. 'వేధఃపురోధఃపురోధసుఁడు'-సులభ వ్యాకరణము గమనింపుము. ఇది సాధ్యసాంస్కృతికప్రయోగము.

తాత్పర్యము.

ఎవ్వఁడు సరస్వతీదేవిని క్రొత్తక్రొత్తతాలములప్రకారముగ నాడఁజేసెనో, ఎవనివాఙ్మైఖరి తార్కికులను నేనుఁగులకు సింహగర్జనమో, ఎవఁడు రామానుజాచార్యులవారు స్థాపించిన విశిష్టాద్వైతమును శ్వేతనరాహమూర్తి భూదేవినివలె నుద్ధరించెనో, ఎవని యభిప్రాయప్రకాశమువర్తించువారు మోక్షలక్ష్మినిఁ జేపట్టెదరో అట్టి కవితార్కికసింహబిరుదముగలిగి సాధువులచేఁ బొగడఁబడుకీర్తిగలిగి వైష్ణవశ్రేష్ఠుఁడయిన వేదాంతదేశికులకు నమస్కరించెదను.

కం॥ కవికేసరి యన దేశిక, కవికే సరిగాక యితరుఁ కవియుం గవియే?
పవిసఖనఖముఖభయదవ, పువు పులియుం బులియు నీఁగ పులియుం బులియే? ౧౦

అర్థము.

వేదాంతదేశికవిషయమే మఱియొకపద్యంబునఁ జెప్పఁబడెను. కవికేసరి యనఁ = కవిసింహ మనియెడి పేరు. దేశికకవికే = వేదాంతదేశికులను కవికే. సరిగాక = తగునఁగాని. ఇతరకవియుఁ = కవి యని పేరు పెట్టుకొన్న యితరుఁడు. కవియే = కవి యగునా? ఎట్లన? పవి . వపువు = వజ్రాయుధముతో సమానమైన గోళ్లగొనలచే భయముకలిగించు దేహముగల. పులియును = పులియు. ఈఁగపులియుఁ = ఈఁగపులి యని పేరుగల సాలెపురుఁగు. పులియే = పులియగునా?

తాత్పర్యము.

వాఁడిదై భయంకరమైన గోళ్లు గలిగి మృగములఁ జీల్చివైచుపులికిఁ బులియను పేరుతగునుగాని సాలెపురుఁగునకుఁ దగునా? అటులే కవికేసరియను బిరుదము దేశికకవికిఁ దగునుగాని యాపేరు పెట్టుకొన్నంతమాత్రమున నితరులకుఁ దగదని తాత్పర్యము. కవిసింహబిరుద మాయనయందు సార్థక మని భావము.

తే॥ కాళిదాసుని రఘువంశకర్తఁ దెలిచి, పూతవాగ్భూతి భవభూతి కెరఁగి యల్ల జయదేవు వినుతమహానుభావు, రాజశేఖరుని మురారిఁ బ్రస్తుతింతు. ౧౨

అర్థము.

రఘువంశకర్తన్ = రఘువంశ మను కావ్యమును వ్రాసిన, కాళిదాసున్ = కాళిదాసుఁడను పేరుగల కవిని. తెలిఁచి = స్తుతించి. అభిజ్ఞానశాకుంతలము, మేఘసందేశము లోనగుగ్రంథములు వ్రాసినకవి యీయనయే. పూతవాగ్భూతిన్ = పవిత్రమైనవాక్కునెడి సంపదగల. భవభూతికిన్ = భవభూతికి. ఎఱఁగి = నమస్కరించి. ఈయన పూర్వరామాయణమును, మహావీరచరిత్ర యను పేరను ఉత్తరరామాయణమును, ఉత్తరరామచరిత్ర యనుపేరను నాటకముగా రామకథ రచించెను. వినుతమహానుభావున్ = స్తోత్రముచేయఁబడిన గొప్ప మహిమగల. జయదేవున్ = ప్రసన్నరాఘవ మనుపేరి రామచరిత్రమును నాటకముగా రచించిన జయదేవకవిని. రాజశేఖరున్ = రాజశేఖరకవిని. మురారిన్ = అనర్ఘరాఘవమును వ్రాసిన మురారికవిని. ప్రస్తుతింతున్ = స్తోత్రముచేయుదును.

తాత్పర్యము.

రఘువంశ మను గ్రంథమును రచించిన కాలిదాసకవిని మహావీరచరిత్ర ఉత్తరరామచరిత్ర వ్రాసిన భవభూతికవిని, ప్రసన్నరాఘవము వ్రాసిన జయదేవకవిని, బాలరామాయణము రచించిన రాజశేఖరకవిని, అనర్ఘరాఘవమును వ్రాసిన మురారికవిని వీరు రామచరిత్రమును వ్రాసినవారగుటచే వీరిని నుతించెదను.

—• ఆంధ్రకవీశ్వరవినతి. •—

క. అయకవితావిభవుల న,న్నయ నెట్టాప్రెగడ దిక్క,నలఁ బూర్వకవి త్రయము స్తూర్తిత్రయముం, ద్రయివోలె నుతింతు నతశి,రస్కుఁడ నగుచున్.

ఇఁక నాంధ్రకవులు పొగడఁబడుచున్నారు.

అయకవితావిభవులన్ = శుభమును గలిగించుకవిత్వమే సంపదగాఁగల. నన్నయ్య = నన్నయభట్టనుకవిని (ఈయనయే శ్రీమహాభారతమును దెనిఁగింప నారంభించినవాఁడు). ఈయనకుముం దాంధ్రకవు లుండిన నుండురుగాక, లేకుండిన లేకపోదురుగాక, సంస్కృతమున వాల్మీకివలె నాంధ్రమునఁ గవిత్వమును స్థాయికిఁ దెచ్చి యాదికవి యని సార్థకబిరుదమును బొందినవాఁ డీయనయే. ఎఱ్ఱాప్రెగడన్ = శంభుదాసుఁ డను బిరుదు వహించి రామాయణము రచించిన కవి యీయనయే. ఈయనయే యరణ్యపర్వశేషము, నృసింహపురాణము, హరివంశమును దెనిఁగించెను. ఈయనరామాయణము నామావశిష్టము. తిక్కన్ = ఉత్తరరామాయణము వ్రాయ నారంభించిన కవి యీయనయే. ఈయనయే శ్రీమహాభారతము విరాటపర్వముమొదలు ౧౫ పర్వములను దెనిఁగించెను. పూర్వకవిత్రయమున్ = ఈవేర్లుగల ముగ్గురుకవులను. త్రయి = మూఁడు వేదములు. మూర్తిత్రయమున్. బ్రహ్మవిష్ణుమహేశ్వరులను నతించినట్లు, నతశిరస్కుఁడ నగుచున్ = వంచినతలగలవాఁడనై, నతింతున్ = స్తోత్రముచేసెదను. ప్రగడ- ప్రగ్గడ అసాధుగూపములు.

తాత్పర్యము.

ఆంధ్రభాషకుఁ దొలుత లక్షణ లక్ష్యాభిఖ్యపెట్టిన నన్నయభట్టారకుని అయనమార్గ మవలంబించి యీయనపూనిన మహాభారతమును సాంగము చేసిన యెఱ్ఱాప్రెగడ తిక్కనలను వేదములు త్రిమూర్తులను స్తోత్రముచేసినట్లు స్తోత్రంచేసెదను. ఇందుఁ గాలక్రమ మనపేక్షితము. తిక్కనకు వెనుకటి కవి యెఱ్ఱాప్రెగడ.

సీ॥ ఆంధ్రీకరణశక్తి ♦ నతకరించెను జాల, సర్వజ్ఞ లనఁబడు♦సకలకవులఁ
బరమమధూక్తుల ♦ భవ్యకవితఁ గూర్చెఁ, గొద దీఱ నమృతంబుఁ ♦ గూరి కూరి
భక్తిరసైకసం♦పద గర్భితముఁ జేసె, సకలరసావళి ♦ శ్లాఘ్యరీతి
హరివర్ణనాసమ♦యమునను స్వశరీర, విస్మృతి గనఁబడ ♦ వెలసె నట్టి
తే॥ పోతనామాత్య సత్కవి ♦ పూగజాత్యుఁ, దిర్విభాదిత్య రఘుపతి ♦ ధ్యాననిత్య
సహజపాండిత్యుఁగృతకృత్యు♦శస్తసత్యు,ధీసురామాత్యుఁగొలిచెద♦వాసిచెలఁగ.

అర్థము.

ఆంధ్రీకరణశక్తిన్ = సంస్కృతగ్రంథమును దెనుఁగున వ్రాయుసామర్థ్యమందు. సర్వజ్ఞ లనఁబడు సకలకవులన్ = సర్వజ్ఞు లని పేరుపొందిన కవీశ్వరులనందఱను, చాలన్ = మిక్కిలి, అతకరించెను. = అతిశయించెను. పరమమధూక్తులన్ = మిక్కిలితియ్యనైనమాటలచే. కొదదీఱన్ = కొఱతలేకయుండునట్లు. అమృతంబున్ = అమృతమును. కూరికూరి = ఎంతఎఱుకు కూరసాధ్యమై యంత

వఱకు మీఁదమీఁద గట్టిపడునట్లు చొప్పించి చొప్పించి. భవ్యకవిత = శుభమైయోగ్యమైన కవిత్వమును. కూర్చెన్ = కూర్చెను. సకలరసావళిన్ = అన్నిరసములసమూహములను. శ్లాఘ్యరీతి = పొగడఁదగినవిధముగ. భక్తిరసైక సంపదగర్భితము = భక్తిరసమే ప్రధానసంపదగా లోపల నిమిడియుండునట్లు. చేసెన్ = చేసెను. ఏరసము వర్ణించినను దానియందు భక్తిరస మిమిడియే యుండును. హరివర్ణనాసమయమునన్ = నారాయణునిస్తోత్రముచేయునమయమందు. స్తుతిపర్యాయమునందు వర్ణనా యనియు రూపముగలదు. స్వశరీరవిస్మృతి = భక్తిపారవశ్యముచేఁ దనదేహమును మఱచి పోవుట. కనఁబడన్ = అగపడునట్లు. వెలసెన్ = వెలసెను. అట్టిపోతనామాత్యున్ = బమ్మెరపోతనామాత్యుని. సత్కవిపుంగవోత్యున్ = నుకవులసమూహమందు శ్రేష్ఠుని. 'పూగిస్తు త్రకముకె గణే' నానా. "జాత్య శ్రేష్ఠకులీనయోఁ" నానా. తర్పితాదిత్యున్ = సంతోషపెట్టఁబడినదేవతలను సూర్యుని గలవానిని, రఘుపతిధ్యాననిత్యున్ = శ్రీరామధ్యాన మెడఁదెగక చేయువానిని. సహజపాండిత్యున్ = గురుశిక్షలేకయే భగవదనుగ్రహమునఁ గలిగిన పాండిత్యముగలవానిని, కృతకృత్యున్ = భూమిమీఁద బుట్టి జన్మసార్థకముచేసికొనుట కేకార్యము చేయవలయునో యది చేసినవానిని. శస్తసత్యున్ = ప్రశస్తమైన సత్యగుణముగలవానిని, ధీసురామాత్యున్ = బుద్ధియందుబృహస్పతియైనవానిని, వాసి=మేలు. చెలఁగఁ= అతిశయింప. కొలిచెదన్ = సేవించెదను.

ముసు

తాత్పర్యము.

సంస్కృతగ్రంథమును దెనిఁగించుటయందు సర్వజ్ఞు లని పేరొందిన సకలకవీశ్వరులను రసపోషణమందు మించెనో, అమృతము కూరికూరి పోసిన శ్లైవని కవిత్వము భగవద్విషయమగుటచే శుభకరమై తియ్యనై చెవులపండువునై యుండునో, ఏరసము వర్ణించినను దానియందు భక్తిరస మిమిడియే యుండునో, భగవంతుని వర్ణించుచు వ్రాయునపుడు భక్తిపారవశ్యముచేఁ దనదేహము తానే మఱచిపోవునో, యటువంటి కవిశ్రేష్ఠుని, దేవతోపాసకుని, శ్రీరామచంద్రచరణారవిందములను సదా డెందమందు నిలిపినవానిని, భగవదనుగ్రహముచే గురుశిక్షలేకయే పండితుఁడైనవానిని, శ్రీభాగవత మాంధ్రీకరించి యయాచితవృత్తి జీవించి జన్మసాఫల్యము కలిగించుకార్యముచేసినవానిని, సత్యవ్రతముగలవానిని, బుద్ధియందు బృహస్పతితో సముఁడైనవానిని, బమ్మెరపోతనామాత్యుఁ డను కవీంద్రునిఁ గొలిచెదను.

శ్రీభాగవతమును దెనిఁగించిన మహాకవి యీయనయే. ఈయన వీరభద్రవిజయ మను గ్రంథమును వ్రాసె నందురు కాని యది యీయన పేరు పెట్టు

కొని యెవఁడో యొక యవలక్షణకవి వ్రాసినదే కాని యాయన వ్రాసినది కాదు. (పోతరాజువిజయముఁ జూచునది). ఈకవి పరమభాగవతశిఖామణి. జన్మముచే శైవుఁ డయినను భక్తిచే వైష్ణవోత్తముఁడు. 'నరాణాం క్షీణపాపానాం, కృష్ణే భక్తిః ప్రజాయతే' పాపములన్ని నశించినఁగాని విష్ణుభక్తి జనింపదు. 'సుఖసంతానసిద్ధ్యర్థి' మనక 'శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై' యని గ్రంథంబుఁ బ్రారంభించినవాఁడు.' 'భాగవతముం దీనిం దెనింగించి నాజననంబుఁ సఫలంబుఁ జేసెదఁ బునర్జన్మంబు లేకుండఁగఁ' అని నిశ్చయబుద్ధిగలవాఁడు. శ్రీరామ చంద్రమూర్తిచే "నీకు భవబంధంబులు తెగు" నని వరముపొందినవాఁడు. ఇంతటిభక్తవతంసమైనను, అజస్రమున ముక్తికి నాయనవృత్తి ప్రారబ్ధపూప మున నడ్డుపడినది. ఈవిషయమై మను స్మృతివాక్యము లుదాహరించెదను.

శ్లో॥ వైశ్యవృత్త్యాపి జీవంస్తు, బ్రాహ్మణ: క్షత్రియోపివా
హింసాప్రాయాం పరాధీనాం, కృషిం యత్నేన వర్జయేత్.

బ్రాహ్మణుఁడేని క్షత్రియుఁడేని వైశ్యవృత్తిచే జీవింపఁబూనినను భూమిలోని జంతువుల హింసించుటలోనగునవి కలిగి, యెద్దులు మొదలగు జంతువుల యధీనమైయుండు కృషిని (సేద్యమున) ప్రయత్నపూర్వకముగ వదలనలయును.

శ్లో॥ కృషిం సాధ్వితి మన్యంతే, సా వృత్తి స్సద్గర్హితా
భూమిం భూమిశయాంశ్చైన, హంతి కాష్ఠ ముయోముఖమ్.

యాచనలేకుండుటచే, స్వతంత్రజీవనమగుటచే గొందఱు కృషి శ్రేష్ఠమైన దని తలంతురు కాని యిది సజ్జనులు నిందించునృత్తి. ఏలన, నాఁగలికొస్సు పాఱ మొదలగునినుపమొనలుగల దున్నెడిసాధనములు భూదేవిని, భూమిలోని పైక్రుంజంతువులను హింసించుచున్నవి. ఈదోషము పోవ నాయన వేఱొకజన్మ మెత్తవలసివచ్చెను. కాలవిలంబనమే కాని భగవద్వాక్యము వ్యర్థముగపోదు. భరన్యాసముచేసి కృషినైనను భగవత్సేవగాఁ దత్ప్రీత్యర్థ మని చేసియుండ వచ్చునేమో గాని యదియైనను ఫలించియుండునా యని సందేహము.

శ్లో॥ నవేదబల మాశ్రిత్య, పాపకర్మ రుచి ర్భవేత్
అజ్ఞానాచ్చ ప్రమాదాచ్చ, దహ్యతే కర్మ నేతరత్. మన.

కొందఱు రామ రామ యనినఁ బాపముపోవునుగదా! నేను పాపము చేయుచుందును, రామ రామ యనుచుందు నందురు. ఇది కేవలనురభిప్రాయ మని పై శ్లోకము తెలుపుచున్నది. అజ్ఞానమువలనఁ బొరపాటువలనఁ జేసినపాపములు వేదములందుఁ జెప్పిన ప్రాయశ్చిత్తములవలనఁ బోవునుగాని బుద్ధిపూర్వకముగఁ జేసినవి నశింపవు. మఱి యెక్కువశిక్షయుఁగలుగును. అట్టులే పోతనామాత్యుఁడు

భరన్యాసముచేసియుండినను బుద్ధిపూర్వకముగ గ్రహించిన హింసాత్మకవృత్తి మఱుజన్మము రాకుండఁ గాపాడియుండదు.

అధఃకరించెను దీనితద్భవము అతకరించెను.

కం. తుచ్ఛుఁడు సరిగా దనినన, స్వచ్ఛపుఁబోతనకవిత్వసంపద చెడునే?
స్వేచ్ఛ జఱభి దూషించిన, నచ్ఛపతివ్రతను బాప మంటుట గలదే? ౧౫౫

ఈపద్యము బమ్మెరపోతనవిషయమే.

తుచ్ఛుఁడు = నీచుఁడు. అల్పగుణము = అల్పబుద్ధిగలవాఁడు. సరిగాదనినను= ఈయన వ్రాసిన కవిత్వము సలక్షణముగా దని చెప్పినంతమాత్రమున. స్వచ్ఛపుఁబోతనకవిత్వసంపద = నిర్మలమై, శుద్ధమై, సలక్షణమైన పోతనామాత్యుని కవిత్వసంపద. చెడునే = చెడిపోవునా? పోదనుట. ఎట్లనఁగా. జఱభి = అంకుటాలు. స్వేచ్ఛ = తన యిష్టమువచ్చినట్లు. దూషించినన్ = నిందించినంతమాత్రమున. అచ్ఛపతివ్రతను = నిర్మలమైన శీలముగల పతివ్రతను. పాపమంటుట = పాపముపొందుటయు. కలదే = ఉన్నదా?

తాత్పర్యము.

అంకుటాలొకతె యొకపతివ్రతను అంకుటా లని నోరార దూషించినంతమాత్రమునఁ బతివ్రత అంకుటా లగునా? అంకుశనముచేసినదోష మామెనంటునా? అంటదు. అట్టులే లక్షణలక్ష్యజ్ఞానములేనివాఁడొకఁడభిమానము వహించి బమ్మెరపోతనకవిత్వము సలక్షణము కా దని నిరసించినంతమాత్రమున పోతనకవిత్వమందుఁ గల మాధుర్యలక్ష్మి తొలఁగిపోవునా? పోదు.

అంకుటా లని యుపమానముగాఁ జెప్పుటచేఁ బతివ్రతయం దది యారోపించు దోషము దానియందే కల దని భావము.

అప్పకవిని మనస్సున నిడుకొని యీగ్రంథకర్త యీపద్యము వ్రాసెనని తోఁచుచున్నది.

అప్పకవీయమందు ౨ ఆ. ౩౩౪ పద్యము.

ఉ॥ బమ్మెరపోతరాజకృతభాగవతంబు సలక్షణంబు గా
కిమ్మహి నేమిటం గొదువ యెంతయు నారసిచూడఁజూడ రే
ఫమ్ములు హాలునం గలిసి ప్రాసములైన కతంబునంగదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లను మాని రుదాహరింపఁగన్.

సీ॥ అఖలవేదాంతవిద్యారహస్యవిదుండు, సహజపాండిత్యవిశారదుండు
మత్తకాశీతీశాధ్వమస్తోత్రవిముఖుండు, శంభుపదాబ్జ పూజారతుండు
పటుతరకవితావిభాసిత ప్రతిభుండు, సకలాంధ్రలక్షణచక్రవర్తి
రఘుకులేశని దేశరచితమహాభాగ, వతపురాణుఁడు పుణ్యవర్ధనుండు

సీ॥ బుధజనహితుండు బమ్మెర♦పోతనకవి, యెన్న శేషఅకారంబు ♦ లెఱుఁగఁడను చు
నజ్ఞు లొకకొంద ఱాడుదు ♦ రమ్మహాత్ము,కవిత కెందును లోపంబు ♦ గలుగ దభవ!
సీ॥ ఘనుఁడు పోతనమంత్రి ♦ మును భాగవతము ర,చించి చక్రికి సమ♦ర్పించు నెడల
సర్వజ్ఞసింగయ ♦ తొల్మావరుం డది దన, కిమ్మని వేఁడిన నిడకయున్న
నలిగి యాపుస్తకం♦ బవనిఁ బాఁతించినఁ, జివికి యం దొకకొంత ♦ శిథిలమయ్యె
గ్రమ్మఱ నది వెలి ♦ గందల నారప,రాజును మఱి బొప్ప♦రాజు గంగ
రాజు మొదలగుకవివరు♦ ల్తేజమెసఁగఁ, జెప్పి రా గ్రంథములయందె♦తప్పులొదవెఁ
గాని పోతకవీంద్రుని♦కవితయందు, లక్షణం బెందుఁ దప్పదు ♦ దక్షహరణ! ౨౬౬

—లక్షణసారసంగ్రహము 3 ఆ.

కౌసల్యాపరిణయటీకయం దీవిషయము చర్చింపఁబడినది.

క౦॥ రామాభ్యుదయకవీంద్రుని, ధీమహితులఁ దిక్కనార్యుఁ ♦ దిమ్మన మల్లాం
బామణి భాస్కరుఁ బాపన, రామకవుల రంగనాథుఁ ♦ బ్రణుతి యొనర్తున్.౧౬

రామాభ్యుదయకవీంద్రునిన్ = రామాభ్యుదయ మను గ్రంథమును వ్రాసిన అయ్యలరాజు రామభద్రుని. ధీమహితులఁ = బుద్ధిబలముచే గొప్పవారైన. తిక్కనార్యుఁ = ఉత్తరరామాయణము వ్రాసిన తిక్కన్నను. తిమ్మన్న = అచ్చ తెనుఁగురామాయణము వ్రాసిన తిమ్మకవిని. మల్లాంబామణిని = కుమ్మరమల్లమ్మను. భాస్కరుఁ = తిక్కనతాతయగు భాస్కరకవిని. పాపన్న = కంకంటి పాపరాజును. రంగనాథునిఁ = ద్విపదరామాయణమువ్రాసిన రంగనాథుని. రామకవులఁ = రామకథవ్రాసిన యేడ్వురుకవులను (రా + మ = ౨ + ౫ = ౭) వీరిని నుతించెదను.

మొల్లరామాయణము - మొల్లమ్మ యని వ్రాసిరికాని యీపేరు మల్లమ్మ యనియే యుండవలయు నని తోచుచున్నది. ఈమె వాసస్థానమయిన గోప వరము నెల్లూరు - కడపమండలముల సరిహద్దునందు కడపమండలమున సిద్ధ వటము తాలూకాలో నొంటిమిట్టకు మూఁడామడలోనే యున్నది. దీనికిఁ గేవల సమీపమందే మల్లెమకొండ యని పర్వతము గలదు. (మల్లెమ్మకొండ యనునది సరియయిన పేరు). మల్లికేశ్వరుఁ డనుపేర శివుఁ డీ పర్వతమున్నె నన్నాఁడు. ఈప్రాంతములవా రాపేరు తఱుచుగా నుంచుకొనుచున్నారు. కావున నీమె పేరు మల్లెమ్మ యనియే యుండవలయును. ఈగ్రామమున కెనతిదూరంబున నుండు ఆత్తికూరు ఆతుకూరుగా మాఱెనేమో లేక ఆతుకూరే యాత్తకూర యయ్యెనో.

తాత్పర్యము.

రామాభ్యుదయముఱిచించిన అయ్యలరాజు రామభద్రుని నుత్తరరామా యణకర్త దిక్కనను నిర్వచనాంధ్రరామాయణమును వ్రాసిన తిమ్మన్నను మల్ల

మ్మను భాస్కరకవిని కంకంటి పాపరాజును రంగనాథుని రామచరిత్రము వ్రాసిన యీయేడ్వురుకవులను నుతించెను.

శా॥ శ్రీరామాయణపూర్వభాగము రచించె న్భక్తి నాంధ్రంబుగా
ధీరుం డార్యజనస్తవార్హుఁడును, బృథ్వీదేవతాశ్రేష్ఠుఁ, డు
ర్వీరామాత్తభవేశభక్తుఁ, డగుగోపీనాథ వేంకార్యుఁ, డా
సూరిం గూర్చి నమస్కరించెదను సత్సూక్తిం బ్రశంసించుచున్. ౧౭

శ్రీరామాయణపూర్వభాగమున్ = బాలకాండముమొదలు యుద్ధకాండ ము తుదవఱకుఁ గల శ్రీమద్రామాయణమును. భక్తిన్ = భక్తిచే. ఆంధ్ర ంబుగాన్ = తెలుఁగుభాషయందు నెవఁడు రచించెనో యట్టి, ధీరుండు = పండి తుఁడు. ఆర్యజనస్తనార్హుఁడు. పృథ్వీదేవతాశ్రేష్ఠుఁడు = బ్రాహ్మణోత్తముఁడు. ఉర్వీరామాత్తభవేశభక్తుఁడు = భూమితనయాపతియగు శ్రీరాముల భక్తుఁడు అగు గోపీనాథము వేంకయ్య యను. సూరిన్ = పండితుని సత్సూక్తిన్ = మంచిమాటలచే. ప్రశంసించుచున్ = మెచ్చుకొనుచు, నమస్కరించెదను.

తాత్పర్యము.

శ్రీమద్రామాయణము బాలకాండముమొదలు యుద్ధకాండము తుదివరకు నాంధ్రీకరించినట్టియు, పండితుఁడు పెద్దలస్తుతికియోగ్యుఁడు బ్రాహ్మణుఁడును శ్రీ రామభక్తుఁడు నగు గోపీనాథము వేంకయ్య యనుకవిని మంచిమాటల శ్లాఘించుచు నమస్కరించెదను.

ఈవెంకయ్య రమారమి ౯౦ సంవత్సరములక్రింద మరణించెను. ఈయన వేం కటగిరిప్రభుపోష్యవర్గములోఁ జేరినవాఁడు. ఈయన రామభక్తుఁ డయినను ప్రభుప్రీతికై రామాయణమును గృష్ణున కంకితమిచ్చినవాఁడు. ప్రభుప్రీతికి బ్రహ్మనండశతక మను నొక పర మాశ్లీలగ్రంథమును రచించెనఁగాని లోక ప్రచారమున కయోగ్యమగుటచే ముద్రింపఁబడలేదు. సేవకులు ప్రభుప్రీతికై యెట్టి దుష్కార్యమయినఁ జేయవలసివచ్చును. ఈయన భగవద్గీత బ్రహ్మకైవర్త పురాణము లోనగు పెక్కు గ్రంథముల రచించెను. ఈరసికునితోడఁ గలసి మెలసి తిరిగినవారు నేటికున్నారు.

క॥ కరములు శిరమునఁ జేరిచి, వరగతి భజియింతుఁ గృతిఁ గృపారతిఁ గనఁగా
వరకవితాచణులన్ హిత,కరగుణులన్ వర్తమాన,కవ్యగ్రణులన్. ౧౮

కృతిన్ = ఈయాంధ్రవాల్మీకిరామాయణమును, కృపారతిన్ = దయతోడి ప్రేమచే, కనఁగాన్ = చూచుటకుఁగాను, వరకవితాచణులన్ = శ్రేష్ఠమైన కవిత్వమునందు నేర్పుగలవారిని హితకరగుణులన్ = మేలుకలిగించుగుణము కలవారిని, వర్తమానకవ్యగ్రణులన్ = ఈగ్రంథకర్తకు సమకాలికులయిన

యిప్పటికవిశ్రేష్ఠులను, కరములు శిరమునఁ జేరిచి = చేతులు తలపై నుంచుకొని, వరగతిన్ = ఉత్తమవిధమున, అసఁగా దేవతలకు నమస్కరించినట్లు, భజియింతున్ = సేవింతును.

తాత్పర్యము.

అల్పజ్ఞుఁడు, నపండితుఁడు, దీర్ఘతమతమకశ్వాసగోత్రుఁ, పరాధీనజీవి, పారతంత్ర్యనరకనివాసి యగు తనగ్రంథమునం దెన్నియో దోషము లుండునుగాన నాకారణముచే నిరసింపక కేవలదయచే నాదరించుటకుఁగాను సత్కవిశ్రేష్ఠులను నితరులకు మేలుచేయుసుగుణములుకలవారిని నీకాలపు ఉత్తమకవులను చేతులు తలపై జోడించి నమస్కరించెదను.

ఈక్రమోక్తులను గైకొని వర్తమానపండితకవిశ్రేష్ఠులుండఁ బూనుకగ్రీవముగ నీకృతిని నాదరించి యాదరించుమని గ్రంథకర్తకు "నాంధ్రవాల్మీకి" యని చేరొసంగి యామోదించిరి. ఉత్తమకవులందఱు దీని నాదరించిరి. కృతిధన్యతకు దానిని బైనము తత్సములైన పండితకవు లాదరించుటకన్న నేమి కావలయును?

కం॥ నతిఁ జేసెద నీ రాముల,కృతి సారదయార్ద్రదృష్టి ధాత్రిం బ్రతి
శతగతులన్ బుధతతులన్, గతకల్మషమతుల భావికవితారతులన్. ౧౯

అర్థము.

ఈరాములకృతిన్ = ఈయాంధ్రవాల్మీకిరామాయణమున, దయార్ద్రదృష్టిన్ = దయాంబుసముచేఁ దడిసినచూపుచే, ధాత్రిన్ = భూమియందు, ప్రతిపన్ = శాశ్వతముగానుండఁ గాపాడుటకుఁగాను, శతగతులన్ = నూఱువిధములు, బుధతతులన్ = పండితులసమూహములను, గతకల్మషమతులన్ = కల్మషముతోఁగూడిన మనస్సులుగలవారుకానివారిని, భావికవితారతులన్ = ఇకనుండు కవిత్వమందుఁ బ్రీతిగలకవులను, నతిఁజేసెదన్ = నమస్కరించెదను.

తాత్పర్యము.

గ్రంథమునందు సొంపులేకపోయినను రామాయణమిదా యను గౌరవబుద్ధిచేనైనను నీకు ముందురాఁగలపండితులను అసూయామాత్సర్యాదులచేఁ గసుమాలమైన మనస్సులులేనికవులను నీకృతిని దయతో నంగీకరింప నమస్కరించెదను.

—* మిత్ర ప్రశంస *—

౨॥ సీతాంబికాగర్భసింధుసుధాంశుండు, పీరరాఘవవంశ వృద్ధికుఁడు
శ్రీకుప్పమాంబికాహృత్కంజమిత్రుండు, షట్కళాసంపన్నచంద్రుండు

నిర్మిమిత్తికదయా॥నిర్మిద్రమానసుం, డంకహీనప్రతి॥భాంచితుండు
కలితవాక్యామృతా॥స్ఖలితకవిత్వుండు, కౌశికగోత్రుఁడ॥గళితయశుఁడు
ప్రధిత లంకలపల్లెన॥ద్వంశజాతుఁ, డనఘు వేంకటసుబ్బార్యుఁ ॥ డార్యహితుఁడు
కృతు లొనర్పఁగఁ బెరఁచేచి॥కీర్తిఁదెచ్చె,నాకునీడ్యుఁడుగాఁడొకో॥నాదుహితుఁడు.

ఎవనితల్లి సీతమ్మయో, యెవనితండ్రి రాఘవయ్యయో, యెవనిభార్య కుప్పమ్మయో, హూ ణాంధ్ర ద్రావిడ కర్ణాట మహారాష్ట్రహిందీభాషల నెవఁ డెఱుంగునో, యెవఁడు కారణములేని దయగలవాఁడో, లోకములోలేని ప్రతిభ గలవాఁ డెవ్వఁడో, యెవఁడు మృదుమధురవాక్కులచేఁ గవిత చెప్పఁగలఁడో, యెవఁడు కౌశికగోత్రసంభవుఁడో యెవనియింటిపేరు లంకలపల్లెయో, యట్టి వేంకటసుబ్బార్యుఁడు, గ్రంథములుపచింపఁబ్రేరించి కీర్తిఁగలిగించెనో యట్టివాఁడు స్తోత్రార్హుఁడేకదా.

సీ॥ వేంకటనరసాఖ్య॥విఖ్యాతనామజ్ఞ, సత్తమమహార్ణవ॥సంభవుండు
సుమానసతీగర్భ॥నరత్నముక్తాఫ,లాయమానుఁడు సాధు॥గేయమానుఁ
డన్నపూర్ణావధూ॥హార్ద్రకామృతరోచి, హరితసగోత్రాభ్య॥దయకరుండు
శ్రీరావుచెల్లమాం॥బారావుకరుణాక,టాక్షసంలబ్ధ॥మాధికుండు
తే॥ రామకృష్ణార్యనన్నుఁడు ॥ ప్రకటకౌత్స,పల్లికులశిఖామణిదయా॥పరుఁడుఘనుఁడ
మద్వయస్యుండు హితుఁడు స॥న్మార్గరతుఁడు, నవ్యగుణహారి శ్రీపద్మ॥నాభశాస్త్రి.

తాత్పర్యము.

ఎవనితండ్రి వేంకటనరసయ్య యను జ్యోతిష్కుఁడో, యెవనితల్లిసరిమ్మయో, యెవనిభార్యయన్నపూర్ణమ్మయో, యెవఁడు హరితసగోత్రుఁడో, యెవఁడు కోలంక వీరవరముగ్రామముల జమీందారైన శ్రీరాజా రావు చెల్లమాంబారావుగారి యౌదార్యముచే సంపదగలవాఁడయ్యెనో, యెవనియన్న రామకృష్ణశాస్త్రియో, యెవఁడు కౌత్సపల్లెయను నింటిపేరుగలవాఁడో, యెవఁడుసద్గుణములచే గొప్ప వాఁడో, యెవఁడు సన్మార్గప్రవర్తనము గలవాఁడో, యట్టిపద్మనాభశాస్త్రి నా స్నేహితుఁడు.

ఇందుఁ బేర్కొనఁబడిన శ్రీ శ్రీరాజా రావు చెల్లాయమ్మరావు బహదర్ వారును, ఈమెకోడలు శ్రీ శ్రీరాజా రావు రామాయమ్మ బహదర్ వారును నీ గ్రంథకర్తకును దల్లులవలెఁ బూజ్యులు. అయాచితముగ శ్రీకృష్ణలీలామృత ము ముద్రణమునకై సహస్రరూప్యంబులును, రు ౨౬౦౦ లు శ్రీకోదండరామ కైంకర్యార్థమెయు నొసఁగిరి.

చం॥ హితము సతంబుఁ గూరిచెద ॥ రెక్కటి స్రుక్కినఁ బెక్కుచిక్కులన్
వెతఁ బడఁ జావుసెజ్జఁ దెయి॥వీడ స్వకీయులు పూర్వపోషితుల్,

మతిగొని యాదుకొం చుసుఱు ♦ మందుల నిల్పిరి, పూర్వజన్మసం
చితసుకృతంబ కాక ధరఁ ♦ జిక్కుదురే యిటువంటిమిత్రములో ? ౨౨

అర్థము.

సతంబున్ = ఎల్ల వేళ, హితమున్ = శ్రేయస్కరమయినదానినే, కూరిచెదరు = సంఘటించెదరు, ఎక్కటి = ఒంటరిగా - ననహాయుఁడనై, స్రుక్కినన్ = శుష్కింపఁగా, పెక్కుచిక్కులన్ = అనేకకష్టములచే, వెతపడన్ = బాధపడుచుండఁగా, చావుసెజ్జన్ = మరణాసన్నమై పడుకపైఁ బడియుండువేళ, పూర్వపోషితుల్ = ముందునాఁటిపోషింపఁబడినవారగు, స్వకీయులు = అన్నదమ్ములు లోనగు సమీపబంధువులు, చెయిపీడన్ = ఆదరణతప్పి సహాయముచేయుటమానఁగా, అట్టిసమయంబునన్ = అటువంటికష్టకాలమందు, మతిగొని = మనస్సుపెట్టి, ఆదుకొందురన్ = సహాయపడుచు, మందులన్ = ఔషధములచే, ఉసుఱునిల్పిరి = ప్రాణమురక్షించిరి, ఇట్లు వీరు కష్టకాలములో సహాయపడుటకుఁ గారణము, నాయొక్క, పూర్వజన్మసంచితసుకృతంబు = పోయినజన్మములందు సంపాదించి చేర్చియుంచుకొనినపుణ్యమే, కాని యితర కారణములేదనుట, కాక = అటు గానిపక్షమున; ధరన్ = భూమియందు, ఇటువంటి మిత్రములు = ఇటువంటి స్నేహితులు, చిక్కుదురె = దొరకుదురా ? దొరకరనుట - నిర్వ్యాజమిత్రులు దుర్లభులు.

తాత్పర్యము.

నాకు నెల్లవేళల శ్రేయస్సులనే కలిగించిరి. ఒంటరిగా ననేకకష్టములచే శుష్కించి బాధఁబడుచు నాచే ముందుపోషింపఁబడిన సమీపబంధువులు నేను జచ్చుటకు సిద్ధముగానుండు సమయమందు చేయిఎత్తిపోగా నట్టికష్టవేళ వీరు మనస్సుపెట్టి సహాయపడి వారి చేతిడబ్బుపెట్టి మందులిచ్చి ప్రాణముకాపాడిరి (ఈకార్యము చేసినవాఁడు పద్మనాభశాస్త్రియే)-పూర్వజన్మములందుఁ బుణ్యము చేయకుండిన నట్టస్నేహితులు లభింపరు.

ఎక్కటి = అసహాయుఁడు, సెజ్జ - ప్రకృతి శయ్య, వెత - ప్రకృతి వ్యథ; ఏకః ప్రకృతి, ఎక్కటి వికృతి.

శా॥ ప్రేరింతుర్ శుభకావ్యసంఘటనకై ♦ ప్రేరించి మధ్యంబునం
దేరోగంబున నైన డీలుపడ నెం♦తేఁ గూర్తు రుత్సాహమున్,
బారిం బండఁ బ్రశస్తి సేయుదురు, నా♦భాగ్యంబు గాదే మహో
దారుల్ ధీరులు ధీరశాంతు లిటు ల♦త్యంతాప్తులై యబ్బుటల్. ౨౩

అర్థము.

శుభకావ్యసంఘటనకై = సత్కావ్యములనురచించునట్లు. ప్రేరింతుర్ = ప్రోత్సాహము కలుగఁజేయుదురు. ప్రేరించి = ఉత్సాహముకలుగఁజెప్పి, యాప్రకార

మీగ్రంథకర్త కావ్యరచనకై పూనుకొని పనిచేయుసమయమున; మధ్యంబు నందున్ = నడుమ, గ్రంథముపూర్తికాకముందే; ఏరోగంబునకైనన్ = శ్వాస కాసజ్వరములోనగు వ్యాధిచేతనయిన, డీలుపడన్ = ఈకార్యము నావలన గాఁగలదా, యేల వ్యర్థశ్రమమని నిరుత్సాహి నైనఫుడు, ఎంతేన్ = మిక్కిలి, ఉత్సాహమున్ = ఉత్సాహమును, కూర్తురు = కలిగింతురు, పారం బందన్ = కావ్యరచన పూర్తికాఁగా, ప్రశస్తిసేయుదురు = లోకమున వ్యాపించి కీర్తి గలుగఁజేయుదురు; మహోదారుల్ = మిక్కిలి గొప్పగుణము గలవారు, ధీరుల్ = పండితులు, ధీరశాంతుల్ = శమముతోఁగూడినబుద్ధిచేఁ బ్రసన్నమైన మనస్సుగలబ్రాహ్మణులు, ఇటు = ఈప్రకారము, అత్యంతాప్తులై = కేవల హితులై, అబ్బుటల్ = లభించుటలు, నాభాగ్యంబుగాదే = నాయదృష్ట ఫలముగాదా.

తాత్పర్యము.

ఈమిత్రులు నన్ను సత్కావ్యములు రచింపఁబ్రేరించి వారిమాటప్రకారము రచించుచు నడుమనడుమ కుయశ్శ్వాసకాసములోనగు వ్యాధులచేఁ బీడింపఁబడి సత్తువలేక నిరుత్సాహినైయుండఁగా మరల మరలఁ బ్రేరించి కావ్యములు కొన సాగించి సాంతమైన తరువాత వానిని ప్రచురించి లోకమునఁ గీర్తి తెచ్చిరి ఎంత భాగ్యమోలేకున్న నిటువంటి మిత్రులు లభింతురా?

కం॥ ఎక్కడి చింతలపూఁడియె, యెక్కడి రఘునాథపురమె ♦ యెక్కడి కడపో
చిక్కనినెయ్యము ముపురకు, నెక్కరణియె, దైవచిత్ర ♦ మే మనవచ్చున్? ౨౪

అర్థము.

చింతలపూఁడి = పడమటిగోదావరిమండలమున నేలూరునొద్ద నున్నది. రఘునాథపురము = ఆరణిసమీపమున నున్నది. కడప = కడపమండలమున నున్నది. చింతలపూఁడి గ్రామనివాసి పద్మనాభశాస్త్రి, రఘునాథపురనివాసి వేంకటసుబ్బయ్య, కడపపురనివాసి యీ గ్రంథకర్త, చిక్కనినెయ్యము = గాఢమైన స్నేహము, ముపురకున్ = ఈముగ్గురకు, ఎక్కరణియె = ఏవిధముగా, కలిగెనో, దైవచిత్రము = ఆశ్చర్యకరమైన దైవశక్తి, ఏమనవచ్చున్ = ఏమని చెప్ప సాధ్యమగును.

తాత్పర్యము.

పద్మనాభశాస్త్రి యుండు చింతలపూఁడి యెక్కడ, వేంకటసుబ్బయ్యయుండు రఘునాథపురమెక్కడ, ఈ గ్రంథకర్తయుండు కడపపురమెక్కడ, ఒకరికొకరికి యేవిధమయిన సంబంధములేదే. మూఁడు మూఁడుదిక్కుల నున్నవే. ఇట్టి ముప్పురకు నిష్కారణగాఢస్నేహము కుదురుటయెక్కడ? విచిత్రమైన దైవతంత్ర మెవ్వఁడెఱుఁగును, ఏమని చెప్పసాధ్యపడును?

ఆ॥ అడవియుసిరికయును, నంబుధిలవణంబుఁ, జేరి నట్ల టంచుఁ, జెప్పుచుంద్రు
మైత్రిఁ బలుకుచోట,మాయెడ నయ్యది, సత్యమయ్యె రామ,చంద్రుకరుణ.

అర్థము.

మైత్రిన్ = స్నేహమునగూర్చి, పలుకుచోటన్ = చెప్పెడుసందర్భమందు, అడవియుసిరిక = అడవిలోనండు నసిరికకాయయును, అంబుధిలవణంబు = సముద్రములోనండు నుప్పు, చేరినట్లటగాచున్ = కలిసినట్లని, చెప్పుచుంద్రు = చెప్పుమందురు. అయ్యది = ఆ యుపమానము, మాయెడన్ = మా మువ్వుర విషయమున, శ్రీ రామచంద్రుకరుణన్ = శ్రీ సీతారాములయనుగ్రహముచే సత్యమయ్యెన్ = యథార్థపడియెను.

తాత్పర్యము.

లోకములో దూరముననుండువారి స్నేహమునగూర్చి మాటలాడునప్పుడడవిలోని యుసిరికకాయ సముద్రములోనియుప్పు కలిసినట్లని చెప్పుటకలదు. కాని యది శ్రీరామచంద్రుల యనుగ్రహముచే మావిషయమున సత్యమయ్యెను.

పద్మనాభశాస్త్రులీగ్రంథకర్తను రోగబాధవేళ మందులిచ్చి కాపాడుట యటుండ శ్రీకౌసల్యాపరిణయము, ఆంధ్రవాల్మీకిరామాయణము, సుభద్రా విజయము ముద్రితమగుట కాయనయే కారణభూతుఁడు. రాజకీయకళాశాలయం దాంధ్రపండితపదవి లభించుటకుఁ బద్మనాభశాస్త్రులే కారణము. అనేకపండితుల పరిచయము లభించుటకుఁ బద్మనాభశాస్త్రులే కారణము. ఇన్ని కార్యము లిట్లు జరిపించుటకు శ్రీరామచంద్రమూర్తి కరుణాకటాక్షమే కారణము. పద్మనాభశాస్త్రులతోడిమైత్రికి వేంకటసుబ్బయ్య కారణము. అయనతోడి మైత్రికి శ్రీకుమారాభ్యుదయము కారణము. దానికిఁ బిశ్వవ్యభక్తి కారణము.

కం॥ ఫలకాంక్షారహితంబుగఁ, బలువిధముల నాకుఁ దోడుపడు మిత్రులకుఁ
గలిమియు సుఖముఁ జిరాయువుఁ, గులవృద్ధియుఁ గలుగఁజేయఁగోరెద రామా!

అర్థము.

ఫలకాంక్షారహితంబుగన్ = ప్రతిఫలమునుమీఁదికోరికలేక, పలువిధములన్ = అనేకరీతులను, నాకున్ = నాకు; గ్రంథకర్తకనుట. తోడుపడుమిత్రులకున్ = సహాయముచేయుస్నేహితులకు, కలిమియున్ = సంపదయును, సుఖము, చిరాయువు = దీర్ఘమైనయాయుస్సు, కులవృద్ధి = సంతానప్రాప్తియు; రామా - కలుగఁజేయఁగోరెదను.

ఇది వ్రాసినపిమ్మట వారిరువురకు రామునికరుణచే సంపత్తు సంతతి రెండును కలిగెను. ఈగ్రంథమును ప్రకటించినపిమ్మటను బాలఁగాలము వీరిరువురు జీవించియుండిరి.

తాత్పర్యము.

నావలనఁ బ్రతిఫలమేదియుఁగోరక స్నేహభావమునే పురస్కరించుకొని యనేకవిధముల సహాయపడిన యీస్నేహితులకు సంపత్తు, సౌఖ్యము, సంతానము దీర్ఘాయువు రామా' కలిగింపుము.

—♦ స్వవిషయము ♦—

శా॥ భారద్వాజపవిత్రగోత్రజుఁడ నాఁపస్తంబసత్సూత్రుఁడన్
పారావారసుతాధినాథపదసేవాలోల గోల్గొండవే
పారిన్, సఖ్యవిమిత్రుఁడం, గనకమాంబారామచంద్రాహ్వయో
దారాత్తమదంపతిప్రజల మధ్యస్థుండ, సుబ్బాఖ్యుఁడన్. ౭౭

ఈపద్యమున గ్రంథకర్త తన విషయము చెప్పుకొనుచున్నాఁడు.

అర్థము.

భారద్వాజపవిత్రగోత్రజుఁడన్ = భరద్వాజమహర్షియొక్క పరమపవిత్రమయిన గోత్రమందుఁబుట్టినవాఁడను; ఆపస్తంబసూత్రుఁడన్ = ఆపస్తంబసూత్రములఁ ననుసరించినవాఁడను. పారావార గోల్గొండవేపారిన్ = సముద్రముకూఁతురైన లక్ష్మీదేవికి భర్తయైన శ్రీమన్నారాయణుని పాదములుసేవించుటయందాసక్తిగల గోల్గొండవేపారికులమునఁబుట్టినవాఁడను. సఖ్యవిమిత్రుఁడన్ = సుకవులకందఱకు స్నేహితుఁడను. కనక మధ్యస్థుండన్ = కనకమ్మ రామచంద్రరావనెడి పేర్లుగల యిద్దఱదంపతుల కుమారులలో నడిమివాఁడను. సుబ్బాఖ్యుఁడన్ = సుబ్బఁడను పేరుగలవాఁడను.

తాత్పర్యము.

నాది భారద్వాజగోత్రము, ఆపస్తంబసూత్రము, శ్రీమన్నారాయణుని పాదసేవచేయు గోల్గొండవ్యాపారిశాఖవాఁడను, సుకవులకు స్నేహితుఁడను; నాతల్లిపేరుకనకమ్మ, నాతండ్రిరామచంద్రరావు - ఆయిరువురకుమారులలో నేను నడిమివాఁడను.

భరద్వాజుఁడే భారద్వాజుఁడు, నరకము నారకము, పురుషుఁడు పూరుషుఁడు, రమ రామ, నారాయణుఁడు నారాయణుఁడు, అన్నట్లు. 'అన్వేషామపి దృశ్యతే' యని వ్యాకరణసూత్రము. 'భారద్వాజమహామునీంద్రుఁడగదే'యని శ్రీనాథుఁడు. అటుగాకున్నను భర-భార శబ్దములు రెండునుగలవు. 'భరింపుమీ ద్వాజు ననియె' నని వ్యుత్పత్తి. సఖ్యవిమిత్రుఁడన్ = ఈకవికి స్నేహితులు మండపాక పార్వతీశ్వరశాస్త్రులు, వారికుమారుఁడు, దేవులపల్లె సుబ్బారాయశాస్త్రులు, వారితమ్ముఁడు తమ్మనశాస్త్రులు, తిరుపతి వేంకటేశ్వరకవులు, మాడభూషి వేంకటాచార్యులు, కొల్లూండ వేంకటరత్నముపంతులు, వేదము వేంకటరాయ

శాస్త్రులు, అగ్గంకి తిరుమల తాతాచార్యులు, ఆత్మకూరు శ్రీనివాసాచార్యులు నింకను బెక్కురు గలరు. ప్రసిద్ధకవులంద ఱీయనన్నెహితులే.

వ్యాకరణము.

కనకమాంబా.— శ్లో॥ ఆర్యాంబాదికశబ్దాస్స్యా, చ్ఛ్రేష్ఠార్థవాచకాయతః;
తత స్తదంగశబ్దేభ్యో, నైవ చ్ఛ్రేష్ఠార్థగోచరాం॥ అధర్వణ॥

అనఁగా అయ్య అమ్మ మొదలగు శబ్దములు బహుశ్రేష్ఠమందుండునేని శ్రేష్ఠార్థమున దెలుపును. అవియే మఱల రెండవసారివచ్చునేని శ్రేష్ఠార్థమును దెలుపవు. ఈ సూత్రప్రకారము రెండవశబ్దము శ్రేష్ఠార్థమును దెలిపినను దెలుపకున్నను నట్టిపద మసాధువని యధిర్వణుఁడు చెప్పలేదు. ఇట్లుండ నొకఁడు లక్ష్మాంబ రామయాయ్యం డనుచవి యసాధువు లనెను. ఇట్టి ప్రయోగము లసాధువులగునేని మొట్టియపరాధి నన్నయభట్టారకుఁడే. "నిర్వ్యసత్యవచను మత్యమ రాధిపాచార్య సుజను సన్నసార్యుఁజూచి" యని తనపేరు సన్నసార్యుఁడని వ్రాసికొనెను. ఇట్లులే తిక్కనార్యుఁడు పెద్దనార్యులలోనైనవి నామములు బిరుదులు సంస్కృతశబ్దములతో సమాసమగునపుడు సంస్కృతపదములుగానే భావింపఁబడుచున్నవి. వేగీదేశము. అట్లులే లక్ష్మణాంబ యనఁగా లక్ష్మణ్ణ యగు చది నామము. లక్ష్మణ్ణయను నంబ లక్ష్మాంబ అన్నగాదేని స్త్రీవాచకాంతశబ్దముల సంధిలేదుగదా, సవర్ణదీర్ఘసంధి యెట్లుగలిగెను? 'తిక్కలమహారాయోక్తిన్.' వసు. ౧-౪. ఇందు గుణసంధియెట్లు? తిరుమలేంద్రశ్రీమహారాయనిన్, మహారాయ – ఇది యేసమాసము? కావున లక్ష్మణాంబ యను పోతనప్రయోగము సాధువుగాదు. ఇట్టిప్రయోగము లాంధ్రగ్రంథములందుఁ బెక్కులు గలవు.

శ్లో॥ భవే ద్బిరుదశబ్దోఽయ, మధేచ్ఛం నర్థకల్పనా।
గ్రామమానుష్య బిరుద, శబ్దానామపి సా మతా.

రాహుత్ శబ్దభవమురావుతు - రౌతు అనఁగా సుట్టముసై సైకి యుద్ధము చేయువాఁడు. ఈరావుతు శబ్దములోఁ గుదివర్ణము లోపించి 'రావు' అయ్యెను. ఈగోలకొండవేపారులకుఁ గలమోక్తియో ఎవనో పాయము వీరు గోలకొండ నవాబునొద్ద మంత్రులు మొదలైన పదవులందిన సేనానాయకులుగాను నుండిన వారు. హైదరాబాదుసీమయందు వీరికి వేపారులనియే పేరు. ఈ ప్రాంతముల మాధ్వులకు నా కేగుణమునఁబట్టే గోలకొండసంజ్ఞచిచ్చి, వీరు గోలకొండవేపారులైరి. గోలకొండవేపారు లండటయు విశిష్టాద్వైతులే. వీరు పంచసంస్కారపరులైన నియోగులు.

ఉ॥ పూతచరిత్రులున్, విబుధపూజితులున్, సుయశోమనోహరి
స్ఫీతపవిత్రమూర్తులును, శ్రీరమణీయని లమాంగళున్,

శ్రీతరుణీశపాదసర, సీరుహసంకలితాత్మమందిరుల్,
మా తలిదండ్రులం దొరయ, మా తలిదండ్రులె శక్తు లిద్ధర. ౨౪

అర్థము.

పూతచరిత్రులుల్ = పవిత్రమైన నడవడిగలవారును, విబుధపూజితులుల్ = పండితులచే గౌరవింపఁబడినవారును, సుయశోమనోహరస్ఫీత పవిత్రమూర్తులు = మంచికీర్తిచే మనోహరమై యధికమైన మంచిగుణములచే పావనమైన యాకారములుగలవారు. శ్రీ గణుల్ = సంపత్తుచే నందమయిన యింటిముంగిలి కలవారు; శ్రీ. మందిరుల్ = లక్ష్మీదేవి భర్తయైన నారాయణుని పాదకమలములతోఁగూడిన తమయింట్లుకలవారు. ఇట్టి మాతలిదండ్రులల్ = ఇటువంటి మాతలిదండ్రులతో, దొరయల్ = సమానమగుటకు, మాతలిదండ్రులె = లక్ష్మీదేవితలిదండ్రులయిన గంగాక్షీరసాగరులే, శక్తులు = శక్తగలవారు. మాతలిదండ్రులతో సమానులు గంగాక్షీరసాగరులని చెప్పుటచే నిరుపమయందు సమానగుణములుండవలెను. కావున గంగాక్షీరసాగర పర్యాయమున నర్థము చేయఁదగును. పూతచరిత్రులల్ = తమయందు స్నానముచేసినవారి పవిత్రులఁ జేయు నడవడిగలవారిని. 'గంగాపాపం, శశీతాప' మన్నట్లు గంగ తనలో స్నానముచేయువారి పాపమును బోఁగొట్టును. సముద్రస్నాన మట్టిదేకదా. విబుధపూజితులు = దేవతలచే గౌరవింపఁబడువారు. దేవతల కాహారమైన యమృతము నొసంగుటచే దేవతలకు సముద్రుఁడు పూజ్యుఁడు. భగీరథుఁడుగంగఁ దెచ్చునపుడు గంగాదేవిని దేవతలందఱు పూజించిరికదా. సుయశో. మూర్తులు = మంచికీర్తివలె అతిశయమైన పావనత్వముగల యాకారములుగల వారు. గంగయుఁ బాలసముద్రము నిరుపురు తెలుపె. సత్కీర్తి తెలు పని కవి సమయము. శ్రీ. గణుల్ = లక్ష్మీదేవి క్షీరసాగరవాసినియేకదా. శ్రీ... మందిరుల్ = నారాయణుఁడు పాలసముద్రమునందు వాఁడేకదా. కావున నుపమానోపమేయములందు సమానగుణములు కానవచ్చుచున్నవి. మా = లక్ష్మీదేవి. 'ఇందిరా లోకమాతా మా'- నిఘంటువు.

కం॥ గురువులఁ బరమదయాళుర, ధరణిం బ్రత్యక్షదైవ, తంబుల నస్మ
త్కరణకళేబరదాతల, నిరతము భజియింతు నఘము, నిర్మూలింతున్. ౨౫

అర్థము.

గురువులల్ = తలిదండ్రులను, పురుషులకు ముగ్గురుగురువులు. "పూరుషున కాచార్యుండునుం దల్లియున్ జనకుండున్ గురులైరి మువ్వురు" నని యయోధ్యాకాండము ౧౦౧ వ సర్గమునఁ గలదు. పరమదయాళురన్ = మిక్కిలిదయ గలవారలను, ప్రత్యక్షదైవతంబులన్ = కంటికిఁగానవచ్చుదైవములను, 'మాతృ

దేవోభవ, పితృదేవోభవ' యని శ్రుతికలదుగదా. 'స్వాధీనదేవతల బింబాధర! తన తల్లిఁదండ్రి నాచార్యవరున్' (అయోధ్య ౨౫౮ ప) అని శ్రీరామచంద్ర మూర్తి సీతకుఁజెప్పెనుగదా. అస్మత్ కరణకళేబరదాతలన్ =నాకుధర్మసాధన మున కుపకరణములయిన యవయవములతోఁగూడిన దేహమునునిచ్చినవారిని, నిరతము = ఎల్లప్పుడు, భజియింతున్ = సేవింతును, దానివలన, అఘమున్ = పాపమును, నిర్మూలింతున్ = వేళ్లతో నాశముసేయుదును.

తాత్పర్యము.

గురువులై దయావంతులై కన్నులకుఁ గానవచ్చు దేవతలై నాకు ధర్మ సాధనమైన శరీరమునిచ్చిన తల్లిదండ్రులను గొలిచి పాపము సమూలము నాశముచేసెదను.

దేహసాహాయ్యములేక జీవుఁ డేకార్యము చేయలేఁడు. ఏధర్మకార్యముగాని యేయోగముగాని సాధింపనలెనన్ని దేహమావశ్యకము. అవి చేయక తరించు మార్గములేదు. కావున నట్టి గొప్ప యుపకారముచేసిన తలిదండ్రులు సర్వదా వారు జీవించినను మరణించినను బూజ్యులేకదా. అట్లు పూజింపఁడేని పుత్రుఁడు కృతఘ్నుఁడై నరకము పాలగును.

శా॥ బాల్యంబందున తండ్రి వాసి చన సద్భావంబునన్ మమ్ము ము
న్గల్యాణాత్మకుఁడైనకృష్ణుఁడు కృపం గౌరవ్యసంజాతకౌ
టిల్యం బందకయుండఁ బాండవులఁ బాటించెం గదా యట్ల దాఁ
గల్యుండై ననుఁ గాచు పిన్నజనకుం గాదే ప్రశంసింపఁగన్. 30

అర్థము.

బాల్యంబందున = నేను బాలుఁడుగానున్నప్పుడే, తండ్రివాసిచనన్ = తండ్రి మరణింపఁగా, సద్భావంబునన్ = మంచియభిప్రాయముతో, మమ్మున్ = మా యన్నదమ్ములను, మున్ = పూర్వమందు, కల్యాణాత్మకుఁడైన కృష్ణుఁడు = శుభ కరమయిన మనస్సుగల కృష్ణుఁడు, కృపన్ = దయతో, కౌరవ్యసంజాతకౌటి ల్యంబందకయుండన్ = దుర్యోధనాదులయందలి కుత్సితమున బొందకయుండు నట్లు, పాండవులన్ = పాండవులను, పాటించెన్ గదా = ఆదరించెఁగదా, అట్లు= అట్టులే, తాన్ = తాను, కల్యుండై = నేర్పరియై, ననున్ = నన్ను, కాచు పిన్న జనకున్ = రక్షించుపిన్నతండ్రిని, ప్రశంసింపఁగన్= స్తోత్రముచేయఁగా, కాదే= తగదా?

బాల్యంబందున, అందున అవధారణార్థకము బాల్యమందే అందునన్ అని దృష్టాంతముగాఁ బ్రయోగించుట సరిగాదు.

తా త్ప ర్య ము .

నా బాల్యమునందే యనఁగా నా పదునొకండవయేట మాతండ్రి మరణింపఁగా, దుర్యోధనాదుల కుత్సితచేష్టలకు లోఁబడిచెడిపోకుండ నెట్లు కృష్ణుఁడు పాండవులను రక్షించెనో, యట్లు ధృతరాష్ట్రునివలె దురభిప్రాయముతోఁగాక మంచిమనస్సుతో మా యన్నదమ్ములను మా తల్లిని సమర్థుఁడై రక్షించిన మాపినతండ్రిని బ్రశంసించుట న్యాయ్యమేకదా. అట్లు చేయకుండినఁ గృతఘ్నుఁడఁగదా నగుదును. పాండవుల యుపమానము చెప్పుటచే బాల్యమునందు నీగ్రంథకర్తబంధువులు జ్ఞాతులును వీరితల్లి, యన్నదమ్ముల విషయమున ద్రోహముచేయ యత్నించిరనియు, వారియత్నము కొనసాగనీయకుండఁ బినతండ్రి లక్ష్మణరావు రక్షించెననియు నేర్పడుచున్నది.

కం॥ కఱపెను విద్యాబుద్ధులు, నెఱపెను మజ్జీవనంబు , నీతియు గుణముం
గఱపెను లక్ష్మణరాయఁడు, మఱువంగా వశమె సుజనమాన్యఁ బితృవ్యున్.౩౧

అ ర్థ ము .

విద్యాబుద్ధులు = విద్యయు బుద్ధియు వచ్చునట్లు. కఱపెఁ = నేర్పెను. మజ్జీవనంబు నెఱపెఁ= నాబ్రతుకు వ్యాపించునట్లుచేసెను. నీతియుగుణముఁ= నీతితోవర్తించువిధము - మంచిగుణమును. కఱపెఁ = నేర్పెను. లక్ష్మణరాయఁడు = ఇది పిన్నతండ్రిపేరు. అటువంటి, సుజనమాన్యఁ = సజ్జనులచే గౌరవింపఁబడువానిని, పితృవ్యున్ = తండ్రితమ్మని, మఱువంగావశమె = మఱచుటకు సాధ్యపడునా?

తా త్ప ర్య ము .

ఎవఁడు చదువునేర్పి జ్ఞానముఁగలిగి ప్రవర్తింపనేర్పెనో యెవఁడు నాపదనైదవయేటనే శిశువు ప్రారంభమై పీడింపఁగాఁ దనయొద్ద నుంచుకొని నానావిధచికిత్సలుచేయించి బ్రతికియుండఁజేసెనో యెవఁడు నీతిమార్గము సుగుణముకలిగి వర్తింపనేర్పెనో యట్టి సజ్జనులచే గౌరవింపఁబడు నా పిన్నతండ్రి లక్ష్మణరావును మఱచుటకు శక్యమగునా? కాదు. అట్లు మఱచుటయే కలిగిన నాయన నేర్పినదంతయు వ్యర్థమేకదా?

ఈగ్రంథకర్త యీ పినతండ్రివిషయమునఁ దనకుఁగల కృతజ్ఞతచూపుటకై తొలుత వంశావళి వ్రాసి యం దీయనను స్తుతించెను. 'మా వంశావళి లోకమున కేమి ప్రయోజనకారికాఁగలదు, అది యెట్లుశాశ్వతముగా నిలువఁగల'దని యోజించి దానిని గ్రంథస్థముచేసెను. ఆ గ్రంథమే శ్రీ కుమారాభ్యుదయము. ఆ గ్రంథము నత్పత్తికి నీయవపేరు గ్రంథస్థముచేసి శాశ్వతస్వర్గసుఖము కలిగింపవలయు ననుఁ గోరికయే కారణముకాని యితరము కాదు.

తే॥ గీ॥ దుష్కృతము లెన్నిచేసినఁ దుదిని సప్త
సంతతులలోన నొక్కఁటిసలుపునతఁడు
కుతుకమునఁ దన నూటొక్కకులమువారి
నరకములఁ బాపి ముక్తికి నడపు నిజము
నెగడుఁ గావునఁ గావ్య మిన్నిటికిఁ దొడవు.

కం॥ పురివఱిద నీరు గోదా।వరిని గలిసి యోగ్యమైన ।వడువునఁ గడుదు
శ్చరితుండైనను గావ్యం। తరమునఁ జెప్పఁబడి పావ।నచరిత్రుఁ డగున్.
—అప్పకవీయము. ౧ ఆ.

మీదఁజెప్పిన ఫలము సత్కృతులందుఁ జెప్పఁబడినవారికే. దుష్కృతులందుఁ జెప్పఁబడినవారు పురివఱిదనీరు అమేధ్యపురొచ్చులోఁ బడిన ట్లగుదురు.

కం॥ అన్న యగు శేషగిరి రా, వన్నవ యగురంగరాయఁ । డాత్మగృహిణి యై
చెన్నలరు రంగనాయకి, సన్నుతకావ్యములె నాదు । సంతానంబుల్. ౩౭

అర్థము.

అన్నవ = చిన్నవాఁడు, గృహిణి = భార్య, సంతానములు = బిడ్డలు.

తాత్పర్యము.

నాయన్న పేరు శేషగిరిరావు - నాకంటెఁ జిన్నవాని పేరు రంగరావు - నాభార్య రంగినాయకి - నాసంతానములు సజ్జనులచే నతింపఁబడు నాకావ్యములే. శేషగిరిరావు క్రీ. శ. ౧౯౦౫ లోను - తల్లి ౧౯౦౪ లోను భార్య ౧౯౧౦ లోను - తమ్ముఁడు ౧౯౧౮ లోను మరణించిరి.

పూర్వజన్మంబున ఋణమిచ్చుటయుఁ బుచ్చుకొని ముంచివేయుటయు లేని కారణముచే ఋణానుబంధము కొలఁది పుట్టు మనుష్యోపసంతానము కలుగ లేదు. కాని యిహపరసాధకమయిన మానససంతాన మింకను గలుగుచున్నది. భగవంతుఁడు దేహదార్ఢ్య మనుగ్రహించెనేని నింకను వెలువడఁగలదు. ఇది దుష్టసంతానమో సత్సంతానమో నిర్ణయింపఁగలవారు లోకులే. ఈ సంతానములోఁ బెద్దవాఁడు శ్రీరామచంద్రమూర్తియే. ఆయన కలిగినపిమ్మటనే తక్కిన సంతానము కలిగెను. ఆయనయే యీయనకు సంస్కర్త.

సీ॥ శాంతచిత్తుల మేలి।బంతి యెవ్వఁ డన, నాతఁ డంచన సర్వ।జ్ఞుఁడైనవాఁడు
అతిసాధుతకు నుదా।హరణ మెవ్వఁ డన, వాఁడెపో యని చూప।బడెడివాఁడు
సత్యనీతివ్రతా।చరణకు గుటి యెవ్వఁ, డనిన వాఁ డన యోగ్యు। డైనవాఁడు
బంధువత్సలతకుఁ । బట్టుఁగొ మ్మెవఁ డన, నాయన యనఁగఁ బా।లైనవాఁడు
సారసాభ్రాత్రమున రామ।చంద్రుసాటి, యెవ్వఁడనవీఁడనఁగఁ గీ।ర్తి నెసఁగువాఁడు
బుద్ధికాణాచి, నెయ్యంబు।భూమి, సు ప్ర।సన్నతను సిరియన్న, శే।షన్న నిజము. ౫౫

అర్థము.

మేలుబంతి = అక్షరములు కుదుర్చుటకై బాలురు వ్రాయునపుడు పెద్ద వారు వ్రాసియిచ్చు మొదటిపంక్తి. దానివలెఁ దక్కిన పంక్తులుండవలెను. దీనినే మానా యందురు. సౌభ్రాత్రము = సోదరుతనము. కాణాచి = ఉనికిపట్టు. సిరియన్న = చంద్రుఁడు.

క॥ తెలియనికతమున భావిక,వులు మద్విషయంబునందుఁ ♦ బొరవడకుండన్
బలికితి నాదుకుటుంబముఁ, గలరు పితృవ్యజులు తల్లి ♦ గల దిప్పటికిన్. 38

అర్థము.

భావికవులు = ముందు రాఁబోవు కవులు, పితృవ్యజులు = పినతండ్రికుమారులు, ఇప్పటికిన్ = ఈగ్రంథము ప్రారంభించునప్పటికి.

గ్రంథారంభము ౧౯౦౦ సంవత్సరము. ౧౯౦౪ లోఁ గవితల్లిగారిమరణము.

క॥ మావంశము తెఱఁ గంతయు, మావృత్తాంతంబుఁ దెలియ ♦ మత్పూర్వకృతం
బై వెలయు రాభ్యుదయమం, దే విస్తృత మగుట నొడువ ♦నే నిట మరలన్.

అర్థము.

మత్పూర్వకృతము = నాచేఁ బూర్వముచేయఁబడినది, రాభ్యుదయము = శ్రీ కుమారాభ్యుదయము. శ్రీకుమారాభ్యుదయము = మన్మథుని చరిత్రము. 'శృంగారయోని శ్శ్రీపుత్రః' నిఘంటువు. కుమారాభ్యుదయము = మన్మథునిచరిత్ర- 'కుమారో మాసుతే స్మందే" యని ॥నానా॥ మారాభ్యుదయము= మన్మథునిచరిత్ర, " మదనో మన్మథో మార " యని యమరము. రాభ్యుదయము=మన్మథునిచరిత్ర. "రఃపుమాన్ పావకేకామే" అని॥నానా॥ శ్రీకుమార= కుమార = మార = ర = మన్మథుఁడు. విస్తృతము = విస్తరింపఁబడినది. నొడువన్ = పలుకను.

తాత్పర్యము.

ఇప్పటిచరిత్రకారులు పూర్వకవులనుగుఱించి తాఱుమాఱుగ వ్రాసినట్లు నన్నుఁగుఱించి రాఁబోవుచరిత్రకారులు కవులు పొరపాటుపడకుండుటకై నా జన్మస్థలము మా వంశవృక్షములోనైనవి శ్రీ కుమారాభ్యుదయమునందే వ్రాసియుండుటచేఁ జర్వితచర్వణ మేల యని మరల నిట వ్రాయలేదు.

శా॥ సారామాత్యతనూభవుం డగుచుఁ దేజఃపుంజమైతత్త్రయీ
వారాశిం జుళికీకరించి ఋషియై ప్రస్ఫీతయోగాఢ్యుఁడై
తారామండలమానినస్థకమునం దా నొక్కఁడై వెల్గు శ్రీ
భారద్వాజుని సంస్తుతించెదను దాత్పర్యంబు సంధిల్లఁగన్.

కం॥ ఆతనికి నిర్మలతనూ।జాతుండై వెలసె వసుధ సవనారంభో
ద్యాతఘనధూమమున ఘన।మాతతముగ ధూమయోని యని పేరందిక్.
కం॥ అతనికి గాదిలితమ్ములు । క్షితిలో రత్నాజి యనఁగఁ గృష్ణాజయు నా
నతులితగుణమణిహారులు । వితతయశుల్ గలరు వేదవిదులై యందున్.
తే॥ గీ॥ పిన్న పంతులు నాంచారు పేరఁబరఁగు।లలనయందుఁదగంగాంచె లలితగుణుల
జెలఁగి శ్రీలక్ష్మణార్యుని శ్రీనివాసు।రంగరాయాహ్వయుని సుధీప్రథితమతుల.
కం॥ అమ్మహనీయులు క్రమమున । సమ్మతి నుద్వాహమైరి సరసతమై మం
గమ్మను గుప్పమ్మను ల।క్ష్మమ్మను శృంగారవతుల సాధ్వీమణులన్.
చ॥ లలితసుధీసుధీరగుణ లక్షణలక్ష్మణమంగమాంబలం
దలరఁగఁ బుట్టి రంతట నిరంతరసత్యుఁడు రామచంద్రుఁడున్
జెలఁగెడు సీతమాంబయును శీతమరీచియు లోకమాతయుం
గలశపయోధివీచికలఁ గాంతిని సంపదఁ బుట్టినట్లుగన్.
వ॥అతండు.
కం॥ వరపూతగుణోపేతన్ । వరశీలవ్రాత భువనవంద్యన్ సీతన్
గరిమంబునఁ దాఁ గైకొనెఁ । బరమవిధి వ్రామచంద్రుభాతిం బ్రీతిన్.
కం॥ ఆవరదంపతులకు వసు।దేవునకుం దేవకికి విధి జనకుభాతిం
బావన తేజుఁడు కృష్ణుఁడు । భావింపఁగఁగలిగె వంశపావనుఁడగుచున్.
కం॥ పరమాదరమున ఫణిపతి । గిరికిం బ్రహ్మోత్సవంబు కేళిం గనఁగా
నరిగి యట బంధు లలరఁగ । వరరతమతి రుక్మిణి న్వివాహంబయ్యెన్.
చం॥ అరయఁగఁ గీర్తిధన్యమగు నామిథునంబునకుం జనించి రా
హరిభుజతుల్యులై దశరథావనినాథ తనూభవావర
స్ఫురదురుమూర్తులో యనఁగఁ బోణిమి నల్వురు సత్కళానిధుల్
వరగుణశీలభాసులు ప్రభావవిభావసు లై వసుంధరన్.
ఆ॥ రామచంద్రరావు రహిమీఱు లక్ష్మణ।రావు శ్రీనివాసరావు వేంక
టనరసింహరావు ననఁగనొప్పిరి వారు । బుద్ధి నలువ యందుఁ బెద్దవాఁడు.
కం॥ ఆరామచంద్రరాయఁడు । హారిగణోదారఁ గనకమాంబను దనకుం
దారఁగఁ గైకొనె ముప్పురు । వారికి సుతులై రి పెద్దవాఁడై వెలసెన్.
చం॥ వినయవివేకపోషుఁ డతివిశ్రుత సత్యవచోవిశేషుఁడు
జ్ఞననుతవేషుఁడున్ ఘనవిశాలయశస్సువిశేషుఁడున్ మనో
వనజసమర్చితాచలనివాసకశేషుఁడు ధూతదోషుఁడుం
బొనరఁగఁ గంజజాతకులభూషుఁడు శేషుఁడు మాన్యుఁ డన్నిటన్.
తే॥ శేషగిరిరావునకు మిత్రభాషణునకుఁ । దమ్ములిరువురుగలరు యశమ్ముఁగూర్చు
సుబ్బరాయఁడు శేషుమీస్ఫూర్తి మెఱయ । రంగరాయఁ డనంగ సత్సంగరతులు.

వ॥ అందు.

కం॥ సకలుండ వాసుదాసుఁడ । సుకరిహరిద్వైకలబ్ధసుందరతరివా
ఙ్మకరందబిందుతుందిల । ప్రకటకవిత్వాతిముదితబంధుజ్ఞుండిక్.

తే॥ నాదురెండవపినతండ్రి నయగుణుండు । శ్రీనివాసాఖ్యుఁడధన్యజ్యేష్ఠపుత్రి
కామతల్లిక వంశోరి రామరాపు । ధర్మపత్నిగుణాఢ్యసీతమ్మయనఁగ.

కం॥ నా కింతకాఁచిపోయఁగ । నాకాంతసజీవయుండె నాఁ డీవేళిక్
నాకాయము రక్షింపఁగఁ । జేకొనె సీతమ్మ నాదు చెల్లెలు కరుణక్.

కం॥ ఘటికాచలవాసిని న।న్నిటకుక్ రప్పించి రాఘవేంద్రుఁడునేవక్
ఘటియింప నాజ్ఞనేయుల । నిట నేఁ గైంకర్యకాంక్ష నిచ్చ నిలిచితిక్.

చం॥ అదిసుత యొంటివాని నను సాదరదృష్టిని జూచి యో ర్మిమై
వదలక కష్ట మంచనక వంచనలేక సహాయభూతనై
ప్రిదు లని శ్రద్ధయుక్ మిగులఁబ్రేమముఁగూడఁగ దేవకార్యమున్
మదిగొని అన్నదానమును మానఁగ నాయనజాత సల్పెడున్.

కం॥ అసాధ్వీమణిసాయము । శ్రీసీతాపతిఘటింపఁజేయఁడయే నీ
దాసుఁడు దాస్యము లవమేన్।జేసియయుండండు నిజము సిద్ధం బిచటన్.

ఉ॥ ఓడ ద దెంతగాసికిని, నోర్మిగుణం బొకలేశమేనియున్
వీడదు, స్వాత్మబంధు లని వింతజనంబుల నాదరించు, మా
తాడదు కోపగించినను, స్వాత్మసుఖార్థము కాసునేనియున్
వేఁడదు, వాడ దెప్డు, నవనీతముపో హృదయంబుచూడఁగన్.

తే॥ దానమునుజేయుచున్నట్టి మానవతులు । గలరు ధరణిని వేనవేల్ కాని యిట్లు
కాయకష్టంబు నోర్చి నిష్కామలోక । సేవయుఁ జలిపెడి తరుణిలేదు.

తే॥ జపములేటికి వేయాఱు తపములేల । యోగమేటికి సర్వసంత్యాగమేల
సాధ్వీగుణమును నిట్లు నిష్కామసేవ । చేయుభాగ్యంబు గలిగినచేడియలకు.

కం॥ రామునిఁడె పతియగుటను శ్రీ।రాముఁడె పతి వైన మనుచు శ్రద్ధామతినిన్
ప్రేమించు నీమె కిమ్మా । సామప్రియ భర్తతోడి సాయుజ్యంబున్.

ఒంటిమిట్టయందలి శ్రీరామసేవాకుటీరమున నన్నదానకార్యము దేవతా
కార్యము నిర్వహించుచుండునది యీమెయే.

—• కవికృతపూర్వగ్రంథసంగ్రహప్రక్రియ •—

౧. శ్రీపతి యగుసీతాభా,మానతికల్యాణ మిమి శ్రీకుమారాభ్యుదయం
బాపయి శతకము కౌస,ల్యాపరిణయకావ్య మొండు • నదెయ్యం బలుకక్. 3౬

అర్థము.

శ్రీపతి = లక్ష్మీనాథుఁడు, శ్రీకుమారాభ్యుదయము, శతకము = తల్పగిరి రంగనాయకశతకము. కౌసల్యాపరిణయము.

కం॥ కృష్ణావతారతత్త్వముఁ, గృష్ణసులీలామృతంబుఁ ♦ గీర్తించితిఁ, ద
త్కృష్ణసుగీతల శ్రద్ధా,నిష్ణాతుఁడ నగుచుఁ బల్కి ♦ నెగడితి ద్విపదన్. 32

అర్థము.

కృష్ణావతారతత్త్వము = కృష్ణలీలామృతము, ద్విపద భగవద్గీత పలికితిని.
శ్రద్ధానిష్ణాతుఁడను = శ్రద్ధయందలినేర్పు - అనఁగా మిక్కిలి శ్రద్ధగల వాఁడను.

ఈగ్రంథమువ్రాయునప్పటికి రచింపఁబడిన గ్రంథము లివియే. ఈవల సుభద్రా విజయనాటకము, ఇది రామాయణరచనమధ్యకాలమునఁ జెప్పఁబడెను. తరువాత సులభవ్యాకరణము, ఆర్యకథానిధులు, ఆర్యచరిత్రరత్నావళీమాలికా గ్రంథములు, హితచర్యమాలికాగ్రంథములు, భక్తిప్రసూనమాలికాగ్రంథములు, ఆధునికవచనరచనావిమర్శనము, పోతనసికేతనచర్చ, పోతరాజవిజయము లోనగు పెక్కుగ్రంథములు రచింపఁబడెను. భక్తిసంజీవని యను మాసపత్రిక యందుఁ గొన్ని గ్రంథములు వెలువడుచున్నవి. కొన్ని వెలువడఁగలవు. ముద్రితములైనవిగాక సంపూర్ణములుకానివి రెండు గలవు. అందొకటి రామాశ్వమేధము. రెండవది యాంధ్రజయము. ఆంధ్రభారతమే యాంధ్రజయము. ఆంధ్రవాల్మీకిరామాయణము సాంతమైనతరువాత దానివలెనే భారతమునంతయుఁ దెనిఁగింపు మని యా గ్రంథకర్తను బ్రేరించి లం॥ వెంకటసుబ్బయ్య యాదిపర్వము మొదలు స్త్రీపర్వము కడనఱకుఁ దాను దెనిఁగించుసట్లును శాంతిషట్కమిం గ్రంథకర్తను దెనిఁగింపు మనియు బోధించెను. అట్లీకాని మ్మని యిరువు రొక్కదినమందే ప్రారంభించిరి. ఈ గ్రంథకర్త శాంతిపర్వమున సగము, కడపటి నాలుగుపర్వములు తెలిఁగించెనుగాని వేంకట సుబ్బయ్య రెండువందల పద్యముల కెక్కువ వ్రాసినవాఁడు కాఁడు. అదియును గాక యాకార్యమున కితరులు పూనుకొన్నట్లు తెలియవచ్చెను. ఇతరులుచేయు కార్యమును దానుఁజేయుట యీయనకు సమ్మతమైనది గాదు. అట్టిసమయమందే ఆర్యకథానిధులు ఆర్యచరిత్రరత్నావళులు వ్రాయవలసివచ్చెను. భారతరచనకన్న నీ గ్రంథములు రచించుట లోకమున కెక్కువ లాభకారిగాఁ దోఁచెను. ఈకారణములచే నాంధ్రజయము నిలిచిపోయెను. దీనిలోని కొన్ని పద్యములు శ్రీకృష్ణలీలామృతంబున ననువదింపఁబడెను. రామాశ్వమేధము పూర్తికామికి ప్రోత్సాహకులయుపేక్షయు నొంటిమిట్ట కోదండరామస్వామికి సంకీర్తనాయకుండుటయుఁ గారణములు. ఈయనవేరుపెట్టని యేకృతియు సాంతమగుట లేదు. ఇది యనుభవవిదితము.

—• వితర్కాదికము •—

సీ॥ కనులకుఁ గలఁకయు • గరళంబు మదికి నై, తపియింపఁజేయ విత్తమ్ము లేదు
కాళ్లబంధా లురి • త్రాళ్లు కుత్తుకకు నౌ, బిడ్డలజంజాట • మడ్డు లేదు
మంచిసెబ్బర లెద • స్మరియింప నీయని, యంతటిభోగంబు • లమర లేదు
ఈపూఁట హరిహరీ • యేపాటఁ గడమ న, ద్దారిద్ర్యభీతి యిం • తయును లేదు
రాముఁ దలఁపఁజేయ • నామయం బుండఁగ, సౌఖ్య మరయుపొం • చెఁ జాయ యుండ
నింతవలను గలుగ • నిప్పుడ శ్రీరాముఁ, దలఁపకున్న నెపుడు • దలఁచువాఁడ.౩౮

అర్థము.

కలఁక = ఇదియొకవ్యాధి, మదికిఁ = మనస్సునకు, గరళంబు = విషము, విత్తమ్ము = ధనము, బందాలు = బంధములు - కట్లు, ఆమయము = రోగము, అరయుపొంచె = విచారించుకొనుకు, జాయ = భార్య.

తాత్పర్యము.

కనులకుఁ గలఁకవంటిదియు, మనస్సునకు విషమువంటిదియునై బాధపెట్టుటకు ధనములేదు. ఇట్టటు కదలనీయక కాళ్లకు బంధములు, కుత్తుకకు నురి త్రాళ్ళు నగు బిడ్డలజంజాటమా లేదు. ఇది మంచిది యిది చెడ్డది యని తెలియ నీయని యంతటి భోగములా లేవు. 'హరిహరీ యీపూఁట యెట్లు కడచును? ఆహారమునకుఁ ద్రోవయేది' యని దుఃఖపడఁజేయు వేదఖేదమువలని భయమునులేదు.

రామునిఁ దలంపఁజేయుటకుఁ దీవ్రరోగ మున్నది. (ఆపద్దశయందే భగవంతుఁడు స్మృతికి వచ్చునుగాని సంపద్దశయందు రాఁడు. కావున భగవంతుని స్మరింపఁజేయుటచే వ్యాధియు మేలుచేసినదే.)

భగవంతుఁడిచ్చినదానిని వండి వేళకింత వేయుటకు భార్య యున్నది. ఇన్ని యనుకూలము లుండఁగా నిప్పుడే శ్రీరాముని స్మరింపకపోయితినేని మఱి యెప్పుడు నేను స్మరింపఁగలను? ఇంతకంటె ననుకూలమైన కాల మెప్పుడు రాగలదు? రా దని భావము.

విస్తారధనము లేకపోవుట - బిడ్డలులేకపోవుట - భోగములు లేకపోవుట-కూటి విచారమందే మనస్సును బోనిచ్చు వేదఖేదము లేకయుండుటయు - రోగబాధ-భార్యయునికి యివన్నియు వివేకి యగుభగవన్నామచింతకునకు ననుకూలము లేకాని, ప్రతికూలములు గావు.

చం॥ ప్రబలి కఫంబు కంఠమున • బాధలు పెట్టెడివేళఁ, జూపఱుల్
గబగబ బైటఁ బట్టుఁ డిఁకఁ • గార్యము లే దనువేళఁ, గింకరు
ల్దబదబఁ బ్రాణవాయువులు • లాగెడివేళలఁ, నాలుఁ జుట్టముల్
అబలబ లాడువేళలఁ ద • లంపఁగ శక్యమె రామనామమున్? ౩౯

అర్థము.

చూపఱుల్ = చూచువారలు, కింకరుల్ = యమకింకరుల్. 'చెలియే మృత్యువు, చుట్టమే యముఁడు సంసేవార్థులే కింకరుల్॥'—భాగ.

తాత్పర్యము.

కఫము గొంతులోఁబేరికొని శ్వాసమాడక ప్రాణముపోక మెగయూపిరి విడుచునపుడు, చూచువారిక బ్రదుకఁడు, నష్టత్రమెట్టిదియో యేమో, బైట పట్టుఁడు, లేకున్న యిల్లు పాఁపడును, అని బంధువులకు బోధించుకాలమున, యమకింకరులు పాశములువేసి జీవాత్ముని నెలికలాగుసమయమున, పెండ్లాలు బంధులు పోయెడిప్రాణమును సుఖముగఁ బోనీయక బాధపఱచుచు సైఁబడి లబలబ మొత్తుకొనువేళ రామనామము స్మరింపశక్యమా? ప్రాణము పోవుటతప్పఁ దక్కినవన్నియు నీ గ్రంథకర్తకుఁ బరిచితములే.

సీ॥ దంతంబులూడిన ♦ నిశ్చింతపుట్టకమున్న, కనుదోయి మసకలు ♦ గొనకమున
ముడుతలచే మేను ♦ మిడుకులాడకమున్న, వడఁకునఁ గా ల్దడఁ ♦ బడికమున్న
పెండ్లము కిడుఁ గడ♦గండ్లు పెట్టకమున్న, నందిను ల్గనుఁ జూచి ♦ నగకమున్న
గద్దించి బుడుతలు ♦ బుద్ధి చెప్పకమున్న, చెడురోగములఁ దెల్సి ♦ చెడకమున్న
పూని వైద్యుండు చెప్పక ♦ పోకమున్న
కాలఘటదర్శనంబును ♦ గాకమున్న
రామశ్రీరామశ్రీరామ♦రామయనుచు
ధ్యానమొనరించువాఁడెపో ♦ ధన్యతముఁడు. ౪౦

అర్థము.

ఊడుసక్‌చింత = దంతము లూడునేమో యను విచారము, కడలుటకు ప్రారంభించినదిమొదలుకొని యని యర్థము. మసకలు = చీఁకట్లు, మేను = దేహము, కడగండ్లు = బాధలు, నగక = నవ్వక, మున్న = ముందే, బుడుతలు = చిన్నవాండ్రు, గద్దించి = ధిక్కరించి, ధన్యతముఁడు = ధన్యులలోశ్రేష్ఠుఁడు.

తాత్పర్యము.

అయ్యో, పండ్లూఁగులాడుచున్నవే, చిగుళ్లు నొప్పియెత్తుచున్నవే, గట్టి పదార్థములు నమలి మింగటకు లేకపోవునేమో యను విచారము పుట్టకముండే, కన్నులు రెండు చీఁకట్లు క్రమ్మినట్లయి చక్కఁగా గానరాక దృష్టిబలము తగ్గకముండే, ముడిమిచే దేహమునందు ముడుతలు కలుగకముండే, నడు వఁబోయినఁ గాళ్ళు వడఁకకముండే, పిలిచిన రాక యేమి యీ ముసలి గోఁజని పెండ్లాము బాధలు పెట్టకముండే, తన కొడుకులే తన్నుఁ జూచి నవ్వకముండే, పిన్నవాండ్రు ధిక్కరించి 'తాతా' నీకుఁ దెలియదు. నీ వూరక

వేసినది తిని మూలఁబడియుండుము. నీ కెవ్వరు చెప్పినా రీచెత్తన'మని ధిక్కరించి బుద్ధిచెప్పకముండే, తీవ్రవ్యాధులచే బుద్ధిబలము చెడకముండే, వీఁడు చచ్చునని నిశ్చయించుకొని, యిక్కడ నుండి ప్రయోజనములేదని, పోయెదనని చెప్పిన రోగిబంధువు లుండుమని వీడింతురని, చెప్పకయే వైద్యుఁడు పోకముండే, యమకింకరుల దర్శనముకాకముండే శ్రీరామ శ్రీరామ శ్రీరామ యని యెనఁగు ధ్యానించునో వాఁడే సార్థకజన్ముఁడు. తక్కినవారి బ్రదుకు వ్యర్థము.

శంక.

బాల్యమందు వయస్సునందే శ్రీరామధ్యానము చేయఁ బ్రారంభించినను ముండ్లరాలకపోవునా? కనుచూపుబలము తగ్గకపోవునా? మృత్యువురాకపోవునా? కాఁబట్టి చిన్నప్పటినుండి యేలచేయవలయును? అదియునుగాక,

భగవద్గీత ౮ అధ్యాయము ౫ శ్లోకము.

శ్లో॥ అంతకాలేచ మామేవ, స్మరన్ముక్త్వా కళేబరమ్
యఃప్రయాతి స మద్భావం, యాతి నాస్త్యత్ర సంశయః.

మరణకాలమున నన్నే స్మరించుచు నెవఁడు దేహమువిడుచునో వాఁడు నా స్వభావము పొందుచున్నవాఁడు. అనఁగా నన్నేమూర్తిగా ధ్యానించునో యట్టి యాకారమును బొందుచున్నాఁడు. సందేహములేదు. అని యంత్యకాలస్మరణముకదా ఫలవంతమని కృష్ణుఁడు చెప్పెను. ఇప్పుఁడే ధ్యానించి యేమిప్రయోజనమని శంక.

సమాధానము.

పుట్టినప్పటినుండి రామ రామ యని భగవద్ధ్యానము చేసినంతమాత్రమున ముండ్లురాలకపోవు, చావురాకపోదు. రామనామస్మరణముచేయుట యీఫలముద్దేశించియుఁగాదు. మరణకాలమున భగవంతుని స్మరించువానికేముక్తికలుగుటయు సత్యమే. అయినను చిన్నప్పటినుండి సర్వకాలసర్వావస్థల దేనిని విశేషముగ స్మరించుచుందుమో యదియే యంత్యకాలమున నభ్యాసబలముచే స్మరణమునకు వచ్చునుగాని మఱియొకటి నూతనముగ రమ్మనినరాదు. కావునదే కదా భగవద్గీతయందు ౮ అధ్యాయము ౬ శ్లోకము.

శ్లో॥ యంయంవాపి స్మరన్ భావం, త్యజ త్యంతే కళేబరమ్
తం తమే వైతి కౌంతేయ, సదా తద్భావభావితః.

'ఎవఁడు మరణకాలమున నేయేభావమును స్మరించుచు దేహము విడుచునో వాఁడు ఎల్లప్పుడు ఆభావమునే స్మరించుచున్నవాఁడగుటచే దానినే పొందును.' అనికదా కృష్ణభగవానుఁడు బోధించెను. కావున జీవకాలము మనస్సు దేనియందుంచుదుమో యదియే మరణకాలమందును మనస్సునకుఁ దనంతటఁ దానే వచ్చును. అకారణమున నట్టిజన్మమే మరలఁగలుగును. జడభరతుఁడు జింకగాఁ

బుట్టలేదా? కావున బాగున్నప్పుడు సర్వకాలసర్వావస్థల భగవంతుని స్మరించువానికే మరణకాలమందును భగవత్స్మరణము కలుగునుగాని యితరులకుఁ గలుగదు. అదియునుగాక ప్రాణముపోవుసమయమున మనస్సును మనస్వాధీనములో నుండు నని యేమినమ్మకము? ఆకస్మికముగ నెంతటి చిచ్చులేదు? మరణకాలమున ప్రాణముపోవుటకు ముందే స్మృతితప్పిపోయినవా రెందఱు లేరు? కావున మరణకాలమందు భగవంతుఁడు స్మృతికిరప్పుచునుండుట నమ్మరాని విషయము. అదియునుగాక—

శ్లో॥ సత్యం బ్రవీమి మనుజాః స్వయ మూర్ధ్వబాహు,
యో మాం ముకుంద నరసింహ జనార్ది నేతి
జీవక్ జప త్యనుదినం మరణే ఋణీవ
పాషాణకాష్ఠసదృశాయ దదామి ముక్తిమ్.

శ్లో॥ స్థితే మనసి సుస్వస్థే, శరీరే సతి యోనరః,
ధాతుసామ్యే స్థితే స్మర్తా, విశ్వరూపంచ మా మజమ్
అహం స్మరామి మద్భక్తం, నయామి పరమాం గతిమ్.

'మనుజులారా! స్వయముగ నేను జేయెత్తి సత్యము పలికెదను. జీవించియుండు సమయంబున నెవ్వఁడు ప్రతిదినము ముకుందా! నరసింహా! జనార్దనా యని నన్నుఁ బలుమాఱు పిలుచుచుండునో నా నామము జపించునో యట్టివాఁడు నిర్యాణసమయమునఁ బాషాణమువలెను కఱ్ఱవలెను స్మృతిలేక పడియుండినను నప్పుగొన్నవాఁడు మరల నప్పుదెల్లించినవిధమున వానికి ముక్తి నిచ్చెదను.'

చంచలమగు మనస్సు కుదిరికతోనిలిచి శరీరము స్వస్థమై వాతపిత్తశ్లేష్మ ధాతువులు సమముగానుండు సమయమున నెవ్వఁడియినను నెట్టివాఁడైనను నెప్పుడయినను నన్ను విశ్వరూపుఁడ నగుటఁజేసి యంతటను వ్యాపించి అజుఁడ నగుటచే నెప్పుడు సన్నిహితుఁడనై యుండు నన్ను స్మరించునో (అన్నిపదార్థములు నామయమే కావున నేది చూచినను నేను జ్ఞాపకమునకు వత్తునుగదా) యావల నే నదియె నెపముగాఁగొని మరణకాలమున జాతివలెఁ గఱ్ఱవలెఁ బడియున్నవానినైనను నా భక్తుని నేనే స్మరించి పరమపదంబు నొందించెదను అని భగవద్వాక్య ముండుటచేతనే

శ్లో॥ కృష్ణ! త్వదీయపదపంకజపంజరాంత మద్యైవ మే విశతు మానసరాజహంసః
ప్రాణ ప్రయాణసమయే కఫవాతపిత్తై. కంఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే.

కృష్ణా! నీ పాదపంకజము లను పంజరమందు నామన స్సనెడి రాజహంస యిప్పుడే ప్రకాశించునుగాక. ప్రాణముపోవుసమయమున కఫవాతపిత్తములు కంఠము నిరోధించినపుడు నీ స్మరణ మెక్కడిది?

అనికదా కులశేఖరాళ్వారులు ముకుందమాలయందుఁ జెప్పిరి. కావున జీవించి బాగుగనున్నప్పుడే భగవన్నామస్మరణము సర్వదా చేయుచుండవలెను. అట్లు చేయువానిజన్మమే సార్థకము. తక్కినవానిజన్మము వ్యర్థము. కావున సర్వకాల సర్వావస్థలయందును భగవన్నామము స్మరించుచునే యుండవలయును.

కం॥ సంగతవాక్యంబుల హృ,త్సంగతు రఘురాము భక్తిఁ దలఁచుటకన్నన్
రంగగుమేలువిధంబు గ,నంగా రా దింక నెన్నినీతిమార్గములన్.

అర్థము.

సంగతవాక్యంబులన్ = మనస్సున కింపైనమాటలచే, హృత్సంగతున్ = హృదయస్థానమును బొందియుండు, రఘురామున్ = రఘువంశంబున జన్మించిన శ్రీరాముని, భక్తిన్ = ప్రేమతోడినేవచే, తలఁచుటకన్నన్ = స్మరించుట కంటె, రంగగు మేలువిధంబు = నాఁకైమైన శుభమునిచ్చుమార్గము, ఎన్ని నీతిమార్గములన్ = ఎన్ని నీతిమార్గముల శోధించినను, కనంగారాదు = కాన రాదు - లేదనుట.

తాత్పర్యము.

మీఁదఁజెప్పిన కారణములచే మనస్సునకు ప్రియమైన మాటలచే హృదయ ప్రదేశముననుండు రఘురాముని భక్తితో స్మరించుటకంటె నెన్ని నీతిమార్గముల శోధించి చూచినను శ్రేష్ఠమైన మార్గము వేఱొకటిలేదు. తక్కిన మోక్ష మార్గములన్నియు నేదో నొకకారణముచే దీనికిఁ దక్కువయే

'హృత్సంగతున్' అనుచోట 'సర్వస్య చాహం హృది సన్నివిష్ట-ఈశ్వరస్సర్వ భూతానాం హృద్దేశే ర్జున తిష్ఠతి' యను భగవద్గీతావాక్యంబులు స్మరించునది. అంతర్యామియై భగవంతుఁ డన్నిప్రాణులయందు నున్నాఁడు. అంతర్యామి గానుండు నాభగవంతుఁడే విభవావతారంబున కౌసల్యానందనుఁ డన వెలసెను. ఆయనయే యర్చావతారంబున కోదండరాముఁ డన నొంటిమిట్టయందు వెలసిన వాఁడు. కావున నవతారభేదమే కాని వస్తుభేదములేదు. అట్లగుటచే లోపల వెలుపలఁగూడ నెవరు భగవంతుఁ బూజించెదరో యెవరీరెంటికి నభేద మనుట గ్రహింతురో వారే నిజమైనభక్తులు.

అంతర్యాగముకాని బాహ్యయాగముకాని త్యాజ్యము కాదు. రెండును గ్రాహ్యములే.

'హృత్సంగతు రఘురాము' ననుటచే హృదయకమలమం దుండు సీతావిశిష్ట రఘురామమూర్తియే ధ్యేయము. వెలుపల మన మేమూర్తిని సేవింతుమో యామూర్తినే లోపల నవత్రసాలంకారసాయుధుఁగా ధ్యానించుట శ్రేయస్కరము. ఈమార్గమే శ్రీభాగవతమున ద్వితీయస్కంధమున ఋషి వచనం

బునను, విష్ణుపురాణంబున ఖాండిక్యకేశిధ్వజసంవాదంబునను గొనియాడఁబడి నది. భక్తులకుఁ బ్రశస్తమార్గ మిదియే.

క॥ పూర్వులు నెవ్వరుఁ బలుకరు, పూర్వోత్తరరామకథల ♦ మునిపల్లిన య
త్తెర్వునఁ దెలుఁగున గావున, సర్వము నెఱిఁగింతు రామ♦చంద్రుని కరుణన్. ౪౭

అ ర్థ ము.

శ్రీరాములస్మరించుట శ్రేయస్కరమేకాని యెట్లు స్మరింపవలయును? ఊరక రామ రామ యనుచుండవలయునా? లేక మఱి యేమార్గమైనఁ గలదా? యని యాలోచింపఁగా రామ రామ యని స్మరించుట శ్రేయస్కరమేకాని యది స్మరించువానిని మాత్రమే తరింపఁజేయును. తరింపవలసినవారు పెక్కురుండఁగాఁ దా నొక్కఁడు తరించిన నెంత? తరింపకుండిన నెంత? 'ఏక స్వాదు నభుంజీత' మధు రాహారము తా నొక్కఁడే తినరాదు. సలువురకుఁబెట్టి తాను దినవలెను. కావునఁ దనతోపాటు లోకులుకూడ బాగుపడు కార్యముచేయుట శ్రేయస్కరము. అట్టి మార్గ మేది యన.

పూర్వులు = ఇంతకుముందు రామాయణము వ్రాసినవారెవ్వరును నేభాష యందును నేదేశమందును, ఎవ్వరు = ఎవ్వరైనను, పూర్వోత్తరరామకథల = పూర్వరామాయణమును, ఉత్తరరామాయణమును, మునిపల్లిన యత్తెర్వున = వాల్మీకిపలికినవిధముగా, తెలుఁగున = ఆంధ్రభాషయందు, పలుకరు = వచించినవారుకారు. కావున = ఆకారణముచే, రామచంద్రునికరుణ = శ్రీరాములదయచేత, సర్వము = పూర్వరామాయణ ముత్తరరామాయణముకూడ, ఎఱిఁగింతుఁ = తెలియఁబలికెదను.

తా త్ప ర్య ము.

పూర్వకవు లెవ్వరును పూర్వరామాయణము నుత్తరరామాయణమును పూర్ణముగఁ దెలిఁగించినవారు లేరు. కావున నారెంటిని పూర్ణముగ లోకమున కెఱిఁగింతును.

నారదుఁడు వాల్మీకికి రామచరిత ముపదేశించినది మొదలు రావణవధానంతరము శ్రీరాము లయోధ్యలోఁ బట్టాభిషిక్తుఁడగువరకుఁ గలది పూర్వరామాయణము. పట్టాభిషేకము మొదలు నిర్యాణమువఱకుఁ గలది యుత్తరరామాయణము.

ఈరెంటిని సమగ్రముగా యథామూలముగాఁ బలికినవారు పూర్వకవులందును లేరు. నేఁటికవులందును లేరు. నేటిరామాయణములందు మూలానుసరణముగా నుండునది సమగ్రముకాదు. సమగ్రమయినది మూలానుసరణముగాదు. 'తనదికొంత. తాళ్లపాకవారిదికొంత' యన్నట్లు గ్రంథకర్తలు తమయభి

ప్రాయములను నితరుల యభిప్రాయములను మూలమునఁ జేర్చి చెప్పి రేని యది వాల్మీకిపలికిన దెట్లగును ?

భగవంతుని స్మరణముచేఁ దాను లోకులుకూడ బాగుపడు కార్యము చేయుట శ్రేష్ఠమని రామాయణము రచించెద నంటివే. అది తక్కినవానికంటె నెట్లు శ్రేష్ఠము? తీర్థస్నానములు - క్షేత్రదర్శనములు దేవాలయనిర్మాణము లోనైనవి మంచివికా దనను. వానిని జేయవలయు ననిన ధనముకావలయును. దేహదార్ఢ్యముకావలయును. వ్యయప్రయాసములులేక తక్కిన యూఱుసంతానములుగాని జ్ఞానకర్మయోగ భక్తిమార్గములుగాని సాధ్యపడునవికావు. పుణ్యతీర్థక్షేత్రాదులవి యున్న చోటికిపోయినవారికిమాత్రము ఫలము నొసంగునే కాని యితరుల కియ్యఁజాలవు. సంస్కృతియో యట్లు కాదు. అది వారివారి యిండ్లకుఁ బోవును. వానిని వారివారి కనుకూలమైన కాలమందే పరింప వచ్చును. పరులకు వినిపింపవచ్చును. తక్కినవియన్నియుఁ గొంతకాలమునకుఁ గాకున్నఁ గొంతకాలమునకైన నశించును. సుకృతి యట్టిది గాదు. ఏవిధముగఁ జూచినను భగవత్కథ రచించుటయే శ్రేయస్కరము. అందు నిది కల్పితముకాదు. సత్యమైనది. కావున భగవచ్చరిత్రము రచించుసుకవి తాను దరించి లోకులను దరింపఁజేయును. భగవచ్చరిత్రము లెన్నియో యుండ రామాయణరచనకుఁ బూనఁ గారణ మేమి యనిన.

చం॥ తతభవబంధమోచననిదాన మటంచు నెఱింగి ఘోరసం
సృతి దృఢపాశబంధనము ♦ ఛేదమొనర్పఁగ, శాశ్వతోరుసౌ
ఖ్యతతి నెసంగ, నిత్యము నిరామయ మైనముకుందలోకసం
గతిఁ జెలువార, రామకథఁ ♦ గైకొనితిన్ రచియింప నీగతిన్. ౪౩

అర్థము.

తతభవబంధమోచననిదానము = విస్తారమైన సంసారరూప జననమరణ బంధమునుండి విడించుటయందు మొదటికారణమైనది, అటంచునెఱింగి = అని తెలిసికొని, ఘోరసంసృతి = భయంకరమైన సంసారముయొక్క, దృఢ = బలిష్ఠమైన, పాశ = త్రాళ్ళయొక్క, బంధనము = కట్లను, ఛేదమొనర్పఁగన్ = త్రెంచుటకు, శాశ్వతోరుసౌఖ్యతతిన్ = శాశ్వతమై గొప్పదైన సౌఖ్య సమూహానుభవముచే, ఎసంగన్ = అతిశయించుటకు, నిత్యము = నాశము లేనిది, నిరామయము = ఏవిధమైన బాధలేనిదియైన, ముకుందలోకసంగతిన్ = నారాయణుని లోకముయొక్క కూడికచే - ననఁగా నారాయణుఁడుండు వైకుంఠమునందు, చెలువారన్ = ఆనందముచే నతిశయింపఁగా - అనఁగా సాయుజ్యమునొందుటకై; ఈగతిన్ = ఈవిధముగ - రచియింపన్, రామకథన్, కైకొనితిన్ = పూనితిన్.

"పరిపూర్ణబ్రహ్మానుభవాత్మికా ముక్తి" యని; ముక్తి యనఁగాఁ బరిపూర్ణ బ్రహ్మానుభవస్వరూపముగావున నట్టి యానందానుభవమే యిందుఁ జెప్పఁబడెను. అసాధ్యమైన యీ తత్పలయమును భక్తుఁడు గోరఁడు. రామాయణము మోక్ష ప్రదమనుటకుఁ గొన్ని ప్రమాణవాక్యములు ముందే వ్రాయఁబడెను.

ఈగ్రంథకర్తసంకల్పము నెఱవేఱు ననియే నమ్మఁదగియున్నది. ఏలన వీరి జాతకము శోధించిన దైవజ్ఞశిఖామణులు కూటాఁగూళ్లగ్రామనివాసులు బ్రహ్మశ్రీ గండ్లూరి లక్ష్మీనారాయణప్పగా రీవిధముగ వ్రాసియున్నారు.

"తమ జాతకచక్రంబులకు జన్మకాలంబునకు తను వ్యయాధిపతియగు శని యు పంచమాష్టమాధిపతియగు బుధుఁడు పరివర్తనయోగయుక్తులై పంచ మాధిపతి బుధుఁడు మోక్షస్థానమందు రవిశుక్రులతోఁ జేరి పంచమస్థానమును గురుదృష్టిగలిగియుండుటచేత జ్ఞానసిద్ధిగలిగి ద్వాదశమందు సుఖతపస్థానాధిపతి శుక్రుఁడు రవిబుధులతోఁ గలిసియున్నందున ఫలము

శ్లో॥ బుధసౌరిరవిర్యంతే । భృగుస్సోచ్చేనవీక్షితే
విష్ణులోకం భవేత్తస్య యోగఃకైవల్యసంజ్ఞకః ॥

అని చెప్పఁబడినది.

శ్లో॥ యోగే కైవల్యకో జాతః । బ్రహ్మజ్ఞానసదారతః
అంత్యే మూర్ఖోభవే త్సత్యం । ముక్తిలాభం ససంశయః॥

అని యిత్యాది ప్రమాణశ్లోకములు గలవు."

వీరి వాక్యము యథార్థపడునుగాక.

తా త్ప ర్య ము.

జననమరణరూపకమైన సంసారబంధమునుండి విడిపింప మొదటికారణము రామకథయని ప్రమాణవాక్యములచేఁ దెలిసికొని భయంకరమైన సంసారమనెడి గట్టిపగ్గములను త్రెంచివేయుటకుఁగాను శాశ్వతమైన గొప్పసౌఖ్యమునొందుట కును నాశములేనిది, బాధలేనిదియగు వైకుంఠపదప్రాప్తిగలిగి భగవత్సాయుజ్య మునొందుటకును శ్రీ రామాయణమువ్రాయఁ బ్రారంభించితిని.

చం॥ కవికిని యోగివర్యునకుఁ । గానను భేద మొకింత, నెట్లు నా
నవిరళభక్తియుక్తిని మనోంబుజవీథిని నిల్పి శ్రీహరిం
బ్రవిమలనిష్ఠఁ దన్మయత । భాసిలి తద్గుణవర్ణనాస్థచే
నవిరతకాలయాపన సమంజసుఁ డొంగద సత్కవీంద్రుఁడుఁ. ౪౪

ఓయీ! చిత్తవృత్తులనెల్ల నిలిపి మనస్సు నేకాగ్రముచేసి యోగివై భగ వద్ధ్యానము నిరంతరము తెఱపిలేక చేసినఁగదా ముక్తి. అటుచేయక పుస్తకము

వ్రాయుచుఁ గూర్చుండిన ముక్తి యెట్లువచ్చునను సందేహమునకు నీ పద్యమున సమాధానము చెప్పఁబడుచున్నది.

అర్థము.

సప్తవీంద్రుఁడు, అవిరళభక్తియుక్తిఁ = దిట్టమై తైలధారవలెఁ ద్రెంపులేని భక్తితో, మనోంబుజవీథిఁ = మనస్సనెడి కమలప్రదేశంబున, తన్మయతఁ = తన్మయత్వముచే, తన్మయత్వమనఁగా దేనిని ధ్యానింపుచున్నాఁడో యా రూపమే తానయి తనరూపము మునికిని బూర్ణముగ మఱచిపోవుట, తద్గుణ వర్ణనాస్థచే = భగవద్గుణ వర్ణనమునందలి యాశచే, అవిరతకాలయాపన సమంజసుఁడు = తెఱపిలేక కాలముద్రోయుటచే నొప్పినవాఁడు.

తాత్పర్యము.

వాస్తవము విచారించినఁ గవికిని యోగికిని భేదములేదు. యోగి యే ప్రకారము చలింపని మనస్సుతో ప్రత్యాహారధ్యానధారణాసమాధులం దున్నవాఁడై తన్మయత్వముచెందునో యట్టులే సప్తవీశ్వరుఁడు పరమభక్తితోఁ గూడినవాఁడై హృదయపద్మమునందు శ్రీమన్నారాయణుని నిలిపి నిర్మలమైన నిష్ఠచే నాయనగుణములనే వర్ణించుచు కొంచమైనను కాలము వ్యర్థముగాపోనీక తన్మయుఁడై ప్రయాసపడి సమాధిలో యోగి యనుభవించు నానందమును ప్రతిపద్యమందు ప్రతిపదమందు ననాయాసముగా ననుభవించును, గావున కవికి యోగికి భేదములేదు. చిత్తవృత్తినిరోధము యోగమని పతంజలి చెప్పెను. చిత్తవృత్తినిరోధమే లేదేని కవి కొకపద్యమైన సాగదు. 'సమత్వం యోగ ఉచ్యతే' యని భగవద్గీత. సుఖదుఃఖాదులందు సముఁడుగానుండుటే యోగము. కవిత్వము చెప్పఁబూనిన కవికి సుఖదుఃఖములు మనస్సున నంటవు. తన లోకమే తనది. ఆ యా కవియానందము ఆ యా కవికిఁ దెలియవలయునేకాని యితరులకుఁ గుకవులకు భక్తిహీనులకుఁ దెలియదు. వ్రాయునపుడు తన్మయుఁడైయుండుటచే నెవరైనవచ్చి యెదురుగా నిలిచినను వారు కవికి గంటలోలఁది కానరారు. వ్రాయుటచాలించి యితరకార్యముచేయునపుడును 'యోషాజారమివ ప్రియ'మన్నట్లు వానిమనస్సు తాను వ్రాయుచు విడిచివచ్చినదానియందే యుండును. ఇవన్నియు మహాకవులకు ననుభవగోచరములే. ఏండ్లకొలఁది జన్మముల కొలఁది సాధించి సమాధియందు యోగి యనుభవించు నానందము కవికి నప్రయాసమున ప్రతిపద్యమందును గలుగుచుండును. శ్రద్ధాభక్తినిష్ఠాహీనులై పండితంమన్యులగు కుఱుకుఱుకవుల కిది శశవిషాణము.

"శ్లో॥ సంగీత మపి సాహిత్యం, సరస్వత్యాస్స్తనద్వయమ్
ఏకమాపాతమధురం, ద్వితీయం చింతనామృత" మ్మని కలదుకదా.

ఇంతయేల ఈ గ్రంథమున జదివిన పెక్కురు మీఁదివిషయములు కొన్ని యనుభవమునకు వచ్చినవారుకలరు. ఊరక పైపై చదువువారికే యట్టిభావో ల్బణత్వముకలుగుచుండఁగా గవికెట్టులుండెనో యది సమీపముననుండి చూచిన వారికిఁ గొంతకుఁ గొంత తెలియును. కావున యోగికిఁ గవికి భేదములేదు. అందుఁ గవి కవియునైనపక్షమునఁ జెప్పవలసిన పనియేలేదు. [కవియనఁగా బ్రహ్మవేత్త].

ఆ॥ మనసు కారణంబు ♦ మనుజునిబంధమో,క్షముల కౌట మనసు ♦ సారసాక్షు
నందు నిల్పి ముక్తి♦సంపటసుకరకార్యంబటంచుఁ దోఁచె♦ నాత్మయందు. ౮౫

అర్థము.

మనుజుని బంధమోక్షములకుఁ = మనుష్యుఁడు సంసారమందుఁ బ్రకృతిచేఁ గట్టువడియుండుటకు, దానినుండి విడిపించుకొని పోవుటకు. మనస్సే కారణము. మనస్సు కామక్రోధలోభములకులోఁబడి విషయములవెంటఁ బోవుచుండెనా మనుష్యుని గాఢముమీఁదఁబెట్ట త్రాళ్లతోఁ గదలకుండ గట్టిగ బిగించినట్లు సంసారమున కదలకుండ బంధించి నరకముల పాలుచేయును. అటుగాక యీ మనస్సే కామక్రోధాదులకు లోఁబడక భగవచ్చింతనయందు వ్యవహరించు చుండెనా ప్రకృతిబంధములు తొలఁగి మోక్షార్హుఁడగును. ఆత్మకు నాత్మయే బంధువు. ఆత్మకాత్మయే శత్రువని కృష్ణమూర్తి చెప్పెను. సారసాక్షునందు = నారాయణునందు, సుకరకార్యంబు = కష్టములేక చేయఁదగినపని.

తాత్పర్యము.

మనుష్యుఁడు ప్రకృతిపాశబద్ధుఁడై సంసారసాగరమునఁగూలి నరకముల పాలగుటకు మనస్సే కారణము. దానినుండి విడిపించుకొనిపోయి ముక్తుఁడగు టకు మనస్సే కారణము. కావున బాగుపడఁదలఁచినవాఁడు ప్రకృతిపదార్థము లందుండు మనస్సును నప్రాకృతదివ్యపురుషుఁడైన భగవంతునందురచిన సులభ ముగా ముక్తుఁడు కాఁగలఁడని తోఁచెను.

'శ్లో॥ మనఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయో' యను వాక్యము నిట ననుసంధించునది.

ముక్తిలక్షణము శ్రీభగవతంబున నిట్లు చెప్పఁబడెను.

సీ॥ జీవుండు భగవత్కృపావశంబునఁజేసి దేహధర్మంబులై ధృతి నసేక
జన్మాన్మచరితదృశ్యములైన యజ్ఞరామరిణంబు లాత్మధర్మంబులైన
ఘనపుణ్యపాపనికాయనిర్మోచన స్థితినొప్పి పూర్వసంచితములైన
యపహతపాప్మవత్త్వాదృష్టతద్గుణవంతుఁడై తగ భజించుచుఁ

గీ॥ భూతుఁడై పారతంత్ర్యాత్మ బుద్ధినొప్పి! దివ్యమాల్యానులేపన భవ్యగంధ
కలితమంగళదివ్య విగ్రహవిశిష్టుఁడగుచు హరిసాపమొందుటే యనఘ! ముక్తి.
—భాగవతే-3-౭౬౭.

'మమసాధర్మ్యమాగతా' యను భగవద్వాక్యములు 'పరమం సామ్యముపైతి (మిక్కిలి సమానత్వము పొందుచున్నాఁడు)' అను శ్రుతివాక్యము సాయుజ్యశబ్దమునకు సమానగుణక స్సయు క్తను వ్యాసాచార్యవచనము ఈ యర్థమునే తెలుపుచున్నది.

మ॥ అటుగా కైహికవృత్తిమై, విషయతంత్రాధీనుఁడై ధీరుఁడుం
బటువాగ్వైభవజృంభణంబు తరుణీప్రత్యంగదుర్వర్ణనా
ర్భటి వ్యర్థంబుగఁ జేయఁ దగ్గలితహృద్వ్యాపారదుశ్చింతనా
స్ఫుటఘోరాఘసుదగ్ధచిత్తుఁడగుచుఁ, స్రుక్కుం గదా యెంతయున్. ౪౬

అర్థము.

ధీరుఁడున్ = పండితుఁడైనను, అటుగాక = ఆప్రకారముచేయక, యనఁగా మనస్సు భగవంతునైనుంచి గ్రంథములున్నాయక, ఐహికవృత్తిమై = ఈ లోకవ్యాపారముచే, విషయతంత్రాధీనుఁడై = విషయవ్యాపారములకు లోఁబడినవాఁడై, పటువాగ్వైభవజృంభణంబు = నేర్పుతోఁగూడిన మాటలసంపదయొక్క యతిశయము, తరుణీ = వయస్సున్నస్త్రీలయొక్క, ప్రత్యంగ = ఒక్కొక్కయవయవముయొక్క దుర్వర్ణనా = చెడుస్తోత్రములయొక్క, అర్భటిక = మ్రోఁతచే; వ్యర్థంబుగఁజేయఁ = ప్రయోజనములేని దానిఁగాఁజేసినయెడల, తత్కలిత... చిత్తుఁడు = దానిచేఁగలిగిన మనోవ్యాపారమైన చెడ్డధ్యానముచే లభించినస్పష్టమైన భయంకరమైన పాపములచేఁ గాల్పఁబడిన మనస్సుగలవాఁడు, అగుచున్, ఎంతయున్ = మిక్కిలి, స్రుక్కుంగదా = క్షీణించునుగదా.

తాత్పర్యము.

మీఁదఁజెప్పినప్రకారము మనస్సును భగవంతునైనుంచి యాయన గుణములు వర్ణించి కవిత్వముచెప్పకి స్త్రీల ప్రత్యవయవమును సనఁగా కన్నులు చన్నులు ముక్కులు చెక్కులు బొడ్డులు ముడ్డులు వీనిని మిక్కిలి చమత్కారముగ వర్ణించుటయందే తమ నేర్పంతయుఁజూపి వాగ్వ్యభిచారము చేయువాఁడెంతటి పండితుఁడైనను ఆ వర్ణనాసమయమందును నపమానోత్ప్రేక్షాదులకై వెదకు సమయంబునను నా యా యవయవములందే మనస్సు నిలుపుటచే సంపాదించిన భయంకరపాపములచే దగ్ధమైన మనస్సుగలవాఁడై మిక్కిలి చెడిపోవును గదా. అనఁగా పరలోకదూరుఁడగును. అసూయాకామక్రోధాదులు సర్వనాశ

ములు వ్రాసినను మనస్సు నిర్మలముగాక భక్తి లేకపోవుటచేఁ బూర్ణఫలము రాదు.

ఉ॥ రామకథాసుధాంబుధి నిరంతరమజ్జన మాచరించెదఁ
రామకథామృతంబుఁ దమిఁ ద్రావుచు దారుణతృష్ణ నార్చెదఁ
రామకథానలాపమునఁ గ్రాలుచు నందు సహర్నిశంబు, నే
రామకథౌషధంబున నిరామయశాశ్వతసౌఖ్య మందెదఁ. ౪౭

అర్థము.

ఆకారణముచే, రామకథాసుధాంబుధి = రామచరిత్రమనెడి క్షీరసాగర మందు, నిరంతరమజ్జనము = ఎడఁదెగనిస్నానము, ఆచరించెదఁ = చేసెదను. రామకథామృతంబుఁ = రామకథయనెడి యమృతంబును, తమిఁ = అపేక్షచే, త్రావుచుఁ = త్రావుచు, దారుణతృష్ణఁ = భయంకరమైనదాహమును, ఆర్చెదఁ = నశింపఁజేసెదను, రామకథానలాపమునఁ = రామకథనే చెప్పుటచే, క్రాలుచుఁ = ప్రకాశించుచు, ఉందుఁ = ఉండెదను, అహర్నిశంబుఁ = పగలురేయి, రామకథౌషధంబునఁ = రామకథయనెడి మందుచే, నిరా. సౌఖ్యము- నిరామయ = దుఃఖరహిత మైన, శాశ్వత = ఎల్లకాలముండునది యైన, సౌఖ్యము = సుఖము, అందెదఁ = పొందెదను.

తాత్పర్యము.

మనస్సు భగవంతుపైనుంచిన జననమరణబాధ తొలఁగిపోవును గాన స్నానము నిత్యకృత్యమగుటచే నెల్లప్పుడు రామకథయనెడు పాలసముద్రమునందే స్నానముచేయుచుండెదను. ఆఁకలి దప్పి పోవ రామకథయనెడు నమృతమునే పానముచేసెదను. ఉబుసుపోకకు ముచ్చటలాడుటకు మాఱుగా రామకథలే సల్లాపించుచుండెదను. రోగినిగావున రామకథ యను మందు తీసికొని మరల దుఃఖము రోగము లేక శాశ్వతసౌఖ్య మనుభవించెదను.

నిత్యకృత్యము కావున స్నానముచేయక తప్పదు. స్నానముచేయుట యేల? దేహమునందలి ముఱికిపోవుటకని స్నానముచేయుట వ్యర్థము. స్నానముచేసిన కొంతసేపటికే దేహమున ముఱికి వెలువడుచుండును. దేహము మలభాండము కదా. కావున ముఱికిపోవలయుననిన గంటగంటకు స్నానముచేయుచుండవలయును. స్నానముచాలించుటకే త్రిసవణస్నాన మేర్పాటుచేయఁబడినది. కార్యాధికారయోగ్యతకలుగుటకని చేయుట ముఖ్యము కావునసే కర్మణ్యతా సిద్ధిలక్షణమ్మని స్నానసమయంబున సంకల్పముచెప్పుట. ఏకర్మముచేయుటకు? భగవత్కర్మచేయుటకు. కావున భగవదారాధనమందు. స్నానముప్రథమకర్మమగుచున్నది. స్నానముచేయక యేకర్మముచేయరాదు. కావుననే ప్రాతస్నానము

విధింపఁబడినది. దైవకర్మములు పితృకర్మములు చేయుటయేల? ప్రతికార్యము చేసి రామార్పణము, కృష్ణార్పణము బ్రహ్మార్పణము నారాయణార్పణ మని చెప్పుటచేఁ గ్రమముగ మనస్సు భగవంతునందే దృఢపడి స్థిరముగా నిలుచును. ఎవనిమనస్సు భగవంతునందు నిలిచినదో వాఁడు లోకసంగ్రహార్థము ప్రమాదముగాకుండుటకుఁగాను కర్మములు చేయవలయును గాని యాత్మార్థము గాదు.

అట్టివాఁడు స్నానాదికర్మలుచేసినఁ గలుగులాభము లేదు చేయకుండినఁ గలుగులోపము లేదు. మేడయెక్కినవానికి నిచ్చెనతో నేమిపని? సప్తవిధస్నానములలో మానసస్నానము ముఖ్యము. 'మానసం హరిచింతన' మ్మనట్లు భగచ్చింతనమే మానసికస్నానము. ఇదిలేక వారుణస్నానము వ్యర్థమే. వారుణస్నాన మనఁగా నీటమునుఁగుట. మూఁడుకోట్ల యేడులక్షల తీర్థములందు మునిఁగినను రాగద్వేషములు పోవు. భగవచ్చింతనముచేతనే యవి పోవును.

శ్లో॥ జ్ఞానహ్రదే ధ్యానజలే, రాగద్వేషమలాపహే
యస్స్నాతి మానసే తీర్థే, సయాతి పరమంపదమ్.
యోనిత్యమాచరేత్తత్తు సనై నారాయణస్మృతః. యని చెప్పఁబడెను.

కావున స్రాకృతజలములందు మునిఁగినను మునఁగకున్నను, జ్ఞానయుక్తమైన భగవచ్చింతనచేఁ గాలము గడపెదనని కవిభావము.

స్నానముచేయకుండినఁ బ్రాణము పోదు. ఆహారములేకున్నఁ బ్రాణముపోవునే యనిన "కాదంబరీరస ఙ్ఞానా దాహారోపి సరోచతే" కాదంబరీరస ఙ్ఞానమువలన నాహారము రుచింపదు. (కాదంబరి = (1) కల్లు (2) బాణకవికృతగ్రంథము) కాదంబరియందే యంతగుణముండిన రామకథయం దెంతగుణములేదు' ఈ పని చేయునపు డాహారమెవ్వరైనఁ దెచ్చిన, వారు విఘ్నకారులగు రాక్షసులుగాఁ గవికిఁ దోచుదురు. వాస్తవముగ నాఁకలిదప్పులు తెలియవు. దేహధారణము నిమిత్తమే యాహారగ్రహణము. ఆత్మోద్ధారణమునకు రామనామచింతన.

రోగి యేయౌషధము తీసికొనినను మూల నారోగమో మఱియొకరోగమో రాకమానదు. రామనామమను నౌషధమును దీసికొనిన మూల రోగముఁ రాదు, ఏబాధయు లేదు, శాశ్వతసుఖమే కలుగును. కావున నాపసిఁయే చేసెదనని భావము.

తే॥ రామనామమాహాత్మ్యంబు ♦ రా దెఱుంగ,
నల్లసర్వజ్ఞునకు నైన ♦ నట్టిచోట
నేను రామాయణముఁ బల్క ♦ నేర్తుననుచుఁ,
బూను పెట్టివివేకమో ♦ బుధులకెఱుక. ౮౫

తాత్పర్యము.

రామ యను రెండక్షరముల మాహాత్మ్యము సర్వజ్ఞుడైన శివునకే తెలియునో తెలియదో - అటుండ నేను రామాయణము వ్రాయుదునని పూనుట యెంత యవివేకమో - యెంతసాహసమో పండితులకే యెఱుక. శ్రీరామనామమాహాత్మ్య మనుగ్రంథమున నీ విషయము కొంచెము వ్రాయఁబడెను.

శా॥ భావిబ్రహ్మనొ పార్వతీపతినొ దుర్వాసుండనో కాక నే
భావింపఁ రఘురామసద్గురువు విశ్వామిత్రసన్మానినో
యావిశ్వజ్ఞుఁడు నైన వసిష్ఠుఁడనొ లీలాంభోజసంభూతుఁ డౌ
నావాల్మీకినొ పల్కనౌనె సకలం బారామచారిత్రమున్? ౮౯

అర్థము.

భావిబ్రహ్మనొ = హనుమంతుఁడనా? పార్వతీపతినొ = శివుఁడనా? దుర్వాసుండనో = దుర్వాసుఁడనా? విశ్వామిత్రసన్మానినో = విశ్వామిత్రమహర్షినా? విశ్వజ్ఞుఁడునొ = సర్వము తెలిసిన వసిష్ఠుఁడనా? లీలాంభోజసంభూతుఁడు= లీలా బ్రహ్మనా? రామచరిత్రము సకలము వ్రాయసాధ్యమా?

తాత్పర్యము.

ఆంజనేయునివలె శ్రీరాముని సన్నిధానమందు దాసుఁడైయుండి యీయన విషయమెఱిఁగినవాఁడనుగాను. రామనామమాహాత్మ్యమెఱిఁగిన సర్వజ్ఞుడగు శివుఁడనుగాను. రామాయణము వ్రాసిన దుర్వాసుఁడనుగాను. రామునకు గురువైన విశ్వామిత్రుఁడనుగాను. పురోహితుఁడుగానండి యీయనవిషయమంతయుఁదెలిసిన వసిష్ఠుఁడనుగాను. శతకోటిగ్రంథవిస్తరమైన రామాయణము తనయొద్దనుంచుకొని తన కది ప్రసాదముగ నొసఁగిన బ్రహ్మయొక్క యవతారమగు వాల్మీకిని గాను. వీరికందఱకు రామునితో సంబంధముగలదు. నా కేవిధమైన సంబంధ ములేదు. ఇట్టి నాకు రామాయణమంతయు వ్రాయ సాధ్యమా? కాదు.

కం॥ రాముకథఁ బలుకఁ డేనియు, నేమెయినేఁ సుకవి గాఁ డటంచుబుధుండుఁ
ధీమహితులమత మహా టిది, రామాయణమును రచింతు శ్రద్ధాయుక్తిఁ. ౫౦

అర్థము.

ఏమెయినేఁ = ఏవిధముగానైనను, బుధుండుఁ = పండితుఁడైనను, ధీమహితులమతము = గొప్పబుద్ధిగలవారి యభిప్రాయము. శ్రద్ధాయుక్తిఁ = శ్రద్ధతో.

నీకు సాధ్యముగాదని తెలిసితెలిసి యేల యిటువంటిపనికిఁ బూనెదవందు రేని దానికిఁ గారణములు తెలుపుచున్నాఁడు.

తా త్ప ర్య ము.

ఎట్టిపండితుఁడైనను రామకథ కొంచెమో గొప్పో గద్యముగానో పద్యము గానో చెప్పనియెడల వాఁడు సుకవి యనిపించుకొనఁడు. ఇది గొప్ప కవీశ్వరుల సంప్రదాయము కావున రామాయణము శ్రద్ధతో రచియించెదను.

కం॥ రాముఁడు పరదైవత మా, రాముఁడె నాపాలివేల్పు ♦ రక్షింపఁగ శ్రీ
రామకృపాసంలబ్ధికి, రామాయణమును రచింతు ♦ శ్రద్ధాయుక్తిన్. ౫౧

సుకవి యనుబిరుదు సంపాదించుటకా నీవు రామాయణము వ్రాయఁబూనితి వందురేమో- అటుకాదు. పూర్వజన్మసుకృతమువలన బాల్యమునుండియుఁ బద్యము లల్లువిద్య రామానుగ్రహమునఁ దనంతటఁదానే లభించినది. అట్లు లభించినదానిని దుర్విషయముల వ్యర్థపఱుపక సద్విషయంబున వినియోగించి మంచిపేరు తెచ్చుకొనుట నింద్యముకాదు. అది గౌణము. ముఖ్యకారణ మేమనఁగా.

అ ర్థ ము.

రాముఁడు పరదైవతము = దేవతలందుఁ శ్రేష్ఠుఁడయినవాఁడు, దేవతలకెల్ల దేవత, మోక్షమిచ్చు నధికారముగలవాఁడు రాముఁడు, ననురక్షించుటకు నాపాలివేల్పు = దేవత. ఆరాముఁడే. కావున శ్రీరామకృపాసంలబ్ధికి = శ్రీ రామానుగ్రహము కలుగుటకుఁగాను, రామాయణమును రచించెదను.

తా త్ప ర్య ము.

దేవతలకెల్ల దేవతయు, మోక్షదానాధికారియు నన్ను రక్షించుదేవతయు శ్రీరాముఁడే. కావున నాయన యనుగ్రహమునకై రామాయణమును రచించి వాగ్రూపకైంకర్య మొనర్చెదను. ఇది ముఖ్యకారణము. ముందుఁజెప్పిన సాలోక్యసారూప్యములు, సుకవిత్వలబ్ధి-యివియన్నియు గౌణములు, ఆనషంగికములు.

కం॥ రామాయణమును బూర్వులు, దాము రచింపఁగనె యేమి? ♦ తత మొరుసుకృతం
బోమునె యితరులఁ? గావున, రామాయణమును రచింతు ♦ శ్రద్ధాయుక్తిన్. ౫౨

అ ర్థ ము.

ఒరుసుకృతంబు = ఒకఁడుచేసినపుణ్యము. ఇతరులనోమునె = ఇతరులను రక్షింపఁగలదా?

తా త్ప ర్య ము.

పూర్వము రామాయణమును గొంతమంది వ్రాసియున్నారుగదా. మరల రామాయణ మేల వ్రాసెదవనిన నెవరిపుణ్యము వారిది. ఒకరిపుణ్యము మఱి యొకరిని రక్షించునా? రక్షింపదు. కావున నేను భగవదనుగ్రహము సంపా

దించుకొన రామాయణము రచించెదను. రాముకథ "యెవ్వ రెన్నిగతులఁ వర్ణించినఁ గ్రాలదే" కం. పా. అనియు "స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం కవీనాం కో దోష" యనియుఁ బూర్వులే చెప్పిరికదా. అదియును గాక యేదోవిషయమ్మును, నిష్టదైవమునకుఁగాక వేఱొకరికి నంకిత మిచ్చునట్లు గాక యిష్టదైవతమైన శ్రీరామునకు నాయనచరిత్రమునే వ్రాసి యాయనకే సమర్పించుట త్రికరణశుద్ధమైన ప్రశస్తమార్గముగదా.

కం॥ ఆమిక యిది గాదు సుడీ, రామధ్యానక్రమంబు ; రాగిల్లుట కై
బొమలు దొలఁగుటకొఱకై, రామాయణమును రచింతు ; శ్రద్ధాయుక్తిన్. ౫3

అర్థము.

ఆమిక = అహంకారము - గర్వము; బొమలు = జన్మములు.

పూర్వులకంటె గొప్పవాఁడ ననిపించుకొనవలెననికాని పూర్వులు వ్రాసిన దానికంటె బాగుగ వ్రాసెదననికాని గర్వముచే నిది వ్రాయఁబూనలేదుసుమా. ఈ విధముగా రామధ్యానక్రమమునందు, రాగిల్లుటకై = రంజిల్లుటకై - అను రాగము పుట్టుటకై, బొమలు = భవములు - జన్మములు, తొలఁగుటకొఱకై = మరలరాకుండఁ జేసికొనుటకై.

తాత్పర్యము.

లోకులారా! ఇది గర్వముచే జెప్పుట కాదు. వాస్తవము చెప్పుచున్నాను. రామధ్యానమునందు ననురాగముపుట్టుటకును మరల జన్మములేకుండఁ జేసి కొనుటకును రామాయణము రచించెదను.

భవము దీనితద్భవము బొమ. అహమికతద్భవము ఆమిక.

ఉ॥ ఆరయ మోక్షమార్గము లుపాయము పూరుషకార, మిద్వయిఁ
భారతమం దుపాయ మభివర్ణిత మయ్యెను, రామనాథఁ
గౌరవ మారఁగాఁ బురుషకారము విస్తృత మయ్యెఁ, బ్రేర్మి పెం
పొ రహిఁ దోఁచు భాగవత మందు ననుత్తమవిష్ణుతత్త్వముఁ. ౫౪

అర్థము.

మోక్షమార్గములు = ముక్తిలభించుత్రోవలు, రెండు. అందొకటి - యుపాయము = సాధనము. రెండవది - పురుషకారము = పురుషప్రయత్నము. విస్తృతమయ్యెఁ = విస్తరింపఁబడినది. అనుత్తమ = దేనికంటె నుత్తమమైనది లేదో యది యనుత్తమము - విష్ణుతత్త్వమునకంటె గొప్పతత్త్వము లేదనుట.

తాత్పర్యము.

మోక్షమునకు మార్గములు రెండు. అందొకటి యుపాయము. రెండవది పురుషకారము. ఈరెంటిలో భారతము నుపాయము విస్తరింపఁబడెను. రామాయణమందుఁ బురుషకారము విస్తరించి చెప్పఁబడెను. శ్రీభాగవతమందుఁ దీనికంటె గొప్పతత్త్వములేదో యట్టి విష్ణుతత్త్వము చెప్పఁబడెను.

ఉపాయము = సాధనము. ఏయోగమును సాధనముగాఁ గొని మోక్షము సాధింపనెంతుమో దానికి నుపాయ మనిపేరు. భక్తి - జ్ఞాన - కర్మ - యోగాదులుపాయములే. అన్నియుపాయములలో శ్రేష్ఠమైనది సిద్ధోపాయము భగవంతుఁడే. నేనకులయనుగ్రహము సంపాదించుకొని వారిమూలమునఁ బ్రభు ననుగ్రహము సంపాదించుకంటె భగవంతునినే నమ్మి యాయననే యుపాయముగఁ గొని యాయనపాదములపైఁ బడుట సిద్ధోపాయము. భారతమునఁ బాండవులు శ్రీకృష్ణునినే సాధనముగఁ గొని తరించిరి

పురుషకారము – తన కొకకార్య మొకనివలనఁ గావలసియుండెనేని దన యందుఁ బ్రీతిగలిగి యితరునియందు వాల్లభ్యముగలిగి కార్యముఁ జక్కఁబఱచు మధ్యవర్తికిఁ బురుషకార మని పేరు.

రామాయణమున సీత - హనుమంతుఁడు పురుషకారభూతులే.

క॥ మును వాల్మీకీరితస,జ్జననుతకావ్యంబు రామచంద్రనితనయుల్
వినిపించి, రిపుడు దెనుఁగునఁ, బొనరింపఁగ రామచంద్రపుత్రుండఁ గదా? ౫౫

అర్థము.

మును = పూర్వము, వాల్మీకీరితసజ్జననుతకావ్యంబున్ = వాల్మీకిచేఁ జెప్పఁబడి సజ్జనులచే మేలుమేలని స్తోత్రముచేయఁబడిన సంస్కృతకావ్యమును, రామచంద్రనితనయుల్ = రామచంద్రునికుమారులు - కుశలవులే, వినిపించిరి = రామునకు లోకమునకు వినిపించిరి.

తాత్పర్యము.

పూర్వము వాల్మీకిచే రచింపఁబడి దేవతలు, ఋషులు, లోకులందఱు మేలు మేలని శ్లాఘించినసంస్కృతరామాయణమును శ్రీరామచంద్రునికుమారులే లోకమునఁ బ్రకటించిరి. ఆంధ్రమున నట్లే చేయుటకు నేనును రామచంద్రతనయుఁడనే కదా. కుశలవుఁడనేకదా. కావున నట్టి యధికారము నాకుఁ గలదు.

క॥ తనయులు మును దమచరితము, వినిపింపఁగ వినినయట్టివీనుల మరలన్
వినుఁగాత రాముఁ డిట్లో, తనయుఁడు వినిపింపఁగోరు తమచరితంబున్. ౫౬

అర్థము.

పీనలు = చెవులు.

తాత్పర్యము.

పూర్వము తమ చరితమును దమ కుమారులు వినిపింపఁగా వినినచెవులతో నిప్పుడీ తనయుఁడు వినిపించు తమ చరితము మరల రాముఁడు వినునఁగాక.

తే॥ రామచంద్రుండు కృతిభర్త ♦ రామచంద్ర
సుతుఁడు కృతివక్త్ర విషయంబు ♦ శుద్ధమోక్ష
మహితలాభప్రదంబు రా♦మాయణంబు
గలుగఁగలదె వైలక్షణ్య♦ములను గొఱఁత. ౫౭

అర్థము.

కృతిభర్త=ఈ గ్రంథమున కధిపతి శ్రీ రామచంద్రుడు, రామచంద్రసుతుఁడు కృతివక్త్ర = రామచంద్రునికుమారుఁడు గ్రంథమును బలుకునాఁడు, విషయంబు = ఈ గ్రంథమందుఁగల విషయమో, శుద్ధ ప్రదంబు = మరల జన్మమునకు బొత్తుగ రాకయుంఁటయను గొప్పలాభమును గలిగించునట్టి, రామాయణము = శ్రీరామచరిత్రము, వైలక్షణ్యములను = విలక్షణసంపత్తులందు, కొఱఁతగలదా?

ఉత్తమకావ్యములందు విశేషలక్షణములు మూఁడుండవలయును. ఆ మూఁడును నీ గ్రంథమందుఁ గలవు.

తాత్పర్యము.

కృతిపతి శ్రీరామచంద్రుఁడు. కృతివక్త్ర శ్రీరామచంద్రమూర్తికుమారుఁడు. కృతియందలి విషయము శ్రీరామచరిత్రము. కావున వైలక్షణ్యములం దేలోపములేదు. కృతిభర్త మనుష్యుఁడైనను, కృతికర్త దుర్నీతిపరుఁడైనను విషయమైహికమైనను అది యుత్తమకృతికాదు.

ఉ॥ శ్రీమహితుండు వాల్మీకి వఁచించెఁ గదా యని యుత్సహించి శ్రీ
రామకథార్ణవంబును దఁరంబె తరింపఁగ నాదుబోఁటికిఁ?
భీమతపస్వి యగు హనుమ ♦ వేగమ దాఁకు నటంచు నీరధిం
గమయు దాఁటఁ బూని నిఁకఁ ♦ జెప్పఁడిదేమి వివేకసంపదన్? ౫౮

అర్థము.

శ్రీమహితుండు = తపశ్శక్తి - యోగబలము - బ్రహ్మానుగ్రహము ననుసంపత్తిచే గొప్పవాఁడు. శ్రీరామకథార్ణవము = రామకథ యను సముద్రమును; నాదుబోఁటికిఁ = నావంటివానికి, తరింపఁగఁ = దాఁటఁగ, తరంబె =

సాధ్యమా? భీమతరస్వి = భయంకరమైన బలము వేగము గలవాఁడగు; హనుమ= హనుమంతుఁడు, నీరధిఁ = సముద్రమును.

తా త్ప ర్య ము .

తపశ్శక్తి = యోగబలము - బ్రహ్మానుగ్రహము గల వాల్మీకిరచించిన రామాయణమును నేశక్తియులేని నాయట్టియల్పుఁడు వ్రాయఁబూనిన సాధ్యపడునా? మిగుల బలము వేగము గల హనుమంతుఁడు సముద్రమును దాఁటెనని చీమగూడ నేను దాఁటెదనని పూనిన దాని తెల్పిగుఱించి యేమనిచెప్పవలెను? అవివేక ప్రసంగమేకదా?

కం॥ ఓపి యగస్త్యుఁడు నీరధి, నాపోశన మెత్తెఁ గాదె, యని యితరులు దా మాపనికై పూనినఁ దుది, యేపారునె? లోకమెల్ల, నిహిహీ యనదే? ౫౯

అ ర్థ ము .

నీరధిఁ = సముద్రమును, ఆపోశనమెత్తెఁ = అరచేతిలోకిఁ దీసికొని త్రావెఁగదా, ఇహిహీయనదే = నవ్వదా?

తా త్ప ర్య ము .

పూర్వమగస్త్యమహర్షి సముద్రమునంతయు నరచేతిలోనికిఁదీసికొని త్రావెఁగదా యని యితరు లట్లు చేయఁజూచి చేని లోకము నవ్వదా?

కం॥ గోవిందుఁడు ము న్నెత్తఁడె, గోవర్ధన మనుచు వెట్టి, గొల్లం డొకఁడా గ్రావం బెత్తఁగఁ బూనిన, నేవిధమున సఫల మగు ననభీష్టార్థంబుల్? ౬౦

తా త్ప ర్య ము .

గోపాలకృష్ణుఁడు గోవర్ధనమెత్తెనని వెట్టిగొల్లనాఁడొకఁడు తాను నట్లు చేయఁబూనెనేని వానికోరిక యెట్లు సఫలముకాఁగలదు? గ్రావము = పర్వతము.

ఆ॥ రామకోటి నేను, వ్రాయంగ మఱవఁ బై, రాగివేషములను, రాత్రి గలను బోధ మొసరఁజేయు, పుణ్యాత్ము లీకృతి, నిర్వహింత్రు గాక, నిఖలవిధుల.౬౧

తా త్ప ర్య ము .

మహాకార్యభారము పూనుటకు ముందు సాహసముచేతనో, ధైర్యముచేతనో యుత్తరకుమారునివలెఁ బ్రగల్భములు పలుకవచ్చునుగాని భారము వహింపవలసి వచ్చినపు డెట్టివాఁడును జంకకమానఁడు. అట్టులే యీగ్రంథకర్తయు నధైర్య పడియు మరలఁ గొన్నినిదర్శనములచే భగవంతుఁడు తనపాలఁ గలఁడని ధైర్య ము తెచ్చుకొనుచున్నాఁడు. నేను రామకోటి వ్రాయ మఱవఁగా నిరువురు భైరాగులు వచ్చి రామకోటి వ్రాయుట యేల విడిచితివి వ్రాయరాదా యని బోధిం

చిరి. ఈ యిరువురు రామలక్ష్మణులే కాని యితరులు కారు. నా శ్రేయస్సుఁగోరి కదా వా రిరువు రట్లు బోధించుట? అట్టివా రిప్పు డేల గ్రంథరచనవిషయమున సహాయపడకుందురు? అవశ్యము తో డగుదురు. వారే నిర్వహింతురు. ఈ కల (౧౮౮౮) నెల్లూరిలో తిప్పరాజువారిసత్రమునొద్ద రామమ్మగారి యింటిలోఁ గాపురమున్న సమయమున వచ్చెను. ఇప్పు డౌషధముల విక్రయించు శర్మగారి రామమ్మగారి యల్లుఁడే.

తే॥ అద్భుతంబుగ మట్టమధ్యాహ్నమునను, బుష్పరాఖ్యవిరాగిని ♦ బుణ్యరామ
భక్తి నామదిలోపలఁ ♦ బ్రజ్వలింప, నెఱపఁ బంపినఘనుఁ డిది ♦ నిర్వహించు. ౬౨

తాత్పర్యము.

ఆశ్చర్యకరమైన విధముగా నొకనాఁటి మధ్యాహ్నమం దొక బైరాగి పుష్కరుఁ డనుపేరుగలవాఁడు వచ్చి రామభక్తివిషయమై కొన్నిసంగతులు బోధించి యుత్సాహవంతునిఁ జేసిపోయెను. ఇదియు భగవత్ప్రేరణమేకదా? ఇది యీకృతి ప్రారంభదశయందే జరిగెను. ఈ బైరాగి నెవఁడు పంపెనో వాఁడే యీకృతిని నిర్వహించుకొనును. ఇదియును నెల్లూరిలో సంతపేటలో నుండ జరిగెను. ఈకాలమం దీగ్రంథకర్త నెలకు రు ౭-౫-౮ ల యుపవేతనములో జీవించుచుండెను. ఈగ్రంథ మారంభించిన కొలఁదికాలముసకే చెన్నపురియందుఁ దిరువళిక్కేణి హిందూహైస్కూల్ అను పాఠశాలయందు నెలకు రు ౨౦-౦-౦లు వేతనముగల యాంధ్రపండితపదవి లభించెను.

ఇసన్నియు రామానుగ్రహనిదర్శనములే యని గ్రంథకర్తవిశ్వాసము.

తే॥ అన్నచేత నిరస్తుఁ డై ♦ యార్తిఁ గూరి
శరణుచొచ్చిన రాఘసు ♦ శత్రుననుజుఁ
బ్రేమఁ జేపట్టి నట్టి ది♦యామయుండు
ప్రోచు న న్నెప్డు నాదోష♦పుంజ మణఁచి. ౬౩

అర్థము.

అన్నచేత = తనయన్నయగు రావణాసురునిచే, నిరస్తుఁడై వెడలఁద్రోయఁ బడినవాఁడై, ఆర్తిఁగూరి = ఆర్తినిపొంది, శత్రుననుజున్ = విరోధితమ్ముని, చేపట్టి, = అభయహస్తమిచ్చి, రక్షించినట్టి, దయామయుండు = కరుణాకాకుత్థ్సుయని బిరుదుగల కృపాస్వరూపుఁడు, దోషపుంజమున్ = దోషసమూహమును, అణఁచి = పోఁగొట్టి.

తాత్పర్యము.

అన్నయగు రావణాసురునిచే వెడలఁగొట్టఁబడి దీనుఁడై శరణుఁజొచ్చిన పగవానితమ్మునికి నభయహస్తమిచ్చి 'రిపూణామపి వత్సలః' శత్రువులందును దయ

గలవాఁడని పేరుఁ గొన్న దయామూర్తి తనకనుకూలుఁడై భృత్యుఁడై వర్తించు నన్ను నాదోషములనబోఁగొట్టి రక్షించునుగాక.

కం॥ మందరనగభరమున్నకై, బృందారకు లెల్లమొఱలు ♦ వెట్టినఁ బక్రి
స్యందనుఁ డై సాయముపడు, నిందిరపతి నాకు శరణ ♦ మీకార్యమునక్. ౬౪

అర్థము.

మందరనగభరమున్నకై = మందరపర్వతభారమును మోయఁజాలక, బృందారకులు = దేవతలు, పక్షిస్యందనుఁడై = పక్షివాహనముగాఁగలవాఁడై, ఇందిరపతి = లక్ష్మీదేవిభర్త, శరణము = దిక్కు - రక్షకుఁడు.

తాత్పర్యము.

మందరపర్వతభారము వహింపలేక దేవతలెల్ల కుయ్యో, మొఱ్ఱో యని మొఱవెట్టఁగా గరుడవాహనారూఢుఁడై వచ్చి యాభారమును దాను వహించి వారికిఁ దోడుపడిన శ్రీమన్నారాయణుఁ డీ కార్యనిర్వహణమందును భారము తనపైవైచికొని నిమిత్తమాత్రముగా నన్నుంచుకొని నాకు దిక్కయి రక్షించునుగాక.

చ॥ అమృతము లబ్ధమౌను గల♦శాంబుధిఁ ద్రచ్చఁ, నటంచుఁ దద్సహో
ద్యమమున బాస లౌచు, నమృ♦తం బిడి ప్రోచె నిలింపకోటి నే
విమలుఁడు, వాఁడె తోడగుత ♦ వీడక నే నమృతోపభోగినై
యమరఁగఁ జల్పు రాఘవక♦థామృతసాగరమంథనంబునక్. ౬౫

అర్థము.

కలశాంబుధిన్ = పాలసముద్రమును, త్రచ్చన్ = చిలుకఁగా, అమృతము, లబ్ధమౌను = లభించును, అని బోధించి, తద్సహోద్యమమునన్ = ఆ మహాప్రయత్నమందు, బాసలౌచున్ = సహాయుఁడగుచు, అమృతంబిడి = అమృతమిచ్చి, నిలింపకోటిన్ = దేవతలసమూహమును, ఏవిమలుఁడు = ఏపాపరహితుఁడు, ప్రోచెన్ = రక్షించెనో, వాఁడే = ఆభగవంతుఁడే, వీడక = వదలక, నేను, అమృతోపభోగినై = అమృతము ననుభవింపఁ గోరికగలవాఁడనై, అమరఁగన్ = చక్కఁగ, చల్పు = చేయునట్టి, రాఘవకథామృతసాగరమంథనంబునన్ = రామకథయనెడి క్షీరసాగరమును చిలుకుకార్యమునందు, తోడగుతన్ = సహాయపడును గాక.

తాత్పర్యము.

'దేవతలారా! మీరు క్షీరసాగరమును జిలికితిరాయం దమృతము లభించు' నని బోధించి వారా మహాప్రయత్నమునకుఁ బూని మందరము తేలేక నడి

త్రోవలో నీడిగిలఁబడ నప్పుడు తానే దానిని మోచితెచ్చి పాలసముద్రమున వైచి చిలుకఁజేసి యందమృతము పుట్టఁగా దానిని దేవతల కిచ్చి రక్షించిన భగవంతుఁడు రామాయణకథ యను పాలసముద్రమును మందరముచేఁ జిలుక పూనిన నాకుఁ దోడయి కార్యమునెఱవేర్చి యమృతము ననుభవింపఁజేయును గాక.

౬౪, ౬౫ పద్యము లప్పటికంటె నిప్పు డెక్కువ సార్థకములు.

ఉ॥ శ్రీరఘురామచంద్ర! యెనఁ బరించెద నే నొకమన్వి, నాదరం
బారఁగ నప్రమాదమతి, వై వినుమీ కనుమీ, వచింపఁ ద్వ
ద్భూరితరప్రబంధమును, బూనితి, దానిని నిర్వహింపఁగా
భారము నీభుజంబునన, వైచితి, వల్దన వీడ నిమ్ముమీ! ౬౬

గ్రంథకర్త యిఁక ఒరోఁకప్రార్థనము మాని రామునిఁ బ్రత్యక్షముగా సంబోధించుచున్నాఁడు.

అర్థము.

అప్రమాదమతివై = పరాకులేనివాఁడవై. త్వద్భూరితరప్రబంధమున్ = మిగుల గొప్పదైన నీ కావ్యమును. భారము = బరువు.

తాత్పర్యము.

శ్రీరామచంద్రప్రభూ! నే నొకమనవిచేయుచున్నాను. నీ రాచతీకపు రీవి యావలఁబెట్టి ప్రీతితో పరాకులేక విని యావల దానిని నెఱవేర్చ నాలోఁచింపుము. నీమనవి యేమో చెప్పు మనెదవా! నీ గొప్పచరిత్రమును జెప్పఁబూని నాఁడను. సంకల్పించుట నావంతు. దానిని నిర్వహించుట నీవంతు. 'నీవు చేయుకార్యములన్నియు నాకర్పణముచేయు' మని నీవు చెప్పితివి గనుక దానిని సాంతముచేయుభారము నీ భుజములందే వైచితిని. నీవు వల దనినను వదలను. ఈమాట నమ్ముము.

చం॥ కవి ననుగాఢగర్వమునఁ, గాదు, మహత్తర మైన బుద్ధివై
భవమునఁ గాదు, నిస్తులితపాండితిపెంపునఁ గాదు రయ్య, యీ
ప్రవితతకావ్యసంఘటన, భారము నేనిటు పూనుకొల్ల, రా
ఘవ! భవదీయసచ్చరణకంజయుగంబు స్మరింపఁగాఁ జుమీ. ౬౭

తాత్పర్యము.

రామచంద్రమూర్తీ! యీ గొప్పకావ్యమును రచించుభారమును పూనుటకుఁ గారణము నేను కవి ననుగొప్పగర్వముకాదు. విశేషమైన బుద్ధిసంపద గాదు. అసమానమైన పాండిత్యముయొక్క యతిశయము గాదు. ఈ కార్యము

నకుఁ బూనినయెడల నీ పాదకమలములను స్మరించుచుండుట కనుకూలపడు ఏను నాశయేసుమా!

చం॥ చిఱునగ వొప్పె నేమిటికొ ♦ శ్రీరఘురామ! భవన్ముఖాబ్జమం
దెఱుఁగఁగఁ దెల్పవే, తెలిసె ♦ 'హీ యితఁ డొక్కడఁ దుచ్ఛమానవుం
డఱుఁ వగుమస్మ్రధం బలుక♦ నూనఁట యెక్కడ? నేమి సాహసం?
బుఱక పయోధి నీఁదుటకు♦ నూనెఁ గదే' యన మఱ హసించెదే? ౬౮

తాత్పర్యము.

రామచంద్రమూర్తీ! నీ ముఖకమలమందుఁ జిఱునవ్వు కానవచ్చుచున్నదే యేల? తెలియఁజెప్పుమా! తెలిసెఁదెలిసె. నీవు చెప్పవలసిన పనిలేదు. 'ఎట్టి శక్తిసామర్థ్యములులేని యధమమనుష్యుఁడు వీఁ డొక్కడ? బ్రహ్మరుద్రాదులకుఁ బూర్ణముగఁ దెలియరాని నాకథను జెప్పఁబూనుకొక్కడ? వీఁ డెంతటిసాహసి? లక్ష్యములేక సముద్రము నీదుటకు యత్నించుచున్నాఁడే' యనికదా నవ్వెదవు!

చం॥ తెలియుము రామ! నీవ యొక♦ధీరుఁడ వంచుఁ దలంపఁ బోకుమీ,
జలనిధి నీఁదు కెంత పని? ♦ జన్మము లెన్నిఁటి నెత్తినాఁడనో,
యలయక ఘోరసంసృతిమ♦హాంబుధు లెన్నిటి నీఁదినాఁడనో,
యలయిక యున్నె? నైజమును♦మా బహుళార్తులు దేహధారికిఁ! ౬౯

అర్థము.

ఘోర . అంబుధులు = భయంకరమైన సంసారసముద్రములు.

తాత్పర్యము.

నీవు నవ్విన నవ్వుదువుగాక. నే నొకవిషయము చెప్పెదను తెలిసికొనుము. నీవే యొకధీరుఁడవు,సముద్రము దాఁటితి నని తలంపకు. నీవు సేతువుకట్టించుకొని యరశాలు తడిగాకుండఁగదా దాటితివి. నేనో యెన్నిజన్మము లెత్తినాఁడనో యెన్ని భయంకరమైన సంసారసముద్రముల నలసటలేక యీఁదినాఁడనో. ఇన్ని యీఁదిననునిప్పటికిని నాకేమైన యలసతయున్నదా? ఇంక జన్మము లెన్నయిన నెత్తి యెన్నిసముద్రములైన దాటుటకు సిద్ధముగా నున్నానుగదా! ఏల నీకలసట దోఁపలే దందువా? దేహధారులకు దుఃఖములు స్వభావములు, కావున నవి దుఃఖములుగాఁ గానరావు. అమేధ్యములోఁ బుట్టి పెరుఁగు పురుగులు దాని నసహ్యించుకొనునా?

ఉ॥ తావకవర్ణనాసరణిఁ ♦ దప్పులు గల్గినఁ గోపగించుచుం
ద్రోవకు నన్ను, నావలన ♦ దోసము లే దణుమాత్రమేనియున్
భూవరచంద్ర! నీవు తెలుఁ♦పో నలుపో నిజ మే నెఱుంగ, నా
కీవఱ కెన్నఁడేఁ దెలిపి♦తే? కనిపించితె యున్న రూపమున్? ౭౦

అర్థము.

తావకవర్ణనాసరణిన్ = నీస్తోత్రముయొక్క పద్ధతియందు, తప్పులుగల్గినన్ = అసత్యము లుండెనేని, కోపగించుచున్ = ఆగ్రహపడుచు, నన్ను, త్రోవకు = తొలగగ ద్రోయవలదు. అణుమాత్రమైనను = కొంచెమైనను, దోషము = తప్పు, నావలన లేదు = నాయందులేదు, భూవరచంద్ర = ప్రభుసత్తమా! నీవు తెలుపో నలుపో = నీవు తెల్లనివాడవో నల్లనివాడవో, నిజమున్ = యథార్థమును, ఏ నెఱుంగన్ = నాకుఁ దెలియదు. ఈవలకు = ఇంతవఱకు, ఎన్నఁడేనిన్ = ఏనాఁడైనను, తెలిపితే = తెలియఁజేసితివా, ఉన్నరూపమున్ = నీయథార్థస్వరూపమును, కనిపించితె = చూపితివా.

తాత్పర్యము.

మహాప్రభూ! శ్రీరామచంద్రా! నిన్ను వర్ణించుటయందు నేనైన దోషము లుండిన నే నసత్యమాడితి ననినాపైఁ గోపించి నన్నుఁ గడ కీడువ వలదు. ఏలయంటివా, నాయందు దోషము కొంచెమైనను లేదు. నీవు నల్లనివాడవో తెల్లనివాడవో నిజము నాకుఁ దెలియదు. ఏల తెలియ దందువా, నీవు నాకెన్నఁడైన నేను నల్లనివాఁడ ననికాని తెల్లనివాఁడ ననికాని చెప్పితివా? నీ స్వస్వరూపముతో నాకుఁ గనఁబఱితివా, లేదును లేనప్పుడు నన్నెట్లు తప్పులు పట్టెదవు. చెప్పనిదోషము కనఁబడనిదోషము నీదే యెలియనినాఁడ భూరకుండవలె. అసత్యము లేల చెప్పెదనయ్యా.

కం॥ పలువురు పరిపరివిధములఁ, బలికిరి యం దెంత నిజమొ, ప్రభున! యెఱుంగన్;
బలికెద యథార్థ మిట నీ, కలరూపుం దెలిపితేని, కారుణ్యనిధీ! ౭౧

అర్థము.

పలువురు = అనేకులు, పరిపరివిధములన్ = అనేకరీతులు, నీవిషయమై, పలికిరి = చెప్పిరి, అందు = వారివాక్యములందు, నిజము, ఎంతో = సత్యమెంతో, అసత్యమెంతో, ఎఱుంగన్ = నాకుఁదెలియదు, నీకలరూపున్ = నీయథార్థస్వరూపమును, తెలిపితేని = తెలిపినపక్షమున, ఇటన్ = ఈగ్రంథమందు, యథార్థము = ఉన్నదున్నట్లు, పలికెదన్ = చెప్పెదను.

తాత్పర్యము.

మహాప్రభూ! నేను నిరూపించుటకు నాశ్రయించినవాఁడఁ గాను, అనేకులనేకరీతుల నీవిషయమై వ్రాసిరి. ఒకరు నీవు తెలుపని మఱియొకరు నలుపని మఱియొకరు బంగారుచాయ యని వ్రాసిరి. ఒకయుగమున నలుపని మఱియొకయుగమునఁ దెలుపని మఱికొందఱు వ్రాసిరి. నే నొకఁడనేనాలుగురూపముల

ధరించి జనించెద నని చెప్పితివికదా. నీవు నలు పెట్లు ? లక్ష్మణుఁడు తెలు పెట్లు ? ఒక్కపదార్థమునకు రెండువర్ణము లేకకాలమున నుండునా ? నీ యాంతరంగికు లైన మహర్షులు స్మృతీతిహాసపురాణకర్తలు చెప్పినదానిని విశ్వసించి నేను జెప్పెదను. పోనీ యిప్పుడు మించిన దేమి ? ఇప్పుడైన నీవు నీయథార్థస్వ రూపముతోఁ గానవచ్చి యిది తప్పు అది యొప్పని చెప్పుము. అట్టులే వ్రాసెదను. లేదా నేను వ్రాసినదే సరి యని యంగీకరింపుము.

కం॥ మీమహిమ మీర లెఱుఁగరు, శ్రీమహిళానాథ! యిట్టి ♦ చిత్రచరిత్రో
ద్దాముల మిముఁ దెలియంగా, నేమానవుఁ డోపు, నీవ ♦ యెఱిఁగింపుదయన్.౭౨

అ ర్థ ము .

మీమహిమన్ = మీగొప్పతనమున-ప్రభావమున, మీ రెఱుంగరు=మీ రే తెలిసినవారు కారు, శ్రీమహిళానాథ = లక్ష్మీనాయకా! ఇట్టి = ఇటువంటి, చిత్రచరిత్రోద్దామున్ = ఆశ్చర్యకరమైన నడవడిచే గొప్పవారైన మిమ్ము, భార్యాభర్తలను, ఏమానవుఁడు తెలియఁగానోపున్ = ఏమనుష్యుఁడు తెలిసి కొన సమర్థుఁ డగును. కాఁడు. కావున దయన్ = కృపచే, నీవే, యెఱిఁగింపుము = నీవే తెలియఁజేయుము.

తా త్ప ర్య ము .

మీతత్త్వము నాకుఁదెలియదని మీ రాక్షేపింపవలసినపనిలేదు. ఆకాశము పరిమాణము ఆకాశమునకే తెలియనట్లు మీమహిమ యెంతదో యెట్టిదో మీ కే తెలియదు. మీజ్ఞానమున కెట్లంతములేదో, మీమహిమకు నట్లంతము లేదు. అంతములేనిదానిని మీరుమాత్ర మెట్లు తెలిసికోఁగలరు! సర్వజ్ఞులు సర్వశక్తులునైన మీ కసాధ్యమైనది నాయట్టి యల్పునకు నెట్లు తెలియఁగలదు. అప్రాకృతమునైన మీచరిత్రమును ప్రకృతిబద్ధుఁడైన తుచ్ఛమనుష్యుఁడెవఁడు తెలిసికొనఁగలఁడు. కావున నీవే దయచేఁ దెలియఁజెప్పుము.

తే॥ చక్కఁగా ని న్నెఱిఁగిన ♦ సత్యవచన
పరుఁడు పలుకులఁ దీతెనీ♦ళ్ళొలుకఁ బాడ
నీవు ప్రత్యక్షముగ వీఁ♦ కిక్ష్వాకుచంద్ర,
మెచ్చి యుండుట నీకథ ♦ నచ్చినాఁడ. ౭౩

అ ర్థ ము.

సత్యవచనపరుఁడు = ఋషిశ్రేష్ఠుఁడు, - ఋషయ స్సత్యవచసః' అమరము - యథార్థము చెప్పువారు గనుక ఋషులకు సత్యవచను లని పేరు. అట్టివారి

యందు శ్రేష్ఠుఁడు. తనూభవులు = కొడుకులు. పాడఁ = గానముచేయఁగా. నచ్చినాఁడఁ = నమ్మినాఁడను.

తాత్పర్యము.

ఓయీ యితరఋషీశ్వరులుకూడ నాచరిత్రమును వర్ణించి చెప్పిరికదా దీనిని నీవు ప్రమాణముగాఁ గొన నేమి కారణమందువా? తండ్రీ! చెప్పెదను వినుము. ఋషీశ్వరులు సత్యవచనులు గావున వా రసత్యముఁ జెప్పరు. అట్టి వారిలో శ్రేష్ఠుఁడు కావున వాల్మీకి యసత్యమాడఁడు. వాల్మీకిమహర్షి నీతో సమకాలికుఁడు, నీకుఁ బరిచితుఁడు, నీతండ్రికి స్నేహితుఁడు. చిత్రకూట మం దాయన యున్నప్పుడు మీ రాయన యాశ్రమమునకుఁ బోయి యుంటిరి. ఆయనను తెలిసి నమ్మిగదా నీభార్యను ఆయన యాశ్రమములో విడిచితివి. సీతాదేవి తన యాశ్రమమం దుండుసమయంబునఁగదా వాల్మీకి రామాయణమును రచించెను. పొరపాటుండిన నామె సవరించియుండునుగదా. నీకొడుకులు గానము సేయఁగా నీవు నీతమ్ములతో సుగ్రీవాదివానరులతో విభీషణాది రాక్షసులతో విని సత్య మని యామోదించితివికదా. ఎవ్వ రెవ్వ రీ చరిత్రమునఁ జెప్పఁబడిరో వారందఱు విని యామోదించినవారేకదా. అసత్యవిషయ మొక్కఁటి చెప్పియుండినను దీనివలెనే నీ వసత్యమాడితి వని వాల్మీకి నప్పుడే ధిక్కరించి యుందువుకదా. వాల్మీకి చెప్పినదానిలో నసత్య ముండ దని బ్రహ్మ వరమిచ్చెఁగదా. వసిష్ఠవామదేవాదులవలె నీయొద్ద నుద్యోగమందుండి నీయనుగ్రహముఁ గోరి యిచ్చకాలు చెప్పువాఁడు వాల్మీకి కాఁడుకదా. అట్లిచ్చకాలమారి యైనచో నీదోషములను, (నసత్యమాడ సుమంత్రుని ప్రేరించుట - యుద్ధమందు వెనుకంజ పెట్టుట - వాలిని చాటుగ నుండి కొట్టుట,) చెప్పియుండఁడుగదా. ఒక నేర చెప్పినను సవరించి చెప్పియుండునుగదా. కావున సత్యముచెప్పవలయు నని యాయన యుద్దేశమేకాని నీయనుగ్రహ మెట్టులైన సంపాదింపవలెనని యాయన యుద్దేశము గాదు. అట్టివాఁడు చెప్పినదికనుకనే నిజ మని నేను నమ్మినాఁడ నని తాత్పర్యము.

వాల్మీకిపేరుతోనుండు నితరరామాయణము లాధునికకల్పితములు. వారివారి మతసిద్ధాంతపోషణమునకై వ్రాసి ప్రశస్తికై వాల్మీకిపేరు పెట్టఁబడినవికావున వాస్తవచరిత్ర యెఱుఁగఁగోరినవారి కవి విశ్వాసపాత్రములు గావు. ఆ యా మతాభిమాను లా యా గ్రంథముల నభిమానింతురు. వాస్తవకథనముకావున శ్రీమద్రామాయణము సర్వజనసేవ్యము. కావున శ్రీమద్రామాయణములోని విషయములు చర్చించునపు డా గ్రంథమును దానికి విరోధింపని యితరగ్రంథములలోనివిషయములను ప్రమాణములుగఁ గైకొనఁబడునుగాని తక్కినవి యర్వాచీనములుకావునఁ గైకొనఁబడవు.

అవతారిక - ఓయీ వాస్తవచరిత్రముకావున నాఖ్యాయికలవలె వినోదముగాఁ బరింపవచ్చుననియీ నీ శ్రమమునకుఁ గారణము.

కాదు. కాదు. భగవద్విషయము కల్పితమైనను గ్రాహ్యమేకాని కల్పితమందు శ్రద్ధాభక్తులు కుదురవు. కావున ఫలము స్వల్పమే. వాస్తవ భగవచ్చరిత్రములందు శ్రద్ధాభక్తులు కుదురుగ. కావున విశేషఫలము కలదు. భక్తి లేకచేసినకార్య మదెంత గొప్పదైనను వ్యర్థమే.

సీ॥ ఆమ్నాయపరసంబు ♦ లడవియేడ్పులె కదా, తావకభక్తి యభావమైన
నిత్యకర్మవృత్తి ♦ నిగిడి చచ్చుటకె కా, తావకభక్తి యభావమైన
నఖలతీర్థస్నాన ♦ మగచాట్లకేకదా, తావకభక్తి యభావమైనఁ
బట్టెనామంబులు ♦ భయపెట్టుటకునెకా, తావకభక్తి యభావమైన
నీదుభక్తిలేమి ♦ నిఖలంబు వ్యర్థంబు, ప్రాణహీనమైన♦వపువు బోలె
నీదుభక్తిగలుగ ♦ నిఖలంబు వ్యర్థంబు, నదిఁ దరించు పిదప ♦ నావయట్లు. ౭౪

అర్థము.

తావకభక్తి యభావమైనన్ = నీభక్తి లేకపోయెనేని, ఆమ్నాయపరసంబులు = వేదము లధ్యయనముచేయుటలు, అడవియేడ్పులుకదా = మనుష్యసంచారములేని యడవిలో నేడ్చిన విచారించువారెవరు? కావున భక్తిలేని వేదాధ్యయనము వ్యర్థము. నిత్యకర్మవృత్తి = ఎడతెగక తన వర్ణాశ్రమములకుఁ దగిన శాస్త్రీయకర్మములఁ జేయువ్యాపారము. నిగిడిచచ్చుటకెకా = నిక్కి నీల్గి చచ్చుటకేకదా. అఖలతీర్థస్నానము = లోకమునఁగల సార్ధకోటితీర్థములందు మునుఁగుట. అగచాట్లకేకదా = కేవలము శ్రమమునకేకదా. పట్టెనామంబులు = పట్టెనర్ధనములు - పట్టెలుపట్టెలుగా పుండ్రములుధరించుట, భయపెట్టుటకేకదా- జొన్నచేని కావలివెఱ్ఱొమ్మలవలెఁ జూచినవారిని భయపఱుపనేకదా. ఇవన్నియు సత్కర్మములేయైనను భక్తిలేకచేసిన వ్యర్థంబులు.

ప్రాణహీనమైన వపువుఁబోలెఁ = ప్రాణములేని దేహమువలె భక్తిహీనకార్యంబులన్నియు వ్యర్థములు. నదిఁ దరించుపిదప నావయట్లు = నదిని దాఁటినపెనుకనోడవలె భక్తికుదిరిన సర్వకర్మములు వ్యర్థములు. కర్మములన్ని చేయుట భగవంతునందు భక్తికుదురుటకే. భక్తికుదిరినపిమ్మట సాధనములు లేకున్న హానిలేదు.

తాత్పర్యము.

భక్తిలేదేని వేదాధ్యయనము శాస్త్రీయనిత్యకర్మానుష్ఠానము, సర్వతీర్థస్నానము, పుండ్రధారణము లోనైనవి వ్యర్థములు. ఇవన్నియు భక్తితోనే

చేయవలయును. దానివలన భక్తి బాగుగ దిటపడును. భక్తి బాగుగ దిటపడిన తరువాత సధ్యయనము తీర్థస్నానము లోనైనవి లేకుండిన దోషములేదు. లోకసంగ్రహార్థమై ప్రమాదరాహిత్యమునకై చేయవలయును గాని భగవత్ప్రాప్తి కుపాయము లని గాదు. ఎట్లనఁగా నేఱుదాటువఱకుఁ దెప్పతోఁ బని గలదు. ఏఱుదాఁటి యీవలయొడ్డు చేరినపిమ్మట పడవను మోచికొని పోవలయునా ?

శా॥ ప్రారబ్ధంబులు పెక్కు లెప్పుడు ననున్ బాధించెడిం, గాన నా
ధీరత్వం బతిచంచలత్వముఁ గనెం, దె ల్వొందె, విఘ్నావళుల్
చేరం జొచ్చి కలంచుచున్ మనమునిన్, జేరంగ రానీయ, వీ
ఘోరాపజ్జలరాశిభంగముల మగ్నుండౌచు క్షీణింతునో. 2గి

అవతారిక - అన్నికర్మములకు భక్తి ప్రాణమై యుండ నట్టిభక్తి నాయందుఁ గుదురు నుపాయము లేదే. నేను గడతేఱు మార్గ మెఱుఁగ నేనుజేయు నీ సేవ వ్యర్థమగునేమో? అధోగతులపా లగుదునేమో యని గ్రంథకర్త విషాదపడుచున్నాఁడు.

అర్థము.

ప్రారబ్ధంబులు = పూర్వజన్మములఁజేసి యీజన్మమున ఫలానుభవమునకై వచ్చియుండు పుణ్యపాపకర్మఫలంబులు, పెక్కులు = అనేకములు, ఎప్పుడు = సర్వకాలసర్వావస్థలందు, బాధించెడిన్ = నన్ను బాధపెట్టుచున్నవి, కానన్ = కావున, ధీరత్వము = ధైర్యము, అతిచంచలత్వముగనెన్ = మిక్కిలి చలింపసాగెను. తె ల్వొందె = తెలివి నశించెను. విఘ్నావళుల్ = విఘ్నముల సమూహములు. కలంచుచున్ = కలవరపెట్టుచు, మనమున్ = మనస్సును, నిన్ జేరంగరానీయవు = నిన్ను సమీపింపనైన సమీపింపనీయవు - కావున ఘోరాపజ్జలరాశిభంగములన్ = భయంకరమైన యాపద యను సముద్రముయొక్క యలలందు, మగ్నుండౌచున్ = మునిగినవాఁడనై, క్షీణింతునో = నాశమగుదునేమో.

'కొన్నియెడల మధ్యమోత్తమ పురుషంబులకు బ్రథమ పురుషమగు, (సువ్యా - కారక - ౪౦) మగ్నుండనౌచు ననుటకు మగ్నుండౌచునని ప్రయోగింపఁబడియె. ఇట్లు 'పాండుభూవరునకుఁ గోడలైతి'— తిక్కన.

తాత్పర్యము.

పూర్వజన్మములందుఁ జేసిన పుణ్యపాపఫలములు నన్ననుభవింపు నన్ననుభవింపు మని సకలకాలములందు నొకటివెనుకనొకటిసముద్రమునందలి యలలవలె విరామ

ములేక నాపై బడిబాధించుచున్నవి. కావున నాగుండె చెదరి వికలమై నాధైర్యము నిలుకడ తప్పెను. ఆకారణముచే జ్ఞానము నశించెను. సత్కార్యముచేయుద మనిన విఘ్నములు గుంపులై వచ్చి యాకార్యమును కొనసాగనీయకున్నవి. మనస్సు నైన నీయొద్దకు రానీయకున్నవి. ఇట్లయిన నే నేమిబాగుపడఁగలను? ఈభయం కరమైన యాపద యను సముద్రములో నీయల యటుగొట్ట నాయల యిటుగొట్ట నెటుపోవలేక దరిచేరలేక మునిఁగిపోదునేమో, శ్రీరామచంద్రమూర్తీ! నన్నేమి రాచేయుమనెదవు? నేను దరి జేరుమార్గ మేది? తండ్రీ!

ఉ॥ ఎంతటి జ్ఞానహీనుఁడ, న । దెంతటిమత్తుఁడ, నెంత వ్యర్థుఁడన్,
జింతిలుచున్న వాఁడ నెటు । చేకుఱు నాయభికాంక్షితం బటం
చెంతయు, నీవు రాఘవ! యహీనకృపామతి భీతిఁ బాపుచుం
జెంతలబాసకై నిలువఁ । జేడ్పడ నేల వ్యథావిలుండనై? ౭౬

అర్థము.

జ్ఞానహీనుఁడన్ = జ్ఞానములేనివాఁడను. మత్తుఁడన్ = మదించినవాఁడను. వ్యర్థుఁడన్ = నిష్ప్రయోజనముగ జీవించువాఁడను. అహీనకృపామతిన్ = అతిశయించిన కృపగలమనస్సుతో, భీతిన్ = భయమును, పాపుచున్ = పోఁగొట్టుచు, చెంతలన్ = సమీపమందు. బాసకై = తోడై. వ్యథావిలుండనై = వేదనచేఁగలఁతపొందిన మనస్సుగలవాఁడనై. చేడ్పడనేల = ఏలబాధపడవలయుఁగ?

తాత్పర్యము.

రామచంద్రప్రభూ! నీవు నిండారుదయతో నా భయమును బోఁగొట్టుచు నాయొద్దనే తోడైయుండఁగా నే నెట్లు కడతేఱుదునా, సముద్రములో మునిఁగిపోవుదునేమో, నన్ను రక్షించువా రెవ్వరు, నాకోరిక యెట్లు నెఱవేఱు నని దిక్కులేనివానివలె నీ ప్రకారము దుఃఖించుచు వేదనచే మనస్సుచెదర బాధపడుచున్నవాఁడనే నె నెంతటితెలివిమాలినవాఁడను. ఎంత యొడలెఱుంగక తిరుగువాఁడను. ఎంత వ్యర్థజీవిని! ఛీఛీ!

చ॥ 'మనమున నెప్పు డేని నొక । మాఱె తమిన్ స్థిరసత్ప్రవృత్తిచే
నను శరణంబు జొచ్చిన జ । నంబుల కే నభయం బొసంగెదన్
విను మిది నావ్రతం' బనెడు । నీదగువిశ్రుతవాక్య మూఁతగాఁ
గొనితిని, స్థైర్యధైర్యములు । కూడె, నపాస్తము లయ్యె శంకలున్. ౭౭

అర్థము.

ఒక్కమాఱె = ఒక్కసారియే, తమిన్ = కుతూహలముతో, స్థిరసత్ప్రవృత్తిచే = చలింపని శరణాగతభావముతో, విశ్రుతవాక్యము = ప్రసిద్ధమైన మాట, అపాస్తములయ్యెన్ = తొలఁగిపోయిన వయ్యెను.

తాత్పర్యము.

"ఎవ్వఁడైనను వీఁడు వాఁడనక యేజనంబులయినను జీవించియుండు కాలములో నెప్పుడైనను నొక్కసారియే (పలుమాఱు లక్కఱలేదు) నన్ను చలింపని భక్తితో 'రామా నీవే శరణు - నీవాఁడను నేను' అనినంత మాత్రమున నెవ్వరివలన భయములేకుండ రక్షించెదను. ఇది నావ్రతము" అని నీవు జగమెఱుంగఁగా కోట్లకొలఁదులు వినుచుండఁగాఁ జెప్పినవాక్యము నాధారముగా సంగీకరించితిని దీనివలన నామనస్సు చలనముమాని కుదుటఁబడెను. నమ్మకముగా దరిఁజేరితి నని ధైర్యము వచ్చెను. సందేహములన్నియుఁ దొలఁగిపోయెను.

కం॥ నీవాఁడని యొకపరిచే
యేవాఁడేఁ శరణు నేఁడెనేని సకల భూ
తావళి కభయంబును నే
వావిరి ఘటియింతు నిదియ వ్రతమగు నాకున్

—యుద్ధ. ౩౮౭ ప.

అని విభీషణు విషయంబున శ్రీరాములు చెప్పినమాటల (చరిమశ్లోకము) నిట ననుసంధింపఁబడినది.

ఉ॥ ఉల్లమునందుఁ దోఁచెను మ । ఱొండు భవల్లపితంబు,'నెవ్వఁ డే
ఁబెల్లగు సర్వధర్మముల । వీడి, దృఢోద్యదనన్యభక్తి సం
ధిల్లఁగ, నన్ను నొక్కరు, హృ।దిఁ శరణం బన, మత్పదాప్తి రా
జిల్లఁగనీని విఘ్నములఁ । జెండెదఁ జింతిల' కంచుఁ బల్కవే? ౭౮

అర్థము.

మఱొండు = మరియొక, భవల్లపితంబు = నీమాట, ఉల్లమునందుఁ = మనస్సునందు, తోఁచెఁ = స్మృతికివచ్చెను. అదియేమంటివా. పెల్లగు = అనేకములయిన. సర్వధర్మములు = కర్మయోగ-జ్ఞానయోగ-భక్తియోగములులోనైన మోక్షసాధనములన్నిటిని, వీడి = వదలిపెట్టి, దృఢోద్యత్ = స్థిరముగాఁబుట్టిన, అనన్యభక్తిఁ = ఇతరులయందు భక్తియుంచమి. సంధిల్లఁగఁ = కూడఁగా, నన్నునొక్కరుఁ = ననొక్కనినే, హృదిఁ = మనస్సునందు, శరణంబనఁ = శరణమంటివేని, మత్పదాప్తిఁ = నాపదమును పొందుటను, రాజిల్లఁగనీని = సంతోషపడనీయని. విఘ్నములఁ = అంతరాయములను. చెండెదఁ = ధ్వంసముచేసెదను. చింతిలకు = శోకింపకుము. అని నీవుపల్కవే = నీవు పలుకలేదా?

తా త్ప ర్య ము.

నీవు రామావతారమునఁ జెప్పిన వాక్యమేకాదు. నీవు కృష్ణావతారమునఁ జెప్పిన మఱియొక వాక్యముకూడ జ్ఞప్తికివచ్చినది. అది యేమంటివా? మోక్ష సాధనము లని చెప్పఁబడిన యుపాయము లేవేవిగలవో వానిననిన్నిఁటిని వదలి పెట్టుము. వాని ననుష్ఠింప నీవు ప్రయాసపడవలదు. నిశ్చయమైనమనస్సుతో నితరులయం దెవ్వరియందు మనస్సున భక్తిసేయక నన్నొకనిమాత్రము శరణము అగుము, చాలును. ఈమాత్రము నేను జేసెదను. నీవేమిచేసెద వందువా? నన్నుఁ బొందనీయక నిన్ను బాధలఁబెట్టు విఘ్నరూపకములైన పాపముల నన్నిఁటిని నేను ధ్వంసముచేయువాఁడను. శోకింపకుము. అని నీవు చెప్పలేదా. ఇచ్చట

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ.
అహంత్వా సర్వపాపేభ్యో, మోక్షయిష్యామి మాశుచ.

యను భగవద్గీత (౧౮ అధ్యాయము - ౬౬వ శ్లోకము) చరమశ్లోకార్థ మనుసంధించుచున్నది.

కం॥ కావున నిర్భీకుఁడ నై, కావించెద నీచరిత్రఁ గావ్యముగాఁగన్
నావలనఁ దప్పు గలిగిన, నీవలననె కలిగె ననుచు నే మది నెంతున్. ౭౯

అ ర్థ ము.

కావునన్ = మీఁదఁ జెప్పిన కారణముచేత, నిర్భీకుఁడనై = భయమువదలినవాఁడనై, నీచరితన్ = నీచరిత్రమున, కావ్యముగాఁగన్ = కావ్యరీతిగా, అనఁగా కావ్యలక్షణములు పోపించుచు, కావించెదన్ = రచియించెదను, నావలనఁ దప్పుగలిగినన్ = నాయం దేవైన దోషముపొందెనా, అది నీవలననె కలిగెననుచు = ఆదోషమునకుఁ గారణము నీవే నేను గానని, మదిన్ = మనస్సునందు, ఎంతున్ = తలంతును.

తా త్ప ర్య ము.

'శ్రీరామచంద్రమూర్తీ! నామనస్సునందు భక్తియనునది లేదు, భక్తిలేక నీసేవచేసినఁ బ్రయోజనములేదు, ఇఁక నాగతియేమి' యని దిగులుపడుచుండితిని. నీవు రామావతారమందుఁ గృష్ణావతారమందుఁ జెప్పిన యభయ వాక్యములందు శరణువేఁడుమని చెప్పితివేకాని భక్తితో శరణువేఁడుమని చెప్పలేదు. కాఁబట్టి భక్తిలేదను భయము నాకుఁ లేదు. కావున భయము విడిచి నీచరిత్రమును కావ్యరూపముగా రచించెదను. దానిలో నేదైనఁ బొరపాటు వచ్చెనా, యాదోషము నీదే, నాది కా దని నాయభిప్రాయము.

నీ వాఁడించినట్లు నీ నాఁడువాఁడనేకాని నా దోష మేమున్నది? కావున దోషమేదియు రాకుండునట్లు కనిపెట్టవలసినది.

సీ॥ భవ్య మై మానిసం॥భావ్య మై సుజనాను, భావ్య మై నవరస॥భావ్య మగుచు
హృద్య మై భక్తి సం॥వేద్య మై కావ్యాళి, నాద్య మై సత తాన॥వద్య మగుచు
శుద్ధ మై పద్యని॥బద్ధ మై శాస్త్ర సం, బద్ధ మై నిగమార్థ॥సిద్ధ మగుచుఁ
బూత మై కలితసం॥గీత మై మానిరా, డ్జాత మై ధర్మని॥కేత మగుచు

తే॥ శ్రావ్య మై సర్వలోకసం॥స్తవ్య మగుచు, దివ్య మై పార్వతీశాజ॥సేవ్య మగుచు
నవ్య మై గుణమణిగణ॥దీవ్యదర్ధ,మయిన కావ్యంబురచియింతు॥నాంధ్రభా॥౮౦

అవతారిక.– ఓయీ! రామాయణము వ్రాయఁబూనితివే. దానియందేమి మహిమ గల దను ప్రశ్నమునకు సమాధానము వ్రాయఁబడుచున్నది.

అర్థము.

భవ్యమై = ['భవ్యంస్యుశ్చేచసత్యేచ, యోగ్యేభావినితు త్రిషు' అని నిఘుంటువు.] శుభమై సత్యమై యోగ్యమైనది. సంపత్సంతతీ రామకథాత యను వాక్యమునుబట్టి యిహలోకసుఖమేగాక పరలోకసుఖమును గలిగించునది కావున శుభమైనది. ముందుపద్యములందుఁ జెప్పిన కారణములవలన సత్యమైనది. కల్పితకథకాదు. కొన్ని గ్రంథములు కొందఱు చదువవచ్చును. కొన్ని గ్రంథములు కొందఱు చదువరాదను నధికారనియమము గలదు. దీని కా నియమము లేదు. ఎవరైనను నాచండాలము స్త్రీలు పురుషులు చదువవచ్చును, వినవచ్చును. కావున సర్వజనగ్రాహ్యమైనది.

మానిసంభావ్యమై = మునీశ్వరుల గౌరవమునకుఁ బాత్రమైనది. కుశలవులు యాగశాలలయెద్ద రామాయణము చదివినపు డందఱు మేలుమే లని శ్లాఘించిరి.

సుజనానుభావ్య మై = సాధువులచే ననుభవింపఁదగినది, నవరస భావ్యము = శృంగారము - హాస్యము - కరుణము - వీరము - రౌద్రము - భయానకము - బీభత్సము - అద్భుతము - శాంతము అను తొమ్మిదిరసములు గలది.

హృద్యము = మనస్సున కింపయినది, భక్తిసంవేద్యము = భక్తిచే దెలిసికోఁదగినది. భక్తిలేనివారి కిందలి తత్త్వార్థము బోధపడదు. కావ్యాళి = కావ్యముల పంక్తియందు. అద్యమై = మొదటిదై. కావ్యములందు శ్రీమద్రామాయణమే మొదటిది. కనుకనే దీనికి నాదికావ్య మనివేరు.

సతతానవద్యమై = ఎల్లప్పుడు దోషరహితమైనది. కొన్నిగ్రంథము లొకవేళ చదువవచ్చును, ఒకవేళ చదువరాదను నియమము గలదు. దీని కట్టినియమములేదు. రామాయణము భోజనమునకు ముందువెనుకల బారాయణము

చేయవచ్చును. శుద్ధమై = నిర్మలమై, పద్యనిబద్ధమై = పద్యములచేతనే కూర్పఁబడినది. ఇందు గద్యములులేవు శాస్త్రసంబద్ధమై=శాస్త్రములఁ గట్టుబాట్లుగలదై నిగమార్థ సిద్ధమై = వేదముల యర్థముచే సిద్ధమైనది, పూతమై = పవిత్రమై, చదివెడివారలను వినువారలఁ బవిత్రులఁజేయునది. కలితసంగీతమై = సంగీతముతోఁ గూడినదై, అనఁగా రాగజ్ఞానముగలవారు రాగయుక్తముగఁ జదువ సాధ్యమైనది. మౌనిరాజ్ఞాతమై = మునిశ్రేష్ఠునివలనఁ గలిగినదై, ధర్మనికేతమై = ధర్మవిషయములకు స్థానమై, ఎవ్వ రేయేధర్మమందు నెట్లెట్లు వర్తించిన బాగుపడుదురో యావిధముల నెల్లఁ దెలుపునది

శ్రావ్యము = విన నింపైనది - వినఁదగినది సర్వలోక సంస్తవ్యము = సమస్తజనులచేత స్తోత్రముచేయఁదగినది. వైనులు - బౌద్ధులు కూడ రామకథ నాదరించినవారే.

దివ్యమై = దేవసంభవమైనదై, పార్వతీశాజ సేవ్యము = పార్వతి - శివుఁడు బ్రహ్మ - వీరిచే సేవింపఁబడునది . నవ్యమై = శ్లాఘ్యమై.

గుణమణిగణదీప్యదర్థము = కావ్యగుణములఁ గూర్చుసమూహముచేఁ బ్రకాశించు నర్థముగలది.

తాత్పర్యము.

శుభకరమై, సత్యమై, యోగ్యమై, మునీశ్వరులచే గౌరవింపఁబడినదై, సజ్జనులనుభవింపఁదగినదై, నవరసయుక్తమై, మనస్సున కాహ్లాదమొసఁగునదియై, భక్తిచేతనే తత్త్వమెఱుఁగఁ గలిగినదై, మొగట కావ్యమై, దోషరహితమై, శుద్ధమై, పద్యములచే నిబంధింపఁబడినదై, శాస్త్రబద్ధమై, వేదార్థమునుగలదై, పవిత్రమై, స్వరాదియుక్తమై, గానమొనర్చుటకుఁ దగినదై, మునీశ్వరుని వలనఁ గలిగినదై, ధర్మస్థమై వినుట కింపై, సమస్తజనులచే స్తోత్రముచేయఁబడునదియై, దేవతాసంబంధమై, పార్వతీ పరమేశ్వర పరమేష్ఠులచే సేవింపఁబడునదియై, శ్లాఘ్యమై, కావ్యగుణము లనెడి మణుల సమూహముచేఁ బ్రకాశించు నర్థముగలదైన కావ్యంబును నాంధ్రభాషయందు రచియించెదను

శ్రీమద్రామాయణ ముత్తమోత్తమకావ్యము.

కం॥ తనువగు శబ్దార్థంబులు । ధ్వని జీవ మలంక్రియావితానంబు సొమ్ముల్
దనరుగుణంబులు గుణములు । ఘనవృత్తులు వృత్తు లైన కావ్యేందిరకున్.

—నరసభూ.

కావ్యలక్ష్మికి నర్థవంతములైన శబ్దములు దేహము, ధ్వని ప్రాణము, శబ్దాలంకారములు అర్థాలంకారములు సొమ్ములు, గుణములు గుణములు, వృత్తులు వృత్తులు.

ఉత్తమకావ్యమంటే శబ్దములు వ్యాకరణదుష్టములుగాకసమయసందర్భోచితములై యర్థవంతములై యుండవలయును. ధ్వనియనగా వ్యంగ్యము. అనగా శబ్దమునుబట్టయో యర్థమును బట్టయో తోచు విశేషార్థము.

వీడు పండితపుత్రుడు డనిన వీనితండ్రి పండితుడేకాని వీడు శూరయని భావము. రామాయణమంతయు ధ్వనిసంభితము. శబ్దాలంకారములు చేకానుప్రాసము, లాటానుప్రాసము, వృత్త్యనుప్రాసము యనుకము లొనైనవి.

అర్థాలంకారములు- ఉపమ, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి లొనైనవి. గుణములు- శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమత, అర్థవ్యక్తి, ఔదార్యము, ఓజము, సమాధి వృత్తులు - వైశిక, ఆరభటి, సాత్వతి, భారతి. రీతులు - వైదర్భి, గౌడి, పాంచాలి.

ఈ లక్షణములుగలది యుత్తమకావ్యము - ఇవియన్నియు మూలరామాయణమునందునవే నీ యాంధ్రరామాయణమునందును గలవు

చే॥ అమరభాషను లలితరామాయణంబు,
నాంధ్రభాషగ వ్యాకృతిఁ గావ్యకర్త యొనర్చె
నట్టివాఁ డీకి మనసును నలరకున్నె,
యస్మదీయాంధ్రపద్యరామాయణము ॥ ౮౧

అర్థము.

అమరభాషన్ = సంస్కృతమందు, వ్యాకృతికిన్ = వ్యాకరణమునకు, అద్యుడయ్యెన్ = ముఖ్యుడయ్యెను. అలరకున్నె = సంతోషపడకుండునా ?

తాత్పర్యము.

సంస్కృతభాషను శ్రీమద్రామాయణము రచించెను. ఆంధ్రభాషావ్యాకరణము రచించినవారిలో మొదటివాడయ్యెను. ఇట్టిఆదికావ్యకర్తయు ఆంధ్రవ్యాకృతికర్తయు నైన వాల్మీకి తానుచించిన శ్రీమద్రామాయణమునకు సరియైనదియుఁ దాను రచించిన వ్యాకరణలక్షణములచే బద్ధమైనదియు నైన యాంధ్రపద్యరామాయణమునుచే సంతోషపడకుండునా ?

వాల్మీకివ్యాకరణ మను నొక చిన్న తాళపత్రగ్రంథము నీగ్రంథకర్తకు క్రిశేషులైన గుమ్మడూరు వేంకటసుబ్బారావు నొద్దనుండఁ జూచెను. వ్రాసికొని యిచ్చెదనిమ్మనిన నిదోయదో యని కాలహరణముచేసి తుదకది యెవరికో యిచ్చి యురువు లేకుండఁ జేసెను. ప్రాకృత భాషకు వ్యాకరణము వ్రాసిన వాల్మీకి యాంధ్రమునకు వ్రాయకుండునా?

కం. ఉండఁగ నెందఱో వే
ల్పులు, కొండాడెద రొక్కరామునిఁ ♦ గోవిదు లేలా?
పండినమామిడి దండనె,
యుండఁగఁ గీరంబు లొండు ♦ నొల్లునె చేరన్? ౮౨

అర్థము.

ఎందఱో వేల్పులు = దేవతలెందరో యుండఁగా, కోవిదులు = పండితులు, ఒక్కరామునే = రామునొకనినే, విశేషించి, కొండాడెదరు = స్తోత్రము చేసెదరు. ఏల = ఏమినిమిత్తము. పండిన మామిడిచెట్టు, దండనె = తమసమీప మందె, కీరంబులు = చిలుకలు, ఒండు = మఱియొక చెట్టును, చేరఁ = చేరుటకు, ఒల్లునే = ఇష్టపడునా?

తాత్పర్యము.

దేవతలెందఱో యుండఁగాఁ గోవిదులందఱు రామునొక్కనినే స్తుతించెదరే దాని కేమి కారణము? బాగుగఁ బండిన తియ్యమామిడిచెట్టు తమ సమీప మందేయుండఁగాఁ జిలుకలు తక్కనచెట్లకు యేలపోవును? కోవిదులు అనఁగా "కం నామ నవే త్తీతి కోవిదం విద జ్ఞానే" అది యిది యను నియమములేక సర్వము తెలిసినవారు - గురుబాలప్రబోధిక. 'కో ర్వేదస్య విదఃి యద్వా కవి వేదే! విదా యస్య - విదా జ్ఞానేచ నిర్దిష్టా మనీషాయాంచ యోషితి' యని రామాశ్రమి. కోవిదు లనఁగా వేదవేత్తలు, సర్వము తెలిసినవారు. ఇట్టివారు శ్రీరాముని ధ్యానించుసపుడు వేదములయందు వేదాంతములయందుఁ దెలియఁబడువాఁడను నేనే యనుటను వారు రామునియందు స్వయించి కీర్తనయ్లు చేసెయుందురు? కావున వేదవేత్తల యభిప్రాయమున పరతత్త్వము శ్రీరాముఁడే. అయనయే మోక్షదాత. శ్రీరామ పరతత్వముఁ జూడుఁడు.

శ్లో॥ స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం
కవీనాం కోదోషఃి స్తుత గుణగణానా మవగుణఃి
యదేతై ర్నిశ్శ్రేషై రపరిగుణబద్ధై రివ జగ
త్యసా వేక శ్చక్రే సతతిసుఖసంవాస వసతిఃి.

కవులందఱు తమ మంచివాక్కులకుఁ బాత్రునిగా రామచంద్రమూర్తినొకనినే చేయుచున్నారే ఇది కవుల దోషమా? కాదు. సద్గుణములయందుండు దుర్గుణమే. ఏలన? అన్ని కల్యాణగుణములు గట్టఁబడినట్లు పోయి యాయన యందే సుఖముగ నివసింప నేమి కారణము? సద్గుణములను వర్ణించుట కవి కార్యము. కావున నవి యెవరియందున్నవో వారిని వర్ణింతురుకాని యితరులను వర్ణింపరు. పండిన పండ్లుగల తియ్యమామిడి చెట్టును వదలి యేచిలుక వేప కాయలకుఁ దుమ్మకాయలకుఁ బరువులు పెట్టును?

తే॥ తత్సవితృవంశధారిణీ॰ధవవరేణ్య, భర్గవిధిదేవతాసము॰పాస్యమాను
ధీమహితునధియోగియో॰క్తృపుమనఃప్ర, చోదనార్థంబుయాత్వరి॰స్తుతియొనర్తు.

అవతారిక.— రామాయణము గాయత్రీగర్భితము. సంస్కృతమున వేయి గ్రంథముల కొక గాయత్ర్యక్షరి ముంపఁబడినది. గాయత్రీ మంత్రము భగవత్పరమే కావున గాయత్రీమంత్రముగర్భితముచేసి రామపరముగ నీపద్యము చెప్పఁబడినది. గాయత్రీమంత్రమువచ్చిన వారు సులభముగా నిందు దాని నెఱుఁగఁగలరు. కావున వ్రాయఁబడియ్యె

అర్థము.

తత్సవితృవంశధారుణీధవవరేణ్యుఁ = ప్రసిద్ధికెక్కిన సూర్యవంశపురాజులలో శ్రేష్ఠుని. భర్గవిధిదేవతాసముపాస్యమానుఁ = శివుఁడు బ్రహ్మాదులయిన దేవతలచేఁ జక్కఁగా నుపాసింపఁబడుచున్నవానిని.

ధీమహితుఁ = బుద్ధిచే గొప్పవాని. అధియోగిఁ = యోగులనందఱ నతిశయించినవానిని. యోక్తృపుఁ = గోపతిని (యోక్తృము = పలుపు - అదిగల వాఁడు యోక్తి = గోపకుఁడు - వారిని పాలించువాఁడు యోక్తృపుఁడు) మనఃప్రచోదనార్థంబు = మనస్సును స్థిరించుకొనుఁకు, యాత్వరిఁ = యాతు + అరి = రాక్షసవిరోధిని - "నైఋతో యాతు రక్షసీ" యని. యాతువు లనఁగా రాక్షసులు. స్తుతి = స్తోత్రమును. ఒనర్తుఁ = చేసెదను.

తాత్పర్యము.

ప్రసిద్ధికెక్కిన సూర్యవంశపురాజులలో శ్రేష్ఠుఁడును. బ్రహ్మశివాది దేవతలచేనుపాసింపఁబడువాఁడును - బుద్ధిచే గొప్పవాఁడును - యోగీశ్వరుఁడును - యోగేశ్వరుఁడును - గోపాలకపతియును నగు వానిని నామనస్సు తనయందే ప్రేరించుటలకై స్తుతించెదను

గాయత్రియందు భగవంతుని తేజస్సు (శక్తి) చెప్పఁబడినది. ఇందు భగవంతుఁడే చెప్పఁబడినాఁడు.

మూలమందు గాయత్ర్యక్షరములనలె నీరామాయణమం దీ పద్యాక్షరములం దందు నిముడ్పఁబడినవి. అవి పెద్దయక్షరములతో ముద్రింపఁబడినవి. అవి వేయిపాదముల కొకటివంతునఁ గననగు.

ఉ. ఖండితపాతకోత్కరు, నఖండయశోజయభాగ్యశాలి, మా
ర్తండకులప్రకాండు, నహి॰తాండజపన్నగవైరి, సత్కృపా
మండనభూమితుం, గడపఁ మండలవాసుని, నొంటిమిట్టకో
దండరఘూత్తము, న్నియత॰దాస్యమున న్భజియింతు భక్తినై. ౮౪

అర్థము.

అవతారిక - ఇక వైదుషవ్యములచే గ్రంథకర్తృకృతిపతిని సంబోధించుచున్నాడు

ఖండితపాతకోత్కరుఁ = నఱకఁబడిన పాపముల సమూహములుగల వానిని అఖండయశోజయ భాగ్యశాలిఁ = సంపూర్ణమైన యశస్సుచేతను, జయముచేతను, భాగ్యముచేతను ప్రకాశించువానిని. మార్తండకులప్రకాశుఁ = సూర్యవంశములోనివారిలో శ్రేష్ఠుని. విహితాఖండజనాఘగిరిశిఁ = విరోధులనెడి పాపములకు గిరుగ్మంతుఁ డైనవానిని. సతతకృపామండనభూషితుఁ = మంచిదయయే యాభరణముగాఁ గలవానిని కిడిపమండల వాసుఁ = కిడపమండలమందు వసించువానిని - ఒంటిమిట్టకోదండరామూర్తిఁ = ఒంటిమిట్టయను గ్రామంబున వెలసిన శ్రీకోదండరాముని నియత దాస్యమునఁ = దాస్యమునే నియమముగా నుంచుకొన్నవాఁడనై భజించెదఁ = సేవించెదను.

తాత్పర్యము.

భక్తుల పాప సమూహమును ఖండించువానిని పూర్ణమైన యశోజయలక్ష్ములచేఁ బ్రకాశించువానిని సూర్యవంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుని విరోధులను పాపములకు గిరుగ్మంతుని వంటి వానిని దాసోహమే భక్తి నియమముగా నుంచుకొని కడపమండలమందలి యొంటిమిట్టయందలి శ్రీరామచంద్రమూర్తిని సేవించెదను.

ఉ॥ బమ్మెర పోతరాజు నిరపాయసుఖస్థితుఁ జేయుపొంకె నా
కమ్మల నిల్చి భాగవత మార్ద్ర సుధారసధార లొల్కఁగా, బూ
ర్వమ్మును నేఁడు నింక సరివారలు మిన్నలు లేక యుండ సా
రమ్ముగఁ బల్కు నేకశిల రాముఁడు నాకుఁ బ్రసన్నుఁ డయ్యె నన్.

బమ్మెర పోతరాజుఁ = ఆంధ్రభాగవత గ్రంథకర్తయైన బమ్మెర పోతనామాత్యుని, నిరపాయసుఖస్థితుఁ = ఎడబాయని సుఖమందుండు వానిగా, చేయు పొంకె = చేయుటలోనైక్యవాక్యములనిల్చి = ఆయన మాటలయందుండి, 'పలికెడిది భాగవతమట, పలికించెడి వాఁడు రామభద్రుండట' యని యాయనయే చెప్పినుగదా. భాగవతము = శ్రీభాగవతమును, ఆర్ద్ర = పూర్ణముగా, సుధారసధారలు = అమృతరసధారలు, ఒల్కఁగా = ఒలుకుచుండునట్లు, పూర్వమ్మును = ఆయనకుముందును, నేఁడు = ఈకాలమందును, ఇంక = భవిష్యత్కాలమందును, సరివారలు = సమానులు, మిన్నలు = గొప్పవారు, సారమ్ముగ = సారముగలుగునట్లు, పలుకు = పలికిన, ఏకశిల యను పేరుగల యొంటిమిట్టయందుండు శ్రీరామచంద్రమూర్తి, నాకు = నాయందును, ప్రసన్నుఁడయ్యెఁ = అనుగ్రహబుద్ధి గలవాఁడగుచుగాక.

తాత్పర్యము.

బమ్మెర పోతనామాత్యునికి మోక్షమియ్యఁదలంచి యాయనవాక్యములందు నిలిచి యమృతరసధారలు చిలుకునట్లు తియ్యనిమాటల భాగవతమును నాయనకు ముందుగాని యిప్పుడుగాని యిఁకముందిగాని యాయనకు సరివారలుగాని యాయనకంటె గొప్పవారుగాని లేకయుండునట్లు తానే పలికిన యొంటిమిట్ట శ్రీరామచంద్రమూర్తి యాయనయందునలె నాయందుగ నను గ్రహబుద్ధిగల వాఁడగునుగాక.

ఉ॥ అమ్మక! కోవెలందుఁ దనయమ్మయు నొంటిమి వీడిపోవ, నే
పమ్మినయాఁకటన్ శిశువు ♦ పాలకు నేడ్వఁగ, నాలకించి తా
నమ్మగ స్తన్య మిచ్చినది♦యామయి! నన్నిపవమ్మ! యమ్మ! సీ
తమ్మ! భయార్తబుద్ధిఁతుని ♦ సయ్యలరాజుకులోద్వహాంగనా. ౮౬.

అర్థము.

అమ్మక = ఓరీ, ఆశ్చర్యార్థకము, కోవెలందున్ = గుడియందు, తన యమ్మయు = తనతల్లికూడ, ఒంటిమి = ఒంటరిగా, వీడిపోవన్ = వదలిపెట్టిపోవఁగా, నే = రాత్రియందు, పమ్మినయాఁకటన్ = అతిశయించిన యాఁకలిచేత, శిశువు = బిడ్డ, పాలకున్ = పాలకై, ఏడువన్ = రోదనముచేయఁగా, ఆలకించి = విని, తాన్ = తాను, అమ్మగ = తల్లివలె, స్తన్యము = చనుబాలు, ఇచ్చిన = ఇచ్చిన, దయామయి = 'కరుణాస్వరూపిణి, 'లక్ష్మ్యాకారుణ్యరూపయుం' యని ప్రమాణము భగవంతుని దయాశక్తియే లక్ష్మి, అమెయే సీత. అయ్యల రాజుకులోద్వహాంగన = అయ్యలరాజువారి వంశమునఁ బుట్టిన రామభద్రునివలె. నన్ = నన్ను, అమ్మ = ఓయీ, సీతమ్మ = సీతాదేవీ, కనవమ్మ = చూడవమ్మ.

తాత్పర్యము.

ఓరీ! యేమియాశ్చర్యము! దేవాలయమందుఁ దండ్రియేకాక తల్లియును శిశువును వదలిపోఁగా రాత్రివేళ యాఁకలిన్న యాఁకలుఁడేఁపువ దయా స్వరూపిణియైన సీతాదేవీ! నీవు చనుగుడిసి యాయయ్యలరాజు రామభద్రునిఁ గాపాడితివికదా! అట్టులే సంసారసాగరమునఁ బడి మునఁగుచు తేలుచు మరణభీతిని మాయగ్రహమనెడి యాహారములేక పరితపించుచుండువానిని నన్ను నాయనవలెనే తల్లి, సీతాదేవీ! కరుణాకటాక్షములచే వీక్షించి రక్షింపవమ్మా!

ఈగ్రంథకర్త ప్రార్థనము జగన్మాత సీత వ్యర్థము చేసినదికాదు. అష్టోత్తరశత వారంబులు శ్రీమద్రామాయణము పారాయణము చేసి నూటయెనిమిది సీతాకల్యాణములు, నూటయెనిమిది పట్టాభిషేకములు చేసి సామ్రాజ్య పట్టాభిషేకము చేయ సంకల్పించిననాఁటి రాత్రినుండి మూఁడుకార్యములు ముగియువఱకు

సీతాదేవిసాహాయ్యమే యీగ్రంథకర్తకు విశేషముగఁ గలిగెను. ఇప్పటికిని గలదు.

—• ఉత్సాహకారణభగవన్నిర్ణీతాభయవాగ్దానము •—

కం॥ ఎమ్మెయి నగునో ప్రారంభ మ్మెసరింపఁగ ని దగుచుఁ • బ్రార్థింప నినన్
'లెమ్మా హరిశార్దూలా', యిమ్ముహితార్ణవము దాఁటు • మీ' వని యనవే' ౮౭

అర్థము.

ప్రారంభ మ్మెసరింపఁగన్ = మొదలుపెట్టితినేని, ఎమ్మెయినగునో = ఏవిధముగా నగునో - యని నిన్ను ప్రార్థింపఁగా హరిశార్దూలా' లెమ్ము, ఈసముద్రముదాఁటుము అని నీవు చెప్పలేదా'

తాత్పర్యము

శ్రీరామాయణరచనమా గొప్పకార్యము, కష్టకార్యము, దీర్ఘకాలము పట్టునది. నేనా రోగిని. ఒకకాలుపీట, నొకకాలు కాట నుంచుకొని యేదిన మే మగుదునో యని బ్రతుకుపాటు నిశ్చయములేని దీర్ఘక్రూరరోగిని. కావునసే జీవన్మృతుఁడను. ఇట్టిసందర్భములో నే నాకృతి రచింపఁబూనినఁ బూర్తియగునో కాదోయని సందేహము కలవాఁడనై నీయనుమతి తీసికొనఁగోరి రామాయణ మందుఁ బ్రశ్నవేయఁగా, 'ఉత్తిష్ఠ హరిశార్దూల లంఘయస్వ మహార్ణవమ్' అని ప్రత్యుత్తర మీయలేదా.

కం॥ కావున నీవాక్యమ్మే, కేవల మాధారముగను • గీర్తించెద నీ
పావనదివ్యచరిత్రం, బావల నేమైనఁ జేయు • మా శ్రీరామా' ౮౮

అర్థము.

శ్రీరామా' కావున్ = కనుక, నీవాక్యమ్మే = నీమాటయే, ఆధారముగఁగొని, నీ పావనదివ్యచరిత్రమున్ = పావనమైన దివ్యమైన మీ చరిత్రమున, కీర్తించెదన్ = స్తుతించెదను, ఆవల్ = అటుపిమ్మట. ఏమైనఁజేయుమా.

తాత్పర్యము.

నీవాప్రకార మభయవాక్యమిచ్చి నీసేవకులయిన హనుమలలో నన్నొకనిగఁ గ్రహించితివి. కావున 'రామో ద్విర్నాభిభాషతే -- రాముఁడు రెండుమాటల వాఁడు కాఁ' డను నిశ్చయబుద్ధిగలవాఁడనై నీపలుకే యాధారముగ నీమాట నీవు దక్కించుకొందు వను ధైర్యముతో నాలోపములను లక్ష్యపెట్టక నీదివ్యమై పవిత్రమైన చరిత్రమును గీర్తించెదను.

ఆవల నీయిష్ట మేమిచేసినను, శిక్షించినను సంతోషమే, రక్షించినను సంతోషమే. ఆవిచారము నాకేల? నేను జేయవలసినపని నేను జేసెదను.

శ్రీరామార్పణమస్తు.

శ్రీరామచంద్రాయ నమః
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీ హయగ్రీవ ప్రసన్న.
శ్రీ శారదాంబాయై నమః.

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణక్షీరార్ణవ మందరము.

అవతారిక.

శ్రీకాంతుఁడును, నవాప్తసమస్తకాముఁడును, హేయప్రత్యనీకసమస్తకళ్యాణగుణ కరుఁడును, సర్వేశ్వరుఁడును, సప్రాకృత దివ్యమంగళ విగ్రహుఁడును, శ్లో॥ వైకుంఠేతుపరేలోకే, శ్రియాసార్ధంజగత్పతిః। ఆస్తేవిష్ణురచింత్యాత్మా భక్తానా ర్థాగతైస్సహా॥ సమస్తలోకములకుఁ బ్రభువై పాలించువాఁడును, లోకములోఁ గానవచ్చు వస్తువులతోఁబోల్చి యిట్టి దట్టి దని తలంపరాని స్వాభావస్వభావ మహిమలు గలవాఁడును, జేతనాచేతనములం దన్నిటఁ బ్రవేశించి వ్యాపించు టచే విష్ణువనఁ గీర్తిని వహించినవాఁడును, నగు శ్రీమన్నారాయణుండు, శ్రీమ హాలక్ష్మీదేవితోఁగూడి, భక్తియోగమును సాధనముగాఁగొని మోక్షమునందిన వారితోను, ప్రపన్నులై తనయొద్దకు వచ్చి సేవించు భాగవతులతోను, ప్రకృ తిమండలమున కంతకుఁ బైనున్న పరబ్రహ్మలోకమందు, వైకుంఠ మనుపేరుగల స్థానవిశేషమందు శ్రీమహామణిమంటపమున శ్రీభూనీళాసమేతుఁడై రత్నసిం హాసనంబు నలంకరించి, నిత్యులు ముక్తులుమాత్రము తనపాదపద్మములను నిరం తరము సేవించుచుండుటయు, నట్లు స్వచరణశుశ్రూషలేక ప్రకృతియందు నచిత్తు తోఁగలిసి కపసాలిమైసఫుటుండయందుఁ గలిసిన బంగారు రేణువులనబోలెఁ బ్రత్యేకించి యెఱుఁగ వలనులేక యజ్ఞానులై చెడుచున్న సంసారిజీవులు, శ్లో॥ ఏవంసంసృతిచక్రస్థే, భ్రామ్యమాణేస్వకర్మభిః। జీవేదుఃఖాకులేవిష్ణోః, కృపా కాప్యుపజాయతే॥ సంసారచక్రమునఁ దగులుకొని తమ పుణ్యపాపకర్మలచేఁ బుట్టుచుఁ జచ్చుచుఁ జచ్చుచుఁ బుట్టుచు విధివిరామములులేక దుఃఖించుచుండు టగని దయామయుఁడైన భగవంతుఁడు వారివిషయమున నపరిమితంబగు కరుణ జనింప వారల యజ్ఞానముఁ దొలఁగించి జ్ఞానవంతులఁజేయనెంచి "శ్లో॥ విచిత్రా దేహసంపత్తి, రీశ్వరాయనివేదితుమ్। పూర్వమేవకృతా బ్రహ్మణా, హస్తపాదాది సంయుతా॥" దేవమనుష్య తిర్యక్స్థావరములుగను, వానిలో ననేకభేదములుగ లవిగాను, బహువిధముల విచిత్రమైనట్టిదియుఁ గాలుసేతులు మొదలయిన యవ యవములతోఁగూడినట్టిదియు నగు దేహసంపదను సర్వస్వామియు సర్వేశ్వ రుఁడు నగు తనకు సేవచేసి సమర్పించుటకుఁగా సమష్టివ్యష్టిరూపంబున జగంబు

సృజించి తనసేవకై జీవులకుఁ గరణకళేబరాదులను నదిని దాఁటఁగోరువానికిఁ బడవనిచ్చినటు లిచ్చెను. నదిని దరింపఁగోరినవాఁ డసమర్థుఁడై, దానిని మంచి స్థితియందుంచి చక్కఁగ నడపి యేయొడ్డుదాఁటి యొడ్డుచేరలేక, ప్రవాహము వెంటఁ బోయి సముద్రమును గొచ్చినట్లు జీవులు సంసారమును దరింపవలయునని తా నొసంగిన దేహముతో విషయాదిసుఖముల మరగి సంసారమహాప్రవాహమున మునఁగుచుఁ దేలుచు నాదుఃఖమునే సుఖమని తలంచుచుఁ జెడుటగాంచి భగవంతుఁడు స్వాభీష్టరూపములగు వేదశాస్త్రముల నిచ్చి యామూలమున సరియయిన మార్గమును బోధించినను సంసారులస్వాభీష్టవిపరీతజ్ఞానములచే నాశాస్త్రములకు విపరీతార్థములఁ గల్పించి వాని నుల్లంఘించి ప్రవర్తించుచుండుటయేగాక వారిలోఁ గొందఱు తదాభీష్టచోప్యనకర్మంబులు చేయువారిని బీడింపను సాగిరి తనయాజ్ఞ నుల్లంఘించి వర్తించువారిని శిక్షించుటకును, వారిచేఁ బీడింపఁబడు సాధువుల రక్షించుటకును గనపరివారముతో నంగువెడలు రాజువలె భగవంతుఁడును స్వాభీష్టవిరుద్ధుల నిండించుటకును, తనయాభీష్టచోప్యనకర్మంబులు చేయువారిని రక్షించుటకును, తనయాజ్ఞ యప్రతిహతముగ నిలుచుటకును, దత్సమయోచితములైన రూపములు ధరించి యవతరించుచుండును. ఇట్టి సంకటసమయంబు త్రేతాయుగాంతమున సంభవించె.

ఆకాలంబున బ్రహ్మచే వరంబులనొందిన రావణుఁడు లోకంబు నాకులం బొనరించుచు, సాధువుల బాధించుచుఁ, బితృదేవతలఁ జెఱచుచు, జనుల నల్లాడఁ బెట్టుచుండెను. వానినెట్లు వధింపవలయునని శ్రీమహావిష్ణువాలోచించునెడ బ్రహ్మాదిదేవతలును నద్దానినే కోరిరి. ఆశ్రితజనరక్షా ధురంధరుండైన శ్రీమన్నారాయణుండు పూర్వజన్మంబునఁ దన్నారాధించి తనచే వరంబుఁ గాంచి యుండిన దశరథుని యభీష్టము నెరవేర్చ, సుతనికుమారులై శ్రీరామ భరత లక్ష్మణ శత్రుఘ్నులను పేరి నాలుగు రూపంబుల నవతరించెను.

జను లనుష్ఠింపఁదగిన ధర్మములు రెండు విధములు. అం దొకటి సామాన్యధర్మము, రెండవది విశేషధర్మము. జనులలోఁ బ్రవృత్తిమార్గమందుండు బుభుక్షువులు సామాన్యముగ ననుష్ఠింపవలసిన ధర్మము సామాన్యధర్మము. జ్ఞానాధికులు ముముక్షువులు భగవద్ధర్మనిష్ఠులు ననుసరింపనలసిన ధర్మము విశేషధర్మము. సత్యమునుజెప్పుమను వేదానుశాసనము సామాన్యధర్మమును దెలుపును. ఈధర్మమును ల్లంఘించి భగవత్పరతంత్రుఁడై మెలఁగిన వసుదేవుఁడు విశేషధర్మనిష్ఠుఁడు. పితృవాక్య మనుల్లంఘనీయ మనుట సామాన్యధర్మము. ప్రహ్లాదుఁడు విశేషధర్మనిష్ఠుఁడు.

భగవంతుఁడు తనసంకల్పముచొప్పున దశరథునకు నాలుగు రూపములఁ బుత్రుఁడై జనించెను. శ్రీరామరూపమున నవతరించి, పితృవాక్యపరిపాలనము

గావించి, సత్యవ్రతుఁడై, రావణాది దుష్టుల వధించి, కర్మయోగియై, స్వధర్మనిష్ఠ యిట్టిదని యదియే యెట్టివారికి శ్రేయస్కరమని లోకులకుఁ దన నడవడిచే బోధించెను. లక్ష్మణుఁడుగ నవతరించి - సర్వకాలసర్వావస్థల శ్రీరామసేవ చేయుచుఁ, దద్విరోధియైన యింద్రజిత్తును సంహరించి, యాయన యభయమిచ్చిన విభీషణునిఁ దనప్రాణమిచ్చి రక్షించి, కైంకర్యమునకు విఘ్నకారియైన యీ వరాజ్యాధిపత్యము శ్రీరాముఁడిచ్చినను నిరాకరించి, భగవచ్ఛేషత్వమను విశేషధర్మమును, భరతుఁడుగ ననుతరించి - తాను దనరాజ్యము శ్రీరామునిదే కాని తనది యగునట యేమియులేదని హస్తగతమయిన రాజ్యసంపద ననుభవింపకయు, గంధర్వుల వధించియు, భగవత్పారతంత్ర్యమను విశేషధర్మమును, శత్రుఘ్నుఁడై యవతరించి - లవణాసురుఁ జంపి, భాగవతుఁడైన భరతుని బాల్యమాదిగఁ గొలిచి, భాగవతశేషత్వమను విశేషధర్మమును, నాచరణపూర్వకముగ లోకమున కుపదేశించెను. శ్రీరామచంద్రమూర్తి తన నిమిత్తమై యే మాత్రమైనను శ్రమించినవారిని, నేదియులేక 'రామునివాఁడను నేను' అని దృఢవిశ్వాసముతోఁ బ్రేమించినవారిని, నట్టి భావములు లేక తనయం దనూయ వహింపక స్నేహభావనమూత్రముగల స్నాయులక్ష్మీ ఒభువులకుఁ, బభులకు, మనుష్యులకుఁ దన సమాగ్రహమూ గోరి ఒట్టినమాత్రమునఁ బునర్జన్మ రహితమైన శాశ్వత మోక్షపదవి నుగ్రహించి, భుక్తి కిష్టసాధ్యముగాని, ముక్తి బహుసులభసాధ్య మని క్రియోపదేశముఁ బ్రకటించెను.

సర్వలోకహితపరుఁడైన బ్రహ్మదేవుఁడు వీనిచరిత్రములును వీరనుష్ఠించిన ధర్మములును నాకాలమునంగుండు జనులయ నుష్ఠానమాత్రమం దుండెనేని స్వల్పకాలమున లోకమును నశించుననియు, నట్లనశించినధర్మములు లోకమువారికి శాశ్వతముగఁ దెలుపుపుస్తకము కలిగింపవలయు ననియుఁ దలంచి, తద్ధర్మప్రకాశకమై శతకోటిగ్రంథాత్మకమగు నొకి ప్రబంధము రచించి భవ్యస్ఫులైన నారదాది మహర్షుల కుపదేశించెను.

అంతటతోఁ సంతుష్టపడక వీనివిలను విశేషలాభమును బొందివలసినవారు మనుష్యులై యుండుటచే భూలోకమునదీనిఁ బ్రవర్తింపఁజేయఁగోరితసమర్థుఁడైన నారదుఁ బిలిచి 'నీవి రామాయణచరిత్రమును సంగ్రహముగ శ్రీరామభక్తుఁడైన నా వాల్మీకికుఁ బదేశింపుము. దగుఁ శ్రీమద్రామాయణము ని చెంచుగాఁ' యని బోధించె. నారదుఁ డట్లుచెయఁగోరిచి వాల్మీకి మెచ్చుకొనిచ్చెను. "శ్లో॥ వాల్మీకినాచ యత్రోక్తం, రామోపాఖ్యాన ముత్తమమ్। బ్రహ్మణా చోదితం తచ్చ, శతకోటిప్రవిస్తరం। ఆహృత్య నారదేనైవ, వాల్మీకాయ నివేదిత"మని మాత్స్యపురాణంబునఁగలదు. (వాల్మీకిచేవచింపఁబడిన యుత్తమమైన రామోపాఖ్యానము

బ్రహ్మచే బ్రోవేపింపఁబడినది. అది శతకోటిగ్రంథములఁ గలది - (గ్రంథము= 3౨ అక్షరములుగలది) దానిని నారదుఁడు వాల్మీకికి నుపదేశించెను.

శ్రీరామచంద్రమూర్తి రావణవధానంతర మయోధ్యాపురంబునఁ బట్టాభిషిక్తుఁడైయుండుసమయంబున సీతాదేవివిషయంబున లోకు లాడుకొను నపవాదమునకు భయపడి సీతాదేవియందు దోషములేదని యెఱిఁగి యెఱిఁగియు "శ్లో॥ రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠాః । పాపే పాపాస్సమే సమాః । లోకా స్తదనువర్తంతే । యథా రాజా తథా ప్రజా॥" యను రాజనీతిననుసరించి లోకసంగ్రహార్థి మామెను వాల్మీకాశ్రమమునకు లక్ష్మణువెంటఁ బంపెను. లక్ష్మణుఁడును సీతాదేవిని గంగాతీరంబున వాల్మీకాశ్రమముపొంత విడిచి యయోధ్యకుఁ బోయెను.

సీతారామలక్ష్మణులు చిత్రకూటంబునకుఁ బోయినపుడుండు వాల్మీకిని దర్శించిరి. (అయోధ్య ౧౨౯౬ వ పద్యము జూడుఁడు.) అప్పుడు వాల్మీకాశ్రమము చిత్రకూటమం దుండెను భరతుఁడు శ్రీరాములఁ దర్శించి పాదుకలుకొని పోయిన యనంతరము చిత్రకూటపుంగలి ఋషులెల్ల దానిని విడిచి వేఱువేఱాశ్రమములకుఁ బోయిరి. అప్పుడు వాల్మీకిమహర్షి గంగానది కుపనదియైన తమసయను నదీతీరంబున [ఇప్పుడీ నదిని (Tons) టాన్స అందురు. ఇది ప్రయాగ (అలహాబాదు) సమీపంబున గంగానదిలోఁ గలియును.] నాశ్రయంబుగల్పించుకొనియుండెను. తనయాశ్రమముపొంత సీతాదేవి దుఃఖించుచుండుట విని వాల్మీకి యచ్చటికిఁ బోయి యామె సీతాదేవి యని నిర్ధరించి యిట్లు చెప్పెను.

" సీ॥ దశరథధారణీధవ కోడలవు నీవు, మహిమవి శ్రీరామమహిపునకును
జనకక్షితిపాలుని తనుజాతవున ఒతి, ప్రతల మిల్బంతి స్వాగతము ! నీకు
నీరాకహేతువు నిఖిలంబు నేయోగ, దృష్టని జూచితి శిష్టచరిత
సర్వలోకంబుల జరిగెడి ననిమెల్ల, విదితముల్ నాకు నో వెలఁది మిన్న
తే॥ మత్తపోలబ్ధచాక్షుషమహిమఁజేసి, కంటి, నీయందుఁ బాపముకుండునైన
గలుగనేరదు భీతిల్ల వలపు తల్లి, యుంపుమీ యిందు నీమది నుదిలగొనకు.

ఉత్తర. ౧౦౩౦ ప.

అని యమ్మహార్షి కనుప్రొద్దులనుండు నింపుచూలాలిని మునిపత్నుల కప్పగించెను. ఆమెకుఁ గుశలవులను నిరువు రమడలు కొమరులుపుట్టిరి. ఆరాత్రి శత్రుఘ్నుఁడు లవణాసురుఁ జంప మధురకుఁ బోవుచు వాల్మీకాశ్రమంబునఁ దిగియుండెను. ఉత్తరాదిసు పండ్రెండు సంవత్సరములు సీతాదేవి వాల్మీకాశ్రమున నుండెను.

"అంతటి మహాపతివ్రత కట్టి నిష్కారణనింద యు, నట్టికష్టము వచ్చుటయుఁ గరుణామయుఁడైన యమ్మహర్షి కేమియు సరిపడక, యీమె కపకీర్తి యేవిధమునఁ బోవును? ఆమెసత్కీర్తి లోకమున నెట్లు నిలుచును? ఇంతటి శీలవతియే

యిట్లు లపవాదహతమయ్యేనేని యిక లోకములోఁ బాతివ్రత్య మేమి నిలుచు
ను? పతివ్రతలెవ్వరు బాగుపడుదురు? సత్యము హతమూటకు దెలిసి తెలిసి
యెట్లు తేరకానివలెఁ చూచుచుందును? దీనికి నే నేమి ప్రతిక్రియచేయ వచ్చు
ను? ఈసీతాచరిత్రమంతయు గ్రంథముగ వ్రాయుదునా? అది కావ్యమగునే?
'కావ్యాలాపాంశ్చ వర్జయే' త్తని వేదాశాసనముగదా! వ్రాసితిని బో
లోకు లేమందురు? 'వాల్మీకి యొక ఋషిమాత్రుఁడు. దశరథునకు రామునకుఁ
బరిచితుఁడు. (ఉత్తర ౯౬ వ) ఆకారణముచే నామెపక్షము వహించి యేమే
మో వ్రాసెను ఇది యేమాత్రము ప్రమాణము' అందురు. మఱికొందఱు 'శ్రీ
రాముఁడే తనభార్యను మరల గ్రహింపఁగోరి వాల్మీకిచేఁ దన భార్య వీరపతి
వ్రత యని గ్రంథము వ్రాయించె' నందురు. ఇట్టి యభిప్రాయము ప్రబలెనేని నా
శ్రమము వ్యర్థమగుటయే గాక సీతాదేవికి మేలుసకుమా తెక్కువ కీడుచేసిన
వాఁడ నగుదును. లోకమున్నంత న్యాయ గ్రంథములు లోక మాదరింపదేని
యాశ్రమ మేల చేయవలయును? లోకమాదరింపని గ్రంథ ముండిన నేమి? మండిన
నేమి? ఒకవేళ వ్రాసితినిబో నే నాగ్రంథమున ఎల్లప్పుఁ బెట్టుకొనిపోయి యెంద
ఱి కని చదివి వినిపింతును? తేనెయున్న చోటఁ గీఁగలు సచ్చునట్లు గ్రంథసారస్య
మెఱిఁగి లోకులు తామై వచ్చి గ్రహించు గ్రంథము గ్రంథముగాని స్వగతానీ
యొక్కఁడు బోయి నీవు తిసికో నీవు తిసికో యని స్వాగతించి ఎలాగైనించి గ్రహింప
జేయు గ్రంథ మది యేమి గ్రంథము'

అటుగాక కావ్యాలాపనిషేధ మసత్కావ్యవిషయమేకదా. సీతారాము లవ
తారమూర్తులుకదా. కావున వారిచరిత్రము గ్రాహ్యమే యందునా? నాకగును
గాక. పామరలోకమున కేమి తెలియును? వారవతారమూర్తులని తెలిసియుండిన
నిట్టి ఘోరపాపవాక్యములు వారివిషయమై లోకు లుచ్చరింతురా? ఏఋషులకో
కొంగఱి కవతారరహస్యము తెలిసిన నేనిమాత్రము? పామరలోకమునుగదా
నేను నమ్మించి చక్కఁ బఱుపవలయును. కావున నేను న్యాయసిద్ధ మహర్షులు
విజ్ఞులు సత్య మని యనుగ్రహింపవలయును. పామరులు సత్య మని గ్రహింపవల
యును. అప్పుడు నాశ్రమము సఫలము.

అవతారరహస్యము నేను బయలుపఱుపవచ్చునో రాదో? ఋషులు నాచర్య
నామోదింతురో గుణమోదింపరో? అవతారరహస్యము దెలిపఱుపక సీతా
రామచరిత్ర మెట్లు న్యాయమగును? సమగ్రాభిప్రాయము లేని వ్రాయుగునా? ఏమి
లాభము? మహారాజపురుషు లెందఱు పుట్టరో యెందరు గిట్టరో? ఎట్టిమహారా
జపురుషుఁడైనను మానవుఁడు మానవుఁడే. మానవచరిత్రమా నేను వ్రాయుట.
ఛీ! అది సరికాదు. భగవంతుఁడే ధర్మసంస్థాపనార్థము - మానవుఁడై యవతరిం
చి శ్రమించె నని యాయనచరిత్రమును వ్రాసిన లోకమునకు మేలుగలదు

గాని మనుష్యుల కసాధ్యమైన భగవచ్చర్య నృసింహావతారము, వామనావతారము వంటివి చెప్పియు నేమి లాభము? వారివలె నేమను ష్యుఁడు చేసి మేలు పొందఁగలఁడు? సీతారాములో కేవల మనుష్యులవలెఁ జరించుచున్నారు. కావున వారి ననుకరించి బాగుపడుట లోకమునకు సాధ్యము కావున నున్నదున్నట్లు సర్వము చెప్పుటే ప్రశస్తకార్యము. ఇది యాలోచించు కొలఁది మిగుల దుష్కరముగాఁ దోఁచుచున్నది. ఈవిషయమున నాకు మార్గ దర్శియూ లేఁడు. దైవానుగ్రహములేక యిట్టి మహాకార్యము ఫలింపదు. నీ వీ త్రోవఁ బొమ్మని బోధించు మహానుభావుఁడు లభింపఁడాయె. ఏమిచేయుదును?"

అని యాలోచించు సమయమున ప్రస్తుపేర్కొను నారదమహర్షి యాయ నయొద్దకు వచ్చెను. అప్పుడు తనకుఁ దగినగురువు లభించెనని వాల్మీకి సంతసించి యిట్లు లాలోచించెను. సీతారాములగుఱించి చెప్పమని నేనడిగితినా యంత మాత్రమే చెప్పెను. అంతకంటె గొప్పవాఁడుండిన జెప్పనవకాశముగలుగదు. వేదములందుఁ బరతత్త్వమని చెప్పఁబడిన శ్రీరాము డీయనయా వేఱొకఁ డున్నాఁడా? భగవన్నామము జపించుచున్నానో యీ రామశబ్దవాచ్యుఁ డీరాముఁడా వేఱొకఁ డున్నాఁడా? నేఁ డెలియఁగోరునది పరతత్త్వనిర్ణయము గాని తాకికవిషయముగాదు కావున భగవంతుని యందుండు లోకోత్తరగుణములు గలవాఁ డీకాలమున నీలోకమున నెవ్వఁడని యడిగిన నట్టినాఁ డీరాముఁడే యాయెనా యీయనను గుఱించియే చెప్పును. అటుగాక మఱియొకఁడుండిన నతనినేఱుచెప్పును. అప్పు డీరాముని గుఱించి నేను శ్రమింపఁబని యుండదు. అని యాలోచించి యట్టిగుణములు గలవాఁ డెవ్వఁడని ప్రశ్నించెను. నారదుఁడాయన యభిప్రాయం బెఱింగి శ్రీ సీతారామచరిత్రము గాయత్రీసంపుటితముగ సంక్షేపముగ నుపదేశించి తాను వచ్చినకార్యము సుకరముగ నెఱటకు సంతసించి మరలిపోయి యావార్త బ్రహ్మ దేవునకెఱింగించెను. పదపడి బ్రహ్మ సుస్వస్థుని వాల్మీకిమహర్షి యం దుండఁబనిచి స్వయముగ వాల్మీకియొద్దకు విచ్చేసి నారదునివలన నుపదేశముఁగొన్నవిధముగ శ్రీమద్రామాయణము రచింపు మని యాదేశించి, సకలము సాక్షాత్కరింపను, దానిని గ్రంథరూపముగ రచించెను, శక్తి నొసంగిపోయెను. బ్రహ్మవరబలంబున వాల్మీకి వేదోపబృంహణంబుగ శ్రీమద్రామాయణమును రచింపఁదొడఁగెను. ఇయ్యది వాచ్యార్థప్రధానమై యుపమాదిభూషణయుక్తముగ, ప్రసన్నవ్యక్తప్రౌఢమై మహాకావ్యరూపంబునను నుండును. అదియును సంస్కృతభాషయం దుంటచే నీకాలమున సుబోధముగాదని కొందఱాంధ్రకవులు లోకోపకారార్థమై రామాయణములఁ దెనుఁగున రచించిరిగాని యవి కథనమాత్రము గాని స్వేచ్ఛగఁ జెప్పబడుటచే నాకాలమున కవి చాలినను నిప్పటికిఁ జాలినవి కావయ్యెను. అదియు

నుగాక శ్రీమద్రామాయణ పరనమునకు నెల్లరు యోగ్యులుగారు. కావున నర్థపూర్తికలిగి కావ్యేతిహాసగారవపాత్రమై సర్వజనపరిణీయమై ప్రామాణికమై మూలానుసారమైన రామాయణ మాంధ్రంబున నుండుట లోకోపకారకమని యోజించి యనతిసంక్షేపవిస్తరముగ యథాశక్తి మూలానుసారంబుగ నీయాంధ్రరామాయణము రచియింపఁబడియె. 'కావ్యాలాపాంశ్చవర్జయే' న్నను శాసనము ప్రాకృతమనుష్యవిషయముగాని యప్రాకృత దివ్యకారణలోకోత్తరమహాపురుషవిషయము గాదని యభిప్రాయము.

అట్టి యాంధ్రవాల్మీకిరామాయణము వెలువడిన వెంటనే కొండఱు పెద్దమనుష్యులు మిత్రులు హితులు సంస్కృతరామాయణమునకు సంస్కృతంబున వ్యాఖ్యయున్నట్లు లాంధ్ర రామాయణమున కాంధ్రమున వ్యాఖ్యానమున్నచో సంస్కృతమురాని యాంధ్రులకెల్ల నది యుపకారముగ నుండు నని బోధించిరి. మూలగ్రంథము వ్రాయుటకంటె వ్యాఖ్యానము వ్రాయుట కష్టతరము. అంతటి శక్తిచాలమియు దానికి విరామములేమియు నెఱింగియు మరల రామచరితామృతపాన మనుకూలపడియెఁగదా యని సంతోషించి యిప్పుడు కీర్తిశేషులైన నామిత్రుఁడు ఇ గోవిందాచార్యులవారితో నీవిషయము ప్రస్తావింప సంస్కృతమున నున్న విషయములు నేను తెలుఁగుచేసియిచ్చెదను విశేషవిషయములు నీవే వ్రాయుము. ఇట్లైనగ్రంథము శీఘ్రముగ సాంతమగునని కొంతగ్రంథము గోవిందరాజీయ వ్యాఖ్యానము ననుసరించి వ్రాసియిచ్చిరి. ఇది యిరువది సంవత్సరములనాఁడు ౧౯౦౯-౧౯౧౦ లోజరిగిన వృత్తాంతము. ఆయన సంస్కృత పండితుఁడు, తార్కికుఁడు. ఆయనశైలికి గ్రంథకర్తశైలికిఁ బలభేదముకలదు. కొన్నిచోటుల కవిహృదయము కనలేకతాఁబుమాఱుగ వ్రాసెను. అదిగాక యిప్పుడు విషయములు విశేషించి వ్రాయవలసివచ్చెను. ఆకారణముచే నది పర్యాప్తము గాకయ్యెను. అయినను దానిని సహాయముగనంచుకొని నూతనముగ నీవ్యాఖ్యానము వ్రాయఁదలంచితిని. ఆయన ప్రతిఫలాపేక్షచే సహాయపడినను కృతఘ్నుఁడనై యీవిషయము వాక్రుచ్చితిని.

ఈవ్యాఖ్యానము మత్సమానధర్ములకు విశేషబోధాజ్ఞానము ధర్మజ్ఞానము తత్త్వజ్ఞానము లేని స్త్రీ శూద్రాదులకుఁ దత్ప్రాయులైన యితరులకు సుబోధముగ భక్తిజనకముగ ధర్మబోధకముగ నుండవలయుననుట ప్రధమోద్దేశము. సాధ్యమగు నంతవఱకుఁ బరిభాషాపదములు తొలఁగింపఁబడినవి. అవి వ్రాయవలసినచోట వ్రాసి వెంటనే వానియర్థము వ్రాయఁబడెను. ఇతరగ్రంథపరనమందిది సహాయపడఁగలదు. ప్రతిపదార్థము వ్రాయునపుడు పద్యమునందు సులభముగ నర్థమగు పదములకు నర్థము వ్రాయఁబడదు. సమాసముల కర్థము వ్రాయునపుడు వైయాకరణశిక్ష ననుసరింపఁబడదు. ఉదా.—పుండరీకాక్షుఁ డన్నప్పు

'దేవనియక్షులు పుండరీకములవంటివో వాఁడు' అని వ్రాయక కమలములవంటి కన్నులుగలవాఁ డనిన సుబోధము అను భావముతో నిట్లే వ్రాయఁబడును. పండితులు తుమింతురుగాక. ప్రతిపద్యమునకుఁ దాత్పర్యము వ్రాయఁబడును. కొన్నిచోట్ల వ్యాఖ్యానకోలాహలములోఁ బద్యార్థమేమో యెఱుఁగుట కొంద అకుఁ గష్టముగా నుండును. వారికిది యుపకారక మగుటయేకాక తాత్పర్యము మాత్రము చదువుచుఁబోయిన నది వచనరామాయణపరనమగును. సంగ్రహ శక్తి చాలదని పండితు లాక్షేపించిన నాక్షేపింపనింకు. చదివినవారికి విషయము చక్కఁగ బోధపడవలయునను తలంపుతో నేడైనఁ జర్చింపఁబూనినపుడు విస్తర భీతిలేక విపులముగనే చర్చింపఁబడును. ఇంతయేల? ఎట్లెట్లివోట నెట్లెట్లు చెప్పిన సుబోధముగనుండునని తోఁచునో యట్లట్లవోట సట్లటిశైలియు సట్లటిరీతియు నవలంబింపఁబడును. వాక్యపటుత్వము లేదని నిందవచ్చిన రానిండు. పాఠకులు సుబోధమని సంతోషించినచో నీనిశ్రమము సఫలమని వీఁడు సంతోషించును. పూర్వవ్యాఖ్యాతల యభిప్రాయముతో నేనేకీభవించినచోట వారు వ్రాసిన ట్లే వ్రాసెదను. లేనిచోట నా యభిప్రాయమున దెలిపి యవశ్యమని తోఁచినచోట వారి యభిప్రాయమున దెలిపెదను. ఏలయన లోకమందు రుచిభేదము కలదు గదా! పూర్వవ్యాఖ్యాతల యభిప్రాయముతో నేను వేఱుపడిన స్థలములు గలవు. వానిని గ్రహించుటకు నిరాకరించుటకుఁ బాఠకులు స్వతంత్రులు. వ్యాఖ్యాతల యభిప్రాయము వ్యాఖ్యాతల యభిప్రాయమే. అది కవిహృదయమైనను గావచ్చును, గాకున్నను గాకపోవచ్చును. నాయభిప్రాయమే సరి, అదియే కవిహృదయ మని ఱొమ్ముగ్రుద్దుకొని వాపోవువాఁడను నేను గాను. వ్యాఖ్యానములు భిన్నాభిప్రాయములు గలవారు. అందేదో యొకటి కవిహృదయము గాఁగలదుగాని పరస్పర విరుద్ధములు కవిహృదయ మెట్లు గాఁగలవు? కావున నాకు సరియని తోఁచినది నేను జెప్పెదను. అభిజ్ఞులు మెచ్చి యానందింతురు. పురోభాగులు నిందించి యానందింతురు. వీఁడు రెంటికి నానందించును.

ఈ వ్యాఖ్యానమునెపమున నొకమతము ఖండింపవలయు ననికాని, మఱియొక దాని నుద్ధరింపవలయు ననికాని, యొక దేవతను గొండాడి గూర్చుండఁబెట్టి మఱియొక దేవతను గ్రిందఁద్రోయవలయు ననికాని యీ వ్యాఖ్యాత యభిప్రాయముగాదు. గ్రంథమునన్నది చెప్పుటే వీని కార్యము. స్వానుష్ఠానముచే నుభయలోకసాధకధర్మములను లోకుల కండఱకు సన్నివర్ణాశ్రమములవారికి నుపదేశింపఁబూనినది శ్రీరామావతారము. ఇదియే సరియైన ధర్మసంస్థాపనము. ఈ యుభయవిధార్థములు పాఠకులకు మనస్సున నాటఁ దేటతెల్లము చేయవలయుననియే వ్యాఖ్యాతయభిప్రాయము. భగవత్తత్త్వము తర్కభేద్యముగాదు దాని కదియే ప్రమాణము. కావున రామాయణ మందలి ధర్మముల స్థాపింప

వేఱొండు ప్రమాణములనుగోరుట సూర్యుని జూపుటకు దివిటీయెత్తినట్లు. పరిమళయుక్తమైన కమలమును గ్రోతులు చించి చెండాడును. రసికులు శిరసావహించి యానందింతురు తుమ్మెదలు దానియందలి తేనె త్రాగును. అట్టులే కుత్సితతార్కికులు రామాయణమును జింపి పాఱవేయనిండు. భక్తులు దానియందలి దివ్యామృతరసమును గ్రోలి యానందింతురు.

పూర్వవ్యాఖ్యాతలు వ్రాసిన విషయములు విశేషించి గ్రహించినను వారు సూచింపని కొన్ని విశేషము లిందుఁ గలవు. అంతమాత్రమున నిది పర్యాప్తమని చెప్పసాహసింపను. ఒకఁడు సముద్రమున మునిఁగి యాపిరిపట్టఁగూడినంతనేపుండి దొరికిన న్నిముత్యములు తీసికొని రాఁగానే సముద్రమున నిఁక ముత్యములు లేవనవచ్చునా? గ్రంథ మెట్లున్నను నెవరి యభిప్రాయ మెట్లున్నను నీ గ్రంథరచన సర్వదేశదశాకాలములందు నీ వ్యాఖ్యాతకు నిరంతర నిరంతరాయ శ్రీ సీతారామస్మరణమున కుత్తమసాధనమైనది. అంత్యకాలమున నీ ఘటము తరించుట కిది చాలును. ఇతరవిచారములు పేని కేల?

కొందఱు 'తనకృతికిఁ దాను వ్యాఖ్యానముప్రాయుట తనతనయతోఁ దాను సంగమించుటవంటి' దని నిరాకరణజల్పుల వదరుదురు. ఉపమానోపమేయములకుఁ బోలికయే లేదు. అదియునుగాక అప్పయదీక్షితులవారు తమ వరదరాజస్తవమున గ్రంథమునకుఁ దామే వ్యాఖ్యానము రచించిరి. "శ్లో॥ అభివంద్యచంద్రశేఖరి మాద్యం గౌరీసఖం పరంజ్యోతిః। వ్యాకుర్వే స్వేన కృతాం గూఢార్థాం వరదరాజస్తుతిం" కాశీ లక్ష్మణశాస్త్రిగారు గురువంశకావ్యము రచించి "శ్లో॥ స్వకీయగురువంశస్య, వ్యాఖ్యా లక్ష్మణశాస్త్రిణా। సంక్షేపేణ సతాం ప్రీత్యై క్రియతే భావబోధినీ." అని దానికిఁ దామే భావబోధిని యను వ్యాఖ్య రచించిరి.

పండితులగువారు కవియుద్దేశించినవానికంటె విశేషార్థములు చెప్పఁగలరు. ఇట్టివారు వంద్యులే. వారి కిది ప్రతిపదికమగును గాక.

ఈ గ్రంథరచనకుఁ గారణము హితబోధము శిరసావహించి యాంగ్లలోక సేవచేయవలయునను తలంపు. ఇది మీఁదఁ జెప్పఁబడెను.

2. శ్రీకృష్ణభగవానుఁ డవతారప్రయోజనమును "శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచదుష్కృతామ్। ధర్మసంస్థాపనార్థాయ, సంభవామి యుగే యుగే" అనఁగా సాధురక్షణము- దుష్టశిక్షణము - ధర్మసంస్థాపనము చేయుటకుఁ గాను నేను యుగయుగమున నవతరించుచుందును, అనిచెప్పెను. రామాయణమున మొదటి రెండు స్పష్టముగఁ గానవచ్చుచున్నవి. వీనినిగుఱించి పూర్వవ్యాఖ్యాతలు విశేషించి వ్రాసియున్నారు. కారణ మేమోకాని మూఁడవదాని కీయవలసినంత ప్రాముఖ్యమిచ్చినవారు గారైరి.

ధర్మము రెండువిధములు. 1 సామాన్యధర్మము, 2 విశేషధర్మము. శాస్త్రీయ సదాచారము సామాన్యధర్మము. కేవలమోక్షధర్మము విశేషధర్మము. మొదటిది ప్రథమసోపానము. రెండవది ద్వితీయసోపానము. మొదటిది లేకుండిన రెండవది దురారోహము.

శ్లో॥ అవిప్లవాయ ధర్మాణాం, పాలనాయ కులస్యచ,
సంగ్రహాయచ లోకానాం, మర్యాదాస్థాపనాయచ,
ప్రియాయ మమవిష్ణోశ్చ, దేవదేవస్యశార్ఙ్గిణ.
మనీషీ నైదికాచారం, మనసాపి నలంఘయేత్॥

ధర్మమును కుప్రవృత్తము రాకుండుటకును, కులరక్షణార్థముగను, లోకమును బాగుచేయుటకును, మర్యాద (కట్టుబాటు) స్థాపించుటకును, నాయొక్కయు దేవదేవుడు విష్ణువు ప్రీతినిమిత్తము బుద్ధిమంతుడు నైదికాచారమును మనస్సునందైన నుల్లంఘింపరాదు. ఏలా 'శ్రుతిస్మృతిర్మమైవాజ్ఞా' శ్రుతియు స్మృతులు నాయాజ్ఞాస్వరూపములు అనికదా భగవద్వచనము. రాజా! నీయందు నాకుభక్తియే కాని నీయాజ్ఞాతిక్రమము నేను సడవ ననుట యెట్లదో నేను భగవదభక్తుడను భాగవతుడనేకాని సదాచారమును వర్తింపజాల ననుట యట్లది. "శ్లో॥ ఆగమానాంహి సర్వేషా, మాచారశ్శ్రేష్ఠ ఉచ్యతే। ఆచారప్రభవోధర్మ, ధర్మాదాయుర్వివర్ధతే॥ 'ధర్మస్య ప్రభు రచ్యుతః,' అన్నివేదములలో నాచారమే శ్రేష్ఠమని చెప్పబడెను. ధర్మమాచారమువలనఁ గలిగినది. ధర్మమునకుఁ బ్రభువు విష్ణువు అని యుండుటచేఁ దనశ్రేయస్సు కోరుకొనువాఁడు సదాచారసంపన్నుఁడు కావలయును. ఆచార మనఁగాఁ జక్కని నడవడి. దీనియందు స్థిరుఁడై నైదానికి యత్నింపవలెను. ధర్మసంస్థాపనార్థమని వ్యవస్థలేక చెప్పుటచే రెండుధర్ములు గ్రాహ్యములు. శ్రీమద్రామాయణమున నీరెండుధర్ములు విపులముగ నాచరణరూపమున విశదీకరింపఁబడినవనియే యీవ్యాఖ్యాత యభిప్రాయము.

ఎట్లు విశదీకరింపఁబడెను? శ్రీరామాదుల స్వానుష్ఠానముచే. కావున శ్రీరామచంద్రమూర్తిని ధర్మాచార్యుఁడనుట యెంతయుఁదగియున్నది. శాస్త్రములు చదివియాచరింపఁగా నుపదేశించి యగుపఱుపఁబడినట్లు చేయువాఁడుగదా యాచార్యుఁడు. శ్రీరామచంద్రమూర్తియందు నీమూఁడుగుణములు సంపూర్ణముగఁ బర్యాప్తమునైయున్నవి. శ్రీరామచంద్రమూర్తి ధర్మమూర్తియని శ్రీమద్రామాయణమే నిరూపించుచున్నది.

తరులదొల్ల వాల్మీకి ప్రశ్నించుటయందే ధర్మజ్ఞుఁడెవ్వఁడు? అనుటతో సంతుష్టిలేక "సంతతానుష్ఠితచారిత్రుఁడెవ్వఁడు? కృతనిష్ఠుఁడెవ్వ"ఁడని ప్రశ్నించెను. ప్రత్యుత్తర మిచ్చుటయందు నారదుఁడు శాస్త్రధర్మవిదుఁడు, ధర్మగంధ

టుండు, నిజధర్మరక్షణుండు, అపరధర్మనియంత్రివాడు అనికదా చెప్పెను. ఇట్లులే కదా అరణ్యకాండమందు "రామో విగ్రహవాన్ ధర్మ" యని మారీచుడును, రాముడు రూపమెత్తిన ధర్మము అనియు "యస్మిన్నచలతే ధర్మో, యో ధర్మం నాతివర్తతే" యెవనియందు ధర్మము చలింపదో, యెవడు ధర్మము నతిక్రమింపడో, యని యుద్ధకాండమున శుకుడనుగు "చాతుర్వర్ణ్యంచ లోకేస్మిన్, స్వేస్వే ధర్మేనియోక్ష్యతి" నాలుగువర్ణంబుల జనములఁ దమతమ ధర్మ మందు నిలుపుఁ దలఁగకుండ ననినారదుఁడును "విద్ధిమాం ఋషిభిస్తుల్యం కేవలం ధర్మమాస్థితమ్" 'అతులితసత్యధర్మనియమైకరతిం జరియించు సంయమివ్రతులతోడ సాటి నని బాగుగ నిల్పుము దేవి నీమర్మ' అని శ్రీరామచంద్రమూర్తియు "ధర్మాత్మా సత్యసంధశ్చ, రామో దాశరథిర్యది" సాధర్మాత్ముడును సత్యసంధుడేని రామచంద్రుండు దశరథరాజసుతుఁడు అని లక్ష్మణుడును "లోకానాం త్వం పరో ధర్మ" యని బ్రహ్మయుఁ జెప్పిరి. ఈ వాక్యములవలన శ్రీరామచంద్రమూర్తి ధర్మాత్ముడు, ధర్మనిష్ఠుడు, ధర్మమూర్తి, ధర్మోపస్థానపరుడు, ధర్మస్థాపకుఁ డని స్పష్టమగుచున్నది.

'ఆచినోతిహ శాస్త్రార్థా | నాచారే స్థాపయ త్యపి
స్వయ మాచరతే యస్మా | త్తస్మా దాచార్య ఉచ్యతే.'

ఇట్టి యాచార్యుఁడు శ్రీరామచంద్రమూర్తిగాక మఱి యెవ్వఁడు?

కావున శ్రీరామచంద్రమూర్తి ధర్మాచార్యత్వమునకుఁ బ్రాముఖ్య మీయని వ్యాఖ్యానము పర్యాప్తము గా దని వీరి యభిప్రాయము.

'శ్రీరామచంద్రమూర్తి ధర్మాత్ములరక్షించెను, దురాత్ములఁ శిక్షించెను' అని మనముబుసుపోకకుఁ జెప్పుచుండిన లాభములేదు. ధర్మాత్ము లనఁబడినవారే ధర్మమున వర్తించుటచే రక్షింపఁబడిరి. దురాత్ములే యధర్మమున వర్తించుటచే శిక్షింపఁబడిరి. ధర్మాధర్ములు మనకుఁ దెలియువిధ మెట్లు? అని విచారపడవలసిన కారణము లేదు. శ్రీ సీతారామలక్ష్మణభరతశత్రుఘ్నవిభీషణహనుమదాదులచర్యలు ధర్మమార్గము నిరూపించుచున్నవి. రావణాదిరాక్షసులయుఁ, కైకేయీమంథరాదులయుఁ జర్య లధర్మమార్గమును నిరూపించుచున్నవి.

ఓయీ! శాస్త్రోక్తమైన చర్యగదా ధర్మము. శ్రీసీతారామచంద్రమూర్తు లచర్యలు ధర్మయుక్తములని నాకు శాస్త్రజ్ఞానముండినఁగదా తెలిసి యాప్రకారము వర్తింతును. ధర్మాధర్మలక్షణజ్ఞానము శాస్త్రములవలన నాకు లభించెనేని శ్రీసీతారామాదులచరిత్రములతో నాకేమి పని? నాకు శాస్త్రజ్ఞానము లేదాయెనా వారు ధర్మచరిత్రులను విశ్వాసము నాకెట్లుగల్గును? కావున నాకు శాస్త్రజ్ఞానముండినను లేకుండినను శ్రీమద్రామాయణపఠనము వ్యర్థమేకదా? యని యడుగ

వచ్చును. లోకమున లక్ష్యైకచక్షుష్కులని లక్ష్యైకచక్షుష్కులని యిరుదెగలవారు గలరు. మొదటివారు శాస్త్రజ్ఞానము పరిపూర్ణముగ సంపాదించి ప్రతికార్యము దానినను సరించి యున్నదా లేదా యని పరిశోధించువారు. రెండవవారు పూర్వపుమహాత్ములీ ప్రకార మాచరించిరి. కావున నే నట్టులే యాచరించెద ననువారు. వీరికి శాస్త్రజ్ఞానముతోఁబనిలేదు. తల్లిదండ్రుల ననుకరించుబిడ్డలు - గురువులననుకరించుశిష్యులీతెగలోఁ జేరినవారు. శాస్త్రజ్ఞానము వెనుక నెప్పుడో వచ్చినదానీ, రాకున్న రాకపోనీ, విచారములేదు. జననీజనకులు, గురువులు ధర్మాత్ములై నిర్దుష్టులైయుండవలయును. లేకుండిన వారిననుకరించువారు చెడుదురు.

సాధువులమార్గము ననుసరించి పోవువానికి దృఢవిశ్వాసబలంబున సందేహములు రావుగాని శాస్త్రజ్ఞానముమాత్రముగలవానికి నాచరణమందు సందేహములు రాకమానవు. ఇట్టివారండఱు శ్రీరామునొద్దకు వచ్చి తమసందేహములు దీర్చుకొనఁజుండిరని రామాయణమునఁ గలదు. శ్రీరామావతారోద్దేశమిదియే. స్వతఃప్రమాణమైన రామాయణమునఁ జెప్పఁబడిన ధర్మాధర్మములకుఁ బ్రత్యేకప్రమాణము లనావశ్యకములైనను గొండఱు సంతుష్టికై కొంతవఱకు ధర్మశాస్త్రవాక్యములు ధర్మకూటానసారముగ ననువదింపఁబడును. దానివలన ధర్మశాస్త్రవాక్యములకు శ్రీరామాదులయనుష్ఠానమునకుఁ బోలిక చూచుకొని రామాయణమునఁ జెప్పఁబడినవన్నియు సప్రమాణములని విశ్వాసము సంపాదించుకొనవచ్చును. ఈవిధముగ నుభయవిధ ధర్మానుష్ఠానమును రామాయణమువలన నేర్చుకొనవలయునుగాని వానిపలకుఁ దోఁక తలయందుండెనా మొలయందుండెనా, మొలయందుండిన నెట్లు వస్త్రములు కట్టుకొనిరి? యని యిట్టి సందేహములచేఁ బెఱుకులాడుచుండరాదు. రామాయణమువలన నేర్చుకొనవలసిన వివి కావు.

కృతయుగంబున నందఱు జ్ఞానసంపన్నులే. అప్పు డొకరినొకరు దోఁచిపఁబనిలేదు. త్రేతాయుగమున నొకపాదము ధర్మము లుప్తము. కావున పాతిక భాగము ధర్మజ్ఞానము లుప్తము. కావున శాస్త్రజ్ఞులకు సందేహము లంకురింపఁజొచ్చెను. అయినను వారిస్థితి యొకరు శాస్త్రీయమార్గమున వర్తించిరేని దానిని జూచి శాస్త్రముతో దానిని బోల్చి శాస్త్రార్థమిదిగదా యని నిశ్చయించుకొనఁజాలియుండిరి. ఇట్టిదశయందు శ్రీరామచంద్రమూర్తి యుపదేశముపని పెట్టికొన్నవాఁడు కాఁడు. ద్వాపరయుగము రాఁగా ధర్మము రెండుభాగములు నశించెను. ద్వాపరశబ్దమునకే సందేహమని యర్థము. కావున వారిమనస్థితి 'పెద్దలనడవడి సరియా? నానడవడి సరియా?' యని సందేహించునదియై యుండెను. ధర్మాధర్మములు సమానబలము గలవైనప్పు డిది ధర్మ మని యిది యధర్మ మని తెలిసినవా డొకఁడు నోరుతెఱచి చెప్పవలసివచ్చెను. ఇది కృష్ణావతార

ప్రయోజనము. ఈ కారణముచే భగవద్గీత యుద్ధవగీత జన్మింపఁ గారణమయ్యెను. ఇది కలికాలము. కలియనఁగా గలహము. ఇప్పు డా రామమూర్తి యా కృష్ణమూర్తి యవతరించి వచ్చినను బవిసి యూర్చుకొని పోవలసివచ్చును. నీవు చెప్పునది యేమి? నేను వినునది యేమి? నాకుఁ జెప్పుటకు నీ వెవ్వఁడ వని మనవారు కొట్టఁబోదురు. వీరిని జక్కఁబెట్టవలసినది కర్త్యవ తారమే. కావున శ్రీరామావతార మనుష్ఠానావతారము. శ్రీకృష్ణావతార ముపదేశావతారము. శ్రీరామచంద్రమూర్తియనుష్ఠానముచే దేనిని ధర్మ మని నిరూపించెనో దానినే శ్రీకృష్ణమూర్తి యుపదేశముచే స్థాపించెను. కావున శ్రీమద్రామాయణము లక్ష్యగ్రంథము. భగవద్గీత లక్షణగ్రంథము. ఈ రెండు గ్రంథముల నెఱిఁగినవాఁడు కింకర్తవ్యతామూఢుఁడు కాఁజాలఁడు. తక్కిన శాస్త్రములు చదివినను జదువకున్నను లోపములేదు. ఈ రెండువిషయములు భగవద్గీతకు రామాయణమునకుఁ గల సామరస్యము. శ్రీసీతారామాదుల చర్యల వలన మన మెఱుంగవలసిన ధర్మము విశదీకరింప నీవ్యాఖ్యానము శ్రమింపఁగలదు. ఇది గొప్పపండితులకు సాధ్యమగుకార్యము. అట్టిదాని నెట్టిసహాయములేని యీయల్పజ్ఞుఁడు పూనుకొనుట పరిహాసాస్పదమే.

చ॥ నిరుపహతిస్థలంబు, రమణీప్రియదూతిక తెచ్చియిచ్చుక
ప్పురవిడె, మాత్మ కింపయిన భోజన, ముయ్యెలమంచ, మొప్పు త
ప్పరయు రసజ్ఞు, లూహ తెలియంగల లేఖకపారకోత్తముల్
దొరకినఁగాక యూరక కృతుల్ రచియింపు మటన్న శక్యమే.

వీనియం దొక్కటియైనను వీనికి లేదు. కార్యవిఘ్నకరములగు ప్రతికూలప్రారబ్ధములు మెండు. కాలమా సమీపించుచున్నది. కావున శీఘ్రముగా ముగింప వలసియున్నది. ఇట్టిస్థితిలోఁ జేయు మహాకృతియం దెన్నియో లోపము లుండును. అది యేమి దైవతంత్రమో ఆదినుండి యింతవఱకు మారుమానిసి సాహాయ్యములేకయే యిన్నికృతులు రచింపవలసివచ్చెను.

అయిన నగునగాక. వాసుదాసుఁ డొంటిమిట్ట చేరుటకుముం దాగ్రామ మందలి పెద్దమనుష్యులు సభదీరి స్వామి యయ్యాలవీటకు గొలుసులు దెప్పింప వలయు ననిచందాలువేయఁబూనుకొనిరి. చేతినిండఁ గాకితములు - బుద్ధినిండ మసి యినుపముక్కకలము పూని యగ్రాసనాధిపతిగారు సభ నలంకరించిరి. కాని - పేరు వ్రాసినవాఁడు, అంకెవేసినవాఁడు లేఁడాయె. పేరంటాండ్రకదా నీవు పాడు నీవు పాడు మన్నట్లు వీరును నీవు నీవని కాలక్షేపము చేయుచుండిరి. కాలుగంట యయినను 'హరిఁ ఓ' మ్మని యంకెవేసినవాఁడు లేఁడాయెను. అప్పు డచ్చటికి నొక పంచముఁడు వచ్చియుండి వీరు పడుపాటులు చూచి యయ్యో

లారా! యీ మాలవానిధనము స్వామికిఁ బనికివచ్చునా యనెను. దాని కేమి యాక్షేప మని సభ్యు లనిరి అప్పైన నాచందా రు ౧౦-౦-౦ లు వేసికొనుఁడు, ఇప్పుడే తెచ్చియిచ్చెద ననెను. అమాట వాఁడనఁగానే యీ పెద్దమనుష్యుల ముఖమునఁ గాటువేసిన నెత్తురులేదు. గూపాయ వేయుదమూ అర్థము వేయుదమూ యని యాలోచించు పెద్దమనుష్యులకు గుండెలలో రాయిపడెను. మాల వాఁడు రు ౧౦-౦-౦ లు వేసినప్పుడు దానికిఁ దక్కువవేయుట యవమానమని వారు సగ్గిసముగ్గిసలైరి. సస్మూజ్ఞానీఫ్వజుఁడైన యీ వ్యాఖ్యాతయు మాలదాసుఁడే. స్పర్థచేనైన నీవ్యాఖ్యానమునకు మించిన వ్యాఖ్యానమును పండితుఁడగువాఁడు వ్రాయునుగాక! వాని కిది మార్గదర్శియగునుగాక! గోడ నిర్మించినఁ జిత్తరువు వ్రాయువారెంతటో యుందు రనియే యీ వ్యాఖ్యాన యత్నిలాష.

సామాన్యధర్మవిషయమున శ్రీమద్రామాయణమునకు వ్యాఖ్యానమే శ్రీ మహాభారతము. మోక్షధర్మవిషయమున శ్రీ భాగవతము వ్యాఖ్యానము. ఈగ్రంథము సాంతమగునటుకు నీ వ్యాఖ్యాతకు నారోగ్యము - నాయుష్యము నిచ్చి శ్రీరామచంద్రమూర్తి తనయెద్దకు రప్పని పిలువరాఁడేని యథాశక్తి పైవిషయములందు విశదీకరింపఁబడును. లోపములను మహాజనులు క్షమించి బోధింతురుగాక యని యీ దాసుఁడు ప్రార్థించుచున్నాఁడు.

యత్ర రామో భయం నాస్తి, నాస్తి తత్ర పరాభవః.

శ్రీసీతారామప్రసాదసిద్ధి రస్తు.

గ్రంథారంభము

౧ సర్గము. వాల్మీకునకు నారదుఁడు రామాయణ ముపదేశించుట

కం॥ తపమున స్వాధ్యాయంబున, నిపుణుని వాగ్విద్వరేణ్యు ♦ నిఖిలమునిజనా
ధిపు నారదుసంప్రశ్నము, తపస్వి వాల్మీకి యిట్లు ♦ తమిఁ గావించెన్. ౧౯

అన్వయక్రమము.

తపమున స్వాధ్యాయమున నిపుణుని, వాగ్విద్వరేణ్యుని, నిఖిలమునిజనాధిపుని, దపస్వి యగు వాల్మీకి తమి నిట్లు సంప్రశ్నించెను.

"ఆచార్యాద్ధైవవిద్యావిహితా సాధిష్ఠం ప్రాపత్. ఆచార్యవాక్ పురుషోవేద" గురూపదేశమున నెఱిఁగిన విద్యయే శ్రేష్ఠమైనది. కావున నాచార్యు నాశ్రయించిన పురుషుఁడే వేదాంతమును జక్కఁగ నెఱిఁగినవాఁ డగును. ఆచార్యునకు నాచార్యలక్షణపూర్తియు నుండవలయును. కావున నారదునికి నాచార్యలక్షణపూర్తి కలదని (1) తపమున స్వాధ్యాయంబున నిపుణుని (2) వాగ్విద్వరేణ్యుఁ (3) నిఖిలమునిజనాధిపుఁ (4) నారదుఁ - అను నాలుగు ద్వితీయాంతంబులచేఁ దెలుపఁబడెను. "రజస్తమోభ్యాం నిర్ముక్తా, స్తథా ష్ణనబలేన యే, ఆప్తా శ్శిష్టా స్తు ఏవోక్తా, స్తేషాం వాక్య మసంశయమ్" రజోగుణమునకుఁ దమోగుణమునకు నశించుటకై తథా ష్ణనబలముచే నాప్తులు శిష్టులు నగువారు చెప్పెడు వాక్యము నిస్సందేహముగ గ్రహింపవలయును అని గురువుల లక్షణ ముండుటచే నట్టిగురువులను గావ్యాది నతించి వారికి నమస్కరించియే కావ్యారంభము చేయవలయు ననియు నదియే మంగళకరమనియుఁ దెలుపుటకై తపమున స్వాధ్యాయంబున నిరతుని నని తొలుతనే నారదగుణవిశేషము చెప్పఁబడెను. ఏ విశేషకార్యమైనను దేవతానుస్తుతిపూర్వకముగఁ జేయవలయును.

పదార్థము.

తపమున స్వాధ్యాయంబున్ - తపము=ఇంద్రియనిగ్రహము స్వాధ్యాయము=వేదము - తపమునకు స్వాధ్యాయమునకు, నిపుణుని = విశేషాశక్తివలనఁ గలిగిన యభ్యాసముచే బుద్ధిబలమును నేర్పులవలనను ఇట్టి మహత్వము గలుగుటకు సద్వసామర్థ్యమున దెలుపుచున్నది. "యద్దుస్తరం యద్దురాపం, యద్దుర్గం యచ్చ దుష్కరమ్ । తత్సర్వం తపసా సాధ్యం, తపోహి దురతిక్రమమ్" - మనువు. దాఁటరానిది పొందరానిది దుర్గమైనది చేయఁ గష్టమైనది యీ యన్నియుఁ దపస్సుచే సాధ్యములు. తపము దురతిక్రమముగదా యని యర్థము. స్వాధ్యా

యమునందు నిపుణుఁ డనుటచే నేది చెప్పినను వేదోక్తము ననుసరించియే యుండు నని యభిప్రాయము; వాగ్విత్ = పండితులయందు; వరేణ్యుఁ = శ్రేష్ఠుని; నిఖిలమునిజనాధిపుఁ = సమస్తమైన మునులసమూహమందు నధికుఁ డైనవానిని - ఇట్లు చెప్పుటచే నతీంద్రియాభిజ్ఞుఁ డని సూచితము, నారదుఁ = నారదమహర్షిని, తమిఁ = ప్రీతితో - అక్కఱతో, తపస్వియగు వాల్మీకి, ఇట్లు = ఈక్రిందఁ జెప్పఁబోవువిధముగ, సంప్రశ్నము = చక్కని యర్థవంత మైన ప్రశ్నమున, కావించెఁ = చేసెను (అడిగెను).

తా త్ప ర్య ము .

వేదాధ్యయనమున సంపన్నుఁడును, వేదాంతవేత్తయు, బ్రహ్మజ్ఞాననిష్ఠుం డును, జపపరుండును, వేదాంగములయిన వ్యాకరణాదుల నెఱింగినవాఁడును, భక్త్యతిశయముచే సరస్వతీపుత్రులయినమరీచ్యాదులందు శ్రేష్ఠుండును, అజ్ఞానముఁ దొలఁగించి జ్ఞానముకలిగించి పరమాత్మస్వరూపమును బోధించువాఁడున, యోగవేత్తలలో ముఖ్యుండును నగు నారదమహర్షిం జూచి భగవద్విషయ మును బోధింప యోగ్యుఁడగు గురువు దొరకకపోయెనే యను నిర్వేదముతోఁ దపించి శుష్కించినవాఁడును మననశీలుఁడును తపశ్శాలియు నగు వాల్మీకి సాష్టాంగనమస్కారపూర్వకముగ నిట్లు చక్కఁగఁ బ్రశ్నించెను.

తపమున స్వాధ్యాయంబున నిపుణుని నను విశేషణ మాచార్యునందు ముఖ్యముగ నుండవలసిన గుణసంపత్తిని దెలుపును. అదెట్లన.—తపము - చాం ద్రాయణాదివ్రతము, స్వాధ్యాయము ఇవిరెండును బ్రాహ్మణునికి నావశ్యకములు గావున నందుఁ దొలుతఁ జెప్పఁబడెను. "శ్లో॥ తపోవిద్యాచ విప్రస్య, నిశ్రేయస కరం పరమ్। తపసా కల్మషం హంతి, విద్యయా మృత మశ్నుతే." "అ॥వె॥ ధారిణీ సురునకుఁ దపము విద్యయు రెండు । ముక్తిదంబులగుచు మొనయు చుండు." —భార॥ తప మనఁబడు చాంద్రాయణములోనగు వ్రతములును వాని ననుష్ఠించుటచే లభించిన విద్య వేదము. ఈరెండు బ్రాహ్మణునకు మోక్షకార ణములు. తపస్సుచే జ్ఞానవిరోధులగు పాపములను జంపుచున్నాఁడు. అప్పుడు మనస్సు నిర్మల మగును. ద్వి॥ దానంబు యజ్ఞంబు తపము మనీషి,మానవోత్తమ! చేయు మఱి పావనునిగ॥ ద్వి. భ. గీ. ౧౮ అ. ఇట్లు మనస్సు నిర్మలమై ముఱికి కడిగిన యద్దమువలెఁ గాఁగా జ్ఞానమునకు వికాసము కలుగ నారంభించును. వేద పరనముచే జ్ఞానమును సంపాదించినాఁడు. కావున నారదుఁడు తపశ్శీలుఁడనియు వేదాధ్యయనసంపన్నుఁడనియు నేర్పడుచున్నది.

'తప - ఆలోచనే' ఆలోచనార్థకమగు 'తప్' అను ధాతువుచే నిష్పన్నమైన తపశ్శబ్దము ఆలోచన యను నర్థముగలదియు నగును. ఈ యర్థమును శ్రుతియుఁ

జెప్పను. "యస్య జ్ఞానమయం తపః" ఎవనికిఁ దపస్సు జ్ఞానమయమో యనుటచేఁ బర బ్రహ్మమునకును జ్ఞానరూపమగు తపస్సుగలదు. ఆజ్ఞానము యోగరూపము. "స్వాధ్యాయా ద్యోగమాసీత, యోగా త్స్వాధ్యాయమావసేత్, స్వాధ్యాయ యోగసంపత్త్యా, గమిష్యతి పరాంగతిమ్" లనఁగా స్వాధ్యాయాత్ = ఆచార్యు నివలనఁ జక్కఁగ గ్రహించిన వేదమువలన, యోగ = భక్తియోగమునందు, ఆసీత = స్థిరుఁడై యుండవలయును. అనఁగా సన్నఁపవలయును. అనఁగా భక్తినిగలిగింపని వేదాధ్యయనము ప్రశస్తముగాదని భావము. యోగాత్ = ఇట్టిభక్తియోగమువలన, స్వాధ్యాయమ్ = వేదమునందు, అవసేత్, = స్థిరుఁడై యుండవలయును. అనఁగా వేదాధ్యయనము భక్తితోఁ జేయవలయును. ఇట్లు యోగవేదములసంపత్తిచే, పరాంగతిమ్ = పరమపదమును, మనుష్యుఁడు, గమిష్యతి = పొందఁగలఁడు.'వేదాధ్యయనముచే యోగమును, యోగముచే వేదాధ్యయనమును సంపాదింపవలయును. ఇట్లు పరస్పరసహాయములైన వేదయోగములు గలవాఁడు ముక్తుఁడగును.' అను శాస్త్రముచొప్పున నారదుఁడు వేదమును భక్తియోగమును రెంటిని గలవాఁ డని యెఱ్ఱిఁడను. "తపోహి స్వాధ్యాయః" తపస్సు వేదమే యను శ్రుతివచనంబు గలదు. కావునఁ దపమనఁగా వేదమనియుఁ జెప్పనగును. స్వాధ్యాయమనఁగా జపము 'స్వాధ్యాయో వేదజపయోః॥ స్వాధ్యాయపదము వేదజపములకు వాచకము' అని ప్రమాణము. "స్వాధ్యాయాన్మాప్రమదః" వేదాధ్యయనమువలననుగ్రత్తపడకుము. "వేదమేవ జపే న్నిత్యమ్" ఎల్లపుడు వేదమునే జపింపవలయును. అను శాస్త్రరీతిని వేదమునేసదా జపించువాఁడనియు నర్థము తపము = వ్యాకరణము, 'అసన్న బ్రహ్మణస్తస్య తపసా ముత్తమం తప ।ప్రథమం ఛందసా మంగ మాహుర్వ్యాకరణం బుధా,'॥ వేదాంగములలోఁ బ్రథమమగు వ్యాకరణము బ్రహ్మానుగ్రహసంపాదకమగు నుత్తమతపము, అని వాక్యపదీయంబునఁగలదు. ఈ తపశ్శబ్ద మీ యర్థమున సకలవేదాంగముల సూచించును. దీనిచే సాంగముగ వేద మధ్యయనము చేసినవాఁ డని యెఱ్ఱిఁడుచున్నది. ఈ సమస్తనిర్వాహములచేతను నారదునికి వేదాధ్యయనసంపత్తి చెప్పఁబడెను.

తప మనఁగా నాలోచన. అనఁగా ధ్యానము. దానియొక్క స్వాధ్యాయమనుటచే ధారణ చెప్పఁబడెను. దానియందు నిపుణుని సనుటచే సమాధి చెప్పఁబడెను. దీనిచేసి సంయమమును శక్తి చెప్పఁబడెను. 'తపస్స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని క్రియాయోగ' యని పాతంజలిసూత్రము (౨.౧) ఇందుఁ దపము స్వాధ్యాయము చెప్పఁబడెను. నారదశబ్దముచే నీశ్వరప్రణిధానము చెప్పఁబడెను. దీనివలన నష్టాంగయోగసిద్ధిగలఁవాఁ డని యర్థము.

తపశ్శబ్దము పరబ్రహ్మవాచకము. కావున నీ దపస్స్వాధ్యాయనిపుణు ననఁగాఁ బరబ్రహ్మమును ధ్యానించుటయందు సమర్థుని నని యర్థము.

ఎన్ని వేదములు వల్లించినను వానియర్థము గ్రహించినను భగవచ్చింతన లేకున్న వ్యర్థముగదా. 'త్రైగుణ్యవిషయా వేదానిస్త్రైగుణ్యో భవార్జున.భ.గీ.౨-౪౫ వేదముల్ త్రైగుణ్యవిషయములుగాన నాదని స్త్రైగుణ్యుఁడగుచు, నిర్ద్వంద్వుఁడగుచు నిత్యంబు మొగిని యోగక్షేమములను దృజించి యగుమయాత్మస్వరూపాన్వేషణార్థి" వని కలదు. కావున నారదుఁడు గుణాతీతుఁడైన మహాయోగియు భక్తుఁడు నని తెలియనయ్యె. "ఋతంతప, స్సత్యంతప, శ్శ్రుతంతప, శ్శాంతంతపో, దమస్తప, శ్శమస్తపో, దానంతపో, యజ్ఞంతపో, భూర్భువస్సువర్బ్రహ్మేత్యుపాస్యేత త్తపఃll" త్రై త్తిరీయము- నారాయణవల్లి, ౧౧౮ అనువాకము- అని యుండుటచే ఋతము-సత్యము- శ్రుతము - శాంతము - దమము - శమము-దానము - యజ్ఞము- బ్రహ్మోపాసనము , ఇవన్నియుఁ దపస్సులే ఇట్టి తప మని నిర్ధారింపకపోవుటచేత నారదునియం దీతపములన్నియుఁ గలవని యెంచవలయును.

కం॥ తప మనఁగ, మత్స్వరూపము, తప మను తరువునకు ఫలవితానము నే నా
తపమునకే జననస్థి,త్యుపసంహారణము లొనర్చుచుండుదుఁ ఎలయా!

కం॥ కావున మద్భక్తికిఁ దప,మేవిధమున మూలధనము నిది నీమిది రా
జీవభవ! యెటిఁగి తప మిటు, గావించుట విగత మోహుఁడగు వింకన్.

—భాగ. ౩.౨౪౬.

తప మనఁగా భగవత్స్వరూపము గావున ఏమమున స్వాధ్యాయంబున నిపుణుని నగటచే భగవత్స్వరూపానుసంధానమందు ను స్థుఁడని యేర్పడెను.

ప్రప్రథమమందే యిట్లు ప్రయోగించుటచే నిర్గ్రంథ మగు ముఖ్యవిషయము భగవత్స్వరూపానుసంధాన మని యేర్పడుచున్నది.

వాగ్విద్వ ద్వైణ్యనిక = వాగ్విదులయందు వదేణ్యుఁ డని సప్తమీతత్పురుష సమాసము . అర్థజ్ఞానములేని కేవల వేదాధ్యయనము నిప్పులేని కట్టలవలెఁ బ్రకాశింపదు. చలువగుడ్డలు మోయు గాడిదికువలె భారమాత్రప్రయోజనము. 'యదధీత మవిజ్ఞాతం నిగదేనైవ శబ్దతే, అనగ్నావివ శుష్కేంధో నతజ్జ్వలతి కర్హిచిత్' అన్నట్లు లర్థజ్ఞానములేని యధ్యయనము వ్యర్థము.

యోధీత్య విధివ ద్వివ్రో నవేదార్థం విచారయేత్
ససాన్వయ శ్శూద్రసమ, స్తా త్రతాం నప్రపద్యతే.

నవిధిగ వేద మధ్యయనముచేసియు వేదార్థము విచారింపనివాఁడు వాని వంశముతోడ శూద్రసముఁడ. బ్రాహ్మణయోగ్యతకు నర్హుఁడుకాఁడు. కావునఁ

HYDERABAD (DECCAN)

గేనల వేదమేకాక యర్థజ్ఞానమును నారదునకుఁ గలదని యీవిశేషణము లభి ప్రాయము.

వాక్కు=వేదము. 'శ్లో॥ అనాదినిధనో-హ్యేషా వాగుత్సృష్టా స్వయంభువా॥ ఉత్పత్తిలయములు లేని వేదమును బ్రహ్మ వెల్లడిచేసెను. అనుచో వాక్కు వేద మను సర్థమునఁ బరిఁపఁబడినది. వాగ్విదులు = దానిని సార్థకముగ నెఱిఁగినవారు. శాస్త్రవేదు లిత్యాదు లిట్ట యర్థముననే వ్యవహరింపఁబడుచున్నవి కదా.

వాక్కు = వ్యాకరణము. 'వాగ్యోగ విద్దుష్యతి చాపశబ్దే' యనుచో వాక్శబ్దము వ్యాకరణపర్యాయంబుగ గ్రహింపఁబడియె. వ్యాకరణ మను సర్థముగల 'వాక్' శబ్దము సకలవేదాంగములను సూచించును. కాఁగా, వాగ్విదులు = వేదాంగవిదులని యర్థము - వేదమును సాంగముగఁ బఠించువారికి సర్వజ్ఞానము తప్పదను సర్థమీపఱుమున సూచింపఁబడియె వాగ్విదులు = తా మనుకొన్న యర్థములు పరులకు సుబోధముగఁ జక్కనివాక్యములఁ బ్రయోగించువారు; అధ్యాపకులు. ఈపఱుమున విశేషణ ద్వయముచేతను సధ్యయ న్యాధాపనములు నారదునికిఁ గలవని తెలియనగును. పూర్వవిశేషణము వేదజ్ఞానమును, ఈ విశేషణము తదితర సకల శాస్త్రజ్ఞానమును గోబలీవర్దన్యాయముగఁ దెలిపెడిని వాగ్విదులు = సరస్వతీపుత్రులు - సుధీవ్యాదులు (వాచా = సరస్వతిచేత, విద్యన్తే = కనఁబడిన వాని వ్యుత్పత్తి) వారికంటెను భగవద్భక్తిచే, వరేణ్యుఁడు = శ్రేష్ఠుఁ డనుటచే వారికన్నను గొప్పకులము గుణము కలవాఁడని యాభిజాత్యము సూచితము. ఈపఱుమున విశేషణద్వయ మాచార్యత్వోపయోగులగు సద్వంశప్రసూతివిద్యలఁ దెలుపును.

వాక్కు, పర - పశ్యంతి - మధ్యమ - వైఖరి యని నాలుగు విధములు. ఇందు పర యనునది మఱ్ఱిచెట్టునకు దానివిస్తనమువలె నతిసూక్ష్మమైననాదము. దీనిస్థానము సుషుమ్న. ఇది శబ్దబ్రహ్మము భగవంతుని సూక్ష్మశక్తి. ఈశక్తినే ఆదిలక్ష్మియని మహాకాళి యని మహాసరస్వతి యని త్రిపురసుందరి యని యాయామత ములవా రాయా పేర్ల వ్యవహరింతురు. ప్రలయకాలమందు నచేతనమయిన ప్రకృతితోఁగలిసి చేతనులను నచేతనములవలెఁ బడియుండుట చూచి కారుణ్యరూపయగు నీశక్తి వీరుకడతేఱు టెట్లా యని యాలోచించును. ఇప్పు డీమెకు పశ్యంతి యనిపేరు. అనఁగా నాలోచించునది యని యర్థము. "తదైక్షత బహుస్యాం ప్రజాయే యేతి - ఈక్షతేర్నా శబ్దమ్" అను శ్రుతి. సూత్రముల యందీయర్థము చెప్పఁబడెనఁగదా. ఈశక్తిస్థానము స్వాధిష్ఠానము. ఇదియేకదా ప్రజోత్పత్తి కారణస్థానము. స్వాధిష్ఠానము మేహనము.). ఇదియే ఈశక్తియే తదుపరి వ్యష్టి సమిష్టిరూపములతో శూన్యము - స్పర్శము - నాదము - ధ్వని

బీంపువు - బీజాంకురములు లోనగునవి యగును. ఇది పరవలె నతిసూక్ష్మముగాక వైఖరివలె నతిస్థూలముగాక మధ్యమదశయం దుండుటచే మధ్యమ యనఁబడును. ఇది బుద్ధితత్త్వముతోఁగూడి యనాహతచక్రం దుండును. ఆపిమ్మట వైఖరియై కంఠదేశము చేరి విశుద్ధచక్రము స్థానముగలదిగా నగును. ఇది జ్ఞాన విషయముగలది. అర్థవంతమైన శబ్దము. మనుష్యులకుఁ దెలియునది యిదియే. యోగులీనాలుగింటిని నెఱుఁగుదురు. ఇది తెలిసినవాఁడే యోగి, జ్ఞాని యని యుండుటచే నారదుఁ డీనాదరహస్య మెఱిఁగినవారిలో శ్రేష్ఠుఁ డని యర్థము. "అపదం పదమాపన్నం పదంచా ప్యపదం భవేత్। పదాపద విభాగంచ యఃపశ్యతి సపశ్యతి"యని ప్రమాణము.

నిఖిలమునిజనాధిపు నను విశేషణము సమాహితత్వ మను నాచార్యగుణమును దెలుపును. "అభిజనవిద్యాసముపేతం సమాహితం సంస్కర్తార మాప్నే"త్తని యాపస్తంబధర్మసూత్రమున నాచార్యలక్షణ ముక్తము. అభిజన = వేగవేత్తల వంశమునఁ బుట్టుకచేతను, విద్యా = సాంగవేదములచేతను, సముపేతం = కూడిన వానిని, సమాహితం = కర్తవ్యములు నిషిద్ధములు నగు క్రియలయందు జాగరూకుని, సంస్కర్తారం = ఆచార్యునిగ, ఈప్సేత్ = పొందవలయును. మునులు మననస్వభావులు. కలకాలము మననము చేయుచుండినఁ బాలదు. తీవ్రనిరంతర మననముచే గురువువలన విన్నవిషయమును సాక్షాత్కరించుకొనవలెను. ఇట్టివారు మునులు. కావున నారదుఁడు భగవత్తత్త్వమున సాక్షాత్కరించుకొనెనని తెలియ నగు. నిఖిలశబ్దము శేషములేమిని దెలుపుగ. జనశబ్దము అనేకత్వమును దెలుపును. ఒక్కఁడైనను దప్పక సమస్తమునలలోన గొప్పవాఁడని యర్థము. తపమున స్వాధ్యాయమున నిపుణు నను విశేషణము వేదార్థశ్రవణమును దెలుపును. వాగ్విదగ్రణ్యు నను ద్వితీయవిశేషణము మననమును దెలుపును. నిఖిలమునిజనాధిపు నను తృతీయవిశేషణము నిధిధ్యాసమున దెలుపును. అని యీవిశేషణత్రయముచేతను శ్రవణమనననిధిధ్యాసనాత్మకమైన యోగపూర్తి యీయనకుఁ జెప్పఁబడియె అట్లుగాక పాండిత్య బాల్యమౌనములైనను దెలుపఁబడియె. ఇవి యోగసహకారులని శ్రుతులు చెప్పుచున్నవి. "తస్మాద్బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్యబాల్యేన తిష్ఠాసేత్ బాల్యంచ పాండిత్యంచ నిర్విద్యాథ మునీ" యని శ్రుతి. బ్రాహ్మణ = ఉపాసకుఁడు, పాండిత్యం నిర్విద్య = పాండిత్యమును సంపాదించి - ఉపాస్యమగు బ్రహ్మమున పరిశుద్ధముగను పరిపూర్ణముగను నెఱిఁగియని భావము. బాల్యేన = గర్వము లేమిచేత. అనఁగా బాలున కెన్నిగుణములున్నను గర్వముండదు. కావున నిట గర్వాభావము బాల్యశబ్దముచెప్పును. తిష్ఠాసేత్ = ఉండునది. బాల్యంచ పాండిత్యంచ నిర్విద్య = బాల్యపాండిత్యములను సంపాదించి, అథ = పిమ్మట, మునిః స్యాత్ = పరిశుద్ధ పరిపూర్ణ బ్రహ్మమును ధ్యానించునఁ

తపమున నిపుణుఁ డనుటచే జ్ఞానాధికుఁ డనియు, మునిజనాధిపుఁ డనుటచే నుపాసకులందు శ్రేష్ఠుఁ డనియు, నారదునందు నీ రెండు విధములైన శక్తులు పూర్ణముగాఁ గల వని యేర్పడుచున్నది.

నారదుఁ = నారము - సరునికి సంబంధించిన యజ్ఞానము - దానిని (ద=ఖండనము) ఖండించువాఁడు గాన నారదుఁడు. "గాయన్నారాయణకథాం, సదా పాపభయాపహామ్। నారదో నాశయ న్నేతి, నృణామజ్ఞానజం తమ" యని నారదీయము. (పాపభయమును నశింపఁజేయు నారాయణకథను సదా పాడుచుఁ దన్మూలమున జనుల యజ్ఞానమును బోఁగొట్టుచు నారదుఁడు సంచరించుచుండును.)

నారము = జ్ఞానము, దాని నిచ్చువాఁడు నారదుఁడు, సర్గతినిఁ బొందించువాఁడు గావున నారుఁడు - పరమాత్మ. వాని నుపదేశించుచు గావున నారదుఁడనియుఁ జెప్పనగు. "నరతీతి నరః ప్రోక్తః పరమాత్మా సనాతన" యని భారతము. నారద మనఁగా మేఘము. అది జనుల ప్రార్థనములేకయే భగవత్సంకల్పానుసారముగ నెక్కడెక్కడ వర్షింపవలయునో యచ్చటచ్చట వర్షించునట్లు తననిమిత్తమై వచ్చి దినములలోఁగాని మాసములలోఁగాని సంవత్సరములలోఁగాని కాచుకొని తనకు శుశ్రూషచేయుచు శిష్యులు కాలహరణము చేయకుండునట్లు భగవత్ప్రేరణమునఁ జెప్పవచ్చునని తోఁచినవారికెల్ల తానే యుత్తమోత్తమమార్గమైన భక్తిమార్గము నారదుఁడుపదేశించునని భావము. దీనివలనఁ దక్షిణ గురువులకంటె దయాసౌలభ్యవాత్సల్యములందును లోకహిత బుద్ధియందును దన గురువే శ్రేష్ఠుఁ డని వాల్మీకి గురుమహిమ వెల్లడించినవాఁడయ్యెను. ఇట్లు నారదునాచార్యలక్షణపరిపూర్తి చెప్పఁబడెను.

ఇఁక వాల్మీకికి శిష్యలక్షణపరిపూర్తి చెప్పఁబడును. ప్రశంసార్థకమైన మతుప్ ప్రత్యయ మంతమందుఁగల తపస్వి-శబ్దము ప్రశస్తమైన తపముగలవాఁడని యర్థమిచ్చును. అది బ్రహ్మజ్ఞానానుకూలమై శిష్యున కావశ్యకమగు తపస్సు అని శ్రుతియందుఁగలదు. 'తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ' 'సతపోఽతప్యత' 'సతప స్తప్త్వా ఆనందో బ్రహ్మేతి వ్యజానా' త్తినిశ్రుతి. (తపస్సుచే బ్రహ్మము నెఱుఁగు మని యాచార్యుఁడు చెప్పఁగా శిష్యుఁడు తపస్సుచేసి యానందస్వరూపమైన బ్రహ్మము నెఱిఁగెను.)

తపశ్శబ్దము వేదవ్యాకరణ జ్ఞాననిర్వేదవాచకము. అల్పాస్థిరఫలంబైన కర్మకాండోక్తకర్మమునొక్కజ్ఞాన మిట జ్ఞానశబ్దార్థము. నిర్వేదము అనంతస్థిరఫలమైన మోక్షాభిలాషారూపము. ఈనాలు గర్థములును బరస్పర మన్వయించును. అప్పుడు సాంగవేదాధ్యయనానంతరము వేదపూర్వకాండోక్తకర్మముల నల్పా

స్థిరఫలములుగా నెఱిగి యనంతము స్థిరము నగుఫలంబైన మోక్షము నభిల షించువాఁడని తపస్విశబ్దమున కర్థాంతర మేర్పడును. నిర్వేదము లేనివాఁడు ముముక్షువు కాఁజాలఁడు. కావున వాఁ డుపదేశార్హుఁడుకాఁడు. వాల్మీకి నిర్వేదము కలవాఁడు కావున నుపదేశయోగ్యుఁడు. ఇతరు విషయములందలి వైరాగ్యముతో నుపదేశ్యమగు సనఃసన్నిధిన సభిలాష శిష్యాధికారమే కదా.

తపస్వి = శరణాగతుఁడు, తపస్వియనఁగా ప్రశస్తమైన తపస్సుగలవాఁడు. అన్నితపస్సులలో శ్రేష్ఠమైన తపస్సు న్యాసము. న్యాస మనఁగా నేను నాది యని దేనియం దభిమానముకలదో దానినెల్లను భగవంతునం కప్పగించి మనలను రక్షించుభారము మనముచేయు కర్మములఫలము భగవంతునం దుంచుట. దీని వలనఫల మీదేహము విడిచినపిమ్మట మరల జన్మము లేకుంటయే.

మం॥ జ్ఞాత్వా తమేవం మనసాహృదాచ భూయోనమృత్యుం ముపయాహి విద్వాన్। తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్తమాహుః॥ వైత్రిరీయోపనిషత్సు నారాయణప్రశ్న ౧౯-౨౦ మంత్రములు.

ఆపరబ్రహ్మము నిట్టివానిఁగా మనస్సుచేతను భక్తిచేతను (హృదా యనఁగ భక్తిచే ననియర్థము) దెలిసికొనినవాఁడు మరల మృత్యువును బొందఁజాలఁడు. కావున నన్నితపస్సులలో న్యాసమే శ్రేష్ఠమైనదానినిఁగా బ్రహ్మవేత్తలు పలుకు చున్నారు,అనియర్థము. ప్రస్తోదుఁడు చెప్పిన యూహనివేదనము పతంజలి చెప్పిన యీశ్వరప్రణిధానము నిగియె. న్యాసవిద్యను విశేషముగ బోధించు రామా యణమును రచించు వాల్మీకికి దానియందు శ్రద్ధయుండుట సమంజసమేకదా. ఇచ్చట శరణాగతి నమస్కారరూపము. 'తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేనసేవయా' యను సమస్తశిష్యలక్షణము లున్నవనియుఁ జెప్పనగు. గురువునకు నమస్క రించి తత్త్వార్థ మడుగుట శిష్యకార్యమేకదా. గురువు తపస్స్వాధ్యాయ నిపు ణుఁ డని శిష్యుఁడు తపస్వియనుటచే గురువునకుఁ దగిన శిష్యుఁ డని యేర్పడు చున్నది. వల్మీకము = పుట్ట, దాని యపత్యము (= కుమారుఁడు) వాల్మీకి. ఇచట నొక పూర్వపక్షము కలదు. ఇతఁడు వల్మీకాపత్య మనుట యుచితముగాదు. భృగువంశమున జన్మించినట్లు ప్రమాణములు గలవు. 'ఋక్షోభూద్భార్గవస్తస్మా ద్వాల్మీకిర్యో భిధీయత' యని విష్ణుపురాణవచనము 'భార్గవేణ తపస్వినా' యని యుత్తరకాండవచనము గలవు. ప్రచేతసుని పుత్రుఁడనియు మఱికొన్నివచన ములు గలవు. "చక్రే ప్రచేతనః పుత్ర స్తం బ్రహ్మాప్యన్వమన్యత" (ప్రచేతసుని పుత్రుఁడగు వాల్మీకి రచియించిన రామాయణమును జూచి బ్రహ్మయును మోదించె ననియు, "వేదః ప్రాచేతసా దాసీత్" (=ప్రచేతసుని పుత్రుఁ డగు వాల్మీకి నుండి వేదము రామాయణరూపమున వెలువడియె) అనియు నుండుట ప్రసి ద్ధము. వాల్మీకియే "ప్రచేతసోహం దశమః పుత్రో రాఘవనందన" యని యుత్తర

కాండమునఁ జెప్పుకొనియెఁగదా. ఇట్లుండ వాల్మీకి యని పేరుపెట్టుట యుచితముగాదు, అని పూర్వపక్షము. సమాధాన మేమన.

భృగుపుత్రుఁడైన బుధుఁ డను ఋషి విశేషతపస్సుచే నిశ్చలుఁడై యుండగా నతనిపై పుట్ట పెరిఁగెను. తపస్సిద్ధ్యనంతరి మది కరుగుసట్లు వరుణుఁడు వాన కురియింప నది కరఁగి యందుండి యీఋషి వెలువడియె. కావున భార్గివుఁడు ప్రాచేతసుఁడు వాల్మీకియను పేర్లుచితములే. 'నపత్యత్వేన పితా నరకమితి అపత్యమ్ పినిచేత దండ్రి నరకమునఁ బడుఁడని. నరకమునుండి తెప్పించువాఁడపత్యమగుఁగాని వల్మీకసంబంధమాత్రముననే యపత్య మనవచ్చునా' యన, గోణీసంబంధముచే గోపుత్రుఁడు, కలశసంబంధముచేఁ గలశసూనుఁడు, భూపుత్రిక, జనకపుత్రి, పాణ్మాతురుఁడు ననుఁ వ్యవహారములు ప్రసిద్ధములేకదా! ఇట్లే బ్రహ్మనైవర్తపురాణమునందును జెప్పఁబడియున్నది. 'అథా బ్రవీన్మహాతేజా బ్రహ్మలోకపితామహ:। వల్మీకప్రభవో యస్మా త్తస్మా ద్వాల్మీకి రిత్యసౌ॥' యని యందలి వచనము. (వల్మీకమునుండి పుట్టుటంబట్టి వాల్మీకి యని యీయనకుఁ బేరని బ్రహ్మ యనెను) అనియొక సమాధానము. అపత్యార్థము గాకున్నను సంబంధార్థికమునను పాణినీయప్రకార మీశబ్దము నిష్పన్న మగును, అని రెండవ సమాధానము.

భృగువంశమునఁ బ్రచేతసుండని యొక ఋషియుండెను. అతనికిఁ బదుగురు పుత్రులు. అందుఁ బదియవవాఁడు బుధుఁడు. ఈయనయే వాల్మీకి యని మూఁడవ సమాధానము. ఈయన కినేక నామధేయము లుండ నిట వాల్మీకి యను పేరుతో నిర్దేశించుట శ్లోకమునఁ జేసి యీయన తపమిూఁదఁ బుట్టపెరిగినను దెలియనంతటి దీర్ఘసమాధియం దుండెనని మాయన గొప్పతనము తెలుపుటకై. స్వగుణమహిమచే లభించిన ప్రశస్తనామము నామకరణమునాఁటి పేరును మఱుఁగుపఱుచును. వేదవ్యాసుఁడు - రామదాసుఁడు లోనైనవి సుప్రసిద్ధములు.

భృగువంశమునఁ బుట్టినవాఁ డగుటచే వాల్మీకి జాతిబ్రాహ్మణుఁడే కాని కొండఱు తలఁచున ట్లన్యజాతివాఁడుకాఁడు. శ్లో॥ మచ్ఛందాదేవ తే బ్రహ్మన్, ప్రవృత్తేయం సరస్వతీ. ౧. ౨.౩౧. ఓబ్రాహ్మణుఁడా! నా యభిప్రాయమువలననే సరస్వతీదేవి నీవాక్కునందు నిలిచి యిట్లు ప్రవర్తించెను అని బ్రహ్మ వాల్మీకిని సంబోధించెను. లక్ష్మణుఁడు సీతాదేవితో శ్లో॥ సఖాపరమహో విప్రో, వాల్మీకిస్సు మహాయశ:॥ పరమసఖుఁడు విప్రుఁడు మహాయశస్సంపన్నుఁడగు వాల్మీకి (సమీప మందున్నాఁడు). ౭-౪౭-౧౬ అని చెప్పెను. ఒకానొక బొల్లిరాజు వాల్మీకియను పేరుగల పురుషుఁడే లేఁడనియు నది కల్పితనామ మనియు వ్రాసెను. శ్లో॥ ఆదిత్య

తేజః ప్రతిమానతేజా, భీష్మోయథారాజసి సువ్రత స్త్వమ్, వాల్మీకివత్తేనిభృతం స్వవీర్యం, వసిష్ఠవత్తే నియతశ్చ కోపః॥ భార-ఆది-౫౫, ౨౮- 'నీతేజము సూర్యునితేజముతో సమానమైనది. భీష్మునివలె నీవు సుప్రతుఁడవు. వాల్మీకివలె స్వవీర్యమును భరించినవాఁడవు. వసిష్ఠునివలె నీవు కోపమును నియమించినవాఁడవు.' అని జనమేజయుని యాస్తీకుఁడు స్తుతించెను. శ్లో॥ సహదేవ, సునీథశ్చ వాల్మీకశ్చ మహాతపాం। సమీకస్సత్యవాక్కైవ ప్రచేతా సత్యసంగరం. సభా-౭-౧౬. ఇంద్రుని సభయందు సహదేవుఁడు సునీథుఁడు మహాతపస్వియగు వాల్మీకి సత్యవాదియగు సమీకుఁడు సత్యసంగరుఁడైన ప్రచేతసుఁడు నన్నట్లు నారదుఁడు చెప్పెను. శ్లో॥ వాల్మీకశ్చాహ భగవాన్, యుధిష్ఠిర మిదంవచఃవివాదే సాగ్నిమునిభి, బ్రహ్మఘ్నో నైభవానితి. భార.అను. ౫౯ అ. శ్రీభాగవతంబున షష్ఠస్కంధంబున ౧౮-౪ వ యధ్యాయమందు 'చర్షణీ వరుణస్యాసీ, ద్యస్యాం జాతోభృగుః పున. వాల్మీకిశ్చ మహాయోగీ, వల్మీకాదభవత్కిల.' అంధ్రభాగవతంబున "వరుణునకుఁ జర్షణి యనభార్యయందుఁ బూర్వకాలంబున బ్రహ్మపుత్రుండయిన భృగువును వాల్మీకియు నుదయించిరి. హరివంశంబున ౧. ౬ నందు 'యద్వాజపేయేనతు రాజసూయాశ్వమేధైరపి సప్తభిర్వా। తత్సర్వమాప్నోతి నరోహ్యనేన యత్కించిదుక్తం మునిపుంగవేన' అని యున్నది ఈ ప్రమాణవాక్యములవలన వాల్మీకి వాస్తవపురుషుఁడేకాని మిథ్యాకల్పితపురంజనుఁడు కాఁడు.

సంప్రశ్నము:— సమ్యక్ అనునర్థమున సమ్ అను నుపసర్గిప్రయోగము ప్రశ్నము మిగుల శ్రేష్ఠమని తెలుపును. అడుగఁబడిన విషయము మంచిదనుట చేతను, విశేషించి యుండుటచేతను ప్రశ్నయు మంచిదనఁబడును. ఈగ్రంథము వేదార్థమును విశదీకరించునది. కావున బ్రథమశ్లోకముచే "పరీక్ష్యలోకాన్ కర్మచితాన్, బ్రాహ్మణో నిర్వేద మాయాత్, నాస్త్యకృతః కృతేన, తద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం తస్మై సవిద్వానుపసన్నాయ సమ్యక్ప్రశాంతచిత్తాయ శమాన్వితాయ యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచతాం తత్త్వతో బ్రహ్మవిద్యాం"మని శిష్యుఁడు గురూపసత్తిచేయఁదగువిధముఁదెల్పు శ్రుతివిఖ్యాతమయ్యెను. (అంగములతోడ వేదాధ్యయనము చేసినపురుషుఁడు పుణ్యకర్మములచే సంపాదింపఁబడు స్వర్గాదిలోకములను మీమాంసాన్యాయ్యములచే నల్పములు నస్థిరములని యెఱిఁగి నిత్యుఁడగుపరబ్రహ్మము ఫలాపేక్షతోఁ జేసిన యజ్ఞదికర్మములచేఁ బొందఁబడఁ డని తెలిసి పరితాపపడును. అట్టి పరితాపముగల పురుషుఁడు సమిధలు లోనగుకానుకల నాచార్యున కిచ్చుటకై చేతఁబట్టుకొని వేదాంతార్థమును దెలిసినవాఁడును బ్రహ్మసాక్షాత్కారము గలవాఁడును నగు నాచార్యుని గుఱుతెరిఁగి పోవలయును. సమిధలు తెచ్చికొనిపోవుట తన యకించనత్వమును

ధైర్యమును దెలుపుటకు. గురువులయొద్దకు భిక్షహస్తములఁ బోరాదు. బ్రహ్మజ్ఞానము గురుముఖముగ సంపాదింపవలయును గాని స్వప్రయత్నము గూడ దని భావము. ఇట్లు బాహ్యేంద్రియజయము సంతరింద్రియజయము గలిగి మనస్సును జయించి విద్వాంసుఁడగు గురువు బాగుగ నిర్వేదముతోఁ గూడి వినయయుక్తుఁడయిన శిష్యునకు నేవిద్యచేత స్వరూపనాశముగూడనాశములేని పరమపురుషుని నెఱుఁగనగునో యట్టి బ్రహ్మవిద్యను జెప్పవలెను.) అదెట్లన.—తపస్వియనుపదము 'పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాత్ నాస్త్యకృతకృతేన' యను శ్రుత్యర్థమును దెలుపును. వాల్మీకి యను పదము 'ప్రశాంతచిత్తాయ శమాన్వితాయ' యను శ్రుత్యర్థమును దెలుపును. తపమున స్వాధ్యాయంబున నిపుణుని నను విశేషణము 'శ్రోత్రియ' మ్మను శ్రుతియర్థమును వివరించును. నిఖలమునిజనాధిపు ననుటచే బ్రహ్మనిష్ఠశబ్దార్థము వివరింపఁబడెను. నాఱవ ననుపదము గురుశబ్దార్థమును జెప్పును. గురువు = అజ్ఞాన మను చీఁకటిని బోఁగొట్టువాఁడు. నాఱవపదమం దీయర్థము మీఁదఁ జెప్పఁబడెను. 'గుశబ్దస్త్వంధకారస్యా, ద్రుశబ్దస్తన్నిరోధకః। అంధకార నిరోధిత్వా, ద్గురు రిత్యభిధీయతే' యని కలదుగదా.

సంప్రశ్నము పరిప్రశ్నేన యను శబ్దార్థమును దెలుపును. తమిత్ = శ్రద్ధతో. నక్రతు = కోరికగలవాఁడై యని యర్థము. తమిఁగావించె ననుపదము 'తద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్' ఇత్తను శ్రుత్యర్థమును దెలుపును.

బ్రహ్మవాచి తపశ్శబ్దము కృత్యాదియందుఁ బ్రయోగించి దేవతానమస్కారరూపమంగళము చేయఁబడెను. తపమున స్వాధ్యాయంబున నిపుణుని = పరబ్రహ్మమును ధ్యానించుటయందుఁ గుశలుని. ఎన్ని వేదములు వల్లించినను భగవద్భక్తి లేకున్న వ్యర్థము.

తపమున స్వాధ్యాయంబున్ = పరబ్రహ్మమును ధ్యానించుటచే వాల్మీకి యిట్లు సంప్రశ్న గావించెననియు గ్రహింపనగు. పరబ్రహ్మమును ధ్యానించుటచేఁ గలిగిన తపశ్శక్తిగల వాల్మీకి పరబ్రహ్మనిష్ఠుఁడైన నారదు సంప్రశ్నించిన విషయము పరబ్రహ్మవిషయమైగాక వేఱొండు గాఁజాలదు. కావున ముముక్షువుల కీరామాయణ మవశ్యపఠనీయ మనియు, నిది యుపదేశగ్రంథముకావున నధికారియైన శిష్యుఁడు యోగ్యుఁడైన గురువుచే నుపదేశముపొందియే పఠింపవలయు ననియు నేర్పడుచున్నది. 'దేవతావాచకా శ్శబ్దా' యని యుండుటచే మంగళకరములగు శబ్దములు గ్రంథాదిని బ్రయోగింపవలయు ననుట సత్యమే యయినను నవి పెక్కులుండఁ దపశ్శబ్దమే యేల గ్రహింపఁబడెను? వాల్మీకి రచియించిన శ్రీమద్రామాయణ మిరువదినాలుగువేల గ్రంథముల పరిమితిగలదు.

ముప్పదిరెండు డక్షరములకు గ్రంథ మనిపేరు వెయ్యికి నొకటివంతున ౨౪,౦౦౦ గ్రంథములందు ౨౪ గాయత్రీవర్ణములు చేర్పఁబడిసవి. అందులో మొదటి వేయికి మొదటి గాయత్ర్యక్షరములందు మొదటిదైన తకారము గూర్పఁబడెను. పూర్వపీఠికయందలి గాయత్రీరామాయణమున వీనిఁ గనఁదగు. బ్రహ్మవాచితపశ్శబ్దము కృత్యాదిఁ బ్రయోగించి దేవతానమస్కారరూపమంగళము గావింపఁబడెను.

గ్రంథము రచియించువానికిని పఠించువానికిని తకారప్రయోగము శుభదాయకము. తకారమునకు జలము భూతము, బృహస్పతి దేవత, కావున నిది శుభకరము. తకారము విఘ్ననాశకము. 'తకారి స్సాఖ్యదాయక;' 'తకారో విఘ్ననాశక' యని ప్రమాణములు.

తపశ్శబ్దమునకుఁ దాప మను నర్థమున గలదుగదా' కావున నిది యశ్లీలార్థకముగదా, కృత్యాది నుండవచ్చునా' యని సందేహింపరాదు. ఏశబ్దమున కే యర్థమున నూఁదియో బహుళప్రయోగము కలదో యాయర్థ మశ్లీల మగునా కాదా యని మాత్ర మాలోచింపవలయును. తాపార్థమునఁ దపశ్శబ్దమునకు స్వరసప్రయోగము లేమిఁజేసి వ్రతాదులందే స్వరసప్రయోగ ముండుటంబట్టియు వ్రత మను నర్థమే తొలుత స్ఫురించుటగావున నశ్లీలదోషముగాదు తపమున నిపుణుఁ డనినఁ దాపమున నిపుణుఁడని యర్థముగునా' ఈసమాధానము పామరనిమిత్త మీయఁబడినది. తపస్సుచే దేహమున నపింపఁజేయు తపస్వియే కృతార్థుఁడు కాఁగలఁడు భగవంతుఁడు తపోమయుఁడే. బ్రహ్మ తపస్సుచే భగవదనుగ్రహమునకుఁ బాత్రుఁడయ్యెను తపస్సును గుఱించి "సున్న" యనఁజేరితో నొకకళావిదుఁడు వ్రాసినవాక్యములు విచారపరుల కర్పించుచున్నాను.

"The Sanskrit word *Tapas* is very suggestive It has been found that "the naturally coloured crystals as well as those coloured by exposure to the radio active rays can be made colourless by heating to a sufficiently high temparature"

The colour of the dark violet crystals found in the blue John mine in Derbyshire is frequently "so dark that large crystals appear almost black—when such a crystal is heated until it becomes colourless and is then subjected to the radium radiation, it assumes a beautiful sky blue tint and at the same time it becomes strongly flourescent, the flourescence continuing for some days after 'removal from the influence of the rays' That is the paradise of a crystal, of a Tapasvi crystal which has radium as its God Thy God, my soul! is more radiant certainly than radium"

భగవంతుఁడు బ్రహ్మకుఁ 'దపతప'యని యుపదేశించెను. ఆరెండక్షరములు గ్రంథాదినుంచి వాల్మీకియు దానినేమన కుపదేశించెను. తప=ఏడని మీఁద వ్యాయఁబడెనుగదా! దానినిగుఱించి మీఁద ననువదింపఁబడిన కళావేత్త యిట్లు వ్యాసెను.

"My soul! There are things which you may not understand. But every law discovered enables you to peep into the mind of God, and hear partially the real music of the visible universe. John new lands so heared it when he discovered his law of octones after meditation on chemical elements, the law which Mendeleep called the periodic Law Arrange the elements in the numerical order of their atomic weights and you see a recurrence of similar chemical and physical characters at every eighth elements

"Similarly" say Luff and Candy each of the first seven notes of a musical octones has a distinct character of its own but the eighth note is essentially a duplicate of the first and this duplication extends note for note throughout the next octone and so on

మన మశ్లీలముగ నెంచు నేడునం దెంత మహిమయున్నదో చూడుఁడు. సరిగ మపధని యని చెప్పి మరల "స" చెప్పుట ప్రకృతివిధానము. అంతకు మించినది లేదు. ఇట్టులే సూర్యకిరణములు అగ్నిజిహ్వాలు ఏడింటకమీఁద విభాజ్యము గాని సంఖ్యలేదు. గ్రంథవిస్తరభీతి బాధించుచున్నది. తక్కినవి మేధావులాలోచింతురుగాక.

గురువు శిష్యు నొకసంవత్సరము పరీక్షింపక యుపదేశింపరాదని ప్రమాణ ముకలదుగదా అట్లుండ నెట్లు నారదుఁడు వాల్మీకి యడిగినంతమాత్రమునసే యుపదేశించెనని సందేహము కలుగవచ్చును. పరీక్ష యనునవి యధికారి గాని వానివిషయము. శిష్యుఁడు గురువునొద్దకురాఁగానే యాశిష్యుఁడుపదేశములకు నధికారియగునా కాఁడా యని గురువు తెలిసికొని యధికారి యయ్యెనా వెంట నే యుపదేశించును. అధికారి కాఁడేని వానియోగ్యతఁ దెలిసికొని మీఁదుమాస ములో యాఱుమాసములో సంవత్సరమో ఏండ్లుండునంతవఱకో తన యొద్దనుంచుకొని వ్రతానుష్ఠానములచేతఁగ నాహారవ్యవహారములచేతను వానికి యోగ్యతవచ్చిన పిమ్మట నుపదేశించును. సీతయొద్దకు హనుమచ్ఛాచార్యుఁడు రామునుపదేశితుఁడు పోయినట్ల లధికారియగు శిష్యుని వెదకికొనిపోయి భగవత్ప్రేరితుఁడై గురువే యతఁడుండుచోటికి వచ్చున. బ్రహ్మపనుపున నారదుఁడు వచ్చి వాల్మీకికుపదేశించెనుగావునఁ బరీక్షతోఁ బనిలేదు. గురువునొద్దకు శిష్యుఁడు పోయినపుడే పరీక్ష కావలయును. అదియునుగాక సంవత్సరపరీక్ష యనునది జ్యేష్ఠపుత్రునియం దన్వయింపదు. వాల్మీకి నారదునకు సోదరపుత్రుఁడు.

ఏ శుభకార్యమైనను ప్రారంభించుటకుఁ బూర్వము భగవంతుని గురువును స్మరింపవలయుననియుఁ దా నెంత గొప్పవాఁడైనను దన గురువుగుణములే ముందుగ విశేషించి చెప్పవలయుననియు, నాచార్యగుణసంపత్తి గలవానినే గురువుగా గ్రహింపవలయు ననియు, వినయవిధేయతలచేతను, సేవచేతను గురుకరుణఁబడసి న్యాయ్యమయిన ప్రశ్నలచేఁ దత్త్వబోధమునకునధికారికావలయుననియుఁ, దా నెంత తెలిసినవాఁడైనను భగవద్విషయము గుహ్యదేశమూలమునసే గ్రహింపవలయుననియుఁ,దపశ్శాలికానినాఁ డట్టియుపదేశమున కర్హుఁడు గాఁడనియు నీపద్యమువలన గ్రహింపనలసిన నీతి.

రామాయణమున గాయత్రి యిముడ్పఁబడి యుండుటచే గాయత్రి సవిత్రీ ప్రతిపాదికగావున నీగ్రంథము తద్వంశ్యప్రతిపాదికము కావున గాయత్రిచే విస్తరింపఁబడిన దందురు. ఈవిషయము శ్రీభాగవత విమర్శయమునఁ జెప్ప సాధ్యపడునా ? యని సందేహము.

అలంకారములు.

కావ్యములం దలంకారములు రెండువిధములు - శబ్దాలంకారములు - అర్థాలంకారములు అని. శబ్దములందు విచిత్రముకానవచ్చిన శబ్దాలంకారము. అర్థము నందుఁజిత్రము కానవచ్చిన నర్థాలంకారము. ఈపద్యమున నకారపకారముల కావృత్తియుండుటఁజేసి నృత్యోన్ముఖప్రాసమను శబ్దాలంకారము గలదు. ఒకయర్థము పలుమాఱు వచ్చుటకే యావృత్తియనిచెప్పి పదార్థ మములు హేతుగర్భములు గావునఁ బరికరమను నర్థాలంకారము. తపమును స్వాధ్యాయంబున నిపుణుని నిత్యాదివిశేషణములు శిష్యుఁడు ప్రశ్నింపఁ బనిగొనునాచార్యలక్షణము దెలుపునుగావునఁ బదార్థహేతుకకావ్యలింగాలంకారము.

నారద వాల్మీకుల స్వరూపములఁ జెప్పుటచే లోకమున శిష్యాచార్యులుండఁ దగినస్వరూపము దెలియును గావున వాక్యగతవస్తువుచేత వస్తుధ్వని.

ఛందస్సు.

ఇది కందపద్యము. నలము - గగము - భగణము - జగణము - సగణము అను నీనైదుగణములు తప్ప నితరగణములు రావు. వీనిలో మూఁడుగణములచే మొదటిపాదము మూఁడవపాదమేర్పడును. ఐదేసి గణములచే రెండవ నాల్గవ పాదము లేర్పడును. ఈ రెండుచిన్నపాదములయందును యతిలేదు. బేసిని జగణముండదు. ఆఅవగణము నలముగనైనను జగణముగనైన నుండవలయును. గణముల నెంచునపుడు మొదటిరెండుపాదముల నొకటిగఁ దక్కిన రెంటి నొకటిగ నెంచవలయును. కావున నుత్తరార్థమునఁ దపస్వి యను జగణము నాలుగవ

గణమగును, గావున దోషములేదు. రెండవపాదము నాల్గవపాదము కడపట గురు వుండవలయును.

వ్యాకరణము.

తపమున స్వాధ్యాయంబున - వేదమయొక్క జపము అను నర్థంబున షష్ఠీతత్పురుషసమాసము. షష్ఠీతత్పురుషంబులందు నగాగమంబు విభాషనగు (ప్రౌ. వ్యా. సమా. ౧.) నను వ్యాకరణసూత్రముచే "యోగక్షేమమున తెఱఁగు" భార-ఉద్యో'౧-ఆ, ఎలఁదవ్వునంబున విలసనంబు-భార-ఆది 3 ఆ. 'అరదంబున యు రవడిక్కి. నిర్వ-౬-ఆ-' అను ప్రయోగములందువలె నకారాగమము. తపమున అనుచో నకారము "యొక్క" అను నర్థమున వచ్చెను. 'వాల్మీకో వాల్మీకిః ప్రోక్తో, వాల్మీకిరపి వాల్మీకి' యని శ్రీహర్షుని ద్వ్యుపపత్తిసోపపత్తి. వాల్మీకుఁడు వాల్మికుఁడు వాల్మీకి వాల్మికి యని రూపాంతరములు.

సాంఖ్యము.

వాల్మీకిరామాయణమునఁ బ్రథమశ్లోకాక్షరముల సంఖ్యలఁగూడిన ౧౦౦ అగుటయుఁ బ్రథమసర్గమున ౧౦౦ శ్లోకములే యుండుటయుఁ బూర్వపీఠిక యందుఁ జెప్పఁబడెను.

౬౧౫౦౭౪౯౯౧౧ 3౦ =	32
కం॥ తపమున స్వాధ్యాయం బున	
౦౧౫౦౯3౪౯౯౪౫౧౦౨3౫౦౯౦ =	౫౫
నిపుణుని వాగ్వి ద్వేణ్యుని ఖిలమునిజనా	
౯౧ ౦౪౯౭౧౪౫ =	౪౦
ధిపు నారదుసం ప్రశ్నము	
౬౧౭౪ ౪ ౩౫౫౧౧౧౬౬ ౫ 3 ౪ ౬ =	౫౮
తపస్వి వాల్మీకి యిట్టు తమిఁ గావించె.	
	౧౯౦

సాంఖ్యశాస్త్రప్రకారమీ పద్యాక్షరసంఖ్య ౧౯౦ యగుచున్నది. ఈపద్యము మొదలు ౧౪౫ పద్యమువఱకుఁగల వాక్యములున ౧౯౦ అగుచున్నవి. ఈపద్యములకే సంక్షేపరామాయణమనివేరు. ఇందు సంయుక్తాక్షరములు రెంటికిని సంఖ్యలు గ్రాహ్యము. వాక్యమన్నచోట "నస్యా ద్వాక్యవిరామేతు" అను సూత్రమందలి వాక్యార్థమిట ననుసంధిరచునది.

తకారము వర్ణసమామ్నాయమందలి ౧౬ వ యక్షరములు. త = ౧౬ = ౧ + ౬ = ౭ సప్తసంఖ్య ప్రణవసూచకము అటుగాక తప యని రెండక్షరములు గ్రహించినను 'వర్ణానాం వామతోగతి'యనుసూత్రప్రకారము ౧౬అగుచున్నది.

నారది పూర్వచరిత్రము.

శ్రీభాగవతము సప్తమస్కంధము ౫౭ - ౫౭ వ॥ వినుము పోయినమహా కల్పంబునందు గంధర్వులలోన నుపబర్హణుం డనువేర గంధర్వుండనై నేను సౌందర్య మాధుర్య గాంభీర్యాది గుణంబుల సుందరులకుఁ బ్రియుండనై క్రీడించుచు నొక్కనాఁడు విశ్వసృష్టులైన బ్రహ్మలు దేవసత్ర మనెడియాగంబులోన నారాయణకథలు గానంబుసేయుకొఱకు నప్సరోజనులను గంధర్వులనుం బిలిచి

ఆ॥ క్రతువులోన నేను గంధర్వగణముతోఁ । గలిసి పోయి విష్ణుగాథ లచటఁ
గొన్ని పాడి సతులఁగూడి మోహితుఁడనై । తలఁగి చనితి నంత ధరణినాథ!

క॥ వారిజగంధులపొత్తున । వారిం గైకొనక తలఁగి వచ్చినబుద్ధిఁ
వా రెఱిఁగి శాపమిచ్చిరి । వారింపఁగరాని రోషవశమున నధిపా!

ఆ॥ పంకజాక్షు నిచటఁబాడక కామినీ । గణముఁగూడి చనిన కల్మషమున
దగ్ధకాంతి వగుచు ధరణీతలంబున, । శూద్రజాతిసతికి సుతుఁడ వగుము.

వ॥ అనియిట్లు విశ్వసృష్టులు శపించిన నొకబ్రాహ్మణదాసికిఁ బుత్రుండనై జన్మించి, యందు బ్రహ్మవాదులయిన పెద్దలకు శుశ్రూష సేసినభాగ్యంబున నిమ్మహాకల్పంబునందు బ్రహ్మపుత్రుండనై జన్మించితి. మీఁదిశాపప్రకారము శూద్రకు సుతుఁడై జన్మించినచరిత్రము వ్యాసులకు నారదుఁడిట్లు చెప్పెను. శ్రీభాగవతము ప్రథమస్కంధము. ఇదియును బూర్వకల్పవృత్తాంతమే. "పూర్వకల్పంబునందొల్లిటిజన్మంబున వేదవాదులయింటిదాసికింబుట్టి పిన్ననాఁడు వారలచేఁ బనుపంబడి యొక్కవానకాలంబున యోగిజనంబులకుఁ బరిచర్యసేయుచుండ వారు భగవచ్చరిత్రములు పాడఁగా వర్ణింపఁగా దానియందు మక్కువ యెక్కువయయ్యె. ఆహారనేవారతిం జేసి భక్తి జనించె. ఆభక్తికి సంతోషించి యామునులు భగవత్తత్త్వము నుపదేశించిరి. దానివలన హరివిషయమున విజ్ఞానంబుగలిగె. ఇట్లు తల్లియందలిప్రీతిచేఁదల్లితోడనింటి యండి యామెతోపాటు సేవసేయుచుండె.

ఇట్లుండ నల్లి సర్పదష్టయై మరణించె. అంతట నతండు ఎంతయు బూనికనని సంతోషించి యిల్లు విడిచిబయలుదేఱి యుత్తరాభిముఖుఁడై పోయి పోయి యొక యేటియొడ్డున రావిమ్రానియొద్ద గూర్చుండి మునులు తన కుపదేశించిన విధముగ హరిని ధ్యానించెను. ఇట్లు ధ్యానించునాయనకు హృదయమునందు భగవద్దివ్యరూపంబు గానవచ్చెను. ఆసంతోషాతిశయంబున దిగ్గన లేవఁగా నా స్వగూ

పంబు వెలుపలఁగానరాదయ్యె. మరల దానిని జూడఁగోరి యాతురుండై తపించు చుండ భగవంతుండు కానరాక ధ్వనిమాత్రము వినవచ్చున ట్లిట్లు పలికెను. 'కుమారా! నాస్వరూపము చూడఁగోరి యేల వ్యథపడెదవు' నాస్వరూపము కామాదుల నాటిటిని బూర్ణముగ జయించినయోగికాని యితరులు చూడఁజాల రు. నీవొక్కసారియైన గానరాకున్న నిరుత్సాహపడెద వని నీకుత్సాహంబుఁగలి గింపఁ గానవచ్చితి. నీ విట్టులే నాభక్తిగలవాఁడవై వర్తింపుము. ఈదేహంబు నీవు విడిచి రాఁగల ప్రలయానంతరమందలి యుగంబున నాయనుమతిచే భాగవ తుండవై బ్రహ్మపుత్రుండవు కాఁగల వని చెప్పెఁ. ఆవరము ప్రకార మీ కల్పం బున బ్రహ్మపుత్రుండై నారదుం డొప్ప

వాల్మీకి చరిత్రము.

శ్రీసీతారామలక్ష్మణులు చిత్రకూటంబున వాల్మీకిని దర్శించినపు డాయ నయే తనవృత్తాంతము నిట్లు శ్రీరాములతోఁ జెప్పెఁ అధ్యాత్మరామాయణ మం దేశ్లోకము లున్నవో యాశ్లోకములే యానందరామాయణమునను (ఆ రాజ్యకాండ ౨౪ స॥ గలవు. ముం దేదిపుట్టనో వెనక నేదిపుట్టెనో ఆశ్లోకార్థ మిందు వ్రాయఁబడును.

రామా! నేను బూర్వమందుఁ గిరాతులందుఁ గిరాతులచేఁ బెంపఁబడితిని. జన్మమున బ్రాహ్మణుండనైనను నాచారమున శూద్రుండనైతిని. నేను మనస్సు జయింపఁగాలక శూద్రయందుఁ బెక్కురుపుత్రులఁ బడసితిని. ఆవల దొంగలలోఁ గలసి నేను దొంగనైతిని. ధనార్జనములఁదించి నేను జీవజంతువులపాలికి యమునివంటి వాఁడనైతిని. ఒకఁడాడు జ్వలించుచున్న నగ్నివంటి తేజస్సుగల సప్తఋషు లాభయంకరకాననంబున నాకు గోచరించిరి. వారివస్తువులు గ్రహిం పఁ గోరి నిలుఁడు నిలుఁడనియఱచుచు వారివెంటఁ బరువెత్తితిని. ఆమునులు నన్నుఁ జూచి 'యోసీచబ్రాహ్మణుఁడా! యేలరా! వచ్చితి' వని ప్రశ్నించిరి. వా రితో నేను 'మునిశ్రేష్ఠులారా! నాదారపుత్రాదులు పెక్కురు గలరు. వా రాఁకలి గొనియున్నారు. వారి సంరక్షణార్థమై యీకొండలలో నడవులలోఁ దిరుగు చున్నాను. మీయొద్దనుండునది సంగ్రహించికొనిపోవుటకై వచ్చితిని' అంటిని. అప్పుడు వారు నన్నుఁ జూచి "ఓరీ నీవింటికిఁ బోయి నీవారినందఱను వేఱు వేఱుగా 'మీసంరక్షణార్థమై నేను దినదినమిన్ని పాపములుచేయుచున్నానుగదా! ఈపాపమందు మీకు భాగముకలదా లేదా' యని యడుగుము. నీవిచ్చటకు మరల వచ్చువఱకు నిజముగా నిందేయుందుము. నీవు సందేహింపకుము. బ్రహ్మ హత్యచేసినవాఁడు - కల్లు సారాయము త్రావినవాఁడు - బంగారు దొంగిలించిన వాఁడు - గురుభార్యనుబొందినవాఁడు - బ్రాహ్మణులసొమ్ము నపహరించినవాఁడు -

వీరలతోసాంగత్యముఁజేసినవాఁడు నే పాపగతికిఁబోవునో మేమిందుండిఁతరలిపోయి తిమేని మా కాగతులుగలుగునుగాక" యని శపథముచేసిరి. ఇట్లుశపథముచేయఁగా వారిని నమ్మి యింటికిఁ బోయి మునులు చెప్పిన ప్రకారము నాభార్యను గొడుకు లను నడిగితిని. వా రందఱు 'నీవు తెచ్చిన వస్తువుల ననుభవించువారమే కాని నీ పాపముతో మా కేమి సంబంధము' అది నీదే' యనిరి. ఆ మాటలు విని మనస్సునఁ బరితాప ముగయింపఁ గరుణాపూర్ణాత్ములయిన యీమును లుండు చోటికి వచ్చి యీమునులదర్శనముచెతనే యీయంతఃకరణము శుద్ధముకాఁగా విల్లు మొదలయినవానిని బాఱవైచి వారి పాదములపై దండమ్ముఁబడి మునీశ్వరులారా! నరకమునఁ గూలిన నన్ను రక్షింపుఁడీ యని ప్రార్థించితిని. వారు నాయందుఁ గనికరించి 'యోరీ! లెమ్ము! సాధుసమాగమము వ్యర్థము కాదు. ఫలవంత మగును. నీకుఁ గొంచె ముపదేశించెదము. దానినలన ముక్తుఁడ వగుదువు' అని వారిలో వా రాలోచించి 'యీ బ్రాహ్మణాధముఁడు చెడునడు వడి గలవాఁడు. వీని నుపేక్షించుటే తగును. అయినను వీఁడు మనకు శరణా గతుఁడు. కావున నేప్రయత్నముచేనైన వీనికి మోక్షమార్గ ముపదేశించి రక్షించుట తగిన కార్యము' అని, రామ! నీ నామమును వారు నాయందు దయగలవా రగుటచేఁ దలక్రిందుగ నుపదేశించిరి. 'ఓరీ! నీవిచ్చటనే యేకాగ్ర మనస్సుతో మరా మరా యని యెల్లవేళల విడువక జపించుచుండుము. మేము మరల వచ్చెదము. అంతవఱకు సర్వదా జపింపుము' అని చెప్పి దివ్యదర్శను లైన మునులు వెడలిపోయిరి. నేనును వా రుపదేశించిన ప్రకారము బాహ్యా మును మఱచి యేకాగ్రమనస్సుతో జపించుచుంటిని. సాక్షినిమిత్తమై యిచ్చట నొక దండము నాటితిని. ఇట్లు సర్వసంగవిహీనుఁడనై నిశ్చలుఁడనై దీర్ఘకాలము జపించితిని. అంతట నాపైఁ బుట్ట పెరిగెను. నాతపోబలముచే నేను నాటినదండమే వృక్ష మయ్యెను. ఇట్లు సహస్రయుగములు గడువఁగా ఋషులు మరల వచ్చి లేచి రమ్మని పిలిచిరి. నేనును శీఘ్రముగ లేచి వచ్చితిని. మంచు విరియించి తోఁచు సూర్యునివలెఁ బుట్టలోనుండి నేను వెలికిరాఁగా వారు 'మునీశ్వర! వాల్మీకీ!' యని పిలిచి నీవు పుట్టయందు సంభవించితి గావున నీ కిది రెండవజన్మ మనిరి." ఈ ప్రకారము వాల్మీకి శ్రీరాములకుఁ జెప్పెను. ఆనందరామాయణమున మఱియొకవిశేషము గలదు. కృణుఁడను ఋషీశ్వరుఁడు సరోవరతీరమున నాహారము వర్జించి ఊర్ధ్వరేతస్కుండై దీర్ఘకాలము తపస్సుచేసి కన్నులు తెఱవఁగా నాయన కన్నులనుండి రేతస్సు స్రవించెను. చానిని ఋతుకాలంబున నొక యాఁడుపాము మ్రింగెను. దానికి జనించి యడవిలోఁ బడియుండఁగాఁ గిరాతులు సాకిరని యందున్నది. ఈ శిశువే వాల్మీకి.

సీ॥ ఎవ్వఁడీధారిణి ; నీకాలమున గుణ,వంతుండు నతివీర్య;వంతుఁ డెవఁడు
ధర్మజ్ఞుఁ డెవఁడు కృ;తజ్ఞుండు నెవ్వఁడు, నిజమరియును దృఢ;నిష్ఠుఁ డెవఁడు
సంతతానుష్ఠిత;చారిత్రుఁ డెవ్వఁడు, సర్వభూతహి;తాస్థ;జరగు నెవ్వఁ
డెవ్వఁడు విద్వాంసుఁ ; డెవఁడు సమర్థుండు, తతసదైక ప్రియ;దర్శనుండు

ఆ॥ నెవ్వఁ డాత్మవంతుఁ;డెవఁడు జితక్రోధుఁ,డెవఁడు కాంతియుక్తుఁ ; డెవఁ డసూయ
లేనివాఁడు కలన ; లీల నెవ్వం డూన,నాగ్రహంబు వణఁకు ; సమరతతియు. ౯౦

ప్రతిపదార్థము.

ఈధారిణీ = ఈభూలోకమునందు, ఈకాలమున = ఇప్పుడు - మన సంభాషణసమయమందు - ఈభూలోకమున నున్నటచే వైకుంఠమున నుండు విష్ణువును గుఱించి నే నడుగలేదు. ఈకాలమున నున్నటచే బూర్వకాలమున నందలి నృసింహాద్యవతారముల గుఱించియు నే నడుగలేదని భావము.

ఈలోకమున నీకాలమున గుణవంతుఁ డెవ్వఁ డనక యెవ్వఁ డనునది తొలుత నే ప్రయోగించుట ప్రశ్నగౌరవపురుషవైలక్షణ్యము తెలుపుటకే. గుణము మొదటఁ జెప్పియుండిన గుణములకుఁ బ్రాధాన్య మిచ్చినట్లు లగును. ఎవ్వఁ డనుటచే బురుషునకుఁ బ్రాధాన్య మిచ్చినట్లు లయ్యె. ఎవ్వఁడు లేకుండిన నీగుణములన్నియుఁ జెట్టువిడిచిన పక్షులవలె నిలువ నెలవులేక దిక్కుగానక యల్లాడుచుండు నని భావము. ఇట్టిపురుషుఁడు బంగారుతామరపువ్వువలె లోకవిలక్షణుఁ డనియుఁ దెలుపుటకే యెవ్వఁ డని తొలుతనే ప్రయుక్తంబయ్యె. ఎంతవెలగల మాణిక్యమైనను ఒంగారునందుఁ బొదిగిన నెక్కువగఁ బ్రకాశించును ("అనర్ఘ మపి మాణిక్యం, హేమాశ్రయ మపేక్షతే") గాని యూరకుంచినను బొగ్గులోఁ బొదిగినను బ్రకాశింపదు. 'నీచాశ్రయో నకర్తవ్యః, కర్తవ్యో మహదాశ్రయ' యని కలదుకదా. అట్టులే కల్యాణగుణములెల్లఁ దమ శోభకై భగవంతు శ్రీరాము నాశ్రయించినవి.

గుణవంతుఁడును = (1) సమస్తకల్యాణగుణములే కలవాఁడు. 'గుణవంతుం డతి వీర్యవంతుం' డనక 'గుణవంతుఁడును' అని మొదటనే చెప్పనేల యనిన! 'ఉను' అనునది సంస్కృతమునందలి 'ను'వంటిది. దానివలె నిది నానార్థములఁ బ్రయోగింపఁబడును. ఇచట ఏవకారార్థంబునఁ బ్రయోగింపఁబడినది. మామిడి తోఁపు అన్నప్పుడు మామిడితోఁపునందుఁ మామిడిచెట్లు విశేషించి యున్న వని యర్థమేకాని యితరజాతిచెట్లు ఒకటైనా లేవని యర్థము కాదు. ఇట్టులే అశోకవనము. అట్టులే గుణవంతుఁ డన్నప్పుడు అన్నియు సద్గుణములేకాక యొక దుర్గుణమైన నుండు నని యూహింపవచ్చును. అట్టి సందేహమును దొలఁగింప సద్గుణములను మాత్రమే కలవాఁ డని యర్థము స్ఫురింపఁజేయ 'గుణ

వంతుఁడును అని చెప్పఁబడెను. ఈయర్థమందే 'కోనుఁ అస్మిన్ లోకే' యని మూల మునను బ్రయోగింపఁబడినది. అవ్యయ మనేకార్థములు గల దని ప్రమాణము గలదుగదా. దీనివలన హేయగుణరహితుఁడు కల్యాణగుణసహితుఁడు నెవ్వఁడని ప్రశ్నభావము. ఇచ్చట వంతుఁడనునది నిత్యసంయోగమున దెలుపు మతుప్ప్రత్యయము. - ధర్మరా జొకయసత్యమాడినట్లు లోకమున నొకనియందు నేకాలమందైన దుర్గుణ మొకటియైనఁ గానవచ్చునఁ. రాముఁ డట్టివాఁడు గాఁడనియుఁ గల్యాణగుణము లేకాలమం దేదేశమం దేవస్తువియందుఁ గాని (నిత్యవిభూతియందుఁగాని లీలావిభూతియందుఁగాని) విడనాడక యంటిపేయుండు ననిభావము.

ప్రపథమమందే యెవ్వఁడు గుణవంతుఁడని ప్రశ్నించుటచే నిర్గుణబ్రహ్మమునకు రామాయణమందు నిలువ నెలవు సెలవు లే దని యేర్పడుచున్నది. నిర్గుణబ్రహ్మ మనఁటకు రెండర్థములు కలవు ౧ గుణాభావమైన బ్రహ్మము. ౨ గుణప్రకోపములేని బ్రహ్మము. రామాయణ మీ బ్రహ్మములవిషయముకాదు. ఇట్టులే యిందుఁ దక్కనివిశేషముల నన్వయింపనలయుఁగ. వీర్యవంతుఁ డెవఁడనుదో 'ను' లుప్తము. రాముఁడును లక్ష్మణుఁడును వచ్చి రనుదో రాముఁడు లక్ష్మణుఁడు వచ్చిరన్నట్లు. ఇట్లు సామాన్యముగఁ బ్రశ్నించి ప్రత్యేకించి యొక్కొక్కగుణమును బ్రశ్నించుచున్నాఁడు. కావున మీఁద రాఁగలవానికని యవతారిక, (2) ఆశ్రితులు పలుమాఱు దేనిని గణింతురో యా గుణము- సౌశీల్యము. దానిని గలవాఁడు గుణవంతుఁడు, తా నెంత గొప్పవాఁడైనఁ దనను తన గొప్ప తనము తలఁచుకొని యహంకరింపక తనకింకఁ దనకంటె నెంతో గొప్పవారితోఁ గలసి భేదభావములేక కలసిమెలసియుండు గుణము సౌశీల్యము. ఇట్టి గుణముకలవాఁడెవ్వఁడని ప్రశ్న. భగవంతుఁడు సర్వజ్ఞుఁడు సర్వశక్తుఁడు మహత్తులలోనెల్ల మహిష్ఠుఁడైయుండియు మహాపాపము లొనర్చి హేయుఁడార్తిసులం దుండు జీవుల నుద్ధరింప వానియందుఁ బ్రవేశించి నరకిములందును హరివెంట నంటి యుండునుగదా. అట్టులే శ్రీరాముఁడు మహారాజకుమారుఁడైయుండియు గుహుఁడు మొదలగు బోయలతోను, ఁవుఁ యువు మొదలగు గ్రద్దలతోను, వానరులగు మృగములలోను గలసిమెలసి తిరుగుటయేగాక కౌమారదశయందును, నయోధ్యలో నెవరింటనైన యజ్ఞమో పెండ్లియో యేదైన శుభకార్యమో జరుగుచుండెనేని వారు పిలిచినఁ బిలువకున్నను తానైపోయి యాకార్యము చక్కఁగ నెఱవేర్చి వచ్చుచుండెనని యయోధ్యాకాండమున ముందు చెప్పఁబడును. ఎవ్వఁడు గుణవంతుఁడు వీర్యవంతుఁడు నని యడిగినఁ జాలదా ? పలుమాఱు నెవ్వఁడెవ్వఁడని చెప్పుట యేలయన నాదరాతిశయము భేదశంకాక పదిలోఁ బదునొకండుగఁ గాక ప్రతిగుణమును నొత్తిచెప్పుటకే.

ఈ యర్థమునందే 'వశీ వదాన్యో గుణవాన్ కృతజ్ఞశ్చ' యని స్తోత్రరత్నంబునఁ బ్రయోగింపఁబడినది. ఒక్కొక్కగుణమునే ప్రత్యేక ప్రత్యేకముగ నడుగఁబోవుట నీసామాన్యప్రశ్నముచేయుట న్యర్థముగాదా యందురేని కాదు. మొట్ట మొదట నాప్రశ్నవేయుట యేలన, గుణవంతుఁడని యెప్పుడు చెప్పెనో అకారసంతుఁడని యప్పుడే యంగీకరింపఁబడెను గుణి గుణముల కవినాభావ సంబంధము. కావున భిన్నకాలములయందుఁ బరిశోధించి తెలియవలసిన గుణములుగాక సూపము చూడఁగానే యాయన గుణవంతుఁడని లోకుల కెట్టి వారికైనఁ దోఁచెనవాఁ డని యర్థము.

౩. అతివీర్యవంతుఁడు = మిక్కిలి వీర్యము గలవాఁడు. వీర్యము (1) తాను వికారపడక పరులను వికారింపఁజేయుశక్తి. (2) వీర్యవంతమైన యౌషధ మున్నట్లు, తాను వికారపడ హేతువు లున్నను నట్లు కాకుండుట. గొప్పవాఁడైనను గాకున్నను బలహీనుఁడును గుణవంతుఁడుగా నుండవచ్చునఁగదా, యను సందేహము దీర వీర్యవంతుఁ డెవఁ డని ప్రశ్న. వీర్యవంతుఁ డయినను దన యక్కఅవసరములఁ దక్కువవారితోఁ గలసి యుండవచ్చునను సందేహముదీర ధర్మబుద్ధి నట్లుచేయువాఁడుగా నుండవలయునఁగాని స్వప్రయోజనార్థముగా నుండఁగూడదనుటకై ధర్మజ్ఞుఁ డెవఁ డని ప్రశ్నించుచున్నాఁడు.

శ్రీరాముఁడు తనకార్యము సాధించుకొనుటకు వానరులతో స్నేహము చేసెనుగాని ధర్మబుద్ధితోనా యను సందేహము కలుగవచ్చును. అది నిరాధారము. ఎట్లన.- కం॥ ఈ నిఖలావని యతుల, దానవరక్షఃపిశాచతతులు వలతేఁ, భానుజ' యంగుళికొనచే, నే నిమిషములోనఁ జిమ్మనే మిత్రీ గనఁ. యుద్ధ 3౮౯. ఇంతటి వీర్యవంతుఁడు లక్ష్మణసహాయుఁ డయ్యుఁ దన కార్యము తాను జేసికొనలేక వానరసాహాయ్యముఁ గోరినవాఁడు కాఁడు. ఈ యర్థమునే సుగ్రీవునకు హనుమంతుఁ డుపదేశించెను. - కిష్కింధా-౨౭౫ వ ప. "ఉ॥ నీవిలఁ బాసఁజెచనక నిల్చినయంతనె రాముకార్యముఁ, బోవునె రిత్తయై నిశితభూరిశరావళిచే మనుష్యభు గ్దైవతమన్నగావళులఁ దక్షణమాత్రన పిల్లు మార్పఁగాఁ, జేవగలండు, నీప్రతిన చేయుటయెట్టిదొ చూడఁదాళిఁడి."అనైన వానరసాహాయ్య మేల కోరెనందురేని వారిచే సేవచేయించుకొని యాసేపమున వారికి మోక్షమిచ్చుటకే యని యెఱుంగవలయును. గీ॥ ఆదిదేవుఁడైన - యా రామచంద్రుని, కర్ధిగట్టు చెంత యసువుకోటిఁ, జంపు చెంత కపుల సాహాయ్య మదియెంత, సురలకొఱకుఁ గ్రీడసూపెఁగాక॥ శ్రీభాగవతము- స్కం, ప. 3౫౯. ' సవీర్య మతిశక్తిభాక్ ' - అమరకోశము. అత్యంతశక్తిమంతుఁ డైన వీరునియందుఁ దుత్సాహగుణము వీర్యము. వీరులు మఱి రెండు తెగలు

దానవీరు లని, దయావీరు లని. ఇచ్చుట నిట్టి దని నిర్ధారింపకపోవుటచే రెండును గ్రాహ్యములే. తక్కిన వేవియుండినను లేకుండినను నివి రెండు లేనివాఁడు గుణవంతుఁ డనిపించుకొనఁజాలఁడు. కావున వెంటనే వీర్యవంతుఁ డనిప్రశ్న. ఆశ్రితరక్షణమునకుఁ గావలసిన ముఖ్యగుణము లీరెండు గలవు. కావుననే భగవంతుఁడు సేవ్యుఁ డయ్యెను.

వీర్యవంతుఁ డనటచే నీయన నామాక్షరములు రెండును వీర్యవంతములే యని భావము. రామనామమేకదా తారక మని ప్రసిద్ధి. శివనారాయణశబ్దములు వీర్యవంతములు గావాయందు రేని యగునుగాక. ప్రణవాది బీజాక్షరసంయోగము లేక వానికి మంత్రత్వప్రాప్తి లేదు. రామనామమో బీజాక్షరసంయోగము లేకున్నను మంత్ర మగును. ఏల? రామనామమే ప్రణవము కావునఁ బ్రణవసంయోగము దాని కనావశ్యకము. "ముముక్షూణాం విరక్తానాం, తథాచాశ్రమవాసినామ్। ప్రణవత్వాత్సదా ధ్యేయో, యతీనాంచ విశేషతఃl రామమంత్రార్థవిజ్ఞానీ, జీవన్ముక్తో నసంశయఃl" - రామరహస్యోపనిషత్తు. మోక్షమందాసక్తి గలవారికి, విరక్తులకు, సన్యాసులకు రామనామము ప్రణవమగుటచే నెల్లప్పుడు ధ్యానింపఁదగినది. రామమంత్రార్థ మెఱిఁగినవాఁడే జీవన్ముక్తుఁడు. "ఏకాక్షరో మనుఃప్రోక్తో మంత్రరాజఃసురద్రుమఃకేవలం మోక్షకాంక్షయా, చింతయేత్ పరమాత్మానం, భానులక్షం జపేన్నరఃll" ఏకాక్షర రామమంత్ర ముపాసకులకుఁ గల్పవృక్షము. కేవలమోక్షకాంక్షగలవారు పరమాత్మను బంతించుచు ౧౨ లక్షలు దానిని జపించవలెను. "ద్వ్యక్షరో మంత్రరాజోయం సర్వాభీష్టప్రదస్మృతఃl" రెండక్షరముల రామమంత్రము సర్వాభీష్టముల భుక్తిముక్తుల రెంటి నిచ్చును. "రామో భుక్తిముక్తిఫలప్రదఃl" -రామరహస్యోపనిషత్తు. 'రామేతి ద్వ్యక్షరంనామ మానభంగఃపినాకిన" యని సంప్రదాయజ్ఞులు చెప్పుదురుగదా.

విష్ణుసహస్రనామములకు రామనామము తుల్యమని శివుఁడే పార్వతి కుపదేశించెనుగదా. కావున నిట్టి వీర్యవంతమయిన నామము గలవాఁడని యర్థము.

3. ధర్మజ్ఞుఁడు = ధర్మముల నాచరించునట్లు తెలిసినవాఁడు- ధర్మము పరలోకమునందలి సుఖమునకు హేతువు. అది సామాన్య మని విశేష మని ద్వివిధ మని పూర్వము చెప్పఁబడెను. దాని నెఱుఁగువాఁడు ధర్మజ్ఞుఁడు. పరిత్యజింపవలసిన ధర్మములు దెలిసినవాఁడనియు నీపద తాత్పర్యము. ధర్మాధర్మములు తెలిసినంతమాత్రమునఁ బ్రయోజనమేమి? ఆచరణమం దుంచుకొన్నవాఁడుగానుండవలయునని కృతజ్ఞుఁ డెవ్వఁ డని యడుగుచున్నాఁడు.

౪. కృతజ్ఞుఁడు = ఉపకార మెఱిఁగినవాఁడు - పరులు తనకుఁజేసినయుపకార మల్పమైనను బ్రాసంగిక మైనను దానిని గొప్పగ నెంచి జ్ఞప్తియం దుంచుకొను వాఁడు. అపకారము స్మరింపనివాఁ డని 'ను' అను సముచ్చయము తెలుపును. భగవంతునిపట్ల మనముచేయు నపకారములకు మనల నాయన శిక్షింపఁబూనిన మనగతియేమో? "క॥ ఉపకార మేమి పని కే । నెపుడే నించుక యొనర్ప నెలమిఁగన, సదా । యపకారశతము సల్పిన । విపరీతము లెంచఁ డాత్మవిజ్ఞుం డగుటన్॥"- అయోధ్య. ౧౧. భగవంతుఁడు సర్వశక్తుఁ డవాప్తసమస్తకాముఁడు కదా. ఆయనకు మనము చేయవలసిన యుపకార మేమి? అది లేనప్పు డాయన కృతజ్ఞుఁ డెట్లగును? అని ప్రశ్నము. భగవంతునకు మనము చేయు నుపకార మేదియు లేదు. ఆయన విషయమై మనము చేయునవన్నియు మనశ్శోమమున కే. భగవత్కార్య మేదియుఁ జేయలేనివా రాయననామమును స్మరించుచుండినఁ జాలును. ఇట్లు స్మరించుచుంటిమేని అయ్యో! మననామమును వీఁడు స్మరించు చున్నాఁడే, మనవలన వీఁ డేప్రతిఫలమును గోరినవాఁడు కాఁడే, వీని ఋణము మన మెట్లు తీర్చుకొందుమా యని వేచియుండి ప్రాణాపాయము కలిగినపుడు మోక్షసుఖము నిచ్చును. ఈ యర్థమునే "శ్లో॥ సత్యం బ్రవీమి మనుజాః స్వయ మూర్ధ్వబాహుః । యో మాం ముకుంద నరసింహ జనార్దనేతి । జీవన్ జపత్యను దినం మరణే ఋణేవ । పాషాణకాష్ఠసదృశాయ దదామి ముక్తిమ్" - 'అహం స్మరామి మద్భక్త' మ్మను వాక్యములు ఘోషించెడిని.

౫. నిజమరి - (నిజము + అరి) = సత్యశీలుఁడు- మహాసంకటములందును నస త్యము పలుకనివాఁడు. (అరణ్య. ౧౩౬ ప. చూడుఁడు.) "క॥ ఎన్నివిపత్తుల మునుఁగుచు । నున్నన్ వరధర్మలోప మొల్లమిఁ గల్లన్ । మున్నెన్నఁ డాడ నీక నే నెన్నం డాడంగఁబోవ నిది నిజమనఘా॥"- కిష్కింధ ౩౬.౭. అన్నిటిలో సత్యము శ్రేష్ఠము గావున సత్యవాది యెవఁ డని ప్రశ్న.

౬. దృఢనిష్ఠుఁడు = నిశ్చలసంకల్పుఁడు. "క॥ విడిచెదఁ బ్రాణములైన । విడిచెద నిన్నైననఁ దమ్మునిన్ పిడిచెద నేవిడుతునె ప్రతిజ్ఞనందుం । బుడమిసురుల తోడఁ బల్కి ముగ్ధా యెపుడే."- ఆరణ్య. ౧౩౮. కృతజ్ఞుఁడైనను సత్యవాదియైనను జంచలచిత్తు నమ్మరాదు. గావున దృఢనిష్ఠుఁ డెవఁ డని ప్రశ్న.

౭. సంతతానుష్ఠితచారిత్రుఁడు = సదా సదాచారము మీఱనివాఁడు. శ్రీరా మచంద్రమూర్తి ప్రతిసంధ్యమున వేళకు సంధ్యావందన మాచరించుచుండె నని ముందుఁదెలియఁగలదు. చరిత్రము=ఆచారము;ఆచార మే ప్రథమధర్మము.'ఆచార ప్రభవో ధర్మః, ధర్మస్యప్రభురచ్యుత' యని భారతము. చరిత్రమే- చారిత్ర మని స్వార్థిక ప్రత్యయము- రాక్షస వాయస పూరుష నారక శబ్దములవలె.

ప్రత్యేక ప్రత్యేకముగా నొక్కొక్కగుణ మడుగనేలయని ధర్మములం దన్నిటి మొదటిదైన సదాచారమును గుఱించి ప్రశ్న. అది యుండిన సన్నియున్నట్లే. ఎంతటి సదాచారసంపన్నుడైనను సర్వభూతములయందును నేకాకారమైన హితబుద్ధిగలవాఁడు దుర్లభుఁడు. కావున నట్టివాఁడు గలఁడాయని ప్రశ్నించుచున్నాఁడు. ఆచారము లోనైనవి కాయికములు ఇది మానసికము. ఆత్మ విషయము.

౨. సర్వభూతహితాస్థ జరిగునెవఁడు — సర్వభూత = సమస్త ప్రాణులకు, హిత = మేలుచేయునట్టి, అస్థ = ప్రయత్నము, కోరికగలిగి, జరిగువాఁడు = వర్తించువాఁడు. భూతము లని చెప్పుటచే పీడు తనవాఁడని, వాఁడు పరుఁడని భేదబుద్ధి లేదని తెలుపుచున్నది. అపరాధము చేసినవారికిని మేలుచేయువాఁడని సర్వశబ్దతాత్పర్యము. శత్రువునితమ్ముని రక్షించు టేమిలెక్క? శత్రువైన రావణాసురుఁడు వచ్చినను రక్షించెదనని శ్రీరాముఁడు చెప్పినగదా. రావణాసురుని ప్రథమయుద్ధమునఁ దనచేతఁ బ్రాణసమానుని జంపక విడిచెనుగదా. కాకాసురుని రక్షించెఁగదా. ఇట్టివాఁడు పామరుఁడుగా నుండరాదు. పండితుఁడుగా నుండవలయు నని తలఁచి విద్వాంసుఁ డెవఁ డని ప్రశ్నించుచున్నాఁడు.

౩. విద్వాంసుఁడు = సమస్తశాస్త్రములు తెలిసినవాఁడు. కొందఱు విద్వాంసులు లౌకికవ్యవహారమం దసమర్థులై యుందురు. కావున సమర్థుఁ డెవఁ డని యడుగుచున్నాఁడు.

౧౦. సమర్థుఁడు = సమస్తకార్యములు తాను స్వయముగ నిర్వహించుకొనఁ జాలినవాఁడు. లౌకికవ్యవహారమునను బ్రజల రంజించుటయందును గల చాతుర్యము సామర్థ్యము- దానిని గలవాఁడు.

౧౧. తతసదైకప్రియదర్శనంబు = ఎవ్వనిదర్శనము లోకులకు బ్రియమో వాఁడు ప్రియదర్శనుఁడు. సదా = ఎల్లప్పుడు, తత = విస్తారము. అట్టివాఁ డొక్కఁడే యగువాఁడు. ఎవ్వఁడైన జరావ్యాధికారణముచేఁ బ్రియదర్శనుఁడు కాకపోవచ్చును. అటుగాక సర్వదా యతిశయించియుండు ప్రియదర్శనముగలవాఁడు. అట్టివాఁడు వాఁడుతప్ప వేఱొకరుఁ డుండరాదని భావము. (2) ఎవ్వనిదర్శనము ప్రియస్వభావము నొక్కటేకలదో యట్టివాఁడు ఏకప్రియదర్శనుఁడు. "తస్మాద్దుఃఖాత్మకం నాస్తి, సచకించి త్సుఖాత్మకమ్" పూర్వము చెప్పిన కారణముచే "దుఃఖమే కలిగించు వస్తువుగాని సుఖమేకలిగించు వస్తువుగాని యొకటియైన లేదు." అన్నట్లు చందనకుసుమతాంబూలాదులగు ప్రియవస్తువు లన్నియు నొకప్పుడు సుఖము నిచ్చును. వే ఱొకప్పుడు దుఃఖమిచ్చును. ఒకరికి సుఖకరమైనది వే ఱొకరికి దుఃఖకరముగా నుండును.

'ద్వి॥ పంచతన్మాత్రలవలనను బుట్టు, పంచేంద్రియమ్ములు వరుసగ విషయ, ములను గూడిన శీతమును వేడి సౌఖ్య, ములును దుఃఖంబులుఁ బొడముచునుండు, అవి యనిత్యంబులు సరుదెంచుఁ బోవు॥'—ద్వి. భ. గీ. అధ్యా. ౨. నాప్రశ్న యిట్లువానినిగూర్చి కాదని భావము. 'క్షణేక్షణే యన్నవతా ముపైతి, తదేవ రూపం రమణీయతాయాఃʼ నిమిష నిమిషమునను క్రొత్తతనమును బొందు నటఁ యేదికలదో యాక్రొత్తయగుటయే అందమునకు స్వభావము. ప్రతి నిమిషమందును క్రొత్త క్రొత్తగాఁ ప్రీతిని గలిగించు సందిమే యందమనిభావము అన్నట్లు. సాక్షా న్మన్మథ మన్మథుఁడైన యతని దర్శనము చేయువాఁడు ఇంకను దర్శనముచేయవలయునని కోరునేకాని యిఁకఁజాలు ననరా దని భావము. 'పుంసాం మోహనరూపాయ' పురుషులనుగూడ మోహింపఁజేయు సౌందర్య ముగలవాఁ డనికదా చెప్పఁబడెను. (అరణ్యకాండము ౯వ పద్యము చూడు).

ఇట్టియందముగలవాఁడు కాముకుఁడుగా నుండరాదని యూహవంతుఁ డైవఁ డని యఁటుగుచున్నాఁడు.

౧-౨. ఆత్మవంతుఁడు = తనకు స్వాధీనమైన మనస్సుగలవాఁడు 2. నిశ్చల ధైర్యవంతుఁడు.

౧౩. జితక్రోధుఁడు = (1) కోపమును స్వాధీనపఱుచుకొన్నవాఁడు. అపరా ధములఁ జేసినవారియెడ నెంత కోపింపవలయునో యంతమాత్రమే యపరాధ మునఁబట్టి కోపించువాఁడు. నేరమునకు మించిన దండనము చేయఁడని భావము. 'క్రోధ మాహారయ తీవ్రాన్' 'తెచ్చిక్రొంచుఁ గినుక'. - అరణ్య - ౬౭వ ప. తీవ్రకోపమును దెచ్చుకొనెను అని ముందు చెప్పఁబడును. జితక్రోధుఁడు = అరిషడ్వర్గములఁ జయించినవాఁడు.

౧౪. కాంతియుక్తుఁడు = ఆశ్చర్యకరమైన కాంతిగలవాఁడు కం॥ ఆరామునిసంహసనం। బారూపము సౌకుమార్య మాతేఁబుట్। శ్రీరమణీయసువేషము। వారక కని యబ్రపడిరి వనసంవాసుల్॥ అరణ్య॥ ఉ॥ దేవకుమారరూపు వరిదీవ్య దలంకరణాభిరాము, సీ।తావిభు, నాదునందినని, దాయఁగ వచ్చెడువానిఁజూచి లో। భావనచేసి పొంగిపడువాఁడ సమస్తముఁ జూచినంతనే। యీవన మప్పుడే యొదవిన ట్లగు నాకు ననర్థకారిణీ॥ అయోధ్య-౨౫వ.

౧౫. అనూయకుఁడనివాఁడు = పరులగుణములందు దోషబుద్ధి యుంచువాఁడు, యది లేనివాఁడు.

౧౬. ఎవ్వఁడు క్రోధమును గలన లీల నూన సమరతతియు వణఁకును = ఏపురుషుఁడు కోపమును యుద్ధరంగమందు వేడుకకై తెచ్చుకొనినను దేవతల గుంపుగూడ భయమున గడగడలాడును. అమరులు = దేవతలు - చూడుఁడు.

చావులేనివారుకూడ వడఁకునప్పుడు మర్త్యులమాటచెప్పనేల? దేవతలు వణఁకగా రాక్షసులమాట యేలయనిఁ కైముతికన్యాయమున సిద్ధము. కోపము శత్రువులగు రాక్షసులమీఁదనే కలిగినను దానిని జూచి మిత్రులగు దేవతలుకూడ భయపడుదు రనిభావము. అమరతతియు ననుచో సముచ్చయ మీయర్థము నిచ్చుచున్నది.

అని వాల్మీకి నారదుని ప్రశ్నించెను. ఇప్పుడు చెప్పినగుణములు సర్వసాధారణమైనవి కావున నిట్టి గుణములుగల రా జెవ్వఁడని వాల్మీకి ప్రశ్నించినట్టును భగవద్విషయము గాదని యొకఁడు వ్రాసెను. అది సరిగాదు. ఇం దట్టిమాట లేదు. 'వీర్యవంతుఁడు' 'కలసి నెవ్వఁ డాగ్రహించిన సమరతతియు వణఁకు' నివి క్షత్రియునిఁ దెలుపవా యనినఁ బరశురాముని వంటి బ్రాహ్మణులనుగూడఁ దెలుపును. ఈ ప్రశ్నలు ప్రాకృతమనుష్యమాత్రులగుటించియే యందురేని యీ కాలపు రాజులలో వాల్మీకి యెఱుఁగనివాఁ డెవఁడు? అట్టివానితోడ నాయన కేమిపని? అట్టి వానిని గుఱించి నారదు నడిగి తెలిసికొనవలయునా? త్రిలోకజ్ఞుఁడైన నారదు నట్టివాఁ డాలోచించిచెప్పవలయునా? నారదునివంటి భక్తాగ్రేసరుఁడు మెచ్చి సంతోషింపఁదగిన విషయము లిందేమి యున్నవి? బ్రహ్మయంతటివాఁ డట్టి ప్రాకృతమనుష్యునిగూర్చి కావ్యము వ్రాయు మనిచెప్పునా? అట్టి కార్యమునకై వాగ్దేవి వచ్చి యాయన నోర నిలువవలయునా? కావ్యాలాపాంశ్చ నర్జయే' త్తను వేదానుశాసనము నుల్లంఘించి వాల్మీకి నరమాత్రుని చరిత్రము గ్రంథస్థముచేయునా? అట్టి నరమాత్రుని విష్ణువని చెప్పునా? అట్టివాని కథ మోక్షహేతు వనిచెప్పునా? అట్టివానిని బ్రహ్మరుద్రాదులు నీవే నారాయణమూర్తివి, సీత మహాలక్ష్మియని స్తుతించియుందురా? ఇత్యాద్యనేకకారణములనే సంతతాధ్యాత్మచింతాస్వాంతుండైన వాల్మీకి యడిగిన విషయములు మనుష్యుఁడుగా నవతరించిన భగవంతుని విషయమే యనుట నిస్సందేహము. సదైకప్రియదర్శనుఁ డిత్యాదు లేప్రాకృతపురుషునియం దన్వయించును?

ప్రశ్నములు పదునాఱు. ఇది తపస్సంఖ్యాకము. ఈరాకారాత్రికాలములోఁ బదునాఱు కళలతోఁగూడినవాఁ డెవ్వఁడనినఁ జంద్రునిఁదప్ప వేఱొకనిఁ జెప్ప సాధ్యపడదు. పదునాఱు కళలతోఁ గూడినవాఁడు పూర్ణచంద్రుఁడైనట్టి లీ పదునాఱు ప్రశ్నలకుఁ బ్రత్యుత్తరముగ శ్రీరామచంద్రునిఁ దప్ప వేఱొకనిఁ జెప్ప సాధ్యపడదు. పదునాఱు కళలతోఁ గూడినవాఁడు పూర్ణచంద్రుఁడైనట్టి లీ పదునాఱు ప్రశ్నలకు విషయమైన శ్రీరామమూర్తి పూర్ణావతార మని యేర్పడుచున్నది. శ్రీరాములవిషయమై తన యభిప్రాయము దృఢపఱుచుకొనుటకును భగవద్విషయము నుపదేశరూపముగ గ్రహించుటకై యీ పదునాఱుప్రశ్నలడుగఁబడెను.

గుణవంతుఁడనుట బాల్యమునందే గుహాది నీచజాతులవారితో సహవాసము చేయుట తెలుపును. వీర్యవంతుఁడనుట తాటకాసుబాహు తిమిధ్వజ వధమును దెలుపును. ధర్మజ్ఞుఁడనుట గురుజనకవాక్యము మీఱరాదని తాటకను జంపుటయు, జనకాజ్ఞలేక సీతను వివాహమాడనొల్లమినిఁ దెలుపును. (చూ-అయోధ్య-౨౫౮.) కృతజ్ఞుఁడు - తనమేలుగోరి దివ్యాస్త్రములు నుపదేశించిన విశ్వామిత్రుని బంధువనిస్మరించి, పరశురాముని జంపక విడిచినవాఁడు. దీనిచే శ్రీరామచంద్రమూర్తి తనకు మేలుచేసినవారినేగాక వారివారినిఁగూడ రక్షించునని యేర్పఱుచుచున్నది. భగవంతుఁడు తనభక్తులకి మోక్షమిచ్చుటయేగాక యతని కాప్తులుగ నుండునారికిఁగూడ మోక్షమిచ్చుగదా. ఇంతవఱకు బాలకాండకథ.

సత్యవాది, దృఢవ్రతుఁడు, సచ్చరిత్రుఁడనునవి అయోధ్యాకాండ కథను దెలుపును. సచ్చరిత్రుఁడు, సర్వభూతహితుఁడు ననునవి కాకాసుర రక్షణమును దెలుపును విద్వాంసుఁడు, సమర్థుఁడు ననునవి హనుమత్సంభాషణము, వాలివధము లోనగు కిష్కింధాకాండకథను దెలుపును. ప్రియదర్శనుఁడనునది సుందరకాండమున సీతాహనుమంతులు రామసౌందర్యము వర్ణించుట తెలుపును. ఆత్మవంతుఁడనునది విభీషణ శరణాగతిఁ దెలుపును. జితక్రోధుఁడనునది తనసేనను మాయచేఁ జంపు నింద్రజిత్తుపై నలుగకుండుటను, చేజిక్కిన రావణాసురుని జంపక విడుచుట దెలుపును. కాంతియుక్తుఁడు=శ్రీరాముని తేజస్సు చూచి రావణుఁడును నోటువడియెఁగదా. అసూయలేనివాఁడు = విరోధియైన రావణుఁగూడ రామచంద్రమూర్తి మెచ్చుకొనెఁగదా. యుద్ధమున భయంకరుఁడనునది రామరావణయుద్ధమునాఁటిచర్యఁ దెలుపును. ఈగుణము లన్నియుఁ బుంజీభవించి భగవంతునియందుఁ దప్ప బూర్ణములై మనుష్యునం దుండవు. కావున శ్రీరామచంద్రమూర్తియే సాక్షాద్భగవంతుఁడని సిద్ధాంతమయ్యెను.

సాంఖ్యశాస్త్రప్రకారము తప యనఁగా ౧౬ అగుచున్నది. ఈశబ్దము తపమున స్వాధ్యాయంబున నిపుణ నని నారదునిపట్లను తపస్వియని వాల్మీకిపట్లను బ్రయోగింపఁబడుటయేగాక ప్రశ్నములు పదునారుగానుండుట చిత్రము. శ్రీభాగవతము ౧ వ స్కంధమున ౬-౨౪ వ ఎద్యమున 'మహదహంకార తన్మాత్రసంయుక్తుఁడై చారుషోడశకలాసహితుఁడగుచు' నని భగవంతునిఁగూర్చి చెప్పఁబడెను. కావున నీ పద్యము మనుష్యస్వరూపము ధరించిన భగవత్పర్యాయమే కాని కేవల మనుష్యపర్యాయము కాదు.

తాత్పర్యము.

౧. ఈభూలోకమందు నిప్పటికాలమున సమస్తకళ్యాణ గుణములుగల వాఁడెవఁడు? ౨. ఎవఁడెట్టిసందర్భమందును వికారపడుటకు హేతువు

లున్నను దాను వికారపడక యితరులను వికారపఱచుటయం దత్యంతము మనో బలము దేహబలము గలవాఁడు? 3. ఎవఁ డనుష్ఠానమునకు సర్వజనులు తేఁ దగిన సామాన్యధర్మముల లక్షణ మిట్టిది, యం దీవర్ణమువా రీయాశ్రమమువా రనుష్ఠింపవలసిన ధర్మము లివి, విశేష సందర్భములందు వానికి విరుద్ధముగ నడువఁదగిన విశేషధర్మము లివి, యాచరణమం దుంచుకొఁదాని యధర్మము లివి యని చక్కఁగా నెఱిఁగినవాఁడు? ౪. ఎవ్వఁడు తన కెవ్వరైన నెప్పుడైనఁ గొంచె ముగనైన, గొప్పగనైన, బుద్ధిపూర్వకముగనైన, నబుద్ధిపూర్వకముగనైన జేసిన మేలు మఱువక ప్రత్యుపకారము చేయువాఁడు? ౫. ఎవఁడు తనసత్యమందుఁ దాను నిల్చుటయేగాక యితరులను దాను శ్రమించియైన సత్యవంతులఁజేయువాఁడు? ౬. ఎవఁడు తాను బూనినకార్యమో, చేసిన సంకల్పమో ఫలవంతమగువఱకుఁ బట్టినపట్టు వదలకుండువాఁడు? ౭. సర్వవేళల సదాచారమున మానక యనుష్ఠించు వాఁ డెవఁడు? ౮. సర్వభూతముల కనఁగా మనుష్యుల కేకాక పశుపక్ష్యాదులకు - దేవతలకు-నల్పజంతువులకును-మిత్రులకును- శత్రువులకును మేలొకోరువాఁ డెవఁడు? ౯. ఎవఁడు బలమే ధర్మమని స్వేచ్ఛగాఁ జరింపక యేశాస్త్రములం దేమిచెప్పఁ బడెనోయవియెల్లఁ దెలిసినవాఁడు? ౧౦. ఎవఁ డేకార్యమునైన నితరసాహాయ్యము లేక తానే నిర్వహించు శక్తిగలవాఁడు? ౧౧. ఎంతకాలముచూచినను నిమిష నిమిషమునకు క్షణక్షణమునకుఁ గ్రొత్తగ్రొత్తగా మనోహరమైన సౌందర్యము కలవాఁడై యెల్లవారికి (స్త్రీలకుఁ బురుషులకుఁ)గూడ నింకను జూతమా, యింకను జూతమా యన నాశను గలిగించువాఁ డెవఁడు? ౧౨. తన మనస్సును తన స్వాధీనమం దుంచుకొని యెట్టిసందర్భమందును జలింపనీయనివాఁ డెవఁడు? ౧౩. కామ క్రోధ లోభ మోహ మద మత్సరముల జయించి, వానిని దనస్వాధీన మందుంచుకొనిన జితేంద్రియుఁ డెవ్వఁడు? ౧౪. సూర్యచంద్రాగ్నులకు వలె వృద్ధిహ్రస్వములులేక సర్వదా యేకరీతి కాంతితోఁ గూడియుండువాఁ డెవఁడు? ౧౫. పరుల ధనమునకుఁగాని విద్యాపాండిత్యములకుఁగాని తేజమునకుఁగాని యసూయపడనివాఁ డెవఁడు? ౧౬. రణరంగమునఁ గోపించెనా యెవనినిజూచి పగవా రైనరాక్షసాదులేకాక తనవా రైనదేవతలుగూడ గజగజలాడుదురు?

అలంకారము.—సమృద్ధిమద్వస్తునిర్ణయలవలన నుదాత్తాలంకారము.

ఛందస్సు.—సీసపద్యమునకుఁ బాదమున కెనిమిదిగణములు, అందు మొదటి యాఱు నింద్రగణములు - కడపటి రెండు సూర్యగణములు - నాలుగుగణము లొక్కదళము - పాదమునకు రెండుయతులు. మొదటిదళములో మూఁడవ గణముమీఁదను రెండవదళములో మూఁడవ గణముమీఁదను యతి - ఇట్టి పాదములు నాలుగుచెప్పి మీఁదినాలు వెలఁదినైనఁ దేటగీతినైనఁ జెప్పవలయును. ఇంతయుఁగలిసి సీసమగును. సీసము లెనిమిది విధములు.

వ్యాకరణము.—సంస్కృతమున ధారిణి ధారణియని రూపములు గలవుగాని ధారుణియని రూపములేదు. అయినను నన్నయభట్టు భారతమున 'ధారుణి ప్రజనేలుచుఁ విగతరోషుఁడనై' యని ప్రయోగించెను. ఈ రూపసాధుత్వము విచార్యము. నిజము + అరి = అరిమత్ప్రత్యయము. సుంకరి, జూదరి, జాలరి, బాగరి లోనైనవి. ఇది కలయను నర్థమునఁ బ్రయోగింపఁబడును.

గుణవంతుఁడును = నామ సర్వనామంబులకును, గళ లగు నన్యయంబు లకును గడపలసముచ్చయార్థవిశేషపాదపూరణంబు లందును 'ను' శబ్దంబు తఱుచుగనగు. కళలగు సనుదంతశబ్దంబులమీఁద సయ్యది యున్న పూర్వకం బుగ విభాష నగు- ఉ॥ నిజమరియును. ఇవ్వోటుల సర్వవిశేషంబుల నువర్ణము ప్రయుక్తము.

చం॥పరమకుతూహలంబు విస ♦ భ్రాపమునం దుదయించె దీని, నో
పరమమహర్షివర్య' తెలు♦పం దగువాఁడవు నీవ యిట్టిస
త్పురుషు, న టన్న నబ్జజుసు♦తుండు త్రిలోకవిదుండు హర్షసం
భరితమనోంబుజుండు విన♦మా యని యిట్లను సాదరంబుగన్. ౬౧

ప్రతిపదార్థము.

అవతారిక.—ఇన్నిగుణము లొక్కనియం దుండఁగలవు. కావున నిట్టి విషమప్రశ్నలచేఁ దన్నుఁ బరాభవింపఁదలఁచితి వని నారదుఁ డెంచునేమో యని వాల్మీకి తలఁచి నేను వాస్తవార్థము తెలియఁగోరి యడుగుచున్నాను గాని నిన్నుఁ బరీక్షించుటకుఁగాదని చెప్పుచున్నాఁడు. ఆచార్యుఁడు శ్లాఘనీయుఁడని శిష్యుఁ డెఱిఁగి గురూపస్తుతి చేయనిలయను - గావున శిష్యుఁడు వాల్మీకి గురువగు నారదునకుఁగల జ్ఞాన మెఱిఁగినవాఁడనుట సూచించుచు సంభోధించుచున్నాఁడు.

ఓ పరమ మహర్షివర్యా = ఓగొప్ప ఋషిశ్రేష్ఠుఁడా! గమనార్థకముగల ఋషధాతువునుండి ఋషిశబ్దము పుట్టినది. గమనార్థకము లన్నియు జ్ఞానార్థకములని వైయాకరణుల సంకేతము. కావున ఋషి జ్ఞానవంతుఁడని యర్థము. బ్రహ్మపుత్రుఁడవై యాయనయొద్ద సకలంబెఱిఁగిన నీవే యిట్టి సత్పురుషునిఁ దెలుప శక్తిగలవాఁడవు. పరమమహర్షి యనినంతనే చాలునే 'ఓ' యేల' యనిన నీ ప్రశ్నలను విని యీయన యేమి యిట్టి విషమప్రశ్నలన వేయుచున్నాఁడో యనికాని తాను వచ్చినకార్యము సుకరమైనదని సంతోషముచేఁగాని యూహించుచుండు నారదుని మనస్సు తనవంకకుఁ ద్రిప్పుకొనుటకే - దీనిఁ = ఈగుణంబులుగల వస్తువును; వినఁ = వినుటకేకాని యూహింపుటకుఁ బరీక్షించుటకుఁ గాదు. పరమకుతూహలము = ఉత్కృష్టసంతోషము, భావంబునఁ = మనస్సు

సందు, ఉదయించెఁ = పుట్టెను. కావున వినఁగోరెదఁగాని నిన్ను నిర్బంధ పెట్టను. నీ కనుగ్రహము గలదేని చెప్పఁగూడునేని దయచేసి యానతిమ్మని భావము. ఇట్టి విషమప్రశ్నలకుఁ బ్రత్యుత్తర మిచ్చుశక్తి నా కెక్కడిది? ఎవరి నైన గొప్పవారి నడిగి చెప్పించెద నేమోయని నీకంటె గొప్పవాఁడు లేఁడని 'పరమమహర్షినర్య'యని సంబోధించెను. ఋషులు అలౌకికార్థములను సాక్షాత్కరింపఁ జేసికొనువారు. వారిలో గొప్పవాఁడు మహర్షి. వారిలో శ్రేష్ఠుఁడు మహర్షినర్యుఁడు. వారిలో శ్రేష్ఠుఁడు పరమ మహర్షినర్యుఁడు. ఇట్టి నీకు నితఁడ్డి యితరులకుఁ దెలియని పరమరహస్యములుకూడఁ దెలిపియుండును. కావున నిట్ట సత్పురుషుఁ = పరమపురుషుని 'యఏషోస్తరాదిత్యే హిరణ్మయఃపురుషోదృశ్యతే, పురుషఁ పుండరీకాక్షఃఁ,' అఁ గ్రుతిస్మృతులయందలి పురుషశబ్దము లిట స్మరింపఁదగినవి. పురుషుఁడనఁగా దేహముఁగా శెలంచువాఁడని - యర్థము.

తెలియందగువాఁడవు నీవ = తెలిసికొనఁ దగిలవాఁడవు నీవొక్కఁడవే కాని నీకంటె నితఁడు లేఁడు. అని చెప్పఁగా, అఁ బ్రసూతుండు = బ్రహ్మదేవుని కొమ్మవాఁడు నారదుఁడు, త్రిలోకవిదుఁడు – (1) స్వర్గ మర్త్య పాతాళములను మూఁడులోకములలో మూఁడుకాలములలో జరిగిన వానిని జరుగఁగలవానిని ప్రత్యక్షముచేతనేగాక తిరిగి ప్రత్యక్షముగఁ జూచియుఁ దెలిసినవాఁడు. (11) త్రిలోకమనఁగా బ్రహ్మాండము గాఁ బరిగణింతురుఁ దెలిసిన వాఁడు, (111) కృతకము - అకృతకము - కృతాకృతకము మూఁడులోకములు మూఁడువిధములు. మహర్లోకపర్యంతము కృతకము - జనలోకము కృతాకృతకము, సత్యలోక మకృతకము. నిటి నెలిసినవాఁడు. (IV) లోకులు = జనులు, బంధువులు ముక్కులు- నిత్యులు అని మూఁడుతెగలు. వీరినిఁ దెలిసినవాఁడు, 'శ్లో॥ ఋషయస్సంయతాత్మానఃఁ, ఫలమూలానిలాశనాఁ। తపసైవ ప్రపశ్యంతి, త్రైలోక్యం సచరాచరమ్' మను. ౧౧-౩౩౬ మనోజయముకలిగి పండ్లమూలములు గాలి యాహారముగాఁ దీసికొనఁ ఋషులు తపస్సుచేతనే చరాచరములతోఁగూడిన మూఁడులోకములు చూడఁగలరు. మీఁద పరమమహర్షినర్య యనుటచే నిట్టి దృష్టి నారదునకు నిశేషముగ నిలువదని భావము. హ్లాసంభరిత మనోంబుధుఁడు = సంతోషముచే నిండిన మనస్సనెడి కడలిపొంగులవాఁడు, నారదుఁడు తా నేవిషయమును బ్రహ్మవలన గ్రహించి వాల్మీకికి నుపదేశింపవచ్చెనో యా విషయమునే వాల్మీకి ప్రశ్నించుటచేతఁ శతకోటిపరిమిత్తమైన రామాయణము తాను బ్రహ్మవలన విన్నదే కావునఁ దనకుఁ దెలిసినవిషయమే వాల్మీకి ప్రశ్నించుటచే సులభముగాఁ జెప్పఁచ్చుగదా యనియైనను, రామగుణస్మరణ మను సమృతపానమునకు నవకాశము లభించెఁగదా యనియైనను నిట్టి సచ్ఛిష్యుఁడు

దొరికెఁగదా యనియైనను తాను సనత్కుమారునొద్ద 'సోహంవిదేవాస్మి నాత్మవి' ద్యాని మనవిచేసికొనుచు నపస్తి నళ్లే యితఁడునొనర్చి యావిషయమును దనకు జ్ఞాపక పఱుచుటచేతనైనను నారదునికి నపరిమితానందము గలిగెనని చెప్పనగును. కావునసే, సాదరంబుగ = ప్రీతితోఁగూడ, విధియాకర్మమా యని విసుగు కొనక యనిభావము. విమమా యని = ఇతరచింతలేక వినినలసినదని, శ్రీరామగుణస్మరణమున మనస్సు పరవశమయ్యేనా నేనుచెప్పుచున్నది నీ మనస్సును కెక్కదు. కావున నన్యధ్యానములేక మన స్సిచ్చి వినవలయును. భగవద్విషయ మొకరు చెప్పుచున్నప్పుడు దానికి విఘ్నముగలుగ లోకవార్తలు చెప్పువారు గాడసిలై జన్మింతురు కావున నేకాగ్రచిత్తుడవై వినుమని భావము. 'విను' అనికాని 'వినరా' అనికాని యనక వినుమా యనుట యాదరాతిశయమును సూచించుచున్నది. శ్రద్ధతో శిష్యులు సద్విషయ మెఱుఁగఁగోరి యడిగినప్పుడు గురువు లాదరముతోఁ బ్రత్యుత్తరమీయనలయునని యిది సూచించుచున్నది 'కృపయా నిస్పృహో వదేత్' దయచే ప్రతిఫలకాంక్షలేక గురువు శిష్యునకు బోధింపనలె ననిప్రమాణము. ఇట్లు = ఈక్రిందఁ జెప్పబోవునిధముగా, అఱ్ఱ = చెప్పిరి.

'సద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛే' త్తన శ్రుతియందుఁ జెప్పఁబడిన గురూప సత్తిని నీపవ్యము పూర్వార్థముదాఁకఁ జెప్పి సూచిస్తూ నాచార్యుఁడు శిష్యున కుపదేశింపవలసిన విధమును 'యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యా' మ్మను శ్రుతియందుఁ జెప్పినట్లు నివరించుచున్నాఁడు.

ప్రశ్న

ఓయి! తనకుఁ దెలియనివిషయమునుగదా ప్రశ్నింపవలెను. శ్రీరామునిఁ జక్కఁగనెఱిఁగిన వాల్మీకి యాయనను గుఱించి ప్రశ్నఁ జేసినట్లు యసఁగితము. శ్రీరాములనుద్దేశించి ప్రశ్నయంటిరా ప్రత్యుత్తరము శ్రీరాములవిషయమే యయ్యెను. శ్రీరాములగుఱించి వాల్మీకిచెప్పిన విషయము లన్నియు వాల్మీకి యెఱిఁగినవే. ఇఁక నారదుఁడేమి యుపదేశించినట్లు? వాల్మీకి యేమి గ్రహించినట్లు? వాల్మీకి శ్రీరాముల నెఱిఁగినవాఁడనుటకుఁ బ్రమాణములు వినుఁ. (1) వాల్మీకి శ్రీరాముని రాజ్యమందే యయోధ్యకు సమీపమందే యుండెడి వాఁడుఁ. (2) దశరథునకుఁ బరిచితుఁడు 'ఇట్లు శ్రీరథభూపకమణ సఖుండగు విప్రుఁడు విమలమునిస్తుఁడు తపస్వి విదితయగు వాల్మీకి ముని'కి నసించును.' ఉత్తర, ౯౩-౯౪-ప. (3) చిత్రకూటమందు సీతారామలక్ష్మణులు వాల్మీకిని దర్శించి యాప్రాంతమందే పర్ణకుటీరమున గల్పించుకొని యుండిరి. 'కం॥ అని రాముఁడు లక్ష్మణుతో, జనకతనూజాతతోడ సద్భక్తి వైసం, జనియె మహాత్ముని

వాల్మీకిఁ, గని ముని కథివాదనంబుఁ గావించెనొగిఁ.' (అయోధ్యా-౧౪౭౪-౧౪౭౫ ప. చూడుము.) (4) 'రాముఁడు రాముఁడు రాముఁడు రాముఁడటం చతనికథలు ప్రజ వర్ణింపఁ రామమయమయ్యె భువనము' యుద్ధ-౭౯౮. అని వాల్మీకియే వ్రాసెనుగదా. లోకుల కందఱకుఁ దెలిసినది విశేషదర్శియగు వాల్మీకికిఁ దెలి యదా! రామభరత సమాగమసమయమున ఋషులతోపాటు సభయం దున్నవాఁడు. ఋషీశ్వరులు సమాధియందుఁదప్ప 30 దినములు 12 మాస ములు ముక్తుపట్టుకొని యుండరు. ఈ లోకమునవా రెవ్వ రెఱుంగనిదిగదా సత్యలోకవాసియగు నారదు నడుగవలయును. కావున నీప్రశ్నయుక్తముకాదు.

సిద్ధాంతము.

శ్రీరామచంద్రులగుటించి వాల్మీకియు నెఱుఁగును. నారదుఁడు నెఱుఁగును. లోకములో నంద ఱెఱిఁగిన విషయమే యయినయెడల దానియం దడిగెడి వాల్మీకికిఁ బరమకుతూహల మెట్లుగలుగును? నారదునంతవాఁడు 'మన మునఁ జక్కఁగ యోజించిచెప్పెద' నని యేలయనను? అట్టిదానిని జెప్పుట యందు నారదుఁ డేల యంత సంతోషమున నుప్పొంగవలయును? కావున దీని వలననే ప్రశ్న లోకోత్తరవిషయమైయని గ్రహింపఁదగు. అడిగెడువాఁడు చెప్పెడి వాఁడు నిరువురు వేదాంతజ్ఞులు. సర్వదా భగవచ్చింతనము చేయువారు. కావు నఁ బ్రశ్నయు సమాధానము దాని ననుసరించియే యుండవలయునుగదా. గుణవంతుఁ డెవఁడు, వీర్యవంతుఁ డెవఁడు అని యడిగినపు డాయాగుణములు పూర్ణముగాఁగలవాఁ డని గ్రహింపవలయునుగాని గౌణార్థముగ నల్పగుణుని నల్పవీర్యుని గ్రహింపరాదు. ఈ గుణములు పూర్ణముగ భగవంతునియందేకల వని వేదాంతముల నాయా ప్రకరణంబులఁ జెప్పఁబడినవి. అయినను నీ గుణ ములు పూర్తిగ నీకాలమున శ్రీరామచంద్రునందును గానవచ్చుచున్నవి. కాన వేదాంతప్రతిపాదితుఁడైన భగవంతుఁడు సాక్షాత్ శ్రీరామచంద్రమూర్తిగ నవ తరించెను; విష్ణువుకదా శ్రీరామచంద్రమూర్తియై యవతరించినవాఁడు. అట్టైన విష్ణువేకదా వేదాంతప్రతిపాదితుఁడైన భగవంతుఁడు. బ్రహ్మాదులుకారుగదా. అట్టైన మోక్షప్రదానశక్తి, పరత్వము శ్రీరామునకుఁ గలవా యని ప్రశ్న భావ మని గ్రహింపవలయును. అక్షర, సత్తు - బ్రహ్మ ఆత్మ లోనగు శబ్దము లను అపర్యవసానవృత్తిప్రకారమో, యవయవవ్యుత్పత్తితో సాక్షాత్తుగానో యీపరమపురుషునే బోధించుఁగ. 'సర్వేవేదా, యత్పద మామనంతి' అని శ్రుతి- అనుభావముతో సకలకల్యాణగుణములు శ్రీరామచంద్రమూర్తియందే కలవని చెప్పుచున్నాఁడు. అట్లగుటచేఁ బరత్వ మీయనయందే కలదని యీయనయే మోక్షదాత యని యేర్పడుచున్నది. మోక్షదాత శ్రీమన్నారాయణుఁడే యనుటకు శ్రీకృష్ణలీలామృతములోని ఘటకాకర్తృ చరిత్రము శ్రీరామపర

త్వముఁ జదువుఁడు. ఆంధ్రహరివంశములందుఁ జదివి ప్రయోజనములేదు. అందు ముఖ్యవిషయము లుప్తము - మూలానుసారమును గాదు. ఎట్లన :—

హరివంశే విష్ణుపర్వణి చతుర్వింశదధిక ద్విశత తమోధ్యాయః

పిశాచుఁ.-

శ్లో॥ శ్రూయతా మభిధాస్యామి, సమాహిత మనాభవ
నమస్కృత్య జగన్నాథం, హరిం కృష్ణం జగత్పతిమ్
ఆదిదేవ మజం విష్ణుం, వరేణ్య మనఘం శుచిమ్
వక్ష్యామి సకలం యద్వ్, త్తథాశ్రుణుయ దీచ్ఛసి
ఘంటాకర్ణోస్మి నామాహం, పిశాచోఘోరదర్శనః
మాంసాదో వికృతోఘోరః, సాహ్యా న్మృత్యురివాపరః
ధనదస్యానుగంతాహం, సాహ్యా ద్రుద్రసఖస్యచ
మమాయ మనుజ స్సాహ్యా, దంతకస్యాంతకో హ్యయమ్
మృగయేయం సుమహతీ, విష్ణోః పూజార్థమిత్యుత
మమేయం వర్తతే సేనా, శ్వగణోపి మమైనతు
ఆగతోహం మహాశైలా, త్కైలాసా ద్భూతసేవితాత్
అహం పిశాచవేషేణ, సంవిష్టః పాపక ర్మకృత్
సతతం దూషయ న్విష్ణుం, ఘంటా మాబధ్య కర్ణయోః
మమ సన్నిధిశే న్నామ, విష్టోరితి విచింతయన్
అహం కైలాసనిలయ, మాసాధ్య వృషభధ్వజమ్
ఆరాధ్య తం మహాదేవ, మస్తువ న్సతతం శివమ్
తతః ప్రసన్నో మా మాహ, వృణీష్వేతి వరం హరః
తతో ముక్తి ర్మయా తత్ర, ప్రార్థితా దేవసన్నిధౌ
ముక్తిం ప్రార్థయమానం మాం, పున రాహ త్రిలోచనః
ముక్తిప్రదాతా సర్వేషాం, విష్ణురేవ నసంశయః
తస్మా ద్గత్వాచ బదరీం, తత్రారాధ్య జనార్దనమ్
ముక్తిం ప్రాప్నుహి గోవిందా, న్నరనారాయణాశ్రమే
ఇత్యుక్తో దేవదేవేన, శూలినా జ్ఞాతవా నహమ్
తమేవ పరమం మత్వా, గోవిందం గరుడధ్వజమ్
తస్మా త్ప్రార్థయమాన స్య, ముక్తిదేశ మముం గతః॥

అర్థము.

పిశాచ మిట్లు చెప్పెను. సావధానమనస్సు గలవాఁడవై వినుము, చెప్పెదను. జగన్నాథుఁడును, కృష్ణుఁడును, జగత్పతియు, నాదిదేవుఁడు, నజుఁడు, విష్ణువు, వరేణ్యుఁడు, ననఘుఁడు, శుచియు నగు హరికి నమస్కరించి సర్వము

చెప్పెదను. ఇష్టముగలదేని వినుము. నాపేరు ఘంటాకర్ణుడు. నేను భయంకరపిశాచమను. మాంసభక్షకుడను. వికారస్వరూపముగలవాడను. రెండవ మృత్యువువంటివాడను. రుద్రునిసఖుడైన కుబేరుపరిచరుడను. అంతకునకు నంతకుడైన వీడు నాతమ్ముడు. విష్ణుపూజార్థమై వెదకుచున్నాను. ఈనేల నాది. ఈకుక్కలగుంపు నాది. భూతసేవితమైన కైలాసమునుండి వచ్చుచున్నాను. పాపకర్ములు చేయు పిశాచవేషమున నేనిట వచ్చితిని. విష్ణుదూషణమే యెప్పుడు చేయుచు విష్ణునామము నాచెవిలో బడకుండుటకై చెవులకు గంటలు కట్టుకొని యుండువాడను. కైలాసవాసియు, వృషభధ్వజుడును మహాదేవుడగు శివుని నేను బూజించి స్తుతించితిని. నాయందనుగ్రహించి హరుడు వరము కోరుమనెను. ఆదేవసన్నిధానమున నేను ముక్తి కోరితిని. ముక్తి నిమ్మని ప్రార్థించు నన్నుజూచి త్రిలోచనుడు మరల నిట్లనెను. అండజునకు ముక్తినీయగలవాడు విష్ణుడొకడే. సందేహము లేదు. కావున నరనారాయణాశ్రమమైన బదరీవనమునకుబోయి జనార్దనుని నారాధించి ముక్తి బడయుము. ఇట్లు దేవదేవుడయిన శూలిచే దెలిసికొంటిని. గోవిందుడగు గరుడధ్వజుడే యందజనకంటె వరమొడని యెంచి ముక్తిదేశమగు నిచటికి వచ్చితిని.

ఇవి ఘంటాకర్ణుడు శ్రీకృష్ణునితో జెప్పినమాటలు. తాళపత్రగ్రంథము నుండి గ్రహింపబడినవి. ఆంధ్రకవులువాసిన హరిహరసామ్యము లోనగు చిత్రములు మూలగ్రంథమందు లేవు. విష్ణువే ముక్తిదాత యను వాక్యములు మ్రింగివేయబడినవి. స్వమతదురభినివేశముచే సత్యము దాచి మిథ్యలు చెప్పువారి నేమనుకొనవచ్చును? మిథ్యలచే స్థాపింపజూచుమత మదియేమిమతమో. ఇట్టిరోగము, తుగ్రముద్రాక్షరశాలవారియందు నున్నది. ద్రౌపదీవస్త్రాపహరణకాలమున నామె స్తుతివాక్యములలో నొకశ్లోక మాంధ్రముద్రితప్రతులందు లుప్తము. ఎంతకాలమున్నకైన దొంగతనము, అంకుతనము బయలుపడును గాని కలకాలము దాగవు.

ప్రశ్నము.

'త్వం సమర్థోసి జ్ఞాతు మేవం విధం నరమ్' ఇట్టినరుని దెలిసికొన నీవు సమర్థుడవని వాల్మీకివాక్యము. 'శ్రూయతాం నరః' అట్టి నరునిగుఱించి వినుమని నారదువాక్యము. నరుడనగా మనుష్యుడనుటకు 'మనుష్యా మానుషా మర్త్యా మనుజా మానవా నరాః, స్యుః పుమాంసః పంచజనాః పురుషాః పూరుషా నరః' అని యమరము. ఇట్లుండ నీవు పరమపురుషుడని చెప్పెదవే? అది యెట్లు యుపపగును?

ఉత్తరము.

నరశబ్దము వాల్మీకి ప్రయోగించినది వాస్తవమే. ఆశబ్దమునే నారదుఁడు ప్రయోగించినది వాస్తవమే. తక్కిన పర్యాయపదములన్నెల్ల వదలి నరశబ్దమునే యిరువురు ప్రయోగింప నేల? నరశబ్దము నీ వేయర్థమునఁ బ్రయోగించితివో యా యర్థముననే నేను నీ భావము గ్రహించి చెప్పెద నని వాల్మీకి గ్రహించుటకుఁగదా యీ నరశబ్దమునే నారదుఁడు ప్రయోగించెను. వాల్మీకి మనుష్యునే యుద్దేశించినయెడల 'శృణు మానవ' అట్టి మనుష్యుని గుఱించి వినుమని యే చెప్పియుండును. నరుఁడనఁగా 'నయంత ఇతి నరః' అన్నిటిని స్వవశముఁ బొందించుకొనువాఁడని వ్యుత్పత్త్యర్థము. ఇది యెవరియందు సార్థకము? మనుష్యుఁడు సర్వమును వశపఱచుకొనఁగలఁడా? 'నృ నయే' యను ధాతువునుండి పుట్టినది. నరశబ్దము 'నరతి నృణాతీవా నరః' పురుషులకు స్త్రీసంగతికిఁ దీసికొనిపోవువాఁడనియర్థము. ఈయర్థ మెవరియందు సార్థకము? 'నరోఽజే మనుజేఽర్జునే' యను మేదినీనిఘంటువుప్రకారము నరుఁడనఁగాఁ బుట్టువులేనివాఁడు. భగవంతుఁడని యర్థము. నరుఁడనఁగా జీవయములేనివాఁడని యర్థము. (రజ్ = జీవయే) మనుష్యునకు మరణములేదా. కావున నరశబ్దము పరమపురుషునియందు ముఖ్యము. మనుష్యునియందు గౌణము. అట్లులే పురుషశబ్దము రెండువిధములన్వయించును. 'నరాఖ్యస్య పరమాత్మనః' నరుఁడను పేరుగల పరమాత్మయొక్కయని కుల్లూకభట్టు 'ఆపోవై నరసూనవ' జలములు నరునివలన(బిడ్డలు) సృజింపఁబడెను. అనికదా ప్రమాణము 'అపస్తు సస్రష్టాదౌ' యని కలదుగదా? జలములను దొలుత సృష్టించిన నరుఁడెవఁడు? ఈ కాలమందలి యీలోక మందలి నరుఁడనుటచే మనుష్యాకారము ధరించిన భగవంతుఁడను నర్థమే సమంజసము.

ప్రశ్న.

ఓయీ! వాల్మీకిప్రశ్న భగవంతునిగూర్చియే యగునేని యాయన సగుణుఁడా, నిర్గుణుఁడా, సాకారుఁడా, నిరాకారుఁడా, ద్రవ్యమా, అద్రవ్యమా, ఏకతత్త్వమా, అనేకతత్త్వమా యని యిట్టి ప్రశ్నలువేయక గుణములగుఱించి యడుగనేల?

ఉత్తరము.

నీవు చెప్పునది విచారమార్గము. అది విచారముతో నారంభము, విచారముతో నంతమేకాని ఫలవంతము కాదు. ఆ మార్గమునఁ బోయి తరించినవారు లేరు. అది వాదమునకే కాని యనుష్ఠానమునకుఁ గాదు. అనుష్ఠానము ప్రధానముకాని వాదముకాదు. మామిడిపండు తీపా, పులుపా యని విచారించిన దాని రుచి తెలియదు. తినిననే వాస్తవము తెలియును. వాక్కునకు మనస్సున

కందరానివస్తువు నెవడు సంపూర్ణముగ మనస్సుచే దెలిసికొనగలడు? మన శక్తికొలది ధ్యానింపగా నాయన యనుగ్రహించి చూపినంత చూడగల వారమే. కాని ప్రత్యక్షముగా సర్వము దెలుసుకొనగలడు? కావున ననుష్ఠానగోచక మైన భక్తిమార్గమే శ్రేష్ఠము నారదుడు భక్తుడు. నీవుజెప్పిన తత్త్వవిచారము కంటె గుణకీర్తనమే శ్రేయస్కర మని; నారదుని మతము. వాల్మీకియు నామతములో జేరినవాడే. కావునదే భగవద్గుణవర్ణనము వాల్మీకి చేయగా నారదుడు హర్షసంభరితమనోబుద్ధుడయ్యెను. తరణోపాయము గుణవర్ణనమే యని నారదుడు వ్యాసుని కుపదేశించెను. 'ఉ. పంచితమైన ధర్మచయమం తయుజెప్పి వందులోన, నిం చుంచుకగాని విష్ణుకథ లేర్పడజెప్పవు ధర్మముల్ ప్రపం,చించిన మెచ్చునే,గుణవిశేషము లెన్ని నగాక, నీకు నీ, కొంచెము వచ్చు చెల్ల హరిం గోరి నుతింపమి నార్యసన్నుతా' యనికదా నారదుడు చెప్పగా వ్యాసుడు శ్రీభాగవతము రచించెను నారదుడు రచించిన పాంచరాత్రాగమ మంతయు నీవిషయములేకదా బోధించుట.

తాత్పర్యము.

ఇట్టివాడెవడో వానిని విశ్వమిత్రులు కుతూహలపడుచున్నాడను - ఓయీ! ఉత్తమ మహర్షిశ్రేష్ఠమా! ఇట్టి సత్పురుషుని దెలుపందిగువాడవు, త్రిలోకజ్ఞుడవు, త్రికాలజ్ఞుడవునైన నీవేకాని యితరులుగారు అని వాల్మీకి వచింపగా బ్రహ్మపుత్రుండుగ త్రిలోకసమన్వితుడైన నారదుడు వాల్మీకిజిజ్ఞాసకుఁ దాను వచ్చిన కార్యము సఫలమగుటకు భగవద్గుణకీర్తనానుభవము గలిగెగదా యని మిక్కిలి సంతోషించినవాడై వాల్మీకీ! నీప్రశ్నమునకుఁ దగినసమాధా నము చెప్పెదను సావధానుడవై వినుమాయని యాదరముతోడఁ బ్రబోధించి యిట్లనియెను.

అనుబంధవాక్యము

ఈవాక్యమునఁ బ్రథమవాక్యార్థమునకు ద్వితీయపదార్థము హేతువు. కావున నఁ గావ్యలింగాలంకారము. 'వదనుమహర్షిసత్తమా' యనుపదము సాభిప్రాయము గావునఁ బరికరాలంకారము. వీనికిఁ బూర్వార్ధమునఁ గీలుఁడుల న్యాయమున సంసృష్టి.

వ్యాకరణము

త్రిలోకసమాహారము త్రైలోక మని (వాచిరాత్రమువలె) సమాహారద్విగు వుగాఁగాని త్రిత్వవిశిష్టలోకము త్రిలోక మని కేవల ద్విగువుగాఁగాని త్రిలో కము లెందున్నవో యది బ్రహ్మాండము అని బహువ్రీహిగాఁగాని త్రిలోక శబ్దమునకు సమాసము.

ఛం ది స్సు.

చంపకమాలాపద్యము - దీనికి నజభిజసజరగణములు ౧౧౫ స్థానమునయతి.

సీ॥ నీవు కీ ర్తించిన♦నిరుపమగుణములు, బాహుశిముల్ మఱి దుర్లభ♦ములు లైన
మౌనీంద్ర! చక్కఁగ ♦ మనమున నెం చి, నచియింతు నేనిట్లు ♦వరగుణాఢ్యు
జనియించె నయ్య యి♦క్ష్వాకువంశంబున, రామనామంబునఁ ♦ బ్రజలు వొగడ
నియతాత్మకుఁడుమహా♦నిస్తులపీర్యుఁడు,ద్యుతిమంతుఁడుసు ధృతి ♦యుతుఁడువశియు
తే॥ బుద్ధిమంతుండు నతులప్ర♦సిద్ధనీతి,
పరుఁడు వాగ్మియు శత్రుని♦ర్వాహకుండు
శ్రీయుతుండును విపులాంసుఁ ♦డాయ తంబు,
లైనభుజములుగలఁడు సు♦హోత్రుఁడు. ౬

అవతారిక — ప్రశ్న మొక్కటి, ప్రత్యుత్తరము మాత్రమొక్కటి యైనయెడ రెంటికిని యుక్త యనుకూలమై యుండదను. కావున శిష్యుఁడగు విషయమునే యభిప్రాయముతో నడిగెనో యఁట తెలిసికొనలేక నారదుఁడు మఱియొక విధమున నుత్తరమిచ్చెనని యట సదుత్తరము కా దని కావున నట్టిదోషమున కెడములేకుండునట్లు నారదుఁడు వాల్మీకి యభిప్రాయమును గ్రహించినట్లు లతనికిఁ దెలియుట్కై మొదట నిందుపాదిములఁ దెల్పుచున్నాఁడు.

అ న్వ యము.

మౌనీంద్రా! నీవు కీ ర్తించిన నిరుపమగుణములు బాహుశిములు మఱియు దుర్లభములు. అయిన నేను మనమునఁ జక్కఁగ నెం చి యిట్లు వరగుణాఢ్యు వచియింతును.

అ ర్థ ము.

నీవు కీర్తించిన = నీవు స్తుతించిన, ప్రశ్నించునప్పుడే యాగుణము లానంద కరములై స్తోత్రపాత్రములయిన వని భావము. నిరుపమగుణములు = అసమానములయిన వీర్యాదిగుణములు. 'నిగమనగమనాకాశమన్నట్లు పరమాత్మగుణములకు సమానగుణములు పరమాత్మగుణములే కాని నాగుణముల కాశ్రయుఁడు మఱియొకఁడు లేఁడని భావము. బాహుశిములు = పెద్దలయము నీవుప్రశ్నించిన గుణములు పరునాతైనను వానికండ యనేకగుణములు పుట్టునంతటివి. వాల్మీకి యడిగిన ప్రశ్నములం దంతస్సాభిప్రాయములై మఱుగొన్న కలవు. కావున విపులములైన ప్రశ్నగుణములే యనేకగుణములకును బ్రశ్నయగును. బాహుశిములు = ఇన్ని యని లెక్కింపరానివి. 'యతో వాచో నివర్తంతే అప్రాప్య మన సాసహ' 'ఆసంసం బ్రహ్మణో పిద్వాన్' 'నబభేలీకుతశ్చన' యని శ్రుతులు గుణముల కపరిమితత్వము చెప్పుచున్నవి. ఈశ్రుతియం దానంద మపరిమిత మని

చెప్పియున్నను సర్వగుణములు నిట్లే యని యెఱుఁగుదురు. కావుననే 'ఉపర్యుపర్యబ్జభవోపి పూరుషా, ప్రకల్పతే యే శత మిత్యనుక్రమాత్' 'గిరాస్త్వదేకైక గుణావధీప్సయా స్థితా' అని స్తోత్రరత్నమునఁ జెప్పఁబడినది.

మఱి = అంటియఁకాక మఱియును- సముచ్చయార్థకమగు నీశబ్దము పూర్వోక్తగుణములు స్వాభావికములు అనవధికాతిశయములు అసంఖ్యేయములు శుభగుణము లని తెలిపెడిని.

దుర్లభముల — దుర్లభములు + అ = వాస్తవముగ దుర్లభములే. 'అ' ఇది నిశ్చయార్థకము. నీవు చెప్పినగుణములు పరమపురుషునియందుఁ దప్ప నితరుల యం దెందును లేవు. 'నబ్రహ్మా నేశానా' యన శ్రుతి యన్య లెవరియందును నీ గుణములు లేనట్లు చెప్పుచున్నదిగదా దీనిచే వాల్మీకి ప్రశ్నించిన గుణములు గలవాఁడు విష్ణువే యనియు విష్ణువున గిఱుంచియే యీయన ప్రశ్నించె ననియు నా ప్రశ్నభావమును జెప్పఁగిఁ దా నెఱుఁగ ననియుఁ దెలిపెడిని.

ఓయీ! ఈగుణములు వసిష్ఠవిశ్వామిత్రాదిమహాత్ములందు లేవా? వారిని జెప్పక రామచంద్రమూర్తినే చెప్పవలసినకారణ మేమి?

ప్రత్యు - వసిష్ఠ విశ్వామిత్రులం దీగుణములు గలవు. కాని వారు ధర్మ మార్గమం దుండి స్ఖలితులై మరిలఁ దపస్సుచేసి రాగుపడినవారు - శ్రీరామచంద్రుఁడో యాదినుండి యంతమువఱకు స్ఖలనములేని ధర్మనిష్ఠుఁడు - 'శ్లో॥ధర్మ వ్యతిక్రమో దృష్టో మహతాం సాహసం తథా। తేజస్వీవ్యతిక్రమ్యాదిత్యస్యనస్సంసీద త్యవరో జనః'- మనుస్మృతి. మహాత్ములఁట సాహసముచేఁ జేసిన ధర్మవ్యతిక్రమము గానవచ్చుచున్నది వారిని జూచి యంతటివారు కానివారు వారివలెఁజేసిన నాశమగుదురు. అట్టిదోషము వసిష్ఠ విశ్వామిత్ర భరద్వాజ పరశురామాదులందు గానవచ్చెడిని. కావున వారిమార్గము లన్నియు ననుసరణీయములు గావు. కావున వారిని కేవలధర్మాత్ములనరాదు. శ్రీరామచంద్రమూర్తి చేసిన యేకార్యమైనను మనసు పాపభయములేక చేయవచ్చును. కావుననే భట్టాచార్యులు 'రామవద్వర్తితవ్యం - సధర్మః. రావణవన్నవర్తితవ్యం సోఽధర్మ' యని వచించిరి. ఇచ్చట నొకసందేహము. నిర్దోషురాలని తెలిసి తెలిసి లోకులేమో యనుకొన్నారని భార్యనువదలెఁగదా. మన మట్లుచేయవచ్చునా? "యద్యదాచరతి శ్రేష్ఠ, స్తత్తదేవేతరోజన, సయత్ప్రమాణం కురుతే,లోకస్తదనువర్తతే" శ్రేష్ఠుఁడనిపించుకొన్నవాఁ డెవిఁ చెయునో యితరు లదియే చేయుదురు. వాఁ డేది ప్రమాణమని చేయునో లోక మామార్గమునఁనే నడచును. రామచంద్రమూర్తి సీతను విడనాడకుండిన లోకమునఁ బాతివ్రత్యము నాశమై యింటింటఁ గులటలు ప్రబలియుందురు. మగనారు నోరుమూసికొని పడియుండ

వలసివచ్చును. 'సీతను రాముఁ డేలుకొనలేదా, మీకుమాత్ర మే' మని వారు సీతారాముల దృష్టాంతముగఁ జెప్పుదురు చెప్పుదురనలేల? చెప్పనే చెప్పిరికదా. ఉత్తరకాండము. ౯౩౬, ౯౩౭, ౯౩౮ పద్యములఁ జూడుఁడు. 'కం తామసు డగు రాక్షసుగృహ, సీమను జరకాల మున్న చెఱఁబడిన సతిఁ, రాముఁడు గోయక కూడెడు, గాముకులమువారి కెందుఁ గన్నులు గలవే.'' 'కం॥ రాజాను మతము ధర్మము, రాజవిధం బనుసరింపఁ బ్రజ కన్నంబౌ, రాజువలెఁ మనకు నాత్మ స,తీజనచర్యలు సహింపఁ దీరుగు నింకన్.'' ''కం॥ అని వారు వాఁడు దోఁచిన, యనువునఁ బురిజనపదముల ననుకొనువారిఁ, బనులెల్ల నెనసి రాముఁడు, మన మునఁ బరమార్థి కతన మల్లడిగొనుచున్.''

గురువు - తల్లిదండ్రులు - భర్తలు - పెద్దలనిపించుకొన్నవారు తాము ధర్మ కార్యమే చేయుచున్నను దానియర్థము కారణము తెలియక శిష్యులు - బిడ్డలు - భార్యలు - పిన్నలు నల్లేచేసి చెడిపోవుఁ ట్లుండినచో నాధర్మకార్యమున వారు మానవలయును. కృష్ణుఁడు సూచ్యర్థముగఁ జెప్పగ. రామచంద్రమూర్తి లక్ష్యము కనఁబఱిచెను. ''కం॥ పాపాత్ములఁ బాపములం, బాపఁగ నోపుట్ట పద్మాక్షునికైఁ, బాపము గల దని పలికిన, పాపాత్ములపాపమునకుఁ గారణముగలదే.'' భాగ-౧౦ యన్నట్లు పరమపాపులుగాని రామచంద్రమూర్తియందు దోషమెంచరు. విసిష్ఠ = అటులున్నను, మౌనీంద్ర = ఋషిశ్రేష్ఠా, (1) ప్రవాహమున మునిఁగినవాఁడు తన్నుద్ధరింప నితరుల సాహాయ్యమును గోరునట్లు నారదుఁడు రామగుణప్రవాహ ములో మునిఁగి దిక్కుతోఁపక ఋషిని బిలుచుచున్నాఁడని భావము. (2) మిక్కిలి జాగరూకతతోఁ బ్రశ్నయడుగుటవలన శ్లాఘించి సంబోధించుచున్నాఁడనియుఁ జెప్పవచ్చును. (3) ఇట్టి ప్రశ్న యడుగ నీకుఁదప్ప నితరులకు సాధ్యముకా దను నభిప్రాయముతోఁ సంబోధించుచున్నాఁడు, మౌని=మనసము కలవాఁడు-తాను దెలిసికొన్న విషయములు మఱపు రాకుండుటకై అవి యుక్తియుక్తముగా నున్నవా యని చక్కఁగఁ దఱచి యాలోచించుమిట మనసనము. అట్ట మౌనులలో నీవు శ్రేష్ఠుఁడవు, కావున నీ కుపదేశించినదానిని జిక్కఁగ మథించి సారము గ్రహించి మేలుపడఁగలవాఁడవు. కావున నీ వడిగినది దుర్లభమైనను నిది క్లిష్ట ప్రశ్న మని నిరాకరింపక యాలోచించి మనస్సునకుఁ దెచ్చుకొని బోధించెదనని భావము.

నేను=(1) బ్రహ్మవలన నీవిషయమంతయు వెఱిఁగిన నేను. (2) నేను వచి యింతు ననుటచే నీప్రశ్నలకుఁ బ్రత్యుత్తరమీయ నాకుఁదప్ప నితరులకు సాధ్యముగాదని భావము.

వరగుణాఢ్యుఁ = శ్రేష్ఠమైన గుణములచే సంపన్నుని - కళ్యాణగుణములు కలవానిని; పరమాత్మ సర్వగుణహీనుఁడు. గుణములన్నియు నాయనయందుఁ

భ్రమకల్పితము లన వాడము నారదునకు సమ్మతము కాదని దీనినిలనఁ దెలియు చున్నది.

చక్కఁగ మనమున యోజించి వచింతుఁ మనస్సునందుఁ జక్కఁగ నాలో చించి చెప్పెదను. త్రిలోకవిఖ్యాతుఁడవైన నీకు సర్వ మింతకుఁబూర్వమే విదితము. తెలియని విషయముగదా యాలోచింపవలయుఁ తెలిసిన విషయము వెంటనే చెప్పుటకు చక్కని యాలోచన యేల? యనిన (1) రాముఁడనఁ గుణములు స్మరించి యానందసాగరమున ముంచఁ గృత్యనుగొనియున్నను కొంత నిదా నించిలేవని చక్కఁగ నాలోచించి చెప్పుదును. (2) ఇప్పటికేదో యొకటఁ గటా లున నాకుఁ దోచినది చెప్పుఁ. నాతండ్రి బ్రహ్మతోడ్త సేను జడివిన శతకోటి పరిమితరామాయణమునందలి రాముగుణములఁ స్మరించి నీప్రశ్నలకుఁ దగిన ప్రత్యుత్తరముల నిచ్చెద ననిభావము.

తాను వాల్మీకి కుపదేశింపవచ్చినది రామచరిత్రమైయుండ నీయన యిం కేదో ప్రశ్నించుచున్నాఁడే యేమి చేయుఁ ననియాలోచించి యాయనప్రశ్న లకు సదుత్తరము తాను చెప్పవచ్చిన రామచరితమే యని స్వస్థచిత్తుఁడై సం తోషించె ననియు నెఱుఁగఁదగు

ఇఁక వేదాంతోక్తసకలగుణములు గలవాఁడు రామచంద్రమూర్తిగా నవతరించిన వేదాంతవేద్యుఁడు పరితత్త్వమగు శ్రీవిష్ణుమూర్తియే యని నారదుఁడు నిరూపించుచున్నాఁడు. ఇది మొదలు ౬౬ వ పద్యముదాఁక నేకాన్వయము. అయ్యా నాయనా, ఇది శిష్యునందు గురువునకుఁగల వాత్స ల్యాతిశయముఁ దెలుపును. ఇక్ష్వాకువంశంబునన్ = ఇక్ష్వాకువు వైవస్వత మనుపుత్రులలోఁ జ్యేష్ఠపుత్రుఁడు. అతని వంశమునందు, ఇంకను మహావంశము లెన్నిగలో యుండి వానిలోఁ గొన్ని యీ వంశమున జన్మించుటకుఁ గారణ మేమన -- ఇక్ష్వాకు మహారాజు విష్ణువుఁగూర్చి బహుకాలము తపస్సుచేయఁగా శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమై వరమిమ్మని కోరుమనెను. అయనయు నీ వీయవలసినచో నాయింటఁ బ్రతిదినము పూజగైకొనుచుండవలసిన దని కోరుకొనెను. నారా యణుఁడు నట్లగాకయని యనుగ్రహించి యర్చామూర్తియై యాయనయింట నిలిచి ప్రతిదినము గృహారాధనమున సర్చింపఁబడుచుండెను- అని పురాణకథ గలదు. కావున సూర్యవంశమునిఁ జెప్పక యిక్ష్వాకువంశమునిఁ జెప్పెను. మఱియు 'వైష్ణవో నఃకులే జాత స్సనస్సంతారయిష్యతి' అను స్మృతివాక్యప్రకార మీ వంశమున నొకఁడు విష్ణుభక్తుఁడుగాఁ బుట్టఁ, నావంశమున నిరువదియొక్క తరమువారలు తరింతురు. (ప్రహ్లాదునకు నృసింహమూర్తి చెప్పినవాక్యము శ్రీభాగవతంబునఁ జూడుఁడు.) ఈ వంశమునం దన్నియో యిక్ష్వాకుతరము

మొదలు భగవంతుఁడగు విష్ణుమూర్తి శ్రీరంగనాథమూర్తియై వెలసి నిత్యము పూజింపఁబడుచుండెను కావున నిట్టి సాత్త్వికవంశము వేఱొండులేదని యభిప్రాయము. వీనిపలన భగవంశకుఁగల యూర్ధ్వపుండ్ర ముతెలిసి నయ్యెను. వంశ మనఁగా మనుష్యులకు వెదురు గృణప్రాయమైనట్లు దేవతలకుఁ బరదేవతయైన భగవంతునకు మనుష్యులు చెల్పులేకదా ఇట్లుండినను వెదురుసందు ముళ్ళమునలె మనుష్యులందు జన్మించినా డనుటచే భగవంతుని సౌశీల్యము ప్రకటమాయెను. ఈసౌశీల్యమే శ్లోకమందలి ఏ ఁబదంతుడు మాట కర్థము. "ఏమంతే స్మిన్ సౌజన్యనిధానే రాఘవే" అని స్తజనులు గుణములచే నిశ్చయందు గమించుచున్నారు కావున రాముఁడు "ఏవం దాస్య ముపాగతః" ఈయన గుణములచే నీయనకు దాసుఁడైతి నని లక్ష్మణుఁడు చెప్పుచున్నాడా

రామనామంబునకు = రాములవారి పేరితో (1) అందఱి గుణములచే నమింపఁజేయువాఁడు 'ఏషయతో ర్వాక్ మనోనిగ్రహాయ' 'రామోరమయతాం మనః' యని ఋషినిర్వచనవాక్యము దీనికి ప్రమాణము (2) ఈయనను యోగులు హృదయమునఁ గని సంతోషింతురు "ఏమంతే యోగినో ఽనంతే సత్యానందే చిదాత్మని ఇతిరామపదే నాసా పరబ్రహ్మభిధీయతే" యను నగస్త్యసంహితావచనము దీనికి ప్రమాణము క్షత్రియునఁబడఁ బుట్టుటకు మఱియొక కారణము గలదు పరశురాముఁడు క్షత్రియవంశములఁ బుట్టనిర్మూలించి రాజ్యపాలనము క్షత్రియస్పర్శముగాని యిఁక లభ్యముకాదు క్షత్రియవంశములు మఱల స్థాపించుటకు క్షత్రియుఁ డవ్వఁడుగాని భక్షితనస్త్రములనా రధికారులు గారు. ఈవిషయము విపులముగ శ్రీరామనామమాహాత్మ్యమున గననగు.

ప్రజలు పొగడఁ = జనులు స్తుతింపఁగా - తాటకావధము మొదలు రావణ వధ పర్యంతముగాఁగల శ్రీరామకార్యంబులను జనులు పొగడుటయేకాక యూరక యున్నప్పుడు ఆ రామనామమందు గల మాహాత్మ్యము మనభవించుటకై లోకు లెల్లవేళ రామరామ యనుచుందురు లోకములో నందఱకుఁ దెలిసినవిషయము నీకు మాత్రము తెలియదా? గుణములు రెండువిధములు- స్వరూపనిరూపకములు - నిరూపితస్వరూపవిశేషణములు అని. ఏగుణము తెలియనపుడు వస్తుస్వరూపమే తెలియదో యట్టి గుణములు స్వరూపనిరూపకములు . వస్తుస్వరూపము తెలిసినపిమ్మట నావస్తువును నింకను విశేషముగఁ దెలుపునది నిరూపితస్వరూపవిశేషణము . అందు స్వరూపనిరూపక విశేషణములను జెప్పుచున్నాఁడు.

నియతాత్మకుఁడు = ఒక్కవిధమైన స్వభావముగలవాఁడు - నిర్వికారుఁడని భావము. అచిత్తు సదా మాఱుచుండును. ఇనఁడట్లు మాఱువాఁడుకాఁడు. 'నాస్య

జర యైతజ్జీర్యతే- నవధేనాస్యహన్యతే - అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽ జిఘత్సోఽపిపాస' యని శ్రుతి.

మహానిస్తులవీర్యుడు = సాటిలేని గొప్పశక్తిగలవాడు. అచింత్యవివిధ విచిత్ర శక్తిమంతుడు. 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియాచ' యని శ్రుతి.

ద్యుతిమంతుడు - స్వాభావికప్రకాశముగలవాడు - స్వయంప్రకాశుడు - జ్ఞానస్వరూపుడు జ్ఞానముగదా స్వయంప్రకాశము - 'విజ్ఞానఘన ఏన ప్రజ్ఞాన ఘన' యని శ్రుతి ఘన యనఁగా గడ్డ.

ధృతియుతుఁడు = నిరతిశయమైన యానందముతోఁ గూడినవాడు - 'ఆనందో బ్రహ్మ' యని శ్రుతి. 'ధృతిర్యోగాంతరేద్వేష్యే, ధారణే ప్రీతిసౌఖ్యయోః' నానా. 'ధృతిస్తుతుష్టిస్సంతోషః' వైజయంతి అను నిఘంటువులఁబట్టి ధృతి యనఁగా సంతోషము.

వశియును = సకలజగమును దన స్వాధీనమం దుంచుకొన్నవాఁడు-సర్వమున కును స్వామి. 'సర్వస్య వశీ సర్వస్యేశాన' యని శ్రుతి. ఇంద్రియములను దన స్వాధీనమం దుంచుకొన్నవాఁడు హృషీకేశుఁడని భావము 'కారణంతు ధ్యేయ' యని ధ్యేయుఁడగు పరమాత్మకు జగత్కారణత్వముగూడ నొకగుణము కావున జగత్సృష్టి కనుకూలములగు గుణముల నిఁక జెప్పుచున్నాఁడు.

బుద్ధిమంతుఁడు - సర్వజ్ఞుఁడు "య స్సర్వజ్ఞ స్సర్వవి" త్తని శ్రుతి.

అతులప్రసక్తినీతిపరుఁడు సమానములేని ప్రసక్తమైన నీతియే ప్రధానముగాఁ గ వాఁడు. నీతి = మర్యాద - పొలిమేర వస్తువులు తమతమస్వభావమును మీఱకయుండునట్లు లెల్ల రాయిగా నుండునాఁడు. "ధాతా యథా పూర్వ మకల్పయత్ - ఏషనేతు ర్విధరణ ఏషాం లోకానా మసంభేదాయ" యని శ్రుతి.

వాగ్మియును మంచివాక్కు గలవాఁడు. పరిహాసమైనవాక్కు మంచివాక్కు. 'కమలాక్షు నర్చించు కరములు కరము' లన్నట్లు - సర్వలోకహితమైన వాక్కు వేఁడి. వాగ్మి = సర్వవేదప్రవర్తకుఁడు. "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం, యోవై వేదాగ్ంశ్చ ప్రహిణోతి తస్మై" యని శ్వేతాశ్వతరోపనిషత్తు.

శ్రీయుతుఁడు - ఉభయవిభూతులతోఁ గూడినవాఁడు. నిత్యవిభూతి, లీలా విభూతియని విభూతులు రెండు. లీలావిభూతి జగత్తు - నిత్యవిభూతి పరమపదము -"సర్వ మిద మభ్యాత్త" యని శ్రుతి శ్రీయుతుఁడు-లక్ష్మీదేవితోఁ గూడినవాఁడు - శోభతోఁగూడిన మంచివేషముగలవాఁడు.

శత్రునిబర్హణుండు = ఆవిభూతిసమృద్ధికి విరోధులగువారి నశింపఁజేయువాఁడు. విభూతిపాలకుఁడు. "ఏష భూతపతి రేష భూతపాల"యని శ్రుతి.'పారక్రమాదగ్ధక్రమో బలీయా' ననున్యాయమున నిటనన్వయము మార్చుకొనవలయును. తన్ను ద్వేషించినా రనబుద్ధితో నెవరిని భగవంతుఁడు ద్వేషింపఁడు గాని తన్నాశ్రయించిన సాధువుల ద్వేషించువారిని దనకు శత్రువులుగా భావించును. శ్రీకృష్ణుఁడు రాయబారమునకు వెళ్ళినప్పుఁడు విదురునింటఁ దాను విందు గ్రహించుటకు దుర్యోధనవీట గ్రహింపనికిఁ జెప్పినకారణము స్మరించునది.

క॥ పగవారియింటఁ గుడిచిన, నగుఁ దపు కనుమాన మమృతమైనను దారుం
బగతురకుఁ గుసునఁబెట్టఁగఁ, దగ దొడళులఁ కెప్పు డెవ్విధము వాటిలునో.

వ॥ నేను బగతుండనె యంటివేని,

క॥ అలుగుదు పాండవులకు వా,ఁలు నాకుం బ్రాణములు ధరావల్లభ యి
ట్టలముగఁ దమప్రాణములకు, నలుగుజగంబులు పగతు రగుట యనుమానంబే.

ఉద్యోగ. 3-౨౩౫.

వ॥ భగవంతుఁడు విష్ణువు, భక్తజనపక్షపాతి

శ్లో॥ రక్షతే భగవాఁ విష్ణు, ర్భక్తా నాత్మశరీరవత్ భగవంతుఁడగు విష్ణువు
తనశరీరమునువలె భక్తులను రక్షించు ననియర్థము.

"అథ య ఏషోంత రాదిత్యే హిరణ్మయ: పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ ఆప్రణఖా త్సర్వఏవ సువర్ణస్తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ తస్యోదితి నామ సఏష సర్వేభ్య: పాప్మభ్య ఉదిత ఉదేతి హవై సర్వేభ్య: పాప్మభ్య య ఏవంవేద" యని ఛాందోగ్యమున నంతరాదిత్యవిద్యాప్రకరణమునఁ జెప్పఁబడిన ప్రకారము భక్తులచే ననుభవింప యోగ్యమై సర్వాంగసుందరమైన యాకారము సౌష్ఠవము నిఁక జెప్పుచున్నాఁడు. ఇది ప్రియదర్శనుఁ డెవ్వఁడను ౧౧వ ప్రశ్న కుత్తరము.

నిశ్చలమై నిత్యమై నిరుపమానమైన సౌందర్యగుణ మెవ్వనియందుఁ గల దను ప్రశ్నకు శ్రీరామచంద్రుని యాకారము వర్ణింపఁబడెను. దీనివలన "యత్రాకృతి స్తత్ర గుణా" యనునట్లు (ఆకార మున్నచోట గుణము లుండును.) రెంటికి నవినాభావసంబంధము చెప్పఁబడెను. కావున భగవంతుఁడు సత్తని నచో సాకారుఁ డనియే యర్థము. ఉండుట యనునదికూడ గుణమేకదా. సాకారుఁ డంటిమా గుణవంతుఁ డనియే యర్థము. ఒకటి యంగీకరించిన రెండవది యంగీకరింపక తప్పదు. గుణములవలన గుణికిఁ బ్రశస్తి. కావున గుణవర్ణనమే ప్రధానము. "ధర్మముల్ ప్రపంచించిన మెచ్చునే గుణవిశేషము లెన్నినఁగాక" యనికదా నారదుఁడు వ్యాసులకుఁ జెప్పెను. విపులాంసుండు = ఉన్నతములగు

భుజశిరస్సులుగలవాఁడు మహాపురుషుఁడు. "కటుఃకుక్షిశ్చ వక్షశ్చ గ్రీవాస్కంధో లలాటికా, సర్వభూతేషునిర్దిష్టా ఉన్నతాస్తు సుఖప్రదా" యని సాముద్రిక లక్షణము. కటిములు - కడుపు - ఎదుఱుతొమ్ము - నాసిక - ముఖాపురములు - నొసలు ఇవి మిట్టలయి యుండిన సుఖప్రదములు.

ఆయతంబులైన భుజములు గలఁడు = బలిసి గుండ్రముగాఁ దీరిన కట్టలుగల వాఁడు. ఆజానుదీర్ఘములైన బాహువులవాఁడని భుజముల నిడుపు ముందు చెప్పఁబడును కావున నిచట నాయతశబ్దమునకు బలిసి గుండ్రముగా దీరిన యని లాక్షణికార్థము. 'ఆజానులంబినౌ బాహూ వృత్తపీనౌ మహేశ్వరి' యని సాముద్రికలక్షణము. గుండ్రములై బలిసినవై మోఁకాలిసంటు నిడివిచేతులవాఁడు రాజగును. మహాహనుండు = బలిసిన దౌడెక్కిళ్లమీఁది భాగముగలవాఁడు. "మాంసలౌతు హనూ యస్య భవతశ్చోపదిన్నతా, సనరో మృష్టమశ్నాతి యావదాయు స్సుఖాన్వితః" యని సాముద్రికము. ఎవనికిఁ దౌడెక్కిళ్లు బలిసి కొంచెము మిట్టగానుండునో వానికి జీవించి యుండువఱకు దేహసౌఖ్యము భోజనసౌఖ్యము కలవు.

ఛందస్సు.—సీసపద్యము. వ్యాకరణము —కలఁడు = కలవాఁడు. "ఎల్లవారి కంటె నెఱుకగలవు" అరణ్య-3-322. 'ఎఱుకగలరె తరుణు లెందు' అరణ్య 3-౧౪-భార. 'వెరవుగలరు' ఉద్యో ౪-ఆ-౧౧౦ ప. 'గెల్వగలారు' భీష్మ-౨-౧౧. 'ప్రాణాసఁగలనె' ద్రోణ. ౧-౨౬౩ 'కలవేని' అరణ్య ౧-౩౧౦- 'మిముల్నెల్ల మిగులు భుజగర్వము మదముగలఁడు గొనఁడరాతుల నధిపా' ఉద్యో. శాంతి, ౫ -. 3౫౪ ఈప్రయోగములంబట్టి కలవాఁడనుటకు కలఁడని - కలవాఁడ వనుటకు కలవనికలవాఁడ ననుటకుఁ గల నని- సూపంబు లేర్పడుటేకాక సు-వ్యా-క్రియాసూ-౧౨౪ ప్రకారము కలాఁడనియు నేర్పడును.

తాత్పర్యము.

అయ్యా, మునిశ్రేష్ఠా! నీవు శ్లాఘించినగుణము లసమానములు. ఒక్కొక గుణమునందుఁ గొంతసాభ్యములై మఱికొన్నియంశములచేఁ గనేకములు. మనుష్యమాత్రులయందుఁ గానవచ్చునవికావు అయినను నీ వేయభిప్రాయముతో నీ ప్రశ్నలడిగితివో యా యభిప్రాయమును జక్కగ మనస్సునందాలోచించి తెలిసికొని యిట్టి సుగుణసంపన్నుఁడవానిని నీకుఁ జెప్పుచున్నాను. పరాకుమాని వినుము. నాయనా! యేవంశంబున నెవనియింట నిత్యము భగవంతుఁడారాధింపఁబడుచున్నాఁడో యట్టి యిక్ష్వాకుమహారాజువంశమున రామా రామా రామా యని లోకులు యోగులు నండఱు పొగడుచుండ రామచంద్రమూర్తియను నామధేయముతో నాయన జన్మించెను. ఆయన యెప్పుడును వికారము పొందక యేకవిధముగ నుండు

స్వభావముగలవాఁడు. మిగులగొప్పదై యసమానమైన వివిధమై విచిత్రమైన శక్తిగలవాఁడు. స్వయముగ ప్రకాశముగలవాఁడు నిరతిశయమైన యానందము గలవాఁడు.ఇంద్రియములను సకలభూతములను దనకు వశముపడఁజేసికొనువాఁడు. సర్వము దెలిసినవాఁడు సమానములేని ప్రసిద్ధమైన నీతియే ప్రధానముగానుం చుకొన్నవాఁడు. పరులకు హితము ప్రియమునైన వాక్కులుగలవాఁడు. శ్రీమంతుఁడు. ఎవరియందుఁ దనకు శత్రుభావము లేకుండినను దన్నాశ్రయించిన సాధువులపై ద్వేషించువారిల నాశముచేయువాఁడు ఎట్టి మూఁర్ఖులు గల వాఁడు బలసిన చెక్కిళ్లుగలవాఁడు.

కం॥ కంబుగ్రీవుఁడు విపులో,రంబు విడంబించువాఁడు ♦ రాజతకోదం
డంబు గలవాఁడు శత్రుక,దంబకకాలాంతకుండు ♦ దారుణుఁ డాజిన్. ౯౩

కంబుగ్రీవుఁడు = శంఖముతో సమానమైన మెడ గలవాఁడు, మూఁడు రేఖలుగల మెడ కంబుగ్రీవ "కంబుగ్రీవశ్చ సృపతి స్త్రిరేఖకర్ణో ఽతిభూషణః" అని లక్షణము. విపులోరంబు విడంబించువాఁడు = విశాలమైన యొమ్ము కలవాఁడు. విడంబించువాఁడు = అనుకరించువాఁడు. భక్తానుగ్రహార్థమై భగవంతుఁ డిట్టి యాకారము పరిగ్రహించియున్నాఁడు. తనకై యేయాకార మక్కరలేనివాఁడని సూచితము. ఈయర్థమునే జతంతాస్తోత్రమున నిట్లు చెప్పఁబడియున్నది.

శ్లో॥ నతేరూపం నచాకారో, నాయుధాని నచాస్పదమ్
తథాపి పురుషాకారో, భక్తానాం త్వం ప్రకాశసే॥

నీయర్థమైన రూపము నీకు లేదు. అట్టి యాకారము లేదు. అట్టి యాయుధములు లేవు. అట్టిస్థానము లేదు. అట్లుండియు భక్తులకుఁ బురుషునివలెఁ గనవచ్చుచుందువు. 'ఉపాసకానాంకార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా' ఉపాసకుల నిమిత్తమై బ్రహ్మము రూపము కల్పించుకొనునని యుపనిషత్తు చెప్పుచున్నది.

రామావతారము మనుష్యవిడంబనమే కదా. 'మాయామానుషవిగ్రహ' యనిగదా ప్రసిద్ధి.

రాజితకోదండంబుగలవాఁడు = ప్రకాశించునట్టి పెద్దధనస్సుగలవాఁడు. అట్టి దీర్ఘమైన ధనస్సును ధరించు నొడ్డుపొడుగుగల దేహముకలవాఁడనిభావము. కావున నవయవవర్ణనప్రకరణమున నాయుధకీర్తనమువలని ప్రక్రియభంగము లేదు.

శత్రుకదంబకకాలాంతకుండు = విరోధుల సమూహమునకుఁ బ్రలయకాలయమునివంటివాఁడు. శత్రువులు = పాపములు - పాపవిరోధియు నపహత పాప్మాఁడునగువాఁడు భక్తానుగ్రహార్థము దేహము ధరించి దేహివలె నటించును.

అస్త్రదాదులకువలెఁగార్శ్యకారణమైన జన్మము పాంచభౌతికదేహము గలుగవు అని వ్యంగ్యము. కావునఁ బ్రక్రమభంగము లేదు.

ఆజిఁ దారుణుఁడు = యుద్ధమునందు భయంకరుఁడు.

తాత్పర్యము.

శంఖమువలె మూఁడురేఖలు కల కంఠము గలవాఁడు. విశాలమైన వక్షస్థలము గలవాఁడు. గొప్పదగు విల్లుధరించువాఁడు. ఆశ్రితపాపము లనెడి శత్రుసమూహములకుఁ బ్రళయకాలయమునివంటివాఁడు. యుద్ధమునందు భయంకరుఁడు.

ఛందస్సు.—కందపద్యము.

సీ॥ ఆజానదీర్ఘంబు♦లైనబాహులవాఁడు, రమణీయమైనయు♦రంబువాఁడు
తరము లేనట్టిసుం♦దరలలాటమువాఁడు, కమనీయమైనవి♦క్రమమువాఁడు
అంగైన సరిసరి♦యంగముల్ గలవాఁడు, మినమిన మనమేని♦మెఱుఁగువాఁడు
దారుణమైనప్ర♦తాపంబు గలవాఁడు, చారుపేవరిసువ♦ర్ణంబువాఁడు
తే॥ గేయమగువాలువిదివికం♦దోయివాఁడు, మెచ్చుగొలిపెడిలచ్చిచే♦హెచ్చువాఁడు
నవ్యశుభలక్షణంబున♦భవ్యమూర్తి, రామచంద్రుండుసుగుణాభి♦రాముఁడనఘ.

ఆజానదీర్ఘంబులైన బాహులవాఁడు = మోకాటినంతకు నిడుపైన భుజములుగలవాఁడు.

రమణీయమైన శిరంబువాఁడు = సమమైనది, ఛత్రాకారమైనది, గుండ్రమైనది గనకనే మనోహరమైనదియు నగు తలగలవాఁడు. ఇట్టి తలగలవాఁడు దీర్ఘాయువు నేకచ్ఛత్రాధిపతియు నగునని సాముద్రికము- "సమవృత్తశిరాశ్చైవ ఛత్రాకారశిరాస్థథా, ఏకచ్ఛత్రాం మహీం భుంక్తే దీర్ఘమాయుశ్చ జీవతి" యని లక్షణము.

ఏకచ్ఛత్రాధిపతి = పూర్వకాలమున మనరాజులు రాజ్యమేలుచుండినపుడు రాజొక్కఁడే గొడుగు పట్టుకొనవచ్చునఁగాని ప్రజలలో నెవ్వరు పట్టుకొనరాదనియు, దానివలననే రాజునకు నేకచ్ఛత్రాధిపతి యని పేరనియు నొకపాశ్చాత్యుఁడు వ్రాసియున్నాఁడు. వీని మాధ్యాతిశయము వేనోళ్ళఁ బొగడఁదగును. శ్వేతచ్ఛత్రము రాజచిహ్నము. ఒక్కఁడే సమస్తభూమి నేలునేని వాఁ డేకచ్ఛత్రాధిపతి.

తరములేనట్ట = సమానములేని. సుందర లలాటమువాఁడు = అర్ధచంద్రునితో సమానమైనదియు నెత్తైనదియుఁ గాన నందమైనదిగు నొసలుగలవాఁడు.

కమనీయమైన విక్రమమువాఁడు = అందమైన నడకగలవాఁడు. ఏనుఁగువలెనో - సింహమువలెనో నడచుట యంద మని కవిసమయము. క్రమము = పద

న్యాసము. 'సింహస్యేవ గజవ్యాస్రగతయో మనుజా మునే, సర్వత్ర సుఖ మేధంతే సర్వత్ర జయిన స్సదా॥' యని లక్షణము. ఇది పురుషులవిషయము. ఈ యుపమానములు స్త్రీలకుఁ జెల్లవు. వారిసడకను హంసనడకతోను మడిపుకేనుఁగునడకతోను బోల్తురు.

'ఏమతెదవుసుమీ యెప్పుడైన నీమనంబునసేని రాముఁ డేగ వనాళి' - ననికదా సుమిత్ర లక్ష్మణునకు బోధించెను. (అయోధ్య - ౧౦౯-౭౫) రామచంద్రమూర్తియొక్క గమనసౌందర్యమును జూచి తదనుభవమువలనఁగలిగిన యానందమునఁ బరవశుఁడనై రామచంద్రమూర్తి నేమతెదవు సుమీ యని దీని యర్థము. అంగైన = అందమైన.

సరిసరియంగిముల్ గలవాఁడు = ఎచ్చుదక్కునలులేక ప్రమాణమునకు సరియైన పరిమాణముగలిగి యొకదానికొకటి సరియయిన యవయవములు గలవాఁడు. "శ్లో. భ్రువౌ నాసాపుటే నేత్రే, కర్ణా ఓష్ఠౌచ చూచుకౌ, కూర్పిరా మణిబంధౌచ, జానునీ వృషణౌ కటీ, కిరా వాదా స్థిచౌ యస్య, సమా జ్ఞే యస్స భూపతి" యని సాముద్రికము. కనుబొమలు, ముక్కుపుటములు, కన్నులు, చెవులు, పెదవులు, చనుముక్కులు, మోచేతులు, మణికట్లు, మోకాళ్లు, వృషణములు, పిఱుఁదులు, చేతులు, కాళ్లు, పిక్కలు నెవనికి సమానములుగనుండునో వాఁడు భూమి నేలును. జంటజంటగానుండు నీయవయవములలో జంటలోని రెండు నొకదానికి నొకటి సమానముగా నుండుటయేగాక యాకారము సరిగా నుండవలయును. అర్జునుని పిక్కలు వరిపొట్లలవలెఁగాక కొలఁతనేరులవలె నుండుటచేఁ గష్టజీవి యయ్యె నని భారతమునఁ గలదు.

మినమిన మనుమేనిమెఱుఁగువాఁడు = తళతళ మెఱయుచుండు దేహకాంతి గలవాఁడు. "శ్లో. నేత్రస్యేహేన సౌభాగ్యం, నంతస్యేహేన భోజనమ్, త్వచస్యేహేన శయ్యాచ, పాదస్యేహేన వాహనమ్" అని వరుచివాక్యముగలదు. కన్నులమెఱుపు సౌభాగ్యకారణము. దంతములకాంతి మంచిభోజనమును దెలుపును. చర్మము నిగనిగలాడుచుండిన శయ్యాసుఖము గలదు. పాదములమెఱపుండిన వాహనలాభము గలుగును.

ప్రతాపము = పరాక్రమము. పెరువిన్నంతిమాత్రమున శత్రువులు జడియునట్లు చేయుశక్తి.

చారుపీవరసునటంబువాఁడు= మనోహరమైబలిసినమంచిలొమ్ము గలవాఁడు.

గేయమగు వాలు విరివికందోయివాఁడు = శ్లాఘ్యమై నిడుపై విశాలమైన రెండు కన్నులుగలవాఁడు. 'రక్తాంతైః పద్మపత్రాగ్రై ర్లోచనై స్సుఖభోగిన' యని

సాముద్రికము. ఎట్టని కొనలుగలిగి తామరరేకులతో సమానములైన లోచనములు గలవాఁడు సుఖభోగి.

ఈనేత్రముల యందమును దలఁచి సీతాదేవి యిట్లు దుఃఖించెఁగదా.

క౦॥ ధన్యలు రఘుకులమూ,ర్ధన్యని నాహృదయనాథు రాముని సతరా
జన్యని రాజీవాక్షుని, మాన్యునిఁ గను దేవసిద్ధమానిప్రవరుల్. సుం. ౬౭౬

క౦॥ మాన్యునిఁ గృతజ్ఞు నుతసౌ,జన్యునిఁ గమలాక్షు సింహసమగతిఁ గృతిమూ
ర్ధన్యని నాప్రాణవిభుఁ, ధన్యలువో గన్నులారి దర్శించుజనుల్. సుం. ౬౭౬

హనుమంతుఁడు శ్రీరాముని లక్షణములు సీతాదేవితోఁ జెప్పునపుడు రాముఁడు కమలపత్రవిశాలలోచనుఁ డనికదా ప్రారంభించెను. సుం. ౪౩౦.

శూర్పణఖయు రావణునితోఁ నిడుపుబాహులవాఁడు వెడఁదకన్నులవాఁడని ప్రారంభించెను.

లచ్చి = (1) అవయవకాంతి, (2) సీతాస్వరూపయగు లక్ష్మీదేవి. లక్ష్మీశబ్దభవము లచ్చి.

నవ్యశుభలక్షణుఁడు = క్రొత్త క్రొత్తవియు మంగళకరములు నయి యిప్పుడు చెప్పని యనేక లక్షణములు కలవాఁడు. భగవంతుని లక్షణములన్నియుఁ జెప్పవలయు ననిన నెవ్వనికి సాధ్యము? కావున సమిష్టిమీఁదఁ జెప్పెను. భవ్యమూర్తి = దర్శనమాత్రమున శుభమొసంగు నాకారము గలవాఁడు.

సుగుణాభిరాముఁడు = మంచిగుణములచే నొప్పువాఁడు.

రామచంద్రుఁడు = 'చది ఆహ్లాదనే' యను ధాతువువలనఁ గలిగిన చంద్ర శబ్దమునకు నా బాలగోపాలము సంతోషపెట్టువాఁ డని యర్థము. ఆచంద్రుని కంటె నభిరాముఁడు రామచంద్రుఁడు. ఈరామచంద్రునిఁ జూచినపిమ్మటఁ జంద్రునిఁ జూచిన నండముగఁ గానఁబడఁ డని భావము.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తి నిడుపులై మోకాళ్లనంటుచేతులు గలవాఁడు. అందమైన వక్షముగలవాఁడు. సౌందర్యమందు సమానములేని నొసలు గలవాఁడు. చూచువారిని మైమఱపొందఁజేయునడకగలవాఁడు, అంగమై యొకదాని కొకటి శాస్త్రమునఁ జెప్పినపరిమాణమునకు సరియైన యవయవములుగలవాఁడు. మిన మిన మని ప్రకాశించు దేహకాంతిగలవాఁడు. భయంకరమై శత్రువులకు సహింపరాని ప్రతాపము గలవాఁడు. మనోహరమై బలిసిన మంచివక్షము గలవాఁడు. కీర్తింపఁదగి నిడివి వెడలుపుగల కన్నులు గలవాఁడు. ఎదుటివారు మెచ్చు కొనశోభతోఁగూడిన వేషముగలవాఁడు. శ్లాఘ్యమైన శుభచిహ్నములుగల

వాఁడు. చూచువారికిని, శుభముకలిగించు నాకారము గలవాఁడు. మంచి గుణములచే మనోహరుఁడు.

సీ॥ శస్తధర్మవిదుండు ♦ సత్యసంధుండును, సకలభూజనహిత♦సతతరతుఁడు
సదృశశుపూర్ణుండు ♦ జ్ఞానసంపన్నుండు, సర్వాంతశుచియు స♦మాధియుతుఁడు
వశ్యుండునుం బ్రజా♦పతిసన్నిభుండుఁ, శ్రీమంతుఁడును ధాత ♦ రిపుహరుండు
జీవలోకానన♦శీలుండు ధర్మసం, రక్షుండు నిజధర్మ♦రక్షణుండు

తే॥ స్వీయజనగో ప్తయును సాంగ♦వేదత త్త్వ, నిపుణతముఁడు ధనుర్వేద♦నిష్ఠితుండు
సర్వశాస్త్రార్థత త్త్వజ్ఞ♦చతురుఁడనఘు,స్మృతియుతుఁడును బ్రభావి♦శేషయుతుఁడు.

ఇట్లు లాశ్రితు లనుభవింప యోగ్యమగు దివ్యమంగళవిగ్రహమును జెప్పి యిక నాశ్రితుల రక్షింప ననువగు గుణములఁ జెప్పుచున్నాఁడు.

శస్తధర్మవిదుండు = శుభమైన ధర్మము దెలిసినవాఁడు. శరణాగతరక్షణమే ప్రశస్తధర్మము.

తే॥ మైత్రి భావించి తాన సంప్రాప్తుఁడైన, వాని నెట్టులైనఁ జేపీడువాఁడగాను
వాని యెడనుండెనేని నెద్దేనిదోష, మిందిగ్రాహ్యంబుగాదు సదాశ్రులకును.

అని రాముఁడు విభీషణుఁడు శరణుచొచ్చినపుడు చెప్పెను.

సత్యసంధుండును = నిజమైన ప్రతిజ్ఞగలవాఁడు.

కం॥ విడిచెనఁ బ్రాణములైన, న్విడిచెదఁ నిన్నైనఁ దమ్మునిఁ బడిచెన నే
విడుతునె ప్రతిజ్ఞసంధం, బుడమిసురలతోడఁ బల్కి ముగ్ధాత్మపుణ్. ఆరణ్య.౧౩౮

సకలభూజనహితసతతరతుఁడు = సకలప్రాణులకును మేలుచేయుటయం దెల్ల ప్పుడు నాసక్తిగలవాఁడు - ప్రజలమేలునకైకదా తాన సంసారసుఖము నాశము చేసికొని సీతను వాల్మీకాశ్రమమునకుఁ బంపుట

సదృశశుపూర్ణుండు = ఆశ్రితసంరక్షణము లోనగువానినలన సంపాదించిన యశస్సుచే బరిపూర్ణుఁడు. 'తస్యనామ మహద్యశ" యని శ్రుతి.

ఒక స్త్రీని గాపాడుకొనలేక పరులపాలుచేసె ననని సీతావిషయంబునను, భార్యానిమిత్తమై తమ్మునిఁ గోలుపోయెనని లక్ష్మణమూర్ఛసమయంబునను నప కీర్తి వచ్చె ననికదా శ్రీరామచంద్రమూర్తి దుఃఖించెను.

యశశ్శబ్దముచే కీర్తియును గ్రహింపవలయును. శత్రువధవలనఁ బరాక్ర మమువలనఁ గలిగినది కీర్తి. జ్ఞానసంపన్నుఁడు = (1) సర్వవిషయికజ్ఞానముతోఁ గూడినవాఁడు. 'య స్సర్వజ్ఞ స్సర్వవి' త్తని శ్రుతి. సర్వజ్ఞతయేకదా యాశ్రితరక్షణార్హుఁడు - (2) బ్రహ్మజ్ఞానము గలవాఁడు. కావునఁ గాకదా జటాయువునకు మోక్షము మియ్యఁగలిగెను.

అత్యంతశుచి = మిక్కిలిశుద్ధుఁడు - ఋజుస్వభావముగలవాఁడు.

సమాధియుతుఁడు = (1) ఆశ్రితుల నెవ్వఁగెవ్వరి నెప్పుడెప్పు డెట్లెట్లు రక్షిం తునా యను నెడఁదెగనియాలోచనము గలవాఁడు, (2) తనతత్త్వమును యోగ సమాధియందుఁ దెలిసికొనువాఁడును.

వశ్యుండు = (1) ఆశ్రితులకుఁ బరతంత్రుఁడు. (2) పిత్రాదులకుఁ బరతంత్రుఁడు.

ప్రజాపతిసన్నిభుండు = బ్రహ్మతో సమానుఁడు, బ్రహ్మాదులకంటె సర్వో త్కృష్టుఁడయ్యుఁ బ్రకృతిగాథిము బ్రహ్మవిష్ణుమహేశ్వరు లనునట్లు బ్రహ్మాదుల లో నొకఁడుగా నవతరించెనని భావము. త్రిమూర్తులలో నొకఁడుగా నెన్నఁ బడు విష్ణుమూర్తి యవతారమూర్తియే కాని పరవాసుదేవమూర్తిగాదు. నిజాంశమూర్తులైన బ్రహ్మరుద్రులను రెండుచేతులవలె గ్రహించి వారిచే సృష్టి సంహారకార్యములు చేయించుచు రక్షాకార్యము తాను జేయుచుండును. శ్రీరా మచంద్రమూర్తి సాక్షాద్విష్ణువేకావునఁ బ్రజాపతిసన్నిభుఁడని చెప్పఁబడెను.

శ్రీమంతుఁడు = జగద్రక్షణమునఁ బురుషకారయగు లక్ష్మితో నిత్యసంబం ధము గలవాఁడు. ఇచ్చట మతుప్ప్రత్యయము నిత్యసంబంధమును దెలుపును. 'రాఘవత్వే భవే ల్లీలా, రుక్మిణీ కృష్ణజన్మని, అన్యేషు చావతారేషు విష్ణో రేషా నపాయినీ.' —విష్ణుపురాణము.

ధాత = పోషకుఁడు.

రిపుహరుండు = (తనకు విరోధి యని నుడువఁదగినవాఁ డెవ్వఁడు లేఁడు గావున) ఆశ్రితవిరోధుల సంహరించువాఁడు.

ఇఁక భగవంతుఁ డవతారములనొందఁ గారణములగు గుణములఁ జెప్పు చున్నాఁడు.

జీవలోకావనశీలుఁడు = ప్రాణిసమూహములఁ గాపాడుట స్వభావముగాఁ గలవాఁడు. కొందఱు తమవారినిమాత్రము భరింతురు. ఈయనయో సమస్త లోకములందలి సమస్తప్రాణులను భరించువాఁడు. 'కం॥ లోకచయభర్త శుభ మతి, యాకోసలతనయ గాంచె మహనీయుఁ' - ఇది సీతోక్తి. సుందర. ప ౯౭౭. లోకములో సమస్తప్రాణులను రక్షించునెడఁ బాపాత్ములనుగూడ రక్షింపవలదా? వారి నేల శిక్షించుచున్నాఁడని ప్రశ్నింపరాదు. ఏలన.

ధర్మసంరక్షకుండు = తా నాచరించియుఁ బ్రజలచే నాచరింపించియు ధర్మసం స్థాపనము చేయువాఁడు. ధర్మమందుండువారి నిప్పుడే రక్షించును. అధర్మం దుండువారికో వ్రణరోగికి శస్త్రచికిత్స గావించి యారోగ్యముకలిగించు శస్త్రవై ద్యునివలె వారిపాపము కష్టానుభవముచేఁ బోవునట్లు చేసి రక్షించును. కష్ట

ములు పాపపరిహారకములు. భోగములు పుణ్యపరిహారకములు. క గట్టములు దాపరించిసపుడు మనపాపము హరింప భగవంతుఁ డట్లు కావించెను. తలఁపవలయునేకాని ద్వేషబుద్ధిచే నట్లు చేసె నని తలఁపరాదు. బంగారును బుటముపేసిన ట్లని తలఁపవలయును.

నిజధర్మరక్షణుఁడు = (1) తనదియగు శరణాగతరక్షణ మను విశేషధర్మమును విశేషముగా రక్షించుకొనునాఁడు, (2) వారి వారి వర్ణాశ్రమధర్మములను రక్షించువాఁడు, (3) తా ననుష్ఠింపవలసిన ధర్మములను దాను దప్పక యనుష్ఠించి కాపాడుకొనువాఁడు. 'శ్లో॥ ధర్మోపదేశమయే, జనా స్సర్వేపి పండితాఃా, తదనుష్ఠానసమయే మునయోపి నపండితా' యన్నట్లు లోకులందుఁ బరులకు బోధించుపండితులు తఱుచు గానవత్తురుగాని వానిని స్వయముగా నాచరించువారు కానరారు శ్రీరామచంద్రమూర్తి యట్లు కాదు. తా నాచరించి యితరులకు మార్గదర్శి యగును 'రాముఁడు చేసినట్లు చేయుము. కృష్ణుఁడు చెప్పినట్లు చేయు' మనికదా లోకోక్తి.

స్వీయజనగోప్తయును = తనవారినిఁ గాపాడువాఁడు. (1) కొందఱు ప్రభువులు పరులనుమాత్రము కాపాడుదురుగాని తమవారిని రక్షింపరు. ఈయనయో తమవారిని రక్షింపఁ దమకపడుచుండును. శ్లో॥ దాస్య మైశ్వర్యభావేన జ్ఞాతీ నాంచ కరోమ్యహమ్, అర్థభోక్తాచ భోగానాం వాగ్దురుక్తానిచ క్షమే॥ యని భగవద్వాక్యము. స్వీయజనమునకును గోప్తయని సముచ్చయగర్భితవిగ్రహము, స్వజనరక్షణము దుర్లభ మని సముచ్చయభావము. (2) స్వీయజనులు శరణాగతులు. వారిని విశేషించి రక్షించువాఁ డని విగ్రహములోని సముచ్చయ నభిప్రాయము. రక్షణమంగలి విశేష మేమున — శరణాగతిచేసినవారియందు దోషము లున్నను వానిని లక్ష్యపెట్టక రక్షించుట. తే॥ మైత్రి భావించి తాన సంప్రాప్తుఁడైన। వాని నెలుఁగైనఁ జేవీఁడువాఁడఁగాను। వానియెడ నుండెనేని నేదేనిదోష। మద్ది గర్హ్యంబుగాదు సదాళులకును॥ అని తానే చెప్పెఁగదా. (3) సాధుజనంబుల సంరక్షణులుపఁ। బాధింప దుష్కృతి పరులైనవారి। జగతి ధర్మంబు సంస్థాపనేయ। యుగయుగంబునఁ బుట్టుచుండుదునేను. -ద్వి. భ.గీ. ౪ అధ్యాయము. ఈ వాక్యప్రకారము నాలుగుపదముల కర్థమగు జీవలోకావనశీలుఁ డనుపదమునకు స్వీయజనగోప్త యనునది వివరణము. ఈ పదములు సాధుజనపరిత్రాణమును దెలుపును. ధర్మసంరక్షుఁడు నిజధర్మరక్షణుఁ డనునవి సామాన్యధర్మములను విశేషధర్మములను రక్షించువాఁ డని తెలుపును. స్వీయజనగోప్తయును నను సముచ్చయము దుష్టసంహర్త యనుటను తెలుపును. (2) ధర్మరక్షణుఁడు = తన వర్ణాశ్రమధర్మముల రక్షించుకొనువాఁడు (3) నిజధర్మము = తనస్వభావము - పరమునకంపెఁ బరమనుట - దానికి రక్షకుఁడు - శివ

ముర్భంగపరశురామజయాదులచే నది స్థాపితముగదా. ధర్మము = ధనుస్సు. నిజధర్మరక్షణుఁడు = సదాధనుర్ధరుఁడు. ఇఁక శ్రీరాముఁ డష్టాదశవిద్యా స్థానముల నెఱిఁగినవాఁ డనుట తెలుపఁబడును.

సాంగవేదతత్త్వనిపుణతముఁడు = షడంగములతోఁగూడిన నాలుగువేదముల తాత్పర్యజ్ఞానమున మిక్కిలి నేర్పరి. వేదము = తెలియఁగగినసకలధర్మములను దెలుపునది యని వ్యుత్పత్తి. అది ఋగ్యజుస్సామాథర్వణము లని నాలుగువిధములు కలది. వేదార్థజ్ఞానమున సాయపడునవి వేదాంగములు. శిక్ష - వ్యాకరణము - ఛందము - నిరుక్తము - జ్యోతిషము - కల్పము ననియవి యాఱువిధములు. వేదములోని అకారాదద్యక్షరములకు స్థానస్వరాదుల బోధించునది శిక్ష. వేద శబ్దసాధుత్వమును దెలుపునది వ్యాకరణము. పద్యలక్షణములు దెలుపునది ఛందము. ఇట వర్ణాగమము ఇట వర్ణలోపము ఇత్యాదులను నిశ్చయించునది నిరుక్తము. వేదోక్తకర్మానుష్ఠానమునకు నర్హవేళఁ దెలుపునది జ్యోతిషము. వేదోక్తకర్మముల యనుష్ఠానక్రమమును దెలుపునది కల్పము.

ధనుర్వేదనిష్ఠితుండు = ధనుర్వేదమును జక్కఁగ నెఱిఁగినవాఁడు. ధనుస్సుపట్టవలసిన విధము బాణము సంధింపవలసిన విధము దానిఁ బ్రయోగించువిధము లోనగునవి చెప్పు శాస్త్రము ధనుర్వేదము ఇది యొకయుపవేదము. ధనుర్వేదశబ్దము పలక్షణము. ఇతరములైన యుపవేదములనుగూడ నెఱిఁగినవాఁడని గ్రహింపవలయును. ధనుర్వేదము క్షత్రియులకుఁ బ్రధానముగావున నది చెప్పఁబడినది. ధనుర్వేదము - ఆయుర్వేదము - గాంధర్వవేదము - అర్థశాస్త్రము అని యుపవేదములు నాలుగు. వైదికకర్మానుష్ఠానమునకు విరోధముగా రోగమునచ్చినపుడు ఔషధప్రతిపాదకమగు నాయుర్వేదముపయోగించును. ఇవి ధన్వంతరి చరకసుశ్రుత వాగ్భటాది కృతములు. నాట్యగీతశాస్త్రము గాంధర్వవేదము. ఇది సామగానమును నుపయోగించును. భరతశాస్త్రాదులు. చాణక్య కామందకాది నీతిశాస్త్రము - అర్థశాస్త్రము - వైదికకర్మానుష్ఠానమునకై వలయు ద్రవ్యముల సంపాదించుటయం దుపయోగించును.

సర్వశాస్త్రార్థచతురుండు = సర్వశాస్త్రములు గోబలీవర్దన్యాయముగ ముందు చెప్పినశాస్త్రములుగాక తక్కిన యుపాంగములైన శాస్త్రములు. ధర్మశాస్త్రము, పురాణము, న్యాయశాస్త్రము, మీమాంస యని యవి నాలుగువిధములు. ధర్మశాస్త్రము - వేదపూర్వకాండార్థవివరణము. పురాణము = వేదాంతార్థవివరణము. న్యాయమీమాంసలు సకలపదార్థజ్ఞానమున కుపయోగించును. వాని తత్త్వార్థములు తెలిసినవారిలో నేర్పరి శాస్త్రార్థచతురుఁడు = శాస్త్రార్థతత్త్వజ్ఞచతురుఁడు.

స్మృతిమంతుడు = శాస్త్రము లెన్ని నేర్చినను జ్ఞప్తియం దుంచుకొను శక్తిలేదేని వ్యర్థమేకదా, కావున౦ దెలిసినవిషయమును మఱువక బాగుగ జ్ఞప్తియం దుంచుకొనువాఁడు.

ప్రతిభావిశేషయుతుఁడు = ప్రతిభ యనఁగాఁ బూర్వము విన్నదియైనను వినినది కాకున్నను వ్యవహారకాలమందు యుక్తికిఁదగిన ప్రతియుక్తి యప్పటి కప్పుడే తోఁచుబుద్ధి. అట్టి విశేషముతోఁ గూడినవాఁడు.

ఆక్షేపము.

ఓయి! వాల్మీకి యడిగిన ప్రశ్నములందును, నారదుఁ డిచ్చిన ప్రత్యుత్తరమందును విశేషణములన్నియు భగవంతుని పర్యాయముగ నన్వయించి రామాయణమును బ్రహ్మవేదాంతగ్రంథముఁ జేసితివి. ఆ గుణములన్నియు సామాన్యముగ నుత్తమపురుషులయం దుండునవేకదా. మనుష్యపర్యాయమున నన్వయించుట కేదైన ననుపపత్తికలదా? అట్లు లేనప్పుడు నీవు క్లిష్టకల్పనముచేసి గందరగోళము పెట్టెదవేల?

సమాధానము.

క్లిష్టకల్పనముచేసి లేనిదిసృష్టించిచెప్పవలసినంత కష్టనిశ్చయాకేమియు రాలేదు. సామాన్యజనులను భగవదవతారమూర్తియని చాటించి మసిపూసి మారేడు నేరేడుకాయ చేసి జనుల వంచింపవలసినపనియు లేదు. అట్టిమాహాత్మ్యము పట్టుదలయు లేవు. ఉన్నదున్నట్లు పూర్వులు చెప్పినట్లు నాకుఁ దెలిసినంత చెప్పవలయు ననియే నా ప్రయత్నము. శ్రీమద్రామాయణము ధ్వనికావ్యము. గూఢార్థగుంభితము. వ్యష్టిపదము వ్యష్టినిశేషణ మొక్కటియుఁ గానరాదు. రామాయణార్థమును జక్కఁగ గ్రహింపవలయుననిన ననేకశాస్త్రములందు జ్ఞానమును సంపాదించి యుండవలయును. అజ్ఞానము లేనివారికి దాని యథార్థజ్ఞానము గలుగదు. అట్టి వేదవేదాంతశాస్త్రజ్ఞానములేని యంధప్రాయులు తామునేర్చిన మూఁడు ముక్కలతో నర్థము చెప్పఁబూనినప్పుడు వారికి వాస్తవార్థ మెట్లు తెలియఁ గలదు? తమకుఁ దెలియనిదాని నితరులు చెప్పినపు డసూయచేతను నజ్ఞానము చేతను నహంకారముచేతను వారు దురాక్షేపములు చేయుచుందురు. వాస్తవార్థమందు నారద మనఁగా మేఘము - జలము నిచ్చునది. అట్టులే నారదము నకు నీరము లిచ్చుట స్వభావముగాని నిప్పులు గురియుట స్వభావముగాదు.

నారదుఁడనఁగా జ్ఞానదాత యని వ్యుత్పత్తి ప్రథమముననే చెప్పఁబడెను. అట్టి జ్ఞానదాత శిష్యునకు జ్ఞానముపదేశించుట స్వభావముగాని తుచ్ఛమగు వ్యవర్తనములు నవలలు బోధించుట స్వభావముగాదు. స్వభావవిరుద్ధము. కావున నారదుఁడు వాల్మీకి కుపదేశించినది మోక్షవిషయమే యయి యుండ

వలయును. ఈ నారదుఁడు నారాయణునివలన భాగవతశాస్త్రము విని పాంచ రాత్రాగమము నేర్పఱిచినవాఁడు. నారదపాంచరాత్ర మనియేకదా పేరు. సాత్వతశాస్త్ర మియ్యదియే. దీనినే ప్రాచేతసుల కుపదేశించెను. వాల్మీకి వ్యాసులకు నుపదేశించెను. వాల్మీకి యుపదేశము గొని శ్రీమద్రామాయణ మును రచించెను. వ్యాసు లుపదేశము నొంది శ్రీభాగవతమును రచించెను. ఇత్యాదికారణములచే నారదశబ్ద మాయనయందు సార్థకమైయున్నది. ఇన్ని టియం దాయన యుపదేశించినది మోక్షవిషయమైన భగవచ్ఛాస్త్రమే కాని త్రివర్గము గుఱించికాదు. ఇన్నిటియం దాయన నెఱింగినది భగవంతునివిష యకమైన సత్యచరిత్రములే కాని పామరజనకథలు గావు. ఇచ్చటను భగవంతు నుద్దేశించిన భగవచ్ఛాస్త్రమునే యుపదేశించె ననుట యుక్తియుక్తముగాని స్వరూపవిరుద్ధమైన యేదోయొక రాజుకథను జెప్పె ననుట యుక్తియుక్తము గాదు. ఋషీశ్వరులు ఋషీశ్వరులు సంభాషించునప్పుడు లౌకికప్రసంగములు చేసి రనుట హాస్యాస్పదము. కావున వాల్మీకి ప్రశ్నించినది యవతారమూర్తిని గుఱించియే, నారదుఁడు బోధించినది యవతారమూర్తిని గుఱించియే. కావున మనుష్యపర్యాయముగను భగవత్పర్యాయముగను నన్వయించుటే స్వార స్యము. కాని యొకటిమాత్రమే యనుట సరసముకాదు రామావతారమందుఁ బరత్వము గూఢము. మనుష్యత్వము ప్రకటము కావుఁ దద్గర్భిత మట్లే యున్నది. కావున రెంటిజ్ఞాన మావశ్యకమే. లోకములో హరిశ్చంద్రాదులు సత్యసంధులులేరా? కార్తవీర్యార్జునుఁడు లోనగు బలశాలురులేరా? రామ చంద్రమూర్తికంటె నెక్కువదుఃఖ మనుభవించిన వా రెవరు హరిశ్చంద్రులు లేరా? శ్రీరామచంద్రుఁడవతారమూర్తి గాకున్న నాయనయం దేమి విశేషముగలదు? ఇట్టియర్థము ప్రశస్తమో 'నారదుఁడు మేఘుఁడు. మేఘుఁడు అవిరిస్వరూపము గలవాఁడు. వాల్మీకి పుట్టలోనుండి పుట్టినవాఁడు. నారదుఁడు బుసగొట్టఁగా మేఘ ముఱుమె నని. బుస్సుబుస్సు అనుటగాని వేఱొకటి సాధ్యపడదాయఁడు. ఆయన దానినివ్రాసె' నని యీ కాలపుభక్తహీనులు చెప్పుసిద్ధమే గ్రాహ్యమో బుద్ధి మంతు లాలోచింపవలెను.

ఇఁక వాల్మీకియో తపస్వి. మీఁదఁ బుట్టలు పెరిఁగినను దెలియనంతటి సమాధిలో దీర్ఘకాల ముండినవాఁడు. ఇట్టివాఁ డేలాగ్గుఁ గోరి రాజమాత్రుని గుఱించి ప్రశ్నించియుండునని వాల్మీకి యడిగిన ప్రశ్నములందలి గుణము లెట్ట వానియందైన నటుగొఱఁగా నుండునుగాని పూర్ణముగా నుండవు. అన్నిగుణ ములు పుంజీభవించి పూర్ణముగ నొకభగవంతునియందే యుండునుగాని నరమా త్రుం డుండఁడవు. ఇట్టి సామాన్యవిషయ మెఱుఁగక వాల్మీకి ప్రశ్నించియుండునా? సామాన్యప్రశ్న యేని నారదునంతటివాఁ డాలోచించి చెప్పెద ననునా?

భగవంతునియందుఁ బుంజీభవించి పూర్ణముగనుండుగుణము లట్లులే పూర్ణముగ మనుష్యునియందుఁ గానవచ్చెనేని యతఁడు సాక్షాత్ భగవత్స్వరూపుఁడగును గాని నరమాత్రుఁ డగునా? కావున వాల్మీకిప్రశ్న యవతరించిన భగవద్విషయమే. ఉత్తరము అవతార మెత్తిన భగవద్విషయమే.

తా త్ప ర్య ము.

ప్రశస్తమైన ధర్మజ్ఞానముగలవాఁడును, శుశ్రూషయులకుఁ బ్రశస్తధర్మము శరణాగతరక్షణము కావున దానిని ముఖ్యవ్రతముగా నాచరించువాఁడును, ప్రతిజ్ఞచేసి తప్పనివాఁడును, సమస్తభూజనులకు మేలైనకార్యములను చేయుటయందే యాసక్తిగలవాఁడును, దానధర్మములు స్వాశ్రితరక్షణము మొదలైన వానివలన లభియించిన యశస్సును, శత్రువుల నణఁచుటచేఁ గలిగిన కీర్తియును గలవాఁడును, సర్వవిషయములు దెలిసినవాఁడును, బ్రహ్మజ్ఞానసంపన్నుఁడును, మిక్కిలి పరిశుద్ధుఁడును, ఋజుస్వభావముగలవాఁడును, ఆశ్రితరక్షణమందుఁ దత్పరుఁడును, ఆత్మతత్త్వ మెఱిఁగినవాఁడును ఆశ్రితులకును మాతాపిత్రాచార్యులకును వృద్ధులకును వశపడియుండువాఁడును, విష్ణువుతో సమానుఁడును, శ్రీమంతుఁడును జగము ధరింపఁ బాలింప సమర్థుఁడును, ఆశ్రితశత్రువులను దనశత్రువులను నణఁచువాఁడును, ఎల్లప్రాణికోటుల రక్షించు కొరికగలవాఁడును, ధర్మము దా నాచరించుటయేకాక యితరు లాచరింపఁజేయువాఁడును, స్వధర్మపరిపాలకుఁడును, స్వజనరక్షకుఁడును, వేదవేదాంగములను రహస్యార్థములతో నెఱిఁగినవాఁడును, కోదండదీక్షాగురుండును, సర్వశాస్త్రములయర్థము నిస్సందేహముగ నిర్ణయించుటయందు నేర్పరియు, జ్ఞాపకశక్తిగలవాఁడును, విశేషప్రతిభగలవాఁడును.

ఉ॥ సర్వజగత్ప్రియంకరుఁడు ♦ సాధుసదీనవిచక్షణుండు నీ
సర్వసరిత్పతుల్ జలధి♦నా సతతార్యజనాభిగమ్యుఁడుఁ,
సర్వసముండు, నార్యగుణ♦శాలి, సదైకమనోజ్ఞదర్శనుం,
డుర్వర సర్వపూజ్యుఁడు, గు♦ణోత్తరుఁ డన్నిట, మౌనిసత్తమా! ౯౬

ఇఁక శ్రీరామచంద్రమూర్తి సదా సదుపాస్యుఁ డగుట చెప్పఁబడును. సర్వజగత్ప్రియంకరుఁడు = రావణాదిరాక్షసవధచే ముల్లోకములకుఁ బ్రియముచేసినవాఁడు, యజ్ఞాదులు చేయుటచే దేవతలకును, న్యాయపాలనముచే భూలోకవాసులకును బ్రియముచేయువాఁడు, లోకుల కిందఱికుఁ బ్రియమును గలిగించువాఁడు; దానివలననే సత్పురుషులీయనను సమీపింతురు. అసత్పురుషులీయ సమీపింప రన:

శ్రీరా

సాధువు = పరులనమ్మించుటకు స్వప్రతిష్ఠ సృష్టించుకొని రక్షించుకొనుటకు "పటాటోపోభయంకర" యన్నట్లు వాగాడంబరముగాని వేషాడంబరముగాని లేనివాఁడు, ఆకారణముచే సాధువులుమాత్రమే చేరవత్తురు. నివురుగప్పిన నిప్పువంట యీయనమహిమ గనలేక యసాధువు లీయనయందు గౌరవమెంచక చేరరారు. విభీషణుఁడు వచ్చెఁగాని రావణుఁడు వచ్చెనా? భగవంతుఁడు కృష్ణుఁడే.

ద్వి. ఆతతమా నామహాభావమెదను। దెలియంగఁజాలని ధీవిరహితులు వలుఁగ మనుజసంబంధదేహమును। జేకొన్న నన్నవేక్షింతురు వార్ధి। దైవియా ప్రకృతిని దవిలి మహాత్ము। భావులు, భూతాద్యు వ్యయవిరహితుని। నేకచిత్తమున నన్నెభజియింతు। రేకాలమున నన్నెయెలమిఁగీర్తింప్రు। నాకొఱకై ప్రయత్నము చేయుచుందు। ప్రాకటంబుగ దృఢవ్రతపరులగుచు। నాకుఁగా సభివాదనములు గావింత్రు॥ ద్విపద భ. గీ. ౯ అధ్యాయము, యిట్లు చెప్పెఁగదా.

అదీనవిచక్షణుండునగు, అదీనుఁడు=గంభీరప్రకృతిగలవాఁడు, విచక్షణుఁడు= వివిధవిషయములను జక్కఁగఁ జెప్పువాఁడు.

అదియునుంగాక, దివంబునుంబోలెనను మహాకవిప్రయోగములవలె నిందు ద్రుతంబుపై ద్రుతంబు గానంబడియెడి. ఈగుణ ముండుటఁబట్టి సత్పురుషు లీయనను సేవింతురని చెప్పుచున్నాఁడు.

సర్వసరిత్తుల = సమస్తనదులచేత, జలధినా = సముద్రమువలె, సతత= ఎల్లప్పుడును, అస్తాభ్యాసాదికాలములందును, ఆర్యజన = సత్పురుషుల సమూహముచేత, అభిగమ్యుఁడు = పొందఁదగినవాఁడును, సాము గరిడీలు చేసి విలువిద్య సభ్యసించుచు సడుమ సడుమ విశ్రాంతికై యొకచోట నిలిచినపుడు విశేషార్థములఁ దెలిసికొనుటకై సత్పురుషు లచ్చటను వీరిని జుట్టుకొని ప్రశ్నించుచుందురని భావము. అభియను నుపసర్గ ప్రయోగముచేత గుంపులుగ నలువైపులఁ జుట్టుకొని యుందురని యెప్పుడుచున్నది. సర్వసరిత్తుల ననుచో సర్వశబ్దమిదే యర్థమునే బోధించును. నాలుగుదిశలయందుండియు నదులువచ్చి సముద్రములోఁబడునుగదా. అధిక ప్రవాహముచే నదులన్నియు నేకకాలమున వచ్చిప్రవేశించినను సముద్రము కలఁత నొందనట్లు చిత్రకూటమందు భరత రాజ్యముఁ గొమ్మని జాబాలినాస్తికవాదము చేసినను, భరతుఁడు వినయముతోఁ బ్రార్థించినను, వశిష్ఠుఁడు నీతి నుపదేశించినను, దల్లులు దుఃఖించుచుండినను రామునిమనస్సు క్షోభచెందలే దని భావము. (౨) కొన్ని నదులు వర్షాకాలమునే సముద్రముతో సంగమించును. మహానదులైన నెప్పుడు నేకవిధముగ రావు. ఈయనయం దట్లుకాదు. సత్పురుషు లెల్లవేళల నేకరీతి నానాదేశములనుండి

యాశ్రయింపవచ్చుచుందురని సతతశబ్దభావము. తననలన నొక ప్రయోజనముఁ గోరినచ్చినవారితో వితండవాదములాడియో కసరియో పంపినయెడల నొకసారి వచ్చినవారు మరల రాకుండఁజేకాక యావృత్తాంత మెఱిఁగిన యితరులును రాకుందురు. రాముఁడట్లు చేయక వచ్చినవారిని మచ్చికతో నాదరించి, చెప్పవలసినవి మంచిమాటలతోఁజెప్పిపంపుచుండుటచే సదావచ్చుచుండిరనియు భావము విపుర్థకథాభిలాషిగాఁడని ముందుఁ జెప్పఁబడును.

రత్నాకరుఁడగు సముద్రునితో సంగమించినందుల నీరేయంచుఁ గొన్నిరత్నములు కలుగులాగున నీయన నాశ్రయింపవచ్చినవారి కేయన తగినగుణములు కొన్ని పట్టుపడునట్లు చేయుచుండెనని యభిగమ్యపదవ్యంగము.

రాజకుమారు లొకప్పుడేని వినోదార్థమై శృంగారాది రహస్యవేత్తలచే నటవిటగాయకులచే నాశ్రయింపఁబడుదురు ఈయన యట్లుగాఁడు. ఈయనయొద్దకు నార్యులేవత్తురుగాని యనార్యజనులు రారని యార్యజనపదవ్యంగ్యము. 'నదీనాం సాగరో గతిః' నదులకు సముద్రముతప్ప వేఱుగతిలేదు అట్లు అన్యజనుల కీయన తప్ప వేరొకయాశ్రయములేదని సౌలభ్య ముపమానముఖమున నేర్పఱచుచున్నది.

విద్యాప్రసక్తిలేనిచోటనేయిందఱు వచ్చిరాని నీకు నింటనుండఁబడు డెందఱు వచ్చియుందురో యూహింపవలయుఁగ అనియుఁగాక విలువిద్య నేర్చుచోటఁ జూచి చెప్పుటకు శాస్త్రగ్రంథము లుండవుగనుక నన్నిశాస్త్రములు ముఖస్థములనియు నందు నెట్టసందేహాములు లేవనియు నేర్పడుచున్నది

తే॥ అతఁడు విలువిద్యఁగఱచెడు నప్పుడైన, బ్రహ్మవృద్ధ వయోవృద్ధ సజ్జనులును
శీలవృద్ధులు నయిన విశిష్టజనులుఁ, గూడ లక్ష్యంబు గోష్ఠిజరుపు.
—అయోధ్య॥.౧౭.

మహానదులుమాత్రమే సముద్రములోనికి వచ్చునట్లు గొప్పవారుమాత్రమే యీయనను జేరవత్తురని గ్రహింపవలయును. మఱియును సత్పురుషులు సమీపించుట శ్రీరామచంద్రమూర్తికిఁ దెలియనివిషయము లుపదేశించుటకుఁ గాదు. ఆయనవలన నేర్చుకొనుటకే యని సతీతాత్పర్యజనాభిగమ్యుఁడుఁ అను పదమునకు భావము. ఈ తాత్పర్యము సర్వసరిత్తులఁ జలధినా ననునపమాన ముఖమున నేర్పడుచున్నది. నదులన్నియు వచ్చి కలియుటచే సముద్రమున కే లాభములేదు. నీరెక్కువయుఁగాదు. సముద్రములోఁ గలియునది మహానది యను ఖ్యాతి యవి తెచ్చుకొనును. ఈయన శ్రీరామచంద్రమూర్తితో మాట్లాడివచ్చినాఁడే - ఈయన యెంతగొప్పనాఁడో యను ఖ్యాతి సంపాదించుకొనుటకే విద్వాంసుఁడాయనయొద్దకుఁ బోవుట.

ఎంతపెద్దనదియయిననుఁ సముద్రము చేరఁగానే దాని పేరుపెంపు మాయమైపోవునట్లు లెంతగొప్పవిద్వాంసుఁడైనను జ్ఞానియైనను యోగియైనను శ్రీరా

మచంద్రమూర్తియొద్దకు రాంగానే సూర్యునిముందట చంద్రునివలె నగును. యాదృగ్గుణేనభర్త్రాస్త్రీ, సంయుజ్యేత యథావిధీ। తాదృగ్గుణా సాభవతి సముద్రేణేవ నిమ్నగా.—మ ౯-౨౨. ఎటువంటి గుణములుగల భర్తను స్త్రీ గలిసికొనునో సముద్రముచేత దానిలోఁ గలిసిన యేటివలె నాస్త్రీ యట్టిగుణములు గలదేయగును. అనిచెప్పుటచే శ్రీరామచంద్రమూర్తిగుణములవంటి గుణములు గలవా రగుదురని యుపమానసారస్యము. 'యథోదకంశుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి. ఏవం మునే ర్విజానత ఆత్మాభవతి గౌతమ॥ యను కరోపనిషన్మంత్రము. జీవాత్మ పరమాత్మను జేరినప్పుడు పరమాత్మ సత్యకామ సత్యసంకల్పత్వాది గుణములే జీవాత్మకుఁ గలుగుననికదా తెలుపుచున్నది. తాదృగేవ = అటువంటిదే.

సన్నవంకనైనను మహానదినైనను సముద్రుఁ డెట్లు తనలోనికిఁ దీసికొనునో యట్లే తనయొద్దకు వచ్చినవారిని నల్పులనైనను నధికులనైనను నాదరించునే కాని వెనకకుఁ బంపఁడని భావము

శ్రీరామచంద్రుఁడు రాజకుమారుఁడుగదా యెవరనినవారు సమయాసమయములు గమనింపక సేనకులయనుజ్ఞలేక ముందుగాఁ జేటీలనంపి యనుమతి పొందక తటాలునఁ బోవచ్చునా? యనిన, నదులు సమయాసమయములువేచి కాచియుండి సముద్రములోఁ గలియునా? అట్టులే యందఱుఁ దన్ను నెల్ల వేళలఁ గొలువఁగూడినంతట సర్వజన సులభుఁడని యింకఁ జెప్పుమన్నాఁడు.

ఆర్యజనాభిగమ్యుఁ డనుటచే సనార్యులకు దూరమున నుండువాఁడని భావము. దూరస్థం చాంతికేచ తత్—భ. గీ. ౧౩-౧౫ అనికలదుగదా.

ఆర్యగుణశాలి. ఆర్యులు = అండఱు నాశ్రయింపఁదగిన గొప్పవాఁడు. అట్టివారి గొప్పగుణములతోఁ బ్రకాశించువాఁడు. అట్టైన గొప్పవారికి సులభుఁడే కాని కొలఁదివారికిఁ గాఁడుగదా యనరాదు. ఏలయన.

సర్వసముండు = సత్పురుషులకు మాత్రమేకాక జాతి వయస్సు గుణము సంపత్తు లోనగు భేదముల నెన్నక సమస్తజనులకు సమానుఁడు. బాలురు, వేదలు, నల్పులు నైనను దమకు విరామ మున్నకాలములో శ్రీరామచంద్రమూర్తిని దర్శింపఁ నైనఁ బోవచ్చును, గాని రామచంద్రమూర్తి కిది విరామ కాలమా దర్శింప సమయమా యని విచారింపఁ బనిలేదు. వేఱుపని యేదియు లేక స్వామిదర్శనముసకై వచ్చితి ననినను ద్వారపాలుఁడు లోపలకు విడువవల యునేకాని యడ్డగింపరాదు. 'అసతిబాధకే సర్వంవాక్యం సాధారణ' మ్మను న్యాయ మనుసరించి యీయన సర్వసముఁడే. మఱియొకప్పుడు రా - మఱియొక విధముగ రా యని చెప్పుటలేదు.

సర్వసముడనఁగా యోగ్యతాయోగ్యతావిచారములేక యల్పులను సధికులను సమముగా నాదరించి మహర్షుల కిచ్చు నాసనములను బామరుల కిచ్చి వారికిఁ జేయుగౌరవము వీరికిఁ జేయు ననియర్థముగాదు. యోగ్యతానుసారముగా నాదరించుచు గొప్పవారికిఁ దగినట్లు గొప్పవారిని గొలఁదివారి యోగ్యతకుఁ దగినట్లు కొలఁదివారిని నాదరించు ననిభావము

భర్గసందేహములు గలిగి పరిష్కరించుకొన వచ్చువారియందుమాత్రమా యీ సర్వసమత్వము, లేక పామరులయందును గలదా యనసందేహము దీఱఁ జెప్పుచున్నాఁడు.

సదైకమనోభిర్దర్శనుఁడు = ఎల్లప్పుడు నేకవిధముగ మనోహరమైన దర్శన మిచ్చువాఁడు. ఈయనను సదా దర్శనము చేసికొనుచున్నను జనులకుఁ బాలు నను తలంపు గలుగదు. ఎప్పటి కప్పుడు క్రొత్తగానే కనఁబడుచుండును పిజ్జు లకును సమస్తాధ్యములు నపదేశించుటచే నట్టివారే రావచ్చునగాని యితరులు రాఁగూడ దనుమాట లేదు. ఈయన సౌందర్యమును జూచి యానందింపఁగోరు వారును గేవల దర్శనార్థమై వత్తురనుట. భగవద్దర్శనమునకు సమయాసమ యాదినియమములు లేవు. సనకసనందాదులు జయవిజయులను శపించిన కథ స్మరించునది. కావుననే,

ఉర్వరాసర్వపూజ్యుఁడు = కావునఁ బూర్వలోకమున సంబంధచేతను బూజింప బడి యోగ్యుఁడగు వీరుపా రనకి యెల్లవారిని సులభుఁడగుటచేఁ గి యెల్లరు పూజింతురు.

అన్నిట గుణోత్తరుఁడు = అన్నివిషయములందును సమస్తగుణములచేతను శ్రేష్ఠుఁడు - శ్లో॥ ఇషుకృయా న్నివర్తంతే, నాంతరిక్షక్షితికృయాత్ । మతికృ యా న్నివర్తంతే, సగోవిందగుణకృయాత్. విలుకాఁడు బాణములు ముగియు టచే నివర్తించుచున్నాఁడుకాని యాకాశమున నెడములేకకాదు. అట్లే స్తుతి చేయువాఁడు మనస్సుకు శక్తిలేక చాలింపనగుసుగాకాని భగవద్గుణనియందు గుణములు లేకకాదు - అనుట్లు భగవద్గుణము లసంఖ్యములు గావున నన్ని టిని బ్రత్యేకించి చెప్పుట శక్యముగాదు. కావున సంగ్రహించి గుణోత్తరుఁడని కవి చెప్పెను. ఇది యనిర్వచనీయలక్షణముఁ దెలుపుచున్నది. కొందఱు భగ వంతునియందు గుణములు లేకుండుటచేఁ జెప్పుటకేమియు లేమిని ననిర్వచ నీయుఁడందురు. కొందఱు భగవంతుఁడు సత్తుగాఁడు, అసత్తుగాఁడు, కావున ననిర్వచనీయుఁడందురు. ఆ యభిప్రాయముల నిది నిరాకరించి భగవంతుని కల్యాణగుణము లనంతములగుటచే వానిని మనస్సుచే నూహించుటకు వాక్కుచే వర్ణించుటకును సాధ్యముకామిని ననిర్వచనీయుఁడను వారి యభిప్రాయము

స్థిరపఱుచుచున్నది. "యతో వాచో నివర్తంతే అప్రాప్యమనసాసహ" యనికదా శ్రుతి - ఆకాశమున బాణము చిమ్మిన నది పోవుట కాకాశమున నెడములేకయా వెనుకకు వచ్చుట? కాదు. భావశక్తిలేక. అట్టులే భగవద్విషయమున వాక్కు, మనస్సు.

ఛందస్సు.

పద్యము ఉత్పలమాల. భ-ర-న-భ-భ-ర-వ గణములు. ౧౦ వ స్థానమున యతి.

తాత్పర్యము.

సమస్తప్రపంచమునకుఁ బ్రియమును జేయువాఁడును, సాధువును, గంభీరప్రకృతిగలవాఁడును, అన్నివిషయములు చక్కఁగ బోధించువాఁడును, సమస్తనదులు సముద్రమునకై పాఱున ట్లెల్లప్పుడు నార్యులకుఁ బొందఁదగియుండువాఁడును, అందఱయందును సమముగ వారివారియోగ్యతకొలఁది వర్తించువాఁడును గొప్పగుణములు గలవాఁడును, ఎల్లప్పుడు నేకవిధమై మనోహరమైన దర్శనమిచ్చువాఁడును, సమస్తభూతకోటికిఁ బూజ్యుఁడును, అన్నిట గుణశ్రేష్ఠుఁడును, ఇట్టివాఁ డెవఁడయ్యా, యందువేని.

సీ॥ అతఁడు కౌసల్యాత్మ♦హర్షవృద్ధికరుండుఁ గాంభీర్యమునను సా♦గరముఁ బోలు
ధైర్యంబునను హిమ♦ధరణీధరముసాటి, వీర్యసమున్నతి ♦ విష్ణునిభుఁడు
ద్విజరాజుగతిని స♦త్ప్రియదర్శనుండును, బ్రళయాగ్ని సముఁడు కో♦పంబు గదుర
నోరుపుగుణమున ♦ నుర్వీసమానుండు, ధనఁ సంకాశుండు ♦ త్యాగమునను

తే॥ నపరధర్మనియత్వివాఁ ♦డతులసత్య, పరత మునిరాజచంద్ర ! యా♦పరమపురుషుఁ
డతనికిని నుద్దిగలరయ్య♦యరయ నెంత, రాజమాత్రుండె శ్రీరఘు♦రామవిభుఁడు.

అతఁడు = మీఁదఁజెప్పిన గుణములుగలవాఁడు, కౌసల్యాత్మహర్షవృద్ధికరుండు = కౌసల్యాదేవిమనస్సున సంతోషమును వృద్ధిపఱుచువాఁడు, కోసల దేశము రాజు కూఁతురు కౌసల్య. రాముఁడు తండ్రిపేరు చెప్పఁజాలనివాఁడనియా కవి తండ్రిపేరు చెప్పక తల్లిపేరు చెప్పెనని తలఁపరాదు. దశరథుఁడు కామపాశబద్ధుఁడై తన యసత్యఫలముఁ దా ననుభవింపక నిష్కారణముగ శ్రీరాము నడవులకుఁ బొఱఁదోలెను. ఆయన స్వలాభము చూచుకొనెఁగాని పరులకష్ట మాలోచింపలేదు. అట్టివానిపే రేమని ముందుగఁ జెప్పవలయును? కౌసల్య నవమీవ్రతములు చేసి యుప్పిడి చప్పిడి దిని కనినది. -భర్తలోకాంతరగతుఁడైనను బుత్రవాత్సల్యముచే జీవించియుండి శ్రీరామచంద్రమూర్తిపట్టాభిషేకముఁ గన్న ధన్యురాలు. అట్టిధన్యత దశరథునకులేదు. అతఁడు "భువిజను లెవ్వ రా భువనపూజ్యుని రాము ససీతు లక్ష్మణున్ సవురుగ నొండి రాఁగనఁగఁజాలుదు రట్టిపా రు ధన్యు"లని దశరథుఁడు యోడ్చి యోడ్చి

చచ్చెను. పండ్రెండునెలలు శ్రీరామచంద్రమూర్తిని గర్భమున ధరించినది కౌసల్యయే. ప్రథమ ముఖదర్శనము కౌసల్యకే. పాలు నీళ్లుపోసి ముద్దులాడి సంతోషించినది కౌసల్యయే. బాలక్రీడలు చూచి యానందించినది కౌసల్యయే. అట్టి ధన్యత కౌసల్యకుఁ గలిగెను.

కౌసల్యాసుప్రజా రామా' యని విశ్వామిత్రుడు రాముని సంబోధించెను. 'లోకచయభర్తృ శుభమతి యా కోసలతనయ గాంచె' నని సీతాదేవివచనము. సాక్షాద్విష్ణువు ముఖదర్శనము మొదటఁ గౌసల్యకేగాని దశరథునకుఁగాదు. ఆనందానుభవము నట్లులే.

దశరథపుత్రుఁ డనిచెప్పిన నాయనకుఁగల నూర్లకొలఁది భార్యలలో నీయన యెవతెకుఁబుట్టెనో రాజ్యార్హత కలదో లేదో యను సందేహము కలుగకుండుటకై పట్టమహిషియైన కౌసల్యపేరే కవి చెప్పెను. కౌసల్య కొక్కఁడే కొడుకు. లేకలేక పుట్టినవాఁడు. కావున నెక్కువ ప్రీతిపాత్రుఁడు. దశరథునకో నలుగురు కొడుకులు. అట్లులుండియు విశ్వామిత్రుఁడు శ్రీరామచంద్రమూర్తినిఁ దనవెంటఁ బంపుమని యడిగినప్పుడు పామరుఁడై స్వసంతోషలాభమును జూచుకొని నేను బంపుటలే దనెను. కౌసల్యయో పుత్రుని శ్రేయస్సు కీర్తిప్రతిష్ఠలు కోరి మాఱు మాటచెప్పక యంగీకరించెను గాని తనయొడిలోఁ గూర్చుండఁబెట్టుకొని ముద్దు లాడుచు నానందము ననుభవింపవలయు ననిఁ దలఁపలేదు.

శ్రీరామచంద్రమూర్తి కౌసల్యానందవర్ధనుఁ డనుటచే దశరథునకు దుఃఖప్రదుఁడని యర్థముకాదు.'రామో రతికరఃపితు' అని కలదుకదా. ఈవాక్యము చేతను, రామవియోగము సహింపలేక ప్రాణములవిడుచుటచేతను గౌసల్యకంకె, దశరథున కెక్కువ ప్రీతి యనిచెప్ప సాధ్యపడదు. లోకమునందు సాధారణముగా బిడ్డలయందుఁ దండ్రులకుండు ప్రీతికంఁటఁ దల్లులకే యెక్కువ ప్రీతి. శాపచోదితమైన దశరథునిమృతికి రామవియోగము నిమిత్తమయ్యెను. వానప్రస్థునిశాపము లేదేని దశరథుఁడు రామవియోగముచేఁ జచ్చియుండునో యుండఁడో. కౌసల్యానందవర్ధనుఁడని నారదుఁడును, కౌసల్యాసుప్రజారామ యని విశ్వామిత్రుఁడును, 'కౌసల్యా లోకభర్తారం సుషువే యం మనస్వినీ' యని సీతయుఁ జెప్పినపుడు దానికి విరుద్ధమైన వ్యాఖ్యానము చేయుట సరిగాదు. ప్రేమదాసి కౌసల్య. కామదాసుఁడు దశరథుఁడు. "ప్రాణాతురుఁడైనచోఁ బరిణయంబుల పట్లను బల్భూంకు సత్యాతిశయంబ యండ్రు." "వారిజాక్షులందు వైవాహికములందుఁ బ్రాణ వృత్తి మానభంగమందు బొంకవచ్చు నఘము పొందఁ"డని శాస్త్రములుచెప్పుచుండ రతికై కైకేయితోఁ జేసిన ప్రమాణమునకు భంగము కలిగిన నసత్యభయములేదు. ఆఁడుదానికి లోపడి కామదాసుఁడై కొడుకును కోడలిని నడవులపాలుచేసె నని లోకమున నవమానము ప్రాప్తించుననియు

నెఱుఁగును. ఆకారణముచే బొంకినను బొంకియుండవచ్చును. ఈయనపొమ్మన్నను బోవలదనినను చేకేయితోఁ జెప్పినమాటప్రకారము శ్రీరామచంద్రమూర్తియడవులకుఁ బోవుట సిద్ధము. అట్లుండ నడవికిఁబొమ్మని వస్త్రాదులుమూట కట్టి యియ్యకుండిన నీవుపోవుట నాకు సమ్మతములేదని మాటయైనఁ జెప్పియుండవచ్చునుగదా. అప్పుడు నింద యీయనయందు లేకపోవును.

దశరథునకంటెఁ గౌసల్యయే ప్రశంసనీయయగుటచే నామెనెరు చెప్పఁబడెను. కుశలజ్ఞానము కౌశల్యము. శసల కభేదముకావునఁ గౌశల్యమే కౌసల్యము. కౌశల్యయనియు కూపాంతరముగలదు. కుశలశబ్దమునకు సామర్థ్యము పుణ్యము క్షేమము నిపుణత్వము నను నర్థములు గలవు. ఇవన్నియుఁ గలది కౌసల్య. అతఁడు కౌసలాత్మహర్షవృద్ధికరుండు = మీఁదఁజెప్పిన గుణముగలవాఁడు కౌసల్యాపుత్రుఁడగు విష్ణువేకాని బ్రహ్మాదులలో నెవ్వఁడు కాఁడని భావము. "నాహంనాహం నచాహం నచభవతీ పున స్తాదృశో మాదృశేషు" నేనుగాను నేనుగాను అట్టివాఁడు మాలో లేఁడు, అని గజేంద్రునిమొఱ విని బ్రహ్మాదులన్న వాక్యము స్మరించునది. "గీ. విశ్వమయతలేమి వినియు సూరకయుండి, రంబుజా సనాదు లడ్డపడక, విశ్వమయుఁడు విభుఁడు విష్ణుండు జిష్ణుండు" భాగ. ౮-౯౪. గొప్పవంశమున జనించుటచేతను, బట్టపుదేవిపుత్రుఁడగుటఁబట్టియు రాజ్యార్హతయును గుణములును నీయనకుఁగలవని చెప్పఁబడును. ఇఁక(నీయనకు సరివారును మించినవారును లేరని చెప్పుటకై) లోకములోని యుత్కృష్టవస్తువులతోఁ నీయన యొక్కొక్కగుణమునకుఁ సామ్యముఁజెప్పి యట్టి గుణములన్నియు నీయనయందుండుటఁబట్టి యీయనకు సరివారును నీయనను మించినవారును లేరని తెలుపుచున్నాఁడు.

గాంభీర్యమునను సాగరముఁబోలున్ = గాంభీర్యమున సముద్రమునకు సమానుఁడు. గాంభీర్యము = తనలోఁతు (రహస్యవిషయము) బయలుపడకుండ దాఁచుకొనుగుణము. సముద్రము తనయందలి రత్నాదులను వెల్లడిచేయనట్లు లీయనయుఁ దనపరత్వము బయలుపడనీయఁడని భావము. "మసి జూడనని దశరథన్నృపు,తసయుఁడ నని రాముఁడ నని తలఁతును. " యుద్ధ ౭౭౦శ్లో. అని ముందు చెప్పఁగలఁడు. ఇది యుపమేయమునకుఁ దగిన యుపమానము గాదు. నీచోపమ యనియుఁ జెప్పనగు. అయినను మనకుఁ గానవచ్చు లౌకిక పదార్థములలో గాంభీర్యమున సముద్రమునకంటె గొప్పదిలేదు. మనకుఁ గానవచ్చు సముద్రములోఁతు మనకుఁ దెలియదే. ఇఁక నిట్టి యనేక కోటిబ్రహ్మాండము లొక్కొక్కరోమకూపమునఁగల భగవంతునిరహస్యము నెవఁ డెఱుఁగఁగలఁడని యూహింపసాధ్యపడుటకై యీ యుపమానము ప్రయోజనపడును. ఇట్టులే తక్కినవియు నని తెలిసికొనవలయును.

HYDERABAD (DECCAN)

సముద్రములోఁతు కేవలము గూఢముగాదు. సముద్రమున మునిఁగి మృత్యములు దెచ్చువారుకలరుగదా. త్రాఁపువేసి కొలిచినవారు కలరుగదా. అట్టులే రాముఁడు తనయందు నిండుమనస్సుతో మునిఁగినవారికిఁ దనరహస్యము వెలిపుచ్చును. శాస్త్రవాక్యములచేఁ దెలిసికొనువారి కామాత్రమే తెలియనిచ్చును. సముద్రమునందు మహాపర్వతములు గలవు తిమి - తిమింగిల - తిమింగిలగిలాది మహామత్స్యములు గలవు చేఁపపిల్లలు నెండ్రకాయలు గలవు. ఇన్నిటివిషయములో సముద్రుఁ డేకవిధముగానే యుండును. అట్టులే శ్రీరామచంద్రమూర్తి తన్నాశ్రయించి వారిలో వీరు గొప్పవారని వీరు కొలఁదివారని యాలోచింపక యందఱ నేకవిధముగ రక్షించుగ. ఈ యుపమానమువలన భగవంతుఁడు సమత్వము సెవ్వరికి నేమియుఁ దెలియకుండఁ బూర్ణముగఁ దాఁపవలయు ననుసభిప్రాయము కలఁగుచున్నది. ఇంకొకఁడనియు నెవరి కెంత శక్తి శ్రద్ధయో యంతమాత్ర మెఱుఁగనిచ్చునని యీ భావము. ఆదినండియం త్యమువఱకుఁ గన యవతారరహస్యమును వెలిపుచ్చినవాఁడుకాఁడు. బ్రహ్మాది దేవతలు నీవు నారాయణుండవని స్తుతించినపుడును.

'కం॥ మనుజుఁడనని దశరథసృప । తనయుఁడ నని రాముఁడనని తలఁతును నన్నన్. అనియే మర్మమువిడువక మాఁటలాడెన వేషమునకుఁ దగినభాష గదా యుచితము.

ధైర్యమునను హిమధరణీధరమునాఁ = ధైర్యగుణమున హిమాలయ పర్వతముతో సమానుఁడు. ధైర్యము = దుఃఖకారణ మున్నను దుఃఖపడ కుండుట వర్షము పిడుగు తనపైఁ బడుచున్నను హిమాలయము స్థిరముగా నున్నట్లు దుఃఖకారణము లనేకము లున్నను నీయన దుఃఖింపఁ డని భావము. "గిరయో వర్షధారాభిర్హ్యమానా నవివ్యథుః । అభిభూయమానా వ్యసనై, ర్వ్యథాఽధోక్షజచేతస" యని ప్రయోగము (విష్ణువు మనస్సునం దుంచుకొనినవారు వ్యసనపీడితులైనను జలింపనట్లు వర్షధారలకుఁ బర్వతము వ్యథపడలేదు.) విష్ణువును మనస్సునం దుంచుకొన్నవారే వ్యసనపీడితులు కాన ప్పుడు విష్ణువు కాఁగలఁడా? ఇదియును వేఱుగతిలేక 'ఇషువ గ్గచ్ఛతి సవితా' బాణమువలె సూర్యుఁడు సూటిగాఁ బోవుచున్నాఁ డని చెప్పినట్లని యెంచవలయును. పట్టాభిషేకభంగసమయమునఁ దననిమిత్తముగా నితరులు దుఃఖించెదరే యని లోకవిడంబనార్థము దుఃఖనటనము గావించెననియుఁ దెలియునది.

చూ. అయోధ్యకా౦ - సర్గ ౨౦ - శ్లో ౨౨ ప.

హిమవత్పర్వతము ఎండతాఁకునఁ దపించి కరఁగిపోవుచున్నట్లు పైకిఁగనపించి నను లోపల నెట్టితాపము లేకయున్నట్లు రాముఁడును గష్టములచేఁ బైకి వ్యసన

పడినట్లు కానవచ్చినను నవి యాయనయంతరంగమును భేదింపఁజాల వయ్యె నని తెలియవలెను.

వీర్యసమున్నతి విష్ణునిభుఁడు = వీర్యగుణాతిశయమున విష్ణునిభుఁడు - ఉప మాలంకారమున నుపమానము ఉపమేయము భిన్నములైకదా యుండవల యును. రాముఁడు విష్ణునిభుఁ డన్నప్పుడు వారిరువురు భిన్నులేకాని యొకరు కారుగదా యని పూర్వపక్షము. సిద్ధాంతమేమన తక్కిన యుపమానములు నాఁటికి నేఁటికి జనులకుఁ గన్నులకు గోచరించునవియై యున్నవి. వీర్యమున నా కాలమువారితోఁ బోల్చిన నీకాలమునందలి మన మెట్లూహింపఁగలము ? కావున లౌకికసామ్యము గ్రహింపఁబడలేదు. శ్రీరామచంద్రమూర్తి విష్ణు నర్ధాంశము. కావున సంపూర్ణవిష్ణుభేదము చెల్లును. ఏకదేశమునఁ బూర్ణత్వాంశ ము లేకుండుటచే సంపూర్ణవస్తు భేదము చెల్లును. "స ఉశ్రేయాన్ భవతి జాయమాన" పరత్వదశకంబు నవతారదశయం దెక్కువ శ్రేయోవంతుఁ డగుచున్నాఁడు. యని శ్రుతియుఁ జెప్పుటఁబట్టియు నంశాంశులకు సామ్యము యుక్తము. (2) విష్ణునిభుఁడు = విూఁదఁజెప్పినకారణముచే మనుష్య నుపమా నముగా గ్రహింప వలనుపడనపుడు ఇఁక దేవతలయం దొకని నుపమానము చెప్పవలయును. దేవతలయం దాయనతోఁ సమానుఁ డాయనయే కాని వేఱొ కఁడు లేఁడు. కావున నాయన కాయనయే సమానుఁ డని చెప్పఁబడెను. అన న్వయాలంకారము. ఉపమేయమునకు గుణమున వేఱొక యుపమానము లేకుండుటచే నా యుపమేయమే యుపమానముగా గ్రహించిన ననన్వయా లంకార మగును. సముద్రమునకు సముద్రమే సాటియన్నట్లు. ఏవస్తువును వర్ణింపఁదలఁతుమో యట్టి ప్రస్తుతవస్తువు ఉపమేయము. దానికి సమానముగ దూరమునన్నుండు నేవస్తువును జెప్పుదుమో యది యుపమానము. శ్రీరామ చంద్రమూర్తి ఉపమేయము. సముద్రము హిమాలయము లోనైనవి యుప మానములు. రెంటియందు సమానముగా నుండు గాంభీర్యము, ధైర్యము మొదలగువానికి అలంకారశాస్త్రమున సామాన్యధర్మము లనిపేరు. వీర్య మున విష్ణునిభుఁ డనుటయందు మతియొకవిశేషము స్ఫురించెడి. దుర్వాసు నిపైఁ బ్రయోగింపఁబడిన విష్ణుచక్రము బ్రహ్మాదిసమస్తదేవతల కెట్లప్రతిహ తమో రామబాణ మట్టిదియని తాత్పర్యము. కాకాసురునిపైఁ వైచిన దర్భ పోచను నివారింప బ్రహ్మాదు లెవ్వరు సమర్థులు కాకపోయిరికదా.

సముద్రము నుపమించుటచే గాంభీర్యతాపహరత్వసౌలభ్యతేజోవత్త్వాది గుణంబులు గ్రాహ్యములు.

ద్విజరాజుగతిని = చంద్రునివలె, సత్ప్రియదర్శనుండు=ఇట సత్పదము సమస్త లోకమున కుపలక్షణము. ఇంతేకంటెఁ బ్రియదర్శనము గల పదార్థము వేఱొం

డులే దని భావము. దుఃఖనివృత్తియు నాహ్లాదమును గలిగించునని యీయుష మానము భావము. వృద్ధిక్షీయము కలంకముగల చంద్రునికంటె శ్రీరామచంద్రుఁ డు సదా ప్రియదర్శనుఁ డని భావము.

కోపంబుగదుర్ = కోపము కలిగెనేని యనుటచే స్వభావముగాఁ గోపగు ణము లేదనియుఁ బొరుగూరివస్తువు నీయారికిఁ దెప్పించుకొనునట్లు రప్పించుకొన వలయుననియు, నదియు నాయన కపరాధము చేసినపుడు రాదనియు, నాయ నయాశ్రితుల కపరాధముచేసిన వచ్చుననియు గ్రహింపవలయును.

ప్రలయాగ్నిసముఁడు = ప్రలయాగ్నిజ్వాల శీతలమైననీటియం దెట్లు కలు గునోయట్లుశాంతియుక్తమైనయీయనమనస్సునన్నొకానొకప్పుడుకోపముకలుగు ననియు వచ్చినపు డది యప్రతిహతమనియు నెఱుంగవలయును. అగ్నిహోత్ర మును జల్లార్పవలసినది నీళ్ళు. అట్టినీళ్ళలోనేయగ్నిపుట్టిన దాని నెట్లు చల్లార్ప సాధ్యపడును? ఈకోపము తన్ను పరాభవించువారిపైరాదు. తనయాశ్రితులఁ బరాభవించినను వారి కొకకీడు కలిగించినను వచ్చును.

ఓరుపుగుణమున నుర్వీసమానుండు = తన విషయమున నెవరెంతట యప రాధము చేసినను నచేతనమగు భూమివలె సర్వము సహించు నని భావము. "అపరాధశతము సల్పిన, విపరీతము నెంచఁ డాత్మవిజ్ఞుం డగుటన్" అని ముందు చెప్పఁబడును. భూమికివలె శ్రీరామచంద్రమూర్తికి నోర్పు సహజగుణ మని భావము.

త్యాగమునను ధనదసంకాశుండు = దానమునఁ గుబేరునివంటివాఁడు. 'త్యాగీచ ధనదోయథా' యని ముందనేకవచనములు కుబేరునిదానగుణమును జాటించుచున్నవి. 'రాజానైశ్రవణో దదాతు' అనియును గలదు. కుబేరుఁడు లోభి యని యెచ్చటను జెప్పఁబడలేదు. కావున నీ యుపమాసము యుక్తము. త్యాగమునను=దానముచేయుచున్నను,ధనదసంకాశుండు=కుబేరునివంటిధనికుఁ డని యొకరు వ్యాఖ్య వ్రాసిరి. అది సరిగాదు. గుణనిర్ణయము చేయునపు డది యుక్తి యుక్తము గాదు. ధనికత్వ మొకి శ్లాఘ్యగుణము గాదు. దాతృత్వమే గుణము. దాతృత్వముచెప్పక ధనపతిత్వముచెప్పిన లోభగుణము చెప్పినట్లగు.'కృతేయజె బలిర్దాతా త్రేతాయాంరఘునందనః ద్వాపరేసూర్యపుత్రశ్చ' యను నదియు, స్మ రింపనగును. ఎవనియను గ్రహ మప్పైశ్వర్యములకునంతకుమించిన యుత్తమదశకుఁ గారణమగునో యట్టివాఁడు తనకుఁగలదానిలో నిచ్చువానికంటె నుత్తముఁడు కదా. ధన + ద=ధనమునిచ్చువాఁ డని -ధనదశబ్దార్థము. దానముచేయునపుడు విశేషించి దానముచేయుటయందు దృష్టియుంచునుగాని ధనముపోవునే మో యని తలంచువాఁడు కాఁ డని భావము. అతులసత్యపరత్ = సాటిలేని సత్యమే ప్రధానముగాఁ గలిగియుండుటయందు.

అపరధర్ముని యట్టివాఁడు = రెండవధర్మదేవతవంటివాఁడు. ఇట నుత్ప్రేక్షాలంకారము. లోకములోని హరిశ్చంద్రునివంటి సత్యసంధులందఱు ననసత్యదోషము తమ మ్మంటకుండఁ గాపాడుకొనుచుండిరిగాని యితరుల కసత్యదోషము రాకుండఁగాపాడినవారుకారు. రామచంద్రుఁడో తాము సత్యమందునిలుచుటేకాక దశరథుని సత్యవ్రతమును కాపాడెను. (2) అ + పరధర్ముఁడు = విష్ణువుయొక్కయుత్కృష్టధర్మమును గలవాఁడు. అకారవాచ్యుఁడు=విష్ణువు. అకారమే నారాయణుని మొదటిపేరు. అయన పరధర్మ మేదిగలదో లోకరక్షణము దానిని గలవాఁడు. సత్యస్వరూపుఁడు సత్యమయుఁడు సత్యకాముఁడు సత్యసంకల్పుఁడు భగవంతుఁడే. అతులశబ్దమువలన నిది జీవాత్మలకన్వయింపదు. అట్టివాఁడనుట అంశాంసులభేదముచే నని యెఱుంగవలయును.

రాజమాత్రుండె? = ఇది వ్యతిరేకార్థమును బోధించు ప్రశ్న. అనఁగా శ్రీరామచంద్రమూర్తి అందఱురాజులవంటిరాజు గాఁడు. మనుష్యమాత్రుఁడును గాఁడు. కావున నాయనయందుఁ గేవలరాజని బుద్ధినుంచక పరబ్రహ్మమనియే యుంచు మని భావము.

తాత్పర్యము.

అట్టివానిని చెప్పిది విను. అయనయే కౌసల్యానందనము సభినవృద్ధిఁజేయుచుఁ గౌసల్యానందనుఁ డని పేరొందినవాఁడు. గాంభీర్యమునందు సముద్రునివంటివాఁడు. ధైర్యమున హిమవత్పర్వతమునకుఁ దుల్యుఁడు వీర్యాధిక్యమునందు విష్ణువుతో సమానుఁడు. చంద్రునివలెఁ జూచుటకుఁ ప్రియమైనవాఁడు. కోపమునఁ బ్రలయకాలాగ్నికి నిద్ది యీరుపునందు భూమి. దానమునందుఁ గుబేరునిఁ బోలును. అసమానమైన సత్యసంధత్వమునందు ధర్మసమూర్తి. ఇటువంటి పురుషోత్తమునకు సరియైనవారు లోకమున వెదికినను లేరు. శ్రీరామచంద్రమూర్తి సామాన్యరాజని తలంచితివా యేమి?

క. రాముని నేతత్సుగుణా, రాముని నిర్వక్రఘనపరాక్రము జ్యేష్ఠున్
సామగుణాఢ్యునిఁ బ్రియునిన్, భూమిజనహితప్రసక్తుఁ బొరిఁ బ్రకృతులకై. ౧౯

జగత్కారణుఁ డనియు, సర్వజ్ఞుఁడనియు, సర్వేశ్వరుఁడనియు, సర్వాంతర్యామియనియు, వేదాంతముల సకలకళ్యాణగుణవంతుఁడుగాఁ జెప్పఁబడు బ్రహ్మతత్త్వము శ్రీరామచంద్రమూర్తిగా నవతరించిన విష్ణువా? బ్రహ్మేంద్రాదులలోనొకఁడా? యని వేదార్థము విశదీకరించుటకై వాల్మీకి ప్రశ్నింపఁగా వేదాంతోక్తసకలగుణములును ఇతరులయందు లేమిఁజేసియు విష్ణువునందు మాత్రమే యుండుటఁజేసియు విష్ణువే వేదోక్తపరబ్రహ్మ మని నారదు లింతదాక నుపదేశించెను. వేదాంతములయందుఁ బరతత్త్వనిర్ధారణప్రకరణముల నుపయో

గించిన స్వయంభూశివాదిశబ్దములు అవయవవృత్తిగానో పర్యవసానవృత్తిగానో విష్ణువుకే వాచకములు అనుటయు నిట సూచితముకాగా నింతవఱకు వేదాంతసారము చక్కగా వివరింపఁబడెను. వేదాంతములయందు బ్రహ్మస్వరూపమువలె మోక్షమును దదుపాయంబును జెప్పఁబడియున్నవి. వానిసేల వాల్మీకి ప్రశ్నింపలేదు? అని ప్రశ్న ప్రత్యుత్తర మేమనగా సంప్రశ్నము గావించె ననఁగా బాగుగాఁ బ్రశ్నముచేసె ననికదా యర్థము. మోక్షతదుపాయములఁగూడఁ బ్రశ్నించెనను 'బాగుగా' ననుపదమునకుఁ దాత్పర్యము. "తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా" అనుచోట నుపాయముగూడ నర్థమగుట కలదుగదా. కావున వాల్మీకి ప్రశ్నింపలేదనుట యుక్తముగాదు. ఉత్తరముచెప్పునపుడు "సకలభూజనహితసతతరతుఁడు" అని భగవంతుఁడు మోక్షోపాయంబుగాన, "సద్భక్తిప్రియదర్శనుఁడు" అని భగవదనుభవమే మోక్షఫలముగాఁ నారదుఁడుపదేశించెను. గావున వేదాంతోక్తసకలార్థములును నిందుఁ జెప్పఁబడియె భగవంతుఁడు మోక్షసాధనమయ్యెనేని యతఁడు సర్వసముఁడయి సర్వత్ర యుండ నందఱ కేకకాలమున మోక్షమేల కలుగలే దనుట యుక్తముకాదు. భగవంతుఁడు సర్వసముఁడయి సర్వత్రయున్నను నధికారులకే మోక్షమిచ్చును. అనధికారుల కియ్యఁడని వ్యవస్థాశాస్త్రములం దున్నది. సర్వసముఁడన యోగ్యతాయోగ్యతలు విచారించి వారివారియోగ్యతకుఁ దగినఫలము నిష్పక్షపాతబుద్ధితో నిచ్చువాఁడని యర్థమేకాని త్రిగుణాతీతుఁడు కిచ్చు ఫలమునే తమోగుణభూయిష్ఠుఁడైనవానికి నిచ్చుననికాదు. మోక్షాపేక్షయు సాధనాంతరపరిత్యాగ మనునవి యధికారిలక్షణములు. ఎవ రేది కోరిన నది యిచ్చుట భగవంతునిస్వభావము ఐహికసుఖములు కోరినవానికి నైహికసుఖముల నిచ్చును. మోక్షము కోరినవానికి మోక్షము నిచ్చును. ఉత్కృష్టమైన మోక్షసుఖముఁ గోరువాని కదియు నాసుఖంగికముగ నైహికసుఖముల నిచ్చును. గాని నికృష్టమైన యైహికసుఖములాసించువానికి వానియోగ్యతకుఁ దగిన యైహికఫలములనే యిచ్చునుగాని మోక్షమియ్యఁడు. మోక్షాధికారులు కొందఱె యప్పుడప్పుడు పుట్టుచుందురు. అందఱును గాలక్రమమునముక్తులే యగుదురు. రామాయణము వేదార్థమును వివరించునది యని మొదటనవతారికలోఁ జెప్పఁబడెను. రాను రాను వేదాంతార్థమే చెప్పఁబడుచున్నది. వేదపూర్వభాగార్థ మింతదాక నేలచెప్పలేదు? ఇఁక బైగ్రంథమునఁ జెప్పఁబోవు నర్థమేది?

ఇంత వఱకుఁజెప్పిన శ్రీరామచంద్రమూర్తియొక్కగుణంబులకును, జెప్పని గుణములకును, వారిచరిత్రమూలకముగా దృష్టాంత మిఁక బైగ్రంథమునఁ

జెప్పఁబడును. శ్రీరామచంద్రమూర్తి మొదలైనవారి యూచాగములమూల మున సామాన్యవిశేషధర్మములను నటఁ జెప్పఁబడును గావున వేదపూర్వభాగా ర్థమును విశదపఱుచును.

బాలకాండమున శ్రీరామచంద్రమూర్తియొక్క గుణముల కుదాహరణ మగు విషయము లంతగా లేవు. కావున విశేషముగాఁ జెప్పలేదు. కాని యింతకు ముందే సూచనగాఁ జెప్పఁబడెను. ఎట్లన.—

'జనియించెనయ్య యిక్ష్వాకువంశంబున' ననుటచే శ్రీరామచంద్రమూర్తి అవతారమూర్తియనియు, 'సల్యాగ్నహాగ్న వృద్ధికరుఁడనుటచే జననము, మహా నిస్తులవీర్యుఁడని తాటకాదివధయు, వరధనుర్భేదనిష్ణుఁడని విశ్వామిత్రునియొద్ద సకలాస్త్రగ్రహణమును, శ్రీయుతుఁడని సీతావివాహమును, దారణుఁడౌట అని పరశురాము భంగపాటును గల బాలకాండకథలు సూచితంబులు. ఇఁక నయోధ్యాకాండకథను ప్రారంభించుచున్నాఁడు.

కం॥ రాముని నేతత్సుగుణా, రాముని నిర్వక్రిసుంపఁ♦ రాక్రియు లేకున్
సామగుణాఢ్యునిఁ బ్రియునిఁ, భూమిజసంహితప్రసక్తిఁ♦ బొరిఁ బ్రకృతులన్.౯౯

కం॥ తనయుని దశరథమహిపతి, దనమతి యువరాజుఁ జేయఁ♦ దలపోయుచుఁ జ
య్యన జతసము గావింపఁగఁ, జనవుమెయిం దదభిషేక♦సంభారంబుల్. ౯౯

దశరథమహిపతి = దశరథుఁడు — పదిదిక్పాలయందును దనకు సమానమున కెదురు లేనివాఁడు. ఇంతటిపరాక్రమశాలికావున భరతుఁడులేనిసమయమున శ్రీరామ చంద్రమూర్తికి రాజ్యమియ్యఁబూనుట కేకయరాజునకు భయపడికాదనియు న్యాయ మనుసరించియనియుఁ దాత్పర్యము.

మహిపతి = సర్వభూమికిని దానే స్వామి. తన నాత్మను దా నొకని కియ్య స్వాతంత్ర్యముగలవాఁడు. కాఁబట్టి తన నాత్మనే తన కొడుకునకు నిచ్చెను. కాఁబట్టి మఱలఁదీసికొనుట కవసరములేదు. ఇట్లు శ్రీరామచంద్రమూర్తి రాజ్య మిచ్చుటయందు దశరథుఁడు తప్పుచేయలేదనిచెప్పి గృహీతాయుధుఁడగు రామచంద్ర మూర్తియందును దోషము లేదని చెప్పుచున్నాఁడు.

ఏతత్సుగుణారాముని = ఇంతవఱకుఁజెప్పిన సమస్తగుణములచేతను మనోహరుని. (2) ఆరామము = ఉద్యానవనము. దానియందు జనుల కుప యోగపడు ఫలవృక్షములు పూలచెట్లు లెల్లను గాదుకొని స్థిరముగ నుండునో యట్లు సుగుణములన్నిఁటను శ్రీరామచంద్రునియందుఁ బాదుకొని స్థిరముగ నిలిచియున్నవని భావము.

మామిడివనము - అశోకవనము అన్నట్లు రాముడు సుగుణారాముడు. ఇట్లనటచేఁ గల్యాణగుణములు భగవంతునందు స్వభావసిద్ధములేకాని యూరోపె తములుకావు. మాయగాడని భావము. మఱియొందుండియైనఁ జెట్లుకొట్టి తెచ్చి యొకచో వేసిన నది యారామమునఁబడదుగదా. ఆరామము దానియందు విహరించి క్రీడించి ఫలాదులగ్రహించి సంతోషించువారికి లాభకరమేకాని దాని కేలాభము లేదు. అట్లులే భగవంతుని కల్యాణగుణములవలన నాయనకే లాభము లేదు. వానివలన మేలుపడువా రాయనన్నాశ్రయించినవారే యనిభావము.

ఇట్టివాఁడు సర్వజగత్పతియని భావము.

నిర్వక్రఘనపరాక్రమ = అకుంఠితమైన గొప్పపరాక్రమముగలవానిని. సర్వరక్షణశక్తుని నను ట. దీనివలన రాజ్యభరణసామర్థ్యము చెప్పఁబడియె.

తనయనిఁ = తనకుమారుని. కావున రాజ్యస్థుని 'కులం పుపంవా తనోతీతి తనయ' 'తన విస్తారే' కులమునుగాని సంతోషముగాని విస్తరింపఁ జేయువాఁడు.

జ్యేష్ఠుఁ = అందఱుకొడుకులలోఁ బెద్దవాఁడుగానఁ బ్రథమముననే రాజ్యస్థుని.

సామగుణాఢ్యునిఁ = (1) సామదానభేదదండోపాయము లను నాలుగుపాయముల సంపత్తిగలవానిని. (2) సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయము ననునా ఱుపాయములు తెలిసినవానిని. దీనిచే రాజ్యరక్షణోపాయము తెలిసినవాఁడని చెప్పఁబడియె.

ప్రియునిఁ = సదా ప్రీతిపాత్రుని. తాత్కాలికప్రీతిచే రాజ్యమియ్యలేదని భావము. ఇతరులకుఁ దనయందుఁ ప్రీతిగలిగించుట యన్నము కమలము ఫలములకుఁబోలె శ్రీరామచంద్రమూర్తికి సహజగుణ మని భావము.

జనహితప్రసక్తిఁ = జనుల కంపఱకు మేలుచేయువానిని. అనఁగా సర్వానుకూలుని. అందఱుశ్రీరామచంద్రమూర్తికి రాజ్యమియ్యఁగోరికేకాని ఈరాదని యాక్షేపించువాఁ డొక్కఁడు లేఁడని భావము. దీనిచే శ్రీరామచంద్రమూర్తికి బ్రజారక్షణకాంక్ష ముఖ్యమనియుఁ దక్షిణరాజులవలె భోగకాంక్ష కాదనియుఁ దెలియనగును.

రామునిఁ = ప్రజలమనస్సులు రమింపఁజేయువానిని. "రమయతి సర్వాఁగుణైరితిరామః." ఈయన గుణములను గని యితనియందు జనులందఱు రమింతురు కావున రాముఁడు "రమన్తే ఽస్మిఁ సర్వేజనా గుణైరితి రామ" యని యోగార్థములు.

ఈ విశేషణములు రాముఁడు రాజ్యమున బాలింప యోగ్యతగల వాఁ డని తెలుపుచున్నవి.

పౌరి॰ ప్రకృతులకై = ప్రకృతు లనఁగా మంత్రులు. అమాత్యులు లోనగు వారు. ప్రకృతులకై = మంత్రులు లోనగువారికోరిక నెఱవేర్చుటకై. పుత్రుఁ డని యభిమానము తనకున్నను, శ్రీరామచంద్రమూ॰ర్తి ప్రజానురాగము కల వాఁడైనను, రాజ్యాంగములోఁజేరిన మంత్రులు మొదలగువా రొల్లరేని యూ కార్యము చేయరాదు. అయినను ఆ మంత్రులే శ్రీరామచంద్రమూ॰ర్తికి రాజ్య మిమ్మని కోరుటచే వారికోరిక నెఱవేర్చుటకుఁ బూనినవాఁడై. ప్రకృతులకై — ఈపద్యమందుఁ గ్రియలేదు. కావున వాక్యము ముగియలేదు. క్రిందిపద్యము లతో నన్వయించినఁగాని ముగియదు. ఇట్టి యన్వయము రెండుపద్యములలోఁ గుఁడిన యుగ్మక మందురు. ఈ విషయమున నీ శ్లోకములు ప్రమాణంబులు. "కులకం బహుభిఃశ్లోకైఃసాకాంక్షై రేకవాక్యతా, ద్వాభ్యాంతు యుగ్మకంనామ తుల్యార్థాభ్యాంతు చుంబకమ్," "ద్వాభ్యాం యుగ్మమితిప్రోక్తం త్రిభిశ్లోకైర్విశేషకమ్। కలాపకం చతుర్భిస్స్యాత్ తదూర్ధ్వం కులకంస్మృతమ్." ఏకాన్వ యముగల రెండుపద్యములకు యుగ్మకమనియు మూఁటికి విశేషకమని. నాల్గింటికిఁ గలాపకమనియు నంతకుఁ బైపడినఁ గులక మనియుఁ బేరు.

పౌరి॰ = మిక్కిలి - అనుటచేఁ దన పుత్రాభిమానమునకంటె మంత్రులకోరిక నెఱవేర్చుపనిగొప్పదిగాఁ దలఁచె నని భావము.

చనవున॰ = మచ్చికచే. మంత్రులతో నాలోచించి తాను మిక్కిలిప్రీతితోఁ దలపెట్టుకొన్న కార్యము కావున నిఁక తప్పుట యసాధ్యము.

యువరాజు॰ + చేయ॰ = తండ్రిరాజ్యమేలుచుండఁగా నాయనకుఁ గార్యభారము తగ్గించుటకు, రాజకార్యముల నేర్చుకొనుటకు రాజుగా నభిషే కింపఁబడువాఁడు యువరాజు. వెనుక వీఁడే రాజగును.

తనమతిఁ దలపోయుచు జతనముగావింప॰ = తనమనస్సున నాలోచించి యభిషేకము చేయఁబ్రయత్నింపఁగా. యత్నశబ్దభవము జతనము. తనమతి ననుటచేఁ దాను గోరెనేకాని రాముఁడడిగినవాఁడు కాఁడు, కోరినవాఁడుకాఁడనిభా వము. ఈ విషయము దశరథుఁడుచెప్పవలకు శ్రీరామచంద్రమూ॰ర్తికిఁదెలియ దుకదా! 'అతులధనార్జనంబు పరమార్థముగాఁగఁదలంప' నని శ్రీరామచంద్ర మూ॰ర్తి చెప్పుటచేతను ఆయన రాజ్యము కావలయునని కోరకుండుటచేతను నదిపో యినను ఆయనకు దుఃఖముకలుగలేదు. కామముండి విఘ్నపడినఁ గ్రోధముదుఃఖము కలుగును. కామములేనప్పుడు దుఃఖమే లేదు. దీనిచే నవతారప్రయోజన ము సుఖానుభవమునకై కాదనియు లోకరక్షణార్థమే యనియు గ్రాహ్యము.

లోకరక్షణము యోగముచేతను క్షేమముచేతను జేయఁదగినది. యోగము = లేనిదికలిగించుట. ఇది మోక్షము. ఈమార్గ మనుష్ఠానపూర్వకముగఁ దెలిపెను. క్షేమము = ఉన్నదానిని రక్షించుట. ఇది వర్ణాశ్రమధర్మరక్షణముచేతను న్యాయపరిపాలనముచేతను కలిగించెను.

తాత్పర్యము.

ఇటువంటి సుగుణాభిరాముఁడైన శ్రీరామచంద్రమూర్తిని, జ్యేష్ఠకుమారుని, మహాపరాక్రమశాలిని, సామగుణసంపదగలవానిని, తనకుఁ బ్రజలకుఁ బ్రియుఁడైనవానిని, భూజనక్షేమమే కోరి ప్రవర్తించువాని, సమాత్యులు మంత్రులు లోనగువారి యభీష్టము నెఱవేర్చుటకై దశరథమహారాజు యువరాజుగాఁ జేయఁ దనమనస్సునం దాలోచించి పట్టాభిషేకమునకుఁ గావలసిన సంభారము లన్నియు సమకూర్చి యత్నింపఁగా.

చం॥ కనుఁగొని ధారిణీశసతి ♦ కైకయి యాధరణీశు వేఁడగన్
మును తన కిచ్చినట్టివర ♦ ముల్ నెఱవేర్పఁగ, రాముఁ గానకుం
బనుప, నిజాత్మజున్ భరతుఁ ♦ బట్టముగట్టఁగ, ధర్మపాశఁ బం
ధనములఁ బెక్కు సత్యవచ ♦ నప్రవణుం డయి కూర్మిపత్రునిన్. ౧౦౦.

దశరథుఁడు తాను మరలఁ దీసికొనుటకు వలనుపడనట్లు రాజ్యము రామున కియ్య యత్నించె నని చెప్పి, యంతటిబలిష్ఠమై దశరథునకుఁ ద్రోయరానిదైన కైకయీయాచనము జెప్పుచున్నాఁడు. ౧౦౦-౧౦౧ పద్యము లేకాన్వయము.

ధారిణీశసతి = రాజగు దశరథుని భార్య. దశరథుఁడు తాను రాజగుటం బట్టి భోగార్థమై వివాహముచేసికొన్న భార్య కావున నామె ప్రార్థనము త్రోయుట సాధ్యముగా దని భావము.

కైకయి = కైకయి యను పేరుగలది. క × ఏక + యి = కము = సుఖము, ఏకము = ముఖ్యము, కైకము - దానిని బొందించునది కైకయి. భోగస్త్రీ యని యేర్పఱుచున్నది. ఇట్లని శిరోమణికారుఁడు వ్రాసెను.

"కం శిరోంబు సుఖే క్లీబమ్" నానా. కం = శిరస్సు - ఉదరము - సుఖము అని యర్థము. 'య స్యాగే నిలయే వాయా యమే దాతరి యాతరి, యాస్త్రియాం యానమంజరోశోభాలక్ష్మ్యోశ్చనిర్మితౌ.' నానా. యప్ర. త్యాగమునకు, స్నానమునకు, వాయువునకు, యమునికి, దాతకు, పోవుచున్నవానికిని బేరు. యా. స్త్రీ ఇది వాహనమునకు - పుష్పపుగుత్తికి - కాంతికి - లక్ష్మికి - చేయుటకును బేరు.

వ్యాకరణవిషయము.

కేకయదేశమునకు రాజు కేకయుఁడు. కేకయశబ్దమున్కు తద్రాజార్థకము అణ్ ప్రత్యయము వచ్చిలోపింపఁగా కేకయుఁడని రూపమేర్పడియె. కేకయరాజు కూఁతురు కైకయి. కేకయశబ్దమున్కు అపత్యార్థకము. అణ్ ప్రత్యయముచేసి స్త్రీ ప్రత్యయము చేర్చఁగా కైకయియని రూపసిద్ధిగును. అపత్యార్థకము అణ్ ప్రత్యయముచేసినపుడు ఇయాదేశము నైకల్పికము. ఇయాదేశమువచ్చినపుడు కైకేయి యని రూపము. ఇయాదేశము లేనపుడు కైకయి యని రూపము. "కైకేయీ కైకయీ" యని శబ్దభేదప్రకాశిక. "ప్రాక్కైకయీతోభరత స్తథాభూ" దని భట్టికావ్యము.

కేకయి యనియు నొక రూపముగలదు దానిరూపనిష్పత్తి యెట్లన — కేక యుఁడు అనునది పూర్వరూపమవలెనే. కేకయునియోగము కలది కేకయి. యోగ ము = సంబంధము పితృపుత్రీభావ మంట రాజసంబంధము. కేకయశబ్దమే స్త్రీ లిం గాంతమై గుణముగా బుద్ధియం దుపచరించిరాఁడనుని న్యాసకారుఁడు

తదభిషేకసంభారంబుల్ = ద్విర్లోమార్థమునఁ బ్రథమ. రామపట్టాభిషేకము నకుఁ గావలసిన పదార్థములకు "కౌదుంబర్యాసందీత్తస్థైర్య ప్రాదేశమాత్రా దాన్యా" యనునదిమొదలు "దధిసర్పిర్గుడాతతవర్ష్మాణమప" యనునంతవఱకుఁ గల బ్రాహ్మణమునఁ జెప్పఁబడిన యుపకరణముల నని ధానము.

కనుఁగొని = తెలిసికొని, నయముగఁ బూజించినంత హృదయము మంధరుచే వినీ. మును = శంబరాసురయుద్ధమున.

వరముల్ = కైమకోరికలు. శంబరాసురునితోడి దశరథుఁడు యుద్ధముచేసి మూర్ఛిల్లఁగాఁ గైకి దశరథుని వానిబారినుండి రక్షించి మూర్ఛదేఱువఱకు శిశిరోపచారములు చేయఁగా దశరథుఁడు సంతోషించి యిట్లు రెండుమార్లు రక్షించుటచేత రెండువరము లిచ్చెదు అవి తనయిచ్చనిచ్చినపుడు కోరికొను మట్లు కైక దాచియుంచెను. అవియే యీవరములు. ఇక నాకోరికలఁగోరిన రీతిని దెలుపుచున్నాఁడు. "రామునుగాసిరి" యనునదిమొదలు 'పట్టముఁగట్టఁగ' ననువఱకు.

ఆమహిపతి = మంత్రులతోడను ప్రజలతోడను నాలోచించి శ్రీరామచంద్ర మూర్తికి రాజ్యమిచ్చునట్లు సభలోఁ బ్రతిజ్ఞచేసిన యా దశరథమహారాజు.

మహిపతి = భూమిని బాలించువాఁడు అనుటచే నీయనకుఁ బాలనముందు మాత్రమే యధికారము వంశపారంపర్యముగ వచ్చినదగుటచే శాస్త్ర ప్రకారము జనులసమ్మతిప్రకార మెవరికిఁ బోవలయునో వారికిఁ బోవలయునే

కాని స్వార్జితమువలెఁ దనయిష్టప్రకారము వినియోగింప నధికారములేనివాఁడు. అట్టివాఁడు జ్యేష్ఠుని కీయక కనిష్ఠుని కిచ్చుట మహాపకార్యము.

ధర్మపాశబంధనములక్ = ధర్మము పాశమువంటిది ధర్మపాశము. పాశము= ఉరి - దానియొక్క బంధనములక్ ఉరిత్రాళ్లకట్లయందు ధర్మమే పాశము. ధర్మపాశము - రూపకసమాసము. మఱియూహింపవలసినవానిలోఁ జేరినది.

సత్యవచనప్రవణుండయి = స్త్రీవిషయమునఁ దా నాడిన యథార్థపుమాటలకు లోపడినవాఁడై, కుబ్జనుగ్రహించి ప్రియముమీరుని 'ఏ మోహిగ్రహావిష్ట' యనుశ్లోకమునుగొన్న ధర్మమును శ్రీరాముఁడగుని మఱి స్త్రీవిషయమును నీచధర్మము నవలంబించెనని భావము.

'శ్లో॥ సాంకేత్యం పాపకం వా స్యాద్, వధో భంవేహసత్యవా। వైకుంఠనామగ్రహణ, మశేషాఘవినాశనమని ము 'కామోఽపహాస్యకృత్ భయమున సంగడుని డనియు నిట్లలేనిని నొక్కి పిఱికి భీరువు భీరువాన్నమ్మరము చేసినవానికి మోక్షముకలుగునని హాస్యమునుచేయుసందర్భంలో శ్రీ మన్నారాయణుఁడు ప్రీతి కలిగియు సదా రామరామయనుని నిర్వ్యాజప్రేమ లలుచుచున్నవాఁడయ్యును దశరథుఁడు ధర్మములలో హెచ్చుగ్గలు తెలియకి కాశకుశన్యాయమవలంబించి సిద్ధమును సాధించి సాధ్యోపాయముగ్రహింపనట్లు మోక్షంబునుం జెందక నశ్వరుఁడైన స్వర్గంబునే పొందునని యెఱుంగునట్లు సామాన్యధర్మమైన సత్యమాడుటనెలనఁగలుగుఫలము స్వర్గము భగవంతుని నాశ్రయించినఁగలుగుఫలము మోక్షము. రామునిఁ బోపింపఁదమని నిది సరిపోకలేదాయ. ధర్మసంకల్పమున వసుదేవుఁడు కొడుకుని గోపాలుని చ్చెనని ప్రమాణముచేసి చెప్పియుండియుఁ గృష్ణునికి రక్షించుటకు సీ యాయనకు మోక్షప్రాప్తి. ముముక్షువుగా నుండువాఁడు దశరథునివలె నూతిలో నుఱుకుకయుండఁగూడదను నీతి యేతన్మూలముఁ బుట్టి వచనరచనలకుఁ దెలిపెను.

తాత్పర్యము.

ఆయత్నమును కైకేయి యను సాధ్వినిచార్యి చూచి 'రాజా! పూర్వము నాకు నీవు రెండువరము లిచ్చితివి వానిని నేఁడు నెఱవేర్పనలసినది. అవి యేవనఁగా శ్రీరామచంద్రమూర్తి నరణ్యమునకుఁ బంపుటయొకటి, రెండవది నాకొడుకైన భరతునకు యౌవరాజ్యపట్టాభిషేకము చేయుట,' యని వేఁడఁగా సత్యముఁ దప్పరా దను ధర్మమున మీఱఁజాలక రామునియందుకంటె సత్యమందే యెక్కువ ప్రీతిగలవాఁడై తనప్రియకుమారుని.

క౦॥ రామునిఁ గానకుఁ జను మని, యామహిపతి పంప వీరుఁ డయ్యుం జనియెన్
నేమము నడుపఁగఁ గయికకు, నామోదము సూర్చు జనకునాజ్ఞం దీర్పన్.౧౦౧

ఇఁకఁ బితృవచనపరిపాలనము పుత్రుల కవశ్యకర్తవ్యమ్మను ధర్మమును శ్రీరామచంద్రమూర్తుల యాచారమూలమునఁ దెలుపుచున్నాఁడు.

వీరుఁడయ్యుఁ = (1) రాజ్యపరిపాలనశక్తిగలిగియు (2) దశరథునిఁ దిరస్కరించి పట్టాభిషేకము చేసికొన శక్తిగలవాఁడయ్యు.

కయికకు నామోదముఁగూర్చు జనకునాజ్ఞందీర్ఘ = తండ్రి స్త్రీకిఁ బరవశుఁడై యక్రమమున వర్తించినను నతనియాజ్ఞ యనుల్లంఘనీయ మని భావము. తండ్రి న్యాయముగఁ జెప్పినను అన్యాయముగఁ జెప్పినను గొడు కాప్రకారము నడచుకొనవలయుఁగాని తండ్రినాక్షేపించునధికారము కొడుకునకు లేదని భావము. తండ్రి యన్యాయమున వర్తించిన నాఫల మతఁ డనుభవించును. దానిని విచారించుటకుఁ గొడు కధికారి గాఁడు.

నేమము నడుపఁగ = తాను గైకేయియెదుటఁ జేసిన ప్రతిజ్ఞ నెఱవేర్చుటకును "కం॥ భూమిపతి గురువు తండ్రియు, నామే లెఁకగోరు నెపుడొనర్తు నభీష్టం, బోమాత భాసచేసెవ, రాముం డిరుమాటలాడ రా దెఱుఁగు మనఁ" అయోధ్య ౩౧౪ ప. యని చెప్పెను.

ఆమోదము = సంతోషము.

చనియెఁ = దండకారణ్యమునకుఁ బోయెను.

తా త్ప ర్య ము .

శ్రీరామచంద్రమూర్తిని నడవులకుఁ బొమ్మని యారాజు పంపఁగా రాజ్యపాలనశక్తియుఁ దండ్రిని ధిక్కరించి రాజ్యముగ్రహించుశక్తియుఁ గల వీరుఁడయ్యును గైకకు సంతోషము గలిగించు జనకునాజ్ఞ నెఱవేర్చను, దాను గైకయితోఁ జెప్పినమాట నిలుపుటకును నరణ్యములకుఁ బోయెను.

శ్రీరామచంద్రమూర్తిని నరణ్యమునకుఁ బొమ్మనినది గైకగదా యను సందేహ మక్కఱలేదు. తొలుతఁ బ్రేరించినది గైకయయ్యును దాని నిరాకరింపకపోవుట యటుండ దానిని సమ్మతించి "గచ్ఛ స్వారిష్ట మవ్యగ్రః పంథాన మకుతోభయమ్" అయోధ్య. ౩౪–౩౧. అని స్పష్టముగఁ బొమ్మనియె దశరథుఁడు చెప్పెను.

సీ॥ అడవుల కారీతి ♦ నరుగుశ్రీరామునిఁ, గని తమ్ముఁ గుట్టఁడు ♦ కరముఁ బ్రియుఁడు
నయధురంధరుఁడు న♦న్నకుఁ బ్రీతిమంతుఁడు, ననఘసుమిత్రకు ♦ హర్షదుండు
నగు లక్ష్మణుండు నె♦య్యంబు దీపింప హా!, సౌభ్రాత్ర మీపారఁ ♦ జనియె వెంట
రామునిప్రియభార్య ♦ రమణీయగుణచర్య, నయశీలహితలోల ♦ నాథునకును

ఆ॥ సతముఁ బ్రాణతుల్య ♦ జనకావనీశ్వర, మహితకులజ దేవ♦మాయయట్లు
సంభవించి నట్టి♦జానకి సద్గుణా,న్వీత వినుతచరిత ♦ జాతపూత. ౧౦-౨

"జనియించెనయ్య యిక్ష్వాకువంశంబున" ననునది మొదలు సకలకళ్యాణ గుణపరిపూర్ణతనుజెప్పి శ్రీరామచంద్రమూర్తికి సర్వస్మాత్పరత్వమును జెప్పెను. 'రాముని నేరెత్సుగుణా రాముని'ననునది మొదలు సిద్ధముగానున్న పట్టాభిషేకము తప్పిపోయి యడవులకు వెడలెననుటవలన భగవంతునకుఁగల సౌలభ్యము చెప్పఁబడెను. ఇట్టి పరత్వసౌలభ్యములు గలవాఁడేకదా యాశ్రయింప యోగ్యుఁడు. కావున నిఁకఁ దదనుగుణముగ సమాశ్రయణంబు చెప్పఁబడుచున్నది. (2) సిద్ధోపాయంబు నవలంబించువారు లక్ష్మణునివలె సదా భగవత్సేషైకకర్యపరులై యనకూలులై యుండనలయునని యిఁకఁ జెప్పుచున్నాఁడు. సిద్ధోపాయము = రక్షించువాఁడు భగవంతుఁడే. మన పురుషశక్తి సాధ్యము లయిన కర్మజ్ఞానయోగాదులు గావని భగవంతు నాశ్రయించుట.

పద్యాన్వయ మేకాన్వయము.

తమ్ముఁగుట్టుఁడు = భ్రాత - 'భ్రాతాస్వామూర్తిరాత్మన' యనునట్లు తనయొకారిమే యని భావము. తమ్ముఁగుట్టుఁడు = చిన్నతమ్ముఁడు.

ప్రియుఁడు = శ్రీరామచంద్రమూర్తియందుఁ బ్రేమగలవాఁడు, ప్రేమరూపమగు భక్తిగలవాఁడు కావున నన్నతో నడవికిఁబోవుట యుక్తిమే. 'సా ప్రేమరూపా' భక్తి ప్రేమరూపముగలది యని నారదభక్తిసూత్రము - లక్ష్మణునిభక్తి దాస్యభక్తి. ఇదియే శేషత్వము. లక్ష్మణుఁడే హనుమంతునితో "తద్ధ్వరధీసద్గుణరాజకీర్తి వశుఁడనై దాస్యంబుఁ గాంచెదన్" అని (కిష్కింధ ౧౩౬వ) చెప్పెనుగదా.

నయధురంధరుఁడు = రామునైంకర్యానుకూలమగు విషయభారమును వహించినవాఁడు. వినయము = శేషత్వజ్ఞానము. శ్రీరామచంద్రమూర్తి స్వామియని తాను దాసుఁడని తలఁచి స్వామికి నిష్టమగు కార్యములఁ జేయుటయే శేషత్వజ్ఞానము. శరణాగతునకే కాక యెట్టి విద్యాసంతునకు వినయము ప్రథమచిహ్నము. శేషుఁడు = సేవకుఁడు.

అన్నకుఁ బ్రీతిమంతుఁడు = అన్నయొక్క ప్రీతికర్తయైనవాఁడు. దాసునికి స్వామియందుఁ బ్రీతియుండి స్వామికి దాసునియందుఁ బ్రీతిలేదేని శోభింపదు. దాసునియందే దోషమున్నదని యూహింపవలసియుండును. అట్టి దోషము లక్ష్మణునియందు లేదని భావము. 'యమేవైషవృణుతే తేనలభ్య' యను శ్రుతి రీతిని బ్రియుఁడై వరింపఁదగియున్నాఁడు. ఆత్మ నెవరు వరింతురో వారికే యాత్మ లభించును. ఆత్మ = పరమాత్మ - 'చిరముగ బ్రహ్మకుం దపముసేసి'

యన్నట్లు 'అన్నకు' అనుదానికి అన్ననుగూర్చి ద్వితీయార్థమున షష్ఠి. అన్న విషయమునఁ బ్రీతిగలవాఁడని యర్థము. దీనివలనఁ బరస్పరప్రీతి చెప్పఁబడియె.

అనఘసుమిత్రకు నాత్మజుండు = పాపహీనురాలైన సుమిత్రకుఁ గొడుకు. కైకేయివలె సుమిత్రయు శ్రీరామచంద్రమూర్తికి సవతితల్లియైనను నామెవలె శ్రీరామచంద్రమూర్తివిషయమున దురభిప్రాయము లేనిది. అనఘురాలైన సుమిత్రకు నాత్మజుఁడు కావున నామె యభిప్రాయము ననుసరించి లక్ష్మణుఁడు నడుచుకొనెను "రామునితోడ నరణ్యమునకుఁ బోవ జన్మించితిపో మ్మాన తిచ్చెద" ననియు "తే॥ రాముఁడ యెఱుంగుమీ దశరథుఁడు నిజము" అనియుఁ జెప్పెనుగదా. (అయోధ్యా ౧౦౭-౧౦౮ ప) సుమిత్ర మగధ రాజు కూఁతు రని కాళిదాసుఁడు రఘువంశమునఁ జెప్పెను. సుమిత్రకుమారులు సుమిత్రుల్లై యుండుట వింతగాదు. ఆర్ష ప. బాల. చూడుము.

సర్వభూతేషు మేవ్యతి స్నిహ్యతీతి మిత్రం - భూమిదా స్నేహనే. సర్వభూతము లందు స్నేహయుక్తుఁడు (గురుబాలప్రబోధిక). సుమిత్ర కౌసల్యతో స్నేహయుక్తయైయుండినను కైకయియందు ద్వేషభావముకలది కాదు. అనఘయను విశేషణము కౌసల్యవలె రాగముగాని కైకేయివలె ద్వేషముగాని లేనిదని తెలుపుచున్నది.

లక్ష్మణుఁడు = లక్ష్మీసంపన్నుఁడు - రామశుశ్రూషయే లక్ష్మి. లక్ష్మణము = చిహ్నము. రామశుశ్రూషయే చిహ్నముగాఁ గలవాఁడు. ఇతఁడు రామశుశ్రూషాపరుఁడు కాఁగలఁడని యోఁచించియే వసిష్ఠు లీపేరు పెట్టిరి. భగవద్భక్తియే లక్ష్మి. శ్రీకృష్ణుల పాదఘట్టనముచే నలిగులిన్నై గర్వముడిగి భగవంతుని నాశ్రయించినపిమ్మట నతనిని 'సతు నాగవర శ్రీమాఁ' "సర్వశ్రేష్ఠుఁ"డని "శ్రీమంతుఁ"డని శుకుఁడు చెప్పెను. ఇల్లు వాకిలి పెండ్లాము బిడ్డలు ధనము లోనైనవన్నియు వదలి కట్టువస్త్రములతో శ్రీరామచంద్రమూర్తినొద్దికు శరణాగతిసేయవచ్చిన విభీషణునిఁగూర్చి 'అంతరిక్షగత శ్రీమాఁ' అని వాల్మీకి చెప్పెను. కావున నుభయలోకముల రక్షింపఁగలది శ్రీ=భక్తియే కాని యురిడినను లేకున్నను బొఁకారమగు వెండి బంగారు మొ॥లైనవి కావు. ఇవి క్రమముగ నశించునవి. అది క్రమముగ వృద్ధినొందునది. వానినిలన దుఃఖము లాభము. దీనివలన శాశ్వతసుఖము లాభము. ధనమును మనము రక్షింపవలయును. భక్తి తల్లినలె మనల రక్షించు. వాల్మీకియు నిట్లే లక్ష్మణునిఁగూర్చి ముందుచెప్పఁగలఁడు. 'లక్ష్మీవాఁ లక్ష్మణఃశ్రీమాఁ' అనునది పర్యాయముగ నుపయోగించెను.

నైయ్యము = స్నేహము.

ఉ॥ చిన్నతనాననుండియును జ్యేష్ఠుఁడు శ్రేష్ఠుఁడు లోకరాముఁడౌ
నన్నకు లక్ష్మివగ్గనఁ డనంతముఁ గూరుచు స్నేహభక్తి సం
పన్నుఁడు లక్ష్మణుండు వెలిప్రాణము స్వీకమునౌ శరీరమున్
కన్నను మిన్నయున్ సకలకార్యహితాచరణుం డజస్రమున్. బాల-౫౩౨.

అని చెప్పఁగఁబడు. దీనివలన భక్తి యనునది పూర్వజన్మసంస్కారమువలన బాల్యమునుండి లభింపవలయును. గాని పరులుచెప్పినన్నైన నిజేచ్ఛన్నైన నేమిచ్చినన్నైనఁ గానలకు నేగినన్నైన రాదు. లక్ష్మణుఁడు రాముని వెంట నరణ్యములకుఁ బోయినకారణము స్నేహభావమేకాని సీతసందేహించినట్లు చెడుతలంపుచేఁగాదు.

సౌభ్రాత్ర మేసార్థ = (1) లక్ష్మణునికి శ్రీరామచంద్రమూర్తిపట్లఁ గల చక్కని భ్రాతృస్నేహము వృద్ధియగునట్లు - లక్ష్మణునికి శ్రీరామచంద్రమూర్తి యందలి స్నేహము శ్రీరామచంద్రమూర్తిని నదలి క్షణమైనను జీవింపసాధ్యము కానంతటిది యని ముందు చెప్పఁబడును.

మత్త॥ నిన్నుఁబాసి ధరాతనూజయు నేను నొక్కముహూర్తమే
ని న్నిలంగలవారమే తమనీటిఁబాసిన చేపలట్లన్న యాజనకాఖ్యుఁడేటికి నంబయేటికిఁ దమ్ముఁడేఁ
నిన్నుఁబాసిన స్వర్గమేటికి నిక్క మియ్యది రాఘవా. అయో. ౧౪-౨౬

ఇట్టి భక్తియే పరమభక్తి. 'పుసర్వ్యశ్లేషభీరుత్వం పరమా భక్తి రుచ్యతే' అని పరమభక్తి లక్షణము. నారదమతమున భక్తిలక్షణ మియ్యదియే. అట్లే లక్ష్మణునియెడ శ్రీరామచంద్రుని స్నేహమున.

క౦॥ జనయిత్రియె మృష్టాన్నముఁ । గొనివచ్చి య దెంతవేఁడుకొన ముట్టండుఁ
గనుమాయఁడు పురుషోత్తముఁడనుఁగుందమ్ముండు లక్ష్మణాఖ్యుఁడులేమిఁ.
బాల. ౫౩౩.

సుభ్రాతృభావము = సౌభ్రాత్రము. (2) లోకమున సౌభ్రాత్ర మిట్లు లేపారవలయు నని నేర్పుటకుఁబోలె సవతితల్లులబిడ్డలైనను అన్నదమ్ము లిట్లు పరస్పరప్రీతిగలవారై యుండవలయు నని దృష్టాంతముచేఁ జూపుటకుఁగానో యేమో యని యీయర్థమున 'పోలెఁ' అనునది యధ్యాహార్యము. గమ్యోత్ప్రేక్ష యలంకారము.

ఆరీతిఁ = మీఁదఁజెప్పిన విధముగ.

అడవుల కరుగురాముని వెంటఁ = అడవులకుఁబోవు శ్రీరామచంద్రుని వెంబడి. పెండ్లిండ్లకుఁగాదు, విందులుభుజింపఁగాదు, నారచీరలుగట్టి జడలు ధరించి

కాయగసరులు కందమూలములు దిని కాలినడక ముండ్లలో గండ్లలో కష్టపడు టకై యడవులకుఁబోవు శ్రీరామచంద్రమూర్తివెంట నతని సవతితల్లికొడుకు లక్ష్మణుఁడును బోయెను. ఏల? అయోధ్యలో నున్నప్పుడు సేవలు చేయువారు పెక్కురు గలరు. కావునఁ దనకుఁ గొన్ని సేవలే లభించుచుండెనుగాని యన్ని చేయుటకు వలనపడలేదు. శ్రీరామచంద్రమూర్తి యొంటిరియై యడవులం దున్నప్పుడో యన్ని సేవలు తానే చేయవచ్చు ననునాశతో నడవులకుఁగూడఁ బోయెను. ఇంతమాత్రము ప్రీతియే కాదు. "మాతాపితాచ భ్రాతాచ,నివాస శ్శరణం సుహృత్, గతిర్నారాయణ" యనునట్లు శ్రీరామచంద్రమూర్తి సకలవిధముల నిరుపాధికబంధువు. ఈ యర్థమునే లక్ష్మణుఁడు సుమంత్రునితో నిట్లు ముందు చెప్పఁగలఁడు.

కం॥ రాముఁడెభ్రాతయుభర్తయు।రాముఁడె ప్రియబంధువరుఁడురాముఁడెచుమ్మీ
రాముఁడె నాజనకుండును । భూమిపు నెడలేదు జనకబుద్ధి సుమంత్రా.
అయో. ౧౫౧౩.

చనియె హా! = ఆహా పోయెనగదా! యని నారదుఁడే, యాశ్చర్యపడు చున్నాఁడు. లోకములో నొకతల్లికడుపునఁ బుట్టినకొడుకులే తండ్రి సంపాదిం చిన ధనమునకై కలహింతురు. ఒకనికీర్తిప్రతిష్ఠలు మఱియొకనికి నసూయా జనకములైయుండును. ఇట్లుండ రామలక్ష్మణులు సవతితల్లుల కొడుకులు. పోవు నది దుఃఖమయమైన యడవికిఁగాని సుఖభోజనమునకు సుఖానుభవమునకుఁ గాదు. కై కేయీదశరథులు రాము నరణ్యమునకుఁ బొమ్మనిరికాని లక్ష్మణునిఁ బొమ్మనలేదు పోకున్న బోలే దని యాక్షేపమును లేదు. ఇట్లుండియు నన్నకు వదినెకు సేవసేయుటకై లక్ష్మణుఁడు పోవుట యాశ్చర్యకరమైనదేకదా. హా= ఆశ్చర్యార్థకము. భగవంతునియందుఁ దాను గొంచెము ప్రీతియుంచినను భగ వంతుఁ డదియే మిక్కిలి గొప్పగ భావించి తనయందతివాత్సల్యముఁ జూపఁగా నతని నేకాంతమునఁ దన యిష్టానుసారము సకలవిధముల శుశ్రూషింపవలయు నని యాశేషుడు నొక్క చేతనుఁ డీసందర్భమున సూచింపఁబడెను.

చేతనుఁడు మోక్షమునకై భక్తిసేయునపు డతనియందలి సద్గుణములను మాత్రము గోరంతలు కొండంతలుగాఁజెప్పి పురుషకారము చేయుటకును మోక్షము లభించినపుడు భర్తతోడఁ దానును బ్రాహ్యశరాలగుటఁబట్టియు సీతకు భర్తతో నిత్యసాన్నిధ్యము గల దని చెప్పుచున్నాఁడు.

రామునిప్రియ=సాహస్రాన్న స్థమస్థుఁడై జనమనోహరమూర్తియగుశ్రీరా మచంద్రమూర్తికి మనోహరురాలై ప్రియురాలైనది. శ్రీరామచంద్రమూర్తికి ప్రియురాలైనసతి యాయనకుఁ దుల్యయో యధికురాలో యయి యాయన

కంటె నభిరామ మైయుండవలయును. కావుననే "రాముఁ డభిరామయు" నని ముందు చెప్పఁబడును. (బాల. ౧౩౬-వ పద్యము)

రాముని ప్రియభార్య యనుటచే నప్రియభార్య మఱియొకతె గలదని యభిప్రాయముగాదు. అటుచెప్పుట విపరీతప్రజ్ఞాలక్షణము. అట్టిన శ్రీరామ చంద్రమూర్తికి లక్ష్మణుఁడు ప్రియుఁడు తమ్ముఁడుట్టుఁ డనిన యప్రియుఁడైన తమ్ముఁడు మఱియొకఁడు కలఁ డని యర్థమా? నా ప్రియమిత్రుఁ డనిన నప్రియమిత్రుఁడు వే ఱొకఁ డున్నాఁ డని యర్థమా?

సతము భార్య = సతము – ఎల్లవేళ - భార్య = హృదయమున భరింపఁ దగినది. సత మనుపద మిచ్చటికి నాకర్షింపవలయును. నాథునకు సతముఁ బ్రాణ తుల్య = ప్రాణముతో సమానరాలు కనుకనే ప్రియయు భార్యయు నయ్యె నని యెఱుంగునది. సతము రమణీయగుణచర్య = భర్తకు నెల్ల వేళ మనోహరమైన గుణములు నడవడులు గలది - పతివ్రత.

సతము నయశీల = ఎల్లప్పుడు వినయమే స్వభావముగాఁ గలది - వినయము శేషత్వ లక్షణము.

సతము హితలోల = (1) ఎల్లవేళల నాశ్రితులకు మేలుచేయుటయం దత్యం తాసక్తికలది - నాథునకును శబ్దము కాకాక్షిన్యాయముచేఁ బూర్వోత్తర మన్వ యించి నాథునకు హితలోల యనియుఁ జెప్పనగు.

"కాదని నిందలపించితిం జుమీ! మనమున నీ వెఱుంగని సుమార్గము నేర్పుట గాదు" అని సీతచెప్పినగదా (ఆరణ్య ౧౧౬ ప)

జనకావనీశ్వరమహితకులజ = జనకమహారాజుయొక్క శ్లాఘ్యమైన వంశ మునఁ బుట్టినది. "కర్మంబుచేతనే కద జనకాదు! లందిరి సంసిద్ధి" ద్వి. భ గీ. ౩౮. అని జనకుఁ డాచారప్రధానుఁడు గావున నీమెయు నాచారప్రధానురా లని భావము.

దేవమాయయట్లు = (1) అమృతము పంచిపెట్టుటకై యసురమోహనా ర్థము విష్ణుదేవుఁడు చేసినమాయను బోలినది. మాయచే విష్ణుదేవుఁడు ధరించిన మోహినీరూపమును బోలినదానినని భావము. (2) సుందోపసుందులను రాక్ష సులను మోసముచేయ దేవతలు మాయచే సృజించిన తిలోత్తమవంటిది. (౩) విష్ణుదేవుని యాశ్చర్యశక్తి వంటిది- ఈయర్థమున సౌందర్య మత్యంతాధిక మని భావము. 'అతిరూపవతీ సీతా, అతిమూర్ఖశ్చ రావణ' అను చాటు వనుసంధించు నది. (4) మాయ = లక్ష్మీదేవి. లక్ష్మీదేవియే జానకిగా సంభవించిన దని యర్థము. మా + యా = ఎవతె లక్ష్మీదేవియో – లక్ష్మీదేవి యెవతెయో యామె మాయ: "లోకమాతా మా రమామంగళదేవతా" అని యమరుఁడు.

"నీదుమాయ, శ్రీవిశాలాక్షీ పూర్వపరిగ్రహంబు, గాకయెవ్వఁడు తెలియం గఁగలఁడు నిన్ను" ఉత్తర ౧౬-౫౪. ఈయర్థమున 'అట్లు సంభవించినట్టి= ఆప్రకారమనఁగా జగత్ప్రసిద్ధముగా నయోనిజయై భూమినుండి పుట్టినట్టి యని యన్వయింపవలెను.

వినతచరితజాతపూత = ప్రసిద్ధికెక్కిన సత్కారసమూహములచేఁబవిత్రురాలు. జాత మనఁగా సమూహము.

మాయ = మహానారాయణోపనిషత్తు – "వివిధవిచిత్రానంతమహామాయా విశేషైః పరివేష్టితాం, అనంతమాయాశక్తిసమష్ట్యాకారా, మనంతదివ్యతేజో జ్వాలాజాలై రలంకృతాఁ, మూలప్రకృతిజననీం.

ఈశ్వరస్య మహామాయా, తదాజ్ఞానశవర్తినీ, తత్సంకల్పానుసారిణీ వివిధానంతమహామాయాజాలజననముందిరా, మహావిష్ణోః క్రీడాశరీరరూపిణీ, బ్రహ్మాదీనా మగోచరా, ఏతాం మహామాయాం తరంత్యేవ యే విష్ణుమేవ భజంతి నాన్యేతరంతికదాచన."

మహామాయ యెట్టి గనఁగా వివిధములై విచిత్రములై యనంతములైన గొప్పమాయావిశేషములచేఁ జుట్టుకొనఁబడినది. అనంతములైన మహామాయాశక్తుల సమష్టియాకారము గలది. అనంతములై దివ్యములైన తేజోజ్వాలల సమూహము నలంకరింపఁబడినది. మూలప్రకృతికిఁ దల్లియైనది. ఈశ్వరుని మహామాయ యాయనయాజ్ఞకు లోపడి వర్తించునది. అనేకవిధములైయనంతములైన మహామాయాశక్తులచే బాగుగ నేపెంపఁబడినది. అనంతములైన మహామాయాసమూహములకుఁ బుట్టినిల్లు. మహావిష్ణువుయొక్క క్రీడాశరీరరూపము గలది. (మహావిష్ణువు తనతోడఁ గ్రీడించుటకై శరీరము ధరించునది.) బ్రహ్మాదులకు గోచరింపనిది. ఇటువంటి మహామాయను నెవరు విష్ణువును మాత్రమే భజింతురో వారుమాత్రమే తరింతురు. ఇతరు లెప్పటికిఁ దరింపరు.

ఈ యుపనిషద్వాక్యములు మాయయనునది భగవంతుని యచింత్యాద్భుత శక్తి యనియు నాయనసంతోషార్థము శరీరధారణముచేసి సేవించుచు నాయన సంకల్పానుసార మాయనయాజ్ఞకు లోపడి వర్తించు సాధ్వియేకాని మగని నజ్ఞానముపాలుచేసి మోహపఱిచి యాయనను శవప్రాయముచేయు ధూర్తస్త్రీవంటిది కాదనియు ,'మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే' యన్నట్లు విష్ణునకుఁబ్రపన్నులైనవారలే యీమాయ దాటుదురు గాని యితరుల కిది దురత్యయ మనియు స్పష్టపడుచున్నది.

కావున భగవన్మాయ యనునది శ్రీభగవతి - చైతన్యస్తన్యదాయిని - మహాలక్ష్మీదేవియేకాని యింద్రజాలము గాదు - శూన్యముకాదు - హుళిక్కికాదు -

వంచనగాదు - రాక్షసులహాయ లన్నప్పుడు రాక్షసుల యత్యద్భుతశక్తు లని గ్రహింపవలయును.

తా త్ప ర్య ము.

ఆప్రకార మడవులకుఁబోవు శ్రీరామచంద్రమూ ర్తినిఁ గనుఁగొని యాయస యందు మిక్కిలి స్నేహభావముగల చిన్నతమ్ముఁడు - వినయసంపన్నుఁడు - నన్నప్రీతికిఁ బాత్రుఁడు, సుమిత్రాదేవి యన దశరథుని రెండవభార్యకుమారుఁడు నైన లక్ష్మణుఁడు స్నేహభావము ప్రకాశింపఁగా నోరా జ్యేష్ఠభ్రాత సేవ్యుఁ డనుకారణముచే వెంటఁబోయెను.

శ్రీరామచంద్రమూ ర్తికి శ్రాణసమానురాలైన యిల్లాలు మనోహరమైన గుణములు నడనడిగలది. స్వభావముచేతనే నయగుణము కలది. హితముచేయుట యందే యాసక్తిగలది. జనకమహారాజుకూఁతురు. దేవమాయవలె నయోనిజ యైి జనించినది (దేవమాయకుఁ దల్లిదండ్రులు లేరుకదా) మంచిగుణములచేఁ గూడినది. లోకమంతయుఁ బొగడునట్టి నడవడులచేఁ బవిత్రురాలు నగు జానకీ దేవి (ముందుపద్యముతో నన్వయము).

కం॥ సీత సకలశుభచిహ్నో, పేత వరారోహ గళగ, తేశ్వరు కోడల్
చేతోధవు శశి రోహిణి, రీతి నెన్నంగ చనె నరణ్యప్రతిన్. ౧౦౩

సకలశుభచిహ్నోపేత = సాముద్రికశాస్త్రప్రకారము ముత్తమస్త్రీకి నుండఁ దగిన శుభకరములయిన సకలలక్షణములతోఁ గూడినది.

వరారోహ = పురుషోత్తముఁడగునానికందగిన యుత్తమస్త్రీ సీత = నాఁగట్టి చాలునకు సీత యనిపేరు. 'సీతా లాంగలపద్ధతి' యని యమరుఁడు. అందుఁ బుట్టినది కావున నీమెకు సీత యనిపేరు. అయోనిజగాన వైకుంఠమున నున్నప్పటి సౌందర్య మిప్పుడును గలదైయున్న దని భావము.
చేతోధవునిన్ = మనోనాయకుఁడగుశ్రీరామచంద్రమూ ర్తిని. శ్రీరామచంద్ర మూ ర్తిచేతోధవుఁడుగావున ధవుఁ డున్న చోటఁ జెత స్సుండుట ధర్మమని యామె వెంబడించిన దనట. అయన సౌందర్యాదు లామెమనస్సు నాకర్షించియుండు టచే నాయనను వెంబడింపక తప్పదని భావము ఒక యినుపములికిని నయస్కాంత మాకర్షించినపు డది పోయిన్నట్లేకదా యినుపములికి పోవును. ప్రత్యేకించియుండు శక్తి యెక్కడిది? కేవలపారతంత్ర్యమేకదా.

శశిని రోహిణిరీతిన్ = చంద్రుని రోహిణివలె - రోహిణి చంద్రుని కసాధారణ భార్య. శ్రీరామచంద్రమూ ర్తి సౌందర్యాదు లాకర్షింపఁగా సీత యాతనివెంటఁ బోయినదనటమా త్రము గాదు. పాతివ్రత్యము ననుసరించి రోహిణి చంద్రు నె

ట్లనుసరించి పోవునో యట్లేసీతయుఁ బోయెనని యీ యుపమానతాత్పర్యము. ఈ విషయమునే సీత యనసూయతోఁ జెప్పఁగలదు.

కం॥ దివిదేవత యగురోహిణి, యువతిజనశ్రేష్ఠయొక ముహూర్తంబేనిన్
స్వవిభుం దారాపతివె, న్దవులక చరియింపఁగలుగునా యెన్నండున్.
అయోధ్య. ౨౫౭౧.

ఈరోహిణి ౨౭ నక్షత్రములలోఁజేరిన రోహిణిగాదు. ఈరోహిణి ౨౭ దినముల కొకనాఁడేకదా చంద్రునితో సమాగమము. సర్వదా చంద్రునివెన్నంటి యుండు రోహిణి వేఱొకనక్షత్రము గల దందురు.

అరీణప్రీతిన్ = చక్కనిప్రీతితో - అరీణము = వంకరకానిది. సీత భర్త వెంటఁ బోవుటకుఁ గారణ మపవాదభీతి ఇతరుల బలాత్కారము గాదనియుఁ, జక్కని నిండుప్రీతి యనియు భావము.

వెన్నంటిచనెన్ - వెన్ను + అంటి = వెన్నంటి. "పయ్యెదకొం గడ్డమైనఁ బ్రాణమె పోవ్ఁ" అన్నట్టులు దూరదూరముగఁ బోవుటవలనఁ గలుగు విశ్లేషమును సహింపలేక పీఁపు నొరయునట్లు పోయెనని భావము.

తాత్పర్యము.

సాముద్రికశాస్త్రప్రకారి ముత్తమస్త్రీల కుండవలసిన శుభలక్షణములన్నెల్లఁ గలదై దశరథమహారాజు కోడలై యుత్తమస్త్రీయైన సీతాదేవి చంద్రుని రోహిణి యేప్రకార మెల్లవేళ ననుసరించిపోవునో యట్లేలే నిండారుప్రేమచే దన ప్రాణేశ్వరువెంబడి పోయెను.

కం॥ పౌరులు దుస్సహచింతా, భారులు దూరంబు వెంటఁబడి, రటు కించి
ద్దూరము తండ్రియు, గంగా, తీరంబును డాసి, ధర్మధీనిరతుండున్. ౧౦౪

సీతాలక్ష్మణులువోలెఁ బౌరులును శ్రీరామచంద్రమూర్తియందలి భక్త్యతిశయముచే నాయనను వెంబడించి రని చెప్పుచున్నాఁడు.

దుస్సహదుఃఖవిచారులు = సహింపరాని రామవియోగదుఃఖమునకుఁ జింతపడుచున్న వారు. శ్రీరామచంద్రమూర్తియందుఁ బౌరులకుఁ బరమభక్తిగల దని దీనివలనఁ దెలియవచ్చున. వియోగభయమే పరమభక్తి.

పౌరులు = పురజనులు - అయోధ్యాపట్టనవాసులు - స్త్రీలు - వృద్ధులు - బాలురు - పురుషులు- మిత్రులు - శత్రులు - ఉదాసీనులను భేదములేక సమస్త జనులును. ఈజనులకుశ్రీరామచంద్రునియందలి పరమభక్తిగలుగుటకుఁ గారణ మేకదేశవాసమే యని యీపదము సూచించుచున్నది. ఏకదేశవాసమనఁగా రామచంద్రుఁడేపురమం దుండినో యాపురమందే యాయనకు సమీపమందే

పురజను లుండుటచే నాయన మాహాత్మ్యము తేజమునలన వారికాయనయం దట్టి భక్తి గలుగఁ గారణమయ్యెను. ఈ తేజస్సునే యూంగ్లభాషయం దాకాయం దురు. దీనివలన భక్తిపరులు భగవత్సమీపమందే నివసింపవలయు నని యేర్పడు చున్నది.

దూరము = తమసానదీతీరమువఱకు - ఒకనాఁటి ప్రయాణము నంతదూరము. వెంటఁబడిరి = వలదు వలఁగన్నను బలవంతముగా వెంటఁబోయిరి.

తండ్రియును = దశరథుఁడును - యును ఉక్తార్థసముచ్చయము. తాను దండ్రికావునఁ బుత్రవాత్సల్యముచే ననుసరించెఁగాని పౌరులవలె భక్తితోఁగాదు అని తండ్రిపదము నభిప్రాయము.

అటు = పౌరులవలె - పౌరులవలె వెంటఁ బోవుటే సామ్యముగాని దూరము నందుఁగాని భక్తియందుఁగాని సామ్యముకాదు.

ఆబాలగోపాల మూరింతయు శ్రీరామచంద్రునివెంటఁ బోవునపుడు తాను మొద్దువలె నింటఁగదలక కూర్చుండుట బాగుగా దని వెంబడించె నని భావము.

కించిద్దూరము=నడిపీధివఱకు - లోకులే మనకొందుకో యని పోయినవాఁడు కావునఁ బారులు పోయినంతదూరమైనఁ బోఁడయ్యె. వెంటఁజనిరి యనఁ దానిని నేకవచనక్రియగా మార్చి యిటఁ గ్రియగాఁ జేసికొనునది- కించిద్దూరము వెంటఁ బోయె నని. ఇంతవఱకుఁ బరత్వసౌలభ్యములను గుణములను జెప్పి యిఁక వాత్సల్యసౌశీల్యములను జెప్పుచున్నాఁడు.

ధర్మధీనిరతుంగుఁ=ధర్మబుద్ధియందు మిగులనాసక్తుఁడగు శ్రీరామచంద్రుఁడు- ఆశ్రితులయెడ వాత్సల్యసౌశీల్యములను ధర్మము-పిత్రాజ్ఞాపరిపాలనాధర్మము.

గంగాతీరమును డాసి - గంగయొద్దకు సమీపించి.

తాత్పర్యము.

రాముని విడిచియుండఁజాలక సహింపరాని విరోగతాపముచేఁ దపించు యయోధ్యాపురవాసులు శ్రీరామచంద్రుఁడు రావలదు రావల దని వారించు చున్నను వినక యాయనవెంబడి చాలదూరము పోయిరి. తండ్రికూడఁ గొంచెముదూరముపోయెను. ధర్మబుద్ధియం దత్యంతాసక్తిగల శ్రీరామచంద్రమూర్తి గంగానదితీరముచేరి (ముందుపద్యముతో నన్వయము).

తే॥ శృంగిబేరపురంబును ♦ జేరి యచట, నాత్మమిత్రుని గుహు నిషాదాధిపతిని
జూచి సెలవిచ్చెఁబొమ్మని♦సూతునకును,గుహుఁడుదాఁటించెవారిము♦గ్గురను గంగ.
౧౦౫.

శృంగిబేరపురంబును -- శృంగమునకలది శృంగి-బింక. బేరము = (కృత్రిమమైన) యాకారమునగలది శృంగిబేరము - ఆపక్కణమునున్నబోయలు అడవిబింకలను వంచించి చంపుటకై యాయాకారములువైపుల బింకలవలె నాకారములు చేసియుండిరి. ఆప్రాంతపు టడవులుండు నడవిబింక లామోస మెఱుంగక తమజాతిబింకలేకదా యని సమీపింపంగా వారు చంపుదురు అంతట క్రూరపట్టసమయ్యున భక్తనివాసముగావున ఒప్పినగు గంగాతీరమున డాసియను టతో సంతుష్టిలేక శృంగిబేరపురంబు జేరి యని చెప్పెను.పవిత్రస్థలముకన్నను బరమభక్తనివాసస్థానముగదా యుత్కృష్టము. ఈ యర్థమునే భాగవతాగ్రగణ్యులగు వేదాంతాచార్యులు లోనుగువారు 'సా కాశీతి న చాకశీతి' యని చెప్పిరి. ఊరిలక్షణము చెప్పి యందలి ప్రజలయు, నధిపతియులక్షణము చెప్పుచున్నాడు.

నిషాదాధిపతిని = బోయలకుఁ బ్రభుడైనవానిని - బోయలే క్రూరులు - ప్రాణిహింసకులు. అట్టివారిని నణఁచి లోపలుచుకొనియుండువాఁ డెంతటి కఠిన చిత్తుఁడుగా నుండవలయును.

ఆత్మమిత్రుని = అట్టి ప్రాణస్నేహితుని - ఆత్మవలెఁ బ్రియమైనవానిని. గుహుని = పరులను నంచించు స్వభావముగల యీతనిని, జాతిని, నడతను, గుణమునను, గులమునను నీచుఁడైయున్నను భగవద్భక్తి గలవాఁడుకావున నామాత్రముననే యాదరింపఁదగినవాఁ డయ్యెను.

"ద్వి॥ ఎవ్వారు భక్తన నెన్నలమి భజతు, రివ్వార లుండ్రునాయందు, నేవారి, యందు నసింతు దురాచారుఁడైన, నందక యితరులయంఘ్రి భక్తి, నన్నెభజించు మానవుఁ డెవ్వఁడైన, నెన్నంగ సాధువే యని జగతి...

తొలిజన్మమున జేయు పాపంబుకతన, వెలదులు కోమట్లు వృషలులుగాగ, జనియించినట్లు యేజనులైనఁగాని, నను నాశ్రయించి యనంతమూ గతిని, బొందుచునున్నారు. ..." ద్వి. భ. గీ. ౯ అధ్యా.

"అదిగాక యఖలపాపాత్ములకన్న, నధికపాపాత్ముండ వగుదువేనియును, దరియింపఁగలవు పృథాసుత సకల, దురితంబు జ్ఞానమ్ర తోపునావ.. "
ద్వి. భ. గీ. ౮ అధ్యా.

ఇక్కడ జ్ఞానమనఁగా నధికభక్తి యని శాండిల్యమతము తక్కిన దోషము లెన్నియున్నను నిజమైన భక్తుఁడు కావున సాధు వనియే రాముఁ డాయన యున్నచోటికిఁ బోయెను. దీనివలన భగవంతుని మనము పెదకుచుఁ బోవలసిన పని లేదనియుఁ బండు మనచేతిలోనున్న బాలుఁడు చేరవచ్చునట్లు భక్తి మన యందుండిన భగవంతుఁడే మనల వెదకికొనుచు వచ్చుననియు నేర్పడుచున్నది.

అంతియకాదు - ఇంతియకాదు - రాముఁడు శృంగిబేరపురముఁ జేరవచ్చినవార్త తెలియఁగానే పరువున వచ్చి గుహుఁడు రాముని గౌఁగిలించుకొనెనట. (అయోధ్య-౧౩౦శ-౧౩౬-౧౩౭ పద్యములు చూడుఁడు) దీనివలన భగవంతుఁడు భక్తుల కెట్టిచనవు స్వాతంత్ర్యము నిచ్చునో తెలియుఁడు. జీవాత్మ పరమాత్మలు పరమస్నేహముఁ బరిస్పురింపఁగనము చేయుచోఁ గలుగు నానందాతిశయమున మైమఱచుఁ బు ముక్తి యని శంకరాచార్యులవారి యభిప్రాయ మని కోకిలేశ్వరశాస్త్రిగారు వ్రాసిరి. హనుమంతుని శ్రీరాముఁడు కౌఁగిలించుకొనెను. (యుద్ధ-౧౩-౧౪ పద్యములు) సుగ్రీవుఁడు శ్రీరాముని గౌఁగిలించుకొనెను. తారతమ్య మరయుఁడు.

గుహునిఁ జూచి రాముఁడు సూతునకు సెలవిచ్చెను. సూతుఁ డనఁగా సుపర్యాప్తా నితి సూతః-షూ ప్రేరణే గుణ్ణములతో నొలువరాఁడు. గుహతి గోపాయతీతి గుహ రక్షించుకొనువాఁడు. గుహూ సంవరణే. ఆత్మజ్ఞానముచే భగవత్సాంకర్యుఁడై రక్షించుకొనువాఁడు. ఇట్టివాఁడు దొరికినపుడు పశువులఁ దోలుకొనువాఁడు త్యాజ్యుఁడేకదా. తానై రాముని గౌఁగిలించుస్వాతంత్ర్యము గుహునికిఁ గలిగెఁగాని సుమంత్రునికి లేదయ్యెఁగదా. సుమంత్రుఁ డనఁగా మంచియాలోచనగలవాఁడు. అనఁగా జ్ఞాని. గుహుఁడో భక్తిపరవశుఁడు కావుననే యాత్మమిత్రుఁ డని చెప్పఁబడెను. "జ్ఞానీత్వాత్మైవ మే మతమ్. జ్ఞానీతుపరమైకాంతి" యని జ్ఞాని యనఁగా పరమైకాంతియగు పరిపుభక్తుఁడు. భగవంతుఁడు భక్తజనపక్షపాతి. దీనివలన జ్ఞానికంటె భక్తుఁడే భగవంతునకుఁ బ్రియతముఁ డని యేర్పడుచున్నది.

చూచి = రాముఁడు తాను గొప్పవాఁ డనియు గుహుఁడు నిచుఁ డనియు భేదములేక యేకీభవించియుండె నిషాదాధిపతిని జూచి యనుట వలన శ్రీరాముని సౌశీల్యగుణము సూచింపఁబడెను. గొప్పవాఁడు తక్కువవానితో భేదములేక కలసిమెలసియుండుట సౌశీల్యము. ఇదియే యనన్యభావము. దీనివలన గొప్పవారు జాతులతోఁ జోతులతో జూదరులతో దురాచారులతో నీచగుణులతో స్నేహము చేయవలయు నని తాత్పర్యముగాదు. కులమున నీచుఁడైనను గుణమున భగవద్భక్తియం దుత్తముఁడై యుండవలయును. గుణహీనుఁడు భక్తిహీనుఁ డగుత్తమకులములోఁ బుట్టినను స్నేహపాత్రుఁడు గాఁడు. నట వీట గాయక వేశ్యాసహవాసముచేయు రాజునందు సౌశీల్యము గల దనరాదు. నిషాదాధిపతి యనుటవలన గుహుఁడు మిక్కిలి నీచుఁడనియు, ధర్మధీనిరతుఁ డనుటవలన రాముఁడు మహాత్ముఁ డనియుఁ, జూచి యన పదమువలన భేదములేక స్నేహించుటయు, ధర్మధీనిరతుఁ డనుటవలన నిట్టి

స్నేహము ధర్మయుక్తమైనదే యనియుఁ జెప్పఁబడెను. వాత్సల్యము = దోష మున్నను దానియందును బ్రేమగలబుద్ధి.

సూతునకును = సుమంత్రునకును. వంశపరంపరగా వచ్చినవాఁడును మిగుల నాప్తుఁడును నౌటచే వదలుట యసాధ్యకార్య మని 'ను'కారి తాత్పర్యము.

పొమ్మని సెలవిచ్చెను = అప్పుడు పుట్టినదూడ్మఁగల ప్రేమాతిశయముచే ముందటి యెడనూడను వదలుగోవునలె గుహునిఁ జూచి సుమంత్రుని వదలెను. దీనివలన సూతునియం దుండుప్రేమకంటె గుహునియందు వాత్సల్యము మెండని సూచితము.

గుహుఁడు వారిమువ్వురను గంగ దాఁటించెను = సీతారామలక్ష్మణులను ముగ్గురను దాఁటించెను. ణిజంచెము కావున ద్విక్రియకము.

గుహుఁడు వారిని మువ్వురను నావపైఁ నెక్కించి యిం[illegible]కర్యము లభించెఁ గదా యనసంతోషముతోఁ దాను సొంతముగా నావ నడిపి గంగను దాఁటించెనుగాని తాను రాజ సనగర్వముతో నెవనినో యొక్కని నావ తోలుకొనిపోయి వీరి నావలియొడ్డున విడిచి రారా యని చెప్పలేదు. మఱియొకఁడు నడపుచుండఁ దానూరికి కూర్చుండును లేదు. లొల్లుండిన దాఁటింపఁ బోనె నని కవి చెప్పయుండును. భగవత్సేనయం దుంటిలి నియమించి తా నూరికి కూర్చుండరాదు.

తాత్పర్యము.

శృంగిబేరపురమును జేరి యచట నుండు బోయనాయకుని గుహుఁడను నాత్మమిత్రునిఁ జూచి సారథితో "సుమంత్రా! యిక నీ వూరికిఁ బొ" మ్మని సెలవిచ్చి పంపెను. అవల గుహుఁడు వారి మువ్వురను గంగ దాఁటించెను.

ఉ॥ రాజకుమారులున్ జనకరాజకుమారియుఁ గానకాసఁ బ
రోజను గాల్నడం జని, ఒహూదికసింధులు దాఁటి, యాభరి
ద్వాజునిశాసనంబున సుపర్వినికాశులు చిత్రకూటమున్
రాజులువేడ్కఁ జేరి, తమి గ్రాలఁగ నుండిరి పర్ణశాలలోనన్. ౧౦౬

రాజకుమారులున్ జనకరాజకుమారియున్ = మువ్వురిపేర్లుమాత్రమే చెప్పుటచే గంగ దాఁటించి గుహుఁడు మరల తనయూరికి నెచ్చెనని తెలియనయ్యెను. కానకాన = అడవి వెంబడిగల యడవియందున - వీప్స. క్రొత్తక్రొత్త యడవులందు సంతోషముతోఁ బోయినియుఁ, బోవునపుడు అడవులలోనే పోయిరిగాని తండ్రియాజ్ఞ మీఱినట్లగునని యూళ్ళలోనికిఁ బోలేదనియు సూచితము. అడవివెంట నడవి దాఁటిపోయి రనుటచే నేయడవియందును విశ్రమింపలే దని యర్థము.

పేరోజను = మిక్కిలి సంతోషముతో - విలాసముగా. సంస్కృతమున 'తే వనేన వనం గత్వా' యని యున్నది. తే + వనేన వనమ్ = వారు అడవివెంబడి యడవిని అని యొకయర్థము. తేవనేన + వనం = క్రీడవలె నడవికిఁ బోయి యని యొకయర్థము. ఈశ్లేషము తెనుఁగునఁ గుదరదు. కావున రెండర్థములు పేరోజను కానకానఁ అని ప్రత్యేకముగ వ్రాయఁబడెను.

చని = అనాయాసముగఁ బోయి - రాజకుమారులును జనకరాజకుమారి యును అనుచో అగర్భశ్రీమంతులు సుకుమారులు నైన మహారాజపుత్రు లడ విలోఁ గాలినడక సంచరించుటయే ప్రయాసముతోఁగూడిన కార్యము. ఒకవేళ రాజకుమారు లడవులందు వేఁటకై తిరుగువారేకదా యని సప్పుడు వాహన ములు పరిచారకులు పాదచారులు లోనైన సన్నియుండును. ఇప్పు డివన్నియు లేవు. మగవారుకావున వా ట్లో సహించిరిసీను మహారాజపుత్రికయైన సీతా దేవియును నట్లులే కాల్నడ నడవులందు సంతోషముతో సంచరించెనఁట. వ్రత పరిపాలనకార్యమునకై పోవువారు గనుక వారి కది సంతోషకార్యముగాఁ దోఁచెను గాని కష్టకార్యముగఁ దోఁచినది కాదు. సత్యవాక్యపరిపాలన వ్రతము వెనకనుండి ప్రోయఁగా ఆశ్రితరక్షణకార్యము ముందునకు లాగుచు న్నది అని సముచ్చయార్థము.

బహూదకసింధులు = విశాలముగను లోతుగను నీరుగల గంగానదిని. నదులలో గంగ ప్రధాన మని యెంచి వానిని ప్రత్యేక నామముతోఁ జెప్పక సింధువు లని సామాన్య నామముతో జెప్పెను.

(2) సింధులు = యమునానది - గంగానదీతరణము పూర్వపద్యమునఁజెప్ప బడినది. సింధులు = ఇది జాతివాచకపదము బహువచనాంతమైనది. 'జాత్యా ఖ్యాయా మేక స్మిన్బహువచన మన్యతరస్యా' మ్మని పాణినిసూత్రము. (3) పూజా ర్థంబున బహువచనము - రాములు, వాల్మీకులన్నట్లు. దీనిఁపాశ్చాత్య అను నట్లు అవయవబహుత్వముచే బహువచనము. సింధులు = గంగాయమునలు గాక మందాకిని యని చిత్రకూట పర్వతసమీపంబున నొకనది గలదు. సాక ల్యార్థమై యది యిచ్చటనే చెప్పఁబడినది.

గంగాయమునల దాఁటిగదా యడవులనెంటబోయిరి. అడవులలోఁబోయి యీవల నదులు దాఁటి రని చెప్పుటసరియా యని సందేహింపరాదు. "అగ్ని హోత్రం జుహోతి - యవాగూం పచతి" యని వేదమునఁ గ్రమముగ రెండు వాక్యములు గలవు. అందు యవాగూపాకానంతరము అగ్నిహోత్రహోమము. కావున నర్థక్రమముగా 'యవాగూం పచతి - అగ్నిహోత్రం జుహోతి' యని

యచ్చట మార్చుకొందురు. "వాఁడు గుఱికపెట్టి నిద్రపోయెను" నిద్రపోయిన తరువాత గుఱికవచ్చుగాని మేలుకొనియుండఁగా రాదుగదా. అట్లన్నను గుఱిక ముందు చెప్పఁబడుము. అట్లు ఇచ్చటను ఒహూ కసింధులు దాఁటఁదాఁటి కానకానఁ బోగోజు గాల్నడం జనిచని యని యథాక్రమముగా మార్చుకొనవల యును. లేదా చని = చనఁగలిగి యని భవిష్యత్కాలము ఇట నన్వయము. ముఖం వ్యాదాయ స్వపితి - నోరు తెఱచుకొని నిద్రించుచున్నాఁడన్నట్లు.

భరద్వాజుని శాసనంబున = భరద్వాజమహర్షి యాజ్ఞచేత. ఈయన యాశ్రమము ప్రయాగయొద్ద నున్నది. (1)'ఏషఏవ బిభర్తీవ భరద్వాజ' ప్ర వైవాజ: తాపస ఏభర్తియద్బిభర్తితస్మాద్భరద్వాజఇత్యాచక్షతే'యనిబ్రుగ్వేదాలాణ్యకము చెప్పలాగున భరద్వాజుఁడు - ప్రజాసంరక్షణమే స్వభావముగాఁ గలవాఁడని వ్యుత్పత్తి. (2) వాజము = రేతస్సు - వాజీకరణము ఇత్యాదులంచు వాజ శబ్దమున్నకు రేత స్సని యర్థము దానిని స్థలనముగానీక భరించువాఁడు భర ద్వాజుఁడు - అస్ఖలితనిత్యబ్రహ్మచారి యని యర్థము 'భరద్వాజోహవై త్రిభి రాయద్భి ర్బ్రహ్మచర్య మువాస' యని శ్రుతి. (3) చిత్రకూటమును = అశ్చర్య కరమైన శిఖరము కలది యని వ్యుత్పత్తి.

భగవంతుఁడు విశ్వాసది దాఁటి ప్రకృతిమండలముసకువచ్చినట్లు రాముఁడు గంగాసది దాఁటి చిత్రకూటముఁ జేరెను. చిత్రకూటము - ప్రకృతి- ఈయర్థము వేఱొకచో విస్తరింపఁబడును.

రాఁబోవేళ్కును జేరి = ప్రస్ఫుటమైన సంతోషముతోఁ జేరి. తాము సౌఖ్య ముగా నుండనుకూలముగా స్థలజలరామణీయకముగల యీపర్ణశాలము దొరకెఁ గదాయని సంతోషము (2) చిత్రకూటము చండకారణ్యములోనిదే కావున దండ్రియాజ్ఞప్రకారము దండక చేరితిమిగదాయని సంతోషము (3) అవతార ప్రయోజనమును నిర్వహింపఁగల ప్రదేశమునకు వచ్చి చేరితిమిగదా యని సంతోషము.

పర్ణశాలలోన్ = లక్ష్మణుఁడు కట్టిన యాకులగుడిసెయందు. సుపర్వనికాశులు = దేవతలతో సమానులు - లక్ష్మీనారాయణులతో సీతారాములును, నాకముక్తునితో లక్ష్మణుఁడును సమాను లని భావము. సుపర్వులతో సమాన లని విగ్రహము నిభసంకాశాది శబ్దములకు నిట్లే గ్రహించుసది ' ఈయుప మానముపలన దుఃఖమేలేక యచ్చట సదా సమాచిత్తస్థితో రమించు చుండి రనుట వ్యంగ్యార్థము. సీతారాములు పుష్పాహరణాదులచేత రమింపచుచుండిరి. 'కలికి యీచిత్రకూటనగరంబునందుఁ, జారుమానసవాక్కాయ

సంయతములు, వివిధభోనంబు లెల్లను వేర్వేగసి, కొనుచుం గ్రీడింతువే నన్నుఁ గూడి ప్రీతి.' అయో. ౨౦౫౩ ప. అని రాముఁడు సీతతోఁ జెప్పిన ఇట్టి క్రీడలచే భార్యాభర్తలు రమింపఁగా లక్ష్మణుఁడో వారికిరువురకుఁ గైంకర్యముచేయుచు నిట్టి యవిచ్ఛిన్న సేవ లభించెఁగదా యని సంతోషించెను.

'ఉ॥ పంకులు గడ్డలుఁ దనవనివాసు ని గ్రామ మగాఁగ మెక్కు వే।ఱొండు నెవైన దెచ్చెదఁగ, నర్విజ నీవుఁ గూడి యడుచుఁ। గొండలలోల నిద్దురఁ గూరియ యున్నను మేలుకొన్నఁ గో।దండధరుండన్నై మెలఁగుదాలిచి సర్వము నేఁ తీర్చెదన్॥' అనికదా లక్ష్మణుఁడు చెప్పెను. ఇట్టి లాంఁగహేతువు వేఱైనను ఆనందమూర్తము నిరతిశయమై యొక్కటేవిధము యుండెను మోక్షదశయందు ముక్తుఁడు లక్ష్మీనారాయణులకైంకర్యముచే నానందించుటను, నాకైంకర్యముచే లక్ష్మీనారాయణు లానందించుటను నానందభేదములేదుగదా. "పరమం సామ్యముపైతి - నిగమాత్ర సాధ్యలింగాచ్చ" యని శ్రుతి బ్రహ్మసూత్రములు. పరమపదమందు నానందమనుభవంచుటకై భగవంతుని యానందమునకుఁ గొఱంతలేదు. ఆయనతోడ బరమసామ్యముఁ గాంచిన ముక్తుని యానందమునకుఁ గొఱంత లేదు

సుపర్వనికాశు లనుపదమునందలి యుపమాలంకారముచేఁ దనకేయొకయర్థము ధ్వనించుచున్నది. అది యేమియనఁగా - స్వస్వరూప, పరస్వరూప రూపాయ స్వరూపములనెఱిఁగి తద్భాలంబున భగవంతునియందు స్వరూపమును భక్తిగల పురుషుని భగవంతుఁడు కరుణించి లక్ష్మీదేవికిఁ జేసినట్లు వానియొద్దకేతెంచి వానిని దివ్యవిమాన మెక్కించుకొని యితిహాసాకులచే సత్కారము చేయించి విరజానదిని దాఁటి తిలకాంతారమునఁ జెంది యమానవపురుషునిచే ననుమతి యిప్పించి దివ్యలోకమగు వైకుంఠమునకుఁ జని యట మహామణిమంటపమునఁ దానునుదేవియు సింహాసనాసీనులై వాఁడు సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును జేయుపరిచర్యలనంగీకరించియు నందించుచుఁ దన్మూలమున నతనికిఁ దమతో సమానానందము నిచ్చుచు నట యానత్కాల ముండు ననుసంధము సూచితము.

రాజకుమారులు రాజకుమారి యరణ్యమునెంబడి యరణ్యము తిరిగి యనేక నదులన్ని దాటి భరద్వాజుని శాసనంబున సుపర్వనికాశులు చిత్రకూటముఁ జేరి రమటచే భగవదంశమైన జీవు లొక జన్మము నెంబడి వేఱొకజన్మమెత్తి యగాధసంసారములను దరించి కడపట గురుబోధచే దేవస్వరూపము నొంది (యప్రాకృతదివ్యశరీరము) ముక్తిపదము చేరుదు రని ధ్వని.

తమిగ్రాలఁగ నుండిరి = సంతోష మతిశయించి ప్రకాశింపఁగా నుండిరి. దీని వలన ముప్పురకు సంపూర్ణ సమాన పరమానందము చెప్పఁబడెను. ఆఁకలి

గొనిన భాగ్యవంతుఁడు పంచభక్ష్యపరమాన్నములు భుజించిన నెట్టి సంతుష్టి గలుగునో యంతటి యట్టి సంతుష్టియే యాఁకటివేళ సంకటి తిని మంచినీళ్లు ద్రావిన వేదవానికిని గలుగును. సంతోషము, దుఃఖము నిచ్చుశక్తి పదార్థములందు లేదు. అవి మనోవ్యాపారములు. దూరయాత్రపోయిన కుఱ్ఱవాఁడు చేరవచ్చినపుడు తల్లిదండ్రుల కెట్టి సంతోషమో యట్టి సంతోషమే జీవుఁడు తమ్ముఁ జేరవచ్చినపుడు లక్ష్మీనారాయణులకుఁ గలుగును. పితృభక్తిగల యాపుత్రుని కెట్టి సంతోషమో వారిని జేరఁబోయిన జీవునకుఁ గలుగును. 'ప్రమోదము తుల్యములేదు వాసి.' (౨) అయోధ్యయం దెట్టిసౌఖ్య మనుభవించుచుండిరో యట్టిసౌఖ్యమే చిత్రకూటమందును ననుభవించుచుండుటచే నయోధ్య విడిచి వచ్చిన దుఃఖము వా రెఱుఁగఁరి.

శా॥ నానాపక్షిమృగాకులంబు సుమనోనవ్యద్రుమభ్రాజితం
బై నాగేంద్రమృగాగనాదితమునై హారిద్రతీరాభ్యమా
కానక్ పూల్యవతీతటంబునను జోకన్ రామకీరాఘవుల్
సానందంబుగఁ గ్రీడసల్పిరి ప్రవాసాయాస సంవిస్మృతిన్. అయో. ౧౪౮-౭.

అనిముందు చెప్పఁబడును. (౨) చిత్రకూటముందు మిగుల సంతోషముతో నుండి రనుటచే నయోధ్యయందు వారి కింత సంతోషము లేదని వ్యంగ్యము.

ఒక గొప్పకార్యము చేయఁదలంపుగలవాఁడు ఆ కార్యమును జేయఁబూని చేయునపుడుగలసంతోషము సోమరిగా నున్నప్పుడు కలుగదు. రావణవధాదిక మైన ఘనకార్యము ముందుండఁగా నది చేయుటయందుఁ బ్రనిర్దింపక యయోధ్యయం దుండుట రాముసకు సంతోషకరము గాదు.

తాత్పర్యము.

ఇట్లు రాజకుమారుఁ డిరువురు రాజకుమారి సీతయు మువ్వురు గంగానదిని యడవిదాఁటి యడవి వసిసగ దాఁటిపోయి భరద్వాజునిశాసనముప్రకారము చిత్రకూటపర్వతముఁ జేరి యచ్చటఁ బర్ణశాల నిర్మించుకొని యథాసుఖముగ నుండిరి.

కం॥ పుత్రకులు చిత్రకూటధ,రిత్రీధరవాసు లయినఁ ♦ ప్రేమభరమునం
బుత్రస్నేహ విలపించుచు, ధాత్రీపతి చనియె నమరధామముఁ జేరన్. ౧౦౭

ఇట్లు భగవంతునియందు లక్ష్మణునికింగల దాస్యాభిలాష వివరించి యిఁక భరతునకుఁగల పారతంత్ర్యమును దెలుపుటకై యుపోద్ఘాతముగఁ గొంత చెప్పుచున్నాఁడు.

పుత్రకులు = రామలక్ష్మణులు. స్వార్థక కప్రత్యయము.

చిత్రకూటధరిత్రీధరవాసులయినన్ = చిత్రకూటపర్వతమున నివసించు వారుకాఁగా.

ధాత్రీపతి = దశరథమహారాజు.

ప్రేమభరమునన్ = ప్రేమాతిశయముచే. నలుగురు కుమారులలోను రాముని యందు దశరథునకుఁ బ్రేమమెం డని భావము. "వారలలో జనకునకున్, శ్రీరాముఁడు కేతురీతిఁ బ్రియుఁ డయ్యెఁ గడున్." — భాల. సి ౩౬ ప

పుత్త్రున్నన్ వీలపించుచున్ = శ్రీరాముఁడు కనఁబడకపోయెనే యని దుఃఖముతో కడు బాధనొంది యూరకనిఁ గూర్చి హారామ! హాపుత్రా! యని రోదనముచేయుచు. అమరధామముఁ జేరం జనియెన్ = స్వర్గముఁ జెందెను . మరణించెనని భావము.

తాత్పర్యము .

అచ్చట నయోధ్యాపురంబునఁ దనకుమారులు చిత్రకూటపర్వతముఁ జేరఁగా శ్రీరామునంతఁగల ప్రేమాతిశయముచే రామా రామా యని యేడ్చి యేడ్చి దశరథుఁడు మరణించెను.

కం॥ జనకుం డీల్లుట రాజ్యం, బునకు వసిష్ఠాదివిప్రముఖ్యులు దన్నం
బనిపూని వేఁడ భరతుఁడు, గొనఁ డయ్యె న్వారిమాటఁ గొనసాగింపన్. ౧౦౪

జనకుం డీల్లుటన్ = తండ్రిచచ్చుటచేత . పరమపురుషుఁడగు రామునకుఁ గన్నతండ్రియయ్యు వైకుంఠమును జేరక యశ్వించిత్సుకృతము చేసినవారి కంత అకు సాధారణమై నశ్వరమైన స్వర్గమును బొందుట యొకపెద్దకాదని యలత్య్ భావముతో నీల్లుట యని చెప్పఁబడెను.

వసిష్ఠాది విప్రముఖ్యులు = వసిష్ఠుఁడు మొదలుగాఁగల బ్రాహ్మణశ్రేష్ఠులు.

తన్నన్ = భరతుని. రాజ్యమున్నన్ = రాజ్యమేలుటన్ . ని బూనన్ వేఁడన్ = పెద్దప్రయత్నము వహించుటకుఁ బ్రార్థింపఁగా.

భరతుఁడు = "భరత ఇతి రాజ్యస్య భరణాత్," పిన్నవాఁడగుటచే రాజ్యప్రాప్తికి వలను గలుగకున్నను రాజ్యమును భరించునని యెఱిఁగి వసిష్ఠుఁడతనికి భరతుఁడని పేరుపెట్టెను. భరతుఁడు = రాజ్యభరమును వహించుటయందు సమర్థుఁడయ్యెను.

వారిమాటఁ గొనసాగింపఁ గొనఁడయ్యెను = వసిష్ఠాదులమాటను సాఁగవేర్పు నంగీకరింపలేదు. తనకు రాజ్య మేలుటకు శక్తియున్నను సర్వజ్యేష్ఠుఁడు రాముఁడున్నప్పుడు తా నేలుట స్వరూపవిరుద్ధ (పారతంత్ర్యవిరోధము) మగుట నంగీకరింపలే దనుట భరతుఁడను పదమువలన గ్రహింపఁదగియున్నది.

కం॥ పుట్టియు దశరథునకు నే, నెట్టులు హరియింతురాజ్య మీరాజ్యంబున్
అట్టులె నేనును రాముని, విట్టగుటన నీవచెప్పువిూధర్మగతిన్.అయోధ్యకాం. .

అని భరతుఁడు ముందుచెప్పును.

ప్రశ్న - త్రిశంకుఁడు చెప్పినట్లు (బాల ౧౯౮) సూర్యవంశపురాజులకుఁ బురోహితుఁడైన వసిష్ఠుఁడే గతి చిక్కు దైవ మైయుండ రాజాజ్ఞననుసరించి యాయన బోధించుదాని నెట్లు భరతుఁడు తిరస్కరించెను? ఇది గురువాక్యము మీఱినట్లుగాదా?

సమాధానము - రాజు చెప్పుమాటను వసిష్ఠుఁడే చెప్పినేకాని పెద్దవాఁడుండఁ జిన్నవాఁడు రాజ్య మేలుట యన్యాయ మని యాయనకుఁ దెలియక పోలేదు. ఇఁక భరతుఁడో భగవత్పరతంత్రుఁడు తన్నుఁ గన్నదేహమును దన సర్వస్వమును శ్రీరామునకే తత్పూర్వమే సమర్పణము చేసినవాఁడు. అట్టి దాని మరల గ్రహించుట దత్తాపహారదోషప్రాప్తికిఁ గారణమగుగ. అది పార తంత్ర్యమునకు విరోధము. దానివలన స్వరూపహాని గలుగుగ. ఇట్టి యాత్మ హత్యవంటి ఘోరకార్యమున నెవరు చెప్పినను జేయరాదు. తనమాట విన లే దని వసిష్ఠుఁడు కోపించిన శాప మియ్యఁగలఁడేకాని యాత్మహాని గూర్పలేఁడుకదా. ఆయనమాట వినినఁ గలుగు స్వరూపహానినుండి యాయన తప్పింపఁగలఁడా? అట్టశక్తిలేక యకార్యమున జేయు మని ప్రేరించువా రెవ్వ రైనను వారిమాట వినరాదు. ఈ కారణముచేతనేకదా ప్రహ్లాదుఁడు తండ్రి మాట వినఁడయ్యెను. ఁంతకు వసిష్ఠుఁడు వేఱెనేకాని శాసింపలేదు.

వారిమాట = నారిబోధమునక యాజ్ఞయనక 'మాట' యని చులకనగాఁ జెప్పుట వారిమాటయందు గౌరవబుద్ధి లేకుండుటచేతనే

తాత్పర్యము.

తండ్రిమరణించుటచేను రాజ్యార్హుఁడైన జ్యేష్ఠపుత్రుఁడరణ్యములందుండుట చేతను రాజ్యమరాజకమగునని తలఁచి దశరథునభిప్రాయము పురస్కరించు కొని వసిష్ఠుఁడు మొదలగువారు రాజ్యభారము వహింప భరతుని ప్రార్థించిరి కాని వారిమాట నాయన నెఱవేర్ప నంగీకరింపఁడయ్యె.

సీ॥ అస్మహాబలుఁడు ని♦జాగ్రజాఘ్రిప్రసా, దార్థియై వసమున ♦ కరిగి రాము
నసఘు మహాత్మ య♦థార్థపరాక్రము, నార్యభావంబున ♦ నర్థి వేఁడె
నన్న ! ధర్మజ్ఞుండ ♦ నైననీవే రాజు, గానండవే యనఁ ♦ గరుణఁ జూచి
రాముండు త్యాగాభి♦రాముండు సుముఖతో, ద్దాముండు సద్యశో♦ధాముఁడయ్యు
తే॥ దండ్రియాదేశమును మదిఁ ♦ దలఁచి రాజ్య, పాలనం బొల్ల కతనికిఁ ♦ బావ లిచ్చి
తనకుమాఱుగఁ, బొమ్మంచుఁ♦దమిచెప్పి,పంచెనతని నయోధ్యకు ♦భరతుఁడంత.

అమ్మహాబలుఁడు = (1) రాజ్యమేలుటకుఁ గావలసిన బలముగలవాఁడు. (2) కామక్రోధాదులగు సరిషడ్వర్గంబులను జయించు శక్తిగలవాఁడు. (3) చతురంగబలముతోడి గొప్పసైన్యము గలవాఁడు

నేఁతోడఁ బోవుటకుఁ గారణమేమనఁగా—(1) భరతుఁ డొంటిగఁ బోయిన నితఁ డొక్కఁడే ప్రార్థింపవచ్చినాఁడు. ఇక్ష్వాకువంశవర్ధనుఁడైన నేను రాజగుట యిష్టములేదేమో యని రాముఁడు తలఁచునేమో యని యొక సందేహము. (2) వీఁడు రాజ్యమును గ్రహించుటకుముందు మర్యాదకొఱకు నన్నుఁ జూడ వచ్చి యేల వచ్చితివి నీవని నే నడుగ నీకు రాజ్యమిచ్చుటకు వచ్చితి నని యుపచారవాక్యము చెప్పుచున్నాఁడే కాని నిర్వంచనముగా వీని కీ యభిప్రాయము గలదా యని తన నడవడినే సందేహించు నేమో యనునది రెండవ సందేహము. (3) తనమాట లక్ష్యము చేయకున్నను నింకఱు చెప్పిన వినకుండునాయనగాఁ. (4) లోకులు తా నబొమ్మార్థికబుద్ధితో శ్రీరామునిఁ బిలువలేఁడని సందేహించు నేమో - వారే సాక్షులుగానుండిన మేలని. (5) తాను సేన మంథర తప్పుఁ గన కనుకూలురు పట్టంబుఁ గట్టి రని యండఱు రామున కనుకూలుఁగాఁ యని లోకుఁ డెలియుటకు. సి గ్రహించిప్రసాదార్థియై, నిజాగ్రజ = తనయన్నగారియొక్క, అంఘ్రి = పాదము, అంఘ్రిశబ్ద మిచ్చటఁ బూజ్యార్థకము. 'పూజ్యేతు పాదనామాంక' యని యమరశేషమునఁ జెప్పఁబడి నట్లు పాదశబ్దము మాత్రము పూజ్యవాచకమై కనఁబడినను 'అస్మత్ పితృ చరణా' యని పూజ్యార్థికప్రయోగమునుబట్టి వాడి ప్రయోగము లన్నియుఁ బూజ్యవాచకములు. పూజ్యుఁడైన తనయన్నగారి యను బ్రార్థించువాఁడై (2) రాముని పాదంబులదయను సంపాదించువాఁడయి దయచేయువాఁడు రాముఁడే యయ్యును రామపాదంబులదయ నను టశేషభూతులవ్యవహారంబు. ఆత్మనై చ్యానుసంధానము. దేవరవారిపాదంబుల నర్పింపవచ్చితి మనఁగా భృత్యులు గొప్పవారిఁగూర్చి చెప్పుట వాడుక. నడిచిరావలసినవి పాదములే కావున వానిదయ సంపాదించుకొనుట యవశ్యకార్యము.

వనమునకరిగి = అడవికిఁబోయి. రామునిక భరతునియందుఁ గోపము లేదు. భరతుఁడు దానికై ప్రార్థించుటయు నక్కఱలేదు. అయినను దశరథుఁడు రాజ్యం బును భరతుని కిచ్చెఁగదా యన్న తలంపుమార్చుటకై పోఁడఁబోయె నని భావము.

ఉ॥ చెప్పితి బుద్ధి తల్లికని చెన్నఁటి రీతిని నాకు దత్తమై
విప్పగు భాగ్యయుక్తపృథివీస్థలి మీకు నొసంగువాఁడనై
యిప్పనిఁబూనివచ్చితి నహీనగుణాఢ్య యకంటకంబునో
నిప్పుడమిం గ్రహించి యవనీశ్వరనన్నఁ గృతార్థుఁజేయవే. అయో ౩౩౬-౫.

అని భరతుఁడు చెప్పును.

అసఘుఁ = ద్వేషాదిదోషములు లేనివానిని - తుచ్ఛరాజ్యము నిమిత్తమై న న్నడవులపాలు సేసెగదా యని ద్వేషము, క్రోధము లేనివానిని.

మహోత్సుఁ = గొప్పమనస్సుగలవానిని, ప్రార్థిన యర్థంబిలకయే స్వయముగానే దయఁదలఁచువానిని.

యథార్థపరాక్రముఁ = యథార్థశబ్దము భూపప్రధానము - యాథార్థ్య = సత్యమునందు, పరాక్రముఁ = భగ్నశములేనివానిని - రాముని.

ఆర్యభావంబునఁ = మంచితనముతో - సాధుభావముతో,

అర్థిఁ = ఎటులైన శ్రీరామచంద్రమూర్తిఁ బట్టాభిషేకము చేయవలయునను కోరికతో. వేఁడెఁ = ప్రార్థించెను. ఏమని వేఁడెను?

ధర్మజ్ఞుండవైన = జ్యేష్ఠుఁడే రాజ్యాధికారి, జ్యేష్ఠుఁడుండ ననిష్ఠుఁడు రాజ్య భరమున కనర్హుఁడను ధర్మమునెఱిగినవాఁడవైన.

నీవే రాజుగా నుండవే యిన్ = నీవుతప్ప వేఱొకఁడు రాజు కాఁగూడదని. ప్రార్థింపఁగా = శరణాగతిచేయఁగా. శరణాగతి = శరణ + ఆగతి, శరణము = రక్షకము - రక్షణము. ఆగతి = ఆగమనము = రాక, నచ్చుట. రక్షణముఁగోరి రక్షింపఁగలవానియొద్దకు వచ్చుట - అనఁగా నన్ను నీవు రక్షింపుమని యాశ్రయించుటకు శరణాగతియని పేరు. ఇంతటి శ్లోకవాక్యము వ్రాయుటకు మాఱు సంగ్రహపదము శరణాగతి యనివాల్మీకి యీపదమును దీనికే ప్రపత్తి యనియుఁ బేరు. ఇట్లు భరతుఁడు చేసిన శరణాగతి చేలఖ్ఖించిపలేదు? శరణు వేఁడు నధికారిలోపమా? రాముని రక్షకత్వమున లోపమునా? అన్యోపాయోపేయముల వఱలకయున్నఁగద యధికారిలోపము. భరతుఁడు శ్రీరామచంద్రునిఁదప్ప వేఱొకాశ్రయ మెఱుఁగఁడు. శ్రీరామచంద్రమూర్తినే శరణువేఁడి శ్రీరామచంద్రమూర్తి యంగీకర్యుఁడనే యిఁకింపఁజేసి నవాయముగాని యుపేయము వేఱొండు గల దనరాదు కావున నధికారిలోపము లేదు. శ్రీరాముఁడు సర్వగుణపరిపూర్ణుఁడగుటచేత రక్షకనియందు లోపము లేదు. అయినను శరణాగతికిఁ బ్రబలప్రతిబంధకము ప్రారబ్ధము. అదియే కారణ మని చెప్పుచున్నాఁడు.

రాముఁడయ్యును = స్వాభావికగుణములచేత నాశ్రితుల మనస్సును సంతోషపఱుచుస్వభావము కలవాఁడయ్యును. అయ్యును అను పదము ప్రతివిశేషణమున నన్వయించును.

త్యాగాభిరాముఁడయ్యును = దానగుణముచేత మనోహరుఁడయ్యును. 'ఆత్మదా బలదా' యని శ్రుతి.

సుముఖతోద్దాముఁడయ్యును = శరణాగ్ధులు వచ్చిరే యని మండిపడక సంతోషముకల ముఖముతో మనోహరుఁడయ్యును.

సద్యశోధాముఁడయ్యును = అర్థిమిసముల వ్యర్థపరుపక పూర్తిచేయువాఁడన్న కీర్తికి నివాసమయ్యును. "సహ్యర్థినఃకార్యవశాదుపేతా, కకుత్స్థవంశే విముఖాప్రయాంతి" అని విష్ణుపురాణవచనము.

తండ్రియాదేశమును మదిఁ దలఁచి – ఆదేశము = ఆజ్ఞ - ఈయాజ్ఞయే ప్రబలప్రతిబంధము.

రాజ్యపాలనంబొల్లక = తండ్రియాజ్ఞచొప్పునఁ బదునాలుగు సంవత్సరములు రాజ్యమేలుటకు సమ్మతింపక. ఈప్రతిబంధకము శరణాగతి చేసినపిమ్మట వచ్చినదికాదు తత్పూర్వమే పుట్టి యసంభవమునకు వచ్చియున్నది. ప్రార్థన మనుభవింపక నశింపదు. కావునఁదత్ప్రాలముచే నిష్ఫలమయ్యెను. శరణాగతి వ్యర్థముకాని యుపాయము. కావున సర్వథా భరతుని నిరాకరింపఁజాలక ప్రతిబంధము తీఱువఱకు భరతాశ్రీతమునకుఁ బ్రతినిధిని దెప్పించుచున్నాఁడు.

కరుణఁ జూచి తనకుమాఱుగానతనికిఁబాదుకలిచ్చి = దయతోఁజూచి "రాము పాదుకలు రాజ్యము నేలుచున్నవి నేఁ వానియాజ్ఞప్రకారము నడచుకొనువాఁడను అట్లైన నాకు స్వామిద్రోహమురాదు. నాకునికోరికయు వ్యర్థముపోదు" అని తలఁచుకొనుము అనిచెప్పి రాజ్యమేలుటకుఁ దనపాదుకలు తనపాదుకల నిచ్చెను. పాదులు = పాదుకలు. రామచంద్రమూర్తిపాదముల ప్రసాదము కోరుటచేఁ బాదుకలు లభించెను

అమోఘ్యకుఁ బొమ్మించుఁ బ్రతిమిచ్చి పంచెను = తత్ప్రతిచేసి = మీఁదమీఁదఁ బలుమాఱు చెప్పి భరతుఁడు రామచంద్రమూర్తిని విడిచిపోలేక యచ్చటనే యుండుటచేతఁ బలుమాఱు చెప్పి యలాగ్రహించె నని భావము

తాత్పర్యము.

రాజ్యమేలుటకుఁ గావలసిన దేహాబలము, సేనాబలము, ఇంద్రియముల నిగ్రహించుబలము గలవాఁడయ్యును భరతుఁడు శ్రీరామచంద్రచరణారవింద ముల యనుగ్రహము కోరినవాఁడై, యితఁడు నా కన్నులనీరు తుడిచి యుపచారవాక్యములు చెప్పుటకై వచ్చెనేకాని నిజముగా వీఁడు రాజ్యమాయ వచ్చినాఁడా? అట్లు వచ్చియుండిన యొంటరిగా నేలవచ్చు ననికాని, నేను భారమార్థికబుద్ధితోఁ బిలువఁబచ్చిన మమ్మల నగరమునకు రావలయునని కోరువాఁడు

వీడొక్కడేకాని తక్కినవారు పోయినఁబోనీలేయని పౌరులందఱు నుదాసీనులై యున్నారేమో యనికాని రాముఁడు సందేహించునో, తనకే రాజ్యముసక్కవల యునని సగౌరవముగాఁ బిలువలే దని లోకులే సందేహింతురో, నాప్రార్థనము వినకున్నను నిందఱు ప్రార్థించిన సంగీకరింపకుండునా యనియు నాలోచించి సర్వ సేనలతో బయలుదేఱి రాముఁడున్న చిత్రకూటముఁ జేరి తనయందు ద్వేష బుద్ధిలేని గొప్పమనస్సుగల సత్యవిక్రముఁడైన శ్రీరామచంద్రమూర్తి సాధు భావముతో 'నన్నా! నీకుఁదెలియని ధర్మమేదియున్నది. పెద్దవాఁడుండఁగాఁ బిన్నవాఁడు రాజై పట్టాభిషేకము చేసికొనవచ్చునా? కావున నీవే రాజవుకమ్ము' అని ప్రార్థింపఁగా నతనిదయార్ద్రదృష్టిచే జూచి తండ్రియాజ్ఞ యను ప్రార్థము మీఱరానిదగుటచే శ్రీరామచంద్రమూర్తి పరులకు సంతోషపెట్టుస్వభావము గలవాఁడయ్యు, అట్లు సంతోషపెట్టుటకు నెంతత్యాగమైనఁ జేయువాఁడయ్యు, వీని నిమిత్తమై యింతత్యాగము చేయవలసివచ్చెనే యని ముఖము మాడ్పు లేనివాఁడయ్యును, నర్థులమనోరథమును వ్యర్థముచేయఁ డన్న మించికీర్తికి నివాసభూమియయ్యును, శ్రీరామచంద్రమూర్తి జనకాజ్ఞ స్మరించి రాజ్య మంగీకరింపక భరతునిప్రార్థనము వ్యర్థమునేయ నొల్లక తనకుఁ బ్రతినిధిగఁ దన పాదుక లిచ్చియప్పటికిఁ దన్ను విడచిపోవుటకు సమాధానపడని భరతుని బొమ్మ బొమ్మని బలవంతపఱిచి పంపఁగా భరతుఁడు (ముందరి ఎద్యమూఁ నన్వయము)

కం॥ కామము నెఱవేఱుమినే, రాముని పాదుకలఁ గొల్చి ♦ రామాగమనం
బే మది వేచుచు నంది,గ్రామంబున నిస్స్పృహతను ♦ రాజ్యముఁ జేసెన్. ౧౧౧

ప్రబలప్రతిబంధకముచే శరణాగతుని యిష్టము నెఱవేఱనప్పు డాఁ డాప్రతి బంధకనివృత్తివరకు శరణ్యునియెడ దాసుఁ డుండవలసినవిధమును జెప్పుచున్నాఁడు. శరణ్యుఁడు రక్షించు యోగ్యత కలవాఁడు.

భరతుఁ డను విశేష్యమును బూర్వపద్యాంతమునుండి తెచ్చుకొనవలయును.

కామము నెఱవేఱుమినే = రామునికిఁ గైంకర్యము చేయుచుండవలయుననెడు కోరికఫలము కాకుండుటచేతనే.

రాముని పాదుకలఁ గొల్చి = ప్రతిదినము శ్రీరామచంద్రమూర్తి పాదుకల సేవసేయుచు.

రామాగమనం బేమది వేచుచున్ = ఎప్పుడు పదునాల్గుసంవత్సరములు ముగి యునా - ఎప్పుడు శ్రీరామచంద్రమూర్తి వచ్చునా - ఆయనకైంకర్య మెప్పుడు లభించునా యని మనస్సంతయు దానియందే నిలిపి యెదురుచూచుచు.

నందిగ్రామంబునన్ = అయోధ్యకు సమీపమున నందిగ్రామ మను నొకగ్రామ ముగలదు. దానియం దుండి భరతుఁడు రామచంద్రమూర్తిలేని యయోధ్య యందుఁ బ్రవేశింప నొల్లఁడయ్యెను.

నిస్స్పృహతను = భోగాపేక్షగాని ఫలాపేక్షగాని లేక.

రాజ్యముచేసెన్ = శ్రీరామచంద్రమూర్తి నియమించిన కైంకర్యముగదా యన తలంపుతో రాజ్య మేలెను. భగవదనుగ్రహము వచ్చి యాయన సాక్షాత్కరించువఱకు నాయనమాఱుగ నాయనపాదుకలో విగ్రహమో పటమో యొక దాని నుంచుకొని దానికి సమస్తసేవలు దేవోపచారములు చేయవలయును. ఇట్టి భగవచ్చింతారతునకు నగరవాసము త్యాజ్యము.

శ్లో॥ సస్నూనకాలకూటం, తరుశకుణపం, సభాభుజంగీంచ
పరిహరతి రాజధానీ, కుంభీపాకంచ, గుప్తమాహ్యార్యః॥

ఇట్టి భగవద్ధ్యానరతుఁడు గౌరనంమును గాలకూటవిషము వలెను, వయస్యస్త్రీలను బీనఁగులవలెను, సభను అడుసర్పమువలెను, నగరవాసము కుంభీపాకవాసముగా నెంచవలయును. ఈకారణముచే భరతుఁడు నగరమును, భార్యను, సింహాసనమును, సభామండపమును సర్వము విడిచెను.

తాత్పర్యము

శ్రీరామచంద్రమూర్తికిఁ బట్టాభిషేకముచేసి సన్నిధినుండి సేవచేయుచుండ వలయు నడవి నసకోరికకొసాగక పోవుటచే నాయనమా తాయనపాదుకలకు సేవసేయుచు రామచంద్రమూర్తి యెప్పుడు వచ్చునా? ఎప్పుడు కన్నులార దర్శింతునా? ఎప్పుడు సేవింతునా యని యెదురుచూచుచు శ్రీరామచంద్రమూర్తి లేనినగరము చొరనొల్లక నిరంతరధ్యానముకుఁ బల్లెటూరు తగిన ప్రదేశమని యెంచి నందిగ్రామమందు భోగకాంక్షకాని ఫలకాంక్షకాని లేక రాజ్యముచేసెను.

సీ॥ భరతుఁ డట్లులు చనఁ, జారులు మఱిమఱి, దనుఁ జూడ వత్తుర, స్తులఁపుఁజేసి
దండక విజితేంద్రి, యుండు సత్యోత్సుండు, సూచ్చి విరాధుని, స్రుక్కఁజేసి
శరభంగు దర్శించి, చని సుతీక్ష్ణునిఁ గాంచి, కనుచు నగస్త్యు న, గస్త్యభ్రాతఁ
గడుమోదమునను న, గస్త్యుమాటన యైంద్ర, ధనువు ఖడ్గముఁ దూణి, సునిశితంబు
తె॥ లక్షయశరంబులం గొని, నటవిచరులు, తోడ నుండెడిరఘురాము, తోడ మాను
లసురరాక్షససంహార, మర్థి వేఁడ, నట్లకావింతు ననివారి, కభయ మిచ్చె.

అయోధ్యాకాండార్థమగు పితృవచనపరిపాలనసిద్ధిని నిగమించుచు నరణ్యకాండార్థమును బ్రస్తావనకుఁ దెచ్చుచున్నాఁడు.

భరతుఁడట్టులు చనఁ = అట్టులు = ఆప్రకారము అనఁగా పాదుకలు ధరించిన రామాజ్ఞయగు పాదుకల శిరసా వహించి రామాగమనమువేచుచు నిస్స్పృహుఁడై తనకు విధిగ నేర్పడిన రాజ్యపాలనకార్యముచేయఁ గోఁగా రామచంద్రమూర్తియుఁ దండ్రియాజ్ఞ శిరసా వహించి దేవతల శరణాగతి ఫలింపఁజేయ రావణవధకాలము వేచి రాజ్యమునందు నిస్స్పృహుఁడై తనకు విధిగ నేర్పఱుచుకొన్న రాక్షసవధాదికార్యముఁ దీర్పఁ నాచిత్రకూటము విడిచిపోయె నని భావము.

సత్యాత్ముఁడు = భరతుఁ డెంత నిర్బంధించినను కడలక నిశ్చలమైనసత్యమే స్వభావముగాఁగలవాఁడు.

విజితేంద్రియుఁడు = సమస్తేంద్రియములను జయించి స్వాధీనమం దుంచుకొన్నవాఁడు. తల్లి, భరతుఁడు ముప్పగువా రెంతో ప్రార్థించినపుడును రాజ్యమునం చాశ నహింపనివాఁడు.

మఱిమఱి = పలుమాఱు.

పౌరులు దనఁ జూడవత్తురఁ తలఁపుఁజేసి = అయోధ్యపురజనులు తన్నుఁ జూడవత్తు రను సభిప్రాయముతో నాస్థలమునుఁ వదలెను. (1) జనులు పలుమాఱు గుంపులై వచ్చుచుండిన నచ్చటి ఋషులకు ననుష్ఠానవిరోధము. పౌరులు చూడవచ్చిరా భరతుని వేఁడికోలు. తననిరాకారణము స్మృతికిఁ దెచ్చి సత్యాత్ముఁడు విజితేంద్రియుఁడు నైనను మనస్సునుఁ గలవరపెట్టు ననని "నామనసు భ్రాతపయిం జనుచున్న దమ్మహా! భావుఁడు చిత్రకూటమునఁ బొదములం బడిఁ జేతులొగ్గి నెంతోవడి వేఁడె నన్నరలఁదోడ్తానిపోవ నిరాకరించితిఁ." యుద్ధ. ౨౭౬౭. అని రాముఁడే చెప్పెనుగదా.

ఇట్లయోధ్యాకాండార్థమును సంగ్రహముగాఁ జెప్పి పితృవచనపరిపాలన మను సామాన్యధర్మమును స్వామియగు భగవంతుని విషయమున దాసుఁడు చేయవలసిన కైంకర్యవృత్తియుఁ బ్రపన్నుఁడు భగవత్పరతంత్రుఁడుగానే యుండవలయు ననియుఁ, బ్రపత్తికి భంగమువచ్చుకార్యము లెవరుచెప్పినఁ జేయరాదనియు విశేషధర్మములను దెలియబఱిచెను.

ఇఁక నరణ్యకాండార్థము సంగ్రహింపఁబడును. ఎన్నికష్టములు వచ్చినను ప్రతిజ్ఞను అందు ముఖ్యముగా బ్రాహ్మణులయెదుటఁ జేసినదానిని, తప్పరాదనుట యరణ్యకాండార్థ తాత్పర్యము.

విరాధుని స్రుక్కఁజేసి = ఆయుత్సాహముచేతనే విరాధుఁడను రాక్షసుని సంహరించి.

శరభంగు దర్శించి = శరభంగుఁ డను మహర్షి దర్శనము చేసికొని.

'ఋక్షహస్తేన నోచేయాత్, రాజానం దైవతంగురు'' మ్మన్నటు లుత్తచేతులతో మహర్షిని దర్శింపఁబోవుట బాగుగాదని యెంచి విరాధసంహారమును గాథక గా నుంచుకొని శరభంగుని దర్శించెనని తాత్పర్యము.

సుతీక్ష్ణునిఁ గాంచి = శరభంగుఁడు చెప్పినదారినిబోయి సుతీక్ష్ణునిఁ జూచి.

అగస్త్య, నగస్త్యభ్రాతఁ గనుచు = అగస్త్యమహర్షిని, ఆ యగస్త్యుని తమ్మునిఁజూచుచు - అగస్త్యుని తమ్ముని నీరు సుదర్శనుఁడు 'యవీయా నేష మే భ్రాతా, సుదర్శన ఇతి స్మృత' యని సనత్కుమారసంహితయందు నగస్త్యుఁడే చెప్పెను. కుంభమునఁబుట్టిన యగస్త్యునికి సోదరుఁడు లేకున్నను నాత నితోఁగూడఁ బెంపఁబడుటచే నితఁ డగస్త్యభ్రాత యయ్యెను.

కడుమోదమునన్ = (శనవీర్యఁబునకుఁదోడు తగిన యాయుధములును దొరకెఁగదా యని) మిక్కిలి సంతోషముతో.

అగస్త్యునిమాటున = అగస్త్యునిమాట త్రోసివేయలేక తీసికొన్నాఁడుగాని తానుగ యాచించి తీసికొన్నవాఁడు గాఁడు అని 'అ' కారము (మాటన్ + అ మాటన) తాత్పర్యము.

ఇంద్ర ధనువును = ఇంద్రుఁడిచ్చిన విల్లును, ఐంద్రము. - సంఽంధార్థక అణ్ ప్రత్యయాంతము - ఇచ్చుటయే సంబంధము (అరణ్య- ౨౦_౭)

ఐంద్రశబ్దము ధనుశ్శబ్దముతోమాత్రము సమాసమైయున్నను దూణిశరం బులకును నన్వయించును.

తూణి = అమ్ములపొదులు రెండు. ఇట జాత్యేకవచనము.

సునిశితంబులు = మిక్కిలి పదునుగలవి.

అక్షయశరములం గొనెన్ = యుద్ధమున నెంతయుపయోగించినను దఱుగని బాణములను బుచ్చుకొనెను.

అగస్త్యమాటకొనెన్ — అనుటచే నగస్త్యుఁడు ఖడ్గాదులను రామునిచేతి కందియ్యలేదనియు అవిగో నందున్న వని చెప్పినఁ దానే యెత్తికొనెననియు గ్రహించునది. ఇఁక నిట్లు విరోధినిరసనమున కానుకూల్యమును జూచి యిది గదా మన కవకాశ మని తలఁచి ఋషులు రామునిఁ బ్రార్థించుచున్నారు.

మానులు = శరభంగాశ్రమమందలి ఋషులు "శరభంగాశ్రమే రామ మభి జగ్ముశ్చ తాపసా" యని ముందు చెప్పఁబడును.

వనచరులతోడ నుండెడి రఘురాముతోడన్ = చిత్రకూటము పంపావనము మొదలగునడవులయందలి ఋషులతోఁగూడినరాముని (1) ఈఋషులును రాము

నియొద్దకు వచ్చుటకుఁ గారణము రాక్షససంహారము చేయు మని ప్రార్థించుటకే. శరభంగాశ్రమమందలి ఋషు లితరసకలఋషులతోడను రాక్షసబాధ పడలేక రాముని వేఁడిరని భావము. 'పంపాపవననివాసానా, మనుమందాకినీ మపి, చిత్రకూటాలయానాంచ . క్రియతే కడనం మహా' న్నని ముందు చెప్పఁబడును. (2) ఇట్లు రామచంద్రమూర్తి ఋషులతోఁ గలిసి వానప్రస్థుఁడై యున్నను నాయనికి లక్ష్యపెట్టి ప్రార్థించిరని భావము. "కం॥ కావున మేమెల్లరమును, నీ విషయమునందునింట నీచే నెపుడుఁ । గావంబడ సర్వులమో, భూవర తనయాగ్రణీ ప్రభూతపుఁగరుణఁ" అరణ్య. ౧౪. అని ముందు చెప్పఁబడును.

అసురరాక్షససంహారము — అసురరాక్షసులు = అసురస్వభావముగల రాక్షసులు. 'విభీషణస్తు ధర్మాత్మా, నతు రాక్షసచేష్టిత' యన్నట్లు విభీషణునివలె మంచి స్వభావములేక దుర్మార్గులగు రాక్షసులు (2) అసురులును - రాక్షసులును. కబంధాదు లసురులు రావణాదులు రాక్షసులు యోగముచే దప స్సున దుర్వినియోగపఱచి మాంసభోజులయి దుర్వృత్తి మరిగినవారు రాక్షసులు బ్రాహ్మణులకు దుష్టస్వభావములగు స్త్రీలకు జనించినవారు మాతృదోషముచే రాక్షసులగుదురు రాక్షసవేళల సంభోగించుటచే గర్భము నిలిచెనేని రాక్షసులు పుట్టుదురు. తల్లి క్రూరాలోచనలు చేయును సంభోగించెనేనియు బిడ్డలు రాక్షసులగుదురు. వీర్యబలముకొలఁదివీరిక్రౌర్య మతిశయించి యుండును. తమ కట్టిజన్మము కలిగించి వారు బ్రాహ్మణులేకాపు వారినే పీఁకి తిందురు. నేర మునకుఁ దగినశిక్ష న్యాయ్యమేకదా. 'ఏక: పాపాని కురుతే, ఫలం భుంక్తే సుహాజనా' యన్నట్లు పాపముచేయువాఁ డొకఁడు, దాని ఫల మనుభవించు వారు పెక్కండ్రు.

రావణాదులు పౌలస్త్యులు హిరణ్యకశిపాదులు కాశ్యపులు. (3) అసు = ప్రాణములను, రించగువారిను రాక్షసులు అసురరాక్షసులు. ఇట్టివారి సంహారము మునులు కోరినది. దుష్టరాక్షససంహారమేకాని శిష్టరాక్షససంహారము కాదు. అర్థిఁ వేఁడఁ = ఆశతోఁ బ్రార్థింపఁగా - శరణాగతి చేయఁగా.

ఋషులదుర్దశఁ గని వారితో వారివిరోధుల నిరసింతునని ప్రతిజ్ఞచేసెనని చెప్పుచున్నాఁడు.

అట్లు కావింతును = మీరుకోరినట్లే చేయుదును.

అభయమును వారి కిచ్చెను = భయముయొక్క అభావము అభయము - భయ పడవలదని చెప్పెనని భావము. రామఁడను పద మధ్యాహారము.

తాత్పర్యము.

భరతుఁడు ప్రకారము మూర్తీభవించిన రామాజ్ఞ యగుపాదుకల శిరసా వహించి మరలి యయోధ్యకై పోవఁగా పురజనములు పలుమాఱు తన్ను దర్శింపవచ్చుచుందురనియు, దానిచే నాశ్రమవాసులైన తాపసులతపస్సు లకు భంగము కలుగుచుండుననియు నాలోచించి యింద్రియముల జయించిన వాఁడును సత్యస్వరూపుఁడునైన రామచంద్రమూర్తి దండకారణ్యము ప్రవేశించి విరాధు వధించి శరభంగు దర్శించి సుతీక్ష్ణునిఁ గాంచి యగస్త్యునినాయనతమ్ముఁ డైన సుదర్శనుని దర్శించి, యగస్త్యుఁడు చెప్పఁగా నాయనయొద్దనున్న (యింద్రుఁడగస్త్యునొద్దనుంచిన) ధనస్సును, ఖడ్గంబును, రెండంబులపొదులను, పదునైన యమ్ములశరంబులను సంతోషముతోఁ దీసికొని ముసీశ్వరులతోడ నుండఁగా నాయాశ్రమవాసులైన ఋషీశ్వరులును దమ తపస్సు విఘ్నముచేయు హింసా పరులైన రాక్షసుల వధింపుమా యని వేఁడఁగా నట్లులే చేయుదునని వారి కభయమిచ్చెను.

ఉ॥ ఆసరిపాలచంద్రసుతుఁ ♦ డచ్చట నిచ్చఁ జరించుచోఁ జన
స్థాననివాసినిఁ భయద♦దానవకామినిఁ గామరూపిణిఁ
బూని విరూపఁ జేయ నది ♦ బోడనిచేసిన సర్వరాక్షసుల్
తో నడువం ద్రిశీర్షఖర♦దూషణముఖ్యులు దన్నుఁ జూచినన్. ౧౧౨

ఇఁక రాముని ప్రతిజ్ఞ నిర్వహింప విస్తరము వివ్తుచున్నాఁడు.

అనరిపాలచంద్రసుతుఁడు = నిశరధపుత్రుఁడగు శ్రీరామచంద్రమూర్తి.

అచ్చట = జనస్థానముసందు, ఇచ్చ = ఇచ్చకొలఁది, చరించుచోఁ = తిరుగుసమయమందు.

జనస్థాననివాసినిఁ = జనస్థానంబున నివసించుదానిని, కామరూపిణిఁ = కోరనరూపు మెత్తఁగలదానిని - రామునియొద్దకు వచ్చినపుడు ఆయనను కామించుటకై సౌమ్యరూపమును ధరించిన దని.

భయదదానవకామినిఁ = భయంకరియగు రాక్షసస్త్రీ యగు శూర్పణఖకును- జాతిభేద ముండినను నృత్తియం దందఱు సమానులే కావున అసుర రాక్షస దానవ దైత్య శబ్దములు పర్యాయపదములుగాఁ బ్రయోగించుట కవిసమయము. కామిని = ఈశబ్దమువలన నారాక్షసి కామప్రేరితయై రామునొద్దకు వచ్చినదని భావము. అది నెఱవేఱనపుడు సీతాపహరణార్థము భయంకరాకారము దాల్చినదని భయదశబ్దసారస్యము. జతియందు రాక్షసియయ్యు దానవశబ్దప్రయోగము కృత్యముంబట్టి యని యెఱుంగునది. అసురస్వభావ యని భావము.

పూని = ప్రయత్నించి. స్త్రీకదాయని రామచంద్రమూర్తి యెంత యుపేక్షించినను సీతను హరించుటకై యది పైపడి వచ్చుటచే శిక్షించుటకై ప్రయత్నము చేయవలసివచ్చిన దని భావము. అనగా నది క్రోధముచేఁజేసిన పని కాదనియు, దానిబాధ తప్పించుకొనుటకై వేఱుమార్గములులేక చేయవలసి వచ్చి చేసె ననియు భావము.

విరూపఁజేయఁ = ముక్కు చెవులు తెగఁగోసి వికారరూపము కలదానినిగాఁ జేయఁగా. చేసినది లక్ష్మణుఁడేయైనను ఆయన నిమిత్తమాత్రమే యగుట కర్తృత్వము రామచంద్రునకే చెప్పఁబడెను

విధవయయ్యుఁ గామముగల దగుటచే దాని కాశిక్షి. విరూపకరణము మరలఁ గామభోగపరతంత్ర కాకుండుటకై యని గ్రహింపవలయు ను.

ఆయుధము ధరించి తన్నుఁజంపనచ్చిన బ్రాహ్మణుని,దన్నుఁబొడిచిచంపవచ్చిన గోవును, నట్టియుద్యమముగల స్త్రీని జంపినను దోషములే దని భారతంబునఁ గలదు. అల్పముతోఁ గార్యము పట్టఁగలనేని చంపరాదు దాని బాధ తప్పించుకొనుటకై యెంత తక్కువశిక్ష చేయవచ్చునో యంతే చేయఁబడెఁగ. ఒకప్రక్క కైకేయి యొకప్రక్క శూర్పణఖ లేకుండిన లోకమునకు రామాయణము లభించియుండదు. విధవయై కామకయై పుట్టినిల్లుచేరిన యీఁడుబిడ్డల మాట విని నర్తించువారు నంతనాశనమై పోదు రని శూర్పణఖనలన లోకము నేర్చుకొనవలసిన విషయము. సర్వరాక్షసుల్ = జనస్థానమందుండు రాక్షసులందఱు - పదునాలుగువేల రాక్షసులు. తోఁ = ఇది సహార్థకావ్యయము. తమతోడఁ అని. త్రిశీర్షఖరదూషణ ముఖ్యులు = త్రిశిరుఁడు - ఖరుఁడు - దూషణుఁడు అను ప్రధానసేనానాయకులు. ఖరుఁడు - రావణునిని ప్రతినిధి - దండకయందుండువాఁడు - రావణునికిఁ బినతల్లి కుమారుఁడు. తన్నుఁ దాఁకినఁ = తనతో యుద్ధముచేయుటకుఁ బైఁబడఁగా.

వ్యాకరణము.

తమతోఁ అనఁగాఁ దమతోడి నటకు. "గీ॥ స్తంభగతరత్నపుత్రిక తనదు బోఁటి । యని విలోకించి తోన మాటాడకునికి । నుగడచూచి తెలిసి యచ్చెలువ బెదరి । వెడలనుంకింపఁ జేదమ్మి యొడిసిపట్టె॥" రామా. ౪ ఆ. (తోడఁ = తనతోడ) ప్రౌ. వ్యా. కారక. ౬.

తాత్పర్యము.

ఆవల పంచవటియందు సీతారామలక్ష్మణులు తమ యిష్టప్రకారము సంచరించుచుండుసమయంబున జనస్థానమునందు వాసముచేయు' భయంకరరూపము

గల రాక్షసకామినిని కామరూపను విరూపఁజేయఁగా నది ప్రేరింప ఖరదూషణ త్రిశిరు లను రాక్షసులు సేనలతో యుద్ధమునకు రాఁగా.

ఉ॥ వారిని వారివారి ననివారణవారణవిక్రముం డనిన్
వీరుల నాలుగుంబదియు॥ వేవుర రాఘవుఁ డేకతంబ దో
స్సారమున న్వధింపఁ దన॥ జ్ఞాతుల సంహరణంబు విన్ని దు
ర్వారతరాగ్రహంబుమెయి॥ రావణుఁడుం దనకున్ సహాయతన్ ౧౧౩

అనివారిణ = నివారింపరాని.

వారణవిక్రముఁడు = ఏనుగుబలమంత బలముగలవాఁడు - రాముఁడు.

ఏకతంబ = అసహాయుఁడయి. లక్ష్మణుఁడు సీతారక్షణార్థమై దూరమం దుండెను.

దోస్సారమునన్ = భుజబలముచేత.

నాలుగుంబదియు వేవుర్ని వీరుల్ = పదునాలుగువే ల్సైనికులను శూరు లగువారిని.

వారిని వారివారినిన్ = ఖరదూషణత్రిశిరస్సులను వారి యనుచరులను.

అనిన్ = యుద్ధమందు. వధింపన్ = చంపఁగా.

రావణుఁడు = (1) కైలాసపర్వతమును క్రిందఁ బెట్టులు పెక్కిరొన్నప్పుడు ఆర్తుఁడై రావము (ధ్వని) చేసెనఁగాన రావణుఁడు 'కం॥ కైలాక్రాంతుఁడవై నీ। వీలీల నుహరవంబు సెల్లజగంబుల్। వ్యాలోలంబుగఁ జేయుట। హాళిఘటియింతు రావణాఖ్యగ నీకున్.' ఉత్తర. 3౬౬. (2) తన దుష్టచేష్టలచే లోక మేడ్చునట్లు చేసినవాఁడు. (3) విశ్రవసుని కుమారుఁడు. విశ్రవశ్శబ్దమునకు రవా దేశమువచ్చి యపత్యార్థకాణ్ ప్రత్యయముచేయఁగా రావణుఁడు అని సిద్ధించును. (4) రామపత్నిం హరస్థాం నినాయేతి రావణా = రాముభార్యను వనముల నున్నదానిని, హరియించె (హరించె) కావున రావణుఁ డని వ్యుత్పత్తులు. రవణ ని కుమారుఁడు రావణుఁ డనియు వ్యుత్పత్తి గలదు. తనజ్ఞాతుల సంహరణంబు విన్ని = జ్ఞాతులు = బంధువులు. దుర్వారతరాగ్రహంబు మెయిన్ = దుర్వారతర ఆగ్రహము మెయిన్ = అణఁపరాని కోపముతో. సహాయతన్ = తోడుపడుటకు.

తా త్ప ర్య ము.

వారిని వారివారిని బదునాలుగువేల రాక్షసులను రణరంగమున నిర్దయలేక సంచరించు పరాక్రమవంతుఁడైన రామచంద్రమూ ర్తి యొక్కఁడే లక్ష్మణసాహా య్యమును లేక కేవలభుజబలముచేతనే వధింపఁగా తనబంధువులమరణంబు విని రావణుఁ డాగ్రహించి పోయి తనకు సహాయుఁడవుగ రమ్మని.

శా॥ మారీచుం డను రాక్షసాధిపుని సంప్రార్థింప వాఁ డింతయే
నోరీ రావణ! నీకుఁ గానిపని దర్పోద్రిక్తుఁడౌ రాముతోఁ
బోరాటక్ ఘటియింప నం చతనికిక్ ♦ బోధింప, నద్దైత్యుఁడుం
బ్రేరింపక్ శమనుండు, నీతి రుచి గా♦మిం, బోయెఁ దద్యుక్తిఁ డై. ౧౧౪

మారీచుం డను రాక్షసుని తనకు సహాయార్థమ్ సంప్రార్థింపక్ అని యన్వయము. దర్పోద్రిక్తుఁడు = భుజబలమదముచే నతిశయించినవాఁడు అగు రాముతోఁ-పోరాటక్ ఘటియింపక్ = యుద్ధము చేయుట నీకుఁ గానిపని యని యన్వయము.

అంచున్ అతనిక్ బోధింపక్ = అని రావణునికిఁ జెప్పఁగా.

శమనుండు = యముఁడు.

ఛందస్సు.

నాల్గవపాదంబున 'ంబ్రే' కును 'మి' కిని యతి. ంప - ంఫ - ంబ - ంభ లకు వర్గపంచమమైన మకారముతో యతిచెల్లును. దీనికి బిందుయతి యనిరి.

తాత్పర్యము.

మారీచుఁడను మాయలమారి రాక్షసుని మిక్కిలి ప్రార్థింపఁగా వాఁ డోయి రావణా! మహాబలపరాక్రమవంతుఁడైన శ్రీరామచంద్రమూర్తితో యుద్ధము సేయుటవలన నీకుఁగీడగును. ఈయాలోచన మాఁగు మని బోధింపఁగా వినక మృత్యువు ప్రేరింపఁగా వానిని దోడు తీసికొని సీతారాము లున్నచోటకుఁ బోయెను.

ఉ. మాయలమారి యాయసుర ♦ మానసనాథతనూజయుగ్మ మెం
తో యెడఁగల్గ రా వనులఁ ♦ దోడ్కొనిపో, రఘురాముఁ డేవి ధ్వం
తేయకులాధినేత గొని ♦ తెప్పునఁ బోవుచు నాజటాయు ధా
తాయువుఁ జేసి లంకను ధ♦రాత్మజ నుంచె నశంకితాత్ముఁ డై. ౧౧౫

మాయలమారి యాయసురి = మాయలు చేయుటయే స్వభావముగాఁగల యామారీచుఁడను రాక్షసుఁడు - వారిని మోసపుచ్చుటకై మిక్కిలి యాశింపం దగు చిత్రమైన బంగారులేఁడిపేమము వేసికొనిన నని భావము.

పసులను మోసగింపఁజేయు విచిత్రశక్తికి మాయ యని పేరు.

మానసనాథతనూజయుగ్మమున్ = దశరథుని యిద్దఱుకుమారులను.

వనులన్ = అడవులందు. ఎంతోయెడ = మిక్కిలిదూరము. కల్గన్ = కలుగునట్లు. రాన్ = వచ్చునట్లు. తోడ్కొనిపోన్ = పిలుచుకొనిపోఁగా. ఇదిగోనదిగో

పట్టుకొందమన్న యాశతో రామచంద్రమూర్తి తన్ను వెంబడింపఁగాఁ జిక్కక చాలదూరము తీసికొనిపోయి రామునివలె నార్తధ్వనిచేసి లక్ష్మణుఁడును వచ్చునట్లు చేయఁగా.

రైతేయకులాధినేత = రైతేయకుల + అధినేత = రాక్షసకుల ప్రభువు.

తెప్పునన్ = (రామలక్ష్మణులు వత్తురను భయముచేత) త్వరతో.

జటాయువున్ = జటాయు వను గ్రద్దలరాజును. ఈయన సీతకు సాహాయ్యముగా నామెను విడిపింప వచ్చినవాఁడు.

జటాయు, జటాయూ అని రూపాంతరములు.

ధూతాయువుంజేసి = ఎగురఁగొట్టఁబడిన యాయువుగలవానిగాఁజేసి - ప్రాణాంశమగునట్లు హింసించి.

రఘురాముదేవిన్ = రఘువంశదీపకుఁడైన రామచంద్రమూర్తి నొక్కనాఁడైన విడువని సీతాదేవిని.

అశంకితాత్ముఁడై = నిర్భయముగు మనస్సుగలవాఁడై - లంకవచ్చి చేరితిమి గదా. ఈ లంకచుట్టు సముద్రమే యగడ్తగా నున్నదిగదా ఈలంక కొండ వేటున నున్నదిగదా. కోటాఁగోట్లు రాక్షసవీరులు కావలియున్నారుగదా. ఇక రాములక్ష్మణు లెట్లురాఁగలరు, వచ్చి యేమిచెయఁగలరని నిర్భయత్వము.

లంకను ధరాత్మజ నుంచెరు = లంకలోని యశోకవనమున సీత నుంచెను.

నాస్తవసీత రావణుని మాటలజడిచె వానిదురభిప్రాయ మెఱిఁగి యతనికి నర్థ్యములు దెచ్చుట కని పర్ణశాలలోనికిఁ జని యగ్నిలో దాఁగెననియు నామె సృజించిన మాయాసీత యర్థ్యాదులఁగొని రాఁగా నామెన రావణుఁడపహరించెననియుఁ గావుననే రావణవధానంతరము మాయాసీత యగ్నిలో మాయమయ్యెననియు వాస్తవసీత యగ్నినుండి బయలువెడలి రాముఁ జేరెననియుఁ గొందఱుందురు. కొందఱు లక్ష్మణుఁడు వెడలిపోవునపుడు గిఱిగీచి దానిలో సీతనుంచి దానిని దాటిరావల దని చెప్పినట్లును అకారణముచే రావణుఁడు ఆమెయుండిన స్థలమునే పెల్లగా లేవతీసి యామెను దాఁకకయే తీసికొనిపోయెననియు నందురు. ఇవి యరణ్యకాండమునఁ జర్చింపఁబడును. ఈ రెండును వాల్మీకిమతము గాదు. రఘురాముదేవి ననుటచే రావణుఁ డెత్తుకొనిపోయినది రాముని భార్యయగు సీతనేకాని యామె ప్రతిబింబముకా దని భావము.

తా త్ప ర్య ము.

వంచించుటయే స్వభావముగాఁగల మారీచుఁడు బంగారువన్నెగల జింకయై రాఁగా సీత కోరఁగా నామెనిమిత్తమై దాని వేటాడఁబోయి యస్త్రముచే వధిం

వఁగా నది వ్రేటుపడి చచ్చుచు హాలక్ష్మణా యని యఱచెను. ఆధ్వని విని లక్ష్మణుఁడు సీత నొంటిగ విడిచి యన్నకొఱకై పోయెను. ఒంటరిగనున్న సీతను రావణుఁడు హరించికొనిపోవుచుఁ ద్రోవలో సీతారక్షణార్థమయి యడ్డమువచ్చిన జటాయు వను గ్రద్దఁజేనిఁ జంపి తనలంకను జేరి భయముమీఱిది యంతఃపురమునకుఁజేరిన యశోకవనమందు నామె నుంచెను.

సీ॥ పక్షిరాణ్మరణంబు ♦ భార్యాపహరణంబుఁ, గని విని రాముండు ♦ కళవళించి
యాకులేంద్రియుఁడయి ♦ యాగృధ్రరాజున, కగ్నిసంస్కారంబు ♦ లాచరించి
హా యని పలవించి ♦ యక్షిలవనంబుల, వెదకుచో వైదేహి ♦ వికృతరూపు
ఘోరదస్యునని ర♦క్షోనాథునిఁ గబంధుఁ, గని త్రుంచి దహియింపఁ♦జనియెవాఁడు

తే॥ నాకలోకంబునకు, నాతఁ ♦డరుగువేళ, శబరి సరధర్మచారిణి ♦ శ్రమణి గలదు
సకలసద్ధర్మనిపుణ యా♦సతిని జూడఁ, బొమ్మటంచును బోధించి ♦ పోవుటయును.

పక్షిరాణ్మరణంబు భార్యాపహరణంబుఁ గనివిని = పక్షిరాణ్మరణంబుకని భార్యాపహరణంబు విని యని యథాక్రమ మన్వయిము.

పక్షిరాట్ మరణంబు = సీతాదేవిని విడిపింపఁ దనపట్టమున యుద్ధము చేసిన జటాయువు చచ్చుటకు సిద్ధముగా నుండుస్థితిని - కుట్టూపిరియం దుండు స్థితిని. భార్యాపహరణంబు = తనభార్యయగు సీతాదేవిని రావణుఁడు హరించుటను. విని = జటాయువు చెప్పఁగా విని

పట్టుగలది పక్షి - పట్టు మనఁగా = తెక్క (2) ప్రీతి అభిమానము.

కళవళించి = మిక్కిలి దుఃఖించి.

ఆకులేంద్రియుఁడై = కలఁతపడిన సర్వేంద్రియములు గలవాఁడై - మూర్ఛపోయి. సీతకానరాలేదని దుఃఖము - రాక్షసుఁ డెత్తు కొనిపోయెనని మిక్కిలి దుఃఖము - జటాయువు మరణించె నని మూర్ఛ

హా యని పలవించి = హాయని యేడ్చి.

ఉ॥ తమ్ముఁడ చూడుమీ యకట ధారిణిరాజ్యము వేఱుపాటు, భీ
ష్మస్మగుకాననస్థలిని సంకటపాటు, ధరాత్మజాత నిం
దిమ్మెయిఁ గోలుపాటు, విహగేశ్వరు త్రుంగుడుపాటు నాయభా
గ్య మ్మెటువంటిదో కనితె కాల్పఁగ నోపుఁ గృశాను నేనియున్.

అరణ్య ౧౧౫3.

అని రాముఁడు పలవించెను రఘురాముదేవి వైదేహి ననుటచే తన యజాగ్రత్తచే రెండువంశములవారికి నిటునంటియపకీర్తి కలిగెఁగదా యని రామచంద్రమూర్తి కత్యంతదుఃఖము కలిగెనన్నట సూచితము.

ప్ర శ్న.

రామచంద్రమూ ర్తి విష్ణ్వవతారమైయుండ నాయనకు శోకమోహములు కలుగునాయని కొంద ఆక్షేపింతురు.

ప్ర త్యు త్త ర ము

శోకమోహములలక్షణ మాలోచింపమియే యీయాక్షేపమునకు మూలము. మనుష్యుల కెట్టి శోకము మోహము ప్రాప్తించునో యట్టులే రామచంద్రమూ ర్తిని బ్రాప్తించె నని వీరి యభిప్రాయము అయినచో మనకు శోకమోహములు గలుగుటకుఁ గారణమేమి? ఇచ్ఛాద్వేషములు. ఇచ్ఛ=కామము-ద్వేషము-క్రోధము. ఈ యిచ్ఛాద్వేషములే శోకమోహములకుఁ గారణములు. ప్రకృతిపరిణామమే దేహము. ప్రకృతిగుణమే రజస్సు. రజోగుణమువలన జన్మించినవి కామక్రోధములు. కామము (కోరిక) విఘ్నమైనయెడల నదియే క్రోధరూపముగఁ బరిణమించుగ ఇష్టవస్తువొక్క అప్రాప్తిగాని వియోగము కాని శోకకారణము. ఇష్టవస్తువు లభింపకుండినను, లభించినవస్తువు నెడఁబాసినను శోకము కలుగును మోహము క్రోధమువలనఁ గలుగున దేకావున బ్రకృతిపరిణామమైన దేహము ప్రకృతిగుణములైన సత్త్వరజస్తమస్సులను గుణములను గలదై యుండునని యు, కొలఁదిగానో గొప్పగానో యీమూఁడుగుణములు లేక దేహి యుండఁడని యు, అందు రజస్సువలన జనించినవి శోకమోహములని యు, నివి పూర్వజన్మమున మనము రజస్తమస్సులకు వశమై చేసిన పాపములవలన నీజన్మమున ఫలాగ్భవమునకై ప్రాప్తించెనని యు నేర్పడెను. దీనికిఁ బ్రమాణ వాక్యములు.

శ్లో॥ ఇచ్ఛాద్వేషం సుఖం దుఃఖం, సంఘాత శ్చేతనాధృతిః
ఏతత్క్షేత్రం సమాసేన, సవికార ముదాహృతమ్. భ.గీ. ౧౩-౬

ఇచ్ఛాద్వేషసముత్థేన, ద్వంద్వమోహేన భారత
సర్వభూతాని సమ్మోహం, సర్గే యాంతి పరంతప. ౭-౨౭

సత్త్వం రజస్తమ ఇతి, గుణాః ప్రకృతిసంభవాః
నిబధ్నంతి మహాబాహో, దేహే దేహిన మవ్యయమ్. ౧౪-౫

కామఏష క్రోధఏష, రజోగుణసముద్భవః
మహాశనో మహాపాప్మా, విద్ధ్యేన మిహ వైరిణమ్. 3-౩౭

ఆవృతం జ్ఞాన మేతేన, జ్ఞానినో నిత్యవైరిణా
కామరూపేణ కౌంతేయ, దుష్పూరేణానలేనచ. 3-౩౯

రజో రాగాత్మకం విద్ధి, తృష్ణాసంగసముద్భవమ్
తన్నిబధ్నాతి కౌంతేయ, కర్మసంగేన దేహినమ్. ౧౪-౭

సంగా త్సంజాయతే కామా, కామా త్క్రోధోభిజాయతే
క్రోధా ద్భవతి సమ్మోహః, సమ్మోహా త్స్మృతివిభ్రమః. ౨-౬౩

వీనివలన బ్రకృతిబద్ధుడైన పురుషుడు ప్రకృతిగుణములైన శోకమోహములచేఁ బీడింపఁబడు నని యేర్పడెను.

ఇఁక విష్ణువో 'తమసః పరః, తమసః పరస్తాత్' ఇత్యాదివాక్యములచేఁ బ్రకృతికి నలీతుఁడుగదా. ఇట్టివాఁ డెట్లు ప్రకృతిగుణములచేఁ బీడింపఁబడు నని వీ రూహించెరో. అవతారదశయందుఁ బ్రకృతికి బద్ధుఁడుగదా యందురేని యట్లును గాదు. 'నృసింహరామకృష్ణేషు, పాడ్గుణ్యం పరిపూర్ణితమ్, పరావస్థాతు దేవేశ, దీపాదుత్పన్నదీపవత్.' ॥పద్మ॥

అని యుండుటచే శ్రీరామావతారము పూర్ణావతారమే. కావుననే ప్రకృతిసంసర్గములేదు. శరీర మప్రాకృతము. కావుననే ప్రకృతిగుణము లాయనను బాధింపవు. అట్టైన రామచంద్రమూర్తి మనుష్యునివలె శోకించిన దనస్యమా? శోకించినట్లు వాల్మీకి చెప్పెఁగదా యందురేని - రామచంద్రమూర్తి శోకించినది యసత్యము గాదు. మాయ గాదు ఇంద్రజాలమును గాదు. సత్యముగ శోకించెను. ఏలయందురేని తనకుఁగలిగిన కష్టమునకును గాదు. నష్టికిని గాదు. తమకు దుఃఖములు వచ్చిన వని మనుష్యులు దుఃఖింతురు. తనకై తన యాప్తులు బంధువులు దుఃఖింపఁగాఁ దననిమిత్తముగా వీరి కింతదుఃఖము ప్రాప్తించెనే, వారిదుఃఖము నాఁపనలసినవాఁడను నేనే వారిదుఃఖమునకుఁ గారణమైతినే యని వారికి దుఃఖము కలిగినందునకు రామచంద్రమూర్తి దుఃఖించెను. ఇఁక సీతావిషయంబుఁ జూడుఁ.

'ఉ॥ ఒంటిమి నన్ను వీడిచన నోర్చెదవేని, వియోగబాధ నీవెంటనె వచ్చు ప్రాణములు.' అని సీత చెప్పెను.

"మ్॥ నిన్నుఁబాసి ధరాతనూజయు నేను నొక్కముహూర్తమే,నిన్నిలం గలవాఁడే యమనీటిఁబాసిన చేఁపలట్లన్న" యని లక్ష్మణుఁడు చెప్పెను.అయోధ్య-౧౧౭-౨౬. గంటిప్రీతిగలదానిని, దన్ను నమ్మి యడవులకు వచ్చిన దానిని, దానజాగ్రత్తోనున్న వేళరాఁకను లెత్తుకొనిపోఁగా దన్నుఁబాసిన దుఃఖముచే నామె కెంతదుఃఖము గలిగెనో యనియే రామచంద్రమూర్తి దుఃఖించెను. వియోగము వలనఁ దమకుఁ గలిగిననష్టికై శోకించువారు మనుష్యులు. జీవులకుఁగలిగిన కష్టములకై దుఃఖించువాఁడు భగవంతుఁడు. పరులదుఃఖమునకు దుఃఖించుటే దయ. మనుష్యులయందుండు దయ భగవంతునిదయయొక్క యెన్నవయంశమోకదా. బిడ్డకు రోగమువచ్చి మిగులబాధపడుచుండఁ దల్లిదండ్రు లేడ్తురుగదా. ఏల? ఆబాధ తాము చూచి సహింపలేకయేకదా - పరమాణువుదయగల మను

ష్యుల స్థితియే యిట్లుండ దయానిధియైన భగవంతుఁడు తనబిడ్డలయిన చేత నులుపడు దుఃఖమునకు మఱెంత దుఃఖింపవలయునో యాలోచింపుము. కావున నేకదా.

కం॥ వ్యసనంబులు జనములకును, బొసఁగినదా నధికదుఃఖమును బొందుచు, సం
తసమును గనజనములు, సం,తసమును దా నొందుచుండుఁ దండ్రివిధమునన్.
అయోధ్యా ౬౬.

భగవంతుఁడు పరమకారుణికుఁ డని శాస్త్రములు చెప్పుచున్నవి. తనపరత్వ స్వభావముల విడువక యవతరించిన సాత్వతోద్విష్ణువునం దాగుణములు లేవా? రామచంద్రమూర్తి జితేంద్రియుఁ డని వేయిచోటులఁ జెప్పఁబడెఁగ. ధనము పోయెనని భార్యపోయెనని యేడ్చునాఁడు జితేంద్రియుఁడా? ఇట్టిదయాగుణమే లేని వాఁ డేమి దేవుఁడు? మనకష్టసుఖములు విచారించి మన కేదమేలో యది చేయఁడేని యట్టిదేవుఁ డుండి యేమిలాభము? లేకున్న వ్యసన మేమి? మాయా మానుషవిగ్రహ యనికదా రామునకు విశేషణము. అటనిసఁగమి? తన దివ్యాద్భుతశక్తిచే దనస్వరూపము మనుష్యస్వరూపముఁబోలెఁ జూచువారికిఁ గనఁబడు నట్లుచేసి యుపాధిముగి నాటకరిగిమంగలి వస్త్రమువలె నటించువాఁడు. మనుష్యాకారముగా నగోచరుఁడగు? మనుష్యులకుఁ దాను ధర్మమార్గదర్శి యగుటకే. మనుష్యాకారముతోఁ గ్లిష్టధర్మముఁబో రించినేని యాయన మనుష్యుఁడనియే తలఁచువాఁ డొక మనుష్యునకు సాధ్యమైనది వేఱొకని కేల గాదని తా నాప్రకారము జరుప యత్నించును. అట్లుగాక దేవుఁడుగానే గోచరించి యాప్రకారము చేసిన ఆయన దేవుఁడుగనుక నాయన యాప్రకారము చేయఁగల్గెను. మనుష్యుల కట్లు సాధ్య మగునని నిరు త్సాహముతో నట్లు చేయఁబూనఁడు. అంది యందని ఫలము గ్రహించి నెవ్వఁ డైన యత్నించునుగాని యాకాశమున వ్రేలెడిదాని నెవఁడాశించును? కాఁబట్టి మనుష్యవేషధారణము మనుష్యులకు మార్గదర్శిగా నుండవలయునని మను ష్యునివలె నటింపవలయునగదా. కాఁబట్టి మనుష్యుల ననుకరించి కార్యము చేసెను. కావున మనుష్యులవలెఁ దుఃఖించెను. సీతావియోగమున రాముఁడు దుఃఖింపకుండిన నది మనుష్యనటన మగునా? అప్పుడు ప్రజ లేమి యందురు? తండ్రిచచ్చిన నేడువలేదు భార్యను గోలుపోయి యేడువలేదు అనినిమిత్తమై పట్టనమంతయు నేడ్చినను నూరకున్నాఁడు. ఎంత కఠినచిత్తుఁడు' అనికదా యందురు. తాను మార్గదర్శియై ప్రజలకు నేర్పవలసిన దిది యగునా? కావున మనుష్యవేషము వేసినపుడు మనుష్యులవలెనే నటింపవలసినదే విధి. విష్ణు వవ్యాకృతదివ్యమంగళవిగ్రహుఁడుగదా - కన్నీరెట్లు వచ్చెను, నెత్తురెట్లుకాఁ నందురేమో మనుష్యనటనమున నవియన్నియు నుండవలయును గదాయని

యట్లు కనఁబడజేసెనుగాని వాస్తవమైన కన్నీరుగాదు, నెత్తురుగాదు. నాటకము లందు మనుష్యులే యిట్టి లెక్కో చేసెగదే. ఇఁక సర్వశక్తుఁడు భగవంతుఁడా చేయలేఁడు? వ్రాకృతపురుషవేషము వేసినంతమాత్రమునఁ బరశక్తిస్వాతంత్ర్యము తప్పిన దని తలఁపరాదు. అమాత్రముచేతనే యీయనకు నీచదశ ప్రాప్తించినదనియుఁ దలఁపరాదు.

శ్లో॥ అవజానంతి మాం మూఢాః। మానుషీం తనుమాశ్రితం
పరంభావ మజానంతో। మమ భూతమహేశ్వరమ్. భ. గీ. ౯-౧౧

మానుషీం = మనుష్యస్త్రీయైన దేవకీదేవి (ఇట్టులే కౌసల్యయు) యొక్క-, తనుం = దేహమును - ఆశ్రయించి యుండువానిని, భూతమహేశ్వరమ్=సమస్త భూతముల కధీశ్వరుఁడనై యుండు నన్ను. మమపరంభావ మజానన్తః = నాపరమైశ్వర్యభావమును దెలిసికొనలేనివారైన మూఢులు నన్ను అవజానంతి=ఎఱుఁగరు. దీనివలన మనుష్యస్త్రీగర్భమునుం దుంటఁ - వెలువడుట యనుభవి మనుష్యవిడంబనార్థమేకాని సత్యముకాదనియు, మనుష్యస్వరూపము పోవునప్పుడు వచ్చునప్పుడును షడ్గుణము పూర్ణముగ నుండుననియు శిష్టమహాత్ములు మోహిత్తులై యిది తెలిసికొనలేక తమవలెనే నేను జన్మించితినని యీ మనుజ దేహిని నేను ప్రకృతిబద్ధుఁడననియుఁ దలంతురని భావము. విక్రమార్కుఁడు లోనగు రాజులు మాఱు వేషములు వేసికొని వేషమునకుఁ దగిన భాషలాడుచుఁ గార్యములు చేయుచు నుండిరి. అమాత్రమున వారికిఁగల ప్రభుశక్తి తప్పిపోయెనా? నీచత్వము వచ్చెనా? ఒకరాజు వ్యాయామమునకై యొంటిగఁ ద్రోవ నడచిపోవుచుండెను. అప్పుడు త్రోవలో నొక ముసలివాఁడు కట్టలమోపు తలపై మోచితెచ్చుచు రాయి తట్టుకొని క్రిందఁబడెను. మోపు క్రిందఁబడెను. బోరిగిలఁ బడుటచే మోఁకాటికి గాయము దగిలి సుఖముగ నడవలేక మోపు తలపై కెత్తుకొనలేక కష్టపడుచుండెను. అప్పు డారాజు వచ్చి చూచి తాన మోపు తలపైనుంచుకొని ముసలివానిచేతిని బట్టుకొని తిన్నగ వానియిల్లుచేర్చి మోపు దించెను. ఈరాజు నగరు నీచత్వ మాంగీకరించెనఁటనా? తనలాభమునకై తన పరువునకుఁ దగని కార్యముచేయుట నీచత్వము? దొలుపునుగాని పరోపకారముగ దానినేచేయుట గొప్పవాని గొప్పతనమునకు వన్నెపెట్టినట్లగునేకాని యితరము కానేరదు. అవాప్తసమస్తకాముఁడై సర్వజ్ఞుఁడై సర్వశక్తుఁడైన భగవంతుఁడు మనల నుద్ధరించుటకై నచ్చి మనవలె నటించి మనకు మార్గదర్శియగుటచే నాయన సౌశీల్య సౌలభ్య పరమకారుణికత్వాది కళ్యాణగుణములకు మెఱుఁగు పెట్టినట్లయ్యెఁగాని యితరము గాదు. భిక్షమెత్తుట నీచకార్యమేకదా. బలిని భిక్షిం చుటచేఁ బరువు మాసెనా? కుచేలుని పిడికెఁడుకులు తినఁగానే కృష్ణుని దారి

ద్రవ్యము తీసెనా? ధర్మకార్యమున బీదసాదల కుపకారముచేయుట తమపరువునకుఁ దక్కువ యని కార్యములు చేయనివాఁ డెంత యితరవిషయముల గొప్పవాఁడైనను గుణమున నీచుఁడే. వానినడవడి ప్రశస్తముకాదు. కావున రామచంద్రమూర్తియం దేదోషమును లేదు. ఆయనచేసినట్లు మనము చేయవలసియుండఁగా నాయన నాక్షేపించుట యెట్టి తెలివిమాలినతనము.

కం॥ ఎంతటిదుష్కరమును భూ, కాంతుఁడు ఘటియించు నీమొఁ గనకయు బ్రదికెన్
చింతావ్యధఁ జిక్కండును, వింతగదే మిగుల రామవిభుచరితంబుల్.

అనికదా హనుమంతుఁడు తలఁచెను. దీనివలననే రామచంద్రమూర్తి మనస్తత్త్వమెఱుంగనగు.

ఆగృధ్రరాజునకున్ = తనతండ్రిమిత్రుఁడును - దనకై ప్రాణము విడిచినవాఁడును నగు గృధ్రరాజు జటాయువునకు.

అగ్నిసంస్కారములు + ఆచరించి = పరమపదయోగ్యుఁడగువానికిఁ జేయవలసిన బ్రహ్మమేధసంస్కారముచేసి ఇతఁడు తిర్యగ్జాతి జనించినవాఁడు కావున బ్రహ్మమేధ సంస్కారమున కర్హుఁడు కాకున్నను, విశ్వాసఘాతమున, సర్వస్వామియగు రామునకై ప్రాణముల త్యాగించినవాఁడును నగుటచేతను, ముక్తార్థమై దేహము విడుచుటచేతను, ఇతనికి బ్రహ్మమేధసంస్కారము యుక్తమే యిట్లు విష్ణుపురాణమునను జెప్పఁబడినది. 'మత్కృతే నిధనం యస్మా త్త్వయాప్రాప్తం ద్విజోత్తమ, తస్మా త్త్వం మత్ప్రసాదేన విష్ణులోక మవాప్స్యసి' ఇది జటాయువునకే గాక భగవంతునికార్యమునఁ బ్రాణమువిడుచువారి కందఱకు సామాన్యమనియు నందందుఁ జెప్పఁబడినది. "విష్ణోఃకార్యం సముద్దిశ్య, దేహత్యాగో యతఃకృతః, తతో వైకుంఠమాసాద్య, ముక్తోభవతి మానవ" యనియుగ్నేయమునను, "ప్రాణాం స్త్యజతి యోమర్త్యో, మాం స్మరన్నపిమత్కృతే బాలసూర్యప్రకాశేన వ్రజేద్యానేన మద్గృహం" మ్మని యుశ్వమేధపర్వమున నున్నది. మానవమర్త్యశబ్దములు ప్రాణిసామాన్యవాచకములు. తే॥ "ఏదిగతి యజ్ఞశీలుఁ కేది గతి హితాగ్నిహోత్రునకు నవరాస్తులైనవా। కుక్షిపాతలకిట్టి కును త్తమగతి। కరుగు మత్సంస్మరణమాత్ర నెనయుతస్తవ." యని యీగ్రంథమున నీబోపుపద్యము. ఇందు "అపరావస్థలైనవారికి, యుద్ధమున వెనుకంజపెట్టనివారికి, వీఁపుచూపనివారికి" నని చెప్పరాదు. ఇతఁడు మహావీరుఁడు. స్వామికై దేహము దాఁపక ధర్మయుద్ధముచేసి యభిముఖుఁడైనవేళ హతుఁ డయ్యెను. కావున నాతని కాఫలము స్వతస్సిద్ధము. 'ద్వావిమౌ పురుషౌ లోకే, సూర్యమండలభేదినౌ, పరివ్రాడ్యోగయుక్తశ్చ, రణే చాభిముఖో హత' యని కలదు

గదా. కావున అపరావర్తులైనవారి కనఁగా ముక్తిచెందినవారి కని యర్థము చెప్పవలెను. "నచ పునరావర్తతే" యనికదా ముక్తివిషయమైన శ్రుతి.

సుకృత మెంతచేసియున్నను బ్రాణత్యాగానంతరము అగ్నిసంస్కారము లేనివాఁడు అసుకృతఫలముఁ జెందనేరఁడుకదా. ఇతని కట్లుగాక రామచంద్ర మూర్తి సంస్కరించెనఁగాన తన్మూలమున స్వర్గాదిప్రాప్తి యని యేలయనరాదు. మత్సంస్కృతి నరుగు మని గ్రంథమందే (ఆరణ్య ౧౧౭౬ ప.) యున్నదిగదా. నేను నీకు సంస్కారముచేయుటచే నసంస్కారునికివలెఁగాక నీకు సల్లోకములుకలుగు ననికదా దానిభావము. అట్లుండ ముక్తిప్రాప్తి యని యేల చెప్పనలెను అని పూర్వపక్షము చేయరాదు. ఎవ్వఁడు నిత్యనైమిత్తికాదికర్మముల కట్టుఁడో వానికి నగ్నిసంస్కారాదులు లేనియెడల స్వర్గాదులు కలుగవుగాని తిర్యగ్జాతి యగు నితఁడు శాస్త్రవశ్యుఁడు కాఁడు. కాన యుద్ధమరణమునఁ జే స్వర్గాదులు స్వతసిద్ధములు. దానికి రామానుగ్రహ మక్కఱయే లేదు. మోక్షప్రాప్తికే రామానుగ్రహ మావశ్యకము. కావున ముక్తిచెందినవారి కని యర్థము బాగు. ముక్తిచెందెడివారి కిహలోకఫల మనవేష్టినముగదా. "ఏనమగ్నీ యజ్ఞశీలు రకు" నిత్యాదులు స్వర్గాదు లతని కిచ్చుట యెల్లు యుక్తమనరాగు (1) ఫలాపేక్షలేక యజ్ఞాదికర్మముల నంగములుగాఁ జేయుచుఁ బ్రధానముగా నుపాసనము చేయువారికే ముక్తికలుగు ననుట సిద్ధాంతము. అంగములేకి యంగికొన సాగదు కాన యజ్ఞాదులు లేక యుపాసనమాత్రముచే ముక్తిచెందుట యసాధ్యము. ప్రధానమున కేది ఫలమో యదియే యంశమునకు ఫలముకాఁగా సాంగముగాఁ బరబ్రహ్మము నుపాసించువారి కేది ఫలమో యాఫలము నీకుఁ గలుగునుగాక యని యూ ఎన్యమునకు విశిష్టార్థముగాని మోక్షముతో స్వర్గాదులకు జెందవలయునని తాత్పర్యముగాదు.(2) "ఇమాఁల్ లోకాన్ కామాన్ నీకామరూప్యనుసంచరన్" అని వేదముచెప్పిన రీతిని ముక్తునికి సర్వలోకసంచారమును గలదు గాన స్వర్గాదిలోకముల నిచ్చుట యుక్తమే. (3) ఈపద్యము స్వర్గాదుల ననుభవించి యాపిమ్మట మోక్షమును బొందుమని క్రమముక్తిని జెప్పుచున్నది.

"ఆత్మానం మానుషం మన్యే" యను వక్ష్యమాణరీతిని రాము లీయవతారమునఁ దన పరత్వమును బ్రకటించుటలేదుగదా. జటాయువున కిట్లు మోక్షమిచ్చెనేని మోక్షప్రదాత పరతత్త్వముకాన నీయనపరత్వము నెల్లడిచేసినట్లు కాదా యనరాదు. 'సత్యేన లోకాఁ జయతి' సత్యముచే లోకంబుల జయించును అన్నట్లు రామచంద్రమూర్తి సత్యముచే సర్వలోకములఁ దనస్వాధీనము చేసికొన్నవాఁడు. మోక్షమునకుఁ బొమ్మనినమాత్రానఁ బరతత్త్వ మనవచ్చునా? మహాత్ములు బ్రహ్మవిద్యాగురువులు శిష్యుఁడు మోక్షమునకై సంజే

హించుచుండ సందేహ మక్కఱలేదు నీకుఁదప్పక మోక్షము కల దనినంతమాత్ర మున వాఁడు పరబ్రహ్మ మగుదురా? కావునఁ దెలియనివారు వారివలెనే రామ చంద్రమూర్తి చెప్పె ననిఁ దలంతురు. ఇంతకు శ్రీరామచంద్రమూర్తి చెప్పిన యీమాటలను లక్ష్మణుఁడుతప్ప విన్నమానవుఁడు మఱియెవ్వఁడు లేఁడు. ఇది రామాయణమున నశ్వమేధకాలమునఁ గుశలవులు గానముచేసినపుడు బయలు పడినది. అప్పటికిముందే లంకలోనే రావణవధాంతరము రహస్యము బ్రహ్మ దులచేఁ బ్రకటితమయ్యెను. కావున నీశ్లోకమున నిన్నవాఁడు రాముని పరతత్త్వ మెఱిఁగినవాఁడు జటాయువునకు మోక్షప్రాప్తి యని నిశ్చయించియుందురు. రావ ణవధవఱకే పరోక్షము రహస్యముగాని యీవఁడఁగాదు కంసవధవఱకుఁ గృష్ణుఁడు చతుర్భుజములఁ దాఁచినట్లు రావణవధవఱకు రామచంద్రమూర్తి పరోక్షమును దాఁచెను. పరోక్షమును దాఁపకున్నచో రాఁ డుఁడు చావఁడు.

అశ్రులససములక్ = కన్నీరొడవులయందు.

వైదేహిం వెదకుచోఁ = సీతను వెదకునప్పుడు

వికృతరూపుఁ = పొట్టయందు నోరుకలిగి వికారమైన యాకారము గల వానిని.

ఘోరదర్శనుని = చూచుటకు భయంకరుఁడైన వానిని

కబంధుఁ = తలలేని మొండెమే వాని యాకారము కావునఁ గబంధుఁడని పేరుగలవానిని,

రక్షోనాథుఁ = రాక్షసశ్రేష్ఠుని- ఇతఁడు దనుఁవంశమున దానవుఁడు, చర్యలచే రాక్షసుఁడు.

త్రుంచి = భుజముల ఛేదించి.

దహియింపఁ = వాఁడు కోరినప్రకారము వానిదేహమును గాల్పఁగా.

వాఁడు నాకలోకమునకుఁ జనియెఁ = స్వర్గమునకుఁ బోవుటకు ననుకూలమైన గంధర్వరూపము ధరించి స్వర్గమునకుఁ బోయెను.

వరిష్ఠకారిణి = గురుశుశ్రూష యను గొప్పధర్మమున జేయునది. ఆచా ర్యాభిమాన మను చరమపర్వనిష్ఠగలది. పరమాత్మాభిమానమున నిష్ఠకల వాఁడు ప్రథమ పర్వనిష్ఠుఁడు. ఇది యందఱకుఁ గలుగునుగాని చరమ పర్వనిష్ఠ కొందఱకే కలుగును. "పాదమూలం గమిష్యామి యానఘాం పర్య చారిష" మ్మని ముందు చెప్పఁబడును.

సకలసద్ధర్మనిపుణ = సద్ధర్మములు — అతిథిసత్కారాదులు. అట్టివానియం దన్నిటియందు నేర్పరి. ధర్మసూక్ష్మము నెఱిఁగినది. రాముఁడు తన యాశ్రమ మునకు రాఁగలఁ డని ముందుగాఁ దెలిసికొని యాయనను సత్కరింప మనో

హారము లగు ఫలములు సంపాదించి యవి మంచి రుచిగల వవునో కావో యని పరీక్షించి దాఁచియుంచి యాయన వచ్చినపుడు ఆమె యవి రామున కిచ్చి సత్కరించె నని ప్రసిద్ధముగదా. ఇదిగదా పరమప్రేమరూప మగుభక్తి. గురు శుశ్రూషచేతనే పుణ్యలోకముల సంపాదించినవారు శబరియు నారదుఁడును.

శ్రమణి = సన్న్యాసిని- "చతుర్థ మాశ్రమం ప్రాప్తా, శ్రమణా నామ తే స్మృతా" యని స్మృతివాక్యము.

శబరి = బోయెత - ఈమె ప్రతిలోమజాతిలోనిది - తక్కువజాతి పురుషు నకు నెక్కువజాతిస్త్రీయందుఁ గల్గినవారు ప్రతిలోమజాతివారు. ఎక్కువజాతి పురుషునకుఁ దక్కువజాతిస్త్రీయందుఁ బుట్టినవా రనులోమజాతివారు. "నృపా యాం వైశ్యతో జాత, శ్శబరః పరికీర్తితః,, మధూని వృక్షా దానీయ, విక్రీణీతే స్వవృత్తయే" యని నారదీయవాక్యము. వైశ్యునకు రాచస్త్రీయందుఁ బుట్టిన వారు శబరులు. వీరి వంశములోఁ బుట్టినది శబరి. తేనె యమ్మి జీవించుట శబ రులవృత్తి.

ఆసతిని - ఆమహాత్మురాలిని.

చూడఁబొమ్ము = జాతిలోఁ దక్కు వైనను భాగవతభక్తిమహిమకలవారిని భగవంతుఁడే యెదురుకొని వెదకుచువచ్చునని దీనివలన సూచితము.

అటంచును బోధించి = చిరకాలము నెడఁబాసిన స్వర్గమునకుఁ బోవలయు నని కుతూహలమున్నను రామచంద్రమూర్తియెడ భక్తివిశ్వాసములు నుపకార స్మృతియుంచి కొంచెముకాల మాకాశమున నిలిచి యిట్లు తెలియఁజేసి.

పోవుటయును = నాకలోకమునకుఁబోయిన తరువాత - 'యును' ఆనంత ర్యార్థకమును దెలుపును.

తా త్ప ర్య ము.

సీతను విడిపింపఁబోయి రావణాసురుచే హతుఁడైన జటాయువును జూచి యాయనవలనఁ దనభార్యను రావణాసురుఁడు హరించెనని విని రామచంద్ర మూర్తిమిక్కిలి స్రుక్కి సోలి వ్రాలియాగ్రద్ధజేనికిఁ దనతండ్రికి యోగ్యమైనరీతిని దహనాదిక్రియలుదీర్చినానిమిత్తమై యింకఅకిన్ని దుఃఖములుకలిగెఁగదాయని విలపించి, యడవులన్నియు వెదకుచుఁబోయిపోయి వికారస్వరూపము గలవాఁడై చూచుచుటకు భయంకరుఁడైన కబంధుఁడను రాక్షసుని వధించి, వానిని దహింపఁగా వాఁడు శాపవిముక్తుఁడై తన స్వర్గలోకమునకుఁ బోవుచు 'రామ చంద్రా' పంపాతీరంబున శ్రేష్ఠధర్మము గురుశుశ్రూషయందు వర్తించునదియు నతిథిపూజలోనగు సకలసద్ధర్మముల నెఱిగినదియునగు నొకసన్న్యాసిని బోయది (శబరి) గలదు. ఆమెను నీవు చూడఁబో' మ్మని బోధించి పోయెను.

ఇక్కడ సన్న్యాసిని యనఁగాఁ గావివస్త్రములుగట్టి తల బోడిచేయించుకొని చతుర్థాశ్రమస్వీకారముచేసిన దని యర్థముగాదు. కామ్యకర్మములు చేయమానుటయే నిజమైన సన్న్యాసము. దీనికి వేషము ముఖ్యముగాదు. 'నలింగం ధర్మకారణ'మ్మని మనుస్మృతి. 'జ్ఞానం సన్న్యాసలక్షణ'మ్మని కలదుగదా?

కం॥ ఆపగిది శత్రుదమనుఁడు, భూపసుతుఁడు చక్క శబరిఫూజలఁ గొని యి
చ్ఛాపూర్తి కామె చెప్పిన, రూపునఁ బంపాసరస్సు రోధముఁ జేరెన్. ౧౧౭

శత్రుదమనుఁడు = మోక్షప్రతిబంధకముల నివర్తింపఁజేయువాఁడు.

"నీ దయార్ద్రదృష్టి నిహతపాతకనైతి, నష్టయంబులైన పదము లందు దాన."
(ఆరణ్య. ౧౨౬౬ వ పద్యము) అని శబరి చెప్పును

భూపసుతుఁడు=దశరథుని పుత్రుఁడు - శత్రుదమనుఁడు - ఖరాదిరాక్షసులను విరాధ మారీచ కబంధాదులను సంహరించినవాఁడు. అరణ్యకాండమందు శత్రుసంహారకథ చెప్పఁబడెను. ఇఁక మిత్రసంపాదన విషయము చెప్పఁబడు నని భావము.

ఆపగిదిన్ = కబంధుఁడు చెప్పినవిధమున.

చక్క శబరిపూజలంగొని = శబరిపూజలను సంతృప్తిగ గ్రహించి. కొనియను టచే నామెపెట్టునంతతడవునుగూడ సహింపలేక తానే వానిని దీసికొని యని యర్థము. తల్లియొడిలోఁ గూర్చుండి పాలుత్రాగుటకు సిద్ధముగానుండియు నైక యెగఁదీసి యిచ్చునంతలోఁ దకతకలాడు శిశువులవలె నని భావము. (1) అటు వదివేలయేండ్లు సంతానము లేకలేక కడ కతిప్రయాసముతోఁ దన్నుఁ గనిన దశరథునింట నత్యాదరమున భుజించు మృష్టాన్నభోజనముకన్నను శబరి స్నేహము చేసినబోయది భక్త్యతిశయముచేత సమర్పించు ఫలము లతిశయించి యుండెనని భావము. భగవద్భక్తులగు శరభంగాదిఋషులు చేసినది పూజమాత్రమే. భాగవతభక్తురా లగుశబరిచేసినది చక్కనిపూజ. చక్కనిపూజ చక్కగాఁ గొని యని యన్వయింపనగును. (2) శబరి తానుగఁ బరీక్షించి రసవంతంబు లని యేఱియుంచిన ఫలములచేఁ జేసినపూజల నంగీకరించి 'కౌసల్యయార్పితం గేహే, కాననే లక్ష్మణార్పితం, పంపాయాం శబరీదత్తం, భరద్వాజార్పితం జవేత్' అని.

ఇచ్ఛాపూర్తికిన్ = సీతను వెదకి తేవలయు ననుఁ (రామచంద్రమూర్తి) తన కోరిక నెఱవేఱుటకు.

ఆమెచెప్పినరూపున = ఆమెచెప్పినత్రోవన.

పంపాసరస్సు రోధముఁజేరెను = పంప యను కొలనియొడ్డు చేరెను.

ఈపంపయే కన్నడమున హంపి యయ్యెను. ఇది బళ్లారిమండలమునఁ గలదు.

రోధముజేరెఁ - ఒడ్డునఁబడినాఁడన్నట్లు సీతను సాధించు నుపాయము తెలియక సముద్రమువంటి యరణ్యములో దిక్కుతెలియక యల్లాడుచుండినవాఁడు సీతాన్వేషణకార్యమున కనుకూలమైన ప్రదేశముఁ జేరె నని భావము.

తాత్పర్యము.

ఆవిధముగ శత్రుసంహారదక్షుఁడయిన రాజకుమారుఁడు రామచంద్రమూర్తి శబరి నిండు శ్రద్ధాభక్తులతో సమర్పించిన యాతిథ్యమును నిండారు ప్రీతితోఁ బరిగ్రహించి సీతను గొను కార్యమందుఁ దనయిష్టము నెఱవేఱుట కామె చెప్పినవిధమున బంపాసరస్సును జేరెను.

కం॥హనుమత్ప్రముఖులు నటఁ గని యా,తని వచనముఁ బేర్మి సూర్యతనయునితోఁ బొం
దొనరించి తనదుకథయును, వినిచెఁ సర్వంబు సీతావృత్తాంతంబున్. ౧౧౪

రాముఁడు తానుచేసిన ప్రతిజ్ఞ నెఱవేర్చుగుణము గలవాఁడనుట యరణ్యకాండసారార్థము. దాని నింతవఱకుఁ జెప్పెను. స్నేహితులకై పూనిన కార్యము నెఱవేర్చుట యను గుణము కిష్కింధాకాండసారార్థము నిఁక సంగ్రహముగఁ జెప్పుచున్నాఁడు.

అటఁ = పంపాసరస్సు సమీపపు టడవియందుఁ.

హనుమత్ప్రముఖులు - హనుమత్ = గొప్పదవుడలుగల, పరాక్రమము ప్రకటించుగాయము సుఖమునఁగల, ప్రముఖులు = వానరుని.

హను వనఁగా జ్ఞానము, హనుమంతుఁడు = జ్ఞానముగలవాఁడు - జ్ఞాని యని యర్థము. కపిఁ=సూర్యుని, (కం + పి) జలములను బానముచేయువాఁ డని వ్యుత్పత్త్యర్థము. కపయోఽహ్నేభవానరాః = కపి యనఁగా సూర్యునకు, ఏనుఁగునకు, కోఁతికిఁ బేరు. కప్యాసం అని ప్రమాణము. జ్ఞాని పామరులయజ్ఞానము పోఁదోలునట్లు సూర్యుఁడు చీఁకటుల హరించువట్లు హనుమంతునిఁ జూచుటతో రామచంద్రమూర్తికి దుఃఖము దీనత్వము సమయఁగా దీనివలన మనకార్యము కాఁగల దను ధైర్యము కలిగె నని భావము.

కని = చూచి, భార్యావియోగమునఁ దపించు పురుషులకుఁ బ్రాణాంతకమైన యీచెరువున్నొడ్డున రాముఁడు దనకుఁ దనభార్యతో ఘటనగలిగించు నీహనుమంతునిఁ జూచుట యెట్లున్నదన నొకఁడు తనసొత్తును దొంగలు దోఁచుకొనిపోఁగాఁ, దాను వారిచే దెబ్బలు దిని యల్లాడి యాకులుమేయుచుఁ, గడకుఁ దనయాప్తులఁజూచినట్లున్న దని భావము.

సిగ్ధనమైన యీచెరువునొడ్డున మన కేదిగతి యని రాముఁడు చింతించుచు విజయలక్ష్మిముఖమున నృత్యముచేయుచిహ్నములో యనునట్లు గాయమున్నైన కాయలు ప్రకాశించు నీపురుషునిఁజూచుట భాగ్యవశమునఁ గలిగె ననిహనుమ త్పదభావము.

రావణునివలెఁ గపటసన్యాసిగా వచ్చి మోసపుచ్చక నిజరూపమిట్టిదని తెలి పెఁగదా యని రామచంద్రమూర్తి కాయసయందు నమ్మకము గలిగెనని కపిశబ్ద భావము. కపి అయోధ్యాకాండాంతమున "చొచ్చెను విపినభూమి సంభ్రమండల ముగు జలజాప్తులీల"నని (౩౬౦వ) చెప్పఁబడెను.

ఇచ్చటఁ గపిదర్శనమయ్యె ననిచెప్పుటచే మబ్బువిడిచిన సూర్యుని ప్రకా శమువలె రామచంద్రమూర్తిప్రతాప మింక వెలుఁగఁగల దని యాశయము.

ఆతనివచనముపేర్మిన్ = హనుమంతుని మాటయందలి గౌరవముచే.

సూర్యతనయునితోన్ = సూర్యునికొడుకైన సుగ్రీవునితో.

పొందు + ఒనరించి = స్నేహముచేసి - పురుషకార మనుకూలమైనదికాని నుచితజ్ఞుఁడైన మిత్రుఁడు లభించె నని భావము. సూర్యునికొడుకు సుగ్రీవుఁడు. సూర్యుని వంశమునఁబుట్టినవాఁడు రామచంద్రమూర్తి. ఇరువురు భార్యలను బోఁ గొట్టుకొనినవారే. ఇరువురు యౌవరాజ్యమును బోఁగొట్టుకొనినవాఁరే. ఇరువురు నిల్లు వాకిలి లేక యల్లాడువారే. కావునఁ బొందుగుదిరెను.

స్నేహలక్షణము పరస్పరరహస్యము లడుగుట చెప్పుట కావున నిఁక నది చెప్పఁబడును.

స్వాంబు తనదు కథయును = పుట్టినదిమొదలు నిదివఱకు జరిగిన తన చరి త్రమును. ఇది నమ్మకమున్నచో చెప్పెను. సీతవృత్తాంతంబు సర్వమును = వెదకి సాధింపవలసినది సీతనే కావున నామెచరిత్ర సంపూర్ణముగను, కాకా క్షీన్యాయముచే 'సర్వము' ఉభయతఁ బన్వయించును.

వినిచెన్ = వినిపించెను.

తాత్పర్యము.

ఋష్యమూకపర్వతతీర వనమందు హనుమంతుఁడు గపిని జూచి యాయనమాటతీరు వమువలన సూర్యనందనుఁడైన సుగ్రీవునితో స్నేహముచేసి తనకథయును సీత వృత్తాంతమును సర్వమాయనకుఁ దెలియఁజెప్పెను.

కం॥ అంతయు విని కపి నలినీ, కాంతతనూజుండు చెల్మి ♦ గావించె ధరా
కాంతకుమారునితోనే, కాంతము హితవహుఁడు సాక్షి ♦ గా నామోదన్.౧౧౯

నలినీకాంతతనూజుఁడు = పద్మప్రియుఁడగు సూర్యుని పుత్రుఁడు.

కపి = ఇచట సుగ్రీవుఁడు.

అంతయును = ప్రయోజనాపేక్షతో శ్రీరామచంద్రమూర్తి చెప్పినకథ యంతయును.

విని = ఈ రామచంద్రమూర్తి తనకార్యము తప్పక నెఱవేర్పఁగలఁడు గదా యను సంతోషముతో విని.

హుతవహుండు సాక్షిగా = అగ్నిసాక్షిగా.

ఏకాంతము = రహస్యమున. మిక్కిలి.

ధరాకాంతకుమారునితోఁ = దశరథపుత్రునితో.

చెల్మిఁగావించె = స్నేహముచేసెను. "కయ్యమునకు నెయ్యమునకు, వియ్యమునకు సమతవలయునని యుండఁగాఁ గపికిని - ధరాకాంతకుమారునకు నెయ్యమెట్లు కుదిరె" నని సందేహము. దీనినే సీతయు హనుమంతుని 'నరులకు వానరులకు నెట్లు చెలిమి కుదిరెనయ్యా' యని ప్రశ్నించెను. రామచంద్రమూర్తి ధరాకాంతకుమారుఁడైనచో సుగ్రీవుఁడు నలినీకాంతతనూజుఁ డని సమాధాన ము. తక్కినవిషయంబుల సమత్వంబు ముందే చెప్పఁబడెను.

ధర = భూమి, దానిసంకేతరూపము కమలము. "పద్మిని పద్మహస్తా" యని లక్ష్మీదేవికిఁ బేర్లు. ప్రపంచమునంతయుఁ దనచేతిలోనఁ జుట్టుకొని యుండునది పద్మ హస్తము. కావున ధరాకాంతకుమారునకు నలినీకాంతకుమారునకు స్నేహము పొసఁగె నని భావము.

లక్ష్మీదేవి కమలమందు వసించు నన్ని బ్రపంచమునకంతయు నామె యీశ్వరి యని భావము. కమల మామెచేత ధరించె నన సమస్తప్రపంచ మామె యెట్లాడించిన నట్లాడుచు నామెకు వశపడియున్న దని భావము. "శ్లో॥ సర్వేషా మేవ లోకానా, మీశ్వరీ మమ వల్లభా, అస్యా మమచ శేషంహి, విభూతి రుభ యాత్మికా" అనికదా విష్ణుపురాణము చెప్పుచున్నది. అనఁగా నీ సమస్తలోక ములకు నావల్లభయగు లక్ష్మీదేవియే యీశ్వరి. రెండుహేతువులనుండు విభూ తులు లీలావిభూతి (ప్రాకృతమండలము సమస్తము), నిత్యవిభూతి (అప్రాకృత మండలము) ఆమెకు నాకు లోబడియున్నవి.

రాముఁడు కపితో స్నేహముచేసె ననుటచే రాముని సౌశీల్య మతిశయిత మని సూచితము. గుహుఁడు హీనజాతివాఁడైనను బురుషుఁడు గావున నతని చెలిమివలన సౌశీల్యముమాత్ర మేర్పడెను. హీనస్త్రీయగు శబరితో స్నేహము చేయుటవలన మిక్కిలిసౌశీల్యము చెప్పఁబడెను. తిర్యగ్జాతివాఁడగు సుగ్రీ వునితో స్నేహముచేయుటచే మీఁదుమిక్కిలి సౌశీల్యము చూపఁబడెను. దీనివలన భక్తిచేయుటయం దెట్టి నీచులైన నధికారులే యనియు, నట్టి యధి

కారము నీచజాతులయందే విశేషముగాఁ గానవచ్చుననియు నేర్పడుచున్న జ్ఞానముచే రామచంద్రమూర్తి నెఱింగి యాశ్రయించినవారు శరభంగాదులు గొందఱే. భక్తిచే నాశ్రయించినవారు కోట్లకొలఁదులు. ఇరువురకు ఫలము తుల్యము.

ఆమోఁదక = అట్లు స్నేహముచేసిన పిదప.

తా త్ప ర్య ము.

అట్లు రామచంద్రమూర్తి తన వృత్తాంతము సీతవృత్తాంతము సర్వము చెప్పిన పిదప సుగ్రీవుఁడు రామునితో నగ్నిసాక్షికముగా మిక్కిలి స్నేహము చేసెను.

చం॥ తనకును వాలికిం బగవి♦ధంబు దివాకరసూతి చెప్పినఁ
విని ఘను వాలిఁ గూల్ప రఘు♦వీరుఁడు పూని ప్రతిజ్ఞచేసినఁ
విను మని వాలివీర్యబల♦విక్రమము ల్వినిపించి యాత్మలో
నినకులుఁ డింద్రజుఁ గెలుచు♦నే యని సంశయలోలితాత్ముఁడై. ౧-౭౦

దివాకరసూతి = సూర్యపుత్రుఁ డగు సుగ్రీవుఁడు.

వాలి వీర్యబలవిక్రమములు = చూచుటచేతనే వీరులలోపడిపోవు తేజస్సు. బలము = దేహశక్తి, విక్రమము = శత్రువులపై విజృంభించుట. వాలియొక్క యీ గుణములను.

వినిపించి = రామచంద్రమూర్తిక మిట్టింతి యుత్సాహము సెంపఁ జెప్పి.

ఇంద్రజుఁ = ఇంద్రపుత్రుఁ డగు వాలిని.

గెలుచునే యని = రామచంద్రమూర్తి కర్తృ. ఆ పదమధ్యాహారము. రామచంద్రమూర్తి వాలిని గెలువఁగలఁడా యని.

సంశయలోలితాత్ముఁడై = సందేహముచే గలఁతపడిన మనస్సుగలవాఁడై. ఇంద్రజు నినకులుఁడు గెలువఁగలఁడా యని సందేహము. ఇంద్రుఁడు మూఁడు లోకములకు, సర్వదేవతలకు, సర్వగ్రహములకు నధిపతి. అయన భృత్యుని వంటివాఁడు సూర్యుఁడు కావున నట్టి యింద్రుని సాక్షాత్తుమారుఁడు దేవాంశ సంభూతుఁడు నగు వాలిని సూర్యవంశమునఁ బుట్టిన మనుష్యుఁడు గెలువఁ గలఁడా యని సందేహకారణము.

సుగ్రీవుఁడు రామపరత్వ మెఱుఁగఁడుకదా.

తా త్ప ర్య ము.

తనకుఁ దన యన్నయగు వాలికి విరోధము ప్రాప్తించినవిధము సుగ్రీవుఁడు చెప్పఁగా విని రామచంద్రమూర్తి వాలిని జంపఁ బ్రతిజ్ఞఁజేసెను. ఆమోఁద వాలి

ఁపరాక్రమంబులు రామచంద్రమూర్తికి వినిపించి యింతటి బలశాలిని వాలిని రామచంద్రమూర్తి గెలువఁగలఁడా యని సంశయించెను.

ఉ॥ నమ్మిక యూనఁబొంచె దిన♦నాథతనూజుఁడు గానిపింప గో
త్రమ్మున నుండు దుందుభిసు♦ప్రకరారికళేబరంబు హా
సమ్మిగురొత్తఁ జూచి బల♦శాలి వెసన్ దశయోజనంబులం
జిమ్మెఁ దదస్థి త్రెళ్ళ ఁఘు♦సింహుఁడు పాదమునంగుటఁబునన్. ౧-౭౧

దిననాథతనూజుఁడు = సూర్యపుత్రుఁడు.

నమ్మిక = రామచంద్రమూర్తిబలమున విశ్వాసమును.

ఊనుబొంచెన్ = చెందుటకొఱకు - బొంచెన్. ఇది చతుర్థీప్రత్యయము. 'కంచెఁ బొంచెవర్ణకములు పరములగునపుడు భావార్థక టవర్ణకము నైకల్పికముగ లోపించు' అను సూత్రము ప్రకారము టవర్ణకలోపము.

గోత్రమ్మునందుండు -- గోత్రము = పర్వతము, ఇది పర్వతమాయేమి యని సందేహింపఁదగినట్లు రాశియై యెత్తుగనుండు.

దుందుభి, సురప్రకరారి, కళేబరంబున్, కానిసింపన్ = దుందుభి యను దేవతాసమూహవిరోధియొక్క దేహాకారముగానుండు నెముకలగూటినిఁ జూపఁగా నందేహమును మనస్సులో నుంచుకొనక బయలుపడిచెప్పి యీకార్యము చేసెనని భావము.

బలశాలి = అపరిమితబలముచేఁ బ్రకాశించువాఁడు.

రఘుసింహుఁడు = రఘువంశశ్రేష్ఠుఁడు రాముఁడు - సింహము శార్దూలము నాగము - పుంగవము - వృషభము లోనగుపదములు పుంలింగమున నుత్తరపదములై శ్రేష్ఠార్థంబును దెలుపును.

హాసము = చిఱునవ్వు. నాబలము పరీక్షించుటకు నీకోఁతి యెంతగొప్ప కార్యము చేయునని యడిగెన? ఇదియా నాబలము తెలిసికొనుటకుఁ దగిన పరీక్ష! యని చిఱునవ్వు నవ్వెను.

ఇగురొత్తన్ = అంకురింపఁగా. బిగ్గనవ్వుట యనౌచిత్యము.

తదస్థిన్ = ఆ యెముకలరాశిని - త్రెళ్ళన్ = ఎగిరిపడునట్లు.

పాదమునుంగుటంబునన్ = కాలిబొటనవ్రేలితో.

పదియోజనంబులన్ = పదియామడదూరమునంను.

వెసన్ + చిమ్మెన్ = శీఘ్రముగా మీఁటెను. అంగుష్ఠశబ్దభవము - అంగుటము, ఉంగుటము. 'గీ॥ త్రొక్కినిలిచి యతనిముందట మేదినిఁ । నుంగుటమున

నొరయుచున్నఁ జూచి' నిర్వ. శే ఆ. 'చేసేతం బృథివీశులంను.
మందును నీ శబ్దము ప్రయుక్తము. "ఉంగుటంబున హరించెం బ్లు

తాత్పర్యము.

సుగ్రీవుఁడు తనకు నమ్మకముగలుగుటకొఱ్ఱకై పెద్దకొండవలెనుఁడు దుంద
యను రాక్షసుని కళేబరముచూపి దీని 'రామా చిమ్ముమీ' యనెను. నాబలము
తెలిసికొనుటకిదియా పరీక్ష యని చిఱునవ్వునవ్వుచు నలఱ్యముగ దానిని కాలి
బొటనవ్రేలితో పెంచికబిళ్ళను జిమ్మునట్లు పదియామడదూరమున పడునట్లు చిమ్మె
ను. ఈ పరీక్షతో సుగ్రీవుఁడు తృప్తిపడినవాఁడు కాఁడు. దీనిని దొలుత చిమ్ము
నపుడు వాలి చాల నలసియుండెను. ఈ కళేబరము నెత్తురు మాంసముఁతోఁగూడి
భారముగానుండెను. ఇప్పు డెముకలగూఁడుతప్ప మఱియేమి లేదు. ఈకారణమున
నెట్లు వాలికంటె రామచంద్రమూర్తి బలశాలి యని నమ్ముదును. కావున మఱి
యును బరీక్షించెద నని సాలవృక్షమును ఛేదింపు మని రామచంద్రమూర్తినిఁ
గోరెను.

కం॥ లీలగ నొకపెనుఁగోలను, సాలాగమసప్తకంబు ♦ శైలవరంబుల్
దూలించె రసాతలమున, వ్రీలనిప్రత్యయము గలుగ ♦ వీరుం డంతన్. ౧౨౨

'దనుజకళేబరంబును గేలఁ బైకెత్తి వెసయోజనంబున విసరినైచె' (కిష్కింధ.
౨౮౨.) నని, వాలిదుందుభికళేబరంబును జేతితోఁ బైకెత్తి యామడదూరము
నఁ బడునట్లు విసరివైచెను రామచంద్రమూర్తి కాలిబొటనవ్రేలితో పదియామడ
దూరమునఁ బడఁజిమ్మెను. దీనివలననే వాలిబలముకన్న రాముబల మధికమని
తెలియుచున్నను, వాలి దీర్ఘకాలము యుద్ధముచేసి యలసియుండి పచ్చిగానుండు
దానిని రక్తమాంసములతోడఁ జిమ్మెను - రామచంద్రమూర్తి ప్రయాసముపడని
దశలో నుండుటయేగాక కళేబరము శుష్కించి యెముకల గూడుమాత్రము మిగిలి
నది కావున దీనివలన రామచంద్రమూర్తి వాలికంటె బలవంతుఁడని నిర్ధారింప
సాధ్యపడదు గనుక సుగ్రీవుఁడు మఱియొక్క పరీక్షచేయఁగోరెను. అప్రకారమే
రామచంద్రమూర్తియు సుగ్రీవుఁడు కోరినట్లుచేసి నమ్మకమును గలిగించెను.
అది యెట్లనిన—

వీరుఁడు = శూరుఁడగు రాముఁడు.
సాలాగమసప్తకంబును = ఏడుమద్దిమ్రానులను. [illegible]
శైలవరంబుల్ = పెద్దకొండను.
రసాతలమున = అధోలోకములలో నాఅవలోకమును.

వ్రీలనిప్రత్యయము కలుగఁ = మొదటిసారివలెఁగాక దృఢమైన విశ్వా
సము కలుగుటకై.

లను = ఒక్క గొప్ప బాణముచేత - మిత్రుని కార్యము నెఱవేర్చఁ
సాధనసామగ్రియున్న దని తెలుపుటకై.

లక్ = అవలీలగ తూలించెను = ఛేదించెను. ఒక్క బాణమున నొక్కచె
ట్టునే కొట్టినయెడల వాలితో సముఁడని యెంచునేకాని సుగ్రీవుఁడు తన్ను వాలి
కంటె బలవంతుఁడని యెంచఁ డేమోయని యేడుచెట్లను నొక్కబాణముతోనే
కొట్టెను. ఏడుచెట్లు చాలుగనుండెనేని బలాతిశయముచే నొక్కబాణంబునఁ గొ
ట్టవచ్చును గాని పందిటి గుంజలవలె మూల కొకటి యుండిన నొక్కబాణము
తో ఛేదించుట యసాధ్యకార్యముగదా. ఇట్లు చెట్లనమాత్రమే కాక పర్వత
మును భేదించుట మఱియసాధ్యము. పోయినబాణ మంతటితోఁ బోక మరల
చేతికివచ్చుట మహాద్భుతము.

అంతక్ = ఛేదించిన పిమ్మట.

తా త్ప ర్య ము.

సుగ్రీవునికోరిక నెఱవేర్చి యాయనకు మరల సందేహమున కెడములేకుండు
నటు లేడు సాలవృక్షములను ఛేదించి యవి యుండెడికొండను రాముఁడు
భేదించెను. ఆబాణము రసాతలమునకుఁ బోయి మరలి చేతికి వచ్చెను. అంతతో
సుగ్రీవునిమనస్సు నిశ్శంకమయ్యెను.

కం॥ బంధుర మగువిశ్వాసము, సంధించుచుఁ బ్రీతమాన సముపెంపునఁ గి
ష్కింధాగుహకును నలినీ, బాంధవజుం డరిగె రామభద్రునితోడన్. ౧౩

నలినీబాంధవజుండు=పద్మములకు బంధువగు సూర్యునికొడుకు - సుగ్రీవుఁడు.

బంధురమగు విశ్వాసము = అధికమైన నమ్మికను.

సంధించుచుక్ = (రామచంద్రమూర్తియతిమానమచర్యఁ జూచి)పొందుచు.

ప్రీతమానసము పెంపునక్ = ఇఁక నాకు వానరరాజ్యము తప్పక లభించి
నది యను ప్రీతిగల మనస్సుయొక్క అభివృద్ధిచేత మనస్సునందలి యిట్టి ప్రీ
త్యతిశయముచేతను.

రామభద్రునితోడక్ = శుభమునిచ్చు రామునితోఁ.

కిష్కింధాగుహకుక్ = గుహవలెఁ బర్వతముల నడుమనుండు కిష్కింధాపట్టణ
మునకు.

అరిగెక్ = పోయెను. బుశ్యమూకమునుండి యని యధ్యాహారము.

తా త్ప ర్య ము.

పొచ్చెములేని నచ్చికగలవాఁడై సుగ్రీవుఁ డిఁకఁ దనపగదీఱెను, వానర

రాజ్యము లభించెను, అని సంతుష్టపడిన మనస్సుగల మూర్తినిఁ దోడుకొని కిష్కింధాగుహాప్రాంతమునకుఁ బోయెను.

ఉ॥ కాంచనపింగళుండు ప్లవగప్రభుఁ డర్కతనూజుఁ డంత గ
ర్జించినఁ దద్రవంబు విని, జిష్ణుతనూజుఁడు యుద్ధకాంక్ష నే
తెంచుచు దార తారకును, దెల్పి భయంబడకుండ, సూర్యజ్
నొంచిన, వానిఁ ద్రుంచెను ఘనం డొక కోలను నేలఁ గూలఁగన్. ౧-౭౮

అంతఁ = కిష్కింధాప్రాంతము చేరినతరువాత.

ప్లవగప్రభుఁడు = వానరప్రభుఁడు. అవ్యవహితభవిష్యత్తునకు వర్తమాన భూతము లగు నన్నట్లు కొంచెము కాలములోనే ప్రభువుకాఁబోవును గనుక నయినట్లు చెప్పఁబడినాఁడు. 'మదర్థే త్యక్తజీవితా' యన్నట్లు

కాంచనపింగళుండు = ఒంగారమువలెఁ బసుపుఱంగుగల దేహముగలవాఁడు. సంతోషాతిశయముచేత ముందున్న వికారరూపము పోయి మనోహరాకారము కలవాఁడయ్యె ననియర్థము.

అర్కతనూజుఁడు = సూర్యపుత్త్రుఁడు - ఇది విశేషణము సూర్యకాంతిని ఈ విశేషణము సూర్యప్రతాపమును దెలిపెడిని.

గర్జింపఁ = తన సుగ్రీవతకుఁ దగినట్లు గొప్ప సింహనాదముసేయఁగా.

జిష్ణుతనూజుఁడు = జయించు స్వభావముగల యింద్రునికొడుకు. కారణగుణము కార్యమునందు వర్తించునట్లు తండ్రివలెఁ దాను సర్వదా జయించుచుండువాఁడ ననియే తలఁపెరుగాని యిప్పుడు ఎఱిగినపుత్త్రునివలె నయినాఁడని భావము

తద్రవంబు = తత్ + రవంబు + విని - ఆ శబ్దమును విని. ఇది వాలికి సుగ్రీవుఁడు చేయుచుండిన సింహనాదముకంటెను నీసారించేసిన సింహనాదము విలక్షణమై మునుపటివానివలె గాంభీర్యమును దెలుపక భయము పుట్టి మున్ధైర్యముతోఁ జేసినట్లు తోఁచె ననిభావము.

యుద్ధకాంక్ష = యుద్ధమునందలి యపేక్షతో.

దారతారకును = భార్యయగు తారకు. సుగ్రీవుఁడు దశరథకుమారుఁడైన రామచంద్రమూర్తిని సహాయునిఁగాఁ దెచ్చుకొన్నాఁడు. అట్టిసహాయసంపన్నుఁడైన తమ్మునితోఁ నేల విరోధము? యుద్ధమునకుఁ బోవల దని తారయడ్డగింపఁగా.

భయంపడకుండఁ దెల్పి = శ్రీరామచంద్రమూర్తి ధర్మాత్ముఁడు, నిరపరాధినగునన్నుఁ బరునితోఁ యుద్ధముచేయుసపుడేల వధించు ననిసమాధానపఱిచి.

ంచినట్ = సుగ్రీవుని యుద్ధమున బాధింపఁగా.
వాలిని.

డు = ధర్మసూక్ష్ములఁ జక్కఁగానెఱిఁగిన గొప్పవాఁడగు రామచంద్ర
ర్తి వాలిని వధించుటదోషమా, మైత్రి భావించి తాన సంప్రాప్తుఁడైన వానిని
గ్రీవుని సగ్నిసాక్షిగ స్నేహముచేసినవానిని జేవఁటలుట దోషమా యని
ధర్మాధర్మలాబలము లాలోచించి యుక్తమమార్గ మవలంబించినవానిని.

ఒక్కకోలను = (1)ఒకబాణము తప్పిన రెండవది వైచునంతలో వాలి సుగ్రీ
వునిఁ జంపునో, పఱువెత్తి లంకాపురిలోకిఁ బోవునో యని సందేహించి మొదట
బాణముతోనే చంపెను. (2) మొదటిసారియైనను రెండుమూఁడు బాణము
లొక్కసారిగ వేయలేదు. కుక్కినగొట్టుటకు రచ్చెనకోల కాపలయునా యన్నట్లు
వాలిని జంపుటకు రెండుమూఁడు బాణములు కాపలయునా యనియు నొకమాట
యొకబాణము లను విరుదునకు విరోధముగా నొకటియని రెండుమాట్లు కొట్టిన
ట్లగుననియుఁ దలఁచి, యస్త్రమునఁగూడఁ గాదు, ఒకకోలతో.

నేలఁగూలఁగట్ త్రుంచెట్ — దిగువపడఁజిమ్మి సంహరించెను.

తమ్మునిభార్యతో సంగమించినవానికి శిక్ష వధ యని శాస్త్రము చెప్పుటచే
శాస్త్రబద్ధుఁడై రామచంద్రమూర్తి యట్లు చేసెను. నేలఁబడునట్లు కొట్టెనుగాని
వెంటనే ప్రాణము పోవునట్లు కొట్టలేదు. ఏ యని వానిదోషము వానికిఁ
దెలిపి నీదోషమున కిది ప్రాయశ్చిత్తము అని వానికి సమాధానము చెప్ప నవ
కాశ ముండవలయుననియేకాని యిఁక గొంచెము గట్టిగా వెంటనే ప్రాణము పోవు
నట్లు కొట్టఁ జేతఁగాక కాదు. దీనివలన రామచంద్రమూర్తి ధర్మబుద్ధియు సత్య
పరాక్రమము స్పష్టము. రామచంద్రమూర్తి వాలిని బహుబాణములు వైచి
ప్రత్యక్షమునఁ జంపె నని యొకవాఁడు ఱయలుదేఁకనిది. అవిషయము
కిష్కింధాకాండమందుఁ జర్చింపఁబడును

తాత్పర్యము.

ఒంగారువన్నె దేహకాంతిగల వానరేశ్వరుఁడైన సూర్యపుత్రుఁడు సుగ్రీవుఁడు
సింహనాదము గావించెను. ఆధ్వనివిని యిక్ష్వాకుమారుఁడైన వాలి సుగ్రీవునితో
యుద్ధముసేయ బయలుదేఱెను. కాని యాయనభార్య తారయడమై సుగ్రీ
వుఁడు రామసహాయుఁడై యున్నవాఁడు. నీవు రణముసేయఁ బోవలదు. నీవు
నీ తమ్మునితో సమాధానము పడుమని బోధించెనుగాని వాలి రామచంద్రమూర్తి
ధర్మాత్ముఁడు, ఇతరునితో యుద్ధముచేయ నన్నేల చంపు నని సమాధానపఱిచి
వచ్చి సుగ్రీవుని యుద్ధమున నొప్పించెను. తనమిత్రుఁడు తనయెదుట నొప్పింపఁ

ఒడుట కనలారఁ జూచి యిపుడు గాకున్న శరణ
మతెప్పటి కని రామచంద్రమూర్తి వాలిని ని
గొట్టెను.

ఆ॥ మిత్రపుత్రమాట, మేరగ వాలిని, రణమునందుఁ ద్రుంచి ♦
వానిరాజ్యమున ది♦వాకరతనయునే, పట్టమొప్పఁగట్టెఁ ♦

రాఘవుండు = మహావంశమునఁ బుట్టి సకలధర్మ
చంద్రమూర్తి.

మిత్రపుత్రమాట మేరగ = సూర్యపుత్రుఁడైన సుగ్రీవునిమాట
(కిష్కింధాకాండము ౩౨ వ పద్యము చూచునది).

రణమునందున్ = సుగ్రీవునితో యుద్ధముచేయునపుడు.

వాలిన్ = వాలిని, త్రుంచి = సంహరించి.

వానిరాజ్యమున = వాలిరాజ్యమున.

దివాకరతనయునే = (వాలికుమారుఁడైన యంగదుఁడు చిన్నవాఁ డగుటచే
తను, బూర్వము సుగ్రీవుఁడే యువరాజుగా నుండుటను, సుగ్రీవునకు రాజ్య
మిచ్చెద ననిబాసచేసియుండుటను నంగనునకు రాజ్యమీక) సుగ్రీవునినే.

ప్రాభవమునగ - ప్రభుభావము ప్రాభవము = గొప్పగా.

పట్టమొప్పఁగట్టెను = రాజుగా నభిషేకించెను.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తి సుగ్రీవుఁడు కోరినప్రకారము వాలిని రణమున
వధించి యావాలి యేలుచున్న రాజ్యమందు వాలిస్థానమున సుగ్రీవునినే
ప్రభువుగా నొనరించెను.

ఉ॥ సీతను రోయఁగాఁ బనిచెఁ ♦ వెచ్చెఁ వాసరనాథసూనుఁ డ
త్యాతతవిక్రమాఢ్యుల మ♦హాకపివర్యుల, వారిలోన సం
పాతివచ స్ప్రబోధమునఁ ♦ బొవని యామడ లొక్కనూఱునై
భీతిద మౌ మహార్ణవముఁ ♦ బెల్చునఁ దా నవలీల దాటుచున్. ౧౩౬

రామచంద్రమూర్తి తనమాటప్రకారము వాలిని వధించి రాజ్యము సుగ్రీ
వున కీయఁగాఁ బ్రత్యుపకారముగఁ దనమాటప్రకారము సుగ్రీవుఁడు సీతను
వెదకుటకై వానరులఁ బంపుచున్నాఁడు.

వాసరనాథసూనుఁడు = దినపతికొడుకగు సుగ్రీవుఁడు.

సీతనురోయఁగాఁ = సీతను వెదకుటకు.

౨౬౯ – మిక్కిలిప్రఖ్యాతిచెందిన గొప్పపరాక్రమము

= గొప్పయాకారముగల వానరశ్రేష్ఠులను.

నచెన్ = శీఘ్రముగా రప్పించి, శీఘ్రముగా నొకనెలలోపల డని పంపెను.

[illegible] వెదక దక్షిణదిక్కునకై పోయినవానరులలో.

పుత్రుడు - హనుమంతుడు. పవనుని కుమారుడు పావని ధ్ధతము. పుంలింగము 'పవనః పవతా మస్మి' యన్నట్లు పావనము యువారిలో పవనుడు శ్రేష్ఠుడు. అట్టివానికుమారుడు కావున సుగ్రీవుడు చేసినభాస నెఱవేఱునట్లు చేసి యతనిమిత్రఋణవిముక్తునిఁ జేసె నని భావము.

సూర్యశిష్యుఁడు సూర్యపుత్రుని ఋణవిముక్తుంజేసి సూర్యనంశ్యుఁ డగురామ చంద్రమూర్తికిఁ దోడ్పడుట భావ్యమేకదా.

సంపాతివచఃప్రబోధమునన్ = జటాయువున కన్న యగు సంపాతిమాటల వలనఁ దెలిసికొన్నవాఁడై. లంకలోరావణు నంతఃపురములో సీతాదేవి యున్న దని సంపాతి చెప్పఁగాఁ దెలిసికొన్నవాఁడై.

ఆమడలొక్కనూఱునై = ఒక్కనూ అనఁగా చక్కగా ౯౯ సైనొకటి యని యర్థముకాదు. ఇంచుమించు నూ అని యర్థము. "ఒకమున్నూఱు కదల్చి తెచ్చినలలాటోగ్రాక్షుచాపంబు" - భాగవతము. అనేకమను నర్థమున శతము - సహస్రము- అయుతము - అనుపదము ప్రయోగింపఁబడును.

భీతిదమా = భయంకరమైన.

మహార్ణవమున్ = గొప్పసముద్రమును.

అవలీలన్ దాఁటుచున్ = నడుమనడుమ విఘ్నములు వచ్చినను నవి యాయన కాయాసమును గలిగించినవికావు.

కం॥ ఇట్లలు నూఱామడ యొక,పెట్ట వడిం దాఁటి బాహుపిక్రమపరుఁడై
నిట్టూర్పైనను విడువఁడు, కొట్టఁబడఁడుగాసిఁ గీశకుంజరుఁడంతన్.

సుందర-౧౩౫.

తాత్పర్యము.

అట్లు శ్రీరామచంద్రమూర్తి తనకార్యభారము నెఱవేర్పఁగా సుగ్రీవుఁడు తన ప్రతిజ్ఞప్రకారము సీతను వెదకుటకు వానరులను నాలుగుదిక్కులకు మిక్కిలి పరాక్రమవంతులైన వారిని బంపెను. వారిలోఁ బవననందనుఁడైన హనుమంతుఁడు జటాయుసోదరుఁడైన సంపాతి సీతాదేవి లంకలో నున్నదని చెప్పఁగా

నాహూటప్రకారము రమారమి నూఱామడ వెడల్పుగల సముద్రమును సునాయాసముగ దాఁటెను.

కం॥ రావణపాలిత మా లం,కావరనగరంబుఁ జొచ్చి ♦ కనియెను బహుశో
కావిల సశోకవనగత, శ్రీవాస న్నాధసక్తచేతఁ సీతన్. ౧-౨౭

రావణ పాలితమా= రావణునిచేఁ బాలింపఁబడుచున్న.

లంకావరనగరంబు = లంక యను పేరుగల గొప్పపట్టనము.

చొచ్చి = ప్రవేశించి.

అశోకవనగతన్= రావణు నంతఃపురికిఁ జేరి విస్తారముగ నశోకవృక్షములు గల యుద్యానవనమం దున్నదానిని.

నాధసక్తచేతన్= భర్తయందే లగ్నమైన మనస్సుగలదానిని - ఎల్లప్పుడు భర్తనే ధ్యానించుచుండుదానిని.

బహుశోకావిలన్ = (భర్తను విడిచి రావలసివచ్చెఁగదా యనియుఁ దన నిమిత్తమై శ్రీరామచంద్రమూర్తి యెంత దుఃఖించుచున్నాఁడో యనియు) అధికమైన శోకముచేఁ గలఁతనొందిన మనస్సుగల దానిని.

శ్రీవాసన్= సతీరత్నమునకుఁ దగిన స్వాభావిక కాంతికి నివాసమైనదానిని.

సీతన్ కనియెన్= శ్రీసీతాదేవిని జూచెను. పదినెల లాహారములేక స్నానము లేక నేలసుప్తులలోఁ బడి పొరలాడుచు నొక్కటిగఁ బెనసిన జడతో గుర్తించుటకష్టముగాఁ జిక్కియుండునది శ్రీనాస యెట్లయ్యెనని స్త్రీలను రక్షించునది శీలము. స్త్రీలకు నాభరణములవలెఁ గాంతి నిచ్చునది శీలము. అట్టిశీల లక్ష్మీయాయమయందు స్థిరముగాఁ గాపురము చేయుచున్నదనియు వేలక్షణములచే నామె యట్టి శీలవతి యని తెలిసికొనవచ్చునో యట్టి సహజశుభలక్షణము లామెయందు స్పష్టముగఁ బ్రకాశించుచున్న వనియు భావము. సంసారతాపత్రయంబు నోర్వక భగవత్కటాక్షమునకుఁ బాత్రుఁడఁ గాకపోయితినే యని యేకాంతస్థలముననుండి తపించుచు భగవత్సాక్షాత్కారమపేక్షించి యీయననే సర్వదా ధ్యానించుచుఁ దన్మయమై పోవుటచేఁ గలిగిన బ్రహ్మతేజస్సంపన్నుఁడగు భక్తుఁ డిట ధ్వనించును.

తా త్ప ర్య ము.

రావణాసురుఁ డేలెడు లంకాపట్టణమునఁ బ్రవేశించి హనుమంతుఁడు రావణుని యంతఃపురమునకుఁ జేరికగా నశోకవనమం దుండి శోకించుచు తనభర్తనే ధ్యానించుచుఁ దపోబలముచే శీలసంపత్తిచేఁ గలిగిన నైజవర్చస్సుచేఁ బ్రకాశించుదానిని శ్రీసీతాదేవిని జూచెను.

కం॥ వైశ్వానరహితతనయుఁడు, విశ్వాసముపుట్టఁ జూపి ♦ విభుముద్రికఁ దా
నాశ్వాసించెను సతి, హరి,దశ్వసుతునితోడిచెలిమి♦యగుటయుఁ జెప్పెన్. ౧౭౮

వైశ్వానరహితతనయుఁడు = అగ్నిదేవునికి మిత్రుఁడయిన వాయుదేవుని పుత్రుఁడు-హనుమంతుఁడు. ఈపద్యమునందు౧౭౮ వ పద్యమునందు నిదియే కర్తృపదము కావున హనుమంతుఁడించుమించు లంకానగర మంతయు నగ్ని హోత్రునకుఁ బూర్ణాహుతిగ వేల్చుటయు, హనుమంతునితోఁక కాలకుండుటయు దానికిఁ గారణము నీపదము తెలుపుచున్నది. 'లోహితాశ్వో వాయు సఖ' యని యమరుఁడు.

విశ్వాసము పొందెఁ=(రావణాసురుఁడు సన్న్యాసివేషము వేసికొని మోసగింప వచ్చినట్లు లతఁడో మఱియొకఁడో క్రోతివేషము వేసికొని తన్ను మోసగింపవచ్చినాఁడని యెంచక నిజముగ) రాముదూతయే యని నమ్ముటకొఱకు.

విభుముద్రికను = శ్రీరాముని యుంగరమును.

చూపి = గుఱుతుగాఁ గనఁబఱచి యామె కిచ్చి.

హరిదశ్వసుతునితోడి చెల్మియగుటయుఁ = సూర్యపుత్రుఁడైన సుగ్రీవుని తోడ స్నేహము చేసికొనుటయు. చేసికొనుట యనిచెప్పక "యగుటయును" ననుటచే సీతాదేవికై రామచంద్రమూర్తి చేయుప్రయత్నము దుఃఖపాటు మొదలయిన వన్నియుఁ జెప్పు నని సముచ్చయార్థకము స్ఫురింపఁజేసెడిని. స్నేహముచేసికొనె నని చెప్పిన స్నేహఫలము రామచంద్రమూర్తినిమాత్రమే చెందునని తోఁపఁగలదు వాస్తవముగ స్నేహఫలము రామసుగ్రీవుల కిరువురకుఁ బ్రాప్తించెను. కావున నాస్మనేపద ముపయోగింపక 'చెలిమి లభించె' నని చెప్పెను.

తాఁ = తాను (ఆంజనేయుఁడు), సీతఁ = సీతాదేవిని.

ఆశ్వాసించెను = సమాధానపఱిచెను. నీభర్త వానరులతోఁ వచ్చి సముద్రమును దాఁటి లంక ముట్టడించి రావణు సబాంధవముగ వధించి నిన్నుఁ బిలుచుకొనిపోయి పట్టాభిషిక్తుఁడగు నని యూరడించె నని భావము.

తాత్పర్యము.

అగ్నిహోత్రునిమిత్రుని కుమారుఁడైన హనుమంతుఁడు శ్రీసీతాదేవి తన్ను నమ్ముటకై శ్రీరామచంద్రమూర్తి యిచ్చిన రాముద్రికను జూపి దుఃఖపడవల దని రామచంద్రమూర్తి త్వరతోఁ వచ్చి నిన్నిచటనుండి విడిపించు నని యామెను సమాధానపఱిచి యిరువురు రామలక్ష్మణులు సముద్ర మెట్టు దాఁటి రాఁగలరు? రాఁగలిగినను నింతటి బలశాలిని రావణు నెట్లు జయింపఁగల రను

సందేహము తీఱుటకై సూర్యపుత్రుఁడగు సుగ్రీవునితో రామచంద్రమూర్తికి స్నేహము లభించుటయుఁ జెప్పెను.

సీ॥ తోరణంబును బ్రవిదారణం బొనరించి, పంచసేనానలఁ ♦ ద్రుంచి వైచి
సప్తమంత్రిసుతాళి ♦ సప్తాశ్వసుతుఁ గూర్చి, శూరు నక్షుని నల్పి ♦ చూరు చేసి
బ్రహ్మాస్త్రమునఁ జిక్కి ♦ బ్రహ్మవరంబునఁ, గట్టు వాసినయట్ల ♦ గుట్టు దెలిసి
తను లాగుదైత్యుల ♦ మనమున మన్నించి, సీత ఒప్పగ లంక ♦ భూతిఁ జేసి
తే॥ రియము మెయిదాశరథికిని ♦ బ్రియముఁ దెప్ప, సురలి చనుదెంచివాసవ ♦ వరుఁడు ధీర
తామహోత్తరుఁ గాంచిప్ర ♦ దక్షిణించి, కంటి వానికిఁ దద్ప్రియ ♦ క్తముగ ననియె. ౧౨౯.

తోరణంబును = అశోకవనము తలవాకట్టద్వారమును.

ప్రవిదారణంబు, ఒనరించి = చక్కఁగా విఱుగఁగొట్ట.

పంచసేనానలఁ = అయిదుగురు సేనానాయకులను - పింగళనేత్రుఁడు మొదలగువారు 'సేనాం నయతి' సేనను నడిపించువాఁడు సేనాని.

త్రుంచివైచి = చంపి.

సప్తమంత్రిసుతాళిఁ = జంబుమాలి మొదలగు నేఁగురు మంత్రిపుత్రులను.

సప్తాశ్వసుతుఁ - ఏడుగుఱ్ఱములుగలవాఁడు సూర్యుఁడు వానిసుతుఁ = వాని కుమారుఁడగు యముని - యముఁడు శనైశ్చరుఁడు సూర్యునికొడుకులు.

కూర్చి = చేర్చి - అనఁగా జంపి. ఎర్రాయోక్తాలంకారము.

శూరుఁ అక్షుఁ = రావణు రెండవకుమారుఁడును మిక్కిలి పరాక్రమశాలియు నగు అక్షకుమారుని (ఇంద్రజిత్తు - అక్షకుమారుఁడు వీరిరువురు మందోదరీపుత్రులు).

నల్పిచూరుచేసి = నలిగి పొడి పొడి యయినట్లు నేలపై పిసరి మోఁది.

బ్రహ్మాస్త్రమునఁ జిక్కి = ఇంద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్రము చేతఁ గట్టుపడి.

బ్రహ్మవరమునఁ = బ్రహ్మాస్త్రమును నిగ్రహించుశక్తి వానికి మృత్యుభయము లేదని బ్రహ్మ హనుమంతునికి బాల్యమున నిచ్చిన వరముచేత.

కట్టువాసినయట్లి గుట్టు తెలిసి = కట్టు లూడిన హాస్యము తెలిసికొని.

ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రముచే హనుమంతునిఁ గట్టెను. అస్త్రబంధిన మభేద్య మని తెలియని మూఢులగు నతని యనచరు లూరక క్రిందపడినాఁడని తలఁచి తటాలునఁ బైపడి త్రాళ్ళితోఁ గట్టిరి. నీచసాంగత్యమును విశ్వాసములేమిని

నోర్వక బ్రహ్మాస్త్రము వడలిపోయెను. అది రాక్షసులకుఁ దెలియదు. హనుమంతునికిఁ దెలిసియు రావణునిఁ జూచి మాటలాడవలయు ననుతలంపుతోఁ గట్టుపడినవానివలెనే నటించెను. ప్రపత్తికి మహావిశ్వాసము ప్రాణము. విశ్వాసమున లోపము గలిగెనేని ప్రపత్తి వ్యర్థమగును. బ్రహ్మాస్త్రులమెఱుంగని మూఢరాక్షసులు బ్రహ్మాస్త్రబంధములకన్నఁ బ్రాళ్ళకట్లు గొప్పవని తలఁచి హనుమంతుని గట్టుటచే నస్త్రబంధము లవమానము సహింపక యడుగిడిపోయెను. అట్టులే భగవంతునకు శరణాగతులైనవారు దానియందు సమ్మకములేక యితరోపాయముల వెదకిరా భ్రష్టులగుదురు

తనలాగుదైత్యుల్ = త్రాళ్ళతోఁ దన్నుగట్టి యీడ్చురాక్షసులను.

సీతఁదప్పఁగ లంకభూతిచేసి = సీతనుదప్పఁ దక్కినలంక (లంకలో విశేషభాగము) గాల్చి బూడిదచేసి. సాధువై సీతాపతిపాతి యగు ధర్మాత్ముఁడగు విభీషణుని యిల్లుగాకుండఁ గాల్పక విడిచెను. దాశరథికిఁ ప్రియము, శత్రుప్రియము మెయి మరలి యని యన్వయము.

దాశరథికిన్ = రామచంద్రమూర్తికి-దశరథాపత్యము-పుంలింగము-దాశరథి.

ప్రియమున = సంతోషకరమైన సీతాదర్శనవార్తను

ధీరతామనోహరున్ = ధైర్యమున మిక్కిలి గొప్పవానిని-సీతావిరహవేదన యందును ధైర్యమువదలనివానిని - రామచంద్రమూర్తిని.

కాంచి = చూచి - తన్నుఁ జూడఁగానే యితఁడు కృతకృత్యుఁడని తెలిసికొని సంతోషపడునట్లుచూచులఁజూచి - వాక్కుచే సంతోషింపఁ జేయుటకుముందే యాకారముచేతనే సంతోషింపఁజేసెననియు నిష్కారణముగ రాముఁడు కినిసి షమైన దుఃఖించుట హనుమంతుఁడు సైఁపఁడయ్యెననియు భావముపుట్టువన భంగముసకిచెయు నొకకారణము. తమరాక వినిరాముఁడు సంతోషించుఁగాక యని.

ప్రదక్షిణించి = చుట్టుతిరిగి. ఇది ప్రణామమునకుపలక్షణము ఇది. యాత్మప్రదక్షిణము గాదు. పెద్దవారియెదుటను ప్రభువులయెదుటను దేవతాసన్నిధానంబునను పృష్ఠభాగము కనఁబడఁజేయు ఆత్మప్రదక్షిణము నిషిద్ధము ఎవరికి నమస్కరించెదమో వారికుడిచేతి వైపుగాఁ బ్రారంభించి తిరిగి వారియెడమచేతిప్రక్కనుండి వచ్చి యెదురుగా నిలిచినఁ బ్రదక్షిణముచేయ టగును.

కంటిని జానక దత్ప్రియోక్తముగ ననియె = సీతను జక్కఁగఁ జూచి వచ్చితి నని చెప్పెను- జానకినిగంటి ననక కంటినిజానకి ననుటకుఁ గారణ మేమన ముందు జానకినని చెప్పిన రెండవపద మేమి చెప్పనో, కనఁబడలేదనే చెప్పనో, రావణునకు వశపడెనని చెప్పనో యని యీరెండవమాట చెప్పుతోపల రామచంద్ర

మూర్తి సంతపించునే యని ప్రధానకార్యమగుట ముందు గంటిని అని చెప్పెను. అంతతో విడిచిన నేమిచూచెనో యని సందేహించునే యని జానకి నని చెప్పెను. ఏమిగా సీతను జూచెనో యని తలంచునే యని తత్త్వయుక్తముగ ననియెను.

తత్త్వయుక్తముగ = వాస్తవముగ నియమవ్రతమై శీలరక్షణము చేసి కొనుచు జీవించియుండు సీతాదేవిని జూచితి నని యర్థము. సీత భీతియుండినను శీలము కోలుపోయియుండె నేని యామె కైశ్వర్యమించుటవ్యర్థ మని శ్రీరామచంద్ర మూర్తి తలంచు నని తత్త్వయుక్తముగ నని చెప్పెను.

తాత్పర్యము.

ఒక్కవానరుడే యింతచేసెనే వానరసేనతో, రామచంద్రమూర్తి వచ్చిన లంక ధ్వంసముచేయుటయం దేమి సందేహ మని సీతాదేవి ధైర్యము వహించుట కును రావణుని బల మెంతమాత్రమో తెలియుటకును, వానినే యుద్ధమున కీడ్చి తన్నిన వాడు తెలివితెచ్చుకొని సీత నిచ్చి సమాధానపడు నను తలంపుతోను, హనుమంతుడు పరాక్రమోపాయమున కుపక్రమించి యశోకవనము తలవాకిట ద్వారమును విఱుగగొట్ట సేనానాయకుల నేవురవధించి, యేడ్వురుమంత్రిపుత్రులను జంపి, కుమారుడైన యక్షకుమారుని బలిగొలిగా మర్దించి, యింద్రజిత్ప్రయోగించిన బ్రహ్మాస్త్రముచే గట్టుపడియును బ్రహ్మావరముచే నాకట్లు వదలిపోవుట తెలిసియు, రావణుని జూచి సంభాషింప పలయుని తన్నిట్టి శిక్షలు నీడ్చి రాక్షసుల జంపక విడిచి, సీతాదేవినిడప్ప లంక నంతయు దహించి భస్మముచేసి శీఘ్రముగ రామచంద్రమూర్తికి సీతాదేవివార్త దెలుపవలెనని లంకవిడిచి మరలివచ్చి ధీరాగ్రగణ్యుడైన శ్రీరామచంద్రమూర్తికిఁ బ్రదక్షిణించి రామా! చూచితిని సీతను శీలమువిడువక జీవించియుండుదాని నని చెప్పెను.

సీ॥ సూర్యకులుం డంత ♦ సూర్యాత్మజునితోడఁ, జేరి మహోదధితీర మచట
నూరిసన్నిధశిరా♦సాంబునను వార్ధిఁ, బలఁగి చల్లక♦లోలపటుస
నాపగానాయకుం ♦ డొడక తనసూపు, నిలుగాని బోధింప ♦ నతని త్వష్టృ
సూనినే గన్గించి ♦ సేతువు నాశోభ, లంకాపురంబు ని♦శ్శంక సొగసి

తే. చనుచెలంగుచు ధైర్య రా♦ఘవుఁడు వచ్చి, నిలిచి యిలినిల్లు చేసి ♦ మునుంగుచుండి
నిండుసభనిశ్చలములు రా♦ముండు వలుక, నద్భుతనవాజాతచితిజుఁ చెప్పె♦ సాధ్వీగాన. ౧౩౦.

యుద్ధకాండకథారంభము.

అంతట = హనుమంతునిమాట విన్నపిదప.

సూర్యాత్మజునితోడఁ = సుగ్రీవునితో.

మహోదధితీరముంజేరి = ఉత్కీర్ణసముద్రపుటొడ్డును బొంది.

వార్థిన్ = తాను ప్రార్థించినను మార్గమియ్యక యుదాసీనుడైన సముద్రుని.

సూరసన్నిభశరాసారంబునన్ = సూర్యునితో సమానమగు నక్షత్రపరంపరచేత.

చాలఁగఁ నల్లకల్లోలపఱుపన్ = పాతాళమునుండి నీళ్ళు కలఁతపడునట్లు చేయఁగా.

ఆపగానాయకుండు = నదులకు భర్తయగు సముద్రుఁడు.

అప్సమూహము = నీటిసమూహము - ఆపము. వానిచేఁ బోవునది ఆపగ = నది.

ఆపగలు = నదులు - వానికి భర్తసముద్రుఁడు - సరిత్పతియని సముద్రునకుఁ బేరు. సుగ్రీవుని రక్షింపవేఁటకు తారు ఇచ్చినట్లు - కాపుని రక్షింపవేఁటకు నాయనభార్యలు నాగకాంతలు ఇచ్చినట్లు - సముద్రుని భార్యలైన నదులను సముద్రునికి ముందుగా శ్రీరామచంద్రమూర్తిని వేఁడుకొనఁ బంచి రని యీవిశేషణముచే ధ్వని స్ఫుటమైనది.

ఓపకి = తాళిఁజాలకి, తెలుపుమానిమాని = రాను యథాస్వరూపముతోఁ, అన్నిభూతముల కధిష్ఠానదేవతలు గలరు. కావున సముద్రమున కధిష్ఠానదేవత యగువాఁడు వచ్చి యని భావము నీ క్షమాయంకు శరీరము వంటది. అగ్నిదేవత మంటగను, జలదేవత నీళ్లుగన, భూదేవతి భూమిగన నిట్లు లాయాదేవతి లాయాకూపములు ధరించి భగవదాజ్ఞ శిరసా వహించి మనుష్యుల కుపకారులై వర్తింతురు. కావుననే మనుష్యులకు పిరు పూర్వులు. పిరని బూజింపకుండు వాఁడు కృతఘ్నుఁడు.

ఉపసు = ఉపాయమును. బోధింపన్ = తెలుపఁగా - సముద్రుఁడు సలుపనిచే సేతువు కట్టింపు మని యుపాయము నేర్పెను.

త్వష్టృసూతిచేన్ = విశ్వకర్మకుమారుఁడగు నలునిచే.

సేతుపుర్కలించి = సంకట్టి గట్టించి.

నిశ్శంకము = సంకు. భయము లేక - అవ్యయీభావసమాసము - సులభ వ్యాకరణము సమాసపరిచ్ఛేదము ఈశిక సూత్రము.

రణతలమునన్ = యుద్ధభూమియందు.

భూమసుతను = భూమికూఁతుఁగాన సీతను. ఇది సాధ్యసమాసము సు-వ్యా-సమాస. ౪ సూ.

లబ్ధాభరమునన్ కుంది = పౌరుషబలములచే సీతను సాధించితినిగాని యేమిలాభము? ఇన్నిదినాలు పరిగృహమున నున్నదానితోఁ గూడినాఁడు రాముఁ

డెంతలజ్జాభిమానములు లేనివాఁడని యనరాయని) అధికమైన సిగ్గుచే విచారపడి.

నిండుసభన్ = దేవ వానరరాక్షసులచేఁ బూర్ణమైనసభలో.

నిష్ఠురములు = కఠినవాక్కులు. పతివ్రత యగు సీతాదేవి నుద్దేశించి యని యధ్యాహారము.

క్ష్మాతనూజాత = భూమిపుత్రి యగు సీత. ఈమెను, క్ష్మాతనూజాతయను శబ్దములు రామచంద్రమూర్తి నిమ్ముమాడినది. అగ్నియందుఁ బ్రవేశించి వెడలివచ్చినది, భూమియందుఁ బుట్టిన సీతయేకాని యీమె ప్రతిబింబము కాదు. మాయసీతయుఁ గాదు వాస్తవసీతయే యని తెలుపుచున్నవి.

సాధ్వీగాన = పతివ్రత యగుటఁజేసి.

చితిన్, చొచ్చెన్ = లక్ష్మణుఁడు వేర్చిన చితియందు మండెడుమంట్లలోఁ బ్రవేశించెను పాతివ్రత్యస్థైర్యము కని యధ్యాహారము.

తాత్పర్యము.

సూర్యవంశసంభవుఁ డైన రామచంద్రమూర్తి సూర్యపుత్రుఁ డైన సుగ్రీవునితో నతని సేనలతోడఁ క్షీణసముద్రతీరముచేరి దాఁటుటకై తెరువివ్మని సముద్రునిఁ బ్రార్థింపఁగా నతఁ డీయకున్నఁ గోపించి సూర్యునితో సమానము లైన బాణంబులచే సముద్రమునంతయు క్షోభింపఁజేసిన నతఁడును దనభార్య లైన నదులను బురస్కరించుకొని నిజస్వరూపముతో వచ్చి రామచంద్రమూర్తిపాదములపైఁ బడి ప్రార్థించి నలునిచే సేతువు కట్టింపుమని యుపాయము చెప్పి నాప్రకారమాచరించి దానిపైఁ సేనలతో నడచిపోయి లంకాద్వీపంబు నిర్భయముగఁ బ్రవేశించి యుద్ధభూమియందు రావణాసురు వధించి సీతాదేవిని గని యిన్నాళ్లు పగవానియింట నొంటరిగా నున్న నాఁడు దానిని మరల నెట్లు గ్రహింతునా యని సిగ్గుపడి సీతాదేవిని కఠినోక్తు లాడఁగా నామె పతివ్రతగావున నామాటలు వినఁజాలక తనపాతివ్రత్యమహిమ లోకమునకెల్ల నెఱిఁగింప లక్ష్మణుఁడు వేర్చిన చితయందు మండెడుమంటలోఁ బ్రవేశించెను.

కం॥ క్ష్మీతిసుత నిస్తులిత పతివ్రత యని హుతవహుఁడు వలుక, రామవిభుం డా
సతినిఁ మరలం గైకొని, యమితోషం బొందె వేల్పులందఱుఁ బొగడన్. ౧౩౧

క్ష్మీతిసుత = సీత.

నిస్తులితపతివ్రత = ఈమెతో సమానురాలని చెప్పఁదగిన పతివ్రతలేనిది.

అని హుతవహుఁడు = అగ్నిహోత్రుడు - హోమముచేసినహవిస్సును మోసికొనిపోయి దేవతల కిచ్చువాఁడు.

ఆసతిని = పతివ్రత యగు నా శ్రీసీతాదేవిని.

వేల్పులందఱుఁ బొగడఁ = దేవతలందఱు స్తోత్రముచేయుచుండఁగా.

మరలం గైకొని యతిమోదం బొందఁ అగి యన్వయను. సీతాదేవిపాతివ్రత్యమును రామచంద్రమూర్తినడవడిని దేవతలు మెచ్చిరి.

అతిమోదము = మిక్కిలి సంతోషము.

శ్రీరామచంద్రమూర్తి ధర్మరక్షణార్థమై తనప్రియురాలినిగూడ నింత కఠినముగఁ బరీక్షించెఁగదాయని దేవతలే శ్లాఘింపఁగా నీక వానరుల, రాక్షసుల మాట చెప్పనేల? కావునఁ గావ్యార్థాపత్త్యలంకారము.

హుతవహుఁ డనుటచే మంత్రముచేఁ బవిత్రమై దోషరహితమైన హుతముఁ దేవతల కందిచ్చునట్లు పాతివ్రత్యముచేఁ బవిత్ర యగుసీతను శ్రీరామచంద్రమూర్తి కిచ్చె నని శబ్దసారస్యము.

తాత్పర్యము.

అప్పు డగ్నిహోత్రుఁడు సీతను బిడ్డవలె నెత్తికొని వచ్చి శ్రీరామచంద్రా! యీ సీతాదేవివంటి పతివ్రతలు లోకమున లేరు. ఈమెయం దెట్టి దోషము లేదు. గ్రహింపు మని యీయఁగా శ్రీరామచంద్రుఁడును నాసతిని మఱల గ్రహించి బ్రహ్మరుద్రాదిదేవతలందఱు నాభార్యాభర్తలనడవడి మెచ్చుకొనుచుండ మిగుల సంతోషించెను.

కం॥ సురతతిచేఁ బూజితుఁడై, కర మలరఁగ రాముఁ డతని ♦ ఘనకార్యమునన్
సురమునిగణములు సచరా,చరమగుముల్లోకములున ♦సంతోషించెన్. ౧౩-౨

సురతతిచేఁ = దేవసమూహముచేత.

కరము + అలరఁగ = మిక్కిలి సంతోషించెన.

గణములు = గుంపులు.

సచరాచరము = స్థావరజంగమములతోఁగూడిన.

స్థావరములు = కదలనిపర్వతవృక్షాదులు-జంగమములు = సంచరించు పశు పక్షి మృగాదులు.

"అంత స్సంజ్ఞా భవం త్యేతే' యను విష్ణుపురాణోక్తిచే వృక్షాదులకును సంతోషభయాదులు గలవు. క్రొత్తచిగుళ్ళను బువ్వులను వికసింపఁజేసి చెట్లు తమసంతోషమును తెలిపెను.

అతనిఘనకార్యమునన్ = ఆయన చేసిన రావణవధ యను గొప్పపనిచేత,

తా త్ప ర్య ము.

దేవతాసమూహముచే నిట్లు గౌరవింపఁబడినవాఁడై శ్రీరామచంద్రమూర్తి తనచేసినకార్యము లోకోపకారకమై లోకసమ్మతమైనదికదా యని మిక్కిలి సంతోషించెను. ఆ రావణాసురవధాపకమగు నా మహాకార్యమును జూచి దేవతలు - మునులు చరాచరాయుక్తములైన ముల్లోకములును రావణాసురుని బాధతొలఁగెఁగదా యని సంతోషించెను.

౯౫॥ శ్రీరాముండు విభీషణు, నారక్షోవిభుఁగ లంకా ♦ సభాపేకమునఁ
గూర్చిమీఁదా నొసరించియు, వీరుఁడు కృతకృత్యుఁడగుచు ♦ విజ్వరుఁడయ్యెన్.
౧౩౩

విభీషణపట్టాభిషేకానంతరము సీతాదేవిదగ్గఱకు హనుమంతుని నిట్లు గ్రమమునేర్పఱుపక కపి చెప్పను

విభీషణునిఁ = శత్రువులగు భయపఱుచువాఁడని వ్యుత్పత్త్యర్థము.
ఆరక్షోవిభుఁగఁ = రావణునిస్థానమున రాక్షసరాజుగ.
అభిషేకమునఁ = పట్టాభిషేకమున, కూర్చిమీఁ = సైపుత్తో.
ఒసరించియు = చేసియును. ఇచ్చట 'యున్' అన్వాచయమును స్ఫురింపఁజేయు. అన్వాచయము = తక్కువ - ప్రధానముగుమోపు మిచ్చి, యప్రధానము లంకారాజ్యము నిచ్చెను. భగవచ్ఛరణాగతికి ఫలములు రెండు - ప్రధానము, కవిమతము అని ప్రధానము మోక్షము. అనుషంగికము ఐహికసంబంధసుఖము. 'శరీరారోగ్యమున్ధాన్యం, భోగఃపుత్రాశ్చ వానుషంగికాఁ, దదాతిధ్యాయతాం ప్రసంసా,సుపనర్గిప్రదో హరి' యని ప్రమాణము. తన్నుధ్యానించువారికి మోక్షమిచ్చు శ్రీసహావిష్ణువు ఆరోగ్యము, ధనము, భోగములుకూడ నిచ్చు నని యర్థము

శ్రీరాముండు -- శ్రీ-లక్ష్మి లక్ష్మిచే మనోహరుఁడైనవాఁడు సీతాపహరణమైన పిమ్మట రాముఁడు రాముఁడేకాని శ్రీరాముఁడు కాఁడు. కావునసేయింపఁదగ్గవిలంచు సీతాపహరణానంతర మింతవఱకు శ్రీరామశబ్దము ప్రయోగింపఁబడలేదు రామునకు సీతతో శ్రీయును బోయినది. సీతతో మరల నిప్పుడు వచ్చినది. (2) శ్రీ - కాంతి - కాంతితోఁగూడిన రామచంద్రమూర్తి ఇంతవఱకు రావణు నెల్లు చంపుటనా ? విభీషణునికి నెల్లు పట్టాభిషేకము చేయఁగలుగుటనా యీశ్రీకరకృణముచేసినవాఁడ నెప్పు డగుటనా యని చింతాకులుఁడై యుండుటచేఁ గాంతిహీనుఁడై యుండెను. అభిషేకమైనది కావున మరలఁ గాంతియుక్తుఁ డయ్యెను.

వీరుడు = కార్యనిర్వహణసమర్థుడు. కావున.

కృతకృత్యుడు + అగుచున్ = చేయవలసినకార్యము చేసినవాడై.

విజ్వరుడు అయ్యెన్ = మనోదుఃఖములేనివాడయ్యెను. (1)భరతునికి రాజ్యమొయఁగా నైంకర్యసాప్రాజ్య మఖిలషించి యీతుచ్ఛరాజ్యము నంగీకరింపఁడయ్యెను. విభీషణుఁడుకూడ నంటిభక్తుఁడే. ఈయన లంకారాజ్యము వలదనునేమో. అట్లనిన నామాట వ్యర్థి మగునే "నిన్ననఘా కొల్చెదఁ బట్ట మాయసురరాజశ్రీకి సఖ్యంబుగన్." (యుద్ధ ౧౧౧ న ప) అని చెప్పిలేదా. ఆ ప్రతిజ్ఞ నెఱవేఱకిపోవునేమో యని విచారపడుచుండెను. విభీషణుఁడు పట్టాభిషేక మంగీకరించుటచే నాహృదయతాపము పోయెను. (2) ఇంద్రజిత్తుబాణములచే గాయపడి స్తంభించి యుండినపుడు

తే॥ ప్రతినచేసితి రాఘవరామ జీయు,వాఁడు నంచు విభీషణు కాన డప్పె
నట్టియనృతోక్తి యిపు డనాయాసమయ్యెనుఁగా, నిష్ప్రభలే గాల్చుచున్నదినేరిపైప.
యుద్ధ-౧౦_౨౦. ప

ఇట్టి దుఃఖతాప మిపుడు నివర్తించెఁగ.

'అవిషహ్యోమనస్తాప,స్సంజ్వర పరికీర్తిత, యే నాంగారనదీముధ్యే, విలుఠన్నివ భావ్యతే' నిష్ఫలయే విసమయం బొలాఘచున్నట్లు సహింపరాని మనస్తాపమునకు సంజ్వర మనిరి.

విభీషణున కభిషేకముచేసి కృతకృత్యుఁడు విజ్వరుఁడు నయ్యెను' అనుటచే రావణవధ, సీతాప్రాప్తి ప్రధానములు కాననియు, విభీషణపట్టాభిషేకమే ప్రధానమనియు సూచితము. ప్రధానఫలము ప్రాప్తించినపుడుగదా మనుష్యుఁడు కృతకృత్యుఁడు విజ్వరుఁడు నగును. సీతాప్రాప్తి స్వకార్యము. పోరు లెత్తుకొనిపోయిన తనసొమ్ము తాను రాబట్టుకొనుట వంటిది. పోరుదండనమే రావణవధ. తన కార్యము తాను జేసికొనుటలో విశేష మేమి? విభీషణపట్టాభిషేకము ఆశ్రిత రక్షాధర్మకార్యము. చేయకుండినఁ బ్రత్యవాయము గలదు. కావున నాశ్రిత రక్షాభిలాషయే రావణవధకు ముఖ్యకారణము. సీతాప్రాప్తి గౌణము. కావుననే సీతను నిరాకరింపఁగలిగెనుగాని విభీషణపట్టాభిషేకమునకై యుత్కంఠ వహించెను. (3) విహగపతి -ఇచ్చట జటాయువు. కావున విజ్వరుఁడు=జటాయువిషయమైన మనోదుఃఖము గలవాఁడు. తండ్రి జీవించియుండుపుత్రునకు నుత్సవము జరుగుచున్న దని సంతోషము పడుచున్నను మరణించిన పుత్రునిఁ దలఁచి లోలోన దుఃఖించునట్లు సర్వలోకజనకుఁడు సర్వలోకస్వామియు నగు శ్రీరామచంద్రమూర్తి విభీషణపట్టాభిషేకసమయమునఁ దనకై యంత సాహసము చేసి ప్రాణ మిచ్చిన జటాయు విట్లభిమిక్తుఁడు కాఁడయ్యెఁగదా పరలోకసుఖ

మిచ్చితినిగాని యిహలోకసుఖ మాయఁబాల నై తినిగదా యని స్మరించుచు దుఃఖ పడె నని భావము.

తాత్పర్యము..

ఇప్పుడు విభీషణుని లంకారాజ్యమునకుఁ బ్రభువుగాఁ జేసి వీరుఁడైన శ్రీరామచంద్రమూర్తి కృతకృత్యుఁడై తాపము పాసినవాఁ డయ్యెను.

సీ. స్వర్గివాసులచేత ♦ వరములఁ దానొంది, మృతకపులకు నుసు♦బ్రోచ్చి మనిచి
మిత్రవృతుం డయి ♦ మిత్రకులాగ్రణి, యరికసాధ్యము నయో♦ధ్యం గనంగఁ
బుష్పకారూఢుఁడై ♦ పోవుచో భరద్వా♦జాశ్రమమున
భరతాంతికమునకుఁ ♦ బవమానసుతు నంపి, యప్పుడ భుగ్నకాంక్షి♦పురమునకును
తే॥ బోవుచోఁ బూర్వకథను నా♦ద్యులచేఁ దెలి, యుచ్చి వానరులను నా♦చ్చరిత్రుఁ
డనఁగఁ దున్న నంపగ్రామ♦ముఁ జేరఁ జని, పుర జనపదుం డా♦దరసహితుఁ డగుచు.

౧౩౪.

స్వర్గివాసులచేఁ = శ్రీరామచంద్రమూర్తి భయము స్తోత్రముచేయ నిచ్చిన దేవతలచేత.

మృతకపులకుఁ = యుద్ధమునఁ జచ్చినవానరులకు

ఉసుఱు ఇచ్చినవనిచి - దేవతలిచ్చినవరముచేఁ బ్రాణ మిచ్చి బ్రతికించి. రామచంద్రమూర్తి యనుగ్రహించి బ్రతికించినటుల దేవతలవరము నిమిత్త మాత్రమనియు మనుష్యులటనము సాధకమునకయ నియు గ్రహించునది.

మిత్రకుల + అగ్రణి = సూర్యవంశశ్రేష్ఠుఁడు - రామచంద్రమూర్తి

మిత్రవృతుండయి = సుగ్రీవవిభీషణాదుల స్నేహితులుగాఁ బట్టఁబడి.

అరికిఁ + అసాధ్యము = శత్రులకు ముట్టరానట్టి సాధ్యము కానిది. అరికిఁ బదమునకు ప్రత్యేకవచనము అరికినాసాధ్యము అనఁ బాఠాంతరమునఁ బ్రత్యేకవచనము.

పుష్పకారూఢుఁడై = పుష్పకమునెక్కి - పుష్పకమునెక్కినవాఁడై భరద్వాజాశ్రమమున కరిగి యని యన్వయము. పుష్పకము మనుష్యులయిన వారిచ్చా వచ్చినట్లు ప్రార్థించఁగా నిలిచి.

భరత + అంతికమునకుఁ = భరతునియొద్దకు.

పవమానసుతుఁ = వాయుపుత్రుని - హనుమంతుని. అంపి = పంపి. పదునాలుగుసంవత్సరములు పూర్తియగునప్పటికి నయోధ్యకు వచ్చెదనని భరతునితోఁ జెప్పినమాటప్రకారి మాయనకుఁ దనవార్త దెలిపి సంతోషింపఁజేయఁదలఁచి తాను వచ్చినవార్త తెలుపుటకై హనుమంతుని ముందుగఁ బంపెను.

పురమునకుఁ = అయోధ్యకు.

పూర్వకథను = భరతుఁడు చిత్రకూటమునఁ గనఁబఱచిన భక్తకథను.

ముచ్చటించుచున్ = చెప్పుచు.

ఆ + సత్ + చరిత్రుఁడు + అనుజుఁడు = శ్లాఘ్యమైన చరిత్రముగల తమ్ముఁడు భరతుఁడు భరతుని శ్లాఘ్యచరిత్ర యేమనఁగా అఱచేతికి వచ్చిన రాజ్యమును గైకొనకుండుటయు, తప్పక పాలింపవలసివచ్చినప్పుడు భోగముల నాశింపకయు ఋషిచర్యయుం దుండుట. భరతునిచర్యకు అసిధారావ్రతచర్య యనియేరు. అనఁగా కత్తివాఁడిపై నడుచుటవంటిది మంచిన్యాయమునను౦డి భోగింపశక్తియు సర్వానుకూల్యములు గన్న పురుషుఁడు మంచివయస్సునను౦డి సుందరియై భోగింపఁగోరు భార్యతో నేకశయ్యయందుఁ బడుకయు దానిని దాఁకక దానిపై మనస్సు పోనీకయుండు చర్యకుఁ అసిధారావ్రతచర్యయని పేరు. అట్టులే కిరీటలగ్నమైన రాజ్యలక్ష్మీ భోగ్యమైయుండియు పరిత్యజించెను. అంతియకాక రామచంద్రమూర్తి యరణ్యమందు నెల్లు ఫలమూలాదుల భక్షించి బ్రహ్మచర్యవ్రతము జరపెనో యట్లు పురుషం దుండియు జడలు ధరించి బ్రహ్మచారియై ఫలమూలముల భక్షించి నేలఁ బరుండి సుఖము లాశింపక కఠిన చర్య నడపినవాఁడు.

సోదరసహితుఁడగుచున్ = మువ్వురుతమ్ములతోఁ గూడినవాఁడై.

అట్ట = నందిగ్రామమున. జడలవీడెను = జడలు విడిచికొనెను. సోదరి సహితుఁడయి జడల వదలె ననుటచే శ్రీరామలక్ష్మణులవలె భరతుఁడును జడల ధరించియుండెనని యెఱుఁగవలయును. జడలు వీడుటమాత్రము కాదు. రాజయోగ్యములైన వస్త్రమాల్యాలంకారములను గైకొనెను.

తాత్పర్యము.

ఇంద్రాగ్నిదేవతలచే వరములు పొంది వరము నైజముగా గొని గుణమున మరణించినవానరులకెల్లఁ బ్రాణము లిచ్చి బ్రదికించి మిత్రు లయిన సుగ్రీవవిభీషణాదులతోఁగూడి సాధుజనాపగ్రయము గల యయోధ్యకుఁ బుష్పవిమానము నెక్కిపోవుచుఁ ద్రోవలో భరద్వాజాశ్రమమందు దిగి, భరతుఁగొన్నట్లు వాని మంతుని దనరాక యెఱిఁగింప ముందుగాఁ బంపి, తానవలఁ బుష్పకమునై నెక్కి యయోధ్యకుఁ బోవుచు, నానాఁడు జరిగినవృత్తాంతమంతయు సుగ్రీవునకుఁ దెలియఁ జెప్పుచు, సాధుచరిత్రుఁడగు భరతుఁడుండు నందిగ్రామమున దిగి, తమ్ములతోఁడ జడలు వదలెను.

కం॥ తనతో వెలయఁగ భూమీ,తనయామణి రాజ్యరమను ♦ దాల్చెన్ మరలన్
దినమణితేజుఁడు దశరథ,తనయుఁడు భువనంబు లతిము♦ఁబంబున వరలన్. ౧౩౫

దినమణితేజుఁడు = సూర్యునితేజస్సువంటి తేజస్సుగలవాఁడు. దినమణి = సూర్యుఁడు.

భూమీతనయామణి = సీత. ఆకాశనన్నము రామచంద్రమూర్తి. భూతనన్నము శ్రీసీతాదేవి. సూర్యుఁడు లేని యాకాశమెట్లతేజోహీనమై ప్రకాశింపదో యట్లు సీతాదేవి లేని భూలోకము (ప్రపంచము) ప్రకాశింపదని భావము. అలక్ష్మీకమైన ప్రపంచము పూర్ణమేకదా.

తనరారఁ వెలయఁగా – (ఏకసిద్ధార్థము) సంతోషముఁ బ్రకాశింపఁగా.

భువనంబులు = లోకములు. అతిముదంబునఁ = మిక్కిలి సంతోషముతో.

వఱలఁ = ప్రకాశింపఁగా.

రాజ్యశ్రీమను = రాజ్యలక్ష్మిని.

మరలఁ + తాల్చెఁ = పూర్వము సూటిమాత్రముగ ధరించెను. ఇప్పుడు కార్యరూపముగ ధరించెను పదునాలుగు సంవత్సరములు భరతుఁడు రామచంద్రమూర్తికిఁ బ్రతినిధిగ రాజ్యకార్యములు చేసెనుగాని రాజుగఁ గాదు.

రా త్ప ర్య ము.

సీతామహాలక్ష్మి తనతోడి సుఖముగ నుండుటచేతఁ డైన శ్రీరామచంద్రమూర్తి రాజ్యలక్ష్మిని యథార్థముగ పరిపాలనము చేయుచుండుటచే మూఁడులోకములు మిగుల సంతోషించెను

కం॥ విష్టపచయములు మిగులఁ బ్రహృష్టములై యొప్పఁ బుష్ట మేపారఁ మెయిఁ
శిష్టులు సుధార్మికులుఁ గడుఁ, బుట్టని గని యెరుఁగని రాము భూవరుఁ డేలన్. ౧౩౬

శ్రీరామరాజ్యమునఁ బ్రజలకుఁ గలిగిన మేలును దెలుపుచున్నాఁడు.

శ్రీరాముఁడు - అనిఁ + ఏలఁ = భూమిని పాలింపఁగా.

విష్టపచయములు. లోకుల సమూహములు - విష్టపము అనఁగా లోకము లయినను నిచట జహత్స్వార్థలక్షణావృత్తిచే లోకముల నుండువారని గ్రహింప వలయును.

మెయిఁ = దేహమందు. పుష్టులు + ఏపారఁ – అగునట్లు అతిశయింపఁగా.

ప్రహృష్టములై = మిగుల సంతోషించినవై.

శిష్టులు = గొప్పవాండ్రు సుధార్మికులు – సుధర్మము - శ్రీరామభక్తితోఁ జేసినకార్యము - ఆకార్యములు నాచరించువారు సుధార్మికులు. విశేషధర్మము యొక్క ఫలమును బొందినవారు

కడుఁ + పుష్టిని గనిరి = ఇంతవఱకు శ్రీరామవియోగముచే లోకమంతయు శుష్కించియుండెను. ఇప్పుడు మరల బురిగొని బలిసెను.

అయోధ్య. ౧౫౩, ౧౫౭, ౧౫౫ పద్యముల జూడుఁడు.

తాత్పర్యము.

శ్రీరామచంద్రుఁడు రాజ్య మేలునపుడు లోకములన్నియు మిగుల సంతోషించెను. సంతోషాతిశయముచేఁ గలిగిన గగుర్పాటులో సాధువులు ధర్మాత్ములు మిగులఁ బులకొనిరి.

క॥ ఆధులు పొసఁగవు జనులకు, వ్యాధులు తను వంట వాస్థ♦కవరోధముగా
సాధుల కీతు లనంబడు, బాధలు లే వెందు రామ♦పాలనమందున్. ౧౩౭

సాధులకు, జనులకున్ -.ఇది సర్వవాక్యములయందు నన్వయించును.

రామపాలనమందున్ = రాముఁడు రాజ్యమేలఁగా. ఎందున్ = ఏ ప్రదేశమందును. ఆధులు = మనోవేదనలు. పొసఁగవు=కలుగవు. వ్యాధులు = రోగములు. అస్థకున్ = రామునియందలి భక్తికిన్. అవరోధముగా = అడ్డముగా. తనువున్ = దేహమును. అంటవు = తాఁకవు.

ఈతు లనంబడు బాధలు=ఈతు లను పేరుగల ఆఱువిధములైన బాధలు- అతివృష్టి - అనావృష్టి- ఎలుకలదండు - మిడుతలదండు - చిలుకలదండు - రాజుసమీపమందుండుటవలనఁ గలిగెడిబాధ - ఈయాఱింటికి ఈతిబాధ లని పేరు.

విష్టపచయము లను పద్యము ప్రజలకు శ్రీరామాభిషేకమునఁ గలిగిన సంతోషాతిశయము వర్ణింప సాధ్యముకా దని ప్రహృష్టములై పుల్ల లేపారఁ గడుఁబుష్టిని గనిరన పదములచేఁ జెప్పెను. వారతిప్రీతిచే శ్రీరామచంద్రమూర్తియెడఁ జేసిన నైంకర్యవృత్తిని నాపద్యమునందలి సుధార్థికు లను పదమునఁ జూపెను. ఆధులు పొసఁగ వను పూర్వార్థముచే నట్టి నైంకర్యమునకు విరోధులగువ్యాధులు నివర్తించెనని చెప్పెను. ఇచ్చట ఆధులు వ్యాధులు ననిచెప్పుటచే భక్తియోగమునకు విఘ్నకరము లయినవన్నియుఁ జెప్పఁబడెను. భక్తికి విఘ్నకరములైన క్లేశములన్నియు శ్రీరామానుగ్రహముచేఁ దొలఁగిపోవును.

తాత్పర్యము.

శ్రీరామరాజ్యమందు సాధులుసేయు శ్రీరామసేవకు విరోధముగా మనోవేదనలుగాని రోగబాధలుగాని యీతిబాధలుగాని లేవు.

క॥ కానరు పుత్రులమరణము, మానరు సాధ్వీగుణంబు ♦ మానవతుల్ దా
మూనరు వైధవ్యము వై, శ్వానరుభయ మింతయేనిఁ ♦ బాటిల్ల దెటన్. ౧౩౮

ఉత్తరకాండమునఁ బ్రధానముగ వర్ణాశ్రమ ధర్మపాలనము ప్రతిపాదింపఁబడినది. ఆకథ యిఁక సంగ్రహముగఁ జెప్పఁబడును.

కానరు పుత్రులమరణము = తల్లిదండ్రులని కర్తృపద మధ్యాహారము, లేక మానవతుల్ అను పదమైన కర్తృపదముగా గ్రహింపనగు. కాన రన సామాన్య నిషేధముచే నేదేశమందైనను నెప్పుడైనను అట్టి బాలమరణము లేదని భావము. బ్రాహ్మణపుత్రుడు తండ్రియుండఁగానే మరణించెఁగదా యనిన నది యాగంతుకముగ వచ్చినది, యప్పుడే పరిహరింపఁబడెను.

మానవతులు = స్త్రీలు, సాధ్వీగుణంబును = పాతివ్రత్యమున, మానరు = విడువరు ,కావుననే, వైధవ్యము = విధవగా నుండుదశను, ఊనరు = పొందరు. పాతివ్రత్యహీనతయే వైధవ్యమునకుఁ గారణము.

"వ్యభిచారరతా నారీ, బాలరండాతు జాయతే." పోయిన జన్మమున వ్యభిచరించిన స్త్రీ యీ జన్మమున బాలవిధవ యగును. వ్యభిచరింపక మగని నిర్లక్ష్యముగాఁ జూచినది కాలాంతరమున విధవయగును.

పాపముచే ఆయువు క్షీణించును. అట్టిచోట భర్తలు తమపాపమునేగాక భార్యల పాపమును ననుభవింపవలసియుంచుటచే వేగిరము చత్తురు. భార్యలు చేసిన పాపమునకు శిక్ష వైధవ్యము. రామరాజ్యమందో స్త్రీలు పతివ్రతలు గావున నున్నంతకాలము భర్తలతో సుఖభోగము లనుభవించుచుండి వార్ధక మున సుమంగలులుగానే మరణించుచుండిరి. కౌసల్యాదులకు వైధవ్యము రామ పాలనమున రాలేదు. లక్ష్మణుని నూర్మిళ యనుగమించెను; గాని యింట నిలువ లేదు. స్త్రీలకు వైధవ్యము లేదనుటచే పురుషులకు మరణమే లేకపోవలయును గదా యని యొకరు వ్రాసిరి. ఇది యేమి తర్కమో. విధవలు లేరని చెప్పెనుగాని విధురులు లే రని చెప్పలేదుగదా. కావున స్త్రీలందఱు పుత్రవతులై ముసలి ముత్తైదువలై సుమంగలులుగానే మరణించుచుండి రని గ్రహింపవలెను. (2) వివిధులగు ఫలులనుగలవారు విధవలు—చారిణులు. వారిగుంపు వైధవ్యము. ఊనరు అనఁగా జారత్వములేదనుట. ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము అనునవి తాపత్రయము. ఇది శ్రీరామరాజ్యమున లేశమాత్రమైన లేను.

వైశ్వానర భయము = నిప్పువలని భీతి. ఇంతయేనిఁ = కొంచెమైనను. పాట్లిల్లదు = సంభవింపదు.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తి రాజ్యముచేయుకాలమందుఁ దల్లిదండ్రులకుఁ బుత్ర శోకము కలుగదయ్యెను. స్త్రీలు పాతివ్రత్యమును విడువరైరి. కావుననే వారికి వైధవ్యదుఃఖము లేదు. ఏగ్రామమందును నగ్నిహోత్రునివలన భయములేదు.

కం॥ జలవు జంతులు జలముల, స్రీలదు ప్రజ వాతజాత♦భీతిం, జోరుల్
గ్రాలరు, వేకిని నాకట, గ్రాలుట లే దెందు రామ♦రాజ్యమునందున్. ౧౩౯

శ్రీరామరాజ్యమునందు. జంతులు=ప్రాణులు. జలములఁ గూలవు = నీటిలోఁ బడి చావవు. ప్రజ = జనము. వాతజాతభీతిక = సుడిగాలివలనఁ గలిగినభయము చేత, స్రీలదు = నశింపదు. ఇంతవఱకు నాధిదైవికతాపము లే దని చెప్పెను. చోరులు = దొంగలు. గ్రాలరు — లేరు. ఇది ఆధిభౌతికతాపము లేదినటకు సూచకము.

ఇఁక నాధ్యాత్మికతాపము లే దనుచున్నాఁడు. వేకిని = జ్వరముచేతను. ఆఁకట = ఆఁకలిచేతను. గ్రాలుట = నశించుట. లేదు. అగ్నిజలవాతయతి రాష్ట్రాదులవలనఁ గలుగుతాపము ఆధిదైవికము. జ్వరము తలనొప్పి మొదలగువానివలనఁ గలుగుతాపము ఆధ్యాత్మికము. దొంగలు పులులు లోనగువానివలనఁ గలుగుతాపము ఆధిభౌతికము. వీనిక తాపత్రయ మనిపేరు.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తి రాజ్యపాలనకాలమున నిద్దిలోఁ గ చచ్చినవారు లేరు. పెద్దగాడ్పులచేత జనులు పీడింపఁబడరు దొంగలు లేరు. ఆఁకలిచేతను జ్వరముచేతను తపించినవారు లేరు.

కం॥ పురముల జనపదములఁ గాఁ,పురములు గావించిజనులు ♦ భోగాభోగ
స్ఫీరతను ధనధాన్యఁబుల, గరమును సుఖంచెఁ గృతయు♦గంబునఁబోలెన్. ౧౪౦

శ్రీరామరాజ్యమునఁ బ్రజల కనిష్టములు కలుగుట లే దని యింతవఱకుఁ జెప్పి యిఁక వారికఁ గలిగిన యిష్టసిద్ధిని దెలుపుచున్నాఁడు.

పురములఁ = పట్టణములయందు జనపదములఁ = గ్రామములయందు. కాఁపురములు సేయుజనులు ధనములచేతను ధాన్యములచేతను భోగ + అభోగ స్ఫీరతను = సౌఖ్యానుభవముయొక్క యధికత్వముచేతి. పురముల జనులు ధనములచేతను, గ్రామజనులు ధాన్యములచేతను నతిశయించి రని యథాక్రమముగ నన్వయము. క్రమాలంకారము.

కృతయుగంబునఁబోలెఁ గరమునుసుఖంచెఁ = కృతయుగమునందువలెఁ ద్రేతాయుగమందును సుఖంచెఁ. 'కాలస్య కారణ' మ్మని యుండుటచే శిష్టుఁడైన రాజు కలియుగమందును కృతయుగధర్మము నడిపింపఁగలఁడు. దుష్టప్రభువు కృతయుగమును గలియుగము చేయఁగలఁడు.

తాత్పర్యము.

నగరములందును గ్రామములందును గాపురముండు జనులు భోగాభివృద్ధికై

ధనములను ధాన్యమును విస్తారముగనిలవాకృతయుగమునంపవలె మిక్కిలి సుఖమనుభవింతురు

ఆ॥ వాజపేయశతము ♦ బహుసువర్ణకములఁ, గూర్మ జలిపి కోట్లు♦గోచయముల నెన్నఁ దానిధనము ♦ లిచ్చి బ్రాహ్మణులకు, బ్రహ్మలోకమడిగి♦ బ్రహ్మగుణుఁడు. ౧౪౧

టీ॥ యుసకమాంబ్రము ... సాధా ... శ్రీరామ చంద్రమూర్తియంగుఁ బూపచున్నారు.

ప్రధితగుణుఁడు = ప్రసిద్ధుఁడై ... గుణవంతుఁడని ... ధనకోశముల్లోని ధన సమన్యాకి ... భావము.

వాజపేయశతము ...

బహుసువర్ణకము ... “బహూనిసువర్ణాని యస్మిన్ప్రదీయంతే, ... సువర్ణక”యని ప్రమాణము. ... మొదటనే చెప్పఁబడిన యగ్నిష్టోమాదులు ... కోట్లగోసమూహములను – కోట్లకొలఁదిగోవులు

బ్రహ్మ = విష్ణువు బ్రహ్మలోకము- ... యథా మాత్రా తథో వేదో బ్రహ్మా బ్రహ్మైవ ... యని యర్థము. ‘నారాయణ పరం బ్రహ్మ ... మన నారాయణలోకము ... యర్థము.

అగుగుఁ – పోఁగలఁడు ... యొకరు నైనిరి. రామునికథ ... నటఁ బరిహాస్యముకాఁ

ప్రధితగుణుఁడు అనఁబడు ... వాగము విని యాశ్చర్యము ... నటఁ బలికిరి. “సంభావితస్య చాకీర్తి ర్మరణా ... వాద మన్నమరణముకంటెఁ ... భీతిమాత్రమే కాదు. లోకసంగ్రహార్థము ... లోకులకు ధర్మమును బోధింపవచ్చినవాఁడు కావున ... సంకటసమయములో నెట్లు ప్రవర్తింపవలయునో యనుష్ఠానముచే బోధించెను. రామచంద్ర

మూర్తి యట్లుచేయకున్న నిండ్లలో అంకుటాండ్రు ప్రబలియుందురు. నిష్కారణముగ వచ్చిన యపవాదమున్నైనను దొలగించుకొనవలయు నని దీనివలన లోకము నేరువవలయును. "యథా రాజా తథా ప్రజా" యని తా నసత్య మాడిన లోకులండఱు నసత్యమాడుదురేయని లోకసంగ్రహార్థము రఘురాముఁడు బొంకినొల్లక ప్రాణములకు సంతకంకుఁ బ్రియుఁడైన రాముని విడిచెను. శ్రీరామచంద్రమూర్తి సీతాదేవినిర్దోషురాలని యెఱిఁగి యెఱిఁగి లోకసంగ్రహార్థము భార్యను విడిచెను ఏల నిష్కారణముగ నడవులపాలు చేసెద వని తండ్రిని రామచంద్రమూర్తి యడిగినవాఁడు గాఁడు. సీతాదేవియు నడిగినది కాదు. ధర్మ సంస్థాపనమునకై పుట్టినవారుకావున లోకమర్యాద చెఱుపరా దని భార్యాభర్తలిరువురు నెన్నికష్టములైన సహించిరికాని మేము నిర్దోషులమే యేల నిష్కారణముగ దుఃఖము ననుభవింపవలయు నని మనస్సునందైనఁ గుందినవారు కారు. ఇది యుత్తముల మార్గము.

శ్లో॥ సతాం కేనాపి కార్యేణ,లోకస్యారాధనం వ్రతమ్, తత్పూరితం హి తాతేన, మాంచ ప్రాణాంశ్చ ముంచతా. ఉత్త.రా. ౧-అంకము.

ఏవిధముగనైన నెట్టికార్యము చేసియైన లోకారాధనముచేయుట సజ్జనుల వ్రతము. కావున మాతండ్రి నన్నుఁ దనప్రాణములను వదలి దానిని పూర్ణముగఁ జేసెను.

ద్వి॥ఎది శ్రేష్ఠుఁ డరించు నితరజనంబు। నదియ కావించెడు నయ్య వాఁడేది। సప్రమాణం బని చలుపునో మూఢుఁ। డా ప్రకారమె సల్పు నమరేంద్రతనయ। చలపఁగఁదగ్గ కర్మం బెంతయైనఁ। గలుగదునాకు, నేఁ గాంక్షింప నర్హ్యమగునది లే దనవాప్తంబులేదు। జగములమూఁట, నే జలుపుచున్నాఁడఁ। గాదె కర్మంబుల? గాండీవి! యప్ర। మాదంబు కల్గి గర్వంబులయందు। నెప్పుడేనియునుండ నేనియు వలులు। నప్పుడ నామార్గ మనుసరించెదరు । నే గర్మమును జేయనేని యూరకనుము । లోగు నొండెపరంగ నోదవు సంకరిము, దానిక నేను కర్తగనౌచు జనుల । హానినిముంచినయతఁడు నే నగుదు. ద్విపద భగ. 3 అధ్యా.

రాముఁడు చేసినట్లు చేయుము, కృష్ణుఁడు చెప్పినట్లు చేయు, మనికదా లోకోక్తి. శ్రీరామచంద్రమూర్తి యేదిచేసెనో యదియే శ్రీకృష్ణమూర్తి చెప్పెను.

రామాయణము లక్ష్యగ్రంథము - భగవద్గీత లక్షణగ్రంథము. ఈవిషయము వేఱొకచోటఁ జర్చింపఁబడును. తనకుఁ గష్టమైనను సుఖమైనను, నిష్టమైనను ననిష్టమైనను, లాభమైనను బుణ్యమైనను రాజగువాఁడు ప్రజకు హితమైనదానిని జేయవలయు ననుట రాజధర్మము. తక్కినమూఁడు వర్ణములవారికిది యన్వయింపదు. వారికి వారివారిగృహములం దన్వయించును.

తాత్పర్యము.

అనేకములు వాజపేయములు - బహువర్ణకములు లోనగు యజ్ఞములు సలిపి బ్రాహ్మణులకు నింతింతని లెక్కింపరాని గోవులను ధనములను దానమిచ్చి తన సౌఖ్యము వదలుకొని యైనఁ బ్రజలకు సుఖము గలుగునట్లు ధర్మపద్ధతి రాజ్య పరిపాలనము గావించి తన్నవైకుంఠలోకమునకుఁ బోఁగలఁడు.

ఆ॥ రామచంద్రవిభుఁడు ♦ రాచవంగడముల, నిలిపి నూర్లకొలఁది♦నిల్పఁడ నిల
నాల్గువర్ణములజ♦నంబులఁ దమతమ,ధర్మమందు నిలుపుఁ డలఁగకుండ ౧౪౩

శ్రీరామచంద్రమూర్తి తాను ధర్మముల ననుష్ఠించుటయే గాక లోకమున ధర్మములు ప్రవర్తించు నటులును జేసె నని చెప్పుచున్నాఁడు

రామచంద్రవిభుఁడు = (1) చంద్రునివలె సంతోషకరుఁ డగు శ్రీరామ ప్రభువు (2) మనోహరుఁడైన చంద్రుఁడు చంద్రునకంటె నభిరాముఁడైనవాఁడు. అనఁగా రామచంద్రమూర్తియెదుటఁ జంద్రుఁడు కృష్ణదోషము తగులకుండఁ గట్టినబొమ్మవలె నుండు ననియు శ్రీరామచంద్రమూర్తినిఁ జూచినవెనుకఁ జంద్రునిఁజూచిన నోకిలింతవచ్చునని యు భావము. (2) చంద్రుఁడు కొందఱకు మనోహరుఁడేకాని వియోగులు రోగులు చక్రవాకములు లోనగువానికి నాహ్లాదకరుఁడు గాఁడు. పగటిన నమావాస్యనాఁడులఁ గానరాఁడు ఁ చంద్రుఁడెల్ల వేళల నొకరీతిని గానవచ్చును. అదియునుగాక యాకాశచంద్రుఁడు విభుఁడుగాఁడు. మఱియును నాయనకుఁ గాంతి సహజము కాదు, సూర్యునివలనఁ గలిగినదే. శ్రీరామచంద్రమూర్తియో విభుఁడు, సహజసౌందర్యకాంతిగల వాఁడు, స్వయం ప్రకాశుఁడు చంద్రునందు సుఖరోగపీడితులకు మేహసంబంధమైన పొడనలెఁ గళంకము గలదు. శ్రీరామచంద్రమూర్తి నిష్కలంకుఁడు. చంద్రుఁడు దీర్ఘరోగి కావున జీవన్మృతుఁడు. శ్రీరామచంద్రమూర్తియో యారోగ్యస్థాసకు, నేఁటికిని జీవించియున్నవాఁడే కావున నాచంద్రునకంటె నీచంద్రుఁడభిరాముఁ డని భావము.

రాచవంగడములఁ = రాజవంశములను.

నూర్లకొలఁది = అనేకములుగా.

నిల్పఁడఁ నిలిపి = అనేకరాజవంశములవారిని వృద్ధికిఁ దెచ్చి, వారికి రాజ్యము లిచ్చి ప్రజలను ధర్మమార్గమునఁ బాలింప స్థిరపఱిచి. ఇతరరాజు లందఱు తాము బాగుపడఁగోరి "అసంతుష్టో ద్విజో నష్టః। సంతుష్ట ఇవ పార్థివ" యను రాజనీతి ననుసరించి యితరులతో యుద్ధముచేసి ప్రజల హింసించి పరరాజ్యము లపహరించుచుందురు. రామచంద్రమూర్తియో రాజవంశములనే ప్రతిష్ఠచేసి వారికి రాజ్యముల నిచ్చెను.

నాల్గువర్ణంబుల జనంబులు - బ్రహ్మ, క్షత్ర, వైశ్య, శూద్ర లను నాలుగు జాతులవారిని

సమగమనస్థిమము నిండ - వారివారి ధర్మప్రకారస్థిరబుద్ధులుండు

లంగికొనగ - ప్రజలందరకు ధర్మముగా రక్షించు నిశ్చయము వర్ణా శ్రమస్థితులు తప్పి నడచు వారిని దండించుటకై పాపము [illegible] దేశము హీనస్థితి వచ్చిన [illegible] మొదలగు ప్రకృతిధర్మములు దేశము [illegible] నిలిపి హింసించును. పరశురాముడు రాజులు [illegible] లేకుండ [illegible] మాటు వెనకి వెనకి [illegible] వారిని వధించి వెనుక [illegible] చేసెను. కశ్యపుడు [illegible] ముందుగా నీదే [illegible] చేసెను అప్పు డెవరో [illegible] ప్రచ్ఛన్న వేషములు చాగి నివసించు [illegible] శ్రీరాముచంద్ర మూర్తి పూర్వపురాజులందరి [illegible] హేతువులైన రాజుల వంశములనే [illegible] వారినాశ [illegible] వారి వంశ మూలం గాని

తాత్పర్యము

శ్రీ [illegible] రాజులు [illegible] వెనకటి రాజులలో వెనకటియున్న పూర్వరాజులవలె [illegible] రాజ్యము లిచ్చి వారి వంశములందు [illegible] వారివారు వారసులకు [illegible] లొంగిపోకుండునట్లు ప్రహస్తు మున్నగువారిని [illegible] నాశనమొనరించి పరిపా లించు [illegible] మొదలు పెట్టినకార్యము పరిసమాప్తము పొందన కారణము

కం॥ లోకంబు [illegible] , లీకా కంకె [illegible] , లేకాకృతి ధ

[illegible] పాపసుం జేరున్. ౧౪3

శ్రీరామచంద్రమూర్తి ధర్మసంస్థాపనము చేసెనని తెలుపు టచ్చట రహస్యము రా క్షసుల బొలిం పకారణమును దెలుపుచున్నాడు.

రాసురసు [illegible] యండియు - ధర్మమొక్కొ దానియందే ప్రీతిగలవాడై.

చం॥ అతివ! ధనాశ్వ [illegible] పమార్థము గాగరగం బోను నీ

[illegible] నిజమి వెలుంగుమీ

యతులితకుక్షి [illegible] రి యుచు సంయమి

ప్రతతులతోడి సాటి [illegible] నిల్పుము దేవి నీయుదిక్. అయో. ౫33

అని రాముఁడు చెప్పఁబోవును.

ఏకాకృతిన్ = ఒక్కవిధమున. ఒకప్పుడైన ధర్మలోపము లేదని భావము.

ఏకాదశదశశతంబులు = పదునొకండు వేలు.

అబ్దంబులు = సంవత్సరములు. లోకంబులేలి = అనాయాసముగఁ బరిపాలించి. బ్రహ్మలోకం బరుగున్ = సపరికరముగఁ దనవైకుంఠమునకుఁ బోవును.

ఏకాదశదశశతంబులు - నిత్యైకవచనాంతమయ్యు బహువచనాంతముగఁ బ్రయోగింపఁబడుటఁజేసి సంస్కృతోమున మూఁడు బహువచనంబును దెలుపును గావున ముప్పదిమూఁడువేల సంవత్సరము లగుచున్న దని శిరోమణికారుఁడు వ్రాసెను. శతశబ్ద మొక్కనూటిని జెప్పునప్పుడుమాత్రము నిత్యైకవచనము. రెండు మూఁడు నూర్లను జెప్పునపుడు బహువచనాంతమే. "త్రయోదశాబ్ద సాహస్రం బ్రహ్మచర్య మఖండిత" మ్మనుచోట నేకవచనము సహూహారముచేత నిర్వహింపఁబడును. కావునఁ 'ద్వేశతే, త్రీణిశతాని' యని ప్రామాణిక ప్రయోగములు కలవు. శిరోమణికారుని యభిప్రాయము చొప్పున ద్వేశతే యన్నప్పుడు నాల్గునూర్లనియు త్రీణిశతానియన్నప్పుడు మొమ్మిదినూర్లనియు నర్థముకావలసి వచ్చును. కాఁబట్టి రామరాజ్య పరిపాలనకాలము పదునొకండువేల సంవత్సరములే యనుట యుక్తము. ఈ పదునొకండువేల విషయ ముత్తరకాండమునఁ జర్చింపఁబడును.

బ్రహ్మలోకపదమున్ = నైకుంఠమునఁ దననెలవున.

చేరున్ = చేరఁబోవఁ గలఁడు.

శ్రీరాముఁడు రాజ్యమేలుచుండఁగా సీతాదేవి వాల్మీకియాశ్రమమున నున్న సమయంబున సీతామాయణమును నారదమహర్షి వాల్మీకి కుపదేశించెను. ఆకాలమందే వాల్మీకి రామాయణమును రచియించి కుశలవులకు నేర్పెను. పట్టాభిషేకమువఱకు నీసంభాషణమునకుఁ బూర్వకాలవృత్తాంతము గావున భూతార్థకక్రియ లుపయోగింపఁబడినవి. తక్కినవి యీసంభాషణానంతరము జరగఁబోవునవి కావున భవిష్యదర్థకక్రియ లుపయోగింపఁబడినవి. అరుగున్ - నిలుపున్ - చేరున్ -- ఇవి భవిష్యదర్థకక్రియలు. ఈకారణముచే రామావతారమునకు ముందే వాల్మీకి రామాయణమును రచించె ననువాద మంగీకరింపఁదగినది కాదు.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తి పదునొకండువేలయేండ్లొక్కవిధముగ రాజ్యమును బాలించి విష్ణులోకమును జేరును.

చం॥ కడుఁ బరిశుద్ధముఁ, సకల♦కల్మషనాశము, పుణ్య మిచ్చుటం
దడయదు, వేదసమ్మితము, ♦ తారకరూపము, దీర్ఘకాలముఁ
బుడమి సుఖంపఁ జేయు గణ♦పుణ్యకపాత్రకయుక్త, నిద్ధి యే
ర్పడఁ బరియించినం, బిదప ♦ వాఁడు సుఖించును జచ్చి స్వర్గినౌఁ. ౧౭౪

ఈ రామాయణపఠన మిహపరలోకసౌఖ్యసాధన మని నారదుఁడు చెప్పుచున్నాఁడు.

కడుఁ బరిశుద్ధముఁ = వినెడివారిని జదివెడివారిని బరిశుద్ధులుగఁ జేయుచు గావున గ్రంథము పరిశుద్ధమే పదార్థమునందలి ముట్టికిని శుద్ధజలము పోఁగొట్టునఁగాని యశుద్ధజలము పోఁగొట్టఁజాలదు.

పరిశుద్ధి = స్వార్థోపయోగమగు మనస్సునందలి యొకశక్తి - పరిశుద్ధి చేయుసాధనము. 'యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్' భ. గీ. ౧౮-౫ యజ్ఞము (దేవపూజ) దానము తపస్సు వివేకులకు భావనముచేయును. పావన మనఁగా భగవదుపాసనకు విరోధులయిన పూర్వకర్మములఁ దొలఁగించుట యని యర్థము. ఇచ్చటఁ బరిశుద్ధ మాయర్థముననే ప్రయుక్తము. శుద్ధ మనక పరిశుద్ధ మనుటచే మరల నవి తలచూపకుండ నిర్మూలముచేయుట

సకలకల్మషనాశము = మీఁదఁ జెప్పిసంతమాత్రమేకాదు. అట్టి పరిశుద్ధి పాపముపోయినఁగాని రాదు గావున సమస్తపాపములను బోఁగొట్టునది. సంచితము - ప్రారబ్ధము - ఆగామి యని పాపములు మూఁడువిధములు. గత జన్మమువఱకుఁ గలపూర్వ జన్మఁబులఁజేసిన పుణ్యపాపముల సముదాయము సంచితము. ఇది ఏఁడించి గరిసెలలోఁ బోసియుంచిన ధాన్యమువంటిది. సంచితము నందు నీ జన్మమున నెంత యనుభవింపవలసినట్లు విధింపఁబడినదో యది ప్రారబ్ధము పూర్వకర్మఫల మనుభవించుటకుఁ బ్రారంభింపఁబడినది. గరిసెలలోనుండు ధాన్యమునందు నీదినము వాడుకొనఁ దీసిన ధాన్యమువంటిది. మఱుజన్మంబున ననుభవమునకు రాఁబోవునది ఆగామి. రేపు మనము తినఁబోవుధాన్యమువంటిది. ఈనాకిఁ బ్రారబ్ధ మనుభవింపక నశింపదు. శ్రీరామాయణపఠనము సంచితమును భస్మీభూతముఁ జేయును. ఆగామిని రాకుండ నిలుపును. ప్రామాదికముగ వచ్చినను బాధ కలుగనీయదు. "బ్రహ్మహత్యాసహస్రాణి, వీరహత్యా శతానిచ స్వర్ణస్తేయ సురాపాన, గురుతల్పాయుతానిచ, కోటికోటిసహస్రాణి ఉపపాతక జన్యపి। సర్వాణ్యపి ప్రణశ్యంతి రామచంద్రస్య కీర్తనా" త్తని రామోపనిషద్వాక్యము.

భగవద్గీతాచరమశ్లోకఁబున "సర్వపాపేభ్య" యనుదాని కేమియర్థమో సకలకల్మష మనుటకు నిచ్చట నాయర్థమే. 'పుణ్యపాపే విధూయ' యన్నట్లు

మోక్షప్రతిబంధకములైనపుణ్యపాపములన్నియుఁ బ్రారబ్ధముగక్కనని యర్థము. మోక్షమునకుఁ బుణ్యపాపములు రెండును బ్రతిబంధకములే. ఇది మోక్షాసక్తులవిషయము అర్థకామములు కోరువారికి నాఫలములే సంఘటింపఁ జేయును. ఆవిషయమే పుణ్యమిచ్చుటతోడయదు ధర్మాసక్తులగువారికిఁ బుణ్యఫలమును శీఘ్రముగ నిచ్చును. ఆలస్యముచేయదు ప్రాయశ్చిత్తాదులు పాపమును మాత్రము పోగొట్టును. పుణ్యమును హరింపఁజేయలేవు రామాయణపఠనము కోరువారికి రెంటిని ధ్వంసముచేయును. కావున నిది ప్రాయశ్చిత్తాదులవంటిది కాదు.

వేదసమ్మితము = సర్వవేదములతో సమానమైనది.

తారకరూపము = రామతారకమంత్రస్వరూపమైనది. ఈరెండు విశేషణములును బాపనాశపరిశుద్ధి పుణ్యమోక్షములు దీనిం జదువుటచేఁ గలుగు ననుటకు హేతువులు ప్రణవమునకు రామమంత్రమునకును తారకసంజ్ఞ రామనామమహాత్మ్యము సూచించుఁడు.

ఇద్ధి = ఈసంక్షేపరామాయణము. ఏర్పడఁ, చక్కఁగా = వేదాధ్యయనాదులందువలె నియతితప్పక పఠించిన, గణపుత్రకపౌత్రకయుక్తి = భృత్యుల యొక్కయు పుత్రుల యొక్కయు, ప్రియపుత్రుల యొక్కయు, ప్రియుఁడైన మనుమలయొక్కయు కూడికతో. పుత్రకపౌత్రక శబ్దములందు నుకారపార్థక కస్ప్రత్యయము అనుకంప = దయ.

దీర్ఘకాలము, పుడమిఁ. సుఖింపఁ జాలుఁ = ఇహలోక సౌఖ్యములు నెల్ల ననుభవింప దీర్ఘాయుస్సు నిచ్చును.

వాఁడు = ఈరామాయణమును బఠించువాఁడు.

చచ్చి = మరల శరీరసంబంధము లేకుండఁజచ్చి ఈ శరీరము నందలి.

స్వఃస్థితిఁ -- పరమపదమున నుండుటచేత. స్వర్లోకమున గుండుటచేత నని యర్థము చెప్పరాదు. 'తస్యాంహిరణ్మయ, కోశ, స్వర్గోకో జ్యోతిషావృత' యని వైకుంఠమును స్థానమును స్వర్గశబ్దము ప్రయోగించుట కలదు. అట్లస్థలియందు "విద్వేషాఽపి గోవిందం, దుష్టభూతాశ్చ స్మరన్, శిశుపాలో గతిస్స్వర్గం, కింపున స్తత్పరాయణా"యని కలదు. ఇక్కడ స్వర్గి మిసుగాఁ బరిమితపడమే. నానార్థరత్నమాలయందును 'స్వర్గా కేపరలోకేచ' యని కలదు. సర్వపాపవిముక్తుఁడైన వానికి స్వర్గిమేల? స్వర్గిప్రాప్తి మరల జన్మింపవలసినవానికి. 'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి'యని కలదుకదా. కావున నీ రామాయణము ముముక్షువునకు మోక్షమే యిచ్చును. ధర్మార్థకామములు కోరువానికి నవియే ఘటింపఁజేయును.

సుఖించుట = నిత్యానందముఁ జెందును.

కర్మయోగులు - జ్ఞానయోగులు - అష్టాంగయోగయుక్తులు నసేకజన్మములు శ్రమించి తా మతికష్టముసైఁ దరింతురు. కాదేని తమవంశమువారిని గొందఱఁ గాపాడఁగలరు. ఈ రామాయణమును బరించువాఁడు తాను దరించుటేకాక తన పుత్రులను బౌత్రులను భటులను దన్నాశ్రయించియుండు పశుపక్ష్యాదులను గూఁడఁ దరింపఁజేయఁగలఁడు.

శ్లో॥ పశు ర్మనష్యాః పక్షీనా, యేచ వైష్ణవసంశ్రయాః
తేనైవ తే ప్రయాస్యంతి, తద్విష్ణోః పరమంపదమ్॥

విష్ణుభక్తుల నాశ్రయించియుండు పశువులైనను, మనుష్యులైనను, ఒక్కులైనను వారితోడఁ దామును విష్ణువుయొక్క పరమపదమును జేరుదురు.

తాత్పర్యము.

ఈ రామాయణము మిక్కిలి పరిశుద్ధమై పరించువారి వినువారి మూఁడు విధమైనలైన సమస్తపాపములను హరింపఁజేసి యాలస్యములేక మోక్షఫలము గలిగించును. అట్టి శక్తి దీని కెల్లు కలిగె ననినది వేదస్వరూపమై వేదార్థమునే బోధించును. అంతియకాక సంసారసాగరమును దరింపఁజేయును. అట్లైన నిది వినినవారు చదివినవారు సన్న్యాసులు గావలసినవారా యనిన నట్లు గాదు. ఆయుస్సు వృద్ధిచేసి భూలోకసుఖములను కొడుకులు మనుమలు మొదలయిన యిష్టబంధువులతో ననుభవింపఁజేసి మరణించిన పిదపవాత మోక్షమున బ్రహ్మానందము ననుభవింపఁజేయును. భక్తులగుగృహస్థులకంటె సన్న్యాసాశ్రమస్వీకారముచేసినవారుత్తమము లని భ్రమపడువారి వాక్యంబుల గమనింపఁదగు.

శ్రీ భాగవతము ద్వితీయస్కంధము ౩౨. "వ॥ మఱియు నొక్క విశేషంబు గలదు. పుణ్యాతిరేకంబున బ్రహ్మలోకగతులైనవారు కిల్బాంతరంబునం బుణ్యతారతమ్యంబుల సధికారవిశేషంబు నొందువార లగుదురు. బ్రహ్మాదిదేవతాభజనంబునం జనువారు బ్రహ్మాపితకాలం బల్ల బ్రహ్మలోకంబున నసెయించి ముక్తు లగుదురు. నారాయణచరణకమల భక్తపరాయణత్వంబునం జనినవారు నిజేచ్ఛావశంబున నిరర్గళగమనులై బ్రహ్మాండంబు భేదించి మహోన్నతవైష్ణవ పదారూఢులయి తేజరిల్లుదురు."

ఈ మూఁడుతెగలలో రెండవవారు సన్న్యాసులు. బ్రహ్మలోకమున నిలువక సరాసరి బ్రహ్మాండంబు భేదించిపోవు మూఁడవతెగవారు భక్తులు. రెండవతెగవారిగుఱించి శ్రుతియు నిట్లు చెప్పుచున్నది. ముండకోపనిషత్తు- శ్లో॥ వే

దాంతవిజ్ఞాన సునిశ్చితార్థాః। సన్న్యాసయోగాద్యతయ శుద్ధసత్త్వాః । తే బ్రహ్మలోకేషు పరాంతకాలే । పరామృతాః పరిముచ్యంతి సర్వే. " యతులు వేదాంతవిజ్ఞానమువలన నిశ్చయింపఁబడినయర్థముగలవారై సన్న్యాసయోగ మున శుద్ధమనస్కులై మరణించిన పదపడి బ్రహ్మలోకమున పరాంతకాలము వఱకుండి యీవల ముక్తి లగుదురు, అని యర్థము. వ్యాఖ్యాతమతానుసార ము. దీనివలన నిజమైన సన్న్యాసులకుఁ గ్రమముక్తి యనియు భక్తులకు సద్యోముక్తి యనియు నేర్పడుచున్నది.

ఉ॥ వాగృషభత్వముఁ, సకల♦వార్ధిపరీతధరాపతిత్వముఁ,
బొగుడఁ బణ్యలాభము, న♦పారమహత్త్వముఁ గల్గు నీకృతిఁ
సాఁగఁగ విప్రభూమిధవ♦సంఘము వైశ్యులు శూద్రకోటి శ్ర
ద్ధాగరిమం బరించిన య♦థావిధి విన్నఁ బరింప నారయన్. ౧౭౫

ఈపద్యంబునకు ఫలశ్రుతియే చెప్పఁబడినది. ఒక గ్రంథమును బరించిరేని గలుగుఫలమును జెప్పుటయే ఫలశ్రుతి. 'ప్రయోజన మనుద్దిశ్య సమందోపి ప్రవర్తతే' యన్నట్లు ప్రయోజనములేక యెవ్వఁడేకార్యమును జెయఁడు. 'నీవీ యౌషధమును సేవింపుము. నీకీవ్యాధి శమింపును.' అని వెఱటనే చెప్పకున్న వాఁ డౌషధమును సేవింపఁడు. దానియందు వానికి రుచి పుట్టదు. కావున 'రోచనార్థా ఫలశ్రుతి' యని చెప్పఁబడెను. ఇకదానియందు రుచి పుట్టించుటకే ఫలశ్రుతి చెప్పఁబడును. ఫలము తెలియనియెడల ఫలములేని యీకార్య మేల చేయవలె నని లోకులు చేయకుందురు. ఈ రామాయణము చక్కఁ దనివంటిది గాదు. చదివిన మంచిఫల మెన్నుగలదో చదువకుండిన దుర్వ్యవాయము గలదు. బాలకాండము ౨౮౦ పద్యమును జూడుఁడు. ఐహికాముష్మికఫలములలో నాము ష్మికఫలము ప్రధానము గావున నది మొదటిపద్యమునఁ జెప్పఁబడినది. ఐహికఫల మీ పద్యమునఁ జెప్పఁబడుచున్నది. అముష్మికఫలము సర్వజనులకు సమానము గావున నేవర్ణమువా రేఫలము నెక్కువగఁ గోరుచుందురో వారి కాఫలము గలుగు నని చెప్పఁబడుచున్నది.

విప్ర భూమిధవ సంఘము = బ్రాహ్మణులయొక్కయు రాజులయొక్కయు సమూహము, వైశ్యులు=కోమట్లు, శూద్రకోటి=శూద్రజనములసముదాయ ము. శ్రద్ధాగరిమఁ = అధికమైన విశ్వాసముతో, ఈకార్యముచేసిన నీ ఫలము గలుగు ననునమ్మకమే శ్రద్ధ. అదిలేకున్న దేవపితృకార్యములలో దేనిని జేసినను బ్రయోజనము లేదు. యథావిధి శాస్త్రోక్తనియమములు తప్పక యోగ్యుఁడగు గురువుచే నుపదేశమునొంది స్నానముచేసి పరిశుద్ధుఁడై స్థిరచిత్తుఁడై పారాయణ మునకు ముందు చేయవలసినకార్యములు స్వసంప్రదాయానుసారముగఁ జేసి

గ్రంథమును బూజించి తరువాతఁ బఠింపవలయును. పారాయణాంతమున నట్లే చేయవలయును. దినమున నొకసర్గము చదువవచ్చును. ఇతరకార్యములతోందర చేత నంతకుఁ బర్వువగ నొకఘట్టము చదివినను జదువవచ్చును. ప్రతిదిన మొక పద్యమైనఁ జదువవలయును కామ్యార్థులు భోజనమునకు ముందును మోక్షార్థులు భోజనానంతరమును శుచులై వార్చియుఁ బఠింపవలయును. భోజనానంతరము విరామములేనివారు తత్పూర్వమే పఠింతురు.

ఈకృతిఁ = ఈగ్రంథమున. పఠించినఁ = చదివినను, పఠింపవిన్నను = చదువలేనివారు పరులు చదువఁగా విన్నను, 'శృణ్వఁ రామాయణం భక్త్యా' యని కలదు. కావునఁజదువువారి కెంతఫలమో భక్తితో వినువారికి నంతఫలము గలదు. ఆరయఁ = విచారించినను, పఠనమునకు శ్రవణమునకుఁ దీరిక లేనికాలములో దీనిలోని యొక్కొక్కవిషయమును గుఱించి ధ్యానించినను, వాగ్యుషభత్వమఁ = వాక్ + ఋషభత్వమును = వాక్కునందు శ్రేష్ఠత్వమును. (వాకు=వేద వేదాంగములు). ఇది బ్రాహ్మణులకుఁగలుగుఫలము. సకలవార్ధి = సప్తసముద్రములచేత, పరీత = మట్టఁబడిన, ధరా = భూమికి, పతిత్వమఁ = ప్రభుత్వమును, చక్రవర్తినమున, ఇది రాజులకుఁ గలుగు ఫలము. పణ్యలాభమఁ = వాణిజ్యమున లాభమును, ఇది వైశ్యులకుఁ గలుగు ఫలము. పౌష్టమహత్వమఁ = మిక్కిలి గొప్పనమును, ఇది శూద్రులకుఁ గలుగు ఫలము. సమానులయందుఁ దుష్టుఁడవు కిమ్మనియే వేదోక్తాశీర్వచనము. కావున సమానులందు మిక్కిలి గొప్పవాఁడని భావము. సమానులం దనునది తక్కినవారివిషయము అనఁ జెప్పనగుఁగదా. అందఁకంటె నన్నిట గొప్పవాఁడు భగవంతుఁడొక్కఁడే కావున సమానులందు గొప్పవాఁడని గ్రహింపవలయును. క్రమాలంకారము. ఇప్పటికి నారదుఁడు వాల్మీకి కుపదేశించిన సంక్షేపరామాయణము ముగిసెను. దీనినే బాలరామాయణ మందురు. ఇది సంస్కృతమునఁ బ్రథమసర్గము. ఈ సర్గమున మొదటిశ్లోకమున మొదట యక్షరము 'త'కారము (తప) అది గాయత్రీమంత్రమండలి మొదటి యక్షరము. కడపటి శ్లోకమున కడపటి యక్షరము 'యాత్' ఇది గాయత్రియండలి కడపటి యక్షరము. గాయత్రియండలి యాద్యంతాక్షరములు చెప్పుటచే నీసర్గము గాయత్రీ సంపుటిత మని యేర్పడుచున్నది. ఈ నియతి ననుసరించియే వాల్మీకి వేయి గ్రంథములకు మొదట నొక్కొక్క గాయత్రియక్షరము నుంచెను. కావున ౨౪౦౦ గ్రంథమయ్యెను. ౨౪౦౦ గ్రంథ మనఁగా ౨౪౦౦ శ్లోకము లని యర్థము కాదు. 3౨ అక్షరముల సముదాయమునకే గ్రంథ మని పేరు. "గ్రంథోదనే వాక్సందర్భే ద్వాత్రింశ ద్వర్ణసంహతౌ" యని నానా. ఒక శ్లోకమందు 3౨

అక్షరములకు మించియుండెనేని 3౨ అక్షరములు మాత్రమే గ్రంథముగా నెన్నఁబడును. ఈ ప్రథమసర్గమందు నాద్యంతాక్షరముల మధ్యభాగమునఁ దక్షిన యక్షరము లుండు నని సందేహించి యేనియతి ననుసరించి శోధించినను గానరావయ్యెను. ఎటిఁగిన విజ్ఞులు తెలిపిన వాఁకి నవకరింపఁగలవాఁడ. తక్షినయక్షరములు గానరాకున్నను లోపములేదు. ఆద్యంతాక్షరములు గ్రహించుటచేతనే సర్వము గ్రహించిన ట్లగు కట్టి పెట్టిలు గిలవు. కావున శ్రీమద్రామాయణము గాయత్రీసంపుటిగ మగుట నిర్వివాదము అనియతి ననుసరించియే యీ యాంధ్రవాల్మీకిరామాయణమునఁదు గడపటశ్లోకము 'ఆరయక్' యకారముతో ముగింపఁబడెను తెలుఁగక్షరమాలలోపల్లు 'త్' శబ్దముకడపట రాఁజాలదు. కావున దానికి మంగుస్న యకారము గ్రహింపఁబడెను. గాయత్రీరామాయణమందును 'యాంమే రాత్రి' స్తని యకారమే కదా గ్రహింపఁబడెను.

సంస్కృతవ్యాఖ్యాతలు సంస్కృతరామాయణంలోని సూత్రములు పరింపవచ్చునా కూడదా యని చర్చించి కొంతగ్రంథాన్ని వ్రాసిరి అందుచే కర్తస్తుతి మగుట విచారింపవలసినపని లేదు ఈరామాయణము నెవ్వరైనఁ బఠింపవచ్చును, వినవచ్చును. మహాఫలము ననుభవింపవచ్చును

సంక్షేపరామాయణము - సంక్షేపము = సంగ్రహము కిధయందున శబ్దము నందును మితమైనది రామునిజన్మము మొదలు నిర్యాణమువఱకుఁ గల చరిత్రమంతయు సంక్షేపముగాఁ జెప్పఁబడె.

రామాయణము = రామునియొక్క + అయనము. రామాయాణము = రామునిచరిత్ర. (2) అయనము = ప్రతిపాద్యము అయనము దేనికో యది రామాయణము. (3) రాముని భజించుటకు సాధనము రామాయణము. (4) అయన మనఁగా మోక్షము — మార్గము 'నాన్యః పంథా విద్యతే ఽయనాయ' యని. కావున మోక్షకాములకు ఏనోహారమైన మార్గము. (5) అయనము = స్థానము. రామాయణము. ఇదియున్నచోట శ్రీరామచంద్రమూర్తి యుండును. రఘాభ్యాం నోణ స్సమానపదే యనుసూత్రముప్రకారము రామాయణ మను నది సంజ్ఞ కావున 'అయన' శబ్దములోని 'న' ణకారముగా మాఱెను. నారాయణ, శూర్పణఖ మొదలయినవానియం దిట్టులే 'న' ణయయ్యెను.

తా త్ప ర్య ము.

పరిమితి చెప్ప సాధ్యపడని మహత్త్వముగల యీ రామాయణగ్రంథమును శాస్త్రప్రకారము చదివినను (నిధ్యాసము), ఇతరులు చదువఁగా విన్నను

(శ్రవణము), అర్థవిచారముచేసినను (మననము) బ్రాహ్మణునకు వేదవేదాంగముల నధ్యముచేసినఫల మబ్బును. క్షత్రియునకు సర్వభూపతిత్వము లభించును. వైశ్యునకు వ్యాపారమందు లాభము కలుగును. శూద్రునకు నపారమైన గొప్పతనము ప్రాప్తించును కావున నాలుగువర్ణములవారు స్త్రీలు పురుషులు దీనిని జదువవలయును, వినవలయును. విషయములను జింతనము చేయవలయును. వినియెడివారుండినఁ దాను జదువవలయును. చదివెడివారుండిన దాను వినవలయును. ఇవిరెండు జరగని కాలమందు విన్నదానిని గన్నదానిని విశేషముగ మననము చేయనలయును ఏయుపాయముచేతనైన మనస్సు దీనియందు నిలుపవలయును 'అశేషశ్రోతవ్యో మంతవ్యో' యనుశ్రుతి

సంక్షేప రామాయణము సమాప్తము.

---

౨ సర్గము. వాల్మీకిమహర్షి తమసాతీరంబున విహరించుట

విషయక్రమము. నారదుఁడు చెప్పిన రామచరిత్రమును విని సంతోషించి వాల్మీకి నారదునిఁ బూజించెను. నారదుఁడు పోయినపిమ్మట వాల్మీకి తమసానదీతీరమున శిష్యునితో సంచరించుచు నొకక్రౌంచమిథునమును జూచెను. వాల్మీకి చూచుచుండఁగనే బోయయొకఁడు వానియందు మగపక్షిని బాణముతోఁ గొట్టి చంపెను. ఆఁడుపక్షియేడుపు విని వాల్మీకి మిగుల జాలిఁగొని బోయహానిని తెలియుమా నిషాద యని శపించెను. ఇట్లు మొదికవినోర వెలువడిన వాక్యములు సమాక్షరములుగల నాలుగు పాదములపద్య మయ్యెను. ఆవల నావిషయమై యాలోచించుచు శిష్యుఁడైన భరద్వాజునితోఁడనా శ్రమమునకు వచ్చెను. అచ్చటికి బ్రహ్మదేవుఁడు వచ్చి రామాయణము వ్రాయుమని యుపదేశించి సర్వము తెలియవచ్చునట్లు వర మిచ్చిపోయెను. వాల్మీకి రామాయణము రచింప నిశ్చయించుకొనెను.

ఆ॥ అనుచు నారదుండు ♦ హర్షరసావిష్ట,చిత్తుఁ డగుచుఁ దెలియఁ ♦ జెప్పుటయును
వాక్యకుశలుఁ డైన ♦ వాల్మీకి యర్హోత్తరంబు నాలకించి ♦ శ్రద్ధతోడ. ౧౫౬

పరమకారుణికుఁడగు వాల్మీకిమహర్షి 'ఇష్టంహి విదుషాం లోకే, సమాసవ్యాసధారణ' మ్మనురీతిని తొలుత నారదుఁడు సంక్షేపముగఁ జెప్పినరామచరితను నిఁక వాల్మీకి విస్తారముగఁ జెప్పఁబూనుచున్నాఁడు. గ్రంథమును జదువఁగోరువారు వక్తృవైలక్షణ్యము, విషయవైలక్షణ్యము, ప్రతిపాద్యవైలక్షణ్యము నను

మూఁడువిషయము లవశ్యము తెలియవలయును. వైలక్షణ్యము = విశేషము. గ్రంథము చెప్పినవాఁడెవఁడు? వాని నడవడి యెట్టిది? లోకుల కాప్తుఁడా? కాఁడా? యని విచారింపవలయును. ఇదియే వక్తృవైలక్షణ్యము. మేలుకోరి హితమే చెప్పుననువిశ్వాసమున కెవఁడు పాత్రుఁడో వాఁడాప్తుఁడు. వీనివాక్యము ఆప్తవాక్యము. ఆప్తవాక్యము త్రోసివేయరానిది మొట్టమొదటియాప్తుఁడు భగవంతుఁడు. వేఁడమాప్తవాక్యము ఆవెనుక బ్రజలమేలుకోరి వేదార్థములను బురాణేతిహాసశాస్త్రములవలన లోకులకుఁ దెలిపినవా రాప్తులు. వారికృతము లాప్తవాక్యములు.

యథార్థముగ దా నెఱిఁగి కామక్రోధలోభాదిదూషితచిత్తుఁడు గాక తా నెఱిఁగిన యథార్థవిషయమునే యితరులకు మేలుకోరి చెప్పుట ఆప్తలక్షణము. అట్టి యాప్తత యీయనకు బ్రహ్మ గ్రహముననే గలిగెను. గావున నీయన పరమాప్తుఁడు. బ్రహ్మయాజ్ఞప్రకారము లోకులు తరించుటకుఁగాను వాల్మీకి యీకృతి రచించెను. ఈవక్తృవైలక్షణ్యము తొలుతనే చెప్పఁబడుచున్నది.

హృష్టసావిష్టచిత్తుఁడు — అసంఖ్యసముచే నావేశింపఁబడిన మనస్సుగల వాఁడు. రామచంద్రచరిత్రము చెప్పఁబూనినప్పుడే నారదుఁడానందరసమగ్నుఁడయ్యె ననిభావము. పిశాచ మావేశించినవానికి దేహము తెలియనట్లు నారదుఁడానందపరవశుఁడై కొంతసేపుండి యీవల స్మృతి తెచ్చుకొనెను. కావునసే "చక్కఁగ యోఁచి పలింతు"నని చెప్పెను. (చూఁడు. ప - ౩. శ్లో.)

తెలియఁజెప్పుటయు = సంక్షేపరామాయణమును జెప్పిన యనంతరము. ఇది యానంతర్యార్థకము - తెలియఁజెప్పుట యఁగా సందేహమున కెడము లేక సుబోధముగఁ జెప్పుట.

వాక్యకుశలుఁడు = వాక్యములందు నేర్పరి. పరులు జెప్పినదానియందు సారార్థమును గ్రహించుటకును దాను దాని సారసంతము లగు వాక్యములఁ జెప్పుటకును సమర్థుఁడు. ఇట్టివాఁడుకనుకనే గురువు సంగ్రహముగఁ జెప్పిన విషయమును విస్తరించి గ్రంథరూపముగ వాల్మీకి లోకమునకుఁ దెలిపెను.

అన్వోత్తరంబుగ = తనప్రశ్నకుఁ దగిన నారదుని ప్రత్యుత్తరమును. శిష్యుఁడు గురువాక్యములందు శ్రద్ధయు, నాయనయందు భక్తిగలవాఁడై యుండవలయును. శ్రద్ధతోడ నాలకించి 'యాతనిఁ బూజలం దనిపి' యనుటచే వాల్మీకియం దీరెండును గల వని యేర్పడెను. ఈరెండును లేనివాఁడు శిష్యుఁడు కాఁడు.

ఆలకించి = విని, శ్రద్ధతోఁ = విశ్వాసముతోఁ.

తాత్పర్యము.

అని శ్రీరామచంద్రుడు ప్రశంసించుభాగ్యము కలిగెఁగదా యని సంతోషముచే నప్పొందుచు నారదుఁడు మీఁదఁజెప్పిన ప్రకారము తెలియఁజెప్పఁగా విన్నవిషయసంకలి సాము గ్రహించుటకు గ్రహించినదానిని బరులకుఁ దెలియఁజెప్పుట్టై సమర్థుఁడైన వాల్మీకి తన ప్రశ్నమునకు సరియైన యుత్తరము వచ్చెనని శ్రద్ధతోఁ విన్నవాఁడై నారదునితోఁ నిట్లనియె.

చం॥ అడిగినయర్థ మెల్లఁ బరమార్థఁ గఱిసాయసంబుగా
నొడువుట నోమహాశయ! యనానసుధారసతుందిలోక్త - ని
ప్పుడ కృతినైతి నం చతనిఁ బూజలఁ గన్పి సశిష్యవర్గుఁడై
కడుఁ బరితుష్టుఁ చేసె ననఘప్రతుఁడుఁ హృదయంగమోక్తులన్. ౧౪౭

కఱిసాయనంబుగా = చెవుల కింపుగ, "నీరసానాం హి ధాతూనాం లాభోపాయో రసాయనం। రసాయనం విహంగే స్యాత్సరావ్యాధిహరౌషధే" నీరసమైన ధాతువులకు బుష్టిగలిగించునది రసాయనము. జర - వ్యాధి, వీనిని హరించునది రసాయనము (Tonic). పరమార్థఁ = విస్పష్టమైన యథార్థముగ, ప్రీతితోను, హితబుద్ధితోను, అనానస = కొఱఁతలేని, సుధారస = అమృతముచే, తుందిల + ఉక్త = బలిసిన (నిండిన) మాటలచేఁ, శైలి శయ్యాయై మాటలు తియ్యనై యుండునట్లు సుధ యనఁగా సుఖముగాఁ బోసముచేయఁబడునది. కొన్ని త్రాగుటకుఁ దియ్యగా నున్నను వెనుకఁ గీడుచేయును. కొన్ని త్రాగు నపుడు వెగటుగా నున్నను నిరప మేలుచేయును. రామకథాసుధి = త్రాగుటకు (వినుటకు) నింపైయుండును. పిరపు మేలే యిచ్చును. నొడువుటఁ = చెప్పుటచేత, కృతిని = సమర్థుఁడను. ఇన్నిదినములు వేదాంతార్థనిర్ధారణ సామర్థ్యము లేకయుంటిని. నీ మాటలవలన వేదార్థము నిర్ధారణచేయ సామర్థ్యము కలిగెను. కావున నిఁక కృతకృత్యుఁడనైతిని. ఉన్పి - తృప్తిపఱిచి; అనఘప్రతుఁడుఁ = దోసములేని వ్రతముగల వాల్మీకి, సశిష్యవర్గుఁడై = శిష్యులసమూహములతోఁ గూడినవాఁడై, హృదయంగమోక్తులఁ = మనోహరమైన మాటలచే.

ఛందస్సు.

న + ఊన. అఁ + ఊన = అనూన. నఞ్ సమాసము - కావున నుభయయతి - ఉభయయతులం దచ్చెన హల్లైన యతి చెల్లును. ఇచ్చట హల్లుయతి చెల్లెను.

తా త్ప ర్య ము.

మహాత్మా! నే నడిగినవిషయంబంతయు నాహితాగ్నము నాశ్రేయస్సు గోరి వినుట కింపైనరీతిని సమృతబిందువు వంటి వాక్యములఁజెప్పుటచే నే నిప్పుడు కృత కృత్యుడనైతిని. నాసందేహము తీరెను. అని శిష్యసమూహాముతో నారదుని మనోహర వాక్కులచే భంగములేని ప్రేమగల వాల్మీకి సంతోషపడిచెను.

తే॥ అర్చనల నంది యాగతిఁహార్వి మొందఁ, నారదుఁడు దాను బోవ నాఁసతినిబొంది చనియెనుయథేచ్ఛ మాకాశఁసునిఁడఁ, దేవలోకంబుఁజేరంగఁ దేవమౌని ౧౭౮

దేవమౌని = నారదుఁడు. అర్చనలు - పూజలు, ప్రదక్షిణనమస్కారాదులు. అంగి = గ్రహించి, హార్వి = సంతోషము - అనతి = సెలవు. ఇది అష్టమశబ్దతద్భవము దేవలోకము = బ్రహ్మలోకము. బ్రహ్మలోకమునుండివచ్చిన వాఁడుగావున మరల బ్రహ్మలోకమునకే పోయెఁగ ఆకాశనిఁడఁబట్టి - ఆకాశమార్గముగా. యథేచ్ఛము = ఇష్టంగసారము. ఇది యవ్యయీభావసమాసము కావున నపుంసకలింగము చనియెను - పోయెను బ్రహ్మవాక్యముదోప్పున వాల్మీకి దాను రామాయణ ముపదేశించినవాఁ తెలుపుటకుఁ బోయెనని భావము.

అనతి యనఁగా నాజ్ఞ కాదు. పోయివచ్చునా యని నారదుఁడడుగఁ బోయి రిమ్మని వాల్మీకి సమ్మతించెనని యర్థము.

తా త్ప ర్య ము.

ఇట్లు వాల్మీకి గావించిన ప్రదక్షిణనమస్కారాదులు నారదుఁడు గ్రహించి పోయివచ్చెద నని చెప్పి యాకాశమార్గము బ్రహ్మలోకమునకుఁ బోయెను.

కం. నారదుఁ డరిగిన మగఁగా, మీరజబాంధవుని కిరణమిత్రుఁడు దేశిం
ద్రారివసుసుమమధరిపి, న్నాలతాచాపుఁ డగుచు నాఁ డమరె నినిన్. ౧౭౯

మగఁగ తీరముసకుఁ = మిఁగియొచ్చునకు, అంతిమూఁదేశమునఁ = మిక్కిలి దూరముగాని ప్రదేశమందు (ఉన్నట్లు) సుమ్మరి = దూరముగా వ్యాపించు గంధముగల, "సమాకర్షిణి నిస్వారీ" యని యమరము. ఎనకసుమ = శ్రేష్ఠము లైన పూవులయొక్క, భరి = భారము యొక్క, విస్తారి — అతిశయముగల; లతా = తీఁగలచేత, చాపు -- మనోహరమైన, కుటనిఁ = పొందరిండ్లు గల దానియందు, రమసాతటినిఁ = రేవుసయిను ఎడుగల యమయందు, వారనాడఁగ నేగి యని మీఁది పద్యవాక్యముతో నన్వయము.

తాత్పర్యము.

నారదుఁడు చనిన యనంతరము వాల్మీకిమహర్షి గంగాతీరమునకు సమీప మందుఁ దమ పూలవాసనలను దూరమందే వ్యాపింపఁజేయు పూలతీఁగలు గల పొదరిండ్లుగల తమసానదియందు.

మత్తకోకిలము॥ రాజితద్యుతి వాల్మికర్షియు ♦ రాఁగ వెనుకొనితన్భరి
ద్వాజుఁ డన్ప్రియశిష్యవర్యుఁడు ♦ వారినాడఁగ నేగి, పె
రోజ మై నడిమింట రాఁబల ♦ నుగ్రదీధితి, చార్వి ను
ద్వేజితాంబులఁ గాంచి యిట్లనుఁ ♦ బ్రీతుఁ డై నిజశిష్యుతోన్.౧౫౦

రాజితద్యుతి = ప్రకాశించు బ్రహ్మతేజస్సుగల. వాల్మికర్షి-వాల్మీక + ఋషి= వాల్మీకిఋషి. ప్రియశిష్యవర్యుఁడు = ఇష్టుఁడైన శిష్యశ్రేష్ఠుఁడు. తనవెంబడి రాఁగా, వారిఁ = నీటియందు, ఆడఁగఁ = స్నానముచేయుటకు, పెరు + ఓజ = మిక్కిలి ప్రకాశముతో - మబ్బుమాటులేక, ఉగ్రదీధితి = తీక్ష్ణకిరణములు గల సూర్యుఁడు, నడిమింటఁ = ఆకాశమున నడుమ, రాజిలఁ = ప్రకాశింపఁగా, చారు = మనోహరమైన, అనుద్వేజిత = సౌమ్యాకారముగల, అంబులఁ = తీర్థమును, నిజశిష్యుతోఁ = తనయొక్క శిష్యునితో.

ఛందస్సు.

మత్తకోకిలవృత్తము - ర-స జ-జ-భ-ర-గణములు - ౧౧ వ వోట యతి.

తాత్పర్యము.

బ్రహ్మతేజస్సు ప్రకాశించు నమ్మహర్షి భరిద్వాజుఁ డను ప్రియశిష్యుఁడు వెంటవచ్చుచుండఁగా మాధ్యాహ్నికకర్మానుష్ఠానమునకై స్నానముచేయఁ బోయి తేటగా నిశ్చలముగా నుండు నీళ్లను జూచి సంతోషించి తన శిష్యునితో నిట్లనియె.

కం॥అంబువులఁ గంటు సుజనుమ,సంబునకుం దుల్య మగుచు ♦ నవ్యము రమణీ
యంబై నిరతంబుఁ బ్రస,న్నంబై నిష్పంక మగుచు ♦ ననుపుం గూర్చెన్.౧౫౧

అంబువులఁ = నీళ్లను. కంటెఁ=చూచితివా - కంటి వే యొక్కరూపాంతరము. నవ్యము = క్రొత్తది. ఇదివఱ కెన్ని మాఱులో చూచినదైనను క్రొత్తగఁ జూచినట్టు మనోహరమైయున్నదని భావము. రమణీయంబై = మనోహరమైనదై. నిరతము = ఎల్లప్పుడు. ఇది తెలుఁగుపదము. తత్సమమున దీని కీయర్థము లేదు. ప్రసన్నంబై = నిర్మలమైనదై; నిష్పంకమగుచుఁ = అడుగున బురద లేని దగుచు; కొన్నితీర్థము లడుగున బురదలేకున్నను నీళ్లు బురదలుగానే యుండును. కొన్నియడుగున బురదయున్నను మీఁదఁ దేటగానే యుండును.

ఇది లోపల మీఁదకూడ బురదలేనిది. నవ్యమును, రమణీయమును అని భావము. కావుననే, సుజనుమనంబునకుఁ = సత్పురుషుని మనస్సునకు, మాద్రి= సమానము - మాదిరి రూపాంతరము. మాతృశబ్దభవమని తోఁచెడి సవిశేషణములు సుజనుమనంబునకు నన్వయించును అప్పుడు నిష్పంక మనఁగాఁ బాపము లేనిదని యర్థము. పంకము= (1) బురద (2) పాపము. ప్రసన్నము = కలఁతలేక తేటగ నుండునది. సనపు = ప్రేమ

తా త్ప ర్య ము.

నాయనా! భరద్వాజా! కంటివిగదా యీ నదీజలము లడుగునఁగాని మీఁదఁగాని బురదలేక లోపలఁ బాపపుటాలోచన మీఁదఁ బాపపుచర్య లేక శుద్ధాంతఃకరణములగల సత్పురుషుమనస్సునలెఁ దేటగ నున్నది దీనిని మన మెన్నిమాఱులో చూచితిమిగాని యెప్పటికప్పుడు ప్రత్యగాను మనోహరముగాను గానవచ్చుచు నెంతో సంతోషము కలిగించెను

క॥ లెమ్మా యీవల్కల మిమ్ము, లిమ్మా కలశంబు నంపు ♦ మిమ్మగుసెడ వే
రమ్మా వత్సా! నే స్నానమ్ముం గావింతుఁ బుణ్యనదితీర్థమునన్. ౧౫౨

వత్సా = చిన్నవాఁడా, వల్కలము = (స్నానముచేయుటకు) నారగుడ్డను, కలశంబుఁ = నీటపాత్రను, ఇమ్మగుసెడఁ = తగిసచోటను, పుణ్యనదితీర్థమునఁ = పుణ్యముగలిగించు నేఁగనిటయందు. నే స్నానమ్ముం గావింతుఁ = (మధ్యాహ్నకాల మతిక్రమింపఁబోవుచున్నదికావున) నే నిందే స్నానము చేసెదను. గంగకుఁబోవ నవకాశము లేదని భావము. 1-12 వఱకే మాధ్యాహ్నికకర్మములకధికారము. ఆవల నవరాహ్ణము. పగటికాలమును నైదు భాగములుచేసిన నందలి మూఁడవభాగము మధ్యాహ్నము.

తా త్ప ర్య ము.

నాయనా! యీ స్నానశాటిని సంగ్రహిమ్ము. కమండలువును బదిలముగ నొకచోట నుంపుము. ఈ పుణ్యనదీతీర్థములందు నేను స్నానము చేయవలయును. శీఘ్రముగ రమ్ము.

క॥ అని పలుకుచు వల్కలముఁ, ఘనుఁడు భరద్వాజుఁ డియఁ ♦ గైకొని యతధీ
ఖని యగుచు! సంచరించుచు, వననీమఁ విపులవిటపి♦వాటోద్దామన్. ౧౫౩

ఘనుఁడు = (గురుభక్తిచేత) గొప్పవాఁడు. యతధీఖని = నియమితమైన బుద్ధికి గనియైనవాఁడు. విపుల = విశాలమైన, విటపివాటి = వృక్షసమూహము చేత, ఉద్దామఁ = ఎక్కువైన, వననీమఁ = వనప్రదేశమందు, యతధీఖని సంచరించుచు = నారదమహర్షివలన నేను పాపహరమైన గొప్పవిషయమును

వింటిని, ఇది నాలోనే సమసిపోవలయునా? మధురాహారమొక్కడే తినరాదు గదా! నే నొక్కడనే బాగుపడిననెంత? బాగుపడకున్ననెంత? లోకము బాగు పడుటకదా ప్రధానము లోకమునకు దీనిని దెలుపుట యెట్లని యాలోచించుచు మధ్యాహ్నము మించిపోవనుండుటయుఁ గూడఁ దెలియక పాదప్రచారముచేయుచుండెను. ఔరా-ఆశ్చర్యార్థకము. జితేంద్రియుఁడైన వాల్మీకికిఁగూడ వనసౌందర్యము చూచి సంతోషింపఁ గోరిక పుట్టగదా యని యాశ్చర్యము-అహో దైవతంత్రము.

తాత్పర్యము.

అని చెప్పుచు గురుభక్తిపూర్ణుఁడైన యాశిష్యుఁడు స్నానశాటి యాయఁగైకొని నారదోపదేశము దెలిపిరచి లోకమునెట్లు బాగుపఱుతునా యని యాలోచించుచు మధ్యాహ్నము మించునంపట దైన మనస్సునకుఁ దేక పెద్దవృక్షములుగల యావనమందు మెల్లగ సంచారము చేయుచుండెను. భగద్విషయవిచారసమయంబునఁ గర్మభంగదోషము లేదు. 'యస్మిన్కాలే విశాలాక్షి, యస్యయస్యార్చనోదితమ్। తత్కాలేకర్మతత్త్యక్త్వా, మాముపాస్తే నరోయది।నదోషస్తత్రదేవేశి, భవత్యేవ నసంశయః। రథ్యాంగతేచ దేవేశే, ఆస్థానం చాస్థితే సతి, మధ్యేసంధ్యా మనుప్రాప్తం, దృష్ట్వా వేదార్థమోహితాః। సంధ్యోపాస్తిం ప్రకుర్వంతి, విప్రా విష్ణుపరాఙ్ముఖాః। శ్వానయోని శతం ప్రాప్య, చాండాలీం యోని మాశ్నుయుః. —వరాహపురాణము.

అర్థము.

ఎవఁ డేకాలమం దేకర్మము చేయవలయు నని చెప్పఁబడెనో ఆకాలమందు దానిని విడిచి నా యుపాసనము చేసెనేని వానినాకర్మము విడిచినదోషమంటదు. దేవీ! సందియములేదు విష్ణుపరాఙ్ముఖులైన విప్రులుకొంగఱు వేదార్థమోహితులై 'త్రైగుణ్యవిషయావేదా' యని యెఱుఁగక నేను వీథులలో నున్నపుడుగాని యాస్థానమందున్నప్పుడుగాని సంధ్యావేళయయ్యెనని నాసేవపదలిపోయి సంధ్యవార్తురు. ఇట్టివారు నూఱుజన్ములు కుక్కలుగాఁబుట్టి కడపటఁ జండాలయోని జనింతురు. ఇది భగవంతుని బ్రధానముగా నెంచిన భాగవతులలక్షణము. భగవంతునికంటెఁ గర్మము బ్రధాన మనుకొనువారు కొందఱు గలరు. కర్మములచేతనములనియుఁ, గర్మఫలదాత భగవంతుఁడేయనియు నచేతన కర్మనిష్ఠకంటె భగవన్నిష్ఠశ్రేష్ఠమనియు వా రెఱుంగలేరు.

* బోయ కొంచపక్షిని వధించుట వాల్మీకి మహర్షి చూచుట. *

కం॥ అంచితచారుస్వనమై, చంచచ్చుది మగుచు సుతసంగతిఁ గఱురా
ణించెడి విరహాసహన, క్రౌంచద్వంద్వంబు మానికనెఁ జేయలఁతిన్. ౧౫౮

మూని=వాల్మీకి, అంచిత = ఒప్పునట్టి, చారు = మనోహరమైన, స్వనమై= (సురతకాలమునఁజేసెడు) కలరధ్వని గలదై, చంచత్ + ఛదము=కదలుచున్న రెక్కలు గలది, సురతసంగతి = నభోగార్థమైన కూడికతో. రాంచెడి = మనోహరమైయుండు, విసహ + అసహన = ఎడఁబాటు నోరుపని, క్రొంచద్వంద్వ ముల్ = భార్యాభర్తలగు క్రొంచపక్షులన, క్రొంచజాతిలో భార్యాభర్తలు క్షణకాలమైనఁ బాయుటలేదని లోకప్రసిద్ధి చేయులఁతిక = సమీపమునందు, క్రొంచము ప్ర॥ వికృతి -క్రొంచ.

తా త్ప ర్య ము

ఇట్లు సంచరించుసమయమున సమీపమందు సురతకాంక్షచే రెక్కలు విచ్చి మనోహరముగఁ గూయుచు వియోగము సహింపలేని క్రొంచపక్షులు పోతు పెంటి కలిసియుండుట చూచెను.

ఆ॥ వానియందు నొక్కఁ♦దానిని మగపక్షిఁ, గూర్చి వైబుద్ధిఁ♦ గూళయెఱుకు పాపనిశ్చయుండు ♦ తూపునొక్కటి దొడి,తాఁకఁ మచున్న♦నిన నఱిక.౧౫౫

పాపనిశ్చయుండు = ఆపక్షుల సంభోగసమయమున లక్ష్యముచేసి చంపు నంతటి క్రూరమైన మనస్సుగలవాఁడు కూళయెఱుక = క్రూరుఁడైన బోయ. ఱుక = లక్ష్యముచేయక, వైరబుద్ధి=సకలజంతువులయందుఁ బండుసహజమైన ద్వేషబుద్ధిచేత, గీ॥ కసవుచే నీటిచే మోకకలసిచేత, బ్రదుకు స్త్రీగ మీన సజ్జన ప్రకరములకు, శబరకైవర్తసూచకజనులు జగతిఁ, గాణములేని పగవారు గాదె తలఁప' - భర్తృహరి తూపున్ = బాణమున, తొడిచి = సంధించి, 'ఉపకార ఫలం మిత్ర మపకారోరిలక్షణ' మని కిష్కింధాకాండము. ఉపకారముచేయుట మిత్రలక్షణము. అపకారము చేయుట శత్రులక్షణము.

తా త్ప ర్య ము.

ఇట్లు తాను జూచుచున్నను లక్ష్యముచేయక సహజముగ జంతువుల హిం సించుటే స్వభావముగఁ గల యాదయలేని బోయవాఁడు పాపమునందు స్థిర పడిన బుద్ధిగలవాఁడగుటచే నారెండుపక్షులలో మీఁదనుండు మగపక్షిని బాణముచే నేలఁ బడఁగొట్టి చంపెను.

క౦॥ అంతటఁ గనుఁగొని ముని భగ,వంతుఁడు బహుళాస్రపూర♦పరిమగ్నంబై యెంతయు మెడ వ్రేలాడ, క్రొంతం బడి పొరలుచున్న ♦ నీడోద్భవమున్.౧౫౬

బహుళ = అధికమైన, అస్ర = నెత్తుటియొక్క; పూర = ప్రవాహమున, పరిమగ్నంబై = బాగుగ మునిఁగినదై, చెంత = దగ్గఱ; నీడ + ఉద్భవ ముల్ = (గూఁటియందుఁ బట్టినదానిని) క్రొంచపక్షిని, భగవంతుఁడు – శ్రీ,

జ్ఞానము, వైరాగ్యము, యశస్సు, వీర్యము, ఐశ్వర్యము యీ ఆఱటికి భగమని పేరు. ఇవికలవాడు-కనుకనే శాపానుగ్రహసమర్థుడు- ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసః శ్రియ, జ్ఞానవైరాగ్యయోశ్చైవ, షణ్ణాంభగ ఇతీరణా.

తాత్పర్యము.

అట్లు నేలఁబడి మెడవ్రేలవైచి నెత్తుటివెల్లునయందు మునిఁగి తనసమీప మందే పొరలాడుచు మరణావస్థయం దున్న యామిగపక్షిని జూచెను.

కం॥ ఎత్తతినేనిం బాయక, హత్తిలి నెయ్యమున వెంట నంపెడుమగనిన్
మత్తిల్లియున్నవానిని, నెత్తురు ముంపఁగ శిరంబు నేలం బొరలన్. ౧౧౭

కం॥ విలవిల మని ప్రాణానిల,ములఁ గొయుచు వివృతవక్త్రి)మును గలకాంతున్
జలజలఁ గన్నుల నీళ్ళు లు,రులఁగం గనికూసె బెంటి,క్రౌంచమువగచేన్. ౧౧౮

ఈరెండుపద్యములకేకాన్వయము - పెంటి = ఆడుపక్షి. ఏతఱిన్ = ఏసమయమందున్నైన, హత్తిననెయ్యమునన్ = వడలని స్నేహముచే, స్నేహశబ్ద భవము నెయ్యము, నుత్తిల్లి=సంభోగమున మైమఱచి, ప్రాణ + అనిలములన్ = ప్రాణవాయువులను, వివృతవక్త్రి)ము = తెఱువఁబడిన నోరుగల, కాంతున్ = ప్రియుని, ఉరలన్ = రాలఁగా, నీళ్ళులు = ఇట సంశ్లిష్ట బహువచనము పై. బహువచనము కానంబడియెడి. కొన్ని బహువచనాంతనామంబులమీఁద బహువచనం బగు సు-వ్యా-ఆచ్చి-౨౫సూ.

తాత్పర్యము.

ఆహారనిద్రావిహార సమయములందైనను రేయైనను బగలైనను స్నేహముచే దనవెంటనే తిరుగుచుండునానిని, సురతానందముచే మైమఱచి సమీపమందు గాయయుండుటయైన గమనింపనివానిని, వ్రేటుపడి నెత్తుట మునిఁగి శిరము నేలఁ బడి పొరల విలవిల తెన్నుకొనుచు ప్రాణవాయువులు వెడలిపోఁగా నోరు తెఱచి యున్న మగనిఁ జూచి యాఁడుక్రౌంచము దుఃఖముచేఁ గన్నీళ్ళు రాలఁగ విస్వరముతోఁ గూయసాగెను.

ఉ॥ ఎంతయుఁ గీచుకీచు మని ◆ యీరెలుఁ గొప్పఁగఁ గూయుచున్, ధవుం
జెంతను వ్రాలి చంచువునఁ జీఱుచు, బోయకు నుల్లిపాఱుచున్,
బొంతను గొమ్మవ్రాలి నిజ◆పూరుషుఁ జూచుచు, నేడ్చుకాంత నే
కాంతము చూచి నేలపయిఁ ◆ గ్రౌంచము గూలుట కాంచి యాత్మలోన్. ౧౧౯

ఎంతయున్ = మిక్కిలి (తెఱిపిలేక). ఈరెలుఁగు = సన్ననిధ్వని- ఈరు = అల్పము. ఇట్లు ఈరెండ. చంచువునన్ = ముక్కుతో; చీఱుచున్ = గీఱుచు; ఉల్లిపాఱుచున్ = భయపడి పరువెత్తుచు; పొంతను = సమీపమున; నిజ

పూరుషుఁ = తన మగనిని, పోతుపట్టిని. ఏకాంతము = ఏకాగ్రమనస్సుతో. (ఏక + అంతము=ఒకటేకొనగలది). ఏమ్చుకాంత నేకాంతము చూచి యనుటచే చచ్చిన మగపట్టియవస్థకంటె వియోగమున దుఃఖించు నాఁడుపట్టిదురవస్థ వాల్మీకికి నధికసంతాపము కలిగించెను. 'లేబరముగాదె యిల్లాలులేని బ్రదుకు' 'అసారే దగ్ధసంసారే, సారం సారంగలోచనా' 'నానానారీ నిష్ఫలా లోకయాత్రా' యన్నట్లు భార్యను విడనాడి నిస్సారమై శూన్యప్రాయమైన సంసారమునఁ బడి యున్న రామచంద్రమూర్తియవస్థకంటె వియోగతాపమునఁ దపించు సీతా దేవి దురవస్థయేకదా వాల్మీకిని గరఁగించి రామాయణము రచింపఁజేసినది.

తాత్పర్యము.

కీచుకీచు మని సన్ననిధ్వనితో తెఱపిలేక కూయుచు సమీపమందు వ్రాలి ముక్కుతో గీరుచు బోయవాఁడు రాఁగా వానికి భయపడి యెగిరిపోయి సమీప మందున్న కొమ్మమీఁద వ్రాలి తన మగనిఁ జూచుచు నేమ్చుచుండు నాఁడుపట్టిని తదేకధ్యానముతోఁ జూచి మగపట్టి నేలమీఁదఁ బడియుండుట చూచి తన మనస్సులో.

ఆ॥ కరఁగి ధర్మవిదుఁడు ♦ కడువగఁ దత్కృతి, నెఱికి దూరి మగుట ♦ నిశ్చయించి
భ్రుకుటి వికటముగను ♦ రోషతామ్రాక్షుఁ డై, కఱకు టెఱుకుఁజూచి ♦ కరుణమాలి. ౧౬౦

ధర్మవిదుఁడు = జంతుహింస కులధర్మముగాఁగల బోయలైనను జంతువుల నెప్పుడు హింసింపవచ్చును, ఎప్పుడు గూడ దను ధర్మరహస్య మెఱిఁగిన వాల్మీకి. కరఁగి = మనస్సు నీరుకాఁగా, తత్ + కృతి = ఆబోయవాఁడు అసమయమునఁ బక్షిని హింసించుట, నెఱిక = న్యాయమునకు, భ్రుకుటి = కనుబొమ్మలు, వికటముగను=భయము గలిగించునట్లు, వ్యత్యస్తముకాఁగా, రోషతామ్రాక్షుఁడై = కోపముచే నెఱ్ఱనైన కన్నులుగలవాఁడై, కఱకు + ఎఱుకు = నిర్దయుఁడైన బోయను, కరుణమాలి = (బోయనివిషయమున) దయ వదలి.

వ్యాకరణము.

కఱకు + ఎఱుకు = కర్మధారయంబులు రుత్తున కచ్చుపఱఁగ గునపుపుట్టు గాగమం బగు. సు.వ్యా. సం.౫౭ సూ. తామ్రాక్షుఁడు = ఎఱ్ఱనిహీని అక్షిశబ్ద మకారాంత మగు. సు.వ్యా. సమా. ౬౭ సూ.

తాత్పర్యము.

వేటలయందును జీవహింస కులవృత్తిగాఁగల వేటకాండ్రనుద్దేశింపవలసిన ధర్మముల నెఱిఁగిన వాల్మీకి, పోతు పెంటి కలిసియుండుసమయమందు కొట్టుట

ధర్మముకా దని నిశ్చయించి కనుబొమలు ముడివడఁ గన్ను లెఱ్ఱన గాఁగాఁ క్రూరుఁడైన బోయవానియందు దయవిడిచి యిట్లు వాని శపించెను.

'తే॥ కుటిలబుద్ధుల కెలువంగఁ గుటిలమతియ, యర్హ మగుఁగాని నీతి గా దార్జవంబు.' అన్నట్లు క్రూరునియందు దయతప్పుట దోషముగాదు. పాండురా జిట్టిదోషము చేయుటచేఁగదా కిణిందముఁడను ముని శపించెను.

—♦ వాల్మీకిమహర్షి బోయను శపించుట ♦—

తే॥ తెలియు మా నిషాదుండ! ప్రతిష్ఠనీక,ప్రాప్తమయ్యెడు శాశ్వత♦హాయనములఁ
క్రౌంచమిథునంబునందు నొక్కండు నీవు,కామమోహితముంజంపు♦కారణమున.

౧౬-౧

నిషాదుండ = ఓరీ బోయవాఁడా! కామమోహితమున్ = కామముచేత మోహమును జెందినదానిని - కామముచేఁ బరవశమైనదానిని. క్రౌంచమిథునం బునందున్ = క్రౌంచపక్షీజాతి వగు భార్యాభర్తలలో, ఒక్కండున్ = ఒకదానిని (మగపక్షిని); చంపు కారణమునన్ = చంపుట యను హేతువుచేత, శాశ్వత హాయనములన్ = అనేకసంవత్సరములయందు, ప్రతిష్ఠ = జీవించియుండుట, 'ప్రతిష్ఠా స్థితిమాహాత్మ్యే' యని వైజయంతి. నీకు, అప్రాప్తమయ్యెడున్ = లభింపక పోవును గాక. ప్రతిష్ఠ నీకు, అప్రాప్తమయ్యెడు నని పదవిభాగము. అనేకసంవ త్సరములు జీవింపక త్వరలోనే చచ్చెద వని భావము. తెలియుమా = ఈవిష యమును గృఢముగాఁ దెలిసికొనవలసినది. ఇట్లని వాల్మీకి యభిప్రాయము.

ఇదియే రామాయణము వ్రాయసంకల్పించిన వాల్మీకినోరి వెలువడిన ప్రథమ శ్లోకము. బ్రహ్మానుగ్రహమున రామాయణమునకు బీజభూతముగఁ దొలుతొల్త వెలువడిన యీ శ్లోకము కేవల దారుణశాపోక్తిగనుండఁ జాలదనియు, 'మనా క్రౌవ్యార్థనూచన'మని కావ్యార్థము కొంతయైనఁ గలదై పుంగవశ్లోకముగనుండు ననియు యీలోచించి కృతిభర్తయు భగవంతుఁడు నైన శ్రీరామచంద్రుని మంగళాశాసనముగను గావచ్చు నని పూర్వులిట్లు లర్థము వచించిరి.

ఎట్లన — మానిషాదుండ=లక్ష్మికినివాసస్థానమగు శ్రీనివాసుఁడా- శ్రీరా ముఁడా, కామమోహితమున్=సీతావిషయమునఁగామముచేమైమఱచినవానిని, సీత నపహరించిన వానిని. దీనిచే రావణుఁడు సీతను గాముకుఁడై యెత్తికొనిపోయె నేకాని కొండను చెప్పునట్లు భక్తిభావనచేఁ గాదని తెలియనయ్యెడి. "తత స్తస్మి న్ననాదినిధనే, పరబ్రహ్మభూతే భగవ, త్యనాలంబిని కృతమనస్తల్లయం దశాన నత్వే ప్యనంగపరాధీనతయాజ్ఞానకీసక్తచేతసో దాశరథ్యుపధారిణస్తద్రూపదర్శ నమేవాసీత్ నాయమచ్యుత ఇత్యాసక్తిర్విపద్యతోంతఃకరణస్య మానుషబుద్ధి రేవ కేవలమస్యాభూత్." (విష్ణుపురా. ౪-౧౫.) దీనివలన రావణునకు శ్రీరా

ముఁడు నారాయణుఁడని తెలిసి యాయనచేఁ జావఁగోరి, సీత లోకమాత యని తెలిసి హరించె ననునవి యెల్లఁ బొల్లుమాటలుగ నెఱుంగ నగు. ఈవిషయము వేఱొకచో విపులముగఁ జర్చింపఁబడును. క్రొంచమిథునంబునందుఁ=రాక్షస జాతివారగు మందోదరీరావణులను భార్యాభర్తలలో, క్రొంచము=కుటిలస్వభావముగల- క్రుంచగతి కౌటిల్యాల్పీభావమో యని ధాతుపారము. ఒక్కండుఁ= ఒక్కరావణుని, చంపుకారణమునఁ, శాశ్వతహాయనములఁ, ప్రతిష్ఠ = మాహాత్మ్యము, నీక = నీకే- నిశ్చయార్థకము, ప్రాప్తమయ్యెడుఁ=లభించును.

కాముకుఁడగు రావణునిఁ జంపి లోకముల సంరక్షించుటచేత నీకుఁ దప్పక శాశ్వతకాలము జయముగలిగి వర్ధిల్లుమువుగాక యని భావము.

ఇట్లీపద్య మిష్టదేవతాస్మరణరూపము కావున మంగళరూప మగును. ఈ పద్యమున నుత్తరార్ధము పూర్వార్ధమునకుఁ గారణముగాఁ జెప్పఁబడినది కావున వాక్యార్థహేతుకకావ్యలింగ మను నలంకారము. ౧౬వ పద్య వ్యాఖ్యయుఁ జూచునది.

వ్యాకరణము.

మధ్యమపురుషము వర్ణకంబునకు హలనసానంబులు పరంబులగునపుడు లోపము విభాషనగు. సు.వ్యా. ౬౯సూ. సంధిప్రకారము తెలియు + మానిషాదుఁడ అనుచో మువర్ణకము లోపించి 'తెలియు' అని మిగిలెను.

ఛందస్సు.

ప్రతిష్ఠ నీక।ప్రాప్తమయ్యెడు ననుచో నొకయర్థమున నీకు అప్రాప్తమయ్యెడు నని పదవిభాగము చేయఁబడెను. అటుచేసినపుడు 'ప్రా' యను సంయుక్తాక్షరమునకు ముందుండు 'క' గురువు కావలదా? అనైనచో ఛందోభంగము కాదా యను సందేహము గలుగవచ్చును. అట్టి సందేహమున కాకరము లేదు.

సర్వలక్షణసారసంగ్రహము.

"గీ॥ సంస్కృతపదంబు లొగి సమాసములు గూర్చు।నపుడు క్రారనుగూడిన యక్షరంబు । లూఁదియుండు నొక్కొక్కచో నూఁదకుండుఁ । దెనుఁగుఁ గృతుల యందు సామజాజనిచోళ."

లక్ష్యములు.

ఉ॥ కావునఁ గ్రోధములఁ గ్రాఁచుచు నాశ్రితకోటిఁ గాచుచున్.

—శాంతిపర్వము.

సీ॥ సంధ్యాభివందనశ్రద్ధయుజ్జననేయు । గీతవాద్యవినోదక్రియలఁ దగులు.

—కాశీఖండము..

చం॥..... ... . గురుండుగాఁ
డె నరవరేణ్య ధర్మప్రకటీకృతచిత్తుఁడు శాంతమూర్తి. —ఉద్యో.
చం॥ కృపకృతవర్మలంగడిమిఁ గిట్టి శిఖండి ప్రభద్రకుల్ మహో.
—శల్యపర్వము.

శ్లో॥ సంయుక్తే సంస్కృతాద్యస్యా, త్పర మాంధ్రపదం లఘుఃి
భవే దాద్యసమాసేఽపి, రేఫయోగా త్పదం తథా
పదాపిచ తథా త్వం స్యాత్, క్వచినై్నవ సరేఫకే
సర్వాస్వపిచ భాషాసు, రహయుక్తేఽరే పరే
పూర్వవర్ణస్య లఘుతా, చేష్టా మల్పాదికేపిచ —అధర్వ.
ప్రస్తనాభిహ్రదనిమజ్జన మితి. . —మాఘకావ్యము.
ఇవిగాక.
ఉ॥ వైచిన ప్రత్యయార్థముగ వాఁ డతిప్రీతి భుజింపఁబోయినన్
—భోజ. ౨ఆ. ౧౪౪ ప.

కం॥ వేంకటవరదుఁడు వెలయు ని,రంకుశవితరణనిరూఢప్రజ్ఞను రణని
శ్శంకితస్ప్రాభవమున నక,లంకితకీర్తిప్రతాపలతులమహిమన్. రా. పాం. ౧ ఆ.

౧. తెనుఁగుశబ్దముమొదటిసంయుక్తవర్ణమునకు ముందుండు నకారము.

౨. సంయుక్తమైనసంస్కృతాకారమునకు ముందుండు నాంధ్రపదవర్ణము.

3. సంస్కృతసమాసమందుఁ బదంబుమీఁది రేఫసంయుక్తవర్ణమునకుఁ బూర్వాకారము నైకల్పికముగ.

౪. అద్రుచు - విద్రుచ్చు - పద్రుచు - చిద్రుపలు - ఇగ్రుచు శబ్దంబుల సంయుక్తాకారమునకుఁ బూర్వాకారములును గురువులు కావు.

కతకవ్యాఖ్య యేట్టిదనిన.—

నిరతాం సాదయతీతి నిషాద యని వ్యుత్పత్తి. ముల్లోకములను మిక్కిలి బాధించువాఁడా యని సంబోధనము. కామమోహితముగ = భర్యయందలి ప్రేమాతిశయముచే మైమఱచిన క్రౌంచమిథునంబునందు, రాజ్యనాశనవాసములవలనఁ గలిగిన దుఃఖముచేఁ గలఁగిన సీతారాములయందు. "క్రుంచకోటి ల్యాల్పభావయో" యని ధాతుపారము. ఒక్కఁడు = ఒక్కసీతను. వనమొక్కఁడు పులియొక్కఁ డన్నట్లు సామాన్యనపుంసకము. చంపుకాఁకుమున = చావుతో సమాన మగు భర్తృవియోగదుఃఖమును గలిగించుట యను హేతువుచేత, శాశ్వతసంవత్సరములయందు నీకు ప్రతిష్ఠ యశాశ్వత మగు నని యన్వయము. ప్రతిష్ఠ బ్రహ్మ యనుగ్రహించినట్లు పుత్రపౌత్రాదులతోడి సుఖజీవనము.

'ఈవ్యాఖ్యాన మంగీకరింపఁదగినది కాదు. ఈశ్లోకము రావణవధానంతరము రామపట్టాభిషేకానంతరము చెప్పఁబడినది. మరణించిన రావణుని శపించుట యన నెట్టిది?' అని తిలకవ్యాఖ్య కర్తకాభిప్రాయమును బూర్వపక్షముచేసి తన యభిప్రాయ మిట్లు చెప్పుచున్నది.

ఈ పద్యమునఁ గావ్యార్థము సూచింపఁబడలేదు. కవి కట్లుచేయుతలంపును లేదు. బ్రహ్మ వచ్చి రామాయణము రచింపు మని యాజ్ఞాపించినపిమ్మట నట్టి తలంపు గలిగెనుగాని తత్పూర్వ మట్టితలంపు లేదు. కావున నట్టి యర్థము నిచ్చు శ్లోకమును జెప్పె ననుటయుఁ బొసఁగదు. అట్లు కావ్యార్థమును సూచించు తలంపు గలిగెనేని బోయవాఁడుచేసిన యధర్మకార్యమునకుఁ గోపము శోకము గలిగి శపించువాక్యమందా యట్టి రెండవయర్థము కుదుర్చును; ఇంతకు శ్లోక రూపముగఁ దనశాపోక్తి యుండవలయు ననుతలంపు వాల్మీకికి లేదు. ఏల? తా నూరక నోరికి వచ్చినట్లు దూషించినవాక్యము శ్లోకముగఁ బరిణమించెనే, యిది యేమి చిత్ర మని యాయనయే యాశ్చర్యపడెఁగదా. కావునఁ గావ్యార్థ సూచన ముద్దిష్టము గాదు. కావున దీని యథార్థభావ మేమనఁగా:—

వాల్మీకి నారదునివలన రామవృత్తాంతము సర్వము నెఱింగి యాతని చరిత్ర రచింపఁబూనినపుడు శ్రీరాముఁడు కరుణారసపరిపూర్ణమైన తనచరిత్రను వ్రాయఁబూనినవాఁడు మిక్కిలి కరుణము గలవాఁడై యుండవలయు నని యెంచి వాల్మీకికరుణను బరీక్షింపఁగోరియుఁ బూర్వము భృగుమహర్షియిచ్చినశాపము స్థిరపరుపఁగోరియు వ్యాధరూపంబు ధరించి వాల్మీకి చూచుచుండఁగనే యలక్ష్యముగ నొకరాక్షసుఁ డైన క్రౌంచపక్షిని జంపెను. ఋషి దానిం గని తెలియుమా యను పద్యప్రకారముగ శపించెను. ఈపద్యమున కర్థము శాపపరముగ మొదట వ్రాసినట్లె. నీ వెట్లు మగపక్షినిఁ జంపి యాఁడుపక్షిని భార్యవిహీనఁజేసితివో మగపక్షికిని భార్య లేకుండఁజేసితివో యట్లే నీవును నీభార్య లేక యుండవలెను, నీ భార్యయు భర్తలేక యుండవలయును, అని యీ పద్యముభావము. ఆ పక్షి రాక్షసుఁ డని యెట్లు తెలియు ననిన మీఁద బ్రహ్మ వరమిచ్చినపిదపఁగూడ 'దానియందు నొక్కదానిని మగపక్షి వైరబుద్ధి' (వైరనిలయ యని సంస్కృతమున) యనుపద ముపయోగించుటచేఁ దెలియుచున్నది. లోకులు రాక్షసులనేకదా వైరనిలయు లనుట. బోయఁడు తన యాహారార్థమై పక్షిని జంపునుగాని వానికి దానియందుఁ బగ యెంతమాత్రము లేదు. రామవృత్తాంతము నెఱిఁగిన వాల్మీకి వైరనిలయుఁ డన్నమాటకు రాక్షసుఁ డనియే యర్థము. పగలేకయును హింసచేయుట, పగలేక యితరుల ప్రాణంబు హింససేయు రౌద్రకర్మము రామభద్రా దొరకొంటివి. ఆరణ్య. ౧౧౦. అనియు ముందు రాఁగలదు. ఈ యర్థమంతయుఁ గవివాక్యసారస్యమువలననే

యేర్పడుచున్నది. పాద్మపురాణమునను నిరువదినాల్గవ యధ్యాయమున శివ పార్వతీసంవాదమున రామావైభవమును వర్ణించుసందర్భమున నీయర్థము చెప్పఁబడినది. "తతోజానపదఃకశ్చి త్వామరఃకాష్ఠవిక్రయీ, స్వధూగర్భ్ణ ద్వారా రావణస్య గృహోషితాం, గర్హయామాస వైదేహీం దుర్వృత్తో లోకనిదకః, తచ్ఛ్రుత్వా దేవి చారేభ్యో భీతో లోకోపవాదతః, ఆహూయ లక్ష్మణం ప్రాహ రామో రాజీవలోచనః, శృణు మే వచనం గహ్యం సీతాసంత్యాగకారణం, వాల్మీకి నాథ భృగుణా శప్తోస్మి కిల లక్ష్మణ, తస్మా దేనాం త్యజామ్యద్య, జనో వైవాద్య కారణమ్" అని కలదు. కొట్టె లమ్మి జీవించు పల్లెటూరివాఁ డొకఁడు తనభార్యను దిట్టుటలో సీతాదేవినిఁగూడ దూషిం చెనని యు, నది చారులచే విని లక్ష్మణుని బిలిచి రాముఁడు 'లక్ష్మణా! సీతను నడవుల విడిచి రమ్ము. దీనికి జనము కారణము కాదు. పూర్వము భృగు మహర్షియు వాల్మీకియు శపించుటయే కారణము.' అనెనఁట. ఈవ్యాఖ్యాన సంగ్రహ మేమనఁగా:—రాముఁడు మరలఁ దాను వాల్మీకిచే శపింపఁబడఁగోరి బోయవాఁ డయ్యెనఁట. ఇట్లగుటకుఁ గారణము శోకరసపూరితమైన తనచరిత్ర మును వ్రాయుటకుఁ బాలినంత శోకరసము వాల్మీకిమనస్సునం గలదా లేదా యని పరీక్షించుట కఁట. మగక్రొంచపక్షి రాఁకసుఁ డఁట. ఆఁడుపక్షి యెవ తెయో. కాఁబట్టి యీ పైపద్యమునఁ గావ్యార్థసూచనము లేదు.

ఈవ్యాఖ్యానముపైఁ గొన్ని యాక్షేపములు తోఁచుచున్నవి.

వాల్మీకిరామాయణమునఁ గథానాయకునివిషయము విచారించినపుడు వాల్మీకిరామాయణము ప్రధానమా? ఇతరపురాణములు ప్రధానములా? ఇతరపురాణములు నందుఁలేని వానిలోఁ బరస్పరవిరోధము లుండు పుట్టంబుల నేది ప్రమాణము? ఏది యప్రమాణము? పద్మపురాణములోఁ గట్టెలమ్మువాని మాటను నాధారముగఁ జేసికొన్నమాట సత్యమా? పుణ్యయొక గ్రంథమునం దలి చాకలివానిమాట ప్రధానమా? లోకమునందంతయు నపవాదము నెఱసి యున్న దని వాల్మీకి చెప్పినమాట సత్యమా? రామరాజ్యమునందు జారత్వమే లే దని రామాయణము చెప్పుచుండఁగా చాకలిదాని అంకపురాణము, కట్టె లమ్మదాని అంకపురాణము ప్రమాణముగఁ దీసికొని వాల్మీకి వ్రాసినది యసత్య మనవలయునా? కావున వాల్మీకిరామాయణమున కర్థముచెప్పునపుడు వాల్మీకిరామాయణమే ప్రమాణముగాని యితరగ్రంథములు ప్రమాణములు గాఁ గొనరాదు. భారతములో మార్కండేయుని రామోదంతమునందుఁ గుం భకర్ణుని లక్ష్మణుఁడు చంపినట్లు గలదు. బౌద్ధుల జైనుల రామాయణములందు సీత రాముని సోదరి. పురాణకథలందుఁ బరస్పరవిరుద్ధవిషయములు చెప్పఁ బడినచోటఁ గల్పాంతరవ్యవస్థ యని పెద్దలు సమాధానము చెప్పుదురు.

సత్యము. అంగీకరించితిమి. అట్లైన నీకల్పములో జరిగినదానికి నేదో కల్పములో జరిగినదా మనకుఁ బ్రమాణము? లేక యీకల్పములో జరిగినదా? ఈసంవత్స రాదిపండుగునాఁ డొకయింట నీ యీ వేడుకలు జరిగెనని యందుండి చూచిన వాఁడు చెప్పఁగాఁ, గాదుకాదు పోయిన సంవత్సరమో తత్పూర్వమో యెప్పు డో మఱియొకవిధముగా జరిగెనని చెప్పుట యేమియుక్తి? వాల్మీకిరామాయ ణమే యాదికావ్యము. ఆదిరామాయణము. దానిని బట్టి వారి వారి మతాను సారముగా నద్వైతరామాయణములు శాక్తేయరామాయణములు బౌద్ధజైన రామాయణములు నానారామాయణములు పుట్టినవి. ఇవన్ని యప్రమాణము లనియా నీయభిప్రాయ మందురేమో? అవి ప్రమాణములే యగుఁగాక. కల్పాంతరముల జరిగినవే యగుఁగాక. వాల్మీకిరామాయణమున కర్థము చెప్పు నప్పు డవి ప్రమాణములుగాఁ గొనరాదని నాయభిప్రాయము. అనాలోచిత ప్రక్షిప్తములు పరస్పరవిరుద్ధములు నగువానినెల్లఁ బ్రమాణములుగాఁ గొను టచేతనే రామచరితమున గందరగోళము పుట్టినది. కావున నీవ్యాఖ్యయందు విషయచర్చచేయునపుడు వాల్మీకివాక్యములే ప్రమాణముగఁ గొని సిద్ధాంతము చేయఁబడును గాని 'మఱియొకగ్రంథమున నట్లున్నది గావున నీ గ్రంథమున కిదియర్థ' మని చెప్పఁబడదు అయినను బూస్వలు వ్రాసినవిషయము వ్రాసి యూ పై స్వాభిప్రాయము దెలుపఁబడును. లోకులు వారి వారికి రుచించినది గ్రహింప వచ్చును. పూర్వవ్యాఖ్యాతల కెట్ట స్వాతంత్ర్యము కలదో యిప్పటి వ్యాఖ్యాత లకు భవిష్యద్వ్యాఖ్యాతలకు నట్టి స్వాతంత్ర్యము కిలదుకదా. వాల్మీకి చెప్పిన దానిని స్థిరపఱుచుటకుఁ గాను నితరాధారము లుండినఁ జెలుపఁబడును. కాని యండైన నవి ప్రమాణములుగఁ గొనఁబడవు. ఈవిధముగ నర్థగ్రహణము చేసినఁ బక్షులనేకములు తొలఁగిపోయి వాస్తవార్థ మిప్పుడును. వాల్మీక రామా యణము సత్యచరిత్ర మని, యందలి విషయములు జరిగినవి జరిగినట్లు తెలుపఁ బడిన వని పాఠకులు మనస్సునందుంచుకొనవలయును. తక్కినరామాయణము లట్టివి కావు. స్వమతాభిమానమున స్వమతము నుద్ధరింప వ్రాయఁబడినవి.

(1) తన యేడుపుగొట్టుకథను న్యాయముకఁ వాల్మీకి యేడుపుగొట్టవునా, కాఁడా యని రామచంద్రమూర్తి పరీక్షించినాఁ డనుట వింతగానున్నది. సీతకు వ్రాసినది సీమకంతయు వ్రాయవలయును గాఁబోలు! జితేంద్రియులగు మహర్షు లేడుపుగొట్టు లెట్లగుదురు? కరుణాళువు లగుదురుగాని కరుణవంతులుగారు. మఱియు నేడుపుగొట్టయినను గాకున్నను దనచిత్తవృత్తిప్రకారము వ్రాయు

స్వాతంత్ర్యమెం దుండి వచ్చెను? ఇంతకు వాల్మీకిరామాయణము శృంగారప్ర బంధముగ వ్యాఖ్యాత లంద అంగీకరించిరిగాని కరుణప్రబంధముగ నంగీకరింప లేదు. (కరుణ = దయ. కరుణము = శోకము) సీతావియోగము విప్రలంభ శృంగారము.

(2) భృగుశాప మొకటి కాచియుండఁగా మరల వాల్మీకిశాప మేటికో తెలియదు. నలకూబర బ్రహ్మలవలె నందుఁ దేని యాసందర్భములు వేఱు. అది మఱియొకచోఁ జర్చింపఁబడును. భృగుశాపవిషయ ముత్తరకాండమున ౧౦౪ం మొదలు ౧౦౪౪ వఱకుఁ గలపద్యంబులఁ గననగు. భృగుమహర్షిని నరకముల పాలుసేయనొల్లక తానై యంగీకరించిన తిట్టునే మరల నిపుడు తిట్టించుకొనఁ దలఁచె ననుట యెంతసమంజసమో పాఠకులే యాలోచింపవలెను. తనకు భార్యా వియోగము కలిగించినకారణమున నీకును భార్యావియోగము 'కలుగునుగాక యని శపించుట యం దొకన్యాయమున్నది. దీనికిని, నీవును మగపక్షిని జంపి యాఁడుపక్షికి దుఃఖము కలిగించితివికావున, నీవును శీఘ్రకాలమున నాశము గిమ్ము అను శాపమున కేమి సంబంధము? కావున రెండవశాపప్రసక్తియే యసంగతము. మఱియొకచిత్రము. చూడుఁడు.

వాల్మీకిరామాయణమునకుఁ దక్షిణరామాయణములకుఁ దారతమ్యము తెలియుటకును, యాథార్థ్యమును గ్రహించుటకును ననుకూలపడుటకై కొన్ని విషయంబు లందందు వ్రాయఁబడును. ఈ క్రింద వివరింపఁబడు వినోదకథ యద్భుతరామాయణమునందలిది.

అంబరీషునకు శ్రీమతి యను కొక పుత్రిక కలదు. ఈమ యతిరూప వతి. ఈమె కన్యకగా నుండుసమయంబునఁ బర్వతనారదు లంబరీషుగృహము నకు వచ్చి యాయనచే గౌరవింపఁబడి యిరువురును గామమోహితులై యొక రికిఁ దెలియకుండ మఱియొకరు శ్రీమతిని దన కిచ్చి వివాహముచేయఁ గోరిరి. మీ రిరువురు రేపురండు. మీలో నెవరిని నాకూఁతురు వరించునో వానికిచ్చి వివాహము చేసెదను - అని యంబరీషుఁడు చెప్పెను. శ్రీమతి పర్వతుని వరిం చునేమో యని సందేహించి నారదునిముఖము నైకుంఠమునకుఁ బోయి విషయము తెలియఁజెప్పి, దేవా రేపు స్వయంవరకాలమునఁ బర్వతునిముఖము శ్రీమతికి మాత్రము క్రోతిముఖమునలెఁ గనఁబడఁజేయు మని కోరును. అట్టులే యగు నని నారాయణుఁడు వరమిచ్చెను. సంతోషముతో నారదుఁడు మరలివచ్చెను. పర్వతుఁ డట్టులే పోయి నారదునిముఖము భల్లూకముఖమువలెఁ గనఁబడఁ జేయుమని కోరెను. అట్టులే యగు నని నారాయణుఁడుచెప్పెను. మఱుస నాఁడు ఋషీశ్వరులిరువురు సభయం దుండ నంబరీషుఁడు శ్రీమతితోడవచ్చి

యమ్మా వీరిరువురిలో నొకని నీపతిగావరింపుమనెను. ఆమెయును బుష్పమాల చేతఁగొని వారిరువురనుసమీపించి చూచి గడగడ వడఁకుచు నేమియుఁ జేయఁ జాలక యూరక నిలువఁబడెను. అంబరీషుఁ 'డే మమ్మా యిట్లు నిలువఁబడితివి? ఇరువురు మహానుభావులే నీ కిచ్చకువచ్చిన వానిని వరింపు' మనెను. ఆమె 'తండ్రీ! వీ రిరువురిలో నొకరిమొగము క్రోతిముఖమునలె నున్నది; మఱియొకరిముఖము భల్లూకముఖమునలె నున్నది. వారిని జూడఁగానే నాకు దేహము కంపించుచున్నది. వారి యిరువురి నడుమ మఱియొక సుందర విలాసపురుషుఁ డున్నాఁడు. ఆయనను నీవుచెప్పవైతివి. ఏమిచేయుటకు నాకుఁ దోఁచినదికాదు' అనెను. అంబరీషుఁడు నివ్వెఱపడి యూరకుండెను. వారిరువురు 'మననడుమ మఱియొకఁ డెవ్వఁడున్నా' డని చేతులతోఁ దడివిచూచిరి. యోగ దృష్టిచేఁ జూచిరి ఏమియుఁ దెలియరా దయ్యెను. అప్పుడు వారిరువు రిది యేమో మాయగానున్నదని తలఁచి మూఁడవవాఁ డెట్లవాఁ డని యూహించుచుండిరి. ఆమె యును, 'నాసుందరుఁడు పదునాఱేండ్ల ప్రాయమువాఁడు, మెఱుఁగులతోడి మేఘు మువలె నున్నాఁడు. ఆజానుబాహుఁడు. కమలములవంటి కన్నులు గలవాఁడు. రెండుచేతులు గలవాఁడు నన్నుఁ దనప్రక్కకురమ్మనిసైగచేయుచున్నాఁడు. వక్ష మున నొకమాలికయున్నది చేతుల ధనుర్బాణములుమాత్రము ధరించియున్నా' డనెను. వా రామాటలు విని యీ మాయావి యెవ్వఁడు? ఇది విష్ణుమాయగా నున్నదే యని యాలోచించుచుండిరి. అంబరీషుఁడు 'మునీంద్రులారా! మీపో కలు చూచిన గన్యను వరింపవచ్చినవాఁడుగాఁ గానరాలేదు ఇ వేమిచేష్టలు? కన్యయందు మీకభిలాష యుండిన ఋజుమార్గమున వర్తింపుఁడు.' అని పలికెను. వారును 'మాయందు వంచనలు లేవు. అవి మీవిద్యలు. అడిగినది యెవరిని గోరిన వారు వివాహమాడుటకు సిద్ధపడియున్నాము. మాయం దేవంచన నీవు కనుఁగొంటి' వనిరి. అంబరీషుఁ డేమియుఁ జేయఁజాలక 'శ్రీమతీ మేమిది యిట్లు చేసెదవు? నీ యిష్టము వచ్చినవానిని వరింపుము' అనెను. ఆమెయు నేమియుఁ జేయఁజాలక ఋషులు శపింతురని వెఱచియు వారు భయంకరాకారములఁగాన వచ్చుటచేఁ జేతిదండను వారినడుమ నున్నవానిమెడ వైచెను. వెంటనే యామె యదృశ్యురాలయ్యెను. ఆమె దీర్ఘకాలముగ విష్ణువును వివాహమాడఁ దపసులు ధారపోయుచుండిరి. ఆమెకోరిక నెఱవేఱెను. వెంటనే పర్వతనారదు లిరువురు వైకుంఠమునకుఁ బోయిరి. వారిరాకచూచి 'శ్రీమతీ! నీవుకొంచెముసేపు మఱుఁగున నుండుము. వీరి సాగనంపివచ్చెద' నని వారికెదురుగఁబోయి సగౌరవముగఁ దోడితెచ్చెను. నారాయణుఁజూచి నారదుఁడు నమస్కరించి 'దేవా! యిట్టి వంచన నీకుఁ దగదు మేము వరించినదానిని నీవెట్లు హరించితి' వనెను. 'నారదా! నీవు కామాంధునివలె మాటలాడుచున్నాఁడవుగాని, భక్తునివలె మాటలాడుట

లేదు. నేను చతుర్భుజుఁడనా ద్విబాహువనా? మీరెఱుఁగరా?' యనిన, నిజ మని వారు నమ్మి యంబరీషుఁడే తపస్వులైనతమ కీయ నిష్టములేక యేదో మోసము చేసినాఁ డని కోపించి యయోధ్యకు వచ్చి, 'యంబరీషా! నీకన్యక నీయ నిష్టములేకుండిన నట్లులేదెప్పియుండరాదా? మాకాశచెప్పి రమ్మని పిల్లను మాయముచేసెనవా' కానిమ్ము. నిన్ను గాఢమైన యజ్ఞానాంధకారము ముం చునుగాక' యని శపించెను. వెంటనే గాఢాంధకార మతనిఁ గ్రమ్మెను. వెంటనే మింటగండి సుదర్శనచక్రము వచ్చి దానినెల్ల హరించి ఋషులను గఱుమ నారంభించెను. వారు చెడితిమి పడితి మని లోకాలోకముల కెల్లఁ బరువెత్తి నను నది పడలినదికాదు. తుదకు వైకుంఠమునకుఁ బరువెత్తి దేవా! పాహి పాహి యని భగవంతుని పాదములపైఁ బడిరి. నారాయణుఁడు వారినిరు వుర నూరార్చి 'ఋషులారా! మీరిరువురు నాకెట్లు భక్తులో యంబరీషుఁ డట్టి భక్తుఁడే. మీ రతనిని బాధించిన నేనెట్లు చూచుచుండఁగలను?' అనెను. వా రిరువురు 'దేవా! యీమాయ యంతయు నీదేకాని యిఁకరులది కాదు. మేము మోహించిన కన్యకు నీవు మోహించి మన్నిట్లు గోడాడించితివి. కావున నిన్ను శపించెదము. నిష్కారణముగ మాచే నేయంబరీషుని శపింపఁజేసితివో యా యంబరీషునివంశమందే దశరథుఁ డనువానికిఁ గుమారుఁడుగాఁ బుట్టుము. నీవు శ్రీమతి కేరూపముచే మతి విభ్రమముఁ గలిగించితివో యారూపమునే ధరిం పుము అకన్యక భూసుతయై జనకరాజుచేఁ బెంపఁబడును. మేము కోరిన కన్య కను మాయచేసి నీవు రాక్షసునివలె హరించితివి కావున నీప్రియురాలగు భార్యను రాక్షసుఁడు హరించుగాక. మాకు వియోగతాపము కలిగించితివి కావున నీవును వియోగతాపమున నడవులలో నేడ్తువుగాక' యని శపించిరి. భగవంతుఁ డును వారినిఁ గరుణార్ద్రకృష్ణునిఁ జూచి 'ముని లారా! మీ శాపమును స్వీకరించి తిని. చక్రమా! వీరిని బోధింపకుము. అజ్ఞానాంధకారమా! నేను మనుష్యుఁ డుగాఁ బుట్టినప్పుడు నాపైకి రమ్ము.' అనెను. 'కోపము చల్లారఁగానే పర్వతనారదు లిరువురు మిగులఁ బరితపించి 'అయ్యయ్యో! కామవశులమై యెంతటి ఘోర కార్యము చేసితి' మని దుఃఖించి హిమాలయమునఁ దపంబుచేయఁ బోయిరి.

ఇట్టివా పరిమాణములు? శ్రీ రామావతారంబున భగవంతునకుఁ దన పర త్వజ్ఞానము లేదని చెప్పుటకై కల్పించిన కథ యిది యని యెఱుంగుఁడు. నాట్య రంగమందు వేషధారినటనమువంటిది శ్రీరామనటన మని తలంపుఁడు. పర త్వజ్ఞాన హానిలేదు.

వాల్మీకి బోయను బోయవాఁడను భావముతో శపించెనా? రామచంద్ర మూర్తియని తెలిసి శపించెనా? బోయవాఁడనియే శపించెనుగాని రామచంద్ర మూర్తియని తెలిసియుండిన శపింపఁడు. ఏల? ఆయనభార్య తనయాశ్రమమందే

దుఃఖించుచున్నది. ఆమెదుఃఖమున కెంతో పరితాపపడుచున్నాఁడు. అట్టివాఁడు మరల నామెదుఃఖమునే మఱింత బలపఱుచునా? శపించినది బోయవాఁడనుబుద్ధితో నైనను వచ్చినవాఁడు రామచంద్రమూర్తి గనుక శాప మాయనకుఁ దగిలెనందురా? యదియు నసంగతమే ఈరాక్షసుఁ డెవఁడు? లోకములో రాక్షసులందఱు వైరనిలయులా? విభీషణ ప్రహ్లాద బల్యాదులనేకులు సాధువృత్తులు లేరా? కావున వైరనిలయుఁ డనఁగానే రాక్షసుఁ డనుట్లయెట్లు? లోక మరాక్షసము చేసెద నని రాముఁడు పూనెనా? పూనకున్న నిష్కారణముగ రాక్షసు నేల చంపెను? చంపెనఁట, భార్యతోఁ గ్రీడించుసపుడు ధర్మవిగ్రహమై ధర్మసంస్థాపనమునకు వచ్చిన రామచంద్రమూర్తి చంపునా? చంపుట కదియా సమయము? కావునఁ దిలకవ్యాఖ్యాన మంగీకార్యము కాదు.

బోయలకు జంతుహింస సహజకర్మముకాదా? వా రెట్లు వైరనిలయులైరన బోయను వాల్మీకి వైరనిలయుఁ డనెను. నిలయమనఁగా నిల్లు ఒకయింట మను ష్యులెట్లువాసము చేయుదురో యట్లే జంతువులవిషయమున వైరగుణము వీరి యందుఁ గాఢతరము చేయుచున్నదని, యనఁగా నది వానికి సహజమని భావము. వైర మనఁగానేమి? 'అపకారోరి లక్షణ' మ్మని శ్రీరామచంద్రమూర్తి చెప్పినట్లు లపకారముచేయుటే వైరిలక్షణము. ప్రాణము తీయుటకన్న నపకారి మేదిగలదు? కావుననే ధర్మహరి 'శిబిర్నైన్యసూచక జనులు జగతిఁ, గారణములేని పగవారుగాఁ దలఁప' నని చెప్పెను. చిత్రులు శస్త్రులుదాసీను లన ముప్పురిలో బోయలు బెస్తలు దేనిలోఁజేర్పఁ గలుదురు? అడయునఁగాక, పసఁగున సింహము, గుట్టమును గాచెనపోతు, ఆవులను బులి, ఎలుకలను బిల్లి, పాల చంపును? 'కంఠీరవో గజరిపు, ర్నంగిదిష్టిర్మృగాధిప, లలాయో మహిషో వాహద్విష త్తాసరన్నైరిభా॥' గజరిపు, వాహద్వేషి, యీశబ్దముల కర్థమేమి? ఋష్యాశ్రమము లఁ బులులాఁవులు గలిసి సహజవిరోధముఁ బాసియుండునందురే యెట్లుపొసఁగును? 'అహింసాప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగ' యని పతం జలియుఁ జెప్పెఁగదా! 'సమూహాం సర్వభూతేషు' అని కృష్ణుఁడు చెప్పెనఁగదా. వైరత్యారిశబ్దములెట్లు సార్థకము? 'వ్యాఘ్రశ్చేదనలేసక' మ్మని హితులు సహజవైరులు గారా? వైరనిలయుఁడనఁగా సహజవైరియనియే యర్థము. కావ్యార్థసూచనము వాల్మీకియుద్దిష్టము గాదనుట మాకును సమ్మతమే. సీతాదేవి కపకీర్తి యెట్లు పాపుదునా యనిమాత్ర మాయనకుఁ దలం పుండవచ్చును గాని యదికార్యపూ పముగఁ బరిణమింపలేదు. ఈసమయమున నప్పటికి నాందిశ్లోకమైన వ్యాసినవాఁడు కాఁడు. కాఁబట్టి, తిట్టును దీవనను నొక శ్లోకములోఁ జెప్పవలసిన యావశ్యకము కలుగలేదు. ఇంతకుఁ దాను దిట్టునది శ్లోకరూపముగ నున్నదని తిట్టు నపుడును దెలియదు. తిట్టినపిమ్మట నంతయుఁ గలిపిచూడ శ్లోకముగా నుం

డెను. శ్లోకముగానంతయేకాక యది గేయము నయ్యెను. అంతియగాక తా ను ద్దేశింపని యర్థమును గలదయ్యెను ఇది యాయన యాశ్చర్యపడుటకుఁ గారణము. ఆయన యుద్దేశింపనిది యాయననోర నెట్లువచ్చు నందురా? వరము కోరువేళఁ గుంభకర్ణునినోర నిట్ల యసమాట యెట్లువచ్చెను? ఆ సరస్వతియే యిచ్చటను గలదుగదా. అంతియకాక మనము మాటలాడునపుడును మనమాటలకు మన ముద్దేశింపని యర్థముఁ బరులు సూచింతురు. కథాసరిత్సాగరమున 'మోహశ్చ స్త్రాడయ' యన్న నాయిక తన్ను లడ్డుంటతోఁ గొట్టుమని యుద్దేశించి చెప్పెనా? ఉయ్యాల లూఁగు ముక్కుతిమ్మన్న తెనాలి రామలింగకవిని నూఁచుమన్నప్పుడు తన ముఖమున నతఁ డుమ్మివేయు ననిలూహించెనా? శివు నుద్దేశించి శ్రీనాథుఁడు 'భీమఖండమున న్యాయనపుడు 'మహాగ్రామసింహాసనస్థుని' నని యర్థాల ముద్దేశించి న్రాసెనా? 'నీతలఁపెను గంటి', 'నీరువట్టలవడ,' 'సుఖంబగుచేరలికేళి జిహ్వకున్,' 'ఉసిరికకాయ లంతలుపయోధరముల్ దిగఁ బుచుండఁగఁ'—కాశీఖండము- అను తిక్కన శ్రీనాథుల వాక్యములకు విపరీతార్థము వారు సంకల్పించి వ్రాసిరా? కాఁబట్టి కొన్నికొన్ని వేళల మనమాటలకు మన ముద్దేశింపని రెండవయర్థము పొసఁగుట విపరీతముగాదు. ఇప్పుడు నన్నే లూహించునది. బాలకాండ మని వాల్మీకి పేరుపట్టినప్పుడు బాలకి + అండము అని పదచ్ఛేదము మాయన యుద్దిష్టమా? ఈ రామాయణమందే యిట్టివి కొన్నిగలవు "తే॥ కోర్కులు భంగపు మన్యంబు గ్రోలుకృశ్యా! మఖులమున దీర్పు మేఁ బోదు హతుఁడు గాఁగ! రామవిభుఁ డడుయంబుగ రమణిసీతఁ! బొందఁగలుగును నీకెపుడు బొగలవలదు!" యుద్ధ. ౧౪౦౫. 'చనుమా! నీపు ఎథార్థమై మదనసేచరియిస్తడు రాము మీఁదికిఁ' యుద్ధ. ౧౦౬ ' పద్యములందుఁ గుంభకర్ణుఁడు రావణుఁడు నుద్దేశించిన దేది, నోరవచ్చినదేది' భవభూతి యుత్తరరామచరిత్రమందు శ్లో॥ లౌకికానాంహి సాధూనా, మర్థంవా గమనువర్తతే! ఋషణాం పునరాద్యానాం, వాచమర్థోనుధావతి. ౧-అం. చెప్పినటు లౌకికులు ముందర్థమూహించి దానికిఁ గగిన పదములను నెరకి కూర్తురు. ఋషులవాక్కులనెంట నర్థము పరుగెత్తుచుండును. కావున వాల్మీకి యీయర్థమును ముందూహించి శ్లోకము చెప్పెనా యను సందేహ మసంగతము.

పలికించినది బ్రహ్మపనుపున రామకథ వాల్మీకిచే నెప్పింపవలయునని వచ్చిన సరస్వతి. కావున 'తెలియ మానిపామఁడ' యను పద్యమునకుఁ గావ్యార్థమును నూఁచించు నర్థముండుట వింతగాదు. కవి యుద్దేశింపకున్నను సరస్వతి యుద్దేశించుటచే నట్టియర్థ మప్రయత్నముగ నందుఘటిల్లెను. అది యెట్లన:— 'కావ్యార్థ సూచనం కైశ్చి న్నాంద్యామేవ నిరూప్య తే' యన వచనానుసార

ముగ నీపద్యము రామాయణార్థమును సర్వమును సూచించుచున్నది. 'మానిషాదుండ' యనుపదము సీతావివాహపర్యంతమైన బాలకాండార్థమును సూచించును. 'ప్రతిష్ఠ నీక శాశ్వతం బగు' ననుపదము పిత్రృవచనపరిపాలనమున రాముని ప్రతిష్ఠను జూపు నయోధ్యాకాండార్థమును సూచించును. 'శాశ్వత హాయనములు' నని ప్రతిష్ఠ యనేకసంవత్సరములదాక నుండునట్లు చెప్పుటచే దండకారణ్యబుుషులకై రాముఁడు ప్రతిజ్ఞచేసినదియు, నది నెఱవేఱి నదియుఁ దన్మూలమునఁ గలుగు రాముని ప్రతిష్ఠయుఁ జెప్పు నరణ్యకాండార్థము సూచితము. ఉత్తరార్థము తిర్యగ్జాతి యగు వాలితారలలో సుగ్రీవునిభార్యను మోహించిన వాలిసంహారమును జెప్పుచుఁ గిష్కింధాకాండార్థమును సూచించును. క్రౌంచులు = కుటిలులు క్రందకౌటిల్యాల్పి భావయో' యని ధాతుపారము. క్రౌంచము = దుఃఖముచేఁ గృశించిన మిథునమునందు సీతారాములలో ఒక్కండగు సీతను జంపుకారణమున = హింసించుటచేత నని యర్థము చెప్పఁగా సీతావిరహదుఃఖమును వర్ణించు సుందరకాండార్థము సూచితము. యుద్ధకాండార్థము ముందే సూచింపఁబడినదని చెప్పఁబడెను బుుషిపత్నులఁజూడఁగోరి యీ యభిలాషచే మోహించిన సీతను రాముఁ డడవికిఁ బొమ్మనుటలో బొగపటించిన కథారూపమయిన యుత్తరకాండార్థముకూడ నుత్తరార్థము సూచించును.

మృగపక్ష్యాదుల వేఁటాడుట బోయల కులధర్మముగదా! వారి కులధర్మమున వారు వర్తించుట న్యాయ్యమేకదా! అట్లుండ నిరపరాధియగు బోయను వాల్మీకి శపింపఁ హేతువేమి' (బాల. కిష్కింధ. ౨౮ ౬) వేఁటాడుట కులాచారముగ నుంచుకొన్నవారుకూడ సంధ్యాగించు మృగాదులను హింసింపరాదను న్యాయము గలదు. అది యందఱు అంగీకరించినదియే. ఆయర్థమును సూచించి వాని దోషము వానికిఁ దెలియఁజెప్పుటకే యీపద్యమునఁ గామమోహితత్వమన పదముపయోగించెను. కిష్కింధాకాండమునందలి ౨౮-౬ పద్యమందును సంభోగించు మృగములఁ జంపవచ్చునని చెప్పఁబడలేదు. మఱియు మహాభారతమునఁ బాండురాజుచే హింసింపఁబడిన కణిందముఁడను బుుషి యతనిఁగూర్చి చెప్పు పద్యమునం దీయర్థమేయున్నది. 'అస్వస్థేన మయాశక్యం హ్యే, మగతిష్ఠసి భారత! కోహి విద్వాన్మృగం హన్యా, చ్చరంతం మైథునం సదా' యని యందుఁ జెప్పఁబడెను.

వాల్మీకి తాను బరమాప్తుఁడనియుఁ గావునఁ దనకు వక్తృవైలక్షణ్యము కల దని మూఢులకుఁగదా యీసందర్భమును బ్రారంభించెను. బ్రహ్మ తన యాశ్రమమునకు వచ్చి తనకు వరము లిచ్చుట మున్నగువిషయములఁ జెప్పిన యెడల నీవక్తృవైలక్షణ్యము స్ఫుటముగ నేర్పడును. అట్లుండఁ దనచరిత్ర

నిచ్చట వ్యర్థముగఁ జెప్పనేల? ఈకథ చెప్పకున్న సందర్భశుద్ధికి హానిలేదు గదా, యని పూర్వపక్షము. ఈవిషయము ప్రస్తుతమేకాని యప్రస్తుతము కాదు. తన యాజ్ఞానుమందుఁ దనరక్షణమం దుండు లోకోత్తరపతివ్రత యగు సీతాదేవి కట్టి నిష్కారణాపవాదము వచ్చుట దయామయుఁడగు వాల్మీకికి సరిపడినది కాదనియు దానిని బాపు నాలోచన చేయుచుండెననియు మున్నే చెప్పితిమి. ఇది లోకులకు సహజకర్మముగాని యిందు వింత యేమియు లేదు. అపవాదముపడి తమయిల్లు చేరిన పుత్రిని పరిదండ్రు లాదరించి యెట్టిదైన నా యపవాదమును బాపఁ బ్రయత్నించుచుండుట లోకమున సాధారణమై యున్నది. సామాన్యస్త్రీలవిషయమై యిట్లుండ నిక సీతాదేవివిషయమై వాల్మీకి కెట్టి పరితాప ముండవలయునో చదువరులే యూహించుకొనవచ్చును. సీతాదేవిమాహాత్మ్యమును లోకమునకుఁ దెలుపుట యన రామాయణము రచించుటకదా! ఈ విషయమైన వాల్మీకి యూహాపోహములను మున్నే వివరించితిమి. ఈ సందర్భమునందే బ్రహ్మ తన రామాయణమును భూలోకమున వ్యాపింపఁజేయు నెట్టని యాలోచించి యట్టిశలంపేకల వాల్మీకియొద్దకుఁ దత్కార్యార్థియై నారదునిఁ బంపెను. నారదుఁడును రామాయణ ముపదేశించి పోయెను. దానివలన రామకథ రచనాయోగ్య మని తెలిసెనుగాని రచించు మార్గము తెలిసినది కాదు. అప్పటికఁ గావ్యము లోకమున లేదు. ఇట్టి రామ చరిత్రప్రకటనమం దభిలాషగల బ్రహ్మదేవుఁడు సరస్వతిని వాల్మీకిచే రామాయ ణమును రచింపుమని పంపెను. ఆమెమహిమచే నాయననోర మొట్టమొదట వచ్చిన శ్లోక మిది. అదివచ్చుటకు సందర్భ మట్లు దైవికముగఁ గుదిరెను. కావున నీశ్లోకము రామాయణమునఁ బ్రథమశ్లోకమనియు నాదీశ్లోకమునియుఁ బూర్వు లు చెప్పుట తప్పుగాదు. మఱి యెప్పేయగు. కృత్యాదిప్రథమశ్లోకమున కుత్ప త్తిమార్గము చెప్పుట యెట్లు లసందర్భ మగు? కావున నీశ్లోకమును జెప్పవలసి బోయవానికథను జెప్పనేకాని తన ప్రతిజ్ఞ చెప్పఁదలఁచి కాదు. మహార్థవంతమై గేయమై ఛందోబద్ధమైన శ్లోక మప్రయత్నముగాఁ దాను వచించుట యాశ్చ ర్యజనకమైన దనుట యేమియాశ్చర్యము? ఆవిషయమై యాయన దీర్ఘాలోచ నము చేయుట యేమి చిత్రము? వాల్మీకి గ్రంథరచనకై పూనినచో సరస్వతి పలికింపఁగలదుగాని యూరకుండిన నెట్లు పలికింపఁగలదు? కావున నాప్రయ త్నమును బూనఁజేయుటకై బ్రహ్మదేవుఁడు వచ్చి కర్తవ్యమును బోధించి యా జ్ఞయు నిచ్చిపోయెను. ఇచ్చట బ్రహ్మకును వాల్మీకిని సమానత్వము గానవచ్చుచున్నది. వేదము లనాదులు. బ్రహ్మముఖమున నవి వెలువడిన వసు టచే బ్రహ్మ వక్తయేకాని కర్త గాఁడు. ఆయన స్వతంత్రించి కల్పించి చెప్పినవి కావు. భగవంతుఁడు సరస్వతినిఁ బంపఁగా నామె యాయననోర వాగ్రూపమున

నిలిచి యీవేదము లాయన నోరఁబలికించెను. సరస్వతి భగవంతుని పను పున బ్రహ్మయొద్దకు వచ్చిన దని ముందే భాగవతపద్య ముదాహృతంము. "మ॥ జగదుత్పాదనబుద్ధి బ్రహ్మకు మదిం సంధింప నూహించియే। భగవంతుం డు సరస్వతిం బనుప నాపద్దాస్య దా నవ్విభుఁ। మగనింగా నియమించి తద్భువనసామ్రాజ్యస్థితిఁ సృష్టిపాలనముఁజేసెఁ ముకు బ్రహ్మ నట్టి గుణి నారంభింతు సేవింపఁగఁ." అట్లులే సరస్వతీదేవి బ్రహ్మపనపున నచ్చి వాల్మీకినోర నిలిచి రామాయణమహత్తమైన వేదమును బలికెను. వాల్మీకి నిమిత్తమాత్రుఁడైన నన్యుఁడేకాని కర్తగాఁడు. ఈవిషయము వాల్మీకియే చెప్పియున్నాఁడు. (బాల. ౨౯౦ ప.) కావునఁ గార్యకారణపరంపరలోఁ జేరిన 'తెలియుమా నిషాదుఁడ' యను పద్యము బోయకథ ప్రస్తుతము సందర్భోచితమే మఱియును 'అర్థశబ్దతో వాపి మనాక్ఛావ్యార్థసూచన'మ్మన వచనసారముగా నీసందర్భమునఁ గావ్యార్థసూచనముఁజేసి యీగ్రంథమునకుఁ బేరు పెట్టుచున్నాఁడు. అదియెట్లన.—'అంబువులఁ గంటె' యిత్యాదిపద్యములఁ బావనమైన నేతుస్థలము సూచితము. 'అంచితచారుస్వనమై' యిత్యాది పద్యములయందు లంకలో సుఖముగ నసియించు రావణుని రామచంద్రమూర్తి వధించె నని సూచితము అదెట్లన — అంచితచారుస్వనమై = రమణీయవాక్యములతోఁ గూడినదై సౌఖ్యముల ననుభవించుచు, మిహాసనక్రీందద్వంద్వము = రావణమందోదరులను, చేయలఁతిఁ = అనేత్తుల్లసమీపమున, లంకాపట్టన మందు. మాని కనెఁ = వాల్మీకి తపస్సులమున యోగదృష్టిచేఁ జూచెను. పాపనిశ్చయుండు = రావణుని పాపముల నిర్ధారణముగాఁ దెలిసికొన్న. పుంలింగమైన యెఱుకుశబ్దమునకు లక్షణావృత్తిచే రామచంద్రమూర్తి యని యర్థము. ఎఱుకగలవాఁడు - ఎఱుకుఁ = పర్యాలోచనము యని యర్థము. వైరబుద్ధిఁ = హిరణ్యకశిపు రావణ శిశుపాలాదులగు మూఁడు జన్మంబులను వారిని సంహరించుటచేతఁ నెడఁదెగని శత్రుత్వబుద్ధిచేత, మగపట్టిఁ గూల్చెఁ = రావణుని సంహరించెను. ఆ రెండుపద్యములయందు మండోదరీవిలాపము సూచితము. తత్కృతి నెఱికి దూరమగుట నిశ్చయించి = రావణుని నడవడి యంతయు నధర్మ మని యెఱిఁగి యని యర్థము. ఈయర్థములగల యీ సందర్భముచేత నీకవి రావణవధను జక్కగాఁ దెలిసికొని యీ గ్రంథమునకుఁ బౌలస్త్యవధ మను పేరుపెట్టును అని యేర్పడుచున్నది. 'తెలియుమా' యను పద్యము రామాయణార్థప్రతిపాదకము గావున నీసందర్భమునకు విరోధమై నది కాదు. కాఁబట్టి యీకవి యీగ్రంథ మిట్టి దని యేర్పడినపిదప నీగ్రంథ మునకు వక్తృవైలక్షణ్యమును జెప్పఁగోరి ముందుగ గ్రంథనామసూచకమగు తనచరిత్రఁ జెప్పెను. గాన నది సందర్భవిరుద్ధముకాదు.

వాల్మీకి యీ గ్రంథమును సీతామహాచరితమనియుఁబలికెఁగదా. ఆచరిత్రమును సూచించుసందర్భములఁ జెప్పినాఁడనియుఁ జెప్పనగు ఎట్లన, 'అంబువులఁగంటె' యిత్యాదిపద్యములు గోదావరీతీర్థమును సూచించున. 'అంచితచారుస్వనమై' యిత్యాదిపద్యములు సారసాదిపక్షులనాదముచే రమ్యమైన గోదావరీతీర మందలి పంచవటియందు సుఖముగా వసించు సీతారాములలో సీతను రావణుఁడపహరించెను, అప్పై సీత విలపించెను, ఇత్యాదినృత్తాంతమును దపోబలముచే వాల్మీకి చూచి యీ గ్రంథమునకు సీతాచరిత్రమనుట తగియుండునని తెలిపెను.

'అంచితచారుస్వనమై = వేదాంగపరిపాద్యమై. కొంచదద్వంద్వము = సీతారాములకు. మిగిలిన పదముల కర్థము స్పష్టము.

సంస్కృతమున 'మానిషాద' యనుశ్లోకము దానిని భయపడ నక్కఅ లేదు అదివర్ణము. 'మా' లక్ష్మీవాచకము. 'లోకమాతా మా రమా మంగళదేవతా' యని యమరుఁడు. కావున శుభప్రదమే. మొదటిగణము 'మానిషా' రగణము - అగ్నిదేవతాకము. 'శ్రేయమిచ్చే గ్రుతాశనా' స్తని యుండుటచే నదియు శుభకరమే

ఆంధ్రమున నాది వర్ణము 'త'కారము. తె- దీనిమహిమముండే వ్రాయఁ బడెను. గణము నగణము. "దివ్యభోగం బీగి తెలుపు వర్ణము జాతి విప్రము నగణమునకు" ననియు "నీ గ్రహములలోన భాస్కరుని చందంబునఁ, దరులలోఁ బారిజాతంబు కరణి। తొల్లిభరంబులలోనఁ గనకాద్రికైవడి, సదులలో జహ్ను కన్యకవిధమున। దైవతంబులలోన దైత్యారిచాడ్పునఁ, బ్రమథులలో శూల పాణిపగిది। మృగములలోఁ గరిద్వేషిభాతిని జూడ, వివిధవిద్యలలోన వేదము క్రియ। తే॥ గీ॥ ఝేష్ఠములలోన వారణాసిస్థలంబు। రీవి నిధములలోన నై రావణంబు।రీతి గణములలోనఁ జర్చించి చూడ। నగణ మొప్పారు శుభనిధానం బుగాను ॥ అప్పకవీ ర. అ.

తాత్పర్యము.

ఓరి నిషాదుఁడా! క్రౌంచదంపతులయందుఁ గామముచే బెంటితోఁగూడి మత్తుగొనియున్న యొక్కపక్షిని జంపితివిగావున నీవు దీర్ఘకాలము భూమిపై బ్రదుకవు.

రెండవ యర్థము.

శ్రీనివాసా! రాక్షసులందుఁ గామముచే దేహ మెఱుఁగక దుష్కార్యములు చేయు మగవానిని జంపితివికావున నీకీర్తి లోకమునందు శాశ్వత మగుఁగాక.

చం॥ అని శపియించి కోప మెస ♦ నాతినఁ గూతినిచింత సెంతయుం
బనవెడిక్రొంచపక్షిదుర♦నష్టకుఁగాఁగ నిషాదుఁగూర్చి నే
ననినది యేమి? యంచును మ♦హాసతి గాఁ డలపోసి యుంతలో,
గనుఁగొని శిష్య నిట్లనియెఁ ♦ గాంచితె వింత నాకంసు నేఁ డిటన్. ౧౬-౨

శపియించి = తిట్టి, ఎఱక = మనస్సునందు, ఆతినక = శమింపఁగా, పనవెడి = పడ్డాఁడి, నే ననినది యేమి = నే నేమని యంటినో తిట్టితినా? దీవించితినా? నే ననినది గద్యమా? పద్యమా? చూర్ణమా? మహామతి = శాస్త్రజ్ఞానముగల వాల్మీకి, తాను చెప్పినది పద్యము గేయము అని నిశ్చయించుకొని, వింత = ఆశ్చర్యము.

తాత్పర్యము.

అని యీప్రకారము బోయను శపించి సర్వశాస్త్రజ్ఞానసంపన్నుఁడైన యావాల్మీకిమహర్షి మిక్కిలిదుఃఖించుక్రొంచపక్షిదుర్మరణమునఁ జూడలేక బోయ నుద్దేశించి నే నేమని యంటినో అది యేమిగాఁ బరిణమించెను? అని యాలోచించి శిష్యునితో భరద్వాజా! యిప్పుడొక వింతజరిగెను. కంటివా?

తే॥ కినిసి కుమతినిషాదుని♦కీడుసేఁత, కాత్మ తపియింప శోకార్తి ♦ నాడినట్టి
భాషితము పద్య మగుచున♦బరిఢవిల్లి,నది భరద్వాజ! చిత్రమి♦ట్టిదియుఁగలదె?
౧౬-౩

కుమతి = దుష్టబుద్ధిగల, కీడుసేతకున్ = చెడ్డకార్యమునకు, కినిసి = కోపించి, భాషితము = వాక్యము, పద్యమగుచున్ = ఛందశ్శాస్త్రపద్ధతిని పద్యలక్షణముగలదై, పరిఢవిల్లినది = వర్ధిల్లినది.

తాత్పర్యము.

దుష్టబుద్ధి యగు బోయవాఁడు చేసిన యకార్యముచే మనస్సున మిగులఁ దాపము కలుగఁగా శోకబాధచేఁ గోపించి నేను బోయను పలికినమాటలు ఛందశ్శాస్త్రవిధుల ననుసరించినపద్యమై యొప్పుచున్నది. ఏమి యాశ్చర్యము!

కం॥ సమపాదచతుష్టయంబై, సమవర్ణాన్వీత మగుచుఁ ♦ జారువిపంచీ
క్రమతాలలయాన్వితమై, కొనరాసుచున్నయగియుఁ ♦ గోవిదవర్యా! ౧౬-౪

ఈ 'పద్య' మను కర్తృపద మధ్యాహారము. కోవిదవర్యా = పండితశ్రేష్ఠా, జ్ఞానివరా! సమ = హెచ్చుతక్కువలులేక సమానములైన, పాదచతుష్టయంబు + ఐ = నాలుగుపాదములుగలదై, సమవర్ణ + అన్వీతము = ప్రతిపాదమునందును సమానసంఖ్యాక్షరములతోఁ గూడినదై, చారు = మనోహరమైన, విపంచీ

క్రమ = వీణాధ్వనిక్రమము, లయ = ఏకకాలమున విరామము, కొమరారుచుఁ = అంగీకరించుచు సేవ్య మున్న దని. సంస్కృతరామాయణమున

శ్లో॥ మానిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచమిథునా దేక మవధీ కామమోహితమ్.

దీనియందు నాలుగుపాదములు పాదమున కెనిమిదియక్షరము లున్నవి. ఆ కారణముచే సమపాదచతుష్టయము సమవర్ణాన్వితము సయ్యెను.

ఆంధ్రఁబునకో,

తేటగీతి॥ తెలియుమా నిషాదుండ ప్రతిష్ఠ నీకఁ = ౧౩
ప్రాప్తమయ్యెడు శాశ్వతహాయనములఁ = ౧౩
క్రౌంచమిథునంబునందు నొక్కండు నీవు = ౧౩
కామమోహితముం జంపుకారణమున = ౧౩
౫౨
శ్లో. = రామ.

ఈ పద్యమునందు నాలుగుపాదములు పాదమునకుఁ బదుమూఁడక్షరములు గలవు. సాంఖ్యశాస్త్రప్రకారము పదుమూఁడు ప్రణవమును బోధించును.

ఎట్లన —నక్షరసమామ్నాయమందు ౧౩ వ యక్షరము 'ఓ'విష్ణువనర్థము గల మానిషాశబ్దము 'అ' కారమును సూచించును. 'అకారాద్యో విష్ణు' వని కదా ప్రమాణము ప్రతిష్ఠ — ఇది స్త్రీలింగము. ఇచ్చట స్త్రీవాచకము ప్రకృష్టమైన వ గలది 'విష్ణో రేషానపాయినీ'యన్నట్లు లెఁడఁబాటులేక విష్ణువుఁ గూడియు నుండుచు ప్రణిధానయోగమునకు. "ప్రతిష్ఠా సమాప్తౌ గారవేచ, కార్యనిర్వాహసామర్థ్యే ఛందసిద్ధితౌ"-నానా. ప్రతిష్ఠయనఁగనది లక్ష్మీవాచకమైన ఈకారమున బోధించును. అవధారణార్థకమందును 'ఈ'కారము ప్రయోగింపఁబడును గావున 'నీక' యనఁగనది 'ఈ' కారముయొక్క అవధారణార్థకమును దెలుపును. క్రౌంచమిథునంబునందు నొక్కండు ప్రకృతిపురుషులయందు - కుటిలగతి కలది ప్రకృతి యనియు దానిసంబంధముచే నల్పమైన జ్ఞానముగలవాఁడు (బద్ధజీవుఁడు) పురుషుఁ డనియు గ్రాహ్యము. ఇది మకారమును బోధించును.

ఈ రెంటిలోఁ గామమోహితమున్ = ప్రకృతిపరిణామరూపమై కామాది ప్రకృతిగుణములుగలది దేహము. కావున దేహమున,చంపుకారణమున=పునఃసంబంధము లేకుండునట్లు చేయుటచే, క్రౌంచమిథునంబునం దొక్కఁడైన పురుషుఁడు, శాశ్వతహాయనములన్ = పునరావృత్తిలేని శాశ్వతమోక్షమున, ప్రాప్తమయ్యెడున్ = లభించును క్రౌంచమిథునంబునందు నొక్కఁడనునది కాకాక్షీ న్యాయముచే నుభయత్ర యన్వయింపవలయును.

విష్ణుమూర్తీ! ప్రకృతిపురుషవిశిష్టమైన యీదేహమునందుఁ బ్రకృతి సాంగత్యమును నిష్కాలించుటచేఁ బురుషుఁడు లక్ష్మీపురుషకారమూలమున మోక్షమును బొంది నిన్నె ప్రాపించుఁ. ముక్తిదాయకుఁడు పునర్జన్మ వ్యవస్థానము నివేయనియు నట్టి పురుషకారముచే లభించు ననియు సారాంశము.

ప్రతిష్ఠయనునది పంచమవ్యక్తిముఁ బ్రథమ యనికాని ద్వితీయ యనికాని గ్రహింపవలయును. ప్రీత్యనలసు ననియుద్ధము. హోత్రార్థమునఁ బంచమి.

అంప్రవాల్మీకిరామాయణ మనఁబడియెడు గ్రంథకర్తచే మొట్టమొదట వ్రాయఁబడినపద్య మిదియే. మానిషాదశ్లోకము నింతవఱకుఁ దెనిఁగించినవారు లేరు. వ్యాఖ్యాతలు వ్రాసిన యన్నియద్ధములు చదివి వ్రాయఁబడినయీ టీనిని దెనిఁగింపఁగలిగిన సర్వము సుసాధమే యగుననియుఁ దలఁచి యీయద్ధ మిది తొలుత రచింపఁబడియె. ఇందలపద్యము లన్యవృత్తము లులి గి వ పద్యము. అందుఁ జిత్రాలంకారములు లేవు. అప్పటికి యుపకథయందు వ్రాయఁబడెను గదా. ఏపద్యమును మేలి అంగీకరించుకొని యిటవలివారు తమఉపన్యాసమును వ్రాసికొనినటికాని చిత్రాలంకారపద్యములువారఁ బసిధ్యమొందెఁ. ఈ యంపపద్యములు ననాయాసముగఁ గుదురుటచే ధైర్యమునఁ గవి యాంధ్రీకరణమున కుపక్రమించెను.

శ్లో॥ తస్మా దో మి త్యుదాహృ త్య యజ్ఞదానతపఃక్రియాః,
ప్రవ ర్తన్తే విధానోక్తా, సతతం బ్రహ్మవాదినాం॥
తది త్యనభిసంధాయ ఫలంయజ్ఞతప ఃక్రియాః,
దానక్రియాశ్చ వివిధా క్రియంతే మోక్షకాంక్షిభిః. ౧౭ భగవ.

ఏకార్యమైనను 'హరిఓం' అని ప్రారంభింపవలసియుండఁగా నెట్లంటిలేక గ్రంథ మారంభింపనగుఁగ? రామాయణసంశయ మోంకారార్థమునేకదా నాఁగించుచున్నది, అని యోంచు యీశబ్దము రాకున్న దానియర్థమైన వచ్చినఁ జాలు నని సంతోషించి యిట్లు వ్రాయఁబడెను.

మోక్షకాంక్షగలవారు ఒంతత్ అని ప్రారంభింపవలయునని మీఁద నుదాహరించిన భగవద్గీతాశ్లోకము చెప్పుచున్నది. సంక్షేపరామాయణమున సంస్కృతమున నిట్లేకలదు. తపస్వాధ్యాయ యూత్. సంస్కృతమున తకార పొల్లుగల శబ్దములు గలవుగావున నాభాషయం దది సుసాధము. తెనుఁగున 'త్'తో సంత్యే మగు శబ్దములు లేవుగనుకఁ బ్రథమాక్షరముతోనే తృప్తిపడ వలసివచ్చెను. ఇదియు నట్లె తకారాది యయ్యె.

తాత్పర్యము.

సమానమైన నాలుగుపాదములు నాలుగుపాదములందు సమానసంఖ్యగల యక్షరములు గలిగి మనోహారియై వీణ్ణ వాయించుటకు కినుకూలమైన తాళ మునకు లయకు సరిపడుచుండి శ్రవ్యముంపుగా నున్నగి కూ చిత్తివా ?

చం॥ అనుచున వామలూసభవుడు ♦ డొడిటడ్ పుగుబొ ష్ఠించు స
ద్వినయముతోడ నిదు క్తకిని ♦ విస్మయ మందుచు వాగ్విధేయ మై
పగగొనడ జేయ శ్లోకమును ♦ వాల్మీకుడ డెంతయు సంతసించె శి
ష్యునిచరితంబు గాంచి, కవి ♦ కూటాగ్రణి లోకము మెచ్చుటకదా. ౧౬౫

వాగ్విధేయుడు = పుట్టుగుణము వల్లనే వాక్కుకు లోబడినవాడు - వాల్మీకి, అనుటకు ప్రేమతో, నిను + ఉద్దిశ్య = నిన్నుగూర్చిచెప్పుటను, వించు, తెదు క్తకిని = రామాయణార్థసంగ్రహమైన యీవాక్యమునకు, విస్మయము = ఆశ్చర్యము, తాళ, వాక్ + విధేయులై = కిందపడిన్నై, ఎదగ నడచేయట్ = వెనకవేయడంగా, శిష్యుని చరితము = శిష్యుడా వాల్మీకి యుక్కు వెనకవేయుటను, ఊహించుట = సంతుష్టి, అలంకారి మర్ధాంతరన్యాసము. సామాన్యవిషయముచే విశేషమును సమర్థించినను, విశేషముచే సామాన్యమును సమర్థించినను అర్థాంతరన్యాస మగును. దినదినము = పూటపూటకు వేదాధ్యయనముచేయు వాల్మీకినోర వేదములలో దండిగానుండు శ్లోకములవంటి శ్లోకము వచ్చుటగాని ఘుణాక్షరన్యాయమున నగు నెయమగుటగాని విశేషాశ్చర్యకరము గాదు. తా నొకయర్థమునకు జెప్పిన మాటలకు (శాస్త్రకి) నె ఆర్థమొయ్యిము (భగవత్సంకల్పముగ) గలుగు విశేషాశ్చర్యము.

తాత్పర్యము.

అని ప్రేమతో వాల్మీకి స్పష్టంగా భరద్వాజుడు గుర్తుపట్టునట్లు మాట వినయముతోగ్రహించి యాపద్యరూపవాక్యమునకు మిక్కిలి యాశ్చర్యపడి దానిని ముఖస్థమగునట్లు వల్లవేయడంగా నాశిష్యుని నడపటి చూచి వాల్మీకి మిక్కిలి సంతోషించెను. కవికోరుట తాను చెప్పినది లోకము మెచ్చుకొనవలయు ననియే కదా.

చం॥ అవల యథావిధిన్ మునికులాగ్రణి యేటడ గృతోపగాహుడై
సవిధమునందుఁ బూర్ణకల♦శంబును గొంచరుదేర శాత్రుడున్
దవులఁగఁ జింత పద్యమున ♦ నిల్పరుఁ డోచు నిజాశ్రమస్థలిన్
గవితిలకంబు చేరి హిత♦గాథలఁ బ్రొద్దులు పుచ్చి వెండియున్. ౧౬౬

అవలక్ = తరువాత, మునిపుల + అగ్రణి – ఋషిసమూహాములు శ్రేష్ఠుడు, కవితిలకంబు = కవిశ్రేష్ఠుడు, వాల్మీకి, యథావిధిక్ = ధర్మశాస్త్ర విధానము మీఱకి, కృత + ఉపగతాభిషేకుడై = చేయఁబడిన స్నానముగల వాఁడై, స్నానము చేసినవాఁడై, ఈస్నానక్రియము వ్యాసస్మృతియందు విస్తారముగఁ జెప్పఁబడినది "తతో మధ్యాహ్నసమయే స్నానార్థం మృదు మాహరేత్। పుష్పార్థం తీర్థ కుశలైరాహృతం గోపయోగంధ మేవచ। నదీషు దేవఖాతేషు తటాకేషు సరస్సుచ। స్నానం సమాచరేన్నిత్యం నదీ ప్రస్రవణేషుచ। మృద్భైక మూశిరం, త్యాజ్యం। ద్వాభ్యాం నాభే రధోపరి। లభ్ధ శ్చేత్సృష్టిరత్యాజ్యం। పాదౌపమృద్య స్థాపయేచ। మృల్లంకాచ సమాహృత్య తావద్దాస్యామలకమాత్రకం। గోమయస్యప్రమాణంతు పిండం లేపయు క్తం। లేపయే దధతీరద్ధ స్థల్లింగే నైవమంత్రేణ। ప్రాణో ప్యాయస్వ సమేవ సాన్నమూ నసమాహిత। అభిమంత్ర్యాలభే దాపో గాయత్ర్యా శిరసా। మోన రాయం దండ్భతా। స్నాత్వేవ న్యాయసంపన్న। వస్త్రాన్నా హారయం దేవం స్నాత్వాకారే స్థితోగచ్ఛతి। ప్రాక్ప్రత్య సోంకార మాచమ్యం ప్రిత్వమంత్ర మాత్మనే। అగ్నౌతిష్ఠే దాదిత్య మూర్ధ్వం పుష్పం జలాన్వితం। ప్రదక్షిణాన్నమస్కారా దేవే। ఋగ్యజుస్సామ పారిణ" స్తని యచ్చట శ్లోకములు.

శిష్యుడు = శిష్యుఁడు, భరద్వాజుడు, పూర్వకలశంబుల = నిరిచెఁగుండిన పాత్రను, సవిధమునందుక్ – మిక్కిలి సమీపమును, ఇంగ ఎర్రముగ దవులఁగ = శోభనహేతువుగాఁ జెప్పినట్టి సర్వదేవతాస్తోత్రములుగల శ్రీమన్నారాయణాశీర్వాదమును మఱి నామస్మరణమును సదా ధ్యానింపఁగా, తత్ + ఉపరమ = ఆపద్యమే మిసమ్మునఁ బ్రధానముగా నిలవాఁడు హితగాథలన్ = మేలైన కథలచేత అనఁగా నిది నాలవది యగు స్వాధ్యాయకాలము గనుక భగవద్విషయమైన కథలచే నని ప్రహింపఁబడెను. ఇంకఁ గొన్ని ముఖ్యులకు హితమైనకథ లేమున్నవి?

కొండఱు వదనహాసముగఁ దిట్టనమాటలు శ్లోకరూపముగఁ బలికెనంచుఁ జెప్పుటచే వాల్మీకియు శిష్యుఁడు నాశ్చర్యపడి పని యందురు. అది తృప్తికరమైన సమాధానము గాదు. ఏలన వేదాధ్యయనమందు మానిషాదవంటి యనుష్టుప్పులు ప్రతిదినము వారు వేనగలు పరంచువాఁడే - ఎట్లన.

సహస్రశీర్షా పురుష ల
సహస్రాక్ష స్సహస్రపాద్ ల

ఇది యనుష్టుప్పు

సబ్రహ్మా సశివ స్సేంద్ర ర
స్సోక్షురం పరమస్వరాట్ ర

ఇందు సబ్రహ్మాసశివస్సహాసేంద్ర యనునది యపపాఠము - ఛందోభంగము. ఈ యపపాఠమున కాంధ్రపాఠ మని వేఱు.

ఇట్టి శ్లోకములు వాల్మీకికి రావా? భరద్వాజునకు రావా? ఆ వాడుక దొప్పున నట్టిదే నచ్చిన దీర్ఘకాలము చింతించి చింతించి యాశ్చర్య పడవలసిన విషయ మేమున్నది? కావుఁ సంశయమాత్రమేకాక మీఁది వివరించిన యద్ధి విశేషము లుండుటయే వారి మనసమునకు నాశ్చర్యమునకు వ్యాప్తికారణము.

తాత్పర్యము.

అపిమ్మట వాల్మీకి శాస్త్రములఁ జెప్పఁబడినరీతి ననుసరించి నదియందు స్నానముచేసి సమీపమున నున్న జలపూర్ణకమండలువును దీసికొని శిష్యుఁడు తన వెంటరాఁగా దాను జెప్పిన పద్ధతినందే మనస్సు నిలిపి నేరూఢకళపించినమాటలు పద్యముఁ గానేలా? అంతయేకాక శాపోక్తులకు నాశీర్వాదముగా నర్థ మేర్పడుట యేలా? యేమి యీచితి? మని యాలోచించుచుఁ దనయాశ్రమ ప్రదేశముఁజేరి భగవద్విషయమైన కథలచేఁ బొద్దుపుచ్చి యూరకొన్నాఁడు.

బ్రహ్మ వాల్మీకిని జూడవచ్చుట

చం. చటులవిషాద మూఁచు నిఁపామనిఁ దిట్ట వచించి నట్టియా
పనితపపద్యము ననుచి ♦ బ్రాహ్మణవర్యుఁడు భావనారతిఁ
దిటముగ నుండ, భూరినిజ♦తేజము దిక్కుల నిండ హస్తసం
పుటములతోడ యోగిజన♦పుంగవు లెల్లరు వెంట నంటఁగన్. ౧౬౭

పావనశీలుఁడు = పరిశుద్ధమైన స్వభావముగల వాల్మీకి, చటుల విషాదము = చంచలమైన దుఃఖము - మనస్సున జంచలముగఁ జేయు దుఃఖమని తాత్పర్యము, ఊఁచుచు = పొందుచుఁ, పద్యము = లక్ష్యగాంభీర్యములచే సాపవంతమై దృఢమైనపద్యముఁ, భావనా + రతిఁ -- ధ్యానించుప్రీతియందు, భూరి= అధికము, నిజతేఁము (1) తనస్వభావము (2) సహకారతి, నిజము = తన యొక్క యనియర్థము. తెనుఁగున నిజ మని యొకపదము గలదు. దానికి సత్య మని యర్థము. అది తెనుఁగుపద మను జ్ఞానములేక యిప్పటివారు నిజానిజము లని వ్రాయుట కేవలదుష్టము. యోగిజనపుంగవులు = సనకసనందనాది యోగిశ్రేష్ఠులు, హస్తసంపుటములతోడఁ = అంజలిగాఁ జేర్చినచేతులతోఁ. తాన = తనంతటఁ దానే; ఎవరిప్రార్థనలేకయే.

కం॥ వచ్చెను వాల్మీకిం గన, నచ్చపుమచ్చికను దాన ♦ యబ్జజుఁడు త్రిలో
కోచ్చయకర్త మరుత్తతి, విచ్చలవిడి బలసి కొలువ ♦ వివిధస్తుతులన్. ౧౬౮

అబ్జజుఁడు=కమలమునందుఁ బుట్టినవాఁడు, బ్రహ్మ, త్రిలోక + ఉచ్చయ + కర్త = మూఁడులోకములకును సృష్టిని సలుపఁజేయువాఁడు. త్రిలోక మను నది సర్వలోకము సూచించును. అచ్చపుమచ్చిక సృష్టికారుఁడు. విధి = బ్రహ్మ, మరుత్ + తతి = దేవతలసమూహము, విచ్చలవిడి = యథేచ్ఛముగా, బలసి = చుట్టుకొని, వివిధస్తుతుల = అనేకస్తోత్రములచేఁ, అచ్చపుమచ్చికము = నిష్కపటమైనప్రేమతో, వాల్మీకిం గనవచ్చెను - సత్యధారయంబులందు మువర్ణకంబునకు ఫు, ంపులగు (సు వ్యాకరణ ప్రకారము) అచ్చపుమచ్చిక + ఉచ్చిక = అచ్చపుమచ్చిక. వాల్మీకికి రామాయణము వ్రాయుటకు స్ఫురింపఁగలశక్తి సత్యలోకముండియే బ్రహ్మ గలిగింప సమర్థుఁడయ్యెను. వాల్మీకివంటి రామ భక్తునియం దాదరాతిశయముచేతను, వా ల్మీ కి లోకులకుఁ బ్రద్ధాభక్తి విశ్వాసములు గలుగుటకును స్వయముగా నాయనఁ జూడవచ్చెనని భావము. అట్లు వచ్చి చెప్పకుండిన వాల్మీకిసందేహ మెట్లు తీరియుండు, సాధులోకము నకు దానియందుఁ బ్రమాణబుద్ధి యెట్లు కలుగు?

అబ్జజుఁడు = ప్రపంచప్రతీకమైన కమలమునందుఁ దొలుత బుట్టినవాఁడు కావున బ్రహ్మకుఁ గమలభవుఁడని యబ్జజుఁడని పేరు, జగద్విధాతృఁడనికదా బ్రహ్మకుఁ బేరు. లక్ష్మియు, గాయత్రియు బ్రహ్మములయందుఁ గమల ముండుట ప్రపంచమంతయు వారిచేతిలో (స్వాధీనము) ఉన్నదని సూచించుటకే. ఈకమలము నారాయణు నుదరపుంపుఁ బుట్టి పెరుఁటచే నాయనయుదరమందు లీనమై యుండినదే వెలికినచ్చిన దని భావము. మార్కండేయుఁ డీలోకముల నన్నిటిని నారాయణ నుదరమందుఁ జూచెఁగదా.

౧౬౭ - ౧౬౮ పద్యముల తా త్ప ర్య ము.

భోయవాఁడుచేసినకార్యమువలనఁ గలిగిన దుఃఖముచే మనస్సు వ్యాకుల పడఁగా వానిని దూషించిచెప్పినపద్యము గుఱించి తదేకధ్యానముతో నాలో చించుచు నుండుసమయంబున నధికమైన తేజస్సు పదిదిక్కుల వ్యాపింపఁగా యోగిశ్రేష్ఠులు చేతులు జోడించి వెంబడి రాఁగా వేలకొలఁది సంవత్సరములు తపస్సు చేసినఁగాని కానరాని బ్రహ్మదేవుఁడు తనంతటఁ దానే దేవతాసమూ హము చుట్టుచేరి సేవింపఁగా వాల్మీకిని జూడవచ్చెను.

పంచచామరము॥ ఇ టాచతుర్ముఖుండు రాఁగ ♦ నిష్టశిష్టపాళితోఁ
దటాలున న్మునిప్రభుండు ♦ తద్దభక్తియుక్తిమై

నిటాల మందుఁ గేలుదోయి ♦ నిల్పి మ్రొక్కి నిల్చి తా
ని టేటికో నగం గనంగ ♦ నేగుదెంచె ధాతయున్. ౧౬౯

చతుర్ముఖుండు = నాలుగు మోములుగల బ్రహ్మదేవుఁడు, ఇష్ట = స్నేహాస్పదులగు, శిష్ట = పరిపక్వజ్ఞానులయొక్క, పాళితో = సమూహముతో, తద్ద = మిక్కిలి, భక్తియుక్తమైన్ = భక్తియొక్కి కూడికిచేశ, కేలుదోయి = రెండుచేతులు, నిటాలమందు = నొసటియందు. నిటాలము హసాంతరము నిటాలము. నిల్పి = అంజలిగాఁజేసి, తత్ = ఆలునక = భీతుఁడుగా, "ప్రాణా ఖ్యాస్త్రీమంతే యూనస్థవిని అగతే। ప్రత్యుత్థానాభివాదాభ్యాం, పునస్తా స్త్రీపడ్యతే" పెద్దవారు వచ్చినపుడు చిన్నవారి ప్రాణములు లేచిపోవును. లేచుట నమస్కరించుటవలనఁ బ్రాణములు దేహములోనికి మరల వచ్చును. పెద్దవారు వచ్చి నప్పుడు చిన్నవారు లేవకున్న నాయుష్షుయమని భావము. కావునఁ దాను శీఘ్రముగ లేవనియెడలఁ దన ప్రాణములు లేచిపోవునని శీఘ్రముగాఁ దాను లేచె నని భావము ధాత = బ్రహ్మ, సగర్ = నాయట్ట యల్పుని - మధ్యమమాత్రుని.

ఛందస్సు.

వృత్తము పంచచామరము. జ-ర-జ-ర-జ-గ గణములు. పదవయతీరము యతి. చతుర్ముఖునకుఁ బంచచామర మర్పించుట యోగ్యమేకదా.

తాత్పర్యము.

ఇట్లాబ్రహ్మ తన యిష్టులతోను శిష్టులతోఁ గూడాఁగా జూచి వాల్మీకి తటాలున లేచి మిక్కిలిభక్తితోఁ జేతులు ఫాలతలమందు జేర్చి మ్రొక్కి నిలఁబడి యీపరమేష్ఠి యిట్లువచ్చుటకుఁ గారణ మేమికలిగెనో?

క॥ అని కడు నచ్చెరుపడి మని, వినయంబున నర్ఘ్యపాద్యవిధిఁ బూజనముల్
ఘనముగఁజల్పి యథావిధి,గను సాష్టాంగనుగఁ బ్రణతిఁ గావించి మఱిన్.౧౭౦

కడున్ + అచ్చెరువుపడి = మిక్కిలి యాశ్చర్యముపొంది. ఆశ్చర్యశబ్దభవము అచ్చెరువు. మొట్టమొదటఁ దనప్రయత్నములేకయే నారదుఁడు తనసందేహము దీర్చి రామచరిత నుపదేశించుట, బోయను శపించినవాక్యమే పద్యమై గేయమై యర్థగాంభీర్యము గలదగుట వీనికే యచ్చెరువుపడుచుండఁగా నెంతో తపస్సుచేసినను బ్రత్యక్షముగాని బ్రహ్మదేవుఁడు తనంతటఁదానే తనగుడికెకు వచ్చుట మిక్కిలి యాశ్చర్యకారణమయ్యెను.

అర్ఘ్యపాద్యవిధిన్ – అర్ఘ్యము = చేతులుకడుగుకొన నీరిచ్చుట. పాద్యము= కాళ్లుకడుగుకొన జలమిచ్చుట. విధిన్ = శాస్త్రప్రకారము. సాష్టాంగముగన్ = ఎనిమిదియంగములతోఁగూడ, యథావిధిగను = 'మనోబుద్ధ్యభిమానేన, సహా

న్యస్యధరాతలే, కూర్మవచ్చతురఃపాదాఁ, శిరస్తత్రైవ పంచమం। ప్రదక్షిణ సమేతేన, హ్యేవం రూపేణ సర్వదా। అష్టాంగేన నమస్కృత్య, హ్యుపవిశ్యాగ్రతః ప్రభోఁ॥ యను శాస్త్రోక్తసారముగ, ప్రణతిఁ = నమస్కారమును.

తాత్పర్యము.

ఇది యేమో మిగుల వింతగా నున్నది. నారదుఁడే తానై వచ్చి రామ చరిత్రముపదేశించుట మొదటివింత. శాపోక్తులు పద్యముగాను భగవన్నిర్మాణ శాసనముగను నగుట, యేండ్లకొలఁది తపస్సుచేసినఁగాని ప్రత్యక్షముగాని బ్రహ్మ తనంతటఁదానే నాగుడిసెలోనికి వచ్చుట, యివియన్నియుఁజూడ నాశ్చర్యమగు చున్నది, అని వినయముతో బ్రహ్మకు సర్ఘ్యము పాద్య మిచ్చి ప్రదక్షిణనమస్కారాదులాచరించి సాష్టాంగముగఁ బడెను. తరువాత.

ఆ॥ కుశలవార్త లడుగఁ ♦ గూర్చుండి పెరిమై, నబ్జభవుఁడు మౌని ♦ నాజ్ఞ నేయఁ
జిఱుతయాసనమునఁ ♦ జేరి కూర్చుండియు, వదలఁడయ్యెనెఱుకు ♦ వానిచింత.౧౭౧

కుశలవార్తలు = క్షేమసమాచారములు, అబ్జభవుఁడు = బ్రహ్మ, అజ్ఞ నేయఁ = కూర్చుండుమని యానతీయఁగా, చిఱుతయాసనమునఁ = వాల్మీకికిఁ దగిన యెత్తులేని చిన్నపీఁటపై. దీనివలనఁ బెద్దవారితో సమముగఁ బిల్ల వాండ్రు కూర్చుండరా దని సూచన.

తాత్పర్యము.

బ్రహ్మదేవుఁడు తా నున్న ఆసనమునఁ గూర్చుండి వాల్మీకిని కుశలప్రశ్న లడిగి వీవును కూర్చుండు మని చెప్ప నాయన సమీపమందుఁ గూర్చుండియు బోయవాని విచారముమాత్రము ఎంతకి మనస్సున ధ్యానింపుచునే యుండెను.

ఆ॥ పాపబుద్ధి యకట ♦ పగఁబూని వగమాని, యేమికతములేక ♦ భూమిఁగూల్చె
నట్ట చారునినద ♦ మమరుక్రౌంచంబు నా, యెఱుకువాఁ డదెట్టి♦కఱకువాఁడొ?
౧౭౨

పాపబుద్ధి = చెడుబుద్ధిగల, వగ = ఒలి, కతము = కారణము, చారుని నదము = మనోహరమైన స్వరము, అమరు = ఒప్పునట్టి, కఱకువాఁడో = క్రూరుఁడో. కావ్యలింగాలంకారము.

తాత్పర్యము.

అయ్యో! యా బోయవాఁ డెంతదయావిహీనుఁడోకదా! ఏమికారణము లేక పగపట్టి యయ్యో పాప మనక పాపాత్ముఁడు మనోహరముగఁగూయుచున్న క్రౌంచపక్షిని జంపెనుగదా.

ఆ॥ అనుచు నాఁడుపక్షి♦వ్యసనంబు మటిమటి, తలఁచితలఁచి వగపు♦ దలకొనంగఁ
దా రచించినట్టి♦తత్పద్యమునుఁగూర్చి, మనములోనఁ జింత♦ మునుఁగుచున్న. ౧౮౩

వగపు = దుఃఖము, తలకొనంగ = అతిశయించుచున్నట్లు, రచించిన = కూర్చిన, తత్పద్యము = 'తెలియు మా నిషాదుండ' యను పద్యమును.

తా త్ప ర్య ము.

అని యీపక్షికారి మాలోచించుచు నాఁడుపక్షి పడినదుఃఖము మీఁది మీఁదఁ దలఁచి శోక మతిశయింపఁగాఁ దాను జెప్పినపద్యమునుగూర్చి యెదుట బ్రహ్మదేవుఁడు వచ్చి యున్నాఁడనియైనఁదలంపక చింతామగ్నుఁడైన వాల్మీకిని జూచి.

—* బ్రహ్మ వాల్మీకిని రామాయణముఁ జెప్ప నియమించుట *—

మ. దరహాసాంకుర మొప్పఁ బద్మభవుఁ డా♦ధన్యాత్మ వీక్షించి సా
దరుఁడై యేటికిఁ జింతసేయ మునినా♦థా! శంక బోవీడుమీ
యరయఁ బద్యమె చుమ్మ యద్ది, యెఱుఁగలే♦రా వచ్చె నం చెంచ, కా
సరణిం దెల్పెది, మన్ని దేశమున భా♦షాకాంత నీవాక్కునన్. ౧౮౪

చం. అమరఁగ నిచ్చ పల్కెదను, సూ♦నృతవాక్పరిపూర్ణము గాను నీప్సి ఎ
ద్యము రచియించు మెల్ల, పరి♦పూర్ణ రామకథాప్రపంచ మ
ల్యమలినభక్తియుక్తిని సు♦వాక్కృతి సేయుము నారదోక్తి
త్క్రమమున, సద్గుణాంబునిధి ధర్మయు రాముఁడె చూడ్వి జోత్తమా! ౧౮౫

పద్మభవుఁడు = బ్రహ్మ.

దరహాస + అంకుర = చిఱునవ్వు మొలక, నాలుకమీఁదకుఁ దన జిహ్వయందు సరస్వతీదేవి నివసించి శ్లోకము పలికెనని వాల్మీకి తెలిసికొనలేక కలవరపడుచున్నాఁడని బ్రహ్మ నవ్వెనని భావము. ధన్య + ఆత్మ = సఫలమైన మనస్సుగలవానిని - వాల్మీకిని, వీక్షించి = చూచి, సాదరుఁడై = ప్రేమతోఁ గూడినవాఁడై, ఇరుం వపగ్యములోని 'అనుచు వచియించి' యను పదముతో నన్వయించును. మునినాథా! చింతసేయ నేటికిని యన్వయక్రియము. పద్య విషయ మని యధ్యాహారము. శంక=సందేహము, పోవిడుమీ = వదలుమా.

అద్ది = తెలియుమా నిషాద యను పద్యము. పద్యమె = కీర్తికి మార్గమైన పద్యమేకాని రిత్తవాక్యముగాదు - నిషాదుని తిట్టుమాత్రమునుగాదు - అని భావము. ఎటులు = ఏకారణమున, కారణములేకయే యని భావము. ఆసరణిఁ = ఆపద్యము నీనోరఁ దెలువడిన మార్గము, భాషాకాంత = సరస్వతి;

రసధ్వని, భావధ్వని, యలంకారధ్వని, వస్తుధ్వని యని పలువిధములగు ధ్వనుల కాధారమగు వాక్కులకు నధిష్ఠానదేవత యగు సరస్వతి యను తనపేరు సార్థక ముగ ననేకధ్వనిగర్భితముగ నీవాక్కున సవతారించినదని భావము. ఘుణాక్షర ధర్మముగాదు = అబుద్ధిపూర్వకముగ జరిగినదికాదు. సన్నపురుగులు తాటి యాకులనుగాని బొంగువెదుళ్లనుగాని తొలుచునపుడు ఆగీతలలోఁ గొన్ని యక్షరములయాకారములు గలవై యుండును. అవి యాపురుగులు బుద్ధిపూర్వకముగఁ జేసినపని కాదు. అట్లులే యబుద్ధిపూర్వకముగఁ జేసినదానిలోఁ నొక విశేషము గనఁబడిన ఘుణాక్షరన్యాయ మంటరు. వాల్మీకినోట వెలువడినది పద్య మగునా కాదా, యది యెట్లువచ్చె, ననుసందేహమును దీర్చి బ్రహ్మ యిక దాని ప్రయోజనమును జెప్పుచున్నాఁడు. అటులౌటన = నాయాజ్ఞప్రకార ము నీవాక్కున సరస్వతి నిలిచియుంటచేత. మునినాథా = అనేకజన్మంబుల నుండి తపోధ్యానాదులలగ్నంబటచేతఁ బుణ్యసాపక్ష్మము పరిపక్వమై భగవ దనుగ్రహ మతిశయించి మనఃశీలుఁడవైన నీవు రామావతారరహస్యమును జక్కగ నెఱుఁగుదువు. కావున నీకుఁ బ్రకృత రామచరితను రచించుట సుకర మని భావము, కావునే, అనల్పములన = మిక్కిలి నిర్మలమైన, భక్తియుక్తిని = భక్తితోఁగూడినవాఁడవై, రామకథా ప్రపంచమును = రామకథయొక్క వి స్తారమును, రామకథసర్వ మని భావము. నారదోక్త = నారదునిచేఁ జెప్పఁ బడిన, సత్క్రమమునన్ = మంచిరీతిని, ద్విజోత్తమా = బ్రాహ్మణశ్రేష్ఠుఁడా, మహాకృతిఁ జేయుము = గొప్పకావ్యమును రచింపుము. నీవు బోయవాని నుద్దే శించి చెప్పిన పద్యములసంగతి పద్యములతో - ననియధ్యాహారము ఇంగు వా ల్మీకి ద్విజోత్తమా యని సంబోధింపఁబడెను. మూలమునందు "మచ్ఛందాదే వతే బ్రహ్మన్," బ్రాహ్మణుఁడా యిని సంబోధింపఁబడి నట్లున్నది. దీనివలన వాల్మీకి జాతి బ్రాహ్మణుఁడేకాని యిఁక నితరుఁడు కాఁడు. విశ్వామిత్రునివలె నితర జాతిసంభవుఁడై బ్రాహ్మణత్వము బొందినట్లు ప్రమాణములు లేవు. బ్రహ్మ దేవుఁడిట్లు చెప్పుటకు ముందే లక్ష్మణుఁడు సీతతో.

"కం॥ రమణీయంబులు కడుఁ బు,ణ్యములుఁ వెలయఁగ మమ్మ యట దశరథభూ
రమణు సఖుం డగు విప్రుఁడు, విమలమనస్కుఁడు తపస్వి వితతయశుండున్.
కం॥ ముని వాల్మీకి వసించును "

అని చెప్పెను. అంతియకాక వాల్మీకి తన్ను ద్దేశించి శ్రీరామచంద్రమూర్తి తోఁ జెప్పునప్పుడు

'సీ॥ శ్రీరామ నేను బ్రచేతసు పదియవ,పుత్రుండ మదినైన బొంకుదలఁప"

నని చెప్పెను. కనకనే యాయనకుఁ బ్రాచేతసుఁ డని పేరు. ఈ ప్రచేతసుఁడు

భృగువంశమునఁ బుట్టినవాఁడు. కావునఁనే కుశలవులు శ్రీరామునితో "మా గురుండు పల్లె మానివరుఁడు భార్గవుండు నీదు వర్తనంబె" యని చెప్పిరి. భార్గవ నీతిసంహితాయామ్' అని రామాయణమును గుఱించి యుత్తరకాండమున ౯3 వ సర్గలోఁ జెప్పఁబడును. ఈయన తపస్సు చేయుచుండఁగా నీయన మీఁదఁ బుట్ట పెరిఁగెను. ఆ ప్రకార మెంతకాల ముండెనో తెలియదు. ఆవల కొన్ని నాళ్ల కాఫుట్టలోనుండి వెలువడుటచే నాయన ఫుట్టనుండి ఫుట్టినాఁ డన సాగిరి. చ్యవనుఁడు తపస్సుచేయునపు డాయనపై నిక్లై ఫుట్ట పెరిఁగెనఁగదా. శ్రీరాముఁడు వాల్మీకితో 'ప్రత్యయ మోహి బ్రహ్మన్ తవవాక్యై రకి ల్బిషైఃఁ.'—ఉత్త. ౯౭. స.

"శ్రీరాఘవుఁడుఁ । జనమధ్యంబున సీతా । వనజాక్షిం గనుచుఁ బలికె బ్రాహ్మణవర్యా," "నమ్మితి నేను నీపలుకు. ఉత్తర. ౧౫౦౭." అని చెప్పెను. "కవే రల్పాపి వాగ్వృత్తి ర్విద్వత్కా వావతంసతి । నాయకో యది వర్ణ్యేత లోకోత్తర గుణోత్తర" యని భోజుఁడు చెప్పినట్లు కావ్యమున వర్ణింపఁదగిన ప్రధాననాయకునకు వలసినగుణములన్నియు నుండెనేని యతని కావ్యము లోకప్రఖ్యాత మగును. "మహాకులీన తౌజ్జ్వల్యం మహాభాగ్య ముదారతా । తేజస్వితా విగర్ధత్వం ధార్మికత్వాదయోగుణా" యని యుత్తమ నాయకగుణములు చెప్పఁబడినవి. ఈ కావ్యమునఁ బ్రధాననాయకుఁ డగు రామున కీగుణములు కలవని యిచ్చటివిశేషణములు చెప్పుచున్నవి. ధర్మిధార్మికత్వమును, ౧౭౬ పద్యములోని మతిమంతుఁ డనఁ దగు పాండిత్యము నౌదార్యమును, సద్గుణాంబునిధి యనఁదగు మహాభాగ్యమ కులీనత్వమును, రాముఁడను నది తేజస్విత్వము, ఔజ్జ్వల్యమును దెలుపును. రాముఁడె యనఁచో ఏవకారము ఇట్టిగుణంబు లన్నియుఁ గలవాఁడు నీ కేకాలమం దేదేశమందును వేఱొకఁడు దొరకఁ డని తెలుపున. రామకథచెప్పుటచే వాల్మీకి ప్రసిద్ధుఁ డయ్యెనా వాల్మీకియంతటివాఁడు చెప్పుటచే రామచంద్రమూర్తి ప్రసిద్ధుఁ డయ్యెనా యని కొందఱు సందేహింతురు. రాత్రిచేతఁ జంద్రుఁడు, చంద్రునిచే రాత్రి ప్రకాశించినట్లు లన్యోన్యోపకారు లై రని తోఁచెడి. మఱి యే ఋషీశ్వరుఁడు చెప్పిన నింతబాగుగ రామకథ చెప్పియుండఁజాలఁడు. మఱి యేనాయకుని వర్ణించినను వాల్మీకి కిట్టి లోకోత్తరప్రసిద్ధి వచ్చియుండదు.

తాత్పర్యము.

ఈపద్యము తననోరవచ్చుటకుఁ గారణము నేనని యెఱుఁగఁ జాలక తికమకపడుచున్నాఁడే యని చిఱునవ్వు నవ్వుచు బ్రహ్మసార్థకజన్మఁడైన వాల్మీకినిఁ జూచి ప్రేమతో నిట్లనియె. మునీశ్వరా! ఏల నీ వింతదూర మాలోచించెదవు? సందేహము వదలుము, నీనోర వచ్చినది పద్యమే. అది యాదృచ్ఛికముగ

వచ్చినదికాదు. నాపనుపున సరస్వతీదేవి నీనోరనుండి పలికించినది. ఇది నే నుద్దేశించినకార్యమేకాని తనంతటనైనది కాదు. సరస్వతీదేవి నానోర నిలిపి యైన నాచే నాపద్యము పలికింపవలసినంత కార్య మేమి యేర్పడె నందువా? నీకు నారదుఁ డుపదేశించినప్రకారము శ్రీరామచరిత్రమంతయు నిప్పుడు నీవు చెప్పినట్లు పద్యములతోనే మిక్కిలిభక్తిగలవాఁడవై గొప్పకావ్యముగఁ జెప్ప వలయును. ఆయనచరిత్రము నే నేల చెప్పనలయు నందువా? బ్రాహ్మణోత్తమా! సమస్తకల్యాణగుణసమేతుఁడును హేయగుణరహితుఁడును సమస్తధర్మములకు నిలువనీడయును శ్రీరాముఁడె సుమా.

ఉ॥ ఆమతిమంతుసచ్చరిత♦యందు నగూఢనిగూఢవృత్తముల్
రాముని తత్సహోదరుని ♦ రాక్షసపాళుల సీతవృత్తముల్
ధీమహితా! భవత్మతికిఁ ♦ దెల్లముగాఁగను గోచరించెడిన్
నీమహనీయకావ్యమున ♦ నేరదు దబ్బ యొకండునుం జుమీ. ౧౭౬

ఇట్లు రామాయణము రచింప సంక్షేపముగ వాల్మీకికి నన్ఞ యిచ్చి బ్రహ్మ యిఁక దానినే సవిస్తరముగఁ జేయ నాజ్ఞ యొసఁగుచు దానికి సహాయ ముగ నందలి విషయములన్నియు వాల్మీకికిఁ జక్కఁగఁ దెలియునట్లు నర మనుగ్ర హించుచున్నాఁడు.

ఆమతిమంతు = బుద్ధిమంతుఁడైన రామునియొక్క. బుద్ధిమంతుఁడు కావున రహస్యకార్యములు అవతారవిషయములు రహస్యముగను, బ్రకాశింపఁజేయ దగినవి వెల్లడిగను జేసెను. కావున నాయన చేసిన అగూఢ = రహస్యము కానివి, నారదుఁడు చెప్పినవి అందఱకు దెలిసినవి, నిగూఢ = రహస్యమునై నవి. పరత్వము దాఁచిపెట్టిన సందర్భములు, అడవిలో నొంటరిగానున్నప్పుడు చేసినవి, ఆయన మనస్సులోనుండినవి, లోనైనవి నారదుఁడు చెప్పనివి.

వృత్తములు = కార్యములు · చర్యలు, రాక్షసపాళుల = రాక్షస సమూ హములయొక్క, ధీమహితా = సూక్ష్మబుద్ధి కలవాఁడగుటచే గౌరవింపఁదగిన వాఁడా, భవత్ + మతికిన్ = నీబుద్ధికి, తెల్లముగాఁగను = స్పష్టముగా, ఇంతకు ముందు నారదునివాక్యములవలన నీకు స్పష్టముగఁ దెలియకుండినదియు, నా యనుగ్రహమున సందేహము తీఱునట్లు స్పష్టముగా నీవే తెలిసికొనఁగలవు.

ఇట్లు రామచరితంబునందలి సర్వవిషయంబులు దాపరికములేక యథార్థ ముగాను నున్నదున్నట్లు నీకుఁదెలియు నని యనుగ్రహించి యిఁక నీవు విషయ ములన్నియు సత్యములుగనే యుండును గాని యసత్యము నీనోర రాదని యను గ్రహించుచున్నాఁడు.

నీమహనీయకావ్యమునక్ = నీవు రచింపఁబోవు శ్లాఘ్యమైన రామాయణమందు, దబ్బఱ యొకండుక్ = (1) ఒక యసత్యమైనను (2) కావ్యదోషములుగాఁ జెప్పఁబడిన పదవాక్య తదర్థదోషంబులలో నొక్కదోషమైనను (౩) పూర్వోత్తరవిరుద్ధములైనను ఇంచుకంతయును జొరనేరవు ఈదోషములు కవివాక్కులయందేకాని పాత్రములచర్యలయందుఁ గాదని యెఱుంగవలయు. సీతను రావణుఁడు చంపనచ్చినప్పుడు వారించినది ధాన్యమాలిని యని యొకచోటను మందోదరియని యొకచోటను జెప్పఁబడినది ధాన్యమాలిని యనునది కవివాక్కు. గుర్తింపలేక హనుమంతుఁడు మందోదరి యని చెప్పెను ఈదోషము కవిది కాదు. సీతాదేవి బొంకినట్లును, రామచంద్రమూర్తి చాటునను౦డి వాలిని గొట్టినట్లును యుద్ధమున వెనకంజ వెట్టినట్లును సుమంత్రుని బొంక నేర్పినట్లును జెప్పెను. ఇవి నాయికానాయకులయందుఁ బ్రాస్తోచిత గుణములైనను విగుణములైనను నన్ని దున్నట్లు వాల్మీకి చెప్పినాఁడుగాని పాత్రముల కెట్టులైన దోషములఁ జెప్పక గుణములకే మెఱుఁగుపట్టఁ దలఁపలేదు. కాఁబట్టి యిందుఁజెప్పఁబడిన విషయము లన్నియు యథార్థముగ నడిచినవే యని విశ్వాసపాత్రము లగుచున్నవి. ఇం దేదైన నమ్మరాని దని తోఁచిన నది మన మనోదుష్టస్థితినిఁబట్టి తోఁచినదిగా నెంచవలయును గాని యసత్యము వ్రాయఁబడినదని తలఁపరాదు. వర్ణనలయం దుత్ప్రేక్షాదులలంకారములు.

మన మిప్పు డుండు సభ్య మాధమ పరిమనీచ స్థితినిఁబట్టి రామాయణమున వాల్మీకిచెప్పిన (బుద్ధిహీనులు చొప్పించిన ప్రక్షిప్తములు, అధికపాఠములు గావు) విషయము లసత్యములని తోఁచును. దీని కొకటి రెండుదాహరణములు తెలిపెదను. శి. వి. వైద్య, ఎం. ఎ, ఎల్. ఎల్. బి గారు

"The idea that Rama went back to Ayodhya in one day in a *Viman* of Kubera strikes us as hyperbolical But it is possible to believe that he was carried in a palanquin of superb construction by fast bearers, a palanquin given by Vibhishana, etc, etc రాముఁడొకదినములో కుబేరవిమానములోఁ గూర్చుండి యయోధ్యకుఁ బోయెనను భావము మనకు నత్యుక్తిగాఁ దోఁచుచున్నది. అయినను విభీషణుఁడిచ్చిన మిగుల గొప్ప పల్లకీయందుఁగూర్చుండి బలిష్ఠులైన మోఁతగాండ్రచే మోయించుకొని పోయెనని నమ్ముటకు సాధ్యపడును." ఇట్లు వీరు ౧౯౦౬ లో నేఁటికి ౨౬ సంవత్సరములకు ముందు వ్రాసిరి. వీరి కన్నులయెదుటనే యాకాశవిమానములు నానాదేశములందు సంచారముచేయుట చూచి వీరి వ్రాతకు వీరు సిగ్గుపడిరో లేదో తెలియదు. వాల్మీకి యత్యుక్తి వ్రాసె ననిన

వైద్యగారు తా మెట్టి యత్యుక్తి వాల్మీకిరో వారికఁ దోఁచినది కాదు. సీతా రామలక్ష్మణులుమాత్రమే కారు. సర్వవానరులు, విభీషణాదులుగ బోయిరి వీ రేవాహనంబుల్నఁ బోయిరి? ఇందఱుకుఁ బల్లకులు విభీషణుఁ డిచ్చె ననుకొందము. ఒక్కొక్కపల్లకి మోయుటకు సధమపక్షమున నెనమండ్రైన రాక్షసులు మోతగాం డ్రుండవలెఁగదా. అనగా వానరసేనకు నెనిమిదంతలు గాకున్న నందలైన నుండవలయునా? బాలురు వృద్ధులు తప్ప డక్కిన రాక్షసులెల్లు యుద్ధమునఁ జచ్చిసవారేకదా ఇంఁక బలిష్ఠులు లంకలో పల్లకులు మోయ దాఁగి యుండిరా? లంకనుండి యయోధ్యకు నొకనాఁట నడచి దండకారణ్యములోఁ బోనసాధ్యమా? ఇది యత్యుక్తియో వాల్మీకి వ్రాసిన దత్యుక్తియో బుద్ధిమంతు లాలోచింపుఁడు. రెండవది ఈగ్రంథ కర్త ౧౯౧౮ సంవత్సరము వేసంగిసెలవుదినములలోఁ గాశినుండి బదరీ నారాయణు దర్శింప హిమాలయపర్వతమునకడుమఁ బయనించునపుడు ఆ కొండలలో గంగానది (హరిద్వారము - కాశి - ఏచ్చుశాఖ) పాఱుట చూచి 'యయోధ్యా వాల్మీకి చెప్పినదంతయు సత్యమయుంటినే. ఇచ్చోట గంగానది యెందో యడుగునఁ గంటికినఁ గానరానిమార్గముల నడవిమృగములైన దిరుగలేని గహనపరిదేశములఁ బాఱుచున్నదే, రామాయణము భగీరథు రథమువెంటఁ బాఱిన్నున్నదే పక్షులైన బోవఁజాలని యిచ్చోట గుఱ్ఱములు రథ మెట్లు పోఁగలిగెనని జగుప్సఁ బూలోఁ దెచుచు వ్రాసినవాఁ డడమడుగఁ బోయి యాపూట నొకపోట దిగి పారాయణముచ్చే రామాయణము దీసి యా ఘట్టమును మరల శోధించెను. అందు "భగీరథస్య రాజర్షే ర్దివ్యం స్యందన మాస్థితం, । స్రోతసా మగ్రతో యాంతం గంగా తత్రాన్వగచ్ఛత"అను శ్లోకము చదివియందలి దివ్యం స్యందన మనుపదములు చదివి మరల స్వస్థచిత్తుఁ డయ్యెను. చూ. ౯౦౩ బాల. రామాయణమందుఁగల యిట్టి శంకలకు సాధ్యమైనంత వఱకు సమాధానములు చెప్ప యత్నింపఁబడును.

తా త్ప ర్య ము.

లోకమున కేవిషయములు బహిరంగముగాఁ దెలుపవచ్చును ఏవి తెలుప రాదను వివేకముగల శ్రీరాముని సత్యచరిత్రమందు రహస్యములయిన రహస్యములు కానివి సీతారామలక్ష్మణ రావణాదులచరిత్రములు బుద్ధి మంతుఁడా! నీమనస్సునకు స్పష్టముగా గోచరించును. లోకపూజ్యమైన నీ కావ్యమందు విషయము చెప్పటయందు జరిగినదానిక విరుద్ధములుగాని పూర్వోత్తరవిరుద్ధములుగాని యొకయర్థమున దెలుపుమాటకు బదులు మఱి యొక మాటగాని వాక్యముగాని యొక్కటైనను గొంచెమైనను గలుగఁజాలదు.

కం॥ ఇంచుక యైనను గావునఁ, గొంచక శుభరామకథను ♦ గొబ్బునఁ గృతిఁ గా
వించి మనోహరసత్ప, ద్యాంచితగా ధరణి వెలయు♦నటు సేయు వనా. ౧౨౨

కొంచక = జంకక, శుభ = అశుభముల నణఁచి శుభముల నిచ్చునది. ఇది రామచరితవలని మొదటిప్రయోజనము. మనోహర = ఈశబ్దము విన్న తోడనే తక్కినవిషయముల మఱిచి ఆ యానందముననే మనస్సు లయింపఁ జేయును. ఇది రెండవ ప్రయోజనము. ఈప్రయోజనము లెవరికి? శ్రద్ధాభక్తులు గలవారికిగాని రాక్షసప్రాయు లగుపాషండులకుఁ గాదు. సత్ + పద్య + అంచిత = మంచిపద్యములచేత నొప్పుచున్నది. కేవలగద్యమయముగాక పద్యగద్యాత్మకముగాక కేవల పద్యాత్మక మని భావము. 'పద్య' యని సామాన్యముగఁ జెప్పుటచేఁ గేవలానుష్టుప్పులనేగాక (ఇది సంస్కృతమున - తెనుఁగున గీతములు) మంచి వృత్తములుగూడ వచ్చు నని భావము.

సత్ = అని చెప్పుటచే రసోచితములయి విసి నింపయిన వృత్తములనేకాని సందర్భోచితములుకాని గడబిడవృత్తములు గా వని భావము. గొబ్బునఁ = శీఘ్రముగా, కృతిఁ = గ్రంథమును, ధరణిఁ = భూమియందు, ఊర్ధ్వలోకవాసులకు నేను జేసియున్నాను గావున భూలోకవాసులకు నీవు చేయవలయు నని భావము. చేయవనా = చేయవయ్యా. చేయుము + అన్నా = చేయవనా: అన్న. యూ. అన. ప్రార్థనార్థకమధ్యమపురుషంబున నె దాదు లనుప్రత్యయంబు లగుచో ముడుచ్చులకు వు రు లగు. (సు. వ్యా. క్రియ. 3౮)

తాత్పర్యము.

కావున నీవు సందేహింపక కీడులను గొలఁగించి మేళ్ళనుజేయు రామకథను నీవు మంచిపద్యములతో శీఘ్రముగాఁ గావ్యముగా రచియించి నాయనా! నాలోకమున నేను జేసినట్లు నీవు భూమియందుఁ బ్రకాశింపఁ బ్రచురపఱుప వలసినది.

కం॥ ఎందాఁకఁ గులధరావళు, లెందాఁక నదీనదంబు ♦ లిల వెలయునో తా
నందాఁక రామకథ జగ, మందుఁ స్థిరమగుచు నిలుచు ♦ నయ్యా మునీంద్రా! ౧౨౮

ఈ గ్రంథము చాలఁగాలము వర్ధిల్లు నట్లును దీనిమూలమునఁ గవికి కీర్తి గలుగునట్లును జెప్పుచున్నాఁడు.

కులధర + ఆవళులు = కులపర్వత సమూహములు; ధరము = పర్వతము; 'ధర శ్శైలేధరా భృతి' నానా. మహేంద్రో, మలయ, స్సహ్య, శ్ఋక్షవా, నృక్ష పర్వతః। వింధ్యశ్చ, పారియాత్రశ్చ స ప్తైతే కులపర్వతాఃll ఇవి యేడు కులపర్వ

తములు. నదులు = తూర్పుగాఁ బ్రవహించు గంగా గోదావరీ కావేరులవంటి. యేళ్లు. నదములు = పడమటి ముఖమై పాఱునదులు- తపతీలోనైనవి. ఇలన్ = భూమియందు.

తాత్పర్యము.

నీవు దేవతాశ్రేష్ఠుఁడవు, లోకపూజ్యుఁడవు. కావున నీపలికిన రామాయణము నిలోకమున శాశ్వతముగా నిలిచియుండి. అట్టి మహిమ నాయందు లేదుగదా. నేను జెప్పునది నాకాలమువారియం దైన వ్యాపించునో వ్యాపింపదో. ఈలోకమున నసూయాపరులు మెండుగావు నేమేమి విఘ్నములు గలిగించి యెట్లెట్లు దోషము లెన్ని వ్యాపింపకుండఁ జేయుదురో. కొంతకాలమే యుండి కొంతదేశమందే వ్యాపించుదానికై నే నేల శ్రమపడవలయునందువేమో, నీకావిచారముతోఁ బనిలేదు. ఎంతెడనుకఁ గులపర్వతములు నెందాఁక నదులు నడములు భూమియం దుండునో యందాఁక నీవు రచియించు రామచరిత్రము శాశ్వతముగా నుండును. ఈ బ్రహ్మవరమెట్లు సార్థకమయ్యెనో నేఁటిమనకు ననుభవవిదితమే

కం॥ నీరామాయణకావ్యము, ధారణి నెందాఁక నిలుచుఁ బత్పర్యంతం
బారయశంబునుగని మని,మారమ్యజగంబుఁబొందుమా యామీఁదన్.౧౭౯

ఇఁక నీకవికి శాశ్వతయశమును, దద్గ్రంథమునఁ గలసౌఖ్యములను జెప్పుచున్నాఁడు. తత్పర్యంతంబు = అంతమునకు, ఆరఁగ = సంపూర్ణముగ, మని = ఇహలోకమున జీవించి, ఆమీఁదన్ = మరణానంతరము, మారమ్యజగంబున్ = మానత్యలోకమును, నేనన్నంతవఱకు మనుముకూడనండి యానంద నిరుపమము మోక్షము చెందవచ్చు ననిభావము. రామాయణమును జదివినవారికి విన్నవారికి మోక్షఫలము కలుగఁగా రామాయణమునుద్ధరించి సీతారాములఁ బ్రతిష్ఠించి హరియనుగ్రహమునకుఁ బాత్రుఁడైనవాల్మీకికి సద్యోముక్తిలేక క్రమముక్తి యేల యందురేని యాయనపలికిన రామాయణ మాయనచేతనుండియే తానుదనవారు సత్యలోకమున వినిలయు ననినేఁ బ్రస్తుతయుగిప్రాయమని శిరోమణీకారుఁడు. నాలుగవపాదంబున ప్లుతియతి.

తాత్పర్యము.

నా రామాయణము లోకమున శాశ్వతముగా నిలిచిన దనుకొమ్ము. దానివలన నాకు రాఁగలఫల మేమి యందువా? ఎంతవఱకు నీరామాయణకావ్యము భూలోకమున వ్యాప్తిగాంచి యుండునో యంతవఱకు నీవు పూర్ణమైన యశస్సునుబొంది జీవించి యావల మాలోకమునకు రాఁగలవు. బ్రహ్మలోకము మొద

లన్నిలోకములకుఁ బునరావర్తి గలదుగదా - అట్లుండ మోక్షమునకై తప స్సులు ధారవోయు నేను బరమపదమునకుఁ బోక నీలోకమునకు వచ్చిన నాలోకిక యెట్లు నెఱవేఱఁగల దందు వేమో నాలోకమునకు వచ్చిన నీకుముక్తిహానిలేదు. అది యెప్పటికైన నీసొత్తే. నాలోకమువారును నీరామాయణము వినఁ గుతూ హలముగలవారు. కావున నీవు మాలోకమునకు వచ్చి నేఁటన్నంత కాలముండి నాతోడ నీవును ముచ్చఁ డగుము.

కం॥ అనుచు వచించి విరించియుఁ, జనుఁగొం దత్యాశ్చ కలరి ♦ సారాద్భుతవా
ర్ధిని మునిఁగెను శిష్యులతో, మునివరుఁ డెవఁ డలఁచి ♦ మునుపటిచరితన్. ౧౪౦

విరించి = బ్రహ్మ, చనుఁగొం = పోయినపిమ్మట, తత్యాశ్చకిత్ = ఆయన చెప్పినమంచిమాటలకు, అలరి = సంతోషించి, శిష్యులతో = భరద్వాజాదుల తోడ, సారాద్భుతవార్ధిని = శ్రేష్ఠమైన యాశ్చర్యసముద్రమునందు

తాత్పర్యము.

అనిచెప్పి బ్రహ్మ వెడలిపోఁగా నా మంచిమాటలకు వాల్మీకి సంతోషించి ముందు జరిగిన వృత్తము సర్వము శిష్యులతో నాలోచించి యాలోచించి సంతోషసాగరమున మునిఁగినవాఁడయ్యెను.

కం॥ పౌనఃపున్యముగాఁ దమ, మానసముల ముదము వర్ధి♦మానముగా స
మ్మానీశశిష్య లెల్లరు, మానుగఁ గడుపొంది యనుచు ♦ మఱిమఱి తమలోన్. ౧౪౧.

మానసములన్ = మనస్సులందు, ముదము = సంతోషము, వర్ధమాన ముగాన్ = వృద్ధియగుచుండఁగా, పౌనఃపున్యముగాన్ = మరల మరలఁ జెప్పుట కలుగునట్లుగ, మునుపటిచరితన్, ఎవఁ, తలఁచి తలఁచి యనునది పూర్వపద్యమునుండి యిట కన్వయించును. మునుపటిచరితన్ = మొదటిపద్య మున. మానుగన్ = మనోహరముగ.

తాత్పర్యము.

వాల్మీకిశిష్యులఁడఁబు మరల మరలఁ దలపోయుకొలఁది సంతోష మతిశ యింపఁగాఁ దమలోఁ దా మిది చాల వింతవిషయము.

కం॥ ప్రాకటముగ సమవర్ణం, బై కొమరారుచును నాలుఁగంఘ్రులకలిమిన్
శ్లోకమె శ్లోకం బగుచును, శ్రీకరమై చెలఁగె నిట్టి♦చిత్రము గలదే. ౧౪౨

ప్రాకటముగ = ప్రకటముగ, ప్రసిద్ధముగ, సమవర్ణంబై = నాలుగుపాదము లందును సమానసంఖ్యగల యక్షరములుగలదై; విషమవృత్తము కా దని

భావము. నాలుగు + అంఘ్రులు = నాలుగుపాదముల, కలిమిన్ = కలిగి యుండుటచేత, దీనివలన నిది యర్థసమవృత్తమును గాదు, శోకమె = క్రొంచ పక్షీదుఃఖమునజూచి తాళలేక చెప్పినమాటయె, శ్లోకంబగుటన్ = పద్య లక్షణములతోఁగూడిన దగుచు, 'శ్లోక పద్యే యశశ్యపి' నానా. శ్లోకమునకుఁ బద్యమనియు నర్థము. సంస్కృతశ్లోకములను శ్లోకములనియు ఆంధ్రశ్లోకములను పద్యములనియు వాడుక. అనేకులు కొనియాడఁదగినవగుటన్, శ్లోకమె శ్లోకం బగుచు నని నది పాఠాంతరము. శ్లోకమె కీర్తికరమయినదై యని యర్థము. శ్రీకరమై = సంపదనిచ్చునదై, పఠించువారికి వారు వారుకోరు సంపదనిచ్చు నదై, చెలఁగెన్ = వర్ధిల్లెను.

శోకమె శ్లోకమయ్యె ననుటయే సరి యని తోఁచుచున్నది. శోకమెకదా శ్లోకమునకుఁ గారణమయ్యెను కవిత్వ మనఁగా ఛందోభంగము లేకుండునట్లుగ బలాత్కారముగమాటల నీడిచి తెచ్చి కదలకుండ నొకచోఁ గూలవైచి బిగించి తనకుఁ దాను జదువుకొని మురియు పద్యములూర్పు గాదు. యరలవమదనస యనుమ నని చెప్పినవాఁడు కవిగాఁడు. ఏదైన నొకమనసునఁ దీవ్రముగ నాటు పదార్థమో విషయమో గోచరించినపుడు గలుగు భావోద్రేకముచేఁ దమంతటఁ దాము వెలువడు రసోదంచితవాక్కులు కవిత్వ మనఁ బడును. అట్టిది చెప్పువాఁడు కవి. వారు వారు వ్రాసిన గ్రంథములే యెవరుసహజకవులో యెవరు కృత్రిమకవులో తెలుపుచుండును. ఈ భావోద్రేకమునకు శృంగారము కారణ మని కాళిదాసుఁడును 'ఏకో రస కరుణ ఏవ' యని భవభూతియు వచించిరి. ఇచ్చట శృంగార ప్రసక్తిలేమిని శోకరసానుభవమే వాల్మీకిని గవిఁ జేసెను. 'నిషా దవిద్ధాండజదర్శనోత్థ, శ్లోకత్వ మాపద్యత యస్య శోకః' రఘువం - ౧౪-౭౦.

కవిత్వవిషయమై పాశ్చాత్యులయభిప్రాయ మిదియే. కవిత్వ మనఁగా- "The natural impression of any object or event by its vividness executing involuntary movement of imagination or passion and producing by sympathy a certain modulation of the voice or sounds expressing it" -Hazbitt

తాత్పర్యము.

స్పష్టముగా సమానసంఖ్యగల యక్షరములుగల నాలుగుపాదములు కలదై యందమై మన గురువుగారి శోకమె శ్లోకమై భగవద్విషయము గర్భితమగు టచే సంపత్కరమై వెలసెను. ఏమి యీయాశ్చర్యము. ఇట్టివింతకూడఁ గలదా.

కం॥ అని యలర భావితాత్ముఁడు, మునిరామాయణసుకావ్యమును రచియింతున్ బనిగొని యేతాదృశప,ద్యనిరూఢముగాఁగ నంచు నాత్మం దలఁచెన్. ౧౪౩

అని (మహానీశు శిష్యులెల్లరు) అలరక = సంతోషింపఁగా, వాల్మీకి రామాయణమును రచించుచున్నాఁడని చెప్పుచున్నాఁడు.

భావిత + ఆత్ముఁడు = ధ్యానింపఁబడిన పరమాత్మ గలవాఁడు. గ్రంథము నిర్విఘ్నముగఁ గొనసాగుటకై మొగటఁ బరమాత్మను ధ్యానించుచున్నాఁడని భావము.

పరమాత్మవిషయమై చెప్పుటకుఁ బరమాత్మధ్యానాసక్తుఁడవ్వఁడుకాని యితరులవ్వలా? ముని = వాల్మీకి, ఏతాదృశపద్య = తెలియు మా నిషాదుండు అను పద్యమువంటి పద్యములతో, అనఁగా వచనము లేకుండునట్లు, నిరూఢముగాఁగక = ప్రసిద్ధముగా, రామాయణ సుకావ్యము = కవియొక్క కర్మము కావ్యము. కవికర్మము లన్నియుఁ గావ్యములుగావు. గ్రంథరచనా రూపక కర్మమాత్రమే. సుకావ్యము=మంచికావ్యము. కావ్యాలాపాంశ్చవర్జయేత్తను నిషేధముండుటచే నిది యట్లు ముద్రారాక్షసాది కావ్యములవలె నిషేధింపఁదగినది కాదనుటకై 'సు' ప్రయోగింపఁబడెను. భగద్విషయము కావున సత్కావ్యము. రామాయణ మను మహాకావ్యమును 'సుగుణాలంకారా, శబ్దార్థదోషవర్జితా కావ్య' మని కావ్యాదర్శమునఁ గావ్యలక్షణము చెప్పఁబడినది. కావ్యలక్షణము.

ఆశీర్నమస్క్రియావస్తు, నిర్దేశోవాపితన్ముఖం
ఇతిహాస కథోద్భూత, మితరద్వార సంశ్రయమ్
చతుర్వర్గఫలాయత్తం, చతురోదాత్తనాయకమ్
నగరార్ణవశైలర్తు, చంద్రార్కోదయవర్ణనైః
ఉద్యానసలిలక్రీడా, మధుపాన రతోత్సవైః
విప్రలంభైర్వివాహైశ్చ, కుమారోదయవర్ణనైః
మంత్రద్యూతప్రయాణాజి, నాయకాభ్యుదయైరపి
అలంకృత మసంక్షిప్తం, రసభావ నిరంతరమ్
సర్గైరనతి విస్తీర్ణైః శ్రావ్యవృత్తైస్సుసంధిభిః
సర్వత్రభిన్న సర్గాంతై, రుపేతై ర్లోకరంజనమ్
కావ్యం కల్పాంతరస్థాయి, జాయతే సదలంకృతి॥

అని కావ్యలక్షణము.

ఏతాదృశపద్య నిరూఢమనుటచే గ్రంథమంతయుఁ దేటగీతులలోనే వ్రాయఁబడినదని యర్థముగాదు. తేటగీతియైనను నాలుగుపాదములు సమానాక్షరములు గలదగుటచే సమవృత్తములను బోలియే యున్నది. గణము లన్నిట సమానము గావందుచేని యింద్రసూర్యగణముల విభజనము ప్రకారము సమానగణ

ములే. ఇటువంటి పద్యములచేనని చెప్పఁబడెనఁగాని పద్యనామము నిరూపింప లేదు. సంస్కృతమందును మానిసాద యననది సమవృత్తముగాదు. కాకున్నను సమవృత్తములు గ్రంథంబునఁగలవుకదా. వాల్మీకిరామాయణమంతయు ననుష్టుప్పులతోనే వ్రాసెను. దీర్ఘపాదవృత్తములు ప్రక్షిప్తము లనివాదము దుర్వాదము. ఆవిషయము వీరికయందుఁ జర్చింపఁబడును.

ప్రథమసర్గమునఁ గడపటిశ్లోక మనుష్టుప్పు గాదుగదా ఇంతయేల యీ సర్గమునందే దీనికి రెండవశ్లోక మనుష్టుప్పు కాదుకదా. కావునఁనే తాదృశ మనఁగాఁ బద్యకావ్య మనియే గ్రహింపఁదగును. పనిగొని = ప్రయత్నించి. కావ్యము రచించె నని శేషము. ఆరచనక్రమము 3 వస్సులుండుఁ జెప్పఁబడును.

తాత్పర్యము.

అని సంతోషింపఁగాఁ బరమాశ్వవిషయమైచెప్పఁబూనిననాఁడై పరమాశ్వధ్యానాసక్తుఁడయిన వాల్మీకి రామాయణమనెఁ సత్కావ్యమును బోయవానివిషయమై తాను జెప్పినట్లు పద్యములతోనే వచనము లేకుండునట్లు రచింప నిశ్చయించెను.

క॥ సారమనోహరవాక్యో, దారము సమవర్ణవృత్తతతగుంభితమౌ
క్తికహారము సదమలకీర్తివిహారము రామాయణంబు నఘహరణంబున్. ౧౮౭

ఇట్లు తలఁచి గ్రంథమును రచించి కుశలవాదులకు దానిని వినఁడని చెప్పుచున్నాఁడు. ఈరెండుపద్యములు సంగ్రహవాక్యములు - ఏకాన్వయము కలవి.

సార = శ్రేష్ఠమైన, రసవంతమైన, అర్థయుక్తమైన, యుక్తమైన. సారోబలే స్థిరాంశేస్థిరే న్యాయేక్లీంవరేత్రిషు - నానా॥ అర్థముచేతను, లక్షణముచేతను శయ్యచేతను వాక్యము శ్రేష్ఠము. "యా పదానాం పరానోన్యస్య మైత్రీ శయ్యేతి కథ్యతే" యని శయ్యాలక్షణము. పదములయనోన్యమైత్రి శయ్య. మనోహరము = యింపైన, వైదర్భి గౌడి పాంచాలి యనరీతులలో వైదర్భీరీతిని గలదగుటచే నింపైనదని భావము వినుటకు శ్రవ్యమై యింపగుటచేతను, మననమున నమృతమగుటచేతను మనస్సు నాకర్షించునదియై యని భావము.

శ్లో॥ సంగీతమపి సాహిత్యం, సరస్వత్యాస్తనద్వయమ్
ఏక మాపాతమధురం, ద్వితీయం చింతనామృతమ్.

సంగీతము - సాహిత్యము అనునవి రెండు సరస్వతీదేవికి రెండు
ఒకటి వినుచుండువఱకుఁ దియ్యగానుండును. రెండవదియా
తలఁచుకొలఁది నమృతమువంటిది యని యుండుటచే నీరెండుగ
యణమందుఁ గలవు. ప్రతిపద్యము రాగయుక్తముగఁ బా

జెవులకింపు, అర్థవంతమగును గావున చింతనామృతము. సార యను శబ్దమునందే యీయర్థము సూచితము సా = సాహిత్యము. ర = రాగము. 'బంధపారుష్య రహితా శబ్దకారిన్యవర్జితా, నాతిదీర్ఘసమాసాచ, వైదర్భీరీతి రిష్యతే' యని వైదర్భీలక్షణము.

బంధపారుష్యము, శబ్దకారిన్యము, అతిదీర్ఘసమాసములు లేనిది వైదర్భి. వాక్య = పదసముదాయముచేత, ఉదారము = గొప్పది. 'ఉదారో దాతృమహతో'యని యమరము సమవర్ణ = ప్రతిపాదముసందు సమానసంఖ్యగల యక్షరములుగల. వృత్త = చంపకమాలాదివృత్తములచేత, తత = వ్యాప్తమైనదియు, నింపినదియు, అనగా విశేషముగా సమవృత్తములే కలది. ఇది జత్యుపజాతుల కుపలక్షణము. గూఢ + అర్థ = లోనదాగి స్పష్టముగా దెలియని యర్థములకు, వ్యంగ్యార్థములకు. ఆధారము = ఉనికిపట్టు, వ్యంగార్థప్రధానమైన కావ్యమే యుత్తమ కావ్యము. సత్ + అమల + కీర్తి = శ్రేష్ఠమై నిర్మలమైన కీర్తికి. కీర్తికి శ్రేష్ఠత్వము పెద్దలు సాధువులు మంచిగా నగకొనుటం, వైశద్యము = అపకీర్తి సంబంధమే లేకుండుట, విహారము = వేడుకగా సంచరించు స్థలము. కృతిపతికిని జదువువారికిని కీర్తినిచ్చునది యని భావము. "ఆదిరాజ యశోబింబ మాదర్శం ప్రాప్య వాఙ్మయం। తేషా మసన్నిధానేపి నస్వయం పశ్యే సశ్యతి" యని దండికవి. కృతిపతి యగు శ్రీరామచంద్రమూర్తి యితరవిధముల గొప్పవాడయ్యును గావ్యనాయకుడుగాకున్న నాయన విషయమె వరెటింగియుందురు? ఎవడెంతి గొప్పవాడైయెన్ని గొప్పకార్యములు చేసినను కావ్యమునం జెప్పఁబడఁడేని వానికిఁ గీర్తి లేదు. "రత్నాఖిలవేష్టితావని వినంబడఁడాతఁడు మేరువెత్తినన్." అని. అఘహరణంబున్ = చదువువారికి, నర్థము చెప్పువారికి, వినువారికి, చదివించువారికిఁ బాపమును బోఁగొట్టునది. "వాసుదేవ కథాప్రశ్నః పురుషాంస్త్రీన్న నాతిహి। వక్తారం పృచ్ఛకం శ్రోతృన్ తత్పాద సలిలం యథా." శ్రీమన్నారాయణుని కథాప్రశ్నము చెప్పువారిని నడుగువారిని వినువారిని నాయనపాద తీర్థమువలెనే స్త్రీలను బురుషులను బవిత్రులఁజేయును. అనియున్నదికదా. రెండవ పాదంబున నుభయయతి.

తాత్పర్యము.

రసవంతమై వినుట కింపగుటచేతను, మననమున నమృతమగుటచేతను, హృదయంగమమై ప్రాయికముగ సమానాక్షరములుగల సమవృత్తములచే హాస్యార్థముల కాధారమైనదియుఁ బఠించువారికి వినువారికి నిర్మలహృదయంచునదియై భగవత్ప్రాప్తికి విరోధులయిన పాపములెల్ల హరిం

కవిరాజ విరాజితము.

సరససమాసవిలాసవిభాసము ♦ సాధునతంబు సుసంధిగమున్
వరమధురోపనతార్థసువాక్యని♦బద్ధము యోగసమంజసము
స్ఫురదశకంధరవధాదికమున్ సుమ♦నస్సుఖదంబు మునీరితమున్
స్ఫురదురుసద్గుణభూషణభూషిత♦మున్ గనుఁడీ రఘురాముకథన్. ౧౫౫

సరస = నవరసములతోఁగూడి రసవంతమై వినుట కింపైన, సమాస=తత్పురుషాదులగు సమాసములయొక్క, విలాసవిభాసము = తగినచోట నుండుటచేఁ బ్రకాశించునదియును, సుసంధిగమున్ = యణాదేశసంధి మొదలగు గొప్పసంధులను బొందినది. యోగ = యోగపదములచేత, సమంజసము = మనోహరమైనదియు, పదదోషముగాని సంధిదోషముగాని సమాసదోషముగాని యిందు లేదని భావము. ప్రధానమన్నినిబర్హణన్యాయముగఁ గొన్నిదోషములు ముఖ్యములైనవి లేవన్నప్పుడు చిల్లరదోషములు లేవని చెప్పినట్లే యగు పదము చేతఁ గావ్యగుణముఁ జెప్పుచున్నఁడు. ఎట్ట = ఎంతో ఇటముచేత శ్లేష్మమైనది. "సమం ఒంధే ష్వవిషమం, తే మృదుస్నుటమిష్యనూ" యని సనుశవిషయమై యుండికవి.

మధుర = మధురత యను గుణముకలదియు, 'మధురం రసవద్వాచి వస్తున్యపి రసస్థితి, యేన మాద్యంతి ధీమంతో మధునేవ మధువ్రతా' యని దండికవియే మధురతను నిరూపించెను. ఉపనతార్థ = అర్థవ్యక్తి యను గుణము కలదియునగు, "అర్థవ్యక్తి రమేయత్వమభిస్వ"యని యాకవియే నిరూపించియున్నాఁడు. ఇట్టివాక్యములచేత, నిబద్ధము = చక్కఁగాఁ గూర్పఁబడినదియు, స్ఫురత్ = ప్రకాశించెడి, ఉరు = గొప్పవగు, సద్గుణ = మంచిగుణ నితర కావ్యగుణము లనియెడి, భూషణ= అలంకారములచేత, భూషితమున్ = అలంకరింపఁబడినదియు, ఇట్లు కావ్యదోషములులేక గుణములుగల్గి యుండుటంబట్టియే సుమనస్సుఖదంబు = అసూయాదులులేక మంచిమనస్సుగలవారి కానందమిచ్చునది, సాధునతంబు = సత్పురుషులచేతఁ గొనియాడఁబడినదియు; ఖరు = క్రూరుఁడైన, దశకంధర = రావణునియొక్క, వధాదికమును = వధలోనగాఁ గలదియును- దీనికి పౌలస్త్యవధమనఁజేరు కూడఁ గలదని యీ కవియే యిఁక ముందు చెప్పను. మునిప్రోక్తమున్ = బ్రహ్మచే ననుగ్రహింపఁబడిన సత్యవచనుఁడగు వాల్మీకిచేఁ బల్కఁబడినదియు (2) నారదమునిచే నుపదేశింపఁబడినదియు; నగు రఘురాముకథన్ = రఘువంశమున జనించిన రామచంద్రమూర్తి చరిత్రమును - రామాయణమున.

ఈగ్రంథము రామపట్టాభిషేకాంతమే వినినను, అపేక్షితఫలము లభించుచున్నది. కావున నంతవఱకే చాలుననియు, భారతమున హరివంశమువలె రామాయణమున నుత్తరకాండము ఖిలమనియు, కాఁబట్టియే యోగదృష్టిచే రామచరితను వాల్మీకి సాక్షాత్కరించునపుడు అభిషేకాంతమే విశదముగ సాక్షాత్కరించెననియుఁ, గావున నంతవఱకే గ్రంథము పఠనీయమని ప్రాచీనుల యభిప్రాయమనియుఁ గొందఱయభిప్రాయముకాని యిది నిరుత్తరము కాదు. ఉత్తరకాండము పారాయణముచేయుట యాచారమునందు లేకుండుటకుఁ గారణ మది యశుభాంత మనియే. ఉత్తరకాండము పఠించువారును గలరు. అట్టివారు మరల రామజన్మోత్పత్తివఱకో సీతాకల్యాణోత్పత్తివఱకో చదివి ముగింతురు. పట్టాభిషేకానంతరము శ్రీరామునిఁ జూడవచ్చిన మునీశ్వరులలో వాల్మీకి లేఁడు. అప్పుడు జరిగిన విషయము వాల్మీకి కెట్లు తెలిసెనో అది యునుగాక భవిష్యత్తు నాసనుఁడు సూచించెను. యోగదృష్టిచే వాల్మీకి చూచినవని చెప్పఁబడిన విషయసూచికలో నదియుఁ గొంతగిలదు యోగదృష్టిగలవానికిఁ గొంతగోచరించి కొంతగోచరింపలేదనుట యెట్లొదో మాకు బోధపడలేదు. యోగదృష్టిగలవానికి దేశభేదముకాని కాలభేదముకాని లేక పరిదాపై వ్రాయఁబడిన బొమ్మవలె సర్వ మఖండముగా గోచరించును. ఎట్లన.— మిగుల నెత్తయిన పర్వతాగ్రముపై నుండువాఁడు ప్రాతఃకాలమున మనకంటె గంట రెండుగంటలకు ముందే సూర్యునిఁ జూడఁగలఁడు మనకు సూర్యుఁడస్తమించిన గంట రెండు గంటలకుఁగాని వానికి సూర్యుఁడస్తమింపఁడు. కావున మనము రాత్రి యనుకొనుకాలము వానికిఁ బగలుగానే యుండును. మనకుఁ బగటికాలము ౧౨గంటలయిన వీనికి ౧౪-౧౬ గంటలుగ నుండును. ఉత్తరధ్రువమున నుండువారికి ౬ నెలలు పగలు, ౬ నెలలు రాత్రిగదా. మనకుఁ బగలని రాత్రి యని భేదము భూమిభ్రమణంబునఁ గలుగుచున్నది మేఘమండలమున కన్నఁ బైగ బోయినవానికి దేశమంతయు నొక్కదేశముగను గాలమంతయునొక్క పగలుగనుండునుగాని నిన్నటేఁడను భేదముండదు. అదేశ మీదేశమను భేదము లేదు. అట్టులే యోగదృష్టికిఁ బ్రకృతిపదార్థము లడ్డము రాఁజాలవు. కావున సర్వ మఖండముగఁ గానవచ్చును. చూడకున్నవేమోకాని చూడఁదలఁచిన యెడల దూరదర్శనిచేఁ జూచువానికిఁ జూపుమేఁటిలోఁ గానరానివి యుండునా? కనుఁడీ = శిష్యులను సంబోధించి వాల్మీకి చెప్పుచున్నాఁడు - మీకన్నులయెదుట జరుగుచున్నట్టులు తదేకధ్యానముతో వినుఁడని భావము.

ఛందస్సు.

పద్యము కవిరాజవిరాజితము. నగణము నాఱు జగణములు వగణముగలది కవిరాజవిరాజితము. దీనికి యొకమతమున ౮-2-2 స్థానంబులందును, నొకమతమున

౧౪ వ స్థానమునమాత్రము యతి చెల్లును. ఈపద్యమున యతి రెండవపఱ్ఱు ననుసరించి వ్రాయఁబడినది. నన్నయ యిట్లు వ్రాసియున్నాఁడు.

రజనికరానన పీనపయోధర♦రాజితరాజసుతన్ విలసత్. అని—ఆరణ్య.
వినుమది సాత్యకిచచ్చుట కోర్వక♦వీరవరుండగు పార్థుఁడుసేసిన తగవయ్యె॥
—స్త్రీపర్వము ౨ ఆ.
అనవుడు నిట్లను♦ నన్నరపాలున♦ కాతఁడు మోక్షము♦ నర్థి జగజ్జనులకు॥
—స్త్రీ పర్వము ౧ ఆ.

తిక్కన రెండువిధముల వ్రాసియున్నాఁడు. అప్పకవి మొదటి పఱ్ఱును మాత్రమే చెప్పెను.

వ్యా క ర ణ ము.

సమాసము = సంగ్రహము. రామచంద్రమూర్తియొక్క చరిత్ర మనువిస్తర రూపమునకు రామచరిత్రమనునది సంగ్రహరూపము. దీనికే సమాస మనిపేరు.

సంధి–(1) రెండుశబ్దములు చేరునపుడు మొదటిదాని కడపటియచ్చు పోయి రెండవదానిలోని మొదటియచ్చాదేశ మగుట సంధి. ఇది యాంధ్రశబ్దసంధి లక్షణము. అచ్సంధి హల్సంధి లోనగు భేదములు గలవు.

తా త్ప ర్య ము.

రసవంతములైన సమాసములచేఁ బ్రకాశించునదియు, సజ్జనులచే స్తోత్రము చేయఁబడినదియు, సుకరమైన సంధులుగలదియు, సమత్వము - మాధుర్యము-అర్థ వ్యక్తి లోనగు గుణములుగలదియు నగు వాక్యములచే బద్ధమైనదియు, యోగము గూఢి లోనగువానితోఁ గూడినదియు, (పంకజము= బురదలోఁ బుట్టినది యను నర్థము యోగము. కమల మనునది యూహ్యార్థము), రావణాసురునివధము సధికరించి చెప్పఁబడినది, మనస్సునకు సుఖమిచ్చునది, పామరకవులచేఁగాక మునీశ్వరుచేఁ జెప్పఁబడినది, మంచికావ్యగుణము లను నలంకారములచే నలంకరింపఁబడినది యగు శ్రీరామచరిత్రమును శ్రద్ధతో దర్శనసమాకారమైన ధ్యానముతో వినుఁడు.

—* శి వ స్వర్గము. వాల్మీకి యోగదృష్టిచే రామచరితమంతయుఁ గనుట *—

క౦॥ అని ధర్మాత్ముఁడు వాల్మికి, ఘనధర్మయుతంబు రామ♦కథ సర్వంబున్
గనఁగ యథార్థము నాలో,చన సేయఁగ సాగె మిగుల♦ శ్రద్ధాన్వితుఁడై.౧౪౬

గ్రంథము జనుల కత్యంతాదరణీయమగుటకై తా నాప్తతముఁడ ననియు, దానిచే గ్రంథమునకు వక్తృవైలక్షణ్యము కల దనియు, నీ గ్రంథమును దాను

రచించుటకుఁ గారణము తాను లోకులు తరించుతలంపేకాని కామక్రోధాదులు గా వనియు నీమున్నగువిషయములను గవి యింతవఱకుఁ జెప్పి యిఁకను విషయ వైలక్షణ్యమును జెప్పుచున్నాఁడు.

విషయము గ్రంథమునఁ జెప్పఁబడుసంగతి. దానికి -వైలక్షణ్యము=చక్కఁగ నాలోచించి చెప్పఁబడుటయు- దుష్టామాదివిషయముగాక సంసారతరణో పాయముబోధించుటయు. విషయమట్టులుండినఁగదా లోకులా దరించి విందురు. కావున నారెంటినిఁ జెప్పఁదలఁచి యందు ముందుగ విషయము చక్కఁగ నాలో చించి యున్నదున్నట్టు చెప్పఁబడిన దని చెప్పుచున్నాఁడు. దానికై తా నాలో చించిన విధమును జెప్పుచున్నాఁడు. శ్రద్ధాన్వితుఁడై = అక్క అతోఁ గూడిన కోఁకయు, విశ్వాసము గలవాఁడై, తాను జెప్పెడుదానియందుఁ దనకే విశ్వా సము లేనివాఁడు వంచకుఁడగును గాని ఋజుబుద్ధిగాఁడు చేయఁదలఁచిన కార్య మునందుఁ బూర్ణముగ నిచ్చలేకున్న నది యడావిడిగ నుండును. కావున వాల్మీకి యం దీ రెండుదోషములు లేవని భావము. ధర్మ + ఆత్ముఁడు = ధర్మమునందు మనస్సుగలవాఁడు. కావున ధర్మయుతము = గొప్పధర్మములతోఁ గూడిన రామకథను; సర్వంబున్ = పూర్వోత్తరకథలను. కొంతయే చూచినా ఁడను సందేహమును నిది నివర్తించుచున్నది. యథార్థముగన్ = జరిగినది జరిగినట్లు. ఇట్లు చెప్పుటచే వాల్మీకి చెప్పినదానికి విరోధముగ నెవరైన నేదేని చెప్పిన దానికి కారణాంతర మే దేని గ్రహింపవలయును. యథార్థ మేకవిధముగ నుండును గాని పలువిధములఁ బరస్పరవిరుద్ధముగ నుండదు.

అని = ఈప్రకారము, ధర్మాత్ముఁడు = ధర్మమే స్వభావముగాఁ గలవాఁడు; వాల్మీకి = వాల్మికిమహర్షి, ఘనధర్మయుతంబు = గొప్పధర్మముతోఁగూడి నది. అన్నిధర్మములలో గొప్పది మోక్షధర్మమే కావున మోక్షప్రదమైనది. రామకథ సర్వంబున్ = రామునిజన్మము మొదలు నిర్యాణమువఱకుఁ గల కథను. యథార్థము = ఏ ట్లెట్లు జరిగినదో యట్లట్లు, కనఁగన్ = కన్నులారఁ జూచుటకు, శ్రద్ధాన్వితుఁడై = శ్రద్ధతోఁగూడినవాఁడై, ఆలోచన చేయ సాగెన్ = ధ్యానింపఁ బ్రారంభించెను.

తాత్పర్యము.

ధర్మవిచారమే స్వభావముగాఁగల వాల్మీకి గొప్పధర్మముతోఁ గూడిన శ్రీరామచరిత్రమును నాదినుండి యంతమువఱకు వాస్తవముగ జరిగినది జరిగి నట్లు కన్నులారఁ జూచుటకై శ్రద్ధతో నాలోచింప సాగెను.

క॥ వారిచి కరములు మోడిచి, తూరుపుకొనదర్భలపయిఁ ♦ దోరపుయోగం
బార సుఖాసీనుండై, సారమతిం గనఁగ రామ♦చంద్రునిచరితన్. ౧౮౭

ఆలోచించినవిధముఁ జెప్పుచున్నాఁడు.

వారిచి = ఆచమించి; కరములు మోడిచి = తనగురువు నారదునిఁ బ్రాచార్య బ్రహ్మను దలంచి, చేతులు ముకుళించి = అంజలిచేసి, తోరము + యోగము = గొప్పధ్యానము, సమాధి, ఆరఁ = సంపూర్ణముగ నగుటకై, సుఖాసీనుండై = స్వస్తికాసనమం దున్నవాఁ డయి. ఆసనము కుదిరినగాని ధ్యానము కుదురదు, గావున మన స్సేకాగ్రముగ నిల్చుటకై యాసనమం దున్నవాఁడై, సారమతిఁ = అచంచలమైన బ్రహ్మానుగ్రహమువలనఁ గలిగిన గొప్పబుద్ధితో. ఆసనమందుండి యచంచలచిత్తుఁడై సమాధియం దున్నవాఁడై. దీనివలన ధర్మాదాయకమైన కర్మము శుచియై నియమవంతుఁడై శ్రద్ధాభక్తి గలవాఁడై చేయవలయు నని యేర్పడుచున్నది.

శ్లో॥ ఋషయ స్సంయతాత్మానః । ఫలమూలానిలాశనాః । తపసైవ ప్రపశ్యంతి । త్రైలోక్యం సచరాచరమ్. మను ౧౧-౨3౬.

త్రికరణశుద్ధిగలవారై ఫలములు - మూలములు - గాలి యాహారముగాఁగల ఋషులు తపస్సుచేతనే చరాచరములతోఁ గూడిన మూఁడులోకములను జూతురు.

'పరిణామత్రయ సంయమా దతీతానాగతజ్ఞానమ్' పతంజలి 3-౧౬. పరిణామత్రయసంయము, మనగా ధ్యానధారణసమాధిత్రయము నేకత్ర సంయమముచేయుట. మను స్మృతియందలి సంయతాత్మాన యనుట దీనినే సూచించుచున్నది.

తా త్ప ర్య ము.

ఆచమించి తనగురువు నారదుని గురుగురువును బ్రహ్మదేవునిఁ దలఁచి నమస్కరించి తూరుపుకొనలుగాఁ ఒఱిచిన దర్భలమీఁదఁ గృష్ణాజినము దాని మీఁద వస్త్రము పఱిచి దానిపై సుఖాసనమునఁ గూర్చుండి మనోవృత్తులన్నిటిని బూర్ణముగ నియమించి యేకాగ్రచిత్తుఁడై బ్రహ్మానుగ్రహమువలనఁ గలిగిన గొప్పమనస్సుతో రామచంద్రుని చరిత్రమంతయుఁ జూచుట కారంభించెను.

ఉ॥ ఆరయ రామలక్ష్మణధ♦రాత్మజలుఁ స్వసతీసమేతుఁ డౌ
ధారణిభర్తయుం, బ్రజలు ♦ దడయు నెయ్యెడ నేది సల్పిరో
వారల యాచరిత్రములు ♦ వారలనవ్వులు వారిమాటలుఁ
వారలరాకపోకలును ♦ వారలచేష్టలు నున్నరూపునన్. ౧౮౮

ఆలోచింపఁగాఁ గలిగిన ఫలమును జెప్పుచున్నాఁడు. ధరా + ఆత్మజ = భూపుత్రి-సీతాదేవి. స్వ + సతి=తనభార్యలగు కౌసల్యాసుమిత్రాకైకేయులతో,

సమేతుఁడై = కూడినవాఁడై, ఆజి = అజమహారాజుకుమారుఁడు దశరథుఁడు; ప్రజ = జనులు; తద్దియఁ = మిక్కిలి, ఉన్నరూపునఁ = ఉన్నదున్నట్లు.

తా త్ప ర్య ము.

ఇట్లు లాలోచింపఁగా సీతారామలక్ష్మణులు - దశరథుఁడు, నతని భార్యలు కౌసల్యాసుమిత్రాకైకేయులు నగరమందలి ప్రజలు నేయేప్రదేశమం దేదేది చేసిరో యెట్లు నడచికొనిరో యెట్లు నవ్విరో వారిమాటలు వారల రాకపోకలు వారుచేసిన కార్యములు నున్నదున్నట్లు.

ఆ॥ స్త్రీతృతీయుఁ డైన ♦ శ్రీరఘురాముఁడు, సత్యసంధుఁ డగుచుఁ ♦ జలిపె నెవ్వి
కానలోన నట్టికార్యంబు లన్నియుఁ, గరతలామలకము♦గాఁగఁ గాంచె. ౧౮౯

ఇట్లు రాముఁ డయోధ్య నున్నప్పుడు జరిగినవానిని గని యతఁ డరణ్యమున నున్నప్పుడు జరిగినవాని నిఁకఁ జూచుచున్నాఁడు.

స్త్రీతృతీయుఁడు = ఆఁడుది మూఁడవదిగాఁగలవాఁడు, తక్కినయిద్దఱు రామలక్ష్మణులు, సత్యసంధుఁడు = నిజమైన ప్రతిజ్ఞగలవాఁడు, కానలోనఁ = అడవియందు, కరతల = అరచేతిలోని, ఆమలకముగాఁగ = ఉసిరికకాయవలె; కరతల + అమల + కమ్ = అఱచేతిలోని నిర్మలమైననీళ్లు అనియుఁ జెప్పుదురు. అట్లు స్పష్టముగాఁజూచె నని భావము. ఉసిరికకాయకుమాఱు రేగుకాయ చెప్పటయుఁ గలదు. కరబదర మని వాసవదత్త.

తా త్ప ర్య ము.

సీతాలక్ష్మణులతో శ్రీరామచంద్రుఁడు పితృవాక్యపరిపాలనమునకై తా నాడినమాట తప్పక యడవిలో నేయేకార్యములు చేసెనో యవన్నియు నఱచేత నుసిరికకాయను జూచినట్లు జూచెను.

ఆ॥ మఱియుఁ గోరి యోగ♦మార్గావలంబుఁ డై, నెఱిఁ దదేకనిష్ఠఁ ♦ గొఱలి కాంచి
యనఘురామకథ య♦థార్థంబుగా సర్వ, మెండుకృతి రచింప ♦ నూనె నపుడు. ౧౯౦

యోగమార్గావలంబుఁడై = యోగమార్గము నాధారముగఁ గొన్నవాఁడై; తత్ + ఏక + నిష్ఠ = ఆయొక్క విషయమునే ధ్యానముతో, సర్వము = రామ నిర్యాణాంతము వఱకు, ఊనెఁ = ప్రయత్నించెను.

తా త్ప ర్య ము.

అంతతోఁ దృప్తిపడక యోగసమాధియం దున్నవాఁడై యేకాగ్రమనస్సు తో పాపరహితమైన రాముకథనంతయు నిర్యాణమువఱకు వాస్తవముగాఁ జూచి దానినంతయు నొక్క గ్రంథముగా రచింపఁబూనఁగొనెను.

శా॥ కామార్థంబులు నించుకించుకయ గల్గ, ధర్మమోక్షంబు లు
ద్దామస్ఫూర్తిని విస్తరిల్ల, వరరత్నస్ఫారవారాశియ
ట్లామూనీశుఁడు సంఘటించె రఘురామాధీశ కావ్యంబు ము
న్నే మార్కొ సురమౌని పల్కె నటు లెం తేఁ గర్ణపేయంబుగాన్. ౧౯౧

కామ + అర్థంబులు. కామము = కోరిక = ఐహికవాంఛ. ఇది చతుర్విధ పురుషార్థములలో మూఁడవది. అర్థము = ధనము. ఇది రెండవది. ఇంచు కించుకయ=కొంచెముకొంచెమే. అర్థకామములగుటించి యేమియుఁ జెప్పకున్నవాని వలనికీడు తెలియకపోవును గావున వానిని గైకేయీ దశరథ శూర్పణఖా రావణులనెపమునఁ గొంచెముగఁదెలిపి, ధర్మమోక్షములు=మొదటిదియు నాలుగవ దియునగు పురుషార్థములు - పుణ్యకార్యములు - దానివలనఁగలుగు మోక్షము. ధర్మార్థకామమోక్షము లని వరుసగఁ జెప్పవలసి యుండఁగా వరుస తప్పించుట యేలనఁగా ధర్మము ననుసరించి యర్థకామంబు లనుభవించుట దూష్యము గాదు. కైకేయి లోనగువారి యర్థకాంక్ష శూర్పణఖా రావణుల దుష్కామము ధర్మహీనమైనవి. కావున ధర్మహీనమైన కామార్థంబులు చేటు దెచ్చునని చెప్పుటకైయవి ప్రత్యేకముగఁ జెప్పఁబడినవి. అర్థకామాసక్తి బ్రతి ఫలముగోరి చేయధర్మము మోక్షసాధనము కాఁజాలదు ఇచ్చట ధర్మము మోక్షముతోఁ జేర్చి దానికి సాధనముగాఁ బెట్టుటచే భగవద్విషయక భాగవ తనిష్కామధర్మమని గ్రహింపవలయును. ఉద్దామ = ఎక్కునగు, స్ఫూర్తిని = తెలివితో, విస్తరిల్ల = ఇందవి ప్రధానము గావున వివిధముగాఁ జెప్పఁబడిన వనిభావము. ఇట్లు చెప్పుటచే మోక్షసాధకమైన ధర్మము, అట్టిధర్మాచరణము వలనఁగలుగు మోక్షఫలము, ఈరెంటినే రామాయణము వివిధముగ బోధించునని తెలియవలయును. అట్టిసాధనమందు ఫలమందుఁ గోరికలేని వా రీగ్రంథము వలన లాభమును బొందలేరు. అర్థకాంక్షచే నధర్మమార్గమున నడచువారు గైకేయివలె తుదకు వ్యర్థపర్యవసాయులై లోకమున నపకీర్తి పాలగుటయే కాక తమ కయినవారినిఁగూడ దుఃఖముల పాలుసేయుదురు. మదన మోహితులై కన్నులుగానక స్త్రీవ్యసనాసక్తులగువారు దశరథునివలెఁ దాము చెడుదురు. ఇతరులకుఁ గష్టములు గలిగింతురు. విధవయయ్యు రాముని మోహించిన శూర్పణఖవలెను రావణువలె నధర్మకాముకులు వంశనాశముచేసి పోదురు స్వధర్మనిష్ఠులకు రామచంద్రమూర్తి వలెను, భగవద్భాగవతకైంకర్యపా తంత్ర్యపరులకు లక్ష్మణ భరత శత్రుఘ్న సుగ్రీవ హనుమ దాదులవలె, విభీషణ వలె, వారితోడ సంబంధమగువారివలెఁ బరమపదముఁ గాంతురు. ఇదియే రామావతారముఖ్యప్రయోజనము. శ్రద్ధాభక్తులతోడి రామాయణగ్రంథపఠ ఫలమునే యిచ్చును. వరరత్న = శ్రేష్ఠములగు మాణిక్యములచే; స్ఫార =

ప్రకాశించు, వారాశియట్లు = సముద్రమువలె, పాలసముద్రమందుఁ బుట్టిన విషమువంటివి కామార్థములనియు, చింతామణి లక్ష్మీ యమృతము వంటివి ధర్మమోక్షములనియు గ్రాహ్యము. సముద్రమునందలి రత్నములవలె నీకావ్యమున రసములున్నవని గ్రహింపనగు, ఏమాడ్కిఁ = ఏవిధముగ, సురమౌని = నారదుఁడు, ఎం తేని = మిక్కిలి, కర్ణపేయంబుగాఁ = చెవులతోఁ నాస్వాదించునట్లు, మిక్కిలి శ్రుతిమనోహరమగునట్లు. శబ్దమార్దవము శ్రవణరంజకము, అర్థగాంభీర్యము మనోరంజకము. వినుట కింపుగనుండిన నెట్టివారును వినఁబ్రియత్నించి పిదప గుణమెఱిఁగి బాగుపడుదురు. శ్రుతికటువుగ నుండిన లోకసామాన్యమునకు గ్రాహ్యముగాదు.

తాత్పర్యము.

కామము అర్థము గుఱించి కొంచెముగను, ధర్మము మోక్షము గుఱించి విస్తారముగను నుండునట్లు రత్నములతోఁగూడిన సముద్రమో యనఁ బూర్వము తనకు నారదుఁ డెల్లపదేశించెనో యాప్రకారము గురుబోధ నతిక్రమింపక యంతకు మించియుండునట్లు వినుటకు మిక్కిలి నింపుగా నుండునట్లు శ్రీరామచరిత్ర రచించెను.

ఉ॥ రామునిపుట్టు, వాతనిపరాక్రమముఁ, సకలానుకూలతఁ
భూమిజనప్రియత్వమును, భూరితితిక్షయు, సౌమ్యసత్యసం
ధామహిమంబు, గాధిజకథాకథనంబు, ధనుఃప్రభంగముఁ
భూమిసుతావివాహమహముఁ, జమదగ్నిజుతోఁ వివాదమున్. ౧౯

ఇఁక రామాయణమున విషయసూచిక చెప్పఁబడుచున్నది.

పుట్టువు = పుట్టుక, ఆతని పరాక్రమము = తాటకావధ మున్నగువాని కనుకూలమగు శ్రీరాముని బలము, సకల + అనుకూలతఁ = అందఱయందు నొక్కవిధమయిన యనుకూలభావము, ప్రియత్వము = ప్రేమాస్పదుఁ డగుట, భూరితితిక్ష = అపరాధములను గష్టములను మిక్కిలి సహించుట, సౌమ్య = మంచితనమయొక్కయు (ఉగ్రత లేకుండుట), భావప్రధాననిర్దేశము. సత్యసంధా = నిజమైన ప్రతిజ్ఞయొక్కయు, మహిమము = ప్రభావము, గాధిజ కథాకథనంబు = (1) విశ్వామిత్రుఁ డితరకథలఁ జెప్పుటయు (2) విశ్వామిత్రుని యొక్కకథను శతానందుఁడు రామునకుఁ జెప్పుటయు. దీనికిఁగారణ మహల్యా శాపమోక్షణమే కావున నదియు సూచితము. ధనుఃప్రభంగము = జనకునింట శివునివిల్లు విఱుచుటయు; వివాహమహము = సీతాకల్యాణోత్సవము, జమదగ్నిజుతోఁ = పరశురామునితోఁ, వివాదము,

తా త్ప ర్య ము.

శ్రీరాములజననము, బాల్యమందే తాటక సుబాహుఁడు లోనగు రాక్షసుల వధించుటయందుఁ గనఁబఱిచిన పరాక్రమము, సమస్తప్రజలం దాయనకు నాయనయందు సమస్తప్రజలకుఁ గల యనుకూలభావము, సమస్త జనులయం దాయనకుఁగల ప్రీతి, మిగుల నోర్పు, సత్యవాదిత్వము, విశ్వామిత్రుఁడు కథలు చెప్పుట, శివునివిల్లు విఱుచుట,సీతాకల్యాణము, పరశురామునితో వివాదము.

ఉ॥ రామగుణోత్కరంబు, యువరాజుగ నొసభిషేకయత్నముల్,
గామున కైక పల్కుబడి, కాంక్షిత, మాయభిషేకవిఘ్నముల్,
రామవివాసనంబును, ధరాపతి శోకముచేత నీల్గుటల్,
భూమిజనార్తి, తజ్జనుల భూమిసుతాపతి వీడి పోవుట. ౧౮-3

ఇఁక నయోధ్యాకాండమందలి విషయసూచన. రామగుణ + ఉత్కరంబు= శ్రీరాముల గుణాతిశయవర్ణనము, కామున = ధనమునం దాశగలది, సంభోగేచ్ఛగలది కాముకి, పల్కుబడి = మాటలవిధము, కాంక్షితంబు = కోరిక, వివాసనము = అడవికిఁ బంపుట, ఈల్గుట = చచ్చుట, ఆర్తి = దుఃఖము, భూమిసుతాపతి = రామచంద్రమూర్తి, వీడిపోవుటల్ = వంచనచేసి వదలి పోవుట.

తా త్ప ర్య ము.

శ్రీరాముల సుగుణసంపత్తి యౌవరాజ్యమునఁ బట్టముఁ గట్ట దశరథుఁడు చేసినయత్నము, ధనకాముకయైన కైక పలికినవిధము, యామెకోరిక పట్టాభిషేకవిఘ్నము, రామచంద్రమూర్తి యరణ్యమునకుఁ బ్రయాణమగుట, గశరథుఁడు దుఃఖముచేఁ జచ్చుట, పౌరులు దుఃఖించుట, వారిని వదలి రాముఁడు పోవుట.

చం॥ సారది గుహాభిభాషణము, సూతనివర్తన, మభ్రవాహినీ
తరణము, వాజధారిమునిదర్శన, మావలఁ జిత్రకూటభూ
ధరవరదర్శనంబు, దశధామనిమిత్తము, వాస్తుకర్మముల్,
భరతుసమాగమంబును, గృహపామతి నాతని నాదరించుటల్. ౧౯-౪

సారది = కథాక్రమముగా, గుహ + అభిభాషణము = గుహునితో మాటలాడుట, సూతనివర్తనము = సుమంత్రుఁ డయోధ్యకు మరలిపొమ్మనుట, అభ్రవాహినీతరణము = గంగను దాఁటుట, వాజధారిముని = భరద్వాజమహర్షి భూధరవర = పర్వతశ్రేష్ఠముయొక్క, దశధామనిమిత్తము = ఆకుటింటి కొఱకు, పర్ణశాలకొఱకు,వాస్తుకర్మము=వాస్తుపురుష పూజ-గృహప్రవేశమున

సూచించును, సమాగమము = చేరుట; కృపామతిన్ = దయతోఁగూడిన మనస్సుతో, ఆతనిన్ = భరతుని, ఆదరించుటల్ = రాముఁడు పాదుకల నిచ్చి ప్రేమించుటయు.

తాత్పర్యము.

ఆవల వరుసగా గుహునితో మాటలాడుట,సుమంత్రుని మరల నయోధ్యకుఁ బొమ్మనుట, గంగను దాఁటుట, భరద్వాజదర్శనము,చిత్రకూట పర్వతదర్శనము, నందుఁ బర్ణశాల నిర్మించుకొని ప్రవేశించుట, భరతునిరాక, యతని నాదరించుట.

చం॥ జనకునకున్ నివాపము లొసంగుటయున్, మఱి పాదుకాభిషే
చనమును లోనుగాభరతుఁచర్యయు, రాముఁడు దండకాట వీం
జనుట, విరాధుమారణము, సంయములన్ శరభంగునిన్ సుతీ
క్ష్ణునిఁ గను, టంత సీత కనసూయ యొసంగుట యంగరాగముల్. ౧౯॥

నివాపములొసంగుట = తర్పణముచేయుట, పాదుకాభిషేచనము = పాదుకలను రాజుగా సింహాసనమున నుంచి యభిషేకించుట లోనుగా, భరతుచర్య అయోధ్యాపరిత్యాగము - నందిగ్రామవాసము- జటాధారణము లొనైనవి. హరణము = చంపుట - ఇచ్చటినుండి అరణ్యకాండకథ. సంయములన్ = ఋషులను, అనసూయ = అత్రిభార్య, అంగరాగముల్ = గంధము మొదలగు లేపనద్రవ్యములు, అనసూయ సీత కంగరాగము లిచ్చుట విరాధవధకుఁ బూర్వమే జరిగినది. ఇచ్చట రామాయణకథను సంక్షేపముగాఁ జెప్పుట యుద్దేశముగాని క్రమ మపేక్షితముగాదు.

తాత్పర్యము.

దశరథునకు నీళ్ళు విడుచుట, పాదుకాభిషేకము, నందిగ్రామవాసము మొదలైన భరతచర్య, రామచంద్రమూర్తి చిత్రకూటము విడిచి దండకాటవిచేరుట, విరాధునిఁ జంపుట, శరభంగుని సుతీక్ష్ణుని జూచుట, అనసూయ సీతాదేవి కంగరాగము లిచ్చుట.

కం॥ ఘటసంభవదర్శనమును, జటాయుసంభాషణంబుఁ జని పంచవటీ
తటమునకున్ శూర్పణఖన్, ఘటితవికారాపఘనఁగఁగావించుటయున్. ౧౯౬

ఘటసంభవ = కుండయందుఁబుట్టిన యగస్త్యునియొక్క. తటము = స్థలము; ఘటితవికార= చేయఁబడిన విరూపముగల; అపఘన = అవయవముగలది.

తా త్ప ర్య ము.

అగస్త్యదర్శనము - జటాయువుతో మాటలాడుట - పంచవటిచేరి యందు వసించుట - శూర్పణఖ ముక్కుచెవులు గోయుట.

ఉ॥ ఏచి ఖరత్రిశీర్షులు జయించుట, రావణనిర్గమంబు, మా
రీచవధంబు, సీతను హరించుటయున్, రఘురాముశోకమున్
నీచు సురారి గృధ్రపతి ♦ నిల్చగ జేసి, గబంధదర్శనం
బాచతురాత్మ యై శ్రమణి♦యాశ్రమమున్, హనుమంతుఁ జూచుటల్.౧౯

ఏచి = పరాక్రమించి, ఖరత్రిశీర్షులను = ఖరదూషణాది పదునాల్గువేల రాక్షసులను, నిర్గమంబు = లంకవిడిచి బయలుదేఱుట, సుర + అరి = దేవ విరోధి యగు రావణుఁడు, గృధ్రపతిన్ = జటాయువును, చేత = చేయుట, చతుర + ఆత్మ = మంచి మనస్సుగల, అశ్రమము = పొందుట, నీచు = నీచుఁడైన. నీచుఁడు గా. నీచు సు - వ్యా తత్సమ సూ. ౧౯.

తా త్ప ర్య ము.

దానికి సహాయులై వచ్చిన ఖర దూషణ త్రిశీర్షు లనువారిని సేనలతోడ వధించుట, సీతాదేవి నపహరించి రావణుఁడు బయలుదేఱుట, రామచంద్ర మూర్తి మాయామృగమై వచ్చిన మారీచుని జంపుట, రావణుఁడు సీతాదేవిని దొంగిలించుకొని పోవుట, రామచంద్రమూర్తి విలాపము, రావణుఁడు సీతా దేవికి సహాయపడవచ్చిన జటాయువును జంపుట, కబంధునిఁ జూచుట, గురు శుశ్రూషయందు నేర్పుగలశబరినిఁజూచుట, హనుమంతునిఁజూచి సంభాషించుట.

౨౦॥ ఋశ్యమూకంబునకు నేగి♦యినసుతునకు, సఖ్యకముఁజూపి సెయ్యంబు♦నెమ్మిఁజేసి
వాలిసుగ్రీవులనిసేయ♦వాలిఁ గూల, ద్రుంచి సుగ్రీవు రాజుఁ గా♦వించుటయును.
౧౯౨

సెయ్యము = స్నేహము, నెమ్మి = ప్రేమతో, అని = యుద్ధము, కూల = బాణముతో, ఇనసుతునకు = సూర్యుని పుత్రుఁడైన సుగ్రీవునకు.

తా త్ప ర్య ము.

హనుమంతునితోడ ఋశ్యమూకము చేరి సూర్యపుత్రుఁడైన సుగ్రీవునితో స్నేహముచేసి యతనికి సఖ్యకము పుట్టించి వాలి సుగ్రీవులు యుద్ధముసేయు సమయమున వాలి నొక్కబాణముతోఁ జంపి సుగ్రీవుని వానరరాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిఁ జేయుటయు.

క॥ తారార్తియు సమయము వ,ర్షారాత్రి నివాసనంబు ♦ రఘుపతి కనలున్
వైరోచని కపిసేనా,వారముఁ గూర్చుటయు దిశలఁ ♦ బంచుట కపులన్. 17

తారా + ఆర్తియు = తారయేడ్చుటయు; సమయము = వానకాలము గడచినపిమ్మట సీతనువెదకు ప్రయత్నములు చేయవలసినట్లు రామ సుగ్రీవులు చేసికొన్న సంకేతము, వర్షా = వానకాలముయొక్క, రాత్రి = అనఁగా రేయి యుఁబగలని యర్థము త్రిరాత్రము - దశరాత్రము. అన్నప్పుడు రేయిపగలు కలిసిన దిన మనియేకదా యర్థము. నివాసనంబు = రాముఁడు పర్వతగుహలో నుండుట; కనలు = సుగ్రీవుపైఁ గోపము, వైరోచని = సూర్యపుత్రుఁడగు సుగ్రీవుఁడు, వారము = సమూహము.

తాత్పర్యము.

మరణించిన వాలికై తారయేడ్చుటయు, వానకాలము గడవఁగానే సీతను వెదకి వానరులఁ బంపెదనని సుగ్రీవుఁడు చెప్పిన సంకేతము, వానకాలమందు గుహలో నుండుటయు, సుగ్రీవుఁడు సమయముతప్పి వర్తించెనని రామచంద్రమూర్తి కోపించుట, సుగ్రీవుఁడు సేనలఁగూర్చుట, వానరులను సీతాదేవిని వెదకిరండని నాలుగుదిక్కులకుఁ బంపుట.

ఉ॥ భూమి నివేదనంబు క్రమ♦ముక్, మణిముద్రిక యీవియుక్, గుహా
ధీమహితుల్గపీశ్వరులు ♦ దేఁకువఁ జొచ్చుట, చూవఁ గోరుచుక్
భూమి శయించుటల్, నికట♦భూమి జటాయుసహోదరుండు శా
ఖామృగపాళిఁ జూచుట, నఁగింబుధి వెక్కుట, యబ్ధి దాఁటుటన్. 200

భూమి నివేదనంబు = ద్వీపములు సముద్రము మొదలగు భూమిభాగములను సుగ్రీవుఁడు వానరులకుఁ దెలుపుటయొక్క, మణిముద్రిక = రత్నపుటుంగరము, ఈవియుక్ = రామచంద్రమూర్తి హనుమంతున శిక్షటయు, ధీమహితుల్ = పంచిబుద్ధిచే గొప్పవారు, గుహాం = స్వయంప్రభయుండు గుహను, తేఁకువన్ = ధైర్యముతో, చొచ్చుట = ప్రవేశించుట, జటాయు సహోదరుండు = సంపాతి, శాఖామృగపాళిన్ = వానరులగుంపున, నగంబుల = మహేంద్రపర్వతంబున, వెక్కుట = ఎక్కుట, అబ్ధిన్ = సముద్రమును దాఁటుట యను భావము, అబ్ధిన్ = సముద్రమును.

తాత్పర్యము.

వానివానికి పోవుదిక్కులందుఁగల నదులను పర్వతములను పట్టణములను వనములను సుగ్రీవుఁడు చెప్పుట, దక్షిణపుదిక్కు వెదకిరాఁబోవు నాంజనేయునకు రామచంద్రమూర్తి తనముద్రిక నిచ్చుట, ఆంజనేయాదులు స్వయంప్రభాగుహలోఁ

తా త్ప ర్య ము.

సీతాదేవి యిచ్చినమణి నిచ్చుటయును, రామచంద్రమూర్తి సేనలతో సముద్రముదాఁట యత్నించుట, నలుఁడు సేతువుగట్టుట, అంతట సముద్రము దాఁటి లంకఁ జేరుట.

కం॥ హితత విభీషణుశరణా,గతి రక్షోవధవిధంబు♦నఁగనం ఒనిలో
నతికాయుఁగుంభకర్ణుని, నతివిక్రము నింద్రజిత్ప్ర♦నడఁగించుటయున్. —౩౦—

హితతర్క = మేలిబుద్ధి, విభీషణశరణాగతి = విభీషణుఁడు రామచంద్రమూర్తి శరణు చొచ్చుట, రక్షః + వధ + విధంబు = రాక్షస్త్రీ మొదలగు రాక్షసులఁ జంపుప పాయముచెయ్యుట, కథనంబు=చెప్పుటయుగా, అనిలోక్ = యుద్ధసుసంచు, అతికాయ్ = పెద్ద దేహముకలవానిని, అతివిక్రమ్ = మిక్కిలిబలము గల వానిని, అడఁగించుటయ్ = చంపుటయు

తా త్ప ర్య ము.

మంచిబుద్ధితో విభీషణుఁడు శ్రీరామచంద్రమూర్తి శరణుచొచ్చుట, విభీషణుఁడు రాక్షసుల జంపుప పాయము చెప్పుట, యుద్ధసుంచు రామచంద్రమూర్తి మిక్కిలి పెద్ద దేహముగల కుంభకర్ణుని, నింద్రజిత్తు జంపుట

కం॥ రావణవధయును భూజా,తావాప్తియు నరిపురంబు♦నందున యభిషే
కావాప్తి విభీషణునకు, నానలఁ బుష్పకమునందు ♦ నధిరోహణమున్. —౩౨

అరిపురంబునంగ = శత్రునగరమునందే, దీనిచే రామచంద్రమూర్తిపరాక్రమము మిక్కిలి యధిక మని తోఁచుఁ. భూజా తా + అవాప్తి = సీతను బొందుటయు, అధిరోహణము = ఎక్కుట.

తా త్ప ర్య ము.

రావణవధ - సీతను గ్రహించుట - శత్రుపట్టనమందే విభీషణునికఁ బట్టాభిషేకము చేయుట - యావలఁ బుష్పకవిమాన మెక్కుట.

కం॥ అంద అయోధ్యాపురమున,కుం దరలుట భరతుఁ గూడి♦కొనుటయు, నతుల
నందంబుగఁ గౌసల్యా,నందనుఁ డభిషేకమహము♦న స్వఅలుటయున్. —౩౩—

అందఱు = సీతారామలక్ష్మణులును, భార్యలతోడ రాక్షసవానరులును, తరలుట = ప్రయాణమగుట, అతుల + ఆనందంబుగ = సాటిలేని సంతోషము కలుగునట్లు, అభిషేక మహమున = అభిషేక మను నుత్సవముచేత, వఱలుట = ప్రకాశించుట, విభీషణుఁడు స్త్రీలతో నయోధ్యకుఁ బోయినట్లు వాల్మీకి స్పష్టముగఁ జెప్పలేదు. ముఖమెఱుఁగని తారారుమాది వానరకాంతలనెల్లఁ బిలుచు

కొనిపోవఁగోరిన సీతాదేవి తన కష్టదశయందుఁ దన్నెంతో యాదరించిన విభీషణు భార్యాపుత్రికల నేల పిలుచుకొనిపోవఁ గోరలేదు? ఆమె యంతటి కృతఘ్నురాలా? కాదు. రావణాంతఃపురస్త్రీలందఱు విధవలై మూలఁబడిరి. దుఃఖమున మునిఁగియున్న వీరినెల్ల విచారింపవలసినవా రీ యిరువురే. ఇంట దుఃఖించు తోడికోడండ్రను - గోడండ్రను నెల్లర వగలి స్త్రీలు వేఱుక చూడఁ బోవ నెట్లుసాధ్యపడును? కావున సరమాదులు పోరైరి

తాత్పర్యము

అంత అయోధ్యపురమునకుఁ బ్రయాణమగుట, నందిగ్రామమందు భరతుని తోఁ గలియుట, మిక్కిలిసంతోషముతో శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషేకముఁ గైకొనుట.

తే॥ సర్వసైన్యవిసర్జన♦చరిత మవని, భావివృత్తంబు శ్రీరామ♦భద్రకృతము
నించుకవుదాని వాల్మీ♦కిబుధివరుండు, కావ్యమునఁ గైకొను త్తర♦కాండమగను.

—౩౦౯

ఇక నుత్తరకాండకథ చెప్పఁబడును.

సర్వసైన్య = వానర రాక్షస సేనలనేగాక, రామచంద్రమూర్తిసహాయముపోవ భరతుఁడు గూర్చిన రాజసేనలయొక్క, విసర్జనచరితము = గౌరవించి వారివారి యూళ్లకుఁ బంపినకథ, ఇది సీతాపరిత్యాగమువఱకుఁగల చరితకు సూచకము. ఇంతవఱకు నుత్తరభాగ మందురు. శ్రీరామభద్రకృతము = మంగళకరుఁడైన శ్రీరామునిచే జేయఁబడినదానిని, ఇంచుక + అవుదానిన్ = కొంచెమైనదానిని, భావివృత్తంబును = జరుగఁగల చరిత్రము, బ్రాహ్మణపుత్రుని బ్రదికించుట, అశ్వమేధయాగము లోనైనవి, ఉత్తరకాండమునను = ఉత్తరకాండ మనుపేరి, కావ్యమునన్ = రామాయణమందు, ఇంచుక = కథయందుఁ గొంచె మని భావము. పట్టాభిషేకమువఱకు జరిగినకథ గొప్పది. ఆవల జరిగినది కొంచెము.

శ్రీరామచంద్రమూర్తికి రామచంద్రుఁడనియు రామభద్రుఁడనియు నామములుగలవు. ఈ పేర్లు రామాయణమున లేవుగాని యుపనిషత్తులందుఁ గలవు. రామచంద్రశబ్దార్థ మిదివఱకే వ్రాయఁబడెను. ఇక భద్రార్థము విచారింతము. 'భద్రశబ్దేనదేవస్య నిత్యనిర్దోష తోచ్యతే'—అహిర్బుధ్న్యసంహిత. (౪౯ వ శ్లో. ౫౭ అధ్యా.) అనఁగా భద్రశబ్దము భగవంతుని నిత్యనిర్దోషత్వము తెలుపుచున్నదని యర్థము. కావున నిత్యనిర్దోషత్వముచే నభిరాముఁడగువాఁడు రామభద్రుఁడు 'భాం దధాతిరవౌ, భద్రాం, భావం ద్రవయతే సతామ్ భవంద్రాయతే ఘోరం, సంసారం తాపసంతతిమ్॥' మంగళకరమైన కాంతిని సూర్యుని

యందుఁ గలిగించువాఁడును, సజ్జనుల భావమును గరఁగించువాఁడును, ఘోరమైన సంసారమును దాపత్రయములను బరునెత్తునట్లు చేయువాఁడును నగువాఁడు భద్రుఁడు. పరబ్రహ్మము. అంతకంటె నభిరాముఁడు-రామభద్రుఁడు"సఉశ్రేయాఁ భవతి జాయమాన"యని పరత్వదిశకంటె నవతారవిశ శ్రేష్ఠమని కదా శ్రుతి చెప్పుచున్నది. 'శుభమంగళయో ర్భద్రం స్యాద్దివ్యశ్రేష్ఠయో స్త్రిషు॥' (నానా. ర) భద్ర శబ్దమునకు శ్రేష్ఠుఁడని యర్థము రామభద్రుఁడనఁగా రాము లందుశ్రేష్ఠుఁడు. పరశురామ బలరాములకంటె శ్రీరాముఁడు శ్రేష్ఠుఁడని భావము.

తా త్ప ర్య ము.

సేనలనన్నిటిని వారివారి స్థానములకుఁ బంపుట లోసగు జనకుఁబోవు కథను శ్రీరామచంద్రమూర్తిచరిత్రమును గొంచెమైన దాని వాల్మీకి కావ్యమున నుత్తరకాండముగఁ బలికెను.

౨ సర్గము. ప్రబంధవైలక్షణ్యకథనము

సీ॥ భువనావనార్థంబు ♦ భూమిఁ జన్మించి, స్వాత్తరాభ్యం డయి ♦ స్వపర రామఁ డోముచు నుండ లో♦కోపకారంబుగ, భగవంతుఁ డగుబుషి ♦ వాల్మీకుండు శ్రీరాముచరితంబు ♦ చిత్రపదంబుల, నెలయ సర్వదిన ♦వేలు శ్లోక సంఖ్యయు, వానిని ♦ సర్గముల్ గాఁగను, పూర్వరామాయణ♦మునను నీఁటు తే॥ లేను, కాండంబులాఱుగ♦ఁ జనుమొఱ, వెండియుఁ ఒక్కఁ డపరి♦కాండమొండు పావనంబైనరఘురాము♦ భవికథను, సోద్గంబుగ నెన్ని♦సోద్గమిగ

౧౧౦

ముందటి ప్రకరణమున విషయ వైలక్షణ్యము తెలుపఁబడెను. ఈ ప్రకరణమునఁ బ్రబంధవైలక్షణ్యమునఁ దెలుపుచున్నాఁడు. పరమార్థుఁడగు కవి రచించుటయు, గీర్తిమంతుఁడగు నాయకుఁడు ప్రతినాయకుఁడగు వఁడుటయు, మహాత్ములు దాని నంగీకరించుటయుఁ గథానాయకుఁడే పని స్లాఘించుటయు మొదలగునవిగల గ్రంథమునకుఁ బ్రబంధ మనుఁ బేరు గలుగును. ఇప్పు డీపద్యమున నిగ్రంథము వర్ణింపఁబడిన వానియుఁ బ్రబంధశ్రోతృఁడగు నాయకుని స్తుతి పాదించునది యనియుఁ జెప్పుచున్నాఁడు.

రాముఁడు = సమస్తసద్గుణములచే నభిరాముఁడు, ఇట్టిగుణములచే లోకులానందింపఁ జేయువాఁడుగాన యాయన చరిత్రమైన యిది లోకులకు మిక్కిలి యాదరణీయమైనదనిభావము."ఉపశ్లోకీకృతస్యమాహాత్మ్యాదుజ్జ్వలాఁ కావ్యసంపద' యని వామనవాక్యము. భువన + అవన + అర్థము = లోకమును సంరక్షించు

కొఱకు, భూమిపై = భూలోకమున, జన్మించి = పుట్టి, దీనివలన దేవతలు ఆదరించిన బెట్టని భూమిమీఁద దేవాదిదేవుఁడుస్వేచ్ఛగలోకుల సంరక్షించుటకై మే యంతటి కర్మబద్ధుఁడైకాదని భావము ప్రాప్తరాజ్యుఁడు=అంగీకరించినరాజ్యమ నాలఁబడిరి. ఓముచ్ = రక్షించుచున్, భగవంతుఁడు - బ్రహ్మాయనుగ్రహమున దిన్నగ. ఇంట గలవాఁడు, ఋషి = వాక్యరచనయందు నేర్పరి 'నా నృషిఃకురుతే కా ఁ దూడఁ ఋషియంశము లేనివాఁడు కావ్యము చేయఁజాలఁడు, చిత్రపదములన్ = చి ర్యకరములగు పదముల చేరికచేత, దీనిచేఁ గావ్యమున కాశ్రయమిరీతి యిందుఁ గలదని యేర్పడెను. 'రీతి రాత్మా కావ్యస్య, విశిష్టపదరచనారీతి., సమగ్రై రోజ ప్రసాదప్రభృతిభిర్గుణైరుదితా వైదర్భీనామరీతి యనివామనవాక్యము (2) చిత్ర = విచిత్రములగు శబ్దాలంకారములయు అర్థాలంకారములయు, పద ములన్ = స్థానములగు వాక్యములతో, అట్టి యలంకారముగల వాక్యముచేత, వెలయన్ = ప్రకాశించునట్లు, శ్రీరామచరితంబు = ఇట్టి మహాపురుష చరిత్రం బు కావున విజ్ఞానాదులగు ననేకలాభంబు లిందుఁ గల నని భావము. 'ప్రాప్త రాజ్యుఁడయి రామచంద్రమూర్తి ప్రజల నోముచుండఁగ' ననిచెప్పుటచే రామ చంద్రమూర్తి రాజ్యము చేయుచుండు కాలమునందు సీతాదేవి తన యూళ్ళో మిము చేరినతరువాత వాల్మీకిరామాయణము రచియించెనని యేర్పడుచున్నది. దీనివలన రామచంద్రమూర్తి యవతరించుటకు ముందే వాల్మీకి రామాయణ మును రచియించె ననుఁ వాదము ఖండితము. ఇఁక వాల్మీకిరామాయణమునఁ గల శ్లోక, సర్గ, కాండ సంఖ్యలను దెలుపుచున్నాఁడు. ఇట్లు చెప్పనియెడల వలసి నవారు వలసినన్ని శ్లోకములను జేర్చుటకదా. ఇట్లు చెప్పుటవలన భారతాదుల వలెఁ బెద్దదియుఁగాక మిక్కిలి సంక్షేపమునుగాక యుండుట తెలిసి మిక్కిలి ప్రేమతోఁ బఠింతురు. ఇన్నిబందుకట్లు చేసియుంచినను బ్రక్షిప్తములు నధిక పాఠములు చేరియున్నవి

శ్లోకసంఖ్య — సంస్కృతపద్యములలెక్క, ఎనిమిది = ఎనిమిదినాలుగువేలింటిని సర్గములుగాఁగ, పూర్వరామాయణమున = రామపట్టాభిషేకాంత రామా యణమందు, నూఱులు + ఏను = ఏనూఱు, కాండములు + ఆఱుగ, ఏనూఱు సర్గములని భావము, గ = అందము. నెండియును = మఱియును, మీఁదఁ జెప్పినదిగాక, పదపడి = పట్టుట, పావనంబైన = పరిశుద్ధమగు, భావికథను = అశ్వమేధము, బ్రాహ్మణపుత్ర బ్రతికించుట మున్నగు చరిత్రను, శ్రీరాముఁ డశ్వమేధమును జేయుటకుముందు సీతను వదలినతరువాతి నీగ్రంథము రచించి నట్లు ఇతరకథలను భావికథ లనుటచేఁ దెలియనగు. భావికథ లగుంచెమగుట చేతనే 'ఇంచుక' యని ఆర్ధ పద్యమునఁ జెప్పెను. సోత్తరంబుగన్ = రామా భిషేకము మొదలు సీతాపరిత్యాగమువఱకుఁగల కథతోఁ గూడునట్లు;

ఒండుకావ్యము = ఉత్తరకాండమను మఱియొకకాండము. తక్కిన కాండములవలె గూఢముగఁగాక యీకాండమున రామచంద్రమూర్తి పరదేవతయనుట మిగుల స్పష్టముగ సనేకస్థలములఁ దెప్పఁబడినది. కాపున దీని కుత్తరకాండమనిపేరు. ఉత్తరకాండము = తక్కిన యన్నికాండములకంటె శ్రేష్ఠమైనది. కోసలవాసుల కంటఱకు భగవత్సాలోక్య మీకాండమునఁగదా చెప్పఁబడినది.

కాండములు	సర్గములు.	శ్లోకములు.
బాలకాండము	౭౭	౨, ౭౫౬
అయోధ్యాకాండము	౧౧౮	౬,౬౧౫
అరణ్యకాండము	౭౫	౨,౨౯ ౨
కిష్కింధాకాండము	౬౭	౩,౬౩౨
సుందరకాండము	౬౮	3,౦౦౬
యుద్ధకాండము	౧౩౧	౫,౯౯౦
ఉత్తరకాండము	౧౧౦	3, ౩౩౪
	౬౪౭	౨౪,౩౫3

సంస్కృతరామాయణమున సర్గములయు శ్లోకములయు సంఖ్య యిప్పుడీ ప్రకారమున్నవి. ఏనూఱుసర్గలు పూర్వరామాయణమని యెంచినయెడల 32 సర్గములును, సమిష్టిపై ౨౫3 శ్లోకము లధికముగుచున్నవి. దీనికఁ గారణము.

(౧) అనేకవేల సంవత్సరములనాఁడు రచింపఁబడిన యీ గ్రంథమును వెనుక వ్రాసినవారి వ్రాతదోషమో.

(౨) తొలుతి సంకల్ప మాప్రకారముండినను ఆశువుగాఁ జెప్పునప్పుడు హెచ్చై యుండవచ్చునుగదా.

(3) ౨౪౦౦౦ అనునది అధమపక్షమని సూచించుటకేకాని గ్రంథపరిమితి యిదమిత్థమ్మని నిర్ణయించుటకుఁ గాదు.

(౪) ఈవలివారు శ్లోకము లేవైనఁ జేర్చియుండవచ్చును.

(౫) ౭౧ మహాయనములు = ౧ మన్వంతరము

౧౪ మన్వంతరములు = ౧ బ్రహ్మ పగలు - కల్పము.

౧౦౦౦ మహాయుగములు = కల్పము.

కాఁగా, ౧౦౦౦ మహాయుగములను బదునాలుగింట విభజింపఁగా ౭౧ $\frac{3}{7}$ మహాయుగము లొక మన్వంతర మగుచున్నది. $\frac{3}{7}$ మహాయుగమనఁగా ౧౮౫౧౪ సంవత్సరము లెక్కువగుచున్నది. అయినను, 'మన్వంతరంతు దివ్యానాం, యగానా మేకస ప్తతిః' యని చిల్లర త్రోచివైచి ౭౧ మహాయుగములే లెక్కకుఁ దీసికొనఁబడినవి. చతుర్యుగ సహస్రాణి బ్రహ్మణోదినముచ్యతే' యనియుఁ గలదు. గంట యెంతయని యడిగినప్పుడు ఐదునిమిషము లెక్కువై యున్నను నొకటిన్నర రెండున్నర యని చెప్పినట్లు స్థూలదృష్టిని పెద్దసంఖ్య చెప్పినప్పుడు దానిపైనుండు చిల్లరసంఖ్య గణింపఁబడదు. అట్లే యిక్కడ పెద్ద సంఖ్య చెప్పఁబడినదనియు చిల్లరిసంఖ్య చెప్పఁడలేదనియు నెంచవచ్చును. ఈశ్లోకము ప్రక్షిప్తమని కితకుని యభిప్రాయము. తక్కినవ్యాఖ్యాత లందఱును దదభిప్రాయమును నిరసించిరి. కావున నా విషయమైన చర్చ యనావశ్యకము.

బొంబాయి (ముంబాయి)లో ముద్రింపఁబడిన రామాయణమందు

కాండముపేరు.	సర్గ సంఖ్య.	శ్లోకసంఖ్య.
ఆదికాండము	౬౪	౨౪౫౦
అయోధ్యకాండము	౯౦	౪౧౭౦
అరణ్యకాండము	౧౧౪	౪౧౫౦
కిష్కింధాకాండము	౬౪	౨౦ ౭౫
సుందరకాండము	౪౩	౨౦౪౫
యుద్ధకాండము	౧౦౫	౪౫౦౦
ఉత్తరకాండము	౯౦	౩౬౬౦
అభ్యుదయికం సభవిష్యం సహోత్తరం	౫౬౦	౨౪౦౦౦

ఈప్రకారమున్నది.

తాత్పర్యము.

లోకరక్షణకొఱకై భూమిమీఁద శ్రీరామచంద్రమూర్తి యవతరించి ప్రజాపాలనము చేయుచుండు కాలమున భగవంతుఁడగు వాల్మీకిమహర్షి లోకోపకారముగఁ బవిత్రమైన పదములచే నిరువదినాలుగువేల శ్లోకము లుండునట్లును పూర్వరామాయణమున నాఱుకాండములలో ౫౦౦ సర్గము లుండునట్లును, నామీఁద శ్రీరాముల పట్టాభిషేకానంతరము గ్రంథమును గుశలవులు ప్రక

టించువఱకు జరిగినకథను వియోగానంతరము జరిగిన భవిష్యత్కథను నుత్తర కాండముగ రచించెను.

కం. వ్యాపింపఁ జేయ జగమున, నోపిక వాగ్వశముగాఁగ ♦ నొనరింపఁగ మేల్
నైపుణి గలుగుసమర్థుఁడు, ప్రాపించునె దీని కనుచు ♦ భావించె మదిన్. ౩౧౧

ఇఁక నీకావ్యము మహాజను లంగీకరించినది యని యనతారికఁ జెప్పు చున్నాఁడు.

వ్యాపింపఁజేయఁ = లోకము నందఱకుఁ దెలియునట్లు చేయుటకు, వాక్ + వశముగాఁగఁ = కంఠపారముగా, మేల్ నైపుణి = మంచి నేర్పు, ప్రాపించునె = కలుగునా ?

తా త్ప ర్య ము.

ఇట్లు గ్రంథము రచించి దీనిని లోకమున వ్యాపింపఁజేయుటకు నోపికతో దీనినంతయు ముఖస్థముగఁ జేయఁజ లినశ క్తిపుంతుఁడు కలుగునాయని యూహో చించెను.

కం॥ ఘనముగఁ జింతింపఁగ నిటు, మునిపుంగవుఁ డతనిపాద♦ములఁ జాగిలిపా టున మునివేషులు బాలకు, లనుపమధీరతులు మ్రొక్కి♦రధికపుభక్తిన్. ౩౧౨

ఘనముగఁ = దృఢముగ, అనుపమధీరతులు-సాటిలేని బుద్ధితో సంశోధిం చువారు, బాలకులు = గ్రహించుటయందును దానిని జ్ఞప్తియందుంచుకొనుట యందును సామర్థ్యముగలవారు (కుశలవులు), మునివేషులు = మునులవేషము కలవారు. కావున నుపదేశార్హులు. చాఁగిలిపాటున = దండాకారమున సాష్టాం గముగ.

శత్రుఘ్నుఁడు లవణాసురుని మీఁదికి యుద్ధమునకుఁ బోవుచు వాల్మీకి యాశ్రమమందు నేనతో విడిసెను.

ఆరాత్రి సీతాదేవి కవలకుమారులఁ గనెనని వినెను ఆవల లవణునిఁ జంపి మధురయందుండి పండ్రెండు సంవత్సరములు ముఖముచూపులు లేక యుండ రాదుగావున నాగడువు వెళ్లుటకు ముందే రామచంద్రమూర్తిని దర్శింప నయో ధ్యకుఁబోవుచు వాల్మీకియాశ్రమమందు విడిసెను. అప్పుడు కుశలవులు రామా యణము గానముచేసిరి. కావున నప్పటికిఁ గుశలవులకుఁ బండ్రెండేండ్ల ప్రాయము. అప్పటికే వారురామాయణమును ముఖస్థముచేసి యుండుటచే వారు ౧౮-౧౧ ఏండ్ల ప్రాయమప్పుడే దీనిని నేర్చుకొని యుండనలెను. సీతాదేవి వాల్మీకియొద్ద జేరుటకుముందే రామాయణము రచింపఁబడెనని యదితెలిసియే రామచంద్ర మూర్తి సీతను వాల్మీకియాశ్రమమున విడిచెననియు పూర్వులు వ్రాసిరికాని యట్లై

నచో దీనిని నేర్చుకొను వా రెవ్వరా యని యాలోచించు వాల్మీకి తనశిష్యులకు నేర్పక ౧౪ సంవత్సరము లూరకుండెనని యెట్లూహింపనగు? ఈవిషయము రామునకెట్లు తెలిసెను? రామునకుఁ దెలిసియుండినఁ దక్కినవారికిఁ దెలిసియుండునా? ఈగ్రంథము సీతాపాతివ్రత్యము స్థాపించుటకే పుట్టినది. కావున తనయాశ్రమము చేరినపిమ్మటనే వాల్మీకి దీని రచించెను. మొదటిసారి శత్రుఘ్నుఁడు వాల్మీకాశ్రమమున విడిసినప్పటికి రామాయణము రచింపఁబడలేదు. రచింపఁబడియుండినచో రెండవసారి విన్నట్లు మొదటిసారి వినియే యుండును. త. ౧౨

తాత్పర్యము.

ఇట్లు దీర్ఘముగ నాలోచించు వాల్మీకియొద్దకు మునివేషముల ధరించిన వారు బాలురు నసమానబుద్ధిచమత్కారముగలవారు, మిక్కిలిభక్తితో సమీపరించి మే మీగ్రంథమును సమగ్రముగ ముఖస్థము చేసెదమని చెప్పిరి.

ఉ॥ రాజకుమారు లాజలధి, రాజకుమారయశోవిభాసులున్
రాజితధర్మవేత్త లప, రాజితతేజులు మంజులస్వర
భ్రాజితులున్ నిజాశ్రమని, వాసులు ప్రాజ్ఞులు సామగానవి
ద్యాజయశోభితుల్ కుశల, వఖ్యులు నిశ్చలవేదనిష్ఠులున్. ౧౦౩

రాజకుమారులు = రాజయిన శ్రీరామచంద్రమూర్తి కుమారులు, జలధి రాజకుమార=చంద్రునివలెఁ దెల్లనగు, యశ + విభాసులున్ = కీర్తిచేతఁ బ్రకాశించువారును, అనామధేయులు కారనుట, ఈకీర్తి—విద్య, గుణము, బుద్ధి వీని వలనఁ గలిగినది. రాజిత = ప్రకాశించెడు, ధర్మ = గురుశుశ్రూషాధర్మమున, వేత్తలు = ఎఱిగినవారు, అపరాజిత = పరాజయములేని, తేజులు = పరాక్రమము గలవారు, కాంతిగలవారు, విష్ణుదేజమువంటి తేజము గలవారు, మంజుల = మనోహరమగు, స్వర=శారీరమనఁబడుకంఠధ్వనిచేత, భ్రాజితులు = ప్రకాశించువారు, సామగాన విద్యా= గాంధర్వవిద్యయందు, అజితులు = జయింపఁ బడనివారు, నిశ్చలవేదనిష్ఠులు = దృఢముగ సాంగవేదమునఁ స్థిరాభిలాష గలవారు, అధ్యయనమును = వేదమును అర్థములేక సాంగముగఁ జదువుట యని యీవిశేషణము తెలుపును, ప్రాజ్ఞులు = మేధావంతులు. ప్రజ్ఞ = బుద్ధి అని సామాన్యవాచకమయ్యును బుద్ధివిశేషమగు 'మేధ' యను నర్థమున నిచ్చట న్యాయఁబడినది, మేధ=జ్ఞాపకశక్తిగలబుద్ధి, ఈ రెండువిశేషణములు వీరు సాంగవేదాధ్యయన సంపన్నులు గావున వేదార్థమును స్పష్టముగఁ దెలుపు నీగ్రంథమును జదువుటకు వారు యోగ్యులని తెలుపును, నిజ + ఆశ్రమవాసులు = తనయాశ్రమమందే యున్న వారగుటచేత నాబుషికి మిక్కిలిఁ బ్రేమాస్పదు లని భావము.

తా త్ప ర్య ము.

క్షత్రియజాతి బాలురును, జంద్రునివలెఁ దెల్లనైన కీర్తిచేఁ బ్రకాశించు వారును, గురుశుశ్రూషాధర్మమును జక్కఁగ నెఱిఁగినవారును విష్ణుతేజమువంటి తేజముగలవా రగుటచే నెట్టి సందర్భమందుఁగ దేజము గోలుపోవనివారును, దన యాశ్రయమందే యుండువారును, చక్కని మేధ గలవారుఁగ సాముగానవిద్య లందు నెట్టినార్నైన జయించి కీర్తి సంపాదించువారును, వేదమార్గమందుఁ జలింపని నిష్ఠగలవారును, గుశలవు లనఁజేరు గలవారును.

తే॥ అన్నదమ్ములు దనకు సాష్టాంగ మెరఁగఁ, దతము వేదోపబృంహణార్థంబునైన రామకోత్తమ కావ్యంబు మహితరీతిఁ, బరఁగ మొనరింప వీరలే ప్రభువులనుచు. ౨౧౪.

ఎరఁగఁ = నమస్కరింపఁగా, తతము = విస్తారమయినదియును, వేద + ఉపబృంహణార్థంబు నైన = వేదార్థమును విశదపఱుచు టీ ప్రధానముగాఁ గలదియు నగు, ఉపబృంహణము = పెక్కుశాస్త్రముల సాహాయ్యముచేత వేదార్థము నిర్ణయించి తెలుపు గ్రంథము, రామక = నాదియగు, ఉత్తమకావ్యంబు = శ్రేష్ఠకావ్యమగు రామాయణము, మహితరీతిఁ = శ్లాఘ్యమైన విధముతో, ప్రభువులు = శక్తులు. "ప్రభుశక్తాధిపౌ" అని భాస్కరుఁడు.

తా త్ప ర్య ము.

అన్నదమ్ములిరువురు తనకు సాష్టాంగ నమస్కారము ర్పించి నిలువఁగా వారినిఁ జూచి మిక్కిలి వేదార్థమును విశదపఱుచు నాయుత్తమకావ్యము దాని గొప్ప యోగ్యతకుఁ దగినట్లు పూరము చేయుటకు మీఁదఁ జెప్పిన యోగ్యతగల వా రగుటచే వీరే యోగ్యు లని తలఁచెను.

దీనివలన యోగ్యవిద్య మేధావులు నియతాత్ములగువారికి నీయఁదగును గాని యయోగ్యుల కీయరాదని యేర్పడుచున్నది అయోగ్యులు రామాయణము చదివి చేయు దురాక్షేపములు వినుచున్నారము గదా!

ఆ॥ జనకరాజుతామహోచరితమెల్లఁ, బలికె రామాయణంబుఁ గావ్యంబుగాఁగ ప్రతగరిష్ఠుండుపౌలస్త్యవధముమిషను, బ్రథితభాషణముల యథాహితముగాఁగ. ౨౧౫.

ప్రతగరిష్ఠుండు = పక్షులచేత మిగుల గొప్పవాఁడు, పెక్కుపక్షులఁ జేయుటవలన నత్యధికమైన జ్ఞానము మహిమ గలవాఁ డని భావము. రామాయణంబు = (1) రాముఁడు = సంతోషపఱుచువాఁడు, 'రామోరమయతాం వర' యని నిర్వచన వాక్యము (2) గుణములచే వీనిని జూచి యందఱు సంతో

పింతురు, అని వ్యుత్పత్తి రెండు విధములు, ఆయనము= ప్రతిపాదకము రామాయణము, సమస్త శుభగుణములుగల శ్రీరామునిఁ బ్రతిపాదించునది రామాయణము, కావ్యంబుగాఁగఁ, కవి = లోకోత్తరముగ వర్ణించుటయందుఁ జాలనేర్పరి, అట్టివానికృతి కావ్యము, గ్రంథము వేదార్థోపబృంహణ మైనప్పుడు కావ్య మనవచ్చునా ? యని సందేహింపరాదు. ఇది వేదార్థోపబృంహణమయ్యు గాంతవలెఁ దత్త్వార్థంబును మిగుల సొంపుగా ధ్వన్యర్థముగా నుపదేశించును గావున నిది కావ్య మయ్యెఁ. గ్రంథములు మూఁడు విధములు (1) ప్రభుసమ్మిత శబ్దప్రధానము. ఇది శబ్దముల యాడంబరము గలిగి రాజువలె నాజ్ఞాపించునది, వేదము. వేదవాక్యము రాజాజ్ఞవంటిది. చెప్పినట్లు చేయవలసినదే విధి. ఏల యని ప్రశ్నింపరాదు. చేయకుండిన శిక్షగలదు. (2) సుహృత్సమ్మితము అర్థ ప్రధానము. ఇది స్నేహితునివలె బోధించునది. స్నేహితునకు బోధించునధికారమే కాని దండించి చేయించునధికారము లేదుగదా! ఇవి పురాణేతిహాసాదులు. (3) కాంతాసమ్మితము వ్యంగ్యప్రధానము. వ్యంగ్యార్థమే ముఖ్యముగాఁగలిగి ప్రియురాలివలె మనస్సునకు నచ్చచెప్పి చేయించునది. ఇవి కావ్యనాటకాదులు. ఇది యర్థ ప్రధానమై ఇతిహాసముగన, వ్యంగ్య ప్రధానమై కావ్యముగన నగుట యుక్తమే. పంచమవేద మగు భారతము కావ్యమనియే చెప్పఁబడెను. "కృతం మయేదం భగవత్ కావ్యం పరమపూజితమ్" అని నే నీ కావ్యమును రచించితి నని వ్యాసమహర్షి బ్రహ్మతోఁ జెప్పఁగా, బ్రహ్మ "త్వయాచ కావ్య మిత్యుక్తం, తస్మాత్కావ్యం భవిష్యతి" యని చెప్పెను.

జనకరాజసుతా = సీతాదేవియొక్క, మహాచరిత్రము = ఉత్కృష్టమైన చరిత్రము. రామచంద్రమూర్తి చరిత్రకంటె సీతాదేవిచరిత్ర యుత్కృష్టమైనదని భావము కౌసల్యాగర్భసంభూతుఁడు రాముఁడు, అయోనిజ సీత. తండ్రి యాజ్ఞప్రకార మడవులకుఁ బోయినవాఁడు రాముఁడు, ఎవరి బలాత్కారములేక కేవల పతిభక్తిచే నడవులకుఁ బోయినది సీత. సాముగరిడీలచేతను వేఁటలాడుట యుద్ధముచేయుట మొదలగు కష్టకార్యములచే గట్టిపడిన దేహముకలవాఁడు రాముఁడు, ఎండకన్ను వానకన్ను నెఱుఁగక యంతఃపురములోనన్ననుకుమారి సీత. స్వతంత్రుఁడై నిర్భయుఁడైశక్తుఁడై తోడుగలవాఁడై దుఃఖ మనుభవించినవాఁడు రాముఁడు, రాక్షసాధీనయై ప్రాణభయముగలదై నిరాహారయై యశక్తయై యొంటరియై దుఃఖ మనుభవించినది సీత. భక్తులయందలి దోషములను క్షమించెదనన్నవాఁడు రాముఁడు, భక్తులయందు దోషములే లేవనినది సీత. కాకాసురునికి శిక్ష విధించి క్షమించినవాఁడు రాముఁడు, పదిమాసములు రేయుంబగలు తన్ను బాధించిన రాక్షసస్త్రీల నూరక క్షమించినది సీత. తనకు వచ్చిన యపవాదమున్నకై యితరుల దండించినవాఁడు రాముఁడు; మఱి యపవాదము పోవు

టకై వాల్మీకి యాశ్రమమున నవసినది సీత. లోకపిత రాముఁడు, లోకమాత సీత. తండ్రికంకెఁ దల్లి శతగుణ మధికురా లని శాస్త్రము. మైత్రీభావించి తాన సంప్రాప్తుఁ డైనవానిని రక్షించువాఁడు రాముఁడు, నమస్కారమాత్ర మున రక్షించునది సీత. సీత ప్రేమస్వరూప, సీతలేని రాముఁడు ప్రేమలేనివాఁడు. రావణుచేఁ జెఱసాల నుంపఁబడిన స్త్రీల కాలిసంకెలల నిఁపఁదీయుటకై తన కాలికి సంకెలలఁ బరిలించుకొని సీత నిర్బంధమున నుండెఁగదా! హనుమంతుఁడు చెప్పినట్లు సీతాదేవితేజస్సుచేఁ జచ్చినరావణుని గదా రాముఁడు నిమిత్తమా త్రమై యావలఁ జంపెను. కావున భక్తరక్షణమందు రామచంద్రమూర్తికంకె సీతాదేవియే త్వరగలది. సీత తనకంకె మహోన్నతురాలనియుఁ దనచరిత్రము కంకె సీతచరిత్రమే శ్రేష్ఠమైనదనియు రామచంద్రమూర్తియే చెప్పెను గదా! (చూ. బాల. ౨౩౮ ప) ఈకారణములచే శ్రీరామాయణము సీతాపుణ్యచరిత మగుటకేమిసందియము? ఈ కారణములచే రామచంద్రమూర్తికన్న సీతాదేవి యే శ్రేష్ఠురాలనియు, రామచరితమునకన్న సీతాచరిత్రమే శ్రేష్ఠమైన దనియుఁ దలఁచి సీతామహాచరిత మని వాల్మీకి చెప్పెను. ఇంతకు వాల్మీకి యుద్దేశము సీతాచరిత్రము చెప్పవలయుననియే కదా. ప్రధానము సీతాచరిత్రము, గౌణము రామచరిత్రము. రామచరిత్రము చెప్పక సీతాదేవిచరిత్రము చెప్పుటకు సాధ్యపడదు గావునను పోలికచేతఁగాని సీతయుత్తమత్వము తెలి యరాదుగనుకను రామచరిత్రము చెప్పవలసి వచ్చెను. "మాతృశ్రీధరిరాక్షీస్త్వయి తథైవార్యాపరాధాస్త్వయా। రక్షంత్యా పవనాత్మజా ల్లఘుతరా రామస్య గోష్పీకృతా। కాకంతంచ విభీషణం శరణ మిత్యుక్తిక్షమా రక్షిత। స్నానస్నాంద్ర మిహాగ సస్సుఖయతు త్యంతి స్తవాకస్మికీ॥ అని శ్రీగుణరత్నకోశ మునఁ గలదుకదా. జనకరాజసుతామహాచరితమగుట కదేకారణము. రామా యణ మనుపేరుకూడ నీయర్థమునే బోధించును. రామా = సీతాదేవియొక్క, అయనము = చరిత్రము, రమ = లక్ష్మి - రమయే రామ - లక్ష్మీస్వరూపయగు సీత, స్వార్థికప్రత్యయము - హరిద్ర మాషిక శబ్దములవలె.

దీనిచే నీగ్రంథము శరణాగతి మంత్రము ద్వయమున కుపబృంహణ మనుట తెలియనగు. శ్రీ భాగవతాదులు అష్టాక్షరోపబృంహణములై భగవత్కథను దెలుపును. 'నారాయణకథామిమా'మ్మని యండె చెప్పఁబడెను. 'శ్రీమద్రామా యణమపి పరం స్రాణితి త్వచ్చరిత్ర' యని పరాశరభట్టారకులును, 'ప్రాత్యస్యాత ప్రసంగేన, మధ్యాహ్నే స్త్రీప్రసంగతః। రాత్రౌ చోరప్రసంగేన కాలోగచ్ఛతి ధీమతా'మ్మని యాభాణకుఁడును శ్రీరామాయణము సీతాచరిత్ర మనిరి. మఱి యు మోక్షోపాయ పురుషకారములలో నుపాయస్వరూపము భారతమునను, పురుషకారస్వరూపము శ్రీరామాయణమునను జెప్పఁబడెను. ఉపాయము=భగ

వంతుఁడు. పురుషకారము లక్ష్మి యని పూర్వాచార్యులనిరి. ఇట్లగుటచేతనే, 'ధీరాత్తుం డవికత్థనుండు, కరుణోద్వేలుండు సత్త్వాఢ్యుఁ డా ధీరోదాత్తుఁ' డని చెప్పఁబడిన లక్షణములుగల శ్రీరామచంద్రమూర్తికుశలవులుపాడ సీరామాయణము వినఁగీకరించెను. లేనియెడఁ దనస్తుతిగల కావ్యమును రామచంద్రమూర్తి వినునా? తనది కాదుగనుకనే వినెను. ప్రియాచరిత్ర మగుటచేతనే భూమె విరహకాలమున విరహబాధతీఱ రాముఁడు వినుచుండెను. కాముకులకు ప్రియావిరహసమయమున ప్రియచరిత్రయేకదా వినవిన సంతోషదాయకము.

ఎల్లక్ = సమస్తము. అనఁటచే భూమియందుఁ బ్రవేశించుటకూడ నని యర్థము. అది చెప్పకున్న సీతాచరితమంతయుఁ జెప్పినట్లు కాదుకదా. ఇట్లు రామాయణమున న్యూనసాన్నిధ్యోచే ఁ జెప్పఁబడు సన్నిధము సీతారాముల చరిత్రము లని చెప్పి, యిఁక శక్తిశక్తి లభ్యమగు సన్నిధమును చెప్పుచున్నాఁడు. సీతామహాచరిత మనఁటచే శివశక్తి చరిత్రమని భ్రమింపరాదు. శాక్తేయశక్తితత్త్వమునకు సీతాతత్త్వమునకు భేదముగలదు

పౌలస్త్యుఁడు = పులస్త్యగోత్రమునఁ బుట్టినవాఁడు, గోత్రాపత్యార్థక తద్ధితాంతము. అతనియొక్క, వధము = చావు. ఇదియే యిందుఁ బ్రధానఫలము దీని నుద్దేశించి చేయుటంబట్టి యీ గ్రంథమునకుఁ బౌలస్త్యవధమనియే పేరు. ఫలము నుద్దేశించి గ్రంథమునకుఁ బేరుకలిగెను. కృష్ణచరిత్రము శిశుపాలవధ యని నట్లని యెఱుంగునది. కాకాక్షి న్యాయ్యముచే 'ఎల్లక్' అనునది రామాయణముతోను నన్వయించును. రామనిర్యాణమువఱకు నని యర్థము.

ప్రతికావ్యమునను బీజము, బిందువు, పతాక, ప్రకరి, కార్యము అని యయిదు విషయంబులు చెప్పవలయును. 'బీజ బిందు పతాకాఖ్యాః ప్రకరీ కార్యలక్షణం। అర్థప్రకృతయ, పంచ, పంచావస్థా సమన్వితా' యని దీనికిఁ బ్రమాణము - అయిదంటిలోఁగూడి ఆరంభము, యత్నము, ప్రాప్త్యాశ, నియతాప్తి, ఫలాగమము అనునవి యైదు కార్యావస్థలు. "ఆరంభయత్న ప్రాప్త్యాశా, నియతాప్తి ఫలాగమా" యని ప్రమాణము. అందు బాలకాండమునఁజెప్పిన రామావతారము సీతావివాహము మొదలగునవి కథాబీజములు. అయోధ్యాకాండమున రామ పట్టాభిషేకవార్తచే రావణవధ ప్రయత్నము, విచ్ఛేదపడినను వనవాస ప్రస్తావముచేత నాప్రయత్నము అవిచ్ఛేదముగ వచ్చినదికావున నిచ్చట బిందువు చెప్పఁబడెను. 'వస్తునస్సతి విచ్ఛేదే బిందు రచ్ఛేద కారణ'మ్మని లక్షణము. సుగ్రీవ వృత్తాంతము పతాక యనఁబడును. 'యదంతరాను వృత్తంస్యా। త్సాపతాకేతి కీర్త్యతే, యనిలక్షణము. విభీషణ వృత్తాంతము ప్రకరి యనఁబడును. 'కథాంతర ప్రసంగేన ప్రకరీస్యా త్ర్ప

దేశభా'క్కని ప్రకరిలక్షణము. రావణవధముఫలము ఇదియే కార్యమని చెప్పఁ బడును. "సమగ్రఫల సంపత్తి ఫలయోగో యథోచిత"యని ఫలలక్షణము. కావున నీఫలము నుద్దేశించి పౌలస్త్యవధ మని యీ గ్రంథమునకుఁ బేరిడఁ బడెను. మిషను — నెపము రావణవధమని సాకుపెట్టి సీతారామచరిత్రమే యిందుఁ జెప్పఁబడెను. సీతాదేవిచరిత్రము ఎప్పుడిలఁచినవాఁ డీమె పాతివ్రత్య ప్రకటనమే ఫలముగాఁ జెప్పి సీతాచరిత్రమని యేలపేరు పెట్టరాదందురేని యీయన యుద్దేశము గ్రంథనామమువలననే యయటపడఁగా నామెయం దలి పక్షపాతముచేఁ జెప్పినాఁడని లోకులు తలంతురు. అదియుఁగాక లోకమున నీగ్రంథరచనకాలమునకు సీతాకథాఖ్యాతి ప్రబలియుండినది. అట్టిస్త్రీగ్రంథమనిన నెవఁడు విన నియ్యకొనును. అదియునుగాక మీఁదఁ జెప్పిన కావ్యలక్షణములన్నియుఁ గుదురవు. రామునిచరిత్ర మని పేరుపెట్టరాదా యనిన రామచంద్రుని ప్రతిదినము లోకులు చూచుచున్నారు ఆయన చరిత్రములు వినుచున్నారు. రావణవధ మెవ్వరుఁ గన్నది కాదు, వివరముగా వినినదికాదు. క్రొత్తయొకవింతగా లోకులువిందురు. అశ్వమేధపర్వశేషకాండమున నిగ్గు నీకథయే యని కుశీలవులు శ్రీరామునితోఁ జెప్పినట్లు చెప్పఁబడినదే యందురేని (ఉత్తర. ౧౪౮-౫ ప) సత్యము. రావణవిషయమంతయు నగస్త్యునిచే రాముఁడు వినియున్నాఁడు. యావద్వృత్తాంతము తెలిసియున్నది. తన సంసారసుఖమును నాశముచేసినవాని కథను మరిల మరిల నేమి వినవలయు ననిరాముఁడు పేక్షించుననని నీకథయనియే బాలుఁడుచెప్పిరి. పామరాభిప్రాయము తమవిషయమై తనకుఁదెలిసినదే. ఋషీశ్వరాభిప్రాయ మెట్లున్నదో విగట భాగనియు నీమూలమున సీతాదేవీమాహాత్మ్యము వెలువడునని యు రామచంద్రమూర్తి విన నిచ్చగించెను.

ప్రథిత భాషణములన్ = ప్రసిద్ధికెక్కిన మాటలతో, అంగీకారముఁ దెలిసిన మాటలతో, అర్థము గూఢమైకాని పదములు గూఢములు కావని భావము. యథాతథము = ఉన్నచున్నట్లు.

తా త్ప ర్య ము.

సమస్త సీతాచరితమువరముగాఁగల రామాయణమంతయు ప్రబంధములచే గొప్పవాఁడగు వాల్మీకి రావణవధను నెపముగాఁగొని ప్రసిద్ధవాక్యములనన్నదున్నట్లు రచించెను.

సీ. చదివినఁ బాడిన ♦ శ్రవ్యమై భవ్యమై, జనమనోహర మయి ♦ యొనరుదాని
లలి ద్రుతమధ్యవి♦లంబితధ్వనిపరి, చ్ఛేదగానంబులఁ ♦ జెలఁగుదాని
సరిగమపదని ర్వ♦స్వరముల జాతుల, బద్ధమై శుద్ధమై ♦ పరిఢలు దాని
రాణ వీపంచికా♦రమ్యమై సౌమ్యమై, తాలలయంబులఁ♦గనరుదాని

తే॥ నతులశృంగారకారుణ్యహాస్యవీర,రౌద్రశాంతాద్భు తాదిక ♦ రసము లలరు
దాని, శృంగారరసము ప్రధానముగను,గవ్వ మవుదాని నేర్పె నాకవులు పాడ.
—౭౧౬—.

ఇంక నీ గ్రంథగుణములు కుశీలవుల కుపదేశించుటయుఁ జెప్పఁబడును.

చదివిన్ = చదువవలసిన విధము భరతఋషి నాట్యశాస్త్రమునఁ జెప్పి నాఁడు. 'షడలంకారి సంయుక్తం, కలాకాల సమన్వితం,యశ్చార్య తే నాటకాదౌ తత్పార్య మభిధీయతే" యని .శ్రవ్యమై = వినఁ దగ్గై, కొన్నిపద్యములు చదువఁబడకిండై, గానమున బొగుండవు. మఱికొన్ని గానమున బొగుండునుగాని చదువఁబడకు బొగుండవు ఇది యట్లుగాదు ఇది చదివినను, బాడినను బొగుండును. మనోహరము = మనస్సు నాకర్షించునది. ఏలిక్ = క్రమముగా. ద్రుత + మధ్య + విలంబిత = ఈవేగ్గుగల కాలములు, ధ్వని = పాటశబ్దముయొక్క, పరిచ్ఛేద = మితిని జూపువానినిగల, గానంబులక్ = పాటలచేత, సరిగమపధనియక్ = ఇట్టి సంకేతనామములుగల, స్వరములచేతు = స్వరస్థానములలోఁజేరిన యేడుస్వరములచేత, స్వరంబులతి, శుద్ధము, వికృతము, సంకీర్ణము లోనగు భేదములచేఁ బదునెనిమిది విధములు అందుఁ బ్రధానము లేడు స్వరములు. ఇవి గానమున కత్యావశ్యకములు స = షడ్జము, రి = ఋషభము, గ = గాంధారము, మ = మధ్యమము, ప = పంచమము, ధ = ధైవతము, ని = నిషాదము, అని యేడుస్వరములకు సంజ్ఞాక్షరములు. ఇవియే సరిగమపధని యయ్యె. ఇందు ష-బు కరినోచ్చారణములు గావున స రి యని సరిచేసికొనిరి. 'స్వతోరంజయతి శ్రోతృచిత్తం సస్వర ఉచ్యతే స్వయం రంజయతేనాఽసస్వరః పరికీర్తితః' వినువారి చిత్తములను స్వయముగ రంజింపఁజేయునది కావున స్వరమనఁబడును.

బద్ధమై = కట్టఁబడినదై. శుద్ధమై = గానలోపములు లేనిదై, రాగ్ = ఒప్పిదముతో, విపంచికా = వీణచేత - వీణయందుఁ బాటచేత, రమ్యమై = మనోహరమై, సౌమ్యమై - కొన్నిశబ్దములవలె భయంకరములుగాక, శాంతమై, తాళ = కంచువాద్యశబ్దములతోను, లయబుల్ = మృదంగము తాలము మొదలగు వాద్యముల సమకాలమున ముగింపు లయము వీనితో, తనరు = ఒప్పు, అతుల = సాటిలేని, అద్భుతశబ్దము భయానక బీభత్స రసములఁ దెలుపును. రసము = స్థాయీభావ మనఁబడు నొక్కవిధమగు మనస్సుస్థితిని వెల్లడిపఱుచుట; శృంగారాదులు తొమ్మిదింటికి స్థాయిభావములు తొమ్మిది విధములు. రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమము. శృంగారము సంభోగ మనియు విప్రలంభ మనియు రెండువిధములు.

భార్యాభర్తల సంయోగము సంభోగము. వారి యెడఁబాటు విప్రలంభము. ఈగ్రంథమునందు శృంగారాది రసములన్నియు వర్ణింపఁబడినవి. ఎట్లన:—

"శ్రీరఘురామచంద్రుడును సీతనుగూర్చి"యను బాలకాండము ౧౩౬ వ పద్యము మొదలు రావణుఁడు సీత నపహరించువఱకును, పట్టాభిషేకానంతరము సీత వాల్మీకియాశ్రమమునకు ఒంపఁబడునఱకు సంభోగ శృంగారము గావ్యము సూచించుచున్నది. ఆపై విప్రలంభశృంగారము. శూర్పణఖావృత్తాంతమున, త్రిజటుని వృత్తాంతమున హాస్యరసము. దశరథాదులచరిత్రమందుఁ గరుణ రసము. కరుణము = ఏడ్పు - దుఃఖము. బుద్ధి భ్రమలేక సదా ప్రయత్నమును దెలుపునది వీరరసము. లక్ష్మణాదిచరిత్రములం దిది చెప్పఁబడినది. కొట్లుట వీల్చుట చంపుట మొదలగు కార్యములచే రౌద్రరస మేర్పడును. రావణు చరిత సందర్భమున నిది స్పష్టము. వికారమగు క్రూరజంతువులఁ జూచినపుడు భయానకరస మేర్పడును. సీతకుఁ గాఁపున్న రాక్షసస్త్రీలు వీరిచర్యయందు నిది తెలియనగును. అసహ్యమగు వస్తువులఁ జూచుటవలన బీభత్సరసము. విరాధకబంధాదుల చరిత్రోత్పత్తుల నిది స్పష్టము. విచిత్రము లగువానిఁ జూచుటవలన నద్భుతము. రామరావణయుద్ధమునందువలె. ఇట్లన్నిరసము లిందున్నను సీకావ్యమునఁ బ్రధానరస మేది యనఁ గొందఱమతమున శోక ము. (కరుణము). 'శోకమె శ్లోకంబగుచును' అని యుండుటచే శోకముతోనే పుట్టిన యీ గ్రంథమున శోకవృత్తియగు కరుణరసమే ప్రధానమందురు. మఱి కొందఱు పౌలస్త్యవధమని కృతినామము కావున వీరరసమే ప్రధానమందురు. నాయికానాయకులు సీతారాము లనుట యంగీకార్యమేని యీ రెండభిప్రాయ ములు సరిగావు. శ్లోకమె శ్లోకంబగుచు ననుపాఠాంతరమొకటి యున్నది. గాన శోకమె ప్రధానకారణమని చెప్పవలనుపడదు. పౌలస్త్యమగుట వీరరసమందమా, యది యుద్ధకాండమందే కలదు. తక్కినకాండముల రావణపీరత్వ ప్రకటనము ప్రత్యక్షముగలేదు. శృంగారరసమో సంభోగరూపముగనో విప్రలంభరూపము గనో యన్నికాండములందును గలదు. జనకరాజసుతామహాచరితము వీరరస ప్రధానంబుగ నెట్లుండఁగలదు? కావున శృంగారరసమే యీకావ్యమునఁ బ్రధాన రసము. తక్కినవి యంగములు - అనిపూర్వులు వ్రాసిరి. కిస్రము=మనోహరము, కవలు = అమడలు - కుశలవులు. పాడనేర్చెనని యన్వయము

తా త్ప ర్య ము.

చదివినను బాడినను వీనులకింపై మనస్సునకు సంతోషకరమై శుభ్రకరమై యుండునదియు, ద్రుతము మధ్యము విలంబితము ననుకాలములను ధ్వని, పరిచ్ఛేదములను, గల గానంబుల కనువైన దానిని, సరిగమపధనిస యను స్వరంబుల చేతను జాతులచేతను బద్ధమై దోషరహితమై యతిశయించినదానిని, వీణపై వాయించుటకుఁ దగి కటువుగాక తాలమునకు లయమునకు సరిపోవుదానిని,

శృంగారము - హాస్యము- కరుణము - వీరము-రౌద్రము-శాంతము-అద్భుతము

భయానకము - బీభత్సము అనునవసరములు గలదయ్యె నందు శృంగారరసమే ప్రధానముగఁ గలదై మనోజ్ఞమైన రామాయణమును నాకుశలవులు గానము సేయునట్లు వాల్మీకి నేర్పెన.

ఉ॥ గానకళాధురంధరులు ♦ కమ్రతరాకృతు లీడ్యమూర్ఛనా
స్థానవిశారదాగ్రణులు ♦ చారుతరస్వరు లన్నదమ్ములు
న్మానుగ మంజుభాషణులు ♦ నాటకలక్షణశాస్త్రవేదులుఁ
మానితరామచంద్రవిభు♦మాఱుటమూర్తులు గావ్యమంతయుఁ. ౨౧౭

ఇఁకఁ గుశలవులకు రామాయణమును ఋషి నేర్పుటేగాక వారు దానిని గంధర్వమువేసి సభలయందుఁ బాడ నారంభించి రని చెప్పుచుఁ దదనుగుణముగ వారి గానసామర్థ్యమును దెలుపుచున్నాఁడు.

గానకళా = గానశాస్త్రమందు - గాంధర్వమందు, ధురంధరులు = నేర్పరులు. ఈడ్య = శ్లాఘింపఁదగిన, వీణాదివాద్యముల నొగిఁచుట. స్థాన=తదనుగుణముగ - మంద్రస్వరము మధ్యస్వరము తారస్వరము అని మూఁడువిధములగు స్వరములు కలుగుచోట్లు వీనియందు. విశారద = పండితులయినవారిలో అగ్రణులు = శ్రేష్ఠులు. దీనివలన జంత్రగాత్రముల రెంటను వీరు సమర్థు లని యేర్పడుచున్నది. చారుతర = మిక్కిలి మనోహరమైన, స్వరులు కంఠస్వరము గలవారు, కింతేన కంఠం వినా యన్నట్లు పాండిత్య మెంతయున్నను కంఠము లేదేని వ్యర్థము, అన్నదమ్ములు = ఇది యిరువుర్నిట సమాను లని తెలుపుచున్నది, కమ్రతర = మిక్కిలి మనోహరములగు, ఆకృతులు=రూపముగలవారు, మానుగ = ఇంపుగ, మంజుభాషణులు = మనోహరములగు మాటలుగల వారు, ఊరక మాటలాడునపుడే యెంతో యింపుగనుండ నిఁక బాడునపు డెటులుండునో యని భావము నాటకలక్షణ = భరతశాస్త్రమునఁ జెప్పఁబడిన లక్షణములన, వేదులు = తెలిసినవారు, కావునఁ దాము పాడునపుడు సమయోచితముగ రసపోషణము చేయుచు నాయాభావంబులను ముఖనయనాది వికారంబులచేతనే యభినయించిరని భావము. ఇంత సామర్థ్యము మొదలయినవి కలుగుటకుఁ గారణము రాముని పుత్రులయి జనియించుటయే యని తెలుపుచున్నాఁడు. మాఱుటమూర్తులు = ప్రతిబింబస్వరూపులు. మూర్ఛన యనఁగా సప్తస్వరముల యారోహణావరోహణములు. 'క్రమాత్స్వరాణాం సప్తానామారోహశ్చావరోహణమ్ । మూర్ఛనేత్యుచ్యతే గ్రామ స్తా ఏతాస్సప్త సప్తచ' యనిలక్షణము.

తాత్పర్యము.

గానవిద్యయందు సమర్థులు, సుందరమూర్తులు, మూర్ఛనాది విషయఁబులఁ దెలిసినవారిలో శ్రేష్ఠులు, వీన నింపైన కంఠస్వరము గలవారు, మనోహరముగ

మాటలాడువారు, నాటకలక్షణ శాస్త్రము చక్కగ నెఱిగినవారు, అన్నద మ్ములు రామచంద్రుని ప్రతిబింబములో యనగగు కుశలవులు.

—* కుశలవులు రామాయణమును సభోధ్యాస్థలంబున గానము సేయుట *—

చం॥ నిపుణత వాగ్విధేయముగ ♦ నేరిచి లెస్స యథాక్రమంబుగా
నపరిమితానురక్తిని మహర్షులు విప్రులు సాధు లున్నయా
విపులసభాంతరాళముల ♦ విశ్రుతవైఖరిఁ గూడఁ జొచ్చి రా
తపసికుమారులట్టిరి యథాకథితంబుగ ధర్మ్యకావ్యమున్. ౧౧౪

రామాయణములకు మహాజనుల యంగీకారము కలదని చెప్పుచున్నాఁడు.

నిపుణతన్ = సామర్థ్యముతో, లెస్స=బాగుగ, వాగ్ + విధేయముగ = కంఠపారముగ, నేరిచి, యథాక్రమంబుగన్ = వరుసతప్పక, అపరిమితానురక్తిని = అధికమైన ప్రేమతో, విపుల = విశాలమగు, విప్రులు = ఋషులు కాని యితరబ్రాహ్మణులు, సభా + అంతరాళములన్ = సభలనడుమ. సభ=శాల, విశ్రుత = ప్రసిద్ధిక్కెక్కిన, వైఖరిన్ = రీతితో, అనఁగానందఱకుఁ దెలిసిన రీతిగ, తపసికుమారులు + అట్టిరు = ఋషిపుత్రుల యట్టివారు ఋషివేషముల ధరించిన చిన్నవాండ్రు, యథాకథితంబుగన్ = వాల్మీకి తమకు నేర్పినట్లు, ధర్మ్య = ధర్మమునుండి తప్పనిది. ధర్మమునే కలుగఁ జేయునదియని భావము.

వ్యాకరణము.

అట్టిరు=అట్టివారు అట్ట-యిట్టి-యెట్టి విశేషణంబులమీఁది తచ్ఛబ్ద వకారం బునకు లోపంబు విభాషనగు.—త్రి.ల. సమాస. సూ. ౯.

తాత్పర్యము.

మునికుమారులవలె నుండు నాబాలురు సామర్థ్యముతో రామాయణమం తయు చక్కఁగ ముఖస్థము చేసి వాల్మీకి నేర్పిన ప్రకారము సంతోషముతో మహర్షులు బ్రాహ్మణులు సాధువులున్న పెద్ద సభామందిరంబులందు ప్రశస్తరీతిని ధర్మసమ్మతమైన కావ్యమును గానముచేయ నారంభించిరి.

చం॥ జలజల రాల బాష్పములు ♦ సర్వమునీశులు దాని నెల్ల వీ
నులకును విందుగా విని మనోగతి నచ్చెరు వంది హర్ష సం
కలితమతిం గుశీలవుల ♦ గాయనవర్యుల మాని వేషులన్
సలలితరూపయుక్తులఁ బ్రశంస యొనర్చిరి సాధుసూక్తులన్. ౧౧౫

విద్వజ్జనులు గ్రంథమును ప్రశంసించి రని చెప్పుచున్నాఁడు.

బాష్పములు = సంతోషమువలనఁ గలిగిన కన్నీళ్లు, వీనులకు = చెవులకు: గాయన వర్యులన్ = పాటపాడువారిలో శ్రేష్ఠులను; సలలిత = విలాసముతోఁ గూడిన. 'హారభేదే విలాసేచ లలితం చారుణి త్రిషు.' నానా. రూపయుక్తుల్ = ఆకారముతోఁ గూడిన వారిని; కుశీలవుల్ = కుశలవులను, రామపుత్రౌకుశలవావేకయోక్త్యా కుశీలవౌ. అమరశేషము నిపాతనాత్ ఈకారః హర్ష = సంతోషముతో, సంకలిత = కూడిన, మతిన్ = మనస్సుతో, సాధుసూక్తుల్ = మేలు మేలు అనుమంచిమాటలతో, ప్రశంస యొనర్చిరి = మెచ్చుకొనిరి.

తాత్పర్యము.

స్వరము సొంపు గానము నింపు కథ పెంపు కర్ణరసాయనముగ వినుటనలన జనించినయానందబాష్పములుకన్నులనుండిజలజలరాలుచుండ రామచంద్రమూర్తి చేయు నశ్వమేధయాగముఁ జూచుటకై వచ్చియుండు మునీశ్వరులందఱు విని యాశ్చర్యపడి సంతుష్టమనస్కులై యాసంగీతవిద్యయందుశ్రేష్ఠులై మునుల వేషములు ధరించియుండు కుశలవులను మనోహరమైన సుందరాకారులను మేలైన మాటలతో నుతించిరి.

ఉ॥ ఎంతటి పాటసొం పహహా! ♦ యెంతటి యింపగు పద్యపాళి హా!
యెంతటి శబ్దసౌష్ఠవ మ ♦ దెంతటి స్నిగ్ధురస్వరం బహా!
యెంతటి యర్థపుష్టి యిది ♦ యెంతవిచిత్ర మహో! ప్రవృత్తమై
యెంతయుఁ గాల మేగినను ♦ నిప్పుడు జర్గెడు నట్లు దోఁచెఁగన్. ౧౭౦

శ్లాఘించిన విధము చెప్పఁబడుచున్నది.

పద్యపాళి = పద్యసమూహము, శబ్దసౌష్ఠవము = మాటలెట్టి దోషములు లేక యింపుగాఁ గుదిరియుండుట, అర్థపుష్టి = పాటకన్నను వాచ్యవ్యంగ్యార్థములు అతిశయించియుండుట, ప్రవృత్తమై = జరిగినదై, ఏగినను = కడచినను, ఇప్పటికి శ్రీరామునకు నేఁబదినాలుగో యేఁబదియైదో సంవత్సరముల వయస్సు. సీతాదేవికి ౪౭-౪౮ సంవత్సరములవయస్సు - వాల్మీకాశ్రమము చేరునప్పటికి 3౪ సంవత్సరములు.

తాత్పర్యము.

ఆహాహా! ఏమి పాటనీటు! అరే! యేమిపద్యముల హృద్యత! బలేబలే! పదముల సౌష్ఠవము! ఓహోహో!ఏమికంఠస్వరమాధుర్యము! సెబాసు! ఏమియర్థపుష్టి! ఔరౌర యేమిచిత్రము! ఎంతకాలము ముందుజరిగిన వృత్తాంతము! వీరు పాడుట వినిన నేఁడు జరగుచున్నట్లు దోఁచుచున్నదే!! ఏమి యాశ్చర్యము!!!

చం॥ అని యనసూయులై మునికు♦లాగ్రణు లందఱు నొక్క పెట్ట మే
లని నుతియింప సాగ మఱి ♦ యంతకునంతకు హర్ష మాణమై
కని యమళంబు మిక్కిలిగ ♦ గాన మొనర్చె సరక్తితాలమూ
ర్చనముగ సొంపు నింపి మధు♦రంబుగ శ్రోతలు సొక్క, వారిలోన్. ౨౨౧

ఋషులిట్లు శ్లాఘింపఁగా బాలుఁడు మఱింత యుత్సాహముతోఁ బొడిరని చెప్పుచున్నాఁడు

అనసూయులై = అసూయలేనివారై, అసూయ = గుణాపోపమిచేత గుణములను దోషములుగాఁ జెప్పుట, ఒక్కపెట్ట = ఒక్కసారిగ, నీయభిప్రాయము చెప్పు నీయభిప్రాయము చెప్పు మని యొకరికొఱకు వేఱొకరు కాచుకొనక, సంతోషాతిశయము పట్టఁజాలక, యెవరింతటవారు మెచ్చుకొనసాగిరని భావము. నుతియింపసాగఁ = స్తోత్రముచేయుటకుఁ బ్రారంభింపఁగా, యమళము = అమడలు, కుశలవులు, హర్షమాణమై = సంతోషపడుచున్నవారై, శ్రోతలు = వినువారు, చొక్కఁ = పరవశులుకాఁగా

తా త్ప ర్య ము.

వాల్మీకి మనవంటి ఋషియేకదా మన మీగ్రంథమును బొగడిన మనకంటె నతఁడు గొప్పవాఁడనఁబడునుగదా. వానికట్టి కీర్తిరానీయరాదను నిట్టియోర్వ లేనితనమునకు లోనుగాక ఋషీశ్వరు లందఱొక్క విధముగ నితరుల యభిప్రాయమేమో యని తలఁపక యెవరికివారే మేలు మేలని స్తుతింపఁగ్రారంభింపఁగా వారి యుత్సాహవాక్యములకు బాలుఁడు మఱింత యుప్పొంగి స్వరము-లయము - గ్రామము - మూర్ఛనలతో రక్తికట్టునట్లు మనోహరముగ వినువారు పరవశులగునట్లు పాడిరి.

సీ॥ ఇందమిందమటంచు ♦ నిచ్చెజండెమొకఁడు,నిద్దొయిగొయనిబృసి♦నిచ్చెనొకఁడు
కోకొండటంచు నొ♦క్కూరుఁడు వల్కలమిచ్చె, మంచిసం చొకరుఁడు♦మూంజనిచ్చె
బట్టుపట్టుఁడటంచుఁ ♦ బాత్రమొక్కరుఁ జేచ్చె, సరసతనొకఁడొక♦సరమునిచ్చెఁ
గొండుకొండనుచుఁ గ♦మండలువొకఁడిచ్చె, రిండురండనియిచ్చె ♦ దండమొక్కఁ
తే॥ డొక్కఁడాయుష్యమిచ్చె నం♦దున్నమునులు, తమకుఁగలిగినవస్తుసం♦తతులనేతి
రాణమీఁతినవాని నా♦మాణవులకుఁ, గరుణ నొసఁగిరి సంతోష♦గరిమ నిట్లు. ౨౨౨.

సంతోషించిన ఋషు లాబాలుర కిచ్చిన ఒహుమతులఁ జెప్పుచున్నాఁడు.

బృసి = అధ్యయన సమయంబున ఋషులు కూర్చుండు ఆసనము, కొండఁ = తీసికొండు, వల్కలము = నారచీర, మూంజి = ముంజికసవుతో నల్లిన మొల త్రాడు, అక్షరమాల = జపమాల; కమండలువు = జలపాత్ర, దండము=అశ్వత్థ

దండము. ఆయుష్యము = దీర్ఘాయుస్త్వా భవయను నాశీర్వచనము. సంతతు లను = సమూహములను, రాణమీఆనవానిని= శ్లాఘ్యమైన వానిని, మానవు లకుఁ — బొలుపొసఁగు, గరిమ = అతిశయము, బృసీ - బ్రసీ - బ్రమీ రూపాంతర ములు. శబ్దరత్నాకరకారుఁడు బ్రుసి యని వ్రాసెనుగాని దాని సాధుత్వము చింత్యము.

తాత్పర్యము.

అంత నా వినువారిలో గొందఱుబుషు లివోయివో యని జండెములిచ్చిరి. కొందఱు తీసికో తీసికోయని చిత్రాసనము లిచ్చిరి. కొందఱు, కొనఁడు కొనఁడని నారవస్త్రము లిచ్చిరి. కొందఱు' నాయనలారా! యీమాంజి మంచిదని తీసికొనుఁడని యిచ్చిరి. చేయిపట్టు చేయిపట్టు మని కొందఱు పాత్రము లిచ్చిరి. కొందఱు కమండలువు లిచ్చిరి. రారండని కొందఱు దండము లిచ్చిరి. ఏవియులేని కొందఱు దీర్ఘాయుష్యమస్తని దీవించిరి. ఇట్లు యజ్ఞమును జూడఁజేరిన మును లలో వారువారు తమయొద్దనున్న ప్రియవస్తువులలో మంచివిగా నేఱి యాబాల కుల కిచ్చిరి. (ఇవి బహుమానములేకాని దానములు గావని యెఱుంగునది.) కుశలవుల చరిత్రమువలన భగవత్కథలు, పురాణములు చెప్పువారు ప్రతిష్ఠలా పేక్షలేక చెప్పవలయుననియు, వినువా రట్టివారిని యథాశక్తి సత్కరింపవలయు ననియు నేర్పడుచున్నది. మఱియు మహాజనపరిగ్రహములేనిది వ్యర్థమనియు నేర్పడుచున్నది. "తస్మా ద్గాయతే నదేయ" మ్మను నిషిద్ధవాక్యము. అనఁగా గానముచేసెడివారి కేమియు నీయఁగూడదు." అనునది గానముచే జీవనము చేయువారివిషయ మని యెఱుంగునది.

క౦॥ మంది యొడఁగూడి యుండిన, సందుల గొందులను రచ్చ♦చావడులను సా
నందు లయి విపణిమార్గము,లందును బాడంగఁ జొచ్చి♦ రారాకొమరుల్.౨౨౩

మంది = జనసమూహము, విపణిమార్గములు = అంగడి వీధులు, రాకొమ రుల్ — రాచకుమారులు, సానందులు = ఆనందముతోఁ గూడినవారు.

తాత్పర్యము.

గుంపులు గుంపులుగా జనులు చేరినచోటను, నన్నవీధులందును, సందులందు ను, గొందులందును, రచ్చపట్టులందును, అంగడివీధులందును, నారాజకుమా రులు సంతోషముతోఁ బాడఁ బ్రారంభించిరి.

సీ॥ కొండెగా నొదలఁ♦ గురులను ముడి వైచి, వీఁపుపై నొకకొన్ని♦ వ్రేల విడిచి
పున్నమజాబిల్లిఁ♦ బురిడించు మోమున, భవ్యచందనరేఖ♦ పదిలపఱిచి
మొనయించి డాపలి♦మూఁపుమీఁదఁ బ్రవాల, మణి కేలఁగాయల♦ నమర నిలిపి
తరుణాంగుళంబులఁ♦ దంత్రుల మీటుచు, మెడ నొంటిజండెంబు♦మెఱుఁగు లీనఁ

తే॥ గటితలంబునఁ జన్నివల్లులముఁ జుట్టి, రాగమలరార మంజుల♦రాగమొప్పఁ
గాలతాలలయాదుల♦క్రమ మెఱింగి, పాడిరవ్వేళనట వాడ♦వాడయందు. ౨౯

ఇందుఁ గుశలవుల వేషము వర్ణింపఁబడుచున్నది. బొ + తలఁ = తలయం దలి ముందటిభాగమునందు, జాబిల్లిఁ = చంద్రుని, పుసుడించు=పోలు, ప్రవాల మును = వీణాదండమున, డాపలి = ఎడమ, కాయను = వీణయొక్క సొర కాయబుట్టను, తరుణ + అంగుళంబులఁ = లేతవ్రేళ్లతో. ఇప్పటికి కుశల వుల వయస్సు ౧౪ సంవత్సరములు. తంత్రులు = తంతెలను, ఒంటిజంటెము = బ్రహ్మచారులు గనుక నొంటిజంటెము, కటితలమునఁ = మొలయందు; చిన్ని = అందమైన, వల్లలము = నారచీర, రాగము = ప్రేమ, అల రారఁ = ప్రకాశింపఁగా, మంజుల = మనోహరమగు, పురిఁ = యజ్ఞ మును జూఁడిగోరి వచ్చినవారికై కట్టఁబడిన పురమందు, వాడ వాడ లందుఁ = వీథి వీథి, వేఁట వేఁట యందు, ఒకవాడ యయినతరువాత వేఱొకవాడయందు, వీప్స. అలంకారము స్వభావోక్తి. ఇందలి వర్ణనము వలనఁ గుశలవులు గానమునకుఁ దత ముపయోగించునట్లు లేర్పడుచున్నది. తత మనఁగాఁ దంతెలుగల వీణె మొదలగు వాద్యములు.

వీణెలు రెండువిధములు (1) శ్రుతివీణె (2) స్వరవీణె. శ్రుతివీణె ౨౨ శ్రు తుల కుపయోగించును. స్వరవీణె సప్తస్వరముల కుపయోగించును. ఒంటి తంతెగలది ఏకతంత్రి. దీనికి బ్రహ్మవీణయనిపేరు. రెండు తంతెలుగలది నకులము; మూఁడుతంతెలుగలది త్రితంత్రిక, జంత్రము ఏడు తంతెలుగలది, చిత్ర తొమ్మిది తంతెలుగలది, విపంచి ఇరువదియొక్క తంతెలుగలది. మత్తకోకిల - స్వరమండల - ఇవిగాక ఆలాపిని - కిన్నరి - పినాకి - పరివాదిని - నిశ్శంక యను నవి ముఖ్యభేదములు. సరస్వతి వీణెకు కచ్ఛపియనియు నారదుని వీణకు మహా తియనియు, తుంబురు వీణెకు కలావతి యనియు, విశ్వావసు వీణెకు బృహతి యనియుఁ బేర్లు.

తాత్పర్యము.

శిరమునందలి ముందటి వెండ్రుకలను గొండెగాఁజుట్టి ముడివేసి వెనుకప్రక్క వెండ్రుకలను జాఱవిడిచి, పున్నమచందురునిఁబోలు మొగమునందు గోపీచంద నమును రేఖగా దిద్ది యెడమభుజముమీఁద వీణెదండమును నెడమపాణియందుఁ గాయమును నిలిపి, లేతలగు కుడిచేతివ్రేళ్ళతోఁ దంత్రులమీఁటను మెడఁగో నొంటిజంటెమువ్రేల, నడుమునకుఁ జిన్ని నారవస్త్రమును జుట్టి సమయ మెఱిఁగి మనోహరమగు రాగములతోఁ గాలము తాలము తప్పకుండ వాడవాడ యందుఁ బాడిరి.

సీ॥ భావికవీశ్వరా♦వళికి బట్టంగొమ్మ యుక్తగీతంబుల ♦ కోజఁబంతి
తుమ వినువారికిఁ ♦ గర్ణరసాయనం, బాయువు పెంపఁగ ♦ సమృతధార
రమణీయసద్గుణ♦రత్నరత్నాకరం, బఖిలరసంబుల ♦ కాటపట్టు
సలలితాలంకృతి♦చయములమణిపీఠి, యాత్మపుష్టికిని ది♦వ్యౌషధంబు
తే॥ భవ్యకావ్యంబు నీరీతిఁ♦బలికె నౌర, యహహా! వాల్మీకి యెంతమ♦హామహుండొ
యనుచునచ్చటఁజేరిన♦యఖిలజనులు, వాడవాడను నింత్రు క్రి♦వారములను.౩ ౫౫

భావి + కవీశ్వర + అవళికి = ఇకమీదఁ బుట్టఁబోవు కవిశ్రేష్ఠుల సమూహములకు, పట్టు + కొమ్మ = పట్టంగొమ్మ = ఉత్తకోల, ఆధారము, ఓజబంతి = మేలుపంక్తి, సైపంక్తి, రూ. ఒజ్జబంతి, తుమ్ర = ఓపికతో, కర్ణరసాయనఁబు = చెవులకింపైనది. సద్గుణ + రత్న = మంచిగుణము లను రత్నములకు, రత్నాకరము = సముద్రము, సముద్రమునందు రత్నములనలె నిందు సద్గుణము లనంతము లని భావము, అఖిలరసములకు = శృంగారాది నవరసములకు ఆటపట్టు = విహారస్థలము - నివసించుచోటు, అలంకృతి చయనములకు = నానాభేదములతోఁగూడిన అర్థాలంకార శబ్దాలంకార సమూహములకు, మణిపీఠి = రత్నముంచు పెట్టె, ఆత్మపుష్టికి = ఆథులచేఁ బ్రీతియున్న వారి మనస్తాపము పోవుటకు (2) జీవాత్మ స్వస్వరూపము వర్ధిల్లుటకు, జీవునికి జ్ఞానప్రకాశ మెక్కువగుటకు, దివ్యౌషధము = దేవతలు చేసిన శ్రేష్ఠమైన మందు, భవ్య = శుభకరమైన, మహామహుండొ = గొప్పశక్తికలవాఁడో, క్రివారములను = స్తోత్రములన, నింత్రు = నిండింతురు.

తాత్పర్యము.

తన నెనక రాఁబోవు కవీశ్వరులు కవితకు నాధారమై యోగ్యమగు రాగంబులకు మానాయై, ఓపికతో వినువారి చెవుల కమృతధారయై, ఆయువు వృద్ధి చేయుటకు నమృతమై, సద్గుణములనెడి రత్నములకు సముద్రమై, నవరసంబులకు నిలువనీడయై, యాథులను వ్యాథులను శమింపఁజేసి యాత్మపుష్టిగొనుచున్నట్లు చేయునదియై శ్రేష్ఠమైన కావ్యంబును వాల్మీకి వచించెఁగదా. ఆహా! యీయన యెంత మహామహిమగలవాఁడో, యని యజ్ఞశాలలయందలి జనులందఱు వీధివీధిని స్తోత్రములు చేయసాగిరి.

"యోగవాసిష్ఠ"మను గ్రంథము రామావతారమున వసిష్ఠునిచే రామునకుపదేశింపఁబడిన దని చెప్పఁబడినను, ఈపురాణమునే యర్జునోపాఖ్యానమను పేరఁ గృష్ణావతారమున భగవంతునిచే నర్జునునకుఁ జెప్పఁబడిన భగవద్గీతాసారము భగవంతుఁడర్జునున కుపదేశించిన యనేక శ్లోకముల యానుపూర్వ్యముతోఁగూడ నిర్వాణప్రకరణమున సువిపులముగ నున్నది. (యోగ. ౬ పూర్వ. సర్గ

౫౨-౫౯) అనియు. "అధ్యాత్మరామాయణమును యోగవాసిష్ఠమును విస్మృతములైనను భగవద్గీతకన్న నవీనము లను సంగతి వాని రచనవలననే స్పష్టమగుచున్నది." అని కీర్తిశేషులయిన బాలగంగాధర లీలకుగారు తమ గీతారహస్యమున వ్రాసిరి. నాస్తవమిదియే. ఆధునికులు తమ తమ మతసిద్ధాంతములకై రామాయణ మన పేరుపెట్టి గ్రంథములను వ్రాసి పూర్వఋషుల పేర్లు పెట్టిరి. సీతారామాంజనేయ మనునది వాస్తవముగ సీతారామాంజనేయుల సంభాషణమనియే కొందఱు భ్రాంతి.

ఉ॥ అందము దప్పకుండఁగ నభినయాభినయంబులతోడఁ దద్రస
స్యందిమనోజ్ఞవైఖరిని సారెఁ గుమారులు పాడుచుండ నా
నందరసాబ్ధిమగ్నులు జనంబులు మైమఱి పొంది మే లటం
చందఱుఁ దత్కళాశీలవుల నాదట మెచ్చిరి మేలివాక్కులన్. ౨౨౬

నయ + అభినయములతోడ = నీతులను సూచించు హస్తాదుల సంజ్ఞలతో, తత్ + రస = ఆయారసములు, స్యంది = కాఱుచుట్ట, చక్కఁగా వెల్లడియగునట్ట, సారెఁ = పలుమాఱు, ఆనందరస + అబ్ధి = ఇంపైన సంతోష మను సముద్రమందు, మగ్నులు = మునిఁగినవారు. మైమఱపు = దేహము తెలియక పోవుట, ఆదటన్ = ప్రేమతో.

తా త్ప ర్య ము.

నాణెము చెడకుండునటులు నయముతోను, నేత్రశిర గ్రీవా హస్తాభినయంబులతోను, నేయేరసము లొలుకువలుకులు పలుకుమరో యాస్వారస ముట్టిపడునట్లు బాలుడు పాడుచుండఁగా లోకులు సంతోష సాగరంబున మునిఁగినవారై దేహములను మఱిచి యాకుశలవులను బళిబళీ యని మెచ్చిరి.

* రామాయణము గానముసేయు కుశలవుల శ్రీరాముఁడు పిలిపించుట *

ఉ॥ రాజపథంబునందు మునిరాజకుమారకవేషు లానిశా
రాజముఖుల్ సుధాజలధిరాజకుమారికుమారుఁ బోలు ను
త్తేజులు పాడుచుండ రవితేజుఁడు రాముఁడు పిల్వఁ బంపెఁ బే
రోజ నిజాలయంబునకు నూర్జితకీర్తులఁ బుణ్యమూర్తులన్. ౨౨౭

నిశారాజ = చంద్రునివంటి, ముఖుల్ = మొగములు కలవారు, సుధాజలధిరాజ = పాలసముద్రమయొక్క-ఇట రాజశబ్దము శ్రేష్ఠార్థకము, కుమారీ = కూఁతురగు లక్ష్మీదేవియొక్క, కుమారుని = మన్మథునివంటి, ఉత్ + తేజులు = అధికమైన కాంతిగలవారు, రాజపథంబునందు = రాజమార్గమునందు, రవితేజుఁడు = సూర్యకాంతివంటి కాంతిగలవాఁడు - రాముఁడు, ఊర్జితకీర్తులన్ =

గొప్పయశస్సు కలవారిని, నిజ + ఆలయంబునకున్ = తనగృహమునకు; పేరోజ్ = గొప్పయుత్సాహముతో.

తా త్ప ర్య ము .

రాచబాటలందు మునివేషములు ధరించి చంద్రునివంటి ముఖములు గల వారై మన్మథునివంటి సౌందర్యముగలిగి యత్యంత తేజస్సుగలవారై పాడు చుండఁగా సూర్యతేజస్సువంటి తేజస్సుగల రామచంద్రమూర్తి యా కీర్తిసంప న్నులను బుణ్యాకారులను దనయింటికిఁ బిలిపించెను.

కం॥ బాలకులను జితరోలం, బాలకులను బాలశశిని, భాలికులను శ్రీ
పాలకులను రామక్ష్మా, పాలుండు కృపాలుఁ డగుచుఁ బనిచెం బిలువన్. ౨౪

జిత = ఓడింపఁబడిన, రోలంబ = తుమ్మెదఱుగల, అలకులను = ముంగు రులుకలవారిని- తుమ్మెదలకంటె నలుపును గాంతియును గల ముంగురులు గల వారి నని భావము. బాలశశినిభ = లేతచందురుతో సమానమగు, అలికులను= నొసలుగలవారిని, శ్రీపాలకులను= అవయవకాంతిని రక్షించువారిని; క్ష్మాపా లుఁడు = రాజు - రాముఁడు,

తా త్ప ర్య ము.

నల్లని తుమ్మెదలను మించిన ముంగురులుగలట్టియు, లేతచందురునిబోలు నొసలుగలట్టియు శరీరకాంతిగలట్టియు, బాలకులను రామచంద్రప్రభువు కృప గలవాఁడై పిలిపించెను.

ఉ॥ వారలఁ బిల్వఁ బంచి చెలు + వం బగుదివ్యసువర్ణపీఠిపై ఁ
బేరిమి నుండి తమ్ములును + బెక్కురు రాజు లమాత్యవర్యులున్
గూరిమిఁ గొల్వ భాసిలుచు + గొబ్బున నెమ్మది గారవించి తాఁ
గోరె వినంగఁ దచ్చరితఁ + గోవిదవర్యులు పాడుచుండఁగన్. ౨౫

ఇఁక నీగ్రంథమును గథానాయకుఁడే యంగీకరించెనని చెప్పుచున్నాఁడు. చెలువము = అందము, కాంచన సింహపీఠిపై = బంగారు సింహాసనముమీఁద; పేరిమిన్ = గొప్పతనముతో, అమాత్యవర్యులున్ = మంత్రి శ్రేష్ఠులును; వసిస్తుఁడు లోనగువారు, నెఱ + మది=నెమ్మది,= నిండుమనస్సుతో; సత్కరించి= పూజించి, కొనియాడి, కోవిదవర్యులు = గానమునఁ బండితులగు కుశలవులు.

తా త్ప ర్య ము.

ఇట్లు తాను బంగారు సింహాసనముపైఁ గూర్చుండి తమ్ములు సామంతరాజులు మంత్రులు లోనైనవారు చుట్టుకొని సేవలు చేయుచుండ వారిని బిలిపించి

'నాయనలారా! మీరేదోపాడుచున్నారే దానిని వినఁగోరెదను పాడుఁ' డని కోరెను.

కం॥ మారాకారుల సతిసుకు,మారుల మునివేషయుతకు♦మారులఁ దుల్యా
కారుల సమస్తవిద్యా,ధారులఁ గని నియతిశీలి ♦ దమ్ముల కనియెన్. ౨౩౦

మార + ఆకారులన్ = మన్మథునివలె నందమైన రూపముగలవారిని, అతి సుకుమారులన్ = మిగుల సుకుమారులైనవారిని, మునివేషయుత = ఋషి వేషముతోఁగూడిన, తుల్య + ఆకారులన్ = పరస్పరము సమానమైన దేహ ములు గలవారిని; నియతిశీలి = నియమము స్వభావముఁగాఁగల రామచంద్ర మూర్తి.

తా త్ప ర్య ము.

మన్మథునివంటి యాకారముగలవారిని మిక్కిలి సుకుమారులను ముని వేష ములు వేసిన బాలురను పరస్పరము సమానులుగా నుండువారిని నన్నివిద్యలు నేర్చినవారిని గని నియతియే స్వభావముగాఁగల రామచంద్రమూర్తి తమ్ము లతో నిట్లనియె.

కం॥ అందం బై నిష్యందము,రందం బై యమృతరసత♦రంగం బై స
చ్ఛందం బై విన బ్రహ్మా,నందం బై యమరఁగా గ♦ణంగిరి పాడన్. ౨౩౧

రామచంద్రమూర్తి శ్లాఘించినవిధముఁజెప్పుచున్నాఁడు.నిష్యంద=స్రవించు చున్న; మరందంబై = తేనెగలదై, అమృతరస = అమృతమువంటి రసము యొక్క, తరంగంబై = అలలు కలదై, సముద్రమున నలలు మీఁదమీఁదవచ్చు నట్లు దీనియందు రసమువెంటరసము పొంగి పొరలివచ్చు చున్నదని భావము. సచ్ఛందంబై = మంచి యభిప్రాయము గలదై - వేదార్థములతోఁగూడినదై; బ్రహ్మానందంబై = పరబ్రహ్మమయొక్క యానందమువంటి యానందము కలి గించునదియై; కణంగిరి = ప్రారంభించిరి.

తా త్ప ర్య ము.

తమ్ములారా! యందమై తేనెలొలుకు చున్నదై, యమృతరస ప్రవాహ మంబలి యలలవంటిదై వేదార్థములందలి మంచి యభిప్రాయములు గలదై విన విన బ్రహ్మానందమును గలిగించునదై యుండునట్లు పాడుచున్నారు. వింటిరా!

రామాయణము వేదార్థమును గలదై - శ్రుతికటువుగాక వినినింపై యైహి కానందము మాత్రమే ఫలముగాక యమృతమనఁగా మోక్షానందము గలిగిం చునదియై యదియు నలలవలె నంతములేక యెప్పటికప్పుడు క్రొత్తక్రొత్తగా

వచ్చునదియై యొప్పు బ్రహ్మానందమును గలిగించుట సత్యమేకదా, రాముఁ డేల యసత్యమాడును? ఆనందము - రెండు విధములు. విషయానందము - బ్రహ్మానందము. విషయసుఖమువలనఁ గలుగు నానందము విషయానందము. కమ్మని పదార్థములు తినఁట, యింపైన ధ్వనులు వినఁట, పరిమళ పదార్థములు మూచూచుట లోనగు వానివలనఁ గలుగు సంతోషము - విషయానందము. మోక్షదశయందుఁ బరిపూర్ణ బ్రహ్మానుభవమువలనఁ గలిగిన యానందము - బ్రహ్మానందము.

ఉ॥ సోదరులార! వింటిరె రస♦సోదయకారణ మై విచిత్ర శ
బ్దాదరణీయ మై విమల♦మై చెలువారెడు కావ్య మిందిరా
సోదరమూర్తు లీతపసి♦సూనులు గాన మొనర్ప నద్దిరా
మాదిరి మాఱె నంచు బహు♦మానపురస్కృతవాక్కు లాడిరన్. ౨౭-౨

రస = శృంగారాది నవరసములయొక్క, ఉదయ = ఉత్పత్తికి, కారణము = హేతువు. రసము సభ్యావాసమై భాసిల్ల అని, వినువారియందుఁ గలదు కాని ప్రదర్శకులయందులేదు. కావున వా రేరసము కలుగఁ బొడుచున్నారో యారసము మనయందుఁ బుట్టుచున్నది. విచిత్ర = శబ్దాలంకారములు. అర్థాలంకారములు, చిత్రకవిత్వము లోనగువానిచేత నాశ్చర్యకరమైన, శబ్ద + ఆదరణీయమై = పదములచేఁ బ్రేమింపఁదగినదై, విమలమై = కావ్యదోషములు, వ్యాకరణదోషములు మొదలగు దోషములులేనిదై, చెలువారెడి = మిక్కిలి మనోహరమగు, ఇందిరాసోదరతేజులు = లక్ష్మీదేవికిఁ దోడఁబుట్టువగు చంద్రుని కాంతివంటి కాంతిగలవారు, తపసిసూనులు = ఋషికుమారులు, సొంపు = అందము, మాదిరిమాఱె = సాటిలేక యతిశయించియున్నది. అద్దిరా=ఆశ్చర్యము, బహుమాన = గౌరవము. పురస్కృత = ముందుగాఁగల, వాక్కులు = మాటలు.

ఇందిరాసోదరతేజులు = పదార్థవృత్తి నిదర్శనాలంకారము. ఒక పదార్థ గుణమును వేఱొక పదార్థమందున్నట్లు చెప్పిన పదార్థవృత్తినిదర్శనాలంకార మగును. చంద్రునికాంతి చంద్రునియందే యుండునుగాని మఱియొకచోట నుండదు. అట్టిది యీ బాలురయం దున్నదని చెప్పుటచే నిదర్శనాలంకారము.

ఛందస్సు - మూఁడవపాదమున నఖండయతి.

అఖండయతి.

ఈ యతివిషయమై భిన్నాభిప్రాయములుగలవు. ఈగ్రంథకర్త దీని నంగీకరించినవారిపక్షమందుఁ జేరినవాఁడు. దానిని సిద్ధాంతము చేయుటకే యీయతిని నీ గ్రంథమందును నేతత్పూర్వ గ్రంథములందును బ్రయోగించెనుగాని మఱియొక

విధముగ వ్రాయలేకకాదు. దీని నిరాకరించువారు లక్షణ లక్ష్యములు శోధించినవారు కారు. భారతమైనను బూర్ణముగఁ జదివినవారుకారు. కావున నందలి ప్రయోగములు కనఁబడినపుడు వానిని సవరించి పారాంతరములఁ గల్పించుటయే కార్యముగ నంచుకొనినవారు గావునఁ బూర్వకవీశ్వరప్రయోగములను బెక్కులు సనరించిరి.

అయినను విచారములేదు. పూర్వప్రయోగముల ననుసరించు లక్షణ గ్రంథములున్నవి. ఎంతసవరించినను నేటికని వారి గృష్టపథమునఁ బడనివి వారికి సవరింప సాధ్యముగానివి భారతాదులందుఁ గలవు. మీమాంసకుఁ బూనుకొనిన గ్రంథవిస్తరమగును గావున సంక్షేపముగ దీనినిగుఱించిచెప్పఁబడును.

భీమకవి తన కవిజనాశ్రయమందు.

క॥ స్వరవర్గాఖండ ప్రా । ద్యుగు నిందుస్పర్శములుం ప్రయుక్తాక్షరముల్
పరగఁగ నెక్కటిపోలిక । నసనలు నాఁ బదివిధములఁ జనునట్లు మహిన్.

అని యతులు పదివిధము లని యం దఖండయతి యొకటాయని చెప్పి దానికి లక్ష్యముగ.

ఉ॥ మానుగ విశ్రమాక్షర సమంచితమై స్వరమాదినర్ద దదీ
యానగుణాక్షరంబె కొనియైనను జెప్పఁగ నొప్పు నీక్రియన్
భానసహస్రభాసి వృషభాధిపుఁడన్నటు లర్థయుక్తమై
పూనినచో నఖండనవి పొల్పగు నాదికవిప్రణీతమై.

యని వ్రాయుచు నిది పూర్వకవి సమ్మతమనియు స్వకపోలకల్పితము గాదనియుఁ జెప్పెను. దీనివలన సన్నయభట్టాదులు దీని నంగీకరించినా రనుట స్పష్టపడియె. ఇంక దీనిని నప్పకవికిఁ బూర్వులు, భీమకవికి వెనుకటిలక్షణజ్ఞులెట్లు లాదరించిరో పరికింతము. సులక్షణసారంబునఁ దాతంభట్ట లక్షణమూడామణి నుండి యతిభేదంబు లెఱిఁగించు సీసపద్యము నుదాహరించుచు.

"కాకువులు రివ్వడియును నఖండవిరతి
యుభయయతి యశేనర్గాదు లొనరుమెఱసి
కృతుల ముప్పదియొక్కటి యతులు దనరు
సర్వజ్ఞుల సమ్మతంబున జలధిశయన.
యనిచెప్పి, దీనిక లక్ష్యముగ భీమనచెప్పిన

'మానుగ విశ్రమాక్షర సమంచితమై' యనుపద్యము నుదాహరించుటయే గాక, భాస్కరరామాయణమునుండి.

ఉ॥ అన్నవు తండ్రియట్ల విను మంతియకాదటమీఁద రాజ వే
మన్నఁగొఅంతలేదు మణిమండన ముఖ్యములైన కానుకల్

అను పద్యము నుదాహరించెను. ఇప్పటికిని ముద్రిత గ్రంథములం దిదియే పారము కానవచ్చెడిని. ఆనందరంగరాట్ఛందమునందు నఖండయతిని యతి విభాగములం దొకటిగ గ్రహించి భీమనఛందస్సునండి "మానగ విశ్రమా ఱుర"మను పద్యము నుదాహరించుటయేకాక, తానిట్లు లక్ష్యమున్రాసెను.

క॥ ఆనందరంగనృపతి జ,నానందతసేయు నొక్కనాఁటిసెలవు పా
చ్చానగరున నెలకట్టడ, మూనుగ లెక్కింపఁ దుల్య మందురు పేర్మిన్.

అంతియకాక పూర్వకవికృత ప్రబంధములనుండి యీలక్ష్యముల నుదాహరించెను.

భారతము - అశ్వమేధపర్వమున.

క॥ నీవును దల్లులు బంధుజ, నావళి పురజనులు హస్తినాపురమునకున్
రావలయు ధర్మజుని సం,భావనయుం బడయుఁడెసఁగుఁ బరమసుఖంబుల్.

భారతము - ద్రోణపర్వమున.

ఉ॥ తేరులయొప్పు మోటువడఁ దేకువ దప్పిపదాతికోటి ను
గ్గైరుధిరమ్ములో మునఁగఁ గ్రమ్మిన యేనుఁగుపిండు. .

భారతము - ఆదిపర్వమున.

క॥ నావచనమున నపత్యముఁ, గావించును గుంతి నీకుఁ గడు నెయ్యముతో
నీవడిగిన యీ యర్థమ, చ్చూవె మనంబునను దలఁచుచుండుదు నేనున్.

భారతము - ఉద్యోగపర్వమున.

క॥ తమ తండ్రిభంగి నీకును, సముచితముగ భక్తిచేసి సజ్జననుతమా
ర్గమునఁ జరింపంగా విమ,లమతీ నీకొడుకు నట్లు లరయంగ నగున్.

అష్టమహిషీ కల్యాణంబున.

ద్వి॥ ఉన్నాఁడు తడవుగా ననన్నాఁడతండు, మన్నాఁడు మమ్ముఁ దెమ్మన్నాఁడటన్న.

అలసాని పెద్దన - హరికథాసారమున.

క॥ శరకోపయతికి ఖలతరు, కుఠారరూపమతికి శరగురునుత హృత్ప్ర
ర్తర నిరతికిఁ జతురాగమ, పరనా యవని మతికి యజపాధికభృతికిన్.

భాస్కర రామాయణమున.

క॥ రమణీయరత్నముల రుచి, నమరెడు నది పంక్తి కంధనగరు నృపాలో
త్తమ యిది దశయోజనవృ, త్తము వింశతియోజనాయతమునై యొప్పున్.

"దీనిని గొంద తాదేశయతికి నుదాహరణ మందురు. అదికాదు" అనియు వ్రాసెను.

భాస్కరరామాయణమున.

ఉ॥ అన్నవు తండ్రియట్ల వినుమంతియగా డగు మీఁదరాజ వే
మన్నఁగొఁ అంతలేదు మణిమండిత ముక్తకములైన కానకన్...
. ...

రాఘవపాండవీయమున.

గీ॥ గళిత హరికుంజరశతాంగముల ధరిత్రి, గప్పుచు యధామనోరథగతిఁజరించె
స్రవనిజారూఢ మదవారణ క్రియలకు, నిలువలేక పార్థబలయోధులు తొలంగె.

అని యిట్లనేక ప్రబంధములందు విస్తారముగ నుదాహరణయోగ్యముగా లక్షణకవులైన మహాత్ములు చెప్పియున్నారు. కనుక నిది జడయని తెలిసి యతుల నిలుపునది, యని వ్రాసెను.

కూచిమంచి తిమ్మకవియు లక్షణసారసంగ్రహంబున.

గీ॥ హల్లునకు హల్లు వడియిడునపుడు దాని, తుదిని స్వరము ఘటిల్లిన నది యఖండ
వడియనఁగఁబొల్పుఁ గృతులదేవాదిదేవ, యనుచుఁ జెప్పిన శైలకన్యాధినాథ!

యని లక్షణము లక్ష్యము నిచ్చెను. పుణ్యయు నీలక్షణమునకుఁ బ్రమాణ లక్ష్యములు భీమకవి యుదాహరించిన "అన్నవు తండ్రి యట్ల" యను పద్యం బును, శ్రీరంగమాహాత్మ్యమనుండి.

ఉ॥ ఆకులవృత్తి రాఘవు శరాగ్రమునందుఁ దృణాగ్రలగ్న నీ
రాకృతి వార్ధినిల్చుట దశాననుఁ డీల్గుట మిథ్యగాదె వా
ల్మీకులు చెప్పకున్నఁ గృతిలేని నరేశ్వరు వర్తనంబు ర
త్నాకరవేష్టితావని వినంబడ దాతఁడు మేరువెత్తినన్.

మనుచరిత్ర.

చ॥ అలరులబంతి జృంభికకు నడ్డముసేయుచుఁ గర్ణపాళి లే
దళికులు ద్రోయుమేనఁ బ్రమదాశ్రులు నొయ్యన గోట మీటుచున్,
అని వ్రాసిరి.

క॥ స్వర వర్గాఖండప్లుత, సరస ప్రాదులును బిందు సంయుక్తములున్
బొరి నెక్కటి పోలికలును, విరతులు పదికబ్బములను వెలయు మహేశా!

అని యతివిభాగములందు నఖండ యతిని జేర్చియు భారత ప్రయోగము లేమిని నిది సుప్రయోగము కాదనియె భారతమును బూర్ణముగ శోధించి యుండినఁ గానవచ్చియుండును.

ఆధునికగ్రంథ మగు వింజమూరి లచ్చారాయణిఁగారి లక్షణ సంగ్రహ సీసమాలిక యందు.

సీ॥వళికి నభిఖ్యలై వర్ణిల్లు ధరణిలో నవి రెండ్బది విధంబులను సదియె
యేఁబది విధములం చిల నల్వదియునొక్కటంచు ముప్పదియొక్కటంచు నిర్వ్యదియు నేడనుచు నిర్వదియు నాల్గన మన భీమనసచించిన యట్ల యతులు పదియె
పూర్వకపింద్రులపొ త్తంబులందున బహుళంబుగాఁ గానఁబడుచు నంట
నవి పదియె ప్రధానమని వచించిరిగాన వాని నిగ్గటఁ దేటపఱుతు వినుము
స్వరయతి వర్ణాఖ్యనళి యఖండశ్రాంతి స్రాగవిశ్రమము బిందాఖ్యవిరతి
ప్లుతము సంయుక్తంబు పోలికసరసంబు నెక్కటియన నొప్పు నివి పదియును,

నని కానఁబడియెడి.

ఈయన వ్రాసినదే యథార్థము. భీమకవి యఖండయతిక్రిందఁ జేర్చిన వానినే యెక్కొక్క శబ్దమున కొక్కొక్కటేరు పెట్టి యప్పకవ్యాదులు సంఖ్యాబాహుళ్యము గావించిరి. కాని భీమనకంటె వీరు హెచ్చుగఁ జెప్పిన దేదియు లేదు. అప్పకవ్యాదులు శబ్దమున కొకయతివంతున ఏనియతి - ఏసియతి - యుష్మత్తు యతి - అయ్యయతి - అమ్మయతి - అతియతి యని చెప్పుటమాత్రమే విశేషము. అట్లయినచో 'సోదరమాస్య లీతపసిసూను' లనుచో సోదరయతి యని చెప్పవచ్చును.

'సాంగంబులగుచుండ, నఖిలవేదంబులు' భారతము, అది. ౧౬౭. 'సాకారియై వచ్చి సకలంబుచూడంగ సితపద్మహస్తయై యతనిఁబొండె' (అరణ్య. ౫-అ. ౩౨౧ ప.) తిమ్మకవి సాంగ-సాంబ-నాదర శబ్దములకు మాత్రమే చెప్పెను. తక్కిన యిట్టివాని గతియేమి?

చం॥ అని మదినిశ్చయించి తగనండఱఁ బెల్వఁగఁబంచి వాఁతలో
ననిపని మాటలాడి వినయంబునఁ బ్రార్థనచేసి మీరు మీ
కొనరిన సైన్యముల్ పదునొకొంటికిఁ బ్రాభవ మాచరింపఁ జొ
చ్చిన సకలంబునొప్ప నభిషేకముఁ గైకొనుఁ డుత్సవంబునన్.

దీని మూఁడవపాదమందుఁ బదునొకొంటికి నని యున్న చోట సంధిగూర్చి స్వరప్రధానవడిగాను సోమయాజులు ప్రయోగించినారు. ఇది తెలియక కొండఱు మూఢులు 'దేశ్యనిత్యసమాసవడి యనకొందురు' అని యప్పకవి వ్రాసెఁగదా. ఆ సోమయాజులవారే స్త్రీపర్వము ౧ అ- ౮౩ పద్యము.

క॥ పాండవులవలన గీడొ, క్రొండును లేదధిప నీదు♦కొడుకులు ధరణీ
మండల మంతయు మ్రింగిరి ..అని వ్రాసిరే - దీని నప్పకవి చూచెనా?
ఇది యేమి యతి?

క॥ అతిథి నినుఁ గోరెనేనియు,
మతిఁ గింకిపడక యెలమ♦మానగొనక॥ —భార.
యవని కాంతరమున నోల♦మానగొనియె॥—నైషధ.
అహవోన్ముఖతకు నోల♦మానగొనక.—అనిదముసూచన. ఇది యేమి యతి?
భారతమందలి యీ ప్రయోగములకు ఏమిపేర్లు?

అనుశాసనిక పర్వము ౧ ఆ. 3౭౮ పద్యము.

క॥ అనిమతియుఁ బెచ్చు నెన్నఁగ । వినతించుచు శరణువేఁడి♦వినతశిరస్కుం
డను ముకుళీకృతహస్తుం । డను నైయేనండఁ దేవుఁ♦డతిశయకరుణ్.

ఆదిపర్వము ౬ వంశావతారము ౧౯ ల పద్యము.

ఉ॥ క్రచ్చఱ నొక్క రిక్కసుఁడ కాఁడు సురాసురులెల్ల నొక్కఁడై
వచ్చిన నీవచూడఁగ నవార్యబలోద్ధతిఁజేసె వారల్
వ్రచ్చినధింతుఁగాక యిటవచ్చి శ్రమంపడియున్న చోట నే
నిచ్చగ వీరిదైనసుఖ నిద్రకు భంగముసేయనేర్తునే?

నేను + ఇచ్చగ్ = నేను బుద్ధిపూర్వకముగ ననియర్థము. దీని పైపద్యము చూడుఁడు.

ఉ॥ నామనమార దీనిఁ గని♦పుడె సంశయమయ్యెఁ జాలు నా
కిమహనీయ రత్నము ఎహింపఁగ నట్టిఁడితండె ॥ సౌప్తికము ౨ ఆ ౯౭ప.

శాంతిపర్వము. ౨-౨౯౭.

గీ॥ సాంగవేదవేది♦యగు పురోహితుఁ డెట్లు .

ద్రోణపర్వము ౨-౨౮౦

చం॥ అనిమిషదైత్య కింపురుషులాదిగ నెవ్వరు వచ్చికాచినన్
దునుమును నెల్లి సైంధవునిఁ దోయజమిత్రుఁడు గ్రుంకకుండుము
న్న నరవరేణ్య! యత్తెఱఁగు న్న కొనరింపఁగ రాకయున్న నే
ననలముఁజొచ్చువాఁడ నృపులందఱుఁజూడఁగ గాండివంబుతోన్.

అనుశాసనికము 3-౧౦౦.

తద్దా । నము లొనరింతు రవి పాచు♦నాదురితములన్.
మత్త॥ ఎన్నఁగఁ । న్నేనిమోహముగాదు దిగ్ధరణీ♦రవీందు లెఱుంగఁగన్.
ఆది. ౭-౧౪౨.

భీమ ఖండము. 3 ఆ. ౬౧ ప.

సీ॥ లక్ష్మికెంగేలి లీలారవిండమ్మున.. ॥
చం॥ మగఁటిమిఁ జెంద్రగజ్జురస♦మంటిన వామపదాంబుజంబునఁ.

చంద్రాంగదచరిత్ర, ౧ ఆ. ౪ ప.

శ్రీరామానుజనామధేయము భళీశే సార్థతంజెందఁ జ
క్రూరమ్యస్థితిమై మెలంగి శరభం♦గోద్యద్గతింగాంచి.

వరాహపురాణము - 3 ఆ.

కం॥ శ్రీవాసలోచనాబ్జ ది, శావిజయ స్తంభదండ ♦ చయచంతురిత
క్ష్మావలయ తుళువకూపా, రావారమ్యంగాంక యీశ్వ♦రి ప్రభుసరసా.

కావ్యాలంకారచూడామణి, 2-శి-౨.

తే॥ స్వర్ణగిరిచాపుఁడర్చింపవలయు వేల్పు। స్వాంతమగు మంత్రమా ప్తపం♦చాక్షరంబు॥

అప్పకవి, ౪ ఆ. 3౮౧ ప.

కం॥ తోటలు లెస్సైయున్నవి। తాటాదూటములుగావు♦ తాపసులుండఁ
బేటలు దామోదరుచె। ర్లాటలకు న్నెళవులు మధు♦ రాపురిచెంతఁ.

గ్రంథవిస్తరభీతి సంక్షిప్తము.

తా త్ప ర్య ము.

తమ్ములారా! వినచున్నారకదా. ఈబాలకు లేకసము నభినయించి పాడు చున్నారో యీరసము మనయందుఁ బుట్టి మన కనుభవమునకు వచ్చుచున్నది. ఇదిగాక కవిత్వమా విచిత్రశబ్దములచే సొంపైయున్నది. ఏదోషమైనను లేక యున్నది. ఇట్టినిర్దుష్టమై గుణవంతమై శ్లాఘ్యమైన కావ్యమును చంద్రబింబ ములవంటి యీతపసికుమారులు పాడుచున్నారు. అని సగౌరవముగా బహూ కరించి పలికెను.

కం॥ ఆలాపాదుల మధురిమ, బాలకు లట వెల్లిగాఁగ ♦ బాడిన సభ్యుల్
క్రోలిరి కుత్తుకబంటిగ, వ్రాలిరి తలమునకలైనఁ ♦ బరవశు లగుచున్. ౩33

ఆలాప + ఆదుల = ఆలాపము మొదలగువాని యొక్క, మధురిమ = తీపు, వాలాయము = ఎడఁదెగక, వెల్లిగాఁగ = ప్రవాహమువలెఁ గాఁగా, కుత్తుకబంటిగ = గొంతుదాఁక, దఘ్నార్థంబున బంటి కొలఁదు లగు, క్రోలిరి= త్రాగిరి.

తాత్పర్యము.

ఆలాపము - రాగము, వీనితియ్యందనము ప్రవాహమై పాఱునట్లు బాలకులు రామాయణము గానముచేయఁగా వినువారి లారసమును గుత్తుకవఱకు నిండునట్లు త్రావి యింకను దనివిచాలక దానిలోనే మునిగి పరవశులైరి.

చం॥ అది గని రామచంద్రుఁడు ధరాధిపలక్షణలక్షితాంగులై
పొదలిక యానివేషములఁ ♦ బూనినవారిఁ, గుశీలవాధ్యులై
సదమలహృత్తపస్వులయి ♦ జనగువారల, నాకునఁ శుభ
ప్రద సుమహానుభావకథఁ ♦ బొడెడివారి విరుండు సాధువుల్! ౩౩౪

అది = సభ్యులు పరవశులగుటను, ధరాధిప తాంగులై = రాజచిహ్నములతోఁగూడిన యవయవములు గలవాఁడైనను, కుశీలవాధ్యులై = గాయకులలో శ్రేష్ఠులై, సదమలహృత్ = నిర్మలమైన మనస్సుగల, తపస్వులయి = ఋషులయి, రాజలక్షణము లెక్కడ? మునివేష మెక్కడ? తపస్సెక్కడ? గానమెక్కడ అని విరోధాలంకారధ్వని వంశపారంపర్యముగ రానిపిన్న యహంకారకారణమగును గానకళాపాండిత్యమట్లు రానివయ్య బాలకుల కహంకారకారణము కాలేదని తపస్వులనుశబ్దము తెలుపుచున్నది. నాకునఁ శుభప్రదము=(1) సర్వేశ్వరుఁడగు నాకుఁ గూడ శుభమునిచ్చునది, ఇఁక నితరులమాట చెప్పనేల? యని భావము. కావ్యార్థాపత్తి ధ్వని నాకునఁ సుమహానుభావ కథ = నాకంటె మహానుభావుఁడా లగుదాని కథ. చూ. బాల ౭౧౫పద్య వ్యాఖ్య. నాకునఁ = పంచమ్యర్థమున షష్ఠి. "విలువిద్యనొరులు నీకగ్గలముగ లేకుండ" భార. ఆది. ౫౫ అని ప్రయోజనము. మహానుభావమైన కథ, 'సోఅంగవేదయదివానవేద' యన్నట్లు సర్వజ్ఞుఁడగు నాకును దెలియఁగష్టమైన మహిమగల చరిత్రమును. ఈ యర్థము చెప్పిన సర్వజ్ఞతకు హానిరాదా యనిన 'యస్యాస్తే మహిమానమాత్మన ఇవ త్వద్విల్లభోపి ప్రభుః ॥ నాలంమాతు' మ్మని యామునాచార్యులు నడివిరి. మఱియును 'దేవిత్వన్మహిమా నచాపి హరిణా నాపిత్వయా జ్ఞాయతే। యద్యస్యైవ మథాపినైవ యువయోస్సర్వజ్ఞతాహీయతే। యన్నాస్త్యేవ తదజ్ఞతా మనగుణాం సర్వజ్ఞతాయావిదు। రోష్ణీమాంభోజ మిదం తయాఖలు విదన్భాంతోయ మిత్యుచ్యతే' యని కూరేశులుకూడ నడివిరి. (2) నాకునఁ = భార్య నెడబాసియున్న నాకును, శుభప్రదము = సౌఖ్యమిచ్చునది. భార్యావృత్తాంతము వినఁగానే విరహికి విరహవేదనపోయి సౌఖ్యము కలుగునఁగదా. శ్రీరామచంద్రమూర్తికిఁ దేజస్సు సీతాసంబంధమువలననఁగలిగినదేయని "జనకసుతాసంబంధం। బున రాముం డప్రమేయ పురుతేజుఁ"డని యారణ్యకాండమునఁగలదు. ౫౮౫. సీతవలననే రామచంద్రమూర్తి శ్రీరా

మచంద్రమూర్తియయ్యెను. ఆమెసంబంధము లేకున్నఁ బరశురామునివలె నపూజ్యుఁడయి యుండును.

అపవాదమునకు భయపడి సీతను విడనాడుటచే రామచంద్రమూర్తి చరిత్రముకూడ మఱింత కళంకితమైనది. లోకు లనినా రనియే సీతను విడిచినాఁడా? ఆయనకుఁగూడ సందేహముండియే నలువురు దానిని తెలిసికొనిరని విడిచినాడు గాని సీత నిర్దోషురాలని నమ్మియుండిన నట్టిభార్యను వేలవిడుచు - ననుఁ నపవాద మీ గ్రంథమువలనఁబోయి వాస్తవార్థము తెల్లమగుచు గావున నిది నాకును శుభప్రదమని భావము. భర్త నగుటచే భార్యహిత మెంచవలసినది నాకు విధియయ్యెయుండఁగాఁ బురుషుఁడ నగుటచేఁ బారుష్యము నహించి కలుషచిత్తుఁడనై నిరపరాధినియగు దన్ను బాధించినను, స్త్రీయగుటచే సహజవాత్సల్యము గలదై నన్ను క్షమించె. ఆకారణమున నామె నాకంటె మహానుభావురాలే కదా. మహానుభావుఁడగు రామచంద్రమూర్తి చరిత్రమును మహానుభావుఁడగు వాల్మీకి రచించుటచేను, మహానుభావులగు కుశలవులు పాడుటచేతను, సుమహానుభావమని చెప్పనగు నను కొంతఅయభిప్రాయము సరిగాదు. స్వచరిత్రమని రామచంద్రమూర్తి భావించియుండిన నాస్థప్రశంసగల దీనిని వినియేయుండఁడు. రామచంద్రమూర్తి ధీరోదాత్తుఁడు కదా. ధీరోదాత్తుఁడవికత్థనుఁడు. స్తోత్రప్రియుఁడు గాఁడు.

సాధువుల్ = సాధువులారా. అసాధువులకు రామాయణము రుచిఁదు. "కుక్కకు నాజ్య మిందునే" పంచ.

వ్యాకరణము.

సాధువుల్ = మధ్యమపురుష బహువచనయోగంబున నారగాగమంబు విభాషనగును.— వ్యా - తత్సం. ౬౭ సూ.

తాత్పర్యము.

ఇట్లు సభ్యులా గానమహిమచే నానందపరవశులై యుండుట గాంచి శ్రీరామచంద్రమూర్తి వారితో నిట్లనియె. ఓ సాధువులారా! 'సద్యఃఫలం సంగీత' మని గానమనోహరత్వమున నానందమగ్నులగుచున్నారు. సంగీత మాపాతమధురము. కావున విన్నంతవఱకే మధురము. ఆవలకాదు. ఇది యట్లుగాదు. కావున మీరు కథయందుండు విశేషమునగూడ గ్రహించుటకై సాహిత్యభాగమునకు మనస్సీయవలెను. అది దృఢముగ మనస్సున నిలిచి స్మరించినపు డంతయు సంతోషము కలిగించును. శ్రేయస్సును సమకూర్చును. అదెట్లనిన మీరు నన్ను మహానుభావుఁడని భావించియున్నారు. ఈ చరిత్రము నాకంటె మహానుభావురాలి విషయము. సీత యంతటి మహానుభావురాలని నీకుఁ దెలిసియుండిన నేల విడిచితివందురా? అందు దోష మెవరిదో యిప్పుడీ గ్రంథము

వలన స్పష్టపడును గావున మీరు శ్రద్ధతో వినవలసినది. ఇట్లు పాటలు పాడుచు పీథులవెంట వచ్చువా రెండతో గలరిని తలఁపకుఁడు. వీ రుదరపోషణార్థమై వచ్చినవారుగారు. వీరి దేహమునందు రాజుల కుండఁదగిన మొక్కట్లుగాన వచ్చుచున్నవి. వేసిన వేషమా మునివేషము. వీరు రాజకుమారులైరా, భిక్షాటనముఁ బ్రియప్పగ్గిగాదు. ముగలకుమార్కులైరా, ప్రతిగ్రహము నాసింపరు. వారికి ధనముతోఁ బనిలేదు. కావుఁ వీరు గానముసేయుట స్వలాభాపేక్షచేఁగాదు వీరు గానవిద్యయందు నభినయమందు నిపుణులై తమ విద్యలను గీర్తికోరి ప్రకటింపవచ్చిన వారందురా, కాదు ఏలన, పండితపుత్రులన్నట్లు వేషమునమాత్రమే మునికుమారులుగాక నిర్మలమైన మనస్సుగల తపస్వులు. ఇట్టివారు తమ్మొకరు మెచ్చుకోనలయునని పీథులసెంట వత్తురా? రాఁగు. ఇది శుభము గలుగఁజేయు మహానుభావురాలికథ. ఇందుఁ బ్రతిపాదింపఁబడిన నాయిక స్వయముగా శుభము నిచ్చునది. ఇందుఁ జెప్పఁబడిన పాత్రము నట్టిదే. (శుభప్రదయగు సుమహానుభావురాలి కథ) కావున నీ చరిత్రాంశమును గూడఁ జక్కఁగా వినవలయును.

తే॥ అనుచు సభ్యుల బాలకు లలరఁ బిల్లి, వారు దీపనకును దీపుఁ గూరి పాడఁ దిన్నఁ దిన్నగ గద్దియ డిగ్గి వచ్చి, సభనఁ గూర్చుండి వినె సహా సక్తిమతిని.

అలరి = సంతోషించుచున్నట్లు, గద్దియ- సింహాసనము, రామచంద్రమూర్తి సింహాసనమునుండి మెల్లమెల్లగ దిగి నలువురితోపాటు సభలోఁగూర్చుండి మనస్సిచ్చి వినెనని యన్వయము. డడడడి ధ్వనిచేయుచు దిగిన నలువురు తన్నేచూతురనియు దానివలన రసభంగమనియు మెల్లగ దిగెను. భగవత్కథాశ్రవణమందు సర్వజగలు సమానులే కాని గొప్పకొలఁదు లుండరాదని సింహాసనమునుండి దిగెను. తియ్యని పదార్థము తానొకఁడే తక్కినవారికర్పించి తనుభవింపరాదనియు సింహాసనమునుండి దిగెను సనుమునందు -- సభయందు. యశఃప్రభృతుల యంత్యసకారమునకు లోపంబు వైకల్పికంబు. సు-వ్యా- తిత్సమ. ౯౩- సదము-సదస్సు.

తా త్ప ర్య ము.

అని బాలకుల కుత్సాహము జనింప నిట్లు సభ్యులతోఁజెప్పి యాబాలురు తేనెలోఁజక్కెరకలిసినట్లు తీపునకు మఱింత తీపుకలుగునట్లు పాడుచుండ భగవత్కథలు చెప్పెడువారికంటె వినువారున్నతస్థానమం దుండరాదు. కావున రామచంద్రమూర్తి సద్దుచప్పిడిలేక మెల్లగ సింహాసనమునుదిగి వచ్చి నలువురితో పాటు కూర్చుండి వినసాగెను. ఆహా! రామాయణము రామచంద్రమూర్తినిఁ గూడ నాకర్షించెఁగదా!

క౦॥ శ్రీరామోత్సాహ వ్యాహారములఁ మార్గవిధి మహానందమునై
నీరీతి వారు పాడిరి, సారం బైనట్టి రామచరితం బెల్లన్. ౩౬

ఉత్సాహ వ్యాహారములఁ = సంతోషము కలిగించు మాటలచే, మహానందమునై = గొప్పసంతోషముచే, సారము = శ్రేష్ఠము, రసనంతము, మార్గవిధి – దేశి, మార్గ మన రెండువిధములలో సార్వత్రికమైన మార్గిప్రకారము.

తాత్పర్యము.

శ్రీరామచంద్రుని యుత్సాహకరములైన మాటలకు మిగుల సంతోషించినవారై కుశలవులు దేశాటనియమములులేక యెచ్చటనైనను బాడఁ గూడిన మార్గి మను సంగీతవిధానము ననుసరించి రామచరిత్రమంతయు నిట్లు పాడిరి.

'తపమున స్వాధ్యాయంబున' నను పద్యముమొదలింతదాఁకనీ రామాయణంబున కుపోద్ఘాతమని తలఁచునది. ఎట్లు నాటకమున నాదియందుండు ప్రఁడుటవన నాటకాంతర్గతమో యట్లులే ఈ యుపోద్ఘాతముకూడ రామాయణాంతర్గతమే. ఈ యుపోద్ఘాతమున వక్తృవైలక్షణ్యము, విషయవైలక్షణ్యము, ప్రఁబంధవైలక్షణ్య మను నీ మూఁడు విషయములు పరించువారికి గ్రంథమునై గౌరవము కలుగుటకై చెప్పఁబడినవి గ్రంథమున గౌరవబుద్ధి కలిగినఁగాని లోకులా గ్రంథపరనార్థము ప్రవర్తింపరు. అట్లు ప్రవర్తించినఁగాని దానివలనఁ గలుగు లాభము పడయఁజాలరు కుశలవులు పాటపాడుట మొదలైనవి రామాయణ రచనానంతరముకదా జరిగెను. అదియెట్లు రామాయణపూర్వభాగమున న్వాయఁబడెను. అని యాక్షేపింపరాదు. (1) వాల్మీకి త్రికాలజ్ఞానికావున దన యోగదృష్టిచే రామనిర్యాణాది వృత్తాంతము ముందుగఁ దెలిసి చెప్పినట్లే దీనిని జెప్పెనని తలంపవచ్చును. (2) వాస్తవమున నీ యుపోద్ఘాతములోని కుశలవుల విషయ ముత్తరకాండమున సరియయిన స్థలమునందే చెప్పఁబడినది, ఆ విషయమే లోకులకుఁ బ్రబోచనార్థమై తెలియుటకు ముందుగను జెప్పఁబడినది. కావున నీ యొకసర్గము (౪ వది) తరువాతఁ జేర్చెనని చెప్పినను బాధలేదు. (3) నాల్గవ సర్గము వాల్మీకి రచితముకాకయుఁ బోవచ్చును. రామాయణము పూర్తియయిన పిమ్మట నాయన శిష్యుఁ డెవఁడేని జరిగిన వృత్తాంతము ప్రబోచనార్థమై చెప్పియుండవచ్చును. ఇట్లు చేర్చుట కొన్ని గ్రంథములందుఁ గానవచ్చుచున్నది. యాజ్ఞవల్క్యస్మృత్యాదియందు నిట్లున్నదని వ్యాఖ్యాతయగు విజ్ఞానేశ్వరుఁడు వ్రాసియున్నాఁడు. నాటకరచనానంతరము గ్రంథకర్తయో మఱియొకరో ప్రస్తావన వ్రాయు నాచారమును గలదుగదా. యోగదృష్టిచే జరగఁబోవు వృత్తాంతము ముందుగ వాల్మీకి తెలిసికొని నాలు

గవ సర్గము వ్రాసె నను విషయమున నొక సందేహము తోఁచును. అదేమన.- కుశలవులు శ్రీరామచంద్రులయెదుటనే యీ నాల్గవ సర్గముకూడఁ బాడిరి గదా - అప్పు డా సర్గమునందుఁ జెప్పఁబడిన 'రాజకుమారులు' 'రామచంద్ర విభు మాఅటమాస్తి' లను సీపద్యములను విన్నప్పుడు గాయకులు తనకుమారులని రామచంద్రమూర్తికిఁ దోఁపకయుండునా? వెంటనే యీవిషయము విచారించి యుండఁడా? కావున నిది యసంగతము. సమాధానము.— బిడ్డలయందుఁ గాననచ్చునవి తండ్రిమొక్కల్లేగావు మేరమామలు మొదలయినవారి పోలికలు నుండును. కావున పోలిక యున్నమాత్రముననే మీరు నాకొడుకులా యని రామచంద్రమూర్తి వారి నేమని యడుగును? ఆ పొలుఁకుఁ దామి వాల్మీకిశిష్యుల మని మాత్రము తెలియునుగాని తా మారామచంద్రమూర్తికుమారు లగుట తెలియదు. అందున్నవారిలో శత్రుఘ్నుఁడుతప్ప మఱియెవ రేమియు నెఱుఁగరు అదియునుగాక సీతాదేవివిషయమున వాల్మీకి యేమి చెప్పునో యనియు నామెవిషయము లోకమెఱుఁగ వలయుననియు రామచంద్రమూర్తి యభిలాష కావున నీ సందేహము తీర్చుకొన యత్నించెనేని యది విఘ్నముగును కావున రామచంద్రమూర్తి యీవిషయము ప్రస్తావింపక యుండనిచ్చుగ ఆలోచించి చూడ నీనాల్గవ సర్గమును గుశలవులు పాడలేదనియు వాల్మీకియో యీయన శిష్యుఁడో చేర్చిరనియుఁ జెప్పుటయే బాగని తోఁచుచున్నది. చానివలన గ్రంథమున కేబాధయులేదు. ఇదమిత్థమ్ముని శోధించి స్థిరపఱుప సాధ్యమెగాని విరామము లేదు. శ్రమము మెండు. కావున నవిశ్రమింతము. మఱియొక యాక్షేపము.—మొదట మూఁడుసర్గములయందు వాల్మీకి స్వవిషయము తాను యోగదృష్టి కలవాఁడనని తనకు బ్రహ్మ సాక్షాత్కరించెనని చెప్పుకొనుట యాత్మస్తుతికాదా?

సమాధానము.— మొదటి మూఁడుసర్గములయందు గ్రంథోత్పత్తి విధము చెప్పఁబడినదేకాని మఱియేమియుఁ జెప్పఁబడలేదు యోగదృష్టి యనునది ప్రాత్యప్రాయులమైన మనకిప్పుడసాధ్యముగఁ దోఁచుచున్నదికాని యది యోగాభ్యాసపరులకందఱకు నాఁటికినేఁటికి లభించునదే. ఈవిషయము చెప్పకుండిన గ్రంథమునకుఁ బ్రామాణ్యమే తప్పును. కావున నున్నదిన్నట్లు చెప్పుట దోషము కాదు. యోగదృష్టి గలవారు అనాఁడు వాల్మీకిచూచిన దంతయు నేఁడు చూడవచ్చును. యోగవిద్య యొకరిసొత్తు కాదుకదా! అనాఁడు చూచినవాఁడు వాల్మీకి యొకఁడేకాఁడు. భరద్వాజాదులును జూచిరి.

మఱియొక యాక్షేపము.— నాల్గవసర్గము తరువాతఁ జెప్పఁబడిన దన్నట్లు మొదటి మూఁడుసర్గములకూడఁ దరువాతఁ జేర్పఁబడినవని యేల చెప్పరాదు.

'వాల్మీకి ప్రశ్నించెను' అని యీప్రకారము ప్రథమపురుషమేకదా ప్రయోగింపఁబడినది.

సమాధానము.—ప్రథమపురుషము ప్రయోగింపఁబడుటచేతనే యీసర్గములు వాల్మీకి చెప్పినవి కావన వలనపడదు. తన్ను ద్దేశించి చెప్పునపుడు వినయసూచనగాఁ బ్రథమపురుషము ప్రయోగింపఁబడును. నేను అని చెప్పుటకు మాఱు 'వీఁడు మీదాసుఁడని చెప్పుట కలదుకదా అంధ్రమహాభారతమున నన్నయభట్టు 'నన్నయభట్టు ధీరతఁ', 'నన్నపార్యుఁడు' అని ప్రయోగించెనఁగదా.

అంతియఁగాక ప్రథమసర్గముకూడఁ గుశలవులు రామసన్నిధానమునఁ బాడిరని యుత్తరకాండమునఁ జెప్పఁబడెను. (ఉత్తర. ౧౪౭౬ ప).

అప్పటికి రచింపఁబడకుండిన వారెట్లు పాడియుందురు? అదియునుగాక యీమూఁడు సర్గముల విషయ మితరులకుఁ దెలియునదికాదు. ఈవిషయ మాయన వివరింపకుండిన బాల. ౨౪౦ వ పర్యమున బ్రహ్మ పల్కిన దిది, ఒహుపాప విచ్ఛేది, క్షితిని బ్రవర్తింపఁజేయుమాత్రమధికారిమందితి, నసిన వాక్యము లెట్లు బోధపడఁ గలవు?

మనుస్మృతియందును.

శ్లో॥ సతైఃపృష్టస్తథా సమ్యగమితౌజా మహాత్మభిః
ప్రత్యువాచార్చ్యతా స్సర్వాన్ మహర్షీం శ్రూయతా మితి॥

మనుస్మృతి మనువు వచించినదైనన 'మనువును ఋషు లడిగిరి. ఆయన వారి కిట్లు చెప్పెను' అని యందుఁ గానఁబడుచున్నది.

దానిపై వ్యాఖ్యాతయగు కుల్లూకభట్టు.

"ప్రాయేణా చార్యాణా మియంశైలీ యత్వాభిప్రాయ మపి పరోపదేశమివ వర్ణయంతి. అత ఏవ 'కర్మాణ్యపి జైమినిఃఫలార్థిత్వా' దితి జైమినే దేవ సూత్రం. అతఏవ 'తదుపర్యపి బాదరాయణ సంభవా' దితి బాదరాయణ స్యైవ శారీరకసూత్రం" అని వ్రాసెను. సాధారణముగ నాచార్యులశైలి యిట్లే యుండును. స్వాభిప్రాయముకూడఁ బరు లుపదేశించినట్లు చెప్పుదురు. కావున నసే జైమిని రచించిన సూత్రములందే 'జైమిని యిట్లు చెప్పెను' అని చెప్పఁబడును. శారీరక మీమాంసయందును బాదరాయణు లిట్లే వ్రాసిరి. కావున వాల్మీకి నారదు నడిగెను, వాల్మీకి నారదునకుఁ జెప్పెన, లోనగునవి వాల్మీకి రచించినవి యనియే యెఱుఁగవలయును.

ఈ క్రింద వివరింపఁబడు విషయము గోవిందరాజీయ వ్యాఖ్యానంబునఁ గలదు. ఈ రామాయణమునఁ బదునెనిమిది విషయములు కలవు. వానిపే ర్లం ధ్రంధుఁ దెలుపఁబడును. వేదాంతములయందు జగత్కారణ మనఁబడునది విష్ణు

మూ ర్తియే కాని బ్రహ్మరుద్రాదులు కారని రామాయణము విశదీకరించు చున్నది. ఈయర్థము సంక్షేప రామాయణమున విశకలితముగా నున్నను నిచ్చట మీమాంసా న్యాయపూర్వకముగఁ బరిపూర్ణ రామాయణము విశద ముచేయుచున్నది. కానఁ బునరుక్తము కాదు. "స్రాయేణ పూర్వ భాగార్థో, ధర్మశాస్త్రేణ కథ్యతే। ఇతిహాస పురాణాభ్యాం, వేదాంతార్థః ప్రకాశ్యతే" యన్నట్లు లిది యితిహాసము గాన వేదాంతార్థవిచారరూప మని యెఱుఁగునది. "యతోవా ఇమాని భూతాని జాయంతే, యేనజాతానిజీవంతి, యత్ప్ర యం త్యభిసం విశంతి, త ద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ" యని యుపని షత్తునందు కారణ వాక్యమునందు జగత్కారణము బ్రహ్మ మని చెప్పఁబఱి యున్నది. ఆ కారణము త్రిమూర్తులలో విష్ణువేయని యీ గ్రంథమున విశదము. ఒక గ్రంథమునఁ బ్రతిపాద్యవిషయ మాఱువిధముల నిశ్చ యింపవలయును. "ఉపక్ర మోపసంహారా వభ్యాసో పూర్వతాఫలం। అర్థ వాదోపపత్తీచ, లింగంతాత్పర్యనిర్ణయ" గ్రంథాది - గ్రంథాంతము - గ్రంథ మధ్యము - అపూర్వత - ఫలము - అర్థవాదము - యుక్తులు ఏనిచే గ్రంథప్రతి పాద్యవిషయము తెలిసికొనఁదగు. ఇవియన్నియు విష్ణువిషయమున నే కీభవించి యున్నవి.

(౧) గ్రంథాదియందు - 'ఎవ్వఁడీ ధారిణి' నని వేదాంతమునందుఁ జెప్పఁ బడిన గుణవంతుఁడు త్రిమూర్త్యాదులలో నెవ్వఁడని వాల్మీకి ప్రశ్నించినపుడు రామచంద్రమూ ర్తిగ నవతరించినవాఁడే యని "జనియించెనయ్య యిక్ష్వాకు వంశంబున' నఁనదిమొనలు నారదుఁ డుత్తరముచెప్పెను. విష్ణువేకదా రామ చంద్రమూ ర్తిగ నవతరించెను.

(౨) అంతమున బ్రహ్మవాక్యమునందు సకలజగత్కారణుఁడగు విష్ణువే రామ చంద్రమూ ర్తియని స్పష్టముగ నున్నది. చూ. ఉత్తర(౧౫౮-౧౫౯-౧౬౫). "పూర్వంబు జగములఁ బొలియించి మాయచే, స్వయముగ జలరాశి శాయి వగుచుఁ" "డొలుత సృష్టించితి జలములయందు నన్ను" "వారిజంబున నీనాభి వలన నన్నుఁ గలుగఁజేసి" "రాముఁడు విష్ణు" ఇత్యాదులు బ్రహ్మవాక్యములు.

(౩) గ్రంథమధ్యమున=బాలకాండమున "ఈలోనన జాంబూనద।చేలుండు జగత్ప్రభుండు శ్రీకరభృశారు। గ్జాలుండు శంఖచక్ర గ।దా లలితుఁడు విష్ణు మూర్తి త్వర విచ్చేసెఁ." బాల రగగి ప. అనుపద్యమున జగత్కారణత్వము విష్ణుదేవునకుఁ జెప్పఁబడెను "అరిమర్దన నీవేకద। పరమగతివిమాకు నెల్లవారికిఁ గానఁ" అను దేవతల వాక్యముచేతఁ బరాత్పరున కసాధారణమైన సర్వ శరణ్యత్వ మను గుణముచెప్పఁబడెను. ఆపైన 'కాళగళాదిసురుల్ మధుద్విషుఁ

వినతి యొనర్చి యసుపగ్యమున సర్వస్తోత్రార్హతయుఁ జెప్పఁబడెను. 'ఏ నెఱుంగుదు రాజేంద్రయీమహాత్ము రాము సత్యపరాక్రమోద్దాము మఱి ప్రసిద్ధతేజోధికుండు వసిష్ఠమునియు నీతపస్సిద్ధులెల్లరు నెఱుఁగువారు" అను విశ్వామిత్రవాక్యము "వేదాహమేతం పురుషం మహాంతం। తమేతంవేదాను వచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా నాశకేన" యను శ్రుతియందున్నట్లు మహాపురుషతయు, తపోబలములేక తెలియ సాధ్యముకాకుండుటయు శ్రీరామచంద్రమూర్తివిషయమునఁ దెలుపఁబడెను. సీతావివాహఘట్టమున వంశక్రమము చెప్పునపుడు "అవ్యక్తజుఁడు నిత్యుఁడవ్యయుండగు బ్రహ్మగనె మరీచి"నను (బాల. ౧౩౮౫ ఎ) వసిష్ఠుని వాక్యమున సకలమూలకారణత్వము చెప్పఁబడినది. "కం. గడు సుంగైదువు వేలుపు, వడికిని శివధనువు పెడిలి పడుటయు వేల్పం। దుడుములు మునులను విష్ణువె।కడునధికుం డనుచు నపుడు గ్రహియించి రెరఁ" (బాల. ౧౩౭౯) అను పరశురామవాక్యమున సర్వాధికత్వము చెప్పఁబడినది.

అయోధ్యాకాండమున - ౭ప-'రావణుఁజంప దేవతా।బృందమతిఁ సనాతనుఁడు విష్ణువు పుట్టె ధరఁ నరాకృతిఁ' అని రామచంద్రమూర్తికి సనాతనత్వము చెప్పఁబడినది. 'ఆకాశ ప్రభవో బ్రహ్మా శాశ్వతో నిత్య అవ్యయ' యను పద్యమున శ్రీరామునకు సర్వవ్యాపకత్వమున, స్వయంప్రకాశకత్వమును నీరెండు గుణము లాకాశశబ్దముచేఁ జెప్పఁబడినవి. బాల- ౧౩౮౫ లోని అవ్యక్త వాచ్యుఁడును నింపలి యాకాశనాచ్యుఁడు నిరువురు నొక్కఁడే. విష్ణు వనుటకు శ్రీభాగవతమున —

ఉ. సర్వఫలప్రదాతయున♦సర్వశరణ్యుఁడు సర్వశక్తుఁడున్
సర్వజగత్ప్ర సిద్ధుఁడున♦సర్వగతుండగు చక్రపాణి యీ
సర్వ శరీరులుఁ విగమ ♦ సంగతిఁ జెంది విశీర్యమాణులై
పర్వినచో నభంబుగతి♦ బ్రహ్మము దాఁ జెడకుండు నెప్పుడుఁ. అనికలదు.

ఆరణ్యకాండమున —"జనకాత్మజ సంబంధం,బున రాముం డప్రమేయపురుతేజుండు" (౫౮౫ప) అను మారీచువాక్యమున నపరిచ్ఛిన్నమాహాత్మ్యము చెప్పఁబడెను.

కిష్కింధాకాండమున.— "ఉ॥ సాధులవాసవృక్షము, ప్రశస్తమహాగతి యార్యకోటికిఁ। బాధితపాళికాశ్రయను, బంధురకీర్తికి నేకపాత్రమా। రాధిత శాస్త్రలౌకిక వరప్రతిపచ్ఛుభశీలి వల్లభా । భూధరమెల్ల ధాతులకుఁ బోలె గుణంబులకెల్ల నిక్కయా॥ కిష్కింధ- ౨౮౬." అను తారావచనమున జ్ఞానానందాదులగు సమస్తకళ్యాణగుణములు శ్రీరామచంద్రమూర్తికే చెప్పబడినవి.

సుందరకాండమందు — "గీ॥ అధిప బ్రహ్మ స్వభువుచతుర్ముఖుడైన।త్ర్యంబకుడు రుద్రుడును బురహరుడునైన। నింద్రుడు మహేంద్రుడును సురాధీశుడైన గలన శ్రీరామవధ్యునిఁగావలేరు॥ (౧౧౭౬-ప) అనుపద్యమున సర్వసంహారకత్వమును రామచంద్రమూర్తియందుఁ జెప్పఁబడినది "అకటయన్యాశ్రయమేకమనంతమగు నచింత్యవిష్ణుతేజంబు స్వీయమాయ, వానరాకృతిఁ గైకొని పచ్చి నేమొ' ౧-౩౩. యను పద్యమున ననంతగుణత్వము గుణముచెప్పఁబడెను.

యుద్ధకాండమున.—'హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే' యన శ్రుతివాక్యము వలనఁ జతుర్ముఖ బ్రహ్మకును 'యదావాతపు ర్నాస్తి నదివా ఁరాత్రి ర్నసన్నాసచ్చివపన కేవల' 'యను శ్రుతియందుశివునకును,'ఇంద్రోమాయాభి ఃపురురూప యీయతే' యనుశ్రుతియందు నింద్రునకును జగత్కారణత్వమున్నట్లు తత్త్వముల నిరూపించు సందర్భములఁ జెప్పుచుండ విష్ణువునకే కారణత్వమనఁట యెట్లు యుక్తమని ప్రశ్న మనస్సునం దుంచుకొని విష్ణువు దేవతలకన్న శ్రేష్ఠుఁడని చెప్పుటంబట్టి యాయనకే కారణత్వమనియు ఈ తత్త్వనిరూపణ సందర్భములఁ జెప్పియున్న హిరణ్యగర్భ శివేంద్రశబ్దములు, సత్, బ్రహ్మ, ఆత్మ శబ్దములు విష్ణువునకే వేరని యెఱుంగునదియును తలఁపుతో "కాన రాముండు నిక్కము మహాయోగి యనాదిమధ్యాంత సనాతనుండు। పరమాత్ముఁడును బరాపరుఁడు మహాత్ముకు, బరమ మహత్తును బరుఁడాతఁడు। శ్రీనివాసనతుండు శ్రీనిత్యనిలయుండు, శంఖచక్రగదాది సాధనుండు। శాశ్వతుఁడు ధ్రువుం డజయ్యుండు సత్యపరాక్రముడగు విష్ణుఁ డవనిమీఁద (యు ౨౫౩౭ప)ని చెప్పఁబడెను. ఆకాండమందే (౨౭౦౭) "నారాయణా దేవ లక్ష్మినాథా విభూశంఖగదా యుధా నీవ మున్నొంటి శృంగంబు భూదారివై భూమికాధారివై నిల్చు చెన్వొల్వుం" అని నారాయణశబ్దవాచ్యుఁడు రాముఁడే యనియు నున్నది నారాయణ శబ్దము పరమాత్మ పరమని వేదాంతమునఁ బ్రతిపాదింపఁబడినది నారాయణుఁ డను పేరు విష్ణువునకే యనుటయు సప్రకంప్యముగదా ఇట్లనేక స్థలములఁ బరమాత్మకుఁ గల యసాధారణ గుణములతో శ్రీరామునిఁ జెప్పుటచే విష్ణుస్వరూపుఁడగు శ్రీరాముఁడే జగత్కారణమగుట సిద్ధము.

(౪-౫) పరాత్పరుఁడు విష్ణువే యనుట యిట్టి గ్రంథముచే నెఱుఁగనలయును గాని ప్రత్యక్షాది ప్రమాణములచేత నెఱుఁగుట యసాధ్యము కావున సపూర్వతయు నిటఁ గలదు అపూర్వత యనఁగా నితరప్రమాణములచేఁ దెలియరానిది దెలుపుట. ఫలంబును శ్రీరామచంద్రమూర్తి పరాత్పరుఁ డనుట కనుకూలముగ నున్నది. రామచంద్రమూర్తి తనయందుఁ బ్రీతిగల కోసల వాసుల కందఱకు సాలోక్యముగదా ఫలముగా నిచ్చెను. అది పరమాత్మకుఁ గాక తక్కిన యెవ్వరికి నసాధ్యము.

(౬) అర్థవాదమును యుక్తులును రామచంద్రమూర్తి పరమాత్మయనుట యందే కలవు. అర్థవాదము = స్తోత్రము. బాలకాండమునఁ బరశురామ గర్వభంగ ఘట్టంబున 'నీ రెండు విండులు భూరినత్త్వంబులు' ననునది మొదలు స్తోత్రము చెప్పఁబడినది. 'గుడుసుంగైదువు వేలు' పనపడ్యము మీఁద నుదాహరింపఁబడెను. దానియందు విష్ణువు శివునోడించుటచేత విష్ణువే శివుని కన్నను గొప్పవాఁడను యుక్తిచే విచారించి నిర్ధారణచేసినట్లు చెప్పఁబడినది. మఱియు నరణ్యకాండమున ౧౯3 వ పద్యమున నగస్త్యుఁడు పూజించు సర్వదేవతాస్థానములఁ జెప్పి రుద్రస్థానము చెప్పకపోవుట యాయనపూజార్హుఁడు కాఁడనటను స్పష్టపఱుచును. ఈదేవతాస్థానము లన్నియు నగస్త్యదర్శనార్థము వచ్చినదేవతల స్థానములని చెప్పరాదా' అగస్త్య దర్శనార్థము రుద్రుఁడువచ్చుటలేదు. కావున నాయనకు స్థానము కల్పింపలేదనరాదా' అనరాదు. అగస్త్యదర్శనార్థమై వచ్చు దేవతలందఱు సాధారణ దేవతలేకాని ప్రధానదేవతలుకారు. ఇటఁ జెప్పినదేవతలు ప్రధానదేవతలుకాన వీరు పూజ్యులేకాని యగస్త్య పూజకులుగారు. గృహస్థుగృహమున దేవత లున్నట్లు చెప్పినచో వారు గృహస్థుఁడు పూజించు దేవతలని యేర్పడునేకాని గృహస్థుఁ బూజింపవచ్చిన దేవతలనుట స్వరసముగాదు. మఱియు "రుద్రుండు త్రిదశులఁగాంచి రోషమునను భాగార్థులార! భాగంబు నాకు నేలకల్పింప'రని రుద్రుఁడడిగినట్లుచెప్పుటచే రుద్రునకు యజ్ఞభాగము లేవని యేర్పడుచున్నది. కావున నిట్టిదేవతకుఁ బరత్వము చెప్పనెట్లగును? కాఁబట్టి యుపక్రమాదులగు తాత్పర్య లింగములాఱున, సహాయముగ నుంచుకొని రామాయణము రామచంద్రమూర్తిగ నవతరించిన విష్ణువే పరతత్త్వమని నిర్ధారణ చేయుచున్నది. ఈయర్థమునే చతుర్ముఖుఁడు.

ఉ॥ ఉత్తమ కావ్య మియ్యది త్వదుద్భవమాది సుఖంబు దుఃఖముల్
హత్తినరీతిఁ దెల్పెడి యథార్థముగా సభవిష్యమై మఱిఁ
సోత్తరమానటుల్ పలికె సొంపుగ వాల్మికి దానినెల్ల నీ
విత్తతి విన్న నీవ యవనీశ్వర! యర్హుఁడ వద్ది గైకొనన్॥

కం॥ నీయంద సుప్రతిష్ఠిత! మై యఖిలం బుండు రామ యాదిమకావ్యం
బీయది దివ్యం బద్భుత! మై యజ్ఞానచ్యుతిం బు నై సత్యంబై.

—ఉత్తర. ౧౫3–౨ ౧౫33.

అని చెప్పెనుగదా దీనివలన రామాయణమునఁ జెప్పఁబడిన పరతత్త్వము శ్రీరామచంద్రమూర్తిగా నవతరించిన విష్ణువే యని స్పష్టపడియె. జటాయువునకుఁ గోసలదేశప్రజల కందఱకు మోక్షమిచ్చినవాఁడు పరతత్త్వముగాకున్న మఱి యెవ్వఁడు కాఁగలఁడు? నీవ యర్హుఁడ వనుటచే తానుగాని రుద్రేంద్రాదు

లెవ్వరు గాని దీని కర్థములుగారని బ్రహ్మభావము. విష్ణువు పరమాత్మ యయ్యె నేని యాయనకు రామాద్యవతారము లెల్లు యుక్తముగును, కర్మముచేఁగదా జన్మముగలుగును. పరమాత్మ కర్మరహితుఁడు. నిష్కళం నిష్క్రియం శాంతమ్మని కదా యుపనిషద్వాక్యము - అని కొందఱు సందేహింతురు. అది యుక్తము గాదు. కర్మాయత్తజన్మము ఇచ్ఛాయత్తజన్మము అని జన్మములు రెండువిధ ములు. అందు బద్ధజీవులకుఁ గర్మాయత్తజన్మము. ఈశ్వరునకు నిచ్ఛాయత్త జన్మ. 'అజాయమానో బహుధా విజాయతే' యని శ్రుతియు, 'ఇచ్ఛాగృహీ తాభిమతో రుదేహ' యని స్మృతియు నీయర్థమునే తెలుపుచున్నవి. దుష్ట శిష్టణ శిష్టరక్షణములఁ జేసి లోకములఁ గాపాడుటకై భగవంతుఁడు యా కాలముల కనుకూలముగ స్వేచ్ఛచే స్వశక్తిచే నప్రాకృతదేహములఁ గల్పించు కొనును. వేష మిట్టిది వేసినను బరిత్వశక్తి తప్పదు. రాజు మాఱువే షము వేసికొనినంతనే ప్రభుత్వశక్తి తప్పునా? కారాగృహములఁ బరీక్షిం పఁబోవు సధికారులకు నేమిచేసి శిక్ష యగ్రథనింపఁ బోవు దోషులకు భేదములేదా? ఆశ్రితులకు మోక్ష మిచ్చుశక్తి పరదేవతకేకదా కలదు! అది శ్రీరామచంద్రమూర్తియందుఁ గల దని చెప్పఁబడెను. 'ఏదిగతి యజ్ఞశీలుర కేది యూహి! తాగ్నులకు నపరావర్తులైనవారి! కుర్వీదాతల కట్టియను త్తమగతి! కరుగు మత్సంస్కృతి మదాజ్ఞనమిత సత్వ' (అరణ్య ౧౧౭౬) అను పద్యమున అపరావర్తులైన వారి కనుటచే రామాఁడు జటాయువునకు మోక్ష మిచ్చినట్లేర్ప డును. ఈపద్యమున నపరావర్తులైన వారి కను పదమున గుఱించిన విచారము సంక్షేపరామాయణమున ౧౧౭౬ వ పద్యమునఁ గలదు

రాముఁడు పరతత్వ మయ్యెనేని సంధ్యావందన సూర్యనమస్కారాది కర్మ ములు చేయనేల యని యూహ్యపము. స్వధర్మము శ్రేయస్కరి మని స్వధర్మ మార్గమునఁ దాను వర్తించి లోకుల వర్తింప జేయుటకై మాయామానుష వేషధారియగు రామచంద్రుఁడు అట్లు వర్తించెను. నర్తకు లే యే వేషములు ధరింతురో దానికిఁ దగినచేష్టల రంగమున వర్తింపవలయును. గాని తత్వా ర్థము వారున్నదశల నాలోచించి వర్తింపరాదు గదా!

"ఆత్మానం మానుషం మన్యే" నేను మనుష్యుఁడ నని తలఁచెద నని చెప్పిన వాఁడు దానికిఁ దగిన చర్యయందుఁగదా యుండవలయును. కావున వసిష్ఠవిశ్వా మిత్రాదిఋషులకు, గౌసల్యాహల్యాది స్త్రీలకు మ్రొక్కినట్లే సూర్యోపాస్తియుఁ జేసెనని యెఱుంగవలయును, అని సమాధానము. కాఁగా, రామచంద్రమూర్తిగా నవతరించిన విష్ణువే పరతత్వము. దానికాధారముగ బాలకాండమున నాయనకు సృష్టికారణత్వమును, అయోధ్యాకాండమున స్థితికారణత్వము, అరణ్యకాండ మున మోక్షప్రదత్వము, కిష్కింధాకాండమున సర్వకారణత్వము, సుందరకాం

డమున సర్వసంహారకత్వము యుద్ధకాండమున వేదాంతవేద్యతయు, ఉత్తర కాండమున సృష్టికర్తలగు బ్రహ్మాదులకుఁ గారణభూతుఁ డనియుఁ జెప్పఁబడి యున్నవి ఈయర్థము వకుళాభరణాది గుణపరంపరా ప్రాప్తమైన దనియు నూతనసృష్టి కా దనియు నెఱుంగునది. ఇందలి విశేషార్థము లందందుఁ జెప్పఁ బడును. ఈ విషయమున శ్రీరామపరత్వము చూచునది.

ఇది ద్వైత విశిష్టాద్వైతాది భాగవతుల యభిప్రాయము. వాదా ద్వైతుల కెల్ల నిది యింద్రజాలము శాక్తేయులు శ్రీ త్రిపురసుందరీదేవియే రామచంద్ర మూర్తిగా నవతరించె నందురు. బౌద్ధులు బుద్ధదేవుఁడే (మాయాదేవిసుతుఁడు) యాకాలమున శ్రీరాముఁడుగా నవతరించె నందురు. తురకలు తమ రహీమే రాముఁ డందురు. శైవులు శివుఁడే రాముఁ డయ్యెనందురు. మన శ్రీరామ చంద్రమూర్తినే వీనందఱిన్ని భావముల నిన్ని నెపములనైనఁ బెట్టుకొని పూజిం చుచున్నారుగదా- యని రామభక్తులు సంతోషపడుచున్నారు. కాని వేఱొం డభిప్రాయము గలవారుగారు. రావణుఁడు నీవు విష్ణువు పంపిన వచ్చితివా యని హనుమంతు నడుగ నాయన యెవఁడో నేను రామదూతనే యనెనుగదా. ఈ గ్రంథకర్త యభినివేశమట్టిదే. ఈ గ్రంథమున విశ్వాసముంచి బాగుపడఁగోరు వారికి శ్రీరామచంద్రపదారవిందభక్తిపూరితచిత్తమున ననుష్ఠానమున సీతా రామా ద్యనుకరణముగాని విష్ణ్వనుకరణముగాదు, శివానుకరణముగాదు, శక్త్యనుకరణముగాదు, శుష్కవివాదముగాదు. స్వాభిప్రాయంబునస్థిరులై పరాభి ప్రాయము సహించుట యుత్తమజనలక్షణము.

౨. ఉపాయ వివేచనము.

ఇట్లు పరతత్త్వమును స్థాపించి యట్టి పరమాత్మ ననుభవించు నుపాయము శరణాగతి యని యందుఁ బ్రతిపాదించుచు నాయుపాయమే వారివారి యధి కారమునుబట్టి వారివారి యిష్టమును సాధించుచున్నా రనియుఁ జెప్పుచున్నాఁడు. కాఁబట్టి యీ గ్రంథము 'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం, యో వై వేదాగ్ం శ్చ ప్రహిణోతి తస్మై, తగ్ంహ దేవ మాత్మబుద్ధిప్రకాశం, ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే,'' యను శ్వేతాశ్వతరోపనిషదర్థమును వివరించును.

అందుఁ బ్రథమమున 'ఈలోనన జాంబూనదవేలుండుజగత్ప్రభుండు శ్రీకర భృశరుగ్జాలుండు శంఖచక్రగదా లలితుఁడు విష్ణుమూర్తి త్వరి విచ్చేసె'' అను పద్యమున సర్వస్వామి యగు సర్వేశ్వరుఁడు లోకు లెప్పుడు తన్ను రక్షింపఁ వేఁడుదురా యని ప్రతీక్షించువాఁడు కావున నాసమయము తాను జగద్రక్షణము సేయుట కనుకూలమైనదిగ దాయనియుబ్బి మిగుల వెలుఁగుచురక్షణసాధనములగు శంఖచక్రాదులతోఁ దన రక్షణము గోరుచుండు దేవతలుండు వోటికిఁ దానే వచ్చి

చేరెను. బ్రహ్మరుద్రాది దేవతలట్టి దేవునిఁజూచి రావణవధ యను ఫలముఁగోరి శరణు చొచ్చిరి. ఖలుని వధియించి సురపాళిఁ గావ నిన్న శరణుచొచ్చిన వ్యర్థము కాదనియుఁ జెప్పెను. ఆమీఁద "అన్నపసిఁబులంబడి మహామతి గట్టగఁ బట్టి కొంచు నాయన్నలమిన్న సీతఁ గని యీమెను బ్రార్థిసచేసి మున్నగా" అయోధ్య. ౨౭ అను పర్యాయమున సర్వాయుసకుఁ దన్నఁగొనుఁడఁ దీసి సిపోవ లక్ష్మణుఁడు చేసిన శరణాగతిచేఁ శరణాగతికిఁ బురుషకార మవశ్యమని తెలియు చున్నది. "రాముఁడు పట్టసంబునకు రా మదిఁబూనెడి దాఁక నింత శా । లా ముఖమందు నప్పిడి యిలాత్రిదశుం డధమర్ణవాకిట్ట । మోమున గుడ్డవైచు కొని ముట్టక కూడును నీళ్లు నుండున । న్లేమియు ముట్ట కేకు నసియించెన" అయోధ్య ౨౪౯3 ప. అని భరతుఁడు పట్టాభిషే కార్థమై శరణుచొచ్చెఁగదా. అది యేల విఫలమయ్యె నన నింతకుఁ బూర్వమే రావణవధార్థమై దేవతలు శరణాగతిచేసియుండుటఁబట్టియు ననివార్యమైన జనకాజ్ఞ యను ప్రబల ప్రతిబంధ మడ్డుపడుటను భరతుని శరణాగతికి ఫలవిలంబమైనది. కాని వ్యర్థముకాలేదు. అంతమాత్రమేకాక యిప్పటికి రామపాదుల లాభము కలిగినది. శరణాగతికిఁ బ్రబలప్రతిబంధ ముండెనేని కాలవిలంబన మగును గాని వ్యర్థముకాదు. అప్పటికిఁ గొంతఫలమైన కలుగక తప్ప దని దీనివలనఁ దెలియనయ్యెఁడి. దండకారణ్యవాసులు ఋషులు విరోధి సంహారార్థమై శరణా గతి చేసిరి. ఆరణ్య. ౧౨-౮. 'మత్స్వామివి నీవ నీవు వనధారిణి నండిన నూర కుండినన్' యని వారిప్రార్థన.

"కావున మేమెల్లరమును నీవిషయమునందు నుంట నీచే నెపుడుం గావంబడ నర్హులము" అనియుఁ జెప్పిరి. 'నీవిషయము నందు నుంట' యను పదము శరణాగతి యనఁ బ్రభువున్న దేశమున నుండుటే చాలునని తెలుపుచున్నది. "కాకి యు వెఱ మూఁడులోకములను, సంచరించుచుఁ బలువుర శరణువేఁడఁ, గన్న తండ్రియు సురలును ఘనమహర్షి, చయమునుం దాము గావఁగఁ జాలమనఁగ మరలి చనుదెంచి రామునే శరణుచొచ్చె. శరణంచు ధరణిపై సాగిలిఁబడి నట్టి వాయసుఁగని యది వధ్యమయ్యెఁ జంపకాచితి" సుందర. ౯33 ప. అను కాకాసుర వృత్తాంతముచేతరఘుకుని యెదుటఁ బడియుండుటే శరణాగతికిఁ జాలు నని తెలియుచున్నది. కావుననే యీ గ్రంథకర్త యనన్యుఁడై కోదండ రాములసన్నిధి నొంటిమిట్టయందుఁ బడియుండఁ గోరుట.

అపరాధివి వారియెడం। గపినాయక దోషహరణ కరణక్షమ మా । నుపమ మఱియెద్దిలే దిఁక।నిపుడంజలిఁ జేర్చిమ్రొక్కు మీ సౌమిత్రిన్. "కిష్కిం. ౨౨౭.

అను సుగ్రీవుని వృత్తాంతముచే శరణాగతి కంజలి బంధమేచాలు నని తెలియ నయ్యెఁడి. "రావణా! కొంకకు రాముతోఁ జెలిమిఁ గోరుము యప్పురుషోత్త

ముండు ధర్మాంకుడు నిన్నునేలు శరణాగతవత్సలుఁడొట నర్మిలి". సుందర. ౫౫౬. అని సీత రావణున కుపదేశించిన వాక్యముల వలన శరణాగతికి నాను కూల్య మావశ్యక మని యెప్పుడుచున్నది. "అవజ్ఞచేసినఁ దురుసున, నాలుబిడ్డ లను ద్రోపిడి యియ్యెడ రామచంద్రునిఁ శరణముఁ జొచ్చినాఁడ" యుద్ధ. 3౨౮ అను నీవిభీషణశరణాగతి వాక్యములవలన శరణాగతికి విరోధపరిహార మత్యా వశ్యక మని స్పష్టమగుచున్నది. "తూరుపు మొగమై మునియై శయనించెను నవ్వననిధిఁ బ్రార్థించుకొనుచు." యుద్ధ. ౪3౬ అను రామశరణాగతియందు నయోగ్యుఁడు శరణాగతి చేయునపుడు వేఱుయోగ్యత సంపాదించుకో నక్కఱ లేదు. యోగ్యుఁడు శరణాగతి చేయునపుడు నయోగ్యత తెచ్చుకోఁ బనిలేదు. శరణాగతికిముందు వాఁడువా డుండు దశయే చాలును. అశుద్ధ మగు లంకా నగరమునుండి శరణార్థియై వచ్చిన విభీషణుఁడు శరణాగతికిఁ బూర్వము తన పూర్వపు టునికికై పశ్చాత్తాప పడుట తప్ప వేఱుప్రాయశ్చిత్తాదులఁ జేసికొని క్రొత్తయోగ్యత సంపాదించుకొని రాలేదుగదా. శరణాగతికిఁ బూర్వము క్రొత్త యోగ్యత సంపాదించుకో నక్కఱలేనియెడల సముద్రునియందు రామచంద్ర మూర్తి శరణాగతి వ్యర్థము కానేల'-అని యూహ్యపము. సముద్రమునకు సామ ర్థ్యమును గారుణ్యమును లేకుండుటచేతనే యని సమాధేయము. సమర్థుఁడు కారుణికుఁడు నగువానిని శరణుచొచ్చినచో శరణాగతి సఫలమగును. శ్రీరాముల కంటె సముద్రుఁడు సమర్థుఁడుగు గాఁడు, కారుణికుఁడును గాఁడు. కావున వ్యర్థ మయ్యెను. "మనలక్ష్మినియింపఁగ వేఁడుకొంటయే పోలును."సుందర.౭౦౫ అని త్రిజట సీతాదేవిశరణు వేఁడెను. ఈ కారణముచేతనే రావణ వధానంత రము హనుమంతుఁడు రాక్షసస్త్రీలనందఱఁ జంప నాజ్ఞయిస్తునఁగా త్రిజటాశర ణాగతిని స్మరించి హనుమను వారించి వారల రక్షించెను. దీనివలన నాపన్నుఁ డైన వానికై మఱియొకఁడు శరణాగతి చేయవచ్చు ననియు నది సఫలమగు ననియు స్పష్టమయ్యె. వైష్ణవులపక్షమున భాష్యకారులు శరణాగతి చేసిరి. విభీషణుఁడు శరణన్నమాత్రాన శరణువేఁడని యాయన మంత్రులనుగూడ రక్షిం చుటచే శరణాగతుని సంబంధులకును భగవత్పరిత్రాణము సిద్ధమనుట స్పష్టము. ఇట్లాదిమొద లంతమువఱకు నీగ్రంథమున వారివారి యిష్టానుసారము శరణా గతి ఫలించుననుట విశదీకరింపఁబడినది. అట్టి శరణాగతియే మోక్షమునకు హేతువని యెఱుంగునది. ఇందలి యితరవిశేషము లాయాసందర్భములందుఁ జెప్పఁబడును.

3 శరణాగతికి ముఖ్యఫలము.

భగవంతునియెడఁ జేసిన యిట్టి శరణాగతికి ముఖ్యఫలము భగవత్సన్నిధాన మునఁ జేరి భగవంతునికి సేవచేయుచుండుటయే యనియు నితరఫలము లాను

షంగికము లనియు నీగ్రంథమువలన స్పష్టమగుచున్నది. మొట్టమొదట దేవతలు శ్రీవిష్ణుమూర్తిని శరణు వేడుటవలనఁ గలిగిన ప్రధానఫలము తాము వాన రాది రూపముల నవతరించి భూమియం దవతరించిన భగవంతునకు సేవచేయు టయే.

రావణవధ యానుషంగికఫల మని యెఱుఁగవలయును. లక్ష్మణుఁడు శరణు చొచ్చి యిట్లు ప్రార్థించెను. "పండులు గడ్డలుఁ వన నివాసులు గ్రాసము గాఁగ మెక్కు వేలొండు నైదైనఁ దెచ్చెదను, నుర్వీజ నీవును గూడి యాడుచుఁ, గొం డల వేటుల నిందుర గూరియయున్నను మేలుకొన్నఁ గోదండ ధరుండనై మెలపుదాలిచి సర్వముఁ దీర్చుచుండెదఁ" అయోధ్య. ౮౮౭. ఇందు శరణా గతికి సర్వకాల సర్వదేశ సర్వావస్థలయందును భగవత్కైంకర్యమే ప్రధాన ఫల మని తెలియుచున్నది. చిత్రకూటమున భరతుఁడు రామచంద్రమూర్తి శరణు చొచ్చినదియుఁ గర్తాలమునఁ గాకున్నఁ గాలాంతరమునందైన రామసేవ దొరకునుగదా యను తలంపుతోనే, భరతుఁడు శరణాగతి చేయకుండిన యెడల రామచంద్రుఁ డయోధ్యకు మరలి వచ్చియుండఁడు. భరతునకు రామసేవ లభించియు నుండదు. ఈ భయముతోనే భరతుఁడు శరణాగతుఁడయ్యెను. (అయోధ్య. ౧౧౬-౧౧౭) (యుద్ధ. ౭౮౪ ప రూపుఁడు.) దానికి సం పూర్ణ ఫలము వెంటనే ప్రతిబంధక బాహుళ్యమున దొరకకున్నను దాత్కాలిక ఫలమైన శ్రీరామపాదుకలసేవ లభించి తుదకుఁ బ్రధానఫలమగు శ్రీరామ సేవయు లభించెను. దండకారణ్యమున మునుల శరణాగతికి ఫలము శ్రీరాముని స్తోత్రమే.

స్తుతించుటయుఁ గైంకర్యమే. ఆనుషంగికము విరోధినాశము.

ఉ॥ భాసురసంభవత్సుముఖబాంధవతేజుని రామచంద్రునిఁ
శ్రీసహితుఁ సుమిత్రసుతు స్నేహయశస్విని జానకీసతిఁ
మానసరక్తి పూర్ణఒహుమాన పురస్సరయుక్తి మంగళా
శాసన సంప్రయుక్తిని బ్రశస్తమతుల్ భజియించి రాద్ధమై. ఆర. ౮.

అని యాసందర్భమునఁ జెప్పఁబడినది.

సుగ్రీవ విభీషణుల శరణాగతికిఁ బ్రధానఫలము రామసేవయే. రాజ్య లాభాదు లానుషంగికములు. చం॥ హరిచయనాథుఁ డీకరణి నావహ కీర్తిగడించి యామినీచరపతి గాసివెట్టి సువిశాల నభోంగణముఁ మహోజవో । ద్ధురగతి దాఁటివచ్చి నవతోయజనేత్రుని రాముప్రక్కఁగా।హరివరసంఘమధ్యమున నల్లన నిల్చె శ్రమంబుదీఱఁగఁ. యుద్ధ. ౮౧౯.

సుగ్రీవుఁడు రావణమిత్రుఁడికి బోవుటకుఁ గారణము. పరులచేఁ దాను జేయించు సేవతోఁ దృప్తిలేక తాను ప్రత్యేకముగ యథాశక్తి భక్తి ప్రకటించుటకే. అటుగాకున్న హనుమదంగదాదులఁ బంపియుండిన నందున్న రాక్షసుల నందఱను రావణునితోడ గొంతులకుఁ దోఁకలుచుట్టి యీడ్చుకొని వచ్చియుందురు. రావణుని రణమున కీడ్చి చావఁగొట్టి బుద్ధివచ్చునట్లు చేయ వలయు నని హనుమంతుఁడు తలఁచెను. గాని యది నెఱవేఱినదిగాదు. అలోప మును బూర్తిసేయ సుగ్రీవుఁడు మొదలుపెట్టెను.

విభీషణుఁడు "సకలభూత శరణ్యుని నిన్నుఁజేరితిఁ నిను శరణంబుఁ జొచ్చితిని నెయ్యుర లంక సిరిం దృజించితిఁ - మనుజవరా భవద్గతము మత్సుఖ జీవితరాజ్య భోగముల్" యుద్ధ ౩౯౪ - అని చెప్పెను. దీనివలన విభీషణుఁడు కోరినది రామ సేవ యనియుఁ దక్షిన వానుషంగికము లనియు నేర్పడుచున్నది.

ప్రాణార్థియై కాకాసురుఁడు శరణుజొచ్చినపుడు రామచంద్రమూర్తి వానిని రక్షించెను. కాని వానిదుర్మార్గమునకు శిక్షగా నొక కంటిని దీసికొనెను. మరల దుర్మార్గప్రవర్తకుఁడు గాకుండుటకై యిట్లుచేసినది యనుగ్రహాపకమే కదా? పరశురామునిపై నస్త్రమును బ్రయోగింపఁబూని యతఁడనుకూలుఁడగుటచే నతనిపైఁ బ్రయోగింపక యతని యిష్టమునకు విరోధి యగు నతని సుకృతముపైఁ బ్రయోగించెను మోక్షమతని యిష్టము, స్వర్గాది ప్రాప్తిహేతువు పుణ్యము. మోక్షవిరోధి. మఱియు సముద్రమునకై యెత్తిన యస్త్రమును వాని యనుతాపమును జూచి కరుణించి వానిపైఁ బ్రయోగింపక వాని విరోధులపైఁ బ్రయోగించెను. 'తస్య పుత్రాదాయ ముపయంతి సుహృదస్సాధు కృత్యాం, ద్విషంతః పాపకృత్యాం' ఇను శాస్త్రోక్తి ననుసరించి యిట్లు రామచంద్రమూర్తి చేసెను. ఇట్లు కాకాసురుని శిక్షయు నని యెఱుంగునది. అకించనుఁడయి వేఱుగతిలేనివాఁడు సమర్థుఁడయి దయాళువగు వాని శరణుచొచ్చిన యెడ సఫలమగును. రామచంద్రమూర్తి సముద్రుని శరణుచొచ్చుట వ్యర్థమగుటకు హేతు విరువురు నధికారులు కాకుండుటయే. సముద్రుని శరణుచొరుమని విభీషణుఁడు చెప్పుటకుఁ గారణము తన శరణాగతి ఫలించినట్టే శరణాగతు లన్నివేళల సఫలమగునని తలఁచుటచేతనే దేశము, కాలము, అధికారి, ఫలము లిట్టులే యుండవలయున, నల్లుండరాదను నిర్బంధము లేకున్నను, ఇట్టి వానినే (అధికారినే) శరణు పొందవలయునని మాత్రము నిర్బంధ మున్నట్టు లేర్పడుచున్నది. విభీషణునకుఁ దెలియకున్న నాశాస్త్రప్రవర్తకుఁడైన రామచంద్రమూర్తికిఁ దెలియదా, యేల శరణాగతి చేసె? ననిన విభీషణుని మూలముగ లోకమునకు బోధించుటకే. ప్రపత్తియని చెప్పఁబడు శరణాగతియందుఁ బ్రధానముగాన శ్రీరామాయణమును దీక్షుశరణాగతియని యూహాకుఁడు

చెప్పెను. సమస్తాంగములును ఆశరణాగతి కనకూలముగనే యిందుఁ జెప్పఁబడి నవి. సమర్థుఁడై కరుణాళువై సుశీలుఁ డగువానియెఁడ జేసిన శరణాగతి సఫల మగును. రుద్రధనుర్భంగము పరశురాము జయించుట సప్తసాలభేదనము సేతు బంధము మున్నగునవి రామచంద్రమూర్తిసామర్థ్యమును సర్వజ్ఞత్వమును బ్రక టించును. సీతావియోగకాలమండలి చర్యలన్నియు నీయన పరమకారుణికుఁ డని చెప్పును. గుహ శబరీ సుగ్రీవాదుల వృత్తాంతము లీయన సౌశీల్యమును నెల్లడి చేయును. విశ్వామిత్రుని యజ్ఞసంరక్షణము [illegible] ముషుల రక్షణము రావణుఁడు బాధించిన సకలదేవతల సంరక్షించుటయు, ఈన సౌందర్యాదులఁ జూచి పరమ ప్రీతులయిన స్వదేశజనులకు మోక్షమిచ్చుటయు, నీయన సర్వరక్ష కత్వమును జూపును. కావున నిట్టి సకల సద్గుణంబులు గల భగవంతుని యెఁడ జేసిన ప్రపత్తిచే సకలఫలములును గలిగినను వానియందుఁ బ్రధానఫలము భగవత్ప్రాప్తియే ఇతరఫలము లానుషంగికము లగుట యీ గ్రంథమున స్ప ష్టము. భగవత్ప్రాప్తికోరి శరణువేఁడినవానికి నితరకామ్యార్థము లానుషంగిక ములై వచ్చును గాని యితరకామ్యములఁగోరినవానికి నవి మాత్రమే ఫలించును గాని భగవత్ప్రాప్తిలేదు. కోరినదాని కెక్కువరాదు

౪ పురుషకారము

ఇట్టి శరణాగతికిఁ బురుషకార మావశ్యకము రక్ష్యుని శరణాగతుని దోష ములను గూడ గుణములుగఁ జెప్పి రక్షకుఁడు రక్షించునట్లు చేయుట పురుష కారము. రక్ష్యరక్షకులకు ఘటనసేయుట పురుషకారము ఈ పురుషకారా వశ్యకత యీ గ్రంథములో నొక్క ప్రధానవిషయము ఈ పురుషకారమునకు వలసిన ముఖ్యగుణములు శరణాగతుని యెడ దయ కారణ్యమునకు (రక్షకునకు) పరతంత్రుఁడుగను అనన్యార్హుఁడుగను నుండుట.

శరణ్యున కనన్యార్హుఁడనఁగా రక్షకునకుఁ దప్ప మఱియొకనికిఁ బ్రతంత్రుఁడు గను దాసుఁడు (లోపడియుండువాఁడు) గను, గాకుండువాఁడు ఆత్మస్వాతంత్ర్య మును గూడదు. శేషుఁడు అనఁగా రక్షకునకే తన చేనైన సేవచేయువాఁడు సీత రాముని కనన్యార్హగను పరతంత్రగను నుండుటఁ బట్టియు శ్రీరాముల యందు లక్ష్మణాదుల విషయమున సీతకుఁ బురుషకారము గలదు. అట్టిది సీతా చరిత్రయందుఁ బ్రధానము గాన నీగ్రంథమునఁ బురుషకార మొక్కటి ప్రధాన మనుటయెయ్యె. ఈ పురుషకారము చేయఁగలవారు సమీపమున లేనపుడు అపరాధి మన్నింపఁబడఁడు. ఉండెనేని మన్నింపఁబడును. పురుష కారము సీత రామునిసన్నిధానమున నుండుటచేతనే యపరాధి కాకము మన్నింపఁబడెను. ఆమె సన్నిధానమున లేకుండుటచే రావణుఁడు వాలి సంహా

గింపఁబడిరి. విభీషణశరణాగతి సమయమునఁ బురుషకారము చేసినవారు హనుమదాది వానరులు. వారలను ముందుంచుకొనియే విభీషణుఁడు రాముని శరణువేఁడెను. "రామచంద్రునిఁ శరణము చొచ్చినాఁడ, రఘుసత్తముతోడ జగచ్ఛరణ్యుతోఁ బరమమహాత్ముతోఁ బ్లవగవర్యులు నాస్థితి వేగఁ దెల్పరే" యుద్ధ. ౩౯౮. అని విభీషణువాక్యము. ఆపురుషకారపూర్వకముగనే రామచంద్రమూర్తి విభీషణుని గ్రహించెను

'హొ మ్మిక లెమ్ము కంజహితపుత్రక' వాఁడు విభీషణుండయేఁ, సమ్మతి రావణుండయయినఁ విను మే నభయం బొసంగితిఁ' యుద్ధ. ౩౮౮. 'హర్షయుక్తి సుగ్రీవుని వాక్యముల్ విని సుకీర్తి గ్రహించె దశాస్యభ్రాత.' యుద్ధ ౩౯౧. సుగ్రీవుఁడును హనుమన్మూలమునసే రాముని శరణుఁ బొచ్చెను. ఈ విషయము విపులంబుగఁ గిష్కింధాకాండయందు నాఘట్టంబునఁ జర్చింపఁబడినది. అల్పవిషయంబులందును నీపురుషకారమును లోక మంగీకరించియే యున్నది.

౫ అధికారి స్వరూపము.

ఇట్లు శరణాగతి ననుష్ఠించు నధికారికి శేషత్వము పారతంత్ర్యము స్వరూపము. ఇట్టి స్వరూపములలోని శేషత్వము లక్ష్మణుని కార్యములయందు స్పష్టము. "ఈ ప్రాజ్ఞానజాతుండఁ దద్వరధీ సద్గుణరాజికిఁ వశుఁడనై దాస్యంబుఁ గావించెదఁ"కిష్కింధా. ౧౩౫ ప. 'క॥ అనుచరునిఁగాఁగ నన్నే । ల్లానుమీ వై ధర్మ్యమిందుఁ గొఱలదు నేఁడఁ । మనఁ గలుగుఁ గృతార్థుఁడనై । తిన నీకుఁ బ్రయోజనంబు దెలిసెడి దీనన్.' అయో. ౮౮౫ అని లక్ష్మణుఁడు చెప్పి, చెప్పినట్లు లాచరించెను. మనకంకెఁ భగవంతుఁడు గొప్పవాఁడను జ్ఞానము శేషత్వము.

౬ భగవత్పార తంత్ర్యము.

భరతు కార్యములచేఁ బారతంత్ర్యము స్పష్టము. 'ఆగురువర్యుని గర్హాలాడె ఫీ। యని గురువంచు నిండుసభయంచును గొంకక యూరటంబునఁ.' అయోధ్య. ౧౯౫౭ ప-మొదలు యుద్ధకాండము ౨౯౮౩ పద్యమువఱకుఁ గల భరతు చర్య పారతంత్ర్యమును స్థాపించుచున్నది. రాజ్యంచాహంచరామస్య = రాజ్యము నేను రామునివారమే అని కదా చెప్పెను.

౭ భాగవతపారతంత్ర్యము.

'అనరక్తు ననఘుశత్రు। ఘ్నున నిత్యశత్రుఘ్నుఁ గైక కొమరుం డనఁజుఁ। దన వెంటఁ దీసికొనఁచుం। జనియెను దన మేనమామ సదనంబునకుఁ.' అయో. ౭.

ఇట్టి సందర్భములయందు శత్రుఘ్నుని కార్యములచేత భాగవత పారతంత్ర్యము స్పష్టము. కాఁబట్టి యధికారికి భాగవత పారతంత్ర్యముకూడ నపేక్షితము.

౮ అర్థపంచకజ్ఞానము.

శరణాగతున కర్థపంచకజ్ఞాన మావశ్యకము. I బ్రహ్మస్వరూపము. II జీవ స్వరూపము. III బ్రహ్మప్రాప్తి కుపాయమైన శరణాగతి స్వరూపము. IV ఫల స్వరూపము V ఫలప్రాప్తికి విరోధులగువాని స్వరూపము. ఈ యైదింటికి నర్థ పంచక మనిపేరు. రామునిచరిత్రయందు బ్రహ్మస్వరూపమును, లక్ష్మణచరిత్ర యందు జీవస్వరూపమును, శరణాగతివర్ణనమందు నుపాయస్వరూపమున, విభీష ణాదుల కథలయందు ఫలస్వరూపమున, రావణాది చరిత్రలయందు విరోధి స్వరూపమును జెప్పఁబడెను.

౯ అకించనత్వము.

శరణాగతుఁడు అకించనుఁడు అనన్యగతికుఁడు నై యుండవలయును. అకించ నుఁడు = కొంచెమైనఁ దనగ యనఁ దిలేనివాఁడు శరణాగతి తప్ప వేఱుపాయము లేనివాఁడు. అనన్యగతికుఁడు = భగవంతుఁడు తప్ప వేఱు గతిలేనివాఁడు. బ్రహ్మరుద్రాదులు వరము లిచ్చినను రావణునికిఁ జావు తప్పకుండుటచేత వారు రక్షకులు గారనియు, దశరథచరిత్రవలనఁ దండ్రియుఁ, గైకేయీవృత్తాంతము చేతఁ దల్లియు, విభీషణుఁడు - ఇంద్రజిత్తు మొదలగువారి చరిత్రములవలనఁ దోడఁబుట్టువులు కుమారులు రక్షకులు గారనియు, భగవంతుఁడొక్కఁడే రక్షకుఁ డనియుఁ, దక్షినవారు రక్షించుట భగవంతుని యాజ్ఞమీఁదనే యనియు నీ గ్రంథమువలన స్పష్టమగును.

౧౦ ఆచార్యవరణము.

జీవుఁడు భగవంతునిస్వరూపము నాచార్యులమూలముగనే యెఱుఁగవల యునుగాని స్వయముగఁ గాదనుట హనుమంతునిచరిత్రయందు స్పష్టము ఈ విషయము సుందరకాండ మందు విశదపఱుపఁబడును.

౧౧ ఔత్కంఠ్యత.

శరణాగతుఁడగు చేతనుఁడు ఎప్పుడీశరీరము దొలఁగి ముక్తి లభించునా యని యెదురు చూచుచుండవలయు నని లంకలోని సీతావృత్తాంతమువలన నేర్పడుచున్నది. 'కృతకృత్యాః ప్రతీక్షంతే మృత్యుం ప్రియమివాతిథిం' మ్మని ప్ర మాణవాక్యము. ఈనిరీక్షణము దేహమునందలి హేయబుద్ధిచేఁగాదు. భగవ త్ప్రాప్తి యందలి యుత్కంఠతచేతనే శరణాగతుఁడు 'నాభినందేతమరణం నాభి నందేత జీవితమ్' అని మరణము దూషింపరాదు, బ్రదుకుపాటు కోరరాదు. నెలజీతము దీసికొనువాఁడు జీతమునందలి యాశచేఁగదా నెల యెప్పుడు ముగి యునా యని యెదురు చూచుట.

కం॥ రాముఁడు దశకంధరుసం। గ్రామంబున నింద చంపి కలబంధులతో।
నేమముగ నన్నుఁ గైకొన। సామీరీ యతనిక దియె సముచితకృతియా॥
సుం. ౯౧౨

మఱియు సుందర ౩ - ౪౯ పద్యములు.

లంక శరీరము, రావణకుంభకర్ణ లహంకార మమకారములు, ఇంద్రజిత్తు మొదలగువారు కామక్రోధాదులు, విభీషణుఁడు వివేకము, లంకలోఁ జెఱయం బడిన సీత శరీరములోనున్న బద్ధజీవుఁడు, హనుమంతుఁడు ఆచార్యుఁడు, ఆయన మూలమున సీతకు శ్రీరామచంద్రమూర్తి తన్నుఁగూర్చి విచారపడుచున్నాఁడని రక్షోప్రయత్నమున నున్నాఁడని తెలిసినది శ్రీరాముల లక్షణములను హనుమంతుఁడే చెప్పెను. సీత కంతనఁకు శ్రీరాముల లక్షణములు తెలియవా యనరాదు. పుస్తకములమూలమున భగవల్లక్షణము తెలిసియుండినను వానిని గురుముఖమున వినవలయును. వాల్మీకి రామవృత్తాంతము తెలియకయా నారదుచే నుపదేశముఁ గొనెనా రామచంద్రమూర్తియే హనుమంతునిఁ బంపుటచే భక్తి విశ్వాసము లుండెనని భగవంతుఁడే యీచార్యుని జీవు నొద్దకుఁ బంపు ననియు జీవి గురువును వెదకికొనుచుఁ బోవలసినపని లేదనియు నేర్పడెను. భగవంతుఁడు లంకాదేహమును అహంకార మమకారములతో ధ్వంసముచేసి యందలి సీతయను జీవుని తన సన్నిధానమునఁ జేర్చుకొను నని తెలియునది. దీని విస్తరము సుందరకాండమున స్పష్టమగును. జీవుఁడు భగవత్ప్రాప్తి రూప ఫలంబున్నచో యెదురు చూచుచుండ భగవంతుఁడు ఫలము దానుగనే యిచ్చు ననుట యిందు స్ఫుటమగు.

౧౨ నడవడి.

శరణాగతుఁడు రామాదులవలె మంచి నడతగలవాఁడై యుండవలయును గాని రావణాదులవలె వర్తింపరాదనియు వాని కృత్యాకృత్యము లిందుఁ జెప్పఁబడినవి.

౧౩ వాసస్థానము.

ఇతనికి వాసయోగ్యదేశము భగవంతుని సన్నిధానమే యనుట కోసలదేశ జనులచే నెఱుంగ నగు. ఆకారణముననే వారి కప్రయత్నముగ మోక్షము లభించెను.

౧౪ ఈ రామాయణము ద్వ్యర్థ వివరణరూపము.

"శ్రీమన్నారాయణ చరణౌ శరణంప్రపద్యే." "శ్రీమతే నారాయణాయ నమ" యను నది నారాయణమంత్రద్వ్యయము. బాలకాండమున సీతావివాహమును జెప్పుటచే శ్రీమత్పదార్థమును, అయోధ్యాకాండమున శ్రీరాముల

గుణముల వర్ణించుటచే నారాయణపదార్థమును, అరణ్యకాండమున 'భాసుర సంభవత్కుముద బాంధవతేజుని'నని శ్రీరాముల దివ్యమంగళవిగ్రహమును వర్ణించుటచే చరణ శబ్దార్థమును, కిష్కింధాసుందరకాండములందు శరణశబ్దార్థమును, యుద్ధకాండమున ప్రపద్యేపదార్థమును, ఉత్తరకాండమున ముక్తిప్రస్తావనచే నుత్తరఖండార్థమును జెప్పఁబడినవి. ద్వయానుసంధానము శరణాగతునికి నిత్యం తావశ్యకము." "ద్వయ మనుసంధానేన సదైవం వక్తా"యని భాష్యకారుల వాక్యము. కావున ద్వయార్థవివరణమైన యీ రామాయణముచేతనే శరణాగతుఁడు సదా కాలక్షేపము చేయుచుండవలెను.

౧౫ గాయత్రి.

శరణాగతునికి సదా జప్యము రామాయణమే యగుటకు నిందు గాయత్రి మంత్రార్థమును గలదు. వేదములయందు జగత్కారణ మని ప్రసిద్ధిగన్న భగవంతుని స్వరూపము బాలకాండముఁ జెప్పియుండుటచేఁ దత్సవితృశబ్దార్థమును, అయోధ్యా కిష్కింధాకాండములలో భగవంతుని గుణముల వర్ణించుటచేత వరేణ్యశబ్దార్థమును, అరణ్యకాండమున రాముని తేజోమయ మంగళాకారము వర్ణించుటచే భర్గశబ్దార్థమును, సుందరకాండమున దివ్యమంగళవిగ్రహలక్షణములు వర్ణించుటచే దేవశబ్దార్థమును, యుద్ధకాండమున శరణాగతి చెప్పుటచే ధీమహి శబ్దార్థమును, ఉత్తరకాండమున మోక్షప్రస్తావనచేతఁ దృతీయపాదార్థమును జెప్పఁబడెను.

౧౬ దుర్విచార పరిహారము.

జాబాలివచనములను లక్ష్మణుని వాక్యములను రామచంద్రమూర్తి త్రోసివేయుటచేత శరణాగతుఁడు చార్వాకబౌద్ధాదిమతములయందుఁ గొంచెమైన సంబంధము కలిగియుండరా దనుట స్పష్టము.

౧౭ సంసారజిహాస.

శ్రీరామచంద్రమూర్తికి రాజ్యము పోవుటయు సీతాపహరణము నాగపాశబంధనము హనుమంతుఁడు బ్రహ్మాస్త్రమునఁ గట్టుపడుట వీనివలన సంసారమున నెంతటివానికి దుఃఖము తప్పదు కావున దానియందుఁ బ్రీతియుంప రాదని రామాయణము తెలుపుచున్నది.

౧౮ చతుష్షష్టికళలు.

ఈ గ్రంథమున నఱువదినాలుగు విద్యలు సంగ్రహముగఁ జెప్పఁబడినవి. ఇందు వేదవేదాంతార్థములు గలవని ముందే చెప్పితిమి. రాముఁడు హనుమంతుని మాటల శ్లాఘించునపుడు "అనఘ యాతని త్రిస్థలవ్యంజనస్థ మైన్

యను కిష్కింధ. ౧౨౭ వ పద్యమున శిక్షార్థము స్పష్టము. అశ్వమేధాది యజ్ఞ ప్రకరణములందు కల్పసూత్రార్థము స్పష్టము 'వ్యాకృతియంతయు వల్లించె నిజముగ నెన్నిమాఱులో' యనుటచే వ్యాకరణార్థము స్పష్టము. ఛ్ఛట్టులే సాముద్రికము జ్యోతిషము వైద్యము శిల్పములోనగు కళల యర్థము లందందు నెఱుఁగఁదగు.

బాలకాండమందు శ్రీవిష్ణువు భూమిపై నవతరింపవలసిన కారణము, అయోధ్యాకాండమందు స్థితికారణము, అరణ్యకాండమందు మోక్షమిచ్చు నధికారము గలిగియుండుట, కిష్కింధాకాండమందు గుణసంపత్తి, సుందరకాండ మందు సర్వసంహారకశక్తి, యుద్ధకాండమందు వేదాంతవేద్యత్వము, ఉత్తర కాండమందు సృష్టికి హేతువగుటయుఁ జెప్పఁబడెను.

ఇది గోవిందరాజీయాన సారము.

౫౫ సర్గము. శ్రీ రామాయణకథా ప్రారంభము

తే॥ పూర్వమీభూమివలయంబు, పూర్ణముగను, నన్యదుస్సాధ్యమగుచుఁ, యాధ్యులైన మనువు మొదలగునేనృప, మణులచేత, నింపు దళుకొత్తఁ జక్కఁ బాలింపఁబడియె.

'ఆచార్యవాన్ పురుషోవేద, ఆచార్యాద్దైవవిద్యా విదితా సాధిష్ఠంప్రాప' త్తని శ్రుతిచెప్పినట్లు 'ఆచార్యుని యొద్దనుండియే విద్యనభ్యసింపవలయును. అట్టివిద్యయే యభివృద్ధిచెందును. మేలిచ్చును.' అనువిషయము విశదపఱుచుచుఁ దాను నారదునివలన విన్న రామచరిత్రమును సంక్షేపముగ 'సంక్షేపరామాయణ'మను పేర మొదట నీకవి రచియించెను. ఆమీఁద నింతదాఁక నారదానుగ్రహము వలనఁ దాను జేసిన కార్యములును బ్రహ్మవరంబున యోగదృష్టిచే రామచరిత్ర మంత యునుఁ జూచుటయు నవిషయమైన ప్రబంధమును రచించుటయుఁ దెలిపెను. ఇఁక నిది మొదలు గ్రంథారంభము. గ్రంథము నిర్విఘ్నముగ ముగియుటకును దేశమున వర్ధిల్లుటకు మంగళపద్యము రచించుచున్నాఁడు. ఆశీర్నమస్క్రియా వస్తు నిర్దేశోవాపి తన్ముఖ మన్నట్లు మూఁడు విధములగు మంగళములలో వస్తు నిర్దేశ మను మంగళ మిట నాలుగుపద్యములఁ జేయుచున్నాఁడు. ఈగ్రంథమున విషయ మిదియనియు, విషయమునకు గ్రంథమునకు సంబంధ మిదియనియు, అట్టి గ్రంథమును జదువ నిట్టివాఁడు యోగ్యుఁడనియు, దానిచే వాని కిట్టి ప్రయోజన ముకలదనియుఁ, జదువకున్నఁ బ్రత్యవాయము కలదనియుఁ దెలుపకున్న నెవ్వఁ డీగ్రంథమును జదువఁడు, బాగుపడఁడు గాన నవి యీనాలుగు పద్యములందు సూచింపఁబడినవి. మఱియు నీకవి తాను జేయఁబోవుకార్య మిద్దియని తెలుపుచు దానిని సత్పురుషులు పరిగ్రహింతురుగాకయని ప్రార్థించుచున్నాఁడు.

పూర్వము = సృష్ట్యాదియందు, బలయము = మండలము; పూర్ణముగను= సప్తద్వీపములలోఁ గొంతయైనఁ దక్కువలేక, అనన్యదుస్సాధము = ఇతర రాజులు హరించుటకు సాధ్యముకానట్లు, జయాధ్యులు = గెలుపుచేత సంపన్నులు, నృపమణులు = రాజశ్రేష్ఠులు, ఇంపు=ఆనందము, తళుకు + ఒత్తి= మెఱుఁగెక్కునట్లులు పూర్వమని చెప్పుటచే మొదటిరాజు మనుప్రజాపతి యని యెఱుంగునది. ఆయనకొడుకు ఇక్ష్వాకుఁడు. బాల. ప-౧౨-౭౮౫.

"Manu as a legislator is identified with the Cretan Minos, as progenitor of mankind with the German Manonus"

తాత్పర్యము.

ఆదియందు నీ భూమండలమంతయు నితరులకు సాధ్యపడక జయశీలుఁడైన యేమనువు మొదలగు రాజవర్యులచేత లోకమునకు సంతోషకరముగఁ బాలింపఁబడియెనో.

కం॥ ఘనులగునఱువదివేవురు, తనయులచే సాగరంబుఁ ద్రవ్వించె నెవం
డనుగతు లందఱు నెవనికి, ననఘుం డాసగరుఁ డెందు, నధికుం డయ్యెన్. ౩౭౮

అట్టి జయాధ్యులైన రాజులలో నొకని చరిత్ర యుదాహరణముగఁ జెప్పుచున్నాఁడు. ఘనులు = బలపరాక్రమాదులచే గొప్పవారు, అఱువదివేవురు = అఱువదివేలమంది. తనయులచే = పుత్రులచే, ఇది యణిజంతకర్తృ. క్రియ యణిజంతమైనపుడు తృతీయాంతమైనది. (ణిజంతము = ప్రేరణార్థకము.) సాగరంబును = సగరుఁ డను తనపేరుసంబంధముకల సముద్రమును, అనుగతులు = దండువెడలునపుడు వెంటవచ్చువారు, అనఘుఁడు = పాపరహితుఁడు, ఆసగరుఁడు = సముద్రము త్రవ్వించుట మున్నగుకార్యములచేత లోకప్రసిద్ధుఁడగు సగరుఁడు, ఆ = ప్రసిద్ధిని దెలుపును. సముద్రమును ద్రవ్వించుటకును లోకపావనియగు గంగను భూలోకమునకుఁ దెచ్చుటకును నీయనయే మూలకారణమగుట నితరరాజులను విడిచి యీయననే కవి యిచ్చటఁ బ్రశంసించెను. ఎందు= (1) ఏవంశమందు, (2) ఏవంశమందు జన్మించుటచేత. ఈవంశమునఁ బుట్టుటచే నాయన కట్టిశక్తి గలిగిన దనిభావము.

తాత్పర్యము.

అట్టిరాజులలో నెవఁడఱువదివేల కొడుకులతో సముద్రమును ద్రవ్వించెనో యెవని నిందఱు ననుసరించి చరించుచుండిరో యట్టి సగరుఁడను పేరుగల పుణ్యాత్ముఁడు రాజులలోనెల్లఁ జక్రవర్తియగుటచే శ్రేష్ఠుఁడు గదా.

తే॥ అట్టియిక్ష్వాకువంశంబు♦నందుఁ బుట్టి, నట్టినరపాలురం దిల ♦ నవతరించి
నట్టి రఘురాముచరిత రా♦మాయణంబు,పూజనీయంబు ప్రథితంబు♦భువనములను.

237

నరపాలురందున్ = రాజులవంశమున, ఇలన్ = భూమియందు, అవతరించిన = పుట్టిన, ఇది రామచంద్రమూర్తితోను చరితముతోను నన్నయించును. ఎట్లు భగవంతుఁడు రామచంద్రమూర్తియై భూమిమీఁద నవతరించెనో యట్టులే యీయనచరిత్ర రామాయణము బ్రహ్మానుగ్రహమున నవతరించె నని భావము. పూజనీయము = నమస్కారాదులచే గౌరవింపఁదగినది. భువనములను = పదునాలుగు లోకములందు ఆస్తికనాస్తికులు శైవవైష్ణవులు బౌద్ధజైనులు, ద్వైతాద్వైత విశిష్టాద్వైతులు వీరియందును, ప్రథితము = కీర్తికెక్కినది. అవతరించి యను పదమును రామాయణముతో నన్వయించి రామచంద్రునివలె రామాయణము ఇక్ష్వాకువంశమునఁ బుట్టినదగుటచే రామరామాయణముల సైక్యము "రామేతిద్వ్యక్షరం నామ" యిత్యాదులందు రామునికిని తత్ప్రతిపాద్యమునకును సైక్యము ప్రస్ఫుటముగదా యని శిరోమణికారుఁడు వ్యాఖ్యానించెను. వాచ్యుఁడైన రామునకు వాచకమైన రామాయణమునకు నభేదము స్వతస్సిద్ధము. కావున రామాయణము పఠించువాఁడు సాక్షాద్రామసేవ చేసినవాఁడే యగును. ద్విజుఁ కంఠతకు వేదాధ్యయనము విధియై యున్నది. ఈ కాలములో వేదాధ్యయనము చేసిన బ్రాహ్మణుఁడు వేయింటి కొకఁడున్నాఁడో లేఁడో. అట్టివాఁడు రామాయణ పఠనముచే వేదపఠనము చేసినవాఁడే యగును. 'వేదః ప్రాచేతసా దాసీత్ । సాక్షాద్రామాయణాత్మనా' యను ప్రమాణము కలసుకదా. కావున జాతిబ్రాహ్మణ్యమును గోలుపోవ నిష్టములేనివా రందఱు శ్రీమద్రామాయణమును బ్రతిదినము బఠింపవలసినది విధి. తక్కిన వారికిని విశేష లాభముగలదు. 'పూర్వమీభూమి వలయంబు' అను పద్యమున గ్రంథనాయకునికి మహాభాగ్యము, తరువాత రెండు పద్యములందు మహాకులీనతయుఁ జెప్పఁబడెను. అట్టి యిక్ష్వాకువంశ మని ప్రసిద్ధిగాఁ జెప్పుటకు వేఱు కారణమును గలదు. భగవద్గీత ౪ వ యధ్యాయమందు 'ఇమం వివస్వతే యోగం, ప్రోక్తవా నహ మవ్యయమ్ । వివస్వా న్మనవేప్రాహ, మను రిక్ష్వాకవేబ్రవీత్ । ఏవం పరంపరాప్రాప్త, మిమం రాజర్షయో విదుః । సకాలే నేహ మహతా, యోగోనష్టః పరంతప॥" "ఈ నిష్కామకర్మయోగమును నేను దొలుత సూర్యునకుఁ జెప్పితిని. ఆయన మనువునకుఁ జెప్పెను. మను విక్ష్వాకునకుఁ జెప్పెను. ఇట్లు పరంపరగా వచ్చిన దీని రాజర్షు లెఱుఁగుదురు. దీర్ఘకాలమగుటచే నిది నష్టమైనది." అని శ్రీకృష్ణభగవానుఁడు చెప్పెను. మఱియు నీ కర్మయోగలక్షణము

గుఱించి 'తస్మా దసక్త స్సతతం, కార్యం కర్మ సమాచర । అసక్తో హ్యాచ రన్‌కర్మ, పరమాప్నోతి పూరుషః। సన్న్యాసః కర్మయోగశ్చ, నిశ్రేయస కరావుభౌ। తయోస్తుకర్మ సన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే॥' అర్జునా! నీవు ఫలమందాసక్తిలేక కర్మము చేయుము, అట్లాసక్తిలేక కర్మముచేయువాఁడు ముక్తుఁడగును. సన్న్యాసము కర్మయోగము రెండును మోక్షకారణములే. అయినను కర్మసన్న్యాసమున కంటె కర్మయోగమే శ్రేష్ఠము. ఇట్టి యోగాను ష్ఠానముచేఁ బవిత్రమైన వంశము ఇక్ష్వాకువంశము. 'వార్ధకే మునివృ త్తీనాం యోగీనాంతే తనుత్యజా' మ్మని కదా కాళిదాసు సూక్తి.

ఛందస్సు.

రామాయణ శబ్ద ముభయయతి కనుకూల పదము. కావున నీపద్యమునఁ దృతీయపాదమున నుభయయతి. రామ + అయనము = రామాయణము = రామునిఁ బ్రతిపాదించునది, పొందించునది. రామమయతీతి జ్ఞాపయతీతి రామా యణం. గత్యర్థకము లన్నియు జ్ఞానార్థకములు కావున రాముని జ్ఞాపకపఱుచు నది రామాయణము.

తాత్పర్యము.

ఆ విధముగఁ బ్రసిద్ధికెక్కిన మనువుకుమారుఁడైన యిక్ష్వాకు మహారాజు వంశంబునఁ బుట్టిన సగరాది రాజులలో భూమిమీఁద నవతరించిన రఘు రామ చరిత్రము రామాయణము - భూలోకవాసు లందఱుఁ బూజింపఁదగినది. సుప్రసిద్ధమైనది. ఈ వంశంబునఁ బుట్టి భగీరథుఁడు బ్రహ్మను ప్రార్థించి బ్రహ్మ లోకమం దున్న గంగను భూలోకమును పావనముచేయుటకు భూలోకమునకు దిగునట్లు చేసెను. అట్టులే బ్రహ్మనుగ్రహముచే వాల్మీకి బ్రహ్మలోకమం దున్న రామాయణమును భూజనులను బవిత్రులను జేయుటకై యీ లోకమున నవత రింపఁజేసెను. ఆగంగ స్వర్గసుఖమునుమాత్రము గలిగించును. ఈ రామా యణగంగ యిహలోకసుఖమును స్వర్గసుఖమును మోక్షమునుగూడ నొసం గును కావున దానికంటె నిది యెక్కువ పూజనీయము అగంగ విష్ణు వామపాదాం గుష్ఠ నఖమునుండి వెలువడినది. ఈగంగ విష్ణు పూర్ణావతారమైన శ్రీరా ములవలన వెలువడినది. కావునఁ గాలిగోటికిఁ బూర్ణవిగ్రహమునకు నెంత తారతమ్య ముండవలెనో యంతయు నున్నది. ఆగంగ యొకమార్గము ననుస రించిపోయి తనయొద్దకు వచ్చినవారినే పవిత్రులఁ జేయును. ఇది భగవంతుని వలెనే సర్వతోముఖమై ప్రపంచమం దంతయు వ్యాపించి నగర నగరమునకు గ్రామ గ్రామమునకు బల్లె బల్లెకు నింటింటికిఁ బోయి తన్ను సేవించినవారినిఁ బవిత్రులఁ జేయును.

సీ॥ వాల్మీకి యొకఋషి ♦ పల్కినయది యిది, బ్రహ్మముఖోద్గతం♦బౌ? యటంచు
నన కనసూయులై ♦ యాలింపవలె మీర, లటుగామిఁ బ్రత్యవా♦యంబుగలదు
బ్రహ్మపల్కిన దిది ♦ బహుపావిచ్చేది, క్షితిని బ్రవర్తింపఁ♦జేయు మాత్ర
మధికారి మందితి ♦ నార్యులారా! ధర్మ, కామార్థములుఁ గూర్చుఁ♦గాన దీని
తే॥ విస్తరింపఁగఁ జేసెద♦విశదభణితి, మొదటి నుండియుఁ దుదదాఁక♦మోదమునను
నన్యవిషయాళిపైఁ జింత♦నవలఁద్రోచి, భక్తితోడుత వినుఁడు శు♦భంబులొదవు. ౨౪౦

రామాయణము పూజనీయ మనుటకుఁ గారణము చెప్పుచున్నాఁడు. ఒకఋషి = అప్రసిద్ధుఁడగు నెనరోయొక యల్పఋషి. ఒక శబ్దం బొక్క దో నల్పార్థకంబగు. త్రి.శబ్ద ౮౫ సూ. నారద నసిస్థాదులవలె మిక్కిలి ప్రసిద్ధుఁడుగాఁడని భావము- ఇది = ఈరామాయణము, బ్రహ్మముఖోద్గతంబౌ = బ్రహ్మముఖమునుండి వచ్చిన వేదమా! అనసూయులై = అసూయలేనివారై, గుణములను దోషములుగాఁ జెప్పుగుణము అసూయ. శ్రద్ధగలవారై. ఆలింపవలెఁ = అనశ్యము వినవలయును. వలెను=ఇది విధివాచకము. అటుగామిఁ = అటువినకపోయిన పఱుమున, ప్రత్యవాయము = కర్తవ్యమును జేయనిదోషముగలదు. పావిచ్చేది = మోక్ష విరోధులనన్నిఁటిని నటకిపైచునది. 'సర్వపాపేభ్యోమోక్షయిష్యామి'యని భగవద్గీత. 'సర్వపాపైఃప్రముచ్యతే'యని మోక్షమును గలిగించునది యని భావము. ఇది బ్రహ్మపల్కినది. బ్రహ్మముఖోద్గతంబౌ, వేదమా యనుట కిది ప్రత్యుత్తరము. వేదమెట్లు బ్రహ్మముఖమునుండి వెలువడెనో యిదియు నట్లే వెలువడెనుగాన నిది వేదమె యని భావము. బ్రహ్మ పలికినదానిలో నీ ప్రతిష్ఠయేమి యందురా? క్షితిని = భూమియందు- భూలోకమున, ప్రవర్తింపఁ = అందఱకుఁ దెలియునట్లు వ్యాపింపజేయుటకు, అధికారము అందితిని = బ్రహ్మ నారదుల యాజ్ఞానుసారముగా కర్తను నేను గాను. కర్తృత్వాభిమానమును నాకులేదు. మీరు దీనిని దిరస్కరించిన బ్రహ్మను దిరస్కరించినట్లగును గాని నన్నుఁ దిరస్కరించినట్లు కాఁజాలదు అని భావము. ఆర్యులారా! మహాత్ములారా! జాయమానకాలమున నీశ్వరికటాక్షముచే సద్వంశమునఁ బుట్టి సన్మార్గముననుండి భగవద్భక్తిగల యాస్తికులారా! ఇట్టివారికే యీగ్రంథ ముద్దేశింపఁబడినది. వారికే ఫలమిచ్చునది. కాని నాస్తికులకుఁ దర్కాయులకు నశ్రద్ధగలవారికి సంశయచిత్తులకు నిది ఫలమియ్యఁ జాలదు. వారికి దీనియం దభిరుచియుఁ గలుగదు. ఒకవేళ వారు చదివినను వారికి విపరీతార్థములు సందేహములే తోఁచుగాని వాస్తవార్థము తోఁపదనిభావము. పూర్వజన్మ సంస్కారము పుణ్యవంతమై యుండినఁగాని భగవత్కథలందు రుచికలుగదు. "జాయమానంహి పురుషం. యంపశ్యే న్మధుసూదనః సాత్త్వికస్తుతమిజ్ఞేయ స్సవై మోక్షార్థచింతక"యని

యు 'భక్త్యాశాస్త్రద్వేష్టి జనార్దన మ్మనియుఁ బ్రమాణములు భూమిపైఁ బుట్టు చున్న యెవనియందు ననఁగా జనన సమయమందే యెవనిపై భగవత్కటాక్షము ప్రసరించునో వాఁడే సత్త్వగుణము ప్రధానముగాఁ గలవాఁడగును. వాఁడే మోక్షప్రయత్నము చేయువాఁడగును. భగవత్కటాక్షము లేనివానియందు మోక్షోపేక్ష గలుగదు. దానికై వాఁడు కృషియుఁ జేయుఁడు. భగవంతుని భక్తిచేతను శాస్త్రముచేతను తెలిసికొనుచున్నానని యర్థము. కూర్చుట = కలిగించును, అనైన నీగ్రంథము ముముక్షువులకే కాని బుభుక్షువులగు సంసారులకుఁ బనికిరా దందురేమో. అటు కాదు. ఇది ధర్మార్థకామములును గలిగించును. ఈ గ్రంథము చదువఁగా లభించు పుణ్యముచే వారువారు కోరునది ధర్మమో యర్థమో కామమో వారి వారికిఁ గలుగును. "సంపత్స్యంతి రామకథాతః" శ్రద్ధతో రామాయణము పఠించుటవలన సంపద సంతానము కలుగు నను ప్రమాణము కలదుగదా (2) ధర్మార్థములఁ గూర్చియు నిందు సచ్చిటచ్చటఁ జెప్పఁబడి యుండుటచే వాని లక్షణములును దెలియును. విశదఘటిత = తేటమాటల చేత, మొదటినుండియు = రాముని జన్మము మొదలు, తుదదాఁకన్ = నిర్యాణమువఱకు, నడుమ నేదియు వగలక విస్తరింపఁగఁ జేసెదను = నాసాంతకల్పన మిందేదియు లేదు గాన మీరసూయపడఁ గారణము లేదనిభావము. అన్యవిషయ = ఇతర సంగతులయొక్క, ఆళిపై = సమూహమునైన, గృహకృత్య లౌకిక వ్యవహారములపై పరధ్యానము మాని యని భావము, వినుండు = ఆయా రసములకుఁ దగిన స్వరాభినయములచేఁ జెప్పెనపు డు వినఁగా మనస్సున నెక్కినట్టు పుస్తకపఠనమున నెక్కదని భావము.

అట్టి యిక్ష్వాకు వంశంబునందు - అను పద్యమునఁ బ్రతిపాద్యమును ధర్మార్థ కామములు, బహుపాప విచ్ఛేది యనుటచే ధర్మార్థ కామమోక్షములను నాల్గు పురుషార్థములును ఫలమును అనసూయులై అసూయలేని శ్రద్ధావంతులే యధికారులనియు నీనాల్గు పద్యంబులందుఁ జెప్పఁబడెను. సంబంధము ప్రతిపాద్య ప్రతిపాదక భావమనుట స్వతస్సిద్ధమే. భక్తిచే వినఁ డనుటచేఁ దక్కినవన్నియు వదలి చతుర్విధపురుషార్థముల నిచ్చునది కావున దీనినే వినవలయు ననిభావము. ఇది వినవారు తక్కిన దేనిని వినకుండినను దోషములేదు. తక్కిన వన్నివిని దీని నొక్కదానిని వినకుండినఁ బ్రత్యవాయము గలదు. వేదము వినుటకు విధినిషేధములు కలవు ఉపనయనమైనవారే వేదాధ్యయన శ్రవణముల కర్హులు. ఇది యట్లు కాదు. కొందఱు వేదశ్రవణమున కధికారులు గారని నిషేధము కలదు. దీని కట్టిది లేదు. ఏవయసువారైనను నేజాతి వారైనను స్త్రీలైనను బురుషులైనను అసూయ యొక్కటిమాత్రము లేనివారై దేని దీనిని విన నర్హులు. వారు విన్న నేమి యందురేమో. వారు వినుటచే

కావ్యమునకు కావ్యకర్త భర్తలకు నేగోపము లేదుకాని గుణమునందు దోషము నారోపించుటచే పాపభోజులై చెడుదురు. కావున వారి శ్రేమము గోరియే యసూయలు వినరాదు. చెట్టుచెడు కాలానికిఁ గుక్కమూతిపిందెలు పుట్టినట్లు దేశక్షీణదశ సూచించుచు నిట్టివారు కొందఱు నేఁడు కలిగినారు కదా. ఇట్టివారియందుఁ గరుణగలిగియే వాల్మీకి ముందుగానే యట్లను చెప్పెను.

తాత్పర్యము.

ఆర్యులారా! 'వాల్మీకి యొక సామాన్యఋషిమాత్రుఁడేకదా, ఆయన చెప్పినది యిదియేమి వేదమా, మనము పరించుట' కని యసూయచే దీనిని నిరసింప వలదు ఇది బ్రహ్మముఖమందుండి వచ్చినదియే కావున మీ రవశ్యము వినవలసినది. అసూయచేతఁగాని యశ్రద్ధచేతఁగాని సోమరితనముచేఁగాని యలక్ష్యముచేఁగాని వినకపోయితిరా మీరు చేయవలసిన కార్యము చేయకపోయినవా రగుటచే బాపాత్ములగుదురు. వినిన నేమిఫలమందురా అనేక విధములైన పాపములు సంచిత ప్రారబ్ధాగామములను నశింపఁజేయును. చెఱువులోనీరు తూమునుండి వరిమళ్ళకుఁ బాఱునట్లు బ్రహ్మయే నాముఖమున మీకు దీని లభింపఁజేయును. ఈ పుణ్యకావ్యమును లోకమునందు వ్యాపింపఁజేయుటయందు మాత్రమే నాకధికారము గలదుగాని రచనాదులందు ఫలప్రధానమందు నాకేమియు నధికారములేదు. ఇది పాపముల హరించుట మాత్రమేకాక ధర్మకాంక్షగలవానికి ధర్మమును, నర్థకాంక్ష గలవారికి నర్థమును కామాశగలవారికిఁ గామమును లభింపఁజేయును కావున మోక్షాసక్తులే గాక యిహస్వర్గిభోగాసక్తులు ధర్మాసక్తులు వినదగ్గదైనది. బ్రహ్మ నాకిచ్చిన యధికారము విశదవాక్కులతో శ్రీరామజననము మొదలు నిర్యాణము వఱకు నిర్వహించెదను. మీరును నితరవిషయచింతలఁ బాఱఁదోలి దీనియందే మనస్సుంచి సంతోషముతో భక్తితో వినుఁడు. మీకు శుభము గలుగును.

—♦ అయోధ్యాపుర వర్ణనము ♦—

కం॥ రాసులు ధనధాన్యంబులు, వాసిలుప్రజ లెల్లఁ బుష్టిఁపరులుఁ సుఖులుఁ,
ఆసల వాసి రహించుచుఁ,గోసల మొప్పారు సరయుఁకూలమునందున్. ౨౪౧

పూర్వము ప్రతిజ్ఞచేసిన రామచంద్రమూర్తి చరిత్ర చెప్పుట కుపక్రమించి యాయన యవతరించిన దేశమయొక్క మాహాత్మ్యమును జెప్పుచున్నాఁడు.

రాసులు = ప్రోవులు. ఏక. రాశి, బహు. రాసులు, పదాంతమైన శి బహువచనంబున సు యగు. వాసిలు = వృద్ధిపొందు. ఆసలఁ = దిక్కులయందు, రహించుచుఁ = ఒప్పుచుఁ; కోసలము = కోసలదేశము, సరయూ కూలములందుఁ = సరయూనదియొక్క రెండుగట్లయందును; సరయూనది కుత్తరమున నుండునది

యుత్తర కోసలము, దక్షిణమున నుండునది దక్షిణకోసలము. దక్షిణకోసలాధిపతి కౌసల్యతండ్రి భానుమంతుఁడు. ఉత్తరకోసలాధిపతి దశరథుఁడు. ఎంతేములు వేఱువేఱు. సామాన్యముగా గోసల మన్నచో కోసలమునకే యన్వయించును. దక్షిణకోసలము కౌసల్యకుఁ బైతృకమైనది. సరయూనది నిమ్నపు గోదయందురు.

తాత్పర్యము.

సరయూతీరమునందుఁగల కోసలదేశమందు నెందుఁ జూచిన ధనధాన్యములు రాసులు రాసులుగా నుండుట మఱి యటులే నానారిధనములు ధాన్యములు పరులాశింపనలసిన పనిలేకుండెను. లోకులో దేహపుష్టిగలిగి సుఖులై యుండిరి. ఇట్టి యీ దేశము జగమునందుఁ గీర్తి వహించియుండెను.

సీ. రాణమ్మై సిరులకు ♦ రాణమ్మై సగసుల, నాణమ్మై మగవిని♦స్మాణ మొసఁగు
నిడివిని ఁదగ్గండు♦నెడలుపున్నమిమూఁగు, యోడనంబులయి య♦మోఘ్యమొప్పు
నిరువంకలను మేలి♦విరులకు నెడచల్లు, తరుపులచే మనో♦హారిమి లసించు
నంబు నై చినయట్లు ♦ డంబుమీఱఁగ యట్టి, యిం బైనరాజమా♦ర్గంబు లసరి

తే॥ గాలికిని రేఁగు నెందూళి♦చేలములను, సొంపుచెడ ముంచికనులఁగా♦రింపకుండ
బాటసారుల, కింపుగ♦బాటలెల్ల, నీట సిక్తంబు లై యుండు♦నాటముగను. ౩౪

ఇఁక రామచంద్రమూర్తి యవతరింప యోగ్యమైన పట్టనమును నిర్మించుచున్నాఁడు. రాణ + మ్మై = ఒప్పిదమిచ్చే, రాణ + మ్మై = స్థానమగునట్లచే, ఇరువంకలను = బాటకు రెండు ప్రక్కల, మేలివిరులను = పరిమళమిముమొదలయినవానిచే శ్రేష్ఠమైన విడిపుష్పములను, వెదచల్లు = నాల్గుదిక్కులను జల్లుచున్న, తరుపులచేఁ = చెట్లచే, అంబువైచినయట్లు = బాణ మెట్లు వంకరలేక పోవునో యట్లు వంకరలేక చక్కఁగా, డంబు = కాంతి, ఇంబు = ఇంపు; కారింపక = బాధింపకట్టక, ఏవేళఁ = ఎండకాలమున, రాత్రిసగలనక యెల్లప్పుడు. వానకాలమున మనుష్యప్రయత్నమక్కరయే లేదు. వాటముగ = బాగుగ, సిక్తంబులు = తడుపఁబడినవి, రాణ = అన్వయింపుము. స్థానశ్చత్వమనిచెప్పఁబడెను. ఎల్లకీటాద్యాగమములనెలె ప్రాస్వరూపము.

తాత్పర్యము.

ధనధాన్యాది సంపదలకు స్థానమగునట్లచే మిగులఁ శక్తిదనము గలదై మనుపు స్వయముగ మనస్సుచే నిర్మించినదై నిడుపు పండ్రెండు డామడలు వెడల్పు మూఁడామడలు గలదై బాణము పోయినట్లు వంకరలేక చక్కఁగా నుండి యిరు ప్రక్కల సువాసనగల పుష్పము లెల్లవేళల రాల్చుచుండు చెట్లుగలదై గాలికి

దుమ్ము రేగి త్రోవనడచువారి కన్నులలోఁ బడి బాధింపకుండునట్లు నీటిచేఁ దడుపఁబడుచున్న రాజవీథులు గలదై యయోధ్య యని పేరుగల మహాపట్టణ మందమై యుండెను.

సీ॥ వాట మహామేటికి♦వాటంబు లామోద, కారణంబులు నైన♦తోరణములు
నెడనెడ విర్వియం♦గిడివీథు లొప్పున, సర్వయంత్రాయుధా♦ఖర్వమహిమ
శిల్పకోవిదవరా♦నల్పసమూహంబు, సూతమాగధవంది♦జాతి గలిగి
శ్రీమంత మతులసు♦ధీమంత మగుచు న, చ్చాట్ట కేతనముల ♦ మట్టు మీఱి
తే॥ సాధ్వసకరశతఘ్నీ కా♦సంచయంబు, లెచటఁ జూచిన నర్థికి♦నిచయములును
దోరి మాతియ్యమామిడి♦తోఁపులమరి, శ్రీపురంబుర్గియగున♦యోధ్యాపురంబు. ౧౨౩.

కవాటములు = తలుపులు, ఆమోది = సంతోషమునకు, తోరణములు = తలవాకటి ద్వారములు, విర్వి = విశాలమునైన, అఖర్వ = అధికమైన, కోవిదవరు = పండితశ్రేష్ఠులయొక్క, అనల్ప = అధికమైన, సూతమాగధవంది జాతి = సూతులు మాగధులు అను రెండు విధముల జాతి. వండుజాతి రెండు విధములు.

సూతులు = సారథులు, మాగధులు = రాజుల మెలుకొలుపువారు, "మాగధా రాజప్రబోధికా" భాస్కరుఁడు. క్షత్రి యాద్విప్ర కన్యాయాంసూతో భవతిజాతితః, వైశ్యాన్మాగధవైదేహౌ రాజవిప్రాంగనాసుతౌ, మను ౧౦-అధ్యా. ౧౧ శ్లో. క్షత్రియునకు బ్రాహ్మణస్త్రీయందును బుట్టినవాఁడు సూతుఁడు, వైశ్యునకు క్షత్రియస్త్రీయందుఁ బుట్టినవాఁడు మాగధుఁడు 'రాజ్ఞః పరిజనస్యాపి, మంగళాచారశంసినః మాగధస్య స్మృతా గీతే స్మృతా ఇత్యుపదిశంతి.' కామం. శ్రీమంతము = విశేషసంపదగలది, అతుల = సాటిలేని, సుధీమంతము = పండితులఁగలది, ఉచ్చ + అట్ట = ఎత్తైన మండపములపైఁ గట్టిన చిన్నయింద్రకీలములు, కేతన ములక = పెక్కములచేత, మట్ట మీఱి = అతిశయించి, సాధ్వసకర = దిగులు కలిగించు, శతఘ్నీ = నాలుగుమూరల నిడివిగల యినుపముల్లు, కట్టలయొక్క, సంచయంబులు = సమూహములు, అర్థి = పెద్ది, ఉర్వి = సమానము. శతఘ్ని = శతఘ్నిచ చతుస్తాలా లోహకంటకసంచితా. అయఃకంటక సంఘన్నా శతఘ్నిమహతీశిలా.

తా॥ ని ర్ణ యము.

చక్కఁగా నిర్వఁబడిన గనిసెవాకిండ్లు తెల ప్రజలును, వాకిండ్లముందు మంగళస్థితిని పచ్చనియాకుల పూలసరములు గట్టుటకై యేర్పఱుపఁబడిన స్తంభములును, నడుమనడుమ విశాలమైన యంగడివీథులును, శత్రువులతో యుద్ధము

చేయుటకై కావలసిన నానావిధములైన యంత్రములు నాయుధములు గల భవనములును, శిల్పమునఁ బ్రసిద్ధికెక్కిన పనివాండ్ర సమూహములును, సూతులు - మాగధులు - వందులు - ఈ జాతివాండ్రును గలిగి, శ్రీమంతమై పండితులుగలిగి, యెత్తైన మంటపములమీఁదఁ గట్టిన ధ్వజములును, జూచువారికి భయముకలిగించు శతఘ్నులను నాయుధములును, నన్నిప్రక్కల నాట్యమాడు స్త్రీల సమూహములును, విశేషముగఁ దివ్యమామిడితోపులును, గలిగి లక్ష్మీదేవి పట్టనమువలె నయోధ్యాపురము రాజిల్లును.

సీ॥ పురసతీమేఖలాభరణ మావరణంబు, విద్వేషిముస్తాళివిశిఖ పరిఖ
ధారాటకరిఘటాపారంబు, గోమహాంగంబులు కోటికోట్లు
మంతురహించుసామంతు లమంత్రులు, వరకరప్రదకర్త పరులు పరులు
ప్రకటనానాదేశవాసు లావాసులు, సమధికధనులు సత్సౌర్య లర్య
తే॥ లోనివరగ్నమయములు రాజధానిలక్ష్మి,సాటిమీఱుమనోజ్ఞంబు లాటములలు
ఘనవిచిత్రితనిలభులు నగరి సిరిని, గోపురముసాటి యగు నయోధ్యాపురంబు.
-౭౮

ఆవరణము = ప్రసిద్ధికెక్కిన యుపప్రాకారము. "ప్రాకారో వరణ: సాల:"- అమరుఁడు; పురసతీ = అయోధ్య యనుస్త్రీకి, అయోధ్యాశబ్దము స్త్రీలింగము గనుక స్త్రీగా రూపకము చేయఁబడును. మేఖలా + ఆభరణము = మొలనూలనుసొమ్ము. పరిఖ=అగడ్త - పరిఖాపరిఘాసమే -ద్విరూపకోశము విద్వేషి= శత్రువులను, ముస్తా + ఆళి = తుంగిడ్డలసమూహమునకు, విశిఖ = గుద్దలి, రధ్యాఖనిశ్రోర్విశిఖా.-నానా. ధారాటక = గుఱ్ఱములయొక్కయు, ధారాటకా హయచాతకౌ॥ నానా॥ కరిఘటా = ఏనుఁగులసమూహముయొక్కయు, ఘట యనఁగా నేనుఁగుల గుంపుకదా కరిఘటయనేల? ఇది మాక్షికహారమువలె నని గ్రహించినది. 'కరిఘటలఁ దాఁకె భీముఁడపి భారతమున తిక్కనప్రయోగము. ఇచ్చట ఘటాశబ్దము కేవల సమూహవాచకము. "విశిష్టవాచకానాం పదానాం సతి పృథగ్విశేషణవాచకే సమనధానే విశేష్యమాత్రస్మరత్వ" మ్మని న్యాయము కలదుగదా. గోమహాంగంబులు = ఆవులు - ఒంటెలు, మంతు = ప్రసిద్ధి, "మంతుకెక్కినహామంతుఁడు దాను." రం. రా. కిష్కింధ. సామంతులు = కప్పముకట్టు చిన్నరాజులు, అమంతులు = అపరాధముచేయని వారు, విరోధబుద్ధిలేక మైత్రితోఁ బ్రవర్తింతు రనట 'ఆగోపరాధోమంతశ్చ' యని యమరము. పరులు = శత్రువులు, వర = శ్రేష్ఠమైన, కరప్రదకర్త = కప్పము కట్టు కార్యమందు. పరులు = ఆసక్తులు, సంతోషముతోఁ గప్పము కట్టెదరని భావము. ఆవాసులు = ఆలయూర నివసించువారు, ప్రకట = ప్రసిద్ధ

ములగు, నానాదేశవాసులు = అనేకదేశములం దుండినవారు. వా రున్న దేశములు ప్రసిద్ధములయినవైనను అంతకంటె నిచట నీతి, ధర్మము, వ్యాపారము, హెచ్చుగానుండుటచే తమదేశములు విడిచినచ్చి యిచ్చటఁ గాపుర ములు చేయుచున్నారని తాత్పర్యము. అర్యులు = కోమట్లు = మిగుల ధనము గలవాఁడు. సత్ + చర్యులు = మంచి నడనడిగెలవారు, ఓజస్ = క్రమముగా, మనోజ్ఞంబులు = అందమైనవి, ఆటములలు = రాజు వినోదార్థమై కల్పించిన కృత్రిమస్థానములు ఘటం = సృష్టముగా నిట్టఁబడినది. విచిత్రిత = పలు విధములైన చిత్రములుకలిగియుండు, సలభులు = పైమేడలు, గోపురము = స్వర్గద్వారము = అమరావతి. గో = స్వర్గము ఈ అర్థమును లాక్షణిక ప్రయోగమును గ్రహింపకొనుము అధిశ్రేణి = కలిగి యుచ్చిన శబ్దమే మనలనచ్చెరువు లాక్షణిక ప్రయోగము గా స్వీకరించుకొని కృత్యచింతామణిలోమసుఁ॥ నానా.

తాత్పర్యము.

అయోధ్యాపురి యనెడి స్త్రీ నడుమునకుఁ బెట్టుకొన్న యొడ్డాణమువలె నుండు ప్రాకారము, పగవా రనెడు తుంగము స్థలకు గుద్దలివంటి యట్టలు, మితి మీఱిన సంఖ్యగల గుమ్ములు, లొంటపిటలు, ఆవులు, ఎద్దులు, ఏనుఁగులు, కుత్సితము లేక యనుకూలుఁడైన సామంతరాజులు, యుద్ధమున నోడి కప్ప ములు కప్పు విరోధిరాజులు, తమదేశముకంటె నిచ్చట సుఖము నీతి ధర్మము వ్యాపారము విశేషించియుండుటచే గాపురములు చేసిన నానాదేశ జనులు, విశేషసంపన్నులయిన వైశ్యులు, సవర్ణాన్నమయములైన రాజులింట్లు స్త్రీ పురుషులు నిర్వహించుటకు చేసిన చంద్రశాలలు గలిగి యీయయోధ్యా పురము స్వర్గసమానమగు సమరావతికి సాటియై యున్నది.

ఉ॥ మానితరత్నకల్పితవిమానవితానము, పుష్పపౌష్పసం
తానసలస్సమీహంబు, సమధాస్థినివేశిత, ముస్థమోస్థమం
గ్లాససుశాలిగేండులచయంబున, సుస్థమపంకజాతనే
త్రానికరంబు, నై పురము రాజులు జూడఁబుణ్యులోలికిన్ ౧౬౧॥

మానిత = గౌరవింపఁబడిన శ్రేష్ఠములగు, రత్న = మాణిక్యములచేత, వ్ర మము - వైడూర్యము - ఇంద్రనీలము - పుష్యరాగము - ప్రవాళము (గడము) - గోమేధికము - మౌక్తికము - ఇవి నవరత్నములు, కల్పిత = చెక్కఁబడిన, విమాన = విమానాకారములగు నిండ్లు గలిగి, వితానము = సమూహము, కలదియున, పుష్పపౌష్పసంతాన = కొమ్మకులు మనుమలతోఁగూడిన సంశ్లిష్టమయిచేత, లసత్ = ప్రకాశించు చున్న, ఇంద్రగలదియున, ఇంటింటఁగొడుకులు మనుమలుగల పెద్దవారు జీవిం

చియుండిరని భావము. సమధాత్రి = మిట్టపల్లములు లేసిచోట, నివేశితము = నిర్మింపఁబడినదియు, ఉత్తమోత్తమంబు = గొప్పపట్టణములకంటె గొప్పది, సుశాలితండుల = శ్రేష్ఠమైన నియ్యముయొక్క, చయంబు = సమూహము గలదియును, ఉత్తమ = గొప్పజాతిలోఁ జేసిన, ఖట్వా, శంఖుని, చిత్రిణి, హాస్తిని స్త్రీ జాతి నాలుగు విధములు, పంక్తి నేత్రా = తామరపువ్వుల వంటి కన్నులుగల స్త్రీలయొక్క, నికరంబును = సమూహము [illegible]

తాత్పర్యము.

సవరింపఁబడిన విమానాకారముగా నిర్మింపఁబడిన మంచిళ్లును, నింటింటఁ గొలఁకులు మనుమలు మునిమనుమలు గలిగి వృద్ధులును, మిట్టపల్లములు లేక సమభూమియందు నిర్మింపఁబడి ప్రతిగృహము వారివారికిఁ బంపివిచ్చిన నిష్టమైన నియ్యము లోనుగల నానాపదార్థములును, నింటింట సుత్తమజాతిస్త్రీలును గలిగిన [illegible] నాలుగు ముఖముల వ్యాపింపఁగా నిండిన గృహములును గల పురము చూచిపుణీత వలె నొప్పెను

ఇ యసఁగా కలిగియనుటకు, "[illegible] సుస్థితమనుచు వాడెఁ జాండవాగ్రజుండు."

కృష్ణుని సారథ్యము నై —ఉద్యో. ౧ ౩౬౭

పల్లు దొరఁగు చిత్తురు నై.—భీష్మ. ౧-౩౭౧ అం॥ భాగ

అనఁగా నానాయూరిసంబము రాసిగృహములు, లంచపుసొమ్ము లోను కట్టడములు లేక గాలిసచ్చుటకై విడిచిన చయలుభాగమును, రాచబాటలును గండి, మాచుటకు జూచిపుణీతులె నిండు భాగము.

కం॥ ఆసంపుగుమురు జలములు, భావితమధురిమ నెలకుఁ బాలలు గోలెన్
శాసంత్రము ముక్తాఫల,లావణ్యము బోలు మంచిలాసు సుమారెస్. ౨౪౬

భావిత = పొందఁబడిన, మధురిమన్ = తీపిచేత, [illegible] = అరిశుభ్రముగ నుండుటయందు, ముక్తాఫల = ముత్యములయొక్క, లావణ్యము = స్వచ్ఛమైనకాంతి, రుచిర = ఇంపైన, లాసము = తేటికడు ము.

తాత్పర్యము.

ఆ గొప్పపట్టణమందు జలము చెఱుకుపాలవలె దియ్యనై మిగుల తేటికలిగి మంచిముత్యములయందు గానవచ్చులావణ్యముఁ బోలిన కాంతిగలదై యుండును.

కం॥ దుందుభిమృదంగవీణా, బృందంబులయులివు పణవ♦వేణునినదముల్
సుందరులకాలియండెల, క్రందును నొక్కటిగ బెరసి♦హస్తిస్థలి నించున్ ౨౪౭

దుందుభి = నగారాలయొక్కయు; బృందంబుల = సమూహములయొక్క; ఉలివు = ధ్వని, పణవ = ఉడుక యను వాద్యముయొక్క; వేణు = పిల్లనగ్రోవి యొక్క, నినదముల్ = ధ్వనులు; క్రందు = ధ్వనిఁ బెరసి = కలసి, క్ష్మాస్థలి= భూప్రదేశము, నించుఁ = నిండించును.

తా త్ప ర్య ము.

నగారాలు-మద్దెలలు-వీణెలు-ఉడుకలు-పిల్లంగ్రోవులు వీనిధ్వనులు సుందరుల వైన కాలియండెల రనముగలసి దిక్కుల నిండెను. అనఁగా నెప్పుడు నాటలు - పాటలు - ఉత్సవములు - అలంకరించుకొన్న స్త్రీలు-గలదై యుండెను.

కం॥ నరతపమున దివి సిద్ధులు, పరిలబ్ధిం గన విమాన♦పంక్తుల వోలెఁ
నరవరసమాన్వితం బై, నరవేశ్మము లాపురమున ♦ వన్నెలమీఱున్. ౨౪౮

సిద్ధులు = తపస్సునఁ గడ తేఱినవారు, దివిఁ = స్వర్గమందు, పరిలబ్ధిం గను = పొందునట్టి; నరవర = ఎండితులచేత, సమాన్వితంబై = సంపూర్ణమైనదై.

తా త్ప ర్య ము.

ఘోరమైన తపస్సులుచేసి సిద్ధిపొందినవారికి స్వర్గమందు లభించిన విమానములవంటియిండ్లు ఆ పురమున సంసారముచేయువారి కాకష్టములేకయే ప్రాప్తించెను.

ఉ॥ ఒంటరివాని, వంశమున ♦ కొక్కఁడు కర్తగ నుండువాని, భీ
యంటిన డాఁగువాని, లఘు♦హస్తవిశారదు లయ్యుఁ జంపఁ బో
రొంటు లభించియుం బురిస ♦ నుత్తమశూరులు, కాననంబులఁ
గెంటుదు రొక్కవేటునస ♦ కేసరులం గిరి ఖడ్గకోటులన్. ౨౪౯

లఘుహస్త = చక్కఁగ నభ్యసించిన విలువిద్యకలవారు; విశారదులు = పండితులు. లఘుహస్తస్సుహస్తశ్చ, కృతాస్త్రశ్చకృతపుంఖకః" వైజయంతి. అయ్యును = నేర్పరులునయినను, కర్త = వృద్ధిచేయువాఁడు, తోడఁబుట్టువులులేక తానొక్కఁడే తనవంశమును వృద్ధిచేయనలసిన వానిని, భీ = భయము, ఒంటు = అనుకూలసందర్భము, కేసరులఁ = సింహములను; కిరుల = పందులయొక్కయు, ఖడ్గ = ఖడ్గములయొక్కయు, కోటులఁ = సమూహములను, వ్రేటు = దెబ్బ; గెంటుదురు = క్రిందఁబడఁ ద్రోయుదురు. కాననంబులఁ= అడవులందు. మృగములకు నడవుల బలమెక్కువ గదా. అవతారమున కనుకూలప్రదేశమును బురమును జెప్పి తదనుకూలుఁడైన పురుషునిఁ జెప్పుచున్నాఁడు.

తాత్పర్యము.

శత్రువునైనను సమయము దొరికినగదాయని యాయుధపరికరములేక, సహాయులులేక యొంటరిగాఁ జిక్కినను, పైఁబడినచ్చినగ, వంశమునకు వాఁడొక్కఁడే కర్తయై వానివలన వంశాభివృద్ధి కావలసియుండినగ, భయపడి డాఁగినవాని, విలువిద్యయందు సత్రువిద్యయందు నేర్పరులయ్యును నానగరము నందలి శూరులు చంపరు. ఇట్లు చేయుట బలధైర్యసాహసములు లేక కాదు. ఏలన, వారే యడవులకు వేఁటకుఁ బోయినప్పుడు సింహములను నడవి పందులను ఖడ్గమృగములను ముఖాముఖి కలియఁబడి భుజబల శస్త్రములచే నొక్కవ్రేటునే క్రిందఁబడిచావఁ గొట్టుదురు.

తే॥ ఆహితాగ్నులు గుణులును ♦ సాంగవేదపారగులు సత్యరతులు న♦పారదానులగు మహాత్ములు ఋషిమాత్ర♦లై మహర్షి,కల్పులగు ద్విజవర్యులు ♦ గలరు పురిని.

ద్విజవర్యులు = బ్రాహ్మణశ్రేష్ఠులు, ఆహితాగ్నులు = అనిచ్ఛిన్నాగ్నిసంధానక్రమము గలవారు, గుణులు = శమదమాదిగుణసంపన్నులు గలవారు, సాంగవేదపారగులు = అంగములతోడి నాలుగువేదములను దుడమట్ట నధ్యయనముచేసినవారు, ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము అని నాలుగువేదములు. వీని కంగములు ఆఱు, శిక్ష - వ్యాకరణము - ఛందస్సు - నిరుక్తము - జ్యోతిషము - కల్పము. సత్యరతులు = సత్యమునందుఁ బ్రీతిగలవారు, అపారదానులు = మితిమీరి వేనవేలు దానముచేయువారు, మహామతులు = గొప్ప మనస్సుగలవారు, ఋషిమాత్రులు = సామాన్యఋషులు, అయినను మహర్షికల్పులు = వసిష్ఠాదిమహర్షులతో నింతిమించు సమానులు. వీ రిండ్లయందుండియే యడవులలో తపస్సుచేసిన వసిష్ఠాదులతోఁ గొంచెము తక్కువగాఁ దులదూఁగుదురు. కల్పప్ ప్రత్యయము కొంచెము తక్కువను సూచించును.

తాత్పర్యము.

ఆపట్టణమందలి బ్రాహ్మణులందఱు ననిచ్ఛిన్నముగ నగ్నిహోత్రములుగలవారు శమదమాదిగుణసంపన్నులు, ఆఱంగములతోఁ నాలుగువేదముల నధ్యయనము చేసినవారు, సత్యవాక్య నిరతులు, వేలకొలఁది దానముచేయువారు, గొప్ప మనస్సుగలవారు, సామాన్యఋషులయ్యును గృహస్థులై నగరవాసులయ్యును వసిష్ఠాదిమహర్షులకు సమానులు.

* ౬ సర్గము. దశరథమహారాజగుణ వర్ణనము *

కం॥ ఈలీల మహారథతతి, వాలాయము గొలువ సమర♦వరుఁడు దివంబుం
బాలించెడి వడువునఁ బరి,పాలించును దశరథుండు ♦ ప్రథ నాపురమున్. ౩౫౬

ఉత్తమగుణములుగల దేశమునకుఁ బ్రభువు నుత్తముఁడే యగుచున్నాఁడు. మహారథ = మహాస్త్రములయొక్క, యుద్ధమున సారథిని దేరిగుఱ్ఱములను దిగ్గ రక్షించుకొనుచు యుద్ధముచేయువాఁ డు మహారథుఁడు, 'ఆత్మానం సారథిం చాశ్వాన్ రక్షన్ యుధ్యతియోధఁ, సమహారథ సంజ్ఞస్యా' త్ఱని ప్రమాణము తతి = సమూహము, వాలాయము = నిరంతరము, అమరవరుఁడు = విష్ణువు, దినంబును = ఎరిమపదమును, నడపువుఁడు = విధముతో, ప్రథ = ప్రఖ్యాతి-కీర్తికరము.

అమరవరుఁడు = విష్ణువు, విభుశ్శ్రీయా విష్ణు రి వామకేశ్వరం. అని వాల్మీకి యే బాల 22 న సర్గమందుఁ బ్రయోగించియున్నాఁడు. అదియును గాక.

శ్లో॥ యస్మాత్ త్వత్స్నేహతో తస్యాం భగవాన్ పురుషోత్తమః
తస్మాత్సాగరీ పుణ్యా హ్యయోధ్యేతి ప్రకీర్తితా
సగరస్య సుతాంధాన్మో నామ తస్యాస్త్వభూన్మృతో
యత్రాస్తే భగవాన్ విష్ణు తదేవ పరమపదమ్॥
గత్వేనైవ భవే న్మోక్ష సర్వకర్మనిక్రంతం,
జాతే తత్ర మహావిష్ణో నరాస్సర్వే పరం యయుః
నానాజనపదాకీర్ణం వైకుంఠం తద్ధరే, పరం —పద్మ.

అచ్చట భగవంతుఁడు పుట్టుటచే నాపుణ్యనగరి మయోధ్య యని కీర్తిఁ బడెను. భగవంతుఁడైన విష్ణు వెందుండునో యదియే పరమపదము. ఆయన సేవయే మోక్షము అదియే సర్వకర్మముల ధ్వంసముచేయును అచ్చట మహావిష్ణువు పుట్టుటచే మనుష్య లందఱు ముక్తులైరి. ఇవి శివుఁడు పార్వతి నుద్దేశించి చెప్పిన వాక్యములు.

తా త్ప ర్య ము.

ఈ విధముగ మహారథుల సమూహము లన్నెల్లప్పుడు సేవింపఁగా వైకుంఠ ముఁ విష్ణువు పాలించునట్లు కీర్తికరముగ నాపట్టణమును దశరథుఁడు పాలించు చుండెను.

సీ॥ వేదవేదాంతార్థవిదుఁడు ధర్మవిదుఁడు భా,స్వద్బ్రహ్మశస్త్రాదిసంగ్రహజ్ఞుండు
సతతసత్కాలభాషణదక్షిణశీలి, పౌరజానపదాళి పరమహితుఁడు
నిక్ష్వాకు వంశంబు దెల్లరు నతిశయిం, పఁగ సత్యధర్మరక్షణమునందు
నాపి కారామ కూపవనవ్యాహరణ్యాది, స్వనశీకృతాశ్రితజనసమూహుఁడు

ఆ॥ పరమహర్షి ముఖ్యుఁ డరమరాజర్షియు, విశ్వవిశ్రుతకీర్తి వీర్యవంతుఁ
డమితబలుఁ డమిత్రహరుఁడు ప్రశస్తమి,త్రాన్వితుఁడు జితేంద్రియాగ్రసరుఁడు.

భాస్వత్ = విద్యలచేతను, పరాక్రమముచేతను ప్రకాశించుచున్న, బుధ శూరాది = పండితులు వీరులు మొదలగు వారిని, సంగ్రహుండు = ధర్మము గౌరవము మొదలైనవి గుర్తించి స్వాధీనము చేసికొనువాడు, అనిచి = కాలభావి= చాలకాలము తరువాత తప్పక సంభవించబోవు, అర్థ = విషయములను, దర్శి = కను గొనుటయే, శీలి = స్వభావముగా గలవాడు, మూరాలోచనముచేయు స్వభావమువంటిది గలవాడు, పౌర = పురమున బుట్టినవారు, జానపద = జనపదము లందు బుట్టినవారు, జనపదము = గ్రామము, విరిసెమ్మొక్క, ఆళి= సమూహములు, వంశ్యులు = వంశమునందు బుట్టినవారు, రథికసుండు = ఏకాకిగా బహుభటులు మహా రథులతో యుద్ధముచేయువాడు, అవిరత = ఎడతెగని, అధ్వర = యజ్ఞ మనెడు, సత్క్రియా = మంచికార్యమే, పురంధ్ర = ప్రధానముగా గలవాడు, వాసికా = ఎడబాపులయొక్కయు, ఆరామ = తోటలయొక్కయు, కూప = చేదుడుబావులయొక్క, వ్యూహ = సమూహములను, విధాన = చేయించి వాడు, స్వ వశీకృత = తనకధీనము చేసికొనబడిన, రాజర్షి = రాజఋషి = రాజయోగ్యుడగు ఋషి. రాజుగా నుండి ఋషిచర్య గలవాడు, విశ్వ = లోకుల చేత, వినుత = కొనియాడబడిన, అమిత్రఘ్నులు = మితిమీఱిన చతురంగ బలముకలవాడు, కాబట్టియే, అమిత్రహరుడు = శత్రువుల నశింపజేయు వాడు, ప్రశస్త = కొనియాడబడిన, మిత్ర + అన్వితుడు = స్నేహితులతో గూడినవాడు, జిత + ఇంద్రియ=శబ్దాదులగు దుర్వ్యాపారములకు స్వాధీనుడు కాక స్వకధీనముగా జేసికొన్న చక్షురాదీంద్రియములు కలవారియందు, అగ్ర సరుడు = మొదలవాడు, స్నేహభాజనుడు = స్నేహమునకు తగినవాడు, ఎఱిగించు వాడు, మిత్రుడు = వేదవేదాంతార్థ విచారణ = ఉపనిషత్తులలో చెప్పబడిన వ్యర్థము. అర్థమును తెలియక వేదము చదువువాడు వాసినంశమువారు శూద్రులే. "నవేదపార మాత్రేణ, సంతుష్టస్యాన్యధీ జ్ఞోత్తమ। పారమాత్రావసాయాతు, పంకే గౌరివసీదతి॥ యోధీత్య విధివ ద్విప్రో, వేదార్థం విచారయేత్। ససా న్వయా శూద్రసమ। పాత్రతాం నప్రపద్యతే॥

తాత్పర్యము.

వేదములయు వేదాంతములయిన యుపనిషత్తులయు నర్థము తెలిసినవాడు. ఇది వినికిడిచే మాత్రమునఁగాక స్వయముగ నర్థము గ్రహింపఁజాలు పాండిత్యము గలవాడు. ఆకారణముచేఁ బండితులను, శూరుఁడగుటచే శూరులనుసంగ్రహించి చినవాడు. చాలఁగాలమువెనుక, నేమి జరుగఁబోవునది యూహించి తెలిసి కొనఁగలవాడు. పట్టనవాసులకు గ్రామవాసులకు నేదియే లోదానిని యోజించి వారికి హితమైనది చేయువాడు. ఇక్ష్వాకువంశమునఁ బుట్టిన రాజులలో నెల్ల నతిరథుఁడు విడువక యజ్ఞములు చేయుటయం దాసక్తిగలవాడు, మనుష్యులకుఁ

ఒశువులకు నుపయోగింపటకై బావులు - గుంటలు - తోఁటలు - తోఁపులు - త్రవ్వించి స్థాపించినవాఁడు. దానమానాదులచే నందఱు జనులను దనకు వశ పడఁ జేసికొన్నవాఁడు. మహర్షులలోఁ సమానుఁడు రాజర్షులలో శ్రేష్ఠుఁడు. ప్రపంచముచేఁ గొనియాడఁబడిన కీర్తిగలవాఁడు పిత్యానుకూలనాఁడు అతిశ యించిన దేహబలము దుర్గబలము లోనైనవి కలవాఁడు. కావుఁనే శత్రువుల జయించినవాఁడు. విశ్వాసపాత్రులై మిత్రశబ్దమునకుఁ బాత్రులైన వారితోఁ గూడినవాఁడు. ఇంద్రియజయము గలవారిలో మొదటివాఁడు.

కం॥ రా జగణితయశమున సగ, రా జతులితధృతిని భోగిరాజ కళిల నో
రా! జగతి దశరథునిసరి,రా జగదీశుండు గలఁడె రాజకులమునఁ? ౪౫౩

అగణిత= ఎంచఁజలవికాని, యశమునఁ = కీర్తియందు, రాజు=చంద్రుఁడు, కీర్తి తెలు పని కవిసమయము. నిండువెన్నెలచేఁ జంద్రుఁడు ప్రజల రంజింపఁజేసి నట్లు లీరాజు తనకీర్తిచే జనుల రంజింపఁజేసెనని భావము. అగణిత=ఒకప్పుడైన విడువనని, ధృతిని=ధైర్యమునందు, సగ రాజ=సర్వశ్రేష్ఠుఁడు, హిమగాలయమును వంటివాఁడు, ధైర్యమున హిమవంతుఁ డని యీకవియే చెప్పెను. కళల = విద్యలయందు, భోగిరాజు = సర్పములరాజగు నాదిశేషుఁడు, జగతిన్ = భూమి యందు, చంద్రహిమాలయశేషాభేదములు దశరథునకుఁ జెప్పఁబడినవి. కావున తాద్రూప్యాభేది పూపకాలంకారము.

తా త్ప ర్య ము.

అత్యంతకీర్తిచే జంద్రుఁడు ధైర్యమునందుఁ బర్వతరాజైన హిమవంతుఁడు, విద్యలయం దాదిశేషుఁడు. ఈహా యీదశరథరాజుతో సరిపోలువాఁడు రాజ కులంబునందుఁ గలఁడా?

చం॥ అమలసువర్ణరత్నమహిత౦బరసంచయసంగ్రహుండనై
యమరధవైకపింగనిభుఁ డైశ్వరుఁడై మనగీశ విక్రమ
క్రమమున లోకలోకపరిపూరణజాడ్యుఁడు నై యథార్థివా
దమతి త్రివర్గరక్షణవిధిజ్ఞుఁడు నై పురి నేలు నిచ్చలన్. ౪౫౪

అమల = నిర్మలమగు, మహిత = శ్రేష్ఠమైన, అంబర = వస్త్రములు, సం చయ = నిధులు, వీనిని, సంగ్రహుఁడై = స్వాధీనము చేసికొన్నవాఁడై, కావు ననే అమరధవ = దేవేంద్రునితోను, ఏకపింగ = కుబేరునితోను, నిభుఁడు = సమానుఁడు, ఇంద్రునివలె రత్నాదులను సమస్తశ్రేష్ఠ వస్తువులను, కుబేరునివలె నిధులను గలవాఁడు, విభుఁడు = ప్రభువు, మనగీశ = వైవస్వతమనువునలె, విక్రమక్రమమునన్ = పరాక్రమము అభివృద్ధి చెందుటచేత, లోకలోక = అంద ఱకుఁ గావలచ్చులోకము భూలోకమును (2) సమస్తమును గనఁగలపండితులను;

(శ్లే) లోకములోని జనులయొక్క, పరిపూర్ణ సత్కుడు = చక్కగా పాలించుట యందు నేర్పరి. తన రాజ్యమునం దివారినే కాక లోకములోని యందఱను రక్షింపనేర్పరి. రోహిణీ శకట భేదము నివారించుటచే నని గ్రహింపనలయు. దశరథుడు రాజ్యముచేయుచుండఁగా జ్యోతిషికులునచ్చి 'రాజేంద్రా! శనైశ్చరుఁడు రోహిణీశకటమును భేదింపనున్నాఁడు. ఆయనయట్లు చేసెనేని ఎండ్రెండు సంవత్సరములు దేశమంతయు దుర్భిక్షమే బాధపడును' అని తెలిపిరి. అప్పుడాదశరథుడు రథమునెక్కి మూర్ఖుండి నక్షత్రమండలమునకుఁ బోయి రోహిణిని వెనక వేసికొని శనైశ్చరుఁ కభిముఖుఁడై కోదండధరుఁడై దివ్యాస్త్రమును దొడిగి యాయనమార్గమున నడ్డముగ నిలిచెను. తనయెదుటనడ్డముగ నిలిచిన రాజును జూచి 'నీవెవ్వఁడవు నాయెదుట కేలయడ్డముగ నిలిచితివి?' అని శనైశ్చరుఁడడిగెను. 'నీవు రోహిణీశకటమును భేదించినచో ద్వాదశవర్ష దుర్భిక్షమగుచే లోకము బాధఁబడు' నని బ్రాహ్మణులుచెప్పిరి. నీవు రాజనై ప్రజలదిక్కు సెట్లు మూడ గలవు? నేను జవించియుండ నీవట్లనేయరాదు నిన్నుయుద్ధము జయించి నధించి లోకబాధమాన్పెదను.' అనిచెప్పెను 'దశరథా! నీయంతటి సాహసిని, నింత ప్రజాహిత కాంక్షగలవానిని నేను జూడలేదు నీహితబుద్ధికి సంతోషించితిని. వరమేదైనఁగోరుమిచ్చెద' నని' శనైశ్చరుఁడు చెప్పెను. 'వరమిచ్చెదవేని యిదిమొదలెన్నఁడేని రోహిణిని భేదింపకుము. ఇదియే నాకు వరమ' మనెను. అట్టులే కానిమ్మని నాఁటినుండి శనైశ్చరుఁడు రోహిణి కానుకొని పోవునేఁటిని భేదించిపోవుటలేదు. రాజు మరలివచ్చి యీవార్త యందఱకుఁదెలిపెను. యథా + అర్థవాది = ఏసంగతియైన నున్నదున్నట్లు చెప్పువాఁడు, త్రివర్గ=ధర్మార్థకామముల యొక్క, రక్షణవిధిజ్ఞుఁడు = కాపాడునట్టి శాస్త్రము పద్ధతి నెఱిఁగినవాఁడు, నిచ్చలున్ = ఎల్లప్పుఁడు నిత్యశబ్దభవము నిచ్చలు దీని రూపాంతరము నిచ్చ.

తాత్పర్యము.

అచ్చపు బంగారు రత్నములు వెలగల వస్త్రములు సంగ్రహించినవాఁడై, యింద్రునితోను కుబేరునితోను సరిపోలి, ఆజ్ఞాప్రభావమున సర్వత్రవ్యాపించిన వాఁడై వైవస్వతమనువువలెఁ బ్రిక్రమమందును, జగజ్జనములఁ బాలించువాఁడునై సత్యవాదియై ధర్మార్థకామములను రక్షించువిధానము తెలిసినవాఁడై యెప్పుడు హెచ్చరికతో నాప్రభుమును పాలించుచుండెను.

అయోధ్యాపుర జనవర్ణనము

చం॥ శమదమసద్గుణాన్వితులు, సత్యవచస్సులు నాహితాగ్ను ల
త్యమలినధీద్విజాతులు, సహస్రదవేదషడంగపారగో
త్తములు మహామతుల్ సుకృత, ధన్యులు దేనమహర్షి కల్పులున్
హిమకరమిత్ర తేజులు మనీషులు గ్రాలుదు రప్పురంబునన్. ౫౫

ఇందాఁక బరిపాలం విధముఁజెప్పి దానిఫలమగు నిలస్థితిని దెలుపు చున్నాఁడు.

శమ = మనస్సును జయించుట, దమ = బహిరింద్రియముల జయించుట యని కొందఱు, శమ = బహిరింద్రియముల జయించుట, దమ = మనస్సును జయించుటయని కొందఱు. రెండర్థములు ప్రమాణసిద్ధములే. అన్వితులు = కూడినవారు, సత్యమైన వచస్సుకలవారు - సత్యవచస్సులు, బహుప్రీహియందు కప్రత్యయము, ఆహిత + అగ్నులు = సదాయగ్నిహోత్రములుకలవారు, అతి + అమలిన = మిక్కిలి నిర్మలమైనబుద్ధికలవారును, అనఁటచే నించనాదిదుర్గుణములు లేనివారు ద్విజులు = బ్రాహ్మణులు, సహస్రద = వేలకొలఁది దానము చేయువారును, అనఁటచే దానము గొనవలసిన యక్కఱలేనివారు, వేద = నాలుగు వేదములందును, ఇది వేదాంగమునకు నుపలక్షణము, షడంగ, షట్ + అంగ = శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అను నాఱు వేదాంగములయందును, పారగోత్తములు = పండితులయందు శ్రేష్ఠులు, సుకృత = పుణ్యము చేత, ధన్యులు = సంపన్నులు, దేవమహర్షి కల్పులుఁ = నారదుఁ బ్రభృతులగు వారికిఁ గొంచెముతక్కువగ నుపమానులు, హిమకరి = చంద్రుఁడు, మిత్ర = సూర్యుఁడు - వీరినంటికాఁపుగలవారు - మిత్రులకుఁ జల్లనివారు, శత్రువులకు వేఁడిమి చూపువారు, మనీషులు = విద్వాంసులు, క్రాలుదురు = ప్రకాశింతురు, ఇందు ద్వితీయపాదమునఁ బ్రాదియతి, చతుర్థపాదమున నన్వయయతి, మనస్ + ఈషా = మనీషా, అగికలనాఁడు మనీషి సమాసమంది యిది శకంధ్వాదులలోఁ జేరినది.

అయోధ్యాపురమందలి బ్రాహ్మణ లీవిద్యంబున వర్ణింపఁబడిరి. "తమేతం వేదానువచనేన బ్రాహ్మణావివిదిషంతి యజ్ఞేన దానేన తపసానాశకేన" ద్విజులనుటచే వేదవచనములచేతను యజ్ఞముచేతను దానముచేతను తపస్సుచేతను ఉపవాసాది వ్రతములచేతను దానిని (ఆత్మను) బ్రాహ్మణులు తెలిసికొందురు." అను శ్రుత్యర్థ మందుఁగలదు. ఎట్లన.

ద్విజులనుటచే "అష్టవర్షం బ్రాహ్మణ ముపనయీత" ఏసమిదనయేఁట బ్రాహ్మణుని కుపనయనము చేయవలయును. అను వేదానుశాసనప్రకార మెనిమిదవయేఁట నుపనయనము చేయఁబడినవారు. వేదషడంగపారగు లనుటచే ఆ అంగములతో సశిరస్కముగ వేదాధ్యయనము చేసినవారు ఆహితాగ్నులనుటచే యజ్ఞములు చేసినవారు. సహస్రదులు అనఁగా బ్రాహ్మణసాత్కృతద్రవ్యముచే శక్తికొలఁది లోభములేక దానముచేయువారు. మహామతులనుటచేఁ దపస్సులు చేసినవారు. శమదమ సద్గుణాన్వితులనుటచే బ్రాహ్మణునకు ముఖ్యమైన యంతరింద్రియ బాహ్యేంద్రియ నిగ్రహములకలవారై కామక్రోధముల వశపఱుచుకొన్నవారు. సత్యవచస్సులు = సత్యస్యసత్య మని యుండుటచేఁ బరమాత్మను గుఱించియే

మాటలాడువారు. భగవన్మంత్రమే జపించుచు భగవన్మూర్తులచేత కాల యాపనముచేయుచు భగవంతునియందు భక్తిగలవారు మనీషులు. 'మన ఆలోచనే' యని కలదు. కావున భగవద్విషయమైన యాలోచన ధ్యానముగల వారు. హిమకరమిత్రతేజు లనుటచే బ్రాహ్మణవచ్చిన్ను వారియందుఁ దాండన మాడుచున్నది. దేవర్షి, మహర్షికల్పులు కావునే భగవన్మాత్రుఁ డిచ్చటు వనకు రించు నని యెటకిగి యాపుమందుఁ దగిరి. బుధులని చెప్పటచే "వాల్మీకిచ పాండిత్యంచ నిర్విద్యాధః మునిః" అన్నట్లు [illegible]భిమానములు లేనివాఁడు

తాత్పర్యము.

అయోధ్యాపురమందలి బ్రాహ్మణులు బాహ్యేంద్రియములను [illegible]యములను జయించి నంశనాదిగుణములు దురాచారములు లేక సత్యమునే చెప్పుచు భగవన్మూర్తులనే వ్యాఖ్యానించుచు యజ్ఞములుచేసి మిక్కిలి నిర్మలమయిన బుద్ధిగలవారై వేదములందుఁ జెప్పిన ప్రకారము నిత్యాగ్నిహో త్రము యాచకులకు శక్తికొలఁది విశేషముగ దానమిచ్చుచు తాముగూడఁ జింత నలసి పనిలేక యంగములతోడ వేదముల నధ్యయనముచేసి గొప్ప మనస్సు కలవారై పుణ్యకార్యములు చేయుచు దేవర్షి మహర్షులకు సములై సూర్యచంద్రుల తేజస్సువంటి వర్చస్సుగలవారై భగవద్ధ్యానులై యుండును.

ఉ॥ అందఱు హృష్టమానసులె ♦ యందలియందఱు ధర్మవేదులే
యందఱు శాస్త్రచింతనా ♦ రాయణులే మఱి స్వస్వతుష్టులే
యందఱుఁ ద్యాగశీలు రట ♦ నందఱు సత్యవిభాషణా
మందులు భూరిసంచయు ల♦మాత్ర గవాశ్వ ధనాఢ్యు లగ్రజుల్ ౬౬

హృష్టమానసులు = పురసౌఖ్యముచేత సంతో
శాస్త్రచింతన = శాస్త్రవిషయముల నాలో
కాన్యముగాఁగలవారు, స్వ=తన
నొందినవారు, 'తేనత్యక్తే
చొప్పున నడచుకొన
వారు, అభిభా
వారు, సన్నిహి
వారు, గో వ
ధనముగా

అయో
తుష్టిగల మనస

విషయమై ఆలోచించుట చేయుటయందు సమర్థులే, అందఱు తమకు భగవంతుఁడిచ్చిన దానితోఁ దృప్తిపడి యుండువారే, అందఱు త్యాగము స్వభావముగాఁ గలవారే, అందఱు నిజము చెప్పువారే, అందఱు కావలసినంత సంపాదించి యుంచుకొన్నవారే, అందఱు కొఱఁతలేక వారివారికిఁ గానలసినన్ని గోవులు, గుఱ్ఱములు - ధనములు కలవారే.

క॥ జననియుజనకుఁడువధువులు,తనయులుఁదనయయునుగృహిణి,దానుసతియుఁ
దనివిగ నిండక యుండెఁనీ, మనికి యొకిం డైన లేదు, మందున కైనన్. ౨౫౭

కుటుంబిసౌఖ్యమును జెప్పుచున్నాఁడు. 'మాతాపితాస్నుషే పుత్రో పుత్రీ పత్న్యతిథి స్సయం । దశసంఖ్య కుటుంబీతి విష్ణునోక్తం ద్విజోత్తమ' యని కుటుంబలక్షణము వధువులు = ఇరువురు కోడండ్రు, తనయులు = ఇద్దఱు కొడుకులు, తనయ = కూఁతురు, గృహిణి = ఇల్లాలు, తనివి = తృప్తి, మనికి = జీవనము - ఈ యిదుగురి కూడికయే కుటుంబము.

తాత్పర్యము.

తల్లి తండ్రి తాను దనభార్య, ఇద్దఱు కొడుకులు, ఇద్దఱు కోడండ్రు, ఒక కూఁతురు ఒక యతిథి యీపదుగురుండినఁ గుటుంబ మనఁబడును. ఇంతకుఁ గక్కువగల యిల్లా నగపడుట లేదు.

ఆ॥ తన్ను ధర్మవిధులఁ, దనయులఁ దనయల, తల్లిఁ దండ్రిఁ దనదు,దాన నన్న
మిమ్ములను గదర్చ్య,తావశేషితత్తుఁడై, యేఁచువాఁడు లేఁడ, యెచట నేని. ౨౫౮

ధర్మవిధులన్ = పుణ్యకార్యములను, తనయులఁ దనయలన్ = ఇట సంఖ్యాశూన్యార్థ, కదర్చ్యతా=కసిర్యుఁడు. ఈపద్యమునఁ జెప్పఁబడిన [illegible] కాని యితర విధములఁగాని బాధించువాఁడు కద [illegible] అత్యంతలోభియై యని భావము. 'ఆత్మానం [illegible] భార్యా పితరం భ్రాతృన్ స

[illegible]

డు కడుపునిండఁ
బడును. అట్టివాఁ

/

చదువులన్
ఁడు వెదకినన్.
౨౫౯

పూర్వ మన్నిజాతులవారును విద్యనేర్చినవారే యని చెప్పియున్నాడు. పూర్వము శూద్రులకు విద్య నిషేధింప బడినదను దుర్వాదము దీనిచే ఖండితము. శూద్రులకు వేదము నిషేధింప బడినదికాని సాహిత్యము, కులస్త్రీకి గానలసిన విద్య లొనైనవి నిషేధింప బడలేదు.

పోడిమి = ఒప్పిదము, తత్ + పురమున్ = ఆ యయోధ్యానగరమున, ఖలుడు = దుష్టుడు, దుష్టకామి = పరస్త్రీ యభిలాషకలవాడైన, తన భార్యతోనైన నిషిద్ధదినంబుల సంగమించువాడు, వాడిమి = తీక్ష్ణత, నాస్తికుడు = కన్నులకుగానరానిదేవుడు, కర్మము, పరలోకము, లేదనువాడు, 'నాస్తిపరః యస్యఇతినాస్తిక' అని సంస్కృతమునవ్యుత్పత్తి. ఇట్టివారు చార్వాకమతస్థులు. వారికి ప్రత్యక్షమొక్కటే ప్రమాణము అనుమానశబ్దము లప్రమాణములు. బౌద్ధమాధ్యమిక శాఖవారిని నేటి యచలపరిపూర్ణవాదులు నాస్తికులే.

ప్రశ్న నాస్తికత్వము లేనివెండలి గాలి యెట్లు నాస్తికనామముపొందెను?

ఉత్తరము.- జాబాలిచేసినది నాస్తికవాదమేకాని జాబాలి నాస్తికుడు కాడు. రామచంద్రమూర్తి కష్టములు పడుటకు సహింపక యెట్టులైనను నాయనను మరలఁ బురికిఁ బలుచుకొనిపోవ నట్టినాటకముచేసినట్లు లాయనయే చెప్పెను గదా! ఆవాద మాయనతోఁబుట్టినదికాదు. అంతకుఁబూర్వమే పుట్టినది. దానికే బృహస్పతిగీత లనిపేరు. అయోధ్యయందు నాస్తికుఁడులేఁడనిన నావాదము నామోదించువాఁడు లేఁడని యర్థమేకాని లోకమున నావాదమే లేదని యర్థముకాదు. అట్టిమతమొకటి లేకున్న దురాచారులకు జారులకుఁ జోరులకు సైరంధ్రసంచారులకు అపాసపాయులకు అభక్ష్య భోజులకు శరణమేది?

తాత్పర్యము.

అందనైన యూనగరమందు దుష్టుఁడులేఁడు. పరస్త్రీల నాశించువాఁడు, తన భార్యలోనైనను నిషిద్ధదినంబుల నిషేధమయంబులందుఁగాని క్రీడించువాఁడును, వేశ్యాలంపటుఁడును లేఁడు చక్షుగోచరుఁడుకాని వాఁడును లేఁడు. దేవుఁడు, పరలోకము లేదనువాఁడు లేఁడు

ఉ॥ అందఱు ధర్మశీలురతు । లందఱు నిశ్చలసంయతాత్ములే
యందఱు సత్స్వభావయుతు । లందఱు నిష్కలవృత్తశాలురే
యందఱు సన్మహార్హనిభు । లందఱు నిర్మలమానసాఢ్యులై
యయ్యందఱు దారహారయుతు । లందఱుఁ గుండలమండితశ్రవుల్. ౨౬౦

రతులు = ప్రీతిగలవారు, సంయతాత్ములు = జితేంద్రియులు, నిష్కల = సాటిలేని; వృత్తవంతులు = ఆచారముగలవారు; తారహార = ముత్యాల సరము

లతో; యుతులు = కూడినవారు, కుండల = మకరకుండలములచేత, మండిత= అలంకరింపఁబడిన, శ్మశ్రుల్ = చెవులుగలవారు.

తాత్పర్యము.

ఆఫుర్రుమనఁదండియు ధర్మముతోఁ గూడిన శీలమందుఁ బ్రేమగలవారే, అండియు నింద్రియనిగ్రహముగలవారే, అందఱు మంచిస్వభావముగలవారే, అండఱు దోషరహితమైన నడవడిగలవారే, అందఱు బుషులతో సమానులే, అందఱు కలంకములేని మనస్సుకలవారే, అండఱు ముత్యాలసరములు లోనైన యాభరణముల ధరించినవారే, అందఱు కుండలములచే నలంకరింపఁ బడినచెవులు గలవారే.

ఉ॥ అందఱు సుందరుల్ మకుటు ♦ లందఱుఁ జందనలిప్తదేహు లం
దందఱుఁ బూర్ణభోగయుతు ♦ లందఱు సంతతమృష్టభోక్తి ల
య్యందఱు దానశీలురతు ♦ లందఱు భూషణభూషితాంగు ల
య్యందఱు నిష్కవంతు లట ♦ నందఱు సంగదదీప్తబాహువుల్. ౨౬౧

మకుటులు = కిరీటములు గలవారు,లిప్తదేహులు = పూయబడిన దేహము గలవారు, పూర్ణభోగ = నిండుసౌఖ్యముతో, సంతతి = ఎల్లప్పుడు, మృష్ట = సంపూర్ణముగ, భూషణ = సొమ్ములచేత, భూషిత + అంగులు = అలంకరింపఁబడిన దేహము కలవారు, నిష్కవంతులు = ఱొమ్ముసధరించెడి పతకము లోనగు సొమ్ములుగలవారు, అంగద = బాహుపుర్రులచేఁ, దీప్త = ప్రకాశింపఁజేయఁబడి, బాహువుల్ = భుజములుగలవారు, "సాల్వేకతే సువర్ణానాం హేమ్నోరోభూషణేపలే - దీనారేపెచనిష్కః" అమరుఁడు.

తాత్పర్యము.

అందఱు చక్కనిదనము గలవారే, కుహకులు లేరు. అందఱు మకుటములు ధరించినవారే, అందఱు చందనము పూసికొనియుండువారే, అందఱు నిండు లేక భోగము లనుభవించువారే, అందఱు నిష్టమై పరిశుద్ధమైన యాహారము తీసికొనువారే, అందఱు నన్నదాతలే, అందఱు నన్నియవయవములందు నలంకారముల ధరించినవారే. అందఱు నరోభూషణములు గలవారే, అందఱు బాహుపురులు గలవారే.

ఉ॥ అందఱు నిర్జితేంద్రియులు ♦ నందఱు యజ్వలు నాహితాగ్ను ల
య్యందఱ టట్ల స్వకర్మరతు ♦ లందఱు నిత్యము బ్రహ్మచింతనుల్
అందఱు సంతతాధ్యయను ♦ లందఱు సంయమితుల్యు లప్పురిం
జెందినయట్టిలోకులు సుశీలరతుల్ కరుణాపరాయణుల్. ౨౬౨

నిర్జిత ఇంద్రియులు = ఇంద్రియములు పోయినట్లు తాము పోక నానిని దమ యాజ్ఞకు లోపడి వర్తించునట్లు చేసినవారు, యజ్వలు = సోమయాగములఁ జేసినవారు, అహితాగ్నులు = అవిచ్ఛిన్నముగ నగ్నులకలవారు, స్వయోక్త్ర = తమతమ వర్ణాశ్రమములకుఁ దగిన కార్యములందు, ప్రయోచిరన్ = పరమాత్మను ధ్యానించుచుండు సంతతాధ్యయనులు = ఫలమిచ్చేటి యుగాని దివి చ్చేదముగాని లేని వేదాధ్యయనము కలవారు అధ్యయనము (1) చదువుట (2) జపించుట, వల్లెవేయుటలనిన భాగములను వల్లెవేయుచు జపించునలనిన మంత్ర ములను జపింతురని భావము. సంయతోత్థ్యలు = యోగులతో సమానులు. కరుణాపరాయణులు = దీన ప్రాణులు మూఁడవపాదము మొదట విసంధికి వాక్యవిరామమనుట కారణము "వాక్యవిరామ మున సంధి లేమిదోషంబు గాదు" సు వ్యా సంధి ౧౩ సూ.

పాదాంత సంధివిషయము.

ఈ పద్యమునందు సంధిగూర్చి స్రాయఁబడియున్నది. దీని సాధుత్వమును గూర్చి కవులు భిన్నాభిప్రాయులై యున్నవారు. ఎట్లనిన.

"వాక్యానసానంబున సంధిలేమి దోషంబు గాదని యాచ్యులందఱ్ 'సత్యము సర్వశ్రేయము. అది లేనివో సర్వార్థహానులు వ్యర్థశ్రమలు.' ఇట్లు సంధివిరహంబు కావ్యంబులం బాదాంతమంద చూపెట్టెడు," బాలవ్యా సంధి 54 సూత్రము చేతను "నసాద్యాక్యవిరామేతు సంధ్యభావోపి దోషకృత్" అనుకారికచొప్పు నను వాక్యవిరామమందు సంధి లేకున్నఁ దోమంబు లేదు వాక్యమందుగా (1) ఏకక్రియాన్వితపదసమూహమును. (2) ఎన్నఁబడుటను. ఈయర్థమే "వాక్యా న్యేకక్రియే పదానాంచ" అను సూత్రమునందును గ్రహింపఁబడియున్నది. వాక్య శబ్దమున కర్థస్వారస్యము గలుగుటలోనట్లర్థాన్వయము భిన్నాభిప్రాయములకుఁ గారణ మయ్యెను కొందఱు పద్యంబులు బాదాంతమందుఁగూలె పదమధ్యమునందును వాక్యము ముగిసినచో సంధిగూర్చుకున్న దోషము లేదని, "ఆ వ్యాడి యతివేష ము చేకొని యున్నాఁడు, ఇదుగో" నని విజయవిలాసము నందలిదని పద్యము నుదహరించుచున్నారు. ఈపద్య మిచ్చట ముద్రితగ్రంథము "చేకొని యున్నాఁడు నీకుఁ జెంతనె" అని యీచోప్పున నున్నది. ప్రమాదాపరము మృగ్యము. మఱికొందఱు 'పాదాంతము వాక్యాంతముగ సహేతుకమున్న యెడనే సంధివిరహంబు సాధు'ఎందురు. సూత్రంబును జూడఁ జిన్నయసూరిగారీయభిప్రాయము గలవారని తోఁచెఁజిని. మఱికొందఱు వాక్యాసానమైనను గాకున్నను బాదాంతమైనఁ జాలునందురు. ఇఁకఁ బ్రామాణిక కవుల ప్రయోగంబులు చూపెదము. పాఠకులీమూఁడభిప్రాయంబుల నేది సరియో

గ్రహింతురుగాక. "సర్వతీర్థాభి గమనంబు సర్వవేద । సమధిగమము సత్యంబు తో సరియుఁ గావు । ఎఱుఁగుమెల్ల ధర్మంబుల కెల్లఁ బెద్ద" యను భారతపద్య మిదివఱకు వారు వీరసనేల యెల్లరంగీకరించియుండిరి, ఉన్నారు నన్నయభట్టు తప్పు వ్రాసినాఁడనికాఁబోలు .అనుఁదముద్రాక్షరశాలవారి నూతనభారతంబున 'సరియుఁగావ యెఱుఁగు' అని సవరింపబడియున్నది. ఈ ప్రకారమే కవిత్రయము వా రా గ్రంథంబున నెక్కడఁబోల్లు సవరింపఁబడి యున్నారు "పడగనన్నహనుమ భయవిహ్వలుఁడుగాఁడు। అరిదమునకు సూతుఁ డప్యతుండు." అను పాఠము పూర్వలాక్షణికకవిసమ్మతము. సవలాచ్యగోకులు 'లుంగుగాఁ డరిదమున' కనియెదరు అందురుగాక. సపరిణాహపాఠములే సాధుపులేని వీని నదాహరించిన పూర్వలాక్షణికుల యభిప్రాయమేమి?

ఎఱ్ఱాప్రెగడగారి నరసింహపురాణమున—

చం॥ పొలుపుగ నెల్లనాఁడు నడివోవక పెల్లుగఁబూచు తీఁగెలఁ । దలు వులు మీఱి తోయనిధి తీరని నంబులు చూర్ణి కప్పుడుఁ । ఎలమి యొసఁగు వేల్పు లచలేంద్రునిఁ గవ్వముచేసి తెచ్చుచోఁ॥ అ ౧ ప ౭౫. అని యున్నది. అర్థము చెడినఁ జెడుఁగాక "యెప్పుడేనెలమి" యంచు రేమో.

అందే, ఉ॥ ఎందును బుష్పసౌరభము, యెందును పండమరాళఝుంకృతుల్ । ఎందును సాంద్రపల్లవము . ఆ ౨-ప ౬-౨.

విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణి.—

తే॥ ఇట్టి యుద్దీపన విభావహిత వినోద।విభవములఁ బొందుఁ బ్రభుశక్తి విశ్వ విభుఁడు । అలరువిల్తునిభంగి జయంతశీల । ౧-ఉల్లాసము. ప ౨౭.

తే॥ తనరు శృంగారహాస్య శాంతములు గృపయుఁ । బొసఁగు మూఢుర్యమునను చెప్పుట గుణంబు । అద్భుతము వీర్రవీ భయానకములు॥

తే॥ అగ్నిసేవించి కొకకొంద అప్సరసలు । అప్పుడు చండసైలాస మనఁగఁబరగె. —భీమఖండము శి అ. ౪౦ ప.

కం॥ అర్ధకపాలము గేలను । సర్ప నిశాసాస్వభాము ఁ బూసిల నెడమఁ । అర్ధాంగ లక్ష్మిగారియు.. . అని భీమఖండము శి అ. ౧౩౦ ప.

కం॥ అ విబుధ జగతిలోపల । గొవ్వుడఱిగి సురగణంబు ఁ బ్రోభమునొందెఁ । ఇవ్విధమున నుత్పాతము. .అని నాచనసోమని ఉ. హరి ౬ ఆ. ౧౫౯ ప.

తే॥ అనలుఁ డర్కజుఁ డసురేశుఁ డబ్ధిరాజు । అనిలుఁ డర్థేశుఁ డలికలోచనుఁడు గొలువ. —వసు ౩ ఆ. ౫౨ ప.

మహాకవి ప్రయోగము లిట్లులుండుటచే సూత్రమునందలి వాక్యశబ్దమునకుఁ బాద మనియే యర్థము గ్రహించు టొప్పు.

పాదమునడుమ సంధిరాదాదు. కందమున నెనిమిదిగణములు కలదే పాదము. చిన్నపాదములను భాగములుగ గణింపరాదు. సీసములందు నట్లులే ఁ గణములుగల రెండుదళములు గలసినదే పాదము.

తాత్పర్యము.

ఆపురమునందలి యందఱు నింద్రియములఁ జయించినవారే. అందఱు సోమయాగముచేసినవారే. అందఱు సగ్నిహోత్రములు కలవారే అందఱు వారివారి వర్ణాశ్రమధర్మముల ననుసరించి కర్మములు చేయువారే. అందఱు ప్రతిదినము బ్రహ్మమును ధ్యానించునారే. అందఱు జపతపస్సంపన్నులే. అందఱు ఋషుల చర్యలు గలవారే అందఱు దయాళులే. అందఱు చక్కని నడవడి గలవారే.

ఆ॥ అహితాగ్ని గానియాతఁ డయ్వయు, నగ్నిసంనుఁడు గొంగ ♦ దైన వాఁడు
వృత్తసంకరుండు ♦ వెడకిన దొరకఁ డా,కాలమందు నాజి♦పాలనమున. ౨౬౩

వృత్తసంకరుఁడు = వర్ణాశ్రమాచార ధర్మములఁ జెఱుచువాఁడు. విలోమ పద్ధతిని భిన్నజాతిస్త్రీయందు సంతానము గలవాఁడు. అధ్యయనము = జప మూపాధ్యయనము. ఆజి = అజునికుమారుఁడు, దశరథుఁడు అపత్యార్థక తద్ధితాంతము. పాలనమున = రక్షణమందు, దశరథుఁడు పాలించు దేశమందు, కాలమందు. దశరథుని తండ్రి అజుఁడు, తల్లి ఇందుమతి.

తాత్పర్యము.

దశరథమహారాజు పాలించుసపుడగ్నిహోత్రము లేనివాఁడు సోమయాగము చేయనివాఁడు, అల్పవిద్య అల్పధనము గలవాఁడు, పరక్షేత్రమందు బీజములు చల్లు వర్ణసంకరుఁడు, దొంగ లేఁడు.

కం॥ తమతమకర్మంబులనే, తమిఁ జేయుచు విప్రవరులు ♦ దానాధ్యయనో
త్తములయి జితేంద్రియులు సం,యమితాత్ములు నీవి గొనఁగ♦నర్హులు సుమతుల్. ౨౬౪

తమిఁ = అపేక్షతో, ఈవి = దానము, గొనఁగ నర్హులు = తీసికొనుటకుఁ దగినవారు. అంతటి సత్పాత్రము లని యర్థము. అయినను దా మొకరి కిత్తురే కాని యొకరిచేఁ దాము గైకొన రని భావము. ఉత్తమబ్రాహ్మణులకు క్షత్రియులకు వైశ్యులకుఁ బ్రతిగ్రహము నిషిద్ధము.

తాత్పర్యము.

బ్రాహ్మణులు తమ వర్ణమునకు నాశ్రమమునకు శాస్త్రోక్తమైన విహితకర్మమేదియో దానిని శ్రద్ధతోఁ జేయుచు విద్యాదానమందు నధ్యయనమం దుత్తములై నశ్యేంద్రియులు జితమనస్కులు నయి, దానమునకుఁ బాత్రులైయుండిరి.

క౦॥ దీనులును జంచలులు బలహీనులు నషడంగవిదు లసృతపరు లీర్ష్యాధీనులు నబుధులు ననయుత, దానులువ్యధితులునులేరు, తత్సమయమునన్. ౨౬-౫

దీనులు = (1) దరిద్రులు, (2) భయపడువారు చంచలులు = నిలుకడలేని మనస్సుగలవారు, అషడంగవిదులు = ఆఱువేదాంగముల నెఱుఁగనివారు, అసృతపరులు = అసత్యమాడువారు, ఈర్ష్యా + అధీనులు = ఓరువలేని తనమునకు లోపడినవారు, అబుధులు = పండితులుకానివారు, అనయుత దానులు = అయుతదానులు కానివారు, అయుతము = పదివేలు. ఇచ్చట హిరణ్యదానము గ్రాహ్యము. వ్యధితులు = వ్యాధులచేఁ బీడింపఁబడువారు.

తాత్పర్యము.

చపలచిత్తులు - ఐహికాముష్మిక కార్యసాధనమునకుఁ గావలసిన దేహబలము మనోబలము లేనివారు, ఆఱంగము లెఱుఁగనివారు, అసత్యవాదులు, ఈర్ష్యగలవారు, పండితులుగానివారు, పదివేలకుఁ దక్కువదానము చేసినవారు, దుఃఖించువారు దశరథుడు పాలించు సమయమందు లేరు.

క౦॥ సొగయించుచక్కఁదనము, జిగిబిగులును లేనివారు ♦ క్షితిపతిభక్తి దగులనివారులే రటఁ, బగలందును బగువలందు ♦ మాటకున్నైనన్. ౨౬-౬

సొగయించు = మోహముచేఁ బరవశులఁ జేయు, జిగిబిగులు = దట్టమైన కాంతులు - బగువలందు = స్త్రీలయందు.

క౦॥ బగవానికి బగవాఁడును, బగువకు బగువయిరువలచు మఱి యెట్లన్న నగరపు రాజకుమారుల, జిగిబిగిసోయగము చెలుల సింగారంబుల్. విజవిలా.

తాత్పర్యము.

స్త్రీలు స్త్రీలను పురుషులు పురుషులనుగూడఁ బరవశులఁజేయు చక్కఁదనపు గాంతులులేని వారు మాటమాత్రమునకైనను స్త్రీలయందును లేరు; పురుషులందును లేరు. రాజభక్తిలేనివారును లేరు.

తే॥ దేవతాతిథిపూజల ♦ దీక్షితులును, గృత మెఱింగినవారలు ♦ నీగి గలరు శౌర్యవిక్రమవంతులు ♦ సత్యధనులు, నాల్గువర్ణంబులందలి ♦ నరులు పురిని. ౨౬-౭

దీక్షితులు = దేవపూజ యతిథిపూజ చేయుట యను దీక్షగలవారు. కృత మును = చేసిన యుపకారమును, ఈగి = దానమును, కలరు = కలిగినవారు, సత్యధనులు = సత్యవ్రతమే ధనముగాఁగలవారు, పూర్వము పరిచయములేక యొకరాత్రి భోజనమునకై యితరుల యిండ్లనుండు బ్రాహ్మణుఁడు అతిథి, పూర్వపరిచితుఁడు అభ్యాగతుఁడు. స్వధర్మయుక్తం కుటుంబిన మభ్యాగచ్ఛతి ధర్మపురస్కారో నాన్న ప్రయోజన, సోఽతిథిర్భవతి - ఇతి ధర్మ పురస్కార కృత్యా ద్యనుష్ఠానం పురస్కృత్య తత్సిద్ధ్యర్థం యాచ్ఞాపర, ఇత్యర్థి. అభ్యా గత స్త్వన్న మాత్రార్థిత్వాత్. అన్నమునకై కాక యన్నమును చేసెద నని యాచించువాఁ డతిథి. అన్నముమాత్రము గోరువాఁ డభ్యాగతుఁడు

"ఏకరాత్రంతు నివస న్నతిథి ర్బ్రాహ్మణస్స్మృత; అనిత్యం హి స్థితో యస్మా త్తస్మాదతిథి రుచ్యతే" – మనువు

పరగృహంబున నొకరాత్రి మాత్రమే వసించు బ్రాహ్మణుఁ డతిథి యనఁ బడును. అతఁ డొక దినమైనను నొకచోట నిలుకడగ నుండఁడు గనుక నతిథి యనఁబడును ఒక గ్రామమందే యుండువాఁడు, పిచ్చికథలు, స్రొద్దుపోని ముచ్చటలు జీవనార్థమై చెప్పువాఁడు, భార్యాగ్ని రహితుఁడై దేశము తిరుగు వాఁడు నతిథి యనఁబడఁడు.

తా త్ప ర్య ము .

అపట్టనమునందలి నాలుగు వర్ణములవారును, దేవపూజ చేయక యతిథి వచ్చిన నాదరింపక ముందు భోజనము చేయరు. ఇది వారిదీక్ష. పరులు తమకుఁ జేసిన మేలు మఱువరు. ఎవరైన దేహి యనిన నాస్తియనరు.

శౌర్యపరాక్రమములుగలవారు. సత్యమే ధనముగాఁగలవారు. ధనమువలె సత్యమును గాపాడుకొనువారు. శూద్రులు తాంత్రికమంత్రములతో దేవ పూజయు హిరణ్యదానముతో నతిథిపూజయుఁ జేయుదురు. బ్రాహ్మణులు విద్యాశూరులు - వాదపరాక్రములు.

ఆ॥ సత్య శీలధర్మ ♦ సంశ్రితవ్రతు లాప్త,చిరతరాయులుగ న♦శేషజనులు
సుతులతోడఁ బౌత్ర♦తతులతో సతులతో, నొప్పు చుందు రన్ని♦యొప్పిదముల. ౧౬౮

సంశ్రితవ్రతులు = పొందఁబడిన (అనుష్ఠింపఁబడిన) వ్రతముగలవారు. కావునఁనే, ఆప్త =పొందఁబడిన. చిరతర ఆయులు = మిక్కిలిదీర్ఘమైన యాయు వులు గలవారు.

తా త్ప ర్య ము.

సత్యము = సదాచారము, ధర్మము. వీనిని విడువరాని వ్రతముగాఁగల వారు కావుననే గీర్ష్యాయువులు. — ఈమూఁడును నాయుర్వృద్ధి కారణములే. కావుననే అంఁబుజనేలు పుత్రులతోఁ, పౌత్రులతోఁ, భార్యలతోఁగూడి, సకల సుఖములు గలవాఁడై యుండిరి. సత్యసదాచారములవలన నాయువు పెరుగును. ధర్మమువలన నర్థకామాభివృద్ధి.

చం॥ ధరణిసురోపదిష్టవిధి♦తత్పరు లై చరియింతు క్షత్రియుల్
ధరణిభవానకూలు సతంబుఁ జరింతురు వైశ్యవర్యులఁ
ధరణిసురాళి క్షత్రియవి♦తానము సర్వుల సేవఁ దన్పుచుఁ
బరమపవిత్రులై యనరి♦స్పులు పొల్తురు నైజవృత్తులన్. ౨౬

క్షత్రియులు - ధరణిసుర + ఉపదిష్ట = బ్రాహ్మణులచేఁ జెప్పబడిన, విధి = కార్యములందు, తత్పరులు = అభిలాషగల వారు, చరియింతు = నడతురు, వైశ్యవరులు = శ్రేష్ఠులగువైశ్యులు, సతంబు = ఎల్లప్పుడు, అనరివర్ణులు = శూద్రులు, అర్యులఁ = గోమటులను, సేవఁ = పరిచర్యచేత, తన్పుచుఁ = తృప్తిపఱచుచు, నైజవృత్తులఁ = సహజములగు వారి వారి కులవిద్యలచే; పరమ పవిత్రులై = వినయముచేతను దురహంకారము లేమిచేతను మిగుల శుభ్రులై, పొల్తురు = ప్రకాశింతురు

తా త్ప ర్య ము.

బ్రాహ్మణులుపదేశించిన కార్యములందు నాసక్తి గలవాఁడై క్షత్రియులు వర్తించుచుండిరి. రాజుల కనుకూలుఁడై వైశ్యుండిరి. బ్రాహ్మణక్షత్రియ వైశ్యులకు సేవసేయుచు వంచనము దొంగతనము లేక శూద్రులును, నందఱును బ్రతుకుపాటునకై వారి వారి కులవిద్యలు నేర్చి కులవృత్తులయం దుండిరి.

కం॥ కందరముల సింహము లన,సందురు దావాగ్నిసములు♦మోఘు లకుటిలుల్
మందరధృతిబంధురబల, మందిరు లన వన్నెకెక్కు-♦మహితౌజస్కుల్. ౨౮

ఈపట్టనమునఁగల చతురంగసేనను జెప్పఁదలఁచి మొదటఁ గాల్బలమును జెప్పుచున్నాఁడు.

దావ + అగ్ని = కారుచిచ్చు తో, సములు = సమానులు, దవము-గా-దావము. అకుటిలుల్ = వంకరబుద్ధిలేనివారు, మందరధృతి = మందర పర్వతముయొక్క ధైర్యమువంటి ధైర్యమునకును, బంధురబల = అధికమైన దేహబలమునకును, మందిరులు = స్థానము లైనవారు, మహిత + ఓజస్కుల్ = పూజింపఁదగిన

నుత్సాహముగలవారు, యోధులు = యుద్ధవీరులు. కందరములక్ = గుహలయందు.

తాత్పర్యము.

గుహాలయందు సింహములవలె యుద్ధభటులు కారుచిచ్చువంటి తేజముగలవారై, మందరమువంటి స్థైర్యముగలవారై, యెన్నిప్రయాసలుపడినైనా కార్యమొనగూర్చుచు దానికిగాను దేహాటల మనోరథములు గలవారై మిక్కిలి యుత్సాహవంతులై యుండిరి

కం॥ కాంభోజ బాహ్లీక క్షితి,సంభూతవనాయు తక ♦ సైంధవతతుల
య్యంభోజ బాంధవాశ్వము, జంభారిహయంబు గెలుచు ♦ జవనాధికతన్. ౨౭

ఇక నశ్వములపూర్తి చెప్పుచున్నాడు కాంభోజ బాహ్లీకములనిన దేశములకుఁ బేర్లు బాహ్లీకమిప్పుడు నా Balkh (ని పలుకఁబడు చున్నది. క్షితి= భూమియందు, లనఁగా దేశములందు, సంభూత= పుట్టినది యును, వనాయు తక = నాయు (అరేబియా) దేశమునఁ బుట్టినది యును, సైంధవ = సింధుదేశమునఁ బుట్టినవియు నగు, జవన + అధిక తన్ = వేగము మొక్కు యధికత్వమునఁ జే, అంభోజ బాంధవ = కమలములకు బంధువైన సూర్యునియొక్క, అశ్వమును = గుఱ్ఱములను నా త్యేకవచనము. సంధి + అరి = బంధాసురుని శత్రువగు నింద్రునియొక్క, హయము = గుఱ్ఱమును - ఉచ్చైశ్శ్రవమును, దేవనాగశైలములలోను కొన్ని దేవనాగరలిపి ముద్రించినవానిలోను కాంభోజ యనియే యున్నది. దేవనాగరమున బొంబాయి యాంత్రికుల ముద్రించిన వానిలో కాంబోజ యని యున్నది. సింధునదికిఁ బడమటిదేశ మంతయు పూర్వకాలములకుఁ బ్రసిద్ధికెక్కినది తురికి అనఁగా దెచ్చిన గుఱ్ఱము ఇరియు తురికిదేశమునుండి వచ్చిన వే. ఈ తురికిదేశమే యిప్పుడు టర్కి (Turkey) యని యాంగ్లేయుల నోటఁ బడి యియినది. వ్రాసినట్లు పలికిన తురికి యనియే యగునుగాని వారి యుచ్చారణ పద్ధతిలో శబ్దస్వరూపమే మారుమాటుచున్నది. తతురికి యనునది తురగ శబ్దార్థవము. మంచి గుఱ్ఱములుండు దేశము తురికి (తురగి).

Kamboja was probably situated somewhere North of the Hindu Kush and Kashmir Prof Lassen surmises that this name is etymologically connected with Cambyses which is in the cunic form inscriptions of Behistan is written "Ka (*m*) buja"

The great poet Kalidasa places Kamboja to the North of Himalayas"—Raghu Vamsa Ch IV. 69"

—Geography of Ancient India.

తా త్ప ర్య ము .

దశరథుసేనయందలి గుఱ్ఱములు కాంభోజ బాహ్లీకదేశములందుఁ బుట్టినవియు వనాయువు (అరేబియా) దేశమునందుఁ బుట్టినవియు నై సూర్యుని గుఱ్ఱములకంటెను ఇంద్రుని యుచ్చైశ్శ్రవముకంటెఁ ద్వరగాఁ బోవునవి.

తే॥ అచటఁ దనరారుదిగిభాన్వ♦యప్రథములు,మదయుతంబులుశక్తిస♦మన్వి తములు
వింధ్యహిమశైలభవములు♦విశ్రుతములు, నైన గజములు వేన వే♦లసముమీఱు. ౨౨

ఇఁక గజబలపూర్తిని జెప్పుచున్నాఁడు.

దిక్ + ఇభ = దిగ్గజములయొక్క, అన్వయ = వంశమున, ప్రథములు = మేలైన వని కీర్తి కెక్కినవి, దిగ్గజముల వంశజాతులని ప్రసిద్ధిగల వని భావము, నీహార పర్వత = హిమాలయమందు, ఆవిర్భవములు = పుట్టినవి, అసము = కీర్తి, యశము - వికృతి - అసము, వేన వేలు = వేలు + వేలు, పెక్కువేలు, తనరారు = ఒప్పును, రెండవపాదంబునఁ బ్రాదియతి. మదయుతములు- ఏనుఁగులు మదించినపుడు వానిదేహమందు నీళ్లులుగాఱును. దానికి మదమని పేరు. "శ్లో. దానం కపోలయోస్స్రీణు, రష్ణోశ్శ్వాత్యోస్తు సాగరః। కరాగ్రే శీకరస్సిక్థ్యం, స్తనాగ్రే మేహనే మదః। హృదయే ఘుర్ఘసలిలం మేఘుస్తు చరణన్వజే। సంజ్ఞయాష్టమదా హ్యేతే, జాయంతే భద్రదంతినామ్". ——అమరశేషము.

ఏనుఁగులకుఁ జెక్కిళ్లనుండి దాన మని, కన్నులనుండి నీళ్లు వని చెవులనుండి సాగరి మని, తొండము కొనలనుండి శీకరి మని, స్తనముల కొనలనుండి సిక్థ్య మని మేహనము (శిశ్నము) నుండి మద మని హృదయమునుండి ఘుర్ఘ మని, పాదముల నుండి మేఘు మని యెనిమిది విధముల మదపు నీళ్లులు స్రవించును.

తే. భద్ర మంద్రమృగంబులు ♦ భద్రములును
మంద్రములు మృగములు భద్ర♦మంద్రములును
సగఁగి మృగమంద్రములు భద్ర♦మృగము లనఁగ
నచలసన్నిభ మదకరు ♦ లందుఁ గలవు. ౨౩

గజజాతి భేదములను జెప్పుచున్నాఁడు. భద్రము, మంద్రము, మృగము. ఈమూఁడు శుద్ధజాతులు. తక్కినవి మిశ్రజాతులు. అచలసన్నిభ = పర్వతముతో సమానములైన, కరులు = ఏనుఁగులు, రథంబుల మిటఁ జెప్పకున్నను నింతమాత్రమున నదియు నూహింపఁదగినది. భద్రమంద్ర, భద్రమృగ, మృగమంద్రము లనునవి ఆరెంటి ప్రకృతిగల సంకీర్ణజాతులు. అనఁగా భద్రములకు మంద్రములకుఁ బుట్టినవి భద్రమంద్రములు. ఇట్లే తక్కినవి. భద్రమంద్రమృగము త్రిప్రకృతికములైన సంకీర్ణజాతులు.

తా త్ప ర్య ము.

"భద్రోమంద్రోమృగశ్చేతి విజ్ఞేయాస్త్రివిధాగజాః" యని హలాయుధుఁడు. భద్రమని మంద్రమని మృగమని యేనఁగులందు మూఁడు జాతులు గలవు భద్రములు - మంద్రములు - మృగములు - భద్రమంద్రములు-మృగమంద్ర ములు - భద్రమృగములు - భద్రమంద్రమృగములు నను శుద్ధజాతి సంకీర్ణజాతి యేనఁగులు కొండలవంటివి గలవు.

"అంగప్రత్యంగ భద్రత్వం, సంక్షిప్తం భద్రలక్షణమ్ । పృథుత్వం శ్లథతా ప్లాల్యం, సంక్షిప్తం మంద్రలక్షణమ్ । తనుప్రత్యంగ దీర్ఘత్వం, ప్రాయోమృగ గణోమతః"

భద్రజాతిగజమునకు వక్షము విశాలము, చెవులు పెద్దవి, తోఁక నిడివి, ధైర్యము మెండు, శ్రమమోర్చును. మంద్రము నలుపు పచ్చని కన్నులు. వశపడుట కష్టము. మృగము చర్మము తెలుపుమచ్చ లుండును.

శ్లో॥ నాసౌసుతో యస్య గుణా నసంతతి, । నాసౌబుధో యేన తపో నతప్తమ్ ।
నాసౌపుమాన్యస్య వశా నభార్యా । నాసౌనృపో యస్య నశా ననాగాః॥

గుణములులేనివాఁడు కొడుకుగాఁడు. తపస్సులేనివాఁడు తెలిసిన పండితుఁడు గాఁడు. భార్యను వశమం దుంచుకోలేనివాఁడు మగవాఁడు కాఁడు. ఏనఁగులు లేనివాఁడు రాజుగాఁడు.

చంద్రహీనా యథా రాత్రి । సస్యహీనా యథామహీ ।
గజహీనా తథాసేనా । భర్తృహీనా యథాంగనా॥

చంద్రుఁడులేని రాత్రి, పైరుపండని భూమి, మగఁడులేని స్త్రీ యెట్లో యేనఁ గలులేని సేన యట్లు.

కావునఁ బూర్వపురాజులు విశేషించి యేనగులఁ బెంచుచుండిరి.

తే॥ ఆమడలు రెండు నెటుచూడ♦సార్థకాభి,ధానమయియొప్పునాయయో♦ధ్యాపురంబు
శక్రుఁడమరావతిని బోలె♦ సారసారి,ఋక్షములయట్లు శమితారి♦యేలుచుండె ౨౭

సార్థకాభిధానము = అర్థముతోఁగూడిన పేరుగలది, శక్రుఁడు = ఇంద్రుఁడు, సారసారి = చంద్రుఁడు, ఋక్షములయట్లు = నక్షత్రములనలె, శమితారి = అణఁ పఁబడిన శత్రువులు గలవాఁడు, శత్రువులను లోఁబఱుచుకొనువాఁడు, అయోధ్య = యుద్ధమందు జయింప సాధ్యముకానిది. అని పదమున కర్థము. వాస్తవమున నా నగరమిట్టిదే కావున దాని కావేరు తెగినది.

తాత్పర్యము.

ఏప్రక్కఁజూచినను రెండామడ నిడివికలిగి శత్రువులకు జయింపరానిది యను పేరునకుఁ దగినదై యొప్పు నయోధ్యానగరమున, అమరావతీనగరమును ఇంద్రు నివలె, చుక్కలను చంద్రునివలె, దశరథుఁడు పాలించుచుండెను.

ఉ॥ మంతులు మంతుగల్గు మతిమంతులు నింగితశీల సద్యశో
వంతులు ధర్మలోలగుణవంతులు లోకహితానుకారి ధీ
మంతులు న్యాయవంతులు నయమంతులు మంత్రసుతంత్ర సత్కళా
వంతులు శౌచవంతులు నృపాలకభక్తి నలంతు లెంతయున్. ౨౭౫

ఇఁక రాజమంత్రులు నర్ణింపఁబడుచున్నారు.

మంతులు = మంత్రులు - మంత్రిశబ్దభవము మంతి. మంతుకెక్కు = ప్రసిద్ధికెక్కిన, మతిమంతులు=బుద్ధిమంతులు, ఇంగితశీల సద్యశోవంతులు = ముఖము చూడఁగానే యెదుటివాని యభిప్రాయము తెలిసికొనుశక్తి, మంచి నడవడి, మంచికీర్తి గలవారు, ధర్మలోలగుణవంతులు = ధర్మమునం దాసక్తిగల గుణము గలవారు, లోకహితానుకారి ధీమంతులు = ప్రజలకు మేలుచేయ వలయునను బుద్ధిగలవారు, న్యాయవంతులు = న్యాయమం దుండువారు, అమంతులు = అపరాధములేనివారు, మంత్రతంత్ర సుకళావంతులు = మంచి యాలోచనము, ఆయాలోచనము నెఱవేర్చునుపాయము నన విద్య చక్కఁగాఁ దెలిసినవారు, శౌచవంతులు=పరిశుద్ధమైన భావముగలవారు, నృపాలకభక్తి = రాజభక్తి యందు, నలంతులు = సమర్థులు, మంత్రము = ఆలోచించువాని రక్షించు నది.

తాత్పర్యము.

దశరథమహారాజుమంత్రులు బుద్ధిమంతులు, ప్రసిద్ధికెక్కినవారు, పరాభిప్రాయము వారిని జూచినంతమాత్రముననే తెలిసికొనఁగలవారు. సదాచార సంపత్తిగలవారు, ధర్మమందాసక్తి గలవారు, లోకమునకు మేలుచేయు నాలోచన గలవారు, న్యాయమం దుండువారు, అపరాధములు లేనివారు, ఆలోచన చేయుట యందును చేసిన నాలోచన కార్యముగాఁ బరిణమింపఁ జేయుటయం దును సామర్థ్యము గలవారు, ప్రజలవలన లంచములు తీసికొనుటగాని రాజద్రవ్య మపహరింతు మనిగాని యభిప్రాయము లేనివారు, మిక్కిలి రాజభక్తిగలవారై యుండిరి.

తే॥ అర్థసాధక విజయసిద్ధార్థు లనఁగ, ధృష్టియు జయంతుఁ డనఁగను, ధీరగుణులు
మంత్రపాలుఁడశోకుండు మంత్రులయిరి, సుజయుఁడానందవర్ధనుండును మంత్రుఁడయ్యె. ౨౭౬

మంత్రులపేర్లు చెప్పుచున్నాఁడు - (౧) ధృష్టి (౨) జయంతుడు (3) విజయుఁడు (౪) సిద్ధార్థుఁడు (౫) అర్థసాధకుఁడు (౬) అశోకుఁడు (౭) మంత్రపాలుఁడు (౮) సుమంత్రుఁడు వీరెనమంత్రు మంత్రులు. ౪. సురాష్ట్రుఁడు. ౫. రాష్ట్రవర్ధనుఁడు. ౭. ధర్మపాలకుఁడు - ఈప్రకారము పారభేదము గలదు.

తాత్పర్యము.

అర్థసాధకుఁడు - విజయుఁడు - సిద్ధార్థుఁడు - ధృష్టి - జయంతుఁడు - మంత్రిపాలుఁడు-అశోకుఁడు సనవా రేస్గురును సెనిమిదనవాఁడు సుమంత్రుఁడును దశరథునకు మంత్రులైయుండిరి.

శ్లో॥ ధృష్టిర్జయంతో విజయ స్సురాష్ట్రో రాష్ట్రవర్ధనః ।
అశోకో ధర్మపాలశ్చ సుమంత్ర శ్చాష్టమ స్స్మృతః॥

ఏడుగురి నొకటగాఁ జెప్పి సుమంత్రు నొకని వేఱుగాఁ జెప్పటచే వారందఱొకయెత్తు సుమంత్రుఁ డొక యెత్తని భావము. అందఱుకంటె వీఁడే దశరథునకుఁ జాల ముఖ్యుఁడు. వీని కంతఃపురప్రవేశమందు నధికారము కలదు.

కం॥ హితులై రవివంశపురో, హితులై తద్రాజవృద్ధిహితకర్ములై
నతిఁగాంచి రల వసిష్ఠుఁడు, మతిమంతుఁడు వామదేవమహనీంద్రుండున్. ౪౭౭

హితులు = మేలుకోరువారు, తద్రాజవృద్ధికి = ఆసూర్యవంశపురాజుల వృద్ధికి, హితకర్ములై = హితములైన కార్యములు చేయువారై, వసిష్ఠ వామదేవాదులు పురోహితులు- మంత్రులు. "హితులు భిషగ్గర్గిహజ్జబుధ, బృంద కణింద్ర పురోహితుల్" ఆముక్త. అన్నట్లు వీరెప్పటికి రాజు మేలే కోరుచుందురు. హితములై శాంతిపౌష్టికాది కర్మములందు ముందుంచఁబడువాఁడు కావునఁ బురోహితుఁడయ్యె

తాత్పర్యము.

వసిష్ఠుఁడు వామదేవుఁడు వీరిరువురు రాజపురోహితులు. వీరు సూర్యవంశపురోహితులై రాజుల మేలుకోరుచు వారికి వృద్ధికరములైన కర్మములు చేయుచుందురు.

సీ॥ అన్వీక్షకిక్రయా•ఖ్యాతవిద్యాల నెల్లఁ, జక్కఁగా నేర్చి ప్రశస్తి నొంది
చేయఁగా రానట్టి•చేత లజ్జ యు నై, నియతేంద్రియులు శుభ • నీతివిదులు
భాగ్యభోగాభోగ•భాగ్యు లౌచుఁ గుశాగ్ర,బుద్ధు లై శాస్త్రప్ర•బుద్ధు లగుచు
నప్రతిహతవిక్ర•మాన్వితు లై కీర్తి, మంతు లై రాజ్యక•ర్మంబులందుఁ
తే॥ ద్రుకిరణంబుల నొక్కటై • తేజరిలుచు,నిఱులి సుస్మితపూర్వాభి•భాషు లగుచు
బలిమిగలుములమిగులఁ బ్రా•భవముఁగనుచు,మహిమ వెలసిరిదశరథు•మంత్రివరులు. ౪౭౮

అన్వీక్షకీత్రయీఖ్యాత = అన్వీక్షకి యనియు, త్రయి యనియుఁ బ్రసిద్ధము లగు- అన్వీక్షకి = తర్కము. త్రయి=వేదము. వార్త = వ్యవహారము. దండ నీతి = శిక్షాశాస్త్రము. విద్యలనెల్ల = రాజనీతివిద్యల నన్నిటిని. ఎల్ల నను టచే వార్తయు దండనీతియు గ్రాహ్యములు. ప్రశస్తి = ప్రఖ్యాతి. చేతక్ = పనిచే, లజ్జాళువై = సిగ్గుపడువాఁడై, నియత = (1) మంచిమార్గమునఁ గట్టఁ బడిన; (2) చెడుత్రోవలనుండి మరలిన, భాగ్య = అదృష్టముచేత, భోగ + అభోగ = భోగములయొక్క విస్తారమున, భాక్కులు = పొందినవారు. కుశ, అగ్ర, బుద్ధులు=దర్భకొనవలెఁ గుశాగ్రమైనబుద్ధిగలవారు. శాస్త్రప్రబుద్ధులు = ప్రబుద్ధములగు శాస్త్రములు కలవారని విగ్రహము. అహితాగ్ని శబ్దమునలెఁ గ్రాంతమునకు బహుప్రీహిని పరినిపాతము, చక్కగా నెఱుఁగఁబడిన శాస్త్ర ములుగలవారు. అప్రతిహత = ఎదురులేని, త్రికరణములక్ = మనోవాక్కా యములయందు, తేజరిలుచుక్ = ప్రకాశించుచు. ఎఱచకునలె మనస్సున నొక్కటి తలఁచి నోటితో వేఱొకటి చెప్పి కార్యము మఱియొకవిధముగాఁ జేయు వారు గారని భావము. వఱలి = ప్రకాశించి, సుస్మిత = మంచినవ్వు, విషపు నవ్వుగాదు. పూర్వ = ముందుగాఁ గలుగునట్లు, అభిభాషులు = చనవుతో మాటలాడువారు, సంతోషముతో పరిచితులవలెఁ జనవుతో మాటలాడుదు రని భావము. (2) ఎదుటివారికి సంతోషము కలుగునట్లు మాట్లాడువారు, బలిమికలుములక్ = బలసంపదలచేత, ప్రాభవముక్ = గొప్పతనమును. లజ్జా ళువునకు లజ్జాళులు, లజ్జాళురు అని బహునచనము రెండురూపంబులు. కడు దయాళురు దేవతాగణములెల్ల నని శ్రీనాథుఁడు.

తాత్పర్యము.

అన్వీక్షకి - త్రయి - వార్త - దండనీతి యనెడు నాలుగు రాజవిద్యలనెల్ల నేర్చి వానియందుఁ బ్రఖ్యాతులై చేయరానిపని చేయుటకు సిగ్గుపడువాఁడై యింద్రి యచపలతలేక మంచినీతిమార్గము తెలిసినవాఁడై విస్తారభాగ్యమును భోగ ములు గలవాఁడై బుద్ధిసూక్ష్మతగలవాఁడై శాస్త్రజ్ఞానము చక్కఁగాఁ గలిగి విక్రమమందు నెదురులేనివాఁడై మంచియశస్సు సంపాదించి రాజకార్యములందు మనోవాక్కాయముల నొక్కటిగఁ బ్రవర్తించుచు, తమ్ముఁ జూడవచ్చినవారితో సంతోషముతో నవ్వుచుఁ దామే ముందుఁ బలుకరించుచు బలసంపదలు గలిగి దశరథుమంత్రులు గొప్పతనముచేఁ బ్రకాశించుచుండిరి.

క౦॥ కామంబున నైనను ధన, కామంబున నైనఁ గ్రోధఁగరిమన యేనిఁ
నేమంబుఁ దప్పి కల్లల, నామంత్రులు వలుక రెట్టిఁయవసరములలోన్. ౭౭-

కామంబునన్ = స్త్రీలయందలి యభిలాషచే, ధనకామంబునన్ = ధనాశ చేత; క్రోధగరిమన్ = కోపాతిశయముచే, నేమము = సత్యమే మాటలాడవలయును - న్యాయమునసే వర్తింపవలయును అను నియమము, ఎట్టియవసరముల లోన్ = ప్రాణము పోవునంతటి కష్టకాలము వచ్చినన, నియమ శబ్దభవము నేమము.

తాత్పర్యము.

స్త్రీలయందలి కోరికచేగాని ధనాశచేగాని కోపముచేగాని యామంత్రులు ప్రాణము పోవునంత యాపదలందైనను నియమముదప్పి యసత్యములు పలుకరు.

సీ॥ చారమూలంబు వి♦చారణమూలంబు, గా నాత్మపరరాష్ట్ర♦కాండజనులు
సలిపిన సలిపెడి ♦ సలుప నెంచిన పనుల్, గల్గదు వా రెఱుం♦గని యొకండు
వ్యవహారికుశలులు ♦ పరమసౌహృదమున, సుపరీక్షితులు పరి♦శుద్ధమతులు
తప్పగల్గినఁ దమ♦తనయుల నైనను, దండింప కుండిరు ♦ దండనీతి

తే॥ నర్థసంగ్రహకుశలతన్ ♦ నఖిల సైన్య,విస్తృదానంబునను గాపు♦విశ్వమునందు
నప్రమాదులు శత్రువు♦నైన నిపుడ,రాఘు దండితుఁ జేయరీ♦రసముఁ బూని. ౨౮౧

ఆత్మ = తమ, పర = ఇతరులయొక్క, రాష్ట్ర = రాజ్యములయొక్క, కాండ = సమూహమునందలి జనులు, చారమూలముగా = వేగువాండ్రనెలన, విచారణమూలంబుగా విన్నదాని నాలోచించుటచేతను, వ్యవహారి = నిశ్చయించిన యర్థములఁ జక్కఁగా వివరించి తెలుపుటయందు, కుశలులు = నేర్పరులు, సౌహృదము = స్నేహము, సుపరీక్షితులు = దశరథునిచేత నని యధ్యాహారము, అర్థ సంగ్రహ = రాజు బొక్కసమున ధనముగూడఁబెట్టుటయందలి, విస్తృదానంబునన్ = ధన మిచ్చి పోషించుటయందు, కాపు వితంబునన్ = జనుల రక్షించు విధము నందు, అప్రమాదులు = పొరపాటులేనివారు, ఈరసము = ఈర్ష్య - ఓర్వలేని తనమును, దండితున్ = శిక్షింపఁబడిన వానినిగాఁ జేయరి దండింప రనుట.

తాత్పర్యము.

స్వరాష్ట్రమందును బరరాష్ట్రమందును జరిగినవి జరిగించిన్నవి జరిగిఁబోవు నవి వేగులవారివలన వార్త తెప్పించుకొని, విని, విన్నవాని నాలోచించి యెట్లెట్లు వర్తింపవలయునో యట్లు వర్తింతురే కాని వారికిఁ దెలియక వారి రాష్ట్రమందుఁ బరరాష్ట్రమందు జరగునది యేదియులేదు వ్యవహారమందు మంచి సమర్థులు. వీరిస్నేహ మెంతమాత్రము నిర్వంచనమో తెలిసికొనఁగోరి దశరథుఁడు రహస్యంబుగాఁ జేసిన పరీక్షలందు నిష్కలంకముగఁ బరిశుద్ధు లని తీర్మానింపఁబడినవారు. పరీక్షాసమయమందే కాక తక్కిన వేళలందును బరిశుద్ధ మైన మనస్సుగలవారు. దోషము కనఁబడినా తమ పెద్దకొడుకునైన దండిం

పక విడువరు. రాజున్నచో ధనార్జనమునందును, సేనలకు జీతములు బత్తెములు బహుమానములు తగినసమయంబుల నిచ్చుటయందును, సంపాదించిన ధనము వ్యర్థముగాక రక్షించుటయందును, సమర్థులై ప్రమాదములేక వర్తింతురు. దోషము చేయని శత్రువును శత్రువుగా నున్నంతమాత్రమున బట్టికొదా యని నిష్కారణముగ కోపముతో దండింపరు.

కం॥ వీరులు సతతోత్సాహులు, పారగతనృపాలశాస్త్రపాగులు శుచుల
ప్పారిజనంబులఁ బ్రోతు రి,దాదులు ధీరులు గశిరిధఁధరణిపుమంత్రుల్. ౭౮

సతత + ఉత్సాహులు=శత్రుజయమునందు నెప్పుడు నుత్సాహము కలవారు, పారగత = తుదికాంచిన, నృపాల శాస్త్రవాగులు = నీతిశాస్త్రమును గల వారు, అయుష్మానక్షల మేమన, శుచులు = నిర్దోషులు, ధరణిపు = రాజుయొక్క.

తాత్పర్యము.

దశరథరాజమంత్రులు సభయందుండి యాలోచనలు చెప్పుటమాత్రమే కాక యుద్ధసమయంబున వీరులై యుద్ధముచేయువారు. శత్రుజయంబునందు మిత్రరక్షణమందు సర్వదా యుత్సాహవంతులు. రాజనీతిశాస్త్రము బాల్య సమగ్రముగా జదివినవారు కావున నే శుచులు. పురజనుల ధర్మపద్ధతిని రక్షింతురు. ఔదార్యము గలవారు ధైర్యవంతులు.

ఉ॥ నేరము లేకయున్న నొకనిష్కము డంఱగు దీయ నేయెడ
నేరము గల్గినం దరిగణించి బలాబల తారతమ్యముల్
వారక విప్రరాష్ట్రులఁ బ్రవర్తులయొద్దనయేనిఁ దీసి పం
పారఁగ గోశముఁ లసదుపాయులు నింతురు ధర్మకర్తలై. ౭౯

నిష్కము = అపరాధము, డంఱగు = అపరాధమునకుఁగా నపరాధివలనఁ దీసెడి ధనము, బల + అబల = నేరములందు గొప్పకొంచెములయొక్క -(2) అపరాధుల శక్త్యశక్తులయొక్క, తారతమ్యముఁ = వానిని, పరిగణించి = ఆలోచించి, గొప్పనేరము చేసినవానికిని, గొప్పబలము గలవానికిని శిక్షయెక్కువ, లల్పమైన నేరము చేసినవానికిని బలహీనునకును శిక్షతక్కువ, వారక = విడువక, విప్ర రాట్ = బ్రాహ్మణులయొక్కయు క్షత్రియులయొక్కయు, కోశముఁ = బండారమును, లసత్ + ఉపాయము = ఎప్పటి కప్పుడు తోఁచునుపాయము గలవారు.

తాత్పర్యము.

దోషి యని క్రిందివారొక రొకనియందు నేరము మోపి పంపినను తమ విచారణమందు వారియందు నేరములేకయున్న నొక నిష్కమైనను వానికి దండుగు విధింపరు. దోషము కనఁబడినా వాఁడు బ్రాహ్మణుఁడైనను క్షత్రియుఁడైనను

నేరము గలాబలములు దోషియొక్క శక్తి సామర్థ్యము లాలోచించి నేరమునకు దోషియోగ్యతకుఁ దగిన దండుగు ధర్మశాస్త్రప్రకారము విధించి యట్టి ధనముచే బండారము నింతురు. బొక్కసము నిండవలె ననిపెరీతపుదండింగలు విధింపరు

కం॥ సుగ్గులు మఱి బుగ్గులు నొక, యుగ్గుగఁ బ్రెగ్గడలు గలసి ♦ గొల్వఁగ నుండుం బద్దులు వలికెఁ మనుజుఁడు, పద్దునకెక్క లేఁడు సుమీ ♦ బల్లెలయందున్. ౧౫౩

ప్రెగ్గడలు = మంత్రులు హూ - ప్రగడలు "ప్రగ్గడపల్లులకు రాజు ప్రయుఁడై మఱి తాఁ గెగ్గు ప్రజ కాచరించుట" "పిఱికివిగాక నీవు నొక ప్రగ్గడవే" నా. ఉన్న హరి 'ప్రగడలకుం జెప్పి తీర్పు నుండెప్పిడఁగ' భాం-ఉద్యో ౨ ఆ. ప్రగడ, ప్రగ్గడ అగునవి యపశబ్దములు, ఉద్దిగ = సమానము, ఒద్దిక = ఆనకూల్యము. ఒకరి యిష్టప్రకారము మఱియొకరు పోవుట లక్షణములు-అసత్యములు పద్దునకు = లెక్కకు సును. సూ-క్షిశబ్దభవము సుద్ద - మంచిమాట బుద్ధ భవము బుద్ధి.

తా త్ప ర్య ము.

మంచిమాటలయందును, ఆలోచన యందును మంత్రులం దైకమత్యముగల వాఁడై యొద్దికతో నుండుము. అసత్యములాడువాఁడు మనుజుఁడుగాని పల్లెలు గాని లేఁడు.

కం॥ భ్రష్టులు వెలిచవి నుగిన, భ్రష్టులు లేకపుఁ గాము ♦ రాష్ట్రమునఁ గుశిష్టులు సువేషపటయుతఁ, పుష్టులు నృపహితచరిష్ణు ♦ పురుషులు నగ్రహారుల్. ౧౫౪

వెలిచవి = అంకుశనమును, మరిగిన = అభ్యాసపడిన, పుష్టులు = కులము నుండి పుణ్యలోకమునుండి పడినవాఁడు, సువేష పట = మంచి యలంకారము తోను మంచి వస్త్రములతోఁగ, యుత = కూడినవాఁడును. నృపహితచరిష్ణువులు = రాజునకు మేలగు పనులయందు సంచరింపవలెను.

తా త్ప ర్య ము.

చెడునడవడి గలవారును, అంకుశనమును మరిగి కులము నుండియుఁ బుణ్యలోకమునుండియుఁ బడి యధిముదిశేకువచ్చినవాఁడగు రాష్ట్రమందుఁగాని నగరమందుఁగానిలేరు. లుప్త ఉసగ్గుణములు గలవారు. మంచియలంకారములు వస్త్రములుగలవాఁడై దేహపుష్టికిలవాఁడై రాజునకు మేలుగలుగు కార్యములందు సంచరించువాఁడై యుండిరి.

చం॥ గురువులయందు నున్నగుణకోటులుమాత్రమ సంగ్రహించుచుఁ బురుతరవిక్రమంబుమెయి ♦ భూతభవిష్యదుదంతవేదితఁ

బరవిషయంబుల న్మిగులఁ బ్రస్తుతి కెక్కుచు, సంధివిగ్రహా
చరణధురీణులై పతికిఁ, సత్ప్రియవాదులు నైరి తజ్జనుల్. ౨౪-౫౫

గురువు .. ..సంగ్రహించుచుఁ = గురువులయందుండు సుగుణములను మాత్రమే తామాచరణములోనికిఁ దెచ్చుకొందుగాని వారు ప్రమాదమునో కావలయుననియో యేదేని తమ కకార్యముగఁ దోఁచినదాని నొనర్చినను దానిని గమనింప రని భావము. ఉపరితర = మిక్కిలి యధికమగు, విక్రమంబు మెయిఁ = పరాక్రమముచేత, భూత = జరిగినదియు, భవిష్యత్ = జరగఁబోవునదియు నగు, ఉదంత = వృత్తాంతములన, వేదిత = ఎఱుఁగుటచేత, పరవిషయంబులఁ = ఇతరదేశముల యందున, సంధి = శత్రువులతో సమాధానపడుట యొక్కయు, విగ్రహ = యుద్ధము యొక్కయు, ఆచరణధురీణులై = చేయుటయందు నేర్పరులై, సత్ = మేలైనదియున, ప్రియ = ఇష్టమైనవియు నగు మాటలన, వాదులు = చెప్పువారు, అప్పటికిష్టమై తర్వాత ననిష్టమగు మాటలు చెప్ప రని భావము. తత్ + జనులు = ఆమంత్రిసమూహములు.

మంత్రులలక్షణమును గుఱించి మనవు.

'మూలాఁ శాస్త్రవిదఃశూరాఁ, లబ్ధలక్షాఁ కులాగతాఁ, సచివాఁ సప్త చాష్టౌవా, ప్రకుర్వీత పరీక్షితాఁ॥ మంత్రిణో యస్య కులజా అసంహార్యాఃసహోషితాఃl నృపతే ర్మతిదాఃసంతి సంతి సంబంధకోవిదాఃl అనాగత విధాతారఃకాలజ్ఞాన విశారదాఃl అతిక్రాంతమశోచంతఃసరాజ్యఫలమశ్నుతేl సమదుఃఖసుఖా యస్య సహాయాఃప్రియకారిణఃlఅర్థచింతాపరాఃసభ్యాఃl సరాజ్యఫలమశ్నుతే॥' దీనివలన దశరథుని మంత్రులందఱు శాస్త్రసమ్మతవర్తనము గలవారని యేర్పడుచున్నది.

తాత్పర్యము.

తమ్ము రక్షించునవి మంచిగుణములే కాని దుర్గుణములు కావు. కావున గురువులయందున్న దుర్గుణములువదలి మంచిగుణములను మాత్రమే గ్రహించుచుందురు. దుర్గుణములు దోఁచెనేని పరోక్షమున మిగిది మర్యాద కాదని మందలింతురు, గాని నలువురిలో నవమానింపరు. అప్పటికి నవి వాఁడు మాసికున్న దూరముగఁ దొలఁగుదురు. వాని దుర్గుణములవలనఁ జెడెడువాఁడు వాఁడుమాత్రమే కాక లోకము చెడునట్లుండినఁ బట్టి దండింతురు. గొప్ప పరాక్రమముచేతను జరిగిన జరగుచున్న జరగఁబోవు వృత్తాంతము లను దెలిసికొని తెగినట్టు వర్తించుటచేతను, నితర దేశములందును మిక్కిలి ఖ్యాతిని సంపాదించి సంధివిగ్రహాదులయందు సమయోచితముగ వర్తించువారై రాజునకు మంచి ప్రియములు హితములు చెప్పువారైరి.

ఆ. రాష్ట్రకార్యచింత ♦ ప్రకటంబుగానీక, వరకుశాగ్రబుద్ధి♦నవ్య లగుచుఁ
బలుకుప్రల్లదంబు♦పజ్జను బోవక, ప్రతిభ మింతు ప్రాడ్వి♦వాకవరులు. ౧౫౬

ప్రాడ్వివాకవరులు = అధికారులు - అమాత్యులు - మంత్రు లాలోచనము చెప్పువారు, ఆ యాలోచన మాచరణమునకుఁ దెచ్చునా రమాత్యులు, రాష్ట్రకార్యచింత = రాజ్యముయిషయమైన కార్యముల యాలోచన, ప్రకటము = వెల్లడి, పలుకుప్రల్లదంబు = కోరి దుఃఖకుఁగసము. ప్రతిభ = అప్పటి కప్పటికిఁ గ్రొత్తగా వికసించెడి బుద్ధి

తా త్ప ర్య ము.

అధికారులు రమరాజ్యమునందుఁ జేయఁదలఁచిన కార్యములను గార్యరూప ముగ లోకులకుఁ దెలియఁజేయుదురేకాని ముందుగ రహస్యము వెలిపఱుపరు. సూక్ష్మబుద్ధిగలవారు ఎట్టివారిని నిష్ఫురము లాడరు, సమయోచితమైన బుద్ధి వికాసముచే నతిశయింతురు.

ఉ॥ ఇట్టియమాత్య లెల్లఁ దను ♦ నెప్పుడు గొల్వఁగఁ జారచక్షు వై
దిట్టలు చెల్మికాం డ్రమరఁ ♦ దేజున నెక్కుడు నద్ది సూడు పే
ర్వెట్టఁగ రాక, కప్పములఁ ♦ బల్లుగ నీయఁగఁ గ్రిందిఱేండ్లు దా
నట్టె వెలింగె నాజి కర♦ణావళి నూతనభానునట్టు లై. ౧౫౭

చారచక్షువై = వేగులవారు నేత్రములుగాఁగలవాఁడై, 'చారైఃపశ్యంతి రాజాన' యని నీతి "వనేవనచరాఃకార్యా శ్రమణాటవికాదయఃపరప్రవృత్తిజ్ఞానార్థం శీఘ్రా శ్చారపరంపరా"యని మనుపు రాజున కనేక చారు లుండవలయు నని చెప్పెను దిట్టలు = బలవంతులు, చెల్మికాండ్రు = స్నేహితులు, సూడు = శత్రువు - దశరథునకు సమానుఁడుకాని యధికుఁడుకాని లేఁడని భావము. కిరణ ఆవళిక = కిరణములవరుసచేత, నూతనభాను అట్టులు ఐ = ఉనయించుచున్న సూర్యునివలె నై - దశరథుఁడు మిత్రులతో వెలిఁగెనని భావము. ఉదయించు సూర్యునితోఁ బోల్చుటచే రామాదులచేనిఁక వృద్ధికాఁగలదనియు జనులకు సమీపింపనరాక భయంకరుఁడుగాక వారిమనస్సుల కుల్లాసము లోకమునకు విలాసము కలుగునంతమాత్రము స్నేహముతో నున్నాఁడనియుఁ దెలుపును. భాను + అట్టలు = భానునట్టలు - షష్ఠీసమాసమునం దుకారబుకారములకచ్చు పరం బగునపుడు నుగాగమం బగు. సు.వ్యా. సంధి. ౪౯ సూత్రము.

దీనిచే రాజు దా నెంత సమర్థుఁడు తెలిసినవాఁ డైనను బురోహితామాత్యులతో నాలోచించియే రాజ్యపాలనము చేయవలయు నని సూచితము.

తాత్పర్యము.

ఈ ప్రకారము మానస్సులందు దిన్న సేవించుచుండగా దశరథుడు వేగులవాండ్ర చేత లోకములో జరుగుసవి తాన గన్నారం జూచినట్లు తెలిసి కొనుచు నుండదగిన స్నేహగుణము గిగిగి పరాక్రమమందు సరియైనవారుగాని యెక్కువయైనవాడుగాని పగవాడు లేక, తనచేతికింది రాజులు విస్తారముగ గప్పములు కట్టుచుండగా పరిపాలించు శౌలసూర్యుడు కిరణములచేత బ్రకాశించునట్లు ప్రకాశించెను. సూర్యబింబము తోచిన యేడునిమిషములకుగాని సూర్యకిరణములు భూమిని దగులవు సూర్యబింబమువలన లోకమునకు లాభములేదు. సూర్యకిరణములనలననే లాభము అట్లులే రాగల రామాదులు దశరథునకు సూర్యునకుం గిరణములవంటివారు. ఉదయమున నెల్లగా నుండుసూర్యుడు దిన్నవయోగ్యుడని కాదు. ఎండ వ్యాపించి బింబము తెల్లగా నైన పిమ్మటనే దర్శింపదయోగ్యుడు లట్లే రామాదులవలననే దశరథుడు లోకమాన్యుడు. జనులు నామపూర్వులను, స్వనామపూర్వులను, పుత్రనామ పూర్వులను అని ముగ్గురు పురుషులు. మొదటివానికంటె రెండవవాడు, వాని కంటె మూడవవాడు శ్రేష్ఠుడు దశరథుడు మూడవరకమువాడు.

౮ సర్గము - దశరథుడు దనపుత్రప్రాప్తికు విషాదపడుట

కౌ॥ కల రాతనికిని ముస్వరు, జల జాక్షునిసతులు బోలుచంద్రనిభాస్యల్
లలితప్రివర్గ సాధన, సులభిసగుణవతులు పరమసాధ్వులు భార్యల్. ౧

దశరథుడింతటి ధార్మికుడగుటచే భగవదవతారమున కితడు తగినవాడని చెప్పి యిక భగవన్నామతారణమిమ్మని మీదు చేయు భగవదారాధనరూపకమగు యజ్ఞమును చెప్పి దలంచి వాల్మీకిసూర్యపీరిక సంక్రమించుచున్నాడు.

జలజాక్షుని = విష్ణుమూర్తియొక్క, సతులన్ = భార్యలగు శ్రీదేవి భూదేవి నీళాదేవులను, చంద్రనిభ ఆస్యల్ = చంద్రునితో సమానమైన ముఖములుగల వారు- ఈయుపమ సౌందర్యమును దెలుపుచు, ఒక్కటిగాగూడిన-త్రివర్గముల క్రియల్ = ధర్మార్థకామములవలె, పరమసాధ్వులు = మిక్కిలి పతివ్రతలు, మువ్వురు భార్యలు - కౌసల్య సుమిత్ర కైకేయి యను వారలు. గుణవతు లను శబ్దము కౌసల్యాసుమిత్రాకైకేయులు రాజస సాత్త్విక తామస గుణములం బోలి యున్నారనియు స్ఫురింపజేయును. కౌసల్యయందు రజోగుణము, సుమిత్ర యందు సత్త్వగుణము, కైకయందుం దమోగుణము గలదని వారినడవడులే తెలుపుచున్నవి కౌసల్యానోర పతివిషయమున నిష్ఠురములు వచ్చెగాని, సుమిత్ర సదా శాంతచిత్తయై యుండెను. రామునందు రజోగుణము లేకున్న రా జెట్లు కాగలడు? కావున రాజస యగు కౌసల్యకు రాముం డుదయించెను. దాస్య

భాగవతపారతంత్ర్యములు కేవలసాత్త్వికలక్షణములుగదా. తామసులురాజసులకు కైకకు భగవత్పారతంత్ర్యం డెట్లు గలిగెనన సందేహము లక్ష్మణుడుకే కలిగెనగదా. ఆరణ్య ౨౭౪ ఎ. నగాడుడు. దీనికిని బ్రత్యుత్తర మిచ్చినారాయని నిష్ఠనకు నీళ్లు, హిరణ్యకశిపు కుమారుడు ప్రహ్లాదుడు పుట్టి నట్లని సమాధానము చెప్పుకొనవలయును.

తాత్పర్యము.

విష్ణుమూర్తికి శ్రీదేవి భూదేవి నీళాదేవిసతులవలె ధర్మము అర్థము కామము వలె సత్త్వరజస్తమస్సులవలె మంచిగుణములుగల మువ్వురు ముఖ్యభార్యలు కలరు.

తే॥ ఏసగ ఫ్రిత్మ నాల్య ాశల్యయినగార, భూమి సుమిత్రసుతవిభుడగు లక్ష్మణుడగ్ గాంతహార్వది ఖ్యుడ ాకయ దశరథాఖ్యులు నాతడు రామునియాప్తసుఖులు. ౪౮౯

త్రిసన్ధ్యోపమానము వేప్పుడు గుణములతో భార్యలు బెర్గొను చున్నాడు. అబ్జముఖులు = చంద్రునికంటె ముఖములుగల యాభార్యలు. 'అబ్జోద్భవాత్మకి స్నోమో' యని యమరుడు. సతతధర్మ అనుకూల్య = సదా పుణ్యకార్యము లందు అనుకూలుగ గలది యగు కౌసల్య- ఈమె ధర్మమును బోలినది - కావునసే యీమెకు భగవంతుడు పుత్రుడై ప్రాప్తించెను. పాత్రసన = దానమున కష్టమైన లోకులకు, వసుగోత్ర = మేదినిపర్వతము- ఈమె సుమిత్రకంటెదానగుణము కలది సుమిత్ర యగు భూమి యాశ్చర్యము ఈమె యిద్ధమునంటిది. ఈమె ధర్మ స్వరూపయగు కౌసల్య కనుకూలంబతి. కావునసే యీమెపుత్రులు భగవదాభగవత పరతంత్రులైరి కాంతహార్వది - భర్తకు సంతోషమునిచ్చు, భూమి + ఏక = సౌందర్యమే ప్రధానముగాగలది కైక. కాంతుడు అనగా మనస్సునకు ప్రియుడైనవాడు. వాడు తనకుప్రియమైనకార్యములు చేయుటకు వానికి హర్షిదయే. అటుచేయకున్నప్పుడు దుఃఖదయే (దుఃఖమునిచ్చునట్టిదయే). కైక యిట్టిదేకదా. కావున నీమె కామమునకుబోలిక. అందు దుష్కామమునకు. ఈమె ధర్మార్థములవంటి కౌసల్యాసుమిత్రలకు విరోధురాలు. 'జ్యేష్ఠభ్రాత్రవమానేన త్రయాణాంకుర్వంతి సోదరాయన్నట్లులు కౌసల్యారాములపై ద్వేషించిన యీమెపై కొడుకుగూడ ద్వేషించెను.

తాత్పర్యము.

వా రెవ్వరనిన ధర్మమునం దనుకూలబుద్ధిగల కౌసల్యయుఁ బుత్ర లైనజను లకు ఒంగారుకొండవంట సుమిత్రయుఁ బ్రియునకు సంతోషము గలిగించు రూపము ప్రధానముగాఁగల కైకయు సనచంద్రవదనలు. చంద్రునియందు లోకా

హ్లాదకరత్వము సౌమ్యము - శిశువుల బాధించుగుణము కలదు. "పుట్టిన బిడ్డ నికిం బగైన, నీ వెట్టిప్రదోషవేళ జనియిం చినవాఁడవొ కాక చంద్రమా" యన్నట్లు చంద్రుఁడేకిదా బాలారిష్టదోషకారకుఁడు. అట్టిలే యీ ముప్పురి యందు వరుసగ మూఁడుగుణములు కల వని యజ్జముఖు లను శబ్దము తెలుపు చున్నది.

"కోసలస్య నృపస్యార్థ, కృతయాంచ శుచిస్మితామ్
కౌసల్యానామకన్యాం తా, ముపయేమే స పార్థివ:
మాగధస్య నృపస్యార్థ, పుత్రీసర్వాంగశోభనా
సుమిత్రానామనామాన్చ, ద్వితీయా కృస్య భామినీ
తృతీయా కేకయస్యార్థ, సృష్టే ర్దుహితా కృధా
భార్యా భూ త్పృథుపత్రాక్షీ, కైకేయీనామ నామత:"—పద్మపురాణము.

ఈ వాక్యములవలనఁ గౌసల్య కోసలరాజుకూఁతురనియు, సుమిత్ర మగధ రాజు కూఁతు రనియు, కైక కేకయరాజు కూఁతు రనియు నెఱుఁగ నగు.

౬౦॥ *వారణములు వాజు లసా,ధారణభోగంబు లెన్నొ ♦ తనయుం డీ యో
దారసుఖంబును గానఁడు, ధారణినల్లభుఁ డదేమి ♦ దైవకృతంబో. ౨౯౦

వారణములు = ఏనుఁగులు, వాజులు = గుఱ్ఱములు, అసాధారణ = ఇతర రాజులకు లేని, ఉదార = గొప్ప. వాజ మనఁగా నొక్క- వాజములు గలవి వాజులు - గుఱ్ఱములకుఁ బూర్వకాలమున నొక్క- లుండెనట.

తాత్పర్యము.

ఏనుఁగులు గుఱ్ఱములు ఇతరుల కెవ్వరికి లేని భోగము లెన్నో గలవు. గాని యదేమి దైవతంత్రమో కొడుకులవలనఁ గలుగు సుఖము సూత్రము రా జను భవించినవాఁడు గాఁడు. కన్నబిడ్డలన గౌఁగిలించుకొన్నసుఖము కన్నతల్లి దండ్రులకుఁ దెలియును.

"విపరీతప్రతిభాష లేమిటికి నర్వినాథ యీపుత్రగాత్రపరిష్వంగసుఖంబు చేకొనుము ముక్తాహారకహ్వాసాం। ద్రపరాగప్రసరంబు చందనముఁ జంద్ర జ్యోత్స్నయుం బుత్రగాత్రపరిష్వంగముసట్లు జీవులకు హృద్యంబే కడుఁ శీతమే." — భారత. ఆది.

౬॥ *కాంతనిశాంతకోటులును ♦ గప్రఘుమాయితపుష్పవాటులుఁ
దంతసువర్ణరత్నరచి♦తాసమశాలలు రాజ్యలీలలుఁ
గాంతలు సాకుమార్యరతి♦కాంతలు విక్రమ మిన్ని యుండియుఁ
సంతతిలేమి సంతతవి♦షాదమునం బరితప్యమానఁ డై. ౨౯౧

కాంత = మనోహరములగు, నిశాంత = గృహములయొక్క, సంతతులు = సమూహములు, కమ్ర = ఇంపైన, ఘుమాయిత = గుమగుమ వాసనకొట్టుచున్న, పుష్పవాటికల్ = పూలతోటలు, రచిత = చేయఁబడినవి గనుకనే, స్ఫుట = స్పష్టముగానున్న, శాలలు = గృహములు, రతి = రతీదేవినిగలె సుందరులైన, కాంతలు = మనోహరులగు భార్యలు, పరితప్యమానుఁడై = మిక్కిలి తపస్సు జేసినవాఁడై - వృత్త్యనుప్రాసము.

తా త్ప ర్య ము.

సుందరములైన మందిరములు,గమగమ వాసన లీను పూలతోటలు, ఏనుఁగు దంతములు బంగారు రత్నములతోఁ గట్టిన యసమానమైన శాలలు, రాజ్య విలాసక్రీడలు, సుకుమారత్వమున రతిదేవినిబోలు సుందరులైన భార్యలు, పరాక్రమము - యివన్నియు నుండియు సంతానములేనికారణమున నెడఁదెగని విచారముచేఁ దపస్సు చేసినవాఁడై.

తే॥ *సౌఖ్యసంతానములు నాకుఁ గలఁగెనేని, నాకు సౌఖ్యంబు♦లగుచునెయ్యె భోగసంతతి నాకునా♦భోగముగదె, గాన సంతానభోగంబు♦ గలుగ వలయు.

౪౯

సౌఖ్యసంతానములు = సుఖములసమూహములు, సంతాన సౌఖ్యంబు = పుత్రునివలనఁ గలుగు సుఖము, ఆభోగము = విస్తారము - భోగసంతతిసుఖానుభవముల సమూహము. సంతతిభోగంబు = కొడుకులవలనఁ గలుగు భోగము.

సంతానములు - ఇవి యేడు.

కం॥ తనయుఁడు, చెఱువును, గావ్యంబు, నిధానము, గుడి, సనుంబు,భూదేవస్థాపనమును, ననునియ్యేడును, ఱిజు శాస్త్రములందు సప్తసంతతు లనఁగన్.

తే॥ దుష్కృతము లెన్ని జేసినఁ దుడిసి సప్త,సంతతులలోన నొక్కటి సలుపువాఁడు కుతుకమునఁదననూటొక్కకులమువారి,నరకములఁ బాపి ముక్తికినడుపునిజము.

—అప్పకవి.

అపుత్రకవిచారము.

శ్రుతి॥ జాయమానో వై బ్రాహ్మణ స్త్రిభిర్ ఋణవాజాయతే।బ్రహ్మచర్యేణ ఋషిభ్యో, యజ్ఞేన దేవేభ్యః, ప్రజయా పితృభ్య, ఏషవా అనృణోయః పుత్రీ॥బ్రాహ్మణుఁడు పుట్టుచుతోడనే మూఁడుఋణములతోఁ బుట్టును. బ్రహ్మచర్యముచే ఋషులఋణము - యజ్ఞములచే దేవఋణము - బిడ్డల గనుటచే పితృఋణము దీర్పవలయును. పున్నామోనరకా త్త్రాయత ఇతి పుత్ర: - పున్నామనరకమునుండి రక్షించువాఁడు కావునఁ గొడుకునకుఁ బుత్రుఁడని పేరు. "నాపుత్రస్యగతి

లోకోస్తి" "అపుత్రస్య గతి ర్నాస్తి" సుతులులేనివారికి గతులు లేవు. "శ్రుతి॥ ప్రజాతంతుంమాన్యవచ్ఛేత్సీ:" సంతానతంతువున ద్రెంపకుము. — శ్లో. "పుత్రేణలోకాన్జయతి,పౌత్రేణానంత్యమశ్నుతే। అథ పుత్రస్య పౌత్రేణ,నాకమే వాధిరోహతి" - బోధాయనులు. పుత్రునిచే లోకముల జయించును. పౌత్రునిచే నానంత్య మనుభవించును. మునిమనుమనిచే స్వర్గ మధిరోహించును. "సప్త పరాక్ సప్తపూర్వాక్ షడన్యా నాత్మసప్తమాత్।సత్పుత్ర మధిగచ్ఛాన్ స్తారయే దేనసో భయాత్" తనవెనుకటివారి నేడ్వురిను, తనపూర్వుల నేడ్వురిను, దన్ను సత్పుత్రుడు నరకభయమునుండి తప్పించును. ఇవన్నియు సత్పుత్రవిషయమైన వాక్యములు. సత్పుత్రునిలను నెంతమీలుకిలదో దుష్టపుత్రునిలను నంతకీడు గలదు. కాపునే "మాజనిష్ట సనో నంఘే, తోవా ద్యాగ్నివ్యాత్రాం। ఆస్థ మురణం యస్య, వాసుదేవో సహైవతేన" ఇది పితృదేవతలవాక్యము ఎవరను ఆనుకరణాంతము భగవద్భక్తిగలవాడు కాడో వాడు మానంశమునఁ బుట్టకుండుగుగాక, ఒకవేళపుట్టినా వెంటనేచచ్చునుగాక యని పితృదేవతలు కోరుచుండుట 'యః పుత్రః పితరం ద్వేష్టి, తం విద్యా దన్యరేతసమ్, యో విష్ణుం సతతం ద్వేష్టి, నం విందా దన్యరేతసమ్' తండ్రిని ద్వేషించునాఁ డన్యరేతస్సునకుఁ బుట్టినవాఁడు. విష్ణువును ద్వేషించువాఁ డంత్యజరేతస్సునకు జనించినవాఁడు. ఇట్టికొడుకు దండ్రి నేమి యుద్ధరించును' సంతానవిషయమై పాండురాజువిచారము మహాభారతమున నిట్లు చెప్పఁబడెను. "పాండురా జాత్మగతంబునఁ బురుషుండు పుట్టుచుండి దేవఋషిపితృమనుష్యఋణంబులు నాలిగింటితోడం బుట్టి యథాకాలపీడల వీనివలన ముక్తుండు గావలయు నట్లుగానివానికిఁ బుణ్యలోకంబులు లేవు యజ్ఞంబులంజేసి దేవతలఋణంబును, స్వస్వాధ్యాయ బ్రహ్మచర్యవ్రతంబులంజేసి ఋషులఋణంబును, శ్రాద్ధ పుత్రలాభంబులంజేసి పితరుల ఋణంబును, నూనమేధనాగ్నింబులంజేసి మనుష్యులఋణంబును బాపవలయు, నందుఁ బితరుల ఋణంబు దక్కఁ దక్కిన మూఁడుఋణంబులవలన విముక్తుండనయితి. గీ॥ దేహనాశంబుతోడన తీఱునెల్ల, వారిఋణములు మఱి పితృవరులఋణము, నాశమయినను దీఱదు నాకు నిదియుఁ, దక్కియున్నది యేనెట్లు దానిఁ బాతు." భార ఆది. శి ఆ. ౭౦-౭౧-పద్య.

ఈ సందర్భమున జరత్కారుచరిత్రము స్మరించునది. పితృదేవతలు జరత్కారునితోఁ జెప్పిన వాక్యము.

చం॥ తగిన సుపుత్రులం బడసి ధర్మవు తప్పక తమ్ము నుత్తముల్
పొగడఁగ నుమ్మహామతులు పొందుగతుల్ గడుఘోరనిష్ఠతోఁ
దగిలి తపంబుజేసియును, దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్
నెగడఁగఁజేసియుం బడయనేర రపుత్రకులైన దుర్మతుల్.

ఈవిషయమున సంస్కృతమును విస్తరగ్రంథము గలదు గ్రంథప్రౌఢి భీతి ననునదింపఁ బడదయ్యె.

తా త్ప ర్య ము.

అహో నాకు సౌఖ్యములు చాలఁ గలవుగాని కుమారులనలఁ గలుగు సౌఖ్యములు లేవాయె. కొడుకులనలఁ గలుగు భోగము లేకపోవ్వఁ జెన్నిభోగము లుండియు నేలా? నేఁ జేసిన తపస్సు వ్యర్థమాయెఁగదా.

ఉ॥ చాలఁగ నిట్లు మానసము ♦ సంతతిలేమికిఁ గుందుచుండఁ బే
రోలగమందు భాసిలుచు ♦ యోజనచేసెను మంత్రియుక్తుఁడై,
యేల తురంగమేధమును ♦ నే నొనరింపఁ? నిశ్చయించెదన్
జాలములేక కల్గు సుత♦సంతతి యంచును నిశ్చితాత్ముఁడై ౪౩

కుందుచుఁ = దుఃఖించుచు, సభ+ఓలగమున కుఁ = పెద్దకొలువు కూటమునందు, భాసిలుచుఁ = ప్రకాశించుచుఁ, తురంగమేధమున = అశ్వమేధయజ్ఞమున, జాలము = ఆలస్యము, నిశ్చ+అభ్యుఁడై = నిర్ధారణచేసి కొనఁబడిన మనస్సుగలవాఁడై, మన స్సుఁగా నుపస్సున నున్నవిషయమున నిశ్చయపఱుచుకొన్నవాఁడై

తా త్ప ర్య ము.

అని యీప్రకారి మాలోచించి మనస్సు దృఢతాత్పరుచు మంత్రిమండలితో కూడి పెద్దకొలువు కూటమునందు నిట్లు యోచనచేసెను నే నిట్లు అశ్వమేధయాగములు కలుగుటకై యశ్వమేధయాగము చేయుచున్నాఁడను? దీనిచే నాకు సంతానము కలుగును అని నిశ్చయించినవాఁడై.

క॥ మంత్రినికరావతంసుని, మంత్రుని సృపకార్యహితునిఁ♦ మంత్రుని భీ
తిం త్రుని సమస్తకళల స్వ, తంత్రునిఁ జేకొంగఁ బిలిచి♦ నరపుఁడనియెన్ ౪ ౪

మంత్రినికరావతంసునిఁ=మంత్రిసమూహమునకు శిరోభూషణమైనవానిని, సృపకార్య = రాజకార్యములందు, విహితమంత్రుని = చేయఁబడిన నిశ్చేష్ట హితమైన యాలోచన కలవానిని, అరిభీతత్రుని = శత్రువులకు భయము గలిగించు కార్యము గలవానిని, సమస్తకళలఁ = సమస్తవిద్యలందు, స్వతంత్రుని= పరాపేక్షలేనివానిని, అవతంసము = తలయందుంచుకొనఁ దగువు - మో. వతంసము.

తా త్ప ర్య ము.

ఇట్లు నిశ్చయించుకొన్నవాఁడై మంత్రులందు శ్రేష్ఠుఁడై రాజకార్యములందు మేలైన యాలోచనచేయుచు శత్రువులకు భయముగలిగించుకార్యములు చే

యుచు నన్నివిశ్వాలయందుఁ బరాపేక్షలేని సుమంత్రునిఁ బిలిచి దశరథుఁ డి ట్లనియెను.

కం॥ గురువుల నందఱి వైళమ, పురోహితులఁగూడ నీవ ♦ పోయి యిచటికిఁ
గురు వగుకార్యము గల దని, సుసతఁ దోడ్కొనుచు రమ్ము ♦ చయ్యనఁ బొమ్మా. ౪-౫

వైళము = శీఘ్రముగ, గురు వగు కార్యము = గొప్పపని.

తా త్ప ర్య ము.

అందఱుగురువులను అందఱుపురోహితులను నీవే శీఘ్రముగఁ బోయి గొప్పకార్య మిూలోచింపవలసియున్నది, వెంటనే రమ్మని పిలుచుకొనిరమ్ము, పొమ్ము.

చం॥ అని పతి యానతిచ్చిన ర♦యంబున నేగి సుమంత్రుఁ డెల్లరం
బనివడి తోడితెచ్చె శ్రుతి♦పారగవర్యుల వామదేవునిఁ
మునుల సుయజ్ఞ కాశ్యపుల ♦ ముఖ్యగురుం డగునవ్వసిష్ఠుఁ ద
క్షిణదిగ్విజనత్తనూవళులఁ ♦ గీ ర్తిధనాఢ్యుల సాధుశీలురన్. ౪-౬

ఆనతి = ఉత్తరువు - ఆజ్ఞప్తి, రయంబునఁ = వేగముతో, శ్రుతిపార గులు = వేదములఁ దుదముట్టఁ జదివినవారు, సాధుశీలురఁ = మంచి స్వభా వము గలవారిని, కీ ర్తి ధన ఆఢ్యులఁ = యశ స్సను ధనముచేఁబూ ర్ణులైనవారిని.

తా త్ప ర్య ము.

అని రా జాజ్ఞాపింపఁగానే సుమంత్రుఁడు తడవుసేయక వెంటనే యందఱు యింట్లకుఁ బోయి సాంతముగ వేదాధ్యయనము చేసినవారల వామదేవుని సుయజ్ఞుని జాబాలిని గాశ్యపుని ముఖ్యగురువైన వసిష్ఠుని నింకను దక్షిన ముఖ్యబ్రాహ్మణులను సాధున ర్తనులైనవారిని కీ ర్తిధనులను బిలిచికొనివచ్చెను.

* దశరథుఁ డశ్వమేధయాగముఁ జేయ యోచించుట. *

ఉ॥ ఈగతి నేగుదెంచినము♦నీశ్వరులఁ బహుమానపూజనో
ద్యోగముచేతఁ దన్పుచు ర♦ఘూద్వహుఁ డిట్లను భక్తి నోతపో
భోగివరేణ్యులార! మిము♦బోఁటిమహత్తుల ప్రాపు గల్గియుఁ
నాగడుసుంగ్రహంబు లవి ♦ న న్ననపత్యునిఁ జేసె నీవిధిన్. ౪-౭

రఘు + ఉద్వహుఁడు = రఘువంశమున శ్రేష్ఠుఁడు- దశరథుఁడు, యోగము = కూడిక; తన్పుచుఁ = సంతోషపఱుచుచు; తపోభోగివరేణ్యులార = తపస్సు నందు శ్రేష్ఠులారా ! తపమే భోగముగాఁగలవారు తపోభోగులు - వారియందు

వరేణ్యులు=శ్రేష్ఠులు, ప్రాపు = ఆశ్రయము, గడుసు గ్రహములు = క్రూరమగు గ్రహములు. అనపత్యుని = బిడ్డలులేనివానిని. గడుసుగ్రహంబులు - సులభ వ్యా. సంధి. ఠశివ సూత్రము-'సమాసంబులు నడగంబులగు స్త్రీప్రత్యయంబులకును పుంపు లకును సమసరిసంబులు బహుబులయందు వ్యవహారంబులు.'

తాత్పర్యము.

ఇట్లు వచ్చిన మునీశ్వరుల నెల్లరను బహుమానించి పూజించి సంతోషింపఁ జేసి దశరథుఁ డిట్లనియెను - ఓ శిష్యసత్తములారా! మీవంటిమహాత్ములు నాకు సహాయులుగా నుండియు నడియేమోకాని క్రూరగ్రహములు నన్నిట్లు కొడుకులు లేనివానినిగాఁ జేసెను.

కం॥ *ఆలోకనయనుఁడు ఆదిగ, వాలిం యీమహిత మైనవంశము వెలుఁగ
వ్రేలెఁడు మొలకయు లేమికి,వాలాయముఁ బంతనోరి ♦వలసెను నాకున్.౭౯

లోకనయనుఁడు = సూర్యుఁడు, ఆదిగ = మొదలుగాఁగల, వాలిం = అతిశయించిన, వ్రేలెఁడు = అంకురము - చిన్నబిడ్డఁడు - ఇది వాడుకపదము.

తాత్పర్యము.

కొడుకులు లేని యేల విచారింపఁడియెద రంటిరా? సూర్యుఁడు మొదలు నాగరమువఱకు విచ్ఛిత్తిలేక నిచ్చిన యీ గొప్పవంశము నాతోఁటిని నిల్చి వంశము నిలుపుటకు అంకురము లేదాయెఁగదా! యీ రాజ్యము పగవాఁడు లగు నేని ఆయపకీర్తి నాకు వచ్చుఁ గా!

కం॥ సంతాపము ప్రాపింపఁగ, చింతాంభోనిధినిమగ్నచిత్తుఁడ నై యే
కాంతము వనరెదఁ నిఁక నా,సంతాపముఁ బాపరయ్య ♦సంయములారా!౮౦

చింతా + అంభోనిధి = విచారమను సముద్రమున, నిమగ్నచిత్తుఁడను = మిక్కిలి మునిఁగిన మనస్సుగలవాఁడను, వనరెదను = శోకించెదను, సంయములారా = ఋషులారా! పాపుఁడు + అయ్య = పాపరయ్య- పోఁగొట్టుఁడని వేఁడెదను.

తాత్పర్యము.

ఏమి చేయుదును? సంతాపము నే వదను చింతాసాగరమున మునిఁగి మిక్కిలి బాధపడుచున్నాను. మునీంద్రులారా! నాసంకటము తొలఁగిఁ ద్రోయుఁడు.

కం॥ సుతలబ్ధికి హయమేధ,క్రతువును జలుపఁగను గోర్కి ♦ గలిగెను, నది దా
నతులిత మగుగతి విఘ్నని,హతిఁ బొందక యుండు కెట్లొ ♦యరయుఁడు మీరల్.
౮౦

లబ్ధికి = పొందుటకు, హయమేధక్రతువును = అశ్వమేధ యాగమును, విఘ్ననిహతిని = ఆటంకమునలనిచేటును, అరియుఁడు = వెరకుఁడు, ఉపాయము అధ్యాహారము.

తాత్పర్యము.

పుత్రులు గలుగుటకై యశ్వమేధయాగము చేయనలయు నని కోరిక కలిగెను. అది విఘ్నములేక చక్కఁగా నెఱవేఱు నుపాయము మీరాలోచింపవలెను.

చం॥ అన విని మేలు మే లదియ ♦ యౌ నని బ్రాహ్మణు లెల్ల సమ్మతిం
బునఁ జొదల స్వసిష్ఠముఖ♦ముఖ్యధరామరు లెల్ల భూపతిం
గనుఁగొని లెస్స నీకలఁపు, ♦ గల్గు ననశ్యము వాంఛితార్థముల్,
పనికిని బూనుమీ, వలయు♦నస్తులక సమకూర్పుమీ వెసన్. ౬౦౧

సమ్మతంబునఁ = అంగీకారముతో, ధరా + అమరులు = బ్రాహ్మణులు; వాంఛిత = కోరఁబడిన, వెసఁ = శీఘ్రముగా.

తాత్పర్యము.

అని రాజు చెప్పఁగా మేలుమేలు మీయాలోచన సరిగా నున్నది. నీ నా యాగముచేసిన నీకోరిక నెఱవేఱును. కావున దానికిఁ గావలసినపదార్థములు సేకరించుటకుఁ బూనుకొను మని వసిష్ఠుఁడు మొదలగు బ్రాహ్మణులు చెప్పిరి.

కం॥ విడువుము ఘోటకమును బో,నిడువుము సందేహ మెఱసి ♦ భృత్యుల కెల్లన్
నుడువుము సామగ్రులకై, కొడుకులు గలిగెదరు నీకుఁ ♦ గువలయనాథా! 30౩

భృత్యులు = సేవకులు, నుడువుము = చెప్పుము. కొడుకులు - 'ఏష్టవ్యా బహవః పుత్రా' యన్నట్లు వచ్చిరి.

తాత్పర్యము.

గుఱ్ఱమును దేశసంచారముకొఱకు వదలుము. సందేహము మానుము. పని వాండ్రనుండి కావలసినపదార్థములు తీసికొనిరా నియమింపుము. రాజా! నీ కవశ్యము కొడుకులు గలిగెదరు.

కం॥ తనయులఁ గానఁగవలె ననుఘసధార్మికబుద్ధి నీకుఁ ♦ గలుగుటచేఁ బూ
తనయులఁ దనయులఁ గనియెద, వనఘులసంకల్ప మెల ♦ నన్యార్థమగుననన్.౩౦౩

ఘస = గొప్పదియు; ధార్మిక = ధర్మము చేయఁజెంచునదియు; పూత, నయులక్ = పరిశుద్ధమైన న్యాయపుగల, అనఘుల సంకల్పము = నిర్దోషుల తలఁపు; అర్థాంతరన్యాసాలంకారము. నాల్గవపాదమున ప్రాదియతి.

తా త్ప ర్య ము.

సుతులఁ గనవలెనను గొప్ప ధర్మబుద్ధి నీకుఁ గలిగెను గావున సిశ్రు పవిత్ర మైన నీతిగలవారలఁ గనియెదవు. పాపరహితులసంకల్ప మేల నిష్ఫల మగును?

క౦॥ ఆనఁడుల వినుచుఁ గన్నుల,నానందాశ్రువులు రాల ♦ నధిపతి హర్షా
ధీనతఁ దనయుల నప్పుడ, మానుగఁ గనినట్లు పొంగి ♦ సంత్రుల కనియెన్.౩౦౪

ఆనుడులక్ = ఆబుషులమాటలను, ఆనంద + అశ్రులు = సంతోషముచేఁ గలిగినకన్నీరు. మానుగక్ = బాగుగ.

తా త్ప ర్య ము.

వారుచెప్పిన పలుకులు విని కన్నుల వెలికొలఁకులందు చల్లని యానంద బాష్పములు రాలఁగా నశరథుఁడు బ్రాహ్మణవాక్యము వ్యర్థము కాదు కావున తనకప్పుడే కొడుకులు గలిగినట్లు విని సంతోషించినవాఁడై యుప్పొంగి మంత్రులతో నిట్లనియె.

చం॥ వలసినసర్వవస్తువు ల♦వారిఁగ జేర్చి గుహ్యకి గుఱ్ఱముఁ
బలియు ఘనుం బురోహితునిఁ ♦ బ్రాపుగఁ గూర్చి వీడి యజ్ఞశా
లల సరయూత్తరక్షితిత♦లంబునఁ గట్టి యథావిధిం గ్రమం
బలవడ శాంతికార్యము స♦మాచరణం బొనరింపుఁ డెంతయున్. ౩౦౫

అవారిగక్=అపరిమితముగ. ఊహాం-అవ్వారిగ, బలియుక్ = బలిష్ఠుఁడైన వానిని ఘనక్=సమర్థుఁడగు పురుషుని, 'చతుశ్శతా రక్షంతి యజ్ఞస్యాశ్వమూతా' యని చెప్పినట్లు, ప్రాపుగక్ = గుఱ్ఱమునకు రక్షకునిఁగ, పురోహితుని = అధ్వర్యుఁడు మొదలగు ప్రధానఋత్విక్కులను ఎడపాఁదడపా జుహోతి యని శాస్త్రోక్తకార్యములు నెఱవేఱుటకై ఋత్విజుని సంపుట. ఉత్తరక్షితితలంబునక్ = ఉత్తరపుఁ బక్కనుండు భూమియందు, శాంతికార్యము = విఘ్నముల నణఁచు కార్యములను. బాత్యేకవచనము. యథావిధిక్=శాస్త్రప్రకారము. క్రమము= శాంతికల్పమునఁ జెప్పినక్రమము. 'క్రమస్తు కథ్యతే కల్పే'యని భాగురివాక్యము. అలవడక్ = పొందిక పడునట్లు, సమాచరణంబు + ఒనరింపుఁడు = చక్కఁగాఁ జేయింపుఁడు; నాల్గవపాదంబునఁ బ్రాదియతి.

తా త్ప ర్య ము.

మంత్రులారా! యజ్ఞమునకుఁ గావలసిన సమస్తవస్తువులు దండిఁగఁ జేకూర్పఁ బడ్డయను. గురువులుచెప్పినప్రకారము గుఱ్ఱమును విడువవలయును. దానికి రక్షకునిఁగ బురోహితులం గొకరిని బంపవలెను. సరయూనదియుత్తరపుటొడ్డున

యజ్ఞశాల నిర్మింపవలెను. శాస్త్రప్రకార మిచ్చటఁ జేయవలసిన శాంతికార్యములు చేయింపవలయును.

క౦॥ అపరాధంబులు పొసఁగిన, విప్రులవ్యసనములు దమ్ము ♦ వెనకొనవేనిన్
నృపవరు లెల్లరు దీని, న్నిఘ్నులు వో చలుప ధారిణీస్థలి నెందున్. ౩౦౬

అపరాధములు = యజ్ఞమంత్రముల స్వరలోపము ద్రవ్యలోపము మొదలగు తప్పులు, విప్రుల = అధికమగు, వెనకొనవు = వెంటనంటిరావు, నిఘ్నులు = నేర్పరులు, పో = ఇది నిశ్చయమును దెలుపును. కాఁబట్టియే సాధారణరాజు లెన్నరు నీయజ్ఞముఁ కై పూనకొనరని భావము.

తాత్పర్యము.

ఈ యజ్ఞమును రాజులందఱు చేయనలయు ననఁ గోరికగలవారే కాని చేయుటకు భయపడుదురు. ఏలన మంత్రలోపమో, తంత్రలోపమో, పదార్థలోపమో, శ్రద్ధాలోపమో, దక్షిణాలోపమో యిటువంటివి తటస్థించెనేని వెంటనే గొప్పదుఃఖము కలుగును. కావున నట్టివిలేకుండ మీరుహెచ్చరికతోఁ బ్రవర్తింపవలయును.

క౦॥ నెమకుచు నందురు యజ్ఞక్రమకోవిదు లైనబ్రహ్మరాక్షసు లెట ఛి
ద్రము లొదవనటే యని క్రతువిఘ్నమునం దత్కర్తయఁబడఁకను నాశంబున్. ౩౦౭

కోవిదులు = పండితులు, బ్రహ్మరాక్షసులు = పాపములుచేసి ప్రాయశ్చిత్తములు పెట్టుకొనమిచేతను, తగని వస్తువులను దానము పట్టుటచేతను, అయోగ్యులకు యజ్ఞాదుల చేయించుటచేతను, తనకు వచ్చినవిద్య నితరులకిగినను జెప్పక పోవుటచేతను, రాక్షసులుగాఁ బుట్టిన బ్రాహ్మణులు బ్రహ్మరాక్షసులు. ఎట=ఏవిషయమందైనను, ఛిద్రములు = రంధ్రములు (లోపములు). ఒదవవె = కలుగవా యని, నెమకుచుందురు = వెదకుచుందురు, పాపముచేత రాక్షసులయ్యును బాపపుబుద్ధి పోకుండుటచేతఁ దాము పూర్వము సంపాదించినశాస్త్రజ్ఞానము వలన లోపములను దెలిసికొని యేదైన సందుదొరికిన యజ్ఞము పాడుచేయుదురని భావము. క్రతువిఘ్నమునన్ = యజ్ఞమున లోపములుగిగి రాక్షసులు చెఱుచుటచేత, తత్. కర్త = యజ్ఞమును జేయు యజమానుఁడు. 'సంయోగం ఎటిపై ర్గత్వా, పరస్పై ర్గవచ యోషితమ్। అపహృత్యేచ విప్రస్వం, భవతి బ్రహ్మరాక్షసః.' అగును. ౧౨-౬౦.

పతితునితో నగూడియుండువాఁడును, పరస్త్రీసాంగత్యము చేసినవాఁడును, బ్రాహ్మణుని సొమ్మపహరించినవాఁడును బ్రహ్మరాక్షసుఁడుగాఁ బుట్టును. రాక్షసులందుబ్రాహ్మణులు బ్రహ్మరాక్షసులు, రావణాదులు క్షత్రియరాక్షసులు.

తాత్పర్యము.

యజ్ఞక్రమమునందు లోపాలోపములు - పట్టువిడుపులు - తెలిసిన బ్రహ్మరాక్షసులు లోప మెచ్చటనైనఁ గలుగునా యని వెదకుచుఁ గాచియుందురు. కాచియుండి సందుదొరికెనా యజ్ఞమును విఘ్నపఱుతురు. యజ్ఞపు విఘ్నపడెనా కర్త యపుడే నాశ మగును.

కం॥ వేలిమి యెటు విఘ్నంబుల, పాలం ఒడకుండు సర్వభంగిని మీరల్
చాలసమర్థులు దీర్ఘఁగ, హాళిమెయిఁ నిర్వహింప ♦ రయ్యా శ్రద్ధన్. ౩౮

హెచ్చరికగా వర్తింపవలసిన కారణములు చెప్పి మంత్రులు చేయనలసిన కార్యములఁ జెప్పుచున్నాఁడు. వేలిమి = యజ్ఞము, భంగి = విధము, హాళిమెయిఁ = అపేక్షతో, శ్రద్ధ = చేయవలసిన కార్యములందు మనస్సుంచి యక్కఱతో, నిర్వహింపుఁడు + అయ్యా = నిర్వహింపుఁడయ్యా - 'ప్రార్థనార్థక మధ్యమపురుషంబున నెదాదు లనప్రయుక్తంబు లగుచో ముడుస్తులకు వు-రు-లను.' సు. వ్యా. క్రియ. ౩౮ సూ.

తాత్పర్యము.

కావున నేవిధముగా నర్తించిన యజ్ఞము విఘ్నములు లేక కొనసాగునో యావిధముగా మీరు నర్తింపవలయును. మీరండఱు నిష్ణాతకార్యములందుఁ జాల సమర్థులు - కావున శ్రద్ధతోను అక్కఱతోను గార్యము నిర్వహింపఁ గోరెదను.

చ॥ పతి యిటు లాడఁ బ్రెగ్గడలు ♦ వల్లె యటంచును మిమ్ము బోల్పఁ బో
మతు లిలఁ బూనకర్మముల ♦ మాఱొడఁగూడునె సత్ఫలస్పృహల్
నివ్వెఱనొంద కార్యములోలురరు ♦ విఘ్నములుం బొడచూపు లెట్లగున్?
హితగతి నప్రమాదమతి ♦ నెంతయుఁ దీర్ఘము సత్క్రియాయువుల్. ౩౯

ప్రెగ్గడలు=మంత్రులు, వల్లె = సరి, కర్మములన్=కార్యములందు, మాఱు = వ్యతిరేకము, ఒడఁగూడునె = సంభవించునా ? మీరు అనవసరము అధ్యాహార్యము, సత్ = తప్పక కలుగునట్టి, సత్ + ఫల = మంచిలాభముతో, అన్వితము = కూడిన, కార్యలోలురరు = కార్యములం దభిలాషగలవారు. పొడచూపుట = కనఁబడుట, మీ మాహాత్మ్యముచేతనే విఘ్నములు కలుగవు. అట్లని మే మజాగ్రత్తతోఁ బ్రవర్తింపక హెచ్చరిక కలిగి యజ్ఞకార్యము నెఱవేర్చెద మనచున్నారు, హితగతి = మేలైన విధముతో, అప్రమాదమతిన్ = అజాగ్రతలేని మనస్సుతో.

తా త్ప ర్య ము.

ఈప్రకారము రాజు చెప్పఁగా మంత్రులంగీకరించి రాజా మీవంటి గొప్పవారు పూనుకొనినపనికి విఘ్నములు లోపములు గలుగునా? మీరు సత్యాత్ములు. మంచిఫలము నొసఁగుకార్యములం దాసక్తులరు. ఏవిధముగా విఘ్నములు కలుగును? అయినను మేము హితమైన హెచ్చరికతో నన్నిపనులు చక్కఁగఁ జేసెదము.

కం॥ అని యాఁచుచు భూవరునిం, గొనియాడుచు నున్న విప్రకోటులు నృపుదీ
వనలం దనుపుచు ననుమతి, గొనుచుం బనివినిరి ముదము ♦ గుబ్బతిలంగన్. ౩౧౦

భూవరునిన్ = రాజున, తనుపుచున్ = సంతోషపఱుచుచు, అనుమతిని = సమ్మతిని, ముదము=సంతోషము, గుబ్బతిలంగన్ = అతిశయింపఁగా, రాఁగల పౌర్ణమాస్యనాఁ డీ యజ్ఞమును ప్రారంభించెద మని చెప్పి, పనివినిరి = సెలవు తీసికొని పోయిరి. ఆజ్ఞతీసికొనిపోవుతక్కువవారివిషయములోనే పనివిను శబ్దము ప్రయోగింపవలయును. తండ్రిచే సెలవు తీసికొని కొడుకు పనివినియె ననవచ్చును గాని కొడుకుతోఁ జెప్పి తండ్రి పనివినియె నన రాదు. గుబ్బతిలు-హూపాం-ఆగుబ్బతిలు. 'కోర్కి లాగుబ్బతిలంగఁ జూచె' మనుచ. 'మబ్బుల యుబ్బులు గుబ్బతిల్లఁగన్. వసు.

తా త్ప ర్య ము.

అని చెప్పి రాజును శ్లాఘించుచు మంత్రులు పురోహితులు తప్ప నక్కిన బ్రాహ్మణులు దశరథుని దీవించుచు నాయనయొద్ద సెలవుతీసికొని సంతోషముతో వెడలిపోయిరి.

ఉ॥ అంతట మంత్రులం బిలిచి ♦ యంతయు సంతనకట్టుఁ డిద్దియున్
సాంతత నొందునట్లు లని ♦ యాజ్ఞయొనర్చి నితాంతసమ్ముదా
క్రాంతమనోబ్జుఁ డౌచు నిజ♦కాంతనిశాంతముఁ జేరి యాజి శు
ద్ధాంతగతాశ్వపత్నులను ♦ నాదటఁ గానఁగ నేగి యిట్లనన్. ౩౧౧

ఉన్న = తక్కిన, ఆజి = దశరథుఁడు, ఇద్ది = ఈయజ్ఞము, సాంతత్ = పరిపూర్ణతను, సంతనకట్టుఁడు= సిద్ధపడుఁడు, నితాంత = ఎక్కువ, సమ్మోద = సంతోషముచేత, ఆక్రాంత = అంతట క్రమ్ముకొనఁబడిన, మనః + అబ్జుఁడు = హృదయకమలము కలవాఁడు, నిజ = తనయొక్క, కాంతనిశాంతము = మనోహర మగు గృహమును, శుద్ధాంతగత = అంతఃపురములోనున్న, అశ్వ పత్నుల్ = యజ్ఞార్హ లగు కౌసల్య మొదలయిన భార్యలను, భర్తకు యజ్ఞాది ఫలములను గలిగించు భార్య యను నర్థమున పతిశబ్దముపై నకారము నుంచిన

పత్ని యనురూపము లభించును, భర్తకు యజ్ఞాదిఫలములఁ గలుగఁజేయు భార్యకే పత్ని యని పేరు. 'పత్యుర్నో యజ్ఞసంయోగే' యని వ్యాకరణము. రెండవ నాలవపాదములు నుభయయతులు.

తా త్ప ర్య ము.

ఇట్లు వారు వెడలిపోఁగా దశరథుఁడు మంత్రులఁ బిలిచి యజ్ఞము కొఱఁత లేక జరుపుటకుఁ గావలసినవన్నియుఁ గూర్చి సిద్ధపఱుఁడు, అని యాజ్ఞచేసి మిక్కిలి సంతోషించుచున్నవాఁడై తన మనోహరభవసంబున కేగి యచ్చట నుండి తన యంతఃపురస్త్రీలను జూడఁ బోయి వారితో ని ట్లనియె.

ఉ॥ ఓయలివేణులార! తన♦యోదయకారణ మూ సవంబు నేఁ
జేయఁగఁ బూనినాఁడఁ, దమి ♦ చెన్నలరారఁగ నేఁటినుండి దీ
క్షాయుత లై చరింపుఁ డని ♦ సాంత్వనవాక్కులు పల్కి మంచుకా
ర్వాయఁగ నొప్పు తమ్ము లన ♦ వారిముఖాబ్జము లుల్లసిల్లఁగన్. ౩౧-౨

అలివేణులారా – అలి = తుమ్మెదలవలె నల్లనై న, వేణులారా = జడలు గల వారలారా! ఇక్కడ స్త్రీ సామాన్యతను బోధించునేగాని యవయవార్థము బోధింపదు, తనయ + udaya = కుమారుఁడు కలుగుటకు, సవంబు = యజ్ఞము, తమి = కుతూహలము, దీక్షా = యజ్ఞాదిక్రియారంభకాలమున ననుష్ఠింపఁ బూనుకొనెడి యాచారనియమముతోఁ; యుతలై = కూడినవారై, సాంత్వన వాక్కులు = సంతోషకరమగు మాటలు, మంచుకారు = మంచుకాలము, పాయఁగఁ = పోఁగా, తమ్ములఁ = తామరపూలవలె, అనఁ – ఇట నుప మూవాచకము కాని నుపమాలంకారము, ముఖాబ్జములు = కమలముల వలె నందమైన ముఖములు, ఉల్లసిల్లఁగఁ = ప్రకాశింపఁగా, మంచి సోకి యందము చెడియున్న తామరలు ఆ బుతువులు గడవఁగానే నసఁతము రాకచే మరల వికసించునటు లన్నిదినములు పుత్త్రుఁడు లేఁడన్న శోకముచే గాంతిహీనములైన వీరి ముఖములు నేఁ డీ మాట వినఁగానే మిక్కిలి ప్రకా శించిన వని భావము. హేమంతమున పగళ్ళకు, శిశిరమున కమలములకు, వసంతమున లజ్జకు, గ్రీష్మమున రాత్రులకు, వానకాలమున నేలదుమ్మునకు, శరత్కాలమున బురదకు హీనదశ. ఉపవాసబలముచే నీ ప్రస్తావన చైత్ర మాసారంభమున జరిగె నని యెఱుఁగునగు. చైత్రశుద్ధపూర్ణిమ యజ్ఞారంభము.

తా త్ప ర్య ము.

ఓ యలివేణులారా! పుత్త్రులుపుట్టుటకుఁ గారణమైన యొకయజ్ఞమును జేయఁబూనినాఁడను. మీరును సంతోషముతో నేఁటినుండి దీక్షవహింపవల యును, అని మంచిమాటలు చెప్పఁగా వారును సంతోషించిరి.

౯ సర్గము.దశరథునకు సుమంత్రుడు సనత్కుమారవచనంబులఁ దెల్పుట

సీ॥ మంత్రిసత్తముఁడు సుమంత్రు, డిట్లను ధరా,కాంతునితోడ నే♦కాంతమునను
జంత యేటికి నీకు ♦ సంతానమున కప,పాయంబు సేయ♦పాయ మొండు
దొల్లి ఋష్యశృంగు♦లెల్లరు విసఁగ స,నత్కుమారుండు హ♦ర్షోత్కర్షముగను
వివరించె ననుచు ఋ♦త్విజులుపల్కఁగవింటి, వదియెద్దియనవిను ♦ ముదముతోలఁక్క
తే॥ గలఁడు కాశ్యపసంయమి ♦ లలితకీర్తి, యుండు నాతనిసుతుఁడు ♦ విభండకుండు,
నతనికినిఋశ్యశృంగుఁడ♦నుతుఁడుపుట్టు,హరిణియం దొకగురుతపః♦పరుఁడుసుకృతి. 3౧3

ఇఁక మూఁడుసర్గములదాఁక భగవదవతారమునకు ముఖ్యకారణ మగు పుత్ర కామేష్టిప్రస్తావన జరుగును. ధరాకాంతుఁడు = రాజు, ఏకాంతము = రహస్యముగ - నొంటరిగా నున్నప్పుడు, అపాయము = విఘ్నములేని, ఒండు = ఒకటి, హర్షోత్కర్షము = అతిశయసంతోషము, సవుటుమైఁక = చక్కఁగా, తొలఁకఁక = అతిశయింపఁగా, నిర్మల=నిర్దోషి యగు, తపస్వి = ఋషి, గురుతపఃపరుఁడు = గొప్ప తపస్సే ప్రధానముగాఁ గలవాఁడు, సుకృతి = పుణ్యవంతుఁడు. హరిణియందు = ఆఁడుజింకయందు.

విభండకుఁడు కశ్యపవంశమునఁ బుట్టినవాఁడు. పశ్యక యనఁబడి కశ్యపయను వర్ణవ్యత్యయముచే నయ్యెను. సర్వము తెలిసినవాఁడు (చూచువాఁడు) అని యర్థము 'కశ్యప, పశ్యకో భవతి సోఽస్మాత్ యత్సర్వం పరిపశ్యే' తీతి శ్రుతి..

తాత్పర్యము.

అంతటఁ దనసౌధమున నున్న భూకాంతునిఁజూచి ముఖ్యమంత్రియగు సుమంత్రుఁడిట్లనియె. రాజేంద్రా! కొడుకులు లేరని నీవు చింతపడవలదు. నీకుఁ గొడుకులు గలుగుటకు నిర్విఘ్నమైన యుపాయమొకటి సనత్కుమారుఁడు ఋషులు వినఁ జెప్పెనని వసిష్ఠాదులనఁగా వింటిని. అది యేది యనెదవా? కాశ్యపుఁడను మునిశ్రేష్ఠుఁడొకఁడు గలఁడు. ఆయనకుమారుఁడు ఋశ్యశృంగుఁడనువాఁడతనికి హరిణియందు జనించును. అతఁడు గొప్పతపస్వి. పుణ్యవంతుఁడు.

తరలము॥ జననమాది రసాస్థలిఁ వన♦చారియై సతతంబు నా (ఎ౦౦౧)
మునివరేణ్యుఁడు గానఁ దండ్రికి ♦ మ్రొక్కవచ్చెడియోగులఁ
ఘనతపస్వులఁ గాని యన్యము♦ గానఁ డెద్దియు, నిత్యమ
య్యనఘుఁ డుగ్రతపంబులఁ జన♦కాజ్ఞచొప్పున వర్తిలున్. 3౧౪

వనచారి = అడవులలోఁ దిరుగువాఁడు. సతతంబును=ఎల్లప్పుడు, కానఁ = అడవియందు. అన్య మెద్దియుఁ గానఁ డని యన్వయము. గ్రామములనుగాని

యందలిమనుష్యులను వస్తువులనుగాని యెద్దియు నెఱుఁగఁడు, జనక + ఆజ్ఞ చొప్పున = తండ్రియుత్తరువు ప్రకారము. నర్తిల్ = నడచుకొనును.

ఛందస్సు — వృత్తము - తరలము న-భ-ర-స-జ-జ-గణములు. పండ్రెండవ స్థానమున యతి.

జననమాది రిసాళ్ళిక్ - అని చో సకారము రాఁబో వెడ్యములోఁ గత్-స-కారమును దలుపుట వెప్పటికి ౧౦౦౨ పదములు ముగిసెను. సాఖ్యశాస్త్ర ప్రకారము సకారమునకు నేడని సంజ్ఞ కావున నిది యాపాదంబున నేడవస్థా సంబున నుంచఁబడియె. ఇట్టులే ౧౧౧౧ నొకటనంతున జూడఁ గను. కశ్యపఁడ్ శ్రమ కాశ్మీర మని యొకఁడు వ్రాసిరి. కాని కశ్యపునకు Caspian కాశ్పియను నకు సంబంధముగలదేమో యని యీగ్రంథకర్త యభిప్రాయము.

తాత్పర్యము.

రాజేంద్రా! యీబుశ్యశృంగుఁడు పుట్టినది మొదలు వనములదే వసించుట నాయడవిలోఁ దప్ప నిని నగరులపై నెచ్చట యొకమనుష్యుని గాని యెఱుఁగఁడు గాక యెప్పుడైన నిని నీ విసువాఁడు గాఁడు. ఇట్టి వానిఁ గూర్చి యిట్లు వేఁడుకొనుచుండే కాలము గడపుచుండెను.

తే॥ విప్రతతి బ్రహ్మచర్యంబు ♦ వినతిసేయుఁ, బ్రథయు జగమున నెప్పుడు ♦ ప్రబలుచుండు
నమ్మహాత్ముని బ్రహ్మచ ♦ర్యంబునకును, నబ్బు ద్వైవిధ్యమది కారణాంతరమున.

౩౧౫

వినతిచేయుఁ = శ్లాఘించును, ప్రథ = (అస్ఖలిత బ్రహ్మచర్యమును గూర్చిన) ప్రఖ్యాతి, కారణాంతరమునఁ = ఒకానొకకారణముచేత, ద్వైవిధ్యము = స్త్రీ సంబంధముచలన చేటు. అబ్బున్ = కలుగును. అది = ద్వైవిధ్యము - 'పదాద్యంతగతం బౌ శబ్దం బమహదర్థికంబు సమస్తంబు వ్యస్తంబునయి కొన్ని యెడల నర్థశూన్యం బగు'. ఉ॥ మఱి భావులు నూటికంటె నొక్కఁ డక్రుతునది మేలు' భార - ఆది. ౫ ఆ. కావున నిచట అది వాక్యాలంకారము. (ఆ) బ్రహ్మచర్యము = తన భార్యతో ఋతుకాలంబునందుమాత్రము సంగమించుట యను బ్రహ్మచర్యమును మాత్రము, వినతిచేయుఁ = గొప్పగాఁ జెప్పును. "ఋతుకాలమునఁ దన సతితోడ రమియించు సమశీలుఁడు సదా బ్రహ్మచారి." —భార. బ్రహ్మచర్యమునందు ననియథ్యాహారము. మాంజి, అజిన, దండధారణాదిరూప మగు మఱియొక బ్రహ్మచర్యము - నందు ననియర్థము. ప్రథ = ఇదియే బ్రహ్మచర్య మను ప్రఖ్యాతి, అది ద్వైవిధ్యము = లోకులు చెప్పినట్టి మాంజ్యాజిన దండాదిరూపమును, స్మృతులు చెప్పినట్టి ఋతుసంగమ మను నీ రెండువిధములును ఆమహాత్ముని బ్రహ్మచర్యమునకుఁ గారణాంతరమున నబ్బు

ను, అని యన్వయము. దీనిని యాజ్ఞవల్క్యఋషియుఁ జెప్పియున్నాఁడు. 'షోడశర్తు న్నిశాఃస్త్రీణాం, తస్మిన్ యుగ్మాసు సంవిశేత్ । బ్రహ్మచార్యేవ పర్వాణ్యా ద్యాశ్చతస్రశ్చ వర్జయే'త్తని.

తాత్పర్యము.

బ్రాహ్మణులు బ్రహ్మచర్యము ముఖ్యమైనదని భాషింతురు. లోకమునందును నది గొప్పదనియే కీర్తి వహించినది. ఆ బ్రహ్మచర్యము రండువిధములు. గృహస్థాశ్రమమునకుఁ బూర్వాశ్రమమం దుండి స్త్రీవిషయచింతయే లేకుండుట యొకటి. గృహస్థుఁడై తన వివాహితభార్యతో ఋతుకాలమునందుమాత్రము సంగమించుట రెండవది. ఒకానొకకారణముచే నీ రెండువిధముల బ్రహ్మచర్యము ఋశ్యశృంగునికి లభించును.

చం॥ జనకుఁడు గొల్చు చున్నలన ♦ సమ్మతి వేల్చుచు నట్ల, నిట్ల చా
యిను రచియించు నానఘయ♦మిగిఁ బ్రహించుచు రోమపాదుఁడ
మనుజనరేణ్యుఁ డక్కడఁ♦బ్రమాదపరాక్రముఁ డంగరాజ
జనపతిదోషహేతువున ♦ త్రొక్కఁ దపియించును సృష్టహీనతన్. 3౧౬

వేల్చుచున్ = హోమము చేయుచు, ఇట్ల చాయన్ = ఈవిధమువిధి, మొదటి బ్రహ్మచర్యమున; చరియింపన్ = నడచుచుండఁగా, అప్రమాదపరాక్రముఁడు = సాటిలేని పరాక్రమము కలవాఁడు, అంగరాజు = అంగదేశమునకుఁ బ్రభువు, రహించున్ = ప్రకాశించును, ప్రఖ్యాతిచెందును. సత్ + జనపతి = ఆప్రభువయొక్క, దోషహేతువునన్ = అధర్మమను కారణముచేత, తపియించును = పొక్కును. ఈదోషము బ్రాహ్మణావమానము. రోమపాదుఁడు = అఱికాళ్లయందు వెండ్రుకలు గలవాఁడు. అగర్భశ్రీమంతుఁడు గాన నడచి యెఱుఁగఁడు.

తాత్పర్యము.

జనకునేవ యగ్నిహోత్రకార్యము దప్ప వేఱుఁ దెయ్యది యు లేక యూయనకాలక్షేపము చేయుచుండుసమయమందు రోమపాదుఁ డను బలపరాక్రమములుగల రాజంగదేశమునకుఁ బ్రభువైయుండెను. ఆయన బ్రాహ్మణుల నవమానించిన కారణముచే శిష్టులగు బ్రాహ్మణులందఱు నాదేశము విడిచిపోదురు. అకారణమున నతనిరాష్ట్రమందు వర్షములు కురియవు. దానివలనఁ బ్రజలు చాల బాధపడుచుందురు.

క॥ దారుణ మగువఱఁ బిటు తన,ధారణి నోడవినను దుఃఖ♦తాపార్తుఁ డై
కారణమును శ్రుతవృద్ధుల, ధారణిసుర్జిరులఁ బాచి♦తం బతఁ డడుగున్. 3౧౭

దారుణము=దీర్ఘకాలము వ్యాపించిన దగుటచే క్రూరము; వఱపు = కఱవు, ఒదవినన్ = కలుగఁగా, అర్దితుఁడై = పీడింపఁబడినవాఁడై, శ్రుతవృద్ధులను = పెక్కండ్రయొద్ద బెక్కువిధముల శాస్త్రార్థముల విన్నవారిని, 'బహుభ్యశ్శ్రుతవ్యం, బహుధాశ్రోతవ్య' మ్మని ప్రమాణము. ధారిణినిర్జరులన్ = బ్రాహ్మణులను. పాచితము = దుర్భిక్షమునకుఁ గారణమైన తనపాపమునకు ప్రాయశ్చిత్తము. ప్రాయశ్చిత్త భవము పాచితము.

తాత్పర్యము.

తనదేశమందు భయంకరమైన కఱవు రాఁగా నారాజు మిగులదుఃఖపడుచు 'నే నేమి పాపముచేసితిని' ఏల నారాజ్యమం దీ దుర్భిక్షము ప్రాప్తించెను' నే నేమి ప్రాయశ్చిత్తము పెట్టుకొనిన మరల దేశమున సుభిక్షము కలుగును' చెప్పుఁడా' యని పెక్కుశాస్త్రములు చదివి, పెక్కురుపెద్దల సేవచేసి, వారినలన నసేకవిషయముల నెఱిఁగిన వృద్ధబ్రాహ్మణులను బిలిపించి యడుగుచు

ఉ॥ పాఱులు వేదశాస్త్రచయపాఱగు లంతట రాజుఁ జూచి దై
వాఱుముదాన నంపఱు విభండకుఁ డన్మునివర్యపుత్రుఁ డా
పోఱఁడు ఋశ్యశృంగుఁడు తపోధనుఁ డాతనిఁ దెచ్చినంతటన్
దీఱు నుపద్రవంబు, లెది తీరున వాఁ డిటు రా నొప్పుమీ. ౩౧౪

అస్ఖలితబ్రహ్మచారిఁ గన్యాదానము చేయుటయే తగిన ప్రాయశ్చిత్త మని బ్రాహ్మణులు చెప్పుచున్నారు వేదశాస్త్రచయపాఱగులు = తుదముట్టవేదశాస్త్రసమూహములఁ జదివినవారు, పాఱులు = బ్రాహ్మణులు, దైవాఱు = అతిశయించు, ముదాన=సంతోషముతో, పోఱఁడు=బాలుఁడు. ఎదితీఱున=ఏవిధమునైనను. విభండకుఁడు, విభాండకుఁడు అని రెండు రూపములుగలవు.

తాత్పర్యము.

ఇట్లు రాజు ప్రశ్నింపఁగా సాంతముగ వేదశాస్త్రములఁ జదివిన బ్రాహ్మణులు రాజును జూచి దేశక్షోభ నివారింప రాజు యత్నముచేయుచున్నాఁడు గదా యని సంతోషించి యంద ఱొకవాక్యముగ నిట్లనిరి. 'నరపాలా! విభండకుఁ డను మునీశ్వరునకు ఋశ్యశృంగుఁ డను కుమారుఁడు గలఁడు. అతఁడు మహా తపస్సంపన్నుఁడు. ఆయన యిచ్చటికి వచ్చెనా యీ దేశోపద్రవము దీఱును. ఏవిధమునగనైన నతని నిందు రప్పింపుము. బ్రాహ్మణులు ఋశ్యశృంగుని రప్పింపు మని చెప్పుటకుఁ గారణము భారతంబునఁ జెప్పఁబడినది.'ఉ॥ శాంతుఁడు ఋశ్యశృంగుఁ డను సన్మునియున్నయెడఁ ధరిత్రికిఁ। సంతత వర్షణంబగు భృశంబగు నట్టి వరంబుఁ దొల్లి వృత్రాంతకుచేఁ దయంబడసె నమ్ముని గావున ఋశ్యశృంగు వే। ధాంతనివేది రాఁబనుపు మంగమహీశ్వర నీదు నేర్పునన్.'—భార. ఆది. ౯౩.

సీ॥ అతనికి భక్తి నీ♦సుత శాంత గుణకాంత, హస్తేకృతి నొసంగు ♦ శస్తమతిని
నన వీర్యవంతు నా♦తని నెట్లు రప్పింపు, నని మానసమున యో♦జన యొనర్చి
మంత్రుల రప్పించి ♦ మంతనం బుండి స,భృత్యపురోహితా♦మాత్యవరుల
బనిచెద నని పల్క ♦ విని నారు వెఱఁగుంది, దీనులై యండ్రు న♦తాననముల

వెఱచువారము మునినాథు♦కఱకొఁదలఁచి, యుపమఁజెప్పదమే మొండు♦నృపవరేణ్య
యన చువారనథూలులఁ♦బనుపుదాన,దోష మొ♦వదయనవార♦యోషితలను.

౩౧౯

శాంతక్ = శాంత యను పేరుగలదానిని, గుణకాంతక్ = సద్గుణములచే మనోహర యగుదానిని, హస్తేకృతి= పాణిగ్రహణమున - ఇది గతిసమాసము. వీర్యవంతుక్ = అస్ఖలిత బ్రహ్మచారిని, యోజనము = ఆలోచన, యోచన యనుట యవ్యుత్పన్నశబ్దము మంతులక్ = మంత్రులను, మంతనంబు=ఆలోచన, బ్రాహ్మణుని బ్రాహ్మణులచేతనే రప్పింపవలయు ననునాలోచన, మాన్య = గౌరవింపఁదగిన, అమాత్యులు= దేశములోని కార్యనిర్వాహకులు, పనిచెదక్ = పంపెదను, వెఱక్ = ఋశ్యశృంగునినలని భయమున, కుంది = దుఃఖించి, దీనులై = కలఁతఁబడిన మనస్సుగలవారై, నగ + ఆననములక్ = వంచు కొన్నముఖములతో, కఱకుక్ = కారిన్యమును, బంచు + ఉపమ = ఋశ్యశృంగునిఁ దెచ్చుటకు వేఱుపాయమును, వారివధూటులక్ = భోగము వారిని - స్త్రీలను, దానక్ = వేశ్యలనంపుటచేత, దోషము = (1) ఋశ్యశృంగునికి వేశ్యాసంబంధమను దోషము - ఋష్యశృంగునికి వేశ్యా సంబంధము లేకుండ రప్పించెద' మని భావము. (2) మనకు ఋషివిభండకుని శాపము (3) వఱ పనదోషము, ఒనరదు = కలుగదు, వారయోషితలు = వేశ్యలు, ఉపాయశబ్దభవము ఉపమ, "స్త్రీవశ్యాయోషితా రామా" అని త్రికాండశేషము. యోషిత్ - ఆపా - యోషితా.

తాత్పర్యము.

ఆయన నిచ్చటికి రప్పించి నీపుత్రికయైన శాంతను నాయనకిచ్చి వివాహముఁ గావింపుము- అనిన రా జామాటలు విని యస్ఖలిత బ్రహ్మచర్యమునుండిన మహావీర్యవంతుఁ డతని నెట్లు రప్పింపసాధ్యపడును.ఆయన కాముకుఁడా గాఁడు.స్త్రీలనెట్టివారో యెఱుఁగడు. విషయవిచారణమా లేదు ఆయనచేయఁదగిన యోగ్యకార్యమా యిందు లేదు. ఏ మని పిలిపింతును' అని యోజించి మంత్రుల రప్పించి వారితో నాలోచించి భృత్యపురోహితామాత్యులఁ బంపెదను, అనిన వారు భయపడి మొగములు వ్రేలవైచి, యయ్యా' యీఋష్యశృంగుఁడు విభాండకుండు తీవ్రకోపి కావున శాపమునకు భయపడెదము. ఋశ్యశృంగుఁ డిచ్చటికి వచ్చు

నుపాయము చెప్పెడము. వేశ్యలను బంపెదవేని వా రాయనను దోడుకొనివత్తు రు. వేశ్యలకుఁ బురుషులను వశపఱుచుకొనుటే వృత్తి గావున వారికి వృత్తిభం గము వృత్తభంగము లేదు. వీ రాయనతోఁ గ్రీడింపఁబోరు. కావున ఋశ్యశృం గునకు వేశ్యాసాంగత్య దోషములేదు. నీవు నీపుత్రిక నాతని కిచ్చి వివాహము చేయ సాధుభావముతోఁ బంపించినవాఁడవగుట నీపై మునియలుగఁడు. ఆయన వచ్చుటచే వాన కురియును. కావున మనోహరవేష లగు వారయోషలఁ బంపుము.

కం॥ పంచిన వారలు మునిఁ దో,డ్కొంచును రా నృపతి తనదు,కూఁతుఁ శాంతఁ బం
చిచ్చియనామణిఁ గా,వించును ఋణియ మతండు, వృష్టియుఁ గురియున్.
3-౭౦

వృష్టి = వర్షము, చంచలనయనా = కరములు మున్న నేత్రములుగల స్త్రీల యందు, మణిఁ = రత్నమున, శ్రేష్ఠురా లగు శాంతను, పరిణయము = వివా హము.

తా త్ప ర్య ము.

అని చెప్పఁగ రాజు వారకాంతలను బంపును. వారు పోయి ఋశ్యశృంగుని దోడితెత్తురు. అంగరా జాయనకుఁ దనకూఁతు శాంత నిచ్చి వివాహముచే యును. వర్షము కురియును

తే॥ అతనియా ర్త్విజ్యమున నీవు,క్రతువు నేయ, గాదవుదురునీకఁ దనయులు,విదితకీర్తు
లంచితబలుకంగ నే నాల,కించినాఁడ, నన్యథాత్వంబు గలదె యమ్మాన్యునకిని.
3-౭౧

ఇంతవఱకు సనత్కుమారుఁడు చెప్పినమాట లాయన చెప్పినట్లు చెప్పి యీకఁ దనమాటగా నాయనయభిప్రాయమును జెప్పుచున్నాఁడు.

ఆ ర్త్విజ్యము = ఋత్విజుఁడు చేయుకార్యము, ఋశ్యశృంగుని బురోహితు నిగా నంచుకొని యనిభావము. క్రతువు = పుత్రకామేష్టి, విదితకీర్తులు = ప్రఖ్యాతమైన కీర్తిగలవారు, ఆలకించినాఁడను = విన్నవాఁడను, ఆమాన్య = మహనీయుఁడగు సనత్కుమారుని, నుడికిఁ = మాటకు, అన్యథాత్వంబు= తప్పి పోవుట, అంతటిగొప్ప యోగిమాట తప్పదు కావున నట్లు నీవు జరుపుట మేలు. సనత్ + కుమారుఁడు = ఎల్లప్పుడు కుమారదశయందే యుండువాఁడు.

తా త్ప ర్య ము.

ఆఋశ్యశృంగుఁడు ఋత్విజుఁడై నీచే యజ్ఞము చేయించెనేని నీకుఁ గీర్తిమంతు లైన కొడుకులు గలుగుదురని సనత్కుమారుఁడు చెప్పఁగా నేను వింటిని. ఆమహా త్ముని మాట లసత్యము లగునా?

చం॥ అని వచియింప మేనఁ బుల॥కాంకురముల్ నన లెత్తఁ బల్కు వే
ఁడనఘచరిత్ర! యా సుమహి॥తాత్ము విభండకపుత్రు జన్మము
వనితలు వాని నెట్టినెఱి॥వంచనలం గొని తెచ్చి రాకథ
న్మనమున వేడ్క యయ్యెడు వి॥నంగ సవిస్తరవాక్యపద్ధతిన్. 3౨౨

మేనఁ = దేహమునందు, పుల॥క + అంకురముల్ = మొలకలవంటి గగుర్పాటులు, నన॥ లెత్తఁ = మొలకలెత్తఁగా, అనఘచరిత్ర = నిర్దోషమైన నడతకలవాఁడా, సుమంత్రుఁడా, సుమహి॥తాత్మ = మిక్కిలి పూజింపఁదగిన మనస్సుగల, వనితలు = వేశ్యాస్త్రీలు, నెఱి = కుటిలమైన, సవి॥స్తర = విరివితోఁ గూడిన, అర్థవిస్తారము, శబ్దవి॥స్తరము ఈరెంటితోఁ గూడిన, వాక్యపద్ధతి = మాటల క్రమముతో,

తా త్ప ర్య ము.

అని సుమంత్రుఁడు చెప్పఁగా దశరథుఁడు దేహమున గగుర్పాటు కలుగ విని యోయి సుమంత్రా! యంగొప్పప్రభావముగల ఋశ్యశృంగుని జన్మచరిత్రము, ఏవిధముగా స్త్రీలాయనను వంచించి తెచ్చిరో యాకథపూర్ణముగా వినఁ గోరిక కలిగెను. కావున నీ విప్పుడు సంగ్రహముగఁ జెప్పినదానిని వ్యాసముగాఁ జెప్పుమా యని యడిగెను.

౧౦ సర్గము. సుమంత్రుఁడు దశరథునకు ఋశ్యశృంగుచరిత్రఁ దెల్పుట

కం॥ అని యడిగినఁ బృథివీపతిఁ, గనఁగొని హితసచివవరుఁడు ♦ కౌతుకమతియై
యనియెఁ మంత్రియుతంబుగ, జనవర్యుఁడు మంత్రముండి॥సవిచారుండై. 3౨3

హితసచివవరుఁడు = మేలు చెప్పెడి మంత్రిశ్రేష్ఠుఁడు సుమంత్రుఁడు, కౌతుకమతి — కౌతుకముతోఁ గూడిన మతి = సంతోషముతోఁ గూడిన మనస్సు, మధ్యమపదలోపి కర్మధారయము, ఐ=కలవాఁడై, విశదతరఉ క్తి=మిక్కిలి స్పష్టములగు పలుకులతో, వృత్త్యనుప్రాసము. మంత్రియుతంబుగ = మంత్రులతోఁ గూడినవాఁడై.

తా త్ప ర్య ము.

అని రాజిట్లు తన్నడుగఁగా రాజు మేలుకోరు నామంత్రిశ్రేష్ఠుఁడు విశదముగాఁ జెప్పెద వినుమని యిట్లనియె.

తే॥ అతని నెట్టులుపిలిపింప ♦ నగును నాక,టంచు నెంచి యమాత్యులఁ॥కనియె నృపతి
యనఘులార!మత్పరమహి॥తార్థులార! యరుగఁ రేమీరు లోకహి॥తార్థముగను.

నృపతి = రోమపాదుఁడు; అమాత్యులకున్ = కార్యనిర్వాహకులగు మంత్రులకు, మత్ = నాయొక్క, పరమహిత = గొప్పమేలును; అర్థులార= కోరెడి

వారలార, లోకహితమగు సుభిక్షమే తనకుఁ బరమహితము, అరుగుఁడు + ఏ అరుగఁ రే. సు-వ్యా ప్రార్థనార్థక మధ్యమపురుషంబున నదాదు లనుప్రయుక్తంబు లగుచో ము డుజ్జులకు వు-రు లగఁ, క్రియ. 3౮.

తా త్ప ర్య ము.

ఋశ్యశృంగుని బిలిపింపుమని బ్రాహ్మణులుచెప్పఁగా రోమపాదుఁ డమాత్యులను బిలిపించి 'నామేలుకోరెడి యోమంత్రులారా! బ్రాహ్మణులు ఋశ్యశృంగుని బిలిపింపు మనుచున్నారు. నాకార్యములఁ జక్కఁజేయువారు, నామేలు కోరినవారిలో మీకంటె గొప్పవారు నిర్వంచనముగాఁ బనిచేయువారు లేరు. మీ రీలోకహితముకొఱకై నా కార్యము సమకూర్పుఁడు.

కం॥ హితమతు లగుమీరుఁ బురో,హితులును జతగూడి వేగ ♦ మేగి సుకృతధీ
రతి నతులితమతిచాతురి, నతనిం గొనిరం డమాత్యు,లారా! యనినన్. 3-౭౫

జతగూడి = ఒక్కటిగాఁజేరి, సుకృతిధీ = పుణ్యమునందలి తలంపున, రతిన్ = ఆశగలవానిని, అతులిత = అసమానమైన, మతిచాతురి = బుద్ధిచాతుర్యము కలవారిని, ఈ పద్యమున తకారమునకు వృత్త్యనుప్రాసము.

తా త్ప ర్య ము.

నాశ్రేయము గోరినమీరు పురోహితులతోఁగూడి శీఘ్రముగాఁ బోయి పుణ్యవంతమైన మనస్సుతో నించనలేక గౌరవముగ మీబుద్ధిచమత్కారమంతయుఁ జూపి యాయనను దోడుకొనిరండు.

కం॥ వారలు వెలవెలఁబోవుచు, భూరమణునిఁ గాంచి యనిరి ♦ 'భూనత! యతనిం
జేరఁగ జని మనియెదమే', క్రూరత శపియింపకున్నె' ♦ కుటిలతఁ దెలియన్. 3-౭౬

వెలవెల + పోవుచున్ = వెలవెలఁబోవుచు = భయముచేఁ దెల్లపోయినవారగుచు, భూరమణుని = రాజును, భూ = భూజనులచేత, 'మంచాఁ క్రోశంతి' యన్నట్లు లక్షణావృత్తి. నత = కొనియాడఁబడినవాఁడా, మనియెదమే = బ్రతికెదమా, కుటిలత = మా బుద్ధియొక్క వక్రత= మామోసబుద్ధి, ఉన్నే= ఉండునా?- ఉండునే - ఉన్నే, అవశ్యము శపించును.

వ్యా క ర ణ ము.

ఒకానొకచోఁ దద్ధర్మార్థకంబు లగు నుండు - చను - చేయు - కొను లు ప్రశ్నార్థకక్రియాపరికరంబు లగునపుడు వాని కడయచ్చులకు లోపంబు విభాషఁ నగు. అగుచోనుండు డకారంబునకు నకారం బగు.వ్యా. క్రియ.౨.'పురుషార్థంబునకు హానిపుట్టకయున్నే.' భార.విరా.౧.ఆ.

తా త్ప ర్య ము .

అని రోమపాదుఁడు వచింపఁగా భయముచేఁ దెల్లవాఱినమోములతోఁ రాజుం గని యిట్లనిరి. ఱేఁడా! తండ్రికొడుకుల నెడఁబాపవచ్చినార మని తెలియఁ గానే మమ్మతఁడు శపింపఁడా? మాయుద్దేశము తెలిసిన నతఁడు శపించుట సత్యము. కావున నతనికిఁ దెలియకుండ వంచనచేసియే పిలుచుకొని రావలెఁగు. దాని కేమి యుపాయము చెప్పెద రనెదరా వినుండు.

మత్తకోకిలము॥ ఆబుషీంద్రుఁడు పుట్టు వాదిగ ♦ నంబుజాయతనేత్ర ల
న్వారలెట్టిరొ యాలకింపఁడు ♦ పల్లనేటికిఁ జూచుటల్
వారముఖ్యలు ధారణీశ్వర! ♦ వంచనాపర లౌటచే
నేరుపుల్ పచరించి తేరఁగ ♦ నేర్తు రెంతెయుఁ దిన్నఁగన్. 3 ౨౭

ఋషి = ఋ గతౌ యను ధాతువువలనఁ బుట్టినది. గత్యర్థకము లన్నియు జ్ఞానార్థకములు, కావునఋషి = జ్ఞాని, ఋషి యనియుఁ గలదు. అది రుష హింసాయాం అనుధాతువు వలనఁ గలిగినది. ఇదు హింసార్థకము. ఇంద్రి యముల హింసించువాఁడు. జితేంద్రియుఁ డని యర్థము. ఋషిశబ్దభవము రిసి గాని రుసి గాదు. ప్రాకృతవ్యాకరణము. ఋషి,బుషీ యిని రూపా. బుషిశ్చాపి బుషీచస్యాత్ - ద్వి - కోశము. అంబుజ + ఆయత + నేత్రలు=తామర రేకులవలె నిడుపైన కన్నులుగలవారు, స్త్రీలు. ఎట్టిరో = ఎట్టివారో- ఎట్టు లుండుచారో, చూచుటల్, పల్ల నేటి కని యన్వయము. వారముఖ్యలు=జను లచే గౌరవింపఁబడు వేశ్యలు. "సాజనైః । సత్కృతా వారముఖ్యా స్యాత్" అని అమరము. వార స్త్రీ=వేశ్య - నామైకదేశే నామగ్రహణమ్మని యం దొకశబ్దము వార యనునది వారస్త్రీపర్యాయముగ గ్రహింపఁబడినది. భీమసేన యను శబ్ద ముసుండి భీమశబ్దము, సత్యభామశబ్దమునుండి భామ యనుశబ్దము వాసుదేన శబ్దమునుండి వాసుశబ్దము గ్రహించినట్లు పచరించి = ఉపయోగించి. ప్ర ప్రచా రించు. వి. పచరించు. తేరఁగ = తీసికొని రాఁ -ఋషి నని యధ్యాహారము. ఋశ్యశృంగుఁడు రూపా. ఋష్యశృంగుఁడు. ఇందు ఋత్రాసము. ఋకారము నకు శేషమునకుఁ బ్రాసము చెల్లును. 'ఆఋషిపుత్రుఁడు కట్టన । చీర' లని భారత ప్రయోగము.

తా త్ప ర్య ము.

ఆ ఋశ్యశృంగుఁడు జననము మొదలు స్త్రీ లి ట్లుండురని వినియు నెఱుఁ గఁడు. ఇఁకఁ జూడలే డని చెప్పనేల? కావున స్త్రీలే యాయనం బిలుచుకొని రాఁదగినవారు. అందుఁ గులకాంత లిట్టికార్యములకుఁ దగరు. కావున వారు పోరాదు. వారకాంతలే పోఁదగినవారు. వారు వంచనములకుఁ బుట్టినిం ట్లగు

టచే నెట్టి మగవారినైన వారు వశపఱుచుకొనఁ గలరు. కావున వారిని బంపి తిరిగి వారి నేర్పు చూపి యెట్లైనఁ దోడితేఁగలరు.

కం॥ కావున వారలఁ బంచుట, యేవిధమున నైన లెస్స ♦ యిది యు క్త మనఁ
భూవరుఁడు సమ్మతించిన, వే వారలు పంచి రపుడు ♦ వేశ్యామణులన్. 3 ౭౮

వే = త్వగ, యు క్తము = తగినది.

తా త్ప ర్య ము.

ఇత్యాది కారణములచే వారినే పంపుట మే లని మంత్రులు చెప్పఁగా రాజు సమ్మతించెను. అప్పుడు మంత్రులు వేశ్యలందు ముఖ్యులుగానఁ బడువారిని బిలిపించి యాకార్యమందు నియోగించిరి.

కం॥ ఆ రామలు మునియుండెడు, నా రామమునందుఁ దిరిగి ♦ యా రామరమా
కారంబుల నా మాయో, దారలు యత్నించి రతని ♦ దర్శించుమతిన్. 3౭౯

మాయోదారలు = ఎక్కువకపటముగలవారు, రామలు = స్త్రీలు - ఇచ్చట వేశ్యలు, ఆరామము = వనము - విశేషపదము సామాన్యవాచకముగా నుపయోగింపఁబడినది. లక్షణావృత్తిచేతనే యీయర్థము దీనికిఁ జెప్పనగును. సామాన్యపదమును విశేషవాచకముగా నుపయోగించునపుడు అభిధావృత్తి చాలును. పదము సామాన్యమైనను సందర్భముకొలఁది విశేషార్థక మగును. ఆశ్రమభూమి కావున నిట్లు చెప్పఁబడెను. ఆరామ + రమా + ఆకారంబుల్ = వనలక్ష్మి వేషము లతో, దర్శించుతమిన్ = చూచుకోరికతో, యత్నించిరి = జాగ్రత్తగాఁ గాచుకొనియుండిరి. శేషమకారములకు వృత్త్యనుప్రాసము. ఋశ్య శృంగాశ్రమము కౌశికీతీరస్థమైన క్షేత్రము. కౌశికీనది నిప్పుడు కూసి యందురు. ఈయాశ్రమము భాగల్పురజిల్లాలో సింఘేశ్వరమునం దున్నది.

తా త్ప ర్య ము.

మాయలయందు సమర్థలైన యాస్త్రీలు ఋశ్యశృంగునిఁ దోడితెచ్చుటకై యాయనయుండు ననంబునకుఁ బోయి యందు నతనిఁ జూచు నాసతో వనలక్ష్మీ దేవతలవలె సంచరించుచుండిరి.

తరలము. జనన మందిన దాదిగాఁ బుర♦సంభవంబు నెదేనియున్
జనపదోద్భవమైనఁ జూచిన♦జాడ లేదు, నెలంత ల
న్వినియు నేని నెఱుంగఁ, డుగ్రసు♦నిష్ఠుఁ డౌటఁ దపంబునన్
దనదునాశ్రమభూమి వీడఁడు ♦ దండ్రిఁ దన్పు సపర్యలన్. 33౦

వారలు ఋషికై కాచియుండు హేతువును జెప్పుచున్నాఁడు.

పురసంభవము = పట్టనమునఁ బుట్టినది - గుఱ్ఱము మొదలగునవి. జనపద + ఉద్భవము = పల్లెలయందుఁ బుట్టినది - కోడి మొదలైనది. జాడ = గుర్తు; నెలంతల్ = స్త్రీలను, వినయునేని యెఱుంగఁడు - ఇఁకఁ జూచుట యన నెట్టిది. ఇట్లుండఁ గారణమేమన —ఉగ్ర = భయంకరమగు, సునిష్ఠుఁడు = మంచిపట్టుదల గలవాఁడు, వీడఁడు = వదలఁడు, సంపర్యల్ = పూజలచేఁ, తనుపుఁ = సంతోషపఱుచును, ఆంఙ్గిసపర్య = పోపోవిష్ఠ ఈ కారణములచే నాశ్రమము నవలకుండినవాఁడు గావు. నీవస్తువునైనను జూచినవాఁడు కాఁడు. చూచుకోరికయు లేదు. కావు. గ్రంథములవలననైనను స్త్రీలక్షణ మెఱుఁగఁడు - బైటవెడలు ప్రస్తావమే లేకుండుటచే నాయన యెప్పుడైన బైట వచ్చునా యని దూరమునఁగాచి యుండవలసివచ్చెను.

తా త్ప ర్య ము.

ఆ ఋశ్యశృంగుఁడు పుట్టినది మొదలు నగరమునందుఁగాని పల్లెలందుఁగాని పుట్టిన యేవస్తువును గాంచినవాఁడు కాఁడు. స్త్రీ లెట్లుందురో వినియు నెఱుఁగఁడు. తీవ్రమైన నిష్ఠయం దుండువాఁడగుటచేఁ దపస్సునందును బ్రహ్మకాలంబునఁ దండ్రికి శుశ్రూషచేయుటయందును గాలము గడుపుచుండెను. కావున నాశ్రమము విడిచి యీరాజులు సలిసిన పరిచారి కాలముగాని యాయనకు లేకుండెను. ఇతిహాసపురాణాదులవలనను స్త్రీలస్వరూప మిట్టిదని యెఱిఁగిన వాఁడు కాఁడు. ఆశ్రమముకొన్నవాఁడు భోగి మనిన విభండకుఁడు శపించు నని భయముకావు. నాస్త్రీలు చాలదూరమందే కాలమునకై వేచియుండిరి.

కం॥ భూదేవకుమారునకుఁ దలోదరు లిటు వేచి యుండ, నొకదినసమునఁ
యాదృచ్ఛికముగ నాఁ, డాదృతిఁ జనుదెంచె వారి, యంతికమునకున్. 330

తలోదరులు = అఱచేతివంటి కడుపులుగలవారు, భూదేవకుమారునికి= బ్రాహ్మణపుత్రునకు - ఋశ్యశృంగునకు, వేచి = యెదురుచూచి, యాదృచ్ఛిక ముగ = దైవవశమున, అంతికమునకుఁ, = సమీపమునకు, ఆదృతిఁ = ఆదరణముచేత, ఎప్పుడుచూడని యట్టి యాకారములను గ్రొత్తగాఁ జూచుట వలన నాదరణము.

తా త్ప ర్య ము.

ఆబ్రాహ్మణకుమారునినిమిత్తమై యాస్త్రీ లా ప్రకారము కాచి యుండు సమయంబున దైవతంత్రమున నొకనాఁ డున్నట్టు లుండి వార లుండు స్థలమునకు సమీపప్రదేశమున కాయన వచ్చెను.

వేశ్యలు ఋశ్యశృంగుని వంచించి తోడితెచ్చుట.

కం॥ వచ్చెడిఋషిపుత్రునిఁ గని, మె చ్చగువేషములఁ బూని ♦ మెలఁతుకమిన్నల్
పొచ్చెంబు లేనిమధురిమ, సొచ్చెఁగ గానంబు నెఱపి ♦ చేగిరి డాయన్ 33౭

మెలఁతుక మిన్నల్ = అలరుమున గొప్పవారగు నావేశ్యలు - మణిశబ్దభనము మిన్న, మెచ్చగు వేషము = కొనియాడఁదగిన చిత్రాలంకారములన, పొచ్చెము = లోపము, మాధుర్యము = ధర్మము, సొగసుమిక్కిలి = వ్యాపించి యుండుట.

తాత్పర్యము.

ఇట్లు వచ్చు ఋషికుమారునిఁ జూచి యావేశ్యాస్త్రీలందఱు తగసులు చెనకికొని మిక్కిలి మనోహరమైన విధమునఁ గానముచేయుచు నాయన సమీపమునకుఁ బోయిరి.

కం॥ చని యిటు వినయంబున, వ్వనజేక్షణ లనిరి విప్ర♦వర! యొంటన్నై
మనుజులు మిట్టాడని యీ, వనముల నెవ్వఁడవి చెల♦వలసెఁ దిరుగన్? 33౮

వనజ + ఈక్షణలు = తామరిలవంటి కన్నులుగల యావేశ్యలు, మిట్టాడని = సంచరింపని, విప్రవర = బ్రాహ్మణశ్రేష్ఠుఁడా, ఋషులు స్థితత్వమును గుఱించి యుత్తరకాండమున వసిష్ఠ జన్మకథనఁబునఁ జూడుఁడు

తాత్పర్యము.

ఘటపోయి వినయముతో నో బ్రాహ్మణోత్తమా! మీరెవ్వరు - వనమున సంచారము లేని యీయడవులందు నొంటరిగా నేల సంచరించుచున్నారఁ?

చం॥ పలుకు మటంచు వేఁడఁగ విభాండకపుత్రుఁడు పూర్వ మట్టి ని
స్తులసుమనోహరాకృతులఁ ♦ దోయసహోక్షులఁ జూడ కుండుట
స్థలికితనంబుచేఁ గరఁగి ♦ నర్థిలిఁ బల్కు విభాండకాఖ్యుఁడౌ
నలఘుతపస్వి కొరసుఁడ ♦ నోదుము బేరను ఋశ్యశృంగుఁడన్. 33౯

నిస్తులిత = సాటిలేని, కలికితనంబుచేఁ = మనోజ్ఞచేత, 'కలికియొప్పదంబు కాంతయయ్యె' నిఘంటువు. అర్థిలిఁ = స్నేహభావముతో అలఘు = గొప్పవాఁడగు, కొరసుఁడను = కన్నకొడుకను - పూర్వము విభాండకుఁడు మహాభూతతటాక మను సరస్సున స్నానముచేయుచు నాకాశమునఁబోవు నూర్వశి యను నప్సరసను జూడఁగా సతనికి రేతస్సులను మాయెను. దానిని బ్రహ్మశాపవశమున నాఁడుమనుఁబోత్తెయుండిన యొక యప్సరస నీటితోడఁ ద్రావెను. దానివలన నది గర్భము ధరించి ఋశ్యశృంగునిఁ గనెను. అంతతో బ్రహ్మవాక్యప్రకారము దానికి శాపముక్తియు నయ్యెను. ఋశ్యము = మనుఁబోతు - దాని కొమ్మువంటి కొమ్ముగలవాఁడు గావున ఋశ్యశృంగుఁడు అని

పిలువఁబడుచుండెను. ఋశ్యము - రూపా - ఋష్యము. ఉరస్సుననుండి పుట్టిన వాఁడు ఔరసుఁడు.

తా త్ప ర్య ము.

మాకుఁ దెలియఁజెప్పుమా యని ప్రార్థింపఁగా నట్టి సుందరాకారములు, నంతటి విలాసములు, నంతటి వినయవిధేయతలు - నెన్నఁడును గూచినవాఁడు కాకుండుటను నంతటి మనోహరవాక్యములు విన్నవాఁడు కాకుండుటను నాయొప్పులకుప్పలనేర్పులకు మనస్సు కరిఁగినవాఁడై యిట్లనియె. ఋషిపుత్రులారా? నేఁ విభండకుఁడను ఋషీశ్వరుని కౌరసపుత్రుఁడను. నాపేరు ఋశ్యశృంగుఁడందురు.

ఉ. అల్లదె దాపునందున మ♦దాశ్రమభూమి రహించు, నయ్యెడ్ఁ
సల్లలితాంగులార! విధి♦సమ్మతిఁ గూర్చిన నాతిథేయ మం
చెల్లర వేఁడ నాశ్రమది♦దృష్ట లతాంగులు వోవ వారలం
బెల్లుగ నర్ఘ్యపాద్యములఁ ♦ బ్రేముడి సత్ఫలమూలపాళులన్. 33౫

దాపునందున = సమీపమందే, సల్లలితాంగులార = చది స్త్రీలకుఁ బురుషులకు సాధారణమైన పదము. ఆస్త్రీలు పురుషులనియే ఋశ్యశృంగుని తలంపు. ఆయన నోరి నసత్యము పొఱపాటునైనఁ రాదు. విధిసమ్మతిఁ = శాస్త్రీయసారముగ, నాతిథేయము = అతిథిపూజ, దిగృష్టఁ = గూడవలయు ననుకోరికతో, అర్ఘ్యము = పూజ - దాని కుపయోగించు నీళ్ళు అర్ఘ్యము పాద్యము - కాళ్లుకడుగుకొనుట కిచ్చునీళ్లు, పాళులఁ = సమూహములతో, ఎల్లుగఁ = అధికముగ - పై పద్యముతోఁ సన్వయము.

తా త్ప ర్య ము.

అదిగో నిచ్చటికి సమీపమందే నాయాశ్రమభూమి యున్నది. సుందరులారా! యచ్చటికి రండు. శాస్త్రవిధానముచొప్పున నర్ఘ్యము పాద్యము నాతిథేయము నిచ్చెదను, అని యాయనఁజు ప్రార్థింపఁగా, నాయన యాశ్రమముఁ జూచుకోరికచే వారందఱు నచ్చటికిఁ బోయిరి. ఋశ్యశృంగుఁడును విశేషించి వారి నర్ఘ్యపాద్యాదులచేతను మంచిఫలమూలములచేతను ప్రేమతో నాదరించెను.

ఉ॥ పూజలఁ దన్ప వారు ముని♦పుత్రకుతో భుజియింపు వేగ మో
రాజిత తేఁడ! స్వాదుఫల♦రాఁడు మదీయము, దానిఁ బ్రీతినీ
తేజు చిలంగు నంచు ననిఁ ♦ దెప్పునఁ గొంగిటఁ జేర్చి స్వాదుతా
యోజితమోదకావళుల ♦ నొప్పగుభక్ష్యము లెన్ని యే నిడన్. 33౬

మునిపుత్రకుతో నను పదము 'అని' యనుపదముతో నన్వయము. రాజత తేజ = ప్రకాశించు కాంతిగలవాఁడా! మదీయము = నాదియగు; స్వాదు = రుచిగల, రాజి = సమూహము, వేగ - విభండకుండు వచ్చిన శపించు నని భయముతో చెప్పినమాట యిది, తేజు = కాంతి, చెలంగుట=అతిశయించును, తెప్పునట=తటాలును, కొఁగిటఁజేర్చి=స్నేహభావముతో మిత్రులు మిత్రులు కౌఁగిలించినట్లు వ్యాజము - వశీకరణమునకు వాస్తవము. స్వాదుతా = రుచితో; యోఁతత = చేర్చుటను - కూడిన, మోహనకి + అస్త్రములకు = లక్ష్మీలీలా సమూహములను, భక్ష్యములను = వేయుతినుబండములను, సైంధ్యముతో నన్వయము.

తా త్ప ర్య ము.

ఇట్లు లాయన గౌరవింపఁగా వారును మునికుమారా! మాయొద్దనున్న తియ్యనిఫలములను భుఁజింపుము. దానివలన నీకుఁ దేజస్సతిశయించును, అని ప్రేమాతిశయముచేఁ గౌఁగిలించుకొని తొమ్ములు కొత్తుకొని తియ్యనిలడ్డువాలు మొదలైన భక్ష్యములు పెక్కురకములవి యియ్యఁగా.

కం॥ ననచరుల కలభ్యములై, ఘనపుచ్యము లైనవానిఁ గ్రక్కొని తిని యా
మునిఁ యవియుఁ ఫలములకా, మనమునఁ దలపోసి హాస్యమాణుం డయ్యెన్. 332

ననచరులకు = అడవులందే తిరుగుచుండువారికి, అలభ్యములు=దొరకనివి, ఫలములు + అ + కాక్ = ఫలములే యని, హాస్యమాణుఁడు = సంతోషించుచున్నవాఁడు.

తా త్ప ర్య ము.

అడవిఁ దిరుగువారికి దుర్లభములై మిగుల రుచిగలవానిని దీసికొని తిని యామునికుమారుఁడు డవియు నొకతెగఫలము లని యెంచి మిగుల సంతోషించుచున్నవాఁ డయ్యెను.

కం॥ రాజాస్యలు గురుసంయమి, రాజునకుఁ దెఱచి మౌనిరత్నమ మాకుం
బూజావసర మటంచును, వ్యాజం బిడి పాఱిపోయి ♦ రతిదూరముగన్. 333

రాజ + ఆస్యలు = చంద్రముఖులు - ఆవేశ్యలు, గురుసంయమి రాజునకున్= తండ్రియగు మునిశ్రేష్ఠునకు - విభండకునకు, వ్యాజము = నెపము.

తా త్ప ర్య ము.

ఇట్లు తిన్నగ నతనినిలలో వేసికొన్నవారై యీవారికాంతలు విభండకుండు వచ్చిన శపించు నని భయపడి బుషినందనా! మాకనుష్ఠానమునకు సమయమయ్యె; ఇఁక నిందు మేము నిలువరాదు. పోయెద మని చెప్పి చాల దవ్వుగఁ బాఱిపోయిరి.

కం॥ వారలుపోయినపదపడి, యాబుుపిపుత్రుండు వారిచూకారింబుల్
సారెకుఁ దలపోయుచుఁ జిం,తారతి నస్వస్థమతి వనంబునఁ దిరిగెన్. 33

పనపడి = పిమ్మట, అస్వస్థమతి = నెమ్మదిలేని మనస్సుతో,

నాలపాదంబున బిందుయతి. పూర్ణబిందుపూర్వక తకారమునకు నా న్గ పంచనూకుర మగు నకారమునకు యతి.

తా త్పర్య ము.

వారు వెడలిపోయిన పిమ్మట బుుశ్యశృంగుఁడు వారిచూపములు, వా చ్చిన యాహారములు తలపోసి తలపోసి చింతాకులుఁడై మనస్సు స్వస్థముగా లేక విచారముతో వనమందుఁ దిరుగుచుండెను.

కం॥ అవనిసురసుతుఁడు తొలుతటఁ,దివనంబునఁ గనిన నెలకుఁ దెప్పునఁ జని తా
సవరుగఁ గనఁగొనియెను రో,నవలాలను మనుజనాథు నవలాలితలన్. 34

నెలకు = నెలపునకు - చోటికి, నవలాలసలన్ = తనయందు నూతనముగ సభిలాష కలవారిని, రోనవలాలను = వెలయాండ్రను, "వెల జట్ట విలువ రో" యని నిఘంటువు. రో-రోయి-వెల యని యర్థము. నవలాలు - ఇది దేశ్యపదము కావున నచ దేశ్యపదే యను సూత్రముప్రకారము హ్రస్వాంతము కాలేదు. నెల-స్థానమనుటకు.

కం॥ అని పలుకు కలశభవముఖ, మునిజనముల ప్రశ్న వాక్యములు విని భూభి
త్పుత్రుఁడు తత్త్రివిధము నొ,క్కనెలను గమిగొనఁజేయుసిరిఁ గనఁజాలమికిన్.

—పాంపు - ౧౮.

పూర్ణముగఁ బరిపక్వమయి తొడిమెయూహమాత్రము మిగిలి కారణాం తరముల జన్మించిన శుకాదులకుఁ దప్పఁ దక్కిన యండజమునకుఁ గామము దుర్ని వారము - అజయ్యము కావున గృహస్థుఁడుగానుండి సంసారసుఖదుఃఖము లనుభవించి రోసి నిజమై స్థిరమైన నైరాగ్యముగలవానికి మరల స్త్రీలవలన భయములేదు, గాని బ్రహ్మచారిగాని యంకపసన్యస్తుఁడైన గృహస్థుఁడు గాని తత్కాలజనితనైరాగ్యావేశమున సన్న్యసియయ్యెనేని వాఁ డడవులయందొ టిగా నున్నను నేవేళయందో యేసందర్భమందో వాని కన్నులలో వానిమనస్సో వానిని గామునకు నప్పగించును. అప్పు డుభయభ్రష్టుఁ డగును. కావుననే దీర్ఘబ్రహ్మచర్యము - వానప్రస్థము - సన్న్యాసమీకాలమున నిషిద్ధములని స్మృ తులు ఘోషించుచున్నవి. ఇంట గెలిచి రచ్చగెలువవలయు ననుసామెత యీ విషయమునఁ బూర్ణముగ ననువయించుచున్నది. మనస్సు పరిపక్వముగాక స్త్రీ పురుషభేదజ్ఞానము నశింపక యద్వైతానుసంధానంబు చేయువాఁ డెవ్వఁడైన భ్రష్టుఁడే.

తాత్పర్యము.

ఆ బ్రాహ్మణకుమారుడు ముందుదినము తానాస్త్రీలను జూచిన స్థలమునకుఁ గ్వరగాఁ బోయి యాక్రొత్తసౌందర్యముగల వెలయాండ్రను జూచెను.

ఉ॥ పూర్వదినంబుదొప్పున నపూర్వవిలాసగతిం జరించు చా
పర్వసుధాకరాస్యలు దపస్వివరా! యిఁకఁ బోదుమయ్య! మా
యుర్వికి నీవు వచ్చెదె? సుభోగ్యతిఁ గూర్చెద, మన్న వేఱుపా
టోర్వఁగ లేమి నెక్కొనియె, నన్తలు మండిక తత్ప్రి యొయ్యుచున్. ౩౪౧

పర్వసుధాకర = పున్నమచంద్రునివంటి, అస్యలు = ముఖములుగల యాస్త్రీలు, అపూర్వ = క్రొత్తదియగు, విలాసగతిఁ = శృంగారచేష్టను, సుఖ + ఉన్నతిఁ = సౌఖ్యముయొక్క యతిశయమున - ఇక్కడ నీకుఁగలుగు సౌఖ్యము కంటెను, మేము నీకుఁ గలిగించు సౌఖ్యముఁ బొగడ నెక్కొనసౌఖ్య మని భావము. తావుఁ నీవును నిమ్మని ప్రార్థ, వేఱుపాటు = విడిచియుండుట, ఉత్తలము = తండ్రినివదలెడుమగదాయ దుఃఖము, పాయుచున్ = నడలుచు,

తపస్వినరా - యనుటచే నంతఃకరణములు విలాసవతులు యువతులు గట్టిగాఁ గౌఁగిలించిన సుఖలసముగాని యాస్త్రీక్షేత్రస్థుఁడని భావము.

తాత్పర్యము.

ఆసుందరులు ముందుదినమునలెనే క్రొత్తక్రొత్తవిలాసములు శృంగారచేష్టలు చేసి యాయినమనస్సు మెత్తఁబడిన పిదప మెల్లఁగా "యోమునీంద్రా! మాకు సెల విచ్చెదవా? మాయాశ్రమములకు మేము పోయెదము-నీవును మాతోడ వచ్చెద వేని నీకు సర్వసుఖములు కలిగింతుము" అనిన ఋశ్యశృంగుఁడును వారిని విడిచియుండఁజాలక తండ్రిని వదలి వారివెంటఁ బోయెను.

ఉ॥ ఇట్టులు దోడుకొం చరిగి, యిందుముఖుల్ నగరోపసీమ నా
నెట్టకసీల నిల్పి ధరణీవిభునొద్దకు వార్త బంప, ధా
త్రీ ట్టరుదెంచి బ్రాహ్మణసమేతముగా నతియించి కార్యముం
బట్టుగఁ దెల్పి తోడ్కొనుచు, వచ్చె నిజాశ్రమసీమలోనికిన్. ౩౪౨

తోడికొంచరిగి = నావ నెక్కి గంగాప్రవాహమార్గమునఁ దమనగరమునకుఁ దోడుకొని పోయినట్లు మహాభారతమున నరణ్యపర్వమున జెప్పఁబడినది. నడి త్రోవనుండి తిరిగిపోవుటఁ గలను పడకుండునట్లును, శీఘ్రముగఁ బోవుటకును, విభండకుని నేమఱించుటకు నీయుపాయము పన్నఁబడినది.

నగర + ఉపసీమఁ = పట్టనపుఁజెల్లయందు, నెట్టకసీలఁ = సదాచారమే స్వభావముగాఁగల యాఋషిని, ధాత్రీ + ఈట్టు = భూమికినీశుఁడు-రాజు;

స్మమేతముగా = కూడినట్లుగా, నతియించి = స్తోత్రముచేసి - అర్ఘ్యపాద్యాలిచ్చి నమస్కరించి మహాత్మా! నీవు మహానుభావుఁడవు నాకును దేశప్రజలకు యనివార్యమైన దుర్దశ లభించె-దానిని జక్కఁబఱుప నీవుతప్ప మఱి యెవ్వఁడులేఁ డని స్తుతించి, నిజ=తన; ఆలయసీమలోనికిఁ = ఇంటిలోనికి.

మూఁడనపాదంబున ప్రాదియతి.

నిష్ఠాశీల భవము నెట్టకసీల - దీనికి రెండులింగములందు నొకరూపమే.

కం॥ పట్టినచలమున నీగతి, మట్టముగా నేఁ బిలుకుమార్చి కదలిరా
నెట్టకసీలలు మదిలోఁ, బుట్టిన హర్షమునఁ దమ తపోవనమునకున్.

—జై.భా.ఆ.౬

ఆముక్తమాల్యద ౬ ఆ- చూడు.

తాత్పర్యము.

ఆ ప్రకారము వారికాంతలు నిష్ఠాశీలుఁడైన మునికాంతునిఁ దమవెంటఁ దోడుకొనిపోయి రోమపాదుని నగరము సమీపమున నిల్చి రాజునకుఁ దమరాక యెఱుఁగఁ బంపఁగా నా రోమపాదుఁడును బ్రాహ్మణసమూహములతో నెదురుగా వచ్చి వారిని మెచ్చుకొని కార్యక్రమము ఋశ్యశృంగునకుఁ దెలిపి తన నగళ్ళకుఁ బిలుచుకొని పోయెను.

ఉ॥ ఏ మనువాఁడ నోదశరథేశ్వర! యాతఁడు రోమపాదభూ
మీసుహిలేశురాష్ట్రమున, మేఱఁ బదం బిడినంతమాత్రనే
వ్యోమతలంబు నిండ మెఱుపుల్ మొగులు ల్గలయంగఁ బ్రాకి ధా
రామహితోగ్రవృష్టి జల, రాసులఁ జేసె నదీతటాకముల్. ౩౪౩

భూమీ + మహిలా + ఈశుఁడు = భూమి యనెడు స్త్రీకి నధిపతి - రాజు; మేఱఁ = ఎల్లయందు, వ్యోమతలము = ఆకాశప్రదేశము, మొగులుల్=మేఘములు; ఏకవచ. మొగులు - మొగిలు-మొయిలు - ఈరూపముల కాధారము మృగ్యము. కలయంగఁ = అంతటను; ధారా = వర్షధారలచే, మహిత=గొప్పదియు; ఉగ్ర = భయంకరమయినదియు, వృష్టిఁ = వానచేత; జలరాసులఁ = సముద్రములుగా; రాష్ట్రమునమేర = రాష్ట్రముయొక్క యెల్ల; తెఱఁగున షష్ఠి సప్తమీతత్పురుషంబుల నవర్ణకంబు విభాష నగు. —సులభ వ్యా. సమాసపరిచ్ఛేదము.

ప్రశ్న - వేశ్యల స్పృశించుటచేతను, వారలిచ్చిన భక్ష్యముల భుజించుటచేతను ఋషికిఁ దపోహాని కలిగియుండ నతఁడు పొలిమేరలో నడుగుపెట్టినంత మాత్రమున వర్ణించె ననుట యెట్లు యుక్తము?

ప్రత్యు.— స్త్రీలను జ్ఞానమే యాయనకు లేనప్పుడు వారస్త్రీలనుజ్ఞానమెట్లు కలుగఁగలదు? కావున మనశ్చాంచల్యమునకుఁ గారణము లేదు. రాగయుక్తమైన మనస్సుతోఁగూడని యింద్రియవ్యాపారము ఫలకారి కాఁజాలదు. హనుమంతుఁడే సాక్షి. కావునఁ దపోహానియు లేదు. వేశ్యలచేతిభక్ష్యములఁ దినుటచేఁ గొంతపాపము గలిగినను దపోమాహాత్మ్యముచే మాధ్యాహ్నికసంధ్యచే నదియు దగ్ధమయ్యే నని సమాధానము.

ప్రశ్న.— నిర్మలబ్రహ్మచర్యమందుండి పెక్కుశాస్త్రములఁ జదివినవాఁడు తత్త్వజ్ఞుఁడు కాకమానఁడు సకలాంశములు శాస్త్రముల నున్నవేకదా! స్త్రీ లిట్టివారనియు వారితోఁ జేరిక బ్రహ్మచారికిఁ బాపమనియు శాస్త్రమున నితఁ డెఱిఁగియుండఁడా? మఱియు నడవిలోని బోయలమున్నగువారినిఁ జూచియుండఁడాఁ? ఇట్లు కాక యిఁక డేమియుఁ దెలియని యజ్ఞుఁ డయ్యెనేని యనుగ్రహసామర్థ్యమెట్లుండును? కావున నితఁడు సర్వము తెలిసినవాఁడే. అకృత్యకరణముచే నితనికిఁ దపోహానియు సంభవించినదే యిట్లుండఁ బరస్పరవిరోధమున కెట్లు పరిహారము?

ప్రత్యు.— బ్రహ్మవేత్త దేనిని జూచినను బ్రహ్మ మని యెంచుచుఁ గదనగుణముగ వర్తిల్లుఁగ. కాన నితఁడు చేయుకార్యములన్నియు బుజబుద్ధితోడనే చేయునుగాని విషయాభిలాష యెంతమాత్రము నట్టివానికుండదు కాదు-కాదు. బుజబుద్ధికిఁ బాపప్రస్తావనయే యసంభావితము. అట్లుండఁ దపోహాని యెట్లు? అటుగాక మఱి యేమనఁ దపోభిన్నసంధ్యయే యగును. ఎంతటి బ్రహ్మవేత్తకును బ్రార్థ్ధమపరిత్యాజ్యముగదా! వీరలఁ జూచినంమాత్రమునఁ జేసినట్టి కర్మ నితఁడు తనప్రారబ్ధబలమున వీరిమూలమునఁ దనకు రాజస్త్రీసంబంధము రానున్న దని తలఁచెఁగ. కావునఁ దదనగుణముగ వారికి భయజనకుఁడుగాక చరియించెను. కాఁబట్టియేకదా యగ్నిహోత్రంబు యోగఫలమునఁ జేసి సర్వమును సాక్షాత్కరించి, యిది కుమారుఁడయియుఁ జేయొప్పుకొన్నదే- అతనికిఁ బ్రారబ్ధ మపరిత్యాజ్యము-రాజును వేశ్యలును నిమిత్తమాత్రము-అని యెంచి రాజునకును వేశ్యలకును శాపమియ్యకుండెను. కావున నిం దేమియుఁ బరస్పరవిరోధములేదు. ఈ వృత్తాంతముచేత రెండంశములు గ్రహింపఁదగును.1. బ్రహ్మవేత్త సర్వమును బ్రహ్మముగాఁ దలఁచును గావున నతని నేదోషము సంటదు.2. అట్టివానికి దానముచేయవలయు నని యెంచినతోడనే యిచ్చినంతఫలము కలుగును. పుత్రుఁడు కనంబడనపుడు విభండకుఁడు వెదకుచు దొరకకుండుటచే మిక్కిలి కోపింపఁగాఁ ద్రోవనొకచోట ఋశ్యశృంగునివృత్తాంత మెఱిఁగి సంతోషముతో నాశ్రమమునకు మఱలిపోయె నని కొందఱు పలికెదరు. విభండకుఁడు తనపుత్రునిచర్యను బూర్వ

ముచెప్పిన ట్లెఱిఁగియుండవలయును, అని నీరును జెప్పవలయును. లేనిచో నతనికి వచ్చిన కోప మెట్లు శమించెను? రాజు చేయించినవన్నియు నకార్యములే కావా? కావున విభండకుఁడు వెదకికనఁగ వెదకకున్నను అతఁడును అతనిపుత్రుఁడును దత్త్వజ్ఞులుకాన దోషలేశము లే దనియే సమాధానము చెప్పవలయును. అని తిలకవ్యాఖ్యాత వ్రాసెను.

పై పూర్వపక్షసిద్ధాంతవాదములవెంటను నాక్షేపముల కెడ మిచ్చునవి పెక్కులు గలవు. స్త్రీ లని-వీరివలనఁ దనకు ఋతీయస్త్రీసాంగత్యము కలుగఁగల దని-తెలిసి వారిని ఋశ్యశృంగుఁడు కౌఁగిలించియుండెనేని యాయనకు స్త్రీలెట్టివారో తెలియ దని వ్రాసినవాల్మీకిను లసత్యవచను లేకదా? వనములందు బోయస్త్రీలను జూచె ననియే తలంతము. అడవిలోనిమృగములలో వా రొకవిధమృగము లని తలంచియుండునే కాని వారు స్త్రీ లని,భోగ్య లని యఱఁ డే మెఱుఁగును? శిశువు లెంతో యతఁడు నంతే. "ఋశ్యశృంగుం డను కుమారుండు జన్మించి తండ్రిని దదాశ్రమంబునఁగాని యొండుచో నెఱుంగక ఘోరతపంబు చేయుచున్నంత" నని భారతంబున నంపటచే బోయస్త్రీలనైన నతఁడు చూచె నఁట నిరాకరము. వీనిమూలమునఁ బ్రార్థబలముచే ఋతీయస్త్రీ తనకు భార్య గాఁగల దని యెఱిఁగియుండెనేని వారలఁ గౌఁగిలింపనలయునా? ఊరక వారి వెంట బోయినఁ జాలదా? సర్వత్ర బ్రహ్మసాక్షాత్కారము స్థిరపడియుండి వేశ్యలను బ్రహ్మ మని కౌఁగిలించెనేని శాంత నేమని కౌఁగిలించెను? ఏమని బిడ్డలను బుట్టించెను? ఇట్టివి మఱికొన్ని సందేహములు కలుగుచున్నవి. కావున నదివిడిచి మాకుఁ దోచిన సమాధానము చెప్పెదము. వారస్త్రీలచేతి లడ్డుంటలు తినుటచే ఋశ్యశృంగునకుఁ దపోహాని యగునేని వాతాపిని దినిన యగస్త్యునిగతి యేమి? మావటివానియుచ్ఛిష్టమగు గుగ్గిళ్లు తినిన యుష్టిశ్రాహ్మణునిగతి యేమి? కుక్కమాంసవిషయమున విశ్వామిత్రుఁ డేమి చెప్పెను? ఇట్టి యల్పదోషములన్నియు మాధ్యాహ్నిక సంధ్యావందనమందలి 'ఆపఃపునంతు' మంత్రముచేతనే శ్రద్ధాభక్తులతో సంధ్యవార్చువానికిఁ బరిహారమగుచున్నవి. ఇఁక స్పర్శదోష మందమా, నారియందలి కశ్మలము బలీయమా? అయనతపస్సు బలీయమా? సముద్రములోఁ గొఱివి యద్దిన సముద్రము వెచ్చఁబడునా? కొఱివి చల్లారునా? నిప్పును చెద లఁటునా? అట్టులే యాయన తేజస్సుచే వారును శుద్ధపడియుందురు గాని వారి కశ్మలముచే నాయన చెడలేదు. నీటిని తపింపఁజేసిన దానియందు వేఁడిమి యెట్లుపుట్టునో యట్లే తపస్సుచే దేహమున నొకశక్తి (సూదంటు రాయియందలివంటిది) యుత్పన్నించును. దీనివలన దీర్ఘాయురారోగ్యాది శుభలక్షణము లనేకములు గలుగును. ఈ శక్తిచేత నెట్టియసాధ్య కార్యమైన సుసాధ్యమగును. వేఁడినీటిపాత్ర దగులునట్లు చల్లనీటిపాత్రనుంచిన నెట్లు లా

వేడిమి చన్నీళ్ళికుఁ బోయి చెండును సమానము లగునో యట్లే యాశక్తి గలవారు శక్తిలేనివారిని సమాపించినను దాఁకినను వీరిశక్తి వారికిఁ బోవును. సదాచారనిష్ఠులగు బ్రాహ్మణులు చండాలాదులఁ దాఁకకుండుట కిదియే కారణము. చండాలాదుల నన నేల? మ్లేచ్ఛులవారిని దల్లిదోషులనైనను దాఁకరు. కష్టార్జితమైన యీ శక్తిని బోఁగొట్టుకొన నెవఁడు వివేకి యంగీకరించును? లక్షోపాయలు కలిగి యింకను సంపాదించుకొనుశక్తి గలవానికిఁ బదిహేపాయలు పోయిన వ్యసనములేదట్లు సిద్ధాశ్రితశక్తిగలవానికిఁ గొంచెము నష్టమైనను వ్యసనము లేదు. మణుల రాశి పోయినవాఁడు గొంచెముగాఁ గలవాఁడు ఆ కొంచెము పోఁగొట్టుకొనిన భస్ముఁడగునా. ఈ కథ కాసక్రోధములచేతను నష్ట మగును. విశ్వామిత్రుఁడిట్లు నష్టపడినవాఁడో లేదో వసిష్ఠుఁడు సహింపక నీతి రావణుని భస్మము చేయలేదు.

తా త్ప ర్యము.

ఓ శతానందమహారాజా! ఋశ్యశృంగుని మహిమ నే నేమని చెప్పుదును? ఆయన రోమపాదునిరాష్ట్రమందుఁ గాలుంచెనో లేదో వెంటనే యాకాశమున మబ్బులు గ్రమ్మి ధారావాహముగ వర్షము కురిసి చెఱువులు నదులు సముద్రముల వలెఁ బొరలిపొరలిపోవునట్లు చేసెను.

ఉ॥ అంతట రోమపాదుఁడు ధరాధిపుఁ డగ్రహ మూనకయుండ నిచ్చె నా
శాంతయశోవిశోభితసమస్తగుణుఁడు నిశాంతమే
ధాంతసుహృత్సమూహుఁడు నిరంకుశనోన్నతశాంతసూ
శాంతను గాంచగా నిలుచు నండసమండిత వీరవాహినిన్. 3౪౪

అతఁడు = ఋశ్యశృంగుఁడు, అగ్రహము = వేశ్యలచే మోసపుచ్చి తనిన్నారికిఁ దెప్పించెనని రాజున్నఁ గోపము, ఊనక = చెండక, (వ) అతఁడు= విభాండకుఁడు, అగ్రహమూనకయుండఁ = పుత్రునికిఁ దన కూతునిచ్చి మనశ్శాంతి కలిగించి తన్మూలమున దండ్రికి రాఁబోవు గోపము గలుగకుండుటకు, ఇట్లు చేయఁబట్టియే కదా విభాండకుఁడు రాజుపైఁ గోపింపఁడయ్యెనని సమాధానము చెప్పనలసియున్నది. ధారణమం దీసమాధానమే చెప్పఁబడినది. విభాండకునికి ఋశ్యశృంగునికి నిట్లు కోపశాంతి చేయనచ్చు నని యెంచియేకదా వేశ్యలమూల మున ఋశ్యశృంగుని రప్పింపు మని యాలోచనను మంత్రులు రోమపాదునకుఁ జెప్పిరి. అట్లు మంత్రులును రాజును నీవిషయము ముందే యాలోచింపనియెడలఁ గోపోపశాంతికి మార్గ మేది యని యెంచిరి. (చూ 3౧౯ పు.) కోపమువచ్చినఁగదా యనునాలోచన ముందు కలుగనే లేనని ప్రాజ్ఞులగు మంత్రులు రాజుతోఁ జెప్పవలను పడునా? కోపముచే ఋషీశ్వరుఁడు తమ్ము శపించునని మంత్రులు భయపడిరిగదా

(3౨౬ప). కావున నిదియే సమాధానము. ఆశా + అంత=దిక్కులలోనవఱకు వ్యాపించిన; యశః + విశోభిత = గుణరూపములనలనఁ గలిగిన కీర్తిచే బ్రకాశింపఁ జేయఁబడినదియు, సమస్తసుశీలమణీ = అనేకములైన మంచిస్వభావము లను రత్నములకు, నిశాంత = గృహమైన దానిని, ఏకాంత = అతిశయమైన, "తీవైర్ కాంతనితాంతాని గాఢబాఢదృఢానిచ" అమరము. సురూపకాంత = మంచి యాకారముచే మనోహరియగు దానిని, నిజకాంత = సభార్యయొక్కి, మనః + జలరుట్ = మన స్సను తామరపుష్పమునకు, (జలరుట్ = నీటియందు మొలచు నది), నిశా + అంతము = వేకువకాల మయిన దానిని, వేకువకాలము తామర పువ్వును వికసింపఁజేయునట్లు తనమె తనభర్తృమనస్సును సంతోషపఱుచునది యని భావము. సద్విధి = శాస్త్రమునఁ జెప్పియున్న మంచి క్రమముతో, బ్రాహ్మ వివాహమునఁ గాంతగా నిచ్చె ననియన్వయము. చెఁ ఏ ప్రకరమున ప్రదియతి.

తాత్పర్యము.

అట్లు వర్షము కడియఁగా సంతోషించి తాను మోసగించి యొండ్రిగొడుకుల నెడఁబాపనని తెన్నెఱిగి వారుకోపింపకుఁ బుట్టిల్లు గుణవతియని సౌందర్యవతి యని దిక్కులందుఁ బ్రసిద్ధిగాంచినదియు సదాచారసంపన్నయు మిక్కిలియందగత్తెయు తనభర్తను రంజింపఁజేయు నేర్పుగలదియు నగు తనకూఁతురు శాంతను ఋశ్యశృంగున కిచ్చి వివాహముఁ గావించెను.

తే॥ ఋశ్యశృంగుఁడు కాఁ తాసమేతుఁడగుచు, సోమగారింటనుఁ జెసలమ్మనమమరి మొగిని దండవయాశ్రమంబు గ్రహించి, శిష్టవృత్తియు వెలయని శ్చింతమతిని. 3౪౫

కాఁ తాసమేతుఁడు = భార్యతోఁగూడినవాఁడు, మొగిని = బ్రహ్మచర్యము గాపాడుటయే క్రియముగ, దండవయాశ్రమమును = గార్హస్థ్యమున, గ్రహించి = పొంది, శిష్టవృత్తి + అ = ఈయాశ్రమమున కనుకూల మగు గొప్పవారి నడతయే, నిశ్చింతమతి = బ్రహ్మచర్యము విడిలితి మన్న చింతలేని మనస్సుతో. ఏకపత్నీవ్రతము బ్రహ్మచర్యము వంటి దని భావము, సమ్మానము = గౌరవము, ముముక్షువునకు స్వవర్ణధర్మము స్వాశ్రమధర్మము చక్కఁగా నడుపుట ప్రధానము. ఫలమునం దన్నియు సమానములు.

తాత్పర్యము.

ఋశ్యశృంగుఁడును భార్యయగు శాంతతోఁగూడి సగౌరవముగ మామగారాదరింప నాయనయింటనే గృహస్థధర్మ మవలంబించి సద్వృత్తితో నేవిచా ములేక యుండెను.

౧౧-వ సర్గము.

మ॥ ధరణీనాథ! సనత్కుమారమని నృ♦త్తాంగంబుఁ బూర్వోక్త మా
దరబుద్ధిఁ వినిపించి మానులకుఁ దా♦నం బొక్కఁ జన్నించెడిఁ
వరధర్మజ్ఞుఁడు సత్యసంధుఁ డిల నిఃశ్వాకున్వయశ్రీసా
గరరాకామృతరోచియై దశరథా♦ఖ్యశ్లాఘవాధీశుఁడున్. ౬౪

ఇట్లు సుమంత్రుఁడు దశరథుని ప్రశ్నకు సమాధానముగ జెప్పి యీ కథా శేషమును బూర్తిగాఁ జెప్పుచున్నాఁడు పూర్వ + ఉక్తము = ముందు చెప్పఁబడిన, అనిరబుద్ధి = అనిరమిశ్రుతోఁగూడిన బుద్ధితో, తద్ + యుక్త = తద్ధక్త = ఇందు 'యు' సముచ్చయార్థకము-ఇట్లనైకిల్పికముగ లోఁ బడుటయుఁ గలదు, ఉదా. మఱియుఁ = మఱి, ఉఁ డియుఁ = ఉండి - ఇత్యాదులు - ప్రయోగములు గలవు సత్యసంధుఁ డనఁదగి ప్రశ్నింపఁ గలవాఁడనఁ బ్రతిజ్ఞ తప్పనివాఁడు, ఇక్ష్వాకు + అన్వయ = ఇక్ష్వాకురాజవంశ, శ్రీరసాగర = పాలసముద్రమునకు, రాకా + అమృతరోచి = నిండుపున్నమనాఁటి చంద్రుఁడు, అమృతరోచి = అమృతమైనకిరణములుగలవాఁడు, సూనృతాలంకారము, క్ష్మాధవ + అధీశుఁడుఁ = రాజాధిరాజు, ఇల జన్నించెఁ ఇని యన్వయము.

తాత్పర్యము.

రాజా! మీఁడఁ జెప్పినప్రకారము సనత్కుమారుఁడు మునీంద్రులకు ఋశ్యశృంగచరిత్ర తెలిపి మఱి యిట్లనియె. ఇక్ష్వాకువంశమందుఁ బాలసముద్రమునఁ జంద్రునివలె ధర్మమే తెలిపినవాఁడును సత్యోత్తుఁడుగ నగు దశరథుండను రాజు జన్నించును.

తే॥ ఆతనికి నంగరాజుతో ♦ సఖికిమైత్రి, సంఘటిం, నాతనికిఁ బుత్ర ♦ శాంతయనఁగ
సమలగుణశీల తనజాత ♦ యంగపతికి, నొసఁగుఁ బుత్రుండు లేనంచు బుత్రుఁ డిట్లు. ౬౫౭

ఆతనికి = దశరథునకు, అంగరాజుతో = రోమపాదునితో, మైత్రి = చెలిమి, సంఘటిలుఁ = కలుగును; ఎట్లనఁగా, ఆతనికిఁ = ఆదశరథునకు, అమల = శుద్ధురాలయిన, తనజాత = కూఁతురు, అంగపతికిఁ = అంగరాజునకు, అంగదేశరాజధాని చంపానగరము.

"Champa is believed to have been near the modern town of Bhagalpur" From Monghir, Heuen Thasang travelled eastwards for 300 lis, or 50 miles to Chen-po or Champa which is an old name of the District of Bhagalpur."—Cun - Geo. An. India p. 447.

తా త్ప ర్య ము.

ఆ దశరథునకు శాంత యనియెడు నొకకన్య జనించును. అయనకు నంగ రాజు కుమారుడైన రోమపాదునకు స్నేహము సంఘటిల్లును. ఆకారణమున దశరథుఁడు తనకూఁతురు శాంతను రోమపాదునకు దత్తుగా నిచ్చును.

కం. ప్రథితు లగుచిత్రరథదశ,రథులకు నిండారుమైత్రి ♦ రాజిల్లెడు ని
ర్మథితారి దశరథుఁడు హృ,ద్వ్యథచేఁ గన నేగి రోమ♦పాదుం బలుకున్. ౩౮౫

ప్రథితులు = ప్రసిద్ధిచెందినవారు, చిత్రరథుఁ డని రోమపాదుని నామాంత రము, నిండారుమైత్రి = సంపూర్ణస్నేహము - బిడ్డలులేని రోమపాదుఁనకు దశ రథుఁడు తనకూఁతు శాంతను దత్తుగా నిచ్చుటచే నిరువురకు స్నేహము వృద్ధి యయ్యెను, నిర్మథిత + అరి = చంపఁబడిన శత్రువులుగలవాఁడు, హృత్ + వ్యథచేఁ = కొడుకులేఁ డను మనస్సునందలి బాధచేత, శాంత త్రిల్చిచెప్పు తెలి యదు.

తా త్ప ర్య ము.

చిత్ర థుఁ డనఁబేరు గల రోమపాదునకు దశరథునకు స్నేహము కుదురఁగా దశరథుఁడు బిడ్డలులేనివాఁడై విచారగ్రస్తుఁడై రోమపాదునిఁ జూడఁ బోయి యిట్లు చెప్పను.

ఉ॥ సంతతి లేనివాఁడ నృప♦సత్తమ! పంపఁగదే మహాత్ము నీ
శాంతమనోవిభుం క్రతువు ♦ సాంగముగా నెసఁగింపఁజాలుదున్,
చింతలు దీర, వంశము ప్ర♦సిద్ధి వహింపఁగ, నోర్మి ధాత్రిఁ
సంతతి పొందుపొంతు, హిత♦సత్తమ! యంచిరి వేడు చుండఁగన్. ౩౮౬

సంతతి = పుత్రుఁడు, సత్ + తమ = మిగులశ్రేష్ఠుఁడా! మనోవిభు = భర్త యగు ఋశ్యశృంగుని, క్రతువు = యజ్ఞము, నెఱవేర్చుపొంతు = నెఱ వేర్చుటకొఱకు. కఁజాలు, పొంతువర్తికములు పరిమ లగుచుండుట భావార్థకట వర్త కము వైకల్పికముగ లోపించు, ప్రతిష్ఠ = స్థిరముగ నుండుట, ధాత్రి = భూమి. సంతతి = సంతానము, రెండవపాదంబున సాంతశబ్దము సహశబ్దపూర్వభాగ ప్రీహి. యతి. చూ. ప._౨౩_౨.

తా త్ప ర్య ము.

రాజేంద్రా! నేను బిడ్డలులేనివాఁడను. కుమారులు కలుగుటకై యజ్ఞము చేయ సంకల్పించితిని. అది నిర్విఘ్నముగఁ దుదముట్ట నెఱవేర్చుకొఱకు నీ యల్లుని శాంతనుపెనిమిటిని ఋశ్యశృంగుని నావెంటఁ బంపుము. నీవీమాత్రము సాహాయ్యము చేసితివేని పుత్రులు లే రను నాదుఃఖము తొలఁగును. మావంశము

నకుఁ బ్రసిద్ధియుఁ బ్రతిష్ఠయుఁ గలుగును. నాకు నంతానము కలుగును. నీవు నామిత్రుఁడవు గావున నీమాత్రము తోడుపడవలసిన దని వేఁడుఁ.

ఉ॥ ఆ నడు లాలకించి మహి♦తాత్ముఁడు యోజన నేసి శాంతతో
మానిని ఋశ్యశృంగుని న♦మానుష తేజునిఁ బుత్రవంతునిఁ
మానుగఁ బంపఁ దోడ్కొనుచు ♦ మానసనాథుఁ డపాస్తశోకుఁ డై
తా నగరంబుఁజేరి క్రతు♦తంత్రము దీర్చుఁ బ్రహృష్టచిత్తుఁ డై. 3౫౦

ఆనుడుఁపు = దశరథుని యీమాటలు, యోఁ ఁనేసి = ఆలోచించి, అమా నష తేజు నిఁ = మనుష్యులందు లేని ప్రభావముగలవానిని, పుత్రవంతునిఁ = అనుగ్రహమాత్రమునఁ బుత్రులు గలుగఁజేయు నపత్యోత్పత్తిగలవానిని (2) తన పుత్రునితోఁ గూడినవానిని - పుత్రవంతుఁడన ఒక మిషమాత్రఁ డాహితాగ్ని యనుట దెలుపును. పుత్రవంతుండే యగ్న్యాధానము చేయఁదగుఁగాని 'జాతపుత్ర కృష్ణకేశోఽగ్నీన్ ధారయీత' యని శాస్త్రము. ఆహితాగ్ని కాఁ నీతఁడు ఋత్విక్కుగా నుండఁదగినవాఁ డనియు సూచింపఁబడెను.

ఇట్లాంతరముగ నీయర్థమును భాష్యవ్యాఖ్యాతలు గ్రహించిరి. కాని, 'నీకుఁ బుత్రుఁడు కలుగఁగానే వెడలిపొమ్మని విభండకుఁడు ఋశ్యశృంగునితోఁ జెప్పెను. ఋశ్యశృంగుఁడును దాని నంగీకరించెను,' అని భారతముఁ గథలు. మొదటి యర్థము మాత్రమే గ్రహించిన నీపిరోధబాధ లేదు. మాదేని పుత్రుఁడు కేవల బాలుఁ డనియైన గ్రహింపవలయును.

అపాస్తశోకుఁడై = పోగొట్టఁబడిన దుఃఖముగలవాఁడయి, గమించి = పోయి, ప్రహృష్టచిత్తుఁడయి = సంతోషించిన మనస్సుగలవాఁడై, క్రతుతంత్రము = యజ్ఞకార్యము.

తా త్ప ర్య ము.

ఆమాటలు విని యుదారస్వభావముగల యారోమపాదుఁడు ఋశ్యశృంగు నితో నాలోచించి యవశ్యము పంపుటయే యుక్తమని కార్య మని నిశ్చయించి భార్యతోడ ఋశ్యశృంగునిఁ బంపఁగా దశరథుఁ డా దివ్యతేజము గలిగి పుత్రసం తానము గలిగింపఁగల యాఋషివర్యుని దోడుకొనిపోయి తన పట్టణము చేరి చింత విడిచి సంతోషముతో యజ్ఞము నెఱవేర్చును.

కం॥ అంజికతోడుత నృపతి కృ,తాంజలి యై ఋశ్యశృంగు♦ నార్త్విజ్యముఁ బ్రే
మం జలుపఁగఁ బ్రార్థించిన, నంజాయింపక యతండు♦ నౌనని పూనున్. 3౫౧

ఆ యజ్ఞమున నతనినే దశరథుఁడు ఋత్విక్కుగాఁ జేసె నని చెప్పుచున్నాఁడు. అంజిక = భయము; కృతాంజలియై = చేతులు జోడించుకొన్నవాఁడై. భయ

భక్తులతోఁ బ్రార్థించె నని భావము. ఋత్విక్కు = యజ్ఞముచేయించువాఁడు - వానిగుణము ఆర్తిజ్యము - భావార్థకతద్ధితాంతము. అంజాయింపక = సందేహింపక, తన కల్లుఁడైనను బ్రాహ్మణుఁడైనను, ఋష్యశృంగుఁడైనను దాను పెద్దవాఁడైనను నమస్కరించెను.

తాత్పర్యము.

ఆయజ్ఞ ముపక్రమించునపుడు దశరథుఁడు ఋశ్యశృంగునినే ఋత్విజుఁడుగా నుండ భయభక్తులతో నంజలి మోడ్చి ప్రార్థించును. ఆయనయు నంగీకరించును.

క౦॥ ప్రసవార్థము ప్రసవార్థము,పొసఁగఁగ స్వర్గంబు చలుప ♦ భూపతి యజ్ఞం
బసమాఁవిక్రముల వఁ,శసు ప్రతిష్ఠాపకులను ♦ శాశ్వతయశులన్. 3౫౨

క౦॥ నలుపురు తనయులఁ గను నని, పలుపురు విన విధిసుతుండు♦పలికెను గధగాఁ
దొలియుగమున నట లగుటన, బిలుచుఁగఁజనవలయు నతని♦బ్రియమునఁనిటకున్.
3౫3

రెండుపద్యము లేకాన్వయము. ప్రసవార్థము = గొప్పది యగు పుత్రకామేష్టి సలుపుకొఱకు, ప్రసవార్థము = యజ్ఞమూలమున సంతానము గలుగుకొఱకు, స్వర్గంబుపొసఁగఁగ = సంతానమూలమున స్వర్గము కలుగుటకు, "అపుత్రస్యగతిర్నాస్తి స్వర్గోనైవచనైవచ" యని శాస్త్రము. ప్రసవార్థము ప్రసవార్థము పొసఁగఁగ స్వర్గంబు అనఁ డంజాయింపక యా ర్త్విజ్య మా నని పూర్ణ అనియు నన్వయింపఁగను. యజ్ఞము-పుత్రకామేష్టి, అసమాఁవిక్రములను = సాటిలేని పరాక్రమము కలవారిని, వంశప్రతిష్ఠాపకులన్ = వంశమును స్థిరముగా స్థాపించువారిని, శాశ్వతయశులన్ = స్థిరమైన కీర్తిగలవారిని, విధిసుతుండు = బ్రహ్మకుమారుఁడు -- సనత్కుమారుఁడు, తొలి + యుగమున = కృతయుగమున. సనత్కుమారుఁడు చెప్పిన దింతతో ముగిసెను.

తాత్పర్యము.

సంతానమునిమిత్తమై యజ్ఞము సలుపుటకును, స్వర్గలోకప్రాప్తికిని దశరథుఁడు యజ్ఞముఁజేయఁగా స్థిరమైన కీర్తిగలవారిని, వంశమునిలుపువారిని నలువురు కుమారులను గాంచును, అని బ్రహ్మపుత్రుఁడైన సనత్కుమారుఁడు పలువురు ఋషులు వినఁగల్గి పూర్వయుగమునఁనే చెప్పెను. ఆ ఋష్యశృంగుఁడు లీలఁజెప్పుకొనుచుండఁగా నేను వింటిని.

సందేహము.

తమకుఁ దెలిసినవిషయ మిన్నిదినా లేల దాఁచిరి? ఇప్పుడైనను దాఁ మైరాజుతోఁ జెప్పక సుమంత్రునిచేఁ జెప్పింప నేల?

పరిహారము.

'అడుగకలి గొన్నవానికి సన్నము పెట్టిన మేలుకలదు కావున రాజనకే యెప్పుడిక్కువ పుట్టునో యప్పుడే చెప్పనచ్చును. కాగల దెట్లును గాగలదు. మన మేల తొండడు వడవలయున' సకాలమునఁ జెప్పిన దలకెక్కినట్లు లకాల మునఁ జెప్పిన నెక్కదు' అని యిన్నాళ్లు వా రూహకయే యుండిరి ఇప్పుడు తామే చెప్పిన నీకార్యము మీఁదలసఁ గాదా, వేఱొకనిఁ బలుమికొని రాఁజల యునా? మీశక్తి యీమాత్రమా యని రాజనతో నిలుచునో యని పరోక్ష మున రాజునకుఁ దెలిపిరి సనత్కుమారుఁడీవిషయముఁ దెలుపు నప్పటికి రోమ పాదుఁడు పుట్టలేదు. భగీరథుఁడవతరింపఁబోవు నని ఋషు లెఱుఁగుదురు. కాని సంకల్పము లెఱుఁగక ప్రశ్నింపఁగా నిట్లనఁ గల్పములు గలిగి నపు డవతరించు నని చెప్పెను. అవతారవిషయము మాహాత్మ్యము. కావున ఋషులు సమంత్రునితో నావిషయము చెప్పినవారు కారు

క. ఘనవాహనబలయుతముగ, ఘనవాహనతేజ! నీవ ♦ కడుఁగొని చని యీ
యినతేజునిఁ గొనితెచ్చిన, గొనసాగును నీకు నెల్ల♦కోర్కు లటన్నన్. 3౫౮

ఘనవాహన = మేఘములు వాహనముగాఁగల యింద్రునియొక్క, తేజ = కాంతివంటి కాంతిగలవాఁడా, నీవు + ఆ = నీవే స్వయముగా, పరోహితుల మూలమునఁ గూడ నని ధ్వనము, ఘనవాహనబల = గొప్పసైన్యములు, ఏనుఁగులు, సేనలు, కాలుబలము, వీనితోఁ, యుతముగఁ = కూడునట్లు, కడుఁగొని = ప్రయత్నించి, ఇనతేజుని = సూర్యునివంటి తీక్ష్ణమైన ప్రభావముగల ఋశ్యశృంగుని, గొనసాగును = నెఱవేఱును, ఘనవాహనపదమునకు యమకము. ఇది సుమంత్రుని సంతవాక్యము. కోరిక - ఓరిక యని వ్యవహారము. కోరిక యనునది గూర్మిమ్యము, అపేక్షము.

తాత్పర్యము.

'ఇంద్రసమానతేజ! నీవు చతుర్విధసేనలతో రోమపాదుని జూడఁబోయి ఋశ్యశృంగుని దెచ్చితివేని నీకోరిక కొనసాగును' అని సుమంత్రుఁడు చెప్పెను.

* దశరథుఁడు ఋశ్యశృంగుని దోడితెమ్మని బయనించుట *

ఉ. సూతునివాక్య మైఖరిని ♦ సూరికులాగ్రణి యన్వసిస్తుతో
బ్రీతిగఁదల్పి యాతఁ డది ♦ రీతియ యంచును సమ్మతింపఁగా
జాతకుతూహలంబు మను ♦ సత్వరుఁ డైతిన రాణివాసముల్
ఖ్యాతసుధీనిధుల్ సచివు♦లండఱు రాఁ బెనురాజసంబునన్. 3౫౯

సూరకుల + అగ్రణి = సూర్యవంశమున శ్రేష్ఠుడు; జాతకుతూహలంబు నను = కలిగిన సంతోషముతో, రాణివాసము = అంతఃపుర స్త్రీలు, కౌసల్య మొదలగు భార్యలు, ద్వి. 'రాణివాసద్రోహి రాజ్ఞుఁ బట్టి । పోణిమి చెఱు పవా బుధులు నుతింప.'

తాత్పర్యము

ఇట్లు తన సాంధివైన సుమంత్రుడు చెప్పగా విని దశరథుఁడు ఆ మాటలు విసిష్ఠునితోఁ జెప్పి యది సర్వమే యట్లుచేయు మని యాయన యంగీకరింపఁగా దశరథుఁడు తాత్సాహానంతుఁడై రాఁగనే యాఁ డంతఃపుర స్త్రీలును ప్రసిద్ధులైన బుద్ధిమంతులునగు మంత్రులు తోడరాఁగా నా లుపోనులసిన విధముగా నాటోపముతో తాను గోరిన రోమపాదుఁడే యంగీకరింపకపోవునో ఋశ్యశృంగుఁడే కాదనునో, స్త్రీలైనచో రోమపాదుని భార్యతోను శాంతతోను జెప్పి వారు రోమపాదునకు ఋశ్యశృంగునకుఁ జెప్పునట్లు చేయవచ్చునని గదా యనియు, శాంత మాయన్న యేల రాలేదని యడుగునేమో యొకతెను వార్త్రము సూచుకొని పోయిన తక్కినవారు మచ్చరికింతురోయని భార్యలనందఱఁ గలుచుకొనిపోయెను.

ప్రహరణకలిత॥ వనములు నదులున్ । నగసగఁ గనుచున్
జనపతి చనఁ దిన్నని పయి ముల్
మునికులతిలకున్ । ముని చని కనఁ బో
వనశుచిరుచినిన్ । నబు లడిగిరయన్ 3౫౬

పావన = ఇతరులను పరిశుభ్రముచేయు నది, శుచి = స్వయముగఁ బరిశుభ్రమైనది యు, రుచినిన్ = బ్రహ్మతేజస్సుగలవానిని, 'స్వయంతీర్థాః పరాంస్తారయతి' యన్నట్లు - ఈతని బ్రహ్మతేజము తాను పరిశుద్ధమై యుత్రసులను బరిశుద్ధులఁ జేయునది, ముని కనఁగ = ముందుగాఁ జూడఁగ. రోమపాదునిఁ జూడకమునుపే ఋశ్యశృంగునిఁ జూచెగ.

అల్లుఁడగుట భక్త్యతిశయము, కార్యసాధకత్వము కారణములు.

వృత్తము ప్రహరణకలి . న-న భ-స-వగణంబులు, ర పు యింట యతి.

తాత్పర్యము.

ఇట్లు పయనమై త్రోవలో నదులు పవిత్రములు దాఁటి మెల్లగఁబోయి రోమపాదుని చంపకానగరంబుఁజేరి ముందుగాఁబోయి తోలుతనే యీతరులను గావనులఁ జేయునట్టియు శుచిమంతమైనట్టియుఁ దేజస్సుగల ఋశ్యశృంగుని దర్శించెను. వనములు నదులు సూచుచుఁ బోయె నంటచే ప్రజలకుఁ గష్టము భారము కలుగు నని పురంబులలోఁ బ్రవేశింపలే దని భావము.

ఉ॥ ఆవల రోమపాదవసుధాధిపుఁ బాండవనాథుఁ నెయ్యముఁ
భావనచేసి పూజలు సపాముగ సుతు లుంచి తుష్టుఁడై
పావనశీలి! నా కిపుడు బంధుని నెయ్యరు స్వాస్థ్యత శాం
తావనివర్ణినీమణిని నాకిఁ గమూరిగ నొసంగుటన్ 3౫౭

నెయ్యముఁ = స్నేహమున్నగ, భావనచేసి = ఎంచి, వనివర్ణినీమణిని=ఉత్తమ స్త్రీరత్నమును, నెయ్యుఁడు = మిత్రుఁడు, "అనేనమేఽనపత్యాయ, దత్తేయం వనపర్ణినీ, యాచతే పుత్రకామాయ, శాంతాం భర్యామరాత్మజా। సోయంతే శ్వశురో బ్రహ్మన్ యజ్ఞే వాహ్యతాం తథాస్మృహ"యని పురాణవచన మని తిలకశిరో మణివ్యాఖ్యానము లున్నవి.

తాత్పర్యము.

ఆ విస్మృత దశరథుఁడు రోమపాదుని జూచి నాయిన యు స్నేహ మూహించి విశేషముగ గౌరవించి దశరథుని రాకకుఁ బ్రసంతోషించి ఋశ్యశృంగు నొడ్డకుఁ దోడుకొనిపోవు వనిస్త్రీరత్నమైన శాంతను నాకు బంధువు, మిత్రుఁడు. ఈయన కిచ్చినట్లు శాంతను నాకుఁ గమూరిగా నిచ్చెను.

ఉ॥ మామయు బాంధవుఁ డీ కిరు మామకు నగ్రజుఁడే నేమబోలెఁ జా
చామిహితాత్ముఁ డల్లుఁడగు నాతఁడు నాకరు గౌరవింపఁగం
దా మొగి నేఁపు కెన్మిది దినంబులు నన్నొటఁ బెట్టి యీ యయో
ధ్యామిపతి వచ్చువే హితుని ప్రోలు నరుగ్గొని పోవ నాతఁ డిట్లనిన్. 3౫౮

హితుని ప్రోలు = మిత్రునిపురము, అయోధ్యాధిపతి ప్రోలు. Polis Tripoli= త్రిపురము.

తాత్పర్యము.

కావున నేను మీకిట్లు మామగారి యింటియందు సట్లులే మీకు మామగా రగుచును. అని చెప్పగా ఋశ్యశృంగుఁడును దశరథుని మామగారి నాదరింప వలసిన రీతిగా గౌరవించెను. ఇట్లు దశరథుఁడు రోమపాదునితోడ నేడెని మిది దినములుండి రోమపాదునితో, రాజా! నేనిఁకఁ బ్రయాణము చేయవలసి యున్నది. నీయల్లుని బుత్రుని నీస్నేహితునియూరుచూడఁ బంపుము.

చం॥ కిల దొకఁ డొడ్డకాల్య మునఁ గా నరు లౌత మనశ్య మంపుదుఁ
వలనదు సందియం బిపుడు ♦ వచ్చి మునీశ్వరుఁ జూచి కార్యముఁ
గల తెఱఁ గంతయుం దెలిపి ♦ కారణికోత్తమ! భార్యతోడఁ బో
వలె నట కీరటం చనఁగ ♦ వల్లె యటంచును ఋశ్యశృంగుఁడున్. 3౫౯

తాత్పర్యము.

అందు గొప్ప కార్యము చేయనలసియున్నదికదా యనిన రోమపాదుఁడును, నట్లులే కానిమ్ము అవశ్యము పంపుదును, సందేహింప వలదని చెప్పి ఋశ్యశృంగునిఁ జూచి కార్యమున్నవిధముఁ జెప్పి సదయహృదయా! మీరు మీ భార్యతోడ నయోధ్యకుఁ బోయి రాఁగోరెదను, అనిన నాయనయు సంగీకరించెను.

ఉ॥ ఆనృపుచే నమజ్ఞఁ గొని ♦ యూలుమ దానును రాఁ గడంగినఁ
మానవపాలు రిద్దఱు సమంజసరీతి బహూకృతుల్ నతు
ల్వో నతులఁ ఘటించి భృశ్ఞలీల ముదుల్లసితాంతరంగు లై
రీనెఱి వీడుకో ల్వడసి ♦ యేగుచు నింద్రసమానుఁ డాజియున్. ౩౬౦

సమంజసరీతిఁ = చక్కనివిధముతోఁ, నతులు = స్తోత్రములు, నతులు = నమస్కారములు, భృశలీలఁ = మిక్కిలివేడుకతోఁ, ముత్ + ఉల్లసిత = సంతోషముచే వికసింపఁజేయఁబడిన, అంతరంగులు = మనస్సులుగలవారు, ఈనెఱిఁ = ఈవిధమున.

తాత్పర్యము.

అంతట మామగారిచే వీడ్కొలువడసి ఋశ్యశృంగుఁడు దనభార్యతోఁ బ్రయాణముకాఁగా నగువురురాజులు మర్యాదచొప్పున బహుమానములు, పొగడ్తలు, నమస్కారములు గావించి సంతోషించిరి. దశరథుఁడును నీప్రకారము రోమపాదుచేఁ బంపఁబడి ప్రయాణమై పోవుచు.

ఉ. దూతలఁ బంపెఁ బౌరులకుఁ ♦ దూర్ణ మలంకృతి సేయఁ బట్టనం
బాతతలీలఁ గల్పుడము ♦ లంతట నెత్తఁగ, నీరు చల్ల, వీ
థీతులందు స్రుగ్గులను ♦ దీర్చి యనంటులు నాటి మాలికా
వ్రాతముఁ దోరణంబులును ♦ వావిరి గట్టఁగ నర్హభంగులన్. ౩౬౧

ఆతతలీలఁ = ఎక్కువవేడుకతో, కల్పుడములు = ఱెక్కలు, అనంటులు = అరటిచెట్లు, వ్రాతములు = సమూహములు, వావిరిఁ = వరుసగా, అర్హభంగులఁ = తగినవిధముతో, తూర్ణము = శీఘ్రముగా.

తాత్పర్యము.

తమరాకను ముందుగాఁ దెలుపుటకును, పట్టనమంతయు ధ్వజములెత్తి వీథుల నీళ్లుచల్లి రంగవల్లులు దీర్చి యనఁటికంబములు కట్టి పూలతోరణములుగట్టి యలంకరించుటకును దూతలఁబంపెను.

* దశరథుడు ఋశ్యశృంగునితో సయోధ్యకు ప్రవేశించుట *

సీ॥ అనా స్థ లన్నియు ♦ నాశించి పరిమళ్, మోదడుపెంపుచు♦న్నాసు నేడు
మామాంతో నని ♦ ఎం సంహర్షిల్లె, నిట నటిమేకుకు ♦ బూనిచలు ర
గైసేత వి మలు ♦ గినుగొంచు నపు, గుండుభికాహాళీ♦ర్మంబు
చెలగిమ్రోయుచుగఋశ్యశృంగుండుగన్నగా, ర్హించనగిరంగు సాంగములకు
తే॥ బొరి దెల్లనినాయుని♦ప్రభునిఁజూచి,యిటులితా ంమ ర డేల ♦ట్లో ఫవుండు
వారలఁ గావించి చె♦ల్వారఁ ర్చి, నంతిం ము ర నయో♦ధాం లలు.
3౬-౨

ఆలించి = విని, రామాతాతో = అల్లునితో, ఆనతిమేరకున్ = ఆజ్ఞప్రాప్తము, ప్ర. ఆజ్ఞ, నేనగు = (ప్రకముగంటి) అంగరంగవైభవమొక్క, వితము = విధము, దుందుభి = నగారాలయొక్కయు, కాహాళి - బూరాలయొక్కయు, ప్రవేశించెను = ప్రవేశించెను

తాత్పర్యము.

అల్లునితోడ దిమరాజు వచ్చుచున్నాడని ఎరిజనులు చెక్కిలి సరసాలించి యాయను ఆగమనోత్సవం బట్టిన మంగళ ంక ంబైనఘడియను నగరిము ప్రవేశించి యలంకారవిధములఁ ది ంచిన నగారాలయు తుత్తూరాలయు ధ్వనులను మ్రోయు మెండుగా ఋశ్యశృంగుని పురంబుగా నందు కొని వీధులలెంటఁ బోవు యా మునీంద్రునిఁజూచి నగరవాసు లందఱు మిక్కిలి సంతోషంపడి ఎక్కినచొ ్య లందు నాఁడుచుఁ దనపు యంపురమునఁ బ్రవేశించెను. దశరథునకు 3౫౦ మంది భార్యలు వారలోపైకి ముగ్గురు మాత్రమే దశరథునివెంటఁ బోయివచ్చినవారు.

ఆ॥ అట్లు శాస్త్రవిహిత్త♦ మైనకృత్యంబులఁ, బూజ సలిపి భూవి♦బుధవరే ్య
నగరిలోన నిలిపి ♦ సంతసించె నేఁటికి, నైతి ధన్య ోముఁడ ♦ నెచుఁ దఁచి.3౬-3

విహితమైన = విధింపఁబడిన, భూవిబుధ = బ్రాహ్మణులయందు, వరేణ్యున్ = శ్రేష్ఠుని - ఋశ్యశృంగుని, ధన్యాత్ముఁడు = మిక్కిలిసఫలమైన ప్రయత్నముకల వాఁడు, సంతసించెను = సంతోషించెను.

తాత్పర్యము.

శాస్త్రములందుఁ జెప్పినచొప్పున ఋశ్యశృంగునిఁ బూజచేసి యాయనను రాచనగరిలోనఁకు, దైవమా నేటికిఁ గృతార్థుఁడనైతిని, నాజన్మము సార్థకమయ్యె ననిదశరథుఁడు సంతోషించెను.

కం॥ శాంతాకాంతామణి నిజ,కాంతునితో నరుగుదేర ♦ గనుగొని ధరణీ
శాంతఃపురకాంతాజన,సంతతి సంతసము నొందె ♦ జక్కుఁ ప్రీతిన్. ౩౬౪

నిజకాంతునితో = తనభర్తతో రాగా, ఇప్పుడు మగనితో వచ్చిన దనుటచే వింధ్యకుమందు కన్యగా నున్నప్పు డొంటరిగా వచ్చుచు పోవుచుండె ననియు నేర్పడుచున్నది. ధరణీశ = రాజైన దశరథునియొక్క, అంతఃపుర కాంతాజనసంతతి = అంతఃపుర స్త్రీసమూహము, చక్కుఁ ప్రీతిన్ = కనులపండువుగా. ఈన్యాయమున వృత్త్యర్థప్రాసము ౩౬౩ వ పద్యమున జెప్పిన ఎల్లకాంతలు భార్యలనియు నిందుఁ జెప్పినవాఁ డరిచారికాదు లనియు గ్రాహ్యము.

తాత్పర్యము.

కాంతాన్వితుఁడగు శాంతాదేవి గల హృదయకాంతునితో వచ్చుటచూచి దశరథునియంతఃపురకాంతలు వారిని గన్నులపం డువుగాఁ జూచి సంతోషించిరి.

కం. అంతఃపురకాంతలు భూ,కాంతుఁడును గారవింపఁ ♦ గా మిక్కిలి నా
శాంతాకాంతుఁడుఁడొ ను, ద్యంతముఁ బుత్రోత్సవ ♦ మన్వితుఁ డగుచున్. ౩౬౫

శాంతాకాంతుఁడగు = ఋశ్యశృంగుఁడనికాని తండ్రిపేరుతోఁగాని చెప్పక భార్యాపేరుతో నిట్లుచెప్పుట పుట్టింట నాఁడపిల్లకుఁ గ్రొత్తా ర్యముండుటచేత నే 'సీతాయా పతయే' యన్నట్లు, అంతముదముతోడఁ = అధికసంతోషముతో, బుత్రిక్ + అన్వితుఁడు + ఐ = పుత్రులుండు మొదలగు బుత్విజులతోఁ గూడినవాఁడై, లనంతశబ్దము నకు సమాసము. నాలుగుపాదంబున సుబ్ సమాసయతి - యసు గభయయతి

తాత్పర్యము.

రాజకాంతలు - రాజు తన్నుమిక్కిలి గౌరవింపఁగా ఋశ్యశృంగుఁడు బుత్విజులతోఁ గలిసి సంతోషమున నుండుచుండెను.

౧౨ సర్గము. దశరథుఁడశ్వమేధయాగము సేయ యత్నించుట

ఉ॥ అంత లతాంతకాంతము వనాంతరఫుల్లలతాంతవాసనా
క్రాంతదిశాంత ముద్భటని♦రంతరకంతుగుణారవాళ్యుప
క్రాంతము పాంథసాధ్వసదు♦రంతము పల్లవపుష్పభారశా
ఖాంతము హృత్సరోరుహని♦శాంతము దోఁచె వసంత మెంతయున్. ౩౬౬

దశరథుఁడు సర్వకామపరిపూర్ణుఁ డయ్యును సంతానము లేనివాఁ డయ్యెను. వానప్రస్థకుమారునిఁ గపస్వినిఁ జంపినపాపము సంతానప్రాప్తికి విఘ్నకర

మైన ప్రతిబంధముగా నుండెను. తమకుఁ గలిగించిన పుత్రనియోగదుఃఖమునకుఁ గాను నీవును పుత్రవియోగదుఃఖమున మరణింపుమని శపించుటకాని యది హత్యకుఁ బ్రాయశ్చిత్తము కాదు. ఈ బాల్యపరిత్యాగము అంగ్లేయశబ్దమునకు దెలుపుటఁ మఱవనే మఱచెను. కాబట్టి సగరతాసప్రాప్తుఁడ ప్రతిబంధికి మైన పాపము పరిహరింపఁగలుటకై యశ్వమేధము నిమిత్తము జేయఁదలఁచెను. అనిష్టపరిహారము ఇష్టప్రాప్తి యను రెంటిలో నశ్వమేధములలో ననిష్టపరిహారము, పుత్రకామేష్టి వలన నిష్టప్రాప్తి. అనిష్టపరిహారమునఁ గలుగు ప్రాధాన్యము సిద్ధాంతము లేదు చేలో కలుపుతీసినంతమాత్రమునఁ గింటిలోఁ గుప్పలు వచ్చుటకుఁ గాఁపలసినకృషియుఁ బెట్టుబడియుఁ గిందఁ బడియుండఁగా నశ్వమేధము నలనఁ బాపపరిహారమని "సర్వపాప్మానం తరతి, తరతి బ్రహ్మహత్యాం, యోఽశ్వమేధేన యజతే" యని శ్రుతియందును "రాజసూర్వభామోఽశ్వమేధేన యజేత" యని స్మృతియందును గలసు దీనిలోని యశ్వమేధము సర్వావహారము. ఇది యాలోచింపకయొకఁడు పుత్రకామేష్టి - యనఁ బెట్టుబడియు నష్టములు ప్రతిష్టములనియు వ్రాయుటఁ బాపిచారమూలకము.

అశ్వమేధము చేసినంతనే సగరతాసము కలుగఁగలఁ దనుఁ దెలుపఁ దలఁచి సనత్కుమారుఁడు సనఁబుల స్మరించి సుమనస్కుఁడు రాజునకుఁ జెప్పఁగా దానికై శరద్రతోడ ఋశ్యశృంగుని రప్పించి కొత్తకాలములుంచుకొని తగిన కాలమునఁ దానుఁ దలఁచి యుండునట్లు పుత్రకామేష్టికిఁ బూర్వాంగముగా నశ్వమేధము నిమిత్తము చేయ నారంభించుచున్నాఁడని కవి చెప్పుచున్నాఁడు.

అంతక = ఋశ్యశృంగుఁడు వచ్చినపిమ్మట, లతాంత = చిగుర్చినచే, కాంక్షము = మనోహరమైనది, వనాంతరు = అడవిఁదుమ, పుష్ప = పూచిన, లతాంత = పుష్పములయొక్క, వాసన = సుగంధముచేఁ, ఆక్రాంత = క్రిమ్మఁ బడిన, దిశాంతము = దిక్కులుగొనలుగలది, ఉద్భూత = అధికమైన, నిరంతరం=ఎడఁదెగని, దట్టమైన, కీర్తు = మ్రోఁతయొక్క, గుణ= అల్లెత్రాడుగు తుమ్మెదలయొక్క, ఆవాపి = శబ్దమూహాముయొక్క, ఉపక్రాంతము = అరిం భముకలది పుష్పములు మ్రోఁగుచు ధనుస్సుగాఁ, బాణముగాను, మిగురు బాకుగను, మత్స్యముగాని మకరిపుఁగాఁ ధ్వజముగాఁ, చెఱుకువిల్లుగానుఁ జెప్పుట కవి సమయము. ఈవర్ణనము వసంతారంభమును సూచించుచున్నది. పాంథ= భార్యలను విడనాడి దేశసంచారము చేయు వియోగిబాటసారుల యొక్క; సాధ్వస = భయముచేత; దురంతము = చెడ్డదియు, బాటసారులు భార్యా వియోగమునకుఁ దాళఁజాలక ప్రాణాపాయమునలన భయపడుచుందురు. కావున వసంతము వారిపాలిటికిఁ గీడైనది యని భావము. పల్లవ = చిగుళ్లయొక్కయు, పుష్ప = పూవులయొక్కయు, భార = బరువులకల;

శాఖాంతము = కొమ్మలకొనలుగలదియు, హృత్ = (ఎడఁబాయని దంపతుల యొక్క) మనస్సు అగెడి, సరోరుహ = కమలమునకు నిశాంతము = సూర్యోదయకాలము వంటిదియు నగు, వసంతము = వసంతకాలము, తోఁచెఁ. రెండు మూఁడుపాదములందుఁ శ్లాదియతి. ఉపమాలంకారము అంత్యప్రాసము. లతాంత మనఁగాఁ జగురనుటకు "అసగు పెట్టదు నవ్యహరించు వసలతాంత। మనిష్టఁగాని యీ యరుణచరణ-" అను. ఇచ్చటఁ బుష్పమను నర్థమరుణచరణయను పదసారస్యమును జెఱుచుఁగు. ఏలను విశేషవిశిష్టముగాని పుష్పము తెలుఁగనియే కవిసమయము. 'సామాన్యగ్రహణే వారి ముచాంకృష్ణోష్ణమేనహి। రక్తశ్వేవ రక్తానాం పుష్పాణాం శౌక్ల్యమేవచ'-కావ్యకల్పలతా. శ్లో. నవలాశోకలాశ వసనం ప్రకస్ఫుటపరాగ ఎరాగిణంకజమ్। మృదులతాంత లతాంత మలోకయత్ ॥ మాఘ ౬ సర్గము.

తాత్పర్యము.

ఇట్లు ఋష్యశృంగుఁడు వచ్చియుదోహ్యచేసిన పిమ్మట చిగుళ్లచేమనోహారియై వనములలో వికసించిన పూలవాసనలచే నాకర్షింపఁబడిన దిశల కొనలుగెలదై విశేషముగ మస్తకుని యల్లెత్రాడు లనతుమ్మెదల ఝుంకారములచే నపహ్నవింపఁ బడినదియు పరస్పర మెడఁబాసిన భార్యాభర్తలకు భయోత్పాదకమైనదియు, చిగురులయు, పూలయు ఱగువులకొమ్మలకొనలుగెలదియున్నై పరపక్షహృదయకులములకు సాగ్రోష్ణమైనదియు నగు వసంతము ప్రాప్తించె

చం. పరమపవిత్రవాసరము వాలిన యస్థుమాసపూర్ణిమన్
నిమలచిత్తుఁడై మలిమ్లుచాదికవిదూరత మైనదిన మబుసన్ ధరా
సనిపుఁడు నుచిత సాంగ్రహణి వర్తిలఁ జేయఁగ ఋష్యశృంగునిన్
సరసత వేఁడె బూనఁగులసంతతి కై నిజయాజకత్వమున్. ౩

వరము = దినవారాదిశుద్ధి యిఁక సమస్తగుణములచేత శ్రేష్ఠమైనదియు, మ్లుచ + ఆదిక = మలమూత్రసము మున్నగు దోష మూలమైన వివర్జ్యము, అబ్దినంబుసన్ = విముపఁబడిన దినమగు. ఈదినము నాదోషము లేదనిభావము సాంగ్రహణిన్ = అశ్వమేధారంభముఁ జేయు నొకానొక యజ్ఞమునకు సాంగ్రహణి యనిపేరు, వర్తిలఁజేయఁగన్ = నడిపింపఁగ, "వైత్ర్యాంపౌర్ణమాస్యాం ప్రాతరిశ్వమేధేన యక్ష్యే ఇతి సంకల్ప్య సాంగ్రహిణ్యేష్ట్వాయాత" యను స్మృత్యర్థమిందుఁ ప్రమాణము. ఈ సాంగ్రహణికై ఋత్విక్కుల వరించుట ప్రాప్తమై కావున మొదట దశరథుఁడు ఋష్యశృంగుని బ్రహ్మగా వరించుచున్నాఁడు కులసంతతికై = వంశ మవిచ్ఛిన్నముగనుండుటకై; నిజయాజకత్వమున్ = త

యజ్ఞముచేయింప బ్రహ్మపదవిని, వాలిన = అతిశయించిన, మధుమాసపూర్ణి మన్ = చైత్రమాసముయొక్క పున్నమనాఁడు

తా త్ప ర్య ము.

మిక్కిలి మనోహరమై యభిశంసించిన చైత్రశుద్ధమునఁ బున్నమనాఁడు దినవాదాది దోషములులేని ది ంబు (నకు సంతాసము గలుగుటకై) సశ్వ మేధారంభమునఁ జేయనెలసిం సాంగ్రహణి యనుక స్థిమును జేయుటకై ఋత్వి జుఁడుగానండి కార్యము నిర్వహించు దశరథు సు ఋశ్యశృంగునిఁ బ్రార్థించెను.

ఉ॥ ఆబుమిచంద్రుఁ డవ్విధినె ♦ యాశ్రమటఁ చును ఒల్కి వేగ సం
భారములు గడించి, మఖవాహిని వీఁప, మటంచుఁ జెప్పినన్
తోర్కొనుఁగొంప మున్లిని సుమంత్రునిఁ గన్గొని ఋత్విగాదులన్
ధీరులు బ్రహ్మవాదులను ♦ దోఁగ వేగమ భోయి రమ్మనన్ 3౬-౮

బోధన + అటంచున = నాఁ మఁటంచు. ఎడు-త-ల స్రుతంబున కచ్చుపరం బగునప్పుడు పకారంబగు' సు వ్యా-క్రియ సూ 53 సంభారములన్ = సామగ్రు లను, గడింపు = సంపాదింపుము, మఖవాహినియొక్క, వాహిని = గుఱ్ఱమును, 'అపదాతీ సృత్విజస్సమాసహరంత్యాసు బ్రహ్మణ్యాయా' యనశ్రుతి విధించినట్లు అధ్వర్యుఁడు మున్నగు ఋత్విక్కుల వరించుచున్నాఁడు. ఆ సుబ్రహ్మణ్యాయా సుబ్రహ్మణ్యు డను ఋత్విక్కును వరించుటకొఱకు, ఋత్విజా= ఆయా ఋత్విక్కులను, అపదాతీన్ = పదాతులు కాకుండునట్లు, కాలిసడకలేక వాహనములపై నెక్కించుకొని, అనహంతిపిలుచుకొని వచ్చుచున్నారు, అని యీశ్రుతి కర్థము. మీఁదఁ జెప్పఁబోవురీతిని వారలను వరింపనెలసినది. చైత్రపౌర్ణమాసినాఁడు రాజపురుషులు తాము అధ్వర్యు బ్రహ్మ హోతృ అగ్నీధ్రు లనుఋత్విక్కులను సోమప్రవాకమున వరించి, వారింటికిఁ బోయి యేనుఁగు గుఱ్ఱము మున్నగు వాహనములపై నెక్కించుకొని రావలయును. చైత్రబహుళామావాస్యనాఁడు పూర్వము వరించిన యధ్వర్యుఁడు మున్నగువారిచే సంజ్ఞాన మను యాగము కొఱకు మరల వరింపవలయును. వైశాఖపూర్ణిమనాఁడు ప్రాజాపత్యేష్టిపశు నిమిత్తము సోమప్రవాకము వరించిన మైత్రావరుణ ప్రతిప్రస్థాత లను నిద్దఱు ఋత్విక్కులను వాహనములపై నెక్కించుకొని రాజపురుషులు వా రింటినుండి పిలుచుకొని రావలయును. జ్యేష్ఠబహుళామావాస్యయందు సోమప్రవాకమున వరించిన యుద్గాతను ముందుచెప్పినట్లు పిలుచుకొని రానలయును. మఱునంవ త్సరంబునఁ జైత్రపూర్ణిమనాఁడు చైత్రిధారణీయ మను కార్యముకొఱకు ప్రస్తోతను పూర్వమువలెఁ బిలుచుకొనిరావలయును. దీక్షారంభమైన మూఁడ వదినము మొద లొక్కొక్కదినమున నొక్కొక్కని ప్రకారము ఎనిమిది దినముల

యందు (౧) బ్రాహ్మణాచ్ఛంసి (౨) అచ్ఛావాకుఁడు (3) నేష్ట (౪) ప్రతిహర్త (౫) గ్రావస్తుతుఁడు (౬) పోత (౭) ఉన్నేత (౮) సుబ్రహ్మణ్యుఁడు. అను నెన మండ్ర ఋత్విక్కులను బిలిపింపనలయును. ఇట్లు ఋత్విగ్వరణము నిట సంగ్రహముగఁ జెప్పుచున్నాఁడు. ధీరులను = కార్యము నెఱవేర్చుటయందుఁ బొండిత్యముగలవారిని, బ్రహ్మవాదులను = సదా వేదమునే పరించువారిని,

తాత్పర్యము.

ఆ ఋష్యశృంగుఁడట్లులే కాని మమ్ము నని యంగీకరించి 'యీ క్రతువునకుఁ గానల సిన వస్తువులను సంపాదింపనలసినది, యజ్ఞాశ్వమును విడువలసినది,' యని చెప్పఁగా దశరథుఁడు సుమంత్రుని బిలిచి ఋత్విజులను బంధితులైన బ్రహ్మవాదులను బిలిచికొనిరమ్మని పంపెను.

తే॥ వామదేవసుయజ్ఞజా♦బాలికాశ్య,పులఁ బురోధ వసిష్ఠునిఁ ♦ బురుడులేని
యితరభూమిసురేంద్రులఁ♦నెల్లఁదోడి, తెచ్చెనసుమంత్రుఁడపుడుహర్షోచ్ఛ్వసను. 3౬౯

పురుడులేని = సాటిలేని; భూమిసురేంద్రులఁ = బ్రాహ్మణశ్రేష్ఠులను, హర్ష + ఉచ్ఛ్వయమున=సంతోషాతిశయముచేత.

తాత్పర్యము.

సుమంత్రుఁడట్లులే పోయి వామదేవుని - సుయజ్ఞుని - జాబాలిని - కాశ్యపుని - వసిష్ఠుని - బ్రహ్మవిద్యాయం సనమానులైన యితర బ్రాహ్మణోత్తములఁ బిలిచికొనివచ్చెను.

320 మొదలు 3౮౨ వఱకుఁగల పద్యములు ప్రాయికముగ ౪౯౭ మొదలు 3౧౦ వఱకు నుండు పద్యములే.

పూర్వ మాలోచన - ఇప్పుడు కార్యభాగమున ఋత్విగాదివరణము - ముందొక విధము వెనుక నొకవిధము గాకుండుటకై యీమాటలే చెప్పఁబడును. కావునఁ బునరుక్తి దోషములేదు.

ఉ॥ ఈగతి నేగుదెంచినము♦నీశ్వరులఁ బహుమానపూజనో
ద్యోగముచేతఁ దన్పుచు ర♦ఘూద్వహుఁ డిట్లను భక్తి నో తపో
యోగశిష్ఠులాల! భృశ♦యోగ్యులు మీకృప కల్గి యుండియున్
నాగడుసుంగ్రహంబు లిటు♦ లన్ననపత్యునిఁ జేసెఁ గ్రూరతన్. 320

కం॥ సంతానము ప్రాప్తింపమిఁ. జింతాంభోనిధినిమగ్న♦చిత్తుఁడ నై యే
కాంతము వనరెద నిఁక నా, సంతాపముఁ బాపరయ్య♦సంయములారా! 32౧

కం॥ సుతలబ్ధికి హయమేధ, క్రతువును జలుపఁగను గోర్కి- ♦ గలిగెన నాకీ
యతులితమునిసుతుమహిమను, మతిఁ గలవాంఛితము లెల్ల ♦మానక తీరున్.
32-౨

చం॥ అన విని మేలు మే లదియ ♦ యూనని బ్రాహ్మణు లెల్ల సమ్మదం
బునఁ బొదల న్వసిష్ఠముఖ♦ముఖ్యులు శాంతభవుండు భూపతిన్
గనఁగొని లెస్స నీవలఁపు ♦ గల్గు నటన్య మధీప్సితార్థముల్
పనికిని బూర్ణమీ, సలయ♦వస్తువులన్ సమకూర్చువీవె వెనన్. ౩౩

కం॥ విడువుము ఘోటకమును బో, పిఁ వుము సందేహ మెడన ♦ బ్రేష్యు లెల్లన్
నోడునుము సామగ్రుల్ప్రై, వాంఛితులు కలిగెదరు నీకుఁ ♦ గుసలయనాథా! ౩౪

కం॥ తనయుల నొండఁగ నిలె నన, ఘనధార్మిక బుద్ధి నీకుఁ ♦ గలిగెను గానన్
వనయుల నలువురఁ గాంచెద, నసఘుల సంకల్ప మేల♦వ్యర్థి మగు ననన్. ౩౫

కం॥ ఆనఁగల విచఁ గిన్నల, నానందాశ్రులు రాల ♦ సధిపతి హర్షా
ధీనతఁ జనయుల నప్పుడు, మానఁగఁ గని ♦ల్లు పొంగి ♦ సుంత్రుల కనియెన్.౩౬

చం॥ వలసిన సర్వవస్తువు ల♦నాదరఁ దెచ్చి, మహాక్రతు
ఒలియుఁ సత్పురోహితునిఁ ♦ బ్రాపుగఁ జూరిచి వేడి, యాజ్ఞికా
లల సరయూశరత్సితత♦లంబున నిట్ట, యథావిధిం క్రమం
బలనడ శాంతి కార్యము స♦మాచరణం గొనరింపుఁ డెంతయున్. ౩౭

వలసిన సర్వవస్తువుల్ = అశ్వమును విడుచుటకు వలసిన సాధనముల నన్నిటని, "ద్వాదశాహీనే ప్రతిష్ఠా భవతి"యని శాస్త్రోక్తమైన పండ్రెండు అరత్నులకొలతగల ముంజుపర్చితోఁ గూడినత్రాడు, "చతుష్టయ్యా ఆపో భవంతి" అని శాస్త్రోక్తమైన "అరిపతి వ్వెళ్ళికములు, కూప్యములు, ద్ధావరములు, వహంతులు అను నాలుగువిధములైన తీర్థములు మున్నగు వి. ఆయుపకరణములు. అరిత్ని = ఎడికిలి డిగ్గువమూర, బలియుడు = బలిష్ఠులగు రాజపుత్రులు మున్నగువారు, 'చతుశ్శతా రక్షింతి' యని యించుఁబ్రమాణము. పురోహితులు = నలువురు ఋత్విక్కులు, శ్రుతియిందు- 'చత్వారి సముఖాని' యని ప్రారంభముచేసి 'శతేన రాజపుత్రైశ్చ సహాధ్వర్యుః శతేనారాజభిర్యుక్తై స్సహ బ్రహ్మాశతేన సూత్రగ్రామణీభి స్సహోతా, శతేన ఋత సంగృహీతృభి స్సహోద్గాతా" యని రక్షకుల సంఖ్య చెప్పఁబడినది. దీనినే భట్ట భాస్కరుఁడును సంగ్రహముగ శ్లోకమున వ్రాసియున్నాఁడు "సన్నాహ సంతోఽక్షితిపాలపుత్రా స్సన్నద్ధసూతా శత మస్య తల్వ్యా, గోపాయితారశ్శత మేన ముగ్రా సన్నాహసన్తాదృశమేనుం యుక్తాఃవ్వైశ్యాశ్శతం ప్రాంచచాలఁ పథ స్యు ర్వరూథినీ స్తైశ్శతమేవ శూద్రా"యని వారిశ్లోకములు. పుణ్యానామదేవయజ

నమధ్యవస్యతియని శాస్త్రముచెప్పినట్లు యాగమునకుఁ దగినపుణ్యస్థలమునిఁకఁ జెప్పుచున్నాఁడు. సరయు + ఉత్తరఋషిలిఁగలంబు = సరయూనది యుత్తరపుగట్టు; జనసమ్మర్దములేని యేకాంతప్రదేశము కాఁబట్టి యక్కడ యజ్ఞశాలలఁ గట్టుఁ డనుచున్నాఁడు. యథావిధి = శాస్త్రమును మీఱక, కల్పసూత్రమునఁ జెప్పినక్రియాక్రమమున

కం॥ అపరాధంబులు పొసఁగిన, విప్రులన్యసనములు దిమ్ము ♦ నెనకొను వేనిఁ
నృపవరు లెల్లరు దీని, న్నిపుణులుమో చెలువ భూరిణశ్థిలి నెంగుస్. ౩౭౮

కం॥ నెమకుచు నుండుము యజ్ఞక్రమకోవిదులైన బ్రహ్మ♦రాక్షసు లెట ని
ద్రము లొదవవె యని,క్రతువి,ఘ్నము లుండ నొక్కఁ♦డే యపుడ♦ కనునాశెఁబున్.

కం॥ వేలిమి యెటు విఘ్నంబుల, పాలం బడకుండు నట్ల♦భరగిసి మీరిల్
చాలసమర్థులు దీర్పఁగ, హాళిమెయి న్నిర్వహింప♦నిం కొక్కఁడ♦ శక్తుఁన్. ౩౮౦

చం॥ పతి యిలు లాడఁ బ్రగ్గడులు ♦ ఎల్లె యిటుంబిు భవాదృశోత్తమా
మతు లిలఁ బూనికార్యములు ♦ మా యొడఁగూడుగా సహాయసస్థులా
న్వితనతకార్యలోలురసు ♦ వీన్నములుం బొడఁగూఁపు చెల్లగున్?
హితగతి నప్రమాదమతి ♦ నెంతయుఁ నీస్తుము సర్వకార్యముల్. ౩౮౧

కం॥ అని యాడుచు భూవరునిం, గొనిచూడుచు నన్నవిప్ర♦కోటులు సృపు దీ
ననలం దనుపుచు నుండఁ, గొగచుం బనిసేయుచుండ♦ గుబ్బటిలంగిన్. ౩౮౨

౩౮౦ - ౮౨ వ నఱకు తాత్పర్యము.

ఇట్లు నచ్చిన యాస్థానాధిపుల నెల్లఁగనుఁ గొని దశరథుఁడు వారిని సబహుమానముగా సత్కరించి భక్తితోనిట్లనియె. ఓతపస్సంపన్నులారా! మీరందఱు తెంతటి తపోమహిమయో గలవాఁడు మీయాత్మమహోపాధ్యాయుఁడగు గలిగియుండియు నాపాలి దుష్టగ్రహములు నాకు సంతానములేకుండఁ జేసెను. సంతానము లేకుండుటచేఁ బుత్రులు లేనివాఁడఁ బుట్టగిలుచు లేమిమాట స్మరించి నాగతి యేమికానున్నదో కదా యని మిక్కిలి సంతపించుచున్నాను, నాపరితాపముఁదీర్పి నలసిన భారము మీయం దున్నది. ఈ సంతానము గలుగుటకై నే నశ్వమేధ యాగము చేయ సంకల్పించితిని. అసమానఁడైన మునికుమారుని ఋశ్యశృంగునిమహిమచే నామదిలోఁగల కోర్కులన్నియు నెఱవేఱఁగలవు.

అనిన వారందఱు సదయే మెలయినవని యట్లు చేయు మని సంతోషము తోఁ జెప్పఁగా నందు ముఖ్యులయిన వసిష్ఠ ఋశ్యశృంగులను రాజును గనఁ

గొని- నీయాలోచన లెస్సయైనది. నీవు తలపెట్టిన ఫల మవశ్యము ఫలించును. కావున నీకు గార్యభాగమున్నచో పూనుము. కావలసిన పస్తువులన్నియుఁ దెప్పింపుము. యజ్ఞాశ్వమును సంచారమునకై వదలుము. నీసేవకులనందఱ నాయాకార్యములందు నియమింపుము. నీ కసాధ్యము కొంచుకులు గలిగెదరు. సందేహము వలదు. ధర్మబుద్ధిచే నీవు కొడుకులు గావలయు నని కోరితివి. కావున నీకు నలుగురుకొడుకులు గలిగెదరు. నిష్కల్మషచిత్తులసంకల్ప మేల స్వార్థమగును?

అని వాసు చెప్పఁగా రాజు కన్నులనఁగి యాఁనందబాష్పములు రాలఁ దన కిప్పుడే కుమారులు గలిగినట్లు సంతోషించి మంత్రులతో నిట్లనియె—మంత్రు లారా! కావలసినవస్తువులన్నియు సమకూర్చుఁడు. గురువులు చెప్పినట్లు యజ్ఞాశ్వమును వదలుఁడు. దానికి రక్షణార్థము పురోహితు నొకనిఁ బంపుఁడు. సరయువునకు నుత్తరతీరమున యజ్ఞశాలల నిర్మింపుఁడు. శాంతికార్యములన్నియుఁ జక్కఁగఁ జేయింపుఁడు. ఈయజ్ఞము సులభసాధ్యము కాదు. కావునఁ నే కదా రాఁ బలండిఱు దీనిఁ జేయ సాహసింపఁగ. ఏలన, భీమాశ్ర మవిరాధము సంభవించినను గష్టములు తెప్పింపు. యజ్ఞక్రియము దెలిసిన బ్రహ్మరాక్షసులు మంత్రలోపమో తంత్రలోపమో క్రియాలోపమో యేదేని లోపము గలుగు నా యని కాచి వేచియుందురు. లోపము కలిగెనా వారు విఘ్నముచేయుదురు. విఘ్నము కలిగెనా కర్త వెంటనే నశించును.

కావున మిక్కిలి యపాయముతోఁ గూడినది కావునఁనే మీరందఱు నేలో పము రాకుండునట్లు కనిపెట్టి యనిచేయఁబలయును. మీ రిట్టికార్యములందు మిగుల సమర్థులు కావున శ్రద్ధతోఁ బనిచేయఁగోదగ్గఁ- ననిరాజు చెప్పఁగా మంత్రు లట్లే కాని న్నని యంగీకరించి మఱియు నిట్లనిరి.

రాజా! ఇది చక్కఁగా నెఱుఁగునా యను విచారము మీ కేల? మీసంబం మహాత్ములు పూనినకార్య మెన్నఁడైన నిష్ఫలమగునా? మీరు సత్యాత్ములు. సత్పలము గోరియే కార్యమునుచేయువారు. ఇట్లనా రిట్టికార్య ములు చేయఁబూనినపుడు విఘ్నము లెట్ల సంభవించును? మీమునుపటిబలసిన కార్యములన్నియుఁ బ్రమాదపడక హితబుద్ధితోఁ జేసెదము- అని చెప్ప రాజును బొగడుచుండ బ్రాహ్మణులును సెలవులుతీసికొని వెడలిపోయిరి

విప్రకోటులు ఎనిమిదిరి. ఇచ్చట కర్తృపద మమహద్వాచకము. క్రియా పదము మహద్వాచకము. మహాన్సమూహార్థకశబ్దం బమహత్కార్యయుక్తం బయ్యుఁ దద్విశేషణక్రియలు మహత్కార్యనిర్వాహకులు విభాషితము. "పడనడుతురు నిన్నుఁ గన్నఁ బ్రమథగణంబుల" ఇత్యాది. ప్రౌ. వ్యా. శబ్ద ౧౭ సూ. వ్యాఖ్యానమునకు ౩౧౦ పద్యమునకు వ్యాఖ్యానము చూచునది.

౧౩ సర్గము. వసిష్ఠుఁడు యజ్ఞసంభారములు సిద్ధము చేయించుట

చం॥ సమముగ నొక్కయేఁడుగఁ ♦ జరవసంతము రాఁగ గ్రమ్మఱ
స్నమునున నశ్వమేధము నొ♦ నర్పి సుతాప్తికి నై ధిరాధిపుం
డమలు వసిష్ఠుఁ జేరి విధి ♦ నర్చిసి నేసి యధోక్త మేనఁ
క్రమ మొసరింతు విన్నపితిఁ ♦ గానిక యుండఁగఁ జేయుఁ డీకృతిన్. ౩౮-౩

పరిభవసంవత్సరమున ప్రాగ్భవపూర్ణిమనాఁడు సాంగ్రహణేష్టిని జరిగించి మఱు నటిదినమున 'చత్వారి స్సముత్థీ' యును శాస్త్రోక్తరీతిగా బ్రహ్మోదనము, మేధ్యాశ్వబంధనము, స్నపనము, ప్రోక్షణము, అశ్వపరిమోచనము మొదలగు కార్యముల నెఱవేర్చి, యదిమొదలు ప్రతిదినము 'సావిత్ర మష్టాకపాలం నిర్వపతి' యని ప్రత్యుక్తిక్రమముగ సావిత్రాదికర్మములు చేయుచుండవలయును. అట్లు మొదటసంవత్సరము గడచినపిదప రెండవసంవత్సరము ప్రారంభమున దేనియఁబంధము మొగిస్థాపనమునకు ఒయలుదోఁ చెలయుఁ. అది యిఁక మీఁదట సంక్షిప్తమునఁ జెప్పఁబడుచున్నది

సమముగ = పూర్ణముగ, నొక్కయేఁడుగ = ఒక్క సంవత్సరము జరుగఁగా, నాయేఁటి కడపటిమహావాస్య రాఁగా, చారుసమతము = మనోహరమైన వసంతఋతువు లాయెఁ ప్రథమదినమే మనకిటఁ బ్రధానము. సుత + ఆప్తికి = పుత్రులు గలుగుటకు, శివమున = శాంతితో, అశ్వమేధము నొనర్పి - దేవయజనమునకుఁ గొనయొగ అని యథాన్యాయము. ఉభాసంభరణము, త్రైధాతవీయము, దీక్షణీయము మున్నగు కార్యములు చేయవలసియున్నవికదా. కావున నీ దినమునకే యజ్ఞస్థలమునకుఁ బోఁదలతును. ఇదియే భట్టభాస్కరులును జెప్పియున్నారు. 'సంవత్సరస్యాన్యస్మిన్ యోనిమామావాస్యా విధేయా నిహదీక్షణీయాదయ' । త్రైధాతవీయం ప్రకరణాది సప్తదినాని దీక్షా హుతయస్తథాస్టోయని వారివాక్యము. ఇట్లు దేవయజనమునమును సంక్షేపముగఁ జెప్పను. ఇఁక నీ సంరంభమంతయు దీనినే విస్తరించి చెప్పను. బ్రహ్మోదన మను క్రయారంభము మొదలు అశ్వమేధసమాప్తివఱకు వలసినవస్తువుల సంపాదింపనగాని యేకార్యమునకుఁగాని స్వాతంత్ర్యములేదు. కావున నీనడుమ గావలసినవస్తువుల సంపాదించుటకై యధ్వర్యునే ప్రేరింపవలయును. కావున నధ్వర్యువగు వసిష్ఠుని నాకార్యములకై మొదటనే ప్రార్థించుచున్నాఁడు. ఇట్లు భట్టభాస్కరులు చెప్పియున్నారు- 'రశనాం జనతఃపశ్చాదధ్వర్యుఃపరిగీయతే, రాజ్ఞాయ సచ రాజాస్యాద్యావత్సంతిష్ఠతే క్రతు' వని వారివాక్యము. రశనాంజనతఃః- రశనా=ద్వాదశారత్నిరశనాభవతి మహాంజీభవతీయని శాస్త్రమునఁ జెప్పిన యశ్వమేధముగుఱ్ఱమును గట్టుత్రాటియొక్క; అంజనతఃః=య దా

జ్యముచ్ఛిష్యతే తస్మిన్ క్రతుశేషాగ్నయస్త్రయ ఇతి శాస్త్రము విధించినట్లు బ్రహ్మోదన క్రియయందు మిగిలిన నేనిమోదన మనెడు పుత్రులకు, పశ్చాత్ = వెనుక నని యర్థము, నసిష్టునిక్ = ఇచ్చట యుత్యస మాత్రముచేత నసుంజనీయు సూచితము సంధానిక్ = శాస్త్రవిధితోడ నూడనట్లు, యథాశాస్త్రిక్ = శాస్త్రమునఁ జెప్పినదానిని మీఅనక, ఉపక్రమము = యజ్ఞారంభము, ఈక్షణిక్ = ఈయజ్ఞకార్యమున, ద్రవ్యము = దేవతా, కర్మము మున్నగువానిని, విఘ్నహాతిక్ = అడ్డపడుటవలనఁ గలిగెడు చేటును.

తాత్పర్యము

అశ్వమును విడిచినపిమ్మట నొక్కసంవత్సరము పూర్ణముగాఁ గడవఁగా మఱల వసంతర్తువు చైత్రమాసము రాఁగా దశరథుఁడు నసిష్టుని జేరి యశ్వము సంచారము చేసి వచ్చినది. ఇఁక యజ్ఞము ప్రారంభింపవలసియున్నది. మీరు చెప్పినప్రకారము నేను ప్రారంభించెదను సాహాయ్యములు రాకుండ మీరు కాపాడుఁడు.

కం॥ గురుఁడవు నిస్తులమైత్రీ, భరుఁడ వవిచ్ఛిన్నసఖ్యపాలుఁడవు క్షేమం
కరుఁడవు కూరిమి మీరలె, భరియింపవలయు యజ్ఞభారం బెల్లన్. ౩౮౪

నిస్తుల = సాటిలేని, మైత్రీ = స్నేహముచే , భరుఁడవు = నిండినవాఁడవు, అవిచ్ఛిన్న = నడుమనడుమఁ జెడక యొక్కటీ ధారగా వచ్చునట్టి, సఖ్య = స్నేహమే, పరుఁడవు = ప్రధానముగాఁ గలవాఁడవు. క్షేమంకరుఁడవు=క్షేమము కలుగఁ జేసెడివాఁడవు. కావున, కూరిమి = ప్రేమతో, భరియింపను వలయు = ఇచ్చటి నివర్తనముచేత ఆర్త్విజ్యమును మీరు భరింపవలయు ననుట సూచిత మగును.

తాత్పర్యము.

మహాత్మా! నీవు మాకు గురుఁడవు. అంతియకాక యసమానమైన స్నేహ భావమును మాయందుఁ గలవాఁడవు. వంశపరంపరగా నెడఁబెడక వచ్చిన సఖ్యము ప్రధానముగాఁ గలవాఁడవు. మాకు క్షేమమునే కలిగించువాఁడవు. కాఁబట్టి కేవల పౌరోహిత్యమేకాక ఋత్విజుని భారము తదితరభారము లన్ని మీరే వహించి కార్య మెట్లు సఫలమగునో యట్లు నిర్వహింపవలయును.

చం॥ అనవుడు నవ్వసిష్ఠమునిఁ ◆ యీ నీకఁ సర్వము నిర్వహింతు నే
నని సవనంబుఁ దీర్పఁగ నిఁ◆యాజ్యులనై నదృజాతివృద్ధులన్
సనియమధర్ములన్ స్థపతి◆సంఘములన్ వరశిల్పవిజ్ఞులన్
ఖనకులఁ గర్మకారులను ◆ నర్తకవర్ధకి చిత్రకారులన్. ౩౮౫

సనసమును = యజ్ఞమున, నియామ్యులు నైన = ఇదివఱకే నియమింపఁబడినవారిని, సనియము = ఏర్పాటుతోఁగూడిన, ధర్మ్యుల్ = ధర్మకార్యముగలవారిని, స్థపతి = ఆయానస్తుపులఁ దెచ్చుటకుఁ బ్రధానులుగా నియమింపఁబడినవారియొక్క, సంఘములన్ = సమూహములను, వర = శ్రేష్ఠులగు, శిల్పికారుల్ = ఇటికలుచేయువారు మొదలగువారిని, ఖనకుల్ = తవ్వకాదులఁ ద్రవ్వువారిని, కర్మకారుల్ = పనివాండ్రను, నర్తక = నాట్యమాడువారిని, శిల్పక = చిత్తరువుల వ్రాయువారిని, లేఖకారుల్ = లెక్కలువ్రాయువారిని, దీనివలన నపుడు లెక్కలువ్రాయుటయుఁ గలసని యేర్పడుచున్నది. అప్పటికి వ్రాతయే లేదఁగావారివాడము ఖండితము. కూర్చి చెప్పెను అని యధ్యాహారము.

తాత్పర్యము.

అనియిట్లు రాజు ప్రార్థింపఁగా సరికానిమ్ము సర్వము నేనే నిర్వహించెదను అని యజ్ఞకార్యముల నిర్వహించుటకై యేర్పఱుపఁబడిన వృద్ధబ్రాహ్మణులను నియమనంతులైన ధర్మాత్ములను స్థపతిసంఘములను శిల్పవిద్యాప్రవీణులను గుంతలు త్రవ్వువారిని ఇతరకార్యములుచేయు పనివాండ్రను వడ్రంగులను చిత్రకారులను బిలిపించి వారివారికిఁ దెప్పవలసినపనులు వారికి వారికిఁ బ్రత్యేకముచెప్పెను.

చం॥ గొనకొనివేవేలుగను ♦ గూర్పుఁడు తెండిట, కిప్పు డిట్టికల్
ఘనవిపులంబు లైనయుప♦కారిక లుత్తమవిప్రవాటికల్
గనఁగ సునిష్ఠితంబులు ఘ♦ల్ప్రచయాదిక భక్ష్యపానభో
జననిలయంబులు స్వలయుఁ ♦ జక్కఁగ నిర్మితిసేయ నియ్యెడన్. ౩౮౬

గొనకొని = ప్రయత్నించి, ఘనవిపులంబులు = దృఢమైనవియు విశాలమైనవియు - ఇందు నెత్తుకూడ వివక్షితము. ఉపకారికలు = రాజగృహములు, వాటికల్ = గృహములు, సునిష్ఠితంబులు = గాలికి, వానకు శిథిలముగానివి. ప్రచయ = సమూహము, భక్ష్య = తినుబండములు, నిలయంబులు = గృహములు, నిర్మితిసేయుఁడు = కట్టుఁడు.

తాత్పర్యము.

వేలకొలఁది నిముకలు గానలయును. వాని నిప్పుడిచ్చటికిఁ దేవలయును. విశాలములై యొత్తైన రాజగృహములు ఉత్తమబ్రాహ్మణులకు ఋత్విక్కులు మొదలగువారికి విడుదులు దృఢములై ఘనములు భక్ష్యభోజ్యపానీయములు లోనైన వుంచుటకుఁదగినభవనములు చక్కఁగా నిర్మాణము కావలెను.

తే॥ విప్రవరు లుండయోగ్యంపు♦వీటిపట్లు, బహువిధంబులుభక్ష్యాన్న ♦పానములును
గలిగిదృఢ మయివాసయో♦గ్యంబుగాఁగ, వందలకొలందిదీర్పంగ♦వలయుమీరు.
౩౮౭

వీటిపట్లు = వాసస్థానములు; పానములు = త్రాగునట్టి నీరు మొదలగు ద్రవ పదార్థములు, వాసయోగ్యము = వసింపుట కనుకూలము.

తాత్పర్యము.

ఋత్విక్కులకు సహాయులైన బ్రాహ్మణులకుఁదగిన వసతులు నానావిధములైన భక్ష్యాన్నపానములు వినియోగించుటకు నగ్నులై వాసయోగ్యములైన యిండ్లు నిర్మింపవలెను.

కం॥ అట్టిన పనులకును గ, ట్టిట్టము లౌనసకు లొగిని ♦ దీర్పఁగ వలయున్
నెట్టన యెవియెవి కోరిం, బట్టులవి సెండి యుండ ♦ నగు నాయిండ్లన్. ౪౮౮

పనులకు = ఋత్విక్పనులకు, దిట్టములు = దృఢములు, వసతులు = గృహములు, ఒగిని = క్రమముగా, అట్టట్టివి = అట్ట + అట్టి + అవి. అచ్చున కాగ్రేడితంబు పరంబగునపు డుభయ లోపంబు వచ్చుటచే అవియేమ్యాదులలో చేరఁ బడ సంధిలేదు నెట్టన కిళ.హూ. నెట్టనము.

తాత్పర్యము.

ఇవిగాక యిఁకఁ జూడవచ్చిన పెద్దలకు దృఢములైన యిండ్లు కట్టించి యింటింటఁ గానలసిన పదార్థములన్నియు మేల మేల నడుగకయుండును ట్లొక్కసారిగ నించియుండవలెను.

కం॥ ఆరీతి జనపదులకుఁ, జాటుగఁబంబుగను దీర్చి ♦ శాస్త్రోక్తవిధిన్
సారతరాన్నాదులఁ గి, మ్ము,గానము నిడఁగవలయుఁ ♦ గా వశ్రద్ధల్. ౪౮౯

జానపదులకున్ = పల్లెటూరి వారికి, శాస్త్రోక్తవిధి దీర్చి యని యన్వయము. ఈవరము ముందుఁ గృహనిర్మాణములంచని యన్వయించును.

తాత్పర్యము.

మన నగరమువారికి నిర్వాటు చేసి పిమ్మటఁ బల్లెటూరినుండి వచ్చినవారికిఁ గాను శాస్త్రప్రకారము రమ్యములైన నెలవు లేర్పాటులు చేసి వారివారికి గావలసిన యన్నపానాదుల సగౌరవముగా నిమిట కేర్పాటుచేయవలయును. పల్లెలవారు కదా యని యశ్రద్ధ చేయరాదు.

దీనివలన 'శ్రద్ధయా దేయం' మన్నట్లు దానము శ్రద్ధతోఁ జేయవలయు ననిసూచన. ఈవిషయమున భ.గీత. "అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చయత్। అసదిత్యుచ్యతే పార్థ నచ తత్ప్రేత్యనో ఇహ" అర్జున! శ్రద్ధలేక

చేయు హోమము దానము తపస్సు మఱియితరకార్యము అస్తనఁబడును. దానివలన నీలోకమున మేలులేదు, పరలోకమున మేలులేదు, అని తెలుపు చున్నది. "అజ్ఞ శ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి" జ్ఞానము లేనివాఁడు శ్రద్ధలేనివాఁడు సంశయముకలవాఁడు నశించును.

'శ్రద్ధామయోయం పురుషో, యో యచ్ఛ్రద్ధ స్సఏవ సః' పురుషుఁడు శ్రద్ధామయుఁడు. ఎవనిశ్రద్ధ యెట్టిదో వాఁడట్టివాఁడే యగును. దృఢమైనవిశ్వా సమునకు శ్రద్ధయనిపేరు. శ్లో॥ అశ్రద్ధా పరమం పాపం, శ్రద్ధా పాపవిమోచనీ। జహాతి పాపం శ్రద్ధావాన్, సరోపి ర్ణా మివ త్వచమ్.— భా, అశ్రద్ధయే (శాస్త్ర మందు విశ్వాసములేక పోవుటయే) పాపకారణము. శ్రద్ధయే పాపమును దొలఁ గించును. పాము కుబుసమును విడిచినట్లు శ్రద్ధావంతుఁడు పాపమును విడుచును.

తే॥ అన్నిజాతులవారి యథార్హభంగి, సత్కరించుచు వారలు సంతసించు
నటు లొనర్పుఁడు కినుకచే, నైనఁ గామ, బలముచేనైన నవమాన, పఱుపనలదు. 3౯౦

యథార్హభంగిన్ = వారికి వారికిఁ దగిన విధమున, సత్కరించుచున్ = గౌర వించుచు, కినుకచే = కోపముచేత - కామముచే = వేఱుకచేఁగాని, లాభము గోరికాని,

తా త్ప ర్య ము.

అన్నిజాతులవారిని నన్నితరగతులవారిని వారికి వారికి యోగ్యమైన రీతిని సత్కారము గావించుచు వారు తృప్తిపడునట్లు చేయుఁడు. కామముచేనైనను క్రోధముచేనైనను నెట్టివారినైనను నవమానపఱుపఁగూడదు.

చం॥ వలయును యజ్ఞకార్యముల, వ్యగ్రమనస్కుల, శిల్పకారులన్
వలసినయన్నవిత్తము ల, వారిగ నిచ్చి యథాక్రమంబుగా
నలరఁగఁ జేయ, వీడక ర, వంతయుఁ గూర్పుఁడు సర్వముం మదిం
జెలిమియుఁ బ్రీతి నూని, యనఁ, జెచ్చెర వారలు దీర్చి యమ్మునిన్. 3౯౧

వ్యగ్రమనస్కులన్ = జాగ్రత్తగల మనస్సుగలవారిని, అవారిగన్ = సంపూ ర్ణముగ, యథాక్రమముగ = పెద్దపిన్నల వరుసగ; అలరఁగ = సంతోషపడునట్లు; వీడక = వదలక;

తా త్ప ర్య ము.

ఆవల యజ్ఞకార్యములందు హెచ్చరికతోఁ దిరుగుపనివాండ్రను శిల్పులు లోనైన వారిని, వారికిఁ గావలసిన యన్నపానాదు లొసగి వారు కూటికి నీళ్లకు

దేవుడులాడునట్లు చేయక సక్రమముగా నాదరింపవలయును. అల్పకార్యమైనను గొప్పకార్యమైనను జేయవలసినదానిని వదలక చేయుఁడు. చేయుకార్యమును మనస్సులో స్నేహము ప్రీతి కలిగి చేయుఁడు. వెట్టకిఁ జేయకుఁడు - అని వసిష్ఠుఁడు పనివాండ్రను నియమింపఁగా వారు నట్లేచేసి వసిష్ఠునితో నిట్లనిరి

కం॥ మీరు వచించిన విధమునఁ, గారియము లీర్ష్య టయ్యెఁ ♦ గడమపడక యిం
కేరీతి వచించిన నా,తీరున సర్వంబు వేగ ♦ దీర్చ్తు మటన్నన్. ౩౯-౨

కారియములు = ఎగలు , కడమపడక = కొఱఁతలేక , కార్యశబ్దభవము - కారియము.

తాత్పర్యము.

అయ్యా, మునీంద్రా' మీరుచెప్పిన పనులన్నియుఁ జేసితిమి. ఏలోపము లేదు. ఇంకను నేమైననుండిన జెప్పుము చేసెదను.

* వసిష్ఠుఁడు రాజులను బిల్వ సుమంత్రుని నియమించుట *

చం॥ అతఁడు సుమంత్రుఁ జూచి విదితాప్తకి ! చయ్యనఁ బిల్వఁబంపుమీ
క్షితిఁ గల సర్వధార్మికుల ♦ శిష్టధరామరభూమిపాద్యకా
ద్రతతుల సర్వదేశగన,రప్రకరంబుల వేసవేలు, స
త్కృతు లొనరించి శ్రద్ధ దలఁ♦గింపక రక్తిపురస్సరంబుగన్. ౩౯-౩

ఇట్లుపకరణములు సమకూర్చి యిఁక రాజులను బిలిపించుట చెప్పుచున్నాఁడు.

విదిత + ఆప్తక = ఎఱుఁగఁబడిన యందఱు మనస్సుగలవాఁడా, శిష్ట=శ్రేష్ఠులగు, ధరామర = బ్రాహ్మణులయొక్కయు, ప్రకరంబులన్ = సమూహములందు, తలఁగింపక = వదలక, రక్తిపురస్సరంబుగన్ = ప్రేమ మున్నగ, వైశ్యము = శీఘ్రమే.

తాత్పర్యము.

అనిన వసిష్ఠుఁడు సుమంత్రునితో నిట్లనియె. సుమంత్రా! నీకందఱ చిత్తవృత్తులు తెలియును. ఎన రెవరి నెట్లు పిలువవలయునో యాదరింపవలయునో నీ వెఱుంగుదువు. కావున దేశములందుఁగల ధార్మికులను శిష్టులైన బ్రాహ్మణులను వైశ్యులను శూద్రులను అన్ని దేశంబుల నుండు నానాజనములను యజ్ఞమునూడ రమ్మని త్వరగా శ్రద్ధతోఁ బిలిపింపుము.

చం॥ జనకుని సత్యవిక్రమని ♦ శౌర్యధనాఢ్యుని వేదశాస్త్రని
ష్ణుని మతీఁ బూర్వబాంధవుని ♦ సూరిజనాగ్రణి నీవ పిల్వుమీ

యనఘ మహాత్మ సత్కృతుల ♦ నాదృతిఁ దన్నుచు, మున్నమున్న నే
ననితిని శిష్టుఁ డిష్టుఁడును ♦ నై యతఁ డొప్పటచే నెఱుంగుమా. ౩౨

సత్యవిక్రమునిక = నిజమైన పరాక్రమము గలవానిని, పూర్వబాంధవునిక = చిరకాలస్నేహితుని, సూరిజ + అగ్రణి = పండితులలొ గొప్పవానిని, జనకునిక = జనకమహారాజును అవమతిన్ = నీచునితో, నీవు + అ = నీవే స్వయముగా బిలువవలయును. మఱి యెవ్వరిని పరాకరాని భావము. మీరుదలఁపని వన్నియు సుమంత్రుఁడు స్వయముగా బిలువఁబడిన కారణములు. మునుమున్న = మొట్టమొదట - అంటిరిరాజులకంటె ముందు, పూర్వబాంధవుని ననఁగా ముందు చుట్టము కాఁబోవువాని రని యొనరింపఁజేఁ దెలిసి వస్తిమఁ జిట్లు చెప్పె నని తి॥ వ్యా॥

తాత్పర్యము.

నీవు మొట్టమొదట సత్యోపక్రముఁడును, మిక్కిలిపూర్వ కాలస్నేహితుఁడును శౌర్యవంతుఁడును, వేదశాస్త్రాచారములందు సుస్థిరులవాఁడును, పండితులందు శ్రేష్ఠుఁడును నైన జనకమహారాజును నీవేపోయి స్వయముగా సగౌరవముగ సత్కారపూర్వకముగఁ బిలువవలయును. నీయం దైశ్వర్యశౌర్యత్రియశౌర్యము లెండుగలిగి స్థిరుఁడు, మిత్రులలో మొట్టమొదట నీయనఁదగిన వాఁడు - మిత్రులు మొట్టమొదట నీవనఁదగిన వాఁడు. ఇట్టి యోగ్యుఁడగుట ప్రథమాహ్వానము.

కం॥ సతతము ప్రియవాదియు నృపహితుఁడును ధీరుఁ డగు కాశిరాజు ♦ నృద్ధుని ధీర్మిక్
సుతసహితు సృపతిమామ, హితగతిఁ గైకయిసుఁ బిలుపు ♦ మీవే యిటకున్.
౩౩

సతతము = ఎల్లప్పుడు, ప్రియవాదియు = ప్రియములు పలుకువాఁడును, నృపహితుఁడును = మనరాజుమేలుకోరువాఁడును, ధీరుఁడు = ధైర్యవంతుఁడును; ధీర్మిక్ = ధీర్మికుని, మాతయొక్క కైకయిచేఁ బిలుపు మనరాఁడమామ యగు కేకయరాజును బుత్రులతోఁడ రమ్మని నీవే పిలువవలయును.

తాత్పర్యము.

ఎల్లప్పుడు ప్రియములు పలుకువాఁడును, మనకు మేలుకోరువాఁడును, ధైర్యవంతుఁడును, ధీర్మికుని కొడుకు, = కైకయి పెద్దతల్లియు మా తాతగారి సోదరి కైకయరాజును కొడుకులతోఁడ రమ్మని నీవే పిలువుము. పంపలఁ దగదు.

జనకమహారాజు యోగ్యుఁడే విశిష్టుఁడు అయోధ్యకు నైకట్య స్నేహబాంధవ్యమును బట్టి ముఖ్యుఁడు కాశిరాజు. వీరిద్దఱయినవరువాత సంబంధులు. ఈవరుసను

బట్టి చూడ బంధువులకంటె యోగ్యులను మిత్రులను ముంచుగను హెచ్చుగను నాదరింపవలయునని యేర్పడుచున్నది.

తే॥ అంగవిషయాధినాథు మహాయశస్వి, రోమపాదుని నృపతిశార్దూలమిత్రు
దోడితెమ్ము మహాభాగుఁ ♦ దోన నీవ, నృశ్యశృంగుఁ బొనరించుమసాధుచరిత! ౩౪

అంగవిషయాధినాథున్ = అంగదేశపు రాజును, మహాభాగున్ = మహా భాగ్యవంతుని, తోడితెమ్ము = పిలుచుకొనిరమ్ము.

తాత్పర్యము.

అంగదేశపురాజైన మిగిలిన స్త్రీమంతుఁడైన మనవాఁడు స్నేహితుఁడైన రోమపాదుని నీవే సత్కారపూర్వకముగ పిలుచుకొనిరమ్ము.

తే॥ భానుమంతునిఁ గోసల♦పాథు వేఁడుఁడు, సర్వశాస్త్రవిశారదు ♦ శౌర్యధనుని
మగధనాథు వదాన్యసం♦ఘాతవేది, నృశ్యశృంగుఁ దోడితెఁ♦డుగముసీవు. ౩౫

సదాన్యున్ = దానశీలిని. ఈపదమునకు మూలము కన్నిరామాయణ ప్రతులందు లేదు, కొన్నిటఁ గలదు సంప్రతిపత్తిచేత = లభించినముచేసిన వాఁడు. భానుమంతుఁడు కౌసల్యతండ్రి) మగధరాజు సుమిత్రతండ్రి లేదు తోడితెచ్చుటకు.

తాత్పర్యము.

కోసలరాజగు కౌసల్యతండ్రిని భానుమంతుని సర్వశాస్త్రములందుఁ దండితుని శౌర్యవంతుని మఱియు సుమిత్రాదేవితండ్రి యగు దాతయు భవిష్యజ్ఞానముఁ గలవానిని నీవే పోయి సత్కరించి పిలుచుకొనిరమ్ము.

కం॥ తూరుపుభూమీశులు సో, వీరులతిని సింధురాజ♦బృందాకునిఁ
సౌరాష్ట్రీయుల దక్షిణ, భూపాలుల నెల్లవారిఁ బొలుపుగ నిటకున్. ౩౬

రాజబృందాకుని = రాజశ్రేష్ఠుని, సౌరాష్ట్రీయులన్ = సురాష్ట్రదేశ ప్రభువులను.

తాత్పర్యము.

తూరుపుదేశపురాజులను, సౌవీరరాజును, సింధుదేశపురాజును, సురాష్ట్ర పతులను, దక్షిణదేశపురాజులను దూతలచేఁ బిలిపింపుము. వీరినిమిత్తమై నీవు పోవలసినపని లేదు.

కం॥ ఇంతలు సంతలు బుడుతలు, కాంతలు సహచరులు హితులు ♦ గలవారిలతో
నంతలపొంతలవారిని, నెంతేఁ దమిఁబిల్వఁ బంపుఁమీ యావేళన్. ౩౯౯

ఇంతలు సంతలు = చిన్నవారు పెద్దవారు, బుడుతలు = పిల్లవాండ్రు, చిన్నబిడ్డలు పెద్దబిడ్డలు నని భావము. అంతల పొంతలవారిని = దూరపు బంధువులను, ఎంతేని = అధికమైన, తమిన్ = సంతసమున. నాల్గవపాదమున ప్లుతయతి.

తా త్ప ర్య ము.

వీరుగాక మనరాజుగారి దూరపుబంధువులను, సమీపబంధువులను, భార్యలతో మిత్రులతో తోడివారలతో చేతికెదిగిన చేతికెదుగని బిడ్డలతో రమ్మని యాసక్తితోఁ బిలువ మనుష్యులను బంపుము.

కం॥ అనవుడు వసిష్ఠనుడుల, న్వినిపంచెను సృపులఁ బిల్వ ♦ వే తగువారిన్
జనఁ దాన ముని వచించిన, జనపతులం బిలువ నర్హ♦సంభావనలన్. ౪౦౦

అనవుడున్ = ఈప్రకారము వసిష్ఠుడు చెప్పఁగా, అర్హసంభావనలన్ = తగిన గౌరవములతో.

తా త్ప ర్య ము.

ఈప్రకారము వసిష్ఠుడు చెప్పఁగా నాయన పలుకులు వీని కొందఱను బిలుచుటకుఁ దగినవారిని బంపి కొందఱను బిలుచుటకు తగిన పూజాద్రవ్యములతోఁ దానే పోయెను.

కం॥ అంతలఁ గర్మాంతికు లా,వంయుఁ గొఱలేక తీర్చి ♦ యన్నియుఁ దద్వృ
త్తాంతముఁ దెలిపిరి మునిజన,కాంతునకుం జక్కనయ్యెఁ ♦ గార్యము లనుచున్. ౪౦౧

కర్మాంతికులు = కార్యములుచేయువారు, ఆవంతయు = అవగింజంతయైన; కొఱలేక = కొఱతలేక, తీర్చి = చక్కఁజేసి.

తా త్ప ర్య ము.

సుమంత్రుఁడట్లు పోయిన పిమ్మటఁ బనిచేయువారు కొఱతలేకుండఁ బనులన్నియుఁ జక్కఁజేసి గూర్మిత్తాంతము వసిష్ఠునకుఁ దెలిపిరి.

చం॥ కిసి యపే యన్నియు స్మనియు ♦ గాటపుహర్షముతోడ నెల్లరం
గనుఁగొని వారి కిట్లనియెఁ ♦ గార్యభరాతిశయంబు దోఁపఁగన్
బను లొనరించుచేళఁ బొర♦పాటున నే నెవఁడేని నెప్పు డే
జన దవహేల యీవి, నటు♦సల్పిన దాత నిజంబు రూపఱున్. ౪౦౨

గాటము=గొప్ప, అవహేలన= అనమానపఱచుట, ఈవి= దానము, దాత= ఇచ్చువాఁడు, గూహఱుఁ = నశించుగ. 'శ్రద్ధయాదేయం' దాన శ్రద్ధతో దాన ముచేయవలయును గాని 'అశ్రద్ధయాఽదేయం' అని అవమానదృష్టిఁ జూచి యియ్యరాదు.

తా త్ప ర్య ము.

పనివాండ్రుచేసిన పను లన్నియుఁజూచి సంతోషపడి యెల్లవారలంజూచి తరువాత జరుగవలసిన కార్యములభారము నాలోచించి వారితో నిట్లనియె. అయ్యలారా! కట్టుకార్యములు చక్కగాఁజేయించితిరి. కాని యిఁకఁ బెట్టుకార్యములున్నవి. ఆపనులు చేయునప్పుడు దానవిషయంబున సమమానదృష్టిఁ జూచి యెవ్వరికి నియ్యరాదు. కొలఁదివారినైనను గొప్పవారినైనను బహుమానదృష్టిఁ జూచి సగౌరవముగ దాన మియ్యనలయుఁగ. మీ రట్లనఁజేసిం దానకుఁ గీడు కలుగును - ఇదిసత్యము.

—* యజ్ఞంబుఁజూడ నానా దేశములరాజు లయోధ్యకు వచ్చుట *—

క౦॥ ఈరీతి బలుక నావల, ధారణిపైఁ గలుగు సకల♦ధాత్రీనాథుల్
చేరి రయోధ్యాపురమును, హారాదిక బహువిధోప♦హారంబులతోన్. ౪౦3

బహువిధ + ఉపహారంబులతోన్ = అనేకవిధములైన కానుకలతో.

తా త్ప ర్య ము.

ఈరీతి నందఱను హెచ్చరించి బోధించి నియమించిన పిమ్మట నానాదేశపు రాజులందఱు హారములు లోనైన పలుతెగల కానుకలు తీసికొని యయోధ్యా పురముఁ జేరిరి.

క౦॥ శేయుం బవలును ధరణీ,నాయకు లరుదేర ముదము♦నం బొలుగుచు మే
ధాయుత మైత్రావరుణియు, నాయాజిం గాంచి పల్కె ♦ నయగతిదోఁపన్. ౪౦౪

మేధాయుత = చక్కనిబుద్ధితోఁగూడిన, మైత్రావరుణి = వసిష్ఠుఁడు, (చూడు ఉత్తరకాండము పద్యము ౧౧౦3) మైత్రావరుణి - మైత్రావరుణుఁడని రెండురూపములు గలవు.

తా త్ప ర్య ము.

రాత్రియనక పగలనక యీవేళ యావేళయనక రాజులారాఁగా నందఱు సద్భావముతో వచ్చిరిగదా యని వసిష్ఠుఁడు పొంగి దశరథునితో ససయముగ నిట్లనియె,

ఉ॥ వచ్చిరి ధారిణీశులు భవత్సహితాజ్ఞ వహించి, కానుకల్
దెచ్చిరి వేనవేలుగఁ బ్రదీయసవార్థిము, వారి నందఱిన్
గ్రచ్చఱ యుక్తరీతిని సనంగ నియోగికులీ నాదరించితిన్,
మెచ్చిరి నీనియంత్రిత, కమేయగుణాకర! లెమ్ము చెచ్చెరన్. ౪౦౫

అమేయ = మితిలేని, గుణాకర = గుణములకునిధీ!, భవత్ = నీయొక్క, మహిత + ఆజ్ఞ = పూజింపఁబడిన యుత్తరువును, సహించి= తలఁదాల్చి, త్వరిత = శీఘ్రముగ, నియంత్రితకు = ప్రభుత్వమునకు, నీవుచేసిన యేర్పాటులకు.

తాత్పర్యము.

రాజేంద్రా! దేశదేశ రాజులందఱు నీ గొప్పయాజ్ఞ శిరసావహించి వచ్చిరి. నీయజ్ఞముకొఱకై వేలకొలఁదులుగఁ గానుకలుదెచ్చిరి వారినందఱి నెవ్వరెవ్వరి నెట్లెట్లాదరింపవలయునో యట్లట్లు మర్యాదతోఁ నాదరించితిని. నీవుచేసినయేర్పాటులను వారు చాలమెచ్చిరి. ఇఁక లెమ్ము

కం॥ జన్నము నారంభింపఁగ, జన్నపుశాలలను జూడఁ ♦ జనుదెఁ, మ్రుగుఁ దా
మున్నవి సిద్ధము నస్మన్, నన్నియు మతివిచిత్రములయట్ల సృపాలా! ౪౦౬

జన్నపు శాలలు = యజ్ఞశాలలు, మతివిచిత్రములయట్లు = సంకల్పముతోఁ జేయఁబడినట్లు, యజ్ఞశబ్దభవము జన్నము సహస్రముతోఁ నెంతయైన సంకల్పింప వచ్చును. చేతితోఁ నాప్రకారము చేయుట కష్టముకదా!

తాత్పర్యము.

స్థలములు చేసినపనులు పరిశీలించుటకును యజ్ఞము ప్రారంభించుటకును లేచిరమ్ము. అన్ని సంకల్పములవలనఁ గలిగినట్లున్నవిగాని చేతితోఁ జేసినట్లులేదు.

ఉ॥ చెప్పఁగ ఋశ్యశృంగుఁడు వసిష్ఠుఁడు నిట్లను, పుణ్యులగ్నమం
దప్పుడ రాజు దా వెడలి ♦ యచ్చటి కేగిన, ఋశ్యశృంగుఁ దా
రొప్పుగ మున్నుగాఁ గొని ద్విజోత్తమ మెల్లరు యజ్ఞకర్మమున్
దప్పక చల్వఁ బూనిరి యథావిధిగా సరయూ తరావనిన్. ౪౦౭

అర్థము సుగమము.

తాత్పర్యము.

వసిష్ఠుఁడు ఋశ్యశృంగుఁడు నిట్లుచెప్పఁగా దశరథుఁడు మంచిముహూర్తమందు బయలుదేఱి యజ్ఞశాలకుఁ బోగాఁ బ్రాహ్మణులందఱు ఋశ్యశృంగుని ముందుంచుకొని సరయూనదియుత్తరతీరమున యజ్ఞకర్మము నారంభించిరి.

౧౪ సర్గము. అశ్వమేధయాగ ప్రారంభము

సీ॥ అశ్వంబు విడిచి హాయన మాటయునది, గ్రమ్మఱ బిప్పలవ్రజమునందు
బంధించి హయమేధపసన్నైపుండరో, పూర్వంబుగా ద్విజపుంగవులును
బ్రతిపత్తు మొదలుగా ప్రతిగినంబును మూఁడు, వైశ్వదేవంబులు వఱలునట్లు
సప్తవాసరములు సల్పి క్రమంబుగ, జరిపి ప్రసర్గోపసదములాది

తే॥ నవలఁ బ్రాతస్సవన మాది నైగ్రహించి, సోమవల్లిని విధ్యుక్తి స్తుతి యొనర్చి
యంగమాధ్యందినముఁ దృతీయంబుఁ దీర్చి, రోలినూర్యనాతిక్రాంతలోకుండ.

౪౦౨

సంవత్సరాంతమున యజ్ఞాశ్వము తిరిగివచ్చుటయు, యజ్ఞము ముగుసుటయు నిఁక బూర్ణముగఁజెప్పఁబడును.

హాయనము = సంవత్సరము- కొంత కక్కఱగా సంవత్సరమని గ్రహింపవలయును. దీని వివరము ముందు తెలియఁగలదు. గ్రమ్మఱ = ఆగ్రహారము, బిప్పలవ్రజము = (1) రాపినుంగికులతో నిండినందు - (2) రావి కట్టలతోఁ జేయఁబడిన పసులకొట్టమునందు, బంధించి=కట్టి. యజ్ఞాశ్వము విడిచివచ్చినప్పుడు కర్తవ్య విధి మొట్ట మొదటఁగా మొదటిసంవత్సరమున గ్రామమును స్వేచ్ఛావిహారార్థమై విడువఁగా నదియు నట్లు విహరించుచుండ రాజపుత్రులు, ఉగ్రరాజులు, సూతగ్రామణులు, ఋత్విక్సంగ్రహీతలు అను వారొక్కొక్కరు నూఱేసిమందిగా నెనిమిది వందలమంది దానిసంరక్షణార్థమై వెంబడి పోవలయును. వీరు దానిని మఱలింపఁగూడదు. అది యట్లు తిరుగుచుఁ దుదకుఁ దానగ్ గృహామునకు మఱలి వచ్చును. ఆప్పుడు బ్రహ్మ, అధ్వర్యుఁడు, సదస్యుఁడు, ఉద్గాత అను నలువురుఋత్విక్కులు దానిని రథకాయనిగృహమున బంధించి దాని నాలుగుపాదములయందు "ఇహధృతి స్స్వాహా" ఇత్యాదులగు మంత్రములఁ జెప్పి హోమముచేయుదురు. 'రథికారగృహే నిత్యం ఏనత స్సాయమగ్నయ' ఇతి-చతుర్ధ పత్ను హోమవ్యాఖ్యాకర్తృస్మృతయః క్రమాత్' అని దీనికిఁ బ్రమాణము. అశ్వవిసర్జనసంవత్సరమున పరుగొకండుమాసములు గడచినపిదప దాని నచ్చట నుండి తోలికొనివచ్చి సదస్సునకుఁ దెచ్చి యందు సశ్వాభిధ్నయజ్ఞమున బంధింపవలయును. "ఊర్ధ్వ మేకాదశాన్మాసా దాశ్వాభిత్తే స్సజేచ్ఛ్వం బధ్నీయా" దితి యాపస్తంబసూత్రము దీనికిఁ బ్రమాణము. ఆ సంవత్సరము పండ్రెండవమాసమున యజ్ఞమునకు వలసిన సామగ్రులను సంపాదించుకొని యీ సంవత్సరము కడపటి ఫాల్గునామావాస్యానాఁడు ఋత్విక్కులతో యజ్ఞశాలను బ్రవేశించి రెండవ సంవత్సరము ప్రథమదినమగు పాడ్యమిమొదలు అశ్వమేధయజ్ఞ మారంభింపవలయును.

ద్విజప్రుంగవులు = బ్రాహ్మణశ్రేష్ఠులు - ఋత్విక్కులు. నైభాండక = విభండక ఋషిపుత్రుడగు ఋశ్యశృంగుడు. పూర్వకంబుగా = ముందుగా. అతడే ఋత్విక్కులలో ప్రధానుడగు బ్రహ్మ యగు ఋత్విక్కని దీనిచే సూచింపఁబడును. వైతశుద్ధమున పాడ్యమి మొదలు ఏఁబదినములు 'త్రీణి త్రీణి వైశ్వదేవాని జుహోతి' యని శాస్త్రము చెప్పినట్లు ఇరువదియొక్క హోమములను 'పూర్ణాహుతి ముష్టమాం జుహోతి' యని శ్రుతి చెప్పిన క్రియావిశేషమును జేసి రచుచున్నాఁడు. ప్రతిపత్తు = పాడ్యమి, వైశ్వదేవము = ఒకానొకహోమము, వఱలునట్లు = ప్రకాశించునట్లు, సప్తవానరములు = ఏఁబదినములు, సల్పి = పూర్ణాహుతి యంత్యముగా జరిఁప, క్రమంబుగ = క్రమముగా, మీమాంస, కల్పసూత్రముల క్రమము తప్పక జరుపఁ 'నాగ్నిర్హోత్రే పౌర్ణమాస్యాధ్వర్యుప్రత్యక్ సదోతీయా' ద్యుక్తక్రమము తప్పక ఋత్విక్కులందఱు కార్యసిద్ధులు జరిపిరని భావము. ఇట్లు సోమక్రియణమైనపిదప సోమలతారాజమునకు అభివర్ధకములగు కొన్ని క్రియలను జరుపుచున్నాఁడు — ఆదిగ = మొదట, ప్రసర్పిన్ + ఉపసదములు = 'దేవా వై సత్ర మాసత' ఇత్యాదిగ ప్రసర్పిబ్రాహ్మణమునఁ జెప్పియున్న ప్రసర్పిన్ అను క్రియావిశేషమున క్రమముగ నీఁ ప్రసర్పిన్నుపసదములు అను బహువచనము 'త్రిరేవ సాహ్నా సోమానుద్వాసయేత్' అనుటచే నతిదేశశాస్త్రమును బట్టి ప్రాప్తమగు పంచకృత్వోపసదములనుగూడఁ జేసిరని సూచించును.

ఇఁక సోమప్రయోగమును వర్ణించుచున్నాఁడు. అంతర్ = ప్రసర్పిన్, ఉపసదము లయినపిదప, ప్రాతస్సవనము - ఉదయమునకు క్రమముఁ జేసుటకు, ఆదిగ = మొదట, ఐంద్రము = ఇంద్రుఁడు మహిమ చెప్పఁబడి సోమరసమును (ఐంద్రము = ఇంద్రుఁడు దేవతాగణముల హవిస్సు ధానసములు, కరంభము, పరివాపము, పురోడాశము, పయస్య యని యైదవిభేదములు) ప్రాతస్సవనమునందలి హవిస్సులు 'ఇంద్రాయవతే ధానాని ఇంద్రాయపూషణ్వతే కరంభాం సరస్వతే పరివాపం ఇంద్రాయ పురోడశం మిత్రాగ్నిభ్యాం పయస్యా' యని చెప్పినట్లు యీ యైదు హవిస్సులను ప్రాతస్సవనమునం నింద్రునిఁ గూర్చియే హోమముచేయవలయును. 'అధకన్యాదేవేషాగ్ం హవిషామంత్రమేవ యజంతి'యను ప్రమాణము.

మాధ్యందినసవనమునను, సాయంసవనమునను పయస్యతప్ప తక్కినవానిని హవిస్సులను హోమముచేయవలసినదే.

అంతర్ = ప్రాతస్సవన మనుపేరుగల మొదటి క్రియావిశేషమున, ఆసదన, తృతీయము = సాయంసవన మను మూఁడవక్రియావిశేషము; న్యూనాతిరిక్తతలు = హెచ్చుతక్కువలు, ఓలిన్ = క్రమముగా, దీర్చిరి.

తాత్పర్యము.

సంచారార్థమై గుఱ్ఱమును విడిచి సంవత్సరము సమీపింపఁగా, నది క్రమ్మఱి రాఁగా దాని రావితోఁ బ్రసంగమందు కట్టఁ బ్రయత్నమేధమం దాసక్తులైన బ్రాహ్మణులు ఋశ్యశృంగుఁడు మొదలుగా పాడ్యమిమొదలు దినదినము మూఁడు వైశ్వదేవంబు లేడుదినములు చేసి ప్రసంగ్యముపసదము లను కర్మములను ప్రాతస్సవనమును మొదట నైంద్రము సలిపి సోమతీఁగను శాస్త్రముఁ జెప్పిన చొప్పున స్తుతిచేసి యంతఁ దృతీయము సూర్యోదినము వీనియం దేమియుఁ గొఱఁత లేకుండ శాస్త్రంబుఁ జెప్పఁబడిం ప్రకారము సలిపిరి.

చం॥ స్ఖలితము హోమలోప మెటఁ ♦ గాఁకము, సర్వము మంత్రవంతనై
వెలసె నిరంతరాయముగ ♦ వేఁడిక కేఁటు నొక్కఁ డేనియున్
గలుగఁడు డప్పి నాఁకటను ♦ గాఁతియ నొండొకవాఁడు, విఘ్నాలం
బెలియనివాఁడు, నూర్ల్కొలఁదిం దగుశిష్యులు లేనిపుణ్యుఁడున్. ౪౯౯

స్ఖలితము = (1) క్రమముతప్పి హోమము చేయఁబడినది (2) హోమము నకై పాత్రమునుండి యెత్తుచున్నపుడు అగ్నిచేవలఁ జెల్లాచెదరుగునఁబడినది హోమలోపము=హోమమునందు లోపము, సర్వము=సకలహోమములును, మంత్రవంతమై-ఆ యా మంత్రములతోఁ గూడినవై, నిరంతరాయముగ=విఘ్నము లేక. విఘ్నశాంతికై రక్షోఘ్నమంత్రాదులను బఠించుచుండిరి. కాన నచటి క్రియాకలాపములన్నియు నిర్విఘ్నముగా నడిచినవి. కాఁబట్టి యన్నిహోమములును వానివానిమంత్రములు తప్పక చెప్పి హోమము చేయఁబడినవి. హోమముచేయకమఱచినదియుఁ గ్రమముతప్పి హోమముచేసినదియు నొక్కటైనఁ లేదని భావము-అని కొందఱు. ఇటఁ జెప్పఁబడిన హోమములు అశ్వమేధమునఁ జేయవలసిన అన్నహోమము మున్నగునవి. అవి యనేకములు కానఁ దప్పులు సంభవింపవచ్చును. అట్టి వెప్పియును సంభవింపకయుండునట్లు మిక్కిలి జాగ్రత్తగాఁ జేసిరి. 'పత్నీసంయానాంతే హాన్యగ్నిష్టోమేతు సంస్థితే । ప్రజాపతి సమేగీతే వీణాగణికిభి ర్నృపే । అస్తంగతే సహస్రాంశా వారుహ్యాశ్వోత్తమం నిర్మితాః । షట్త్రింశతమథానందీ । స్తావంతో ధ్వర్యుభిర్వృతాః । అప్రాకృతైస్సమైర్దీర్ఘదండైః ఖదిరసంభవైః । సర్వాంతారాత్రిమన్వాని దశాజ్యదీని జుహ్వతి । సంఖ్యాహుతీ స్తా స్సమైదేవ హుత్వా పరార్ధపర్యంతమథక్రమేణ । హుత్వాశ్వనామప్రభృతీనిరాత్రే శ్శేషోధ్య సంఖ్యాహుతిభి స్సమాప్య' యను యాజ్ఞకవాక్యము ప్రమాణము. ఇంక నన్నదానసమృద్ధినిఁ జెప్పుచున్నాఁడఁ. సోమలతాక్రయ మయినపిమ్మట వపాహోమ మగునంతవఱకు యజ్ఞాన్నమును భుజింపరాదు. అట్లు భుజించినఁ బాపము సంభవించును, అని 'నదీక్షితాన్నమ

శ్నీయాత్ -హుతాయాం వపాయాం దీక్షితాన్నమశ్నీయా' ద్గని శాస్త్రములు చెప్పుచున్నను వీరిట్లు భుజింప హేతువేమనఁగా దశరథుఁడు తనసొత్తునంతయు వసిష్ఠునికి స్వాధీనపఱిచెను. తనస్వాతంత్ర్య మందుండి నడలుకొనెను. అప్పుడు సొత్తు యజమానునిదికాదు. వసిష్ఠునిది. కాఁబట్టి యీయన్నము యజ్ఞముననుం చినను భుజించువారికి దోషము లేదు. ముందు చెప్పిన శ్రుతివాక్యములు యజమానుఁడు తనసొత్తుగా నభిమానించెనేని యట్టి యన్నమును భుజింపఁగూడదు. కావున శాస్త్రవిరోధము లేదు.

తాత్పర్యము.

హోమము చేయునపుడు చేయిదప్పి పాఱిపడినదిగాని చేయవలసినది లోపించినది గాని యేకార్యమందును లేదు. అన్నికార్యములు నిమంత్రకముగానే విఘ్నములేక జరిగెను. వినోదమునకైనను నొక్కఁడైనను నా కాకలి నాకు దప్పియన్నవాఁడు లేఁడు. బ్రాహ్మణులందు వేదవిద్య రానివాఁడుగాని శిష్యులులేని వాఁడుగాని లేఁడు.

ఉ॥ పాఱులు నాధవంతులును ♦ బొలుదు స్నిగ్ధులు వ్యాధిచేత నో
టాఱినవారలుఁ శ్రమణు ♦ లంగనలు నిర్విధిదానంబులుఁ
గాఱఁగఁ జేరిలఁ ఘృతము ♦ కమ్మని పప్పులు పిండినంటలుఁ
జూఱలుగా భుజించి రటఁ ♦ బి క్కపుమక్కువ ముక్కుఁబంటిగన్. ౪౧౦

పాఱులు = బ్రాహ్మణులు, నాధనంతులు = సేనకులు, బ్రాహ్మణశబ్దముతోడ సేనక శబ్దముచెప్పుటచేత బ్రాహ్మణులకు భుశ్రూషచేయు శూద్రులని యర్థము. నాధవంతులు - నాథుఁడు (= యజమానుఁడు) కలవారు. ఓఱనినవారు = బల హీనులు, శ్రమణులు = (1) దిగంబరులు - "శ్రమణా వాతవసనా"యని నిఘం టువు (2) సన్న్యాసులు = "చతుర్థ మాశ్రమం ప్రాప్త శ్శ్రమణా నామ తేస్మృ తా" యని స్మృతివాక్యము. శ్రమణశబ్ద మిచ్చటఁ బ్రయోగింపఁ బడియుండుట చేతను బౌద్ధసన్న్యాసులకు శ్రమణులని పేరుండుటచేతను బౌద్ధమతము వ్యా పించినపిమ్మట రామాయణము రచింపఁ బడెనని కొందఱు తలంతురు. బుద్ధుఁడు పుట్టకముం దుండియు సంస్కృతమున నీపద మున్నది. ఆపేరిచేతనే బౌద్ధస న్న్యాసులు తమ్ముఁ బిలుచుకొనసాగిరి. అంతియకాని యీ పదము బౌద్ధులు సృష్టించినది కాదు, అంతకుముందు లేకయుఁ బోలేదు. సైత్యశబ్ద మిట్టిదే. 'భీమపరాక్రమ' యని రామహనుమంతులవిషయమున రామాయణమం దుండుటచే భీముఁడు పాండవుఁడు కావున నా తర్వాత రామాయణము వ్రాయఁబడె, నని యొకఁడు వ్రాసెను. వివిధ + ఓదనములు = వివిధములగు నన్నములు; ముక్కుబం టిగ = ముక్కు మునుఁగువఱకు, చూఱలు = కొల్లలు.

తాత్పర్యము.

బ్రాహ్మణులును - సేవకులును - పిల్లవాంప్ర - ముసలివాంప్ర - రోగకీడితులు - విరక్తులగు స్త్రీలు నానావిధములైన యన్నములు - చేలకొలఁది నెయ్యి - రుచిగల పప్పులు - పిండివంటలు - వీనిసన్నిటిని ముక్తముగఁగ ప్రీతితో కొల్లలుగా లొట్టలువేసికొనుచు భుంజించిరి.

ఉ॥ అంచితభక్ష్యభోజ్యములయచ్చపుగమ్మనివాసనల్ ఘుమా
యించుచుఁ దీర్ప నాఁకలిని ♦ నెంతయుఁ ద్రేఁచుచుఁ బొట్ట డప్పుచున్
మించినగుగ్గి సాపడియు ♦ మేకొనఁ జాలమిఁ గృష్ణ పిష్టముల్
దించి చనంగ లే, కెసకు ♦ దీర్చిర దెట్టలొ శాకపాకముల్. ౪౧౧

అంచిత = ఒప్పునట్టి, భక్ష్య-కరిములగు తినఁదండములయొక్క-యు-వడలు మొదలైనవి భోజ్యములు = అన్నము మొదలయినవాసియొక్క-యు, అచ్చపు = పరిశుద్ధమగు, మేకొనఁ = పొందఁ.

తాత్పర్యము.

మనోహరములయిన భక్ష్యములయు భోజ్యములయుఁ గమ్మనివాసనలే ఘుంఘుమ్మని ప్రసరించి యూఁకలి దీర్చుచుండఁగాఁ ద్రేఁపులు తేర్చుచుఁ గడుపులు నిమిరికొనుచు రుచిగలనవ్వులచే జిహ్వాచాపలముచే వంటకము తినుచుమని యాసపడియుఁ గడుపునం దెడములేమి తినలేక లేచిపోవుటకు మనసురాక భోక్తలు కష్టపడిరి అహో యాశాకపాకము లెన్న నెట్టులు దీర్చిరోకదా!

క౦॥ కుంపటఁగఁ జాలక విస్తరి, విసవంగా లేక మిణుక ♦ వెక్కస మయి, వే
యిడుఁడీ యిడుఁడీ యన్నం, బడిబొల, లటంచుఁ బలుకు ♦ నధికారితతుల్. ౪౧౨

అడబొలలు = ఓ వడ్డించువారలారా! మధ్యమపురుషయోగముచే నిట నారగాగమము వైకల్పికము.

తాత్పర్యము.

భోక్తలు కడుపులు పూర్ణముగ గొంతులనఱుకు నిండుటచేఁ దినఁలేరు, లేచిపోఁ మనిన మనసురాదు. ఇట్లు వెక్కసమయి మిణుకఁగా నధికారులు భోక్తలాకులముందు కూర్చుండియుండుటచూచి యింకను భుజించెదరను తలంపుతో వంటవారలారా! ఇంకను వడ్డింపుఁ డని పలుకుచుండిరి.

క౦॥ సూపంబులు వివిధంబు ల, పూపము లన్నంబు నాజ్య♦పూరము రుచ్యో
ద్దీపితపాయసములును న, నూపము నొనరించె ధర న♦నూనముగాఁగన్. ౪౧౩

సూపములు = పప్పులు; అపూపములు = పిండివంటలు - అప్పచ్చులు, ఆజ్యపూరము = నేతిప్రవాహము, రుచి + ఉద్దీపిత = కమ్మనిచవిచేత నొప్పునట్లు చేయఁబడిన, అనూపము = బురదనేల, అనూనము = కొఱతలేనిది, నాలనపాదంబున సక్ష్ సమాసయతి.

తా త్ప ర్య ము.

ఒప్పులు - సప్పచ్చులు - నన్నము - నేతినెల్లువలు - మిక్కిలి రుచిగల పాయసంములు భోజనశాలను బురదనేలగాఁ జేసెను.

క॥ నానాదేశసమాగత, మానవతీపురుషజనము ♦ మానక యెపుడుఁ
బొనాస్నంబుల రుచులం, బూనిక కొండాడియూడి ♦ భుజియించెఁ దమిన్. ౪౧౪

నానాదేశసమాగత = అనేకదేశములనుండివచ్చిన, మానవతీ = స్త్రీల యొక్కయు.

తా త్ప ర్య ము.

నానాదేశములనుండి వచ్చిన స్త్రీ పురుషసమూహములు నన్నపానంబుల రుచులను పొగడి పొగడి కోరికదీర భుజించిరి.

క॥ దిన దినముఁ గ్రొత్తకొత్తగ, జనులకు విధివంతేములుగ ♦ సమకూర్చిన యో
దనరాసులు కొండలొ నాఁ, గనయెయ్యె మహాసనములఁ ♦ గ్రతువిధివేళన్.౪౧౫

విధివంశములుగ = పాకశాస్త్రముననుసరించిసరీతిని, ఓదనరాసులు = భక్ష్య భోజ్య చోష్య లేహ్య పానము లనునైదువిధములయిన తినపదార్థముల కుప్పలు, మహానసములఁ = నంటయిండ్లయందు, క్రతువిధివేళఁ = యజ్ఞముచేయుసమయమున.

తా త్ప ర్య ము.

దశరథుఁడు యజ్ఞముచేయుకాలమున వంటయిండ్లలో ప్రతిదినము నేపూఁట కాపూఁట క్రొత్త క్రొత్తగ శాస్త్రప్రకారము సిద్ధముచేసిన యన్నపురాసులు కొండలవలెఁ గానవచ్చుచుండెను.

శా॥ భద్రం తే నృపలోకపాలవర! తృప్తాస్మ ప్రభో! యంచు న
క్షుద్రామోదముతోడ నభ్రతలమున్ ♦ సోకంగ భోక్తల్నుడుల్
మాద్రి స్నీఱఁగఁ గూయిడ స్దశరథ♦స్త్రోపాలుఁ డాలించి య
చ్చిద్రానందము నొంది దానమును జే♦సెం జేలము ల్భూషలున్. ౪౧౬

నృపలోకపాల = దిక్పాలురవంటిరాజులయందు; వర = శ్రేష్ఠుఁడా; తే = నీకు, భద్రం = మేలు; అస్తు = అగుఁగాక యని యధ్యాహారము. ప్రభో =

దశరథమహారాజా! తృప్తాః = తృప్తి చెందినవారముగా, స్మ = అగుచున్నాము. అత్యుద్ర = అధికమైన, ఆమోదముతోక్ = సంతోషముతో, నడుల్ = మాటలు, అభ్రతలము = ఆకాశప్రదేశము, భోక్తల్ = భుంచువారలు, కూయిడక్ = మొఱపెట్టగా- అఱవగా, క్ష్మాపాలుడు = రాజు, ఆలించి = విని, మీ ది స్తుతివాక్యములు జనులవి కాని కవివికావు దీనిపలన 'బ్రాహ్మణావీణా గాధినో గాయతే' యని ప్రారంభించి 'ఇత్యాదదా ఇత్యాయజధా ఇత్యాహచ ఇతి బ్రాహ్మణో గాయే' త్తని శాస్త్రమునఁ జెప్పినట్లు స్తుతిశ్రవణ మనుకార్య మీ సందర్భమునఁ జెప్పిన ట్లయినదని గ్రహింపవలయును. అచ్ఛిద్ర + ఆనందము = అధికసంతోషము; చేలముల్ = వస్త్రములు

తా త్ప ర్య ము.

'ఓ రాజేంద్రా! నీకు శుభమగుగాత, మేము తృప్తులమైతిమి.' అని సంతోషాతిశయముచే భోక్త లాకాశమునిండునట్లు గట్టిగఁ జెప్పుచుండ దశరథుఁడు విని సంతోషించి భోజనానంతర మంఁ అకు వస్త్రములు అభరణములు దానము చేసెను.

క౦॥ బోసేసెడివిప్రులకు, నైసేతల నొప్పుశుచిజ♦నము వర్ధించెక్
వేసట లే కవ్వారిక, బాసట నై కుండలములు♦వారలు గనుగొన్ ౪౧౭

బోసేసెడి = బోనము + చేసెడి = భోజనముచేయునట్టి, నైసేతలక్ = అలంకారములచేత, వేసట = శ్రమము, అ + వారిక్ = వడ్డించువారికి, బాసట = సహాయము

అడిగిన్నంబు సంకట యుబలియును.

చేయ సవరేయివేళ బోసెసిపోవు = హంస - ౪ అ.

పోవద్దన బోసేయన నేవచ్చెదనన్న॥ శిఖి. శశ.

తా త్ప ర్య ము.

భోజనముచేయు బ్రాహ్మణులకు వడ్డించువారు శుభ్రవస్త్రములు కట్టుకొని శుచిమంతములైన దేహముల నలంకరించుకొని వడ్డింపఁగా వేసటలేక వారి కందిచ్చువారు కుండలములు ధరించినవారు సహాయులుగ నుండిరి. చెమటలు గాఱుచు వడ్డించువారిని జూడఁగానే వాంలికి వచ్చునట్లుండిన నన్న మెట్లు సహ్యమగును?

క౦॥ మా పూపో మా సూపో, మా పరమాన్న౦ ఘృతం చ ♦ మా దధిదుగ్ధే
మా పరితుష్టాస్మ యనుచుఁ, గూపెట్టినదాఁక నిడిరి ♦ కోరిన వెల్లన్. ౪౧౮

అపూపః = పిండినంట, మా = వలదు, సూపః = పప్పు, మా = వలదు; పరమాన్నం = పాయసము, మా = వలదు, ఘృతంచ = నెయ్యికూడ, వలదు, దధిదుగ్ధే = పెరుగు పాలు, మా = వలదు, పరితుష్టాస్మ = మిక్కిలి తృప్తిపడితిమి. అనమక్ = ఈవిధముగా చప్పుడు, కూపేట్టడాక = మొఱపెట్టుదనక.

తాత్పర్యము.

అప్పచ్చులు మాకు వలదు, పప్పువలదు, పరమాన్నము వలదు, నెయ్యి వలదు, పాలు పెరుగువలదు, కడుపులు నిండినవి, మిక్కిలి తృప్తిపడితిమి - యని కేకలు వేయునటుకు గావలసిన పదార్థములన్నియు నర్థించిరి

తే॥ కుడిచి కూర్చుండి సన్మణీ♦కుండలాది,భూషణాలంకృతాంగులై ♦ భూమిసురులు
కెరలి తొడగి రనోన్యజి♦గీషజేసి,హేతువాదంబునకు, జన్న ♦ మిల్లుజొరగ.

౪౧౯

సత్ + మణీ = మంచిరత్నములుగల, కుండల + ఆది = చెవులపోగులు మొదలగు, భూషణ + అలంకృత + అంగులై = సొమ్ములచేత నలంకరింపఁబడిన దేహములుగలవారై, భూమిసురులు = బ్రాహ్మణులు - ఋత్విక్కులు, కెరలి = అతిశయించి, అన్యోన్య = ఒకరినొకరు, జిగీషజేసి = జయించుకోరిక చేత, హేతువాదమునకు = ప్రకృత యాగానుష్ఠానమున కుపయోగములగు కారణములవిషయమైన వాదమునకు, తొడగిరి = ప్రారంభించిరి సవనముల మధ్యకాలమున నని భావము 'కిగ్గస్విదాసీ త్పూర్వచిత్తి' యని శ్రుతికును బ్రహ్మను జరిగు ప్రశ్న ప్రతిసవనములవంటి ప్రశ్నోత్తరమును చూచికొను నెఱ వేఱేసట్లు దీనిచేఁ జెప్పఁబడెను

తాత్పర్యము.

ఈ ప్రకారము భుజించి నిర్విచారముగఁ గూర్చుండి రత్నములు చెక్కిన కుండలములచే నలంకరింపఁబడిన దేహములు గలవారై బ్రాహ్మణు లొకరి నొకరు గెలుచు కోరికకలవారై హేతువాదములకుఁ బ్రారంభించిరి. ఈ ప్రకారము యజ్ఞము జరిగెను.

కం॥ దినము దిన మచట సంస్తర,మున నేర్పరులై నద్విజులు ♦ ముగురొగిని క్రియల్
గొనసాగింపుదు రన్నియుఁ, బనివడి విధిపిహితమైన♦పద్ధతు లమరన్. ౪౯౦

ఉమా, ఔర్వ్యా, కావ్యులు దేవతలుగాఁగలవియు, 'ద్వినారాశంసనంప్రాత స్సవనం, ద్వినారాశంసనం మాధ్యం దినసవనం, సకృన్నారాశంసనం తృతీయ సవన' మ్మని శాస్త్రమున విధింపఁబడ్డవియు నయి యాదినముల మూఁడు పూటలును జేయవలసినకార్యములఁ జెప్పుచున్నాఁడు. దినదినము = అహ్న్యహేథము

చేయు ప్రతిదినమును; సంస్తరముసక్ = దిగునఁ బఱచిన దర్భలయందు, క్రియలనన్నియు = ఉమాదిదేవతాకములగు కార్యములను, ఉమాజ్యోత్స్నాకావ్యములను వారు ప్రాతస్సవనాదులగు మధ్యాహ్నసవనములందు నుపయుక్తులగు పత్నీదేవతలు; నారాశంసనము = చమసపశేషపు

తాత్పర్యము.

ప్రలీదినము పఱచిన దర్భలమీఁదఁ నేర్పరులైన బ్రాహ్మణులు కార్యములందు నీవు నీవు నాకు నేరు డేసెఁ నేఁగ డేసెఁ నని యుందుపది శాస్త్రములందుఁ జెప్పిన చొప్పున కార్యములన్నియుఁ దీర్చుచుండిరి

ఆ॥ వ్రతులు గాసిలువారు ♦ వాదశాలీనులు, వ్రతిషడంగవిదులు ♦ మూరి జనులు
నలసి చినికి లేని♦వారు నారశంసు, నోలగమున బొరికఁ ♦ డొక్కఁడేని. ౪౨౧

వ్రతులు = ప్రాజాపత్యములోనగు వ్రతములు గలవారు, శాలీనులు = ధైర్యహీనులు, మెతకలు, అవ్రుటితషడంగ విదులు = నాలుగువేదములను ఆఱు వేదాంగములను నెఱుఁగనివారు, సూరి = పండితులను, వినికిలేనివారు- గొప్ప విషయములుఁ బలుమాఱు వినినవారు, ఓలగము = సభయందు.

తాత్పర్యము.

వ్రతములేనివారు, వాదమున నసమర్థులు, ఆఱంగములతోడ వేదముల నధ్యయనము చేయనివారు పెద్దలనేర్చిన వాదనల విషయములు గ్రహింపని వారు నారశంసుని నధ్యయనము నొక్కఁడైనను లేఁడు

యూపస్తంభ ప్రతిష్ఠ

సీ॥ యూపప్రతిష్ఠకు ♦ సుచిరంపువేళ రా, మాదేవచంద్రుల ♦ మహితము లగు
యూపంబు లాతెఱఁగులు♦నొకరి దాపుగ నాటి, పన్నియ మోదుగు ♦ లవల నిల్పి
విరిగియూపం బొండు ♦ వేదిపఁ్జ ఘటించి, దానిప్రక్కలదేవ♦దారుయూప
యుగ్మంబుఁ బొనరించి ♦ యొయ్యఁ శోభార్థమై, శాస్త్రకోవిదులు కాం♦చనవిభూష
తే॥ ణంబులను వానిని నలంకృ♦తంబుఁజేసి, యొకవింశతియూపంబు ♦ లిరువదొకట
గలుగఁబిటికెనవ్రేల్మార♦కొలఁదినిలిపి, యొక్కొకయవస్త్రముంచి రొ♦క్కొక్కటకిని
౪౨౨

ఔపవసథ్యదినమునఁ శాల్వలంభ మను కార్యమును దరుపుటకై మొదట యూపస్తంభస్థాపనమును జెప్పుచున్నాఁడు

యూప = యజ్ఞపశువుఁ గట్టవేయ స్తంభముయొక్క, ప్రతిష్ఠకు=స్థాపించుటకు, ఉచితము + వేళ=నిర్దోషమగు తగినకాలము, రాఁగా, "యూపాయోచ్ఛ్రియమాణాయానుబ్రూహి" యనఁ బ్రేమముగా నని భావము. ఆఱు +

ఆఱు = మూఁడుకొయ్యలతోఁ జేసినవి ఆఱు, చండ్రలతోఁజేసిన యూపము లాఱు, ఒకటిదాఫుగ = మూఁడు సమీపమునఁ జండ్రయూపములను స్థాపించి, అన్నిమోదుగులు = మోదుగుకట్టెలతోఁజేసిన యూపములనాఱిటిని, విరిగి యూపము = విరిగి కొయ్యతోఁ జేసిన యూపము, ఒండు = ఒకటి, వేదిపజ్జ = అగ్నియుంచు తిన్నెకు సమీపమున - నెదుటిభాగమున, ఘటించి= నాటి, దాని ప్రక్కల = విరిగి యూపము రెండుప్రక్కలయందును, దేవదారు యూపయుగ్మంబు = దేవదారువు కట్టెలతోఁ జేసిన రెండు యూపస్తంభములను, 'రాజుద్దాలమగ్నిష్ఠమ్నోతి పౌతుద్రవావభితో భవత' యను శ్రుతివాక్యమున విరిగియూపమొక్కటియనియు దాని కిరుప్రక్కల దేవదారుయూపములు రెండనియు నేర్పడియున్నది. యూపస్తంభముల నాటవలసినక్రమ మిందు వ్రాసినవిధముగ నెఱుంగునది. మీఁదఁ జెప్పిన శ్రుతిప్రకారము విరిగి యూపమునగ్నివేదియెదుట నానకొని నాటవలయును. దానియుత్తరదక్షిణముల పార్శ్వములందు దేవదారుయూపముల నాటవలయును, అమూఁటి కుత్తరమున మూఁడు మోదుగు యూపములను దక్షిణమున మూఁడు మోదుగు యూపములను నాటవలయును. ఈతొమ్మిదింటి కుత్తరమున మూఁడుబిల్వ యూపములను దక్షిణమున మూఁడు బిల్వయూపములను నాటవలయును. ఈ మూఁడు మోదుగు యూపములతో దేవదారుయూపముల ప్రక్కన నేజాతివియున్నను దప్పలేదు. కాని బిల్వము లాటింటికి నెంబడి చండ్రయూపము లమరునట్లు నాటవలయును. అదియే యిట ముఖ్యము. దేవదారుయూపములప్రక్కల బిల్వయూపముల నాటినచో వాని కిరుప్రక్కలఁ బూర్వోత్తరక్రమమునఁ జండ్రజాతివి అవెంబడి మోదుగుజాతివి యూపముల నాటునది. కావున నే కవి మూఁడుచండ్రల నని యీ రెండుపదములనే క్రమముగ ద్వంద్వసమాసముగఁ గూర్చెను. ఇయ్యర్థమే యూపస్తంబసూత్రమునఁ గలదు. "రాజుద్దాల మేక వింశత్యరత్నిం, సమ్నోతి పౌతుద్రవావభిత। స్రయోవైల్వాదక్షిణత। స్రయ ఉత్తరతః త్రయః ఖాదిరా దక్షిణత స్రయఉత్తరతః। త్రయః పలాశాదక్షిణత। స్రయఉత్తరత"యని యూపస్తంబసూత్రము.

ఇఁక వాని సంఖ్యను నలంకారమును జెప్పుచున్నాఁడు.

శాస్త్రకోవిదులు = యజ్ఞశాస్త్రమునఁ బండితులు. శోభార్థమై = యజ్ఞాలంకారముకొఱకై, కాంచనవిభూషణంబులను = బంగారుసొమ్ములచే - బంగారు శేకులు మొదలయినవానిచే, అలంకృతంబుజేసి = అలంకరించి - ఈయలంకారము శాస్త్రసిద్ధము కాదుగాని యజ్ఞమున కలంకారముగ నుండునని తలంపుతో ననుభావము శోభార్థమై యను పదమువలన నేర్పడుచున్నది. ఇరువది యొక్కటి చిటికెనవ్రేల్మార కొలఁతకలుగ, 'వెలయునట్టి' యనుపద మథ్యాహా

రము. ఒక్కొక్క యూపమునెత్తు కొలిచిన బిఱి తక్కువమూరితో నిరువదియొక్కటి యుండవలయు నని భావము. "ఏకవింశత్యరత్నిర్వ్యేమేధస్య" యను శ్రుతి దీనికిఁ బ్రమాణము. ఏకవింశతి యూపములు = ఇరువదియొక్క యూపములు, నిలిపి = నాటి. ఒక్కొక్కయూపమును బారెఁడేసి దూరమున నాటవలయును. ఈ విషయమును ధర్మనిర్ణయకారుఁడు వ్రాసియున్నాఁడు. "షణ్ణవత్యంగుళం బాహుదండ మష్టోత్తరంతు వా యూపాంతరాళ తన్మాత్ర మశ్వమేధే మహాక్రతౌ" యని వారివాక్యము.

తాత్పర్యము.

యూపస్తంభములు నాటుటకుఁ దగిన సమయము రాఁగానే మారేడు స్తంభములాఱు, చండ్రవాఱు, ఆవల మోదుగు స్తంభము లన్నియే నాటి వేదియొద్ద విరిగి స్తంభమొకటి నాటి దాని కుప్రక్కల దేవదారుయూపము లొక టొకటి నిలిపి ఆస్తంభముల కలంకారార్థమై ఒంగారునూఁబులు పెట్టిరి. ఇట్లు లిరువదియొకటి యూపస్తంభము లొక్కటొక్కట బిఱి తక్కువమూరి కొలఁత యుండునట్లుచేసి యొక్కొక్కదానిని ఎన్నుకుచే నలంకరించిరి.

చండ్ర	చండ్ర	చండ్ర
బిల్వము	బిల్వము	బిల్వము
మోదుగు	మోదుగు	మోదుగు
దేవదారు	△ వేది	దేవదారు
	విరిగి	
	స్తంభము	
మోదుగు	మోదుగు	మోదుగు
బిల్వము	బిల్వము	బిల్వము
చండ్ర	చండ్ర	చండ్ర

అన్నికలిసి ౨౧ స్తంభములు.

కం॥ కల్పోక్తమార్గమునను న,ల్పము సుకృతంబు సుదృఢ ♦ మష్టాస్రముగన్
గొల్పంగ మెఱుఁగు లీసన,ల్పిల్పు లొనర్చుటను యూప ♦ నివహము వెలిఁగెన్.
౪౩

ఇందు నాటిన యూపముల నిర్మించినవిధమును జెప్పుచున్నాఁడు.

శిల్పులు = యూపనిర్మాణవిధము నెఱిఁగిన శిల్పులు, అనల్పము = గొప్పదియును, సుకృతము = ఎచ్చుతగ్గులులేక చేయఁబడినది, సుదృఢము = లొట్టి శంకర మొదలగు లోపములులేనిది; అష్టాస్రము = ఎనిమిది మూలలు గలది. రెండవ పాదమున నఞ్ సమాసము.

తా త్ప ర్య ము.

కల్పమునఁ జెప్పినప్రకారము చిన్నవికాకి చక్కఁగాఁ దీర్పఁబడి గట్టినై యెనిమిదిపట్టుములుగాఁ దీర్పఁబడి మెఱుఁగులు దేఱునట్లు నునుపుగా శిల్పులు సిద్ధముచేయుటచే యూపములు శోభావంతములై యుండెను.

కం॥ లిప్తవరచందనం బై, ప్రాప్తాంబరపుష్పకాంచనాలంకృత మై
దీప్తిం గనె యూపవితతి, సప్తర్షులు మింట వెలుఁగుచందం బమరెన్. ౪-౩౪

యూపములవర్ణన --లిప్త = పూయఁబడిన, వరచందనంబై = శ్రేష్ఠమైన గంధముకలదై, ప్రాప్త = పొందఁబడిన, అంబర, పుష్ప, కాంచన = వస్త్రములు, పూలు, ఒంగారురేకులుకలది కినకినే, అలంకృతమై = అలంకరింపఁబడినవై. విశేషము భయపడకస్థిరాలయ సమూహము. వితత = అకాశమున, సప్తర్షులదృష్టాంతము సంఖ్యకుఁ గాదు, ప్రకాశమునకు మాత్రమే. ఏడింట కేడింటకైనను గాంచి సఖ్యులకు దృష్టాంతము కావచ్చుగ.

తా త్ప ర్య ము.

చందనము పూసి నవ్యాభరణములచే నలంకరించి యుంచుటచే యూప స్తంభము లాకాశమున సప్తర్షులవలెఁ బ్రకాశించెను.

సీ॥ శాస్త్రోక్తపరిమితి ♦ సమ్మతాయిష్టికల్, గొని శుల్బ మమపనిఁ ♦ గుశలులై న
బ్రాహ్మణుల్ వేగని ♦ బొమ్మగఁ దీర్చగ, నది మిసి మిసి లేని ♦ నిగ్గుమీఱి
యుక్తమై త్రిగుణమై ♦ రమ్మిప్పి యష్టాశ్రి, స్థిక మయి రా జిల్లె ♦ మతి నియుక్తి
పశువులఁ బొమ్ములఁ ♦ ఒడ్డుల విధిరీతి, సయ్యనఁ బేల్చుల ♦ నా గ్నిఁ జిలిపి

తే॥ వాజిజలచరములఁ గ్ల్పుప్తిఁ జి సమ్మతము,లయూపములకుఁ బ్రధానయూపములకుఁ
బశువులను మూఁడుసొగ్గిను ♦ బ్రాహ్మణేంద్రు, సర్వదీ క్షాయుఁడగు రా ♦ యసనిసుతులు. ౪-౩౫

యూపముల నాటుటకుముందు చేయవలసిన చయన మనుక్రియను జెప్పుచున్నాఁడు.

శుల్బము = యజ్ఞములోని కార్యము - ప్రకృతము చయన మని యర్థము. శుల్బము = ఒంటిపేఁటత్రాడు - గొడ్డుపట్టువాఁడు దాని సరికొలఁత చూచుకొనుటకుంచుకొన్నత్రాడు - దాని సాహాయ్యమునఁ జేయఁబడుకార్యముకూడ నిట శుల్బ మని చెప్పఁబడుచున్నది. శుల్బము = వేదినిగట్టుట, దానియందుఁ గుశలులు = నేర్పరులు, బ్రాహ్మణులు = ఋత్విక్కులు; శాస్త్రోక్తపరిమితి—శాస్త్రమునఁ జెప్పఁబడినకొలఁతలో. 'పదమాత్రోర్ధమాత్రోఽణుకమాత్ర ఋజురేఖా దక్షిణావృతా స్సేవ్యావృతా స్త్రాలిఖితాశ్చ' యని యిటికలకొలఁతకు (శాస్త్ర

ము, వేదిని = అగ్నికి నాధారమగు తిన్నెను, అది = ఆవేది, గరుడ + ఆకృతిన్ = తెక్కలు తోకను చాచి తూర్పుముఖమై భూమిని జూచుచు నాకాశమునునున్న గరుత్మంతుని యాకారమువలె యుండుటచే గరుడాకారముకలది. 'శ్యేనచితం చిన్వీత' యను శ్రుతియందు శ్యేనశబ్దమునకు గరుడుడని యిర్థము. హేమ పక్షయుక్తమై = (గరుడుడు బంగారుచాయగలవాడు గనుక హేమాంగుడనియుఁ బేరుగలది. 'హేమాంగో తార్క్ష్యవేధసౌ' — నానార్థ. కాపున) బంగారుతెక్కలతోఁ గూడినదై, అనఁగా తెక్కలస్థానములందు బంగారునాణెములు చల్లియున్నారని భావము. "సహస్రదక్షిణైర్హిరణ్యకేశకైర్ ప్రతిపశు మగ్నిం ప్రోక్షతి" యని ప్రమాణము. త్రిగుణమై = ఎర్రపొన్నమానులలోని వేదికన్నను మూఁడింతలు వైశాల్యముకలదై "షడ్విధతయో భవతి" యను శ్రుతియందు ఆఱుప్రస్తారములకొలఁదిఁ ప్రకృతియగు ఇటుక తెప్పఁబడినది. అశ్వమేధమునందలి వేదికి ఱకొలఁదిగను మూఁడింతలు లెక్కఁజేసి పదునెనిమిది ప్రస్తారముల కొలఁదిగా నెఱుఁగునది. అష్టాశ్రాకృతయి -- పదునెనిమిది ప్రస్తారములుకలదై, త్రిగుణమై యనఁబడుచుండుటచే వేయింటఁ బదునెనిమిది ప్రస్తారములని యెప్పుడఁగా మూల అష్టాశ్రాకృతియై యనుట యేలయనఁగా - 'ఏంచచిశ్చితయో భవంతి' యని వైదికీయకర్మవాక్య మొకటి యున్నది. దానినిబట్టి ప్రకృతివేదికి కొలఁతయయిన ప్రస్తారము లని యెప్పుడు. దీనిని సారముగా త్రిగుణమైనచో నశ్వమేధవేదికి గలుగునేయ ప్రస్తారములే కొలఁతయని యెప్పుడును. కాన్పుల నట్టిభ్రమ నివారించి ఎఱ్ఱనేయ ప్రకృతియగు నిటుకలను ప్రకృతివేదికొలఁతఁ దీసికొని దానిని మూఁడింత లెక్కఁజేసిన నిదునెనిమిది ప్రస్తారములు లశ్వమేధవేదికి కొలఁతగా నెఱుఁగునదగుటఁ దెలుపుటకై యష్టాశ్రాకృతి యని చెప్పఁబడెను. ఇఁకఁ బెద్దల నానాయూపములకుఁ గట్టఁదగు చెప్పఁబడును. సయూపశిల్పులకు = శాస్త్రములందుఁ బేర్కొనఁబడిన యూపములను, కట్టటకు సాధ్యముగా నివానిని ఎఱ్ఱజాములలోఁ జేయింపఁబడియుండు, అయ్యాయువేల్పులకు - ఆయా పశువులకు దేవతలుగాఁ జెప్పఁబడిన యింద్రాదులను, 'ఇంద్రాయరాజ్ఞే సూకర, వరుణాయరాజ్ఞే కృష్ణ' యిత్యాది శాస్త్రములలోఁ జెప్పఁబడినట్లుగా నిలిపి=ధ్యానించి, యూపములకుఁ గట్టువేచి పని యాకర్షించుకొనునది. గ్రామ్య పశువులను యూపములకును ఆరణ్యపశువులను ఆరోకములకును గట్టఁదగిన యర్థము. 'యూపేషుగ్రామ్యాన్ పశూన్ నియుంజతే, ఆరోకేషు ఆరణ్యాన్ ధారయంతి' యను శ్రుతిప్రమాణము. 'ఎర్యగ్నిక్రతా వారణ్యా నాలభేత హింస్యా హింసాయా' యని శ్రుతి చెప్పినట్లు ఆరణ్యపశువుల నగ్నికిఁ బ్రదక్షిణముచేయించి వదలి గ్రామ్యపశువులను హింసాస్థానమున కట్టఁదరిసిచున్నాఁడు. వాఁడి = అశ్వమేధమునకు సంబంధించిన గుట్టమును, జలచరములన్ = తాఁబేలు మొదలగు

నీటిజంతువులన, శాస్త్రమందుఁ జెప్పఁబడిన యితరగ్రామ్యపశువులుకూడ నిటఁ చాత్పర్యమే. అప్పుడు = పశుహింసాకాలమందు. యూపములకుఁ గట్టిన పశువులసంఖ్యను జెప్పుచున్నాఁడు. పశువుల మూఁడుసంస్థలను - ఈసంఖ్య ప్రధాన పశువులకుమాత్రమే - అప్రధానపశువులనేకములు. 'అశ్వమేధపశుసంఖ్యాతు పంచశత మేకోనవింశతి శ్చేతి' యని పశువుల గుఱించిన భాస్కరవాక్యము. అశ్వరత్న మను పదస్వారస్యముచేత ఆ గుఱ్ఱమునకు నానాకరణాభరణములను గూడ నుంచిరని యెన్నఁడుచున్నది ఇటఁ బశుహింసాసిరనియు నెఱుఁగవలయును.

"The Aswamedha and Purushamedha (man-sacrifice) celebrated in the manner directed by this Veda (Sukla Yajurveda) are not really sacrifices of horses and men In the first, 609 animals of various prescribed kinds, domestic and wild, including birds, fish and reptiles are made fast, the tame ones to 21 posts and the wild ones in the intervals between the pillars, and after certain prayers have been recited, the victims are let loose without injury This mode of performing the Aswamedha and Purushamedha as emblematic ceremonies and not as real sacrifices, is taught in this veda and the interpretation is confirmed by the rituals and by the commentators on the Samhita and Brahmana The horse, which is the subject of the religious ceremony called Aswamedha, is also avowedly an emblem of Viraj or the primeval and universal manifested being

—*Colebrooke's Miscellaneous Essays, Vol I*

దీనివలన నీఁ వజంతువులేవియుఁ బంపఁబడలేదనితెలియనయ్యెడిని

తాత్పర్యము.

శాస్త్రమందుఁ జెప్పఁబడిన కొందఱిలి యిట్టిరాలు లిసికొని రల్బ మును కార్యమందు నేర్పరులైన బ్రాహ్మణులు వేదని నిర్ణయ నట నిరుఁపుసి యాకారము బంగారుతెక్కలు గలవై మూఁడంతలై పదునెనిమిది ప్రస్తారములు గలిగి ప్రకాశించెను. ఆవల శాస్త్రముఁదుఁ జెప్పినప్రకారముగ పశువులను ఒక్కులను నాయాదేవతల ధ్యానించుచు గుఱ్ఱమును జలజంతువులను మూఁడుసంజలుగట్టిరి.

సీ॥ అంతటఁ గౌసల్య ♦ హయమును సేవించి, మొససి కృపాణముల్ ♦ మూఁటఁ జీల్చి
యొక్కరే యెల్లన ♦ మక్కువ శయనించె, నావాజియొద్ద ♦ ర్మాభిలాష
బ్రహ్మకు హోతకుఁ ♦ బదపడి సధ్వర్యు,నకును నద్గాతకు ♦ నరవిభుండు
మహిషి వావాతను ♦ మఱియుఁ బాలాకిఁ, బరివృత్తిని నొసంగె ♦ స్వర్ణముగ

ఆ॥ నంత వావపన ♦ సగ్నిలో వేల్వ సం,పన్న ఋత్విజుండు ♦ పాప మణఁగఁ
బార్థివుండు తద్వ ♦ పాధూమగంధంబు, మూరుకొనియెఁగాల ♦ మునను సవిధి. (౪౨

ఇంకం జచ్చినగుఱ్ఱమునకుం జేయు గపచారములం జెప్పుచున్నాఁడు.

కౌసల్య = పట్టపురాణి. సేవించి = ప్రదక్షిణాదులచేఁ గొలిచి, కృపాణ ముల్ మూఁటను = మూఁడు ఒరగాదుసూదులచేత, చీల్చి = ఖండింపఁజేసి, కౌసల్య యన పదము తక్కినభార్యలను సూచించును, 'సావర్ణీభి స్సూచీభి: పత్నీయోఽశ్వస్యాపి పథా స్పృశల్పయింతి,ప్రాస్తోడా త్ప్రహ్యంచీభి" యనిసూత్రము. ఎట్టపురాణి చేయవలసినకార్యాంతరమును జెప్పుచున్నాఁడు. ధర్మాభిలాషా = పుణ్యమునిలుగు నను కోరికతో, మక్ష్వవ = ప్రేమతో - ఇచ్చిన గుఱ్ఱముకదా యనియసహ్యపడక, అవాజియొద్ధ=అచ్చిన గుఱ్ఱము సమీపమున, వాఁ = వేఁ ముగలది. అప్పుడు ఋత్విక్కులకిచ్చు దక్షిణను జెప్పుచున్నాఁడు

సరిభుండు = సారెధుఁడు, బ్రహ్మ, హోత, అధ్వర్యుఁడు, ఉద్గాత యీ నలువురు ప్రధా ఋత్విక్కులక, మహిసీ, వావాత, పాలాకలి, పరివృత్తి యన వీర భార్యలక, స్పర్శనంబుగ = దాఁటుఁబుగ, 'లంబే అంబా ల్యంబికే ఇతిపత్నీ ముదానయతి, శ్రుతి. ఉదానయతి = చేతితోఁ బట్టుకొనుచున్నాఁడు. అని వ్యాఖ్యానించెఁడు 'మహిమ్నీం బ్రహ్మణే దదాతి. వావాతాఁహోత్రే, పరివృత్తి ముద్గాత్రే, పాలాకలీమధ్వర్యవే' యని సూత్రము నిజప ఋత్విక్కులకు ధన మిచ్చి భార్యలను రాజు తీసికోవలయును. మహిషి = పట్టపురాణి, పరివృత్తి = ఉపేక్షింపఁబడిన రాజు భార్య, వావాత = సౌభాగ్యవతియై యుండఁగోరునది వేశ్య యని కొందఱు. రాజుకుఁ బాల్కి యొసంగునది పాలాకలి ఈక్షియజాతి భార్య మహిమి యని, వైశ్యజాతిభార్య వావా యని, శూద్రజాతిభార్య పరి వృత్తియని కొందఱమతము

"కృతాభిషేకా మహిమీ పరివృత్తి రుపేక్షితా, వావాతా భోగినీ పాత్ర ప్రదా పాలాకలీ మతా" యని వైజయంతి.

ఇంక వపాహోమమును జెప్పుచున్నాఁడు.

సంపన్న = చాతుర్యముగల, వాజినపన = గుఱ్ఱము హృదయ మాంసమే యిచ్చట వపగాఁ జెప్పఁబడెను. నప = సన్ననిచర్మపుఁబొర, ఇది గుఱ్ఱముల కుండదు. కావున తేజనియను గుఱ్ఱపు హృదయమాంసము నిచ్చట గ్రహింప వలెను. దీనిని కొండఱు చంద్ర మందురు. 'నాశ్వస్య వపా విద్యతే' యనిసూత్ర ము. 'నాన్యేషాం పశూనాంతేజస్యా అవద్యంతి అవద్యంత్యశ్వస్య' యని శ్రుతి, వేల్వ = హోమముచేయఁగా, వపాపాక మిచ్చటఁ జెప్పకున్నను నదిలేక హోమము జరగదుగనుక హోమమునకు ముందే వపాపాకమయినట్లు లెఱుం గునది. పార్థివుండు = దశరథుఁడు, సకాలమున = సరియయిన కాలమందు. వపాహోమకాలమందు; సవిధిగ = శాస్త్రప్రకారముగ, తత్ .. గంధంబు=

ఆవపాహోమమునఁ గలిగిన పొగలోని వాసనను, మూరుకొనెఁ = వాసన చూచెను. పాపము = దశరథుని సంతానవిఘ్నకారియైన పాపము. వానప్రస్థ బాలకవధ.

తాత్పర్యము.

ఆవలఁ గౌసల్య హాయమునకుఁ బ్రదక్షిణనమస్కారాదులఁ జేసి మూఁడు బంగారుసూదులతోఁ కాట్లు వేసెను ఒక రాత్రియంతయును ధర్మమందలి కోరికచే నాగుగ్గిలుసమీపమునఁ బండుకొనెను. అవల దశరథుఁడు బ్రహ్మకు-హోతకు - సధ్వర్యునకు - నుద్గాతకు మహిమిని వావాతను పాలాకలిని బరి వృత్తిని దానముగా నిచ్చెఁగ. నంతట ఋత్విజుఁడు వపను మంత్రయుక్తముగ నగ్నిలో హోమముచేయఁగా దశరథుఁడు శాస్త్రమునఁ జెప్పినరీతి తగిన సమయమున దానిని వాసనగ్రహించెఁ. వపాధూమవాసన పాపహరమని భార తంబునను జెప్పఁబడినది "తం వపాధూమమఘ్రాంతం, ధర్మరాజస్యహోమజైః। ఉపస్పృశ్యథాశాస్త్రం సర్వపాపాపహం నదా."

ఆ॥ హాయవరిఁబుసఁగ♦మంగంబుఁ గైకొని, ఎడియు నాగ్నిచెఁ♦బ్రాహ్మణోత్త
ములు సమంత్రకముగఁ♦ బూనివేల్చిరి వహ్ని,యందు శాస్త్రయుక్త♦మైనసరణి.
౪౨

ఇట్లు వపాహోమముఁ జెప్పి యిఁక నంగహోమముఁ జెప్పుచున్నాఁడు. అంగమంగఁబు = ఒక్కయింగిపైఁదిస్మృత మఱియొక యింగము. వీస్సయందు గ్విరుఁ స్వాము హోమమైనఁ గి మిగఁగలేదు. కావున నిందు శేషభక్షణ మున నగిలేదు సమంత్రకము = మంత్రములతోఁ గూడునట్టి, శాస్త్రయుక్తము = శాస్త్రమున విధించిన, లంగహోమమునకుఁ బ్రత్యేకఫలము గలదు. 'అంగే అంగేవై పురుషస్య పాప్మాప్లిష్ట, అంగాదంగాదే వైనం పాప్మాన స్తేన ముంచంతి' యని శ్రుతి.

తాత్పర్యము.

పదునాఱుమంది బ్రాహ్మణులు గుఱ్ఱము నొక్కొక్కయంగమునే తీసికొని మంత్ర వంతముగ నగ్నిలో హోమముచేసిరి.

తే॥ అన్య మగుసధ్వరంబుల ♦ హవిసుఁ బ్లక్ష,శాఖచే సంస్కరిం త్రశ్వ♦నవమునందు
వైతసంబున నంపఁగ♦వలయుఁ గాన, నట్ల యొనరించె నాబుత్వి♦గాళియపుడు.
౪౩

వపాపాకముచేసినవిధము చెప్పుచున్నాఁడు. అన్యమగు సధ్వరంబులఁ = ఇతరయజ్ఞములందు, యజ్ఞపశువులయొక్క,హవిస్సు = వపను, ప్లక్ష శాఖచే=రావి కొమ్మయందుంచి, సంస్కరింత్రు = పాకముచేయుదురు, అశ్వమేధమునందు =

అశ్వమేధయాగమునందు, అందలి పశువులయొక్క, హవిస్సు-అనపద మధ్యాహారము. వైతసంబునక్ = ప్రబ్బలిశాఖయందు, ఉంపంగక్ = పాకమునిమిత్తమై యుంచుట, 'ప్లక్షస్య శాఖాయా మన్యేషాం పశూనా మవదద్యంతి, వేతస శాఖాయా మశ్వస్య' యనిశ్రుతి.

తాత్పర్యము.

ఇతరయజ్ఞములందు హవిస్సును రావిసమిధలతోఁ బొకము చేయుదురు. ఈ యశ్వమేధమందు ప్రబ్బలిసమిధలతోఁ బొకము చేయవలయును. కావున నట్లుచేసిరి.

సీ॥ యజ్ఞవిధానంబు,నందు బ్రాహ్మణముల, గనములు మూఁ వాఁకొనఁగఁబడియె
హయమేధవిధియందు, నందుఁ జతుష్టోమ, మనఁబడు దొలుతటి,దినము, రెండ
వదిన ముక్థ్యం బయ్యె, వలకొప్ప మూఁడవ, దిన మతిరాత్రంబు, ననెడిపేర
శాస్త్రదృష్టం బగు, నకలేతరక్రియా,వాళీ దీక్షను ఋత్విఁగాళి యంత
తే॥ నమలరీతి జ్యోతిష్టోమ,యజ్ఞ మాయు, రధ్వరంబును నతిరాత్ర,యజ్ఞయుగము
నవల నభిజిత్తు విశ్వజి,దధ్వరంబు, గ్రాలఁ జేసె నహ్నోర్యామ, క్రతునరంబు. ౪౭

అశ్వమేధయజ్ఞదినములసఁఖ్యను జెప్పుచున్నాఁడు. హయమేధవిధియందు =అశ్వమేధయాగకార్యమున, దినములు మూఁడు లని, యజ్ఞవిధానంబు నందు = యజ్ఞమును విధించు కల్పసూత్రమునందును, బ్రాహ్మణములను = ఆ సూత్రములకు మూలకారణములగు బ్రాహ్మణములను గ్రంథములయందును, వాఁకొనఁ బడియెక్ = చెప్పఁబడెను. అశ్వమేధదినము లనేకములయ్యును బ్రధానదిన ములు మూఁడు, ఆదినములఁ బేర్కొనుచున్నాఁడు - అందుక్ = అమూఁటిలో, తొలుతటి = మొదటి, చతుష్టోమము – అగ్నిష్టోమ మనుయజ్ఞము, అది యీ దినమున ననుష్ఠింపఁబడును గావున దీనికిఁ జతుష్టోమ మని పేరు. ఉక్థ్యము = ఉక్థ్య మను కార్యము లిరువదియొక్కటిగల జ్యోతిష్టోమము, రెండవదినమున నట్లొనర్చుము చేయఁబడుటచే నాదినమునకు నుక్థ్య మనిపేరు. అతిరాత్రము = సర్వస్తోమ మను యాగము, అది మూఁడవదినమునఁ జేయఁబడును గావున నాదిన మతిరాత్ర మనఁబడును.

ఇట్లశ్వమేధము మూఁడుదినములలో ముందు చెప్పిన మూఁడుక్రతువులే కాక 'అధిక స్యాధికం ఫల' మ్మను న్యాయమునుబట్టి శాస్త్రాంతరమునఁ జెప్పిన వేఱ్వేఱు క్రతువులను గూడ రాజు తరువాతి దినములలో జరిపినట్లు చెప్పుచున్నాఁడు. శాస్త్రదృష్టంబు = ఇతరశాస్త్రములఁ జూడఁబడిన, పాళిక్ = సమూహమును; వేఱుక్రతువు లేవనఁగా; అతిరాత్రయజ్ఞయుగము = ఒక యతి

రాత్రమనే రెండుసార్లు చేసి రని భావము, ఈయాఱుక్రతువులను బూర్వము చెప్పిన మూఁడుదినములయిన తరువాతిదినములలో దశరథుఁడు చేయించె నని భావము. వేదినిగట్టట, యూపములనాటుట, పశుబంధనము, పశుహోమము, చతుష్టోమాదిక్రతువులు అని క్రమ మెఱుఁగవలయును.

తా త్ప ర్య ము.

బ్రాహ్మణులందు నశ్వమేధము మూఁడుదినములు చేయవలెనని చెప్పఁబడెను. అందు మొదటిదినమునఁ జతుష్టోమము రెండవదిన ముక్థ్యము మూఁడవదిన మతిరాత్ర మనఁబడును. ఇవిగాక జరుగవలసినశాస్త్రోక్తకార్యములు జ్యోతిష్టోమము ఆయుర్ధ్వరిము అతిరాత్రము అభిజిత్తు విశ్వజిత్తు సప్తోర్యామము వీనినిగూడ ఋత్విజులు నలిపిరి.

సీ॥ ప్రాచి హోతకు నిచ్చి ♦ పశ్చిమం బధ్వర్యు, కు త్తరదిశయెల్ల ♦ నుద్గాతకు నొసంగి, స్పర్శింబుగ నగ్ని ♦ ధ్రుడినంప
హయమేధ మంతయు ♦ సాంగంబుఁ గావించి, శాస్త్రచోదితమైన ♦ సరణివెలయ
సర్వస్వదక్షిణా ♦ చక్ర మీరీతిని, ఋత్విజులకు దాన ♦ మిచ్చియున్న
తే॥ యనఘు నిర్మలచిత్తుని ♦ ననినినాథుఁ, గాంచి ఋత్విజులెల్లఁ బ్ర ♦ స్తావమొలసి
సంయములమేఁడఁబుడమిఁ ♦ జటమేఁడ, యోగి మలయూరిభోగమే ♦ లయూరుచెప్పుమ.

ఇఁక ఋత్విక్కులకు దక్షిణాదానము నెప్పుడనాఁడు. ౪౩౦

వంశనర్థనుఁడు = వంశోక్తుఁలంశమునఁ నృగ్గోచయు నశేరథుఁడు, ఇంగన దక్షిణనిచ్చుటకు నిర్వోక్తుసంఖ్యమునఁ బుట్టి యుటనికే లేమి సయు నిప్పటి కీయనకు వంశవర్ధనత్వము లభించిన నసియు భూమి ప్రచి – గుండ్రిదిక్కు భూమిని, శక్తిసచోల్లనిస్తూఁగుఁగ. ఎప్పుఁ బుట్టి దానముగు, సరణిం = సంపూర్తిగ, శాస్త్రచోదితమైనసరణి = శాస్త్రములు విధింపఁబడిన మార్గముగ, 'ప్రతిదిశం దక్షిణాం నదాతి, స్రవేదిక్షుతు స్రదక్షిణా బ్రహ్మణ: ప్రతీచ్యధ్వర్యో రుదీచ్యుద్గాతు' నను సూత్రమంత దక్షిణనిచ్చుటకుఁ బ్రమాణము. 'మహాపృథివీ నదేయా' యను శాస్త్రము సర్వస్వపీదానమును నిషేధించి నను దానవిషయమున విధియు నున్నఁగా కావున నీశాస్త్రము వైకల్పిక మని యేర్పడెను. సర్వంసహా + చక్రము = భూమండలము, నిర్మలచిత్తుఁ = ఇంత యియ్యవలసివచ్చెనే యన్నదు ఖములేని మనస్సుగలవానిని, నిస్తామములు = సంసారసౌఖ్యమున నపేక్షలేనివారిము, సంయములు = యోగులు; జంజాటము = తగులము, ఉపద్రవము; భోగము = సౌఖ్యము; అలంకారము విషమము, సమానముకానివస్తువులవర్ణనము విషమము. సీసమున మూఁడవ పాదము మొదటిదళమున నుభయయతి.

తా త్ప ర్య ము.

ఇట్లు యజ్ఞము సాంతము గాఁగా హోతకుఁ దూర్పుదిశనుగల రాజ్యము, పశ్చిమ మధ్వర్యునకు, బ్రహ్మకు దక్షిణము, ఉద్గాతకు నుద్గాతకు దానముగ నిచ్చోకుకులవర్ధనుఁడగు దశరథుఁడు దానమిచ్చెను. ఇట్లు యజ్ఞము పూర్తిచేసి తనకుఁ గలరాజ్యమంతయు ఋత్విజులకు నిచ్చలమనస్సుతో దాన మొనరించి వారి లాయమును జూచి నిష్కాములమైన ఋషులము మాకు రాజ్యమేల? యోగమునకు భోగము కడు నెక్కుడిసంబంధము?

ఉ॥ ఒల్లము ధారిణీశ్వరి! ప్రయోజన మేదిన మేదినీస్థలం
బెల్లను నీవ కైకొనుము, మేలుచు నుండుము, దానిమూలమున్
బెల్లుగ గోవు లేని మణిభూషిత భూరి గృహంబు కొంచుకే నిరం
బిల్లదు మిమ్ము చాలుఁ, దమి నేయఁగ ధారిణిఁ జేరఁడింతయున్. ౪౩౧

ధారిణీశ్వర = రాజా! కావున నీవే యీభూమి నేలఁదగినవాఁడవు. నీది నీవే తీసికో. ప్రయోజనము + ఏదిన = ఉపయోగములేని, మా కని - అధ్యాహారము మేదినీస్థలము = భూప్రదేశము - ఇచ్చినది మరలఁ బుచ్చుకొనిన దత్తాపహారము కూడా యనిన సమూధానము చెప్పుచున్నారు. దానికి మాఱుగా = ఆభూమికి వెలగా, ఇంతభూమి కెంతవెల యనిన నది యమ్మువారి యిష్టము కొలఁది గాన నీశ్వర్యమొలఁది, ఒకించుకేని = కొంచెమైనను, మెల్లు = అధికము, భూరి = సమూహము, నుజ్జీవనము = సంతోషాంతము. తమి నేయము = కోరికఁ దీఱుట.

తా త్ప ర్య ము.

కావున రాజా! యింతదేశము మా కేల? నలదు. ఈ ప్రయోజనము మాలిన భూమిని బెట్టుకొని మీ మేలు నేయఁగలవారము? ఇదంతయు నీవే గైకొని యేలుచుండుము. దీనిమాఱు గోవులలో నిన్నిటిలో బంగారో కొంచెమైన నిమ్ము. చాలును భూమి చేరఁడయినను మాకు వలదు.

మ॥ అనుచున్ విప్రులు పల్క భూమిపతి యత్యుగ్రాకృ యం చీయ నా
లను వేవేల్ పదికోట్లస్వర్ణములు నాల్గంగ్లం బ్రూహ్యంబులుం
గొని యాఋత్విజు లెల్ల నెల్లధనమున్ ♦ గొంపోయి యర్పింపఁ జ
య్యన భాగించిరి యన్వసిస్తుఁడను శాంతాత్మోపవిష్టుండు భాగముల్. ౪౩౨

వేవేలు = వేయి వేలు - పదిలక్షలు, ఆలను = ఆవులను, స్వర్ణము = బంగారు, నాల్గంతల్ = నలుబదికోట్లు; ఎదునాల్గుకోట్లనికొందఱు- సంయముల కింత ధన మేల యన వారు యజ్ఞములుచేయుటకు ప్రూహ్యము = వెండి, 'తస్మా ద్రజతగ్రం

హిరణ్య మదక్షిణ్య' మ్మనిశ్రుతి- వెండి, ఒంగారు దానము నిషేధించియున్నది కావున నిది దానము గాదనియు నిచ్చినభూమికి ఒదులనియు గ్రహింపనగు. ఎల్ల ధనమున్ = దక్షిణగా నిచ్చినదానిని, అర్పింపన్ = భాగించి యిచ్చుటకు.

తా త్ప ర్య ము.

అని బ్రాహ్మణులు చెప్పగా సరి యని యంగీకరించి దశరథుడు వారికి వెయ్యివేల యావులను, పదియోట్లస్వర్ణములను, దాని నాలుగంతలు వెండి నాణెములను నీయగా ఋత్విజులు గ్రహించి ధనమంతయుఁ గైకొని పోయి వసిష్ఠ ఋశ్యశృంగులయొద్ద నీయగా వారివారికి రావలసినభాగముల ప్రకార మాధన మును వారికిఁ బంచియిచ్చిరి.

ఆ. వారు వారివారి♦భాగంబు లన్నియుఁ, బొడి దప్పకుండఁ ♦ బంచి పెట్ట
వారు గొని నృపాల♦వరుఁ గాంచి సంప్రీతిఁ, జెందినార మనుచుఁ♦ జెప్పరంత ౪౩౩

పొడి = క్రమము- 'యావదధ్వర్యవే దదాతి, తదర్ధం ప్రతి ప్రస్థాతే, తృతీ యం నేష్ట్రే, చతుర్థ మున్నేత్రే'యను శ్రుతిప్రకారము.

తా త్ప ర్య ము.

ఈ ప్రకార మెవ్వ రెవ్వరి కెంతెంత రావలయునో యంతధనము వారికి వారికి వా రిరువురు పంచిపెట్టగా గైకొని రాజుతో, రాజా! తృప్తిపడితిమి, సంతోషించితిమి. పోయి వచ్చెద మని చెప్పి పోయిరి.

ఉ॥ జన్నము జూడ వచ్చినప్ర♦జల్ గడుసంతస మంద జాళువా
సన్ననిచేలము ల్మణులు ♦ సాలులు స్వర్ణము లగ్గలంబుగా
నెన్నఁగ రానికోటులను ♦ నిచ్చెన, జేతికడెంబు లర్థి ని
చ్చె న్నిఱుపేదపాఱునకుఁ ♦ జేరి తనం గొనియాడ నాతఁడున్. ౪౩౪

జాళువా చేలముల్ = బంగరు సరిగగల సన్ననివస్త్రములగు; సాలు లు = సాలువలు, అగ్గలము = అధికము, నిఱుపేద = మిక్కిలిబీద, కడెం బులు = కడియములు- ఉన్నదంతయు నీయగా మిగిలిన తనమీఁది సొమ్ము లందు.

తా త్ప ర్య ము.

యజ్ఞము చూడవచ్చిన లోకులు సంతసించునట్లు ఒంగారు దువ్వలువలు, రత్నములు, సాలువలు, బంగరునాణెములు లెక్కలేకుండ దానము చేసెను. తుదకు నిఱుపేద బ్రాహ్మణుఁ డడుగఁగాఁ దనచేతికడియములు నిచ్చెను.

ఉ॥ ఈవ్వుల నెల్లవారలను ♦ నీవిధి మిక్కిలి దన్పి భక్తి సం
భావనఁ జేరి కేల్మొగిచి ♦ పజ్జన నిల్చినఁ జూచి యమ్మహా
పావను భూమిదేవత ల♦పారదయామతిఁ బెక్కురీతులన్
దీవన లిచ్చిఁం ధరణి♦తేజుఁడు హృష్టమనోంబుజాతుఁడై. 43

తన్పి = తృప్తిపఱిచి, భక్తిసంభావనన్ = భక్తితోఁగూడిన గౌరవబుద్ధితో, మహాపావనున్ = మిక్కిలిపవిత్రుఁడైన దశరథుని, భూమిదేవతలు = బ్రాహ్మణులు, తరణితేజుఁడు = సూర్యునివంటి కాంతిగలవాఁడు - దశరథుఁడు, మహాపావనుఁడనఁగా = యజ్ఞముచే నిష్టప్రాప్తికి విరోధులైన ప్రతిబంధములనుండి విముక్తుఁడైనవాఁ డని భావము

తాత్పర్యము.

ఈ ప్రకారము దానముచే నందఱను సంతోషపఱిచి భక్తిగౌరవములచేఁ జేతులు జోడించి తమయంచున వచ్చి నిలిచిన మిక్కిలిపవిత్రుఁడైన రాజును నిండారుదయతో బ్రాహ్మణులు దీవించిరి దశరథుఁడును మిగుల సంతసించెను.

కం॥ అనితరధరణిపసులభం, బనుఁ గ్మమము సర్వపాప♦హరముఁ స్వర్గ్యం
బును సనముఁ దీర్చి యలరుచు, నినకులుఁ డాటను ఋశ్య♦శృంగుం బిలిచెన్. 44

అని. లభ్యంబు = ఇతరరాజులకు సులభముగానిది, అనుగ్మమము = దీనికంటె నుగ్మమైనది వేఱుగాటిలేనిది, సర్వ హరిమున్=పుత్రులు పుట్టుటకు విఘ్నకారణములుగ నుండు పాపముల నన్నిటి బోఁగొట్టునది. స్వర్గ్యంబు = పుత్రులఁగలిగించి తన్మూలమున స్వర్గంబును గలిగించునది, సనము=అశ్వమేధము; ఆదటన్ = ప్రేమతో.

తాత్పర్యము.

ఇతరరాజులకు సులభముకానిదియు, మిగుల శ్రేష్ఠమైనదియు సర్వపాపములు హరించునదియు స్వర్గప్రాప్తి కలిగించునదియు నగు యజ్ఞము నెఱవేర్చి సంతోషించుచుఁ బ్రీతితో దశరథుఁడు ఋశ్యశృంగునితో నిట్లనియె.

కం॥ కులవర్ధను లగుతనయులు, గలుగఁ బ్రసాదింప నీ వ♦కా కెవ్వరు యో
గ్యులు నన్ను ధరణి ధన్యునిఁ, జలుపఁగ దే యనినఁ బ్రాజ్ఞ♦నత్తముఁ డనియెన్. 45

ఇట్లు దశరథుఁడు పుత్రోత్పత్తికి ప్రతిబంధకమగు సకలపాపముల నశింపఁ జేయ భగవదంగభూతసకలదేవతారాధనగూఢ మగు నశ్వమేధమును జేసి సాక్షాద్భగవదారాధనమై పుత్రోత్పత్తికి హేతు వగు యజ్ఞమును జేయింప

సుమంత్రునివాక్యానసారము ఋశ్యశృంగుని ప్రార్థించుచున్నాఁడు. అంధులైన వానప్రస్థులకుమారు నొకనిఁ జంపి తనూహ్మలమున వానితలిదండ్రులను జంపెను. ఇది బ్రహ్మహత్యాసమమైన పాపము. అది నశింప నశ్వమేధము. ఈ విషయము పూర్వమే వ్రాయఁబడినది.

తాత్పర్యము.

మునీంద్రా! నీ కరుణచే ననిష్టపరిహార మగు నశ్వమేధయాగము సలుపు టయ్యెను. ఇఁక నిష్టప్రాప్తి యగు సంతానలాభము ననుగ్రహింప నీవుకాక యెవ్వరు సమర్థులు? కావున నన్ను ధన్యునిఁగాఁ జేయు మనిన నా పండితో త్తముఁ డిట్లనియె.

౧౫ సర్గము. దశరథుఁడు పుత్రకామేష్టిఁజేయుట

ఉ॥ అట్టుల యైన గాక వసుధాధిపచంద్రను! కీర్తిపట్టు లా
పట్టులు నీకు నల్వు రొదవంగలవారు విషాను మేల? యం
చక్షి యొకింతధ్యానపరుఁ డై స్మృతిఁ దోఁపఁగ నీకుఁ బుత్రకుల్
పుట్ట నథర్వమంత్రములఁ బొల్పగు నిష్టి యొనర్పఁ జేసెదన్. ౪౩

భగవంతుఁడు పుత్రకామేష్టివ్యాజమున సాధుసంరక్షణార్థమై భూలోక మున నవతరింప నెంచియుండ దేవతలు దుష్టశిక్షణమను నప్రధానఫలమునకై భూలోకము నవతరింప భగవంతుని ప్రార్థించుచున్నారు. వసుధాధిపచంద్రమ= రాజశ్రేష్ఠుఁడా, కీర్తిపట్టులు = యశస్సునకు నివాసస్థానములు అగు, పట్టులు = కుమారులు, ధ్యానపరుఁడై = ఏయజ్ఞము చేయ నగు నని కొంచెమాలోచించి యని భావము. స్మృతి = జ్ఞప్తి, తోఁపఁగ = కలుగఁగా, అథర్వమంత్రము లఁ = అథర్వణవేదమునఁ జెప్పినమంత్రములచేత, ఇష్టిఁ = యాగమును.

తాత్పర్యము.

రాజేంద్రా! యట్టులేకానిమ్ము - కీర్తికి స్థానములైన నలువురుకొడుకులు నీకుఁ గలుగుదురు. ఏల విచారపడితివయ్యా? అని తదేకధ్యానముతోఁ గొంత యోజించి నీకుఁ గొడుకులు గలుగునటు లథర్వమంత్రములతో నిష్టి చేయించెదను.

ఆ॥ ఉక్తమంత్రవిధిని హుతవహు వేల్చిన, సుతులు పుట్టఁగలరు క్షితిప! యనిన
నామనోహరోక్తు లాలించి తుష్టుఁ డై, సవము సల్పు మన్న యవసరమున. ౪౪

ఉక్తమంత్రవిధిని = ముందుఁజెప్పిన యథర్వమంత్రమునందలి క్రమముతో, హుతవహు అగ్నిని, మనోహర + ఉక్తులు = ఇంపైన మాటలు; తుష్టుఁడై = సంతోషించినవాఁడై.

తాత్పర్యము.

రాజా! మీరడిగి జెప్పిన యధర్వణమంత్రములప్రకారము నగ్నిహోత్రుని నుద్దేశించి హోమముచేసిన నీకుఁ గొడుకులు కలుగుదురు. అనిన మనోరంజకములైన యామాటలు విని సంతోషించి యజ్ఞము చేయు సమయంబున,

తే॥ అటకు గంధర్వదేవసిద్ధాదిసురులుఁ, బరమఋషులును సమహవిర్భాగములకు
వారిజాసనతోడుత వచ్చుకతన, ధాతఁ గన్గొని దేవతాగతి వచించె. ౪౪౦

౪౬-౩ పద్యము మొదలు మిగత యాగమును గుఱించి చెప్పఁబడును. ఈసడుము భగవదవతారమునకు హేతువగు దేవతల శరణాగతి చెప్పఁబడు చున్నది. అటకుఁ = ఆయజ్ఞము చేయుస్థలమునకు, వారిజాసను తోడఁ = బ్రహ్మతోఁ, వచ్చుకతనన్ = వచ్చుటచేత దేవతల కింద్రాదిశక్తిగలదు గావున మనుష్యులకు గోచరింపకయుండిరని భావము. ధాత = బ్రహ్మ.

తాత్పర్యము.

అగ్నిష్టోమాదికి గంధర్వులు - దేవతలు- సిద్ధులు మొదలగుదేవతలు పరమఋషులు సమహవిర్భాగమున్నచో బ్రహ్మతోడి వచ్చినకారణముచే దేవతలందఱు బ్రహ్మను జూచి యిట్లనిరి.

* దేవతలు రావణుఁడు పెట్టుచున్నకష్టములు బ్రహ్మతో విన్నవించుట. *

చం॥ స్థిరనతిమద్విధేయ! భవదీయవరోపలబ్ధి రా
క్షసుఁడు నితాంతగర్వమున సూఁదఁ బలంచి యిలంచె మమ్ము నే
ల్లరను, భుజాబలంబున వలంతులఁ గా మెడలించి కొల్వ, నీ
వమిమును గారవించి బలుపాటులు పెట్టెడునయ్య దీనికిన్. ౪౪౧

స్థిర విధేయ = దృఢమనస్సుతో సమస్కరించువారిక స్వాధీనుఁడవగు నో బ్రహ్మ! భవ . లబ్ధి = నీవరమును బొందుటచేత, కలిగిన యధ్యాహారము, నితాంతగర్వమునన్ = మిక్కిలి గర్వముచేత, సూఁదు = పగను, భుజాబలము = భుజములబలము, వలంతులము = సముద్రములు, మీ రేల వానిని గెలువఁజాలరనుటకు సమాధానముఁ జెప్పుచున్నాఁడు, నీవరమును = దేవతలమైన మాచే రావణుఁడు చావఁగూడదను నీవిచ్చినవరమును, పలుపాటులు = రావణుఁడు కలిగించు నానాకకష్టములు. నీవు నతిమిద్విధేయుఁడవు గుటచేతనే నమస్కారమునకు సంతోషించి మావ రేవరములు కోరిన ముందువెనుకఁజూడక వారి వరముల నిచ్చెదవు. వెనుక వారిచే బాధలుపడలేక మేముచచ్చెదమని భావము.

తా త్ప ర్య ము.

నమస్కారవిధేయుఁడవైన దేవా! నీదయ పూర్ణముగా సంపాదించుకొన్న వాఁడై రావణాసురుఁడు బ్రహ్మవరము కలదు, నా కెవ్వరెదురని మిగులగర్వించి మాపై పగపూని మమ్మునెల్లరను బాధించుచున్నవాఁడు భుజబలంబున వాని నెదిరించి యుద్ధముసేయ సమర్థులము గాకున్నారము. ఏవిధముగనైన వానిని జంపుటకు దేవతలచేఁ జావకుండ నీవు వానికి వరమిచ్చుటచే దానిని మేముగారవించి వానిఁ జంపక కన్న బాధలు పడుచున్నాము.

ఉ॥ ఆకులతన్ జగత్త్రయము, హాయని రాయిడి పెట్టి దుష్టుఁ డై,
వ్యాకులతన్ మహేంద్రునిఁ బ్రవాసిగఁ జేయఁగ నిచ్చగించె, న
స్తోకవరస్థయంబున వసున్నతియజ్ఞ రామరాదులన్
గాకు పడంగఁ జేసెఁ, గొఱగామల కెయ్యది మేర చెప్పుమా. ౮౪-౨

రావణుఁడు దేవతలను బాధించువిధమును జెప్పుచున్నాఁడు.

ఆకులతన్ = కలఁతపడుటచేత, రాయిడి = ఉపద్రవమును, వ్యాకులతన్ = మిగుల దుఃఖపాటుచేత, ప్రవాసిగన్ = దేశభ్రష్టునిగ- స్వర్గమునుండి వెడలఁ గొట్టఁబడిన వానిఁగన్, ఇది యింద్రజిత్తు ఇంద్రుని బంధించి లంకకు దెచ్చుట సూచించెడిని, అస్తోక స్థయంబునన్ = వరమువలనఁ గలిగిన యధికమైన గర్వంబున, వసు = అష్టవసువులు, వ్రతి = వ్రతములు గలవారు- ఋషులు లోనగువారు, కాకు = చీకాకు, కొఱగాములకున్ = దుశ్చేష్టలకు, మేర = హద్దు.

తా త్ప ర్య ము.

మిమ్ము వాఁ డేమి చేయుచున్నాఁ డనెఁగా వినము. మమ్మిమాత్ర మే కాదు. మూఁడులోకములు మనోవ్యాకులతచే హాహాకారములు చేయునట్లు దుష్టుఁడై రావాడుచున్నాఁడు. ఇంద్రుని స్వర్గమున లేకుండ వెడలఁగొట్ట నిచ్చగించినాఁడు. నీ విచ్చిన గొప్పవరబలములచే వసువులను వ్రతులను యఋషులను బ్రాహ్మణులను జీకాకుపడఁజేసెను. చెడుపనులే చేయఁబూనినవానికి నివి చేయవచ్చును, ఇవి చేయరాదను మితిమేరకలదా. కాన్పున నెన్నని చెప్పుదుము?

చం॥ తపనుఁడు చంద్రుఁ డయ్యెను, సదాగతి వీనుఁడు పజ్జనిచ్చ భం
గపడుసముద్రుఁడున్ నకనకం బడి నిశ్చలుఁ డయ్యె నివ్వెఱన్,
గృపయొకయింత లేక మముఁ గీడ్పడఁజేయుట నేమిచెప్పఁగా?
నుపమ యొకండు లేదె పరుఁ డొటఱిపోవ జగంబుఁ బ్రోవఁగనోఁ. ౮౪౩

తపనుడు = తపింపఁజేయువాఁడని పేరుగల సూర్యుఁడు, చంద్రుఁడయ్యె = చంద్రునివలె జల్లనివాఁడయ్యె. రావణుడు బయలఁ గ్రీడించునప్పుడు వేఁడిమిసోఁకినఁ గోపించునని సూర్యుఁడు వేఁడిమిచూపుట మానెను.-యుద్ధ. ౨౫౭౬ పద్యము. సదాగతి = ఎప్పుడు గమనము గలవాఁడని పేరుగల వాయుదేవుఁడు. పజ్జ = రావణుప్రక్కన; వీవఁడు = విసరఁడు. రావణుని యుద్యానమంచలిపూలు రాలిన రావణుఁడు కోపించునని భీతిచేతనని భావము ఇచ్చక = ఇష్టమువచ్చినట్లు, భంగపడు = భంగము + పడు = అలలు గలవాఁడగు, నిచ్చ = సదా; భంగపడు = అవమానపడు అగడ్త రూపమున సేవకునివలె సర్వదా కాచియుండుటచే, సకసకంబడి = కృశించి; నివ్వెఱ- నిండు + వెఱ = అధిక భయముచేత, లవము = కొంచెము, పఱఁగు = రావఁగాఁ, ఓటఱి = బలహీనఁడయి, ఉపమ = ఉపాయము.

తాత్పర్యము.

రావణాసురునకు భయపడి సూర్యుఁడు వేఁడిమిఁజూపుట మాని చంద్రునివలెఁ జల్లనయ్యెను. అగ్నిసమీపమందు వాయుదేవుఁడును గదలఁడు. ఎప్పుడు నలలుగల సముద్రుఁడును శుష్కించి భయముచేఁ గదలకయున్నవాఁడు. అట్టి వారిగతి యట్లుండ నీక మాపడుబాధల మే మేమని చెప్పుదుము? దేవా! యీ శత్రువు బలహీనుఁడైపోవుటకు, నామూలమున జగంబుల రక్షించుటకు నుపాయము లేదా?

సీ॥ వేలుపు లిటు వేఁడ ♦ విధి మేలుమేల్ వాఁడు,త్రుంగునుపాయంబు♦ దోఁచె వినుఁడు
దేవగంధర్వాదై ♦ తేయవిద్యాధర,నసయక్షఖేచర♦వరులచేత
వధ్యుండఁ గానట్టి♦వరము నిమ్మని కోర, నట్లు యూఁగావృత ♦ మంటిఁ దొల్లి
మానవులను నవ♦మానబుద్ధినిఁ జేసి, పరిగణింపఁడు వాఁడు ♦ వరము వేళఁ

తే॥ గాన మనజునిచే వాఁడు♦కాలమందుఁ, గాని పరులకు వధ్యుఁడు ♦ గాఁడటన్న
సురలు మానులుఁ గెరలిరి ♦ యరుసమునను, నిట్లు వారలు రక్షకా♦పేక్షులగుడు.
౪౪౪

విధి = బ్రహ్మ; మీలుమేల్ =తన కుపాయముతోఁచె ననన్న సంతోషముచేత చెప్పినమాట, త్రుంగు = చచ్చు; ఖేచరవరులచేతన్ = దేవశ్రేష్ఠులచేత; ఖే + చరులు = ఆకాశమందు + సంచరించువారు. అలుక్సమాసము. కావృతన్ + అంచు = కావృతమంచు, అవమానబుద్ధి = తిరస్కరించు తలంపు; పరిగణింపడు = లక్ష్యముచేయఁడు; కాలము = మరణమును, పరులచేన్ = ఇతరులచేత; కలనన్ = యుద్ధమున; అరుసమునన్ = హర్షముతో - సంతోషముతో; కెరలిరి = ఉబ్బిరి; రక్షక + అపేక్షులు = తమ్ము రక్షించువానిని గోరువారు;

రావణునికంటె బలవంతులగు దేవత లుండినను వరబలముచే వారలచేఁజావఁడు; మనుష్యులచేఁ జచ్చు నని యొకటి యేర్పడెను. సంతోషమే. మనుష్యులచేఁ జావఁగూడినను వానిని జంపఁగల బలముగలవాఁడు మనుష్యులలో లేఁడే! ఎవని నాశ్రయింతుము? మనల రక్షింపఁగలవాఁ డెవ్వఁడు? అని యాలోచించు చుండఁగా.

తాత్పర్యము.

దేవతలు తన్నిమిత్తము ప్రార్థింపఁగా, బ్రహ్మదేవుఁడు విని "సంతోషము సంతోషము. వాఁడు చచ్చునట్టి యుపాయముతోఁ జెప్పెదను. నీవు చెప్పినవాఁడు. వాఁడు నన్ను వరము కోరునపుడు దేవతలచేతను, దైత్యులచేతను, విద్యాధరులచేతను, వసువులచేతను, యక్షులచేతను, నాకాశసంచారులచేతను, జావకయుండునట్టి వరము కోరెనే కాని యంతకంటె దక్షునతరగతులైన మనుష్యులచేఁ జావు లేకుండ నడుగలేదు. 'మనుష్యులు దుర్బలులు. వారు నన్నేమి చేయఁగలరు' వారికంటె దక్షువగు వానరాదులు నేమిచేయఁగలఁ' రని మనుష్యులను నంతకుఁ దక్షువ భూతములను నలక్ష్యపఱచెను. కావున వాఁడు మనుష్యునిచేఁ దప్ప మాయెవ్వరిచేఁగ జచ్చు వాఁడు కాఁడు." అనిచెప్పఁగా రావణవధోపాయమొకటి లభించెఁగదా యని దేవతలు సంతోషించియే వానిఁ జంపఁజాలిన మనుష్యుఁ డెవ్వఁడు? అట్టివాఁడెవ్వఁడు లేఁడే, ఎవ్వరి నాశ్రయింత మని యాలోచించు చుండిరి.

శ్రీవిష్ణుమూర్తి దేవతలకుఁ బ్రత్యక్షమగుట

కం॥ ఈలోనన జాంబూనద,చేలుండు జగన్ప్రభుండు, శ్రీకరతను రు
గ్జాలుండు శంఖచక్రగ,దాలలితుండు విష్ణుమూర్తి, త్వర విచ్చేసెన్. ౪౪౫

'ద్వి॥ సాధుజనంబుల సంరక్షణుఁడు, బాధింపదుష్కృతి పరులైనవారి, జగతి ధర్మంబుసంస్థాపనసేయ,యుగయుగంబునఁబుట్టుచుండుదునేను॥' భగవద్గీత. అనుతననియమమపరిహారము శిష్టులరక్షించుట, దుష్టులశిక్షించుట, ధర్మము స్థాపించుట, దశరథుని యభీష్టము పూర్తిచేయుట యనుకార్యములు చేయుటకై పరమకరుణాళువగు భగవంతుఁడు భూలోకమున నవతరింపఁదలఁచి దేవతలున్న చోటికి వచ్చె ననుచున్నాఁడు. ఈలోనన = ఈలోపలనే - దేవతలు తమ్ము రక్షించువానిని గోరుచుండుసమయమందే. అనఁగా వారు రక్షకునివిషయమై తీర్మానించుకొనక ముందే. దీనిచే భగవంతుఁడు చాలఁగాలముగా దేవత లెప్పుడెప్పుడు శరణ మనేక్షింతురా,యెప్పుడువారిని రక్షింతునా యనియెదురుచూచు చున్నట్లేర్పడుచున్నది. "సర్వజ్ఞోఽసిహి దేవేశ, స్సదా కారుణికోపిస, ఘంసార తంత్రివాహిత్వా ద్రక్షాపేక్షామపేక్షతే." (2) భగవంతుఁడు తానుక్షణమాత్ర మూలసించినను, దేవతలే వెదకుచువత్తురు. యాచించినపిమ్మట యాచకులకోరిక

నెఱవేర్చుట యుత్తమపఱుషము గాదు. తన్ను శరణుచొచ్చినవారి కష్టనివారణమును గలిగింపఁగూడదని తానేయప్పుడే నిశ్చయించి యొఱుంగనిలయుఁడు. అటయినచో సర్వజ్ఞునకు రావణుఁడు చేయుకార్యములు దేవతలు పడుబాధలు తెలియకున్నవా? అప్పుడే యేల రక్షింపరాదను సందేహము కలుగవచ్చును. ఎట్లవానికైనను దన్నుఁ దాను రక్షించుకొనఁగలనను ధైర్యము, అహంకారము, స్వప్రయత్నమును ముందువఱకు దైవసాహాయ్యము రాదు 'దైవమేవ పరం మన్యే పౌరుషంతు నిరర్థకమ్,' దైవమే పరమగతి - దైవసాహాయ్యము లేని పురుషప్రయత్నము వ్యర్థమని యెప్పుడు తోఁచి భారము భగవంతునిమీఁద వేయుట కలుగునో యప్పుడు తప్పక దైవసాహాయ్యము కలుగును. అట్లుగాక యెవరికివారు తానై సాహాయ్యము చేయఁబూనిన లోకమునందలి యు నొక్కసారి ముక్కోటి జీవులఁ జేయవలసివచ్చును. ఇది స్వసంకల్పవిరోధము ముందుకార్య సంకల్పించి దానికి విరోధముగ నెంటనే ప్రవర్తించుట యవ్యవస్థచిత్తలక్షణముగాని సర్వజ్ఞుని లక్షణము కాదు. కాబట్టి నేఁ జెప్పినఁ గాని నన్ను రక్షించువాఁడు లేఁడని అని యెదుట చూచుచుండును. కాబట్టి సమత్వంబని లేకు కూడ నాలుఁ గనిన నెట్లో మ్మనియేర్పఱిచినట్లు తనతోఁ బనిలేదనవానినెంటఁ దాను బడవులెత్తుట తగదు. అన్నదాన మాఁకలిగొన్నవానికిఁ గాని కడుపునిండినవానికిఁ గాదు. అట్లాగాక ప్రేమ హానికరము. భగవంతునకు మనకుఁ బరిమాణముఁ బోలికనేలేదు. అట్లుండ మనకంటెఁ బదిరెట్లంతలు భగవంతుఁడు గొప్పవాఁడనుకొనఁడు. అటులగుటంజేసి మనము భగవంతుని కెదురుగ నోకి యడుగుసడిచిన నాయన మన కెదురుగ పదిరెట్లు యడుగులు వచ్చును. ఇది యనివార్యవిధి. (౫) దేవతలు రక్షకునిఁ గోరుటంజేత భగవంతుఁడు తెలిసికొనెను. కావున నాయనకు నాశ్రితరక్షయందు నానాకూల్యము, బుద్ధి, ఔత్సర్గికము నపరిమితమని తెలియఁగు (4) అనామయము మఱొక్కఁడు రక్షించెద నని యంగీకరించినఁ జనుకు రక్షికత్వము లభించెదుఁగా యనిమిక్కిలి త్వరవిచ్చేసెననియు భావము. అతంద్రితచమూపతిప్రహితహస్తమనికదా వారి త్వరిప్రసిద్ధము. గజేంద్రుని రక్షింపవచ్చినపుడు గరుడుని వేగము చాలఁదని తానే యాయననుగూడ లాగుకొనివచ్చెనఁగదా.

విష్ణుమూర్తి=సర్వాంతర్యామిగా సర్వత్రవ్యాపించినయాకారముగలవాఁడు. భగవంతుని సర్వవ్యాపి యని చెప్పినప్పుడంతయు నొకవిషయము మనస్సునందుంచుకొనవలయును. కుండనిండ నీళ్ళుగాని గాలిగాని వ్యాపించియున్నట్లు భగవంతుఁడున్నాఁడనియు, నాకారణమున భగవంతునియునికికి స్థలమొకటి యాధారముగావలసియున్నదనియుఁ దలఁపరాదు. భగవంతుని కట్టియాధారము తోఁ బనిలేదు. సర్వమునకు భగవంతుఁడే యాధారము. మనము దేశమనునది

కూడ భగవంతునియందే యున్నది. దేశ మనునది వ్యవహారమునిమిత్తము కల్పింపఁబడినది. తాను సుఖపడుటకన్నను జీవుని జక్కఁబఱిచి సుఖపెట్టుటయే ప్రధాన మని తలఁచి తదంతర్యామియై భగవంతుఁడున్నాఁడని భావము. 'త్వంమేఽహం మే 'యనికదా భగవంతుని తలంపు.

శ్రీకరభృశరుగ్జాలుండు — శ్రీకర = సంపత్కరమగు, భృశ = అధికమైన, రుక్ + జాలుండు = కాంతుల సమూహము గలవాఁడు. ఆశ్రితరక్షణము కలిగెఁ గదా యని పట్టరానిసంతోషముచే లోకవిలక్షణమైన కాంతియుక్తుఁడాయె నని భావము ఇప్పుడు సంతోషయుక్తుఁడాయె నని చెప్పుటచే నింతకుఁ బూర్వ మింత జీవికోటిలో నారక్షణముఁ గోరువారే లేరుకదా. సంసారదుఃఖములో మునఁగుచుఁ గష్టించుచున్నను దిమ్ము రక్షింపసిద్ధపడియుండు నన్ను స్మరింపు గదాయని చింతపడుచుండె ననితెలియనగు. 'స ఏకాకీ న రమేత.' అయన యొంటరిగాఁ గ్రీడింపఁ డనికదా స్మృతి. లీలాశ్రీభూతి లేనియెడల లోభివాని ధనమునలెఁ దన వాత్సల్య సౌశీల్య పరమకారుణీకత్వాది గుణములు వ్యర్థములేకదా.

శంఖచక్రగదా లలితుఁడు — లలితుఁడు = మనోహరుఁడు - ఆశ్రితుల రక్షించునపుడు ఆయుధగ్రహణాగ్రహము విలంబముకారా దని సదా పంచాయుధముల ధరించియుండువాఁడు. "శ్లో॥ పాతు ప్రణతరక్షోర్థం విలంబమసహన్నివ।సదా పంచాయుధీం బిభ్రత్సన శ్శ్రీరంగనాయక" యని పెద్దలవాక్యము కలదు. లేక మువ్వురసహాయముతో సవతారకార్యముఁ దీర్పఁ నూహించె నని యైనఁ జెప్పనగును. నాలుగవచేతియందు సభయముద్ర ధరించె నని యూహింప వలెను. రక్షికి పద్యమం దభయహస్తము చెప్పఁబడెను.

శ్లో స్థిత్యై చక్రం సరసిజం, దధానం సృష్టయే పునం
ముక్తయే పాంచజన్యంచ, గదాం సంహృతయే ధ్రువాం॥ బృహద్బ్రహ్మసంహిత.

చక్రధారణము స్థితినిమిత్తము, కమలము సృష్టికొఱకు, పాంచజన్యము, ముక్తి నిచ్చుకొఱకు, గద సంహారముకొఱకు.

కమలము సృష్టి నిమిత్తము ధరించునది గావున నీయవతారంబునఁ దొలి మూఁటితోనే కార్యముకావున వానినే ధరించివచ్చెను.

పూర్వవ్యాఖ్యాతలు, ఆయుధత్రయము ఆయుధపంచకమున కుపలక్షణ మని వ్రాసిరి. అదియు గ్రాహ్యమే. ఆయుధములందెల్లఁ జక్రము శ్రేష్ఠమైయుండ దానిని మొదటఁ జెప్పక శంఖమును జెప్పుటకు హేతు వేమన? అది మోక్ష ప్రద మను పాంచరాత్రాగమమును బట్టియని గ్రహింపవలయు. సంహరించునది చక్రము. రక్షించునది శంఖము. ఈ కారణముచేతనేకదా శ్రీ శంకరాచార్యు

లవారు విష్ణుపాదాది కేశాంతవర్ణనమందుఁ దొలుతఁ బాంచజన్యమునే స్తుతించిరి. ఆయుధములు ధరించినవాఁడు సాధారణముగా భయంకరుఁడుగానే యుండును. అట్లుండియు నీయన మనోహరుఁడుగానే యున్నాఁడని శత్రువుల కాయుధధారి భయంకరుఁడుగాని మిత్రులకుఁ గాఁడు. లలితుఁడనఁటచే నాయుధములు భయంకరములుగానన్నను ముఖము ప్రసన్నమయియే యుండెనని కరుణారస మొలుకుచుండెననియు దానివలన నెత్తఁబోవు నవతారమందుఁ 'గరుణాకాకుత్థ్స' యన్నట్లు కరుణారసమే ప్రధానముగా గ్రహింపఁదలఁచినాఁడనియు భావము.

జాంబూనదచేలుఁడు = ఒంగారుసరిగవస్త్రము కలవాఁడు, 'తస్య మహారజతం వాస' యనిశ్రుతి జగత్ప్రభుండు = లోకస్వామి. ఇన్నివిధములనీయన ప్రపంచ మేల రక్షింపవలయు ననిన నాయన ప్రభువు, ప్రపంచము దాస్యము చేయునది. తన సేవకులను దానఁగాక మఱియెవరు రక్షింతురు' అంతియగాక యాయన స్వామి. స్వామి యనఁగా స్వమ్ము (సొమ్ము) కలవాఁడు. ప్రపంచము సొమ్ము. తనసొమ్ము తాను రక్షింపకుండిన మఱియెవరు రక్షింతురు? 'పితామహస్య జగతః మాతాధాతాపితామహ' యని భగవద్గీత. ఇక్కడ రక్షించుటయన బాధ తొలఁగించుటయే. దేనఁగలు కోరిన దదియే. ఇఁక నీపద్యములోని వాక్యతాత్పర్యము చెప్పఁబడును. విచ్చేసెను = విజయముచేసెను, దయచేసెను. రోగి వైద్యుని వెదకుచుఁ బోయిన ట్లు కోరిక తీర్చుకోనక్కఱలవారు వారే తన్ను వెదకుచు రానిమ్మని యుపేక్షింపక తానే వారుండుచోటికి నచ్చెను. విచ్చేసెను = రేపువచ్చెదను మాపువచ్చెద నని గడువులు వేయక కాలహరణము చేయక రానే వచ్చెన.

జగత్ప్రభుండు విచ్చేసెను = మనపగిలవాఁడు ప్రభువునొద్దకుఁ బోవలెఁగాని ప్రభువు మనవిచేసికొనువారియొద్దకు రాకుఁడుట లోకసామాన్యప్రభుమర్యాద. అట్లుండియు జగత్తునకంతయుఁ ప్రభువయ్యుఁ దానే మనవిగల తనదాసుల యొద్దకు వారిదుఃఖముల విచారింపనచ్చెను. దీనివలన భగవంతునియౌదార్యము తెలియుచున్నది. జాంబూనదచేలుండు విచ్చేసెను. 'హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖ' మన్నట్లు ప్రపంచమునకు భగవంతుఁడుగానరాకుండఁజేయునది ఒంగారువస్త్రమే. అదియే మాయ, ప్రకృతి. 'సంభవామ్యాత్మ మాయయా' మాయగైకొని కాని మలయరానన్నట్లు దానిసహాయములేక లోకమునకు గోచరింపఁడు. కావున నవతరించుటకుఁ దగినసన్నాహముతోనే నచ్చెను. పైనున్నబంగారువస్త్రమును నడుమునకు దట్టివలెఁగట్టి సన్నద్ధుఁడై వచ్చెను. (౭) విష్ణుమూర్తి విచ్చేసెను=అంతర్యామియై యెవరికిఁ గానరాక యుండువాఁడు మార్గశుద్ధమునసే వారికి గోచరించెనేని యీవార్త ప్రస్తావనకే రాకపోవును. అని

తలఁచివారికిఁ గనఁబడక వారితోడనే యుండి యజ్ఞస్థలమున వారిప్రార్థనానమయ
మున వారికి మూర్తినహించి గోచరించెను. దీనిచేత సౌలభ్యము చెప్పఁబడెను.
ఈలోనన విష్ణుమూర్తి విచ్చేసెను = బ్రహ్మాదులలో నొకరిని దేవతలు శరణు
వేఁడఁగా వారు గజేంద్రమోక్షణమునందునలె "నాహం నాహం నచాహం
నచభవతి పున స్తాదృశో మాదృశేషు" నేనుగాను నేనుగాను మాలోనీవు చెప్పి
గుణములు కలవాఁడులేఁడు అని గజేంద్రునిపిషయములో బ్రహ్మరుద్రాదులు
చెప్పినట్లు" అని మరలఁ దమ యశక్తత్వమునుజటించుకొనుట వారి కివమాన
కరమును దేవతలకు దుఃఖకరమునఁగా నుండును. కావున నవిగలుగుట విష్ణువున
కిష్టముగాదు. కావునఁ ద్వారిలో వారికి దూరముండే కానవచ్చునట్లు వచ్చెను.
ఈ + లోక్ + అన్క్. ఈ = లక్ష్మీదేవి, లోన్క్ = లోపల, హృదయమందు,
అన్క్ = చెప్పుచుండఁగా - అనఁగాఁ బ్రేరించుచుండఁగా ననుట. అకారమునకు
స్త్రీలింగరూపము ఈ. "ఈకారోర్జాదిశే లక్ష్మ్యాస్" మని నానా. ఈయనఁగా లక్ష్మీ
దేవి రామావతారమునకుఁ బ్రేరకురాలు లక్ష్మీదేవియే. రావణుఁడు పతివ్రత
లను బాధపెట్టుటచేతను వారిందఱు మొఱలుపెట్టుచు స్త్రీ మూలముననే వీఁడు
హతుఁడగునఁగాక యని శపించుటచేతను వాని రాయిడికిఁ దాళఁజాలనస్త్రీ
వేఱొకతె లేక యుండుటచేతను 'దేవ్యాకారుణ్యరూపయా' యన్నట్లు కరుణా
స్వరూపిణియగు లక్ష్మీదేవియే పనిపూని 'రావణనాశమునకు నేను హేతువయ్యె
దను. నీవు కార్యము నెఱవేర్పు' మని భర్తను ప్రేరించి తానుముందుగా సీతగా
నవతరింపఁ బోవుటచే విష్ణు విచ్చు పచ్చెనని భావము. కావునే యిచ్చట లక్ష్మీ
దేవితో వచ్చినట్లు చెప్పలేదు.

శ్రీకరుఁడాలుండు విచ్చేసెను = "దివిసూర్యసహస్రస్య భవేద్యుగ పదు
త్థితా। యది భాస్సదృశీసా స్యా ద్భాసస్తస్య మహాత్మన "యన్నట్లు దుస్సహ
మగు సహస్రమితకాంతి కలిగియున్నను నట్టికాంతియు నా శ్రీపతుల కాహ్లాదకర
ముగ నున్న దనిభావము. వారి దూరమునుండే తన్నుఁ జూచి సంతోషిం
వలయు ననియే యంతకాంతితో వచ్చెను. అట్లు చేయకున్నఁ దాను సమీపము
నకు వచ్చువఱకు దుఃఖించుచుందురుగదా.

విష్ణుమూర్తి శ్రీ...జాలుండు. ఈయన ప్రపంచమంతయు నెట్లు వ్యాపించి
యున్నాఁడో యీయన తేజస్సు నట్లే యపరిమితమై వ్యాపించి యున్న దని
భావము. విష్ణుమూర్తి వచ్చెనని చెప్పక విజయము చేసె నని చెప్పుటచే ఈ
మహానుభావునిరాక బ్రహ్మాదుల యవమానమును - దేవతలభయమును
హరించుటచే వారికి సమ్మాననీయ మయ్యె నని భావము. శంఖచక్రగదాలని
తుఁడు విచ్చేసెను, దేవతలందఱుఁ గూడి తన్నుఁజంపుట కాలోచించు
చున్నా రని రావణుఁడు వేగులచే నెఱింగివారిని వధించుటకై యచ్చటికి వచ్చి

వారినివధించెనేని రక్ష్యలాభహానిచే తన రక్షకత్వము నిష్ప్రయోజన మగునని యెంచి వాని నచ్చటనే చంపుటకై యాయుధములు ధరించివచ్చెను గాని హవిస్సున్నచో పాత్రము తీసికొని భోజనమునకు రాలే దని భావము. భాగ ప్రతిగ్రహ మాచమనికము. దానికంత సిద్ధపడి యిట్లు రావలసినది లేదు. ఇట్టి భగవంతుడే యుపాస్యుడనియు శరీరాగమంత్రమునఁ జెప్పిన ట్లు ప్రవర్తి చేయఁదగిన శరీరము కలవాఁడనియు దీనిచే దెలియనయ్యెను. ఇట్టిపదార్థమున విశేష్యవిశేషణములు సాభిప్రాయములు గాఁ బ్రయోగించుటకు నిరాకారాకారాంకార ములకు సంసృష్టి, జంబూనదములోఁ బుట్టినది కాన్పుఁ బంగారమునకు ంబూ నది మిసి చేసి

విష్ణుశబ్దనిర్వచనము.

"వ్యాపిత్వా త్సర్వభూతానాం విష్ణు రిత్యభిధీయతే, యోసౌ సర్వగతో దేవ స్సవై పరమేశ్వరః" సర్వభూతములందు వ్యాపించుటచే విష్ణు వనఁబడు సర్వ గతుఁడైన యీదేవుఁడే పరమేశ్వరుఁడు.

"తత్తత్ప్రీతిత్వయా వ్యాప్తి ర్విష్ణుశబ్దేన భణ్యతే" - విష్ణుశబ్దముచే మూఁడు తత్త్వములందు వ్యాప్తి చెప్పఁబడు చున్నది

తా త్ప ర్య ము.

దేవత లిట్లు లాలోచించు చుండఁగనే కాంచనచేలుఁ డగు - జగన్నాయకుం డును - శుభకరమైన దేహకాంతిగలవాఁ డగు - శంఖచక్రగదాభయముద్రలచే మనోహరమైనవాఁడును నగు - విష్ణుదేవుఁడు శీఘ్రముగ నచ్చటికి విజయము చేసెను.

కం॥ అరుదెంచి యావిరించను, దరిని సమాహితమనంబు౯న ల్వులసిల్లక్
సురలుక్ విసతుల నతులక్, హరిమన మలరించి యిట్లు ♦ లాడిరి భక్తిక్. ౪౪౬

విరించనుని దరిని = బ్రహ్మసమీపమున, సమాహితమనంబునక్ = తాను జేయఁబోవు నాశ్రితరక్షణమునకు వలయు నేకాగ్రతగల మనస్సుతో, సుర లుక్ = బ్రహ్మాది దేవతలు, హరి = ఆశ్రితుల కష్టముల హరించువాఁడు. శతా నంద శ్రుతధృతిర్విరించో2జోవిరించ॥ నిఘంటువు.

తా త్ప ర్య ము.

ఇట్లువచ్చి శ్రీవిష్ణు బ్రహ్మసమీపమున నేకాగ్రమనస్సుతో నుండఁగా దేవ తలు నమస్కారములుస్తోత్రములు గావించి హరిమనస్సును సంతోషపఱచి భక్తి తోనిట్లు పలికిరి.

సుగంధి॥ నిన్ను వేఁడు వార మయ్య ! నీరజాక్ష ! మమ్ము నా
పన్నులం బ్రపన్నులం బ్రపంచము ద్దయామతిం
జెన్ను మీఱఁ గావవే; ప్రసిద్ధుఁ డిక్ష్వకీ ర్తిసం
పన్నుఁడుఁ వదాన్యుఁడుం దపస్వితుల్య తేజుఁడున్. ౪౪౭

నీరజ + అక్ష = తామరలనంటి నేత్రములుగలవాఁడా! ఆపన్నులన్ = ఆపదఁజెందినవారము కనుకనే, ప్రపన్నులన్ = శరణుచొచ్చినవారిని; ఇక్ష్వ = పరిశుద్ధుఁడై ఖ్యాతిచేఁ బ్రకాశించు, వదాన్యుఁడు = దాత, తపస్వితుల్యతేజుఁడున్ = ఋషులతోఁ సమానమైన ప్రభావముకలవాఁడును; ఈ విశేషణములు క్రింది పద్యములోని కాకుత్థ్సవరుఁడు అనుపదముతోఁ నన్వయించును. అతఁడవతార దశయందు భగవంతునకుఁ గండ్రి యనినేరు పొందుటకు యోగ్యతగల దని తెలుపుటకు నీవిశేషణము లుపయోగింపఁబడినవి. పద్యము సుగంధి ర-జ-ర-జ-గ గణములు ౯ వ యతిరము యతి.

కం॥ కాకుత్థ్సవరుఁడు దనయుల, కై కడఁగెను భక్తిఁ గ్రతువుఁ, గావింప నిలే
శాకూతము నెఱవేఱఁగ, శ్రీకర సదయాంతరంగ! చింతింపఁగదే. ౪౪౮

కాకుత్థ్సవరుఁడు = దశరథుఁడు- ఎవరివంశమున నీవు రంగనాథమూర్తి ధరించి నిత్య మర్చింపఁబడుచున్నావో యట్టి వంశమువారిలో శ్రేష్ఠుఁడు. పూర్వ రాజులవలె నర్చించుటయేగాక యాభగవంతునినేపుత్రునిగాఁ బడయనున్నాఁడు. కావున శ్రేష్ఠుఁడు. కడఁగెను = ప్రయత్నించెను, ఇలా + ఈశ్వర = రాజు యొక్క. ఆకూతము = అభిప్రాయము - కోరిక, సదయ + అంతరంగ = దయతోఁ గూడిన మనస్సుగలవాఁడా!

కాకుత్థ్సుఁడు = కకుత్థ్సవంశమునఁ బుట్టినవాఁడు - గోత్రార్థకతద్ధితము. కకుత్ + స్థుఁడు = ఎద్దుమూఁపురమం దుండిన వాఁడు. ఈ రాజునకు మొదటి పేరు పురంజయుఁడు.'యతశ్చ వృషభకకుది స్థితేన రాజ్ఞా తేయబలంనిషూదిత మత శ్చాసౌ కకుత్థ్ససంజ్ఞామవాప. వి. పు. ౪-౩-౬౦.

ఒకసారి దేవతలకు రాక్షసులకు యుద్ధము సంభవింపఁగా దేవత లీ పురంజయుని సహాయపడఁ గోరిరి. అప్పు డాయన కోరినప్రకార మింద్రుఁడు వృషభమై యాయనకు వాహన మాయెను. ఆ వృషభముమూఁపురమందుఁ గూర్చుండి యుద్ధముచేసి యీరాజు రాక్షసులనెల్ల జయించెను. అదిమొద లీయనకుఁ గకుత్థ్సుఁ డని పేరు.

తాత్పర్యము.

కమలములవంటి కనులుగల మహానుభావా! ఆపదలచే బాధపడుచున్నారము. నిన్నుఁ బ్రపత్తిచేసినవారము. కావుననే నిన్నుఁ బ్రార్థించుచున్నారము.

ఇట్టి మమ్మును బ్రపంచమును దయతో రక్షింపుము. న న్నేమి చేయు మనెద రందువా? జగముసందు సత్ప్రవర్తనగలవాఁడని ప్రసిద్ధికి వచ్చినవాఁడు, మంచి కీర్తిసంపాదించినవాఁడు, దాత, ఋషులతోసమానమైన తేజముగలవాఁడు, కకుత్స్థవంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుఁడు నగు దశరథుఁడు పుత్రులు కలుగ వలయు నని సంకల్పించి యజ్ఞము చేయుచున్నాఁడు.

కం॥ కల రీతనికిని ముప్పురు, వెలఁదులు హ్రీ శ్రీని గీర్తిఁ ♦ బెంపునఁ బోలం
గలవారలు వారలకుఁ, నలువిధముల సుతుఁడ నగుచు ♦ నటియింపఁగ దే. ౪౪

హ్రీ శ్రీ కీర్తి యనవారు దక్షప్రజాపతికూఁతులు హ్రీ = భూదేవి, శ్రీ = లక్ష్మీదేవి. 'హ్రీశ్చ తే లక్ష్మీశ్చపత్న్యౌ' యని పురుషసూక్తము. కీర్తి = సీతాదేవి - దశతీతి దశ యని దశశబ్దమునకుఁ ఒక్షి యని యర్థము. రథము = వాహనము - దశరథుఁడు = ఒక్షివాహనుఁడు విష్ణువు. కావున నీ వనతరింపఁ దగినవా రని యర్థము. పెంపునఁ = గొప్పతనముచేత, వెలఁదులు = భార్యలు, నలువిధముల సుతుఁడవగుచుఁ = నాలుగురూపములు ధరించి యవతరింపవల యును. రావణరావణి గంధర్వ లవణు లను రాక్షసుల సంహరింప నని భావము. నటింపుము = క్రీడింపుము. 'సురలకొఱకుఁ గ్రీడచూపెఁగాక' యన్న క్షీరసాగరశయనుఁడగు విష్ణువు తయు జగన్నాటకసూత్రధారికి నటనమేకదా.

తా త్ప ర్య ము.

ఈ దశరథునకు భూదేవిని శ్రీదేవిని గీర్తిని బోలు ముప్పురు భార్యలుగలరు. వారియందు నీవు నాలుగువిధముల కొడుకవై జన్మింపుము.

ఉ॥ ఆవరవర్ణినీ త్రికము♦నందు నరాకృతిఁ బూని తోఁచి, దు
ర్భావుని లోకకంటకుని♦ బాహుబలద్రవిణ ప్రవృద్ధునిఁ
దేవసమాజదుర్జయునిఁ ♦ దీర్పుము రావణు, సిద్ధసాధ్యులే
భావళి మౌనిసంఘముల ♦ నాతఁడు కాఱియ సెల్లఁడిఁ హారీ! ౪౫

నీ నట్లు లవతరించిన మీకేమి లాభ మందువా, వరవర్ణినీ త్రికమునందుఁ = ఉత్తమస్త్రీలగు ముప్పురయందు, నర + ఆకృతి = మనుష్యుల యాకారము వంటి యాకారముతో, తోఁచి = కనవచ్చి, అకర్మవశ్యుఁడుగాఁ గర్మబద్ధుల వలెఁ బుట్టుటలేదు, దుర్భావునిఁ = చెడుతలంపులు గలవానిని, లోకకంటకుని = ప్రజల కుపద్రవము చేయువానిని; బాహుబలద్రవిణప్రవృద్ధునిఁ = భుజబల పరాక్రమములచేత వృద్ధిపొందినవానిని, దేవసమాజదుర్జయుని = దేవతలండఱు గుంపుగూడియుఁ జంపఁజాలనివానిని, రావణుఁడు దేవతల కవధ్యుఁడయి మనుష్యులలో నతనిఁ జంపగల శక్తిసామర్థ్యములు గలవాఁడు

లేనప్పుడు భగవంతుఁడే తప్పక మానుషరూపము ధరింపవలయునని భావము. తీర్పుము = నశింపఁజేయుము; లేఖావళిక = దేవతాసమూహమును, కాతియ= బాధ; కావున నీవు వానిని సంహరింపవలయునని భావము.

తా త్ప ర్య ము.

ఆమువ్వురు స్త్రీలయందు నీవు మనుష్యునివలెఁదోఁచి చెడుతలంపులు గల వాఁడై లోకమునకు బాధగావించువానిని, భుజబలముచే నతిశయించి యుండు వానిని, దేవతలమైన మేమండఱము కలిసియైనను బ్రత్యేకముగ నైనను జంపఁ జాలనివానిని, రావణు వధింపుము. వాని నేల చంపు మనెదరందువేమో లోక మునకు మేలుచేయు సిద్ధులు, సాధ్యులు, దేవతలు, మానులు - వీరి నందఱను మిగుల బాధించుచున్నాఁడు.

విష్ణువుతో దేవతలు తమ సంకటంబుల విన్నవించుట

సీ॥ మునికోటు లడవుల ♦ ముక్కుపట్టఁగ రాదు, దేవతల్ వాహ్యాళి ♦ దిరుగరాదు
గంధర్వకోటులు ♦ గానమెంచఁగరాదు, యాయజూకులు యాగ♦మసఁగరాదు
తెఱఁగంటికన్నెలు ♦ తెరువులఁ జనరాదు, నందనం బనుపేరి♦నంగరాదు
సురకోటులు హవిస్సు♦జోలి పల్కఁగరాదు, చెలువలు క్రేఁగ ♦ నేయరాదు
తే॥ ఏమ టంచు వచింతు మో♦యిందిరేశ!, మాయవస్థలు దాఁగంగ ♦ మఱువు లేదు
ఖలుని వధియించి సురపాళిఁ ♦ గావ నిన్న, శరణుఁ జొచ్చినవార మో♦జగదధీశ!

రావణుఁడు లోకులఁ బెట్టెడి బాధలు వివరించుచున్నాఁడు. ముక్కుఁబట్టఁ గ = ప్రాణాయామమున కని భావము. వాహ్యాళి = వయ్యాళి, విలాస సంచారము; ఎంచఁగరాదు = మనస్సులోనే యనుకొనరాదు. యాయజూకులు = సదా యజ్ఞముచేయు స్వభావముగలవారు, తెఱఁగంటి కన్నెలు = దేవతాస్త్రీలు; తెఱపి + కన్ను - తెఱ + గంటి = ఎప్పుడు తెఱచుకొని తెప్ప పాటులేక యుండునది. తెరువులఁ = వీథులయందు, నందనము = ఇంద్రుని యుద్యానము. ఇందిరా + ఈశ=లక్ష్మీపతీ, మఱువు=చాటు. ఇందిరేశ యనుటచే స్త్రీయగు లక్ష్మీదేవియే కరుణచే నీకార్యమున ముందడుగు పెట్టుచుండఁ బురుషుఁడవైన నీవు వెనుకఁబడుట తగదని స్మృతికిఁ దెచ్చుటకే.

తా త్ప ర్య ము.

జగన్నాయకా! ముసీశ్వరులు సంధ్యావార్చుటకై పూని ప్రాణాయామము చేయఁబూనిరేని రాక్షసులు పైపడివచ్చి ముక్కులు కోయుచున్నారు. ఆకాశ మందు దేవతలు విమానములమీఁదఁ గూర్చుండి వయ్యాళి తిరుగఁబూనిరేని విమానములు విఱిచి కుప్పలు పెట్టుచున్నారు. గంధర్వులు హాయిగాఁ బాడుద

మని స్వర మాలాపించిన గొంతులు పిసుకుచున్నారు. యజ్ఞశీలురు యజ్ఞమని తలఁపనేరాదు. దేవతా స్త్రీలు వీధులవెంటఁ బోయిరేని మానము గోలు పోయినవారే. దేవత లెవ్వరైనను సందనవసమునకు విహారార్థముగఁ బోవల యునని యనుకొననేరాదు. దేవతలు యజ్ఞములందు హవిస్సునకై పోరాదు. మనుష్యస్త్రీలెవ్వరు సింగారించుకొనరాదు. లక్ష్మీవల్లభా! మా దుఃఖములు మే మేమని విన్నవింతుము. వారిబారి పడకుండ దాఁగుటకైనను మఱుఁగుస్థలము లేకున్నది. అట్టి దుశ్చరిత్రుఁడైన రావణు వధించి దేవతలమైన మమ్ముఁ గావు మీయని శరణుచొచ్చినారము.

కం॥ అరిమర్దన! నీవే కద, పరమగతివి మాకు నెల్ల♦వారికిఁ గానన్
సురశత్రుల దండింపఁగ, ధరణికి నీచనఁగ మదిని ♦ దలఁపుము దేవా! ౨౫

ప్రముఖులగు నితరదేవతలుండ నన్నే యేల వేఁడెద రని ప్రశ్నింపరా దనుచున్నారు.

అరిమర్దన=శత్రుసంహారకుఁడా, సామాన్యవాచకమైన యరిశబ్దము ప్రయోగించుటచే నేయరినైన సంహరింపఁగలవాఁడవని భావము. కావున నే నీవే పరమగతివికద = నీవే = నీవుకాక నిశ్చయముగ మఱియెవ్వఁడును లేఁడనిభావము; పరమగతివి = అల్పదుఃఖములఁ దీర్చువారుగలరుగాని యిట్టిమహోపద్రవము వచ్చినపుడు రక్షింపఁగలవాఁడవు రక్షకులగువారల కందఱకంటెఁ శ్రేష్ఠుఁడవు నీవొక్కఁడవే, కద - ఇది ప్రసిద్ధిని దెలుపున. 'మమప్రాణాహిపాండవా'యన్నట్లు మాకెవరు శత్రువులో వారు నీకును శత్రువు లని తెలుపు'అసురారి' మొదలగు పదములు నీయందేకదా రూఢములైయున్నవి. కావున సురశత్రులు నీకునుశత్రువు లనిభావము. ఇందలిబహువచనము రావణ-రావణి-లవణ-గంధర్వాదులను దెలుపును.

తా త్ప ర్య ము.

శత్రుసంహారశీలా! మాకందఱకు బరమగతివి నీవే కదా! నీకంటె మాకు రక్షకు లెవ్వరు? కావున సురలకు విరోధు లగు రావణాదుల వధియించుటకు భూలోకమునకు నీవు పోవ మదిలో సంకల్పింపుము.

* విష్ణుమూర్తి దేవతల కభయమిచ్చుట *

చం॥ అడజడి వేల్పు లిట్లు చతు♦రాస్యుఁడు మున్నగ విన్నవింపఁగా,
నడలకుఁడీ సురల్, వెఱపు ♦ నందకుఁడీ మునివర్యు, లింక నేఁ
బుడమిఁ జెనంటిరక్కసులఁ ♦ బొల్పుఱఁ జేయుదు, మీకు నైనయీ
గొడవ దొలంగఁ జేసెదను ♦ గూర్చెద మే, లభయం బొసంగితిన్. ౨౬

చతురాస్యుఁడు = నాలుగుమోములు గలవాఁడు-బ్రహ్మ, అడజడి = కష్టము-రా. అలజడి, అడలకుఁడీ = పరితాపపడకుఁడీ; చెనఁటి = దుర్మార్గులగు; రక్కసులన్ = రాక్షసులను, పొల్పఱ్ఱ = నశించునట్లు. ఇది దేశ్యనిత్య సమాసము. గొడవ = ఆపద; అభయము = భయములేమిని.

తా త్ప ర్య ము.

బ్రహ్మదేవుఁడు లోనగువారు దేవతలు పడుకష్టము నీరీతి విన్నవింపఁగా మహావిష్ణుండు వారిని జూచి 'దేవతలారా! దుఃఖపడకుఁడు, మునీంద్రులారా! భయపడవలదు. నే నాదుష్టరాక్షసుల నాశము చేసెదను. మీకుఁ గలిగిన యీ కష్టము నివారించెదను. శుభము కలుగఁ జేసెదను. అభయమిచ్చితిని.'

క॥ పుత్రులతో మంత్రులతోఁ, బౌత్రులతో వానిజ్ఞాతి, బాంధవతతితో
మిత్రులతో శకలీకృత, గాత్రునిఁ గావింతుఁ బంక్తికంధరు ననిలోన్. ౫౫౮

పౌత్రులు = మనుమలు, పంక్తికంధరుని = పది మెడలుగల రావణుని; అనిలోన్ = యుద్ధమందు, శకలీకృతగాత్రుని = ముక్కలు ముక్కలుగాఁ జేయఁబడిన దేహముగలవానిని.

తా త్ప ర్య ము.

ఏమిచేసెదవందురా? రావణాసురుని కొడుకులతోను మంత్రులతోను మనుమలతోను, వాని దాయాదులు చుట్టములు లోనగు వారితోను మిత్రులతోను వాని కకార్యములందుఁ దోడ్పడువారిని, బ్రేరించువారిని, కూడి పనిచేయువారిని, నిందఱను వధించెదను. మేము ద్రుంపఁగోరినది ముఖ్యులనే కదా, యందఱను సమూలముగఁ ద్రుంచెదనంటివే యేలయన, శరణుచొచ్చినవారినేకాక వారి యాప్తులను వారి కనకూలురను నెట్లు రక్షింతునో యట్లులే దుష్టులను వారి కాప్తులను వారి కనకూలురను దండింతును.

క॥ అదయుని మునిసురదరకరుఁ, బొదవి వధించెద రణాగ్ర, మునఁ బృథివిపయిం
బదివేలవత్సరంబులుఁ, బదినూర్లేఁడులు వసింతుఁ ♦ బాలింతు ధరన్. ౫౫౯

దరకరున్ = భయము కలిగించువానిని, రణ + అగ్రమునన్ = యుద్ధ ప్రారంభమున, పదివేల వత్సరంబులు పదునూఱేఁడులును = ౧౦౦౦౦ + ౧౫౦౦ = పదునొకండువేల సంవత్సరములు.

తా త్ప ర్య ము.

దయాహీనుఁడై భూతహింససేయువానిని, పరులను బాధింపక లోకక్షేమమే గావించువా రగు మునులను దేవతలను భయపఱుచువానిని, మనమెవ్వ రిట్లు సేయరాదు. చేసిన ఘన కిట్టిగతియే ప్రాప్తించునని లోకమెఱిఁగి సత్ప్రవర్తన

మందే యుండుటకై పలువురకుఁ దెలియునట్లు యుద్ధభూమియందే వధించెదను. ధర్మముపదేశమూలమునఁగాక యనుష్ఠానపూర్వకముగఁ దెలుపుటకై పదునొకండువేల సంవత్సరములు భూమిమీఁదనుండి ధర్మము స్థాపించెదను. అట్లు చేసితినేని లోకులు 'మనము భగవంతుని శరణువేఁడితిమేని మనము కోరినదాని కంటె నెక్కుడుఫలమొసఁగి మనయోగక్షేమము లాయనయే విచారించు' నని తెలిసికొని బాగుపడుదురు.

చం॥ శరణముఁ జొచ్చినట్టి నన॥జప్రభవాదుల కెల్ల నీగతిఁ
దరము డొలంగఁగా నభయ॥దాన మొసంగి యెసంగుర్క్షి నీ
ధరపయి నేరియందు నవ॥తారము నొందఁగ మానవాకృతిం
దరమగు నంచుఁ గొంతవడి ॥ దాఁ దలపోసి యనంతరంబునన్. ౫౨౬

ననజప్రభవ = కమలభవుఁడు - బ్రహ్మ, దరము = భయము, ఒసంగి = ఇచ్చి, ఎసంగురక్షి = అధికప్రేమతో, తరము = సాధ్యము.

తాత్పర్యము.

శరణాగతులైన బ్రహ్మాది దేవతలకెల్ల భయముదీఱ సభయహస్తమిచ్చి ప్రీతితో 'మానవాకృతితో భూమిపై నెనరియందనతరింతును' అట్టి యోగ్యత గల వా రెవ్వ' రని యాలోచించి.

కం॥ పద్మపలాశాక్షుఁడు దురి,తాద్మరుఁ డానతజనావ॥నాసక్తుం డ
చ్చద్ముఁడు దనకు నయోధ్యా,సద్ముఁడు దశరథుఁడె తగును ॥ జనకుఁడుగాఁగన్. ౫౨౭

పద్మపలాశాక్షుఁడు = తామరరేకులనంటి కన్నులుగలవాఁడు, తనజనకునిఁగా దశరథునిఁ దలంచునపుడే యతనిగుణములను జూచి విష్ణువునకు సంతోషముచేఁ గన్నులు విశాలములైన వని భావము. (౨) తామరతెకుల నంద ఱాశించునట్లు ఈయననేత్రము లందఱకు స్పృహణీయము లనిభావము. ఇట్లంద ఱాశింపఁదగినవాఁడు నేఁడితరునిఁ దా నాశించె ననిభావము. (3) 'తస్య యథా కప్యాసం పుండరీకమేవ మక్షిణీ' యని శ్రుతిచెప్పినట్లు పరమాత్మత్వసూచకమగు పుండరీకాక్షత్వముగలవాఁడు. పుండరీకమన నెఱ్ఱతామర యనియు, అమరమునఁ దెల్ల దామరయనుటప్రమాదముచే ననియుఁబండితాభిప్రాయము. ఇంతటిపరాత్పరుఁడు కూడ జన్మము నపేక్షించెను. జన్మముగలవారికి మోక్షము దుర్లభమయినట్లు జన్మరహితునకు జన్మము దుర్లభమయి లోకహితార్థమై యత్యంతాభిలషితమై యుండును. దుర్లభవస్తువునుగదా యందఱు గోరుదురు. లోకోపకారార్థకమైన జన్మము సంతోషదాయక మని యేర్పడుచున్నది. దేవతలు పాదములచేనైన నంటనిభూమియందు జన్మమునొంద నింతసంతోషపడుట భగవంతుని యాశ్రిత

వాత్సల్యమును దెలుపుచున్నది. దురిత + అద్ధరుఁడు = పాపముల నశింపఁ జేయువాఁడు, అద్ధరుఁడు = మిక్కిలి భక్షించువాఁడు- భగవంతునిదయ యపూర్ణకుక్షియని పెద్దలు చెప్పిరి. భక్తులపాపరాసుల నెంత తినినను దానికడుపునిండ దఁట. ఆనత సక్తుండు = నమస్కరించుజనుల రక్షించునభిలాషగలవాఁడు, అచ్ఛద్మఁడు = కపటములేనివాఁడునగు భగవంతుఁడు; అయోధ్యాసద్మఁడు = అయోధ్యవాసస్థానముగాఁగలవాఁడు నగుదశరథుఁడె. 'గుణైర్దశరథోపమ' మన్నట్లు తానజన్మించి సంపాదించినవియు స్వాభావికములు నైనగుణములచేఁ దనతో సమానుఁడు, కావున పద్యవాఖ్యచూడుఁడు. జనకుఁడు = 'పితాపుత్రేణ పితృమాత్ యోని యోనె'యన్నట్లు, సకల జగత్తునకు జనకుఁడగు (పితాహ మస్య జగతః) భగవంతుఁడు తనకుమారులలో నొక్కఁడగు దశరథుని దండ్రిగాఁ గోరెను. ఇందుఁ జెప్పఁబడిన నాలుగు విశేషణములు భగవంతుఁడు నాలుగు రూపములుగ నవతరింపఁ బోవుటను దెలుపుచున్నవి.

తాత్పర్యము.

తామరలవంటి విశాలనేత్రములు కలవాఁడును, పాపసంహరుఁడును, నమస్కరించు జనుల రక్షించుటయం దాసక్తిగలవాఁడును, వంచనలేనివాఁడును నగు భగవంతుఁడయోధ్యాపురాధిపతియగు దశరథుఁడే తనకుఁ దండ్రియను పేరు పొంద నర్హుఁడని తలఁచెను. పద్మపలాశాక్షుఁ డనుటచే 'పుంసాం మోహన రూపాయ' యన్నట్లు దివ్యమంగళ విగ్రహోపేతత్వము సౌందర్యము. దురితాద్ధరుఁ డనుటచే సపహతపాప్మత్వము (అహల్యాశాపమోచనాదికము), ఆనత. సక్తుం డనుటచే శరణాగతవ్రతధారణము, అచ్ఛద్మఁ డనుటచే నింద్రజిద్రావణాది యుద్ధమునందువలె సత్యపరాక్రమత్వము తెలుపుచున్నవి.

కౌసల్యా దశరథుల పూర్వజన్మ వృత్తాంతము.

శ్రీరుద్రః॥ స్వాయంభువోమనుఃపూర్వం, ద్వాదశార్ణం మహామనుమ్ ।
జజాప గోమతీ తీరే, నైమిశే విమలే శుభే॥
తేనవర్ష సహస్రంతు, పూజితః కమలాపతిః।
ప్రసన్నఃప్రాహ దేవేశో, వరదఃకమలాపతిః॥
మత్తోవరం వృణీష్వేతి, తం మునిం భగవాన్ హరిః।
తతఃప్రోవా చ హర్షేణ, మనుస్స్వాయంభువో హరిమ్॥
పుత్రత్వం భజ దేవేశ, త్రీణిజన్మాని మేఽచ్యుత।
త్వాం పుత్రలాలసత్వేన, భజామి పురుషోత్తమ॥
ఇత్యుక్తస్తేన లక్ష్మీశః, ప్రోవాచ శుభయాగిరా
ఏవమస్తు మునిశ్రేష్ఠ, యత్తే మనసి కాంక్షితమ్॥

మమైవచ మహాప్రీతి, స్తవ పుత్రత్వ మాసితుమ్।
స్థితి ప్రయోజనేకాలే, తత్ర తత్ర ద్విజోత్తమ॥
త్వయిజాతే త్వహమపి, జనిష్యే తవ సున్రత।
ఏవం దత్వా వరం తస్మై, తత్రైవాంత ర్దధే హరిః॥
అస్యాభూత్ప్రథమం జన్మ, మనోస్స్వాయంభువస్యచ।
రఘూణామన్వయే పూర్వం, రాజా దశరథో హ్యభూత్॥
ద్వితీయే వసుదేవోభూ, ద్యదూనా మన్వయేమునిః।
కశ్యపోదివ్యసహస్రాబ్ద, ప్రమాణస్యాంశ్యపాదకే॥
శంబళగ్రామకే ముఖ్యే, బ్రాహ్మణస్య జనిష్యతి।
తతోముక్తిర్భవే త్తస్య, మనోర్జన్మ త్రయాంతరే॥
రాఘవగ ప్రథమంజజ్ఞే కృష్ణస్తు తదనంతరమ్
కల్కిరూపీ హరిగ పశ్చా ద్బ్రాహ్మణస్య జనిష్యతి॥
తస్యపత్నీ మహాభాగా సుశీలా నామభామినీ।
కౌసల్యా సమభూత్పూర్వం, పత్నీ దశరథస్యహి॥
యదువంశ్యస్య సైవాథ, దేవకీనామ సున్రతా।
హరిన్రతస్య విప్రస్య, భార్యాదేవ ప్రభావునః
ఏవం మాతృత్వ మాపన్నా, స్త్రీణిజన్మాని శార్ఙ్గిణః॥

స్వాయంభువమనువు పూర్వము వాసుదేవ ద్వాదశాక్షరీమంత్రమును గోమతీ తీరంబున నైమిశారణ్యంబున జపించెను. శ్రీమన్నారాయణుండు ప్రసన్నుండై నీకేమినరము కావలయు ననియడిగెను. మూడుజన్మంబులందు నీవు నాకుఁ బుత్రుడవుకమ్మని మగువుకోరెను. అట్టులేయని యంగీకరించి యాయన దశరథుఁడుగాఁ బుట్టినపు డాయనకు రాముఁడను పేరఁ బుత్రుడయ్యెను. ఆవిల యదువంశంబున వసుదేవుఁడుగా మనువు పుట్టినపుడు కృష్ణుఁడుగాఁ బుత్రుడయ్యెను. మూఁడవజన్మంబున శంబళిగ్రామంబున కలియుగమున నాలవపాదమందు హరివ్రతుఁడను బ్రాహ్మణునకు కల్కియై పుట్టఁగలఁడు. మనుపుభార్య సుశీలయను నామె కౌసల్యయను పేర దశరథునకు, దేవకియను పేర వసుదేవునకు, దేవప్రభయను పేర హరివ్రతునకు, భార్యయై మూఁడుజన్మంబుల విష్ణువునకుఁ దల్లియగును. శంబళి-సంబళి-శంభళి-సంభల మని పాఠాంతరములు గలవు. హరివ్రతునకు విష్ణుశర్మ యను పేరు భారతంబునఁ గలదు.

చం॥ అనుచుఁ జతుర్విధాకృతుల ♦ నాదటఁ బూని జనింప నెంచినన్
ఘనతరహృష్టచిత్తు లయి ♦ కాలగళాదిసురుల్ మధుద్విషున్
వినుతి యొనర్చి త్రుంపఁ గద♦వే సదయాత్మక! రావణాసురున్
మునిజనని'గ్రహున్ సురస♦మూహవిరావణు దుర్ని వారణున్. ౫౫౮

అనఁగా = దేవతలు చెప్పినట్లు నిశ్చయము చేయుచు, చతుర్విధ + ఆకృతులన్ = నాలుగు విధములగు నాకారములచేత, తాను జన్మింపవలసి యున్నను నాలుగు శరీరములఁ బరిగ్రహించుట దశరథుని గుణాతిశయముఁ బట్టియు, నొంటిపుత్రుఁడు పుత్రుఁడుగాఁ డను శాస్త్ర ముండుటచేతను - అని భావము పూని = పాయసభాగము మూలముగా నాలుగయి, ఘన చిత్తులు = మిక్కిలి యధికముగా సంతోషించిన మనస్సుగలవారు, కాలగళాది సురుల్ = శివుఁడు మొదలయిన దేవతలు, మధుద్విషున్ = మధు ననురాక్షసుని (ద్వేషించి) చంపిన భగవంతుని, మధువువలె రావణాదులఁ జంపవలయు ననియు, మధువు సంతటివానిఁ జంపినవానికి రావణ కుంభకర్ణు లెంతయనియు భావము. నిగ్రహున్ = బాధను జేయువానిని, విరావణున్ = ఏడ్పించువానిని, దుర్నివారణున్ = మాకెవ్వరికి నడ్డగింప నలవికాని వానిని, మాచేఁగు కార్య మైన నీకేల శ్రమమియ్య నంగీకరింతు మని భావము. తృతీయ పాదమున ప్లుతయతి.

తాత్పర్యము.

అని సాదరుఁడై నాలుగాకారములతోఁ బుట్టుటకై యోజించుటయు నాయనయభిప్రాయ మెఱింగి శివుఁడు మొదలైన దేవతలు మధునైరి యగు విష్ణువును స్తుతించి, పరమకరుణాకర మునీశ్వరులను నిగ్రహించువాఁడును, దేవతాసమూహములను మొఱ్ఱో యనిపించువాఁడును, మాకెవ్వరికిని వాఁడింప సాధ్యముకానివాఁడును నగు రావణుని వధింపుమా.

శ్రీమద్రామాయణమందు విష్ణువే నలువురుగఁ బుట్టినట్లు చెప్పఁబడినది.

పద్మపురాణమందు.

శ్లో॥ కైకేయ్యాం భరతో జజ్ఞే, పాంచజన్యాంశ చోదితః
అనంతాంశేన సంభూతో లక్ష్మణః పరవీరహా.
సుదర్శనాంశా చ్ఛత్రుఘ్న స్సంజజ్ఞేఽమితవిక్రమః॥

అనియున్నది. ఈభేదమును సూచించుచు మహేశ్వరతీర్థులు, "శంఖచక్రాసంతానామపి భగవద్రూపతాసూచితా। హుంకారేణ భగవానివ పాంచజన్యః శబ్దమాత్రేణ సకలభువనక్షోభకత్వా ద్విష్ణుతుల్యప వేతి బోధ్యం" అని వ్రాసిరి. అనఁగా విష్ణువు నేను బుట్టెద నన్నప్పుడు పరికరములతోడ పరివారములతోడ నని యర్థమేకాని యేదియులేక యనికాదు. శంఖచక్రాసంతులు భగవదంశములే, భగవత్స్వరూపములే. 'చక్ర శ్చేతసి' యన్నట్లు చక్రము భగవంతుని చేతస్సు. మనస్సును - సంకల్పమును విడిచివచ్చుటయెట్లు? భగవంతుని నాదమే శంఖము. శివకేశవ యుద్ధమందు ౧౩౨ ప.

కం॥ పంకజలోచను భీకరు, హుంకారాస్త్రము లిమిర్చి యుగ్రప్రభునుర్వీ
చంకిత మతి మహా గేయుడు, శంకింపడు లీలోచ్చరించి సంక్షుబ్ధు డయ్యెన్.

అన్నట్లు హుంకారముచేతనే శివుడు వింటితోడి బెండునడి పాయెను.

శంఖమునండి ఎట్లనది హూంనాదము గాదా.

'శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గాద్యైర్హ్యాలిభిస్సహ, ఏతత్పురుషకారాఖ్యస్తేలోక్యం, పరిరక్షతే' పద్మ - అన్నట్లు భగవంతుని శక్తులన్నియు బురుషాకారములు వహించి యాయనను సేవించుచుండును. కావున విష్ణు వవతరించె నన్నప్పుడు సంబంధముగ నిట్లుండ వలసియే చెప్పబడి యున్నది.

ఇది సరియైన సమాధానముగానే యున్నది. భగవంతుని శక్తి లాయుధములు స్త్రీ పురుష స్వరూపముల భగవంతు సేవించుననుటకు ఉత్తరకాండమున ౧౬౨ వ పద్యము చూడుడు.

"సీ॥ అనవద్యదివ్యాస్త్రహస్తయై శ్రీదేవి, స్త్రీదేవి భీకరాకృతిని నెడమనంకి
సంహారశక్తియు జనగ మున్నగి శెల,చాపముల్ పూరుషరూపములను
సకలాయుధావళుల్ సరవిని గొలువంగ, బ్రాహ్మణాకృతులను బరగ స్తుతులు
సల్పుచుండ గాయత్రి చుండగి నెట్ట,నోంకారమయి యిట్లు నొప్పుగాదె

ఈ విషయమును గూర్చి నాగోజిభట్టు పెద్దవ్యాకరణులు చాలమోహనము లాడి చదిగినవి కావున నవదింపబడును.

'ఓమిత్యేతదక్షరం పరంబ్రహ్మ తదేవోపాసితవ్యం. ఏతదేవ సూక్ష్మోష్టాక్షరం భవతి. తదేత దష్టాక్షరోఽష్టధా భవతి. అకారో ప్రథమాక్షరో భవతి ఉకారో ద్వితీయాక్షరో భవతి. మకారో స్తృతీయాక్షరో భవతి. బిందు స్తురీయాక్షరో భవతి. నాద, పంచమాక్షరో భవతి. కలా షష్ఠాక్షరో భవతి. కలాతీతా సప్తమాక్షరో భవతి. తత్పర శ్చాష్టమాక్షరో భవతి. తాసాక్షాత్ తాసాక్షరో భవతి. తదిద మోంకారాత్మ కమ్. తదేవోపాసితవ్యం. అనేకధా భవతి.

అకారా త్ప్రభవ ద్బ్రహ్మా జాంబవా నితిసంజ్ఞక,
ఉకారాక్షరసంభూత ఉపేంద్రో హరినాయక,
మకారాక్షరసంభూత శ్శివస్తు హానుమాన్ స్మృతః,
బిందు రీశ్వరసంజ్ఞస్తు శత్రుఘ్నః చక్రరా ట్స్వయం,
నాదో మహాప్రభు ర్జ్ఞేయో భరతః శంఖనామక,
కలాయాః పురుష స్సాక్షా ల్లక్ష్మణో ధరణీధరః,

కలాతీతా భగవతీ స్వయం సీతేతి సంజ్ఞితా,
తత్పరః పరమాత్మాచ శ్రీరామః పురుషోత్తమః.

అ కారమునలను బ్రహ్మ జాంబవంతుఁ డనుపేరుతో సంభవించెను. ఉ కారమునలను సుషేంద్రుఁడు సుగ్రీవుఁడు జనించెను. మ కారమునలన శివుఁడు హనుమంతుఁ డయ్యెను. ఈశ్వరసంజ్ఞ బిందువు, చక్రము శత్రుఘ్నుఁడు, నాదము మహాప్రభువు, శంఖము భరతుఁడు. కలయొక్క పురుషుఁడు శేషుఁడైన లక్ష్మణుఁడు. కలాతీత భగవతియే సీత. ఆమెకుఁబరుఁడైన పరమాత్మ పురుషోత్తముఁ డగు శ్రీరాముఁడు. ఏకపదరుద్రుఁడు రామసేవకై హనుమంతుఁడుగా నవతరించెనని గొంద అందురు. శివుని తేజస్సును వాయువు గొనివచ్చి యంజనాగర్భంబునం దుంచెనని కొంది అందురు. శివుఁడు హనుమంతుఁడై యవతరించెనని యిందుండుటయే కాక 'హనుమాన్ రుద్రబీజజ' యని దీపార్ణవరామాయణమునను గలదు. 'అష్టమూర్తేశ్శిన స్యాసీ ద్వాయుహూపా త్సుతో బలీ। హనుమాన్ కేసరిక్షేత్రే మకారార్థ స్స ఉచ్యతే' యనియుఁ గలదు.

కం॥ బలబంధుయుక్త వానిన,పొలియించి సురేంద్రగుప్తముసు గతదోషా
ఏలియుం బరము స్వలోకము,వెలయఁగఁ జనుదెమ్ము మరలవిగతజ్వరతన్.౫౫

వానిన్ + అ = వానినే- రావణుని మాత్రమే - వానివలెఁ గ్రూరుఁడు కాని విభీషణునిఁ గుఁడినిభాషము - విభీషణునియందు రాక్షసచేష్టలు లేవని సూచ్యార్థమునుఁ జెప్పను పొలియించి = చంపి, సురేంద్రగుప్తము = (1) విష్ణువునకేనునిచే రక్షింపఁబడినది. (2) ఇంద్రునిచే రక్షింపఁబడినది. గతదోషావళి = రాగద్వేషాది సాంసారిక దోషములులేనిది - అప్రాకృతమైనది. 'శ్రీవైకుంఠ ముపేత్య నిత్యముజడ' స్తునికదా. చిరము= శాశ్వతమైనది. బ్రహ్మలోకము నశించినను నశింపనిది - శాశ్వతమైనది. 'ఆబ్రహ్మభువనా ల్లోకాఃపునరావర్తినోర్జున' భ. గీ. స్వలోకము= నీలోకమగు వైకుంఠమును గుఱించి మీఁదఁ జెప్పిన విశేషణములు ఇంద్రలోకమున కన్వయింపవు. కావున వైకుంఠ మనియే సిద్ధాంతము. విగతజ్వరతన్ = వదలిన చింతాతాపము గలవాఁడవై -ఆశ్రితరక్షణము చేయలేదు గదా అని చింత- అదిలేనివాఁడవై. దీనివలన నాశ్రితరక్షణము చేసి మరలి వైకుంఠముఁ జేరువఱకు సంసారు లెప్పు డొచ్చి చక్కఁబడుదు రను చింత కల దని తెలిసెడిని. మరలంజనఁదెమ్ము= (1)మనుష్యలోకమునకుఁ బోయి కార్యముఁ దీర్చి మరల దేవలోకమునకు రమ్ము. (2) ఇప్పుడు నచ్చినది వైకుంఠమునుండి కావున మరల నచ్చటికే రమ్మని భావము. సురేంద్ర = ఓయింద్రుఁడా! గుప్తము = మాబోఁటి ప్రకృతి బద్ధులకుఁ బోవ నశక్యమైనది. 'అత్యర్కానల దీప్తం తత్, స్థానం విష్ణో ర్మహాత్మనః, స్వయైవ ప్రభయా రాజ, దుష్ప్రేక్ష్యం

దేవదానవై' యని మహాభారతవాక్యము. అనియు వ్యాఖ్యానము చేయనగు. స్వలోకాదివిశేషణములంబట్టి యాలోకము స్వర్గము కాదనియుఁ బ్రకృతిమండలము దాఁటియుండు వైకుంఠమనియు నేర్పడును.

తా త్ప ర్య ము.

నేనలతోడను బంధువులతోడను రావణునే చంపి స్వామీ! మాబోంట్లకు లభ్యముకానిదియుఁ బ్రాకృతదోషరహితమైనదియు ననిత్యములైన స్వర్గసత్య లోకాదులవలెఁగాక నిత్యమైనదియు నగు నీ లోకమునకు నిన్ను యవతారము లెత్తియు సంసారులు తరించుమార్గము తెలుపకపోయితినే, వారికి మార్గము చూపకపోయితినే యను మనస్తాపము వదలి మనము చేయనలసినకార్యము చేసితిమి, బుద్ధిమంతుల రక్షించితిమి, కాలాంతరమున బాగుపడఁ గోరిక గల వారికి మార్గము చూపితిమి - అను సంతోషముతో రమ్ము.

౧౬ సర్గము. దేవతలు విష్ణువును మానవావతారమెత్తఁ బ్రార్థించుట

ఉ॥ చేయఁగఁ బ్రార్థనంబు సుర♦సిద్ధముఖామరు లెల్ల రిట్లు నా
రాయణుఁ డాదినంబు మెయి ♦ నాస్థ నెఱింగియుఁ బల్కె నేమనో
పాయముచే సురారులను ♦ బంచతఁ బూర్ణుఁడ నెప్పుఁ డన్న వా
రాయమితోఁ జు మ్రొక్కుచు న♦రాకృతిఁ బూనినఁగింపు మాశతన్. ౪౬-౧

దేవతల ప్రార్థనప్రకారము దశరథపుత్రుఁడై యుండునప్పుఁ డుపేంద్రాదుల వలె నుండనలయునా? మనుష్యరూపముగా నుండనలయునా? యను ప్రశ్నము విష్ణుమూర్తి మరల దేవతలను గౌరవార్థము అడుగుచున్నాఁడు. వారి కార్య విధము ముందు తాను నిశ్చయించుకొన్నను వెనుటివారిగౌరవార్థము మనస్సును బరీక్షింప వారిని బ్రశ్నించుట రామావతారమున నొకవిశేషగుణము. ఇది లక్ష్మణ - భరత - విభీషణ రక్షోవిషయంబులఁ గాననగు. ఇదియు లోకులు నేర్చుకొనవలసినవిషయము. నారాయణుఁడు - నరిష్యంతి ఇతి = నశింపవు కావున - నరాః అని వ్యుత్పత్తి. నిశ్చయస్తుతి యని యర్థము. నరముల సమూహము నారము. (1) నారములు + అయనముగాఁ గలవాఁడు నారాయణుఁడు, (2) నారములకు + అనయము = నారాయణుఁడు. మొదటిది బహువ్రీహి - రెండవది తత్పురుషము. సంజ్ఞయఁదు ణత్వము, సర్వాంతర్యామి యనికాని, సర్వాధారుఁ డనికాని భావము. రెండవసమాసమునఁ బుంలింగము విశేషము. ఇత్థంభ్రశ్చనాదులవలె నెఱుంగునది. ఇంతటి గొప్పవాఁడు దేవతల యిష్టాను సారము చేయుటచే నాశ్రితపారతంత్ర్యగుణ మేర్పడును. ఆస్థనెఱింగియ = నిశ్చయింపఁబోవు విషయమును దాను నిర్ధారణ చేసికొనియుండియు, ఆదరంబు మెయిఁ = గౌరవార్థ మాదరము; పంచతఁ = చావును, బాల్యకౌమార

యౌవనవార్ధకము లను నాలుగవశలు పోగా నైదవది మరణము, అమిత + ఓజునిక = అధికపరాక్రమముగల విష్ణువున, నరాకృతిక = వైవాకృతి కూడదని భావము. ఆశరుక = రాక్షసుని, నర + అయన = నారాయణశబ్దము నిత్యసమాసము. కావున నథయియతులలోనిది. 'రా'కు యతిస్థానమున హల్లుగాని యచ్చుగాని చెప్పవచ్చును. అట్లులే న + అ + అయన = నారాయణయని సంధిచేసి నకు సహజనియతిగా నచ్చుగాని చెప్పవచ్చును. అప్పుడును నథయియతియే.

తాత్పర్యము.

ఇట్లు సిద్ధులు దేవతలు లోనను నమస్కరించుచుండగా శ్రీమన్నారాయణుడు దనకుం జెలిసియున్నను దేవతలయందలి యభిమానబుద్ధిచే వారిని గౌరవింప నెంచి యో దేవతలారా! యే యుపాయముచే రాక్షసులను జంపుదునో చెప్పుడు అనిన వా రామహాతేజోవంతుండైన భగవంతునకు నే విధముగఁ గార్యము దీర్చునను దీర్చుటకు సమర్థుండైన మహాప్రభావుడు మనుల నొకఁ పెద్దచేసి యేమి తెలియనివానివలె నడుగుచున్నాఁడే యేమి యీయన యీ దార్య మని యాయన గొప్పగుణముఁ దలంచి మ్రొక్కిరి, దేవా! నరాకారము గహించియే రాక్షసుఁ ద్రుంపుము. ఏలయందువా?

ఉ॥ తేకువఁ బెక్కులేఁడు లతి♦ప్రీతిగా నతురాస్యుఁ గూర్చి ప
న్నీకఁ దపంబు సేయ విధి ♦ నెమ్మి నియం బొడచూప లోక ప
ట్టాకలు పెట్టఁ గోరి వివి♦ధాకృతిభూతములందు దేనికిఁ
లోకువ గామిఁ గోరె, నది♦లో గణియింపఁడు మానవాళులన్. ౪౬-౧

తమ్మొక పెద్దచేసి యడిగినపుడు తగినరీతిఁ దమకుఁ దోచినది తప్పో యొప్పో చెప్పకున్న నాదరించినవారిని నిరాకరించిన ట్లగుఁ గావున 'నీవు సర్వజ్ఞుడవే మమ్ము నడుగనేల, మేము నీకుఁ జెప్పనేల, నీయిష్టము వచ్చినట్లు చేసికొను' మనక తమకుఁ దోచినది దేవతలు చెప్పుచున్నారు.

దానికి హేతు వేమన.— తేకువ = ధైర్యము, ఘను + వీకఁ = గొప్పయుత్సాహముతో, నెమ్మిఁ = సంతోషముతో, ఆకలు + ఆకలు – అట్టాకలు = మిక్కిలి నిర్బంధములు, వివిధ భూతములందుఁ = పలువిధములగు నాకారముగల ప్రాణులలో, లోకువ= తక్కువ, గణియింపఁడు = లక్ష్యపెట్టఁడు కాన వారివలన లోకునలేమి నడుగఁ గలదని భావము. ఉపేక్షించినభూతములలో మనుష్యుఁడు శ్రేష్ఠముగావున వానిపేరు చెప్పఁబడెను. వానరభల్లూకాదులను వాఁడు బేర్కొనలేదు. మనుష్యులను లెక్కపెట్టనివాఁడు మృగముల లక్ష్యపెట్టునా?

తా త్ప ర్య ము.

అనేక సంవత్సరములు రావణాసురుడు బ్రహ్మనుగూర్చి ఘోరమైన తపస్సు చేయఁగా నాయనప్రత్యక్షమై లోకమును బాధింపఁగోరి నానాకారములుగల భూతములందు దేనికి లోపడకుండునట్లు వరమును గోరఁగాని మనుష్యులను లక్ష్యపెట్టని వాఁడు కాఁడు.

క౦॥ జో నని నగ మజుఁ డిచ్చుట, దానవుఁడు మదించి లోకి తగుచెతతిక్ష
ప్రాణము ప్రాణము గీసెను, మానవుచేఁగాని వాఁడు మడియఁడు గలఁడన్. ౬౪-౨

అజుఁడు = బ్రహ్మ, లోకనిరుణ్ణేతరేతికి = దేవగంధర్వాది పురుషులయొక్కయు స్త్రీలయొక్కయు సమూహములకు, కలఁడన్ = యుద్ధమందు, మడియఁడు = చావఁడు, కావున నీవు మానుషరూపమే ధరింపు మని భావము, ఈ పద్యము వలన రావణాసురునియందు ఒలాత్కారముగ స్త్రీలను చెఱచుటే ముఖ్యదోష మని యెత్తిచూపుచున్నది.

తా త్ప ర్య ము.

అల్పులే కాని మిగుల బ్రహ్మదేవుఁడే సరిమిగ్గులచే నారాధింపుఁడు గర్వించి యున్నిలోకములనాథని ముఖ్యముగా నయిస్త్రీలను ప్రాణము మానము తీసెను. పురుషుల ప్రాణము తీసెను స్త్రీలమానముఁ గోసెను. పై కారణముచే మనుష్యునిచేఁ గాని వాఁడు మడియఁడు. సామాన్యమనుష్యుఁడెవ్వఁడు వానిని సంపలేఁ డాహా! నీవే మనుష్యునిచేఁ గాని వానిని సంపవలయును.

చం॥ అనుచు నచింప నట్లయగు ♦ నంచుఁ దిరోహితుఁ డయ్యె నెన్నఁడున్,
సనవతి పుత్రులం బడయఁ ♦ జల్లుచు నండఁగ నిష్టి, హవ్యవా
హను నడుమంతరంబున ని♦యంబున నద్భుత మందె నిండుఁ దే
జున దిశ లెల్ల వెల్గఁగను ♦ జూపఱు నివ్వెరపాటు పొందఁగన్. ౬౪-౩

ఎన్నఁడు = విష్ణువు, తిరోహితుఁడయ్యె = అంతర్ధానము చెందెను. అదేన సభరుఁడియే యని యధ్యాహారము. దశరథుఁడుచేయు పుత్రకామేష్టికి ఫలముగా భగవదవతారమును సూచించు ప్రాజాపత్యపురుషుని పాయసప్రదానమును జెప్పుచున్నాఁడు.

ఇష్టిన్ = పుత్రకామేష్టిని, హవ్యవాహను = అగ్నియొక్క, నడుమంతరంబునన్ = మధ్యప్రదేశమందు, నడుము + అంతరము – మొదటిపదము తెనుఁగు. రెండవపదము సంస్కృతము. ఈరెండు సమానార్థకములయ్యు నొకటిగాఁజేరి యాయొకయర్థమునకే యుపయోగింపఁబడుచున్నది. చూపఱు = చూచు

వారు; నిండు తేజు=పూర్ణమైన కాంతి – మబ్బులేక నిలిచిక్కాయు నెండవంటిది. నివ్వెరపాటు = ఆశ్చర్యము. ఇంతకుముం దిట్టిది చూడలేదు గావున నాశ్చర్యము.

* దశరథునకుఁ బ్రాజాపత్యపురుషుఁడు పాయసం బిచ్చుట *

సీ॥ నీలరక్తంబైన ♦ చేలంబు నెఱ్ఱని, మోము దుందుభిరవం ♦ బును రహింప
నునుపారు కేసరి ♦ తనజాతములఁ బోలు, వెండ్రుకల్ మీసలు ♦ వెలయుచుండ
శుభలక్షణంబులు ♦ శుభభూషణంబులు, శైలశృంగోన్నతి ♦ జానుమీఁద
సమదశార్దూలవి ♦ క్రమముసూర్యోపమా, కారంబు దీప్తాగ్ని ♦ కరణిఁ తేజు
తే॥ గలిగి భూరివీర్యంబున ♦ శ్లాఘబలంబు, దొఱసియద్భుతభూతంబు ♦ దోఁచియపుడు
దివ్యపాయసయుతముప ♦ త్నివలెఁ బ్రియము, నైనపై ♦ డిపాత్రికబాహు ♦ లందునమర.
౪౬౪

ననుపారు = మిక్కిలి నున్నన యగు, కేసరితనూజాతముల్ = సింహము యొక్క వెండ్రుకలు, వెండ్రుకలు = తలవెండ్రుకలు, శైలశృంగ + ఉన్నతి = పర్వతముకొనయంతయెత్తు, సమద విక్రమము=క్రొవ్విన పెద్దపులివంటి పరాక్రమము, దానివలె భంగుంకరుఁడు, సూర్య + ఉపమ + ఆకారము = కాంతియందు సూర్యునితో సమానమైన రూపము, భూరి = అధికమైన, ఉత్కట = అధికమైన, దొరసి = పొంది, భూతము = బ్రహ్మ పంపిన పురుషుఁడు; పాత్రిక = పాత్రము, ఇది స్త్రీలింగము కావున పత్నివలెఁ బ్రియమును దృష్టాంతము యుక్తము - బాహులందుక్ = భుజములయందు, పాత్రిము పెద్దదికావునఁ జేతులతోఁ బట్టుకొన సాధ్యపడక భుజములయం దుంచుకొనెను. భగవంతుఁడంతర్ధానమై తనతేజమునే పాయసముగా సంఘటించితానే తీసికొని యగ్నిలోనుండి యావిర్భవించెననియు, అటుకానియెడల నితరునికి భగవత్తేజమును మోయ శక్తి లేదనియుఁ గొందఱు చెప్పుదురు. బ్రహ్మపురాణమందు.

"శ్లో॥ తస్మా దావిరభూ దగ్నౌ యజ్ఞరూపో హరి స్తథా
శుద్ధజాంబూనదప్రఖ్యశ్శంఖచక్రగదాధరః" అనియున్నది.

౪౬3, ౪౬౪ తాత్పర్యము.

అని వారు చెప్పఁగా సరియని యంగీకరించి మహావిష్ణువు కానరాకపోయెను. ఇచ్చట దశరథుఁడు పుత్రకామేష్టి చేయుచుండఁగా నగ్నిహోత్రము నడుమనుండి తనతేజున దిక్కులు వెల్గఁజేయుచు చూచువారు దిగ్భ్రమ పొందునట్లుగా నలుపు-ఎఱుపుకలిసినవస్త్రము ధరించి రక్తవర్ణపుముఖము దుందుభివంటి కంఠధ్వనము కలవాఁడై నునుపై సింహము మెడమీఁది వెండ్రుకలవంటి వెండ్రుకలు భాసములు ప్రకాశించుచుండ శుభచిహ్నములు శుభములైన సొమ్ములు ధరించి

కొండవలె నున్నతమైన దేహముతో నందగించి మదించిన వ్యాస్రుమువంటి పరాక్రమము సూర్యునితో సమానమైన తేజస్సు గలిగి మండుచున్న యగ్నివంటి తేజస్సుగలవాడై గొప్పవీర్యము అధికమైన బలముగలిగి భుజములందు దివ్యపరమాన్నము గలదియు, భార్యవలె బ్రియమైనదియు నగు బంగారుపాత్ర మును భుజములందు ధరించి.

శా॥ క్ష్మానాథుం దిలకించి భూపవర! ప్రాజాపత్యమూర్తిం జుమీ
కాన న్వచ్చితి నిన్న టన్నఁ బ్రణతుల్ ♦ గావించి కేల్మోడ్చి దే
వా! నాకుం గరణీయ మెయ్యది? యనం ♦ బల్కెన్ మహాశక్తి సం
తానం బీ వభిలాష చేసి క్రతుతం♦త్రంబిట్లు గావింపఁగన్. ౪౬౫

తిలకించి = చూచి, ప్రాజాపత్యమూర్తిని = బ్రహ్మకు సంబంధించిన మనుష్య స్వరూపమును, కరణీయము = చేయఁదగిన కార్యము, మహాశక్తి = గొప్ప శక్తిగల పురుషుఁడు; అభిలాషచేసి = కోరి, క్రతుతంత్రము = అశ్వమేధ పుత్ర కామేష్టులను.

చం॥ ఎసఁగినసంతసంబున మ♦హీసురు! దేవతలెల్లఁ బంపఁ బా
యస మిది దేవనిర్మితము ♦ నస్యదురాసదము ప్రజాకరం
బసమ మనామయంబు శుభ♦మై కడుధన్యము నైనదాని నీ
కొసఁగఁగఁ దెచ్చితిం గొనుమ ♦ యూర్జితపుణ్యచరిత్ర! దీనినిన్. ౪౬౬

అస్యదురాసదము = ఇతరులకుఁ బొందరానిది, ప్రజాకరము = సంతానము గలిగించునది. అసమము = సాటిలేనిది, అనామయప్రదము = ఆరోగ్యము నిచ్చునది, 'అనామయంస్యా దారోగ్య'మ్మని యమరకోశము. ధన్యము = ప్రశస్తము, ఊర్జిత = వృద్ధిచేయఁబడిన, పుణ్యచరిత్ర = పుణ్యమైన నడవడి కలవాఁడా! రెండవపాదమున నఞ్ సమాసయతి.

౪౬౫ - ౪౬౬ తాత్పర్యము.

దశరథునిఁ జూచి, రాజేంద్రా! నేను బ్రాజాపత్యమూర్తిని నిన్నఁ జూడి వచ్చితిని అని చెప్పఁగా దశరథుఁడు చేతులుజోడించి సమస్కరించి దేవా! నే నేమి చేయఁదగును? నెలవిమ్మన్న నా మహాశక్తి యిట్లనియె- నీవు సంతానము కోరి యీ ప్రకారము యజ్ఞముచేయఁగా దేవతలెల్ల సంతోషించి పంపఁగా నిచ్చితిని. ఈ దేవతలచే నిర్మితమైనది, ఇతరులకు లభింపనిది, సంతానకారణమైనది, ఆరోగ్యకరమైనది, మేలిమ్మునది, నిన్నఁ ధన్యునిఁ జేయునది యగు పాయసముఁ దెచ్చితిని. కావున నో పుణ్యాత్మకా! దీనిని నీవు గ్రహింపుము.

కం॥ అనుహూపలై నభార్యల,కును గరుణ నొసంగు మీవు ♦ గోరినమాడ్కిన్
దనయులు జనియించెద రో,మనుజవరా! యనిన మోద♦మానండగుచున్.

౪౬౭

అనుహూపలు = కులగుణచేష్టాకీర్తులందు నీకు సమానులు, మోద మానుడు = సంతోషించుచున్నవాడు- దీనివలన యథావిధి శ్రద్ధాభక్తి లతో జేసిన వైదికకర్మము ఫలవంతమగునుగాని వ్యర్థముగాదని యేర్పడెను.

తాత్పర్యము.

దీనిని నీవు గైకొని నీకుం గులగుణచేష్టాకీర్తులందుం దగినవారిని మోచిన భార్యలకు నియ్యవోనిమ్ము. నీవు గోరినట్లులు నీకుం బుత్రులు గలిగెదరు అనిన రాజు సంతోషించెను.

కం॥ సురదత్తముఁ గాంచనభా,స్వరి మగు దేవాన్నపూర్ణ♦పాత్రము నృపుఁడున్
శిరమునఁ గొని భూతమునకుఁ, బురుభక్తిఁ బ్రదక్షిణించెఁ♦ బొగడుచు మ్రొక్కెన్.

౪౬౮

సురదత్తము = దేవత లిచ్చిపంపినది. కాంచనభాస్వరము=బంగారుమయము కావునఁ బ్రకాశించునది. దేవ . పాత్రము = దేవతలు నిర్మించి పాయస ముతో నించిన పాత్రము, పురుభక్తి=అధికభక్తితో - పాత్ర మన్యోపయోగము లేని గ్రహించిరి. ఇట్లు సాగిమండుఁ బుట్ట యుండుట స్వాభావికమందుఁ బు నమృతము గాదు. భగవంతుని తేజస్సు మనుష్యస్త్రీగర్భముసఁ బ్రవేశించు టకు మంత్రవంతమైన హవిస్సునలె నిమిత్తమాత్రమైన పదార్థమొకటి యుండ వలెనుగదా. అకారణముచే భగవత్తేజఃపూరితమైనపాయసాన్న మని గ్రహించు నది. క్షీరసాగరమందుఁ బుట్టిన యమృత మగునేని దానిని ద్రావిన స్త్రీలు మరణింపక యుండనలసివచ్చును. ఈ కారణముచే శ్రీరామాదిజననములకు రేతస్సర్గము కారణము గాదనియు వారిదేహము లప్రాకృతములనియు నెఱుం గునది. దశరథుఁడు ద్రావియుంచిన గర్భములకు రేతస్సంబంధము చెప్పనగునుగాని యిట్లు ద్రౌపదికిఁ గాఁబోలదు లేదు. ఇట్టిదివ్యదేహములు నెర్పడు దేహములకు స్త్రీగర్భవసతి యావశ్యకమగునుగాని దివ్యతేజస్సుచే నగువానికి స్త్రీగర్భవసతి యావశ్యకము గాదు. దీనికి మాంధాతృజననము, కుంభజులైన యగస్త్య వసిష్ఠ ద్రోణాచార్యాదుల జననము, ధృష్టద్యుమ్న ద్రౌపదీ జన్మములు దృష్టాంతములు. ఈ జాతులందు క్షేత్రము ప్రధానము గాదు. గర్భస్థశిశువుఁడే తన తపోబలముచే స్వేచ్ఛాశరీరుఁడగును గాని వీరల దేహములు తల్లితిను నాహారము, తల్లిసంకల్పములుపట్టి నగునవికావు. కావునఁ దల్లివంశ్రులజాతికి బిడ్డలజాతికి సంబంధములేదు. కొట్టలందుఁ బుట్టిన యగ్ని

హోత్రునిజాతి యేది? కావునఁ దాను మున్నిచ్చినవరము చెల్లించుటకుఁ దన యందుఁ గౌసల్యాదశరథులకుఁ బుత్రమోహము గలిగించుటకు భగవంతుఁడు పన్నిన పన్నాగమే యిదికాని యితరము కాదు. కావుననే రహస్య మెఱిఁగిన విశ్వామిత్రుఁడు దశరథపుత్రా కౌసల్యాపుత్రా యనక 'కౌసల్యాసుప్రజారామ' యని రాముని సంబోధించెను. స్వేచ్ఛానుసారము స్వతంత్రులై కారణాంతర మున తపోబలముచే జన్మించు మహాత్ములజన్మంబులకుఁ బామరులజన్మములకుఁ బోలికయే లేదు. ఈవిషయమున భారతము- అనుశాసనికపర్వము 53 అధ్యాయ మందలి శ్లోకములు స్మరింపఁదగినవి.

'శ్లో॥ ఈశంతాన్మన ఇత్యేతే గతిశ్చేషాం నసజ్జతే, బ్రహ్మభూయాంస ఇత్యేవ ఋషయః శ్రుతిచోదితాః॥ నిందాన్యనైతే రాజేంద్ర ప్రమాణం హి ప్రమాణినామ్, లోకోనమన్యతే నైతాన్ ప్రమాణం హ్యత్ర వై తపః॥ ఏవం మహాత్మభిస్తాత తపోజ్ఞానసమన్వితైః, ప్రవర్తితాని కార్యాణి ప్రమాణా న్యేవ సత్తమ॥తన్నాత్రచింతా కర్తవ్యా మహర్షీణాం నముచ్చమే, యథా సర్వగతో హ్యగ్నిః తథా తేజో మహాత్మసు॥'

తపస్వులకే తమ జన్మ కర్మములం దిట్లు స్వాతంత్ర్య ముండఁగా నీకభగ వద్విషయ మేమని చెప్పనలెను. శ్రీరామపరత్వము చూడుఁడు. 'శ్రీరా ముఁడు వాల్మీకి చెప్పినట్లు సాక్షాద్విష్ణువని మునులందఱు నమస్కరించిరి కాని క్షత్రియుఁడని జాతివినతత యుండినచో నమస్కరించియుండరుకదా.

తాత్పర్యము.

దేనత లనుగ్రహించినదియు దివ్యపాయసాన్నముతో నిండినదియు నగు బంగారుపాత్రమును దశరథుఁడు గైకొని శిరస్సున ధరించి యాప్రాప్తపత్ర పురుషునకుఁ బ్రదక్షిణముచేసి భక్తితో నమస్కరించెను.

క॥ నిఱువేదకుఁ బెన్నిధి చే,కుఱిగఁగ్రిక్క సంగసిల్లె ♦ గొబ్బున భూతం
బుఱవుగ నదృశ్యముగ, న,త్తఱిఁ జఱుచుకొర్కు లూర ♦ దశరథుపత్నుల్. ౪౬

పెన్నిధి – పెను + నిధి = పెద్దనిక్షేపము - భూమిలోనంచినధనము నిక్షే పము. ఱవుగ = ఉచితముగ, అదృశ్యముగ = అగ్నియందే యదృశ్య కాఁగా, తఱచు = అధికము.

చం॥ ఎలమి వికాసభాసురము♦ఛేందులుగా నవరోధనంబు భా
సిలె శరదిందుమండలరు♦చిప్రకరస్ఫుటపుష్పరాశి మై,
తలఁగక భూపచంద్రుఁడును ♦ దారలయొద్దకు నేగి సమ్మదా
కులహృదయంబునం బలికెఁ ♦ గోసలరాజతనూజతోఁ దమిన్. ౪౭

ఎలమిన్ = పాయసము లభించిన సంతోషముతో, వికాస. ...ఇందులు= కాంతిచేఁ బ్రకాశించు చంద్రునివంటి ముఖములు గలవారు, అవరోధనంబు = అంతఃపురము, శరత్. ఆభమై – శరత్ + ఇందుమండల = శరత్కాల మందలి చంద్రమండలమయొక్క, రుచిప్రకర = కాంతిసమూహముచేత; స్ఫుట పుష్కర = స్పష్టముగాఁ బ్రకాశించు నాకాశము తో, ఆభమై = సమానమై. భాసిలెన్ = ప్రకాశించెను, తలఁగక = వదలక, సమ్మద హృదయం బునన్ = సంతోషముచే నిండిన మనస్సుతో.

౪౯ – ౪౭౦ తాత్పర్యము.

కేవలము నిఱు పేదకు గొప్పనిక్షేపము దొరికినట్లు దశరథుఁడు సంతో షించెను. ఆ దివ్యపురుషుఁ డదృశ్యుఁ డయ్యెను. ఈవార్త విని దశరథుభార్యలు తమోరికలు పండెఁగదా యను సంతోషముతో వికాసమునొందిన ముఖకమ లములు గలవారుకాఁగా వర్షాకాలము పోయి శరత్కాలము రాఁగానే పూర్వపుఁ దేజోహీనత పోయి మరలఁ దేజోవంతమై ప్రకాశించుచంద్రమండలకాంతులతోఁ బ్రకాశించు నాకాశమువలె సంతఃపురమంతయుఁ (అంతఃపురస్త్రీలు) బ్రకాశిం చెఁ. అంతట దశరథుఁడు తనభార్య లుండుస్థలమునకుఁ బోయి (యజ్ఞకాల మందు స్త్రీ లుండుటకై ప్రత్యేకప్రదేశ మేర్పాటు కాఁబడియుండును. అప్పు డందఱు నొకచోటనే యుందురు.) పట్టపుదేవియగు కౌసల్యను జూచి యీమెతో సంతోషాతిశయంబున నహ్లాదంబుచు నిట్లనియెను.

* దశరథుఁడు తనభార్యలకుఁ బాయసముఁ బంచి యిచ్చుట. *

క॥ దేవీ! పుత్రీయంబై, పావన మౌనమృతతుల్యఁ పాయస మిది సం
భావింపుము సుతవతి వై, శ్రీ విలసిల్లెద వటంచుఁ ♦ జెలఁగినరక్తిన్. ౪౭౧

పుత్రీయంబు = పుత్రోత్పత్తికిఁ గారణమైనది. సంభావింపుము= గౌరవింపుము, సుతవతివి = పుత్రుఁడు గలదానవు.

తా త్ప ర్య ము.

దేవీ! యిదిగోఁ బుత్రోత్పత్తికిఁ గారణమై జన్మము పావనముచేయునదియై యమృతముతో సమానమైన పాయసము. దీనిని బూజింపుము. దీనిని నీవు గ్రహించితివేని నీవు కొడుకుగలదాన వగుదువు-అని ప్రేమతో.

ఉ॥ అంబురుహాప్తవంశ్యుఁడు నయజ్ఞుఁడు కోసలరాజపుత్రిక
ర్థంబు నొసంగెఁ బాయసముఁ ♦ దక్కినయర్ధమునన్ సుమిత్ర క
ర్థంబు నొసంగెఁ, గైకకును ♦ దక్కినయర్ధమునన్ సగంబు, శే
షంబు సుమిత్ర కిచ్చెఁ బతి ♦ స్వాంతమునం దలపోసి వెండియున్. ౪౭౨

ఇక రాజపత్నులకు భాగక్రమముగఁ బాయసదానమును జెప్పుచున్నాఁడు. నయజ్ఞుఁడు=పెద్ద పిన్న యను నీతియెఱింగినవాఁడు. అంబు. వంశ్యుఁడు = సూర్యవంశమునఁ బుట్టిన దశరథుఁడు, అర్ధంబు = మొత్తమున సగము, భాగము కౌసల్య కిచ్చెను. తక్కినయర్ధమునకు = మొత్తములోఁ గౌసల్యకిచ్చిన సగము పోను మిగిలిన సగములో - అర్ధంబుకు = సగములోసగము అనఁగా నాలుగవ భాగము సుమిత్ర కిచ్చెను. తక్కినయర్ధమునకు = సుమిత్రకిచ్చిన యర్ధభాగము గాక మిగిలిన సగభాగమున, అనఁగా మొత్తమున మిగిలిన పాతికభాగములో; సగంబుకు = మొత్తములో నెనిమిదవ భాగమును, కైకకు నొసంగెను. శేషము మొత్తములోమిగిలిన యెనిమిదవ భాగమును, స్వాంతేమునకు= మనస్సునందు; తలపోసి = ఆలోచించి- భార్యలలోఁ బెద్దపిన్నతర మాలోచించి, పెండియుకు =మరల, సుమిత్ర కిచ్చెను. అందఱికన్నను బెద్దభార్య పట్టపుదేవి కౌసల్య. రెండవది సుమిత్ర. మూఁడవది కైకేయి. కావునఁ బాయసములోసగము కౌసల్య కిచ్చెను; రెండవభార్య సుమిత్రకు మిగిలినసగములోసగమును దొలుత నిచ్చెను. మిగిలిన పాతికి కైకేయికిచ్చిన సుమిత్రను గైకేయిని సమానముగఁ జూచిన ట్లగును. అది ధర్మముగాదు. కావున నయజ్ఞుఁడైన దశరథుఁడీ విషయ మాలోచించి కైకేయికిమిగిలినపాతికలో సగము కైకేయికి సగము సుమిత్ర కిచ్చెను. కైకేయి యందఱికన్నఁ జిన్నది కావునఁ బరికపా లిచ్చెను. సగము కౌసల్యకు, రెండుమార్లుగ పాతిక పరక సుమిత్రకు, పరక కైకేయికి నిచ్చెను. కైకేయి సంభోగవిషయమునఁ బ్రియురాలు. కాని న్యాయముగ భాగమునందుఁ గాదు. ఇట్లు భాగతారతమ్యము లేనిచోఁ బెద్ద పిన్నగౌరవము పాటింపఁ బడ్డగును. అది ధర్మయుక్తము గాదు. ధర్మగ్లపనఁ జేసిన భాగపరిష్కారమగుటనే "క్షితిధవు పత్నులు కడుసమ్మతి గొనిరి." అటుకాకున్న రాజస్త్రీ లసమానమును సహింతురా? దశరథునకు ధర్మాత్ముఁడను పేరు సమ్మునా? రామచంద్రమూర్తి విష్ణువు సగాంశము. లక్ష్మణుఁడు పాదాంశము. భరతశత్రుఘ్నులు లేవుపు కలిసి చెరి పఱకవంతునఁ బాదాంశము. — సాక్షాద్విష్ణువునందు రామునందు నాలుగవ యంశం బూని కైకేయికిఁ భరతుఁడు, విష్ణు నర్ధాంశులై సుమిత్రాదేవి గర్భం బున లక్ష్మణశత్రుఘ్నులు జనించిరి. శంకింప. ఉపద్యతాత్పర్య మిట్లూహించుకొన వలయును. సాక్షాద్విష్ణువు = కన్నులకుఁ గానవచ్చువిష్ణువు రాముఁడు. ఆయనయందుఁ జతుర్థాంశము భరతుఁడు, అనఁగా విష్ణువునం దష్టమాంశము. అర్ధాంశులు = అర్ధ మనఁగా భాగము - అట్టి యంశము గలవారు. భాగములు యథాసందర్భ మూహించుకొనునది. వీరిలలోఁ బాయసభాగములనుబట్టి కుమారుల పెద్దపిన్నతనములు చెప్పరాదు. పాయసము త్రాగుటయందలియుఁ గుమారుల జన్మకాలమునందలియు ముందువెనుకలఁబట్టి కుమారులపెద్దపిన్నతనము నిర్ధా

రింపవలయును. తనకు న్యాయముగ రావలసిన సగభాగము తనకు దశరథుఁ డీయఁగానే కౌసల్య పాయసమును ద్రావెను. ఆకారణముచే నామెకొడుకు తొలుతనే జన్మించి జ్యేష్ఠుఁ డయ్యెను. తక్కినసగముపాయసమును రెండుభాగములు చేసి యొకభాగము సుమిత్ర కీయఁగానే తనతోసమానముగఁ గైక కిచ్చునేమో, యది తనకవమానకరమని భావించి సుమిత్ర త్యాగక యూరకుండెను. ఆమె యభిప్రాయమును గ్రహించి సుమిత్ర కీయఁగా మిగిలినదానిని రెండుభాగములు చేసి యొకభాగము కైక కిచ్చెను. తనకు న్యాయముగ రావలసినభాగము తనకు వచ్చుటచేఁ గైకేయి వెంటనే త్రావెను. ఆకారణముచే నామెకొడుకు రెండవ వాఁడై పుట్టెను. పాతికయుఁ బరికయు నావల వేఱుగఁ ద్రావుటచే లక్ష్మణశత్రు ఘ్నులమడలై పుట్టిరి. ఈవిధముగ భాగవిషయము పూర్వాపరపాయసపాన కాలములఁబట్టి కుమారులజననము గ్రహింపఁబడును. దానినిబట్టి పెద్దపిన్న విచారము.

తాత్పర్యము.

సూర్యవంశమునందుఁ బుట్టినవాఁడును, నీతివిదుఁడును నగుదశరథుఁడు ప్రాజాపత్యపురుషుఁ డిచ్చిన పాయసమందు సగము కౌసల్యకుఁ దొలుతనే యిచ్చెను. ఆమె దానిని ద్రావెను. తక్కినసగములో సగము (పాతిక) రెండవభార్య యగు సుమిత్ర కిచ్చెను. తక్కినపాతిక యెవరి కిచ్చునో వగత మని సుమిత్ర ద్రావక యూరకుండెను. ఆమె యభిప్రాయము గ్రహించి సుమిత్రతో సమానముగఁ గైక కిచ్చుట ధర్మము గాదని యెంచి మిగిలినపాతికపాయసమును రెండుభాగములు చేసి యొకభాగము కైక కిచ్చెను. ఆమెయుఁ ద్రావెను. తక్కినభాగము సుమిత్ర కిచ్చెను. అప్పుడామె తన కిచ్చిన భాగములు వేఱు వేఱు రెండుమార్గములఁ ద్రావెను.

ఈపాయసభాగమును బ్రహ్మపురాణమున నిట్లు చెప్పఁబడెను.

శ్లో॥ సరాజా తత్ర దృష్ట్వాథ,పతోన్మ్య జ్యేష్ఠకనీయసోః
విభజ్య పాయసం దివ్యం, ప్రదదౌ సుసమాహితః
ఏతస్మిన్నంతరే పత్నీ, సుమిత్రా తస్య మధ్యమా
తత్సమీపం ప్రయాతా సా, ఖిన్నకామా సులోచనా
తాం దృష్ట్వా తస్మై కౌసల్యా,కైకేయీచ సుమధ్యమా
అర్ధ మర్ధం ప్రదదతు స్తే తస్యై పాయసం స్వకమ్.

ప్రాజాపత్యపురుషుఁ డిచ్చిన పాయసమును పెద్దభార్యకుఁ జిన్నభార్యకుఁ జెరి సగ మిచ్చెనఁట. ఎక్కడనోయుండిన సుమిత్ర యప్పుడు రాఁగా తమకు రాజిచ్చిన దానిలో సగము సగము కౌసల్యాకైకేయులు సుమిత్రకు నిచ్చిరఁట. దీని

వలనఁ బాయసము నాలుగుసమభాగములుగ విభజింపఁబడినట్లు లగుచున్నది. ఇది వాల్మీకిమతవిరుద్ధము. సుమిత్రపాయసవిభాగసమయమునకు నెచ్చటనో పోయియుండి వచ్చిన దనుటయు భాగయోగ్యయగు నామెకు నా సమయమందు మాత్రము దశరథుఁడు మఱచెనను టయు నసంభావ్యములు. పెద్దభార్య కీయఁ గానే రెండవభార్యకుఁ దరువాత మూఁడవభార్యకు సక్రమముగా నిచ్చినట్లు వాల్మీకి చెప్పెను. ఈ పాయసభాగ మంగీకరించితిమేని నలువురు జన్మకాల మునుబట్టి యొకటి రెండు దినములు వ్యత్యాస మున్నను పీర్యమునందుఁ దార తమ్య ముండరాదు. రామచంద్రమూర్తికంటె లక్ష్మణుండు వీర్యమునఁ దక్కువ వాఁ డని స్పష్టముగ ననుభవమునఁ దెలియుచున్నది. కబంధుఁడు రామలక్ష్మ ణులఁ బట్టుకొన్నప్పుడు,

"తస్య ధైర్యేణ శూరస్య రాఘవో నైన విస్మయే
బాల్యా దనాశ్రయ త్వాచ్చ, లక్ష్మణ స్త్వనివివ్యథే."

రాముఁడు శూరుఁడు కావున ధైర్యముకలవాఁడై దుఃఖింపనే లేదు. లక్ష్మ ణుఁడు బాల్యముచేతను (బాలబుద్ధిచేతను), ధైర్యము లేకపోవుటచేతను మిగుల వ్యథపడెను. సమానవీర్యులందు నింతటితారతమ్య ముండఁ గారణము కలదా.

రామలక్ష్మణులను నింద్రజిత్తు నాగపాశబద్ధులఁ జేసినప్పుడు 'ఏతస్మిన్నంతరే రామం ప్రత్యబుధ్యత వీర్యవాఁ, స్థిరత్వా త్సత్త్వయోగాచ్చ శరై స్సందాని తోపి సః॥' బాణములచేఁ గట్టఁబడియున్నను మూర్ఛిల్లియుండిన రామచంద్ర మూర్తి ధీరుఁడును బలవంతుఁడును గావున స్మృతిగలవాఁ డయ్యెను. లక్ష్మణుఁడు విషణ్ణుఁడై యుండెను.

కుంభకర్ణుఁడు లక్ష్మణుబాణములను లక్ష్యపెట్టనవాఁడే కాఁడు. ఇట్లే బల స్థైర్యధైర్యాదులందు నిరువురకుఁ దారతమ్యము కానవచ్చుచున్నది. దీనికిఁ గారణము భగవత్తేజోమయమైన పాయసము తారతమ్యము కారణముగాని జనన కాలవ్యత్యాసము కానేరదు. కావున నలువురకు సమభాగము లనుట గ్రాహ్యము కాదు.

సవతులకు బిడ్డలవిషయమున మాత్సర్యము మెండు. సవతులకు విషము పెట్టుట సవతిబిడ్డలఁ జంపుట యటుండ నింకఁ, కుంతీదేవి ముగ్గురు బిడ్డలఁ గనెను. తనకు బిడ్డలు లేరైరని మాద్రి దుఃఖింపఁగాఁ బాండురాజు కుంతితోఁ మాద్రికిని మంత్రబలమునఁ బుత్రులు కలుగఁజేయు మని కోరెను. అట్టులే చేసెను. మాద్రి నకులసహదేవుల నమడలఁ గనెను.ఆవల మఱియొకబిడ్డను కలుగఁజేయుము అని పాండురాజు చెప్పఁగా ఒకసారికే యిద్దఱుబిడ్డలఁ గనినది. ఇఁక నేను జెప్పిన నాతో సమానురాలగును. లేదా మించియే పోవునో కావునఁ గుంతి, నేను జెప్ప

ననెను. ఇట్టిది స్త్రీలసహజగుణము. ప్రతిస్త్రీయును దాను మంచిబిడ్డలఁ గనవలయు ననియే యోజించును. అట్లుండఁ గైకేయివంటిది తనకొడుకుతో సమానఁ డయినకొడుకు సవతికిఁ బుట్టనిమ్మని సగము పాయసము పంచియిచ్చె ననుట విశ్వాసపాత్రము గాదు.

దశరథుఁ డిచ్చె నందమా-పట్టమహిషితోపాటు తక్కినవారి నాదరించె ననుట ధర్మము కాదు. కావుననే కౌసల్యాకైకేయులిచ్చినట్లు చెప్పుట పద్మపురాణము ననుసరించియే యధ్యాత్మరామాయణ భోజచంపూ రఘువంశాదులందుఁ జెప్పఁబడినది. ఇవన్నియు నాదికావ్యమునకు నర్వాచీనములే. కావునఁ బంచాంగములఁబట్టి నక్షత్రముల సవరింపఁ బ్రయత్నింపరాదు. నక్షత్రగతి యొక్కటియే యయినను పంచాంగములు భిన్నములైనట్లు వీనిని భావింపవలెను. అది యునుగాక లక్ష్మణుఁ డాదిశేషుఁ డని, భరతుఁడు పాంచజన్యమని, శత్రుఘ్నుఁడు చక్ర మని చెప్పుచు నీనలువురు సమానులనుట యసంభావితము.

క॥ సుతసంప్రాప్తికి ధరణీ,పతి యీగతిఁ బాయసంబుఁ ♦ బంచి యొసఁగినన్
ప్రీతిభవుపత్నులు కడు,ముదమునఁ గొనిరి నితాంతహృష్ట♦మానసలగుచున్. ౪౭౩

సంప్రాప్తికి = పొందుటకు, నితాంత ఆత్మికలై = మితిమీఱిన సంతోషమున మునింగిన మనస్సుగలవారై, సమ్మతిఁ = రాజు పాయసమును గ్రమముగఁ బంచిపెట్టుట యను ఒహుమతిని - రాజు తన భార్యలలో పెద్ద పిన్నలనుజూచి తదనుగుణముగఁ బాయసమును బంచియిచ్చుటను జూచి భార్యలందఱు మిగుల సంతోషించి రని భావము.

తాత్పర్యము.

కొడుకులు గలుగుటకై దశరథుఁ డీవిధముగ ధర్మమార్గ మనుసరించి పెద్ద పిన్న గౌరవము లాలోచించి పాయసముఁ బంచి యీయఁగా రాజపత్నులు మిగుల సంతోషించినవారై సన్నుతిపడిరి.

ఉ॥ వారలు పాయసంబుఁ జెలువంబుగ నాని వహించి రంత దు
ర్వారహుతాశనాంబురుహ♦బోధసతుల్యరుచి ప్రదీప్తముల్,
వారక దేవతానికర♦భావుకకారణముల్, సురాంగనా
వారకశృంఖలాహరణ♦పాటవగర్భము లైనగర్భముల్. ౪౭౪

యజ్ఞవృత్తాంతములోని కొదవసంగతి చెప్పవలసియున్నను వదలి ముందు ప్రారంభించినసంగతి కనుస్యూతముగ నుండు చరిత్రను సౌకర్యార్థమై యిఁక జెప్పుచున్నాఁడు.

చెలువంబుగ = చక్కఁగా; ఆని = త్రాగి, దుర్వార ప్రదీప్తములో - దుర్వార = అణఁపరాని, హుతాశన= అగ్నితోను, అంబురుహ + బాంధవ= తామరపూలకు మిత్రుఁడైన సూర్యునితోను, తుల్య = సమానమగు, రుచిర= కాంతిచేత, ప్రదీప్తములో = ప్రకాశించునవియు- ఈవిశేషణములు లింగ పరిణామము చేసికొని గర్భిణులకు నన్వయింపనచ్చును.

దేవతానికర = దేవతాసమూహములయొక్క, భావుక = మేలునకు, కారణములో = హేతువులు, సుర + అంగనా + వారిక = దేవతాస్త్రీలసమూహముయొక్క, స్వార్థకమైనను, అనుకంపార్థకమైనను నిట క ప్రత్యయ మగును. శృంఖలా = సంకెలలను, హరణ= తీసివేయుటయందలి, పాటన= సామర్థ్యము; గర్భములు = లోనఁగలిగినవియును నగుగర్భముల వహించిరి.

తాత్పర్యము.

కౌసల్యా సుమిత్రా కైకేయులు సంతోషముతోఁ బాయసమును బానము చేసిన యాచల దుస్సహములైన సూర్యాగ్ని తేజములనంటి తేజస్సు గలవియు, దేవతలక్షేమమునకుఁ గారణభూతములైనవియుఁ, రావణాసురునిచే జెఱసాలయం దుంచఁబడిన దేవతాస్త్రీల కాలసంకెలల నిగాడఁదన్ను సామర్థ్యము గలవగు గర్భములను ధరించిరి.

ఉ॥ అలలనాశిరోమణుల ♦ నర్మిలిఁ గాంచి సరోరుహాప్తతే
జోలలితుండు శాత్రవనిషూదనదక్షుఁడు దీర్ఘకాలవాం
ఛాలులితుండు నిస్తులిత♦సమ్మదసారవికస్వరాత్ముఁడై
చాలఁగఁ బొల్చె సిద్ధసుర♦సంచయపూజితజిష్ణువైఖరిన్. ౪౭౫

సరఃలలితుండు = సూర్యునికాంతివంటికాంతిచేత మనోహరుఁడు; శాత్రవనిషూదనదక్షుఁడు = శత్రుసమూహమును నశింపఁజేయుటయందు సమర్థుఁడగు దశరథుఁడు; లలనాశిరోమణుల = గర్భిణులయిన స్త్రీరత్నము లగు తన భార్యలను, అర్మిలి = ప్రేమతో, నిస్తులిత ఆత్ముఁడై = సాటిలేని సంతోషాధిక్యముచే వృద్ధిచెందిన మనస్సు గలవాఁడై, సిద్ధ వైఖరి = దేవతల సమూహముచేతఁ బూజింపఁబడిన యింద్రునివలె- ఈ యుపమానమును బట్టి గర్భిణు లగు భార్యలను జూచి పుత్రోత్పత్తి కాఁగల దని రాజు సంతోషించునట్లు దేవతలును ఆపుత్రోత్పత్తిచేఁ దమ దీర్ఘకాలకష్టములు తీరునఁగదా యని సంతోషించుచుండి రని యేర్పడును. సరోరుహాప్తతేజుఁ డనఁటచే సూర్యుని తేజస్సు కమలముల కెట్లు లుల్లాసకరమో యట్లులు దశరథుని సంతోషము లోకహితమైన దని భావము. తమ భార్యలు గర్భవతులైనచో భర్తలు సంతోషింతురు. ఇది యట్లు గాదు. భూలోకము దేవలోకముగూడ సంతో

మించెను. కావుననే కదా లోకభర్తయైన పుత్రుని కౌసల్య గనె నని సీత చెప్పెను. అందఱుబిడ్డలు తల్లిదండ్రుల, దారసుతుల భరించువారే, ఈగర్భము లట్టివి కావు, లోకమును భరించునవి. సూర్యకిరణములవలన లోకమున కేకదా విశేషలాభము. రాజగువాఁడు మిత్రభరణము, శత్రుహరణము చేయువాఁడుగా నుండవలయును. కావున నీవిశేషణము మిత్రభరణమును జెప్పుచున్నది. శాత్రవనిషూదనదక్షుఁడను నది శత్రుహరణసామర్థ్యము చెప్పుచున్నది. ఈ గర్భములను జూచువఱకు దశరథుఁడు తనలో "దైవమా నాకా యఱువదివేలయేండ్ల ప్రాయమాయెన, వృద్ధుఁడనైతిని. ఇప్పుడు శత్రువులెవ్వరైన దండెత్తివచ్చిరా యెట్లు వారిని జంపఁగలను. ఈ రాజ్యము నాది యనువాఁడొకఁడు లేమిని నండఱురాజులు నాది నాది యనువారే యగుదురే, జీవితదశయందే రాజ్యభ్రష్టత్వము ప్రాప్తించునేమో" యని విచారపడుచుండినవాఁడిప్పుడు 'జయించితిని శత్రువులను ఇఁక భయములే' దని నిర్భయుఁడయ్యెను. సంతాన హీనుఁడనై మిత్రఋణము శత్రుఋణ మెట్లు చేయుదునా యని దీర్ఘకాలముగ విషాదపడుచుండినవాఁడు దీర్ఘకాలవాంఛాలలితుం డిప్పుడు ప్రసన్నుఁడయ్యె ననిభావము.

తాత్పర్యము.

ఆయుష్మత్పుత్రరత్నములను జూచి కమలబాంధవుఁడైన సూర్యునితేజస్సు వంటి తేజస్సుగలవాఁడును, శత్రువుల సంహరించుటయందు సమర్థుఁడును, దీర్ఘకాలముగ సుతులు లేరైరిగదా కొడుకులు గలుగుదురా యను కోరికతో వ్యాకులపడుచున్న మనస్సుగలవాఁడు నగు దశరథుఁడు నిష్కల్మషసంతోషముచే వికాసమునొందిన మనస్సుగలవాఁడై సిద్ధులు దేవతలు వీరిచే బూజింపఁబడుచున్న యింద్రునివలె వెలిఁగెను.

* ౧౭ సర్గము. బ్రహ్మ దేవతలను వానరుల సృజింప నియమించుట *

ఉ॥ అక్కడ నిర్జరాళి హవిరంశములం గొని యేగుచోటఁ బె
న్నిక్కువ మీనిమిత్త మయి ♦ మాధవుఁ డుర్వి జనింప నెంచె, మీ
రుక్కునఁ గామరూపుల బలోత్కటులన్ నఖరాయుధోగ్రలౌ
నెక్కటివీరులన్ హరికి ♦ నెంతయు బాసటగా సృజింపుఁడీ. ౪౭౬

విష్ణుమూర్తి యజ్ఞసభలోఁ జేరిన దేవతలనడుమనుండి యంతర్ధానమైన పిదప జరిగిన కార్యములు రెండు. అందు మొదటిది ప్రాజాపత్యపురుషుఁడు పాయసము తీసికొని యావిర్భవించుట. రెండవది బ్రహ్మ దేవతల నాదేశించుట. ఇంతవఱకు మొదటివిషయము, దానికిఁ బ్రస్తుతివిషయములు చెప్పఁబడినవి. ఇఁక నీసర్గమున రెండవది యగు బ్రహ్మనియోగమును దానిఫలమును జెప్పఁబడును.

అక్కడ = ఊర్ధ్వలోకమందు, నిర్జర + ఆళి = దేవసమూహము, మక్కువ = ప్రేమ; మాధవుడు = విష్ణువు- వ్యు. మా + ధవుడు = లక్ష్మీపతి. ఉర్వి = భూమియందు, ఉక్కుసక = శౌర్యముతో, కామగూపులు = కోరినరూపము ధరింపగలవారు, రాక్షసులు మాయచేసి నానారూపములు ధరింపగలరు కావున వారికిని దగినట్లు వీరును గోరినరూపము ధరింపగలరను. ఉద్ధతులక = మితిమీరినవారిని, నఖర + ఆయుధ + ఉగ్రులు = గోళ్లు అను నాయుధములచే భయంకరులను, ఎక్కటి = సహాయ మెరుగనిలేని, బాసట = సహాయము

తాత్పర్యము.

యజ్ఞమును చేయుచున్న సమయమున హవిర్భాగములు తీసికొని బ్రహ్మేంద్రాదులు మరలి వేరు స్థానములకు గోప్యసమయమున బ్రహ్మాయింద్రాదులతో నిట్లనిరి. దేవతలారా! మీకు క్షేమము గలిగేటట్లుగా శ్రీమన్నారాయణుడు భూలోకమున జన్మింప సంకల్పించెనని దా. అయనకు సహాయులుగా మీరంతులను, గామరూపులను, గోళ్లు కోఱలు నాయుధములుగా గలవారిని, నసహాయశూరులుగ నుండువారిని సృష్టింపుడు.

ఉ॥ సూరులు నీతిమంతు లతిశూరులు హాయు మానవేగులు
ర్వీరులు విష్ణు నిన్నిభపరాక్రము లాత్మ నసాయ్యు లిర్ధమా
యారతు లస్త్రశస్త్రనిపుణాత్ములు ధీరులు బుద్ధివారనా
కారులు స్వర్గసమానబలగర్వితచిత్తులు వ్రేవారలన్. ౪౭౭

వానరులవిశేషములనే జెప్పుచున్నాడు.

సూరులు = పండితులు, దుర్వారులు = అడ్డగింపరానివారు, సన్నిభ = సమానమగు, అజయ్యులు = జయింపశక్యపడనివారు, అజేయులు = జయింపయోగ్యులుకానివారు - అని భేదము, 'ఋయ్యజయ్యా శక్యార్థే' శక్యార్థమున ఋయ్యజయ్యసూపములు యత్ప్రత్యయాంతము లగు. జేయశబ్దము యోగ్యార్థక యత్ప్రత్యయాంతము. ఇద్ధ = ప్రకాశింప జేయఁబడిన, మాయా = కపటమున, రతులు = అభిలాషకలవారు, 'పిశాచానాం పిశాచభాషయై వోత్తరం, దాతవ్య' మ్మను న్యాయమ్మున మాయావులగు రాక్షసులతో యుద్ధముచేయ వీరును మాయావులై యుండుటయనుగదా "కుటిలబుద్ధుల గెలువంగ గుటిల మతియ। యర్హమగుగాని నీతిగా దార్జవంబు" అని కలదుగదా. మాయ = ఆశ్చర్యమైన శక్తియనియు నర్థము గలదు. నిభుజ = సామర్థ్యములగల; త్వత్... చిత్తులు = మీతో సమానమగు బలముచే గర్వించిన మనస్కులవారు, మాయారతు లనుచోట - మాయా + రతులు = వంచనయందు నిచ్చలేని

వారు; సత్యపరాక్రములనుట. సత్యపరాక్రముఁడైనవానియొద్ద నట్టివారెకద భటులై యుండవలయును.

తాత్పర్యము.

పండితులు (హనుమంతునివంటివారు), నీతిమంతులు (సుగ్రీవునివంటివారు) అతిశూరులు, వాయువేగమునంటి గమనవేగము గలవారు, ఎందును నడ్డులేని వారు, విష్ణుపరాక్రమముతో సమానమైన పరాక్రమము గలవారు; యుద్ధమున జయింపరానివారు, మాయాలక్షణము నెఱిఁగినవారియ్యు మాయలు చేయ నొల్లనివారు, అస్త్రశస్త్రముల నెఱింగినవారు, ధైర్యవంతులు; భల్లూకములు, వానరములు, గోలాంగూలములు వీని యాకారమువంటి యాకారములఁ గల వారు, బలాధిక్యమునందు మీతో సమానులు నైనవారును.

ఉ॥ కిన్నరకాంతలందుఁ, గపికింపురుషాంగనలందు, యక్షవి
ద్యున్నిభగాత్రలందు సురయోషలయం, దహిభుక్ఖామలం,
దెన్నికగన్న రామలమెయిం గపివర్యులఁ బుట్టఁ జేయుఁడీ
క్రన్నన వారు దైత్యవినఁరంబులఁ ద్రుంపఁగ నేర్తు రాజిలోన్. ౪౭౮

విద్యున్నిభ = మెఱుపుతో సమానమగు, గాత్రలందున్ = దేహములుగల వారలందు - యక్షస్త్రీలయందు, సురయోషలందు = దేవతాస్త్రీలయందు, అహి = సర్పములయొక్కయు, ఋక్ష = ఎలుఁగు గొడ్డులయొక్కయు, భామలందున్ = స్త్రీ జాతులందు, ఎన్నికగన్న = ప్రసిద్ధి వహించిన; రామల = స్త్రీలయొక్క, మెయిన్ = దేహములందు - గొప్పస్త్రీ లని చెప్పుట గుణవంతులగు పుత్రులు గలుగుటకే - కొడుకులు తల్లులగుణములు గలవారగుట శ్రేయస్కరము, పుత్రికలు తండ్రిని బోలియుండవలయున, తమ భార్యలందు దేవతలకు గర్భోత్పత్తి కాఁగూడదను శాపమువలనను, దేవతాస్త్రీలయందు దేవతలకు జనించువారు దేవతలే యగుదురు కావున వారిచే రావణునకు భయము లేమియు నాలోచించి యని యెఱుంగునది. కపివర్యులన్ = వానరశ్రేష్ఠులను - కపిశబ్ద ముపలక్షణ యగుటచే నిచ్చటఁ బ్రాయికముగా నని యెఱుంగవలయును. కపివర్యుల ననుట రావణునకు సందికేశ్వరుఁడిచ్చిన శాపము ననుసరించి యని తలంపవలయును. ఉత్తరకాండము 3౭౬ వ పద్యము చూడుఁడు.

ఉ॥ మర్కటవక్త్రుఁ డంచు నవమానము దోఁపఁగ నవ్వెదే ననం
దర్కమిదేల? విన్న రణదర్పసమగ్రులు మద్బలాకృతుల్
కర్కశవిగ్రహుల్ గిరినికాశులు పుత్రక మిత్రభృత్య సం
ఘర్ష భవద్బలంబు రణమండలి ద్రుంపఁగఁ బుట్టువా రిలన్,

అని నందికేశ్వరుడు శపించెఁగదా. విగరంబులక్ = సమూహములను, ఆజలోక్ = యుద్ధములో, అశ్వదేహము మనుష్యముఖముగలవారు కిన్నరులు. మనుష్యదేహము అశ్వముఖము గలవారు గంధర్వులు. "బింబోష్ఠం బహుమన్యతే తురంగవక్త్రీ భృంబంబంతం ముఖమిహ కిన్నరం ప్రయాయాత్, శ్లిష్యంతం మనుజవధూరధోపి తన్నిజస్త్రీ ముత్తుంగస్తనభరభంగభీరుమధ్యామ్" - (మాఘకావ్యము)

తాత్పర్యము.

కిన్నరస్త్రీలయందు కలుగు మనుష్యస్త్రీలయందు వానరస్త్రీలయందు రాక్షసస్త్రీలయందు దేవతాస్త్రీలయందు పన్నగ భల్లూకస్త్రీలయందు వీరిలోఁ బేరు వహించిన యుత్తమస్త్రీలయందు వానరులు గలిగింపుము. వారు రాక్షసులను జంపువారగుదురు.

తే॥ ఇంతకునముస్సు నా కాను,లింగగలిగి,నంత నినియించెనొకఁడంబ,నంతుఁడనఁగ
నంతకోపమవీరుఁడ,నంతయశుఁడు, వింతఁబలియుఁడు భల్లూక,కాంతుఁడగుచు. ౪౭౯

బ్రహ్మ తానను దేవజాతిలోని వాఁడును వారిలో జ్యేష్ఠుఁడును 'బ్రహ్మాత్మభూస్సురజ్యేష్ఠ' యని యమరము గావున నీ ఋక్షవానరులలో పాలు తానును వానరాదుల సృజింపనలసినవాఁడగుటచేఁ దనవంతుకార్యము నిదివఱకే తాను జేసినట్లు చెప్పుచున్నాఁడు.

భల్లూకకాంతుఁడు = ఎలుఁగులతోఁడు - ఋక్షవంతుఁడు. ఇంతకుముస్సు = కృతయుగమునఁ జే.

తాత్పర్యము.

ఇది యిట్లు కాఁగలదని నాకుఁ దెలియును. నా కావలితకలుగఁగా నంబవంతుఁడను నొకఁడు మహాబలపరాక్రమసంపన్నుఁడు వానసంకల్పముచేతనే కలిగెను. అతఁడు భల్లూకముల కెల్ల నధిపతియయ్యెను.

సర్వశక్తుఁడగు భగవంతునికి మనసాహాయ్యమేల యని తలంపకుఁడు. మనము భగవత్కార్యముచేయుట మనము తరించుటకేకాని యాయన నుద్ధరింపఁగాను. మనము సాహాయ్యముచేసినను జేయకున్నను ఆయన పూనినకార్య మాయన నిర్వహింపఁగలఁడు. మనకు సాక్షాద్భగవత్సేవ కావలయునన్న వైకుంఠమున కైనఁ బోవలయును. భూలోకమున్నకైనరావలయును. వైకుంఠమున సేవ మనకు దుర్లభము. కావున భగవంతుఁడు భూమియం దవతరించినప్పుడే మనము సేవ చేయవలసియున్నది. అట్లు చేయుటవలన మనకృత్యము మనము చేసినవారమగుదుము. సుగ్రీవునకు హనుమంతుఁడు చెప్పినమాటలు చూడుఁడు (కిష్కింధ-

౭౭౫ పద్యము యుద్ధ. 33౯ న ప) ప్రభువును ముందు పంపి సేవకులు వెనుక చిక్కిటగాని తోడఁ బోకుండుటగాని భౌన్యముగాదు.

చం॥ అనుచు నచించి ధాతి పిన ♦ నెొ ఒని యండఱు సిద్ధసాధ్య య
క్షనగమునీశకింపురుష ♦ చారణకిన్నరఖేచరావళిల్
వనచరభల్లపిరులను ♦ వావిరిగా సృజియింపఁ, గోనలఁ
వనములఁ బర్వతాగ్రములు ♦ వాఁకిల వారు చరించి రుగ్రులై. ౮౮౦

ఒగి=సప్పములు -'లగో ఒగశ్చి భూఒగే' యని పిత్తమాల. వావిరిగా = అధికముగా, వాఁకిలఁ - వంకిలఁ = ప్రస్తరమందు, పూర్ణబిందుపరకమైన హ్రస్వము దీర్ఘముగుచో నిలు ఎన్నయిపరమున్నయిగు. (నా డు సు.వ్యా సంధి సూ)

తాత్పర్యము.

అని యీప్రకారము బ్రహ్మ చెప్పినట్లుగా నండలు నడ యట్లు చేయుడు మని సిద్ధులు - సాధ్యులు-యక్షులు - కిన్నరులు - కింపురుషు లు - ఋషులు - చారణులు - ఖేచరులు మొదలైనదేవజాతివారిండఱు వానరవీరులగు భల్లూకశూరులను విన్నారముగా పనిపడఁజెసిరి వారును కొండలు గోనల పర్వతములు వాఁకిల నంచరించుచుండిరి.

—:* వానరోత్పత్తినిబంధనము *:—

సీ॥ హరిహాయునకు వాలి ♦ వారసుగ్రీవుఁడు, సుషేణుఁ డొరుండు ♦ గురుసకిప్రుం
డవవాహనునకును ♦ నగధమాదనుం, డలవిన్నకున్కి ♦ కలుఁడు రోహి
తాశ్వునకును నీలుఁ ♦ డాశ్వినేయులకును, మైందద్వివిదులు ♦ మహిందబలులు
నప్పతికి సుషేణుఁ ♦ డొప్పుగా నర్జన్యు, నకు శరభుఁడు వాయు ♦ నకును నప్ర
ఆ॥ మేయబలుఁడు వైన ♦ తేయజవుండు వ, జ్రాయితాంగుఁ డంజ ♦ నేయుఁ డనఁగ
సరగ జనన మంది ♦ రెసిరి దిశికిఁబర, కింది దళవరిత్రు ♦ లకుఁబగతులు. ౮౮౧

హరిహాయునకును — హరిహాయుఁడు = అకుపచ్చనన్నె గుఱ్ఱములఁ గల వాఁడు - ఇంద్రునకు, వాలి జననమంది యను నుత్తరక్రియతో నన్వయము. ఇట్లు సర్వత్ర చూచుచుగ రామచంద్రమూర్తిచే జంపఁబడిన వాలి యాయన కెట్లు సహాయుఁ డని చెప్పవచ్చునఁగా, వాలిసుగ్రీవులిరువురు రామకార్యార్థమయి యే సృజింపఁబడిరి. ఇది యేర్పాటు. దీనికే సమయ మని పేరు. ఇట్లు పుట్టిన వాలి రావణవధయందు రామచంద్రునకు సాహాయ్యముచేయుటకు మాఱుగా రావణానుజుఁడగు విభీషణుఁడు రామునితోఁ బరమాప్తుఁడై గావించుటయేగాక కామాతురుఁడై రామ కార్యమునకు సహాయపడఁగల సుగ్రీవునితో విరోధించి యాతనిని గూడఁ జంపి రామకార్యమును జెఱుపఁ జూచెను. ఇది యుద్ధిష్టమైనను గాకున్నను

వాలిప్రయత్నమునకు ఫల మిది. కావున వధ్యుఁడయ్యెను. కావుననే శ్రీ రామచంద్రమూర్తి సుగ్రీవునకుఁ జెప్పి పంపులలో "సమయే తిష్ఠ సుగ్రీవ! మా వాలి పథ మన్వగాఃr" "దుశ్చ్యవనా స్మజు త్రోవ నీవ్రసం బోవకు వానరా! సమయము దలపోయు మిఁకేని నీమదిఁ" (కిష్కింధ. ౨౪-ప.) అని కదా చెప్పి పంపెను వాలివలె నీవును సమయమును బాటింపవేని వాని గతియే నీకు అని యర్థము ఈ సమయ మెనినది రామసుగ్రీవులకు ఋశ్యమూకంబున జరిగినదే కాదు. తొలుత వాలిసుగ్రీవులజన్మము లైనదే. కొండఱు మఱియొకవిధముగఁ జెప్పుదురు. అంగదునిమూలమున నని యెఱుంగ నలయు. మఱియు వాలి జన్మింపకయు, జన్మించియు సుగ్రీవునితో విరోధింప కయు, విరోధించియు రామచంద్రునిచే వధ్యుఁడుకాకయుఁ బోయెనేని సమూల రావణవధయే సెఱవేఱును. వాలి జన్మించి సుగ్రీవునితో విరోధించుటచేతనే కదా సుగ్రీవరామసఖ్యము కలిగెను. వాలికిని రామచంద్రమూర్తికి సఖ్యము కలిగి యున్నను నిష్ప్రయోజనమే. వాలిభీతిచే రావణుఁడు సీతను రామచంద్ర మూర్తి కిచ్చివేయును. లోకోపద్రవము తెగ్గదు. అపరాధి శిక్షితుఁడు కాక పోవును. కావున వాలి జన్మించుటయు సుగ్రీవునితో విరోధించుటయు రామ చంద్రునిచేఁ జచ్చుటయు రామసాహాయ్యార్థమే యని యెఱుంగునది. ఈ సమా ధానము నిరాక్షేప మని చెప్ప వలనుపడదు. వాలిసుగ్రీవులు కలిసియే రామ చంద్రునకు సహాయపడి యుండవచ్చును. ఆ మాత్రముచేతనే రావణుఁడు భయపడువాఁడు కాఁడు. "అతిసూపనతీ సీతా, హ్యలిమూర్ధ్నశ్చ రావణ" యని కలదుగదా కావున వాలికి భయపడి సీత నిచ్చి యుండునంట యంగీ కార్యము గాదు. మల్లయుద్ధమున రావణుఁడు వాలికంటె బలహీనుఁడే. కాని నేన సమేతుఁడైన రావణు - వాలి యేమి చేయఁగలఁడు? ఇంద్రదత్తమైన హరిముఖలముచే సిగులుఁబడినవానిబలములో సగము వచ్చు నుగదా యంగుళీని కిన్నలకుఁగానరాక యుద్ధముచేయు నింగ్రహత్తు నేమి చేయఁగలఁడు? వాని బ్రహ్మాస్త్రపాతమును స్వీకరింపఁగలఁడా? కుంభకర్ణు నేమి చేయఁగలఁడు? ఇట్టివానిబంటు దనకు సాహాయ్యము సుగ్రీవునకు లేదా? తన్నుఁజెఱఁబెట్టిన కార్తవీర్యార్జునుని ఁ బంపి ఎనిమిది రాముని ఁ బృథలో జయిం చినవాఁడు, తన్నుఁ బంక్తిలో నిలుకించుకొని యేడుసముద్రముల ముంచిన వాలిని నొకబాణమున ఁ బంపినవాఁడు, పదునాలుగువేలరాక్షసుల నత్యల్పకాలములో నొంటిగ నేలపాలుచేసినవాఁడు తనకంటె బలవంతుఁడని రావణుఁ డెఱుఁగఁడా? రామభయములేనినాఁడైన నా యాగతనము నీకు నేల తెచ్చును? తనసేనల తోడ నుత్తరగోగ్రహణంబున నొకయర్జునునకు నోడి పాఱియు మున యుద్ధము నకు వెనుదీయని దుర్యోధనునికన్న రావణుఁడు తక్కువమూర్ఖుఁడా? 'శ్లో॥ ద్వా

విమూ పురుషౌ మూర్ఖౌ, దుర్యోధనదశాననౌ, గోగ్రహంవనభంగంచ దృష్ట్వా యుద్ధం పునఃపునఃఁ అనికలదుగదా. ఇంద్రునకు సంకల్పము తనకొడుకు రామచంద్రునకు సహాయపడవలయు ననియే యుండవచ్చునుగాని వాఁడు పెంకెయైన నతఁడేమిచేయును? కాకాసురుఁడు నింద్రునికొడుకేగదా - అయన యిద్దరుకొడుకులు రెండురత్నములు.

వాలి మదోన్మత్తుఁడు కావున సుగ్రీవునిచే రామునెడ విసయవిధేయతలు గలవాఁడై యుండఁడు. కావున సమానసంశయం దుండు రామసుగ్రీవులసఖ్యమువంటి సఖ్యము రామవాలులకుఁ గుదిరియుండదు. సుగ్రీవాదుల ఋశ్యమూకమం దుండఁగోని సీతాభూషణప్రాప్తి లేదు. కావున వాలిచేసెనది న్యాయైకసాహాయ్య మనవచ్చును. మందోదరీసోదరులగు మాయావిని దుందుభిని వధించి వారిసాహాయ్యము రావణునకు లేకుండఁజేసెను శ్రీకృష్ణుఁడట్లులేకదా చేసెను. ఇదియుఁ గొంతసాహాయ్యమే. హరికిఁ = సూర్యునికి, గురునకుఁ = బృహస్పతికి, నరవాహననకుఁ = కుబేరునిక, అలఁ=ఆప్రసిద్ధికిక్కిన, రోహితాశ్వనకుఁ = అగ్నికి, ఆశ్వినేయులకు = అశ్వినీదేవతలకు, అప్పతి, అప్ + పతి = నీటికిఁ బ్రభువు - నరుణుఁడు, పర్జన్యనకుఁ = వర్షాభిమానదేవతకు, అప్రమేయ = కొలఁతకు మించిన, నైసతేయఁడవుండు = గరుత్మంతుని వేగమువంటి వేగముగలవాఁడు, నైనతేయుఁడు – వినతయొక్క పుత్రుఁడు, అపత్యార్థక తద్ధితాంతము, వజ్రాయితాంగుఁడు = వజ్రమునలె దృఢమయి యభేద్యమగు సవయవములు గలవాఁడు, వజ్రాయితము = వజ్రమునలె నాచరించునది. ఆచారార్థిక క్యచ్ ప్రత్యయాంతము. ఆంజనేయుఁడు = అంజనాదేవి పుత్రుఁడు-అంజనీపుత్రుఁడు ఇది యపశబ్దము. (అంజనీ యని హ్రస్వములేదు.) అపత్యార్థికతద్ధితాంతము. సరిగఁ = త్వరగా, నెరిపిరి = లోకమునిండ వ్యాపించిరి. రుద్రుఁడు వానరసృష్టిచేయమికిఁ గారణము రావణపాతమున ననుట సరిగాదు. 'శ్రీరామరామరామేతి' యని భార్యకుపదేశించినదానికి రామపాతమెక్కువ యని చెప్పవలయును. కాని రావణపాతమెక్కువ యనరాదు. హనుమంతుఁ డేకపాదరుద్రుఁ డని రుద్రతేజస్సునే వాయువంజనయం దుంచెనని యుఁ జెప్పుదురు. రాజు యుద్ధమునకు బయలుదేఱునపుడు భటులుతోనగు పరివారము బయలుదేఱునట్లు భగవంతుఁడు దుష్టశిక్షకై యవతరించినపుడాయన యాశ్రితులందఱును భూమిపై నవతరింతురు. పుత్రకామేష్టిసమయమున శరణాగతిచేసిన దేవతలలో శివుఁడును జేరియుంటను రావణవధానంతరము శ్రీరాముని గాంచి స్తుతించినవారిలోనొకఁడును నగుటచే శివుఁడు రావణపాతి యని యాతనివధ యాయసకు నసమ్మతే మని యాకారణమున వానరుని సృష్టింపలే దని చెప్పుట నిరాకరము. బ్రహ్మ యిచ్చినవరములకంటె శివుఁ డేమి

విశేషవరములు రావణునకిచ్చెను. ఈయభిప్రాయమంగీకరింపక హనుమంతుడు రుద్రాంశసంభూతుడు గాఁడనుటకు సద్భుతరామాయణమున నొకయద్భుత కథ చెప్పఁబడినది. సునర్చలయను సప్సరస బ్రహ్మసభయందాడుచుండి యలక్ష్యముగాఁ బ్రవర్తించిన కారణముచే దానిని గ్రద్దగాఁ బుట్టుమని బ్రహ్మ శపించెనఁట. అది వేఁడుకొనఁగా నీవు గ్రద్దవై యుండి దశరథుఁడు పాయసవిభాగము చేయుకాలమున నీవు కైకేయికిచ్చినదానినిఁ గొనిపోయి యంజనాద్రియందుఁ బడవేయుము. అప్పుడు నీశాపము తీఱు ననెనఁట అదియును గైకేయిచేతనున్న పాయసపాత్రమును దన్నికొని పోయి యంజనాద్రియందుఁ బడ్డవైవ నందుఁ దపస్సుచేయు నంజనదోసిట నది పడెనఁట దానినామె స్వీకరింపఁగా నామెకు హనుమంతుడు పుట్టెనఁట. ఇట్టి కథలను బట్టి వాల్మీకిరామాయణమునకుఁ దక్కినయాయన పేరుపెట్టి వ్రాయఁబడిన రామాయణములకుఁ దారతమ్యమును బుద్ధిమంతు లెఱుంగఁగలరు.

"రుద్రో బ్రహ్మణా నియుక్తోపి రక్షఃపక్షపాతిత్వా న్నకంచన సృష్టవాన్" బ్రహ్మచే నియుక్తుఁడయ్యు రుద్రుఁడు రాక్షసపక్షపాతముచే నెవరిని సృష్టింపలేదు అని గోవిందరాజీయవ్యాఖ్యయందుఁ గలదు. దీనిపై నొకఁడు రుద్రుని బ్రహ్మ నిర్దేశించినట్లు రామాయణమున లేదనియు రాక్షసపక్షపాతము వరములిచ్చిన బ్రహ్మకే కాని రుద్రునకు లేదనియు నిది శివుని దూషించుటకై వ్రాయఁబడ్డ ననియు వ్రాసెఁగ. గోవిందరాజవ్యాఖ్య కేవలవిష్ణుపక్షపాతము కల దనుటయందు సందేహములేదు. కాని యిచ్చట నాయన వ్రాసినది నిరాకరమనుట సరిగాఁ దోఁపలేదు. ఏలన "వ్రతో దేవాస్స గంధర్వా, స్స రుద్రాస్సాప్సరోగణాః । స్తుతిభి ర్దివ్యరూపాభి స్తుష్టువు ర్మధుసూదనమ్" అని దశరథయజ్ఞకాలమున విష్ణువును స్తుతించిన దేవతలలో రుద్రుఁడున్నట్లు మీఁది శ్లోకము పలన (౧౫ స) దెలియుచున్నది. బ్రహ్మ, యో దేవతలారా! వానరుల మీమీ యంశముల సృజింపుఁడని యందఱకుఁ గలయఁ జెప్పెనఁగాని, యో యింద్రుఁడా! యో యగ్నీ! యని పేరుపెట్టి పిలిచి యెవరికిఁ జెప్పలేదు. కావున సమష్టిమీఁద నందఱకుఁ జెప్పినపుడు వారిలో నొక్కొక్కనికిఁ జెప్పినట్లే గ్రహింపవలయును. శివునకు రావణునందుఁ బక్షపాతము లేదనుటయు సరిగాదు. (౧)వరము లిచ్చుటచే బ్రహ్మ రావణపక్షపాతి యగునేని శివుఁడును వరములు, చంద్రహాసము నిచ్చినవాఁడేకదా. (౨) ఉత్తరకాండమున ౬౯ సర్గమందు.

"ఇత్యుక్తస్తు సురైస్సర్వైః, కపర్దీ నీలలోహితః
సుకేశం ప్రతి సాపేక్షః, ప్రాహ దేవగణాన్ ప్రభుః
అహం తా న్నహనిష్యామి, మయా వధ్యోహితే సురాః."

అని చెప్పఁబడెను. మాల్యవదాదులను జంపు మని దేవతలు శివునిఁ బ్రార్థింపఁగా సుకేశునందలి ప్రేమచే నేను వారిని జంపను. వారు నా కవధ్యులని యాయన చెప్పెనఁట. ఇట్లు చెప్పుట పక్షపాతముచేతనేకదా? ఇది దోష మని చెప్పరాదు. ఏలన విష్ణువు పుత్రపక్షపాతి కావున సుతని నేను జంపరాదు. అని యుపాయము చెప్పి పంపెను. ఇక్కడ శివుఁ డు చేసినకార్య మదియేకదా.

౨. రావణాసురుఁడు శివభక్తకోటిలోఁ జేరినవాఁడు. వారిలో నతని పేరు పఠింపఁబడును. కార్తవీర్యార్జున యుద్ధసందర్భమందు 3౧ నసర్గము.

"వాలుకావేదిమధ్యేతు । లింగిం౧ స్థాప్యరావణ
అర్చయామాసగంధైశ్చ । పుష్పైశ్చామృతగంధిభి."

అని రావణుఁడు నర్మదాతీరమందు శివలింగ పూజచేసినట్లు చెప్పఁబడెను. ఇది శివభక్తునిలక్షణముగదా - తఁ డు భక్తునియందుఁ దనకుఁ బక్షపాతి ముండుట దోషమా!

3. శివోత్సనములందును శివునకు రావణాసురవాహన ముపయోగించు చున్నారు. ఈ కారణములచే రావణునందు శివునకుఁ బక్షపాతము కల దనియే చెప్పవలయును. అయినను వాఁడు చేయు దుశ్చేష్ట లాయనకు సమ్మతమని చెప్పవలసి పడదు. వానిమరణము సమ్మతము గనుకనే దేవతలతోఁ గలిసి వచ్చెను. రావణవధానంతరము శ్రీరామచంద్రమూర్తిని దర్శింప వచ్చెను.

హనుమంతుఁడు వాయుపుత్రుఁ డని యున్నదేకాని శివాంశసంభూతుఁ డని వాల్మీకిరామాయణమున లేదు. మీఁది నుదాహరించిన నుపనిషత్తునందు శివుని తేజస్సును వాయువు దెచ్చి యంజనయం దుంచెనని యున్నది.

ఇది కుమారస్వామిజననము వంటిది.

రుద్రులు పదునొకొండుగురు. రావణాసురునకు శిరస్సులు పది. రావణుఁడు శివపూజచేయునపుడు పదుగురురుద్రులను స్తుతించి తనొక్కనిని పూజింపమిచే నేకాదశరుద్రుఁ డగు ఏకపాదరుద్రుఁడు వానిపైఁ గోపించి హనుమంతుఁడుగా జన్మించి రావణవధయందు ముఖ్యసహాయుఁ డయ్యెనని యొకచోఁ వ్రాయఁబడి యున్నది. ఏది యెట్లున్నను శ్రీరామునందు భక్తిగల శివుఁడు శ్రీరామునకు సాహాయ్యము చేయలేదనుట యంగీకార్యము కాదను తలంపుతో నుపనిషద్వాక్యము నాధారముచేసికొని యాయనసాహాయ్యము చేసినట్లు ముందు వ్రాయఁబడెను, వారివారిరుచికొలఁది వారువారు గ్రహింపవచ్చును.

ఇంతవఱకుఁ బ్రధానవానరసృష్టిని జెప్పి యిఁక సాధారణ వానర సృష్టిని జెప్పుచున్నాఁడు. దశ .రథులు = రావణుని కంరమును ఛేదించుటయందు సభిలాషగలవారు, అకుంఠగతులు = అడ్డగింపఁబడని గమనము గలవారు.

తాత్పర్యము.

ఇంద్రునకు వాలి - సూర్యునకు సుగ్రీవుఁడు - బృహస్పతికిఁ దారుఁడు - కుబేరునకు గంధమాదనుఁడు - విశ్వకర్మకు నలుఁడు - అగ్నిహోత్రునకు నీలుఁడు - అశ్వినీకుమారులకు మైందద్వివిదులు - వరుణునకు సుషేణుఁడు - పర్జన్యునకు శరభుఁడు - వాయువునకు మహాబలశాలియు గరుడవేగుండును సుగ్రీవుఁడంటి దేహముగల యాంజనేయుఁడును మఱియును రావణ సురుని వధయందుఁ గాంక్షగల మహాబలులు మహావేగులు నగు వానరులు జనించిరి.

తే॥ మేరుమందరతుల్యులు ♦ వీరులు, కామరూపులు ప్రబలవి♦క్రాంతిరితులు
దృఢశరీరులు గోపుచ్ఛ♦ముతో కానఁ, గాకనులు ప్లవగులు ♦ఖ్యాతులగుచు. ౫౮-౩

విక్రాంతిరితులు = పరాక్రమమున సభిలాషగలవారు, గోపుచ్ఛ = కొండ మ్రుచ్చులు, కాన + ఓకసులు = అడవి వాసములుగఁ గలవి.

తాత్పర్యము.

మేరుపర్వతముతోను మందరపర్వతముతోను సమానమైన దేహములు గలవారు, వీరులందు శ్రేష్ఠులు, కోరినరూపము ధరింపశక్తిగలవారు, విశేష విక్రమముగలవారు, దృఢములై రోగములు నొప్పులులేని దేహములుగలవారు నగు గోలాంగూలములు భల్లూకములు వానరులు నగువారు లెక్కకు మిక్కిలి యైనవారు జనించిరి.

కం॥ ఏదేవతె కేరూపమొ, యాదేవతరూప మూని ♦ యవనీస్థలిపైఁ
బ్రాదుర్భావము నొందిరి, యాదృఢసత్త్వములతోఁ న♦నౌకగప్రవరుల్. ౫౮-౩

ఆదృఢసత్త్వము = ఏయేదేవతాంశమున జన్మించిరో యాయాదేవత యొక్క బలమునంటి దృఢబలముతోఁ, వనౌకగ ప్రవరుల్ = వానరశ్రేష్ఠులు, ఆదేవత రూపమూని యనుటచే ముఖముమాత్రము వానరాద్యాకారముగనున్నను దక్కిన దేహము మొక్కట్లు తండ్రిని స్ఫురింపఁజేయుచుండెనని భావము గును. నిప్పు నీళ్లు గాలి యివి యాయాదేవతల నిజమైన స్వరూపములు గావు. ఈరూపములతోఁ దేవతలు గానవచ్చియో కానరాకయో మనలరక్షించుచున్నారు. కావున నిచ్చట రూపమనునది వారివారి నిజమైన రూపము లని గ్రహింపవలయునుగాని మనకుఁ

గానవచ్చు రూపము లని గ్రహింపరాదు. వన + ఓకము - వనౌకము = అడవి నివాసముగా గలది.

తా త్ప ర్య ము.

ఏ దేవత కేది రూపమో - యే దేవత కెంత బలమో - యే దేవత కంత దార్ఢ్య మో యట్టి రూపము - అట్టి బలము - అట్టి దార్ఢ్యము గలవాఁడై యాయా దేవ తలకు వానరాదులు పుట్టిరి

సీ॥ ఋక్షరజసునకు గిష్కింధ యీచయ దంబులకుఁ గోపాంగూలసతుల కిభంగతులు
దేవతాస్త్రీలకు ఁ దివ్యర్షిసూనులఁ, కహిమోషలకుఁ దార్క్ష్యమహిషీలకును
సప్తసారంధ్రుఁ షాంగిసలకు నాగి,స్మృకాంతలకుఁ బ్రసిద్ధులు
విద్యాధరాబలాఁవితతికి వహ్నిని,రాగోపాలకు యక్షీనాఁబలకును

తే॥ సుతులఁ గలిగింప నస్మద్ దేవతలుభరణి, వారువారిని గేలుమన్ ఘనమహిమలు
గొల్లలు గోఱులు నాయుధఁకోఁబలుగను, వివిధశస్త్రాస్త్రవిదులు లయి ఁ బీరకిమాఱి. ౨౫-౪

ఇంతవఱకు నాయాజాతిస్త్రీలయందు సంగతి ప్రయోజనమందుఁ గ్రోతులు త్పత్తియైనట్లు చెప్పఁబడెను. ఇఁక భిన్న జాతిస్త్రీలయందును వానరాదులు పుట్టుట చెప్పఁబడును ఋక్ష - కిష్కి-ఇవి స్త్రీప్రత్యయ మిచ్చియిలుపఁబడిన యాయాయా జాతి స్త్రీవాచకములు తక్షఁగంధులును నిట్లే యెఱుంగవలయును దివ్య + ఋషి = దేవఋషులయొక్క, తనూజలక్ = స్త్రీలయందును, అహిమోషలక్ = వాసుకిమొదలగువారి భార్యలయందు, తార్క్ష్యమహిషీలక్ = గరుడ జాతిస్త్రీలయందు, నాగకాంతాసక్ = దిగ్గజములభార్యలయందు, అఖిలా వితతి = స్త్రీసమూహము, వరారోహ = ఉత్తమస్త్రీ, అప్సరసు = దివ్యాంగనను కాలమునసే ఇఁక వారిసంఖ్యాభేదమును దెల్పుటనే వారు దివ్యస్త్రీదేవతలు = దేవతలపుత్రులుగావుఁ స్వయముగానే శస్త్రాస్త్రసృష్టిసము కలవారు కాని వానితో యుద్ధముచేయరు. వీరి యాయుధములు నఖదన్తశిలాదులు, శస్త్రాస్త్ర జ్ఞానము పరులు తమపైఁ బ్రయోగించిన వానిచే బాధలేక రక్షించుకొనుటకే కాని ప్రయోగించుటకుఁ గాదు. రామరావణయుద్ధమందు రామలక్ష్మణులు దప్ప రామునిపక్షమున నస్త్రయుద్ధముచేసినవారు లేరు. శస్త్రాస్త్రములు వాన రులు ప్రయోగించుట స్వభావవిరుద్ధము. అట్లు వారు ప్రయోగించిరేని వీరు స్వభావవానరులుగా రని దేవత లని రావణుఁడెంచును.అప్పుడు వారిచే రావణు నకు బాధలేదు. వీరందఱు సహజముగ వానరులే యని వానికిఁ దోఁపఁజేయ వలయును. శ్రీరామచంద్రమూర్తి యిట్టులేకదా వర్తించెన.

దేవతలు పశుపక్ష్యాదులతో కర్మకాశాస్త్రప్రకారి మాంతరసంభోగ ముచే సంతానము గలిగించి రని యెంచరాదు. తమసంకల్పబలముచేఁ దామే యాయాజాతిస్త్రీలయందు నాయాయాకారములు ధరించి జన్మించి రని యెఱుఁగ నలయుగ.

కొంతకాలము పూర్వము స్త్రీ స్పర్శసుఖభోగములేకయే సంతానము సృష్టి - స్పర్శ - సంకల్పములచేఁ గలుగుచుండెఁ గని విష్ణుపురాణములు గలదు. రామాయణానుండి బ్రహ్మాస్త్రమే డల్లిన యడేకదా. ఒకానొకచంతువు పోతు పంతి పస్పర్శము చాలుచుకొని యాచోటనే స్త్రీ గర్భము ధరించుచున్నది. "తత్ర ప్రభృతి మైథునేయము ప్రజా మైథునసంభవా । సంకల్పా స్పర్శనాత్ స్మర్యాత్పూర్వే షా మితి శ్రుతి" బ్రహ్మ - పు ౧౧౫-౨౮.

తా త్ప ర్య ము

ఋక్షస్త్రీలకు - కిన్నరస్త్రీలకు - పన్నగస్త్రీలకు - గరుడస్త్రీలకు - దేవతాస్త్రీలకు - దివ్యస్త్రీలకు - అప్సరస్త్రీలకు - కింపురుషస్త్రీలకు - నాగస్త్రీలకు - సిద్ధస్త్రీలకు-విద్యాధరస్త్రీలకు-మునికాంతలకు-యక్షస్త్రీలకు-దేవగణకుమారులఁ గలుగఁజేయఁగా వాఁడు భూమియందుఁ బ్రబలి తోలు-కొమ్ము-గోళ్లు-గోఱలు నాయుధములుగఁ గొని నానాశస్త్రాస్త్రప్రయోగములు వీఱులు తెలిసిన వాఁడై ప్రబలి

ఉ॥ కొండలు పిండిగొట్ట, స్రవ♦కోలలఁ దొండఁగ నొక్కి పెట్ట, మా ర్తండుని బ్రుంగఁ, బట్టఁగని ♦ తోయము గట్ట నభోవిహంగముల్, సము ద్దండ సమృద్ధి గల్పఁ, గడ♦తాడనమాత్ర యుర్వీ గురుల్, చం చండపరాక్రముల్ గలిసి ♦ యష్టశతల మెట్లను నిండి యయ్యెడిన్. ౫౮౫

ద్రుమ = వృక్షములయొక్క, చండకర = ప్రేలగోడ మీఱివేయఁగ, మార్తండునిన్ = సూర్యుని, మృగయా వడసెవానికొంపకు మార్తండుఁడు అపత్యార్థకసంధితాం ము. పుర-మార్తాండసదము = ఎగించిన బ్రహ్మాండమును బ్రతికించువాఁడు, సభ + అనగలు = ఆకాశమును - భూమిని, సముద్దండ = మిక్కిలి గర్వముతోఁ, కల్పన = కల్పించుటయఁగా, పదతాడనమాత్రన = కాలి దెబ్బచేతనే, చండ = తీక్ష్ణమైన.

తా త్ప ర్య ము.

ఇట్లు జనించిన వానరాదులు కొండలనైనను బిండిగొట్టులకును, జెట్లగుంపు లను నొక్కసారిగఁ జెండివైచుటకును సూర్యునినైనను మ్రింగుటకును భూమి నొక చేత నాకాశము నొకచేఁ బట్టుకొని తాలముకొట్టుటకును సముద్రమును బల

ముచేఁ గలుపుటకును గాలిదెబ్బచేతనే నేలకూలిపోవునట్లు చేయుటకును బలపరాక్రమములు గలవారు జన్మించి భూమియందంతయు నాక్రమించియుండిరి.

కం॥ పట్టుదురు మేఘముల నే, గొట్టుదు రటవీప్రమత్తకుంజరతతుల్
దట్టుదురు నేలఁ బడ దివి, ముట్టగసహగముల నాదమున నాకీశుల్. ౪౧౬

మేఘములనేఁ = ఆవిరిరూపముగ నుండు మేఘములనైన, అటవీ = అడవిలోని మదించిన యేనుఁగుల సమూహములను; దివి ముట్టిన విహగముల నేలఁబడఁ దట్టుదురు. అని యన్వయము - విహగములు = పక్షులు, నాదమున = కంఠధ్వనిచేత, ఆకీశుల్ = ఆక్రోశతులు, నాకి + ఈశుల్ = దేవతాశ్రేష్ఠులు.

తాత్పర్యము.

ఆవానరులు గాలివలెనుండి చేఁ చిక్కని మేఘములనైన పట్టుకొందురు. అడవియందు మిగుల మదించి తిరుగు నేనుఁగులనైనఁ గొట్టుదురు. ఆకాశమునఁ బరుపు పాఱుచున్న పక్షులనైన నేలఁబడఁ గొట్టుదురు. ఆకీశులు నాకీశులగుటచే నిట్లు చేయఁ గలిగిరి.

ఉత్సాహము॥ కామరూపధారులుం బ్రకాశమానతేజులుల్
ధీమతుల్ ప్రధాయుతుల్ సుధీరతావిరాజితుల్
భీమవేగభూరిశౌర్యవిక్రమేడ్యయూథపుల్
భూమిశతసహస్రశతము ఫుట్టి క్రాలు చుండఁగన్. ౪౧౭

సకలవానరసంఖ్యయుఁ జెప్పుట యసాధ్యము కావున వారిలోని మేటుల సంఖ్యను జెప్పుచున్నాఁడు. ప్రధాయుతుల్ = ప్రఖ్యాతితోఁ గూడినవారు. ధీమతుల్ = బుద్ధిచేఁ బూజింపఁబడువారు - 'మతౌ సంమిత పూజితౌ' నానా - ర. సుధీరతా = మంచి ధైర్యముచే, విరాజితుల్ = ప్రకాశించువారు. భీమయూథపుల్ = భయంకరమైన వేగముతోను, అధికమైన బలపరాక్రమములతోను సంపూర్ణులగు వానరసేనానాయకులు. శతసహస్రశతము = నూఱులక్షలు. ఉత్సాహమునకు నేమి సూర్యగణములు నొకగురువు. ఐదవగణము మొదటియక్షరము యతి.

తాత్పర్యము.

కోరినరూపముల ధరింపఁగలవారును, దేజముచేఁ బ్రకాశించువారును, బుద్ధిచేఁ బూజింపఁబడువారును, కీర్తిమంతులును, మంచిధైర్యవంతులును, భయంకరవేగము గొప్పశౌర్యము పరాక్రమము వీనిచేఁ బొగడ్తగల యూథనాయకులును లక్షలకొలఁది భూమిపైఁ బుట్టి ప్రకాశించుచుండిరి.

మ౹౹ అట్టిమగ్గటయూథపాళులయందు మిక్కిలిమేలు లై
దిట్ట లై రవిపుత్రుఁ డాదిగఁ ♦ దేజరిల్లిరి యూథనా
థోట్టు లీప్లవగేంద్రులుఁ జని♦యింపఁ జేసిరి ధీరతా
ఘట్టభద్రుల శౌర్యరుద్రుల ♦ స్వామికార్యవినిద్రులన్. ౪౮౯

ప్రధానులయందును బ్రధానులఁ బేరుకొనఁగచున్నాఁడు.-మగ్గట యూథప + ఆళులఁ = వానర సమూహమును రక్షించువారి గుంపులో, యూథము=సేనా సమూహము- దానిని రక్షించువాఁడు యూథపుఁడు, దిట్టలై = ధైర్యవంతులై, రవిపుత్రుఁడాదిగ = సుగ్రీవుఁడు మున్నగువారు-ఇక్కడఁ బెద్దవాఁడైన వాలినిఁ జెప్పక సుగ్రీవునిఁ జెప్పుట యతఁడు రామకార్యసహాయుఁడగుటచేతనే. యూథనాథ + ఈట్టులు = యూథపులకుఁ బ్రభువులఁ, ధీరతా . భద్రులఁ = ధైర్యముచే గొప్పవారలను, శౌర్యరుద్రులఁ = పరాక్రమమున రుద్రులనలె భయంకరులును, వినిద్రులు = జాగ్రత్తకలవారు. మత్తకోకిలము- ర-స-జ-జ-భ-ర-వ-గణములు. ౧౧ న యింట యతి.

తా త్ప ర్య ము.

అట్టివానరయూథపతుల గుంపులయందు మిక్కిలి గొప్పవాఁడై శూరుఁడైన సుగ్రీవుఁడు మొదలగువారు యూథనాథులై విలసిల్లిరి ఈ వానరులును ధైర్యవంతులు శౌర్యవంతులు స్వామికార్యధురీణులగువారిని బుట్టించిరి.

క౹౹ కొందఱు ఋష్యగ్రశైలములు, గొందఱు నానావిధాద్రి ♦ కూటచయములుఁ
గొందఱు కాంతారంబులు,మందిరములుగాఁ గ్రహించి♦మలయుచునుండన్. ౪౮౮

వా రుండుస్థలమును జెప్పుచున్నాఁడు.

ఋష్యత్ + శైలములఁ = ఋష్యవంతమను పర్వతములను, నానా. చయములుఁ = అనేకములైన పర్వతశిఖరసమూహములును, కాంతార ములుఁ = అడవులును, మందిరములు = గృహములు- ఉండుస్థలములు, మలయుచుఁ = తిరుగుచుఁ.

తా త్ప ర్య ము.

ఇట్లు పుట్టిన వానరులలోఁ గొందఱు ఋష్యవంతమును కొందఱు నానావిధ ములైన కొండశిఖరములను కొందఱు అడవులను నునికిపట్టులుగాఁ గొని సంచ రించుచుండిరి.

ఉ౹౹ వానరకోటినెల్లఁ బరి♦పాలన సేయుచు గోత్రపక్షి
భ్యానుఁడు సార్వభౌముఁ డయి ♦ సూర్యజుఁడుఁ యువరాజుగా, హనూ

మాసుఁడు నీలుఁడుఁ నలుఁడు ♦ మంత్రులుగా, సముదారిభీకరుం
డైనుతిఁ గాంచె, గీశులు నయంబునఁ గొల్చిరి వారి నన్యులన్. ౪౯౦

ఇఁక వానరులలో రాజ యువరాజ మంత్రులఁ బేర్కొనుచున్నాఁడు.

గోత్ర సూనుఁడు - గోత్ర = పర్వతములయొక్క - వ్యు. భూమిని రక్షించునది కావున గోత్రము, పక్ష = తెక్కలను, భిత్ = ఛేదించినవాఁడగు నింద్రునియొక్క, సూనుఁడు = కుమారుఁడు- వాలి, సార్వభౌముఁడు = వానరచక్రవర్తి, యువరాజు = పట్టాభిషిక్తుఁడైన పెద్దరాజుకింది వ్యవహారముల నిర్వహించు చిన్నరాజు- సుగ్రీవుఁడు, నల నీల హనుమంతులు మాస్రమిటఁ బేర్కొనఁబడిరి. వీరుగాక మఱియుఁ గొందఱు గలరు. సముద + అరి + భీకరుండైన = సుదముతోఁ గూడిన శత్రువులగు దుందుభి రావణాదులకు భయంకరుఁడైన, వారిని = రాజ యువరాజ మంత్రులన, అన్యుల్ = ఇతర లూథనాథులన, కీశులు = వానరుల-, పాలన శబ్దము చరిత్రాదులలోఁ జేరుటచే మిశ్రకలోపము. వ్యాక. హనూమాన్ఁడు - సు-వ్యా-తద్ధము. ౮౫ సూ.

ఒకానొకచో మహోత్సవంబునందు మత్తుప్రకారమున కానాదేశంబు విభాషనగు - హనుమంతుఁడు - హనుమాన్ఁడు, భగవంతుఁడు - భగవాన్ఁడు.

తాత్పర్యము.

ఈ వానర సమూహమునెల్ల రక్షించుచు నింద్రపుత్రుఁడైన వాలి రాజుగానుండి సుగ్రీవుఁడు యువరాజుగా,హనుమంతుఁడు-నీలుఁడు-నలుఁడు-మంత్రులుగా శత్రుభయంకరుఁడై ప్రసిద్ధిగాంచెను వానరులందఱు వారినిగొందఱు, కొందఱు మఱికొందఱను సేవించుచుండిరి

ఆ॥ వైనతేయబలులు ♦ ప్రథనవిశారదుల్, వివిధదేహచిహ్న ♦ వేషధరులు
వ్యాఘ్రసింహభుజగ ♦ భయదులై నిండిరి, గానలందు విరివి ♦ కోసలందు. ౪౯౧

వైనతేయబలులు = గరుడుని బలముగలవారు, ప్రథన = యుద్ధమునందు, విశారదుల్ = పండితులు - సమర్థులు, వివిధ ధరులు = అనేకవిధములగు దేహములు - చిహ్నములు - వేషములు ధరించినవారు, బిరుదులు = చిహ్నములు - వేషములు శరీరాసాధారణధర్మములు, విరివి = విశాలమైన.

తాత్పర్యము.

గరుత్మంతునివంటి వేగముగలవారును, యుద్ధమునందు నిపుణులును, నానావిధదేవతల నానావిధ చిహ్నములు వేషములు ధరించినవారును నగు నానరాదులు పులులకు సింహములకు సర్పములకుఁగూడ భయము గలిగించువారై యడవులందును విశాలమైన కోసలందును నిండియుండిరి.

మనోహారిణి॥ జలధరబృందా,చలకూటనిభుల్,బలమదవంతుల్,ప్లవగప్రముఖుల్
వెలసిరి సీతా,విభుసాహ్యముకై, బలకొని చక్రు,ర్భయదాకృతులన్.
౪౯-౨

జలధరి = మేఘములయొక్క, బృంద= సమూహములతోను, అచల = పర్వతములయొక్క, కూట = సమూహములతోను లేక శిఖరములతోను, నిభులు = సమానులు, ప్లవగ = వానరులలో, ప్రముఖుల్ = ముఖ్యులగువారు, చక్రుః + భయద + ఆకృతులక్ = చూపులకు భయముకలిగించు నాకారములతో; బలకొని = అతిశయించి, బలము + కొన = బలకొన, సాహ్యముకై = సాయపడుటకై.

ఆక్షేపము.

పూర్వము వానరస్పష్టి చెప్పినపుడు నరవాహనునకు గంధమాదనుడు - అప్పటికి సుషేణుడు పరిస్యనకు రాలేదని రామ వ హ్యమున జెప్పబడి నది రామాయణపు శ్లోకాలుకూడ నిప్పుడు నానరము,'ధర్మనిష్ఠుడు ధర్మచిత్తుడు వీర్యవంతుని సుషేణుండనియు'(౬-౫౯-౫) ౬-౪౨ నప లో 'వైవస్వతాత్మభవులు గజగవాక్షగవయులును గంధమాదనుండు శరభుండు' నినియు యుద్ధకాండమున జెప్పబడెను. ఇవి పరస్పరవిరుద్ధములు.

సమాధానము.

"నీ మహనీయకార్యమున నేరము డబ్బులోకండును జీర్ణ" అని బ్రహ్మచేత నరముపొందిన వాల్మీకి చెప్పినదానియందు గిల్లి యుండఁజాలదు. కావున వాల్మీకి యిచ్చటఁ జెప్పినదే సరి. శాస్త్రాలుఁడు చెప్పినది వాల్మీకి చెప్పినదికాదా యంమనేని-కాదు, శాస్త్రాలుఁడు చెప్పినదానిని వాల్మీకి చెప్పెనుగాని యది వా ల్మీకి స్వవాక్యముగాదు. శాస్త్రాలుఁ డొకటి చెప్పియుండ నవరించి వాల్మీకి చెప్పియుండెనని వాల్మీకియసత్యము స్రసినవాఁడే యైయుండును. శాస్త్రాలుఁడు చెప్పినదానిని చెప్పినట్లు జెప్పుట యసత్యము వ్రాయుటకాదా. శాస్త్రాలుఁడు కల్ల చెప్పెనా యనఁ దెలిసి చెప్పినవాఁడు కాఁడు. వాఁడు వేగులవాఁడు. వాఁడు బుద్ధిచే నూహించి చెప్పెనో యెవఁడైన ననుకొనుచుండిన విని చెప్పెనో. వాని యూహయో విన్నదియో యబద్ధమై యుండవచ్చును. వాఁడు సత్యమే విని యుండినను వాఁడు రావణునితోఁ జెప్పినప్పుడు వానరులచేఁ జావు దెబ్బలు తిని కొఱయూపిరితో నున్నట్లుండెను. ఇట్టి మతిభ్రమణదశయం దేమిచెప్పెనో. వానిస్థితి యుద్ధ-౬౨ మొదలు ౬౩౫ వఱకుఁ దెలుపఁబడినది. ఇట్టి తబ్బిబ్బుల దశయందుండు వేగులవానిమాట సత్యముగా నెట్లు గ్రహింపవచ్చును ? హను మంతుఁడు ధాన్యమాలినిని మండోదరి యని భ్రమించి వానరులతో సీత కడ్డ

పడినది మండోదరి యని చెప్పలేదా? అట్లే యిది. జరిగినది జరిగినట్లు చెప్పుటే వాల్మీకి తనకుఁ గృత్యముగా నుంచుకొనెను గాని పాత్రములలోపముల సవరింప వలయు ననియాయన తలంపుగాదు. అట్లు తలంపేయుండిన రామచంద్రమూర్తి యందు లోపము లని మనకుఁ గానవచ్చునవికూడ నాక్షేపములకు నెడము లేకుండ సవరించియుండును. వాలిని నెదుట నిలఁబడి చంపెనని వ్రాసియుండినను ఖరాసురయుద్ధంబున వెనకఁజెట్టిన విషయమున, సుమంత్రు ననత్యమాడఁ బ్రేరించినవిషయమును వ్రాయకుండినను నాక్షేపించువా రెవరు? అసత్యభీతియే యీయనను బాధించినది.

ఆక్షేపము.

ఋశ్యశృంగుఁడు పుత్రకామేష్టి నారంభించునపుడు దేవతలు యజ్ఞసభయందుఁ జేరి యాలోచించిరనియు, పిమ్మట భగవంతుఁడు దశరథపుత్రుఁడుగాఁ దలఁచెననియు, విడిప బ్రహ్మాయనతరింపఁగల విష్ణువునకు సాహాయ్యార్థమై వానరుల సృష్టిచేయుఁడని దేవతల కుత్తరువు చేసినట్లు నిటనున్నదికదా. ఇది కొన్ని సందర్భములలో విరోధించుచున్నది. ఎట్లన.—రావణదిగ్విజయకాలమున వాలి సుగ్రీవులున్నట్లు లేర్పడుచున్నది. రావణదిగ్విజయకాలమో కృతయుగమో త్రేతాదియో యని యేర్పడుచున్నది. కార్తవీర్యార్జునునిచే చెఱసాలనుండి విడివడఁగానే వాలిమీదికిఁ యుద్ధమునకుఁ బోయినట్లున్నది. కావున వాలి కార్తవీర్యార్జునులు సమకాలికులని యేర్పడుచున్నది. మయుఁడు మండోదరిని రావణున కిచ్చి వివాహముచేయుసమయమున "ఇరువురు కొడుకులు నాకు నమరసుందరియందుఁ గలరు మాయావియన | బరఁగెను జ్యేష్ఠుఁడు దుందుభి | వరబలుఁడు ద్వితీయుఁడగుచు నగ్గిలు జగతిన్." ఉత్త-౨౫౭ అని చెప్పెను. వీరిరువురు వాలితో యుద్ధముచేసి చచ్చిరి. ఇటు మాచినను రావణదిగ్విజయకాలమున వాలి సుగ్రీవులున్నట్లు లేర్పడును. దుందుభిని వాలి చంపఁ బోయినపుడు సుగ్రీవుఁడుకూడఁ బోయినవాఁడే యగుట వాలి సుగ్రీవులు లేక కాలముపా రగుదురు. ఇట్టి వాలిసుగ్రీవులు రామచంద్రమూర్తితోడ సమవయస్కు లెట్లగుదురు? మైందద్వివిదులును చిరకాలమువారు. శుకుఁడు రావణుతోఁ జెప్పిన మాటలవలన వీరిమృత్యుప్రాప్తులనియు క్షీరసాగరమథనమునాటివారనియు దెలియనయ్యెడి. క్రథనుఁడు దేవాసురుల యుద్ధమునాఁటివాఁడని సారణుఁడు రావణుతోఁ జెప్పినవాక్యమువలన నేర్పడుచున్నది.

చూడు - యుద్ధ - ౫౭౪పద్యము. ఇట్టివారు పెక్కురుగలరు ఇట్టివారు రామసవయస్కులనుట సరిగాదు.

మొదటి సమాధానము.

బ్రహ్మ సామాన్యముగా దేవతల నందఱఁ జూచి వానరసృష్టి చేయుఁడని నియమించెను. అప్పు డేవతలు వానరసృష్టిచేసిరని యున్నది. "సరిగ జననమంది నెరసిరి" యని వానరోత్పత్తి సందర్భమున వాక్యము - బ్రహ్మ యాజ్ఞ యిచ్చిన తరువాతనే లోకములోని వానరులందఱు పుట్టరని యంతకుముందు లోకమున వానరులే లే రని యర్థము కాదు. రామకార్యమునకు వానరసాహ్యము విస్తారముగఁ గావలసియుండుననియు విస్తారముగ వానరసృష్టియే చేయుఁడనియు బ్రహ్మ యాజ్ఞగాని యంతకుముం దున్న వారు పనికిరా రని యాయన యభిప్రాయముకాదు. కావున జాంబవంతునివలె మఱికొందఱు కారణాంతరమున ముందే జనించియుండిరి అట్టివారు రామకార్యమున కుపయోగించువారును బేర్కొనఁబడిరి. వీ రీకార్యమున కుపయోగిందువారు గనుకనే వీరితండ్రులు మరల వానరుల సృజింపఁగైరి. ఇంతవఱకు వానరుల సృజింపనివా రిప్పుడు బ్రహ్మ వాక్యానుసారము సృజించిరి. కావున నీ సామాన్యవానరసృష్టియందు "సుతులఁ గలిగింపఁగపుఁడు దేవత" లని యున్నది గాని రుద్రావతారములోని వానరుల విషయమై లేదు. వానరులు పుట్టరని మాత్రము చెప్పఁబడెను. కావున సామాన్యవానరులే రామసహాయస్థులుగాని వాల్యాది పూర్వవానరులు గారు. వానరులందఱు రామసహాయస్థులని రామాయణమున లేదు.

రెండవ సమాధానము.

వాల్యాదులు రామసహాయస్థులే - వాలి కార్తవీర్యార్జునుని కాలమునాఁటి వాఁడు గాఁడు - రావణుఁడు కార్తవీర్యునిచేఁ బరిభవింపఁబడిన తరువాత నెంతో కాలమునకు వాలిచే జితుఁడయ్యెను. రావణార్జున యుద్ధమైనతోడనే వాలిరావణయుద్ధమని యాసందర్భమున లేదు. వాల్యర్జును లిరువురు రావణు నోడించి రనిన యగస్త్యవాక్య మా యిద్దఱు సమకాలికు లని స్థాపింపఁజాలదు. ఏలన రావణాసురుఁడు జయించినవారినందఱి నగస్త్యుఁడు చెప్పఁగా విని శ్రీరాముఁడు " లోకంబు శూరత్వశూన్యమై స్రుక్కె నయ్యో' రాజొండెఁ గాకున్న రాజమాత్రుండైనఁ గలుగఁడా యొక్కఁడా బలియు గెలువ, నక్కటా కృతియల్ హతవీర్యులైరికా నిర్జితులైరికా నిఖిలస్నేహులు" అని ఉత్త-౬౯౪. అని యడుగఁగా నప్పుడు రావణాసురుని గెలిచినవారికథలు చెప్ప దొడఁగెను గాని యివియన్నియు నొకటివెంట నొకటి యవ్యవధానముగ జరిగిన వని చెప్పలేదు రావణుఁడు గెలిచిన సురథుండు గాధి పురూరు వుండు గయుఁడు దుష్యంతుఁడు మరుత్తు అనరణ్యుఁడు - వీరందఱు నేకకాలము వారా? కృష్ణుఁడు కంసశిశుపాలదంతవక్త్రులను (కొందఱు దంతవక్త్రుఁడందురు) జయించె నన నివి యేకకాలమున జరిగె ననవచ్చునా? అదియునుగాక ఉత్తర

2౫౬-2౫౭ పద్యములఁ జదివినఁ గార్తవీర్య - వాలి చరిత్రలకు నడుమ నెంతో కాలము కడచిన ట్లర్థ మగును. కావున నగస్త్యవాక్యము కాలము నిశ్చ యింపదు. దుందుభి రావణుభార్యకు సోదరుఁడే కావున నించుమించు రావణ సవయస్కుఁడై యుండి రావణువలెనే వాఁడును వాలితో యుద్ధముచేసి యుండ వచ్చునుకాని యేదిముందో యేదివెనకో రెంటికి నడుమ నెంతకాలము జరి గెనో తెలియరాదు. ఆలోచింపఁగా దుందుభివధయే వెనక జరిగె నని తోఁచు చున్నది. రావణదిగ్విజయ మొకయేట జరిగినపని గాదు. ఒకసారి దేశ మంతయుఁ జుట్టివచ్చి యింటనున్నవాఁడును గాఁడు. శూరుఁ డనుపేరు విన వచ్చినతోటికంతయుఁ బరువెత్తుచుండెను. కావున సర్వహేతువులు అన్యథా సిద్ధము లగు సందేహహేతువులేకాని యన్యథాసిద్ధములయిన నిశ్చాయక హేతువులు గావు. మైందద్వివిదు లమృతము ద్రావినవా రనిన దేవతలంతటి బల వంతు లని తుద్యాభధలేనివా రని యర్థము - ఆఁకలిబాధ విశేషములేనివారిని అమృతముద్రావినారని యనుట వాడుకయందును గలదుగదా. అట్లు గాకున్న నమృతము ద్రావినవారికి మరణము లేదుగదా. ద్వివిదుఁడు బలరాముచే నెట్లు చచ్చెను ? ఇట్లే దేవాసురకాలమునాఁటివారనుటయు నంతటిగొప్పవారని యర్థముకలది. మఱి సారణశార్దూలవాక్యము లంతగాఁ బ్రమాణములు కావు.

మూఁడవ సమాధానము.

రావణోపద్రవమును గూర్చి బ్రహ్మ పూర్వమే యాలోచించి దేవతలతో క్షీరాంభోధికిఁ బోయి భగవంతునిఁ బ్రార్థింపఁగ నాయన తాను జేయఁదలఁచిన కార్యమును బ్రహ్మతోఁ జెప్పెను. అప్పుడు బ్రహ్మ దేవతలను వానరసృష్టి సేయుఁ డని యాజ్ఞాపింపఁగా నావిషయ మిట సందర్భానుసారముగఁ గవి వ్రాసెను గాని యంతమాత్రముచేతనే వానరసృష్టి యప్పటిదే యని యంతకుఁ బూర్వము లేదని చెప్పరాదు. దీనికే రామాయణచంపువునందు భోజరాజును వ్రాసి యున్నాఁడు. కాఁబట్టియే సనత్కుమారుని కీవిషయము పూర్వమే తెలిసినది. దానినే సుమంత్రుఁడు వినుచుండఁ దెలిపెను. దానిచేతనే విష్ణువు సంకేతముచేసి కొన్నట్లు దేవతలందఱుఁ గూడియున్నచోటునకు వచ్చుట. బ్రహ్మ యజ్ఞస్థలమున విష్ణువును బ్రార్థించినది దేవావధ్యుఁ డగు రావణు వధింప భగవంతుఁడు మను ష్యుఁడుగా నవతరింపవలయునని దాని కిది సమయ మని. ఈసందర్భమునఁ బద ముల కర్థ మేతదనుగుణముగఁ జేసికొనవలయును.

రామావతారవిషయము యజ్ఞసమయమందే మొదట వెలువడలేదు. వసిష్ఠ విశ్వామిత్ర నారద భరద్వాజ శరభంగ సుతీక్ష్ణాగస్త్య నిశాకర గౌతమ సనత్కుమారా ద్యనేకులకు మున్నే తెలియును. భగవంతుఁడు ముందుగాఁ దన యభిప్రాయము దెలుపకున్న వీరె ల్లఱుఁగుదురు; ఇది విష్ణువే యింద్రునితో గూఢ

ముగ ఉత్త. ౬౦౯ వ పద్యంబున సూచించెను. అదియునుగాక హనుమంతునకు బ్రహ్మ వరమిచ్చుపట్టున ఉత్తర. ౧౧౮౮ వ పద్యంబున దేవతల కీ విషయము దెలిపినట్లు చెప్పఁబడినది. కావున యజ్ఞకాలమునకు ముందే బ్రహ్మ యీవిషయము ముఖ్యదేవతలకుఁ దెలిపె ననియుఁ బిల్లగదేవతలకు యజ్ఞకాలమునఁ దెలిపె ననియుఁ దెలియనగు.

నాల్గవ సమాధానము.

దేవతలందఱు గుమిగూడినది యజ్ఞస్థలమునఁ గాదు. బ్రహ్మలోకమునందే. అచ్చట నందఱు నాలోచించుకొని వానరులను సృష్టిచేసిరి. ఈ చిరకాలపు సంగతిని విష్ణుమూర్తియవతారమున కుపోద్ఘాతముగాఁ గవి గూర్చెను. రామచంద్రమూర్తి యెవఁడైనది లోకమునకుఁ దెలుపుటే యీ యుపోద్ఘాతము నుద్దేశము. దేవత లిచ్చటనుండి భూలోకమునకు యజ్ఞార్థమై వచ్చునప్పటికి దేవమానప్రకారము కాలము కొంచెమైనను మనుష్యమానానుసారముగ కాల మెక్కువయైనది. కావున వాల్మీకులు పూర్వకాలీనులు. ఇందు మూఁడు సమాధానములు వాల్మీకులు రామపూర్వకాలీను లని నిర్ధారణచేయును. ఒక్కటి సవయస్కులని నిర్ధారణచేయును. వారి వారి రుచ్యనుసారము గ్రహింపవచ్చును.

తా త్ప ర్య ము.

మేఘసమూహములవలె బలసినవారై కొండశిఖరములవలె నున్నతదేహములు గలవారై బలగర్వములుగలవారై వానరశ్రేష్ఠులు శ్రీరామునకు సాహాయ్యము చేయుటకుఁగాను చూచుటకు భయంకరమైన యాకారములతో వెలసిరి.

౧౮ సర్గము. శ్రీకౌసల్యాదేవి గర్భము ధరించుట

చం॥ క్రతుపరిపూర్తి దేవతలు గైకొని పోవ హవిష్యభాగముల్
క్షితిపతి దీక్ష వీడి పురిఁ జేరి ప్రియోత్తసతీసమేతుఁడై
హితత సమాగతాఖిలన రేశ్వరులం బరివారయుక్తుల
వితతదుకూలహేమమణిబృందములం బరితుష్టచిత్తులన్. ౪౯-3

'రాసులు ధనధాన్యంబులు' అను ౩౪౧ వ పద్యము మొదలింతదాఁక భగవదవతారమునకు హేతువులు చెప్పఁబడెను. ఇఁక భగవదవతారమే చెప్పఁబడుచున్నది. క్రతుపరిపూర్తి యను పద్యము మొదలు అందఱు నిట్లు పుచ్చియనపద్యము కడదాఁక ముందు చెప్పిన యర్థమునే యనువదించుచున్నాఁడు.

క్రతుపరిపూర్తి=యజ్ఞము సమాప్తియయినపుడు, ప్రియా...సమేతుఁడై = ఇష్టురాండ్రగు తన భార్యలతోఁ గూడినవాఁడై; హితత = మేలుచేయు తలంపుతో; సమాగత=వచ్చిన; వితత = అధికమగు; దుకూల = పట్టువస్త్ర

ములయొక్కయు; హేమమణి = ఒంగారురత్నములయొక్కయు, బృందములన్ = సమూహములచేత.

తాత్పర్యము.

యజ్ఞము సాంతమై దేవతలు వారివారిహవిర్భాగములు తీసికొనిపోయిన తరువాత రాజు దీక్షవిడిచి ప్రియభార్యలతో నయోధ్యచేరి యజ్ఞమునకై వచ్చిన రాజులందఱకు వారివారిపరివారములను వస్త్రాభరణములు కానుక లిచ్చి సంతుష్టి పఱిచెను.

ఆ॥ చలుప మౌనినాథు♦ సెల వంది వారెల్ల, నేగ ఋశ్యశృంగ♦ఋషినరుండు
వీడుకోలుగాంచి♦ విచ్చేసె దసదార,మామఁ దోడుకొని స♦మంజసముగ. ౪-౪

మౌనినాథు = ఋశ్యశృంగునియొక్క, వీడుకోలు = సెలవు. సమంజసముగన్ = బాగుగ.

తాత్పర్యము.

వారందఱు వసిష్ఠు ననుమతి తీసికొని వెడలిపోయిరి. ఋశ్యశృంగుఁడును తన భార్యతోడను మామగారితోడను దశరథునిచే వీడుకొలుపఁబడి వెడలిపోయెను.

ఉ॥ అందఱు నిట్లు వచ్చి హృద♦యంబున వేడ్క ద్రొలంక నెన్నఁ డే
గందునొ కన్నులారఁ గసి♦గందుల నంచును వేచి లోన మీ
న్నొందినకోరికన్ మదని ♦ నువ్విళులూరుచు నుండె భూపసం
క్రందనుఁ, డంతఁ గోసలధ♦రాపతిపుత్రిక సంతకంతకున్. ౪-౫

ఏను గసిగందుల నెన్నఁడు కన్నులారఁ గందునో యని యన్వయము. కసి గందులన్ = చిన్నికుమారులను, మిన్న + ఒందిన = ఆకాశమున, ముట్టిన = అతిశయించిన; భూపసంక్రందనుఁడు = రాజేంద్రుఁడు, దశరథుఁడు, ఉవ్విళులూరుచున్ = మిక్కిలి యాశపడుచు, కోసలధరాధిపతిపుత్రికిన్ = కౌసల్యకు.

తాత్పర్యము.

ఈ ప్రకారి మందఱును బంసి సంతోషముతో నెప్పుడు చిన్నికుమారులను గన్నులారఁ గందునో యని యువ్విళ్లూరుచుఁ గోరిక లాకాశము ముట్టుచుండ దశరథుఁడు తనలో నుబ్బి పోవుచుండెను. కౌసల్యాదేవికి గర్భము పెరుఁగు చుండెను.

కం॥ *వటపత్రసన్నిభం బగు, కుటిలాలకయుదరసీమ ♦ గురు వయి యిపుడున్
వటపత్రనిభమ యయ్యెను, వటపత్రశయానఁ డుంట ♦ వారని ప్రీతిన్. ౪-౬

ఇఁక గర్భవర్ణనము - వటపత్రసన్నిభము = మట్టియాకుతో సమానమైన; కుటిల + అలక = వంకరలైన ముంగురులుగల కౌసల్యయొక్క; ఉదరసీమ =

కడుపు అను ప్రదేశము; గురువు = పెద్దది; ఇపుడుఁ = పరిపూర్ణగర్భకాల మందును; వారని ప్రీతిఁ=అధికమగు ప్రేమతో, వటపత్రశయానుఁడు = మట్టి యాకునందుఁ బవ్వళించువాఁడు- నారాయణుఁడు - విష్ణుమూర్తి; ప్రలయకాల మున క్షీరాబ్ధియందు దానొంటిగ మట్టియాకుపై శయనించియుండునని పురాణ గాథ. ఉంటఁ-ఉండుటచేత; వటపత్రనిభము + అ = మట్టియాకుతో సమానము గానే - గర్భములేనప్పుఁడు ఉత్తమస్త్రీల యుదరము పలచగా మట్టియాకునలె నుం డును. గర్భము పూర్ణమయినపుడును గడుపుముందఱకు వచ్చినను గౌసల్య కడుపు మట్టియాకునలెనుండెననుట విరోధము. పరిహార మేమన మట్టియాకునఁ బవ్వ ళించు భగవంతుఁడు కౌసల్యగర్భమున నుండుటచేత నామె గర్భము మట్టి యాకువంటిదే యయ్యెను కావున విరోధాభాసాలంకారము. ఒక్కరీతిగా నర్థములకుఁ బరస్పరవిరోధ మున్నట్లు కనంబడి మఱియొక్కరీతిగా విరోధపరి హారమును నయ్యెనేని విరోధాభాసాలంకారము.

తా త్ప ర్య ము .

గర్భము రాకముందు కౌసల్యయుదరము పలుచనగా మట్టియాకునలె నుం డెను. ఇప్పుడు గర్భమున వటపత్రశాయి యగు విష్ణువుండుటచే బలిసియు మట్టి యాకువలె నున్నది.

ఆ॥ *పాలవెల్లిలోనఁ బండి లోకంబులఁ, బాలనంబుసేయు బాలకునకుఁ
బాలొసంగునట్టి భాగ్యమబ్బెనటంచు, నోలిఁబ్బె సతిపయోధరములు. ౪౯

పాలవెల్లిలోఁ = పాలసముద్రమునందు, పండి = పండుకొని, అబ్బెఁ = కలిగెను, పయోధరములు = పాలిండ్లు, ఓలిఁ = దినక్రమమున. హేతూత్ప్రేక్షాలంకారము. గర్భసమయమున స్వాభావికముగనుబ్బినస్తనములకు భగ వంతునకు పాలొసంగునట్టి భాగ్య మబ్బె నని కారణము చెప్పఁబడెను. ఇందు త్ప్రేక్షావ్యంజకశబ్దము లేమిచేత గమ్యము. బాలకుని విశేషణముచేఁ బరిక రాలంకార మేర్పడును. విశేషణము సాభిప్రాయమైనచోఁ బరికరాలంకారము. ఇందుఁ బరికర ముత్ప్రేక్షకు సహాయము కావున సంకరము.

తా త్ప ర్య ము .

పాలసముద్రమునందుఁ బండుకొని లోకములనెల్ల రక్షించుపరమాత్మునకుఁ బాలిచ్చుభాగ్యము మాకుఁ గలిగెను. ఏమి మాయదృష్టము! అని సంతోషముచే నబ్బినవా యేమి యన్నట్లు కౌసల్యాదేవి స్తనము లుబ్బెను.

క॥ *బంధం బెక్కడ నెఱుఁగని, బంధురగుణయశుఁడు బుధుల బాధల మాన్పన్
సింధురగమనోదరని,ర్బంధంబున నండె భక్త బాంధవుఁ డగుటన్. ౪౯

బంధము = కర్మబంధము - సంసారపుఁజిక్కు; బంధురగుణయశుఁడు = అధికములై మనోహరములైన గుణములును గీర్తియును గలవాఁడు. భక్తబాంధవుఁడగుటఁ; బుధుల = దేవతల; సింధురగమనా = ఏనుఁగు నడకవంటి నడక గల కౌసల్యయొక్క; ఉదరనిర్బంధమునఁ = గర్భ మను నిఱుకైన ప్రదేశమందు.

కర్మబంధమువలన గర్భప్రవేశము - సంసారబాధ లేకున్నను దనకు భక్తులైన దేవతలనిమిత్తమై భక్తులకు బంధువుగావున తన యిచ్ఛకొలఁది తానే గర్భ మను నల్పప్రదేశమునఁ జిక్కువడియుండెను. అంతటి స్వతంత్రుఁడు భక్తుల నిమిత్తమై పరతంత్రునివలె నగుట యీయన స్వాతంత్ర్యమును వాత్సల్యాతిశయమును బోధించును.

తాత్పర్యము.

అపరిమేయుఁడగుటచే నే బంధములేనివాఁడు భక్తబాంధవుఁడగుటచే భక్తులై శరణుచొచ్చిన దేవతలబాధలఁ బాపి రక్షించుకొఱకు నొకస్త్రీమాత్రమైన కౌసల్యాదేవి యుదరమను చెఱసాలయం దుండెను.

శ్రీభగవదవతారఘట్టము

కం॥ క్రతువు పరిపూర్తి యగుడున్, ఋతుషట్కం బరుగఁ బదియు♦రెండవనెలలో
క్షితిఁ జైత్రశుద్ధనవమి న,దితితారను రవియు నడిమి♦దివిని వెలుంగన్. ౪౯

కం॥ వరకర్కటలగ్నంబున, సురగురుఁ డుదయించుచుండ ♦ సోమునితోడన్
దరణిముఖగ్రహపంచక, మరుదుగ స్వోచ్చస్థలంబు♦లందు వెలుంగన్. ౫౦

కం॥ కౌసల్య జగత్పతి శ్రీ, వాసునియర్ధాంశమూర్తి ♦ వరశుభచిహ్నా
భాసురరఘుకులవర్ధను, వాసిఁ గనెఁ సర్వలోక♦వందితు రామున్. ౫౧

ఈ మూఁడుపద్యములందును రామావతారమును దత్కాల గ్రహసంపత్తియును దత్ఫలంబును జెప్పఁబడును.

క్రతువుపరిపూర్తి వైశాఖాదియం దయి యుండును. ఆపైన ఋతుషట్కంబు= ఆఱుఋతువులు- వసంతము మొదలు శిశిరము కడవఱకు, వైశాఖమునకుఁ బండ్రెండవమాసము చైత్రము. చైత్రశుద్ధనవమిఁ = చిత్రానక్షత్రముతోఁ గూడిన పున్నమ చైత్రము. అట్టిచైత్రమగు పున్నమనుగల మాసము చైత్రమాసము. చైత్రమాసమునఁ బునర్వసువు శుక్లపక్షమునఁ గావున నిట శుక్లపక్షము. శుద్ధ = శుక్లపక్షములోని; నవమిఁ = నవమి యను తిథియందు; అదితితారను = పునర్వసువు నక్షత్రమున- ఈ నక్షత్రమునకు దేవత యదితి కావున నామెపేరితోఁ జెప్పఁబడెను. "పునర్వసూ నక్షత్ర మదితి ర్దేవతా" యని

శ్రుతియందుఁ బ్రమాణము. రవియుఁ = సూర్యుఁడును; నడిమిదివిని = ఆకాశమునడుమ; వెలుంగఁ = ప్రకాశింపఁగా- అభిజిత్తని భావము.

వర = శ్రేష్ఠమగు, కర్కట = కర్కట మను పేరుగల, లగ్నంబునఁ = రాశియుదయించుకాలమున, 'రాశీనా'ముదయో లగ్నమ్మని యమరము. రామాయణమున లగ్నశబ్ద మీయొకశ్లోకమందే గలదినియు నిదిప్రక్షిప్తమనియు నొకఁడు వ్రాసెను. లగ్నశబ్ద మీయొకశ్లోకమందే కాదు. అయోధ్యాకాండము ౧౫ సర్గమందు 3 వశ్లోకమున 'లగ్నే కర్కటకే ప్రాప్తే జన్మ రామస్యచ స్థితే' యని కలదు. అది ప్రక్షిప్త మన సాధ్యపడదు. సోమునితోడఁ = చంద్రునితోడ, సురగురుఁడు = బృహస్పతి, తరణిముఖ = సూర్యుఁడు లోనగు, గ్రహపంచకము = అయిదు గ్రహములు, అంగారక, సూర్య, గురు, శని, శుక్రులు. స్వోచ్చ స్థలంబులందుఁ = తమతమ యుచ్చస్థానంబులందు, సూర్యునికి మేష రాశి, గురువునకు కర్కాటకము, శనికి తుల, శుక్రునికి మీనరాశి, అంగారకునికి మకరరాశి ఉచ్చస్థానములు. "శ్లో. అజ వృషభ మృగాంగినా కులీరా ఋషవణిజౌచ దివాకరాదితుంగా" యని వరాహమిహిరాచార్యుఁడు. సూర్య, చంద్ర, అంగారక, బుధ, గురు, శుక్ర శనులకు వరుసగా మేషము, వృషభము, మకరము, కన్య, కర్కటము, మీనము, తుల ఉచ్చస్థానము లని భావము - గురుఁ డుదయించుచుండఁ – అను పదమును బట్టియు, పునర్వసుపు కర్కటరాశి యందుండుటఁ బట్టియు, కర్కటరాశినుండుఁ జంద్రుఁ డున్న ట్లేర్పడుచున్నది. కాఁగా గురుఁడు కర్కటరాశిలోఁ జంద్రునితోడఁ జేరియుండుటను ఉచ్చము, నైత్రమున సూర్యుఁడు మేషరాశిలోఁ బ్రవేశించెను గాన నుచ్చము. బుధుఁ డెప్పటికి సూర్యునిసమీపమందే యుండునుగావున నుచ్చమునందున్నవాఁడు కాఁడు - 'బుధప్రకాశో జగదప్రకాశ' యని ప్రమాణము. చంద్రుఁడు కర్కటములో నుండుటచే నది యతని కుచ్చము గాదు. కాఁగా ముందుచెప్పిన యయిదుగురే యుచ్చమందున్నారని యెఱుంగునది. ఆయా గ్రహముల పేరు ప్రత్యేకించి చెప్పక మొత్తముగ గ్రహపంచకమనుటఫలాధిక్యసూచనార్థము- 'ఏకగ్రహోచ్చజాతస్య సర్వారిష్ట వినాశనం, ద్విగ్రహోచ్చేతు సామంత స్త్రిగ్రహోచ్చేమహీపతిః। చతుర్గ్రహోచ్చే సమ్రాట్ స్యాత్, పంచోచ్చేలోకనాయకః॥అనిలోకనాయకునకునైదుగ్రహములుచ్చమందుండును సూర్యాదులుప్రత్యేక ముచ్చమందున్నప్పుడు ఫలమేమన:-'సూర్యే స్వోచ్చగతే జాత స్సేనాపత్య మవాప్నుయాత్, భూమేస్వోచ్చగతేజాతో వనే రాజాభవిష్యతి గురౌ స్వోచ్చగతేజాతోధనీరాజ్యాధిపోభవేత్।శుక్రే స్వోచ్చగతే జాతో రాజ్య శ్రియమవాప్నుయాత్।శనౌస్వోచ్చగతేజాతో రాజ్యాధిపసమోభవేత్॥ అని ప్రమాణము - ఇందు గురుచంద్రయోగమునకు ఫలమును వరాహమిహిరుఁ డిటు

చెప్పెను."దృఢసౌహృదో వినీతస్సబంధుసమ్మానకృద్ధనేశశ్చ,శశిగురోర్గుణశీల స్సురద్విజేభ్యో రతో భవేత్పురుషః॥" దృఢస్నేహము గలవాడును, వినయ వంతుడును, తన బంధువుల సమ్మానించువాడును, గుణశీలుడును, దేవబ్రాహ్మణ ప్రీతిగలవాడును నగును. రవి బుధయోగఫలము "వేదాంతపిత్ స్థిరమనో రవిబుధయోః ప్రాయశో యశోర్థీ స్యాత్ । ఆర్యః క్షితిపతి దయిత స్సతాంచ బలహూపవిద్యావాన్" అని వరాహమిహిరుడు. "చైత్రే మధురభాషీ స్యా ద హంకారసుఖాన్విత" అని చైత్రమానసఫలము. "దీర్ఘుచైరీ భువి ఖ్యాతో, వశ్య శ్శూరశ్చ పండితః । నిర్భయ స్సర్వభూతేభ్యో నవమ్యాం జాయతే నర "యని నవమీఫలము. "సహిష్ణు గ్గూఢవృత్తిశ్చ శ్లేష్మలో నాట్యకోవిదః । అగృధ్ను రల్పసంతుష్ట శ్శీఘ్రగో2దితిధిష్ణ్యజః" అని నక్షత్రఫలము. పునర్వసూచతుర్థ పాదఫలము -"కాంతః ప్రియవపు శ్శ్లిష్టః సజ్జనః ప్రియదర్శనః । లక్ష్మీవాన్ ప్రియవాదీచ ఆదిత్యాంతే ప్రజాయతే" అని ఉచ్చ బృహస్పతితోడఁ జంద్రుడు కర్కటరాశియం దుండుటచే పునర్వసూ చతుర్థపాద మని తెలియనగును. 'కర్కటే లగ్నకే చంద్రయుక్తే దృష్టేచ భోగవాన్, గురుణా వీక్షితే యుక్తే ధనాఢ్యో బహుభోగవాన్" అని కర్కటలగ్నఫలము ఇట్టి ఫలములఁ జూపుటకై యిట మాసాదులు వేర్కొనఁ బడినవి.

శ్రీరామచంద్రమూర్తి జాతకమును గుఱించి వైవజ్ఞశిఖామణి బ్ర॥ శ్రీ గండ్లూరు లక్ష్మీనారాయణప్పగారు వ్రాసిపంపినదాని నిటఁ బ్రకటించెదను.

శ్రీరామచంద్రమూర్తి జననకాలమందు శుక్రబుధులు మీనమందును, రవి మేషమందును నున్నట్లు జ్యోతిషసిద్ధాంతరీత్యా యేర్పడుచున్నదిగాని మీరు వ్రాసినప్రకారము రవిబుధులిరువురు మేషమందుఁగాని బుధుఁడు వృషభ మందుఁగాని యుండినట్లు లేర్పడదు.

అశ్వినీ 1 చరణే మేషరాశౌ ఉచ్చక్షేత్రే రవిః
పునర్వసు 4 చరణే కర్కటరాశౌ ఉచ్చగురుసంయుతే స్వక్షేత్రే చంద్రః
శ్రవణ 3 చరణే మకరరాశౌ ఉచ్చక్షేత్రే కుజః
ఉత్తరాభాద్ర 3 చరణే మీనరాశౌ ఉచ్చభృగుసంయుతే నీచక్షేత్రే బుధః
పుష్య 4 చరణే కర్కాటకరాశౌ స్వక్షేత్ర చంద్రయుతే ఉచ్చక్షేత్రే గురుః
రేవతీ 4 చరణే మీనరాశౌ నీచస్థబుధసంయుతే ఉచ్చక్షేత్రే శుక్రః
స్వాతి 4 చరణే తులారాశౌ ఉచ్చక్షేత్రే శనిః
పూర్వఫల్గునీ 4 చరణే సింహరాశౌ రాహుః
పూర్వాభాద్ర 3 చరణే కుంభరాశౌ కేతుః.

రాశిచక్రము



అంశచక్రము



శ్రీరామచంద్రజననకాలము పునర్వసువు ర చరణము.
గురుమహాదశాకాలః జన్మగర్భభుక్తివర్షాః ౧౭.
ఏష్యవర్షాః ర. అనంతరం శనిమహాదశాకాలః

కం॥ కౌసల్య జగత్పతి శ్రీ, వాసునియద్దాంశమూర్తి ♦ వరశుభచిహ్నుఁ
భాసురరఘుకులవర్ధను, వాసిఁ గనెఁ సర్వలోక ♦ వందితు రామున్. ౫౧౧

మీఁదఁజెప్పిన ప్రమాణములలోని ఫలములను గని సంక్షేపముగఁ జెప్పుచున్నాఁడు. 'పంచోచ్చే లోకనాయక' యనువిషయమును లోకాసమపతి యను పదముచెప్పును. లోకాసమపతి = లోకమునసాటిలేని ప్రభువు. లగ్నము లోని గురుయోగఫలమును సర్వలోకవందితుఁ అనుపదము తెలుపును. వందితుఁ=నమస్కరింపఁబడినవానిని, "శ్లో॥కవి స్సునీతః ప్రియదర్శనస్సుఖీ, దాతా చభోక్తా నృపపూజితశ్శుచిః 'దేవద్విజారాధనతత్పరోఽథ భవేన్నరో దేవగుణాను సృష్టితే" యని హోరాప్రదీపమందుఁ గలదు. రాముఁ =(1) ఇఁకమీఁద రాముఁడని పిలువఁబడువానిని (2) నీలమేఘశ్యామలవర్ణుని, 'అథోరామా సావిత్రీ' అనువేదవాక్యములోని రామశబ్దమును శ్యామార్థముగ వ్యాఖ్యానముచేయ బడినది. కర్కటమునఁ గన్యాంశమున జాతుఁడనుట దీనిచే సూచితము. కన్య బుధాంశముగా నైనను శుక్రాంశముగానైనను బరిగణింపవచ్చును. వీరిద్దఱు శ్యామవర్ణులు కావున రాముఁడును శ్యాముఁడు. "రక్త శ్శ్యామో భాస్కరో గౌర ఇందు ర్నాత్యుచ్చాంగో రక్తగౌరశ్చవక్రః, దూర్వాశ్యామో జ్ఞో గురు శ్చార గాత్ర శ్శ్యామ శ్శుక్రో భాస్కరి, కృష్ణదేహీ" రాముఁడు దూర్వాంకురశ్యాముఁడనియుఁ జెప్పఁబడినది. వాస్తవమున భగవంతునకు వర్ణము లేదు. ఆకాశము నకు సముద్రమునకు వర్ణములేకున్నను సత్యంతగంభీరమగుటచే శ్యామముగాఁ గనిపించును. అట్లే యత్యంతగంభీరుఁడగుట విష్ణువు శ్యామవర్ణుఁడుగాఁ జెప్పఁబడును. శ్రీలక్షణుఁ = సంపత్కరమైన సాముద్రికలక్షణములు గలవానిని; ఇది లగ్నచంద్రయోగఫలము. "పూర్ణే శీతకరే లగ్నే తేజస్వీ నిత్య

గర్వితా" యని హోరాశాస్త్రము. అర్ధవిష్ణు = విష్ణువుయొక్క యర్ధభాగమైన వానిని. విష్ణువు = విష్ణుమయమగు పాయసము - పాయసమునందలి సగముచేఁ బరిణమించిన దేహముగలవాని నని భావము. రఘుకులవర్ధను - రఘుకులుఁడు = దశరథుఁడు, దశరథవంశమును వృద్ధిచేయువానిని, లగ్నమునకు సౌమ్యగ్రహయోగము గల దని దీనివలన సూచితము. 'నరశ్చిరాయుర్నృపపూజితస్సుశీలగ్నంభవే త్సౌమ్యయుతం యథాతథాలగ్నే తథా స్వామినిరీక్షితే ధనీ కుశాగ్రబుద్ధిః కులకీర్తివర్ధనః' అని ప్రమాణము. మహాభాగుని = గొప్ప భాగ్యముగలవానిని - దీనిచే లగ్నచంద్రునివలనిదోషము గురుయోగముచే బరిహరింపఁబడిన దని తెలిసెడిని. "జన్మకాలికలగ్నాంశే, చంద్రఃకేంద్రగతో యది। జాతస్య వినయో విత్తం జ్ఞానం బుద్ధిశ్చ నైపుణం। హీనం పణపరస్తేస్వ స్థాన్యే తాని తస్యచ।ఆపోక్లిమస్థశ్చంద్రశ్చే దుత్పన్నాని భవంతిహి॥స్వాంశే ధిమిత్రస్యనవాంశకే వా చంద్రేతు వాచస్పతినాచ దృష్టే। ఏవంవిధే శీతకరేచ రాత్రౌ శుక్రేన దృష్టే ధనవాన్ సుఖీస్యాత్." అని హోరాప్రదీపమున నీ విషయము చెప్పఁబడినది. ఇట్లే కేమద్రుమయోగమువలని దోషమును లేనట్లు తెలిసెడిని. చంద్రుని కుభయపార్శ్వములను గ్రహములు లేకుండెనేని కేమద్రుమయోగము. ఈ జాతకమందును కటకము చంద్రస్థానము కావున దాని ముందు వెనుకనుండు రాసులగు మిథునసింహములందుఁ గ్రహంబు లెవ్వియు లేమింజేసి కేమద్రుమయోగము కలదు. "వ్యయార్థో భయగ శ్చంద్రా ద్వినా భానుం నచే ద్గ్రహాः। యోగఃకేమద్రుమోనామ జాతస్యాద్రుమగర్హితఃll సంతానబంధుజనవస్త్రసుహృద్విహీనో, దారిద్ర్యదైన్యగదదుఃఖమలై రుపేతం। ప్రేష్యఃఖలస్సకలలోకవిరుద్ధవృత్తి, కేమద్రుమే భవతి పార్థివవంశజోపి" యని గార్గ్యవచనము. ఇట్టి దోషములన్నియుఁ దనప్రభావమున శాంతి పఱుచుచున్నాఁడని మహాభాగశబ్దము తెలిపెడిని. "లగ్నాత్కేంద్రగతే చంద్రే గ్రహైరేకాదిభి ర్యుతే। కేమద్రుమఫలం నస్యా త్తత్కేచిత్తేంద్రనవాంశకే" యని మణిబంధవాక్యమునుబట్టి కేమద్రుమయోగపరిహార మూహించునది. "అష్టమేశే కళత్రస్థే సుఖేశేవా కళత్రగే, మంగళేవా కళత్రస్థే భార్యా నాశం ప్రకుర్వతే" యను నిట్టిదోషంబులపరిహారము మహాభాగశబ్దమువలన నూహించునది.

౪౯౯ - ౫౦౦ - ౫౦౧ తాత్పర్యము.

యజ్ఞము సాంతముకాఁగా నాఱుఋతువులు గడువఁగా పండ్రెండవ నెలలోఁ జైత్రమాసమున శుద్ధపక్షమున నవమితిథియందు పునర్వసూనక్షత్రమున నభిజిల్లగ్నంబున కర్కాటకలగ్నమందు చంద్రునిగూడి బృహస్పతియుదయవేళను సూర్యుఁడు మొదలగునైదు గ్రహములు వాని వాని యుచ్చస్థలంబులం దుండఁగా కౌసల్యాదేవి జగత్పాలకుఁడగు శ్రీమహావిష్ణువు నర్ధాంశమూర్తియు నభ

లక్షణములు గలవాఁడును రఘువంశవర్ధనుఁడని సర్వలోకములు నమస్కరించువానిని రామునిఁ గనియెను.

అ॥ అమితతేజుఁ డైన♦యాపుత్రకునిచేతిఁ, గోసలేంద్రతనయ ♦ కొమరు మీఁ దై
నమరనాథుఁ డైన♦యావజ్రపాణిచే, హవణు మీఱి వెలుఁగు♦నదితివోలె.౫౭౩

శ్రీ రామావతారమునకు ముఖ్యకారణము దశరథుని యజ్ఞము కాదు కౌసల్యతపఃప్రభావ మని యీ పద్యమునఁ జెప్పుచున్నాఁడు. ఆమె నవమీ వ్రత మాచరించుటచే భగవంతుఁడు ననమియందు జన్మించెను.

1. కోసలేంద్రతనయ = కౌసల్య, అమితతేజుఁడు = అధికకాంతిగలవాఁడు; 'స ఉశ్రేయాఁ భవతి జాయమాన' యను శ్రుతిరీతిగ ననతారవిశేషములచే నీయన తేజస్సు హెచ్చు నని భావము. అమరనాథుఁడు = దేవప్రభువు, ఆవజ్ర పాణిచే = తాను పరాత్పరుఁడగుటకు సూచకముగ నజ్రరేఖలు హస్తమందుఁ గల యుపేంద్రునిచేత, హవణి = ఒప్పిక. అదితి = దేవమాత, దేవమాత యగు నదితి తపోవ్రతఫలంబున నుపేంద్రునిఁ గన్నట్లు కౌసల్యయు నవమీ వ్రతాదు లాచరించి శ్రీరామచంద్రమూర్తినిఁ గనె నని భావము. ఉపేంద్రుఁడు-వామనుఁడు, అదితి పయోవ్రతమాచరించి వామనుఁ గనెను. కౌసల్య నవమీ వ్రతమాచరించి రామునిఁ గనెను. అయోధ్యా-ప ౫౮-౧. 'కొడుకులు కొడుకు లటం చును, గొడుకా సలిపితిని నేను ఘోరతపంబున్.' ౫౭౭ పద్యమును జూచుఁడు.

2. అమితతేజుఁడు = 'సూర్యస్యాపి భవే త్పూర్వ్య' యన్నట్లు జగత్ప్రకాశ కుండగు సూర్యునివంశమునకు నీయన ప్రకాశకుఁడుగాన నమితతేజుఁడు.

3. చైత్రమాసమున మట్టమధ్యాహ్నము మబ్బుమోఁకము లేక వెలుపలఁ గాయుచున్న సూర్యునికాంతికంటె నీయనకాంతి యధికముగ నుండుటచే నమితతేజుఁడు.

4. ఈయనతేజస్సులో నొకయంశము గలవారు సూర్యచంద్రాగ్నులు కావున వారితేజము మితమైనది. ఈయనతేజ మమితమైనది.

"శ్లో. యదాదిత్యగతం తేజో, జగ ద్భాసయతేఽఖిలమ్
యచ్చంద్రమసి యచ్చాగ్నౌ, తత్తేజో విద్ధి మామకమ్." భ.గీ.౧౫-౧౨.

సర్వప్రపంచమును బ్రకాశింపఁజేయు సూర్యునితేజము చంద్రాగ్నులయం దుండు తేజము నాతేజ మని యెఱుంగుము.

5. "శ్లో. దివి సూర్యసహస్రస్య భవే ద్యుగప దుత్థితా
యది భా స్సదృశీ సా స్యాత్ భాస స్తస్య మహాత్మనః" భ. గీ. ౧౧.౧౨.

ఆకాశమందు వేయి సూర్య లొక్కసారిగ నదయించిన నెట్టి కాంతి యుండునో ఆకాంతికి నాయనకాంతి సమమై యుండెను.

అన్నట్లు లనేకసూర్యులకాంతిగలవాఁ డగుట సమితతేజుఁడు.

6. అ + మితతేజుఁడు = విష్ణువుయొక్క ప్రసిద్ధముగాఁ దెలియఁబడిన తేజస్సుగలవాఁడు - తేజము చూడఁగాఁగా యిది విష్ణుతేజమేకాని యితరదేవతలతేజముఁ గాదు, మనుష్యతేజము గా దని తెలియవచ్చును - "మితౌ జ్ఞత పరిచ్ఛిన్నౌ" అని నానా. ర.

7. "తతోఽఖిలజగత్పద్మ, బోధా యాచ్యుతభానునా
దేవకీ పూర్ణసంధ్యాయా, మావిర్భూతం మహాత్మనా. వి-పు.

అన్నట్లు లచ్యుతభానునికన్న సమితకాంతి గలవాఁడు. ఆ వజ్రహస్తునిచే - - దీనిని అపుత్రకునిచే అనదానికి విశేషణముగన, స్వయంవిశేష్యముగను నన్వయించుకోనఁదగినది. విశేషణపర్యాయంబున పరత్వసూచకవజ్రలేఖ చేతియందుఁ గలవానిచే నని యర్థము. విశేష్యమైనపుడు వజ్రాయుధము చేతియందుఁ గల యింద్రునిచేత నని యర్థము. ఇంద్రునిచేత నదితి ప్రకాశించినట్లు రామునిచేఁ గౌసల్య ప్రకాశించె నని భావము. ఆ - ప్రసిద్ధిని తెలుపును. అట్ట ప్రసిద్ధవస్తువునే కదా యుపమానముగఁ జెప్పవలయును. కాఁబట్టయే "ఇషువద్గచ్ఛతి సవితా" సూర్యుఁడు బాణమువలె సూటిగఁ బోవును అని చెప్పుదురు. ఇట్లే యిచ్చటను ఇంద్రుఁడు రామునంతగొప్పవాఁడు కాకున్నను లోకబుద్ధి ననుసరించి గొప్పవాఁడు కావున రామచంద్రున కుపమాన మయ్యె ననికాని రామచంద్రమూర్తిగొప్పతన మింత కెక్కునచెప్పిన లోకులదృష్టి తాఁకు ననికాని యెంచి కవి నీచోపమానము చెప్పె నని యెంచవలయు. శ్రీరామజన్మమున మాత్రర్షిదోషము లేదనుట యీ పద్యమున సూచితము. మాతృకారకుఁడగు చంద్రుఁడు నృద్ధిగాను గురుసంబంధముగలవాఁడుగాను నండుట దీనికి హేతువు.

లోకమున సామాన్యముగ బిడ్డలదేహకాంతి మొదలగు దేహసంబంధ చిహ్నములు తల్లివలనఁ గలుగును. ఇచ్చట నట్లు గాదు. పుట్టిన కుమారుని వలనఁ గౌసల్యకుఁ గాంతి, కీర్తి కలిగెను. శ్రీరామచంద్రునకుఁ దల్లియగుటచే గౌసల్య కీర్తిగలదయ్యెను. కాని కౌసల్యకుఁ గొడుకైన కారణమున రామచంద్రమూర్తి ప్రసిద్ధుఁడు కాలేదు. దీనివలన మాతృప్రయుక్తప్రకృతిసంబంధము కుమారునందు లేకనియు నాయన ప్రకృతివిలక్షణుఁడనియుఁ దెలియనగు. "కౌసల్యాసుప్రజారామ" ఎవనివలనఁ గౌసల్య మంచిబిడ్డను గన్న దన్నపేరు గలదయ్యెనో యనికదా విశ్వామిత్రుఁడు రామచంద్రమూర్తిని సంబోధించెను.

తా త్ప ర్య ము.

దేవతలకుఁ బ్రభువైన నింద్రునిచే నదితి ప్రకాశించినట్లు అపరిమిత తేజస్సు గల యాకుమారునిచేఁ గౌసల్య యెంతయుఁ దేజోవతి యయ్యెను.

కా॥ సాక్షాద్విష్ణువునందు నాలుగవయంశం బూని కైకేయికిఁ
జక్షుఃప్రీతికరుండు సర్వగుణరా ♦ జన్మూర్తి జన్మించె స
త్యక్షీణాతిబలాఢ్యుఁ డాభరతుఁ, డా ♦ య్యం విష్ణునర్ధాంశు లై
చక్షుల్ వీరులు పుట్టి రిర్వురు సుమి ♦ త్రాదేవిగర్భంబునన్. ౫౦౩

కం॥ తనయు లశేషవిశేషర,సనిలయు లయి లక్ష్మణుండు ♦ శత్రుఘ్నుఁడు నాఁ
దనరినవారలకు ల్మష,వినయమతుల్ సుగుణరతులు ♦ విదితాస్త్రతతుల్. ౫౦౪

పాయసోపయోగక్రమముగఁ గౌసల్య ప్రసవానంతరము కైకేయీప్రసవమును జెప్పుచున్నాఁడు. చక్షుఃప్రీతికరుండు = జనులకు నేత్రానందము గలిగించువాఁడు, సత్య=స్థిరమైనదియు, అక్షీణ = తఱుగనిదియు, అతిబల + ఆఢ్యుఁడు = అధికబలసంపన్నుఁడు, సర్వగుణరాజన్మమూర్తి = శ్రీరామునియందున్న సమస్తగుణములచేతఁ బ్రకాశించునాకారముగలవాఁడు-భరతుఁడు, సాక్షాద్విష్ణువునందు = ప్రత్యక్షవిష్ణువగు శ్రీరామునందు, నాలనయంశము=నాలవభాగము, శ్రీరామావతారము పాయసమునందలి సగముచేత, భరతావతారము దానిలోని నాలవభాగమనఁగా సమస్టిలో నెనిమిదవభాగమును, ఊని= పొందిరి; కైకేయికిఁ, జన్మించెఁ, ఇఁకలక్ష్మణశత్రుఘ్నులయంశములను జెప్పుచున్నాఁడు, ఒయ్యఁ = క్రమముగా, భరతానంతరమున: చక్షులు = నేర్పరులు, అశేష = సంపూర్ణమైన, విశేష= లోకోత్కృష్టమైన, రస = (1) ప్రేమాదులకు (2) వీరాదులకు; నిలయులు = ఉనికిపట్టులు, అక్లమ మతుల్ = నిష్కపటమైన వినయము గల మనస్సుగలవారు, విదిత తతుల్ = తెలిసికొనఁబడిన యస్త్ర సమూహము గలవారు. విష్ణుసర్ధాంశులై = శ్రీరామునకుఁ గొంచెము తక్కువ యంశము గలవారై, లక్ష్మణుఁడు పాయసములోని నాలవపాలు, శత్రుఘ్నుఁడు నెనిమిదవ పాలు- అని భావము. ఇట్లర్థము చెప్పుటంబట్టి పాయసభాగమునకు విరోధము రానేరదు.

తా త్ప ర్య ము.

ప్రత్యక్షవిష్ణువగు శ్రీరామునందు నాలనయంశమునఁ గైకేయికి నేత్రానందకరుండును సమస్తశుభగుణాకరుండును సత్యవంతుఁడు మిగుల బలవంతుఁడగు భరతుఁడును విష్ణువునం దొకభాగమై సుమిత్రాదేవిగర్భంబున నిరువురు వీరులు లోకోత్కృష్టప్రేమాదిగుణములకు స్థానభూతములై లక్ష్మణుఁడు శత్రుఘ్నుఁడు ననువా రిరువురు కవలబిడ్డ లుదయించిరి.

తే॥ పుష్యమున మీనరాశిని ♦ బుట్టె సుప్రసన్నమతి భరతుండును; ♦ సార్పభమునఁ
గర్కటకమున మధ్యాహ్న ♦ కాలమందుఁ, బుట్టిరి సుమిత్రతనయులు ♦ పుణ్యనిధులు. ౫౦౫

ఇఁక నీమువ్వురకు జన్మనక్షత్రములు చెప్పఁబడును - పుష్యమునక్ = పుష్య నక్షత్రముతోఁ గూడిన దినమున, అనఁగా శ్రీరాముఁడు జన్మించిన మఱు నాఁడు, సుప్రసన్నమతి = ఇది మీనలగ్నజన్మఫలము. మీనలగ్నము గురుక్షేత్రముగదా. భరతుఁడు పుట్టెను. సార్పభమునక్ = సర్పదేవతాక నక్షత్రమందు - ఆశ్లేషానక్షత్రమందు. 'ఆశ్లేషానక్షత్రగ్ం సార్పదేవతా' యని శ్రుతి. చైత్రమాసమున కర్కటలగ్నము మట్టమధ్యాహ్నమున వచ్చును. దీనిచే భగవదవతారము పగటిపూఁట యయ్యెను, నక్షత్రము పునర్వసువు. భరతుఁడు దశమి పుష్యనక్షత్రము, సూర్యోదయపూర్వము, మీనలగ్నమందుఁ; గావున లక్ష్మణశత్రుఘ్నులు దశమి ఆశ్లేషానక్షత్రమున జనించుటమాత్రము విశేషము. పంచగ్రహము లుచ్చమందుండుట గురుచంద్రయోగము, అందఱకు సమానము. లక్ష్మణశత్రుఘ్నుల నొక్కటిగఁ జెప్పుటచే వారమడ లని గ్రహింప వలయును. వీరిరువురు కర్కటకలగ్నమందుఁ బగట జనించినవారే. ఒకరు పుష్య మనఁగాఁ బుష్యమాస మనియు శ్రీరామునకు భరతునకుఁ బదినెలల కాల విలంబనము కల దనియు వ్రాసిరి. కాని యీవాదసాధుత్వము చింత్యము.

తాత్పర్యము.

భరతుఁడు పుష్యనక్షత్రమున మీనరాశియందును ఆశ్లేషానక్షత్రమునఁ గర్కటకలగ్నమందు మధ్యాహ్నకాలమున లక్ష్మణశత్రుఘ్నులును జనించిరి.

కం॥ కాంతిని బ్రోష్ఠపదోపము, లెంతయు ననురూపసుగుణ ♦ లీడ్యులు ధరణీ
కాంతున కిటు వే ర్వే ఱు,త్యంతమహామహులు కలిగి ♦ రాత్మజు లంతన్. ౫౦౬

వేర్వేఱు = ఒక్క భగవంతుఁడే నాలుగుమూర్తులుగ నైనవారు దీని కుపమానము. కాంతిచే = ప్రకాశముచేత, ప్రోష్ఠపదోపములు – ప్రోష్ఠ = గోవు యొక్క, పద = పాదములకు, ఉపములు = సమానులు, గోవు ఒక్కటియై యున్నను దానికాళ్ళు నాలుగై యున్నట్లు, భగవత్స్వరూప మొక్కటియైనను నాల్గవతారములుగ జనించె నని భావము. ప్రోష్ఠపదము. పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర యీ రెంటికిని పేరు; పూర్వాభాద్రయందు రెండునక్షత్రములు ఉత్తరాభాద్రయందు రెండునక్షత్రములు వెరసి నాలుగు నక్షత్రము లు. ఈ నాలు గించుమించు చవుకముగా నుండును. నక్షత్రములందు రెండొకజత రెండొకజత యెట్లయ్యెనో యన్నఁ బీరును రామలక్ష్మణు లొకజత భరత శత్రుఘ్ను లొకజత యైరని గ్రహింపనలయును. ఆకాశమున నీ చుక్కలు::

ఈ విధముగఁ గానవచ్చును. వైత్తిరీయశ్రుతి - "చత్వారి ఏక మభికర్మ దేవాః ప్రోష్ఠపదా స ఇతి యాం వదంతి" అని. ఉపములు = సమానులు, అనురూపులును + సుగుణులును = ఒక్కొ విధముగు నాకారము గలవారును సద్గుణములు కలవారుగ- అనురూపములగు సద్గుణములు కలవారని యర్థము. ఈష్యులు = జనులచేఁ బొగడఁదగినవాఁగు. వేర్వే అత్యంతమహత్తు లనియుఁ జెప్పనగు. శ్రీరామునకు స్వధర్మానుష్ఠానముచేతను - లక్ష్మణునకు శేషత్వజ్ఞానముచేతను - భరతునకు భగవత్పారతంత్ర్యబుద్ధిచేతను- శత్రుఘ్నునకు భాగవతపారతంత్ర్యముచేతను మహత్త్వ మని యెఱుంగవలయును. కావున వేఱు వేఱు మహత్తు లనుట. ఆత్మజులు = కొడుకులు, ధరణీకాంతునకున్ = దశరథునకు, జనించిరి, ఇపుడుగదా యజ్ఞఫలపూర్తి యని భావము.

సందేహము.

అఖండము - అపరిచ్ఛేద్యము నగు భగవన్మూర్తి నాలుగుఖండములుగ నెట్లయ్యెను?

సమాధానము.

భగవంతుఁ డపరిచ్ఛేద్యుఁడు (ఛేదింపరానివాఁడు) అగుట సత్యమే. సర్వత్ర వ్యాపించియుండు నగ్ని వెయ్యిచోట్ల నెయ్యిదీపములుగాఁ బ్రకాశించినప్పుడు అగ్నిహోత్రుఁడు పరిచ్ఛిన్నుఁడయ్యె ననిఁ జెప్పనచ్చునా? ఒకచోట నెక్కువగాఁ బ్రకాశించెనని యర్థమేకాని కొన్నిచోట్ల శూన్యము లనిచెప్పనలనుపడదుగదా. ఒకచోట గాడుప్పులు తుపానులు ఘోరముగ వీచినఁ దక్కినచోటుల గాలిలేదా?

తాత్పర్యము.

పూర్వాభాద్ర ఉత్తరాభాద్రనలెఁ బ్రకాశించువారును పరస్పర మనురూపమైన సద్గుణములు గలవారును - జ్యోత్స్నలును నగు కుమారు లీరీతిని వేఱు వేఱు తల్లులందు వేఱువేఱుగ జన్మించిరి.

కం॥ పాడిరి గంధర్వులు తమి, నాడిరి యచ్చరలు మింట ♦ నమరు ల్లుము లై
కూడిరి పరమోత్సవమున, వీడిరి భయ మెదల విబుధవీరుల్ నారుల్. ౫౦౭

జననకాలమందలి శుభశకునములను జెప్పుచున్నాఁడు. తమిన్ = సంతోషముతో, అచ్చరలు = అప్సరస్త్రీలు, అమరుల్ = దేవతలు, ముమ్ములై = గుంపులై, పరమ + ఉత్సవమునన్ = జన్మదినమునందలి గొప్ప యుత్సవమునందు ఎదలన్ = మనస్సులందు.

తాత్పర్యము.

లోకరక్షణార్థమై భగవంతుఁ డవతరించుటచే నాకాశంబున గంధర్వులు

పాడిరి - అప్సరస లాడిరి - దేవతలు గుంపులై గూడిరి - మిక్కిలి సంతోషముతో దేవతలు స్త్రీలు రావణునివలన భయము వీడిరి.

క॥ కురిసెను బూవులవానలు, మొరసెను సురదుందుభులును ♦ ముమ్మర మగుచున్
బెరసెను బురి నత్సవములు, నెరసెను, సమ్ముదము పురి♦ణీజనమందున్. ౫౦౪

సురదుందుభులు = దేవతల నగారాలు, ముమ్మరము = అధికము, మొరసెను = మోగిసెను, ఇక జాతకర్మోత్సవము చెప్పఁబడుచున్నది.

పురిన్ = అయోధ్యయందు - ఈ యిల్లా యిల్లు అనక అన్ని యిండ్లయందును, బెరసెను = వ్యాపించెను, నెరసెను = నిండెను.

తాత్పర్యము.

పూలవాన గురిసెను. దేవదుందుభులు ధ్వనించెను. విశేషముగ నయోధ్యా నగరమం దుత్సవములు జరిగెను. భూప్రజలందు సంతోష మతిశయించెను.

ఉ॥ ఆపురమందు నయ్యెడ మ♦హామహ మద్భుతభంగిఁ బర్వ ద్రో
ద్రోపులు నయ్యెఁ బట్టనము♦త్రోవల నన్నిట రాచబాటలన్
భూపతిదత్తగోనిచయ♦భూరిధనగ్రహణేచ్ఛ విప్రులు
ద్దీపితతేజులెల్ల జగ♦తీతల మీనినయట్లు వచ్చుటన్. ౫౦౯

ఇక నాకాలమున రాజుచేసిన దానసమృద్ధిని జెప్పుచున్నాఁడు.

భూపతిదత్త = రాజుచే నీయఁబడిన; గోనిచయ = ఆవుల సమూహము యొక్కయు, గ్రహణ + ఇచ్ఛన్ = తీసికొనవలయు ననుకోరికతో, ఉద్దీపిత తేజులై = మిక్కిలి ప్రకాశించునట్లు చేయఁబడిన కాంతిగలవారై, జగతీతలము = భూప్రదేశము, మీనినయట్లు = బ్రాహ్మణులు గుంపులుగుంపులుగా వచ్చుటచే భూమియే మనుష్యుల నీనుచున్నట్లు కనఁబడెను.

తాత్పర్యము.

అయోధ్యానగరింబున దశరథుఁడు పుత్రోత్సవము చాటింపఁగానే నాశ్చర్యకరమైనరీతిగాఁ బట్టనమం దంతటను వారివారి యింటఁ దొలిచూలుకుమారుఁడు పుట్టిన ట్లుత్సవము చేయసాగిరి. రాజుచేయుదానము గ్రహించుటకై దేశదేశములనుండి వచ్చు విప్రులచే రాచబాటలు నిండిపోయెను.

క॥ నటనర్తకసంకులమై, పటుగాయకగాననాద♦వందిరవప్ర
స్ఫుటమై హర్షోత్కటమై, పుటభేదన మమరె హృదియ♦పుట ముల్లసిలన్. ౫౧౦

నటనర్తక సంకులమై - నట = వేశ్యల కాటనేర్పువారిచేతను, నర్తక = ఆడువారిచేతను, సంకులమై = నిండినదై; పటు = ప్రస్ఫుటమై — బాగుగఁ బాడు

వారును, వాద్యములు వాయించువారును మున్నగువారియొక్కయు, స్తుతిపాఠకులయొక్కయు శబ్దములచేత స్పష్టమైనదై, హర్ష + ఉత్కటమై = సంతోషముచే నెక్కువయైనదై, పుటభేదనము= అయోధ్యాపట్టణము.

తా త్ప ర్య ము.

రస మభినయించు నటులచేతను, భావమభినయించునర్తకులచేతను, సంకులమై గాయకుల గానములచేతను, వందులస్తోత్రవాక్యములచేతను ప్రస్ఫుటమై యతిశయించిన సంతోషముగలదై యంతఃహృదయము లుల్లసిల్ల నయోధ్య రాజిల్లెను.

తే॥ పదియు రెండవదినమునఁ, బార్థివుండు,పురుడు పాయంగఁ దనప్రియ,పుత్రకులకు
నామకరణమహంబు నొ,నర్చెఁ బ్రేమ, నిర్భరానందమగ్నుఁడై , నివ్వటిలుచు. ౨౧౧

పదియు రెండవ దినమునఁ బురుడు తీఱఁ = 'క్షత్రియస్య ద్వాదశాహం సూతక'మ్మని శ్రుత్యనుసారముగఁ బండ్రెండుదినములు క్షత్రియునికిఁ బురుడు. అది పదుమూఁడవ దినమునఁ బోవును. తక్కినవారి పురుడును ముందుపురిటితోనే పోవును గాన రామోత్పత్తికిఁ బదుమూఁడవనాఁడే నామకరణోత్సవము జరగెను. నిర్భర .మగ్నుఁడై = అధికమైన సంతోషమున మునిఁగినవాఁడై; నివ్వటిలుచుఁ = అతిశయించుచు, నామకరణమహంబు నొనర్చెఁ = 'త్రయోదశే రాజ్ఞాం నామకరణ'మను శ్రుత్యనుసారముగఁ బదుమూఁడవదినమున నామకరణోత్సవమును జేసెను.

మూలమున "అతీత్యైకాదశాహంతు" పదునొకండు దినములు గడువఁగా నని యర్థము. ఇది లక్ష్మణు జనన దినమునుండి యని గ్రహించునది. లక్ష్మణుని పదునొకండవదినము శ్రీరాముని పదుమూఁడవదినమగును.

తా త్ప ర్య ము.

పండ్రెండవదినముతోఁ బురుడు తీరిపోఁగాఁ బదుమూఁడవదినమున సంతోషాతిశయముచేఁ గుమారులకు నామకరణమహోత్సవము జరిగించెను.

తే॥ అనఘుఁ జ్యేష్ఠుని రాముఁ డ,టంచుఁ గైక, తనయుభరతుఁడనుచుసుమి,త్రాసుతులకు
సరవి లక్ష్మణశత్రుఘ్న, సంజ్ఞ లమరఁ, బేరు లిడిరొ వసిష్ఠుండు , పెం,పెఱింగి. ౨౧౨

ఎవరి కెనరి కేమేమి పేర్లు పెట్టి రనఁ జెప్పుచున్నాఁడు. అనఘుఁ = నిర్దోషుని - ఇది హేయప్రత్యనీకగుణవత్త్వమున కుపలక్షణము. దీనిచే రామశబ్ద వ్యుత్పత్తి తెలుపఁబడెను. రాముఁడు = ఇతని గుణంబులచే నీయనను

జూచినవారెల్లరు సంతోషింతు రని వ్యుత్పత్త్యర్థము. కైకతనయుఁ = కైకేయీపుత్రుని, భరతుఁ డనుచుఁ = "భరత ఇతి రాజ్యభరణా" త్తను సహస్రనామోక్తచే దశరథుఁడు మరణించి శ్రీరాముఁడు వనమునకుఁ బోవఁ దాను రాజ్యభారమును నిహించుటచే నీపే రీతిని కొప్పును. తనదికాని రాజ్యము తాను భరింపవలసివచ్చుట విశేషముగదా. సుమిత్రాసుతులకు = ఇద్దఱుకుఁ; సరవిఁ = క్రమముగ, లక్ష్మణ శత్రుఘ్న సంజ్ఞలు = లక్ష్మణుఁడు, శత్రుఘ్నుఁడు అను పేర్లు, శ్రీరామ కైంకర్య మను లక్ష్మీ కలవాఁడు లక్ష్మణుఁడు. 'లక్ష్మణో లక్ష్మీసంపన్న' యని ముందు చెప్పఁబడును. శత్రుఘ్నుఁడు = 'పుంసాం దృష్టి చిత్తాపహారిణ 'మన్నట్ల శ్రీరామునియందు భక్తిచే తనయింద్రియముల నుపయోగింపక భాగవతుఁ డగు భరతునియందుఁ దన భక్తిచే యుపయోగింప నింద్రియముల జయించి స్వాధీనమున నుంచుకొన్నవాఁడు. 'శత్రుఘ్నో నిత్య శత్రుఘ్న' యని ముందుఁ జెప్పఁబడును. క్షత్రియులు తమ పుత్రులకుఁ దామే నామకరణము చేయరాదు - వారి పురోహితుఁడే చేయవలయును - అను సంప్రదాయము ననుసరించి చెప్పుచున్నాఁడు. నసిష్ఠుండు, సెంపు = బిడ్డల రాఁబోవు గుణాభివృద్ధి, నాలోచించి పేరు లిడెను. ఈ గుణములు మీఁది వివరించి నవే. 'త శబ్దం పుంసి సంజ్ఞాయాం నిశ్చయే' యని నానా.

నామైకదేశే నామగ్రహణ మ్మని సత్యభామ భామ యని పిలువఁబడునట్లు శ్రీరాముఁడే యిచ్చట రాముఁడని చెప్పఁబడెను. అట్లుకాదేని రాముఁ డనుపే రిదివఱకే పరశురాముని కున్నదిగదా. ఆ పే రీయనకుఁ బెట్టిన నేమి విశేషము ? వైకుంఠమందు, శ్రీ = లక్ష్మీదేవియందు, రామ = రమించువాఁడే యీయన కావున నీయనకు శ్రీరాముఁ డనియే పేరు. పరశు వనఁగా గండ్రగొడ్డలి, పరులను హింసించుటచే భయంకరమైనది. అట్టిదానియందు రమించువాఁడు కావున జమదగ్నికుమారుఁడు పరశురాముఁ డయ్యెను. బలముచే క్రీడించువాఁడు బలరాముఁ డయ్యెను. అట్టులే శ్రీయందు రమించువాఁడు శ్రీరాముఁడయ్యెను. "రేవతీరమణో రామః" బలరామునకు రాముఁడనియు పరశురామునకు రాముఁడనియు నెట్లు నామములు గ్రహింపఁబడినవో యట్లు శ్రీరాముఁడు రాముఁ డయ్యెను. ఈ విషయము విశదముగఁ బ్రహ్మపురాణమం దిట్లు చెప్పఁబడినది.

శ్లో॥ శ్రియః కమలవాసిన్యా, రమణోయం మహాప్రభుః
తస్మా చ్ఛ్రీరామ ఇత్యస్య, నామసిద్ధం పురాతనమ్॥

రామశబ్దమును గుఱించి శ్రీరామనామమాహాత్మ్యము చూడుఁడు.

తా త్ప ర్య ము.

హేయగుణ మొక్కటియైన లేనివాఁ డగుటచేతను, లోకులమనస్సు లీయన యందు రమించుచుండుటను, యోగులహృదయములయం దీయన రమించుటచే తను, తనగుణరూపములచేవశీకృతులైనవారుతనయం దనురాగముగలవారగుట చేతను, తనకు వశులైనవారివిషయమున రంజిల్లువాఁడు గనుకను, సంసారబాధ తొలగినవా రాయనయందు రమింతురు గనుకను పెద్దకుమారునకు రాముఁడ నియు, శ్రీరామునైంకర్యమే తనకు గుర్తుగాను శ్రీరామునైంకర్యమే తనకు సంపదగాను దలఁచినవాఁడు గావున సుమిత్రాదేవి పెద్దకొడుకునకు లక్ష్మణుఁ డనియు, రాజ్యమును భరింపవలసినభారము తనయందు లేకున్నను భరించువాఁ డగుటచేతను (భర + త) తన్ను రక్షించుభారము శ్రీరామునిదే యను నిశ్చ యబుద్ధిగలవాఁడై కేవలరామపరతంత్రుఁడై యుండువాఁ డగుటచేఁ గైకేయీ కుమారునకు భరతుఁడనియు, నీయన కారణముగఁ గదా శ్రీరాముఁ డడవుల పాలాయెను - తండ్రి మరణమునకు మూలకారణ మితఁడే కదా యని నిత్య శత్రువులయిన కామక్రోధములకు నశపడక వానిని జయించి సనతితల్లి కొడు కైనను భాగవతుఁడుగదా - భగవత్సేవకన్న భాగవతసేవయే సుకరము, నిశ్చిత ఫలదమని యెంచినవాఁడు గావున సుమిత్ర రెండవపుత్రునకు శత్రుఘ్నుఁడనియు వారివారి గొప్పతన మెఱిఁగినవాఁడై వసిష్ఠుఁడు పేర్లు పెట్టెను.

క॥ భూరమణుఁడు బ్రాహ్మణులకు, బౌరులకు సనుస్థజానపదులకు నపు డ
వ్వారిగ భోజన మిడి మణి,వారంబుల నిచ్చె విప్రవర్యుల కెల్లన్. ౫౧౩

నామకరణకాలమునఁ జేయవలసిన నాంది యను కార్యమునుగూర్చి చెప్పు చున్నాఁడు. జానపదులకున్ = పల్లెలలోనివారికి, పౌరులకున్ = పురమున నుండువారికి, ఇవి బ్రాహ్మణులకు విశేషణములు. అవ్వారిగన్ = అపరిమితముగ.

తా త్ప ర్య ము.

నామకరణమహోత్సవకాలమున దశరథుఁడు బ్రాహ్మణులకు నగరవాసులకుఁ బల్లెలవారికి దండిగ భోజనముపెట్టి బ్రాహ్మణులకు మణులు మొదలైనవి దక్షి ణల నిచ్చెను.

శ్రీరాముని శైశవవర్ణనము

క॥ *కావు మని గజము మొఱలిడఁ, గావఁగ దక్కుండు దా నొకండే జగతిం
గావుటఁ బరు విడువేలుపు, శ్రీవరసుతుఁ డగుచుఁగావు, కావనియేడ్చెన్. ౫౧౪

గజము = ఏనుఁగు, కావుము = రక్షింపుము; మొఱలిడన్ = మొఱలు పెట్టఁగా; దక్కుండు = సమర్థుఁడు, జగతిన్ = సమస్తప్రపంచమందు, కావు

టక్ = అగుటచే, వేలుపు = నారాయణుఁడు; క్ష్మావరసుతుఁడు = రాజగుదశరథుని కుమారుఁడు; కావుకావు - ఇది రోదనానుకరణము కావున ముపర్ణకము రాదు. కావున కావుకావను వసుచరిత్ర - పాండురంగ మాహాత్మ్యములందలి ప్రయోగములఁగల దోష మిందు లేదు. కావు మని రాముఁ డేడువవలసినపని లేదుగదా.

తాత్పర్యము.

మకరికిఁ జిక్కి రక్షింపుము రక్షింపుమని గజరాజు మొఱలుపెట్టఁగా నతని రక్షింపఁగలసమర్థుఁడు తానుదప్పమఱియొకఁడు లేకుండుటచే నతనిఁ గావఁ బరువెత్తినవేలుపు నేఁడు రాజకుమారుఁడైపుట్టి కావ్ - కావ్ అని యేడ్చెను.

ఉ॥ *లాలసమానసంబులఁ గలావతులుల్ రమణీయడోలికా
పాలుల నుంచి యాజినర, పాలకుమారులఁ, గంకణధ్వనుల్
తాలము గాఁగ, రాగములు, తానము దప్పక పంచమధ్వనిల్
లాలి యటంచుఁ బాడిరి విలాసవికాసవిభాసమాన లై. ౫౧౫

కలావతులుల్ = కాంతిమతులగు దశరథభార్యలు, ఆజి . కుమారులల్ = దశరథమహారాజపుత్రులన, లాలసమానసంబులల్ = అభిలాషగల మనస్సులతో, రమణీయ = అందమైన, డోలికా = ఉయ్యాలలయొక్క; పాళులల్ = పంక్తుల యందు; కంకణ = కడియములయొక్క, తానము = స్థానము, తానవంబుగాల్ = సన్నని గొంతుతో; పంచమధ్వనిల్ = కోకిల ధ్వనివంటి ధ్వనితో, విలాస = అందమైన యవయవ చేష్టలయొక్క, వికాస = అతిశయప్రకాశముచే; విభాసమానలై = ప్రకాశించువారై.

తాత్పర్యము.

అటువంటి బాలురను నంతఃపురస్త్రీలు నవ్విళ్లూరు కోరికలచే నుయ్యాలలయం దుంచి పంచమధ్వనితో కంకణముల ధ్వనియే తాలధ్వనిగ రాగములు తప్పకుండఁగ విలాసమువలనఁ గలిగిన వికాసముచేఁ బ్రకాశించువారై లాలి యని పాటలు పాడిరి.

ఉ॥ *నాయన నిద్రవోర, రఘునందన నిద్దుర వోర, యేలరా
పాయనియాటలం దవిలి, బంగరుకొండ మొగుడ్పవల్లల్ ?
మాయురె యిట్టు లైనను శ్రమం బగురా, యని యెన్నఁడేఁ గనల్
మూయనియాదిదేవుఁ గని, ముగ్ధలు జోలలు వాడి రయ్యెడన్. ౫౧౬

పాయని = వదలని, బంగరుకొండ, అల్లుల్ = కన్నుల; మొగుడ్పవు = మూయవు - నిద్దురపోవు; మాయురె = మిక్కిలి యాశ్చర్యము; ముగ్ధలు =

(1) ఎన్నఁడు కన్నులు మూయని భగవంతుఁడని యెఱుఁగని దూదశరథు భార్యలు
(2) అందెకత్తెలగు దశరథు భార్యలు, జోలలు = జోలపాటలు.

తాత్పర్యము.

నాయనా నిద్రపో - రఘునందనా నిద్రపో - తండ్రీ నిద్దురపో - బంగారు కొండా యాటలుమరిగి కన్నులు మూయవే - యేలరా - తండ్రి! ఇట్లు నిద్రపోక యుండితివేని దేహ మలయునురా కుమారా యని యేనాఁడును గన్నులు మూయని దేవాదిదేవునిఁ గూర్చి యా ముద్దరాంపు పాటలు పాడిరి.

కం॥ *జలములు దానము గాఁగను, గలకాలము వెలయు వేల్పు ♦ కంజాతాక్షుల్
జలముల బోర్లాడింపఁగ, వెలఁదులఁ గనుచుండు ముగ్ధ♦విధమున నగుచున్.
౫౮౬

తానము = స్నానము, వేల్పు = శ్రీరాముఁడు - శ్రీరాఘవుఁడు యని భావము. కంజాత + అక్షుల్ = తామరలవంటి కన్నులుగల దశరథుని స్త్రీలు. బోరుకాడింప=స్నానముచేయింపఁగ, ముగ్ధవిధమునన్ = ఏమియుఁ దెలియని వానివలె, నగుచున్ = నవ్వుచు, వెలఁదులన్ = స్త్రీలను, జలములు. వేల్పు - నారాయణశబ్దార్థ మిందుఁ గలదు. బోరుకాడించు. "తే॥ పాపనికి నూనె తలయంటి పసుపుపూసి, బోరుకాడించి హరిరక్ష పొసఁగఁబట్టు, జలములోకఁ గొన్ని చుట్టి రాజిలెఱుతొట్ల, నునిచి దీవించి పాడి రయ్యువిదలెల్ల." — భాగ. ౧౦ స్కం. పూ.

తాత్పర్యము.

ఎల్లకాలము జలములే స్థానముగానుండు దేవునికి నాస్త్రీలు నీళ్లిచే స్నానము చేయింపఁగా నేమియుఁ దెలియనివానివలె వారి యుత్సాహమున తనకై వారు పడు శ్రమము వారి యజ్ఞానము చూచి నవ్వుచుండెను.

తే॥ *జలములం గొని తనపాణి♦జలజమునను, రక్షఁ ద్రిప్పను శ్రీరామ♦రక్ష యనుచు
రామునకునుద్రిలోకాభి♦రామునకును, శ్రీమతీమణి గౌసల్య♦ప్రేమమునను.౫౮౭

శ్రీమతీమణి = శ్రీమంతురాండ్రలో గొప్పది. అందఱుస్త్రీలు - శ్రీ = సంపత్తుగోరువారే; అయినను కౌసల్యవలె భగవంతుని కని పెంచి లాలించు భాగ్య మెవ్వతెకుఁ గలుగును. పాణిజలజమునను = తామరపుష్పమువంటి చేతిచే, భగవంతునకుఁ జేతితో నీళ్ళు పోయవచ్చునా? జలజము=శంఖము; ఆమె హస్తము శంఖమువలెఁ బవిత్రమై భగవదర్చనాయోగ్యమైన దని భావము. త్రి + లోక + అభిరామునకును = ముల్లోకములకు మనోహరుఁ డగు వానికి; శ్రీరామ + రక్ష=కౌసల్య లక్ష్మీనారాయణో పాసనముచేయునదికావున

నారాయణా! నీవే యీ శిశువును రక్షింపవలెను. శ్రీరామ = లక్ష్మీయందు రమించువాఁడు-నారాయణుఁడు. రక్ష = రక్షణముగా నీవ్లను జుట్టుత్రిప్పుట.

తాత్పర్యము.

స్నానమైనతరువాతఁ గౌసల్య తనచేత నీళ్లు తీసికొని శ్రీరామనారాయణా యీ బాలుని రక్షింపుమా యని రక్షుగాఁ జుట్టు త్రిప్పెను.

కం॥ *చెడుగులు దమప్రాణములం, బిడికిట నీరీతిఁ బట్టి ♦ మిడికెడ రసఁగాఁ
బిడికిలి విడువక యుండెఁ, బుడుతఁడుగొన్నాళ్లి జనని♦ మోహము దీర్పన్. ౫౧౯

బుడుతఁడు = చిన్నికుమారుఁడు - శ్రీరాముఁడు; జనని మోహము = తల్లి కోరిక; చెడుగులు = దుష్టులు, మిడికెడరు = మిణకరించెడరు – పిల్లలు స్వాభావికముగాఁ బట్టుకొను పిడికిలిని దుష్టులయిచ్ఛాయసూచనార్థమని చెప్పుటం బట్టి స్వభావోక్తాలంకారము.

తాత్పర్యము.

దుష్టులగువారు శ్రీరాముఁ డెప్పుడు వచ్చి మనలఁ జంపునో యని తమ ప్రాణములను భయముచేఁ బిడికిటఁ బట్టుకొని యున్నారని యభినయించునట్లు శ్రీరాముఁడు కొన్నిదినములు తన బాలక్రీడలచేఁ దల్లిమోహముఁ దీర్చుటకై పిడికిలి విడువక వ్రేళ్లు ముడుచుకొనియే యుండెను.

ఆ॥ *చూడ వచ్చినట్టి♦చేడియల్ రాముని, బొత్తిచేలములను ♦ హత్తియెత్తి,
ఓమ్మలంట నొత్తి ♦ యెమ్మెగా నవ్వించి, తల్లిచేతికిత్తు ♦ రుల్ల మలర. ౫౨౦

చేడియల్ = స్త్రీలు, చేలములను = నవ్రములందు, హత్తి = చేర్చి, ఎమ్మె = మనోహరముగా, ఉల్లము = మనస్సు; స్వభావోక్త్యలంకారము.

తాత్పర్యము.

బాలురను జూడవచ్చిన పురస్త్రీలు శ్రీరామునిఁ దమచేతులతో నెత్తిన వో బాలుఁడు కనుగందునో యీయనదేహము ముట్టికి యగునో యని పొత్తిగుడ్డల తోనే యెత్తికొని తమస్తనములకు నొత్తుకొని చిటికెలు వ్రేసి యీలలు వేసి నవ్వించి మరలఁ దల్లిచేతి కిత్తురు.

కం॥ *ఆటలకై జగములజెం, జాటం బిడుకొనెడివేల్పు♦జలజాక్షుల కే
ర్పాటుగ నాటలఁ బాటలఁ, బాటవమును జూపె శత్రు♦పాటనపరుఁ డై. ౫౨౧

జెంజాటము = తగులాటము; శత్రుపాటనపరుఁడై = శత్రుసంహారము ప్రధానముగాఁగల వాఁడై; పాటవమును = సామర్థ్యమును.

తాత్పర్యము.

'లోకవత్తులీలాకైవల్య' మని సమస్తభూమండలాధిపతియగు చక్రవర్తి వినోదమునకై చెండాడునట్లు ప్రపంచసృష్టిస్థితిలయాదివ్యాపారము పెట్టుకొన్న దేవుడు శత్రువుల వధించు కార్యమం దాసక్తుడయ్యు తన్ను నాడించు స్త్రీలను దా నాటలఁ బాటలనాడించెను. ఇవన్నియు నొక్కొక్కవయస్సున నొక్కొక్క కార్య మని యెఱుంగనెలయును.

శా॥ *దాయల్ దానను గూడి యాడునెడలన్ ♦ సిగ్గొప్పఁ గౌసల్య యెం
తో యాసక్తిని రార డస్సితివిరా ♦ యో రామచంద్రా యటం
చీయోజం దనఁ బిల్వఁ జన్నిడువఁగా ♦ నేతెంచి తీఁ ద్రావకే
"ఊ"యమ్మా యని వ్రేలఁ చూపు ననఁజక్ ♦ హూయెట్టిసౌభ్రాత్రమో! ౧౨౨

ఇదిమొదలు మూఁడుపద్యములందు రామలక్ష్మణుల సౌభ్రాత్రము బాల్యము నుండికల దని చెప్పుచున్నాఁడు. దాయల్ = తమ్ములు, డాసి = సమీపించి, ఆసక్తిని = ఆశతో, డస్సితివి = అలసితివి, ఈయోజన్ = ఈవిధముగా, ఊఁ - యిది యనునాసికము. సౌభ్రాత్రమో = చక్కని భ్రాతృభావమో, హూ-ఇది యాశ్చర్యార్థకము - ఇట్టిచిన్నవయస్సునందే యిట్ట భ్రాతృస్నేహము కలదు గదా యని యాశ్చర్యము. దాయాదశబ్దభవము దాయ ఋకారలోపము. చంద్రుఁడనఁగా నాహ్లాదింపెట్టువాఁ డనియర్థము. అభిరామచంద్రుఁడే రామచంద్రుఁడు. ఈ రామచంద్రునిఁ జూచినపిమ్మట నాకాశచంద్రునిఁ జూచిన నింతకంటె సౌమ్యత గాని చక్షుఃపథముగాని లేకుండుటచే నతఁడు ఆహ్లాదము కిలిగింపలేఁడనిభావము. ఆచంద్రుని జూచుటకంటె నీ రామచంద్రునిఁజూచిన నెక్కువ యాహ్లాదము కలుగుచున్నది.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తి తన తమ్ములతో నాడుకొనుసమయంబునఁ గౌసల్య వచ్చి నాయనా రామచంద్రా యూఁడి యూఁడి యలసినావురా తండ్రీ పాలు త్రావుదువుగాని రారా యని యెత్తుకో పోఁగా దిల్లి చంకకుఁ బోయి ఊఁ ఊఁ యని తమ్ములకుఁ బాలి మ్మని వ్రేలితోఁ దమ్ములనింక చూపి సైగలుచేయును. ఆహా యేమి భ్రాతృవాత్సల్యము.

కం॥ *తనయుయ్యెలఁబ్రక్కన ల,క్ష్మణునయ్యల లేకయున్నఁ ♦ గనుమాయం డే
మిని నుల్లాసముఁ గానఁడు, జననీస్తన్యంబుఁ గ్రోలఁ ♦ జనఁ డే మైనన్. ౧౨౩

ఏమిని – ఏమియును అను దానిలో యుకారము లోపఁబఁగా నిసూప మేర్పడును. ఉల్లాసము = సంతోషము; స్తన్యము = చనుఁబాలు.

తా త్ప ర్య ము.

ఇంకిం బండుకొను సప్పుడో తను యుయ్యాలప్రక్కిన లక్ష్మణునయ్యల లేక పోయెనా సంతోషముగా నాడుకొనుడు - నిద్దురపోడు - ఏమైనను సరే - తల్లి పాలుకూడం ద్రాగుడు.

తే॥ *పాలువిడువని యాలేత♦స్సాయముంది, ప్రతిదినమునొక్కపరియైన ♦ రాఘవుండు
సవతితల్లులయిండ్లకుం ♦ జనక విడువం, డెత్తికొని పోవ సైగల ♦ నెలమిం జేయు.
౫ ౨౪

ఒకపరి = ఒకతూరి; ఎలమిన్ = సంతోషముతో.

తా త్ప ర్య ము.

అన్నప్రాశముకూడలేక కేవలము చనుబాలు త్రావుచిఱుతవయస్సునందే దినమున కొక్కసారియైనం దనసవతితల్లులయిండ్లకుం దీసికొని పొమ్మని గోడాం డించును. సైగలుచేయును. ఎత్తుకొనిపోవునఱకు విడువడు.

ఉ॥ *కమ్మనిపాల మంటి, యెసకమ్మున గంధిజలంబు వోసి, ధూ
పమ్మున నార్చి, వెండ్రుకలం, ♦ బల్చనగా జడయల్లి, తల్లి పొ
న్నొమ్ములు వెట్టి మోమునను ♦ జుక్కయుం, గన్నులగాటు, కుంచి మో
దమ్మున ముద్దు వెట్టి పిన♦దమ్ములతోడుతం బంపు నాడంగిన్. ౫ ౨౫

కమ్మని = సువాసనగల, ఎసకమ్మున = అతిశయమున, గంధిజలంబు = పన్నీరు - సువాసనగల నీరని యర్థము. ధూపమ్మున = మహిసాక్షి - సాంబ్రాణి పొగలచే.

తా త్ప ర్య ము.

మంచిపరిమళముగల సంపెంగనూనెతో దలయంటి - పన్నీట జిలకమార్చి - దశాంగమున ధూపమునిచి - వెండ్రుకల తడియాఱకముందే గట్టి జడవేసినం బిసకపట్టును గావునం బింపిణిజడవేసి-మేనినిండ బంగారుసొమ్ములు పెట్టి-ముఖము నందుం గస్తూరిచుక్కయుం గన్నులందుం గాటుకయు నుంచి-సంతోషముతో ముద్దుపెట్టి - తమ్ములతోడ నాడుకొనుటకై కౌసల్య శ్రీరామచంద్రమూర్తినిం బంపుచుండెను.

మ॥ *ఘలుఘల్లుంచును మ్రోయ గజ్జియలు బం♦గారందియల్, లీల సు
య్యాల లూఁగ విపులోరమం దురుమణీ♦హారావళుల్, గుండలం
బులు ఫాళ్ధళ లాడం, గంకణరవం♦బుల్ మీఱఁగా, గంతులన్
చెలఁగ నైచుచు నాడఁబోవు దినముల్ ♦ శ్రీరామభద్రుం డొగిన్. ౫ ౨౬

ఉయ్యాలలూఁగఁ = ఇటునటు నాడఁగా, విపుల + ఉరమందుఁ = వెడల్పు గల యొమ్మునందు, ధాళధ్ధళలాడఁ = తళ తళ మెఱయుచుండఁగ, శ్రీరామ భద్రుఁడు = మంగళకరుఁడగు శ్రీరాముఁడు - పాండవమధ్యమాదిశబ్దములవలె నిట విశేషణమునకుఁ బదనిపాతము, ఒగిఁ = క్రమముగ,

తాత్పర్యము.

శ్రీరామచంద్రుఁడు తనకాలిగజ్జియలు - బంగారందియలు ఘల్లు ఘల్లుఁచును ధ్వనింపఁగా నట్టిస్థలమందలి హరిములు ముందు వెనకకుఁ బ్రక్కలకు నయ్యాల యూఁచినట్లూఁగుచుండఁగా చెవులపోఁగులు తళుక్కు తళుక్కు మని మెఱయుచుండఁగా చేతుల ధరించిన కంకణములు జలిబిలిధ్వనులు చేయఁగా పిల్లతనము నటించుచుకైతై తైతై యని యెగురుచు గంతులుపెట్టుచు నాయనా మెల్లఁగా బోరా మెల్లగాఁ బోరా యని తల్లి హెచ్చరించుచుండ పట్టుకొనవచ్చినవారికిఁ జిక్కక తమ్ములతోడ నాడుకొనఁ బ్రతిదినము పోవుచుండెను

౫౧౪ మొదలు ౫౨౬ వఱకుఁగల పద్యము లాంధ్రగ్రంథకర్తృ సొంత పద్యములు. వీనికి సరిగైనవి మూలమునందు లేవు. ఈగ్రంథము మూలమును ననుసరించి యుండనలె ననుఁ బిత్రాభిప్రాయముప్రకారము చొప్పున నార్ల కొలఁది పద్యములు తొలఁగించిరను పాఁపగుడ్డులవలె నందఁ దిట్టివి మిగిలిపోయినవి. తీసివేయ మనస్సురాక యుంచఁబడినవి. వీనివలన మూలమునకు బాధ లేదు.

రాజకుమారిగుణవర్ణనము

కం॥ ఈలీల రాచకొమరులు, వాలాయము గారవమున ♦ వర్ధిల్లుచు వి
ద్యాలంపటు లై నేర్చిరి, యోలిఁ సకలంబు మేలి♦యొజ్జలతోడన్. ౫౨౭

వాలాయము = ఎల్లప్పుడు; లంపటులై = అభిలాషగలవారై, మేలియొజ్జల తోడఁ = గొప్పయుపాధ్యాయుల యొద్ద; ఒజ్జలతోడ - సు. వ్యా. కారక. సూ ౧౧. ఉపయోగంబుసం దాభ్యాశకుఁ-దృతీయ నలసలగు. లంపట-ఇది తెనుఁగు పదము - శ్రమ మని యర్థము. లంపటము - సంస్కృతపదము - ఆసక్తి యని యర్థము. దేహలంపట ఇత్యాదు లసాధువులు. ఉపాధ్యాయ శబ్దభవము ఒజ్జ.

తాత్పర్యము.

ఈవిధముగ రాజకుమారు లల్లారు ముద్దుగ నోమునఁ బెరుఁగుచు విన్యయం దాసక్తులై సమస్తవిద్యలు శ్రేష్ఠులైన గురువులవలన నేర్చిరి.

కం॥ వారలలో జనకునకుఁ, శ్రీరాముఁడు ధ్వజమురీతిఁ ♦ బ్రియుఁడయ్యె గడుఁ
ధారణి భూతావళులకు, సారససంభవుఁడుఁబోలె ♦ జనవినతుండై. ౫౨౮

రాముని మహాత్వమును జెప్పుచున్నాఁడు.

ధ్వజమురీతిఁ = ధ్వజమునలె (1) తనస్థలమును బ్రకాశింపఁజేయునట్లు రామచంద్రమూర్తియును దనవంశమును బ్రకాశింపఁజేయును (2) ధ్వజము తనచుట్టునున్నవానికంటె నొన్నత్యము గలదైయుండును. ఈయనయుఁ దక్కినవారికంటె గొప్పవాఁడని భావము. (3) ధ్వజము సేనకుఁ బ్రాణమువంటిది. ధ్వజముపోయిన సేనకుఁ బ్రాణము మానము పోయినట్లే. అట్టులే రామచంద్రమూర్తి యయోధ్యకుఁ బ్రాణమైయుండెను. అయనలేకున్న నది పాడుపడినట్లే. వినుతుండై = స్తోత్రము చేయఁబడినవాఁడై, భూత = ప్రాణులయొక్క; సారససంభవుఁడువోలెఁ = బ్రహ్మవలె, జనకునకుఁ గడుఁ బ్రియుఁ డయ్యె నని భావము. రక్షణముతో పాటు శిక్షణము కార్యముగా నుంచుకొనుటచేఁ గొందఱు విష్ణువును ద్వేషింతురు. కొందఱు శివుని ద్వేషింతురు. బ్రహ్మయో దేవతలకు రాక్షసులకుఁ గార్యార్థుల కంటఱకు సముఁడే ఎవరువరములసిగినను నిచ్చుచుండుటయే యాయనపని.

తాత్పర్యము.

ఆనలువురుకుమారులలో శ్రీరాముఁడు జనులపొగడ్తకు యోగ్యుఁడై తండ్రికి సేనకు ధ్వజమునలె భూతకోటులకు బ్రహ్మదేవునివలె మిగులఁ బ్రియుఁడయ్యెను.

ఉ॥ అందఱు సర్వవేదవిదు, లందఱు శూరకులాగ్రగణ్యు, ల
య్యందఱు లోకభద్రరతు, లందఱు జ్ఞానయుతుల్, దయాళు రా
యందఱు, సత్యసత్త్వగుణు, లందఱు, సాధుమణుల్, మహోత్సు ల
య్యందఱు సుందరుల్, విబుధు, లందఱు సర్వకళాప్రవీణతన్. ౫౮౯

వీరల విద్యాభ్యాసమును జెప్పుచున్నాఁడు. సర్వవేదవిదులు = సమస్త వేదముల నెఱిఁగినవారు. శూరకుల + అగ్రగణ్యులు = వీరశ్రేష్ఠులు - ఈపదము ధనుర్వేదాధ్యయనము దెలుపుచున్నది. భద్రరతులు = మేలుచేయుటయం దభిలాషగలవారు - ఈపదము ధనుర్విద్యాభ్యాసమువలని ఫలము దెలుపుచున్నది. శస్త్రధారణఫల మాత్తరక్షణము - దీనార్త రక్షణము - "విద్యా వివాదాయ, ధనం మదాయ, శక్తిఃపరేషాం పరిపీడనాయ। ఖలస్య, సాధోర్విపరీతమేత జ్ఞానాయ, దానాయ చ రక్షణాయ" దుష్టుని విద్య వివాదమునకు, ధనము గర్వమునకు, బలము పరులఁ బీడించుటకు నుపకరించును. శిష్టుని విద్య జ్ఞానమునకు, ధనము దానమునకు, బలము పరాత్తరక్షణకు నుపయోగించును. ఈయర్థమునే సీతాదేవియు రామచంద్రమూర్తికి బోధించెను - ఆరణ్య ౧౧౪ చూడుఁడు. జ్ఞానయుతుల్ = వేదార్థజ్ఞానము గలవారు, దీనివలన విద్యాఫలము

తెలుపఁబడియె. దయాళువు = దయగలవారు. ఇది శక్తిగల ఫలమును దెలుపును - సత్యోపత్వగుణులు = దీనివలన సత్యంవద - ధర్మంచర యను వేదానుశాసనములు వల్లించుటయేగాక యనుష్ఠానమందును గలవారని భావము. అకారణముచేతనే - సాధుమణుల్ = సాధువులందు శ్రేష్ఠులు, సాధువులు కావుననే మహాత్ములు, సర్వకళాప్రవీణతల్ = చతుష్షష్టికళలయందును, విబుధులు = పండితులు, సర్వతంత్రస్వతంత్రులు.

తాత్పర్యము.

దశరథుని కుమారులు నలువురు నాలుగు వేదములు నధ్యయనము చేసినవారే. అందఱు శూరులందుఁ బేరుపొందినవారే, అందఱు జనరక్షణముఁ గోరువారే. అందఱు ధీరవంతులే, అందఱు దయావంతులే, అందఱు సత్యవాక్యధురంధరులే, అందఱు సత్త్వగుణము ప్రధానముగాఁ గలవారే, అందఱు సాధువులందు రత్నముల వంటివారే, అందఱు గొప్ప మనస్సు గలవారే; అందఱు నరువదినాలుగు విద్యలందును ప్రవీణులయిన పండితులే.

ఉ॥ రాముఁడు, శీలసంపదభిరాముఁడు, సత్యపరాక్రమక్రమో
ద్దాముఁడు, నిర్వికల్పగుణధాముఁడు, సర్వజగత్సమిష్టచో
ధాముఁడు, సాధుచిహ్నసుమదాముఁడు, భాసిలె నీలనీరద
శ్యాముఁడు వారిలోనఁ దనుచారిమ ధిక్కృతకామధాముఁడై. ౫౩౦

నలుగురుకుమారుల గుణములఁ జెప్పఁబూని తొలుత రామచంద్రమూర్తి గుణములఁ జెప్పుచున్నాఁడు. శీలసంపత్ + అభిరాముఁడు = మంచి నడవడియనెడి సంపదచే మనోహరుఁడు, ఉద్దాముఁడు = అతిశయించినవాఁడు, నిర్వికల్పగుణధాముఁడు = నిస్సందేహమగు గుణములకు స్థానమైనవాఁడు. సర్వజగత్సమిష్టచోధాముఁడు = సమస్త జగములకు నిష్టుఁడైన చంద్రుఁడు, సాధుచిహ్నసుమదాముఁడు = సజ్జనులలక్షణము లనెడు పువ్వులహారము కలవాఁడు; నీలతోయదశ్యాముఁడు = నల్లమేఘమువలె నల్లనివాఁడు - నీల్గుండినమేఘమే నల్లగానుండును. అట్టి మేఘమే వర్షముకురిసి ప్రజలకు మేలుచేయునది. అట్టులే యీయాయసయు నని భావము. రుచిచారుతల్ = కాంతియొక్క మనోజ్ఞత చేత (కలిగిన), ధిక్కృతకామధాముఁడై = సౌందర్యముచే మన్మథునికాంతిని మించినవాఁడై; మన్మథమన్మథుఁడై యని భావము. భాసిలెన్ = ప్రకాశించెను.

తాత్పర్యము.

వారిలో శ్రీరామచంద్రమూర్తి మంచిసడవడి యనెడు సంపదచేత మనోహరుఁడైనవాఁడు; సత్యమై పంచనలేని విక్రమముయొక్క రీతిచేత గొప్పవాఁడు, సత్యముచేతనే పరుల నాక్రమించువిధియందు గొప్పవాఁడు; ఎప్పటికి నేకవిధ

మైన సద్గుణమును గలవాఁడే కాని సమయమునకుఁ దగినట్లు లొకసారి యొక్క విధముగ మఱియొకసారి మఱియొకవిధముగ వర్తింపనివాఁడు; వీరు శత్రువు లని వీరు మిత్రులని వీరు గొప్పవా రని వీరు కొలఁదివా రని తారతమ్యబుద్ధిలేక సర్వ సముఁడై సమస్తజీవకోటులకు నిర్మలపూర్ణచంద్రునివలెమిక్కిలి యిష్టుఁడైనవాఁడు, సాధుచిహ్నములే పూలహారములుగాఁ గలవాఁడు, వర్షించుటకు సిద్ధముగనుండు కారుమబ్బువంటివాఁడు, దేహసౌందర్యముచే మన్మథుని ధిక్కరించువాఁడునై ప్రకాశించెను.

లక్ష్మణుఁడు తండ్రిని నీవు నాకుఁ దండ్రివికా వని దూషించెను. దశరథునిఁ జంపనైనఁ జంపెదను, చెఱసాలయందు వైచెద ననెను. ఆఁడుదానిమాటల కేమి లెమ్మనుక వదినెను దూషించెను. ఇంద్రజిత్తునిమిత్తమై నిరపరాధులయినరాక్షసులనుగూడ బ్రహ్మాస్త్రముచే సంహరించెద ననెను. సమయోచితముగ నధర్మమందును ధర్మమును బ్రవర్తింపవచ్చు నని శ్రీరామునకు బోధించెను. అన్నయగు భరతుని జంప సమకట్టెను.

భరతుఁడో కన్నతల్లిని దూషించెను. గురువును గర్హించెను.

శత్రుఘ్నుఁడో తల్లిని గైకను దూషించెను. మందరను బడఁదన్ని చంపఁబోయెను. వీరలయందైన నిట్టిలోపములు గలవుగాని యెట్టికష్టదశయందును శ్రీరామునందు నీవికారములు లేవు. కావున నుత్తములైన నాముప్పురికంటె శ్రీరాముఁడు శ్రేష్ఠముఁడయ్యెను.

ఈపద్యమందలి విశేషణము లీయర్థమును స్ఫురింపఁజేయుచున్నవి. స్థూలదృష్టి కివి దోషములుగఁ దోచినను నివి దోషములుగావు.

ఉ॥ ఏనుఁగుమీఁద నెక్కి, హయపృష్ఠమునందు, రథోపరిస్థితిన్,
భూనికి నిల్చి, కేల విలుఁ బూని, కృపాణముఁ దాల్చి, శత్రు మే
దైన ధరించి, సంగరముసందుఁ జరింప, హరింప శత్రులన్,
మానధనుండు నేర్చె; నసమానసపర్యలఁ దేల్చుఁ దండ్రినిన్. ౫౩౧

మానధనుండు = గౌరవమే ధనముగాఁ గల రాముఁడు, స్కంధమందున్ = మూఁపునందు, పృష్ఠమునందున్ = వీఁపున, శతాంగసీమలన్ = రథప్రదేశములందు, కృపాణము = ఖడ్గము, అసమానసపర్యలన్ = సాటి లేనిశుశ్రూషల చేత.

తాత్పర్యము.

ఏనుఁగుమీఁద నుండిగాని గుఱ్ఱముపై నెక్కిగాని రథస్థుఁడైకాని యేవాహనము లేక కాళ్ళపై నిలఁబడికాని - వింటితోఁగాని - కత్తితోఁగాని మఱి యే

శస్త్రమైన ధరించికాని యుద్ధము చేయుటకు, శత్రువుల సంహరించుటకు మా నమే ఘనముగాఁగల రామచంద్రమూర్తి నేర్చెను. కొండఱకుఁ గొన్ని మాత్రమే యభ్యాసపడి యుండెను. అన్నిట శ్రీరామచంద్రునకు నభ్యాసము గలదు. ఇంతవిద్య నేర్చుటయందుఁ గాలము గడుపుచున్నను తండ్రి సేవలను గొఱంత లేకుండఁ దృప్తికరముగఁ జేయుచునే యుండెను.

ఉ॥ చిన్నతనాననుండియును ♦ జ్యేష్ఠుఁడు శ్రేష్ఠుఁడు లోకరాముఁ డౌ
సన్నకు, లక్ష్మివర్ధనఁ ♦ డనంతముఁ గూరుచు స్నేహభక్తిసం
పన్నుఁడు లక్ష్మణుండు వెలి♦ప్రాణము స్వీకము నౌశరీరముక్
కిన్నను మిన్నయుక్, సకల♦కార్యహితాచరణుం డజస్రమున్. ౫౩-౭

ఇఁక మూఁడుపద్యముల లక్ష్మణ గుణవిశేషణములు చెప్పఁబడును

లక్ష్మివర్ధనుఁడు = శ్రీరామసేవ యన సంపదను వృద్ధిచేసికొనువాఁడు - లక్ష్మ ణుఁడు; చిన్నతనాననుండియును గూరుచు స్నేహభక్తి సంపన్నుఁడు = (మొల కెత్తిన మొదలుకొని మిక్కిలి పరిమళించు తులసివలె) జన్మము మొదలుకొనియే లక్ష్మణుఁడు భ్రాతృభక్తిగలవాఁడు - శ్రీరాముని పడుకయొద్దఁ దనపడుకి వేయని రాత్రియంతయు నిద్రయయిన నొందనంతటిస్నేహముగలవాఁడు (2) స్నేహ భక్త (మూఁగభక్తి నిర్బంధభక్త కాక) ప్రతిగాఁ బరిణమించినభక్త - ఈగుణ మితనికి స్వభావసిద్ధమని దీనిచే నేర్పడియె. శ్రీరామునితోడ నుండకున్న నిద్ర పోఁడని చెప్పుటచే లక్ష్మణభక్తి పరమభక్తి యని యేర్పడియె. "పునర్విశ్లేష భీరుత్వం పరమా భక్తి రుచ్యతే" ఎడఁబాటు కలుగు ననుభయమే పరమ భక్తి లక్షణము. ఇది నారదమతము. లోకరాముఁడు = లోకమునంతయు సంతోషపఱుచువాఁడు, వెలిప్రాణము = బయటనుండు ప్రాణము. స్వీకము = సొంతము, మిన్న = శ్రేష్ఠుఁడు, అజస్రము = ఎల్లప్పుడు, లోకరాముఁ డను పదముచేత రామునకు లక్ష్మణుఁడు దాసుఁడై యుండుట రాముని గుణము లకు మోహించి యని తెలియవలెను. "ఈప్రాజ్ఞనజతుండఁ దద్వారధీసద్గుణ రాజికిఁ బ్రశుఁడనై దాస్యంబు గావించెదఁ" అని లక్ష్మణుఁడే చెప్పెను. కిష్కింధ ౧౩౫ ప. 'జ్యేష్ఠుఁడౌ నన్నకు' నను పదము లక్ష్మణునకు దాస్యము జన్మముచేఁ గలిగినదని తెలుపును. స్వీకమునౌ శరీరముఁ కన్నను మిన్నయు= శ్రీరాముని కుడిభుజమును వెలిప్రాణమునగుట లక్ష్మణుఁడు శ్రీరామున కాయన శరీరమునకన్న శ్రేష్ఠుఁడు, ప్రీతిపాత్రుఁడు నయ్యె నని భావము.

శ్లో. హృదిప్రాణో గుదేపాన, స్సమానో నాభిసంస్థితః, ఉదానః కంఠదేశస్థో వ్యాన స్సర్వశరీరగః॥ అన్నట్టు హృదయస్థానమం దుండువాయువు ప్రాణమనఁ బడును. గుదమునం దపానము, నాభియందు సమానము కంఠమందు నుదానము

దేహమంతయు వ్యాన మను వాయువు లుండును. ఈవాయువులు దేహములో పలనుండి దేహమును రక్షించును, కాని వెలుపలనుండి వచ్చునాపదలనుండిరక్షింపఁ జాలవు. లక్ష్మణుఁడో శ్రీరామునకు వెలుపలనుండు ప్రాణమై దేహమునంతయుఁ దా నొక్కఁడే రక్షించుచుండును. శీర్యత ఇతి శరీరం, శృ హింసాయాం నశించునది కావున శరీర మనఁబడును. 'అనేకదోషదుష్టస్య దేహస్య' అన్నట్లు లనేకదోషములతోఁ గూడినది కావున తన శరీరముమీఁద దనకే యెప్పుడో యొక్కప్పుడు విసుగురాకమానదు. కావునఁ గనశరీరమువలె నని చెప్పక తనశరీరముకంటె నెక్కువ ప్రియమని చెప్పెను. శ్రీరామునకు లక్ష్మణుఁడు వెలుపలి ప్రాణము కావున రాముఁడు తనప్రాణమునం దెంత ప్రియముకలిగి యెంత జాగ్రత్తతో దాని రక్షించుకొనునో యంత ప్రియము లక్ష్మణునందుఁ గలిగి యాయనను నట్లు రక్షించుచుండెను. లక్ష్మణుఁడు శ్రీరామునివిషయమం ఎట్లె యుండెను లక్ష్మీవర్ధనుఁడనుటచే లక్ష్మణశబ్దము వ్యుత్పత్తి చెప్పఁబడినె. 'జ్యాపోహ్రస్వస్సంజ్ఞా ఛందసో ర్బహులమ్' అను సూత్రప్రకారము లక్ష్మీనర్ధనుఁడు లక్ష్మీవర్ధనుఁ డయ్యెను.

తాత్పర్యము.

శైశవమునొదలు తనకంటెఁ బెద్దవాఁడును గుణములచే శ్రేష్ఠుఁడును ప్రజలను రంజింపఁజేయువాఁడును నగు శ్రీరామునియందలి స్నేహము భక్తియే తనకు నైశ్వర్య మని యెంచి లక్ష్మణుఁ డాయన వెలుపలి ప్రాణమై స్వశరీరమునకంటె నెక్కుడై యుండెను. కావున సకలకార్యములందు సర్వదా తన సాఖ్య ముపేక్షించియైన హితమే చేయుచుండెను. తన ప్రాణముకంటె నాయన సుఖమే శ్రేష్ఠ మని స్వప్రాణరక్షణమందును లక్ష్యముంచక యాయనకు హితమైన పనులే చేయుచుండెను. (అన్న కపకీర్తి వచ్చుననియేకదా తన ప్రాణమిచ్చియైన విభీషణుని రక్షించుట - 'ఇతి పరం త్వదానకూల్యమేవ కరిష్యే-ప్రాతికూల్యం న కరిష్యే' యను శరణాగతివాక్యము లిచ్చట స్మరింపఁదగును.)

కం॥ జనయిత్రియె మృష్టాన్నము, గొనివచ్చి యదెంతవేడుఁగొన ముట్టండుగ
నను మాయఁడు పురుషో త్తము, డనఁగుందమ్ముండు లక్ష్మణాఖ్యుఁడు లేమిన్. ౫౩౩

శ్రీరామునికి లక్ష్మణునందుఁగల యనురాగమును జెప్పుచున్నాఁడు. అనఁగుందమ్ముఁడు = ప్రియుఁడగు తమ్ముఁడు లేమిన్ = లేనియెడ, పురుషో త్తముఁడు = శ్రీరాముఁడు - పురుషులకంటె శ్రేష్ఠుఁడు, "ద్వి. క్షరమునకంటె నక్షరమున కంటెఁ, బరికింప నేదేనివలన నుత్తముఁడ, నైతి దానను భువనామ్నాయములను, ఖ్యాతిగఁ బురుషో త్తమాఖ్య నందితిని." ద్వి-భగ. ప్రీతిపాత్రుఁ డగువాని నొకప్పుడేని నెడఁబాయలేనంతటి గొప్పవాఁడు. "క్షణమపి తే యద్విరహ- స్తిదుస్సహా"

యనికదా పెద్దలవాక్యము. నిన్ను విడిచి సీతగాని నేనుగాని నీళ్లలోనుండి బయట వేసిన చేపలవలె క్షణమైన బ్రతుకలేమని లక్ష్మణుడు చెప్పెగదా. అయోధ్య ౧౮-౩౬ ప. జనయిత్రియె = కన్నతల్లియై, పృష్ట = మనోహరమగు, ముట్టం డుక = తాకినుగూడ దాకడు, శ్రీరామునకు లక్ష్మణుడు కుడిచేయి. కుడిచేయి లేకున్న నెట్లు భుజింపసాధ్యమగున' కనమూయడు = ప్రాణములేకున్న నిద్దుర యన నెట్టిది' అనిభావము. లక్ష్మణుడు ముందు తినకున్న శ్రీరామచంద్రమూర్తి తాను భుజింపడు, ముందు లక్ష్మణుడు నిద్రింపకున్నఁ దాను నిద్రింపడు.

తాత్పర్యము.

కన్నతల్లి కౌసల్యయే తాను స్వయముగనండిన మంచిపరిశుద్ధము రుచ్యము నైన యన్నమును దెచ్చి నాయనాతినరా తండ్రితినరా నీకు వెన్నపెట్టెదను దినరా యని లాలించి బేలించి బుజ్జగించి యడుగుకొన్నను లక్ష్మణుడు తనప్రక్కన లేకుండెనా యాయన ముందుభుజింపకుండెనా యాయన్నమును వ్రేలువేసియైన శ్రీరాముడు దాకడు. ముందు లక్ష్మణుడు నిద్రింపడేని తాను నిద్దురయుఁ బోడు. ప్రాణాధారము లైన నిద్రాహారములయందుఁ బ్రీతికంటె శ్రీరామునకు లక్ష్మణునందు నతిశయస్నేహ ముండెను.

ఉ॥ రాముఁడుదారవిక్రముఁ డరణ్యముకై మృగయావినోదకే
లీమతి నశ్వ మెక్క చన ♦ లీలమెయిం జను నీడవోలె ను
ద్దామజవాన లక్ష్మణుఁడు ♦ దారుణచాపశరాసిపాణియై,
యేమఱ కెప్పుడుం దిరుగు ♦ నెంతయు భక్తిరసప్రపూర్ణుఁడై. ౫౩౪

ఉదారవిక్రముఁడు = గొప్ప పరాక్రమము కలవాఁడు, మృగయూ = వేట యను, వినోదకేలీ = వేడుక యగు నాటయందలి, మతిక = మనస్సుతో; దారుణ = భయంకరమైన, చాపశరాసిపాణియై = ధనస్సు, బాణము, ఖడ్గము ధరించిన చేతులు గలవాఁడై. బాణమును సంధించిన వింటి నొక చేతను - కత్తి యొకచేత ననిగ్రహింపవలయును. దూరపువ్రేటునకు బాణము, దగ్గఱవ్రేటునకు కత్తి. ప్రీతి యెక్కువగా నున్నచోట భీతియు నెక్కువగానే యుండును. కావున లక్ష్మణునకు శ్రీరామునియందుఁగల ప్రీత్యతిశయమే శ్రీరామున కెప్పు డేమి యపాయము వచ్చునో యని భీతిని గలుగఁజేయునట్టి దగుటచే లక్ష్మణుఁ డీవేషముతో రాము ననుసరించుట యుక్తమే. అతిస్నేహ ము పాపశంకిగదా. నీడవోలెక = విడిచి దూరముపోక యత్యంతసమీపమున నని భావము. ఉద్దామజవానక = మిక్కిలి వేగముతో - గుఱ్ఱముతో సమాన మైన వేగముతో,

తా త్ప ర్య ము.

శ్రీరామచంద్రమూర్తిని లక్ష్మణుఁడు సేవించుట యింటియం దున్నప్పుడు మా త్రమే కాదు. శ్రీరాముఁ డితరసాహాయ్యము గోరని గొప్పపరాక్రమము గలవాఁడు. అసహాయశూరుఁడై నను నాయన గుఱ్ఱము నెక్కి వేటకై యరణ్యము నకుఁ బోవునప్పు డాయన నీడవలె లక్ష్మణుఁడు శరశరాసనపాణియైతోడనే యుం డును. భ క్తిరసావేశముచే నన్ను విడిచి యొకక్షణమైన నేపుఱుక వెంటనే తిరుగు చుండును. అంతటిగొప్పవానికిఁ బరాపేక్ష లేనివానికి నాసాహాయ్య మేల? నే నేమి సాహాయ్యముచేయఁగల నని యెంచినవాఁడు కాఁడు. సేనచేయించునది స్నేహభావముగాని సామర్థ్యజ్ఞానముగాదు. శక్తినంచనలేక చేయుట ప్రధా నము.

తే॥ భరతునకునల్లెలక్ష్మణా, వరజుఁడెపుడు, ప్రాణములకంటెఁ బ్రియుఁడయి, రాణఁదనరె
భరతునందును లక్ష్మణా, వరజుఁ డెపుడుఁ, దరము లేనట్టిప్రేముడిఁ, దాల్చియుండె. ౫౩౫

ఇఁక భరతశత్రుఘ్నులగుణములు చెప్పుచున్నాఁడు. లక్ష్మణావరజుఁడు = లక్ష్మణుతమ్ముఁడు - శత్రుఘ్నుఁ డనిచేరు చెప్పక లక్ష్మణుతమ్ముఁ డని చెప్పుటచే నాయనయం దెట్టిగుణములు కలవో యన్నయం దెట్టిప్రీతివర్తనము గలవాఁడై యున్నాఁడో, యట్టిగుణము లట్టినర్తనము కలవాఁడై యీ యనయు భర తుని విషయమున నున్నాఁ డని యేర్పడెను. తమ్మునియందు ప్రేమయుంచుటచే నన్నకును, నన్నయందు భ క్తియుంచుటచేఁ దమ్ముసకును సద్గుణములు చెప్పఁబడి నవి. తరములేనట్టి = సమానములేని; స్రేముడి = స్రేమ.

తా త్ప ర్య ము.

లక్ష్మణుఁడు శ్రీరాముసం దెట్టి ప్రేతివిశ్వాసములుంచెనో యెట్టు లాయనసేవ చేసెనో యట్టులే యీయనతమ్ముఁడగు శత్రుఘ్నుఁడు భరతునిపట్ల ప్రవర్తించెను. ఆయన కాయనప్రాణములకంటెఁ బ్రియుఁడై యుండెను. భరతుఁడును శత్రుఘ్ను పట్ల నట్టివాఁ డయియే యుండెను.

క౦॥ భ్రాతలఁ బరిచితనృపహిత, నీతుల హితకాలసముప, నీతుల నగుణా
పేతుల సమస్తవిద్యో, పేతుల హ్రీయుతులఁ గీర్తి, విదితుల సుతులన్. ౫౩౬

క౦॥ శూరుల నిజతేజోజిత, సూరుల శాస్త్రాదికళల, సూరుల మారా
కారులఁ బితృశుశ్రూషో, దారులఁ గని వారిఁ గలిత, దారులఁ జేయన్. ౫౩౭

క౦॥ గురులన్ సమస్తబాంధవ, వరులన్ హితపరుల మంత్రి, వరులం గని భూ
వరుఁ డాలోచనఁ దెల్పుఁడు, ధరణిం గల రెచటనెచటఁ, దగురాకన్నెల్. ౫౩౮

ఇంక నీపుత్రులకు విద్యాగుణపూర్తులఁ దెలుపుచు సమావర్తనమునకుఁదగిన కాలము తటస్థించినటు చెప్పుచున్నాఁడు. మూఁడు పద్యము లేకాన్వయము. హితకాలసముపనీతులక్ = సరియైన కాలమున నుపనయనము చేయఁ బడినవారిని 'గర్భైకాదశేషు రాజన్యం' 'గీష్మే రాజన్యం' అను శాస్త్రమునఁ జెప్పఁబడినకాలమున నుపనయనము చేయింపఁబడినవారిని, పరిచిత నృపనీతులక్ = అభ్యసింపఁబడిన రాజనీతిగలవారిని, అగుణ + అపేతులక్ = దుర్గుణములు లేనివారిని, హ్రీయుతులక్ = అజాగ్రత్తవలన నకృత్య మాచరించిరేని చానికై సిగ్గుపడువారిని, హ్రీయుతులక్ = పూర్వపు మహాపురుషులచరిత్రము విన్నప్పుడు వారినంటివారము మనము కామైతిమి కదా యని తమనికృష్టత్వముఁ దలఁచి సిగ్గుపడువారిని, కీర్తివిదితులక్ = శాస్త్రజ్ఞానము సదాచారము గురువృద్ధభక్తి మొదలగు సద్గుణములచేఁ గలిగిన కీర్తిచే లోకులచేఁ నెఱుఁగఁబడినవారిని, రూపమును జూడనివానిని గీర్తిచే వీరి నెఱుఁగుదు రని భావము. నిజ సూరులక్ = తమ కాంతిచే జయింపఁబడిన సూర్యుఁడు కలవారిని, సూరులక్ = విద్వాంసులక్, కలిశోభులక్ = కూడిన భార్యలు గలవారిని, తగు = కులవయశ్శీలాదులఁ దగిన, రాకన్నెలు = రాచకన్నియలు.

తా త్ప ర్య ము.

రాజనీతి చక్కఁగ నెఱిఁగినవారును, సరియైన కాలమున నుపనయనము చేయఁబడినవారును, హేయగుణములు లేనివారును, సమస్తవిద్యలు నేర్చిన వారును, సత్కార్యములు చేయుటయందు సిగ్గుపడువారును, కీర్తిచే లోకులచే నెఱుఁగఁబడినవారును, శత్రులును తమ తేజస్సుచే సూర్యుని జయించిన వారును, శాస్త్రాదివిద్యలందుఁ బండితులును, మన్మథునివంటి సౌందర్యముగల వారును, పితృశుశ్రూషాపరులను గని వారికి వివాహములు చేయవలయు నని దశరథుఁ డాలోచించి తన గురులను బౌంఢవరులను తన హితమునం దాసక్తి గలవారిలను మంత్రివరులను మాచి నాకుమారులకుఁ దగిన రాచకన్నె లే యే రాజ్యమందుఁ గలరో చెప్పుఁ డని కోరెను.

విశ్వామిత్రుఁడు దశరథునిఁ జూడ వచ్చుట

కం॥ అని యోజించుచు నుండఁగ, వినుతమహాతేజుఁ డైన విశ్వామిత్రుం
డును నృపదర్శనకాంక్షుం, జనుదెంచి వచించె ద్వారసంరక్షకులతోన్. ౫౩౯

ఇంతవఱకు భగవదవతారము చెప్పఁబడియె. ఇంక గ్రంథాంతమువఱకు భగవదవతారప్రయోజనములు - శిష్టరక్షణ, దుష్టశిక్షణ ధర్మసంస్థాపనములు చెప్పఁబడును. అందు వేద్యముచేయువానికి థాన్యప్రాప్తివలె ప్రధానఫలము

శిష్టపరిపాలనమే. పైరు బాగుండుటకై గడ్డి గాదము వీకివేయునట్లు శిష్టరక్షణార్థమై దుష్టశిక్షణము కాన నది నడుమంతరపు ఫలము. ఇప్పుడు శిష్టరక్షణార్థమై దుష్టశిక్షణముఁ జెప్ప విశ్వామిత్రవృత్తాంతమును బ్రారంభించుచున్నాఁడు. ఈ రెండు చెప్పుటచేత ధర్మసంస్థాపనము చెప్పినట్లే. యోజించుచుఁ = ఆలోచించుచు; వినుత మహాతేజుఁడు = కొనియాడఁబడిన గొప్ప ప్రభావము గలవాఁడు. "విశ్వామిత్రుఁడు తాను వచ్చినకార్యము సాధింప శక్తిగలవాఁడయ్యు, రామునైభవమును బ్రకటించుటకును, ఆయనపూనిన కార్యమునకు నిమిత్తమాత్రముగ సహాయుఁడుటకునే దశరథునొద్దకు వచ్చె" నని యీపదము సూచించుచున్నది. కాంక్ష = అభిలాష.

తాత్పర్యము.

ఈ ప్రకారము దశరథుఁడు మంత్రులతో నాలోచించుచుండు సమయంబునందే యీయనసంకల్పబల మెట్టిదో కాని నాయనను దర్శింపఁ గోరిక కలిగి జగమునందంతయుఁ బ్రసిద్ధికెక్కిన మహాతేజస్సుగల విశ్వామిత్రమహర్షి వచ్చి ద్వారమునొద్ద నిలుచుండి ద్వారపాలకునితో నిట్లనియె.

ఉ॥ చెచ్చెరఁ బోయి మీపతికిఁ ♦ జెప్పుము వచ్చినవాఁడు గాధిజుం
డిచ్చటి కంచు, నన్ను విని ♦ హెచ్చినభీతిని వారి లెల్లరున్
గ్రచ్చుఁ బరువ్వాఱి, క్షితి♦కాంతుగృహంబు ససంభ్రమంబుగాఁ
జొచ్చి, మునీంద్రరాక యజ♦మానునకున్ నడి విన్నవించినన్. ౪౮౦

గాధిజుండు = గాధిపుత్రుండగు విశ్వామిత్రుఁడు, క్రచ్చున్ = (క్రచ్చు + అఱ) శీఘ్రముగా, ససంభ్రమంబుగా = త్వరతోఁ గూడినట్లుగ, అజసూనునకున్ = అజమహారాజుకొడుకైన దశరథునకు, నడిన్ = వచ్చిన యతిథి విషయమై జాగుసేయుట కోర్వక వేగముగా, అతిథిని వాకిట చాలఁ గాలము నిలఁబెట్టినవాఁడు ఆయతిథి పాపమును దాను గొని తనపుణ్యమును ఆయతిథి కిచ్చువాఁడగును. అంతియకాక విశ్వామిత్రుఁడు మహాకోపి యని ప్రసిద్ధి. ఆలస్యముచేసిన శపించునో యని భయము.

తాత్పర్యము.

ఓ ద్వారపాలకుఁడా! విశ్వామిత్రుఁడు వచ్చి వాకిట నిలువఁబడి యున్నాఁడని మీపతికిఁ జెప్పుము వాఁడు వినఁగనే భయముతోను ఆశ్చర్యముతోను ఆసనమునుండి లేచి కొలఁదిసేపు ముందుకు మొగమొకింత కాలికొలఁది యిటిపైపోయి రాజగృహంబుఁ జొచ్చి మాటఁ దడఁబడఁ గాళ్లు వడవడ వడఁక గుండెలు తటతట కొట్టుకొన రాజా రాజా విశ్వామిత్రుఁడు వచ్చి వాకిట నిలుచున్నాఁడని విన్నవించిరి.

క॥ ఆపల్లులు విని దశరథ,భూపతి సంహృష్టచిత్తముమన సపురోధుం
డై పరమేష్ఠి నెదుర్కొను, నాపవిధరుమాష్టి డాయ నరిగి న్రతీంద్రున్. ౫౪౧

సంహృష్ట = సంతోషించిన, సపురోధుండై = పురోహితునితోఁ గూడిన వాఁడై -ఆగమశాస్త్ర మనిత్యము గావున కప్రత్యయము రాలేదు. పరమేష్ఠి= బ్రహ్మను - అలుక్సమాసము. పవిధరుమాష్టి = ఇంద్రుని వలె - పవి = వజ్రాయుధము. న్రతి + ఇంద్రున్ = యమునియమన్రతములుగల విశ్వామిత్రుని, పై పద్యముతో నన్వయము.

మ॥ పరితుష్టాత్మునిఁ జేసి యర్ఘ్యమిడి సంభావించి యత్యంత మా
దర మొప్పార భఁటించి మోష్టి నిజహస్తద్వంద్వము న్నిల్వ భూ
వరునర్ఘ్యంబు గ్రహించి మాని కుశలప్రశ్నంబు గావించె నో
ధరణీశోత్తమ! నీకు నేమము కదా దారాత్మజశ్రేణితోన్. ౫౪౨

అర్ఘ్యము = పూజార్థమైన జలము- ఇది వసిష్ఠునిచే నిప్పించి, సంభావించి= గౌరవించి, అత్యంతము = మిక్కిలి, భఁటించి = కొలిచి, నిజహస్తద్వంద్వముఁ= తన రెండుచేతులను, మోష్టి = జోడించి - యంజలిచేసి, దార + ఆత్మజ + శ్రేణితోన్ = భార్యాపుత్రుల సమూహముతో.

తా త్ప ర్య ము.

ద్వారపాలకులు చెప్పిన పలుకులు విని దశరథుఁడు మిగుల సంతోషించి పురోహితులతోడ బ్రహ్మ కెదురుగఁ బోవు నింద్రునివలె నాయనను జేరఁబోయి యర్ఘ్య పాద్యాదులఁ బూజించి గౌరవించి సంతోషింపఁజేసి రెండుచేతులు జోడించి నిల్వఁగా విశ్వామిత్రుఁ డా యర్ఘ్యాదుల గ్రహించి రాజా నీకు నీభార్యలకు నీ కుమారులకు క్షేమమేకదా యని కుశలప్రశ్నంబు గావించె.

మ॥ ధరణీశా! పురమందు నెల్లరకు మోదం బౌనె? కోశంబులున్
బరిపూర్తి న్వీలసిల్లునే? జనపదావాసుల్ సుఖం బుందురే?
వరమిత్రావళికిన్ శుభంబె? యతిథివ్రాతంబుఁ బూజింతువే?
జరగుంగా సురమానుషార్చ్యులు? శిక్షోయుక్తులే శాత్రవుల్? ౫౪౩

మోదము = సంతోషము, కోశంబులు = బొక్కసములు, జనపద + ఆవాసుల్ = పల్లెలలో వసించువారు, వ్రాతము = సమూహము, సురమానుషార్చ్యులు = దేవతలయొక్కయు మనుష్యులయొక్కయుఁ బూజలు, శాత్రవుల్ = శత్రువులు - స్వార్థకతద్ధితాంతము.

రాజేంద్రా! పట్టనమందుఁ బ్రజలెల్ల సంతోషముతో నున్నారుగదా? ధనాగారము నిండుతలేక నిండియున్నదికదా? పల్లెలయందు జనులెల్ల హాయిగ

నున్నారా ? నీస్నేహితులందఱు సుఖులా? అతిథుల గారవింతువా ? దేవతలను మనుష్యులను బూజించుచున్నావా? శత్రువులను దండించుచున్నావుకదా.

కం॥ అని ప్రశ్నించినపదపడి, యనఘాత్ము వసిష్ఠు ఋషుల ♦ నరయఁగఁ జేరం
జని కుశలం బడుగఁగ నా,మునులు పరస్పరము కుశల♦మును భాషింపన్. ౫౮౮

ఋషులన్ = వామదేవాదులను,

కం॥ అంద అమందానందపు,గందళములు దీఁగపాఱ ♦ త్మ్రోవిభునిసభా
మందిరముఁ జొచ్చి యాసన,బృందంబుల నుండ మునికిఁ♦బృథ్వీశుఁడనెన్.౫౮౯

అమంద + ఆనందము + కందళములు = అధికమగు సంతోషముయొక్క మొలకలు - గగుర్పాటులు, తీఁగపాఱ = వృద్ధిచెంది వ్యాపింపఁగా, త్మ్రోవిభుని సభామందిరము = దశరథుని కొలువుకూటము, మునికి = విశ్వామిత్రునికి.

తాత్పర్యము.

ఇట్లు దశరథుని క్షేమము విచారించి వసిష్ఠ వామదేవాది ఋషులయొద్దకుఁ బోయి వారిని కుశలము ప్రశ్నింప వారును విశ్వామిత్రునికుశల మడిగిరి. ఇట్లు లోకరీతి కాకరు కుశలప్రశ్న లడిగినతరువాత నందఱు సంతోషాతిశయముచే నబ్బుచు సభాభవనము ప్రవేశించి వారివారి యాసనంబుల వారువా రుండు నెడ దశరథుఁడు విశ్వామిత్రునితో నిట్లనియె.

* దశరథుఁడు విశ్వామిత్రునిరాకకుఁ గారణ మడుగుట *

చం॥ తనయవిహీనుఁడా త్మసమ♦దారలయందుఁ దనూజుఁ గంటఁ, బో
యిననిధు లబ్బుటన్, బహుళశీ♦వృష్టుల నిర్జలసీమలన్, సుధా
శనమున, నిర్భరాభ్యుదయ♦సంగతి, నెట్టిప్రమోద మబ్బునో
మునివర! యట్టినిండుముద♦మున్ గనితిన్ భవదాగమంబునన్. ౫౮౯

ఆత్మసమదారలు = తనతో సమానులైన భార్యలు, నిర్జలసీమలన్ = జలములేని యెడారులందు, బహుళశీవృష్టులన్ = అధికవర్షములచేతను, సుధా + అశనమునన్ = అమృతమును ద్రావుటచేతను, నిర్భర + అభ్యుదయ + సంగతిన్ = పుత్ర వివాహాదిరూపమగు గొప్పయుత్సవము సంభవించినపుడును; భవత్ + ఆగమంబునన్ = నీరాకచేత.

తాత్పర్యము.

కుమారులు లేనివాఁడు కులమునందు - గుణమునందుఁ దనతో సమానురాండ్రైన భార్యలయందు దీర్ఘకాలమునకుఁ బుత్రులఁ గనుటయు, నష్టములైన నిష్క్రయములు మరల లభించుటయు, మరుభూములందు వానకురియుటయు, అమృ

తము ద్రావుటయు అధికమైన మేలుకలుగుటయు నెట్టి సంతోషము గలిగిం చునో యట్టి పరిపూర్ణానందము మీరు వచ్చుటచే నాకు లభించెను.

ఆత్మసమదార లనుటచేఁ దనజాతిస్త్రీని యథావిధి ధర్మపత్నిగా గ్రహించి యామెయందుఁ బడసినసంతానమే యుభయలోకతారకమగుటచే సంతోష కరముగాని విజాతిస్త్రీలయందుఁ బడయు సంతానము పతనకారణమగుటచే దుఃఖకరమగునుగాని సంతోషకరముగాదు.

దీర్ఘకాలము పుత్రులు లేకయుండి శ్రీరామాదులు జనించినారని విన్నప్ప డెంత సంతోషమో యిప్పు డంత సంతోషము కలిగెనని భావము.

ఉ॥ సన్నఁ గృతార్థుఁ జేయుతమి, నాకడ కిట్టలు నచ్చు టయ్యెఁగా
సన్నుతశీల! నాయెడఁ బ్ర, సన్నుఁడవై యెఱిఁగించి తేని నీ
మోన్నతి నీదుకామితము, నొప్పుగ నే సమకూర్తు నెద్ది యే
మన్ననఁ జేసి తెల్పు బతి, మాలెద వ్రాలెద నీపదద్వయిన్. ౫౧౮

కృతార్థున్ = ధన్యునిఁగా, తమిన్ = అభిలాషచేత, సన్నుతశీల=సజ్జనులచేఁ గొనియాడఁబడిన స్వభావముగలవాఁడా, ప్రసన్నుఁడవు = దయగలవాఁడవు; ఉన్నతిన్ = అతిశయముచే, కామితము = కోరిక, మన్నన = గౌరవము.

తా త్ప ర్య ము.

"ఊరకరారు మహాత్ములు వారధముల యిండ్లకడకు వచ్చుటలెల్లన్ కారణము మంగళముల" కన్నట్లు మహానుభావా! నీవు నాయొద్దకు వచ్చుటకుఁ గారణము నన్నుఁ గృతార్థుఁ జేయుటకేకాని మఱి యేయితరకారణ ముండఁజాలదు. ఏది యో యొకకారణము కల్పించుకొని నాచే నేదియో యొకకార్యము చేయించి యానెపమున నాకు శ్రేయస్సు గలిగింపనెంచితివి కావున నీవు వచ్చినకార్యము నాశ్రేయస్సు కోరియే నేను జేయవలసియున్నది. నేను జేయుటవలన నీ కొకమేలు గాని చేయకపోవుటచే నీ కొక నష్టిగాని లేదు. కావున నాయం దనుగ్రహించి నీవు వచ్చినకార్య మెఱిఁగించితివేని నది యెద్దియైనను నేను సంతోషముతోఁ జేసెదను. కావున మహాత్మా నన్ను మన్నించి నీకార్యవిధము తెలుపుము. నీపా దములపైఁబడి ప్రార్థించెదను.

క౦॥ మహిఁ దొలుత రాజఋషి వై, మహితాత్ముఁడ వైతి నిస్స, మానగురుతపో
మహిమను బ్రహ్మర్షివి మఱి, బహుథాపూజ్యుఁడవు నీవు, పరమమునీంద్రా. ౫౧౯

రాజఋషి - ఇటఁ బ్రకృతి భావము. మహిత + ఆత్ముఁడవు = గొప్పది యగు మనస్సుగలవాఁడవు; నిస్సమానగురుతపోమహిమను = సాటిలేని గొప్ప

తపస్సుయొక్క ప్రభావముచే; బహుతథాపూజ్యుఁడవు; రాజర్షివై బ్రహ్మర్షివగుట చేత నసేకవిధములఁ బూజింపఁ దగినవాఁడవు.

తా త్ప ర్య ము.

మహానుభావా! నీవు తక్కిన సామాన్య ఋషులవంటివాఁడవు కావు. జన్మముచేతనే బ్రాహ్మణుఁడై జన్మప్రభృతి నసములందే యుండి బాల్యమునుండి తపోవ్రతానుష్ఠానపరుఁడై శిక్షితుఁడైనవాఁడు బ్రహ్మర్షి యగుట విశేషవిషయ ము కాదు. నీవో రజోగుణ మధికముగాఁగల క్షత్రియుఁడవుగాఁ బుట్టి క్షాత్ర మున వర్తించుచుండి యందు రాజర్షివై సుకుమారుఁడవై యుండియుఁ దటు కున రాజ్యము భోగము సర్వము వదలి గొప్ప తపస్సుచేసి సత్త్వాతిశయ ముగల బ్రాహ్మణ్యమును సంపాదించి బ్రహ్మర్షివైతివి ఇట్లు చేసినవాఁడు లోకమున మఱియొకఁడు లేకుండుటచే నది యెంతటి దుస్సాధమో తెలియ నయ్యెడిని. ఆకారణముచే నీవు విశేషించి పూజింపఁ దగినవాఁడవు.

ఉ॥ నీవు మహాత్మ నాకడకు ♦ నేఁ డిటు వచ్చుటఁజేసి జన్మమే
పావన మయ్యె, నాబ్రదుకు ♦ పండెను నిప్పుడె సార్థకంబు నై,
కేవలమౌనిమాత్రుఁడవె ♦ కీర్తితశీల! మహానుభావ! నా
దైవమురీతి వచ్చితి వుదారమహోభ్యుదయంబు నాకగున్. ౫౮౯

ఉదార మహోభ్యుదయంబు = గంభీరమగు గొప్ప యభివృద్ధి.

తా త్ప ర్య ము.

అట్టి మహిమగల మహానుభావుఁడవు నీవు చేసికొనలేనిది పరులు నీకుఁ జేయవలసినది యగు కార్యము లేదు. అవాప్తసమస్తకాముఁడవు. అఘటన ఘటనాధురీణుఁడవునగు నీవు నాయొద్దకుఁ గార్యార్థివై వచ్చుటచే నాజన్మమే సఫలమయ్యెను. నేను జన్మమెత్తినఫలము నేఁడు లభించెను, నాపుట్టువే సార్థక మయ్యెను. నీ వేమి సామాన్యఋషివా? నా కేదియో గొప్ప శుభముఁ గలి గింపఁ గోరి వచ్చితివి. నీరాకవలన నాకుఁ దప్పక శ్రేయస్సుగలదు.

ఉ॥ పాత్రుఁడ వీవు నాయసమభాగ్యమునం జనుదెంచితయ్య వై
ధాత్రిసమాన! పావనము ♦ తద్దయు నద్భుత మయ్యె రాక, సు
క్షేత్రనివాసభాగ్య మిటు ♦ చేకుఱెఁ ద్వచ్ఛునదర్శనంబునన్,
బాత్రుఁడ నేని మీదయకుఁ ♦ బల్కఁగదే భవదీప్సితార్థమున్. ౫౯౦

పాత్రుఁడవు = ఎట్టిదానికైన యోగ్యుఁడవు; అసమభాగ్యంబునన్ = సాటి లేని యదృష్టముచేత; వైధాత్రసమాన = బ్రహ్మపుత్రుఁడగుసనత్కుమారునితో సమానుఁడా. విధాతృనపత్యము వైధాత్రి. సుక్షేత్రనివాస భాగ్యము = మంచి

పుణ్యభూమియందు వసించునట్టి యదృష్టము. తానువచ్చుటచే మాయిల్లు దివ్యక్షేత్రమయ్యెనని భావము. నీమెట్టినయది ప్రయాగమని కలదుగదా. త్వత్ + ఘన + దర్శనంబునన్ = మీగొప్పదర్శనముచేత, చేకుఱెన్ = లభించెను. భవత్ + ఈప్సిత + అర్థమున్ = మీకిష్టమైన ప్రయోజనము.

తాత్పర్యము.

ఎట్టిదానమునకైన నెంతటిదానమునకైన నీవు యోగ్యుడవే. నీ కీయరాని పదార్థము లోకమున లేదు. నేను బూర్వజన్మమునఁజేసిన గొప్పపుణ్యమునశంబున నీవు నాయొద్దకు వచ్చితివి సనఁస్తుమారి తేఁ! నీవుమాయింట పాదముంచుట చేతనే యది పవిత్రమాయెను. అదిపవిత్రమగుటయే కాదు. ఇతరులను బావనులఁజేయు సుక్షేత్ర మాయెను. కావున దివ్యక్షేత్రములయందు వసించువారికిఁ గలుగుఫలంబు నాకును లభించెను. నీదర్శనము దివ్యక్షేత్రమందలి దేవతాదర్శనమువంటిది. కావున మీరు నన్ననుగ్రహింపఁదలఁచితిరేని మీకోరిక యేమో తెలుపఁగోరెదను. దేవతాదర్శనము నిష్ఫలము పోరాదు కదా.

ఉ॥ చేయునొ వీఁడు చేయఁడొ ♦ చెప్పుదునా వలదా యటంచు గా = 3౦౦౧
ధేయ! విచారముల్ విడుము ♦ దేవుఁడ వీవిల నాదుపాలికిన్,
జేయుదు నెద్దియేనియు నశేషవిశేషశుభంబుఁ గూర్చి న
త్యాయతరక్తి వచ్చితివి ♦ ధర్మ మనుత్తమభంగి నిర్ధిలెన్. ౫౫౧

అత్యాయతరక్తిన్ = అధికమైనయనురాగముతో, అనుత్తమము = శ్రేష్ఠము చతుర్థపాదమున బ్రాదియతి'ఇదంశరీరం కౌంతేయ క్షేత్రమి త్యభిధీయతే.' భ.గీ. యన్నట్లు క్షేత్ర మనఁగా శరీరము. ఈదేహము సాయమైనను నీదర్శనముచే నిది పవిత్ర మయ్యెను. ఇందు నేను (దేవుఁడు) వసించుఫలము నేఁడు లభించెను. చేయునొ వీఁడు — ఇందిలి వకారము రెండవ పద్యమందలి మూఁడవయక్షరము. దశరథవర్తనముచే ముందువెనుక లాలోచింపక మాటచెప్పరా దని యేర్పడుచున్నది. నీకవిషయమందును ముందుమాట బాఱుటచేగదా వెనుకఁ దపింప వలసినచ్చెను.

తాత్పర్యము.

మనకార్య మితఁడు చేయునో చేయఁడో చేయి చూపించి యవలక్షణ మనిపించుకోవలెనా? ఊరకుండుట శ్రేయస్కరముకదా - కావునఁ జెప్పుదునా యూరకుందునా యని ముహూర్తము సఁదేహింపవలసిన పనిలేదు. గాధినందనా! నీవునాపాలి దేవుఁడవు. దేవుఁడు తానై చెప్పినకార్యము చేయని మనుష్యుఁడు మనుష్యుఁడా? నీ వేదిచెప్పినను దప్పకచేయుదున. నాకు విశేషశ్రేయస్సు గలిగింపఁగోరియే నీవు వచ్చితివి. అట్టి నీవు చెప్పినది నేను చేయనేని నాశ్రేయస్సునకు నేనే హాని

గలిగించుకొన్నవాఁడ నగుదునఁగదా. నీవు ధర్మమైన దానినే చెప్పుదువుకాని యధర్మమును జెప్పవు. నీవు ధర్మ మని చెప్పినదానిని జేయుటచే నా కెంతో ధర్మాభివృద్ధి యగును.

౧౯ సర్గము. విశ్వామిత్రుఁడు దశరథునకుఁ దనరాకకుఁ గారణముఁ జెప్పుట.

చం॥ అనిన వికాసభాసురము♦ఖాంబుజుఁ డై మగు రొప్ప మౌని యో
జనవర! రాఘువాన్వయము ♦ శ స్తము గాదె జగంబులందుఁ దా
నొనరు ఋతోక్తికిఁ వితర♦ణోన్నతికిఁ, భవదీయపూర్వులఁ
విను మఱపించినాఁడవు ప♦విత్రచరిత్ర దయాసమృద్ధివై. ౩౩

వికాస. అంబుజుఁడై = సంతోషముచేఁ బ్రకాశించునట్టి-తామరపూవువంటి ముఖముగలవాఁడై, గగ్గురు = పులకలు - రాఘువ + అన్వయము = రఘువంశము; శస్తము = శ్రేష్ఠమైనది. ఋత + ఉక్తికిఁ = సత్యపుమాటకును, వితరణ + ఉన్నతికిఁ = దానాతిశయమునకు, భవదీయపూర్వులఁ = నీ పెద్దవారిని - తండ్రి తాతలను, వారికంటె నెక్కువ దానము, సత్యముగలవాఁడ వని భావము. అదిగాక నీయందు విశేషదయాగుణమును గలదు.

తాత్పర్యము.

అని యిట్లు ప్రార్థించు దశరథుం జూచి సంతోషముచే వికాసము నొందిన ముఖముగలవాఁడై విశ్వామిత్రుఁ డిట్లనియె. ఓ రాజేంద్రా! రఘువంశము సత్యసంధతకు - దానమహిమకు జగంబునఁ బ్రసిద్ధిగాంచినదిగదా - అట్టి గొప్పవంశంబునఁ బుట్టిన నీ పితరెంటియందును దయాతిశయముచేతను మఱచిపోవునట్లు చేసితివి.

కం॥ కులము సవిత్రన్వయ మఁట, కులగురుఁడు వసిష్ఠుఁ డంట ♦ గుణములమేయం
బులు నఁట తదుచితభంగిని, బలికితి విది నీకు నుచిత♦పద్ధతి గాదే. ౩౪

సవితృ + అన్వయము=సూర్యవంశము, కులగురుఁడు- వంశక్రమముగ వచ్చిన యాచార్యుఁడు-వసిష్ఠుఁడు. కాఁబట్టి నీవు పలుమాఱు సదుపదేశముల వినియుందువని భావము. అమేయంబులు=ఇంతింత యని కొలువ సాధ్యముగానివి. తత్... ఫక్కి-ని — వాని కిన్నిటికిఁ దగినవిధమున, పద్ధతి = త్రోవ.

తాత్పర్యము.

నీ వంశమా సూర్యవంశము. కులగురుఁడా వసిష్ఠుఁడు. నీ గుణములూ యింత యని పరిమాణము చెప్పరానివి. ఇట్టి నీ వేరీతి మాటలాడవలయునో యట్టి యోగ్యమైనరీతిని బలికితివి. ఇది నీకుఁ దగినదేకదా.

ఉ॥ వేడిన నిత్తు నంటి పృథివీవరచంద్రమ! యెద్దియేనియుఁ
వేఁడెద నామనోగతము ♦ వేగము దానిని సంఘటించి యే
నాఁడును బొంకఁ డంచును ఘ♦నప్రథఁ గాంచుము లోకసాథులం,
బోఁడిమి నాచరిత్రమును ♦ బొల్పుగఁ దెల్పెద విన్ము సమ్మతిన్. ౫౫౪

పృథివీవరచంద్రమ = రాజోత్తములలో గొప్పవాఁడా. మనోగతము=కోరిక, సంఘటించి = చేసి, ఘనప్రథ = గొప్పకీర్తి, పోఁడిమిన్ = చక్కఁగ.

తాత్పర్యము.

రాజచంద్రా! నే నేది కోరినను దప్పక యిచ్చెద నంటివి. నా మనస్సునఁ గలదానిని వేఁడెదను. దాని నెఱవేర్చి దశరథుఁ డొట్టి సంకటసమయ మందును బొంకువాఁడు కాఁడు అను గొప్పకీర్తి సంపాదింపుము. ఇఁక నా చరిత్ర చెప్పెద వినుము.

ఉ॥ తీరుప జన్న మొం డిపుడు ♦ దీక్షవహించితి, నంతరాయముల్
గూరుప రాక్షసవ్రయము♦నూహ్యుని యుండెడు వేఁడ! వారి లే
వ్వార లనన్ సుబాహుఁడును ♦ వానికి నన్నయుఁ గామరూపులుల్
గ్రూరులు నస్త్రవంతులు న♦కుంఠబలుల్ గృతహస్తు లిప్పురున్. ౫౫౫

విశ్వామిత్రుఁడు తనకోరికను దెలుపుచున్నాఁడు. జన్నము= యజ్ఞము, తీరుపన్ = నెరవేర్పన్, అంతరాయముల్ = విఘ్నములను, వ్రయము = ఇచ్ఛలు, నూహ్యుని = సిద్ధపడి, అకుంఠబలుల్ = మొక్కవోని పరాక్రమముగలవారు, కృతహస్తుల్ = గుఱితప్పక వేయువారు, కామరూపులు = కోరినరూపము ధరింపఁ గలవారు.

తాత్పర్యము.

నే నిప్పుడొకయజ్ఞముచేయ సంకల్పించి దీక్షపూనితిని. దాని నెట్లయిన విఘ్నపఱుపవలయు ననియిద్దరురాక్షసులు పూనియున్నారు. వారు మారీచుఁడు సుబాహువు ననువారు. వారిరువురు కామరూపులు, రయాదాక్షిణ్యము లెఱుఁగనివారు, అస్త్రలక్షణము దెలిసినవారు, మహాబలులు, గుఱితప్పక కొట్టఁగలవారు.

కం॥ నెత్తుఁడు గ్రేవులు నొచియ, మొత్తఁబులుగాఁగ నురిసి ♦ మొగి వేదిపయిన్
మిత్తి సదస్యులమునఁటన్, మిత్తిని మా చ్చడఁచి మేము♦మిడుకుచు నుండన్. ౫౫౬

ఎఱచి = మాంసము, వేదిపయిన్ = అగ్నిస్థానముమీఁద, సదస్యుల్ = సభ్యులను, మిత్తిని = మృత్యువును, మిడుకుచున్ = పరితపించుచు, 'ఎఱచియ భుజియింతు రర్థి నెల్లజనంబుల్' -భార-ఆర. మృత్యుశబ్దభవము మిత్తి.

తా త్ప ర్య ము.

వా రేమిచేయుదు రనెడవేమో, నెత్తురు ప్రేవులు మాంసము కుప్పలు కుప్పలుగా వేదిమీఁదఁ గురియించి సభస్యులను దన్ని చూడవచ్చినమునులను మేము చూచుచుండఁగాఁ జంపుదురు.

క౦॥ అయసురులు విఘ్నం బటు, చేయఁగ నుత్సాహ మెడలి ♦ చేష్పడి గాసిఁ
నాయాశ్రమదేశంబును, బాయుచు నినుఁ గనఁగ నిట్లు ♦ వచ్చినవాఁడన్. ౫౫౭

ఎడలి = పోయి, గాసిఁ = శ్రమమున, చేష్పడి = బాధపడి.

తా త్ప ర్య ము.

ఇట్లు వారు యజ్ఞమునకు విఘ్నము చేయుదురు కావున నుత్సాహము చెడి ప్రయాసపడి నా యాశ్రమభూమిని వీడి నీవు సాహాయ్యము చేయుదు వను నాసతో వచ్చినాఁడను.

క౦॥ పాపాత్ముల దైత్యులపస, శాపంబున మాపి యమునిసదనంబునకుఁ
వే పుచ్చు వారి నాకుం, గోపింపఁగరాదు దీక్షఁ ♦ గొనసమయమునన్. ౫౫౮

పస = గర్వము- బలము, వే = శీఘ్రముగ, పుచ్చఁ = ఎంపను.

తా త్ప ర్య ము.

నీవు చాపము పట్టఁగలవు, శాపము పెట్టఁగలవే, నీవు వారిని విలువిద్యచే జయింపరాదా, శాపముచే ఎంపరాదా యందువేమో' ఆ పాపాత్ములబలగర్వములనేను ద్రుంచి వారిని యమలోకమునకుఁ బంపఁగలనుగాని యజ్ఞదీక్షసమయమున నేను గోపించి విల్లుపట్టను రాదు, శపింపను రాదు. తక్షసమయములందు వారు రారు. నే నేమి చేయుదును' యజ్ఞసమయమందే వారిని దండింప వలసి యున్నది.

విశ్వామిత్రుఁడు శ్రీరామునిఁ దనతోడఁ బంపుమని దశరథునడుగుట

తే॥ ముంగురులు వ్రేలుముద్దు నెఱమ్మొగమువాని, గమ్రతరమ్మైనపిల్లకూఁకటులవాని
రాము బలధాము నీదు గా♦రామసుతుని, సత్యవిక్రము నీఁగదే ♦ క్షౌతలేంద్ర! ౫౫౯

ఆ విషయమున నేను జేయవలసిన దే మనఁ జెప్పుచున్నాఁడఁ. క్షౌతలేంద్ర — రాజా; ముంగుగులు — మొగమున వ్రేలాడు నుంగరములవంటి వెండ్రుకలు, నెఱ + మొగము, నెఱమ్మొగము—అందమైనముఖము. కమ్రతరమైన—మిక్కిలి మనోహరములగు; పిల్లకూఁకటులు = పిల్లజుట్టులు; గారామసుతుని= ముద్దుకుమారుని; సత్యవిక్రమున్ = వంచనలేని పరాక్రమముగలవానిని;

పరాక్రమమున లోపము లేదని భావము. ఆయన సత్యస్వరూపుడై సత్యమును రక్షించువాడు కావున నాయన ధర్మమే యాయనను గాపాడును. 'ధర్మో రక్షతి రక్షితః.'

తాత్పర్యము.

అటులయిన నావలనఁ గావలసిన సాహాయ్యమేమి యందువా? పెద్దవాఁడవైన నీకేమియు శ్రమమియ్య నేను బలఁపలేదు. నేను గోరునది యేమనఁగా రాజా! కమలముమోఁదిఁ ద్రుమ్మెదలవలె ముద్దునెమ్మొగముమోఁద వ్రేలాడు ముంగురులు యందమైన జుసపాలుగలవాఁడై బలమునకు స్థానమైన నీగారాబు కుమారుని శ్రీరామచంద్రమూర్తిని సత్యపరాక్రమునిఁ నాకు నిమ్ము.

శా॥ నాచే రక్షితుఁ డై భవత్సుతుఁడు విఘ్నాణంబు మైఁ ద్రుంచు మా
రీచాద్యాశరకోటి దివ్యనిజని,ర్నిద్రప్రతాపోన్నతిన్
నీచుల్ వారలు, వారి రామురఁ గెడఁ డే ♦ నిర్భీకు నధింపంగ, నా
లోచింపం బని లేదు, రక్షకును జ ♦లుం, బంపుమా రామునిన్. ౫౬-౦

బాలుఁడగుశ్రీరాముఁడు మిగులగొప్పరాక్షసుల నెట్లు చంపఁగలఁ డనుటకు సమాధానము చెప్పుచున్నాఁడు. ఆశరకోటిన=రాక్షససమూహమును, దివ్యనిజ నిర్నిద్ర ప్రతాపోన్నతిన - దివ్య = అమానుషమైన - శ్రేష్ఠమైన, నిజ = తన యొక్క, నిర్నిద్ర = హెచ్చరికతోఁగూడిన, ప్రతాప = పరాక్రమముయొక్క, ఉన్నతిన = అతిశయముచేత, విఘ్నాణంబుమైఁ=సామర్థ్యముచేత-వారిని వధింపఁ గలవాఁడు శ్రీరాముఁ డొకఁడేకాని నీవు సేనలతోఁడి వచ్చియుఁ బ్రయోజనములే దని భావము.

తాత్పర్యము.

రాక్షసులతోడ యుద్ధ మంటివి- ఆరాక్షసులు మాయావులు- మహాబల పరాక్రమసంపన్నులు - సశస్త్రవేషులు నంటివి. అట్టివారితోడఁ బోరుటకు జేనెఁడు పిల్లవానిని దీసికొనిపో యి యేమిప్రయోజన మందువేమో.

నేను గాపాడుచుండఁగా నీకుమారుఁడు మారీచాదిరాక్షసుల సమూహమును దనప్రతాపాతిశయముచేత చులకనఁగాఁ ద్రుంపఁగలఁడు. వారి బలాతిశయ మెట్లున్నను దయాశౌర్యాదిగుణశూన్యులైన నీచులుగావున వారసాధ్యులుగారు. అయినను వారిని జంపఁగలబలశాలి శ్రీరాముఁ డొక్కఁడేకాని మఱి యెవ్వఁడుగాఁడు. కావున నీవాలోచింపనలసినపని లేదు. నాయజ్ఞమును రక్షింప నతఁడు సమర్థుఁడుకావున శ్రీరాముని నావెంటఁ బంపుము.

కం॥ నా కీకార్యము సేయన, నేకశుభంబులును గూర్చు ♦ నీసుతునకు న
స్తోకయశోభాసురుఁ డై, లోకంబుల నెగడు మనుజ♦లోకాధ్యక్షా! ౫౬-౧

మనుజలోకాధ్యక్షా = మనుష్యలోకమునకుఁ బ్రభువా; అస్తోకయశోభాసుకుఁడై = అధికమగు కీర్తిచేఁ బ్రకాశించువాఁడై - బలపరాక్రమాదులవచ్చెడి పేరు కీర్తి - దానాదుల వచ్చెడిది యశస్సు. సామాన్యముగ రెండును పర్యాయపదములుగ వాడఁబడును. విశ్వామిత్రయజ్ఞరక్షకుఁడనియు, అహల్యాశాపమోచకుఁడనియు, శివధనుస్సును విఱిచినవాఁడనియుఁ, బరశురాము భంగపఱిచినవాఁడనియు నిత్యాదులగుగొప్ప కీర్తులు సంపాదించినవాఁడగు నని భావము.

తాత్పర్యము.

ఈకార్యము నాకు నెఱవేర్చితివా నీకుమారునకు నెన్నియో శుభములు గలుగ నేను జేసెదను. నీపుత్రుఁడు లోకంబున విశేషము కీర్తిమంతుఁడై ప్రకాశించును.

క॥ బలగర్వితు లయ్యును బౌ,
పులు గావునఁ గాలపాశములకు వశులై
కలసమని రాము నెదుటన్, నిలువంగా లేరు నిజము, నిజము నృపాలా. ౫౬-౨

ఇంత చిన్నవాఁ డెట్లు రాక్షసులఁ జంపునన సమాధానము చెప్పుచున్నాఁడు. కాలపాశములకున్ = యమునిచేత త్రాళ్లవలెనుండు నాయుధములకు, వశులై = లోపడినవాఁడై, కలసన్ = యుద్ధమందు, మని = బ్రదికి, నిజము, నిజము - ద్విరుక్తి దార్ఢ్యార్థము.

తాత్పర్యము.

వారెంతటలముచే గర్వించినవారయ్యును బాపాత్ములును ధర్మహీనులుగావున మృత్యువశులగుటచేత యుద్ధమునందు శ్రీరాము నెదిరించి నిలువఁజాలరు. తత్కారణమునఁ బాపమెంత బలిష్ఠముగా నున్నను దుదకు ధర్మమే జయించును.

[హనుమంతుఁడు లంకనుండి మరలి వచ్చి రాక్షసులవృత్తాంతము రామచంద్రమూర్తితోఁ జెప్పుచు -

'శ్లో॥ అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ, రాక్షసానాం గృహే గృహే' రాక్షసుల యింటింట అగ్నిహోత్రములు వేదములు కలవు అని చెప్పగానే యిఁక వీరి నెట్లు సాధింప సాధ్యమని శ్రీరాముని ముఖము తెల్లబోయెనఁట. అది కని యింగితజ్ఞుఁడైన హనుమంతుఁడు వెంటనే

'దయా సత్యంచ శౌచంచ రాక్షసానాం నవిద్యతే' దయ - సత్యము - శౌచము - రాక్షసులకుఁ దెలియ వనెనఁట. ఇఁకజయించితిని భయములేదని రామచంద్రమూర్తి ప్రసన్నుఁడయ్యెనఁట. మంత్రములు - తంత్రములు - వేదములు లోనైనవి యశుచులను నిర్దయులను నసత్యవాదులను రక్షింపవు. మొదట మేలుచూపినను దుదకుఁ గీడుచేయును.]

క॥ చాలం డని కలనికిఁ బసి, బొలుం డని, విడువు పుత్త్రుఁపై మోహంబుఁ
జాలరు బ్రతుకఁగ నీసుతు, మ్రోల సురాహితులు శపథముం బ్వచియింతున్.
౬౯.౩

మోహమును = భ్రాంతిని, మ్రోలఁ = ఎదుట, = సుర + అహితులు = రాక్షసులు; శపథము = ప్రతిజ్ఞ.

తా త్ప ర్య ము.

యుద్ధముచేయ శక్తుఁడు కాఁడని పసిబొలుఁడని పుత్త్రు మోహము వదలి పెట్టుము. రాక్షసులు నీసుతుఁ దెదుట నిలువఁజాలరని ప్రమాణముచేసి చెప్పెదను.

తే॥ ఏ నెఱుంగుదు రాజేంద్ర! యీమహాత్ము, రామసత్త్వపరాక్రమోద్ధాముఁజేసి
సిద్ధతేజోధికుండు వసిష్ఠమునియు, నీకపష్ఠినుతు లెల్లరు నెఱుఁగువార. ౬౯.౪

సంసారిగానుండు నేను నాపుత్త్రునియందుఁ బుత్త్ర మోహ మెట్లు వదలుదు? నా కొడుకు బలాఁకలములు నాకుఁ దెలియకున్న నీ కెట్లు దెలియు వనిన, రాజా! శ్రీరాముఁడు పేరునకు నీకుమారుఁడేకాని లోకమునకుఁ దండ్రి. లోకము నుద్ధరించుటకై పుట్టినవాఁడు కాని నీయింట సుఖంచుచుండఁ బుట్టినవాఁడు గాఁడు. నీకొడుకని యీయనయం దెంత ప్రీతినీకున్నదో యంత ప్రీతి జగజ్జనకుఁ డైనయీయనకు లోకముమీఁదఁ గన్నది. నీవు సత్యా మెఱుఁగకి నీకుమారుఁ డనియే నీవు తలంచెదవు. సత్యా మెఱిగిన నాబోంట్లు భగవంతుఁడని చూచెదరు. కావున నీయన యందఱుసాత్త్వుఁగాని నీయొకనిసాత్త్వమాత్రమేకా దని విశ్వామిత్రుఁడు సమాధానము చెప్పుచున్నాఁడు.

రాజేంద్ర = రాజశ్రేష్ఠుఁడా! రాజులు రజోగుణప్రధానులు - వారిలో నీవు శ్రేష్ఠుఁడవు - కావున నత్యంతరజోగుణయుక్తుఁడవు కావున - నీవు సత్యా మెఱుఁగవు. ఏను = సత్త్వగుణయుక్తుఁడనై యోగీంద్రుఁడనైన నేను, కావుననే పర బ్రహ్మస్వరూపమును తెలిసికొనఁదగినవాఁడను, కావున నే నెఱుంగుదునుగాని-"జ్ఞాన మముం గప్పి యజ్ఞానంబు వెలయు, దానఁగదా జంతుతతులు మోహించు" ద్వి-భగ-౫ అధ్యాయము. అన్నటు లజ్ఞానముచేఁ గప్ప బడిన జ్ఞానముగలవాఁడనై పామరుఁడనై మోహపడెడి నీ వెఱుఁగఁజాల వని భావము. 'అహంకారవిమూఢాత్మా' యన్నట్లు లహంకారముచే నే నని చెప్పలేదు, ఏను = అనేక గురువుల సేవసేసి జ్ఞానము సంపాదించుకొన్నవాఁడను, పరాపరతత్త్వయాథార్థ్యమును నాయోగబలముచేఁ బ్రత్యక్షముగఁ జూచువాఁడను నేను - నీవన్ననో యజ్ఞాది కామ్యకర్మము లాచరించువాఁడవు; ఐహికసుఖముల వదలి జటావల్కలములు ధరించువాఁడను నేను - నీవో రజోగుణసముద్భవము లైన కామక్రోధాదుల ధరించువాఁడవు, 'గర్భభూతా స్తపోధనాః' 'నీగర్భముపోలె నీ కెపుడు గావఁగ

మమ్మఁ దగుఁ' ఆరణ్య. అన్నట్టులు ఆయనగర్భమం దుండువారము మేము-నీవో యాయన నీగర్భమున జనించెనని గర్వించువాఁడవు; యోగక్రను మెఱిఁగినవాఁడ నేను; భోగక్రమమెఱిఁగినవాఁడవు నీవు; మోక్షకామినై యాగము చేయువాఁడను నేను - పుత్రకామివై యజ్ఞము చేసినవాఁడవు నీవు; ధర్మమోక్షములఁ బాటించువాఁడను నేను - అర్థకామములఁ బాటించువాఁడవు నీవు; ఇట్టి గుణంబులుగల నేను శ్రీరామచంద్రమూర్తి యెట్టివాఁడో యెఱుంగుదునుగాని మంటిలోనుండు రత్నమువెల మంటికిఁ దెలియనట్లు నీయింట నున్నంతమాత్రమున నాయనమహిమ నీ వెఱుఁగఁజాల వని భావము. ఈ యర్థములన్నియు "ఏను" అను సర్వనామము కర్థములు. సర్వార్థములఁ జెప్పునదికదా సర్వనామము.

"సోంగవేద యదివా సకిలేతి వేద స్సందేహ్యనర్హవిద మాత్మని రంగనాథ" మ్మనియుఁ 'విధిశివ సనకాద్యై ర్ధ్యాతు మత్యంతదూర' మ్మనియుఁ బరమాత్మ యిట్టివాఁ డని యెవ్వరికిఁ నెఱుఁగరాకుండఁగా నీవుమాత్ర మె ట్లెఱిఁగితి వనిన సమాధానము చెప్పుచున్నాఁడు.

ఈ మహాత్ము నెఱుంగుదు = ఈయనను మహాత్మునిఁగానే యెఱుంగుదు. "వేదాహమేతం పురుషమ్మహాంత" మ్మని శ్రుతి యిట్లే యున్నది.

ఈ పురుషసూక్తవాక్యమేరామాయణమున 'అహంవేద్మి మహాత్మాన' మ్మని చెప్పఁబడెను. కావున రెండువాక్యములఁ జెప్పఁబడిన మహాత్ముఁ డొకఁడే యని యాయన శ్రీరామచంద్రమూర్తిగా నవగాహించిన పురుషసూక్తవాచ్యుఁ డగు భగవంతుఁడే యని యెఱుఁగ నగు.

ఏతం = ఈ, అనఁగా జగులతోఁగలసిమెలసియుండున ట్లింత సౌలభ్యము గల, పురుషం = పరమాత్మను, అహం=ఈయన నెఱుంగ ననుకూలగుణములు గల నేను, మహాంతం వేద = మహాత్ముఁడుగానే యెఱిఁగితిని. కొలఁది చెప్పరాని గుణములుగల వానినిగా నెఱిఁగితిని. ఈశ్రుతియందు ఏత మ్మని సౌలభ్యమును, పురుష మ్మని పరత్వమును జెప్పఁబడినవి. అవి యాపద్యమునను గలవు.

మహాత్ము నెఱుంగుదు ననక - ఎఱుంగుదు మహాత్ము ననుట నిర్వికల్పమైన దృఢజ్ఞానమును బ్రకటించుటకే.

మూలమునందుఁగల "అహమ్" శబ్దమునకు - శబ్దబ్రహ్మమైన విష్ణువుగాఁ గొంద ఱర్థము చెప్పుచున్నారు. అ ఇ ఉ ణ్ ఇత్యాదిసంజ్ఞాసమామ్నాయమందు అకారము మొదటియక్షరము, హల్ అని హకారము కడపటియక్షరము. ముప్రత్యాహారమున అహ మ్మని ద్వితీయయం దగు - విష్ణువు నని యర్థము. ఈ పక్షమున నాంధ్రంబున.

ఏనెఱుంగుదు నన్నచోట "ఏక" ఏనుగా నసఁగా విష్ణువునగా నెఱుంగుదు నని యు నర్థము చెప్పనగు. ఏకారమునకు విష్ణు వర్థము. "ఏకార స్తేజసి జలే రాత్రౌ హర్మ్యోదరే హరౌ" ఏ-పు. ఇది తేజస్సునకు - ఉదకమునకు - రాత్రికి - మేడ మధ్యభాగమునకు - విష్ణువునకుఁ బేరు. అని నానా. ర.

ఏకారమునకు నుత్తవిష్ణు వని యర్థముగాదు. లక్ష్మీవిశిష్టుఁడైన విష్ణు వని యర్థము. అ + ఈ = ఏ - సంస్కృత వ్యాకరణసూత్రముల ప్రకారము - అ ఈ = ఏ యగును. 'అకారః నారాయణస్య ప్రథమాభిధానస' మ్మని - అకారమునకు నారాయణుఁ డని యర్థము ఆయనభార్యయగుటచే లక్ష్మీదేవి ఈకారమున కర్థము- "ఈకారో ఽబ్జజాతే లక్ష్మ్యాం" అని నానా. ఈకారము తామరకేసరమునకు లక్ష్మికి పేరు. రామ్ - ఇది సౌలభ్యమును సూచించును. సత్యపరాక్రమ + ఉద్దామ్ - అనుటచే ఒరిత్వము చెప్పఁబడెను. సత్యుఁడు పరాక్రముఁడు భగవంతుఁడుగాక మఱియెవ్వరు? (2) 'తేజసాంహి నవయ స్సమీక్ష్యతే' 'తేజోనిధికి వయసు కారణ మగునే' యను న్యాయముగ నింతబాల్యమునసే యపరిమితపరాక్రమముగలవాఁడు. మహాత్మ్ = ఆత్మలకు నాత్మగావున గొప్ప యాత్మను, 'సత్యస్య సత్య' మను న్యాయ మిచ్చట నెఱుంగనగు 'య ఆత్మని తిష్ఠ్' అను శ్రుతి యిచ్చటఁ బ్రమాణము. ఆత్మ = దేహము - 'ఆత్మా జీవే ధృతౌ దేహే' యని యమరవాక్యము. మహాత్మ్ = గొప్పదేహముగల వానిని. ఆదేహము = అప్రాకృత దివ్యమంగళవిగ్రహము - 'సత్యస్యాప్రాకృతమూర్తి' యని స్మృతివాక్యము ప్రమాణము.

మహాత్మ్ = "సకలభూతావళి సభయంబును నే వావిరిఘట్టయిఁతు నిదియ స్రతమగు నాకున్" 3వ-2. అని చెప్పఁగల గొప్ప స్వభావము గలవానిని, రాము మహాత్మ్ = శ్రీరాముఁడుగా నవతరించి మహాస్వభావము గలవానిని- 'స ఉశ్రేయాన్ భవతి జాయమాన' యను శ్రుతి యిందుఁ బ్రమాణము. సత్యపరాక్రమోద్దామ్ = ఎల్లప్పుడు నొక్కరీతిగనుండు పరాక్రమముచే గొప్పవానిని - 'నావిజిత్య నివర్తితే' గెలిచిగాని మఱలిరాఁడని ముందు చెప్పఁబడును.

(2) నిజమైన పరాక్రమముచే గొప్పవానిని (3) సత్యముచే బరుల నాక్రమించువాఁడు సత్యపరాక్రముఁడు. ఉద్దాముఁడు = గొప్పవాఁడు, ఇట్టవానిని జూడఁగానే శత్రువులు వడియుఁట్టవానిని.

నేను నా కార్యార్థమై యిట్లు చెప్పలేదు. ఈవిషయ మెఱిఁగినవాఁడు నే నొకఁడనే కాను. మీ వసిష్ఠునికిని దెలియు ననుచున్నాఁడు.

ప్రసిద్ధతేజోధనుండు = సరస్వతీదేవిభర్త యగు బ్రహ్మదేవుని పుత్రుఁడనియు, యోగమహిమచే జ్ఞానము సంపాదించినాఁ డనియుఁ బ్రసిద్ధిచెందిన ప్రభావముగలవాఁడు (2) సత్యంవద, ధర్మంచర యని నీ కుపదేశించుట మాత్రమేకాక తా ననుష్ఠించి చూపు తేజోసంతుఁడు. వసిష్ఠమునియు = నీ కత్యంతాప్తుఁడై కులాచార్యుఁ డగు వసిష్ఠుఁడుకూడ ఇచ్చుట 'యు' అను సముచ్చయము విరోధార్థకము. నాకు వసిష్ఠుఁడు విరోధియైనను అని యర్థము. ఎవ్వని వాక్యముచే నేను బ్రహ్మర్షినయితినో యంతటి గొప్పవాఁ డనియైనను సముచ్చయార్థము. 'యద్యబ్రాహ్మణశ్చాబ్రాహ్మణశ్చప్రశ్నమేయాతాం బ్రాహ్మణాయాధిబ్రూయా' త్తను న్యాయమనుసరించి నీకు నాకు వివాదము గలిగినపుడు బ్రాహ్మణుఁడవైన నీపక్షమునకే వసిష్ఠుఁడు చెప్పుఁగాని నాపక్షమునఁ జెప్పునా యందువేని యింద్రియముల జయించి వానిని తననశమున స్థిరపఱుచుకొన్న యీయన పక్షపాతముచే ననత్యము చెప్పఁడు. అట్లు నాపక్షమునఁ బక్షపాతముచేఁ జెప్పునని నీవు సందేహించెదవేని యీయనఁగాకున్న నితరఋషుల నడిగిచూడుమనుచున్నాఁడు. ఈతపస్వినుతులు + ఎల్లరుఁ = రాజగృహసంబంధములేనివారు గనుక పక్షపాతములేనివారును, 'ఋషయ ధీరా. పరి. నంతి యోని' మ్మన్నట్లు లవతార రహస్యము నెఱింగినవారును, ప్రసిద్ధులై యాచార్యపదవినిర్వాహకులును 'గర్భస్థ ఋషిర్వామదేవ. ప్రవేదే' యనియు, 'సప్తకల్పస్థితోముని'యనియు శాస్త్రమునఁ జెప్పినట్లు బ్రహ్మజ్ఞానమున నొకరిని మించిన మఱియొకరుగు వామదేవ మార్కండేయాదులు నని యీపదముయొక్క భావము. తప. + స్థితులు = (1) దేహపోషణాదికార్యముల వదిలి దేహమును శుష్కింపఁజేయు తపస్సునందే యుండువారు (2) తపస్సు = ఉపవాసాదివ్రతాదులచే దేహమును శోషింపఁ జేయుట, అట్టివారు తపస్వినుతులు. (3) తపస్సు - జ్ఞానము, తప = ఆలోచనే యని ధాతుపారము. జ్ఞానయోగనిష్ఠులు తపస్వినుతులు (4) న్యాసవిద్య=తపస్సు- 'తస్మాన్న్యాసం తపసామతిరిక్తమాహు' యని శ్రుతివాక్యమిటఁ బ్రమాణము. తపస్వినుతులు - న్యాసవిద్యాపరులు - వీరినొక్కరినేకాంతిమున నడుగుము. వీరు సమ్మతించిరేని రామచంద్రమూర్తిని నాతోడఁ బంపుమని భావము.

ఈమహాత్ముఁడనటచే రామచంద్రమూర్తి సభయం దున్నాఁడని నిశ్చయింప బనిలేదు. 'సమాసఘటితం బీశ్వరం బొక్కి దో సూచనార్థకం బగు'- వ్యా. వ్యా. సమాస. ౧౧ సూ. 'ఈ యున్నపౌష్యపాలిక' భాసం. సమాప్తార్థమున 'ఈ' ప్రయోగింపఁబడెను.

తాత్పర్యము.

రాజేంద్రా! నే నెఱుఁగుదునయ్యా, యీ శ్రీరాముని మహాత్ముని సత్యపరాక్రముఁ డగువానిని, నామాట సందేహించెదవేని తపోబలమున మహా

తేజుఁడైన నావిరోధి యగు నీవసిష్ఠు నడుగుము. అంతటితో నీకుఁ దృప్తి లేకుండిన నిచ్చటనుండు తపస్వులనందఱ నడుగుము. వీరందఱు శ్రీరామునిమహిమ నెఱిఁగినవారే.

తే॥ వసుధ స్థిరముగ ధర్మలాభంబు మతియు, లలితకీర్తియు నొందఁగ ♦ వలతువేని
రాముఁ బంపుము నాతోడ ♦ రాజచంద్ర, లేనిపోనికుశంకలు♦ మానవయ్య.౫౬-౫౭

వసుధన్ = భూమియందు, ధర్మలాభము = ధర్మాభివృద్ధి, వలతువు = కోరుదువు, కుశంకలు = చెడ్డసందేహములు, ధర్మము = నాయాగము రక్షించుట, దుష్టుల శిక్షించుట లోనగు ధర్మకార్యమువలనఁ గల్గు నూర్ధ్వలోకసుఖము, కీర్తి = తాటకావధ, అహల్యాశాపమోక్షణము, శివధనుర్భంగము, సీతా పరిణయము, పరశురామ పరాభవము. లోనగు వానివలన వచ్చుకీర్తి, తల్లి దండ్రులకుఁ బుత్రోత్సవము పుత్రజన్మ దినమునఁ గాదు, వాఁడు లోకమున కీర్తి పరుఁడైననాఁడు, కావున శ్రీరామున కట్టికీర్తి కలిగించి నీకుఁ బుత్రోత్సవము కలిగించుటకై వచ్చి శ్రీరాము నడుగుచున్నాను.

తాత్పర్యము

రాజా! నీకు ధర్మ మభివృద్ధిచేసికొని యమూర్ధ్వలోకసుఖము పొందువలె ననిమంచి కీర్తిలోనైన యైహికఫలములు కావలయు ననియభిప్రాయ ముండెనా శ్రీరామచంద్రుని నాతోడఁ బంపుము. పనికిమాలిన సందేహములన్నియు వదలిపెట్టుము. పంపకపోయితివా నీకిహము లేదు, పరము లేదు.

తే॥ నిను వసిష్ఠుఁడు మొదలైన♦నీదుమంత్రి, వరులు సమ్మతి నిసుమఁ ♦ బంపుమనిరి
యేని పంపుము నాతోడ సుష్టముగను, రమ్యగుణభద్రు వేగమ ♦ రామభద్రు
౫౬-౬

రమ్యగుణభద్రున్ = మనోహరములైన గుణములచే మంగళకరుని.

తాత్పర్యము.

వసిష్ఠుఁడు మొదలయిన పురోహితులును - సుమంత్రుఁడు లోనగు మంత్రులును నీకుమారుని నావెంటఁ బంపుమని నీకు బోధించితిరా సంతోషముతోఁ బంపుము - వారు వలదనిరా మానము.

కం॥ దశరాత్రం బగు యజ్ఞము, దశరథ! రక్షింపవలయు ♦ దైత్యావళికిన్
వశపడ కుండఁగ దీక్షో,దశ నతికాలంబుగాకో ♦ తనయుని నిమ్మా. ౫౬-౭

దశరాత్రము = పదిదినములు చేయఁదగినది; అతికాలము = మంచికాలము మీఱిపోకుండునట్లు - 'ఏకదేశసంఖ్యావ్యయంబులకును సర్వసంఖ్యాతపుణ్య

శబ్దములకును బరమైన రాత్రిశబ్దము అకారాంతమగు' సు.వ్యా.సమాస-౫౮ సూ.

తా త్ప ర్య ము.

నేను జేయఁబూనిన యజ్ఞము సాంతమగుటకు నేఁడుమొదలు పది దినములగును. ఈయజ్ఞము రాక్షసులచే విఘ్నపడకుండ రక్షింపవలయును. కావున దీక్షాకాలము మించిపోకమునుపే నీకుమారుని నిమ్ము. తోడుకొనిపోయెదను.

కం॥ శామిత్రావనమిష వి,శ్వామిత్రుల దైత్యపతుల ♦ హరియింపఁగ వి
శ్వామిత్రుఁడు మిత్రాన్వయు, రాముని నిటు పంప వేఁడి ♦ రాజితఫణితిన్. ౫౬౮

శామిత్ర . మిషణ - శామిత్ర = యజ్ఞముయొక్క, అవనమిషణ = రక్షించుసెపమున; విశ్వ + అమిత్రులక = లోకవిరోధులన, మిత్ర + అన్వయుణ = సూర్యవంశమునఁబుట్టినవానిని, రాజితఫణితిన్ = ధిగ్గానములతోఁ బ్రకాశించునాక్యము లతో; యజ్ఞరక్షణము నెపమని చెప్పఁబడినయది నిజము కాదా యందు రేమో-కాదు. చూడు ౬౦౬ పద్యము. ఋషీశ్వరులతపస్సులలోనైనవి రక్షించుటకుఁ గాను వారివారి తపస్సులలో నావశ్యకంతు రాజున కిచ్చుచుందురు. కావున వారి తపస్సులకు యజ్ఞములకు విఘ్నములు రాకుండఁ జక్కఁగా జరుపవలసినది రాజులకు విధి. నేను అయ నని చెప్పి తప్పించుకొనరాదు. కావున నకారణము చెప్పిన దశరథుఁడు రామాదులఁ బంపఁడని విశ్వామిత్రుఁడు యాజంచెను. నీకు యజ్ఞరక్షణము ప్రధానమైనదో నేను వచ్చి రక్షించెదను. రక్షించువా రెవ్వరైన నీకేమి యని దశరథుఁడు చెప్పబోవుచున్నాఁడు.

తా త్ప ర్య ము.

యజ్ఞరక్షణము నెపముగాఁ గొని శ్రీరాముని బిలుచుకొని పోయి యాయనచే మారీచసుబాహులఁ జంపింపవలయు ననని విశ్వామిత్రుఁడు దశరథు వేఁడి చెప్పవలసిన మాటలన్ని చెప్పి దశరథునిప్రత్యుత్తరము వినఁగోరి యూరకుండెను.

ఉ॥ ఊరక కూరుచుండిన నృపోత్తముఁ జూచుసివప్యుఁ డున్న వా
హారము లాలకించి హృదయప్రవిదారణకీదృశవ్యథా
పారమహాంబుధి స్మనిఁగి ♦ వారనిశోకమునం దపించుచున్
ధారణిపాలె శస్త్రనిహతం బయికూలు ద్రుమంబుచాడ్పునన్.. ౫౬౯

వ్యాహారములు = మాటలు, హృదయ = గుండెన, ప్రవిదారణ = చీల్చులయందు; దక్ష = సామర్థ్యముగల, దుర్వ్యథా = సహింపరాని దుఃఖమను; అపార = అంతములేని, మహాంబుధిణ = గొప్పసముద్రమునందు, వారని = తగ్గని; శస్త్రనిహతము = ఆయుధముచే నణకఁబడిన, ద్రుమంబు చాడ్పునన్ = చెట్టుమ్రాకువలె.

తా త్ప ర్య ము.

విశ్వామిత్రుఁడు రామచంద్రమూర్తిని నావెంటఁబంపుమన్న మాట (౫౯ ప) వినఁగానే ముఖము వెలవెలఁబోయి ముందు గొప్పవానితో మాటచెప్పితినే, యెట్లు తప్పుదును, తప్పకుండిన శ్రీరాము నెట్లుపంపుదును, శ్రీరాముసిడచి యెట్లు బ్రదుకఁగలను? అవు ననటకు లేదు. కా దనటకులేదు - అని సహింప రానివిషాదమున మునిఁగి ముని చెప్పినమాటలు విని - వినక రామచంద్రమూ ర్తినిఁ బంపకుండిన నీవైన రిమ్మనిచెప్పనేమో యని తెలివి బిగపట్టుకొనియుండి యామాట యాయననోటరాకపోవుటచే నాశవదలి గుండెలు ప్రీలి దుఃఖసము ద్రములో మునిఁగి స్మృతితప్పి గొడ్డుంటనఱికిన చెట్టువలె నేలపైఁ బడెను.

౨౦ సర్గము. శ్రీరామునిఁ బంపఁజాలక దశరథుఁడు పరితపించుట

కం॥ ఒక్కముహూర్తం బీగతిఁ, ద్రైక్కొనమూర్ఛకును జిక్కి ♦ ధృతిగొని సుతుపై
మక్కువచే నివ్విధమున, నక్కుశికునిఁజూచుతోడ ♦ ననరిపుఁ డనియెన్. ౫౨౦

ఇదిమొదలు ౫౮ ననుకు రామచంద్రమూర్తినిఁ బంపజాలక దశరథుఁడు పరితపించుట చెప్పఁబడును.

ముహూర్తము = కొంచెముసేపు, త్రైక్కొను = అతిశయించు, ధృతి = ధైర్యము.

తా త్ప ర్య ము.

అల్పకాల మీ విధముగ స్మృతితప్పి పడియుండి ధైర్యము తెచ్చుకొని లేచి కొడుకువిూఁదనుండు మోహముచే విశ్వామిత్రునితో నిట్లనియె.

కం॥ మారాముఁడు బాలక్రీ, డారాముం డూనపోడి, శాబ్ధుం డీయం
భోరుహనేత్రుఁడు నిశిసం, చారులతో రణము సేయ ♦ శక్తుం డగునే? ౫౨౧

శ్రీరామచంద్రమూర్తిమాహాత్మ్యమును గుఱించి విశ్వామిత్రునివాక్యము లేవియు నాలోచింపక దశరథుఁడు పామరత్వంబునఁ బుత్రమోహముచే శ్రీరా మునిబాల్యమునే యెంచుచు రామచంద్రునిఁ బంప వలనుపడ దనుచున్నాఁడు.

మారాముఁడు = రాముఁడు లోకరాముఁ డని చెప్పిన విశ్వామిత్రునివాక్యము పెడచెవిని బెట్టియో మనస్సు వ్యాకులపడియుండుటచే వినఁబడని హేతువు ననో మరల మారాముఁ డనుచున్నాఁడు. మా + ఆరాముఁడు = సౌందర్య లక్ష్మికి వినోదవిహారస్థలమైనవాఁడు. ఇంతటి సుందరమూర్తిని నెట్లు పాయు దును. ఎట్లు రాక్షసులవాతఁ ద్రోయుదు నని భావము. మారాముఁడు = ఎప్పుడు నాతోడయంచేయుండి లాలింపఁబడుచుండు రాముఁడు. (2) నే నఱువదివే లేండ్లు సంతానములేక దుఃఖించి మిక్కిలి శ్రమపడి కన్న కుమారుఁడు

రాముడు -- తండ్రికి సదా ప్రీతికరుఁడు 'జనకునకుఁ శ్రీరాముఁడు ప్రియుడయ్యెఁగడుఁ' అని ముందే చెప్పఁబడెను. పామరత్వముచే = స్వీయాభిమానముచే, మా రాముఁడనినను దశరథునినోర సత్యమే వచ్చెను.మా + రాముఁడు = లక్ష్మియందు రమించువాఁడు. ఊనషోడశాబ్దుఁడు - ఊన = లోఁతపడిన, షోడశ = పదునాఱు, అబ్దుండు = ఏండ్లుగలవాఁడు, పదునాఱేండ్లకుఁ దక్కువ వయస్సుగలవాఁడు - పండ్రెండేండ్లవాఁడు, 'ద్వాదశవత్సరుఁడు' అని ఆరణ్య ౫౯ 3 పద్యము. అషోడశము బాల్య మని శాస్త్రము. కావున, అలోపలి వయస్సువాఁడు యుద్ధార్హుఁడుకాఁడు - పండ్రెండేండ్ల రాముఁ డెట్లు యుద్ధముచేయఁగలఁడని భావము' 'మైనారిటి' తీరలేదని భావము. యుద్ధార్హుఁడు కాకుండుట వయస్సు తక్కువగుటచేతనేకాదు. రాక్షసుల స్వభావములు విచారించినను నితఁడు వారలతో యుద్ధముచేయ నర్హుఁడు కాఁడనుచున్నాఁడు.

ఈయంభోరుహనేత్రుఁడు = తామరపూవువంటి కన్నులుగల వీఁడు; తామరపూవు సూర్యాస్తమానముకాఁగానే ముకులించునట్లు ఈయనయు నస్తమయముకాఁగానే నిదురించు నని భావము. రాక్షసు లన్ననో రాత్రించరులు కావున వారితో నీతఁ డెట్లు యుద్ధముచేయఁగల డని భావము.

బాలక్రీడారాముఁడు =విద్యాభ్యాసముకంటెను బాలక్రీడయం దెక్కువ ప్రీతిగలవాఁడు

నిశిసంచారులతోఁ = రాత్రియందు సంచరించు రాక్షసులతో - పగలు మనుష్యులతోనే యుద్ధముచేయలేనివాఁడు రాత్రులందు రే ద్రిమ్మరులయి మనుష్యుల భక్షించు రాక్షసులతో నెట్లు యుద్ధముచేయఁగలడు? ఒక్కరాక్షసునితోనే యుద్ధముచేయలేనివాఁ డనేకరాక్షసులతో నెట్లు యుద్ధము చేయఁగలఁ డని భావము.

రణమునేయ శక్తుం డగునే = శ్రీరాముఁడు ఆటలాడయోగ్యుఁడేకాని యుద్ధముచేయశక్తుఁడుకాఁ డని భావము. రాక్షసుఁడని-రణమని విన్నమాత్రాన భయపడుబాలుఁడు రాక్షసులతో రణ మెట్లు సేయఁగలఁడు?

ఊనషోడశాబ్దుఁడు పదునాఱేండ్లకుఁ దక్కువవాఁడు అని చెప్పినప్పుడు పదునాఱేండ్లకు నొకటిరెండుమాసములో దినములో తక్కువ యనిచెప్పనొప్పునుగాని రెండుమూఁడేండ్లు తక్కువ యని చెప్పవచ్చునా? అట్లుండినఁ బదునాలుగేండ్లవాఁడనియో, పండ్రెండేండ్లవాఁడనియో చెప్పవచ్చును గదా. కాఁగా దశరథుని వాక్యముప్రకారము శ్రీరామున కిపుడు పదునాఱవయేఁడు నడచుచున్న దని యేర్పడుచున్నది. ఆ యేటనే సీతావివాహము. అటుపిమ్మటఁ బండ్రెండేండ్లు అయోధ్యాపురవాసము అని;

శ్లో॥ సమాద్వాదశ తత్రాహం, రాఘవస్య నివేశనే
భుంజానా మానుషాన్ భోగాం, త్రయోదశసమృద్ధినీ॥

అయో. స. శ్లో.

అను సీతాదేవివాక్యమునుబట్టి యేర్పడుచున్నది. ఈ విధముగఁ జూచిన శ్రీరాము లరణ్యమునకు బయలుదేఱునప్పటికి అంతఃపురవదియెనిమిది సంవత్సరము లగును. ఇది సీతాదేవివాక్యముతో విరోధించుచున్నది. ఎట్లనిన సీతాదేవి రావణునితోఁ.

శ్లో॥ మమభర్తా మహాతేజా, వయసా పంచవింశకః
అష్టాదశహి వర్షాణి, మమ జన్మనిగణ్యతే. ఆరణ్య. స.

మహాతేజుఁడైన నాభర్త కప్పటికి నిరువదియైదేండ్లు నాకు నా జన్మమునుండి పదునెనిమిది వర్షములు అని చెప్పెను. ఈ కార్యమును బట్టి వనప్రవేశకాలమున శ్రీరామున కిరువదియైదేం డ్లని యేర్పడుచున్నది. మఱియు.

శ్లో॥ దశసప్తచ వర్షాణి, జాతస్య తవ పుత్రక
అసితాని ప్రకాంక్షంత్యా, మయాదుఃఖ పరీక్షయమ్.

అయో.స.శ్లో.

అరణ్యమునకుఁ బోవ సమకట్టి తన్నుఁ జూడనచ్చినకౌసల్యాదేవితోఁ గౌసల్యచెప్పిన యీ వాక్యమునుబట్టి శ్రీరాముఁ డరణ్యప్రయాణకాలమున కాయనకు పదునేడేం డ్లని తెలియవచ్చెడిని. ఈ పరస్పరభిన్నవాక్యములకు సమన్వయ మెట్లు? ఇందేదైన నొకటి సత్యముగా నుండునుగాని మూఁడును సత్యములు గాఁజాలవు. కావున నిం దేది సత్యము?

(1) కౌసల్యావాక్యమునకు జన్మప్రభృతి పదునేడేం డ్లని యర్థము గ్రహించితిమేని తత్పూర్వము పండ్రెండుసంవత్సరములు సీతారాము లయోధ్యయందుండుటచే వారివివాహము శ్రీరామున కైదవయేఁటనే జరిగియుండవలెను. విశ్వామిత్రునివెంటఁ బోవునప్పటికి నుపనయన మయినట్లు స్పష్టముగ నున్నది. ఐదవయేఁట నుపనయనము శాస్త్రవిరుద్ధము కావునఁ బదునే డనునది జన్మప్రభృతి గా దని ద్విజన్మత్వప్రాప్తిప్రభృతి యనియు శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవునప్పటికి ౮ + ౧౭=౨౫ ఏం డ్లగుననియు గ్రహింపవలెను. ఇఁక శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవునప్పటికి నిరువదియెనిమిదియేం డ్లను వాదము ఊనషోడశవర్షము అను మాటపై నాధారపడియున్నది. ఈ వాక్యమునకుఁ బదునాఱవవర్షము జరుగుచున్న దనియే యర్థ మందుమేని బాలుఁ డనియకృతాస్త్రుఁడని చెప్పినవాక్యము లసత్యము లగును. ౧౬ వ సంవత్సరము రాఁగానే బాల్యము పోవుచున్నది. అప్పటికి కులవిద్య రాదేని యీవల వచ్చు

పుపుడు? బాణప్రయోగము పిట్టలఁ గొట్టుటకా? కావునఁ బదునాఱేండ్లకిఁ దక్కువ యని చెప్పినపుడు పదునాఱవవర్షము పుట్టనే లేదని చెప్పవలయునుగాని పదునారవయేఁడు నడచుచున్నదనఁట సరిగాదు. పదునాఱవయేఁడు పుట్టినదికాని పూర్తికాలే దని ఊనషోడశశబ్దమున కర్థమందమా, బాలుఁడు-కాకపక్షధరుఁడు అకృతాస్త్రుఁడు - అయుద్ధయోగ్యుఁడను దశరథునివాక్యములు మిథ్య లగుచున్నవి. విశ్వామిత్రుఁడును బాలుఁడని కాకపక్షధరుఁడని అకృతాస్త్రుఁడని యంగీకరించి యట్లున్నను భయములేదని సమాధానము చెప్పెనేకాని నీ వసత్య మాడుచున్నా వనలేదుకదా. అదియును కాక మారీచుఁడు రావణునితో

"చం॥అనవుడుఁగౌశికోక్తులకు నానరపాలకుఁ డిట్లనుం దపోధన పసివాఁడు రాఘవుఁడు ద్వాదశవత్సరుఁ డస్త్రకౌశలంబున గలుగండు" అని చెప్పఁగా విశ్వామిత్రుఁడు బాలుఁ డయ్యు నాతఁడు

"చాలుఁ రాక్షసు నొంప" నని విశ్వామిత్రుఁడు బదులిడియె నని చెప్పెను. వాల్మీకిశైలియే యొకవిలక్షణమైనది. ఒకవిషయమ్మై యొకచోటసంపూర్ణముగఁ జెప్పఁబడదు. ఒకవిషయమే రెండుమూఁడుసందర్భములఁ జెప్పవలసియుండునేని యక్కడఁ గొంచె మక్కడఁ గొంచెము చెప్పునేకాని పూర్ణముగఁ దొలుతనే పునరుక్తిదోషముఁ గలుగఁ జెప్పఁడు. ఈపై వాక్యము లనువాడములేకాని మారీచుని స్వవాక్యములు కావు. దీని ననుసరించిపూర్వవాక్యము లర్థము చేసికొనవలయును. మారీచుఁడు స్వవాక్యములుగా

"ఆయెడ రాముఁ డేకవసనాంచితుఁడై శిఖియై సరోజపత్రాయతనేత్రుఁడై మెఱయు హాటకమాలికలీల వ్రేలఁగా శ్రీయుతమూర్తియై ముఖము చెల్వము నందము చాటుచుండ లేబ్రాయము."

"పొడతెంచు బాలచంద్రునివడువున శోభిల" నని చెప్పెను. పదునాఱేండ్ల వాఁడైయుండినఁ బాలచంద్రుఁ డని చెప్పియుండునా? ఈ మారీచువాక్యములఁ బట్టి శ్రీరామున కిప్పటికిఁ బండ్రెండేం డ్లనియే యేర్పడుచున్నది. ముఖమున చెల్వము నందము చాటుచుండ లేబ్రాయము అనఁగా సజాతవ్యంజనుఁడు మీసకట్టు రానివాఁ డని యర్థము. దీనికిఁ బదునాఱేండ్లవాఁడు లిట్లు సమాధానము చెప్పెదరు. రావణుని బెదరించుటకై పండ్రెండేండ్లవాఁ డని చెప్పెనేకాని వాస్తవముగా నేండ్లు పండ్రెండగుటచేఁ గాదు తాఁ సస్త్రముచే దెబ్బతినినను బాలుఁ డకృతాస్త్రుఁ డని చెప్పలేదా యందురు.

మూఁడేండ్లు తక్కువగాఁ జెప్పినంతమాత్రమునఁనే రావణుఁడు భయపడి తన పట్టు వదలువాఁ డని తలంచుటకంటె నసంభావితము మఱొండుండదు.

కవచముతోడుగనివాఁడు మీసకట్టురానివాఁడు బాలుఁ డని చెప్పిన భయ

పడనివాఁడు పండ్రెండేండ్లని చెప్పినంతమాత్రమున భయపడు నని కాఁబోలు అన్నియు సత్యముచెప్పి యిదియొకటిమాత్రమే యసత్యము చెప్పను. అకృతాస్త్రుఁడనఁగానస్త్రజ్ఞానమే లేనివాఁడని యర్థముకాదు.ఆపదమున కాయర్థము లేదు. అస్త్రప్రయోగాదులందు నభ్యాసముచే నాతితేఱిన పండితుఁడు కాఁడని యభిప్రాయము. ముందుదిన మస్త్రముల నుపదేశము నొందెను. మఱుసనాఁడు ప్రయోగింపఁబూనెను. అనుభవమువలనఁగలుగు సామర్థ్య మెక్కఁడిదో అట్టు లుండియు నంతపని చేసె నని భావము. కావున మారీచునిమాటలందుఁ బొర పాటు లేదు.

ఈమారీచునివాక్యమును సీతాదేవి రావణునితోఁ జెప్పిన

కం॥ ప్రతిభటరహితుం డగు నా,పతి కిరునదియొకసమలప్రాయం బపు డీ
తతిఁ బుట్టువాఁడగా గఁ, హితగుణ నా కిప్పుడు వదియునెనిమిదియేఁడుల్.
ఆ. ౭౬౭

యీవాక్యము బలపఱచుచున్నది. ఎట్లన - విఘ్నమైన పట్టాభిషేకమప్పటికి రామచంద్రమూర్తికి నిరువదియైదేండ్లట. సర్వకామనమృద్ధజనసుఖములఁ బదియురెండేండ్లు లిక్ష్వాకులయింటను గడిపితి' ననియు రావణుతోఁ జెప్పెను. పండ్రెండవనాఁటి వివాహమైన ప్రకారము పండ్రెండేండ్లు అయోధ్యయందు భర్త తోనుండెను గావున తగిన యేట సంవత్సరమునకిఁ గోవుట సిద్ధమే. కావున విశ్వామిత్రునివెంట రాముఁడు పోయినది పండ్రెండనయేఁడనియే యేర్పడు చున్నది.

ఊనషోడశాబ్దుఁడనిన నింకను బాల్యావస్థ తీఱలేదని చెప్పుటకే. బాల్యావస్థ పోయినఁగాని యుద్ధయోగ్యుఁడు గాఁడు. ఇప్పటి వ్యవహారభాషలో వయసు చెప్పక మైనారిటి తీఱలేదని చెప్పినట్లు పదునైదు సంవత్సరములు వెళ్లి పదునాఱవసంవత్సరము వచ్చినఁగాని యుద్ధయోగ్యుఁడు గాఁడు కావున నట్టి వయస్సు రాలేదని చెప్పుటకే ఎదాఱెంటికిఁ గర్తనానాఁడని చెప్పఁబడెను.

'కౌమారం పంచదశభిః యౌవనంతు తతఃపరం.'
'బాలోధపంచదశభి స్త్రింశద్భిస్తు కుమారకః.'

'బాల ఆషోడశాద్వ్యాబ్దాత్పౌగండ శ్చేతి కీర్త్యతే' యనియు గండుటచేఁ బదునాఱవయేఁడు వచ్చువఱకు బాలుఁడే యగును.

రామునకు వనవాసకాల మప్పటికి నిరువదియైదేండ్లయినచో నది యుపనయనమాదిగాఁ గౌసల్య చెప్పినట్లు పదునేడవ సంవత్సరమైనచో తొమ్మిదవ యేటనేకదా యుపనయనమయి యుండవలయును.

అది "గర్భాష్టమేబ్దే కుర్వీత బ్రాహ్మణస్యోపనాయనం, గర్భాదేకాదశేరాజ్ఞో గర్భాత్తద్వాదశే విశ" ఇతి మనుస్మృతివాక్యము. రాజులకు జననమాది పదియవయేట నుపనయన మని యుండఁ దొమ్మిదవయేఁట నుపనయన మనట సరిగా దని యాక్షేపము.

ముఖ్యకాలమైన పదియవయేఁడును మించరా దని దీనిభావమేకాని తొమ్మిదవయేఁటఁ జేయరా దని యిది నిషేధింపదు. ఏలయనఁ దొమ్మిదవయేఁట నుపనయనము చేయవచ్చునని వాక్యములు గలవు.

శ్లో॥ బ్రహ్మవర్చసకామస్య, కార్యం విప్రస్య పంచమే
రాజ్ఞో బలార్థిన ష్ఠస్థే, నైశ్య స్యేహార్థినోష్టమే
సప్తమే చాష్టమే వర్షే నవమే దశమే తథా
ఏకాదశే ద్వాదశేచ, హ్యుపనీయు ర్ద్విజాతయః
బ్రహ్మవర్చస మాయుష్యం, తేజోన్నాద్యం తథేంద్రియం
పశూంశ్చ కామయానావై, ప్రాప్నువంతియథాక్రమమ్॥ స్మృతిరత్నము.

అని యుండుటచేఁ దొమ్మిదవయేఁట నుపనయనము శాస్త్రసమ్మతమే.

శ్రీరామచంద్రమూర్తికిఁ బండ్రెండవయేఁటనే వివాహమైనచో సీత కాఱు సంవత్సరములేకదా, వారు భోగించినటులు బాలకాండమునఁ జెప్పఁబడెనుగదా యిది యెట్లు సాధ్య మని మఱియొక యాక్షేపము.

శ్రీరామచంద్రమూర్తికి నిరువదిరైదేం డ్లయినప్పుడు సీతాదేవికిఁ బదునెనిమిది సంవత్సరములు. ఇరువురకు నేడేండ్లు వ్యత్యాసము కలదు. రాము నకుఁ బదునైదేండ్లకు వివాహ మని యంగీకరించినచో సీతకు నెనిమిదేం డ్లగుచున్నది. అప్పుడుమాత్ర మెట్లుసాధ్యము? అదియునుగాక బాలకాండాంత మునఁ గ్రీడించి రని యున్నదికాని సంభోగశృంగారము వర్ణించి యుండలేదు. ఇందుఁ జెప్పఁబడిన యుపమానము "విభుఁడు విష్ణు వారాజసహోదరిం గలసి రాగమునఁ విలసించుచాడ్పునఁ" అనునది సంభోగము సూచింపదు. ప్రాకృత దంపతులవలె సంభోగించినట్లు, తేజస్సులనమైనట్లు, కుమారుఁ డుద్భవించినట్లు లప్రాకృతవిగ్రహులైన లక్ష్మీనారాయణులవిషయమై యేగ్రంథము చెప్పదు. బ్రహ్మయు మనుష్యుఁడు సంకల్పసంభూతులేకాని రేతస్సంభూతులు గారు. సీతారాములు పండ్రెండుసంవత్సరములు సంభోగించి యుండిన గర్భ మేల రాదయ్యె? పట్టాభిషేకమైన పిమ్మట రెండేండ్లలోనే గర్భము వచ్చెనుగదా. కావున బాలకాండాంతమునఁ జెప్పఁబడిన శృంగారవర్ణన మాంతరసంభోగమును సూచింపదు. అటైనచో వివాహకాలమునకు సీతాదేవి "పతిసంయోగసులభ" యని సీతాదేవియే చెప్పెనుగదా. (చూ- అయోధ్య. ౩౫౭-) యరదుశేమా -

సత్యమే. పతిసంభోగసులభ యని చెప్పలేదు. పతిసంయోగసులభ యనఁగా వివాహమునకు యోగ్యురా లని యభిప్రాయము. పెండ్లియాఁడు వచ్చినది కావున జనకుఁడు పెండ్లిప్రయత్నము చేసెనని భావము.

సాధారణవివాహములందే యేఁడాదిరెండేండ్లు వివాహవిషయమై లగ్నాలోచనలు జరుగుచుండఁగా మహారాజులు తగినసంబంధము నెంతకాలమునెడక వలయునో పూర్వవ్యాఖ్యాతలు సాకుమహారాజుతిరుమలముచేఁగు వెళ్ళిశరిత్వ ముచేతను బండ్రెండేండ్లరామునకు నాఱేండ్లసీతకు సంబంధము 'సంభవిష్యేన' యని యంగీకరించిరి. 'నయసా పరమింశ' లను మోక్ష్లవ్యయము 'ఇవ' శబ్దమును నన్వయించుఁ బ్రయోగాంతరబలమున కర్థము- గావున నిరవద్యమైనదే యనవలెనని సీతాభిప్రాయమనియు నిది శ్రీరాముని నిత్యయౌవనత్వమును సూచించుచున్నదనియుఁ గొందఱందురు. అ వ్యా - మీసకట్టునేనాఁ బుట్టకు మీసములు పుట్టనేలేదని యర్థము కాదు. కొంచెముగానున్నదని యర్థము. ఇదంతయుఁ గ్లిష్టకల్పన మనివేఱుగఁ జెప్పనవసరము లేదు. శ్రీరాముఁడు నిత్యయౌవనుఁడయ్యెనేని తిల్లికడుపులోనుండి పుట్టినప్పుఁడు యువకుఁడయ్యే పుట్టినాఁడుగా వచ్చెనా? అ ట్లర్థాంతరములు నిత్యయౌవనమున లేవు

గీ॥ లేమ యగపు కాంత రాఁనవ్వుచనెనని, లేమ నగిపు మ్రుచ్చిలింపఁ బలు
కంబు చూపనేర్కరుగుచున్నదికదా, నయసటంచు నాఁడ నగినువాఁడు.
(యుద్ధ ౧౧౯ ప.)

అని రాముఁ డేల నగెనని?

శ్రీరాముఁడుమాత్రమే నిత్యయౌవనుఁడు సీత నిత్యయువతికాఁదు లేమో వాస్తవమున వారు నిత్యయౌవనులైనను మూఢమానవవేషములు ధరించి యన్నివిధముల మనుష్యులనలె నటించిరి వారి విషయమునసూక్ష్ము డేఁపల వలె నటింతురా? కావున మానవభావనమునఁ బ్రశంసింపఁదగినది శ్రీరామచంద్రమూర్తి కాకపక్షధరుఁడు = జుగుపాలుగలవాఁ డని చెప్పఁ డెనుగదా కొంచెముగానైన మీసములుగలనాఁడు జుగుపా లుండుకొనునా?

మోసగాఁడని యెఱుఁగిక బ్రాహ్మణుఁడని సన్న్యసి యని తలఁచి సత్యము చెప్పకుండిన శపించునోయని భయపడి రావణునితో సీతాదేవి సత్యమే జెప్పెను. వనవాసగమనమునప్పటికి శ్రీరాముని కిరునదియైదేండ్లనియు - విశ్వామిత్రుని వెంటఁ బోవునప్పటికిఁ బండ్రెండేండ్లనియు వాస్తవార్థము గ్రహింపవలయునని.

పండ్రెండవనెలయందు శ్రీరామజననము.
పండ్రెండవయేఁట విశ్వామిత్రానుగమనము.
పండ్రెండేండ్లు అయోధ్యావాసము.

పండ్రెండేండ్లు వనసంచారము (ఇంచుమించు రెండేండ్లు పంచవటీనివాసము.
పండ్రెండేండ్లు సీత వాల్మీకాశ్రమమున దుండుట.
ఈచిత్ర మేమో తత్త్వవేత్తలకే యెఱుక- పామరప్రత్యుత్తరము యూదృచ్ఛికము.

శ్రీసీతారాము లయోధ్యయం దున్న గౌల్యావస్థను భవభూతి యుత్తర రామచరిత్రమం దేమిగ వర్ణించెనో చూడుఁడు.

శ్లో॥ పతన విరళప్రాంతో స్నిగ్ధ స్నేహోహరికుట్మలై
ర్దశనకుసుమై స్సద్యో లోకంశిశు స్సధతీముఖమ్
లలితలలితై ర్హస్తోత్తానై ర్ముహుర్ముహు రాదృతై
ర్జనక తనయా ధన్యం సాన ం మే కుతూహల మంగకై. ౨౦

ఇందు పాలపండ్లు రాలిపోయి మిగిలి మొలచు రెండంతియులుగలశిశువుగా సీత వర్ణింపఁబడెను బాలిక యిట్లుగాకయు తెల్లని నగుమో

ఊనషోడశాబ్దు డనుమాటకుఁ గొంత తీట్టము చెప్పెదము. ఎదునా అను సంఖ్యగఁతించి వాల్మీకిప్రశ్న పదియైదుండే వ్రాయఁబడెను. అంగు "చారుషోడశ కలాసహితుఁడు" అను భాగవతవాక్య ముదాహరింపఁబడెను పసునాలుకలు పూర్తియైనఁగాని దుష్టశిక్షణాదికమైన యవతారప్రయోజనము సాధింప సాధ్యపడదు. లోకవిడంబనార్థమై యవి పూర్తిచేసికొనసలసియున్నది. అస్త్ర సంపత్తి లేదు. ఈ యవతారమునకు మూలకారణభూత సీతయు నింకను జేర లేదు. సీత యెవనిదో వానితోఁ మ్రగ్గమేఁగు పనికిదా మారీచుఁడు చెప్పెను. శ్రీరామఁడు పరమయోగ్యుఁడు - రౌద్రసాత్వికమూర్తి. రక్షించుట యాయన కార్యమేకాని శిక్షించుట యాయన కార్యము గాదు. తమస్సెక్కి యున్నఁగాని సంహారకార్యము జరుగదు. అది శివశక్తి. దానిని గొంత గ్రహింపవలసి యున్నది. రాక్షసులనండఁ డంపుటకుఁ గ్రోధము తెప్పుకొనెను అనికదా వాల్మీకిచెప్పెను. కేవలము దానినే స్వీకరించిన మిగులఁ గూరిరుఁ డగును. కావున దయాగుణము కావలయును. జగన్మాతృస్వరూపిణి సీత. ఆమెను స్వీకరింప వలసి యున్నది. ఇన్నిలోపము లుండఁగా నిప్పుడే శ్రీరాముని రాక్షససంహార మున్కై పంపు మనెడవే. ఇది సరిగా గని యయోధ్యాషోడశమగుట కర్థ మందురు.

ఓయీ! సీతాసాంగత్యము లేకుండిన రాక్షసవధ యసాధ్యమేని తాటకను మారీచ సుబాహువుల నెట్లు వధించెను? సీత యొద్దలేకున్న రామచంద్ర మూర్తి కదల మెదల నేరఁ డని యర్థము కాదు. విశ్వామిత్రుఁ డుపదేశించిన బలాతిబలావిద్యలబలమున స్వశక్తిచేఁ దాటకను సంహరించెను. ఆవల నస్త్రము లుపదేశింపఁ బడుటచే వానిచే మారీచ సుబాహుల వధించెను.

పరశురాముని చేతివిల్లు లాగుకొనుటలో నాయన వైష్ణవ తేజస్సును లాగుకొని నట్లు శివునివిల్లు విఱిచి యందలి శివశక్తిని గ్రహించెను. అవల సీతాదేవిని వివాహమయ్యెను. రావణవధ కామె సాహాయ్యము కావలయును.

సీతవేఱు రాముఁడు వేఱు అని పొరుకులు భ్రమింపరాదు. భగవంతుని సంకల్ప రూపక = క్రియాశక్తి కధిష్ఠానదేవతయే లక్ష్మి కేసలకరుణామయి. భగవంతుఁడు పురుషవ్యక్తి కావునఁ గోపముతోఁ "నశింపుమా" నేనీ పాపాత్ముల శమింపను. "ఋషీణాం వ్యుత్క్రమం" శాశ్వతముగా నధోగతులపాలుచేయుదు నని చెప్పినను అమె సమీపమందుండెనా వెంటనేయుష్ణపడి రక్షించుట మనవనికాని శిక్షించుట మనవని కాదు అని బోధించి దయపుట్టఁజేసి రక్షింపఁజేయును. ఆ వాల్లభ్యశక్తి యామెయందుఁ గలదు.

తాత్పర్యము.

అయ్యా! విశ్వామిత్రమహామునీ! నిన్ను పెద్దమునకంతయు మిగ్గుడవు - కావునఁ గదా విశ్వామిత్రుఁడనఁబడి పొందితివి అట్టినీవు నాపట్లమాత్ర మమిత్రుఁడవు కానేలా? మారాముఁడింకను పాలబ్రడలయందే వినోదించువాఁడు- పదునాఱుసంవత్సరములకు లోపడినవయస్సుగలవాఁడు-కావున యుద్ధయోగ్యుఁడు కాఁడు - ఇట్టి కమల నేత్రుఁడు ధైర్యస్థయము కాఁగా నీ కమలములు ముకుళించునట్లు నిద్రచే గన్నులు మోచ్చువాఁడు రాత్రిసంచరించుచు రాత్రులం దెక్కువబలము గలవా రగు రాక్షసులతో నెట్లు యుద్ధము చేయఁగలఁడు?

సీ॥ కలదు నాకొక్కయక్షౌహిణీసేన పూర్ణంబుగా దానిఁ దూర్ణంబ తోడు
కొనము నీవచ్చెదఁ గ్రుంపరిశ్రాంతక్రూరశీలురు నాభృత్యులు వీరవరులు
దైత్యులతోఁ డయుద్ధం బొనరింపఁగ, శిక్షితమంత్రులు నీసహాయకులు
సేధనుష్పాణి నై నిఖలయోధులతోఁ దఁ, గాచెద యజ్ఞంబుఁ గడిమి మెఱసి

తే॥ ప్రాణములు మీఁది బాయుఁడుయింతపనికి, రాక్షసులతోడఁ బోరుచుఁ ద్రాసమేది
సవనరక్షణమును నేను జలుపువాఁడ, నమ్ము నామాట యోమునినాథచంద్ర!
౫౭౨

నేను గోరిన దిచ్చెద నంటివి. నాకార్యము నెఱవేర్చెద నంటివి. ధృవు డిట్లు చెప్పుచున్నాఁడవు. యజ్ఞమునుగాంక్షించు మరెవఁ డీయని యడుగు నని దశరథుఁడు సమాధానము నెప్పుచున్నాఁడు. అక్షౌహిణీసేన = అక్షౌహిణి యను సంఖ్యగలసేన - దీనిపరిమాణ మిట్లు భారతమునఁ జెప్పఁబడినది.

సీ॥ పదరథమొక్కండు వారణమొక్కండు,తురగముల్ మూఁడుకాల్వురును నేవు
రను సంఖ్యగలయది యగుఁ బంక్తి యగ్రిగు,ణంబైన సేనాముఖంబు దీని

త్రిగుణంబు గుల్మంబు ముమ్మడు గను, గణము తద్గణము త్రిగుణితమైన వాహినియగుదానివడిమూఁటగుణియింపఁ,బృథనానాఁబరఁగుఁదత్పృతనమూఁట

గీ॥ గుణితమైనఁ జమువగుఁమఱిదానిము, ష్మఁగనీకినీ సహస్రాఖ్య నొనరు
నదియుఁ బదిమడుంగలైన నక్షౌహిణి, యీ నిరంతరప్రమాణసంఖ్య.
భార. ఆది. ౯౦ ప.

దీనిప్రకారమునఁగూడ ౨౧,౮౭౦ ఏనుగులు-ఇన్ని రథములు - ౬౫,౬౧౦ గుఱ్ఱములు-౧,౦౯,3౫౦ కాల్బలముగల సేన యక్షౌహిణి యనఁబడును. అక్షోహిణి= అక్షౌహిణి, పూర్ణంబుగఁ = కొఱఁతలేక; తూర్ణం = శీఘ్రముగానే, క్రూరశస్త్రాస్త్రకోవిదులు=కఠినమైన శస్త్రములప్రయోగమందు - నస్త్రప్రయోగమందుఁ బండితులు, శక్తిమంతులు = శక్తిగలవారు, ధనుష్పాణినై = వింటిని జేతియందు ధరించినవాఁడనై, త్రాసమేది = భయములేక, సవనము = యజ్ఞము.

తాత్పర్యము.

ఓవిశ్వామిత్రమునీంద్రా! యజ్ఞరక్షణముగదా నీకుఁ బ్రయోజనము - దానిని నేను నెఱవేర్పఁగలను - నాకుఁ బూర్ణముగ నొకయక్షౌహిణిసేన గలదు. ఇంతసేనను దీసికొని యిదిగో నీవెంటనే వచ్చెదను - నాభటులు శస్త్రవిద్యయందు నస్త్రవిద్యయందు మిగుల సమర్థులు, వీరులు కావున రాక్షసులతో యుద్ధముచేయుటయందు శక్తిగలవారు - మిగుల సాహసముగలవారు. నేనును ఒంపుటయే కాదు. నేను కోదండధరుండనై యుద్ధభటులతోడ వచ్చి నీయాగమును నాదేహమందుఁ బ్రాణము లుండువఱకు రాక్షసులతో యుద్ధముచేసి రక్షించెదను. మునీశ్వరా! నామాట నమ్ముము.

క॥ బాలుని నవిదితవరశర,జాలు బలాబలవిమోహు ♦ సమరమునేర్పుల్
చాలనిఁ శీరకపోలు సు,శీలునిఁ గొనిపోవ నీకుఁ ♦ జెల్లునె చెపుమా. ౫౮3

బాలునిఁ = యుద్ధయోగ్యమైన వయస్సురాని పసివానిని. అవిదితవరశర జాలునిఁ = శ్రేష్ఠమైన బాణసమూహములు ప్రయోగింపఁ దెలియనివానిని; బలాబలవిమోహుఁ = శత్రువుల బలాబలములు దెలియనివానిని; సమరము నేర్పుల్ = యుద్ధముజేయుటయందలి చమత్కారములు; శీరకపోలుఁ = పాల బుగ్గలుగలవానిని. సుశీలునిఁ=మంచిసడవడిగలవానిని, దుష్టులతోఁ నెట్లుమెలఁగవలయునో తెలియనివాని నని భావము. ఇది పుత్రస్నేహముచేఁ జెప్పినమాటయే గాని వాస్తవము గాదు. ఇంతటియనడల నేల విశ్వామిత్రుఁ డడుగవచ్చును? ౫౮2 వ పద్యమందు శూరుల నని చెప్పఁబడెను.

తాత్పర్యము.

మునీంద్రా! నీవు కోరినకార్యము ముక్కాఁకలఁ దీరిన యింగసేనతో రణమున గడిదేఱిన నేను వచ్చిసాధించుటయే కష్టమని తోఁచుచుండగా యుద్ధదోగ్ధ్యఁడు కాని పసికూనను, విలువిద్య చక్కఁగాఁ దెలియని వానిని, నెవఁడు బలవంతుఁడో, యెవఁడు బలహీనుఁడో - బలహీనులతో నెట్లు పోరవలయునో, బలవంతులితో నెట్లు రణము సేయవలయునో తాఁకుదప్పులు తెలిసినివానిని యుద్ధనైపుణిలేని పాలబుగ్గలు గలవానిని మంచివారితో మెలఁగఁగలవాఁడేకాని దుష్టులనడ వడులుగాని వారితో మెలఁగువిధముగాని తెలియనివానిని నీవు రాక్షసుల తోడ యుద్ధముసేయఁ దీసికొని పోవుట న్యాయ్యమా?

కం॥ క్రించులనఁ దృఢపరిచిత,నించినలఁ మనిజభుజుల ♦ వధియింపఁగ లేఁ
జుంచుం గలశౌలుఁడు వాఁ, డించితగతి నిన్నుశిక్షఁ ♦ డగుము మహాత్మా! ౫౭౪

క్రించులనఁ = నీచులను, ఒకానొకచో స్మృతంబు ప్రతంబుగానైనను, 'డు లడియుచుంగాక, గవంబుచుంబోలె.' దృఢపరిచితనించినలఁ = చక్కఁగ నభ్యసించిన మోసముగలవారిని, మనిజభుజుల = రాక్షసుల, = నధియింపఁ గఁ = చంపుటకు, లేఁజుంచుఁ = లేత పిల్లకూఁకుటిల్లు.

"కం॥ చుంద్ర డవు నొలుద్రావు ము,నించితముగనడుఁబాలద్రావి నితోఁ
జుంచోడవనము లీలా,చుంచుద్రై యతఁడు చుంచుఁజూ నరేంద్రా!"

భాగ. ౧౦ స్కం.

లీలాచుంచుండు = క్రీడయందు నేర్పరి.
మహాత్మా = గొప్పమనస్సుగలవాఁడా!

తాత్పర్యము.

కుశికనందనా! కులముచేతను గుణముచేతను నీచులు - ఉగ్గుపాలతోడ వంచనము నేర్చినవారు - మనుష్యులను దినువారు నగు రాక్షసులను వధియించుటకు గొప్పకులమునఁబుట్టి గొప్పగుణములుగలవాఁడై వంచన మను నెట్టిదో యెఱుఁగకయుండు మనుష్యుఁడు నందుఁ బిల్లజుట్టుకూడఁ దీయని పసిబాలుఁడు సమర్థుఁడగు - నని గొప్పమనస్సుగలవాఁడవు ఆలోచనచేయఁడవు ఎట్లు తలంచితివయ్యా!

తే॥ *పండుకొనలేఁడు తోడు నొక్కండు లేక,చీఁకటిని నొంటిసమమన్నఁ♦జికిలుఁజికిలు
నట్టినాపట్టి యడవుల ♦ గుట్టలందు, నెట్టులు చరింతు, నాకడుఁ♦పెట్ట లోర్చు.౫౭౫

చికిలుఁ జికిలుఁ = చనువుచే రానియేడ్పుతోఁ గన్నులు నులుముకొనుచు - సన్నగొంతుతో మిక్కిలి నేడ్చును. భృశార్థకమున ద్విరుక్తి. పట్టి = కొడుకు, గుట్టలందుఁ = పర్వతములందు. విషమాలంకారము.

తా త్ప ర్య ము.

అయ్యా, మునీశ్వరా! మారాముఁడు రాత్రివేళఁ బ్రక్కన మఱియొకరు (తల్లి తోడులేక పండుకొనుటకు భయపడును. చీఁకటిలో నొంటిగాఁ బొమ్మంటిమా నాలియేమ్పు లేఁపుచును. ఇటువంటి నాకొడుకు కాఱడవులందు గుట్టలందు మిట్ట లందు నెట్లు నీవెంట నడువఁగలఁడు? ఒకవేళ వాఁడు మనమాట మీఱలేక నడచినను నాకడు సెట్టులయ్యా సహించును? భగ్గు మనదా? ప్రాణములు నిలుచునా? నాకు వాఁడు ప్రాణము. వాఁడు కష్టపడుట యన నాప్రాణము కష్టపడుటయేకదా.

తే॥ *పండుకొనఁ దల్లి కేలిడి ♦ దిండుగాఁకఁ, మీఁద నొండొక చెయిసై చి♦మేలికథలు
చెప్ప నూఁకొట్టుచును గను♦తెప్పమూయు,కూన ముండ్లను తాలన♦మ్రొగ్గు నెట్లు?
౫౭౬

కేలిడి = చేయియుంచి, కూన = లేఁతశిశువు

తా త్ప ర్య ము.

రాత్రులందుఁ దల్లి ముందుగాఁ బండుకొని తనచేయి దిండుగాఁ బెట్టఁగా నందు శిరస్సుంచి తన మీఁదఁ దల్లి రెండవచేయివైచి కథలుచెప్పుచుండఁగా నూఁకొట్టు చుఁ గొట్టుచు నట్టులే నిద్రపోవు పాలుఁగు ముండ్లలో రాళులలోఁ గటికినేలపై నెట్లయ్యా పండుకొనును?

తే॥ *గిల్లినన పాలు బుగ్గలఁ ♦ చల్లుమనును, దీని గుచ్చియు నాఱని♦తీఁగచాటు
పిండెయతఁడీడి నడవులఁ ♦ గందమూల,ములను దిని వారితోఁబోరు♦సలుపుటేఁడి.
౫౭౭

తీరన్ = పూర్ణముగా, ఉచ్చి = బ్రహ్మరంధ్రము - మాడిపట్టు, ఆఱని = తడిదీయని, తీఁగచాటుపిండె = స్వతంత్రముగా బయటరాలేక పరులరక్షణము లో నుండువాఁడు. చిల్లుమనును = ధ్వన్యనుకరణమందు పుగాగమము.

తా త్ప ర్య ము.

అయ్యా, చెక్కుగిల్లినఁ బాలు చిల్లు మని గాఱుచున్నదే- అంతలేఁబ్రాయమే- ఇంకను బూర్ణముగ నచ్చియు నాఱలేదే - ఒకరిచాటున నుండవలసినవాఁడే- వీఁడేమి? యడవులలోఁ గందమూలములు దిని రాక్షసులతో యుద్ధముసేయు టేమి? ఇది యెట్ట యసంభావితకార్యమో యాలోచింపవైతివిగదా.

కం॥ రాముని నెడఁబాసియు నే, నీమహి జీవింపఁగలనె ♦ తృటియొకఁడైనన్
రామునిఁగొనిపోకుమికా, యోమునివర! నీదుచరణ♦యుగము భజింతున్. ౫౭౮

తృటిక = అల్పకాలమైనను, నీదు = నీయొక్క, షష్యర్థిమును నేకనచసము నందు వచ్చును. నాదు - నీదు.

తా త్ప ర్య ము.

అయ్యా, శ్రీరామచంద్రమూర్తి యనఁగా నాప్రాణమే వానికి నాకు నెడఁ బాపితివేని నాప్రాణ మీదేహమున నిలుచునా? వానినెంట నాంగి విడిచి పోవునేకాని. కావున మునీశ్వరా! నన్నఁ జంప నీకు నిష్టములేదేని మారాముని దీసికొని పోకుము. నీచరణసేవ చేసెదఁగ.

క॥ రామునిఁ దప్పకతోడ్కొని,పో మదిలోఁ గలఁతు వేసి ♦ పురుహూతసేనా
స్తోమముతో నానతినిబడి, నోమునినా నేను వత్తు ♦ నో సఁగుము య జ్ఞున్. ౫౮౯

పురుహూతసేనాస్తోమము = మిక్కిలి గొప్పదగు సేనలసమూహము.

తా త్ప ర్య ము.

ముసీంద్రా! నేఁ గోరినది రామచంద్రమూర్తినిఁ బంపు మని - ఎమిటికనిన యజ్ఞరక్షణమున కని కారణము చెప్పితిని నాయజ్ఞమును నీవు రక్షింపుమని నేను గోరలేదు అనెదివా—యట్లైన ఒలయంతముగా శ్రీరామునే తీసికొనిపొమ్ము. వానినెంబడి నపారసేనతో నేను వచ్చెదను. వలదనక నాకగ్ని నిమ్ము.

క॥ పొడమిన దాదిగ నేమును, నడచెను నాప్పదులవేలు ♦ నా కతిదు ఖం
పడి కొడుకును శ్రీరామునిఁ, బడసితి మమ్మెడలఁ బాపఁ♦బాడియె నీకున్. ౫౮౦

అప్పదులవేలు = అఱువదివేలు, దు ఖంపడి= స్రతములు తపస్సులు మొద లగువానిచే మిగుల శ్రమించి.

తా త్ప ర్య ము.

గాధేయా! నాకిప్పటికిఱువదివేలేండ్లు బిడ్డలు లేక లేక స్రతములు తపములు దానములు చేసి చేసి తుద కెట్లెట్లో శ్రీరామునిఁ గంటిని. అట్టి మమ్ము నా యీవయస్సున వేఱుసేయ నీకు ధర్మమా?

క॥ నలువురు పుత్రులు నాకుం, గల రెండు బ్దనాఁపఁ ♦ కడుధర్మపరుం
డలరామచంద్రమీఁదనె, నిలుపుమఁ బ్రాణంబుఁ బంప ♦ నేర్తునె వానిన్? ౫౮౧

అర్థము - సుగమము.

తా త్ప ర్య ము.

నీకు నలువురు కొడుకులుగదా - నే నడిగిన యొక శ్రీరామునినే లెక్కచెప్పెద వేమి యందువేమో - నలువురు కొడుకు లున్నను జ్యేష్ఠపుత్రుఁడే కదా నిజమైన

పుత్రుఁడు - అందు వాఁడు మిగులధర్మాత్ముఁడు - కావున నాప్రాణములు వానియం దే యున్నవి - లట్టివాని నెట్లు పంపుదును? పంపితినా యెట్లు జీవింపఁగలను?

దశరథుఁడు విశ్వామిత్రుని యజ్ఞవిఘ్నకరు లగు రాక్షసులవృత్తాంత మడుగుట

ఉ॥ ఎవ్వనిపుత్త్రు లాయసురు? ♦ లెవ్వనిపంపున వచ్చువారు? వా
రెవ్విధిఁ బోరువారు? బల ♦ మెంతఁ? ప్రమాణము లెంత? వారిసే
వ్వెవ్వియొ? నాయకుం డెవఁడో? ♦ యేమఱి మా యొనరింపఁగాఁ దగున్
జివ్వను రాము డ్డైన మఱి ♦ సేనలతోఁగొన నేఁ డేనియన్? శి౨-౭

అసురులు = రాక్షసులు - అసూన్ = ప్రాణాన్, రాంతి = గృహ్ణంతి - ప్రాణములఁగొనువారు, పెంపునన్ = అన్ని ప్రకారము, ఎవ్విధిన్ = ఏవిధముగా, చివ్వన్ = యుద్ధమందు.

తాత్పర్యము.

నీయజ్ఞముఁజెఱుపనున్న రాక్షసు లెవ్వరు? వా రెవ్వరికొడుకులు? ఎటి యాజ్ఞచొప్పున వచ్చెదరు? వారు యుద్ధముచేయుటఁ బెట్టిది? అస్త్రముల తోనా - శస్త్రములతోనా - ముఖాముఖి యెదురుగానుండియా - చాటునుండి యా - వారి కేమాత్రము బలము - వారిప్రమాణము లెంత? వారినామము లెవ్వి? వారికిఁ బ్రభు వెవ్వఁడు? శ్రీరాముఁ డైనను సేనలతో వచ్చి నేనైనను వారు చేయుక్రియకుఁ బ్రతిక్రియ యెట్లు చేయనలెను? తెలుపఁగోరెను.

క౦॥అన విని దశరథుఁ గనుఁగొని, మునివరుఁ డి ట్లనియె రాజ♦ముఖ్యా! వినవే
ధనదుని తమ్ముఁ బులస్త్యుని,మనుమని విశ్రవసు సుతుని ♦ మహి రావణునిన్.శి౨-౩

ధనదునితమ్ముఁ= కుబేరునితోడఁ బుట్టినవానిని, వినవే= వినలేదా.

తాత్పర్యము.

అనిన విశ్వామిత్రుఁడు దశరథునితో నిట్లనియె. రాజేంద్రా! నీవు కుబేరుని తమ్ముఁడు పులస్త్యునిమనుమఁడు విశ్రవసునికొడుకు నగు రావణునిఁ బేరు వినలేదా. (రావణునియూరు-అదియుండు దిక్కు చెప్పలేదు.)

క౦॥లోకేశదత్తవరుఁ డ,స్తోకబలపరాక్రముండు ♦ దోషాచరసే
నాకాండపరివృతుండై, లోకంబుల నెల్ల నతఁడు ♦ లొగ్గడి పెట్టున్. శి౨-౪

లోకేశదత్తవరుఁడు = బ్రహ్మచే నీయఁబడిన వరములుగలవాఁడు; అస్తోక బలపరాక్రముండు = అధికబలము, పరాక్రమము గలవాఁడు; దోషాచరసేనా

కాండపరివృతుండై = రాక్షససేనాసమూహముచేఁ జుట్టఁబడినవాఁడై, లొగ్గడి = కలవరపాటు - క్షోభము.

తా త్ప ర్య ము.

ఆ రావణుఁడు బ్రహ్మచే వరములనొందినవాఁడు - మిక్కిలిబలము పరాక్రమము గలవాఁడు-రాక్షససేనాసమూహములచేఁ జుట్టఁబడినవాఁడై మూఁడులోకములను గలగుండు పెట్టుచు మొత్తో యనిపించుచున్నాఁడు.

ఉ॥ ఆతఁడు దానుగా నరిగి ♦ యజ్ఞవిఘాతము సేయఁ డైన దు
ర్నీతిపరుండు గానఁ దన♦నెయ్యుర భృత్యులఁ బంపు దానికై;
యాతనియాజ్ఞ మేరఁగ మ♦హాబలు లిగ్గఱు తాటకాత్మసం
జాతులు వచ్చి యధ్వరము ♦ సాగనహింప రొకింతయేనియున్. ౫౮౫

తానుగా = స్వయముగా, యజ్ఞవిఘాతము = యజ్ఞమునకు విఘ్నము, నెయ్యుర = స్నేహితులను - స్నేహశబ్దభవనము నెయ్యము. తాటకా + ఆత్మసంజాతులు = తాటకాపుత్రులు, అధ్వరము = యాగము, ఒకయింతయు = కొంచెమైనను, సాగ = జరుగుటకు, సహింపరు = ఓర్వరు.

తా త్ప ర్య ము.

వాఁడు ప్రభువుగావునను నల్పకార్యములను బలాత్కారముచేసి స్వయముగా యజ్ఞములఁ జెఱుపరాఁడు. అట్టికార్యములకు వానిమిత్రులను సేవకులను బంపుచుండును. వానియాజ్ఞ నొప్పని బలవంతులు తిరువురురాక్షసులు తాటకకొడుకులు వచ్చి యజ్ఞము సాగనియక విఘ్నముచేయుదురు.

—* దశరథుఁడు శ్రీరాములను బంపి నిరాకరించుట *—

చం॥ అని పచియింపఁగా విని ధ♦రాధిపుఁ డెంతయు భీతచిత్తుఁ డై
యనఘ! వశంబె నా కయిన ♦ నాదురితాత్మునిమ్రోల సంగరా
వని నిలువంగ, నాపయిఁ గృ♦పాగరిమంబును జూపవయ్య, నా
తనయుని మన్నవయ్య, మఱి ♦ ద్వైపము సీన కియ్య నా కిటన్. ౫౮౬

ధరాధిపుఁడు = దశరథరాజు, భీతచిత్తుఁడై = భయపడిన మనస్సుగలవాఁడై అనఘ = పాపరహితుఁడా, దురితాత్మునిమ్రోల = పాపాత్మునియెదుట, సంగర + అవనిన = యుద్ధభూమియందు, కృపాగరిమంబును = దయయొక్క గొప్ప తనమును; మన్నవయ్య = బ్రతికింపవయ్య - మన్నుము + అయ్య - మన్నవయ్య - ప్రార్థనార్థకము.

తాత్పర్యము.

అని యిట్లు విశ్వామిత్రుడు చెప్పగా రావణుడని తాటకాపుత్రులని విన్నమాత్రమునచే దశరథమహారాజు భయపడినవాడై విశ్వామిత్రా! నీవెంతో పాపరహితుడవై కన్నులు తెఱువని కసుగందును నోరెఱుగనిబాలుని రాక్షసులవాతఁ ద్రోయునట్లు యాలోచన యేల చేసితివయ్యా రాముని మాట యటుండనిమ్ము. ఆపాపాత్ములయెదుట నిలువఁబడుటకైన నాయట్టివానికైన శక్యమా? కాఁపున నాపై మిక్కిలి దయ తలంపుము. నాకుమారుని యూపిరితో నుండనిమ్ము. అయ్యా, నా కిప్పుడు నీవేదైవము. అనాఁడు బిడ్డలనిచ్చినవాఁడు దైవముకాఁడు. ఇప్పుడు నీవు వారిని బ్రతుకనిచ్చితివేని నీవే బిడ్డలనిచ్చిన దైవముగ భావింతును.

కం॥ నాపాలిగురువ నంచును, నీపాలం బడినవాఁడ ♦ నిర్భాగ్యుఁడ నా
కీపుత్రభిక్ష నిమ్మో, యాపాపనిఁ బంపఁ జాల ♦ నయ్య మునీంద్రా! ౨౨

గురువు=ఇచ్చటఁ దల్లియుదండ్రియుననియర్థము. పురుషులకుఁ దల్లిదండ్రులు, జ్యేష్ఠభ్రాత, ఆచార్యుఁడు గురువులు, స్త్రీలకు భర్త, తల్లిదండ్రులు, మామ, ఆచార్యుఁడు గురువులు. నిర్భాగ్యుఁడన్ = అదృష్టహీనుఁడను, పాపనిన్ = పసిపిల్లవానిని.

తాత్పర్యము.

మునీంద్రా! నీవే రక్షించి సంరక్షింపుమని నిపాలఁబడితిని. - పుత్రునకుఁ బుట్టి శోకము కలిగించుట తండ్రికి న్యాయముగాదు. ఏకొలఁదిని నిర్భాగ్యుఁడనో కాకున్న పండ్లకొలఁది కొమ్మనో కొడుకోయని కలనరించి తొమ్మిదినెలలు భారమోసి తుద క్రొత్తో ప్రయాసమున బిడ్డనిచ్చినవానికి కన్నులు తెఱచి తెఱవకముందే రాక్షసుల వాతఁ బెట్టుదురా? పుట్టించుటనాకులవృత్తిగాదు, క్షత్రియ ధర్మముగాదు - నాకున్నను బ్రతుకుచెడిన సుఖముదక్కవలయునన్న సామెత ప్రకారము పుత్రుని భిక్షగాఁ బెట్టుమని ప్రార్థించెదను, ఈబాలుని నేను బంపఁజాలను క్షమింపుము.

కం॥ సురకిన్నరయక్షులు కిం,పురుషులు గంధర్వులైన ♦ బోరఁగ లేరే
దురమున రావణుతోడను, దరమే మనుజులకు వాని♦ధాటి సహింపన్. ౨౩

దురమునన్ = యుద్ధమందు, తరమే = సాధ్యమా , కిన్నరులు - గుఱ్ఱము మొగము గలవారు.

తాత్పర్యము.

దేవజాతులైన దేవతలు - కిన్నరులు - యక్షులు - కింపురుషులు - గంధర్వు

లైనను రావణునితో యుద్ధముసేయలేరే, ఇక వానిదాడిని యోర్వ మనుష్యులకు శక్యమా?

సీ॥ ఆతండు వీరదర్పాపహుండు నాటను, నఁటలుండ సబలుండ నయ్యుఁగాని
కొమరులతోడుతఁ గూడి నైనను గాని, యెరిరింపఁ బాల నాఁయిద్రనైరి
సుందోపసుందుల సుతులు సామాన్యులే, యంతకి స్రతిము లత్యంతబలులు
కలనిలో వారు ముక్కాకలఁ దీరిన, వాఁ నాకొమరుండు బాలుఁ డాట

తే॥ నకృతహస్తుండు నాట నే సంపఁ గల, వారిలో నొక్కరునితోడఁ బోరుషమున
సఖులతోఁగూడి సమరంబు సలుపువాఁడఁ, గాకయనుచును స్నేహపర్యాకులోక్తి.

శబ్దార్థ

వీరదర్పాపహుండు = వీరుల గర్వమును బోఁగొట్టువాఁడు, సబలుండు = సేనతోఁ గూడినవాఁడు, అబలుండు = సేనలేనివాఁడు, ఇంద్రనైరి = ఇంద్రునకు విరోధి-రావణుఁడు, సుందోపసుందులసుతులు=మారీచ సుబాహులు-సుందోపసుందు లన్నదమ్ములు - సుందునికిఁ దాటకయందు జన్మించినవాఁడు మారీచుఁడు, ఉపసుందునికుమారుఁడు సుబాహుఁడు, అంతకస్ప్రతిములు = యమునితో సమానులు, కలనిలోక్తి = యుద్ధమందు, ముక్కాకలు = మూఁడు ఖండములు-ఇక్కడ కాకయనఁగా ఫుటము, అకృతహస్తుఁడు = సరిగా గుఱిగొట్టలేని వాఁడు, సమరము = యుద్ధము, స్నేహపర్యాకులోక్తి = స్నేహముచే డగ్గుత్తికపడినమాటచే.

తాత్పర్యము.

గాధేయా! రావణుఁడు వీరుఁడని పేరుగలవాని గర్వము నణఁచువాఁడు. కావున సేనలతో వచ్చి కాని సేనలు లేకి యొంటిగిగా గాని వానిని నే నెదిరించి యుద్ధముచేయఁ గలను. ఇక మారీచసుబాహు లందమా, దేవతలకుఁ గూడ నసాధ్యులై యెవ్వరికి నజయ్యులై మరఁగించినవారు సుందోపసుందులు. అట్టివారికొడుకులు సామాన్యులా? యమునకు నుద్ధియగువారు. మిక్కిలి బలశాలులు. వారిబారిని బడిన యుమునిబారిన బడినట్లె. ఏలన వారు యున్నమందు ముమ్మారుపుటముచేసి దీసిన బంగారునలె నాతితేఱినవారు. ఇక నాకొడుకో బాలుఁడు. గుఱి చక్కఁగాఁ గొట్టలేఁడు. కావున నేను వానినిఁ బంపఁ జాలను. ఆయిదువురిలో నొక్కనితోనైన మిత్రులతోఁ గలిసి నేను బోరఁగలను.

ఈ సుందోపసుందులు తిలోత్తమనిమిత్తముగాఁ దమలోఁ దాము పోరి చచ్చినవారు గా రని తోఁచుచున్నది. ఏలన సుందుఁ డగస్త్యుచేఁ జచ్చినట్లు విశ్వామిత్రుఁడు శ్రీరామచంద్రమూర్తికిఁ జెప్పెను. "కాలవశుఁడయ్యె సుందుఁ డగస్త్యుచేత" బాల. ౬౨౯ ప.

క॥ జనపతి యిటు వదరిన నా,మునిపతి యాహుతుల యజ్ఞమున నగ్ని యనఁ
గనుఁగవ నిప్పుక లురలఁగ, మనమున రోషంబు గదుర మటమటలాడెన్. ౨౭౦

వదరిన = ప్రయోజనములేని మాటలూరక వాఁగఁగా; ఆహుతుల = నేతి ధారలచే; కనుఁగవ = రెండుకన్నులయందు; నిప్పుకలు = నిప్పులు; ఉరలఁగ = రాలఁగా.

తాత్పర్యము.

కుమారునియందలివాత్సల్యముచే డగ్గుత్తికపడి యీప్రకారము నిష్ప్రయోజనమైన మాటలు వాగఁగా విశ్వామిత్రుడు యజ్ఞమున నగ్నులందు నేయిపోసినట్లు మండిపడి కందోయినుండి నిప్పులురాలఁగ మనస్సున గోప ముద్భవింప మటమటలాడుచు నిట్లనియె.

౨౧ స్థానము. విశ్వామిత్రుడు దశరథునిపైఁ గోపించుట

మ॥ *వికటభ్రూకుటిదుర్నిరీక్ష్యుఁడయి పృథ్వీమండలం బెల్ల నే
చి కటాక్షోగ్రహుతాశనార్చులను భస్మీభూతముం జేయుపో
లిక దీపింప యుగాంతరుష్టతరకాలీనాథుభంగిన్ సభన్
బ్రకటాటోపతఁ బూని మౌనివిభుఁడు గ్రక్రోధసంరంభియై. ౨౭౧

వికటభ్రూకుటిదుర్నిరీక్ష్యుఁడయి = ముడిపెట్టుటచే మిగులవంకరయైన కనుబొమలచేఁ జూడ సాధ్యముకానివాఁడయి, పృథ్వీమండలంబు = భూమండలము. ఏచి = విజృంభించి, కటాక్షోగ్రహుతాశనార్చులను = కడగంటిచూపులనెడి భయంకరమైన యగ్నిహోత్రజ్వాలలచే, భస్మీభూతమున్ = బూదియైపోవునట్లు; యుగాంతరుష్టతరకాలీనాథుభంగిన్ = యుగాంతమునఁ బ్రలయమందు మిగులఁ గ్రుద్ధుఁడైన రుద్రునివలె, ప్రకటాటోపత = స్పష్టమైన సంరంభముచే.

తాత్పర్యము.

దశరథుఁ డీయన యేదికోరిన నిచ్చెదనంటినే మరల లేదనుట యెట్టులాయను నసత్యభీతిలేక, యెదుటివానిపరువుగాని, మనకుఁ దెలిసినంతమాత్రము తెలియక, యాలోచింపక, యిట్టునంట మహాత్ముఁ డడుగవచ్చెనే యనిగాని యాలోచింపక చెప్పినను దెలిసికొను తెలివిలేక, కేవలపామరత్వమున వదరిన మాటలు విని యిట్టి మూఢుఁ డీక మంచిమాటలతోఁ జక్కఁబడఁడని యోజించి కోపము తెచ్చుకొని కనుబొమలు చూచువారికి భయంకరముగ వడఁకుచుండఁ గడకంటిచూపులనిడు నగ్నులచేతనే భూచక్రము బూదిచేయునట్లు ప్రలయకాలరుద్రునివలె భయంకరుఁడై క్రోధముచే సంరంభించినవాఁడై.

ఉ॥ *ఎండినకాష్ఠదండములఁ నేర్చి మహోగ్రత మండుమంటలో
దండిగ నేయి పోసినను ధగ్గని రేఁగు హుతాశనట్లు దా
మండి ప్రచండకోపమున మూసవనాథునిఁ జూచి దేవతా
మండలిగుండె ఝల్లన తమాశల మెల్ల వడంక నిట్లనున్. ౫౯-౨

ఎండినకాష్ఠదండములు = ఎండినకట్టెలసమూహములు, తండోపతండములు - ఇది సాధుప్రయోగము కాను. తండ మనుశబ్దము సంస్కృతమునలేదు. సమూహార్థమున•దండ మనియొకటి కలదు. "దండోమా నేవిశేషేవ్యూహే రవిపారిపార్శ్వోపుసి" నానా. దండశబ్దభనముకండు. తండా దేశ్యము. హుతాశనట్లు=అగ్నివలె. తమాతలము = భూప్రదేశము ఏర్చి = కాల్చి - ఎండుకట్టలే ధగధగ మండును. అందు నేయిపోసిన మఱింత విజృంభించును.

తాత్పర్యము.

ఎండినకట్టెలను దహించుచు మండెడుమంటలో నేయిపోసిన ధగ్గని విజృంభించు నగ్నివలెనే మొదటనే కోపనఁడైన విశ్వామిత్రుని హృదయమున దశరథుని యవ్యక్తప్రలాపములు నాటఁగా కోపముతో మండిపడి మరల నేమి చేయునో యని దేవతాసమూహము భయపడుచుండ భూమి గడగడలాడ రాజుతో నిట్లనెను.

శా॥ *ఓరీ రాఘువసత్కులాపశద! లేరో పుత్రు లెవ్వారికిఁ
గారామారఁగ నీ వొకండవె ధరం గన్గొంటివే నేఁటి' కీ
వారం గూర్చెద నాదుకోర్కి యని ము న్నట్లాడియి స్డిట్లహం
కారం బొత్తఁగ నీను బొమ్మనెవవా కాసి క్రియన్ నిల్చునే. ౫౯ 3

రాఘువసత్కులాపశద = రఘువుయొక్క మంచివంశమునఁ బుట్టిననీచుఁడా! గారాము = ప్రీతి, ఆరఁ = పూర్ణముగా - రఘుమహారాజు సర్వస్వము దానముచేసి మంటిముంతెమాత్రము మిగిలించుకొనియుండఁగా కౌత్సబుషి వచ్చి యపుడు ధనము యాచింప మిక్కిలి శ్రమించి యతనికోర్కి తీర్చెను. అట్టి కష్టదశయందుఁగూడ లేదు అని చెప్పనొల్లనివాఁడు రఘువు. అట్టవానివంశమునఁ బుట్టి ముందుగా నిచ్చెద నని వాగ్దానముచేసి లే దనిచెప్పువాఁ డానంశమున కపకీర్తి తెచ్చువాఁడేకదా.

అపశదుఁడా యనట తిట్టు. కకుత్స్థవంశమునఁ బుట్టినవాఁడు దేహియన్నవానికి నాస్తి యనినవాఁడు లేఁడని ప్రసిద్ధి. అట్టి వంశములో నీవెవఁడవురా యిట్టి నీచజాతివి పుట్టితి వని దూషణము. విష్ణుపురాణమున సాభరి మాంధాతతోఁ జెప్పిన వాక్యము చూడుఁడు "నిర్వేష్టుకామోస్మి నరేంద్ర

కన్యాం, ప్రయచ్ఛమే మాప్రణయం విభాంజ్ఞీ:, న హ్యర్థినః కార్యవశా దుపేతాః, కకుత్స్థవంశే విముఖాః ప్రయాంతి.*

"విప్రస్య త్రిషు వర్ణేషు నృపతే ర్వర్ణయో ర్ద్వయోః, వైశ్యస్యవర్ణే చైకస్మిన్ ద్వయోస్తే ఽపశదాస్మృతాః" మను. ౧౦-౧౧. బ్రాహ్మణునకు క్షత్రియ వైశ్య శూద్రజాతి స్త్రీలయందును - క్షత్రియునకు వైశ్య శూద్రజాతిస్త్రీలయందును, వైశ్యునకు శూద్రస్త్రీయందున బుట్టిన యీ యాఱుగురకు నపశదు లని పేరు.

"కులస్యాస్య విపర్యయ" యనుటది యీ యర్థమును సూచించును.

తాత్పర్యము.

ఓరీ, రఘునంశమున కపకీర్తితేబుట్టిన నీచుఁడా! లోకమునం దెవ్వరికిఁ గొడుకులు లేరా? ఈనాఁటికి నీ వాఁడవా కొడుకులఁ గంటివి? నాకోరికనంపూర్ణముగా నెఱవేర్చెద ననిముందట్లు బొసగేసి నేను నోరుజాఱిచెప్పినవిమ్మట నహంకరించి నే నీనుపో యనెదవా? నీ కింత గర్వమా? కానిలే - నీవు నీకొడుకును బంపనంతమాత్రమున నాకార్యము నిలిచిపోవునేమో చూతము.

కం॥ *నిను మూర్ఖు విషయలోలుని, నసత్యపరుఁ శఠుని మూఢు ♦ జనపతి గాఁగను రాముజనకుఁ జేసిన, వనజాసను వలయుఁ బట్టిపాలార్పంగన్. ౫౯

మూర్ఖున్ = చెప్పినను దెలిసికొనలేని హఠవాదిని, విషయలోలునిన్ = విషయములందాసక్తిగల వానిని, అసత్యపరున్ = అసత్యవాదిని, శఠునిన్ = వంచకుని; మూఢున్ = జ్ఞానములేనివానిని, రాముజనకున్ = రామునికిఁ దండ్రిగా; వనజాసనున్ = బ్రహ్మదేవుని, పట్టిపాలార్పంగన్ = పట్టిఖండింపఁగా; వలయున్.

తాత్పర్యము.

దశరథా! నీవంటి స్వతఃజ్ఞానములేనివానిని, చెప్పినను తెలిసికొనలేక పట్టిన పట్టు సాధింపఁజూచువానిని, విషయాసక్తుని, కల్లరిని, మోసగానిని, నిన్ను దేశమునకుఁ బ్రభువుగా - నందు శ్రీరామునివంటివానికిఁ దండ్రిగాఁజేసిన బ్రహ్మదేవుని బట్టి తునుకలు తునుకలుగా ఖండింపవలయును గాని నిన్నని ప్రయోజనములేదు.

కం॥ *చంద్రమతీశ్వరు ఘనని, స్తంద్రబుతత్వ మ్మెఱింగి ♦ తద్వంశ్యుఁడ వగు సాంద్రాభిలాష భూవర, చంద్రా! నిన వేఁడినాఁడ ♦ తుమియింపఁ దగున్. ౫౯-౫

చంద్రమతీశ్వరు = చంద్రమతికి భర్తయైన హరిశ్చంద్రునియొక్క - చంద్రవతి సాధుశబ్దము - అయినను వాడుకయందుఁ జంద్రమతి యనియే యున్నది. కావున చంద్రునివలె సదా ప్రసన్నమైన మనస్సు గలది యని యర్థము గ్రహింపనగు. ఘనని స్తంద్రబుతత్వమ్ము = గొప్పదై హెచ్చరికతప్పని సత్యవాదిత్వము;

తద్వంశ్యుఁడవు = ఆయన వంశమందుఁ బుట్టినవాఁడవు. సాంద్రాభిలాషఁ=దట్ట మైన కోరికచే, భూవరచంద్రా = రాజా - ఇది పరిహాసోక్తి. భారతంబున హరిశ్చంద్రునిభార్య పేరు సత్యవతి యని యున్నది.

స్వయంవరే మహాభాగం, వరయుంమాస భామినీ
హరిశ్చంద్రం సమేతానాం, రాజ్ఞాం మధ్యే పతిం విభుమ్
తేనాం సహ మహీపాలఃసత్యవత్యా మనోజ్ఞయా
రేమేచ సుచిరం కాలం, రాజా రాజ్యమివాప్యచ.

భార-వన-౨౨ అధ్యా. ౩౦ శ్లో.

ఈయఁ గొడుకు లోహితుఁ డని యున్నది. వీఁడే లోహితాస్యుఁడు. హరిశ్చంద్రుని తండ్రి త్రిశంకుఁడు.

తా త్ప ర్య ము.

హరిశ్చంద్రుఁ డొసఁగితిప్పనివాఁడని నాయఁ భవముఁదే దెలియుటచేతనే నాయన వంశమందుఁ బుట్టిన నీవు సత్యసంధుఁడవుగా నుండు వని ప్రమించి నింపు కోరికతో నిన్ను యుంచించితిని. రాజా! నాపల్కు మీఱింపుము.

ఆ॥ పలికి బొంకనీకుఁ ♦ బాడియ యగు నీని, నచ్చినట్లు పొమ్మువాఁడ రాజ!
సౌఖ్యపడఁగదయ్య ♦ సకలబాంధవులతో, నసత్యవాది వగుచు ♦ నసుమఁ గిసుకి.

౫౬

పడి = ప్రతిజ్ఞ, అసత్యవాదిని = కొంకులుచూపి, సౌఖ్యపడఁగదయ్య= ప్రపంచార్థబులఁ స్పృహయుంతక్రియలమిాఁద గడ కొవు పూర్వకంబులన్నాదు లసత్ప్రయుక్తంబులగు నిది వ్యంగోక్తి.

తా త్ప ర్య ము.

రాజా! ముందు మాట చెప్పి తప్పుట నీకు ధర్మమేయైన యెడల వచ్చినట్లు మఱలిపోదును. అసత్యవాదివై సకలబంధువులతో సుఖింపుము.

ఇప్పుడు విశ్వామిత్రుఁడు సత్యవిషయమై కొట్టనడ్డెబ్బను దశరథుఁడు కైకేయితో సంభాషించినపుడు స్మరించి గాయపడినాఁడు కాని భేదము గ్రహింప లేకపోయెను. ఇప్పుడు శ్రీరాముని నడవులకు బంపుట ధర్మనిర్వహణమునకు - అప్పుడు పంపుట కామనిర్వహణమునకు. నిష్కారణముగఁ బరులకు బాధకలిగించు సత్యము సత్యముగాదు.

తే॥ కటము లదరఁగఁ జూపులు♦కంప మందఁ,గన్నుఁగవ నిప్పుకలు రాల♦గ్రాలుగాధి
సంభవునిఁ జూచి దేవతల్ ♦ సంభ్రమింపఁ, దత్తఱించెడిధారిణీ♦ధవునిఁ గాంచి.

౫౭

కటములు = చెక్కిళ్లు; చూపఱు = చూచువారు; గాధిసంభవుఁడు = గాధి కొడుకు - విశ్వామిత్రుఁడు.

తాత్పర్యము.

అని యీ ప్రకారము చెక్కిళ్లదరుచుండఁ జూచువారు గడగడ లాడుచుండ రెండుకన్నుల నిప్పులురాల విజృంభించి పలుకు విశ్వామిత్రుని జూచి దేవతలు నివ్వెరపడఁ దత్తఱలాడుదశరథునిఁ జూచి వసిష్ఠుఁ డిట్లనియె.

వసిష్ఠుఁడు దశరథునకు శ్రీరామునిఁ బంప బోధించుట

చం॥ పలికెనసిష్ఠుఁ డిట్లనుచుఁ ♦ పార్థివసత్తమ! యేది కోరినఁ
జలిపెద నంచుఁ బల్కితివి ♦ న్యాయ్యమె యాడినమాటఁ దప్పఁగా
నలఘు కకుత్థ్సనన్వయము♦నందు జనించి వహించి, సుప్రతా
కలనము, ధర్మమూర్తి వనఁ ♦ గ్రాలినసీవును బొంకఁ జెల్లునే. ౫

పార్థివసత్తమ = రాజశ్రేష్ఠుఁడా, అన్వయము = వంశము. దీనివలన నక్రమ మార్గమునఁ బోవు రాజునకు సప్రత్యయమేమో యని భయపడక యతనిమంత్రులు పురోహితులు మోమోటములేక హిత ముపదేశింపవలయు నని యేర్పడు చున్నది. "సజ్జమాన మకార్యేషు, నిరుంధ్యుర్మంత్రిణో నృపమ్। గురూణామివ చైతేషాం, శృణ్వియా ద్వచనం నృప॥ ఈవిషయము రావణునకు మారీచుఁడు చెప్పినవాక్యములను అరణ్యకాండము ౬౨౨ వ పద్యముఁ జూడుఁడు.

తాత్పర్యము.

రాజేంద్రా! నీవు ముందు మించి తొందరపడి నీ వేది కోరినను నిచ్చెద నంటివి. ఆయన కోరిక చెప్పినపిమ్మట నీ వాడినమాటఁ దప్పట న్యాయ్యమా? మహాత్ములకు నొకరిని యాచించుటయే నీచము. అల్లుండఁ జేయిచూపించి యవల ఋణ మనిపించుకొన్నట్లు నోరుజాఱి యాచించి లేదు పొ మ్మనిపించుకొనుట కంటె నవమానప్రసంగ మింకేది కలదు? నీ వీయనను సామాన్యపుబిచ్చగాని వలెఁ జూచితివి. నీవు పుట్టినదా కకుత్థ్సవంశమునందు. పూనినదా సత్య వ్రతము. వేరా ధర్మాత్ముఁడని ప్రసిద్ధి. ఇట్టి నీవుకూడ నబద్ధమాడఁ దగునా?

కం॥ మతియుతుఁడవు ధృతిరతుఁడవు, వ్రతహితుఁడవు విమలకీర్తిపరుఁడవు త్రిజగ
న్నుత ధర్మిష్ఠుఁడ వయి యీ,గతి ధర్మము దప్పనాఁడఁ ♦ గార్యం బగునే. ౬

మతియుతుఁడవు = బుద్ధిమంతుఁడవు; ధృతిరతుఁడవు = ధీరత్వమం దాసక్తి గలవాఁడవు, వ్రతహితుఁడవు = వ్రతములందు హితబుద్ధి గలవాఁడవు. ఉభయ యతి,

తాత్పర్యము.

రామా! నీవు తాకు తప్పు లాలోచించుబుద్ధిబలము గలవాడవు. ఎట్టికష్ట లందును జలింపని ధైర్యముగలవాడవు. వ్రతము భంగములేక సాంగముగ సాధించుటయందు హితబుద్ధిగలవాడవు సత్యవ్రతుడని నిర్మలమైన కీర్తిని సంపాదించినవాడవు. మూడులోకములందు ధర్మాత్ముడవని స్తోత్రముజేయ బడువాడవు. ఇట్టివాడవై యీవిధముగ ధర్మము లడుగుట్లు మాటలాడ వచ్చునా?

కం॥ జగముల నన్నిట దశరథ, జగతీపతి పరమధర్మ♦గరితుం డనుచున్

బొగడితఁ గనియు స్వధర్మము, నగునే విభువంగ నీకు ♦ ధర్మైకరతా! ౬౦౦

పొగడితఁ = కీర్తి - సూ. పొగడ్త. స్వధర్మము = క్షత్రియధర్మము - గృహస్థ ధర్మము. ధర్మైకరతా = ధర్మమొక్కటానియందే ప్రీతిగలవాడా!

తాత్పర్యము.

ధర్మాత్ముడా! అన్నిలోకములయందు దశరథమహారాజు ధర్మాత్ముడని యశముగాంచియును నిపుడు స్వధర్మము నీవు విడువఁగునా?

సీ॥ చెప్పు మెయ్యది యైనఁ ♦ జేసెద నంటివి, చేయ కుండఁగ నిట్లు ♦ చెల్లునయ్యా?
చేసెద నని మున్ను ♦ చెప్పి చేయకయున్న, నచ్చు నిష్టాపూర్తి♦వధఫలంబు
గావున శ్రీరాము♦ గౌశికు వెంబడిఁ, బంపుటయే నీకుఁ ♦ బరమశుభము
కలితాస్త్రుఁడైన న♦కలితాస్త్రుఁడైనను, నగ్ని రక్షించు ది♦వ్యామృతంబు
తే॥ నట్లు గాధిజరక్షితుం ♦ డైనరామ, భద్రుఁ డైనకంగ లే రెట్టి♦ప్రబలదైత్య
వీరు లైనను వెఱువకు ♦ వేగపంపు, మానిమాత్రుండె కౌశిక♦సూనివరుఁడు.౬౦౧

ఇష్టాపూర్తవధము - ఇష్టము = యాగము, దేవతార్చనము, పూర్తము = గుంటలు బావులు త్రవ్వించుట, తోఁటలు వేయుట లోనైనవి, వధము = వీనిని బాడుచేయుట,

శ్లో॥ వాపీకూపతటాకాది, ప్రతిష్ఠా సేతుబంధనమ్
అన్నప్రదాన మారామ, పూర్త మి త్యభిధీయతే.

సాయి - నడబావి - చెఱువు - వీని ప్రతిష్ఠయు, సేతువుకట్టుటయు - అన్న ప్రదానము - తోఁట వేయుట యివి పూర్తము.

కలితాస్త్రుఁడు = అస్త్రములు గలవాఁడు. అకలితాస్త్రుఁడు = అస్త్ర ములు లేనివాఁడు.

అగ్నిరక్షించు దివ్యామృతంబు — స్వర్గమునందుండు నమృతమును నగ్నిహో

త్రుఁడు కాఁచియున్నాఁ డని భారతమున గరుడుఁ డమృతముఁ దెచ్చు ఘట్ట మునఁ జెప్పఁబడెను.

రామున కస్త్రజ్ఞానము లే దని వసిష్ఠునియభిప్రాయ మైనచో గలితాస్త్రుఁ డైన నని చెప్పఁ గారణ ముండదు. కావున తత్త్వవేత్తలమగు మా యభిప్రాయ మున శ్రీరామచంద్రమూర్తి కలితాస్త్రుఁడే. లేక నీ యభిప్రాయప్రకారము అకలితాస్త్రుఁ డందమా యనిన విశ్వామిత్రుఁడు రక్షించుచున్నాఁ డని భావము.

తాత్పర్యము.

రాజేంద్రా! ఏమికోరికను జేసెద నని నీవు చెప్పితివి. చెప్పిన తరువాత నిప్పుడు చేయ ననవచ్చునా? చేసెద నని ముందుచెప్పి చేయకయుండిన యాగ ములను బావులను గుంటలను తోఁపులను ధర్మకార్యములను జెడిచిన పాప ఫలము వచ్చును. కావున శ్రీరామచంద్రమూర్తిని విశ్వామిత్రునివెంటఁ బంపు టయే నీకు మేలైన కార్యము.

అస్త్రవంతుఁడైనను గాకుండినను దివ్యామృతమును రక్షించు నగ్నివలె విశ్వామిత్రుఁడు రక్షింప శ్రీరామచంద్రు నెంతటి బలవంతులైనను రాక్షసు లైనను జెనకలేరు. కావున శ్రీరామున కే యపాయము కలుగునో యని భయపడవలదు. భయకారణము లేదు. విశ్వామిత్రుఁ డనిన నంజఅుమునీశ్వరుల వంటి సామాన్యుఁ డను కొంటివా యేమి? కాఁడయ్యా-కాఁ డు.

ఉ॥ ఆకృతి గొన్నధర్మము, పరార్థ్యమనంతులలోన మేటి, మే
ధాకలితుండు, సువ్రతనిధానము, లోకమునం జరాచరా
నీక మెఱుంగఁజాలని యనేకమహాస్త్రము లీతపస్వికిం
బ్రాకటలీల వశ్య మయి రాఁబలు చుండు, సతుల్యుఁ డన్నిటన్. ౬౦౨

ఆకృతి = రూపము, మేధాకలితుఁడు = బుద్ధిబలముగలవాఁడు, చరా చరానీకము = కదలువానియొక్కయు కదలనివానియొక్కయు సమూహము, అతుల్యుఁడు = అసమానుఁడు. తపస్వికిన్ = విశ్వామిత్రునకు నని యొక యర్థము. తపస్వికిన్ = పరమాత్మ యగు శ్రీరామునకు నని రెండవయర్థము. తపస్విశబ్దము భగవత్పర్యాయముగ నన్వయించుటకు బాలకాండము ౬౯-౬ వ పద్యము, దాని వ్యాఖ్యానము చూడుఁడు. ఈయర్థమున నీ పద్యమునందలి విశేషణములన్నియు శ్రీరామున కే యన్వయించును.

చరాచర రాజిలుచుండున్ = భగవంతుఁడు భూమిపై మనుష్య స్వరూప మున నవతరించినపుడే యాయనయస్త్రములన్నియు నవతరించి యాయనను వెంటనంటియే యున్న వని భావము. (ఉత్తరకాండము ౧౬-౪౨-౨ వ పద్యము చూచునది)- 'శరచాపములే పురుషరూపములను, సకలాయుధావళులే సరవిని

గొలువంగ' నని యందుఁ జెప్పఁబడెను. ఈయర్థము రామాయణతత్త్వదీపిక ననుసరించి వ్రాయఁబడెను.

తాత్పర్యము.

విశ్వామిత్రు నీ వేమునితలఁచితివో మనుష్యస్వరూపము ధరించినధర్మము- పరాక్రమంతులలో శ్రేష్ఠుఁడు - బుద్ధిబలముచేఁ గ్రొత్త క్రొత్త గొప్పకార్యములు చేయఁగలవాఁడు- మంచి వ్రతములకు స్థానము - లోకమున జంగమస్థావర ముల సమూహము లెఱుఁగనియస్త్రము లీయనకు వశములు. అసమానుఁడు.

కం॥ సుర కిన్నర కింపురుషా,సురగంధర్వాహిగరుడశూరుల కైనఁ
బరికించి తెలియరానివి, పరమాస్త్రచయంబు లితనివశమునఁ గ్రాలున్. ౬౦౩

పరమాస్త్రచయంబులు = గొప్పనగు నస్త్ర సమూహములు - ఈ పద్యము కూడ శ్రీరామపర్యాయమునసే యన్వయింపవచ్చును.

తా త్ప ర్య ము .

దేవతలకు - కిన్నరులకు - కింపురుషులకు - అసురులకు - గంధర్వులకు - పన్న గులకు - గరుడులకు వీరిలో శూరు లనిపించుకొన్న వారికైనను నివి యిట్టి వని పరీక్షించియైనఁ దెలిసికొనసాధ్యపడని మహాస్త్రము లీయనవశమునం దున్నవి.

సీ॥ మున్ను భృశాశ్వనాముఁడు ప్రజాపతి యొక్కఁ,డుండు చెలంగుధీరుండు దక్షసుతల జయాఖ్యను సుప్రభాఖ్యను బెండ్లి,యయ్యె నిర్వర జయయందుఁగాంచె గామరూపులను వి క్రమవంతులను నేను,ఁదులపుత్రకుల, సుప్రభయుఁ గాంచె నందిఱసుతుల సంహారాభిధానుల, దుర్ధర్ష బలుల నిస్తులితశక్తి
తే॥ పరుల నస్త్రంబు లైరయ్య వార లెల్ల, వాని నన్నిటి నిజతపోబలముకలిమిఁ
బొందెనితఁడుభృశాశ్వుచేఁబుడమినేలు,సమయమునయంద నీకేలసందియంబు. ౬౦౪

ఇట్లు శ్రీరామమాహాత్మ్యంబు చెప్పినను దెలిసికొనలేని దశరథునిఁ జూచి యాతనికి నమ్మకము గలుగుటకై విశ్వామిత్ర స్త్రసంపత్తిఁ దెలుపు చున్నాఁడు.

భృశాశ్వనాముఁడు = భృశాశ్వుఁ డను పెరుగలవాఁడు.

సమయమునయంద - ఉదంతము లగు సమాహాత్తులకు నందు వర్ణకము పరిం బగునపుడును నగాగమంబు కొన్నియెడలఁ గానంబడియెడి. త్రి. శ. ౨౧. సూ.

తా త్ప ర్య ము .

పూర్వమందు భృశాశ్వుఁడను ప్రజాపతియొక్కఁ డుండెను. జయన దక్షుని పుత్రికల జయ - సుప్రభ యను నిరువురను బెండ్లియాడి, యందు జయ యను

దానియందు నేఁబదిపుత్రులను కోరినరూపము ధరింపఁగలవారిని పరాక్రమము కలవారిని, సుప్రభయందు సంహారులను వేరుగలవారిని అజయ్యబలులను నస మానశక్తిమంతులను నేఁబదిమందిని గనెను. వారందఱు నస్త్రంబు లైరి. ఆయస్త్రముల నన్నిటని భృశాశ్వుచేతనే యాయనరాజ్యముచేయుకాలమందే తన తపోబలముచే సంపాదించెను. ఈ విషయమై నీకు సందేహము పనిలేదు.

కం॥ అవి యేటికిఁ నెన్నెన్నియొ, నవనవముగ సృష్టిసేయు♦నైపుణి గలఁ డీ
భవనిభుఁ డీతనివెంబడి, ననసీశ్వర! పంపవయ్య ♦ యాత్మజు రామున్. ౬౦౫

నవనవముగఁ = క్రొత్తక్రొత్తగ; నైపుణి = నేర్పు, భవనిభుఁడు = శివునితో సమానుఁడు, ఆత్మజున్ = కుమారుని.

తాత్పర్యము.

ఆయస్త్రము లనియే యేమి, శివునితో సమానుఁడగు నీయన ఎన్నెన్ని యస్త్రములో క్రొత్తక్రొత్తగ సృష్టిచేయు శక్తిగలవాఁడు - కావున నీకొడుకునకు నస్త్రములు తెలియ వని భయపడక నీకుమారుని నీయనవెంటఁ బంపుము.

కం॥ తలఁపకు తనకార్యంబును, జలుపుకొనఁగ లేక రామ♦చంద్రుని వేఁడఁ
దలకొనె ననిఁ, నీసుతునకుఁ, గలిగింపఁగఁ గోరి వచ్చెఁ ♦ గల్యాణంబుల్. ౬౦౬

అర్థము - సుగమము.

తాత్పర్యము.

ఆయనతనకార్యమును దాను సాధించుకొన లేక రామచంద్రు నిమ్మని వేఁడుటకు వచ్చినవాఁడని తలంపకుము. నీకొడుకునకు మేలు కలిగింపఁగోరి వచ్చినవాఁడు.

—*— ౩౧ సర్గము. దశరథుఁడు రామలక్ష్మణులను విశ్వామిత్రునివెంట సంపుట *—

కం॥ అనుచు వసిష్ఠుఁడు పల్కిన, విని ప్రముదితచిత్తుఁ డగుచు ♦ విపులాపతియున్
మునివెంటఁ బంపఁగా రా,మునిలక్ష్మణసహితుఁ బిలువఁ ♦ బూర్ణప్రమదమునన్. ౬౦౭

ప్రముదితచిత్తుఁడు = సంతోషించిన మనస్సుగలవాఁడు, విపులాపతియు = భూపతి - రాజు.

దీనివలనఁ బ్రస కిష్టము లేకున్నను దనహితులు చెప్పినట్లుచేయుట శ్రేయస్కర మని యేర్పడుచున్నది. అట్లు వినినివాఁడు చెడు నని రావణచర్య తెలుపు చున్నది.

తాత్పర్యము.

అని యీ ప్రకారము వసిష్ఠుఁడు చెప్పఁగా విని దశరథుఁడు సంతోషించి మునివెంటఁ బంపుటకై లక్ష్మణుతోడనుండు రామచంద్రమూర్తిని నిండు

మనస్సుతోఁ బిలిచెను. లక్ష్మణుతోడి రాము నటచే వా రొకరిని విడిచి యొక రుండ రని భానము. అవినాభావసంబంధము.

ఉ॥ వారలు సమ్మదం బెసల ♦ వర్థిల నచ్చినఁ దల్లిదండ్రు లా
వారికిఁ బ్రీతి మున్నగను ♦ స్వస్త్యయనం బొనరింప బాలు ని
ర్జేరి పురోహితుండు హిత♦నిష్ఠితబుద్ధుని మంగళాక్షత
గారవమార మంత్రితులు♦గా నొనరించినయంతఁ దండ్రియున్. ౬౦౮

ఎసలన్ = హృదయములందు, వర్థిల = సృద్ధిగాందుచుండఁగా, తల్లి దండ్రులు = కౌసల్యాదశరథులు, స్వస్త్యయనము - స్వస్తి + అయనము = మంగళాశాసనము, మంత్రితులు = మంత్రింపఁ బడినవారలు.

తల్లిదండ్రులు స్వస్త్యయనం బొనరించి పనుటచే సఘనండి రామలక్ష్మణుల నంత పురంబునకుఁ బిలిచికొని యచ్చటఁ గౌసల్యాసుమిత్రల కీమృత్తాంతముఁ దెలిపి వారిని దానును గలిసి దశరథుఁడు బాలు నీవించె ననని యెఱుఁగవల యున 'సస్నేహం బెసల నర్థిల' అనటచే నింతవఱకుఁ గా ర్తి విశ్వామిత్రునకుఁ జెప్పినసమాధానము వారికి సంతో షము గలిగింపలే దని వ్యంగ్యము.

ఇందు నన్నిదండ్రు లని చెప్పుట రామానిమిత్తమై కాకు శ్లేష్మద్వియుగు బట్టి తల్లి ముందు చెప్పఁబడెను. దీనిలను బిల్లలను మహోదార్యులమై పంపునపుడు తల్లిదండ్రులు దీవించి పంపవలయుఁగ. ఈ విషయ మైతరేయబ్రాహ్మణం దిట్లు చెప్పఁబడెను "తే దేవా అబ్రువన్ గాయత్రీవ్వా ఇమం గామం రాజాన మా హా ణ్వ ఇతి స్వస్త్యయనమే వగచ్ఛేతి - స్వస్తి హ్యు రాగచ్ఛతీతి" తల్లిదండ్రు లిరువురు పుత్రుని దీవింపవలసినవారే యయ్యును దల్లిగీనసయే ప్రధానము. సీతయు హనుమంతుని "శుభమగుఁగాక త్రోవ నరిగిపోదన" యని దీవించెఁదా. ఈదీవనబలముచేఁగదా హనుమంతుఁ డరిసూదనుఁడై లంక సహించి క్షేమ ముగా రామచంద్రమూర్తినిఁ జేరెను.

ఇదియునుగాక భారతియుద్ధంబున దుర్యోధనుఁడు జయముగోరి తల్లియొద్దకుఁ బోయి "శిష మాశంస మే మాతః యుద్ధ్యమానస్యశత్రుభి' శత్రువులతోఁ యుద్ధము చేయు నన్ను శుభము గలుగ నీవించుమని వేఁడఁగా "యతో ధర్మస్తతోజయ" యని దీవించెను. ఇది వ్యతిరేకఫలమే చూపెను. సీతదీవన యనకూలదీవన.

ఈవిషయము భారతము-స్త్రీపర్వము - ప్రథమాశ్వాసము - ౧౫౧ పద్యముఁ జూడుఁడు. దుర్యోధనునందు ధర్మములేదు గావున వానికి మేలుగలుగదయ్యె.

తా త్ప ర్య ము.

తండ్రి తమ్ముఁ బిలువఁగానే కులోచితమైన ధర్మకార్యనిర్వహణమందుఁ దండ్రి నియోగించుచున్నాఁడు గదా, సాధువర్తనులగు ఋషుల రక్షింపను

వారికిఁ గీడు గలిగించు నధర్మవర్తనుల శిక్షింపను సమయము తటస్థించెఁగదా, యవతారప్రయోజనము సమకూరఁ బ్రారంభమాయెఁగదా యని మనస్సులో సంతోష ముప్పొంగుచుండ వచ్చిన కుమారులకుఁ దల్లిదండ్రులు ముందుగా మం గళాశాసనము గావింపఁగాఁ దరువాతఁ బురోహితుఁడు శుభమైనవాక్కుల వారి హితముఁ గోరి వారికి రాక్షసులచే బాధ కలుగకుండునట్లు మంత్రింపఁగా.

తే॥ చిన్నికొమరునిఁ దనపజ్జఁ♦చేరఁదీసి, శిరము మూర్కొని మీఁదను♦ జేయివై చి
యంతరాత్మమహాప్రీతి♦నలరుచుండి, నబ్జజసమానుఁడగు ముని♦కప్పగించె. ౬౦౯

చిన్ని=అందముగల, పజ్జ=సమీపము, ప్రక్కి; మూర్కొని=వాసనచూచి; అబ్జజసమానుఁడు = బ్రహ్మతోసమానుఁడు - సృష్టికిఁ బ్రతిసృష్టిచేసినవాఁడు.

కావున సముఁడు - బ్రహ్మాదలఁచిన నాయుస్సునకుఁ దక్కువాయన్నట్లు విశ్వా మిత్రుఁడు బ్రహ్మసమానుఁడు - కావున శ్రీరామునకుఁ బ్రాణభయములే దని దశ రథుఁడు ధైర్యము వహించె నని భావము.

తాత్పర్యము.

దశరథుఁడు శ్రీరామచంద్రమూర్తినిఁ దనప్రక్కకుఁ జేరదిగిచి శిరము వాసన చూచి మీఁదఁ జేయివైచి మహాప్రీతిచే నంతరాత్మ సంతోషించుచుండ బ్రహ్మ సమానుఁడైన విశ్వామిత్రునకు నప్పగించెను.

ఉ॥ మందము మంద మై సురభి♦మారుత మల్లన నీరజంబుగాఁ
బొందుగ వీచె స్పర్శసుఖ♦ముఁ ఘటియించుచు, దేవదుందుభుల్
క్రందుగ మ్రోసె, రాలె సుమ♦రాసులనర్ఘము, కోసలాత్మజా
నందనుఁ డిట్టు లాకుశిక♦నందను వెంబడిఁ బోవఁ బూనినన్. ౬౧౦

సురభిమారుతము = పరిమళముతోఁగూడిన వాయువు, నీరజంబుగా=నిర్+రజంబు = దుమ్ములేకుండునట్లు, స్పర్శసుఖముఁ=తాఁకుటచే సుఖమును-సుఖముకలుగునట్లు తాఁకుచు (ఱుంయు [=సుడిగాలి] వలెఁగాక)

దశరథనందనుఁ డనక కోసలాత్మజానందనుఁ డనుటకుఁ గారణము దశరథుని వలె నామె యడ్డమాటలు చెప్పక, రాచకూఁతుపుత్త్రుఁగాంచు నెద్దాని కట్టి సమ యము తటస్థించెఁగదా నాకొడుకు చిన్నవాఁడైనను నిట్టిఘనకార్యము చేయఁ బూనెఁగదా యను సంతోషముతో వెంటనే యనుమతించెనుగనుక.

తాత్పర్యము.

కౌసల్యానందనుఁడైన శ్రీరామచంద్రమూర్తి అవతారప్రయోజనమున కం కురార్పణము గావింపఁబోవుచున్నాఁడు. కావున దేవతలు శుభశకునములఁ బ్రదర్శించిరి. ఈయన నాశ్రయించి తనకుమారుఁడు ధన్యుఁడై తనకును గీర్తి

తేనున్నాఁడను సంతోషముతో వాయుదేవుఁడాయనకు మార్గాయాసము కలుగకుండుటకై తనచేతనైనసేవ సువాసనతోడ మెల్లమెల్లగా సుఖము కలుగునట్లు వీచెను. ఇఁక మనకు రాక్షసులభయములేదు జయమే యనుధైర్యముతో దేవతలు బహిరంగముగా దుందుభులు మ్రోయించిరి. భూజాతములు (వృక్షములు) (భూజాత - సీత) యిట్లు లీయనప్పఁడు దలంబ్రాలుపోయునని సూచించునట్లు పూలవాన గురియించెను. సూర్యకిరణములవేఁడిమి సోఁకకుండునట్లు సన్నతుంపరవానయుఁ గురిసెను.

కం॥ రయమునను శంఖదుందుభి, చయముల నిస్వనము లెసఁగఁ ♦ సంకులముగ నస్థయగతి మునిపతివెంటను, బయనం బై వేడ్క రాము♦భద్రుఁడు వోవన్.౬౧౧

రయమునను = ఆలస్యములేక, నిస్వనములన్ = ధ్వనులన్, అయగతి = శుభకరమైనరీతిగ, వేడ్కన్ = విలాసముగా - 'తల్లిదండ్రులను విడిచి పోవలసివచ్చెనే, ఈమునియొక్కడికో యడవులకుఁ బిలుచుకొని పోవుచున్నాఁడే' యనుజంకు గొంకు లేక యాటకుఁ బోయినట్లుగా.

తాత్పర్యము.

దేవతలుగనఁబరచిన శుభశకునములను జూచి పురమునవారును, బ్రహ్మకుమారుఁడైన కుశికునినందనుఁడైన విశ్వామిత్రునివెంట శుభరీతి శ్రీరామచంద్రుఁడు పోవుచుండ శంఖములు సగారాలు సంకులముగా మ్రోయించిరి.

సీ॥ ముందు విశ్వామిత్ర♦ముని యేగఁగఁ బిఱుంద, డాకేలఁ జాపంబు ♦ డాక మెఱయ
ముద్దుజుల్పంబులు ♦ మోదంబు నింపఁగ, ననుగుఁదమ్ముఁడు వెంట ♦ సంటిరాఁగ
రామభద్రుం డేగెఁ ♦ గ్రాల భూషణములు, దశదిశల్ వెలుగంగఁ ♦ దనదుద్యుతినిఁ
బురమునఁ గల్గిన♦పురుషులు మగువలు, మూఁగలై యందంద ♦ మూఁగిచూడఁ
తే॥ బూలుగొని పూవుఁబోఁడులు ♦ లీలఁ జల్ల, మంగళారవంబు దెసలన♦మ్రింగివైవఁ
దల్లులందఱుఁ గిటికీనఁ ♦ దటిసి నిల్చి, చొక్కి కనుమేరదూరంబు♦నిక్కిచూడ.
౬౧౨

పిఱుంద = వెనక; డాకేల = ఎడమచేతియందు, ద్యుతి = కాంతి; మూఁగలై = దృష్టులు మనస్సులు వారిమీదనే యేకాగ్రముగ నుండుటచేనొకరితో నొకరు మాట్లాడక మూఁగవాండ్రనలె; మూఁగి = గుంపుగూడి; పూవుఁబోఁడులు - స్త్రీలు, తటిసి = సమీపించి; కనుమేరదూరంబు = చూపులు ప్రసరించువఱకు.

పూవుఁబోఁడులు — పూవుఁబోడి వ్యాకరణవిషయము. విరిఁబోఁడిలోనగు శబ్దంబులయందలి పోడి శబ్దము పరుషాదియా లేక సరళాదియా (బోడి) యని విచారింపఁగా చిన్నయసూరిగారు దమ బాలవ్యాకరణ సమాసపరి

చ్చేదమున 23 వ సూత్రంబునందు " బహువ్రీహౌ సక్థ్యక్ష్ణోస్సమాసాంతస్సమాసాంబుమ్మీదటి మేనునకు బోడి యగు" నని వ్రాసి యున్నారు. ఈ సూత్రమువలన బోడి సరళాది యనియు నా శబ్దమునకు దేహమధ్యమనియు నుపమానంబుమీఁగ వచ్చినప్పుడు బహువ్రీహి యగు ననియు వారియభిప్రాయము. బహుజనపల్లి సీతారామాచార్యులవారు తమ ప్రౌఢవ్యాకరణంబున సమాసపరిచ్ఛేదంబున 19 వ సూత్రంబున "అలరుఁబోడీత్యాదు లుపమాన పూర్వపదకర్మధారయంబులు" "ఇటఁ బోడి పరంబగువో నెల్లెడ నుమ్ముగు- ఆది పదంబుచేఁ దియ్యఁబోడి, ననఁబోడి, ఇగురుఁబోడి, విరిఁబోడి, పూఁబోడి యిత్యాదులు గ్రాహ్యంబులు. అలరు + పోడి, దీనికిఁ బువ్వనలె మనోజ్ఞురాలైన దని యర్థము ఇట్లంతట నెఱుంగనలయు." అని శాసించిరి చిగురుంబోడి, పువుంబోండ్లు పూవుంబోండ్లు అనువానికిని తీయంబోడి యగుదానికిని లక్ష్యములుదాహరించిరి. చిగురుంబోడి యిత్యాదులఁ బూర్ణానస్వారంబు కలిమి నర్ధానస్వారంబు సమర్థింప వీలులేదు. ఎట్లనిన "సమాసంబుల నుదంతంబు లగు స్త్రీసమంబులకుం, బు, ంపు లకుం బరుష సరళంబులు పరంబు లగునపుడు నుగాగమంబగు" నని చిన్నయ సూరిగారు సంధిపరిచ్ఛేదంబున సూత్రించి " సరళంబులు పరంబు లగునపుడు లోపసంశ్లేష పూర్ణబిందువులచే మూఁడుమూపంబు" లని "ఉన్నతంపుగొడుగు, ఉన్నతంపున్గొడుగు, ఉన్నతంపుం గొడుగు" అనియుదాహరణములిచ్చిరి. కావున నీ సూత్రము చొప్పున "చిగురు + బోడి= చిగురుంబోడి" యనియు నేర్పడఁ గలదు. కాని రామరాజభూషణవిరచిత హరిశ్చంద్రనలోపాఖ్యానమున ౧-ఆ. ౫౮-వ పద్యమున "సీ॥ పూని యి ట్లను రాగము గెరల్పఁ గలనైన, మఱచియైనను నలమానవపతి। యన్నపలుకు దప్పకలరుఁబోడి మితోదరాత్తమై" యనుచో "పోడిమితో + అలరుఁ" అని హరిశ్చంద్రకథపరమైన యర్థమునందును, "అలరుఁబోడి + మితోదరాత్తమై" యని నలకథపరమైన యర్థమునందును పదచ్ఛేదము. కావున "అలరుఁబోడి" యనుచో "అలరు" ఉదంతస్త్రీసమమైనను సరళము "బో" పరమై యుండిన సర్ధానుస్వారమునకుఁ గారణములేదు. అదియుఁగాక బాల వ్యాకరణము ఉదంత మను తపరకరణము బలిమిచే హ్రస్వ ఉకారము మాత్రము ద్యోతక మగుచుండఁ బింగళి సూరన్నగారి కళాపూర్ణోదయంబున ౧-ఆ- "పూఁబోడి యొయారసికొనిచనఁగాఁ బయ్యెద యొడిసిపట్టెఁగనుఁగొంచె చెలీ। లేఁబొన్నను ఒళి రాయిదిగోఁ బురుషాహ్వయమునిలుపు కొనుసమయంబున్" అనియు, శ్రీనాథుని భీమఖండంబున "పూఁబోడుల కును వీటులకు। వేఁబోకలఁ దలరుసొంపు వీడ్కొలుపుఁ బురిన్। వేఁబోకఁ బోకతోటల। పూఁబాళల కమ్మతావిఁ బొదలినగాడ్పుల్" అని దీర్ఘ ఊకారము

పైనను, "ద్రోవదక్, తీయంబోఁడి వరింపగా వసుధ కేతేఁ జూచు నాదిత్యులో" యని 'అ' కారముపైనను, నుగాగమము కానంబడుటచే సీతారామాచార్యుల వారియభిప్రాయమే సరి యని తోఁచెడి. కానిచో నుభయరూపములు గ్రహింప వలసివచ్చును.

విశ్వామిత్రుఁడు = విశ్వ + మిత్రుఁడు = విశ్వామిత్రుఁడు.

"మిత్రేచర్షాఇతి విశ్వశబ్దస్య దీర్ఘః - తస్యాం విశ్వంమిత్ర మాసీద్యదిదం కించ తస్మాద్విశ్వామిత్ర ఇత్యాచక్షత" శ్రుతి.

విశ్వామిత్రశబ్దమున కర్థము విశ్వామిత్రుఁడే యిట్లుచెప్పెను.

శ్లో॥ విశ్వేదేవాశ్చ మే మిత్రం, మిత్ర మస్మి గవాం తథా
విశ్వామిత్ర ఇతి ఖ్యాతం, యాతుధాని నిబోధమామ్. అను ౧౫ ౨ అధ్యా.

సమస్తదేవతలు నామిత్రులు- నే నింద్రియములకు (ప్రపంచమునకు) మిత్రుఁడను. కావున నో రాక్షసీ! నన్ను విశ్వామిత్రుఁ డందురు.

తాత్పర్యము.

ముందు త్రోవఁజూపుచు విశ్వామిత్రుఁడు పోవఁగాఁ దనవెనుక లక్ష్మణుఁడు రాఁగా నెడమచేత విల్లు పట్టుకొని సొమ్మునకు సొమ్ముపెట్టినట్లు ముద్దులుల్పంబులు చూచువారికి సంతోషము కలిగింప భూషణములు మెఱయుచుండఁ దన ప్రకాశముచే దిక్కులు వెలుఁగఁగాఁ బురమున నున్నస్త్రీలు పురుషులు నొకరితో నొకరు పలుకక దృష్టులు మనస్సులు నేకాగ్రముగ వారియందే నిలిపి మూఁగల వలె నిలఁబడి చూచుచుండఁ గొందఱుస్త్రీలు పుష్పాంజలులు చల్లఁగా దిక్కులు మ్రింగునట్లు వాద్యములు మ్రోయ మూఁడువందలయేఁబదిమందితల్లులు వారి వారి మేడలమీఁద నిలుచుండి కిటికిలలోనుండి కనఁబడువఱకు పరవశలై తొంగి నిక్కి నిక్కి చూచుచుండ శ్రీరామచంద్రమూర్తి పోవుచుండెను.

సీ॥ తరకసంబులజిత, దనరుమూఁపులవారిఁ, గెంగేల ధనువులు, గెరలువారి
ముత్తలపాముల, మురువుఁ జూపెడివారి, సంగుళీత్రాణంబు, లమరువారి
దశదిశల్ వెలిగించు, తనరుచు ల్గలవారి, మెయినిండ సొమ్ములు, మెఱయువారి
సౌందర్యమున జిత, జలజేక్షు లగువారి, ఖడ్గముల్ గలనడి, కట్టువారి

తే॥ విధిని వెన్నంటు నశ్వులవిధమువారి, శివుని వెనకొన్నకొమరుల, చెలువువారి
మహితగుణులను రామలక్ష్మణులఁదోడు, కొనుచుఁ జనియెను గౌశిక, మునివరుండు.

౬౧౩

తరకసంబులజిత=రెండంబులపొదులు-కుడిమూఁపునఁ బొకయంబులపొదియు నెడమమూఁపున నొకయంబులపొదియు; కెంగేల-కెంపు + కేలు=కెంగేలు. లేత

ప్రాయము; ముత్తల=మూఁడుతలలుగల, రెండంబులపొదులు వానినడుమ శిరస్సు చూడ మూఁడుతలలపాములవలె నున్నారు. అంగుళీత్రాణంబులు = బాణంబులు ప్రయోగించినపుడు వ్రేళ్లురాపుచే గాయముపడకుండుటకై రక్షణార్థముగా నుడుముచర్మముచేఁ జేసినవ్రేళ్ళకవచములు గలవారిని, తనురుచుల్ = దేహకాంతులు, మెయినిండఁ = దేహమునిండఁ, జిత్రజలజేక్షులు = తామరపూలబాణముగల మన్మథుని జయించినవారు, విధిని = బ్రహ్మదేవుని, అశ్వులు = అశ్వినీదేవతలు, కొమరుల = కుమారిస్వామి - విశాఖుఁడు - వీరలయొక్క, చెలువము = అందము, అశ్వినీదేవతలు = దేవతలయందు వైద్యులు, అన్నదమ్ములు= ఎడఁబాయ కెప్పుడు జంటగా నుండువారు, బ్రహ్మదేవతా జ్యేష్ఠుఁడు కావునఁ బెద్దవారివెంట నేమట్టిమర్యాదలతోఁ బిన్నవారు పోవలయునో యట్టి మర్యాదలతో రామలక్ష్మణులు వినయవిధేయతలతోఁ బోయిరని భావము. పెద్దవారు క్రొత్తవారైనపుడు వారివెంటఁబోవు పిన్నవాండ్రు భయముచే జంకుదురు. అట్టి భయమున కిందు కారణములే దని రెండవ యుపమాసము. శివునివెంట నాయనకుమారులవలె నెనుటచేఁ గుమారులు తండ్రివెంట నెంత చనువుతోఁ బోదురో యంతచనువునఁ బోయి రని భావము.

కుమారవిశాఖులు రుద్రపుత్రు లనుటకు—

తతో భవ చ్ఛుతుస్మర్తి, ర్జుణేన భగవాఁ ప్రభు,
స్కందో విశాఖ శ్శాకశ్చ నైగమేషశ్చ పృష్ఠత॥ అని భారతము.

తాత్పర్యము.

(ఇందుఁ బ్రయాణమైపోవు రామలక్ష్మణులు వర్ణింపఁబడుచున్నారు.) చేత విండ్లు ధరించి తల కిరువంకల రెండుమూఁపులమీఁద రెండంబులపొదులు బిగించి మూఁడుతలలపాములవలెఁ గాన్పించుచు వ్రేళ్లకు దెబ్బ తగులకుండు నట్లు తిత్తులు దొడిగికొని తమదేహకాంతులు పదిదిక్కుల వ్యాపింపఁగా దేహమునిండ నాభరణములు ధరించి సౌందర్యమున మన్మథు నతిశయించి నడికట్టులందు ఖడ్గములు చొనిపి బ్రహ్మదేవునివెంటఁ బోవు నశ్వినీదేవతలవలె శివునివెనుకఁబోవు కుమారిస్వామివిశాఖులవలె నుండు శ్రీరామలక్ష్మణులను విశ్వామిత్రుఁడు తోడుకొని పోయెను.

—*— విశ్వామిత్రుఁడు రామునకు బలాతిబల లను విద్యల నిచ్చుట —*—

మ॥ అరుగంగా నిటు సార్ధయోజనము ధ్యా॥తా త్మస్వయూపాధ్యుఁడున్
సరయూదక్షిణతీరధారిణిని జం॥చన్మాధురీవాహినిఁ బ్రీ
మ రఘూత్తంసుని రామచంద్ర! రఘురా॥మా! యంచు నోవత్స! నీ
కరనీరేజములన్ జలంబుఁ గొనుమా ॥ కానిమ్ము జా గేటికిన్? ౬౧౪

సార్ధయోజనము = ఒకటిన్నరయామడ - (ఆఱుక్రోసులు) ఆమడను కొంద తెనిమిది, కొందఱు పది మైళ్ళని చెప్పినట్లె.

" Yojana is a measure of uncertain length variously reckoned as equal to nine miles, five and a little less "—Gorresio page 5

యోజనక్రోశపరిమాణములు భిన్నభిన్నములుగా నున్నవి. సార్ధయోజన, మనటచే నిది గోప్రతారతీర్థమురే వనియేర్పడుచున్నది (చూ.ఉత్త-౧౬౫౦). ధ్యాతాత్మస్వరూపాధ్యుడుక్ = పర ఆత్మ స్వరూపమును ధ్యానించువారిలో శ్రేష్ఠుడు; సరయూదక్షిణతీరధారిణిని = సరయూనదియొక్క దక్షిణపు టొడ్డుప్రదేశమున, చంచత్ మాధురీవాణిక్ = ప్రేమచే దొట్రుపడుచున్న తియ్యని పలుకుతో - రామ యనునది వినను పలుకను తియ్యనైనది. వత్స = నాయనా; కరసీ రేజములక్ = కమలములవంటి చేతులందు, జాగు = ఆలస్యము, సరయూనదీతీరమునే యయోధ్య యున్నది. విశ్వామిత్రుడు పోవుచేవు దూరమం దున్న దని గ్రహింపవలెనుగాని యూరికినే యొకటిన్నరయామడ యున్నదా? యనరాదు. ఏటికి నెన్ని యోచేవులు. ఒక్కొక్కయూరికి నొక్కొక్కచేవు. జాగేటికిక్ = ఉన్నట్టుండి నాయనా చేతనీళ్లు తీసికొమ్మనఁగా దేనికైనది యర్ధముగాక శ్రీరామచంద్రమూర్తి యూరకుండఁగా విశ్వామిత్రుడు తీవరించుచున్నాఁడు. పొద్దు గ్రుంకవచ్చినది. రాత్రులందు మంత్రము లుపదేశింపరాదు. కావున విశ్వామిత్రుడు తీవరించెను. అభిజిత్సర్వదోషఘ్ను మ్ముని యభిజిల్లగ్నమందు బయలుదేఱి యుండిన ౧౫ మైళ్లు నడచుటకు బొలుఱుకావున ౫ ఘంటలు పట్టియుండును కావున నస్తమానసమయము.

తాత్పర్యము.

విశ్వామిత్రుడు శ్రీరామలక్ష్మణులఁ దోడుకొని యొకటిన్నర యామడపోయి సరయువుదాఁటి దక్షిణపుటొడ్డుచేరి తియ్యనిమాటలతో 'రామచంద్రా! రఘురామా' యని పిలిచి, 'నాయనా నీచేత నీళ్లుతీసికొమ్ము,ఏల యాలస్యముచేసెదవు?

కం॥ తెప్పున బల యతిబల యను, నొ ప్పగుమంత్రముల నీకు ♦ నుపదేశింతున్
దప్పియు నాకలి శ్రమమే. స్సప్పదు పరియింపఁ ద్రోవ ♦ నడచెడివేళన్. ౬౧౫

అర్థము - సుగమము.

బలాతిబలమంత్రము.

బలాతిబలయోః విశ్వామిత్రఋషి ఋషిః । గాయత్రీ దేవతా । గాయత్రీ ఛందః । అకారోకారమకారా బీజాద్యాః । ఋధాదినిరననే వినియోగః । క్లామిత్యాది షడంగన్యాసః। ధ్యానమ్॥ అమృతకరతలార్ద్రా సర్వసంజీవనాఢ్యా

వఘుహరణసుదక్షౌ వేదసారేమయూఖే । ప్రణవమయవికారా భాస్కరాకారదేహా సతత మనుభవేఽహం తౌ బలాతీబలేశౌ । ఓం హ్రీం బలే మహాదేవి హ్రీం మహాబలే క్లీం చతుర్విధపురుషార్థసిద్ధిప్రదే తత్సవితుర్వరదాత్మికే హ్రీంవరేణ్యం భర్గో దేవస్య వరదాత్మికే-అతిబలేసర్వదయామూర్తే బలేసర్వక్షుద్బ్యామోపనాశిని ధీమహి ధియో యోనర్జాతే ప్రచుర్యాప్రచోదయాత్మికే ప్రణవశిరస్తాత్మికే హుంఫట్ స్వాహా। ఏవం విద్వాన్ కృతకృత్యో భవతి । సావిత్ర్యా ఏవ సలోకతాం జయతి॥ ఇత్యుపనిషత్ । ఆప్యాయన్తితి శాంతిః॥

తాత్పర్యము.

అస్త్రమానము కానచ్చినది కావున శీఘ్రముగ నీకు బల - అతిబల యను రెండుమంత్రముల నుపదేశించెదను. వానిని నీవు పఠించితివేని శ్రోవ నడచు సమయమందు బడలిక తోఁపదు, ఆకలి గాదు, దప్పియుఁ గలుగదు.

చం॥ నిదురను బూని యున్నయెడ♦నేనిఁ, బ్రమాదమునందునేని, నా
పద లొదవింప లే వసుర♦పంక్తులు నీకు, భుజాబలంబునన్
సదృశులు గల్గ రెయ్యెడల, ♦ జ్ఞానమునన్ సుభగత్వవీర్యసం
పదలను ధీరతా స్థి నస♦మానుఁడ వయ్యెదు, కీర్తి హెచ్చెడిన్. ౬౧౬

ప్రమాదము = హెచ్చరిక తప్పినసమయము; సదృశులు = సమానులు. సుభగత్వ వీర్యసంపదలను = సౌందర్య పరాక్రమ సంపదలందు; ధీరతా స్థి= ధైర్యమందు. 'ద్వాపరా ద్వయోః । భుజబాహూ ప్రవేష్టోదోఃస్యాత్' అని యమరుఁడు. భుజ భుజా యని రెండురూపంబులు గలవు. అట్టులే బాహూ బాహు లని రెండురూపంబులు.

తాత్పర్యము.

ఆమంత్రములవలనఁ గలుగు ఫల మింతయకాదు. నీవు నిద్రపోవుచున్నను హెచ్చరిక తప్పి పరధ్యానముగ నున్నను రాక్షసులు నీకుఁ గీడు గలిగింపలేరు. భుజబలమందు నీకు సమాను లుండరు. సౌందర్యవీర్యములందును నసమానుఁడ వయ్యెదవు. నీకీర్తి లోకమున నతిశయించును.

కం. ధీమహిమ యుక్తి పటుత య,సామాన్యం బగును వీని ♦ జ్ఞానజననుల్
నీమదిఁ బరించి తేని, పి,తామహసుత లివి యటంచుఁ ♦ దలఁపుము మదిలోన్.
౬౧౭

ధీమహిమ=బుద్ధి బలముయొక్క గొప్పతనము. యుక్తిపటుత=యుక్తి సామర్థ్యము - జ్ఞానజననుల్=జ్ఞానము కలిగించునవి - ఇవి పితామహసుతలు= బ్రహ్మ

దేవుని పుత్రికలు - సామాన్యములైనవి కావు. "భృశాశ్వస్యతు దేవాస్తే ర్దేవ ప్రహరణాస్సుతాః॥ వి. పు. ౧. ౧౫. 32

తా త్ప ర్య ము.

ఈ మంత్రములు బ్రహ్మ సృజించినవికావున సామాన్యములని యెంచకుము. వీనివలన బుద్ధిబలము యుక్తిచాతుర్యము లోకోత్తరములగును. ఇవి జ్ఞానమును గలిగించును.

ఉ. పావనధర్మనిష్ఠ దగు♦పాత్రము నీవ గ్రహింప నీమనుల్,
గావున నిచ్చెదం గొనుము ♦ కాలవిలంబన మేల, నీమదిన్
భావనసేయుకార్యము ల♦వశ్యము చేకుఱు, సందియంబు లే
దో వరశీల! పెక్కుగతు ♦ లుర్వీ జెలంగుత నీకు నిచ్చుటన్. ౬౧౮

పాత్రము=యోగ్యుడవు, మనుల్=మంత్రములు - విలంబనము=ఆలస్యము; మంత్రార్థమున మను శబ్ద మప్రయుక్తమని యలంకారశాస్త్రమం దున్నను బూర్వకవి ప్రయోగములు కలవు. అదియునుగాక 'అప్రయుక్తస్వదోషస్తు సవిరుద్ధోహ్యశేర్మతే' యని కారికయుఁగలదు. అప్రయుక్తదోషములేదని భాష్య కారుల వచనమును గలదు.

తా త్ప ర్య ము.

మహామంత్రములు జపించువారి కుండవలసిన బ్రహ్మచర్యము ధర్మబుద్ధి లోనగు సద్గుణములు నీయం దున్నవి. కావున వీని నిచ్చెదను. ఆలస్యము చేయకుము. నీవు తలఁచిన కార్యము లన్నియు ఫలవంతమగును. సందేహము లేదు. వీని నీ కిచ్చుటచేఁ బాత్రునకు దానము చేయువాని కెట్టి గతులు గలుగునో యట్టి యుత్తమగతులు నీవలన నాకుఁ గలుగును. (2) ఈ మంత్రములు లోకమున బహువిధముల వ్యాపించును.

దీనివలన మంత్రోపదేశముఁ గొనువాఁడు శుచియై యాచమించి యేకాగ్ర చిత్తమున గ్రహింపవలయునని సూచన. మంత్రములు వాత్రునకే యుపదేశింప వలెను. ఉపదేశముఁగొన్న శిష్యుఁడు కొంతకాలమైన గురుశుశ్రూష చేయవలయు ననని దీనివలన నేర్పడుచున్నది. లేనిచో నవి వ్యర్థములు.

మ॥ అని బోధింప జలంబు వార్చి శుచి యై ♦ యారామచంద్రుండు గై
కొని యామంత్రయుగంబు నొప్పె శరద♦ర్కుంబోలి తేజానఁ, జ
య్యనఁ గావించె గురుప్రయుక్త మగుకా♦ర్యం బంతయున్, రాత్రి యె
ల్లను నాముష్వురుఁ బుచ్చి రంద సుఖలీ♦లాలోలచిత్తంబులన్. ౬౧౯

వార్చి = ఆచమించి; శరదర్కుంబోలి = శరత్కాలమందలి సూర్యునివలె - శరత్కాలమందు మబ్బులుండవు. కావునఁ దేజ స్సెక్కువ. గురుప్రయుక్తమగు కార్యము = మంత్రోపదేశముచేసిన గురువు పాదములు కడిగి తీర్థము తీసి కొనుట పాదము లొత్తుట లోనగు కార్యములు.

తా త్ప ర్య ము.

అని బోధింపఁగా శ్రీరామచంద్రమూ ర్తి యాచమించి శుచియై యా రెండు మంత్రములను గ్రహించి తేజమునందు శరత్కాలసూర్యునివలెఁ బ్రకాశించెను. ఆవల గురువు చెప్పిన కార్యమంతయుఁ గావించెను. రాత్రియంతయు నా మువ్వు రా నదీతీరమందే సుఖముగాఁ గడపిరి.

ఈ మంత్రముల బలమువలన వారి కాహారచింత లేదయ్యెను. శ్రీరాము నకుఁ జెప్పినపు డుపలక్షణముగా లక్ష్మణునకును జెప్పినాఁడనియే గ్రహింప వలెను. లేదా రామచంద్రమూ ర్తి లక్ష్మణున కుపదేశించె ననియైన గ్రహింప వలెను.

తే॥ అపుడు దశరథవసుమతీ♦శా త్తజులకు, ననుచితపుఁదృణశయనీయ♦మందుఁగూడ
బండువారికిఁగౌశిక♦వాక్యలాలి,తులకు నా రేయి సౌఖ్యంబు ♦ గలుగఁ జేసె.
౬౨౦

దశరథవసుమతీశా త్తజులకున్ = దశరథరాజకుమారులకు, అనుచితపుఁ దృణశయనీయమందున్ = రాజకుమారులు పండుకొనుటకు యోగ్యముగాని పచ్చికపడకయందు. కూడన్ = విశ్వామిత్రునితో, పండుకొనినవారికిన్ = పండు కొనినవారికి, తద్గార్హకక్రియ మూఁడుకాలములందు నన్వయించును. కౌశిక వాక్యలాలితులకు = విశ్వామిత్రునిచే బుజ్జగింపఁబడినవారికి- విషమాలంకారము. దీనివలన రామలక్ష్మణుల జితేంద్రియత్వము తెలియవచ్చెడిని - ఈ పద్యమందుఁ దృణశయనీయ మని చెప్పిననున్ ౬౧ పద్యమందుఁ దృణపర్ణశయ్యను జెప్పుటచే నిచ్చటను గడ్డి ఆకులు కలిసిన శయ్యయందే పరుండిరని తెలియవలెను. ఇట్టి వీ గ్రంథమందుఁ బెక్కులు గలవు. అనభిజ్ఞులు పూర్వోత్తరవిరుద్ధమని భ్రమింతురు. ఇది మొదటిరాత్రి.

దీనివలన శిష్యులు గురుసన్నిధి నుండునపుడు తా మెంత గొప్పవారైనను గురువునకంటె నెక్కువగ సుఖభోగములను గోరరాదని సూచన.

తా త్ప ర్య ము.

దశరథమహారాజకుమారు లగుటచే నాగర్భశ్రీమంతులు, సుకుమారులు, కష్టమెన్నఁడు నెఱుఁగని వారయ్యు, నట్టివారికి యోగ్యముగాని పచ్చిగడ్డి

మీఁదఁ బరుండి విశ్వామిత్రుఁడు బుజ్జగింపుమాటలు చెప్పుచుండఁగా హాయిగా నిద్రించిరి.

౨౩- వ సర్గము

క॥ తెల తెలవాఱఁగ మేల్కని, నలినాసనసన్నిభుండు ♦ నవతృణపర్ణా
కలితశయనంబులఁ రవి,కులజులఁ గని వారి డాసి ♦ కూ ర్మిం బలికెన్. ౬౨౧

నలినాసన సన్నిభుండు=బ్రహ్మతో సమానుఁడు. నవతృణ పర్ణాకలిత శయ నంబులఁ=క్రొత్తపచ్చిక యాకులు- వీనితోఁ జేసిన పడకలయందు. రవికులజులు= సూర్యవంశమునందుఁ బుట్టినవారు. రవికులజులుగావున రవి యుదయింపఁగా వీరు నిద్రించుట సరిగాదని - తెల తెలవాఱ ననఁగా నరుణోదయ మైనదని యర్థమేగాని సూర్యుఁ డుదయించినాఁడని యర్థముకాదు. సూర్యుఁ డుదయిం పఁగా నిద్రించు ద్విజుఁడు "శ్లో॥సుప్తే యస్మిన్న స్తమేతి సుప్తే యస్మిన్ను దేతిచ। అంశుమానభినిర్ముక్తా, భ్యుదితో తౌ యథాక్రమమ్॥ అమరము. ఎవఁడు నిద్రించు చుండఁగా సూర్యుఁడస్తమించునో వాఁడు అభినిర్ముక్తుఁడు ఎవఁడు నిద్రించు చుండఁగా సూర్యుఁడుదయించునో వాఁడు అభ్యుదితుఁడు. వీరిరువురు పాపులే. "తంచే దభ్యుదయాత్సూర్యః, శయానం కామచారతం, నిమ్లోచేద్వాప్య విజ్ఞా నా, జ్జపన్ను పవసేద్దినమ్" ఒకఁడు మైమఱచి నిద్రించినపుడు సూర్యుఁ డుదయిం చెనేని గాయత్రీజపంబాచరించుచుఁ బగలంతయు నుపవసించి రాత్రి భుజింప వలయును. "శ్లో॥ సూర్యేణ హ్యభినిర్ముక్తః, శయానోఽ భ్యుదితశ్చయః, ప్రాయ శ్చిత్త మకుర్వాణో, యుక్తః స్యా త్సహ పాతకైనసా॥ సూర్యుఁ డుదయించుచుండఁ గను నస్తమించుచుండఁగఁగాని నిద్రించువాఁడు పాతకముగలవాఁ డగును. ఆపాపము పోవుటకై ప్రాయశ్చిత్త మొనరింపఁడేని మహాపాపముతోఁ గూడిన వాఁడగును. మనుస్మృతి అ. ౩. ౨౨౦ - ౨౨౧.

తా త్ప ర్య ము.

దిక్కు లరుణోదయవేళఁ దెల్ల నగుచుండఁగా విశ్వామిత్రుఁడు లేతపచ్చిక యాకులు పఱుచుకొని పండుకొనియుండు నా సూర్యవంశరాజకుమారుల రామ లక్ష్మణులను సమీపించి ప్రేమతో నిట్లనియె.

క॥ కౌసల్యాసుప్రజ! రా,మా! సరసిజనయన లెమ్ము ♦ మా నగుఁ బ్రాక్సం
ధ్యాసమయము సరపుంగవ, వాసిగ జై వాహ్నికంబు ♦ వలయుం జలుపన్. ౬౨౨

సుప్రజ=మంచిబిడ్డను గన్నది. కౌసల్యా సుప్రజ ఎవనిని గనుటచేఁ గౌసల్య సుప్రజ యయ్యెనో యట్టి రామా=రామచంద్రా - ఈయర్థము చెప్పవలయునే

కాని కౌసల్యయొక్క మంచికుమారుఁడాయని షష్ఠ్యర్థమునఁ జెప్పరాదు. రామచంద్రమూర్తినిఁ గనుటవలనఁ గౌసల్య ప్రసిద్ధిక్కెక్కి ధన్యురాలయ్యేఁగాని కౌసల్యకుఁ బుట్టుటచే రామచంద్రమూర్తి ధన్యుఁడు కాలేదు. కవి యీయర్థమందే ప్రయోగించె ననట కితరప్రయోగములు కలవు. అయోధ్యాకాండము ౭౦ స. ౧౭శ్లోకము గచ్ఛ తాతానజానే త్వాం, కైకేయీ సుప్రజాస్త్వయా॥ యని కలదు.

తండ్రిపేరు స్మరింపక తల్లిపేరు చెప్పఁ గారణమేమన:—

౧. సమయా బోధిత శ్శ్రీమాఁ సుఖసుప్తః పరంతపః" సుందర. ౯౩౦వ ప.

శ్రీమంతుఁడును సుఖముగా నిద్రించుఁవాఁడును శత్రువులఁ దపింపఁజేయువాఁడును నగు శ్రీరాముని నేను నిద్రలేపితి నని సీతాదేవి చెప్పినట్లు శ్రీరామచంద్రమూర్తి నిద్రించునపుడును భక్తులకు శ్రీమంతుఁడుగాను శత్రువులకుఁ దపింపఁ జేయువాఁడుగను గానవచ్చును. కావున సుఖముగ నిద్రించు శ్రీరాముని లేపఁ బోయిన విశ్వామిత్రుఁ డాయన నిద్రాకాలికసౌభాగ్యసంపత్తిని జూచి తాను వచ్చిన కార్యము మఱచి నివ్వెఱగొని యాహా! యిటువంటి శ్రీమంతునికిఁ దల్లి యగుటకుఁ గౌసల్యాదేవి యేతపములు చేసెనోకదా యని విస్మయపడుచు కౌసల్యాసుప్రజ యని సంబోధించెను.

౨. కౌసల్యయొద్దఁ బండుకొను బాలుఁడు కావున నామెపేరు వినినంతన తల్లియే వచ్చినదని సంతోషముతో లేచు నని భావము. హనుమంతుఁడు సీతాదేవిని హెచ్చరించుటకు నిట్టులేకదా 'రాజా దశరథోనామ' యని ప్రారంభించెను.

3. ఇది మునితనలోఁ దా ననుకొన్నదిగానైనఁ జెప్పవచ్చును. "అమితతేజుఁడైన యా పుత్రకునిచేతఁ గోసలేంద్రతనయ గొమరుమీఱెఁ" నని చెప్పఁబడెనుగదా. బాల-౫౦-౫.

౪. ఊరక రామా యని పిలిచిన నది పరశురామున కన్వయించును గావున నట్లన్వయింపకుండుటకై 'కౌసల్యా సుప్రజ రామా' యని పిలిచెను.

౫. 'మాతా పుత్రస్య భూయాంసి కర్మాణ్యారభతే' యన్నట్లు పుత్రునకు సమస్తకార్యములు చేయునది తల్లియే - కావునను,

౬. 'మాతృదేవో భవ పితృదేవోభవ' యని తండ్రికంటె ముందుతల్లియే శ్లాఘ్యురాలుగాఁ జెప్పఁబడుటను,

౭. 'పితుర్హితగుణం మాతా' యనితండ్రికంటెఁ దల్లి నూఱింతలు హెచ్చని స్మృతివాక్య ముండుటచేతను,

౮. విశ్వామిత్రుడు "ఏ నెఱుంగుదు రాజేంద్ర యీమహాత్ము"నని శ్రీరాము మహిమ చెప్పినను దశరథుడు తెలిసికొనలేకపోయి వసిష్ఠుడు బలవంతపెట్టుటచే రామచంద్రమూర్తిని బంప నియ్యకొనెను. కౌసల్యయో విశేషపుత్ర వాత్సల్యము గలదయ్యును సాదరముగ జాగులేక యంగీకరించెను. తల్లి యెక్కువ చిక్కులు పెట్టునేమో యని సందేహించుచున్న విశ్వామిత్రుఁ డామెగుణ మహిమ కబ్బురపోయెను. అది స్మరించి యిప్పు డామెపేరు స్మరించెను.

తల్లిదండ్రులద్ద అనుమతించినను 'నడవులకు నేనబోన, కాయగసురులు తిని నేలపైఁ బరుండలేను' అని రామచంద్రమూర్తి మొండికివేసికొని యేముపనారం భించిన విశ్వామిత్రుఁ డేమి చేయఁగలఁడు? అటుగాక తల్లిమాట తండ్రిమాట జవ దాఁటరాదు. కష్టమో సుఖమో వారు చెప్పినట్లు చేయుటే పుత్రులకు ధర్మ మనునది స్వానుష్ఠానముచే రామచంద్రమూర్తి బాల్యమునందే లోకమునకుఁ దెలుపఁబూనెను. గావున సుప్రజ = మంచిబిడ్డఁ డని విశ్వామిత్రుఁ డనెను.

దాశరథీ యని కాని కౌసలేయ యనికాని రాఘవా యనికాని పిలువక, రామా యనుటకుఁ గారణము నిద్రించుసప్పుడుకూడ రాముని సౌందర్యమునకు నచ్చెరువు పడియే రామా యనుపదమునఁ బిలిచెను. ప్రాక్సంధ్యాసమయము; మానగుణ = సర్వలోకవంద్యుని, తిమస్సంహరుని, అజ్ఞాననిరసనకరుని నిన్నుఁ గౌసల్య యెట్లు కనెనో యట్లు సర్వలోకవంద్యుని సంధకారనిరసనక రుని తమస్సంహరుని సూర్యుని బూర్వదిశయుఁ గనునున్నది. నీవు జగత్ప్రద్మప్ర బోధకరుఁడవు. సూర్యుఁడు పద్మప్రబోధకరుఁడు. నిన్నుఁ గని కౌసల్య యెట్లు గౌర వింపఁదగిన దయ్యెనో యట్లె పూర్వసంధ్యయు గౌరవింపఁదగియున్నది. కావున లెమ్ము. సూర్యుఁ డెట్లు విరోధుల మందేహాదిరాక్షసుల నిరసింప నున్నాఁడో నీవు నట్లే విరోధుల రాక్షసుల నిరసింప వలసినవాఁడవై యున్నావు. కావున లెమ్ము. రాత్రి యనుసజ్ఞానాంధకారము పోయెను. భగవత్సాక్షాత్కారము పూర్తి గాఁ గావలసినసమయము తటస్థించినది. కావున లెమ్ము. పెద్దవెల్లువవచ్చినపుడు గుంతలు మిట్టలుగా జలమయ మైనట్లు కేవలశుద్ధసత్త్వమూర్తివి నీ వవతరిం చుటఁజేసి ప్రపంచమున సత్త్వగుణ ముద్రేకించుకాలమైనది. అట్టులే సూర్యుఁ డుదయించి లోకమును దనప్రకాశముచే నిండింపనున్నాఁడు. కావున లెమ్ము. 'అద్యమే సఫలం జన్మ సుప్రభాతాచ మే నిశా, యదున్నిద్రాబ్జపత్రాక్షం విష్ణోర్దర్శిష్యామ్యహం ముఖమ్' (వికసించిన కమలములవంటికన్నులుగల విష్ణుని ముఖము మూడఁ గంటిని గావున) ఇప్పుడు నాజన్మము సఫలము, నారాత్రి తెల్లవాటెను, అనునది యనుసంధింపవలెను.

నీవు నిద్రించునపుడు నీదివ్యముఖారవిందసౌందర్యలక్ష్మిని సేవించితిని. నీవు మేల్కొను నప్పటి సౌందర్యలక్ష్మిని సేవింపఁ గోరిక కలదు. అన్నివిధముల సేవ లేకాంతమునఁ జేయవలసుపడు ననికదా ని న్నిట్లు పిలుచుకొని వచ్చితిని. కావున లెమ్ము.

సరసిజనయన=కమలములవంటి కన్నులు గలవాఁడా! లోకమున సూర్యోదయసమయమునకుఁ గమలములు వికసించుచుండ నీనయనకమలములు వికసింప కుండుట ధర్మముకాదు. కావునఁ గన్నులు తెఱచి లెమ్ము. 'కప్యాసం పుండరీక మక్షిణి'యన్నట్లు ముఖసూర్యబింబముప్రక్కన నుండుకనుదమ్ములు ముకుళించి యుండుట స్వభావవిరుద్ధము. కావునఁ గన్నులు తెఱచి లెమ్ము. నీవు కన్నులు మూసి నిద్రించితివేని లోకమంతయు నిద్రించును. నీవు కన్నులు విచ్చిన లోక మంతయు వికాసముపొందును - కావున లెమ్ము.

రామా! నీముఖమే యమృతసరస్సు. అందలికమలములే నీనయనములు. అర్థములు పొందించునవికదా నయనములు? అట్టులే నీనయనములవలన (నీదృష్టిసోఁకుటచే) నేను-లోకము- ఇష్టార్థములుపొందఁ గాచియుండుటచేఁ గన్నులు తెఱచి లెమ్ము. "నీయతే అనేన - నయనం" అని నయనశబ్దవ్యుత్పత్త్యర్థము.

నయనరశ్మి లోకపదార్థముపైఁబడి దానియాకారము గ్రహించుటచే నాపదార్థము గానవచ్చుచున్నది. కావుననే కదా పసిరికలుగలవానికి శంఖము పచ్చగాఁ గానవచ్చుచున్నది.

నరపుంగవ=మానవశ్రేష్ఠుఁడా! నీవు నారాయణుఁడవైనను నరవేషమువేసి నరలోకమునకు ధర్మమార్గ మనుష్ఠానముచేఁ జూపుటకై యవతరించినవాఁడవు గావున సంధ్యాకృత్యములు దీర్ప లెమ్ము. నరపుంగవా! లెమ్ము=మానవశ్రేష్ఠుఁడా! లెమ్ము. మనుష్యులందు నీవుశ్రేష్ఠుఁడవు గావున తక్కినవారికి నీవుమార్గదర్శివి కావలసినవాఁడవై యున్నావు. 'యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః' శ్రేష్ఠుఁడేదిచేయునో తక్కినవారదియల్లఁ చేయుదురు. కావున లోకము చెడకుండుటకై నీవు సమయమునకు సంధ్యాకృత్యములు నిర్వహింప లెమ్ము. నరపుంగవ లెమ్ము=ఆశ్రితవిరోధుల నిరసించునీకు నిద్రకవకాశమెక్కడిది? ఆశ్రితు లెవ్వరు లేరు కాసేపు నిద్రపోవుద మని తలచితివా? ప్రక్కన నేను గాచియే యున్నానే - కావున లెమ్ము - నాకార్యము చేయవలసియున్నదికదా!

ప్రాక్సంధ్యాసమయము=I. సంధ్యాసమయమునకు ముందుచేయవలసినకార్యములు గలవు. II. తొలిసంధ్యాసమయమునఁ జేయవలసినవి గలవు. లెమ్ము - ఏమికార్యము లందువాస్తవ్యాహ్నికంబు=సర్వేశ్వరవిహితనిత్యకర్మము - నీకు

సంబంధించినవై నీయాజ్ఞారూపకకర్మములు నేను జేయువలయును. నీవు లేచినఁ గదా నేను జేయఁగలుగుదును. వానిని స్వీకరింప లెమ్ము. III. దేవారాధనభూత కర్మము పగలుచేయవలసినది. మానగుఁ=చక్కఁగా లోపములేకుండునట్లు - ఆసమయమునకు లేచి తొందరతొందరగాఁ గార్యము లడావిడిచేయక ముందు గనే లేచి చక్కఁగాఁ జేయవలయును. చలుపఁ వలయుఁ=చలుపవచ్చును అని యనుమతి కాదు. చలుపనలయుఁ విధి - చేయకుండిసఁ బ్రత్యవాయముకలదు. కావున లెమ్ము.

తా త్ప ర్య ము.

కౌసల్యానందనా! రామా! కమలలోచన! తొలిసంజ వర్తించుచున్నది. నరోత్తమా! దేవతాకార్యము సంధ్యావందనమూ నిర్వహింపవలయును గదా, లెమ్ము.

సీ॥ అని యిట్లు కౌశికుఁ డాదరంబునఁ బల్క, విని లేచి రఘుకులవీరు లంత
సరయువునం గృతస్నానులై యుదకంబు, వారిచి పరమజపంబు నిష్ఠ
జపియించి యర్ఘ్యాదిసకలక్రియల్ దక్కు,నాహ్నికంబులు దీర్చి యమలమతిని
వరతపోధనుని విశ్వామిత్రునిఁ డాసి, యభివాదన మొనర్చిహర్షమునను

తే॥ బయన మొనరింపనూల్కొను,బాలురఁగని, తోడుకొంచేగుచుండ నాత్రోవలోన
రాచకొమరులుగాంచి రబ్బురబు గదుర,సరయుసంగమభూమిని జహ్నుతనయ.
౬౨౩

విని=నిద్రపోవుచుండిరేని విశ్వామిత్రుని వాక్యములు వినఁబడవు, కావున రామలక్ష్మణులు మేలుకొని లేచుటకు సిద్ధపడి. 'ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే' యనుమంత్రమును జెప్పుకొనుచుండి రనిభావము. స్నానమునకు ముందును నాచమనము ప్రాణాయామము కర్తవ్యములే-కావున నుదకంబు వారిచి కృతస్నానులై యనియు వారిచి=అర్ఘ్యమిచ్చి,పరమజపంబు నిష్ఠసలిపిరనియు నన్వయింపవలయును.జపమునకు ముందుగదా యర్ఘ్యమన వారు'గుఱుక పెట్టినిద్రపోయి'యన్నట్టులన్వయించుకొనవలయును. వారిచి=ఆచమించి, పరమజపము=గాయత్రీమంత్రము 'న గాయత్ర్యాఃపరంజప్యం'గాయత్రికంటెజపింపవలసిన శ్రేష్ఠమంత్రములేదు.అర్ఘ్యము=జపాంతమున నర్ఘ్యము, ఆహ్నికంబులు=పగలుచేయవలసినకర్మములు-తర్పణాదులు, అభివాదనమొనర్చి = పేరుచెప్పుచునమస్కరించి, నూల్కొను = ప్రయత్నపడు- ఉత్సహించు, అబ్బురంబు=అబ్బురము - ఆశ్చర్యము.

నిద్రపోవువారు మెలకువరాఁగానే తటాలున తేవక "ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే, దేవయంతస్త్వేమహే ఉపప్రయంతు మరుతస్సుదానవఃఇంద్రప్రాశూర్భవా

శుచా, పైత్రు ర్బ్రహ్మణస్పతిః ప్ర దేవ్యేతు సూనృతా అచ్ఛా వీరంనర్యం పంక్తి రాధసం దేవా యజ్ఞం నయంతు వః॥

వసురణ్యో విభూరసి, ప్రాణే త్వమసి సంధాతా బ్రహ్మ స్త్వమసి విశ్వస్య, కర్తేజోదా స్తమస్యగ్నే, ర్వరోర్చోదా స్త్వమసి సూర్యస్య, ద్యుమ్నోదా స్త్వమసి చంద్రమస ఉపయామగృహీతోసి బ్రహ్మణే త్వా మహస ఓ మిత్యాత్మానం యుంజీత॥—ఓమ్మున కుడిచేయియుంచి యివి జపించి యావల లేవవలయును.

అభివాదనమొనర్చి యనుటచే శిష్యులు గురువున కుదయమున శుచులై నమస్కరింపవలయు నని సూచన. ఇట్లు దినదినము పెద్దలకు గురువులకు నమస్కరించువారికి ఆయువు యశస్సు ప్రజ్ఞ బలము హెచ్చును.

శ్లో॥ అభివాదనశీలస్య నిత్యం వృద్ధోపసేవినః,
చత్వారి తస్య వర్ధంతే హ్యాయుః ప్రజ్ఞా యశో బలమ్." —మనువు.

తా త్ప ర్య ము.

ఈ ప్రకారము విశ్వామిత్రుడు ప్రీతితోఁ బలుకఁగా శ్రీరామలక్ష్మణులు విని, లేచి, యాచమించి, సరయువునందు స్నానము చేసి, యాచమించి గాయత్రిజపించి, యర్ఘ్యము మొదలైనకార్యములుదీర్చి, నిర్మలములైన మనస్సులతో విశ్వామిత్రునొద్దకుఁ బోయి నమస్కరించి సంతోషమునఁ బ్రయాణ మునేయ నుత్సాహపడుచున్న పిల్లవాండ్రను దోడుకొని పోవుచుండఁగా, నారాజకుమారులు గంగాసరయూసంగమమును జూచి యచ్చెరువుపడిరి.

ఉ॥ అచ్చట నుగ్రతేజులు మహాస్వ లనేకసహస్రవర్షముల్
పొచ్చెము లేనినిష్ఠలను ♦ బూని తపం బొనరించి రాస్థలిన్
సచ్చరితుల్ రఘూద్వహులు ♦ సంతసమారఁగఁ గాంచి యా త్మలో
హెచ్చెడిశాతుకంబుమెయి ♦ నిట్లని రా మునిపార్థివాముతోన్. ౬౨

ఉనశ్శ శ్శేష్ఠులు...టీవమైన శ్లోకసుగలవాగు భోగెము = కొవ్వాత్ర.
—ఆర్ష్ర...

తా త్ప ర్య ము.

ఆస్థలమందు తీవ్రతేజు లయిన మహర్షులు పెక్కువేలయేం డ్లేకాంతయులేని నిష్ఠఁబూని తపస్సుచేసిరి. మంచి నడవడిగల రామలక్ష్మణులు సంతోషముతో దానిని జూచి తెలిసికొనకోరికతో మునీంద్రునితో నిట్లనిరి.

కం॥ ఈపుణ్యాశ్రమ మేరిది? యేపురుషుం డిట వసించు ♦ నెప్పుడుఁ? గుతుకం
బేపారె దీని వినఁగ మహాపురుషా! యెఱుఁగఁ జెప్పఁ వయ్యా మాకున్. ౬౩

తాత్పర్యము.

ఈ పుణ్యప్రద మయిన యాశ్రమ మెవరిది? ఎవ్వఁడిచ్చట నుండును? ఇది తెలిసికొన నాశ యగుచున్నది. మహాత్మా! మాకుఁ జెప్పుము.

విశ్వామిత్రుఁడు రామునకు సంగదేశవృత్తాంతముఁ దెల్పుట

చం॥ అన విని పిన్నవవ్వ దొలఁకాడ ముసీంద్రుఁడు పల్కు 'రామ! యీ
యనఘమహాశ్రమంబుకథయంతయు నీకు నెఱుంగఁ జెప్పెదన్
మునుపు మరుండు భాసిలఁగ మూర్తియుతుండయి స్థాణుఁ డిచ్చటన్
ఘనతప మాచరించె గిరికన్య దమిం బరిచర్య సల్పఁగన్. ౬౯

పిన్నవవ్వ=చిఱునవ్వు, మరుండు=మన్మథుఁడు, మూర్తియుతుండు=ఆకార ముతోఁ గూడినవాఁడు, స్థాణుఁడు=శివుఁడు, గిరికన్య = పార్వతి.

తాత్పర్యము.

సర్వజ్ఞులయ్యు నేమియుఁ దెలియనివారివలె నన్నఁగుచున్నారే యనియు, 'నేది యెట్టుపోయిన మన కేమి మనత్రోవన మనము పోవ' మనకొనక బాలురు విషయములు తెలిసికొనవలయు ననియుత్సాహవంతులై యున్నారు గదా యనియు సంతోషించి చిఱునవ్వుతో విశ్వామిత్రుఁ డిట్లనెను రామా! గొప్పదియుఁ బాపరహితమైనదియు నగు నీయాశ్రమవృత్తాంతము నీకుఁ దెలిపెదను. వినుము. పూర్వకాలమున మన్మథుఁడు స్వరూపముతోఁ గానవచ్చుకాల మందు శివుఁ డిచ్చటఁ దపస్సుచేయఁగా నాయనకుఁ బార్వతి పరిచర్య చేయు చుండెను.

కం॥ ఆతపమునకును విష్ణుము, చేతోభవుఁ డాచరింప శ్రీకంరుఁడు ప్ర
స్వీతం బగుఫాలానల,జాతంబునఁ గుమతి భస్మసాత్కృతుఁ జేసెన్. ౭౨

ఆతపమునకు=ఆతపస్సునకు; చేతోభవుఁడు=మన్మథుఁడు, శ్రీకంరుఁడు= విషము కంరమందుఁ గల శివుఁడు, 'శ్రీర్వేషరచనాశోభాసంపత్సరశాఖిషు - వాణీలక్ష్మీలవంగేచ - విషే - బిల్వే'.— నానా. శ్రీ=విషము, ఫాలానలజాతంబున=నొసటినుండి వెలువడిన యగ్నిజ్వాలలన,మూహముచే, కుమతి=కుత్సిత మనస్సుగల మన్మథుఁడు - తపస్సులు చెఱుచువారు కుమతులేకదా. భస్మసాత్కృతిఁ=బూదియగునట్లు.

తాత్పర్యము.

ఆశివుని తపస్సును దుర్బుద్ధియై మన్మథుఁడు విఘ్నముచేయఁగాఁ గామమును జ్ఞానాగ్నిచే దగ్ధముచేయవలయును గావున నొసటి కంటిమంటలచే నతని శివుఁడు బూదియగునట్లు చేసెను.

చం॥ అదిసుత మేను లేమిని న॥నంగుఁ డనంగుఁ డనంగ భూమిపై
విదితసమాఖ్యుఁ డయ్యెఁజుమి, ॥ వీడుటచే మరుఁ డంగ మిచ్చుటఁ
సదమలశీల' యియ్యదియు ॥ సన్నుతిఁగాంచెను నంగదేశమం,
చిదియ తదాశ్రమం బిట న॥హీనతపస్వులు రుద్రశిష్యులై. ౬౨౯

అదిసుత = అదిమొదలు, అనంగుఁడు=మన్మథుఁడు, అనంగుఁడు= దేహము లేనివాఁడు అని, విదితసమాఖ్యుఁడు = తెలియఁబడిన పేరుగలవాఁడు

తా త్ప ర్య ము

అదిమొదలుకొని దేహములేనివాఁడగుటచే మన్మథుఁ డనంగుఁ డని ప్రసిద్ధుఁ డయ్యెను. మన్మథుఁ డిచ్చట నంగమును వదలినకారణముచే నీదేశ మంగదేశ మని ప్రఖ్యాతిపడసెను. ఆయాశ్రమ మిదియే ఇచ్చటఁ గొంఁతలు గొప్పతపస్వులు రుద్రశిష్యులు.

ఆయాశ్రమము=కామాశ్రమము లేక రుద్రాశ్రమము. కొన్నిగ్రంథములందు హిమవంతమునఁ దపస్సుచేయుచుండిన ట్లున్నది దానికి సమాధానము కల్పాంతరవ్యవస్థయే.

కం. తరతరములుగా నుండురు, పొరయవు పాపములు వారిఁ ॥ బుణ్యకృతుల, నేఁ
డిరవుగ మన మిచ్చట నే, జరపుచు మే పమరసంపదనిఁ ॥ జనుఁ దరియింపన్. ౬౨౯

తా త్ప ర్య ము

పైక్షుతరములుగా వంశపారంపర్యముగా నున్నారు. వారు పుణ్యకార్యములు చేయువారు కావున వారిని పాపము లంటవు నేఁ డిచ్చటనుండి.

ఉ॥ పోవుదమయ్య యీసరయు॥పుణ్యజలంబులఁ గ్రుంకి శుద్ధులై
పావనమంత్రవారము జ॥పం బొనరించి హుతంబు వేల్చి భూ
దేవులదర్శనార్థ' మని ॥ తెల్పుచు నుండఁగ నింతలోన నా
దేవఋషుల్ తపోవిభవ॥దీర్ఘసుచక్షు లెఱింగి ప్రీతులై. ౬౩౦

క్రుంకి = స్నానముచేసి, వేల్చి = హోమముచేసి, భూదేవులు = బ్రాహ్మణులు, తపోవిభవదీర్ఘసుచక్షువులు = తపస్సంపదచేతఁ గలిగిన దూరపుదృష్టి గలవారు. క్రుంకి శుద్ధులై మంత్రజపం బొనరించి యనటచే ముందు స్నానము చేయక దేహశుద్ధి మనశ్శుద్ధి లేక మంత్రముల జపింపరా దని యేర్పడుచున్నది. 'నితోదకసంధ్యా ముపాసీత' యని యాశ్వలాయనాదులు.

తా త్ప ర్య ము.

తేపు సరయూనదీజలంబుల స్నానంబుచేసి, శుద్ధులమై పవిత్రవంతములయిన మంత్రముల జపించి, యగ్నిహోత్రకార్యములు దీర్చుకొని, బ్రాహ్మ

ణుల దర్శింపఁబోవుద మని చెప్పుచుండునంతలో తపస్సంపదచే దూరదృష్టి గలిగిన యా దేవర్షులు వీరిరాక యెఱిఁగినవాఁడై బయలుదేఱి వచ్చి-

ఉ॥ వారలఁ జేరి యర్ఘ్యమును ♦ పాద్యముఁ గౌశికమాని కిచ్చి సో
దారత నాతిథేయము ధ♦రాధిపసూనుల కిచ్చినంత స
త్కారము లంది మువ్వురుఁ గ♦థాశ్రవణంబులఁ బ్రొద్దు వుచ్చుచున్
వారిచి సంధ్య నిష్ఠను జ♦పంబులు సల్పిరి యర్హపద్ధతిన్ ౬౩౧

అర్ఘ్యము = పూజాద్రవ్యము. "ఆప: క్షీరం కుశాగ్రం చ, దధి సర్పి స్తథండులం, యవ: సిద్ధార్థకశ్చైవ, అష్టాంగో ఽర్ఘ్య: ప్రకీర్తిత:." జలము - పాలు-దర్భకొనలు -పెరుఁగు - నెయ్యి - బియ్యము - యవలు - ఆవాలు ఇవి యీయ కున్నను గేవలజల మిచ్చినను అర్ఘ్య మిచ్చుట యగును. 'అర్ఘ్యమర్ఘ్యే పాద్యంపా దాయ వారిణి' అర్ఘ్యార్థం వారి అర్ఘ్యం= పూజకొఱకై నజలము. ఇవి కంచుచెంబుల తో నీయరాదు. పాద్యము= కాళ్లుకడుగుకొనఁ గొన నీళ్లు. ఆతిథేయము=అతిథుల కెదు రుగాఁబోవుట. రండు - కూర్చుండుఁడు అని గౌరవించుట ఆతిథేయము. ఆతి థ్యము = హవి రాతిథ్య మని యుండుటచే నతిథికి భోజనము పెట్టుట. 'ప్రత్యు జ్జగా మాతిథి మాతిథేయ,' స్వధర్మ్యు క్తం కుటుంబిన మభ్యాగచ్ఛతి ధర్మపుర స్తారో నాన్న ప్రయోజన: సోతిథి ర్భవతి = అన్నమున్నచో కాక స్వధర్మమునం దున్న కుటుంబి యింటికి ధర్మము బురస్కరించుకొనివచ్చినవాఁ డతిథి, అన్నె ముమాత్రము కోరువాఁ డభ్యాగతుఁడు - "అభ్యాగతో జ్ఞాతపూర్వ: అజ్ఞాతో ఽతిథి రుచ్యతే" యని పూర్వము తెలిసినవాఁ డభ్యాగతుఁడు, క్రొత్తవాఁ డతిథి.

తాపస్యము.

వారలను గలిసికొని, విశ్వామిత్రునకు నర్ఘ్యము - పాద్య మిచ్చి రాజకుమారు లకు నాతిథేయ మిచ్చి యాదరించిరి. వారుమువ్వు రీవిధముగ బహూకరింపఁబ డినవాఁడై కథలను వినుటచేఁ గాలయాపనముచేసి సంధ్యావార్చి నిష్ఠతో గాయ త్ర్యాదులు జపించిరి

అనాదిగ మనదేశమందు శివభక్తులు గలరు, విష్ణుభక్తులు గలరు. వారివారి యుపాస్యదేవతను వారువారు గొప్పగ నెంచుచుండి, పరస్పరమైత్రి గలవాఁడై యసూయలేక యుండిరి. ఇప్పుడు భక్తిజ్ఞానములు తక్కువయై దురభినివేశము మాత్ర మెక్కువగులచే నసూయాద్వేషములు ప్రబలినవి.

కం॥ కామాశ్రమమునఁ గడు నభి,రామం బగుకథలచేత ♦ రమణీయగుణా
రాముల నిద్దురవుచ్చెను, రాముని లక్ష్మణుని మౌని♦రాజాగ్రణియున్. ౬౩౨

అభిరామము=మనోహరము, రమణీయగుణాభిరాములన్ = మనోహరములైన కల్యాణగుణములచే వినోదించువారిని. ఇది రెండవరాత్రి.

తాత్పర్యము.

విశ్వామిత్రుఁడు కామాశ్రమమందు మిగుల మనోహరములైన కథలు చెప్పుచు హేయగుణములు లేనివారై మనోహరములైన కల్యాణగుణములు గల రామచంద్రమూర్తిని లక్ష్మణుని నిద్దురపుచ్చెను.

౩౪ సర్గము. విశ్వామిత్రుఁడు రామునకు సరయూవృత్తాంతముఁ దెలుపుట.

సీ॥ వేగుఁబోకను రఘు♦వీరు లాహ్నికములఁ, దీరిచి మున్ను గా♦ధేయుఁ డరుగ
నాతని వెన్నంటి ♦ యరుగుచు జాహ్నవీ,తటరమ్యదేశంబుఁ ♦ దరియ నచటి
సంయమధనులు వి♦శ్వామిత్రునిం జేరి, మహితాత్మ! నావ య♦మర్చినార
మీరలు భూతలా♦ధీశనందనులతో, దరియింపుఁ డీపుణ్య♦తటిని నేల

తే॥ తడవటంచన సరయని ♦ యుడుపమెక్కి,యానదిఁ దరించుచుండమ♦ధ్యంబునందు
భంగసంరంభవర్ధిత♦ ప్రబలరవము, నాలకించి రఘూత్తముఁ♦డనియె మునికి. ౬౩

వేగుఁబోక=ఉదయమున, ఆహ్నికములు=పగలుచేయవలసిన దేవతాకార్యములును, సంధ్యావందనాదులును, సంయమధనులు = ఇంద్రియనిగ్రహమే ధనముగాఁ గలవారు - తాపస్వులు, తడవు = ఆలస్యము, ఉడుపము=నావ - పడవ, తరించుచు=దాఁటుచు, భంగసంరంభవర్ధిత = అలల విజృంభణముచే వృద్ధియయిన, ప్రబలరవము=గొప్పధ్వని, ఆలకించి = విని, శ్రీమద్రామాయణమందు సూర్యోదయ మయిన దని సూర్యాస్తమయ మయిన దని యెచ్చటఁ జెప్పఁబడునో యచ్చట శ్రీరామచంద్రమూర్తి సంధ్యవార్చినట్లు చెప్పఁబడియుండును. దీనివలన శ్రీరామచంద్రమూర్తి కర్మయోగి యని స్పష్టపడుచున్నది. అంతియగాక రామాయణము గాయత్రీగర్భితము గదా. అట్టిదానిని గుఱించి కొంత యయినఁ జెప్పుట యావశ్యకము. "సగాయత్ర్యా పరంమంత్ర" మ్మని గాయత్రికంటె శ్రేష్ఠమగు మంత్రములేదు. తన్ను జపించువానిని రక్షించునది కావున దానికి గాయత్రి యని పేరు. సూర్యోదయమునకు మూఁడుగడియల కాలము ప్రాతస్సంధ్య, సూర్యాస్తమానమున కావల మూఁడుగడియలవఱకు సాయంసంధ్య. ముందే యర్ఘ్యప్రదానము, సూర్యోదయమువఱకు జపము. ఉదయమున నిలుచుండి సాయంకాలమునఁ గూర్చుండి జపింపవలయును. ఉదయమున నీశానదిశగా, సాయంకాలము వాయవ్యదిశగా మరలి జపింపవలయును. ౧-౪-౭-౮-౧౩-౧౪-౧౫ తిథులందు సాయంకాలమున జపము సంకోచ పఱుచ

వలయును. ప్రాతస్సంధ్యవలన రాత్రిచేసినపాపము - సాయంసంధ్యవలనఁ బగలు చేసినపాపము నశించును. సంధ్యనార్చనివాఁడు శూద్రుఁడు, కావున వాఁడు దేవతాకార్యములకుఁగాని పైతృకకార్యములకుఁగాని పనికిరాఁడు సంధ్యయూరివెలుపల వార్చుట యుత్తమపక్షము, ఫలమధికము. దీనికసధ్యయనదోషము లేదు. శాస్త్రబద్ధుఁడైనబ్రాహ్మణుఁడు గాయత్రిసూత్రము జపించువాఁడైనను శ్రేష్ఠుఁడే. శాస్త్రబద్ధుఁడు కాక నిషిద్ధభోజనము మున్నగు ననాచారములు గల వాఁడును శాస్త్రనిషిద్ధవస్తువుల విక్రయించువాఁడును, మూఁడువేదములు సాంగముగ సధ్యయనముచేసినవాఁడైనను హీనుఁడే. —మనుస్మృతి ౨ – ౧౦౧ మొదలు.

తాత్పర్యము.

శ్రీరామచంద్రచరణారవిందపరాగముచే గామాశ్రమమును బవిత్రము చేయించి తాటకాశ్రమము పవిత్రము చేయింపఁ బిలుచుకొని పోవుచున్నాఁడు.

ఉదయమున రామలక్ష్మణులు ప్రాతస్సంధ్యావందనాదులఁ దీర్చి పయనమై ముందు విశ్వామిత్రుఁడు పోవుచుండ నాయనవెంబడి పోవుచు గంగాతీరమునఁజేర, నచటనుండు తపస్వులు వీరిరాక ముందే యెఱిఁగినవారై నావను సిద్ధముగా నమర్చియుంచుకొని విశ్వామిత్రుని కెదురుగా వచ్చి, "మహాత్మా! నావ సిద్ధముగా నున్నది. మీరు రాజకుమారులతోడ గంగానదిని జాములేక దాఁటుఁ" డని ప్రార్థింప, నల్లె యని యంగీకరించి, యూనావ నెక్కి నదిని దాఁటుచుండు సమయమున నల లొక దానితో నొకటి కొట్టుకొనుచుండుటచేఁ బ్రబలుచుండు ధ్వని విని, రామచంద్రమూర్తి మునీశ్వరుఁ కిట్లనియె.

మున్ను గాధేయుఁ డరుగ నాతని వెన్నంటి శ్రీరామలక్ష్మణులు పోయిరనుటచే బెద్దవారి నతిక్రమించి పిన్నవారు పోరాదు. వారినీడఁ ద్రొక్కరాదు, అని సూచన.

కం॥ మునిశార్దూలమ! స్రోతస్వినిజలముల వినఁగ నయ్యె విపులపు టులి వీ
ధ్వని పీచీకర్షణసం, జనితమొ మఱి యొండొ దీర్ప సందియ మనిరన్.౬౨౪

మునిశార్దూలమ–మునిశ్రేష్ఠుఁడా! - 'సింహశార్దూలనాగాద్యా ఫుంసిశ్రేష్ఠార్థగోచరా॥ యన్నట్లు సింహ - శార్దూల - నాగ - వృషభ - పుంగవ - చంద్ర ఇంద్ర శబ్దము లుపమానముగ నుత్తరపదములై శ్రేష్ఠార్థమును దెలుపును. స్రోతస్వినీ=నది, విపులపు టులివు - విపులము=గొప్పది, ఉలివు=ధ్వని, పీచీకర్షణసంజనితమొ=అలల రాఁపిడిచేఁ బుట్టినదో? సందియము=సందేహము.

తాత్పర్యము.

మునీంద్రా! యేటి నీటియందు గొప్పధ్వని వినవచ్చుచున్నది. ఇది యలల రాపిడిచే నైనచప్పుడా మఱొండా - సందేహమును దీర్పుమా యని వేడిరి.

క॥ ఆరామునివచనంబుల, నారామునివినియుదీర్ణహర్షాకులుఁడై
గారామునన ట్లనియెను, సారామలమతిని దానిచరితం బెల్లన్. ౬౩౫

ఆరామునిని=ఆరామచంద్రుని, ఆ + రా + మునిని=ఆరాచమునిని, విని,= ఉదీర్ణహర్షాకులుఁడై=అతిశయించిన సంతోషముచేఁ జెదరిన మనస్సుగలవాఁడై, గారామున=ప్రియముగ - అనఁతారిమూర్తియగు శ్రీరామచంద్రమూర్తిమన యందనుగ్రహించి ప్రసన్నుఁడై - మనతో సంభాషించుచున్నాఁడు గదా యని సంతోషాతిశయము.

తాత్పర్యము.

శ్రీరామచంద్రమూర్తిమాటలు విని విశ్వామిత్రుఁడు సంతోషాతిశయముచేఁ బ్రేమతో దానిచరిత్ర మిట్లు చెప్పఁదొడఁగెను. 'నీటిరాపిడిచే' అని చెప్పిన నే నీళ్ళని యడుగును. సరయువు నీళ్ళని చెప్పిన నది యెక్కడినుండి వచ్చిన దనును, గావున సరయువుపుట్టుక మొదలు చెప్పుచున్నాఁడు.

శా॥ కైలాసంబున ముద్విధాతృఁడు దటాకం బొంపు సంకల్పకే
ళీలోలుం డయి మానసంబునఁ బ్రభన్ సృష్టి గావించె, నా
నాళీకాకర మొప్పు మానససరోనామంబుఁ, దత్సరఃపాళీనిర్గత మూట నిద్ది సరయూప్రఖ్యాతిఁ గాంచెం జుమీ. ౬౩౬

విధాతృఁడు=బ్రహ్మ - విధాతృశబ్దముసకుఁ దగ్గినమంబున విధాత యనియు విధాతృఁ డనియు రెండురూపములు గలవు. నాళీకాకరము=సరస్సు. మానససరోనామంబునన్=మానససరస్సను పేరితో. తత్సరఃపాళీనిర్గతము=ఆసరస్సు ప్రదేశమునుండి వెలువడినది.

తాత్పర్యము.

బ్రహ్మదేవుఁడు సంకల్పముచేతనే యొకతటాకమును కైలాసమందు సృష్టించెను. మానసముచే సృష్టింపఁబడినది కావున దానికి మానస సరస్సని పేరు. దానినుండి వెడలివచ్చుటచే దీనికి సరయు వని పేరు.

సీ॥ అది యయోధ్యాపురి నంటుచుఁ బ్రవహించి, గంగాతరంగిణిఁ గలియు నిచట
నీనీటియొరయి నెసఁగు శబ్దం బిది, సలుపు సమస్మృతి శ్రద్ధతోడ
ననిన నాధర్మాత్ము లఘివాద మొనరించి, యద్దరికిని దాఁటి రంత మువ్వు
రావలఁ బయనమై యరుగుచుఁ గనియందుఁ,గడుభయంకరమైన,గహన మొందు

తే॥ మానివరునిఁ గనుంగొని ♦ మానవేంద్ర,తనయు లిట్లని రీవనాంతరము చూడ
విజనమై దృష్టిభయదమై ♦ వెలయుచున్న,దెవ్వరిందువసింతురో♦యెఱుకపఱుపు. ౬_౩౨

తరంగిణి=నది, విజనమై=జనము లేనిదై. దృష్టిభయదమై = చూచుటకు భయంకరమై - ధర్మాత్ములు=ధర్మస్వభావము గలవారు; (2) ధర్మమే జీవముగాఁ గలవారు (3) ధర్మమే శరీరముగాఁగలవారు. (4) ధర్మబుద్ధిగలవారు. (5) ధర్మమునకు జీవమైయుండువారు. (6) ధర్మమునకు శరీరమై యుండువారు. "ఆత్మాయత్నధృతిస్వాంతస్వభావపరమార్థసు జీవబుద్ధిశరీరేషు" - నానా. అంటు చుఁ = అయోధ్యకుఁ బడమటిభాగమున నారంభించి దాని కుత్తరముగాఁ బాటి తూర్పుగా వచ్చి యంగదేశములోనండి ప్రవహించి గంగలోఁ గలియు చున్నది. 'సలుపునమస్కృతిశ్రద్ధతోడ' ననుటచేఁ బుణ్యతీర్థములు దర్శించిన వెంటనే తద్దేవతలకు నమస్కరింపఁదలయు నని సూచన.

తా త్ప ర్య ము.

ఆనది యయోధ్యాసరయూనదిని దాఁకుచుఁ బ్రవహించి యిచట గంగా నదిలోఁగలియును. సరయూనదినీ నెత్తుననుండి గంగలో దూఁకుటచే రెండు నదులనీ భోరసికొనుటవలన నీశబ్దము కలిగెను. గంగాసరయూసంగమము పుణ్యతీర్థము కావున శ్రద్ధతో నమస్కరింపుము. అనిన నాధర్మాత్ములు నమస్కరించి దక్షిణపుటొడ్డునకేఁగిరి. అచ్చట నావ దిగి వారు ముప్పురు కాలినడఁ బ్రయాణమైపోవుచు నందు భయంకరమై చోరరాని యడవినిఁ జూచి మునీంద్రా యీకాఅడవి మనుష్యసంచారము లేనిదై చూచుటకు భయంకరమయియున్నది. ఇం దుండువా రెవ్వరు? గంగానదికి దక్షిణపుటొడ్డునఁ దాటకారణ్యము.

కం॥ తిందుకపాటలధవకా, కేందునదీసర్జకకుభ ♦ కీచకబదరీ
కుందవిభీతకసిందుక, బృందాన్వితమగుచు లోక♦భీకరలీలన్. ౬_౩౮

కం॥ గండకగండోలీవే, తండక్రోడాచ్ఛభల్ల♦దారుణమహిషో
ద్దండారవములు దశదిగ్, మండలి నిండారె దుర్గ♦మం బిది యనఁగన్. ౬_౩౯

తిందుక=తుమ్మికచెట్లు - పాటల=పాదిచెట్లు - ధవ=చండ్రచెట్లు - కాకేందు=కాకితుమ్మికచెట్లు - నదీసర్జ=ఏఱు మద్దిచెట్లు - కీచక=బోలువెదుళ్లు - బదరీ = రేఁగుచెట్లు - కుంద=మొల్ల. విభీతక=తాండ్ర - సిందుక= వావిలిచెట్లు - వీని యొక్క, బృంద=సమూహముచే - అన్వితము=కూడినది - గండక=ఖడ్గములు - గండోలీ = కణుఁదురీఁగలు - వేతండ=ఏనుగులు - క్రోడ=అడవిపందులు; - అచ్ఛభల్ల=ఎలుగుగొడ్లు - దారుణ=క్రూరము లగు మహిష = దున్నపోతులు - వీని యొక్క ఉద్దండ + ఆరవము=అధికమైన శబ్దములు; దశ దిక్ + మండలి=పదిది

క్ష్వేలప్రదేశమందును కావున, దుర్గమంబు=చొరరానిది. రెండవపాదమున నభ్యయయతి.

తాత్పర్యము.

తుమ్మికిచెట్లు - పాదిచెట్లు - చండ్రలు - కాకితుమ్మికలు-ఏఱుమగ్గులు బోలు వెదురు పొదలు - రేగుచెట్లు మొదలయిన వృక్షములు గలిగి, ఖడ్గమృగములు - కణుదురీగలు - ఎలుగుగొడ్లు - అడవిదున్నలు - వీనియొక్క భయంకరములైన ధ్వనులు పదిదిక్కులు వ్యాపించుచుండఁ జూచుటకు దిగులు పుట్టించుచుఁ జొరరాక యున్నది.

—• విశ్వామిత్రుడు రామునకు మలద-కరూశములు వృత్తాంతముఁ దెలుపుట •—

కం॥ ఈవనచారిత్రం బో,పావనశుభలీల! తెలియఁబఱచెద వినుమా
దేవవినిర్మితధనసం,భావితజనపదము లివియుఁ • బ్రాక్కాలమునన్. ౬౮౦

పావనశుభలీల = పవిత్రమై మంగళకరమైన విలాసము కలవాఁడా! ప్రాక్కాలమునన్ = పూర్వకాలమందు. దేవవినిర్మిత = దేవతలవంటినారిచేఁ గల్పింపఁబడి; జనసంభావిత = జనులచే గౌరవింపఁబడిన, జనపదములు = ఊళ్లు.

తాత్పర్యము.

ఓ పవిత్రమై మంగళకరమైన వినోదక్రీడకలవాఁడా! ఇవి పూర్వకాలమున దేవతలవంటివారిచేఁ గట్టఁబడినవి. ధనధాన్యసమృద్ధి కలిగి లోకులచే గౌరవింపఁబడినయూళ్ళు

సీ॥ మలద కరూశ నా•మంబులొప్పారు, నివి తొల్లి యింద్రుండు • వృత్రుఁ జంప
నాతని బ్రహ్మహా•త్యాదోష మంటిన, నాఁకలి మలము పా•కారి బొందె
సురలు మహర్షులు • సురనాథు సుస్నాతుఁ, గావింప నిందుఁ ద•త్కాయజములు
మలముఁ గారూశంబు • మడుఁగ సంతుష్టుఁడై, నిర్మలుండును మతి • నిష్కరూశుఁ
తే॥ డగుచు నీదేశములకు నా•హరిహయుండు, వరమొసఁగెను నిజదేహ•భవమలంబు
నీధరిత్రి ధరించుట • నింకమీఁద, మలద మనఁగఁ గరూశాఖ్య • వెలయుననుచు. ౬౮౧

మలద కరూశము లనినేళ్ళు. బ్రహ్మహాత్యాదోషము = బ్రాహ్మణునిఁ జంపిన పాపము - వృత్రుఁడు = బ్రాహ్మణుఁడు - సుస్నాతుఁ = మంగళతీర్థములచే స్నానముచేసిన వానినిఁగా, కాయజములు = దేహమువలనఁ గలిగినవి. మలము = ముఱికిపదార్థము - కారూశము = ఆఁకలి, ఆఁకలి యడఁగ నన్నముఁ దినిన మలము రాకమానదు. మడుఁగఁ = అణఁగిపోఁగా, సంతుష్టుఁడై =

నంతోషించినవాఁడై, నిర్మలుఁడై = మలములేనివాఁడయి, నిష్కల్మషుఁడు = ఆకలిలేనివాఁడు - మలదము = మలమును హరించునది.

"ఇంద్రుఁడు వృత్రుఁ జంప నాతని బ్రహ్మహత్యాదోష మంటిన" వృత్రుఁడ బ్రాహ్మణుఁడయినను యుద్ధమునఁ జంపఁబడెను. గావున నింద్రునకు బ్రహ్మహత్య యెట్లు వచ్చెను? శ్లో॥ ఆర్తానశ్చ పరిత్రాణే నక్షిణానాంచ సంగరే, స్త్రీనిష్ప భ్యుపపత్తౌచ ఘ్నన్ధర్మేణ నదుష్యతి" ఆర్తరక్షార్థము, శత్రురాజులు దండెత్తి వచ్చినపుడును, స్త్రీలను బ్రాహ్మణులను రక్షించుటకును, దమ్మఁ జంపవచ్చిన వారిని న్యాయమార్గమునఁ జంపుట దోషము గాదు "శ్లో॥ గురుంవా బాల వృద్ధావా బ్రాహ్మణంవా బహుశ్రుతం, ఆతతాయిన మాయాంతం హన్యాదేవా విచారయన్" గురువునైనను, బాలుఁనైనను, వృద్ధుఁనైనను, వేదాధ్యయనము చేసిన బ్రాహ్మణుఁనైనను ఆయుధములు ధరించి చంపవచ్చినవారిని నిర్విచార ముగఁ జంపవచ్చును.—మను-౮-౩౫౧

శ్లో॥ నాతతాయివధే దోషో హంతుర్భవతి కశ్చన, ప్రకాశంవా ఽప్రకా శంవా మన్యు స్తం మన్యు మృచ్ఛతి॥ —మను ౮-౩౫౧ చంపునాని కోపాభి మానదేవత చంపఁబడువానికోపమున బెంపొందించుచున్నది కావునఁ బలువురకుఁ దెలియునట్లుకాని రహస్యముగఁ గాని చంపవచ్చినవానిని జంపుటయం దేదోషము లేదు. అని యిట్లు స్మృతివాక్యములుండ నింద్రునకు పుత్రవధవలన బ్రహ్మహత్య యెట్లుప్రాప్తించెను. ప్రత్యుత్తరము - ఈ ప్రమా ణము లంగీకార్యములే ఈకారణముచేతనే భీష్ముఁడు పరశురామునిఁ జంపఁ బూనెను. కాని యిది వృత్రవిషయంబున నన్వయింపదు. ఇంద్రుఁడు వృత్రుని యుద్ధమునఁ జంపలేదు. మిత్రద్రోహియై చంపెను. వృత్రుండు తనకు నింద్ర నకు మైత్రిగుదుర్పువచ్చిన మునులతో "కం॥ ఏనొక్కఁ డెఱుఁగునెప్పెద, దానిం గాదనక చేసి తగమీరలు సం,ధానము దృఢముగఁ జేయుం,డా నాకేశునకు నాకు నధికప్రీతిన్. వ॥ అది యెయ్యది యనిన, నన్నిం బ్రొద్దెన్నడానఁ శుష్కంబైనదానను దరువునం బాషాణంబున శస్త్రాస్త్రంబుల దివంబున రాత్రియందును నేనువధ్యుండఁ గాకుండవలయు ననిన వారును దానికి నొడంబడి యవ్వరంబు లొసంగి వృత్ర వజ్రధరులకు మిత్రభావం బొనరించి మగుడం జని యత్తెఱంగు వానవున కెఱిం గించి నిజనివాసంబుల కరిగిరి. సురనాథుండు సుఖం బుండి పెద్దకాలంబునకుం దనమనంబునఁ బాయనివైరంబు సైరింపఁజాలక దానొదరునిపూనికయు మునిజనంబులుచేసిన సంధివిధంబును నిరూపించి, రిపుం బరిభవింప రంధ్రాన్వేషణంబు నేయుచుండి యొక్కనాఁడు. చం॥ జలనిధితీరభూమిఁ దన శత్రుఁ గనుంగొని వీని నిస్సు దోర్బల మెసఁగంగ నాదుభిదురంబునఁ ద్రుంచెద రాత్రిగాదు తాఁ దలఁప దివం బుగా దిది యుద్గ్రపరాక్రమయోగ్యసంధ్య నా యలవుఁ జలంబుఁ జూప నెపమై

తగుసాధన మెద్దిగల్గునో॥ కం॥ అని తలఁచుచు నచ్చట నొక, వననిధిఫేనంబుఁ జూచి వాసవుఁ డార్ద్రిం, బును శుష్కంబును గాదిది యనుచుం గలిశమునఁగూర్చి యథికరయమునన్॥ తే॥ దాన వృత్రుని వ్రేయ నత్తఱి మురారి, యందుఁ దగ్గ సంక్రమించి యయ్యసురఁ జంపె, జిష్ణుఁ డతిభక్తి విష్ణుఁబూజించె నాత్మ, నఖిల లోకంబులకు మోద మానహిల్లె॥ వ॥ ఇవ్విధంబునం బగతుం బరిమార్చి పేర్చి యింద్రుఁడు నిజపురంబునకుం జనియె. మఱియును భూతసంఘం బిట్లు బ్రహ్మ హత్య సేయందగునే యని నిందించిన " ఇట్లు మిత్రద్రోహముచేసి వంచనచేఁ జంపుటచే నింద్రునకు బ్రహ్మహత్య ప్రాపించెఁ గాని రామచంద్రమూర్తి రావణుఁ జంపినట్లు ధర్మయుద్ధంబునఁ జంపుటచేఁ గాదు. వృత్రునిఁ జంపిన యింద్రునకువలె రావణాసురునిఁ జంపిన రామచంద్రునకు బ్రహ్మహత్య వచ్చెనన్నట దురుక్తి, కుయుక్తి యగు. ఈ విషయము వేఱొకచోఁ జర్చింపఁబడును.

తాత్పర్యము.

మలద మని కరూశ మని యీయూళ్ళపేర్లు. పూర్వము నీస్థలమందు నింద్రుఁడు కశ్యపపుత్రుఁడైన వృత్రాసురునిఁ జంప నతనికి బ్రహ్మహత్య ప్రాప్తించె. దాని దోషమువలన నింద్రునకు నాఁకలియు - మలము విడుచుటయు సంభవించె. ఆరెండు పోవుటకై దేవతలు దివ్యతీర్థములచే నతని స్నానము చేయించిరి. అప్పుడా బ్రహ్మహత్య తొలఁగిపోయెను. ఆఁకలియు మలము రెండును నిచ్చటఁ బోవుటచే నొకప్రదేశమునకు మలద మనియు నొకదానికిఁ గరూశ మనియు నింద్రుఁడు వీనికిఁ బేర్లు గలుగఁజేసెను. మలం దృతి ఖండయతీతి మలదః॥ మలమును ఖండించునది మలదము. కరూశమె కారూశము.

తే॥ పాకశాసనుఁ డిబ్భంగిఁ బలికి నంత, మేలు మే లని బుధు లెల్ల మెచ్చి రతని నీవిషయములు సౌఖ్యసమృద్ధిఁ దనరె, జనులు వెలసిరి ధనధాన్యసంపదలను. ౬౪-౩

పాకశాసనుఁడు = ఇంద్రుఁడు. ఈ భంగి=ఇబ్భంగి, ఈ విధముగా, విషయములు=దేశములు.

తాత్పర్యము.

ఇంద్రుఁ డీప్రకారము చెప్పఁగా బాగుబాగని దేవతలెల్ల మెచ్చి సంతోషించిరి. ఈ దేశములు సౌఖ్యాతిశయముచే నొప్పుచుండెను. జనులు ధనధాన్య సమృద్ధిగలవారైరి.

విశ్వామిత్రుఁడు రామునకుఁ దాటకావృత్తాంతముఁ దెలుపుట

ఆ॥ ఇట్లు కొంతకాలమేగిన జనియించెఁ, దాటకాఖ్య యక్షతరుణి నూఱు
పదులగజములంతబలమును స్వేచ్ఛాను, రూపరూప మెత్తునేపు గలిగి. ౬౪౩

తాటకాఖ్య=తాటక యను పేరుగలది - స్వేచ్ఛానురూపరూపము=తన యిష్టమునకు ననురూపమైన రూపము.

తాత్పర్యము.

కొంతకాల మిట్లు సుఖమొందుగాఁ గడచెను అపల నూఁతేనుఁగుల బలముగల యొక యక్షస్త్రీ కోరిన రూపము ధరింప శక్తగలదై యాప్రాంతముల నుండెను.

ఉ॥ ఆచపలాక్షి సుందునికనాలయి యాత్మజుఁ గాంచె నొక్క మా
రీచుని శక్రవిక్రము నరీణపరాక్రము వృత్త బాహువున్
దోచరభీకరున్ వికటదుష్టచరిత్రుని రాక్షసాధమున్
నీచుఁ గుశీలు భక్షితము నిప్రవరాధ్వగసాధుసంఘునిన్. ౬౪౪

శక్రవిక్రము=ఇంద్రునివంటి బలముగలవానిని, అరీణ=వెంకరగాని, పరాక్రము=శౌర్యముగలవానిని, వృత్తబాహువున్ - వట్రువులైన భుజములుగలవానిని. దోశ్చర భీకరున్=దేవతలకు భయము గలిగించువానిని, వికటదుష్టచరిత్రుని-లోకవిరుద్ధమైన చెడునడవడిగలవానిని, రాక్షసాధమున్=రాక్షసుల యందుఁ దక్కువవానిని, కుశీలు-కుత్సితవ్యాపారముగలవానిని, భక్షిత సంఘునిన్=భక్షింపఁబడిన మునీశ్వరులు, బాటసారులు, సాధువులు, వీరి సంఘముగలవానిని, కాంచెన్=కనెను.

తాత్పర్యము.

ఆతాటక సుందుఁడనువానికిభార్యయై యింద్రునంతటి బలపరాక్రమములుగలిగి, గుండుబాహువులుగలిగి లోకవిరుద్ధచర్యకలవాఁడై, కుత్సితుఁడై, దేవతలకు భయంకరుఁడై, మునీశ్వరులను, బాటసారులను, సాధువులను దిను నొక నీచరాక్షసుని మారీచుఁ డను వానిని గుమారుఁగాఁ గనెను.

తే॥ దినముదినమును జనములఁదినుచుఁ దినుచుఁ, బొడుగావించె నిదివల్లకాడుగాఁగ
మలదమును గరూశము మటుమాయ మగుచు, నిట్టిభీకరగతిని గన్పట్టుటయ్యె. ౬౪౫

వల్లకాడు = శ్మశానము, మటుమాయము = ఉరువులేనిది, భీకరగతి = భయంకరమైనవిధము.

తాత్పర్యము.

ప్రతిదినము నీయూహ్లయందలి జనములఁ దినితిని యిది శ్మశానముగఁ జేసెను. మలద కరూశములు-రెండును రూపుమాసిపోయి యీవిధముగఁ జూచుటకు భయంకరముగానయ్యెను.

శా॥ ఈదేశం బెటు పాడు సేయఁబడె వింతే, యట్లీయావాస మా
నా దేశం బిక నార్ధయోజనము ద ♦ వై ర్వ్యయుండెడిక్, ధాత్రీ నిఃఖేదంబుఁ ఘటియింపు మీవె భుజశే ♦ క్తిం దాటకం దున్మి, నా
యాదేశంబునఁ బాపుమీ భయము రా ♦ మా! యీప్రదేశంబునన్. ౬౮౬

ఆవాసము = వసించుప్రదేశము - సార్ధయోజనము = ఒకటిన్నరయామడ, నిఃఖేదము=దుఃఖములేనిది. ఆదేశము = అజ్ఞ - నా కత్రమ్ములురావే యన కుండ భుజబలముచేతనే చంపుమనెను. వెయ్యియేనఁగుల బలముగల తాటక కంటెఁ బండ్రెండేండ్లు చాలరాముఁడు బలవంతుఁడనియేర్పడుచున్నది. క్రియా సిద్ధి స్సత్వే భవతి మహతాం నోపకరణే - మహాత్ములకుఁ గార్యసిద్ధి వారిమనో బలముచే నగునుగాని సాధనసంపత్తిచేఁ గా దనువిషయము నిదిసూచించు చున్నది.

తాత్పర్యము.

రామా! యీదేశ మేవిధముగఁ బాడుచేయఁబడెనో వింటివిగదా. ఆతాటకవసించుస్థల మిచ్చటకినొకటిన్నరయామడ యున్నది. నీభుజబలముచే నీతాటకను జంపి యీదేశమును ఖేదములేనిదానిఁగా నాయాజ్ఞచొప్పున నీవు చేయవలసినది. (మంత్రముపదేశించినవాఁడు గురువు గావున నాజ్ఞపెట్టు నధికారము గలదు.)

కం॥ మనఁగాఁ గోరెడివారలు, మనవలె నెవ్వారలైన ♦ మనమున నైనన్
జన నోడుదు, రది తటమిన జనినజనం బిప్పటికిని ♦ జనుదేర దనన్. ౬౮౭

మనఁగాఁ = బ్రదుకుటకు, ఓడుదురు = భగ్నపడుదురు.

తాత్పర్యము.

బ్రతుకుమీఁది నాశగలవారెవ్వరు మనమువచ్చినట్లు లీప్రదేశమునకు రాఁ దలఁపరు - భయపడుదురు. అది తటమిన నీతాటకవలన నిప్పటికి మరలి వచ్చినవారు లేరు.

—* ౭౫ సర్గము. తాటక నగస్త్యుఁడు శపించుట *—

కం॥ బలహీనులు యక్షులన, న్వేలయును లోనొక్క, యెట్టు♦నెలఁతకుఁ గలిగెఁ
దెలుపుము సహస్రవారణ,బలము తపోధన యటన్నఁ ♦ బలికెన్మనియున్.౬౮౮

లోకోక్తి = సామెత, లోకమున వాడుకమాట, నెలతకు = ఆడుదానికి, సహస్రవారణబలము = వెయ్యియేనుఁగులబలము.

తాత్పర్యము.

మునీంద్రా! లోకములో యక్షులు దుర్బలులనివాడుక. అట్లుండ యక్షస్త్రీ కెట్లు వేయి యేనుఁగుల బలము కలిగెను. అనిన మని యిట్లనియె.

సీ॥ తొల్లి సుకేతుఁ డ౯ఁదొడ్డయక్షుఁ డొకండు, సదమలాచారుండు ♦ సంతు లేక
తీవ్రతపంబున ♦ దీపింప నాతని,యం గతిప్రీతుఁ డై ♦ యబ్జభవుఁడు
తాటకానామికఁ ♦ దనజాతఁగా నిచ్చి, పదినూర్లగజములబలము దాని
కొసఁగెను గాని తా ♦ నొసఁగఁడు పుత్త్రు, నా,వనితకు గూపయూ♦వనము లొప్ప

తే॥ సుందుఁ డనియెడిఋుగ్ముని,సుతుఁ కిచ్చి, పెండ్లిగావింప నతఁ, డది♦ ప్రియతనూజుఁ
గాంచె మారీచుఁ డనియెడి♦ క్రౌర్యనిధుఁడు,గాలవశుఁడయ్యె సుందుఁ డ♦గస్త్యుచేత.
౬౬౯

సంతు = సంతానము, సదమలాచారుండు - మంచి నిర్మలమైన యాచారము గలవాఁడు. అబ్జభవుఁడు - బ్రహ్మ, తాటకానామక - తాటకయను పేరు గలదానిని. తనజాతఁ - కూఁతుఁ, కాలవశుఁడయ్యె = చచ్చెను. ఇచ్చట సుందుఁడగస్త్యుచేఁ జచ్చినట్లు చెప్పఁబడెను. భారతమునఁ దిలోత్తమనిమిత్తమై సుందోపసుందులు పరస్పరనిహతులైనట్లున్నది. వారు వీరు భిన్నులుకాఁ బోలు.

తాత్పర్యము

పూర్వకాలమున సదాచారసంపన్నుఁడైన సుకేతుఁ డను గొప్ప యక్షుఁడుండెను. వాఁడు సంతానము లేక బ్రహ్మకుఁ దపంబు చేయఁగా సంతోషించి యాయనఁగొడుకు నన్యగ్రహింపక వెయ్యియేనుఁగుల బలముగలదానిని కూఁతు నిచ్చెను. అదియును గూపయూవనములు గలదికాఁగా దానితండ్రి ఋుగ్ముని కొమరుఁడైన సుందునకు నిచ్చి దాని వివాహముచేసెను. దానికి మారీచుఁ డనియెడి క్రూరుఁడైన కుమారుఁడు పుట్టెను. సుందుఁ డగస్త్యుచే మరణించెను.

ఉ॥ తాటక పుత్త్రుఁగూడి యతి♦దారుణభంగి మునీంద్రుఁ జంప ది
క్కూటము లాడ నార్భటులఁ ♦ స్రుక్కితఁ బై గవియంగఁ, దా నిరా
ఘాటత శాప మిచ్చి ముని, ♦కమ్ము నిశాటుఁడ వంచుఁ బుత్త్రు, నో
బోటి సుగూపము న్విడిచి ♦ పొంది వికారపు భీమరూపమున్.
౬౬౦

దారుణభంగిఁ = భయంకరమైనరీతిని, దిక్కూటములు = దిక్పదేశములు, నిశాటుఁడు=రాక్షసుఁడు; బోఁటి- స్త్రీ.

తా త్ప ర్య ము.

తన మగనిని ఎంపెనని తాటక పగపట్టి కొడుకుతోఁగూడి యగస్త్యునిఁజంప దిక్కు లల్లలనాడ నట్లఅచుచు వెపడరాఁగా నగస్త్యుఁడు 'మారీచుఁడా! నీవు రాక్షసుఁడవు కమ్ము. ఓసీ! నీవు సుందరరూపమును విడిచి భయంకరరూపము బొందుము.

క॥ మనుజ దిని వై వికృతా,ననమునను విరూప నగుచు ♦ నడమాడు మటం చును శపియించిన గినుకన్, మునివరుఁడు చరించు దేశ♦ముల నీకరణిన్. ౬౨౧

మనుజాదిని=మనుష్యులఁ దినునది, వికృతాననమున-వికారపు ముఖమును. విరూపవు-ఆకారము మాఱినదానవు. నడమాడుము-చరించుచుండుము. కినుక-కోపముచే.

తా త్ప ర్య ము.

ఓసీ! మనుష్యులఁ దినుదానవై వికారపుముఖముతో నీ రూపమునుమాఱి సంచరించుచుండుము. అని కోపముచే శపింపఁగా నదియు నగస్త్యుఁడు సంచరించు దేశముల నీవిధముగా.

క॥ క్షణదాచరి మానవభ, క్షణపర నై పాపచేసె ♦ జనపదములు, బ్రా హ్మణగోచయహితముగ ని,ర్ఘృణతన్ వధియించి దీనిఁ♦గీర్తింగనుమా. ౬౨౨

క్షణదా + చరి- రాత్రియందుఁ దిరుగునది - రాక్షసి, మానవభక్షణ పరనై-మనుష్యుల దినుటయందాసక్తిగలదై, బ్రాహ్మణగోచయహితముగన్ = బ్రాహ్మణులకు గోవులకు మేలుకలుగునట్లు, నిర్ఘృణతన్=దయలేక, శ్రీరామ చంద్రమూర్తి యత్యంతదయాళువు, నిష్కారణముగ నొకరిని బాధింపఁడు. కావున నొకరిని జంపుటెట్లు. అందు నాఁడుదానినిఁ జంపుటెట్లని దయతలఁచు నేమో యని ముందుగానే హెచ్చరించుచున్నాఁడు.

తోలుత నగస్త్యాశ్రమ మిందుండెను. తాటకవలన బాధపడలేక కాఁబోలు దీని విడిచి దక్షిణమునఁజేరెను. రామచంద్రుఁ డాప్రాంతములఁ బోయినపు డీయనయాశ్రమము పంచవటికిఁ గొంతదూరమం దున్నట్లుచెప్పఁబడెను. సుగ్రీవుఁ డంతకుదక్షిణమున నగస్త్యాశ్రమ మున్నట్లు వానరులకుఁ జెప్పెను.

తా త్ప ర్య ము.

ఆరాక్షసి మనుష్యులఁదినుటయందు నాసక్తిగలదై యూళ్లను బాడుచేసెను గావున గోబ్రాహ్మణులకు మేలగునట్లు దయలేక దీనిఁజంపి కీర్తిమంతుఁడవగుము.

* తాటకను జంప విశ్వామిత్రుఁడు రామునికిఁ బోధించుట *

కం॥ శాపపరీత వధింపఁగ, నేపురుషుండైన నస్ర♦హింపఁగ లే డో
భూపసుత! నీవు దక్కఁగ, నేపాటియుతండు నైన ♦ నేలోకమునన్. ౬౫౩

శాపపరీత = శాపముచేఁబట్టఁబడినది, భూపసుత = రాజకుమారా! నీవు భూమిని పాలించువారిపుత్రుఁడవు. భూమినిఁబాలించుటయన దుష్టులశిక్షించుట శిష్టులరక్షించుట గదా - కావున నిది నీకు కులధర్మము - చేయఁతప్పదు.

తా త్ప ర్య ము.

తొలుతనే యది మిగులబలశాలిని. అందునుశాపముచే మిగులఁగ్రూరురాలు. అట్టిదానిని రాజకుమారా! నీవుగప్ప మఱియేమగవాఁడు నెంతవాఁడైనను నేలోకమువాఁడైనను జంపుటకుఁబూనుకొనఁడు. ఇఁక నిలిచియుండుచేయుట యెక్కడ?

కం॥ కాంతావధపాపమా, క్రాంతుఁడ నగుదునొ యటంచుఁ ♦ గినుకాపరిత
జింతింపకు నృపసూనుఁడు, సంతతముం గావవలయు ♦ జాతులు నాల్గున్. ౬౫౪

భూపకుమారశబ్దము వివరించియీపద్యమునఁ జెప్పఁడు చున్నది

కాంతావధ = స్త్రీవధముచేఁగలుగు, పాప = పాపముచే, సమాక్రాంతుఁడన్ = ఆక్రమింపఁబడినవాఁడను, కనుగాపరిత = కేఁబట్టఁబడిన, నృపసూనుఁడు = రాజకుమారుఁడు.

తా త్ప ర్య ము

కేవలదయచే నితరసందర్భము లాలోచింపక స్త్రీవధముచేసిన పాపము వచ్చునని యాలోచింపకుము ఇది రాజకుమారులు చేయఁదగిన యాలోచన కాదు. సర్వకాలసర్వావస్థలయందు సరిపాలకుమారుఁడు నాలుగువర్ణముల వారిని రక్షింపవలసినది విధి.

కం॥ క్రూరపుఁబనియేనియు న, క్రూరపుఁబనియేని యఘముఁ ♦ గూర్చునయే జే
కూరునయే నపవాదము, క్షోర్మణులు సేయఁదగుఁ బ్రజ♦రక్షకునై ౬౫౫

అఘము = పాపము, అపవాదము = నింద, క్షోర్మణులు = రాజులు, ప్రజారక్షకునై = ప్రజలను రక్షించుటకొఱకుగాను.

తా త్ప ర్య ము.

ఏమయ్యా! రాజకుమారుఁడు కాఁగానే ధర్మముచేఁ బ్రజల రక్షింప వలయునుగాని యధర్మమునఁ బ్రవర్తింపవచ్చునా? యంచువేని, భూమినిఁ బరిపాలించువారు ప్రజలరక్షించుటకై క్రూరపుఁబనియైనను క్రూరపుఁబనిగాకున్నను

పాపము వచ్చినను బుణ్యము వచ్చినను తనకు నింద వచ్చినను నేపనియైనఁ జేయవలసినదే. ఏలనఁ దానొకఁడు చెడియైన లోకమున ననేకులఁ గాపాడవలయును. తన క్షేమము మాత్రముఁ జూచుకొని యూరకుండెనేని లోకము చెడినదో నాపాపము బొందవలసివచ్చును. అందఱు చేసినయన్నిపాపములచేఁ దాను జెడుట మేలా? తానొక్కఁడే యొక్కకార్యముచేసి చెడుట మేలా? అసత్యముచే సత్యము అధర్మముచే ధర్మము చెడిపోవు సమయము వచ్చినపుడు దానిని ఱక్కదిద్ది సామర్థ్యము గలవాఁడుపేక్షించి యూరకుండిన నాపాపము వానిని గొట్టును. అనేకులు మనుష్యులు అవ్వులు దీనిచేఁ బ్రాణములు గోలుపోవుచుండ నీవు వానిని రక్షించు శక్తిగలవాఁడవై యూరకుందువేని గోబ్రాహ్మణహత్యాదోషము నీకును బ్రాప్తించును. స్త్రీవధ మధర్మమందువేని నిష్కారణముగ నధర్మముగ నింద క్రూరాత్ములాచేఁ జచ్చుచుండ రక్షింప శక్తి గలిగియుఁ జూచి సహించి యూరకుండుట ధర్మమా? అప్పైనఁ గ్రమముగ దుష్టులు ప్రబలిపోదురు. శిష్టులు హతులై పోదురు. ఇదియా ప్రజారక్షణమన? ఇదియాధర్మసంస్థాపనమన? అధర్మముధర్మముచేఁజయింపవలెనుగాని యధర్మముచే జయింపఁ బూనితిమేని యిరువురు సమానులేకదా. ఒకఁడొక్కవ యేమి? మఱియొకఁడు తక్కువయేమి? ఇరువురు నధర్మవర్తనులే. అధర్మమును ధర్మముచే జయింపబూనిన నదియే యుత్తమమార్గము. అది సాధ్యముకాదేని యధర్మవర్తనుల నధర్మమార్గమున జయించితిమేని వారి యధర్మమే వారినిఁ జంపినట్లగును? దానివలన నధర్మవర్తనుఁడు ధర్మముచేనైనఁ జెడును, అధర్మముచేనైనఁ జెడు ననియేర్పడును. కావునఁ గ్రూరులఁ గ్రూరతచేఁను గుటిలులఁ గుటిలతచేతను నధర్మవర్తనుల నధర్మముచేతను లోకహితార్థమై చెయుచుట యధర్మముకాదు. ధర్మమేయగు. ఎవరికి? ఉర్వీయులకు. నీవు రాజకుమారుఁడవు. ప్రజలను రంజింపఁజేయువాఁడు గావున రాజనఁబడును. ప్రజలు నిష్కారణముగఁ జచ్చుచుండఁ జూచుచుండువాఁడు రాజుకాఁడు.

తే॥ రాజ్యభారధురీణు లౌ రాజసుతుల, కిది సనాతనధర్మమం చెఱుగవయ్య
ధర్మ మెఱుఁగదు చంపు మధర్మరతను, వినుము వల తేని యిఁకఁ బురాఁవృత్త
ములనుఁ. ౬౫౬

రాజ్యభారధురీణులు = ప్రజలపరిపాలనమను భారము వహించిన వారు, సనాతన ధర్మము = శాశ్వత ధర్మము - సమయోచిత ధర్మముకాదు - ఏకాలమునందైన నిది యనుష్ఠింపఁబడ వలసినదే.

తాత్పర్యము.

రాజకుమారా! నేను నిన్నధర్మకార్యమును జేయుమనిచెప్పుచున్నా నని తలఁపవలదు. నేను గొన్ని నాళ్లు రాజ్యమేలినవాఁడనే, ప్రజలఁ బాలించినవాఁడనే. కావున నాకు రాజధర్మము శాస్త్రము చదువుటచేతను అనుభవముచేతను దెలియును. ఇప్పుడు నేను జెప్పినది రాజ్యభారమువహించిన రాజపుత్రులకంద ఱకు సనాతనమైనధర్మము కావున దానికి విరోధముగ వర్తింపరాదు. సమయోచితమైననీతిగాదు. దానికి ధర్మమనెట్టిదో తెలియదు. దానికి నధర్మమందే ప్రీతి. కావునఁ జంపుము.

ఉ॥ క్రూరతఁ జంపఁడో ముని విరోచనసంభవు డైనమంథరన్
ధారిణిఁ జంపఁ బూనినను ♦ దారుణవజ్రహతిన్ శచీశుఁడున్
వారక నింద్రలోకమును ♦ వాంఛ యొసర్చెడి కావ్యమాత లా
క్ష్మీరమణుండు చక్రమునఁ ♦ జెక్కడొకో భృగుపత్ని? రాఘవా! ౬౫౭

కావ్యమాత = శుక్రనితల్లిని, లక్ష్మీరమణుండు = విష్ణువు, దారుణము = భయంకరము.

తాత్పర్యము.

రామచంద్రా! నేను నీకుఁజెప్పినవిషయమునఁ బూర్వదృష్టాంతములు గలవు. విరోచనకుమారుఁడగు మంథరు భూమినిఁజంపఁ బ్రయత్నింపఁగా నింద్రుడు వజ్రధారచే దానిని జంపలేదా? లోకమున నింద్రుఁడు లేకపోవుటగాక యని సంకల్పించిన భృగుమహర్షి భార్యను శుక్రనితల్లిని విష్ణువుచక్రధారచేఁ జంపలేదా; దేవతల శిక్షించుటకుఁగాను శుక్రుఁడు రుద్రసమీపమునఁ దపస్సు చేయుచుండఁగా దేవతలచేఁ బీడింపఁబడిన రాక్షసులాయిన తల్లిశరణు చొచ్చిరి. ఆరాక్షసుల పక్షముఁ బూని యామె దేవతలను ఁంపి లోకమున కింద్రుఁడు లేకుండఁజేయ యత్నింపఁగా నింద్రప్రార్థితుఁడై విష్ణు వామెను జక్రధారచేఁ జంపెనని మత్స్యపురాణంబునఁ గలదు. (ఉన్నతే రా. ౧౧౭౦-౧౧౮౫ పద్యములు చూచునది.) ఈ యితిహాసము చెప్పుటకుఁ గారణము నీవే మున్నట్లు చేసి యున్నాఁడవు - స్మరింపుమని సూచ్చరించుటకే.

కం॥ ఇంతియగా కన్యలు భూ, కాంతు లధర్మాత్మిక లగు ♦ కాంతల ధరణిన్
హంతవ్య లగుటఁ జంపిరి, చింతిలకు మదాజ్ఞ నీవు ♦ చెయుము నృపతీ! ౬౫౮

అన్యులు - ఇతరులు - హంతవ్యులు - సంహరింపఁదగినవారు - చింతిలకు - ఆలోచింపకు - మదాజ్ఞ - నాయానతి.

తాత్పర్యము.

రామా! వీరికువుచేకాదు. అధర్మప్రవర్తనముగల స్త్రీలను జంపినవారితర రాజులును గలరు. కావుననే నీవాలోచింపవలసిన పనిలేదు. నేను జెప్పినట్లు చేయుము.

—*— ౨౬ సర్గము - శ్రీరాముఁడు తాటకను వధించుట *—

చం॥ అనిన మహార్థబోధకము లైనమునీంద్రుని సంగతోక్తులన్
వినిమునియాజ్ఞ లెల్ల నెఱవేర్పు మటంచును బల్మెఁ దండ్రి నిం
డినసభలోన నాయన నుడిన జవదాఁటఁగ రాదు గౌరవం
బునఁ గననౌను గాని మునిపుంగవుచిత్తముఁబట్టి పోయెదన్. ౬౫౯

మహార్థబోధకములు = గొప్పవిషయమును బోధించునవి. సంగతోక్తులు= యోగ్యములై యుక్తియుక్తములైన మాటలు.

తాత్పర్యము.

అని యిట్లు విశ్వామిత్రుఁడు చెప్పిన గొప్ప విషయమును బోధించునవియు యుక్తియుక్తములైనవియునగు పలుకుల విని తనలోఁ దానిట్లు రామచంద్రమూర్తి యోజించెను. స్త్రీవధమా పాపమని తోఁచుచున్నది. గురువగు విశ్వామిత్రుఁడా యధర్మప్రవర్తనయగు దానిని ఁంపుట పాపముకాదని చెప్పుచున్నాఁడు. ఈయన యేల యసత్యముచెప్పి నాచేనధర్మకార్యము చేయించును? అయినను నీ ధర్మాధర్మవిచారముతో నాకుఁ బనిలేదు. నిండుసభలో మా తండ్రి రామా! యీయనచెప్పిన పనులన్ని చేయుమని చెప్పెను. జనకాజ్ఞ మీఱరాదు. గౌరవింపవలెను. కావున ధర్మమో యధర్మమో యీయన యిష్టప్రకారము వర్తించెదను.

శ్రీరామచంద్రమూర్తి యవతారకార్యధురంధరత్వము స్త్రీవధతోఁ భ్రారంభమగుచున్నది. స్త్రీవధ పాపమని రామాయణమే చెప్పుచున్నది "ఎల్ల ప్రాణులను గాంత లవధ్యులుగారె తమ్ముడా"-అయోధ్య. ౧౯ సర్గ భరతవాక్యము. "ఓ లోకవధ్య! జఘుఁడా! స్త్రీలను వధియించు పాపశీలుర లోకం బోలిఁ గనె దీవు."-యుద్ధ.౧౯ .ఇదియింద్రజిత్తును జూచి హనుమంతుఁడుచెప్పినవాక్యము. భారతంబున మహాప్రస్థాన పర్వంబున ధర్మరాజువాక్యము-"చం॥ అసఘుచరిత్ర! విన్ను, శరణాగతుఁ జేకొన కున్ని శుద్ధమిత్రునియెడఁ జేయుద్రోహము, వధూటి వధించుట, విప్రునర్థముం గొనుట యనంగఁ గల్గు నివికూడ సమంబగు నాకుఁ జూడ భక్తుననపరాధునిన్విడుపుదోషము దానది యోర్వవచ్చునే॥ ౫౮ ప. ఇట్లుండ నెట్లు శ్రీరామచంద్రమూర్తి స్త్రీవధ గావించెను? భగవద్గీత పుట్టినది యీ సంశయ విచ్ఛిత్తికే. కావున నీప్రశ్నకుఁ బ్రత్యుత్తరము భగవద్గీతయే.

అర్జునుఁడు క్షత్రియుఁడు-శ్రీరాముఁడు క్షత్రియుఁడు. స్వధర్మమని బంధువులఁ జంపినఁ బాపమువచ్చునని భయపడినవాఁడర్జునుఁడు - స్వధర్మమని స్త్రీని జంపవచ్చునా యని శంకించినవాఁడు రామచంద్రమూర్తి అక్కడఁ గృష్ణుఁడేమి యుపదేశించెనో యిచ్చట విశ్వామిత్రుఁడదియే యుపదేశించెను. శ్రీ కృష్ణవాక్యములు.

శ్లో॥ స్వధర్మమపి చావేక్ష్య, న వికంపితు మర్హసి,
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోన్యత్ క్షత్రియస్య న విద్యతే.
శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయ పరధర్మో భయావహః॥
స్వే స్వే కర్మ ణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః।
శ్రేయాన్ స్వధర్మో విగుణ పరధర్మా స్స్వనుష్ఠితాత్।
స్వభావనియతం కర్మ, కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్।
సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్॥

అర్జునా! నీస్వధర్మమాలోచించిచూచినను నీవు క్షత్రియధర్మమునుండి చలింపరాదు. ధర్మయుద్ధమునకంటె క్షత్రియునకుశ్రేయస్కరమైనది వేఱొండులభింపదు. చక్కఁగాననుష్ఠింపఁబడు పరధర్మమునకంటె విరుద్ధగుణములకలదైనను స్వధర్మమేమేలు. స్వధర్మమనుష్ఠించుటయందుఁ జచ్చినను మేలే పరధర్మము భయకారణము. వానివానిస్వధర్మములనుస్థిరచుటచేతనే మనుష్యుఁడు మోక్షమును పొందును. చక్కఁగా ననుష్ఠింపఁబడిన పరధర్మమునకంటె గుణహీనమైనను స్వధర్మమే శ్రేయస్కరము స్వభావనియతమైన కర్మముచేయువాఁడు పాపమునొందఁడు. పుట్టువుచే వచ్చినకర్మము దోషయుక్తమైనను విడువరాదు. స్వధర్మనిర్వహణము తనకు విధియని శ్రీరామచంద్రమూర్తి యాసక్తిలేక చేసెను అర్జునుఁడట్లుచేయలేకపోయెను. రామాచరితము కల్పోపదేశము రెండు నొకటే. ఈసందర్భమున విష్ణుపురాణములోని యీ శ్లోకము లనుసంధింపఁదగినవి పృథుచక్రవర్తి భూదేవిని జంపఁబూనినపుడామె 'స్త్రీవధే త్వం మహాత్పాపం కిం నరేంద్ర నపశ్యసి, యేన మాం హంతు మత్యర్థం ప్రకరోషి నృపోద్యమమ్॥ రాజా! స్త్రీవధ మహాపాపమని నీకేల కానరాలేదు నన్నుఁ జంపుటకై నీవేల యింత ప్రబల ప్రయత్నము చేయుచున్నావు. అని యనుగగాఁ బృథుచక్రవర్తి యిట్లు చెప్పెను. 'శ్లో॥ ఏకస్మి న్యత్ర నిధనం ప్రాపితే దుష్టకారిణి, బహూనాం భవతి క్షేమ స్తస్య పుణ్యప్రదో వధః॥ వి. పు. ౧-౧౩-౨౩-౨౪. చెడు నడవడిగల దానా! యొక్కరినిఁ జంపుటచేఁ బెక్కురకు క్షేమముగలదేని యట్టివధవలనఁ బుణ్యము వచ్చును. ప్రమాణము లిట్లుండుటచే శ్రీరామచంద్రమూర్తి తాటకను జంపుట దోషావహముగాదు.

చం॥ పనిచినతండ్రిమాటఁ గొని ♦ బ్రహ్మనిభుం డగుబ్రహ్మవాదిశా
నన మొనరింతు, నేమిటికి ♦ సందియ మంచు మొగిడ్చి హస్తముల్
మునివర విప్రగోవిషయ♦ముల్ సుఖమొందఁ గ్వదుక్తిఁ దాటకన్
దునిమెద నంచు దిక్తటులు ♦ తుంపెసలాడ గుణంబు మీటినన్. ౬౬౦

పనిచిన=ఆజ్ఞాపించిన, త్వదుక్తి=నీమాటమీఁద, తునిమెదన్=ఖండించెదను. దిక్తటులు=దిక్ప్రదేశములు. తుంపెసలాడన్=ఱాఁగులాడన్, గుణంబు=అల్లెత్రాడు.

తా త్ప ర్య ము.

ఆజ్ఞాపించిన తండ్రిమాటప్రకారము బ్రహ్మసమాఁడైన యీ బ్రహ్మవాది యాజ్ఞ నెఱవేర్చెదను. అట్టులైన జనకాజ్ఞ గురాజ్ఞ రెండు నెఱవేర్చినవాడ నగుదును. కేవలదయయే యెంచి చేయకపోతినా యిపుడుయాజ్ఞ మీఱినవాఁడ నగుదును. కావున సందేహింపఁ బనిలేదని నిశ్చయించుకొని విశ్వామిత్రునిఁ జూచి కేలుమోడ్చి మునీంద్రా! బ్రాహ్మణులు గోవులు దేశములు సుఖపడుటకై నీ యాజ్ఞప్రకారము తాటకను జంపెదనని ధ్వనిచే దిక్కు లూఁగులాడునటు లల్లెత్రాడు మీటెను.

శా॥ ఆరావంబు శ్రవోవిదారణచణం ♦ బై వీచుచున్ యత్నీ హుం
కారాస్ఫోటితభూదిశావరణ మై ♦ గర్జించుచున్ లేచి వే
యారావం బరుదెంచుజాడఁ గొని తీ♦వ్రాటోపవాదోగ్రతీ
ఘోరాకారతఁ బాఱుదేరఁగ నుఱుం ♦ గుంజెమ్ముతో రాముఁడున్. ౬౬౧

రావము = ధ్వని, శ్రవోవిదారణచణంబు = చెవులు పగలఁజీల్చు సామర్థ్యముగలదై, వీచుచున్ = వీఁగా, హుంకార = హుమ్మను ధ్వనిచే, ఆస్ఫోటిత = చీల్పఁబడిన, భూదిశావరణమై = భూమియొక్కయు దిక్కులయొక్కయు ఆవరణముగలదై, ఆరావంబు = ధ్వని, తీవ్రాటోపవాదోగ్రతీ = భయంకరమైన (తీక్ష్ణమైన) వేగముతోఁ బెల్లెడు నడుగులదెబ్బలచే, ఘోరాకారతన్ = దిగులుపుట్టించు రూపముతో.

తా త్ప ర్య ము.

ఆధ్వని చెవులు పగిలిపోవునట్లుగా వీఁగాఁ దాటక హుంకారములచే భూమి దిక్కులు పగిలిపోవునట్లు చేయుచు గర్జలు పెట్టుచు లేచి ధ్వనివచ్చుజాడను బట్టి దబ్బుదబ్బని ధ్వనింపఁ బాదములు నేలఁబెట్టుచు భయంకరాకారముతో వచ్చు చుండుట చూచి రాముఁడు లక్ష్మణునితో నిట్లనెను.

ఉ॥ తమ్ముఁడ, లక్ష్మణా! కనితె ♦ దారుణదేహముతో వికారవే
షమ్మున భైరవారవము ♦ సల్పెడు రాక్షసి, ధీరు లైన ను
గ్రమ్మగుదీనిహూపుఁ గన ♦ బ్రద్దలువాఱఁగ గుండె లంత నా
శమ్మును బొందరే, యతుల ♦ శాంబరివీర్తి సజయ్య యేరికిన్. ౬౬౨

భైరవారవము - భయంకరమగు ధ్వని, అతులశాంబర = అసమానమైన మాయ, శంబరునివిద్య శాంబరి! మాయ = కానరాకుండుశక్తి! అజయ్య = జయింపరానిది.

తా త్ప ర్య ము.

తమ్ముఁడా, లక్ష్మణా! ఈరాక్షసి యెట్లు వికారవేషముతో భయంకరదేహముతో, దిగులుపుట్టించు ధ్వనిచేయుచున్నది! భయంకరమైన దీనిరూపము చూచినంతనే యెంతటిధీరులైనను గుండెలు బద్దలైపోవ వెంటనే చావరా? దేహబలముచేతనే కాదు, అసమానమైన మాయావిద్యయు దీనియందుఁగలదు. కావున నెట్టివారికైన నిది జయింపరానిదే

ఉ॥ దీని మరల్తుఁ జూడు సుదతీహాసనం బొనరింప నొల్ల, ని
ద్దాని నికృత్తనాసికఁగ ♦ దారితకర్ణఁగఁ జేసి బీరముఁ
మానిచి యూనవేగమును ♦ మాయఁగఁ జేసెద సంచు నుండ న
ద్దానవి రాముపైఁ గవిసె ♦ దారుణహుంకృతిఁ జేతు లెత్తుచున్. ౬౬౩

సుదతీహాసనంబు = స్త్రీనగ్నము, కృత్తనాసికఁగఁ = కోయఁబడినముక్కు గలదానిగ, దారితకర్ణఁగఁ = చీల్చఁబడిన చెవులుకలదానిగ, బీరము = వీర్యము, యూనవేగము గమనముననుండలి త్వరి.

తా త్ప ర్య ము.

లక్ష్మణా! విశ్వామిత్రుఁడు సత్యమే చెప్పెను. దీని నెనరు జయింపరానిమాట నిజమే. కావున నేనే దీనిని శిక్షించుచున్నది. అయినను 'అయ్యో! స్త్రీయే యెట్లుచంపుదునా' యని కరుణ పెంచుచున్నది. కావున దీనిని జంపను. చెవులు ముక్కు గోసి గమనవేగమునుండి మరలిపోవునట్లుచేసెదను. అంతతో భయము గలిగి దుష్కార్యములు చేయకయుండును. అనిచెప్పుచుండ నింతలో నారాక్షసి చేతులు మీఁదికెత్తి హుంకరించుచు రామునిపైపడ వచ్చెను.

ఇదియే, తాటకనుజంపుటయందు శ్రీరామచంద్రమూర్తికిఁ గామముగాని క్రోధముగాని లేదని, కర్తవ్యముగానఁ జేయబూనె నని, తెలుపుచున్నది.

చం॥ భయదతరాకృతిం గవియ ♦ బ్రహ్మఋషీంద్రుఁ డదల్చి హుంకృతిఁ
జయజయ రామభద్ర యని ♦ స్వస్తి వచించెను, యక్షకాంతయుఁ

రయమునఁ బొసువర్షమున ♦ రాఘవులం గడుముంప మోహాత
స్మయత ముహూర్తముం బ్రతి యొ♦నర్పఁగ యోజన సేయుచుండఁగ' ౬౬౪

భయఙ్కరాకృతి = మిశ్రిలిభయంకరమైన యాకారముతో, పాంసువర్షము = దుమ్మువాన, మోహాతస్మయత = నివ్వెరపాటున; ప్రతి = బదులునకుబదులు. రామున కిప్పటి కస్త్రములు తెలియవు. ధూళివర్షము బాణములచేఁ బోవునది కాదు. కావున నేమి యుపాయ మని యాలోచించుచుండఁగా.

తాత్పర్యము.

భయంకరాకారముతో నది రామునిపైఁ బడ రాఁగా విశ్వామిత్రుఁడు హుంకారముచే నదలించి రామభద్రా! జయజయ యని దీవించెను. తాటకయు దూరమందేయుండి శీఘ్రముగ దుమ్మువాన రామునిపైఁ గురియించెను. దాని కాయన నివ్వెరపడి దీనికి మా తేమిచేయవచ్చునని యాలోచించుచుండఁగా.

సీ॥ అదియు మాయాయు క్తమై రాఘవుల నొంచెఁ, జటులనిష్ఠురశిలా♦సారధార
దానిపోకలఁ జూచి ♦ దారుణక్రోధాంత,రంగుఁడై బాణవ♦ర్షంబుచేత
రాముండు దానికూర్మిరత మాన్పి ఖండించెఁ, గరయుగ్మమును బృష♦త్కములచేత
నీలోన సౌమిత్రి ♦ హృతకర్ణనాసికఁ, గావించె దాని నిఃష్కరుణుఁ డగుచు
తే॥ నీడఁబోవక యదియును ♦ నేపుమీఱి, కామరూపంబులను దాల్చి ♦ కనఁగరాక
మాయచే మోహపఱుచు♦మాఱుకొనియె, నశ్మవృష్టిని గురియించు ♦ నధిక
ముగను. ౬౬౫

మాయాయుక్తమై=మాయతోఁ గూడినదై. మాయయనఁగా నద్భుతశక్తి. ఇచటఁ గానరాకపోవుశక్తి. చటుల నిష్ఠుర శిలాసారధార=తీవ్రతీవ్రమైన వచ్చు గట్టిరాలవానయొక్క ధారచే, దారుణక్రోధాంతరంగుఁడై=తీవ్రముతోఁ గూడిన మనస్సుగలవాఁడై, కరయుగ్మమును = రెండుచేతులను, పృషత్కములచేత = బాణములచేత, హృతకర్ణనాసిక=హరింపఁబడిన చెవులు ముక్కులగల దానినిగ, నిష్కరుణుఁడు=దయలేనివాఁడు, ఈడఁబోవక = వెనుదీయక, అశ్మవృష్టి=రాల వాన.

తాత్పర్యము.

ఇంతలోఁ దాటకయు మాయతోఁ గూడినదై రామలక్ష్మణులమీఁద తీవ్ర తీవ్రమైన రాలవాన ధారలుధారలుగాఁ దెంపులేక కురియించెను. అదిచేయ చేష్టలుచూచి రాముఁడు కోపించి యీ చేతులుండినఁగదా యిట్లు చేయుచున్న దని రాలు తమకుఁ దగులకుండ దానిపై బాణవర్షము గురియించి బాణములచే దాని రెండుచేతుల నఱికెను. ఇంతలో దానిని జంపను ముక్కుచెవులు

కోసెద నని యున్న చెప్పిన కారణముచే నాపని తానే చేయఁగోరి లక్ష్మణుఁడు దానిపై దుమికి దయమాలి చెవులు ముక్కు ఖండించెను. ఆ మాత్రమున నది వెనుదీయక విజృంభించి కోరినట్లు నానానూపముల ధరించి కన్నుల కగపడక మాయచే మతిభ్రమణము కలిగించుచు విపరీతపు రాలవాన గురియించుచు నెదిరించెను.

ఉ॥ దానియసహ్యవిక్రమని♦తాంతజవంబులఁ జూచి రామ! నీ
ప్రాణకుమయ్య దీనియెడ ♦ నొక్కలవంబు భయంబ, వధింపుమీ
దీనిని దుష్టచారిణి ♦దీనపరాక్రమ యజ్ఞహంత్రి ని
ష్ఠానెఱి, సంజయైన వధి♦యింపఁగ దుష్కరమయ్య ధైర్యులన్ ౬౬౬

అసహ్య = సహింపరాని, నితాంతజవంబు = అధికవేగము, లవంబు = కొంచెమయినను, దుష్టచారిణి = చెడునడవడి గలదానిని, అదీనపరాక్రమ = విస్తారపరాక్రమము గలదానిని, యజ్ఞహంత్రి = యజ్ఞము నాశము చేయుదానిని, ఏనెఱి = ఏవిధముగ నైనను, సంజ = సంధ్యాసమయము. సంధ్య తద్భవము సంజ దుష్కరము = చేయఁగష్టమైనది. దీని వలన నిపుడు సంధ్యాకాలము కావచ్చిన దని భావము.

తా త్ప ర్య ము.

ఆతాటకయొక్క సహింపరాని విక్రమము, అధికమైన వేగముఁ జూచి విశ్వామిత్రుఁడు రామా! నీవేమో దీనియందు దయచలఁచి చంపక యూరక తెఱుమఁగొట్టఁ జూచుచున్నావు. ఇది యట్లు పోవునదికాదు. ఇది చెడు నడవడిగలది. విస్తారపరాక్రమముగలది. యజ్ఞముల నాశముచేయునది. ఈవిధముగా నీవు దీనిఁ జంపుటయందు జాగుచేసితివా సంధ్యావేళయాయెనా తెరువాత దీనిఁ జంపుట యసాధ్యము. సంధ్యలందు రాక్షసులకు బల మెక్కువ.

సీ॥ అని మౌని బోధింప ♦ నంతలో యక్షీయు, నర్పించుచును రాల♦వాన గదియ
మాయాబలంబున ♦ మహిపకుమారుఁడు, శబ్దవేధులునైన ♦ నాయకములఁ
దద్వేగ మణఁగింపఁ దాటక వేగ పై,పడఁగ రా ఆవ్వున ♦ బలియుఁ డుగ్ర
సాయకం బొక్కటి ♦ సంధించి యురమున, నెట్టనాటింప ని♦శాటి చచ్చి
తే॥ భూమి యల్లలనాడ ♦బ్బుననుఁ బడిన, హరిహయాదిసురావళి ♦ హర్ష మంది
మేలు మేలనిపొగడుచు ♦ మెచ్చికొనుచుఁ, బూజగావించె నాకిఘు♦పుంగివునకు.
౬౬౭

శబ్దవేధులు=వస్తువు కానరాకున్నను ధ్వనిఁబట్టి లక్ష్యమును భేదించునవి; సాయకములన్-బాణములచే, నిశాటి=రాక్షసి, రాత్రియందుఁ దిరుగునది. హరిహయాది సురావళి=ఇంద్రుఁడు మొదలగు దేవతాసమూహము.

తా త్ప ర్య ము.

అని విశ్వామిత్రుడు బోధించుచుండ నింతలోఁ దాటకయు రాలవానగురి యించుచు మాయాబలముచే సమీపించిరాఁగా నదికానరామిని రామచంద్ర మూ ర్తి దాని ధ్వనిఁబట్టి బాణములు ప్రయోగించి దానిమద ఖణఁచెను. తాటక యు మాయ నిష్ప్రయోజనమగుటచే దానిని వదలి ప్రత్యక్షింబుగ తివ్వున నొడి సెలరాయివలెఁ బైపడరాఁగా బలవంతుఁడైన రామచంద్రమూర్తి భయంకరమై తీక్ష్ణమైన బాణమునుదీసి సంధించి, దానిఱొమ్మునాటుసట్లువేయఁగా నారాటసి చచ్చి, భూమియదరునట్లు దబాలునఁ బడెను. అదిచూచి యింద్రుఁడు మొదలగు దేవతలు దుష్టరాక్షసి చచ్చెనని సంతోషించి, యంతటి బలముగలదానిని కేవల బాణములచేతనే రామచంద్రమూర్తి చంపగలిగెను. ఇఁక నస్త్రబల ముండిన నీయనయెంతకార్యమైనఁ జేయఁగలఁడని పొగడి శ్రీరామచంద్రమూర్తినిఁ బూజించిరి.

ఉ॥ అంత బలాంతకాదులు స♦సంతోము సంతసమారి నస్త్రవి
. ద్ధాంతునిఁ జూచి యి ట్లనిరి ♦ కౌశిక! యీమహనీయదైత్యకాం
తాంతకు స్నేహయుక్తిని భృ♦శాశ్వసుతాప్తునిఁ జేయవయ్య, భూ
కాంతసుతుండు చేయఁ దగు♦కార్యము లున్నవి లోకరక్షకి. ౬౬౮

బలాంతకాదులు-ఇంద్రుఁడు మొదలగువారు - అసంతము=మితిమీఱిన - అస్త్రవిద్ధాంతుని=అస్త్రములు దెలిసినవారిలో శ్రేష్ఠుని - దైత్యకాంతాంతకుఁ= రాక్షసస్త్రీనిఁ జంపినవానిని - భృశాశ్వసుతాప్తుని- భృశాశ్వ పుత్రులై యస్త్ర ములై యుండువారిని బొందినవానిఁగా, భూకాంతసుతుండు= రాజకుమారుఁడు.

తా త్ప ర్య ము.

అంతట నింద్రుఁడు మొదలగువారు మిక్కిలి సంతోషించి యస్త్రజ్ఞానముగల వారిలో శ్రేష్ఠుఁడైన విశ్వామిత్రునిఁజూచి ముసీంద్రా! భృశాశ్వసుండను లస్త్ర ములై నీయొద్ద నున్నారుగదా వారి నీయనుగ్రహింపుము లోకరక్షణార్థ మీ రాజకుమారుఁడు చేయవలసినకార్యము లున్నవి అస్త్రజ్ఞానములేక యెట్లు చేయఁగలఁడు.

ఉ॥ ఈతనికన్నఁ బాత్రుఁడు మ♦తోఁడును నీకు లభింపఁ డెల్లవి
ద్యాతతి నిమ్మటంచు, జనఁ ♦ దాపసుఁ డారఘువీరుఁ గ్రుచ్చి సం
ప్రీతి శిరంబు మూర్కొనుచు ♦ నీ యిటఁ బుత్రమటయ్య! తోఁపు వి
ఖ్యాతచరిత్ర! పోదము మ♦దాశ్రమభూమిని డాయ నంచనన్. ౬౬౯

పాత్రుఁడు = యోగ్యుఁడు. మత్రేఁడును = ఇతరుఁడెవ్వఁడైనను. జోపు = ఉదయము. లోకమునఁ బరికరసంపత్తిగలిగించి కార్యముచేయుమనుట వాడుక. నాఁగలియొద్దు లీయక పొలము దున్నుమనిన నెవఁడెట్లుచేయునఁ, అయినను నిది యట్టిదికాదు. శిష్యునిఁబరీక్షించికాని మంత్రోపదేశముచేయరాదు. కావున రామచంద్రమూర్తి గురువాక్యము దక్కించునా దక్కింపఁడా, ఇచ్చినదిసమర్థించు కొనఁగలఁడా లేఁడా యని పరీక్షార్థము ముందు తాటకను జంప రాముని నియమించెను.

దీనివలన శాస్త్రవిహితమైన స్వకులాశ్రమధర్మములను పుణ్యపాపవిచారము లేక నిష్కాముఁడై చేయవలయును. శాస్త్రవిహితమైనదానిని గురువులు చెప్పినఁ బడి తనకిష్టముండినను లేకుండినను జేయవలయు ననిసూచన. గురువులు దుష్కార్యములుచెప్పినఁ జేయరాదు.

తాత్పర్యము.

మునీంద్రా! అస్త్రదానముచేయుటకు నీయసకంకెయోగ్యుఁడైనవాఁడు మఱి యొకఁడు నీకు లభింపఁడు. కావున నీయొద్దనుండు విద్యాసమూహమునెల్ల నీయనకిమ్ము - అనిచెప్పిపోఁగా విశ్వామిత్రుఁడును రామునిఁ గౌఁగిలించికొని ప్రేమతో శిరస్సునాఘ్రాణించి, నాయనా! యిప్పటికి సంధ్యాసమయమైనది కావున నీరాత్రి యిందేకడపి యుదయముకాఁగానే నాయాశ్రమభూమినిఁ జేరఁబోదము.

ఉ॥ అట్టులగాక యం చచట ♦ నానిశ యుండఁగఁ జూడ నొప్పె ము
న్గొట్టినశాప మూడుట వి♦నూతనపల్లవపుష్పరాజికిం
బట్టయి శ్రీదుచైత్రరథ♦మా యని సందియ మెల్లవారికిం
బుట్టఁగఁజేయ నాగహన♦భూమి మనోజ్ఞరమానివాసమై. ౬౭౦

నిశ = రాత్రి, ఇది మూఁడవనాటిరాత్రి, తొట్టిన = కలిగిన, వినూతన = క్రొత్తదైన, పల్లవ చిగుళ్లయొక్కయు, పుష్ప = పూలయొక్కయు, రాశికిన్ = సమూహమునకు, పట్టయి = స్థానమై, శ్రీదుచైత్రరథమా = కుబేరుని చైత్రరథమను నద్యానమా, గహనభూమి = అరణ్యప్రదేశము. మనోజ్ఞరమా నివాసమై = మనోహరమైన లక్ష్మికి (ఎనలక్ష్మికి) నివసించుప్రదేశమై.

తాత్పర్యము.

అనినట్టులే కానిమ్మని యా మూఁడవనాఁటిరాత్రి యచ్చటనే యుండఁగ నప్పు డా వనము పూర్వశాపము తాటకచావుతోఁ దీఱిపోవుటచేఁ గ్రొత్త చిగుళ్లు పూవులు గుత్తుగుత్తులుగఁ గానవచ్చి యిదియేమి చైత్రరథమనుపేరుగల

కుబేరుని యుద్యానవనమా యని తోఁచునట్లు లా యరణ్యప్రదేశము సుందర వనలక్ష్మికి నివాసభూమియై కనఁబడెను.

౨౭ వ సర్గము

సీ॥ ఆరీతి నచ్చోట ♦ నారాత్రి వసియించి, వఱువాత నాచిన్ని ♦ బాలకులను
మునిరాజు బోధించి ♦ కనఁగొని శ్రీరాము, సంతోషమయ్యె నీ♦చరితములకుఁ
బగమముదంబున ♦ నరసురాసురయక్ష, గంధర్వకిన్నర♦గరుడసిద్ధ
సమితి నైనను నీవు ♦ సమితి జయింపఁగఁ, జాలెఁదివ్యమాస్త్ర♦సముదయముల

తే॥ నిచ్చెదను నీకు గ్రహియింపు ♦ మింపుతోడ, నెట్టిశత్రుల నేనియు ♦ మట్టుపెట్టి
వశముఁ గావించుకొనఁ జాలు♦వాలుమగఁడ, వైధరాస్థలి నెలసెదు ♦ సాధువినుత.

౬౭౮

వఱువాత = ఉదయమున, పరముదంబున = మిక్కిలి సంతోషముతో, సమితి = యుద్ధమందు, పరమాస్త్రసముదయములు = శ్రేష్ఠములైనయస్త్రముల సమూహములను, మట్టుపెట్టి = అణఁచి - వాలుమగఁడవు = శూరుఁడవు.

తాత్పర్యము.

అవిఘ్నముగా నారాత్రి యచ్చటనే యుండి నాలవనాఁడుదయముకాఁగానే యాముద్దుబాలకులను విశ్వామిత్రుఁడు లేపి, శ్రీరామచంద్రమూర్తినిఁ జూచి, రామా! నాయనా! రామచంద్రా! నీనడవడిక నేను జాలసంతోషించితిని. నీకు మనుష్యులయు దేవతలయు రాక్షసులయు యక్షులయు గంధర్వ కిన్నర గరుడ సిద్ధులయు సమూహములను యుద్ధభూమియందు జయింపఁజాలిన శ్రేష్ఠములైన యనేకాస్త్రములను నిచ్చెదను. నీవు గ్రహింపుము. దీనిచే నీవెట్టిశత్రులనైన నణఁచి వశపఱచుకొనఁగల శూరుఁడవై భూమియందుఁ బ్రసిద్ధికెక్కెదవు.

విశ్వామిత్రుఁడు శ్రీరామునకు దివ్యాస్త్రంబు లొసంగుట

సీసమాలిక.

సీ॥ దండచక్రంబును ♦ ధర్మచక్రముఁ గాల, చక్రంబు మఱి విష్ణు♦చక్ర మతుల
మైందాస్త్రభయదవ♦జ్రాస్త్రముల్ వరమగు, శివశూలమును బ్రహ్మ♦శీర్ష శరము
నైషీకశరము బ్ర♦హ్మాస్త్రంబు మోదకీ, శిఖరుల♦ పేరైన♦ శ్రేష్ఠగదలు
వరుణపాశంబును ♦ వారుణాస్త్రము ధర్మ పాశంబు మఱి కాల♦పాశ మొండు
నార్ద్రాశుష్కాఖ్య లౌ♦నశనులు రెండును, నారాయణాస్త్రపై ♦నాకశరము
లాగ్నేయబాణంబు ♦ సగ్నిదయితమైన, శిఖరాస్త్రమును వాయ్వ♦జిహ్మగంబు
హయశిరోస్త్రంబుఁ గౌం♦చాస్త్రంబు శక్తులు, దైత్యసంహారంబు♦ దాల్చితిరుగు

కంకాల ముసల కం♦కణములుఁ గాపాల,మును నివియెల్లఁ బెం♦పుగ నొసంగు
వాఁడను మఱియును ♦ వైద్యాధరాస్త్రంబు, నందనం బనుచేర ♦ నందగించు
నసిరత్నమును మాన♦వాస్త్రంబు గాంధర్వ, శరముఁ బ్రశమనప్ర♦స్వాపనములు
భాస్కరాస్త్రంబు ద♦ర్పణశోషణంబులు, సంతాపనవిలాప♦శరయుగంబు
దర్పకాస్త్రంబుఁ గం♦దర్పకదయితేఁబు, సైశాచకశరంబుఁ ♦ బ్రబలమోహ
నంబును సంవర్త♦కంబును దామసం,బును సౌమనంబు స♦మోఘమైన
మూసలసత్యముల్ ♦ మాయాధరంబు తే,జఃప్రభాస్త్రంబును ♦ సౌమ్యశరము
ద్వష్టస్త్రమైనసు♦దామనంబు భగేము, సీతేషువులు సౌ♦శితశరంబు

తే॥ గామరూపమహాబల♦కలితము లగు,నీశరంబుల నన్నింటి ♦ నిచ్చువాఁడఁ
దూర్ణముగఁ గొమ్మటం చిచ్చెఁ♦ దూర్పుదిరిగి, శుచితరాముని కాయస్త్ర♦నిచయ
ములను. ౬౭౭

తాత్పర్యము.

దండచక్రము - ధర్మచక్రము - కాలచక్రము - విష్ణుచక్రము - ఐంద్రాస్త్రము - భయంకరమైన వజ్రాస్త్రము - శివశూలము - బ్రహ్మశిరము - ఐషీకము బ్రహ్మాస్త్రము - మోదకీ శిఖరులను రెండుగదలు - వరుణపాశము - వారుణాస్త్రము - శుష్కపాశము - కాలపాశము - ఆర్ద్రము శుష్కము అను నెన్నుగల యశనులు (పిడుగులు)- నారాయణాస్త్రము-పైనాకము-అగ్నిదేవతాకమైన యాగ్నేయాస్త్రము - శిఖరాస్త్రము - వాయవ్యాస్త్రము- హయశిరోస్త్రము క్రౌంచాస్త్రము - కాటుసులు ధరించి తిరుగు కంకాలము, ముసలము, కంకణము, కాపాలము, వీనిగన్నిటిని నిచ్చెదను. ఇదిగాక వైద్యాధరాస్త్రము, నందనమను ఖడ్గము-మానవాస్త్రము-గాంధర్వాస్త్రము- ప్రశమనము - ప్రస్వాపనము భాస్కరాస్త్రము - దర్పణము శోషణము సంతాపనము - విలాపనము - కందర్పునకుఁ బ్రియమైన దర్పకాస్త్రము - పైశాచాస్త్రము - మోహనము సంవర్తకము-దామనంబు - సౌమనము - మూసలము -- సత్యము - మాయాధరము - తేజఃప్రభాస్త్రము - సౌమ్యము - త్వష్ట్రస్త్రమయిన సుదామనము - భర్గాస్త్రము - శీతాస్త్రము - సౌరాస్త్రము - ఈ యస్త్రములన్నియుఁ గామరూపములు - మహాబలవంతములు. వీని నన్నిటి నిచ్చెదను శీఘ్రముగ గ్రహింపుము అని తూర్పుమొగమై శుచియై యాచమించి యా యస్త్రముల మంత్రములెల్ల నాయన కుపదేశించెను.

అస్త్ర మంత్రములు.

ఇందుఁ జెప్పఁబడిన యన్నియస్త్రములకు, మంత్రములు గలవు. మచ్చునకై ముఖ్యమైనవి కొన్నిమాత్రము వచించెద.

బ్రహ్మాస్త్రము.

పాంతం (వాంతం) నహ్నిసమాయుక్తం, వ్యోమహాలాసమన్వితమ్
మేషద్వయం దంతయుతం, హాలాహాల మతఃపరమ్
ఘనాద్యం వాయుపూర్వంచ, దంతయుక్త మధాన్వితమ్
నరసం ఋషిపర్యాయం భ్రాంతం భృగుమతఃపరమ్॥
అంబరం వాయుసంయుక్త, మరిమర్దన మప్యుత
ప్రదీప్త మథవక్తవ్యం, పరమంచ పదం తతః,
తత్తే పదే ప్రయోక్తవ్యే, గాయత్ర్యా మధ్యమం తతః,
పదత్రయం ప్రయోక్తవ్య, మేత ద్బ్రహ్మాస్త్ర మీరితమ్.

దండచక్రము.

జీవః పంచమవర్ణాది, చతుర్థా ద్యోంతిమాన్వితః
భృగు స్సదీర్ఘో దండాద్యో, మేషో యష్ట్యపరాహ్వయః
ఆత్మనేచ పదం తత్ర, చక్రాయేతి పదం తతః
కర్ణాంత ఏష మంత్రస్తు, దండచక్ర మితీష్యతే.

కాలచక్రము.

కరుణం మాయయా యుక్తం, వాంగ్మం వారుణసంయుతమ్
యూపాంతం వహ్నినా యుక్తం, మోధసాగ్ని రథాత్రియుక్
ధాంతం కాలాత్మనే పశ్చా, చ్చక్రాయేతి పరంతతః
ఫడంత ఏష మంత్రస్తు, కాలచక్రం ప్రకీర్తితం.

విష్ణుచక్రము.

తారపూర్వంచ హృదయం, భగాద్యంతౌ వనాదిమః
చండీశయుక్త ఆషాఢ, తీవ్రతేజస ఇత్యపి
పర్యాయం లక్షసంఖ్యాయాః, ఆరేతిచ పదం తతః
పర మత్ర ప్రయోక్తవ్యం, భిండీతిచ, పదం తతః
భీషయేత్యపి వక్తవ్యం, విష్ణుచక్ర మిదం విదుః.

బ్రహ్మశిరము.

క్రోడీ దండీచ చండీశ, వీరాంతం వృశ్చికాదిమమ్
ఆషాఢయుక్తచండీశో, హుంఫట్ బ్రహ్మశిరఃస్మృతమ్.

నారాయణాస్త్రము.

విష్ణుదండీ పునశ్చారోష్ణ, భుజంగో దీర్ఘసంయుతః
ఆషాఢో మాయయా యుక్త, సుదర్శనపరాహ్వయః
దారణేతి పదం తత్ర, విశ్వామూర్తే ఇతి క్రమాత్
వర్మాస్త్రేచ తథా జ్ఞేయే, నారాయణ మిదం స్మృతమ్.

పాశుపతాస్త్రము.

సపినాకీ బకో బిందు, ర్మహామాయాసమన్వితః
లోహితోఽధ బక శ్చాయం, పంచమస్వరసంయుతః
కవచాస్త్రే ప్రయోక్తవ్యే, ఏతత్పాశుపతం స్మృతమ్.

అన్నిమంత్రము లీ విధముగ నున్నవి. ఇవి శ్రీశంకరుఁడు నారదున కుపదేశించెను.

ఉ॥ ఇన్నియు దేవతాతతుల ◆ కేని యసాధ్యము సంగ్రహింపఁ, దా
నన్నియొసంగె రామున కుదారత బ్రాహ్మణుఁ, డంత రాముఁ డ
త్యున్నతనిష్ఠమై జపము ◆ నోలి నొనర్ప ముసీంద్రునాజ్ఞఁ దా
మన్నియ నస్త్రశస్త్రనిచయంబులు రామునిఁ గొల్చె భృత్యులై. ౬౭౩

ఇన్నియస్త్రములొక్కఁడు సంపాదింప దేవతలకైన సాధ్యపడదు. అట్టివాని నన్నిటిని రామున కుదారబుద్ధితో విశ్వామిత్రుఁ డిచ్చెను. అంత శ్రీరాముఁడు మిక్కిలినిష్ఠతో జపము చేయఁగా ముసీంద్రుని యాజ్ఞచొప్పున నాయస్త్ర శస్త్రసమూహములన్నియు భృత్యులై రామచంద్రమూర్తిని సేవించెను.

ఉ॥ గారవమార వానిఁ గర◆కంజములన్ ప్రమృశియించి యింక స్వే
చ్ఛాచరతి మీరు మీవలయు◆చక్కటికిం జని యెప్పుడేని నే
గోరినపట్లఁ గార్యమును ◆ గొబ్బునఁ దీర్పఁగ రండు పొం డటం
చారఘువీరుఁ డాడ నవి ◆ యన్నియుఁ బోయె యథేప్సితంబుగన్ ౬౭౪

స్వేచ్ఛాచరతిక్ = మీయిష్టము చొప్పున, చక్కటికిక్ = ప్రదేశమునకు, యథేప్సితము = ఇష్టప్రకారము.

తాత్పర్యము.

ఇట్లు ప్రత్యక్షములైన యస్త్రదేవతలనెల్ల హస్తపద్మములచేఁదాకి స్వీకరించి, యిఁక మీరు మీయిష్టముచొప్పునఁ బొండు - పనిపడినపుడు నేను దలఁచెదను. అప్పుడు మీరు వచ్చి కార్యము చక్కఁబఱుపుఁడు, పొం డనిసెలవీయ వారందఱు తమతమయిష్టానుసారము వెడలిపోయిరి.

క॥ ఆతతమతి రఘువీరుఁడు, చేతము రంజిల్ల మౌని♦శేఖరునకు సం
ప్రీతిని మ్రొక్కి ప్రయాణం, బై తరలుచు నిట్లు లనియె ♦ హర్షముపేర్మిన్.
౬౭౫

ఆతతమతి = ఉదారమైనమనస్సుతో - చేతము = మనస్సు.

తా త్ప ర్య ము.

శ్రీరామచంద్రుఁడంత సంతోషాతిశయముచే వికాసమునొందిన మనస్సుగల వాఁడై విశ్వామిత్రునకు నమస్కరించి ప్రయాణమై పోవుచు నిట్లనియె.

౨౮ వ సర్గము

ఉ॥ ఆరయ దేవతాతతుల♦కైన సజయ్యము లైనయస్త్రములన్
కారుణికాగ్రణీ! యొసఁగఁ ♦ గైకొనితిఁ మఱి వీని కిమ్ము సం
హారములన్ యథావిధిగ ♦ నంచు వచించిన సున్నితాత్ముఁ డా
శ్రీరఘురామచందునికిఁ ♦ జెప్పఁ దొడంగెను వాని నన్నిటిన్. ౬౭౬

అజయ్యములు = జయింప సాధ్యముగానివి. సంహారములన్ = సంహారాస్త్ర ములను. యథావిధి = శాస్త్రప్రకారము.

తా త్ప ర్య ము.

దయావంతుఁడా! దేవతాసమూహములకైనను జయింపరాని యస్త్రములను నీ విచ్చితివి, గ్రహించితిని. శత్రువులు మనపై నేయస్త్రము ప్రయోగించిన దానిని నేయస్త్రముతో సంహరింపవలయునో, మనము ప్రయోగించిన దానినే మన ముపసంహరింపవలసియుండిన నెట్లు చేయవలయునో యదియును జెప్పుమని యడిగిన వానినెల్లఁ జెప్ప నారంభించెఁ.

విశ్వామిత్రుఁడు శ్రీరాముని కుపసంహారాస్త్రములొసంగుట

సీ॥ సత్యవంతంబును ♦ సత్యకీర్తిశరంబుఁ, బ్రతిహారతరధృష్ట♦రభసములును
మొగిఁ బరాఙ్ముఖ మవా♦ఙ్ముఖము లక్షోకుపి,షములును మఱి దశా♦క్షంబు నగ్ర
దృఢనాభము సునా♦భమెసఁగు సుదీప్తంబు,దశశీర్ష మును శతో♦దరము నిశిత
శతవక్త్రశరముఁ గృ♦శనము జ్యోతిషపద్మ,నాభమహానాభ♦నామకములు
తే॥ దుందునాభసునాభముల్ ♦తోయజాక్ష,విమలనైరాశ్యశుచిబాహు♦విరుచిరుచిర
ధనమహాబాహునిష్కలి♦దైత్యశమన, కాండనులును హరిద్ర యో♦గంధరములు.
౬౭౭

తే॥ మకరధాన్యములుఁ బితృసౌ♦మనసములను, శాతకరవీరశరమువి♦ధూతశరముఁ
గామరుచి యావరణమోహ♦కామరూప, సర్వనాభజృంభకములుఁ♦జారుశీల.
౬౭౮

క॥ సంతానవరణశరము ల,నంతవిభావంతములు భృ♦శాశ్వతనూజుల్
చింతితరూపులు జాపక, చింతామణు లనుచు నిచ్చె♦శ్రీరామునకున్. ౬౭౯

తాత్పర్యము.

సత్యవంతము - సత్యకీర్తి - ప్రతిహారము - రభసము - పరాఙ్ముఖము - అవాఙ్ముఖము - లక్ష్మీవిషములు - దశాక్షము - దృఢనాభము - సునాభము - సుదీప్తము - దశశీర్షము - శతోదరము - శతవక్త్రశరము - కృశనము - జ్యోతిషము - పద్మనాభము - మహానాభము - చుందునాభము - సునాభము - వైరాశ్యము - శుచి - బాహువు - విరుచి - రుచిరము - ధనము - మహాబాహువు - నిష్కులి - దైత్యశమనము - హరిద్రము - దోగంధరము - మకరము - ధాన్యము - పితృవు - సౌమనసము - కుసుమశరము - విధూతశరము - కామరుచి - ఆవరణము - మోహము - కామరూపము - సర్వనాభము - జృంభకము - సంతానము - వరణము - అనంతము - విభావంతము — వీరందఱు భృశాశ్వునికొడుకులు. కొరినరూపములు గలవారు. జపించువారి పాలిటి చింతామణులనుచు విశ్వామిత్రుడు శ్రీరామున కిచ్చెను. వీనికన్నిటికి మంత్రములు గలవు. ఏమిలాభము? గ్రంథవిస్తరభీతి ననువదింపలేదు.

—* శ్రీరామున కుపసంహారాస్త్రదేవతలు ప్రత్యక్ష మగుట *—

ఉ॥ కొన్ని సుమూర్తిమంతములు ♦ గొన్ని యఖర్వసుపర్వతేజముల్
గొన్ని సుఖప్రదంబులును ♦ గొన్ని జ్వలద్దహనోపమానముల్
గొన్నియు ధూమతుల్యములు ♦ గొన్ని యహస్కరచంద్రదీప్తు లి
ట్లన్నియు రాముఁ జేరి కలి♦తాంజలులై మధురోక్తి నిట్లనున్. ౬౮౦

సుమూర్తిమంతములు = మంచికరినదేహములుగలవి - అఖర్వసుపర్వతేజముల్ = కొరతలేని దివ్యతేజములుగలవి - జ్వలత్దహనోపమానముల్ = మండుచున్నగ్నికిసమానములు - ధూమతుల్యములు = పొగతోసమాన మైనవి - అహస్కరచంద్రదీప్తులు=సూర్యునియొక్కయుచంద్రునియొక్కయుఁ గాంతివంటికాంతిగలవి - కలితాంజలులు = ముకుళించిన చేతులుగలవై, మధురోక్తి = తియ్యనిమాటలతో. ఈయస్త్రములన్నియు నవతారమూర్తియగు శ్రీరామచంద్రమూర్తికిఁ దెలియనివికావు అయినను మంత్రములకు సద్గురూపదేశమావశ్యక మని లోకమునకు బోధించుటకై విశ్వామిత్రువలన గ్రహించెను.

తా త్ప ర్య ము.

అయస్త్రములు కొన్ని మంచికరినశరీరములు గలవి. కొన్ని విస్తారమైనదివ్య తేజముగలవి. కొన్ని సుఖమిచ్చునవి. కొన్ని మండుచున్నయగ్నికి సమానములై నవి. కొన్ని పొగవలెనుండునవి. కొన్ని సూర్యచంద్రుల తేజము గలవి. అవన్నియు రామచంద్రమూర్తిని సమీపించి కేలుమోడ్చి తియ్యనిమాటలతో నిట్లనియె.

తే॥ కంజదళనేత్ర నీకుఁ గింకరుల మేము, పని విధింపుము మా కనఁ బ్రార్థివుండు మదిని నేను దలంచిన మాత్ర వచ్చి, సాహ్య మొనరింపుఁ డిచ్చమ్మెఁ జనఁడటన్న. ౬౮౧

కంజదళనేత్ర = తామరరేకులవంటి కన్నులుగలవాఁడా - ఓ భగవంతుఁడ వైన పుండరీకాక్షా! ఏము = మేము-విధింపుము = ఆజ్ఞాపింపుము - సాహ్యము = సాహాయ్యము, తోడుపాటు - ఇచ్చమ్మెఁ = ఇష్టప్రకారము. నేను అనుటకు మొదటిగూపము ఏను. మేము అనుటకు మొదటిగూపము ఏము. భారతమందు నేను అనుపదము లేదు. కావునఁ దిక్కనకాలమున కేవలనే నేను శబ్దము ప్రచారములోనికి వచ్చియుండవలయును.

తా త్ప ర్య ము.

పుండరీకాక్షుఁడనైన రామచంద్రా! మేము నీకుఁ గింకరులము, క్రొత్తవారము కాము, నీ వెట్లు లాజ్ఞచేసిన నట్లు వర్తింపఁగలవారము అనిన్న రాజకుమారుఁడు నేను స్మరించినవెంటనే వచ్చి కార్యముఁ జక్కఁబఱిచి పోండు.

కం॥ నిటలతటఘటితకరసం, పుటములతో రామచంద్ర భూమీశుని కు త్కటమునమున వలగొని యవి, మటుమాయం బయ్యె నంత మనుజేంద్రుండున్. ౬౮౨

నిటల పుటములతో = నొసటిప్రదేశమందుఁజేర్పఁబడిన ముకుళించినహస్తములతో, ఉత్కటముదమునన్ = తమ్మునీకరించెఁగదా యను నధికసంతోషముతో - వలగొని = ప్రదక్షిణించి.

తా త్ప ర్య ము.

అనిన నయస్త్రమంత్రమూర్తులు నొసటహస్తములు జోడించి శ్రీరామచంద్రమూర్తి తమ్మునుగ్రహించి స్వీకరించెఁగదా యను మహాసంతోషముతో నాయనకుఁ బ్రదక్షిణముచేసి కానరాకపోయెను.

కం॥ ఆమునివరునాజ్ఞం గొని, సౌమిత్రికి నిచ్చె నఖిలసంహారాస్త్ర స్తోమము సంతోషంబున, నీమెయి నావిద్య లెల్ల నెఱిఁగినవారై.] ౬౮౩

ఈపద్యమునకు మూలశ్లోకము ప్రక్షిప్తము.

తాత్పర్యము.

విశ్వామిత్రుని యాజ్ఞప్రకారము సంహారాస్త్రములన్నియు రామచంద్రమూర్తి లక్ష్మణున కిచ్చెను ఈవిధముగ వా రావిద్యలెల్ల నేర్చినవారై,

వనమయూరము॥ మాణవకరత్నములు ♦ మానివరు వెంటన్
రాణమెయిఁ బోవునెడ ♦ రాముఁడు మృదుశ్రీ
వాణి నిటు పల్కె ఋషి♦వర్య' గిరిచెంత
బోణిమి నెసంగెఁ దరు♦పుంజ మది గంటే' ౬౮౪

మాణవకరత్నములు = శ్రేష్ఠులైనబాలురు, తరుపుంజము = వృక్షసమూహము. వనమయూరము - భ-జ-స్థ-న-గగలు గణములు, తొమ్మిదింట యతి.

తాత్పర్యము.

రత్నములవలె శ్రేష్ఠములైన సద్గుణములుగల యాబాలురు విశ్వామిత్రుని వెంటఁ బోవుసమయమున మెత్తనిశుభవాక్కులతో రామచంద్రమూర్తి యిట్లనెను. ఋషిశ్రేష్ఠుఁడా' అదిగో గొండప్రక్క నందమైనచెట్లగుంపున్నది చూచితివా?

చం॥ జలదనికాశమై సరస♦సాలరసాలతమాలమాలతీ
మలయజబీజపూరడహు♦మాష్యశిరీషకమాధవీలతా
వళులును జిత్రచిత్రశుక♦బర్హిణబంభరడింభరుంకృతుల్
గలయఁగఁ బర్వె లోచనవి♦కాసకరంబు మనోహరంబునై. ౬౮౫

జలదనికాశమై = మేఘముతోసమానమై, సరస = రసవంతమైన, సాల = వృక్షములు, రసాల = తియ్యమామిడిచెట్లు, తమాల = చీఁకటిమ్రాఁకులు, మాలతీ = జాజితీగలు, మలయజ = శ్రీగంధవృక్షములు, బీజపూర = మాదీఫలములు, డహు = గజనిమ్మ, మాష్య = మొల్ల, శిరీష = దిరిసన, మాధవీలత = పూలగురివిందతీఁగ, ఆవళి = సమూహములను, చిత్రచిత్రశుక బర్హ్మబంభరడింభరుంకృతుల్ = ఆశ్చర్యకరమైన పెక్కురంగులుగల చిలుకలయొక్కయు, నెమిళ్లయొక్కయు తుమ్మెదలయొక్కయు పిల్లలరుంకారములు, పర్వ = వ్యాపించెను, లోచనవికాసకరంబు = కన్నులు వికసింపఁజేయునది, మనోహరంబు = మనస్సు నాకర్షించునది.

తాత్పర్యము.

మబ్బుక్రమ్మినట్లు దట్టమై - నల్లనై - చీఁకటులుగలిగించునవియై రసవంతములైన వృక్షములు తియ్యమామిడులు - చీఁకటిమ్రాఁకులు - జాజులు - చందనవృక్షములు - మాదిఫలములు - గజనిమ్మలు - మొల్లలు - దిరిసెనలు - పూలగురివిందతీఁగలు వీనిసమూహములు, ఆశ్చర్యముకలిగించు నానావర్ణములు

గల చిలుకలు - నెమిళ్లు - తుమ్మెదలు - వీనిపిల్లలఝుంకారములు నంతటను కన్నుల కానందము కలిగించుచు మనస్సు నాకర్షించుచు నంతట వ్యాపించెను.

క॥ శారీకీరీమయూరీగానములు గగన ♦ మెరసెను దళ మై
యేబుషి యిం దుండెడి నో, సారమతి నటంచు రామ♦చంద్రుడు మఱియున్.

౬౮౬

శారీ = ఆఁడుగోరువంకలు, కీరీ = ఆఁడుచిలుకలు, మయూరీ = ఆఁడు నెమిళ్లు, గానములు = పాటలు. పురుషులపరుషధ్వనికన్న మధురవాణుల కంరధ్వని మనోహరము. కావున నాఁడుపక్షులు చెప్పఁబడును. ఈమగపక్షుల కంరరవమే శ్రావ్యము. ఇఁకనాఁడుపక్షులకంరరవము శ్రావ్యేతరము. ఒరసెన = రాచుకొనెను. దళమై = దట్టమై. ఋప్రాసము, ౩౨పద్యము చూడుఁడు.

తా త్ప ర్య ము.

ఆఁడుగోరువంకలయు నాఁడుచిలుకలయు నాఁడునెమిళ్ళయు పాటలు దట్టమై యాకాశమును రాచుకొనుచున్నవి. ఈవనమం దుండు ఋషి యెవఁడు? తెలుపుము.

మత్తకోకిలము॥ దారుణం బగు కాననంబును ♦ దాఁటినార మటంచు నీ
హారిసౌఖ్యతరప్రదేశము ♦ నారయ స్మదిఁ దోఁచెడిఁ
జారుభూరినినాదముల్ మృగ♦సంచయంబుల స్వైరసం
చారముల్ గన నయ్యెఁ బెల్లుగ ♦ సంయమీశ్వర! చెప్పవే. ౬౮౭

దారుణము = భయంకరము - కాననము = అడవి - హారి = మనోహరమై - సౌఖ్య = సుఖముగలిగించు-ప్రదేశము = స్థలము - స్వైరసంచారములు = భయములేకయిచ్చచొప్పున తిరుగులాడుటలు.

తా త్ప ర్య ము.

ముసీంద్రా! భయంకరమైనయడవిని దాఁటితి మని యీమనోహరమై సుఖమైనప్రదేశము చూడఁగాఁ దోఁచుచున్నది. నిన్నటభయంకరధ్వనులు - క్రూరమృగములు లేక మనోహరమైనధ్వనులు వినవచ్చుచున్నవి. ఎక్కడఁ జూచినను మనుష్యులభయము లేక తమయిచ్చవచ్చినట్లు బింకలుతిరుగుచున్నవి. ముసీంద్రా! దీని కేమి కారణము?

మ॥ భవదీయాధ్వరవిఘ్నకర్త లగునా♦బ్రహ్మఘ్ను లెవ్వారు ? మీ
సవనారామ మ దెద్ది? యాఖలులవా♦సస్థాన మెం దుండు ? నే
ననఁగం బేక్రియ నెప్పు డెప్పగిదిఁ జే♦యం గార్య మాఁ? బల్కవే
యివి సర్వం బన నప్రమేయునకు మా♦నీంద్రుండు దా నిట్లనున్. ౬౮౮

భవదీయ అధ్వరవిఘ్నకర్తలు = నీయజ్ఞమునకు విఘ్నముచేయువారు - బ్రహ్మఘ్నులు = బ్రాహ్మణులఁజంపువారు - సవన + ఆరామము = యజ్ఞము చేయువనము ఖలుల = దుష్టుల - అవనము = రక్షణము - అప్రమేయునకున్ = మహిమప్రమాణ మింత యనిచెప్ప నలవికానివానికి - ఇందిలి యప్రమేయశబ్దము ముందు రాఁబోవు త్రివిక్రమావతారకథను సూచించుచున్నది.

తాత్పర్యము.

మునీంద్రా! నీయజ్ఞమునకు విఘ్నముచేయు బ్రాహ్మణహంత లెవ్వరు? మీరు యజ్ఞము చేయు వన మెం దున్నది? నేను యజ్ఞరక్షణ మెట్లుచేయుట యుక్తము? అనిన నింతని పరిమాణము చెప్ప సాధ్యపడనిమహిమగల యీరామచంద్రునకు విశ్వామిత్రుఁ డిట్లనెను.

౩౯ సర్గము. శ్రీరామునకు విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమవృత్తాంతము దెల్పుట

ఉ॥ ఇచ్చట మున్ను రాఘవ యనేకయుగంబు లనేకవర్షముల్
పొచ్చెము లేనినిష్ఠఁ దపమున్ బచరించెను విష్ణుమూర్తి దా
నిచ్చఁ దపోవ్రతంబును నహీనపుయోగము సిద్ధి బొందఁగా
నిచ్చట వామనుండు వసియించెఁ, దదాశ్రమ మిద్ది, యియ్యెడన్. ౬౮౭

అహీనపుయోగము = గొప్పయోగము ఈవనమందు = ఈపరిదేశమందు ననుటకుఁగాను ఇచ్చట నిచ్చట నని రెండుసార్లు చెప్పఁబడెను.

తాత్పర్యము.

శ్రీరామచంద్రా! యీప్రదేశమందుఁబూర్వ మనేకయుగము లనేకసంవత్సరములు నిష్కళంకలోపము లేకుండునట్లు తపస్సు మహాయోగము సిద్ధిపొందు నట్లిచ్చట విష్ణువు తపము చేసెను. ఆవిష్ణుమూర్తియగువామనుఁడు వసించినప్రదేశమిదియే. ఇచ్చట విష్ణువు తపస్సుచేయుట లోకప్రవర్తనార్థము. విష్ణుమూర్తియే తపస్సుచేసెనే తపస్సుచేసిన నెంతఫలమున్నదో మనము చేయుద మని లోకులను ప్రవర్తింపఁజేయుటకు బదరీనారాయణమందువలె నిచ్చటఁదపస్సుచేసెను. ఎచ్చటనో హిమవత్పర్వతమధ్యమందుఁ దపస్సుచేసిన లోకమున వారికెట్లుతెలియవలయును - కావున నందఱకుఁదెలియుటకై యందందుఁ దపస్సుచేయవలయును. విష్ణు వని వామనుఁ డని చెప్పుటచే విష్ణుస్వరూపమునను వామనస్వరూపముననుగూడ నిచ్చటఁ దపస్సు చేసెననియర్థము. ఇట్టి దివ్యక్షేత్రమే వాసయోగ్య మని తెలుపుటకుఁగా నాయనచరిత్రము చెప్పఁబడుచున్నది.

కం॥ సిద్ధించు మహాతపములు, సిద్ధము కశ్యపుఁడు యోగసిద్ధిం గనెఁ దా ·
నిద్ధముగ నిచట దానన్, సిద్ధాశ్రమ మనఁగ నిది ప్రసిద్ధం బయ్యెన్. ౬౯౦

తాత్పర్యము.

ఈపద్యమున నీప్రదేశమునకు సిద్ధాశ్రమ మను పేరు వచ్చుటకుఁ గారణము తెలుపఁబడుచున్నది.

ఎంతటిగొప్పతపస్సైనను నిర్విఘ్నముగ సాగి యిచ్చట ఫలవంతమగును. ఇచ్చటఁ జేసినతపస్సు వ్యర్థము పోదు. కశ్యపుఁ డాప్రకారముచేసి యిచట సిద్ధిని బొందెను. కావున దీనికి సిద్ధాశ్రమ మనిపేరు జగత్ప్రసిద్ధ మయ్యెను. కశ్యప శబ్దార్థమును గశ్యపుఁడే యిట్లు చెప్పెను.

శ్లో॥ కులం కులంచ కువమః కువమః కశ్యపో ద్విజః,
కాశ్యాః కాశనికాశత్వా దేతే స్మే నామ ధారయ॥

కశ = కొఱడా, దానికి యోగ్యమైనవి - కశ్యాః = గుట్టములు - ఇంద్రియములే గుట్టములు. వాని కాశ్రయమగుటచే కశ్యములు = దేహములు. కులంకులం = వీప్సయందు ద్విర్వచనము. ప్రతిశరీరమందు, నే నొకఁడనే కశ్యపుఁడను. కశ్యపతి = శరీరముల రక్షించువాఁడు పాలించువాఁడు - త్రాగువాఁడు - భుజించువాఁడు త్రావించువాఁడు - ఎండించువాఁడు - ఇదియోగార్థము. కువమః — కు = భూమిని వమః = వర్షించువాఁడు కావున కువముఁడు = సూర్యుఁడు. మునపటివలె వీప్సయందు ద్విర్వచనము అనఁగా సూర్యులందఱు నేనే, దేనఁబలందఱు నాకొడుకు లగుటచే వారే నేను. కాశ్యాః = దీప్తిమంతుఁడు. దానికిఁ గారణము, కాశనికాశత్వాత్ = అనేకకాలముగ నుండువాఁడ నగుటచే-కాశమనఁగా తెల్లుచానిపువ్వు - దానితో సమాన మనఁగాఁ దెలుపు. దీర్ఘకాలముగఁ గపస్సుచేయుటచేఁ దెల్లనై నవెండ్రుకలు గలవాఁడను.—నీలకంఠ.

ఉ॥ యాచనకామరద్రుమము ♦ నై బలియుండు బలీంద్రుఁ డల్ల వై
రోచని నిర్జితాఖిలము ♦ రుద్గణసిద్ధబలారి యై త్రియా
మాచరఖేచరప్రకర ♦ మండలి గొల్వ జగత్ప్రశస్తుఁడై
ధీచతురుండు విశ్రుతగ ♦ తిం బరిపాలనచేసె లోకముల్. ౬౯౧

యాచనక + అమరద్రుమము = యాచకులపాలికల్పవృక్షము - వైరోచని = విరోచనునికొడుకు. నిర్జిత = జయింపఁబడిన, అఖిల = సమస్తమైన, మరుద్గణ = వాయుగణములు - ఆవహము ప్రవహములోనైనవి - సిద్ధ = సిద్ధులు - బలారియై = ఇంద్రుఁడై. త్రియామాచర = రాత్రియందు సంచరించురాక్షసులయు - ఖేచర = ఆకాశమందుసంచరించుదేవతలయు - ప్రకర=సమూహముల - మండలి=గుంపు -

కొల్వ = సేవింపఁగా, జగత్ప్రశస్తుఁడై = ప్రపంచముచేఁ బొగడఁబడినవాఁడై ధీచతురుండు=బుద్ధినేర్పుగలవాఁడు. కీర్తగతిక=కీర్తికరమైనరీతిగా-ధర్మమార్గమున - పాలనఁజేసెము చరిత్రాకులలోఁ జేరినది. కావున పాలన పాలనము యని రెండుమూపములు - ప్రశ్నోపనిషత్తులో విరోచనుఁడు - విరోచనునికొడుకు బలిచక్రవర్తి - త్రియామ = మూఁడుజాములుగలది - సూర్యాస్తమయమయిన తరువాతి ఎనిమిది ముహూర్తములు, సూర్యోదయమునకు ముందరి ఎనిమిది ముహూర్తములు సంధిసమయము - పగటిలోనే చేరున్నది - కావున రాత్రికి మూఁడుజాములే.

తాత్పర్యము.

యాచకులకోరికలు లేనిక తీర్చువాఁడును, ఒలనంతుఁడున్నైన విరోచనకుమారుఁడైన బలిచక్రవర్తి వాయువులను,సిద్ధులను, నిద్రునిఁ గయించినవాఁడై రాక్షసులు దేవతలుకూడఁ దనసేవజేయుచుండ స్వర్గమున వర్తించుచు లోకమునఁ గీర్తిమంతుఁడై మూఁడులోకములను బరిపాలించెను. ఈబలిచక్రవర్తియున్నస్థలమే మహాబలిపురము. ఇది చెన్నపురి మీఁదుగ నున్నది.

౬॥ అప్పుడు విచ్చి యిచ్చటికి ♦ నగ్నిపురోగము లైనదేవతల్
దెప్పరపు విష్ణుఁ గాంచి కడు♦దీనతఁ బల్కిరి సప్తతంతువున్
గొప్పగఁ జేసెడిక్ దనుజ♦కుంజరుఁ డయ్యది తీరుమున్న మీ
రిప్పుడ యాఁబలిం గనుఁగ ♦ నేగి స్వకార్యముఁ జక్కఁ బెట్టుఁడీ. ౬-౭

అగ్నిపురోగములు అగ్నిముందుగాఁగలవారు. సప్తతంతువు = యజ్ఞము. 'సప్తభి శ్ఛందోభి స్త్రయీ కృతి సప్తతంతు' - ఎనుచున్నారే - ఏడుఛందస్సులచేత విస్తరింపఁబడినది. - సు. తీరుమున్న = ముగియకమునుపె - స్వకార్యము = మీపని. ఆశ్రితులగుదేవతలకార్యము మీకు స్వకార్యమేకదా- కావున దాని నెఱవేర్పుఁడు.

తాత్పర్యము.

అసమయంబున నగ్నిని ముందుంచుకొని దేవతలుప్రదేశంబునకునచ్చి విష్ణుం గాంచి మిక్కిలిదీనత్వముతో నిట్లనిరి - దేవా! బలిచక్రవర్తి యిప్పుడు గొప్ప యాగము చేయుచున్నాఁడు. అది ముగియుటకు ముందే మీ రతనిఁ జూడ బోయి మీకు స్వకార్యమైన దేవతాకార్యమును జక్కఁబెట్టవలయు నని ప్రార్థించెదము.

యజ్ఞము ముగిసినతరువాత నేల చేయరా దందురా - ఆవల జయింప సాధ్యుఁడు గాఁడు.

యాగ మనఁగానేమి ? ఫలప్రదములగుజ్యోతిష్టోమాదికార్యములు, అనిచెప్పరాదు. కార్యము లచేతనము లగుటచే నవి ఫలము లీయఁజాలవు. అచేతనములు

ఫలమియ్యవలసియుండినఁ జేతనసాహాయ్య మవశ్యకమై యుండును. ఇంద్రాయ స్వాహా యనుశబ్దము లచేతనములు కావున నవియు ఫలమీయఁజాలవు. కాఁబట్టి యాయా దేవతల ప్రీత్యర్థమై యాయా దేవతల నుద్దేశించి యాయామ్నాత్రముల తోఁ జేయుహోమము యాగ మనఁబడును. ఇట్టులే జ్యోతిష్టోమాదులు- 'యస్సై దేవతాయై హవిర్గృహీతం స్యాత్తాం ధ్యాయే ద్వషట్కరిష్యన్ సాఽద్దేవతాం ప్రీణాతి' యను శ్రుతివాక్య మిందుఁ బ్రమాణము. ఏ దేవతకై హవిస్సు గ్రహింపఁబడుచున్నదో యా దేవతి వషట్కారపూర్వకముగ ధ్యానింపఁబడుటచే నా దేవత ప్రత్యక్షముగావచ్చి యగ్నిముఖంబున హవిస్సును గొని (అగ్నిముఖా వై దేవా యనియున్నదికదా.) తృప్తిపడి ఫలమిచ్చును. అట్లు దేవత ప్రత్యక్షముగా వచ్చి హవిర్భాగమును గొని తృప్తిపడునెడల వేఱువేఱు దేశములందు నేకకాలమున వేఱువేఱు జనులు యాగము చేసిరేని యెచ్చటికై వారు పోదురు? అని సందేహింపఁబనిలేదు. దేవతలు నానారూపము లేకకాలమున నెత్తగలవారు కావున మీఁదఁజెప్పబడినది యాగమైనచో బలి దేవవిరోధి కావునఁ బ్రత్యక్షదేవతలఁ జావఁగొట్టి వారిచే సేవచేయించుకొనుచుఁ బరోక్షమున వారినిఁ బూజించినాఁ డనుట యయుక్తము. కావునఁగదా రావణుఁడు ఇంద్రజిత్తు చేసినయాగము నధిక్షేపించెను - ఉత్త. కాండము ౫౬౯ వ పద్యము - రావణ వాక్యము.

"దీనను మేలు లేదు, మసద్వేషుల నింద్రముఖామరాదులఁ
మానితరీతి భక్తని సమంచితవస్తువులఁ యఁంతురే"

అట్లైన బలిచేసిన కార్య మేది?

బలిచక్రవర్తి యింద్రాదులప్రీతికై యజ్ఞము చేసినవాఁడు కాఁడు. ఆయన విష్ణుభక్తుడు. విష్ణుభక్తుఁడు విష్ణువును దప్పఁ దక్కిన దేవతిలవలన ఫలముగోరి వారినిఁ బూజింపఁడు. కావున బలి చేసినది విష్ణ్వారాధనరూపమైనయజ్ఞము. యజ్ఞ మనఁగా దేవపూజ ఇందుఁ బూజింపఁబడినదేవత విష్ణువు. కావున బలి యజ్ఞముచేయుట యుక్తమే. అట్లైన నింద్రాయస్వాహా వరుణాయస్వాహా యని వీరిపేర్లుచెప్పి యేల హోమము చేయుగురు? అనిన ఇంద్రవరుణాది శబ్దములకు ముఖ్యాన్వయము భగవంతుఁడగు శ్రీమన్నారాయణునందే, కావున నింద్రుఁడనినను వరుణుఁడనినను నారాయణుఁడనియే మొదటిముఖ్యార్థము. ఇంద్రాదులఁదది గౌణము, భగవచ్ఛబ్దము లోనైనవానివలె. కావున విష్ణుభక్తుఁడగువాఁ డాదేవతలపేర్లు చెప్పునపుడు తనయిష్టదేవత యగు నారాయణుని నామపదముచేఁ బూజించును. ఆతనిభావన యట్లుండును. కావున నతనికి ఫలమిచ్చువాఁడు భగవంతుఁడే. తక్కినవారో యాయా దేవతల నుద్దేశింతురు. కావున నాయా దేవత లెంత

ఫలము నీయ నధికారులో యామాత్రమిగ ఫలముచే వారిమూలమున భగవం తుఁడే యిచ్చును.

ఇట్లు తనయం దనన్యభక్తిగలబలి నెట్లు విష్ణువు చెఱుపఁడలపెట్ట ననుప్రశ్న వచ్చును తనయందు భక్తిచేయువానికంఱె దనభక్తులయందు భక్తిగలవానిని జూచిభగవంతుఁడు సంతోషించున గాని భక్తవిరోధియగు భక్తునిఁ జూచి సంతో షింపఁడు. వానిని శిక్షించియైనఁ గ్రమమార్గమున వర్తింప జేయును. ఒకతండ్రి తనకొడుకులలో నొకఁడు బలిష్ఠుఁడై యన్నదమ్ములఁ బాధించునేని వానినడవడికి నతఁడు సంతోషించునా? ఈసందర్భమున నీవాక్యము లనుసంధింపవలయును.

శ్లో॥ మమ మద్భక్తభక్తేషు ప్రీతి రభ్యధికా భవేత్
తస్మా న్మద్భక్తభక్తాశ్చ, పూజనీయా విశేషత:॥

నాభక్తులభక్తులైనవారియందు నాకెక్కుడుప్రీతి. కావున నాభక్తులభక్తులను విశేషముగాఁ బూజింపవలయును. "తస్మా ద్విష్ణుప్రసాదాయ వైష్ణవా పరి తోషయేత్."

కావున విష్ణువునను గ్రహముకొఱకు విష్ణుభక్తుల సంతోషపఱుపవలయును. "అనాదృతం సుతం గేహే పురుషం నాభినందతి, తథా నర్చితమద్భక్తం,భగవా న్నాభినందతి" తనకొడుకు నవమానించువానివిషయమున గృహస్థుఁడు సంతో షింపఁడు. అట్లులే తనమద్భక్తు నారాధింపనివానిని భగవంతుఁడు సంతోషిం పఁడు. 'స్వారాధనం విహాయాపి మద్భక్తా నర్చయంతి యే, తేభ్యః ప్రసన్నో భగవాన్ సిద్ధిమిష్టాం ప్రయచ్ఛతి." తన్నారాధింపకపోయినను తనభక్తుల నారా ధించువారివిషయమున భగవంతుఁడుగ్రహించి వారిఇష్టసిద్ధిని గలిగించును. కాని బలివిష్ణుభక్తుఁడైనను విష్ణుభక్తుల దేవతల బాధించుటచేవిష్ణు వాయనను దండింపవలసివచ్చెను.

దీనివలన భక్తుఁడగువాఁడు తా నెంతగొప్పవాఁడైనను నితరభక్తుల బాధింప రాదని సూచన.

తే॥ యాచకులిక్కు దిక్కులయందునుండి, వచ్చి యాతని యాచింప నిచ్చకొలఁది
నెవ్వ రెదిగోరి రేనియు నిచ్చు నతఁడు, మట్టు మీఱిన మఱి యది యెట్టిదైన.
౬౯౩

తాత్పర్యము.

యజ్ఞదీక్షవహించియుండుకాలమందు యాచకులు దేహి యన నాస్తి యన రాదు. కావున యాచకులు నలుదిక్కులనుండి గుంపులుగుంపులై వచ్చి వారి

వారి యిష్టప్రకారి మడుగుచున్నారు. ఆయనను వా రెట్టిదుర్ఘట్టమైనది మిది మీఱినదిదైనను అడిగిన లేదనక దేనినైన నిచ్చుచున్నాఁడు.

ఉ॥ మాయ సమాశ్రయించి సుర♦మండలి కభ్యుదయప్రదాత వై
చేయుము వామనాకృతిని♦ జేకొని యుత్తమ మౌశుభంబు నా
రాయణ వాజిజాతు యని ♦ ప్రార్థన సేయుచుండ సద్విచో
వాయుసఖోపముండు ముని♦వర్యుఁడు నందనలాభకాంక్షమై. ౬౯ ౮

మాయ = లోకమునకు విష్ణుత్వము రాకుండఁ గప్పుదివ్యశక్తి - అభ్యుదయ ప్రదాతవై = క్షేమమును గూర్చువాఁడవై - వామనాకృతిని = మఱుగుజ్జువాని వలె. వాయుసఖోపముండు = అగ్నిహోత్రునితో సమానుఁడు- నందనలాభ కాంక్షమై = కొడుకుగలుగనలయు నను కోరికచేత.

తాత్పర్యము.

నారాయణ! పుండరీకాక్ష! అచింత్యమై - యమ్మఱుగైనయు యఘటనఘట నాసమర్థమగు నీశక్తిని నాశ్రయించినవాఁడవై లోకమునకు నీస్వస్వరూపము గాననీయక దేవతలకు మేలుకూర్చువాఁడవై యొట్టినానిసలైన మేలుచేయుము, అని ప్రార్థించుచుండుసమయంబున నగ్నితేజుఁడైన మునిశ్రేష్ఠుఁడు కశ్యపుఁడు కొడుకును గను కోరికగలవాఁడై.

ఉ॥ శ్రీపతిఁగూర్చి కశ్యపుఁడు ♦ చేసెఁ దపం బతిదివ్వితీయుఁ డై
యోపిక దివ్యవర్షము లొ♦కొండుసహస్రక మత్యుదారని
ష్ఠాపరిణాహ మొప్ప నతి♦సాత్త్వికవృత్తి యెసంగ, దానఁ ల
క్ష్మీపతి తుష్టుఁ డౌచు దయ♦చేసిన నిట్లు గుసంచె మౌనియున్. ౬౯ ౯

శ్రీపతిఁగూర్చి = లక్ష్మీవల్లభుఁడైన నారాయణు నుద్దేశించి, అదితిద్వితీయుఁడై = భార్యయగునదితితోఁగూడినవాఁడై, అత్యుదారనిష్ఠాపరిణాహము = మిక్కిలిగొప్పదగు నిష్ఠాతిశయముచే- శ్రీపతిఁగూర్చి యనుటచే లక్ష్మీవిశిష్టుఁడైన నారాయణుఁడే యుపాసింపఁబడినవాఁడనియు అదితిద్వితీయుఁడై భార్యతోఁగూడి తపస్సుచేసె ననుటచే నేకమనస్సుతో నేకనిష్ఠతో భార్యాభర్తలిరువురు నుపా సించినవిశేషఫలదమనియు శీఘ్రముగా నది కలుగు ననియు నెఱిపించుచున్నది. దీనివలన భార్యలు భర్తృశుశ్రూషచేయుచుఁ దామును దపస్సుచేయవచ్చు నని సూచన.

భార్యాభర్తలిరువురు నేకాభిప్రాయముతోఁ జేయుతపస్సునలను విశేషఫల ము గలదు - అది శీఘ్రముగను ఫలించును.

తాత్పర్యము.

శ్రీమన్నారాయణుఁడార్చి కశ్యపమహర్షి భార్యయగు నదితితోడ నోపికతో ననేకదివ్యసంవత్సరములు మిక్కిలినిష్ఠతో, సత్త్వగుణముగలవాఁడై తపస్సుచేయఁగా దానిచే నారాయణుఁడు సంతోషించి ప్రత్యక్షముకాఁగా నాయన యిట్లు స్తుతించెను.

'సో ఽకామయత - బహుస్యాం ప్రజాయేయేతి స తపోతప్యత' యన శ్రుతి వాక్యముచొప్పున విష్ణుమూర్తి లోకరక్షార్థమై యిచ్చట నాలోచించుచుండెను. (తప మనఁగా నాలోచన తప ఆలోచనే - యని ధాతువు.) గాని యొకానొకఁడు చెప్పినట్లు యోగసిద్ధిచే యష్టాంగయోగము తత్పూర్వ యోగము రానట్లిప్పుడు సాధింపఁబడు తపస్సుచేయఁబూనినట్లు అర్థము చెప్పరాదు ఇట్లు చేయునపు డదృశ్యుఁడై పామరలోకగోచరుఁడుగాక భక్తజనమాత్రి గోచరుఁడై యుండెను. ఇచ్చట విష్ణువు సన్నిహితుఁడై యుండుట యెటిం దనతపస్సు లిచ్చటఁ దపస్సుచేసి యాయాసయనగ్రహములచేత సిద్ధిపొందిది. వారిలో గశ్యపుఁడొకఁడు పుత్రకాంక్షచే దపస్సుచేసెను. ఈసమయమందే దేవతలు విష్ణువున 'బలియు నీభక్తుఁడే కావునఁ గశ్యపునకుఁ బుత్రుఁడవై బలిని హింసింపక యూహించి సురరాజ్యము నిప్పింపుము' మ్మని వేఁడిరి. దీనివలన భక్తులగువారు వేఱొకభక్తునికిఁ గీడుగలిగింపకయే సామ్యమార్గమునఁ దమ కార్యము దానివలన సాధింపఁగోరుదురని సూచన.

సీ॥ పుణ్యతపోమయు ♦ భూరితపోరాశి, వరతపోమూర్తిని ♦ భక్తవరదు
సనఁతపఆత్మకుఁ ♦ బరమపూరుషు నిన్నుఁ, గంటి నిష్ఫుట తపో♦గరిమచేత
ననఘు నీదుశరీర♦మున యందు సకలప్ర,పంచంబుఁ గన నయ్యె ♦ భద్రమూర్తి
నీ వనాద్యుండ వ♦నిద్దేశ్యుఁడవు గాన, శరణంబు నాకు నీ♦చరణయుగమె

తే॥ యనినఁ గశ్యపుఁగనుఁగొని♦మనములోనఁ, గరుణదళుకొ త్తనిట్లనె♦గరుడగమనుఁ
డయ్య వరమున కర్హుండ ♦ వైతి వింక, వరముగోరుము నీకెది ♦ వాంఛయనుడు.

౬౯౪

పుణ్యతపోమయుఁ = పవిత్రమైనతపస్సుచేఁ బ్రచురమైనవానిని- ఆరాధ్యుఁడగుటచేఁ బ్రచురుఁడు. తపస్సుచే నారాధ్యుఁడని యర్థము. తపోరాశిఁ = తపోరాశిస్వరూపుని అనఁగాఁ దపఃఫలమిచ్చువాని ననియర్థము. తపోమూర్తి = జ్ఞానస్వరూపుని, తపఆలోచన ఇతిధాతోరసుఁ ప్రత్యయం. తపఆత్మకు = తపస్స్వభావుని, జ్ఞానగుణకుఁడని యర్థము. ఉకారాంతోర్వి ఇత్యేకవిధానమిది కఁ. భక్తవరదుఁ = భక్తులకోరికల నిచ్చువానిని-, వరతపఆత్మకుఁ = గొప్పతపస్సు స్వభావముగాఁ గలవానిని - హ్రస్వమైన అకారము పూర్వముగాఁ గలవిసర్గమునకు హ్రస్వ

మైన అకారమునకంటె నితరములైన అచ్చులు పరమైనపుడు లోపము వైకల్పికము. పరమపూరుషుఁ = పురుషులకంటెఁ బరముఁడైనవానిని - పురుషులు జీవులు. వీరు బద్ధులు ముక్తులు అని రెండువిధములు. వీరికంటె విలక్షణుఁడు. తపోగరిమచేత = తపస్సుయొక్క గొప్పతనముచేత ఆరాధనమే తపస్సు. అది యితరప్రయోజనము గోరక నిన్ను సాక్షాత్కరించుకొనుటయే ప్రయోజనముగాఁ గలది గావున నది గొప్పది. నీదుశరీరమునయందు సకలప్రపంచము గాననయ్యె.

"పశ్యామి దేవాం స్తవ దేవ దేహే సర్వాం స్తథా భూతవిశేషసంఘాన్,
బ్రహ్మాణ మీశం కమలాసనస్థ మృషీంశ్చ సర్వా నురగాంశ్చ దివ్యాన్." -భ.గీ. ౧౧ అధ్యాయము. అనియర్జునుఁడు శ్రీకృష్ణునందు సకలప్రపంచమును జూచెను. శ్రీకృష్ణుఁడు నోరు తెఱచినపుడు యశోద చూచెను. ప్రళయకాలమందు మార్కండేయుఁడు చూచెను. నీశరీరమందుఁ బ్రపంచమును జూచుచున్నా ననఁగా, బ్రపంచమంతయు నీకు శరీరము గావున నిన్నుఁ బ్రపంచశరీరునిగాను ప్రపంచమంతయు నీశరీరముగాను జూచుచున్నా ననియైనఁ జెప్పవచ్చును. యుద్ధకాండము. ౨౦౭. వ. ప. "సర్వంబు లోకంబు నీకున్ శరీరంబు" అని బ్రహ్మ స్తుతించెను.

అనాద్యుండవు = ఆదిలేనివాఁడవు. అనిర్దేశ్యుండవు = ఇంతటివాఁ డని చెప్ప సాధ్యముకానివాఁడవు. తళుకొత్త = అతిశయింపఁగా. గరుడగమనుఁడు = గరుడునిపై నెక్కి ప్రయాణముచేయువాఁడు. వాంఛ = కోరిక.

తాత్పర్యము.

దేవా! నీవు తపస్సుచే నారాధ్యుఁడవు. తపఃఫలము నిచ్చువాఁడవు. జ్ఞానస్వరూపుఁడవు. జ్ఞానగుణకుఁడవు. భక్తకామితదాతవు. గొప్పతపస్సే స్వభావముగాఁ గలవానిని ఇట్టి నిన్ను నారాధనబలముచేఁ బ్రత్యక్షముగఁ గనఁగలిగితిని. సమస్తప్రపంచము నీశరీరమందుఁ గానవచ్చుటయే గాక నీశరీరముగఁగూడ గానవచ్చుచున్నది. కల్యాణగుణాకరమైన యాకారముగలవాఁడా! నీవు పుట్టువు లేనివాఁడవు. ఇంతటివాఁడ వని చెప్ప నెవరికిసాధ్యపడనివాఁడవు. కావున నీచరణములే నాకు శరణము అనిన విష్ణువు కశ్యపునిం జూచి దయఁదలఁచి మునీంద్రా! నీవు భక్త్యతిశయముచే వరము నొంద యోగ్యుఁడ వైతివి నీకోరిక యేదో తెలుపుము.

ఆ॥ వరము నిమ్ము దేవ ♦ వరదుండ వేనియు, నదితియందు నాకు ♦ నసురవైరి!
సుతుఁడ వగుచుఁ బుట్టి ♦ సుత్రాముభ్రాతవై, గాసి వగచు సురలఁ ♦ గావవయ్య.

తాత్పర్యము.

అనినఁ గశ్యపుఁ డిట్లనియె. నాకు నీవు వరమిమ్మాయ ననుగ్రహించెదవేని యో యసురవిరోధీ! నాకు నీవు కుమారుఁడవై యింద్రునిభ్రాతవై జనించి దుఃఖముల పాలయియుండు దేవతలను రక్షింపుము. నీవు స్వభావముగ నసురవిరోధివి. కావున నేను నిన్ను నీకు స్వభావవిరుద్ధమైనకార్యములు చేయఁగోరలేదు.

క॥ అతతముగ సిద్ధించెను, నాతప మిటఁ గాన దీని♦నామము పరఁగుం
గాతఁ సిద్ధాశ్రమ మని, ఖ్యాతిఁ జనియింపవయ్య ♦ కారుణ్యనిధీ! ౬౯౮

తాత్పర్యము.

ఇచ్చట నాతపము సిద్ధిపొందెను - గావున నీప్రదేశము సిద్ధాశ్రమ మనుపేర లోకమునఁ బ్రసిద్ధిచెందునుగాక.

చం॥ అనినఁ దథాస్తటంచుఁ జని ♦ యంబుజనాభుఁడు వామనాకృతిం
గనికర మారఁగా నదితి♦గర్భమునం దుదయించి తా విరో
చనసుతుఁ గానఁ దత్సవన♦శాలకు నేగి జగత్త్రయావనం
డనఘు సురారినేతఁ గని ♦ హాళి నచించెను మానదుం డిట్లుల్. ౬౯౯

తథాస్తు=అట్టులేయగునుగాక. అంబుజనాభుఁడు= విష్ణువు - వామనాకృతిఁ= బొట్టివానిరూపముతో - కనికరము = దయ - సవనశాల = యజ్ఞవాటము - జగత్త్రయావనుండు = ములోకముల రక్షించువాఁడు. సురారినేత=రాక్షసప్రభువు - హాళిఁ = ఆసక్తితో - మానదుఁడు = ఆశ్రితులమానమును రక్షించువాఁడు - దురభిమానమును ఖండించువాఁడు.

తాత్పర్యము.

అని యీప్రకారము కశ్యపుఁడు వరము కోరఁగా నీవు కోరినట్టులే చేసెద నని విష్ణువు దయతో వామనుఁడై యదితిగర్భంబునఁ బుట్టి బలిని జూడ నతఁడుండు యజ్ఞశాలకుఁ బోయి త్రిలోకరక్షకుఁడగుటచే నాకరిచే నాకరు బాధపడుట చూడలేనివాఁడు గావున దేవతలకుఁ గీడుచేయుబలిని జూచి గర్విష్ఠుల దురహంకారమును నాశముచేయు విష్ణుం డిట్లనియె. ఇతరవిషయముల నెంతగొప్ప వారైనను లోకమును బాధించువారిని భగవంతుఁడు సైఁపఁ డని సూచన.

ఆ॥ అడుగు లొకటి రెండు♦యాచింతు నసురేంద్ర, యంతమాత్రమున్వి♦మైనఁజాలు
ననిగ్రహించి భువన♦మంతయుఁ దా నిండి, యతని గట్టివైచె ♦ నతులశక్తి. ౬౦౦

ఒకటి - రెండు - మూఁడు = అల్పముగఁదోఁచుటకుఁగాను ఒక్కసారిగ మూఁడనక ఒకటి రెండనెను. ఉర్వీ = భూమి. భువనమంతయు = లోకమంతయు - అతులశక్తి = అసమానమైనశక్తిచేత.

తాత్పర్యము.

దానవరాజా! నాకాలికొలఁతను నొకటిరెండడుగులభూమిని యాచించుచున్నాను. అంతమాత్రమిచ్చితివేని చాలును. అని చూచిన యాయఁగైకొని లోకమంతయు నిండి తనశక్తిచే బలిని బంధించెను.

కం॥ వంచితవైరోచనియుఁ బ్రపంచము సర్వంబు మరల ♦ బలవైరికిఁ నర్పించెను మేల్ మే లని మో,దించిరి మునులెల్ల సురల♦తేజం బెసఁగెన్. ౭౧

వంచితవైరోచని = వంచింపఁబడిన బలిగలవాఁడు - బలిని వంచించినవాఁడు. బలవైరికిఁ = ఇంద్రునకు - మోదించిరి = సంతోషించిరి.

తాత్పర్యము.

ఇట్లు వామనుఁడు బలిని వంచించి త్రివిక్రముఁడై ప్రపంచమంతయు నాక్రమించి దానిని మఱల యింద్రున కిచ్చెను. మేలుమేలని మునీశ్వరులు సంతోషించిరి. సురలు మునుపటివలెఁ దేజోవంతులైరి.

కం॥ శ్రమనాశక మగు నీయా,శ్రమమున వామనుఁడు నిలిచె ♦ రామా! నేనఁ గమలాహృదయేశ్వరపద,కమలామితభక్తికలిమిఁ ♦ గలిగితి నిలువన్. ౭౨

శ్రమనాశకము = శ్రమము హరింపఁజేయునది- కమలాకలిమి- లక్ష్మీనల్లభుఁడైన నారాయణునిపాదకమలములయందలి విస్తారమగుభక్తిచేత - సమీపమున గంగాతీరమందుండు స్థాణ్వాశ్రమమందుండక యిందున్నవాఁడవేలయని ప్రశ్నమడుగునని తానే తాను విష్ణుభక్తుఁడ ననియు అన్యదేవతలందుఁ బరత్వబుద్ధిలేనివాఁడ ననియు స్థాణ్వాశ్రమమందుండువారు శైవులనియు మతాంతరుల విడిచి యేకభక్తిగలవారితోడ నుండుట భక్తిపరులలక్షణ మనియు కావున నిందున్నాననియుఁ జెప్పెను. - (గోవిందరాజీయము)

తాత్పర్యము.

ఇచ్చటఁ దపస్సుచేయువారికి శ్రమ మేమియుఁ గలుగదు. సంసారశ్రమమును దొలఁగించును. కావున నీయాశ్రమమందు వామనుఁడు మరల వచ్చి నిలిచెను. రామా! నేను నా విష్ణుపాదభక్తుఁడ నగుటచే నిందు నిలిచితిని - ప్రపంచసృష్టి విషయమునఁ బరిణామవాద మని వివర్తవాద మని రెండువాదములు గలవు. మంటిముద్దయే కుండయైనట్లు సూక్ష్ముమైన చిదచిత్తులతో నుండు భగవంతుఁడే స్థూలచిదచిద్విశిష్టుఁడై ప్రపంచాకారముగాఁ బరిణమించెననియు సూక్ష్మమునకు

స్థూలమునకు నణుత్వబృహత్త్వభేదముతప్ప నుతి యేభేదము లేదనియు రెండును సత్యమని చెప్పుట పరిణామవాదము. ప్రపంచము మిథ్య, బ్రహ్మమే సత్యమనుట వివర్తవాదము. బాలుఁడు యౌవనవంతుఁడైనట్లు సూక్ష్మముగ నున్న వామనుఁడే ముల్లోకముల నాక్రమించినత్రివిక్రముఁడగుటచే నిరువురకును భేదము లేదనియు, రెండును సత్యమనియు నేర్పుటచే నీవామనావతారము పరిణామవాదమును స్థిరపఱుచుచున్నది. దీనికే వామనత్రివిక్రమన్యాయ మనిపేరు. పంచాంగముచే జీవించు శాక్తేయాపశబ్దుఁడొకఁడు వామనావతారమునకు యాచనయే యుద్దేశమనియు నా కారణముచేతనే యాచనవృత్తిగాఁగల కశ్యపునకుఁ బుట్టెననియు నిది వామనావతారతత్త్వ మని వ్రాసెను. ఇది తుచ్ఛాతితుచ్ఛమనియుఁ దన వృత్తి నతఁడు కశ్యపునందు నారోపించెననియు వేఱుగఁ జెప్పవలసిన పనిలేదు. కశ్యపుఁ డప్రతిగ్రహప్రతశాలి యని మహాభారతమునఁ గలదు.

వామనుఁడు యాచించినది తనభార్యకు సౌమ్యులనిమిత్తమై కాదు. తాను బ్రదుకలేక కాదు. కావున నది యాచన యనరాదు. యాచనాదోషము దాని యందు లేదు. గుర్వర్థమై - దేవతార్థమై - లోకోపకారార్థమై - చేయు యాచన యాచన గాదు.

కం॥ ఇచ్చటికి నేగుదెంతు ర, సచ్చరితులు దైత్యవరులు ♦ జన్నంబులకున్
లొచ్చు ఘటియింప నిటఁ బొరి, పుచ్చంగా వలయు వారిఁ ♦ బురుషనరేణ్యా! ౭౦౩

అసత్ + చరితులు = చెడునడవడిగలవారు. జన్నంబులకున్ = యజ్ఞములకు - యజ్ఞశబ్దభవము జన్నము - లొచ్చు = లోపము - పొరిపుచ్చంగా చంపఁగా.

తాత్పర్యము.

చెడునడువడిగల రాక్షసులు యజ్ఞము విఘ్నముచేయుటకై యిచ్చటికి వత్తురు. వారిని నీవు చంపవలయును.

ఉ॥ నాయన! రామచంద్ర! యిఁక ♦ నవ్యము భవ్య మనుత్తమంబు నౌ
నాయనభూశ్రమంబును గ♦నం జన నౌను, దదాశ్రమంబు నా
కోయఘుదూర! యెట్టిదియొ ♦ యొప్పగు నీకును నట్టి దౌఁ గ్రమం
బాయతి యాయతీడ్యసుకృతాత్ములఁ దోడ్తని యేగి ప్రీతితోన్. ౭౦౪

నవ్యము = మనోహరమైనది. భవ్యము = శుభప్రదమైనది. అనుత్తమము = శ్రేష్ఠతమమైనది. దీనికంటె నుత్తమమైనది లేదో యది యనుత్తమమైనది. అతి + ఈడ్య సుకృతాత్ములన్ = మిగులఁ బొగడఁదగిన పుణ్యస్వభావము గలవారిని. ఆయాశ్రమమునఁ బూర్వము నీవు తపస్సుచేసితివి - ఇప్పుడు

నేను జేయుచున్నాను, కావున నా కెట్టిదో నీ కట్టిదే యని గూఢార్థము. నా కెట్టిదో నీ కట్టిదే యనుటచే నిది నాకెట్లు సంతమో యట్టులే నీకు సాంతమని యెంచుకొనుము. కాని తక్కినచోట్లవలె నన్యులదియను భావ ముంచకుము. ప్రాణసమానములైన నాయస్త్రములన్నియు నీసొత్తు లెట్టులయ్యెనో యిదియు నీసొత్తులే యయ్యెను. కావున నాయందు నన్యథాభావ ముంచకు మని భావము. దీనివలన భక్తుడు మమకారము (నాది యను భావము) వదలి సర్వము భగవంతునిదే భగవంతునికొఱకే యను భావముగలవాడై తనకుఁ గల సర్వము భగవంతున కర్పింపవలయును - అని సూచన.

తాత్పర్యము.

నాయనా! రామచంద్రా! యిఁక మనము మిగుల మనోహరమైన శుభప్రదమై మిగుల శ్రేష్ఠమైన నాపాపగహితమైన యాశ్రమంబును జూడఁ బోదగును. ఆయాశ్రమము నా కెట్టిదో నీకు నట్టిదే - అని మిక్కిలి స్తోత్రపాత్రులైన యా యిరువురను విశ్వామిత్రుఁడు దోడ్కొనిపోయెను.

క॥ శ్రమను మెడలఁ జొచ్చి సిద్ధా, శ్రమమును మునివరుఁడు రామ, సౌమిత్రులతో
హిమగహితుఁడై పునర్వసు, సమేతుఁ డయి వెలయుచున్న ♦ చందురుమాడ్కిన్. ౨౦౫

శ్రమము=దారినడచినగాసి, హిమరహితుఁడై = మంచుచేఁ గప్పఁబడని వాఁడై - పునర్వసునక్షత్రముతోఁ గూడినవాఁడు = పునర్వసువునందు రెండు నక్షత్రములు. బాలురు కావున రామలక్ష్మణులకుఁ బోలిక - విశ్వామిత్రుఁడు పెద్దవాఁడు కావున చంద్రునకుఁబోలిక.

తాత్పర్యము.

ఇట్లు తోడుకొనిపోయి యాశ్రమంబునఁగల చెట్లనీడలచేతను మంచిపరిమళముతోఁగూడినగాలివీచుటచేతను, దారినడచినబడలికపోవుచుండ సిద్ధాశ్రమమును బునర్వసువుతోఁగూడినచంద్రునివలె విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులతోఁ బ్రవేశించెను.

సీ॥ అరుదెంచు నక్కుశి♦కాత్మజుఁ బొడఁగని, సిద్ధాశ్రమస్థు ల♦శేషమౌను
లభిముఖులైవచ్చి ♦ యర్చించి విధియు, క్తుల యమ్మహా♦శాత్మజులకు
నాతిథేయం బిచ్చి ♦ యలరించి ప్రశ్నింప, నావల బడలిక ♦ యపనయింప
నొకిముహూర్తంబు దా♦మూరక కూర్చుండి, రాఘవుల్ పలికి రా♦రాచతపసి
తే॥ కధ్వరిపుదీక్షఁ దాల్చువి♦యనఘునేఁడ, భద్రమగుఁగాతయజ్ఞంబు♦ఫలముగాంచ
నగుత సిద్ధంబు సిద్ధాశ్ర♦మాహ్వాయంబు, సత్యమగుత భవత్కీర్తి ♦ సత్యవచన! ౨౦౬

అభిముఖులై వచ్చి = ఎదురుగావచ్చి, అధ్వరపుదీక్ష = యజ్ఞదీక్ష, సత్య వచన = ఋషీశ్వరా! అధ్వరపుదీక్షఁబూనుమా యని రామలక్ష్మణులు చెప్పు టచే శిష్యులు గురువునకు ధైర్యము ఉత్సాహము గలిగించి తామితోడై దేవ తాకార్యము లాయనచేఁ జేయింపవలయు నని యేర్పడుచున్నది.

తాత్పర్యము.

ఇట్లువచ్చుచున్నవిశ్వామిత్రునిఁ జూచి సిద్ధాశ్రమమం దుండు మునులందఱు నెదురుగా వచ్చి శాస్త్రప్రకారము పూజించి యాప్రకారమే రాజకుమారులకు నాతిథేయమిచ్చి సంతోషింపఁజేసి కుశలప్రశ్న మడిగి రామలక్ష్మణులకు బడలిక దీర నల్పకాలమూఁ అకయుండి యావల విశ్వామిత్రునితో నిట్లనిరి. మునీంద్రా! నీవు నేఁడే యజ్ఞదీక్ష వహింపుము. నీకు మేలఁగుగాక! నీయజ్ఞము సఫలమగును. సిద్ధాశ్రమ మనుపేరు దీనికి సార్థకమగును. నీమాటయు సత్యమగును.

చం॥ అనఘులు రాఘువేంద్రు లిటు ♦ లాడిన నాదట నాలకించి యా
మునివృషభుండు గాధిజుఁడు ♦ మోదమున న్నియతేంద్రియుండు నై
ఘనుఁ డితనిమెను దీక్ష, వేడ్కకను ♦ గోసలరాజకుమారు లత్తపో
ధనుఁ గృతసాంధ్యకార్య లయి ♦ తత్పరు లై ప్రణమిల్లి రంతటన్. ౨౦౭

ఆదటన్ = ప్రీతితో, ఆలకించి = విని, నియతేంద్రియుండు = ఇంద్రియముల నియమించినవాఁడై - మౌనవ్రతముఁబూని, కృతసాంధ్య కార్యులు = ప్రాత: సంధ్యయందుఁజేయవలసిన కార్యములు చేసినవారు - సంధ్యవార్చినవారు. తత్పరులు=విశ్వామిత్రకార్యము నెఱవేర్చుటయందాసక్తిగలవారు. ఇట్లనుటచే గురు వు పూనినసత్కార్యమును నిర్వహించుటయందు శిష్యులకు నాసక్తి పట్టుదల యుండ వలయు నని యేర్పడుచున్నది.

తాత్పర్యము.

త్రికరణశుద్ధులై పాపమన నెట్టిదో యెఱుఁగని శ్రీరామలక్ష్మణు లీప్రకా రము పలికినపలుకులను విశ్వామిత్రుఁడు ప్రీతితో వినిమౌనవ్రతముఁ బూని యింద్రియముల నిగ్రహించి దీక్ష గ్రహించెను. ఉభయమున దశరథనందనులు సంధ్యావందనాదికాల్యకృత్యములు దీర్చి యాయనకార్యముదీర్చుటయందాసక్తి గలవారై యాయనకు నమస్కరించి యిట్లనిరి. ఉభయమును శుచులై యా చార్యనమస్కారము చేయవలయునని దీనిలను నేర్పడుచున్నది. అశుచులై పాడుముఖములతో గురువునకు నమస్కరింపరాదు. ఊరువిడిచి నేటికి నెయిదు దినములు.

—♦ 30 సర్గము. శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రయాగసంరక్షణం బొనర్చుట ♦—

ఉ॥ కాలము దేశముం దెలిసి ♦ కార్యసమర్థులు వాక్చణుల్ తప
శ్శీలుని గాధినందనునిఁ ♦ జేరి మహాత్మ! నిశాచరారులే
కాలమునందు నిచ్చటికిఁ ♦ గచ్చెకు నచ్చెడుఁ జెప్పు మేము త
త్కాలము మీఅకుండఁ గ్రతు♦తంత్రముఁ గాచుచు నుందు మంచనన్. ౭౦౯

కాలముదేశముందెలిసి = ఎప్పుడు మాట్లాడింపవచ్చును - ఏపరిదేశమందు మాట్లాడింపవచ్చును- అనుజ్ఞానముకలవారై అనఁగా గురువు నిష్కయందో ధ్యానతత్పరుఁడయియో కార్యాంతరాసక్తుఁడయియో యుండుసమయమందు మాట్లాడింపరాదు. అట్టులే శౌచాదులకుఁ బోయినచోట మొదలగుప్రదేశము లందుఁ బలుకరింపరాదు. ఆయన కార్యములన్నియుఁ దీర్చుకొని యూరక కూర్చుండినపుడు సమీపించి నమస్కరించి యేదైన నడుగవలసియుండిన నడుగ వచ్చును. వాక్చణుల్=మాటలయందు నేర్పరులు- వినయవిధేయతలు గలిగి ధార్ష్ట్యములేక ప్రశ్నింపవలయును. అట్టివిధము నేర్చినవారు. కచ్చెకు = యుద్ధ మునకు.

తాత్పర్యము.

గురువును మాటలాడింపఁదగిన కాలము - ప్రదేశము - ప్రశ్నించురీతియందు నేర్పరులై తియ్యని మాటలతోఁ జెల్లుపెట్టక కార్యము సాధించు శక్తిగలవా రైన శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రుని సమీపించి, 'మహాత్మా! రాక్షసు లే సమయమున నిచ్చటికి కలహమునకు వచ్చెదరు చెప్పుము. ఆ కాల మతిక్రమింప కుండ మేము యజ్ఞము కాచుచుండెదము' అని యడుగఁగా.

దీనివలన కార్యము మించిన తరువాత, మీరు మాకుఁ జెప్పలేదు. మేము చేయలేదు. చెప్పియుండినఁ జేసియుండమా, యని శిష్యులనక, ముందే యాయనను, అయ్యా యీ కార్యమందు మే మేమి చేయవలయును? ఎప్పుడు చేయవలయును? ఎట్లు చేయవలయు, నని శిష్యులు ప్రశ్నింపవలయునని యేర్పడు చున్నది.

ఉ॥ సంగరరంగకౌతుకుల ♦ సాహసశీలురఁ బ్రీతిఁ గాంచి తా
రంగము లొంగ మోదమున ♦ నండఱు మానులు మేలు మే లటం
చుం గరము న్నుతించి నృప♦సూనులు! నేఁడు మొదల్ సవావనం
బుం గడఁకన్ ఘటింపుఁడు త♦పోధనుఁడై తమి నాఱుయామినుల్. ౭౦౯

సంగరరంగకౌతుకులన్ = రంగ మనఁగా యుద్ధభూమి. నాట్యస్థానము. కావున శ్రీరామలక్ష్మణులకు యుద్ధభూమి నాట్యస్థానమువంటిది. వారి పాలి

టికి యుద్ధ మొక యాటమాత్ర మని భావము. దానియందుఁ గౌతుకులు = కోరిక యుత్సాహము గలవారు. సాహసశీలురు = సాహసమే స్వభావముగాఁ గలవారు. ఉత్తరకుమారునివలెఁ గా దని భావము. నృపసూనులు = రాజకుమారులారా, మధ్యమపురుషమందు నారగాగమము లోపించెను. ఆఱు యామినుల్ = ఆఱురాత్రులు - నేఁడు మొద లాఱురాత్రు లని చెప్పుటచేతను ముందునాఁటి రాత్రియే విశ్వామిత్రుఁడు దీక్ష వహించుటచేతను నిది యేఁడు దినముల యజ్ఞమని యేర్పడుచున్నది. అటయిన విశ్వామిత్రుఁడు దశరథుతోఁ జెప్పినప్పుడు దశరాత్రంబగు యజ్ఞ మని చెప్పెను. ఇది పూర్వోత్తరవిరుద్ధము గాదు. యజ్ఞమున కెంతకాలము పట్టు నని దశరథుఁ డడుగ నేఁడు మొదలు పది దినములు పట్టు నని విశ్వామిత్రుఁడు చెప్పెను. ప్రయాణమైన నాలుగవనాఁటి రాత్రి సిద్ధాశ్రమప్రవేశము ఆరాత్రియే విశ్వామిత్రుఁడు దీక్ష గైకొనెను. ఇది యైదవదినము. పదవనాఁటికి యజ్ఞము సాంతేముకాఁగా నాఱుదినములు సరిపోవుచున్నవి. 8౬-2 పద్యమున కర్థము. దీని ననుసరించియే వ్రాయఁబడెను.

తాత్పర్యము.

యుద్ధమునకుఁ బోవుటయన నాటకుఁ బోవుటవలె దానియందుత్సాహము గలవారై సాహసవంతులైన యారామలక్ష్మణులఁ జూచి మునలండఱుఁ జాల సంతోషించి మేలుమే లనిపొగడి రాజకుమారులారా! నేఁడు మొద లాఱు రాత్రులు మీరు యజ్ఞమును రక్షింపవలయును. రాక్షసులు రాత్రులందు వత్తురు. కావున నాఱుపగళ్లనిచెప్పక యాఱురాత్రు లని చెప్పిరి.

కం॥ దీక్ష వహియించి మునిహ,ర్యక్షుఁడు మౌనంబుఁబూను ♦ నట గావున మీ
రక్షుద్రజాగరూకత, దక్షులరై కావుఁ డనుచుఁ ♦ దగ బోధింపన్. 209

మునిహర్యక్షుఁడు = మునిసింహము - మునిశ్రేష్ఠుఁడు. అక్షుద్రజాగరూకతతో = మిక్కిలిహెచ్చరికతో. దక్షులరు = సమర్థులరు.

తాత్పర్యము.

నిన్నరాత్రియే విశ్వామిత్రుఁడు దీక్ష వహించెను. మౌనముఁ బూనునున్నాఁడు. కావున నాయన మాటలాడఁడు. మీరీయాఱురాత్రులు హెచ్చరికతో యజ్ఞము రక్షింపవలయును. అని బోధింపఁగా.

ఉ॥ వారలభాషణంబు విని ♦ వారిజలోచను లుగ్రధన్వులై
కూరు కొకింత లేక ముని♦కుంజరు నమ్మునియాగభూమి దు
ర్వారపరాక్రమంబునను ♦ వాసరషట్క మహర్నిశంబు పెం
పారఁగఁ గాచి దాశరథి ♦ యాఱవనాఁడు సుమిత్రపుత్రుతోన్. 210

భామణంబు = పలుకు - ఉగ్రధన్వులై = భయంకరమైన ధనస్సులు ధరించినవారై - కూరుకు = ప్రమాదము, తూఁగు- వాసరషట్కము=ఆఱుదినములు- అహర్నిశము = రేవగలు - ద్వంద్వము - ఏకవచనము.

తాత్పర్యము.

వారిపలుకులు విని శ్రీరామలక్ష్మణులు భయంకరములైనవిండ్లను చేఁబూని హెచ్చరికతప్పక విశ్వామిత్రునియాగభూమిని నాఱుదినములు రాత్రులు పగళ్లు రక్షించి యాఅపనాఁడు రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిట్లనియె.

శా॥ అన్నా లక్ష్మణ! యింక హెచ్చరిక సుమ్మా, నీవు నేనుం గడుఁ
సన్నాహంబునఁ గావఁగా వలయు యజ్ఞం బంచు సన్నద్ధుఁడై
యున్న న్వేదిక ప్రజ్వలించెఁ గుసుమవ్యూహంబుతో స్రుక్కుతోఁ
జె న్నొందర్భలతోడ ఋత్విజులతో, శ్రీపానపాత్రంబుతోన్. ౭౧_౨

అన్నా = ఇది ప్రీతితోఁ బిలిచెడిమాటఁ - నాయనవలె. సన్నాహంబున = యుద్ధప్రయత్నముతో - సన్నద్ధుఁడై = యుద్ధమునకు సిద్ధపడినవాఁడై - వేదిక = యజ్ఞవేది, తిన్నె - కుసుమవ్యూహంబుతోఁ = పూలసమూహముతో - స్రుక్కుతో = యజ్ఞమున నెయ్యి హోమముచేయుటకై చేసిన కొయ్య గరిటతో - పానపాత్రంబుతోఁ = సోమరసము త్రాగుపాత్రముతో.

తాత్పర్యము.

అన్నా! లక్ష్మణా! రాక్షసులు వచ్చుదిన మిదియే. కావున నీక నీవు నేను హెచ్చరికగా నుండి యజ్ఞమును మిగులఁ బ్రయత్నముతోఁ గావవలయును. అని యుద్ధసన్నద్ధులై యుండఁగా యజ్ఞవేది పూలతోను స్రుక్కుతోను దర్భలతోను ఋత్విజులతోను సోమపానముచేయు పాత్రముతోను బ్రజ్వలించెను.

చం॥ సవిధిగ మంత్రవంతముగ, జన్నము సాగుచు నుండ నాకసం
బవియఁగ భూరిరావము భయానక మై జనియించె, వెంటనే
యవిరళమేఘసంఘము నిరంతర మై వెస వర్ష నభ్రముఁ
వ్యవధ యొనర్చు కైవడిని, వచ్చిరి శాంబరి నాశ్రయించుచున్. ౭౧౩

సవిధిగ = శాస్త్రప్రకారము, జన్నము = యజ్ఞము, ఆకసంబు = ఆకాశము, అవియఁగ = పగులునట్లు, భూరిరావము = గొప్పధ్వని, భయానకమై = భయముకలిగించునదియై, అవిరళ = దట్టమైన, నిరంతరమై = సందులేక, వర్ష = వర్షాకాలమందు, అభ్రము = ఆకాశమును, వ్యవధ = మఱఁగు, శాంబరి = మాయ.

తాత్పర్యము.

శాస్త్రమునఁ జెప్పఁబడినప్రకారము సమంత్రకముగ యజ్ఞము జరుగుచుండఁగా నాకాశము పగిలిపోవునట్లు భయంకరముగ గొప్పధ్వని జనించెను. వెంటనే వానకాలమందు కారుమబ్బులు క్రమ్మినట్లు లాకాశము మఱుఁగుపడునట్లు రాక్షసులు మాయతోఁగూడినవారై యాకాశమంతయుఁ గప్పిరి.

క॥ మారీచసుబాహులు పరి, వారము గొల్వంగ రక్తవర్షము వేదిన్
ఘోరంబుగఁ గురియింపన, పారంబుగ నదియు వెలిఁగె బలురక్తమునన్. ౭౧౪

తాత్పర్యము.

మారీచుఁడు, సుబాహువు ననువారు సేనలతో వచ్చి నెత్తురువానను వేదిపై ఘోరంబుగఁ గురియించిరి ఆవేదియు రక్తముచేఁ బ్రకాశించెను.

శ్రీరాముఁడు మారీచునిఁ బాఱఁదోలి సుబాహువును వధించుట

సీ॥ రామచంద్రుం డంత సౌమిత్రిసహితుఁ డై, యావేది వీక్షించియాగ్రహించి
వెసవెస వచ్చి యాకసమునఁ ఒఱ తెంచు, దైత్యులఁ గనుఁగొని తమ్ముఁజూచి
యన్న లక్ష్మణ చూడు మిన్న రాదుల దుష్ట, చరితుల మానవాస్త్రంబుబలిమిఁ
బెనుగాలి వీవంగ వనదముల్ సల్లడఁ, జెల్లాచెదరు లయి చీలునట్లు
తే॥ చెదరఁ గొట్టెద నని దానిఁ జేతఁబూని, చూచి మారీచు ఱొమ్మునసూటివై వ
దండి శతయోజనంబు లుద్దండ రీతి, వానిఁ గూనిపోయి పడవైచెవనధిలోన. ౭౧౫

తాత్పర్యము.

లక్ష్మణుతోడ రామచంద్రమూర్తి యావేది చూచి కోపించి మిక్కిలి త్వరిగా వచ్చి యాకాశమున వచ్చుచుండు రాక్షసులఁ జూచి తమ్మునితో, లక్ష్మణా! చూడుము. ఈమనుష్యభక్షకులై దుష్టులైన రాక్షసులను మానవాస్త్రబలముచేత పెద్దయెండగాలికి మేఘములు నలుగిడఁ జెదరిపోవునట్లు చెదరఁగొట్టెద నని యాయస్త్రమును గైకొని మారీచుఱొమ్ముపైఁ బంపునట్లువేసెను. అదియును వానిని నూఱామడగొనిపోయి సముద్రములోఁ బాఱవైచెను.

క॥ మునుఁగుచు మూర్ఛను దెలివిం, గనకఁ జటులమానవాస్త్రకారణమునఁ దాఁ
బెనుగాలిక నొగుడఁ కనఁ, జనుదైత్యునిఁ జూపి రామచంద్రుం డనియెన్. ౭౧౬

తాత్పర్యము.

ఆ యస్త్రము తాఁకున మారీచుఁడు మూర్ఛపోఁగా స్మృతిదప్పి యుండు వానిని మానవాస్త్రముకారణముగా పెనుగాలికి నొగుడాకు వలెఁ గొట్టుకొని పోవుచుండు రాక్షసునిఁ జూపి రామచంద్రమూర్తి లక్ష్మణుతో నిట్లనియెను.

క౦॥ చూచితె లక్ష్మణ నరనా, రాచము సద్ధర్మయుతము ♦ రాక్షసవరు మా
రీచునిఁ జంపక తోకొని, వే చనియెడి మూర్ఛముంచి ♦ వియదధ్వమునన్.౭౧౭

నరనారాచము = మానవాస్త్రము - సద్ధర్మయుతము = నుంచి ధర్మబుద్ధి గలది. తోకొని = తోడుకొని - వే = శీఘ్రముగ - వియదధ్వమునన్ = ఆకాశ మార్గమున. మారీచునితో ముందు పనియున్నది కావున వాని నిప్పుడు చంప రామచంద్రమూర్తి తలంపలేదు.

తా త్ప ర్య ము.

లక్ష్మణా! మానవాస్త్రము ధర్మబుద్ధిగలది గనుక మారీచునిఁ జంపక మూర్ఛ ముంచి నిశ్చేష్టితునిఁజేసి యాకాశమార్గమున దూరముగఁ గొనిపోవు చున్నది

క౦॥ అర్దితమునివర్యులఁ గడు,నిర్దయులన్ దుష్టగుణుల ♦ నిఖలబుధాసా
హార్దులఁ బాపాత్ముల నే, మర్దించెదఁ జూడు నిశిత♦మార్గణశక్తిన్. ౭౧౮

అర్దితమునివర్యులన్ = బాధింపఁబడిన మునిశ్రేష్ఠులుకలవారలను, నిర్దయు లన్ = దయలేని వారిని - నిఖలబుధ + అసాహార్దులన్ = సమస్తదేవతలకు విరోధులను - నిశిత = పదునైన - మార్గణశక్తిన్ = బాణబలముచే.

తా త్ప ర్య ము.

మునివర్యుల బాధించుచున్నట్టియు దయలేనట్టియు జెడుగుణములు గల యట్టియు దేవతాశత్రువులను పాపస్వభావులను నేను పదునైనబాణములబల ముచేఁ జంపెదను జూడుము.

మ॥ అని యాగ్నేయశరంబుఁ గేలఁ గొని క్రో ♦ ధావిష్టచిత్తంబునన్
గనుచున్ వేగ సుబాహుతోమ్ముపయి డా♦కన్ వైచినన్ దాన నా
దనుజుం డుర్వి బరాసు వై పడియె, నం♦తం దక్కురక్షస్సులన్
ఘనవాయవ్యశరంబునన్ ధరఁ దొరం♦గం జేసె దరోద్ధతిన్. ౭౧౯

క్రోధావిష్టచిత్తంబునన్ = క్రోధముచే నావేశింపఁబడిన మనస్సుతో - పరా సువు = పీనుఁగు.

తా త్ప ర్య ము.

అని యాగ్నేయాస్త్రమును దీసి వింటసంధించి కోపించి సుబాహువు తోమ్ము గుటిమూచి యొడ్చివైచినగా దానిచే వాఁడు చచ్చి పడెను. అంతటఁ దక్కిన రాక్షసులపై వాయవ్యాస్త్రమును బ్రయోగింపఁగా వారు నేలఁబడిరి.

తే॥ సవనమును బన్న మొనరింపఁ♦దవులు సర్వ, రాక్షసానీక మీగతి♦మ్రందఁజేసి
ముప్పునకదనంబునను గెల్పు♦గొన్నయింద్రు, నోజ రాముఁడు ఋషులచేఁ♦
బూజఁగొనియెఁ. ౭_౩౦

బన్నము = భగ్నము - విఘ్నము, రాక్షసానీకము = రాక్షససేన, కద నము = యుద్ధము, ఓజ = విధమున.

తా త్ప ర్య ము.

ఈ విధముగ యజ్ఞమునకు విఘ్నమొనరింపఁ బూనిన రాక్షససేనలను వధించి పూర్వము యుద్ధమున గెలిచిన యింద్రునివలె రామచంద్రమూర్తి ఋషులచేఁ బూజ గ్రహించెను.

ఉ॥ భాతి దిశల్ వెలింగెఁ, బరి♦పాటి సమాప్తము గాంచె నధ్వరం
బీతి దొలంగె నెల్లయెడ ♦ నింతయుఁ గన్గొని గాధిపట్టి సం
ప్రీతిని రాముఁ జూచి కృత♦కృత్యుఁడ నైతి గుహ్యోక్తి నీవు వి
ఖ్యాతిగఁ దీర్చి తీకతన ♦ సార్థక మయ్యె మదాశ్రమం బనన్. ౭_౩౧

భాతిక్ = కాంతిచే - పరిపాటిక్ = క్రమముగా - ఈతి= బాధ గుహ్యోక్తిక్ = తండ్రిమాటప్రకారము - ఈకతనక్ = ఈకారణముచే

తా త్ప ర్య ము.

రాక్షసులమాయచేఁ గ్రమ్మినమబ్బులు పోఁగా దిక్కులు ప్రకాశించెను. యజ్ఞము సక్రమముగా నెఱవేఱెను. అన్నిచోటుల రాక్షసబాధ తొలఁగెను. ఇవన్నియుఁ జూచి విశ్వామిత్రుఁడు, రామా! నేను గృతకృత్యుఁడనైతిని మీతండ్రి చెప్పినప్రకారము నీవు ప్రసిద్ధిగ యజ్ఞము రక్షించుటచే నాయాశ్రమమునకు సిద్ధాశ్రమ మను పేరు సార్థకమయ్యెను.

3౧ సర్గము. విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను మిథిలా నగరమునకుఁ దోడ్కొని పోవుట.

ఆ॥ రాచతపసివేల్మి ♦ గాచి యీకరణిని, బ్రోద్దుకొలమురాచ♦బొట్టియలును
నిదురగొనిరి రేయి ♦ నిండారు నెలమిని, వేగుఁబోకయైన ♦ వేగ లేచి. ౭_౩౨

వేల్మి = యజ్ఞము - ప్రోద్దుకులము = సూర్యవంశము - రాచబొట్టియలు = రాజకుమారులు - ఎలమి = సంతోషము - వేగుఁబోక = ఉదయము - ఇది యచ్చ తెనుఁగుపద్యము.

తాత్పర్యము.

రాజవంశమునఁబుట్టిన ఋషియగువిశ్వామిత్రునియజ్ఞమువిధముగ రక్షించి సూర్యవంశపు రాజకుమారులగు రామలక్ష్మణులు తండ్రియాజ్ఞాపించినకార్యము చేసినవారమైతిమికదా యసు నిండుసంతోషముతో కన్నారనిద్రించి తెల్లవాఁఁగానే త్వరగ లేచి,

ఉ॥ వేకువనకర్జముల్ సలిపి ♦ వీరవరుల్ కుశికాత్మజుం దప
శ్శ్రీకలితాన్యమానులను ♦ జేరి నమస్కృతు లాచరించి మా
ధ్వీకరసాధువాక్యముల ♦ వీనులవిందుగ మందలించి ర
య్యా కుశికాత్మసంభవ దయామయభావన యోగపావనా. ౭౩

కర్జముల్ = కార్యములు - తపశ్శ్రీకలిత = తపస్సంపదతోఁగూడిన, అన్యమానులను = ఇతరఋషులను - నమస్కృతులు = నమస్కారములు - మాధ్వీకరసాధువాక్యముల = తేనెతోసమానములైన తియ్యనిమాటలచే - వీనుల విందుగ = చెవులపండువుగ - మందలించిరి = చెప్పిరి. దీనిఫలనఁ బదుగురతో గురువున్నప్పుడు ముందు గురువునకు నమస్కరించి యావలఁ దక్కినవారికి నమస్కరింపవలయు ననితెలియుచున్నది. దయామయభావన = దయతోవిశేషముగఁ గూడినయాలోచనగలవాఁడా - శిష్యులయందలి విశేషవాత్సల్యముతో వారికేమేలు చేయుదమా యని యాలోచించువాఁడా! యోగపావనా = అట్లు చేయుటకుఁదగిన యోగశక్తిచేఁ బావనుఁడైనవాఁడా.

తాత్పర్యము.

ప్రాతఃకాలకృత్యములు దీర్చి వీరాగ్రణులైన శ్రీరామలక్ష్మణులు ముందు గురువైన విశ్వామిత్రునకు నావలఁ దపస్సంపన్నులయిన ఋషీశ్వరులకు నమస్కరించి తేనెలు గురియు ముద్దుమాటలచే నిట్లు వచించిరి.

క॥ వీరలు మీ కింకరులు న, పారతపోవిభవ! యేమి ♦ పనిగల్గిన వే
తీరుప సమర్థులానతి, మీరగ సెల విమ్ము దేని ♦ మేలొన వలయున్? ౭౪

వీరలు మీ కింకరులు-మేము అనక వీరు అని ప్రథమపురుషమందుఁజెప్పుట గురువునందు శిష్యుల కుండవలసిన వినయగుణముఁ దెలుపుచున్నది. ఇది యహంకారరాహిత్యముఁ దెలుపుచున్నది. కింకరులు=దాసులు. శిష్యుల మనియైనఁ జెప్పక కింకరుల మనుటచే నిది శిష్యునకు భక్తున కుండవలసిన దీనత్వము తెలుపుచున్నది. గురువుననుగ్రహము దైవానుగ్రహము సంపాదించుకొనుటకు కైంకర్యమే యుపాయ మని తెలుపుచున్నది. కింకరులు ఎంతటిచిన్నకార్యమైనను ఇది మా పరువునకుఁ దగినదికాదే యనక చేయువారు. అపార

తపోవిభవ = అంతములేని తపశ్శక్తి సంపదగలవాఁడవు నీవు. ఆనతిమేరగ = ఆజ్ఞాప్రకారము - మేఁకొనవలయున్ = పూనవలయును.

తాత్పర్యము.

మునీంద్రా! మీరు మీ దాసులు. నీవు మితిమీఱినతపశ్శక్తిచేతనే నీకార్యములన్నియుఁ జక్కఁబెట్టుకొనఁగలవాఁడవు. మేము మీకు సాధించి యిచ్చునది యేదియు లేదు. అయినను మాకుఁ బరమోపాయముగ సేవ యనునది కల్పించి మాచేతఁ జేయించుకొని మీరు సంతోషపడి మాకును గురుసేవ లభించె ధన్యులమైతి మను సంతోషము కలిగింపఁ గోరెదము. మేము స్వయముగ మీ కార్యములు చేయలేనివారమైనను మీ వాక్యబలమే మాచే నా కార్యములు చేయింపఁగలదు. గావున మీరు చేయవలసిన కార్య మేదో తెలుపుఁడు

సీ॥ అని యిట్లు పలికిన♦యాకుమారకులకు, గాధిపుత్త్రుఁడు దొట్టి ♦ మేధ గలుగు
తపసు లిట్లనిరి యో♦దశరథనందన, మైథిలుం డగుజన♦నాథవరుఁడు
పరమధర్మిష్ఠుఁ డై ♦ పరఁగెడి జనకాఖ్య, సవమున కాతండు ♦ దివిరే గాన
నది చూడ మే మంద ♦ అరుగువారము నీవు, మాతోడ వచ్చెదే ♦ పూతచరిత
తే॥దివ్యకోదండ మొప్పుసం♦స్తవ్యమగుచు,నద్భుతముగొల్పుదానిమ♦హత్త్వమరయ
మున్న దేవత లొసఁగిరి ♦ జన్నమునను,దేవరాతసమాఖ్యపృ♦థ్వీధవునకు.2-34

తొట్టి = మొదలుగాఁగల, మేధి = ప్రజ్ఞ, మైథిలుఁడు = మిథిలదేశపు రాజు, సంస్తవ్యము = పొగడఁదగినది.

తాత్పర్యము.

(శిష్యున కాచార్యసేవ యెంతముఖ్యమో యాచార్యునకు శిష్యులకు యోగక్షేమములుకూర్చుట యంతముఖ్యము. కావునవారికి శుభము సమకూరునుపాయమాలోచించి తెలుపుచున్నాఁడు.) అని వారిప్రకారముచెప్పఁగా విశ్వామిత్రుఁడు మొదలైన ఋషీశ్వరులు 'రామచంద్రా! మిథిలాదేశపురాజు జనకుఁడు మిగుల ధర్మాత్ముఁడు ఆయన యిప్పుడు యజ్ఞముచేయఁబ్రయత్నించెను. మే మచ్చటికిఁ బోవుచున్నారము. నీవును నచ్చెదవా? ఆయన రాజు-మేము రాజకుమారులము-ఆయన పిలువక మేము పోవుట మర్యాద గా దనకుఁడు. 'అనాహూతోధ్వరం గచ్ఛేత్' పిలువఁబడకున్నను యజ్ఞమునకుఁ బోవలయు ననువిధి కలదుగదా! అదియునుగాక రాజులుపోఁదగినకార్య మందుఁ గలదు. ఆయనయొద్ద దేవతా సంబంధమైన మిగులఁబ్రసిద్ధికెక్కి-సధనుస్సు గలదు. దానిమహిమ యాశ్చర్యకరము. పూర్వము దానిని దేవతలు దేవరాతుఁడనురాజున కిచ్చిరి.

క౦॥ సురగంధర్వోరగకి,న్నరరథ్యోయశ్వవరగ♦ణంబుల కైవం
గర మరు దది మోపెట్టఁగ, నరగోటుల నేమి చెప్ప ♦ నాళీకాక్షా! ౭౨౬

కరము = మిక్కిలి; అరుదు = అసాధ్యము; మోపెట్టఁగ = ఎక్కుపెట్టఁగ, మోపు + పెట్టు = మోపెట్టు · నాళీకాక్షా = కమలములవంటి కన్నులు గలవాఁడా. నీవు పుండరీకాక్షుఁడవు కావున దానిని నీవు చూచినఁ బ్రయోజనము కలదు. కాని యెందఱుచూచిన నేమి ప్రయోజన మని భావము.

తాత్పర్యము.

ఆ విల్లెక్కుపెట్టుటకు దేవతలు, గంధర్వులు, పన్నగులు, కిన్నరులు, రాక్షసులు, యక్షులు, వీరిలో ముఖ్యులగువారి సమూహమునకైనను ఇందఱు కలసియు నని భావము దానినెక్కుపెట్టఁగ నసాధ్యము. ఇఁకఁ గమలాక్షా! మనుష్యులమాట యేల? అలంకారము. కావ్యార్థాపత్తి.

క౦॥ ఆ విల్లెక్కిడుతమి బహు,భూవరు లరుదెంచి దానిఁ ♦ బూరింపక ల
జ్జావనతాననములతోఁ, బోవుదు రేమనఁగ నాత్మ♦పురములత్రోవన్. ౭౨౭

తాత్పర్యము.

ఆవిల్లెక్కుపెట్టుకోరికతో నానారాజులు వచ్చి దాని నెక్కుపెట్టలేక సిగ్గుచేఁ దలవంచుకొని తమపురములత్రోవపట్టుకొని వచ్చినట్లు పోవుచున్నారు. ఆ వింటిమహిమ నే మని చెప్పుదుము?

క౦॥ రాఘవ కులదీపక! నీ,వాఘను నధ్వరవరంబు ♦ నచ్చటిదివ్యా
మోఘధనూరత్నంబును, శ్లాఘాపాత్రముగఁ జూడఁ ♦ జనుదువు రమ్మా.౭౨౮

రాఘవకులదీపక=రఘువంశమును గీర్తిచేఁ బ్రకాశింపఁజేయువాఁడా-ఆవిల్లును నీవుచూచుట నీకు నీవంశమునకుఁ గీర్తికర మని భావము. నీవు క్షత్రియుఁడవు కావున నీకులోచితకార్యముచేసి కీర్తిసంపాదింపు మని పౌగుషము నుద్రేకింపఁ జేయుచుఁ జెప్పెను గాని సీతాస్వయంవరవిషయము చెప్పిన మాతండ్రియట్టి కార్యముచేయఁజెప్పలే దనునేమో యని యది చెప్పినవాఁడు కాఁడు. శ్లాఘాపాత్రముగ ననుటచే నీవు దానిని మోపెట్టఁగల వని భావము.

తాత్పర్యము.

రఘువంశదీపకా! నీ వామహాత్మునియజ్ఞము నచ్చటి దివ్యము అమోఘము నగుశ్రేష్ఠమైనచాపమును గీర్తికరముగఁ జూడఁదగుదువు రమ్ము, పోదము.

చం॥ ప్రథితచరిత్రుఁ డొక్క క్రతు♦రాజము శస్తవిధిఁ ఘటించి ము
న్నిథిలవిభుండు వేల్పులకు ♦ మేలొనఁ జేసి నితాంతతృప్తి ని

ర్మ్థితవిరోధి తత్పలము, మాఱుగఁ గోరె సునాభముఁ మనో
రథముగ దివ్యచాపము సు♦రప్రకరంబులఁ, దచ్ఛరాసమున్. ౭౨౯

వింటివృత్తాంతము విశ్వామిత్రుఁడు చెప్పుచున్నాఁడు - ప్రథితచరిత్రుఁడు = కీర్తికెక్కిన నడవడిగలవాఁడు- క్రతురాజము = శ్రేష్ఠమైనయజ్ఞము - శస్తవిధిఁ = శ్లాఘ్యమైనవిధముగా - మేకొనఁజేసి = కలిగించి - నిర్మ్థితవిరోధి = శత్రువులను మథించినవాఁడు - మనోరథముగఁ = కోరికఁగా - మిథిలవిభుండు = ఇది సిద్ధసమాసముకాదు - సాధ్యసమాసము. ఇందురెండుపదంబులు తత్పమంబులే. రాకసుధాంశుమండలమనుచో - రాకఁ + సుధాంశుమండల మని శ్రీనాథుఁడు వ్యస్తముగాఁ బ్రయోగించియుండ నది సిద్ధసామాసమని భ్రమించి కొందఱు రాకసుధాంశుమండల ఇత్యాదు లనాకరంబు లని వ్రాయుచున్నారు. ఇందట్టిభ్రాంతి నిరాకరము.

తా త్ప ర్య ము.

కీర్తనీయచరిత్రుఁడైన యామిథిలాధిపతియొక్క గొప్పయజ్ఞమును శాస్త్ర ప్రకారము నిర్వర్తించి దానిచే దేవతలఁ దృప్తులఁజేసి దానికిఁ బ్రతిఫలముగ సునాభ మను దివ్యచాపమును నిం డని దేవతలఁ గోరెను.

ఉ॥ వార లొనంగి యేఁగి, రది ♦ వర్తిలు నప్పటినుండి తన్నృపా
గారమునందుఁ, బ్రత్యహము ♦ గంధమునఁ సుమధూపదీపసం
భారములఁ శుభాకృతల ♦ మండితమై కడుఁబూజ లొందు, నం
చాఋషివర్య లాడఁ దన♦యంచున రాముఁడు లక్ష్మణుండు రాఁ. ౭౩౦

నృపాగారమునందు=రాజునింటియందు - ప్రత్యహము=ప్రతిదినము - మండితమై =అలంకరింపఁబడినదై-ఇచ్చట దేవత లని సమూహవాచకము చెప్పినను నందు ముఖ్యదేవత శివుఁ డనియే గ్రహింపవలయును.

శ్లో॥ ప్రేతశ్చ భగవా నీశ, స్త్రిశూలీ నీలలోహితః। ప్రదదా శత్రునాశార్థం, జనకా యాద్భుతం ధనుః॥ అని కూర్మపురాణమునఁ గలదు. ౧౨౦౪ వ పద్యమును జూచునది. దీనివలన శివసహితులైన దేవత లిచ్చి రని గ్రహింప వలయును.

తా త్ప ర్య ము.

ఆయన కోరినట్లు వా రిచ్చిపోయిరి. అదిమొద లాచాప మీరాజగృహమందే యున్నది. ప్రతిదినము గంధముచేతను, పూలు, ధూపము, దీపము, మొదలైన సామగ్రులచేతను మిక్కిలిపూజింపఁబడుచున్నది. అనియాఋషులు చెప్పఁగా విశ్వామిత్రుఁడు తన వెనుక శ్రీరామలక్ష్మణులు వచ్చుచుండఁగా.

కం॥ చనఁదొడఁగి గాధితనయుఁడు, వనదేవతలార మీకు ♦ వర్తిలు శుభముల్
చనియెద మీసిద్ధాశ్రమ,మును వీడి హిమాచలంబు♦ పొంతకు ననుచున్. ౭౩౧

చనక = పోవుటకు, తొడఁగి = ప్రారంభించి;

తా త్ప ర్య ము.

పోవుటకుఁ బ్రారంభించి విశ్వామిత్రుఁడు,వనదేవతలారా! మీకుశుభము కలు గునుగాక. మీసిద్ధాశ్రమమును వదలి హిమవత్పర్వతమునొద్దకుఁ బోయెదను. (దీనివలనఁ బ్రయాణమైపోవునపుడు పరిచితులతోఁ జెప్పి పోవలయు నని తెలియ వచ్చెడిని)

తే॥ ఆశ్రమమునకు వలగొని♦యరుగఁబూనె, ను త్తరపుదిక్కునకు నంత♦నొయ్యమూని
వరుని వెంటను జనుముని♦వరులనేక, శకటముల నగ్నులను గొని♦ చనిరి వేడ్క. ౭౩౨

వలగొని = ప్రదక్షిణించి.

తా త్ప ర్య ము.

అనిచెప్పి యాశ్రమమునకుఁ బ్రదక్షిణముచేసి యుత్తరపుదిక్కునకుఁ బోవఁబూనెను. అంత నాయనతోడిమునీంద్రులును బండ్లపై నగ్నులకుంపటులను గొనిపోయిరి. [దీనివలనఁ బ్రయాణమైపోవువారు దేవాలయములకు నాశ్రమములకుఁ బ్రదక్షిణముగాఁ బోవలయు నని తెలియుచున్నది.]

కం॥ చనియెను ముని వెంటను ఁ,ద్వనమందలిమృగశకుంత♦తతులుఁ వానిఁ
జనుఁడీ మీ నెలవుల కని, చనవున మరలించి కుశిక ♦ సంభవుఁ డరిగెన్. ౭౩౩

మృగశకుంతతతులు = జింకలుమొదలగుమృగములు - పక్షులు - వీనిసమూహములు.

తా త్ప ర్య ము.

ఆవనమందలి జింకలు మొదలగు మృగములు, చిలుకలు లోనగు పక్షులు విశ్వామిత్రునివెంటఁ బోఁగా వానినిఁజూచి నాతోడ నెంతదూర మని వచ్చెదరు, మీ మీ స్థానములకుఁ బొండని మచ్చిక మంచిమాటలచే వానిని మరలి పోవునట్లుచేసి విశ్వామిత్రుఁడు పోయెను.

[దీనివలనఁ బ్రయాణమై పోవువారివెంట వారియందుఁ బ్రీతిగలవారు కొంత దూరముపోయి వారిచే వీడుకోలువడసి రావలయు నని యేర్పడుచున్నది. నీ రడ్డమువచ్చినఁ బోరాదు. చాలదూరము పోరాదు.]

ఉ॥ దూరము పోయి పోయి యటఁ ♦ దోయజబాంధవుఁ డస్తశైలశృం
గోరుతటంబున న్నిలువ ♦ నొయ్యన మానులు శోణనిమ్నగా

తీరమునందు నిల్చి నద♦తీర్థములం దొగిఁ దాన మాడి పం
కేరుహబాంధవుండు సనఁ ♦ గృత్యము లన్నియుఁ దీర్చి యొలి మై. ౩౪

తోయజబాంధవుండు = సూర్యుఁడు. అస్తశైల = సూర్యుఁడస్తమించు పర్వతముయొక్క. శృంగోరుతటంబున్ = శిఖరముయొక్క గొప్ప ప్రదేశమందు. శోణనిమ్నగా=శోణనదము. 'శోణో హిరణ్యవాహ స్సాత్' అని యమరుఁడు. ఇది పురుషనది కావున నదము. ఇది (బండల్‌ఖండ్) గాండ్వానా (ఖాండవ వనము)నఁ బుట్టి పాటలీపుత్రము (పాట్నా)యొద్ద గంగలోఁ గలియుచున్నది ఇప్పుడు దీనిని సోన్ (Sone) అనుచున్నారు. పంకేరుహబాంధవుండు = సూర్యుఁడు, చన్ = అస్తమింపఁగా. కృత్యములు = సంధ్యాదికార్యములు. తానము = స్నానము శోణనదమునకు హిరణ్యబాహు వనియుఁ బేరు గలదు.

తాత్పర్యము.

దూరముగఁ బ్రయాణముచేసి సూర్యుఁడస్తాద్రి చేరఁగా మునీశ్వరులు శోణ నదమున స్నానముచేసి సంధ్యాదికార్యములు తీర్చుకొన్నవారై.

దీనివలన సూర్యునియర్ధాస్తమానసమయమున సాయంసంధ్య వార్వవలయు ననియు సూర్యుఁడుండఁగానే సాయంకాలస్నానముచేయవలయుననియు నేర్పఱుచున్నది.

క॥ ముందుగ నిడికొని గాధిజు, నందఱు విలసిల్ల నచట ♦ ననుజునితో నా
నందమున రామచంద్రుఁడు, నందన మొసరించి మౌని♦వరులకు భక్తిన్. ౩౫

తాత్పర్యము

ఇట్లు సాయంకృత్యములు దీర్చుకొని ముఁదలందఱు విశ్వామిత్రుని బెద్దగాఁ జేసి యాయనముం దుంచుకొని కూర్చుండఁగా రామచంద్రమూర్తి లక్ష్మణునితో వారికి భక్తితో నమస్కరించి యిట్లని ప్రశ్నించెను.

ఉ॥ ఎవ్వనిదేశ మియ్యది స♦మృద్ధలతాతరుషండమండితం
బివ్విధ మాలకింపఁగ మ♦హిష్ఠకుతూహల మయ్యె నంచు వా
క్రువ్వఁగ రామచంద్ర రఘు♦కుంజరుఁ గాంచి తపోధనుండు దా
నివ్విధిఁ జెప్పఁగాఁ దొడఁగె ♦ నెల్లముఁల్ విన నున్నదున్నటుల్. ౩౬

సమృద్ధ = మిక్కిలివృద్ధిపొందిన; లతాతరుషండ = తీఁగలయొక్కయు, చెట్లయొక్కయు గుంపుచే; మండితము=అలంకరింపఁబడినది; మహిష్ఠకుతూహలము= మిక్కిలికోరిక; వాక్రువ్వఁగన్ = పలుకఁగా.

తాత్పర్యము.

మిక్కిలివృద్ధిపొందినతీఁగలచేతను చెట్లచేతను నలంకరింపఁబడిన యీదేశమెవ్వనిది? వినుటకు మిక్కిలియుత్సాహము కలుగుచున్నది. అని రామచంద్రమూర్తి పలుకఁగా విశ్వామిత్రుఁడందఱు వినుచుండ నాదేశముకథ యథార్థముగాఁ జెప్పఁ దొడఁగెను.

* 32 సర్గము. విశ్వామిత్రుఁడు తనవంశకథ శ్రీరామునకుఁ జెప్పుట *

కం॥ కుశుఁడు తపోనిష్ఠ నిరం,కుశుఁడు పితామహునిసుతుఁడు ♦ కుటిలజనాళీ
కశుఁడు హితవిదుఁడు సజ్జన,వశుఁడు మహామహుఁడుమున్ను♦వర్తిలె వత్సా! 232

శిష్యుఁడు గురువంశపరంపరయు గురువుమాహాత్మ్యము తెలిసికొనుట యావశ్యకము కావున విశ్వామిత్రుఁడు తనవంశమును దానే తెలుపుచున్నాఁడు. గురువు తనమాహాత్మ్యము తాను జెప్పుకో రాదు ఆయనవిషయము తెలిసినయితరుల వలన వినవలయును. కావున నది శతానందుఁడు చెప్పఁగా శ్రీరామలక్ష్మణులు తెలిసికొనిరి. (చూ - పద్యము బాల. ౧౦౧౪).

నిరంకుశుఁడు = అడ్డములేనివాఁడు - కుటిల = కుచ్చితులైన, జనాళీ = జనసమూహమునకు, కశుఁడు = కొఱడా (చబుకు) వంటివాఁడు, కుశుఁడు = కా = భూమా, శేత ఇతి కుశః = భూమికివచ్చినవాఁడు, నారదాదులవలె బ్రహ్మలోకమందుండియు భూప్రజారక్షణార్థము రాజవంశమునిలుప భూలోకమునకు బ్రహ్మచేఁ బంపఁబడెను. ఈయన స్వయముగఁబట్టాభిషిక్తుఁడై రాజ్యమేలె ననుట కాధారము లేదు. కావున క్షత్రియసుతులఁ గాంచి వారిచేఁ బ్రజాపాలనకార్యము జరిపించుటకై క్షత్రియస్త్రీని వివాహమాడెను.

తాత్పర్యము.

నాయనా! పూర్వకాలమందు విష్ణుములేక తపస్సుచేసినవాఁడును, బ్రహ్మపుత్రుఁడును, కుచ్చితపుజనుల దండించువాఁడును లోకులకు దనకు మేలిచ్చుదానిని దెలిసినవాఁడును సాధువశుఁడును గొప్పమహిమగలవాఁడును నై కుశుఁడను నతఁడుండెను.

కం॥ నిర్భరసద్గుణమణి వై,దర్భి మహావంశ తనకుఁ ♦ దగునాలుగఁ ద
ద్గర్భమున నాత్మతుల్యుల, నర్భకులం బడసె సుతుల ♦ నమలినగుణులన్. 233

నిర్భరసద్గుణమణి = అతిశయమయిన మంచిగుణములుగలరత్నమువంటిది, వైదర్భి = విదర్భరాజుకూఁతురు, మహావంశ = గొప్పవంశమునఁబుట్టినది, ఆత్మతుల్యులన్ = తనతోసమానులను, అర్భకులను = కొడుకులను, అమలినగుణులన్ = నిర్మలగుణములుగలవారిని, పడసెన్ = కలవాఁడయ్యెను.

తా త్ప ర్య ము.

మిక్కిలిసద్గుణములుగలరత్నము ఎఱుగదయుగొప్పవంశమునఁబుట్టినదియు నగు విదర్భరాజుకూతురు తనకు భార్యగాఁ గొని తనతోసమానులయిన నలువురు కుమారులను నిర్మలగుణములుగలవారిని నామెగర్భమునఁ గన్న వాఁడాయెను.

దీనివలనఁ దనకులమున గొప్పవంశమునఁ బుట్టి మంచిగుణములుగలదానిని భార్యగా గ్రహింపవలయు నని యేర్పఱచుచున్నది. కుశుఁడు బ్రహ్మపుత్రుఁడైనను నీయనకుమారులు క్షత్రియస్త్రీకి జనించి క్షత్రియవృత్తి జరించినవారు కావున క్షత్రియులైరి. రావణాసురుఁ డిట్టివాఁడే కదా.

తే॥ నలువురఁ గుశాంబుఁ డనఁ గుశనాభుఁ డనఁగఁ,
బరఁగ నాధూ ర్తరజసుఁడు, వసువు నాఁగ
దీ ప్తిమంతులు సుత్సాహ, ధీరతాది
సుగుణలసితులు వా రతి, శూరు లగుచు. 23

ఆ నలువురు కుమారులపెట్లు చెప్పుచున్నాఁడు.

తా త్ప ర్య ము.

కుశాంబుఁడు - కుశనాభుఁడుఁ - ఆధూర్తరజసుఁడు - వసువు - అను నలువురు తేజోవంతులు, ఉత్సాహము, ధైర్యము లోనగు గుణములు గలవారు, అతిశూరులు. ఆధూర్తరజసునకు ఆధూర్తరజసుఁ డనియుఁ బేరు గలదు. నీలక వ్యాఖ్యయం దీరూపము గ్రహింపఁబడినది.

కం॥ క్షత్రియధర్మచికీర్షను, బుత్రులతో ననియెఁ గుశుఁడు, పుణ్యము పెసగున్
ధాత్రిని బరిపాలించిన, మాత్రన యటు సేయుఁడీ కుమారకులారా! 27

క్షత్రియధర్మచికీర్ష = క్షత్రియధర్మము నడుపవలయు ననుకోరిక.

తా త్ప ర్య ము.

కుశుఁడు బ్రహ్మపుత్రుఁడైనను క్షత్రియస్త్రీని వివాహమాడి యామెయందుఁ గుమారులఁ గన్నవాఁడగుటచే నా ధర్మమునే కాపాడు కోరికగలవాఁడై కొడుకులను జూచి నాయనలారా! భూమి పరిపాలనముచేయుటచేతనే పుణ్యమతిశయించును గావున మీరట్లు చేయుఁడని నియమించెను.

ఉ॥ ఆకుశనందనుల్ నలువు, రాబుధిపల్కుల నాలకించి సు
శ్లోకులు యోగ్యదేశములఁ, జొప్పలు గన్గొని యందు నిల్చి న్యా
యైకవిశుద్ధు లై జనము, లాఱడి పోవక యుండ నాదట
న్వీకున వేలు చుండి రవ, నీథవు లై జనలోకపూజ్యులై. 28

సుశ్లోకులు = మంచికీర్తిగలవారు. వీకునఁ = పరాక్రమముచే. అవనీధవులు = రాజులు. బ్రాహ్మణునివలన క్షత్రియస్త్రీయందు బుట్టినవాఁడు జాతిచే క్షత్రియుఁడే యని శంఖస్మృతి. వీఁడు జాతిచే క్షత్రియుఁడైనను బ్రాహ్మణసవర్ణుఁడగును. అని మనుస్మృతి. కావున వీనికి దండాజినోపవీతాదులు గల వని విజ్ఞానేశ్వరుఁడు. దీనిచే రావణుఁడు జాతిచే క్షత్రియుఁ డని యెఱుఁగవలయును. ఇది సుందరకాండమందు ౧౧౦౮ వ పద్యవ్యాఖ్యానమందుఁ జర్చింపఁబడును.

తాత్పర్యము.

ఆకీర్తిమంతులైన కుశునికుమారులు సలువురు నాబుద్ధిపలికినపలుకులు విని తమకు యోగ్యములైనప్రదేశముల నేర్పఱుచుకొని న్యాయ్యముచేతనే పరిశుద్ధులై జనములు చెడిపోవకయుండునట్లు ప్రీతితోను బరాక్రమముతోను జనులు తమ్ము గౌరవించుచుండ రాజులై రాజ్యమేలిరి.

సీ॥ కడిమిఁగుశాంబుండు♦కౌశాంబినగరంబు,నతనితమ్ముఁడుమహో♦దయముమఱియు
నాధూర్తరజసుండు♦నతులధర్మారణ్య, మనుపత్నవరింబు ♦ననఘ వసువు
ఘనగిరివ్రజమును♦గావించుకొని రయ్య, తమకు యోగ్యంబు లౌ♦స్థానములుగ
వారిలో వసుధరా♦వల్లభుఁడియ్యెడఁ, బ్రజలఁ బాలించెను♦ బ్రధితరీతి

తే॥ సీమహాధారిణీధ్రంబు ♦ లేసు దీనిఁ, జుట్టుకొని తేజరిల్లు ని♦చ్చోటఁ బాఱు
మంజుతరశోణనద మది♦మగధఁబుట్ట,హార్యరుచిఁ దాల్చు నీయహా♦ర్యములనడుమ. ౭౪_౭

వీరు పరిపాలించినదేశములు చెప్పఁబడుచున్నవి కడిమిఁ=పరాక్రమముచే, ధారిణీధ్రము=పర్వతము, అహార్యముల = పర్వతములయొక్క.

తాత్పర్యము.

కుశాంబుఁ డనువాఁడు తనపేరఁ గౌశాంబి యను నగరమును గట్టించి దానినిబరిపాలించెను. అతనితమ్ముఁడు కుశనాభుఁడు మహోదయ మను పట్టన మేలెను. ఆధూర్తరజసుఁడు ధర్మారణ్యనగరమునకు రా జయ్యెను. వసువు గిరివ్రజమను పురము రాజధానిగఁ జేసికొనెను. అనలువురిలో వసురా జీప్రదేశమందుఁ బ్రజలఁ బరిపాలించెను. ఈయైదుమహాపర్వతములు దీనిని జుట్టుకోటగోడలవలె దీనిని రక్షించును. మగధదేశమందుఁ బుట్టినశోణనద మీపర్వతములనడుమ రాజ్యలక్ష్మిధరించిన ముత్యాలసరమువలెఁ బ్రవహించుచుండును.

కం॥ పాఱును బడమటిమొగ మీ, యే డాపెన్నిటఁ బండు ♦ నెపు డారబముల్
కాఱుకొని కారుకారున,మీఱెను వసుకృతుని నిది స♦మృద్ధిని వృద్ధిన్. ౭౪౩

ఆరబములు = పైరులు.

తాత్పర్యము.

ఈశోణనది పడమటిముఖమై పాఱును. ఈనీట కారుకారునందుఁ జైరులు చక్కఁగా ఫలించును. ఇది వసువుచేసినప్రయత్నమువలన మిగుల వృద్ధిని జెందెను.

ఉ॥ రూపసి మందహాసశశిరోచి ఘృతాచిని బెండ్లియాడి యిం
ద్రోపమవైభవుండు సృకులోఁ గుశనాభుఁ డంతట
స్రూపవిలాసధన్యలను, నూర్వరఁ గన్యల లోకమాన్యల
స్థాపితకాంతియుక్తల నఁనిందితరక్తలఁ గాంచె, వారలున్. ౭౪౪

రూపసి = అందకత్తె - మందహాసశశిరోచి = చిఱున వ్వనెడి చంద్రకాంతి కలది, ఘృతాచి = ఈపేరుగలయప్సరస. ఘృతేన తుష్టురుషం దృష్ట్వా ద్రవతీ సతీ అంచతీతి ఘృతాచీ. ఘృతవత్పురుషం కృత్వా ద్రవతీ సతీ అంచతీతి ఘృతాచీ. అనఁగాఁ బురుషునిఁ జూచి నేతివలెఁ గఱఁగునది - లేకపురుషుని నేతివలెఁ గఱఁగించునది యనియర్థము. దేవతాస్త్రీలయందు జాతినియమములేదు కావున వారియందుఁ బుట్టు బిడ్డలు తండ్రిజాతివారే యగుదురు. శకుంతలవలె. ఇట్టిసందర్భములయందు బీజము ప్రధానము గాని క్షేత్రము గాదు.

తాత్పర్యము.

సుందరియు వెన్నెలనంటి చిఱునవ్వుగలదియు నగు ఘృతాచిని బెండ్లియాడి యింద్రవైభవముతో సమానమైన వైభవముగల కుశనాభుఁడు రూపవిలాసాతిశయముగలిగి లోకముచే గౌరవింపఁబడు కన్యలను మంచితేజస్సు, నిర్మలప్రతి, గలవారిని నూర్వరను గాంచెను.

* కుశనాభపుత్రికల వృత్తాంతము *

సీ॥ "పూచినతంగేడుపొలుపున మేనులు, పసిమిఁ జూరింగుల పసల నీన
విరిసినమల్లెలవిధ మయి హృవ్వసఁ బోనుమువ్వలువలఁ గీవి దనర,
విచ్చునశోకంబుమచ్చున భూషల, కెంపులతళితళ లింపుగూర్చి
గాలికిఁ గంపించుకందర్పకేతనం, బనఁగఁ బయ్యెఁట లసియాడు చుండ

తే॥ నిండుఁబ్రాయంపుఁబగటున గండు మీఱి, దండు వెడలినమరుతేజికాండమునఁగ
దండియొయ్యారములను వేతండయాన, లొండు దినమున నుద్యానమండలమున. ౭౪౫

విచ్చు = వికసించిన, అసియాడు = చలించు, పగటు = ప్రకాశము-లావణ్యము, మరుతేజికాండము = చిలుకలగుంపు, వేతండయానలు = ఏనుఁ

గునడకవంటి నడకగలవారు. వేదండమనియు నేనఁగునకుఁ బేరు గలదు. సామవేదమునలనఁ బుట్టినది. "సూర్యస్యాండ కపాలే ద్వే,సమానీయ ప్రజాపతిఃి, పరిగృహ్య స్వహస్తాభ్యాం సప్తసామా న్యగాయత॥ గాయతో బ్రహ్మణస్తస్మా త్సమా పేతు ర్గతంగజ ॥ గజశాబ్దము." ఈకారణముచే వీనికి వేదండములని సామజములని పేరు.

తా త్ప ర్య ము.

పూచినతంగేడుచెట్లవలె దేహములు బంగారుకాంతుల వ్యాపింపఁజేయుచుండ, వికసించిన మల్లెలవంటివై హుప్పని యూఁదిన నెగిరిపోవు సన్ననిదువ్వలువల సొగసొప్పచుండ విచ్చిన యశోకమువలె సొమ్ములందలి రంపుల తళతళ మను కాంతులు మనోహరముకాఁగా గాలికి వడఁకు మస్తధ్వజములో యన్నట్లు జాఱుపైటలు కదలుచుండఁగా నిండునయసువికాసముచే నతిశయించి చిలుకలదండు వెడలెనా యన్నట్లు లొయ్యారముగ నా గజగమన లొకానొకదినంబున నుద్యానవనప్రదేశమందు.

ఉ॥ చేతుల వీణె లూని తమిఁ,చేతలఁ జేతఱి లుల్లసిల్ల వ
ర్షాతటిదుత్కరంబు లనఁ ♦ జారుశరీరము లొప్పఁ జూపఁ గే
లీతదధీనచిత్తలయి ♦ లీలల బాళిని బాడుచు స్వనీ
జ్యాతల మందు వెల్గిరి ఘు♦నాంతరతారలచంద మొందఁగన్. ౨౪౬

తమిచేఁతలు=విలాసచేష్టలు - చేతములు = మనస్సులు. చేతశ్శబ్దమునకు దత్సమంబునఁ జేతమనియుఁ జేత స్సనియు రెండురూపములు గలవు. "చేతము చల్లఁజేయవలె" నని యల్లసానిపెద్దనప్రయోగము. వర్షాతటిత్ ఉత్కరంబులు= వానకాలమందలి మెఱుఁగులసమూహములు - కేలీతదధీనచిత్తలు = ఆటల కధీనమైనమనస్సులుగలవారు. వనీజ్యాతలము = వసభూమిప్రదేశము - జ్యా = భూమి - ఘునాంతరతారలచందము = మబ్బునకునడుమనుండు నక్షత్రములవలె - చెట్లనడుమవారు తిరుగునపుడు మబ్బులనడిమిచుక్కలవలె నుండిరని భావము. మబ్బులనడిమిచుక్కలకుఁ గాంతియెక్కువ.

తా త్ప ర్య ము.

చేతులందు వీణెను ధరించి విలాసచేష్టలచే మనస్సులు సంతోషించుచుండ వానకాలమందలి మెఱుపులనలె మనోహరములైన శరీరము లందగింపఁగా నాటల మరగి విలాసముగాఁ బాడుచు నల్లనిమబ్బులనడిమి చుక్కలవలె వారు ద్యానమందుఁ బ్రకాశించిరి.

క౦॥ అసమానరూపయౌవన,లసమానలఁ గలితమణికి♦లాపలఁ గని పె
న్నిసుమానమ్ముగ మదనవి,కసమానస్వాంతుఁ డయి జ♦గత్ప్రాణుఁ డనన్. ౨౪౭

అసమాన = సాటిలేని, రూపయౌవనలసమానల్ = సౌందర్యముచేతను ప్రాయముచేతను ప్రకాశించుచున్నవారిని. ఉసమానశబ్దమున రామరాజభూషణాదిపూర్వకవిప్రయోగములు గలవు. కలిత = ధరించిన, మణికలాపల్ = రత్నములుచెక్కినయొడ్డాణములుగలవారిని - విసుమానము = ఆశ్చర్యముగ. విస్మయశబ్దభవము విసుమానము. వికసమాన = వికాసించు, స్వాంతుడు = మనస్సుకలవాడు - జగత్ప్రాణుడు = వాయుదేవుడు. జగత్ప్రాణస్సమీరణః అని యమరుడు.

తాత్పర్యము.

సమానములేని యందము ప్రాయముచే ప్రకాశించువారును, రత్నములు చెక్కినయొడ్డాణములధరించినవారును నగు వారినిఁ జూచి యాశ్చర్యపడి మన్మథునిచే వికసింపఁజేయఁబడిన మనస్సుగలవాఁడై వాయుదేవుఁడు వారితో నిట్లనియె.

క॥ నీరేద మి మ్మెల్లరి నా, దారలుగా నట్లు లైసఁ ♦ దడయక నరతా
దూరతఁ గని దీర్ఘాయు, శ్శ్రీ రహిఁ మీఁతెవరు సుండు ♦ చేడియలారా! 282

దారలు = భార్యలు. నరతా + దూరత = మనుష్యత్వమునకు దూరత్వము. అనఁగా మనుష్యత్వము వదలి దేవతాస్త్రీలై. దీర్ఘాయుశ్శ్రీ = దీర్ఘమైనయాయుస్సుసంపద, రహిన్ = ఆనందముచే, మీఁతెవరు = అతిశయించెదరు.

తాత్పర్యము.

కన్యకలారా! మీరందఱు నాకు భార్యలు గండని మిమ్ముఁ గోరుచున్నాను. దానికి మీరు సమ్మతించితిరేని మీరు మనుష్యత్వమును వదలి దీర్ఘాయువు సంపద గలిగి యానందముచే నందఱ నతిశయించెదరు.

ఉ॥ అంగనలార! మిమ్ముఁ గని♦నంతటినుండి యనంగవేదన్
భంగము నొందఁ జొచ్చితి న♦భంగురమోహమున, స్వభవత్పరి
ష్వంగసుఖం బొసంగరె ర♦సంబున, మీకు సురత్వ మబ్బు మ
ర్త్యాంగనలందుఁ జంచలము ♦ యీవన మాటను మీ రెఱుంగరే? 283

అనంగవేదన్ = మదనతాపముచే, అభంగుర = చక్కని, భవత్పరిష్వంగసుఖంబు = మిమ్ముఁ గౌఁగిలించుకొనుటచేఁ గలుగు సుఖము, రసంబున = ప్రేమతో, సురత్వము = దేవత్వము, మర్త్యాంగనలందున్ = మనుష్యస్త్రీలయందు, చంచలము = స్థిరముకానిది.

తాత్పర్యము.

చక్కని యవయవములుగల వనితలారా! మిమ్ము జూచినప్పటినుండియు మదనతాపముచే విస్తారమోహముచే బాధపడుచున్నాను. కావున మిమ్ము గౌగిలించుకొనుటవలనఁ గలుగు సుఖంబు నా కనుగ్రహింపుఁడు. మీకు దేవత్వము కలిగించెదను. దానివలన మీరు దీర్ఘకాలము యౌవనముగలవారై సుఖింపఁగలరు. మనుష్యులందు యౌవనము శాశ్వతము కాదని మీకుఁ దెలియదా?

కం॥అంగుగ నాసంగతిని నె,సంగ నమర్త్యత్వ మబ్బుఁ ♦ జయ్యన ననఁ జ
క్రాంగగమన లని రాసా,రంగతురంగునకు సాప♦హాసవచనముల్. ౭౫౦

అంగుగ = అండముగ, అమర్త్యత్వము = చావులేనిదానితనము - దేవత్వము - చక్రాంగగమనలు = హంసయానలు, సారంగతురంగునకు = జింకవాహనముగాఁగల వాయుదేవునకు; సాపహాసవచనముల్ = హేలనముతోడి మాటలు.

తాత్పర్యము.

మీరు నాభార్యలై నాతో సాంగత్యముచేసితిరేని మీకు మరణములేని దేవత్వము లభించును - అనిన నాహంసయానలు నవ్వుచుఁ బరిహాసపుమాటల నిట్లనిరి.

ఉ॥ రాణను భూతరక్షణప♦రాయణతన్ సడిసన్న నిన్ జగ
త్ప్రాణ! యెఱుంగ కుందుమె, చ♦రాచరకోటులయంతరాత్మవై
పోణిమి నందు, విట్టి నిను♦ గోటులకుం బరిపాటి దప్పి భీ
తైణవిలోచనామణుల ♦ నవ్వలమాన పెట్టఁగన్? ౭౫౧

రాణను = ప్రీతిచే, భూత - రక్షణ - పరాయణతన్ = జీవులరక్షించుటయందు మిగుల నాసక్తిచే, సడిసన్న = కీర్తినహించిన, నినుబోటులకున్ = నీవంటివారికి, పరిపాటి = క్రమము, భీతైణవిలోచనామణులన్ = బెదరినజింకకన్నులవంటికన్నులుగలస్త్రీరత్నములన్.

తాత్పర్యము.

జగత్ప్రాణా! ప్రీతిచే సమస్తభూతకోటులను రక్షించువాఁడవని కీర్తిగన్న నిన్నుఁ దెలియకుందుమా! చరాచరముల కన్నిటికి నంతరాత్మవై యుండు నీవంటిమహాత్ములకు న్యాయమార్గము దప్పించి మగవారిని జూచినంతమాత్రమునచే దిగ్భ్రమఁ గొని చూచు నాఁడుపిల్లలను నిట్లవమానపుమాట లాడఁ

దగునా! నీ వింత గొప్పవాఁడవయ్యుఁ గులకన్యకాధర్మ మెఱుఁగక వారస్త్రీల తోఁ గులటలతో మాట్లాడినట్లు మాట్లాడెదవే. ఇది నీకు నీతిగాదు.

ఉ॥ ఓపవమాన! నిన్నిచట ♦ నుండఁగనీక తొలంగఁ జేయఁగా
నోపుదు, మైన నిస్సడప ♦ నొల్లము వమ్ముగ మాతపమ్ము పో
నోపము గాన, నీ వెఱుఁగ♦వో యెపు డీకుశనాభుకూఁతులం
బాపము! నీ కెఱుంగఁ దర♦మా మరుఁ డట్టుల దుమ్ము గొట్టఁగన్, ౭౩

పవమాన = వాయుదేవా! పవిత్రులఁజేయువాఁ డని వ్యుత్పత్త్యర్థము, కడపఁ = చంపఁగా, వమ్ముగఁ = వ్యర్థముగ.

తాత్పర్యము.

ఓయి వాయుదేవా! నీవు పరులను పవిత్రులఁ జేయువాఁడవు గనుకఁ బవనుఁ డని పవమానుఁ డని కీర్తిచెందితివి. ఇట్టి యధర్మకార్యములకు నీవు పూనితివేని నీ వపవిత్రుఁడవై యితరుల నెట్లు పవిత్రులఁజేయఁగలవు? అప్పుడు పవమానుఁడను పేరు నీకు నేతిబీరకాయవంటి దగునుగదా! నీ వింతకు సాహసించితివి కావున నిన్ను నిప్పుడే మాతపోబలముచే శపించి వధింపఁగలముకాని కోపించుటచే మాతపములు వ్యర్థము లగు నని యూరకుండవలసివచ్చెను. ఈకుశనాభునిపుత్రికల నీ వెప్పు డెఱుఁగవుకాఁబోలు! కనకనే జారిణులతో మాట్లాడినట్లు మాట్లాడుచున్నావు. అయ్యో! పాపము మన్మథుఁడు నీవు రేచుదుమ్ము నీకన్నులందే కొట్టుచుండఁగా మే మెవరైనది యెఱుఁగ నీకు శక్యమా?

(ఆహారనియమము - అప్రతిగ్రహము - కామజయము - యోగాభ్యాసము గలవారు నిగ్రహానుగ్రహసమర్థు లగుదురు. పూర్వపుస్త్రీలయం దిట్టినియమములు గలవు. కావున వారి కట్టశక్తి యుండెను. ఇప్పు డివి లేవుగావున బ్రాహ్మణులును శాపానుగ్రహసమర్థులు కాక యున్నారు)

శ్లో॥ముఖం దగ్ధం పరాన్నేన హస్తౌ దగ్ధౌ ప్రతిగ్రహాత్,
మనోదగ్ధం పరస్త్రీభిః, బ్రహ్మశాపః కుతః కలౌ॥

పరాన్నభుక్తిచే ముఖము దగ్ధము. దానము పట్టుటచే హస్తము దగ్ధము. ఇతరస్త్రీలయందలికాంక్షచే మనస్సు దగ్ధము. ఇఁకఁ గలియుగమందున బ్రాహ్మణునకు శాపశక్తి యెక్కడిది? అని యర్థము.

అని పూర్వులు చెప్పిరిగదా!

ఉ॥ దుష్టవిచార! నిన్నిపుడ ♦ త్రుంపకయుండెఁడిఁగాక తండ్రి, యా
శిష్టునిఁ జుల్ల! జూడకుము, ♦ చెప్పెద మాతఁడ జేఁడు వేల్పు, దా
నిష్టము పూని యేఘనున ♦ కిచ్చునో యాతఁడె మాకు శ్రీలక్
కష్టపువాక్యముల్ పలుకఁ♦గా గన కూరక పోవఁ♦ చెప్పిరి వగచేన్. ౭౪

దుష్టవిచార = దురాలోచనగలవాఁడా! చుల్లక = లాఘవముగా - తేలికఁగా.

తా త్ప ర్య ము.

ఓరి దురాలోచనగలవాఁడా! యీవార్త మాతండ్రికిఁ దెలిసెనా నిన్నుఁ జంపకమానఁడు. కావున నాయనచెవిని బడకముందే తొలఁగిపొమ్ము. ఆయన నలక్ష్యదృష్టిఁ జూడకుము ఆయనకుఁ గన్యాదానఫలము రాకుండఁ జేయకుము. రాచకన్నియల మగుటచేతను వయస్సువచ్చినవారి మగుటచేతను స్వయంవరాధికారము మా కున్నను మే మాయనకుఁ గన్యాదానఫలము లేకుండఁ జేయుకార్యము మే మంగీకరింపము. మామాట వినుము. మాకుఁ దండ్రియే దైవము - రాజు. ఆయన సమ్మతించి యెవని కిచ్చునో వాఁడే మాకు భర్త. కావున నిటువంటి నీచపుమాటలు పలుకక పొమ్ము.

దీనివలన గాంధర్వవివాహములకు, స్వయంవరములకు నధికారముగల కన్యకలు కూడఁ దామై వరుల వరింపక తండ్రి యెవనికి చ్చునో వాఁడే పతి యని యుండుట యుత్తమమార్గ మని యేర్పడుచున్నది.

కం॥ కంజాయతాక్షు లీగతిఁ, గొంజక భాషింప మిగులఁగోపంబున నా
కుంజరయానలమేనులు, భంజంచెను లోనఁ జొచ్చి పవనుఁ డదయుఁడై. ౨౫౫

తా త్ప ర్య ము.

అకమలనేత్ర లిట్లు జంకులేక పలుకఁగా వాయువు కోపించి వారిల దేహము లలోఁ జొచ్చి దయలేనివాఁడై యవయవములు వంకరటంకరపోవునట్లు చేసెను.

దీనివలన వయస్సుపడుచు లొంటరిగా స్వతంత్రించి తిరుగఁ బోవరాదని యేర్పడుచున్నది. 'ఆఁడువారిఁగన్న నర్థంబుఁ గన్నను బొమ్మకైన బుట్టఁ రిమ్మ తెగులు' అని కలదు కదా!

కం॥ కఱకుటొడల్ వంకఁడల్, గుఱుచతొడల్ గలిగి మిగుల గోడుం గొనుచున్
మఱుగుజ్జు లగుచుఁ గడువడిఁ, బఱ తెంచిరి తెఱువ లాత్మభవనంబులకున్. ౨౫౬

కఱకు + ఒడల్ = కఠినమైనదేహము; వంకరనడల్ = వంకరనడకలు, కుఱుచతొడల్ = పొట్టితొడలు; గోడు = వికారము.

తా త్ప ర్య ము.

వంకరపాటిన దేహములు - వంకరనడకలు - పొట్టియైన తొడలు గలిగి వికారమైన దేహములతో మిగుల బొట్టివారై రాఁగూడినంత త్వరయిండ్లకు వచ్చిరి.

ఉ॥ ఇట్టుల యింటి కేగి, మది ♦ హెచ్చినసిబ్బిని సోలి వ్రాల, లే
బిట్టులఁ జూచి తండ్రి మదిఁ ♦ గ్రచ్చిన నిబ్బర మేది చింతలో
దొట్టఁగ సంభ్రమంబునను ♦ దోయజహాయత నేత్రలార! యే
కట్టడి మీకు నిట్టి యప♦కారి మొనర్చెను ధర్మదూరుఁడై? 29

సిబ్బితిఁ = సిగ్గుచే, లేఁబిట్టులఁ = చిన్న పిల్లలను - నిబ్బరమేది = నిబ్బరము లేక, కట్టడి = కట్టు + ఇడి = నియమహీనుఁడు, పాపి, ధర్మదూరుఁడు= అధర్మవర్తనుఁడు.

తాత్పర్యము.

ఈరీతిగా వారింటికిఁబోయి మిక్కిలి సిగ్గుపడి నేల సోలియున్న చిన్నబిడ్డలఁ జూచి తండ్రి నిబ్బరముచెడి మనస్సులో విచారముపుట్టఁగా ఎంత్రపాటున, నో తామరసాక్షులారా! యేపాపాత్ముఁడు నియమముచెడి ధర్మముదప్పి మీకిట్టియప కారి మొనర్చెను?

ఉ॥ కన్నుల నీరుగాఁ బ నెస♦కంబుగ దిగ్ధరిత్రి బొర్లు చా
పన్నదశావశాత్మ లయి ♦ పల్కఁకి యుండెద రేల? యెవ్వఁ డా
సన్నవినాశుఁ డాడుఁడు వ♦శాగమనామణులార! యంచుఁ ద
ప్తిన్నతకుం గతంబు వి♦ దివ్యమహామహిమంబు వేచినన్. 30

ఎసకంబుగఁ = మిక్కిలి, అతిశయముగ, దిగ్ధరిత్రిఁ = పట్టనేల. ఆపన్న దశావశాత్మలై = కీడుసంభవించే స్వాధీనముతప్పినమనస్సులుగలవారై, వశాగమనా మణులారా = ఆడుయేనుఁగులలఁబడకపోఁబడకగలనేర్పులో శ్రేష్ఠులారా, ఖిన్నతకుఁ = దుఃఖమునకు, కతంబు = కారణము, దివ్యమహామహిమంబు = దేవతలమహిమవంటిమహిమగలవాఁడు, వేచినఁ = కాచియుండఁగా.

తాత్పర్యము.

అతిశయముగఁ గన్నీరు కాలుచుండ దిగ్ధనేలఁబడి పొర్లుచుఁ గీడునకుఁబాలయి యేల పలుకక యేడ్చెదరు. ఎవనికిఁ జేసుకాలము సమీపించి గజగిలనలారా! మిమ్మిట్లు చేసెను. మీదుఃఖమున కేమికారణము? చెప్పుఁడని వారిప్రత్యుత్తరము విన నిరీక్షించుచుండెను.

33 సర్గము. కుశనాభసుతలు తమ్ముఁ బవమానుఁ డవమానించుటఁ దండ్రికిఁ దెల్పుట

కం॥ వారెల్ల వారిపూరిము, ధారాళిముగాఁగఁ గన్ను♦దమ్ముల రాలన్
సారసభవనిభుపదములఁ, జేరిచి మస్తకము లిట్లు♦ చెప్పిరి వగచేన్. 1

వారిపూరము = నీటిప్రవాహము, ధారాళముగా = అడ్డములేక, విస్తారముగా; మస్తకములు = తలలు.

తాత్పర్యము.

వారందఱు కన్నులనుండి నీరు ప్రవాహమువలెఁ గాఱుచుండఁ బ్రహ్మతోడ సమానుఁడగు తండ్రిపాదంబుల శిరస్సు లుంచి దుఃఖముచే నిట్లు చెప్పిరి.

శా॥ తండ్రీ! యే మని చెప్పువార మకటా ♦ దర్పించి మోహాంధుఁ డై
మండ్రాటం బొదవించె గా డ్పశుభ మా ♦ మార్గంబునం బొచ్చి, నన్
గొండ్రా వల్లభుగాఁగ నంచుఁ బలుకం ♦ గోరంగదే నీవు మా
తండ్రిం; దండ్రి యొసంగ నట్లగుత, స్వా♦తంత్ర్యంబు మా కున్నదే? ౨౫౯

దర్పించి = గర్వించి, మండ్రాటఁబు = సంతాపము, గాడ్పు = గాలి, అశుభమౌమార్గమునన్ = చీఁకటిదారి మార్గమున- మర్మాంగములోఁ దూఱి, బలాత్కారముగా నని గోవిందరాజవ్యాఖ్య - కొండ్రా = కొనుఁడా.

తాత్పర్యము.

తండ్రీ! మే మేమని చెప్పుదుము. అయ్యో! మోహాంధుఁడై గర్వించి హాయువు మాలోనికిఁ బోరానిమార్గంబునం బ్రవేశించి యిట్టిసంతాపము కలిగించెను. ఆయనకు మీరేమియపరాధము చేసితి రందువా మేమేమియుఁ జేయలేదు. మీరందఱు నన్న భర్తగాఁ గొనుఁడని యాయన యడిగెను. నీవు మాతండ్రిని గౌరవలసినది. తండ్రి మమ్ము నీ కిచ్చిన నట్లేయగును. భర్తలను గోరుటయందు మాకు స్వాతంత్ర్యమున్నదా?

కం॥ జనకుఁడు మాపరమార్థము, కనుఁగొనవా తండ్రిచాటు♦కన్నెలు గామా?
యనకు మధర్మపునుడి మముఁ, గనలింపకు నీకు శుభము♦గావుతమనుచున్. ౨౬౦

పరమార్థము = ఉత్తమవస్తువు - అధర్మపునుడి = అన్యాయపుమాట. కనలింపకు = కోపము వచ్చునట్లు చేయకుము.

తాత్పర్యము.

మాకు మా తండ్రిని మించినవస్తువు లేదు. అన్నిటికి నాయనమాటను బట్టపోవువారము. మాకు స్వాతంత్ర్య మెక్కడిది? ఇంతమాత్రము తెలియదా? ఆకుచాటు పిందెలవలెఁ దండ్రిచాటున నుండువారము గామా? కావున ధర్మముదప్పిన మాటలాడకుము. మేము కోపించిన నీకు మేలులేదు. కావున నీమేలు కోరినవాడవై మాకుఁ గోపమువచ్చునట్లు చేయకుము.

కం॥ అబ్జజనిభ యిటు పల్కిన, నబ్జాక్షుల మనక పాపి ♦ యవమానించెన్
గుబ్జలుగా నొనరిచి యను, నబ్జలుగా నున్నవారి ♦ నుత్తమసుతలన్. ౨౬౧

అబ్జజనిభ = బ్రహ్మతో సమానుఁడా; అబ్జాతులమనక = వీరు స్త్రీలుగదా యని యాలోచింపక, తబ్జలు = మఱుగుజ్జులు.

తాత్పర్యము.

పరమేష్ఠిసమానా! వీరాఁడుపిల్లలు - వీరితోనేమి యని తలఁపక - యా పాపాత్ముఁడు మిట్టలనమానకరమైన కుబ్జల యాకారములు గలవారిగాఁ జేసెను. అని చెప్పుచున్న యా మఱుగుజ్జులై యుత్తమగుణములుగల కన్యలను.

ఉ॥ నమితవిరోధి యైన కుశనాభుఁడు గన్నని బిడ్డలార! మీ
ఱమ స్తవనీయ మౌ, ఘనుల♦చందము నిట్టిద కాదె నాదువం
శమునకు యుక్తమైనకృతి ♦ సల్పితి రింపఱు నొక్కమాటగా,
ఱమయ కదా సుభూషణము ♦ కాంతలకే స్వగవారి కేనియున్. 28-1

నమితవిరోధి = అణఁపఁబడిన శత్రువులు గలవాఁడు. ఈవిశేషణమునలన వాయువునైనను దండింపఁగలవాఁడని యర్థము గ్రాహ్యము. స్తవనీయము = పొగడఁదగినది.

తాత్పర్యము.

ఎట్టిశత్రువునైనను నమస్కరింపఁజేయశక్తిగల యాకుశనాభుఁడు వారినిజూచి కుమారులారా! మీ యోర్పు మిక్కిలి శ్లాఘింపదగినది. గొప్పవారివిధము చెల్లియుండియు సైరణసేయుటయే కదా. నాకడుపునబుట్టి నాకుఁ గీర్తికరమైనపని మీరందఱొకవిధముగ నొక్కమాటగాఁ జేసితిరి. మీలోనొకరైన నోర్పుతెప్పి మరలశపించినవారు కారైతిరి. దేహసౌందర్యము భూషణసౌందర్యము సౌందర్యముగాదు. ఆడువారికైనను మగవారికైనను నెట్టికష్టదశలందైనను ఱమయే భూషణము.

ఉ॥ సైరణవాని యం దది య♦సాధ్యఫుఁగార్యము, దానిలో నభ
శ్చారుల రూపదర్పితుల ♦ సైఁచుట యంతకు నుత్తమంబు, ని
ష్కారణకారణాకరునిఁ ♦ గాచుట యం దసమానరూప మౌ
నోరుపు నిందఱుం గొనితి, ♦ రుత్తను మింతకు నొండు కల్గునే? 28-3

సైరణ = ఓర్పు-ఱమ, నభశ్చారులను = దేవతలను, నిష్కారణకారణాకరునిఁ = కారణములేక బాధగలిగించినవానిని.

తాత్పర్యము.

స్త్రీలకు, నందుబాలికలకుఁ దమ్మవమానపఱుపవచ్చినవానిని సహించుట సాధ్యముగానికార్యము. అందు రూపయౌవనములచే దర్పించిన దేవతలను సహిం

చుట దానికంటె గొప్ప. వారిసౌందర్యమును యౌవనమును గాంచి కామము నకు వశపడక తండ్రినిమిత్తమై సహించియుండుట గొప్పకదా. అందు కారణమే దియులేక బాధించినానిన్నైన గోపింపక శాంతివహించి వానినిరక్షించుట యంత కంటె శ్లాఘ్యము. అందు నిందలు నేకరీతిగ నొక్కచ్చెనను గామక్రోధములకు వశపడకుండుట యుత్తమోత్తమము. ఇంతకంటె నత్తమమైనది మఱియొకటి గలదా.

తే॥ క్షమయె దానంబు జన్నంబు ♦ క్షమయ చుండు
క్షమయె సత్యంబు సతీక్రతి ♦ క్షమయ కాదె
క్షమయె సద్ధర్మ మటుగానఁ ♦ గన్యలార!
క్షమను నెలకొని యుండెడి♦జగములెల్ల. ౭౬-౪

క్షమయే దానము = దానమువలన నేఫలము గలదో క్షమవలన నాఫల మే గలదు. ఇట్టులే తక్కినచోట్ల నన్వయించునది.

తాత్పర్యము.

కన్యలారా! క్షమయే దానము. యజ్ఞము క్షమయే. క్షమయే సత్యము. సతీక్రతి క్షమయే. క్షమయే మేలైనధర్మము. కావున క్షమయందే జగమంత యు నాధారపడియున్నది. కావున నొకక్షమను సాధించినవాఁ డిన్నిటిని సాధించినవాఁడే. వానిని సాధించుటకై వేఱువేఱుగఁ బ్రయాసపడఁబనిలేదు.

సీ॥ అని యిట్లు తనముద్దుఁదనయల నూరార్చి, కుశనాభుఁ డంతటఁ ♦ గొలువు దీరి
కాలదేశంబులఁ ♦ బోల నాలోచించి, తగు వరులకు నీయఁ ♦ దనదుసుతల
విశ్వాసపాత్రులై ♦ వెలయుమహామాత్ర,జనులతో నియోజన ♦ సలుపుచుండె
నివ్వహిఁ గుశనాభుఁ♦డిల యేలు నూర్ధ్వరే,తసుఁడు చూళి యసంగఁ♦ దాపసుండు
తే॥ తపము నేయంగ నచట గం♦ధర్వతరుణి,లయూర్మిళామహిళాసుత♦ యోర్మిమాఅ
సోమద యసంగ నొక్కర్తు ♦ సుమతియతని,యొద్ద శుశ్రూషగావించు♦ చుండెభక్తి. ౭౬-౫

మహామాత్రజనులు = మంత్రిజనులు, ఇవ్వహిఁ = ఈవిధముగా, ఊర్ధ్వరే తసుఁడు = రేతస్స్ఖలనములేనివాఁడు. ఈహవీర్యహి కావున సమాసాంతకార్య ము చూపట్టుమి దోషముకాదు.

తాత్పర్యము.

అని యీప్రకారము తనముద్దుకూఁతుల సమాధానపఱిచి కుశనాభుఁడు కొలువుదీరి మంత్రులనెల్ల రావించి వారితోఁ గాలము, దేశము, నాలోచించి యీనాపుత్రికలకుఁ దగినవరుఁ డెవ్వఁడా? యని యోజించుచుండెను. ఈసమ

యంబున చూళి యను నూర్ధ్వరేతస్కుఁడైన మునీశ్వరుఁడు తపముచేయుచుండ నూ ర్మిళయను నొకగంధర్వస్త్రీ పుత్రిక సోమద యను కన్య యాయనకు శుశ్రూష చేయుచుండెను.

బ్రహ్మదత్తు చరిత్రము

ఆ॥ కొన్నివత్సరములు ♦ చన్ననీ రీతిగ, దానిభ క్తి కిచ్చఁ ♦ దపసి మెచ్చి
సుందరాంగి! నీదు♦శుశ్రూషకున మెచ్చు, వచ్చె నేమిప్రియము ♦ వలయు ననిన. ౭౬-౬

ఇచ్ఛక = మనస్సునందు.

తా త్ప ర్య ము.

కొన్నిసంవత్సరములు జరుగ నామె శ్రద్ధాభక్తులకు సంతోషించి యో సుం దరీ! నీశుశ్రూషకు మెచ్చితిని. నీకేమిప్రియము కానలయునో యనుగుము.

కం॥ వరివస్యానియతికిముని, పరితుష్టుం డగు టెఱింగి ♦ భాగ్యం బనఘన్
ఒరమప్రీతిని మధురా,ధర మధురాలాపకుశల ♦ తపసిం బలికెన్. ౭౬-౭

వరివస్యానియతి = శుశ్రూష, మధురాధర = తియ్యనిపెదవిగలది. అధర శబ్దమంగాదులలోఁజేరనిది. కావున మధురాధరియని రూపములేదు. అట్టులే యబ్జనేత్రి -కమలనేత్రియు నసాధువులు.మధురాలా పకుశల = తియ్యనిమాట లాడుటయందు నేర్పుగలది.

తా త్ప ర్య ము.

తానుచేసిన శుశ్రూషచే ముని సంతోసించినాఁ డని తెలిసికొని యదృష్టము పండె నని తలంచి మిక్కిలి ప్రీతితోఁ దియ్యనిమాటలయందు నేర్పుగల యా సోమద మునీంద్రు నుద్దేశించి యిట్లనియెను.

కం॥ చూళీదివ్యతపోధన, చూళీ యసమప్రతాప♦మర్చితహేళీ
కేళీధృతతనువిధి నా, బాళి నీ వడుగ నాదు♦భాగ్యము కాదే. ౭౬-౮

హేళి = సూర్యుఁడు, కేళీధృతతనువిధి = విలాసార్థముగ దేహమును ధరించిన బ్రహ్మదేవా! బాళిక = అపేక్ష, భాగ్యము = పుణ్యము గదా. హేళి.రాలింగనే ఽ శ్చ- నానా.

తా త్ప ర్య ము.

దివ్యమహర్షులయందు శ్రేష్ఠుఁడవు, అసమానతపఃప్రకాశముచే సూర్యుని జయించినవాఁడవు, అపరబ్రహ్మవు నగు చూళిమునీంద్రా! నాకోరిక నీవు తెలిసి కొనఁగోరుట నా పుణ్యబలమునకేకదా.

కం॥ బ్రాహ్మణపుంగవుఁడవు స, ద్బ్రహ్మజ్ఞానైకనిధివి ♦ బ్రహ్మోత్తుఁడ వో
బ్రహ్మనిభ! నాకు నిమ్మా, బ్రహ్మతపోయుక్తుఁ బుత్రుఁ ♦ బరమపవిత్రున్. ౭౬౯

బ్రహ్మసమానుఁడా! నీవు బ్రాహ్మణశ్రేష్ఠుఁడవు. శ్రేష్ఠమగు బ్రహ్మజ్ఞానమునకు ముఖ్యస్థానమవు - తపస్స్వాధ్యాయుఁడవు. నాకు మిగులఁ బవిత్రుఁడును బ్రహ్మజ్ఞాన ముతోఁ గూడినవాఁడును నగు కొడుకు ననుగ్రహింపుము.

కం॥ నా కెవ్వఁ డింటియాతఁడు, లేకుండుట నీక తెలియు ♦ లేదు వివాహం
బోకరుణాకర! యీశర,ణాకలితక్ ననుతఁ జేయ ♦ నగు నీమహిమన్. ౭౭౦

ఇంటియాతఁడు=మగడు. మగఁడులేఁడనిన నిది విధవయో వేశ్యయో యని చునేమో యని నాకు వివాహమే కాలేదని చెప్పుచున్నది. కరుణా + ఆకర = దయకు గనియైనవాఁడా, శరణాకలితక్ = శరణుచొచ్చినదానిని, ననుతక్ = కొడుకుగలదానినిగా, నీమహిమన్ = నీతపఃప్రభావముచే ననుగ్రహింపుమనుచు న్నదానను గాని దేహసంపర్కముచేఁ గాదని భావము.

తా త్ప ర్య ము.

మహాత్మా! నాకు మగఁడెవ్వఁడు లేఁడు. నాకు వివాహమే లేదు. నిన్నుశరణు జొచ్చినదానను, నీతపోమహిమచే నాకుఁ బుత్రు ననుగ్రహింపుము.

కం. అన్నెలఁతపలుకులకుఁ బ్ర,సన్నుండై చూచి తనదు♦సంకల్పభవున్
ననుతశీలునిఁ బుత్రుఁగ, నన్నారీమణికి నిచ్చి ♦ యనిపెం బ్రీతిన్. ౭౭౧

తా త్ప ర్య ము.

ఆనెలఁతపలుకులకు సంతోషించినవాఁడై చూచి తన సంకల్పముచేత నామెకుఁ గొడుకును మంచినడవడిగలవానిని గలుగ ననుగ్రహించి పంపెను.

పురుషులకు ముఖ్యక్షేత్రస్థానము బీజములయినను క్షేత్రస్సును వెలుపలకుఁ బోనీయక లోపలనే యిముడునట్లు చేసితిమేని యది దేహమంతయు వ్యాపించి దేహమునకు బలము, ఆరోగ్యము, కలిగించుటయే గాక ఓజస్సైన శిరస్సున మెదడులోఁ జేరి బుద్ధిబలము జ్ఞానము తేజస్సు లోనైనవి వృద్ధిచేయును. ప్రాణాయామబలముచే యోగులు దినదినము బీజములోనుండు నీశక్తిని పైకి లాగుచుందురు. ఆకారణముచే వీరికి స్ఖలనము లేదు. ఇట్టివీరు తమ మనోబలముచేతనే తమలోని తేజస్సును స్త్రీలగర్భమందుఁ జేర్పఁగలరు. లేక దర్శన గర్భస్పర్శములచేఁ బ్రవేశపెట్టఁగలరు. ఈమూఁడునిధములయినశక్తులు లేనివారు దేహసంపర్కము చేతనే యాకార్యము చేయవలసియున్నది. "తతఃప్రభృతి మైత్రేయ ప్రజామైథున సంభవాః, సంకల్పాద్దర్శనాత్స్పర్శాత్తూర్ణేషామభవత్ ప్రజాః తపోవిశేషైస్సిద్ధానాం తదాఽత్యంతతపస్వినామ్." వి - పు ౧-౧౫-౭౯,

తే॥ బ్రహ్మదత్తుండు సోమదా♦రమణిపుత్త్రు, డతఁడు రాజయి కాంపిల్య♦యనుపురంబు
నింద్రుఁ డమరావతినిబో లె ♦ నేలుచుండె,లలితసత్కీర్తి దిక్కుల ♦ నలముచుండ.
౭౭_౭

బ్రహ్మదత్తుఁడు = బ్రాహ్మణునిచే నీయఁబడెను. గావున సోమద కుమారున కీ పేరు పెట్టెను. అలము = ఆక్రమించు.

తా త్ప ర్య ము.

సోమదకుమారుఁడైన బ్రహ్మదత్తుఁడు కాంపిల్య యను పురమునకు రాజయి కీర్తిమంతుఁడై యింద్రుఁ డమరావతినిఁబోలెఁ బాలించుచుండెను.

చం॥ సయముగ బ్రహ్మదత్తుఁ గుశ♦నాభుఁడు వే పిలిపించి కూ ర్మి స్వా
శయము నెఱుంగఁ జెప్పి తను♦జాతల నూర్వురఁ బెండ్లిచేయ వి
స్మయముగ నందఱుం గనఁగఁ ♦ జానలకే లతఁ డంటఁ దత్సతీ
చయవికృతాకృతుల్ దొలఁగి ♦ సారమనోహరకాంతిసంపదన్. ౭౭౩

స్వాశయము = తనయభిప్రాయము, తనుజాతలన్ = పుత్రికలను. చానల కేలు = స్త్రీలకేలు, తత్సతీచయ = ఆస్త్రీసమూహములయొక్క. వికృతాకృతుల్ = వికారస్వరూపములు.

తా త్ప ర్య ము.

ఆబ్రహ్మదత్తుని కుశనాభుఁడు యోగ్యతకుఁదగినమార్గమునఁ బిలిపించి తన యభిప్రాయ మెఱిఁగించి యాయనకుఁ దననూర్వురుకూఁతుర్లనిచ్చి వివాహ ము గావించెను. ఆయనయు వివాహకాలంబున నాస్త్రీలను గేలఁదాఁకఁగానే వారికందఱకు మునుపున్నవికారదేహములు పోయి మిగుల మనోహరములైన సుందరాకారములు గలవాఁడయ్యెను.

చం॥ వెలయఁ దనూజలం గనుచు ♦ విస్మయహర్షపరీతచిత్తుఁ డై
నలువుగఁ బ్రీతివారిఁ గుశ♦నాభుఁడు నాథునితోడఁ బంచె, నా
చెలువలఁ బుత్రకానుగుణ♦శీలల సోమద చూచి మేనఁ గ్రొం
బులకలు మొల్కలెత్త మెయి ♦ ముట్టుచు మెచ్చెను వారిఁ దండ్రినిన్. ౭౭౪

విస్మయ హర్షపరీతచిత్తుఁడై = ఆశ్చర్యముచేతను సంతోషముచేతను గప్పఁ బడినమనస్సుగలవాఁడై. పుత్రకానుగుణశీలల = కొడుకుగుణములకు సరిపోవు నడవడులుగలవారిని. మేన్ = శరీరమందు క్రొంబులకలు=క్రొత్తగగురుపాటు. క్రొత్త + పులకలు=క్రొంబులకలు. క్రొత్త-కెంపు - కిందు శబ్దముల కాద్యక్షర శేషంబులకుం గొన్ని యెడల నుగాగమంబును, గొన్ని యెడల మీఁదిహల్లునకు ద్విత్వంబును బహుళంబుగా నగు. సు. వ్యా. సంధి ౫౭ సూ. మెయి=దేహము.

తా త్ప ర్య ము.

ప్రకాశించుచున్న కొమార్తలఁజూచి కుశనాభుఁ డాశ్చర్యము, సంతోష ముచే మైమఱచినవాఁడై ప్రీతితో వారిని భర్తవెంటఁ బంపెను ఆ సుందరు లను భర్తనడనడి ననుసరించి యాయన కనుకూలముగ వర్తించువారిని జూచి సోమదయుకు దేహము గగుర్పొడుపఁగా వారిని స్పృశించి యీ పడుచులను నట్టి గుణవతులను గన్నతండ్రిని మెచ్చుకొనెను. ఆకును జూచి చెప్పుగుణము చెప్ప వచ్చును గదా! బిడ్డలు మంచి నడవడి గలవాఁడైనచో తల్లిదండ్రులకుఁ గీర్తి గలదు. దీనివలన బిడ్డలు తా మెంత కష్టపడినను దల్లిదండ్రుల కపకీర్తి వచ్చు కార్యము చేయరాదు. అని యేర్పఱచుచున్నది.

ఈ కన్యక లుండిన ప్రదేశమునకే కన్యాకుబ్జమని పేరు ఇప్పుడు దీనిని కనోజ్ యందురు

3౪ సర్గము

ఉ॥ ఆవిధి బ్రహ్మదత్తుఁడు నిజాత్మభవాశతముఁ్ వివాహ మై
పోవఁగ వారిరిత్తోడఁ దనపూర్ణకిం, కుశనాభుఁ డంతటఁ్ ౪౦౦౧
దా విగతాత్మజుం డగుటఁ దత్పరుఁడై సుతలబ్ధి కిష్టినిం
బావనరీతిఁ జేయఁగను బ్రహ్మసుతుండు కుశుండు పుత్రునిన్. 22౫

నిజాత్మభవాశతముఁ్ = తన నూర్వురు పుత్రికలను, పూర్ణకిఁ్ = పట్టణ శ్రేష్ఠమునకు, విగతాత్మజుండగుట = కొడుకులులేనివాఁ డగుటచే కొడుకును గాంచుటయం దాసక్తిగలవాఁడై, సుతలబ్ధికిఁ్ = కొడుకు గలుగుటకు, ఇష్టి = యాగము.

తా త్ప ర్య ము.

తన నూర్వురు కొమార్తెలను పిలుచుకొని బ్రహ్మదత్తుఁడు తన నగరమునకుఁ బోఁగా కుశనాభుఁడు సంతానము లేనివాఁడై కొడుకునిమిత్తమై యజ్ఞము చేసెను. అప్పుడు బ్రహ్మమానసపుత్రుఁడగు కుశుండు.

చం॥ కనుఁగొని పుత్ర! నీ వెనయఁగా గలపుత్రుఁడు పుట్టు ధార్మికుం
డనఘుఁడు గాధి, శాశ్వతయశోంచితుఁ జేయు నతండు ధాత్రి ని
న్ననుచును బ్రహ్మలోకమున కాతఁడు పోవఁగఁ గొంతకాలము
జ్జన జనియించె గాధి సుజనస్తవనీయుఁడు ధర్మనిష్ఠుఁ డై. 22౬

ఎనయఁగాఁగల=సరిపోలునట్టి, సుజనస్తవనీయుఁడు = సజ్జనులచేఁ బొగడఁ బడ దొగ్యుఁ డగువాఁడు.

తా త్ప ర్య ము.

తనకుమారుఁడైన కుశనాభునిఁ జూచి, కుమా రా! నీకు సమానుఁడగు పుత్రుఁడు పుణ్యాత్ముఁడు గాధి యనువాఁడు జనించి నీకు భూమిపై శాశ్వతకీర్తి గలిగించును. అని చెప్పి యాయన పోఁగాఁ గొంతకాలమునకు ధర్మనిష్ఠుఁడు సజ్జనస్తుతిపాత్రుఁడు నగు గాధి జనించెను.

క॥ ఆగాధియ నాజనకుం,డోగుణభూషణ! కుశాన్వ॥యోద్భవుఁడను నీ
లా గగుటను గౌశికుఁ డని, నే గణనీయుండ నైతి॥ నిఖలజగములన్. ౭౭౭

తా త్ప ర్య ము.

ఆగాధియే నాతండ్రి. కల్యాణగుణములే భూషణములుగాఁగల రామచంద్రా! నేను కుశునివంశమునఁ బుట్టినవాఁడను కారణమునఁగస్తూరిపాత్ర యన్నట్లు గౌశికుఁ డని లోకమున నెన్నఁబడుచున్నాఁడను. వంశమున నొకకీర్తిపరుఁడైన మహాత్ముఁడుండినను ఆవంశమునకంతయుఁ గీర్తి కలదు. అపకీర్తియు నట్లే వ్యాపించును. కావునఁ దనవలనఁ దనవంశమునకు సత్కీర్తి వచ్చునట్లు వ్యవహరింపవలయును గాని యపకీర్తి వచ్చునట్లు మెలఁగరా దని సూచన.

క॥ నాయప్ప సత్యవతినిఁ, జాయఁగను బుచీకునకు నొ॥సంగిన సతి దా
నీయొడలితోడ దివముం, దాయం జనె నిజసుశీల॥తామహిమమునన్. ౭౭౮

అప్ప = అక్క - జాయ = భార్య - ఒడిలితోడ్ = దేహముతో - నిజసుశీలతామహిమమునన్ = తన పాతివ్రత్యమహిమచే (ఈసత్యవతియే శునశ్శేపునితల్లి - ఈకథ ముందు రాఁగలదు).

ఉ॥ అంతియ కాక యయ్యమ మ॥హాపగ కౌశికి నాఁగ దివ్య మై
కాంతము నై చెలంగుచు జ॥గద్ధితవాంఛను సర్వదేవతా
క్రాంతము శీతశైలశిఖ॥రంబును దిగ్గి దివంబునుండి, య
త్యంతము నప్ప నెయ్యమున ॥ నచ్చట నే సుఖ నై వసించెదన్. ౭౭౯

అయ్యమ = ఆయమ్మ - మహాపగ = గొప్పనది - కాంతము = మనోహరమై - జగద్ధితవాంఛను = లోకమునకుమేలుచేయుకోరికతో - సర్వదేవతాక్రాంతము = సమస్తదేవతలచే నాక్రమింపఁబడినది - శీతశైలశిఖరము = హిమవత్పర్వతశిఖరము.

౭౭౮ – ౭౭౯ తా త్ప ర్య ము.

రామచంద్రా! మాతండ్రివలనఁ గలిగినకీర్తియే కాదు. మాయక్కగారి వలనను నాకుఁ గీర్తిగలిగినది. ఎట్లన నామె తనపాతివ్రత్యమహిమచే దేహముతో

స్వర్గమునకుఁ బోయియును నచ్చట సుఖములు తానుమాత్ర మనుభవింప నిష్ట
ములేక యట్టిసుఖ మందఱకుఁ గలిగింపనలె నని కోరి గొప్పదేవతానదియై
మరల దేవతలనివాసభూమి యగు హిమవత్పర్వతశిఖరముపైకి నాకాశమున
నుండి దిగెను. ఈమెయందలి స్నేహముచే నేనును నానదీప్రాంతమందే సుఖినై
యుందును. 'ఆకాశగంగయే పామరులను పావనులను జేయుటకై బ్రహ్మచేఁ బంపఁ
బడి క్రిందికి దిగివచ్చెను. ఈమెయో తనంతటఁ దానే లోకులను పావనులను
జేయుటకై స్వర్గసుఖములను విడిచి వచ్చెను.' అనకీర్తి యీమె సంపాదించెను.
ఆమె సోదరుఁడను కీర్తి నాకును వచ్చెను. ఈనదిని నిప్పుడు కూసి యందురు.

క॥ ఆసత్యవతీసతియును, భాసురసత్కైకధర్మపథచారిణి యై
తా సత్యవతీఖ్యాతిని, భాసిలు నానదికి సాటి ♦ పలుకం గలదే? 220

భాసుర చారిణియై = ప్రకాశించు సత్యమొక్కటియే ముఖ్యముగాఁగల
ధర్మమందుఁజరించునదియై - సత్యవతి యను పేరుచేతనే సార్థకనామధేయయై
యొప్పుచున్నది. ఆనదికి సమానమైనది లేదు. అసఁగాఁ గౌశికీనదికి సత్యవతి
యనియు నామాంతరముగలదు.

క॥ రామా! యీగార్థం బై, శ్రీమంతముఁ జేరి నిలిచి ♦ సిద్ధాశ్రమస
ద్భూమిని సిద్ధుఁడ నైతిని, నీమహనీయప్రసాద♦నిస్తులశక్తిన్. 221

శ్రీమంతము = లక్ష్మీవాసస్థానము - నీమహనీయప్రసాదనిస్తులశక్తి =
గొప్పదగు నీయనుగ్రహ మనెడి యసమానశక్తిచే.

తాత్పర్యము.

రామచంద్రా! యక్కడనుండువాఁడ విక్కడకేల వచ్చితి నందువేమో - యీగ
ముచేయఁ దలంపుగలిగి శ్రీమంతమైన యీసిద్ధాశ్రమమందుఁ జేసితినేని సిద్ధి
పొందుదు నని తలఁచి యిచ్చటికి వచ్చితిని. వచ్చినపని నీగొప్ప యనుగ్రహశ
క్తిచే సఫలమైనది. కావున మునుపటివలె నచ్చటనే యుండఁబోవుచున్నాను.

దీనివలనను దశరథునితో విశ్వామిత్రుఁడు 'ఏ నెఱుంగుదు రాజేంద్ర' యనిచె
ప్పినమాటలవలనను విశ్వామిత్రుఁడు తక్కిన యనేకఋషీశ్వరులవలె నవ
తారవిశేష మెఱిఁగియే 'భగవంతుఁడు భూమిపై దుష్టసంహార శిష్టరక్ష
ణార్థమై యవతరించెను - ఆయనయుద్దేశ్యమున కనుకూలమైన నేవ మనచేత
నయినది చేయుద' మనుతలంపుతోనే తానుద్దేశించిన కార్యములన్నియుఁ జేయు
టకు సిద్ధాశ్రమము మధ్యభాగముగ నుండు నని తలంచి యందుఁ జేరెనని తెలి
యనయ్యెఁడి. దీనివలన నెంతటి మహాత్ములకైనను భగవత్సేవ యథాశక్తిచేయుట
కర్తవ్యమని యేర్పడుచున్నది.

క॥ నీ వడిగిన కారణమున, నావంశముచరితరీతి ♦ నాజననవిధం
బీవిషయాఖ్యానంబును, భావనగుణశీల! యెఱుఁగఁ ♦ బలికితి నీకున్. 2౮-౨

తా త్ప ర్య ము.

నావిషయమై నేనై చెప్పుకొనరాదు. అయినను నీ వడిగినపుడు చెప్పక యుండరాదు. చెప్పకయుండినఁ బెద్దలయశస్సును దాఁచిన ట్లగును. కావున నావంశముయొక్క విధము నేను జనించినరీతి యీ దేశచరిత్రము పవిత్రగుణములుగల రామచంద్రా! నీకుఁ దెలియఁజెప్పితిని.

ఉ॥ అద్దమరేయి డాసెడిని ♦ నబ్జహితాన్వయ నేఁ గథావళుల్
పద్దుగఁ జెప్పుచుండుటను ♦ భద్రము నీ కగుఁగాక రాఘవా!
నిద్దుర పొమ్ము లెస్స యిఁక ♦ నిద్దురలే కడు గెట్లు సాగెడిన్
బ్రొద్దున లేచి తోఁచవ చనఁ ♦ బూనినచో వ్యధ దోఁప కుండునే? 2౮-౩

అద్దమరేయి = అర్ధరాత్రము - డాసెడిని = సమీపించుచున్నది.

తా త్ప ర్య ము.

రామచంద్రా! నేను మీకుఁ గథలు చెప్పుచుండుటలో నర్ధరాత్రము కావ చ్చినది. నాయనా! నీకు శ్రేమమగుఁగాక - ఇఁకఁ జక్కఁగా నిద్దురపొమ్ము - నిద్దుర పోనియెడల నుదయమునఁ బ్రయాణముచేయవలయునుగదా! అదు గెట్లుసాగు ను? బడలిక తోఁచునుగదా! [ఇది యీరువిడిచిన ౧౧ వ రాత్రి].

రాత్రివర్ణనము

శా॥ ఆ కల్లాడుట మానె వృక్షములయం, ♦ దత్యంతనిద్రాళులై
జోకం గూర్చుగొనెన్ మృగాండజము, ల♦స్తోకాంధకారంబు న
వ్యాకీర్ణం బయి ముంచె దిక్కులను, సం♦ధ్యం బాసె నల్లల్లరే,
యాకాశం బుడుపంక్తితో విమలనే♦త్రాప్తిం బలెన్ భాసిలెన్. 2౮-౪

నిద్రాళులై = నిద్రపోవునవి - మృగాండజములు = మృగములు పక్షులు - అస్తోకాంధకారము = గాఢమైన చీఁకటి - అవ్యాకీర్ణము = చెదరక నిలుక డగా - ఉడుపంక్తి = నక్షత్రములవరుస - నేత్రాప్తి బలెన్ = కన్నులు గలిగి నట్లు. భాసిలెన్=ప్రకాశించెను. 'సంధ్యం బాసె నల్లల్లరే' యనుటచేత సూర్యా స్తమానమై యరిజామైన దని తెలియనగును. అనఁగా నిప్పటికి నించు మించు నెనిమిదిగంటలు (అయిదుగడియలు) ప్రొద్దయి యుండవలయును. సంజచీఁకటిని వర్ణించుటచే నిది బహుశేషపక్ష మనియు, తదియయో చవితియో యనియుఁ దె లియ నగును. పదిన్నరగంటమొదలు ఒకటిన్నరగంటవఱకు నర్ధరాత్ర మని యె న్నఁబడును. కావున నర్ధరాత్రము సమీపించిన దనుట సరియే.

తాత్పర్యము.

రామచంద్రా! చెట్లయందు నొక్కయాకైనఁ గదలకున్నది. మిక్కిలి నిద్దుర గొన్నవై మృగములు - పక్షులు నిదురించుచున్నవి. గాఢమైన చీఁకట్లు నందులేక ముంచెను. రాత్రి సంధ్యాకాలము నతిక్రమించెను. ఆకాశము నక్షత్రములతోఁ గన్నులుగలదానివలెఁ బ్రకాశించుచున్నది.

కం॥ చల్లనితనకిరణంబుల, బల్లిదపుంజీఁకువాలు ♦ పలుపఱియలుగా
నల్లదె యుదయించెను జా, బిల్లి జగం బెల్ల ముదము♦పెంపునఁ గ్రాలన్. ౨౮-౫

బల్లిదపుంజీఁకువాలు = బలమైనచీఁకటి - పలుపఱియలుగా = అనేకములైన తునుకలుగా - జాబిల్లి = చంద్రుఁడు.

తాత్పర్యము.

చల్లనితనకిరణములచే దట్టమైనచీఁకటి తునుకలుతునుక లగుచుండఁగా లోకము సంతోషించునట్లు చంద్రుఁడుదయించెను.

కం॥ చీఁకటి వెఱవని గూబల, మూఁకలు మొదలైనక్రూర♦మృగంబుల్
దేఁకువయక్షులసంఘము, సోఁకుగమి చరించె నెల్ల♦చోటులఁ గలయన్. ౨౮-౬

సోఁకుగమి = రాక్షసులగుంపు.

తాత్పర్యము.

చీఁకటికి భయపడని గుడ్లగూబలగుంపులు మాంసముదిను క్రూరమృగములు యక్షులసమూహములు రాక్షసులగుంపు ధైర్యముతో నన్నిప్రదేశములందుఁ జరించుచున్నవి.

చం॥ అని ముని యూరకున్న మును ♦ లందఱు నాతనిఁ గాంచి మేలు మే
లని వినుతించి మీ యమలి♦నాన్వయ మెంతయు సుప్రసిద్ధ మ
త్యనఘము ధర్మశీలము త్వ♦దన్వయజాతులు బ్రహ్మతుల్యులున్
మనజవరేణ్యులున్ నిరుప♦మానులు దివ్యమహానుభావులున్. ౨౮-౭

అమలినాన్వయము = పవిత్రవంశము - త్వదన్వయజాతులు = మీవంశమునఁ బుట్టినవారు - నిరుపమానులు = సమానులులేనివారు - దివ్యమహానుభావులు = దేవతలకుఁగల మహిమవంటి మహిమగలవారు.

తాత్పర్యము.

అని విశ్వామిత్రుఁ డూరకుండఁగా నది వినుచున్నమునీశ్వరులు మేలు-మేలు మీపవిత్రవంశము లోకమున మిక్కిలి ప్రసిద్ధి కెక్కినది- దోషరహితమైనది-ధర్మమే స్వభావముగాఁగలది. మీవంశమునఁ బుట్టినవారో బ్రహ్మతో సమానులు.

మనుష్యులందు శ్రేష్ఠులు - ప్రభువులు - అసమానులు - మహిమయందు దేవతలతో సమానులు.

ఉ॥ వారలలో సుపర్వతతి ♦ వారిజగర్భుఁడుఁబోలె నీవు దు
ర్వారమహానుభావుఁడవు ♦ రాజితకీర్తివి గాధిపుత్ర! మీ
సారతరాన్వయంబును బ్రశస్తముఁ జేసె నదీమతల్లి నీ
గారపుఁదోడఁబుట్టనుచుఁ ♦ గౌతుకమారఁగఁ బల్క నంతటన్. ౨౮౮

సుపర్వతతిక = దేవతాసమూహమందు - వారిజగర్భుఁడుఁబోలెక = బ్రహ్మదేవునివలె - దుర్వారమహానుభావుఁడవు = వారింపరానిమహిమగలవాఁడవు- గారపుఁదోడఁబుట్టు = గొప్పదనముగలయక్కగారు గౌరవశబ్దభవములు గారము - గారవము - గారాము.

తా త్ప ర్య ము.

మీవంశమువారిలో నీవు దేవతలలో బ్రహ్మవలె శ్రేష్ఠుఁడవు. నీమహిమ కడ్డములేదు. కావుననే కీర్తిచేఁ బ్రకాశించుచున్నాఁడవు. గాధేయా! సహజముగా సారవంతమైనమీవంశమును నదులయందు శ్రేష్ఠయగు మీయప్ప మిగులఁ గీర్తిమంతముఁ జేసెను. అని యిట్లు చెప్పుచుండఁగా.

కం॥ అస్తగతుం డగుసూర్యుని, సిస్తున ముని నిదుర వోవ ♦ శ్రీరాముఁడు సం
శస్తగుణుఁ ముని డెలచి తృ, ణాస్తరమున నిదురవోయె♦ననుజాతునితోన్.
౨౮౯

అస్తంగతుఁడగు = అస్తమించినవాఁడు - సిస్తున = వలె - తెలచి = స్తుతించి - తృణాస్తరమున=పచ్చికపఱుకయందు-అనుజాతునితోక=తమ్మునితో.

తా త్ప ర్య ము.

తాను నిదురింపకుండిన వీరుసు నిదురింపరు - ముచ్చటలాడుచుండు రని విశ్వామిత్రుఁ డస్తమించిన సూర్యునివలె నిద్దురపోయెను. శ్రీరామచంద్రుఁడును స్తోత్రపాత్ర మగు గుణములుగల విశ్వామిత్రుని పొగడుచుఁ దమ్మునితోఁ బచ్చికపైఁ బరుండెను.

3౫ స ర్గ ము

ఉ॥ తక్కటరేయి యంతయు యథాసుఖవృత్తి మునీంద్రకోటితో
మక్కువ శోణకూలమున ♦ మౌనిమృగేంద్రుఁడు నిద్ర వోయి తె
ల్లెక్కఁగఁ దూర్పు లేచి కృత♦కృత్యవిధుం డయి కౌసలేయునిక
మిక్కిలి గార మారఁ గని ♦ మేల్కొలిపెక మృదుభవ్యసూక్తులన్. ౨౯౦

తక్కటికీయి = మిగిలినరాత్రి, తెల్పెక్కఁగన్ = తెల్లవాఱఁగా; కృతకృత్య విధుండయి = నిత్యనైమిత్తికకర్మములు చేసినవాఁడై, మృదుభవ్యసూక్తులన్ = శుభములైన మంచిమాటలచే.

తాత్పర్యము.

తక్కినరాత్రియంతయు ముసీంద్రులసమూహముతో శోణనదతీరమునందు హాయిగా మునిసింహము విశ్వామిత్రుడు నిద్రపోయి తూర్పు తెల్లన గాఁగా లేచి యాసమయమునఁ జేయవలసినస్నానసంధ్యాదికార్యములు చేసినవాఁడై మిక్కిలిప్రీతితోను గౌరవముతోను మెత్తని శుభదము లైన మంచిమాటలచే బాలుర మేలుకొలిపెను. రామలక్ష్మణులు బ్రహ్మచారులు గావున వారికి స్నానము, సంధ్య తప్ప వేఱుకృత్యములు లేవు. కావునఁ దాను దనకృత్యములు దీర్చుకొని వెనుక వారల నిద్ర లేపెను.

కం॥ తెలతెలవాఱఁగఁ జొచ్చెను, దొలిసంజయు డాసె లెమ్ము ♦ తోయజనేత్రా!
కలదుగదా పయనము మీ, కెలమిన్ శుభమగుత మని ముని♦వీశ్వరుఁడాడన్. 27

తాత్పర్యము.

రామచంద్రా! నాయనా! తండ్రీ! తూర్పు తెల్లవాఱుటకుఁ బ్రారంభించినది. ప్రాతస్సంధ్యయు పరిపూర్ణమైనది. కమలాప్తుఁడు సూర్యుఁడుదయింపఁ గమలములు ముకుళించియుండునా? కావున లెమ్ము. మీరు సంతోషముతోఁ బ్రయాణము చేయవలయును గదా! మీకు మేలగుత మని విశ్వామిత్రుఁ డాడఁగా.

ఉ॥ ఆనుడి నిద్ర మేలుకొని ♦ యంబురుహోత్తుఁడు కల్యవిధ్యను
స్నానము లెల్లఁ దీర్చికొని ♦ చయ్యనఁ దాఁ బయనంబు సేయఁగాఁ
బూని మునీశ్వరుం గని త♦పోధన శోణము శుభ్రనీరమై
మానితసైకతావళుల♦మంజుల మై యలరారె గాధ మై. 28

ఆనుడిన్ = ఆమాటలచే, కల్యవిధ్యనుస్నానము = ప్రాతఃకాలమున శాస్త్ర ప్రకారము చేయవలసిన యనుష్ఠానములు, మానితసైకతావళుల్ = మన్నింపఁ దగు నిసుకదిబ్బలసమూహములచే; మంజులమై = సుందరమై. 'అథ కల్యమహర్ముఖే'-నానా.

తాత్పర్యము.

ఆమాటలకు రామచంద్రమూర్తి మేలుకొని యుదయమున నెఱవేర్పవలసిన స్నానసంధ్యాదిక్రియలు సలిపినవాఁడై ప్రయాణమునకు సిద్ధపడి మునీంద్రా!

యీశోణనది నిర్మలమై శుభ్రమైనజలముగలదై యిసుకదిబ్బలచే సుందరమై లోఁతై యొప్పుచున్నది.

కం॥ ఏరేవునఁ దరియింపం, దీరగు నీనదిని నా మునిప్రవరేణ్యుల్
కోరి చనెద రేతెరువున, దారి యదియ మన కటంచుఁ దలఁతుఁ గుమారా! 23

తాత్పర్యము.

ఎంతో లోఁతుగల యీనదిని దాఁటు రేవెట్లు, అని రామచంద్రమూర్తి ప్రశ్నింప విశ్వామిత్రుఁడు కుమారా! మునిశ్రేష్ఠులేతెరువునఁ బోదురో యదియే మనకు దారి యని తలంచెదను - అని చెప్పెను.

"మహాజనా యేన గతా స్సపంథా" యనువాక్య మిచట స్మరించునది. సంసార మను నదిని దాఁటుటకు మహాజను లేత్రోవనఁ బోదురో యదియే మార్గమని దీని కర్థము.

చం॥ అనిన మహర్షు లంత భృశహర్షమునఁ వనజాలవీథులం
జనుచును వేడ్క మీఱఁ దమచాయలు దా రటు త్రొక్కువేళకుఁ
మునిజనసేవ్యమాన మయి పుణ్యతరోదక మైమరాళకో
కనికర మైనజాహ్నవిని శ్లాఘ్యవనందనయుక్తి డాయుచున్. 24

భృశహర్షమునఁ = అధికసంతోషముతో - వనజాలవీథులఁ = వనసమూహములందలి బాటలయందు - తమచాయలు = తమ నీడలు - త్రొక్కువేళకుఁ = మట్టమధ్యాహ్నమునకు - మరాళ కోక నికరమైన = హంసలయుచక్రవాకములయు సమూహములుగల - శ్లాఘ్యవనందనయుక్తిఁ = రాజకుమారుల తోడ - డాయఁగఁ = సమీపింపఁగ.

తాత్పర్యము.

ఇట్లు విశ్వామిత్రుఁడు చెప్పఁగా ఋషీశ్వరులు మిగులసంతోషించి యేయుదాఁటి వనములలోఁ గల దారివెంబడి పోయి పోయి మధ్యాహ్నమునకు సరిగా హంసలు చక్రవాకములు గల గంగానదీతీరమును రాజకుమారులతోఁ జేరిరి.

కం॥ ఆవిబుధనిమ్నగాతీ, రావని వసియించి యుచిత మగునెలవులఁ దా
రానెనుకఁ దర్పణాదులఁ, గావించి భుజించి యమృతకల్పహవిస్సున్. 25

విబుధనిమ్నగా = దేవనదియొక్క - తీరాననిఁ = ఒడ్డుప్రదేశమందు - నెలవులు = స్థానములు - అమృతకల్పహవిస్సుఁ = అమృతముతో సమానమైన హవిస్సును. హవిస్సు - అనఁగా యజ్ఞమున హోమముచేయఁగా మిగిలినది. తర్పణములు = పంచమహాయజ్ఞములు; కాండఋషితర్పణాదులు. అగ్ని

హోత్రములు లేనివారికి దేవతానివేదితాన్నమే హవిస్సు. యజ్ఞము = దేవ పూజ - 'యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్' అని భ.గీ. అమృత మను పేరుగల యజ్ఞశేషమును నెవరు భుజింతురో వారు సనాతన బ్రహ్మ పదము నొందుదురు.

శ్రీరాములు గంగానదీవృత్తాంతము విశ్వామిత్రు నడుగుట

చం॥ వరవిబుధాపగావిమల♦వారితటిన్ సికతోరువేదికో
పరి యుపవిష్టు లై నడుమ ♦ భాసిలు చామునినేత యొప్పఁగాఁ
బరమముదంబునన్ సుగుణ ♦ భద్రుఁడు రాముఁడు మౌనిఁ గాంచి ని
ర్జరనది మూఁడుత్రోవలుగ ♦ సాగరుఁ జేరుట కేమి హేతువో? ౨౯

వరవిబుధాపగా = ఇష్టమైన దేవతానదియొక్క "క్లీబేతు కుంకుమే శ్లేష్మే త్రిష్వేష్టే హ్యవ్యయం వరం" - నానా. విమలవారితటిన్ = నిర్మలమైన నీటి యొడ్డున, సికతోరువేదికోపరి = ఇసుక గొప్పదిన్నెమీఁద, ఉపవిష్టులై = కూర్చుండినవారై, నిర్జరనది = గంగ, సాగరున్ = సముద్రుని.

తాత్పర్యము.

మనస్సునకింపైన గంగానదీతీరభూమియందుఁగల యొక పెద్దయిసుకదిన్నెపై వారందఱు నడుమ విశ్వామిత్రుని నుంచుకొని కూర్చుండి యుండఁగా గంగానదినిఁ జూచి రామభద్రుఁడు విశ్వామిత్రునితో నీగంగానది మూఁడుమార్గముల సముద్రముఁ జేర నేమి కారణము?

ఆ॥ అనుచు వేఁడ గాధి♦తనయుండు దశరథు, ముద్దుఁబట్టిఁ జూచి ♦ మోదమునను
బలుకఁ దొడఁగె గంగ ♦ ప్రభవంబు నద్దాని, యభ్యుదయము నచటి♦సభ్యు లలర. ౩౦

వేఁడన్ = ప్రార్థింపఁగా, అభ్యుదయము = వృద్ధి.

తాత్పర్యము.

అని యిట్లు ప్రార్థింపఁగా విశ్వామిత్రుఁడు దశరథుముద్దుకుమారుఁడైన రామ చంద్రమూర్తినిఁ జూచి సంతోషించునట్లు చెప్పఁదొడఁగెను.

కం॥ కలదు గదా హైమవతీ, చలము వివిధరత్నకూట♦చయచుంబినభో
చలము బహుధాతువర్గో, జ్జ్వల మతిశయశీతవాత♦చలనాతులమై. ౩౧

హైమవతీచలము = మంచుకొండ - హిమవత్పర్వతము, వివిధరత్న = నానావిధములైనమణులుగల; కూట = శిఖరముల; చయ = సమూహముచే, చుంబి = ముద్దుపెట్టుకొను, నభోంచలము = ఆకాశప్రదేశముగలది; బహు

విధ = పలుతెగలైన, ధాతు = రాగి ఇనుము లోనగు లోహాదుల - వర్ణ = సమూహముచే; ఉజ్జ్వలము = ప్రకాశించునది, అతిశయశీతవాతచలనాతులమై = మిక్కిలి చల్లనిగాలి కదలికచే నసమానమైనది.

తాత్పర్యము.

అనేకములైన రత్నములుగల శిఖరములచే నాకాశమంటుచున్నదియు నానాధాతువర్ణముచే ప్రకాశించునదియు మిక్కిలి చల్లనిగాలి వీచుటచే నసమానమైనదియు నగు మంచుగొండ కలదనుట ప్రసిద్ధమేకదా!

కం॥ ఆతండును హేమాచల, జాత మనోరమను మేన ♦ జాయగఁ గొని వి
ఖ్యాతయశస్స్ఫీతలఁ దగు, తల నిరువురను గాంచె ♦ సంపన్నతలన్. ౭౯

హేమాచలజాత = బంగారుకొండ యగు మేరుపర్వతముకూఁతురు. మంచుగొండ బంగారుకొండ యన్నప్పుడు రాలు గుండ్లని యర్థము కాదు. వాని కధిష్ఠానదేవత లనియు వారి కవి దేహములవంటివనియు నెఱుఁగునది. మనోరమను = మనస్సును రంజింపఁజేయఁ గలదగుటచే మనోరమ యనుపేరు గల, మేన = మేనక యనుదానిని, జాయగఁ = భార్యగ, విఖ్యాతయశస్స్ఫీతలఁ = ప్రసిద్ధమైన కీర్తిచే ప్రకాశించువారిని, తనుజాతలఁ = పుత్రికలను.

తాత్పర్యము.

ఆహిమవంతుఁడు మేరుపర్వతముకూఁతురగు మనోరమ యను మేనకగు బెండ్లాడి యామెయందు నిరువురఁ బుత్రికలఁ గనెను.

ఉ॥ వారలలోనఁ బెద్ద యయి ♦ వర్ధిలు గంగ, ద్వితీయ యాయుమా
వారిజనేత్ర, వా రెలమి ♦ వరలు చుండఁగ దేవతార్థమై
కోరి సురావళుల్ శిశిర♦గోత్రముఁ జేరి మహోత్త! గంగ ము
ద్ధారిని బాఱఁ జేయు మని ♦ తండ్రియు వేఁడఁగ శైలనాథుఁడున్. ౮౦

ద్వితీయ = రెండవది - ఉమావారిజనేత్ర = ఉమ యను కమలాక్షి - శిశిరగోత్రము = హిమవత్పర్వతమును (చల్లనికొండను) - దేవతార్థమై = దేవకార్యమునిమిత్తమై, సేనాపతిజననమో - పరమదేవతార్చనార్థమో.

తాత్పర్యము.

ఆయిరువురిలో గంగ యనునామె పెద్దది - రెండవది యుమ. వా రిరువురు పెరుఁగుచుండుసమయంబున దేవతలు తమనిమిత్తమై హిమవంతునిఁజేరి మహోత్త! గంగను మూఁడుదారులఁ బ్రవహింపఁజేయుము. అందొకటి మా కిమ్మని మిక్కిలి వేఁడిరి.

చం॥ అడిగినవారియాసలను ♦ నాఅడిపుచ్చఁగ రా దటన్న యా
నుడి మది నిల్పి యగ్గసుత ♦ మూల్గాని పుణ్యఁ ద్రిలోకపావనిఁ
గడిమి యథేష్టగామిని జ♦గద్ధితముం ఘటియించు పొంచె న
ప్పుడ యెసఁగఁ గ్రహించి తమ♦భూముల కేగిరి వారు♦ధన్య లై. ౨౦౧

ఆఅడిపుచ్చు = వ్యర్థపఱుచు - త్రిలోకపావనిఁ = మూఁడులోకములఁ బావనముచేయుదానిని - యథేష్టగామినిని = ఇష్టము కొలఁదిపోవుదానిని - జగత్ + హితము=లోకమునకుమేలు - ఘటియించుపొంచెఁ=కూర్చుకొఱకు.

తా త్ప ర్య ము.

దేహి యని యడిగినవారియాసను నా స్తి యని వ్యర్థపఱుపరా దను ధర్మ మెఱిఁగినవాఁడొటచే నది మది నించుకొని హిమవంతుఁడు పుణ్యమై మూఁడు లోకములఁ బావనముచేయునదియై స్వేచ్ఛగాఁ జరించునది యగుటచే నాకా శమునఁ బోవఁగలది యగు గంగను వారి కప్పుడే యీయఁగా వా రామెను గ్రహించి తమలోకమునకుఁ బోయిరి.

ఉ॥ రెండవకూఁతు రైన యుమ ♦ వ్రీలని యుగ్రతపంబుమై జగ
త్తాండము లెల్ల మ్రొక్కఁగను ♦ గ్రాలిన నప్రతిరూప శైలకో
దండున కిచ్చె భార్యగను, ♦ దాశరథీ! యిటు లోకపూజ్యలై
కొండలజేనియయ్యనుఁగఁ♦గూఁతులు భాసిలి రిద్ధకీర్తులై. ౨౦౨

వ్రీలని = చెడని - జగత్తాండములు = జగత్సమూహములు - అప్రతి రూప = అనకూలుఁడైన - శైలకోదండునకు = శివునకు. త్రిపురాసుర సంహారమందు శివుఁడు మేరుపర్వతమున విల్లుగా ధరించెను. కావున నాయనకు శైలకోదండుఁ డనుపేరు గలిగెను. ఇద్ధకీర్తులై = ప్రసిద్ధమైన కీర్తిగలవారై. పార్వతి మోరమైనతపము చేయుచుండఁ దల్లి ఉ - మా వల దని చెప్పుటచే ఉమ యను పేరుగలిగెను.

తా త్ప ర్య ము.

రెండవకూఁతురైన ఉమాదేవి ఘోరమైన తపమును ఆకులనైనను ఆహార ముగఁ గొనక యపర్ణయై తపముచేయఁగా నామెను సమస్తలోకములచే మ్రొక్క ఒడుచుండు ననుకూలుఁడైన శివునకు భార్యగా నిచ్చెను. రామచంద్రా! యీ విధముగా నా పర్వతరాజు ప్రియపుత్రిక లిరువురు కీర్తిమతులై ప్రకాశించిరి.

క॥ గతిమద్వర! తొలుదొల్తను, శీతిధరవరతనయ గంగ ♦ కెరలుచును నభో
గత మైనవిధం బంతయు, నుతచరితా! నీకుఁ దెలియ♦నొడివితిఁ జుమ్మా. ౨౦౩

గతిమద్వర = సుందరగమనము గలవారిలో శ్రేష్ఠుఁడా - క్ష్మితిధరవర తనయ = పర్వతరాజు ప్రియపుత్రి, నభోగత = ఆకాశమునకుఁ బోయిన.

తాత్పర్యము.

సుందరగమనముగలవారిలో శ్రేష్ఠుఁడా! మొట్టమొదట పర్వతరాజుకూఁతురగు గంగ యేవిధముగ జనించి యాకాశమునకుఁ బోయెనో యదియంతయు నీకుఁ దెలియఁజెప్పితిని.

కం॥ ఈపర్వతవిభుసుత యే, పాపాపహ యగుచు నుదక♦వాహిని యై దే
వాపగ యై నాకంబున, బ్రాపించెను నాయ! సు♦రప్రార్థిత యై. ౪౦౪

పాపాపహ = పాపములఁ బోఁగొట్టునది. ఉదకవాహిని యై = జలప్రవాహమై - దేవాపగ = దేవతానది యై దేవతల ప్రార్థనము నఁగీకరించి స్వర్గమును బొందెను.

గంగ విష్ణుపాదతీర్థము గావున దేవతలనుగూడఁ బవిత్రులను జేయునది.

3౬ సర్గము. గంగ త్రిపథగయైనవృత్తాంతము శ్రీరామునకు విశ్వామిత్రుఁడు దెల్పుట.

చం॥ అన విని రామలక్ష్మణులు ♦ హర్షసముత్సుకులై మహోత్మ! యీ
యనఘచరిత్ర దేవమను♦జావనిజాతము నెంతయు న్వినఁ
గొనియెద మాస, మంచుమల♦కూఁతు రదేటికి మూఁడుత్రోవలఁ
గానె! నది యెట్లు కీర్తి గనె ♦ గొప్పగునేఱుల మేలుబంతి యై? ౪౦౫

హర్షసముత్సుకులై = సంతోషముతోఁ దమ కిష్టమైనవిషయముఁ దెలిసికొనఁగోరినవారై - దేవమనుజావనిజాతము = దేవలోకమందు - మనుష్యలోకమందు సంభవించినవిధము-ఎంతయుఁ=మిక్కిలి విస్తరముగా. ఆస=ఆశ. మూఁడుత్రోవలఁ=స్వర్గ-మర్త్య-పాతాళముల మార్గముల-మేలుబంతి=శ్రేష్ఠము. మేలుబంతి మానా అనఁగా పైపంక్తి యనియర్థము. బాలురిష్టరములు వ్రాయ నేర్చుకొనునపుడు మొదటిపంక్తి చక్కఁగా వ్రాయనేర్చినవారు వ్రాసియీయక్షరముల వలె మీరు వ్రాయఁ డని చెప్పుదురు. ఆకారణముచేఁ దక్కినపంక్తులకంటె నది యుత్తమమై యుండును. ఇతరు లనుకరింపఁదగిన దని యర్థము.

గంగకు త్రిపథగ యనుపే రేవచ్చె నని రామచంద్రుని ప్రశ్న. దానికిఁ బ్రత్యుత్తరముగ గంగ యాకాశమునకు - స్వర్గమునకుఁ బోయినవిధము చెప్పఁబడెను. మూఁడవమార్గ మెట్లను విషయ మీసర్గయందుఁ జెప్పఁబడును.

తాత్పర్యము.

గంగావృత్తాంతము పూర్ణముగ వినఁ గోరికఁగలవాఁడై శ్రీరామలక్ష్మణులు మహాత్మా! పాపరహితురాలైన గంగ దేవలోకమందు మనుష్యలోకమం దెట్లు సంభవించెను? ఆమె కంతకీర్తి వచ్చుటకు నేమికారణము? ఏకార్యము చేయుటచే నదులయం దుత్తమురాలయ్యెను?

క౦॥ అని రాకొమరులు వేఁడినఁ, గని వారల మానిమధ్యఁగతగాధేయుం
డనియెను వినుఁడీ వినిచెద, ననఘాత్మకులారా! గంగయవచ్చరితన్. ౪౦౬

రాకొమరులు = రాజకుమారులు - వేఁడినన్ = కోరఁగా - మానిమధ్య గతగాధేయుండు = మునులమధ్యనుండు విశ్వామిత్రుఁడు - హారమున నాయక మణివలె - రెండుప్రక్కల నెదుట - వినిచెదన్ = వినిపించెదను - యావచ్చరితన్ = సంపూర్ణచరిత్రమును. అనఘాత్మకులారా! గంగచరిత్రమును వినుకోరిక గలుగుటచేతనే మీరు పుణ్యాత్ములని తెలియుచున్నది - పాపాత్ముల కాబుద్ధి పుట్టదు.

తాత్పర్యము.

రాజకుమారు లీవిధముగఁ గోరఁగా ఋషులనడుమ నుండు విశ్వామిత్రుఁడు గంగాచరిత్రమునంతయుఁ జెప్పెదను వినుఁడు.

ఉ॥ పూర్వము రామచంద్ర! నెలపూతలదాలుపువేల్పు పెండ్లియై
పార్వతి నిండుహర్షమున, భావజకేళి కుపక్రమింప సా
పర్వశతాబ్దముల్ గడచెఁ, బట్టి యొకండును బుట్టఁ డయ్యె, లో
పర్వినభీతి గుంపు లయి, బ్రహ్మయు లోనగు బాసవాల్గముల్. ౪౦౭-

నెలపూ = చంద్రుఁడను పుష్పమును - తలదాల్పు = తలయందు ధరించిన వేల్పు = దేవత - శివుఁడు. భావజకేళికి = రతిక్రీడకు - సాపర్వశతాబ్దముల్ = నూఱుదివ్యసంవత్సరములు - పట్టి = కుమారుఁడు - ఈశబ్దమునకు సరియైనది బిడ్డ - అపత్యము - ఇచ్చట మగబిడ్డ. బాసవాల్గముల్ = బాసవాల్ = మాట యే బాణముగాఁ గలదేవతల గుంపులు - గీర్వాణశబ్దార్థము గ్రహించునది.

తాత్పర్యము.

రామచంద్రా! పూర్వకాలమున శివుఁడు పార్వతిని పెండ్లియాడి యామెతో మిగుల సంతోషముతో నూఱుదివ్యసంవత్సరములు సంభోగించెను. కాని కుమారుఁడు కలుగఁడయ్యెను. రేతస్స్ఖలనము కాదయ్యెను. కావున నింతకాలమైనను రేతస్స్ఖలనము గాకయుండినచో నదిమైనప్పు డింతబలిష్ఠుఁడు పుత్రుఁ

డు పుట్టునో-వాఁ డెటువంటివాఁడగునో - వానిని సహించు శక్తులో యని దేవతలు భయపడి దేవతలు గుంపు లయి బ్రహ్మదేవునితోడ నిటు లాలోచించిరి.

కం॥ వలిగుబ్బలిసుతకడుపునఁ, గలిగినచో భూత మొకఁడు ♦ గలఁడే యెవఁ డీ
బలిమిని నోర్వ నటంచును, గలఁకను శితికంఠుఁ డాసి ♦ కలితాంజలు లై.౮౦

వలిగుబ్బలిసుత = మంచుపర్వతముకూఁతురు - ఓర్వ = యుద్ధమందు సహింపను - కలకను = మతివ్యాకులత్వముతో - శితికంఠుఁ = శివుని.

తాత్పర్యము.

ఇన్ని సంవత్సరములు సంభోగించినను పార్వతియుఁ జలించినది కాదు. శివుఁడు విరమించినవాఁడు కాఁడు. ఇట్టివానికి నట్టియామెకడుపునందుఁ గుమారుఁడు పుట్టెనేని వానినోర్వ నెవనికి శక్యము. అని వ్యాకులపడి శివుని సమీపించి చేతులు మోడ్చినవారై

తే॥ దేవదేవ మహాదేవ ♦ త్రిభువనైకహితరతాత్మక ఖండము ♦ కృత్తివాస!
కనికరింపుము మాయిక్కులను గ్రహించి,జగము లోపవునీదు తేఁజంబు మోవ.
౮౧

త్రిభువనైకహితరతాత్మక = మూఁడులోకములకు మేలే చేయుటయందుఁ బ్రీతిగలమనస్సుగలవాఁడా - ఇట్లనుటచే లోకహానికరకార్యము నీవు చేయరాదు. నీవిప్పుడు చేయునది యట్టిదయున్న దని భావము కృత్తివాస=చర్మమును వస్త్రముగా ధరించినవాఁడా - తేఁజస్సు = కాంతి - తేజశ్శబ్దమునకు శక్తిమనియు నర్థము గలదు - "తేజఃపరాక్రమే ప్రాణే వర్చి స్యగ్నౌషి రేతసి"-రత్నమాల.

తాత్పర్యము

దేవతలకు దేవతవైనవాఁడ వగులచే మహాదేవా! ముల్లోకములకు మేలు చేయుకోరికగలవాఁడా! చంద్రధరా! నమస్కారంబు. మాయిక్కులను గ్రహించి మాయం దనుగ్రహింపుము. నీతేజస్సువలనఁ గలుగుకుమారుని లోకములన్ని యైన భరింపఁజాలవు.

ఉ॥ దేవియు నీవు వేదహిత♦తీవ్రతపశ్చరణైకశీలతన్
భావజవైరి క్రాలుఁడు, ప్ర♦భాభరితం బగు నీదు తేజమున్
నీవ ధరింపుమీ, జగము ♦ నిశ్చలహార్ష మునం జెలంగఁగాఁ
గావుము దేవ! లోకము ల♦కాండలయంబునఁ గూల్పఁబోకుమీ. ౮౧

దేవియు = పార్వతిదేవియు - వేదహిత = వేదోక్తమై లోకహితమై. తీవ్రత పశ్చరణైకశీలత = ఘోరమైనతపస్సుచేయుటయే ముఖ్యస్వభావముగాఁ గలవాఁడవై - దేవియు నీవు = నీభార్యయైనపార్వతియు నీవు - క్రాలుఁడు =

ఉండుఁడు - తేజమున్ = రేతస్సును - నీవ = నీవే - పార్వతియందు విడువక నీ తేజోమయశరీరమందు - ధరింపుమీ = ఉంచుకొనుము - నిశ్చలహర్షమునన్ = చలనములేని సంతోషముతో - అకాండలయంబు = అకాలప్రళయమున - భావజవైరి = నీవు మదనునిజయించినవాఁడవయ్యు మరల మదనపరవశుఁడవై యిట్టికార్యము చేయుట నీకుఁ దగదుసుమా యని భావము.

తా త్ప ర్య ము.

మున్మథవిరోధీ! పార్వతియు నీవు వేదోక్తమైన ఘోరతపమును సలుపుఁడు కాంతిపూరితమైన నీరేతస్సును పార్వతియందు విడువక నీవ యుంచుకొమ్ము. అట్టులైన లోకములు చలనములేని సంతోషముగలవగును. దేవా! లోకమునకు నకాలప్రళయము కల్పింపక రక్షింపుము [ఇది మహామైథునమని వాడుకయందుఁ జెప్పఁబడినది. పంచమకారులైన శాక్తేయుల కిది (మద్యము మాంసము మత్స్యము, ముద్ర, మైథునము - ఇవి పంచమకారములు ఇవియే వారికి పంచతత్త్వములు.) పరమపవిత్రవ్రతముగా నుండును.]

చం॥ అని కొనియాడువేలుపుల ♦ నాదటఁ దాఁ దిలకించి శంకరుం
డనియె సుపర్వులార! యటు ♦ లౌత, ధరింతుము మేమ వీర్యముఁ
జనములు నిర్జరుల్ ససుఖ♦సంపద వర్ధిలుచుండ్రుగాక, యే
యనఘుఁడు మోచుఁ జెప్పఁడు మ♦హత్తరతేజము జాతి నంతటన్. ౮౧౧

కొనియాడువేలుపులన్ = పొగడుచున్న దేవతలను - ఆదటన్ = ప్రీతితో. తిలకించి = చూచి - అటులౌత = మీరుచెప్పినట్లే కానిండు మేమ = మేమే - అనఁగా నేను నా భార్యయు. వీర్యమున్ = నేను రేతస్సును - నా భార్య శోణితమును. ధరింతుము = వెలుపల విడువము. నాభార్యగర్భంబున నీరెండుఁ గలియనీయ మని భావము. స్త్రీగర్భంబున నివి రెండు కలిసినఁగదా పిండోత్పత్తి. నిర్జరుల్ = దేవతలు.

తా త్ప ర్య ము.

అని యిట్లు స్తోత్రముచేయు దేవతలను శివుఁడు ప్రేమముతోఁ జూచి దేవతలారా! మీరు చెప్పినట్లే చేసెదము. నేను వీర్యమును - పార్వతి శోణితమును మాయందే ధరించెదము. అనఁగా నీ రెండు కలియనీయము. వేఱువేఱుగా నుంచెదము. మనుష్యులు దేవతలు సుఖముగా నుండనిండు.

నా రేతస్సును పార్వతియందు విడువనుగాని వెలుపలకు రాక తప్పదుగదా! అప్పుడు దాని ధరింపఁగలవాఁ డెవఁడు?

ఉ॥ గారవ మార నిట్లు కఱకంఠుఁడు పల్కిన దేవతాళి యీ
ధారిణి నీదు తేజ చలితం బయినఁ ధరియించు నా భవా
నీరమణుండు పోవిడువ, నిండె సకాననపర్వతంబుగా
ధారణి యీశు తేజమున, దానికి బెగ్గిలి దేవసంఘముల్. ౪౧౭

గారవమారఁ = గౌరవ మతిశయిల్లఁగా - కఱకంఠుఁడు = గరళకంఠుఁడు- గరికంఠశబ్దభవము కఱకంఠుఁడు - గ్రామ్యపద మని చిన్నయ్యసూరిగారు వ్రాసిరి గాని యట్లుగా దని తద్భవపద మని సీతారామాచార్యులవారు వ్రాసిరి. భవా నీరమణుఁడు = శివుఁడు - సకాననపర్వతంబుగఁ = అడవులతోఁ బర్వతముల తోడ - బెగ్గిలి=భయపడి

తా త్ప ర్య ము.

గౌరవ మతిశయించునట్లు శివుఁ డిట్లు పలుకఁగా నీతేజము జాలనేని యీ భూదేవి దానిని ధరించు నని దేవతలు చెప్పిరి అంతట శివుఁడు దానినివెలుపల వదలెను. అడియును నడవులు కొండలతోడ భూమియంతయు వ్యాపించెను. అది వ్యాపించువిధము చూచి దేవతలు భయపడిరి.

చం॥ హుతవహుఁ జూచి యి ట్లనియె, నోపుదు వీవ మహోగ్ర పూనఁగాఁ
గ్రతుహరు తేజ నెయ్యుఁ డగు గాడ్పును గూడి యటన్న వల్లె యం
చతఁ డది చొచ్చె దాన నది, యీచు సితాచలరీతి లోకస
మ్మతదిననాథపావక సమగ్రవిభావిభవాభిరామ మై. ౪౧౮

హుతవహుఁ = అగ్నిహోత్రుని - ఓపుదువు = శక్తిగలవాఁడ వగుదువు క్రతుహరు తేజఁ = దక్షునియజ్ఞము ధ్వంసముచేసిన శివుని తేజమును - నెయ్యుఁడు = మిత్రుఁడు - వల్లె = సరి - సితాచలరీతి = తెల్లనికొండవలె - హిమవంతమువలె - లోకసమ్మత = జనులకు సమ్మతమైన, దిననాథ = సూర్యునియొక్కయు - పావక = అగ్నియొక్కయు - సమగ్రవిభా = సంపూర్ణకాంతియొక్క విభవ = సంపదచే - అభిరామమై = మనోహరమై.

తా త్ప ర్య ము.

ఆవల వారు అగ్నిహోత్రునిఁ జూచి అగ్నిదేవా! యీశివతేజస్సును భూమి భరింపఁజాలకున్నది. నీవు వాయుదేవునితోఁగూడి భరింపఁగలవు. కావున నీ వాకార్యమునకుఁ బూనుకొమ్మనఁగా నాయన దానియందుఁ బ్రవేశించెను. ఆకారణమున నది పెద్ద మంచుఁగొండవలె నయ్యెను. అది సూర్యాగ్నుల సంపూర్ణకాంతిచే మనోహరమై లోకసమ్మతమయ్యెను.

తే॥ శరవణం బయ్యె నద్దాన♦జననమంది, యనలసుతుఁ డయ్యెఁగా ర్తికే♦యప్రభుండు
దానిఁగని వేల్పులెల్ల ని♦తాంతముదిత,హృదయులై పూజ సలిపిరి ♦ యీశుగౌరి.
౭౧౪

శరవణము=శర + వనము - తెల్లువనము. "ప్రనిరంత్మర శ్మ రేణోత్థి ణత్వం." అనలసుతుఁడు = అగ్నిహోత్రుని కుమారుఁడు - కా ర్తికేయప్రభుండు = కృత్తి కలపుత్రుఁడైన ప్రభువు - నానిఁ = ఆ కుమారస్వామిని - నితాంతముదిత హృదయులై = మిక్కిలి సంతోషించిన మనస్సుగలవారై.

తా త్ప ర్య ము .

కాలక్రమమున నది శరవణ మయ్యెను. దానియందుఁ బుట్టినవాఁ డగు టచేఁ గుమారస్వామి అగ్నిపుత్రుఁడయ్యెను. ఆయనయే కృత్తికలపుత్రుఁడై కా ర్తికేయుఁ డయ్యెను. కొంద ఱిది జగుప్సాకరమని వ్యాసియున్నారు వారి కెటు లైన నుండుగాక! ఇం దాలోచింపనలసినవిషయములు కొన్ని గలవు. పం డ్రెండుసంవత్సరముల బాలబ్రహ్మచారులకు విశ్వామిత్రునంతటివాఁ డింతపచ్చిగా దీని నిట్లు వివరించి చెప్పవలయునా? తేలికగాఁ బోనిచ్చియుండరాదా? ఇట్లు చెప్పుటలో నాయనయుద్దేశ మేమి? రేతస్థలనము చెప్పుటచే శివుఁడు ప్రాకృత వర్గములోఁ జేరుచున్నాఁడు. శివుఁడు దేవుఁడు కాఁడనుటకు వైష్ణవులు చేయు గొప్ప యాక్షేప మిదియే. ఆ యాక్షేపమునకుఁ దగిన సమాధాన మింతవఱకు నెవరు చెప్పినట్లు లేదు ఈవ్యాఖ్యాత యభిప్రాయమున నిందు గొప్పయోగ రహస్య మున్నది. దానిని బూర్తిగా వివరించి చెప్పనంతటి సామర్థ్యము లేదు. ఇందు భార్యాభర్తల కిరువురి కెన్నిదినములకు రేతస్థలనము కాలేదని చెప్పఁ బడినది. ఒక సంవత్సరము మాత్రమైనను జక్కఁగఁ బ్రాణాయామ మధ్యసించి యొకముద్రయం దున్నవాఁడై భార్యాభర్తలు సంభోగించిరేని యా ముద్రయం దున్నంతకాలము రేతస్సు రజస్సు స్థలనము గాదు. ఇది యోగమున సుప్రసిద్ధ విషయమే. ఒకరుమాత్రము సాధించి రెండవవా రాముద్ర తెలియునివా రై రేని తెలియనివారికిఁ బ్రాణగొడ్డు మగును. తెలిసినవారును దృష్టిలేక సంకట పడుదురు. అప్పుడు దేవతలు శివుని పార్వతిని పొగడిరి.

పార్వతీదేవి దేవతల శపించుట

తే॥ వడఁకుగుబ్బలిగారాబుఁ♦బట్టి యంతఁ, గంటుగొని కింక నాతెఱ♦గంటిగములు
గెంటసము లాడె నోవేల్పుఁ♦గుంటలార, యనుభవింపుఁడుమీచేయు♦నఘ ఫలంబు. ౭౧౫

వడకుగుబ్బలి గారాబుపట్టి = చలిపర్వతముయొక్క ప్రియమైన బిడ్డ- కింకక = కోపముచే - కంటుగొని = విరోధించి - తెఱగంటిగములక = దేవతా

సమూహములను - గెంటసములు = పరుషవాక్యములు - అఘుఫలంబు = పాప ముయొక్క ఫలము.

తాత్పర్యము.

చలిమలకూఁతుఁగైన పార్వతి దేవతలపై పగఁబూని కోపించి యో దేవత లారా! మీరుచేసిన పాపఫలం బనుభవింపుఁ డని నిష్కర్షము లాడెను.

చం॥ అని కనుఁగొనలందుఁ గనఁలంతకు నంతకు మీఱు వారలం
గని తనదోయిటఁ జలముఁ గైకొని మ్రగ్గనయాభిలాషవి
ఘ్నునిహితి నొందఁ జేసితిరి ♦ గావున నోసురలారా! మీకు మీ
వనితలు బిడ్డలం గనరు, ♦ వార లికఁ బనువారు గొడ్డు లై ౨౧౬

వారుచేసినపాపము దానిఫలము చెప్పఁబడుచున్నది. - కనుఁగొనలందు = కన్నులకొనలయందు- కనలు = కోపము- అనగా కన్నులెఱ్ఱగా. దోయిటఁ = అంజలియందు- మ్రగ్గనయాభిలాషఁ = కుమారునిగనవలయు నని నాకుఁగల కోరికను - విఘ్ననిహితిఁ = విఘ్నముచేఁజేసినదానిఁగా

తాత్పర్యము.

అని కనుఁగొనలందుఁ గెంపువాఱుచుండఁగా వారినిఁ జూచి తనదోసిట నీళ్లు తీసికొని 'నాకుఁ గొడుకుఁ గనవలయు నని యుండినకోరికను విఘ్నపఱిచితిరి గా వున మీకు మీస్త్రీలు బిడ్డలఁ గనరు. వారు గొడ్డులై యుందురు' అనఁగా దేవ తాస్త్రీలకు దేవతలవలన బిడ్డలు గలుగరు. కావునఁ బేఁద ఋషిసమో లగువారు మనుష్యులకు భార్యలై బిడ్డలఁ గనిరి. ఈశాపము సామాన్యమైన యప్సరసల కన్వయించునో యన్వయింపదో - వా రొకరి భార్యలు గాకుగదా!

చం॥ అని శపియించి, భూమిఁ గని ♦ యాఁకర మూఁపక యోసి పాంసులా!
మనుమ యనేకభార్య వయి ♦ మాఁకఁ గైకవిధస్వరూప వై
తనయుఁడు నాకుఁ గల్గుటకుఁ ♦ దాలిమి నోరువ వైతి గాన నీ
కును లభియింప కుండెడిని ♦ గూరిమిపుత్రులఁ గాంచు మోహముల్ ౨౧౭

ఆఁకరము = కోపము - ఆగ్రహము, పాంసులా = పాపాత్మురాలా! దుష్టురాలదానా, మనుమ = జీవింపుము, అనేకభార్యవై = అనేకులకు భార్యవై. రాజులందఱు భూభర్తలేకదా! నైకవిధస్వరూపవై = అనేకవిధము లయిన రూపములుగలదానవై, మోహముల్ = సంతోషములు, న + ఏక = నైకము.

తాత్పర్యము.

ఆవల భూమినిఁ గని కోపించి యోసి పాంసులా! నేను బిడ్డలఁ గనుట చూ పోపవైతివి. కావున నీవు అనేకులకు భార్యవై అనేకరూపములుగలదానవై

యుందువుగాక! నీవును ప్రీతితో బిడ్డలఁ గను సంతోషము లేకపోవునుగాక. అని శపించెను. భూపుత్రి - సీత - నరకాసురుఁడు - వీరు భూపుత్రులైనను శేతస్సువలన గర్భముధరించి కనుసుఖము భూమికిఁ గలిగించినవారు కారు.

చ॥ అని గిరిరాజనందన యహంకృతిరోషపరీత యై శపిం
చినఁ బెనసిబ్బితిం గలలు జేజెలు వాంచిన వారిదుఃఖముఁ
గనుఁగొనలేక శంకరుఁడు గౌరిని గూడి ప్రతీచి కేగి ని
ష్ఠను దప ముండె భూరిహిమశైలవరోత్తరశృంగసీమపై. ౮౧౯

గిరిరాజనందన = పార్వతి - అహంకృతిరోషపరీతయై = అహంకారముచేతను రోషముచేతను గప్పఁబడినదై - పెనసిబ్బితిఁ = మిక్కిలి సిగ్గుచే - తమ భార్యలితరులకు బిడ్డలు గనువారుగా నైరిగదా యని సిగ్గు. జేజెలు = దేవతలు - రూ - జేజేలు. ప్రతీచి = పడమర - భూరి = గొప్పదగు - హిమశైలవర = పర్వతశ్రేష్ఠములందు శ్రేష్ఠమగు హిమవత్పర్వతముయొక్క - ఉత్తర శృంగసీమపై = ఉత్తరపువైపుననుండు శిఖరప్రదేశమునందు.

తాత్పర్యము.

అని పార్వతీదేవి యహంకారరోషములతో శపింపఁగా దేవతలు సిగ్గుచేఁ దలలు వంచుకొని దుఃఖించిరి. వారి దుఃఖము చూడలేక శివుఁడు పార్వతితోడ హిమవత్పర్వతము నుత్తరశిఖరమునకుఁ దపస్సు చేయఁబోయెను.

గంగావిషయమైన రామచంద్రమూర్తిప్రశ్నకుఁ బార్వతీచరిత్ర మేల చెప్పవలసివచ్చె నని సందేహింపరాదు. ముందు చెప్పఁబోవుకథకుఁ బార్వతికి సంబంధము కలదు. కావునఁ జెప్పవలసివచ్చెను.

క౦॥ ఎఱిఁగించితిఁ గఱుకంఠుని, తెఱవచరిత్రంబు నెల్లఁ దెలియఁగ మీకున్
దెఱఁ గొప్పఁగ గంగఁ దెఱుం, గెఱిఁగించెద వినుఁడు తమ్ముఁడీవును వేడ్కన్. ౮౧౮

కఱుకంఠుఁడు = శివుఁడు.

తాత్పర్యము.

పార్వతిచరిత్రము మీకుఁ దెలిపితిని. ఇఁక గంగచరిత్రము చెప్పెద వినుఁడు.

32 సర్గము. కుమారస్వామి జననచరిత్రము

ఉ॥ తొల్లి పినాకపాణి యతిదుర్భరఘోరతపం బొనర్పఁగా
నెల్లబుషీశ్వరుల్ దివిజు లేగి పితామహుఁ గాంచి భారతీ
వల్లభ! మాకు నొక్కఁడళవాయి నొసంగితి వాశివుండు దాఁ
జల్లనిగుంటిపైఁ దపముఁ జల్పఁగఁ జొచ్చె నుమాసమేతుఁ డై. ౮౨౦

పినాకపాణి = పినాక మను పేరుగల వింటిని చేతియందుఁగలవాఁడు- శివుఁడు. అతిదుర్ధరఘోరతపంబు=మిక్కిలి యతిశయమైన తీవ్రతపమును. భారతీవల్లభ= సరస్వతీదేవికి భర్తయైనవాఁడా! దశవాయి=సేనానాయకుఁడు. చల్లనిగుంటి= చల్లనికొండ - హిమవత్పర్వతము. ఉమాసమేతుఁడై = పార్వతీదేవితోఁ గూడినవాఁడై.

తాత్పర్యము.

మీఁద వివరించినట్లు శివుఁడు పార్వతితోడఁ దపస్సుచేయ హిమవంతము నకుఁ బోఁగా దేవతలందఱు ఋషీశ్వరులు బ్రహ్మయొద్దకుఁబోయి వాణీశా! పూర్వము మాకు సేనానాయకునిఁగా శివు నిచ్చితివి ఆయన యిప్పు డాకృత్యము మాని తపస్సుచేయ హిమవంతమునకుఁ బోయెను.

ఉ॥ ఆసల నేమి చేయఁదగు ♦ నయ్య జగంబులమేలుకోరి వా
ణీవర! మాకు నేడుగడ ♦ నీవ కదయ్య, యథోచితంబు సం
భావన సేయవయ్య, యని ♦ ప్రార్థన చేయఁగ వారిఁ జూచి బ్రా
హ్మీవిభుఁ డూఱడించుచును ♦ మేలగు తేనియ లొల్లుపల్లులన్. ౮-౭౧

ఏడుగడ=రక్షకుఁడు - కం. గురుఁడును దల్లియుఁ దండ్రియుఁ । బురుషుఁడు విద్యయును దైవమును దాతయు నాఁ । బొరినేడుగడయుఁ దానై । హరి నను రక్షించుఁగాక యనవరతంబున్ వాసి. ౧ ఆ. పురుషుఁడనఁగా భర్త. ఏడు విధముల దిక్కయినవాఁడు ఏడుగడ. బ్రాహ్మీవిభుఁడు=సరస్వతిమగఁడు.

తాత్పర్యము.

ఇప్పుడు జగత్తును రక్షించుటకై ప్రజలమేలుకోరి మేము చేయఁగోరిన దేమి? రాక్షసులా జగమును మమ్మును బిడింపువారు. వారితోడ దినదినము పోరే. యుద్ధముచేయుటకుఁ దగిన బలవంతుఁడు సేనానాయకుఁడు లేకుండిన మేమేమి చేయఁగలవారము? పార్వతిశాపమున కెడుతుమా? రాక్షసులతన్నుల కెడుతుమా? కావున నుచితకార్య మేదో యాలోచింపుము - అని ప్రార్థింపఁగా బ్రహ్మదేవుఁడు తియ్యనినూటల వారి సమాధానపఱిచి యిట్లనెను.

చ॥ వలిమలపట్టిశాపనిధి ♦ వాస్తవ, మయ్యది తప్ప దెప్పుడున్
గలుగదు మీకు సంతు నిజ♦కాంతలయం దది యుండి నింకు, నే
ల్వులమొగ మొక్కనిం దనయుఁ ♦ బుట్టఁగఁ జేయును గంగయందు, న
య్యలఘుపరాక్రముండు పృత♦నాఘుఁడై మిముఁ గాచుచుండెడిన్. ౮-౭౨

వలిమలపట్టి = మంచుఁగొండ ఱేడు - పార్వతి. సంతు = సంతానము. నిజకాంతలయందు = మీమీ భార్యలయందు. వేల్పులమొగము = అగ్ని

హోత్రుడు. అగ్ని ముఖావై దేవా యని ప్రమాణము. మనుష్యుల నోట నన్న ముపెట్టకొనిన దేహమున వ్యాపించునట్లు దేవతలకుముఖ మగ్ని కావున నాయ నయందు హోమముచేసిన దేవతలు గ్రహింతురు. పృతనాధిపుఁడై = సేనా నాయకుఁడై.

తా త్ప ర్య ము.

దేవతలారా! పార్వతిశాపము దప్పునదికాదు. అది యథార్థమే యగును. దానికి మీరిప్పుడు వగచి ప్రయోజనములేదు. మీ భార్యలందు మీకు సంతా నము లేదు. కాఁబట్టి యది యట్లుండ నిండు. సేనానాయకుఁడు లేఁ డంటిరి. గంగయందు నగ్నిహోత్రున కొకకుమారుఁడు గలుగఁగలఁడు, వాఁడు సేనా నాయకుఁడై మిమ్ము రక్షించును.

ఉ॥ గంగయు గారవించుఁ దన♦గాదిలిపుత్రుఁడు గాఁగ నాతనిన్
రంగుగ సమ్మతించు గిరి♦రాజకుమారియు, సందియంబు నా
త్మం గనకుండుఁ డించన వి♦ధాతను సంస్తుతిఁ దన్ని దేవతల్
చంగున వెండికొండకును ♦ రాగి కృశానునిఁ జూచి ప్రీతులై. ౪౩

గాదిలిపుత్రుఁడు = ప్రియకుమారుఁడు. తనకిష్టములేని కార్యముచేసెనని భూమిపైఁ గోపించిన పార్వతి గంగపైఁ గోపింపదా యనిన నామె తనయక్ష యూటచే నాకుమారుఁడైననేమి నాయక్షకుమారుఁడైననేమి యని యూర కుండును.

తా త్ప ర్య ము.

గంగాదేవి యతనిని దనపుత్రుఁడని గారవించును. పార్వతీదేవియు నట్లులే తనకుమారుఁడని యంగీకరించును - సందేహములేదు. అనిన వారలు బ్రహ్మను స్తుతించి కైలాసమునకుఁబోయి యగ్నిదేవునిఁజూచి సంతోషించినవారైరి.

కం॥ విశ్వావసులోలాత్మక, వైశ్వానర పడయఁ దివుకు ♦ వరఁటలు సుతునిన్
విశ్వజనీనం బిన నీ,యీశ్వర తేజంబు విడువు♦మీ సురతతినిన్. ౪౪

విశ్వావసులోలాత్మక = ప్రపంచమునుఁ రక్షించునాసక్తగలవాఁడా. వైశ్వా నర = విశ్వానరుఁడను ఋషికుమారుఁడు వైశ్వానరుఁడు - అగ్నిహోత్రుఁడు- విశ్వజనీనంబు = ప్రపంచంబునకు హితమైనది.

తా త్ప ర్య ము.

ప్రపంచరక్షణమం దాసక్తిగల యగ్నిదేవా! నీవుధరించిన యీశ్వరుతేజం బుగ గంగయందు విడిచి కుమారునిఁ గనుము. లోకజనులకెల్ల నిది హితమైన కార్యము.

మ॥ అని ప్రార్థించినఁ బావకుండు సితశై ♦ లాధ్యక్షుజ్ఞ డాయఁగాఁ
జన నాగంగయు సమ్మతించి సతి యై ♦ సౌందర్యసంపత్తియై
జనుదేర్ప సకలాంగకంబులను దే ♦ జఃపాతముం జేయ స్వ
ర్ధునిపూరంబు సమస్తముం బరఁగె నెం♦తో తేజసన్, గంగయున్. ౮-౩౫

పావకుండు = అగ్ని - సితశైలాధ్యక్షుజ్ఞ = గంగను - డాయఁగన్ = సమీపింపఁగా - సకలాంగకంబులను = అన్ని యవయవములనుండి - తేజఃపాతమున్ = తేజస్సుపడునట్లు దీనివలన నిది మనుష్యభార్యాభర్తలు కలిసినట్లుగా నని యేర్పడుచున్నది వాస్తవమునఁ బురుషదేహమునందు రేతస్సాకస్థలమందే కాదుండునది. దేహమంతయు వ్యాపించియుండును. అవయవములనుండి యనటచే నీయర్థమే గ్రహింపవలయును. స్వర్ధునిపూరంబు=గంగానదియొక్క ప్రవాహము - తేజసన్ = ప్రకాశముచే

తాత్పర్యము.

అని వేఁడఁగా నగ్ని దేవుఁడు సమ్మతించి గంగను సమీపించెను. ఆమెయు సంగీకరించి సౌందర్యనంగమైన రూపము ధరించి రాఁగా నగ్నిహోత్రుఁడు తన సర్వావయవములనుండి తనయం దున్న తేజస్సు విడిచెను. దానిచే గంగా ప్రవాహమంతయు మిగుల తేజస్సుచేఁ బ్రకాశించెను.

ఉ॥ దుస్సహమయ్యె నోప నిక ♦ దుర్భరమౌ భవదీయతేజమున్
త్రెస్సెడి నంగకంబు లివె ♦ దీనతఁ జెందితి దగ్ధనైతి నం
చున్సురు మంచు నున్నఁ గని ♦ నొయ్యనఁ గొమ్ములవేల్పు భగ్నరం
హస్సురవాహినిం గని స♦యంబునఁ బల్కెను గార్యవేది యై. ౮-౩౬

దుస్సహము = సహింపరానిది - దుర్భరము = భరింపరానిది - త్రెస్సెడిన్ = చీలిపోవుచున్నది - కొమ్ములవేల్పు=అగ్నిహోత్రుఁడు - "చత్వారిశృంగ" అని ప్రమాణము - భగ్నరంహస్-చెడిన వేగముగల - సురవాహినిన్ = గంగను (దేవనదిని) కార్యవేది- మిగఁగల కార్యము తెలిసినవాఁడు.

తాత్పర్యము.

గంగాదేవి యగ్నిహోత్రునితో దేవా! నే నీగర్భమేఁ గ సహింపలేను. నీ తేజస్సు భరింపరాక యున్నది. అవయవములు దుర్బలములై తెగిపోవుచున్నవి. దేహమా! మండిపోవుచున్నది. అని యున్న రని నిట్టూర్చుచు దీలుపడిన గంగను జూచి యగ్నిహోత్రుఁడు కాఁగల కార్య మాలోచించి యిట్లనెను.

కం॥ హైమగిరిపాదతలమున, హైమవతీ! విడువు గర్భ ♦ మన నాసతియుఁ
బ్రేమంబున నటు చేయఁగ, హేమము రజతంబు నయ్యె ♦ నిల యచ్చోటన్.
౮-౭౭

హైమగిరి=మంచుఁగొండయొక్క - పాదతలమునఁ= క్రిందిప్రదేశమునందు- తేజము- అగ్నిచే దగ్ధమై శ్వేతపర్వతమువలె నుండుదానిని.

తా త్ప ర్య ము.

గంగా! నీవు నీగర్భమును హిమవంతము క్రిందిభాగమున నేలయందు విడువు మని చెప్పఁగా ఆమెయును నాప్రకారమే శుక్లశోణితముల విడిచెను ఆప్రదేశ ము బంగారు వెండి యయ్యెను శివరేతస్సు పాదరస మందురు. రసవాదులు పాదరసమునుండి వెండి బంగారు చేయుదురు. ఈ ఘట్టమునం దా ప్రక్రియ గుప్తముగాఁ జెప్పఁబడినది. తొలుత భూస్థాపనము, ఆవల నగ్నిపుటము, ఆవల నీళ్ళలోవేయుట లోనైనవి యాక్రియాంగములు. 'నాగరసగంధకం - హేమరస మర్దనమ్ బాలరవిచుంబనం - హేమకరో హేమకరో.' అని బంగారుచేసెడి విధము. ఈ శ్లోకమునకు సరియైన యర్థము తెలియక రసవాదు లనేకులు చెడిరి.

ఉ॥ తక్కటిఱొఁదభాగములు ♦ తామ్రము నల్లనియిన్ము నయ్యె, మ
ట్టెక్కడ సీసమం దగర ♦ మేర్పడె నక్కడ, నద్ది పాఱునా
యిక్కలఁ బెక్కుధాతువులు ♦ వృద్ధి గనెఁ, మఱి గర్భ మేమెడ
జొక్కఁగ నిల్పె నాశరవ♦ణంబు సశైలము మించె హైమ మై.
౮-౭౮

తక్కటి = మిగిలిన - ప్రత్యక్షముగా తేజస్సుగల యవి - భూమిభాగములు - ఱొఁదము = దానితీక్ష్ణముచే గాలి బూదియైన భాగములు - తామ్రము = రాగి - మన్ను = మలినము - శరవణంబు = తెల్లువనము - హైమమై = బంగారై.

తా త్ప ర్య ము.

దాని వేడిమికిఁ గాలి బూదియైన ప్రదేశము రాగియు మయ్యెను. మన్నునిలి చినచోటు సీసము తగరమయ్యెను. ఇంతియగాక యది ప్రవహించిన చోట ననేకధాతువు లేర్పడెను. ప్రత్యక్షముగా గర్భ మెక్కడ నిలిచెనో యాతెల్లు వనము బంగారుమయ మయ్యెను. దీనివలన నన్నిలోహములు పాదరసము నుం డియే యుత్పత్తికాఁగలవని తెలిసెడిని పూర్వులు రహస్యవిషయములు తెలిపెడి మార్గమిదియే. ప్రత్యక్షముగాఁ జెప్పరు.

చే॥ అచటివృక్షులతాగుల్మ ♦యవసములును, హాటకం బయ్యె నదిమొద ♦లగ్నితుల్య
కాంతిసంపద వహియించి ♦ కనక మనఘు, జాతరూప సమాఖ్యఁ బ్ర♦శస్తిఁగాంచె.
౮-౭౯

వృక్ష - లతా - గుల్మ - యవసములును = చెట్లు తీఁగలు పొదలు పచ్చ గడ్డియును. హాటకము = బంగారు, అగ్నితుల్యకాంతి = అగ్నితో సమానమైన కాంతి, కనకము = బంగారు, జాతరూపనామాఖ్య = జాతరూప మనుపేరు, జాతరూపము = శ్రేష్ఠమైన రూపముగలది.

తాత్పర్యము.

అది వ్యాపించినచోట నండిన చెట్లు - తీఁగలు - పొదలు - పచ్చిక కూడ బంగారమయ్యెను. అది మొదలు బంగారు అగ్నివర్ణమును ధరించుటచే జాతరూప మనుపేరు కలదయ్యెను.

శ్రీకుమారస్వామి జననము

సీ॥ అందు జనించిన♦నందను గనఁగొని, బృందారకులును బు♦రందరుండు
నందించి స్తన్య మీ♦యం దగఁ బెరిఁపి, నంగఱఁ గృత్తికా♦సుందరుల
డెందంబులను బొంగి ♦నందనుఁగా మాకు,నొందింతు రేనీయ♦కొందు మనిన
సందేహమేల యీ♦కంను జగంబుల,యం దెల్లఁ గృత్తికా♦నందనుఁ డనఁ

తే॥ గార్తికేయుఁ డనంగను ♦గాంచుఁ గీర్తి, నిన వారలు హర్షించి ♦యక్షుమారు
బోరుకాడించి చన్నిచ్చి♦పాలఁతులెల్లఁ, బుత్రుఁడంచునుభావించి♦పొలుపుగనిరి.
౮౩౦

పెరరేపఁ = పెరిపింపఁగ - స్తన్యము = చనుఁబాలు - ఈయకొందుము = అంగీకరింతుము - కంను = శిశువు - బోరుకాడించి = స్నానముచేయించి

తాత్పర్యము.

ఆశరవణమందుఁబుట్టిన కుమారునిఁ జూచి యింద్రుఁడు మొదలైన దేవతలాయన తమకు సేనాపతియని బ్రహ్మచెప్పిన కారణమున బాలునికిఁ జనుఁ బాలిచ్చుటకుఁగాను కృత్తిక లను స్త్రీలను ప్రేరింపఁగా వారు మనస్సులందు సంతోషమున నప్పాగి 'దేవతలారా! మీ రీయనను మాకుఁ గొడుకుగా నంగీకరించితిరేని మీరు కోరినట్లు చేయుదు' మనిన వారు దానికి సమ్మతించి యీ బాలుఁడు మీ పేర కృత్తికానందనుఁడని కార్తికేయుఁడని పేరొందుననిరి. వారును సంతోషించి యా బాలునికి నీళ్లుపోసి చన్నిచ్చి యా యార్వురు స్త్రీలు తమ బిడ్డ యనియే భావించిరి

కం॥ గర్భపరిస్రవమున బ్రా,దుర్భావము నొందెఁ గానఁ ♦ దోరంబుగ నీ
యర్భకునకు స్వర్గంబునఁ,స్వర్భూభువనములఁ బేరు♦చనునని రమరుల్. ౮౩౧

గర్భపరిస్రవమునన్ = గర్భము జాఱుటచే - ప్రాదుర్భావము = పుట్టుక - అర్భకునకున్ = బాలునకు - స్వర్భూభువనములన్ = స్వర్గలోకమందు భూలోకమందు,

తా త్ప ర్య ము.

గర్భము జాఱుటచేఁ బుట్టినవాఁడు కావున నీబాలునకు స్కందుఁడనుపేరు తగునని దేవత లాపేరేపెట్టిరి. మనుష్యులు దేవత లాపేరనే యాయనను బిలిచిరి.

కం॥ జాఱఁగఁ జన్నుల దుగ్ధము, లాఱుగురుం గృత్తికలును ♦ నట్లు గదిసినఁ దా
నాఱు మొగంబులఁ గైకొని,పోఱఁడుపాల్గ్రోవియొక్క ♦పూఁటనవెలిఁగెన్.౮-3౭

దుగ్ధము = పాలు - పోఱడు = బాలుఁడు.

తా త్ప ర్య ము.

నేను ముందు పాలిచ్చెద ననిన నేను ముందు పాలిచ్చెద నని కృత్తిక లాఱుగురు నొక్కసారి రాఁగా నా బాలుఁడు ఆఱుముఖంబులు ధరించి యారువ్వు రచనబాలున నొక్కసారిత్రావి యొక్కపూటకే వృద్ధిగాఁజేసె

చం॥ తనదుబలంబుకల్గి నతి♦దారుణమౌప్రవిదారణంబునఁ
దనజచమూసమూహములఁ♦గర్వ మణంప, నిలింపు లాశ్వవా
హినిదశవాయిఁగా నతని ♦ నిచ్చఁగఁ దా రభిషిక్తుఁ జేసి, రో
యనఘ! సురాపగాచరిత♦మంతయు నంగ సనిస్తరంబుగన్ ౮-33

దారుణము = భయంకరము, ప్రవిదారణము = యుద్ధము-చమూ = సేనల, నిలింపులు=దేవతలు - ఆశ్వవాహిని = రెండుసేనయొక్క, సురాపగా చరితము = దేవనది యగు గంగయొక్క చరిత్రము

తా త్ప ర్య ము

తన బలసంపదచే ఘోరమైన యుద్ధమందు రాక్షససేనాసమూహముల గర్వ మణంపఁగా దేవతలు తనసేనలకు నాయకునిగా నాయన కభిషేకముఁ జేసిరి. నాయనా! రామచంద్రా! యీవిధముగ నీకు గంగాదేవి చరిత్రమంతయుఁ జెప్పితిని.

కం॥ ఈకొమరసామిచరితం, బాకర్ణించినగుణాఢ్యుఁ ♦ డవనీశ్వరపు
త్రా! కడుధన్యుఁడు పుణ్యుం,డై కల్యాణములఁ గూడు ♦ ననవరతంబున్. ౮-3౮

కొమరసామి = కుమారస్వామి-ఆకర్ణించిన=వినిన, అవనీశ్వరపుత్రా = రాజకుమారా - అనవరతము = ఎల్లప్పుడు - కల్యాణము = శుభము.

తా త్ప ర్య ము.

ఈ కుమారస్వామిచరిత్రము వినిన పుణ్యాత్ముఁడు రాజకుమారా, రామచంద్రా! మిగులఁ బుణ్యుఁడై యెల్లప్పుడు శుభముల నందుచుండును.

భారతేమునందువలె నడుమునడుము గ్రామ్యకథలు లేక యఖండరామచరిత్ర మైన రామాయణమందు కుమారస్వామిచరిత్రము చెప్పి వాల్మీకి రసభంగము గావించినాఁ డని యొక వైష్ణవుఁడు వ్రాసెనుగాని యీగంగాకథనము భగవత్పా దతీర్థమహిమవర్ణన మని యాయన యేలగ్రహింపఁ డయ్యెనో.

విష్ణుకథయం దీమాత్రము శివసంబంధము సహింపలేనివాఁడు తనపితా మహులకుఁ దర్పణము విడుచునపుడు అస్మత్పితామహం గోత్రం రుద్ర రూప మ్మని చెప్పఁడేమో.

కం॥శ్రీకార్తికేయభక్తుఁడు, కాకుత్స్థమణీ! సుఖించి ♦ ఱేమ సుతపౌత్ర శ్రీకలితుం డయి మించిన, సాకమునం గాంచు స్కంద♦సాలోక్యంబున్. ౨౩౫

కార్తికేయ = కుమారస్వామియొక్క. ఱేమ్ = భూమియందు. సాకము నన్ = ఉత్సవమున, సంతోషమున. స్కందసాలోక్యము = కుమారస్వామి యుండు లోకము.

తాత్పర్యము.

ఈకుమారస్వామిభక్తుఁడు భూమియందు కొడుకులతో మనుమలతో సంప దతో సుఖించి చచ్చి కుమారస్వామిలోకమునకుఁ బోవును.

—*— ౩౩ సర్గము. సగరచక్రవర్తి వృత్తాంత ప్రారంభము —*—

చం॥అని యిటు వల్కి వెండియును ♦ నాధరణీశకుమారయుగ్మముం గని వచియింపఁగాఁ దొడఁగెఁ ♦ గౌశికుఁడుఁ మును మీయయోధ్యకుం జనపతి శూరవర్యుఁ డతి♦సత్కృతిలోలుఁడు లోకపాలనా వనుఁడు యశోవిభాస్వరుఁడు ♦ వర్తిలెఁ దా సగరాభిధానుఁ డై ౨౩౬

వెండియును = మఱియును, సత్కృతిలోలుఁడు = మంచికార్యములను జేయు టయం దాసక్తిగలవాఁడు, లోకపాలనావనుఁడు = ప్రజలరక్షించుటయందు సం తోషముగలవాఁడు. యశోవిభాస్వరుఁడు = కీర్తిచే బ్రకాశించువాఁడు. సగ రాభిధానుఁడై = సగరుఁ డను పేరుగలవాఁడై. గంగ భూలోకమునకు వచ్చిన విధము చెప్పఁబోవుచున్నాఁడు.

తాత్పర్యము.

ఇట్లుచెప్పి గంగ భూలోకమునఁ బ్రవహించుకారణము చెప్పఁదలఁచినవాఁడై రామలక్ష్మణులతో నిట్లనియెను. పూర్వము మీయయోధ్యకు మిగులశూరుఁ డును, సత్కార్యములం దాసక్తిగలవాఁడును, ప్రజలను బాలించుటయందు సంతోషముగలఁవాఁడును, కీర్తిమంతుఁడు నగు సగరుఁ డనువాఁడు చక్రవర్తి యై యుండెను.

కం॥ ఆతండు దనకు నొక తను,జాతుండును లేమి మిగుల ♦ సంతాపించెన్
బూతుండును సద్గుణవి,ఖ్యాతుండును నైనకొడుకు ♦ గలుగునె యనుచున్.౮32

తనుజాతుఁడు = కుమారుఁడు - పూతుఁడు = పవిత్రుఁడు.

తా త్ప ర్య ము .

ఆయన తన కొకఁడైనఁ గుమారుఁడు లేనికారణముచేత నొకఁడైన పవిత్ర ముగల నడవడిగలవాఁడు మంచిగుణములుగలవాఁడు పుట్టఁ డాయెఁగదా యని మిగుల సంతాపించెను.

ఉ॥ నిర్భరతేజుఁ డైనధర♦ణీపతికిన్ సతు లిర్వు, రందు వై
దర్భతనూజ కేశిని సు♦ధర్మవిలోలయు నిత్యసత్యసం
దర్భయు జ్యేష్ఠ యయ్యెను, ని♦తాంతసురూప యరిష్టనేమికిన్
గర్భజ యైనయాసుమతి ♦ ఖ్యాతి వహించెఁ గనిష్ఠభార్యయై. ౮3౫

నిర్భరతేజుఁడు = అధికమైన తేజస్సుగలవాఁడు. ఇర్వురు = ఇద్దఱు - వైదర్భతనూజ = విదర్భదేశపురాజుకూతుఁరు. ఈమెపేరు కేశిని. అందమైన వెండ్రుకలు గలది. సుధర్మవిలోల = మంచిపుణ్యకార్యములు చేయుటయందు మిగుల నాసక్తిగలది. నిత్యసత్యసందర్భ = ఎప్పుడు సత్యముతోనే కూడియుండు నది. జ్యేష్ఠ = పెద్దభార్య - నితాంతసురూప = మిక్కిలియందగత్తె - అరిష్ట నేమికిన్ = అరిష్టనేమి యనువానికి, కశ్యపునకు. గర్భజ= కూతుఁరు. ఈమె పేరు సుమతి. ఈమె చిన్నభార్య. ఈమె గరుత్మంతుని చెల్లెలు.

తా త్ప ర్య ము.

మిగులఁ దేజోవంతుఁడైన యీ సగరునకు నిరువురు భార్యలు. అందొకతె కేశిని. ఈమె విదర్భరాజుకూఁతురు. పుణ్యకార్యములం దాసక్తిగలది. నిత్య సత్యవ్రత. ఈమె పెద్దభార్య. చిన్నభార్య సుమతి. ఈమె మిగుల చక్కనిది. అరిష్టనేమి కూఁతురు.

ఉ॥ దస్రసమానమూర్తి తన♦దారలతోఁ జని భక్తిమై భృగు
ప్రస్రవణాఖ్యశైలమున ♦ వర్షశతంబు దపం బొనర్ప నా
యస్రపవైరితేజునకు ♦ నాదటఁ దోఁచి భృగుండు నిండుమో
దాస్రులఁ జూచునాతనికి ♦ నర్థిలి నిచ్చె వరిష్వయిం గృపన్. ౮3౬

దస్రసమానమూర్తి = అశ్వినీదేవతల సౌందర్యముతో సమానమైన సౌంద ర్యముగల యాకారముగలవాఁడు - దారలతోన్ = భార్యలతో - అస్రప వైరి = రాక్షసవిరోధి - అస్రపులు = నెత్తురు పానముచేయువారు - మోదా స్రులు = ఆనందబాష్పములు.

తా త్ప ర్య ము.

సౌందర్యమం దశ్వినీసుతులతో సమానుఁడైన యా సగరుఁడు - భృగు ప్రస్రవణ మను పేరుగలపర్వతమునందు నూఱు సంవత్సరములు తపస్సు చేయఁగా విష్ణుతేజముగల యాతనికి భృగుఁడు ప్రత్యక్షమై యానందబాష్ప ములు గురియఁ దన్నుఁజూచు నా రాజునకు రెండువరము లిచ్చెను.

ఉ॥ పుత్రులు నీకుఁ బెక్కు రిలఁ ♦ బుట్టెదరయ్యా, భవద్యశోలతల్
ధాత్రిని నిండు మెండుగను ♦ ధాత్రిప! వంశకరుండు నొక్కఁడే
పుత్రుఁడు పుట్టు నొక్క తెకుఁ ♦ బుత్రకషష్టిసహస్ర మంబురు
ణ్మేత్ర కొకర్తె కంచను ము♦నిం గని మ్రొక్కి వచించి రంగనల్. ౮౪ం

పెక్కురు = అనేకులు - భవద్యశోలతల్ = నీకీర్తి యను తీఁగలు - వంశ కరుండు = వంశమును నిలుపువాఁడు - షష్టిసహస్రము = అఱువదివేలమంది.

తా త్ప ర్య ము.

రాజా! నీకుఁ గుమారులు పెక్కురు గలిగెదరు. నీకీర్తియు లోకమున వ్యాపించును. నీభార్య లిరువురిలో నొకతెకు వంశము నిలుపువాఁ డొకఁడే కొడుకు పుట్టును. మఱియొకతెకు నఱువదివేలమంది జనింతురు - అని చెప్పెను.

తే॥ సత్య మగుఁగాక నీసూ క్తి ♦ సత్యవచన
యేకపుత్రుండు జనియించు ♦ నెవ్వతెకునో
యెవతె కుదయింత్రు బహుసుతు ♦ లెఱుఁగఁ బలుకు
మనిన మీకోర్కి చొప్పున ♦ నగుత మనియె. ౮౪౧

తా త్ప ర్య ము.

ఆమాటలు విని యాస్త్రీలు 'ముసీంద్రా! నీమాట సత్య మగునుగాక. మాలో నొకఁ డెవతెకుఁ బుట్టున, అఱువదివేలమంది యెవతెకుఁ బుట్టుదురు, తెలు పు'మనిన భృగుండు మీ రెవ రెట్లుగోరిన నట్లగు ననియె.

ఉ॥ అంతట మానికాంతుఁడు త♦దంగనలం గని కాంతలార! మీ
స్వాంతముచొప్పు చెప్పుఁ డిఁక ♦ సంతతికారణ మేకపుత్రుఁ డే
కాంతకు నిష్టుఁ డౌ, బలులు ♦ గాఢయశుల్ బహుపుత్రవర్యు లే
కాంతకు నిష్టు లౌదు రనఁ ♦ గంజదళాక్షులు మానివర్యతోన్. ౮౪౨

స్వాంతముచొప్పు = మీమనస్సున నుండువిధము.

తా త్ప ర్య ము.

అట్లుచెప్పి, 'సతీమణులారా! మీయిష్టము చెప్పుఁడు. మీలో నెవతె కొక

పుత్రుఁడు కావలయునో యెవతెకు ననేకపుత్రులు కావలయునో చెప్పుఁ' డన వా రామునీంద్రునితో రాజుసమక్షంబున ని ట్లనిరి.

తే॥ చెప్పి రిట్లని యందుఁ గేశిని వచించె,వంశకరుఁ డైనతనయుఁడు♦ వలయు ననుచు నలసుపర్ణసహోదరి ♦ యభిలషించె, సుతుల నఱువదివేవుర ♦ క్షితిపుమ్రోల. ౮౪3

తా త్ప ర్య ము.

మునీంద్రా' వంశప్రతిష్ఠాపకుఁ డైనకొడు కొక్కండు నాకుఁ గావలయు నని కేశిని కోరెను. తనకు బహుపుత్రులు కావలయు నని గరుత్మంతుని చెలియ లగు సుమతి కోరెను.

క॥ అంతట ముని వీర్ప్సాని భూ,కాంతుఁడు నిజపురికి నరిగెఁ ♦ గాంతాయుతుఁ డై కొంతవడి యిట్లు చన నా,కాంతలు గర్భములు దాల్చి ♦ క్రాలిరి వేడ్కన్. ౮౮౮

వీర్ప్సాని = సెలవుతీసికొని.

తా త్ప ర్య ము.

ఇట్లు వరములు పొందినవాఁ డైన సగరుఁడు మునిసెలవుతీసికొని తన పట్టణము నకు భార్యలతోడఁ బోయెను. ఇట్లు కొంతకాల మరుగఁగా వారికి గర్భములు నిలిచెను.

తే॥ తామరసనేత్ర కేశిని♦తనయుఁ గాంచె,నతఁడ యసమంజుఁడనఁగ వి♦ఖ్యాతిఁదనరె గర్భతుంబంబు జనియించెఁ ♦ గలికి సుమతి, కందు నఱువదివేవురు♦కందు లొదవ. ౮౮౯

తా త్ప ర్య ము.

కమలములవంటి కన్నులుగల కేశిని యొకకుమారునిఁ గనియెను. వీనిఁ బే రసమంజుఁడు. రెండవభార్య సుమతికి గుండ్రని గర్భపిండము పుట్టెను. దానిని బగులఁదీసికొని యఱువదివేలమంది శిశువులు జనించిరి. ఇది గాంధారి గర్భతుం బమువలె మెనక విభజనీయమైనది కాదు.

ఉ॥ దాదులు నేతికుండలను ♦ దచ్చిశుకాండము నుంచి నేర్పు మై బ్రోది యొనర్చుచుండఁగను ♦ బోయెఁ జుమీ బహుకాల, మంత దా యాదులు ప్రాప్తయౌవనులు ♦ హారివిహారులు నైరి, యందు వ్యా పాదితబాలకుం డగుచు ♦ వర్తిలె నాయసమంజుఁ డుగ్రుఁ డై. ౮౮౬

శిశుకాండము = పిల్లవాండ్ర సమూహము. ప్రోది = రక్షణము. దాయా దులు = కుమారులు. వ్యాపాదితబాలకుండు = పిల్లవాండ్రను జంపువాఁడు. ఉగ్రుఁడై = క్రూరుఁడై.

తాత్పర్యము.

ఆ పిల్లవాండ్రగుంపులో నొక్కొక్కని నొక్కొక్కనేతికుండలో నుంచి దాదులు నేర్పుతో సాకుచుండఁగాఁ గలకాలము జరిగెను ఆవలి వారందఱు యౌవన వంతులును నందముగ విహరించువారు నైరి అందుఁ బెద్దభార్యకుమారుఁడు సమంజుఁడు దూరిబాలకులను జంపువాఁడయ్యెను.

కం॥ పౌరులబిడ్డల సరయూ,పూరంబుల వైచి వారు ♦ బుటుకున మునుఁగన్
నీరంబులపైఁ దేలఁగఁ, దీరంబుననుండి కనుచుఁ ♦ దెంపరి సగుచున్. ౪౪౮

పౌరుల = పురజనముల, తెంపరి = సాహసి.

తాత్పర్యము.

దూరివారిబిడ్డలను గొనిపోయి సాహసికుఁడగు నా యసమంజుఁడు సరయూ నదిప్రవాహమందు వైచి వారు నీళ్లలో మునుఁగుచుఁ దేలుచుఁ దన్నుకొను చుండఁగా నొడ్డుననుండి నవ్వుచు వేడుక చూచుచుండెను.

కం॥ అనుదిన మిటు పాపావహ, మనకఁ శిశులఁ జంపు సజ్జనాహితుఁ బాపున్
జనహితుఁడు పురమువలనను, దనయుఁ డసక వెడల నడిచె ♦ ధర్మ్మండై. ౪౪౯

అనుదినము = ప్రతిదినము - పాపావహము = పాపము కలిగించునది- సజ్జనాహితుఁ - సజ్జనులకుఁ గీడుచేయువానిని.

తాత్పర్యము.

పాపకార్య మనక దినదిన మీ ప్రకారము వాఁడు చేయుచుండఁగా సుజనులకుఁ గీడుచేయు నా పాపాత్ముని జనముల మేలుగోరి సగరుఁడు ధర్మమును నిలిచి కొడుకని దాక్షిణ్యముంచక పురమునుండి యడవులకు వెడలఁగొట్టెను. అయోధ్యాకాండమందలి ౧౦౧౧ – ౧౦౧౬ పద్యములు చూచునది.

ధర్మసందేహము.–సగరుఁడు తనజ్యేష్ఠభార్యయందు జ్యేష్ఠపుత్రుఁడగు నసమంజుని నెట్లు వదలెను? ఇది శాస్త్రసమ్మతమైన కార్యమా? కాదు-అని పూర్వపక్షము. ఏలన పుత్రుని నరకమునుండి రక్షించువాఁడు పుత్రుఁడుగదా! ఒకనికినలుగురు కొడుకులుండిరేని యీ కార్యముచేయువాఁ డెవఁడు? జ్యేష్ఠపుత్రుఁడే. "జ్యేష్ఠేన జాతమాత్రేణ పుత్రీ భవతిమానవః, పితౄణామనృణశ్చైవ తతస్తత్సర్వమర్హతి. యస్మిన్ఋణం సన్నయతి యేన చానంత్య మశ్నుతే, సఏవ ధర్మజః పుత్రః కామజానితరా న్విదుః"–మను. ౯-౧౦౬-౧౦౭. పెద్దకొడుకు పుట్టినవెంటనే మనుష్యుఁడు పుత్రవంతుఁడగుచున్నాఁడు. దానివలన పితరుల ఋణము తీఱిపోవును. తనకుఁ బున్నామనరకబాధ తప్పును. ఏ జ్యేష్ఠపుత్రుఁడు పుట్టఁగనే

మనుష్యుఁడు పితరులఋణమునుండి ముక్తుఁ డగునో, ఏ జ్యేష్ఠపుత్రునిచే మోక్షమునొందునో వాఁ డొక్కఁడే ధర్మశాస్త్రప్రకారము పుట్టినపుత్రుఁడు. తక్కిన వారంతయు కామజు లని మును లందురు. ఈ వచనముల నాలోచించినచో నీదన్ను ఋణవిముక్తునిఁజేసి యుత్తమలోకప్రాప్తి కాధారమై వంశాభివృద్ధికి హేతుభూత మగు పెద్దకొడుకు విడువఁదగినవాఁడు కాఁడు.

సిద్ధాంతము.— జ్యేష్ఠపుత్రుఁడు గుణవంతుఁ డైననే పుత్రగౌరవమునకు యోగ్యుఁ డగునుగాని గుణవంతుఁడు గాకున్న నాగౌరవమునకు యోగ్యుఁడు గాఁడు. రామాయణమందే-

క॥ కడుపునబుట్టినబిడ్డలు, దుడుకున నహితంబుసేయఁ దొడఁగిరయేనిఁ
విడుతురు భూపతు లమ్యుల, గడియింతురు కార్యసాధకతఁ గ్రాలినచోన్.
—అయోధ్యా. ౨౭౫

అని శ్రీరామచంద్రుఁడే చెప్పినగదా. కావునఁ బతితుఁడైనను జ్యేష్ఠపుత్రుఁడు త్యాజ్యుఁడు కాకపోఁడు. పతితుఁడనఁగా "ద్విజాతికర్మభ్యో హీనిః పతనమ్" అనఁగా బ్రాహ్మణుఁడు బ్రాహ్మణ కర్మమును, క్షత్రియుఁడు క్షత్రియ కర్మమును, వైశ్యుఁడు వైశ్యకర్మమును జేయఁడేని పతితుఁ డగును - అని గౌతముఁడు. "అకుర్వన్విహితం కర్మ నిందితంచ సమాచరన్, ప్రసజంశ్చేంద్రియార్థేషు నరఃపతన మృచ్ఛతి" అని మనువు. శాస్త్రవిహిత కర్మములు చేయకున్నను, జేయరానివి చేసినను, నింద్రియార్థములందు విశేషాసక్తిగలవాఁడైనను బతితుఁ డగును. "గురోరప్యవలిప్తస్య, కార్యాకార్యమజానతః, ఉత్పథంప్రతి పన్నస్య పరిత్యాగో విధీయతే, కార్యం భవతి శాసన" మ్మని పారాంతరము. గురువైనను దండ్రియైనను గర్వముచేఁగాని యిది కార్య మిది యకార్య మని తెలియకకాని సరియైనమార్గ మతిక్రమించి నడచునేని నతని వదలిపెట్టవలయును ఇట్టితండ్రియే త్యాజ్యుఁ డగుచుండఁగాఁ గొడుకుమాట చెప్పనేల? తల్లియిట్టిదైనను వదలరాదు. "పతితాయామపి-తస్యాం శుశ్రూషే"ఇతి. "పతితాగురవస్త్యాజ్యా నతు మాతా కథంచన, గర్భధారణపోషాభ్యాం తేన మాతా గరీయసీ" పతితురాలైనను దల్లికి శుశ్రూష చేయవలయును. పతితులగు గురువులు త్యాజ్యులే కాని తల్లిమాత్రము గాదు. గర్భధారణపోషణములచేఁ దల్లి గొప్పది. ఈ వాక్యములవలనఁ బతితులు (తల్లితప్ప) గురువు - పుత్రుఁడు - భ్రాత - సఖుఁడు - సంబంధులు - చుట్టములు - శిష్యులు - సేవకులు నందఱు త్యాజ్యులే. పతితుఁ డైనభర్తను భార్య వదలఁగలయును. పతితభార్యను భర్త వదలవచ్చును. పరిత్యజింపవలసినవారిని వదలకున్నను వదలరానివారిని వదలినను మహాదోషము. "నిందితకర్మాభ్యాసిపతితా త్యాగ్యపతితత్యాగినఃపతితా పాతసంయాజకాశ్చ,

తై శ్చాబ్దం సమాచరేత్" – గౌతముఁడు. ఛాందోగ్యమున - "ఏతే పతంతి చత్వారఃు, పంచమ శ్చాచరం స్త్రైఃు" పతితులతోడ సహవాసముజేయువాఁడును బతితుఁడే యగును

రాజునకు ముఖ్యధర్మ మేది? ప్రజాపాలనము. అనఁగాఁ బ్రజలధర్మవర్తనులుగాక ధర్మమార్గమందే వర్తించునట్లు పాలించుట.

"హితం చాసాంకుర్వీత"–గౌతముఁడు. ప్రజలకు హితమైనకార్యమునే రాజు చేయవలయును. "ప్రధానం క్షత్రియే కర్మ ప్రజానాం పరిపాలనమ్"–యాజ్ఞవల్క్యుఁడు. క్షత్రియులకుఁ బ్రధానకర్మము ప్రజ పరిపాలనము. "ప్ర నాం రక్షణం దాన,మిజ్యాధ్యయన మేవచ,విషయేష్వప్రస క్తిశ్చ, క్షత్రియస్య సమాదశేత్"– మనువు. "అభిషిక్తస్యచరాజ్ఞఃప్రజాపాలనం పరమోధర్మఃు"–ఆపస్తంబులు. "నృపాణాం ప్రథమోధర్మఃు ప్రజానామేవపాలనమ్, పాలనేనైవ భూతానాం కృతకృత్యోమహీపతిఃు. సమ్యక్పాలయితాభాగం ధర్మస్యాప్నోతి పుష్కలమ్"-శాంతిపర్వము. "పాలనేనైవభూతానాంకృతకృత్యోమహీపతిఃు"–మార్కండేయపురాణము. "యదహ్నా కురుతే ధర్మం - ప్రజాధర్మేణపాలయన్, దశవర్షసహస్రాణి తస్య భుంక్తే మహాఫలమ్" బ్రహ్మాండపురాణము. "రక్షన్ ధర్మేణ భూతాని, రాజావధ్యాశ్చహుతయన్,యజతేఽహరహర్యజ్ఞైఃసహస్రశతదక్షిణైఃు"–మనువు ఇట్టిప్రమాణము లనేకములు గలవు. ఈవిషయము సగరునందేకాక సీతావిషయమున శ్రీరామచంద్రునియందు నన్వయింపవలసియుండును. ఈయసమంజుఁడు మనదేశము వెడలిపోయి యాజిప్టునకుఁ బ్రభువైనట్లు దీనికి జతపఱిచిన యాంగ్లలేఖవలనఁ దెలియనయ్యెడి.

A Page from INDO - EGYPTIAN HISTORY

(By B Das, M L A)

Every Hindu believed in the superiority of the Aryan civilization till the impact of West on the East The Western Civilisation as was understood by the English and other European traders and travellers two hundred years ago could not conceive of human civilisation dating back eons ago, and naturally they questioned the authenticity of the great epics like the Ramayan and Mahabharat and also the later Puranas To the Brahman, absorbed in the infinite and absolute, time and space was of little consideration and naturally the great sages and savants of the East left no dates of events chronicled in these epics and shastras as are understood by the modern historians. With the spread of Western education and

culture Indians themselves began to doubt the authenticity of their epics and shastras and a school of thought developed that followed the Westerner's mentality whereby Greek and Roman civilisations were given precedence over the Hindu [Aryan] Civilisation That was though for a short period and was confined to the circle untutored in the hoary antiquities and culture of their own ancestors

ARYAN CONQUEST OF EGYPT

In the meantime, certain European philologists and scholars, —great savants these were—un-prejudiced with the spirit of conquest of the Britisher and not facing the situation of admission of belonging to a later civilisation—the very offspring of the hoary Aryan civilisation through its successive phases the phoenician, the Hellenic, the Gothic, and the Roman civilisations—scholars like Weber and Max Muller recognised the antiquities of the Rig Veda and ancient civilisation of the Hindus Then came the Egyptologists—mostly Europeans and Americans, that tried to interpret the pictographic and hieroglyphic writings found on seals and potteries in the tombs and pyramids of Pharaohs of Egypt and discovered an ancient civilisation to the Hellenic and Roman civilisation and supposed it to be the father of the world civilisation. In the meanwhile, other scholars and savants, worked independently to trace the origin of all civilised languages and traced their origin to the Aryan tongue—the Sanskrit of the Vedas We are indebted to Waddell for his researches in this particular direction and Waddell has proved conclusively that the ancient Egyptian language is radically Aryan in origin The old school of Egyptologists have still to be combatted The Sumerian hieroglyphs found in Babylon (Mesopotamia) required a different key than what the Egyptologists discovered for the Egyptian hieroglyphs The key to this Sumerian civilisation and to Sumerian hieroglyphs was found at Mahenjo Daro, when the Indian archeologists found in its excavation same tablets, potteries, seals as were found at Babylon The key to Sumerian civilisation and to the Sumerian language has now been discovered by scholars and the Sumerian is now proved to be the fore-runner of the Aryan civilisation Up to date research shows that the Aryans founded their empire in Babylonia after their migration from their cool homeland and their developed world-wide empire which embraced England on the West and Sind (India) on

the East These Sumerians or Aryans conquered Egypt (Misor Gopta of Sanskrit) and founded the Egyptian Empire under Pharaoh Menes now proved to be Manasyu or Aswa-manja, son of the great Aryan King Sagar

INDO - EGYPTIAN RELATIONS

Every Hindu with elementary knowledge of his puranas knows it that Sagar's son crossed the sea with 60,000 soldiers and that was done to found the Egyptian Empire and Manasyu or Aswamanja became the first Pharaoh of Egypt It may interest readers to learn that Pharaoh is derived from Sanskrit Prabhu/— Overlord The most wonderful result of all these researches by Egyptologists and Sumerulogists has been established in the oneness of the dynasties of Kings in Aryan Puranas, the Sumerian Hieroglyphs and Egyptian Hieroglyphs For these far reaching conclusions we are once again indebted to Waddell It must be noted that Waddell could reach these conclusions after his long association in archaeo logic excavations in Pataliputra (Patna) and Mohenjo Daro At last oriental scholars of the West have had to admit the antiquity and seniority of the Aryan civilisation !

Indian readers, specially Hindu readers, will find indentities of countries mentioned in Mahabharat, if they can read Waddell's latest book " Egyptian Civilisation, Its Sumerian Origin " Names such as Kur (Surra or Syria—the land of Kurus), Misor Gopta (Egypt), Maruts of Asia Minor (the land of Maruts or Amorities) and lastly Kuru-Panch (Kuru-Panchala—Syria being known as the land of Kuru Panchala) will no doubt rouse vivid curiosity in the minds of readers to locate the Ancestral Empire of the Aryans as has been depicted in the Mahabharat and the Puranas Every modern student of History reads of the Phoenicians, but he does not know that these were the Panch (Panchala) of the Vedas—the blue eyed sea faring Aryans who spread the Aryan civilisation in the Mediterranean coasts and even carried it to the British shores on the West and helped their Indo-Aryan brothers to spread Aryan civilisation not only in Malay peninsula, China, Corea and Japan, but crossed the Pacific ocean and brought under the influence of the Indo-Aryan civilisation the whole of America where there are still remains of the mighty civilisation in the colossal architecture of the Mayas in Mexico and Central America and of the Lucas of Peru.

ARYAN CIVILISATION OLDER THAN EGYPTIAN

History of the world—history of the Aryan civilisation, has still to be rewritten Scholars now agree that Aryan civilisation led to the world civilisation Empires and civilisations now dead and buried whether Egyptian, Phoenician, Assyrian, Helienic or Roman, all owed their origin to the Aryan civilisation—which was then the inspirer of language, thought and culture as it is even now If there arose the semitic civilisation and semitic influence later, its influence was localised and confined to modification of language and culture in the Assyrian or Egyptian civilisation The alphabets and writings of all old civilisations and all old countries— Egypt, Babylonia, Asia Minor, China, Japan, Corea and even ancient America were derived from Aryan alphabets and all writings were left to right, numerals were Aryan in origin as also the solar year prevalent in all civilised countries of the world What European scholars still hesitate to admit owing to their stunted notions of life and eternity as conceived through the Christian civilisation and mentality, that the Aryan civilisation is much older than they wish to concede The older Egyptologists wanted to prove Egyptian civilisation originated 4000 B C and that would lead us to conclude that the Aryan civilisation is much older Waddell and European Antiquarians are anxious to prove that the Sumerian—Aryan civilisation dates only back to 3000 B C They base it on the arguments that as the dynasties of kings of all ancient civilisations are the same—the dynasties of kings and emperors as mentioned in Mahabharat—they calculate from circumstantial evidence in Egyptian records of hieroglyphs that Aswamanja reigned in Egypt about 2704 B C — 2641 B C No Hindu scholar, no Aryan savant will agree to this limitation of the period of ancient Aryan civilisation Astronomy will play a great part in the interpretation of age of the Aryan civilisation If European scholars now concede the authenticity of the genealogy of the Kings of India as chronicled in Mahabharat and as verified from hieroglyphs in tablets, and seals of three different civilisations— the Sumerian, the Assyrian and the Egyptian— these scholars must have to forget their pre-convinced notions about date of origin and restudy Hindu Shastras in the light of Science and Astronomy to fix the dates of these kings and to trace back the period of the dawn of human civilisation—the Aryan civilisation,

కం॥ అతనిసుతుఁ డంశుమంతుఁడు, ఋతవాదియు సర్వలోక♦హితుఁ డైన వెలసెఁ
మతియొనరఁ గసగరునకుఁ దాఁ, గ్రతు వొక్కటిచేయదాని♦కై పని పూనెన్.౫౭౯

ఋతవాది = న్యాయవాది. క్రతువు = యజ్ఞము.

తా త్ప ర్య ము.

ఆ యసమంజుని కొడుకు అంశుమంతుఁడు. వీఁడు న్యాయవాదియు సమస్త ప్రజల మేలుకోరువాఁడు నయ్యెను. ఇట్లుండుసమయంబున యజ్ఞమొకటి చేయ వలయు ననుసంకల్పము సగరునకుఁ గలిగెను.

—*౩౯- సర్గము. సగరుఁడశ్వమేధము సేయనింద్రుఁడుయజ్ఞాశ్వమపహరించుట*—

కం॥ సంధ్యాతాండవునకు సాం,బంధ్యము గిలధారిణీధ్ర♦పరివృఢుఁడుగ నా
సింధ్యాసనీధరంబు స,సంధ్యానోన్యేక్షణముల♦నరలు సతంబున్. ౫౮౦

సంధ్యాతాండవునకుఁ = సంధ్యాకాలమందుఁ దాండవమాడు శివునకు, సాంబంధ్యము = సంబంధిభావము, సంబంధి = మామ, ధారిణీధ్రపరివృఢున కుఁ = పర్వతశ్రేష్ఠునకు - అసంధ్య = గొడ్డుమోని, అన్యోన్యేక్షణములు = ఒకరినొకరు చూచుకొనుటలు.

తా త్ప ర్య ము.

హిమవత్పర్వతము వింధ్యపర్వతము రెండును నెత్తైన కొండలేకావున నడు నను నేపదార్థము లడ్డములేక యొకరిగ కును సంభాషించుచుండుట సంభవించెను.

కం॥ ఆ రెంటఁ గడుమిగు నవ,నారంధ్యము సేయ దొరఁగి♦మిగుఁ గావున ధా
త్రీరమణుం డచ్చోఁ బం,భారంబుల నెల్లఁ జూచి♦సుఖ మొనరించెన్.౫౮౧

తా త్ప ర్య ము.

ఆరెండుకొండలనడిమిప్రదేశమందు యజ్ఞముచేయుట ప్రశస్తము కావున నారా జచ్చటఁ జేయు యజ్ఞమునకుఁ గావలసినపదార్థములనెల్ల సమకూర్చెను.

హిమవంతమునకు వింధ్యపర్వతమునకు నడిమిప్రదేశ మార్యావర్తమనఁ బడును. ఇది పుణ్యప్రదేశము.

'ఆర్యావర్తఃపుణ్యభూమి ర్మధ్యంవింధ్య హిమాగయోఃఁ' అని యమరకోశము. హిమవద్వింధ్యపర్వతములకుఁ దూర్పుపడమరిసముద్రములకు నడిమిభూమి యార్యావర్తము. హిమవద్వింధ్యపర్వతములకుఁ దూర్పుపడమరుల వినశన ప్రయాగలకు నడిమిదేశము మధ్యదేశము.

శ్లో॥ ఆసముద్రాచ్చపైపూర్వా, దాసముద్రాచ్చ పశ్చిమాత్
హిమవద్వింధ్యయో ర్మధ్య, మార్యావర్తం విదుర్బుధాః.
హిమవద్వింధ్యయో ర్మధ్యే యత్ప్రాగ్వినశనాదపి,
ప్రత్యగేవ ప్రయాగాచ్చ, మధ్యదేశ స్స ఉచ్యతే. —మనువు.

కం॥ అశ్వాధ్వర మొనరించుచు, నశ్వముబడి నంశుమంతు ♦ నంపిన నపు డా
విశ్వవినుతధానస్థుఁడు,విశ్వాసము మెఱయఁ జనియె♦విపులబలముతోన్.౨౫౬

అశ్వాధ్వరము = అశ్వమేధయాగము - విశ్వవినుతధానస్థుఁడు = ప్రపంచ ముచేఁ గొనియాడఁబడిన చాపాయుధుఁడు.

తా త్ప ర్య ము.

అశ్వమేధయాగము చేయుచు నశ్వమువెంట నంశుమంతు నంపెను. అతఁడును విలువిద్యయందు జగత్ప్రసిద్ధుఁడౌటచేఁ దనసేనతోడ సమ్మకముగాఁ బోయెను. అఱువఁ వేలమంది పెద్దవారు కొడుకు లుండఁగా మనుమని బాలుని నొంటరిగాఁ బంపనేల యనిన దానికిఁ గారణముఁ జెప్పుచున్నాఁడు.

కం॥ పర్వదినంబున మాయ సు,పర్వస్థాగ్రసరుఁ డసుర♦వపువున యజ్ఞా
యార్వంబు నపహరించిన, సర్వోపాధ్యాయు లనిరి ♦ సగరునితోడన్. ౨౫౭

సుపర్వస్థాగ్రసరుఁడు = దేవతలయందు శ్రేష్ఠుఁడు- ఇంద్రుఁడు, అసురవపువుస = రాక్షసశరీరముతో, యజ్ఞాయార్వంబు = యజ్ఞమునకై యుద్దేశించిన గుఱ్ఱము.

తా త్ప ర్య ము.

ఉత్థ్యహామందు నింద్రుఁడు తనమాయాబలముచే రాక్షసునివలె వచ్చి యజ్ఞాశ్వమును దొంగిలించికొనిపోయెను. అప్పుడు ఋత్విజులంద ఱేట్లనిరి.

ఉ॥ కర్తను నిగ్ను ఁగైకొనక ♦ కార్యము భంగము సేయఁ గోరి యే
ధూర్తో హరించె వారువము, ♦ దోసము, దీన ఘటిల్లుఁ గీడు భూ
భర్తకు నీకు మాకు, నఁట ♦ ప్రాప్తులకుండఁగ నశ్వహార్తృసం
హర్తవు నౌచు యజ్ఞమును ♦ సాంతముఁ జేయు నృపాలకాగ్రణీ! ౨౫౮

ధూర్తో = ధూర్తుఁడో. నీచ మూర్ఖ ధూర్త చార్వాక వృద్ధ శ్రోత్రియ గృహస్థ శబ్దములు ప్రథమయందు నుదంతములుగాఁ బ్రయోగింపఁబడును.—సు. వ్యా. తత్సమ. ౨౦ సూ. వారువము = గుఱ్ఱము, అశ్వాహార్తృసంహార్త = అశ్వమును హరించినవాని సంహరించినవాఁడవు సాంతము = ముగింపు.

తాత్పర్యము.

రాజా! యజ్ఞకర్తవైన నిన్ను లక్ష్యముసేయక నీకార్యమునకు విఘ్నము కలిగింపఁగోరి యేదుష్టుఁడో గుఱ్ఱము నపహరించెను. ఇది పాపకార్యము. దీని వలన నీకు మాకుఁ గూడ కీడు గలుగును. కావున నాగుఱ్ఱపుదొంగను సంహరించి యాగుఱ్ఱమును మరలఁ దెప్పించి యజ్ఞము నిర్విఘ్నముగాఁ బరిపూర్తి సేయుము.

కం॥ ఋత్విజు లిటుపల్కిన విని, సత్వరుఁడై సగరుఁ డాత్మజాతులఁ ద్రిజగ
జ్జిత్వరులను నఱువదివేల్, సత్వాఢ్యులఁ గాంచి పలికెఁ సంభ్రమమమరన్ ౫౫

సత్వరుఁడై = త్వరతోఁగూడినవాఁడై, ఆత్మ తులన్ = తనకుమారులను, త్రిజగత్. జిద్వరులను = మూఁడులోకములు జయింపఁగలవారిని, సత్వాఢ్యులన్ = బలవంతులను.

తాత్పర్యము

ఋత్విజు లీ ప్రకారముచెప్పఁగావిని జాగులేకమూఁడులోకములనైన జయింపఁగల బలవంతులైన తనకుమారుల నఱువదివేలమందిని చూచి తత్తఱపాటున నిట్లనెను.

* సగరకుమారు లశ్వమునిమిత్తమై భూమిని ద్రవ్వుట *

సీ॥ సుతులారా! దివ్యతేజులు ఋత్విజులు నన, మంత్రవంతపుఁ గ్రతుతంత్ర మునుపఁ
జోరత రాక్షసుల్ వారువంబున గొని, యేగుటఁ గన నితి నీరెల్ల
జలనిధివలయితి సర్వసర్వంసహా, చక్రంబు వెదుకుఁడు సర్వమగ
నొక్కొక్క యోజనం బోలిమై దొంగయు, మావుఁ జేపుడుదాఁక మరిలనలదు

తే॥ ఋత్విజులు మనుమండును నేను నిచట, నంతవారము సైంధవ మొదవుదాఁక
నిదియనుజ్ఞగఁ గొనిచనుఁ డీ రటన్న, హృష్టమానసులై వారు లేగియంత.

౫౫

చోరత = దొంగతనముగ - ఈరెలు = మీరు - జలనిధివలయిత = సముద్రముచే ఱుట్టఁబడిన, సర్వసర్వంసహాచక్రము = సమస్తమైన భూచక్రమంతయు. సర్వంసహా = సర్వమును సహించునది = భూమి, మావు = గుఱ్ఱము, సైంధవము = గుఱ్ఱము, హృష్టమానసులై = సంతోషించిన మనస్సుగలవారై.

తాత్పర్యము.

పుత్రులారా! దివ్యతేజులగు ఋత్విజులు మంత్రపూతముగ నొక్కయజ్ఞము నాచే జేయించుచుండఁగా దొంగతనముగా రాక్షసులు వచ్చి గుఱ్ఱమును హరించుకొనిపోవుట నేను జూచినవాఁడను గాను. కావున మీ రందఱు బయలు

దేతిపోయి సముద్రమువఱకుఁ గల భూమినంతయు వెదకుఁడు. ఆలస్యము చేయవలదు. మీలో నొక్కొక్కఁ డొక్కొక్క యామడనంతున వెదకవలయును సొంగయు గుఱ్ఱము చిక్కువఱకు మీరు మరలి రారాదు. మీరు మరలి వచ్చువఱకు నేను ఋత్విజులు మనుమఁడైన యంశుమంతుఁడు నిండే యుండఁగల వారము ఇది రాజాజ్ఞగ నా యనుజ్ఞగా గ్రహించి పొం డనిన వారు సంతోషించినవారై బయలుదేఱిపోయిరి.

తే॥ యోజనాయామవిస్తార ♦ మొక్కఁడొకఁడ, నాకపాయుధశిఖరాభ ♦ నఖరములను గ్రశూలహలంబుల ♦ నర్వీఁజల్ప, దాన జనియించె దుస్సహం ♦ బైనరవము.

౨౫౭

యోజనాయామవిస్తారము = ఆమడ పొడుగుగల ప్రదేశమున, నాకపాయుధ = వజ్రాయుధము, శిఖరము, ఆభ = సమానమైన, నఖరములను = గోళ్లను.

తాత్పర్యము.

వారందఱు పోయి యొక్కఁడొకఁ డొక్కొక యామడ నిడివిగల ప్రదేశమును వజ్రాయుధములవంటి శిఖరములవంటి గోళ్లతోను భయంకరమైన శూలముల తోను నాగేళ్లతోను భూమిని బగులఁదీసిరి. ఆకారణమున సహింపరాని ధ్వని జనించెను.

కం॥ సీల్గెడిచిలువలతుట్టుము, యిల్గెడిపొలదిండిగములు ♦ యేడుపుట్టులివుల్ మాల్గెడిరిక్కసిమూఁకల, మూల్గులు నల్దోన లందు ♦ ముమ్మరమయ్యెన్.

౨౫౮

సీల్గెడి = చచ్చుచున్న - చిలువల తుట్టుములు = పాముల గుంపులు - చిలుము + వా = చిలువ = విషముగల నోరుగలది - పొలదిండిగముల = మాంసమును భుజించువానిసమూహముల - ఏడుపుట్టులివుల్ = రోదనధ్వనులు - మాల్గెడి = సోమరితనము చేఁ గడలని, నల్దోనలందున్ = నాలుగు దిక్కుల యందు - ముమ్మరము = దట్టము.

తాత్పర్యము.

చచ్చెడి పాములయు మరణించు క్రూరజంతువులయు నేడుపుధ్వనులును - పరువెత్తిపోక నిలిచిన రాక్షసులమూల్గులును నాలుగు దిక్కుల వ్యాపించెను.

కం॥ అఱువదివే లామడ యా, యఱువదివేవురును ద్రవ్వి ♦ రాబలితలమున్ గఱకుఁదనంబును గొని చిం, కఱవందఱు చేసి రెల్ల ♦ ధరణీతలమున్.

౨౫౯

ఆబలితలము= పాతాళమువరకు. అవ్యయీభావ సమాసము. దీనివలనఁ దమ కనిష్టమైనను గష్టమైనను బిత్రృవాక్యపరిపాలనము కర్తవ్యమని సూచన. (చూ- అయోధ్య. ౬౦౬ ప)

తాత్పర్యము.

అఱువదివేలమంది యఱువదివేలామడ నేల పాతాళమువఱకుఁ ద్రవ్వి కరి నులై భూమినంతయుఁ జిందఱవందఱగాఁ జేసిరి.

* దేవతలు బ్రహ్మతో సగరకుమారులవలనిరాయిడి విన్నవించుట *

కం॥ డంబున సధారణీధర, జంబూద్వీపంబుఁ ద్రవ్వి ♦ సగరాత్మజు ల
శ్వంబును వెదకఁగఁ జొచ్చిన, నింబఱి గంధర్వనాగ♦బృందారకులున్ ౨౬౦

డంబునన్ = ప్రకాశముగా - సధారిణీధర = పర్వతములతోఁ గూడిన - జంబూద్వీపంబున్ = జంబూద్వీపమును.

తాత్పర్యము.

ఎల్లెడఁ బ్రకాశముగాఁ గొండలతోఁగూడ జంబూద్వీపమునంతయు సగర కుమారులు గుఱ్ఱమును వెదకుచుండఁగా దిగులుపడి స్థైర్యముచెడి గంధర్వులు పన్నగులు దేవతలు నొకటిగఁజేరి.

సీ॥ కాంచనగర్భునిఁ ♦ గానంగ నేఁగి సం, భ్రాంతమనస్కులై ♦ పల్లటిలుచు
నాతనిఁ గని దేవ ♦ భూతలం బెల్లన, సగరాత్మజులచేతఁ ♦ జక్కఁబడియె
గుఱ్ఱంబుకొఱకు నై ♦ కట్టులు చొకొని, మిక్కిలితో నేలఁ ♦ దొట్రువెట్టి
పెక్కురు పెద్దల♦బీకంబుఁ బెడఁబాపి, పాతాళతల మెల్లఁ ♦ బొతము గలఁచి

తే॥ రితఁడె మామావుదొంగని ♦ యిదిగోపోఁడె,తురికిజన్నంబుఁ జెఱిచిన♦దుండగీఁడ
టంచుఁ జెలరేఁగి సర్వభూ♦తావళులను,బారిసమరుచునన్నారు♦భారతీశ.౨౬౧

కాంచనగర్భునిన్ = బ్రహ్మను, పల్లటిలుచున్ = తత్తఱపడుచు, చక్కఁ బడియె = ధ్వంసముచేయఁబడియె. "చాలనివారింగొని యేచక్కఁబెట్టువాఁడనే పాండవులన్." — భార - ఉద్యో - ౨ ఆ తురికిజన్నము = అశ్వమేధము, బారిసమరు = హింసించు.

తే॥ కాలపక్వంబులైన లోకముల జముఁడు
బారిసమరెడు చూడ్పున." — భార - విరా - ౫౫ ఆ.

తాత్పర్యము.

బ్రహ్మదేవునిఁ జూడఁబోయి మనస్సు తొట్రుపడుచుండఁ దత్తఱపడుచు నాయనతో నిట్లనిరి. దేవా! సగరకుమారులచే భూమియంతయు నాశమయ్యెను

గుఱ్ఱములొఅక్కై కట్టులు ధరించి మిఱ్ఱులన్నియుఁ బల్లములుగను - బల్లము లన్నియు మిఱ్ఱులుగను దాఁఅుమాఅుచేసి పెద్దల పౌరుషము చెఱిచి, పాతాళ మంతయుఁ బొఁదుతోడఁ గలయఁబెట్టి, వీఁడె మా గుఱ్ఱపుదొంగ వీఁడె మా యశ్వమేధయాగము చెఱిచిన దుష్టుఁడని సమస్తభూతములను హింసించు చున్నారు

౪౦-వ సర్గము

చం॥ అనుడుఁ బితామహుం డనుమహాభయకంపితనిర్జరాళులం
గని సురవర్యులారా! నవ ఖండయుతావని యెల్ల వాసుదే
వునియది, యమ్మహామహుఁడు పూనుచుఁ గాపిలరూపుఁ దాల్చు మే
దిని, నటు గాన సాగరులఁ దీర్చుఁ గ్రుధ్ధోగ్రహుతాశనార్చ్చులన్. ౪౬-౭

అనుడున్ — అని చెప్పఁగా, నవఖండయుతావని = తొమ్మిదితునుకలతోఁ (ద్వీపములు) గూడినభూమి, క్రుధ్ధోగ్రహుతాశనార్చ్చుల్ = కోపమునెడు తీవ్ర మైన యగ్నిజ్వాలలచే, తీర్చున్ = నాశముచేయును. దీనివలన బహుజనపీడ గావించువానినాశమున కుపాయము దేవతలు వెదకుచుందురని యేర్పడు చున్నది.

శ్లో॥ జంబూప్లక్షౌహ్వాయద్వీపౌ శాల్మలి శ్చాపరోద్విజ
కుశఃక్రౌంచస్తథాశాకః పుష్కరశ్చైన సప్తమః.

జంబువు - ప్లక్షము - శాల్మలి - కుశము - క్రౌంచము - శాకము - పుష్కరము, ఇవి యేడు ద్వీపములని యొకమతము "తునకలు తొమ్మిదియఁట పదునెనమం డ్రఁట మోచువారు॥" అని నవద్వీపములని యొకమతము వితతనవద్వయ ద్వీప నానాజయశ్రీవధూటీ సమాశ్లిష్టభుజుఁడు."— నై॥ పదునెనిమిదిద్వీపము లని కొందఱు.

తాత్పర్యము.

మిక్కిలి భయముచే వణఁకుచున్న దేవతాసమూహములను జూచి బ్రహ్మ దేవుఁడు "దేవతలారా! నవద్వీపములతోఁ గూడిన భూచక్రమంతయు వాసు దేవునిది. ఆ మహాత్ముఁడు కపిలుఁడై భూమిని నెప్పుడు భరించియుండును. కావున సగరుకుమారుల నాయనయే కోపాగ్నులచే భస్మముచేయును. మీరు చింతింపవలదు.

తే॥ కల్పకల్పంబునందు నీకరణిధాత్రి, యెల్లఁ ద్రవ్వగఁబడుచుండు నేల వగవ?
నగును నాశంబునిజముస్వల్పాయులైన,సగరసుతులకు నంబరచారులారా! ౪౬-౩

కల్ప కల్పంబునందున్ = ప్రతికల్పమునందు - అంబరచారులార = ఆకాశమునసంచారముచేయు దేవతలారా బ్రహ్మదినమునకుఁ గల్పమనిపేరు. ఆదినాంతమున నవాంతరప్రలయము. మగఁష్యు లాహారవిహారాదులందుఁ బ్రతిదిన మించు మించుగ నొకవిధముగా నొప్పునర్తితురో యట్లే బ్రహ్మదేవుఁడును బ్రతికల్పమందుఁ జేయుచు మరలమరల సూర్యచంద్రాదులను సృష్టించుచుండును. ఒకకల్పమునందు జరిగినవే కొంచెముభేదముతోఁ బ్రతికల్పమందును జరుగుచుండును. ప్రకృతిసిథిగతులన్నియు నేకవిధముగానే యుండును గాని జీవులుమాత్రము భేదింతురు. పోయినకల్పమునందలి సూర్యచంద్రులవలెనే యీకారములు గలిగి కార్యములవియే చేయుదురు. కాని పోయినకల్పమున సూర్యునియందలిజీవాత్మ యీకల్పసూర్యునియందలిజీవాత్మ గాదు. ఆజీవాత్మ యింతకుఁబైసిథికిఁ బోఁగా నాస్థానమున కర్హుఁడైనజీవుఁడు మఱియొకఁ డాస్థాన మలంకరించును. ఒకయుద్యోగి యంతకంటెఁ బైయుద్యోగమునకుఁ బోయిన మఱియొకఁ డాస్థానమునకు వచ్చినట్లు.

తా త్ప ర్య ము.

ప్రతికల్పమునందు భూమి యీవిధముగఁ ద్రవ్వఁబడుచుండును. కావున దీనికై మీరేల వగచెదరు? అల్పాయువులైనరాజకుమారులు శీఘ్రకాలమునందే నాశమగుదురు.

తే॥ అనిన ముప్పదిమువ్వు రా॥యమరవరులు, వచ్చు త్రోవన పోయిరి ॥ వరుసపట్టి వారివారినెలవుల కఁ॥పారమైన, సంతసం బెదఁ గ్రాల, నా॥సగరసుతులు. ౪౬౮

ముప్పది మువ్వురు = పన్నిద్దఱు భాస్కరులు , అష్టవసువులు, ఏకాదశరుద్రులు, ఇద్ద ఱశ్వినులు, కలిసి ముప్పది మువ్వురు. ముప్పదిమూఁడుకోట్ల దేవతలని చెప్పఁబడువారు వీరే. ఈముప్పదిమువ్వురు, వీరిసేనలు, పరిచారకులు లోనగువారుగలిసి ముప్పదిమూఁడు కోట్లు.

తా త్ప ర్య ము.

అనిచెప్పగా నాముప్పది మువ్వురు దేవతలు సంతోషముతో వారివారి స్థానములకు వచ్చినత్రోవఁబట్టుకొని పోయిరి.

చం॥ అట మహిఁ తార్కటిం బుడమి ॥ నంతయుఁ ద్రవ్వి ప్రదక్షిణంబుగాఁ
జటులతఁ జుట్టి వారువము॥జాడఁ గనుంగొనఁ జాల కంద యో
క్కటిగను జేరి తండ్రి గని ॥ త్స్మాతల మంతయుఁ ద్రవ్వి విక్రమో
ద్భటసురదైత్యకిన్నరులు ॥ భంగపడఁ గథియించి యెంతయున్. ౪౬౯

వారువము = గుఱ్ఱము.

తాత్పర్యము.

ఆసగరుకుమారులు గొప్పధ్వని కలుగునటులు ప్రదక్షిణముగాఁ బోయి భూమినంతయుఁ ద్రవ్వియును గుఱ్ఱము ముండుజాడఁ దెలిసికొనలేక యంద ఱొక్క ప్రదేశమందుఁ జేరి తండ్రిని జూడఁబోయి తండ్రీ! భూమినంతయుఁ ద్రవ్వితిమి. రాక్షసులు కిన్నరులు భంగపడఁజేసితిమి

ఉ॥ మిట్టును బల్ల మం చనక ♦ మేదిని యంతయు రోసిరోసి యా
గుఱ్ఱముపోబడిం గనక ♦ గొబ్బున వచ్చితి మంచుఁ బల్కఁ గ
న్నెఱ్ఱ యొనర్చి చిట్టున మ♦హీరమణీరమణుండు పల్కు నా
కుఱ్ఱలఁ ద్రవ్వఁ డింక ధర ♦ గుఱ్ఱపుదొంగను దేక వ్యర్థ లై. ౮౬౬

తాత్పర్యము.

ఇది మిట్ట యిది వల్లము ఇది సందు యిది గొంది యనక భూమియంతయు వెదకి వెదకి యెక్కడ గుఱ్ఱపుజాడ తెలిసికొనలేక మరలి శీఘ్రముగ నచ్చితి మని చెప్పఁగా సగరుఁడు చిట్టుమని కోపించి పిల్లవాండ్రను జూచి గుఱ్ఱపుదొంగను బట్టుకొని రాక వ్యర్థులై వచ్చితిరా? భూమి నింకను ద్రవ్వుఁడు.

సీ॥ వత్తురే నరులుఁడీ ♦ ప్రచ్ఛుఁడీ సర్వంబు, రాకుఁడీ కార్యంబు ♦ గాకమున్న
యని తండ్రి పల్కిన ♦ విని యెల్లరును వేగ, మేగి రసాతల ♦ మెల్లఁ ద్రవ్వి
యచ్చో విరూపాక్షు ♦ మనుదిశానాగంబు, నెద్ది పెన్నగమున ♦ కుద్ది యగుచు
నర్వీసి మోచుచోఁ ♦ బర్వదినంబుల, బారిఖేదంబును ♦ బాపుకొనఁగ

తే॥ శిరము వణఁకింప దానన ♦ ధరచలించు, నట్టియేనుంగు వలగొని♦దిట్ట లగుచుఁ
దూర్పు భేదించి పలకడఁ♦ దొఱఁట నెట్టె, యట మహాపద్మమనుపేరి♦హస్తిగాంచి. ౮౬౭

పెన్నగము = పెద్దకొండ, వలగొని = ప్రదక్షిణముచేసి, పలకడ = తూర్పు దిక్కున, తొఱఁట = తొట్ట.

తాత్పర్యము.

కార్యార్థులై పోయినవారు కార్యము సాధింపక రావచ్చునా? మరలఁబొండు. ఇంకను ద్రవ్వుండు. ఇఁకఁ గార్యము నాధించితిరా నాయెదుటికిఁ రండు. లేకున్న రావలదు - పొండు. ఉగ్రచేతులతోఁ వచ్చి ముచ్చటలు చెప్పిన యజ్ఞ మెట్లు సాంతమగునని తలఁచితిరి. అనిచెప్పఁగా మరల నందఱు రసాతలమెల్లఁ ద్రవ్వి యచట కొండవలెనుండు విరూపాక్షు మను నేనుఁగును జూచిరి. ఆదిగ్గజము భూమిని మోయు సమయమందు నొక్కొక్కసారి పర్వదినంబులందు బరువువలనఁ గలిగిన బాధను తొలఁగించుకొనుటకు శిర మూఁడించును. అప్పుడు భూమియు వడఁకును.

అట్టియేనుఁగునకుఁ బ్రదక్షిణనమస్కారములుచేసి తూర్పుదిశ భేదించి యావల దక్షిణము గ్రవ్వి చని యచట మహాపద్మ మను పేరుగల యేనుఁగును జూచిరి.

ఉ॥ దానిని జుట్టనచ్చి వినఁతప్రథమాంగకులై ప్రతీచినిఁ
మానక గ్రవ్వి యచ్చటను ♦ క్రౌంచధరమో యన నొప్పుదాని నా
శానతనాగమం గనుచు ♦ సామనసాఖ్యము మ్రొక్కి దాని కీ
శానసఖాశకేగి సితఁనామజవర్యము గాంచి భద్రమున్ ౪౬

వినతప్రథమాంగకులు = నమస్కరించుచున్న శిరస్సులుగలవారు - ప్రతీచి= పడమర - క్రౌంచధరము = పర్వతము - ఆశానతినాగమున్ = ప్రసిద్ధికెక్కినదిగ్గజము ఈశానసఖు = కుబేరుని దిక్కు - ఉత్తరము. సితసామజవర్యము = శ్రేష్ఠమైన తెల్లయేనుఁగు

తాత్పర్యము

ఆదిగ్గజమునకుఁ బ్రదక్షిణించి శిరస్సుచే మ్రొక్కి పడమరగా పోయి కొండవలె నుండు నచటి దిగ్గజమున సౌమనస మనఁ బేరుగలదానిని జూచి దానికి మ్రొక్కి దానికుత్తరమున భద్ర మనఁ బేరుగల తెల్లయేనుఁగు జూచిరి

కం॥ మంచుగు బోలుచు సిరిచు, నంచితమగుదాని గుణల ♦ గుడుచుచుఁజని యా
పంచాస్యుదిశకు ధరి ద్రో, ణించిరి సమకట్ట రోష♦దీపితమతులై. ౪౭

సరసించి = తెల్లనికాంతి, పంచాస్యదిశ = ఈశాన్యదిశ, పంచాస్యుఁడు = శివుఁడు. అనియో - నీతిపరుఁడు - అనుదేశ ద్రోణి - ఈశాన యను పేరులుగల ద్రైమ్మహిషు లవారు రోషదీపితమతులై - క్రోధముచే మండుచున్న మనస్సులు గలవారై.

తాత్పర్యము

మంచివంటి తెల్లనికాంతిచే మనోహరమైన యీ యేనుఁగును కుశల ప్రశ్నము గావించి పోయి యీశాన్యదిక్కున కోపముచే నుగ్రపడుచుఁ గ్రవ్విరి.

సగరకుమారులు కపిలుకోపాగ్నిని భస్మీభూతులగుట

ఉ॥ రాకొమరుల్ మహోఒలప♦రాక్రమశీలురు గ్రవ్వుచోట ను
ద్రేకిత వాసుదేవుని న♦రీణతపోమయు దేవదేవుని
న్నాకటయోగశీలుని స♦నాతను నాతనిదాపునందు హే
షాకలితాశ్వముం గనుచు ♦ సంతస మందుచుఁ గ్రోధమూగ్నులై. ౪౮

రాకొమరుల్ = రాజకుమారులు, అరీణ=వక్రముగాని, సనాతను=నిత్యుని; హేషాకలితాశ్వమున్ = సకిలించుచున్న గుఱ్ఱమును, వాసుదేవునిన్ = భగ

వంతుని - జగము లెవ్వనియందు వసించునో, యెవ్వఁడు జగములందు వసించునో యట్టివాఁడు వాసుఁడు. వాసుదేవుఁడే వాసుఁడు. భీముఁడు - భీమసేనుఁడు వలె. వసంత్యస్మిఁ జగంతీతి వాసుః. వాసుశ్చ అసౌ దేవశ్చ వాసుదేవః. వసత్యాత్మా జగత్యత్ర తస్మిఁ వసతివా జగత్ స వాసుదేవః - అని వాసుదేవ శబ్దనిర్వచనము.

తాత్పర్యము.

మహాబలపరాక్రమవంతులైన రాజకుమారులు భూమినిఁ ద్రవ్వుచో నొక చోట పూర్ణతపస్స్వరూపుని దేవతలకెల్ల దేవుఁడగువానిని యోగము స్వభావముగాఁగలవానిని నిత్యుఁడగువానిని వాసుదేవునిని, అయన సమాధియందు సకిలించుచున్న గుఱ్ఱమును జూచి కష్టము గట్టెక్కె నని సంతోషించి కోపఁబు చూపంబు గొనినవారివలె నై.

చం॥ నిలు నిలు మోరిచోర! తగునే యిటు లన్నఫనాసవంబు ద్రు
చ్చిలఁ? మునిమ్రుచ్చవై యిచటఁ జేసిన బూమెలు మోసపోదుమే,
తెలియవె సాగరావళులఁ దీరునె డొంగినయంతమాత్రనే
చలువ! మదీయ ఘోటకముఁ బట్టినవీ కిక నేఁడు దిక్కరా? ౮౭

చోర = దొంగా - అన్నప్రనాశవంబు - యజ్ఞమునకై యుద్దేశించిన గుఱ్ఱమును - మ్రుచ్చిలఁ = దొంగిలింపఁగా - తగునే = తగునా - మునిమ్రుచ్చు = దొంగముని - బూమెలు = మాయలు - డొంగిన = దొంగవేషమువేసి, దాఁచుకొనిన - ఘోటకము = గుఱ్ఱము - దిక్కు = రక్షకుడు "దొంగవలె వచ్చి యిచ్చట డొంగినావు దేవయా బావగారు" అని ప్రయోగము.

తాత్పర్యము.

ఓరోరి దొంగవాఁడా! నిలు-నిలు. యజ్ఞపుగుఱ్ఱమును దొంగిలించి యజ్ఞమునకు విఘ్నముచేయుట నీకు ధర్మమా? మునివేషము వేసినంతనే నీమాయలకు మేము మోసపోదుమా? ఓరిపలువా! మాగుఱ్ఱమును బట్టుకొనిన నీకు నెవఁడురా యిప్పుడు రక్షకుఁడు?

కం॥ జంకక యిటు పల్కినయా, మంకులఁగని కపిలమౌని ♦ మండుచుఁ గినుకన్
హుంకారముఁ గావించిన, బింకము చెడి వారలైరి ♦ వెలిమిడిప్రోవుల్. ౮౮

జంకక = భయపడక - మంకులన్ = మూర్ఖులను - సాధు వెవఁడో యసాధు వెవఁడో తెలియలేనిమూఢులను - కని=చూచి - బింకము = పౌరుషము - వెలిమిడిప్రోవుల్ = బూడిదరాసులు.

సాంఖ్యదర్శనాచార్యుఁడైన కపిలుఁడే యీకపిలుఁ డని భాగ. ౯ స్కం. ౨౦౯ పద్యమువలనఁ దెలియనయ్యెఁడి.

సీ॥ కొండఱు కపిలుని కోపానలంబున మ్రిందిరి సగరకుమారులనుచు। నందు రామునిశాంతుఁ డానందమయమూ ర్తి తోడరి కోపించునే దువ్వనేలఁ।గాక జన్మించునే గగనస్థలంబున నే సాంఖ్యనుతమున నిర్ధూతులు। భవసముద్రము మృత్యుభయమును లంఘింతు రాబుద్ధిఁజేయు పరాత్మభూతుఁ।డఖలబోధకుఁ డతనికినరసి చూడ। సఖులమిత్రులు నెవ్వరు సగరిసుతులు। దాము దమచేయు నేరమిఁ దనువులందు। ననలకీలలు పుట్టి నీరైరిగాక!

తా త్ప ర్య ము.

భయములేక యిట్లు మాటలాడిన యీవివేకశూన్యులగు మూఢులను జూచి కోపించి యండుచు హుం మ్మనఁగానే క్రోధాగ్నిచేఁ గాలినవారై వారంద ఱొక్కసారిగ బూడిదరాసులై పడిరి.

* ౪౧ సర్గము *

సీ॥ అక్కడ సగరుఁడు ♦ స్రుక్కుచు నాత్మలోఁ, బెద్దకాలంబైన ♦ బిడ్డలెల్ల రామికి వగచి గా♦రాముమ స్మనిఁ జూచి, నాయనా! నీకు లేఁ♦గ్రాయమైనఁ గృతవిద్యుఁడవు మఱి ♦ కృతహస్తుఁడవు మహా,శూరవరుండవు ♦ ధీరతాది సద్గుణంబులఁ బూర్వ♦జనపాలురను బోలు,వాఁడవు గుఱ్ఱంబు♦వలతి యెఱిఁగి

తే॥ పిన్నతండ్రు లదేగతిఁ ♦ జన్నవారొ, వారిపోబడి యూరసి ♦ వత్స! రమ్ము నీకతంబున జన్నంబు ♦ నేను నిర్వ,హింపఁగలవాఁడ వేగ నీ♦ వేగి రమ్ము. ౮౨౩

లేఁబ్రాయము = లేఁతప్రాయము, చిన్నవయస్సు - వలతి = జాడ - నీకతంబున = నీకారణమున - కృతహస్తుఁడు = గుఱి చక్కఁగాఁ గొట్టఁగలవాఁడు.

తా త్ప ర్య ము

అక్కడ యజ్ఞవాటమందు సగరుఁడు తనలోఁ గొడుకులు పోయి చాలఁ గాలమైనను రాకపోయిరే - వారిజాడ తెలియదాయెనే - యజ్ఞము పూర్తికాక పోయెనే యని సంతాపించి ముద్దు మనుమని నంశుమంతుని జూచి నాయనా! నీవు చిన్నవాఁడవైనను విద్యావంతుఁడవు,విలువిద్యయందుఁ జక్కఁగాఁ జేయి తిరిగిన వాఁడవు, శూరులందు గొప్పవాఁడవు, ధైర్యము లోనగు నుత్తమపురుష సుగుణంబులందుఁ బూర్వరాజులను బోలువాఁడవు. నీవు పోయి గుఱ్ఱపుజాడ తెలిసికొని నీపినతండ్రు లేమైపోయిరో వారిపోబడి గుర్తెఱిఁగి రమ్ము. నీకారణమున నేను యజ్ఞము నిర్వహించినవాఁడ నగుదును. పొమ్ము - వేగరమ్ము.

తే॥ భూమిలోపలఁ గల్గిన♦భూతతతులు, భూరిసత్త్వవిశిష్టముల్ ♦ పురుశరీర
వంతములు గాన వానిని♦ర్వాపణార్థ,మసియుఁగోదండమునుగొని♦యరుగవయ్య.
౮౭౪

భూరిసత్త్వవిశిష్టముల్ = మిగులబలముగలవి - పురుశరీరనంతములు - పెద్ద దేహములుగలవి - నిర్వాపణార్థంబు = చంపుకొఱకు - అసి = కత్తి,

తా త్ప ర్య ము.

భూమిలో గొప్పబలము పెద్దదేహముగల భూతము లుండును. అవి సులభ సాధ్యములు గావు. కావున వానిని వధించుటకుఁగాను విల్లుబాణములు ఖడ్గము తీసికొని పొమ్ము.

క౦॥ మ్రొక్కఁదగువారికెల్లను, మ్రొక్కుము విఘ్నంబు సేయు♦మొఱకుల బలిమిన్
దక్కొనుము కదనంబునఁ, జక్కఁగ జనుదెమ్ము కార్య♦సాధకుఁడగుచున్. ౮౭౫

మొఱకులన్ = మూర్ఖులను - దక్కొనుము = వశపఱుచుకొనుము - కదనంబునన్ = యుద్ధమందు.

తా త్ప ర్య ము.

మ్రొక్కఁదగినవారికి మ్రొక్కుము. నీకార్యమునకు విఘ్నముచేయు మూర్ఖులను యుద్ధముచేసి జయింపుము. కార్యము సాధించుకొని చూలస్యము లేక చక్కఁగా రమ్ము.

అంశుమంతుఁడు యజ్ఞాశ్వము వెదకఁ బోవుట.

చం॥ అన విని యంశుమంతుఁ డటు ♦ లౌ నని ఖడ్గియు ధన్వి యౌచు గ్ర
క్కునఁ జని పిన్నతండ్రు లిల ♦ ఖాతముచేసినచొప్పు వట్ట భూ
మిని వడిఁజొచ్చి యచ్చట సు♦మేరుసమోరుదిశాగజంబుఁ గ
న్గొని వలగొంచు వేఁడెఁ దమ♦గుఱ్ఱముచొప్పుఁ బితృవ్యసంస్థితిన్ ౮౭౬

అటులౌన్ = అటులే యగునుగాక - ఖడ్గియు = ఖడ్గముధరించినవాఁడును. ధన్వి = విల్లుధరించినవాఁడును - గ్రక్కున = త్వరఁగా - సు-గ్రక్కున-సుమేరు= మేరుపర్వతముతో, సమ = సమానమైన - ఉరు = గొప్పదైన - దిశాగజంబున్ = దిగ్గజమును - వలగొంచు = ప్రదక్షిణముచేయుచు - పితృవ్య = పిన్నతండ్రుల - సంస్థితిన్ = మరణమును - పొగుండువిధమును.

తా త్ప ర్య ము.

ఆమాటలు విని యంశుమంతుఁ డట్లులే చేసెద నని యంగీకరించి విల్లు-ఖడ్గము ధరించినవాఁడై జాగుచేయక తనపినతండ్రులు భూమిని త్రవ్విన జాడపట్టుకొని

భూమిలోఁ బ్రవేశించి యచ్చట మేరుపర్వతముతో సమానమైన పెద్దదేహము గల దిగ్గజమును జూచి దానికిఁ బ్రదక్షిణము సలిపి గుఱ్ఱపుజడ పిన్నతండ్రులస్థితి యడిగెను.

ఆ॥ అంశుమత్పుత్రులీను ♦ నంశుమంతునిఁ జూచి, దిగ్గజంబు పలికె ♦ దివ్యతేజ!
యబ్బు నీకుఁ దేజి ♦ గొబ్బున నీవు కృ, తార్థుఁ డగుచుఁ బురికిఁ ♦ నరుగఁ గలవు
౪౭

అంశుమత్పుత్రులీను = సూర్యవంశమునఁ బుట్టినవానిని. తేజి=గుఱ్ఱము - కృతార్థుఁడవు = కార్యము సాధించినవాఁడవు. తేజ = "దీర్ఘాణాం హ్రస్వస్సాన్యత్ - నచ దేశ్యపదే-నైకవర్ణే న దేశ్యేపి హ్రస్వో దేశ్యేతువా క్వచిత్" అని యుండుటచేఁ దేజీ- తేజి, పల్లకీ - పల్లకి యని రెండురూపంబులు ప్రయోగంబులఁ గాన నయ్యెడి.

తాత్పర్యము.

సూర్యవంశమునఁ బుట్టినవాఁడగు నంశుమంతునిఁ జూచి యాయేనుఁగు దివ్యతేజా! నీకు శీఘ్రకాలమందే గుఱ్ఱము లభించును - కార్యము సాధించికొని యూరికి సుఖముగఁ జేరఁగలవు.

తే॥ అనిన నాపల్కు లాలించి ♦ యచటు విడిచి, చనుచు దిగ్గజపంక్తిని ♦ సరవిఁగాంచి
యపచితి నొనర్చి యర్థించెఁ♦నశ్వవిధము, బిన్నతండ్రులచొప్పున♦ బ్రేమనవియు.
౪౮

ఆలించి = విని. అచటు = అచోటు. ఱా - అచటు - అచ్చోటు - అచ్చోట్లు - అచోటు. అపచితి = పూజ. అర్థించెను = వేఁడెను.

తాత్పర్యము.

అని యాయేనుఁగు చెప్పఁగా విని యూర్ధ్వలము విడిచిపోయి వరుసగా దిగ్గజములనెల్ల గాంచువానినెల్ల గుఱ్ఱముండుపట్టును పిన్నతండ్రులగతియును దెలుపుఁడని ప్రార్థించెను.

కం॥ మఖఘోటకముం గొనుచును, సుఖముగ మరలంగఁ గలవు ♦ సుమ్మీ నీ వీ
ముఖముగఁ జను మన నాశత, మఖవిక్రముఁడట్ల యరిగి ♦ మార్గమునందున్.
౪౯

మఖఘోటకము = యజ్ఞమున కగు గుఱ్ఱము - శతమఖవిక్రముఁడు = ఇంద్రునిపరాక్రమమువంటి పరాక్రమము గలవాఁడు.

తా త్ప ర్య ము.

యజ్ఞాశ్వమును గ్రహించి సుఖముగ మరల నయోధ్యకుఁ బోయెదవు. ఈముఖముగఁ బొమ్మని యవిత్రోవచూపిన రాజకుమారుఁడును ఆప్రక్కఁబోవుచు మార్గమందు.

తే॥ పిన్నదండ్రులబూదిప్రో ♦ వున్నఁగాంచి, నై ఁపఁగారానిదుఃఖాన ♦ సంతపించి
వావిడిచి యేడ్చె వారల♦వధమునకును, జనకదుఃఖంబు సుతునకు♦సహ్య మెట్లు? ౮౮౦

ప్రోవు = రాశి. వా = నోరు.

తా త్ప ర్య ము.

పిన్నతండ్రుల బూడిదరాసులను జూచి దుఃఖముసహింపలేక నోరువిచ్చివారి మరణమునకై హా యని యేడ్చెను. తండ్రులమరణము బిడ్డలకు దుఃఖకరమే కదా!

—*పితృవ్యులకై వగచు నంశుమంతుని గరుడుం డూరార్చుట *—

ఉ॥ కన్నుల నీరు జాలుగొన ♦ గద్గదికం గొని, మే తమేయు చం
దున్నహయంబుఁ గాంచి, తగ ♦ వూహ యొనర్చి జలక్రియాదులం
గ్రన్ననదీర్ప రోయఁ గన ♦ రా దొకఁడేని జలాశయంబు, త
ప్తిన్నత నన్నిచోట్లఁ బరి♦కించుచు దూరమునందు నొక్కఁడన్. ౮౮౧

జాలు = వెల్లువ, జలక్రియాదులన్ = నివాపములను - చచ్చిన వారికి నీళ్లు విడచుటలోనైనవి.

తా త్ప ర్య ము.

కన్నులనుండి నీరు ప్రవాహమువలెఁ గాఁబుచుండఁగా గొంతు డగ్గుత్తికపడు చుండ నచ్చట మేతమేయుచున్న గుఱ్ఱమునఁజూచి, చచ్చినవారికి నీళ్లు విడువ కలయునే - యెట్లు సేయుదునా? సమీపమందు నీళ్లున్నవా యసి వెదుకఁగా నొక తటాకమైనను గానరాదయ్యెను. దానికిఁ జాల విచారపడి యింకను నన్ని ప్రదేశములందు వెదకఁగా దూరమునం దొకచోట.

చం॥ కనియెఁ బితృవ్యమాతులు ఖ♦గప్రకరప్రవరేణ్యుఁ బుణ్యపా
వనజనతావగీర్ణుని సు♦వర్ణసవర్ణు సుపర్ణు నంత న
ద్వినతతనూభవుండు పృథి♦వీవరపుత్రునిఁ జూచి పల్కె స
జ్జనతతధీర తా! భువన ♦ సమ్మత మీవధ కుందు మానుమీ. ౮౮౨

పితృవ్యమాతులు= పిన్నతండ్రులమేనమామను-ఖగప్రకరప్రవరేణ్యుఁ=పక్షి సమూహముల కధిపతియైనవాని, పుణ్య...గీర్ణుని = పుణ్యములచేఁ బవిత్రులైన

జనసమూహముచేఁ బొగడఁబడినవానిని. సువర్ణ = బంగారుతో. సవర్ణ = సమానవర్ణముగలవాని, బంగారుచాయగల దేహముగలవానిని. సుపర్ణ = గరుత్మంతుని. వినతతనూభవుండు = వినతయొక్క కొడుకు.

తాత్పర్యము.

పిన్నతండ్రులకు మేనమామయు పక్షికులమున కధిపతియు పుణ్యములు చేసి పవిత్రులయిన జనసమూహముచే స్తోత్రము చేయఁబడువానిని బంగారువలె నెట్టని పచ్చనిదేహముగలవానిని గరుత్మంతునిఁ జూచెను. అంత నా గరుడుఁడును రాజకుమారునిఁ జూచి, సజ్జనులచే బుద్ధిమంతుఁ డనిపించుకొనిన నాయనా! వీరి మరణము లోకసమ్మతమైనదే. కావున నీవు వగవకుము.

ఆ॥ అప్రమేయుఁడైన♦హరి కపిలాకృతిఁ, గసి మసంగి వీరిఁ ♦ గసిమసంగి
మసిగఁ జేసెఁజుమ్ము ♦ మహితవిక్రములకు, వగవఁ జన్నె రాజ♦వర్యతనయ! ౧౮౩

అప్రమేయుఁడు = అల్పత్వమందుఁగాని మహత్త్వమందుఁగాని పరిమాణము చెప్పరానివానిని. "అణోరణీయాన్ మహతోమహీయాన్" అని శ్రుతి. హరి – కపిలాకృతి = కపిలుని యాకారము. కసి = పగ. మసగి = విజృంభించి. కసిమసంగి విజృంభించి.

తాత్పర్యము.

పరిమాణము చెప్పరాని విష్ణువు కపిలు నాకారము గొని వీరుచేసిన దుండగమునకు వీరినైఁ బగవహించి వీరిని జంపి బూదిచేసెను. రాజకుమారా! నీవు క్షత్రియుఁడవై పరాక్రమవంతుల చావునకు విలపింపవచ్చునా?

ఉ॥ శూరుల కీధరామరని♦షూదితమాన్యులకున్ నివాపముల్
వారిజమిత్రవంశ్య! తగ♦వా తగువారిని నీయ కిట్లు ని
స్సారపుసారసాకరము♦సారములం గొని యీయఁ బూన? నీ
హారధరాధరాగ్రతన♦యాంబువులం ఘటియింపు మే లగున్. ౧౮౪

ధరామర = బ్రాహ్మణునిచే - నిషూదిత = చంపఁబడిన - మాన్యులకున్ = గౌరవింపఁదగినవారికి - నివాపములు = ఉదకములు - తగు వారిని = యోగ్యమైన నీటిచే - నిస్సారపు = సారములేని - సారసాకరము = తటాకమునియొక్క - సారములన్ = నీటిచే - నీహారధరాధర = మంచుఁగొండయొక్క - అగ్రతనయా = పెద్దకొమరితయొక్క - అంబువులన్ = నీటిచే - ఘటియింపు = చేయుము.

'చండాలాదుదకాత్సర్వా ద్వైద్యుతాత్ బ్రాహ్మణాదపి, దంష్ట్రిభ్యశ్చ పశుభ్యశ్చ మరణం పాపకర్మణాం. ఉదకం పిండదానంచ ఏతేభ్యో యద్విధీయతే,

నోపతిష్ఠతి తత్సర్వమంతరిక్షేతు నశ్యతి'—స్మృతి. చండాలుర చేతను, నీళ్లచేతను, పాములచేతను, పిడుగులచేతను, బ్రాహ్మణులచేతను, కోఅలుగల మృగముల చేతను, శస్త్రములచేతను పాపకర్తలకు మరణము సంభవించును. వీరికై చేయు తర్పణములు పిండప్రదానములు వీరికిఁ జెందవు. ఆకాశముననే నశించును. కావున వీరికి గంగోదకముచేఁ దర్పణములు - కర్మములు జేసినఁగాని వీరికిఁ బిశాచత్వము పోదు.

తాత్పర్యము.

బ్రాహ్మణకోపముచేఁ జచ్చినవారికిఁ దగినట్లు లుదకదానము చేయకున్న నూర్ధ్వగతులు లేవు. కావున వారికి యోగ్యమైన పుణ్యతీర్థములచే నుదక దానముచేయక నిస్సారమైన చెఱువునీటిచేఁ జేయనగునా? కావున హిమవంతుని పెద్దకూఁతు రగు గంగాదేవిని తెచ్చి యానీటిచే నుదకదానము చేసితి వేని వారికి నూర్ధ్వలోకములు గలుగును.

అంశుమంతుని గరుత్మంతుఁడు గంగఁ దేర బోధించుట

ఉ॥ పావనశీల! వీరివగు భస్మసమూహముమీఁద నా జగ
త్పావని పాఱె నేని పరిభావితనారకమార్గ లౌచు సం
భావన పొంది నాకమున భావన కందనిసౌఖ్యసంతతుల్
పావిరిచేపడఁ సతము వాలఁ గలా రటు చేయు పుత్రకా! ౨౨॥

పరిభావిత = తిరస్కరింపఁబడిన - నారకమార్గులు = నరకమార్గముగలవారు. నాకమున్ = స్వర్గమందు - భావనకు = ఆలోచనకు - చేపడఁ = లభింపఁగా.

తాత్పర్యము.

పవిత్రమైన యాచారముగలవాఁడా! వీరి భస్మరాసులమీఁద లోకపావని గంగ పాఱనేని వీ రందఱు నరకమునకుఁ బోక గౌరవముగలవారై యిట్టి దని చెప్ప సాధ్యపడని సౌఖ్యపరంపర లనుభవించుచు స్వర్గమున నుండఁగలరు. కావున కుమారా! నీ వట్లు చేయుము.

కం॥ చేవాటునఁ జరియించెడి, యీవారిపమును గ్రహించి యరుగుము వత్సా!
కావింపు తాతజన్నము, వేవే పారంబుముట్ట విశ్వం బెఱుఁగన్. ౨౩॥

చేవాటునఁ = సమీపమునందు.

తాత్పర్యము.

సమీపమందే పచ్చిక మేయుచున్న గుఱ్ఱమును దీసికొని పొమ్ము. తాతచేయు యాగమును సాంతముచేయుము.

సీ॥ ఆఖగేంద్రునివాక్య ♦ మాలించి యంశుమం,తుఁడు వోయి పురికిని♦దురికిఁగొనుచు
దీక్షితుఁడై యున్న ♦ యాక్షితిపాలుని, వీక్షించి సర్వంబు ♦ విన్నవించె
వైనతేయునిబోధ ♦ లోనుగాఁగలవట్లు, లంతయు విని వ్యధా♦క్రాంతమతిని
సగరుండు మిక్కిలి ♦ పొగిలి జన్నముఁ దీర్చి, విహితకల్పము యథా♦విధిగ నంతఁ
తే॥ దనదుపురిఁ జేరి యాకాశ♦ధునిని ధరణిఁ, జేరఁ దేరంగ మార్గంబు ♦ నేరకతఁడు
చాలఁ దలపోత ముప్పది♦వేలయేండ్లు, ధరణిఁ, బాలించి దివమున♦కరిగెఁబదప
౪౭౮

ఖగేంద్రునివాక్యము = పక్షిరాజగు గరుఁడునిమాట, తురికి = తురగము, వైనతేయుఁడు = వినతాకుమారుఁడు, గరుత్మంతుఁడు, వ్యధాక్రాంతమతిని = వ్యసనముచే నాక్రమింపఁబడిన మనస్సుచే, పొగిలి = దుఃఖించి

తాత్పర్యము.

ఆగరుత్మంతుని మాట విని యంశుమంతుఁడు గుఱ్ఱముతోఁ దనయూరుచేరి తాత యగు సగరునిఁ జూచి పిన్నతండ్రులగతియు గరుడుఁడు చెప్పినవిధము మొదలుగా నంతయుఁ జెప్పఁగా సగరుఁడు పుత్రశోకంబునఁ బీడితుఁడై యుద్దేశించిన ప్రకారము యజ్ఞమును సాంతముగఁ దీర్చి తనయూరికి సమోధ్యకుఁ బోయి యాకాశగంగను భూమికిఁ దెచ్చు నెట్లో తెలియక యాలోచనతోనే ముప్పదివేల యేండ్లు భూమిని బాలించి స్వర్గమున కరిగెను.

—* ౪౨-వ సర్గము *—

చం॥ ప్రకృతిజనంబు లెల్లరును ♦ రాజుగఁ గోరిరి యంశుమంతు ధా
ర్మికవరు; నాతఁ డాత్మజు న♦మేయబలుం గనుచుఁ దిలీపునిఁ
సకలధరిత్రి యాతనిభు♦జంబుల నిల్పి తపంబు చేసె మై
హికగిరిరాజకూటమున ♦ కేగి భయంకరనిష్ఠ గంగకై ౪౭౯

ప్రకృతిజనంబులు = మంత్రులు లోనగువారు.

తాత్పర్యము.

మంత్రులు సామంతులు లోనగువా రందఱు ధర్మనిష్ఠుఁడైన యంశుమంతునే రాజుగఁ గోరిరి. ఆయనయు మహాబలసంపన్నుఁడైన తనకుమారుఁడగు దిలీపుని పై రాజ్యభారము నిలిపి హిమవత్పర్వతమున కేగి యచట గంగకై ఘోర మైన తపస్సుచేసెను. కాళీదాసుఁడు చెప్పిన దిలీపుఁ డితఁడు కాఁడు

తే॥ ముప్పదియు రెండువేలేండ్లు ♦ మొనసి తపము, సలిపి గంగను దేలేక ♦ స్వర్గమరిగ
నాపుడమిఱేఁడు పిదప ది♦లీపవిభుఁడు, తాతలచ్యుతికి దుఃఖప♦రీతమతిని. ౪౮౦

తా త్ప ర్య ము.

ముప్పదిరెండువేలేండ్లు తపముచేసి గంగను తేలేక మరణించెను. ఆయన వెనుక దిలీపుఁడు దన తాతల మృతికిఁ జాల దుఃఖించి.

క౦॥ నీఁగంగఁ బితలఋణముం, దేఁగం గను కెట్లొ గంగఁ ♦ దిప్పలపై నే
నీఁగంగాఁ జేయు కెటో, యీఁగం గాండములు వారి ♦ కెట్లయ్యెడినో. ౪౯౦

నీఁగంగఁ = తీర్చుటకు - పాపుకొనుటకు, నీఁగంగాఁ = వి స్తరింపఁజేయు టకు, ఈఁగఁ = ఈయఁగ, కాండములు = ఉదకములు.

తా త్ప ర్య ము.

నే నెట్లు గంగను దెత్తును-పితరులఋణ మెట్లు దీర్తును - గంగను దెచ్చినను బూదిరాసులపై నెట్లు వ్యాపింపఁజేయుదును - ఆనీళ్లతో నే నుదకముల నెట్లు విడుతును - ఇది యెట్లు సాధ్యమగును?

సీ॥ అనుచుఁ జింతావశుఁ ♦ డయి సల్పి పెక్కుల, ధ్వరముల నొకమూఁడు♦పదులవేలు
వర్షముల్ పాలించి ♦ వసుధను బితరుల, నుద్ధరింపఁగఁజాలు♦నోజలేక
శోకావిలుం డయి ♦ నాకలోకముఁ జేరె, సుతు భగీరథు భూమి♦పతిఁగఁ జేసి
యతఁడు రాజర్షియై ♦ హితము నాలోచించి, యనపత్యుఁ డగుటచే ♦ నఖలధరణి
తే॥ యూత్మసచివాగ్రణులకును ♦ నప్పగించి, గంగఁ దేరంగఁ బూని గో♦కర్ణమునకు
నరిగి పంచాగ్ని మధ్యంబు♦నందు నిలిచి, నిర్జితేంద్రియుఁ డయి కడు♦నిశ్చలముగ. ౪౯౧

తా త్ప ర్య ము.

అని చాలవిచారపడుచు ననేకయాగములు చేసి ముప్పదివేల యేండ్లు భూమిని బాలించి పితరుల నుద్ధరింపఁ దెలియక శోకముచే వికలమైన మనస్సు గలవాఁడై తనకొడుకును భగీరథుని రాజుగఁజేసి మరణించెను. భగీరథుఁడు రాజర్షియై బిడ్డలు లేనివాఁడగుటచే నేదిచేసిన మేలుగలదో యని యాలోచించి రాజ్యమును మంత్రులకు వశపరచి గంగను దెచ్చుటకై గోకర్ణమునకుఁ బోయి యచ్చట పంచాగ్నుల నడుమనుండి యింద్రియముల జయించి మిక్కిలి చలింపని మనస్సుతో. పంచాగ్నులు = నాలుగు ప్రక్కల మంటలు పైనసూర్యుఁడు.

—* భగీరథుఁడు గంగకై తపంబు చేయుట *—

ఉ॥ వర్షము లొక్క వేయి యని♦వారితవిక్రముఁ డూర్ధ్వబాహుఁడై
వర్షము గాలి నాక, గొని ♦ వన్యములన్ నెల కొక్క తేప, సో
త్కర్షతపంబు సేయఁగను♦ దద్దయుఁ దా నెద మెచ్చుచుం జతు
శ్శీర్షుఁడు నిర్జరర్షితతి ♦ చెంతలఁ గొల్వఁగ వచ్చి యిట్లనున్. ౪౯౨

అనివారిత = వారింపఁబడని - ఊర్ధ్వబాహుఁడు = చేతులు మీఁదికెత్తిన వాఁడు. నాక = అనక - వన్యములన్ = అడవియందుఁబుట్టిన కందమూల ఫలాదులను - సోత్కర్షతపంబు = ఉత్కృష్టమైన తపస్సును - చతుశ్శీర్షుఁడు = బ్రహ్మ - నిర్జరర్షితతి = దేవమునుల సమూహము - చెంతలన్ = పార్శ్వములందు.

తాత్పర్యము.

ఒక వేయి సంవత్సరములు విక్రమవంతుఁడైన భగీరథుఁడు చేతులెత్తి నిరాలంబనుఁడై నిలిచి వానను గాలిని లక్ష్యపెట్టక నెల కొక్కసారి యడవియందుఁ బుట్టిన కందమూలఫలములఁ దినుచు గొప్పతపముచేయఁగా బ్రహ్మదేవుఁడు మెచ్చి దేవర్షులు సేవింపఁగా వచ్చి యాయనతో నిట్లనియె.

శా॥ వత్సా! లెమ్ము భగీరథా! వరముల ♦ న్వాంఛింపుమా! నీదు నిష్ప్రత్సాతుల్యతపస్సమాధి కెద మెచ్చ్యుక్ వచ్చె నం చన్న నా
సత్సౌజన్యధనుండు లేచి విచికిత్సాదూరుఁడై చూచి భా
స్వత్సౌవర్ణశరీరు హస్తపుటముల్ ♦ సంధించి తా నాదలన్. ౪౯3

వాంఛింపుమా = కోరుమా- నిష్ప్రత్స = సంచనలేని- అతుల్య = అసమానమైన. తపస్సమాధికిన్ = తపమునందలి చిత్తస్థైర్యమునకు, ఎదన్ = మనస్సునందు - విచికిత్సాదూరుఁడై = సందేహమును విడిచినవాఁడై - భాస్వత్ = ప్రకాశించుచున్న - సౌవర్ణ + శరీరున్ = బంగారువంటిపచ్చనిశరీరముగల బ్రహ్మను - హస్తపుటముల్ = దొప్పవలె చేతులు జోడించి, ఔదలన్ = ముందలయందు.

తాత్పర్యము.

కుమారా! భగీరథా! లెమ్ము. నీకోరిక లేవియో తెలుపుము. నిర్వంచనముగా నీవు చేసిన యసమానతపస్సులకు మిగులమెచ్చితిని - అని చెప్పఁగా, సౌజన్యమే ధనముగాఁగల యా భగీరథుఁడు సందేహరహితుఁడై బ్రహ్మదేవునిఁ జూచి బంగారువన్నెగల యాపరమేష్ఠికి ముందల చేతులు జోడించి నమస్కరించి యిట్లనియె.

తోటకము॥ జగదీశ్వర నాకుఁ బ్రసన్నుఁడవే, నొగి నాతపముఁ ఫలయుక్తము యే
స్సగరాత్మజు లందఱు ♦ నావల నన్, వగ దీఱఁగఁగాంత్రు ని♦వాపములన్. ౪౯౪

నివాపములు = పితరులకు విడుచు నుదకములు - తర్పణములు.

తోటకవృత్తమునకు నాలుగు సగణంబులు. తొమ్మిదవ యక్షరము యతిస్థానము.

తాత్పర్యము.

లోకనాయకా! నాయందు నీ వనుగ్రహించితివేని నాతపము ఫలించినదేని సగరకుమారులందఱు నావలన నివాపములను గ్రహించి సుఖంతురుగాక.

కం॥ హైమవతీజలములఁ బ్రపి, తామహాభసితములఁ దడుపఁ ♦ దా రరుగఁగ స్వ
ర్భూమికి, వంశము నిలువం,గా మహి సుతు లొదవ వరముఁ♦ గొనుమింపు మనన్
౪౯

హైమవతీజలములన్ = గంగాజలములచే - భసితము = బూడిద.

తాత్పర్యము.

దానికై నీకేమికావలయు నందువా? గంగానదీతీర్థములచే నాతాతల బూదిరాసులఁ దడుపఁగా వారందఱు స్వర్గమునకుఁ బోవలయును. భూమి మీఁద మాయిక్ష్వాకువంశము నిలిచిపోకయుండునట్లు నాకు పుత్రుల నిమ్ము.

కం॥ దుర్ధర్ష! యట్లు యిగు నా,స్వర్గుని దివినుండిపడఁగ ♦ క్ష్మాతలమునకున్
దుర్ధరము గాన వేఁడుమ, యర్ధేందుకిరీటు, నోపఁ ♦ డన్యఁడు సైపన్. ౪౬

దుర్ధర్ష = శత్రువులకు జయింపరానివాఁడా - స్వర్గుని = ఆకాశగంగ - దుర్ధరము = ధరింపరానిది - అర్ధేందుకిరీటున్ = శివుని.

తాత్పర్యము.

జయింపరాని పరాక్రమముగలవాఁడా! నీవుకోరినట్లే యగునుగాక. ఆకాశగంగ భూమిపైఁ బడెనేని యావేగమును భారమును భూమి సహింపఁజాలదు. కావున దానిని ధరించుటకు శివునిఁ బ్రార్థింపుము. ఆయనఁదప్ప మఱియెవ్వరు దానిని సహింపఁజాలరు.

కం॥ అని యిట్లుపల్కి యారా,జునకున్ మఱి నాకనదిని ♦ జూచి సతీ! యీ
యనఘునికోరిక దీర్పుమ, యని యంతర్ధాన మయ్యె♦ నమరులతోడన్. ౪౭

తాత్పర్యము.

అని యిట్లు రాజునకుఁజెప్పి గంగను జూచి సతీ! యీపుణ్యచరిత్రునికోర్కి దీర్చుటకై భూలోకమునకుఁ బొమ్మని చెప్పి బ్రహ్మ యంతర్ధానమాయెను.

౪౩-వ సర్గము

కం॥ ఈవిధి విధి పల్కి తిరో,భావంబును బొందఁ దనదు ♦ భావమున హరున్
భావించి బూటనవ్రే ల్వను, ధావరుఁడిలమోపి యేఁడు♦తప మొనరించెన్. ౪౮

ఈవిధిన్ = ఈరీతిగ - విధి = బ్రహ్మ - తిరోభావము = కానరాకపోవుట - బూటనవ్రేలు = కాలిబొటనవ్రేలు - ఇలన్ = భూమియందు - వసుధావరుఁడు = రాజు - ఏఁడు = సంవత్సరము.

తాత్పర్యము.

ఈవిధముగ బ్రహ్మదేవుడు చెప్పి మాయమై పోఁగా భగీరథుఁడు కాలిబొటనవ్రేలు నేలపై మోపి నిలఁబడి శివునిఁగూర్చి యొకయేఁడు తపమొనరించెను.

ఉ॥ బాహులు మీఁది కెత్తుకొని ♦ పట్టొక యింతయు లేకయుం బృష
ద్వాహము భోజనంబుగను ♦ స్థాణువువోలిక నిట్ట నిల్చి యా
యూహతలక్షణుండు మద♦నారిని గొల్వ నహర్నిశంబు గో
వాహనుఁ డేగి యాధరణి ♦ వల్లభునిం గని పల్కుఁ గూర్మితోన్. ౯౯

పృషద్వాహము = వాయువు (జింకవాహనముగాఁ గలవాఁడు) ఆహత లక్షణుండు = గుణములచేఁ బ్రసిద్ధుఁడైనవాఁడు - మదనారి = శివుఁడు (మదన + అరి), అహర్నిశంబు = పగలు, రేయి - విరామములేక, గోవాహనుఁడు = శివుఁడు, "గౌఃక్రతౌ వృషభే చంద్రే" - నానా. గోశబ్దము పుంలింగమందు వృషభమునకు - స్త్రీలింగమందు ఆవునకుఁ బేరు.

తాత్పర్యము.

చేతులరెండు మైపెత్తి యాధారముగ దేనిని బట్టుకొనక నిరాధారముగ నిలువఁబడి నిట్టనిల్చి (నిడివిగా నిలఁబడి) యాసుగుణములచేఁ బ్రసిద్ధుఁడైన భగీరథుఁడు శివునిఁగూర్చి రేయుఁబగలు తపస్సుచేయఁగా శివుఁడు ప్రత్యక్షమై యారాజును జూచి ప్రేమతో నిట్లనెను.

సీ॥ ప్రీతుండ నైతి నో♦నృపతికులాగ్రణి, శిరమున వహియింతు ♦ సురసరిత్తు
నని పల్కి యంతనే ♦ యాకాశవాహిని, గర్వసముద్రేక♦గరిమఁ దలఁచె
నోపునే నాపునా♦టోపంబు నీతఁడు, వీనిని గొని యేగు♦దాన నిపుడ
పాతాళమున కని ♦ భయదరూపంబున, దుస్సహవేగంబు ♦ తోరముగను

తే॥ వచ్చు నప్పుణ్యవాహినీ ♦ పటిమఁజూచి, దానిగర్వం బెఱింగి భ♦వానివిభుఁడు
రోషసంరంభమూర్తియై ♦ రూపుమాపఁ, దలఁచెఁ బుణ్యంబుఁబ్రాలేయ♦ధర
నిభంబు. ౯౦౦

సురసరిత్తు = దేవనదిని - గంగను, భయద = భయంకరమైన, దుస్సహ = సహింపరాని.

తాత్పర్యము.

రాజా! నీయందుఁ బ్రీతిగలవాఁడనైతిని. నీకోరికప్రకారము గంగానదిని నేను శిరస్సున ధరించెదను - అని చెప్పఁగానే యాకాశగంగ గర్వాతిశయముచే వీఁడా నాయాటోపమును సహింపఁగలవాఁడు! చూచెదఁగాక! వీని నెత్తుకొని పోయి పాతాళమునఁ బడఁద్రోచెద నని చూచువారిగుండెలు పగులునట్టి

యాకారముతో సహింపరాని యధికవేగముతో వచ్చుచుండు నాకాశగంగ బిగువుఁ జూచి దానిలోనిపొగరు తెలిసికొని శివుఁడు రోషముతో విజృంభించిన యాకారముగలవాఁడై దానిని నరువులేకుండఁ జేయవలె నని సంకల్పించెను.

గంగ రుద్రజటాజూటంబునఁ దిరుగుడు వడుట

క॥ రుద్రజటాగహ్వారమును, రౌద్రంబుగఁ జొచ్చి వెలికి ♦ రాఁ జాలక యు
ద్రుద్రంబుగ భ్రమియించు చు,పద్రవమును బొందె గంగ ♦ బహుపత్సరముల్. ౯౦౧

గహ్వారము = గుహ - అద్రుద్రంబుగ = విస్తారముగ.

తా త్ప ర్య ము.

హిమవత్పర్వతముతో సమమై గుహవంటి దగు రుద్రుని జడయందు భయం కరముగఁ బ్రవేశించి వెలువడి రాలేక యచ్చటనే తిరుగుచుఁ జాల సంవత్సర ములు సుళ్ళపెట్టుచు బాధపడుచుండెను.

క॥ చొచ్చుటయె కాని వెలికిని, వచ్చుట లేకున్నఁ జూచి ♦ వసుధాపతి పెం
పచ్చుపడం దప మొనరించె, సచ్చరితా! శివునిఁ గూర్చి ♦ సదమలనిష్ఠన్. ౯౦౨

తా త్ప ర్య ము.

శివునిజడలలోఁ బ్రవేశించెనే కాని మరల వెలువడి గంగ రాకుండుట చూచి భగీరథుఁడు మరల శివుని గుఱించి మిగుల నిష్ఠతో గొప్పతపమును చేసెను.

సీ॥ వానికి మెచ్చి భ♦వానీధవుఁడు గంగ, జడలగుంపు లొకింత ♦ సడలఁ బుచ్చి
బిందుసరోవరం♦బందుఁ దా విడువఁగ, నేడుపాయలుగాఁగ ♦ నేఁ పాతె
హ్లాదిని పావని ♦ యనఁగను నళిని నాఁ, బాయలు దూర్పుగఁ ♦ బాఱఁ జొచ్చె
బడమటిదెసగాఁగఁ ♦ బాతెమూఁడు సుచక్షు, వన సీతయన సింధు ♦ వనఁగ నెగడి

తే॥ యందు నేడవపాయ వె♦న్నంటు నృపతి
నామహా తేజుఁ డొక్కఁ♦డ్వరథ మెక్కి
ముందు చన మింట, గంగ యా♦స్యందనంబు
వెనుకఁ జనె భూమి, నుతియింప ♦ విబుధగణము. ౯౦౩

తా త్ప ర్య ము.

భగీరథుని తపస్సునకు మెచ్చి గిజగాని గూడువలెనుండు నాజడలగుంపులోఁ గొంచెము సందుకల్పించి కొంచెముగా బిందుసరోవరమందు విడిచెను. అం దుండి యేడు పాయలుగా నది పాతెను. అందు హ్లాదిని - పావని - నళిని యను మూఁడుపాయలు తూర్పుముఖమై పాతెను. సుచక్షువు సీత సింధు వను మూఁ

డుపాయలు పడమటి ముఖముగఁ బాతెను. మిగిలిన యేడవపాయ భగీరథుని వెనువెంట వచ్చెను. ఆయసయు నొక్క యాకాశగమనముగల తేరెక్కి యాకాశమార్గమున రాఁగా దేవఋషులు పొగడుచుండ భూమిమీఁద గంగ యారథ మువెంబడి పోయెను ఇంకలి నళినిని నిప్పుడు బ్రహ్మపుత్రయందురు.

కం॥ అచ్ఛద్యుతి దివివలనఁ, బిచ్ఛిత్తిని బొంది పొంది ♦ విశ్వేశుజటఁ
గచ్ఛపజలచరయుక్తి స,విచ్ఛిన్నముగాఁగ గంగ ♦ పృథ్వివిం బాతెన్. ౬౦౪

అచ్ఛద్యుతి = నిర్మలముగుకాంతి, విచ్ఛిత్తి = చీలిపోవుట, అవిచ్ఛిన్నము= తెంపులేక.

తాత్పర్యము.

నిర్మలకాంతిచే నాకాశమునుండి చీలి వేఱుపడి శివునిజటాజూటమందుఁ బడి యచ్చటనుండి చీలి తాఁబేళ్లు చేపలు మొదలగు నీటియందు వసించు జంతువులతో గంగ భూమిపైఁ బ్రవహించెను.

ఉ॥ అంతట దేవమానిసుర♦యక్షనరుల్ గడుసంభ్రమంబునఁ
దంతితురంగసంఘములఁ ♦ దారు మహోనగరోపమానయా
నాంతరవీథుల న్నిలిచి ♦ యబ్బుర ముబ్బితిలంగ సంబరా
భ్యంతరసీమ శైలతన♦యాపతనంబును గాంచి రెంతయున్. ౬౦౫

దంతి = ఏనుఁగులయు - తురంగ = గుఱ్ఱములయు - మహా = గొప్పవగు-నగరి = పట్టనములతో - ఉపమాన = పోలుచున్న - యానాంతరవీథులఁ = విమానములోపలి ప్రదేశంబులందు - అబ్బురము = ఆశ్చర్యము - అంబరాభ్యంతరసీమ = ఆకాశముయొక్క యంతరాళప్రదేశమందు - శైలతనయాపతనంబును = గంగపడుటను.

తాత్పర్యము

అంతట దేవమనుజులు సురలు యక్షులు మిక్కిలి తొట్రిపాటుతో నేనుఁగుల మీఁద గుఱ్ఱములమీఁద పెద్ద పట్టనములనలె నుండువిమానముల మీఁద నాకాశమందు నిలిచి యాశ్చర్యముగ గంగాపతనంబును జూచిరి.

కం॥ శ్రీలికని డిగుసురతతితో, ద్యుతి మెఱసెడి తద్విభూషణోత్కరములతో
గతతోయద మగుగగనము, శితభాస్తరయుత మనంగ ♦ సంశోభించెన్. ౬౦౬

ద్యుతి = కాంతి - భూషణోత్కరములతో = ఆభరణముల సమూహముతో - గతతోయదము = మేఘములు లేనిది.

తా త్ప ర్య ము.

భూమిమీఁదికి దిగుచున్న దేవతల దేహకాంతులతోడను వారు ధరించిన యాభరణముల కాంతులతోను మబ్బులులేని యాకాశము నూర్వురు సూర్యులతో నుండినట్లు ప్రకాశించెను.

క॥చంచలశఫరీపన్నగ, సంచయగురుశింశుమార♦సంహతితో రా
ణించె వియత్తల మప్పుడు, చంచలలను నిండి యున్న♦చందము దోఁపన్. ౯౦౭

చంచల = చలించు - శఫరీ = మిడిసిపడుచేఁపలయు పన్నగ = పాము లయు- సంచయ = గుంపుతోను - శింశుమార = మొసళ్ళ - సంహతితో = సమూహముతో - వియత్తలము = ఆకాశము - చంచలలు = మెఱుపులు.

తా త్ప ర్య ము.

చలించుచున్న మిడిసిపడు చేఁపలు పాములు వీని గుంపులతోను, గగనము మెఱుపులతో నిండియున్నట్లు కానవచ్చెను.

క॥ నదియురవడి నలుగడలం, జెదరినవెలినఁగుతోఁడ ♦ జెలువలరె సిత
చ్ఛదతతితోఁ గూడినశా,రదనీరదముల నభంబు ♦ రాణించు గతిన్. ౯౦౮

ఉరవడి = వేగము. సితచ్ఛద=తెల్లఱెక్కలుగల హంసల. తతితోఁ=సమూహముతో. శారదనీరదముల = శరత్కాలమందలి మేఘములచే. నభంబు= ఆకాశము - శరత్కాలమందలి మేఘములు తునకలుగాను తెల్లగా నుండును.

తా త్ప ర్య ము.

నీటివేగమునకు నాలుగుప్రక్కల చెదరిన తెల్లని నురుగుతో నాకాశము హంసలతోడను శరత్కాలమేఘముల తునకలతోడను బ్రకాశించినట్లు కాన వచ్చెను.

ఉ॥ ఒక్కొకచోట తోఁగయన ♦ నుద్దవిడిం బరువెత్తు, నొక్కచో
జక్కగభీరత న్నడుచు ♦ సాధ్వియటుల్, మఱి భోగినీగతిన్
మిక్కిలి వక్రమార్గ యగు,♦మిట్టున నర్తకియట్లు గంతులన్
ద్రొక్కటలాడు, నొక్కయెడఁ ♦ దోఁచు నితంబిని యట్లు మందతన్. ౯౦౯

తోఁగ = ధూర్తురాలు - ఉద్దవిడి = మిక్కిలి, సా. ఉద్దవడి - సాధ్వి=పతివ్రత - భోగిని = వేశ్య - నర్తకి = నాట్యమాడుస్త్రీ - ఆటకత్తె; నితంబిని=పెద్ద పిఱుఁదులు గలది.

తా త్ప ర్య ము.

గంగానది ప్రవహించునప్పుడు పల్లముగా నున్నప్పుడు ధూ ర్తస్త్రీవలె మిశ్రిలి పరువెత్తును. సమప్రదేశములందు మెల్లగా గంభీరముగాఁ బతివ్రతవలె నడచును. ఒకచోట వేశ్యవలె వంకరత్రోవఁబోవును. మిట్టలపైఁ బొలుసప్పు డాట కత్తెవలె గంతులు పెట్టుచుఁ గ్రొక్కులాడును. ఒకచోట ఒలిసిన పిఱుదులుగల దానివలె మందముగా నడచును.

కం॥ పాతెడినీరును నెదురై, పాతెడునీరంబుఁ దాఁకి ♦ పై కెగిరిపడుఁ
మీఁదనసిరి నడుమను రా, వీఁడిదా మిడిసిపడెడి ♦ విధ మెదఁ దోఁపన్.౯౦

తా త్ప ర్య ము.

ముందుగాఁ బాఱు నీరు దాని కెదురుగా నేదైన నడ్డమునచ్చుటచే వెనకకు మరలుచున్న నీరు ఒకదాని నొకటి దాఁకుటచే నీళ్లచ్చటచ్చట నెగిరిపడుచుండుట చూడ దరిద్రుఁడుగా నున్నవానికి సంపద గలుగఁగానే మిడిసిపడునట్లుండెను.

కం॥ భ్రష్టం బై హరుశిరమున, భ్రష్టం బై మరల భూమిభాగమునందుఁ
విష్టపముల వెలసెను నది, కష్టాత్మకపాపహరకం బయి కీర్తిన్ ౯౧

భ్రష్టంబై = జాఱిపడినదై - విష్టపముల = లోకములందు - కష్టాత్మల = పాపాత్మల - పాపహారకంబయి = పాపముల హరించునదియై

ఆకాశమున గంగ స్థానభ్రష్టురాలై నడుమ నెచట నిలువక పాతాళలోకముఁ జేరెను. అట్టులే యున్నతదశయందుండువాఁడు చెడినేని యధమాధమదశకు వచ్చును. కొట్టకొనకొమ్మనుండు పండు తొడిమయూడినేని నేలపైఁబడునేకాని నడుమ నిలువదు. అట్టులే ఉత్తమబ్రాహ్మణుఁడు పతితుఁడై చెడినేని పంచముని కంటె నీచుఁడగును. అయినను ఉత్తముఁడు స్వబుద్ధిచే జెడక దైవవశమునఁ జెడుటకలిగెనేని యధమదశయందున్నను లోకమునకు మేలుచేసి కీర్తివడయును. గంగ యిట్టిదని యీపద్యమున చెప్పఁ బడెను గంగపడుటకు దానిదుశ్చేష్ట కారణముకాదు. దైవాజ్ఞ. కావున నుత్తమగుణములుగల వారు తాము హీనదశకు వచ్చియైన లోకులను బాగుచేయుదురు.

ఉ॥ దేవబుధుల్ సురల్ వసుమతీతలవాసులు వార్చి రందఱుం
బావన మీజలంబు హర మస్తకసంపతితం బటందు, నం
దావల ఘోరశాపహతు ♦ లై దివినుండి ధరిత్రిఁ గూలు నా
దేవతలెల్లఁ గ్రుంకు లిడి ♦ దివ్యతఁ గాంచి రపాస్తదోషు లై. ౯౨

వార్చిరి = ఆచమించిరి. పావనము = పవిత్రమైనది. పవిత్రులఁజేయునది. హరమస్తకసంపతితంబు = శివునిశిరస్సునందుఁ బడినది. "శంకరస్య శిరసి భ్రష్టం పతితం కల్మషాపహం" అనఁగా శంకరుని శిరస్సునందుఁ బడినది, పాపములఁ బోఁగొట్టునది, అని మహేశ్వరతీర్థీయము. పావనమని రుద్రుఁడును శిరస్సునందు ధరించెను. కావున మనము పావనులమగుదమని తక్కిన దేవతలు పానముచేసిరి. హరుని శిరస్సునుండి పడుటచేఁ బవిత్రమనినచో నంతకు ముందపవిత్రమని యేర్పడుచున్నది. అది సరిగాదు. కావునఁ బంచమి పొసగదు, సప్తమ్యర్థమే చెప్పవలయును. 'హరస్యగాత్రసంస్పర్శాత్ పవిత్రత్వముపాగతా' గాత్రసంస్పర్శముచే హరునకును పవిత్రత్వము గలిగెనని యర్థము.

భాగవతమునందు - యచ్ఛౌచ నిస్సృత సరిత్ప్రవరోదకేన తీర్థేన మూర్ధ్ని విధృతేన శివశ్శివోభూత్' - అని కలదు. అనఁగా బవిత్రమైన యీ నదీజలమును దీర్ఘమగు శిరస్సున ధరించి శివుఁడు శివుఁడయ్యెను అని యర్థము. భారతమందు "తదంబు పతితం దృష్ట్వా దధారశిరసాహరః, పావనార్థం జటామధ్యే యోగ్యోస్మి త్యవధారణాత్."

ఆజలముపడుటచూచి యోగ్యుఁడనైతినని తలఁచి పావనుఁడగుటకై జడలనడుమ శివుఁడు దానిధరించెను - అని యర్థము. అయోధ్యాకాండమందు - 'విష్ణుపాదోద్భవాం దివ్యా' మ్మని విష్ణుపాదమందుఁ బుట్టుటచేఁ బవిత్రమైనది. కావున గంగాపవిత్రత్వమునకు విష్ణుపాదమునందుఁ బుట్టుటకారణము. భవాంగమునుండి పడినను విష్ణుపాదములఁబుట్టుటచేఁ బవిత్రమనియైనఁ జెప్పవచ్చును. ఎట్లన- 'నదీ వేగేన శుద్ధ్యతి' నది వేగముచేతనే శుద్ధమగును - అను ప్రమాణమునుబట్టి శివసంపర్కముతోఁలఁగి వడిగఁబ్రవహించుటచేఁ బవిత్రము. ఈ యర్థములు గోవిందరాజీయ వ్యాఖ్యానమందుఁ జెప్పఁబడినవి. 'తితఃప్రభవతి బ్రహ్మన్ సర్వపాపహరా సరిత్, గంగా దేవాంగనాగాత్రా మనులేపనపుణ్యరా। వామపాదాంబుజాంగుష్ఠ నఖస్రోతో వినిర్గతా, విష్ణోర్బిభర్తియాం భక్త్యా శిరసాహర్నిశం శివః.—వి. పు. ౨-౮.

బ్రాహ్మణా! సర్వపాపముల హరించునదియు, దేవతాస్త్రీల దేహమునందలి కుంకుమాదులచేఁ బింగవర్ణము గలదియు విష్ణువుయొక్క మొడమకాలిబొటనవ్రేలి గోటినుండి వెడలినదియు, భక్తిచే శిరస్సునఁదు శివుఁడు రాత్రిపగలు ధరించునదియు నగు గంగ పుట్టెను.

మహాభారతమున ననుశాసనిక పర్వము ౨-ఆ.—

సీ॥ * * * *। రాజభయంబు చోరభయంబుఁ బాపభయంబును భూతభయంబులోను। గాఁ గలుగు భయనికాయంబు గంగాప్రశంసనమునఁ

బాయు శంభుఁడర్ధి । నతుల పుణ్యమైన యద్దేవి దివినుండి రా । ధరింపఁడే శిరస్థలమున । ॥

శ్రీభాగవతము నవమస్కంధము ౨౨౯ ప.

ఆ॥ భక్తనత్సలుండు ఫాలాక్షుఁడాభగీ । రథుసిమెచ్చి నిజశిరంబునందు। శౌరి పాదపూతసలిలమై దివినుండి। ధరకువచ్చుగంగఁ దాల్చె నపుడు॥-

గంగోత్పత్తివిషయమునఁ ద్రివిక్రమావతారమున భగవంతుని చరణాహతి బ్రహ్మాండకటాహమున ఛిద్రమేర్పడఁగా దానికి బాహ్యమున నున్న జలములోనికి వచ్చె ననియొకచోటను ద్రివిక్రమపాదములను బ్రహ్మదేవుఁడు తన కమండలు జలముచేఁగడుగఁగా నా జలము గంగయయ్యె నని మఱియొకచోటను బ్రహ్మజప్రకారము ధర్మమే ద్రవమై గంగ యయ్యె ననివేఱొకచోటను జెప్పఁబడెను. దీని వలనఁ దొలుత బ్రహ్మ తనకమండలుజలముచేఁ ద్రివిక్రమపాదములు కడుగఁగానవి పర్యాప్తములుగామి ధర్మము ద్రవముగాఁజేసెననియు నదియుఁబూర్ణముగామిని బ్రహ్మాండకటాహభేదముచే బాహ్యమందుండు జలము వచ్చి గంగయయ్యె ననియు సామరస్యము కుదుర్పఁబడెను. ఈవిషయము విష్ణుపురాణవ్యాఖ్యానమందుఁ గలదు 'పాదనఖాంబులంబు హరమస్తకసంపతితంబటంచు' నన వో హరుని శిరస్సునందుండి పడుటచే గంగ పుణ్యనదియయ్యెనని శైవులవాదము. గంగ పుణ్యనది గనుకనే శివుఁడు తలయందు ధరించె నని వైష్ణవవాదము. ఈవివాదమును రామాయణమే పరిష్కరించుచున్న దని యీవ్యాఖ్యాత యభిప్రాయము. 'సా తస్మిన్ పతితాపూర్వా, పుణ్యేయమ్రక్ష్యమూర్ధని' యని మూలశ్లోకము. ఇందుఁ బుణ్యగంగ పుణ్యశివశిరస్సునఁబడెనని యున్నది. దీనివలన గంగాశివులకుఁ బరస్పరసంబంధము లేనప్పుడుకూడ నిరుపుము పుణ్యులనియే యేర్పడుచున్నది. అధ్యాత్మరామాయణమందు - అయోధ్యాకాండమున వసిష్ఠవాక్యము.

త్వత్పాదసలిలం ధృత్వా, ధనోశ్భూద్గిరిజాపతిః, బ్రహ్మాపి మత్పితా, తే హి, పాదతీర్థహతాశుభాః —నీపాదతీర్థము ధరించి పార్వతీపతి ధన్యుఁడయ్యెను. అట్టులే నాతండ్రి బ్రహ్మయు, వారు పాదతీర్థముచే హతములైన యశుభములు గలవారైరి.

ఘోరశాపహతులై = వారివారి పుణ్యములు నశించుటచే మరల భూమిపై జన్మించుటకు నాకాశమునుండి వచ్చుచున్నవా రచ్చటనే గంగాస్నానముచేసి దోషరహితులై మరల దేవతలై స్వర్గమునకుఁ బోయిరి.

తాత్పర్యము.

ఈ గంగాజలము పవిత్రమైనది, శివుని శిరస్సునందుఁ బడినది యని దేవర్షులు దేవతలు భూమియందుండువారు దానియం దాచమించిరి. ఆవల ఘోర

ప్రభావవశమున స్వర్గమునుండి భూమిపై బడు దేవతలును దానియందు స్నానము చేసి పాపరహితులై మరల దేవత్వమును బొందిరి.

భాగీరథి యాకాశగంగయే ఆకాశమునుండియే భూమికి వచ్చెను. అట్లుండ సుర లాకాశమునందే మునుగక భూస్పర్శయైన పిమ్మట నేల యట్లు చేసిరని సందేహము.

వానినీళ్ళయినను భూస్పర్శలేక యంతరాశమున నుండువఱకు స్నానపాన ములకు యోగ్యములు కావు. ఈ విషయము "భూమిగతా స్వప్స్వచమ్యా ప్రయతో భవతి" యని యాపస్తంబులు చెప్పిరి. భూమిగతమైన జలమం దాచమించి పరిశుద్ధుడగునని యర్థము కావున నాకాశవాహినికంటె భూతల వాహినియే శ్రేష్ఠము. మనుస్మృతియందును "అప శుద్ధా భూమిగతా" ౫-౧౩౮. యని యున్నది.

చం॥ ధరణిజనంబు గ్రుంకి విగతశ్రమ మై చెలువారె, నంత నా
యరుణకులావతంసము శతాంగము ముందుగఁ బోవ గంగ యా
యరదము వెంట నంటె ; ననురామరకిన్నరయక్షపాళు లా
సురధుని వెంబడించెఁ, జను చోనది జహ్నునియజ్ఞవాటమున్. ౬౧౩

విగతశ్రమమై = గాసితోలఁగినదియై - అరుణకులావతంసము = సూర్య వంశమందుఁ బుట్టినవారిలో శ్రేష్ఠునియొక్క - శతాంగము = తేరు - అరదము = తేరు - సురధుని = గంగను.

తాత్పర్యము.

భూమియందలి జనులు గంగయందు స్నానముచేసి యాయాసము పోఁగొట్టు కొన్నవారైరి అంత నా సూర్యవంశరాజులలో శ్రేష్ఠుఁడగు భగీరథునిరథము ముందు పోవుచుండఁగా దాని వెంబడించి గంగ పోవుచుండెను. ఆ గంగవెంబడి దేవతలు, రాక్షసులు, కిన్నరులు, యక్షులగుంపులు పోవుచుండిరి. ఇట్లు పోవుచు మార్గమధ్యమందు జహ్నుని యజ్ఞముచేయు ప్రదేశమును గంగ నీటి లోఁ ముంచెను.

* జహ్నుఁడు గంగాజలంబుల నెల్లఁ ద్రావుట *

ఉ॥ ముంచె నిజాంబుపూరముల ముంచిన నాతఁడు దానిగర్వ మూ
హించి సరోషుఁ డై జలము నెల్లను ద్రావ నిమేషమాత్ర బూ
జించుచు నమ్మహామహు నశేషమునీశసురేశులెల్ల న
భ్యంచితరీతి నీదుసుత యర్థప్రథ గాంచున వీఁడు మం చనన్. ౬౧౪

తా త్ప ర్య ము.

ఇట్లు తన నీటితో గంగ తన యజ్ఞవాటము నింపఁగా నా జహ్నుఁడు దాని గర్వము తెలిసికొని యా జలమునంతయు నిమిషమాత్రమునఁ ద్రాగెను. అప్పుడు వెంబడివచ్చుచున్న మునీంద్రులు లోనగు వా రమ్మహాత్ముఁ బూజించి అయ్యా! యీమె నీకూఁతు రను ప్రఖ్యాతి వహించును. వడలిపెట్టు మని ప్రార్థించిరి.

ఈ జహ్నుముని రాజర్షి - భరతివంశపురాజు. ఈ వంశమున నజమీఢుఁడను రాజు గలఁడు. అతనికొడుకు జహ్నువు. ఈయనయే గంగాపానముచేసిన వాఁడు. ఈయనకొడుకు సింధుధ్వజుఁడు ఈయనకొడుకు బలాకాశ్వుఁడు. ఈయనకొడుకు వల్లభుఁడు. ఈయనకొడుకు కుశికుఁడు. ఈయనకొడుకు గాధి. ఈయన కుమారునినిమిత్తమై యడవిలో దపస్సుచేయుచుండు కాలమందు సత్యవతి జన్మించెను. ఆవల విశ్వా , జన్మించెను. ఈ సత్యవతిని భృగు వంశమునఁ బుట్టిన చ్యవనునికొ వీకుఁడు వివాహమాడెను. సత్యవతీ ఋచీకులకొడుకు జమదగ్ని. జ ర్య రేణుక. వీరికుమారుఁడు పరశు రాముఁడు. విష్ణుపురాణంబునఁ 'బుఱారిపునికొడు కాయువు. ఆతనికొడుకు అమా వసుఁడు. అతనికొడుకు భీముఁడు. భీమునికొడుకు కాంచనుఁడు. కాంచనుని కొడుకు సుహోత్రుఁడు, అతనికొడుకు జహ్నువు.' అని యున్నది. అఁ మీఢుఁడే సుహోత్రుఁ డేమో?

తే॥ దాన సంతుష్టి చెంది యత్తపసియుఘుడు, వీనులను దానిఁ బోవీడె వి స్మయముగ
దాన జహ్నునిసుత యని తరణికులుఁడ!, జాహ్నవియనంగఁబరఁగెనీ సారతటిని.
౯౧౩

తా త్ప ర్య ము.

వారిమాటలకు సంతోషించి జహ్నుండు గంగను చెవులలోనుండి యచ్చెరువు పడ వెలుపల విడిచెను. ఆకారణమున రామచంద్రా! గంగ జాహ్నవియనుపేరఁ బ్రసిద్ధియయ్యెను.

ఉ॥ అంత మఱిక్ భగీరథరథానుగ మై మినువాఁక యాఁక లే
కెంతయు నబ్ధిఁ జొచ్చి తదభీప్సితసిద్ధికి లేలిహానలో
కాంతముఁ దూఱి యూరవికులాగ్రణితాతలబూదిమ్మాఁది నే
కాంతము పాఱ వారు హతకల్మషు లై దివి కేగి రిందఱున్. ౯౧౪

భగీరథరథానుగమై = భగీరథునిరథమువెంటఁబోయినదై - మినువాక = ఆకాశగంగ - ఆఁకలేక = అడ్డములేక - లేలిహానలోకాంతము = పాతాళ

లోకమునందు - (లేలిహానము = పాము). ఏకాంతము = మిక్కిలి - హతకల్మషులై = అపమృత్యుదోషమును బోగొట్టుకొన్నవారై - మఱిక = మఱియును - మఱి కళయే-దానికి 'ను' సముచ్చయము చేరినది. దానిమీఁదిహల్లు లోపింపఁగా మఱిక అనుసూప మేర్పడెను. అంతియేకాని 'మఱి' ప్రకృతాంతము గాదు.

నామసర్వనామంబులకును, గళలగునవ్యయంబులకును, గడపల సముచ్చయార్థవిశేషపాదపూరణంబులయందు 'ను' శబ్దంబు తఱుచుగ నగు కళలకు ననుదంతశబ్దంబులమీఁద నయ్యది 'యు' వర్ణపూర్వకఁబుగ విధానమగు. మఱియు నది శేషషష్ఠియందు 'యొక్క' లోపించినపుడు లాగమాంతఁబగువచనంబు మీఁదను సముచ్చయమునం జూపఁబడు.—ప్రౌ. న్యా. శిద్ధ. ౧౧౬.

తాత్పర్యము.

ఆవల గంగ భగీరథునిరథము బోయి యేయడ్డములేక సముద్రముఁ బ్రవేశించి యారాజుకోరిక నెరవే తాళలోకమును బ్రవేశించి భగీరథునితాతలబూడిదమీఁద దండిగ అఁగా వారందఱు దోషముచే విడువఁబడినవారై - స్వర్గమునకుఁ బోయిరి.

* ౪౪ సర్గము. భగీరథునకు బ్రహ్మ ప్రత్యక్షమగుట *

ఉ॥ అంచితరీతి నానృపతి ♦ యట్లలు గాంగిరథుండు వెన్కొనఁ
సంచితసాధుకీర్తు లగు♦నాగరు లెల్లరు భస్మసాత్కృతిఁ
గాంచినచోట కేగి గతి♦గానని వారలబూదిరాసులఁ
ముంచినఁ జక్కఁ వచ్చి నృప♦ముఖ్యునిఁ గాంచి విరించి యిట్లనన్. ౬౧౭

భస్మసాత్కృతిఁ = భస్మమగుటను - విరించి = బ్రహ్మ.

తాత్పర్యము.

మనస్సునకు సరియైనరీతిని నాభగీరథుఁడు తనవెనుక గంగానది రాఁగా సగరకుమారులందఱు భస్మమై పడియుండినచోటికిఁ బోఁగా గతులులేక పడియుండినవారి బూదికుప్పలఁ జూచి యాశ్చర్యముగా నప్పుడు బ్రహ్మ ప్రత్యక్షమై భగీరథునితోఁ నిట్లనియెను.

సీ॥ రాజేంద్ర! సగరత♦నూజాతు లఱువది, వేపు రిప్పుడు దేవ♦భావ మంది
త్రిదివంబు ప్రాపించి ♦ రుదధిని నీరంబు, లెంతదాఁక రహించు ♦ నంతదాఁక
వారును దివ్యులై ♦ సౌరాలయంబున, నుండంగఁ గలరు, భూ♦మండలమున
గంగ నీకూఁతు ర♦నంగ విఖ్యాత యౌ, నీపేరఁ బరఁగును ♦ నేడుమొదలు

తే॥ దేవతటినియు గంగ నా ♦ త్రిపథగ యన
వెండి భాగీరథి యనంగ ♦ వినుతిఁ గాంచి
మూఁడుపేరులఁ, బొంఉట ♦ మూఁడుమార్గ
ములను త్రిపథగ యనుపేరు ♦ మొనసి యుండు. ౬౧౪

సౌరాలయము = స్వర్గము.

తాత్పర్యము.

రాజేంద్రా! సగరునికుమారు లఱువదివేలమంది యిప్పుడు పిశాచత్వము వదలి భువర్లోకము విడిచి స్వర్గలోకమునకుఁ బోయి దేవత్వముగాంచినవారైరి. ఎంతవఱకు సముద్రమందు జలము లుండునో యంతవఱకు స్వర్గమందే యుందురు. భూలోకమందు గంగాదేవి నీకూఁతు రను పేరుగలదై నీపేర భాగీరథి యని ప్రసిద్ధి కెక్కును. దేవనదియును నింకమీఁద గంగ యని, త్రిపథగ యని, భాగీరథి యని మూఁడుపేర్లు గల దగుచు మూఁడుమార్గములఁబొంఉటచేఁ ద్రిపథగ యనుపేరు సార్థక మగును.

నిశేషవిషయములు.

కుమారసంభవసందర్భమున రసవాదమువలె నిచ్చట యోగవిషయము చెప్పఁబడెను.

శ్లో॥ తత్పావనపద్మజాం గంగాం, నిపతంతీం స్వమూర్ధని
చింతయేత్ ప్రస్రవంత్యేణ, ప్రవిశంతీం స్వకాం తనుం
తయా సంతోశయే జ్జేహం, బాహ్యా మభ్యంతరం మలం
తత్క్షణా ద్విరజోముంచ్ర, ాయతే స్ఫటికోపమః.

అనుశ్లోకములయర్థము నిమసంధించునది. ప్రాణశక్తి వాయువాహనయై బ్రహ్మరంధ్రమూలమున సహస్రారకమునుస్థానముఁ బ్రవేశించి యచ్చటనుండి శివస్థానమగు నాజ్ఞాచక్రమునకు దిగియచ్చట మూఁడుపాయలుగా విడిపింగళసుషుమ్నలగును. అందు సుషుమ్న ఎడమ దీనినే తపోవలమున భగీరథుఁడు తెచ్చినది. ఇది మేరుదండమువెంటఁ గ్రిందికి దిగిదిగి మూలాధారమందలి కుండలినిం (నాగలోకము) దాఁకును. దీనినలన నిశ్శ్రేష్టములై పడియుండునణువు లూర్ధ్వగాము లగును. ఇది సూచనమాత్రము. యోగులు సవిశేషముగ నెఱుంగుదురు తక్కినవారి కిదభేద్యము.

ఉ॥ తాతల కెల్ల నీ వుదక ♦ దానము లిచ్చుటఁ జేసి నీప్రతి
జ్ఞాతము దీర్చు కొ, మ్మతియ ♦ శస్వియు నుత్తమధర్మి నీదుము
త్తాతయు గంగఁ దేర మును ♦ దాను సమగ్రుఁడు గాఁడుగాఁ దె నీ
తాతగునంశుమంతుఁడు వృ ♦ థాశ్రమ మొందఁ బ్రతిజ్ఞఁ దీర్వఁగన్. ౬౧౯

ఉదకదానము = తర్పణము - ప్రతిజ్ఞాతము = ప్రతిన - భాస.

తాత్పర్యము.

తాతలకంటెను నీవు గంగాజలముతోఁ దర్పణముచేసి నీవు పట్టినపట్టు సాధించినవాఁడ వగుము. మిక్కిలి కీర్తిశాలియు, ఉత్తమధర్మిష్ఠుఁడును నీము తాతయు నగు సగరుఁడు గంగను దెచ్చుటకు సమర్థుఁడు గాఁడాయెను. నీతాత యంశుమంతుఁడును ప్రతిజ్ఞదీర్పి వృథా శ్రమించెను.

సీ॥ భూపతీంద్రుఁడు దిలీపుఁడు మేటిరా, జర్షి యు దేవమహర్షిసముఁడు
నీతండ్రి తపమున నాతోడఁ బురిడించు, ఋత్రధర్మ్ముండు పవిత్రకీర్తి
యట్టివాఁడును గట్టుపట్టిని నేలపైఁ, బాఱింపలేక తాఁ దీఱి పోయెఁ
గొఱ లేక ప్రతినను నెఱవేర్చి నిర్మల,కీర్తి వైతివి పుణ్యమూర్తి వవుర
ఆ॥ యనవరతము దాన మాడంగఁ దగుగంగ,సీటికోన నాడి నీవు మిగుల
శుచివి గమ్ము పుణ్యనిచయఫలంబును, బొందవయ్య రాజ! యిందు తేజ! ౯-౧౦

నీతండ్రియగు దిలీపుఁడు రాజశ్రేష్ఠుఁడును గొప్పరాజర్షియు దేవమహర్షిసముఁడు నయ్యుఁ, దపమున నాతో సమానుఁడయ్యెను, ఋత్రధర్మమందు నిలిచినవాఁడును నిర్మలకీర్తియు నైనను, గంగను భూమిమీఁదఁ బాఱింపలేక మరణించెను. నీవు కొఱఁతలేక ప్రతిజ్ఞను పూర్ణముగఁ దీర్చి నిర్మలకీర్తిపరుఁడవైతివి. అవురా నీ వెంతపుణ్యమూర్తివో.

అనవరతము = ఎల్లప్పుడు, తానము = స్నానము. తానమునకుఁ బ్రకృతిశబ్దము స్నానమని సర్వలక్షణసారసంగ్రహమందు కూచిమంచితిమ్మకవి వ్రాసెను. గాని స్నానశబ్దమందు తకారము లేదు. ఆడి = స్నానముచేసి. "సకలతీర్థంబుల నాడి" —కాశి ౭ ఆ.

అనవరతము దానమాడంగఁ దగు గంగ.

శ్లో॥ ద్విమాసం సరితస్సర్వా భవంతిహి రజస్వలాః, అప్రశస్తం తతస్స్నానం వర్షాదా నవవారిణి॥— మార్కండేయుఁడు.

వ్యాఘ్రపాదుఁడు.— సింహకర్కటయోర్మధ్యే సర్వా నద్యో రజస్వలాః। తాసు స్నానం నకుర్వీత వర్జయిత్వా మహానదీః॥ ఈవాక్యములవలన సూర్యుఁడు సింహకర్కటములం దుండఁగా (ఆషాఢ శ్రావణములందు) మహానదులకుఁదప్ప దక్షిణయన్నిటికి రజస్వలాత్వదోషము కలదు. కావున నా రెండు నెలలు నదులయందును గొత్తగావచ్చిన నీటియందును స్నానము చేయరాదు. అట్టి నిషేధము గంగకు లేదనియు నేవేళయందైన స్నానము చేయవచ్చు ననియు

భావము. మహానదియనఁగా సముద్రమునఁ గలియపాఱు నది. ఉపనది గాదు. శ్రద్ధతో గంగయందు స్నానముచేసినంతమాత్రమున బ్రహ్మలోకము కలుగును.

తాత్పర్యము.

రాజశ్రేష్ఠుఁడును - గొప్పరాజర్షియు దేవమహర్షులతో సమానుఁడును, కుత్రధర్మము తెలిసి యనుష్ఠించువాఁడును, నిర్మలకీర్తియును, తపస్సునందు నాతోసమానుఁడును నగు నీతండ్రి దిలీపుఁడు అట్టివాఁడుకూడ గంగను భూమిపైఁ బాటింప లేకపోయెను. నీవు చేసిన ప్రమాణము కొఱతలేక దీరునట్లు యెప్పుడు స్నానయోగ్యమైన గంగాజలముల స్నానముచేసి శుచివై పుణ్యసమూహఫలమును బొందుము.

ఉ॥ తాతల కెల్ల నీ వుదక◆దానము లిమ్ము, పురంబుఁ బొమ్ము, సం
ప్రీతిని నేను బోయెద నభీష్టగతిం ద్రిదివంబుఁ జేరఁగా
నాతతమంగళం బగుత ◆ మంచువచించి, నిజేచ్ఛ సత్యముఁ
ధాతయుఁ బోవఁగా, నృపతి ◆ తర్పణముల్ పొనరించి గంగలోన్. ౯౨౧

తాత్పర్యము.

నీతాతలకందఱకు నీటితోఁ దర్పణముచేయుము. నీయూరికిఁ బొమ్ము. నేనును బ్రహ్మలోకమునకుఁ బోయెదను. నీకు మంచిశుభ మగును - అని దీవించి స్వేచ్ఛగా సత్యలోకమునకుఁ బోవఁగా, భగీరథుఁడును గంగలోఁ దాతలకందఱకుఁ దర్పణమొనర్చెను.

కం॥ తనదుపురంబునకుం జని, తనరాజ్యశ్రీని బూన ◆ ధరణిజనంబుల్
వనట దొఱంగుచు ముదముం, గనతిసంపదలఁ దేలె ◆ గతసంజ్వరతన్. ౯౨౨

తాత్పర్యము.

తననగరమునకుఁబోయి తనరాజ్యసంపద యథాప్రకారము పూనఁగా భూజనులు దుఃఖమును విడిచి సంతోషమును బొందునట్లు మనోవేదన విడిచి రాజ్యసంపద లనుభవించెను.

ఆ॥ గంగచరిత మెల్లఁ ◆ గాకుత్స్థకులచంద్ర!, యానుపూర్విఁ బలుకు ◆ టయ్యె, నీకు
మేలు గలుగుఁ గాక ◆ మిగిలె సంధ్యావేళ, గంగ యిలకు దిగిన◆కథను వినిన. ౯౨౩

ఆనుపూర్వి = మొదటినుండి.

తాత్పర్యము.

రామచంద్రా! గంగాచరిత్రమునంతయు మొదటినుండి నీకుఁ దెలిపితిని. నీకు మేలు గలుగునుగాక. సంధ్యావేళ యతిక్రమించెను. గంగ భూమిపైకి దిగినకథను విన్నవారికి.—

గంగామాహాత్మ్యకథనము

సీ॥ విత్తకామునకును ♦ విత్తంబు ఘటియించుఁ, గీర్తికాములకును ♦ గీర్తి నిచ్చు
నాయువుఁ గోర దీ♦ర్ఘాయువుఁ బొందించు, సుతులను గోరిన ♦ సుతుల నొసఁగు
స్వర్గంబుఁ గోరిన ♦ స్వర్గంబును నయించుఁ, బితరుల కెల్లఁ దాఁ ♦ బ్రీతి నిడును
దైవతకోటులు ♦ దనిసెడు నిద్దాన, బ్రాహ్మణక్షత్రియ♦వైశ్యశూద్ర లితర
తే॥ జాతులం దెవ్వఁడైనను ♦ శ్రద్ధ పూని, వినెడువారును గథ వినిపించువారు
సర్వపాపంబులను బాసి ♦ సర్వకామ, ములను నాయువుఁ గీర్తియుఁ ♦ బొందఁగలరు. ౯-౨౪

తాత్పర్యము.

ధనముకోరినవారికి ధనము లభించును కీర్తిగోరినవారికిఁ గీర్తి కలుగును. ఆయువుగోరినవారికి నాయువు పెరుఁగును పుత్రులు కావలయునని కోరినవారికిఁ బుత్రులు పుట్టుదురు. స్వర్గము గోరినవారికి స్వర్గము లభించును. పితరులకంద అకు మిగులఁ బ్రీతి కలిగించును. దీనిచే దేవకోటులు తృప్తిపడుదురు. నాలుగు వర్ణములవారిలో నెవ్వఁడైనను శ్రద్ధచే వినెడువారును దీనిని వినిపించువారును సర్వపాపములచే విడువఁబడి దీర్ఘాయుస్సు పొంది సమస్తమైనకోరికలఁ బొందఁ గలరు.

౪౫-వ సర్గము

కం॥ కౌశికువాక్యములను విని, దాశరథి నితాంతహర్షి♦తస్వాంతుం డై
విశలవచనంబులఁ ద్రిది, వేశనిభా! వినిన భవదు♦దీరితకథలన్. ౯-౨౫

నితాంత స్వాంతుఁడు = మిక్కిలిసంతోషించినమనస్సుగలవాఁడు, విశల = మృదువులైన, వచనంబులన్ = మాటలతో, త్రిదివేశనిభా = ఇంద్రునితోసమానుఁడా, భవత్ + ఉదీరిత కథలన్ = నీచేఁ జెప్పఁబడినకథలను.

తాత్పర్యము.

విశ్వామిత్రుఁడుచెప్పినమాటలు విని రాముఁడు మిగులసంతోషించి మృదువులైనపలుకులతో నిట్లనియె. ఇంద్రసమానా! నీవుచెప్పినకథలను వినఁగ వినఁగ.

ఉ॥ అచ్చెరువయ్యె మా కనుచు ♦ నానిశ యెల్లను దమ్ముతోడ నా
సచ్చరితుండు పల్కినప్ర♦శస్తకథ స్మృదిలోఁ దలంచుచు
న్నెచ్చెలుచుఁ బూర్వదిక్తటము ♦ నీరజమిత్రుఁ డలంకరింపఁగాఁ
బొచ్చెము లేనిభక్తి నతి♦పూర్వముగాఁ గృతకర్మ నిట్లనున్. ౯-౨౬

తాత్పర్యము.

మాకు మిక్కిలి యాశ్చర్యము గలిగించెను - అని రామచంద్రమూర్తి లక్ష్మణుతోడ నారాత్రియంతయు శుభచరిత్రుఁడైన విశ్వామిత్రుఁడు పల్కినకథనే

స్మరించుచు సగరచక్రవర్తిసంపద్వైభవము- ఆయనపుత్రుడను నభిమానములేక భార్యతోడ నసమంజుని నడవులకు నెట్టిన ధర్మాభిమానము - అంశుమంతుని సౌజన్యసంపత్తి - సాగరులు పితృవాక్యమును బరిపాలింపఁ జేసిన మహాకార్యము - పితృభక్తి - భగీరథప్రయత్నము - ఆయన కార్యసాధకత్వము - గంగాపతనము లోనుగాఁగల యొక్కొక్కరిగుణములను మెచ్చుచు సూర్యుఁడు తూర్పుకొండమీఁదికి రాఁగాఁ బ్రాతఃకాలకృత్యముల నన్నిటిని దీర్చుకొనిన విశ్వామిత్రునకు నిర్మలభక్తితో నమస్కరించి యిట్లనియె.

ఉ॥ రేయి భవత్కథామనన రీతి నిమేషములన్ను లోయె, నీ
వీయెడ నంట దా రెఱిఁగి యిచ్ఛసుఖాసన మైనయోడ నీ
కై యతిపుణ్యు లైనమునిహాటకగర్భులు పంచి రోమహా
మేయగుణా! వెసం జనుద మే తరియించి సుపుణ్య వాహినిన్. ౬-౭౭

మననరీతి = ఆలోచించుటయందు - మునిహాటకగర్భులు = మునిబ్రహ్మలు.

తాత్పర్యము.

రాత్రియంతయు నీవుచెప్పినకథవిషయమై యాలోచించుటయందే పోయెను. నీ విచ్చటనుండుట యెఱిఁగినవారై మహాపుణ్యాత్ములును బ్రహ్మసమానులునైన మునులు మిగులవిశాలమై మెత్తనై సుఖాసనములుగల యోడను బంపిరి. మహాత్మా! యీపుణ్యనదిని గంగను దాటిపోవుదమా.

కం॥ ఆరాకొమరునివచనము, గారాముగ విని తరించి ♦ గాధేయుఁడు ద
ద్భూపరిమణకిమారులతో, నాబుషితతతితో నుదక్తటావని దిగియెన్. ౬-౭౮

రాకొమరుని = రాజకుమారుని - ఉదక్తటావనిన్ = ఉత్తర తీరభూమియందు.

తాత్పర్యము.

ఆరాజకుమారునివచనము గారాబముతో విని విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణులతోడను ఋషిశ్వరులతోడను గంగిదాటి యుత్తరపుటొడ్డున దిగెను.

కం॥ సాలంబుల ధిక్కృతికుల, శైలంబుల సౌధకోటిజాలంబుల రు
గ్జాలంబుల ఫలసహితర, సాలంబుల దివిని నగు విశాలానగరిన్. ౬-౭౯

సాలంబులన్ = ప్రాకారములచేతను, ధిక్కృత = ధిక్కరింపఁబడిన, కులశైలంబులన్ = కులపర్వతములను. శ్లో॥ మహేంద్రో మలయ స్సహ్య శ్శుక్తిమాన్ గంధమాదనః, వింధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః-త్రికాండశేషము. సౌధకోటిజాలంబులన్ = అనేకములైనమేడలసమూహములయొక్క, రుగ్జాలంబు

లక = కాంతిసమూహములచే, ఫలసహితరసాలంబులక = పండ్లతోఁగూడిన తియ్యమామిడిచెట్లచే, దివిని = స్వర్గమును.

తా త్ప ర్య ము.

ప్రాకారములచేతను, కులపర్వతములను మించియున్న మేడలగుంపులకాంతులచేతను, తియ్యమామిడిలోనగు ఫలవృక్షములచేతను స్వర్గమును బరిహసించుచున్న విశాల యను నగరమందు.

* శ్రీరాములు విశ్వామిత్రుని విశాలానగరవృత్తాంత మడుగుట *

ఉ॥ రాముని లక్ష్మణుం గలిసి ♦ రాముని వేఁడొర రాచపట్టి తా
నామహనీయుఁ గాంచి మహి♦తాత్మక! యిప్పురి యేలురా జెవం
డో మఱి వానివంశ మెది♦యో? యని ప్రశ్న మొనర్ప నాయనం
బ్రేమ దలిర్పఁ గాంచి ముని♦వేలుపుజోడు వచించుఁ దత్క్షణన్. ౯౩౦

రాముని = రాచముని, విశ్వామిత్రుఁడు, చొరక = ప్రవేశింపఁగా, రాచపట్టి = రాజకుమారుఁడు.

తా త్ప ర్య ము.

విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణులతోఁ బ్రవేశింపఁగానే రాజకుమారుఁడైన రామచంద్రమూర్తి మహాత్ముఁడైన విశ్వామిత్రునిఁ జూచి యయ్యా! యీ నగర మేలు రాజెవ్వఁడు? వాఁ డేవంశమువాఁడు? అని ప్రశ్నింపఁగా నాయనను ప్రేమతోఁ జూచి మునీంద్రుఁ డాకథ నిట్లు చెప్పెను.

మ॥ వినుమా రాఘవ! ముక్ గృతంబున మహా♦వీరోత్తముల్ దైత్యులక్
ఘనశౌర్యుల్ బహుధర్మకర్మనిరతిం ♦ గ్రాలంగ నాదిత్యులక్
మన మిం కెట్లు లొకో నిరామయుల మై ♦ మర్త్యత్వముం బాయుచు
న్మన నౌ నిర్జరభావ మూని యనుచు ♦ న్మాభించి వారాత్మలన్. ౯౩౧

కృతంబునక = కృతయుగమందు - ఆదిత్యులు = దేవతలు, అదితికుమారులు - అపత్యార్థకతద్ధితము. దితికుమారులు = దైత్యులు - అపత్యార్థకతద్ధితము. నిరామయులము = వ్యాధిలేనివారము - మర్త్యత్వము = మరణించువానితనము నిర్జరభావము = ముసలితనము లేకుండుట.

తా త్ప ర్య ము.

రామచంద్రా! వినుము. పూర్వము కృతయుగంబున వీరులగు దైత్యులు గొప్పశౌర్యము గలిగియు విస్తారము ధర్మకార్యములందుఁ బ్రేమగల దేవతలు కలిసి మనము ముసలితనము మరణము వ్యాధులు లేక హాయిగానుండ మార్గమిద్దియో యని యాలోచించిరి.

కం॥ కలశపయోధిని జిలికినఁ, గలుగును రస మంచు వారు ♦ కవ్వముగాఁ బె
న్నల మందర మహి వాసుకిఁ, జలుకుంద్రాడుగ ఘటించి ♦ చిలుకుచునండన్.
౯౩౨

కలశపయోధిని = పాలసముద్రమును - రసము = అమృతము - చిలుకుం
ద్రాడు = చిలుకుత్రాడు,

తా త్ప ర్య ము.

పాలసముద్రమును జిలికితిమేని దానియం దమృతము పుట్టును, అది భుజిం
చితిమా మరణకుఁ జావు రాదు, ముసలితనము రా దని యోజించి మందరపర్వ
తము కవ్వముగా వాసుకి చిలికెడిత్రాడుగాఁ జేసి పాలసముద్రమును జిలుకు
చున్నడిరి.

మ॥ ఒక వేవత్సరముల్ చనంగ ఫణిరా ♦ జుగ్రంబుగా శ్వేళ మో
ర్వక తాఁ గ్రక్కి తటస్థ మూశిలల దం♦ష్ట్రాదష్టము ల్సేయఁగా
వికటీభూత శిలాప్రభూత మయి యా♦భీలోరుహాలాహల
ప్రకటశ్వేళము సామరాసురభువిఁ♦ భస్మంబుఁ గావింపఁగన్. ౯౩౩

శ్వేళము = విషము - ఓర్వక = రాపిడిసహింపలేక - తటస్థమూశిలల =
ఆపర్వతమందుండురాలను - దంష్ట్ర = కోఅలచే - గష్టముల్ = కొఱకఁబడి
నవి - వికటీభూతశిలాప్రభూతమయి = విఱిగినరాలనుండిపుట్టినదై - ఆభీల =
భయంకరమైన - ఉరు = గొప్పదైన - హాలాహల= హాలాహల మను పేరుగల-
ప్రకటశ్వేళము = ప్రసిద్ధవిషము - సామరాసురభువిఁ = అమరులతోను,
అసురులతోను గూడినప్రపంచమును. "హాలాహలం, హాలహలం హాలిహాలం,
హాలాహలమ్"— ద్వి-కో.

తా త్ప ర్య ము.

ఇట్లు వేయేండ్లు వారు చిలుకఁగా నారాపిడిని సహింపలేక వాసుకి విష
మును గ్రక్కెను. దానివేఁడిమికిఁ గొండరాలు పగులుటయేగాక ప్రసిద్ధమైన
హాలాహలము రాక్షసులను దేవతలనుగూడ భస్మముచేయఁ జొచ్చెను.

ఉ॥ అంత నితాంతతాపకర ♦ మైనహలాహలము స్ఫరింప నే
కాంతపుభక్తి దేవతలు ♦ గ్రక్కున దేవవిభున్నగాత్మజా
కాంతునిఁ బాహి పాహి త్రిజ♦గత్పరిరక్షణశీల యంచు న
త్యంతము వేఁడ వారలకు ♦ నక్షిపథస్థితుఁ డయ్యె నీశుఁడున్. ౯౩౪

నితాంతతాపకరము = మిక్కిలితాపమును గలిగించునది - ఏకాంతపుభక్తి =
మిక్కిలిభక్తి - నగాత్మజాకాంతునిఁ = పార్వతీపతిని, శివుని - అక్షిపథస్థి
తుఁడు = ప్రత్యక్షమైనవాఁడు.

తా త్ప ర్య ము.

అంతట మిక్కిలి తాపముగలిగించుచున్న యాహాలాహలమును హరించు నట్లు దేవతలెల్ల శివుని పాహిపాహి యని మిగులభక్తితో మిక్కిలి ప్రార్థింపఁగా వారికి శివుఁడు ప్రత్యక్షమయ్యెను.

ఉ॥ అంతట శంఖచక్రధరుఁ ♦ డై హరి దోఁచి త్రిశూలిఁ గాంచి యొ
క్కింత స్మితంబు దోఁప విభు♦ధేశ్వర! వేల్పులు ద్రచ్చఁ బుట్టి దు
ర్దాంతవిషంబు తొల్దొలుత ♦ దైవతకోటులఁ బెద్ద వోట స
త్సాంతమునఁ గ్రహింపు మిది ♦ యూవర మారఁగ నగ్రపూజగన్. ౯౩౫

తా త్ప ర్య ము.

ఆసమయమందు విష్ణువు శంఖచక్రధరుఁడై వచ్చి చిఱునవ్వుతో వేలు పులపెద్దా! దేవతలు చిలుకఁగా మొట్టమొదట సహింపరాని విషము పుట్టెను- నీవు వేల్పులలోఁ బెద్దవు కావున ప్రథమమున నిన్ను గౌరవింపవలయును గా వున ముందువచ్చినది నీవు ముంచు మంచిమనస్సుతోఁ దీసికొ మ్మని చెప్పెను.

—* శివుఁడు హాలహాలమును మ్రింగుట *—

తే॥ ఇటులువచియించి హరియుఁ దా ♦ నేగెనంత,సురలవెఱపును గనిసిరి♦వరునిపలుకు
వినికరంబునఁగొనియు గ్ర♦విషముహాల,హాలముఁగరస్థమొనరించె♦హరుఁడులీల. ౯౩౬

తా త్ప ర్య ము.

ఈప్రకారము చెప్పి విష్ణువు వెడలిపోయెను అంత దేవతలభయము చూచి విష్ణువు చెప్పినమాట విని చేతిలోనికి నాపిషమును దీసికొని కంఠమున నిలిపెను.

మత్తకోకిలము॥ ఆహరించి విషంబు నిట్లు పు♦రారి యేగిన, దేవతల్
మోహరించి మఱీఁ మథింపఁగ ♦ మున్దె గొండ పయోనిధిఁ
బాహి యంచు నుతించి రంతటఁ ♦ బంకజాక్షుని నీజగ
ద్వ్యూహరక్షకు నందు మాకును ♦ బూఁట వీవ కదా హరీ! ౯౩౭

ఆహరించి = మ్రింగి - పురారి = శివుఁడు - త్రిపురములజయించినవాఁడు - జగద్వ్యూహరక్షకుఁ = ప్రపంచసమూహములను గాపాడుటకు, అందు = వానిలో విశేషించి - పూఁట = భారమువహించినవాఁడవు.

తా త్ప ర్య ము.

శివుఁ డిట్లు విషమును మ్రింగిపోఁగా దేవతలు మరల పూనుకొని చిలుకఁగా గొండయే సముద్రమందు బుట్టుకొన మునిఁగెను. అప్పుడు దేవతలందఱు విష్ణు

వును జూచి దేవా! ప్రపంచమందు ముఖ్యముగ మమ్ము రక్షించుటకుఁ బూఁట పడినవాఁడవు నీవే కదా!

మత్తకోకిలము. — ర స జ జ భ ర - గణములు, ౧౧ వ స్థానము యతి.

కం॥ మునిఁగినకొండను మీఁదికిఁ, గొని రమ్ము మహోత్త! నిన్నుఁ ♦ గొలిచెడివారల్
గనుచుండఁ గాతెయలు నీ,వును జూచుచు నుండె యనిన ♦ భువనాత్మకుఁడున్.
౬౩౪

కాతెయలు = విపత్తులు.

తా త్ప ర్య ము.

హరీ! కొండ నీట్లిలో మునుఁగుచున్నది. దానిని పైకి యెత్తిపట్టుటకు నీవు తప్ప మఱి యెవ్వరు లేరు. నిన్ను సేవించుచుండువారు ఆపదలపాలగు చుండ నీవును ఊరక చూచుచుండవచ్చునా? ఆశ్రితరక్షణవ్రతమునకు హాని కదా!

కం॥ కరమును గిరికొన మోపుచుఁ, దరికొండను మోసి యుదధిఁ ♦ దనవీఁపుపయిఁ
సురలందుఁ దాను నొకఁడై, పురుషోత్తముఁ డమృతమథన♦ముం గావించెన్.
౬౩౫

తా త్ప ర్య ము.

ఇట్లు దేవతలు ప్రార్థింపఁగా ప్రపంచశరీరమునకు ఆత్మయై యుండు విష్ణువు తాను దేవతలలో నొకఁడై యొకచేయి కొండకొనన నిలిపి కొండక్రిందఁ దాను దాఁబేలయి నిలిచి దానిని మోయుచు విష్ణువే యమృతమునకై చిలికెను.

—* క్షీరసముద్రమున ధన్వంతరి లోనగువా రుదయించుట *—

కం॥ తిరముగ నిటు వేయేఁడులు, జరిగినఁ దొలుదొల్త సందు ♦ జనిఁగొని ధన్వం
తరి దండకమండలువులు, ధరియించి త్రిజన్ముఁ డగుచు ♦ వైవతతతికిన్. ౬౪౦

త్రిజన్ముఁడు = వైద్యుఁడు - (వైద్యనిఘంటువు)

తా త్ప ర్య ము.

స్థిరముగ నడుమ విఘ్నములులేక వేయిసంవత్సరము లిటుజరుగఁగా నాపాల సముద్రమందు యాగదండము కమండలువు ధరించి దేవతలకు వైద్యుఁడై తొలుత ధన్వంతరి పుట్టెను.

కం॥ అప్పులు మథింప వానను, నుప్పతిలెఁ రసము దాన ♦ నుద్భన మై రిం
పొప్పుమిటారులు సొగసుం,దిప్పలు నప్సరగ లనఁగ ♦ దిక్కులు వెలుఁగన్. ౬౪౧

అప్పులు = జలములు - పాలు జలవికారమే కావున పాలు జలము లని చెప్పఁబడెను - మథింపఁ = చిలుకఁగా - వానను = ఆజలములందు - ఉప్పతి లెఁ = పుట్టెను - రసము = క్షీరసారము - దానఁ = దానియందు.

తా త్ప ర్య ము.

జలమును జిలుకఁగా వానియందు సారము జనించెను. దానియందు కొంద అందగత్తెలు స్త్రీలు పుట్టిరి. అప్పులనుండివచ్చినరసమున జనించినవారు కావున వారు అప్సరసలు అనఁబడిరి.

కం॥ అచ్చర లఱువదికోటులు, సచ్చరితా! వారికిఁ బరిఛారిక లెన్నఁ
వచ్చునె యెందఱొ, యసురవి,యచ్చరలు గ్రహింప రైరి ♦ యీయంగనలన్.
౯౪_౩

అచ్చరలు = అప్సరసలు.

తా త్ప ర్య ము.

అఱువదికోటు లచ్చరలు పుట్టిరి. వారిపరిచారిక లెందఱో గలరు. వారిని లెక్కింప నెవరివశము? ఆస్త్రీలను దేవతలుగాని రాక్షసులుగాని గ్రహించిన వారు కారు.

కం॥ కావున నర్థిలి నాక్రొం,బూవుంబోడుల నెవండుఁ ♦ బూనమిఁ గొన రా
మా! వారలు సామాన్యా,భావంబున వెలయు చుండ్రు ♦ పడుపుంజెలులై.
౯౪3

క్రొంబూవుంబోండ్లు = క్రొత్తపూలవలెఁ గోమలములైన దేహములుగల స్త్రీలు-అర్థిలిఁ=ప్రేమచే, కామముచే - సామాన్యా=వేశ్య - పడుపుంజెలులై = వారకాంతలై, వెలయుచుండ్రి).

తా త్ప ర్య ము.

రామచంద్రా! యీ యచ్చరలను రాక్షసులుగాని దేవతలుగాని కామముచే గ్రహింపరైరి. కావున వారు మగవారియందఱియందు సమానపతి భావము గలవారై లంజలై వర్తించిరి.

కం॥వరుణునికూఁతురు వారుణి, సుర పేర గ్రహీత నరసి ♦ చూచుచుఁ బట్టఁ
బరికింపరైరి యసురుల్లు, తరుణిని గైకొనిరి సురలు ♦ తాత్పర్యమునన్. ౯౪౪

వారుణి = వరుణుని అపత్యము స్త్రీ వారుణి. ఈమెకు సుర యనియుఁ బేరు. ఈమె సురాధిష్ఠానదేవత. గ్రహీతఁ = గ్రహించువానిని. అరసి = వెదకి.

తాత్పర్యము.

సుర యనుపేరుగల వరుణునికూఁతురు తన్నెవఁడు గ్రహించునో యని చూచుచు రాఁగా నామెను నసురులు గ్రహింపఁగోరి దేవత నిష్టముతోఁ బరిగ్రహించిరి.

కం॥సుర నొల్లమి దితిపుత్రు లసుర లైరి, పరిగ్రహించి ♦ సుర నదితిసుతుల్ సుర లగుచుఁ హృష్టాంతఃకరణంబుల నొప్పి రపుడు ♦ గగ్గురుపొడువన్. ౪౫

తాత్పర్యము.

దైత్యులు సురను గ్రహింపనికారణముచే నసురులైరి. దానిని గ్రహించిన కారణమున దేవతలు సురలై దేహంబున గగ్గురుపాటుగలుగ సంతోషించిరి.

తే॥అవల నుచ్చైశ్శ్రవం బన ♦హయము పుట్టెఁ, గౌస్తుభం బరిగొన్నంబు ♦ గలిగెఁబిదప వెండి నుత్తమ మమృతంబు ♦ వెడలివచ్చె, జలధి నిగి వారివంశంబు ♦సమయఁజేసె. ౪౬

అవల నుచ్చైశ్శ్రవమను గుఱ్ఱము పుట్టెను. అవలఁ గౌస్తుభం బనఁ గొన్నము కలిగెను. అవల నమృతము పుట్టెను. అది వారివంశము నాశము చేసెను.

చం॥ అది యెటు లన్న నాసుధకుఁ ♦నై యొకపై యల రాక్షసాగ్రణుల్ ప్రిదులక వేల్పులం దొడరి ♦ పెందురముక్ ఘటియింప వారిలో గుదిగొని రెండువాఁగులను ♦ గూలిరి లెక్కకు మిక్కుటంబుగా, ద్రిదశులపక్షమానిహరి ♦ తెప్పునఁ దా హరియించెఁ ద్రిప్తుడన్. ౪౭

సుధకునై = అమృతమునిమిత్తము. త్రిదశులు = మూఁడుదశలుగలవారు. ఉత్పత్తిస్థితిమరణములుగలవారు. ఇవి మనుష్యులకును గలవు. అయినను దేవతలు పుట్టినపుడు జీవించియున్నప్పుడు మరణించినపుడు ఇరువదియైదేండ్లవారివలెనుందురు; గాని బాల్యము వార్ధకము లోసగు త్కృష్టనీయవస్థలు లేవు. పెందురము = పెద్దయుద్ధము. ప్రిదులక = వెనుకఁదీయక.

తాత్పర్యము.

అమృతమిది యెట్లు వారినాశమునకుఁ గారణమాయె నన్నచో వినుము. అమృతము పుట్టఁగానే దానిని దేవతలకే కాని మేము హరింపవలెనని రాక్షసులు అసురులు నొకపై దేవతలతో యుద్ధము చేసిరి. దానిలో రెండుపక్షముల వారిలో ననేకులు చచ్చిరి. అప్పుడు విష్ణువు దేవతలపక్షము వహించి యాయమృతమును దా నపహరించెను. ఏదోయొకనిమిత్తముగఁజేయు స్నేహఫల మిట్టిదై యుండును.

క౦॥ మోహనమాయనునసురుల, మోహింపఁగఁజేసి యెదురుఁమూఁకలఁగూల్చెన్
స్నేహంబు నెఱపి విబుధవ్యూహంబున కిచ్చె నమృత ముల్లం బలరన్. ౪౪౮

మోహనమాఁయను = మోహింపఁజేయు నద్భుతశక్తిచేత - మోహినియై, ఎదురుమూఁకలన్ = ఎదిరించిన గుంపులను, విరోధులను.

తాత్పర్యము.

విష్ణువు మోహినీవేషము ధరించి రాక్షసుల మోహింపఁజేసి విరోధించిన రాక్షసులగుంపుల వధించెను. దేవతలపట్ల స్నేహభావముఁ జూపి యమృతమును వారు సంతోషించునట్లు వారి కిచ్చెను.

క౦॥ ఘోరాహవరంగంబునఁ, గ్రూరాసురకోటిఁ దునిమి ధూర్జటిగఁ బా
కారి స్వరాజ్యము నేలె స, చారణఋషిదైవతంబు సంతోషపడన్. ౪౪౯

తాత్పర్యము.

ఇట్లమృతము ద్రావుటచే మరణములేని వారైనదేవతలఁ జేర్చుకొని యింద్రుఁడు భయంకరమైన యుద్ధభూమియందు దయలేక రాక్షసుల వధించి చారణులు, ఋషులు, దేవతలు, సంతోషించునట్లు తనరాజ్యము మరల నేలెను.

ఇంద్రుఁ డొకనాఁ డైరావతమునెక్కి విహారము వచ్చుచుండఁగా దుర్వాసుఁ డెదురుగ వచ్చి యొకపుష్పహార మాయన కిచ్చెను. ఇంద్రుఁడు దాను దానిని ధరింపక యైరావతము కుంభములకుఁ జుట్టెను. అది తొండముతో దానిని తీసి నేలవేసి కాలరాచెను. సగౌరవముగఁ దా నిచ్చిన పూలదండకు వచ్చిసగతి చూచి దుర్వాసుఁడు కోపించి యైశ్వర్యమదముచేఁ గదా నీవు నన్నిట్లవమాన పఱిచితివి. నీయైశ్వర్యమంతయు సముద్రముపాలై పోవునుగాక యని శపించెను. వెంటనే యింద్రునకుఁగల యేనుఁగులు గుఱ్ఱములు మణులు లోనైనభోగపదార్థములన్నియు మాయమై సముద్రమునఁ బొచ్చెను. ఇంద్రుఁడు దరిద్రుఁడై బుద్ధిమంతుఁడై మరల విష్ణువును బ్రార్థింపఁగా నీకమీఁద నిట్లు పెద్దల నవమానింపకు మని బుద్ధిచెప్పి మందరమును బాలసముద్రమున వైచి చిలికినయెడల మరల మునుపటియైశ్వర్యమంతయు లభించునని చెప్పెను. ఆమహావిష్ణువు సహాయముచే నింద్రుఁడు మరల లబ్ధైశ్వర్యుఁడయ్యెను.

ఇదియును యోగశాస్త్రము ననుసరించియే యున్నది. మూలాధారమందుండు త్రికోణము మందరము. దానిఁజుట్టియుండువాసుకి కుండలి. దానిని మథించిన సురాసురులు ఇడాపింగళనాడులయందలి ప్రాణశక్తివాయువులు. ఇంతకు నాధారభూతుఁడు విష్ణువు. కుండలి తొలుత మేల్కొనునపుడు దేహమున శక్తిప్రసారము కారణముగ వికారములు పుట్టును. అప్పుడాయోగవిద్య తెలిసిన

గురువు దానివలన నపాయములేకుండఁ జేయవలయును. ఈగురువే వాసుకిభూషణుఁడైన శివుఁడు. శివుఁడు వాసుకికంకణుఁడు గావున నావిష మాయనను బాధింపఁజాలదు. భగవంతుఁడు విష్ణువే గురువును (శివుని) దీనికై ప్రేరించును. ఆవలఁ దానే యాధారముగ నిలిచి యోగియభీష్టము నెరవేర్చును. అమృతము పుట్టినను, అట్టిదశయందు హరిభక్తిలేనిసాధకులు సుందరులఁ జూచి చెడిపోవుదురు. భగవంతు నాశ్రయించియుండువారు చెడరు ఆయనయే విఘ్నముల నణఁచి వారి కమృతము లభింపఁజేయును.

౪౬ సర్గము. దితి యింద్రునిఁ జంపుకొడుకునకై వ్రత మనుష్ఠించుట

చం॥ కొడుకులపాటుఁ గాంచి దితి ♦ కూరినదుఃఖముచే విషణ్ణయై
మిడుకుచు భర్తకశ్యపుని♦మీపముఁ జేరి సబాష్పనేత్ర నా
కడుపును నీకుమారకులె ♦ కాల్చిరిచు మ్మిటు నాథ! యింక నే
వడువున నోర్చుదానఁ బగఁ♦బాపుసుతుండు జనింపఁ డేనియున్. ౯౫౦

తాత్పర్యము.

తన కొడుకులకు వచ్చినదురవస్థఁ జూచి దితి దుఃఖాతిశయముచే వెల్లఁబోయి సంకటపడుచుఁ దనభర్తయగు కశ్యపునిఁ జేరఁబోయి కన్నీరుకారుచుండ నాథా! నీకొడుకులె నాకడుపును గాల్చిరి. ఇఁక నాపగ దీర్చుకొడుకొకఁడైనఁ బుట్టఁడేని నే నెట్లు పుత్రశోకము భరింపఁగలను?

కం॥ పాకారిఁ జంపుపుత్రుఁడు, నాకడుపునఁ బుట్టఁగల్గి♦నం బగదీఱున్
నా కట్టిసుతు నొసంగుము, చేకొనుమా మనవి తపము♦చేసెద ననుచున్. ౯౫౧

తాత్పర్యము.

ఇంద్రునిఁ జంపఁగలకొడుకు నాకడుపునఁ బుట్టినా వాఁడు పగదీర్చును. కావున నాకట్టికొడుకు గలుగ ననుగ్రహింపుము. నీవు చెప్పినట్లు తపము చేసెదను. నామనవిని వినుము. న న్ననుగ్రహింపుము.

సీ॥ అతిదుఃఖితాత్మ యౌ ♦ దితిఁ గని యిట్లనుఁ, గశ్యపుఁ డట్లగుఁ ♦ గాక నీవు
నిండువేయేఁడు ల♦ఖండతపంబును, నాపల్లురీతి నో♦నర్చెదేని
శక్రునిఁ జంపు ప♦రాక్రమవంతునిఁ ద్రైలోక్యభర్తఁ బు♦త్రకునిఁ గనెద
వని యామె యుదరంబుఁ♦ దనకేల స్పృశియించి,శుభమగు నీకు నో♦సుందరాంగి

తే॥ యనుచు వచియించి యతఁ డేగ ♦ వనమునకును
దితియు ముద మంది యొనరించె ♦ దీర్ఘతపముఁ
దాఁ గుశప్లవనంబున ♦ దారుణముగ
శక్రుఁ డామెకు, బరిచర్య ♦ సలుప వచ్చె. ౯౫౨

తా త్ప ర్య ము.

అని మిగులదుఃఖపడుచున్న దితిని జూచి కశ్యపుఁ డిట్లనియె, దేవీ! నీవు వేయేఁడులు నేను జెప్పినట్లు పూర్ణముగ నడుమ విఘ్నములేక చేయుము. అట్లు చేయఁగలిగితివేని నీ వింద్రునిఁ జంపఁగలవాఁడును మూఁడులోకములకు నేలిక యగువాఁడును నగు కొడుకును గనెదవు అని యామెకడుపును దనచేతితోఁ దాఁకి తడవి, యోసుందరీ! నీకుఁ బ్రియమగుఁగాక యనుచుఁ జెప్పి తపస్సు చేయుటకై యాయనవనమునకుఁ బోయెను. దితియు మిగుల సంతోషించి కుశప్లవ మను క్షేత్రమునందు దీర్ఘకాలము తీవ్రమైన తపమును జేసెను. ఆకాల మందు నామె కుపచారము చేయుటకై యింద్రుఁడు వచ్చెను.

ఉ॥ నీతి యొకింత దప్పక వి♦నీతుఁడు నై గురుభక్తియుక్తిఁ ది
న్నాతకు సేవ సేయుఁ, దరు♦ణంబును దప్పఁగనీక సత్ఫల
వ్రాతము దర్భలున్ సమిధ♦వ్రాతము లోనుగ నెల్లవస్తువుల్
ప్రీతిగఁ దెచ్చి యిచ్చు, మతి ♦ వీవన వీచు శ్రమంబు దీఱఁగన్. ౪౩

తా త్ప ర్య ము

ఇంద్రుఁడు కొంచెమైనను నీతిమార్గమును విడువక విసయముగలవాఁడై తల్లి యను గొప్పభక్తితోఁ గూడిన వాఁడై యాతల్లికి సేవచేయుచుండెను. సమయ మునకు సరిగా మంచిపండ్లు దర్భలు సమిధలు మొదలైనవస్తువులన్నియుఁ దెచ్చి యిచ్చును. ఆమె శ్రమస్సుచేసి యలసి పరుండినప్పుడు విసనకఱ్ఱతో శ్రమ ము పాయ వీచుచుండెను.

చం॥ బడలినవేళఁ గాల్వసుకు, ♦ భామిని యెయ్యది చెప్ప జాగు లే
కెడ విసుమూల కర్ద్ధ ఘుసి♦ణించు, నిటుల్ పరిచర్య సేయఁగాఁ
గడచె నశాబ్దకంబుకొఅ♦గా నొకవేసమ, లంతఁ దృప్తయై
కొడుకున జూచి పల్లె నుమ♦కోమల ప్రీతమనోంబుజాత యై. ౪౫

బడలికచెందినవేళఁ గాళ్లు పిసుకును. ఆమె యేపనిచెప్పినను ఆలస్యములేక విసుఁగుకొనక యది వెంటనేచేయును. ఈ ప్రకారము శుశ్రూషచేయుచుండఁగాఁ బదిసంవత్సరములు తక్కువగా వేయేండ్లు పూర్తిగావచ్చెను. అప్పుడతనిసేవకుఁ గృప్తిపడినదై పుష్పమువలెఁ గోమలమైనదేహముగలయామె ప్రీతితోఁ గొడు కగు నింద్రునిఁ జూచి యిట్లనెను.

ఉ॥ వేడఁగ నీదుతండ్రి బృధి♦వీశ్వరశాసన! యొక్కపుత్రు వే
యేఁడులు నిష్ఠ నీవ్రతము ♦ నే నొనరింపఁగఁ గల్గు నం చనెఁ

మూఁడుజగంబుల న్నిను నఁ♦మోఁపుబలంబున గెల్వ శక్తమా
జూఁడియు నాకుఁ గల్గె, ననుఁ♦జుం గనుఁగొందువు నిష్ఠ నిండినన్ ౬౫౫

వ్రతము సాంతము గావచ్చినది ఇఁక విఘ్నభయము లేదు తనకోరిక నెఱవేఱును. మర్మమువిడిచి చెప్పినను దోషములేని మఱఁచి రహస్యముఁ బట్టఁజాలక యింద్రునితో నిట్లనియెను. ఇంద్రా! నీవంఁడ్రని నేనొక్క వరమును వేఁడితిని. ఆయనయు నాయఁడుం దనుఁగ్రహించి వేయిసంవత్సరములు నీవఖండతపస్సును జేసితివేని నీకుఁ గొడుకుగలుగునని యనుగ్రహించెను. ఆవరబలమున మూఁడులోకంబులను నిస్సను ఎదురులేనిబలముచే గెలుపఁగలశక్తిగల గర్భము నాకుఁ గలిగెను. ఈపదిసంవత్సరములు పూర్తికాఁగానే యట్టిపుత్రుని నీవు చూడఁగలవు.

చం॥ వెఱవకుమయ్య నీకొఱకు ♦ వేయువిధంబుల నైన జెప్పి యే
కొఱఁతయు నీకు లేనిగతిఁ ♦ గూర్చుతుఁ నవరించుదాన, ని
ద్దఱు నొకరైన జగంబులను ♦ దద్దయుఁ బ్రోవుఁడు, నిన్ను భర్తృ
ల్దొఱయు నటంచు నాడుమను ♦ దొయ్యలి యూనడిపూఁట నండకున్. ౬౫౬

తొయ్యలి = స్త్రీ.

తాత్పర్యము.

కుమారా! నన్నుగెలుచుకుమారుఁడు గలుగునఁట, ఇంకి నాగతి యేమి? యని భయపడకుము. నీపట్టమున వేయివిధములుగనైన మాటలాడి నీకే కొఱఁతయు లేకుండునటుల నాముద్దుకుమారుని నేను చక్కఁదిద్దెదను, మీరిరువురు నొద్దికగలవారై లోకములను రక్షింపుఁడు. నాయనా! నీకు మేలగుఁగాక - యని చెప్పి యామె ముద్దాడి నెండకు ఁడలినచై.

ఉ॥ ముమ్మర మైననిద్ర దను ♦ ముంచిన మైమఱి పొంది పాదదే
శమ్మున వ్రేల వెండ్రుకలు ♦ సాధ్వి శిరఃకలితాంఘ్రిభాగ మై
యిమ్ముగ నంటఁ గాంచి హసి♦యించి ముసింబున లోనఁ జొచ్చి గ
ర్భమ్మును నేడుతొల్లులుగ ♦ వజ్రహతిన్ హరి ద్రుంచెఁ, ద్రుంచినన్ ౬౫౭

ముమ్మరము = అధికమైన - మైమఱపు = దేహమును హెచ్చరికనప్పుట - శిరఃకలితాంఘ్రిభాగమై = శిరముతోఁగూడిన పాదప్రదేశమునుగలదై - హసియించి = నవ్వి.

తాత్పర్యము.

మిక్కుటమైననిద్ర తన్ను ముంపఁగా దేహమును మఱచి విరిసినవెండ్రుకలు కాళ్లమీఁదవ్రేలుచుండఁగా మోఁకాళ్ళమీఁదఁ దలయుంచి సుఖముగ నిద్రించు

చుండుట చూచి యీమాత్రీమునకా నన్నుజయించుకొడుకును గన్నట్లు వాని వలన నాకు విపత్తు గలుగునట్లు నీకు మధ్యవర్తినము చేసెద నని చెప్పితివని యామెయభిమానమునకు కాంచినందుకు సందు దొరకెఁ గదా యని నవ్వుచు, గెలిచితిని. ఇఁక నేమిభయము సందు దొరకెనని సంతోషించి యామె లోపలఁ బ్రవేశించి యాగర్భపిండమును నేఁతుటకలుగా నింద్రుఁడు వజ్రాయుధముచే నఱకెను.

మధ్యాహ్నవేళ దితి నిద్రించినవిధము కొందఱు వేఱు వేఱువిధములుగ వ్రాసియున్నారు. వ్రతనిష్ఠయందుండి పగలునిద్రించుట పాపము కొందఱుశయ్యపైఁ గాళ్ళదిక్కుతల, తలదిక్కు కాళ్లుంచి పండుకొనెననిరి. శయ్య యనఁగాబొనుపుగాక పోయినను కృష్ణాజినమని కొందఱనిరి. కొందఱు కూర్చుండియే పాదములను శిరస్సునందగుల నిద్రించినదనియు, నిది బ్రాహ్మణుఁడు శూద్రుని దాఁకుటవంటిదని యుఁ గావున నశుచిత్వ మనియు తపస్సునందుండు దానికి శయ్యయుండదు గావున శయ్యయందుఁ బరుండినదనుట సరిగాదనియుఁ గొందఱనిరి. కొందఱు భూమిమీఁదఁ బరుండినను తూర్పు దక్షిణము తప్పఁ దక్కిన దిక్కులందు శిరస్సుంచుట దోషము గావున నట్లుచేసిన దనిరి. దితికిఁ బగటిపూట నిద్రింపరాదని - అందు వ్రతస్థయై యేవిధముగనైన నిద్రింపరాదని తెలియకయున్నదా? ఆమె బుద్ధిపూర్వకముగ నిద్రించినదికాదు. ఇంద్రునితో మాటలాడుచుండి పెద్దమ్మ యావేశించుటచే నవశయై కూర్చుండినది. కూర్చుండినప్లే కూర్కెను. శిరస్స్నానముచేసిన వగుటచే వెండ్రుక లెండించుటకుఁగా విరియఁబోసికొని యుండెను. పద్మాసనస్థయై కూర్చుండినను రెండుపాదములమీఁదికి శిరస్సు రాఁ జాలదు. ఒకవేళ వచ్చినదనుదమన్న నంతక్రిందికి శిరస్సు వచ్చునప్పటికి మెలకువ రానే వచ్చును. కావున ముడిచిన మోఁకాళ్లమీఁదఁ దలయుంచె ననుటయే సాధువని తోఁచుచున్నది. మోఁకాళ్లుకూడ కాళ్ళలోఁ జేరినవేకదా.

ఇంద్రుఁడు దితిగర్భమున నున్న పిండంబును ఖండించుట

ఉ॥ మానక యేడ్వఁ బిండములు ♦ మా రుద మూ రుద యంచుఁ ద్రుంప నా
చానయు నిద్ర మేలుకని ♦ చంపకు చంపకు మంచుఁ బల్కినన్
మానుచు మాతృవాక్యగరి♦మంబున వజ్రముఁ గేలఁ బూని యా
మానినిపాదసీమ శత♦మన్యుఁడు వ్రాలి పచించె నీగతిన్. ౯౫౮

మా రుద = ఏడువకుము. చాన = స్త్రీ. మాతృవాక్యగరిమంబునన్ = తల్లిమాటయందుఁగల గురుత్వముచే. శతమన్యుఁడు = ఇంద్రుఁడు.

తా త్ప ర్య ము.

ఇట్లు లింద్రుడు పిండమును ఖండింపఁగా నది యేడ్చెను - ఏడువకు మేడువకు మని మఱిమఱి ఖండించెను. ఇంతలో దితి మేలుకని చంపకు చంపకు మని పలికెను. ఇంద్రుఁడును దల్లిమాటయందలిగౌరవముచేఁ జంపక వజ్రాయుధము చేతఁ బూని వెలుపల వచ్చి యామెపాదములపైఁబడి యింద్రుఁ డిట్లు వచించెను.

శా॥ తల్లీ! నే నపరాధి నిక్క మిది క్షంతవ్యుండ మన్నింపుమీ
యల్లీలఁ నిదురింప నీ వశుచి వై యంఘ్రిద్వయి న్మూరజ
మ్ము ల్లీల న్నటియింప నిమ్ము గని నీపుత్రుఁ బిడౌజోంతకుఁ
బెల్లౌల్యంబున నేమతుస్సులుగ నే భేదించితిం జు మ్మనన్. ౯౫౯

అపరాధని = అపరాధము చేసినవాఁడను - అయినను- క్షంతవ్యుఁడఁ = క్షమింపఁదగినవాఁడను - అంఘ్రిద్వయిఁ = రెండుకాళ్లయందు - మూర్ధ జమ్ములు = తలవెండ్రుకలు - బిడౌజోంతకుఁ = ఇంద్రునిఁ జంపువానిని - బిడౌ జస్ + అంతకుఁడు=బిడౌజోంతకుఁడు - సకారమునకు బదులుగ వచ్చిన విసర్గము నకుఁ బూర్వ మప్లుతమై హ్రస్వమైన అకార ముండి పరంబుగ హ్రస్వమైన అకా రముగాని యూష్మవర్గముయొక్క 3-ర-ళ అక్షరములుగాని యరలవసహలుగాని యుండినచోట విసర్గము ఉకారముగా మాఱును - బిడౌజస్ + అంతకుఁడు= బిడౌజోంతకుఁడు - బిడం = వ్యాపనశీలం ఓజో యస్య సః బిడౌజాః=వ్యాపన శీలమైన తేజస్సుగలవాఁడు - పెల్లుల్లౌల్యముఁ = అధికమైన దేహాభిమానముచే.

తా త్ప ర్య ము.

తల్లీ! నేను నిజముగ నపరాధముచేసిననాఁడనే - అయినను నేను క్షమింపఁ బడుటకు యోగ్యుఁడను కావున శపింపక మన్నింపుము - నీ వావిధముగ నశు చివై (వ్రతము సలుపువారు పగలు నిద్రింపరాదు - అది యొకదోషము. రెండ వది నీవు తలవిరియఁబోసికొని కాళ్లకు వెండ్రుకలు దగులఁజేయుట - మూఁడవది మోఁకాటిపై శిరముంచుట- యీ మూఁటివలన నీ వశుచి వని భావము) తల వెండ్రుకలు కాళ్లపైఁ బడుచుండఁగా నిదే సమయ మని యెంచి నాదేహమును నేను రక్షింపవలయు ననుకోరికతో నన్నుఁ జంపువానిని నేను వేడుతునకలుగ ఖండించితిని. తన్నుఁ జంపవచ్చినబ్రాహ్మణుఁడైనను- స్త్రీయైనను - గోవుయైనను జంపవచ్చు నని శాస్త్రముకలదు - కావున నన్నుఁ జంపునన్నవాని నేను జంపుట దోషము గాదు- కావున క్షమింపుము.

౪౭ సర్గము. సప్తమరుత్తులయుత్పత్తి.

తే॥ తనదుగర్భ మీగతి నేడుఁతునకలైన, బల శోకించి మిగుల నఁజయ్యుఁడైన
బలవిరోధిని వీక్షించి ఁపలికె దితియు, సానునయవాక్యముల నిట్లు ఁలంబుజాక్షి! ౯౬౦

అజయ్యుఁడు = జయింపసాధ్యముగానివాఁడు బలవిరోధిని = ఇంద్రుని. సానునయవాక్యములఁ = ఊరార్పుమాటలఁగ.

తాత్పర్యము.

తనగర్భ మీవిధముగా నేడుతునకలు గాఁగా జయింపరాని యింద్రునిఁ జూచి దితి యతని నూరార్చుచు రామా! యిట్లనెను.

ఉ॥ దోసము లేదు నీవలన ఁ దోసము నాయది యీట భూమిభృ
చ్ఛాసన! సప్తధాభిదగఁ ఁ జల్పఁగఁ గల్గితి వీవు గర్భముఁ
రోస మదేల నా కిఁక, మఁరుత్తులు నేడ్వురు నేలు భూములఁ
వాసిగ వీరిపాలనము ఁ వర్తిలఁ జేయుము నాకుఁ ప్రీతిగన్. ౯౬౧

భూమిభృచ్ఛాసన = పర్వతముల శిక్షించువాఁడా - సప్తధాభిదగ = ఏడుగఁ జీలునట్లు.

ఇంద్రా! నీవలన దోసము లేదు - దోసము నాది యగుటచేతనే నాగర్భమును ఏడుతునకలుగా నీవు చేయఁగలిగితివి. ఇఁక నాకు నీపై కోపమేల? మరుత్తులు నేడ్వురు పాలించు భూములయందు వీరిపాలనము నాకుఁ ప్రీతిగలుగునట్లు ప్రవర్తిలఁజేయుము.

కం॥ నాకొడుకు లేడ్వురును ది,వ్యాకృతు లై నీవు పిలిచి ఁ నఁట మారుతు లఁ
ప్రాకటనామంబున వా,తాకృతిఁ జరియించు వార ఁ లోకసమంచున్. ౯౬౨

దివ్యాకృతులై = దేవతల యాకారములు గలవారై - వాతాకృతిఁ = వాయుస్వరూపములతో.

తాత్పర్యము.

నాకొడుకు లేడ్వురు దేవతల యాకారములు ధరించి నీవు పిలిచినట్లు మారుతు లను ప్రఖ్యాతనామములతో వాయుస్వరూపులై యాకాశమందుఁ జరించుచుండ నిమ్ము.

ఆ॥ ఒకఁడు బ్రహ్మలోక ఁమొకఁ డింద్రలోకంబు ఁనొకఁడు వాయువనఁగ ఁనుడుపథంబు
నొంది మలయువార ఁ లున్ననల్వురు నాల్గు,దెసల యుష్మదాజ్ఞ ఁదిరుగువారు. ౯౬౩

తాత్పర్యము.

బ్రహ్మలోకమందొకడు ఇంద్రలోకమందొకడు ఆకాశముననొకడు తక్కిన నలువురు నీయాజ్ఞాప్రకారము నాలుగుదిక్కుల నుండుదురు.

కం॥ కొంజక యిటు సలుపు మునం, గ్రొంజలి ద్దై తల్లిఁ జూచి ♦ యనె నింద్రుం డో
రంజితసుజనా! సత్యమ, గుం జూవె యి దెట్లు శంక♦గూర్పకు మదిలోనన్. ౯౬౭

తాత్పర్యము.

సందేహింపక నీ విచ్చుచేయు మని తల్లి చెప్పగా నింద్రుడు చేతులు జోడించి నమస్కరించి తల్లీ! నీవు చెప్పినట్లు జరుగును. సంశయింపకుము.

కం॥ అని తల్లియుఁ గొడుకుఁ డపో, నసమున నీరీతి నయము♦పఁ సంతుష్టిం
జనిరి దివంబున కని యిది, వినినారము మున్న దివ్య♦కథవా రామా! ౯౬౮

తాత్పర్యము.

అని యీరీతిగా దితియగుదితియుఁ గొడుకగునింద్రుఁడు తపోవనమునందు కట్టుపాటుచేసికొని సంతోషముతో స్వర్గమునకుఁ బోయిరి. అని యిది పెద్దలు చెప్పగా వినియున్నాఁడను.

శ్లో॥ ఆవహ ప్రవహశ్చైవ సంవహ శ్చోద్వహ స్తథా
వివహాఖ్యః పరివహ పరావహ ఇతి క్రమాత్
సప్తతే మారుతస్కంధా వహన్తి రుదాహృతాః
ఆవహో వర్తతే చ్వాయు ర్మేఘోద్గారావృష్టివిద్యుతః
వర్తతే త్వప్రివహశ్చైవ తథా మాహేంద్రమండలమ్
సంవహో మారుతస్కంధ స్తథా శీతాంశుమండలమ్
వర్తతే దుద్వహశ్చాపి తథా నక్షత్రమండలమ్
పంచమో వివహాఖ్యశ్చ తిష్ఠత్యవ గ్రహమండలమ్
సప్తర్షిచక్రం స్వర్గం గాం షష్ఠ, పరివహ స్తథా
పరావహ స్తథావాయు ర్వర్తతే స్మృతిమండలమ్.

ఆవహుఁడు ప్రవహుఁడు సంవహుఁడు ఉద్వహుఁడు వివహుఁడు పరివహుఁడు పరావహుఁడని యీసప్తమరుత్స్కంధములు వీనిలో - వీరుగు స్కంధములకు మారుతస్కంధము లనిపేరు - ఇందు ఆవహుఁడనువాఁడు (ఆవహ మను గాలి) మేఘములు - పిడుగులు - వర్షము - ఆకాశమున నుండేపడుగులవిల్లులు - వీని యందు వర్తించును. ప్రవహ మనువాయువు సూర్యమండలమున వర్తించును - సంవహ వాయువు చంద్రమండలమున వర్తించును - ఉద్వహవాయువు నక్షత్ర మండలమందు వర్తించును - ఐదవ దగు వివహవాయువు గ్రహమండలమున వర్తిం

చును - ఆఱవ పరివహవాయువు సప్తర్షిమండలమందు స్వర్గమందు భూమియందు వర్తించును. పరావహవాయువు ధ్రువమండలమున వర్తించును.

శ్లో॥ గగనస్పర్శనో వాయు రనిలశ్చ తథా పరః
ప్రాణః ప్రాణేశ్వరో జీవ ఇత్యేతే సప్తమారుతాః.

గగనము - స్పర్శనము - వాయువు - అనిలుఁడు - ప్రాణము - ప్రాణేశ్వరుఁడు - జీవుఁడు - అనియు సప్తమారుతులపేర్లు గలవు.

—♦ శ్రీరాములకు విశ్వామిత్రుఁడు విశాలాదేశవృత్తాంతంబుఁ దెలుపుట. ♦—

క॥ ఈదేశము శక్రుఁడు ము,న్నాదితికిని సేవచేసి♦నట్టిది వినుమా
భూదయితుం డిక్ష్వాకుం, డాదృతిని నలంబుసాఖ్య♦యందుం గనియెన్. ౯౬౬

శక్రుఁడు = ఇంద్రుఁడు - భూదయితుఁడు = రాజు.

తా త్ప ర్య ము.

పూర్వ మింద్రుఁడు దితికి సేవచేసిన దేశ మిదియే - ఇందు నిక్ష్వాకుఁ డనురాజు అలంబుస యనుభార్యయందు.

సీ॥ పరమధార్మికకీర్తి ♦ బరగువిశాలుని, నతఁ డిటఁ గట్టించె ♦ నయ్య దీని
వసుధ విశాల నా♦వరలునియ్యదియు వి,శాలుసుతుఁడు హేమ♦చంద్రుఁ డయ్యె
నమ్మహాబలశాలి♦యా త్మజుండు సుచంద్రుఁ, డతనికిఁ బుట్టె ధూ♦మ్రాశ్వుఁడనఁగ
నాతనితనయుఁడై♦యలరెసృంజయుఁడు త, త్తనయుఁడు సహదేవ♦మనుజనాథుఁ
తే॥ డతనికులవర్ధనుండు కు♦శాశ్వుఁడయ్యె, నతనిసుతుఁడయ్యెసోమద♦త్తాఖ్యనృపతి
సోమదత్తున కుదయించె ♦ శూరనరుఁడు, వినుతగుణుఁడు కకుత్థ్సపృ♦థ్వీవిభుండు.
౯౬౭

తా త్ప ర్య ము.

మిక్కిలి ధర్మాత్ముఁ డని కీర్తిని సంపాదించిన విశాలుఁ డనువానిని గాంచెను - ఆవిశాలుఁడే యిచ్చటఁ దనపేర విశాల యను నగరముఁ గట్టించెను. ఆవిశాలుని కుమారుఁడు హేమచంద్రుఁడు - ఆబలవంతుఁడైన యాహేమచంద్రుని కుమారుఁడు సుచంద్రుఁడు - అతనికుమారుఁడు ధూమ్రాశ్వుఁడు - అతనికుమారుఁడు సృంజయుఁడు - ఆతనికుమారుఁడు సహదేవుఁడు - అతనికుమారుఁడు కుశాశ్వుఁడు - అతనికుమారుఁడు సోమదత్తుఁడు - సోమదత్తునికుమారుఁడు శూరుఁడగు కాకుత్థ్సుఁడు.

క॥ ఆతనిసుతుఁ డగుసుమతియె, యీతరుణమునందు దీని ♦ నేలెడి; నిక్ష్వా
కాతతదయ నీనృపతులు, పూతమతులు ధర్మరతులుఁ♦బొరి దీర్ఘాయుల్. ౯౬౮

ఇక్ష్వాకు ఆతతదయ = ఇక్ష్వాకుని విస్తారమైనకరుణచే.

తాత్పర్యము.

ఆకాకుత్థ్సునికుమారుఁడగు సుమతి యనురాజు ప్రకృత మానగర మేలుచున్నాఁడు - ఇక్ష్వాకునిదయచే నాయన వంశమునఁ బుట్టినరాజులంగఱు పరిశుద్ధమైనమనస్సుగలవారు - ధర్మమునందుఁ బ్రీతిగలవారు -దీర్ఘాయువుగలవారు. (ఈకకుత్థ్సుఁడు శ్రీరాములతాత యగు సూర్యవంశపురాజైన కుకుత్థ్సుఁడు కాఁడు.)

ఈసుమతివంశము శ్రీభాగవతంబున నవమస్కంధంబున నిట్లు చెప్పఁబడెను. మనువు - మనువునకు ఇక్ష్వాకుఁడు - నృగుఁడు - శర్యాతి - దిష్టుఁడు - ధృష్ణుఁడు - కరూశకుఁడు - అరిష్యంతుఁడు - పృషధ్రుఁడు - నభగుఁడు - కవి - యని పదుగురు పుత్త్రులు జనించిరి. అందు దిష్టునకు నాభాగుఁడు - అతనికి హలంధనుండు- అతనికి వత్సప్రీతి - అతనికిఁ బ్రాంశువు - అతనికిఁ బ్రమితి - అతనికి ఖనిత్రుఁడు - అతనికిఁ జాక్షుషుఁడు - అతనికి వివింశతి - అతనికి రంభుఁడు - అతనికి ఖనేత్రుఁడు - అతనికిఁ గంధనుఁడు - అతనిక నవిక్షిత్తు - అతనికి మరుత్తుఁడు - మరుత్తునకు దమునిఁడు- అతనికి రాజవర్ధనుఁడు - అతనికి సుధృతి - అతనికి సౌధృతేయుఁడు - అతనికిఁ గేవలుఁడు - అతనికి బంధుమంతుఁడు - అతనికి వేదవంతుఁడు - అతనికి బంధుఁడు - అతనికిఁ దృణబిందుఁడు- ఆ తృణబిందున కచ్చరయగు నలంబుసయందు నిలబిల యన కూఁతురు జన్మించె - ఈ యిలబిల యందు విశ్రవసునకుఁ బుట్టినవాఁడు కుబేరుఁడు. (చూ. ఉత్తరరామా) ఆ తృణబిందునకు విశాలుఁడు - ఈ విశాలుఁడే వైశాలి యను నగరంబు గట్టించెను. ఈ వైశాలియే విశాలియని రామాయణంబునఁ జెప్పఁబడెను. ఆ విశాలునకు హేమచంద్రుఁడు - అతనికి ధూమ్రాక్షుఁడును - అతనికి సహదేవుఁడు - అతనికిఁ గృశాశ్వుఁడు - అతనికి సోమదత్తుఁడు- అతనికొడుకు సుమతి - రామలక్ష్మణవిశ్వామిత్రులు చూచిన దీయననే - ఇతనికొడుకు జనమేజయుఁడు- జనమేజయునకు సుమతి-యని విష్ణుపురాణమునఁ గలదు.

"తృణబిందోఃప్రసాదేన, సర్వే వైశాలికా నృపాఃదీర్ఘాయుషో మహాత్మానో, వీర్యవంతోఽతిధార్మికాఃఁ."

అని కలదు - తృణబిందు ననుగ్రహముచే వైశాలికులగు రాజులందఱు దీర్ఘాయుష్మంతులు - మహాత్ములు- వీర్యవంతులు - అతిధర్మాత్ములు.

ము॥ మన మీ రే యిట నిల్చి సౌఖ్యముగ రా॥మా॥ తోపు వేవంగనే
జనకుం జూతే మటంచు నండునెడ వి॥శ్వామిత్రమౌనీశ్వరా

కను వైశాలికుఁ డైనయాసుమతి యూఁకగ్గించి వే వచ్చి యు
మ్మనివర్యుఁ విహితోపచారవిధులం ♦ బూ ంచి తా మ్రొక్కుచున్. ౧౯౯

శే - రేయి-వేవంగ = తెల్లవాఱఁగా వైశాలికుఁడు=విశాలాపురప్రభువు. ఆకర్ణించి = విని - విహితోపచారవిధులఁ = యోగ్యమైన శాస్త్రసమ్మతమైన యుపచారకార్యములచే.

తాత్పర్యము.

రామచంద్రా! మన మీరాత్రి యీపురమందఁ జేరి తెల్లవాఱఁగానే లేచి పోయి జనకరాజును జూతమని యిట్లాలోచించుచుండ వింతలో విశాలాపురప్రభువగు సుమతి వీరిరాక విశ్వామిత్రునిరాక విని త్వరగా వచ్చి యర్ఘ్యపాద్యాదులచే శాస్త్రపద్ధతిఁ బూజించి నమస్కరించి యిట్లనియె.

కం॥ ధన్యుఁడ నైతిని మునిరా,జన్యా! నుద్దేశ మీవు ♦ చనుదేఁ నసా
మాన్యభవదర్శనమున, ధన్యులు నాకంటె లేరు ♦ ధరఁ గల నరులన్. ౧౯౦

మునీంద్రా! నీవు నాదేశమునకు వచ్చుటచేత నా సామాన్యముగ లభింపని నీ దర్శనము నాకు లభించుటచేత నేను ధన్యుఁడనైతిని-దేశమున వెదకినను నాకంటె ధన్యులు లేరు - (దీనివలన మహాత్ములు తమగ్రామమునకు వచ్చినవార్తఁ దెలిసిన యెడల గ్రామములోని గొప్పవారు వారిదర్శనమునకుఁ బోవలయును.

౪౭ సర్గము. సుమతివిశ్వామిత్రుల సంభాషణము

కం॥కుశికసుతుండును సుమతియుఁ, గుశలప్రశ్నంబు చేసి ♦ కోమలగుణమి నా
దశరథసుతులను గనుచుఁ ద్రి,దశవల్లభనిభుఁడు గాధిఁ♦తనయుని కనియెన్.౧౯౧

కుశికసుతుఁడు = విశ్వామిత్రుడు - త్రిదశవల్లభనిభుఁడు = ఇంద్రునితో సమానుఁడు.

తాత్పర్యము.

ఈరీతిగ విశ్వామిత్రుఁడు సుమతి పరస్పరము కుశలప్రశ్నము గావించిరి. మిక్కిలికోరికతో నాదేవేంద్రునితో సమానుఁడగు సుమతి విశ్వామిత్రునితో నిట్లనియె.

సీ॥ ఏవార లయ్య యీ♦దేవపరాక్రముల్, వారిణపంచాస్య♦పరిమగతులు
వీరులు శాస్త్రాల♦వృషభసంకాశులు, జలజాతలోచనల్ ♦ సరసమతులు
కలవాలతూణీర♦శరచాపధారులు, నాశ్వినేయసమాన♦హారితనులు
తొలకరించుచు నున్న ♦ మొలక ప్రాయమువార, లిచ్చట్లమై దివినుండి♦యిలకుదిగిన

తే॥ యమృతభోజనులట్లుల ♦ యమరువారు, మఱియు నింగితచేష్టాప్రమాణములను
నొక్కరీతిని నున్నవా ♦ రక్కజముగ, వేఱొదను జెప్పవే వీరివిధమునెల్ల ౬౨

ఈదేవపరాక్రములు = సంస్థానవిశేషకర్మముచే శ్రియఃపతివంటిపరాక్రమముగలవా రని తోఁచుచున్నది. వారిపంచాస్యపరిమగతులు = ఏనుఁగు యొక్కయు - సింహముయొక్కయు శ్రేష్ఠమైన నడకగలవారు - శార్దూలవృషభసంకాశులు - పులితోడను కోడెతోడను బోల్పఁదగినవారు - కరవాలతూణీరశరచాపధరులు = కత్తులు - అంబులపొదులు - బాణములు - విల్లు ధరించినవారు - జలజాతలోచనుల్ = కమలములవంటి కన్నులుగలవాఁడు. ఆశ్వినేయసమానసౌరిరూపులు = అశ్వినీదేవతాకుమారులతో సమానమైన మనోహరమైన దేహములుగలవారు - అమృతభోజనులు = దేవతలు - ఇంగితచేష్టాప్రమాణములను = ఇంగితము = లోపలియభిప్రాయమును దెలుపుచిహ్నరూపకనుబొమలాడించుట లోనగునవి - చేష్ట = నడచుట - పలుకాడుట - చూచుట లోనైనవి - ప్రమాణము = ఒడ్డుపొడుగు లోనైనవి - అక్కజము = ఆశ్చర్యము.

తాత్పర్యము.

మునీంద్రా! విష్ణుపరాక్రమమునంటి పరాక్రమముగలవారు - వీ రెవ్వరు? వీరు గాంభీర్యగమనమందు నేఁడుతోను పగులఁ దిరస్కరింప నసాధ్యమైన గమనమందు సింహమును - భయంకరగమనమందు బలిని - గర్వముతోడి గమనమందు వృషభమును బోలినవారు. శస్త్రములచే మొనలెక్కించు వీర్యముగలవారు - కమలములఁబోలు కన్నులుగలవారు - నిర్మలమగు మనస్సుగలవారు - ఖడ్గములు - పొదులు - విల్లు - బాణములు ధరించినవారు - అశ్వినీదేవతలవలెసుందరమైన మనోహరమైన దేహములుగలవారు - ఒటమరించుచున్న లేతప్రాయము వారు - స్వేచ్ఛగా భూమిమీఁదికి దిగిన దేవతలవలెనున్నవారు - మఱియు నింగితమందును జేష్టలందును ప్రమాణమందును నొకరితో నొకరు సమానముగనున్నారు. వీరినిజూడ నాశ్చర్యమగుచున్నది. వీ రెవ్వరో చెప్పఁబ్రార్థించెదను.

ఉ॥ ఏటికి నీబడిన్ మనకు ♦ లెన్నఁడుఁ గ్రుమ్మరరాని యట్టిఘో
రాటవిఁ బొదచారు లయి ♦ యాయుధముల్ ధరియించి యొట్టి లి
ప్పాట మునీంద్ర! వచ్చిరి శు♦పాకరసూర్యులు మిన్నువోలె నీ
వాటి వెలుంగఁ జేసెద ర♦వారణవిక్రము లేరిపుత్రులో? ౬౩

నీబడిన్ = నీవెంట - శుపాకరసూర్యులు = చంద్రుఁడు సూర్యుఁడు. మిన్నువోలె = ఆకాశమునుబోలె - వాటి = ప్రదేశము - అవారణవిక్రములు=అడ్డులేని పరాక్రమముగలవారు.

తా త్ప ర్య ము.

మునీంద్రా! వీరు నీవెంబడి యెన్నఁడు మనుష్యులు దిరుగసాధ్యపడని భయం కరమైన యడవులలోఁగూఁ గాలినడ నాయుధములు ధరించి యెట్లు వచ్చిరి. సూర్య చంద్రులాకాశము వెలిఁగించునట్లు వీరు భూతలములను వెలిఁగించుచున్నారు-ఇట్టి వారింపరానిపరాక్రమముగల యీ బాలు రెవరిపుత్రులు?

కం॥ అను నావాక్యములను విని, ముని సిద్ధాశ్రమనివాస♦మును రాక్షసులఁ
దునుముట లోనగుచరితం,బును సర్వము వినిచె సుమతి♦భూపతి కెలమిన్. ౯౭౪

అని యడుగఁగా విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమమం దుండుటయు రాక్షసులను సంహరించుటయు మొదలగు చరిత్రమంతయును సుమతికిఁ దెలియఁజెప్పెను.

చ॥ కుశికతనూజువాక్యములఁకుం బరమం బగుమోద మంది యా
దశరథరాజపుత్రుల న♦దారబలాఢ్యుల సక్రియార్హులం
బ్రశమితవైరి యౌసుమతి ♦ భాగ్య మటంచును బూజ సల్పె, ద్వా
దశతనువంశజాతులు ము♦దంబున దాని గ్రహించి కూరిమిన్. ౯౭౫

ప్రశమితవైరి = అణఁపఁబడినశత్రువులుగలవాఁడు - ద్వాదశతనువంశజాతు లు = సూర్యవంశమునఁబుట్టినవాఁడు- 'ద్వాదశాత్మా దివాకర'యని నిఘంటువు.

తా త్ప ర్య ము.

విశ్వామిత్రుఁడు చెప్పినమాటలు విని విరోధుల నణఁచిన యా సుమతి చాలసంతోషించి మిక్కిలిబలవంతులైన యా దశరథరాజకుమారులను కం॥కుశికసుతాశ్రమంబున్ వాగు తనయింటికి వచ్చుటచ్చుఁదనభాగ్యమే కారణమనియు నెంచి వారినిఁ బూజించెను. రామలక్ష్మణులును సంతోషముతో నాపూజలను గ్రహించిరి.

ఉ॥ప్రాకటలీల నాపురిని ♦ రాతిరి యొక్కటి వుచ్చి వేడుకఁ
వేకువ లేచి తల్లి మునిబృంద♦ముతోఁ మిథిలం గనంగ, న
స్తోకము దానిసొంపుఁ గని ♦ సొక్కి మునీశులు మేలుమే లనఁ
శ్రీకరశీలి చూచి పురిచేరువ నాశ్రమతుల్య దేశమున్. ౯౭౬

తా త్ప ర్య ము.

ఆరాత్రి నందఱు నాపురమునందే సంతోషముతోఁ గడపినవారై యుదయ మున లేచి మునిజనసమూహముతో బయలుదేఱిపోయి దూరమునం దుండియే మిథిలాపురమును జూచి దానియందము మెచ్చుకొనుచుఁ బోవుచుండ నా నగ రముచేరువ నాశ్రమముతో సమానమైన ప్రదేశమును జూచి,

—♦ గౌతమాశ్రమవృత్తాంతప్రారంభము ♦—

ఉ॥ ఎవ్వరి యాశ్రమం బిది? యి ♦ లేటికి నిర్జన మయ్యె రమ్య మై?
యవ్విధ మెల్లఁ జెప్ప మని ♦ యాకుశికాత్మజు వేఁడ, మేలు మే
లివ్వని మిట్టు లౌటకును ♦ హేతువుఁ జెప్పెద విన్ము రాఘవా!
యవ్వనజాసనాభుఁడు మ♦హాత్ముఁడు గౌతము డుండె మున్నిటన్. ౪౮

తాత్పర్యము.

ఈ యాశ్రమ మెవ్వరిది? ఏల యిదిచూచుటకు సందమయ్యు జనహీనమైనది? ఈ విధమంతయుఁ జెప్పు మని శ్రీరామచంద్రమూర్తి విశ్వామిత్రుఁ గోరఁగా, మేలుమేలు చక్కఁగ బ్రీతికిఁ దెచ్చితివి. ఇది యీగతిఁ బట్టుటకుఁ గారణమును జెప్పెద వినుము. పూర్వ మిట్టిట బ్రహ్మతో సమానుఁడైన గౌతమమహర్షి యుండెను. గౌతమశబ్దార్థమును గౌతముఁడే ఇంద్రు చెప్పెను.

శ్లో॥ గోశ్చ మోదమానకు స్స్వర్గము భూమి యర్థము ఆదత్తే (క్రమయతి = వశీకరోతి) వశఁజఱుచుకొనినవాఁడు గోదముఁడు. దానికిఁగారణము దమము = ఇంద్రియజయము. ఇంద్రియజయముచే భూస్వర్గలోకముల జయించినవాఁ డని యర్థము. అఘూమ = పొగలేని యగ్నితో సమానుఁడు. కావున నేది అదముఁడు. కనకనే యెవరికి వశఁజఱుచుకొన సాధ్యపడినవాఁడు. దానికిఁ గారణము, తే = త్వయి = నీయందు, సమదర్శనాత్ = సమస్య = బ్రహ్మణ, దర్శనాత్ = దృష్టివలన = బ్రహ్మజ్ఞానముచే. రాఘవ నీవు బ్రహ్మస్వరూపమని చూచుటయే. ఇచ్చట 'త' కారమునకు మాఱు దకారము చెప్పఁబడెను. —నీలకంఠ.

శా॥ రామా! యాతఁ డహల్యఁ గూడి పలువ♦ర్షంబుల్ తపం బుండ, సు
త్రాముం డొక్కెడ సందు గాంచి, సతిఁ జే♦రఁ వచ్చి యామోనియ,
ట్లామోదంబున దానిఁ గాంచి జలజా♦స్యా! మన్మథప్రేరిత
వ్యామోహోత్కులు కారి యే ఋతుప్రతీ♦క్షోఽశక్తు, ల ట్లైనచేన్. ౪౯

సుత్రాముఁడు = ఇంద్రుఁడు; మోదము = సంతోషము; మన్మథప్రేరిత వ్యామోహోత్కులు = మన్మథునిచే ప్రేరింపఁబడిన విశేషమోహముతోఁగూడిన మనస్సుగలవా ఋతుప్రతీక్షోఽశక్తులు = ఋతుకాలమువఱకుఁ గాచియుండ శక్తిలేనివారు.

తా త్ప ర్య ము.

అగౌతముఁడు తనభార్య యగు సహల్యతోడఁ బెక్కుసంవత్సరము లిటఁ దప స్సుచేయుచుండఁగా నింద్రుఁ డొకనాఁడు సమయము కనిపెట్టి యాగౌతముని వేషమును వేసికొని యహల్యను జేరఁబోయి దానిఁ జూచి కమలమువంటి ముఖముగలదానా! మన్మథునిచేఁ బ్రేరింపఁబడి విశేషమోహముఁ దపించు మనస్సుగలవారు స్త్రీలతోఁ సంభోగించుటకు వారికి బుతుకాలముతోఁపకుఁ గాచి యుండలేరుగదా కావున.

కం॥ అంగజుకేళిని డిమి నీ,సంగలిఁ గాంక్షించినాఁడఁ ♦ జరితార్థునిఁగా
సంగన! సలుపుమ యని ఒ,ప్పుగ,భంగులఁబ్రార్థింప నత్త♦పస్వినిమదిలోన్. ౬౭

అంగజుకేళి = మన్మథక్రీడయందు - చరితార్థునిఁగా = నెఱవేర్పఁబడిన కోరికగలవానిఁగా - తపస్వినిని = తపస్సుచేయుస్త్రీ.

తా త్ప ర్య ము.

నీతోఁ బరికేళిదేలుటకోరి యిచ్చటికివచ్చినాఁడను. నాకోరిక నెఱవేర్పుము. అని యనేకవిధములఁ బ్రార్థింపగా నాతాపసస్త్రీ యగుసహల్య మనస్సులో.

కం॥ మునివేషధరుఁడు శక్రుఁ, డని యెఱిఁగియు నిర్జరేంద్రుఁ ♦ డనతలఁపున నీ
కొసయెఱ్ఱ దుర్లభ మై యా,తనితోఁగలియంగ మదిముఁ♦దంబునఁ బలికెన్. ౬౮

మునివేషము వేసికొనినవాఁడింద్రుఁడని యెఱిఁగియు వానితోడ రమించుట పాపకారణ మని యెఱిఁగియు నింద్రునింతటివాఁడు వచ్చి ప్రార్థింపఁగా నెట్లు కాదుకూడ దందు ననిమొగమోటమిని దుష్టబుద్ధియై కలిమికులాలమిండఁడను సామెత కృశ్ఛఱుచుచు నాయింద్రునితోఁ గ్రీడించి తరువాత నిట్లు సంతోషం బునఁ బలికెను.

ఉ॥ సంతస మయ్యె, నిన్ను ననఁ ♦ జక్కఁగఁ బ్రోవుము మానదా! శచీ
కాంతుఁడ! ధన్యనైతి, నిటఁ ♦ గాదిక నిల్వఁగఁ బొమ్ము వేగ యీ
ప్రాంతము వీడి, యన్న సుర♦రాజు హసించుచు మోద మయ్యె నో
యింతి! భయంబు మాను మిఁక♦యేగెద వచ్చినత్రోవ నింతలోన్. ౬౯

తా త్ప ర్య ము.

ఇంద్రుఁడా! చాలసంతోషమయ్యెను. ఇఁక నిన్నుఁ గాపాడుకొని నన్నుఁ గాపాడుము నీయట్టివానితోఁ సంభోగించుటచే నేను ధన్యురాలనైతిని ఇఁక నీ విచ్చట నుండరాదు. త్వరగాఁ బొమ్ము. ఈసమీపమున నుండకుము. అనిన

నింద్రుడు నవ్వుచు 'సంతోషమయ్యెను. చెలువా! భయముపడకు నేనిప్పుడే వచ్చినత్రోవను బోయెదను'.

కం॥ అని యాసతి సంతృప్తగ, నొనరిచి గౌతముఁడు వచ్చునోయని శంకన్
గొని బిఱబిఱ నటజము విడి, చనుటకు వెలి వచ్చి జంభభేదిన్ గ్రమ్మన్ జెమటన్. ౨౬౨

తాత్పర్యము.

అని యాహల్యను సంతృప్తిపఱచి గౌతముఁడు వచ్చునోయను సందేహముతో త్వరత్వరగా నా యాశ్రమమంటిని వదలి యింద్రుఁడు వెలువడెను. అంతట

ఉ॥ చేతను దర్భలూని, పెడచేఁ సమిధల్ ధరియించి, తీర్థసు
స్నాతుఁడు నోట నార్ద్రవసనంబులు దాల్చి, సనంబుమీఱ్ననా
ట్లాతతదేవదానవసురాసురతేజుఁడు గౌతముండు రా
జేతము వల్లటిల్లఁ గని చేడ్పడి భీతిఁ బ్రకంపితాంగుఁ డై. ౨౬౩

ఆర్ద్రవసనములు = తడిగుడ్డలు.

తాత్పర్యము.

కుడిచేత దర్భలు నెడమచేఁ సమిధలు ధరించి తీర్థములందు స్నానముచేసి తడివస్త్రములతో బ్రహ్మనర్చనచేయుచుండుటచేఁ బుట్టిన సుందరతేజములకు దానవులకు సహింపరాని తేజముగల గౌతముఁడు వెనుకటి రూపుగా నాయుగ్రరూపు మనస్సు తత్తఱమంద భయముచేఁ జేష్టలుడిగి కాలుసేతులు వణఁకుచుండఁ.

కం॥ వెలవెలఁ బాతెడిమోమున, నిలిచిన దనయాకృతిని గొనియెనిదియనాథుం
బెలిసి మహామహుఁ డిట్లని, పలికెఁ గ్రోపంబు మాన్పి భక్తిం గడిసిన్. ౨౬౪

తాత్పర్యము.

తెల్లఁబాఱినముఖముతోఁ దనయాకారమును ధరించి నిలిచిన యింద్రుఁడు జూచి యా మహాత్ముఁడు కోపంబు నివారణగొనినవిధముగ నై.

—* గౌతముఁడహల్యను నింద్రుని శపించుట *—

కం॥ నాయట్టిరూపుఁ గైకొని, చేయంగా రాని యట్టిచేఁతకుఁ దెగినా
వా? యఅజాతీ! బీజము, వాయుంగా నీకు నేల పాలుగ దీనన్. ౨౬౫

ఓదిద్రుడ్డాతీ! నారూపమువంటిరూపమును ధరించి చేయరానికార్యము చేయ సాహసించితివా? ఈపాపము ఫలముగ నింక నీవిట్లుచేయకుండునట్లు నీవృషణము లూడి నేలపాలై పోవును గాక?

కం॥ అనిశపియించిన సంక్రం,దనువృషణము లూడి పడియెఁ ♦ వసుణము భగాక్ష,
ఘనరోషంబున చనజా,యను మునిశపియించెఁ గటము ♦ లందఁగ నిట్టుల్.
౨౮

అని యిట్లుశపింపఁగా నాపుణనుండే యింద్రునివృషణము లూడి నేలఁబడెను. అవల నింటిలోనికిఁ బోయి తనభార్యను జూచి కోపమునఁ జెక్కిళ్లిదరుచుండ నిట్లు శపించెను.

కం॥పెక్కేండ్లు నీవు గాలిఁ, మెక్కుచుఁ గూడేమి లేక ♦ మిడుకుము తాపం
బెక్కఁగఁ గనఁబడి కేరికి, నిక్కడఁ బెనుబూదిఁ బండి ♦ హీనచరిత్రా! ౨౮౨

నీచపునడవడిగలదానా! అనేకసంవత్సరములు నీవు గాలియే యాహారముగా గొనుచుఁ గూడునీళ్లులేక యిక్కడనే బూడిదలో బడి యెవరికిఁ గానరాక తాపం బునఁ బొరలుచుండుము.

కం॥ఏనాఁడు దశరథేశ్వరు,సూనుఁడు రాముండు దీనిఁ ♦ బొరిఁ గలుగునో నీ
వానాఁడు పూతవై దు,ర్మానిని! పాయంగఁ గలవు ♦ మహితాభుఁబున్. ౨౮౩

ఎప్పుడుదశరథునికుమారుఁడైన రాముఁడు దీనిఁ బ్రవేశించుట సంభవించునో నీ వానాఁడు చెనఁటిపాపము తొలఁగినదానవై పవిత్రురాలవయ్యెదవు.

శ్లో॥ గచ్ఛతస్తస్య రామస్య, పాదాభ్యాం మహోజసా,
అభూత్సుహృపా పనితా, సమాక్రాంతా మహాశిలా.

—పద్మపురాణమ్.

ఇట్లు అహల్య శిలగానయ్యెనని కొన్నిగ్రంథములందుఁ గలదు - గాని యిది వాల్మీకిమతముగాదు. దుఃఖానుభవములేక రాయిగా నయియుండినఁ బాపఫల మేమి యనుభవించినట్లు? కావున నహల్య స్త్రీగా నుండియే యాహారములేక తాపమున మాఁడుచుండెను. రామచంద్రమూర్తి యాశ్రమమునఁ బ్రవేశింపఁ గానే యా తాపము తొలఁగుటచే లోకమునకుఁ గానవచ్చెను. దీనివలన జారత్వదోషమనేకసంవత్సరములు తపించి భగవత్సాక్షాత్కారమైనగాని పోదు అట్లు కాదేని వంశము నిర్మూలించును. రావణాసురుఁడే లక్ష్యము గౌతముఁ డహల్యను స్వరూపనాశము చేయక గాలి యాహారముగాఁ దపస్సుచేయుచుఁ గఠిన వ్రతము లాచరింపు మని చెప్పుటచేఁ జపలబుద్ధిచే బరపురుషసాంగత్యము కదాచిత్తుగఁ జేసినదానిని నది వాస్తవముగఁ బశ్చాత్తాపబుద్ధిగలదాయెనేని తగిన వ్రతములు తపస్సులు నియమించి భర్త పరిగ్రహింపవచ్చు నని సూచన. జారత్వమే యభ్యాసముగాఁ గలది పతిత గావున దానిని జేరఁదీయరాదు. పరిత్యజింపవలయును.

జారశ్వదోషమునకుఁ బ్రాయశ్చిత్తము.

శ్లో॥ వినా గర్భం సవర్ణేషు, గత్వా స్త్రీ గమనాత్ ప్రియమ్,
ప్రాయశ్చిత్తం యథాన్యాయం, దండం కుర్యా త్సహంపితః.
శ్వభిర్వా దంశనం స్నానం, సవస్త్రేణ తయం నిశి,
భూమౌచ భస్మశయనం, దానం భోగవివర్జితమ్.

స్త్రీలు తమజాతివారితో వ్యభిచరించిచేని గర్భమురాని యెడల హారిని బహిష్కరింపరాదు. అనఁగా గర్భముపచ్చినను, నసవర్ణులతో వ్యభిచరించినను వదలిపెట్టవలయును. గర్భము రానివారిని న్యాయశాస్త్రప్రకారము దండించి ప్రాయశ్చిత్తము నిర్ణయింపనలెను. లేదా కుక్కలచేఁ గఱపింపనలెను. ఆ స్త్రీలు దినమునకు మూఁడుమార్లు స్నానముచేయవలయును. రాత్రులందు భూమిపై బూడిదలోఁ బండుకొనవలయును. దానము భోగము గూడదు.

శ్లో॥ కామరాగసమాయుక్తాః, పతీ సహచరంతిహై,
ప్రతికూలపరాయాస్తు, పతీక్ స్త్రీ యథాతథా.
శౌచం లఘ్వంతు విజ్ఞేయ, యథోక్తపరిచారికాః,
ఏవం యుక్తసమాచారా, యమలోకే సుఖంవసేత్.
యద్యపై మానుషం జన్మ, లభేరం స్త్రీ స్వధావిధాః,
తదాప్రభృతి తా దాసు, పరం త్యేన ససంశయం,
శోచంతి చేష్టు తద్భర్తృం, మనసా హిత మాప్నుయుః.

కామరాగములుగల స్త్రీలు భర్తృసమీపమునకు మించి భర్తకుఁ బ్రతికూలముగ వర్తించుచు శుచిత్వము సిద్ధించి విడిచి వారియిష్టప్రకారము వర్తించిచేని యమలోకమున దండింపఁబడి యొకవేళ మరల మనుష్యజన్మమువచ్చినను మరల జారిణులగుటకు అదిమొదలు ఎగఁబడుతలే. సందేహము లేదు. తమనడవడిని తలఁచి వారు మరణకాలములోపల శోకించుచేని బాగుపడుదురు. లేని యెడల నధోగతులపాలగుదురు.

శ్లో॥ ఆకందసమ్మితే కూపే, గోమయోదకకర్దమే,
తత్ర స్థిత్వా నిరాహారా, త్వహోరాత్రేణ నిష్క్రమేత్.
సశిఖా వపనం కృత్వా, భుంజీయా ద్యావకోదనమ్,
త్రిరాత్ర ముపవాసిత్వా, త్ర్యేకరాత్రం జలే వసేత్.
శంఖపుష్పలతామూలం, పత్రంవా కుసుమం ఫలం,
సువర్ణపంచగవ్యంచ, క్వాథయిత్వా పిబే జ్జలమ్.
ఏకభుక్తం చరే త్పశ్చా, ద్యావత్పుష్పవతీ భవేత్,

వ్రతం చరతి తద్భావ, త్తావ త్సంవర్తతే బహిః.
ప్రాయశ్చిత్తే తతశ్చీర్ణే, కుర్యా ద్బ్రాహ్మణభోజనమ్,
గోద్వయం దక్షిణాం దద్యా, చ్ఛుద్ధిం పారశరో బ్రవీత్.

వ్యభిచారదోషమును బోగొట్టుకొనఁదలఁచినస్త్రీ తన దోషము బయటఁబడుటకు భ్రూహ్మణస్మృతి నొంది బుద్ధిగానుండు గోమయగోమూత్రముల కుత్తుకబంటి గుంతలో నాహారములేక యొకరాత్రి యొకపగ లుండవలెను. ఆవల వెలుపలవచ్చి తల బోడియగునట్లు గొఱిగించుకొని యవాన్నము భుజింపవలయును. ఆవల మూఁడురాత్రు లుపవసించి యొకరాత్రి నీటిలో నుండవలెను. ఆవల గిలకచెట్టువేరు - అకు - పువ్వు - ఫలము - పంచగవ్యము వీనిని కషాయముగాఁ గాఁచి యానీళ్ళు త్రాగవలయును. ఆవల మరల ముట్టుగువఱకు హవిష్యాన్నభోజనముచేయవలయును. ఈ వ్రతము ముగియువఱకు నింటికి వెలుపలనే యుండవలయును ఇట్లు ప్రాయశ్చిత్తము పట్టుకొన్నపిమ్మట బ్రాహ్మణులకున్నదానముచేసి యొకయావును నొకయెద్దును దానముచేయవలయును. ఇటుచేసిన శుద్ధియగు నని పరాశరమతము

శ్లో॥ హృతాధికారాం మలినాం, పిండమాత్రోపజీవినీమ్,
పరిభూతాం సపత్నీభ్యాం, వాసయే ద్వ్యభిచారిణీమ్.

వ్యభిచరించినదానిని భార్యల కధికారముండఁకుండ తోలఁగింపవలయును. కట్టుకొనుటకు మూసిగుడ్డ నియ్యవలయును. ప్రాణము పోకయుండునంతమాత్రము కూడు పెట్టవలయును. ధీకొట్టుచు నింటియండే పడియుండునట్లు చేయవలయును. ఇది గూర్మపురాణధర్మము.

శ్లో॥ అపత్యలోభాద్యాతుస్త్రీ, భర్తారం మతిలంఘయేత్
సేహ నింగాయువాప్నోతి, పరలోకాచ్చహీయతే.
వ్యభిచారాత్తు భర్తుస్త్రీ లోకే ప్రాప్నోతి నింద్యతామ్,
సృగాలయోనిం ప్రాప్నోతి, పాపరోగైశ్చ పీడ్యతే.

బిడ్డలులేరని యెవఁతె భర్తనల్లంఘించి వ్యభిచరించునో యామె యిచ్చట నింద లపాలై భర్తకు నింద గలిగించి పరలోకభ్రష్టయై నరక మొందును. మరల మనుష్యస్త్రీయైనను మాంసాహారవైద్యముచేయరానిస్థలమందు పుండులలోనైన పరోగములు కలిగి బాధపడుచుండును.

శ్లో॥ నాన్యోత్పన్నా ప్రజాస్తీహ, నచాప్యన్యపరిగ్రహే,
నద్వితీయశ్చ సాధ్వీనాం, క్వచి ద్భర్తోపదిశ్యతే.

వివాహముచేసికొనినమగనికిఁదప్పవేఱొకనికి బిడ్డలఁగనరాదు. మఱియొకని బరిగ్రహింపను రాదు పతివ్రతకు రెండవభర్త లేఁడు.

తస్మా న్నైకా ద్వాపతీ వింద ఇతి శ్రుతిః.

ఈకారణముచే నొకతెకు నిరువురు పతులు లేరని శ్రుతి.

శ్లో॥ వ్యభిచారా ద్భతౌ శుద్ధి ర్గర్భే త్యాగో విధీయతే.

వార్తిక ముతౌశుద్ధిత్యేనత్ మానసవ్యభిచారాభిప్రాయం, రజసాస్త్రీ మనో దుష్టేత్యుక్తత్వాత్ గర్భే త్యాగ ఇతి.

మానసికవ్యభిచారదోషము ఋతుమతియైనఁ బోవుఁగ. గర్భవతియాయెనా దానినే త్యజింపవలయుఁగు.

శ్లో॥ బందీగ్రాహేణ యా భుక్తా, హృత్వా వా థ్వా బలా ద్బలాత్,
కృత్వా సాంతపనం కృచ్ఛ్రం, భూయ: పారాశరోఽబ్రవీత్.

బలవంతపెట్టి కొట్టి కట్టి భయపెట్టి భోగింపఁబడిన స్త్రీ సాంతపన కృచ్ఛ్రముచేఁ బవిత్రురా లగును.

శ్లో॥ నకృ ద్భుక్తాతు యానారీ, నేచ్ఛంతీ పాపకర్మణి,
ప్రాజాపత్యేన శుద్ధ్యేత, ఋతుస్నాన ప్రదానతః.

పాపాత్ములచేఁ దన యిష్టమునకు విరోధముగ భోగింపఁబడిన స్త్రీ ప్రాజాపత్య వ్రతముచేసి ఋతుమతియైన పరిశుద్ధురాలగును.

శ్లో॥ జారేణజనయే ద్గర్భం, మృతే వ్యక్తో గతే పరౌ,
తాం త్యజేత పతే రాప్తై ర్వతితే పాపకారిణీమ్.

పతి మరణించినను, దేశాంతరముపోయి వానియునికి దెలియరాకుండినను, పతితుఁడైనను పరపురుషసాంగత్యముచే విశ్వగన్నదానిని పరదేశమునకు వెడలఁగొట్టవలయును.

శ్లో॥ బ్రాహ్మణీతు యదా గచ్ఛే, త్పరపుంసా సమన్వితా
సాతు నష్టా వినిర్దేశ్యా నతస్యా గమనంపునః.

బ్రాహ్మణస్త్రీ తండ్రి భర్త రక్తబంధువులు మొదలగువారు గాక పరపురుషుని వెంట దేశాంతరము పోయెనేని యది చెప్పిన దని యందఱుకుఁ దెలుపవలెను. మరల దాని నింటిలోనికి రానీయరాదు.

వ్యభిచారరతా నారీ, బాలరండాతుఁయతే! వ్యభిచరించిన స్త్రీ మఱుజన్మమున బాలరండగాఁ బుట్టును.

చం॥అతనికి నాతిథేయ మగు♦నర్ఘ్యసపర్య లొనర్చి యోసి దు
ర్మతి! గతలోభమోహ వయి ♦ మానిత మైనస్వరూప మూని యీ
తతముదమార మన్నికట♦ధారిణి నిల్వఁగఁ గిల్గు నంచు ను
గ్ధతి శపియించి దీని విడి ♦ తాఁ జనె నీతనగఁబొంతకున్. ౯౮౯

సపర్యలు = పూజలు నికటధారిణి = సమీపభూమి - శీతనగంబు=హిమవత్పర్వతము.

తా త్ప ర్య ము.

ఆయనను నతిథిగా నెంచి యతిథికిఁజేయవలసిన పూజలుచేసి కుబుద్ధీ! లోభము మోహము పోయినదానవై నీయెప్పటిఅందమైన యంకారము ధరించి సంతోషముతో నాసమీపమున నుండఁగలవు. అని శపించి యీ యాశ్రమము వదలి హిమవంతముపొంతకుఁ బోయెను.

ఇచ్చట మూలమున 'స్వంవపుర్ధారయిష్యసి' యనియున్నది. నీదేహమును ధరింపఁగల వనుటచే నంతకాలము దేహము లేక పాషాణముగా నుండెనని స్ఫురించుచున్నదని దానికి పద్మపురాణవాక్యమాధార మని గోవిందరాజీయ వ్యాఖ్యానమందుఁ గలదు. ఇంతెనలుక దేహముండినను కూడునీళ్ళులేక వటించి తాపముచే మాఁడుచుండుటచే నిప్పటిసౌందర్యము పోయి వికారస్వరూపము గలదై జీవచ్ఛవముగా నుండి శాపానంతరమెప్పటి సౌందర్యము కలదగునని భావము గ్రహింపనగు. పాషాణ మగుమని శపించియుండిన కూడునీళ్లులేని దానవై తాపంబున బూడిదలోఁ బొరలాడు మఱట వ్యర్థము.

—* ౪౯-వ సర్గము *—

సీ॥ ఈరీతి ముష్కవి♦హీనుఁడై శతమన్యుఁ, డగ్ని పురోధసు ♦ లైనసురలఁ
గడు వెల్లబోటునఁ♦ గని గౌతముఁడు ఘోర,తప మాచరింప నా♦తెపముఁ జెఱిచి
యతనికిఁ గ్రోధంబు ♦ నగ్గలం బొనరించి, తపమును నే విభూ♦తంబు చేసి
దేవకార్యముఁ దీర్చి♦తిని, ముని కలుషించి, బీజహీనుఁడుగ శ♦పించె నన్ను
తే॥ సతి నహల్యను దిట్ట రో♦సమున విడిచె, నతఁడు మ మ్మిట్లు దిట్టుట♦నతనితపము
పొల్లువడ సురకార్యంబు♦పొంకె నిట్ట,లైతి సఫలునిఁ జేయ రే♦యమరవరులు.

ముష్కవిహీనుఁడు = వృషణములులేనివాఁడు. శతమన్యుఁడు = ఇంద్రుఁడు. పురోధసులు= పురోహితులు. అగ్నిమీళే పురోహిత మ్మని శ్రుతి. అగ్గలము= అతిశయము. విభూతంబు = విభూతము పొంకెక = కొఱకు. సఫలుని = బీజములతోఁ గూడిన వానిని. అమరవరులు = దేవతలారా! మధ్యమపురుషంబు నం దారగాగమంబు వైకల్పికంబు.

ఈ పద్యమందు గౌతముని తపస్సుచెఱుచుట దేవకార్య మని చెప్పఁబడినది. మనుష్యులకు శ్రేయస్కరమైన తపస్సు చెఱుచుట యెట్లు దేవకార్య మగునని ప్రశ్నము ఘోరతపస్సుచేయుట స్వర్గాదికమునకుఁ బ్రతిపడిన తపోలోక బ్రహ్మలోకములు గోరియే ఏ ఫలముగోరి తపస్సు చేయుదురో యీ ఫలము పొందుటకుఁ దగినయోగ్యత తపస్వులం దున్నదా లేదా యని, యుద్యోగాదులు గోరిన విద్యార్థుల నుపాధ్యాయులు పరీక్షించునట్లు, దేవతలును జేయుదురు. ఊర్ధ్వగతులకుఁ గామక్రోధజయ మనివార్య ము. ఆ రెండుగుణములు తపస్వులయం దున్నవా లేవా యని పరీక్ష ఉండెనా వారు యోగ్యులు కారు. అవి తొలఁగునటులకుఁ దపస్సు చేయవలయును. ఆ పరీక్షానిమిత్తమై దేవతాస్త్రీలను ఁపుట లోనగు కార్యములు దేవతలు చేయుదురు గౌతముఁడు కామము గెల్చినాఁడని స్త్రీలకు వశపడఁడని యింద్రుఁ డెఱుఁగును (ఉత్తర ౬౭౪ చూడుము.) కామమును గెలుచుటకంటె నసాధ్యమైనది క్రోధము క్రోధవిషయ పరీక్షకు భార్యను జెఱుచుటకంటె వేఱులేదు. ఈ పరీక్షయందు గౌతముఁడు తప్పిపోయెను.

ముస్తము - బీజము - ఫలము - ఇవి వృషణమునకుఁ బేర్లు "లాభనిష్పత్తి ర్భోగేషు బీజే పాలే ధనే ఫలమ్"-నిఘంటువు.

తాత్పర్యము.

ఈ విధముగా నింద్రుఁడు వృషణహీనుఁడై యగ్నియే పురోహితుఁడుగాఁ గల దేవతలను వెళ్లఁబోయిన మొగముతోఁ జూచి "దేవతలారా! గౌతముఁడు తపమాచరింపఁగా నాయన క్రోధమును జయించెనో లేదో పరీక్షించుటకై యతనికిఁ గోపాతిశయము కలుగునట్లుచేసి యాఁతని తపమును జెఱిచితిని. ఈ దేవతాకార్యము చేసినదానికి ఫలముగా నన్ను బీజహీనుఁడవు కమ్మని శపించెను. భార్య నహల్యను శపించి రోషములోఁ నామెను వదలిపెట్టెను. మాయందుఁ గోపముపహించి శపించుటచే నతని తపము వ్యర్థమయ్యెను దేవకార్యము నిర్వహింపఁబోయిన నాకతి యిట్లయ్యెను. దేవతలారా! మరల నాకు వృషణములు వచ్చునుపాయము చేయుఁడు"

[ఈవిషయము బాలకాండమున ౬౭౨ పేజీలు ౬౭౯ వఱకు జూడుఁడు. ఈ చరిత్రము కొంతె యిందుఁ గొంతె యందుఁజెప్పఁబడినది. కాని పరస్పర విరుద్ధము కాదు. అదియునుగాక ౬౭౬ వ పద్యములోఁ జెప్పఁబడిన రహస్య విషయ మిప్పుడే వెలిపఱుపరాదు.]

చం॥ హరిహయుఁ డిట్టు లాడ విని ♦ సాగ్నిపురోగము లెల్ల దేవతా
వరులు మరుద్గణంబు పితృ♦సర్గములుం గని మేఁక సాండ మా

సురపతి యండహీనుఁ డయి ♦ స్రుక్కుట గల్గెను గాన వేగ మీ
రరసి యజాండము ల్గొని సు♦రాధిపు బీజయుతుం ఘటింపరే. ౪౯౧

హరిహయుఁడు = ఇంద్రుఁడు = ఆకుపచ్చని నెగ్గుట్టములు గలవాఁడు.

తా త్ప ర్య ము.

ఇంద్రుఁ డీప్రకారము చెప్పఁగా విని యగ్ని మొదలయిన దేవతలు - మరుద్గణము - పితృదేవతలను జూచి, 'మేక యండములు గలది. ఇంద్రుఁడు వృషణములులేక యున్నాఁడు. కావున మేకయండములను దీసి యింద్రుని బీజయుతునిఁగాఁ జేయఁగోరెదము.

ఆ॥ అఫల మైనమేక ♦ యామిషంబును మీకుఁ, గనివి గూర్చుఁగాక ♦ ధరణిజనము
లట్టిదాని నొస గ ♦ యజ్ఞఫలమునకు, హాని రాకయుండు ♦ నని వచింప. ౪౯౨

అఫలము = బీజములేనిది, ఆమిషము = మాంసము.

తా త్ప ర్య ము.

యజ్ఞములంపు మనుష్యులు వృషణహీనమైన మేకమాంసము నిచ్చిరేని మీరు దానితోఁ దృప్తిపొంది యజ్ఞఫలమునకు హానిరాకుండఁ జేయుఁడు.'

చం॥ దివిజుల నాలకించి పితృ♦దేవత లప్పుడు మేకబీజము
ల్దివిచి సురేంద్రునందుఁ దివి♦లించిరి, నాఁటనుగోలె బీజముల్
దవులనిమేకమాంసమును ♦ దాపు భుజించుచు యజ్ఞకర్తలీ
ఱువుల ఫలంబు లీయఁగను ♦ మేలొని రాపితృదేవతల్ దమిన్. ౪౯౩

తా త్ప ర్య ము.

దేవతలు చెప్పిన మాటలు విని పితృదేవతలు మేకబీజములుదీసి యింద్రునకుఁ దగిలించిరి. ఆదినము మొదలు బీజములులేని మేకమాంసమును దాము భుజించి యజ్ఞముచేసినవారికి మునపటివలె యజ్ఞఫలము విశేషముగ నీయసాగిరి.

ఆ॥ గౌతమర్షి తపము ♦ కలిమిఁబలంబున, మేషవృషణుఁ డగుచు ♦ మేషవాహుఁ
డమరె నాఁట గోలె ♦ నాశ్రమంబును జొచ్చి, సతీదరింపఁజేయ♦మతిదలంపు. ౪౯౪

తా త్ప ర్య ము.

గౌతమమహర్షితపముబలముచే నాఁటనుండి యింద్రుఁడు మేషవృషణుఁడయ్యెను. నీ వీ యాశ్రమములోఁ బ్రవేశించి యవాల్య దరించునట్లు సంకల్పింపుము.

—* అహల్యాశాపమోక్షణము *—

సీ॥ అనుచు వాక్రుచ్చిన♦ముని వాక్యములు విని, సహలక్ష్మణుఁడు రామ♦చంద్రుఁ డంత
నినఘుండు కౌశికుం♦డును మున్నుగా నేగ, గౌతమాశ్రమ మేగి♦కాంచె నందు
వరమహాభాగను♦గురుతపోద్యోదిత, దుర్భర తేజను♦దుర్నిరీక్షుఁ
బనివడి నలువచే♦తను సమానుషరూప, గాఁగ మాయామయి♦కరణి సృష్ట
తే॥ మంచు కప్పిన మబ్బున♦మాటువడిన, చిండుఁజందురువో లెన♦నుండుదాని
నీటఁబ్రతిబింబితం బయి♦నెగడుచున్న, యెండయనఁ దేఱి చూడరా♦కుండుదాని.
౯౯౫

వాక్రుచ్చిన = చెప్పిన, గురుతపోద్యోదిత దుర్భర తేజను = గొప్పతపస్సుచేఁ గలిగిన విశేష తేజస్సుగలదానిని, మహాభాగను = తపస్సనెడి మహాభాగ్యము గలదానిని, దుర్నిరీక్షు = శాపాంతము వఱకు దేవదానవులకును మనుష్యులకును చూచుటకు సాధ్యముకానిదానిని; అమానుషరూప = మనుష్యులందులేని సౌందర్యముగలది. నలువచేత = బ్రహ్మచేత. నలువ = నాలుగువాలు (ముఖములు) గలవాఁడు. మాయామయి = మాయచే సృష్టింపఁబడినది. "దర్శనమాత్రేణాహల్యామపాపాం చకార"-వి. పు. ౪. ౧౪ చూపుమాత్రముచే నహల్యను పాపరహితురాఁగా జేసెను.

తా త్ప ర్య ము.

అని విశ్వామిత్రుఁడుచెప్పగా విని లక్ష్మణుతోడ రామచంద్రమూర్తి విశ్వామిత్రు ముందుంచుకొనిపోయి గౌతమాశ్రమముఁ బ్రవేశించి యందు తపమును భాగ్యముగాఁగలదానిని, గొప్పతపస్సుచే లభించిన తేజోవిశేషము గలదానిని, నింతవఱకు దేవదానవమానవులకుఁ గానరానిదానిని బ్రహ్మచే మనుష్యులందు లేని సౌందర్యముగలదానినిగా మాయచే సృజింపఁబడినదానివలె నుండుదానిని మంచుకప్పినట్టియు - మబ్బుక్రమ్మినట్టియు చంద్రకాంతి వలెనుండు దానిని, నీటిలోఁ బ్రతిఫలించిన సూర్యునియెండవలెఁ జూడ సాధ్యముగానిదానిని జూచెను.

౬౦॥ శ్రీరామచంద్రుఁ డాశ్రమ, ధారిణిఁ జేరంగ శాప♦తాపము వాయఁ
నారీమణి తనపూర్వా, కారంబున భువనములకు♦గనఁబడె మరలన్. ౯౯౬

ఆశ్రమభూమిని శ్రీరామచంద్రమూర్తి ప్రవేశింపఁగానే శాపతాపము తొలఁగుటచే నా యహల్య పూర్వమున్నరూపమున లోకములకుఁ గాన వచ్చెను.

సీ॥ రామలక్ష్మణు లంత♦నామెకు మ్రొక్కిన, మదిరాక్షి గౌతము♦మాటఁ దలఁచి
వారలు పూజ్యు లం♦చారసి పాద్యంబు, నర్ఘ్యంబు నిచ్చిన♦నందుకొనియెఁ

గాకుత్థ్సుఁ డంతట ♦ నాకంబునందుండి, సుమవృష్టి గురిసెను ♦ సురలు దేవ
దుందుభిస్వనములు ♦ క్రమ్మగ మొరయంగ, మేలుమే లంచును ♦ మెచ్చి రింకఁ
తే॥ ఘోరతపమున శుద్ధ యూ♦వారిజాక్షి, స్వీకరించుచు గౌతమ♦ర్షి ప్రవరుఁడు
రాముఁ బూజించె నాముని♦రాజుచేతఁ, బూజలను బొంది రాముండు ♦ పోవఁ
దొడఁగె. ౬౬౭

శ్రీరామలక్ష్మణు లామెకు నమస్కరింపఁగా నామెయు వారవతారమూర్తు లనిన గౌతమమూటఁదలంచి పూజ్యులని వారికి నర్ఘ్యపాద్యము లిచ్చెను. రామచంద్రమూర్తి దానిని గ్రహించెను. దేవతలు దుందుభులు మొరయించి మేలుమేలని యామెను మెచ్చిరి. ఈ విధముగా శ్రీరామానుగ్రహముచేతను నింతకాలము చేసిన తపస్సుచేతను బరిశుద్ధురాలైన యామెను గౌతమమహాముని పరిగ్రహించి రామచంద్రమూర్తినిఁ బూజించెను. ఆ మునీశ్వరునిచేఁ బూజింపఁబడి రామచంద్రమూర్తి పోవఁ బ్రయాణమయ్యెను.

"Kumarila says 'In the same manner, if it is said that India was the seducer of Ahalya, this does not imply that the God India committed such a crime but Indra means the Sun, Ahalya (from Ahna and li) the night, and as the night is seduced and ruined by the sun of the morning, there is India called the paramour of Ahalya.' "— Maxmuller's History of Sanskrit Literature, page 530.

౫౦-వ సర్గము

సీ॥ తమ్ముఁడు దోడు రా ♦ నమ్మునిమున్నుగా, నీశాన్యదిక్కుగా ♦ నేగి జనకు
సవనవాటముఁ జొచ్చి ♦ సవురు నాలోకించి, మునివహ్నితోడ రా♦ముండుపలికె
యజ్ఞసామగ్రి య♦త్యంతము శ్లాఘ్యంబు, వివిధదేశాగత♦ప్రవరులు
వేదాధ్యయనరతు♦ల్వీనవే లున్నారు, పరమఋషీశు♦వాటములును
తే॥ శకటశతసంకులం బయి♦ప్రకటమయ్యె, నెందునిలువంగ మన కిటఁ♦బొందుసనిన
జలము నిండారి జనకల♦కలము లేని, తలము విధియించె నమ్మని ♦ జలజభవుఁడు.
౬౬౮

విశ్వామిత్రుఁడు ముందుపోవుచుండఁ దోడఁ దమ్ముఁడు రాఁగా నీశాన్యదిక్కుగాఁ బోయి జనకుని యజ్ఞప్రదేశము నందముఁ జూచి శ్రీరామచంద్రమూర్తి యిట్లనియె. మునీంద్రా! యజ్ఞమునకుఁ గావలసిన సంభారములు మిక్కిలి శ్లాఘ్యమై యున్నవి. నానాదేశములనుండి వచ్చిన బ్రాహ్మణశ్రేష్ఠులు వేదాధ్యయనమందుఁ బ్రీతిగలవారు వేలకొలఁదు లున్నారు గొప్ప ఋషీశ్వరు లుండు ప్రదేశము లనూర్లకొలఁది బండ్లచే నిండియున్నవి. ఇట్టిచోట మన మెందు నిలువనగునో చెప్పుమనిన విశ్వామిత్రుఁడును జలసమృద్ధిగలిగి జనుల సందడిలేని ప్రదేశముగాఁ జూచి మన మిందుండ మని యేర్పాటు చేసెను.

దీనివలనఁ దపస్వులకు జనసమర్దములేక నీటికి సమీపముగ నుండు ప్రదేశము ముఖ్యమని యేర్పడుచున్నది. "ప్రభూతైధోదకేగ్రామే యత్రాత్మాధీనం ప్రయమణం శత్రవాసో ధర్మ్యే బ్రాహ్మణస్య" యని యాపస్తంబులు.

క॥ మునివర్యుఁడు కౌశికుఁ డటఁ, జనుదెంచుట నాలకించి ♦ జనకుఁడు భక్తిం
దనదుపురోహితవర్యుని, ననఘు శతానందుఁ గూడి ♦ యచటికి వచ్చెన్. ౯౯

తాత్పర్యము.

మునిశ్రేష్ఠుఁడైన విశ్వామిత్రుఁడు వచ్చినవార్త విని జనకమహారాజు భక్తి యుక్తుఁడై తన పురోహితుఁడైన శతానందునితోఁగూడి యా విశ్వామిత్రుఁడున్నచోటికి వచ్చెను

—* శ్రీరామాదులు మిథిలకుఁ బోవుట *—

చ॥ ఇటు లరుదెంచి యమ్మునిమ ♦ హేంద్రునిఁ గొల్చుచుండ నింతలోఁ
దటుకున బుత్విజుల్ విధిహి ♦ తంబుగ నర్ఘ్యము పాద్య మీయఁ బ్ర
స్ఫుటమతి వానిఁ గైకొనుచు ♦ భూపతి నేమము సప్తతంతుసం
ఘటనము ప్రశ్నచేసి బుధ ♦ కాండములక్ మతి గారవించుచున్. ౧౦౦౦

సప్తతంతువు = యజ్ఞము

తాత్పర్యము.

ఇల్లువచ్చి యీ మునిరాజును సేవించుచుండు నంతలో బుత్విజులు జాగులేక శాస్త్రప్రకారముగ నర్ఘ్యము పాద్య మీయఁగా సంతోషముచేవికాసమునొందిన మనస్సుతో వానిని గైకొని రాజుక్షేమవార్త యజ్ఞము చక్కఁగా జరుగుచుండుట ప్రశ్నించి బుధేశ్వరుల నందఱ గారవించుచు.

ఉ॥ ముచ్చట లాడుచుండు ముని ♦ ముఖ్యునిఁ జూచి నరేంద్రచంద్రుఁ డో
సచ్చరితా! మునీశ్వరుల ♦ సంఘముతోడన యాసనంబునం
దిచ్చమెయి స్వసింపు మని ♦ యెంతయు వేఁడిన నట్ల చేసి యిం
పచ్చుపడంగ నీవు భవ ♦ దాసనముం గొను మంచుఁ బల్కినన్. ౧౦౦౧

తాత్పర్యము.

సంభాషించుచున్న ముసీంద్రుని విశ్వామిత్రునిఁ జూచి రాజశ్రేష్ఠుఁడగు జనక మహారాజు "ఓసాధుచరిత్రా! యీ మునీశ్వరులతో నీ యాసనంబున నీ యిష్ట ప్రకారము కూర్చుండుము." అని మిక్కిలి ప్రార్థింపఁగా నట్లుచేసి, రాజా! నీవునునీ యాసనంబునఁ గూర్చుండు మని చెప్పఁగా.

క॥ జనకమహీపతి ఋత్విజ, గ్రహసహితుం డగుచు మంత్రిసంఘంబులతోడ
దనమపురోధలతో నా,సనములఁ గూర్చుండి గాధిసంభవుఁ బలికెన్. ౧౦౦౨

తాత్పర్యము.

జనకమహారాజు ఋత్విక్కులతోడను మంత్రులతోడను పురోహితులతోడను నాసనములఁ గూర్చుండి విశ్వామిత్రునితో నిట్లనియె.

సీ॥ నేఁడుగా మునిచంద్ర! నే జేయునీయజ్ఞ,మున పుణ్యఫలమును బొందఁ గంటి
నేఁడుగా దేవతా నికరంబు నీ కృత్య,సామగ్రి జేసెను సఫలముగను
నేఁడుగా మహనీంద్ర! నీ విటువచ్చుట, కతన ధన్యుఁడనైతి త్రోత్తలమున
నేఁడుగా పుణ్యాత్మ! నీయగ్రహమును, జన్మ మెత్తట యయ్యె సార్థకంబు
తే॥ పడయుకొండుగినంబు లేపర్వడియెఁ గొఱఁత, యజ్ఞపూర్తికినెద రీయార్యవర్య
లంతగాగార్చులై వచ్చు నమరవితతి,నసఘు! నర్చింపఁ దగునని యడిగె మఱియు. ౧౦౦౩

తాత్పర్యము.

మునీంద్రా! నిన్ను నర్చించుటచే నేను చేయుయజ్ఞముయొక్క పుణ్యఫలమును నేఁడుగదా పొందఁగలిగితిని. నేఁడుకదా యీయజ్ఞమున్నకై కూర్చిన పదార్థములన్నిఁ దేవతలు ఏతెంచిరి. నేఁడుకదా నీవువచ్చిన కారణమున నేను భూమియందు ధన్యుఁడనైతిని. పుణ్యాత్మా! నీయనుగ్రహముచేత నేను భూమిపైఁబుట్టుట సార్థకమయ్యెను ఇఁక యజ్ఞము పూర్తియగుటకుఁ బండ్రెండుదినములు కొఱఁతయున్నట్లు ఋత్విజులు చెప్పుచున్నారు. అంతట హవిర్భాగముఁ గైకొన దేవతలు వస్తారు. వారిని దర్శింపఁదగునని నీవంత వఱకు నిందే నిలువవలయు ననిప్రార్థించి, మఱియు నిట్లనియె

సీ॥ ఏవారలయ్య యీదేవపరాక్రముల్, వారణపంచాస్యపరమగతులు
వీరులు వ్యాస్రోరుసృమభసంకాశులు,జలజతలోచనల్ సరసనుతులు
కరవాలతూణీరశరచాపధారులు, నాశ్వినేయసమానహరితనులు
తొలకరించుచునున్న మొలకప్రాయమువార, లిచ్చమై దివినుండియిలకుడిగిన
తే॥ యమృతభోజను లట్టుల యమరువారు
మఱి ఛవీంగితచేష్టాప్రమాణములను ౧౦౦౧
నొక్కరూపయి కూఁకట్ల నొప్పువారు
వేఱెవరను జెప్పవే నాకు వీరి తెఱఁగు. ౧౦౦౪

ఈ పద్యార్థమునకు ౯౭-౨ పద్యము చూచునది. కూఁకట్లు = పిల్లజుట్టు - ఇందలి 'వీ' లోని వకారము ౮౩ వ పద్యంబునందలి ౫౬ వ యక్షరము.

చం॥ అని జనకుండు పల్కిన మహాత్ముండు గాధిసుతుండు జేని కీ
యనఘపరాక్రముల్ దశరథావనినాథతనూజు లంచు వా
రొని నిజయజ్ఞరక్షణముఁ ; క్రూరనిశాటవధంబునఁ విశా
లను గనఁగొంట వెండి మహిళామణి యైనయహల్యఁ గాంచుటల్. ౧౦౦౫

తా త్ప ర్య ము.

అని జనకమహారాజు ప్రశ్నింపఁగా విశ్వామిత్రుఁడు 'రాజా! యీ దోషరహిత మైన పరాక్రమము గల వీరు దశరథమహారాజు కుమారులు' అని చెప్పి వారు తన యజ్ఞమును రక్షించుటయు క్రూరులైన రాక్షసులఁ జంపుటయు విశాలా నగరమునఁ జూచుటయు నహల్యకు శాపమోక్షణము గావించుటయు.

కం॥ గౌతమసందర్శనమును, ప్రీతిగ వచియించి వీరు ; శ్రీకరుఁడనివి
ల్చేతము రంజిఁ జూడ మ, హాతేజా! కోర్కి గలిగి ; యదుదెంచిరనన్. ౧౦౦౬

గౌతమ మహర్షిని జూచుటయు ప్రీతితోఁ జెప్పి వీరు నీయొద్దనుండు శివుని విల్లు చూచుటకై వచ్చిరని చెప్పెను.

—* ౫౧-వ సర్గము *—

కం॥ మునినుడులను విని గౌతమ,తనయాగ్రణి మేనఁ బులక ; తతు లమరఁగ రా
మునిదర్శనమున నచ్చెరు, గొనుచు శతానందుఁ డనియెఁ ; గుశికాత్మజుతోన్. ౧౦౦౭

పులక = సంతోషముచే నిట్ట నిలిచిన వెండ్రుకల, తతులు = సమూహములు.

తా త్ప ర్య ము.

ఆయనచెప్పినమాటలు విని గౌతముని తనయుఁడైన శతానందుఁడు సంతో షమున మేనఁపులకరింపఁగా రామచంద్రమూర్తి దర్శనమున నాశ్చర్యపడి విశ్వామిత్రునితో నిట్లనియె.

సీ॥ చూపితే మునిరాజ ; సుశ్లోకచరితప,స్విని నాదుజనని రా ; తనయునకును
దెలిచెనే యీసర్వ ; దేహిపూజార్హుని, నాతల్లి రాము వ ; న్యంబు లొసఁగి
చెప్పితే నాతల్లి ; చేటుకాలం బైన, జలిపిన యాదుష్ట ; చరితమెల్లఁ
జేరెనే నాతల్లి ; చెలిమి నాతండ్రిని, దశరథాత్మజశుభ ; దర్శనమున

తే॥ నాదుజనకుండు పూజించె ; నా మహాత్ము, రాముఁ? బూజల నందెనా ; బ్రహ్మవిదుఁడు
స్వాశ్రమాగతుఁ డైనయా ; యనఘుచేఁ? దండ్రిగైకొనెనయ్య నా ; తల్లిమురల?

౧౦౦౮

సుశ్లోక = పుంచికీర్తిగలది - చిరతపస్విని = దీర్ఘకాలము తపస్సుచేసినది.
తెలిచెనే = పూజించెనా? సర్వదేహిపూజార్హుని = సకలస్తదేహధారుల

పూజకు యోగ్యుఁడగువానిని. బ్రహ్మరుద్రాదులపూజకు నర్హుఁడని యర్థము. దీనిచే గౌతమవాక్యమునుబట్టి శ్రీరామచంద్రమూర్తి భగవంతునియవతారమూర్తియని శతానందుఁడు గ్రహించెనని తెలియనగు. వన్యంబులు = అడవిలోఁ బుట్టిన ఫలాదులు.

తాత్పర్యము.

మునీంద్రా! చిరకాలము తపస్సుచేసి కీర్తిసంపాదించిన నాతల్లిని నీరాజకుమారునకుఁ జూపితివా? నాతల్లి యడవిఫలాదులచే సర్వజీవకోటికిఁ బూజ్యుఁడైన యీయనను బూజించెనా? అంత తపస్సుచేసి యంతకీర్తి సంపాదించియుఁ జెడిపోవుకాలమున కామె చేసిన చెడుపడతయంతయుఁ జెప్పితివా? దశరథనందను దర్శన మహిమచే స్నేహభావమున నాతల్లి నాతండ్రితోఁ గలిసికొనెనా? మహామహిమగల యీ రాముని నాతండ్రి పూజించెనా? తన యాశ్రమమునకు వచ్చిన యీ పుణ్యాత్మునిచేత బ్రహ్మవేత్త నాతండ్రి పూజల గ్రహించెనా? నాతండ్రి మరల నాతల్లిని గ్రహించెనా?

కం॥ అని యిట్లు శతానందుఁడు, దను నడిగిన గాధిజుండు ♦ తరుణము చెడకుం
డను జేసితిఁ గర్తవ్యం,బున, రేణుక పతిని బోలె ♦ మునిగౌతమునిన్. ౧౦౦

అని యిట్లు శతానందుఁడు తన్నడుగఁగా విశ్వామిత్రుఁడు సమయము చెడిపోకుండునట్లు చేయవలసినకార్యము చేసితిని. పరశురాముని తల్లి రేణుక తన భర్తను జమదగ్నిని గలిసికొన్నట్లు నీతల్లియు నీతండ్రిని గౌతముని గలిసికొనెను.

ఈ రేణుకావృత్తాంతము భారతంబున నరణ్యపర్వంబునఁ దృతీయాశ్వాసంబున నిట్లు చెప్పఁబడినది.

"ఆజమదగ్ని ప్రసేనజితుండను రాజకూతు రేణుక యనుదాని వివాహంబయి దానియందు రుమణ్వత్సుషేణవసు, విశ్వావసు. రాము లను వారి నేవురుకొడుకులం బడసి వనంబున నుగ్రతపంబు సేయుచు నొక్కనాఁడు వన్యఫలంబులు దేరం గొడుకులు వోయిన రేణుక వారి పిఱుదనపోయి యొక్కసరోవరంబునందు సభార్యండయి జలక్రీడలాడుచున్న చాని మాగ్ధావతీపతి యగు చిత్రరథుం డను రాజుం జూచి కామమోహితయై వ్యభిచరించిన దాని దుశ్చరితం బెఱింగి కోపోన్మాదపరవశుండై

కం॥ తనయుల నలువురఁగ్రమమున, ననిచెఁ జమదగ్ని తనదు ♦ భార్యవధింపఁ
జనసీమూతము పాతక, మని వారలు పలుకకుండి ♦ రత్యనహితులై.

కం॥ కడునలిగి యమ్మునీంద్రుఁడు, గొడుకులకును శాపమిచ్చె ఘోరాటవిలో
జడమతి మృగపక్షులయ, ట్లుడుగక యజ్ఞానవృత్తినుండుండుమచున్.

వ॥ మఱియు నిశితపరశుహస్తరాముం జూచి దీని వధియింపు మని పంచిన వాఁడు గురువచనంబునఁ దల్లిఁ దన్మణంబున వధించిన

కం॥ శమితనిజక్రోధుండై, జమదగ్ని తనూజుసాహసమునకుఁ దనవా
క్యము లంఘింపమికిఁ బ్రస,న్నమనస్కుండై తనూజునకు నిట్లనియెన్

వ॥ నావచనంబున నతిదుష్కరంబైన కార్యంబు నేసితి నీ కిష్టంబైనవాని నెల్లను వేఁడుమిచ్చెదనని న రాముండు సంతుష్టహృదయుండై మదీయజనని గోషమిముక్తయై జీవించియుండునట్లును సహోదరులు శాపవిముక్తులయి యెప్పటియట్ల యుండునట్లును సమరంబున నా కప్రతిహతశక్తియు దీర్ఘాయువుంగాఁ బ్రసాదింపుఁ డని తండ్రివలనం దనయభిమతంబులు వడసి యుండుఁ గ."

ఈసందర్భమున శ్రీభాగవతంబున నీపద్యంబు గానఁగు. 'ఆ॥ పడినవారి మరల బ్రతికింపనోపును, జనకుఁ డనుచుఁ జంపె బాహదగ్న్యఁ, డతఁడు సంపె ననుచు నన్నలఁ దల్లిని, జనకు నాజ్ఞనేఁ జంపఁదగదు'— ద్వి. ౪౭౬.

కం॥మాతల్లి చేరికొనియెం, బ్రీతి న టం చనఁగ ముదము ♦ మొగిసి కొన
ల్యాతనయునిఁ గనుఁగొనుచు మ,హాతేజుఁడు గౌతమర్షి ♦యా హ్లాదుఁ డొడమన్.
౧౦౧౦

అని చెప్పఁగా మిగులఁ దేజోవంతుఁడైన శతానందుఁడు సంతోషించినవాఁడై శ్రీరామచంద్రునిఁ జూచి యిట్లనియె.

తే॥ స్వాగతము నీకు నోరామ♦చంద్ర! మాయ, దృష్టమున నిట్లు వచ్చితి♦,దేశమునకు
నరయఁగ నజయ్య తేజుఁడై♦నట్టగాధి,నందనుఁడు మున్నుగాఁగ నా♦నందమునకు.
౧౦౧౧

తాత్పర్యము.

రామచంద్రా! నీకు స్వాగతము. ఈ దేశమునకు మా యదృష్టముకొలఁది జయింపరాని తేజుగల విశ్వామిత్రుఁడు పిలుచుకొనిరాఁగా సంతోషముగ వచ్చితివి.

తే॥ తెలియుదే రామ! నిస్తుల♦తేజుఁడైన,కౌశికుఁ డెన్న రా నట్టి♦గడుసుఁదపము
చేత బ్రహ్మర్షితను గొన్న ♦శిష్టవరుఁడు,నీకు శివతాతి యంచును ♦నెన్తునమున.
౧౦౧౨

నిస్తులతేజుఁడు = అసమానతేజముగలవాఁడు - శివతాతి = మేలుచేయువాఁడు. "శివతాతి శ్శివంకర" యని నిఘంటువు.

తా త్ప ర్య ము.

రామచంద్రా! నీ వెవని వెంబడి వచ్చితివో యట్టి విశ్వామిత్రుఁ డెట్టివాఁడో నీకుఁ దెలియునా? అసమాన తేజముగల యీ విశ్వామిత్రుఁడు ఘోరమైన తపముచేసి బ్రహ్మర్షితనమును సంపాదించినవాఁడు. శిష్టులలో శ్రేష్ఠుఁడు. ఈ యన నిన్నుఁ దోడుకొనివచ్చుట తన మేలునకై కాదు. నీకు శుభముఁ గూర్పఁ గోరి నిన్నుఁ దోడుకొనివచ్చెను.

క౦॥ ధన్యుఁడు గలుగఁడు రామా, యన్యుఁడు నీకంటె భువన మందుం దెండు నసా
మాన్యతపోబలుఁ డగునీ,మాన్యుఁడు నీరక్షకుఁ డయి మహిఁ వెలయుటచేన్.

౧౦౧3

రామా! యితరఋషీశ్వరులకు లభ్యముగాని తపోబలముగల యీపూజ్యుఁడు నీకు రక్షకుఁ డయి యొప్పును - గావునఁ బ్రపంచమందు నీకంటె ధన్యుఁడు వేఱొకఁడు గలుగఁడు.

క౦॥ వినుమా విశ్వామిత్రుని, ఘనమాహాత్మ్యంబు నీవు ♦ కడమ వడక యె
ల్లను మానితగతి నే వా, కొనవాఁడను నతనిబలము ♦ గుణములుఁ జరితల్.

౧౦౧౪

ఈ విశ్వామిత్రుని గొప్పమహిమను, గుణము, చరిత నీకుఁ గొఱఁతలేక చెప్పెదను వినుము.

శ్రీరాములకు శతానందుఁడు విశ్వామిత్రపూర్వవృత్తాంతంబుఁ దెల్పుట

సీ॥ ఈధర్మశీలుఁడు ♦ పృథ్వీశుఁడై యెంత, యేనికాలము ప్రజ ♦ నేలినాఁడు
సకలవిద్యలనేర్చి ♦ జనహితరతుఁ డయి,ధర్మజ్ఞుఁ డనకీర్తి ♦ దనరినాఁడు
అజనిపుత్రుఁడు కుశుఁ♦డాతఁడు కుశనాభుఁ,డనియెనాతఁడుగాధిఁ♦గనియెనయ్య
గాధితనూజుఁ డీ♦కౌశికబ్రహ్మర్షి, నెక్కువేలేఁడు లీ♦పృథ్వి నేలు

తే॥ చుండియొకనాఁడునిజచమూ♦వ్యూహయుక్తి,నఖిలమేదినిగలిగిన♦యాశ్రమములు
బట్టనంబులు నేఱులుఁ ♦ బర్వతములు,సంచరించుచొకానొక♦సమయమునను.

చమూవ్యూహయుక్తిఁ = సేనాసమూహముతోడ ౧౦౧౫

తా త్ప ర్య ము.

ఈధర్మస్వభావుఁడు చాలఁగాలము ప్రజాపాలనము చేసెను. విద్యలన్నియు నేర్చి జనులకు హితముచేయుటయందుఁ బ్రీతిగలవాఁడయి ధర్మజ్ఞుఁ డనకీర్తిఁ బ్రకాశించెను. బ్రహ్మకొడుకు కుశుఁడు. కుశునికొడుకు కుశనాభుఁడు. ఆయన కొడుకు గాధి. గాధికుమారుఁ డీ విశ్వామిత్ర బ్రహ్మర్షి. ఈయన యనేకసంవత్సర

ములు రాజ్యముచేయుచుండి యొకనాఁడు సేనాసమూహముతో భూమియందం తయుఁగల ఆశ్రమములు - పట్టనములు - నదులు - కొండలు తిరుగుచు నొక్క వాఁడు.

పట్టనశబ్దము సంస్కృతమైనపుడు ణత్వము లేదు. పట్టనము. పంస్కృతనిఘంటువులందును గ్రంథములందును వైయాకరణమతంబునను ష్ట్న, ష్టన శబ్దములుగలవుగాని 'పట్టణ' మని లేదు. దీని కనుగుణముగా "ఘనశౌర్యుండు సిరంగరాయ నరలోకస్వామి తోఁబుట్టురా । మనృపాలాగ్రణిసహ్యజాంబుధి పయోమధ్యోర్వి శ్రీరంగపట్టన లంకానగరంబు ఘ్న్యాజనవీడావార్తలేకుండఁ గైకొనియెఁ మిత్రభవోపకారి నిరపేక్షుండై విచిత్రంబుగ." అని వసుచరిత్ర. 1-ఆ. అవతారిక 76-పద్యంబునఁ గస్పష్టము. ఇట్లుండ నిర్వచనోత్తరరామాయణంబున 6-ఆశ్వాసంబున "రణవిజయము గైకొనిపట్టణ ముర్వీసుభటసంకటంబుగ భాస్వ। న్మణిగణధనములు మొనలుగఁ । దృణముతుదిగఁ జూఱగొనియె దివిరి వెసన్" అని 79-వ పద్యంబున ముదితమైయున్నది. శబ్దకల్పద్రుమంబున "పట్టనమ్. క్లీ. పటంతిగచ్ఛంతి వణిజో యత్ర- (పటగతౌ + బాహులకాత్ తనన్) పత్తనమ్" అనియున్నది. పట్టనశబ్దవికృతి పట్టణము.

కం॥ నానావృక్షసమాకుల, మై నానామృగవిహంగ♦మాకీర్ణంబై
దానవదేవాన్వితమై, మానితమై సాధుహరిణ♦మంజుల మగుచున్. ౧౦౧౬

నానావృక్షసమాకులమై = అనేకవిధములైన చెట్లచేఁ గలియఁబడినదై; నానామృగవిహంగమాకీర్ణంబై = పెక్కువిధములయిన మృగములచేఁ గలిసినదై, దానవదేవాన్వితమై = దానవులతోను దేవతలతోను గూడినదై, సాధుహరిణ మంజులము = సాధువులగు జింకలచే మనోహారమై.

ఆ॥ అగ్నికల్పులౌ మ♦హాత్ములచేతను, దపము సేయుధన్య♦తములచేత
దివ్యతేజులైన♦ దేవర్షివరులచే, బ్రహ్మఋషులచేఁ♦ బ్రబలుదాని. ౧౦౧౭

అగ్నికల్పులు = అగ్నితోసమానులు. కల్పశబ్దత్యయము కొంచెము తక్కువను సూచించును.

ఆ॥ వారిభక్షకులును ♦ వాయుభక్షకులును, భూజశీర్ణపర్ణ♦భోజనులును
ఫలము లారగించి ♦ పరివర్జితక్రోధు, లైనవారు దాంతు♦ లైనవారు. ౧౦౧౮

వారిభక్షకులును = నీళ్లాహారముగాఁగలవారును - భూజశీర్ణపర్ణభోజనులును = చెట్లనుండి రాలు యాకులను దినువారును (చెట్లయండిలి యాకులు కోయుట హింస యని రాలినయాకులనే ఋషులు భక్షింతురు). పరివర్జితక్రోధులు =

వదలిపెట్టఁబడిన కోపగుణముకలవారు. దాంతులు = ఇంద్రియనిగ్రహముగల వారు.

క॥ రిసులును జపపర్వైఖా,నసులును మఱి వాలఖిల్య॥నానామునిరా
డ్విసరంబులు పొలుపారఁగ, నసమం బై బ్రహ్మలోక॥మనఁ దగు చానిన్.౧౦౧౯

రిసులు = ఋషులు - ఋషిశబ్దభవము రిసిగాని రుసిగాదు. వైఖానసులు = వానప్రస్థులు - ఈ యర్థమునసే రామాయణమునఁ బ్రయుక్తము - విఖనస ఋషివంశమువారు వైఖానసులు. విఖనసశబ్దము బ్రహ్మపర్యాయముగ శ్రీభాగవతంబునఁ గలదు. "నఖలగోపికా నంఖనోభవా, నఖలదేహినా మంత రాత్మదృక్ విఖనసార్థితో విశ్వసృష్టయే, సఖఉదేయివాఁ సాత్వతాం కులే." —గోపికాగీతలు. దీనినలన వైఖానసశబ్దమండలి ఖకారము వర్గద్వితీయాక్షరమే కాని కొండఱు వ్రాయునట్లు వర్గచతుర్థవర్ణము కాదు.

౧౦౧౪ — ౧౦౧౯ తాత్పర్యము.

నానావిధములగు చెట్లతోను పెక్కువిధములగు మృగములతోను బఱ్ఱుల తోను దానవులతోను దేవతలతోను గలిసి సాధువులగు జనులచే మనోజ్ఞమై యగ్నితో సమానులగు మహాత్ములచేతను, తపముచేయు ధన్యులచేతను, దివ్య తేజముగల బ్రహ్మఋషులచేతను బ్రబలిసి పై జలమే యాహారముగాఁ గల వారును, చెట్లనుండి రాలిన యాకులు దిని జీవించువారును, ఫలములు దిను వారును, క్రోధమును జయించినవారును, నింద్రియనిగ్రహము గలవారును, నగు ఋషులును, జపశీలురై న వానప్రస్థులును, వాలఖిల్యులలోనగు నానాముని జనసమూహంబులు గలిగి యసమానమై బ్రహ్మలోకమా యసఁదగియుండు వసిష్ఠాశ్రమమును గాంచెను.

॥ ౫౩ వ సర్గము. విశ్వామిత్రుఁడు వసిష్ఠు నాశ్రమంబునకుఁ బోవుట ॥

చం॥ ఘనుఁడు వసిష్ఠునాశ్రమముఁ ॥ గాంచి ముదంబును జెంది చొచ్చి స
ద్వినయవిధేయతాగరిమ ॥ వీరుఁడు తజ్జపశీలుచెంతకున్
జని ప్రణతుల్ ఘటింప మునిచంద్రముఁ డోనృపవర్య సేమమూ
యని యుచితాసనం బిడిన ॥ నం దుపవిష్టుఁడు నయ్యె నీతఁడుఁ. ౧౦౨౦

ఘనుఁడు, వసిష్ఠునాశ్రమము = గొప్పవాఁడగు వసిష్ఠునియొక్క యాశ్రమము, ఉపవిష్టుఁడు = కూర్చుండినవాఁడు.

తాత్పర్యము.

ఇట్లు మహాత్ముఁడగు వసిష్ఠు నాశ్రమముఁ జూచి సంతోషించి లోపలఁ బ్రవేశించి వినయవిధేయతల యతిశయముంచే వీరుఁడైన విశ్వామిత్రుఁడు జపశీలుఁ

. ప్రైన వసిష్ఠు సమీపమున కరిగి నమస్కారములు చేయఁగా నామునీశ్వరుఁడు రాజేంద్రా నేమమా యని యీయనకుఁ దగిన యాసనము సమర్పింపఁగా నం దీయన కూర్చుండెను.

కం॥ ఇం బమర యథాశాస్త్రీ, యంబుగ ముని తెచ్చి మధుఫలాదుల నిడఁ జి
త్తంబునఁ బొంగుచు నానం, దంబున నీయన గ్రహించి ♦ తోషం బలికెన్. ౧౦-౧౧

ఇంబు = ఇంపు - ఆనందము, మధుఫలాదులు = తియ్యనిపండ్లు మొదలయినవి.

తాత్పర్యము.

సంతోషముతో శాస్త్రము విధించినప్రకారము వసిష్ఠుఁడు తియ్యనిపండ్లను దెచ్చియియ్యగా మనస్సున సంతోషించి వాని నీయన గ్రహించి యాబుషీశ్వరుతో నిట్లనియె.

తే॥ కుశలమా మీకుఁ నోమునికులవతంస, నేమమే యగ్నులకు నెల్ల♦శిష్యులకును
భద్రమా లెస్సయానెత♦పంబు జపము, తరులతాదులఫలము♦లు♦దనరునయ్య. ౧౦-౨-౨

తాత్పర్యము.

మునిశ్రేష్ఠా! మీకుఁ గుశలమేకదా? అగ్నులకు శిష్యులకు క్షేమమా? జపము తపము చక్కఁగా జరుగుచున్నదా? చెట్లయందును తీఁగలయందును ఫలములు లభించుచున్నవా? "ఘనుఁడు వసిష్ఠు నాశ్రమము షష్ఠీవిశేషణాం ప్రధమాస్యాత్" అని షష్ఠీవిశేషణమునకుఁ బ్రథమ యగు. "పాండవాగ్రసరుండు ధర్మసుతుఁడన్పిది నీకు నలంఘ్యమిత్రోక్తి"—భారతము.

తే॥ అనిన రాజేంద్రునకు నిట్లు ♦ లనె వసిష్ఠ, మౌని కుశలంబ సర్వంబు♦మూనవేంద్ర
నేమమేకద నీకు నీ♦సేవకులకు, నయినవారికి హితులకు ♦ నంఁతటికును. ౧౦ ౩3

అని యడిగిన యీయనకు వసిష్ఠుఁడు రాజా! యందఱకు క్షేమము. నీకు నీసేవకులకు బంధువులకు మిత్రులకు నెల్లవారికి నేమమేకదా?

సీ॥ ధర్మమార్గం బింత ♦ తప్పక రాజన్య, నీతిమై జనములఁ ♦ బ్రోతువయ్య
నీభృత్యు లెల్లరు ♦ నీవశవర్తులే, కరము ప్రీతిని వారి ♦ నరయుదయ్య
నీశత్రు లెల్లరు ♦ నిర్జితు లేకదా, ఒలకోశమిత్రముల్ ♦ ప్రబలుసయ్య
భార్యలుఁ బుత్రులుఁ ♦ బౌత్రులుఁ గుశలులే, జనులకు హర్షంబు ♦ దనరునయ్య

తే॥ యనుచు వడిఁగినఁగుశలమ♦టంచుఁబలికె,నిట్టులిద్దరుహర్షంబు♦మట్టుమీఱఁ
బుణ్యగాథలఁ గాలంబుఁ ♦ బుచ్చుచుండ, క్షౌతలేంద్రునిఁ బలికెను ♦ జపివరుండు. ౧౦-౩౪

తా త్ప ర్య ము.

రాజేంద్రా! ధ ర్మముతప్పక రాజనీతి ననుసరించి ప్రజల రక్షి ంచుచున్నా వా? నీసేవకులు నీమాటకులోపడి వ ర్తించుచున్నా రా? వారిని దయతో యోగ క్షేమములు విచారించుచున్నా వా? నీశత్రువులండఱు జయింపఁబడిరికదా? చతు ర్విధసేనలయు బొక్క-సములయు స్నేహితులయు సంపత్తి గలదుగదా? పెండ్లా ములు కొడుకులు మనుమలు క్షేమముగ నున్నారుగదా? యనుచు నడుగఁగా నందఱకుఁ గుశలమని యీయన చెప్పెను. ఇట్లు లీయిరువురు సంతోషాతిశ యముచేఁ బుణ్యకథలు చెప్పుచుఁ గాలము పుచ్చుచుండ జపశీలుఁడైన వసిష్ఠుఁ డీ రాజుతో నిట్లనియె.

వసిష్ఠుఁడు విశ్వామిత్రునకు విందు సేయుట

కం॥ అతిథిశ్రేష్ఠుఁడ వీ వో, క్షితిపా! పూజ్యుఁడవు నిన్ను ♦ నేనలతోడన్
మతి గలిగె సత్కరింపఁగ, నితవుగ నంగీకరింపు♦మీ నీ వనినన్. ౧౦-౨౫

రాజా! నీ వతిథులందు గుణముచేతను ఒజ్జచేతను శ్రేష్ఠుఁడవు. కావున నీ పూజ్యుఁడవు. కావున నీ నేనలతోడ నిన్న నాతిథ్యముచే గౌరవింపఁగోరెదను. దీని నీవు హితబుద్ధి నంగీకరింపవలయును.

ఉ॥ అందితి నాతిథేయము మ♦హోత్కట నీప్రియవాక్యులన్, సుధా
తుందిలకందమూలవిని♦తుల్ వనమంచలి వారిగించి యా
నందము బొందినాఁడను, ఘ♦నం బగుతాపకదర్శనంబునన్
జెందితి ధన్యతన్- నెలవె ♦ స్నేహము బాయకు పోయి వచ్చెదన్. ౧౦-౨౬

అని చెప్పఁగా నీప్రియవాక్యులచేత నేయథోచితాతిథ్యము గ్రహించితిని. అమృ తముచే నిండిన కందమూలసమూహములు భుంజించి సంతోషించితిని. గొప్ప దగు నీదర్శనముచే ధన్యుఁడనైతిని. ఋషీశ్వరా! స్నేహము మఱువకుము. సెల విమ్ము. పోయివచ్చెదను.

కం॥ అనుచున్ మఱిమఱి తనఁ బ్రా,ర్థన చేసెడిమానివరునిఁ ♦ దా నిట్టు లనెన్
మునివర! నీ కిష్టం బెది, యొ౬రించెద దాని నడుగు ♦ నర్వీధవుఁడున్. ౧౦-౨౭

అని యీయన మీఁదమీఁదఁ దన్ను నాతిథ్యముగొమ్మని ప్రార్థించు వసిష్ఠు నితో మునీంద్రా! నీ కేది యిష్టమో దానినే నేను జేసెదను.

చం॥ అనఘుఁడు మౌని యంత శబ♦లాఖ్యను దైవతసారభేయినిం
గని వినురమ్ము రమ్ము క్షితి♦కాంతున కేఁ బెరువిందు పెట్టెదన్
జని యిడె వీరి కెల్లరకుఁ ♦ జాలఁగఁ గూర్పుము కోర్కితీరఁ జ
య్యన మధురాన్న పానక ర♦సాయన లేహ్య ఫలాదిభోజ్యముల్. ౧౦-౨౮

శబలాఖ్యను = శబల యను పేరుగలదానిని. శబల యనఁగాఁ బహ్వర్ణము గలది. ఐవతసారభేయి = దేవతల యావు - కామధేనువు

తా త్ప ర్య ము.

ఇట్లీయన యంగీకరింపఁగా వసిష్ఠుఁడు తనకామధేనువును శబల యనుదానిని బిలిచి వేగ రమ్ము - రమ్ము. వినువినుము నేనీరాజునకు విందుపెట్టఁదలఁచితిని ఈయనకు నీయనసేనలకు నెల్లవారికిఁ జాలినంత వారికోరికతీరునట్లు శీఘ్ర ముగఁ దియ్యనియన్నము పానకములు రసాయనములు లేహ్యములు ఫల ములు లోనగు భోజ్యములు కల్పింపుము.

—ఴ ౫౩-వ సర్గము *—

చం॥ అన విని కామధేనువు యథార్థముగాఁ బలుపిండివంటలుఁ
ఘనముగఁ దేనె మధ్యములుఁ ♦ గస్తునికూరలుఁ బప్పు లప్పముల్
గొనకొని యెవ్వ రెవ్వ రవి ♦ కోరెదు రట్టివి యెల్ల రాసు లై
యొనరఁగఁ బాలుఁ బండ్లు రుచి♦రోష్మతరాన్నము గండచక్కెరల్. ౧౦౨౯

ఉ॥ నీ టగుటయ్య పానకపు ♦ నిర్మలపాత్రలు లోనుగాఁగ నే
ర్పాటుగ సృష్టిచేయ ముని♦రాజు నృపాలున కెల్లవారికిన్.
హాటకపాత్రు లంచి సుచి♦రాసనము ల్గొన వారిఁ బంచి వే
పాటిగఁ గుడ్పు వెట్టఁ బరి♦పాటిగ వెండియనంటియాకులన్. ౧౦౩౦

తా త్ప ర్య ము.

వసిష్ఠుఁడు చెప్పిన యామాటలు విని కామధేనువు తగినరీతిని ననేకములైన పిండివంటలు - తేనె - సారాయములు - కస్తునిరుచిగల కూరలు - పప్పులు - అప్ప ములు - లోనైన వివి యవి యననేల యెవరెవరేదేది కోరిరో యవియెల్ల రాసు లుగా సృష్టించి మఱియును బాలు పండ్లు ఇంపైన వేఁడివేఁడి యన్నము కండచక్కెర తియ్యని పానకపు బాత్రములు మొదలైన వేర్పాటుగ సృజిం చెను. అవి చూచి వసిష్ఠుఁడండఱకు నందములైన పీఁటలులోనగు నాసనములు వేసి బంగారుచెంబు లుంచి వెండిపాత్రలలో నందఱకుఁ గ్రమముగా వడ్డించెను.

కం॥ అంతఃపురకాంతలతో, మంతులతో ద్విజులతోడి ♦ మఱిసైన్యముతో
నెంతయు మెచ్చఁగ నృపుఁడ, త్యంతము సంతుష్టి కరి♦దఘ్నముగాఁగన్ ౧౦౩౧

మంతులతోఁ = మంత్రులతో - కరదఘ్నము = కరములోఁతు.

తా త్ప ర్య ము.

అంతఃపురస్త్రీలతోను మంత్రులతోను బ్రాహ్మణాదులతోఁడను సైన్యముల తోను రాజు సంతృప్తికరదఘ్నముగాఁగ చక్కగ భుజించెను.

క॥ ఈపాటను బరిపాటిగ, సాపా టొనరించి మౌని◆సత్తముతో మే
మాపోవఁ గంటి మవఘూ, నీపూజల మెచ్చు వచ్చె ◆నీశక్తులకున్. ౧౦౩౨

ఆపోవఁగంటిమి = తృప్తిపడితిమి.

తా త్ప ర్య ము.

ఈవిధముగ క్రమముగ నందఱు భోజనముచేసి ఋష్యశృంగునితో రాజు అయ్యా! మేము సంతుష్టిచెందితిమి. నీశక్తికి నీవు చేసినపూజకు చాల మెచ్చితిమి. అనిరి.

—◆* విశ్వామిత్రుఁడు తనకుఁ గామధేనువు నిమ్మని వసిష్ఠు నడుగుట *◆—

క॥ మచ్చిక నొక్కటి చెప్పఁగ, సచ్చరితా! కుతుకపడెద ◆శతదశశతముల్
మెచ్చులిడు మేలికదుపుల, నిచ్చెద నా కొసఁగవే ము◆నీశ్వర! శబలన్. ౧౦౩౩

నీ విచ్చిన చనవుకారణముగ నీ కొక్కటి చెప్పఁగోరెదను. నిశ్చలచరిత్రా! నీకు నూఱువేలమంచియావుల నిచ్చెదను. ఈశబలను నా కిమ్ము.

క॥ ఏ యన నాలలోపఁ, మేలైనది శబల చూవె ◆మిత్రసుతేజా
మేలైనవస్తుతతి భూ, పాలిది గద వినవె రత్న◆హారులు రాజుల్. ౧౦౩౪

రత్నహారులు = శ్రేష్ఠపదార్థముల హరించువారు. రత్నం శ్రేష్ఠేమణావపి. జాతౌజాతౌ యదుత్కృష్టం తద్రత్నమభిధీయతే - వి. ప్రతిజాతియందు నేదిశ్రేష్ఠమైనదో దానికి రత్నమనిపేరు. కావ్యరత్నము - కన్యారత్నము - హయరత్నము - స్త్రీరత్నము - పండితరత్నము - ఇట్లు.

తా త్ప ర్య ము.

నీ కేలయంటివా? ఈశబల యావులయన్నిటిలో శ్రేష్ఠమైనది. శ్రేష్ఠమైన పదార్థములన్నియు రాజులయొద్ద నుండవలయును. రాజులు రత్నహారులు. వినలేదా? ఇట్టియమూల్యవస్తువు నీకేల?

చం॥ అన జపినగ్యఁ డిట్లను జనాధిప! యేటికి నూఱువేలు వా
కొనియెద వాల నిత్తు నని ◆కోటిశతంబుల నాల నిచ్చినఁ
గనకపురాసు లిచ్చినను◆గా దెడఁబాయఁగ దీని, నా త్మవం
తుని యశ మెట్టు లట్టు లిది ◆దొల్లదు న న్విడి యెల్ల వేళలన్. ౧౦౩౫

అనఁగా జపముచేయువారిలో శ్రేష్ఠుఁడగు వసిష్ఠుఁడు రాజా! నూఱువేగావుల నిచ్చెద ననియేలయయ్యా చెప్పెదవు? నూఱుకోట్ల యావుల నిచ్చినను భంగారు కుప్పలు కుప్పలుగా నిచ్చినను నీయావు నే నెడఁబాయరాదు. ఆత్మ

జ్ఞానముగలవానిని గీర్తి యెడఁబాయనట్లు నన్ను విడిచి యిది యెప్పుడు నుండఁజాలదు.

ఉ॥ హవ్యముఁ గవ్యము న్బలియు ♦ నగ్నులు హోమము దేహయాత్రయున్
భవ్యగుణాఢ్య! యీసురభి♦పాలనె సర్వముఁ దీర్చుచుండెడ
న్దివ్యము లైనవిద్దియ ల♦నేకము లున్నవి దీనియందు, నా
కవ్యయమోదహేతువు య♦థార్థము సు మ్మిది పాయ నేర్తునే. ౧౦౩౬

ఈ యావుపాలచేతనే దేవతలకుఁ గావలసిన హవ్యము పితరులకుఁగావలసిన కవ్యము - బలి - యగ్నికార్యములు హోమమునకుఁ గావలసిన పదార్థములు దేహయాత్ర. యిదియది యనఁబోల సర్వము దీనితోఁ నేను నెఱవేర్చుచున్నాఁడను. అదియునుగాక దివ్యవిద్యలు పెక్కులు దీనియందున్నవి. నాకు నిది యవ్యయానందమునకుఁ గారణమైనది - ఇది సత్యము. ఇట్టిదానిని నే నెట్లు విడనాడి యుండఁగలను?

ఆవుపాలవిషయమునఁ బూర్వఋషుల యభిప్రాయ మిట్లుండ నేటిమహాత్ములు ఆవుపా లనఁగా నావునెత్తురుగావున గోక్షీరపానము నిషిద్ధ మనుచున్నారు. కలివింతలలో నిది యొకటి.

సీ॥ అంతియకాక య♦నంతము లున్నవి, హేతువు ల్గాన నే ♦ నీయ శబల
నన వసిష్ఠునిఁ జూచి ♦ యనియె గాధిసుతుండు, బంగారుసొమ్ములఁ ♦ బటిమ మాఱు
పదునాల్గువేలద్వి♦పముల నొసంగెద, నాల్గుకర్ణములచే ♦ సవ్యము లగు
హేమరథంబుల ♦ నిచ్చెద నీకును, నెనిమిదినూఱు ల♦హీనజవము
తే॥ లయిన దేశభవంబుల ♦ నశ్వములను, బదియునొక్కండువే లిత్తు ♦ బహుళవర్ణ
యుక్తధేనువులను గోటి ♦ నొసఁగువాఁడ, నీయవే నాకు మానీంద్ర ♦ యాశబలను. ౧౦౩౭

హేతువు లనంతము లున్నవి = అనేకకారణము లున్నవి. (ఇవి విశ్వామిత్రుఁడు పడఁబోవు పాటులు. వసిష్ఠుఁడు దివ్యర్షి కావున కాఁబోవునది ముందుగాఁ దెలిసి కొనెనని గ్రహింపవలయును.)

తా త్ప ర్య ము.

ఇప్పుడు నేను జెప్పినవేకాక యింకను ననేకకారణములచేత నీకు దీని నే నీయను, అని చెప్పఁగా వసిష్ఠునిఁ జూచి విశ్వామిత్రుఁడు బంగారు సొమ్ములచే నలంకరింపఁబడిన పదునాల్గువేల యేనుఁగులను నాలుగు తెల్లని గుఱ్ఱములఁ గట్టిన మంచిబరగాడు తేరులను మిగుల వేగముగలవి దేశమందుఁ బుట్టినని ధృఢ

పదునొకండువేల గుఱ్ఱములను నానావర్ణములుగల కోటియావులను నీ కిచ్చెదను. మునీంద్రా! నా కీ శబల నిమ్ము.

మ॥ నగలో రత్నములో హిరణ్యములొ నా॥నాదేశసామగ్రులో
తగుమాన్యంబులొ భూములో మడులొ కాం॥తాశ్రేణులో యెవ్వి ని
చ్చగ నాసించెద వన్ని నిచ్చెద మునీ॥శా! యీయవే దీని నా,
నగునే యీయఁగ నెంతయే నడుగు మీ॥యన్నేర భూపాలకా! ౧౦౩౫

దీనికిమాఱుగ నీవుకోరినన్ని యాభరణములో మణులో బంగారునాణెములో నానాదేశములనుండు మంచివస్తువులో గ్రామములో మడులో చేలో స్త్రీలనో యెవి కోరినను నీకుఁ దృప్తికరముగ నిచ్చెదను. మునీంద్రా! దీనిని నా కిమ్ము - అని యీయన యడుగఁగా, ఏసిష్ఠుఁడు భూమీశ్వరా! నీ వెంత యడిగి నను నే మిచ్చినను దీని నీ కీయను అనెను. మునీశా! యీయవే యనుటచే ముక్కుపట్టుకొని జపముచేసికొను నీ కీజంజాటమేల? భూమిపాలించువారికిఁగదా సర్వవస్తువులు కావలసియుండును. అట్టివాఁడను గావున నిది నాయొద్ద నుండఁ దగినది, యనఁగా వసిష్ఠుఁడు నీవు భూమిపాలుఁడవైన నగుదువుగాక నే నీయను. భూమినిఁ బాలించువారికి బ్రాహ్మణులతపస్సులసొత్తు కోరవచ్చునా? యని ముసీశ - భూపాల యను శబ్దములందలి యర్థము గ్రహింప నగు.

చం॥ ఇదియ ధనంబు నాకు ధర॥ణీశ్వర! యియ్యదె నాకు రత్న, మి
య్యెడియ మదీయసర్వధన ॥ మయ్యెడిఁ జుమ్ము మదీయజీవితం
బిది యగు దర్శ యజ్ఞము ల॥హీనపుపక్షిణపూర్ణమాస, లి
య్యది చుమి మత్క్రియాఖతుల ॥ కంతకు మూలము గాధినందనా! ౧౦౩౬

ధరణీశ్వర = భూనాయకా - భూమియంతయు నీదేకావున నీకుఁ బదార్థదారిద్ర్యము లేదు. నాకో యిదియొక్కటే ధనము. నీ వీయఁదలఁచిన ధనమైనను నా కిదియే, రత్నమైనను నా కిదియే. నాకుఁగల సర్వస్వ మిదియొక్కటే. నాకు జీవనాధార మిదియే. అమావాస్య - యజ్ఞములు - పున్నములు - భూరిదక్షిణలు దీనివలననే జరుగవలసియున్నవి. నేనుజేయు కార్యములన్నియు దీనివలననే సాధ్య మగుచున్నవి.

గాధినందనా! యనుటచే గాధి యెంతకోఁ భర్తాత్మఁ డని యితరుల ద్రవ్య మాశించినవాఁడు కాఁడని కీర్తిని సంపాదించెనే ఆయన నందనుఁడవు నీ కిట్టి బుద్ధి తగునా? నీయిట్టికార్య మాయనకు సంతోషకర మగునా? యని భావము.

క॥ ఏమిటికి నిప్పుడోజక, మామాటలు పెక్కు లాడ ♦ నన్నిటి నిడు నీ
కామగవి నొనఁగ నేరను, భూమీశ్వర! విడువు ప్రొద్దు♦పోవనిమాటల్. ౧౦౪౦

పనికిరాని మాటలేల? యవి యిచ్చెన నివి యిచ్చెద నని యూరక పలుమాట లాడెదవు. ఈ కామధేనువు నీ విచ్చెదనన్నవి నాకుఁ గావలసినవి నే నడిగిన వెల్ల నిచ్చుచున్నది. ఈయఁగలదు. ఇఁక నీవస్తువులు నాకేల? కావున నీప్రొద్దుపోవని ముచ్చటలు వదలిపెట్టుము.

దీనివలన బ్రాహ్మణులు గోవుల విక్రయింపరా దని సూచన. రాజులు యజ్ఞ దక్షిణగా నిచ్చినవి తమకుఁ బ్రయోజనపడనివి తాము భరింపలేనివి మరల వారికే యిచ్చి వినిమయముగా నేదేని కొంత దీసికొనుట దోషముగాదు.

౫౪ సర్గము. విశ్వామిత్రుఁడు కామధేనువును బలాత్కరించి పట్టుకొనిపోవుట.

సుగంధి॥ ఇట్టు లామునీంద్రుఁ డాడి ♦ యీయ నన్న ధేనువు
బట్టి కట్టి కొంచుఁ బోవఁ ♦ బార్థివుండు బల్మిమెఁ
దొట్టఁగ దురంతచింత ♦ దుఃఖతాప్త యీమ న
న్నిట్టు వాయఁగా మునీంద్రుఁ ♦ డేమి తెప్పు చేసితిన్. ౧౦౪౧

బల్మిమెఁ = బలాత్కారముగ, తొట్టఁగ = నిండఁగ, పాయఁగా = వదలిపెట్టుటకు. సుగంధివృత్తమునకు ర జ ర జ ర గణములు - తొమ్మిదింట యతి.

తాత్పర్యము.

వసిష్ఠుఁ డీ ప్రకారము చెప్పి నేను ధేనువు నీయ ననఁగా నే యీయన బలవంతముగా దానినిబట్టి కట్టి తీసికొనిపోవఁ జొచ్చెను. అప్పు డాశబల మిక్కిలి విషాదము మనస్సున నిండఁగా మిక్కిలి దుఃఖించినదై నన్ను మునీశ్వరుఁ డిట్లు వదలి పెట్టుటకు నే నేమి తప్పుచేసితిని?

క॥ ఏడ్చుచు నుండఁగ న న్ని, ట్లీడ్చుకొనుచుఁ బోవఁజాగి ♦ రీభటు లని తా
నూడ్చుకొని కట్టులను గవి, మూడ్చుచుఁదదభటులఁ జేరి♦మౌనినికటమున్. ౧౦౪౨

నే నేడ్చుచున్నను వదలక యీభటులు నన్నీడ్చుకొని పోవుచున్నా రేయని కట్టులను ద్రెంచుకొని తన్నీడ్చుకొనిపోవువారిని నేలఁబడఁ దన్ని మునీశ్వరుని శబల చేరవచ్చెను.

ఉ॥ కన్నుల నీరు గాఱ నధి♦కవ్యథ నేడ్చుచు గోలుగోలునన్
బన్నగ దేవదుందుభిర♦వంబున ని ట్లను బ్రహ్మపుత్ర యా

పన్నజనావనా! యిటులు ♦ పాయుటకుం గత మేమి నన్ను, నీ
సన్నిధిఁ బాపికొం చరుగ ♦ సాగిరి యీధరణీశుకింకరుల్. ౧౦౪3

ఆపన్నజనావనా = ఆపదనొందినవారిని రక్షించువాఁడా!

తా త్ప ర్య ము.

కన్నులవెంట నీరుకాఁఁుచుండ మిక్కిలిబాధపడుచు గోలుగోలున నేడ్చుచు దేవదుందుభిధ్వనివంటిధ్వనితో 'బ్రహ్మకుమారా! యీపదనొందినవారిని రక్షించువాఁడా! నీవు నన్నువదలిపెట్టుటకు నే నేమినేరముచేసితిని? నీయొద్ద నుండనీకుక రాజభటు లీడ్చుకొని పోవుచున్నారే!' యనెను.

శా॥ తోడంబుట్టువువోలె దుఃఖగరిమ ♦ దోదూయమానా తయై
వాడంజాటిన మోముతో వగచుచుం ♦ బ్రార్థించు నగ్గోవృతో
వీడ న్నే నిను ధేనురత్నమ' కడుఁ ♦ వీర్యాతిగర్వంబునఁ
బాడిం బాసి గ్రహించె ని న్బలిమి భూ♦పాలుండు మోహాంధుఁడై. ౧౦౪౪

దోదూయమానా తయై = పరితాపపడుచున్న మనస్సుగలదై. పాడిఁ = న్యాయమును.

తా త్ప ర్య ము.

దుఃఖాతిశయముచేఁ బరితపించుచు వాడిన ముఖముతోఁ దోడఁబుట్టినదాని వలె నేడ్చుచుఁ బ్రార్థించుచున్న యీ యావుతో వసిష్ఠుఁ డిట్లనియె. ధేనువా! నేను బుద్ధిపూర్వకముగ నిన్ను వదలినవాఁడను గాను. మోహముచేఁ గన్నులు గానక న్యాయముఁ దప్పి రాజు నిన్ను బలాత్కారముగఁ బట్టుకొనిపోయెను.

కం॥ అతండు ధారిణీశుఁ డు,పేతబలుఁడు వీర్యయుతుఁ డిఁ♦కే మన నేనో
వీతబలుఁడ బాఁపఁడ నా,చేత నుఱే మగును వాని♦చేఁతలు మాన్పన్? ౧౦౪౫

అతఁ డీ భూమికంతయుఁ బ్రభువు. దేహబలము సేనాబలము అస్త్రబలము గలవాఁడు, వీరుఁడు. ఇఁక నేనో బలహీనుఁడను, బ్రాహ్మణుఁడను. వానిచేష్టలు మానుపుటకు నాకు సాధ్యమా? అతనిని నే నేమిచేయఁగలను?

కం॥ వానికిఁ గల దక్షౌహిణి,సేన శతాంగాశ్వకేతు♦సింధురయుత మై
జానై; యేమున్నది నా, కానృపు నెదిరింప? నెఱుఁగ♦వా నాస్థితులన్? ౧౦౪౬

ఆయనకో తేర్లు గుఱ్ఱాలు కేతువులు ఏనుగులు వీనితో నందమై యక్షౌహిణిసేనకూడ నున్నది. నాస్థితి నీకుఁ దెలియదా?.

చం॥ అన విని సౌరభేయియు మ♦హా త్మక ! క్షత్ర బలంబునం బలం
బన నగు నయ్య ? బ్రహ్మబల ♦ మా బల మన్నను, నప్రమేయమా
ననుపమ తేజ ! నీమహిమ ♦ మాన్యపుఁ డెంతబలాఢ్యుఁ డయ్యు నీ
కును నధికుండు గాఁడు, వెసఁ ♦ గూల్చెద నాతనిసేన నంతయున్. ౧౦౪౭

అని వసిష్ఠుఁడు చెప్పఁగా విని శబల యిట్లనియె. 'మహాత్మా! క్షత్రియబల మొక ఒలమా ? అదియొక గొప్పగాఁ జెప్పెదవేమి ? బల మనిన బ్రాహ్మణబలమే బలము. నీమహిమ యింత యని కొలఁత చెప్పరానిది. కావున నా రా జెంత బలవంతుఁ డైనను నీకంటె నధికుఁడు గాఁడు. న న్నాజ్ఞాపింపుము. వాని సేనసంతయు నాశముచేసెదను.

క॥ వాని దురాత్ముని దర్పవి,హీనునిగా యుష్మదీయ♦భృశమంత్ర బలా
ధీనను నేఁ గావించెద, మానీశ్వర ! యాన తీయుమా యని తన్నున్. ౧౦౪౮

యుష్మదీయ = నీయొక్క - భృశ = గొప్పదగు - మంత్రబల = మంత్ర బలముచే - అధీనను = ఒలసంపత్తి గలదానను.

తా త్ప ర్య ము.

'మునీంద్రా ! బలమే న్యాయ మను దుష్టబుద్ధిగల యతనిని బలహీనునిగా నీ మంత్రబలముచే బలసంపత్తిగల నేను జేసెదను. నీ వాజ్ఞయిమ్ము.'

క॥ వేఁడెడిశబలకు నమ్ముని, యేఁ డానతి యిచ్చె రిపులు ♦ తిచ్చ వడంగాఁ
బోఁడిమి సెడఁ గల్పింపుము, వాఁడిమగల ననిన శబల ♦ వంచలకొలఁదిన్. ౧౦౪౯

అని తన్నుఁ బ్రార్థించుచున్న శబలతో మునిరాజు 'శబలా! శత్రువులు నివ్వెఱ పడునట్లు వారిరూపము చెడునట్లు చేయఁగల శూరులను సృష్టింపుము' అని యనుజ్ఞయిచ్చెను.

* కామధేనుకల్పిత సైన్యముచే విశ్వామిత్రసేన నాశమగుట *

క॥ శూరుల రిపుచయభయదా,కారులఁ బ్లవుల నంతఁ ♦ గల్పించెను హుం
భారవమున; వారు చమూ,వారంబును రూపుమాపి ♦ వఱలఁగఁ గనుచున్. ౧౦౫౦

రిపుచయ = శత్రుసమూహములకు, భయద = వెఱపు కలిగించు; ఆకారులన్ = రూపములు కలిగినవారిని, చమూవారమున్ = సేనాసమూహమును,

తా త్ప ర్య ము.

శత్రుసమూహములకు భయముకలిగించు శూరులగు పప్లవు లను వారిని హుంభారవముచేతనే కల్పించెను. వారు విశ్వామిత్రుని సేననంతయు రూపు మాపి విజృంభించిరి.

ఉ॥ క్రోధకషాయితాక్షుఁ డయి ♦ ఘోరశరంబులఁ బప్లవాళి దు
స్సాధపరాక్రముండు ధర ♦ సాల్వడి వీఁచ మడంగఁ గూల్చినన్
గాధితనూజుపైఁ ఒఱపెఁ ♦ గ్రమ్మఱ ధేనువు పట్టసావళీ
సాధనధారులన్ యవన ♦సంఘములన్ శకసైన్యకోటులన్. ౧౦౫౧

క్రోధకషాయితాక్షుఁడు=కోపముచే నెఱ్ఱనగు కన్నులు గలవాఁడు, సాల్వడి=నిస్సారమై; యవనులు = Ionians.— Iavones Ionians అయ్యెను.

తా త్ప ర్య ము.

అది చూచి సాధింపరాని పరాక్రమముగల విశ్వామిత్రుఁడు కోపముచే నెఱ్ఱనగు కన్నులుగలవాఁడై భయంకరబాణములచే పప్లవులను జచ్చి భూమిమీఁద నిస్సారమై పడునట్లు కూల్చఁగా నాగోవు విశ్వామిత్రుమీఁదఁ బట్టసములు ధరించిన యవనశకసేనలగుంపులను విస్తారముగఁ బంపెను.

ఉ॥ వారలు కారుచిచ్చున ♦వారణవిక్రమకేళికారతిన్
భూరమణోరుసైన్యమున ♦ బూర్ణముగా దహియించి వైచినన్
స్మారతరాస్త్రకోటులను ♦ మూల్చెను వారల నెల్లఁ గింకరిన్
ధారణిఁ బీల్గుపెంటలుగఁ ♦ దద్దపడన్ గుది గ్రుచ్చినట్లుగన్. ౧౦౫౨

ఆయవనులు శకులు కారుచిచ్చడవిపైఁ బడినట్లు సేనలమీఁదఁ బడి నివారింపరాని పరాక్రమక్రీడయందలి ప్రీతిచే రాజుసైన్యమును దహింపఁగా వారినందఱను కోపముచేఁ స్మారములైన యస్త్రకోటులచేఁ గూల్చి పీనుఁగుపెంటలు కావించెను.

* ౫౫-వ సర్గము *

సీ॥ చటులవిశ్వామిత్ర ♦శస్త్రాస్త్రనిర్దగ్ధ, సేనలఁ గాంచి వ♦సిష్ఠమునియు
శబల! సృజింపుము ♦ సత్వరంబుగ యోగ, బల మాశ్రయించుచు ♦ బలఁగములను
నని నిదేశించిన ♦ నదియు హుంభారవం,బున సృష్టిచేసెఁ గాం♦భోజసమితి
బొదుగునఁ బప్లవ♦పూగంబుఁ గల్పించె, యోనిని యవనాళి ♦ నొదువఁ జేసె;
తే॥ సృష్టి గావించె శకుల శ♦కృత్స్నదేశ, మునను; మ్లేచ్ఛకిరాతాళి ♦ పొడమె ధేను
రోమకూపాళి; వారెల్ల ♦ ద్రుంచి రతిమి, సరధగజఘోటభటముగ♦స్త్రోపునేన.
౧౦౫౩

భయంకరమైన విశ్వామిత్రు శస్త్రాస్త్రములచేఁ గాలిపోయిన సేనలఁ జూచి వసిష్ఠుఁ డోశబలా! శ్రమముగ నింకను యోగబల మాశ్రయించి సృజింపుమని యాజ్ఞ చేయఁగా నదియును హుంకారమునఁ గాంభోజసేనలను బొదుగునఁ బ్లవసమూహమును యోనియందు యవనులను వేఁడపుట్టుప్రదేశమునుండి శకులను రోమకూపములనుండి (వెండ్రుకల గుళ్ళు) మ్లేచ్ఛులను కిరాతులను సృజించెను. వాఁడెల్ల రాజుసేనలపైఁ గవిసి రథములతోను సేనఁగులతోను గుట్టములతోను గూడిన రాజుసేనను నాశముజేసిరి.

ఉ॥ సేనలు మూలముట్టుగ వసిష్ఠునిచే హతమైన, భూమిభృ
త్సూనులు నూర్వు రుగ్రతరభూలపరశ్వధశస్త్రహస్తులై
మానుగ నొక్కపూఁపున సమస్త మసీంద్రుని డాయ, హుంకృతి
న్మానివరుండు నూర్వుర నొనర్చె భుజంబున బూదిప్రోవుగన్. ౧౦౫౪

ఈప్రకారము సేనలు మొదలుముట్ట వసిష్ఠునిచే హతముకాఁగాఁ జూచి విశ్వామిత్రునికుమారులు నూర్వు రొక్కసారిగఁ గోపించియుండు వసిష్ఠుని సమీపింపఁగా నాయన హుంకారముచే నూర్వురను నిమిషములో బూడిదరాసులై పడఁజేసెను.

చం॥ కొడుకులు నూర్వురున్ ధరణిఁ గూలుటయున్ బల మెల్ల నుగ్గుగాఁ
బొడవు చెడంగ బిద్దుటయు భూపతి గన్గొని స్రగ్గి సిగ్గుచేఁ
జెడితి, మునీశ్వరు న్గెలువఁ జేసుఱు కెట్లో యటంచు దీనుఁడై
మిడుకుచు వెచ్చనూర్చుచున మేదిని వ్రాలి విషణ్ణచిత్తుఁడై. ౧౦౫౫

నూర్వురుకొడుకు లేకకాలమునఁ గుచ్చిపడుటయు సేనలన్నియు నుగ్గునూచమై చచ్చుటయుఁ జూచి విశ్వామిత్రుఁడు సిగ్గుచే నడఁగిపోయి చెడితినిగదా యేవిధమున నీమునీశ్వరు గెలువసాధ్య మగునని దీనుఁడై వ్యసనపడుచు వేఁడినిట్టూర్పులూర్చుచు విషాదముతోఁ గూడినవాఁడై భూమిపై వ్రాలెను.

ఉ॥ వేగము లేని నీరనిధి, వీడినకోఁపులక్రూరసర్పముల్,
బాగుగ గ్రస్తుఁ డైన సఖరభానుఁడు, పక్షము లూడఁ బక్షి, నా
వేగముఁ బాసి కాంతి చెడి వెల్వెలఁ బోవుచు భగ్నదర్పుఁడై
యేగతినే జయింప మది నెంచి కుమాతుని నిల్పి భూభృతిన్. ౧౦౫౬

తాత్పర్యము.

వేగములేని సముద్రము - కోఁపులు వీఁకినసర్పము - గ్రహణమునాఁటి సూర్యుఁడు - రెక్కలూడిన పక్షి వలె వేగముఁబాసి కాంతిమాసి వెలవెలఁ

బోవుము గర్వముసెడి యేవిధముగనైన వసిష్ఠుని జయింపవలె ననితలఁచి భూభార మందుఁ దనకుమారుని నిలిపి.

కం॥వీరుండు వడఁకుగుబ్బలిఁ, జేరం జని తప మొనర్చి♦శివుఁగూర్చి; భవా
నీరమణుఁడు దర్శన మిడి, కోరుము రాజేంద్ర కోర్కిఁ♦గొనసాగింతున్. ౧౦౫౭

వీరుఁడైన యీవిశ్వామిత్రుఁడు హిమవంతముపొంతకుఁ జని శివునిఁగూర్చి తపస్సుచేసెను. శివుఁడును బ్రత్యక్షుమై 'రాజా! నీకేమివరము కావలయునో కోరుము. నీకోర్కి దీర్చెదను.'

చం॥ ఇటులు నిటాలనేత్రుఁడు నృ♦పేంద్రునిఁ బల్కిన మోడ్పుఁజేతులన్
నిటలముఁ జేర్చి మ్రొక్కి ధర♦ణీవిభుఁ డోనతభక్తలోకసం
కటహరణా! యుమారమణ! ♦ కర్కశదైత్యహరా! హరా! విశం
కటదయ నన్నుఁ జూడు పుర♦ఖండన! తుష్టుఁడ వేని నాయెడన్. ౧౦౫౮

నిటాలనేత్రుఁడు = ఫాలమందుఁ గన్నులు గలవాఁడు - శివుఁడు. నిటాల రూ- నిటలము.

తాత్పర్యము.

ఇట్లు పాలాశుఁడు వచింపఁగా రాజు చేతులుజోడించి నొసటఁజేర్చి నమస్కరించి, నమస్కరించు భక్తజనములసంకటము హరించువాఁడా, పార్వతీప్రియుఁడా, కఠినచిత్తులగు, రాక్షసుల సంహరించువాఁడా, హరా, త్రిపురసంహరా, నాయెడ నీవు సంతుష్టుఁడవేని నన్ను విశేషదయతోఁ జూడుము.

కం॥ సాంగోపాంగోపనిష,త్సంగతి సరహస్యముగఁ బ్ర♦సాదింపుము నా
కుం గరుణ ధనుర్వేదం, బంగజమదహరణ! సుర♦సమర్చితచరణా! ౧౦౫౯

సాంగోపాంగోపనిషత్సంగతి — సాంగోపాంగ = అంగములతో - నుపాంగ ములతో, ఉపనిషత్సంగతి = మంత్రరహస్యముతోఁ గూడునట్లు. అంగము = సమీపమం దున్నప్పు డుపకరించు సాధనము. ఉపాంగము = దూరంబున నుపకరించునది. ఉపనిషత్తు = మంత్రరహస్యము; ఉపదేశమువలనఁ బొందఁ దగినది; ధనుర్వేదము = విలువిద్య, అంగజమదహరణ = మన్మథుని మదము హరించినవాఁడా, సురసమర్చితచరణా = దేవతలచేఁ బూజింపఁబడిన పాద ములుగలవాఁడా.

తాత్పర్యము.

మన్మథునిగర్వము హరించినవాఁడా, దేవతలచేఁ బూజింపఁబడిన చరణ ములు గలవాఁడా, నాయందు దయయుంచి విలువిద్యయంతయు నంగము

లతోను నుపాంగములతోను మంత్రులతోను వానివాని రహస్యములతో నా కుపదేశింపుము.

ఆ॥ అసురులందు మునుల♦యందును గంధర్వ, వరులయందు యక్ష♦సురులయందుఁ
గలుగునస్త్ర సమితిఁ ♦ గరుణింపవే నాకు, గారమారఁ గోర్కి ♦దీర ననిన. ౧౦౬౦

రాక్షసులయందు మునులయందు గంధర్వులయందు యక్షులయందు దేవ తలయందు నేయేయస్త్రములుగలవో యవన్నియు నాకోర్కి దీర దయయుంచి యుపదేశింపుము.

ఉ॥ వల్లె యటంచు సౌమతి♦వల్లభుఁ డేగిన, నస్త్రమండలం
బెల్లను గైవసం బగుడు, ♦ నెంతయుఁ బొంగి సమృద్ధదర్పుఁడై
పొల్లడఁగె న్మహీశ్వరుఁడు♦పో యని పున్నమనాఁటికంధి నాఁ
బెల్లుగ నుబ్బుచుం జనియెఁ ♦ బెన్నడ నమ్మునియాశ్రమోర్వికిన్. ౧౦౬౧

అనిన నట్లేకానిమ్మని పార్వతీపతి యుపదేశించి పోఁగా నస్త్రములన్నియుఁ దనకు స్వాధీనపడ మిక్కిలి పొంగి యతిశయించిన గర్వముగలవాఁడై చచ్చెఁ బో మహీశ్వరుఁ డని పున్నమనాఁటి సముద్రునివలెఁ బొంగుచు దూరపుటడుగులు వేసికొనుచు వసిష్ఠుఁ డున్నయాశ్రమప్రదేశమునకు వినవిన వచ్చెను.

* వసిష్ఠవిశ్వామిత్రులయుద్ధము *

చం॥ జితసకలారి భూపతి వ♦సిష్ఠతపోవన మెల్ల భస్మసా
త్కృత మొసరించె నొక్కత్రుటిఁ ♦ గీడ్పడి యచ్చటి మౌనికోటి భీ
హతనుతిఁ బాఱి దిక్కులకు ♦ నవ్యయదివ్యమహాస్త్రకీలల
ద్రుతగతిఁ బాఱెఁ బఱ్ఱితతి ♦ దూలిరి శిష్యవరుల్ భయార్తులై. ౧౦౬౨

జితసకలారి = జయింపఁబడిన సకలశత్రువులుగలవాఁడు, భస్మసాత్కృతము = బూడిదవంటిది.

తాత్పర్యము.

సకలశత్రువుల జయించిన యారాజు వసిష్ఠునితపోవనమంతయును నల్ప కాలములో బలిష్ఠములైన దివ్యాస్త్రములజ్వాలలచేఁ గాల్చి బూడిదవలెఁ జేసెను. దానికి సహింపలేక యచ్చటి మునులసమూహము దిక్కులవెంటఁ బరు వెత్తిరి. పక్షులన్నియు నాకాశమునకై యెగసిపోయెను. శిష్యులు భయపీడితులై సోలిపోయిరి.

చం॥ నిమిషములోపలం జనిటి♦నేలకుఁ దుల్యతనొంది తద్వనం
బమరఁగ శబ్దశూన్యమయి ♦ యప్పుడు రుష్టమనంబుతోడ సం

యమి పొరిపుత్తు గాధిజు ర॥యంబున మంచును సూర్యునట్లు ల
శ్రమమునఁ బోకుపోకుఁ డని ♦ సారెకుఁ జెప్పిన నిల్వ రెవ్వరున్. ౧౦౬-౩

రుష్టమనంబు = రోషముతోఁగూడిన మనస్సు.

తా త్ప ర్య ము.

తెప్పపాటుకాలములో నా వనమంతయుఁ జెట్టనునదిలేక చవిటినేలతో సమానమై శబ్దమనునది లేనిదికాఁగాఁ గోపించి వసిష్ఠుఁడు సూర్యుఁడు మంచును కూపునూపిన ట్లవలీలగా విశ్వామిత్రునిపొడ మాపెడను, భయపడవలదు, పోకుఁడు పోకుఁ డని పలుమాఱు చెప్పినను నిల్వక యొక్కడిహా రక్కడనండియే పరువెత్తిరి.

కం॥ ఇటు చెప్పియు నిలకున్నను, ఒటుతరసంరంభరోష♦పరవశుఁ డగుచుఁ
గుటిలభ్రూకుటినటనము, స్ఫుటముగ నిట్లనియె మౌని ♦ భూపాలునితోన్. ౧౦౬-౪

ఇటు చెప్పినను నాశ్రమవాసు లెవ్వరు నిలువకుండుట చూచి మిక్కిలి రోషావేశముచేఁ బరవశుఁడై వంకరయై కనుబొమ లదరుచుండఁగా ముసీశ్వరుఁడు రాజుతో స్ఫుటముగ నిట్లనియెను.

ఉ॥ ఆఁపగ లే నటం చనిర ♦ యక్కట మచ్చిరసంప్రవృద్ధ మా
తోఁపును దూపులం గినిసి ♦ దోఁకిన పెట్టితి, కాల్చి దివ్వటీ
దోఁపిడికాఁడువోలె ? నిను ♦ దోసము రోరి దురాత్మ! యిం కిటఁ
బ్రాపఁగ, నంచు రోషవివ♦శస్పృహుఁ డైన కడు దుర్నిరీక్షుఁ డైన. ౧౦౬-౫

ఓరీ! నీ విజృంభణము నాఁపలేననియా - నేను జిరకాలముగఁ బెంచి వృద్ధి చేసిన నా తపోవనమును దోఁగుడుపాటుచే దోఁకినట్లు దివ్వెటిదొంగలు దోఁచి కాల్చినట్లు చేసినావి! ఓరి చెడుబుద్ధిగలవాఁడా! యిఁక నిన్ను సహించినఁ బాపము వచ్చును. అని రోషమునకు వశుఁడై తేఱిచూచుటకు సాధ్యముగాని తేజస్సుగలవాఁడై.

కం॥ రెండవ యమదండం బయి, చెండుచు నిష్కామకల్ప♦శిఖి యనఁ గీలలఁ
మండు తనబ్రహ్మదండం, బొండొడక కేలఁ దాల్చి ♦ యుద్ధతి నిలిచెన్. ౧౦౬-౬

ఇట్లు చెప్పినను వినక యస్త్రము వెంట నస్త్రమును బ్రయోగించుచున్న విశ్వామిత్రునియెదుట వసిష్ఠుఁడు రెండవ యమదండమువంటిదై పొగలేక యుండు కాలాగ్నిజ్వాలలవంటి జ్వాలలఁ జిమ్ముచుఁ బ్రకాశించు తన బ్రహ్మదండమును మఱియేమియుఁ జెప్పక చేతఁబట్టుకొని నిలఁబడెను.

—* ౫౬-వ సర్గము *—

శా॥ జృంభారంభమహోద్ధతి న్నిలువ నే, సెఱ మూనిపై భూమిభృ
జ్జంభారాతియు నిల్వు నిల్వు మని వా, చాడంభ మేపార సం
రంభో త్తేజితవహ్ని బాణ, యది పై, రాఁ జూచి యమ్మాని దో
స్తంభాగ్రంబున బ్రహ్మదండ మిడి వి, శ్వామిత్రుతో నిట్లనున్. ౧౦౬౭

జృంభారంభమహోద్ధతిన్ = ఒడలువిఱిచికొను త్వరచే పగు మహాగర్వముతో, భూమిభృజ్జంభారాతి = రాజేంద్రుఁడు! వాచాడంభము=మాటసొగరు, సంరంభోత్తేజితవహ్ని బాణము = ఆటోపము మిగులఁ దేజముగలదిగాఁ జేయఁబడిన యాగ్నేయాస్త్రము, దోస్తంభాగ్రంబునన్ = స్తంభమువంటిచేతిచివర, బ్రహ్మదండము = బ్రాహ్మణునిచేతి కఱ్ఱ.

తా త్ప ర్య ము.

ఒడలువిఱిచి వేగముగ గర్వముతో నిలువఁగా నావసిష్ఠునిపై విశ్వామిత్రుఁడు నిలునిలు మెందుఁ బోఁగల వని పొగరుమాటలాడుచు నాగ్నేయాస్త్రము ప్రయోగించెను. తనపైకి వచ్చుట చూచి మునిరాజు భుజముపై బ్రహ్మదండము నిడుకొని విశ్వామిత్రునితో నిట్లనియె.

చం॥ నిలిచినవాఁడ గాధిజుఁడ! ♦ నే నిదె, చూపుము క్షత్ర బంధు! నీ
బలముఁ జలంబు శస్త్రముల♦పాండితిదర్పము నీఱు చేసి ని
న్నిలకును బాతు, క్షత్ర బల ♦ మెక్కడ బ్రహ్మబలం బ దేడరా!
పలువ! నృశంస! దివ్య మగు♦బ్రహ్మబలం బిటు చూడు చూపెదన్. ౧౦౬౮

ఓరీ నీచక్షత్రియుఁడా! యిదిగో నిలిచినానురా! నీ బలమెంతో నీ చలమెంతో నీ శస్త్రాస్త్రముల పాండిత్య మెంతో యంతయుఁ జూపరా! ముందు వానిని భస్మముచేసి యావల నిన్ను భూమిపై లేకుండఁ జేసెదను. ఓరీ! వాఁడబోతా! నిర్దయుఁడా! యెక్కడి క్షత్రియబలము, ఎక్కడి బ్రాహ్మణబలము! ఇంత మాత్ర మెఱుంగవు. దివ్యమగు బ్రాహ్మణబలము నీకఁ జూపెదను జూడుము.

సీ॥ అని బ్రహ్మదండంబు♦నను నాఁ కౌ గాధిజు, నగ్ని బాణము నీట ♦ నగ్నిఁ బోలె
ధారణీశ్వరుఁడును ♦ వారుణ రౌద్రేంద్ర, పాశుపత్యైషీక ♦ బాణములును
స్వాపనగాంధర్వ♦రోపముల్ మోహన, మాననజృంభణ♦మాదనములు
సంతాపనంబు దు♦ర్దాంతవిలాపన, దారుణశోషణ♦దారణములుఁ
తే॥ బరమదుర్జయ మగుపద్మ♦శరము బ్రహ్మ, పాశమును గాలవారుణ♦పాశములును
దండపైశాచదయితముల్ ♦ రెండశనులుఁ, గ్రాంచశుష్కార్ద్ర♦నాక♦ఖగములేసె.

౧౦౬౯

సీ॥ ధర్మచక్రంబును ♦ దారుణకాలచ, క్రంబును విష్ణు♦చక్రంబు మఱియు
మథనవాయవ్యముల్ ♦ మఱి హయశిరమును, శక్తియుగ్మంబు మ♦సలము వెండి
గంకాళమును ఘోర♦కాలాస్త్రమును దీవ్ర,వైద్యాధరంబు నా ♦ వఱలుశరముఁ
గాపాలముఁ ద్రిశూల♦కంకణాజిహ్మగం,బులుఁ గిస్కఁదెగ నిండఁ ♦ బూన్చి విమ్ము
తే॥ బ్రహ్మదండంబునను మ్రింగె ♦ బ్రహ్మసుతుఁడు, తచ్చరంబులనెల్లను ♦ దత్క్షణమున
నేమి చెప్పుదు శ్రీరామ! ♦ యెల్లరకును, నక్కజంబయితోఁచె మ♦హాత్ముమహిమ. ౧౦౭౦

అని విశ్వామిత్రుని యగ్నిబాణమును నా బ్రహ్మదండముచేతనే చల్లార్చెను. అంతతో నిలువక విశ్వామిత్రుఁడు వారుణాస్త్రము - రౌద్రాస్త్రము - పాశుపతము - ఐషీకము - స్వాపనము - గాంధర్వము - మోహనము - మానవము - జృంభణము - మాదనము - సంతాపనము - విలాపనము - శోషణము - దారణము - జయింపరాని వజ్రశరము - బ్రహ్మపాశము - కాలపాశము - వారుణపాశము - దండము - పైశాచము - దయితము - రెండశనులు - క్రౌంచాస్త్రము - శుష్కము - ఆర్ద్రము - పైనాకము - ధర్మచక్రము - భయంకరమైన కాలచక్రము - విష్ణుచక్రము మథనము - వాయవ్యము - హయశిరము - రెండుశక్తులు - ముసలము - కంకాళము - కాలాస్త్రము - వైద్యాధరము - కాపాలము - త్రిశూలము - కంకణాస్త్రము - వీనినన్నిటిని నల్లెత్రాడాకర్ణాంతముగ లాగి విడిచెను. బ్రహ్మసుతుఁడు వసిష్ఠుఁడు వీనినన్నిటిని వెంటనే బ్రహ్మదండము చేతనే హరించెను. అప్పుడు చూచువారికందఱకు నేమి యీయనమాహాత్మ్య మని యాశ్చర్యము తోఁచెను.

శా॥ సర్వాస్త్రంబులు నిష్ఫలం బగుడు వి♦శ్వామిత్రుఁ డుద్యన్మహా
ఖర్వక్రోధభయానకాకృతి లస♦ద్గర్వంబునఁ రేగి గం
ధర్వర్షిప్రతతుల్ సుపర్వగణముం ♦ త్రైలోక్యముఁ భీతిమై
దుర్వారంబుగ సంభ్రమింప మునిపై ♦ దోర్దర్పముం జూపుచున్. ౧౦౭౧

ఉద్యన్మహాఖర్వక్రోధభయానకాకృతి = పుట్టుచున్నదీర్ఘమైన క్రోధముచే భయంకరమైన యాకారము.

తాత్పర్యము.

ఇట్లు తాను వేసినయస్త్రములన్నియు వ్యర్థమైపోఁగా గర్వము దీపింపఁగా మనస్సులోఁ బుట్టుచున్న దీర్ఘక్రోధముచే భయంకరాకారుఁడై విజృంభించి గంధర్వులు ఋషులు వీరిసమూహములు దేవతాగణము మూఁడులోకములు భయముచే మిగులఁదొట్రుపడ భుజాబలముఁ జూపుచు.

శా॥ బ్రహ్మాస్త్రం బరి వోసి యేయ నదియుం ♦ బ్రై రా శిఖామాలిక
ల్బ్రహ్మాండంబున నిండఁ గాంచి తనకేఁలఁ బ్రహ్మదండంబునఁ
బ్రహ్మపత్యము పూని మ్రింగె విబుధు ♦ ల్భ్రాంతాత్ములై చూడఁ; ద
ద్బ్రహ్మాస్త్రగ్రసనంబున స్మునికి రౌ♦ద్రం బయ్యె నాకారమున్. ౧౦౭౨

బ్రహ్మాస్త్రమువింట సంధించి విడిచెను. అదియును బ్రహ్మాండము తనయగ్ని జ్వాలలచే నిండఁజేయుచుఁ దనమీఁదికి రాఁగాఁ జూచి తనచేత బ్రహ్మదండంబును బూని యాబ్రహ్మకుమారుఁడు దేవతలందఱు భ్రాంతచిత్తులై చూచుచుండ దానిని మ్రింగెను. ఆ బ్రహ్మాస్త్రమును మ్రింగుటచే మునీంద్రున కాకారము మిగుల భయంకరమయ్యెను.

ఉ॥ దారుణ మైనరూపమును ♦ దాల్చినయమ్మునిరోమనిష్కుహ
ద్వారచయంబులఁ దహన♦జ్వాలలపంక్తులు వెల్వడంగ, దు
ర్వారమహాప్రభావు ముని♦రాజును గాంచి ఋషీశ్వరుల్ స్తవం
బార నొనర్చి యి ట్లనిరి ♦ హర్షసముల్లసితాంతరంగు లై. ౧౦౭౩

కోమనిష్కుహద్వారచయంబులఁ = వెండ్రుకలరంధ్రము లనెడి ద్వారసమూహములనుండి, హర్షసముల్లసితాంతరంగులై = సంతోషముచే వికాసము నొందిన యంతరంగములు గలవారై.

తా త్ప ర్య ము.

భయంకరాకారమును ధరించిన యామునీంద్రుని రోమకూపముల ద్వారములనుండి యగ్నిజ్వాల లనుపంక్తులు బయలుదేఱఁగా నాఁపరాని మహాప్రభావముగల యమ్మునిశ్రేష్ఠునిఁ జూచి ఋషీశ్వరులందఱు స్తోత్రములుచేసి సంతోషముచే వికాసమునొందిన మనస్సులు గలవారై యిట్లనిరి.

తే॥ కడు నమేయంబు త్వద్బల♦గరిమ మనుచు, లోకవిఖ్యాతమయ్యె ను♦శ్లోక! జగము
లవ్యథములుగఁ దేజంబు♦నణఁపవయ్య, బ్రాహ్మణోత్తమ! నిర్జింపఁ♦బడియెనృపతి. ౧౦౭౪

అవ్యథములు = వ్యథము లేనివగునట్లు.

తా త్ప ర్య ము.

మునీంద్రా! నీతపోబలమహత్త్వమింతింత యని చెప్పరాని దని జగమునందుఁ బ్రసిద్ధిచెందెదను. సత్కీర్తిగలవాఁడా! లోకములకు వెతలేకుండునట్లు నీతేజస్సు శమింపఁజేయుము. బ్రాహ్మణోత్తమా! రాజు నీచే జయింపఁబడెను.

పైపద్యమునందు వసిష్ఠుని గుఱించి చెప్పునప్పుడు జపివర్య! డని జపశీలుఁ డని (చూ. ౧౦-౭౪ - ౧౦-౭౫) యిట్టివిశేషణములు ప్రయోగింపఁబడినవి. ఇది

వలన వసిష్ఠుని మాహాత్మ్యమునకు జపమే కారణమని యేర్పడుచున్నది. ఆజపించిన మంత్రము గాయత్రియే. గాయత్రియే బ్రహ్మాస్త్రము. దానిని జపించుటచే నింతటి మహాత్మ్యము గలవాఁడయ్యెను. మఱియొకఁడు తీయుఁ డైనచో బ్రహ్మాస్త్రముగిలి చచ్చియుండును. లేదా బ్రహ్మాస్త్రముచేతనే దాని నణఁచియుండును. వసిష్ఠుఁడు దానిని మ్రింగి జీర్ణించుకొనెను. తపోబలముచేతను జపబలముచేతను బ్రాహ్మణ్యముచేతను నాయనదేహమే బ్రహ్మమైయుండ నాయనను మఱియొకఁ డేమి చేయఁగలఁడు? కాఁచిచ్చుమీఁదఁ జిచ్చుబుడ్లు ప్రయోగించినట్లు.

ఈవసిష్ఠవిజయము ఆస్తవమున గాయత్రీవిజయమే. ఇట్టి గాయత్రి నధికరించియుండునది శ్రీమద్రామాయణము, ఆంధ్రవాల్మీకి రామాయణము. కావున నివి సరోష్ఠ్యాష్ట గ్రంథము లని వేఱుగ చెప్పవలయునా? 'ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతక నాశన' మ్మనునది సత్యమనటయందు సందేహమేమి? ఒక్కొక్క యక్షర మనఁగా నొక్కొక్క యక్షరము నధికరించుకొనియుండు గ్రంథమని యర్థము గ్రహింపవలెను. గాయత్రియొక్కొక్క యక్షరమందును మహిమగలదు.

ఈ వసిష్ఠ విశ్వామిత్రయుద్ధము - బ్రాహ్మణక్షత్రియయుద్ధముమాత్రమే కాదు. ఆత్మవిద్యకు అనాత్మవిద్యకు యుద్ధము. సంపూర్ణముగ ననాత్మవిద్యనేర్చినవాఁడైనను ఆత్మవంతుని గెలువలేఁడు. అంతియగాక విద్యావంతుని దాష్ట్యము ఆత్మవంతుని సాధుస్వభావము దీనియందు స్పష్టమగుచున్నవి. వసిష్ఠుఁడు తనను రక్షించుకొనుటకై ప్రయత్నించెనేకాని తనయుప్పు దినియుఁ గృతఘ్నుఁడై దివిటీదొంగవలెఁ దనసొమ్ము నపహరింపఁజూచి తనయాశ్రమమంతయుఁ బాడుచేసి తన్నుఁ జంపయత్నించినను దాను గృతికిఁ బ్రతికృతిగానైన విశ్వామిత్రునకుఁ గీడుపలఁచినవాఁడు కాఁడు. ఇది యాత్మవంతుఁడైన బ్రాహ్మణుని లక్షణము. బ్రాహ్మణుఁడు తాను బరులచేఁ జెడ్డనైనఁ జెడునుగాని పరులను జెఱుపఁదలఁపెట్టఁడు. వసిష్ఠుఁడు కోపించుటగాని శపించుటగాని యేదియుఁ జేయఁడయ్యెఁగదా!

శ్లో॥ శమోదమ స్తపః శౌచం, క్షాంతి రార్జవమేవచ। జ్ఞాన విజ్ఞాన మాస్తిక్యం, బ్రాహ్మంకర్మ స్వభావజమ్॥— భ.గీ.౧౮. శమము - దమము - తపస్సు - శౌచము - క్షాంతి - ఆర్జవము - జ్ఞానము - విజ్ఞానము - ఆస్తిక్యము, ఇవి బ్రాహ్మణుని స్వభావకర్మములు.

— విశ్వామిత్రుఁడు పరిభవమంది తపస్సుచేయ నిశ్చయించుకొనుట —

క౦॥ అనియిటు తనఁ బ్రార్థింపఁగ, మునిగణములు శాంతుఁడయ్యె, మునిపతి, దానిం
గని యూర్ధ్వచు గాధేయుఁడు, దనమనమున నిట్టు లనుచుఁ దలఁచెఁ బగచెన్.

అని యిట్లు తన్ను మునిజనములు ప్రార్థింపఁగా వసిష్ఠుఁడు శాంతి వహించెను. ఇదంతయుఁ జూచి విశ్వామిత్రుఁ డేమియుఁ జేయఁజాలక నిట్టూర్పు లూర్చుచు దుఃఖమునఁ దనలో నిట్లు లాలోచించెను.

క౦॥ బల మనఁగ బ్రహ్మతేజో,బల మే యగు; నిస్సి క్షత్ర॥బలము బలమే?
కలన మదస్త్రము లన్నిటిఁ, దలఁగక హరియించె బ్రహ్మ॥దండం బొకఁడే.౧౦౭౬

ఒలమనిన బ్రాహ్మణునకుఁ దపస్సుచేఁ గలిగిన తేజముయొక్క బలమేకాని క్షత్రియుని దేహబల మొక బలమా? కాదు. ఏలన - నాయస్త్రములు నన్నింటిని నీ బ్రాహ్మణుని చేతికట్టయొకటియే హరించెఁగదా!

క౦॥ ఏటికి నాకొత్త్రం బిఁక, నేటికి నస్త్రాళిఁ శాంత॥హృదయేంద్రియతఁ
సాటి గనని బ్రహ్మత్వము,పాటిలఁ దపముందు ననుచుఁ ॥ బనిపూని మదిన్.౧౦౭౭

తా త్ప ర్య ము.

నాకొత్త్రము వ్యర్థమయ్యెను.నాయస్త్రములు వ్యర్థమయ్యెను.ఇఁక నివి యుండిననేమి పోయిననేమి? ఇఁక వీనితో నాకుఁ బనిలేదు. నే నింతకీడు చేసినను బ్రాహ్మణుఁడై శాంతచిత్తుఁడై యింద్రియముల జయించుటచేఁగదా నీయన కింత మహత్త్వము గలిగెను? కావున నేనును శాంతచిత్తుఁడనై యింద్రియ ముల జయించి బ్రాహ్మణుఁడ నగుటకు యత్నించెదను, దీనికై నే నిఁకఁ దపస్సుచే సెద నని పూనికొనెను.

౫౭-సర్గము

క౦॥ మైత్రావరుణునితోఁ దన,శాత్రవమును భంగపాటు ॥ స్మరియించుచు ఖే
దత్రపలకులోనై కుశ,పుత్రుఁడు నిట్టూర్చి యూర్చి ॥పొగులుచు నంతన్.౧౦౭౮

మైత్రావరుణునితోఁ = వసిష్ఠునితో (ఉ-కాం-౧౧౦౩ ప-) ఖేదత్రపలకు = శోకమునకు, లజ్జకు.

దేవతా ద్వంద్వేచ॥ పాణి - ౬-౩-౨౬
వాయుశబ్దయోగే నిషేధః
ఈదగ్నేఃసోమవరుణయోఃగా॥ వార్తిక.

ఈ సూత్రముల ప్రకారము మిత్ర + వరుణుఁడు = మిత్రావరుణులు - సూర్యాచంద్రమసులు - (సూర్యాచంద్రు లనరాదు.) అగ్నామారుతులు అని రూపములు. మిత్రావరుణాపత్యము మైత్రావరుణుఁడు.

తాత్పర్యము.

వసిష్ఠునితోడఁ దనకుఁ గలిగిన విరోధము - పరాభవము వలపోసి పోసి, శోకమునకు లజ్జకుఁ బాలుపడి విశ్వామిత్రుఁడు మఱేమియుఁ జేయఁజాలక యూరక నిట్టూర్పుపుచ్చిపుచ్చి లోలోపలనే శోకాగ్నిచేఁ గుములుచు బాధపడుచుండెను.

సీ॥ దక్షిణదిశ కేగి ♦ దారయుతంబుగ,నుగ్రతపస్సతి ♦ నుండఁ దనయు
లందుఁ గల్గిరి హవి♦ష్యందమధుష్యంద,దృఢనేత్రులు మహార♦థ్రేష్ఠయశులు
వేయివర్షము లైన ♦ విధియట కరుదెంచి, మధురవాక్యంబుల ♦ మహిపుఁజూచి
యనియె రాజర్షిచ♦యంబు నీచే జిత, మయ్యెను దపమున ♦ నట్లుగాన
తే॥ రాజబుషివైతి వనియెంతు♦రాజ!యని స్వ,లోకమున కేగ సురలతో♦లోనఁజింత
వఱుల సిబ్బితిఁ దలవ్రేల♦ వైచి దుఃఖ,మన్యదందహ్యమానుఁడై ♦మదిఁదలంచు.

౧౦౭౯

తాత్పర్యము.

భార్యతోడ దక్షిణదిక్కునకుఁబోయి తీవ్రమైన తపస్సుచేయఁగా నచట హరిష్యందుఁడు మధుష్యందుఁడు దృఢనేత్రుఁడు మహారథుఁ డనువారు నలువురు కొడుకులు గలిగిరి.ఇట్లు వేయిసంవత్సరములు తపస్సుచేయఁగా బ్రహ్మ వచ్చి తియ్యని వాక్కులచే రాజా నీవు నీతపంబుచేత రాజర్షులనందఱ మించితివి, కావున రాజర్షివైతివని తలంచెద, నని దేవతలతోఁ దనలోకమునకుఁ బోయెను. విశ్వామిత్రుఁడును నే నింతటి తపస్సుచేసినది రాజర్షిత్వమునకాయని విచారపడి సిగ్గుచేఁ దలవంచుకొని దుఃఖముచేతను శోకముచేతను గాల్పఁబడినవాఁడై యిట్లనుకొనెను.

కం॥ ఎం తెంతో తప మొనర్చితి, నంతయు భావింతు వ్యర్థ ♦ మని, ముని సుమనస్సంతతి నను రాజర్షిగ, నెంతు నటం చనియె, దీన ♦ నే మగు నాకున్? ౧౦౮౦

నే నెంతో గొప్పతపమును జేసితిని. ఇదంతయు వ్యర్థమాయెను. ఏలన దేవతలు మునులు నన్ను రాజర్షి యనిరి. దీనితో నా కేమి కాఁగలదు?

బ్రాహ్మణులు బ్రహ్మచర్యము గార్హస్థ్యము వానప్రస్థము సన్న్యాసము ననునాలుగాశ్రమములకు నధికారులు. క్షత్రియులు మొదటిమూఁడాశ్రమములకే కాని సన్న్యాసమునకు నధికారులుగా రని యుండుటచేతను విశ్వామిత్రుఁడు భార్యతోడ నుండుటచేతను, వానప్రస్థాశ్రమమునం దుండెనని యెఱుఁగనగు.

కం॥ అని నిశ్చయించి మనమున, ఘనతరమగు తపము సేయఁ ♦ గడఁగెను వెండిన్
విను మితఁ డిటు లుండఁగ నట, నినకులజాతుఁడు త్రిశంకు♦పృథ్వీనరుఁడున్.

౧౦౮౧

అని మనస్సులో నిశ్చయించుకొని మునుపటికంటె గొప్పతపమును జేయ నారంభించెను. ఇతడిట్లు తపము చేయుచుండుసమయంబున నచట నయోధ్య యందు త్రిశంకుడను రాజొకడుండెను.

—* త్రిశంకూపాఖ్యానము *—

ఉ॥ ఎంచుచు మేనితోడ దివి ♦ కేగఁగ సధ్వరమొండు సేయఁ బి
ల్పించి వసిష్ఠు నేగతి ల♦భించును నాసమభీష్ట మన్నఁ జిం
తించి యతండు జన్న మిది ♦ దీర్ప, నశక్య మటన్న మాని వ
ర్జించి యమాశ నేగెను వ♦సిష్ఠతనూజశతంబుఁ గానఁగన్. ౧౦౪

తాత్పర్యము.

ఆత్రిశంకుఁడు దేహముతోడనే స్వర్గమునకుఁ బోయి స్వర్గసుఖము లనుభవింపవలయు ననితలంపుగలవాఁడై వసిష్ఠుఁ బిలిపించి తనయభీష్టముఁ దెలిపి నాచే నిట్టి యాగము చేయింపు మని కోరెను ఆయనయు నాలోచించి యది యసాధ్యకార్య మని చెప్పెను. దానిచే నారాజు వసిష్ఠుని వదలి దక్షిణదిక్కునకు వసిష్ఠునినూర్వురకుమారులఁ జూడఁబోయెను.

కం॥ ఈకరణి నేగి వినత, శ్లోకుల నిస్తుల్యకాంతి♦శుద్ధుల సుశ
ీలకుల గురుసుతులం గని, భూకాంతుఁడు మ్రొక్కి యాను♦పూర్వ్యముగాఁగన్. ౧౦౫

ఇట్లుపోయి కీర్తిచేఁ బ్రసిద్ధికెక్కినవారును అసమానమైన తపస్తేజముచే శుద్ధులయినవారును తపస్సే సంపదగాఁ గలవారును నగు గురుపుత్రులఁ జూచి పెద్ద మొదలు చిన్నవానివఱకు వారికందఱకు వరుసగా నమస్కరించెను.

చం॥ కరములు మోడ్చి, లజ్జను ము♦ఖం బర వాలిచి, వారి కి ట్లనఁ
గురుసుతులార! మీశరణుఁ ♦ గోరెదఁ, గండిట దిక్కు నాకు, నా
దరమున, మేనితో నివికిఁ ♦ దార మనంబునఁ గోరి యొక్కయ
ధ్వర మునుపంగ మీజనకు ♦ వారిరిఁ గోరితి బ్రై సిమాలితిన్. ౧౦౬

ఇట్లు నమస్కరించి చేతులుజోడించి సిగ్గుచే దలవంపగమువంచి వారితో నిట్లనియెను. గురుకుమారులారా! మీశరణుఁ జొచ్చితిని. మీరే నాకు రక్షకులు. ఈదేహముతోనే స్వర్గమునకుఁ బోవఁగోరి నాచే నొకయజ్ఞము నొనర్పుమని మీతండ్రిని గోరితిని. అవమానపడితిని.

ఇది వక్రబుద్ధిగల శిష్యునిలక్షణము. తన కేది హితమో పథ్యమో యది చెప్పుమని గురువును గోరవలయును గాని నిర్బంధపఱచి తనయిష్టప్రకార మసాధ్యకార్యమైనను గురువుచేయింపఁ డని గురువును దూషించుట దోషము. కావునసే త్రిశంకున కాగతి గలిగెను.

చం॥ శిరము భవత్పదంబులను ♦ జేరిచి వేఁడెద నన్నుఁ బ్రోవుఁడీ
పరమతపస్వులారా! సుర♦పట్టనమ్ము మెయితోడఁ బోవ న
ధ్వర మొనరింపఁ బంపుఁడు, భ♦వజ్జనకుండు తిరస్కరింపఁగా
గురుసుతు లీరు గాక సమ♦కూడునె వే ఱొకప్రాపు నా కిలన్. ౧౮౨౫

గురుపుత్రులారా! మీపాదములపై నాశిరస్సుంచి మ్రొక్కెదను. పరమతపస్వులారా! నన్ను రక్షింపుఁడు. నే నీదేహముతో దేవతానగరమునకుఁ బోవుయాగమును నాచేఁ జేయింపుఁడు. మీతండ్రి నన్నుఁ దిరస్కరించి పంపెను. ఆవల నాకు మీరుగాక వేఱుప్రాపున్నదా?

శా॥ ధిక్కారంబును బొంది వచ్చితిని, నా♦ది క్ష్వాంక మీ రయ్య, నా
కిక్కార్యంబు ఘటింపుఁడీ, గతి గదా ♦ యిక్ష్వాకువంశ్యాళికిఁ
దక్కం జేయఁగ నెల్లపుణ్యముఁ బురో♦ధస్సన్నుత్య, యాతండ పో
దిక్కన్నన్నతి దైవ మన్న నిల ధా♦త్రీపాలకశ్రేణికిన్ ౧౮౨౬

తాను బురోహితుఁడ నని నేను రాజ నని రాజులకార్యము నెఱవేర్చుట పురోహితులకార్య మని యోజింపక నన్ను ధిక్కరించి పంపెను. ఇఁక మీరే నాకు దిక్కు. నాయీకార్యము నెఱవేర్పుఁడు. ఇక్ష్వాకువంశమునఁ బుట్టిన రాజులకందఱకుఁ బురోహితబ్రహ్మయేకదా సర్వపుణ్యకార్యములు చేయింప గతి. అపురోహితుఁడే వారికి దిక్కనినను దైవమనినను. కావున మీరు నేను గోరిన కార్యము నెఱవేర్పుఁడు. అట్లు చేయరేని మీరు మాకుఁ బురోహితులు గానుండి యేమి ప్రయోజనము? కోరిన కార్యము చక్కఁజేయలేని పురోహితులున్న నేమి, లేకున్న నేమి?

౫౮-వ సర్గము

క॥ కోపసమన్విత మగు నా, భూపాలాపముల నెల్లఁ ♦ బూరి విని యను నా
తాపసవరసుతశత మా, క్ష్మాపాలునిఁ జూచి రోష♦సంభ్రమపరతన్. ౧౮౨౭

కోపముతోఁ గూడిన రాజు మాటలనెల్లఁ బూర్ణముగా విని యానూర్వురు తపస్వులు కోపించినవారై రాజుతో నిట్లనిరి.

మ॥ అవివేకీ! ఋతవాది యాగగురుఁడు ప్ర♦త్యాఖ్యానముం జేయఁగాఁ తే
దవునే యన్యుని నాశ్రయింప? మరియా♦దా వానిఁ బోనాడఁగా? . దు
రవివంశ్యావళికిం బురోహితుఁడె గో♦త్రానాథ! యాచార్యుఁడౌ,
నవునే యాతనిమాట మీఱి, ముని మి♦థ్యావాది యం చెంచితే? ౧౮౨౮

ఓరి వివేకహీనుఁడా! సత్యము వచించిన గురునివిషయమై యెదురాడుట తగునా? అయనను గాదని మఱియొకని నాశ్రయింపవచ్చునా? కులగురువున౧

విడుచుట మర్యాదయగునా! సూర్యవంశపురాజుల కందఱకు పురోహితుఁడే యాచార్యుఁడు. ఆయనమాట మీఱవచ్చునా? ఆయన కల్లలాడెనని యెంచితివా? ఏమని యాయనను విడనాడితివి?

కం॥ కా దని వసిష్ఠుఁ డాడిన, భూదయితా! మాకు దానిఁ ♦ బోసఁగునె చేయఁ
లేదు వివేకము నీకెదఁ, గా దన కఁకఁ బురికిఁ జనుము ♦ కనుము వసిష్ఠున్. ౧౦౯౯

ఇదికానివని యసాధ్యమని వసిష్ఠుఁడు చెప్పఁగా మా కది చేయ సాధ్యపడునా? నీకుఁ దాఁకు తప్పఁ దెలియదు. నీవు సరిగాఁ బురమునకుఁ బోయి వసిష్ఠునే చూడుము

ఆ॥ నిన్నె కాదు జగము♦లన్నిటియందలి,వారి నెవర్నైన ♦ సాశక్తి
నతఁడు సవన మునుపఁ♦ జతురుఁ డాతని కని,మాన మొదవునపనిని♦బూనఁగలమె? ౧౦౯౦

నిన్నొకనినే కాదు అన్నిలోకములందలి యెట్టివారిచేతనైన నేయాగమైనఁ జేయింపశక్తిగలవాఁడు వసిష్ఠుఁడు. ఆయన కా దనినదానిని మేము చేయించెద పని పూనవచ్చునా? అది యాయన నవమానించినట్లుకాదా? అట్టికార్యము మేము చేయవచ్చునా?

దీనివలనఁ బుత్రులు తండ్రిమార్గ మనుసరించి వర్తింపవలయునుగాని తండ్రి కనుమానకర మగు కార్యము చేయరాదని సూచన.

కం॥ పరుషంబుగ నిటు లాడిన, ధరణీపుఁడు గురువుచేతఁ ♦ దగ్ధనయులచేఁ
బరిభవము గల్గె వేఱొక, శరణంబునుగాంతు మీకు ♦స్వస్తి స్తనుచున్. ౧౦౯౧

ఇట్లు వాగు కఠినముగ మాటలాడఁగా, నారాజు 'గురువుచేతను నవమానింపఁబడితిని. ఆయన కునూఁతులచేతను నవమానింపఁబడితిని. మఱియొకని శరణముచొచ్చి నాకార్యము సాధించుకొనెద. మీకు స్వస్తియగును గాక!'

కం॥ చనియెదనన నృపుఁ గనుఁగొని, మనమున రోషాగ్ని పెరుఁగ ♦ మౌనితనూజుల్
గనుమీ చండాలత్వం, బని శాపం బిచ్చి చొచ్చి ♦ రా శ్రమతలమున్. ౧౦౯౨

పోయెదనని రాజు పలుకఁగా వారు లోపల కోపాగ్ని ప్రజ్వరిల్ల 'నోరీ! యేమి మాటలాడితివి! గురుధిక్కారమును నిష్కారణముగఁ గావించితివి కావున నీవు చండాలుఁడ వవుదువుగాక' యని శపించి తమయాశ్రమమున బ్రవేశించిరి. రాజు తన నగరమునకుఁ బోయెను.

దీనివలన గురునిందచేయువాఁడు చండాలుఁ డగు నని సూచన.

సీ॥ వఱువాత మేల్కన ♦ నొఱపైన నునుఁజేల, కాటు గద్దినగుడ్డ♦కరణి నయ్యె
బంగారురుచిమించు ♦ సింగారపు న్నెయి, కారుమేఘమురీతిఁ ♦ గాన నయ్యె

మృదువులై నిడుదలై ♦ యింపులొ నెఱికురుల్, కఱుకున రేగిజుం♦జుఱులునయ్యె
మణిమయకనకభూ♦షణసమూహంబులు, నాయసాభరణంబు ♦ లగుచునొప్పెఁ
తే॥ జూడ నేమందు మెడను వ్రే♦లాడుచుండు, జన్నిదిపుఁబ్రోగు లెల్ల నా♦క్ష్మాపునందు
నినపకమ్ములు నయ్యె నో♦మన జవర్య!, సైఁప రానట్టి మునిజన♦శాపమునను.
౧౦౯౩

తాత్పర్యము.

ఉదయమున నిద్రలేచి చూచుకొనఁగా నంగమై నన్నపైన వస్త్రము కాటుకలో నద్దినట్లు నల్లగనయి యుండెను. ఒంగారుకాంతిని నతిశయించియుండునంద మైన దేహకాంతి వానకాలమందలి మబ్బువలె నలుపై యుండెను. మెత్తనివై నిడుపులై యందమైన శిలవెండ్రుకలు ఒఱుసెక్కి చెదిరి చింపిరియైయుండెను. మణులు చెక్కిన ఒంగారు సొమ్ములన్నియు నినపసొమ్ములై కానవచ్చెను. మెడలో వ్రేలాడుచుండు జుంటెములప్రోగులు నినప కమ్ములయ్యెను సహింపరాని మునీశ్వరులశాపముచే సర్వము నిట్లులయ్యెను.

ఉ॥ మానులకిన్కచేత నిటు ♦ మాలతనంబును గన్నయాధరా
జూనిని గాంచి యెల్లరును ♦ సత్వరులై యెడఁ బోసి పోవలో
నూనినధైర్య మొక్కటియ ♦ యూడనిబాసట గాఁగ దుఃఖసం
తానసుదగ్ధమానసము♦నం బతి కౌశికుఁ డాసి నిల్చినన్.
౧౦౯౪

తాత్పర్యము.

మునుల కోపముచేత నిటు చండాలుఁడైన యాభూభర్తను జూచి పురమున వారెల్లరు శీఘ్రముగా దూరదూరముగాఁ బోయిరి. అందఱు వదలిపోయినను ధైర్య మొక్కటియే వదలని సహాయముగా దుఃఖసంతానముచేత దహింపఁబడిన మనస్సుగలవాఁడై విశ్వామిత్రుని సమీపించి నిలిచెను.

ఉ॥ చేరిన మాలరూపముసఁ ♦ జేడ్పడి యున్న త్రిశంకుఁ గాంచి నిం
డారుదయన్ మునీంద్రుఁడు ధ♦రాధిప! శాపము వేర్మిఁ బుల్కసా
కారము నొంది యిచ్చటికిఁ ♦ గారణ మేమి యదేర? నన్ను నా
భూరమణుండు మోఁచి కర♦ముల్ వచియించెను వాక్యకోవిదున్.
౧౦౯౫

ఇట్లు తను సమీపింపఁగా చండాలవేషమున నున్నవాఁడు త్రిశంకుఁడను రాజని యెఱిఁగి దయగలవాఁడై, రాజా! యేల యిట్లు శాపముచే మాలవాఁడవైతివి. ఇచ్చటి కేల వచ్చితి, వని యడిగినఁ జేతులు జోడించి నమస్కరించి యిట్లనియె.

త్రిశంకుడనుపేరు సంపాదించిన సత్యవ్రతుఁడు సూర్యాదులను కుమారుఁడు. ఇతఁడు సత్యవ్రతను వివాహమైన పిమ్మట యయోధ్యాపురమందుఁ బొరుఁడొక్కఁడు పెండ్లైన బాలను బాల్యముచేతను, ఈసుచేతను, రాజకుమారుఁడను గదా యను యధికారగర్వంబునను బాను గ్రహించెను. అది రాజునకుఁ దెలిసి కోపించి తిట్టి ఛీ నాయొద్ద నుండవలదు పొమ్మని యాజ్ఞాపించెను. ఎక్కడకుఁ బోదు నని సత్యవ్రతుఁ డడిగెను. ఆయన కోపముచేఁ గుక్కలఁ జంపి తిను మను మ్లేచ్ఛులఁగూడి తిరుగఁ బొమ్ము. నీవు నాకొడుక వను మమత నాకు లేదనెను. వాఁడు నవ్వలి వెడలిపోయెను. ఇది తెలిసి తనపట్టమున నుండ్రితో మాటలాడి తాను బోకుండఁ జేసినవాఁడు కాఁడాయెఁగదా యని వసిష్ఠునిపై సత్యవ్రతుఁడు లోపలఁ గోపము వహించియుండెను. అతని తండ్రి యడవికిఁ బోయి తపస్సు చేయుచుండ రాజ్యమునకు నాథుఁడులేక యరాజకమగుటచే సధర్మంబు ప్రబలె, వసిష్ఠుండు రాష్ట్రంబును - బురంబును - అంతిపురంబును గాపాడుచుండెను. అట్టి సమయంబున విశ్వామిత్రుఁడు తనభార్యను బిడ్డలను ఆదేశంబున విడిచి పశ్చిమసముద్రతీరంబునఁ దపస్సుచేయుచుండెను. ఆవఱపునందు ముగ్గురుకొడుకులను దన్నుభరించుకొనలేక విశ్వామిత్రునిభార్య నడిమికొడుకు మెడకు పలుపు గట్టి యీ నాకొడుకు నమ్మెదను, నూఱుగోవు లిచ్చి కొనుఁడని విక్రయించుచుండెను. అది యెఱిగి సత్యవ్రతుండు వలదు వలదని యామెను వారించి మెడత్రాడుతీసివైచి వారినందఱను దానురక్షించుచుండెఁ. గళత్రంధమువోయెను గాన వాఁడు గాలవుఁ డనఁబడెను. ఇట్లనుదినము వేఁటాడి వారికి మాంసాహారము పెట్టుచుండ నొకనాఁడొకి మృగమైన లభింపదయ్యె. కావున దూరము పోయి యచట నొకచోట మేయుచున్న వసిష్ఠునిగోవును జూచి యది వసిష్ఠుని దని యెఱిగియుఁ బూర్వవిరోధంబు స్మరించి దానిని జంపి మాంసంబు చేకొనెను.

అది తెలిసి వసిష్ఠుఁడు వచ్చి యోరీ! నీవు తండ్రి కప్రియమైనవర్తనముగలవాఁడగుట, గురునిఁ బిలిచ్చుగోవును జంపుట, అభక్ష్యితమాంసంబు నుపయోగించుట, యను హృదయశంకువులు మూఁడుకావించుటఁజేసి త్రిశంకుఁడను పేరువహింపుము. లోకనిందితుఁడవైన నిన్ను నే నేమియుఁ జేయనేరఁ బొమ్మనెను. ఆ కారణంబున సత్యవ్రతుండు త్రిశంకుఁడయ్యె విశ్వామిత్రుఁడు తరువాత వచ్చి తన భార్యను బిడ్డలను బిలుచుకొని పోవుచుఁ ద్రిశంకునకు నీవు కోరినపుడు నీకుఁ గావలసినసాహాయ్యముచేసెదను - అని చెప్పెను. ఈకారణమున విశ్వామిత్రుఁ డిప్పుడు త్రిశంకునకు సహాయపడఁగలిగెను.

శ్లో॥ పితుశ్శాపాదిదోషేణ । గురుదోర్హ్యగ్నివధేనచ । అభక్ష్యితోపయోగాచ్చ । త్రివిధా స్తద్వ్యతిక్రమాః । ఏవం త్రీణ్యస్య శంకూని । తానిదృష్ట్వా మహాయశాః । త్రిశంకు రితిహోవాచ । త్రిశంకు స్తేన స స్మృతః॥ - హరివంశము.

క॥ గురుఁడును గురుపుత్రులు నొ, ప్పరికించుట కాక నన్ను ♦ సంఛం దీర్పన్
దొరకొనక యిట్లు నేసిరి, పరిభవముం బడితి నిట్టి♦పాటును వచ్చెన్. ౧౭౬

ముసీంద్రా! నన్ను గురుఁడును గురుపుత్రులును నుపేక్షించిరి. నాకోరిక తీర్పక పోవుటయే కాక నా కీగతిఁ గల్పించిరి. అవమానము పడితిని. ఇట్టిదశ యును గలిగెను.

దీనివలనఁ దనయిష్టానుసారము కార్యము చేయుమని గురువును నిర్బంధింప రాదనియు శుశ్రూషచే నతనిమనస్సు సంతోషపఱచి తనకార్యము సాధించు కొనవలయు ననియు సూచన. "గురోరలీకనిర్బంధో నకర్తవ్యఃకదాచన, అనుమాన్య ప్రసాద్యశ్చ గురుఃక్రుద్ధో యుధిష్ఠిర, శిష్యో గురోరనిశ్రేష్ఠ ప్రతికూలం నసంచరేత్॥ వి - ధ. "మహంతిపాతకా న్యాహుఃసంసర్గశ్చాపి తైస్సహ, అనృతంచ సముత్పన్నే రాజగామిచ పైశునమ్, గురోశ్చాలీకనిర్బంధఃసమాని బ్రహ్మహత్యయా."- మను.

శిష్యుఁడు చేయరానిపని పూనుకొని గురువును దోడుర మ్మని బలాత్కరించుట వలన బ్రహ్మహత్యవచ్చు నని యేర్పడుచున్నది.

క॥ దేహంబుతోడ స్వర్గా, రోహణముం జలుపఁ గోరి ♦ సూచిగ శతసం
ఖ్యాహవమ ♦ సలిపితి నే, నూహింపఁగ ఫలము శూన్య♦మోమునివర్యా! ౧౭౭

దేహముతో స్వర్గమునకుఁ బోవఁదలఁచి నూర్లకొలఁదియజ్ఞములు చేసితిని. ఫలమేమియుఁ గలిగినది కాదు.

ఉ॥ ఆడను గల్ల యిందనుక ♦ నాడుట లే దిఁకమీఁద నెన్నఁడే
నోడక క్షత్రధర్మమున ♦ నొప్పు మెయిన్ శపథంబు నేసెదన్
గో డొడఁగూడి యండిసను ♦ గోవిదవర్య! నిజంబె పల్కుదున్
వీడక ధర్మముం బ్రజల ♦ వేయువిధంబులఁ బ్రోచి, జన్నముల్. ౧౭౮

ఇంతవఱకు నే నసత్యము పలికినవాఁడను గాను. ఇఁకమీఁద నిట్టిదశవచ్చి నను నెన్నఁడైన నాడఁబోను. ఇట్లని క్షత్రియధర్మముపై ప్రమాణము చేసెదను. నాకుఁ గష్టదశవచ్చినను నేను సత్యమే పలుకుదును. నేను రాజధర్మము వదలక వేయివిధములుగఁ బ్రజలకు మేలగు కార్యములు చేసితిని.

త్రిశంకునకు మొదటిపేరు సత్యవ్రతుఁడు. ఈయనభార్య సత్యవ్రత. కేకయ రాజుకూఁతురు.

తే॥ ఎన్నిటినో చేసి గురుల కహీనచరిత, ములను సద్గుణగణముల ♦ ముదముఁగూర్చి
వాసిఁగంటినిగాని య♦ధ్వరము సేయఁ, గడఁగునాయందు వారికిఁ ♦ గరుణలేదు.
౧౭౯

ఎన్నిటినో యజ్ఞములఁ జేసితిని. గొప్ప నడవడులచేతి గురులను సంతోషింపఁ జేసితిని. కీర్తిని సంపాదించితిని. ఇంత చేసినను నే నిప్పుడు యజ్ఞము చేయఁబూనఁగా నాయందు వారికి దయరాకున్నది.

కం॥ కావున దైవమె పర మని, భావింతు నిరర్థకంబు ♦ పౌరుష మిలపై
దైవాక్రాంతము సర్వము, దైవమె పరగతి యటంచుఁ ♦ దలఁతు మునీంద్రా! ౧౧౦

కావునఁ బౌరుషము వ్యర్థ మని దైవమే శ్రేష్ఠ మని తలఁచెదను. సర్వము దైవమునకు లోపడియుండునదే. ఉత్తమగతియు దైవమనియె యనియు దైవము తప్పఁజూచిన పౌరుషము ఫలింపదనియుఁ దలఁచెదను.

మరణకాలంబున దుర్యోధనుఁడును నిట్లే 'దైవమేవ పరం మన్యే' యని తలంచెను ఇది వాఁడు ముందుగా గ్రహించిన మనదేశమున కీకడగండ్లు రాకయుండును. కొందఱు కార్యఫలములకుఁ దామే కర్తలందురు. కొందఱు సర్వము దైవాధీనము. పౌరుషము వ్యర్థమందురు. ఈ రెండభిప్రాయములు సరిగావు.

గీ॥ కాఁపు లావుమెరపు గలిగి కర్షణము సే,యంగ వృష్టిదగిన యట్లు గలుగ
ఫలము గలుగునట్లు పౌరుషంబునకు దై,వంబుతోడుపాటు వలయు నెందు.

చం॥ మెరవున లావునం గృషికి వేయువిధంబుల మేలొనర్చి
దొరకొనునే ఫలంబు దఱితోఁ దగువర్షము లేకయున్నఁ నె
ప్పరుసున లెస్సచేసినను బౌరుషముల్ ఫలియించుఁజెల్ల నా
దరణమునం బ్రసన్నమగు దైవముచేత ఁ చూవె ఫల్గునా!

గీ॥ కార్యఫలములయెడఁ దాన కర్తనగుట,కడుసెఱుంగమి చువ్వో తాఁగర్తయోని
దగిలి తనదైన కార్యజాతంబు నెల్లఁ, జెడక ఫలియించునట్లుగాఁ జేయరాదె.

గీ॥ పౌరుషంబు దైవంబు తోడ్పాటులేక, ఫలము గలుగంగనేరదు పార్థివేంద్ర
విత్తు సహకారిగాకున్న రిత్తనేల, వంధ్యమగుఁగాక తాఫలవంతమగునె?

"దైవేనదేయమితి కాపురుషావదంతి, యత్నేకృతేయది నసిధ్యతికోత్రదోషః."

కం॥ దైవోపహతుఁడ శరణము, నీవే యొండెడకుఁబోవ ♦ నిశ్చయ మిది నా
దైవంబు నివర్తింపుము, కావున నన్నిపుడు పురుష♦కారముబలిమిన్. ౧౧౧

నేను దైవముచేఁ గొట్టఁబడినవాఁడను. నీవే నాకు రక్షకుఁడవు. నేను మఱియొకరియొద్దకుఁ బోను. ఇది నానిశ్చయము. నాదైవమును బురుషప్రయత్నముచే మఱలింపుము.

రామాయణ ముపదేశించు ముఖ్యనీతులలో దైవమే పరముగాని పౌరుషము గాదనుటయుఁ బౌరుషముచే దైవము సాధింపఁబడదనుటయు నొకటై యున్నది. ఈవిషయము రామాయణమం దనేకస్థలములఁ జెప్పఁబడినది. కేవల పౌరుషము వ్యర్థమనుటకుఁ ద్రిశంకు చరిత్ర, రావణచరిత్ర దృష్టాంత ములు. భారతమున దుర్యోధనుచరిత్ర యిట్టిద.

—* ౫౯ - వ సర్గము *—

క॥ అని దీనోక్తుల వేఁడెడి,జనపతి సాఁకొన్నిపాదు ♦ సంయమి గని యి
ట్లనియెను మధురోక్తుల నా,యన! కడు మేలగుత నీకు ♦ సంచును మతియున్. ౧౧౦౨

అని దీనాలాపము లాడుచున్న మూలవాఁడే యగు నారాజును జూచి ముని తియ్యనిమూటలచే నాయనా! నీకు మేలుగలుగును గాక - యని ధైర్యము చెప్పి మతియు నిట్లనియెను.

చం॥ వెఱవకు మోయి తేఁడ శుభ♦వృత్తుఁడ వంచు నెఱింగినాఁడ, నీ
కొఱఁతను దీర్చువాఁడ, మని♦కోటులనెల్లను బిల్వఁ బంతుఁ గ్ర
చ్చఱ సవనంబు సేయు, గురు♦శాపకృతం బగు నిట్టిమూపుతో
నటితి దివంబుఁ జేర నిను ♦ నోడకు పుచ్చెదఁ గీర్తి దెచ్చెదన్. ౧౧౦౩

ఓయి రాజా! నీవు భయపడకుము. నీవు మంచినడవడిగలవాఁడ వని నే నెఱుంగుదును. నీకు మనస్సునఁగల కొఱఁత నేను జక్కఁజేసెదను. యజ్ఞము చేయ శీఘ్రముగ మునీశ్వరులనందఱఁ బిలువఁబంచెదను. గురుశాపము తప్పింప సాధ్యపడదు. కావున శాపమువలన వచ్చిన యీమూపుతోనే దృఢ ముగా నిన్ను స్వర్గంబుఁ జేరఁ బంచెదన భయపడకుము. నీకుఁ గీర్తి తెచ్చెదను.

క॥ విస్తరి మేలా సృపఁ! విను, వాస్తవము వచింతు నింక ♦ స్వర్గము నీకుఁ
హస్తామలకం బనుచుఁ బ్ర,శస్తగుణా! తలఁతు నన్ను ♦ శరణముఁ గనుటన్. ౧౧౦౪

విస్తరము = ఎక్కువమూటలు.

తాత్పర్యము.

రాజా! ఎక్కువమూటలవలన నేమి ప్రయోజనము? సత్యముచెప్పెదను - వినుము. నన్ను నీవు శరణుచొచ్చిన కారణమున నీకు స్వర్గ మఱచేతియుసిరిక కాయ యను కొమ్ము.

చం॥ అని వచియించి గాధిసుతుఁ ♦ డా స్తోజులం గని యజ్ఞవస్తువు
ల్గనఁగొనఁ జెప్పి శిష్యులఁబ♦లంగముఁ జూచి మదాజ్ఞఁ బెంపునన్
మునివరులన్ సశిష్యహితు♦ముఖ్యబహుశ్రుతఋత్విజంబుగా
సనయత నేగుదెం డనుచు ♦ సత్వరులై పిలువుండు వెండియున్. ౧౧౦౫

అని చెప్పి విశ్వామిత్రుడు తనకుమారులఁ జూచి యజ్ఞమునకుఁ గావలసిన వస్తువులన్నియు నున్నవా యని చూడుఁ డని చెప్పి శిష్యసమూహముం జూచి నాయాజ్ఞాగౌరవముచే మునీశ్వరులందఱు శిష్యులతోడను ముఖ్యహితులతోడను బహుశ్రుతులతోడను ఋత్విజులతోడను సయముగా రమ్మని త్వరగాఁ బోయి పిలిచి రండు. అంతేగాక,

మ॥ ఎవఁ డే నాపలు కాదరింప కను నే♦మే దానిసర్వంబు మీ
రు వచింపం దగుఁ జుండు నా కనుడు, వా♦రుఁ దేశదేశంబు లు
ద్భవడిం బోయి తదాజ్ఞఁ బిల్చిరి సమ♦స్తబ్రహ్మవాదీశులఁ
సవముం జూడఁగ వచ్చి రెల్లరును వి♦శ్వామిత్రునాజ్ఞ♦ప్తిచేన్. ౧౧౦౬

సవము = యజ్ఞము. ఆజ్ఞప్తి = ఆనతి.

తాత్పర్యము.

ఎవఁడైనను నాపలు కాదరింపక యేమైన నెనెనా యది యంతయు మీరు నాకుఁ జెప్పవలయును. అని యాజ్ఞాపింపఁగా వారందఱు దేశదేశంబులు త్వరగాఁ దిరిగి బ్రహ్మవాదులనందఱఁ బిలిచిరి. విశ్వామిత్రునియాజ్ఞప్రకారము (మనసు గలిగికాదు, శపించు మని భయపడి) అందఱు యజ్ఞమును జూడవచ్చిరి

ఉ॥ ఛాత్రులు నేగుదెంచి మునిసత్తమ! పిల్చితి మెల్లవారి, స
చ్ఛాత్రులు బ్రహ్మవాదు లిదె ♦ చయ్యన వచ్చిరి వేల్మి జూడఁగా,
శ్రోత్రియుఁ డామహోదయుఁడు ♦ చూడఁగ రాఁ, డది యట్లు లుండ వై
ధాత్రిసుతాళి రోషవశ♦తఁ వచియించెను నిట్లు లుద్ధతిన్. ౧౧౦౭

ఛాత్రులు = శిష్యులు - గురునిదోషము దాఁచువా రని వ్యుత్పత్త్యర్థము. వైధాత్రి = బ్రహ్మకుమారుఁడైన వసిష్ఠునియొక్క, సుతాళి = కొడుకులసరుస, స + ఛాత్రులు = సచ్ఛాత్రులు, వేల్మి = యజ్ఞము.

తాత్పర్యము.

అంతట శిష్యులందఱు వచ్చి 'మునీంద్రా! యెల్లవారిని బిలిచితిమి. బ్రహ్మవాదులందఱు శిష్యులతోడ యజ్ఞమును జూచుటకై వచ్చిరి. శ్రోత్రియుఁడైన యా మహోదయుఁడు చూడరాలేదు. అనట్లు లుండ వసిష్ఠునికుమారులందఱు రోషమునకు వశులై గర్వించి యిట్లు లనిరి.

శా॥ చండాలుం డఁట దీక్షితుండు, మఱి వి♦శ్వామిత్రభూపాలుఁ డా
చండాలాధ్వరయాజకుం డఁట, బలే ♦ సద్బ్రాహ్మణాగ్రేసరుల్
చండాలాన్న మ చెట్లు తిందురొ? సురల్ ♦ సంప్రీతిమై నెత్తురో?
చండాలుం డెటు స్వర్గ మేగెడినొ? యా♦స్వర్గం బహా యెట్టిదో? ౧౧౦౮

యజ్ఞము చేయువాఁడు చండాలుఁడఁట. చండాలయజ్ఞమునకు యాజకుఁడు విశ్వామిత్రుఁడను రాజఁట (ఇప్పటికిఁకను విశ్వామిత్రుఁడు రాజర్షియే మహర్షియుఁ గాఁడు) ఔరా! మంచి బ్రాహ్మణశ్రేష్ఠుఁడఁకు చండాలునియన్న మెట్లు తిందురో, ఎట్లు దేవతలు సంతోషముతోఁ బత్తురో, చండాలుఁడు స్వర్గమున కెట్లు పోవునో, చండాలుఁడు పోవుస్వర్గ మదెట్టి స్వర్గమో'

చండాలునకు యజ్ఞముచేయునధికారములేదు క్షత్రియునకు యజ్ఞము చేయించు నధికారములేదు కావున వా రాక్షేపించిరి.

శ్లో॥ చండాలాన్నం ద్విజో భుక్త్వా సమ్యక్చాంద్రాయణం చరేత్
బుద్ధిపూర్వేతు కృచ్ఛ్రార్ధం పునస్సంస్కార మర్హతి

ద్విజుఁడు ప్రమాదమునఁ జండాలాన్నముఁ దినినేని చక్కఁగఁ జాంద్రాయణ వ్రతము జరుపవలెను. తెలిసి తినెనా సంవత్సరకృచ్ఛ్రము పునరుపనయనము తగును. "బ్రాహ్మణో బుత్విజ"- బోధాయనుఁడు. "క్షత్రియా బ్రాహ్మణానామేవార్త్విజ్యమ్"-గౌతముఁడు. ఇత్యాదివాక్యములు బ్రాహ్మణోత్తరుఁడు యాజనమున కధికారి గాఁడని తెలుపుచున్నవి.

కర్త చండాలుఁడనుటచే బ్రాహ్మణుఁడైనను లయాజ్యయాజనము కర్తవ్యము గాదని తెలిపెడిని. దీని కనేకప్రమాణవచనములు గలవు

"త్రయో ధర్మాని వర్తంతే। బ్రాహ్మణాత్ క్షత్రియంప్రతి।అధ్యాపనం యాజనంచ। తృతీయశ్చ ప్రతిగ్రహ" -మనవు.

కం॥ అనుచు మహోదయుఁడాదిగ, మునివర! వాసిష్ఠులనిరి ♦ ముగకొనియనఁ దాఁ
గనుఁగవ నిప్పులు రాలఁగ, గనుఁగొని యటనున్న వారి ♦ గాధిజుఁ డనియెన్ ౧౧౦౯

అని మహోదయుఁడు మొగలుగఁగల వసిష్ఠకుమారులు పలికిరని చెప్పఁగా రెండుకన్నులఁ గోపముచే నిప్పులురాలఁగా నచ్చట నున్నవారినిఁ జూచి విశ్వామిత్రుఁ డిట్లనెను.

చం॥ నిరతతపస్సమాధిపరినిష్ఠితు ధర్మరతున్ సనత్ మహా
దురితము లాడి తిట్టు కుమతుల్ మసిగాఁగలవారు వెంటనే,
నిరయముఁ బొంది కాలభట♦నిష్ఠురపాశవశాత్తు లై ధరం
బొరయుదు రేఁచనూర్ల్భవ♦ముల్ శవభక్షకు లౌచు, నాపయిన్. ౧౧౧౦

నిరతతపస్సమాధిపరినిష్ఠితున్ = విశేషప్రీతితోఁ బరమాత్మధ్యానమందే దృఢముగానుండు వానిని, మహాదురితములు = మిక్కిలి పాపపుమాటలు, తిట్టు = శపించు.

౧౧౦౪ వ పద్యములోనివాక్యము లున్నవా స్తవార్థములేకాని తిట్లు కావు. 'మృషావాదే భవే ద్దోషః, సత్యే దోషో న విద్యతే' ఇది నారదవచనము. భార. ఆను. ౨౩ అధ్యాయము. దొంగన దొంగ యనుటదోషముగాదు. దొంగ గానివానిని దొంగ యనుట దోషము. అకారణమేయైనచో విశ్వామిత్రుడు వసిష్ఠకుమారులఁ శపింపఁ గారణము లేదు. కాని వారు కుక్కమాంసము తినువానిచే యజ్ఞముచేయించుచున్నాఁడు కావున విశ్వామిత్రుఁడును కుక్కమాంసము తినును గాకి యని శపించి నట్లును, పిదపవాత నింద్రుని గూర్చి తపస్సుచేసి యాశాప మునుండి తన్నుఁ దప్పింపు మని కోరినట్లును, పిమ్మట నొక ఘోరదుర్భిక్షమందు నాహారము దొరకక యొకమాలవాడిలో నారఁ బెట్టిన కుక్కమాంసమును దొంగిలించి తినఁబోఁగా నింద్రుఁడు దానిని హరించినట్లును భారతంబునఁ గలదు.

తాత్పర్యము.

విశేషప్రీతితో నాత్మధ్యానమందే విశేషించి దృఢముగా నుండు ధర్మాసక్తుఁడైన నన్ను మిగుల పాపపుఁ బలుకులు పలికి దూషించిన చెడుబుద్ధిగలవారు వెంటనే మసి గాఁగలవారు. ఇట్లు చచ్చి నరకమునకుఁ బోయి యమభటుల కఠినపాశములకు వశపడినదేహులై మరల నేమునూర్లజన్మములను పిన్నలు దినువా రగుదురు. ఆమీఁద

తే॥ కుక్కమాంసంబుఁ దినుచును ♦ దిక్కుమాలి, నెనరు మదిలేక దుర్జాతినీచులగుచు
వికృతవేషంబులతోడుత ♦ వీరలెల్ల, భూమిఁ దిరుగంగఁ గలవార♦పూజ్యులగుచు.
౧౧౧౧

కుక్కమాంసంబుఁదినుచు దిక్కులేక చయలేనివారై దుర్జాతులయు - నీచచరిత్రులయు వికారవేషములతో భూమిమీఁద వీరందఱు నపూజ్యులై తిరుగుచుండఁ గలరు.

శ్వపచులు వసిష్ఠగోత్రమువా రనుట కిది కారణము కాఁబోలు.

ఆ॥ తిట్టరానినన్నుఁ ♦ దిట్టినయామహో, దయుఁడు బోయ యగుచు ♦ ధరణిఁదిరిగి
యాత్మహత్యబలిమి ♦ నరిగి దుర్గతి కందుఁ, గూలువాఁడు నాదు♦కోపమునను.
౧౧౧౨

తిట్టరాని నన్నుఁ దిట్టినమహోదయుఁడు బోయవాఁడై భూమిమీఁదఁ దిరిగి కడపట నాత్మహత్య చేసికొని నా కోపము కారణముగ దుర్గతులలోఁ గూలఁగలఁడు.

తామసులతప స్సిట్టిదానికి వినియోగపడును.

౬౦-వ సర్గము

క౦॥ ఈగతి శపించి మునివర,పూగంబును గాంచి గాధిపుత్రుండు మహా
భాగుఁ డితండు త్రిశంకుఁడు, త్యాగియు నిక్ష్వాకుకులుఁడు ♦ ధర్మాత్ముండున్.
౧౧౧౩

పూగము = సమూహము.

తాత్పర్యము.

ఈ విధముగ వారిని శపించి గాధినందనుఁడు మునులసమూహమును జూచి త్రిశంకుని జూపి 'యితఁడిక్ష్వాకువంశపురాజు. త్రిశంకుఁడను పేరుగల ధర్మాత్ముఁడు. దాత. మహాభాగ్యసంపన్నుఁడు.

ఉ॥ ఈమెయితోడ స్వర్గమున ♦ కేగ మదిం దలపెట్టి వచ్చిన
న్నీమెయిఁ బ్రోపుగోరె, నిఁక ♦ నెల్లర మయ్యది దేన సాధ్య మా
నామహితాధ్వరంబును బ్ర♦యత్నము సేయుద మన్న నాత్మలో
నామును లెల్ల గాధిసుతుఁ ♦ డాగ్రహశీలుఁడు వహ్నికల్పుఁడున్. ౧౧౧౪

తాత్పర్యము.

ఈ దేహముతోడనే స్వర్గమునకుఁ బోవఁదలఁచి నాసాహాయ్యముఁగోరెను. కావున మన మందఱము కలిసి యే యజ్ఞముచే నీతనికోర్కి నెఱవేఱునో యా యజ్ఞమును చేయుదము. అని చెప్పఁగా నామునీంద్రులందఱు తమలో నిట్లు లాలోచించిరి.

ఉ॥ మాఱు వచించిన స్మనల ♦ మాడ్చు శపించి యి దేటిపీడ యీ
మోఱకుఁ డెద్ది చెప్పె మన♦ముం దగ దాని న లెస్స యన్న నీ
డేరెడిఁగాక భూధవుని♦యిచ్చయ మానిమహానుభావతన్,
జాఱని నిండు హెచ్చరిక ♦ సర్వము దీర్తమ టంచు నెంచుచున్. ౧౧౧౫

విశ్వామిత్రుఁడు పరమకోపి. నిష్పువంటవాఁడు. మనము కా దంటిమా మనలను శపించి మాడ్చును. ఈపీడ మన కేల? హితము చెప్పనేల? తిట్టు దిన నేల? కావున నీమూర్ఖుఁ డేమి చెప్పునో దానినే మనము సరిసరి యనుచునుండిన యజ్ఞమువలనఁగాకపోయినను ఈయన మహిమచేనైన రాజుకోరిక నెఱవేఱునీ. మన కేమి నష్టి? కావున నిండుహెచ్చరికతోఁ గార్యము నిర్వహింతము.

'దుష్ట స్సర్వత్ర పూజ్యతే' యను సూక్తి స్మరణీయము, సాధులు సాధువును బూజింతురు. దుష్టుఁడు సర్వత్ర పూజింపఁబడును.

ఉ॥ యాజకుఁడైనకౌశికుఁడు ♦ యాగమునంతయుఁ దీర్పఁ, వారుఁ బే
రోజను వారివారిపని ♦ లొక్కటి దప్పక చేయ, నాత్మభూ
తేజుఁడు భాగము ల్గొనఁగ ♦ దేవతలం బిలువంగ, వారు రా
మోజపశీల! యన్న, ముని♦యుం బటురోషకషాయితాక్షుఁడై. ౧౧౧౬

విశ్వామిత్రుఁడు యాజకుఁడై యాగము నిర్వహించుచుండఁగా మునులు వారివారికి నియమించిన పనులను వారు వారు (ఎన రేమి,లోపముచేసిన నీవల నఁ గ ర్మము చెడెనని నెపముపెట్టి లిట్లునోయని భయముచే) హెచ్చరికతో నిర్వహించుచుండిరి. ఇట్లు యజ్ఞముసాగ బ్రహ్మతేజుఁడైన విశ్వామిత్రుఁడు వారి వారి హవిర్భాగములు వారు వారు తీసికొనుటకై దేవతలను బిలిచిన మేము రా మనిరి. దానిపై నీయనకోపముచేఁ గన్నులెఱ్ఱచేసి

దీనినలన కర్త, ఋత్విజుఁడు, ధనము శుద్ధమైనఁగాని దేవతలు సంతోషింప రని యేర్పడు చున్నది.

"సుశుద్ధైర్యజమానైశ్చ, ఋత్విగ్భిశ్చ తథావిధః, శుద్ధైర్ద్రవ్యోపకరణైః, ర్యష్టవ్య మితి నిశ్చయః. తథావిధేషు యజ్ఞేషు దేవానాం తోషణం భవేత్ । తుష్టేషు దేవసంఘేషు యజ్ఞే యజ్ఞఫలం లభేత్." భార॥ ఆన॥

* విశ్వామిత్రుఁడు త్రిశంకుని స్వర్గంబున కనుచుట *

చం॥ స్రువమును జేత నెత్తుకొని ♦ చూడు నృపా! క్రతువట్టు లుండ నీ
యవితథమత్సమార్జితత♦పోధికవీర్యము పెంపుచేతనే
దివికిని మేనితోడ నినుఁ ♦ దెప్పునఁ బంచెద నంచుఁ బల్కి యా
యవనిపుఁ గాంచి వెండి యిటు ♦ లాడు దపోవిభవాధిరాముఁడై. ౧౧౧౭

తే॥ ఏ గడించుతపఃఫలం ♦ బించుకంత, నింకయును గల దటుగాన ♦ నేరికైన
మేనితోఁబోవరానిస్వ♦స్థానమునకుఁ, జగము మెయితోడ నాతప♦శ్శక్తి తోఁడ! ౧౧౧౮

స్రువము = కొయ్యగరిట.

తాత్పర్యము.

స్రువమును చేతఁ దీసికొని త్రిశంకునిఁ జూచి 'రాజా! యజ్ఞమట్టులుండనీ. దానివలనఁ బ్రయోజనములేదు. వ్యర్థము గానట్టిదియు నాచే సంపాదింపఁబడి నట్టిదియు నగు నా తపశ్శక్తిచేతనే స్వర్గమునకు నిన్ను దేహముతోఁ బంపె దను' అని చెప్పి తపోబలసంపదచే నొప్పు విశ్వామిత్రుఁడు నేను సంపాదించిన తపఃఫలము వాసిష్ఠాదుల శపించుటచే వ్యయమైనది గాక యింకను గొంచెము

కలదు. దానిబలముచే నెవ్వరిక్కైనను దేహముతోఁబోవరానిస్వర్గమునకు నీవు పొమ్ము.'

విశ్వామిత్రుఁ డీ కార్యమును బూనుటకు ముఖ్యహేతువు వసిష్ఠునందలి స్పర్ధయే. దానిచేఁ దపస్సు న్యాయమయ్యెను. కావున గొప్పవారివిషయమున స్పర్ధపూనువాఁడు చెడు నని యెప్పుడుచున్నది.

కం॥ అని గాధిపుత్రుఁ డాడిన, గనుచుండఁగ నెల్లమునులు ♦ త్త్రిశాతుండుఁ జనెగుగ్గిమించి మెయితో, వనజాతో ! విబుధసగరి ♦ వనమును డాయన్. ౧౧౬

అని విశ్వామిత్రుఁడు చెప్పఁగానే ఋషులందఱుఁ జూచుచుండఁగ నా రాజెగిసి యాకాశమార్గమున సురపురముఁ జేరఁబోయెను.

కం॥ సురనికురుంబయుతంబుగ, హరిహయుఁ డానృపునిఁ గాంచి ♦ యనియెఁ'త్రిశాఁ! సురలోకమునం దీవిను, లిరవుగొనం దగవు ధరణి ♦ కేగుము మరిలన్. ౧౧-౧౦

అప్పుడు దేవతాసమూహముతోఁ గూడినవాఁడై యింద్రుఁడు త్రిశంకును జూచి స్వర్గమున నీ వుండఁదగవు. మరల భూలోకమునకుఁ బొమ్మి

మ॥ గురుశాపోపహతాత్మ! బాలిశ! త్రిశం♦కూ! నీకునఁ స్వర్గిమా ? ధరణిన్ శ్వేతలక్రిందుగాఁ బడు' మనఁ ♦ ధాత్రీశుఁడుం గూలుచున్ గురుతేజా! ననుఁ గావవే యనుచు నా♦క్రోధింప, గాధేయుఁ డా పరమార్తధ్వని నాలకించి పటు కో♦పస్ఫూర్తి భూపాలుతోన్. ౧౧-౧౧

గురుశాపముచేఁ గొట్టఁబడినవాఁడా! మూఢుఁడా నీకుఁగూడ స్వర్గిమా? ఏలోఁపములేనిమానవునకే దేహముతోడ స్వర్గిప్రాప్తి లేదే. ఇఁక నీకా స్వర్గివాగము! తలక్రిందుగా భూమిమీఁదఁ దొరలు మనఁగా రాజు పడుచు 'గొప్పతేజస్సుగలవాఁడా! రక్షింపుము. రక్షింపుము. నాగతి యిట్లయ్యె' నని దుఃఖింపుచు నటివఁగా నాదీనాలాపము విని విశ్వామిత్రుఁడు తీవ్రకోపముచే విజృంభించి రాజుతో నిట్లనియె.

దీనివలన గురుశాపహతుఁడు రెండులోకములఁ జెడు నని సూచన.

సీ॥ నిలునిలు మం చుండ♦నిలిచి యాతని సప్త,ఋషులను జుక్కల ♦ సృష్టి చేసి దక్షిణదిక్కున ♦ రూక్షరోషంబున, నింద్రు నొక్కని నేను ♦ సృష్టి యొండె సలిపెదఁ గానిచో ♦ గలుగ కుండెడిఁగాక, యింద్రుఁ డం చమరుల♦సృష్టిచేయ గపకింప దేవసం♦ఘములు మౌనులు వచ్చి, వారించి రిట్టి లో♦ధవ్యతేజ!

తే॥ మహిపుఁ డీతఁడు గురుశాప♦నిహతుఁ డయ్యె, నర్హుఁ డే వీనిస్వర్గిఁబు♦నందు నుంప మేనితోడఁ దపోధనా! ♦ దీని నీవ, మదిని దలపోసి మాన్యము ♦ మ్మచ్చరంబు. ౧౧-౨౨

రాజా! యందే నిలునిలుము, పడకు మనితనశక్తిచే నిలిపి, తీవ్రమైన కోపముచే దక్షిణదిక్కునందు నక్షత్రములను సప్తర్షులను గొన్నిటిని సృష్టించి యిదిగో నేను వేఱొక్కయింద్రునిఁగూడ సృష్టించెదను అటుగాదేని లోకమున నింద్రుఁడే లేకపోవుటగాక యని దేవతలను సృష్టింపయత్నింపఁగా దేవతలు మునులు వచ్చి ప్రార్థించి యిట్లనిరి. 'భవ్యతేజా! నీ తేజము లోకమున కుపకారకముగ నుపయోగింపవలయుఁగాని యిట్లు చేయవచ్చునా? ఈ రాజు గురుశాపముచే నిహతుఁడయ్యెను ఇట్టి వానిని స్వర్గము దుంచఁగఁగనా? నీవే యొరి నిట్లు శపించితి వనకో. వానిని మఱియొకవిధి యిట్లులే చేయఁబూనిన నేమిగతి? అప్పుడు నీ వే మందువు? స్వర్గము మాలాలపాలయి పోవలయునా? దానివలన శాస్త్రములన్నియు ధ్వంసముకావలయునా? నీవు చేయఁదలచినకార్య మిదియా? కావున నీవు నుచ్చరము మాగము మచ్చరముచే జేయరానిపని చేయ సాహసింపకుము రాజర్షిమాత్రుఁడవు నీవే యిట్టి యకార్యమునకుఁ బూనిన మహాత్ములు బ్రహ్మర్షి లున్నారే, వా రెంతకార్యము చేయలేరు' వారు శాస్త్రమర్యాద మీఱలేక యూరకున్నారని తలఁచితివా? కావున నీ కార్యము నీకుఁ దగినది కాదు శాస్త్రమర్యాద నుల్లంఘింపకుము.

సీ॥ అనిన వారలఁ జూచి ♦ యనియె గాధేయుఁడు, పృథ్వీశు నీతనిఁ ♦ ద్రిదివమునను
నిలిపెద నని పల్కి ♦ నే నెట్లు దప్పుదు, నైన నొక్కటిచేయ♦రియ్య మీర
లాజగ ంతెంబు ♦ తేజరిల్లెడు నాదు, తారాగణం బన ♦ ద్వైతాళి
యట్లు యోగావృత ♦ మమరు నియ్యనియెల్ల, శాశ్వతం బగుచు వై ♦శ్వానరాధ్వ
తే॥ మునకు వెలిగాఁగనోమునీ♦ముఖ్య! నిలుచు,నాత్రిశంకుఁడుతలక్రిందు♦నగుచునతని
ననసరించి నక్షత్ర♦యమలక్రి, నాకమునఁబోలె సౌఖ్యంబు ♦ లందు సందు
౧౧౨౩

ఇట్లు చెప్పుచున్న దేవతలను మునులను జూచి విశ్వామిత్రుఁడీ రాజును నేను స్వర్గమున నిలుపఁ దని చెప్పి యిట్లు తప్పుదును. కావున నాపూర్వని నెఱవేఱున ట్లూర్ధ్వయుపాయము చెప్పెదను. నేను సృష్టించిన నక్షత్రములీ జగ ముండు వఱకు నుండనిండు. వానిని మీరు ధ్వంసము చేయవలదు. అనిన వారు దాని కియ్యకొని, యివి యిట్టులే సుప్రసిద్ధజ్యోతిర్గతిమార్గమునకు వెలిగాఁగ శాశ్వతముగా నిలువనిమ్ము. త్రిశంకుఁడు తలక్రిందుగా నతని ననుసరించి యీనక్షత్రము లుండనిమ్ము. స్వర్గము నందువలె నందే యతఁడు సుఖపడ నిమ్ము. అని చెప్పిరి.

శ్లో॥ యద్ధరాపం దురాధ్యాయం, దురారాధ్యం దురన్వయమ్
తత్సర్వం తపసా సాధ్యం, తపోహి దురతిక్రమమ్.-భార-౧౪-౫౧-౧౬.

రాజర్షియగు విశ్వామిత్రుఁడే సృష్టికిఁ బ్రతిసృష్టిచేయఁగలిగినపుడు తపస్సున కేది యసాధ్యము.

క॥ అన విని వల్లే యనుచును, మునివరుఁ డనఁ జనిరి సురలు ♦ మునులును స్వేచ్ఛన్
జని రాయజ్ఞము ముగియుడు, మునివరులును దమనివాస♦ములకుం బ్రీతిన్.
౧౧౨౪

దానిని విశ్వామిత్రుఁ డంగీకరించెను. తమయిచ్ఛానుసారముగ దేవతలు మునులు పోయిరి. యజ్ఞముసకు వచ్చినమును లదియట్లు ముగియఁగానే వారివారి స్థానములకు వారు వారు పోయిరి.

దీనిచేఁ దపస్సున కసాధ్యమైనదే లే దనియేర్పడుచున్నది.

౬౧-వ సర్గము.

ఉ॥ అందఱు వోవ నావనము♦నందలి మౌనులఁ జూచి విఘ్నముల్
పొందఁగఁ గల్గె నీయెడఁ ద♦పోగరిమంబున, కింక వేఱుది
క్కుం దగఁ జేరి చల్లుదమె ♦ ఘోరతపంబు? విశాలసద్వనీ
సుందర మల్లపశ్చిమము ♦ సొంపునఁ బెం పగుఁ బుష్కరం బటన్. ౧౧౨౫

ఇట్లందఱు వెడలిపోవఁగా నావనమునందున్న మునులఁ జూచి విశ్వామిత్రుఁడు నా కీవనమునందు గొప్పతపస్సుచేయుటకు విఘ్నములు కలిగెను. కావున నిఁక మఱియొకదిక్కునకుఁ బోయి తీవ్రతపము చేయుదమా? పడమటిదిక్కు విశాలమైన మంచివనములచే నంఁపగించియున్నది అందే పుష్కరమును గలదు.

ఉ॥ అచ్చటి కేగి యందఱు మ♦నంతతపం బొనరింప సిద్ధి యౌఁ
జెచ్చెర రం డటంచుఁ జని ♦ చేసె భయంకర మౌ తపంబు, పెం
పెచ్చు ఫలాశనుం డయి య♦హీనగతిఁ దృఢనిశ్చయంబునఁ
సచ్చరితా! మహోమహుఁ డ♦నన్యవిచింత్యమహిష్ఠనిష్ఠలన్. ౧౧౨౬

అక్కడఁ దీవ్రమైన తపస్సుచేసినఁ దపస్సిద్ధి గలుగును. త్వరగాఁ బోదము రండని యచటికిఁ బోయి యచట భయంకరమైన తపము ఫలములుమాత్ర మాహారముగాఁ గొని తపస్సిద్ధియైనఁ గావలయును, మరణమైన రావలయు ననినిశ్చయించుకొని యుత్కృష్టమార్గంబున నితరులకుఁ జింతించుటకైన సాధ్యముగాని మిక్కిలిగొప్పవై కఠినమైన నిష్ఠలఁ బూని తపముచేయ నారంభించెను.

మ॥ అతఁ డీరీతిఁ దపంబు సేయఁగ నతో♦ధ్యాధీశ్వరుం డార్యసం
స్తుతభాషుండు తపోవిశేషుఁడు నరో♦షుం డుత్తమన్యాయని
ర్జితదోషుండు గుణైకభూషుఁడు ధరి♦త్రీపాంబరీషుండు ప్రీ
ణితశేషుం డగునంబరీషుఁ డటఁ బూ♦నెఁ వేలిమిం జల్వఁగన్. ౧౧౨౭

ఆర్యసంస్తుతభాషుఁడు = పెద్దలు పొగడునట్లు మాటలాడువాఁడు, అరోషుఁడు = క్రోధములేనివాఁడు దుర్వాసుఁడు తనకుఁ గీడుచేయఁబూనిననుబదులుకీడు చేయనెంచలేదుగదా! ఉత్తమన్యాయనిర్జితదోషుండు = శ్రేష్ఠమైన న్యాయమార్గమున జయించిన పాపములుగలవాఁడు, గుణైకభూషుఁడు = గుణములే ముఖ్యములైన యాభరణములుగాఁ గలవాఁడు, క్షితిత్రీపాంబరీషుఁడు = రాజమార్తాండుఁడు లేక రాజేశ్వరుఁడు, 'క్షితిరేవ భూపభేదే శంభా వాస్రూతకే రవౌ'-నానా. ప్రీణితశేషుండు = సంతోషపెట్టఁబడిన విష్ణువుగలవాఁడు. 'శేషో నంత హరిః'- నానా. వేలిమిఁ = యజ్ఞమును.

తాత్పర్యము.

ఇట్లు విశ్వామిత్రుఁడు తపముచేయుచుండుసమయమందే యజ్ఞాన్యాయందు పెద్దలు మెచ్చునట్లు మాఁడలాటనేర్చినవాఁడును, క్రోధమును జయించినవాఁడును, శ్రేష్ఠమైన న్యాయమార్గమున దోషములఁ జయించినవాఁడును, సగ్గు ముత్తేహారణములుగాఁ గలనాఁడును, రాజశ్రేష్ఠుఁడు నగు నంబరీషుఁడు రాజ్యము సేయుచుండి యొకయాగముఁ జేయఁబూనెను.

(చూ ప ౬౬౮) మనువుకుమారుఁడైన నభగునకు నాభాగుఁడు జనించెను. అతనికుమారుఁడు అంబరీషుఁడు.

కం॥ ఆ జన్నపుఁబశువును సుర, రాజోకరే స్రుచ్చిలింప ♦ రాజుఁ విప్రుం
డోజ చెడ నీవు గాచెఁ, యాజంతువు పోయె, నిట్టి ♦ యలసన మగునే? ౧౧౨౮

అట్లాయన యజ్ఞముచేయుచుఁ డింద్రుఁడు యజ్ఞపశువును దొంగిలించెను. ఆ ఋత్విజుఁడు రాజుఁ జూచి నీవు రక్షించుచున్నయజ్ఞపశువు పోయెఁ. ఇట్టి మాంద్యము తగునా?

కం॥ క్రతుపశువు పోయె నేనియు, క్షితిపా! తత్పశువుఁ గాపు ♦ సేయనిరాజున్
హతుఁ జేయు దద్దోషము, మతి మఱి పగునయ్య యిట్టి ♦ మహితాధ్వులనన్? ౧౧౨౯

యజ్ఞపశువుపోయెనా యీ యజ్ఞపశువుఁ గాచురాజు నా దోషము చంపును. కావున నిట్టికార్యములం దింత మోసమఱపు దగునా?

ఉ॥ నీమఱి పింత చేసె ధర♦ణీధవ! పోయినయట్టిదానిఁ గా
నీ, మఱి యద్ది దుర్లభమ ♦ యేని సుఖార్థముగా మనుష్యులం
నీ, మొగిఁ దెమ్ము వేగ మన ♦ నిర్జరతుల్యుఁడు పల్లెపల్లెయు
గ్రామముగ్రామముఁ వనవ♦నంబును బట్టనపట్టనంబునన్. ౧౧౩౦

ని మఱపింత చేసెను. పోయిన పశువునైనఁ దెమ్ము. అది దొరకఁ చాయెనా యజ్ఞము నిమిత్తమై మనుష్యునిఁగానీ వేగముగఁ దెమ్ము. అనఁగా దేవసముఁ డైన యారాజు యజ్ఞపశువునిమిత్తమై యూరూరు పల్లెపల్లె వనవనము పట్టన పట్టనము వెదుక నారంభించెను.

కం॥ రోయంగఁ దొడఁగి స్వయముగ, నేయెడ నెవఁ డేని దొరకఁ♦డే తాఁ బశువై
యీ యజ్ఞముఁ దీర్పఁగ నని, చేయును బవ లనక తిరిగె ♦ నృపతిలకుండున్.
౧౧౩౧

ఏస్థలమందైన నెవఁడైనఁ దాను బశువై యజ్ఞము సాంతముచేయించుమాఁ డొకఁడు దొరకకపోవునా యని రాత్రియనక పవలనక తానే స్వయముగ వెదక నారంభించెను.

శునశ్శేపోపాఖ్యానము

ఉ॥ పాలితధర్ముఁ డైననర♦పాలకుఁ డీగతి సంచరించుచో
నాలును బిడ్డలుం గలమ♦హత్తు ఋచీకునిఁ గాంచి మ్రొక్కి నీ
కాలను నూఱు వే లిడుదు ♦ నయ్య, యొసంగుచుఁ బుత్రు జన్నముం
బాలన సేయు, మంచు బతి♦మాలుచు వెండియుఁ బల్కు మానికిన్. ౧౧౩౨

ఇట్లు తిరుగుచు ధర్మపరిపాలకుఁ డౌటచే నారాజు బలాత్కారముగ నెవనిని బీడింపక తానే నింకుమనస్సుతో నెవఁడైన వచ్చునా యని వెదకుచుఁ దిరుగు చుండునెడ నొకచోట భార్యయు బిడ్డలుగల ఋచీకుఁడను మునిని జూచి (యీ ఋచీకుఁడే విశ్వామిత్రునితోఁడఁబుట్టినదాని మగఁడు) నమస్కరించి యయ్యా! నీకొక లక్షయావుల నిచ్చెదను. నీ కొడుకులలో నొకని నిచ్చి యజ్ఞము రక్షింపుము - అని బతిమాలి మఱియిట్లనియె.

కం॥ కా లీచపడఁగఁ దిరిగితిఁ, జాలఁగ దేశములు నెందు ♦ జన్నపుమెకమున్
జాలన కన సపశువుగ, బాలకు నా కమ్ము మాత్మ♦భవు లం దొకనిన్. ౧౧౩౩

పోయిన యజ్ఞపశువు దొరకునేమో యని కాలీచపడునట్లు దేశమంతయుఁ దిరిగితిని. ఎక్కడ లభించినది కాదు. దానిబదులు మనుష్యునే యుంచవలసి వచ్చినది. నీకు ముగ్గురుకుమారు లున్నవారు కదా! వారిలో నొకని నా కమ్ముము.

తే॥ అనిన నీ వేమియిచ్చిన ♦ నధిప! యీయఁ, బ్రేమభాజన మైననా♦పెద్దకొడుకు
ననిన నృపుఁజూచి యనియె ని♦ట్లతనిభార్య, వినితివే రాజ! భార్గవుఁ♦డనినపలుకు.
౧౧౩౪

అనిన ఋచీకుఁడు నీ వేమి యిచ్చినను నా ప్రేమకుఁ బాత్రుఁడౌటచే నా పెద్దకొడుకు నీయ నని చెప్పెను. ఆ మాట విని యాయనభార్య రాజా! యీయన చెప్పినమాట వింటివికదా!

కం॥ తనపెద్దకొడుకు నీఁ డఁట, శునకుం డస్మత్కనిష్ఠసుతుఁ డాతని మే
కొనఁజాల, నమ్మనీకును, జననికిఁ గడగొట్టుకొడుకు సమ్మతుఁ డధిపా! ౧౧౩౫

తనకుఁ బ్రేమపాత్రుఁడుకావునఁ బెద్దవాని నీయఁడఁట. శునకుఁడనువాఁడు నా కడపటికొడుకు. తల్లికిఁ గడపటికొడుకు మిక్కిలి యిష్టుఁడు, కావున నతని నేను విక్రయింపను, అనెను.

తే॥ ప్రాయికమ్మగ జగమున రాజవర్య! పెద్దవానిపైఁ దండ్రికిఁ బ్రేమ మెండు
పిన్నవానిపైఁ దల్లికిఁ బ్రీతి గానఁ, గుట్టువానిని రక్షించుకొనుదు ననుఁడు. ౧౧౩౬

రాజా! లోకమునందు సామాన్యముగఁ బెద్దవానిపైఁ దండ్రికిఁ బ్రీతి, పిన్నవానిపైఁ దల్లికిఁ బ్రీతి. కావున నా కొడుకును నేను రక్షించుకొనెదను.

దీనివలన నడిమికొడుకుపైఁ దల్లిదండ్రుల కిరువురకుఁ బ్రీతియుండదనుట స్పష్టము. ఈగ్రంథకర్తల్లి మరణసమయమందు (కడపలో) పెద్దకొడుకు సమీపమం దుండెను. ఈగ్రంథకర్త చెన్నపురియం దుండెను. మూఁడవకొడుకు బద్వేలియం దుండెను. అట్టి యంత్యదశయందుఁ బెద్దకొడు కమ్మా సుబ్బన్నను బిలిపింతునా యని యడిగెనఁట. వాఁ డేల రంగని బిలిపింపు మని యామె యనెనఁట.

కం॥ జనకునిపలుకుల నాపయి, జననీవాక్యములను విని జనపతిని గనుం
గొనుచు శునశ్శేపుం డను, తనయుఁడు మధ్యముఁడు కడు నుదారత నియెన్. ౧౧౩౭

మొదటఁ దండ్రి చెప్పినమాటలు ఆవలఁ దల్లి చెప్పినమాటలు విని వారి భావము గ్రహించి, యిరువురకుఁ బనికిరానివాఁడను, నడిమివాఁడను నేనేకదా! ఇఁక నే నిక్కడనుండిన నేమి? ఎక్కడనుండిన నేమి? ఎక్కడను లేకుండిన నేమి? నాప్రాణమిచ్చి రాజుయజ్ఞమైన రక్షించెదను - అనితలఁచి శునశ్శేపుఁడనువాఁడుదారబుద్ధి తోరాజున కిట్లనియె.

తే॥ తండ్రి యొల్లఁడు తనజ్యేష్ఠతనయు నమ్మఁ, దల్లియొల్లదు తనపిన్నతనయు నమ్మ
వారియిరువురిమాటలవలను చూడ,నుశ్యముని నన్ను నమ్మంగ మనసుగలరు. ౧౧౩౮

కొలరు = కలవారు.

తాత్పర్యము.

రాజా! తండ్రి పెద్దకుమారు నమ్ముట కిష్టపడలేదు. తల్లి చిన్నకుమారు విక్రయింప సమ్మతింపలేదు. వా రిరువురిమాటలజడ చూచిన నిరువురకు నన్ను విక్రయింప నిష్టముకలదు.

దీనివలన గొప్పబుషీశ్వరులకును గామము లోభము నజయ్యములని సూచన.

మ॥ఇదె నే వచ్చెద మానవేంద్ర! కొనిపో మీ యిన్ని నీనూఱువేల్
కనుపుల్ డెండ్రికి నంచు నన్న నిడి భూ కాంతుండు వైళింబ తా
మున మార్గ మునిపుత్ర ధర్మరతుఁ గొం పోవంగ మార్గంబున
న్గదియం బుష్కరమందు నిల్చె నడిమింటన్ వేవెలుం గొప్పుగన్. ౧౧౩౯

వేవెలుఁగు = సూర్యుడు - సహస్రకిరణుడు.

తాత్పర్యము.

కావున రాజా! నేను వచ్చెదను. కొనిపొమ్ము. నీ విచ్చెదనని చెప్పిన నూఱువేల యావులను నాతండ్రి కిమ్ము - అని చెప్పగా రాజు ప్రకారమే యిచ్చి యాగసమ్యములేక తుదకు లభించెఁగదా, యజ్ఞము సాంతమగునఁగదా యని సంతోషించి ధర్మప్రతిగలయాంకుమారునిఁ దోడుకొనిపోవుచు మార్గమధ్యమున మధ్యాహ్నవేళఁ బుష్కరతీరమందు నిలిచెను.

(పుష్కరము = తీర్థము లక్షణచే గంగాయాం ఘోష' యన్నట్లు పుష్కరతీర మని యర్థము చెప్పనలెను.)

"అత్ర గాథాం యమే గీతాం । కీర్తయంతి పురా విదః । యథాన్యోపి నవి క్రేయః కింపునః పురుషప్రజాః । యోమనుష్యో మనుష్యస్య విక్రయా ద్ధనమి చ్ఛతి । తస్యమూత్రం పురీషంచ న పరత్రోపి జీవతి."

ఈ మనువాక్యము చొప్పున మగబిడ్డల నమ్మరాదనియు నేమనుష్యుఁడు మనుష్యుల విక్రయించి ధనము సంపాదింపఁగోరునో వాఁడు వానిమూత్రపురీష ములచేఁ బరలోకమున జీవించువాఁ డగునని ప్రమాణ ముండఁగా నెట్లు బుచీకుఁడు పుత్రుని విక్రయించెనని శంక. ఇది జ్యేష్ఠపుత్రవిషయ మని పరిహారము. జ్యేష్ఠపుత్రుని దానమియ్యరాదు (దత్తుఁడుగా), విక్రయింపరాదు. న జ్యేష్ఠ పుత్రం దద్యాద్వ్యయీయాద్వాసహి సంతానాయ పూర్వేషామ్." - మితాక్షర.

"న త్వేకపుత్రం దద్యా న్నసహి సంతానాయ పూర్వేషామ్" - బోధాయనుఁడు. ఒఁటికొడుకును గాని పెద్దకొడుకును గాని దత్తుఁడుగా నీయరాదు. "శోణిత

శుక్లసంభవో మాతృపితృ నిమిత్తకః తస్యప్రదాన పరిత్యాగ విక్రయేషు మాతాపితరౌ భవతః."—బోధాయనుడు. తల్లిశోణితముతండ్రిశుక్లము కలిసి పుత్రుడు పుట్టుటచే వానిని దానమిచ్చుటయందు నిరువురకు నధికారము కలదు. ఒకరిని గాదని మఱియొక రాపని చేయరాదు కడపటికొడుకును విక్రయింపరామికిఁ దల్లిప్రేమయే కారణము. పాండవు లరణ్యమునకుఁ బోవునపుడు సహదేవునిఁ జూచి "సహదేవా! నీవు నాదేహామునకంటెఁ బ్రియుఁడవు. నీవు నన్ను వదలిపోకుము. మీయన్నలందఱు నడవికిఁ బోయినఁ బోనిమ్ము. నన్నురక్షించు పుణ్యము నీ విందుండి సంపాదింపుము" అని చెప్పెను—సభాపర్వము ఇట్టులే యాశ్రమవాసపర్వంబునఁ గుంతి ధృతరాష్ట్రునితోడఁ బోవుచు సహదేవుని ధర్మజుని కిప్పగించి పోయెను. ఈకాలమునఁ గన్నకొడుకులను దోఁచియైనఁ జిన్నకొడుకులకుఁ బెట్టుట సాధారణముగఁ దల్లులకు వాడుక. వారికంటెఁ గూతు లెక్కువ.

ఉ౬ - ప స్గ్గము

ఉ॥ ఓపక యెండవేఁడిమికిఁ దాళఁగలేక ప్రయాణమున్ నిలిపి యిచ్చటన్ రాజు నిలుచుండఁగఁ గొంచెము విశ్రమంబు దొరకుటచే శునశ్శేపుఁడు ఎయ్యెడ నిల్చివచ్చి ఋషీశ్వరులతోఁ గూడియుండుమేనమామను విశ్వామిత్రునిఁ జూచి యతిశయమైన దప్పిచేతను పరువెత్తివచ్చినగాసిచేతను దీనుఁడై ముఖము తెల్లవాఱఁగాఁ దటాలున నొడిలోఁ బడి యిట్లనెను.

* శునశ్శేపుఁడు విశ్వామిత్రుశరణుఁ గోచ్చుట *

శా॥మామా! యే మని చెప్పువాఁడ నిఁక నన్నన్నించి కాపాడవే
భూమిం దండ్రియు లేఁడు, లేదు తలియుం బ్రోవంగఁ జుట్టంబు లేఁ
డో మాన్యీశ్వర! నాకు నిప్పు డెటు లే నూహించి భూమీశుస
త్కామంబు న్నెఱవేఱు నేఁ దపసి నై కానంగ స్వర్థామమున్. ౧౧౪౧

మామా = మేనమామయైనను మేనమామనుగూడ మామ యని పిలుచుటయే వాడుక. తండ్రిలేడు - తల్లిలేదు - అనఁగా జచ్చినా రని యర్థముగాదు. ఉండియు లేనట్టి నిష్ప్రయోజకు లని యర్థము. 'మాతానాస్తి పితానాస్తి నాస్తి బంధు సహోదర' యన్నచోట నీ యర్థమే గ్రహింపవలెను.

తా త్ప ర్య ము.

మామా! నాగతి నే నేమని చెప్పికొందును? నన్ను మన్నించి నీవే కాపాడుము. తల్లిదండ్రు లుండఁగా నన్నుఁ గాపాడు మనెడ వేల యందువేమో! నాకుఁ దల్లిలేనిదే తండ్రిలేనివాఁడే. రక్షించుటకుఁ బుట్టములు లేనివారే. ఉండియు వీరు నన్ను రక్షింపరైరి. కావున లేనివారే. కాఁబట్టి నీవే యేవిధముగనైన నాలోచించి యూరాజుకోరిక నెఱవేఱునట్లు నేను దపస్సుచేసి స్వర్గము చేరునట్లు చేయుము.

చం॥ చిరమగు నాయు వొందునటు ♦ చేయుము, దిక్కొకఁడైన లేఁడు, నా
పర మగుదిక్కు గమ్ము, తన♦పట్టిని దండ్రియుఁ బోలె, నాపసం
బారయఁగ నీక కావు, మతి ♦ పుట్టిన లోకములోనియెల్లర
గరుణను గావవే? యనినఁ గౌశికుఁ ♦ డూఱడఁ బల్కి యల్లునిన్. ౧౧౪౩

ఈవిధముగ నభ్యాయువనై చావక దీర్ఘాయువు గలిగి జీవించునట్లు చేయుము. కామభోగార్థముకాదు. స్వర్గమునకుఁ బోఁజాలినంత తపస్సుచేయుటకు. నాకు రక్షకుఁ డెవఁడును లేఁడు. నీవే నా పరమగతివి కమ్ము నీ బిడ్డలను నీవు కాపాడునట్లు నన్నుఁ గాపాడుము. ఆపదపాలుసేయకుము. నీకు మనస్సు గలిగెనేని లోకములోనివారి నందఱను గాపాడలేదా? యనినఁ గౌశికుఁ డల్లునిఁజూరడించి.

చం॥ తనయులఁ జూచి యిట్లనియె ♦ ధర్మపరాయణులార! భూమిపై
దనయులఁ గోరుచుంట తలి♦దండ్రులు దాము వచించువాక్యము
ల్వినియెడివారు పుట్టుటకు, ♦ విశ్వతనాకసుఖంబుఁ గాంచఁగా
గనుటకుఁ, గాన వాని కిదె ♦ సమయము వచ్చెను మీరు దీర్ఘఁగన్. ౧౧౪౩

తన కొడుకులను జూచి విశ్వామిత్రుఁ డిట్లనెను. ధర్మమే పరమగతిగాఁగల కుమారులారా! తల్లిదండ్రులు భూమిమీఁదఁ దమకు బిడ్డలు కావలయునని కోరుటకుఁ దాము చెప్పినమాట వినువారు కలుగవలయుననియు, వారివలనఁ దాము స్వర్గసుఖము ననుభవింపవలయుననియు రెండుకారణములు. కావున నాకోరిక మీరు దీర్ఘకాలము సంభవించినది.

'జీవతో వాక్యకరణాత్ ప్రత్యబ్దం భూరిభోజనాత్। గయాయాం పిండదానాచ్చత్రిభిఃపుత్రస్య పుత్రతా.' తల్లిదండ్రులు జీవించియుండుకాలమున వారుచెప్పిన మాట వినువాఁడును, వారు మరణించినపిమ్మటఁ బ్రతిసంవత్సర మాదినమున విశేషముగ నన్నదానము చేయువాఁడును, గయయందుఁ బిండముపెట్టు వాఁడును నీముగ్గురుకార్యములు చేయుటచేఁ బుత్రుఁడు పుత్రుఁడనిపించుకొనును. అట్లుచేయనివాఁడు పుత్రుఁడుకాఁడని భావము. ముని యును గొడుకులను వదలి

యైన శరణాగతరక్షణము చేయవలయుననియు నేర్పడుచున్నది. "తస్మాదపి వధ్యం ప్రపన్నం నప్రతిప్రయచ్ఛతి' - శ్రుతి. భారతమున ఘోషయాత్రఘట్టం బున ధర్మరాజు భీమునితో "కం॥ శరణం బని వచ్చిన భీ। కరశత్రుని నయినఁ బ్రీతిఁ గావఁగవలయున్। కరుణాపరుల లెఱుంగిది। యిరవుగ సరిగావు దీని కేగ్రహంబుల్." శరణాగతరక్షణము చేయకుండుట మహాపాప మనియు శాస్త్రము చెప్పుచున్నది. కూటసాక్ష్యం, తథైవోక్త్వా, నిక్షేపమపహృత్యేచ, ఏతదేవవ్రతంకుర్యా, త్యక్త్వాచ శరణాగతమ్'-శంఖస్మృతిశాస్త్రము. తప్పుసాక్ష్యము చెప్పినను, నిక్షేప మపహరించినను, శరణాగతుని రక్షింపక వదలినను ఈవ్రతము చేయవల యును. ఈవ్రత మేదన.-"శ్లో॥నిత్యంత్రినషణస్నాయీ,కృత్వా పర్ణకుటీంవనే, అధఃశ్మాయీ జటాధారీ, పర్ణమూలఫలాశనః, గ్రామంవిశేచ్చభిక్షార్థం, స్వకర్మ పరికీర్తయన్, ఏకకాలం సమశ్నీయా, ద్వ్యహ్నేచ ద్వాదశే గతే." అడవిలో గుడిసె వేసికొని, ప్రతిదినము ముమ్మాఱుస్నానము చేయుచు, నేలపైఁ బండుకొనుచు, జడలుధరించి, ఆకులు వేళ్లు ఫలములు తినుచు నిమ్మలారా, యయ్యలారా! నేను శరణాగతుని రక్షింపక వదలినవాఁడన! నా కింతభిక్షము పెట్టుఁడని బిచ్చమెత్తు టకై గ్రామమునఁ బ్రవేశించుచు దినమున కొకసారి యాహారము గొనుచుఁ బం డ్రెండుసంవత్సరము లుండవలయును.

శా॥ బాలుం డీతఁడు మౌనిపుత్రకుఁడు గా♦పాడంగదే యంచు భీ
లోలుండై శరణంబు వేఁడె ననుఁ, మీ♦లో నెవ్వఁడేఁ వీనికిఁ
వాలాయంబుగఁ బ్రాణదాన మిడుఁ డీ♦వాక్యంబు పాటింపుఁడీ,
మేలైనట్టిప్రియంబు నా కిది సుతుల్ ♦ మీ రీయెడం గూర్పుఁడీ. ౧౧౪౪

ఇతఁడో బాలుఁడు ఋషిపుత్రుఁడు. రక్షింపుమీ యని భయపడి నాశ రణు చొచ్చినాఁడు. కావున మీలో నెవ్వఁడైన నొకఁడు వీని కెట్టులైనఁ బ్రాణ భిక్ష పెట్టుఁడు. నేను చెప్పిన యీమాట విని నన్ను గౌరవింపుఁడు. ఇది నాకు మిక్కిలి శ్రేయస్కరమైన ప్రియకార్యము. పుత్రులారా! దీనిని నెఱవేర్పుఁడు.

ఉ॥ మీర లెఱుంగనట్టివియు ♦ మీయెనరింపనిధర్మజాలము
ల్గారణి లేవు గావున ని♦లాతలనాయకుయజ్ఞవేదికన్
మీరు పశుత్వ మూనుకొన ♦ మేకొని యగ్నికిఁ దృప్తిఁ గూర్పుఁడీ,
యీరయ దీనఁ గల్గెడు న♦నంతఫలం, బది చెప్పశక్యమే? ౧౧౪౫

మీకుఁ దెలియనివి మీరు చేయఁజాలనివి ధర్మములు లోకమున లేవు. కావున రాజుయజ్ఞవేదియందు మీరు పశువులరై యగ్నికిఁ దృప్తిఁగూర్చుఁడు. మీ రిట్లు చేసినఁ గల మహాఫలము నే నేమి చెప్పఁగలను?

కం॥ కాపుగడ గనెడు నీతఁడు, భూపతి జన్నంబు చక్క బొం దగు సురలున్
బ్రాపింతురు హర్షంబును, గాపాడఁగఁబడు మనుక్తి, కావింపుఁడటుల్. ౧౧౪౬

ఇతఁడు రక్షింపఁబడును. రాజుయజ్ఞము నెఱవేఱును. దేవతలు సంతోషింతురు. నామాటనక్కించిన వారగుదురు. కావున మీరట్లు చేయుఁడనెను.

చం॥ అన జనకోక్తుల న్విని యహంకృతితోఁ బరిహాసభాసురా
ననములతోడఁ 'దండ్రి! నిజనందనులన్ బలిపెట్టి యన్యునం
దనుఁ బరిరక్షసేఁత దగు నాఁ యిది చూడఁగ శ్వామిషంబు భో
జన మనఁ గానికార్య' మని చయ్యనఁ బుత్రకు లంద నాడినన్. ౧౧౪౭

అని తండ్రి చెప్పఁగా విని యహంకారముతో హేళనము సూచించు ముఖములతో వారందఱు నిట్లనిరి 'తండ్రీ! తనబిడ్డలను బలిపెట్టి యితరుని కొడుకును రక్షింపఁబూనుట న్యాయ్యమా? ఇది స్వార్జితమధురాహారము మాని కుక్కమాంసము దినుటవలె నిషిద్ధకార్యము.'

(కుక్కమాంసము తినుట యనుసది విశ్వామిత్రుని దెప్పిపొడిచెడిమాట. ఒకసారి విశ్వామిత్రుఁ డాఁకలికిఁ దాళలేక కుక్కమాంసమును దొంగిలించి తినఁబోయెనని భారతమునఁ గలదు.)

దీనివలనఁ దల్లిదండ్రులను గర్వముచే ధిక్కరించిన మహాదోషమని యేర్పడుచున్నది.

"పిత్మృమాత్మృగురూణాంచ, యేవ్యక్తాం చక్రురుద్ధతాః, త ఇమే పూయ విణ్మూత్రగరే మజ్జంత్యగ్రోముఖాః, గర్దభో జాయతే జంతు, పిత్రోశ్చా ప్యవమానకృత్, ఆక్రుశ్య మాతాపితరౌ, శారికా సంప్రజాయతే తాపేన పీడయిత్వాతు, కిచ్ఛ్రసంప్రజాయతే. పరివాదీ ఖరోభవతి, శ్వావైభవతి నిందకః. పరిభోక్తా క్రిమిర్భవతి, కీటో భవతి మత్సరీ. ఆచార్యశ్చ పితాచైవ మాతా భ్రాతా చ పూర్వజః నార్తేనాప్యవమంతవ్యా, బ్రాహ్మణేన విశేషతః."

ఎవఁడు తల్లిదండ్రులను గురువును గర్వముచే ధిక్కరించునో వాఁడు మూత్ర పురీషబిలమందుఁ దలక్రిందుగా మునిగియుండును. వారి నవమానించువాఁడు గాడిదగాను, బరుషముగఁ బలుకువాఁడు గోరువంకగను, బీడించువాఁడు తాఁబేలుగను, అపనిందలాడువాఁడు ఖరముగను, నిందించువాఁడు కుక్కగను, పరిభోక్త పురుగుగను, మచ్చరించువాఁడు కీటముగను బుట్టును. కావున నాచార్యునిఁ దల్లిదండ్రులను అన్నను దాసెంత యార్తుఁడైయున్నను నవమానింపరాదు. అందు ముఖ్యముగ బ్రాహ్మణునకుఁ దగదు. 'గురునిందా దహత్యాయుః' గురునింద యాయువును దహించు నని యనుశాసనపర్వంబునఁ గలదు.

శా॥ ఏమీ! యీనని నేను జెప్పినది యం♦డ్రే కాదు కా దంచు మీ
రీమాడ్కిఁ భయ మేని ధర్మమతియే ♦ నెంచంగఁబో కాత్మలో
నామాటఁ జవదాఁటి మీరి లిఁక మం♦డ్రా! తించు వాసిష్ఠు ల
ట్లే మండ్రాడుఁడు జాగిలంబు నెఱిచిఁ ♦ హీనాత్ములై వేసమల్. ౧౧౪౪

అని కొడుకులంద ఱట్లు లేకవాక్కుముగఁ జెప్పఁగా విశ్వామిత్రుఁ డేమీ నేనవుననినది మీరు కాదు కాదనెదరా? మీకుఁ గొంచెమైన భయము లేదా యెను. తండ్రిమాటమీఱుట ధర్మవిరుద్ధమనియుఁ దోఁపదాయెనుగదా! నా మాట నతిక్రమించి యింకను మీరు బ్రదికెదరా? ఛీ! వసిష్ఠునికుమారుల వలె మీరును ముష్టికజాతివారై కుక్కమాంసము దిని నీచమనస్సులు గలవారై వేయిసంవత్సరము లల్లాడుఁడు

ఉ॥ ఈపగిదిం దనూజుల నఁ♦హీనరుషఁ శపియించి మౌని యా
పాపనిఁ గాంచి రఁకు యిడి ♦భగ్రము చేకుఱ వైష్ణవంబు నౌ
యూపమునందుఁ గట్టబడి♦యుండెడివేళను నగ్నిఁగాంచుచుఁ
వే పరియింపు వీని నని ♦ విస్రుతగాధల నిచ్చి రెండిటిన్. ౧౧౪౯

అని పట్టరాని కోపముచేఁ గొమ్ముకులను శపించి విశ్వామిత్రుఁ డా బాలుని శున శ్శేపునిఁ జూచి యతనికి భయములేకుండ మంత్రించిన విభూదిపెట్టి నాయనా! నిన్ను విష్ణుసంబంధమైన యూపమునందుఁ గట్టినపు డగ్నినిఁ జూచి జాగుసేయక యీమంత్రములఁ బరింపు మని 'ఇమమ్మేవరుణ' యను రెండుమంత్రము లుపదేశించెను.

(వైష్ణవోవై దేవతాయూ యూప యని యూపము వైష్ణవ మని శ్రుతి యందుఁ గలదు. ఈ మంత్రములయం దొకటి యింద్రస్తుతి. ఒకటి యుపేంద్ర స్తుతి.)

కం॥ మతీయును ని ట్లను వీని, స్తఅవక పరియించి తేని ♦ మహిపతిక్రతువుఁ
నెఱవేఱు నీకు సిద్ధియు, వఱలు ననుచుఁ బనుప నతఁడు ♦ వడి చని నృపునిన్. ౧౧౫౦

ఇ ట్లుపదేశించి నేను జెప్పినప్రకారము వీనిని బరించితివా రాజుయజ్ఞము సఫలమగును. నీకు జీవితసిద్ధియుఁ గలుగును. అని చెప్పఁగా నా మంత్రములు గ్రహించి శునశ్శేపుఁడు రాజునొద్దకుఁ బోయెను.

॥ కని నరపాలచంద్రమ! యిఁ♦కం దడ వేటికి యజ్ఞవాటికిఁ
జనుదము, స ప్తతంతవును ♦ జల్పఁగ దీక్ష వహింపు వైళ, మం
చన మునిపుత్రమాటలకు ♦ హర్షము నొంది నృపాలుఁ డధ్వరం
బునకుఁ బురోధసమ్మతిని ♦ బూనె నతం ద్రత నంత విప్రులున్. ౧౧౫౧

ఇట్లు పోయి యంబరీషునిఁ జూచి రాజా! ఏల యింకను జాగుచేసెదవు? యజ్ఞ ప్రదేశమునకుఁ బోవుదము. లెమ్ము. శీఘ్రముగ యజ్ఞదీక్ష వహింపుము. అని చెప్పఁగా నా మునికుమారునిమాటలు విని సంతోషించి రాజు పురోహితుఁడు చెప్పిన ప్రకారము యజ్ఞమున్నకై దీక్షవహించెను.

క౦॥ అట్టునఁ బువ్వులఁ జుట్టియు, నెట్టనిపుట్టములు గట్ట ♦ నిడి జన్నంపుం
గొట్టునఁ గట్టిన వెఱవక, కుట్టఁడు పరియించి మంత్ర♦కూటము మదిలోన్. ౧౧౫౭

. అంతట బ్రాహ్మణులు బాలునకు మెడలోఁ బూలదండలువేసి యెట్టని వస్త్రములు గట్టి దర్భలచేఁ జేయఁబడిన త్రాళ్లతో యూపస్తంభమునకు బాలునిఁ గట్టిరి. వాఁడును భయపడక మంత్రములు దనలో స్మరించుచుండెను.

పశుభోక్త యింద్రుఁడు. యూపస్తంభదేవత విష్ణువు. తన్నాశ్రయించిన వానినిఁ జేవిడువరా దని విష్ణువు తలఁచి యింద్రునితో వీనికి జీవితసిద్ధి, రాజునకు యజ్ఞఫలమునిమ్మనఁగాఁ దనస్వామినిస్తుతించె నని సంతోషించుచున్న యింద్రుఁడు విష్ణునాజ్ఞ ప్రకారము చేసెను

క౦॥ ఇంద్రుని నింద్రావరజు, సాంద్రముదంబునను ముంపఁ ♦ జయ్యన నామ్నా
నీంద్రజునకు దీక్షాయువు, నింద్రుం డిడి సఫలుఁ జేసెఁ ♦ బృథ్వీవరునిన్. ౧౧౫౩

ఇట్లు స్తోత్రముచే నింద్రుని నఁపేంద్రుని స్తుతింపఁగా నింద్రుఁడు మెచ్చి యతనికి దీక్షాయువిచ్చి రాజునకు యజ్ఞఫలము నిచ్చెను.

శ్రీభాగవతంబున శునశ్శేపునిఁ గొన్న రాజుపేరు హరిశ్చంద్రుఁ డని కలదు. "శునశునశ్శేపునిఁ గొని యాగపశువుగ, నాహరిశ్చంద్రుని కాతఁ డిచ్చె" నని యున్నది. గోవిందరాజీయవ్యాఖ్యానమందు అంబరీషునకు నామాంతరము హరిశ్చంద్రుఁ డని యున్నది.

క౦॥ వైశ్వానరతేజుం డీ,విశ్వామిత్రుండు నిండు ♦ వేయేండ్లు దనఁ
విశ్వంబు పొగడఁ దపమునఁ, శశ్వద్గతిఁ బుష్కరమునఁ ♦ జలిపెఁ నిష్ఠన్. ౧౧౫౪

అగ్నితేజుఁడైన యావిశ్వామిత్రుఁడు పూర్ణముగ వేయేండ్లు తన్ను జగము పొగడునట్లు పుష్కరమున నిలిచి గాఢమైనతపముఁజేసెను.

౬౩-వ సర్గము.

ఉ॥ నిండిన నేండ్లు వేయియు ము♦నిప్రవరుం గన వచ్చి దేవతా
మండలితోఁ విరించి శుభ♦మానితవాక్కులఁ బల్కు సత్క్రియా
కాండసమార్జితం బగు న♦ఖండఫలాన బుషిత్వ మంది తో
డండితవైరి యంచు నని ♦ తాను దిరోహితుఁ డయ్యె నయ్యెడన్. ౧౧౫౫

ఇట్లు వేయిసంవత్సరములు నిండఁగా బ్రహ్మ దేవతలతోడ మునీశ్వరుఁ జూడ వచ్చి శుభకరమైన వాక్కులతో నాయనా! నీవు చేసినతపమువలన నీవు ఋషివైతి వని కానరాకపోయెను.

ఉ॥ అంతటఁ దృప్తి నొందక మహాత్ముఁడు గాధిజుఁ డాచరించె నే
కాంతతపంబు, నట్టియెడ నాకమలాకరవారి నాడఁగాఁ
గాంతనితాంతసుందరతఁ గంతునికంత మనంగ సప్సరఃకాంత యొకర్తు మేనక నికారవిధంబున వచ్చె, వచ్చినన్. ౧౧౫౬

కమలాకరము = సరస్సు. వారి = జలము.

తాత్పర్యము.

విశ్వామిత్రుఁ డంతటితోఁ దృప్తిపడక యింకను దీవ్రమైన తపముచేసెను. అట్లు చేయుచుండుసమయమున నాతీవ్రమున స్నానముచేయుటకై నిక్కలిమనోహరమైన సౌందర్యముచే మన్మథునియాయుధమోయన్నటు లొక యప్సరస్త్రీ విశ్వామిత్రుని మోసగించు తలంపుతో వచ్చెను.

విశ్వామిత్రుఁడు మేనకను మోహించుట

కవిరాజవిరాజితవృత్తము.

నలినవిలోచన సూనమనోహరనవ్యశరీర విహారరతిఁ
జలదవినీలశిరోరుహఁ గోరిక చారుదర శీశిరాంశుముఖి
స్థలకము లూడ ఘనాంతరిచంచల నాఁ గని మారశరాహతుఁ డై
కలఁగుచుఁ దామరపాకుజలం బనఁ గాంతను డాసి వచించె నిటుల్. ౧౧౫౭

నలినవిలోచన = కమలములవంటి కన్నులుగలది. సూనమనోహరనవ్యశరీర = పుష్పమునలె మనోహారియై పొగడఁదగిన శరీరముగలది. విహారరతిఁ = జలక్రీడయందు నాసక్తిగలది. జలదవినీలశిరోరుహ = మేఘమువలె నల్లనైన తలవెండ్రుకలుగలది. కోరికచారుదర = మొగ్గలవలె నందమయిన దంతములుగలది. శీశిరాంశుముఖి = నున్నని నింటి ముఖముగలది. ఘనాంతరిచంచల = మేఘమునడుమనుండు మెఱుపు. మారశరాహతుఁడై = మన్మథబాణములచేఁ గొట్టఁబడినవాఁడై. తామరపాకు జలము = తామరాకు మీఁది నీళ్లు.

కవిరాజవిరాజిత వృత్తము - న-జ-జ-జ-జ-జ-జ-వ- గణములు. ఛందస్సు- అప్ప కవి కవిరాజవిరాజితమునకు ౮-౭-౭ స్థానములందు యతి యని చెప్పెను. నన్నయ భట్టారకుఁడు "రజనికరాననఁ బీనపయోధర రాజిత రాజసుతఁ విలస | ద్గజ పతిగామినిఁ జందనగంధిఁ బ్రకాశిత కాంతి సమన్వితఁ బం| కజ...," యని ౧౩ వ

స్థానఁబున నొక యతితోనే పద్యము వ్రాసెను. తిక్కన స్త్రీపర్వంబున "అనవుడు నిట్లను♦నన్నరపాలున ♦ కాఁతడు మోక్షము ♦ నర్థిజగ ।జ్జనులకుఁ బుట్టుట ♦ సన్మతిఁగోరి వి♦శారదు లాదర♦సంభృతులై" యని పాదమునకు మూఁడేసి యతు లుంచెను. మఱి యీయనయే పైపద్యమునకు నాలుగవపద్యమున "అన యము లోలతమై విషయప్రచ♦యం బను దుస్తరపంకమున ।న్మునుఁగుచుఁ దేలు చునుండఁగఁ గాలము♦ముట్టి రుజ్జ ర నెవ్వగిపై "యని యొంటియతితో నన్నయభట్టువలెనే రచించెను. ఈపద్యమున నన్నయమార్గ మనుసరింపఁబడెను.

తాత్పర్యము.

కమలములవంటి కన్నులుగలదియు, పూవువలె మనోహరమై మెచ్చుకొన దగిన శరీరముగలదియు, క్రీడయం దాసక్తిగలదియు, మేఘమువలె నల్లనైన వెండ్రుకలుగలదియు, మొగ్గలవంటిదంతములుగలదియు, చంద్రునివంటి ముఖము గలదియు నగు నా యప్సరస మేఘమునడుమనుండు మెఱుపుదీఁగవలె నీళ్ళలో స్నానముచేయుచుండఁగాఁ జూచి కామబాణపీడితుఁడై మనస్సు కలవరపడి తామరాకుమీఁది జలము చలించినట్లు చలింపఁగా నాయందగత్తెను సమీపించి యిట్లనెను.

ఉ॥ అచ్చరకన్నెరో ! శుభము ♦ లౌత, నినుం గని నంతనుండియున్
గ్రుచ్చెడి నన్ను మన్మథుఁడు ♦ క్రూరశరంబులఁ, దాళఁ జాల నీ
విచ్చగ నిచ్చట న్నిలిచి ♦ హెచ్చు తమి న్నను నేలుకొమ్ము, నీ
నచ్చినబంట నౌదు ననుఁ ♦ నమ్ముము నెమ్మది నంచు వేఁడినన్. ౧౧౫౮

ఓ యచ్చరకన్నియా ! నీకు శోభనమగుఁగాత ! నిన్నుఁ జూచినప్పటినుండి మన్మథుఁడు దయలేనివాఁడై తన బాణములచేఁ దూటులుపడఁ బొడుచు చున్నాఁడు. ఆ వేదన సహింపలేను. నీవు మనసారా నిచ్చట నిలిచి ప్రేమాతిశయమున నన్నుఁ బాలింపుము - నీకు నమ్మిన బంటనై వర్తించెదను. నా మాట నమ్ముము. మోసములేదు. అని ప్రార్థించెను.

"శ్లో॥ స్వభావ ఏష నారీణాం, నరాణా మిహ దూషణమ్ । అతోర్థా న్న ప్రమాద్యంతి, ప్రమదాసు విపశ్చితఃఅవిద్వాంస మలం లో కే, విద్వాంసమపివా పునఃప్రమదా హ్యుత్పథం నేతుం, కామక్రోధవశానుగమ్॥" మను-౭-౭౧౩-౭౧౪. పురుషులను మోహింపఁజేసి వారిసిఁ జెఱుచుట స్త్రీలకు స్వభావగుణము. కావునఁ బండితులు స్త్రీలవిషయమునఁ బ్రమాదపడరాదు. 'మగవాఁడు పండితుఁడైనను మూఢుఁడైనను వాఁడు కామక్రోధములకు వశుఁడై యుండెనేని నట్టివానిని దప్పుద్రోవలకుఁ బ్రమద లీడ్వఁగలరు' అను నీతిని గ్రహింపఁదగును.

కం॥నీలోత్పలనయనాతర, శ్రీలోకనహతులు సోకునంతకు వెలుఁగుఁ
ధీలలితసుజనవిమలో, ద్వేలాతిస్ఫుటవివేకదీపము నెమ్మిన్.

చం॥ నిరతముఁ దండి బిచ్చమగు నీరసమద్దియు నొక్కపూఁటయే
ధరణి తలంబుసెజ్జ సతతంబును దోడుశరీరమాత్ర మే
చిరుఁగుల చీరతున్కగమిచేత సమర్చిన బొంతపుట్ట మీ
కరణి మెలంగినఁ విషయకాంక్ష లొకింతయుఁ బాయ వక్కటా!

చం॥ వనదశవాతముల్ మెసవువారు పరాశరకౌశికాదు లా
ఘనులును సుందరీజనులఁ గన్గొని మోహితచిత్తులై రి హె
చ్చిన ఘృతపాయసాన్నము భుజించెడివారలకుఁ మనోజయం
బు నెగడునేని వింధ్యము సముద్రజలంబులఁ దేలియాడదే -భ ర్తృహరి

ఆ॥ కాముఁగెలువవచ్చుఁ గాలారి గావచ్చుఁ, బొంగువిషమునైన ద్రుంగవచ్చు
నాఁడువారిచూపుటంపర గెలువంగ, వశముగాదు త్రిపురవైరికైన.— భాగ.

తే॥ ఆవరారోహ యీనుఁ గా ♦ కంచు నిలిచెఁ, దత్తపోధనాశ్రమ♦స్థలిని లీల
నిట్లు పదియేఁడు లరుగ ము♦నీంద్రచంద్రుఁ, డొక్కనాఁ డిట్లుతలపోసె♦నుల్లమునను. ౧౧౫౯

ఆ వరారోహ = గొప్ప పిఱుదులుగల స్త్రీ.

తా త్ప ర్య ము.

ఆ యచ్చరయు సరి యని యంగీకరించి యీబుషీశ్వరు నాశ్రమమందే యుండెను. ఇట్లు వారిరువురు భార్యాభర్తలుగఁ బదిసంవత్సరము లుండిరి. అంతటఁ గొంతకాలమునకు విశ్వామిత్రుఁడు మదనవేగము తగ్గఁగా నిట్లు లాలోచించెను.

ఉ॥ వీడక బ్రాహ్మణత్వమున ♦ వేడ్క యొనర్చువిరాగి నాధిజుం
డేడ? నిరాకులస్థితి న♦హీనతపం బొనరించు టేఁడఁ? దక్
కూడి చరింపఁగాఁ బడుపుఁ♦గోమలి యేడ? నయాత్మ విన్నచో
బాడబు లెల్ల నన్నఁ గని ♦ పక్కున నవ్వరె, బైసియార్పరే. ౧౧౬౦

పడుపుఁ గోమలి = వేశ్య.

తా త్ప ర్య ము.

వదలిపెట్టక యెట్టులైన బ్రాహ్మణ్యము సంపాదింపవలయు ననియాశ గలిగి వైరాగ్యము పూనిన విశ్వామిత్రుఁ డెక్కడ? వ్యాకులపడక జితేంద్రియుఁడనై మహాతపము చేయుట యెక్కడ? తనకుఁ దోడు భోగము దేఁడ? బ్రాహ్మణులు వినిన ఫక్కున నవ్వరా? సిగ్గుదీయరా?

కం॥ రేపటిమాపటివలెనే, వే పోయెం బదియునేండ్లు ♦ వెలనెలఁతుకతో
శ్రీపుత్రునిబారి కయో, లోపడితిఁ సిగ్గు చెడితి ♦ లోలాత్ముఁడ నై. ౧౧౬౧

శ్రీపుత్రుఁడు = మన్మథుఁడు.

తా త్ప ర్య ము.

అయ్యయ్యో! యెంతకేపు, ఒకమాపునలెఁ బది సంవత్సరము లీయాఁడు దాని తగులాటముతో వ్యర్థముగాఁబోయెను. చపలమనస్కుఁడనై మన్మథుని బారి కయ్యో వశపడితిని అవమానపడితిని.

విశ్వామిత్రుని చరిత్రమువంటిది విష్ణుపురాణంబున నొకటగలదు ౧ అంశము. ౧౫ అధ్యాయము. కండుఁడను నొక ఋషి గోమతీతీరమునఁ బరమతప మాచరించుచుండెను. ఆయన తపస్సు చెఱుచుటకై యింద్రుఁడు ప్రమ్లోచ యను నప్సరసను బంపెను. అది యాయనమనస్సును క్షోభింపఁజేసి వశపఱుచుకొనెను ఆయన విషయాసక్తమనస్కుఁడై దానితోడ ముందరద్రోణియం దుండెను ఇట్లు నూఱుసంవత్సరములకుఁ బయిపడియుండి యొకనాఁ డా యచ్చర 'మునీంద్రా! నాకు సెలవిచ్చెదవా, పోయివచ్చెద' ననెను ఆయనయు నిఁకఁ గొన్నిదినము లుండి పొమ్మనెను. అదియు సంగీకరించి మరల నూఱుసంవత్సరము లుండి పోయెదనని సెలవడిగెను. ఇంకఁ గొన్నిదినము లుండి పొమ్మని కండుఁ డనెను. ఇట్లది యడిగినపు డంతయుఁ బోవల దని యతఁడు వారించుచుండెను. ప్రేమ వశమునను శాపభయమునను నది పో దయ్యెను. ఇట్లుండ నొకనాఁ డా ముని పర్ణశాల విడిచి వెలుపలఁ బోవుచుండెను. ఎక్కడికిఁ బోయెద వని యది యడిగెను. సంధ్యవార్వ వేళయయ్యెను. వార్వకున్నఁ గర్మలోప మగు ననెను. అది పకాలున నవ్వి యిన్నిదినాలుగ లేని సంధ్య నేఁడేల వచ్చె ననెను అప్పుడు కండుఁడు నేటియుదయమునఁగదా! నిన్ను నదీతీరమునఁ జూచి యాశ్రమమునకుఁ దోడితెచ్చితిని.ఇప్పుడు సాయంకాలమయ్యెను. సంధ్యవార్వవలదా యనెను. అది యును మునీంద్రా! నేను నీయొద్దకు వచ్చి నూర్లకొలఁదిసంవత్సరము లాయె ననెను. ఓసీ! పరిహాసముగాదు, నీతోడ నేనుండి యెన్నిదినము లాయెను? అని యడిగెను. మునీంద్రా! నేను నీతోఁ బరిహాసమాడుదునా? నేను నీయొద్దకు వచ్చి తొమ్మిది నూర్లయేడుసంవత్సరములు నాఱు నెలలు మూఁడుదినము లాయె ననెను. అయ్యో! తపస్సు పాడాయెఁగదా యని యతఁడు పరితపించెను.

సమాధి నాధించినవారి కిది గొప్పవిషయము గాదు. సమాధి మనోవ్యాపారమే కదా! మనస్సుచంచలతలేక యొక్కదానియందు స్థిరపడియుండ నభ్యాసపడినేని ధ్యానవిషయమేదైననేమి? అశ్వత్థమందు; నిశ్వత్థమందు.

వ్యాకరణము.

లోపడు = ఈపదమును సీతారామాచార్యులవారు డొకారము సొచ్చు, అడఁగు, మఁస్థరించు లోనగు శబ్దంబులకడ లక్ష్యంబులలో లోపడు అని వ్రాసియు వానిని మరల సవరింపకయు శబ్దమును లోఁబడు అనియే వ్రాసిరి. దీనికిఁగారణము వారు "కినిసిపాణి నాళీకంబు సొనుపుటయును నంతలోఁబడ కదియు" (అంత లోన్ + పడక=అంతర్ + లోఁబడక అనిచేసము - హ న ౨ ఆ) అని వ్రాయుటగాఁ దోఁచెడి. రెండర్థములందును లోపడు శబ్దమే యేల గ్రహింపరాదో. లోను + పడు = లోపడు లోను లోని 'ను' ద్రుగాగమము గాదు. దేశ్యవిశేష్య మని వారే వ్రాసి "మురభినివేశంబైన యూలోను నిశ్చింతుండై సతికేలు పట్టుకొని చొచ్చెన్" భార ౨-ఆ ఇచట లోను = లోపల యని యర్థము విరాటపర్వము ౧ ఆ. ౩౮ పద్యంబున 'లోనుపఱుపక' యనియే యున్నది. చిన్నయసూరిగారి నీతిచంద్రికయందును "లోపడు" అనియే ప్రయోగింపఁబడి యున్నది. అది చేపడు, సైపడు వంటిది. లోచేయి, లోచూపు, లోకడుపు, లోచెక్కొను, లోతక్కువ లోనగుశబ్దంబులం దరసున్న గానరాదు. సైర్ + పడు = సైపడు, చేర్ + పడు = చేపడు నని యేకశబ్దంబు లగుచో ద్రుగాగమునకు లోపమయినట్లు లోను పడు లోపడు నని యేల కాదు? వాఁడు నీళ్ళలోఁబడెను. వాఁడు నాకు లోపడెను. కొమ్మవిఱిగి నెత్తిసైఁ బడెను. నా మీఁదికి వాఁడు సైపడినచ్చెను. నా పతులగు గంధర్వులచేఁబడి. బరుచేపడ వెన్నఁడును. సైపడు నాపఁగసైఁచిన భూపాలా తీఁణ ముఁలోనఁ బొందు శుభంబుల్ - భార ౨ ఆ. వీనివలన లోర్ అనునది విభక్తి ప్రత్యయమైనపుడు లోఁబడుననియు నేకపదమైనపుడు లోపడుననియు రూపంబులు గ్రాహ్యంబులు.

క౦॥ఱేఁడటఁ సుఖముఁ రోసిన,వాఁడఁటఁ బ్రాహ్మణతఁ గోరి ♦ వనముల నేఁడుల్
పూఁడులు మునియై వెలనన,బోఁడికిఁ దక్కినఁట! యిట్టి ♦ బూమెలు గలవే.
౧౧౬ ౨

వెలననఁబోఁడి = భోగముది. బూమెలు = మాయలు.

తాత్పర్యము.

రాజఁట - సుఖమును వదలినవాఁడఁట. విరాగియఁట. బ్రాహ్మణ్యము సంపాదింపఁగోరి యడవులలో నేండ్లు పూండ్లు చేయునది తపమఁట. భోగముదానికి వశపడెనఁట. ఇట్టి బుద్ధిమోసముకూడఁ గలదా?

క౦॥ ఘన మైనబుద్ధిమోసం,బునఁ జెడితిం జెడితి రిత్త♦బూటక మేలా
మునియఁట వెలచెలిపొం దఁట!!, వినువారలు నగరె వట్టి♦వేడబ మనుచున్.
౧౧౬ ౩

వేడబము = వేషము.

తా త్ప ర్య ము.

గొప్ప బుద్ధిమోసంబునఁ జెడిపోయితిని. ఇఁక నుత్తమోసపువేషముతో నేమి ప్రయోజనము? మునియఁట. భోగముదానితోఁ బొందఁట. ఎపరైన వినిన నుత్తవేష మని నవ్వరా?

మ॥ అని లజ్జావనతాస్యుఁడై యెటు లొకో ♦ ప్రాప్తించె జంజాట మం
చని యోజించి సుపర్వకోటులు తపో♦హానిన్ ఘటింపంగఁ జే
సిన మోసం బని యూర్చి కుంది మదిరా♦క్షీణ్ సాధ్వసాకంపితాం
గను వీక్షించి తపోధనుండు మృదువా♦క్యస్ఫూర్తిఁ దా నిట్లనున్. ౧౧౬-౪

లజ్జావనతాస్యుఁడు = సిగ్గుచే వంచిన ముఖముగలవాఁడు, సాధ్వసాకంపితాంగను = భయముచే వణఁకు దేహముగలదానిని.

తా త్ప ర్య ము.

ఇట్లాలోచించి సిగ్గుచేఁ దలవంచుకొని యీ జంజాటము గలుగుటకు నేమి కారణము? ఎట్లిది గలిగెన? అని యోజించి యోహో యిది నా తపస్సు పాడుచేయ దేవతలు పన్నిన పన్నాగము అని దెలిసికొని మోసపోయితినిగదా యని నిట్టూర్పు విడుచుచు శాపము పెట్టునో యని భయముచే గడగడ లాడుచున్న మేనకను జూచి మెత్తనిమాటల నిట్లనియె.

క॥ ఏలా వెఱచెద వోసుర, బాలా! స్మరజితుఁడ నైన♦బాలిశుఁడను ద్వ
ల్లీలారతిఁ జెడితిని ని, న్నేలా యన వలయు నింక ♦ నేగుము తరుణీ! ౧౧౬-౫

ఓసీ! దేవకన్యా! నీ వేల భయపడెదవే. నీ దోష మిం దేదియు లేదు. నేను బుద్ధిలేనివాఁడనై కామముచే జయింపఁబడి నీ సాంగత్యముచేఁ జెడితిని. దోషము నాయం దుండ ని న్నని ప్రయోజన మేమి? ఇఁక బొమ్ము.

శ్లో॥ అర్థాశ్చ నార్యశ్చ సమాన మేత
చ్ఛ్రేయాంసి పుంసా మిహ మోహయంతి,
రతిప్రమోదా త్ప్రమదా హరంతి
భోగై ర్ధనం చా ప్యుపహంతి ధర్మాన్.—భార.

పురుషుని మోహింపఁజేసి వానిశ్రేయస్సును హరించుటయందు స్త్రీలు ధనములు సమానములు. రతిసంతోషముచే స్త్రీలు హరింతురు. భోగముల మరపి ధనము ధర్మమును నాశముచేయును. కావునఁ దనశ్రేయస్సుగోరువాఁడు కామినీకాంచనములవలనఁ బ్రమాదపడరాదు.

గీ॥ పొలఁతి దావవహ్ని పురుషుఁ డాజ్యఘటంబు, కరఁగకుండరాదు గదిసెనేని,
బ్రహ్మయైన గూతుఁ బట్టకమానఁడు —భాగ

తే॥ అనుచుఁదెఱగంటివాఁగంటి♦ననిపి చనియె, దానువలిగట్టుపొంతకుఁ♦దపముసేయ
గామముజయింపఁగా మదిఁ♦గార్యమూని, కౌశికీతీరమునఁజల్పి♦గడుసుఁదపము.

౧౧౬౬

తెఱగంటి వాఁగంటి = దేవతాస్త్రీ. తెఱ + కన్ను = మూఁతపడక తెఱచి కొని యుండుకను బహువ్రీహియందు తెఱగంటి యగును ముక్కంటివలెనే - తెఱకన్నుగలది, తెఱగంటి సంస్కృతసంప్రదాయానుసారముగ సమాసాంత కార్యము. ఇది 'అనిమేష' శబ్దపర్యాయము. వాలు + కన్నుకలది = వాఁగంటి, కన్ను శబ్ద మూపవిభక్తికము గావున 'ంటి' వచ్చి ఁటి యయ్యెను. వలిగట్టు= చలిమల, హిమపంతము.

తా త్ప ర్య ము.

అని చెప్పి దేవకాంతను బంపి తాను హిమవ[illegible]తముపొంతకుఁ గామ మును జయింపఁగోరి కౌశికీతీరమందు కఠినతపము [illegible]సాగోసెను.

—* విశ్వామిత్రుఁడు మహర్షి *—

ఉ॥ ఉత్తరపర్వతంబున ముహూర్తమతత్పరుఁడై
మొత్తముగా నిలింపతతి ♦ మోడ్పుఁగ
సత్తముఁడుగ మహర్షి యనఁ ♦ జాల
యుత్తలపాటు చెందె భువ♦నోత్కరవి

మహూర్తమము = గొప్పవి
సక్తిగలవాఁడు.

ఉత్తరమున నుండు [illegible]
వేయిసంవత్సరములు [illegible]
తాసమూహ [illegible]
సజ్జనశ్రేష్ఠ మెఱు
ఆహ్వతల గో

ఆ॥ [illegible]

అనిన బ్రహ్మదేవుఁడు వచ్చి విశ్వామిత్రునిఁజూచి నాయనా! నీవు మహర్షివై తి వని చెప్పఁగా నీయన వ్యసనముపడక పొంగిపడక బ్రహ్మను జూచి యిట్లనెను.

ఉ॥ నీవు మహర్షి వం చనుట ♦ నే నిపుడైతి జితేంద్రియుండ నాఁ,
గావు జితేంద్రియుండ వికఁ ♦ గాధిజ! యత్నము సేయు దానికిఁ,
నావుడుఁ జేతు లెత్తి యశ♦నంబుగ గాడుపుఁ గ్రోలి ప్రాపు లే
కావలఁ గేనలం బచలుఁ♦డొంచు మహోద్ధతనిష్ఠ సల్పుచున్. ౧౧౬౯

దేవా! నీవు నన్ను మహర్షి వని యంటివి. అట్లైన నేను జితేంద్రియుండనే కదా యనిన నీవు జితేంద్రియుండవు కావు దానికై యింకను నీవు ప్రయత్నము చేయుము. నీమనస్సు వికారమునొందుటకుఁ గారణము గల్గినను నెపు డది వికారము నొందకుండునో యపుడు జితేంద్రియుఁడవుగాని యూరక వికారకారణములు లేనపుడు వికా యులేక యుండుట గాదు. అల్పకారణమున నీపుత్రుల శపించితివే నీ వెట్లు జి ేంద్రియుఁడవు? అని బ్రహ్మదేవుఁడు చెప్పిపోఁగా విశ్వామిత్రుఁడు కా ఁగోరి రెండుచేతులు మీఁది కెత్తి గాలి నాహార
మేమియుఁ గదలక మెదలక మిక్కిలి యాశ్చర్య

కారబయటను వాన ల♦వ్వారి గురియఁ
జేలుంబవళ్లును ♦ నిష్ఠ సలిపె.౧౧౭౦

డుచున్నది

నఁ బంచాగ్ని మధ్యమందు,
పుండువంటి చలిలోన

గుడిచి
ము.

*

౬౪ సర్గము. రంభ విశ్వామిత్రునితపంబుఁ జెఱుపఁ బోవుట

శా॥రంభా! వంచితయోగిపుంగవసమారంభా! భవన్నైపుణీ
జంభం బిప్పుడు చూపఁగా నదను, వి॥శ్వామిత్రమౌనీంద్రునం
రంభం బాఁపవె, దేవకార్య మిది వి॥స్రంభంబుగాఁ దీర్పు, నా
జంభారాతిని జూచి సిగ్గువడి వా॥చాధైర్య మేవారఁగన్. ౧౦౭

వంచితయోగిపుంగవ సమారంభా = వంచింపఁబడిన యోగిశ్రేష్ఠుల ప్రయత్నములు గలదానా. భవత్ = నీ. నైపుణీ = నేర్పు. అదను = సమయము, విస్రంభము = నమ్మకము, జంభారాతిని = ఇంద్రుని, జంభుఁడను రాక్షసునికి విరోధి.

తా త్ప ర్య ము.

యోగిపుంగవులప్రయత్నములను ఫలహీనములుగఁ జేసెడిరంభా! నీ నేర్పు దంభము నేడుగాఁ జూపుటకు సమయము! విశ్వామిత్రునితపమునాటోపము నణఁపుము. ఇది దేవతాకార్యము. నమ్మకముగ జేయఁదగినదానవు నీ అనిన నది తాను జేయఁజలమికి సిగ్గుపడి దీనవా లతో నింద్రునితో నిట్లు

చం॥ కరములు మోడ్చి యిట్లు లనఁ ♦ గంజద
సరసకుఁ బోవ నెంచినను ♦ జిల్లను గుం.
కరమున కాటపట్టు, నణఁ♦కం ద్రోణఁ
దురుసు నెఱుంగవే, కొఱవి♦తోఁ

చిల్లజంపు = భయంకరుఁడగు
ఉ. ౧౦ ఆ.) ఆఁకరము = ఆ
దనము.

రెండుచేతులు జో
సమీపమునకుఁబో
కోపమునకుఁ
తేన మెఱు
తల గో

ఆ॥ ?

తా త్ప ర్య ము.

వజ్రమువంటిదాని నాయుధముగఁగలవాఁడా! అఁడుదానను, నిరాయుధ నైన నాయండు దయదలంపుము. నీవజ్రముచేఁ గానిపని యూఁడుదాననగు నాచే నేమి కాఁగలదు? కావున సరళహృదయా! నాయండు దయ చూడుము. అని దీనవాక్యులతో నాదేవకాంత ప్రార్థింపఁగా దానినిఁ జూచి యింద్రుఁ డిట్లనియె.

చం॥ వెఱచెద వేల రంభ! తగ♦వే శుభ మయ్యెడుఁ గాత నీకు, నీ
యెఱపు సుఖింతగా మెఱయ ♦ నుజ్జ్వలపున్నపుసార రమ్ము నీ
కిఱుఁగట నుండువాఁడ, సుమ♦కోమల! మారునితోఁ బికింబనై
బిఱుసుగఁ గూయఁగాఁ గలను, ♦ బ్రేయసి! యామని నిల్చుఁ గొమ్మలన్. ౧౧౭॥

రంభా! ఏల భయపడెదవే? నీవంటిదాని కిది తగునా? నీకు మేలు గలు గునుగాక! నీ సౌ౦ర్య మినుమిక్కిలిగా మెఱయునట్లు సౌందర్యము చేసికొని రమ్ము. మన్మథునిఁ బ్రక్కన నే నుండువాఁడను నేను గోకిలనై కూయుచుం దును. చెఱుగొమ్మలు ♦ వసంతుఁడు నిలుచును. కావున జెట్టన్నియు వికసించి యుండును.

నితయుఁ గై సేసికొని న♦వనవంబుగఁ ద
గ మనోజ్ఞంపుఁ బాట♦యొక్కటిపాడెన్. ౧౧౭౬

ని క్రొన్న గొనసాగసుచేసికొని యామని
చు మనోహరమైనపాట యొక్కటి

వెడి పంచమధ్వనిఁ
దేవకామినిఁ
చెఱింగి లోఁ
- రంభతోన్. ౧౧౭౭

నైదవది గనుకఁ
ము.

పంచమ
ేవ

య మని యెఱింగి మనస్సునఁ గోప ముడయింపఁగా గన్న లెఱ్ఱచేసి రంభతో నిట్లనియె.

—* విశ్వామిత్రుఁడు రంభను శిలగా శపించుట *—

శా॥ఓసీ! కామముఁ గ్రోధముఁ గెలువఁగా ♦ నుంకించుచో నేనటే
దోసం బెంచక నాతపోగరిమమున్ ♦ దుర్శీల! పోకార్పఁగా
వేసంబున్ వహియించి వచ్చితివి. పృ♦థ్వీ రాయి నై వేలుపుం
దాసీ! పో పదివేల యేండ్లు పడియుం♦డఁ మీఁద ల గ్గియ్యెడిన్. ౧౧౭౮

ఉంకించుచోఁ = ప్రయత్నించుచుండఁగా, పోకార్చు = నాశముచేయు.

తా త్ప ర్య ము.

ఓసీ! నేను గామక్రోధముల జయింపఁ బ్రయత్నించి తపస్సు చేయుచుండఁగా నిది పాపకార్యమని యెంచక నాతపస్సు పాడుచేయుటకు వేషము వేసికొని వచ్చితివా? ఓసీ దాసీ! పో, పదివేలయేండ్లు రాయివై పడియుండుము. ఆమీఁద నీకు మేలగును.

దీనివలనఁ గామమును జయించుటకంటెఁ గ్రోధమును జయించుట దుష్కర మని యెఱ్ఱపడుచున్నది. కాముని జయింప శివుఁడు క్రోధముపాలు కావలసి నచ్చెను.

కం॥ నాయిచ్చినయీశాప ము,మేయతపోబలయుతుండు ♦ మేధానిధి య
త్యాయతతేజుఁడు విప్రుఁడు, పాయంగాఁ జేసి నిన్నుఁ ♦ బరిభక్షించున్. ౧౧౭౯

ఇప్పుడు నేను బెట్టిన శాపము గొప్ప తపోబలము బుద్ధిబలము విస్తారమైన తేజస్సుగలవాఁడు నగు బ్రాహ్మణుఁడు పోఁగొట్టి రక్షించును

కం॥అని తిట్టి తాఁ ల్లి లేమికి, మనమున నుడు కొండె, వేల్పు♦మగువయు నావెం
టనె శిల యై పడె, దానిని, గని పఱచిరి వాసవుండు ♦ గందర్పుండున్. ౧౧౮౦

అని తటాలున శపించి యయ్యో లోందరపడితిఁ గదా! ఓర్పులేదాయెఁ గదా యని తపించెను. అది చూచి యింక నిక్కడ నుండిన మనప్రాణము మీఁదికి వచ్చు నని భయపడి యింద్రుఁడు మన్మథుఁడు పరువెత్తిరి.

జితేంద్రియుఁ డగుటకు యోగమార్గముకంటె భక్తి మార్గమే శ్రేష్ఠ మని "యమనియమాదియోగముల నాత్మ నియంత్రితమయ్యెఁ గామరో♦షములఁ బ్రచోదితం బయగు శాంతివహింపదు, విష్ణుభ క్తిచే । గ్రమమున శాంతిఁగాంచి నన కైవడి" నని భాగవతము. యోగసిద్ధిగల విశ్వామిత్ర దుర్వాసులకు భక్తు లగు నంబరీష నారదుల కెంత తారతమ్య మున్నదో చూడుఁడు.

ఉ॥ అంతట మానినాథుఁడు రథంతయుశాంతము లేమికిం గడు
నిజ్జితిలి యెంత లైన నిఁక ♦ నిశ్చయ మియ్యది కోప మూన నా
స్వాంతమునందు, వా తెఱచి ♦ పల్కును బల్కఁ దె యుజ్జగింతు, నే
నంతకుఁ దీర కుండిన శ♦తాబ్దము లైనను నూర్పు మానెదన్. ౧౬౮౧

అంతట ముసీశ్వరుఁడు ఎనకుఁ గొంచెమైనఁ శాంతిగుణములేమికిఁ జాల విచారపడి యయ్యో యిది నన్ను మోసగింపవచ్చె నని యాగ్రహపడితిని గాని యది నన్నేమి చేయఁగలదు? నాసమ్మతిలేక నన్నుఁ దెఱుపలేదుగదా! ఛీపొమ్ము నినఁ బోయియుండునుగదా! ఆమాత్రమునకుఁ దాలిమిలేక లఘస్సునాశము చేసి కొంటినే! కామక్రోధముల జయించిలినా యని బ్రహ్మ నడిగితినే! నాలోపము నాకే తెలియుచున్నదే! కామమును జయించితినిగాని క్రోధముఁగ జయింప లేనైతినిగదా! కానిమ్ము. దానిని జయించెదఁ అని యోఁచించి యిఁక నిదే నిశ్చయము. ఎంతలైన రానిమ్ము, నా మనస్సునఁ గోపము పూనను. నోరుతె ఱచి యొకమాటయైనఁ బలుకను. అంతకు నాధ్యపడకుండిన నూర్పుకూడ నూతేండ్లయినను మానెదను.

కం॥ చిక్కించెదఁ గాయంబును, స్రుక్కించెద నింద్రియముల ♦ శుద్ధంబుగ నే
మక్కించెదఁ గామంబును, ద్రొక్కిన మ్రొక్కినను నొక్క♦త్రోవన యుండున్. ౧౬౮౭

దేహము నన్నగ్గిల్లఁ జేసెదను. ఇంద్రియములపొగ రణఁగించెదను. కామమును బూర్ణముగఁ జంపెదను. నన్ను నెవ్వఁడైన మీఁదఁబడి త్రొక్కినను లేక గౌరవించి మ్రొక్కినను నొక్కరీతిగ నుందును.

కం॥ కుడువను గుడుపును శ్వాసము, విడువను మఱి కోప మనెడి♦విషయంబు నుదిఁ
దడవను బొఱునితన మల,వడుదాఁక నటించు సుగ్రు♦వం బగుమతితోన్. ౧౬౮౩

ఆహారము తినను; ఊర్పు విడువను, కోప మనుదానిని మనస్సుచేనైన స్పృశింపను. ఇట్లు నాకు బ్రాహ్మణత్వము లభించుదాఁక నుందును; అని నిశ్చయించుకొన్నవాఁడై.

దీనివలనఁ దపస్సిద్ధికి జితేంద్రియత్వ మావశ్యక మనియేర్పఱుచున్నది.

జితేంద్రియుఁ డనఁగా "శ్రుత్వా స్పృష్ట్వా చ దృష్ట్వా చ భుక్త్వా ఘ్రాత్వా చ యో నరః। నహృష్యతి గ్లాయతి వా స విజ్ఞేయో జితేంద్రియః"-మను. ఎవఁడు విని, తాఁకి, చూచి, తిని, మూచూచి సంతోషముగాని యసంతుష్టిగాని పడఁడో వాఁడు జితేంద్రియుఁడు. "తస్మా త్త్వ మింద్రియా ణ్యాదౌ నియమ్య భరతర్షభ, పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్॥ భ. గీ. 3-౪౧.

కావున నర్జునా! నీవు తొలుత నింద్రియముల వశపఱుచుకొని జ్ఞానమును విజ్ఞాన మును నాశముచేయు పాపపు గామక్రోధములఁ జంపుము.

౬౫ వ సర్గము. విశ్వామిత్రుఁడు ఘోరతపంబు చేయుట

కం॥ధనదాశ విడిచి తూరుపు, చని పల్కుట యుషిగి వేయి♦సంవత్సరముల్
పినయతిఁ దప మొనరింపఁగఁ, బొనుపడి భుక్తించెఁ బూరి♦పుడుకయ పోలెన్.
౧౧౪౪

ధనదాశ = కుబేరుని దిక్కు- ఉత్తరము. పొనుపడు = నిస్తేజమగు.

తాత్పర్యము.

ఉత్తరమువదలి తూర్పుదిశకుఁబోయి మాటలుచాలించి వేయిసంవత్సరములు విశేషనియమను బూని తపముచేయఁగాఁ దేజు మాసి పూరిపుడకవలెఁ జిక్కెను.

తే॥ ఎడ నెడ ఘనాంతరాయంబు♦ లెన్ని యేని
దాపరించినఁ గోపంబుఁ♦ దాల్పఁ డయ్యె
నిట్లు నిశ్చితమతి యయి♦ యెసక మెసఁగ
నిండు వేయేండ్లు పెనుఁదప♦ ముండె నితఁడు. ౧౧౪౫

ఎంతగొప్పవిఘ్నము దాపరించినను గోపపడినవాఁడు కాఁడు. ఇట్లు నిశ్చ యించుకొని విజృంభించి వేయేండ్లు పూర్ణముగ గొప్పతపస్సుచేసెను.

ఉ॥ నిండిన వేయియేఁడులు ము♦నిప్రవరుండు భుఁజంపఁ బోవ శ
క్రుండు ద్విజాతిరూపమునఁ♦ గోరెఁ దనన్నము, బెట్టవే తథా
ర్థుండ మునీంద్ర! యన్న, మని♦ తోరపుభక్తి నొసంగెఁ గాని లో
నొండు దలంపఁ డాగ్రహము♦ నొందఁడు సర్వము నిచ్చె మౌని యై. ౧౧౪౬

ఇట్లు లాయన సంకల్పించినప్రకారము వెయ్యిసంవత్సరములు పూర్ణము కాఁగానే భుజింత మని విస్తరిముందుఁ గూర్చుండఁగా నింద్రుఁడు బ్రాహ్మణవేష మువేసికొని వచ్చి యయ్యా! బ్రాహ్మణుఁడను. ఆఁకలిచేఁ బెనుబాధపడుచు న్నాఁడను. తాళలేను. ప్రాణముపోవున ట్లున్నది. అన్నము పెట్టు మని వచ్చి యడిగెను. వెంటనే యే కొంకులేక తా నుంచుకొన్న యన్నమంతయు మాఱు మాటాడక యిచ్చేఁగాని కోపించినవాఁడు కాఁడు.

దీనివలన వైశ్వదేవాంతమున వచ్చిన యతిథికి ముం దాహారము నియ్యవలెను. ఆయనకుఁ దృప్తిగాఁ బెట్టఁగా మిగిలినది తాను దినవలయు నని యేర్పడు చున్నది.

తే॥ నిట్టుపాసెంబుగానేల♦నిలిచి యూరు, పార్వకయ వెండి వేయేఁడు♦లధికతపముఁ
జేయ జనియించె నాతని♦శిరముచుండి, ఘోరధూమంబు లోకంబు♦గోడుగుడువ.
౧౧౯౭

నిట్టుపాసెము = ఊర్ధ్వోపవాసము.

తా త్ప ర్య ము.

ఊర్ధ్వోపవాసముతో నేల నిలఁబడి శ్వాసవిడువక, మఱి వేయేఁడులు మును పటివలెనే గాఁటమైన తపస్సుచేసెను. అప్పు డతనిశిరంబునుండి భయంకరమైన పొగవెలువడి లోకమును గందరగోళము పట్టించెను.

సీ॥ సురలు గంధర్వు లసురులుఁ బన్నగులును, వ్యాకుల మందుచు♦నజునిఁ గాన
నరిగి యి ట్లనిరి యో♦సురనాథ జగముల, గాధిజువలనను♦గావవయ్య
యెన్ని యోయు క్తులు♦పన్నితిమేకాని, కామియుఁ గోపియుఁ♦గాఁడు దేవ
యాతనిహృదయ మ♦త్యంతనిర్మలదశఁ, బుటము దీరినపై ఁడి♦పోలె నున్న
తే॥ దనఘ యాలంబు చేయుట♦చనదు వాఁడు, నిఖిలజగమును దపమున♦నిర్దహింప
కుండ మును వానియిష్టంబు♦నిండఁ జేయ, వయ్య లోకంబు హావళి♦నావురనియె.
౧౧౯౮

దేవతలు, గంధర్వులు, అసురులు, పన్నగులులోనగువారు కలవరపాటు చెంది బ్రహ్మదేవునిఁ జూడఁబోయి యిట్లు చెప్పిరి. దేవా! సురజ్యేష్ఠా! విశ్వామిత్రునివలన జగము కీడునొందకుండఁ గాపాడుము. ఆయనయందుఁ గామము క్రోధము కలదా చూత మని యెన్నెన్ని యుపాయములనో పరీక్షించి చూచితిమి. కాని యీయన కామియుఁ గాఁడు, కోపియుఁగాఁడు. ఆయనమనస్సు మిక్కిలి నిర్మలమై తీరఁ బుటమువేసినబంగారువలె నున్నది. ఇఁక నాలస్యముచేయుట న్యాయముగాదు. ఆయన తనతపస్సుచే లోకమునంతయు ధ్వంసముచేయక ముందే వానికోరిక యేదో యది నెఱవేర్పుము. లోకమంతయుఁ గీడుపడి హాహాకారము చేయుచున్నది.

దీనివలన సర్వానర్థకరమైన క్రోధమును జయించినవాఁడుగాని తపస్సిద్ధి పొందనేరఁడనియు బ్రాహ్మణ్యమునకుఁ గామక్రోధజయ మావశ్యకమనియు నేర్పడుచున్నది

శ్లో॥ కామఏష క్రోధఏష, రజోగుణసముద్భవః,
మహాశనో మహాపాప్మా, విద్ధ్యేన మిహ వైరిణమ్. —భ. గీ.

కామక్రోధములు రెండు రజోగుణమువలనఁ గలుగునవి. వీని కెంత యాహారమైనఁ జాలదు. మహాపాపములు. ఇవి శత్రువులు.

కం॥ దిక్కులు వ్యాకులితము లై, పొక్కెడి జలనిధులు గ్రాఁగి ♦ పొంగెడి నగముల్
స్రుక్కెడిఁ బుడమి వడంకెడి, మిక్కిలి పెనుగాలి జగము ♦ మిడికెడి దేవా! ౧౧౯౯

దిక్కులు వ్యాకులము లై తపించుచున్నవి. సముద్రము క్రాఁగి పొంగుచున్నది. కొండలు తగ్గిపోవుచున్నవి. భూమి వడఁకుచున్నది. ఓరుగాలి జగమున బీడించు చున్నది.

కం॥ నా స్తికుల యట్లు జనము లు, పా స్తిని మానిరి దినేశు♦ప్రభ చెడె జగముల్
క స్తిం గనె గాధేయుఁడు, పస్తుండి తపంబు సేయఁ♦బట్ట విధాతా! ౧౧౯౦

లోకులు నా స్తికులవలె నుపాసనము చేయుట మానిరి. సూర్యకాంతి చెడి పోయెను. జగములు మిగులఁ గష్టపడుచున్నవి. విశ్వామిత్రుఁ డుపవాస ముండి తపస్సుచేయుటచే నిట్టికష్టములన్నియుఁ దటస్థించినవి.

కం॥ కాలాగ్ని వోలె లోకము, వాలాయము గాల్పఁ గడఁగె ♦ వాసవుపద మేఁ
లీలాగతి నొసఁగి జగం, బేలుము తద్వాంఛితంబు ♦ ని మ్మెది యేనిన్. ౧౧౯౧

ఆయన తపస్సువలనఁ బుట్టినవేఁడిమి ప్రలయకాలమందలి యగ్నివలె లోక ముల నడ్డములేక కాల్చుచున్నది. ఆయనకు నింద్రపదమైనను సరే యిచ్చి లోకమును గాపాడుము.

చం॥ అనినఁ బితామహుండు విబు♦ధావళిఁ గూడి మునీంద్రుఁ గౌశికున్
గని యిఁక లెమ్ము బ్రాహ్మణతఁ ♦ గంటివి, వెండి చిరాయు విచ్చితిన్,
ఘనతరభద్రముల్ గలుగు ♦ గాధిజ! పొమ్ము యథాసుఖంబుగా,
ననవుడు బ్రహ్మఁ జూచి యమ♦రావళి మ్రొక్కి వచించె నీగతిన్ ౧౧౯౨

అని యంద ఱీగతిఁ జెప్పఁగా బ్రహ్మ ముసీంద్రులతోడ వచ్చి విశ్వామిత్రునిఁ జూచి 'నాయనా! నీకు బ్రాహ్మణత్వము లభించెను. తపము చాలును. లెమ్ము. నీకు దీర్ఘాయువు నిచ్చితిని. నీ కనేకములగు గొప్పమేళ్లు కలుగఁగలవు. గాధి జ! లెమ్ము! యథాసుఖముగఁ బొమ్ము' అని చెప్పఁగా దేవతలకు నమస్కరించి బ్రహ్మతో నిట్లనియె.

బ్రహ్మ విశ్వామిత్రునకుఁ బ్రహ్మర్షిత్వ మిచ్చుట

సీ॥ దేవ! బ్రాహ్మణ్యంబు ♦ దీర్ఘాయువును నాకు, నమరిన నోంకార ♦ మాగమములు
మతివషట్కారంబు ♦ మానుగా వరియించుఁ, గాత నన్నింకొండు♦గలదు దేవ!
ఋత్ర్వేదవిదుల ♦ సప్రబ్రహ్మవేదుల, మొదటివాఁడు వసిష్ఠ♦మునివరేణ్యుఁ
డాతండు నన్నిట్టు ♦ లంగీకరింపఁగ, వలయు నియ్యది నాదు♦వాంఛితంబు

తే॥ దీని ఘటియించి చన రయ్య ♦ దేవవరులు, నాఁగ వేల్పులు వేఁడ నఁనఘతపస్వి
గాధిజునితోడ నెయ్యంబు ♦ గలిగి నీవు, బ్రహ్మఋషి వైతివనియెను ♦ రామచంద్ర! ౧౧౯౩

'దేవా! నాకు బ్రాహ్మణత్వము లభించెనేని వారివలె నాకు సోఁకారము వేదాధ్యయనాధ్యాపనాధికారము యాజనాధికారము కలుగునుగాక! ఇదిగాక నాకుమఱియొకకోరిక గలదు. బ్రాహ్మణుల వేదములు క్షత్రియుల వేదములు తెలిసిన వారిలో మొదటివాఁడు వసిష్ఠుఁడు. ఆయన వచ్చి నీకు బ్రాహ్మణ్యము లభించె నని యంగీకరింపవలయు. అంతవఱకు నాకు నన్మకము లేదు. ఇది నాకోరిక. దీని నెఱవేర్చిపొండు' - అని చెప్పఁగా దేవతలు వసిష్ఠునొద్దకుఁ బోయి యాయ నను బ్రార్థింపఁగా నామహాతపస్వి వచ్చి విశ్వామిత్రునితో స్నేహముచేసి విశ్వా మిత్రా! నీవు బ్రహ్మర్షివైతి వని చెప్పెను.

'క్షత్రియాణాం బలం తేజో, బ్రాహ్మణానాం క్షమా బలమ్'- భార. ౧-౧౨౫-౨౯. 'క్షత్రియులకుఁ దేజస్సు బలము - బ్రాహ్మణులకు క్షమ బల'మను నది వసిష్ఠచర్య సూచించుచున్నది. "విప్రులయలుకయుఁ దృణహుతాశనంబు దీర్ఘమగునె" - భార.ఆది. బ్రాహ్మణుఁడు దీర్ఘక్రోధి కారాదు.

తే॥ నీవు బ్రహ్మర్షి వైతివి ♦ నిశ్చయముగ, బ్రాహ్మణార్హక్రియాకలాఁపంబు లెల్ల
నిన్నుఁబొందె నటంచేఁగ ♦ నిర్జరాళి, స్నేహపడియె నితండు నఁసిష్ఠుతోడ. ౧౧౯౪

విశ్వామిత్రా! నీవు నిజముగ బ్రహ్మఋషివైతివి. బ్రాహ్మణుల కధికారము గల కార్యము లన్నియు నీవును జేయవచ్చును ఆ యధికారము లభించె నని దేవతలు చెప్పిపోయిరి. అప్పు డీయనయు వసిష్ఠుతో స్నేహము చేసెను.

కం॥ ఈవిధమున బ్రాహ్మణ్యం, బీవిధితుల్యుండు పొంది ♦ యిచ్ఛాగతిమై
భూవలయంబునఁ గ్రమ్మరు, నీవిశ్వామిత్రు నేమి ♦ యెంచితి రామా! ౧౧౯౫

ఈవిధముగ బ్రహ్మతో సమానుఁడైన యీయన బ్రాహ్మణ్యమును సంపాదిం చెను. ఇట్లు సంపాదించి ప్రపంచమంతయు నిచ్చచొప్పునఁ దిరుగుచుండును. నీ గురువైన విశ్వామిత్రుని నేమని తలఁచితివి?

కామక్రోధములను విశ్వామిత్రుఁడు జయించి యుండెనేని దశరథుపై నెట్లు కోపించె నని ప్రశ్న. మునుపటి విశ్వామిత్రుఁ డయియుండెనేని శపించి యావల వేఱొకమాట మాటాడియుండును. అదియునుగాక కార్యసాధనమునకై యిది తెచ్చుకొనినకోపమేకాని మునుపటివలె మనస్సునఁ గాఁపురముచేయుచున్న కోపము కాదు. శ్రీరామచంద్రమూర్తి యిట్టివాఁ డనియే, "క్రోధమూ

హారయ తీవ్రం, వధార్థం సర్వరక్షసామ్" అనుచోఁ జెప్పఁబడెను. రాక్షసులఁ జంపఁ గ్రోధము తెచ్చుకొనెను. ఇట్టి కోపము కోపముగాదు.

గీ॥ తనిసిరే వేల్పు లుదధిరత్నములచేత। వెఱచిరే ఘోరకాలకూటవిషము చేత। విడిచిరే యత్న మమృతంబు పొడముదనుక। నిశ్చితార్థంబు విడువరు నిపుణమతులు॥ శా॥ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై। ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ కావునన్" అను భర్తృహరి సూక్తికి విశ్వామిత్రుఁడే తగిన లక్ష్యము. విశ్వామిత్రునిచరిత్రవలనఁ దపస్సుచే సాధింపరానిది లేదనియు నెఱుంగఁదగు శాస్త్రమిట్లే చెప్పుచున్నది. 'తపసా లభ్యతే సర్వమ్' "తపసా విందతే మహత్" "నాస్తాప్యం తప్తైవ కించిత్" "దురన్వయం దుష్ప్రిధర్షం దురాపం దురతిక్రమమ్। సర్వం వై తపసాభ్యేతి తపో హి బలవత్తరమ్"- భార ౧౩-౧౬౨-౮. తపమనఁగా నింద్రియజయమే. 'ఇంద్రియాణ్యేవ సంయమ్య తపో భవతి నాన్యథా'. భార. 3-౨౧౧-౧౮.

క॥ మునితల్లజుఁ డాకారం,బును బూనినతపము వీర్యమునకుఁ గావుఁ
జనునుతధర్మాసక్తుఁడు, వినితే శ్రీరామ' మాని వృత్తాంతంబున్. ౧౧౯౬

ఈ మునిశ్రేష్ఠుఁ డాకారము వహించిన తపస్సు - వీర్యమునకు నెలవు - లోకులందఱు స్తుతించునట్లు ధర్మమం దాసక్తి గలవాఁడు. రామచంద్రా! యీ మునీశ్వరుచరిత్రము వింటివికదా!

శిష్యుఁడు గురుపరంపరయు గురుమాహాత్మ్యము తెలిసికొని యుండవలయును. గురుపరంపర గురువులవలననే తెలిసికొనవలయు గావునఁ దనవంశపరంపర విశ్వామిత్రుఁడే రామచంద్రమూర్తికిఁ దెలిపెను తనమాహాత్మ్యము తాను జెప్పిన నాత్మస్తుతియగును గావున దానినిఁ జెప్పఁడయ్యెను. తెలిసినవారివలన నిది తెలిసికొనవలయును. కావున దానిని శతానందుఁడు చెప్పెను.

విశ్వామిత్రుఁడు తొలుతరాజు, గృహస్థుఁడు. ఆవల భార్యతోడఁ జని వాన ప్రస్థుఁడై తపముచేసి రాజర్షియయ్యెను. ఆవల ఫలము లాహారముగఁ గొని తపస్సుచేసి ఋషియయ్యెను. ఇంతవఱకు భార్యలు బిడ్డలు కూడనే యుండిరి. ఆవల నొంటరిగఁ దపముచేసి మహర్షియయ్యెను. మహర్షులుకూడ జితేంద్రియులు కారు. కావున జితేంద్రియుఁ డగుటకై పంచాగ్నిమధ్యమందు నిలిచి యాహారము మాని వాయువాహారముగఁ దపస్సుచేసెను. ఇంతచేసినఁ గామమును జయింపఁగలిగెను. కాని క్రోధమును జయింపలేకపోయెను. దానిని జయించుటకై మౌనము వహించి కేవలకుంభకమందు నేండ్లకొలఁది నుండెను. ఇంతచేసి క్రోధమునుగూడ జయించి యావల బ్రహ్మర్షి యయ్యెను. జన్మముచే

వచ్చు బ్రాహ్మణ్యము కర్మముచే రాదు. విశ్వామిత్రునకు వచ్చుటకు నితర కారణములు గలవు. ఎంతచేసినను కామక్రోధములు దుర్నివారములు. వానిని దనకు వశపడఁ జేసికొనినవాఁడే బ్రాహ్మణోత్తముఁడు. కావున బ్రాహ్మణ్యము సులభము గాదు. బ్రహ్మవిదున కపచారముచేసిన సర్వకార్యములు విఘ్నము లగును. కఠినప్రాయశ్చిత్తముచేఁగాని యీదోషముపోదు. ఇది ధ్వని. ప్రబంధ గతవస్తువుచే వస్తుధ్వని.

నీ॥ అని చెప్పి గౌతమతనయుఁ డూరక యున్న, జనకుండు రామలక్ష్మణులతోడ
నాతనివాక్యముల్ ♦ ప్రీతి నాకర్ణించి, కరములు ముకుళించి ♦ గాధితనయు
మోమున్ గనుంగొని ♦ భూమీశపుత్రులతో నీవు వచ్చుట ♦ దురితదూర
ధన్యుండ నైతిని ♦ మాన్యుండ నైతిని, నీదర్శనంబున ♦ నిర్మలాత్మ!

తే॥ పావనుఁడనైతి నీమహత్♦పోవిశేష, ములను వింటి మసంఖ్యాక♦ములు గుణంబు
లప్రమేయంబు తపమును ♦ నప్రమేయ, మైన బలమును వినవిన ♦ నరిది తృప్తి. ౧౧౯-౭

అసంఖ్యాకము = లెక్కింపరానిది, అప్రమేయము = పరిమాణములేనిది.

తాత్పర్యము.

అని చెప్పి శతానందుఁ డూరకుండెను. జనకుఁడు శ్రీరామలక్ష్మణులతోడ శతానందుఁడు చెప్పిన చరిత్రమంతయు విని హస్తములు జోడించి విశ్వామిత్రుతో నిట్లనియె. మునీంద్రా! నీవు రాజకుమారులతోడ నిచ్చటికి వచ్చుట చేతనే నేను ధన్యుఁడనైతిని. నాజన్మము పావనమయ్యెను. నీతపోమహిమ వింటిని. నీగుణములు లెక్కింపరానివి. నీతప మింతయని చెప్పరానిది. నీబలము కొలఁది చెప్పసాధ్యపడదు. వినకొలఁది తృప్తిలేదు.

ఉ॥ వేడివెలుంగువెలు పడె ♦ వ్రేలెడిఁ బశ్చిమశైలవాటిపై,
వేఁడెదఁ గర్మకాల మిఁక ♦ వీడ్కొనుదే దయ యుంచి, వేకువ
బోడిమిఁ జూడఁగా దగును, ♦ బోయెద నేఁటి కటుంచుఁ బల్కి యా
తేఁడు ప్రదక్షిణించె ముని♦తేని గురూత్తమబంధుయుక్తుఁ డై. ౧౧౯-౮

సూర్యుఁడు పశ్చిమపర్వతప్రదేశముపైఁ గ్రుంకుటకు సిద్ధముగా నున్నాఁడు. సంధ్యావందనాది కర్మముల కిది సమయము. దయయుంచి సెలవిమ్ము. ఉదయమున సంతోషముతో మరలఁ జూతును. ఇప్పటి కింటికిఁ బోయెదను. అని చెప్పి యారాజు గురువులతోను బంధువులతోను విశ్వామిత్రునికిఁ బ్రదక్షిణము చేసెను.

కం॥ రాముండు లక్ష్మణుఁడును మ,హామానిచయంబుఁ గొల్వ ♦ నాగాధిజుఁడుల్
సామోదుండయి స్వాశయ, భూమిం జేరంగఁజనియె ♦ బుధవినుతుండై.౧౧౯౯

సామోదుఁడు = సంతోషముతోఁ గూడినవాఁడు.

తాత్పర్యము.

విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణులతోను మునీశ్వరులతోను సంతోషముతోఁ దాను దిగివచ్చోటికిఁ బోయెను.

౬౬ సర్గము. విశ్వామిత్రుఁడు జనకునితో రామలక్ష్మణులకు శివుఁవింటిం జూపు మని చెప్పుట.

ఉ॥ ఆమఱునాఁడు వేకువఁ గృ♦తాహ్నికుఁడై జనకావనీశుఁడుల్
రామునితోడఁ గూడుకొని♦ రా మునిఁ బిల్వఁగఁ బంచి వారలం
బ్రేముడి గౌరవించుచు స♦మీహిత మెయ్యది నాచరింతు నే
నో మునిచంద్రమా! యన నృ♦పోత్తముఁ జూచి వచించె మానియున్. ౧-౭౦౦

కృతాహ్నికుఁడు = చేయఁబడిన పగటికార్యములు గలవాఁడు, ప్రేముడిన్ = ప్రేమచేత, సమీహితము = కోరిక.

తాత్పర్యము.

ఆ మఱునాఁటి యుదయమున జనకమహారాజు ప్రాతఃకాలకృత్యములన్నియుఁ, దీర్చుకొని శ్రీరామచంద్రమూర్తితోడ రమ్మని మునిరాజును బిల్వఁ బంచి వారు రాఁగా మిగులఁ బ్రేమతో గౌరవించుచు మునీంద్రా! మీరు కోరునది యేదియో తెలిపితిరేని నేను జేసెదను. అని చెప్పఁగా నారాజుతో విశ్వామిత్రుఁ డిట్లనియెను.

సమస్త ప్రజలను రక్షింప నవసరము దొరకునా యనితానే సమయమున కెదురుచూచు భగవంతుఁడు, దేవతలశరణాగతి నెపముగాఁగొని రావణనిమిత్తమై యవతరించి, దాని కవాంతరోపాయభూతమై వేదవతియై, జనించి స్వేయముగ సంకల్పించిన లక్ష్మీదేవి జనకవంశమున సీతగా నవతరింపఁగా, శీలమందు సడపడియందు సద్వంశమందుఁ దనతో సమానురాలగుకన్యను వరింపవలసినదను నీతి లోకమునఁ బ్రవర్తింపఁజేయుటకై యామెను బరిణయమగుటకై ప్రయత్నించి సీత వీర్యశుల్క గావున రిక్తహస్తములఁ బోరాదని యామెకు యోగ్యమైనరీతిగా నామె సంతోషించునట్లు తాటకా సుబాహు వధచే దుష్టసంహారకార్యమును, కౌశికయాగరక్షణము - అహల్యాశాపమోక్షణము గావించుటచే శిష్టపాలనము, ముందుగాఁ గావించి యిఁక బ్రత్యక్షముగ సీతను వరించుటకై యత్నముఁ జేయుచున్నాఁడు.

క॥ వీరలు దశరథనృపతికు,మారులు దిననాథవంశ♦మండనులు మహా
వీరులు జగత్ప్రసిద్ధులు, కోరిరి నీధనువుఁ జూడఁ ♦ గువలయనాథా! ౧౨౦౧

జనకమహారాజా! వీరు దశరథమహారాజు కుమారులు. సూర్యవంశాలంకారములు. మహావీరులు. ప్రపంచమునఁ బ్రసిద్ధికెక్కినవారు. నీ ధనువును జూడఁగోరుచున్నారు.

క॥ ధనువును గాన్పింపుమ యది, గనుఁగొని కృతకాములగుచుఁ♦గాకుత్స్థమణుల్
చనువారు యభీష్టంబుగ,నన జనకుం డిట్టు లనియె ♦ నమ్మునితోడన్. ౧౨౦౨

కావున నీ ధనుస్సును జూపుము అదిచూచి కోరిక నెఱవేఱఁగా వారి యిష్టప్రకారము పోవఁగలవారు, అనిన నమ్మునితో జనకుఁ డిట్లనియె.

సీ॥ వినవయ్య మునినాథ ♦ వినిపించెదను నీకు, నీవి ల్లిచట నుండు♦హేతువులను
దేవరాతుం డన ♦ దివ్యప్రభావుండు, నిమికి నాఁటివాఁడు ♦ నిర్మలుండు
దేవత లతనికి ♦ దీని నిల్లడ యిచ్చి, పోయిరి దివికిని ♦ బూజ్యచరిత
వక్రూధ్వరధ్వంస♦తత్పరుం డయి మున్ను, రుద్రుండు త్రిదశుల ♦ రోషమునను

తే॥ గాంచి భాగార్థులార భా♦గంబు నాకు, నేల కల్పింప రిప్పుడ ♦ యిదిగొ నొక్క-
పెట్ట మీశిరముల బలి♦పెట్టువాఁడ, నేల కీవిండ నన సుర♦నికర మపుడు.౧౨౦౩

మునీంద్రా! యీ ధను విచ్చట నాయొద్దనుండుకారణములను జెప్పెదను. వినుము. నిమికి నాఁటివాఁడైన దేవరాతుఁ డనురాజు దివ్యమహిమగలవాఁడు. అతఁడు మిగుల నిర్మలమైన మనస్సుగలవాఁడు. ఆయనయొద్ద నీవింటిని దేవతలిల్లడగానంచిస్వర్గమునకుఁ బోయిరి. దేవతల కీవిల్లెట్లువచ్చెనందు రేమోవినుము. దక్షుఁడుచేయుయాగమును ధ్వంసముచేయు నాసక్తితో నుండు రుద్రుండు దేవతలను గోపించి యజ్ఞభాగార్థులైన దేవతలారా! యజ్ఞములందు మీరందఱు భాగములు పంచుకొని నా కేల లేకుండఁజేసితిరి, నాకు భాగమిచ్చెదరా, మీ యందఱుతలలు నేలకు వరుసగ నీవింటితో బలిపెట్టుదునా,

ఉ॥ విన్నఁదనంబు దోఁపఁ దను ♦ వేఁడ ఱొమించి ధనుస్సు నిచ్చె నా
పన్నగభూషణుండును సు♦పర్వులకున్, మఱి వారు దీనినిఁ
గ్రన్నన నాకుఁ బూర్వ్యుఁ డగు♦రాజున కిచ్చిరి, నాఁటఁ గోలెఁ దా
నున్నది మద్గృహంబున న♦రో త్తమ! నిత్యసమర్చితంబు నై. ౧౨౦౪

అనిన దేవతలందఱు తెల్లఁబోయి తన్నుఁబ్రార్థింపఁ గా సర్పభూషణుఁడగు రుద్రుఁడు వారిని ఱొమించి యాధనుస్సును వారి కిచ్చెను. వారు దీనిని దెచ్చి నాకుఁ బూర్వ్యుఁడగు రాజున కిచ్చిరి. ఆదినముమొదలు ప్రతిదినము పూజింపఁ బడుచు నాయింట నున్నది.

కం॥ జన్నంబు సేయుతలఁపున, దున్నింపఁగ భూమి నొండుఁ దోఁ తెంచెఁ జుమీ
పిన్నది యొకర్తు, నే నా, చిన్నారినెలంత కిడితి ♦ సీతాహ్వయమున్.౧౨౦౫

జన్నంబు = యజ్ఞము. తోఁతెంచె = కానవచ్చెను. చిన్నారి = సౌందర్యముగల దున్నింపఁగ = రెండుకాండ్లయెద్దులుకట్టిన నాఁగలిచే దున్నవలయు నన్న శాస్త్రవాక్యము ప్రకారము.

తా త్ప ర్య ము.

ఒకసారి యొకయజ్ఞము చేయుఁబ్రాయము గలవాఁడనై యొకభూమిని నాలుగెద్దులచే దున్నించితిని. ఆ నాఁగేటిచాలునం దొకచిన్నది కానవచ్చెను. సీత యనగ నాఁగటిచాలు కావున నాఁగటిచాలులో దొరకుటచే సౌందర్యముగల యీ పిన్నదానికి సీత యనుపేరుపెట్టితిని.

ఉ॥ మాన్యచరిత్ర! పూత మగుఁ♦మాడ్కి జనించెను గాని లోకసా
మాన్యగతిన్ జనింపద చుఁ♦మా, యటు గౌపుటఁ బెంచి కూఁతుఁగాఁ
గన్యను వీర్యశుల్క యని ♦ గాధిజ! పెండిలి సేయకున్న రా
జన్యులు వచ్చి వేఁడిరి యొఁ♦సంగవె మా కని, నేను వారితోన్. ౧౨౦౬

మాన్యమైన నడవడిగలవాఁడా! యీసీత పవిత్రమైన విధముగా జనించెను గాని లోకములోని యందఱు మనుష్యులవలెఁ బుట్టినది కాదు. కావున నేను నాకూఁతుగా నెంచి సాఁకితిని. ఈకన్య వీర్యశుల్క యని యెవరి కిచ్చి పెండిలి సేయక యూరకుండఁగా లోకములోని రాజకుమారులు వచ్చి మీపిన్నదానిని మా కిమ్మని కోరిరి.

సీ॥ ఈవిల్లు మో పెట్టు ♦ నెవ్వఁడు వానికి, నాకూఁతు నిచ్చెద ♦ లోక మెఱుఁగ
వీర్యశుల్క నొసంగ ♦ బెండుమానిసి కన, విల్లుచూడఁగ వచ్చి ♦ రెల్లవారు
గొనయంబు గనయంబుఁ♦గూర్పలేమియటుండ, నెత్తఁజాలరవార♦లుత్తబిరుదు
లామూఁకమగటిమి ♦ యల్పమౌటఁగి నేఁ, గన్యనీయ నటన్న♦మన్యులనను
తే॥ జుట్టు ముట్టిరి మిథిలను ♦ బెట్టిదముగ, నట్టు చేసిన నే లక్ష్యఁ♦బెట్టనైతి
దిట్టతనమున వారెల్ల ♦ రట్టుమాఱి, గట్టిమొనలుగఁ దీరిరి ♦ తుట్టతుదకు.
౧౨౦౭

గనయము = వింటికోపు. గొనయము = అల్లెత్రాడు. మొనలు = వ్యూహములు. ఉత్తబిరుదులు = వ్యర్థమైన పౌరుషముగలవారు. బిరుదులుగల వారు బిరుదులు. 'విశేషణంబులు కొన్ని యెడ విశేష్యలక్షకంబు లగు' ప్రౌ వ్యా. శబ్ద. ౧౨.

తాత్పర్యము.

అప్పుడు వారితో నేనిట్లంటిని. అయ్యలారా! నాకూఁతురు వీర్యశుల్క. శక్తిప్రదర్శనమే నాకూఁతున కీయవలసినయుంకువ. మఱి యే వస్త్రవాహనాద్యలంకారము లీయఁ బనిలేదు. ఈవిల్లు మోపెట్టువాఁ డెవ్వఁడో వానికి నాకూఁతు నిచ్చెదను; గాని దుర్బలున కీయ్య నని చెప్పితిని. అని చెప్పగాఁ వారందఱు వచ్చి యల్లెత్రాడు వింటికోపున కెక్కింపలేకపోవుట యటుండ వింటినే యెత్తఁజాలరైరి. వారందఱు బింకపుబిరుదులుగలవారేకాని, నిజమైన బలముగలవారు కారనియు, వా రల్పపౌరుషులనియుఁ దెలిసికొని నేను గన్య నీయనంటిని. దానిపై వారు నామీఁదఁ గోపించి యుద్ధమునకు సిద్ధపడి నా నగరము ముట్టడించిరి. వా రట్లు చేసినను నేను వారిని లక్ష్యపెట్టినవాఁడను గాను. వారంద ఱేకమై మట్టుమీఱి తుదకు గట్టిమొనలుగఁ దీరిరి.

సీ॥ ఏఁడాది వారు న♦న్నేఁచిన రణమున, సర్వసాధనములు ♦ సన్నగిల్లె
నెంతయు వగచి యు♦హీనతపమ్మునఁ, దృప్తి నొందించితి ♦ దేవతలను
సంతసంబున వారు ♦ చతురంగబలముల, నీయఁ జెంగించితి ♦ నెల్లవీర
మాని శాత్రవులను ♦ మహితరణంబున, నూడఁబొడిరి వార ♦ లోర్వలేక

తే॥ యీ ధనూరత్న మియ్యది ♦ యనఘశీల! కానిపించెద రామల♦క్ష్మణుల కిపుడు
విల్లు మోపెట్ట శ్రీరామ♦విభుఁ డయోని,జాత సీతను బ్రీతి నొ♦సంగువాఁడ. ౧౨౦౯

వీరమాని = తాను వీఁపఁడు గాకపోయినను వీరుఁడ నని తలఁచువాఁడు. ఊడఁబొడిరి = పరువెత్తిరి = ధనుర్ + రత్నము = ధనూరత్నము = శ్రేష్ఠమైన విల్లు.

వారు సేనలన్నియు వ్యూహముగాఁ బన్ని మిథిలను నొకసంవత్సరము ముట్టడించిరి. సాధనము లన్నియు క్షీణించెను. దానికై మిక్కిలి విచారపడి గొప్పతపస్సుచేసి దేవతలఁదృప్తి నొందించితి. వారు సంతోషించి నాకుఁ జతురంగబలము లొసఁగిరి. దానితో నావీరమానుఁ లగు విరోధులనెల్ల నోడించితిని. వా రందఱు నాధాటి సైఁపలేక పరువెత్తిరి. ఇయ్యది యాధనూరత్నము. దానిని శ్రీరామలక్ష్మణులకుఁ జూపించెదను. శ్రీరామచంద్రమూర్తి విల్లు మోపెట్టఁగలిగెనా యోనియందు జన్మింపని మాసీత నిచ్చెదను.

౬౭-వ సర్గము

కం॥ జనకునివచనంబుల ముని, విని చూపుము వింటి ననిన ♦ విభుఁడు సచివుల౯
గని కొనితెండీ చాపం, బనవుడు వా రెల్లఁ బురికి ♦ నరిగి ద్రుతగతిన్. ౧౨౧౯

జనకునిపలుకులు విని మునిపతి యేదీ వింటిని జూపు మనెను. అంతట జనకుఁడు మంత్రులతోఁ జాపము దెమ్మని చెప్పఁగా వారంత నూరిలోకి శీఘ్రముగఁ బోయిరి.

ఉ॥ ఆయతభీమదేహులు మహాబలు లొక్కట నైదువేలు దా
రాయసపాటితోడన మహాధనువుం గొనివచ్చి నిల్చి దే
వాయితతేజుఁ డైనజనవర్యుని మైథిలుఁ జూచి దేవ సు
శ్రీయుత మాశరాసనవరిష్ఠముఁ దెచ్చితి మయ్య చూడుమా. ౧-౭౧౦

ఆయతభీమదేహులు = దీర్ఘమైన భయంకరమైన దేహములుగలవారు. ఆయసపాటి = ఇనుపపెట్టె. దేవాయితతేజుఁడు = దేవతల తేజమువంటి తేజము గలవాఁడు.

తాత్పర్యము.

దీర్ఘములై భయంకరమైన దేహములుగల మహాబలశాలు లైదువేలమంది యొక్కటిగఁబోయి యినుపపెట్టితోడ పెద్దవింటిని దెచ్చి నిల్చి దేవతేజుఁడైన జనకునితో రాజేంద్రా! దివ్యధనువును దెచ్చినారము చూడు మని చెప్పిరి.

* జనకుఁడు రామలక్ష్మణులకు శివువింటిని జూపుట *

సీ॥ అని మంత్రు లాడిన ♦ జనకుండు గని లేచి, మోమ్మోఁగేలను రాచ♦ముని రామ
సౌమిత్రులను జూచి ♦ యోమునిచంద్రమా, యిది యయ్య జనకావ♦నీంద్రు లెల్లఁ
బూజించుచాపంబు ♦ రాజు లెంతటిమహా, బలవంతు లయ్యును ♦ భగ్నపడిరి
యొక్కఁ వెట్టఁగ లేక ♦ నిక్కఁ లెల్లను బోసి, మానవవాలురు ♦ మాట యేల
తే॥ సురలు నసురులు యక్షకి♦న్నరులు నైన, నెత్తఁజాలరు యొక్కిడు♦గులచెప్పఁ
జూపఁగ నభీష్ట మేనియుఁ ♦ జూప వయ్య, చాపరత్నంబు రామల♦క్ష్మణుల కనిన. ౧-౭౧౧

మంత్రు లీప్రకారము చెప్పఁగా జనకమహారాజు లేచి చేతులు ముకుళించి విశ్వామిత్రుని రామలక్ష్మణులను జూచి, మునీశ్వరా! యిది జనకరాజు లందఱుఁ బూజించుచున్నది. ఎంతటిమహాబలు లని పేరువడసినవారంతఱు విల్లెక్కుపెట్టలేక గర్వ ముడిగి యవమానపడి పోయిరి. మానవులయినరాజుల మాటయేల? కాని దేవతలు రాక్షసులు యక్షులు కిన్నరులునైన నెత్తలేకపోయిరి. ఇఁక మోపెట్ట లేదని యేల చెప్పవలె? నీ కిష్ట ముండి చూపఁదలఁచితివేని రామలక్ష్మణులకు దీనిని జూపుము.

కం॥ విని జనకునివాక్యము లా,మునివర్యుం డతిశయించు♦మోదంబున రా
ముని జూచి వత్స రాఘవ, కనుమీ కోదండ మనినఁ ♦ గాకుత్థ్సుండున్. ౧-౭౧౨

జనకునిమాటలు విని విశ్వామిత్రుడు మహానందముతో రామచంద్రునిఁ జూచి 'నాయనా! రామచంద్రా! యీధనుస్సును జూడుము' అనిచెప్పెను.

కం॥ మునివాక్యచోదితుం డయి, ధను వుండెడిమందసంబు ♦ దాయం జని మూఁ
తను దెఱచి చూచి యిట్లను, మునివర! స్పృశియించి కంటి ♦ ముదలయ యేనిన్.
౧౨౧౩

మునివాక్యచోదితుఁడు=విశ్వామిత్రుని వాక్యముచేఁ బ్రేరింపఁబడినవాఁడు, మందసము = పెట్టె, మునిల = ఆజ్ఞ.

తా త్ప ర్య ము.

విశ్వామిత్రునివాక్యముచేఁ బ్రేరింపఁబడినవాఁడై రామచంద్రమూర్తి ధనువుండుపెట్టె యొద్దకుఁ బోయి మూఁతదెఱచి చూచి మునీంద్రా! వింటిని దాఁకి చూచితిని. మీ రాజ్ఞ యిచ్చినయెడల.

కం॥ తిక్కక వెలుపలఁ దీసెద, నెక్కిడియెద నన్న నట్లు♦లే కానిమ్మా
గ్రక్కున ని జనకుండును, మక్కువ గాధిజుఁడు పల్క ♦ మహిపసుతుండున్.
౧౨౧౪

అవశ్యముగ దీని వెలుపలఁ దీసెద, ఎక్కుపెట్టెద, నని చెప్పఁగా జనకరాజు విశ్వామిత్రుడు ఆప్రకారమే చేయు మని చెప్పిరి.

—* శ్రీరాముఁడు హరువిల్లు విఱుచుట *—

కం॥ ఉఱక యవలీలఁ జాపం, బఱచేతను దిగిచి, చూడ ♦ నవనీశులు, క్ర
చ్చఱఁ దెగ నిండఁగఁ దీసిన, బిఱు నే మని చెప్ప విల్లు♦ ఫెళ్లున విఱిగెన్.౧౨౧౫

లక్ష్యములేక యవలీలగా వింటిని నఱచేత బయట కీడ్చి రాజులందఱు చూచుచుండ వడిగా నల్లెక్కిత్రాడు పూర్తిగ లాగిన బిగు వేమని చెప్పవలెను; ఆయీడ్పు తోనే విల్లు ఫెళ్లుమని రెండుగా విఱిగెను.

వింటియల్లెక్కిత్రాడొకొన గడిగాఁగట్టఁబఁ కావలసినపుడు రెండవకొనకుఁ దగిలించునట్లుగా నుండును. విల్లెక్కు పెట్టనపుడు ఋజువుగాఁ గట్టివలె నుండును. వి ల్లెక్కుపెట్టువాఁ డెక్కు పెట్టవలసినకోపునకుఁ గొంచెము ప్రయత్నముగా దండమును బట్టు కొని పైకి లేవనెత్తియల్లెత్రాటి నీడ్చితనపిడికిలిక్రిందనుండకోపునకుఁ దగిలించును. ఇట్లీడ్చి తగిలించుటలో మితమునకంటె నెక్కువగా లాగుటచే ధనుర్దండము విఱిగెను. ఇది విలుకాని బలాతిశయము తెలుపుచున్నది.

కం॥ నిర్ఘాతనాద మగుచు ధ, నుర్ఘటితమహాస్వనం బ♦నూనం బగుడుఁ
దీర్ఘముగ వణఁకె ధరణి స, నిర్ఘోషంబుగను గిసలు ♦ నెఱెపాఱుగతిన్. ౧౨౧౬

నిర్ఘాతము = పిడుగు, నాదము = ధ్వని.

తా త్ప ర్య ము.

విఱిగెడి వింటిచప్పుడు పిడుగుపడినట్లు నిండిపోఁగాఁ గొండలు చీలునట్లు భూమి ధ్వనితోడఁ జాలసేపు వణఁకెను.

ఉ॥ రాముఁడు లక్ష్మణుండు ముని♦రాజు నృపాలుఁడు దక్క సెల్లరుఁ
భూమి విసంజ్ఞులై పడిరి ♦ బొమ్మర పోవుమనంబుతోడ, నా
భూమిధవుండు సభ్యతతి ♦ పోఁడిగఁ గ్రాలుడు లబ్ధసంజ్ఞ మై
యా మునితల్లజుం గనుచు ♦ నస్తదరుం డయి కేలు మోడ్చుచున్. ౧౨౧౭

రామచంద్రమూర్తి, లక్ష్మణుఁడు, విశ్వామిత్రుఁడు, జనకరాజు లెప్ప తక్కినవారందఱు మనస్సు భ్రమింప స్మృతిదప్పి నేలపైఁ బడిరి. ఆవలఁ గొంచెముసేపటికి సభ్యులందఱు స్మృతివచ్చినవారుకాఁగా జనకమహారాజు మునిశ్రేష్ఠునిఁ జూచి "యిటువంటి ప్రతినపట్టితినే ఈ వింటి నెవఁ డెక్కుపెట్టును? నామాట యెట్లు దక్కును? ఎవఁడు సీతకుఁ బెండ్లికొడుకు గారకును. మనుష్యులలో దేవాదులలోఁ గూడ నిట్టివాఁడు కానరాలేడే. ఈ రామచంద్రమూర్తియన్నివిధముల నొప్పి యున్నాఁడు. ఈయనకు మన సీతనిచ్చిన బాగుండునే. ఈయన వి ల్లెక్కుపెట్టఁ గలఁడో లేఁడో యీయన నా యల్లుఁడగు నదృష్టము నాకుఁ గలదో లేదో" యని భయపడుచున్నవాఁడు భయమువిడిచి రెండుచేతులు జోడించి యిట్లనియె.

శా॥ కంటిం గంటి మునీంద్ర! రాఘవు నమోఘుం బైనదోశ్శక్తి, దా
గెంకెన్ వింటి, మహాద్భుతంబుగ విశంకింపంగ దుస్సాధ మే
వెంటం జూడ నచింత్య మిట్యుది చుమీ ♦ వే యేల మాసీతచేఁ
గంటిన్ ధన్యత రామచంద్ర విభుఁగాఁ ♦ గన్గొంట వాల్గంటియున్. ౧౨౧౮

మునీంద్రా! రామచంద్రమూర్తి భుజబలము చూచితిని, చూచితిని, కన్నారఁ జూచితిని. రామచంద్రమూర్తి వింటిని విఱిచెను. ఇది యాలోచింపఁగా మిక్కిలి యాశ్చర్యము అసాధ్యమునైనకార్యము. ఏవిధముగాఁ జూచినను నిది యిట్టిదని మనస్సునకైన వచ్చునది కాదు. ఇఁక నీమాటలు వేయేల, కాని మాసీత రామచంద్రమూర్తిని మగనిఁగా గ్రహించుటచే నేను ధన్యుఁడనైతిని.

కం॥ రాముని దశరథతనయుని, నాముద్దుఁగుమారి సీత ♦ నాథునిఁగ జన
స్తోమం బెఱుఁగఁగఁ బడసిత, పోమహితా! జనకవంశ♦మున కిఁకఁ గీర్తిన్. ౧౨౧౯

నాముద్దుఁగూఁతురు సీతదాశరథకుమారుని శ్రీరామచంద్రుని లోకమెఱుంగునట్లు ప్రసిద్ధరీతిని భర్తగాఁ బడసినదై తపోధనా! మాజనకకులమునకే కీర్తి

సంపాదించి యిచ్చెను. "శ్లో॥ అనంతం బత మే విత్తం యస్య మే నాస్తి కించన మిథిలాయాం ప్రదీప్తాయాం నమే కించి త్ప్రదహ్యతే॥ నాకుఁగలధనమునకు మితి లేదుగాని దానిలో నాదికొంచెమైనను లేదు. కాలిపోవు మిథిలలో నాదేదియుఁ గాలిపోలేదు, (నాది యనఁగా నాత్మవస్తుసంబంధము). ఈవిధముగా మావంశ మునకు వచ్చినకీర్తికంటె మాసీతవలన నెక్కువకీర్తి లభించెను.

కులము శీలవతి యగు కూఁతు రావంశమున నిరువదియొక్క తరమువారి నుద్ధరించును. "కులం తారయతే తాత సప్త సప్తచ సప్తచ" అని ప్రమాణము కలదు. కావున సీతవలన మాకులమంతయుఁ దరించెను.

ముద్దుఁ గూఁతురు = కొడుకు స్వార్జితమైన కీర్తినే కలిగించును, మాసీతయో జన్మప్రయుక్తాతిశయము గలది, భర్తృసంబంధకృతాతిశయముకలది, "కన్యా వరయతే రూపం, మాతా విత్తం, పితా శ్రుతమ్, బాంధవా శ్శీల మిచ్ఛంతి, సూపాన్న మితరే జనాః॥" కన్య తనమగఁడు రూపవంతుఁడుగా నుండఁగోరును, విద్యావంతుఁడుగా నుండవలయునని తండ్రి గోరును, తల్లి ధనము గోరును, చుట్ట ములు శీలము గోరుదురు, ఇతరులు పప్పన్నము గోరుదురు, అన్నల్లు మాసీత రామచంద్రమూర్తిని వరియించి యిన్ని యతిశయములుగలదై యిండఅను సంతోషపఱిచెను.

జనకుఁడు దశరథునొద్దకు దూతలఁ బంపుట

ఉ॥ నాసుత వీర్యశుల్క యన, నావచనంబు ఫలించె, నిచ్చెఁ దా
వాసిగ జీవితంబునకు ♦ వల్లిలి మిన్నగఁ బ్రేమపాత్ర యీ
భూసుత రామచంద్రునకు ♦ భూరిగుణాబ్ధికి, నీయనుజ్ఞ మే
గోసల కేగువార లిడె ♦ కోవిదవర్య! మదీయమంత్రులున్. ౧౨౨౦

నాకూఁతురు వీర్యశుల్క యని నేను జేసిన ప్రతిజ్ఞ ఫలించెను. నేను జెప్పిన ప్రకారము నాప్రాణముకంటెఁ బ్రియమగు భూపుత్రిని సీతను గొప్పగుణములు గల శ్రీరామచంద్రమూర్తి కిచ్చెదను. అని సీతను దారాదత్తఁజేయ యత్నిం చెనుగాని రామచంద్రమూర్తి అంగీకరించినవాఁడు కాఁడు. విశ్వామిత్రుఁడు చెప్పినపని చేయవలసినదిగా నాకు జనకాజ్ఞ. ఆయన వింటిని జూడుమనెను. చూచితిని. ఎక్కుపెట్టుమనెను. ఎక్కుపెట్టఁబోయితిని. అది నిస్సారమైన దగుటచే ఫెళ్ళున విఱిగెను. నేను వివాహమాడుటకు నాతండ్రి యాజ్ఞలేదు. ఆ కార్య మునకు మాతండ్రి స్వతంత్రుఁడుగాని నేనఁ గాను. ఆయన మెచ్చి యెవఁ డైను వివా హముచేయునో యా వివాహము నాకు మెచ్చు. అని నిరాకరించెను. అప్పుడు విశ్వామిత్రుఁడు జనకమహారాజా! రామచంద్రమూర్తి ధర్మమే చెప్పెను, గావున

దశరథుని బిలిపింపు మనెను. జనకరాజును నీ యనుజ్ఞచే నయోధ్యకు నా మంత్రి లిదే పోవుచున్నారు.

ఉ॥ చాలఁగ మీసుతుల్ కుశిక♦సంభవరక్షితు లౌచు వచ్చి మా
ప్రోలికి రాముఁ డుగ్రధను♦వుఁ సభవారలు చూడఁ ద్రుంచుట
న్లీలగ వీర్యశుల్క- సుత ♦ నీదుతనూజున కిచ్చువాఁడు నై
పాలితలోక మ మ్మిటకుఁ ♦ బంచెను మైథిలుఁ డంచు వెండియున్. ౧౨-౧౧

పురశబ్దభవము ప్రోలు = పట్టనము.

తా త్ప ర్య ము.

వారిచే నేమిచెప్పి పంపెద వనియెదరా 'దశరథమహారాజా! నీ కుమారులు విశ్వామిత్రమహాముని రక్షింపఁగా నాయనవెంట మా పురమునకు వచ్చిరి. అందు రామచంద్రమూర్తి శివునిధనస్సును సభవారందఱు చూచుచుండ నవలీలగ విఱుచుటచే వీర్యశుల్క యగు నా పుత్రిని మీ కుమారుఁడు రామచంద్రమూర్తికి నిచ్చి వివాహము చేయఁదలఁచియున్నాను. ఈ వార్త మీ కెఱిఁగించి మిమ్ము దోడుకొని రమ్మని జనకరాజు మమ్ము బంపెను.'

క౦॥ మీ రరుదేరఁగ వేఁడెడు, మారా జని యందు రనిన ♦ మాని సరి యనఁ
ధీరుఁడు మంత్రులఁ బుచ్చె య,ధారీతి వచింప దశర♦థక్ష్మాపతికిన్. ౧౨-౨౨

మీరచ్చటికి రావలయునని మారాజు ప్రార్థించుచున్నాఁడు - అని చెప్పుదురు - అనిన విశ్వామిత్రుఁడును 'సరి - అట్లెపంపుము, అనిచెప్పెను. ఆమోఁద జనకమహారాజు దశరథునొద్దికు శుభలేఖ వ్రాసియిచ్చి దూతల నంపెను.

* ౬౮-వ సర్గము *

క౦॥ రాజప్రేషితదూతలు, వాజులు రో ఁ జంగఁ బరువ♦పాఱుచు రాత్రుల్
వే జరపి మూఁడు ద్రోవన, యాజిపురము గనుచు నాలు♦గవదివసమునన్.
౧౨-౨౩

రాజుచేఁబంపఁబడిన దూతలు గుఱ్ఱములు రోఁజునట్లుగ వానిని ఒరువెత్తించుచుఁ ద్వరగాఁ బ్రయాణముచేసి మూఁడురాత్రులు త్రోవలోఁగడపి నాలుగవనాఁటి పగ లయోధ్యఁజేరి.

ఉ॥ ద్వారముఁ గాచియున్నభట♦వర్యులఁ గాంచి యెఱుంగఁ జెప్పఁడీ
ధారిణినేతకుఁ జనక♦ధాత్రిపుదూతల మంచు వాకొనఁ
వారలు చెప్పివచ్చి జన♦పాలుఁడు రమ్మనినాఁడు వేగమే
రారయ యన్న లోఁ జని ధ♦రావరు వృద్ధు సురాభు నాజినిన్. ౧౨-౨౪

ఆజి = అజునికుమారుఁడు దశరథుఁడు.

తా త్ప ర్య ము.

రాజద్వారము గాచియున్నభటుల ద్వారపాలురఁజూచి జనకమహారాజు దూతలము - ఆయనపనుపునవచ్చి కాచియున్నాము - అని మీరాజునకుఁ దెలియఁబఱుపుఁడని చెప్పఁగా, వారుపోయి చెప్పి మరలివచ్చి, దూతలారా! మీరు వచ్చినవార్తచెప్పఁగానే త్వరగాఁబిలుచుకొని రండని మాకాజ్ఞాపించెను. తడవు చేయక రండని పిలుచుకొనిపోఁగా వారు లోపలఁబోయి ముసలివాఁడై దేవతలతో సమానుఁడైన దశరథునిఁ జూచిరి.

చం॥ కని భయ మేది కేల్మొగిచి ♦ కస్రమృదూక్తుల రాజశేఖరా!
జనకుఁ డెఱుంగఁ గోరెఁడి స♦సర్వపురోహితమంత్రివహ్ని వై
తనరెడినీదుసేవమును ♦ దద్దయు నింకొకవార్త గాధినం
దనుమెయికోలు గాంచి వసు♦ధాపతి యీగతి మన్వించెనెడిన్. ౧౨౫౫

భయమేది = భయమువిడిచి, కస్ర = మనోహరమైన, మృదూక్తుల = మెత్తని మాటలచే - దశరథుని సౌజన్యము తెలిసినవా రగుటచే నెట్లు మాటలాడినను గోపింపఁడని భయము విడిచి మాటలాడిరి.

తా త్ప ర్య ము.

ఇట్లుచూచి భయమువిడిచి నమస్కరించి వినయంపై మృదువైన మాటలచే రాజేంద్రా! జనకమహారాజు పురోహితులతోడను మంత్రులతోడను అగ్నుల తోడను గూడిన మీ క్షేమము తెలియఁగోరుచున్నాఁడు. మఱియొకవార్తయుఁ గలదు. విశ్వామిత్రమునీశ్వరునాజ్ఞ నొంది మా రాజిట్లు మీకు మనవి చేయుచున్నాఁడు.

సీ॥ వినవయ్య నాసుత ♦ వీర్యశుల్క యటంచుఁ, బ్రతిన చేసితి మున్ను ♦ పార్థివేంద్ర!
రాజులెందఱొ వచ్చి ♦ రాజాన వరింప, బెండుమానసు లయి ♦ పెంపు సెడిరి
గాదె యదృచ్ఛమై ♦ గాధేయుతో వచ్చి, నీసుతుల్ గెలిచిరి ♦ నీరజాక్షీ
నినసభమునఁ గన ♦ నెల్లరు రాముండు, వింటిని రెండుగా ♦ విఱిచి వైచెఁ
తే॥ గాన నమ్మహాత్మునకు నా♦కన్య సీత, నొసఁగి వీర్యశుల్క యనెడి ♦ యుక్తి దీర్పఁ
గోరుచున్నాఁడ నాకోర్కి ♦ దీర మీరు, సెల వొసంగెదరే యట్ల♦చేయుమనుచు. ౧౨౫౬

ఇనసభము=రాజసభ, "సభా రాజా౽మనుష్యపూర్వా" పాణిని-౬-౪-౯౩. "అశాలాచ" ౬-౪-౯౪.సమాసమందు రాజపర్యాయశబ్దము మొదటిదిగానుండి (రాజశబ్దముగాదు) జనసమూహార్థమును దెల్పుసభాశబ్దము రెండవదిగానుండె

నేని యది సభుంసకమగు-"రాజసభ-ఇనసభము-ఈశ్వరసభము-ఇట్లు లే రక్కస్స భము-పిశాచసభము. స్త్రీసభము. స్త్రీసభయనరాదు. ధర్మసభ ఇచ్చటసభాశబ్దము నకు శాలయని యర్థము ప్రతిన = ప్రతిజ్ఞ. రాజానన = చంద్రునివంటి ముఖ ముగలది బెండుమానసులు = నారహీనమైన మనుష్యులు. యదృచ్ఛమై = ఆకస్మికముగ, ఇనసభము = రాజసభ, నీసుతుల్ గెలిచిరి = పందెమందు గెలి చిన వాడు రామచంద్రమూర్తి యొక్కడేయైనను, పూజ్యార్థమందు బహువచ నము. అల్లుడనిగౌరవము. లేదా మహారాజకుమారుడని పూజ్యత. శ్రీరాముని తోడ లక్ష్మణుడు వచ్చుటచే నొకరుగెలిచిన నిరువురు గెలిచినట్లే. శ్రీరామలక్ష్మణుల సౌభ్రాత్రము జగద్ప్రసిద్ధమగుటచే వారిరువురు నొకయుద్ధి కావున నొకరుచేసినవని యిరువురు చేసినట్లే యగుట బహువచనము. దేవ దానవమానవులకును నెత్తుటకును సాధ్యముగాని శివునివింటిని విఱుచుటచే నిది యమానుషకృత్యమని బహుమానబుద్ధిచే బహువచనప్రయోగము.

తాత్పర్యము

రాజేంద్రా! విను నాకూఁతురు సీత వీర్యశుల్కయని ముందు ప్రతిజ్ఞ చేసితిని. ఆచంద్రముఖిని వరింపఁగోరి యెందఱో వచ్చి బీరములేనివారై వ్యర్థా శులై పోయిరి. విశ్వామిత్రునితోడ నీకుమారులు నాయదృష్టము కొలఁది యాకస్మికముగ వచ్చి రాజులు నిండియుండు సభయందు నాపుత్రికను గెలిచిరి. ఎట్లన అందఱుఁజూచుచుండ వింటిని రామచంద్రమూర్తి రెండుగా విఱిచెను. కాన నమ్మహాబలశాలికి నాసీతనిచ్చి వివాహముచేసి నాకూఁతురు వీర్యశుల్కయని నేను జేసినప్రతిజ్ఞ నెఱవేర్పఁగలఁచి యున్నాఁడను. నాకోరిక దీర్చుకొన నట్లే యని యాజ్ఞ యిచ్చెనరా?

మహత్తుసకు ననుటచే నిది యాయనస్వశక్తిచే జేసినకార్యమేకాని యింద్ర జాలముకాదని భావము. ఎల్లరుఁజూడఁగ ననుటచే నిందు రహస్యము లేదు పాతము లోనైనవి లేవని భావము.

చం॥ కొడుకులఁ జూడవచ్చు, నృపకుంజర! సంతస మందఁజెచ్చు, నా
యడిగినకోర్కి దీర్ప ననుఁ బంపు, నటుగానఁ బురోహితాళితో
వడి హితపాళితో సచివవర్గముతోఁ గొలువంగ దేవెరు
ల్డడయక యేగుదెమ్ము, సుతులం గనుఁగొమ్ము ప్రియంబు మీఱఁగన్. ౧౨౨౭

దేవెరి మూ॥-దేవేరి = రాణి. దేవీశబ్దభవము.

తాత్పర్యము.

రాజేంద్రా! యచ్చటికి మీరు దయచేసితిరేని మీకొడుకులను గోడండ్రను జూడవచ్చును. వివాహముఁజూచి సంతోషింప వచ్చును. నాకోరిక నెఱవేఱు

టకు సాధ్యమగును. కావునఁబురోహితులతో హితులతో మంత్రులతో వచ్చి పుత్రులను జూడుము.

సుతులక్ - 'సుతశ్చ సుతాచ తయోరేకశేష' యని సుతులు అనఁగా కూఁతురు కొడుకు అను ఏకశేషచే నా కూఁతురు నీ కూఁతురే యని భావము.

తే॥ అనుచు వచియించి సందేశ♦హరులు, రాజ, గౌరవముశంకచే నిల్వ♦ క్రొన్నిధవుండు వామదేవవసిష్ఠాది♦ వరసచివుల, మోముఁ గని పల్కు నిర్భరా♦మోదయుక్తి. ౧౩౨

సందేశహరులు = దూతలు, నిర్భరామోదయుక్తి = అతిశయించిన సంతోషముతోఁగూడి.

తాత్పర్యము.

అని మా రాజు చెప్పెనని చెప్పి రాజులయొద్ద విశేషించి మాటలాడుట గౌరవము గాదని పలుకకుండిరి. దశరథుఁడును వామదేవవసిష్ఠాదులను మంత్రులను బిలిపించి సంతోషమున నప్పొంగుచు నిట్లనియె.

సీ॥ గాధిజగుప్తుఁడై ♦ కౌసల్యతనయుండు, సౌమిత్రితోఁ గూడి ♦ జనకపురిని నున్నవాఁడట, రాము♦నుగ్రశక్తిని జూచి, జనకుండు సుత నీయ ♦ సమ్మతించె నఁట, జనకునివృత్త♦ మది మీకు మెచ్చేనిఁ, దరలుద మచటికిఁ♦డడవిఁ కేల యనఁడు మంతురు లెల్ల ♦ రగు నగు నిది యన,సంతుష్టచిత్తుఁడై ♦ జనవిభుండు

తే॥ చేయనగు తేప పయనంబు♦సిద్ధమనుచు,మంత్రులకుఁ జెప్పిజనకుని♦మంత్రులకును హితము దీపింపఁగా బహు♦మతు లొసంగ, నిశను జనపరి వార మంద♦నిస్పృహముగ. ౧౩౩

గాధిజగుప్తుఁడు = విశ్వామిత్రునిచే రక్షింపఁబడువాఁడు.

తాత్పర్యము.

విశ్వామిత్రుఁడు రక్షింపఁగాఁ గౌసల్యాకుమారుఁడు మన రామచంద్రమూర్తి లక్ష్మణుతో జనకుని రాజధానియగు మిథిలయం దున్నాఁడఁట. మన శ్రీరామచంద్రుని బలపరాక్రమముఁ జూచి మెచ్చి జనకుఁడు తనకూఁతునిచ్చి వివాహము చేయనున్నాఁడఁట. జనకుఁడు తలపెట్టిన కార్యము మీకు సమ్మతమేని చూలస్యములేక పయనమై పోదము. అనఁగా మంతురులందఱు నిది తగినకార్యమే మంచి సంబంధమే యనఁగా దశరథుఁడు సంతోషించి యుదయమునందే మనము ప్రయాణము కావున సర్వము సిద్ధపఱుపుఁడని మంత్రులకాజ్ఞాపించి జనకుని మంత్రులకును హితవైనరీతి శుభవార్త తెలుపుటచే బహుమానము లిచ్చెను. వారును నా రాత్రి యందే యుండిరి.

౬౯-వ సర్గము

సీ॥ రేపాడి! సభదీరి ♦ భూపతి మట్టములో, మాగధులు గొలువసుమంత్రుఁ జూచి
యిప్పుడ ధనములు ♦ కుప్పలుగాఁ గొని, భసపతుల్ముందుగాఁ ♦ దరల వలయుఁ
జతురంగబలముల ♦ ద్రుతగతి వెడలింపు, మాజ్ఞతోడనె కూర్పు ♦ మందలంబు
వామదేవుండు పి♦తామహుసుతుఁడుగ, నా శాలికాశ్యపుల్ ♦ సాధుసత చి
తే॥ రాయువు మృకండుసుతుఁడు కా♦త్యాయనుండు
చనఁగవలె మున్ను, నా కొక♦స్యందనంబుఁ
బన్నుమీ దూత లాత్రము♦పఱుపుచున్న
వారు కాలంబు మీఱిన ♦ వలదు గాదు. ౧-౩౦

రేపాడి = ఉదయము.

ఉదయముకాఁగానే దశరథుఁడు సభ దీరి బంధువులు మాగధులు కొలుచు చుండఁగా సుమంత్రునిఁజూచి యిప్పుడే బొక్కసమున కధికారులైనవారు విశేష ధనము తీసికొని బయలుదేఱవలయును. వారివెంటనే చతురంగబలములు త్వరగాఁ బ్రయాణముకావలయును. నాయాజ్ఞయైనదో లేదో తగ్గణము పల్లకీ జతపఱుపుము వామదేవుఁడు, వసిష్ఠుఁడు, జాబాలి, కాశ్యపుఁడు, దీర్ఘాయువగు మార్కండేయుఁడు, కాత్యాయనుఁడు - వీరిముందుగాఁబోవలెను. నా నిమిత్తమొక రథమేర్పాటుచేయుము. దూతలు త్వరపెట్టుచున్నారు. కాలము మీఱితే మనము పోయియు నేమి ప్రయోజనము?

కం॥ అనవుడు సుమంత్రుఁడను ది,జ్జనపతి యాదేశమునన ♦ సర్వబలంబుఁ
బనిచి ఋషివర్యులకు స్యం,దనములు కల్పించి తెలిపె ♦ దశరథపతికిన్ ౧-౩౮

దశరథుఁ డిట్లు చెప్పఁగా రాజాజ్ఞ ప్రకారము సమస్తసేనను బంపి ఋషులకు రథము లమర్చి సర్వము సిద్ధమని రాజునకుఁ దెలిపెను.

ఉ॥ రాజవరుండు మంత్రిముని♦రాజసమూహము గొల్వ వాహినీ
రాజులతో శతారిగతి ♦ రాజిలు వేడ్కను బంచమాహ్నమం
దోజ విదేహముం గన మ♦హోత్సుకతన్ జనకుండు వచ్చి తాఁ
బూజ లొనర్చె నామునులి♦భూపతికిన్ భృశహృష్టచిత్తుఁడై. ౧-౩౯

శతారి = ఇంద్రుఁడు, శతారము = వజ్రము, నూఱంచులు గలది. అదిగల వాఁడు శతారి.

తాత్పర్యము.

రాజేంద్రుఁడగు దశరథుఁడు మునిరాజులగుంపు తన్నుఁ గొలిచివచ్చుచుండ సేనాసమూహములతో నింద్రునివలె మిక్కిలి సంతోషముతో నైదవదినము

వగట విదేహనగరము చేరఁగా జనకుఁడు మిక్కిలి సంతుష్టిగల మనస్సుగల వాఁడై వచ్చి ముసలిరాజును బూజించెను.

జనకుండు దశరథుతోఁ గుశలప్రశ్న సేయుట

తే॥స్వాగతము నీకు నోనర♦పాలచంద్ర,వచ్చితివినాదు శ్రేయస్సు♦పండుకతన ౬౦౧
నాత్మభవశౌర్యసంజ త♦మైన ప్రీతి,నను భవింపుము మఁ సార♦సర్గ తేజ ౧-33

రాజసత్తమా! నీకు స్వాగతము. నా భాగ్యము ఫలించిన కారణముచే నా పట్టనమునకు వచ్చితివి కొడుకుల శౌర్యమువలనఁ గలిగిన సంతోషము మనసార ననుభవింపుము.

ఈ పద్యమునందలి 'శ్రేయస్సు' లోని 'శ' వర్ణము ౮3వ పద్యములోని యూఅవ యక్షరము.

సీ॥ నాయదృష్టంబున ♦ నరనాథచంద్రమా, నినఁ గాంచుపుణ్యంబు ♦ నేఁడు గలిగె
నాభాగ్యమునను మ♦హాభాగ ద్విజయుక్తు,ఘను వసిష్ఠమునీంద్రుఁ ♦ గనగఁగలిగె
నాసుకృతంబున ♦ నలినలిగాఁ బోయెఁ, బ్రత్యూహనిచయంబు ♦ పార్థివేంద్ర
నాపుణ్యమునఁ జేసి ♦ నళినా స్తవంశమ, హోత్సులతో వియ్య ♦ మందఁగంటిఁ

తే॥బరమశౌర్యాధ్యులై నమీ♦బాంధవమున,న స్మదన్వయమతిపూజ్య♦మయ్యెనిపుడు
నిండె నాకోర్కు లెల్లను♦నీదుకృపను,సరసగుణసాంద్ర దశరథ♦క్ష్మాతలేంద్ర.౧-3౮

దశరథరాజ చంద్రమా! నాయగృష్టముచే నిన్ను నేఁడు దర్శించుపుణ్యము గలిగెను. మహాభాగా! నాభాగ్యమువలన బ్రాహ్మణులతోఁగూడిన వసిష్ఠుఁ జూడఁగంటిని నాపుణ్యపరిపాకముచేత విఘ్నసమూహము లన్నియు నాశమై పోయెను. నాపుణ్యము మంచిదగుటచే సూర్యవంశపు రాజులతో వియ్యమాడ గలిగెను. మిక్కిలి బలవంతులైన మీతోడి బంధుత్వము గలుగుటచే మావంశ మతిపూజ్య మయ్యెను. నీదయచే నాకోర్కులన్నియు నెఱవేఱెను.

తే॥ రేపు వఱువాత నోధరి♦త్రీమహేంద్ర,వేల్కికడపలఁ జలుపుమీ ♦ విధిహితముగఁ
బరమఋషిసమ్మతంబుగఁ ♦ బరిణయంబు, ననిన జనకునితో ♦ నన♦నాజి యెలమి. ౧-3౯

వఱువాత = ప్రాతఃకాలమున. యజ్ఞముకడపట శాస్త్రసమ్మతమైనరీతిని పరమర్షుల కిష్టమైన విధముగఁ బరిణయంబుచేయుము, అనిన సంతోషముతో దశరథుఁడు జనకున కిట్లనియె.

౬౦॥ ఇచ్చెడివారలవశ మగుఁ, బుచ్చుకొనుట యనుచు వింటిఁ ♦ బూర్వము తోఁడా
యెచ్చందమున వచించిన, నచ్చందమునం జరింతు♦ననుఁడ నోకోర్కి ౧-3౬.

దానము దాతవశమని తొల్లిపెద్దలుచెప్పఁగా వినియుంటిని. దాతవు నీవు. నీ వేవిధముగఁ జెప్పెదవో యావిధముగనే వర్తించెదను. నేనేమి క్రొత్తవాఁడనా?

కం॥ కీరితి ధర్ముఁ గూర్చెడి, జ్యారమణునినడికి నాతఁ ♦ డచ్చెరువుగొనెన్
జేరినమునిసంఘాతం, బారఁగ సుఖరీతిఁ గడపె ♦ నారే ప్రీతిన్. ౧౩౩

దశరథుఁడు గొప్ప రాజవుటచే నెంత రాజసముగానో మాటలాడునని తలఁచి యుండిన జనకుఁడు వినయముతోఁ గూడి కీర్తి ధర్మము వృద్ధిచేసెడి దశరథుని మాటలు విని యాశ్చర్యపడెను. పెండ్లికై వచ్చిన మునిసమూహమంతయు నచటనే సుఖముగాఁ గడపెను.

కం॥ తనయులఁ గని రఘుభూవతి,మనుమఁడు సుఖగోష్ఠి నుండె ♦ మఱి జనకుండున్
గొన ముట్టఁ దీర్చి జన్నము, గొనబుగఁ గావించెఁ బెండ్లి♦కూఁతుల సుతలన్.
౧౩౪

రఘురాజుమనుమఁడగు దశరథుఁడు పుత్రులఁ జూచి వారితో సుఖముగ ముచ్చట లాడుచుండెఁ. జనకుఁడు యజ్ఞము సాంతముచేసి కూఁతులను బెండ్లి కూఁతులను జేసెను.

౭౦-వ సర్గము

సీ॥ ఎఱువాతఁ గృతకర్మ♦వర్గుఁడై జనకుఁడ,నఘుఁ బురోహితు శతా♦నందుఁ జూచి
నాపిన్నతమ్ముండు ♦ నయధర్మశీలుండు, ఘనఘమ్మకాభసాం♦కాశ్యపురిని
నిక్షుమతీజలం ♦ బింపారఁ గ్రోలు చు,న్నాడు కుశధ్వజ♦నామకుండు
వానిఁజూడఁగనాకు♦వాంఛయయ్యెడునాదు, క్రతువుఁగాచెనటంచుఁ♦గలదునాకు

తే॥ నాతఁడీవేళ్ల్రనాతోడ♦ననుభవింప, వలయు ననియాసయయ్యెను♦వలయుఁబనుప
వార్తికావళి నతనికి ♦ వైళ్ళమ యని, పుచ్చెఁ గొందఱ జంఘాల♦పుంగవులను.
౧౩౫

ఎఱువాతఁ = ఉదయమున, కృతకర్మవర్గుఁడై = చేయఁబడిన సంధ్యావంద నాది కార్యములు గలవాఁడై, వార్తికావళిఁ = దూతలను. జంఘాలురు = త్వరగ నడచువారు, ఒలిమ్ముగలైన పిక్కలు గలవారు.

తాత్పర్యము.

జనకమహారాజుదయమున నె లేచి ప్రాతస్సంధ్యాది కృత్యముల నెల్లఁ దీర్చి కొని తన పురోహితుఁడైన శతానందుని జూచి యిక్షుమతీనదీతీరమున నుండు పుష్కరమువంటి సాంకాశ్యపురిని రాజై పాలించు నా తమ్ముఁడు నీతిధర్ముఁడనువాఁడగు కుశధ్వజుఁడున్నాఁడు. నేను జేయుచుండిన యజ్ఞ

మును వాఁడు కాపాడెనఁగదా యని మనస్సునఁ గలదు. కావున వానినిఁ జూడఁ గోరెదను. ఈ వివాహమహోత్సవసంతోషము వానితోడ ననుభవింపవలయు నని యాసయగుచున్నది. కాఁబట్టి యతనినియొద్దకు శీఘ్రముగ నడువఁగల దూతలఁ బంపవలయు నని చెప్పి తగినవారినిఁ బంపెను.

ఆ॥ విభునిశాసనమున ♦ వేగనంతంబులౌ, సైంధవముల నెక్కి ♦ జాగు లేక
జిష్ణునాజ్ఞచేత ♦ విష్ణునిఁ గొనివచ్చు,వారు వోలె నరిగి ♦ వార్తఁ దెలుప. ౧౨౯౦

రాజాజ్ఞాప్రకారము వేగముగఁ బోవు గుఱ్ఱములపై దూతలు తడవుసేయక ప్రయాణము చేసి యింద్రునియాజ్ఞచే నుపేంద్రుని గొనిపచ్చువారివలెఁ బోయి యాయనకు జనకుఁడు చెప్పినవార్తఁ దెలిపిరి.

తే॥ అన్న రమ్మన్న యామాట ♦ విన్న యంతఁ
గ్రన్న నరుదెంచి మోదంబు ♦ మిన్న మట్ల
నన్నకుఁ బురోధకును మ్రొక్కి ♦ చెన్ను మీఱు
చున్న యొకయాసనంబున ♦ నున్న, నిట్లు. ౧౨౯౧

అన్న రమ్మన్నాఁడనఁగానే కుశధ్వజుఁడు బయలుదేఱి త్వరగా వచ్చి సంతోషాతిశయముచే నన్నకుఁ బురోహితునకు నమస్కరించి తగిన యాసనమునఁ గూర్చుండెను.

ఉ॥ ప్రీత లలంకరించి రుచిరం బగునాసనపాళులం గడుం
ప్రీతి సుదాము మంత్రివరుఁ ♦ బిల్చి వచించిరి మంత్రిసత్తమా!
చేతము పల్లవింప జని ♦ చెచ్చెరఁదోడ్కొని రమ్ము యూజి ధా
త్రీతలనాథు ధీసచివ♦బృందముతో నిజపుత్రపంక్తితోనే. ౧౨౯౨

అన్నదమ్ము లిరువురు యోగ్యమైన యాసనంబుల్పఁ గూర్చుండి సుదాముఁడను ముఖ్యమంత్రినిఁ బిలిచి మంత్రివరా! నీవు పోయి సంతోషముతో దశరథ రాజును మంత్రులతోను పుత్రులతోను దోడుకొని రమ్ము.

కం॥ అనుడు సుదాముఁడు దశరథ,జనపతిశిబిరంబుఁ జే చ్చి ♦ ప్రాపతిఁగని వం
దనమొనరించి శిరమ్మున, జనకుఁడు మిముఁ జూడఁ గోరె♦నపురోహితుఁడై. ౧౨౯౩

అని చెప్పఁగా సుదాముఁడు వెంటనె పోయి దశరథుఁడు దిగియుండు శిబిరముఁ బ్రవేశించి యాయనను జూచి శిరస్సుతో నమస్కరించి రాజేంద్రా! పురోహితునితోడనండి జనకరాజు మిమ్ముఁ జూడఁగోరుచున్నాఁడు.

సీ॥ నావుడు దశరథ♦భూవల్లభుఁడు ఋషి, నర్ఘంబు నిజబంధు♦వర్గ మమరఁ
జని జనకావనీం♦ద్రునిఁ జూచి యిట్లనుఁ, దెలియుదు వికుక్షి♦కులము వేల్పు
యీవసిష్ఠుం డని ♦ యీవంశులుండె, నక్షయు నకిలాష్ఠి♦శస్తుఁ డనఁగ
గాధిజుం డాదిగా ♦ మేధావులీయున్న, మునులెల్ల ననుమతిం♦చిన మదీయ

తే॥ వంశవిధమీమహర్షి ని♦స్సంశయముగఁ, దెలుపఁగలవాఁడటంచని♦పలుకకున్న
హితపురోహితమంత్రిస♦మేతు మిట్టి, నాథుఁగని గొని యమ్మునిఁ♦నాథుఁ డనియె.
౧౨౪౪

అని సుదాముఁడిట్లు చెప్పగా నరేంద్రుండు ఋషిప్రముఖులమూ హమునకు నమస్కారములు చేసి రాజర్షీ! మా యిక్ష్వాకువంశము నకు కులగురువులు వసిష్ఠుఁడని మీకుఁ దెలియుఁగదా! ఈవంశమే మాకవి యమై చెప్పవలసిన పనియేమున్నది? ఇప్పుడు ఎన్నికార్యములు సాధింప శక్తిగలవాఁడీయనయే కాఁబట్టి విశ్వామిత్రుఁడాదిగా నిచటనుండు మునీశ్వరులందఱు నమ్ముచుండఁగ నేని మావంశవిధి మీరసిష్ఠుఁడు సందేహము లేకయుండఁ జెప్పఁగలవాఁడు - అని యూరకుండెఁ. అంతట హితులతోడను, పురోహితులతోడను, మంత్రులతోడను గూడియుండు జనకునకు వసిష్ఠుఁడిట్లనియె.

కన్య నిచ్చుకోలు పుచ్చుకోలు సందు అధమప్రతిమున మూఁడుతరముల వంశజ్ఞానము ప్రధానము. కుల మెఱుఁగక కన్య నీయరాదు. తీసికొనను రాదు. కాఁబట్టి నన వంశమును దలియఁ జేయువలసిపచ్చెను. వసిష్ఠునిమీఁ దనే భారమంతయు వేసిన నే నిఁకఁజేసిదఁగ నవయమున నాయన నాపేరైనఁ జెప్పకపోయెఁ గదాయని విశ్వామిత్రుఁడు కోపించునో యని యాయన యను మతి కోరెను.

వివాహమందు షడ్భూపరుల కులమును మానస్థితము 'కుల మన్నే పరీక్ష్యో మాతృతశ్చ పితృతశ్చ'- అన్నెలాయనఁడు- తల్లి వంశిక ముచు దండ్రికులము పరీక్షింపవలయును. "మహాంస్యపి సమృద్ధాని, గోఽజావిధనధాన్యతః స్త్రీ సంబంధే దశైతాని, కులాని పరివర్జయేత్" అనఁగా, "గోవులు - మేకలు - గొఱ్ఱెలు - ధనము-ధాన్యము ఇవి యెంత సమృద్ధిగా నుండిన వివాహవిషయమున నీక్రింది పదివంశములవారిని వర్జించుచుండవలయును. అవియేవన - "హీనక్రియం, నిష్పురుషం, నిశ్ఛందో, రోమశార్శసనీం పయ్యా మిత్యా న్యపస్మారి శ్విత్ర్యపస్మి కులానిచ" జాతకర్మాదిక్రియలు లేనిది, పురుషసంతానము లేనిది, ఛందశ్శాస్త్రజ్ఞానశూన్యమైనది, మిగుల నెఱివియగు రోమములు కలది, మూలరోగములుగలది, క్షయము అజీర్ణము అపస్మారము బొల్లికుష్ఠము గలది యు వంశములతో వివాహ సంబంధము చేయరాదు. "యస్యాస్తు నభవేద్భ్రాతా, నవిజ్ఞాయేతవా పితా

నోపయచ్ఛేత తాం ప్రాజ్ఞః పుత్రికాధర్మశంకయా॥ తోడఁబుట్టినవాఁడు లేని పిల్లను, తండ్రియెనఁడో తెలియనిదానిని వివాహమాడరాదు. ఇప్పుడు పుత్రికా శంకలేదు గావునఁ దోడఁబుట్టువులు లేనిదానిని వివాహమాడవచ్చును. గాని తండ్రిఁదెలియని దానిని వివాహమాడరాదు.

—* వసిష్ఠుఁడు జనకునితో సూర్యవంశక్రమంబుఁ దెలుపుట *—

సీ॥ అవ్యక్తజుఁడు నిత్యుఁ ♦ డవ్యయుం డగు బ్రహ్మ,గనె మరీచి సతండు♦కశ్యపమునిఁ
గనియెఁ గశ్యపునకుఁ ♦ గలిగె వివస్వంతుఁ, డన నాతనికిఁ బుట్టె ♦ మనువు వాని
తనయుఁ డిక్ష్వాకుఁ డా♦తనిరాజధాని యు, యోధ్యాపురం బయ్యె♦నొప్పుమీఱ
నిక్ష్వాకుతనయుఁడై ♦ యెసఁగెఁ గుక్షి వికుక్షి, కొడు కాతనికిని వి♦కుక్షిసుతుఁడు

తే॥ బాణుఁ డనరణ్యుఁ[1] డాతని♦పట్టి యయ్యె
నతనిపుత్త్రుఁడు పృథుఁడు త♦దాత్మజుండు
సుమి త్రిశంకుఁడు నాతని♦సుతుఁడు ధుంధు
మారుఁ డన నొప్పెఁ గడు నస♦మానబలుఁడు. ౧౨౪౫

సీ॥ యువనాశ్వుఁడనునామ♦మొప్పు నాతనికిఁద, త్తనయుఁడుమాంధాతృ♦జనవిభుండు
మాంధాతృసుతుఁడు శ్రీ♦మంతుఁడై ననుసంధి, యతనికి ధ్రువసంధి♦యనఁ బ్రసేన
జిత్తు నాఁ దనయులు ♦ చెలఁగిరి ధ్రువసంధి, తనయుండు భరతుండు ♦ ధర్మరతుఁడు
భరతునిపుత్త్రుఁడై ♦పరఁగెను నసితాఖ్యుఁ, డతఁడు శత్రువులు హై♦హాయులుఁదాల

తే॥ జంఘశశిబిందువులుదాఁక♦సంగరమున,నోడివసములఁబడిమంత్రి♦యుక్తుఁడగుచుఁ
బాఱి వలిగట్టననుభృగు♦ప్రస్రవణము, నందువసియించె మిగులబలుఁ♦డనుచువింటి.
౧౨౪౬

అవ్యక్తజుఁడు = అవ్యక్తునకు జనించినవాఁడు - అవ్యక్తుఁడు = ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరింపనివాఁడు - వీఁడెవఁడు? ఈవసిష్ఠుఁడే యీ సూర్య వంశమును గుఱించి చెప్పునపుడు 'ఆకాశప్రభవో బ్రహ్మ' యని యయోధ్యా కాండము ౧౧౦ సర్గమందుఁ జెప్పగలఁడు.

దీనివలన నవ్యక్తమనినను నాకాశమనినను నొకవస్తువే యని యేర్పడెను. అట్లైన నీయాకాశమెవరు? శ్లో॥ సంక్షిప్యహి పురా లోకాన్ మాయయా స్వయమేవహి । మహార్ణవే శయానోఽస్మి మాం త్వం పూర్వమజీజనః । పద్మే దివ్యేర్కసంకాశే నాభ్యాముత్పాద్యమామపి । ప్రాజాపత్యం త్వయాకర్మ సర్వం మయి నివేశితం॥ అని బ్రహ్మదేవుఁడు చెప్పెను "సీ॥ పూర్వంబు జగములఁ బోలియించి మాయచే స్వయముగ జలరాశిశాయి నగుచుఁ, దొలుత సృష్టించితి జలములయందు నన్ను" ఉత్తర - ౧౫౮౩. "గీ॥ దివ్యమై తామరసహితదీప్తి దనరు । వాఁడిజంబున నీ నాభివలన నన్నుఁ । గలుగఁజేసి ప్రాజాపత్య కర్మము

నను। నీవ నిలిఖిత వోదేవ నిత్యముగన" ౧౫౮౪. కావున నవ్యక్తమనినను ఆకాశమనినను నారాయణునకే పేరు అవ్యయుఁడు = ప్రవాహరూపముగ నెడఁడెగక ప్రతికల్పము నుండువాఁడు--గోవిం. నిత్యుఁడు = ద్విపరార్ధకాలము నాశము లేనివాఁడు.

ఇచ్చటఁ గొందఱు అవ్యక్తాకాశ శబ్దములకు శూన్యము అభావ మని విప రీత ప్రతిభావ లాడుటచే సృష్టివిషయము కొంచెము ముచ్చటింపవలసివచ్చెను. వ్యక్తముగానిది యవ్యక్తము. వ్యక్తము = స్పష్టము. పగటివేళఁ బదార్థములు యథాస్వరూపములుగ భిన్నభిన్నములుగఁ గానవచ్చును. చీఁకటియం దట్లు గానరాదుకదా. ఇఁక ఆ + కాశము = సర్వత్ర ప్రకాశించునది ఆకాశము. సర్వత్రి పకాశించునది ద్రవ్యముగా నుండునుగాని యభావముగ నుండదుగదా.

కోహ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందోనస్యాత్ । (తైత్తి. ఆన. ౭ అను). ఈ యాసందమయమగు నాకాశము లేనియెడల నెవఁడు జీవింపఁ గలఁడు, ఎవఁడు నిలువఁగలఁడు?

ఆకాశోహవై నామరూప యోర్నిర్వహితా। తేయదంతరా తద్బ్రహ్మ తద మృతం స ఆత్మా - (ఛా-ఉ-౮౪-౧ వా). నామరూపముల నేర్పఱచునదిగా నీలో పలనుండు నాకాశము అమృతము. అది యాత్మ.

ఆకాశోర్థాంతరత్వాదివ్యపదేశాత్। బ్ర॥ సూ॥ ౧-౩-౪౧. దహర ఉత్తరే భ్యః॥ ౧-౩-౪౪

ఆకాశోహవై నామరూపయోఃనిర్వహితాతే యదంతరాత్మ తద్బ్రహ్మ। ఆకాశమును నామరూపములను గలిగించునది నీలోపల నుండునది యేదియో యది బ్రహ్మము.

ఆకాశో బ్రహ్మ.--ఛాందోగ్యము.

ఈప్రమాణములవలన నాకాశ మనఁగా బ్రహ్మమే.

మనుస్మృతియందు - ఆసీదిదం తమోభూత, మప్రజ్ఞాత మలక్షణం। అప్రత ర్క్యమవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః॥ ఈ ప్రపంచము తమస్సునందు లీనమై యుండెను. తమస్సనఁగాఁ బ్రకృతి. చీఁకటివంటిది గావునఁ దమ స్సనఁ బడును. ఆ ప్రాగవస్థయందుఁ జీఁకటియందలి పదార్థములవలెఁ బ్రకాశింపఁ బడక యుండెను. అనఁగాఁ బ్రలయకాలమందు సూక్ష్మరూపములచేఁ బ్రకృతి యందు లీనమై యుండెను. "తమ ఆసీ త్తమసా గూఢమగ్రే" యని శ్రుతి. అప్పుడు ప్రకృతిగూడ బ్రహ్మముచే నవ్యాకృతమై (నామరూపములచే నిర్దేశింప

రానిదై) యుండెను. కావునదే అప్రజ్ఞానం = అప్రత్యక్షము మఱియు నది వాచకస్థూల శబ్దములు లేకుండుటచే దర్శింపరానిది శబ్దముచేతను దెలిసికొనరానిది. ఇట్టిదై యంతయు నిర్మించుచున్నట్లుండెను. శ్లో॥ "తతస్స్వయం భూర్భగవా, నవ్యక్తో వ్యంజయన్నిదమ్। మహాభూతాది వృత్తౌజాః, ప్రాదురాసీత్తమోనుదః॥" ఇట్లు కొంతకాలము సర్వము నిర్మించుచున్నట్లుండినపిమ్మట స్వేచ్ఛానుసారముగ శరీరపరిగ్రహముచేయ శక్తిగల బాహ్యకరణాగోచరుడైన పరమాత్మ తనంతట మహాభూతాదులను దొలుత సూక్ష్మరూపమున నావల స్థూలరూపమునఁ బ్రకాశపఱుచుచుఁ దమస్సును ధ్వంసముచేసి యప్రతిహత సృష్టిసామర్థ్యముచే ప్రకాశించినవాఁడయ్యెను. శ్లో॥ "యోసావతీంద్రియ గ్రాహ్యః సూక్ష్మోవ్యక్తః సనాతనః। సర్వభూతమయోఽచింత్యః సవై స్వయ ముదబభౌ"॥ ఎనఁడింద్రియములచే గ్రహింపరానివాఁడని సూక్ష్ముఁడని యవ్యక్తుఁ డని సనాతనుఁడని సర్వభూతమయుఁడని యచింత్యుఁడనిశాస్త్రములందుఁ జెప్పఁ బడెనోయాపరమాత్మ సుహృదాదికార్యరూపముగా స్వయముగా నుద్భవించెను.

"సోభిధ్యాయ శరీరాత్స్వాత్సిసృక్షుర్వివిధాః ప్రజాః అపఏవససర్జాదౌతాసు బీజ మవాసృజత్." అపమూర్తసంకల్పముచేతనశరీరమునుండి నానావిధ ప్రజ లను సృష్టించెను. జలములు పుట్టునుగాక యని సంకల్పించి జలమును సృజించి యానీటియందు స్వశక్తిరూపమైన బీజము నుంచెను ఇక్కడ వ్యాఖ్యాతయగు కుల్లూకభట్టు 'అచేతనములగు నవ్వాసంబంధమున ప్రకృతిపరిణమించెనఁ' బాపము సమ్మతముగాదు. బ్రహ్మమే యవ్యాకృతశక్తిచే సగుణాకారణ మగు త్రిపండివేదాంత సిద్ధాంతమే (విశిష్టాద్వైతమే) ను వ్రాసెకభిగుణ'మని వ్రాసెను

ఈక్షతేర్నాశబ్దమ్॥ బ్ర॥ సూ॥, తద్ధైక్షత బహుస్యాం ప్రజాయే యేతి॥ ఛాందో॥ అనునవి ప్రమాణములు తనశరీరమనఁగా నవ్యాకృతరూపము. అవ్యాకృతమనఁగా ప్రకృతి, యదియే యాయనశరీరము. అవ్యాకృతమనుటచే పంచభూతములు కర్మేంద్రియములు ప్రాణము మనస్సు కర్మాపిద్యావాసనలే సూక్ష్మరూపుచేశక్తిరూపమును నుండుట యని యర్థము. అవ్యాకృతబ్రహ్మమే జగద్రూపముగాఁ బరిణమించెను కావున నద్వైతము దీనివలన నవ్యక్త మని నను ఆకాశ మనిసను అవ్యాకృత బ్రహ్మమనియే గ్రహింప వలయును.

"శ్లో॥ తదండ మభవద్ధైమం, సహస్రాంశు సమప్రభమ్

తస్మిన్జజ్ఞే స్వయం బ్రహ్మా, సర్వలోకపితామహః.

జలములందుండఁబడిన భగవచ్ఛక్తిరూపమైన బీజమే సూర్యకాంతిగలదై బంగారువన్నె యండ మాయెను. పూర్వజన్మమందు నేను "హిరణ్యగర్భుఁడ నైదునుగాక"యని యేజీవి భగవంతు నుపాసించెనో యాలింగశరీరముగల

జీవమును బ్రవేశించి పరమాత్మ తానే సర్వలోకములకుఁ గారణభూతుఁడైన హిరణ్యగర్భుఁడుగ జన్మించెను.

దీనివలనఁ బరిణామవాదమే మనుస్మృత మని, యథార్థ మని యేర్పడు చున్నది.

తా త్ప ర్య ము.

అవ్యక్తసంభవుఁడును, నిత్యుఁడును, అవ్యయుఁడు నగు చతుర్ముఖబ్రహ్మకు మరీచి జనించెను. ఆయనకుఁ గశ్యపుఁడు జనించెను. ఆయనకు వివస్వంతుఁడు గలిగెను. ఆయనకు మనువు. మనువునకు నిక్ష్వాకుఁడు జనించెను. ఆయన రాజధాని యయోధ్య. (అయోధ్యను మనువు నిర్మించె ననియు దాని నిక్ష్వాకు డు రాజధానిగఁ గైకొనె ననియు గ్రహించునది (చూ. ప. ౩౮౩) ఇక్ష్వాకుతన యుఁడు కుక్షి. కుక్షికుమారుఁడు వికుక్షి. వికుక్షిపుత్రుఁడు బాణుఁడు బాణుని సుతుఁడు అనరణ్యుఁడు (రావణుని శపించిన రాజయోగి యితఁడే). అనరణ్య తనూజుఁడు పృథుఁడు. ఆయనతనూభవుఁడు త్రిశంకుఁడు. ఆయన సుతుఁడు దుంధుమారుఁడు. ఈయనయే యువనాశ్వుఁడు. ఈ యువనాశ్వుని యాత్మ జుఁడు మాంధాత. మాంధాత కొడుకు సుసంధి. సుసంధికి ధ్రువసంధి, ప్రసేనజిత్తు నను నిరువురు కుమారులు. ధ్రువసంధి యాత్మభవుఁడు భర తుఁడు. భరతుని పట్ట యసితుఁడు. ఈయన విరోధులగు హైహాయులు తాల జంఘులు శశిబిందువు లనువా రీయనను యుద్ధమున నోడింప మంత్రులతోఁ బరువెత్తివోయి యడవులలోఁ బడి హిమవత్పర్వతమునందలి భృగుప్రస్రవణ మందు మిశబలుఁడై వసించె నని వింటిని. (ఇది వింట ననుటచే దక్షిణ వన్నియుఁ బ్రత్యక్షవిషయము లని భావము ఇది యెక్కడనో హిమాలయమధ్య ప్రదేశమందు జరిగినది. అది నేను జూచితి ననక వింట ననుట సత్య మనుటందలి యూహ్యమును దెలుపును.)

కం॥ ఆపన్నసత్త్వ లిరువురు, భూపాలక యతనిసతులు ♦ పొలఁతుక యొక్క-
ర్తేపగిదినో సవతాలిక, సాపడ నిడె భక్ష్యమొండు ♦ సగరము గాఁగన్.౧౨౮

ఆపన్నసత్త్వలు= గర్భిణులు. సవతాలు = 'సవతాలికిఁ బతి వలచిన' నని భాగవతప్రయోగము. ఇది యిక్ష్వనంధి గాదు. సవతు + ఆలు= సవతాలు - అని పదచ్ఛేదము చేయవలెనే కాని సవతి + ఆలు అని చేయరాదు. సవతు అనఁగా సమానము - సమానభార్య యని యర్థము. శబ్దరత్నాకర మిట్లు విషయమునఁ బొరపడి నని తోఁచెడిని. సవతు = సమానమనుటకు - "కం॥ సురుఁడైత్యయక్షరాక్షస, సరశ్చేచరసిద్ధమునిగణప్రవరుల భా। స్వరతేపసులు నాదగు దు,

క్షర ఘోరతపంబు సవతుకా నమచేంద్రా! (భార ఆది. శి ఆ), సాపడక = భుజించుటకు; సగరము = విషముతోగూడినది.

తా త్ప ర్య ము.

ఆయసితున కీరువురు భార్యలు - ఇద్దఱు గర్భవతులు ఇందొకభార్య తనసవతి నేవిధముగానో విషము కలిపినభక్ష్యము తినిచ్చెను.

ఉ॥ అందుల కేగుదేరఁ జ్యవనాఖ్యుఁడు భార్గవుఁ డొక్కనాఁడు కా
లింది మునీంద్రు డాయుచు లలింబ్రణ మిల్లెఁ సుతుండు గర్భ నా
యందు ననుగ్రహింపు మని యూర్వ్ఁ డలంపఁగ నామె జూచి యో
సుందరి! పుత్రఁ గాంచెదవు శోకము మానుము శూరవర్యునిన్. ౧౨౪౫

అందులకుఁ = ఆప్రదేశమునకు - "అందులకు ధరణీగల నృపనందను లెల్లను ముప్పదిబసం బోయెనొ రని భారతము.

తా త్ప ర్య ము

భృగువంశమునఁ బుట్టిన చ్యవనుఁడు ఒక మహర్షి చారుండుచోటికి వచ్చెను. అప్పు డసితునిభార్య కాళింది యాయనకు 'నాకుఁ బుత్రుఁడు కలుగ ననుగ్రహింపు, మని సమస్కరింపఁగా నాయన యాలోచించి 'నీవు శూరులలో శ్రేష్ఠుఁడగు కుమారునిఁ గాంచెదవు. వ్యసనపడకుము.

కం॥ గరసహితుం డయి పుట్టుట, సరిపజముఖి నామ మపుడు సగరుఁ డనంగా
వరిఁలుఁడై యనఁగ నసమ, కెరమునఁ గాళి దిగాంచెఁ డసయుఁ సగరున్.
౧౨౪౬

గరసహితుండు = విషముతోగూడినవాఁడై, గరము. చూ - గరళము. గరకరుఁడు - ఇత్యాదులు.

తా త్ప ర్య ము.

నీకొడుకు గరళముతోడఁ బుట్టుటఁ గాపున బలముగలవాఁడై సగరుఁడని పేరొందును. అని దీవించెను. అనంతరము నా కాళింది సగరుని కుమారుఁ గాంచెను.

ఈ సగరునితండ్రిని శత్రుహాయులు తాలజంఘులు లోనగు కొందఱు కలిసి రాజ్యభ్రష్టునిఁజేసి తఱుముటఁగా నాయన హిమవత్పర్వతమునకుఁ బాఱిపోయెను. అచట సగరుని తల్లి గర్భవతిగానుండు సమయంబున నాయన మరణించెను. ఆమె సహగమనము చేయుఁబోఁగాఁ జ్యవనుఁడు వారించి యామెను దనయాశ్రమం దుంచుకొని రక్షించి యందుదయించిన కుమారునకు సగరునకుఁ దానే

సంస్కారాదులుచేసి యాగ్నేయాస్త్రము లోనైనవి నేర్పెను. అతడు బుద్ధిశాలి సినవాడై తల్లినిఁ 'బూతంఫ్రియెవఁడు' అని యడిగెను. ఆమె వృత్తాంత మంతయుఁ దెలిపెను. అప్పు డాయన వారిపోటుకి యుద్ధమునకుఁ బోయి యోడించి గురువునాజ్ఞప్రకారము వారిని జంపక యవనులను బోడిశిరులవారి గను, శకులను నర్ధముండులనుగ బారిదులను పిరితలవారలగను ని ష్ఠుండఁజు జాతి భ్రష్టులఁజేసి యాక్షత్రియులు స్వాధ్యాయహీనులుగను వషట్కారరహితు లుగను జేసి స్వధర్మహీనులఁజేసి యీ దేశముసుండి వెడలఁ గొట్టెను వీరే మ్లేచ్ఛులు. ఇప్పటి తురకలనఁ బూర్వులు. శకాఁ అనునది అర్యశబ్దముసుండి పుట్టినదే. మొదటి వికృతి అయిరాఁ (Aran). ఈ వివోధము నేఁగికిని బా ధించుచున్నది.

సీ॥ అనఘు! యాతనిపుత్రుఁ♦ డనమంజుఁ డనఘునికి, నంశుమంతుఁడు పుట్టె♦ నతనితనయుఁ
డయ్యె దిలీపుఁడు ♦ నాతనిసుతుఁడు భ, గీరథుఁ డయ్యె భ♦గీరథునకుఁ
గలిగెఁ గకుత్స్థుండు♦ శ్లాఘాలయతనికి, రఘువు సుతుండయ్యె♦ రఘువుకొడుకు
భువిఁ బ్రవృద్ధుం డయ్యెఁ♦ బురుషాదకుం డనఁ, గల్మాషపాదాఖ్య♦ గల దతనికి

తే॥ నతనిసుతుఁడయ్యె శంఖణుం♦ డతనికొడుకు, పరఁగ నసుసర్మనుండు నా♦పార్థివునకు
నగ్నివర్ణుఁడు గలిగె నా♦యగ్నివర్ణ, సుతుఁడు శీఘ్రుగుఁ డాతని♦సుతుఁడు మరువు.
౧౨౫౦

సీ॥ అతఁడు ప్రశుశ్రుకు♦ నతఁ డంబరీషుని, నతఁడు నహుషుఁ గనె♦ నతనిసుతుఁడు
యదులు యయాతి నా♦ నసుపురీనాథుండు, నతనికి నాభాగుఁ♦ డాత్మజుండు
నాభాగసుతుఁ డయ్యె♦ నవ్యయశోనిధి, డైన మహాత్మకుఁ♦ డజనృపాలుఁ
డజునకు జనియించె♦ నాజిమద్ధ్వంసుండు, దశరథుఁ డు మహా♦ధన్యుఁ డల్ల

తే॥ ఘనుని కుదయించి రయ్య యీ♦యనఘు తేజు, లైనశ్రీరాములక్ష్మణు♦ లార్యచరిత!
యాదివంశవిశుద్ధులు♦ నసమిధర్మ్మ, మతులు వీరులు సత్యా♦న్వితులు వీరు.
౧౨౫౧

ఆసగరునికుమారుఁ డసమంజుఁడు. అతనికుమారుఁ డంశుమంతుఁడు. అతని కొడుకు దిలీపుఁడు. అతనిసుతుఁడు భగీరథుఁడు భగీరథుపుత్రుఁడు కకుత్స్థుఁడు. అతనికొడుకు రఘువు రఘువుకొడుకు ప్రవృద్ధుఁడు.

ప్రవృద్ధుఁడు - ఇతఁడు నసిష్ఠునిశాపముచే రాక్షసుఁడై మనుష్యులను భక్షిం చుటచే బురుషాదకుఁ డయ్యెను. తిన్న శపించిన వసిష్ఠుని మరల శపింప దోసిట జలము గైకొనఁగా మహాపతివ్రతయగు నతనిభార్య మదయంతి భర్తకుఁ గోపో పశమనముచేయఁగా నాజలము భూమిమీఁద విడువరాదు గావునఁ దన పాద

ములపై విడుచుకొనెను. అప్పు డాయనపాదములు కమిరిపోయెను. ఆకారణ మున నతఁడు కల్మాషపాదుఁడయ్యెను.

అతనికొడుకు శంఖణుఁడు - అతనికొడుకు సుదర్శనుఁడు - ఆయనకుమా రుఁడు అగ్నివర్ణుఁడు - ఆయగ్నివర్ణు సుతుఁడు శీఘ్రుగుఁడు - అతనిపుత్రుఁడు మరువు - అతనికొడుకు ప్రశుశ్రుకుఁడు - అతనిపుత్రుఁడు అంబరీషుఁడు - అతని కొడుకు నహుషుఁడు - అతనికొడుకు యయాతి అతనికొడుకు నాభాగుఁడు - నాభాగునకు నజుఁడు - అజునకు బలశాలి యగు దశరథుఁడు - అతనికిఁ గుమారు లీ రాములక్ష్మణులు ఈవిధముగ వీరివంశ మాదినుండి పరిశుద్ధమైనది. వీరందఱు నసమానధర్మరతులు - వీరులు - సత్యమునందే ప్రీతిగలవారు.

అజుఁ డనఁగా బ్రహ్మ. బ్రహ్మముహూర్తమునఁ బుట్టినవాఁడగుటచే దశరథుని తండ్రికి నజుఁ డని పేరు. ఈయనచరిత్రము కౌసల్యాపరిణయమునఁ గిలదు.

౬౦॥ రామునకును సౌమిత్రికి, భూమిప! నీసుతలఁ దుల్యపూజితగుణలఁ
బ్రేమమున నీయ వేఁడెను, నామనవిని దీర్ప వయ్య ♦ నరనాథ! యనన్. ౧-౨౫-౨

కావున రాజేంద్రా! శ్రీరామచంద్రునకును లక్ష్మణునకును వీరిగుణములకు సమానమైన గుణములచే గౌరవింపఁదగు గుణములు గలవారైన నీయిరువురు పుత్రికలను ప్రేమపూర్వకముగ నీయఁగోరెదను. నామనవిని గొనసాగింపుము

* ౭౧ సర్గము - జనకుఁడు వసిష్ఠునకు నిజవంశక్రమంబుఁ జెప్పుట *

సీ॥ జనకుఁ డిట్లనియె నో♦సంయమి! మావంశ,విధ మెల్ల వినవయ్య♦వి స్తరింతుఁ
గన్నియ దానంబుఁ ♦ గావించునాతఁడు, సత్కులీనుం డయి ♦ జరగె నేని
వక్తవ్య మతనికి ♦ వంశవిధిం బెల్ల, నిమి యొప్పు సద్ధర్మనిరతుఁ డగుచు
నతనిపుత్రుఁడు మిథి ♦ యమ్మహాత్ముచేత, మిథిలాపురంబు ని♦ర్మింపఁబడియెఁ
తే॥ బ్రథమజనకుఁ డతఁడ యుదా♦వసువుఁ గనియెఁ
దనయుఁ డతనికె నందివ♦ర్ధనుఁడు గలిగెఁ
నాయనకును సుకేతుఁ డా♦త్మాధిపునకు
దేవరాతుఁడు జనియించె ♦ దేవనిభుఁడు. ౧-౭౧-౩

సీ॥ ఆయన కుదయించె ♦ నయ్య బృహద్రథుం, డతఁడు మహావీరు ♦ నవఘుఁ గనియె
నా మహావీరుని♦యా త్మజుండు సుధృతి, సుధృతియు నిరుపము♦శూరుఁ డైన
ధృష్టకేతువుఁ గనె, ♦ ధృష్టకేతువునకు, హర్యశ్వుఁ డుదయించె ♦ నమితబలుఁడు
హర్యశ్వునకు మరు ♦ వావిర్భవించెను, ధీరుఁడు మరువు ప్ర♦తీంధకునిని
తే॥ గనియెఁ గీర్తిరథాఖ్యునిఁ ♦ గాంచె నాతఁ
డతనిపుత్రుఁడు దేవమీ♦ఢాఖ్యుఁ డయ్యె

నతనితనయుండు విబుధాఖ్యుఁ ♦ డతనిపుత్త్రుఁ
డయ్యెను మహీద్రకుండు నా ♦ నతనిసుతుఁడు. ౧౨౫౪

సీ॥ కీర్తిరాతుం డయ్యెఁ♦గీర్తిరాతునకును, సుతుఁడు మహారోమ♦శూరవర్యుఁ
డతనికి స్వర్ణరో♦మాఖ్యుఁడు వానికి, హ్రస్వరోముఁడు పుట్టె ♦ నాతనికిని
గలిగెను ద్వుత్త్రయు♦గ్మంబు తత్సుతులందు, నగ్రజుఁడను నాదు♦ననుజుఁ డితఁడు
వనమున కేగుచో ♦ వసుధేశుఁగాఁ జేసి, ననుఁ బెద్ద నౌటను ♦ నాదుతమ్ము
ఆ॥ నాకు నప్పగించి ♦ నాకంబునకు నేగె, జనకుఁ డేను నీకు♦శర్వ్యజునిని
నెలమిఁ జూచుకొనుచు ♦ నిలనేల సాంకాశ్య,కృతి సుధస్వుఁ డనెడి♦క్షితివిభుండు.
౧౨౫౫

క॥ దూతల నంపెను సరసీ,జాతాక్షిని సీత శివుని♦చాపము నీయఁ,
భీతిప్రదఘోరాహవ, మాతనితో నయ్యె దేని ♦ సర్పింపమిచేన్. ౧౨౫౬

మ॥ సమరక్షోణిని వానిఁ ద్రుంచి యనుజుఁ ♦ సాంకాశ్యమం దుంచితి
న్ధ్వమకుం బట్టముఁ గట్టి, యీతఁడ చుమీ ♦ నాతమ్ముఁ డే జ్యేష్ఠుఁడఁ
ద్వుమలాత్మా! యిదె రామలక్ష్మణులకుఁ ♦ వీర్యంబె శుల్కంబు నౌ
రమణీకర్ణ్మము సీత నూర్మిళను గా♦రామారఁగా నిచ్చెదన్. ౧౨౫౭

అని వసిష్ఠుఁడు చెప్పఁగా జనకమహారాజాయనతో నిట్లనియె. మునీంద్రా! మావంశవిధము విస్తరించెద వినము కన్యాదానము చేయువాఁడు మంచికులమునఁ బుట్టినవాఁ డయ్యెనేని తనవంశమును వాఁ డెఱిఁగించుట యత్యావశ్యకము మా వంశమునఁ బూర్వుఁడు నిమి. ఈయన మిక్కిలి ధర్మాత్ముఁడు. అతని పుత్త్రుఁడు మిథి యనువాఁడు. ఆమహాత్ముఁడే యీ మిథిలాపురమును దన పేరఁ గట్టించెను. ఇతఁడు మొదటి జనకుఁడు ఈయనచేఁ మా వంశములో జనకుఁడు జనకుఁ డని వచ్చుచుండును. అది వంశనామమే యయ్యెను. అతని కొడు కుదావసువు. అతని పుత్త్రుఁడు నందివర్ధనుఁడు. అతని సుతుఁడు సుకేతుఁడు. అతని నందనుఁడు దేవరాతుఁడు. ఆయనకు బృహద్రథుఁడు జనించెను. ఆయన మహావీరుని గనెను. ఆమహావీరుని యాత్మజుఁడు సుధృతి. సుధృతి కొడుకు ధృష్టకేతువు. ధృష్టకేతువునకు హర్యశ్వుఁ డుదయించెను. హర్యశ్వునకు మరువు కలిగెను. మరువునకుఁ బ్రతీంధకుఁ డుద్భవమయ్యెను. అతఁడు కీర్తిరథాఖ్యుఁ గాంచెను. అతని తనూజుఁడు దేవమీఢుఁడు. అతనికొడుకు విబుధుఁడు. అతనికి మహీద్రకుఁడు. అతనికిఁ గీర్తిరాతుఁడు. అతనికి మహారోముఁడు. అతనికి స్వర్ణరోముఁడు. అతనికి హ్రస్వరోముఁడు. ఆయన కిరువురు కొడుకులు. అందు నేను పెద్దవాఁడను. ఈయన నాతమ్ముఁడు. మాతండ్రి

తపస్సునకై వనమునకుఁ బోవుచు వీని నాకప్పగించెను. ఆయన యీవల మర ణించెను. జనకుఁ డఁగఁబడు నేను ఈకుశధ్వజునిఁ గాపాడుచుంటిని.

సాంకాశ్యపురపతి సుధన్వుఁ డనెడివాఁడు సీతను శివునిచాపంబును దన కిమ్మని దూతలఁ బంపెను. నేను దేని నియ్యనైతిని. ఆ కారణముగ వానికి నాకు భయంకరమైన యుద్ధము జరిగెను. వానిని వధించి నా తమ్ముని సాంకాశ్య మందుఁ బ్రభువుగాఁ బట్టాభిషేకముఁజేసి యుదే యుంచితిని వీఁడే నా తమ్ముఁడు. నేను జ్యేష్ఠుఁడను. శ్రీరామలక్ష్మణుల కిరువురకు నీ యాజ్ఞప్రకా రము నా కూఁతులను సీతను ఊర్మిళను సంపూర్ణప్రీతితో నిచ్చెదను. రామ లక్ష్మణులకు 'వీర్యంబె శుల్కంబునౌసీత - నూర్మిళను గారామారిఁగా నిచ్చెద' విల్లువిఱిచినది రామచంద్ర మూర్తియే యయినను లక్ష్మణుఁడు సంశయబలశాలియే కావున నూర్మిళయు వీర్యశుల్కగానే భావించి లక్ష్మణున కామె నిచ్చెదను. ఊర్మిళ జనకునికూఁతురు.

క॥ ముమ్మాటికి నిచ్చెద లే, దిమ్మాటకు సందియంబు ♦ నృపవర! సుతర
త్నమ్ముల రాముని, నాతని, తమ్ముని గోదానమిదియె ♦ తటి చేయింపన్.౧౨౫౮

మూఁడు + మాఱులు = ముమ్మాఱు ముమ్మాటికి = త్రికరణశుద్ధిగాను - ముమ్మారు అచ్చద్విగు వేకవచనము.

తాత్పర్యము.

అనిచెప్పి దశరథుప్రక్కఁ బుంచి గాజేంద్రా! ముమ్మాటికి నిచ్చెదను. ఈమాట యందు సందేహములేదు. కావున నీపుత్రులగు రామలక్ష్మణులచే గోదానము చేయింప నిదియే సమయము

గోదానము = సమావర్తన మను కర్మమునకుఁ బూర్వాంగము. గో = వెండ్రుకలు - 'గౌ: స్వయోస్తు రశ్మిసృగ్భా స్వర్గనద్రాంబులోమసు' -నానా. దానము = ఖండించుట పాదమూలరోమఖండనము = గోదానము.

గోదానము - శ్లో॥ గోదానం చౌలనకార్యం షోడశేజ్యే తదుచ్యతే। అం కోపవేశనం నాస్తి శ్మశ్రూణాం ముండనం భవేత్॥ స్నాత్వాచ వాగ్యతస్తిష్ఠ న్నహశ్శేషం నయే ద్ధి। ఆదిత్యేస్థమితే వాచం విసృజే త్తాంతికే గురోః, అహం వరం దదామీతి దద్యా ద్గోమిథునం తతః॥" యని ఆశ్వలాయనకారిక.

గోదానము (కేశఖండనము) - చౌలమువలెనే చేయవలయునుగాని తొడ మీఁదఁ గూర్చుండుట లేదు మీసములు మాత్రము వపనము చేయవలయును. స్నానముచేసి మౌనము వహించి పగలంతయుఁ గడపి సూర్యాస్తమానము కాఁ

గానే గురువునొద్దకు నాను విజ్ఞపనచలయుదు. నేను మీకు గురుదక్షిణ నిచ్చెద నని గోమిథునము నీయవలెను. దీనికి గోదానమని పేరు. ఇది ముందుచేసి తరువాత సమావర్తనము చేయవలయును.

"శ్లో॥ వేదం వ్రతాని వాపారం నీత్వా చాశ్యథియమేవవా। గురవేతు వరం దత్వా స్నాయీత తదనజ్ఞయా॥- "యాజ్ఞవల్క్యస్మృతి" వేదాధ్యయనముగాని వ్రతముగాని రెండుగాని తుదముట్టించి గురువునకు దక్షిణనిచ్చి యాయన యనుజ్ఞచే స్నానముచేయవలయును ఇది సమావర్తనము

'గోదానము సమావర్తనము ముందుచేయక వివాహము చేయరాదు' అని మన్వాదిస్మృతి.

క౦॥ నేడు మఖానక్షత్రము, మూడవదినమున వివాహమును జరపనయా
తోడ! యుత్తరఫల్గుని, నాడు, సుధాకర మీగి ♦ ఎనిమిదియన్. ౧౩౫౯

సుఖోదర్కము = రాబోవు సుఖఫలము.

తాత్పర్యము.

రాజేంద్రా! నేడు మఖానక్షత్రము. మూడవదిన మనగా రేపుపోను యెల్లుండి ఉత్తరఫల్గుని అనాడు వివాహమును జరపుము. నీకుమారులచే దానములు చేయించుము భవిష్యత్తులయిన సుఖము గలుగును, ఉత్తరఫల్గునీ నక్షత్రము శ్రీరామచంద్రమూర్తి భూధికరమైన సీతకు జన్మనక్షత్రము అయినను - 'శ్లో॥ నిత్యే స్నాదోషా వాక్యా యేచకాలే నిమిత్తదోషోఽభిజిదాచకాలే। లగ్నాదిదోషా స్తమయేచకాలే సవారిదోషాః ప్రభవంతి రాత్రౌ" అను వాక్యమునుబట్టి అభిజిత్స్నానదోషమున్నను కావున నా లగ్నమును మంచిదే. అదియునుగాక ఆ నక్షత్రస్నానము మొదలిచరణము విడిచి యామెది దన్యారాశి యగుటచే గృహీతపాణికాదశ్యాం నక్షత్రకూటస్థయుండుటచేనక్షత్రదోషము లేదు. "భకూటషడష్టస్థాన్నద్దుష్ట"మని జ్యోతిశ్శాస్త్రము. అయినను భాగ్యాభర్తలకుపుత్రునకు నేకనాడి యగుటచే వియోగప్రాప్తి గొంద ఱుత్తరఫల్గుని యనగా నుత్తర = శ్రేష్ఠమైన, ఫల్గుని = పూర్వఫల్గుని యని వ్యాసియున్నారు. అప్పుడు పండ్రెండవయింట చంద్రుడుండుట గనుక నప్పుడు వివాహము చేయుటనుచితమే - అని బుహేశ్వరదీక్షితులు

—* ౭౨-వ సర్గము *—

సీ॥ అని జనకుం డాడ ♦ నంత గాధిసుతుండు, మైత్రావరుణిఁ గూడి ♦ యందలించె
ననఘు! యచింత్యంబు ♦ లప్రమేయంబు లి, క్ష్వాకు విదేహవం♦శంబు లిలను

మీకు సమానులు ♦ మేటులుఁ గనరారు, సంబంధమును రూప♦సంపదయును
రామలక్ష్మణులకు ♦ రాజన్య! భూమిసుతో ర్మిలాసతులకు ♦ నొక్కరూప,
తే॥ కలదు వేఱొండు మీకు వ♦క్తవ్య మధిప, నీదుతమ్ముండు సద్ధర్మ♦నిష్ఠుఁడైన
యీకుశధ్వజునకుఁ ♦ గూతు లిరువు రిమ్ము, భరతశత్రుఘ్నులకు వారి♦భార్యలుగను.
౧౦౬-౦

మైత్రావరుణి=వసిష్ఠుఁడు. వక్తవ్యము=చెప్పఁదగినది. మందలించు = చెప్పు.

తాత్పర్యము.

అని జనకరాజు చెప్పఁగా విశ్వామిత్రుఁడు వసిష్ఠునితో నాలోచించి యాయనతో నిట్లనియెను. రాజన్యా! మీ రెండువంశము లాలోచించి తెలిసికొనరాని మహిమగలవి మిగుల గొప్పవి. మీ యిరువురితోఁ బాటివారును లేరు. మిమ్ము మించువారును లేరు సంబంధమందు సౌందర్యమందు రామలక్ష్మణులకు సీతోర్మిళలకుఁ దగియున్నది కావున నీవు చెప్పినది మాకు సమ్మతమే. కాని మేము మఱియొకవిషయము చెప్పవలసియున్నది. అది యేమన నీ తమ్ముఁడగు కుశధ్వజునకు నిరువురుపుత్రికలు గలరు. ఆ యిరువురను భరతశత్రుఘ్నులకిచ్చి వివాహము సేయుము.

కం॥ అందంబున భుజబలముల, చందనంబునఁ బరువమునను ♦ జనవర! యొక్కఁడే
చందం బందఱు దశరథ, నందనులు దిగీశబలులు ♦ నందితచరితుల్. ౧౭-౧

పరువము = ప్రాయము. దిగీశబలులు = దిక్పాలురతో సమానమయిన బలము గలవారు. నందితచరితుల్ = ఆనందింపఁ దగినఁనడవడి గలవారు.

తాత్పర్యము.

సౌందర్యమందును, భుజాబలమందును, ప్రాయమందును దశరథకుమారులు నలువురు సమానులు. అందఱు దిక్పాలురవంటి బలశాలురు. ఆనందింపఁ నడవడి గలవారు.

కం॥ సరి సరి యని జగ మెన్నఁగ, సరి సరి యగు బాంధవంబు ♦ చను మీకు మఱిం
బొరి బొరి వృద్ధింగను మీ, యిరువురవంశములు గూడి ♦ యెసఁగినయేనిన్.
౧౨-౨

పొరిఁ బొరి = మిక్కిలి.

తాత్పర్యము.

సరి-సరి యీఁడు జోడు బాగున్న వని లోకులు శ్లాఘించునట్లు మీయిరువురకు సమానబంధుత్వము చెల్లును. అదియునుగాక మీయిరువురవంశములు కలిసెనేని నింకను మిగులవృద్ధిచెందును.

కం॥ అన విని జనకుండి ట్లను, మునిసింహులు తుల్యవంశ♦మున సంబంధం
బును దామ యానతిచ్చుట , ననఘము ధన్యంబు నయ్యె ♦ నస్మత్కులమున్.
౧౨౬౩

అని విశ్వామిత్ర వసిష్ఠులు చెప్పఁగా జనకుఁ డిట్లనియెను. మునిసింహములారా! మీరు మాయిరువురవంశములు సమానము లని మాకుఁ బరస్పరసంబంధము చెల్లు నని చెప్పితిరి. సూర్యవంశపురాజులవంశముతో మావంశము సమాన మని మీరు చెప్పుటచే మాకులము పావనమై ధన్య మయ్యెను.

ఉ॥ విండ్రు మహాత్ములారా! కడుఁ ♦ బ్రీతిఁ గుశధ్వజరాజుకూఁతులన్
అండ్రుగఁ గైకపుత్రునకు ♦ నాతనితమ్ముని కే నొసంగెదన్,
వీండ్రకు నొక్కనాఁడ నెఱ♦వేడుకఁ బెండిలి సేయ నొప్పు, గో
డండ్రుర నల్వురం గన నెఁడంద ముదం బగుఁగాక యాజికిన్. ౧౨౬౪

మహాత్ములార! మిక్కిలి సంతోషముతోఁ గుశధ్వజుని యిరువురపుత్రికలను భరతశత్రుఘ్నులకిచ్చెదను. ఈనలువుర కొక్కనాఁడే వివాహము చేయఁదగును. నలువురఁగోడండ్రి నొక్కనాఁడు సంపాదించికొని దశరథుఁడు సంతోషింపునుగాక!

ఓయి! యొకయింట నేకకాలమున నేకశుభకార్యమేకాని పెక్కులు చేయరా దని "శ్లో॥ ఏకస్మింస్తు గృహే కుర్యా, ద్దేకామేవశుభక్రియాం, అనేకాం యస్తు కురుతే స నాశ మధిగచ్ఛతి" యిట్లు జ్యోతిశ్శాస్త్రమందుఁ గలదుగదా. దీనికి సమాధానము - జ్యోతిశ్శాస్త్రమందే దైవజ్ఞవిలాస మను గ్రంథమందు నేక కాలమున నొక యింటనే యన్నదమ్ములకే శుభకార్యముఁ జేయవచ్చు నని "శ్లో॥ భిన్నోదరోదయవతా, ముద్వాహే కల్పయేత్-పృథగ్వేదిం, ఏకగృహే జగురార్యా, మంటప మేకం పరాశరేణోక్తమ్" అని కలదు ఇందు భిన్నోదరు లని కదా యున్నది లక్ష్మణ శత్రుఘ్నులు లేకోదరులే - వారి కిట్లు చేయఁబడి నందుకేని "శ్లో॥ ఏకమాతృప్రసూతానా మేకస్మిన్నేవ వత్సరే, వివాహం మాంజిబంధంచ చూడాకర్మ నకారయే" త్తని నిషేధవాక్యము లుండుట సత్య మేయైనను దైవజ్ఞవిలాస మను గ్రంథమందు "భ్రాతృద్వయే స్వసృయుగేతథా। సమానాశ్చ క్రియాఃకుర్యు ర్భ్రాతృభేదే తథైవచ। ఏకస్మిన్ దివసే త్వేకలగ్నే భిన్నాంశకే తయోఃl ఏకగరోభిదయవతో ర్వివాహఃశుభకృ దభవేత్" అని కలదు. అమడలవిషయమున విశేషవిధి గలదు. కాలదీపమున నమడలవిషయ మిట్లు వ్రాయఁబడినది. లక్ష్మణ శత్రుఘ్నుల కమడలేకదా! "శ్లో॥ భ్రాతృద్వయే స్వసృయుగే, స్వస్రుభ్రాతృయుగేఽథవా। సమానాపి క్రియాకార్యా మాతృభేదే తథైవచ"—వైద్యనాథీయము. కర్తరుఁడైన జనకుఁడు పెట్టినది. వసిష్ఠ విశ్వా

మిత్రాది మహర్షు లంగీకరించినది యెట్లు శాస్త్రవిరుద్ధము కాఁగలదు. తనకుఁ దెలియని వన్ని తప్పు లనువారి కెవరు సమాధానము చెప్పఁగలరు.

క్ష॥ ఉత్తరదివసంబున నగు, నుత్తరఫల్గునియు, దాన ♦ నుద్వాహము మే
లత్తఱి భగుఁడు ప్రజాపతి, సత్తము లది యుత్తమ మని♦శంసింత్రుగదా! ౧౨౬౫

ఎల్లుండి యుత్తరఫల్గుని-దాని కధిపతి భగుఁ డను ప్రజాపతి - ఆయన శుభ కరుఁడు కావున నది యుత్తమ మని సత్తములు ప్రశంసింతురుగదా!

ఉత్తరఫల్గుని యేల ప్రశస్త మనిన దాని కధిష్ఠాత భగుఁ డను ప్రజాపతి - ప్రజోత్పత్తిస్థానము లయిన యోనిలింగములకు నధిష్ఠాత.

క॥ చాత్రుండను మీకరుణకుఁ, బాత్రుండను నాకు మీరు ♦ పరధర్మంబుల్
బాత్రం బని చెప్పితిరని, ధాత్రీశుఁడు మఱియుమౌని♦ధాత్రీశులతోన్. ౧౨౬౬

నేను మీ శిష్యుఁడను - మీ దయకుఁ బాత్రుఁడను - మీరు నాకు గొప్ప ధర్మమును దగు నని చెప్పితిరి - అని మఱియు జనకుండు మునీంద్రులతో నిట్లనియె!

ఉ॥ ఓబుుషివర్యులార! యివె ♦ యుండుఁడు కూరిమి నాసనత్రయిన్
మీరలు, మూఁడురాజ్యములు ♦ మీయవి గా వొకొ, యూజి కెక్కి యె
ట్లారయ నా కయోధ్య యటు ♦ లాట యథార్థగతిన్ భరింపుఁడీ
మీరలు సంశయింప కన ♦ మెచ్చుచుఁ బంక్తిరథుండు హృష్టుఁ డై. ౧౨౬౭

ఋషీశ్వరులారా! మీరీ మూఁడాసనములయందుఁ గూర్చుండుఁడు. నా రాజ్యము నాతిమ్మునిరాజ్యము దశరథురాజ్యము ఈమూఁడును మీవేకదా! దశరథున కిందుఁగల స్వాతంత్ర్యము నా కయోధ్యయందును గలదు. ఇదియు నయోధ్యయు నాసొంతమే. అదియు నిదియు దశరథుని సొమ్ము. కావున మీ మీ యోగ్యతకుఁ దగినట్లు కార్యభారము వహింపనియుము. సందేహింపఁ బనిలేదు. ఏదైన లోపము జరిగెనా యది మీదోషమే కాని నాది కాదు. మీ రాజ్యమున మీరు కార్యములు లోపించిన మీదోషముకాక నాది యెట్లగును? అనిన దశరథుఁడు జనకుని కలుపుకోలుతనమునకు మెచ్చి యిట్లనియె.

తే॥ అన్నదమ్ములు మీర ల♦నంతభర్గ, ఋణుల కెప్పుడుఁ గోటానఁ♦గోటు లైన
రాజులను మునిరాజుల♦రాజులఁదమి ,బూజసేసిన వారిల ♦పుణ్యధనులు.౧౨౬౮

విండ్రు—రువర్ణకంబు బరంబగున ప్రుడు సున్నమీఁదిలే దడలయుత్వంబునకు లోపంబు విభాషనగు ఇచ్చట నిది ప్రార్థనార్థకమునఁ బ్రయుక్తము. కోడండ్రుర్ = కోడుకులు + ఆలు = కోడలు. "బహువచనమ్మునఁ గొన్ని డుమంత

ములమీఁది 'లు' వర్ణంబునకును, ఆల్వాదులలోని లు వర్ణంబునకును, బూర్ణ బిందుపూర్వకి డ్రకారం బాదేశంబగు. 'సు-వ్యా-ఆచ్చిక. ౧౨. ఈసూత్రప్రకారము కోడలు-బహు-కోడండ్రు. కొన్ని బహువచనాంతనామంబులమీఁద బహువచనం బగు అను ౩౫వ సూత్రముప్రకారము కోడండ్రురు అని యయ్యె.

మీరిరువు రన్నదమ్ములు నమితములైన కల్యాణగుణములు గలవారు. దిన దినము కోటానఁగోటులగు రాజులను మునిశ్రేష్ఠులసమూహమును బూజించు పుణ్యాత్ములరు. మీకుఁ దెలియని దేమున్నది? కార్యభారము తెలిసినవారియం దుండవలయును గాని యేమియు నెఱుఁగని మామీఁద నుంచిన నేమిఫలము? మేము తెలియనితనముచే నేదేని లోపింపఁజేసినఁ దెలిసినవాఁడు జనకుఁడున్నాఁడుకదా! ఆయన యేల చెప్పలేదని ని ద మీయందే యుండును. మీ రెట్లు చెప్పిన నట్లు చేయుదుము.

తే॥ ధరణినాయక! నే నింటి♦దాఁకఁ బోయి, వత్తునే' నాంది మొదలుగా♦వలయుఁగాదె జరుప నని కౌశికవసిష్ఠ♦సహితుఁ డగుచు, విడిదికిని నేగె దశరథ♦విభుఁడు వేగ. ౧౨౬౯

రాజా! యింటిదాఁకఁబోయి వత్తునా? నాంది మొదలగు కార్యములు జరుప వలసి యున్నదిగదా యని విశ్వామిత్రవసిష్ఠులతో దశరథుఁడు తనవిడిదికిఁ బోయెను.

చం॥ ఇటు తనయింటి కేగి, ధర♦ణీశుఁడు నాంది యొనర్చి, వేగుఁబో
కట వడి మేలుకాంచి, తన♦గాదిలిపుత్రులఁ గూర్చి యిచ్చో బ్ర
స్ఫుటకన కేద్ధశృంగయుత♦భూరిపయస్వినుఁ లైన యాల నో
క్కఁట నలునూఱు వేలు, పిదు♦కంగ నొసంగెను గంచుపాత్రముల్. ౧౨౭౦

వేగుఁబోకట = ఉదయమున, గాదిలి = ప్రియమైన, కన కేద్ధశృంగయుత = బంగారు మయమై ప్రకాశించుకొమ్ములతోఁ గూడిన - భూరిపయస్వినులు = చాలఁబాలిచ్చునవి - ఆలఁ = ఆవులను.

తా త్ప ర్య ము.

దశరథుఁడు తనయింటికిఁ బోయి నాందీకార్యముఁ దీర్చి యుదయమునఁనే లేచి తనప్రియపుత్రుల నుద్దేశించి బంగారుకొమ్ములగలిగి చాలఁబాలిచ్చు నావుల నాలుగు లక్షలను బాలుపిదుకుటకుఁ గంచుపాత్రముల నిచ్చెను.

కం॥ కొడుకులకొఱకై పెల్లుగ, విడిముడి బ్రాహ్మణుల కిచ్చె ♦ విధియై నల్వు
రొక్కడుకులతో దిక్పాలకు, లొడఁగూడి భజింప నీర♦జోద్భవుఁ డనఁగన్. ౧౨౭౧

విడిముడి = ధనము.

తా త్ప ర్య ము.

కొడుకుల నిమిత్తమై బ్రాహ్మణులకు శాస్త్రప్రకారము విశేషధనము దానము చేసెను. ఆవల నలువురుదిక్పాలురతోఁగూడిన బ్రహ్మయో యన నొప్పెను.

* 23 సర్గము. యుధాజిత్తు దశరథుఁ జూడ వచ్చుట *

క౦॥ ఏదినమున గోదానము, భూదయితుఁడు చేసె నల్ల♦పూఁటన చూడం
గా దశరథుఁ గేకయసుతుఁ, డాదటఁ జనుదెంచె, మేన♦యల్లుం భరతున్.
౧౨౭

ఏదినమున గోదానము జరగెనో యాదినమందే కేకయరాజుకుమారుఁడు తనమేనల్లుని భరతుని దశరథునిఁ జూడవచ్చెను.

ఉ॥ హత్తినప్రేమఁ దండ్రి దను ♦ నంపఁగఁ దోడ్కొనిపోవ నాయుధా
జిత్తరుదేరఁ గాంచి పతి♦నేమము నారయ నేమ మంచుఁ దాఁ
జిత్తమునంచుఁ దండ్రి దమి♦నేసె సుతోసుతుఁ జూడ, దానచే
నిత్తఱి వచ్చినాఁడ నృప! ♦ యేగితి ని న్గన నయ్యయోధ్యకున్. ౧౨౮

తండ్రి పంపఁగా మేనల్లునిఁ బిలుచుకొని పోవవచ్చిన యుధాజిత్తును జూచి దశరథుఁడు కేకయరాజు క్షేమము విచారింపఁగా క్షేమముగా నున్నాఁడని చెప్పి మాతండ్రి తనమనుమనిఁజూడ నాసగొని నన్నుఁ బంపఁగా నీ వయోధ్య యందే యున్నా వని తలఁచి యచ్చటికిఁ బోయితిని.

ఉ॥ అచ్చట విన్నవాఁడ నిట ♦ కందఱుఁ గూడి నృపాలచంద్ర! నీ
వచ్చుట పెండ్లికై, పరుగు♦పాఱితి నల్లునిఁ జూడఁగోరి నే
ముచ్చట మీఱ, నన్న విని ♦ మోదమునం దనభావగారిఁ దా
నెచ్చుగ నాదరించె ధర♦నీశ్వరుఁ డాజి యథార్హసత్కృతిన్. ౧౨౯

అచ్చట మీరంద ఱిచ్చటికిఁ బెండ్లికై వచ్చుట విని యెకాయెకిని నిచ్చటికి నల్లునిఁబెండ్లిని చూచుటకై పరువున వచ్చితిని అని చెప్పఁగా సంతోషించి తన భావగారినిఁ దగిన మర్యాదలతో దశరథుఁ డాదరించెను.

క౦॥ కొడుకులతో నారాతిరి, గడపి దశస్యందనుండు ♦ కడువేడుకలన్
బొడుపుమలఁ బ్రొద్దు దోఁచిన, వడి దీరిచి విధుల యజ్ఞ♦వాటముఁ జొచ్చెన్.
౧౩౦

ఆరాత్రి కొడుకులతో వినోదముగాఁ గడపి దశరథుఁడు తూరుపుకొండపై సూర్యుఁడుదయింపఁగాఁ గల్యకృత్యములఁ దీర్చి యజ్ఞభూమి ప్రవేశించెను.

కం॥ ఇమ్ముగుసొమ్ములు దాలిచి, తమ్ములతోఁ దాను భద్ర♦దం బగుసుముహూ
ర్తమ్మున ధృతకంకణుఁడా, స్తమ్మున వెలుఁగుచును రామ♦చంద్రుఁడు వచ్చెన్. ౧౨౬

అందములైన సొమ్ములు ధరించి తమ్ములతో విజయకరమైన మంచి ముహూర్తమునఁ జేతఁ దోరము ధరించి రామచంద్రమూర్తి వచ్చెను.

ఉ॥ మున్ను వసిష్ఠగాధిసుత♦ముఖ్యులు దో నడువంగ రాముఁ డా
జన్నపువాటిఁ జొచ్చుడును ♦ జయ్యన నేగి వసిష్ఠమూని వి
ద్వన్నుతు మైథిలుం గని య♦థావిధిమైఁ గృతకౌతుకుల్ సుతుల్
దన్ను భజింప నాజి యదె ♦ దాతనిమిత్తము నేచి యుండెడిన్. ౧౨౭

కౌతుకము = కంకణము.

తాత్పర్యము.

వసిష్ఠుఁడు మొదలయిన మునీంద్రులు ముందుగ నిలిచి తమతోడ రాఁగా యజ్ఞభూమిఁ బ్రవేశింపఁగానే వసిష్ఠుఁడు పోయి జనకరాజును జూచి శాస్త్రప్రకారము కంకణములు ధరించిన కొడుకులు తన్ను సేవింపఁగా దశరథుఁడు దాతనిమిత్తము కాచియున్నాఁడని చెప్పెను. ఇచ్చట యజ్ఞభూమి యనఁగా దాని సమీపమునఁ బెండ్లికై యేర్పడిన యుత్సవశాల యని యర్థము గ్రహింపవలెను.

కం॥ దాతయును బ్రతిగృహీతయుఁ, జేతఃప్రీతిమెయి నొకటఁ ♦ జేరినఁ గాదే
యాతలికార్యములగు, వి,ఖ్యాతి స్వధర్మంబు నిలుపు♦మా పెండిలిగాన్. ౧౨౮

ప్రతిగృహీత = దానము పుచ్చుకొనువాఁడు

తాత్పర్యము.

ఇచ్చువాఁడు పుచ్చుకొనువాఁడు నిరువురు నొకచోటఁ జేరినఁ గదా యీవలి కార్యములు జరుగఁగలవు. కావున నీ స్వధర్మము దాతచేయవలసిన కార్యము పెండ్లి జరగునట్లు చేయుము.

ఉ॥ ఇవ్విధి వానివల్క మిథి♦లేశ్వరచంద్రముఁ డామునీంద్రుతో
నెవ్వరు క్రొత్త? లిట్లు తడ ♦ వేటికిఁ జేసితి? రెవ్వ రడ్డమో?
యెవ్వరి యాజ్ఞ వేచెదరొ? ♦ యిమ్మహి యెల్లను మీఁదె యన్న వా
క్రువ్వఁగ నేల నాగృహముఁ ♦ గోవిద! జంకె స్వమందిరంబునన్. ౧౨౯

ఈ విధముగా వసిష్ఠుఁడు చెప్పఁగా జనకరాజు మునీంద్రా! యిక్కడ నెవ్వరు క్రొత్తవారు? ఇంత యాలస్యము మీరేల చేసి తిరి? ఇంతకును ముందే కార్యారంభము చేయకుండ నెవ్వ రడ్డము వచ్చిరి?

కార్యము జరుపుటకు నెవరి యాజ్ఞకై కాచియున్నారు? నా రాజ్యమంతయు మీదే యని ముందే చెప్పితినిగదా! అట్లుండ నిక నా యిల్లుమాత్రము మీదికాదా! తన యింటిలో జంకువానిను గలరా?

క౦॥ భూషితలై రుచిరవధూ, వేషంబుల నాదుసుతలు ♦ వేదికకడ సం
తోషమున నున్నవారు వి, శేషంబుగ వెలుఁగు నగ్ని ♦ చెలువున మీనీ! ౧౨౦

అలంకరించుకొని పెండ్లికూఁతుల వేషములు ధరించి నా నలువురు కొమారి తలు సంతోషముగ వేదియందలియగ్నివలె వెలుంగుచు వేదికడనే యున్న వారు.

క౦॥ ఇదె సిద్ధ మెల్ల మీకై, యెదురు గనుచు నున్నవాఁడ ♦ నేల తడయుఁగా? ముదితల నిలిపితి వేదిని, సదయులరై పెండ్లిఁ దీర ♦ సలుపుఁడు మీరల్. ౧౨౧

ఇదిగో సర్వము సిద్ధముగానున్నది. మీ రింకను రాలే దని మీరాకకై యెదురుచూచుచున్నాఁడను. ఏల యాలస్యముచేసెదరు? నేను జేయవలసిన కార్యము నాసుతలను వేదియొద్ద నిలిపినాను తక్కిన పెండ్లికార్యము చేయవల సినవారు మీరే.

క౦॥ జనకుఁ డిటు లాడ దశరథుఁ, డనిపెను దనతనయులను మహర్షులఁ గ్రతుశా లను వెండి వసిష్ఠుం గని, జనకుం డిట్లనియె నధిక ♦ సమ్మద మీరన్. ౧౨౨

జనకుఁ డిట్లుచెప్పఁగా నామాటలు వసిష్ఠుఁడు దశరథునకుఁ జెప్ప దూతలను బంపెను. అది విని దశరథుఁడు తనకొడుకులను మహర్షులను యజ్ఞశాలకుఁ బం పెను. అప్పుడు వసిష్ఠుం జూచి జనకుఁ డిట్లనెను.

తే॥ ఋషులతోఁగూడి యోమునీ ♦ వృషభ నీవు, రామునకును త్రిలోకాభి ♦ రామునకును నింపు దళుకొ త్త వేగ చే ♦ యింప వయ్య, యింక వై వాహిక క్రియా ♦ బృందమెల్ల. ౧౨౩

మునీంద్రా! యీఋషులతోఁగూడి నీవు త్రిలోకాభిరాముఁడైన రామచంద్ర మూర్తికి శీఘ్రముగా సంతోషముతో వివాహసంబంధమైన కార్యములనన్నిటిని జేయింపుము.

సీ॥ అనిన వల్లెయటంచు ♦ ననఘుఁడు గాధిపు, త్త్రుఁడు శతానందుండు ♦ తోడుపడఁగఁ జలువపందిరిలోన ♦ శాస్త్రోక్తవిధి వేదిఁ, గల్పించి పుష్పసు ♦ గంధతతులఁ గై సేసి మెఱుఁగుబం ♦ గరుపాలికలతోడ, సాంకురంబు లయి శో ♦ భావహ మగు ఛిద్రకుంభములతోఁ ♦ జిగురుళు నొ ప్పగు, మూఁకుళ్ళతోడుత ♦ మోహనముగ
ఆ॥ ధూపయుక్తమైన ♦ ధూపపాత్రములతో , వఱలు చున్నస్రుక్కు ♦ వములతోడ నర్ఘ్యలాజపూరి ♦ తాచ్ఛపాత్రములతో, నక్షతలను నించె ♦ నపుడు వేది. ౧౨౪

సాంకురములు = మొలకలెత్తినవి. లాజలు = పేలాలు. వేది = తిన్నె - అరుఁగు.

గార్హపత్యాగ్నికిని ఆహవనీయాగ్నికిని నడుమ వేయఁబడిన యరుఁగు వేది యనఁబడును. దీనియందు హోమమునకుఁ గావలసిన పదార్థము లుంచఁబడును.

తా త్ప ర్య ము .

అనిన వసిష్ఠుఁ డట్లే చేసెద ననిన విశ్వామిత్రుఁడు శతానందుఁడు తనకు సహాయపడుచుండఁ జలువపందిరిలో శాస్త్రప్రకారము వేదిని దీర్చి పూలతోఁ బరిమళద్రవ్యములతో దాని నలంకరించి మొఱయుచున్న బంగారుపాలికలతోను, మొలకలెత్తిన శుభకరమైన యడుగులేని పాత్రములతోను, జగుళ్లుగల మూఁకుళ్లతోను, ధూపముతోడి ధూపపాత్రలతోను, స్రుక్కులు స్రువములు అర్ఘ్యము పేలాలు వీనితోనిండిన స్వచ్ఛపాత్రములతోను, పచ్చనియక్షతలతోను వేది నిండించెను.

మూఁకుళ్లు ఏక - మూఁకుడు , బహు - మూఁకుడులు. "లువర్ణంబునకు ముందున్న యసంయుక్తంబులై యనంతంబులయిన డ-ల-ర లకు నలఘుల కారంబు బహుళంబుగ నగు. ఉ.—మూఁకుళులు."సు. వ్యా.ఆచ్ఛిక ౩౦-౩౧. మూఁకుళ్లు.

ఆ॥ మంత్రపూర్వకముగ ♦ మంచి దర్భలఁ బర్చి, విధిహితంబుగాఁగ ♦ వేదియందు
నగ్ని నుంచి వేల్చె ♦ నందు వసిష్ఠుండు, నంత జనకరాజు♦హర్షయుక్తి ౧౨౫౫

మంత్రములు చెప్పుచు పరిశుద్ధములైన దర్భలఁ బఱచి శాస్త్రోక్తరీతి వేదియందు నగ్ని నుంచి వసిష్ఠుఁడు హోమముచేసెను.

సీతాకల్యాణఘట్టము.

కం॥ సీతను సర్వాభరణో, పేతను దా నిలిపి నగ్ని♦ కెదురుగఁ గౌస
ల్యాతనయుని కభిముఖముగ, శ్రోతలనాథుండు రాము♦చంద్రుని కనియెన్.
౧౨౫౬

సర్వాభరణోపేతను = సమస్త భూషణములతోఁ గూడినదానిని.

తా త్ప ర్య ము .

అన్నివిధములయిన యలంకారములతోను బ్రకాశించు సీతను నగ్ని కెదురుగ శ్రీరామచంద్రమూర్తి కెదురుముఖముగ నిలువఁబెట్టి జనకమహారాజు శ్రీరామచంద్రమూర్తితో నిట్లనెను.

కం॥ ఈసీత నాదుకూఁతురు, నీసహధర్మచరి దీనిఁనిం గైకొనుమా
కౌసల్యాసుత! నీకును భాసురశుభ మగు గ్రహింపు ; పాణిం బాణిన్. ౧౩౮

అర్థము.

కౌసల్యాసుత = కౌసల్యాకుమారా యని జనకుఁడు శ్రీరామచంద్రమూర్తిని సంబోధించుచున్నాఁడు స్త్రీపేరు చెప్పి పిలువకుండిన వాఁడుకపేర రామా యని పిలువరాదా? దశరథకుమారా యనఁగాదా? యనిన నవిరెండును నిప్పుడు సరిగావు. పరశురామునకు రాముఁడని యున్నట్లు లాపేరుగలవారు సభలో మఱి యెవ్వరైన నున్నారేమో వారి నెవ్వరినైనఁ బిలుచుచున్నాఁడేమో తన్నుఁ గాదేమో యని రామచంద్రమూర్తి విని వినక యుండునేమో? దశరథకుమారా యని పిలిచిన లక్ష్మణభరత శత్రుఘ్నులు కూడ దశరథకుమారులేకదా! అండఱు 'నో' యనిన నేమి జేయవలయును? కౌసల్యాసుత యనిన నట్టి సందేహములకుఁ గారణము కలుగదు.

ఈ సీత - సీత సిగ్గుచే నా చేతిని బట్టుకొమ్మని తానై చేయి చాఁపదు. రామచంద్రమూర్తియో తానై చేయిచాఁచి సీతచేతిని బట్టుకొనబోయినఁ బెండ్లికాకముందే యెంతస్వాతంత్ర్య మబ్బా! ఎంత కాముకుఁడు రామచంద్రుఁడని లోకులు తలఁతు రని బిడియపడు నని తలఁచి జనకుఁడు తానే సీతచేతిని రామచంద్రమూర్తివైపునకుఁ జాఁపి యీ సీత యని చెప్పుచున్నాఁడు.

అలంకరింపఁబడిన కళ్యాణమంటపమందు నలువైపుల నిలువుట్టద్దాలు వేయఁబడి యుండుటచే నన్నిటియందు నన్ని సీతారూపములు కానరాఁగా నిజమైన సీత యేదియో తెలిసికొనలేక నలుదిక్కులు చూచు రామచంద్రమూర్తికి భ్రమదీర జేయిసాఁచి యీసీత యని చూపించి చెప్పుచున్నాఁడు.

'ఊరక సీతను వరింపుము' అని చెప్పిన నండఱు స్త్రీలలో సీత యెవ్వతెయో? యెవతెచేతిని బట్టుకొనును? కావున నట్టిసందేహమున కెడము లేకుండునట్లు ఈసీత యని చెప్పుచున్నాఁడు. 'అతిరూపవతీ సీతా' యన్నట్లు సౌందర్య సౌకుమార్యలావణ్యాదులయందు నండఱుస్త్రీల నతిశయించియుండు నీసీతను.

ఎదురుగానుండు బాలిక నీకుఁ గానరాలే దని నేను ఈసీత యని చెప్పరాలేదు. నేను జెప్పెడుమాటలయర్థము గ్రహింపుము. నేను ఈ యని నిర్దేశించుచున్నా నని తలంపకుము. ఈ సీతి యనఁగా ఈ యగు సీత యని యర్థము. నీవెప్పుడు శివునివిల్లు విఱిచితివో నీవు శివునికంటె గొప్పవాఁడ వని విష్ణువని గ్రహించితిని. అట్టినీకుఁ బూమరకన్యను దెచ్చి నే నిత్తునా! సీత ఈ యనఁగా: ఈసీతయే లక్ష్మీదేవి యని యనపాయిని యని తలంపుము. నీ వవశ్యము గ్రహింపఁదగినది. ఈసీత = ఈ యగు సీత - 'ఈకారోబ్జదళే లక్ష్మ్యౌ' మ్మని నానా.

ఈసీత: రామా నీవేమో "పుంసాం మోహనరూపాయ" యని మహాసుందరపురుషుఁడ నని గర్వించుచున్నావు. ఈమె యెంత సౌందర్యవతియో యిటు చూడుము. నీకంటెఁ దక్కువైనది కాదు

సీత: సీత యఁట. అబ్బే! యిది యేమి పేరని యెంచకుము. సీత యనఁగా నాఁగటిచా లని కదా నీవు తలంచితివి! నాఁగటిచాలు భూమిని భేదించుకొని యెల్లరూపములగల దగునో యట్లు యీమెయు భూమిని భేదించుకొని వచ్చుటచే సీత యను పేరు ప్రఖ్యాత మయ్యెను. దీనివలన వామె యాభిజాత్యము దెలియ నగును.

కాఁపువానికృషిని ఫలింపఁడను వానికి ఫలము గలిగించుఁది సీతయేకదా (సీత = నాఁగటిచాలు) అట్లు నీప్రాయుకార్యము లన్నియు నీమెవలననే ఫలవంతములు కావలసియున్నవి. ఈమెసాహాయ్యము లేక నీవు నీయుక్తిని వ్యర్థము. తాన ఫల మేమియు నాసింపక ఫలముల గలిగించి యాఁకు ఫలములు ల్లకర్షింపఁకే యిచ్చుట్లు లీమెయుఁ ప్రతిఫలా పేక్ష లేక నీకు సాహాయ్యమొనర్చినది.

అకాశగంగానదిశాఖ యగు సీ యేవిధమున నొకసారి తన్ను సేవించిన పాపములను ధ్వంసము సేయునో యట్లులే యీ సీత నన కొక్కసారి నమస్కారము చేసినవారిపాపములను ధ్వంసము చేయును "వేదాహ మేతం పురుషం మహాంతం" అనుదానిని రామపర్యాయమున 'అహం వేద్మి మహాత్మానం' అని చెప్పినట్లు లిచ్చట సీతావిషయమందును ఛాందోగ్యోపనిషత్తు ఎనిమిదవ ప్రపాఠకము మూఁడవ ఖండమందలి యర్థమును 'ఇయం సీతా-సీతా ఇయం-సీతేయం' అను పదములచే వాల్మీకి తెలిపెను.

"తానిహవా ఏతాని త్రీణ్యక్షరాణి స, తీ, య, మితి తెద్యత్స త్తి దమృత మిథ యత్త స్మా ర్యమథ యద్యం తేనోభే యచ్ఛతీ యతినోభే యచ్ఛతి తస్మాద్య మిహారిహార్వా ఏవం విత్స్వర్గే లోకమేతి"ఁగి.

"తానిహ వా ఏతాని బ్రహ్మణో నామాయరాణి త్రీణ్యేతాని స, తీ, య, మితి సకార, స్తకారో ఽయమితి చ ఈకార స్తకారే ఉచ్చారణార్థోనుబంధః ప్రశ్లేష నైవాక్షరేణ పునఃప్రతినిర్దేశాత్. తేషాం తత్ తత్ర యత్సత్ సకారః తదమృతం సత్యబ్రహ్మ అమృతవాచకత్వా దమృతమేవ సకార స్తకారాంతో నిర్దిష్టః. అథ యత్తి తకారః తి స్మర్యం అథ యద్యమకారం తేనాక్షరేణా మృతమర్త్యాభ్యాం పూర్వే ఉభే అక్షరే యచ్ఛతి యమయతి నియమయతి వశీకరో త్యాత్మనేత్యర్థః" — శంకరభాష్యము.

శంకరభాష్యప్రకారము పరబ్రహ్మవాచకమైన సత్యమ్ అను వాచకమందు స-త్-యమ్. అను మూఁడక్షరములు గలవు. ఆ మూఁడు స-తి-యమ్ గా

గ్రహింపవలయును. సత్ బదులు స తకారముమీఁది ఈకార ముచ్చారణసౌకర్యార్థముగ నైన యనుబంధము. సకారము అమృతము. తకారము మర్త్యము. అమృతమును మర్త్యమును రెంటిని యమించునది యనగా నియమించునది యమ్ . యస్ మర్త్యత్వమును అమర్త్యత్వమును గలుపునది. /

రంగరామానుజ భాష్యప్రకారము "తానిహ వా ఏతాని త్రీణ్యక్షరాణి సత్యమితి. సత్ - తి - యమ్ - ఇతి సత్యనామ త్ర్యక్షరాత్మకమిత్యర్థః. తద్య త్సత్త దమృతం అథ యత్తి తన్మర్త్యం- అత్రామృతమర్త్యశబ్దాభ్యాం చేతనాచేతనే నిర్దిశ్యేతే. అథ యదంతే నోభే యచ్ఛతి. అమృతత్వమర్త్యత్వ రూపేణో పలక్షితే ఉభే యచ్ఛతీతి య మిశ్యర్థః. య దనే నోభే యచ్ఛతి తస్మా ద్యం- అనేన చేతనాచేతనత్వరూపణ ఉపలక్షితే ఉభయతో యచ్ఛతి తస్మా ద్య మిశ్యర్థః.

ఈవ్యాఖ్యానప్రకారము - సత్ = అమృతము - అనఁగా చేతనములను, తి = యనఁగా మర్త్యము= అచేతనములు- యమ్ అనునది రెంటిని నియమించునది - దీనివలన సత్తియం సత్యంచేతనాచేతనముల నియమించునది యయ్యెను.

మధ్వాచార్యభాష్యమున సత్య మనుశబ్దంబున సత్, తి, యమ్ అనుమూఁడక్షరములు గలవు. సత్ = అమృతమును (ముక్తజీవులను) తెలుపును. తియగునది మర్త్యులను (ముక్తులుగాని జీవులను) దెలుపును యమ్ అనునది (ముక్తాముక్తజీవులను) నిరుదెగలను నియమించునది యని యర్థము అని కలదు.

వీనివలన సతియం అనుటకు మర్త్యులుగానుండు కర్మబద్ధజీవులకు నమర్త్యత్వమును బొందించునది యనియు, జీవులను బ్రకృతిని నియమించునది యనియు ముక్తాముక్తుల నిరువుర నియమించునది యనియు నేర్పడెను.

వీనివలన సతియం సేతువుపంటి దయ్యెను. 'ఏష సేతుర్విధరణ' యని శ్రుతి కలదుగదా. సేతు వనఁగా సడ్డగించునది యని యర్థము చేయరాదు. ఏటికో సముద్రమునకో యీ యొడ్డున నవ్వలవారిని నాయొడ్డునఁ జెర్చుటకు సాధనమైన దని యర్థము గ్రహింపవలెను. అట్లే దేని సాహాయ్యమున మర్త్యులమర్త్యులగుదురో యది సతియం - సీతేయం యన-చో నీయర్థమునే గ్రహింపవలయును. సకారముమీఁది ఈకారము, తకారము మీఁది ఏకారము దీయఁగా స-తి-యం అని యేర్పడును. సేతువు చేయు కార్యమెకదా పురుషకారభూతమైన లక్ష్మి సీత చేయునది.

శ్రీసాత్వతసంహితయందు "యా మాలంబ్య సుఖే నేమం, దుస్తరంహి గుణోదధిం, నిస్తరం త్యచిరేణైవ, వ్యక్తధ్యానపరాయణా." ఎవతెను నాధార

ము చేసికొని దాఁటరాని ప్రకృతి గుణసముద్రమును సుఖముగ శీఘ్రముగ వ్యక్తిస్వరూపమందు ధ్యానాసక్తులైనవారు తరింతురో.

చేతనాచేతనముల కన్నిటికి నీశ్వరి లక్ష్మీకదా. ఆమెయే "రాఘవత్వే భవే త్సీతా" యని విష్ణుపురాణోక్తి గలదుగదా.

"శ్లో॥ యథా మయా జగద్వ్యాప్తం, స్వరూపేణ స్వభావతః, తయా వ్యాప్త మిదం విశ్వం, నియంత్రీ చ తథేశ్వరీ" నేను ప్రపంచమందు గుణముచేతను రూపముచేతను ఎట్లు వ్యాపించియున్నానో లక్ష్మియు నట్లే వ్యాపించియున్నది. సమస్తప్రపంచమునకు నామెయే నియంత్రి. ఈశ్వరి. కావున నీరక్షణబిరుదము సార్థక మీమెవలననే కావలసియున్నది.

ఈసీత - నీవు కౌసల్యాసుతుఁడవు. కావున యోనిజుఁడవు. ఈసీత యయోనిజ. కావున నాభిజాత్యమందు నీకంటె దక్షుఁవైనది కాదు.

సిద్ధాశ్రమమందు నీమెనిషయము విన్నదిమొద లాసీత నెప్పుడు చూతునా యని యే సీతనుగుఱించి యేకారుచుంటివో యాసీతయే యీసీత.

మిఱుమిట్లుకొలుపు విశేషకాంతిగల మెఱుపువంటి పదార్థము తళుక్కున మెఱసినపుడు అవయవమైన కాంతి కనఁబడునేకాని అది దేనికాంతియో యది కనఁబడదు. అట్లులే మెఱుపుఁదీఁగవంటి సీతను జూడఁగానే యాకాంతి రామచంద్రమూర్తి మిఱుమిట్లుకొనఁజేయుగా దృష్టించి చూడలేక తికమకగొను రామచంద్రమూర్తికి ఈసీత యని చూపించెను.

శ్రీరామచంద్రమూర్తి సీతాచరిత్రము విన్నది మొదలు తదేకధ్యాననిష్ఠుఁడై యుండుటచే నిరంతరభావనాబలంబు 'పాసాదే సా, పర్వతపథచసా, పృష్ఠశ స్సా, పుర స్సా' "మేడయందు నామె, త్రోవత్రోవయందు నామెయే, వెనుక నామె, ముందు నామె" యన్నట్లు లామెయు గనుచుండినవాఁడగుటచే నప్పుడును మోహపరవశత్వముచే దిక్కులుచూచు రామచంద్రమూర్తికిఁ దానిచ్చునట్టి సీత యీమెయే యని సీతను జూపించుచున్నాఁడు.

సీత – రామా! యీమె సీత కావున భూపుత్రి. కారణగుణములు కార్యమందుండును గావున భూమి యెట్లు క్షమయో = ఓర్పుగలదో, సర్వంసహాయో = సర్వమును సహించునదియో, భూతధాత్రియో = సర్వభూతముల ధరించునదియో, విశ్వంధరియో = సమస్తమును భరించునదియో, ఎట్లు మహియో = పూజింప యోగ్యరాలో యట్లులే యీమెయు నెన్నికష్టములకైన మాఱుమాటచెప్పక గొణగక యుండునది. ఎవరెన్ని యపరాధములు చేసినను సహించునది. అపరాధము క్షమింతురనుట నీ క్షమ. దానివలన నీకప

రాధజ్ఞానము గలదు. ఈమెకు నపరాధ మనునట్టిది యేదో యెఱుంగ ననియీమె న్రతము. తన్ను లోకులు గడ్డిపాఱలతో గ్రవ్వినను తనపై మలమూత్రములు విడిచినను గాళ్ళ దన్నినను భూమి యెట్లు సహించియుండునో యట్లే యెవరెంత తనపట్ల దోషము చేసినను 'నకశ్చి న్నాపరాధ్యతి' అపరాధము చేయనివాఁడు లేఁ డని యితరులయపరాధములు లెక్కింపక వారికి మేలే చేయును.

ఈమె లక్ష్మీ కావున సర్వభూతములు ధరించినది. భరించునది. కావున సీతను గౌరవింపఁ దగినదే

ఈమె సీత కావునఁ దల్లిలేనిది తల్లిలేని బిడ్డ యెట్లు లాదరింపఁ దగినదో యట్లు లిమెయు నాదరింపఁ దగినది

భూమి రత్నగర్భ కావున భూమియందుఁ బుట్టిన యీమె స్త్రీరత్న మని తలఁపుము. రత్నము నెట్లు గౌరవింపవలయునో యట్లు గౌరవింపుము. భూమి వసుమతి కావున నిమెను బగిపఱతలాక యని తలఁపుము నీ వింద్రనీల మవుదువు గాక. మాఁచంగారు లేక యింద్రనీలము ప్రకాశింపదుగదా! కావున నీవు లోకమునఁ బ్రకాశించుటకు నీమెసాంగత్య మనివార్యము. ఈమె సాంగత్యము లేదేని నీవు వేరు ప్రతిష్ఠ నామరూపములు లేక యుండవలసినవాఁడవే. "అనర్ఘమపి మాణిక్యం హేమాశ్రయ మపేక్షతే" మాణిక్య మెంత ఖిలగిలదైనను బంగారు నాశ్రయము కోరును

'నాదు కూఁతురు.'

నాయొక్కకూఁతురు. ఈమెచేసు సీత యఁట! భూమిలో దొరికిన దంటివి. ఇట్టిదానికిఁ దల్లియెవఁతె? తండ్రి యెవఁడు? అట్టివారు లేనిదానిని నే నెట్లు పెండ్లియాడవచ్చును 'పితృహీనాం పితృశ్చ మూఢృత యని కలదుగదా యంచు వేమో. ఈమె నాకూఁతురు

నాకూఁతు రీమె యని సగర్వముగా జెప్పుచున్నావే, నీవిశేష మేమందు వేమో.— నీవు రాజమాత్యుఁడ వవుటచే నెప్పుడో యేదో ప్రజలకు మేలైన కార్యము లుచేసి యదియును వారివలనఁ బ్రతిఫలముపొంది సంతోషపెట్ట ప్రజల రంజింపఁజేయువాఁడవు. నేనో ప్రజలను సర్వకాలసర్వావస్థలయందు వారివలనఁ బ్రతిఫలముఁగోరక జనకునివలె యోగక్షేమభారము వహించి కాపాడువాఁడను గనుక నన్నందఱు జనకుఁడనియే తలఁచుచున్నారు పిలుచుచున్నారు.

౭. 'కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయ' యన్నట్లు సదాచారసంపత్తికి, యోగవిద్యకు, జ్ఞానసిద్ధికి నేను బ్రసిద్ధికెక్కినవాఁడను.

'గొప్ప తపస్సుచేసి నిన్నుఁ గంటి' నన్నట్లు నే నెంతో తపస్సు చేసి సీతతో సంబంధము చేయఁగోరి యీమెను గంటిని నీ నిమిత్తమై నీ తల్లిదండ్రు లెంత తపస్సు చేసిరో యంత నేను జేసియున్నాను.

నాకూఁతురు = నీ తల్లిదండ్రులు గొప్పతపస్సులుచేసి యజ్ఞములుచేసి నిన్నుఁ బుత్రుఁ గాంచిరి. నేను దపస్సుచేసి 'పుత్రా చ్ఛతగుణం పుత్రీ' కొడుకు కంటె నూఱంతలు కూఁతురు మేలని యుండుటచే నీమెను గంటిని. నీ తల్లి దండ్రుల తపస్సెక్కువో నా తప స్సెక్కువో యాలోచింపుము.

నీ తండ్రి రాజసుఁడు. పామరుఁడు. కామకుఁడు. ఈమె తండ్రి యగు నేనో శ్లో॥ అనంతం బత మే విత్తం, యస్య మే నాస్తికించన।మిథిలాయాం ప్రదీప్తాయాం నమే కించి త్ప్రదహ్యతే॥ నాకు మితిలేని ధనము గలదు. ఐననేమి? అందు నాది కొంచెమైనను లేదు. కాలిపోవు మిథిలయందు నా దేదియుఁ గాలిపో లేదని చెప్పినవాఁడను నేను. నీ తండ్రి గొప్పవాఁడో యీమెతండ్రి గొప్పవాఁడో యాలోచింపుము.

ఇట్టి నాకూఁతురు గావున నెట్లు ప్రేమింపవలయునో యట్లు ప్రేమింపుము సీత యనుటచే జన్మపరిశుద్ధియు, నా కూఁతు రనుటచే నావాసపరిశుద్ధియుఁ దెలుపఁబడెను.

'నీ సహధర్మచరి'

అయ్యా! నీకొమార్త ప్రతిష్ఠ, పేరుపెంపు, నీపేరుపెంపు చెప్పుకొంటివి. సంతోషమే. కాని నావిషయమునం దెటు లుండునో యనెదవా? అది నీవాలోచింపవలసినపని లేదు. ఈమె నీసహధర్మచరి. నీవేది ధర్మ మని చేసెదవో యట్టి ధర్మమందు నీమె నీకుఁ దోడైయుండి యాకార్యము నిర్వహింపఁగలదు. నీవు నీతండ్రివాక్యమును బాలించు నట్లు లీమెయు నా వాక్యమును బాలించి నీకు ధర్మకార్యములం దన్నిటఁ దోడై యుండును. కావునఁ బరిగ్రహింపుము. నీసహధర్మచరి = చెప్పిచెట్టిన బుద్ధి, కట్టి యిచ్చిన సద్ది యెన్నాళ్లుండునందువా? నాబోధప్రకారము నాబలవంతమున నీసహధర్మచరి యని తలంపుకుము. ఈమె లక్ష్మీదేవి యని ముందే చెప్పితిని గదా. నీసహధర్మచారిత్వ మీమెకు స్వభావసిద్ధము నీకైంకర్యమే యీమెకు స్వరూపము. సృష్టియందుఁగాని రక్షయందుఁగాని సంహారమందుఁగాని యీమె నీకు సర్వకాలసర్వావస్థలఁ దోడై యుండునది అని యీమె స్వభావము చెప్పితిని గాని స్వభావముచే గుణవతి గానట్లు నాబోధచే నగునట్లు నేను జెప్పలేదు. నీసహధర్మచరి యని యంటివే యిది వివాహము పూర్తియయిన తర్వాతఁ గదా నీ యని చెప్పవలయును. ఇంకను నాది కాలేదు గదా యందువా? సర్వహృదయముల నాకర్షించు నీసౌందర్య మనువలచే నీమెను వలలో వేసికొంటివి. ఏనాఁడు నీవు విల్లు విఱిచితివో యానాఁడే యీమె నీసొత్తయ్యెను. ఈ వివాహకర్మము శాస్త్రమర్యాదారక్షణార్థము. అదియునుగాక యీమె యెప్పటికి నీసొత్తేకదా. ఈ వివాహలీల లోకవిడంబనార్థమే. కావున నీసొత్తు నీవు తీసికొమ్మని చెప్పుచున్నాను.

ప్రాజాపత్యవివాహమందు నీసహధర్మచారిణి యని చెప్పుటయే సంయోగ మంత్రము. సంయోగ మంత్ర మనఁగా ముఖ్యమంత్రము. "శ్లో॥ సహోభా చరతం ధర్మ, మితి వాచానుభాష్యచ! కన్యాప్రదాన మభ్యర్చ్య, ప్రాజాపత్యో విధిః స్మృతః" మీరిరువురు గలిసి ధర్మ మాచరింపవలసినది. వేఱువేఱుగాఁ గూడదు - అని కన్యాదాత చెప్పఁగా వరుఁడు, "అహం గృహస్థాశ్రమ ఏవ ధర్మం చరిష్యామి నాన్యాశ్రమస్థ ఇతి వరం ప్రతిశ్రావ్య" "నేను గృహస్థాశ్రమ ధర్మమంటే చరించెదను. వే ఱాశ్రమమం దుండను." అని చెప్పవలయును. ఇది యీ వివాహమున ముఖ్యవిషయము.

ఇప్పుడు వివాహములందు "ధర్మేచ, అర్థేచ, కామేచ నాతిచరితవ్య" యని కన్యాదాత చెప్పఁగా 'నాతిచరామి' అతిక్రమించిపోను అని వరుఁడు ప్రమాణము చేయుచున్నాఁడు.

కైకొనుమా - నాసహధర్మచారిణి యైనచో వచ్చి నాయింట నుండు మనుము ధర్మకార్యములు చేయనిమ్ము. నేను జేయవలసిన దేమున్న దనెదవేమో? నీవు పరిగ్రహింపుము.

పరిగ్రహింపు మనఁగా నిరాకరింపకుండుట యనుమతించుట మాత్రము కాదు. కై + కొనుమా = పాణిగ్రహణముచేసికొనుము. నాపూర్వపరిగ్రహ మని లక్ష్మీ యని యనాదిగా నాతోడనుండునది యని యంటివే నాసొత్తు నేను గ్రహించుట యందు నీమధ్యవర్తిత మేమి? నీవిచ్చునది యేమి నేను దీసికొనునది యేమి? నావస్తువు కాకుండినఁగదా నీ విచ్చుట, నేను దీసికొనుట యందు వేమో? ఇది లోక విడంబనార్థము. మీయిరువుర రహస్యము నాకుఁ దెలియునుగాని తక్కినవా రేమి యెఱుఁగుదురు? ఊరక నీవు పిలుచుకొని పోయిన దాసివలె భోగినివలె లోకులు దలంతురుగాని ధర్మపత్నియనియెఱుంగలేరు. కావున నీవు పాణిగ్రహణముచేసికొనుము. సత్యము మనకుఁదెలిసి యున్నప్పుడు లోకము లేడమనకేమి పని యందువేమో? మీ రవతరించినది యేల? మనుష్యరూపముల మనుష్యవర్తనమున మనుష్యులకు హితము ధర్మము బోధించుటకే కదా. అట్టి నీవు శాస్త్ర మార్గము వదలి లోకవృత్త మనుసరింపక స్వేచ్ఛగా వర్తించిన లోకులందఱు అట్లే చేయుదురు ఏమనిన 'రామచంద్రమూర్తి చేయలేదా, మేము చేసిన నే' మందురు అట్టి యపవాదము నీకు వచ్చును. లోకము చెడును. ధర్మపత్నీ గౌరవ మీమెకు లేకపోవును. కావునఁ బాణిగ్రహణమునఁ బరిగ్రహింపుము. లోకమర్యాద, శాస్త్రమర్యాద ననుసరించి కన్యాదాత యియ్యవలె. వరుఁడు పరిగ్రహింపవలెఁ గావున నే నిచ్చెదను. నీవు పరిగ్రహింపుము.

కైకొనుమా = నా గురువు వాక్యము పాలించుటకై విల్లెక్కిడితిని. అది విఱిగెను. కాని మీ పిల్ల నిమ్ము విల్లెక్కుపెట్టెదనని ముందొడంబాటు లేదు గదా. ఇప్పుడు నన్నేల పాణిగ్రహణము చేసికొమ్మని బలవంతపెట్టెదవు. ఇచ్చుటయందు నీ కెంత యధికారము గలదో పుచ్చుకొనుటయందు నా కంత యధికారము గల దందువా? కాదు నేను సాధనను కాని విల్లు మోపెట్టిన వానికి నాకన్య నిచ్చెద నని వాగ్దానముచేసి యున్నట్లు ముందే చెప్పితినిగదా! కావున నీకు ఫలమం దాస లేదేని యీ కార్యమునకుఁ బూనుకొనకు యుండ వలసి యుండెను. కార్యముచేసి ఫలాభవము వల దనినఁ దప్పునా? అట్లు చేసిన నన్నసత్యవాదినిఁ జేసినవాఁడ వగుదువు గదా! నీ తండ్రిచే నీవసత్య మాడించుట నికెట్లు తగదో యట్లులే నాచే సనత్యమాడించుట నీకుఁ దగదు. నేను రాజ నని కైకొనుము అని విధిగ శాసింపలేదు. ఈ కన్యాదాన ఫలమునఁ దరింతును గాక యని కైకొనుమా యని ప్రార్థించుచున్నాను. కావున నాప్రార్థన మంగీకరించి కృతార్థునిఁజేయుము. లోకమున వివాహమాడఁగోరిన వరుఁడు కన్యాజనకునియొద్దకు వచ్చి నీకన్య నాకిమ్మని యడుగుట మర్యాద. అట్లుండ నేనై నాపిల్లను నీ కిచ్చెదను, పరిగ్రహింపు మనిన నీ కేల యింత బిగువు

'నీకు ను భాసు రశు భ మగు.'

అయ్యా! నీప్రార్థన మంగీకరించి నేను నీకన్యకు పాణిగ్రహణమునఁ గైకొంటినేని నీకు కన్యాదానలాభము గల దంటివి. నీకన్యయుఁ దగిన వరుఁడు లభించె నని సంతోషించును. నిజమే కాని నా కేమి మేలు - అందువా.

నీకును జగత్ప్రసిద్ధమైన మేలు కలదు ఈమెకు పరిగ్రహించినచో నన్ని యాశ్రమములలోను శ్రేష్ఠమైన గృహస్థాశ్రమమును స్వీకరించినవాఁడ వగుదువు అదియొక పురుషార్థసాధనము గదా. 'దారసంగ్రహాబు ధరణీశ రతి పుత్రఫలము' అన్నట్లు లీలాసౌఖ్యము కలుగుటయేకాక వంశాభివృద్ధి యగును. కావునఁ బితరులు సంతోషింతురు. పరలోకసుఖము కలదు. ఈమెను నీవు గ్రహించిననే నీవు శ్రీరాముఁడ వగుదువుగాని యీమె లేకున్న నీవు శ్రీరాముఁడు కానేరవు. అశ్రీకరాముఁడ వగుదువు.

నీవు శిష్టరక్షణము దుష్టశిక్షణము ధర్మస్థాపనము చేయవలసినవాఁడవు. ఈ కార్యము లీమెతోడ్పాటు లేక చేయఁజాలవు కావున నీకీర్తిప్రతిష్ఠలకై యీమెను గ్రహింపుము.

శుభమగు = నేను తపోబలముచే నిగ్రహానుగ్రహశక్తి గలవాఁడను. కావున నీకు మేలుకలుగ మంగళాశాసనము కావించుచున్నాఁడను.

రామచంద్రమూర్తి సౌందర్యవిశేషముఁ జూచి యెవరైన దృష్టిపెట్టుదురో యని దృష్టిదోషపరిహారార్థము మంగళాశాసనముఁ గావించుచున్నాఁడు. నీ కెంతోపుణ్య మగునుగాక నాన్ప్రతముఁ బరిపాలింపుమని ప్రార్థించుచున్నాఁడు.

'గ్రహిం పు పా ణిం బా ణిన్'

రామా! యిప్పుడు నేను జేయవలసిన దేమి యనెద వేమో నీవు చేయవలసినది మఱి యేమి లేదు. ఈమె పాణిని నీపాణిచేఁ బట్టుకొమ్ము ఆమెచేయి సాచినఁగదా యందువేమో, అట్లుగాదు. సీత కన్య, ముగ్ధ, కావున లజ్జపడును. కావున నీవే యామెపాణిని బట్టుకొమ్ము నీవుచేసిన యిపరాధమునకు నీపై నామె ప్రణయకోపము వహించెనేని యపుడు శయ్యాగారంబునఁ బాదములు పట్టుకొందువు గాని యిప్పటికి చేతినే పట్టుకొమ్ము.

సన్నిగల్లు క్రొక్కించునపుడు పాదము పట్టుకొందువు ఇప్పటికిఁ గేలు పట్టుకొమ్ము. రామా! శివునివిల్లే యతి కఠినము దానిని విఱిచిన నీ చేయి యింక నెంత కఠినమో. అట్టి హస్తముచే నావింటని బట్టనట్టలీమె హస్తమును బట్టుకుము. ఈమె బాల, సుకుమారి. కావున మెల్లఁగాఁ బట్టుకొనుము

నే నెప్పుడీమె వక్షమునందే ధరియించియుండువాఁడనే అంతకంటెఁ జేతిని బట్టుకొనుట యెక్కువయా యందువేమో. నిత్యవిభూతియందు నీ వల్లుండినను లీలావిభూతియందు మనుష్యలీల వర్తింపుము.

పాణిం బాణిః = 'గృహ్ణామి తే సుప్రజాస్త్వాయ హస్తం' మని మంత్రపూర్వకముగ నీమెపాణిని నీపాణిచేఁ బట్టుకొమ్ము. "శ్లో॥ శరః క్షత్రియయా గ్రాహ్యః ప్రతోదో వైశ్యకన్యయా। వసనస్య దశా గ్రాహ్యా శూద్రయోత్కృష్టవేదనే." మనుస్మృతి 3-౪౪ నందు క్షత్రియస్త్రీ మగనిబాణముకదా పట్టుకొనవలయు ననిన నది యసవర్ణవివాహవిషయమే. క్షత్రియస్త్రీ బ్రాహ్మణుని వివాహమాడునపు డాబ్రాహ్మణుఁడు పట్టుకొన్న బాణమును నది పట్టుకొనవలయును గాని సవర్ణవివాహములందుఁ బాణిగ్రహణమే విధి "శ్లో॥ పాణిగ్రహణ సంస్కారః సవర్ణాసూపదిశ్యతే।అసవర్ణాస్వయం జ్ఞేయో విధిరుద్వాహకర్మణి"-మను.3-౪౩. పాణిగ్రహణసంస్కారము సవర్ణవివాహములందుఁ జెప్పఁబడెను. అసవర్ణవివాహములందు 'శరః క్షత్రియయా' యనువిధి ననుసరింపవలెను. "శ్లో॥ పాణిర్గ్రాహ్యసవర్ణాసు, గృహ్ణీయాత్క్షత్రియా శరమ్। వైశ్యా ప్రతోదమాదద్యా వేదనే త్వగ్రజన్మనా"-శంఖ. సవర్ణవివాహములందుఁ బాణినే పట్టుకొనవలయును. అసవర్ణవివాహములందు క్షత్రియస్త్రీ బాణమును బట్టుకొనవలయును, వైశ్యకొఱడా పట్టుకొనవలెను.

ఈమెపాణిని నీపాణిచేఁ బట్టుకొమ్ము నీచేత నీమెచేతిని బట్టుకొమ్మనక యీమె చేతిని నీచేతఁ బట్టుకొమ్మనుటకు సీతాదేవిశ్రీహస్తమందు భోగ్యత యతిశయించి యుండుటే కారణము. భోగించువాఁడు భోగ్యవస్తువును దానేగదా గ్రహింపవలయును.

శత్రువులను జంపినవానిని రాముని సీతాదేవి కౌఁగిలించెను. అని యుండుటచే ఖరాసురాదులతో యుద్ధముచేసి పడినగాని గాయములు పోవు సీతాదేవి కౌఁగిలించెను. కావున వడఁబడినవాఁడు స్నానార్థమై సరోవరమునకుఁ బోయినట్లు నీవే యీమె హస్తమును బట్టుకొంటివేని నీతాపము పాయును. శిష్టరక్షణమునకు దుష్టశిక్షణమునకు ధర్మసంస్థాపనమునకై భగవంతుఁడవతరించి నపుడు భక్తులు వారివారి శక్తికొలఁది సాహాయ్యము చేయవలయును. అనిమిత్తమున విశ్వామిత్రుఁడు శిష్టరక్షణమునకై శస్త్రాస్త్రముల నొసఁగెను. రాక్షసనాశమునకు మూలకందమగు సీతను జనకుఁ డిచ్చెను; ఈ విధముగ వీరిరువురు కృతకృత్యులైరి. ఇందు సీతాదేవి సహధర్మచరి యని చెప్పఁబడెను. సహధర్మచారిణీ లక్షణమును భార్వతి శివునకిట్లు చెప్పెను. "సుఖభావా, సువచనా, సుప్రతా, సుఖదర్శనా, అనన్యచిత్తా, సుముఖీ, భర్తుః సాధర్మచారిణీ। సా భవేద్ధర్మపరమా, సా భవేద్ధర్మభాగినీ। దేవనమ్రాంతరం సాధ్వీ, భర్తారం పరిపశ్యతీ। శుశ్రూషాం పరిచర్యాంచ, దేవతుల్యాం ప్రకుర్వతీ। నాన్యభావాహ్యవిమనాఃసుప్రతా సుఖదర్శనా। యాసాధ్వీ నియతాహారా సా భవేద్ధర్మచారిణీ। పరిపాణ్యపి చోక్తా యా, దృష్టా దుష్టేన చక్షుషా। సుప్రసన్నముఖీ భర్తుర్యా నారీ సా పతివ్రతా। న చంద్రసూర్యౌ న తరం పున్నాన్యా యౌ నిరీక్షతే। భర్తృపూజ్యా వరారోహా, సా భవేద్ధర్మభాగినీ। దరిద్రం వ్యాధితం దీనం, మధ్వనా పరికర్శితమ్। పతిం పుత్రమివోపాస్తే సా నారీ ధర్మచారిణీ। న కామేషు న భోగేషు నైశ్వర్యే న సుఖే తథా। స్పృహా యస్యా యథా పత్యౌ, సా నారీ ధర్మభాగినీ।

భర్తను సంతోషపెట్టు తలంపుగలది, భర్త సంతోషించునట్లు మంచిమాటలాడునది, భర్తహితముగోరి వ్రతముచేయునది, మగనికి సంతోషకరముగఁ గనఁబడునది, మగనినిఁదప్ప వేఱొకనిపై మనస్సుంచనిది ప్రసన్నురాలై యుండునది, పాతివ్రత్యమే పరమధర్మపని యెంచునది, భర్తను సర్వదా దైవమని చూచునది, దేవునికిఁ జేయు నుపచారముల మగనికిఁజేయునది, సుఖియొకదాని యందు భావముంచనిది, భర్తకంటెఁ దాను వేఱుకాదని తలంచునది, వ్యసనములేని మనస్సుగలది, ఆహారనియమముగలది, మగఁడు తన్నుదూషించినను, క్రూరపుఁజూపులఁ జూచినను ప్రసన్నమైన ముఖముగలది, చంద్రసూర్యులనైనను చెట్లనైనను పురుషులపేర్లుగలదానిని నమరాగదృష్టి చూడనిది, మగనిచే

గౌరవింపఁబడునది, దరిద్రుఁడైనను, దుఃఖితుఁడైనను, దోవనడచి గాసిపడినను భర్తను గొడుకునువలె నుపసించునది, కామ, భోగ, సుఖ, సంపదలయందు భర్తయందుండు కోరికకంటె నెక్కువకోరిక లేనిది సహధర్మచారిణి యనఁబడును.

తే॥ నిన్ను నెడఁబాయ దెప్పుడు ♦ నీదునీడ, వగిది నీపతివ్రత మహాభాగ యనుచు
మంత్రపూతజలంబుల ♦ మైథిలుండు, ధారవోసెను రాముహస్తంబునందు.

౧౨౮

మంత్రపూతజలంబులన్ = మంత్రములచేఁ బవిత్రములైన నీట, పతివ్రత= పతి ననుసరించుట స్వతముగాఁగలది పతివ్రత. 'నచ సీతా త్వయాహీనా, నచాహ మపి రాఘవ। ముహూర్త మపి జీవావో, జలా న్మత్స్యా వివోద్ధృతౌ.' నీళ్లను విడిచిన చేపవలె నిన్ను నిడిచి మాసీత క్షణమైన జీవింపఁజాలదు. నీవును 'క్షణం సౌమ్య న జీవేయం, వినా తా మసితేక్షణామ్' 'కాటుకకంటిసీతను విడిచి క్షణమైన నేను బ్రతుకలే'నని నీ వుండఁజాలుదును.

"అద్భి రేవ ద్విజాగ్ర్యాణాం, కన్యాదానం విశిష్యతే। ఇతరేషాంతు వర్ణానా మితరేతరకామ్యయా॥" - మను 3 3గి బ్రాహ్మణులనకథారాపూర్వకముగఁ గన్యాదానము చేయుట శ్రేష్ఠము ఇతరవర్ణములవారికిఁ బరస్పరేచ్ఛయుఁ దల్లిదండ్రులిచ్చెద మని చెప్పుటయుఁ జాలును కాని ధారాపూర్వకదానము నిషిద్ధము గాదు.

తార్ప్యము.

రామచంద్రా! పతివ్రతయు మహాభాగ్యవతియు నగు నీసీత నీనీడవలె నొకప్పుడైన నిన్ను విడిచి యుండదు. అని మంత్రములచేఁ బవిత్రమంతములైన జలధారలచే రామచంద్రమూర్ధిహస్తమునందు జనకరాజు ధారవోసెను. నీడ యగుటచే నిత్యసంబద్ధము చెప్పఁబడెను.

పతివ్రత - భుంక్తే భుంక్తేఽథ యా పత్యౌ, దుఃఖే దుఃఖితా చ యా। ముదితా ముదితాత్యర్థం, ప్రోషితే మలినాంబరా। సుప్తే పశ్చాచ్చ యా శేతే, పూర్వ మేవ ప్రబుధ్యతే। నాన్యం కామయతే చిత్తే, సా విజ్ఞేయా పతివ్రతా." మగడు భుజించినఁ దాను భుజించును. మగఁడు దుఃఖించినఁ దాను దుఃఖించును. మగఁడు సంతోషించెనా తాను మిగుల సంతోషించును. మగఁడు దూరదేశముపోయెనా తాను మాసినగుడ్డలు కట్టుకొని శృంగారము వర్జించును మగఁడు పండుకొనినతరువాతఁ దాను బండుకొనును. పగనికంటె ముందు నిద్రలేచును. ఇతరుని మనస్సునందైనఁ గోరదు. అట్టి స్త్రీకిఁ బతివ్రత యని పేరు.

ఉ॥ మెచ్చిరి దేవతల్ ఋషులు ♦ మేలిది మేలు భళీ యటంచు, లో
హెచ్చిరి నిండుమోదమున ♦ నెల్లరు, వేల్పులు పుష్పవర్షముం
దెచ్చిరి, దేవదుందుభులు ♦ దీర్ఘముగా మొరయించి, రంతటన్
వ్రచ్చిరి శోకదైన్యములు ♦ వాసవుఁ డాదిగ నెల్లవారలున్. ౧౩౮

దేవతలు ఋషులు మేలు మేలు బళీ యని శ్లాఘించిరి సంతోషాతిశయముచే దేవతలు పూలవాన గురియించిరి, దేవదుందుభులు చాలసేపు మ్రోయించిరి. వాసవుఁడు మొదలుగాఁగల యెల్లవారు తమ శోకమును దీనత్వమును దమ మనస్సులందుండి వీల్చి పాఱవైచిరి.

రామచంద్రమూర్తి గొప్పకార్యములు చేసినప్పు డూరకున్న దేవతలకిప్పుడు శ్రీరామచంద్రమూర్తి పెండ్లిచేసికొనఁగా నింత సంతోష మేల? రావణవధార్థమవతరించినవారు సీతారాములు వీరిరువురు కలిసినఁగాని రావణవధము జరుగదు. అందు ముఖ్యురాలు, రాక్షసుని సమూలము నాశముచేయఁ గంకణము కట్టి పుట్టినది సీత. 'అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా' సీత యెవనిదో వానితేజ ప్రమేయు మని యుండుటచే రామచంద్రమూర్తి తేజోవంతుఁడు సాధనసంపత్తి గలవాఁ డిప్పు డయ్యెను. లంక వానశముచేసినది రామచంద్రమూర్తిబిల్లు గాదు. వానరసేన గాదు. సీతయే చెట్టుతోట్లలోఁ జేరిన యగ్నిహోత్రమువలె లంకలోఁ జేరి తనతపోబలముచే లంకను శవప్రాయము చేసెను, లంకలోఁ జేయవలసినకార్య మంతయు సీతయే చేసిన దని, రామచంద్రమూర్తి నిమిత్తమాత్ర మని హనుమంతుఁడే చెప్పెనుగదా. కావున నేఁడు పోసినపాలికలు రావణవధోత్సవమున కంకురార్పణము గావునఁ దమ దుఃఖము తీఱుకాలము వచ్చెను గదా యని దేవతలకు, ఋషులకు సంతోషము. కావున నీయాడంబరము.

కం॥ ఈరీతిని మంత్రోదక, ధారాపూర్వకముగాఁగ ♦ ధరణీతనయన్
శ్రీరామున కిచ్చి మఱిన్, మ్రొక్కరమణుఁ డిట్టు లనియె♦సంతోషమునన్. ౧౩౯

ఈవిధముగ మంత్రించిన జలముల ధారలువోయుచు భూపుత్రి యగు సీతను జనకమహారాజు శ్రీరామచంద్రమూర్తి కిచ్చితిని గదా యను సంతోషముతో లక్ష్మణుఁ జూచి యిట్లనెను.

శ్రీ సీతా వివాహ విషయ చర్చ.

మనుస్మృతి ప్రకారము స్త్రీవివాహము లెనిమిది విధములు. 1 బ్రాహ్మము 2 దైవము 3 ప్రాజాపత్యము 4 ఆర్షము 5 ఆసురము 6 గాంధర్వము 7 రాక్ష

సము ర్పై శాచము ఇది యధమము. ఈ యెనిమిదివిధములలో సీతావివాహ మేతరగతికిని జేర దని వివాదపడుచున్నారు. ఎట్లన-

౧. వేదాధ్యయనముచేసి యాచారవంతుఁడైన యొక బ్రహ్మచారిని దానై రప్పించి వస్త్రాలంకారములఁ బూజించి కన్యాదానము చేయుట బ్రాహ్మవివాహ మనఁబడును. శ్రీరామచంద్ర మూర్తి జనకరాజు పిలిపింపఁగా వచ్చిన వాఁడు గాఁడు. కావున నీ వివాహము బ్రాహ్మము గాదు.

౨. యజ్ఞమునందు నధ్వర్యము చేయు ఋత్విజునకుఁ గన్య నలంకరించి దానము చేయుట దైవవివాహ మనఁబడును క్షత్రియుఁడగు శ్రీరామచంద్ర మూర్తకు నాధ్వర్యమునం దధికారములేదు. జనకయజ్ఞమం దాయన ఋత్విజుఁడు కాఁడు. కావున నీ వివాహము దైవవివాహము గాదు.

3. ఒక గోమిథునము (ఆవు-ఎద్దు) గాని రెండుగాని యాగసిద్ధి కొఱకో కన్యా నిమిత్తముగానో తీసికొని కన్యనిచ్చుట ఆర్షవివాహ మనఁబడును. ఈ వివాహమందు గోమిథునదానము చెప్పఁబడలేదు. కావున నిది యార్షవివాహము గాదు.

౪. ఏరునివలన నేదియు గ్రహింపక మీ రిరువురు కలిసి ధర్మ మాచరింపుఁడని చెప్పి కన్యాదానము చేయుట ప్రాజాపత్య మనఁబడును. జనకుఁడు నా కూఁతురు వీర్యశుల్క యనుటచే నిది ప్రాజాపత్యము గాదు

౫. బంధువులకును, గన్యకకును ధనమిచ్చి వరుఁడు తనయిష్టప్రకారము పెండ్లి చేసికొనుట ఆసురవివాహ మనఁబడును. శ్రీరామచంద్రమూర్తి ధనమే దియు నీయలేదు. కావున నిది యాసురవివాహము కాదు.

౬. స్త్రీపురుషులు పరస్పరము కోరి కలియుట గాంధర్వవివాహ మగును. ఈ వివాహమునకు మంత్రము లేదు ఇది కామసంభవము. మైథునకర్మమున కేర్పడినది. ఇందుఁ దక్కిన కర్మమేదియు లేదు. కల్యాణమునకుఁ బూర్వము సీతా రాములు పరస్పరము చూచినవారుగారు. కావున నిది గాంధర్వము గాదు.

౭. కన్యకబంధువులు సమ్మతింపనపుడు వారిని, జంపి, చీల్చి, నఱికి, నాశము చేసి యాకన్యకుయ్యో మొఱ్ఱో యని యేడ్చుచుండ బలాత్కారముగఁ దీసికొని పోవుట రాక్షసవివాహ మనఁబడును. ఈ ఘోరకార్యములు జరుగలేదు. కావున నిది రాక్షసముగాదు.

౮. నిద్రపోవుదానిని మద్యాదులచే మైమఱచియుండుదానిని, శీలరక్షణము లేనిదానిని రహస్యముగా సంగమించెనేని యిది పైశాచ మనఁబడును. అన్ని

వివాహములలో నిది నీచము. మిగులఁ బాపిష్ఠము. సీతావివాహ మిట్టిది కాదని చెప్పఁబనియే లేదు.

ఇఁకనుచో ధర్మసంస్థాపనమునకై పుట్టిన సీతారామచంద్రమూర్తులే యశాస్త్రీయవివాహమునకు మార్గిదర్శులయిరా? యని శంక.

శ్రీ.సీతావివాహము ప్రాజాపత్య వివాహమే.

"సహ ధర్మం చరతేతి ప్రాజాపత్యః" అని ఆశ్వలాయనుఁడు.

"సంయోగమంత్రః ప్రాజాపత్యే సహధర్మం చర్యతామ్" అని గౌతముఁడు.

"ఆచ్ఛాద్యాలంకృత్యైషా సహధర్మం చర్యతామితి ప్రాజాపత్యః" అని బోధాయనుఁడు.

"సహోభౌ చరతాం ధర్మ" మని మనువు చెప్పియుండుటచేత సహధర్మచారిత్వము ప్రాజాపత్యవిషయమున ముఖ్యాంశము. అది 'నీ సహధర్మచరి' యను జనకవాక్యమువలన స్పష్టపడినది.

ఓయీ! సీతావివాహము ప్రాజాపత్య మగునేని యది క్షత్రియోచితము గాదుగదా! ఎనిమిది వివాహములందు 'షడానుపూర్వ్యా విప్రస్య, క్షత్రస్య చతురోఽవరాఁ ద్విట్ శూద్రయోస్తు తానేవ, విద్యాద్ధర్మ్యాన్సరాక్షసాఁ॥ చతురో బ్రాహ్మణస్యాద్యాఁ ప్రశస్తాఁ కవయో విదుః। రాక్షసం క్షత్రియస్యైకమాసురం వైశ్యశూద్రయోఃం॥" అను మనుస్మృతివాక్యములవలన బ్రాహ్మణునకు మొదటి యాఱు ధర్మములయినను మొదట నాలుగే (బ్రాహ్మ,దైవ, ఆర్ష,ప్రాజాపత్యములు) ప్రశస్తములనియు నందు వెనుక వానికంటె ముందువే గ్రాహ్యములనియు, క్షత్రియునకు రాక్షసము ప్రశస్తమనియు, వైశ్యశూద్రులకు నాసురమనియు నేర్పడుచున్నది. బోధాయనులు 'తేషాం చత్వారఃపూర్వే బ్రాహ్మణస్య తేష్వపి పూర్వఃపూర్వఃశ్రేయాఁ 'ఉత్తరేషాముత్తరోత్తరఃపాపీయాఁ అత్రాపి షడ్వసప్తమాఁ ధర్మానుగతౌ తత్ప్రీయత్వాత్ క్షత్రియస్య' అని చెప్పుటచే మీఁదియర్థమే దృఢపడుచున్నది. ఎట్లు చూచినను క్షత్రియులకుఁ బ్రాజాపత్యము ప్రశస్తముగాఁ జెప్పఁబడలేదు. అందురేని యట్లు కాదు. మనుస్మృతియందే "పంచానాంతు త్రయో ధర్మ్యా, ద్వా వధర్మ్యౌ స్మృతా విహ। పైశాచశ్చాసురశ్చైవ నకర్తవ్యౌకదాచన"॥ ప్రాజాపత్యము మొదలు ఆసురము వఱకుఁ గల యైదువివాహములలో ప్రాజాపత్య గాంధర్వ రాక్షసములు మూఁడును ధర్మయుక్తములు. తక్కినవి రెండు ధర్మశాస్త్రసమ్మతములు కావు. పైశాచాసురములు సర్వదా నిషిద్ధములు.

ఈ నియమము ప్రకారము ప్రాజాపత్యగాంధర్వరాక్షసములు వ్యవస్థితవివాహములు లభింపనపుడు సర్వవర్ణములవారికి సాధారణధర్మ మని యేర్పడుచున్నది. కావునఁ బ్రాజాపత్యవివాహము క్షత్రియులకు శాస్త్రసమ్మతమైనదే. మఱియును గౌతముఁడు" చత్వారో ధర్మ్యాఃప్రథమషడి త్యేకేయను సూత్రముచే వర్ణవిభాగమునాదరించి బ్రాహ్మాది నాలుగు లేక యాఱువివాహములు ధర్మ్యములే యని పచించెను. కావునఁ బ్రాజాపత్యము క్షత్రియులకు ధర్మ్య మని యాయన యనుజ్ఞ యిచ్చినవాఁ డయ్యెను. మితాక్షరవ్యాఖ్యానమందును "ఆదితశ్చత్వారో ధర్మ్యాఃధర్మా దనపేతాఃప్రశస్తా"యని కాననయ్యెఁడి. ఇందును వర్ణవిభాగప్రశంస లేదు. "పూర్వే వివాహాశ్చత్వారో,ధర్మ్యాస్తోయప్రధానికా" యనిదేవలుఁడు. ఉపకథారాపూర్వికముగ నిచ్చు తొలినాలుగు వివాహములు ధర్మశాస్త్ర సమ్మతములు. ఈ ప్రమాణవాక్యములచేఁ బ్రాజాపత్యవివాహము ధర్మశాస్త్రసమ్మతమైన ప్రశస్తవివాహమే యగును.

ఓయీ! ప్రాజాపత్యవివాహము ధర్మ్యవివాహమే యగునుగాక. "పృథక్ పృథగ్వా మిశ్రౌవా వివాహా పూర్వచోదితౌ। గాంధర్వో రాక్షసశ్చైవ ధర్మ్యౌ క్షత్రస్య తౌ స్మృతౌ" అను మనువచనప్రకారము క్షత్రియులకు గాంధర్వరాక్షసములే ముఖ్యము లనియుఁ బ్రాజాపత్యము గౌణ మనియు నేర్పడలేదా?

సీతావివాహవిషయమున గాంధర్వరాక్షసముల కవకాశమే లేదు. గాంధర్వము కేవలకామప్రధాన మైనది. సీతారాము లిరువురు కామదాసులు గారు. అదియునుగాక వారిరువురకు ముఖావలోకనము లేదు. కావునఁ గామమున కాస్పదము లేదు. వారినయస్సులు కామోద్రేకకరములైనవి కావు. మఱియును దనతండ్రి తన్ను వీర్యశుల్క యని ప్రకటించియుండ నేమని యాయనయభిప్రాయమునకు విరోధముగ గాంధర్వవివాహమున కంగీకరించి తండ్రికిఁ గన్యాదాన ఫలము లేకుండఁ జేయఁగలదు. "కం॥ సతి జనకునిచే ధారా। యుతముగ నివ్వనికిదత్త యోగ్యచరిత యా।సతి కాపతి పరమున నగు।గ్రుతులిట్లని మొఱలుపెట్టు సుమతీ వినవే॥" అయోధ్య ౮౩ ప. అను సీతాదేవి వాక్యమువలన ధారాయుతముగాని వివాహములకంటె ధారాయుతవివాహమే శ్రేష్ఠ మని నిర్ధారిత మగుచున్నది.

ఇఁక రామచంద్రమూర్తియో సీతాదేవిని వివాహమాడఁ దానై యంగీకరించినవాఁడు కాఁడు - నిరాకరించెను. "ఉ॥ అంతట సత్యవాది జనకావని నాథుఁడు నన్ను రామభూ। కాంతున కీజలంబుఁగొనఁ గైకొనఁడయ్యెను దండ్రి యిష్ట మా। వంత యొఱుంగరామి నపు డూదట మజ్జనకుండు పంచె త్రో। కాంతుని

మామగారి నటఁగ్రచ్చుఁ దోడ్డొనిరాఁగ దూతలన్." అయో. ౩౫౮౮ వ. అను సీతాదేవివాక్యములచే నెఱుఁగ నయ్యెఁడి

ఇట్టి రామచంద్రమూర్తి సీతాదేవిబంధువులఁ జంపి రాక్షసవివాహమున సీతను హరించు ననుట యేమి మాట? సీతావిషయమునఁ నే కాదు, ఏకన్యక విషయమందు నట్లాయస చేసియుండఁడు

ఈ వివాహము తన బలపరాక్రమసాధ్యమను నభిప్రాయమే యాయనకు లేదు. తండ్రిచేసిన వివాహము కావున గౌరవింపఁదగిన దనియే యాయనయభిప్రాయము.

"కం॥ ప్రణుతాత్మరునకు యోపి, స్థణి పిశ్యేకృతదార యుగుట మదిఁ బ్రియమయ్యెఁ." బాల. ౧౩౬ ళిప. ఇట్టి యభిప్రాయములుగల సీతారామచంద్రమూర్తులకుఁ గామదాసుల గాంధర్వరాక్షసవివాహములకు నెట్టి సంబంధము గలుగఁ గలదు?

ఓయీ! కన్యాదాత వరునివలన శుల్కము గ్రహింపరాదనికదా శాస్త్రములు చెప్పుచున్నవి జనకుఁ డెట్లు తనకూఁతురు వీర్యశుల్క యని చాటించెను? రామచంద్రమూర్తి యెటు లాశుల్కమిచ్చి సీతను గొనెను?

"శ్లో॥ అశ్వే గోమిథునం శుల్కం, కేచి దాహు ర్మృషైవ తత్। అల్పోవాపి మహాన్వాపి, విక్రయస్తావ దేవసః॥" మను 3 ళి3 అశ్వవివాహమునందు గోమిథునము (ఒకయావు ఒకయెద్దు) ఓలిగైకొనవచ్చు ననికొంద ఱనిరి. కాని యది కల్లయే ఓలి కొంచెము పుచ్చుకొన్నఁ గొప్పఁగాఁ బుచ్చుకొన్నను నది విక్రయమే. దానివలన పాపమే.

"నకన్యాయాఃపితా విద్వాన్, గృహ్ణీయా చ్ఛుల్కమణ్వపి, గృహ్ణన్ శుల్కం హి లోభేన, స్యా న్నరోఽపత్యవిక్రయీ॥" వివేకముగల తండ్రి వరునివలనఁ గొంచె మైనను ఓలి తీసికొనరాదు. లోభముచే నతఁడట్లుగైకొనెనా వాఁడు బిడ్డ నమ్మినవాఁడే యగును.

"శ్లో॥ కన్యావిక్రయిణో మూర్ఖా, మహాపాపస్యకారకాఃl పతంతినరకే ఘోరే యావ దాభూతసంప్లవే॥ క్రయక్రీతాతు యా నారీ న సా పత్నీ విధీయతే, సాతు దైవేచ, పిత్ర్యేచ, దాసీ స్యా న్నతు సంస్కృతా। య స్తాం వివాహయే త్కన్యాం। బ్రాహ్మణో మదమోహితఃl అసంభాష్య స్త్వపాంక్తేయ స్స విప్రో వృషలీపతిఃll" కన్యల విక్రయించు మూర్ఖులు మహాపాతకము చేసినవారై ప్రలయమువఱకు ఘోరనరకమునఁ బడియుందురు. అట్లు ధన మిచ్చి కొన్న కన్యక పత్ని యసఁబడదు. దేవపిత్ర్యకార్యములందు బానిసవలె భావింపఁ

బడవలయును. సంస్కారము పొందిన స్త్రీగా దానిని భావింపరాదు అట్లు శుల్కము గొని వివాహముచేయు బ్రాహ్మణుఁడు సంభాషించుటకు యోగ్యుఁడు కాఁడు. వాఁడు పంక్తికిని యోగ్యుఁడు గాఁడు. ఆ బ్రాహ్మణుఁడు శూద్రదాని మగఁ డగుచున్నాఁడు.

ఇచ్చట బ్రాహ్మణుఁ డని చెప్పుటచేఁ దక్షిణనర్మములవారు కన్యాశుల్కము గ్రహింపవచ్చు నని యర్థము గాదు.

"శ్లో॥ ఆదదీత న శూద్రోపి, శుల్కం దుహితరం దదత్ । శుల్కంహి గృహ్ణన్ కురుతే, చ్ఛన్నం దుహితృవిక్రయమ్॥" శూద్రుఁడైనను కూఁతు నిచ్చి శుల్కము తీసికోరాదు. అట్లు తీసికొనినవాఁడు కూఁతు నమ్మినవాఁడే యగును.

"శ్లో॥ యో మనుష్యం హి విక్రీయ, యత్కించి ద్ధన మృచ్ఛతి। తస్య మూత్రం పురీషం చ, స పరత్రోపజీవతి॥"

ఎవఁడు మనుష్యుని విక్రయించి యెంత కొంచెము ధనము గ్రహించినను వాఁడు పరలోకమున విక్రయింపఁబడినవానిమూత్రపురీషములతో జీవించువాఁడగును. కన్యాశుల్కము నిషేధించు వాక్యము లిన్నియుండ రామజనక చర్య లెట్లు సాధువు లగును?

అయ్యా! నీ వుదాహరించిన ప్రమాణవాక్యము లం దొకటియైన రామజనకులవిషయమున నన్వయింపదు. కన్యాదాత స్వప్రయోజనమునకై లోభబుద్ధిచే వరునివలన ధనము గ్రహించెనేని యది శుల్క మని కన్యావిక్రయ మని చెప్పఁబడును. కాని కన్య నలంకరించుటకుఁ దీసికొను వస్త్రాభరణాదులు శుల్క మనిపించుకొనఁబడవు. కన్యవేరుపెట్టి తీసికొని తా ముపయోగించుకొనిరేని మహాపాపముచేసినవారేయగుదురు. "శ్లో॥ స్త్రీధనానితు యో మోహా దుపజీవంతి బాంధవాః। నారీయానాని వస్త్రం వా తే పాపా యాం త్యధోగతిమ్॥" కన్యబంధువులు తండ్రిగాని యితరులుగాని కన్యకకు నిచ్చినధనమునుగాని వాహన వస్త్రాదులుగాని మోహముచే నుపయోగించుకొనుదురో యాపాపు లధోగతుల పాలగుదురు.

"శ్లో॥ యో మనుష్యో మనుష్యస్య, విక్రయా ద్ధన మిచ్ఛతి। తస్యమూత్రం పురీషంచ, స పర త్రోపజీవతి."

ఏ మనుష్యుఁడు మనుష్యుని విక్రయించి ధనము సంపాదింపఁగోరునో వాఁడు వాని మూత్రపురీషములతోఁ బరలోకమున జీవించువాఁ డగును.

"శ్లో॥ యో మనుష్యః స్వకం పుత్రం, విక్రయా ద్ధన మిచ్ఛతి । కన్యాం వా జీవితార్థాయ, యశ్శుల్కేన ప్రయచ్ఛతి।సప్తావరేమహాఘోరే నిరయే కాలసాహ్వయే।

స్వేదం మూత్రం పురీషంచ తస్కిమూఢః సమశ్నుతే॥" ఎవడుతనపుత్రుని విక్రయించి ధనము సంపాదింపఁగోరునో, యెవఁడు తనజీవనమునకై శుల్కము దీసికొని కన్యనిచ్చునో, వాఁడు వారి చెమట, మలమూత్రములను ఒరలోకమునఁ దినుచుండును. దీనివలనఁ గన్యాశుల్కగ్రహణ మెంత దోషమో వరశుల్కమంత దోషమే. ఇత్యాదివాక్యములు రామజనకులం దెట్లన్వయించును?

జనకుఁడు గోరిన శుల్కమువలన నాయన కేమియు లాభము లేదు. ఆశుల్కము కన్యకకే కీర్తికరము ఇందు శుల్కశబ్దము పూపచారికమే కాని ముఖ్యము గాదు. వీర్యమును శుల్క మని చెప్పుట వరునియోగ్యత పరీక్షించుటకే.

"శ్లో॥ విద్యయా బ్రాహ్మణ శ్శ్రేష్ఠో, వీర్యేణ క్షత్రియఃస్మృతః। వైశ్యస్తుధాన్యధనతః, శూద్రశ్చైవ తు జన్మతః॥ బ్రాహ్మణులందు విద్యావంతుఁడు శ్రేష్ఠుఁడు, క్షత్రియులందు వీర్యవంతుఁడు శ్రేష్ఠుఁడు, వైశ్యులందు ధనధాన్యవంతుఁడు శ్రేష్ఠుఁడు, వయస్సుచే శూద్రుఁడు శ్రేష్ఠుఁడు.

కావున బలపరాక్రమసంపన్నుఁడగు వరుని జనకుఁడు గోరుట నింద్యమగునా? గుణమే యగును.

కన్యకకుఁ దగినవరుఁ డగునా కాదా యని పరీక్షింపక తనయిచ్చకొలఁది కన్యాదానము చేయువాఁడు బ్రహ్మహత్య చేసినవాఁ డగును.

శ్లో॥ ఆత్మజాం రూపసంపన్నాం, మహతీం సదృశే వరే, న ప్రయచ్ఛతి యఃకన్యాం, తం విద్యా ద్బ్రహ్మహూతుకమ్."—అను. ఆ3 అధ్యా.

క॥ రమ్మా లక్ష్మణ యూర్మిలఁ, గొమ్మా దానంబుగాఁగ ♦ నూర్మి నొసఁగెదఁ గొమ్మా కరమ్ము పెరిమ శు,భమ్మగుత మిఁ కేల జాగు♦పఱుపఁ గుమారా.

౧౨౯౧

పెరిమ = ప్రేమ.

తాత్పర్యము.

లక్ష్మణా! యిటు రమ్ము. దానముగా నూర్మిలను నీకు కొమ్ము. ప్రీతిపూర్వకముగ నిచ్చెదను. ఈమెపాణిని ప్రేమతో గ్రహింపుము. నాయనా! యిఁక నేల జాగు చేసెదవు? ఉదకదాన మర్థసిద్ధమని గ్రహించునది.

క॥ అని జనకుఁడు భరతునిదెసఁ, గనుఁగొని మాండవికరంబు♦గ్రహియింపు మిటం చని, శత్రుఘ్నుని శ్రుతకీ,ర్తిని నీకొనుమా యటంచుఁ♦బ్రేమం బలికెన్.

౧౨౯౨

అని యూర్మిలను లక్ష్మణునకు దానముచేసి భరతునిఁజూచి మాండవిచేతిని గ్రహింపుమని శత్రుఘ్నునిఁ జూచి శ్రుతకీర్తిని గ్రహింపుమని ప్రేమతోఁబలికెను.

లక్ష్మణునికన్నను భరతుఁడు వయస్సునఁ బెద్దవాఁడుకావునఁ బెద్దవాఁ డుండఁగా ముందు పిన్నవానికిఁ జేయవచ్చునా యనిన సవతులబిడ్డలయం దిది నిషిద్ధము కాదు. 'పితృవ్యపుత్రే సాపత్నే, పరనారీసుతేషు వా । వివాహదాన యజ్ఞాదా, పరివేదో న దూషణమ్॥' పిన్నతండ్రికొడుకులు, సవతుల కొడుకులు, ఇతరస్త్రీకొడుకులు, వీరిలో వివాహము దానము యజ్ఞాదులయందు ముందు చిన్న వాఁడు గ్రహించుట దోషముగాదు.

జనకుఁడు పెద్దవాఁ డగుటచే నిది యనఁజ్ఞ యనియు ధారాదత్తమును కుశధ్వజుఁడే చేసె ననియు గ్రహించునది.

క॥ సుందరు లగుభార్యలతో, నందఱు సౌమ్యులరు నంద ♦ సాచారములన్
జెందినవారల రగుఁడ య, నిందితమతులారా! యనుచు ♦ నిలుచున్న యెడన్. ౧౨౯

ఇట్లు నలువురకు నలువుగఁ గన్యల ధారవోసి జనకుఁడు రాజకుమారులఁ జూచి దోషరహితములైన మనస్సు గలవారలారా! మీ రందఱు సుందరులగు భార్యలతోఁ గలిసి సౌమ్యగుణము గలవారును, సదాచారసంపన్నులును గఁడు అని చెప్పి యూరకె నిలుచుండెను.

క॥ జనకునివాక్యములను విని, కని గురు సనుమతి గ్రహించి ♦ కరములఁ దత్త
ద్వనజాతాక్షులకరముల, ఘనమతి నల్వురను వేడుఁ♦కల్ గొన భారన్.

౧౩౦

జనకుని వాక్యములను విని తమ తండ్రియనుజ్ఞను బొందినవారై తమ చేతుల నా కన్యకల చేతులు పట్టుకొని గొప్పమనస్సులతో సంతోషమతిశయించుచుండ.

చం॥ అలమినభక్తి మ్రొక్కి రట ♦ నగ్నికి వేదికి మౌనికోటికిఁ
వలగొని రక్కి రాజులకు ♦ వారిజనేత్రలతోడ రాఘవుల్,
వెలసె వివాహ మంత నతివిశ్రుత మై విధిపూర్వకంబుగాఁ
జెలఁగుచుఁ బుష్పవృష్టి గురి♦సెఁ, మొరసెఁ దివి దేవదుందుభుల్. ౧౩౧

మలినములేని భక్తిచే రామలక్ష్మణభరతశత్రుఘ్నులు నగ్నికి వేదికి మౌనీశ్వరుల కందఱకు రాజులకుఁ దగినట్లు తన భార్యతోడఁ బ్రేమచేఁ బ్రదక్షిణించిరి. వివాహము శాస్త్రప్రకారము ప్రసిద్ధవిధముగా సాగెను. పూలవాన గురిసెను, ఆకాశమున దేవదుందుభులు ధ్వనించెను.

కం॥ ఆడిరి నిర్జరకాంతలు, పాడిరి గంధర్వసతులు ♦ బహుళముగ గుమిం
గూడిరి మింటను వేల్పులు, వీడుచు భయ మప్పు డిట్టి♦వింతలు సెలగెన్.
౧౨౯౬

దేవతాస్త్రీ లాడిరి. గంధర్వస్త్రీలు పాడిరి. మనస్సులో భయమును పూర్ణముగ విడిచి రావణాసురభయమున సందుల గొందుల డాగిన వా రందఱు స్వేచ్ఛగా నిర్భయముగా గుంపులు గుంపులుగా నాకాశమున నిలిచిరి. ఆ వివాహకాలమున నిట్టివింతలు విస్తరిల్లెను.

కం॥ మీఱఁగ వాద్యధ్వని డై, వాఱఁగ మోదంబు రాఘు♦వచతుష్కము మ
న్మా అగ్నికి వలగొనఁగా, జాఱనికుతుకములఁ బెండ్లి♦ సాంతముగాఁగన్.
౧౨౯౭

డైవాఱఁగ = అతిశయింపఁగా. రాఘవచతుష్కము = రఘువంశమునఁ బుట్టిన నలువురు రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు.

తాత్పర్యము.

మంగళవాద్యధ్వను లతిశయింపఁగా సంతోషము మిక్కుటము గాఁగా రామ లక్ష్మణభరతశత్రుఘ్నులు నగ్నికి మూఁడుతడవలు ప్రదక్షిణముచేయఁగాఁ బెండ్లి ముగిసెను.

కం॥ పడఁతులతోడుత దశరథు, కొడుకులు దమవిడిదియిండ్లకుం జనఁ దోడఁ
నడచెఁ బతి మానియుతుఁడై, యెడలక చుట్టములతోఁ ముఁనీశ్వరుఁ డంతన్.
౧౨౯౮

తమ భార్యలతో దశరథుకొడుకులు తమ విడిదియిండ్లకుఁ బోఁగా వారి వెంట దశరథుఁడును వసిష్ఠవిశ్వామిత్రాదిమునీశ్వరులతోడను జుట్టములతోడను బోయెను.

* ౨౪ వ సర్గము *

ఉ॥ వేగిన మేలుకాంచి నృప♦వీరునిసమ్మతి నొంది దీవనల్
బాగుగ నిచ్చి యానృపతి ♦ బాలురకుం గుశికాత్మజుండు దా
నేగె హిమాద్రిపొంత; కటు ♦ లేగుడు మైథిలుఁ గాంచి యాజి మే
మేగ ననుజ్ఞ యిచ్చెదరె ♦ యింక నయోధ్య కటంచుఁ బల్కినన్. ౧౨౯౯

పెండ్లియైన మఱునాఁటి యుదయమందే విశ్వామిత్రుఁడు మేలుకొని దశరథుని సమ్మతిఁ బొంది రాజకుమారులకు మంచి దీవన లిచ్చి హిమాచలసమీపమునకుఁ బోయెను. ఆయన యిట్లు పోఁగా దశరథుఁడు జనకుని జూచి యయోధ్యకుఁ బోవ మా కనుజ్ఞయిచ్చెదరా యని యడిగెను.

ఉ॥ భ్రాంతి రహింపఁగా జనకభూరాజశిఖామణి యిచ్చె గారపుం
గూఁతుల కొక్కతొక్క తెకు ♦ గోవులలక్షయు, మేలివన్నెగై
నేతలకంబళింబులకు, ♦ నిర్మలచేలచయంబు, నిండుఁగై
నేతలదాసులక్, రుచివి♦శేషశతాంగమతంగజాళులన్. ౧౩౦౦

క॥ వాఁడిమి గలగుఱ్ఱంబుల, వాఁడిమగలు నైనభటుల ♦ వరమూ క్తికముల్
పైఁడినిఁ బగడంబులఁ దన, యాడుంబిడ్డలకు నరణ ♦ మాజనకుండున్. ౧౩౦౧

ప్రీతియతిశయముచే జనకరాజు తనముద్దుగూఁతులకు నొక్కొక్కతెకు లక్షగోవులు, మంచి రంగులతో నలంకరించి చేసిన కంబళములు, శుభ్రవస్త్రములు, ఆలంకారయుతలైన దాసికలు, విశేషకాంతిగల రథములు, నేనుఁగులు, తీవ్రవేగము గల గుఱ్ఱములను, శూరులైన భటులను, మంచిశ్రేష్ఠము లయిన యాణిముత్తెములు, బంగారు పగడాలు నరణముగా నాఁడుబిడ్డల కిచ్చెను.

తే॥ ఇచ్చి యీరీతి బిడ్డలఁ ♦ బుచ్చి తాను, గొంతడ వ్వేగి కౌసల్య♦కాంతు నవల
సాగ నంపి తదనమతి ♦ నేగెఁ దనదు, మంది మునకు భూపపు♦రందరుండు.
౧౩౦౨

ఈప్రకారము బిడ్డల కరణ మిచ్చి వారితోడఁ దాను గొంతదూరము పోయి దశరథరాజును నావలఁ బ్రయాణము సాగనంపి యాయన యనుజ్ఞ దీసి కొని జనకరాజేంద్రుఁడు తనయింటికిఁ బోయెను.

క॥ ఆరామచంద్రు వరసుకు, మారతయుఁ సోయగంబు ♦ మహితం బగు గం
భీరత శౌర్యముఁ గని పుర, వారిజలోచనలు మెచ్చి♦వాకొని రిట్టుల్. ౧౩౦౩

ఆ రామచంద్రుని యింపై శ్రేష్ఠమైన సుకుమారత్వము అందము గొప్ప గాంభీర్యగుణము శౌర్యముఁ గని మిథిలాపురమందలి స్త్రీలు మెచ్చి యిట్లను కొనిరి.

సీ॥ వీఁడలే తాటక ♦ వీరరణంబున, గీటణఁగించిన♦యేటుకాఁడు
ఇతఁ డలే కౌశిక♦క్రతురక్షను సుబాహుఁ, బిలుకుమార్చిన యట్టి♦బిరుదులాఁడు
వీఁడలే గౌతము♦వెలఁదిశాపముఁ బాపి, యింటిగాఁ జేసిన♦యితవుకాఁడు
ఇతఁ డలే మనవీటి♦పతి దాఁచి యున్న యా, యుగ్రవి ల్విఱిచిన♦హొంతకాఁడు

తే॥ ఈతఁడా నిన్న మనసీత♦నెలమిఁ బెండ్లి, యాడి కులుకుచు నున్నట్టి♦యందకాఁడు
బాఁర! యెంతటిపుణ్యాత్ము♦డమ్మ జనకుఁ, డితఁడు తనపెండ్లికొడుకుగ♦నెనఁగినాఁడు.
౧౩౦౪

వీటుకాఁడు = బాణప్రయోగమందు నేర్పరి; పిలుకుమార్చిన = చంపిన; బిరుదులాఁడు = పౌరుషము గలవాఁడు; ఇతవుకాఁడు = మేలుచేయువాఁడు;

హితము = హితవు; తత్కృతము - కృతవు. వీరిపతి = నగరమున కధిపతి, ఉగ్రుని = శివుని, హరాంతకాడు = జెట్టివాడు [సూ - హరాంతకారి. పెండ్లికొడుకు = అల్లుడు. గీ॥ అర్థితో నోషధీశ్వరుఁ డాదియైన పెండ్లికొడుకులనెల్లరఁ బిలువఁబనిచె -భీమ.-౨ ఆ.

తాత్పర్యము.

అమ్మా! వీడా యుగ్ధమందుఁ దాటకను జంపిన విల్లుకాడు. వీడా విశ్వామిత్రుని యాగము రక్షించుచు సుబాహుని జంపిన పౌరుషశాలి. వీడా యహల్యను శాపముఁబాపి మరలస్త్రీగాఁ జేసిన యుపకారపరుఁడు. వీడా మన రాజు దాఁచియుంచిన శివునివిల్లు విఱిచిన జగజ్జెట్టి. వీడా నిన్ను మనసీతను బెండ్లిచేసికొని కులుకుచున్న సుందరుఁడు. అమ్మా! మనరాజు జనకుఁ డెంతపుణ్యాత్ముఁడే. ఇట్టివాని నల్లునిఁగా సంపాదించినాఁడు. అని ముక్కుపై వ్రేలుంచికొని యాశ్చర్యపడిరి.

సీ॥ ఏమి నోచెనొ కదే ♦ యీతనిసుతుఁగాఁగఁ, గౌసల్య కడుపారఁ ♦ గాంచుటకును
నేనిష్ఠ సలిపెనో ♦ మానిని మనసీత, పతిగాఁగ నీతోనిఁ ♦ బడయుటకును
నేమి జపించెనో ♦ యీమనజనకుండు, వీఁడల్లువాఁ డయి ♦ వెలయుటకును
నేతపంబుండిరో ♦ యీతఁ డేలికయయి, యోమగాఁ దమ్ము న ♦ యోధ్యజనులు

తే॥ ఏమినియమంబు జరపెనో♦ యింతులార, ప్రత్యహంబును శ్రీరామ♦భద్రు గనుల
కఱవు దీఱంగ వీక్షింప♦గా నయోధ్య,జనము సప్తైత్రతీర్థవా ♦సంబు పొందలి.
౧౩౦౫

అల్లువాఁడు = అల్లుఁడు. రెండువంశముల నల్లువాఁ డని యర్థము. ఓమగా = రక్షింపఁగా, ప్రత్యహము = ప్రతిదినము. క్షేత్రతీర్థవాసంబు = క్షేత్రవాసమందు తీర్థవాసమందు నేఫలముగలదో యాఫలము నియత యుండునయోధ్యయం దుండుటచేతనే కలదు. అయోధ్యా మధురా మాయా• యని ముక్తిప్రదములైన యేడుక్షేత్రములలో నయోధ్య మొదటిది.

తాత్పర్యము.

అమ్మా! యీయనను గొడుకుగాఁ గడుపారగాంచుటకుఁ గౌసల్య యేమి నోము నోఁచెనోకదా! ఈయనను భర్తగాఁ బొందుటకు మనసీత యేనిష్ఠలు సలిపెనోకదా! ఈయన తనయల్లుఁడగుటకు మన జనకరా జేమంత్రము జంపించెనోకదా! ఈయన ప్రభువుగాఁ దమ్ముఁ బాలించుటకుఁగా నయోధ్యాజనంబు లేమి తపములు చేసిరో కదా! అయోధ్యజనులు సప్తైత్రతీర్థవాసఫలంబుఁ గాంచి

యీయనను బ్రతికినము కనలార దర్శించుటకు నేమి నియమములు వ్రతములు జరిపిరో కదా!

సీ॥ చూడఁగా గలమె యీ♦సుందరాకారుని, నిం కొక్కమాఁ♦తైన ♦ నింతులార
కానఁగా గలమె యీ♦కమలాయతాక్షుని,మఱి యొక్కమాఁ♦తైన♦మగువలార
వీక్షింపఁ గలమె యీ♦యిందీవరశ్యాము, వేఱొక్కపఱి♦తైన ♦ వెలఁదులార
లక్షింపఁ గలమె యీ♦లలనామనోహరు, నొం డొక్కతఱి♦నైన ♦ నవిదలార

ఆ॥ యేమిపుణ్యంబులం♦ నేమిపుణ్యంబులఁ, జేసినార మొక్కొ ♦ చెలువలార
నేఁడు చూడఁ గల్గె ♦ నిండారుఁగన్నుల,పండువుగను రామ♦భద్రు నిచట.

౧౩౦౬

ఇందీవరశ్యాము = నల్లకలువ వంటి నీలవర్ణముగల దేహము గలవానిని. బాము = జన్మము. ప్ర - భవము.

తా త్ప ర్య ము.

సుందరులారా! మన జీవితకాలమందు మరల నొక్కసారి యీ యందఁ గాని జూడఁగలమా? కమలాక్షులారా! మరల నొకసారియైనఁదామరపూలవంటి కన్నులుగల యీయనను జూడఁగలమా? వెలఁదులారా! యింకొక్కమాటు మన మీకలువవన్నెకానిఁ జూడఁగలమా? యువతులారా! స్త్రీలమనస్సుల నాకర్షించు వీని నొక్కసారియైనఁ జూడఁగలమా? అక్కలారా! మన మేజన్మమం దేమి కొంచెము పుణ్యము చేసితిమో కాని దానిఫలముగ నేఁ డిచ్చటఁ గన్నులార శ్రీరామచంద్రమూర్తినిఁ జూడఁగలిగితిమి.

—* దశరథునకు మార్గమున నపశకునంబు లగుట *—

కం॥ అంతటఁ దమిని నయోధ్యా, కాంతుఁడు దనఁగూడి రాఁగ ♦ గాదిలితనయుల్
చెంతల మునివర్గము రాఁ, గొంతవడికిఁ జనఁగ నెదుట ♦ ఘోరత దోఁపన్.

౧౩౦౭

తా త్ప ర్య ము .

పురస్త్రీ లీ విధముగ మాటలాడుకొనుచుండ దశరథుఁడు పయనమై కొందు కులు తనతోడను, మునులు పార్శ్వములందును వచ్చుచుండఁ బయనమై పోవు చుండఁ గొంతదూరము పోఁగా నాయన కెదుట భయంకరముగా.

కం॥ పక్షులు గూసెను రూక్షత, నక్షత్రపథంబునం గ♦నఁ మృగసంఘం
బాక్షణమ పాఱఁ దొడఁగెఁ బ్రదక్షిణముగ దానిఁ జూచి ♦ దశరథుఁ డూ ర్జిన్.

౧౩౦౮

పరుషధ్వనులతో నాకాశమునఁ బక్షులు గూసెను. అపుడే మృగములు ప్రదక్షిణముగఁ బరువెత్తసాగెను. ఇట్లు లాకాశమున నపశకునములు, భూమి మీఁద శుభశకునములు కనఁబడఁగాఁ జూచి దశరథుఁడు పరితాపముతో.

చం॥ అడిగె వసిష్ఠు నేమి యది ♦ యంచు, మునీంద్రుఁడు పక్షికూఁతలన్
బెడిదపుఁగీడు దోఁచినను ♦ బెగ్గిలపోకు ప్రదక్షిణించె నీ
యడవిమృగంబు, లట్లగుట♦ నాపద లేదనుచుండ నంతలో
సుడిసుడి గొల్తె వాయువులు ♦ చూపఱుగుండెలు ఝల్లుఝల్లనన్. ౧౩౦౯

వసిష్ఠునిఁ జూచి యిది యే మిది యని యడుగఁగాఁ నాయన పక్షికూత లచే నేదో భయంకరమైన కీడు కలుగును గాని భయపడవలసిన కారణము లేదు. అడవిమృగములు ప్రదక్షిణముగాఁ బోవుచున్నవి. కావున నాపద గలు గదు అని చెప్పుచుండెను. ఇంతలో చూచెడివారలగుండెలు ఝల్లన గాలి సుళ్ళుపెట్టుచుఁ గొట్టెను.

చూచువారు = చూపఱు. చూపఱులు - అనియుఁ బ్రయోగములుకలదు.

ముందవతారప్రస్తావనయందు జగత్ప్రభుండు లోనగు వాక్యములచే విష్ణువు నకుఁ బరత్వము చెప్పఁబడెను. (ప. ౪౪౫.) ఆవల 'ఏ నెఱుంగుదు రాజేంద్ర యీమహాత్ము' (ప. ౫౬౪) లోనగు విశ్వామిత్రవాక్యములచేఁ బురుషసూక్తము ప్రమాణముగాఁగొని చెప్పఁబడెను. కశ్యపుఁడు నుతించు ఘట్టమందు(ప.౬౯౬) నీదుశరీరమునయందు సకలప్రపంచంబు గననయ్యె భద్రమూర్తి! నీ వనాద్యుండ వనిర్దేశ్యుండవుగాన శరణంబు నాకు నీచరణయుగమె' అనువాక్యములచే సకల జగత్కారణత్వము లోనైనవి చెప్పఁబడెను. ఇప్పుడు శివుఁడు విష్ణువునకంటె నల్పశక్తుఁడగుట పరత్వములేమి చెప్పఁబడును - అని గోవిందరాజవ్యాఖ్య.

చ॥ వడఁకె వసుంధరాతలము,♦ వ్రాలె ద్రుమంబులు, దండిచీఁకటుల్
సుడిసెను భాస్కరుఁ, దెసల♦ చొప్పు దొలంగె నెఱుంగరాక, పెం
బుడమి దుమార మేచి యల♦భూపతిసేనలఁ గప్పఁ దెల్వియుం
జెడి నిలపాటు చెందె వెఱఁ♦ జేయఁగ నేమియుఁ దోఁప కంతటన్. ౧౩౧౦

భూమి వడఁకెను చెట్లు నేలఁబడెను. విస్తారమైన చీఁకటులు సూర్యునిఁ గప్పెను. దిక్కు తెలియలేదు. దుమ్ము విశేషముగ రేగి సేనలనెల్లఁ గప్పఁగాఁ దెలివిచెడి యేమి చేయుటకుఁ దోఁపక భయముతో నవి నిలఁబడి పోయెను.

కం॥ అక్కట యేమన నత్తఱి, నక్కడ దశరథనృపాలుఁ ♦ డాత్మజులు ఋష్యశృం
దక్కఁగ నొక్కండేనియుఁ, జిక్కడు వెఱఁ దెలివిదొఱగి ♦ చేష్టపడకుండన్.

౧౩౧౧

హాకిష్టమ్ = అక్కట.

తా త్ప ర్య ము.

అయ్యో! యేమని చెప్పను. ఆసమయమందు నాజనసమూహములో దశరథుఁడు రాజకుమారులు ఋషులు తప్పఁ దక్కినవారిలో నొకఁడైన భయము చేఁ దెలివి తప్పి కీడుపడనివాఁడు లేఁడు

* పరశురాముఁడు శ్రీరాములఁ జూడ వచ్చుట *

శా॥ ఆపెంఁజీకటి భీమసంహననుఁ డత్యాభీలతేజస్వి గో
త్రాపాలాంతకమూర్తి భార్గవుఁడు దుర్ధర్షుండు రౌప్యాద్రి నాఁ
గోపోద్రేకితఁ గల్పనహ్ని జనచక్షుర్దర్శిరీక్షుండు నా
టోపస్ఫూర్తి శరాసహస్తుఁ డురుజూటుం డాపురఘ్నాభుఁడున్ ౧౩౧.౭

పెను + చీఁకటిన్ = పెంజీఁకటిని. దట్టమైన చీఁకటిని భీమసంహననుఁడు= భయము కలిగించు నాకారము గలవాఁడు. అత్యాభీలతేజస్వి = మిగుల భయంకరమైన తేజస్సుగలవాఁడు. గోత్రాపాల = భూమిపాలురపాలిటికి, అంతకమూర్తి = మృత్యువైనవాఁడు, భార్గవుఁడు = పరశురాముఁడు, దుర్ధర్షుఁడు = జయింపరానివాఁడు. రౌప్యాద్రినాఁ = వెండికొండయో యన, కోపోద్రేకితఁ= కోపాతిశయమున. కల్పనహ్ని = ప్రలయకాలాగ్ని. జనచక్షుర్దర్శిరీక్షుండు = లోకులు కన్నెత్తి చూడరానివాఁడు. శరాసహస్తుఁడు = చేత విల్లుగలవాఁడు; ఉరుజూటుండు = పెద్ద జడలు గలవాఁడు, పురఘ్నాభుఁడు = త్రిపురాసురసంహారము చేసిన రుద్రునితో సమానుఁడు.

తా త్ప ర్య ము.

ఆ గాఢాంధకారమందు భయంకరమైన యాకారముతో దిగులు పుట్టించు తేజము గలవాఁడును రాజుల పాలిటికి మృత్యువైనవాఁడును, జయింపరాని వాఁడును, వెండికొండను బోలినవాఁడును కోపాతిశయమునఁ బ్రలయకాలాగ్నియునై జనులకుఁ గన్నెత్తి చూచుటకు సాధ్యపడనివాఁడును కోదండము చేత ధరించినవాఁడును త్రిపురహరునితో సమానుఁడును భృగువంశమునఁ బుట్టిన వాఁడును.

క॥ స్కంధవిలసితపరశ్వధ, మంధీభూతులను జేయ నందఱు మదయు
క్సింధురగమనంబున నిల, ధంధ మ్మన వచ్చె జామదగ్న్యుండు వడిన్. ౧౩౧౩

మూఁపునందుఁ బ్రకాశించు గండ్రగొడ్డలి తనకాంతిచే భయము గలిగించి చూచువారిని గ్రుడ్డివారిగాఁ జేయుచుండ మదముపట్టిన యేనుఁగువలె నడు

గులు పెట్టువేగమున భూమి ధంధ మ్మనుచుండ వేగిరపాటుతో జమదగ్నికుమారుడు పరశురాముఁడు వేగముగ వచ్చెను.

ఉ॥ వచ్చిన నవ్వసిష్ఠముఖ♦నర్యులు నొండొరుతోడ నాడఁగాఁ
జొచ్చిరి గుంపుగూడి మది ♦ జొబ్బిలఁ దండ్రివధంబుకోప మీ
సచ్చరితుండు భూమిధవ♦సంతతులన్ వధియించి మానెఁగా,
వ్రచ్చి వధించునే మరల ♦ రాజుల, లేవుగ యట్టకోరికల్. ౧౩౧౪

ఇట్లు వచ్చుచుండు నాయనను దూరమునంచ చూచి మునీశ్వరులు గుంపులు గుంపులుగూడి యొకరితో నొకరు తనతండ్రిని జంపినారనిన కోపముతో రాజుల నందఱను నీసాధుచరిత్రుఁడు చంపి యీవల నాకార్యమును మానెఁగదా? మరల రాజులను జంపఁబూనినాఁడా యేమి? అట్టి కోరిక లే దని తలఁచెదము. అని మాటలాడుచుండిరి. ఇంతలోఁ బరశురాముఁడు గాఁగా.

క౦॥ అని మునివర్గం బర్ఘ్యం,బుసు రామా! యనుచు మధుర♦ముగఁ బలుకుచు ని
చ్చినఁ గైకొని దశరథరా,మునితో జమదగ్నిసుతుఁడు ♦ మునకొని పల్లెన్. ౧౩౧౫

మునిసమూహ మర్ఘ్యము రామా యని తియ్యనగాఁ బలుకుచు నిచ్చిన నది గైకొని వారిని దాఁటిపోయి శ్రీరామునితో నిటు పలికెను.

౭౫-వ సర్గము

క౦॥ రామా! దశరథరామా! నీమహితాద్భుతబలంబు ♦ నెఱి వింటిని, నీ
భీమధనుర్భంజనమును, భూమిని నెల్లెడలఁ జెప్పఁ ♦ బొలుపుగ వింటిన్ ౧౩౧౬

ధనుర్భంజమును ఇందు 'ను' అను శక్తిసముచ్చయము. దీనివలనఁ దాటకావధ యజ్ఞరక్షణము లోనైనవి కూడ వింటి నని యర్థము.

తాత్పర్యము.

రామా! దశరథరామా! యద్భుతమైన నీగొప్పబలముఖిధము వింటిని. నీవు శివునిచాపమును విఱుచుటకూడ లోకు లందఱు చెప్పుకొనఁగా వింటిని. ద్వీరుక్తికి రోషము కారణము.

క౦॥ త్రినయనువిలు నివిఱుచుట, యన నత్యద్భుత మచింత్య ♦ మది విని నేనుఁ
గొని వచ్చినవాఁడ మహా,ధనవును వే ఱొండు నీదు♦దర్పముఁ జూడన్. ౧౩౧౭

త్రినయనఁడు = మూఁడు కన్నులు గలవాఁడు - ముక్కంటి. ఇది త్రిణయనఁడు కానేరదని మల్లినాథసూరి వ్రాసియున్నాఁడు కావున 'త్రిణయనుని రాణివాసము' అను శ్రీనాథునిప్రయోగము ప్రమాదపతితమని తోఁచెడిని.

తాత్పర్యము

శివునివిల్లు నీవు విఱుచుట యనఁగా నది మిగుల నాశ్చర్యకరమైనది. ఇట్టిదని యాలోచించి తెలియరానిది. దానిని విని నేను దానితో సమాన మగు మఱి యొకగొప్పవింటిని నీ బలము పరీక్షించుటకై తెచ్చినాఁడను.

కం॥ ఇదె జామదగ్న్యచాపం, బిదరుం గుండియలు చూచి♦నంతన, దీనిం
బదిలముగ శరము నెక్కిడి, బెరయక నా కిపుడు చూపు ♦ బీరము లావున్.౧౩౧౮

ఇదిగో పరశురాముని విల్లు. దీనిని జూడఁగానే గుండెలు ఝల్లుమనును. దీని నీ వెక్కుపెట్ట భయపడక నీబల మెంతో వీర్య మెంతో, చూపుము.

కం॥ ఈవింటిని మోపెట్టిన, నీవిక్రమ మేను జూచి ♦ నీతోఁ బిదపం
గావింతు ద్వంద్వయుద్ధం, బో వీరవతంస యనఁగ నయోధ్యాపతియున్. ౧౩౧౯

ఈ వింటిని నీవెక్కుపెట్టితివేని నీపరాక్రమ మేమాత్రమో చూచి వీరశ్రేష్ఠుఁడా! పిదప నీతో ద్వంద్వయుద్ధము చేసెదను.

ఇచ్చట ద్వంద్వయుద్ధము చేసెద ననెను గాని నిన్నుఁ జంపెద నని చెప్ప లేదు. దీని కాధారముగాఁ బద్మపురాణమందు 'ఇక్ష్వాకవో నవధ్యా మే మామా తామహకులోద్భవాఃఁ.' ఇక్ష్వాకు సంశము వారు నామేనమామవంశము వారు; కావున వారి నేను జంప నని చెప్పినట్లు న్నది

వైవస్వతమనువు కొడుకులలో శర్యాతి యను రాజొకఁడు కలఁడు అయన పుత్రియగు సుకన్యను చ్యవనుఁడు పెండ్లియాడెను. చ్యవనునికొడుకు ఔర్వుఁడు. ఔర్వుని కొడుకు ఋచీకుఁడు. ఋచీకుని కొడుకు జమదగ్ని. జమదగ్నికొడుకు పరశురాముఁడు కావున సంబంధము.

* దశరథుఁడు పరశురాముని శమింపఁ బ్రార్థించుట *

చం॥ వెలవెలఁబాఱి మోము కడు♦విన్నఁబడిం, బనముల్ వణంకఁగాఁ,
బలుకులఁ దొట్రుపా టొదవఁ, ♦ బల్లుగ భార్గవు నోమహాత్మకా!
కులమున బ్రాహ్మణుండ, వటు ♦ గూరిమి శాంతత రాచజాతిపై,
బలరిపుతోడ శస్త్రమును ♦ బట్ట నటంచుఁ బ్రతిజ్ఞ సేయవే? ౧౩౨౦

అను మాటలు దశరథుఁడు విని మొగము వెలవెలఁ బోయి దీనత్వము కలుగఁగాఁ గాళ్లువణఁకఁగాఁ బలుకులు తడఁబడఁ బరశురాముని జూచి యిట్లనియె. అయ్యా! మహాత్మా! నీవు జాతిచే బ్రాహ్మణుఁడవు. రాచజాతిమీఁదఁ గోపము మాని శాంతి వహించితివి. ఇఁక శస్త్రము పట్ట నని యింద్రునితోఁ బ్రతిజ్ఞచేసితివి గదా! ఇప్పు డిటు పలుకుట న్యాయ్యమా?

కం॥ బాలురు కొమరులు క్రీడా,శీలురు కరుణింప వయ్య ♦ లోఁ గొని తప్పక్
శీలురు స్వాధ్యాయవ్రత,శాలురు భార్గవులు నీకుఁ ♦ జన్నే యలుగన్. ౧౩౨౧

ఈ నా కుమారుఁడు బాలుఁడు. ఆటలయందు దాసక్తిగలవాఁడు. పిల్లవాఁడేదియో యూటగాఁ బ్రార్థింపరాదని శివునినిఁ గూర్చి విజ్ఞాపనము. ఆక్షేపము క్షమింపుము. భృగువంశమునఁ బుట్టినవారు శీలముగలవారు. వేదాధ్యయనము వ్రతముగలవారు. కావున శాంతులై యుండవలయుఁ గాని యిట్లు కోపులగుట తగునా?

కం॥ ఇల నెల్లఁ గాశ్యపునకుఁ, గలిత్రగతి ధారవోసి ♦ సద్గతిఁ జేకొ
నిలిచితి మహేంద్రపర్వత, మిలు గాఁగ జన్నె మఱియు♦నిటు లలుగంగన్. ౧౩౨౨

భూమి నంతయుఁ గశ్యపమహర్షికి ధర్మార్థమును దానముచేసి యీ దేశమందే యుండక మహేంద్రపర్వతము నీ విల్లుగాఁ జనుదెంచి యంతు నిలిచితివి. ఇటు చేసియు మరలఁ గోపింపఁ దగునా?

కం॥ ఓమౌనివర్య! వచ్చితె, నామహితాస్త్రంబులెల్ల ♦ నాశము సేయన్
రాముని నొక్కని జంపిని,వా మేమును వాసితోడి,వారము గామే? ౧౩౨౩

ఓయి మునీశ్వరా! నా గొప్ప పుణ్యాస్త్రములన్నియు నాశము చేయ వచ్చితివా? రామచంద్రుని నొక్కని జంపితివా మే మందరము వానిఁ బాటు పోవలసిన వారమే

కం॥ అని దశరథుఁ డాడినఁ దా, వినకపు పెడచెవులఁ బెట్ట ♦ వీఁడుఁ భృగుసం
జనితుఁడు రామునితో నగు, మిమమా పవరింతు విప్పు♦డృత్తాంతంబున్.

౧౩౨౪

అని దశరథుఁడు మాటలాడఁగా నగి వినక పెడచెవిపెట్ట వీఁడు పరశురాముఁడు శ్రీరామచంద్రమూర్తితో నీ విప్పటి వృత్తాంతముఁ జెప్పెద వినుము.

* శైవవైష్ణవధనుస్సుల వృత్తాంతము *

సీ॥ ఈరెండువిండులు ♦ భూరిసత్వంబులు, దివ్యముల్ శ్రేష్ఠముల్ ♦ దృఢతరములు
విశ్వకర్మఁడు వీని ♦ విపులప్రయత్నుఁడై, కావింపఁ గ్రిపుములఁ ♦ గాసి చేయ
నం దొండు శివునకు ♦ నమరులిచ్చిరి నీవు, వితిచిన దదియ చూ,♦విష్ణువునకు
నీరెండవధనస్సు ♦ నిచ్చిరి దేవత, లిది వైష్ణవము రామ ♦ యిష్టబలము

తే॥ శైవచాపంబుఁ బురిడించు ♦ సత్త్వగరిమ, నరుగ నట కొంతకాలము♦నంతరమున
నలువకఱ కేగి నిర్జర♦నాథు లడిగి, రెవఁడు బలియుండు విష్ణుమ♦హేశులందు.

౧౩౨౫

నీవు విఱిచినవిల్లు, ఇప్పుడు నాచేతనుండు విల్లు రెండును మిగుల బలిష్ఠము లైనవి. దేవతలుచెప్పి చేయించినవి. మిగుల శ్రేష్ఠములైనవి. మిక్కిలి దృఢము లైనవి. ఈ రెంటిని గొప్పప్రయత్నముచేసి విశ్వకర్మ చేసెను. అందొకటి త్రిపుర సంహారకాలమందు శివునకు దేవత లిచ్చిరి. నీవు విఱిచిన దాన్నే ఇది రెండవది. దీనిని దేవతలు విష్ణున కిచ్చిరి. ఇది మిగుల బలిష్ఠమైనది, బలమునందు శైవ చాపముతో సమానమైనది. అట్లు కొంతకాల మరుగఁగా దేవతలు బ్రహ్మ యొద్దకుఁ బోయి శివకేశవులలో బలవంతుఁ డెవఁ డని ప్రశ్నించిరి.

దేవా! నీ విదివఱకు శివునికంటె విష్ణువే బలవంతుఁ డనిచెప్పుచుంటివి, మేము నమ్మియుంటిమి. ఇప్పుడు త్రిపురదహనకాలమందు విష్ణువు యుద్ధోపకరణమైన శరముగా మాత్రమయ్యెఁ గావున శివుఁడే బలవంతుఁ డని తోఁచుచున్నది. పరమార్థజ్ఞానము మాకుఁ గావలయును. శివకేశవులలో నెవఁడు బలీయుఁ డని దేవతలు ప్రశ్నించిరి - అని మహేశ్వరతీర్థవ్యాఖ్యయం దున్నది.

౬౫ అంత విధాత వారితలఁపంత నెఱింగి విరోధముఁ ద్రమా
కాంతునకుఁ గిరీంద్రసుతఁకాంతునకుఁ జనియింపఁ జేయ న
త్యంతభయానకం బగుచు నాహవ మాహరికిం బినాకికిం
వింతగ సంఘటిల్లె రఘువీర పరస్పరముఁ జయేచ్ఛమై. ౧౩౬౬

వారి యభిప్రాయ మెఱింగి బ్రహ్మదేవుఁడు క్రియారూపముగ మీ సందేహము తీర్చెద నని శివునకు విష్ణునకు విరోధము గల్పించెను. శివునొద్దకుఁ బోయి మహేశ్వరా త్రిపురముల నాశము చేసిన దెవ రని యడిగెను. నే నని శివుఁడు చెప్పెను. చేతగాని ప్రజ్ఞలు చెప్పుకొనెద వేమి? విష్ణువు బాణమై పోయికదా త్రిపురములు గాల్చెను. నీవు చేసిన దేమి యున్నది? త్రిపురములు కాల్చి బూడిదచేసినవాఁడను నే నని, శివుఁడు నిమిత్తమాత్రమే కాని యాయన చేసిన దేమి యున్న దని, విష్ణువనుచున్నాఁడే యనెను. అట్లైనఁ గార్యము చేయువాఁ డని కర్తను జెప్పవలయునా? సాధనమును జెప్పవలయునా? విష్ణువు చేయశక్తిగల వాఁడైనచో నాకేల బాణమై నిలువవలయును అని శివుఁడనెను. ఈమాటలు విష్ణువునకుఁ జెప్పి పరస్పరద్వేషము కలిగించి యిరువురును యుద్ధమునకు సిద్ధము చేసెను. ఇట్లు శివకేశవు లిరువురు గ్రోధమున మిగులభయంకరమైన యుద్ధము చేసిరి. అందు శివునకు నీవు విఱిచిన వింటిని, విష్ణువునకు నీ వింటి నిచ్చిరి. ఆయుధములలోఁ దారతమ్య ముండిన నిరువుర బలాబలములు నిర్ణయింప సాధ్యము కా దని సమానబలముగల విండ్లను నిరువుర కిచ్చిరి. వా రిరువురు జయముఁ గోరి యుద్ధము చేసిరి.

కం॥ పంకజలోచనభీకర,హుంకారముబలిమిఁ బెట్టిలె ♦ నుగ్రునిధనువు్
బింక మటి మహా దేవుఁడు, శంకరుఁడు త్రిలోచనుండు♦ స్తబ్ధుం డయ్యెన్.౧౩౨

పంకజలోచను = విష్ణువుయొక్క, భీకరహుంకారము = భయంకరమైన హు మ్మను ధ్వనియొక్క; బలిమిఁ = బలముచే.

తా త్ప ర్య ము.

ఆ యుద్ధమందు విష్ణువు హుంకరింపఁగానే యా గాలిదెబ్బకు శివుని విల్లు పెళ్లెను. శంకరుఁడు మూఁడు కన్నులు గలవాఁడు మహా దేవుఁ డయ్యును పౌరు షముచెడి జడమువలె నయ్యెను.

కం॥ నాకౌకోమునిచారణ,లోకం బది గాంచి యాత్రి♦లోచను హరి న
స్తోకంబుగఁ బ్రార్థించిన, మైకొని రాస్కందనంబు ♦ మానఁ వారల్. ౧౩౩

ఆస్కందనము = యుద్ధము, నాకౌకోమునిచారణలోకంబు = దేవతలు, మునులు, చారణులు లోనగు వారి సమూహము.

తా త్ప ర్య ము.

దేవతలు, మునులు, చారణులు లోనగు వారిసమూహ మది చూచి యీక నేల వృథాకలహ మని హరిహరుల నిరువుర యుద్ధము మానఁ డని ప్రార్థింపఁగా వారు శాంతి వహించిరి.

కం॥ గుడుసుంగైదువు వేలుపు,వడికిని శివుధనువు పెడిలి♦పడుటయు వేల్పుం
దుడుములు మునులును విష్ణువె, కడు నధికుం డన చు నపుడు♦ గ్రహియించి రెదన్.
౧౩౪

గుడుసుంగైదువు వేలుపు = గుండ్రని యాయుధమగు చక్రమునుగల దేవత యొక్క, వడికిని = వేగమునకు, వేల్పుందుడుములు = దేవతాసమూహములు.

తా త్ప ర్య ము.

విష్ణువు బలవేగమున శివుఁవిల్లు పెట్టిపోవుట చూచి దేవతలు, మునులు, విష్ణువే శివునికంటె మిగుల నధికుఁ డని తమమనస్సులఁ దెలిసికొనిరి. చూచి = ఒకరుచూచి-చెప్పఁగా వినికాదు-కన్నారఁ జూచి తెలిసికొనిరి.

"తదాతు జృంభితం శైవం, ధనుర్భీమపరాక్రమమ్ । హుంకారేణ మహా దేవ స్తంభితోఽథ త్రిలోచనః॥" అని మూలము. విష్ణుదేవుని హుంకారముచే శివునిధనస్సు జృంభితమయ్యె నని యర్థము. జృంభిత మనఁగా భగ్నమయ్యె నని గోవిందరాజవ్యాఖ్య. జడమువలె నయ్యె నని మహేశ్వరతీర్థవ్యాఖ్య. మహే

శ్వరుఁడు స్తంభితుఁడయ్యె నసుటకు జడమువలె నయ్యె నని మహేశ్వరతీర్థీయము.

ఇంద్రజిత్తుచే రామచంద్రమూర్తి పరాజయము నొందలేదా, దానివలన నాయనకంటె నింద్రజిత్తు గొప్పవాఁడా యని ప్రశ్నము మాయాయుద్ధము ధర్మయుద్ధము గాదు వెఱచి డాఁగిన వాని శబ్దవేధులచేఁ జపుట ధర్మము గాదని ధర్మసంస్థాపనార్థమై యవతరించిన రామచంద్రమూర్తి యభిప్రాయము. అధర్మయుద్ధముచేసి గెలుచుటకంటె ధర్మయుద్ధమున నోడినను మేలే. హరిహరి యుద్ధ మట్టిది కాదుకదా! ఇది ప్రత్యక్షముగ నిలిచి చేసిన ధర్మయుద్ధము. ఈ సందర్భమున శాక్తేయు లొకరు 'కించనకాలం జగకంరస్యాపి స్వీయతపోవృద్ధికాలే సాక్షాద్వైకుంఠే విష్ణో రజయ్యత్వేకథనేన పరిక్షం న్యూన్యయేన కల్పేత' 'రావణుఁడు తన తపస్సు నృథయంసుంభకాలమున నె వైకుంఠమందు విష్ణువున కజయ్యుఁడయ్యెఁగదా! దానివలనఁ బరత్వము వ్యత్యయముగాఁ గల్పింపవలసి వచ్చునగదా' యనిరి. ఇది నిరాకరింపఁబడిన ఫుక్కటపురాణము. రామాయణగ్రంథస్థము గాదు

'కించ ప్రకృతే శ్రీరామాపేక్షయా పరశురామస్య న్యూనశక్తికథనేన విష్ణ్వంశత్వైవ న్యూనత్వకథన మిత్యాపద్యేత' అటుటయున శ్రీరామునికంటెఁ బరశురాముఁడు తక్కువవాఁడనుటచే విష్ణ్వంశమునకే కొఱఁతచెప్పినట్లు పెద్దవి పత్తు సంభవించుచున్నది. 'నచ-పరశురామః కలావతారః శ్రీరామస్తు పూర్ణావతారః అతోనోక్తదోషఇతివాచ్యం కిం తావత్పూర్ణావతారత్వం పరాభిమతవిష్ణుసంబంధియావచ్ఛక్తివిశిష్టత్వం తదిలిచేత్ - సచ విష్ణుస్స్వీయాపరస్వీయయావచ్ఛక్తి మన్యత్రావేశయతి కిమా. స్వయం సాక్షాత్కాకల్యేన తాద్రూప్యేణ పరిణమతేవా - నాద్యః- స్వసత్వం స్వశక్తిసాకల్యాభావే కథం నాంత్యః. పరిణామిత్వే పరస్యానిత్యత్వప్రసంగ ఇత్యాది దోషాపహ్నేరిత్యలం॥" పరశురాముఁడు కలావతారము. కావున నట్టి విషత్తు లేదురేమో! అట్లైనఁ బూర్ణావతార మనఁగా నేమి? విష్ణుసంబంధమైన యావచ్ఛక్తితోఁ గూడి యుండుట యందురేని యావిష్ణువు స్వరూపముతో నుండి తనయావచ్ఛక్తిని మఱియొకచో నావేశింపఁ జేయుటయా? మొదటిది కాదు స్వశక్తిసాకల్య సుభావము గుటచే కడపటిది కాదు. పరునకుఁ బరిణామము చెప్పిన ననిత్యత్వము ప్రాప్తించును గావున దోషము." అని యాక్షేపము.

అవతారలక్షణ మెఱుంగమి యిన్నిసందేహములకుఁ గారణము. దీపము నుండివచ్చిన దీపమువంటిది పూర్ణావతారము. దయ్యము మావేశించినట్టిది యావేశావతారము. కలావతారము అంశావతారము. మొదటిదానియందుఁ బ్రకృ

తి సాంగత్యము లేదు. షాడ్గుణ్యపూర్తి గలదు. రెండవదానియందు ప్రకృతిసాంగత్యముగలదు. గుణపూర్తి లేదు. అభిప్రాయభేదముల గుఱించి మందరము సకుఁ బట్టుదల లేదు. కాని చెప్పినది సత్యముగ, సప్రమాణముగ నుండవలయు ననియే దానికోరిక. ఈ సందర్భమున విష్ణు వెక్కుఁడా-శివుఁడెక్కుఁడా యని కలహకారణ మొకటి కల్పించుకొని తత్తత్పక్షపాతులు తత్తత్పక్షమున విరివిగ గంధములు ప్రాసియున్నారు. ఆకలహమందు మందరమునకు రుచి లేదు. అయిన నను నీయిరువాగులకు నీక్రిందివిషయము చెప్పవలసియున్నది బాణాసురనిపక్షము వహించి శివుఁడు కృష్ణునితో యుద్ధముచేసి 'మోడిపోయి వీఁడు నాభక్తుఁడు. వీనికి నేను వరమిచ్చియున్నాను. వీనిని జంపకు మాట దక్కింపు' మని వేఁడఁగా శ్రీకృష్ణమూర్తి శివునితో "శ్రీభగవాన్ - యుష్మద్భక్తవరో బాణో, ఽవతా మేష శంకర। త్వద్వాక్యగౌరవా దేత, న్మయా చక్రం నివర్తితమ్।త్వయా యశ్చభయం దత్తం,తద్దత్తమఖిలం మయా। మత్తో విభిన్నమాత్మానం, కృష్ణ మత్పాసి శంకర। యోఽహం సత్వం జగచ్చేదం, సదేవాసురమానుషమ్।మత్తో నాన్య దశేషం య, త్తత్త్వం జ్ఞాతు మిహార్హసి। అవిద్యామోహితా త్మానః,పురుషా భిన్నదర్శినః।వదంతి భేదం పశ్యంతి,చావయో రంతరం హర॥" "శంకరా! నీచే వరము పొందిన బాణుఁడు జీవించుటకొఱకు నీమాటయందలిగౌరవముచే చక్రమును మరలించితిని నీవిచ్చిన అభయము నే నిచ్చినదే నాకంటె నీవభిన్నుఁడవని నమ్ముదును. నే నెవఁడనో వాఁడే నీవు దేవమనుష్యాసురులతోడి జగత్తును సమస్తము నాకంటె నన్యము గాదని తెలిసికొనుము అజ్ఞానముచే మోహితములైన మనస్సులుగలిగి భిన్నదర్శనులైన పురుషులు హరా! మనలో భేదముగ జెప్పుదురు మూఢులు." ఈవిష్ణుపురాణవాక్యము లభయంకములవారు సంగీకరింపనలసినవై యున్నవి ఈసృష్టిగలవారు వ్యష్టికలహములందుఁ బాలుగొనరు మఱియు విష్ణుపురాణమందలి యీవాక్యములఁ గనుఁడు."సృష్టిస్థిత్యంతకరణాత్, బ్రహ్మవిష్ణుశివాత్మికామ్।స సంజ్ఞాం యాతి భగవాన్ ఏక ఏవ జనార్దనః।" "భగవంతుఁడు జనార్దనుఁడొకఁడే, సృష్టిస్థితినాశములుచేయుటవలన బ్రహ్మ యని విష్ణు వని శివుఁడని పేర్లుగలవాఁడగుచున్నాఁడు"

"త్వం కర్తా సర్వభూతానాం, త్వం పాతాత్వం వినాశకృత్ । సర్గాదిషు ప్రభో బ్రహ్మా విష్ణురుద్రస్వరూపధృత్"సృష్టిస్థితి సంహారములందు బ్రహ్మవిష్ణురుద్రరూపములు ధరించి భూతముల సృష్టించు కర్తవు నీవే, రక్షించువాఁడవు నీవే, సంహర్తవు నీవే.

"శంకరో భగవాన్ విష్ణుః, గౌరీ లక్ష్మీర్ద్విజోత్తమ"బ్రాహ్మణా! శంకరుఁడు భగవంతుఁడగు విష్ణువు; గౌరి లక్ష్మీదేవి ఈ విషయమున సహనిందాన్యాయము సుప్రశస్తము.

ఇచ్చట శైవపక్షమున నప్పయదీక్షితులవారు విష్ణువుకంటె శివుఁ డధికుఁ డనుటకు రెండు కారణములు వ్రాసియున్నారు.

౧ "భార్గవో ఽతిదృప్తః ప్రసిద్ధ స్తదానీం చ క్రోధాంధ ఇతి స్వక్షత్రియ వధా దుపరతిం శస్త్రసన్న్యాసం చ పరిత్యజ్య చపల ఇతి విదితః."

విష్ణు వధికుఁ డని దేవతలు గ్రహించి రనిచెప్పినవాఁడు పరశురాముఁడు. ఇతఁ డతిగర్విష్ఠుఁడు. అదియును గాక క్రోధాంధుఁడు. క్షత్రియవధ చేయ నని శస్త్ర సన్న్యాసము తీసికొని మరల దానిని వదలి యీ యాయుధమును బట్టిన వాఁడు. కావున నితనిమాట గ్రాహ్యము కాదు.

౨ "అపిచే త్స్మరం ప్రాప్య, భవిష్యసి మమాధికః". భార ద్రో. నీకు నాకు యుద్ధము పొసఁగెనేని నా కంటె నీ వధికుఁడ వయ్యెద వని శివుఁడు నారాయణునకు వరమిచ్చెను. ఇట్లు వరమిచ్చినకారణముచే శివుఁ డోడిపోయెనఁట.

పరశురాముఁడు రుద్రశిష్యుఁడు. తన గురువువిల్లు క్షత్రియుఁ డొకఁడు విఱిచినాఁ డని విని క్రోధము వహించి వచ్చినమాట నిజమే. కాని విష్ణుఁ డధికుఁ డనునది నా యభిప్రాయ మని చెప్పలేదు. ఆకాలమందు దేవత లిట్లు తలఁచి రని దేవతలయభిప్రాయమును తెలిపెను. ఇది తన వింటిప్రాశస్త్యమును దెలుపఁ జెప్పినమాటయే కాని శివకేశవతారతమ్యము స్థాపింపఁ జెప్పినవిషయముగాదు. క్రోధాంతరంగుఁ డని దీక్షితులు చెప్పఁజాలిరిగాని యసత్యము చెప్పినాఁ డని వ్రాయ వారి యంతఃకరణ మంగీకరించినది కాదు. అట్లుచెప్పుట కారకము లేదు. అట్లు చెప్పియుండిరేని వారివాదము వారికే గండకత్తెర యగును. ఏలన వారు చెప్పిన రెండవకారణము యుద్ధమునందు నన్ను నీవు జయించెదవు, నాకంటె నీ వధికుడ వయ్యెద, వని శివుఁ డిచ్చిన వర మసత్య మగును గదా. కావున శివుఁ డోడినట్లు శివునికంటె, విష్ణు వధికుఁ డైనట్లు వారివాదముప్రకారమే యంగీకరింపవలసియున్నది

శివుఁడు విష్ణువునకిచ్చినవర మీయుద్ధమునకు ముందా వెనుకనా? ఈయుద్ధమునకు ముందే యిచ్చియుండినయెడల దన పరాజయము నిస్సందేహముగఁ దెలిసియుండి యెట్లు యుద్ధమునకుఁ దిగెను. క్రోధాంతరంగుఁ డగుటచే సర్వజ్ఞునకును స్మృతి దప్పెనా? సందిగ్ధవిషయములందే బుద్ధిమంతుఁడు ప్రవర్తింపఁ డన నిఁక స్పష్టముగాఁ బరాభవము దెలిసి తెలిసి నిష్కారణముగ నెట్లుకలహింప సాహసించెను. ఇట్టి యవివేకకార్యముఁగూడ సర్వజ్ఞుఁడు చేయునా?

ఈ యుద్ధమునకు వెనుక వరమిచ్చె నందమా, ఇప్పుడు గెలిచినది తన వరబలముచేతఁ గాదుకదా. అదిస్వభావశక్తిచేతనే కదా! తనకంటె నధికుఁడని యేర్ప

డినవానికిఁ దాను దనకంటె నధికుఁడవుక మ్మని వర మిచ్చె ననిన నేమి యర్థము? ఎవఁడైనను దనశక్తికి మించినవరి మీయు సాహ్యమా? తన యాశ్రితునకుఁ దహ శీల్ దారు మండలాధిపత్య మియ్యఁగలఁడా? లక్ష్మీనికుఁడు తనయాశ్రితునకు రెండులక్ష లీయఁగలఁడా? మొగటితరగతిపారములు నేర్చినవాఁడు మఱియొక నికి నాల్గవతరగతిపారము నేర్పఁగలఁడా? ఈవిషయములను దీక్షితులవారాలో చించినవారు గారు.

పూర్వము నరనారాయణులకు శివునకు బదరికాశ్రమమందు యుద్ధము జర గెను. ఆవిషయము మహాభారతమున శాంతిపర్వమందు కెఁ౭౨ వ యధ్యాయ మునఁ జెప్పఁబడినది అందలి కొన్నిశ్లోకము లనువదించుచున్నాను. బ్రహ్మ శివునిఁ జూచి,

"నరో నారాయణశ్చైవ, జాతౌ ధర్మకులోద్వహౌ
తపసా మహతా యుక్తౌ, దేవశ్రేష్ఠౌ మహర్షిణౌ
అహం ప్రసాదజ స్తస్య, కుతశ్చిత్కారణాంతరే
త్వం చైవ క్రోధజ స్తాత, పూర్వసర్గే సనాతనః
మయా చ సార్ధం వరద, విబుధైశ్చ మహర్షిభిః
ప్రసాదయాశు లోనాకాం, శాంతి ర్భవతు మాచిరమ్
బ్రహ్మణా త్వేవము క్తస్తు, రుద్రః క్రోధాగ్ని ముత్సృజన్
ప్రసాదయామాస తతో, దేవం నారాయణం ప్రభుమ్
శరణంచ జగా మాద్యం, వరేణ్యం వరదం హరిమ్
తతోఽధ వరదో దేవో, జితక్రోధో జితేంద్రియః
ప్రీతిమా నభవ త్తత్ర, రుద్రేణ సహ సంగతః
ఋషిభి ర్బ్రహ్మణాశ్చైవ, విబుధైశ్చ సుపూజితః
ఉవాచ దేవ మీశాన, మీశ స్సజగతో హరిః
య స్త్వాం వేత్తి స మాం వేత్తి, య స్త్వా మను స మా మను
నావయోరంతరం కం చి,న్మా తే భూ ద్బుద్ధి రన్యథా!"

"నరనారాయణు లనువారు ధర్మునివంశమునఁబుట్టినవారు. దేవశ్రేష్ఠులు, మహా తపస్వులు, మహావ్రతులు. కారణాంతరమువలన నే నాయనయగ్రమువలన జనించితిని నాయనా! సనాతనుఁడవైన నీ వాయనక్రోధమువలనఁ బూర్వసర్గ మున జనించితివి. వరదా! నేను ఋషులతోడఁ బ్రార్థించెదను. అనుగ్రహింపుము. లోకము మేలుపడునుగాక!" అని బ్రహ్మ చెప్పఁగా రుద్రుఁడు క్రోధము విడిచి ప్రభువు దేవుఁడునైన నారాయణు సంతోషపఱుప వరదుఁడును, ఆద్యుఁడును, వరేణ్యుఁడును నగు హరిని శరణుచొచ్చెను. అప్పుడు జితక్రోధుఁడు, జితేంద్రియుఁడు నగు

దేవుఁడు ప్రీతుఁడై రుద్రుతోఁ గలిసికొనెను. బ్రహ్మయు ఋషులు దేవతలు పూజించిరి. అప్పుడు జగదీశుఁడగు నాహరి దేవుఁడగు నీశానుతో నిట్లనియె- "నిన్నుఁ దెలిసికొనిన వాఁడు నన్నుఁదెలిసికొనును, ఎవఁడు నిన్ననుసరించునో వాఁడు నన్ననుసరించును" అని చెప్పెను

ఇట్లుండుటచే వారివారిప్రకృతిత త్త్వముకొలఁది శైవులు శివునిఁబరత త్త్వముగాను, వైష్ణవులు విష్ణునిఁ బరత త్త్వముగాను భావించి హరిహరులవలెఁ బరస్పర మైత్రి కలిగియుందురుగాక! వారిలో వారికి లేని విరోధబుద్ధి తుచ్ఛమనుష్యుల కేల?

సీ॥ కుద్ధుఁడై రుద్రుఁడు ♦ కోదండ మిచ్చె నా,రాచంబుతో దేవ♦రాతునకును
నిది వైష్ణవం బయి ♦ యెసఁగుశరాసనం, బిచ్చె ఋచీకుఁ డ♦ భృగుభవునకు
విష్ణుండు, నతఁ డిచ్చె ♦ విశ్వవిదుం డగు,తనసుతునకు జమ♦దగ్ని కతఁడె
నాతండ్రి యాతండు ♦ న్యస్తశస్త్రుండయి, తప మాచరింప మ♦దంబుపేర్మి
తే॥ నగ్గునఁడు నీచమతి యయి ♦ హతునిఁ జేయ, దారుణం బైనజనక వ♦ధంబు వినికిఁ
గ్రోధ మెదలోనఁ బుట్టంగఁ♦ గ్రూరగతిని, బెక్కుమాఱులు రాజులఁ♦బిలుకుమార్చి. ౧౩౩౦

దేవతలయభిప్రాయ మెఱింగి వింటిపైఁ గోపించినవాఁడై రుద్రుఁడు భార్గవులతోడ దానిని దేవరాతున కిచ్చెను. ఇది విష్ణువు ధరించిన విల్లు. దీని నాయన ఋచీకుఁడను భృగువంశభవున కిచ్చెను. ఆ ఋచీకుఁడు తన కొడుకును విశ్వవిదుఁడు నగు జమదగ్ని కిచ్చెను. ఆయనయే నా తండ్రి. ఆయన శస్త్ర సన్న్యాసము తీసికొని తపము చేయుచుండఁగా గర్విష్ఠుఁడగు కార్తవీర్యార్జునుఁడు నీచబుద్ధియై యతనిఁ జంపెను. ఆ దారుణమైన పితృవధవార్త విని మనస్సులోఁ గోపము కలుగఁగాఁ గ్రూరుఁడనై యా రాజులను బలుమాఱు వధించితిని.

జమదగ్ని శబ్దార్థమును జమదగ్నియే యిట్లుచెప్పెను.

శ్లో॥ జాజమద్యజజా నేహం, జిజాహీహా జిజాయిషీ
జమదగ్ని రితి ఖ్యాతం, తతో మాం విద్ధి శోభనే॥- అను.

జాజమంతు లనఁగా దేవతలు. అనేకయజ్ఞములందు నేకకాలమున మరల మరల భక్షింతురు కావున దేవతలు జాజమంతులు. జము భక్షణే అని ధాతువు. యజము = అగ్ని - దేవతలు దీనియందుఁ బూజింపఁబడుదురు. దాని యంగఁ బుట్టినవాఁడను గావున నేను జిజాహిని. కావున యోగమునలన నన్ను జమదగ్ని యని తెలిసికో. జాజమత్-దీనిలోఁ బ్రథమాక్షరము లోపింపఁగా జమత్ అని మిగిలెను. జమత్ + అగ్ని - జమదగ్ని యయ్యెను. జాజమంత

మైన యగ్ని యీయనయందుఁగలవాఁడు కావున జమదగ్నిమంతుఁ డయ్యెను. మతుప్పు లోపింపఁగా జమదగ్ని యని రూపము మిగిలెను.

ఈ పద్యమందు శివుఁడు తనధనుస్సును దేవరాతున కిచ్చినట్లు చెప్పఁ బడెను. ౧౭౦౪ వ పద్యమందు దేవతల కిచ్చినట్లు చెప్పఁబడెను. ఇది యెట్లు సంగత మన.—ఈ విల్లు తనకు దేవతలవలనఁ బ్రాప్తమైనదే కావున మీవిల్లు మీ రే తీసికొనుఁ డని దేవతల కియ్యఁబోఁగా వారు దానిని గ్రహింప భయపడి భవిష్యత్తు నాలోచించి దేవరాతున కిమ్మని చెప్పి దేవరాతునితో దీనిని నీయొద్ద నిల్లడగా నుంచుకొ మ్మనిరి. అప్పుడు శివుఁడు దేవరాతున కిచ్చెను గావున నసంగతమేదియు లేదు.

అట్లైన ౭౯౯ వ పద్యమందు దేవతలు జనకునకు నిచ్చినట్లు చెప్పఁబడినది. ఇది యెట్లు సంగతము? ౭౩౫ వ పద్యమునందు దేవరాతున కిచ్చినట్లే చెప్పఁబడెను. ఆవల జనకునకు యజ్ఞఫలము మాఱుగ నతని కోరిక ప్రకారము దానిని సొంతముగ నిచ్చిరి. కావుననే రామచంద్రమూర్తి దానిని విఱిచినను జనకుఁడు విచారపడలేదు. అటుకాకుండిన నిల్లడసొమ్ము పాడుచేసినవాఁడు సొంతగాఁ డడిగినప్పు డేమి చెప్పఁగలఁడు? తొలుత నిల్లడగా నుంచినదానిని నీవే తీసికొ మ్మనిన నసంగత మేమియున్నది?

అట్లైన సీతాదేవి యనసూయతో జనకునకు వరుణుఁడు యజ్ఞకాలమున నిచ్చె నని చెప్పెనే యది యెట్లు సంగతము? దేవత లిచ్చిరని చెప్పిన వారిలోఁ జేతఁగొని యిచ్చునాఁ డొకఁడేకదా! ఆయొకఁడు వరుణుఁడు. దేవతలచేఁ ప్రేరింపఁబడి వరుణుఁడు జనకున కిచ్చెను. ఇందును నసంగత మేదియును లేదు

జనకునకు ధనువు లభించినవిధ మెట్లన.—మొదటఁ త్రిపురాసురులవధ నిమిత్తము విశ్వకర్మ నిర్మించెను. దానిని దేవతలు శివున కిచ్చిరి. దక్షయజ్ఞవిరోధకాలమున నది విష్ణువుచేఁ జెడఁగా దానిని దేవతలు దేవరాతున కిమ్మని ప్రార్థింపఁగా శివుఁడు దానిని దేవరాతునిచేతి కిచ్చెను. అది మొన లిల్లడగానే యది యతనివశమున నుండెను. దానిని జనకునియజ్ఞమందు దేవతలు వరుణునిచే జనకున కిప్పించిరి. పరశురాముని ధనుస్సును దేవతలసొమ్ము దేవతలయొద్దనే యుండనీ, మనుష్యుల కేల, యని రామచంద్రమూర్తి వరుణున కిచ్చెను.

ఇందుఁ బరశురాముఁడు రాజుల వధించితి ననిచెప్పెను. దీనికిఁ గొందఱు హైహయులమాత్రే మని చెప్పుదురు. అది సరిగాదు క్షత్రియజాతి నని యెఱుంగనగు ప్రమాణవాక్యములు. శ్రీభాగవతము ప్రథమస్కంధమున-'పదునా ఱవది యగు భార్గవరామాకృతిని గుపితభావంబుఁ దాల్చి బ్రాహ్మణద్రోహుల యిన రాజుల నిరువదియొక్కమాఱు వధియించి నిఃక్షత్రంబు గావించె." ఆ॥ "అ

య్యపగకు రాముఁ డలయక రాజులనిరువదొక్కమాఱు నరసి చంపె । జగతి మీఁద రాజశబ్దంబులేకుండ । సూడు దీర్పలేనిసుతుఁడు సుతుఁడె॥ క॥ భగవంతుఁడు హరి యొక్కియ । భృగుకులమునఁ బుట్టి యెల్ల పృథ్వీపతులన్ । జగతీభారమువాయఁగఁ । బగగొని పలుమాఱుఁ జంపె బవరమున నృపా॥" పద్మపురాణము—"శ్లో॥ నిఃక్షత్రమూర్వీం కృత్వాతు, జామదగ్న్యః ప్రతాపవాన్ । నిఃక్షత్రభగవా నేక, మిక్ష్వాకోస్తు మహాకులమ్ । మాతామహస్యాన్వయత్వా, ద్రేణుకావచనాత్తథా । తాత భ్రష్టరాజ్యాక్ కృత్వాన్వై, మాతామహకులోద్భవాన్ । అహత్వా పునవంశంతం, రామో నృపకులాంతకః । సర్వాతు భూభృతాం వంశం, నాశయామాస వీర్యవాన్ । నిఃక్షత్రా మూర్వీం కృత్వాతు, జమదగ్నిసుతో బలీ । అశ్వమేధం మహాయజ్ఞం చకార విధినర్త్విజః॥" దీనివలనఁదనతల్లి యిక్ష్వాకు వంశజుఁడగు రేణుకుని కూఁతురగుటచే రేణుకమాటనుబట్టి యిక్ష్వాకువంశమును నాశము చేయలేదుగాని తక్కినరాజులనందఱ ధ్వంసము చేసె నని యేర్పడుచున్నది.

మహా భారతము ఆది. ౨ అధ్యా "శ్లో॥ త్రేతాద్వారయో స్సంధౌ, రామ శ్శస్త్రభృతాంవరః । అసకృ త్క్షత్రియం క్రుద్ధం, జఘూ నామర్ష మోదితః । స సర్వం క్షత్ర ముత్సాస్య, సపీ రేణానలద్యుతిః । యచ్చ రోషాభిభూతేన, క్షత్రముత్సా దితం మయా॥" వ్యాఖ్య- క్షత్రం క్షత్రియసమూహం . ౬౩వ అధ్యాయము- ౪-శ్లో॥ 'త్రిస్సప్తకృత్వ్వ పృథివీం కృతా నిఃక్షత్రియాంపురా। జామదగ్న్య స్తపస్తేపే మహేంద్రే పర్వతోత్తమే। తదా నిఃక్షత్రియే లోకే భార్గవేణ కృతేసతి॥" ౧౧౩-౪- త్రిస్సప్తకృత్వ్వ పృథ్వీకృతా, నిఃక్షత్రియా పురా। ఏవం నిఃక్షత్రియే లోకే కృతే తేన మహర్షిణా॥" కట్టు పరశురాముఁడు హైహయులనే కాక సర్వక్షత్రియులను నాశము చేసినట్లలనేకప్రమాణములు గలవు. భయపడి స్త్రీలలోనో నావులలోనో డాగి కొంటిమి పుట్టికరి పట్టాభిషిక్తులనెల్లఁ జంపె నని తెలియవలయును.

సీ॥ ధారణిసకలంబు ♦ దక్షిణగానిచ్చి, ప్రతుషాపూర్తిని ♦ గశ్యపునకు
నేను మహేంద్రంబు ♦ నిలయంబుగాఁ గొని,యున్నాఁడ సుఖనివృత్తి ♦ నుగ్రతపము
సలుపుచు సురసంఘ♦సంసేవితుండన్నె, యిప్పుడ నీవు న♦స్పృష్టబలము
చూపి ద్రుంచితి హరు♦చాపంబునావిని, పరువున వచ్చితిఁ ♦ బార్థివుండ
తే॥ రామ! యీవైష్ణవం బయి ♦ క్రాలుచాప, మిదియె సీతండ్రితాతలి♦యేబ్రుమీఱు
క్షత్రధర్మంబుఁదలఁచియీ♦చాపమెక్కు, పూన్పమాచూచెదని నీదు♦భుజబలంబు,

౧౩౩౧

ఇట్లు రాజులనెల్లఁ జంపి యజ్ఞముచేసి యజ్ఞాంతమున నీ భూమియంతయు గశ్యపునకు దానము చేసి నే నిపుడు మహేంద్రపర్వతము వాసస్థానము చేసి

కొని తపము చేయుము సుఖముగా దేవతాసంఘసేవితుఁడవై యున్నాను. నీవు నీ మహాబలముచే శివునినిల్లు విఱిచితి వని విని పరుపున వచ్చితిని ఆవైష్ణవ చాపం బిదియే నీవు క్షత్రియవంశమందుఁ బుట్టినవాఁడ వైతివేని నీ తండ్రి తాతలక్షాత్రము స్మరించి యీ వి ల్లెక్కుపెట్టుము నీ భుజబలము చూచెదను.

క౦॥ ఎక్కడి శరముం గూర్చిన, నక్కుఱ నీతోఁడ ద్వంద్వ♦యుద్ధమునకు నే
నెక్కట దొడఁగెదఁగానీ, గ్రక్కునఁ గాని మ్రుటన్నఁ♦గలుమిఁదిమతి నై. ౧౩౩

నీ వీ విల్లెక్కుపెట్టి బాణము సంధించితివేని నీతో ద్వంద్వయుద్ధము నే నొక్కండనే సేయఁ బ్రారంభించెదను. కానీ త్వరిగాఁ గానీ యని పరశురాముఁ డనఁగా శ్రీరామచంద్రమూర్తి కోపించినవాఁ డయ్యెను.

౭౬ సర్గము. శ్రీరాముఁడు పరశురాముని ధిక్కరించి నిస్తేజుఁ జేయుట

క౦॥ ఆరామునిమాటలు విని రా,రాముఁడు చెంతఁ దండ్రి ♦ రాజము కతనఁ
గౌరవమున సౌమ్యస్వర, మారఁగ నిటు పలుకు భార్గ♦వా! యే మఁటీ? ౧౩౩

ఆ పరశురాముని మాటలు విని రాజగు శ్రీరామచంద్రమూర్తి తనసమీపమందుఁ గన తండ్రియున్నకారణముచేఁ బెద్దవాడితెమట గట్టిగా మాటలాడరా దని నీతి నవగాహించి యాయనయం దుండు గౌరవముచే మెల్లనిస్వరముతోనే 'పరశురామా! యే మంటివీ?

క౦॥ వింటిని నీకథ, సరి యని, యంటిని జనకునిఋణంబు ♦ నటు దీర్చుట, న
న్గంటివిగా దుబ్బులుఁ డని?, యంటివిగా క్షత్రధర్మ♦మం దనఘనతన్? ౧౩౪

నీకథ వింటిని కూరుఁడు పగదీర్చుట న్యాయ్యమే కనుక జనకుఋణము తీర్చుటకు నీవుచేసిన పని సరి యని యంగీకరించితిని. అంతమట్టునకు సరియే. కాని నేను దుబ్బులుఁడ నని తలఁచితివికదా. ఓ క్షత్రధర్మమందు దేబె వని యంటివికదా! దానిని సహింపఁగ

తే॥ తెలియఁగా లేవుగా నాదు♦ తేజ మీవు, కాంచుమా చూపువాఁడ నా♦కడిమిపెంప
పటంచు భార్గవుకరమున♦యందు నన్న,యుగ్రధనువును బాణంబు♦నొడిసి తిగిచి. ౧౩౫

నా తేజస్సు నీవు తెలిసికోలేక యున్నావుగదా! నా ఒలాధిక్యమును జూపెదను జూడుము, అని పరశురాముని చేతియం దున్న భయంకరమైనవింటిని నొడిసి లాగుకొనెను.

ఈవింటిని లాగుటలోఁ బరశురాముని వైష్ణవతేజస్సును రామచంద్రమూర్తి లాగుకొనెను. ఈవిషయము పద్మపురాణమం దిట్లు చెప్పఁబడినది-"శ్లో॥ ఏవ ము

క్తస్తు కాకుత్థ్సో భార్గవేణ ప్రతాపవా॥ తచ్చాపం తస్య జగ్రాహ తచ్ఛక్తిం వైష్ణవీ మపి॥" పరశురాముఁ డీప్రకారము చెప్పఁగాఁ బ్రతాపవంతుఁడైన శ్రీరామచంద్రమూర్తి ఆయనచేతివింటిని అందలివిష్ణుశక్తిని గూడ నాగుకొనెనని యర్థము. అర్జునువిషయమున కృష్ణమూర్తి యిట్టులేకదా చేసెను.

పరశురామావతార మావేశావతారము. కార్యార్థమై జీవునియంగుఁ దత్తులమున భగవంతునితేజ స్సావహించెనేని యది యావేశావతారము. ఇందు దేహము ప్రాకృతము. జీవుఁడు బద్ధుఁడు. ఇట్టి ప్రకృతిసంబంధముగల యవతారములు పూజ్యములు గావు, మోక్షదములు గానేరవు. శ్రీరామావతారము పూర్ణావతారము. ఇట్లు రెండు కలిసినపుడు తక్కువతేజ స్సెక్కువతేజస్సులోఁ గలియును. అర్జునాదు లిట్టివారే.

పద్మపురాణము.—శ్లో॥ ఏత త్తే కథితం దేవి జామదగ్న్యే ర్మహాత్మనః। శక్త్యా వేశావతారస్య, చరితం శార్ఙ్గిణః ప్రభోః। నోపాస్యహి భవే త్తస్మాత్ భక్త్యా వేశా న్మహాత్మనః। విశిష్టై ర్భగవద్భక్తై, ర్విప్రముఖై ర్మహాత్మభిః॥

విష్ణుశక్తి యావేశించిన యవతార మగు పరశురామావతారముయొక్క విషయమంతయుఁ జెప్పితిని. ఇట్టివి భక్తులకు బ్రాహ్మణులకు సాధువులకు నుపాసింపఁదగినవి కావు.

కం॥ ఎక్కిడి కోదండముఁ బే,రుక్కున నారాచమందు ♦ నూనిచి బలు కెం
పెక్కఁగఁ గంటను గోపం, బక్కజముగఁ గదుర నిట్టు ♦ లను భార్గవునిన్. ౧౩౩౬

ఇట్లు విల్లు లాగొని యెక్కుపెట్టి మిక్కిలిబలశాలి శ్రీరామచంద్రమూర్తి యొక తీవ్రబాణము సంధించి కన్నులెఱ్ఱపాఱఁగా మిక్కిలికోపంబునఁ జూఱ చుఱఁ జూచుచుఁ బరశురామునితో నిట్లనెను.

కం॥ గాధికుమారునిచుట్టను, వై ధాత్రీనిర్జరుండ ♦ వగుటను నీపైఁ
గ్రోధము గొని నినఁ జంపెడి, సాధన, మిది వైవ మనసు♦చాలదు నాకున్. ౧౩౩౭

నీవు బ్రాహ్మణుఁడవైనను శస్త్రము ధరించి తనమీఁదికి వచ్చిన బ్రాహ్మణునిఁ జంపవచ్చునని శాస్త్రమనుమతించినను నీవు నాగురువగు విశ్వామిత్రునిబంధుఁడవు. కావున నీపైఁ గోపించి నిన్నుఁ జంపఁగల యీబాణమును నీపై వేయమనస్సు రాకయున్నది.

విశ్వామిత్రునితోఁడబుట్టిన సత్యవతి ఋచీకునిభార్య. ఆఋషివరకుమారుఁడు జమదగ్ని. ఆయనకుమారుఁడు పరశురాముఁడు.

శ్రీరామచంద్రమూర్తి బ్రాహ్మణుఁడగు పరశురాముని జంపి బ్రహ్మహత్య సంపాదించుకొన నెట్లు యత్నించె నని ప్రశ్న.

"బ్రాహ్మణో నహంతవ్య" యనియుండుట సత్యమే. బ్రాహ్మణుని జంపినహత్య వచ్చుటయు సత్యమే కాని యెట్టి బ్రాహ్మణునిజంపిన బ్రహ్మహత్యవచ్చును? నిరాయుధుఁడై యయుధ్యమానుఁడైయున్న బ్రాహ్మణుని జంపిన బ్రహ్మహత్య వచ్చున. కాని యాయుధముధరించి యుద్ధమునకు వచ్చిన బ్రాహ్మణుని జంపినఁ బాపములేదు. ఈధర్మమునుసరించియే భీష్ముఁడు పరశురాముని జంప యత్నించెను. గురువులైన ద్రోణ కృపాశ్వత్థామలను బాండవులు గొట్టిన దీధర్మమునను సరించియే. దీనికిఁ బ్రమాణవాక్యములు—

"పితౄన్, పితామహాన్ పిత్र్యం, గురూన్ సంబంధిబాంధవాన్। మిథ్యా ప్రవృత్తాన్ యః సంఖ్యే, నిహన్యా ద్ధర్మవిత్సః। సమయత్యాగినో లుబ్ధాన్, గురూనపిచ కేశన। నిహంతి యస్తా న్సమరే క్షత్రియో యస్స ధర్మవిత్॥" - శాంతిపర్వము. తండ్రులను, తాతలను, పినతండ్రులను, గురువులను, వియ్యంకులను, చుట్టములను, నియమము నతిక్రమించి లుబ్ధులగుగురువులను యుద్ధమందుఁ జంపిన దోషము లేదు. అట్లు చేయు క్షత్రియుఁడే ధర్మ మెఱిఁగినవాఁడు.

ఉద్యోగపర్వమున భీష్ముఁడు పరశురామునితో "ఉద్యతేషు మథో దృష్ట్వా బ్రాహ్మణం క్షత్ర బంధువత్। యో హన్యా త్సమరే క్రుద్ధో యుధ్యంత మపలాయినమ్। బ్రహ్మహత్యా నతస్య స్యా దితి ధర్మేషు నిశ్చయః। క్షత్రియాణాం స్థితో ధర్మే క్షత్రియోఽస్మి తపోధన। యో యథావర్తతే యస్మిం స్తథా తాన్ ప్రతి వర్తయ। నాధర్మం సమవాప్నోతి నచాశ్రేయశ్చ విందతి। ఏతే దేవాః శరీరస్థా బ్రాహ్మణ్యం యచ్చ తే మహత్। తపశ్చ సుమహ త్తప్తం నతేభ్యః ప్రహరా మ్యహమ్। ప్రహరేత్క్షత్రధర్మస్థ యత్వాం రామ సమాస్థితః। బ్రాహ్మణక్షత్రియత్వంహి యాతి శస్త్ర సముద్యమాత్.

"ఓయీ తపోధనా! యాయుధము ధరించి యుద్ధమునకు వచ్చి పరువెత్తిపోక నిలిచిన బ్రాహ్మణుని జంపిన బ్రహ్మహత్య రాదు. ఇది ధర్మశాస్త్రములందు నిశ్చితము. నేను క్షత్రధర్మమందుండు క్షత్రియుఁడను. ఎదుటివా రెట్లు వర్తింతురో యట్లులే వారి విషయమునఁ దాను వర్తించుట యధర్మము గాదు. దాని వలన శ్రేయోహానియు లేదు. నీవు క్షత్రియునివలె నాయుధము ధరించి వచ్చితివి. కావున నీవు క్షత్రియుఁడవే" యుటయు -

"శ్లో॥ ఉద్యమ్య శస్త్ర మాయాంత, మపి వేదాంతగం రణే। నిగృహ్ణీయా త్స్వధర్మేణ, ధర్మాపేక్షీ నరాధిపః॥"—శాంతి. ఆయుధమును ధరించి వచ్చిన

వేదాంతిని నైనను రాజు స్వధర్మసంగునిలిచి యుద్ధమందుఁ జంపవచ్చును.

"జ్యాయాం సమపిచేద్వృద్ధం, గుణైరపి సమన్వితమ్। ఆతతాయిన మాయాంతం, హన్యాద్ధాతక మాత్మనః॥" భీష్మ పెద్దవాఁడైనను వృద్ధుఁడైనను గుణవంతుఁడైనను దన్నుఁజంపవచ్చిన దుష్టుని జంపవచ్చును. ఆ కారణమునఁ బరశురాముని జంప శ్రీరామచంద్రమూర్తి ప్రయత్నించుట దోషముగాదు. వాస్తవమిట్లుండ క్షత్రియుఁడగు రావణాసురునియుద్ధమందుఁ జంపిన శ్రీరామచంద్రమూర్తికి బ్రహ్మహత్య వచ్చె ననియు పాపముపోగొట్టఁ లింగప్రతిష్ఠచేసె ననిచెప్పెడి వారిమాట లెంత విశ్వసనీయములో ప్రాజ్ఞులాలోచింతురుగాక!

కం॥ నీయాపదఁగలఁ గానీ, నీయార్జితపుణ్యలోకనిచయముఁగానీ
నీయిష్టము దొప్పున నే, నీయెడ ఖండింతు నిక్క మీ బాణమునన్. ౧౩౩౮

నీ వీక నడచుటకు లేక యొకదిక్కునఁ బడియుండునట్లు నీకాళ్లగమనముగానీ నీవు తపస్సుచేసి సంపాదించిన పుణ్యలోకములఁ గానీ నీ వేది కోరెదవో దాని నీబాణమున ఖండింతును.

కం॥ అర్ధింపుము పరనగరా, నర్థికరము వైష్ణవంబు నగుశరమిది దా
వ్యర్థంబుగఁ బోనేరదు, సార్థక మయి లక్ష్యభేదనాస్త్రం బక్కన్ ౧౩౩౯

అర్ధింపుము = నెంటిలో నేది చేయు మనెదవో కోరుకొనుము. పరనగరాన ర్థకరము = శత్రువులపట్టణములకుఁ గీడు కలిగించునది, వైష్ణవము = విష్ణుసంబంధమైనది, యీబాణము. ఇది సంధించినపిమ్మట నర్థిముఁబోదు సార్థకముగ లక్ష్యమును భేదించియే మరలించును. కావున దేనిని ఖండింపు మనెదవో చెప్పుము.

కం॥ అని పరశురాము దశరథ, తనయుఁడు భర్త్సించుచోని తాంతాద్భుత మం
చును గుమిగొని బృందారక, మునిచయములు మేఘమూర్ధ్నిమునగిండి కనెన్. ౧౩౪౦

దశరథరాముఁడు పరశురాము నిట్లు భయపెట్టి వేఁడగా మిగుల సద్భుత మిది యని దేవతలు మునులు నాకాశంబున గుంపులుగఁ జేరి చూచిరి.

కం॥ వీరుని రాముని భయదా, కారునిఁ బటుచాపబాణకరునిం జూడం
జారణకిన్నరరహిరో, వారయుతుం డగుచు బ్రహ్మ వచ్చె నచటికిన్. ౧౩౪౧

వీరుఁడుగు భయంకరాకారుఁడును తీక్ష్ణమైన బాణములఁ జేతఁ బూనిన వాఁడును నగు శ్రీరామునిఁ జూచుటకు బ్రహ్మ చారణకిన్నరసమూహముతో నచ్చటికి వచ్చెను.

కం॥ బెడిదపుఁజాపముఁ బూనిన,వడిఁ గని జగమెల్ల మ్రాన♦పడె, భార్గవుఁడ్ జడుఁడై నిర్వీర్యుండై,చెడి రాముని గనుచు నుండెఁ♦జిత్రరువువలెన్. ౧౩౪-౨

భయంకరమైన చాపముఁ బూనిన వేగము బలముఁ జూచి జగమంతయు మొద్దుపాటిపోయెను. పరశురాముఁడును జడుఁడై వీర్యహీనుఁడై చెడి చిత్ర రువుబొమ్మవలె శ్రీరామచంద్రుని జూచుచుండెను.

తే॥ రామతేజోభిహతపరాక్రముఁడు నగుచు
జామదగ్న్యుండు బల మేది ♦ జడతఁ గాంచి
రామచంద్రునిఁ గమలాభి♦రామనయనుఁ
గాంచి యిట్లను మెల్ల స♦గౌరవముగ. ౧౩౪3

శ్రీరామచంద్రుని తేజముచే నాశము చేయఁబడిన పరాక్రమము గల వాఁడై పరశురాముఁడు బలము గోలుపోయి జడమువలె నయి కమలములవలె నంచమయిన కన్నులుగల శ్రీరామచంద్రునిఁ జూచి మునుపటి యొగరొడుకు విడిచి గౌరవముతోడ మెల్లగా నిట్లనియె.

నారసింహపురాణంబున.—'శ్లో॥ తత, పరశురామస్య, దేహా న్నిర్గత్య వైష్ణవమ్ । పశ్యతాం సర్వదేవానాం, తేజో రామ ముపావిశత్.' పరశురాముని యందలి వైష్ణవతేజము బయలువెడలి దేవతలందఱు చూచుచుండ శ్రీరాము నందుఁ బ్రవేశించెను.

{ పరశురాముఁడు తనపుణ్యాలోకంబుపై నత్రు మేయ
శ్రీరాముఁ గార్ధించుట. }

కం॥ ఇల నొసఁగితిఁ గాశ్యపునకు, నెలవుగొనకు మనియెఁ దనదు♦నేల భయిఁ రా త్రులయందుఁ గాన నిలువను, జలజాక్షా ! గురువరేణ్య♦శాసనగరిమన్. ౧౩౪౪

పుండరీకాక్షా ! భూమి నంతయుఁ గశ్యపునకు దానముగా నిచ్చితిని. ఆయ నయు నాకు దానమునిచ్చినదానిలో నీ వుంటివేని దత్తస్వమున నీ వనుభవించిన వాఁడ వవుదువు. కావున నాభూమిలో నీ వుండవల దని యాజ్ఞాపించెను. కావునఁ బగలు తిరిగినను రాత్రులందు నే నీభూమిని గురువర్యుని గొప్పయాజ్ఞప్రకారము నిలువను. తప్పక వెడలిపోవలయును.

చం॥ నఱికకుమీ మహా త్మ ! గమ♦నంబు, మహేంద్రనగంబుఁ జేరఁగాఁ
బఱతు మనోజవంబునఁ, ద♦పస్స్ఫురణఁ గడియించులోకముల్
బిఱబిఱ నీదుబాణమున ♦ భిన్నముచేయుము, తప్పు చేసితిఁ
మఱకువ, నివుర్నఁ నృపతి♦మాత్రుఁడవే తలపోయ రాఘవా! ౧౩౪౫

మహానుభావా! నానడకను నీవు నఱికవలదు మనోవేగముతోఁ బోయి మహేంద్రపర్వతముఁ జేరెదను. నాతపస్సుచే నేను సంపాదించిన పుణ్యలోకముల నీ బాణముచే ధ్వంసముచేయుము ఆపుణ్యలోకముల యనుభవము నాకు లేక పోవుఁగాక! అజ్ఞానముచేఁ దప్పుచేసితిని. తెలియనితనముచే నీవు రాజమాత్రుఁడ వని యట్లు మాటలాడితిని గాని నీవును రాజమాత్రుఁడవా? కావు కావు.

నీవున్ = నీవుకూడ - అనఁగా నందఱు రాజులు మీఁది నెంతో లోపల నంతే. నీవు రాజవేషము వేసిలివి గాని నిజముగా రాజవు కావు.

చం॥ ఎఱిఁగితి నాశరాసనము ♦ నీగతి నీఁచి శరంబుఁ బూన్పఁగా
నెఱవడి యట్టియుండ నని ♦ నీవు మధుప్రతిపట్టుఁ డంచు, నే
మఱపునఁ దప్పు చేసితిని ♦ మన్నన సేయుము, నీకు భద్రముల్
వఱలెడుఁ గాక, యీయమర♦వర్గము గూచె భవత్ప్రతాపమున్. ౧౩౮౬

నీవు దురుసుగ మాటలాడినపుడు రాజమాత్రుఁడను, ఇంతలోఁ గాకపోయితినా యందువేమో? - నీ వేమో యప్పటి కిప్పటికి నొక్కఁడవే నా తెలివి యందే మార్పుగలిగెను. అప్పుడు నేను నీస్థ తెలిసికొనలేక లోకముతో పాటు రాజ వని తలఁచితిని. ఎప్పుడు నావిల్లు నాచేతినుండి లాగికొని బాణము సంధించితివో యది యితరుల కెవ్వరికి సాధ్యముకాని పని కావున నిర్వికారుఁడవు, అపరాజితుఁడవు, మధుసూదనుఁడవైన శ్రీమన్నారాయణుఁడ వని తెలిసికొంటిని. నేను తెలివిమఱి యపరాధముచేసితిని క్షమింపుము నీకు శుభమగుఁగాక! నీప్రతాపమును దేవతలందఱు చూచిరి.

'ఉతామృతత్వేశాన' యన్నట్లు శ్రుతిప్రసిద్ధబ్రహ్మమే నీవు- అని తిలక వ్యాఖ్య.

ఈసందర్భమున భారతమున అనుశాసనపర్వంబున ౬౮ వ యధ్యాయమందు శ్రీరామచంద్రమూర్తి పరశురామునకుఁ గనఁబఱచిన ట్లున్నది.

"పత ఱ్ఱు త్వాబ్రవీ ద్రామః, ప్రదీప్త ఇవ మన్యునా
శ్రూయతే క్షత్రియే నైవ, దర్పపూర్ణో ఽసి భార్గవ
త్వయా హ్యధిగతం తేజః, క్షత్రియేభ్యో విశేషతః
పితామహప్రసాదేన, తేన మాం క్షమసి ధ్రువమ్
పశ్య మాం స్వేన రూపేణ, చక్షుస్తే వితరా మ్యహమ్
తతో రామశరీరే వై, రామః పశ్యతి భార్గవః
ఆదిత్యాన్ వసూన్ రుద్రాన్, సాధ్యాంశ్చ సమరుద్గణాన్

పితరో హ్యుతాశనశ్చైవ, నక్షత్రాణి గ్రహాస్థథా
గంధర్వా రాక్షసా యక్షా, నద్యస్తీర్థాని యాని చ
ఋషయో వాలఖిల్యాశ్చ, బ్రహ్మభూతాస్సనాతనాః
దేవర్షయశ్చ కౌశ్యేన, సముద్రాః పర్వతాస్థథా
వేదాశ్చ సోపనిషదో, వషట్కారైస్సహాధ్వరైః
చేతోమంతి చ సామాని, ధనుర్వేదశ్చ భారత
మేఘబృందాని వర్షాణి, విద్యుతశ్చ యుధిష్ఠిర
తతః స భగవాన్ విష్ణు, స్తం వై బాణం ముమోచ హ.

కం॥ ఉల్లమున లజ్జ దోఁపదు, ముల్లోకము లేలు దేవముఖ్యునిచే నే
నిల్లీల భంగపడి ను,దల్లలితకృపాభిరామ ♦ దశరథరామా. ౧౩౪౭

ఇంతవఱకుఁ బరాభవ మెట్టిదో నే నెఱుఁగను. నేఁడు నా ఒక్కమున మొగటి సారి రాచబాలుఁడ వగు నీచే భంగపడితిఁగదా యని యవమానము తోఁచుట లేదు. ఏలన నీవు మూఁడులోకములు పాలించు ముఖ్యదేవుఁడవు మనోహరమైన దయచే హృదయసమ్మదమైనవాఁడవగుదశరథరాముఁడని జనవాదమాత్రముగలవాఁడా !

కం॥ అసమాఁమోఘశరంబును, వసుధాతనయాహృదీశ ♦ వడి విడువుము నా
యసమఱ గతులు చెడఁగని, వెసఁజనదు మహేంద్రనగము ♦ వేళకుఁ జేరన్. ౧౩౪౮

అసమానమై వ్యర్థముకాని దగు నీ బాణమును జనకోన్మల్లభా! విడువుము. నా కీర్తి నాశమై గతులు నాశము కాఁగాఁ గన్నులారఁ జూచి సమయమునకు మహేంద్రనగంబుఁ జేరఁ బోయెదను.

కం॥ అనవుడు శరముఁ విడిచినఁ, దనస్వార్జితపుణ్యగతులు ♦ దగ్ధము లగుటఁ
గని రాము మెచ్చి వలగొని, చనియె మహేంద్రంబుఁ జేర ♦ జమదగ్నిజుఁడున్. ౧౩౪౯

అని పరశురాముఁడు చెప్పఁగా రామచంద్రమూర్తి బాణమును విడుచుటచేఁ దనపుణ్యగతులు దగ్ధమై పోవఁగాఁ గని పరశురాముఁడు మెచ్చి ప్రదక్షిణించి మహేంద్రపర్వతమునకుఁ జేరఁబోయెను.

దీనిచే శివభక్తులు విష్ణువును ద్వేషించిరేని బాణపరశురాములవలెఁ జెడుదురని సూచన.

కం॥ విచ్చెన దిమిరము దొలఁగఁ, బెచ్చరి నిర్జరులు మునులఁ ♦ మేయబలాఢ్యుఁ
బొచ్చినముదమున రాముఁ, వచ్చెను స్మరణంబు నెల్ల ♦ వారికి నేనన్. ౧౩౫౦

ఆయన పోఁగానే దిక్కులందుఁ జీకట్లు విరిసిపోయెను, పరిమాణము చెప్పరాని బలముగల శ్రీరామచంద్రమూర్తిని దేవతలు మెచ్చిరి. సేనలోని యెల్లవారికి స్మరణము కలిగెను.

రావణవధవఱకు శ్రీరామపరత్వము రహస్యముగ నుంచవలసియుండఁ బరశురాముఁ డెట్లు వెలిపడిచె ననఁ నాక్షేపము రావచ్చును. పరశురాముఁడు చెప్పినది విన్నవా రెవరు? సేనలోనివా రందఱు స్మృతిదప్పి పడియుండిరి. దశరథుఁడు నట్టివాఁడే యై యుండెను. మునులందఱు రహస్య మెఱిఁగినవారే. అది యుగాంత యుద్ధము చేయువారు గుంపునడుమఁ జేయుదురా? దూరమునందుఁ జేయుదురు. క్రింది పద్యమందలి మఱలి యనునది యీ యర్థమును సూచించెదిని. కావున రహస్యము ప్రకటనము కాలేదు.

౭౭-సర్గము పరశురాముఁడు పోయినవార్త దెలిపి శ్రీరాముఁడు దండ్రిని బ్రయాణము సేయఁ గోరుట.

తే॥ జామదగ్న్యుండు చనిన దా♦శరధి ధనువు,నిషువసృశ్యుఁడౌ వరుణునకిచ్చి మరలి మ్రొక్కి మైత్రావరుణ్యాది♦మునుల కెల్ల, విహ్వలుం డైనతండ్రిని ♦ వేగ డాసి. ౧౩౫౧

పరశురాముఁడు వెడలిపోఁగానే శ్రీరామచంద్రుఁ డా ధనస్సును బాణమును నదృశ్యుఁడై వచ్చియున్న వరుణునిచేతి కిచ్చి మరలివచ్చి వసిష్ఠాదులకెల్ల మ్రొక్కి భయముచే నవయవముల స్వాధీనము తప్పి యుండిన తండ్రిని వేగ సమీపించి.

దీనివలన యుద్ధప్రసక్తిగాని వింటిని వరుణున కిచ్చుటగాని ఋషిసమూహమునకుఁ దెలియదు. మరలి, వేగ డాసి - యనునవి గుంపులోఁగాక దూరమందు రామ పరశురామసంభాషణము జరిగె నని తెలియనగు.

శ్రీరామచంద్రమూర్తి గుంజుకొన్నవిల్లు పరశురాముఁడు మరల నడుగ లేదు. యుద్ధమున శత్రువు గుంజుకొన్నది వానిసొత్తే కదా! వైష్ణవతేజస్సు పోయినపిమ్మట నావి ల్లెత్తు శక్తియైన నాయనకుఁ గలదా?

ఉ॥ పోయెను జామదగ్న్యుఁ డిఁకఁ ♦ బోవఁగ వచ్చు నయోధ్య కెల్లరుక్ హాయిగ నాయనా! బలఁగ♦మంతయు నీదుననన్న గోరి యి ట్లీయెడ వేచు టయ్యె, స్తన♦యిత్నుజలార్థము చాతకోత్కరం బో యన నాజ్ఞ యిమ్ము చన ♦ నోయ్యన నిమ్ముగ నేని యంచనన్. ౧౩౫౨

తండ్రీ! పోయెను బరశురాముఁడు సుఖముగ నిఁక మన మందఱు మయోధ్యకుఁ బోవచ్చును. నేనయంతియు మేఘమునీటికై చాతకములసమూహము

వలె నీయాజ్ఞకై యెదురుచూచుచున్నది నీ కిష్టమేని పొమ్మని యాజ్ఞ నిడ వచ్చును.

సేనకుఁ జాతకమునకు నుపమానము చెప్పుటచే నీయాజ్ఞవచ్చినఁగాని మఱి యెవరు చెప్పినను సేనాభటులు కదలరని భావము.

ఉ॥ పోయెను రాముఁ డంట విని పొంగిముదంబున నాప్తబంధుఁడా
నీయిలఁ గ్రమ్మఱి జనన మెత్తుటఁగాఁ దలపోసి రామునిఁ
డాయఁగఁ దీసి చేతుల నెడంసకుఁ గ్రుచ్చి శిరంబు మూరకొం
చాయవనీశ్వరుండు చన నాజ్ఞ నొసంగెను సేన కంతకున్ 1543

పోయెను రాముఁ డని విని సంతోషముచే నుప్పొంగికొనుచుఁ దాను మరల భూమిపై జన్మించిన క్లైంచి రాముచంగ్రుని దగ్గఱకుఁ దీసి రోఁజుచేతుల నతని మూర్ధమున కొత్తుకొని శిరము వాసనచూచి, యారాజు సేనకుఁ బ్రయాణము సేయ ననుజ్ఞయిచ్చెను.

దశరథుఁడు లయోధ్యాపురిఁ బ్రవేశించుట

సీ॥ పలుడంబులను మీఱు కలుపడంబులు గట్టి, మంగళావములఁ బింగి ముట్ట
బాటల నన్నిటఁ నీట సిక్తముఁ జేసి, యెల్లచోటుల నెదఁ చల్లి పూలు
తోరణంబులు మోదఁ కారణంబుగఁ గూర్చి, నిగ్గుగా వన్నెలఁ బ్రస్తుతి దీర్చి
చెన్నుమీఱఁగ సన్నఁ వన్నెచేలలు దాల్చి, యెమ్మె దోరపుఁ గడాని సొమ్ము లూని

తే॥ పౌరు లెల్లరు మంగళాచారకలనఁ, బెరుమునెమ్మిని వేగ్గడిం బ్రొన్నఁగ సుతుల
తోడహిమవత్సదృక్షు మాఁ మేటియందుఁ జ్చెఁ శ్రీఘ్రుఁడై లోఁ నెచ్చనెలమి 1544

పలుడంబులు = నానావిధములైన రంగులు. కలుపడంబులు = పూలదండలు. సిక్తము = తడిసినది. కడాని = ఁగారు, హిమవత్సదృక్షుము = హిమవంతముతో సమానము

తాత్పర్యము.

రాజు కొడుకులతోను గొడుంబ్రతోను వచ్చుచున్నాఁ డని విని యయోధ్యయందలి జనములు పెక్కు వన్నెల పూలతోరణంబులను గట్టి మంగళవాద్యధ్వను లాకాశము తగులుచుండఁ జేసి బాటల నన్నిటిని నీళ్లుచల్లి తడిపి యన్నిస్థలములందుఁ బుష్పములు వెదచల్లి చూచినంతన మనస్సునకు సంతోషము కలుగునట్లు తోరణంబులు గట్టి పలురంగుల రంగవల్లులు దీర్చి పౌరులు సన్న దువ్వలువలు గట్టి బంగారు సొమ్ములు ధరించి మంగళాచారములతోడఁ దమ్మి

దుర్లాని రాఁగాఁ గొడుకులతో హిమవంతమునకు సమానమైన మేడయందు దశరథుఁడు సంతోషము హెచ్చుచుండఁగాఁ బ్రవేశించెను.

తే॥ గరిమఁ గౌసల్యయు సుమిత్ర ♦ కైక యాది, యైననరపాలసతులు మ♦హానభావ
నర్వితనయు, యశస్విని ♦ నూర్మిలాఖ్య, మాండవీశ్రుతకీర్తుల ♦ మంజుగతిని.
౧౩౫౫

కం॥ మంగళవాద్యధ్వానము, లంగుగ మ్రోఁగంగ వెలుఁగు♦నంతిపురములన్
బొంగుచుఁ బ్రవేశపెట్టిరి, శృంగారించిరి సుధౌత♦చేలంబులతోన్. ౧౩౫౬

కౌసల్య, సుమిత్ర, కైక మొదలగు రాజభార్యలు మహానభావయగు సీతను, యశోవతి యగు నూర్మిలను, మాండవీశ్రుతకీర్తులను మంగళవాద్యధ్వనులు మ్రోఁగుచుండఁగా నంతఃపురములందు సంతోషముచే నప్పొంగుచుఁ బ్రవేశపెట్టిరి. తెల్లనివస్త్రంబులతో శృంగారించిరి.

కం॥ చందనవిలేపనాదుల, సుందర మగుమేను లొప్ప ♦ శుభవచనంబుల్
గ్రందుగఁ దమయిలువేలుపు, మందిరముల కర్చ లిచ్చి ♦ మఱి పెద్దలకున్.
౧౩౫౭

కం॥ గురుమతి మ్రొక్కిరి కోడం, డ్రురు ధనధాన్యముల నాల♦నఁ విప్రులఁ ద
న్నిరి భర్తలతో సౌధాం,తరముల సుఖయించి రెసఁగ ♦ నవమోదంబుల్.
౧౩౫౮

మంచిగంధపుఁబూతలచే సుందరములగు దేహములు రమ్యము లగుచుండ శుభవాక్యములు చెప్పుచు తమ యిలువేలుపుమందిరముల కర్చనలు చేసి యావలఁ బెద్దలకుఁ గోడండ్రు మ్రొక్కిరి. ధనధాన్యములతోను నావులతోను బ్రాహ్మణులఁ దృప్తిపఱిచిరి. ఆవల భర్తలతో సౌధాంతరములఁ గ్రొత్తగ్రొత్త సంతోషములు గలుగ సుఖించిరి.

కం॥ వీరులు కృతదారులు సుకు,మారులు నిజరూపహసిత♦మారులు హితసం
చారులు కుమారు లొప్పిరి, హారులు జనకేష్టశుభవి♦హారులు నగుచున్.
౧౩౫౯

వీరులు భార్యలుగలవారు సుకుమారులు తమ సౌందర్యముచే మన్మథుని నపహసించువారు హితమైన నడవడిగలవారు మనోహారులు తండ్రి కిష్టమై శుభమైనట్లుగాఁ దిరుగువారై కుమారు లొప్పిరి.

ఉ॥ పోయినఁ గొంతకాల మిటు ♦ భూపతి కైకతనూజఁ జూచి యో
నాయన! మాతులుం డిచట ♦ నాఁటనుగోలె భవన్మిత్రమై

తీయక యున్నవాఁడు చనఁదే యన లక్ష్మణుతమ్ముఁ గూడి మి
త్రాయితమూర్తి దండ్రికినిఁ దల్లులకుం బ్రణమిల్లి యేగినన్. 1361

ఇట్లు కొంతకాల మరుగఁగా దశరథుఁడు భరతునిఁ జూచి నాయనా! మేన మామ యిచట నీనిమిత్తమై పెండ్లికి వచ్చినప్పటినుండి కాచుకొని విడువక యున్నవాఁడు, పోయెదవా, యనిన భరతుండును శత్రుఘ్నునితో సూర్యుని వంటి తండ్రికిఁ దల్లులకు నమస్కారములుచేసి వారి యనుమతి పడసి పోయెను.

కం॥ భరతుం డరిగిన శుభగుణ,నిరతులు వేల్పనెడీబుద్ధి ♦ నిజజనకుని ము
ద్భరితుం జేయుచు నుండిరి, ధరణిసుతావల్లభుండుఁ ♦ దమ్ముఁడు భక్తిన్. 1362

భరతుఁడు వెడలిపోఁగా సీతానాథుఁడైన రామచంద్రమూర్తియును లక్ష్మణుండును మంచిగుణముల నాసక్తిగలవారై జనకుఁడే దేవుఁడని తలఁపుతో నాయనకు సంతోషమును భక్తిచేఁ గలిగించుచుండిరి

కం॥ జనకుని యానతిచొప్పున, జనులకు హితముం బ్రియంబు ♦ గతతముఁ జేయుఁ
జనసీగురులకు రాముఁడు,ఘనముగ సంతోష మిడుచ♦ కాలమునందున్. 1363

తండ్రియాజ్ఞచొప్పున శ్రీరామచంద్రమూర్తి ప్రజలకు మేలైనది సంతోషకరమైనది చేయుచుండెను. తల్లికిఁ దండ్రికి గురువులకు నే యే వేళల నెట్లెట్లు నడచిన వారికి సంతోషమో యట్లు చరించుచు సంతోషముఁ గలిగించుచుండెను.

కం॥ రాముని సమస్తగుణా,రాముని సచ్ఛీలతాభి,రాముని సుబలో
ద్దాము యశోధాముఁ గని, తామరుసము నొంది రార్యధాత్రీవిబుధుల్. 1364

సమస్తగుణములందు రమించువాఁడును మంచి నడవడిచే నభిరాముఁడైనవాఁడును మంచి బలముచే నధికుండును కీర్తిస్థానమును నగు రామచంద్రమూర్తినిఁ జూచి బ్రాహ్మణులు వైశ్యులు చాల సంతోషించిరి

ఆర్యధాత్రీవిబుధుల్, ఉపలక్షణము - అన్నిజాతులవారని యర్థము.

శ్రీసీతారాములు స్వపురంబున సుఖంబు లనుభవించుట

ఉ॥ శ్రీరఘురామచంద్రుఁడును ♦ సీతను గూడి యనేకముల్ బుధుల్
హారివిహారలీలలఁ బ్రియంబుగఁ బుచ్చెను నిచ్చలుఁ మనం
బారమణీలలామపయి ♦ నారనికూరిమి నిల్పి, యామెయుఁ
గూరిమి పేరిమిం జెలఁగఁ ♦ గూర్చె మనంబు సదా హృదీశుపై. 1365

శ్రీరఘురామచంద్రుడును = 'ను' అనునది మీఁదఁ జెప్పినదానికి వేఱగు విషయమును దెలుపును.

ఇదివఱకుఁ జెప్పినవి పితృశుశ్రూషణధర్మప్రవర్తన దేవతారాధనాదులు. ఇఁక మీఁదఁ జెప్పఁబోవునది కామశంస్యవిషయము.

సీత అయోనిజాత

సీతకుఁగూడి ప్రియంబుగఁ బుచ్చెను అనుటచే భోగానుభవమందుఁ బ్రాధాన్యము శ్రీరామచంద్రమూర్తికే చెప్పఁబడియు. సీత భోగ్య, రామచంద్రుఁడు భోగి.భోగ్యమునకంటె భోగి ప్రధానమే కదా! సీతకుఁగూడి ప్రియంబుగ అనుటచే సీత లేదేని కాలము దుఃఖకరమేకాని ప్రియము కాఁజాల దని భావము. 'న ఏకాకీ రమేత' యని స్మృతి గలదు గదా!

పుచ్చెను – ఇది పుంసైన్మపదము. కార్యఫలము కర్తకు జెందక ఫలులజెందు నపుడు పుంసైన్మపద ముపయోగింపఁబడు. కావున సీతారాములవిహారము వలనఁ గలిగినసంతోషము సీతకుఁ గొండవలయు ననియే రామచంద్రమూర్తి యభిప్రాయము

తాత్పర్యము.

శ్రీరామచంద్రుఁడు సీతతోఁ గూడి యనేకములు ఋతువులు మనోహరమైన విహార క్రీడలచేఁ బ్రియముగఁ గడపుచు సర్వదా మనస్సును నాస్త్రీరత్నమునందే లోఁబఱతలేని ప్రేమచే నిల్పెను. ఆమెయును సర్వదా కూర్మియతిశయముచే మనస్సును హృదయేశ్వరుఁడైన రామచంద్రునందే నిలిపెను.

ఇరువురివిషయంబునను 'కూరిమి' శబ్దమునే ప్రయోగించుటచే వారిరువురు పరస్పరము సమానమైన ప్రేమకలవారై యుండిరని భావము. కూరిమి చెప్పఁబడినేకాని కామము చెప్పఁబడకుండుటచే వారి యైకమత్యమునకుఁ బరస్పరానురాగమునకుఁ గామము కారణముగాదు. అనేకసంవత్సరములని చెప్పక అనేకఋతువులని చెప్పుటచే నేయే ఋతువున నెట్లెట్లు సుఖపడవలయునో యట్లట్లు సుఖపడిరని భావము.

హిమ, శిశిర, వసంత, గ్రీష్మ, వర్షా, శరత్సు! స్తన తపన వనాంభో హార్య గోష్ఠీరపానైః । సుఖ మనుభవ రాజన్త్వద్ర్పజా యాంతి మాశం । దివస, కమల, లజ్జా, శర్వరీ రేణు పంకైః."ఓయిరాజ! స్తనముల నాలింగనముచేయుటచే హిమ కాలమందును, నెండల నుండుటచే శిశిరకాలమందును, నుద్యానవనములం దుండి వసంతకాలమందును, జలాభిషేకాదుల నెండకాలమందున, మేడలలో వసించి వానకాలమందును, ఆవుపాలు త్రాగుటచే శరత్కాలమందును సుఖ మనుభ

వింపుము. చలికాలమందలి పగటివలె, శిశిరమునందలి కమలములవలె, వసంతకాలమందలి సిగ్గువలె, ఎండకాలమునందలి రాత్రివలె, వానకాలమునందలి భూమిదుమ్మువలె, శరత్కాలమందలి బురదవలె నీ వ్యాధి శమించును.

ఇది యిచ్చట ననుసంధింపవచ్చును.

కం॥ ప్రణతామరునకు యోషి, స్మణి పితృకృతదారి యగుట, మదిం ప్రియ యయ్యెన్
గుణముల ననుగుణసద్గుణ, గణముల రూపాదికములఁ, గామించెఁ గడున్. ౧౩౬౫

ప్రణతామరునకు = సమస్కరించు దేవతలుగలవానికి, యోషిత్స్మణి = స్త్రీరత్నము, పితృకృతదారి = తండ్రి సమాధానపడి యిచ్చిన భార్యగావున, అనుగుణసద్గుణములన్ = తనగుణములకుఁ దగిన గుణసమూహములచేతను, రూపాదికములన్ = సౌందర్యాభిజాత్యాదులచేతను, కామించెను = ప్రేమవహించెను- ఇచ్చట కామము సంభోగవిషయముగాదు; కడున్ = మిక్కిలి.

తాత్పర్యము.

దేవతలచేతను నమస్కరింపఁబడు శ్రీరామచంద్రమూర్తికి స్త్రీరత్నమైన సీతను దండ్రి మెచ్చి భార్యగా నిచ్చెఁగావున మనసునందు మిగులఁ ప్రియురాలయ్యెను. తండ్రిచేసిన పుణ్యఫలమున సీత ప్రియురాలయ్యెనేకాని యామెగుణములచేతఁ గాదేమో యనరాదు. ఏలనఁ తనయం దేగుణములు మంచివిగా నున్నవో యట్టిగుణములు లామెయందుఁ గుప్పలుగా నున్నవి. అనఁగా రామచంద్రునియం దున్న సద్గుణములకంటె సీతయం దెక్కువసద్గుణములున్నవి. అంతిదేకాదు. సౌందర్య సౌశీల్య సౌజన్య సౌభాగ్యాదిగుణములు కలవు. కావునఁ బ్రీతికి మిక్కిలి పాత్రురాలయ్యెను. ఎట్లనఁగా భార్యయగుటఁ ప్రియురాలయ్యెను. గుణాదికములచేఁ మిగులఁ ప్రియురాలయ్యెను. రామచంద్రమూర్తికి సీతయందలి ప్రీతికిఁ రెండు కారణములు. సీతకో రామచంద్రమూర్తియందు భక్తియనునది యొకటియే కారణము.

సీతాదేవియనసూయతో, అయోధ్య ౩౫౬ప., "ఉ॥ నాపతి వృత్తహీనఁ డయినఁ దృష్టభక్తి నభేద్యబుద్ధినై। నోపిక నేను గొల్చు తఁగ నుండఁదగుఁ విజితేంద్రియుండు శ్లా। ఘపరిపూతసద్గుణుఁడు కారణికాగ్రణి ధర్మబుద్ధి మా। తాపితృనత్ప్రియుండు నగు ధన్యని రాముని గొల్చు టబ్రమే" అని చెప్పెను.

కం॥ పతి సుందరి యగునాగుణ, వతిమనమున ద్విగుణముగన, పరివర్తించెన్
సతియంతర్జాతాశయ, మతిసూత్ముం బైనఁ బతికి, వ్యక్తంబు యగున్. ౧౩౬౬

పతి = రామచంద్రమూర్తి. ఆగుణవతిమనమున. ద్విగుణముగన్ = రెండంతలుగ. పరివర్తించెన్ = చక్కఁగా వర్తించెను. సతి = సీతాదేవియొక్క.

అంతర్జాతాశయము = మనస్సునఁగల యభిప్రాయము. పతికి = రామచంద్రమూర్తికి. వ్యక్తంబ = స్పష్టముగఁ దెలియుచుండెను. అ దెట్లు తెలియు నన మనస్సునందే యెల్లప్పుడు తా నుండుటచేత నని తెలియవలెను.

తాత్పర్యము.

రామచంద్రమూర్తి సీతవిషయమునఁ దా నెంత ప్రేమ తన మనస్సునఁగలవాఁడగునో అంతకు నిబ్బడిప్రేమ రామచంద్రునివిషయమున సీత తనహృదయమునఁ గలదైయుండెను. ఇఁక రామచంద్రుఁడో సీతయభిప్రాయ మెంతకొంచెమైనను నామెమనస్సునందుఁ బుట్టిపుట్టకముండే స్పష్టముగఁ దెలిసికొనుచుండెను.

కం॥ అల సాకేతాధీశ్వరి, జెలువంబున నమరి యనఁగఁ జెలువగు నా మై
థిలకన్య సీత పతిం, గలప్రేమ నెఱుంగు భర్తకంటెను మిగులన్. ౧౩౬౭

ప్రత్యక్షమైన లక్ష్మియై సౌందర్యమున దేవతాస్త్రీవలె సంభమునఁగల యాసీతాదేవి తనభర్తహృదయమున, తనహృదయము రామచంద్రమూర్తి తెలిసికొనుటకంటె, నెక్కువగఁ దెలిసికొనుచుండెను. సీతహృదయమం దభిప్రాయము పుట్టినతరువాతఁ దెలిసికొనుచునచ్చినవాఁడు రామచంద్రమూర్తి. ఈసందర్భము లిట్లున్నవి. కావున రామచంద్రుఁడీ కోరిక కోరఁబోవునని యూహించి ముందే తెలిసికొనినది సీత. ఆమె కంతట్టెక్కి యెట్లు వచ్చెనన. మైథిలుకన్య కావున, మహాయోగియు మహాజ్ఞానియు నగు జనకరాజుకూఁతురగుటచేతను, అట్టిరాజుండు నది మిథిల కావున దేశస్వభావము వంశస్వభావమును బట్టియు, దేవతతో సమానము గావునఁ బ్రాగల్భ్యమును బట్టియు, సాకేతాధీశ్వరి కావున సహజబుద్ధివిశేషముచేతను, నట్లు తెలిసికొనఁ గలిగెను.

ఉ॥ రాజసుతుండు రాముఁ డభిరామయు నుత్తమరాజకన్య యా
రాజముఖీమణిం గలిసి, రాజితకాముఁ డనంతకామతో
రాజిలుమోహబంధముల, రంజలు చుండె విభుండు విష్ణు వా
రాజసహోదరిం గలిసి, రాగమునన్ విలసించుచాడ్పునన్. ౧౩౬౮

పరస్పరానురాగము నర్ణించి యనురాగఫలమైన భోగమును వర్ణించుచున్నాఁడు.

రాముఁడు	సీత
రాముఁడు	అభిరామ
రాజసుతుఁడు	ఉత్తమరాజకన్య
రాజితకాముఁడు	అనంతకామ

తాత్పర్యము.

దశరథరాజకుమారుఁడు రామచంద్రమూర్తి రాజతకాముఁడై మహాయోగియని మహోన్నతుఁడని జీవన్ముక్తుఁడని ప్రసిద్ధికెక్కుటచే రాజులందెల్ల నుత్తముఁడగు జనకరాజకన్యయుఁ దనకంటె మిగుల రమింపఁజేయునదియుఁ, దనకంటె నత్యధికప్రీతికలదియు నగు సీతతో నాలింగనమున నేభావము నొందిన వాఁడై స్వయంగ్రహోత్సేషమునకు విషయభూతుఁడై కలిసి ప్రత్యాలింగన సమర్థుఁడై విష్ణువు చంద్రసోదరి యగు లక్ష్మితోఁ గలిసి యనురాగముచేఁ బ్రకాశించునట్లు రంజిలుచుండెను.

రాజసుతుం డనుటచే నిరతిశయభోగమును ననుభవించుటకుఁ దగిన సాధనములన్నియుఁ గలవాఁ డని యర్థము రాముఁడు = రమించువాఁడు, రమింపఁజేయువాఁడు. అభిరామ = రామునకంటె నతిశయముగ రమించునది, రమింపఁజేయునది. ఉత్తమరాజకన్య = రామచంద్రమూర్తికంటె నెక్కువభోగోపకరణములు కలది. రాజముఖమణిక్ = చంద్రునివంటి ముఖముగల యందకత్తెలలో నందగత్తె. కలిసి = ఏకమగునట్లు కూడి. సీతాదేవి రాముని గౌఁగిలించునపుడు తమపరమైక్యమునకు నభ్యంతర మగు నని తనకుఁ బ్రియమైన సొమ్ములు హారములుకూడఁ దీసి యావల నుంచుచుండెను. ఇంకను వీరల కలయిక యెట్టిగన "శ్లో॥ లీనేవ ప్రతిబింబితేన లిఖితే యోత్కీర్ణరూపేవచ। ప్రత్యూహ్తేవచ వజ్రలేపఘటితే వాంతర్నిగూఢేవచ। సానశ్చేతసి కీలితేవ విశిష్టశ్లేతో భువః పంచభిః। చింతాసంతతి తంతుజాలనిబిడ సూత్యేవ లగ్నా ప్రియా॥" —మాలతీమాధవీయము. అర్థము.—నా ప్రియురాలు నా మనస్సున నెట్లు లగ్నమైన దనెనవా? వినుఁ. పాలలోఁ గలకండ కరఁగినట్లు, స్ఫటికమున దాసానిపువ్వు ప్రతిఫలించినట్లు, కాగిదమున రూపము లిఖించినట్లు, రాతిమీఁద మలచినట్లు, లుంగరమున మణిని బొదిగినట్లు, వజ్రలేపముచేనదికించినట్లు, పంచబాణుని పంచబాణములను మేకులు గొట్ట బిగించినట్లు, నిరంతరచింతాసంతానమనెడి తంతువులచే నంటఁగట్టినట్లు ప్రియురాలు నా మనస్సున లగ్నమైయున్నది.

విభుండు = సీత యెంతమక్కువతోఁ గౌఁగిలించెనో యంతమక్కువతో మరలఁ గౌఁగిలించుటయందు సమర్థుఁడు.

విష్ణువు = మూర్తిభేదముచే నుపమానము. అవినాభావసంబంధము అనురాగము ఆమూర్తియం దెట్లో యిప్పుడు నట్లే యనుటకై యీయుపమానము. వ్యతిరేకయుపమానము సాధ్యముకాదు.

మోహబంధములన్ = వలపు కట్టులచే. రంజిలుచుండెను = అనురాగము గలవాడైయుండెను. రాజసహోదరి = చంద్రసోదరి. ఇరువురు పలసంద్రమునఁ బుట్టినవారు గావున సహోదరులు.

సీతారాములు భోగవిషయమై యీరామాయణమునఁ జెప్పఁబడిన లక్ష్మీనారాయణోపమాసమే పద్మపురాణంబునఁ గలదు "శ్లో॥ తథా ద్వాదశవర్షాణి రాఘవ స్సహ సీతయా । రమయామాస ధర్మాత్మా నారాయణ ఇవ శ్రియా ॥" ఈయుపమానబలంబున దివ్యదంపతిభోగమే యిచ్చట వ్యంగ్యము అనఁగాఁ బ్రాకృతకామప్రేరితసంభోగ మెందును జెప్పఁబడలేదు అప్రాకృతదివ్యమూర్తులందుఁ బ్రాకృతకామము లెందుండి రాఁగలవు? కావున సీతారాములవిషయమందు బాహ్యసంభోగమేకాని యాంతరసంభోగము లేదని యేర్పడుచున్నది. వివాహమప్పటికి నాఱుసంవత్సరము లని యీమెవాక్యములబలనఁ యేర్పడుచున్నది. ఎట్లన సీతాదేవి రావణుతోఁ దానుఁ వసములకు భర్తతో బయలు దేఱునప్పటికిఁ బదునెనిమిది యేండ్లని చెప్పెను ఆరణ్య. ౭౬ ౭. "ఋతీఁ బుట్టువాదిగాఁ గన, హితగుణ! నాకఱుదు పదియునెనిమిదియేఁడుల్" అని చెప్పెను. మఱియు వివాహానంతరము పండ్రెండుసంవత్సరములు తా నత్తగారింట సుఖముగా నున్నట్లను "పదియురెండేఁడు లిక్ష్వాకుల యింటను, గడపితి నేదియుఁ గడమలేక" అనుటచే ౧౮ — ౧౯ — ౬ సంవత్సరముల ప్రాయంబునఁ దా నత్తవారింటికి వచ్చినట్లయ్యెను.

ఈ వయస్సునఁ నాంతరసంభోగమెట్లు? "న్యూఢదంత్యకలోద్భూతాం వృద్ధస్త్రీం కన్యకాం త్యజేత్" అంత్యజాలీదానితోఁ గాని, శవకంటెఁ బెద్దదానితోఁ గాని కన్యకతోఁగాని రమింపరాదు. కావున సంభోగశృంగారముచెప్పరాదు అట్లైన భర్తృసంయోగసులభ నని(అయోధ్య ౨౫౬౬) తానే చెప్పెఁగదా, యంగుశేని, దానికర్థము మహేశ్వరతీర్థులుచెప్పినట్లు సద్గ్రహణోత్సవయోగ్యమైనవయస్సనియే యర్థము. కాని భర్తృసంభోగసంబంధ యని కాదు. ఎనిమిదిసంవత్సరములువచ్చినఁగదా కన్యాత్వప్రాప్తి, వివాహయోగ్యత యందుఁ జేసి రాజులలోఁ దగిన వరుఁడు తటాలున దొరకునా? కావునఁ బెండ్లిపిమయమై యాలోచింపఁదగిన వయస్సని యర్థము గ్రహింపవలెను. 'దృష్ట్వా సర్వాంగసుందరీ' మ్మని యుండుటచే వయస్సునఁ జిన్నదైనను లక్ష్మీదేవికావున యువతివలె నుండెను. కావున సంభోగమే కవ్యభిప్రాయ మందురేని పండ్రెండుసంవత్సరములు సంభోగించి యుండిన నలువురు కోడండ్రలో నొకతెకైన గర్భము వచ్చియుండదా? అందఱు గొడ్రాండ్రందమా? పట్టాభిషేకమైన 1-2 సంవత్సరములలోనే యెట్లు

గర్భములు వచ్చెను? ఈ కాలమందలి సీతాదేవి భవభూతి యెట్లున్నట్లు వర్ణించెనో చూడుఁడు. "శ్లో॥ పశ్చనవిరశ్చప్రాంతో స్నీల్ల్నగోహారకుట్మలై, ర్దశన కుసుమై గుగ్గాలోకం శిశు ర్దధతీ ముఖం॥" ఈ శ్లోక వ్యాఖ్యానమందు శిశుశ్శైశవాంతవతీ శిశుప్రాయేత్యర్థః 'పరిసంయోగసులభం వయో దృష్ట్వాచ మే పితే' త్యుక్తేః. పాలపండ్లు పడిపోయి మరల మొగ్గలవలెఁ బండ్లు వచ్చుచున్నట్లు వర్ణింపఁ బడుటచే నెన్నియేండ్ల స్త్రాయమో యూహింప వచ్చును. కావున బాహ్యరతియందే వా రాసక్తులై యుండి రని చెప్పవలసియున్నది.

మైథున మెనిమిదివిధములు. "శ్లో॥ స్మరణం కీర్తనం కేళిః ప్రేక్షణం గుహ్య భాషణమ్। సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియానిర్వృత్తిరేవచ। ఏతన్మైథున మష్టాంగం ప్రవదంతి మనీషిణః॥ కావున మొదటి 5-6 చెప్పవచ్చును.

అసైనఁ బెండ్లివయస్సు రాని పిల్లలకుఁ బెండ్లిచేయుట శాస్త్రవిరుద్ధముకదా యందురేమో, కాదు. "శ్లో॥ ఉత్కృష్టాయాభిరూపాయ వరాయ సదృశాయచ। అప్రాప్తామపి తాం తస్మై కన్యాం దద్యా ద్యథావిధి." - మను.౯-౯౦. అధికుఁడు, సుందరుఁడు, కులశీలాదులసమానుఁడు నగు వరుఁడు లభించినపుడు కన్యకు నీఁడురాకున్నను నతని కిచ్చి శాస్త్రప్రకారము పెండ్లిచేయవచ్చును.

బాలకాండాంతపద్యములు.

క॥ ఓంకారాత్మక రామా! శంకరగిరిజావిరించిజపితసునామా!
సంకటనిచయవిరామా! పంకజమిత్రాన్వవాయవారిధిసోమా! ౧౩౬౯

ఓంకారాత్మక = ఓంకారస్వరూపా - తస్యవాచకః ప్రణవః - ఓమిత్యేకాక్షరం బ్రహ్మ - ఓంకారమునకు రామశబ్దమునకు రూపభేదమేకాని యర్థభేదము లేదు. రామనామమాహాత్మ్యము చూచునది.

శంకరగిరిజావిరించి = శివపార్వతీబ్రహ్మలచే, జపిత = జపము చేయఁబడిన; సునామా = మంచిపేరుగలవాఁడా!; సంకటనిచయవిరామా = సంకటసమూహములను నాశముచేయువాఁడా, పంకజమిత్రాన్వవాయ = సూర్యవంశ మనెడి; వారిధి = సముద్రమునకు, సోమా = చంద్రుఁడైనవాఁడా!

క॥ సర్వాధిక సర్వాత్మక!, సర్వజగత్కారణా ప్రశస్తగుణాఢ్యా!
సర్వాదిమకారణ హరి! సర్వశరణ్యా మహాత్మ! సర్వస్తుత్యా! ౧౩౭౦

సర్వాధిక = సర్వచరాచరకోటికి నధికుఁడైనవాఁడా! సర్వాత్మక = సర్వము నకు నాత్మయగువాఁడా.

సర్వజగత్కారణా = సమస్తప్రపంచమునకుఁ గారణమైనవాఁడా.

ప్రశస్తగుణాఢ్యా = శ్లాఘ్యమైన కల్యాణగుణసంపద గలవాఁడా.

సర్వాదిమకారిణ = సమస్తమునకు మొదటికారణమైనవాఁడా.

హరి = భక్తులదుఃఖముల హరించువాఁడు కావున హరి - విష్ణువు.

సర్వశరణ్యా = సమస్తజీవకోటికి రక్షకుఁడైనవాఁడా

మహాత్మ = గొప్ప మనస్సుగలవాఁడా.

సర్వస్తుత్యా = సమస్తభూతములచే స్తోత్రముచేయఁబడువాఁడా.

తరలము॥ జలజవైరిమహీధరాగ్నిశ♦శాంకపద్యనిరూపితా౭
తులితబాల్యవినోదఖేలన ♦ తోయజాక్ష ! రమాధవా !
కలశవారిధితుల్యసజ్జన♦కాండచిత్తనివాసకా !
కలుషసంహర! యెంటిమిట్టని♦కాయ ! జానకివల్లభా ! ౧౩౭౧

—♦గద్యము♦—

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమాన మానసత్వమహావైభవ
వావిలికొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ
సుబ్బరాయ నామధేయప్రణీతం బైన
శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణ మను
నిర్వచనమహాకావ్యమునందు
బాలకాండము.

జలజవైరి = చంద్రుఁడు- ౧, మహీధర = పర్వతములు - ౭, అగ్ని = త్రేతాగ్నులు- 3, శశాంక = చంద్రుఁడు- ౧, అనఁగా ౧౩౭౧ సంఖ్యగల; పద్య = పద్యములచే; నిరూపిత = నిరూపింపఁబడిన, అతులిత = అసమానమైన; బాల్యవినోదఖేలన = బాలురవినోదక్రీడలుగలవాఁడా ! ఇది బాలకాండ గావున నిందు ౧౩౭౧ పద్యములుండుటచే నిట్లు చెప్పఁబడెను. తోయజాక్ష = కమలములవంటి కన్నులుగలవాఁడా. రమాధవా = లక్ష్మీనాథ!

కలశవారిధితుల్య = పాలసముద్రముతో సమానమైన, సజ్జనకాండ = సజ్జనసమూహముల; చిత్తనివాసక = మనస్సులే నివాసస్థానముగాఁ గలవాఁడా; కలుషసంహార = పాపములహరించువాఁడా!

జానకివల్లభా = ఇది సాధ్యసమానము కావున దీర్ఘము లేదు.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వ మహావైభవ
వావిలికొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ వాసుదాన
నామధేయ ప్రణీతంబైన మందరాఖ్య శ్రీమదాంధ్ర
వాల్మీకిరామాయణవ్యాఖ్యయందు
బాలకాండము.

శ్రీ రామార్పణమస్తు.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్లో॥ నమోస్తు రామాయ సలక్ష్మణాయ, నమోస్తు దేవ్యై జనకాత్మజాయై
నమోస్తు వాతాత్మభువే వరాయ, నమోస్తు వల్మీకభవాయ తస్మై.